Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి సంచిక
181
వెల ::
ఒక అణా
మద్రాసు శుక్రవారం
1-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

## రాజ్యాంగ పరిషత్తు సభ

### అధికార స్వీకరణకై ఆగస్టు 14 తేదీన అర్ధరాత్రివేళ సమావేశం కావాలని నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 31—

నేడు రాజ్యాంగ పరిషత్తు విరమించబడింది. తిరిగి ఆగస్టు 14 వ తేదీ అర్ధరాత్రి వేళ (12 గంటల సమయంలో అధికారాన్ని స్వీకరించుటకై సమావేశం కావాలని నిర్ణయించబడింది.

## గాంధీజీ ప్రేమసందేశం

### ప్రపంచమంతటా ప్రచారంచేయాలని విజయలక్ష్మి

న్యూఢిల్లీ, జులై 30—

"మహాత్ముడు మనకు ప్రసాదించిన ప్రేమ సందేశాన్ని ప్రపంచమంతటా మనం ప్రచారం చేయాలి స్వాతంత్ర్య జ్యోతులు మనకిట్లు వెదికి పోరాడు అంతటి వెలుగుకు అలవాటుపడి. శాంతి,

(మిగతా 2 వ పేజీలో)

# మద్రాస్ గవర్నర్‌గా మిస్టర్ సి. హెచ్. భాభా నియామకం

## కృష్ణమీనన్

### భద్రతా సంఘంలో భారత ప్రతినిధి

న్యూఢిల్లీ, జులై 30—

ఇండొనీసియా సమస్యపై భద్రతా సంఘం రాత్రి సమావేశంలో చర్చించే సందర్భ భారత ప్రభుత్వ ప్రతినిధిగా శ్రీ వి. కృష్ణమీనన్ వ్యవహరిస్తాడని నేడు వెలువడిన భారత ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

## సర్దార్ బలదేవ్‌సింగ్‌కు బొంబాయి గవర్నర్‌గిరి

### పశ్చిమ బెంగాల్‌కు రాజాజీ

(మన ప్రత్యేక విలేఖరి: ట్రంక్ టెలిఫోన్‌ద్వారా)

న్యూఢిల్లీ, జులై 30—

ఇండియన్ యూనియన్‌లోని వివిధ రాష్ట్రాల గవర్నర్లుగా నియమించమని పండిట్ నెహ్రూ ఈ కిందివారి పేర్లను వైస్రాయికి అందజేసినాడని తాజావార్తలనుబట్టి తెలుస్తున్నది:—

- శ్రీ సి. హెచ్. భాభా—(మద్రాసు)
- శ్రీ సి. రాజగోపాలాచారి—(పశ్చిమ బెంగాల్)
- డాక్టర్ బి. సి. రాయ్—(యు. పి.)
- సర్దార్ బలదేవ్‌సింగ్—(బొంబాయి)
- సర్ చందూలాల్ త్రివేది—(తూర్పు పంజాబ్)
- శ్రీ మంగళదాస్ పాక్వాసా—(సి. పి.)
- శ్రీ కె. ఎన్. కట్జూ—(ఒరిస్సా)
- శ్రీ జయరామ్‌దాస్ దౌలత్‌రామ్—(బీహార్)

## క్రమశిక్షణ ఆవశ్యకత

### పండిట్ నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, జులై 30—

శత్రువుపై పోరాటంలో మనం విజయం [illegible] అంతరంగిక శత్రువులు ఆకవేస్తున్నారు. మన శక్తిసంపదలను వేయడానికి, మనమే సంస్థ తైతే సేవ [illegible] ఆ సంస్థను భగ్నంచేయడానికి ప్రయత్నిస్తారు" అంటూ [illegible] కాంగ్రెసు సేవాదళ సేవానుల [illegible] పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ

రాష్ట్రాలనుంచి వచ్చిన 27 మంది సేవాదళ [illegible] ప్రస్తుతం శిక్షణపొందుతున్నారు. వీరి [illegible] పండిట్‌జీ ఉపన్యసించారు. ఈ [illegible] పండిట్‌జీ ఇంకా ఇలా అన్నారు:

[illegible] మనం [illegible] ఏకపక్షవకత్తు అదంతా మన [illegible]. మన జీవిత విధానంలో ఒక క్రమవిధానంగాని లేనట్టు [illegible] మొదలగువాటి సంగతి వదలి క్రమశిక్షణకుకూడా మనం అలవాటు [illegible].

"వ్యక్తిగత కాంగ్రెస్ వాదులముగా చూచ [illegible] క్రమశిక్షణ లేనేలేదు. అయితే [illegible] మనం చింతించవలసిన అగత్యంలేదు. [illegible] చాలా మంచివి కావచ్చు, [illegible] అవి సకాలంలో జరగకపోతే వాటివల్ల ఎవ్వరికీ ప్రయోజనం వుండబోదు."

[illegible] సకాలంలో సముచిత కార్యాన్ని నిర్వ [illegible] క్రమశిక్షణను కాంగ్రెస్ సేవాదళం అలవరుచుకోవాలని వివరిస్తూ "జాతీయ ప్రభుత్వాన్ని సర్వశక్తి సమన్వితంగా చేయడమే మన [illegible] కర్తవ్యం" అని అంటూ పండిట్ నెహ్రూ ఉపన్యాసం పూర్తిచేశారు.

## నియామకాలపై నిన్నటి చర్చ

### ముగ్గురి పదవీకాలం మూడు నెలల పాటేనా?

(ఆంధ్రప్రభ ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, జులై 30—

నేటి సాయంత్రం నెహ్రూ మంత్రివర్గం జరిపిన ఇష్టాగోష్టి సమాలోచనలలో తలవని తలంపుగా కొన్ని నిర్ణయాలు జరిగాయి. సర్దార్ బలదేవ్ సింగ్, సి. హెచ్. భాభా, సి. రాజగోపాలాచారిగారలు ముగ్గురు తాత్కాలిక ప్రభుత్వంనుంచి వైదొలగి వరుసగా బొంబాయి, మద్రాసు, పశ్చిమ బెంగాల్ గవర్నర్ల పదవులను స్వీకరించాలని ఈ సమావేశంలోనే నిర్ణయించబడింది. అయితే, వీరు మువ్వురూ మూడు నెలలు మాత్రమే గవర్నరు పదవులను నిర్వహిస్తారు. ఈ మూడు రాష్ట్రాలకు గవర్నర్ల ఎన్నికకు ఎక్కువ వ్యవధి లేకపోవడంచేతనే ఇలా నిర్ణయించబడిందని, ఈ మూడు నెలలు వీరు ముగ్గురూ గవర్నర్ల పదవులను నిర్వహించడానికి సమర్థులని భావించడంవల్లనే వీరిని ఎన్నుకొనడం జరిగిందని తెలుస్తున్నది.

కాగా, ఆగస్టు 15 వ తేదీనుంచి ఇండియాలోని తొమ్మిది రాష్ట్రాలలోను ఒక్క బ్రిటిష్ గవర్నరుకూడా అధికారంలో వుండబోడన్న మాట. పాకిస్థాన్‌లో ముగ్గురు బ్రిటిష్‌గవర్నర్లు వుంటారు. ఇండియాలో గవర్నర్-జనరల్ ఒక్కడు మాత్రమే బ్రిటిషర్.

## భారత జాతీయ ప్రభుత్వంలో డాక్టర్ అంబేడ్కర్‌కు, సర్ ఆర్. కె. షణ్ముఖంచెట్టికి స్థానం

### అయిదుగురు పాతవారు; తొమ్మిదిమంది కొత్తవారు

### ఆంధ్రజాతికి తిరిగ అన్యాయమేనా?

(మన ప్రత్యేక విలేఖరి: ట్రంక్ టెలిఫోన్‌ద్వారా)

న్యూఢిల్లీ, జులై 30—

ఇండియన్ డొమినియన్ మంత్రులవిషయమై కడపటి నిర్ణయం ఈ కింది విధంగా చేయబడినట్లు అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది:—

- పండిట్ నెహ్రూ,
- సర్దార్ పటేల్,
- బాబూ రాజేంద్రప్రసాద్,
- మౌలానా ఆజాద్,
- శ్రీ జగ్‌జీవన్‌రామ్,
- డాక్టర్ జాన్ మత్తయ్ (రైల్వేలు);
- శ్రీ ఎన్. వి. గాడ్గిల్ (వాణిజ్యశాఖ);
- డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ (దేశరక్షణశాఖ);
- రాజకుమారి అమృతకౌర్ (ఆరోగ్యశాఖ);
- మిస్టర్ రఫీ అహ్మద్ కిద్వాయ్ (గనులు, విద్యుచ్ఛక్తి, పత్ర్రం);
- డాక్టర్ అంబేద్కర్ (న్యాయశాఖ);
- సర్దార్ బాలదేవ్‌సింగ్ (రహదారులశాఖ);
- సర్ ఆర్. కె. షణ్ముఖంచెట్టియార్ (ఆర్థికశాఖ)
- శ్రీ ఆర్. కె సిధ్వా (పారిశ్రామిక, సివిల్ సరఫరాశాఖలు).

మొదటి అయిదుగురు తమ ప్రస్తుతపు పోర్టుఫోలియోలనే ఇక ముందుకూడా నిర్వహిస్తారు.

## బ్రిటన్‌పై ఈజిప్టు ఫిర్యాదు

### ది నొక్రాషీపాషా వివరణ

న్యూఢిల్లీ, జులై 31—

[illegible] బ్రిటన్ ఆక్రమించుకొని 65 [illegible]. తాను వైదొలగి పోగలనని అనేకసార్లు బ్రిటన్ వాగ్దానాలు చేసింది. [illegible] ఒక్కసారికూడా వాగ్దానాన్ని అది పాటించ [illegible]. మాకు ఓర్పు పూర్తిగా నశించి అని ఈజిప్టు ప్రధాని నొక్రాషీపాషా [illegible] ఉపన్యసిస్తూ అన్నారు.

[illegible] మిత్రరాజ్యసమితి భద్రతా సంఘ [illegible] చేయడానికిగాను గతవారం ఈయన [illegible]. అప్పటినుంచి అమెరికాలో [illegible] చేసిన మొదటి ప్రకటన ఇదే.

[illegible] నొక్రాషీ పాషా ఇంకా ఇలా [illegible]

[illegible] ఈజిప్టులో బ్రిటిష్ సేన [illegible] అంతవరకు బ్రిటన్‌తో స్నేహితుల [illegible] వ్యవహరించలేము.

[illegible] సంఘానికి మేముచేసిన ఫిర్యాదు [illegible], ఈజిప్టునుంచి వెంటనే సేన [illegible] ఉపసంహరించవలసిందిగా బ్రిటన్‌కు హెచ్చరిక చేయబడగలదని నేను విశ్వసిస్తున్నాను."

లండన్, జులై 30—

[illegible]

## జావా యుద్ధంపై భద్రతాసంఘ సభలో చర్చ నేడే

### సత్వరచర్య తీసుకోవలసినదని కోరుతూ ఇండియా, ఆస్ట్రేలియన్ ప్రభుత్వాల ఫిర్యాదు

### పరిస్థితి ప్రపంచశాంతికి భంగకరమని వివరిస్తూ పండిట్ నెహ్రూ లేఖ

### డచ్‌వారికి సైనిక సరఫరాలు నిలిపివేస్తున్నామని బ్రిటన్ ప్రకటన

లేక్‌సక్సెస్, జులై 30—

ప్రపంచ భద్రతాసంఘం రేపు రాత్రి ఏడుగంటలకు (గ్రీన్‌విచ్ కాలమానం ప్రకారం) సమావేశమైనపుడు మొట్టమొదట ఇండొనీసియా సమస్యను గురించే చర్చించగలదని తెలుస్తున్నది. ఎజెండాలో ఈ సమస్యే మొదటి అంశమట.

జావాలో యుద్ధం ప్రారంభమైన పదిరోజులకు పిమ్మట ఇండియా, ఆస్ట్రేలియాలు రెండూ కూడా డచ్-ఇండొనీసియన్ యుద్ధాన్నిగురించి భద్రతా సంఘానికి ఫిర్యాదుచెయ్యగా, బ్రిటిష్‌ప్రభుత్వం దూరప్రాచ్యంలోని నెదర్‌లాండ్స్ ప్రభుత్వాధికారులకు సైనిక సరఫరాలను, ఇతర సదుపాయాలను నిలిపివేయడానికి నిర్ణయించింది.

ప్రపంచ భద్రతా సంఘాధ్యక్షునికి పండిట్ నెహ్రూ ఒక లేఖ పంపుతూ ఇండొనీసియా పరిస్థితి అంతర్జాతీయ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రమాదాన్ని సంఘటిస్తున్నందున ఆ పరిస్థితిని తొలగించడానికై అవసరమైన చర్యలను తీసుకోవలసినదిగా కోరారు.

మిత్రరాజ్యసమితిలోని భారత ప్రతినిధివర్గం భద్రతాసంఘానికి తన ఫిర్యాదు నందజేసిన కొంతసేపటికే ఆస్ట్రేలియన్ ప్రతినిధి కర్నల్ హాగ్సన్ తన ప్రభుత్వంతరఫున ఒక ఫిర్యాదును దాఖలు చేశాడు.

ఇండొనీసియాలో అత్యవసర పరిస్థితి ఏర్పడి వున్నందున ఆస్ట్రేలియన్ ప్రభుత్వం ఫిర్యాదును గురించి చర్చించడంకోసం తక్షణమే భద్రతా సంఘాన్ని సమావేశపరచవలసినదని కర్నల్ హాగ్సన్ భద్రతా సంఘాధ్యక్షుడు డాక్టర్ ఆస్కార్ లాంగ్ (పోలెండ్ ప్రతినిధి)కి విజ్ఞాపన చేశాడు.

సమావేశాన్ని గురించి సభ్యత్వంగల రాజ్యాలకు నోటీసును అందజేసిన సమయంలోనే డచ్-ఇండొనీసియన్ వివాదాన్ని చేర్చిన ఒక తాత్కాలిక ఏజెండానుకూడా సభ్యులకు అందజేయవలసిన ఇతడు కోరాడు.

#### భారత ప్రభుత్వ ప్రకటన

ఇండొనీసియా పరిస్థితిపై భద్రతాసంఘానికి ఇండియా ఫిర్యాదుచేసిన సందర్భంలో న్యూఢిల్లీ నుంచి నేడు వెలువడిన అధికార ప్రకటన ఈ విధంగా తెలుపుతున్నది:

"ఇండొనీసియాలో మిత్రరాజ్య ప్రణాళిక 35 వ సూత్రం ఒకటవ నిబంధన అనువర్తించదగు పరిస్థితి ఏర్పడివున్నదని గుర్తుకుతెస్తూ, ప్రస్తుత పరిస్థితిని తొలగించడానికి మిత్రరాజ్య ప్రణాళికలో సూచించబడిన చర్యలను గైకొనవలసినదిగా భద్రతా సంఘాన్ని కోరుతూ పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ భద్రతా సంఘాధ్యక్షునకు పంపిన ఒక లేఖను ఆయనకు వెంటనే అందజేయవలసినదిగా ఇండియా ప్రభుత్వం న్యూయార్కులోని తన శాశ్వత ప్రతినిధివర్గానికి ఆదేశించింది.

"ఈ విషయం అత్యవసరమైనది కాబట్టి సాధ్యమైనంత త్వరలో ఈ యోచించవలసినదిగా ఇండియా ప్రభుత్వం భద్రతాసంఘాన్ని కోరుతున్నది.

"ఇదేసమయంలో ఇండియా ప్రభుత్వం ఫిర్యాదును గమనించవలసినదిగా భద్రతాసంఘాధ్యక్షునకు ఆదేశించవలసిందని కోరుతూ మిత్రరాజ్య సమితి సెక్రెటరీ జనరల్‌కు ఒక సందేశం అందజేయబడింది."

#### పండిట్ నెహ్రూ లేఖ పాఠం

భద్రతాసంఘాధ్యక్షునకు పండిట్ నెహ్రూ పంపిన లేఖ పాఠం ఇది:

"ఇండొనీసియాలో మిత్రరాజ్య ప్రణాళిక 35 వ సూత్రం ఒకటవ నిబంధన అనువర్తించదగు పరిస్థితి ఏర్పడి వున్నట్లు గమనించవలసిందని ఇండియా ప్రభుత్వం తరఫున భద్రతాసంఘానికి నేను సూచిస్తున్నాను. ఇండొనీసియాలో గత కొలది రోజులలోను డచ్‌వారు ఏ హెచ్చరిక చెయ్యకుండానే ఇండొనీసియన్ ప్రజలపై పెద్ద ఎత్తున సైనికచర్యలు జరుపుతున్నవి.

లింగాడ్జెటీ ఒడంబడిక షరతులను అమలు జరపడంపై రాయబారాలను సాగించడానికి ఇండొనీసియన్ ప్రతినిధులు ఒడంబడికకు ఒప్పుకున్న సమయంలోనే ముందు హెచ్చరిక లేకుండా ఈ ముట్టడులు ప్రారంభించబడినవి.

ఈ పరిస్థితి మిత్రరాజ్య ప్రణాళిక 34 వ సూత్రంలో నిర్వచించబడిన అంతర్జాతీయ శాంతి భద్రతల పరిరక్షణకు విరుద్ధమై ప్రమాదాన్ని సంఘటిస్తున్నది.

"కాగా ప్రస్తుతం ఇండొనీసియాలో ఏర్పడి వున్న పరిస్థితిని తొలగించడానికి మిత్రరాజ్య ప్రణాళిక నిర్దేశిస్తున్న చర్యలను గైకొనవలసినదిగా ఇండియా ప్రభుత్వం భద్రతా సంఘాన్ని కోరుతున్నది."

"ఇది అత్యవసరమైన విషయం కాబట్టి, భద్రతా సంఘం ఈ సమస్యను గురించి సాధ్యమైనంత త్వరలో యోచించగలదనే ఇండియా ప్రభుత్వం యోచిస్తున్నది."

## బ్రిటన్ నిర్ణయం

### కామన్సు సభలో బెవిన్ ప్రకటన

లండన్, జులై 30—

ఇండొనీసియా విషయమై బ్రిటిష్ ప్రభుత్వం చేసిన కొత్తనిర్ణయాన్ని గురించి కామన్సు సభలో బ్రిటిష్ విదేశాంగమంత్రి నేటిరాత్రి ఒక ప్రకటన చేస్తూ, దూరప్రాచ్యంలోని నెదర్లాండ్స్ ప్రభుత్వాధికారులకు సైనిక సరఫరాలు నిలిపివేసే తమ నిర్ణయం సింగపూర్‌నుంచి, దూరప్రాచ్యంలోని ఇతర బ్రిటిష్ ప్రాంతాలనుంచి జరగగల సైనిక సరఫరాలకు, సౌకర్యాలకు కూడా వర్తిస్తుందని అన్నారు. డచ్ సైనికుల శిక్షణకూడా ఇకమీదట జరగబోదన్నారు.

"నెదర్లాండ్స్ ఈస్టిండీస్‌కు పంపదగు యెట్టి యుద్ధసామగ్రి సరఫరాలు బ్రిటన్‌నుంచి రవాణా కాబోవు" అని మిస్టర్ బెవిన్ అన్నారు.

మధ్యవర్తిత్వం చెయ్యవలసినదిగా డచ్ ప్రభుత్వం బ్రిటిష్‌ప్రభుత్వాన్ని కోరలేదన్నారు.

(మిగతా 3 వ పేజీలో)

## భద్రతా సంఘానికి అగ్నిపరీక్ష

### ఆస్ట్రేలియన్ ప్రధాని చీఫ్లీ ప్రకటన

కాన్‌బెరా, జులై 30—

దురాక్రమణ చర్యల నిరోధానికి, అంతర్జాతీయ శాంతి పరిరక్షణకు తన ప్రభుత్వం తొలిసారిగా మిత్రరాజ్య ప్రణాళిక 39 వ సూత్రాన్ని రేపుతున్నదని ఆస్ట్రేలియన్ ప్రధాని మిస్టర్ జోసఫ్ చీఫ్లీ నేడు అన్నారు.

దీనితో జావాలో యుద్ధచర్యలు నిలిచిపోవడమే గాక, ఇట్టి పరిస్థితి ఏర్పడిన సందర్భంలో శీఘ్రంగా నిశితంగా వ్యవహరించగల తన ప్రయోజకత్వాన్ని నిరూపించుకొనడానికి భద్రతా సంఘానికి అవకాశం కలుగుతుందనికూడా మిస్టర్ చీఫ్లీ అన్నారు.

మిస్టర్ చీఫ్లీ ఇంకా ఈ విధంగా అన్నారు:

"వివాదానికి దిగిన ఉభయ పక్షాలకు ముందు రాయబారాలద్వారా పరిష్కారావకాశ వ్యవధానాలు వుండాలని మిత్రరాజ్య ప్రణాళిక 35 వ సూత్రం సూచిస్తుంది. కనుకనే ఆస్ట్రేలియా యుద్ధచర్యలు ప్రారంభమైన పదిరోజులకు పిమ్మట ఈ ధర్యను తీసుకొంటున్నది.

"సామరస్య పరిష్కారంకోసం ఇతర రాజ్యాలతో- ముఖ్యంగా బ్రిటన్, అమెరికాలతో సంప్రతించిన మీదట ఎన్నో తీవ్ర ప్రయత్నాలు జరిగాయి. ఒకవంక జననష్టం సంభవిస్తూ వున్నందున ఈ సందర్భంలో విలంబనచెయ్యడం దానికి అనుచితమని తోచింది.

లింగాడ్జెటీ ఒడంబడిక 17 వ షరతుకు ఉభయపక్షాలు బద్ధులై వర్తించేటట్లు చూడాలని ఆస్ట్రేలియన్ ప్రతినిధి భద్రతాసంఘాన్ని కోరుతాడు.

## ఇండియన్ యూనియన్‌లో చేరడానికి హైదరాబాద్ సంస్థానం నిర్ణయం

### స్టేట్ ముస్లిం సంస్థచే ప్రత్యక్ష ప్రతిఘటన బెదరింపు

### ముఖ్య సమస్యలను చర్చించి, అతి ముఖ్య నిర్ణయాలను చేయనున్నాము గాన, బాధ్యతాయుత ప్రసంగాలు చేయవలదని నైజాం ఫర్మానా

హైదరాబాద్ (దక్కన్), జులై 30—

జులై 25 వ తేదీన సంస్థానాధిపతుల సమావేశం జరగడానికి పూర్వం, సంస్థానాలు ఇండియన్ యూనియన్‌లో చేరడానికి తగు చిత్తు నియమావళిని వైస్రాయి సంస్థానా లన్నిటికీ పంపించాడు. ఈ చిత్తు నిబంధనల ప్రకారం నడచుకోడానికి హైదరాబాద్ సంసిద్ధపడుతున్నదని తెలుస్తున్నది.

హైదరాబాద్ ఇండియన్ యూనియన్‌లో చేరుతుందనీ, కొన్ని షరతులకులోబడి, రహదారులు, విదేశాంగ వ్యవహారాలు, దేశరక్షణ శాఖలను ఇండియన్ యూనియనుకు అప్పగించివేస్తుందనీ కూడా తెలుస్తున్నది.

తుది ఘడియలో కలిగిన ఈ రాజీయ ఏర్పాటును యింతవరకు అధికారపూర్వకంగా ధృవపడలేదు. హైదరాబాద్ ప్రధాని సంస్థానాధిపతుల సమావేశంలో హైదరాబాద్ తరఫున పాల్గొన్న ప్రతినిధివర్గానికి నాయకుడు, చత్తారీ నవాబ్ తిరిగి నిన్న ఢిల్లీ వెళ్ళారు. పైచెప్పిన విషయాలను గురించి ఢిల్లీలో ఆయన రాయబారాలు సాగిస్తారు. వైస్రాయి తన ప్రసంగంలో పుద్ఘాటించిన విషయాలను గురించి, యూనియన్‌లో చేరడానికి సంస్థానాలు చేయతగు ప్రకటనలో పేర్కొనబడిన విషయాలను గురించి నైజాం నవాబుతో సంప్రతించే నిమిత్తం ఆయన యిక్కడకు వచ్చారు.

నిజాం ప్రభుత్వం రాజ్యాంగ సలహాదారు సర్ వాల్టర్ మాంక్టన్ కూడా, అంతకుముందే యిక్కడకువచ్చి, నైజాం నవాబుతో సంప్రతించిన తర్వాత ఢిల్లీ వెళ్ళిపోయారు.

హైదరాబాద్ ప్రతినిధి వర్గంలోని యితర సభ్యులు ఢిల్లీలోనే వున్నారు. వారిలో యిద్దరు సభ్యులు, పైచెప్పిన నియమావళిలోని నిబంధనలను అనుసరించి యింకా రాయబారాలు సాగించడానికి నిమిత్తం చూసారట. తరువాతమాత్రమే నిర్ణయించిన రీతిగానే, రహదారులు విదేశాంగ వ్యవహారాలు, దేశరక్షణ శాఖల విషయంలో కొన్ని షరతులకులోబడి, హైదరాబాద్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరుతుందని తెలుస్తున్నది. చత్తారీ నవాబ్ ద్వారా, ఈ విషయాన్ని వైస్రాయికి విదితపరచారనికూడా తెలుస్తున్నది. అయితే బేరార్ను తిరిగి హైదరాబాద్ సంస్థానంలో చేర్చుకొనే విషయానికి, పైచెప్పిన షరతులకు సంబంధమేమైనా వున్నదో, లేదో తెలియడంలేదు.

ఇందుకు దేవుపట్టడానికి బదులుగా, బేరార్‌ను తమ సంస్థానంలో కలుపుకోడానికి తమకుగల హక్కులను నైజాం ప్రభుత్వం వదలివేసుకొన్నదని కొన్ని పత్రికలలో ప్రకటితమైన వార్తలను నైజాం ప్రభుత్వం ఖండించిందని ఈ సందర్భంలో జ్ఞాపకం చేసుకోవాలి.

#### ఇత్తెహాదుల్ ముస్లిమీన్ బెదరింపులు

ఢిల్లీలో హైదరాబాద్ రాయబారవర్గం సాగిస్తున్న రాజ్యాంగపు మంతనాలు మజ్లీసు దృక్పథంలో సంతృప్తికరమైన ఫలితాలను చేకూర్చనట్లయితే, ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంస్థ ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమాన్ని ప్రారంభించగలదని ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు మిస్టర్ సయ్యద్ కాసిం రజ్వీ, మజ్లీసు కార్యవర్గ సంఘాన్ని సమావేశపరచిన మిస్టర్ యామీన్ జుబేరే ప్రత్యేకంగా చేసిన రెండుప్రకటనలలో నొక్కి వక్కాణించారు.

#### నైజాం ఫర్మానా

నైజాం నవాబ్ ఒక ఫర్మానా జారీ చేస్తూ, రాజకీయ పరిస్థితులనుగురించి బాధ్యతారహితంగా ప్రసంగించవద్దని ప్రజలను హెచ్చరించారు. అతి ముఖ్యమైన విషయాలను పరిశీలించి, సత్వరంగా నిర్ణయించడం జరుగుతున్నదని కూడా నైజాం నవాబ్ ఈ ఫర్మానాలో సూచించారు.

ఢిల్లీలో రాజ్యాంగ మంతనాలు సాగిస్తున్న హైదరాబాద్ రాయబారవర్గం వారి చర్యలను గురించి ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు మిస్టర్ కాసిం రజ్వీ, మరికొందరు జారీచేసిన ప్రకటనలకు పర్యవసానంగా ఈ ఫర్మానా జారీ చేయబడింది. ఈ ఫర్మానాలో యింకా యిలా వున్నది.

"కొన్నికొన్ని రాజకీయ విషయాలను అతి రహస్యంగా వుంచవలసి వుంటుంది. అకాలంగా వాటిని బహిరంగపరచడం కానీ, ప్రజలకు తెలియపరచడం కానీ, అపేక్షణీయంకాదు. అందువల్ల అటువంటి విషయాలలో చాలా జాగ్రత్తగా వుండడం అవసరం.

"ప్రస్తుత రాజకీయ సమస్యలను గురించి, సౌమ్యంగా తమతమ అభిప్రాయాలు ప్రకటించడానికి బదులు, కొంతమంది ప్రజానాయకులు బాధ్యతారహితంగా ప్రసంగాలు చెయ్యడం, పత్రికలలో వ్యాసాలు వ్రాయడం శాంతికి భంగం కలిగేటట్లు ప్రవర్తించడం జరుగుతున్నది.

"ప్రభుత్వోద్యోగులమీద, రాజ్యాంగసలహాదారు మీదఆధారరహితమైన ఆరోపణలు చేయబడినాయి. ప్రభుత్వోద్యోగులపట్ల అనేకమంది ప్రజలలో అవిశ్వాసాన్ని జనింపజేస్తున్నారు. ఈ విషయా లన్నిటినీ పరిశీలించి, అవసరమైన సందర్భంలో తగుచర్య తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వున్నది. యిటువంటి వ్యక్తులు అవలంబిస్తున్న విధానం యెవరికీకూడా లాభించదని, పైగా ప్రస్తుత పరిస్థితులలో హానికరంగా పరిణమించవచ్చుననీ ప్రజలందరినీ హెచ్చరిస్తున్నాము."

అటువంటి చర్యలు, ఢిల్లీలోలాలకు హానికరమని, వాటికి కారకులైనవారే ఆందుకు బాధ్యులు కాగలరనీ కూడా ఈ ఫర్మానాలో వున్నది.

#### పూర్వనిర్ణయానికి విరుద్ధంకాదట

సార్వభౌమాధికారం అంతరించగానే, హైదరాబాద్ స్వతంత్ర సంస్థానంగా వుంటుందని యిదివరలో నైజాం నవాబ్ జారీచేసిన ఫర్మానాకు, హైదరాబాద్ అనుసరిస్తున్న ప్రస్తుత విధానం విరుద్ధంగా లేదని రాజకీయ వర్గాలవారు సూచిస్తున్నారు.

సార్వభౌమాధికారం అంతరించగానే, సంస్థానాలు సర్వస్వతంత్రం కావడం స్వాభావిక పరి

(మిగతా 3 వ పేజీలో)

## ఆంధ్రమహిళ

స్త్రీల సచిత్ర మాస పత్రిక
సంవత్సర చందా ఆయిదు రూపాయలు
ప్రతినెల ఒకటవ తేదీని వెలువడును

ఆగస్టు సంచికలో ఆంధ్ర మహిళా లోకము, దూరసీమల నారీప్రపంచము, స్త్రీల దేశీయ గేయములు, రాజకీయములు, కథలు, ఏకాంకిక, మహిళోద్యమమునకు సంబంధించిన వ్యాసములు కలవు.
ఆంధ్రదేశ మందంతట ఏజంట్లు కావలెను.

**ఆంధ్ర మహిళా సభ**
మైలాపూరు - - - - మద్రాసు 4

కొప్పరపు సుబ్బారావుగారు
రచించిన నాటకం
**తారాశశాంకము**

యీ పై నాటకముయొక్క సర్వహక్కులు మాకు చెందియుండుటవలన యీ నాటకమును యితరులు ఎవరైనా మా అనుమతిలేనిదే ప్రదర్శించినయెడల వారిపై తగుచర్య తీసుకొనబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

యిట్లు,
శ్రీ రాజరాజేశ్వరి నాట్యమండలి,
సత్యనారాయణపురం, బెజవాడ.

అమ్మకం—రాజమండ్రి దానవాయిపేటలోని లేటు వేము రామకృష్ణావధాన్లుగారియొక్క 600 చ॥ గ॥ల స్థలము అందున్న పెంకుటిల్లుసహా అమ్మబడును. వలయువారు వివరములకు వ్రాయించ కోరిక. వేము సుబ్రహ్మణ్యం, కూచిమంచివారి అగ్రహారం, అమలాపురం.

**అమ్మకానికి**

ఇప్పుడే కొత్తవి చేరినవి: ఫోర్డ్, డాడ్జ్ షెవ్రొలెట్ లారీలు, అంబులెన్సు కార్లు, మొబైల్ శాంటీన్లుగా ఉపయోగించడానికి అనువైనవి; షెవ్రొలెట్, ఫోర్డ్, డాడ్జి అన్ సివిలియన్ అండ్ మిలిటరీ సైడ్ లారీ ట్రక్కులు, ఒరిజినల్ స్టీల్, [illegible] బాడీలతో టూల్‌సెట్ సహా. వెంటనే మీకు కావలసినవి ఎంచుకోదలిస్తే ఈ క్రింది విలాసానికి వ్రాయండి: అలీమహమ్మద్ దావుద్, అండర్సన్ స్ట్రీట్, జి. టి. మద్రాసు.

**స్త్రీల ఆరోగ్యం**

[illegible] వైద్యులు [illegible] "రేజ్ [illegible]" మీకు లభిస్తాయి. వాటిని ఉపయోగించి ఆరోగ్యసిద్ధి పొందండి. సీసా వెల రు. 5-8-0.
GERI & CO., Bombay 14.

**200 దేశీయ నాయకుల**
ప్రముఖ స్థానాల మొదలైన ఫోటోలు అద్దపేపరుపైని ముద్రింప చేయబడినవి. 200 ఫోటోలు 16 పేజీలు [illegible] అల్బములో వి. పి. పి. ద్వారా రు. 4/-లు. ఏజంట్లు కావలెను.
[illegible] — రాజమండ్రి.

"Greek Pills" [illegible] రతి విషాదులు చేర్చక, కస్తూరి, [illegible] వీసా రు. 5/- డాక్టర్ ఏ. [illegible], చికాకోలు.


## డొమినియన్ పార్లమెంటు

### ఉభయ సభలలో సభ్యత్వం వుండవచ్చునట

(మన విలేఖరి)

న్యూ ఢిల్లీ, 28—

రాష్ట్రీయ, కేంద్రశాసనసభలు రెండింటిలోను సభ్యత్వం కలిగివుండడానికి ఎట్టి ఆక్షేపణ లేకుండా చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నవని తెలుస్తున్నది.

1935 వ నాటి భారత ప్రభుత్వ చట్టాన్ని సవరించడంలో ఈ నిషేధం రద్దుఅవుతుంది. రాష్ట్రీయ అసెంబ్లీల సభ్యులలో రాజ్యాంగ పరిషత్తు సభ్యులు కూడా కొందరు వున్నారు కనుక, ఆగస్టు 15 వ తేదీ తదనంతరం, రాజ్యాంగ పరిషత్తుసభ డొమినియన్ పార్లమెంటు కాగలదు కనుక ఇలా నిషేధం రద్దు చేయడం అత్యవసరమైందట.

మద్రాసు, జులై 30—

మద్రాసునగర పోలీసుచట్టంలోని 41 వ సెక్షన్ ప్రకారం చెన్నపురిలో ఆగస్టు 31 వ తేదీవరకు అనుమతిలేకుండా ఊరేగింపులుగాని, సభలుగాని జరపరాదని ప్రకటింపబడింది.

1 వ పేజి తరువాయి

అభ్యుదయాలవైపు మనం పురోగమించాలి" అంటూ నేడు ఢిల్లీ మహిళా సంఘం [illegible] ఉపన్యసిస్తూ [illegible] పండిట్ ఉద్ఘాటించింది.

ఈ [illegible] శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇలా అన్నారు:

"[illegible] అభివృద్ధిపొందించడానికి [illegible] ప్రపంచాన్ని [illegible]" అనిపించారా ఈ సందర్భంలో శ్రీమతి [illegible] అన్నారు.


# ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1947 ఆగస్టు 1, శుక్రవారం


## పలుకుబడులు : నుడికారాలు

పలుకుబడులు, నుడికారాలు—ఇవే ఏ భాషకైనా అందచందాలను కూర్చేవి; ఏ భాషకైనా జీవాన్ని పోసేవి.

ఒక జాతి జీవిత పరిసరాలనుంచి, పురాణేతిహాసాలనుంచి, సాంఘిక వ్యవస్థనుంచి, రాజకీయ పరిస్థితులనుంచి, సంస్కృతినుంచి, సాహిత్యం నుంచి, సాంప్రదాయాలనుంచి, పలుకుబడులేమి, నుడికారాలేమి ఉద్భవిస్తూవుంటాయి.

"ఆసేతు హిమాచలం", "కాశీనుంచి రామేశ్వరం దాకా"—ఇట్టివి మన జాతీయ జీవిత పరిసరాలనుంచి ఏర్పడినట్టివి.

"భగీరథయత్నం", "సుగ్రీవాజ్ఞ", "రామబాణం", "నలభీమపాకం"—ఇత్యాది మన పురాణేతిహాసాలనుంచి వచ్చినట్టివి.

"బ్రాహ్మణ వ్యవసాయం", "నియోగి ముష్టి", "వైదీకి చాదస్తం", "వెలమబెట్టు", "కమ్మగుట్టు", "భట్రాజపొగడ్త", "మాలకూడు"—ఇట్టి వెన్నో మన సాంఘిక వ్యవస్థకారణంగా సకారణంగానో అకారణంగానో ప్రచారమైనట్టివి.

ఇక, "మొగలాయి దర్బార్", "నవాబ్‌దర్జా", "తెల్లోడిమాయ" మొదలైనవి ఉత్పన్నం కావడానికి రాజకీయపరిస్థితులు కారణం.

అయితే, ఈ విధంగా ప్రతి ఒక పలుకుబడికీ, ప్రతి నుడికారానికీ వ్యుత్పత్తిని నిర్ణయించలేము. కొన్నికొన్నింటి విషయంలో వాటి అర్థం అందరికీ తెలిసినా, వాటిని అందరు ఉపయోగించినా, వాటి వ్యుత్పత్తి మాత్రం సరిగా తెలియదు. ఉదాహరణకు "కోటలో పాగావెయ్యడం" అనే దానికి వ్యుత్పత్తి యేమిటి?

మరికొన్ని కొన్నింటిసందర్భంలో ఆదిలో అర్థం ఒకటైతే, ప్రస్తుతం మరొకటి కావచ్చు. ఉదాహరణకు, ఈనాడు "రామబాణం" అన్నప్పుడు "తిరుగులేని" దని స్ఫురింపడానికి బదులు "రామబాణం" అనే మల్లుబట్ట జ్ఞప్తికి రావడం కద్దు.

పలుకుబడులను, నుడికారాలను కేవలం వాటిఅర్థాన్ని దృష్టిలో పెట్టుకొనే ఉపయోగిస్తామే గాని, వాటి వ్యుత్పత్తిని పాటించము. వాస్తవానికి వాటిని వాడేటప్పుడు వాటి వ్యుత్పత్తికి మానసికపథంలో లవలేశమైనా స్థానం వుండదుకూడా.

ఉదాహరణకు, "బ్రాహ్మణ వ్యవసాయం" అనినప్పుడు, సామర్థ్యరహితంగా సాగించబడే ఏదైనా వృత్తి, లేదా, వ్యాపారం అని మన స్మృతిపథంలో వుంటుందే గాని, బ్రాహ్మణ సంఘం వుండదు.

సరిగా ఇదేధోరణిలో ఈనెల 16 వ తేదీని "ఆంధ్ర ప్రభ" తన సంపాదకీయంలో భారత సంస్థానాల విషయమై కామన్సుసభలో బ్రిటిష్ ప్రధాని అట్లీ చేసిన ప్రకటనను గురించి ప్రస్తావిస్తూ, అది "కోమటి సాక్ష్యంవలెనున్నది" అని వ్రాసింది. "ఆతుని అందకుండా, పోకను పొందకుండా" అనే ఉద్దేశంతో తప్ప, మరెట్టిది, ఎంత మాత్రం లేకుండా జరిగిన ఈ ప్రయోగం మా వైశ్యసోదరులలో కొందరికి ఆగ్రహకారణం కావడం మాకు ఆశ్చర్యంతోపాటు విచారాన్ని సయితం కలిగిస్తున్నది.

జాతి, మత, కుల, వర్ణ, వర్గ విభేదాలకు అతీతుడై, మానవుడు మానవునిపట్ల మానవునివలె ప్రవర్తించగల మానవీయవ్యవస్థ అవతరించాలనడం మా పరమలక్ష్యం. ఇట్టి విశ్వ మానవసోదరత్వాన్ని ఆశిస్తున్న మేము ఒక కులాన్ని విమర్శించడానికి యత్నించామని కొందరు ఎలా భావించినారని మా ఆశ్చర్యం; ఇలా భావించడానికి అవకాశమిచ్చినాము కాబోలని మా విచారం.

మన పలుకుబడుల, మన నుడికారాల ప్రయోగం కొందరికి బాధాకరంగా పరిణమిస్తే, వాటి ప్రయోగాన్ని విరమించడమే సంభావ్యం కావచ్చు. కాని, ఆనాడు మన జాను తెనుగు కొంత బిగిని, కొంత జిగిని కోలుపోగలదనడం మాత్రం నిర్వివాదం.

ఇంతే కాదు. ఈ కులంవారు, ఆ కులంవారు అని లేకుండా, ఈ మతంవారు, ఆ మతంవారు అని లేకుండా, ఈ వర్గంవారు, ఆ వర్గంవారు అని లేకుండా, మన భారతీయ జాతి న్యూనత ఉద్దేశింపబడనిచోట దాన్ని చూడ్డాన్ని విరమించాలి; ఒకవేళ తనపై నిజంగా ఒక విసురు పడినా దాన్ని హర్షించగల హృదయ పరిపక్వతను అలవరచుకోవాలి.

స్కాచ్‌వారు పిసినిగొట్టువారని, ఐరిష్‌వారు తెలివి తక్కువవారని, అమెరికనులు కోతలరాముళ్ళని, ప్రొఫెసర్లు మతిమరపు కలవారని, జడ్జీలు కునికిపాట్లు పడతారని సకారణంగానో, అకారణంగానో ఒక జనవాక్యం ఏర్పడింది. ఈ జనవాక్యం ప్రాతిపదికగా ఎన్నో ఛలోక్తులు, హాస్యోక్తులు ప్రచారమౌతూ వుంటాయి. వాటినిచూచి వీరు కినుక పడరు సరిగదా, ఆ ఛలోక్తులలో, ఆ హాస్యోక్తులతో కొన్నింటిని తామే స్వయంగా ప్రచారంలోకి తెచ్చినారేమోనని శంకింపవలసి వస్తుంది కూడా. ఇది హృదయ పరిపక్వతతోపాటు, హాస్య చతురత (సెన్స్ ఆఫ్ హ్యూమర్) వున్నప్పుడే సాధ్యపడుతుంది.

ఆంధ్రులను ఒక జాతిగా పరిగణించినప్పుడు వారికి వారిలో హాస్య చతురత తక్కువేమోనని అనిపిస్తుంది.

తాము హాస్యధోరణిలో వ్రాసిన "సత్యరాజా పూర్వదేశయాత్రలు"ను పఠించిన పెక్కుమంది తాము కల్పించిన అడుమళయాళ రాజ్యానికి మార్గం చెప్పమని తమకు లేఖలను వ్రాసినారని శ్రీ వీరేశలింగంపంతులుగారు తమ "ఆత్మకథ"లో పేర్కొన్నారు.

ఏమైనా "కోమటిసాక్ష్యం" అనే ప్రయోగాన్ని మా వైశ్య సోదరులలో కొందరు బాధాకరమైనదిగా పరిగణిస్తే, అట్టివారికి వైశ్యసంఘం పట్ల మాకు నిరసనగాని, విరోధంగాని లేదని, కేవలం ఒక పలుకుబడిగానే దాన్ని మేము వాడినామని మరొకసారి చెప్పగోరుతున్నాము.

## పాకిస్థాన్ ఉద్యోగులకు గృహవసతి సౌకర్యాల కొరత

న్యూ ఢిల్లీ, జులై 28—

పాకిస్థాన్ ప్రభుత్వానికి సంబంధించిన వారిని, న్యూ ఢిల్లీనుంచి కరాచీకి మార్చే కార్యక్రమం ఆగస్టు 1 వ తేదీనుంచి, సెప్టెంబర్ 1 వ తేదీ వరకు కొద్దిగా కుంటుపడుతుందని తెలుస్తున్నది. వివాహితులైన ఉద్యోగులకు-ముఖ్యంగా, నెలకు 60 రూపాయల మొదలు 600 రూపాయల వరకు ఆర్జిస్తున్న ఉద్యోగులకు తగిన గృహవసతి సౌకర్యాలు లభ్యం కానందువల్ల, అందరినీ త్వరితంగా కరాచీకి మార్చడానికి వీలుకావడంలేదు. ఇందుమూలంగా, కరాచీ వచ్చేవారు, [illegible] కుటుంబాలు ఢిల్లీలోనో, [illegible] రావాలని పాకిస్థాన్ ప్రభుత్వం సూచించింది [illegible] కరాచీకి [illegible].

ప్రస్తుతం [illegible] కుటుంబాలతో సహా కరాచీకి [illegible] పాకిస్థాన్ ప్రభుత్వమే [illegible].

# భద్రతా సంఘంలో తిరిగి రష్యాచే వీటో ప్రయోగం

## బాల్కన్ సరిహద్దుల పరిస్థితి పరిశీలన శాశ్వత సంఘస్థాపనకు ప్రాతికూల్యం

### గ్రీస్‌లో శాంతి స్థాపనావకాశాలు ఇక పూజ్యం

లేక్‌సక్సెస్, జులై 30—

బాల్కన్‌రాజ్యాల సరిహద్దులలో పరిస్థితులను పరిశీలిస్తూ వుండడానికి భద్రతాసంఘంలో సభ్యత్వంగల రాజ్యాలు మెజారిటీతో చేసిన నిర్ణయాన్ని సోవియెట్ ప్రతినిధి మిష్యూర్ ఆండ్రీ గ్రోమికో వీటో చేశాడు. భద్రతాసంఘంలో మెజారిటీ నిర్ణయాలపై రష్యా తన వీటో హక్కును ప్రయోగించడానికి ఇది పదకొండవతూరి అట.

తన పొరుగు రాజ్యాలైన యూగోస్లావియా, బల్గేరియా, అల్బేనియాలు గ్రీకు గోరిల్లాలను ప్రోత్సహిస్తున్నవని గ్రీస్‌ప్రభుత్వం ఆరోపణలను చేసిన మీదట అక్కడకు వెళ్ళి పరిస్థితులను విచారించివచ్చిన బాల్కన్ విచారణసంఘం నివేదికపై సుదీర్ఘచర్చలు జరిగినపిమ్మటనే అమెరికా శాశ్వతంగా ఒక సరిహద్దు పరిస్థితుల పరిశీలక సంఘాన్ని నియమించాలని అమెరికా భద్రతా సంఘానికి ప్రతిపాదించింది.

గోరిల్లాలకు యూగోస్లావియా, బల్గేరియా, అల్బేనియాలు సహాయపడుతున్నవనే బాల్కన్ విచారణసంఘం ధ్రువపరిచింది.

రష్యా చర్య బాల్కన్ రాజ్యాలలో తక్షణమే శాంతిని స్థాపించగల ఆశలను, అవకాశాలను కూడా భగ్నంచేస్తున్నదని పరిశీలకులు అంటున్నారు.

అమెరికా ప్రతిపాదనకు తొమ్మిది రాజ్యాలు అనుకూలంగా వోటుచేసినవి. ఒక్క పోలెండ్, రష్యాలు మాత్రమే వ్యతిరేకించినవి.

### 'న్యూయార్క్ టైమ్స్' తీవ్ర విమర్శ

న్యూయార్క్, జులై 30—

"న్యూయార్క్ టైమ్సు" పత్రిక నేటి సంపాదకీయంలో రష్యా వీటో తన ప్రపంచ శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాన్ని సాధించకుండా మిత్రరాజ్యసమితిని వారిస్తున్నదనిచెప్పి, ఇలా అన్నది:

"కొత్త సరిహద్దు కల్లోలాలకు దారిచూపడమే గాక, అవి జరిగితే తన అనుమతితోనే జరగగలవన్నట్టుగా ప్రపంచాన్ని రష్యా హెచ్చరిస్తున్నది."

### స్వతంత్రగ్రీక్ ప్రభుత్వస్థాపన

ఏథెన్స్, జులై 30—

భద్రతాసంఘసభలో రష్యా వీటో ప్రయోగం పర్యవసానంగా గోరిల్లాల అధీనంలోని గ్రీస్ వాయవ్యభాగంలో స్వతంత్ర గ్రీక్ ప్రభుత్వం ఏర్పడవచ్చునని అనుకొంటున్నారు.

ఈ వీటో గ్రీక్ కమ్యూనిస్టులకు, గోరిల్లాలకు ప్రోత్సాహకారణమే కాగలదని గ్రీక్ అధికారవర్గాలవారు సూచిస్తున్నారు.

### భద్రతా సంఘంలో కొత్తరాజ్యాలకు సభ్యత్వం

లేక్‌సక్సెస్, జులై 30—

సభ్యత్వానికి ఐర్లండ్, పోర్చుగల్, ట్రాన్స్‌జోర్డాన్‌లు పెట్టిన దరఖాస్తులను సోవియెట్ ప్రతినిధి అలెగ్జాండర్ కార్సిల్నికోవ్ వ్యతిరేకిస్తూ ఇలా అన్నాడు.

అతి క్లిష్టసమయంలో కూడా ఐర్లెండ్ స్పెయిన్ పట్ల, అక్షరాజ్యాలపట్ల సానుభూతి ప్రకటిస్తూ వచ్చింది.

పోర్చుగల్ శత్రురాజ్యాలకు సాయపడింది.

ట్రాన్స్‌జోర్డాన్ ఎట్టి స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నదో సందేహాస్పదంగా వున్నది. ఇవి నా ఆక్షేపణకు కారణాలు. సభ్యత్వం దరఖాస్తులను పరిశీలించే ఉపసంఘం సంఘసభ శుక్రవారానికి వాయిదాపడింది.

## ఔటర్ మంగోలియాకు రష్యా మద్దతు: మిత్రరాజ్యసమితి సభ్యత్వ నిర్ణయ సంఘసభలో చైనా ప్రతినిధి ఆరోపణ

లేక్‌సక్సెస్, జులై 31—

ఔటర్ మంగోలియా అసత్యాలను సోవియెట్‌రష్యా సమర్థిస్తున్నదని, చైనాకు వ్యతిరేకంగా ద్వితీయ రంగాన్ని ప్రారంభించేందుకుగాను చైనాతోని ఉత్తరరాష్ట్రమైన సింకియాంగ్‌పై మంగోలియన్ రిపబ్లిక్ బుద్ధిపూర్వకంగా దాడులు ప్రారంభించిందని గత రాత్రి చైనా ప్రతినిధి ఆరోపించాడు.

మిత్రరాజ్య సమితి సభ్యత్వ ఉపసంఘ సమావేశంలో చైనా ప్రతినిధి డాక్టర్ షుహ్సీహ్స్ ఉపన్యసిస్తూ వివాదగ్రస్త ప్రాంతంపై చైనా దాడి చేసిందని, సింకియాంగ్‌కు చెందిన ఆ ప్రాంతం మంగోలియాకే సంక్రమించాలని క్రిందటి సమావేశంలో సోవియెట్ రష్యా ప్రతినిధి చేసిన ఆరోపణలను నిశితంగా ఖండించాడు. ఈ సందర్భంలో చైనా ప్రతినిధి ఇలా అన్నాడు:—

"సోవియెట్‌ప్రతినిధి చేసిన ఆరోపణలు కేవలం ఔటర్ మంగోలియా చేస్తున్న అసత్య ప్రకటనలే." తదనంతరం సోవియెట్ ప్రతినిధిని చైనా ప్రతినిధి డాక్టర్ షుహ్సీహ్స్ ఇలా ప్రశ్నించాడు:

"(1) సరిహద్దు ప్రాంతాల తగవులలో వైమానిక దళాలను ప్రయోగించడం ఆచారమా?

"(2) దాదాపు 125 మైళ్లు పొడుపుగల ప్రాంతాన్ని సరిహద్దుగా ఆమోదించవలసివున్నదా?

"(3) పదేపదే విరసన తెలుపుతున్నప్పటికీ, పదేపదే దాడులు జరుగుతూవుంటే, అప్పటికీ వాటిని ఏవో చిన్న సంఘటనలని తేల్చివేయవచ్చునా?

ఈ మూడు ప్రశ్నలు అడిగిన పిమ్మట చైనా ప్రతినిధి ఇంకా ఇలా అన్నాడు:

"చైనా ప్రభుత్వంపై ద్వితీయ రంగం ప్రారంభించి, ఉత్తర చైనా తిరుగుబాటుదార్లకు సహాయం చేయడానికై సింకియాంగ్‌పై ఔటర్ మంగోలియా దాడి ప్రారంభించిందని సోవియెట్ ప్రతినిధి చెప్పివుంటే, దూరప్రాచ్య రాజకీయాలలో ఆయన అందెవేసినచెయ్యి అని నేను ఆమోదించేవాడిని."

## అస్సాంకు ప్రత్యేకంగా విశ్వకళా పరిషత్తు

గౌహతి, జులై 30—

త్వరలోనే అస్సాం రాష్ట్రం తనకు ప్రత్యేకంగా ఒక విశ్వవిద్యాలయాన్ని, హైకోర్టును ఏర్పాటు చేసుకొనగలదని, ఇందు నిమిత్తమై అస్సాం ప్రభుత్వం కృషిచేస్తున్నదని తెలుస్తున్నది.

టోకియో జులై 30

జపాన్‌లో ఇండియా ప్రతినిధిగా కొత్తగా నియమించబడ్డ సర్ బి ఎన్ రామారావు ఆగస్టు 26 వ తేదీని కాన్‌బెరాలో జరిగనున్న సమావేశానికి వెళతాడని తెలుస్తున్నది.

ఆగస్టు 15 వ తేదీని టోకియోలో భారత స్వాతంత్ర్య దినోత్సవం జరిపిన పిదపనే ఈయన ఆస్ట్రేలియాకు బయలుదేరుతాడు.

ప్రస్తుతం పాకిస్థాన్ ఉద్యోగులు నివసిస్తున్న ప్రభుత్వ భవనాలను మరి కొంతకాలం వారి కిందనే వుంచడానికి ఇండియా ప్రభుత్వంతో యేర్పాట్లు జరుగుతున్నాయి.

## రాష్ట్రీయ రాజ్యాంగ స్వరూపం

### అంతిమ నిర్ణయాలకై ప్రవీణుల చర్చలు

న్యూఢిల్లీ, జులై 30—

రాష్ట్రీయ రాజ్యాంగ విధానంలోని ముఖ్య సిద్ధాంతాలను రాజ్యాంగ పరిషత్తు చర్చించి ఆమోదించింది కనుక, వాటి అంతిమ నిర్మాణానికి సంబంధించిన విషయాలను గురించి, రాజ్యాంగ పరిషత్తు సెక్రటేరియట్‌లో ముసాయిదా తయారుచేస్తున్న ప్రవీణుల మధ్య తీవ్రంగా చర్చ జరుగుతున్నట్టు తెలుస్తున్నది.

ఉన్న తొమ్మిది రాష్ట్రాలలోనూ ఎన్నిరాష్ట్రాలలో రెండేసి శాసనసభలు వుండాలి? ఎన్ని రాష్ట్రాలలో ఒక శాసనసభమాత్రమే వుండాలి? అన్న విషయాన్ని గురించి ముఖ్యంగా వీరు ఆలోచిస్తున్నారు.

చిన్న చిన్న రాష్ట్రాలు, (వీటిలో కొన్ని దేశవిభజనవల్ల కొత్తగా సృష్టించబడిన రాష్ట్రాలు) రెండేసి శాసనసభలను నిర్వహించడం అవసరమో, కాదో పరిశీలించి, రాష్ట్రీయ శాసనసభల అంతిమస్వరూపాన్ని నిర్ణయిస్తారని యునైటెడ్‌ప్రెస్ విలేఖరి తెలుపుతున్నారు.

రాష్ట్రీయ రాజ్యాంగ విధానంపై రాజ్యాంగ పరిషత్తులో చర్చ జరుగుతుండగా, శ్రీ కె. సంతానం ప్రతిపాదించిన ఒక సవరణ ఆమోదించబడిందని ఈ సందర్భంలో జ్ఞాపకంచేసుకోవాలి. ఈ సవరణవల్ల ఒకే శాసనసభ కల రాష్ట్రాల గవర్నర్‌లకు లెజిస్లేటివ్ కౌన్సిల్ (రెండవ శాసనసభ) నెంపేర్చే విధులను నిర్వర్తించే అధికారం కలుగుతున్నది.

పైన పేర్కొనబడిన ప్రాథమిక సిద్ధాంతాలను అనుసరించి, పశ్చిమ బెంగాల్‌లో ఒకే శాసనసభ ఏర్పడుతుంది. దీనిలో 91 మంది సభ్యులు వుంటారు. తాత్కాలిక నిర్ణయం ప్రకారం, శాసనసభ నిర్మాణం యిలా వుంటుంది. సాధారణ స్థానాలు—48, ముస్లిములు—18, స్త్రీలు—2 (1 హిందువు, 1 ముస్లిం) భారత క్రైస్తవుడు—1, ఆంగ్లో-ఇండియన్‌లు—4, వాణిజ్యమండలి—7, భూస్వాములు—2, కార్మికులు—7, తేయాకు తోట పాలేలు—1, యూనివర్శిటీ—1.

## కాంగ్రెస్ ప్రచారకుని అరెస్టు

హైదరాబాద్ (దక్కన్) జులై 29—

హైదరాబాద్ సంస్థాన కాంగ్రెస్ ప్రచారకుడు శ్రీ ఎమ్. జనార్ధనరావు బర్దాపుర్‌కార్ ఆదివారం వుదయం అరెస్టు చేయబడినాడు.

# జపాన్‌తో శాంతి సంధి

## సమాలోచనలలో పదకొండు మిత్రరాజ్యాలు పాల్గొనడమే బ్రిటన్ అభిమతమట

### అగ్రరాజ్యపంచకమే శాంతిసంధి సిద్ధం చెయ్యాలన్న రష్యా సూచన వీటో కావచ్చునట

లండన్, జులై 30—

జపాన్ శాంతి ఒడంబడిక పరిష్కారాన్ని గురించి కేవలం అగ్రరాజ్య విదేశాంగ మంత్రులుమట్టుకే గాక, జపాన్ శాంతిపరిష్కారంతో సంబంధంగల 11 రాజ్యాలు పూర్తిగా సమావేశమై చర్చించడానికే బ్రిటన్ సుముఖంగా వున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

దీనినిబట్టి జపాన్ శాంతి ఒడంబడికపై వాషింగ్టన్‌లో అగ్రరాజ్య విదేశాంగ మంత్రులు జరుగు సమావేశానికి వెంటనే సన్నాహాలు జరపవలసినదిగా అక్కడి బ్రిటిష్, ఫ్రెంచి, చైనీస్, సోవియెట్ రాయబారులు, ఒక అమెరికన్ ప్రతినిధి ఆదేశించబడాలంటూ జులై 22 వ తేదీని రష్యా అమెరికాకు చేసిన ప్రతిపాదనకు బ్రిటన్ ఇక సమ్మతించదని అనుకొంటున్నారు.

ఆగస్టు 19 వ తేదీని వాషింగ్టన్‌లో 11 రాజ్యాల సమావేశానికి అమెరికా చేసిన ప్రతిపాదనను తిరస్కరించిన సందర్భంలోనే సోవియెట్ ప్రభుత్వం ఈ ప్రతిపాదన చేసింది.

బ్రిటిష్ అధినివేశ రాజ్యాలు జపాన్ శాంతి సంధి పరిష్కారంలో పాల్గొనడానికి అత్యధికమైన బాధ్యతను వెలిబుచ్చడమే-యూరోపియన్ రాజ్యాల శాంతిఒడంబడికల పరిష్కారానికి అవలంబించబడిన విధానాన్ని అనుసరించరాదని బ్రిటన్ చెప్పడానికి ముఖ్యకారణమట.

ఒక్క యూరోపియన్ శత్రురాజ్యాల ఒడంబడికలను మాత్రమే అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు సిద్ధంచెయ్యాలని పోట్స్‌డం ఒడంబడిక సూచించకపోయినప్పటికీ, విదేశాంగ మంత్రుల సంఘం అందుకే ఏర్పాటైనట్లు బ్రిటన్ భావిస్తున్నది.

ఈ సందర్భంలో బ్రిటన్ వైఖరి కొంతకాలంగా అమెరికన్ విదేశాంగశాఖవారికి సుపరిచితంగా వుంటున్నందున రష్యా సూచించిన అగ్రరాజ్య రాయబారుల సమావేశానికి బ్రిటన్ అంగీకరించకపోవచ్చునని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు విశ్వసిస్తున్నారు.

### ఫ్రాన్సు ఆమోదం

పారిస్, జులై 30—

జపాన్ శాంతి ఒడంబడిక పరిష్కారానికి దోహదమీయగల సమావేశం ఆగస్టు 19 వ తేదీని జరపాలన్న యునైటెడ్ స్టేట్స్ ప్రతిపాదనకు తాను సమ్మతిస్తున్నానని ఫ్రెంచి ప్రభుత్వం అమెరికన్ విదేశాంగ శాఖకు తెలియజేసింది.

### సభవాయిదాకు అమెరికా అంగీకృతి

వాషింగ్టన్, జులై 30—

ముందు అనుకొన్న ప్రకారం 11 రాజ్యాల సమావేశం ఆగస్టు 19 వ తేదీనిగాక మరొకప్పుడు జరపాలన్న సూచనను అమెరికన్ ప్రభుత్వం ఆమోదిస్తున్నదని ఉపవిదేశాంగమంత్రి మిస్టర్ రాబర్ట్‌లోవెట్ నేడు అన్నారు.

సమావేశానికి ఉపయుక్తం కాదగు సమయాన్ని సూచించవలసినదిగా అమెరికా 11 రాజ్యాలను కోరుతున్నదట.

## తాజా వార్తలు

### భద్రతా సంఘంలో నేటి చర్చ

#### కార్యానుసరణ విధానంలోని చిక్కులపైనే

లండన్, జులై 31—

భద్రతా సంఘం నేటి రాత్రి జరిపే సమావేశంలో కార్యానుసరణవిధానంలోగల చిక్కులను గురించే ముఖ్యంగా చర్చిస్తుందని తెలుస్తున్నది.

మిత్రరాజ్య ప్రణాళికనుబట్టి వివాద పడుతున్న ఉభయపక్షాలను సమావేశానికి ఆహ్వానించవలసి వుందనీ, ఇండొనీషియన్ ప్రతినిధిని న్యూయార్క్‌కు గొనిరావడానికి పెక్కు రోజులు పట్టగలదనీ అనుకొంటున్నారట.

### మధ్యవర్తిత్వానికి అమెరికా యత్నం

వాషింగ్టన్, జులై 30—

అమెరికన్ ప్రభుత్వ విదేశాంగ శాఖవారు ఇండొనీసియా వివాదంలో మధ్యవర్తిత్వం నెరపడం సందర్భాన తీసుకోబడదగు చర్యలపై ఇతర రాజ్యాలతో సంప్రదిస్తున్నారని విదేశాంగ ఉపమంత్రి మిస్టర్ రాబర్ట్ లోవెట్ నేటి సాయంకాలం ప్రకటించాడు.

### రిపబ్లిక్‌పట్ల ఫిలిప్పీన్స్ సానుభూతి

మనీలా జులై 30—

తమ స్వాతంత్ర్యానికై పోరాడుతున్న ఇండొనీసియనులపట్ల ఫిలిప్పీన్సుకు సానుభూతి కలదని ఫిలిప్పీన్ అధ్యక్షుడు ప్రెసిడెంట్ మాన్యూల్ రోక్సాస్ నిన్న అన్నాడు. తమ స్వాతంత్ర్యానికై పోరాటం సాగిస్తున్న ఇతర పరతంత్ర రాజ్యాల ప్రజలపట్లకూడా తమకు సానుభూతి కలదని అతడు అన్నాడు.

టెహరాన్, జులై 30—

పోర్ట్‌ఫోలియోలేని పర్షియన్ మంత్రి అలీ అష్‌గర్ హెక్మత్ నిన్నరాత్రి ఎత్తిహా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ ఇండొనేసియాలో సంభవిస్తున్న రక్తపాతాన్ని అగ్రరాజ్యాలు నిలిపివేయగలవని ఆశిస్తున్నా నన్నాడు.

1 వ పేజి తరువాయి

## హైదరాబాద్

జామం. అయినా, సార్వభౌమాధికారం అంతరించినతర్వాత హైదరాబాద్ స్వాతంత్ర్యం ప్రకటించుకొంటుందని నైజాం నవాబ్ జారీచేసిన ఫర్మానా బ్రిటిష్ ఇండియా రాజకీయ నాయకులు చెప్పినంత అతిసంగా లేదు. ఆ ఫర్మానాలో [illegible].

బ్రిటిష్ ఇండియాలోని యితర భాగాలకు, సంస్థానాలకి ఎటువంటి సంబంధాలు, ఎంతవరకువుండాలనే విషయాన్ని, వారి రాజ్యాంగాన్ని అధికారులు స్థిరపడిన తర్వాత తర్కించవలసి వున్నది.

ఏ రాజ్యాంగపరిషత్తులోను చేరకూడదని చేసిన నిర్ణయాన్ని అవసరమైతే మార్చుకోవచ్చు ననే అభిప్రాయంతో నైజాం నవాబ్ చేశాడని అన్వయించబడుతున్నది.

ఇండియన్ యూనియన్‌లో చేరేనిమిత్తం తయారుచేయబడిన చిత్తు నియమావళి ప్రకారం నిర్ణయించడానికి వైస్రాయి కాలపరిమితినిచ్చినందువల్ల, హైదరాబాద్ అతి త్వరితంగా ఈ విషయంలో నిర్ణయం చేయవలసివచ్చింది. ఇతర విషయాలను గురించి సంప్రదింపు వైస్రాయి స్పష్టపరచివున్నందువల్ల, వాటినిదృష్టిలో వుంచుకొని ఈ నిర్ణయం చేయడానికి అవకాశం కలిగింది.

వైస్రాయి సూచించినట్టు [illegible] కూడా, హైదరాబాద్ ఇండియన్ యూనియన్ చేరవలసివచ్చింది. అయితే, ఇది ఇండియన్ యూనియన్‌లో అంతర్భాగంగా చేరినట్టు కాదు. స్వయం నిర్ణయాధికారం గల రాష్ట్రంవలె ఇండియన్ యూనియన్‌లో చేరుతుంది. ఏమైనా, ఈ విషయాలమీద ఊహాగానం చేయవద్దని నైజాం ఒక ఫర్మానా జారీచేశారు.

## ప్రజాస్వామికవాదుల అభీష్టాన్ని నెరవేర్చాలి

### హైదరాబాద్ ప్రభుత్వానికి హిందూమహాసభ నాయకుని హెచ్చరిక

హైదరాబాద్ (దక్కన్), జులై 2—

హిందువులకు, ప్రాణ, మాన, విత్త రక్ష కలిగించాలని కానీ, హిందువుల విశ్వాసాన్ని చూరగొనాలనికాని, హైదరాబాద్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆపేక్షిస్తున్నట్టయితే, అది వెంటనే ఇండియన్ యూనియన్‌లో చేరి, అనంతరం, ప్రజాస్వామికవాదుల కోర్కె ప్రకారం సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని స్థాపించాలి," అని సంస్థాన హిందూ మహాసభ సమాచార ప్రచార సంఘం అధ్యక్షుడు శ్రీ వి. రామచంద్రరావు ఒక ప్రకటన చేశారు.

ఆయన యింకా యిలా అన్నారు:

"ప్రస్తుతంవున్న శాసనసభ్యలను వెంటనే రద్దుపరచి క్రొత్త ఎన్నికలు జరపాలి. ప్రభుత్వోద్యోగాలలో, ముఖ్యంగా పోలీసు మిలిటరీ వుద్యోగాలలో ఎక్కువమంది హిందువులను నియమించడానికి ప్రభుత్వం వెంటనే ప్రత్యేక చర్యలు కోవాలి. ఈ సందర్భంలో సంస్థానంలోని కీయసంస్థలతో సంప్రదించాలి.

"ఇటీవల వరంగల్‌లో జరిగిన మతకలహాలవల్లనేమి, దానికి పర్యవసానంగా హిందువులు యితరస్థలాలకు తరలిపోవడంవల్ల నేమి, సంస్థానంలో వేలకొద్ది ముస్లిములు, పఠానులు ప్రవేశిస్తున్నందువల్ల నేమి, హిందువుల బలాన్ని తగ్గించడానికి క్రమపద్ధతులప్రకారం ప్రయత్నాలు జరుగుతున్నవని తోస్తున్నది.

"హిందువుల హక్కులకొరకు సంయుక్తంగా పోరాడే నిమిత్తం హిందూమహాసభ ఆగస్టు మొదటివారంలో ఒక సమావేశాన్ని యేర్పాటు చేయదలచింది. సంస్థానమంతటా బహిరంగసభలు జరపాలి. ఇతరులు యెవరైనను అల్లరి చేయడానికి ప్రయత్నిస్తే, హిందువులు తనంతో పారిపోకుండా, ధైర్యంగా ఎదురు పూనుకోవాలి.

దక్కన్‌లో సర్వ స్వతంత్రమైన ముస్లింరాజ్యాన్ని స్థాపించడమే, ఇత్తెహాదుల్ ముసల్మీన్ సంస్థ ఆశయం. శాసనసభలలో ముస్లిములకుముఖ్యమైన స్థానాలు యివ్వబడినాయి ప్రస్తుతం చర్యలవల్ల, పరిపాలనాధికారం తమకే చెందుతుందని ముస్లిములు బహిరంగంగా చాటుతున్నారు. సర్ మీర్జా ఇస్మాయిల్ రాజీనామాకు తోడ్పడిన పరిస్థితులే దీనికి నిదర్శనం.

"బహిరంగసభలు జరపడానికి, ఊరేగింపులు [illegible] ముస్లిములకు అవకాశమున్నది కాని, తమ అభిప్రాయాలను వ్యక్తపరచడానికిహిందువులకు స్వేచ్ఛలేదు."

మద్రాసు, జులై 29—

జులై 29 వ తేదీనాటికి అయిదు వారంలో 21,300 టన్నుల ధాన్యసేకరణ జరిగిందనీ, అంతకు ముందువారంలో 15,765 టన్నులు ధాన్యసేకరణ జరిగిందని ప్రకటింపబడింది. దీన్నిబట్టి ధాన్యసేకరణ ఇదముందుకూడా అధికంగానే జరుగుతుందని, అదికూడా గాక బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంవల్లనే అధిక ధాన్య సేకరణ జరిగిందని తెలుస్తున్నది.

# హాలెండ్‌కు ఇండియా ఆక్షేపణ

## భారతీయ విమానాన్ని జోగ్జకార్తాలో డచ్చి విమానాలు కూల్చివేసిన సందర్భంలో

### విమాన నష్టానికీ, భారతీయుని ప్రాణ నష్టానికీ తగు పరిహారం కూడా కోరగలదట

న్యూఢిల్లీ, జులై 30—

జోగ్జకార్తా విమానాశ్రయంలో దిగనున్న భారతీయ విమానాన్ని డచ్ వైమానికులు కూలవేసిన సందర్భంలో నెదర్‌లాండ్స్ ప్రభుత్వానికి ఆక్షేపణ అందజేయడాన్ని గురించి భారత ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తున్నదని అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా తెలుపుతున్నది.

భారతీయ విమానాన్ని కూల్చివేసినందుకు, ఒక భారతీయుని ప్రాణం తీసినందుకు తగిన పరిహారం ఇవ్వవలసినదిగా డచ్చి ప్రభుత్వానికి భారత ప్రభుత్వం ప్రతిపాదించవచ్చునని అనుకుంటున్నారట.

హెచ్చరిక ప్రాయంగా డచ్చి విమానం వరసను కొన్ని కాల్పులు మాత్రమే సాగించిందనీ, ఆ కాల్పుల ఫలితంగా ఒక చెట్టుకు డీకొని ఆ విమానం కూలిపోయిందనీ బటేవియాలో నేడు వెలువడిన డచ్ ప్రకటన తెలియజేస్తున్నది.

కూల్చివేయబడిన విమానం సింగపూర్‌నుంచి మందుల సరఫరాలనే గొనిపోతున్నదనీ డచ్ వైమానికులు ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యంగా ప్రవర్తించారనీ [illegible] ప్రభుత్వం తన వివాదాన్ని తెలుపగలదని ఈ ప్రకటన సూచిస్తున్నది.

ఆ విమానం సింగపూర్‌నుంచి జోగ్జకార్తాకు మందులనే గొనిపోతున్నట్లు ముందుగా తెలియజేసి వున్నట్లయితే నెదర్‌లాండ్స్ ప్రభుత్వాధికారులు అది సురక్షితంగా చేరడానికి ఏర్పాట్లు చేసివుండేవారట.

డచ్ వైమానికులు తన విమానంలో మాగ్వోపై బాంబులు వేయడానికి పోతూ, చెట్లమీదుగా ఎగురుతూ తప్పించుకపోతున్న ఒక రిపబ్లికన్ విమానంపై కాల్పులు సాగించగా అది చెట్టుకు డీకొని కూలిపోయిందని, అది రెండు ఇంజన్లుగల డావ్ టేవ్ విమానంలా కనిపిస్తుందనీ అన్నట్లు ఈ ప్రకటన తెలుపుతున్నది.

### మలయాలోని భారత ప్రతినిధి దర్యాప్తు

సింగపూర్, జులై 30—

జోగ్జకార్తాలో ఏ పరిస్థితిలో భారతీయ విమానం కూలిపోయిందో పూర్తిగా దర్యాప్తుచేయబడుతుందని మలయాలోని భారతప్రభుత్వ ప్రతినిధి మిస్టర్ ఎస్. కె. చెట్టూర్ నేడు ప్రకటించారు.

ఈ సందర్భంలో తాను తీసుకోదగు కొత్త చర్యలవిషయమై తన ప్రభుత్వంతో సంప్రతిస్తున్నాననికూడా ఆయన అన్నారు.

### షారియర్ సానుతాపం

న్యూఢిల్లీ, జులై 30—

మాజీ ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ షారియర్ నేడు ఈవిధంగా ఒక ప్రకటన చేశారు:

"ఇండొనీసియనులకు ఆత్యవసరమైన మందుల సరఫరాలను గొనిపోతున్న భారతీయ విమానం జోగ్జకార్తా విమానాశ్రయంలో కూల్చివేయబడిన వార్త నాకు అధిక సంతాపాన్ని కలిగించింది. మరణించినవారి బంధువులకు నా హృదయపూర్వకమైన సానుభూతిని తెలుపగోరుచున్నాను. ఈ ప్రమాదంలో ఇండొనీసియాతో మైత్రిగల బ్రిటన్, ఇండియా, ఆస్ట్రేలియాల పౌరులు నష్టపడడం నాకు అమిత దుఃఖాన్ని కలిగిస్తున్నది. డచ్చివారు మానవ కారుణ్యాన్ని, అంతర్జాతీయ ధర్మాన్ని లక్ష్యపెట్టకుండా ఇండొనీసియనులపై సాగిస్తున్న ఇంపీరియలిస్టు యుద్ధానికి ఈ విధంగా మీరు తమ ప్రాణాలను బలియివ్వవలసి వచ్చింది."

### రాజలాంఛనాలతో అంత్యక్రియలు

బటేవియా, జులై 30—

"ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ అమీర్ షరీఫుద్దీన్ సమక్షంలో విమాన ప్రమాదం ఫలితంగా మరణించినవారికి రాజలాంఛన పూర్వకంగా నేటి మధ్యాహ్నం అంత్యక్రియలు జరుపబడుతవని జోగ్జకార్తా రేడియో ప్రకటించింది.

### కూలిన విమానం ఒరిస్సా ప్రభుత్వానిది

న్యూఢిల్లీ, జులై 30—

జోగ్జకార్తాలో కూల్చివేయబడిన భారతీయ విమానం ఒరిస్సా ప్రభుత్వానికి చెందినదని, సింగపూర్‌నుంచి జావాకు మందుల సరఫరాలు పంపడానికి మలయా ప్రభుత్వమే పూనుకొన్నదని యునైటెడ్ ప్రెస్ తెలుపుతున్నది.

### కరాచి రేవు కార్మికుల తిరస్కృతి

డచ్చి నౌకనుంచి సరకు దించడంపట్ల

కరాచీ, జులై 30—

కరాచీ రేవు కార్మికులు కరాచీ హార్బరులో ఆగే డచ్చి ఓడలనుంచి సరకు దించరాదనీ, చేర్చరాదనీ జరపరాదన్న నిర్ణయానికి అనుగుణంగా నేడు రేవులో ఆగిన "మేకీకార్క్" అనే ఒక డచ్చినౌకనుంచి సరకును ఒడ్డుకు చేర్చడానికి నిరాకరించారు.

# కేంద్ర ప్రభుత్వంచే సరాసరిగా పాలించబడుతున్న ప్రాంతాల భవితవ్యం: తగు సూచనలకై ఉపసంఘ నియామకం

న్యూఢిల్లీ, జులై 30—

శ్రీ దేశబంధుగుప్త ప్రతిపాదనను అనుసరించి చీఫ్ కమీషనర్‌ద్వారా కేంద్రప్రభుత్వం పరిపాలించే ప్రాంతాలలోగాని పరిపాలనా విధానంలో రాజ్యాంగ రీత్యాగానీ, ఇతర విధాలగానీ, ఏయే మార్పులు చేయడం అవసరమో సిఫారసు చేసేనిమిత్తం ఏడుగురు సభ్యులతో ఒక వుపసంఘాన్ని నియమించడానికి రాజ్యాంగపరిషత్తు సమావేశం నేడు నిర్ణయించింది.

కేంద్రప్రభుత్వ పరిపాలనక్రింద వుండే ప్రాంతాలకు చెందిన సభ్యులు అనేకమంది ఈ చర్చలో పాల్గొన్నారు. శ్రీ దేశబంధు గుప్త యిలా అన్నారు.

"చీఫ్ కమీషనర్ ద్వారా, కేంద్రప్రభుత్వం క్రింద వున్న ప్రాంతాలను, నిర్లక్ష్యంచేయడంకాని, వాటి విషయంలో విలంబన చేయడంకాని యుక్తమైనమాత్రం తగదు. ఈ ప్రాంతాల పరిపాలన ఇంతకుముందుకూడా, గతంలోవలెనే సాగాలని పరిషత్తు అపేక్షించడం లేదని నా విశ్వాసం. ఈ ప్రాంతాలలో ప్రస్తుత పరిపాలనా పద్ధతులను తొలగించివేసి వాటిస్థానే ప్రజాస్వామిక విధానమును ప్రవేశపెట్టడానికి నూతన రాజ్యాంగంలో అవసరమైన నిబంధనలు వుండాలి. స్వాతంత్ర్య సమరంలో ఈ ప్రాంతాలు తమబాధ్యతలను నిర్వర్తించాయి. తప్పకుండా వాటికి స్వయంపరిపాలనాధికారం యివ్వవలసియున్నది.

చీఫ్ కమీషనర్‌క్రిందవున్న ప్రాంతాలు నిర్లక్ష్యం చేయబడినాయన్న ఢిల్లీనగరంలో తగినన్ని ఆస్పత్రులు లేకపోవడమే యిందుకు నిదర్శనమని శ్రీ ఆర్. కె. సిధ్వా చెప్పారు.

పరిషత్తు నియమించబోయే వుపసంఘంలో చీఫ్ కమీషనర్ పరిపాలనక్రిందవున్న ప్రాంతాల ప్రతినిధులనుకూడా చేర్చుకోవాలని శ్రీ పొనాచా (కూర్గ్) అభ్యర్థించారు.

శ్రీ ముకుంద్ బిహారీలాల్ భార్గవ (అజ్మీర్-మార్వార్) యిలా అన్నారు.

"రాజ్యాంగపరిషత్తు నియమించే వుపసంఘం, ఈ సమస్యను సంబంధించిన అన్ని విషయాలను పరిశీలించాలి. ఈ ప్రాంతాలలోని ప్రజలస్వయం పరిపాలనాధికారం పొందుటకు తగు [illegible] పరిశీలించాలి. ఈ ప్రాంతాల ప్రజల ప్రతినిధుల అభిప్రాయాలు తీసుకోకుండా, వుపసంఘం ఎటువంటి సిఫార్సులు చేయకూడదు. పూర్తిగా ప్రజాస్వామిక పద్ధతులుగల రాజ్యాంగాన్నే ఉపసంఘం ఈ ప్రాంతాలకు సిఫార్సుచేయగలదని నా విశ్వాసం."

[illegible] కమీషనర్ ప్రాంతాలలోని [illegible] పరిపాలనాధికారం [illegible] దాస్ [illegible] అన్నారు.

ఈ ప్రాంతాలలోని ప్రజలు ఆశయాలు [illegible]

శ్రీ ఠాకూర్‌దాస్ భార్గవ [illegible] ప్రకటిస్తూ, తూర్పు పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలను కలిపి, ఢిల్లీని పెద్దరాష్ట్రంగా మార్చడానికి [illegible] వుద్యమాన్ని పరిషత్తు గమనించాలని చెప్పారు.

శ్రీ జయపాల్‌సింగ్ యిలాఅన్నారు.

"మినహాయించబడిన ప్రాంతాలలోని కొండజాతులవారి విషయమై ఇదివరకే రెండు సంఘాలు పరిశీలిస్తున్నాయి. ఈ సంఘాల ప్రతినిధులనుకూడ ఇప్పుడుకొత్తగా నియమించబోయేసంఘంలో చేర్చుకోవలసివున్నది. చీఫ్ కమీషనర్ ప్రాంతాలలోని కొన్నిభాగాలలో, అసలు కొండజాతులవారిదే సమస్య."

కాజామీద చర్చను ప్రారంభిస్తూ శ్రీ జయపాల్ సింగ్ యిలా అన్నారు.

"ఇటీవల, అస్సాంలోని నాగా కొండప్రాంతాలలో శోచనీయమైన పరిస్థితులు యేర్పడినాయి. ఈ విషయాలను పత్రికలలో ప్రకటించారుకూడా. ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్యం ప్రకటించుకోడానికి నాగాలు తలపోస్తున్నట్లు తాత్కాలిక ప్రభుత్వ సభ్యులకు రాజ్యాంగపరిషత్తు అధ్యక్షునికి టెలిగ్రాంద్వారా విదితపరచారని నాకు తెలిసింది. నాకుకూడా చాలా టెలిగ్రాములు వచ్చాయి. ఒకదానికంటె ఒకటి మించిపోతున్నది. బ్రిటిష్‌వారు వైదొలగిన తర్వాత, కొండప్రదేశమంతా కొండజాతులవారికే చెందుతుందని కొంతమంది దుష్ప్రచారంచేసి వారిని తప్పుదోవ పట్టించారు. ఇదే అసలు పరిస్థితి.

"బ్రిటిష్‌వారు వైదొలగిన తర్వాత, సార్వభౌమాధికారం అంతరించి సంస్థానాలన్నీ సర్వస్వతంత్ర మయ్యేటట్లుగానే, వారుకూడా సర్వస్వతంత్రులు కావచ్చునని కొంతమంది దురభిప్రాయాలు కలిగించారు.

"నాగా కొండప్రాంతాలు మొదటినుంచి భారతదేశంలో అంతర్భాగంగావున్నవి. కాని, ఇండియన్ కాంగ్రెస్ యేర్పడిన వెంటనే ఈ ప్రాంతాలన్నిటిమీద నాగాలకే సర్వాధికారాలు సంక్రమిస్తాయని వారికి నమ్మకం కలిగించారు.

"ఇటీవల కొంతమంది నాగానాయకులు ఢిల్లీ వచ్చి, తాత్కాలిక ప్రభుత్వ సభ్యులను కొంతమందిని కలిసినారు. వారితో సంభాషించినప్పుడు, వారికి యదార్థాన్ని తెలియపరచడానికి ప్రయత్నించాము. అయినా వారిమనస్సులో ఈ విషయాన్ని వివరించాలని నా అభిప్రాయం.

"ఇండియన్ యూనియన్‌లో చేరమని రాజ్యాంగపరిషత్తు చేసిన ప్రతిపాదనను నాగాలు నిరాకరించారని నాకు చేరిన వివరి టెలిగ్రామువల్ల తెలుస్తున్నది అంటు పరిషత్తు ప్రతిపాదనను చేయవలసిన అవసరంలేదు. నాగా కొండప్రాంతాలు మొదటినుంచి ఇండియాలో అంతర్భాగాలుగానే వున్నాయి. ఇకముందు కూడా అదేవిధంగా వుంటవి."

# "ఇకమీదట మీరు మీ కాళ్లపైనే నిలవాలి"

## ఇండియన్ యూనియన్‌లోని ముస్లిములు కొత్త పరిస్థితులకు అనుగుణంగా సంచరించాలని మిస్టర్ జిన్నా హితోపదేశం

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, జులై 30—

వాస్తవికతను ఆయన గుర్తించి వుండవచ్చు; లేదా కేవలం ఒక రాజకీయపు ఎత్తుగానే భావించి వుండవచ్చు; ఏమైనాగాని, రాజ్యాంగపరిషత్తు, కార్యక్రమంతో సంపూర్ణంగా సహకరించవలసిందని, హిందూస్థాన్‌లోని చట్ట నిబంధనలను తు. చ. తప్పకుండా పాటించుతూ, విశ్వసనీయులైన పౌరులుగా వ్యవహరించవలసిందని హెచ్చరిస్తూ, రహస్యంగా జరిగిన భారత రాజ్యాంగపరిషత్తులోని ముస్లింలీగ్ సభ్యుల సమావేశంలో మిస్టర్ జిన్నా ఉపన్యసించినాడని అతి విశ్వసనీయమైన అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

తానుకూడా హిందూస్థాన్ పౌరుడనేనని, ఇక ముందుకూడా హిందూస్థాన్‌లోనే వుండ గలనని వివరిస్తూ, సేవకుడుగా తాను పాకిస్థాన్‌కు వెళ్తున్నానుగాని పౌరునిగా కాదనికూడా ఈ సందర్భంలో మిస్టర్ జిన్నా ఉద్ఘాటించినాడట.

మతానికి సంబంధించిన సమావేశాలలోను పార్టీ సమావేశాలలోను ముస్లింలీగ్ పతాకాన్ని వాడుకొనవచ్చునని, ఇతర సందర్భాలలో మాత్రం భారతజాతీయ పతాకాన్ని ఉపయోగించవలసిందని లార్డ్ మౌంట్‌బాటెన్ తనను కోరినట్టుగాకూడా ఆయన అన్నాడట.

ముస్లింలీగ్ కౌన్సిల్ ఇందుకు భిన్నంగా నిర్ణయించేవరకు తానే అఖిలభారత ముస్లింలీగ్ అధ్యక్ష పదవిని నిర్వహిస్తూ వుండగలననికూడా ఆయన అన్నాడని, ముస్లింలీగ్ సభ్యులందరు కలతచెంది, తమకు పాకిస్థాన్ ప్రభుత్వం చేయగల సహాయాన్నిగురించి అనేక ప్రశ్నలు వేసినారనికూడా తెలుస్తున్నది.

ఈ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, పాకిస్థాన్ ప్రభుత్వంనుంచి పీస మెత్తయినా సహాయాన్ని ఆశించవలదని, స్వశక్తిపైనే విశ్వాసంతో కొత్త పరిస్థితులకు అనువుగా వ్యవహరించవలసిందని వారికి మిస్టర్ జిన్నా ఖచ్చితంగా చెప్పినాడట.

ఇంకొక ప్రశ్నకు సమాధానమిస్తూ హిందుస్థాన్‌లో హిందీయే జాతీయభాషగా నిర్ణయించబడిన పిమ్మట, లోగడ విదేశీయభాషయైన ఇంగ్లీషును అభ్యసించినట్టుగానే, హిందీనికూడా తప్పకుండా అభ్యసించవలసిందనికూడా అన్నాడని తెలుస్తున్నది.

అకస్మాత్తుగా చిర సహచరులను తాను వదలివేయలేనని వివరిస్తూ, హిందూస్థాన్‌లో ముస్లిములు అవలంబించగల విధానంపైనే పాకిస్థాన్ శ్రేయస్సు ఆధారపడి వుండగలదని మిస్టర్ జిన్నా హెచ్చరించినాడట.

హిందువులు మెజారిటీగానున్న రాష్ట్రాలలోని ముస్లిములు, పాకిస్థాన్ సంస్థాపనకు కృషిచేసినట్లుగానే ఇకనుంచి పాకిస్థాన్ శ్రేయస్సుకు భంగకరం కాగల ఏపనినీ చేయకుండా వుండాలనికూడా హెచ్చరించాడట.

మిస్టర్ జిన్నా హితబోధ— ఇండియాలోని ముస్లింలీగ్ నాయకులకు మిస్టర్ జిన్నా వీడ్కోలు సందేశం— లీగ్ నాయకులలో తీవ్రమైన అసంతృప్తిని కలిగించిందని, "పాకిస్థాన్ కొరకై ఇంతకాలంనుంచి తాముచేసిన కృషి సమంజసమేనా" అనే అనుమానం ప్రతివారిలోనూ మొలకెత్తిందనికూడా తెలుస్తున్నది.

1వ పేజీ తరువాయి

# ఇండొనీసియా సమస్య

ఇప్పటికి తాము మధ్యవర్తిత్వం నెరపడానికి సిద్ధంగానే వున్నామన్నారు.

మిత్రరాజ్యసమితికి ఫిర్యాదుచేసే బాధ్యత ఇండియా, ఆస్ట్రేలియాలకే ఎందుకు వదిలిపెట్టాలన్న విమర్శకు మిస్టర్ బెవిన్ సమాధాన మిస్తూ ఫిర్యాదుచెయ్యడానికి ఇండియా, ఆస్ట్రేలియాలకు సర్వవిధాల హక్కు కలదని, మధ్యవర్తిత్వం నెరపడం అదేసమయంలో మిత్రరాజ్యసమితికి ఫిర్యాదు చెయ్యడం తనకు కష్టమని మిస్టర్ బెవిన్ అన్నాడు.

ఇండొనీసియన్ బలాలకు, మందుల సరఫరా జరగాలన్న బ్రిటిష్ ప్రభుత్వానికి సూత్రప్రాయంగా డచ్చి ప్రభుత్వం తన ఆమోదాన్ని తెలిపింది. ఈ సందర్భంలో ఇండొనీసియాలోని డచ్చి బలాలకు నెదర్‌లాండ్స్ ప్రభుత్వం అవసరమైన ఆదేశాలందజేసింది.

### భద్రతాసంఘసభలో ఇండియాకు స్థానం

లేక్‌సక్సెస్, జులై 30—

భద్రతాసంఘానికి ఇండియాచేసిన ఫిర్యాదు ఏ పరిస్థితిలో పరిగణించబడుతుందో అది నేటిరాత్రి స్పష్టంకాలేదనీ, భారత ప్రతినిధివర్గం ఢిల్లీలోని ప్రభుత్వాధికారులతోను, ఆస్ట్రేలియన్ ప్రతినిధులతోను సంప్రదిస్తున్నదనీ తెలుస్తున్నది.

ఏమైనా ఇండియా తన ఫిర్యాదును తుదికంట కొనసాగించగలదనీ, దీనివల్ల భద్రతాసంఘంలో వోటువేసే హక్కు లేకుండా ఇండియాకు స్థానం లభించగలదనీ వ్యక్తమౌతున్నది.

### ఆస్ట్రేలియా చర్యపై హాలెండ్ విభ్రాంతి

హేగ్, జులై 30—

ఆస్ట్రేలియా నిర్ణయంపట్ల డచ్చి విదేశాంగ కార్యాలయ ప్రతినిధి విభ్రాంతినీ, విషాదాన్ని వెలిబుచ్చాడు.

ఒకరాజ్యం మరొక రాజ్యంపై ఆక్రమ చర్యలను జరిపేపక్షంలో వర్తించగల మిత్రరాజ్య ప్రణాళిక ఏడవ అధ్యాయం 39 వ నిబంధన ఆధారంగా ఫిర్యాదుచెయ్యడాన్నిగురించి చర్చిస్తూ "రిపబ్లిక్ సర్వస్వతంత్రరాజ్యంకాదన్న మాటను ఆస్ట్రేలియన్ ప్రభుత్వం విస్మరించినట్లున్న" దని ఇతడు అన్నాడు.

"ఇండొనీసియన్ రిపబ్లిక్‌పై డచ్‌వారు సైనికబలం ప్రయోగించడాని పాకిస్థాన్ ప్రభుత్వం నిరసిస్తున్నది. ఇండొ[illegible] ప్రజలపట్ల పాకిస్థాన్ ప్రభుత్వం పంపు సానుభూతిని తెలుపుతున్నది.

1945 లో జరిగిన విమాన ఒడంబడికనుబట్టి డచ్చి మిలిటరీ విమానాలు ఇండియాలోని కొన్ని కేంద్రాలలో దిగడానికి అనుమతించబడింది.

### ఇండియా ప్రభుత్వానికి పాకిస్థాన్ మద్దతు

లియాకత్ ఆలీఖాన్ ప్రకటన

న్యూఢిల్లీ, జులై 30—

డచ్-ఇండొనీసియన్ వివాదం విషయంలో పాకిస్థాన్ ప్రభుత్వపు సంపూర్ణ సహకారం [illegible] వున్నదని తాత్కాలిక పాకిస్థాన్ ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి తెలియజేసింది.

తాత్కాలిక పాకిస్థాన్ ప్రభుత్వంలో విదేశ వ్యవహార శాఖానాయకుడుగా వున్న మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ నేడు ఒక ప్రకటన చేస్తూ ఇలా అన్నాడు.

### డచ్చి రాయబారి ప్రగల్భం

వాషింగ్టన్, జులై 30—

ఇండియా, ఆస్ట్రేలియాలు రెండూ హాలెండ్‌పై భద్రతాసంఘానికి ఫిర్యాదు చెయ్యడంద్వారా ఇండియా, ఆస్ట్రేలియాలు రెండూ మిత్రరాజ్య ప్రణాళికను అతిక్రమిస్తున్నవని వాషింగ్టన్‌లోని డచ్ రాయబారి వాన్ క్లైఫెన్స్ అన్నాడు.

## మధ్యవర్తిత్వానికి ఇప్పటికీ అవకాశం కలదా?

కామన్స్ సభలో బెవిన్ సమాధానాల అంతర్యం

లండన్, జులై 31—

కామన్స్‌సభలో ఇండొనీసియా పరిస్థితిపై ప్రకటనచేసిన సందర్భాన సభ్యుల ప్రశ్నలకు బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ ఇచ్చిన సమాధానాలనుబట్టి యుద్ధవిరమణకై మిత్రరాజ్యసమితికి ఫిర్యాదు చేయడంకంటె మధ్యవర్తి పరిష్కారమే మేలని బ్రిటిష్ ప్రభుత్వం భావిస్తున్నట్లు వ్యక్తమౌతున్నదని రాయటర్ విలేఖరి తెలుపుతున్నాడు.

బ్రిటిష్‌ప్రభుత్వం ఇంకా అమెరికాతో సంప్రదిస్తున్నదని మిస్టర్ బెవిన్ వెల్లడించడంవల్ల యుద్ధసమాప్తికై బ్రిటన్, అమెరికాలు సంయుక్తంగా డచ్చి ప్రభుత్వాన్ని ఇప్పటికీ ఒత్తిడిపెట్టదలచేవున్నావా అని సందేహించడానికి అవకాశం కలుగుతున్నది.

భద్రతాసంఘంలో చర్చ ద్వారాకంటె మధ్యవర్తిత్వంద్వారా సత్వరయుద్ధసమాప్తి జరగవచ్చుననే మిస్టర్ బెవిన్ విశ్వసిస్తున్నట్లు కనిపిస్తుంది.

భద్రతాసంఘానికి ఫిర్యాదు చెయ్యడంలో తనకు ఆక్షేపణ ఏమీ లేదని నెదర్‌లాండ్స్ ప్రభుత్వం అనడంవల్ల అంతర్జాతీయ న్యాయశాస్త్రరీత్యా తనవాదన సహేతుకమనే భావిస్తున్నట్లు కనిపిస్తుంది.

ఒకనిర్ణయాన్ని ప్రకటించే లోపుగా ఉభయపక్షాలను కూడా పోరాటం విరమించవలసినదిగా ఆదేశించడానికి భద్రతాసంఘానికి అధికారం వుంది.

అయితే భద్రతాసంఘానికి అప్పుడే ఫిర్యాదు మధ్యవర్తిత్వం సాంకేతికంగా సంభవం కాగలదా అనే ప్రశ్న ఉదయిస్తున్నది. కలదనే బెవిన్ సమాధానం సూచిస్తున్నది.

## బ్రిటన్‌లో రాజకీయపక్షాల ఆక్షేపణ

డచ్చి దురాక్రమణపై

లండన్, జులై 31—

ఇండొనీసియా రిపబ్లిక్‌పై [illegible] డచ్చివారు సాగిస్తున్న [illegible] బ్రిటన్‌లోని [illegible] రాజకీయపక్షాల [illegible] ఒక తీర్మానాన్ని ఆమోదించింది. [illegible] మంది ప్రజలు హాజరైనారు.

ఇండొనీసియన్ మంత్రివర్గంలోని సభ్యుడు మిస్టర్ మహమ్మదాలీ ప్రసంగిస్తూ, డచ్చివారికి బ్రిటన్ ఆయుధాల నిచ్చివుండనట్లయితే ఒక్క డచ్చి పురుగైనా లేకుండా ఇండొనీసియనులు నెల రోజులలో నాశనం చేసివుండేవారన్నాడు.

అధ్యక్షుడు మిస్టర్ ప్రాట్స్ [illegible] 1945 లో బ్రిటిష్‌వారు జోక్యం కలిగించుకోవడమే బ్రిటన్ ప్రతిష్ఠకు కళంకమనీ, ఈయుద్ధం ఇంకాకొనసాగడానికి బ్రిటిష్‌ప్రభుత్వం అనుమతిస్తే ఇదే మూడవ ప్రపంచ మహాసంగ్రామానికి అంకురార్పణగా పరిణమించగలదనీ అన్నాడు.

బ్రిటన్‌లోని వివిధ రాజకీయోద్యమాల ప్రతినిధులు ఇండొనీసియనుల వాదాన్ని సమర్థించారు.

### కరాచీ మునిసిపాలిటీ తీర్మానం

కరాచీ, జులై 30—

కరాచీ మునిసిపల్ కార్పొరేషన్ నిన్న సమావేశమై ఇండొనీసియాలో డచ్చిప్రభుత్వం సాగిస్తున్న దురాక్రమణచర్యలను ఖండిస్తూ డచ్చి ప్రభుత్వంపై ఆర్థికంగా ఆంక్షలను ప్రకటించవలసినదిగా సింధుప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

కరాచీలోని డచ్చిపౌరులకు ఎట్టి సదుపాయాలను చెయ్యవలదనికూడా కార్పొరేషన్ ప్రధానోద్యోగికి ఆదేశించింది.

## భద్రతాసంఘంలో ఇండొనీసియా చర్చ వాయిదా పడగలదా?

ఇండొనీసియా ప్రతినిధి రావడానికి విలంబన జరగగలదట

లండన్, జులై 31—

రేపు (శుక్రవారం ఉదయం 7 గంటలకు) మిత్రరాజ్యసమితి భద్రతాసంఘం సమావేశమైనప్పుడు అది చర్చించవలసిన ఎజెండాలో తొలి అంశంగా ఇండొనీసియా సమస్య చేర్చబడిందని గత రాత్రి లేక్‌సక్సెస్‌నుంచి వార్త వచ్చింది.

ఇండొనీసియా సమస్య ప్రాముఖ్యతను బట్టి తక్షణమే ఈ సమస్యను చర్చించవలసిందిగా ఆస్ట్రేలియన్ ప్రతినిధి కోరినాడనికూడా తెలుస్తున్నది.

అయితే ఇండొనీసియన్ సమస్యను చర్చించడంలో నియమావళిప్రకారం కొన్ని ఇబ్బందులు కలవని నేడు రాజకీయ వేత్తలు అంటున్నారు.

మిత్రరాజ్యసమితి ప్రణాళిక ప్రకారం ఏయే పక్షాల మధ్య వివాదంవచ్చిందో, ఆ పక్షాలు రెండూ చర్చ జరిగేటప్పుడు హాజరు కావలసిన అవసరం వుంది. కాగా, ఇండొనీసియన్ ప్రతినిధిని న్యూయార్కు చేర్చడానికి చాలారోజులు పట్టవచ్చునని రాజకీయవేత్తలు అంటున్నారు.

ఇండొనీసియా సమస్యపై ఇండియా చేసిన ఫిర్యాదు సంగతి ఇంకా స్పష్టంగా తేలలేదు. భారత ప్రతినిధివర్గం అటు ఆస్ట్రేలియన్ ప్రతినిధివర్గంతోను, ఇటు బ్రిటిష్ ప్రభుత్వంతోను సమాలోచనలు సాగిస్తున్నదని తెలుస్తున్నది. ఏమైనా తన ఫిర్యాదును ఇండియా ఉపసంహరించుకొనబోదనికూడా తెలుస్తున్నది. అందుచేత ఈ సమస్యపై భద్రతాసంఘంలో చర్చ జరిపేటప్పుడు భారతదేశానికి సభ్యత్వమైతే వుంటుంది గాని ఓటు మాత్రం వుండదు.

అమెరికాలోని డచ్చి రాయబారి డాక్టర్ వాన్ క్లీఫెన్స్ ముచ్చటిస్తూ భద్రతాసంఘానికి ఇండొనీసియన్ సమస్యను ప్రతిపాదించడంలో ఆస్ట్రేలియా ఇండియాలు రెండూ మిత్రరాజ్యసమితి ప్రణాళికను దుర్వినియోగంచేస్తున్నవని అన్నాడు.

రెండు స్వతంత్రరాజ్యాల మధ్య జరుగుతున్న వివాదం కాదని, కాగా ఇండొనీసియా సమస్యను భద్రతాసంఘానికి ప్రతిపాదించడానికే వీలులేదనికూడా డాక్టర్ వాన్ క్లీఫెన్స్ అన్నాడు.

నిన్న న్యూయార్కులో జరిగిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, ఆస్ట్రేలియా ఇండియాలను ప్రతిఘటించడానికి కావలసినంత ధర్మమైన వాదం డచ్చి ప్రభుత్వానికి కలదనికూడా డాక్టర్ వాన్ క్లీఫెన్స్ అన్నాడు.

ఆస్ట్రేలియా చేసిన వివాదాన్ని గురించి ముచ్చటిస్తూ డచ్చి రాయబారి ఇలా అన్నాడు:—

"1942 లో ఆస్ట్రేలియా ఎలాంటి విషమ పరిస్థితులలో పడిందో, ఇప్పటికీ ఆ భయమే ఆస్ట్రేలియాను పీడిస్తున్నది. కాగా తనకు రక్షణ వుండాలనే ఆస్ట్రేలియా అభిప్రాయం కాని, ఇతరుల తరం అది [illegible] తప్పదు."

### అమెరికా, బ్రిటన్‌ల రాయబారాలు నిష్ఫలమట

బ్రిటన్‌గాని, అమెరికాగాని మధ్యవర్తిత్వం వహించి రాయబారాలు సాగించినా దానివల్ల ప్రయోజనం వుండబోదని కూడా డాక్టర్ వాన్‌క్లీఫెన్స్ అన్నాడు.

## మందులు సరఫరా కావడానికి డచ్చి అనుమతి

రాత్రి బటేవియానుంచి నెదర్లాండ్స్ ఈస్ట్ ఇండీస్ ప్రభుత్వం బ్రాడ్‌కాస్టుచేస్తూ మలయానుంచి ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రభుత్వానికి మందులు సరఫరా కావడానికి తన కేమీ ఆక్షేపణ లేదని వివరించింది. తనకు కావలసిన సరఫరాల విషయం రేడియోద్వారా ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రభుత్వం చెప్పవచ్చునని కూడా బ్రాడ్‌కాస్టులో వివరించబడింది.

సొరబాయా, మదూరాలలోని డచ్చిసేనలు సమీప జలసంధిని దాటి మదురాదీవిని ఆక్రమించుకొనేందుకు ప్రయత్నిస్తున్నవని అతి విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలిసింది. అయితే ఈవార్త ఇంకా ధృవపడలేదు.

జావా పశ్చిమ తీరంలో ప్రధానమైన [illegible] ఆక్రమించుకొన్న పిదప [illegible] సమీపించిన [illegible] డచ్చివారి [illegible] లో చిక్కుకొని [illegible] అభిజ్ఞవర్గాలవారు అంటు[illegible]న్నారు. [illegible] రేవుపై డచ్చి యుద్ధనౌకలు దాడి ప్రారంభించిన సందర్భంలో ఒక డచ్చి విమానం పడగొట్టబడిందని గతరాత్రి రిపబ్లికన్ ప్రభుత్వం ప్రకటించింది.

సెంట్రల్ జావాలో ఇంకా డచ్చిసేనలను రిపబ్లికన్ సేనలు ప్రతిఘటిస్తూనే వున్నట్టు కూడా ఈ ప్రకటనలో వుంది.

అమెరికా ఉపవిదేశాంగ మంత్రి ఒక ప్రకటన చేస్తూ ఇండొనీసియా సమస్యను పరిష్కరించడానికై మధ్యవర్తిత్వాన్ని నెరపడానికి ఏది సమయమో ఆ విషయమై ఇతర ప్రభుత్వాలతో అమెరికా విదేశాంగ శాఖ ప్రయత్నిస్తున్నదని అన్నాడు.

# అన్నాం మాజీ చక్రవర్తి ప్రధానిగా వియత్‌నామ్ ప్రభుత్వ పునర్నిర్మాణం

సైగాన్, జులై 30—

పునర్నిర్మించబడిన వియత్‌నమీస్ ప్రభుత్వానికి అన్నాం మాజీ చక్రవర్తి నోయెన్ విన్ థూవీ ప్రధానిగా నియమించబడ్డాడని నేడు ప్రకటించబడింది. మాజీ చక్రవర్తికి సుప్రీం కౌన్సెల్లర్ హోదా యివ్వబడింది.

ఫ్రాన్సు, ఇండో-చైనీస్ రిపబ్లిక్‌కు తాత్కాలిక జాతీయ ప్రభుత్వమనే పేరున ఒక ప్రభుత్వాన్ని యేర్పాటు చేయదల్చుకొన్నదని పదిరోజుల క్రిందనే సైగాన్‌లోని అభిజ్ఞ రాజకీయ వర్గాలలో తెలియవచ్చింది.

ఫ్రెంచి హైకమీషనర్ ఎమ్. ఎమీల్ బొల్లార్ట్ పారిస్‌నుంచి తిరిగి రాగానే అతడు, డాక్టర్ హోచీమిన్‌కు వ్యతిరేకంగా కొత్తగా స్థాపించబడిన వియత్‌నామ్ జాతీయ యూనియన్ ప్రతినిధులతో ఒక ప్రభుత్వాన్ని స్థాపించగలడని దానికి అన్నాం మాజీచక్రవర్తి ప్రధానిగా నియమించబడ గలడని ఆ వర్గాలవారు తెలియజేశారు.

అన్నాం మాజీ చక్రవర్తి వయస్సు 38 సంవత్సరాలు. ఇతడు బాల్యంలో రాజుగా వుండడంకంటె సామాన్య పౌరుడుగానే వుండదల్చుకున్నానని ప్రకటిస్తూ 1945 లో తన చక్రవర్తిత్వాన్ని వదలుకొన్నాడు. అప్పటినుంచి ఇతడు హాంగ్‌కాంగ్‌లో నివసిస్తున్నాడు.

నేడు వియత్‌నామ్ రేడియో ద్వారా వియత్‌నామ్ అధ్యక్షుడు డాక్టర్ హోచీమిన్ ఇలా ఒక ప్రకటన చేశాడు.

"అన్నాం మాజీ చక్రవర్తి బావోడై మన [illegible] ఆప్తమిత్రుడే. వియత్‌నామ్ ప్రజాయుద్యమానికి ఆయనలో పరిపూర్ణవిశ్వాసం వున్నది.

వియత్‌నామ్ ప్రభుత్వం, నేను కూడా ఆయన ఎప్పుడు తిరిగివచ్చి మనతో చేరి ఇంతకాలం విడిచిపెట్టిన రాజ్యవ్యవహార నిర్వహణభారం మళ్లీ ఎప్పుడు స్వీకరిస్తాడా అని ఆతురతతో ఎదురు చూస్తున్నాము."

ఇటీవల అన్నాం మాజీచక్రవర్తి బావోడై ఒక ఇంటర్వ్యూలో, "ఈ జాతీయోద్యమం మన ప్రజలందరకు ప్రాతినిధ్యం వహించేదే అయి, అక్కడకు రావడంవల్ల నేను వారి కేవిధంగానైనా సహాయపడగలిగేమాట వుంటే నేను సంతోషపూర్వకంగా తిరిగి వస్తా"నని తెలియజేశాడు.

## నేతాజీపై కేసుల ఉపసంహరణ

కలకత్తా, జులై 29—

ఇదివరలో నేతాజీ సుభాస్‌చంద్రబోసుపై మోపబడ్డ కేసులన్నిటిని బెంగాల్ ప్రభుత్వం ఉపసంహరించుకున్నట్టు తెలిసింది.

ఆయన బహిరంగసభలో చేసిన ఒక ప్రసంగానికి "ఫార్వర్డ్ బ్లాక్" పత్రికలో వ్రాసిన ఒక వ్యాసానికి ఆయనపై కేసుపెట్టబడింది. 1941 వ సంవత్సరంలో ఆయన అంతర్ధానమైనారు. అంతట బెంగాల్ ప్రభుత్వం ఆయన ఆస్తిని స్వాధీనం చేసుకున్నది.

బెంగాల్ ప్రభుత్వంవారు బోసు మరణించి వుంటారని విశ్వసిస్తూ కేసులను ఉపసంహరించుకున్నారు.

నిన్న ఈ కేసు విచారణకు రాగా, ఆ రోజులలో అధికారంలోవున్న ప్రభుత్వం ఈ కేసులనుపెట్టిందని, ప్రస్తుతం రాజకీయ పరిస్థితులు మారిపోవడంవల్ల ఇంకా ఈ కేసులను విచారించడం లాభం లేదని బెంగాల్ ప్రభుత్వం భావిస్తున్నదని, కాగా, ఉపసంహరించుకొనడానికి అవకాశ మివ్వవలసిందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ అర్థించాడు. అంతట మేజిస్ట్రేటు అనుమతినిచ్చారు.

## పచ్చిఎరువు విత్తనాల ఉత్పత్తిదారులకు సదుపాయం

బస్తాకు రు. 6-8-0 చొప్పున బోనస్

మద్రాసు, జులై 30—

మద్రాసు ప్రభుత్వంవారు పచ్చిఎరువుగా వుపయోగించే మొక్కల విత్తనాల వుత్పత్తిచేసేవారికి ప్రస్తుతం యిస్తున్న బోనస్‌ను మూడురెట్లుపైగా హెచ్చించడానికి నిశ్చయించుకున్నారు. చెన్నరాజధానిలో అధికాహారోత్పత్తి కార్యక్రమం సందర్భంలో మద్రాసు ప్రభుత్వం ఈవిధంగా నిశ్చయించింది.

ఇప్పటివరకు పచ్చిఎరువు విత్తనాలబస్తా (162 పౌనుల బరువు) ఒకటికి ప్రభుత్వంవారు రు. 2 చొప్పున బోనస్ యిస్తున్నారు.

వ్యవసాయశాఖ డైరెక్టర్ సూచనపై మద్రాసు ప్రభుత్వంవారు ఇక 162 పౌనుల పచ్చిఎరువు విత్తనాలబస్తా ఒకటికి రు. 6-8-0 చొప్పున బోనస్ ఇవ్వడానికి నిశ్చయించుకున్నారు.

ఈ నిర్ణయంఫలితంగా వచ్చేసంవత్సరం చెన్నరాజధానిలో పంటలు పుష్కలంగా వుండవచ్చునని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

నాగపూర్, జులై 28—

అఖిలభారత విద్యార్థి సమాఖ్య కార్యవర్గం ఈక్రింది తంతి వార్తను పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు పంపింది:

"ఇండొనీసియా పోరాటాన్ని ధైర్యంగా బలపరుస్తున్నందుకు మేము మిమ్మల్ని అభినందిస్తున్నాము. డచ్చి నిరంకుశులపైన తీసుకొనే ఏ చర్యనైనా మేము పూర్తిగా బలపరుస్తాము."

# రైలు ప్రయాణీకులపై ఘోర హింసాకాండ

టాన్‌గ్రా స్టేషన్‌వద్ద జరిగిన దురంతాల వివరాలు

లాహోర్, జులై 30—

టాన్‌గ్రా రైలుస్టేషన్‌వద్ద నిన్న సాయుధ దుండగీండ్రు ప్రయాణీకులపై జరిపిన ఘోరదాడిగురించి నేడుకొన్ని వివరాలు తెలియవస్తున్నవి. మరణించిన ప్రయాణీకులు సరుగురని, గాయపడ్డవారు చాలామందివున్నారని ఈ రోజు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఈ ఘోరదురాగతం వివరాలివి:

హోషియార్‌పూర్ వెళ్ళే 194 డౌన్ ప్యాసింజర్ టాన్‌గ్రా స్టేషన్‌కు సాయంత్రం 5.45 గంటలకు చేరుకొన్నది. ప్లాట్‌ఫారం మీద ఒక ముఠాగా తయారైవున్న 20 మంది గూండాలు ప్రయాణీకులను ముట్టడించి వారిపై మొట్టమొదట రివాల్వర్లతోను, రైఫుల్సుతోను కాల్పులుచేసి, ఆ తర్వాత ఇతర ఆయుధాలతో ఆక్రమదాడిని సాగించారు. రైలు వచ్చేసమయానికి గూండాలు వరసనుంచి కత్తులుకటారి, రివాల్వర్లతోటి, రైఫుల్సుతోటి సాయుధులై సంసిద్ధంగా వున్నారట.

గూండాలకాల్పులు దుష్ఫలితంగా అక్కడికక్కడ ముగ్గురు మరణించారు. వారుగాకవారు రివాల్వర్ కాల్పులవల్ల గాయపడ్డారు. అప్పటికీ, గూండాల పెదురొడ్డనడానికి సాహసించబోగా ఆయనకు బలమైన కత్తిగాయాలు తగిలాయి. ప్రాణరక్షణార్థం ఆయన స్టేషన్‌మాస్టర్ వసతిగృహానికి పారిపోయాడు.

రైలు కదులుతూ వుండగాకూడా ముఠాలోనివారు కొందిమంది, [illegible] పేల్చడం, దాడి జంగా కత్తితో పొడవడం సాగించారు.

స్టేషన్ల మధ్య శవాలు విసరివేయబడి వుండడం వల్ల గూండాల ఘోరకృత్యాలకు చాలామంది గాయపడి వుంటారని భావించబడుతున్నది.

## "నేటి బాలకులే భావి భారతజాతి నాయకులు"

విద్యాశాఖామంత్రి ఉద్ఘాటన

మద్రాసు, జులై 31—

"కళాశాలలు జాతీయవీరుల సృష్టికి మూలకేంద్రాలు. ప్రతిపదాది వేలకువేలు దేశసేవకులను తయారుచేయవలసిన బాధ్యత ఉపాధ్యాయులమీద వున్నది." అని విద్యాశాఖామంత్రి అవినాశిలింగం చెట్టియార్‌గారు సైదాపేటలోని టీచర్స్ కాలేజీ యూనియన్ ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహిస్తూ చేసిన ఉపన్యాసంలో చెప్పారు. ఆయన తన ఉపన్యాసంలో ఇంకా ఇలా అన్నారు.

"మనకు స్వాతంత్ర్యం వచ్చిందని స్వార్థబాలకు ప్రయత్నం చేయకూడదు. "దేశసేవ చేద్దాం, జాతీయ పురోభివృద్ధికి తోడ్పడుదాం" అనే దృక్పథాన్ని ప్రతివారు అలవరచుకోవాలి. మన బాలురే మన జాతికి మూలధనం. నేటి బాలకులే భావి భారత జాతికి నాయకులు కాగలరు. ఈ ఉద్దేశ్యంతోనే మద్రాసు ప్రభుత్వంవారు విద్యావిధానంలో మార్పు చేయాలని ప్రయత్నిస్తున్నారు. విద్యావిధానంలో మార్పులు చేస్తూ ప్రభుత్వంవారు ప్రవేశపెట్టే ప్రణాళికలు దిగ్విజయంగా అమలుజరగాలంటే ఉపాధ్యాయుల సహాయం అత్యవసరంగా కావాలి.

"భాషావిషయంలో కొన్ని కష్టాలు వున్నమాట నిజమే. ప్రాంతీయ భాషలు అభివృద్ధి కావాలి. అయితే హిందీ, ఇంగ్లీషు భాషలు అభ్యసించాలంటేనే కొన్ని కష్టాలు కలుగుతున్నవి. అయితే ఉపాధ్యాయులు గనుక దీక్షతో పనిచేస్తే ఏకష్టమూ వుండదు. ప్రతి అడ్డంకి తొలగిపోతుంది."

## బొంబాయి ప్రభుత్వోద్యోగుల సమ్మె

గాంధీజీ మధ్యవర్తిత్వం వహిస్తే ఆపుచేయబడగలదని

అశోక్ మెహతా వివరణ

బొంబాయి, జులై 28—

మధ్యవర్తిత్వం వహించడానికి మహాత్మాగాంధీ అంగీకరించేపక్షంలో, బొంబాయి ప్రభుత్వోద్యోగులు తలపెట్టిన సమ్మె ఆపు చేయబడగలదని సమాఖ్య అధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా నేడు ఒక ప్రకటన చేశారు.

తమ జీతాలను హెచ్చుచేయని కారణంగా నిరసన చిహ్నంగా ఆగస్టు 6న సమ్మె చేయాలని బొంబాయి ప్రభుత్వోద్యోగులు తలపెట్టారు.

శ్రీ అశోక్‌మెహతా ఒక ప్రకటనలో యిలా అన్నారు:

"జులై 26న ప్రార్థన సమావేశ సందర్భంలో మహాత్మాజీ మా సమ్మె ఆపుచేసి సాహసకృత్యమని చెప్పినట్టుగా నాకు తెలిసింది.

ఈ విమర్శ నాకు చాలా బాధాకరంగావుంది. ఈ సమ్మె గురించి గాంధీజీకి లేనిపోనివన్నీ చెప్పినట్టు తలుస్తాను. కేంద్ర వేతన సంఘ నిర్ణయాలను బొంబాయి ప్రభుత్వం అప్పుడే అమలులో పెట్టినట్లు గాంధీజీకి తెలుపబడ్డది. కాని ఇది సత్యదూరం.

"ప్రభుత్వ పరిపాలనా విధానం అభివృద్ధిపరచే విషయంలో మంత్రులతో ప్రభుత్వోద్యోగులు సహకరించడానికి అవకాశంవుండే "విట్లే కౌన్సిల్స్"ను స్థాపించమని మా సమాఖ్య ఎన్నో నెలలక్రితమే ప్రభుత్వాన్ని కోరింది. కాని మాకు ఆ అవకాశమే ఇప్పటివరకు ప్రభుత్వం కలుగజేయలేదు."

## పండుగలకు ప్రత్యేకంగా బట్టల రేషన్

మద్రాసు, జులై 30—

మద్రాసు నగరంలోనూ, ఇతర గ్రామాలలోనూ [illegible] గుడ్డల రేషనింగు ప్రవేశపెట్టబడింది గనుక ఇకముందు పండుగలకు ప్రత్యేకంగా ఏ మతంవారికి మిల్లుగుడ్డల రేషన్ ఇవ్వరని ప్రభుత్వంవారి ప్రకటనవల్ల తెలుస్తున్నది.

# యూనియన్‌లో ఏదో ఒక విధంగా అన్ని సంస్థానాలు చేరడం తథ్యమని ఢిల్లీ అభిజ్ఞవర్గాల ఊహలు

న్యూఢిల్లీ, జులై 30—

ఇటీవల (జులై 25 వ తేదీన) న్యూఢిల్లీలో జరిగిన సంస్థానాల ప్రతినిధుల సమావేశంలో వైస్రాయి లార్డ్ మౌంట్‌బాటెన్ యిచ్చిన ఉపన్యాసంవల్ల, ఆ సమావేశానంతరం సంస్థానాల ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన చెప్పిన సమాధానాలవల్ల ఇండియన్ యూనియన్‌తో సంస్థానాలన్నీ తగు ఒడంబడికలు చేసుకొనడం తథ్యమని రాజకీయవర్గాలవారు విశ్వసిస్తున్నారు.

ఇండియన్ యూనియన్‌లో సంస్థానాలు చేరడానికి తయారుచేయబడిన చిత్తు నియమావళిని, యథాతథ ఒడంబడికలను, ఇందుకు సంబంధించిన తదితర విషయాలను చర్చించడానికై క్రిందటివారంలో సంస్థానాధిపతులు, మంత్రులు కలసి నియమించిన రెండు ఉపసంఘాలు సమాలోచనలు జరిపిన పిదప నివేదికలను సమర్పించినవని కూడా తెలుస్తున్నది.

ఏదో స్వల్పసవరణలు తప్ప ఈ నివేదికలో ఎవ్వరూ తగినంత మార్పులేమీ జరగనేలేదని తెలుస్తున్నది.

ఇండియన్ యూనియన్‌కు అధికారమివ్వబడనిశాఖలలో ఆ సంస్థానం సరిహద్దులలోపున్న సర్వస్వతంత్రాధికారం ఆ సంస్థానాధిపతిదేనని వివరించగల మరొక క్లాజు కొత్తగా చిత్తునియమావళిలో చేర్చబడిందట.

యథాతథ ఒడంబడికలలో ప్రతిపాదించబడిన స్వల్ప వివరాలలో సంస్థానానికి ఇండియన్ యూనియన్‌కు మధ్యగాని, సంస్థానానికి, యూనియన్ రాష్ట్రానికి మధ్యగాని ఏదైనా వివాదంపొడచూపగల వతుంలో, ఆవివాదాన్ని ఇండియన్ ఆర్బిట్రేషన్ యాక్టుప్రకారం మధ్యవర్తి పరిష్కారానికి ప్రతిపాదించడానికి అవకాశమివ్వగల ఒక కొత్తక్లాజు చేర్చబడవలెనని వివరించబడిందట.

ఈ విధంగా సంస్థానాధిపతులచేత నియమించబడిన ఉపసంఘాలు తయారుచేసిన నివేదికలు భారత ప్రభుత్వం స్వదేశ సంస్థానాల శాఖకు పంపబడినవని తెలుస్తున్నది.

చిత్తు నియమావళిపై సంతకం చేయడానికేమి, ఫెడరేషన్‌లో చేరడానికేమి నిరాకరించి, ముమ్ముందు రాయబారాలు ప్రారంభించి, డొమినియన్ ప్రభుత్వంతో ఒడంబడికలు చేసుకొనగలమని తెలియజేసిన సంస్థానాల ప్రతినిధులకు అష్టాగోష్ఠి సమాలోచనలలోనే ముందు చిత్తు నియమావళిపై సంతకం చేసి తీరాలని (అనగా దేశరక్షణ, విదేశాంగ వ్యవహారాలు, రహదారుల శాఖలలో యూనియన్ ప్రభుత్వానికి అధికారాలివ్వాలని) స్వదేశ సంస్థానాల శాఖామంత్రి సర్దార్ పటేల్ ఖండితంగా చెప్పినాడని తెలుస్తున్నది. ముఖ్యమైన ఈ మూడు శాఖలలోను యూనియన్ ప్రభుత్వానికి అన్ని అధికారాలు సమర్పిస్తూ చిత్తు నియమావళిపై సంతకాలు పెట్టిన పిమ్మటనే గాని, యథాతథ ఒడంబడికలలో సవరణలు చేయడానికేమి, ప్రత్యేకంగా ఒడంబడికలు చేసుకోడానికేమి వీలులేదని; ఇంతవరకు వీటిసంగతి ఆలోచించడానికే వీలులేదనికూడా సర్దార్ పటేల్ తెలియజేశారట. అందుచేత, ప్రస్తుతం యూనియన్‌లో చేరకుండా వుండగల సంస్థానాల భవిష్యత్తు ఎలా వుండగలదో ఏమాత్రం సూచనగానైనా ద్యోతకం కావడంలేదు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన సంస్థానాల ప్రతినిధుల సమావేశంలో లార్డ్ మౌంట్‌బాటెన్ నిష్కర్షగా తన అభిప్రాయాలను తెలియజేయడంవల్ల, అన్ని సంస్థానాలు యూనియన్‌కు దేశరక్షణ, విదేశాంగ వ్యవహారాలు, రహదారుల శాఖలు మూడింటిలోను సర్వాధికారాలు ఇవ్వగల ఒడంబడికలపై సంతకాలు పెట్టడం తథ్యమని అభిజ్ఞులు అంటున్నారు.

ఈ మూడు శాఖలలోను ఇండియన్ డొమినియన్‌కు అధికారాలు ఇవ్వగలందుకు ఇండోర్ మహారాజుచేత ఆమోదింపజేయడానికిగాను బరోడా మహారాజు, గ్వాలియర్ మహారాజు, మరికొంతమంది సంస్థానాధిపతులు కూడా ఇండోర్ వెళ్ళనవని కూడా తెలుస్తున్నది.

## గాంధీజీ కాశ్మీర సందర్శనం

### త్రోవలో లాహోర్ స్టేషన్‌లో ప్రజలు గుమిగూడవలదని అభ్యర్థన

లాహోర్, జులై 30—

రేపటిరోజున గాంధీజీ లాహోర్ మీదుగా కాశ్మీర్ వెళ్లే సందర్భంలో లాహోర్ రైల్వే స్టేషన్‌లో గుమిగూడవలదని, తూర్పు పంజాబ్ కాంగ్రెస్ అసెంబ్లీ పార్టీనాయకుడు డాక్టర్ గోపీచంద్ భార్గవ ప్రజలను కోరారు.

ప్రస్తుత మతకలహ పరిస్థితి దృష్ట్యా, మహాత్మా గాంధీ గౌరవార్థం ప్రదర్శనలు జరుప నవసరం లేదనీ, శాంతి భద్రతలను కాపాడడంలో అధికారులకు తోడ్పడడం గాంధీజీకి జోహారు అర్పించడమే కాగలదని డాక్టర్ భార్గవ అన్నారు.

లాహోర్, జులై 30—

మాస్టర్ తారాసింగ్‌ను కలుసుకొనడానికి శిరోమణి అకాలీదళ అధ్యక్షుడు జ్ఞానీ కర్తార్ సింగ్ ఇవ్వాళ సాయంత్రం అమృతసర్‌కు వెళ్ళారు.

# మహాత్ముని కాశ్మీర్ యాత్ర

## ప్రజాభిప్రాయానికి అనుగుణంగా వ్యవహరించవలసిందని మహారాజుకు గాంధీజీ సలహా యివ్వగలడట

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ జులై 30—

నిన్న ఉదయం వైస్రాయి లార్డ్ మౌంట్‌బాటెన్‌తో గాంధీజీ, సర్దార్ పటేల్, పండిట్ నెహ్రూ సంభాషించిన సందర్భంలో కాశ్మీర్ సంస్థానసమస్యపైనే ముఖ్యంగా చర్చ జరిగినట్టు తెలుస్తున్నది.

తదనంతరం నిన్న సాయంత్రం ప్రార్థన సభలో ఉపన్యసిస్తూ తాను కాశ్మీర్ వెళుతున్నట్టు గాంధీజీ ప్రకటించాడు. ఏదో ఒక లక్ష్యంతోనే కాశ్మీర్‌కు గాంధీజీ ప్రయాణం నిర్ణయించబడిందని, గాంధీజీని స్వయంగా కాశ్మీర్ మహారాజు కలుసుకొని ఆయన సలహా తీసికొనగలడని కూడా ఇక్కడ అభిజ్ఞులు విశ్వసిస్తున్నారు.

ఎలాగైనా పాకిస్తాన్ రాజ్యాంగ పరిషత్తులో కాశ్మీర్ సంస్థానం చేరేటట్లు చేయాలనే అభిప్రాయంతో అప్పుడే ముస్లింలీగ్ ప్రచారాన్ని ప్రారంభించింది. దాదాపు 15 రోజులక్రితం కేవలం కాశ్మీర్ మహారాజునే ఉద్దేశిస్తూ మిస్టర్ జిన్నా ఒక ప్రకటన చేసినసంగతి "ఆంధ్ర ప్రభ" పాఠకులకు విదితమే.

"కాశ్మీర్‌గతి ఏమిటి?" అనేశీర్షికతో నిన్న ఉదయమే ముస్లింలీగ్ పత్రిక "డాన్" ఒక సంపాదకీయాన్ని ప్రకటించింది. కాశ్మీర్ మహారాజుకు తప్పుడుసలహా లిస్తున్నారని హిందువులను నొయ్యబట్టుతూ, ఇకనైనా కాశ్మీర్ మహారాజు సముచిత నిర్ణయాన్ని చేయగలడని తానాశిస్తున్నట్టుగా "డాన్" వ్రాసింది.

తిరువాన్కూర్, హైదరాబాదులకు కాశ్మీర్‌కు ఎలాటి సాపత్యం లేనేలేదని, అందుచేత తిరువాన్కూర్, హైదరాబాదులు అనుసరించ దలచిన మార్గాన్ని కాశ్మీర్ అనుసరించజాలదని, పాకిస్తాన్ డొమినియన్‌లో చేరడమొక్కటే కాశ్మీర్‌కు సముచితమార్గమని, ఇండియన్ డొమినియన్‌లో చేరడంకంటె, పాకిస్తాన్ డొమినియన్‌లో చేరితేనే కాశ్మీర్‌కు ఎక్కువ స్వాతంత్ర్యం వుండగలదని, కాశ్మీర్ మహారాజు ఇప్పటికైనా విజ్ఞతాపూర్వకంగా వ్యవహరిస్తే పాకిస్తాన్‌లోను కాశ్మీర్‌లోనుగల ఒకేజాతి ప్రజలకు మధ్య సుహృద్భావం పెంపొందగలదని కూడా "డాన్" పత్రిక వ్రాసింది.

### శ్రీనగర్‌లో గాంధీజీ కార్యక్రమం

న్యూఢిల్లీ, జులై 30—

నేటి రాత్రి ఫ్రాంటియర్ మెయిలులో గాంధీజీ సపరివారంగా కాశ్మీర్ సంస్థానానికి వెళ్లడానికిగాను లాహోర్‌కు బయలుదేరి వెళ్లారు. ఢిల్లీ స్టేషన్ దాటినపిమ్మట ఒకచిన్న రైల్వేస్టేషన్‌లో ఫ్రాంటియర్ మెయిలులో గాంధీజీ ఎక్కారు.

శ్రీనగర్, జులై 29—

గాంధీజీ కాశ్మీర్ ప్రయాణం ఏర్పాట్లన్నీ సమాప్తమయినవి. శ్రీనగర్‌లో వున్నప్పుడు గాంధీజీ కాశ్మీర్ జాతీయమహాసభకు అతిథిగా వుంటారు. శ్రీ కిశోరీలాల్ ఇంట బసచేస్తారు.

గాంధీజీ సంస్థానంలోని కొన్ని ప్రదేశాలను చూస్తారు. జాతీయమహాసభ ఆహారసంఘం కాశ్మీర్ ఆహార పరిస్థితినిగురించి గాంధీకి తెలియజేస్తుంది.

# తిరువాన్కూర్ సంస్థాన నిర్ణయం ఇండియా ప్రభుత్వానికి అందజేయబడిందట

## లండన్‌లో వాణిజ్య ప్రతినిధిని, పాకిస్థాన్‌లో రాయబారిని నియమించుకొనడానికి తనకు హక్కు కావలెనని రెండు షరతులు

న్యూఢిల్లీ, జులై 30—

ఇండియన్ యూనియన్‌లో చేరడానికి తిరువాన్కూర్ సంస్థానం యిష్టపడుతున్నట్లు తిరువాన్కూర్ ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి తెలియపరచిందని అతి విశ్వసనీయంగా ఇక్కడ తెలియవచ్చింది.

ఈ నిర్ణయం రెండు షరతులకు లోబడి వుంటుందనికూడా తిరువాన్కూర్ ప్రభుత్వం విదితపరచిందట. లండన్‌లోను, యితరచోట్ల ట్రేడ్ కమీషనర్‌లను నియమించుకొనే హక్కు, ఇండియా ప్రభుత్వంద్వారా పాకిస్తాన్‌లో తమ ప్రతినిధులను నియమించుకొనే హక్కు తిరువాన్కూర్ ప్రభుత్వానికి వుండాలని ఇండియా ప్రభుత్వానికి స్పష్టపరచబడిందట.

తిరువేంద్రం, జులై 29—

యూనియన్‌లో చేరడానికి సంస్థానాలు చేయతగు ప్రకటన ముసాయిదాను తిరువాన్కూర్ ఆమోదించడానికి పర్యవసానంగా, ఇండియన్ యూనియన్‌లో చేరాలనే నిర్ణయానికివచ్చినదని యిక్కడి వర్గాలలో విచారించగా తెలుస్తున్నది.

అంతరంగిక వ్యవహారాలలో తిరువాన్కూర్‌కు సంపూర్ణ స్వాతంత్ర్యం వుంటుందనీ, అంతరంగిక వ్యాపారాన్ని విదేశవ్యాపారాన్నికూడా పూర్తిగా నియంత్రణ చేయడానికి, తక్కిన భారతదేశంతో వాణిజ్యపు ఒడంబడికలు చేసుకోడానికి అధికారం వుంటుందనీ అభిజ్ఞవర్గాలవారు అభిప్రాయ పడుతున్నారు.

ఆర్థిక, వాణిజ్య విధానాల విషయంలోకూడా, సర్వస్వతంత్ర రాజ్యంవలె తిరువాన్కూర్ ప్రభుత్వానికి సర్వాధికారాలు వుంటవనీ, పన్నుల విధానాన్ని, సుంకాలవిధానాన్ని సంస్థానం స్వతంత్రంగా నిర్ణయించుకోగలదనీ తెలుస్తున్నది.

తిరువాన్కూర్ ఇండియన్ యూనియన్‌లో చేరడాన్ని, రాయబారాలు నిర్వహించిన లార్డ్ మౌంట్‌బాటెన్‌కు సిద్ధించిన విజయంగా భావిస్తున్నారు.

### ప్రజావిజయం

ఎర్నాకుళం, జులై 30—

తిరువాన్కూర్, ఇండియన్ యూనియన్‌లో చేరడానికి నిర్ణయించిందన్న వార్తనువిని, కొచ్చిన్ లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు మిస్టర్ ఆర్. ఎమ్. పైలీ యిలా అన్నారు.

"నిరంకుశశక్తులను ప్రతిఘటించిన ప్రజోద్యమానికి, ప్రజాభిప్రాయానికి యిది విజయం. తిరువాన్కూర్ ప్రభుత్వం చేసిన మహత్తర నిర్ణయం త్వరలోనే "ఐక్యకేరళ"ను సాధించడానికి తోడ్పడగలదని ఆశిస్తున్నాను."

ఆహారశాఖామంత్రి శ్రీ గోవిందమీనన్ ఇలా అన్నారు.

ఈ నిర్ణయంవల్ల తిరువాన్కూర్ కలకాలం క్షేమంగా వుండగలదు. తిరువాన్కూర్ ప్రజలు త్వరలోనే బాధ్యతాయుత ప్రభుత్వాన్ని పొంది, స్వతంత్ర భారతంలో తమ వుచిత పాత్రను ధరించగలరని ఆశిస్తున్నాను.

### బాధ్యతాయుత ప్రభుత్వ సంస్థాపన అత్యవసరం

శ్రీ శి. రామచంద్రన్ యిలా ప్రకటిస్తున్నారు.

"ఇండియన్ డొమినియన్‌లో చేరడానికి నిర్ణయించినందుకు తిరువాన్కూర్ ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. ప్రజలతో మరింత సన్నిహితత్వం కలిగేటట్టు మహారాజు ఈ నిర్ణయం చేసి, విజ్ఞత ప్రదర్శించారు. అయినా, తిరువాన్కూరులో యింతకంటె క్లిష్టతరమైన రాజకీయ సమస్య యింకావుండనేవున్నది. తిరువాన్కూర్‌లో మొదట, బాధ్యతాయుత ప్రభుత్వాన్ని స్థాపించాలని ఇండియన్ యూనియన్‌లో చేరే విషయానికి తరవాత మాత్రమే ప్రాధాన్యమివ్వాలనే నేను మొదటినుంచీ అభిప్రాయపడ్డాను. ఇప్పటికైనా బాధ్యతాయుత ప్రభుత్వ సంస్థాపన విషయంలో కాలవిలంబనచేసి ప్రజలను యాతనలపాలు చేయరని ఆశిస్తున్నాను.

# శ్రీ థానుపిళ్లె విడుదల

## తక్కిన తిరువాన్కూర్ స్టేట్ కాంగ్రెస్ నాయకులకు సయితం బంధ విముక్తి

త్రివేండ్రం, జులై 30—

శ్రీ పట్టం థానుపిళ్లెను (తిరువాన్కూరు సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షుడు) తిరువాన్కూరులో సత్యాగ్రహోద్యమ ప్రకటనసందర్భంలో అరెస్టు చేయబడిన మరి 31 మంది సంస్థాన కాంగ్రెస్ నాయకులును, నేటి సాయంకాలం 6 గంటలకు విడుదల చేయబడినారు.

నేడు విడుదలచేయబడిన సంస్థాన కాంగ్రెస్ నాయకులలో శ్రీ కె. పి. నీలకంఠపిళ్లె (సంస్థాన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి), ఎ. అచ్యుతన్, (సంయుక్త కార్యదర్శి); కె. ఎ. గంగాధరమీనన్, శి. చంద్రశేఖరపిళ్లె, టి. కె. నారాయణపిళ్లె, (మాజీ ఎం. ఎల్. ఏ). పి. ఎస్. నటరాజపిళ్లె, (మాజీ ఎం. ఎల్. ఏ); కె. ఎ. మాత్యూస్, (మాజీ ఎం. ఎల్. ఏ); కె. కె. చెల్లప్పన్‌పిళ్లె, కె. రామకృష్ణపిళ్లె, ఎస్. వరదరాజన్‌నాయర్, (మాజీ ఎం. ఎల్. ఎ.), ఎ. శంకరపిళ్లె, సీలవన్ ఆర్. మాధవన్‌నాయర్ (మాజీ ఎం. ఎల్. ఏ) ప్రభృతులు కలరు.

నేడు విడుదలచేయబడిన సంస్థాన కాంగ్రెస్ నాయకులు కేంద్ర కార్యాలయంలో సమావేశమై, వారి కార్యక్రమాన్నిగురించి చర్చించుకుంటున్నట్లు తెలుస్తున్నది. నాయకులు విముక్తులచేయబడిన వార్త చేరగానే కొందరు విద్యార్థులు, స్థానిక కాంగ్రెస్‌వాదులు కేంద్ర కార్యాలయంవద్ద సమావేశమైనారు. జిల్లాలలో బంధింపబడిన కాంగ్రెస్‌వాదులుకూడా విడుదల చేయబడుతున్నట్లు ఆ ప్రాంతాలనుంచి చేరుతున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది.

### తిరువాన్కూరు ప్రజాదినోత్సవాన్ని శాంతియుతంగా జరపాలి

శ్రీ పట్టం థానుపిళ్లెగారు (తిరువాన్కూరు సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షుడు) నేటి సాయంకాలం సెంట్రల్ జెయిలునుంచి విడుదలైనమీదట ఈ క్రింది ప్రకటన చేశారు: "సత్యాగ్రహోద్యమం సందర్భంలో అరెస్టు చేయబడిన నన్ను, ఇతర కాంగ్రెస్‌వాదులను నేటిసాయంకాలం విడుదల చేశారు. ఇండియన్ యూనియన్‌లో చేరడానికి తిరువాన్కూరు మహారాజా నిశ్చయించుకున్నందుకు నేను మిక్కిలి ఆనందిస్తున్నాను. ఆదివారం (ఆగస్టు 1 వ తేదీ) నాడు తిరువాన్కూరు సంస్థానంలోను, బైటి ప్రదేశాలలోను తిరువాన్కూరు ప్రజాదినోత్సవాన్ని జరపాలని తిరువాన్కూరు సంస్థాన కాంగ్రెస్ ప్రకటించివున్నది. తిరువాన్కూరు సంస్థాన కాంగ్రెస్ [illegible] కాబట్టి ఇదివరకు తెలియజేసిన నిబంధనల ననుసరించి తిరువాన్కూరు ప్రజాదినోత్సవాన్ని జరుపవలసిందే. ఈ సందర్భంలో ఎల్లెడల సంపూర్ణంగా అహింసాయుతంగానే మెలగాలని నొక్కి చెబుతున్నాను. సంస్థానప్రజలందరు ప్రస్తుతపరిస్థితిని గుర్తెరింగి, సంస్థానకాంగ్రెస్ శిక్షణను పాటించి శాంతియుతంగా తిరువాన్కూరు ప్రజాదినోత్సవాన్ని జరుపుతారని ఆశిస్తున్నాను."

### ముగ్గురు సంస్థానకాంగ్రెస్‌వాదుల అరెస్టు

తెన్‌కాశి, జులై 30—

సంస్థాన కాంగ్రెస్‌వాదులు, తెంకోటవాసులు

### "పౌరధ్వని"పై నిషేధం

త్రివేండ్రం, జులై 30—

కొట్టాయంనుంచి శ్రీ చాకో ఎం. కురు వెలితారా గారు ప్రకటిస్తున్న "పౌరధ్వని" అను మలయాళం దినపత్రికపై తిరువాన్కూరు ప్రభుత్వం నిషేధాజ్ఞలను జారీచేసింది. ఈ ఉత్తరువుప్రకారం ఆ పత్రిక ప్రచురణ, అమ్మకం, పంపకం నిషేధించబడింది.

ఈ సందర్భంలో తిరువాన్కూరు ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువు వివరా లివి: ఈ పత్రిక జులై 20 వ తేదీని ప్రకటించినవ్యాసం ప్రెస్ ఎమర్జెన్సీ చట్టంలో రెండవ సెక్షన్ ప్రకారం, అభ్యంతరకరమైనది. కాబట్టి అవార్తల తర్జుమా కాని, సారాంశాన్నిగాని ప్రకటించినచో ఆ ప్రతులను ప్రభుత్వం స్వాధీనపరచు కుంటుంది.

# అస్సాంలో భూకంపం

## ఎట్టినష్టం కలగలేదట

గౌహతి, జులై 29—

గౌహతిలో నేటిరాత్రి మూడు నాలుగు పర్యాయాలు భూమికంపించింది. ఒకొక్కపర్యాయం భూమి దాదాపు ఒకనిమిషంసేపు కంపించింది. మేఘగర్జనవంటి ధ్వని భూమిలోనుంచి బయలుదేరింది. ఈ భూకంపం మూలంగా విద్యుద్దీపాలు ఆరిపోయినవి. అందువలన నగరం కొంతసేపు అంధకారబంధురంగా వుంది. ఇప్పటివరకు ఎక్కడా ఎట్టినష్టం సంభవించినట్లు వార్తలు చేరలేదు.

### కలకత్తాలో

కలకత్తా, జులై 30—

కలకత్తాలో నిన్నరాత్రి 7.12 గంటలకు రావాని రెండుసెకనులు భూమికంపించినట్లు సీస్మోగ్రాఫ్‌యంత్రం సూచించింది. అసలు భూకంపం ఎక్కడికి ఎంతదూరంలో బయలుదేరిందో తెలియలేదు. కలకత్తా నగరంలో చాలామందికి అసలు భూకంపం వచ్చినట్లే తెలియదు.

కలకత్తాలోనేకాక ఇతర ప్రదేశాలలోకూడా కొంచెం భూకంపాన్ని గుర్తింపగలిగారు. ఎక్కడా ఆస్తినష్టం సంభవించలేదట. కొమిల్లాలో ఒకనిమిషం భూమి కంపించినట్లువార్తచేరింది.

సిల్హెట్ నగరంలో ప్రజలు భూమికంపించగానే భయపడి ఇళ్ళు వదలిపెట్టి, వీధులలోకి వచ్చారు. అందువలన రాకపోకలకు కొంతసేపు ఆటంకం ఏర్పడింది.

# "వరంగల్లులో శాంత పరిస్థితి ఏర్పడనేలేదు"

## శ్రీ టి. రామానుజస్వామి ప్రకటన

వరంగల్లు, జులై 27—

శ్రీ టి. రామానుజస్వామిగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"వరంగల్లు పట్టణానికి మూడు మైళ్ళ దూరంలో వున్న వెంకటాపురం అనేగ్రామంలో జులై 24 వ తేదీని వరంగల్లు డి. యస్. పి. కొందరు పోలీసులతోవెళ్ళి స్థానిక సంస్థాన కాంగ్రెస్ కార్యకర్త శ్రీ తిరుపతిరెడ్డిగారిని అరెస్టు చేశారు.

"జులై 23, 24 తేదీలలో హనుమకొండలో పోలీసులు కొన్ని ఇండ్లను సోదాచేశారు. కాని, వారికి యేమీ దొరకలేదు.

"వరంగల్లు పరిస్థితులు ఇంకా యథాస్థితికి రాలేదు. ఈ నాటివరకు యెన్నో సంసారాలు వరంగల్లు వీడి వెళ్ళిపోతున్నవి. పోలీసులు కొన్ని కొన్నిచోట్ల రహస్యంగా" బాంబులు పడతాయని, కాల్పులు జరుగుతాయని, పట్టణంలో వుండడం క్షేమంకాదని చెబుతూ ప్రజలను భయపెడుతూ వున్నారు."

## నిజాంప్రభుత్వ విధానంపట్ల శ్రీ రామకోటీశ్వర రావుగారి నిరసన

బెజవాడ, జులై 24—

వరంగల్లులోని ప్రముఖ న్యాయవాది, హైదరాబాద్ సంస్థానంలోని ఆంధ్రోద్యమ స్థాపకులు శ్రీ మాదిరాజు రామకోటీశ్వరరావుగారు నిజాం ప్రభుత్వం అవలంబిస్తున్న మతవిద్వేష వైఖరిపట్ల, యిటీవల వరంగల్లులో పోలీసువారు, జిల్లా కలెక్టరు తదితర ప్రభుత్వోద్యోగులు జరిపించిన దురాగతాలపట్ల తమ అసమ్మతి సూచనగా న్యాయవాదివృత్తిని మానుకోడానికి నిశ్చయించుకున్నారు.

ఆయన శ్రీ కాశీశ్వరరావుగారి సమక్షంలో ఈ విధంగా నిశ్చయించుకొన్నట్లు తెలియజేశారట. వరంగల్లులో మరికొందరు న్యాయవాదులుకూడా శ్రీ రామకోటీశ్వరరావుగారిని అనుసరించవలెను కున్నట్టు తెలుస్తున్నది.

# స్వయంనిర్ణయాధికారం

## పఠానులకు ఎందుకు వుండరాదని గఫర్‌ఖాన్ ప్రశ్న

న్యూఢిల్లీ, జులై 28—

"స్వయంపరిపాలనాధికారం గల రాష్ట్రాలుగా ఇండియా విభజించబడినప్పుడు సరిహద్దు పఠానులకు మాత్రం ఎందుకు స్వయంనిర్ణయాధికారం యివ్వకూడదు" అని సరిహద్దు గాంధీ నేడు హరిజన వాడలో ఒక ఇంటర్వ్యూ సందర్భంలో అన్నాడు.

ఆయన ఇంకా యిలా అన్నాడు:

"దేశస్వాతంత్ర్యానికై మేము పోరాడాము. స్వయం నిర్ణయసూత్ర సముపార్జనకై మేము రక్తం ధారపోశాము. ఇంత పోరాటం జరిపాక, తీరా స్వాతంత్ర్యం సిద్ధించే సమయంలో, మా జన్మహక్కు మాకు సిద్ధించకపోవడం ఎంతో వింత!"

సరిహద్దురాష్ట్రంలో ఆగస్టు 15 న స్వాతంత్ర్య దినోత్సవాలు జరగగలవా అని ఒకరు ప్రశ్నించగా మిస్టర్ గఫార్‌ఖాన్ ఇలా సమాధానం చెప్పారు:

"ప్రస్తుతం మేము ఏ పరిస్థితిలో వున్నదీ మీకు తెలిసిన విషయమే. అటువంటి పరిస్థితిలో స్వాతంత్ర్య ప్రియులైన పఠానులు ఎలా స్వాతంత్ర్య దినోత్సవం జరపగలరు?"

# కొహిమాలోని నాగజాతి

## ఇండియన్ యూనియన్‌లో చేరబోదట

న్యూఢిల్లీ, జులై 29—

కొహిమాలోని నాగజాతి నేషనల్ కౌన్సిల్ కార్యదర్శి టి. ఎ. సాక్రీగారు రాజ్యాంగపరిషత్తు అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌గారికి పంపిన టెలిగ్రామ్‌నుబట్టి నాగజాతివారు ఇండియన్ యూనియన్‌లో చేరడానికి ఇష్టపడడంలేదని తెలుస్తున్నది.

రాజ్యాంగ పరిషత్తు తాలూకు కొండజాతుల ఉపసంఘం సభ్యుడు జైపాల్‌సింగ్‌గారికి ఈ క్రింది తంతివార్తను కొహిమాలోని నాగజాతివారు పంపించారు.

"ఇండియన్ యూనియన్‌నుంచి విడిపోవడానికి నాగజాతివారు నిర్ణయించుకొన్నారు. ఆగస్టు 15 వ తేదీన కొహిమాలో స్వతంత్ర నాగజాతి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకొంటున్నాం."

నాగజాతివారు స్వతంత్రులమని ప్రకటించుకోవడానికి రాజకీయవర్గాలవారు సుముఖత్వం చూపడంలేదు. నాగజాతి వారికి [illegible] "వింత"గా వున్నదని మరికొందరు రాజకీయవర్గాలవారు అంటున్నారు.

# జవాహర్ నగర్

మద్రాసు, జులై 29—

చెన్నపురిలోని పార్కుటౌన్‌కు "జవాహర్ నగర్" అనే పేరు పెట్టాలని కోరుతూ చెన్నపురి కార్పొరేషన్ తాలూకు నగరనిర్మాణ స్థాయీ సంఘంవారు మద్రాసు కౌన్సిలర్‌కు పత్రసమర్పించేశారు.


మృత్యువాహకులు!



ఈగలు: సమీపములోనున్న పాకీ కుండీ, చెత్తపోగులు, మురుగుబోదెలనుండి వచ్చు యీ కీటకములు తమతో కలరా, టైఫాయిడ్ నెత్తురుబంక, విరేచనములు కల్గించు క్రిములను తెచ్చును

వంట యింట్లలో వాటి ఝుంయి మను ధ్వనిని మీరు వినగలరు. మీ ఆహారముపై అవి నడచుటను మీరు చూడగలరు. రాము తాకిన ప్రతిచోటను అవి ప్రాణాంతకమగు క్రిములను వదలును.



టార్చి బ్రాండు డిడిటితో ఈగలనుండి మీ గృహమును రక్షించుకొనుడు

త్వరితము, సులభము, చౌక!

టార్చిబ్రాండు డి డి టి ని వాడినచో దాని కీటక నాశనశక్తి మీకు తెలియగలదు. ఈగలు, దోమలు, బొద్దింకలు, నల్లులు, మిన్నల్లులు, చీమలు, చిమటలు అతి స్వల్పకాలములో మీ యింటినుండి మాయమగును. దీనిని పిచికారిచేగానే, గోడలు, నేలలు, పైకప్పులు, పరుపులు, సొరుగులు మొదలగువానిపై కంటికగుపడని ఒక పొర ఏర్పడును. ఏ కీటకములయినను ఈమాత్రము దీని తంటుకొనినచో వేగముగా నశించును.

అన్నిచోట్ల దొరకును వెలుగుచున్న "టార్చి" గల సీసాపు, పసుపు పచ్చ లేబులునే కోరుడు.

టార్చి బ్రాండ్ డిడిటి

తయారుచేయువారు: ది ప్రోగ్రెసివ్ కెమికల్ కార్పొరేషన్ లిమిటెడ్. ★ సోల్ అమ్మకపు ఏజెంట్లు: ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.

చర్మారోగ్యానికి అతిప్రధానం
కేరళా వేప సబు రోస్ వేప నాశం మీ చర్మాన్ని కాపాడి, మచ్చలు లేకుండా పరిశుభ్రముగా వుంచుతుంది. చర్మానికి వన్నె వస్తుంది. చర్మఆరోగ్యానికి అతిప్రధానంతటసబ్బు.

MANUFACTURERS:—
KERALA SOAP INSTITUTE
...CALICUT...
FAS KS-4



Kalapi
HAIRGRIP
BRILLIANTINE

KALAPI INDUSTRIES, BOMBAY 2.



కుష్టు ★ బొల్లి

వగైరా మేహరోగములు, తెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స; క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి అండ్ కో., (కొత్త) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.


### ప్రకటన

నెల్లూరుజిల్లాలో కోవూరు, ఆత్మకూరు, రాపూరులో మా దినపత్రిక అమ్మకానికి ఏజెంటు కావలెను.

మేనేజరు,
"ఆంధ్ర ప్రభ"

[illegible] లో మా దినపత్రిక అమ్మకానికి ఏజెంటు కావలెను.

మేనేజరు,
"ఆంధ్ర ప్రభ"

గుంటూరుజిల్లా, కొల్లూరులో మా దినపత్రిక అమ్మకానికి ఏజెంటు కావలెను. మేనేజర్,
"ఆంధ్ర ప్రభ"


NO LICENCE NEEDED




[illegible]
నం. 777 వెల రు. 7. నం. 888 [illegible] రు. 8. [illegible] రు. 1.
[illegible]

A. C. CORPORATION, SOUTERGANJ, CAWNPORE

# బర్మాలో జరిగిన కుట్ర

## ఆంగ్‌సాన్ ప్రభుత్వ పతనసాధనా యత్నంలో మంత్రుల హత్యలు ఒక భాగమేనట

### కామన్సులో బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ ప్రకటన

లండన్, జులై 30—

బర్మా గవర్నర్ కార్యవర్గం మాజీ ఉపాధ్యక్షుడు యు ఆంగ్‌సాన్‌ను, అతని సహచరులను హత్యచేసినవారు, ఈ హత్యాసందర్భంలో అరెస్టు చెయ్యబడినవారిలో కలరని బర్మా ప్రభుత్వం విశ్వసిస్తున్నదని, ఈ హత్యలు బర్మా ప్రభుత్వాన్ని కూలద్రోయ్యడానికి జరిగిన కుట్రలో ఒక భాగమే అనికూడా బర్మా ప్రభుత్వం నమ్ముతున్నదని నేడు బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ పార్లమెంటులో ప్రకటించాడు.

బర్మాప్రభుత్వ పతనంకొరకు జరిగిన కుట్ర వివరాలను తెలియజేస్తూ మిస్టర్ అట్లీ ఇలా అన్నాడు:

"ఈ హంతకులు తమకవసరమైన ఆయుధాలు, మందుగుండును జూన్ మాసాంతంలో బర్మీస్ బేస్ ఆర్డినెన్సుడిపోనుంచి, జులై 12 వ తేదీని బేస్ ఎమ్యూనిషన్‌డిపో (మందుగుండుసామగ్రి గిడ్డంగి) నుంచి సివిల్‌పోలీసుల వేషాలధరించి వచ్చి దొంగ అధికారపత్రాలనుచూపి తస్కరించారు.

"ఈ దారుణహత్యలకు సంబంధించిన వివరాలను గురించి ఇంకా దర్యాప్తు జరుగుతున్నది. హంతకులు వలానావారని ఇంకా నిర్ధారణగా గుర్తింపబడలేదు. ప్రస్తుతం బర్మాలో పరిస్థితి అదుపులోకి వచ్చింది. అక్కడ అంతా "ప్రశాంతంగా" వున్నది.

"దొంగిలింపబడిన ఆయుధాలలో చాలాభాగం పోలీసులు వెతకి పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. ఆయుధాలు తస్కరింపబడిన డిపో అధికారి ఉద్యోగంనుంచి తొలగింపబడ్డాడు.

"ఏ విధమైన జాగు జరగకుండా బర్మాలో థాకిన్‌నూ అధ్వర్యంక్రింద తాత్కాలిక ప్రభుత్వం స్థాపింపబడడం అక్కడ ప్రశాంత పరిస్థితి యేర్పడడానికి మిక్కిలి దోహదం చేసింది. దేశంలో అత్యధికసంఖ్యాకులు తమ కొత్త ప్రధానిని, అతని మంత్రివర్గాన్ని బలపరిచి, వారికి అండగా నిలుస్తారనడానికి సందేహంలేదు.

"ఈ దారుణ హత్యాకాండకు బ్రిటిష్‌ప్రభుత్వం, బర్మా గవర్నర్ కూడా దోహదం చేశారని అలో చిస్తూ అదిలో కొన్నివర్గాలు ప్రవాదాలనువ్యాపింపచేయడానికి ప్రయత్నించాయి. కాని, ఇట్టి ప్రవాదాల్ని కేవలం ఆధార రహితాలని, బర్మా గవర్నర్‌తోను, బ్రిటిష్ ప్రభుత్వంతోను కూడా సంపూర్ణమైన సుహృద్భావంతో బర్మా ప్రభుత్వం పనిచేస్తున్నదని, సాధ్యమైనంత శీఘ్రంగా నేరస్థులను బంధించి శిక్షించడంలో వారు పూర్తిగా సహాకరిస్తున్నారని బర్మా ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించింది.

"హంతకులపై కేసు త్వరలోనే విచారింపబడి, వారికి తగిన శిక్ష విధింపబడగలదని ఆశింపబడుతున్నది. దీనికొరకు ఒక ప్రత్యేక విచారణ సంఘం నియమింపబడుతున్నదని నేడు బర్మా ప్రభుత్వం పత్రికలద్వారా ఒక ప్రకటన చేసింది."

**ప్రోమ్, తారావతులతో ఆయుధాల స్వాధీనం**

రంగూన్, జులై 30—

రంగూన్‌కు ఉత్తరంగా వున్న ప్రోమ్, తారావతి జిల్లాలలో పోలీసులు సోదాలు జరిపి రహస్యంగా దాచబడిన 82 బ్రెన్‌తుపాకులను, 94 గ్రెనేడ్లను, 76,000 తోటాలను స్వాధీనపరచుకొన్నారని నేడు రంగూన్‌లో అధికారరీత్యా ప్రకటించబడింది.

నేడు ఇద్దరు స్త్రీలతో సహా మరొక అయిదుగురు వ్యక్తులు అరెస్టు చెయ్యబడ్డారు.

ప్రస్తుతం నిర్బంధంలో వుంచబడిన యుసా అనుచరులు లండన్‌లోవున్న యుసా తరపున వాదించడానికి ఒక లాయర్‌ను నియమించవలసిందని కోరుతూ లండన్‌లోవున్న యుసా సోదరునితో వుత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నారు. యుసాపై మోపబడిన కేసు విచారణకు ఇంకా తేదీ నిర్ణయింపబడలేదుగాని యీ విచారణ అగస్టు మాసారంభంలో జరుగుతుందని భావించబడుతున్నది.

నేడు జరిగిన బర్మా రాజ్యాంగ పరిషత్తు సమావేశానికి బర్మా మంత్రులు వెడుతున్నప్పుడు వారి రక్షణార్థం విశేషంగా పోలీసు బందోబస్తు యేర్పాటు చెయ్యబడింది. పరిషత్తు సమావేశం జరిగిన ప్రభుత్వ భవనాలచుట్టు, లోపలకూడా పోలీసు, సైనికదళాలు పహరాయిస్తున్నవి. ఆవరణలోనికి పైవారి నెవరినీ రానియ్యడంలేదు.

"నవ్" అనే ప్రముఖ బర్మా దినపత్రిక కార్యలయాన్ని నేడు పోలీసులు సోదాచేశారు. యుసా కొంతకాలం ఈ పత్రికకు మేనేజింగ్ డైరెక్టరుగా పనిచేశారు.

## లోసాబాద్ పోలీసు కాల్పులు

### విచారణ జరపమని

### శ్రీ మృణాల్ కాంతి బోస్ హెచ్చరిక

కలకత్తా, జులై 29—

లోసాబాద్ (జరియా) లో ఇటీవల జరిగిన పోలీసు కాల్పులగురించి కార్మికులకు విశ్వాసంవున్న అనధికారులతో ఒక విచారణ సంఘాన్ని వెంటనే నియమించవలసినదిగా బెంగాల్‌రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మృణాల్ కాంతిబోస్, బీహార్ మంత్రివర్గాన్ని కోరారు.

ఈ సందర్భంలో అరెస్టయిన నాయకులను విడుదలచేసి, పోలీసుల దురాగతాలు గురించి చేసిన ఫిర్యాదులను విచారించవలసినదిగా కూడా ఆయన కోరారు.

## లార్డ్ మాంట్‌గోమరీ

ఆక్‌లెండ్, జులై 29—

బ్రిటిష్ యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు ఫీల్డ్-మార్షల్ లార్డ్ మాంట్‌గోమరీ తన న్యూజి...


నంజన్‌గూడు పండ్లపొడివారి

I.D.L. 78 Koolex TRADE MARK

కూలెక్స్

కుటుంబ అవసరాలు

కాస్‌మస్ — కస్తూరి మాత్రలు

కర్‌జన్ — గోరోజన మాత్రలు

బాలక్స్ — భేది మాత్రలు

శిరస్ శమన తైలము వేసవిలో వరప్రసాదము

COPYRIGHT

ఏజంట్లు: యునైటెడ్ కన్సరన్, 54. బందరువీధి, మద్రాస్.



మీ భార్య శాస్త్ర వేత్తయేనా?



అవసరానికి ముహూర్తం లేదన్నట్లు ఆకలికీ అలవాటుకూ శాస్త్ర ప్రకారం అణచ లేము. శాస్త్రంలో చెప్పినట్లు ఏ వస్తువులో ఎంతెంత విటమిన్లు ఉన్నాయో చూచి, తూచి, వండటం ఏ యింటా సాధ్యంకాదు. ఈ లోపములు తీర్చునవి మెల్లెక్ వారి పదార్థాలు

మీ యిష్టానుసారం ఆహారం తీసుకొంటూ రోజుగా మెల్లెక్ ఆహారాలు పుచ్చుకుంటే మీ శరీరానికి కావలసిన మూలవస్తువులు సర్వము చేసి ఆరోగ్యం కలగజేస్తాయి. మెల్లెక్ మర్రి విటమిన్లు, లవణములు సకల ఆహారాలను సమపాలనం చేస్తాయి. పీటిలో సులభ జీర్ణవంతము లైన ప్రోటీన్లు ఇంక పిన్నాయి ఉన్నాయి.



వివరాలకీ క్రిందివారినడగండి:

ది మెల్లెక్ న్యూట్రిమెంట్సు అండ్ ఫార్మాస్యూటికల్సు, లిమిటెడ్.

99, ఎ. ఆర్మీనియన్ స్ట్రీట్, జి. టి. మద్రాసు

ADARTS MNP. 46 Telugu.


# ప్రభుత్వానికి సోషలిస్టులు సహకారం చేయాలి

### గాంధిజీ సలహా

న్యూఢిల్లీ, జులై 30—

గాంధీజీ నేటి సాయంకాలం ప్రార్థనసమావేశంలో ఇలా అన్నారు:

"నేను నేటి సాయంకాలం మాత్రమే ఢిల్లీలో వుంటున్నాను. తిరిగి కొంతకాలంవరకు ఢిల్లీకి రాబోను. ఎల్లుండికి నేను శ్రీనగర్ చేరుకో దలచినాను. ఇదివరకు సూచించినట్లుగా నేను నా యాత్రనాన్ని సఫలమొనర్చడానికి అక్కడికి వెడుతున్నాను. అంతకన్న అక్కడ నేను ప్రత్యేకంగా చేయవలసిన పని ఏమీలేదు. అక్కడ సభలలో ఉపన్యసించడానికి గాని, షేక్ అబ్దుల్లాసాహెబ్ విడుదల కోరడానికిగాని నేను శ్రీనగర్‌కు వెళ్లడం లేదు. అక్కడినుంచి నేను నవఖాలీకి వెళ్ళ దలచినాను.

"ఇదివరలో ఏది ఎలా జరిగినా, ఇకముందు ముస్లిములు మిత్రభావంతో జీవించడానికి, దృఢ నిశ్చయం చేసుకున్నట్లు ముస్లింలీగ్ సభ్యులు చేసిన ప్రకటనలను వార్తాపత్రికలు ముద్రించినవి.

"ఇండియన్ యూనియన్‌లోని ముస్లిములు పాకిస్థాన్‌లో తాము సురక్షితంగా వుండగలమని భావించకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను. పాకిస్థాన్‌లోను, ఇండియన్ యూనియన్‌లోను, హిందూ ముస్లిం ప్రజలే, ఉభయరాజ్యాలలోను తమ సంఘాల సంక్షేమానికి కృషి చేయాలి.

"వేతన నిర్ణయసంఘంవారి సిఫారసులను బొంబాయి ప్రభుత్వం అప్పుడే అమలుజరుపుతున్నదని నేను సూచించినట్లుగా వార్తాపత్రికలు ప్రకటించినవి. అది పొరపాటు. ఈ విషయమై ఆ ప్రభుత్వం ఇదివరలో చాలావరకు నిశ్చయించుకున్న మాట వాస్తవమే. ఈ రెండింటికి నాకు పెద్దతేడా ఏదీ కనిపించడం లేదు. నేను మధ్యవర్తిత్వం వహించడానికి ఒప్పుకునే పక్షంలో, ప్రస్తుతం సూచనప్రాయంగా సాగుతున్న సమ్మె నిలిపివేయబడుతుందని శ్రీ అశోక్ మెహతా అన్నారు. కాని, నేను అందుకు సమ్మతింపజాలను. బ్రిటిష్‌వారిపై దండయాత్ర సాగించిన నా సహచరులు ప్రస్తుతం ప్రభుత్వాధికారులై వున్నారు. ప్రతి అంశాన్ని గురించి ప్రస్తుతం వారికి నాతో సలహా చేయడం సాధ్యంకాదు. ఒకవేళ వారు నా సహాయాన్ని కోరినప్పటికీ, ప్రతివిషయంలోను వారికి సలహా చెప్పి, దారిచూపడంకూడా నాకు సాధ్యపడదు. నేను నియంతనుకాను. నియంత అవాలన్న ఉద్దేశం నాకెంతమాత్రంలేదు. ప్రభుత్వానికి, సోషలిస్టులకు ధనికవర్గాలకు, సంస్థానాధిపతులకు అందరికీ నేను మిత్రుడనే. సోషలిస్టులు ప్రభుత్వానికి సహకారం చేయాలనే వారికి నాసలహా. సోషలిస్టు తమ వాంఛల విషయమై ప్రభుత్వానికి నచ్చచెప్పి, ప్రభుత్వంచేత, వారికి కావలసిన పనులు చేయించుకోవాలి. సూచనప్రాయంగా సమ్మెకట్టడంకూడా ఎంతమాత్రం సముచితంకాదు.

**గోసంరక్షణ**

"గోసంరక్షణకై శాసనంచేయాలని కోరుతూ, ఇప్పటికి నాకు తంతివార్తలు చేరుతున్నవి. ఆ విధంగా గోసంరక్షణ సాధ్యపడదు. పశువులకు కడుపునిండా తిండిపెట్టక, వాటిచే విధివిరామంలేకుండా పనిచేయించి పీడిస్తున్నారు. ముందు పశువులకు ఇట్టి బాధలేకుండాచేయాలి. ఈ విషయమై హిందువులు తమ ప్రవర్తనను సరిదిద్దుకోగలిగినపక్షంలో శాసనం అవసరంలేకుండానే వారి ఆశయం సిద్ధించగలదు. ముస్లిములు గోహత్యచేయడంగాని, గో మాంసం తినడంగాని నాకు సమ్మతంకాదు.

"నేను ప్రయాణంచేసేటప్పుడు రాత్రింబగళ్ళు ప్రజలు నన్ను దర్శనంకోసం దారి పొడుగునా బాధించకూడదని తిరిగి విజ్ఞప్తిచేస్తున్నాను. ఇప్పటిలో నాకు అలా శ్రమపడడానికి శక్తిలేదు.

"మనం ఇంతకాలంగా కలగంటున్న స్వరాజ్యం త్వరలో సిద్ధించడం వి మిత్తం దేశ ప్రజలు నేనింతకాలం సూచించిన సలహాల ప్రకారం నడచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

## వంగరాష్ట్ర విభజన పరిశీలక సంఘ సమావేశం

### వైస్రాయి అధ్యక్షతను

కలకత్తా, జులై 30—

వైస్రాయి శిబిరంనుంచి ఈ క్రిందిప్రకటన చేయబడింది:

విభజన పరిశీలకసంఘ సమావేశం నేడు వైస్రాయి అధ్యక్షతను జరిగింది. బెంగాల్ గవర్నరు మిస్టర్ హెచ్. ఎస్. సుహ్రావర్దీ, ఖ్వాజా నజీముద్దీన్, శ్రీ ఎన్. ఆర్. సర్కార్, శ్రీ డి. ఎన్. ముఖర్జీ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

విభజన పరిశీలక సంఘాన్ని ఎదుర్కొన్న వివిధ సమస్యలను గురించి అప్పుడు సభ్యులు చర్చించారు. ఇతరచోట్ల ఇట్టి సమస్యలు పరిష్కరింపబడుతున్న పద్ధతిని వైస్రాయి వివరించారు.

వైస్రాయి నేడు ఇండియా మెట్రోపొలిటన్‌తోను, లెఫ్టినెంట్ జనరల్ సర్ ఫ్రాన్సిస్ టూకర్‌తోను, మేజర్ జనరల్ పి. రాంకిన్‌తోను, మిస్టర్ హెచ్. ఎస్. సుహ్రావర్దీ, డాక్టర్ పి. సి. ఘోష్‌గార్లతోను సంభాషించారు.

### కలకత్తాలో వైస్రాయి సతి కార్యక్రమం

వైస్రాయిసతి నేటి సాయంకాలం కలకత్తాలో [illegible]

[illegible]

లార్డ్ మాంట్‌గోమరీ ఇక్కడ [illegible] బయలుదేరి ఆస్ట్రేలియామీదుగా సింగపూర్ వెడతారు.

# పాలస్తీనాలో ప్రతీకారం

## ముగ్గురు యూదియు దౌర్జన్యవాదులకు మరణశిక్ష విధించినందుకు ఇద్దరు బ్రిటిష్ సార్జెంట్లను ఉరితీసివేసినారట

జెరూసలెం, జులై 30—

78 రోజుల క్రితం ఎత్తుకుపోయిన ఇద్దరు బ్రిటిష్ సార్జెంట్లను ఉరితీశామని యూదు దౌర్జన్యోద్యమం టెలవీవ్‌నుంచి నేడు ఒక ప్రకటన చేసింది.

ఈ ప్రకటనను పాలస్తీనాలోని బ్రిటిష్‌సైనిక ప్రధాన కార్యాలయం నేటి మధ్యాహ్నం ధ్రువపరచలేదు. "ఈ ప్రకటన నిజానిజాలను దర్యాప్తు చేస్తున్నాం" అని అన్నది.

ఉరితీయబడ్డ ఇద్దరు సార్జెంట్ల మృతకళేబరాలు నాథన్యాకు ఆగ్నేయంగావున్న కోస్తా మైదానంలో వున్నవని ఇర్గున్ ఉద్యమం తనకు తెలియజేసినట్లు ఆ పట్టణం మేయర్ జెరూసలెంలోని బ్రిటిష్ పోలీస్ ప్రధాన కార్యాలయానికి తెలియజేయగా, బ్రిటిష్ సైనికులు వారికై అన్వేషణ సాగిస్తున్నారు.

**ఇర్గున్ బెదరింపు**

గత మే మాసంలో యాకర్ జైలుపై ఆయుధాలతో దాడి జరిగిన నేరంక్రింద నేటి ప్రాతఃకాలం ముగ్గురు యూదు దౌర్జన్యవాదులు ఉరితీయ్యబడ్డారని బ్రిటిష్ అధికార్లు ప్రకటించగానే ఒక యూదు దౌర్జన్య సంస్థ దీనిపై తక్షణ ప్రతీకారచర్యతీసుకుంటామని బెదరించింది.

ఇర్గున్ జ్వైల్యూమీ అనే యూదు దౌర్జన్య సంఘం సర్వసేనాని మెనాచెం బెయిగిన్ హీబ్రూ వత్రిక ద్వారా "వరిగా మా యూదు యువకులు ఉరితీయ్యబడే సమయంలోనే మా స్వాధీనంలోవున్న ఇద్దరు బ్రిటిష్ సార్జెంట్లను ఉరితీస్తున్నాము. నగరవీధులు రక్తపాతంతో నిండిపోతా" యని ప్రకటించారు.

నిన్నరాత్రి అజ్ఞాత వర్గాలకుచెందిన ఒకవ్యక్తి ఒక ఇర్గున్ జ్వైల్యూమీ సైనికన్యాయస్థానం విచారణజరిపి ఇద్దరు బ్రిటిష్ సార్జెంట్లను నేరస్థులుగా పరిగణించి వారికి ఉరిశిక్ష విధించిందని తెలియజేశారు.

జులై 12 వ తేదీని నాథన్యాజిల్లాలో ఎత్తుకుపోబడిన ఇద్దరు బ్రిటిష్ సార్జెంట్లప్రాణాలను గురించి బేరమాడే వుద్దేశ మేమీలేదని ఒక పాలస్తీనాప్రభుత్వాధికారి తెలియజేశారు.

మరణదండన విధించబడిన ముగ్గురు యూదు దౌర్జన్యవాదులు ఇంక మూడుగంటలలో ఉరితీయ్యబడతారనగా వారిని జైలునుంచి తప్పించి తీసుకుపోవాలని కొందరు యూదు దౌర్జన్యవాదులు ఆయుధాలతోను, బాంబులతోను యాకర్ జైలుపై దాడిసలిపి సిమెంటుతో బలంగా నిర్మించబడిన ఒక జైలు రక్షక స్థావరాన్ని ధ్వంసం గావించారు. అయితే యీదాడి విఫలం చెయ్యబడింది.

ముగ్గురు దౌర్జన్యవాదులు ఉరితీయ్యబడ్డారని అధికారరీత్యా ప్రకటించబడి ఇంకా గంట అయినా కాకుండానే జెరూసలెంలో సిరియన్ అనాథాశ్రమం వద్ద ఒక పోలీసు లారీపై ఒక గ్రెనేడ్ విసరబడడంవల్ల అపాయసూచకంగా సైరెన్లు ధ్వనిచేశాయి.

**అపహృతులైన బ్రిటిష్ సార్జెంట్ల కొరకు హగానా అన్వేషణ**

జెరూసలెం, జులై 30:—

హగానా అనే యూదు రహస్యోద్యమం ఈ మాసారంభంలో నాథన్యాజిల్లాలో ఇర్గున్ దౌర్జన్యోద్యమం వారిచే అపహరించబడిన ఇద్దరు బ్రిటిష్ సార్జెంట్లను రక్షించే నిమిత్తం నేడు ఆ జిల్లాలో తీవ్రమైన అన్వేషణ ప్రారంభించిందని ఒక యూదు అధికారి తెలియజేశారు.

ఈ సార్జెంట్లనే, పాలస్తీనా అధికార్లచే యూదు దౌర్జన్యవాదులు ముగ్గురు ఉరితీయ్యబడిన సమయంలో ఉరి తీస్తున్నామని సోమవారంనాడు ఇర్గున్ ఉద్యమం ప్రకటించింది.

ముగ్గురు యూదుదౌర్జన్యవాదులు ఉరితీయ్యబడి 18 గంటలు గడిచినప్పటికి తాము అపహరించిన ఇద్దరు బ్రిటిష్ సార్జెంట్లగతి ఏమైనదో యూదు దౌర్జన్యోద్యమాలు ఇంతవరకు ఏమీ ప్రకటన చెయ్యలేదు.

**బెవిన్ విజ్ఞాపన**

లండన్, జులై 30—

పాలస్తీనా భావితో సంబంధంగల పక్షాలన్నీ మిత్రరాజ్యసమితి చేయదగు నిర్ణయానికి కట్టుబడడానికి అంగీకరించివుంటే మిత్రరాజ్య సమితిని దీక్షరించాలనే తలంపుతో యూదు దౌర్జన్యవాదులు జరిపే చర్యలు, బ్రిటన్ ప్రతిక్రియలు కూడా సంభవించి వుండకపోయేవి అని బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ బెవిన్ నేడు అన్నారు.

అనుమతి లేకుండా పాలస్తీనా చేరడానికి యత్నించిన 4,500 మంది యూదు శరణార్థులు తిరిగి పంపివేయబడడానికి యూదు ఏజన్సీదే బాధ్యత కాగలదని మిస్టర్ బెవిన్ అన్నారు.

ఫ్రాన్సుకు తిరిగి పంపివేయబడిన యూదు శరణార్థులు ఓడలనుంచి దిగ నిరోధిస్తున్నారని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయానికి తెలియజేయబడింది.

ఈ విషయాన్ని గురించి ముఖ్యులైన ప్రభుత్వోద్యోగులు చర్చిస్తున్నారని పోర్ట్ డిబౌలో నేడు అంటున్నారు.

**అట్లీకి యూదునాయకుని వినతి**

న్యూయార్కునుంచి ప్రపంచ యూదు కాంగ్రెస్ [illegible]

[illegible]

# లండనులో ఆఫ్ఘన్ ప్రధాని

## ప్రముఖులతో సమాలోచనలు సాగిస్తున్నాడట

### ఎవరెవరితో సంభాషించాడో ఎవ్వరూబయటపెట్టడంలేదట

లండన్, జులై 30—

ఆఫ్ఘన్ ప్రధాని, సర్వసేనాని అయిన మార్షల్ షామహమ్మద్‌ఖాన్ లండన్‌వచ్చి నాలుగురోజులైనా. ఈ నాలుగు రోజులూ ఆయన లండన్‌లో ఏమిచేస్తున్నాడో మాత్రం లండన్‌లోని ఆఫ్ఘన్ రాయబారి కార్యాలయం బయటపెట్టకుండా అతిరహస్యంగా వుంచుతున్నది.

అయితే లండన్‌లోని అత్యంత ప్రముఖులు కొందరితో ఆయన సంభాషించినాడని తెలుస్తున్నది. ఆయన సాగిస్తున్న సంభాషణలను వివరిస్తూ, ఆయన హోదానుబట్టి, లండన్‌లోని కొందరు ప్రముఖులు ఆయన్ను ఆహ్వానించినారని మాత్రమే లండన్‌లోని ఆఫ్ఘన్ ఉద్యోగులు అంటున్నారు.

అయితే, ఈ లండన్ ప్రముఖులెవ్వరో మాత్రం ఎవ్వరూ బయటపెట్టడంలేదు. కాని ఆఫ్ఘన్ సర్వసేనానికామన్‌వెల్తుకొలకుగాని (డొమినియన్‌ల కొలువు అన్నమాట,) ఇండియా కార్యాలయానికిగాని వెళ్లలేదనితెలుస్తున్నది అగస్టు 15 వ తేదీవరకు భారత సమస్యలను గురించి నిర్ణయాలు చేసే అధికారం ఇండియామంత్రి కార్యాలయానికే వుంది.

## వస్త్రోత్పత్తి హెచ్చింపు

### ఢిల్లీ సమావేశంలో

### శ్రీ సి. రాజగోపాలాచారిగారి వివరణ

న్యూ ఢిల్లీ, జులై 30—

"వస్త్రోత్పత్తిని తక్షణం అధికం చేయడం, ప్రజలకు ఇతోధికంగా వస్త్రాలు లభింపజేయడమనే ప్రధానోద్దేశంతోను టెక్స్‌టైల్ విధానాన్ని సంస్కరించ వలసివుంటుం" దని శ్రీ సి. రాజగోపాలాచారిగారు (పారిశ్రామిక సరఫరా శాఖ సభ్యుడు) జులై 28 వ తేదీని రాష్ట్రీయమంత్రుల, సంస్థాన ప్రతినిధుల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ అన్నారు.

ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. సింధు సరిహద్దు రాష్ట్రం, పశ్చిమ పంజాబ్, తూర్పు బెంగాల్ రాష్ట్రాలనుంచి, మైసూరు, గ్వాలియర్, ఇండోర్, హైదరాబాదు మున్నగు సంస్థానాలనుంచి ప్రతినిధులు వచ్చినారు. సర్ ఏ. రామస్వామి ముదలియార్ (మైసూరు దివాన్) పండిట్ గోవింద్ వల్లభపంత్ (యు. పి ప్రధాని,) ఖ్వాజీ అటావుల్లా (సరిహద్దు రాష్ట్ర మంత్రి ఈ సమావేశంలో చర్చలలో పాల్గొన్నారు. కేంద్రప్రభుత్వం తరపున శ్రీ ఎస్. ఏ. వెంకటరామన్ (ఐ. సి. ఎస్.) టెక్స్‌టైల్ కమిషనర్, శ్రీధరమ్ వీరగారు హాజరైనారు.

**కంట్రోలీ వుండాలనే సభా ప్రతినిధుల అభిప్రాయం**

ఈ సమావేశంలో జరిగిన చర్చలనుబట్టి అనేకరాష్ట్రాల సంస్థానాల ప్రతినిధులు నూలు బట్టల విషయంలో కంట్రోల్ వుండడానికే అనుకూలంగా అభిప్రాయం ప్రకటించినట్లు తెలుస్తున్నది. మైసూరు, ఒరిస్సా, సి. పి. ప్రాంతాల ప్రతినిధులు కంట్రోలు వుండడం అవసరమేనని ఒప్పుకుంటూ, కంట్రోల్ విధానాన్ని అందరికి న్యాయం జరిగేలాగ, ప్రజాస్వామిక సూత్రాలకు అనుగుణంగా అమలుపరచాలని సూచించారట. వస్త్రాల పంపకం పద్ధతులలో లోపం లేదని, ప్రస్తుతం వస్త్రాల సరఫరాయే ఎంత మాత్రం చాలడం లేదని వారు సూచించారట.

తరువాత సభవారు టెక్స్‌టైల్ కంట్రోల్ బోర్డుకుచెందిన పారిశ్రామికసంఘం, అడ్ హాక్ సంఘం చేసిన సిఫారసులను గురించి చర్చించారు.

కొన్ని ప్రాంతాలలో కోటాదార్లు మధ్యవర్తులుగా వున్నందున వస్త్రోత్పత్తికి గాని, పంపకానికి గాని, ప్రత్యేక సదుపాయం ఏదీ లేకపోయిన పక్షంలో, అట్టి చోట్ల కోటాదార్ల పద్ధతిని రద్దు చేయుటమే మంచిదని సభవారు అభిప్రాయపడ్డారు.

వస్త్రాల ధరల మార్పు సందర్భంలో అడ్ హాక్ కమిటీ సిఫారసులను గురించి సభవారు ఆలోచించారు. ముతక రకం వస్త్రాలను, సన్నరకం వస్త్రాలను గల ధరల వ్యత్యాసాన్ని చాలావరకు తగ్గించి, మిల్లులు ఎక్కువ ఉపయోగకరమైన ముతక రకం వస్త్రాలను మిల్లులు విశేషంగా ఉత్పత్తి చేయడానికి ప్రోత్సహించవలసిన అవశ్యకతను సభవారు గుర్తించారు.

[illegible]

లక్నో, జులై 29—

[illegible] తెలుస్తున్నది. [illegible] చేయబడుతుందని తెలుస్తున్నది.


గ్రైప్ సిరప్

గ్రైప్ సిరప్ చంటిపిల్లలకు, కడుపు నొప్పులకు బాధలేని, హాయి అయిన విరేచనకారి. పిల్లల ఆరోగ్యాన్ని గురించి ఏ కొంచెం అనుమానం తోచినా, ఒక మోతాదు గ్రైప్ సిరప్ యివ్వండి.

ఐ. టి. యల్. ప్రాడక్టు

ఉత్పత్తిదారులు: ది మైసూర్ ఇండస్ట్రియల్ అండ్ టెస్టింగ్ లేబరేటరీ లిమిటెడ్, మల్లేశ్వరం, బెంగుళూరు. సోల్ ఏజెంట్లు: బెస్ట్ అండ్ కంపెనీ, లిమిటెడ్, పోస్టుబాక్సు నెం. 63, మద్రాసు

ఏడ్చు వారిని నవ్వించును





అవుతుంది

నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లు

ఇవి నిస్సంకోచమైన భద్రతకలవి, వడ్డీ, పెట్టుబడి ధనానికీ ప్రభుత్వంహామీ కలదు. 12 సంవత్సరములలో ప్రతి విలువ 100-కి 50 వంతులు పెరుగును. పెట్టుబడిచేయు ఒక్కొక్క రూపాయ రూ 1-8-0 అగును. ఇది గవర్నమెంటు ఋణములమీద ఇవ్వబడు అత్యధిక వడ్డీ.

వచ్చే వడ్డీమీద ఇన్‌కంటాక్సు కట్ట నవసరంలేదు.

కొద్ది మొత్తములను దాచుకోగలవారు 1 రూపాయకు, 8 అణాలకు లేక 4 అణాలకు సేవింగ్సు స్టాంపులను కొనవచ్చును.

సర్టిఫికేట్లు, స్టాంపులుకూడ పోస్టాఫీసులలోగాని, (గవర్నమెంటువారిచే నియమింపబడిన) అధికారముపొందిన ఏజంట్ల వద్దగాని, సేవింగ్సు బ్యాంకులలోగాని దొరుకును.

ఈనాటి అత్యంత జనాదరణీయమైన పెట్టుబడి



"ఆంధ్రప్రభ"

1947 జులై 1 వ తేదీ లగాయతు ప్రకటన రేట్లు

డిస్‌ప్లే ప్రకటనలు

లోపలి పుటలలో సింగిల్ కాలం అంగుళానికి ఒక దఫాకు రు. 6-8-0 చొప్పున, 101 అంగుళాలకు, ఆపైన కాంట్రాక్టుకు సింగిల్ కాలం అంగుళానికి రు. 5 చొప్పున.

మొదటి పేజీ 50% అధికం
గరిష్ఠపు స్పేస్ 10''×2 కాలములు
కనిష్ఠపు స్పేస్ 2''×2 కాలములు

సోలస్ పొజిషన్ 100% అధికం
గరిష్ఠపు స్పేస్ / కనిష్ఠపు స్పేస్ } 10''×8 కాలములు

కంపెనీ ప్రాస్పెక్టసు వగైరా

పూర్తిపేజీ రు. 900. సగంపేజీ రు. 450.

సగం పేజీకి తగ్గితే, కాలం అంగుళానికి రు. 7 చొప్పున.

కంపెనీ మీటింగుల రిపోర్టులు, బ్యాలెన్సు షీట్లు, లీగల్ నోటీసులు, గవర్నమెంటు, మునిసిపల్, లోకల్ బోర్డు ఎన్నికల ప్రకటనలకు కాలం అంగుళం రు. 7 చొప్పున.

## లేఖలు

### మాగాణి గ్రామాలలో మిశ్రమ ఆహారం అక్రమం

ఆర్యా:

నెల్లూరు జిల్లాలో, నెల్లూరు, కోవూరు రెండూ మాగాణి తాలూకాలు. రాగులు, జొన్నలు, సజ్జలు మున్నగు మెట్టధాన్యాలను పంటనే చూడనివారు గూడా యీ రెండు తాలూకాలలో వున్నారు. ఈ పరిస్థితులలో ఈ తాలూకాలలోని గ్రామాలలో మిశ్రమ ఆహార ధాన్యాలను రేషనింగ్ షాపులలో యేర్పాటు చెయ్యడం అన్యాయం. ఉదాహరణకు కోవూరు తాలూకాలోని అల్లూరు గ్రామం చూడండి. ఈ గ్రామం జనాభా సుమారు పదివేలు. వీరు పదిహేనువేల ఎకరాలకు పైగా సాగుచేసినం పదివేలపుట్ల మొలకొలుకులు ధాన్యం ప్రారు. ఈ గ్రామంలోని ప్రజలకు కడుపు ఉనడానికి అవకాశంలేదు సరిగదా, అసలు ఈ ఆహారం సిద్ధియుండడంచూస్తే ఆశ్చర్యంగా వున్నది. ఇంతవరకు యీ సంవత్సరం అందరు బియ్యం భాగమేకాని మిగతా మిశ్రమభాగం వదలి వేస్తున్నారు.

ఈ మధ్య ధాన్యసేకరణ చాలా కటువుగా జరిగింది. చిన్న రైతులు, పేద రిక్కు, కూలివారు మరీ బాధపడ్డారు. ఈ దినం ఈ వర్గాలవారు కేవలం కూలిమీద, రేషన్ అంగళ్ళమీద ఆధారపడివున్నారు. ఈ పరిస్థితులలో రేషన్ డిపోల ద్వారా తవంబరులో యెత్తివేస్తామనడం మృత్యుదేవతను ఆహ్వానించడం అవుతుంది. అందువల్ల ప్రభుత్వం ఫుల్రైలరేషన్ను వట్నాలరేషనింగుతోపాటు ఏర్పాటు చెయ్యడం న్యాయం. లేకపోతే పరిస్థితులు తారుమారు కావచ్చు.

నెల్లూరు, జై. 28. — ఇట్లు, పి. లక్ష్మయ్య.

### స్కూల్ ఫైనల్ తెలుగు పాఠ్యపుస్తకం

అయ్యా,

ఉన్నతపాఠశాలలు తెరచి అప్పుడే ఒకటిన్నర నెల పైగా మించి పోయినది. కాని ఆంధ్రవిశ్వవిద్యాలయంవారు ప్రకటించే యస్.యస్. యల్. సి. తెలుగు పాఠ్యపుస్తకాలు యింకా వెలువడలేదు.

వాటిలోని సెలక్షన్లుకూడా పండితలోకానికికూడా బోధకమైనవికావు. ఏటేటా యిదే దుర్గతి. ఆలస్యంగా పుస్తకం రావటంతూవుంది. కాబట్టి ఇంతలో పాఠాలు పూర్తిచేయవలసివస్తే కొంత భాగం తీసివేయవలసివస్తుందని యస్. యస్. యల్. సి. బోర్డువారికి తెలియజేయడమైనది.

తవనపల్లి, 27-7-47. — విద్వాన్ కె. సుబ్బరామప్ప, బి. ఏ., బి. ఇడి., బి. ఓ. యల్.

### నెల్లూరు జిల్లావాసి దారుణ హత్య

#### ముగ్గురి అరెస్టు

మద్రాసు, జులై 28—

ఎగ్మూరునుంచి చెట్పట్టుకు పోవు ఎలక్ట్రిక్ రైలుబండి క్రిందపడిన వ్యక్తి నెల్లూరుజిల్లా వాస్తవ్యుడు లక్కల సుబ్బారెడ్డిగారని కనిపెట్టబడింది. సందర్భంలోనే పోలీసువారు మునిస్వామి, భుజంగరావు, రామయ్య, అనేవారిని అరెస్టుచేశారు. శ్రీ సుబ్బారెడ్డిగారు జులై 16 వ తేదీన ఎలక్ట్రిక్ రైలుబండి క్రింద పడ్డారని, ఆసుపత్రికి తీసుకొనిపోతుండగా, త్రోవలోనే చనిపోయారని ఇదివరకు ప్రకటింపబడింది. అయితే పోలీసువారు దర్యాప్తుచేయగా ఈ సందర్భంలో ఈ క్రింది సమాచారం తెలిసింది.

శ్రీ సుబ్బారెడ్డిగారిదగ్గర బర్మాకు వలసవెళ్ళేవారికి కావలసిన "గుర్తుకార్డు" ఉన్నదని, అయితే ఈ కార్డును ఇతరులకు అమ్మాలని ప్రయత్నం చేశాడని తెలుస్తున్నది. అందువల్లనే ఈ కార్డును భుజంగరావు అనే బ్రోకరుకు ఇచ్చాడట. కాని, భుజంగరావు ఆ కార్డును తిరిగి ఇవ్వలేదని, దానికిగాను ఈ విషయాన్నిగురించి పోలీసులకు తెలుపుతానని సుబ్బారెడ్డిగారు ఆ భుజంగరావును బెదిరించాడని తెలుస్తున్నది.

దొంగపేరులతోనూ, మోసపు కార్డులతోను అనేకమందిని బర్మాకు వలసపంపిస్తూ, భుజంగరావు ఇదొక రకమైన వ్యాపారం చేస్తున్నాడని తెలుస్తున్నది. అయితే సుబ్బారెడ్డివల్ల ఈ గుట్టు బయటపడుతుందేమోనని, రామయ్య అనే మరో బ్రోకరును, ఇమ్మిగ్రేషన్ ఆఫీసు నౌకరు మునిస్వామి అనే వానిని కూడ గట్టుకొని, సుబ్బారెడ్డిని కాళ్ళు చేతులూ కట్టివేసి, నోట్లో గుడ్డలు కుక్కి, చెట్పట్ ఎగ్మూరుస్టేషనుల మధ్యను రైలుపట్టాలమీద పడుకోబెట్టారని తెలుస్తున్నది.

శ్రీ సుబ్బారెడ్డిగారి తాలూకు కార్డును మార్కండయ్య అనే వానివద్ద పోలీసులు పట్టుకొన్నారు. ఈ కార్డును భుజంగరావు మార్కండయ్యకు అమ్మాడని తెలుస్తున్నది. ఇలాంటి అనేక కార్డులను కూడా పోలీసువారు పట్టుకొన్నారని తెలుస్తున్నది.

శ్రీ సుబ్బారెడ్డి తండ్రి నారాయణరెడ్డికూడా తన కుమారుని శవాన్ని గుర్తుపట్టాడని తెలుస్తున్నది.

### మద్రాసు అసెంబ్లీ

మద్రాసు, జులై 28—

మద్రాసు అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వంవారు ప్రవేశపెట్టబోతున్న బిల్లులను గురించి ఈ క్రింది సమాచారం తెలుస్తున్నది:

జైళ్లశాఖామంత్రి [illegible] బిల్లును ప్రవేశపెడతారని తెలుస్తున్నది. [illegible] కౌంటాదార్ల [illegible] బిల్లును ప్రవేశపెడతారని తెలుస్తున్నది. హోంశాఖామంత్రి శ్రీ [illegible]రాయన్గారు గుర్రపు పందెలకు [illegible] బిల్లును ప్రవేశపెడతారని తెలుస్తున్నది.

[illegible] వ తేదీన సుబ్రహ్మణ్య భారతి మెమోరియల్ [illegible] ప్రారంభోత్సవం శ్రీమతి సరోజినీనాయుడుగారు జరుపుతారని, ఆనాడే మంత్రులు ఆ సమావేశంలో పాల్గొనాలి గనుక ఆనాడే అసెంబ్లీ సమావేశ [illegible] ఉచితంకాదని అనేకమంది అసెంబ్లీ సభ్యులు శ్రీ కె. ష్ణుగంభీర్గారికి తెలియజేస్తున్నారట.

### కర్నూలు జిల్లాలో వేరుసెనగపిండి కొరత

#### వ్యవసాయశాఖ డైరెక్టరుకు రాయబారం

మద్రాసు, జులై 28—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ప్రతినిధులు శ్రీ కోగినేని లక్ష్మీనారాయణ, శ్రీ ఎస్. నరసింహారెడ్డి (కర్నూలు), శ్రీ ఆర్. ఎలరాంసింగ్ (నంద్యాల) గారలు 23 వ తేదీన వ్యవసాయశాఖ అడిషనల్ డైరెక్టర్ వద్దకు రాయబారంవెళ్లి దిగువ కనబర చిన అంశాలను చూపిస్తూ ఒక మెమోరాండాన్ని అందజేశారు:

మాగాణి భూములలో ఎకరానికి రెండు బస్తాలన్నా వేరుసెనగపిండి ఎరువు సరఫరా చేయాలి. కర్నూలు జిల్లాలో పశువులకు ఇతర ఆహారపదార్థం దొరకనందున వేరుసెనగపిండినే వుపయోగించవలసి వుంది కాబట్టి, వేరుసెనగపిండిని ఎరువుల మేతకు వుపయోగింపరాదన్న వుత్తర్వును తొలగించి జతపశువులకు కనీసం మూడు పౌనులు సరఫరా చేయాలి. రాయలసీమలో పెద్ద జిల్లాల ప్రాజెక్టు నిర్మాణం జరుగలేదు కాబట్టి, బావుల క్రింద వ్యవసాయం సాగించడానికి ఆయిల్ ఇంజిన్లు, పంపింగ్ సెట్లు హెచ్చుగా రాయలసీమకు ముఖ్యంగా కర్నూలుజిల్లాకు సరఫరా చేయాలి.

వ్యవసాయశాఖ అడిషనల్ డైరెక్టర్ అన్ని విషయాలు సావధానంగా విని, తగిన సహాయం చేయిస్తానని, త్వరలోనే వుత్తర్వు పంపుతానని బదులు చెప్పారు.

### కందుకూరులో మతకలహం

#### ఇరువురి మరణం: పదిమందికి గాయాలు

నెల్లూరు, జులై 27—

కందుకూరులో ఈ నెల 20 వ తేదీన హిందువులకు మహమ్మదీయులకు సంఘర్షణ జరిగింది. ఇరువురు మరణించారు. పదిమందికి గాయాలు తగిలినవి. గాయాలు తగిలినవారిలో యిరువురు స్త్రీలుకూడా వున్నారు. ఇప్పటికి 50 మందికిపైగా అరెస్టుచెయ్యబడ్డారు. వాణిజ్యం రాకపోకలు స్తంభించిపోయినవి. ఇంకా ప్రశాంత పరిస్థితులు యేర్పడలేదు.

### చెన్నపురి దుకాణాలలో నిల్వవున్న బట్టలు

#### ప్రభుత్వాధికారుల వివరణ

మద్రాసు, జులై 29—

బట్టలరేషన్ హెచ్చించాలని, తమవద్ద చాలా గుడ్డలు నిల్వలోఉన్నవని తెలియజేస్తూ చెన్నపురి బట్టల దుకాణాల చిల్లరవర్తకుల కార్య నిర్వాహకవర్గం వారి తీర్మానాన్ని ప్రభుత్వాధికారులకు తెలియజేస్తూ దీనికి మీరేమి చెబుతారని ప్రశ్నించగా అవసరాన్నిబట్టి ప్రజలకు కావలసిన బట్టలరేషన్ ఇచ్చారని, చెబుతూ దుకాణాలలో బట్టలు నిల్వ ఉండడానికి ఏవిధంగానూ అవకాశం లేదని చెప్పారు. ఆ అధికారులు ఈ క్రిందివిధంగా కూడా చెప్పారు.—

"గ్రామాలలో పంపిణీ చేయడానికి నిర్ణయించిన బట్టలకోటా కొన్ని కారణాలవల్ల ఆ గ్రామవారు ఇంకా తీసుకోలేదు. గనక, కొన్నిబట్టలు నిల్వలో ఉండవచ్చు అయితే కొన్ని రోజులలోనే ఈ బట్టల కోటా ఆ గ్రామాలకు పంపబడుతుంది. అదీగాకుండా రేషన్కార్డులు ఉన్నవారంతా పూర్తిగా తమ బట్టల రేషన్ ఇంకా తీసుకోలేదు కనుకనే కొన్ని బట్టలు నిల్వలో ఉన్నవి. అందువల్లనే సాలుకు నాలుగు దఫాలు, తప్పకుండా ప్రతివారు, తమ బట్టల రేషన్ తీసుకోవాలని ప్రభుత్వంవారు ప్రకటించారు. ఈవిధంగా నిల్వలో ఉన్న బట్టను ఉపయోగింపచేయాలని ప్రభుత్వ ఉద్దేశ్యం."

### బట్టల రేషన్ హెచ్చించాలి

#### చెన్నపురి బట్టల వర్తకుల తీర్మానం

మద్రాసు, జులై 28—

మద్రాసు నగర బట్టల దుకాణాల చిల్లరవర్తకుల సంఘకార్యనిర్వాహక వర్గసమావేశం శుక్రవారంనాడు శ్రీ ఎమ్. దాల్మియాగారి అధ్యక్షత క్రింద జరిగింది

ప్రస్తుతం అమలుపరుస్తున్న గుడ్డలరేషనింగును ప్రభుత్వం తీసివేయాలని, లేదా, నాలీనా 6 గజాలు ఇచ్చేవారికి 10 గజాలు, 2 గజాలు ఇచ్చేవారికి 4 గజాలు గుడ్డలరేషన్ను హెచ్చించాలని కోరుతూ, చిల్లరవర్తకుల దగ్గర గుడ్డలు చాలా నిల్వలో ఉన్నవని, వివరిస్తూ ప్రభుత్వంవారు కార్డుల ప్రకారం ఇచ్చే గుడ్డలను ప్రజలు ఇదివరకే తీసుకొన్నారని కూడా తీర్మానించారు.

### శ్రీ కొల్లా వెంకయ్య, అల్లంపాటి రామచంద్రారెడ్డిగార్ల అరెస్టు

నెల్లూరు, జులై 29—

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కొల్లా వెంకయ్యగారిని, నెల్లూరుజిల్లా రైతుసంఘాధ్యక్షులు శ్రీ అల్లంపాటి రామచంద్రారెడ్డిగారిని 27 వ తేదీ రాత్రి [illegible] గ్రామంలో [illegible] వారంట్లు లేకుండా అరెస్టు [illegible] సబ్జైలుకు [illegible]

# ఆంధ్రరాష్ట్రవార్తలు

### కాకినాడ

28 వ తేదీ సాయంత్రం కాకినాడలోని [illegible] గ్రంథాలయ భవనంలో శ్రీ [illegible] గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. [illegible] నిజాం సంస్థానంలోని అమాయకపు ప్రజలపై [illegible] నైజాంలో అత్యాచారాలు చేసినవారిని ప్రభుత్వం సత్రమంగ విచారణచేసి శిక్షించాలని కోరుతూ, శ్రీ వావిలేపు జోగిరాజుగారు ప్రసంగించారు. శ్రీ అయ్యగారి [illegible]రావుగారు తదితరులు [illegible] కాంగ్రెసువారికి ఆంధ్రులందరు సహాయం చెయ్యాలని చెప్పారు. హైదరాబాదు సంస్థానం ఇండియన్ యూనియన్లో చేరాలని, సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వం స్థాపించాలని తీర్మానం చెయ్యబడింది.

### కనగాల

25 వ తేదీని నాసికయువజన కాంగ్రెస్ ఆవరణలో శ్రీ బొట్టి వెంకట సుబ్బారావుగారి అధ్యక్షతను పౌరసభ జరిగింది.

నిజాం సంస్థానంలో జరుగుతున్న అత్యాచారాలను గురించి పలువురు ప్రసంగించారు. నైజాం సంస్థానం ఇండియన్ యూనియన్లో చేరాలని, సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వం స్థాపించాలని తీర్మానాలు చేశారు.

### కోసూరు

27 వ తేదీ ఆదివారం కోసూరు గ్రామ హిందీ ప్రేమీమండలి ఎర్వసభ్య సమావేశం శ్రీ తాడేపల్లి వీర హనుమంతరావుగారి అధ్యక్షతను గాంధీ హిందీపాఠశాలలో జరిగింది. హిందీ ప్రేమీమండలి ప్రయోజనాలను గురించి ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచారసంఘ వ్యవస్థాపకులు శ్రీ మైనేపల్లి సీతారామయ్యగారు మాట్లాడిన పిమ్మట, కార్యవర్గం ఎన్నుకోబడింది.

### రేపల్లె

23 వ తేదీన రేపల్లెలో శ్రీ గోపీనాథాచార్యులుగారి (పల్లవోలు మునసబు) అధ్యక్షతను జరిగిన సభలో చిలకలూరిపేట వాస్తవ్యులు, నాదస్వర విద్వాంసులు [illegible] గుంటుపల్లి రామమూర్తిగారికి సన్మానం జరిగింది.

### మదనపల్లి

మదనపల్లి తాలూకా జటిల వర్తకసంఘ ద్వితీయ వార్షికోత్సవం 27 వ తేదీన ఆంధ్ర ఛేంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి టి. వి. యెతిరాజులుసెట్టిగారి అధ్యక్షతను జరిగింది. అధ్యక్షులు ఉపన్యసిస్తూ, నేడు అమలుపరచబడుతున్న గుడ్డల రేషనింగ్ సక్రమంగా పని చేయటంలేదనీ, గుడ్డలపై కంట్రోలు తొలగించాలనీ చెప్పారు. అధికారులలో లంచగొండితనం తగ్గలేదనీ, ఆ విషయమై తాము ప్రభుత్వానికి తెలియజేశామనీ కూడా అన్నారు. ఛేంబర్ ఆఫ్ కామర్సులో చేరడానికి ఈ జటిలవర్తకసంఘంవారు తీర్మానించుకున్నారు.

### సింగపేట

25 వ తేదీ ఉదయం నెల్లూరుకు 20 మైళ్ళ దూరంలోవున్న సింగపేట అను గ్రామంలో గ్రామ పార్టీలకు సంబంధించిన పెద్ద కొట్లాట జరిగింది. పదిమందికి మోపైన దెబ్బలు తగిలినవి. మస్తానయ్యకు బలమైన గాయాలు తగిలినవి. ఆయన అల్లూరు ఆసుపత్రిలో చేర్చబడ్డాడు. ఆనాటి రాత్రే ఆయన మరణించినారు.

### కొత్తగుమ్మిడిపూడి

కొత్తగుమ్మిడిపూడిలో 28 వ తేదీని శ్రీమునుస్వామిసెట్టి అధ్యక్షతను శ్రీ వేణుగోపాల్ చేనేత పారిశ్రామిక సంఘం స్థాపించబడింది. ఆరణి చేనేతపారిశ్రామిక సహకారసంఘం స్పెషల్సిబియర్ ఇన్స్పెక్టరు శ్రీ ఎన్. శ్రీ రాములుగారు ప్రారంభోత్సవం చేశారు.

# మునగాల వ్యవహారం

## పరిష్కారం నిమిత్తం మంత్రి శ్రీ కళావెంకట్రావుగారు చేసిన ప్రయత్నాల సమీక్ష

(మన విలేఖరి)

బెజవాడ జులై 29—

మునగాల జమీందారీలోని తగాదాలను స్వయంగా పరిశీలించడానికి బయలుదేరిన మద్రాసు ప్రభుత్వం రెవిన్యూమంత్రి కళా వెంకట్రావుగారు బెజవాడవచ్చి, జులై 17 వ తేదీన జరిగిన కాల్పులలో గాయాలుపడినవారిని చూడడానికిగాను గవర్నమెంటు ఆసుపత్రికి వెళ్ళారు. మంత్రిగారివెంట పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కాకాని వెంకటరత్నంగారు, పేట బాపయ్యగారు, గొట్టిపాటి బ్రహ్మయ్యగారు, మరుపిళ్ళ చిట్టిగారు, ఎన్. వి. రాఘవయ్య, ఎమ్.ఎల్.యే, పి. వెంకటసుబ్బయ్యగార్లు, వై. సుబ్రహ్మణ్యం, పి. గణపతిరావు, పాత్రుడుగార్లు, వై. కృష్ణారావుగారు, కానూరి బలరామయ్యగారు మొదలగువారుకూడా ఆసుపత్రికి వెళ్ళారు.

పి. వి. నరసింహరాజు (జిల్లా కలెక్టరు), బాలకృష్ణమీనన్ (డి ఎస్. పి.), ఖాన్ సాహెబ్ అబ్దుల్ సత్తార్ (డి. వై. ఎస్. పి.), బి. సుబ్బారావుగార్లు మొదలగు అధికారులు కూడా మంత్రిగారివెంట ఆసుపత్రికి వెళ్లారు.

గాయాలు తగిలినవారి ఆరోగ్యాన్ని గురించి మంత్రిగారు పరామర్శిస్తూ, పోలీసుల కాల్పులు జరిగిన నాటి సంఘటనలను గురించి కూడా గాయాలు తగిలినవారు చెప్పగాతెలుసుకొన్నారు. చేతులు మెలివేయబడి ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న కరివిర్ల కరణంగారిని కూడా మంత్రిగారు పరామర్శిస్తూ, "మీకు కులాసా చిక్కేసరికి జమీందారీ పద్ధతి రద్దు అవుతుంది. మీరేమీ భయపడకండి" అని చెప్పారు.

తర్వాత మంత్రిగారు మునగాలకు బయలుదేరారు. త్రోవలో త్రిలోచనపురం గ్రామస్థులు మంత్రిగారికి ఒక నివేదికను సమర్పించుకొన్నారు. ఆ గ్రామప్రాంతంలోని అడవి కొట్టివేయబడి బంజరుగా ఉన్నభూమిని తాత్కాలికంగా "లంబాడీలు" సాగుచేసుకోడానికి అనుమతి ఇప్పించవలసిందని ఆ గ్రామస్థులు తమనివేదికలో తెలియజేశారు. ఈ విషయాన్ని గురించి ఆలోచిస్తామని కలెక్టరుగారు సమాధానం చెప్పారు.

మిడిల్స్కూలు స్థాపించాలని, రవాణా సౌకర్యాలు ఏర్పాటుచేయాలని, చెరువులు బాగుచేయించాలని, కోరుతూ కందింకర్ల గ్రామస్థులు మంత్రిగారికి ఒక నివేదికను సమర్పించుకొన్నారు. వీరికి సమాధానం చెబుతూ మంత్రిగారు ఇలా అన్నారు:-

"జమీందారీల రద్దుబిల్లు తయారుచేశాం. రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశంలో ఈ బిల్లు ప్రవేశపెడతాం"

డిసెన్యూలను వినియోగించాలని రైతుసంఘం వారు సమర్పించిన నివేదికలోని కోరికకు సమాధానం చెబుతూ ఈ విషయాన్ని గురించి ప్రత్యేకంగా నియమించ బడిన కమిటీవారు పరిశీలిస్తున్నారని, అందరూ కారపోయినా, కొంతమందిపైనా ప్రభుత్వంవారు పెట్టిన [illegible] మంత్రిగారు చెప్పారు. జమీందారీ పద్ధతి [illegible] దురాక్రమణలవల్ల [illegible] రైతులు శాంతంగా ఉండవలసిందనికూడా మంత్రిగారు కోరారు.

ఆ తర్వాత [illegible] పోలీసుల కాల్పులు జరిగిన [illegible] రైతులను [illegible] రైతుసంఘం [illegible] బ్రహ్మయ్య గారి అవార్డును జమీందారు అమలుపరచకపోవడం [illegible] బ్రహ్మయ్యగారి అవా[illegible] అమలు కాకుండా ఉన్నదనే నెపంతో జమీందారు భూములను ఆక్రమించామనికూడా రైతులు మంత్రిగారికి చెప్పారు. అలా చేయడం మంచిదికాదని రైతులకు మంత్రిగారు చెప్పారు. ఆకతాయిలోని ఉద్రేకాన్నిబట్టి ఆవిధంగా చేశామనికూడా రైతులు మంత్రిగారికి చెప్పారు. ఆ తరువాత పోలీసుల కాల్పులను గురించి తదితర విషయాలను గురించి మంత్రిగారితో రహస్యంగా మాట్లాడాలని అనేకమంది కోరారు. వారికోరికపై కొంతసేపటివరకు అనేకమందితో మంత్రిగారు రహస్య సంభాషణలు జరిపారు. వారిలో అనేకమంది స్త్రీలు కూడా ఉన్నారు.

మంత్రిగారు మునగాలకు తిరిగివచ్చి, మునగాల జమీందారుతో ప్రత్యేకంగా మాట్లాడారు.

తరువాత బంగాళా ఆవరణలో బహిరంగసభ జరిగింది. జోరుగా వర్షంకురుస్తున్నప్పటికీ చుట్టుపక్కల గ్రామాలనుంచి దాదాపు 4000 మంది ప్రజలు ఆసభకు వచ్చారు. పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి పేట బాపయ్యగారు సభకు అధ్యక్షతవహించారు. అవార్డును తయారుచేసిన శ్రీ బ్రహ్మయ్యగారు సభలో ఉపన్యసిస్తూ ఇంతకాలంవరకూ తన అవార్డు ఎందువల్ల అమలుపరచబడలేదో వివరంగా తెలియజేశారు. ఆ రోజులలో తన అవార్డుపై రాజీకి ఆనాటి రైతునాయకులు అంగీకరించలేదని బ్రహ్మయ్యగారు చెబుతూ ఈనాడు జమీందారూ, రైతులూ కూడా ఆనాటి అవార్డుకు అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నందుకు తనకు చాలా సంతోషంగా ఉన్నదని చెప్పారు. 1939 లో బ్రహ్మయ్యగారి అవార్డును అమలు జరిపించడానికి ప్రత్యేకంగా నియమింపబడిన ఎర్నేని సుబ్రహ్మణ్యంగారు, కలపాల సూర్యప్రకాశరావుగారు కూడా సభలో ఉపన్యసించారు. కె. సుబ్బారావుగారు మంత్రిగారికి సన్మానపత్రం సమర్పించారు.

తరువాత మంత్రి వెంకట్రావుగారు మాట్లాడుతూ రెండునెలలో జమీందారీ చట్టాన్ని మద్రాసు అసెంబ్లీలో ప్రవేశ పెడుతున్నానని చెబుతూ మంత్రిగారు ఇలా అన్నారు.—"రైతులకు లాభదాయకంగా శాసనం చేయాలంటే రెండు విషయాలను గమనించాలి. అందులో మొదటిది జమీందారుకు రైతుకు ఎలాటి సంబంధం ఉండాలి? రెండవది. రైతుకు భూస్వామికి ఎలాంటి సంబంధం ఉండాలి? జమీందారీల రద్దు చట్టంతో మొదటి సమస్య పరిష్కారమౌతుంది. రెండో సమస్య పరిష్కారానికి జమీందారీప్రాంతాలను రైతువారీ ప్రాంతాలుగా మార్చాలి"

జమీందారు గనక, బ్రహ్మయ్యగారి అవార్డును అమలు జరపకపోతే ఏమిజరుగుతుందో తెలియజేస్తూ మంత్రిగారు ఇలా అన్నారు.—

"జమీందారీలను ప్రభుత్వంవారు రద్దుచేయాలి. ఆ పనిని మేము శాసనరీత్యా వెంటనేచేస్తాం. రైతులకు చాలా లాభం కలుగుతుంది, అయితే హింసావిధానాలు అవలంభించడంవల్ల మీకేమీ లాభం కలగదు. పైగా ప్రజలు మితిమీరి ప్రవర్తించడంవల్లనే పోలీసులు ఇక్కడ ఉన్నారు. మీరు శాంతంగా ఉంటే పోలీసులు వెంటనే వెళ్ళిపోతారు."

### శ్రీ కస్తూరి వీరాస్వామి రెడ్డిగారి మరణం

[illegible], జులై 28—

[illegible] గ్రామ [illegible] 26 [illegible] 64 [illegible] విద్యార్థి [illegible] వాటు [illegible]

27 వ తేదీని [illegible] చేశారు. నేడు స్కూలు మూసివేయబడినది [illegible] స్మారక సభలు జరిగినవి.

## బులియన్ రిపోర్టు

మద్రాసు జులై 31—

[illegible] రేట్లు

| | రూ. అ. పై. |
|---|---|
| నవరం చిల్లరధర | 75 8-0 |
| పొట్ల బంగారం | 109 8-0 |
| మూనా బంగారం | 108 0-0 |
| వెండి వండుబులాలు | 176 0-0 |
| వెండి తులం | 1-12-6 |

**ఆముదం**

| | |
|---|---|
| బారువ | 345- 0-0 |

**పంచదార**

| | |
|---|---|
| 2 అందరు "లోహట్లు" | 65- 7-0 |

**వేరుశెనగగింజలు**

| | | |
|---|---|---|
| (53, పౌనులు) మెసిస్ సరకు కొత్తది "బజారు ధర" | | 149-0-0 |
| వేరుశెనగనూనె బజారు ధర (రెడీ) | 318-0-0 | 322-0-0 |

**కొబ్బరి యానె**

| | |
|---|---|
| (38 పౌన్లు) గల డబ్బి 1 కి | 32- 4-0 |

**న్యూయార్కు పత్తి [అక్టోబర్]**

జులై 30—

| | |
|---|---|
| నేటి ఓపెనింగు | 33 53 |
| నేటి క్లోజింగు | 33.70 |

### 1947 సర్వజిత్ నామ సంవత్సర అధికశ్రావణ శుద్ధ పౌర్ణమి శుక్రవారం ఆగస్టు 1-వ తేదీ

పౌర్ణమి తె. 5.47 గంటలవరకు

ఉత్తరాషాఢ నక్షత్రం రాత్రి 7-4 గంటలవరకు

వర్జ్యం: రాత్రి 11-20 నుంచి 1-6 గంటలవరకు

### చెన్నపురిలోని పార్కులు

మద్రాసు, జులై 30—

మద్రాసు నగరంలోని పార్కులలో సభలు జరగకూడదనే విషయంమీద మద్రాసు నగర కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో చర్చలు జరిగినవి. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన "హైడ్ పార్కు"లో కూడా సభలు జరపడానికి అవకాశం వున్నప్పుడు, చెన్నపురిలోని పీపుల్సు పార్కులో మాత్రం సభలు జరపరాదని ఎందువల్ల నిషేధించాలని కొంతమంది వాదించారు. పురజనులు ఆనందంగా కాలక్షేపంచేయడానికే పార్కులు నిర్మించబడినవిగాని ఆ పార్కులలో సభలు ఏర్పాటుచేసి, లేనిపోని గల్లంతుతో పార్కులన్నీ చెడగొట్టబడడం మేము ఏమాత్రం సహించమనికొంతమంది ప్రతివాదం చేశారు.


సర్వంరవాణా సముపాయానికి 3/4 టన్ 4×4 వెపన్స్ కారియర్ను వాడండి



డాడ్జ్ వెపన్స్ కారియర్ ట్రక్—పోలీసులు, సైనికులు, కార్మికులు, ఆఫీసు ఉద్యోగులు మున్నగువారినిగాని, తేలిక సామగ్రినిగాని తీసుకువెళ్లడానికి మిక్కిలి అనువైనది. బెంగాల్, బిహార్, యు. పి., పంజాబ్, హైదరాబాదు, మైసూరు, బికనీర్, గ్వాలియర్ మున్నగు ప్రదేశాలలో సంస్థానాలు, రాష్ట్రీయప్రభుత్వాలు, పారిశ్రామిక సంస్థలు ఈ ట్రక్కులను విశేషంగా ఉపయోగిస్తున్నవి.

గ్యాలన్ పెట్రోల్తో 12—14 మైళ్ళ ప్రయాణం. వెల రు. 6,000/-

పెర్సనల్ కారియర్: హెచ్చుమందినిగాని, బరువు సామగ్రినిగాని తీసుకువెళ్లడానికి 1½—3 టన్ ట్రక్ను మేము సిఫారసుచేస్తున్నాము. అన్నిరకాల బరువు పనుల నిమిత్తం ఇది అతిదృఢంగా నిర్మించబడింది. వెల రు. 6,000/-



మావద్ద విశేషంగా విడిభాగాలు కంట్రోల్ ధరలకు లభించగలవు. రిప్లేస్మెంటు నిమిత్తం రికండిషండ్ ఇంజన్లను రు. 900/- కు సప్లయిచేస్తాము. పాత ఇంజనును ఇచ్చివేయాలి.

Allen Berry & COMPANY LIMITED 62, HAZRA ROAD, CALCUTTA — డాల్మియా - జెయిన్ ఎంటర్ప్రయిజ్

శాఖలు: కలకత్తా — 24 బి. పార్కు స్ట్రీట్. బొంబాయి—17-బి. ఎర్ఫిన్స్టన్ సర్కిల్. న్యూఢిల్లీ — 13-17ఇ. కన్నాట్ సర్కస్. మద్రాసు—110 111. ఆర్మీనియన్ స్ట్రీట్. లాహోరు — 59. ది మాల్. లక్నో — 32. స్టేషను రోడ్డు. పాట్నా — స్టేషన్ రోడ్డు, బిహార్. హజారీబాగ్ -1. శివో రోడ్ బిహార్. నాగపూర్-జె. జి. బిల్డింగ్, కింగ్స్వే. శ్రీనగర్ — కాశ్మీరు. A.B/3

సెంటినల్ అస్యూరెన్స్ కంపెని, లిమిటెడ్ బొంబాయి (ఇండియాలో స్థాపితం)

జీవితభీమా, అగ్ని, మోటార్, నౌకా, కార్మిక నష్టపరిహారం, కంట్రాక్ట్ వగైరా భీమా వ్యవహారాలు నిర్వహిస్తారు.

జనరల్ డిపార్ట్మెంటు ఆఫీసు: మద్రాసు 291, లింగిచెట్టి వీధి, మద్రాసు 1.

జీవిత భీమాశాఖ: బెంగుళూరు 66/2, 4 వ క్రాస్లేన్, గాంధినగర్, బెంగుళూరు

ప్రాతినిధ్యంలేని ప్రాంతాలన్నిటిలో ప్రతినిధులు కావలెను

ఎయిర్ మెక్ రేడియోలు నమ్మకమైనవి, ఏరికోరినవి, స్వరసౌష్ఠవం కలవి




• మోడలు ఎ టి యస్ 746 వాట్లు, 7 వాల్వులు, 4 వేవ్ బాండ్లు, ఎ. సి. రిసీవరు 10-545 మీటర్లు. రేడియో ఫ్రీక్వెన్సీ "మాజిక్ ఐ" కంటికి కనబడునట్లు శ్రుతిచూపు సూచనలు గలవు. 4 3 వాట్లు వవరుగల 10" స్పీకరు వేగముగా ట్యూన్ చేయుటకు వీలయినది. ధర రు. 650/-

మార్కెట్టులో విచారించితే యిప్పుడు వచ్చే రేడియోలన్నీ ఇంచుమించుగా ఒకే ధరలోవున్నట్లు మీకు తెలుస్తుంది. కాని ట్యూన్ చేసిచూస్తే ఎంతో తేడా! యుద్ధానికిపూర్వము వచ్చే రేడియోలయొక్క ధ్వని, రాగము మీకు సంతృప్తికరముగా యుంటే మంచిదేకాని రేడియో పరిశ్రమపొందిన పరిశోధనల మార్పులతో స్వచ్ఛమగు ధ్వని, మంచిరాగము వీటిని మీ యింటిలో వినాలంటే ఎయిర్ మెక్ కొత్త మోడలే సరియైనది. వర్తకులు దీనిని మీకు వినిపించుటకుగాని, మీరు ట్యూనుచేసి వినుటకుగాని మిక్కిలి సంతోషకరమైనది.

యీ క్రింది రకములుగూడా కలవు

• ఎ టి యస్ 530 వాట్లు 5 వాల్వులు, 3 వేవ్ బాండ్లు, ఎ సి రిసీవరు. 13-550 మీటర్లు 4½ వాట్లు, వవరుగల 8" స్పీకరు. వేగముగా ట్యూన్ చేయుటకు వీలయినది. ధర రు. 480/-

• ఎ టి యస్ 535 వాట్లు 5 వాల్వులు, 3 వేవ్ బాండ్లు ఎ సి రిసీవరు. 13-550 మీటర్లు. 4½ వాట్లు వవరుగల స్పీకరు. ధర రు. 475/-

• యు టి యస్ 846 వాట్లు 6 వాల్వులు 4 వేవ్బాండ్లు ఎసి/డిసి రిసీవరు. 10-545 మీటర్లు. 3 3 వాట్లు వవరుగల 10" స్పీకరు. వేగముగా ట్యూన్ చేయుటకు వీలయినది. ధర రు. 650/-

చెన్నరాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్, హైదరాబాదు సంస్థానాలకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

మెసర్స్ మైసూర్ ఏజెన్సీస్ లిమిటెడ్, 13, అంగప్ప నాయికన్ వీధి, జి. టి. మద్రాసు

మైసూర్ ఎయిర్ మెక్ లిమిటెడ్


Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 182
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శనివారం
2-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు:

## జవహర్‌లాల్ నెహ్రూతో డచ్చి రాయబారి సంభాషణ

న్యూ ఢిల్లీ, ఆగస్టు 1—

ఇండియాలో నెదర్లాండ్స్ రాయబారిగా నియమించబడిన మిస్టర్ ఆర్నాల్డ్ థియోడర్ లాంపింగ్ నిన్న ఉదయాన ఇక్కడికి వచ్చారు. నిన్ననే భారత ప్రభుత్వ విదేశాంగ వ్యవహారాల శాఖాధ్యక్షుడు పండిట్ నెహ్రూతోను, సెక్రటరీ జనరల్ సర్ గిరిజా శంకర్ బాజ్‌పాయ్‌తోను ఈయన సంభాషించారు.

## జావాలో భారతీయ విమానం కూల్చు

మరణించినవారికి అంత్యక్రియలు

బటేవియా, జులై 31—

మంగళవారంనాడు జోగ్జకార్తా విమానాశ్రయం దగ్గర డచ్చి విమానాలు కూలవేసిన భారతీయ విమానంలో ప్రాణాలు కోల్పోయిన ముగ్గురు బ్రిటిష్‌వారు నేటి మధ్యాహ్నం జోగ్జకార్తాలో సైనిక లాంఛనాలతో ఖననం చెయ్యబడ్డారు.

# ఇండొనీసియాపై భద్రతా సంఘ సభలో చర్చ

## స్వతంత్ర భారత ప్రభుత్వం

### మంత్రుల ప్రమాణ స్వీకరణకు సుముహూర్త నిర్ణయం

### 15 వ తేదీ ఉదయం గ్రహకూటం సరిగా లేనందున 14 వ తేదీ అర్ధరాత్రి వేళ

న్యూ ఢిల్లీ, ఆగస్టు 1—

ఇండియా డొమినియన్ తొలి మంత్రివర్గం ఆగస్టు 14 వ తేదీ అర్ధరాత్రి గడిచిన మరు నిమిషంలోనే ప్రమాణస్వీకరణ చేస్తుంది. ఆగస్టు 15 వ తేదీ ఉదయం గ్రహకూటం అనుకూలంగా లేదని జ్యోతిష్కులు సలహా చెప్పినందున ఈ ఏర్పాటు చెయ్యబడింది. రాజ్యాధికార ప్రదానం బ్రిటిష్ పార్లమెంటుచే నిశ్చయించబడిన ప్రకారం ఆగస్టు 15 వ తేదీనే జరుగుతుంది. అయినా, జ్యోతిష్కుల సలహాను మన్నించి, మంత్రులు 14 వ తేదీ అర్ధరాత్రికే ప్రమాణస్వీకరణ చేస్తారు. వెనుక జరిగిన సిమ్లా సమావేశం విఫలమైపోతుందని జ్యోతిష్కులు ముందుగానే చెప్పివున్నారు.

## యుద్ధం విరమించి, ఉభయ సేనలు పూర్వపు స్థానాలకు తిరిగిపోవాలని ఇండియా సూచన

### మధ్యవర్తి పరిష్కారానికి డచ్‌వారు అంగీకరించాలని ఆస్ట్రేలియా పట్టు

### తప్పు రిపబ్లికనులదే అనీ, కల్లోలం తగ్గగానే సంప్రతింపులు సాగిస్తామని నెదర్లాండ్స్ ప్రతినిధి వితండవాదం

లేక్‌సక్సెస్, జులై 31—

ఇండొనీసియాలోని డచ్‌వారేమి, రిపబ్లికనులేమి తక్షణం యుద్ధం విరమించడమేగాక, యుద్ధం ప్రారంభానికిపూర్వం ఏ స్థానాలలో వున్నారో, అక్కడికి తరలిపోవాలని ఇండియా నేటి రాత్రి భద్రతా సంఘ సభలో ప్రతిపాదించింది.

భారత ప్రభుత్వ ప్రతినిధిగా న్యూయార్క్‌కు ప్రత్యేకంగా పంపబడిన మిస్టర్ బి. ఆర్. సేన్ ఆస్ట్రేలియా ప్రతిపాదనపై ప్రసంగిస్తూ పైన పేర్కొన్న సూచనను చేశారు.

ఆస్ట్రేలియా ప్రతిపాదనను బలపరుస్తూ మిస్టర్ సేన్ ఇలా అన్నారు:

"మిత్రరాజ్య ప్రణాళిక ఏడవ అధ్యాయాన్ని పురస్కరించుకొని ఆస్ట్రేలియా, ఇండొనీసియా సమస్యపై ఫిర్యాదుచేయడం ముదావహం. దీనికి మేము ఆస్ట్రేలియాకు కృతజ్ఞులం. మా ఫిర్యాదు శ్రద్ధగా పరిశీలించబడగలదని నిరీక్షిస్తూ, ఆస్ట్రేలియా ప్రతిపాదనతో మేము సంపూర్ణంగా ఏకీభవిస్తాం."

మిత్రరాజ్య ప్రణాళిక ఏడవ అధ్యాయాన్నిబట్టి శాంతిక ప్రమాదం సంభవించిందీ లేనిదీ, ఒకవేళ సంభవించివుంటే అంతర్జాతీయ శాంతి పరిరక్షణకు తీసుకోదగు చర్యలను భద్రతా సంఘం నిర్ణయించవలసివుంటుంది.

భారత ప్రభుత్వం తరఫున పండిట్ నెహ్రూ భద్రతా సంఘానికి అందజేసిన ప్రతిపాదన ఇండొనీసియాలోని ప్రస్తుత పరిస్థితిని తొలగించవలసినదని కోరుతున్నది.

రెండు ప్రతిపాదనలకు గల భేదాన్ని వివరిస్తూ మిస్టర్ సేన్ ఈ విధంగా అన్నారు:

"మిత్రరాజ్య ప్రణాళికలో ఏడవ అధ్యాయాన్ని పురస్కరించుకొని ఆస్ట్రేలియా, ఆరవ అధ్యాయాన్ని పురస్కరించుకొని ఇండియా భద్రతా సంఘానికి ఫిర్యాదు చెయ్యడంలోని భేదాన్ని గురించి ఒకమాట చెప్పగోరుతున్నాను.

"ఇండియా తన ఫిర్యాదుకై పురస్కరించుకొన్న ఆరవ అధ్యాయం, అంతర్జాతీయ శాంతి భద్రతలకు ముప్పు గొనిరాదగు వివాదాలకు సంబంధించినది. ఆస్ట్రేలియా ఫిర్యాదు ఆధారపడ్డ ఏడవ అధ్యాయం శాంతికి యథార్థంగా ప్రమాదం సంభవించినపరిస్థితికి చెందుతుంది.

#### భేదం ఏమీ లేదు

"నిజానికి ఈవిషయంలో ఇండియా, ఆస్ట్రేలియాలమధ్య అభిప్రాయభేదంఏమీలేదు. భద్రతా సంఘంలో ఇండియాకు సభ్యత్వం లేనందున మరీ అవసర పరిశీలనకు వీలిచ్చే ఏడవ అధ్యాయాన్ని పురస్కరించుకొని ఫిర్యాదు చెయ్యడానికి మాకు అవకాశంలేదనే మేము భావించాం.

"ఆస్ట్రేలియా ప్రతిపాదనపై వెన్వెంటనే చర్య తీసుకొన్నందులకు భద్రతా సంఘానికి భారత ప్రభుత్వం కృతజ్ఞతను వెలిబుచ్చుతున్నది. వాస్తవానికి ఆస్ట్రేలియాకంటె కొంచెం ముందుగా మాత్రమే మేము భద్రతా సంఘానికి మా ఫిర్యాదును అందచేశాం. డచ్ ఇండొనీసియన్ వివాద పరిష్కారానికి మేము చేసిన ఇతర ప్రయత్నాలు అన్నీ విఫలమైనట్లు తోచినప్పుడుటనే తుది యత్నంగా మీ కడకు వచ్చాం."

"ఇండొనీసియాలో ఇప్పుడు పెద్ద ఎత్తున సంగ్రామం సాగుతున్నది. ఈ యుద్ధాన్ని నిలుపు చెయ్యడమే మా ప్రభుత్వపు తక్షణ లక్ష్యం.

#### 'తొల్లిటి స్థానాలకు తరలిపోవాలి'

"వివాదంలోని గుణదోషాలనుగురించి చర్చించి పరిశీలించడానికి కావలసినంత వ్యవధి వుంటుంది. అయితే హృదయం కలవరించురూరూరా నిరసించే ఈ సమరాన్ని ముగింపజేయడమే ప్రస్తుతంలో అత్యవసరం.

"ఉభయపక్షాలు వెంటనే యుద్ధం విరమించవలసిందిగా ఆదేశించమన్న ఆస్ట్రేలియా ప్రతిపాదనతో మేము పూర్తిగా ఏకీభవిస్తున్నప్పటికీ, యుద్ధ [illegible] ఆదేశించడం చాలదని, యుద్ధ [illegible] ఉభయులసైన్యాలు [illegible] స్థానాలకు మరలి [illegible] ఆదేశించడం [illegible] అలా కాని [illegible] విజయాలను [illegible] డచ్‌వారికి రాయబారాలు [illegible] మరింత ప్రతి [illegible]

"ఈ [illegible] సంఘం [illegible] మేము [illegible] కొన్ని [illegible] వస్తున్నది.

"మా ప్రభుత్వం తరఫున ఫిర్యాదు చెయ్య

(మిగతా 3 వ పేజీలో)

## డాక్టర్ షారియర్

న్యూఢిల్లీ, జులై 31—

భద్రతాసంఘంలో ఇండొనీసియా సమస్య చర్చకు రాగల సందర్భంలో సహాయం చేయడానికిగాను రేపు ఇండొనీసియా మాజీ ప్రధాని డాక్టర్ షారియర్ ఇక్కడినుంచి న్యూయార్కుకు వెళ్లగలడని తెలుస్తున్నది.

## డచ్చివారి కొత్త ఎత్తు

### ఇండొనీసియన్ రిపబ్లిక్ విధ్వంసనకై కుతంత్రం

### రిపబ్లిక్ అధీనంలోని మూడు దీవులకు స్వపరిపాలనాధికార ప్రదానం

బటేవియా, జులై 31—

రియో, సుమత్రాలమధ్యగల బాంగ్కా, బిలిటన్, రియోవ్ దీవులకు స్వపరిపాలనాధికారం ఇస్తూ, నెదర్లాండ్స్ ఈస్టిండీస్ ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది.

ఇండొనీసియా యునైటెడ్‌స్టేట్స్ ఏర్పాటైన తర్వాత ఆ దీవులు ఏ రాష్ట్రంలో చేర్పబడుతవో ఆ రాష్ట్రంతో సమష్టిగా వ్యవహరించదగు కొన్ని అంశాలు మినహా డచ్చి ప్రకటనవల్ల ఈ దీవులకు ప్రభుత్వాధికారం లోనేమి, ఇతర విషయాలలోనేమి స్వపరిపాలనాధికారం లభిస్తుంది.

లింగాడ్జటి ఒడంబడికతో, తగరాన్ని ఉత్పత్తి చేసే ఈ మూడు దీవులు కూడా రిపబ్లిక్ భూభాగంగానే పేర్కొనబడినవి.

ఈ దీవులలో ఇండొనీసియన్, చైనీస్, యూరోపియన్ ప్రజాప్రతినిధులతో మిశ్రమ ప్రభుత్వ సంఘాలు ఏర్పాటు చెయ్యబడుతవి. డచ్చి ప్రతినిధులు ఈ సంఘాలకు ప్రతినిధులుగా వుంటారు.

బాంగ్కాలో గత డిసెంబర్‌లో ఏర్పాటు చెయ్యబడ్డ కౌన్సిల్‌లో ఐదుమైన వోటింగ్ ద్వారా ఎన్నుకొనబడిన ప్రతినిధులు వుంటారు.

బిలిటన్, రియోవ్ దీవులలో ముందు అధ్యక్షుల అధ్వర్యాన పనిచేసే కౌన్సిళ్లు ఏర్పాటు చెయ్యబడుతాయి. ఇవి ఏర్పడిన ఆరుమాసాల లోపుగా ఎన్నికలకు నిబంధనలు నిర్ణయించబడుతాయి.

బాంగ్కా, బిలిటన్ దీవులు దక్షిణ సుమత్రా, బోర్నియోలకు మధ్య కరిమటా జలసంధిలో వున్నాయి. ఈ రెండు దీవుల జనాభా 3,80,000.

బాంగ్కా తగరపు ఉత్పత్తికి ప్రపంచ ప్రసిద్ధి పొందిన ప్రధాన కేంద్రం. ఈ రెండు దీవులలోను ముఖ్యంగా చైనీస్ కార్మికులే తగరపు గనులలో పనిచేస్తూ వుంటారు.

పూనా, జులై 31—

అఖిలభారత హిందూమహాసభ అధ్యక్షుడు శ్రీ ఎల్. బి. భోపట్కార్ నేడు ఒక ప్రకటనలో హిందువులు, సిక్కులు ఆగస్టు 15 వ తేదీ ఉత్సవాలలో పాల్గొనరాదని, ఆనాడు సంతోషంకంటె హృదయపరిశోధనే ఎక్కువగా చేయవలసివుంటుందని హెచ్చరించారు.

## భారత స్వాతంత్ర్య భానూదయ వేళ....

### పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ సందేశం

న్యూయార్క్, జులై 31—

"స్వాతంత్ర్యభానూదయం కానున్న ఈవేళ భారతీయుల హృదయం విభిన్న విలక్షణ భావోపేతమై, ఆశ్చర్య సంభ్రమోద్వేగ సంభరితమై వున్నది. విజిగీషతోపాటు, విశ్వాసం వారిలో కానవస్తున్నా, గత సంవత్సరంలో జరిగిన సంఘటనలపట్లనేమి, దేశ విభజనపట్లనేమి వారు విచారాన్ని ప్రదర్శిస్తున్నారు" అని "న్యూ రిపబ్లిక్" పత్రికకు పండిట్ నెహ్రూ ఒక సందేశం పంపించారు. ఆ సందేశ పాఠమిది:—

అనేక క్లిష్టతరమైన జాతీయ సమస్యలను, అంతర్జాతీయ సమస్యలను మేము ఇంకా ఎదుర్కొనవలసి వున్నదన్న సంగతి మాకు పూర్తిగా తెలుసు. జాగ్రత్తగా సావధానతతో ఆలోచించవలసిన విషయాలు. అయితే, మాలోను, మా భవిష్యంలోను మాకు సంపూర్ణ విశ్వాసం వున్నది."

భారతదేశంలో నానాటికి అత్యంత విషమ రూపం దాలుస్తున్న ఆహార పరిస్థితిని గురించి పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:

"డచ్చివారు ఇండొనీసియాలో భారతదేశానికి పంపడానికి ఉద్దేశించబడిన బియ్యపు నిలవలను పట్టుకొని స్వాధీనం చేసుకోవడంతో ఇక్కడ ఆహార పరిస్థితి మరీ విషమించింది. మా ఆహారోత్పత్తిని అధికతరం చేసుకోవడంతో పాటు మేము తక్షణం విదేశాలనుంచి ఆహార పదార్థాలను తెప్పించుకోడానికి అవసరమైన యావత్తుచర్యలు తీసుకోవలసి వున్నది.

"మా జాతీయాభివృద్ధికి కోహదకరంగా విదేశస్థులెవరైనా పెట్టుబడులను పెట్టదలచుకొన్నట్లయితే మా అభివృద్ధి ప్రణాళికలకు అత్యవసరమైన యీ పెట్టుబడులను మేము సంతోషంగా స్వీకరిస్తాము. అయితే, భారతీయ పరిశ్రమల యాజమాన్యం పూర్తిగా భారతీయుల చేతులలోనే వుండాలి.

"కొన్నికొన్ని ప్రధాన పరిశ్రమలను, ప్రజోపయోగకర సంస్థలను మేము ప్రభుత్వపరం చెయ్యడానికి సంకల్పించుకొన్నాము. భవిష్యత్తునుగురించి ఇప్పుడు జోస్యం చెప్పడం కష్టం. ఏమైనా ఉభయ డొమినియన్లకు సంబంధించిన అనేక వ్యవహారాలను ఇండియా, పాకిస్థానాలు కలిసి పరస్పర సహకారంతో సమష్టిగా నిర్వహించవలసివుంటుందనడానికేమీ సందేహంలేదు. ఈ పరస్పర సహకారభావమే ఈ రెండు అదినివేశ రాజ్యాలమధ్య సన్నిహితత్వాన్ని ఇనుమడింపజేసి కడకు వీటి రెండింటిని ఒకవిధంగా ఏకంచెయ్యడానికి దోహదం చెయ్యగలదుకూడా. అట్టి సమైక్యతాసిద్ధి పరిస్థితులపైన, పరస్పర సుహృద్భావంపైన ఆధారపడి వుంటుంది."

## ఇండొనీసియా సమస్య మిత్రరాజ్యసమితికి అగ్నిపరీక్ష

### పండిట్ నెహ్రూ హెచ్చరిక

న్యూయార్క్, జులై 31—

ఇంక కొద్ది గంటలలో మిత్రరాజ్య సమితిలో ఇండొనీసియా సమస్యపై నేడు విచారణ ప్రారంభమౌతుందనగా పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఇలా ప్రకటించారు: "ఇండొనీసియా సమస్య మిత్రరాజ్యసమితికేమి, అన్ని ప్రపంచరాజ్యాలకేమి అగ్నిపరీక్షవంటిది.

అమెరికన్ లిబరల్ పత్రిక "న్యూ రిపబ్లిక్"కు పంపిన మరొక సందేశంలో పండిట్ నెహ్రూ ఇలా తెలియజేశారు:

"ఇండొనీసియాలో ఇటీవల జరుగుతున్న సంఘటనలనుగురించి మేము విపరీతంగా ఆందోళన చెందుతున్నాము. అక్కడి దేశపు ఆయువుపట్టులవంటి స్థానాలపై బాంబులవర్షం కురిపించడం మొదలైన ప్రయత్నపూర్వకమైన ఆగ్రామ విధ్వంసక సైనికచర్య మిత్రరాజ్యసమితి ప్రణాళికకే తలవంపులు తెస్తున్నది.

"రెండురాజ్యాలమధ్య ఏదైనా తగాయిదా ఏర్పడినప్పుడు దానిని మధ్యవర్తిద్వారాగాని, మిత్రరాజ్యసమితిద్వారాగాని పరిష్కరింప చెయ్యవలసివున్నది.

"ఏ రాజ్యమైనా మధ్యవర్తిత్వాన్ని నిరాకరించి తనకు తానే స్వతంత్రించి పెత్తనం వహించడం మిత్రరాజ్యసమితికి ఒక పెద్ద గొడ్డలిపెట్టు కాగలదు.

"ఈ ఇండొనీసియా సమస్యలో మరొక భావి [illegible] శాంతిని కాపాడడాని [illegible] రాజ్యాల పరస్పర [illegible] విధ్వంసానికి [illegible] ఆసియాకు [illegible] సంబంధించిన ప్రధాన సమస్య."

## శాంతిసంధికి ఇటలీ ఆమోదం

రోమ్, జులై 31—

మిత్రరాజ్యాలతో [illegible] శాంతి సంధిని 194 [illegible] ఇటాలియన్ రాజ్యాంగ [illegible] ఈ సంబర్భంలో జరిగిన చర్చ చాలా తీవ్రంగా నడిచింది.

శాంతిసంధిని ఆమోదించడానికి అనుకూలంగా 262 మంది ప్రతికూలంగా 68 మంది ఓటుచేశారు.

## సరోజినీదేవికి గవర్నర్ గిరి

### యు. పి. కి తాత్కాలికంగా

న్యూ ఢిల్లీ, ఆగస్టు 1—

డాక్టర్ బి. సి. రాయ్ అమెరికానుంచి తిరిగి వచ్చి, యు. పి. గవర్నర్ పదవిని స్వీకరించేవరకు యు. పి. గవర్నరుగా పనిచేయడానికి శ్రీమతి సరోజినీదేవి ఆమోదించినట్లుగా తెలుస్తున్నది.

గాంధీజీ, పండిట్ నెహ్రూ లిద్దరూ బలవంతం చేసిన పిమ్మటనే తాత్కాలిక గవర్నర్ పదవిని ఆమోదించడానికి శ్రీమతి సరోజినీదేవి ఆమోదించిందని తెలుస్తున్నది. అమెరికా నుంచి సెప్టెంబరు 15 వ తేదీ ప్రాంతంలో డాక్టర్ రాయ్ తిరిగి రాగలరని కూడా తెలుస్తుంది.

నిన్న ఉదయం శ్రీమతి సరోజినీదేవిని చూడగానే "యువర్ ఎక్సెలెన్సీ" (గవర్నరును సంబోధించేటప్పుడు గౌరవసూచకంగా వాడేమాట) అని సర్దార్ పటేల్ అనగా, "నేను చాలా సుస్తీగా వున్నాను" అని సరోజినీదేవి అన్నది. అంతట "సుస్తీయా" అని నవ్వుతూ "అందుకోసమే మా నాజర్‌కోసం కబురు పంపుతున్నాముగా" అని సర్దార్ పటేల్ అన్నారు.

(చాలారోజులనుంచి శ్రీమతి సరోజినీదేవికి చికిత్స చేస్తున్నవారు డాక్టర్ బి సి రాయ్‌గారే. తన సంభాషణలో చమత్కారం ఈ భావాన్ని సర్దార్ పటేల్ వినిపించినమాట)

#### డొమినియన్ మంత్రివర్గం

డొమినియన్ మంత్రివర్గంలో శ్రీ యన్ వి గాడ్గిల్, రాజకుమారి అమృతకౌర్, డాక్టర్ అం[illegible] [illegible] [illegible] డొమినియన్ [illegible] కూడా తెలుస్తున్నది.

డొమినియన్ మంత్రివర్గంలో సర్ ఆర్. కె. షణ్ముగంచెట్టిని తీసుకునే విషయమై అంతిమ నిర్ణయం జరిగినట్లుకూడా తెలుస్తున్నది.

## ఉత్తరాదిలో భాషాప్రయుక్త రాష్ట్ర విభజనతో ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని ముడిపెట్టనున్నారా?

మద్రాసు, ఆగస్టు 1—

"ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి ప్రతిబంధకాలేమీ లేనేలేవు. ఇందుకు మేము అందరం ఆమోదించాము" అని మద్రాసు ప్రధాని శ్రీ ఓమండూరు రామస్వామిరెడ్డియార్ "ఆంధ్రప్రభ" విలేఖరి ఇంటర్వ్యూచేయగా అన్నారు.

ఢిల్లీనుంచి నేడే మద్రాసుప్రధాని రాగా, ఆయనతో ఇంటర్వ్యూచేయడానికి వెళ్ళిన "ఆంధ్రప్రభ" విలేఖరితో అనేక సంగతులు ముచ్చటిస్తూ, ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని గురించి, కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి ఆంధ్ర కాంగ్రెసువారలు సమర్పించిన మెమోరాండం సంగతి వచ్చినపుడు పైవిధంగా మద్రాసు ప్రధాని అన్నారు.

అయితే, ఉత్తరాదిన భాషాప్రయుక్త రాష్ట్రాల విభజన సందర్భంలో కొంత విలంబన జరిగేటట్లుగా వినబడుతున్నదని, పైగా ఈ సమస్యను ఇండియన్ డొమినియన్ ప్రభుత్వమే పరిష్కరించవలసి వుండడంచేత, దక్షిణాదినకూడా భాషా ప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం జరగడానికి మరికొంత విలంబన జరగవచ్చునని కూడా ఈ సందర్భంలో ప్రధాని రెడ్డియార్ అన్నారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 1—

తూర్పు బెంగాల్ గవర్నర్ పదవిని లార్డ్ కిల్లార్న్ నిరాకరించినందువల్ల పాకిస్థాన్ గవర్నర్ల జాబితాలో మిస్టర్ జిన్నా కొన్ని సవరణలు చేయవలసి వచ్చిందని, పాకిస్థాన్‌లోని ఏదో ఒకరాష్ట్రానికి గవర్నరుగా పనిచేయవలసిందని భోపాల్ నవాబును మిస్టర్ జిన్నా కోరినాడని కూడా తెలుస్తున్నది.

## నిజాం ఇండియన్ యూనియన్‌లో చేరనున్నదనడం అబద్ధమట

న్యూ ఢిల్లీ, జులై 31—

హైదరాబాదు రాజ్యాంగ వ్యవహారాల శాఖామంత్రి నవాబ్ ఆలీ యావర్‌జంగ్ నేడొక ప్రకటన చేస్తూ, ఇండియన్ యూనియన్‌లో చేరడానికి హైదరాబాదు సంస్థానం నిర్ణయించిందనే వార్త అసత్యమైనదని, నిజానికి ఏ డొమినియన్‌లోను అది చేరబోవడం లేదని అన్నాడు.

ఈ సందర్భంలో హైదరాబాద్ మంత్రి చేసిన ప్రకటన పాఠ మిది:

"ఇండియన్ యూనియన్‌లో చేరడానికి హైదరాబాద్ సంస్థానం నిర్ణయించినట్లుగా నేడు పత్రికలలో ప్రచురించబడిన వార్తలు హైదరాబాదు ప్రతినిధివర్గం దృష్టికి తేబడినవి. ఇలాంటి నిర్ణయమేదీ జరుగలేదు. నిజానికి ఏ డొమినియన్‌లోను హైదరాబాదు చేరబోవడంలేదని. [illegible]"

## వాకు కొత్త డచ్ సేనలు

### కోస్తా రేవుపట్టణంపై నౌకా, విమాన బల సహాయంతో దండయాత్ర

#### బటేవియాకు పశ్చిమంగా రిపబ్లికన్ విజయాలు

రాటర్‌డాం, జులై 31—

ఒకవైపు ఇండొనీసియా యుద్ధంపై భద్రతా సంఘంలో తర్జనభర్జనలు జరుగుతూవుండగానే— కొకకంలో "పోలెండం" అనే ఓడలో 2,000 సైనికులు ఈస్టిండీస్‌దీవులకు బయలుదేరారని తెలుస్తున్నది.

తమతమ నగరాలలోని రేవులలో అవసరమైన చర్యలు తీసుకోవలసిన [illegible] రేడియో సూయెజ్, ఏడెన్, సింగపూర్‌లలోని రేవు కార్మికులను జోగ్జకార్తా రేడియో నేడు ఒక విజ్ఞాపనను ప్రకటించింది.

అక్కడనుంచి ఇండొనీసియనులు ఇక గొరిల్లా యుద్ధం ప్రారంభించవచ్చునట.

#### కలరా క్రిములు మటుమాయం

బటేవియాలోని క్రిమి పరిశోధనాలయంలో కొన్ని కలరా క్రిములు కనిపించడం లేనందున జాగ్రత్తగా వుండవలసిందని బటేవియా ప్రజలను డచ్చి అధికారులు నేడు హెచ్చరించారు.

పరిశోధనాలయంలోని ప్రధాన పరిశోధకుడు డాక్టర్ డ. జహానను (షారియర్ బావమరది) డచ్చి పోలీసులు జులై 21 వ తేదీని 24 గంటలపాటు నిర్బంధంలో వుంచినసమయంలోనే వీటిని ఎవరో ఎత్తుకపోయారట.

ఈ క్రిములు అయిదు రోజులలోపుగా తమకు తిరిగి అప్పగించబడాలంటూ డాక్టర్ జుజహానను డచ్చి అధికారులు నిర్బంధంలో వుంచారట.

### మేలాంగ్‌లో డచ్‌సేనల ప్రవేశం

బటేవియా, జులై 31—

ఇండొనీసియన్ తాత్కాలిక పార్లమెంటు కేంద్రమైన మలాంగ్‌లో డచ్చిసేనలు ప్రవేశించేసరికి నగరం పూర్తిగా శిథిలమైపోయివున్నదని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నారు.

మధ్యజావాలో డచ్చి అధీనంలోని అంబారావా, సాలతిగాలకు పశ్చిమంగావున్న మునరాకువాపై డచ్చి సైనికులు టాంకుల సహాయంతో ఒక ముట్టడి జరిపారని, 50 మోటారు శకటాల కాన్వాయి తిజిలిటిజప్‌కు దక్షిణంగా వున్న ప్రాంతాలలో పెట్రోలింగ్‌ను చేస్తున్నదనీ రిపబ్లికన్ సైనిక కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

#### యాపై రిపబ్లికన్ విజృంభణ

కార్టా రేడియో ఒక ఇండొనీసియన్ ప్రధాన కార్యాలయ ప్రకటనను తెలుపుతూ బటేవియాకు పశ్చిమంగావున్న టాన్‌గెరాంగ్, సెర్పాంగ్, టిజిమినేలు ఇండొనీసియనుల అధీనంలో గలవని, రిపబ్లికను బలాలు బటేవియా వైపుగా విజృంభిస్తున్నవనీ ప్రకటించింది.

డచ్ సైనిక వర్గాలవారు ఈ వార్త నిజం కాదన్నారు.

పశ్చిమజావాలోని సుకబూమికూడా తమ కైవశమయిందని రిపబ్లికన్ ప్రకటన తెలుపుతున్నది.

#### జావా దక్షిణ కోస్తా రేవుపై దాడి

భద్రతా సంఘంలో ఇండొనీసియన్ సమస్య [illegible] కొన్నిగంటలకు [illegible] డచ్‌వారు [illegible] జావా దక్షిణకోస్తాపై [illegible] పై ప్రత్యేకమైన ముట్టడి ప్రారంభించారని నేటి రాత్రి బటేవియా చేరిన వార్తలు తెలుపుతున్నవి.

హార్బర్ [illegible] వంపులాంటి [illegible] రబ్బర్, చక్కెర, [illegible] ధ్వంసం కాకుండా కాపాడడంకోసం డచ్చిబలాలు కొన్ని రేవులలోదిగినవని కూడా విశ్వసనీయమైన వర్గాలవారు అంటున్నారు.

తిజిలిటిజప్‌కు ఉత్తరంగా 25 మైళ్ళదూరంలోని [illegible] దగ్గర పోరాటం జరుగుతున్నదని తెలుస్తున్నది.

తూర్పు జావాలో డచ్చి సేనలు ప్రవేశించిన మలాంగ్ పరిసరాలలోని ఆకరమలమంచి. [illegible]

## తాత్కాలిక యుద్ధ విరమణ

### ఉభయపక్షాలను భద్రతాసంఘం ఆదేశించనున్నదా?

లేక్‌సక్సెస్, జులై 31—

మిత్రరాజ్య సమితి ఉభయపక్షాల వాదాలను సమగ్రంగావిని, వివాదసమస్యను పూర్తిగా పరిశీలించేవరకు యుద్ధం విరమమని భద్రతాసంఘం డచ్చివారిని ఇండొనీసియనులను ఆదేశించవచ్చునని అనుకొంటున్నారు.

ఈ సూచన ఆస్ట్రేలియన్ ప్రతినిధి కల్నల్ హాగ్సన్ ప్రతిపాదించిన తీర్మానంలో గర్భితమైవున్నది.

ఈస్టిండీస్ దీవుల పరిస్థితిని పరిశీలించడానికి ప్రతినిధులను పంపవలసినదిగా ఇతర రాజ్యాల ప్రభుత్వాలను కోరుతామనీ, ఒక నూతన వ్యవస్థా స్థాపనకు యత్నిస్తున్నామనీ డచ్ ప్రతినిధి అనడంవల్ల డచ్చివారి వాదం బలంగావుందని పెక్కుమంది ప్రతినిధులు తలపోశారు.

డచ్చి ప్రతినిధి ఆరోపణలను ఖండించడానికి తాను సిద్ధంగావున్నానని భారత ప్రతినిధి మిస్టర్ బి. ఆర్. సేన్ అన్నారు.

ఇండొనీసియా విషయంలో తాను చెప్పదలచినది చాలా వున్నందున చర్చకు సమగ్రావకాశం ఇవ్వాలని సోవియెట్ ప్రతినిధి ఆండ్రీ గ్రోమికో [illegible]

యుద్ధ విరమణకు భద్రతాసంఘం ఆదేశిస్తే డచ్చివారు [illegible] గలవారు. ఇంకా నిర్ణయించలేదు. ఇది అంతరంగిక వివాదమనీ, భద్రతా సంఘం విచారణకు అవకాశం లేనిదనీ నెదర్లాండ్స్ ప్రభుత్వం భావం.

మద్రాసు, జులై 31—

కొచ్చిన్ ప్రభుత్వంవారు మద్రాసు ప్రభుత్వం వారికి 400 టన్నుల బియ్యం పంపించారు.

ఇదివరకు కొచ్చిన్ ప్రభుత్వంవారు మద్రాసు ప్రభుత్వంవారి దగ్గరనుంచి 400 టన్నుల బియ్యం బదులు తీసుకొన్నారు. ఆ 400 టన్నుల బియ్యాన్నే ఇప్పుడు తిరిగి పంపించారు.

వ్రాయుటలో శ్రేష్ఠమైనవి
రేడియో సిరాలు
సోల్ ఏజంట్లు:
మద్రాసు, ఆంధ్రసర్కారు జిల్లాలకు
శర్మా ట్రేడింగు కంపెనీ,
67, బిగ్‌స్ట్రీట్, ట్రిప్లికేను, మద్రాసు
వర్తకులు పై విలాసమునకు వ్రాయ ప్రార్థితులు
రేడియో సిరాలు తమ శ్రేష్ఠతచే దినదినము ప్రజాభిమానమును బడసి ప్రసిద్ధి గాంచుచున్నవి. వర్తకులకు వ్యాపార విరివి, లాభసాటి.

ఆగస్టు 15-స్వాతంత్ర్య దినోత్సవము
జాతీయ పతాక సంరంభం
బాలబాలికలు, విద్యార్థులు, వాలంటీర్లు ఆబాలగోపాలం - జాతీయ పతాకాన్ని ధరించవలసిన రోజు సమీపించుచున్నది. ఇప్పటినుండి త్వరపడండి - ఆర్టుపేపరుమీద మూడు రంగులతో నూతన జాతీయ పతాకం (బాడ్జెస్) ముద్రించి అమ్మకానికి సిద్ధంగా వున్నవి.
100 టికి వెల రు. 2-8-0. పోస్టేజి ప్రత్యేకం
500 ఒక్క పర్యాయం తీసుకొనువారికి పోస్టు ఖర్చు లేదు
వలయువారు యీ క్రింది అడ్రసుకు వెంటనే వ్రాయండి:
జి. వి. రత్నం C/o కాంగ్రెసు భవనం, రాజమండ్రి

బుక్సెల్లర్సు, స్టేషనరీ మర్చంట్సుకు మాత్రమే
తెలుగు కాపీలు
నెం. 2, 3, 4 కొలంబి ఎయిర్‌వైట్ బాండుపేపరు గ్రోసు 1కి రు. 18-0-0
వలయువారికి భారీగా ఆర్డరుయిస్తూ సౌమ్యముంతుగా తెలపవలయును
రాజేశ్వరి బైండింగ్ వర్క్సు
పిచ్చుకగుళ్ళు వీధి, రాజమండ్రి.

కావలెను
ఆంధ్ర దేశంలో లైఫ్ ఏజెంట్లు, ఆర్గనైజర్లు వెంటనే కావలెను. మంచి పలుకుబడి, వ్యవహార జ్ఞానం కలిగి వ్యాపారంచేసే సామర్థ్యం కలవారు మాత్రమే ఈ క్రింది విలాసానికి దరఖాస్తు చేసుకోవాలి:
జనరల్ మేనేజర్, ది మైసూర్ ఇన్సూరెన్స్ కంపెనీ, లిమిటెడ్ అండ్ ది మైసూర్ ప్రావిడెంట్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
పి. బి. నెం. 46, బెంగుళూరు.

మద్రాసు కార్పొరేషన్
నోటీసు
స్పెషల్ వర్క్సు డిపార్టుమెంటువారు త్యాగరాయనగర్ ఏరియాలో తవ్విన మట్టిని 88వ డివిజన్ గ్రిఫిత్ రోడ్, త్యాగరాయనగర్‌నుంచి కార్పొరేషన్ బండ్లతో తీసుకువెళ్ళే పనికై వచ్చే టెండర్లను 11-8-1947 వ తేదీ సాయంకాలం 3 గంటలవరకు మద్రాసు కార్పొరేషన్ కమిషనర్ స్వీకరిస్తారు.
టెండర్ ఫారములు, షెడ్యూల్స్ వగైరాలు సెట్టు ఒకటికి రు. 2/- చొప్పున మద్రాసు కార్పొరేషన్ ఇంజనీరుకు చెల్లించి పొందవచ్చును.
ఎర్నెస్ట్ మనీగా రు. 75/- (డెబ్బై అయిదు రూపాయలు మాత్రమే) కార్పొరేషన్ ట్రెజరీలో జమకట్టినట్లు ఒక చెలాన్‌నుకూడా ప్రతి టెండర్‌తోను చేర్చివంపాలి.
టెండర్లను తెరిచేసమయంలో తక్కువవన్నిగాని, తక్కువనుగాని స్వీకరించరు. మరెట్టి నష్టుబాటు చేయబడదు.
ఈ పని విలువ రాడాపు రు. 8125/.
రిప్పన్ బిల్డింగ్సు, మద్రాసు, 29, జూలై 1947. సి. నరసింహం, కమిషనరు.

మద్రాసు కార్పొరేషన్
నోటీసు
కాంట్రాక్టు పి. డబ్ల్యు. నెం 227 — పెరంబూరు హైరోడ్డునుంచి వినైకిక్క మొదలి వీధి (పెరంబూరు ప్రాంతం)ని కలుపుతూ, మేసినరీ స్టారమ్ వాటర్ డ్రెయిన్ నిర్మించాలి.
ఈ కాంట్రాక్టుకు సీల్డు టెండర్లను 1947 ఆగస్టు 13 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు కమీషనర్ స్వీకరిస్తారు. టెండర్లు నిర్ణీతమైన ఫారాలలోనే వ్రాయాలి. [illegible] ఎంజినీర్ వద్ద [illegible] దొరకగలవు. [illegible] రు 600/- టెండర్ [illegible] టెండర్‌తో పాటు చెల్లించాలి.
రిప్పన్ బిల్డింగ్సు, మద్రాసు, 30-7-1947 } సి. నరసింహం, కమీషనరు.

ప్రకటన
ఆంధ్ర గ్రామాలలోను జిల్లా ముఖ్యపట్టణాలలోను మా దిన పత్రికల అమ్మకానికి ఏజంటులు కావలెను.
మేనేజరు, ఆంధ్రప్రభ

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారంగల ఆంధ్రదినపత్రిక
1947 ఆగస్టు 2, శనివారం

# హైదరాబాద్

శాంతియుతపరిష్కారాన్ని అర్థించో, క్రమానుగత వికాసాన్ని లక్షించో, భారత సంస్థానాధీశులపట్ల అతి సౌమ్య విధానాన్ని—సంస్థానాల ప్రజల జన్మహక్కులదృష్ట్యా ఆందోళన చెందవలసినంతటి సౌమ్యవిధానాన్ని—ఇండియన్ యూనియన్ ప్రదర్శిస్తున్నది.

అయినా, హైదరాబాద్ సంస్థానం సర్వస్వాతంత్ర్య ప్రకటనవిషయమై పట్టుదల చూపుతున్నది.

ఈ పట్టుదల సమర్థనకై పేర్కొనబడుతున్న కారణాలు కేవలం విపరీతమైనవని చెప్పవచ్చు.

"హైదరాబాద్ ఇండియన్ యూనియన్‌లో చేరడం సంస్థానంలోని అందరు ముస్లిములకు కోపకారణ మౌతుంది. ఇక అది పాకిస్థాన్‌లో చేరడం కొందరు హిందువులకు కినుక కలిగించవచ్చు. అందువల్ల సర్వస్వతంత్ర ప్రకటనే నిజాం ప్రభుత్వానికి ఉచిత కర్తవ్యం"—ఈధోరణిలో ఈమధ్యనే నైజాం ప్రధానమంత్రి ఛత్తారీ నవాబ్ ఒక ప్రకటన చేసివున్నారు.

సంస్థానంలోని అందరు ముస్లిములనగా, మొత్తం జనాభాలో నూటికి ఇంచుమించు పన్నెండువంతులమంది మాత్రమే కాదా? ఈ పన్నెండు వంతులమందికే శాసనసభలో సగం స్థానాలు లేవా? పోలీసు, మిలిటరీ దళాలలో అత్యధికసంఖ్యాకులు వీరే కాదా? ప్రభుత్వోద్యోగాలు దాదాపు పూర్తిగా వీరివే కావా? ఇంతగా వీరికి ప్రాధాన్యమిచ్చి, ఇంతగా వీరిపై ఆధారపడుతున్నందువల్లనే కదా, తాము పరిపాలకజాతివారమని, తక్కిన ప్రజలందరు తమ బానిసలుగా మెలగాలని వీరు బాహటంగా చెప్పగలుగుతున్నారు?

ప్రతి న్యాయసూత్రానికి, ప్రతి ధర్మసూత్రానికి, అన్ని ప్రజాస్వామిక సిద్ధాంతాలకువిరుద్ధంగా నూటికి 88 మందిపై నూటికి పన్నెండు వంతులమంది కిచ్చిన ప్రాబల్యంతో వైపరీత్యంతో నరిదూగ గలిగినట్టిదే గదా, ఇండియన్ యూనియన్‌లో చేరడాన్ని సంస్థానంలోని ముస్లిములు సహించబోరనడం?

ఇక, పాకిస్థాన్‌లో చేరడం కొందరు హిందువులకు కోపకారణం కాగలదనడంకూడా సత్యదూర ప్రవచనమే. హైదరాబాద్ పాకిస్థాన్‌లో చేరడం ఎవరో కొందరు హిందువులకు కాక, సంస్థానంలోని హిందూ సంఘాని కంతకీ మహా కంటకమే కాగలదు. మొత్తం జనాభాలో నూటికి 88 వంతులుగల ఈ హిందూ సంఘం—కోటిన్నర మందికిపైగా గల ఈ హిందూసంఘం—తమ సంస్థానం పాకిస్థాన్‌లో చేరరాదని మాత్రమే కాకుండా, ఇండియన్ యూనియన్‌లో చేరితీరాలని పట్టుదల చూపుతున్నది.

ఈ ఆశేషప్రజానీకాభిప్రాయాన్ని త్రోసిపుచ్చడమే కాకుండా, దాని గొంతును నొక్కివెయ్యడానికి నిజాం ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనడానికి సంస్థానంలో ప్రారంభించబడిన క్రూర దమననీతియే నిదర్శనం.

నిన్న, మొన్న టిలో స్టేట్ కాంగ్రెసు కార్యవర్గసభ్యుల అరెస్టులు జరిగినవి. రేపో, మాపో దాని అధ్యక్షుని అరెస్టు సయితం జరిగవచ్చునేమో! ఈ అరెస్టులతోపాటు, సభల నిషేధం, సంస్థల బహిష్కరణ, ఊరేగింపులపై లాఠీఛార్జీలు మొదలైనవి సాగుతున్నవి కూడా.

నిజాం ప్రభుత్వం సాయుధబల సమేతమైనదే కావచ్చు దానికి ఫాసిస్టు పద్ధతులపై నిర్మించబడిన స్టేట్ ముస్లింలీగ్ సహాయసంపత్తి వుండవచ్చు కూడా. కాని, ప్రజాస్వాతంత్ర్యోద్యమం దమననీతివల్ల పరిపోషితం కాగలదేగాని, నిర్మూలమైపోదు. ప్రతి నిరంకుశప్రభుత్వం నేర్చుకున్న ఈ పాఠాన్ని నిజాం ప్రభుత్వం సందర్భంలో వమ్ముకాబోదు గదా?

పైగా, నిజాం ప్రజలు ఈనాడు నిస్సహాయులు కారు. వారికి వారి సోదరులైన—ఆగస్టు 15 వ తేదీతో స్వతంత్ర భారతపౌరులు కానున్న—ఆంధ్రుల, కర్నాటకుల, మహారాష్ట్రుల తోడ్పాటు కలదు కూడా. ఈ సమష్టి ప్రజాబలాన్ని ఎదుర్కొనడం నూరు నిజాంప్రభుత్వాలకైనా ముమ్మాటికీ అసాధ్యం!

## బ్రిటిష్ ఇంపీరియలిజానికి "శ్రీరామరక్ష"

### భారత విభజనపై సోవియట్ ఆర్మీపత్రిక విమర్శ

మాస్కో, జూలై 31—

"భారతదేశాన్ని ఇండియా, పాకిస్థాన్ డొమినియనులుగా విభజించడంలో, బ్రిటిష్ సామ్రాజ్యంలో శక్తివంతమైన ఒక భాగస్వామినిగా భారతదేశాన్ని చిరకాలం అట్టిపెట్టుకొనడానికి బ్రిటిష్ ప్రభుత్వం వేసిన ఎత్తుమాత్రమే" అంటూ బ్రిటిష్ ప్రణాళికను విమర్శిస్తూ సోవియట్ ఆర్మీ పత్రిక "రెడ్‌స్టార్" నేడు సంపాదకీయం వ్రాసింది.

"రాజకీయాధికారంలేనిదే, ఆర్థిక ప్రతిపత్తిని రక్షించుకోవడం అసంభవం. బ్రిటిష్ పెట్టుబడులపై ఆధారపడివుండగల పెట్టుబడిదారులు, భూస్వాములు, వ్యాపారుల చేతుల్లోనే రాజకీయాధికారం వుంటుంది. బ్రిటిష్ ప్రణాళిక అమలుజరుపబడినట్లయితే, భారతదేశంలోని పరిశ్రమలు ఒకదానితో మరొకదానికి సంబంధాలు తెగిపోగలవు కనుక ఆర్థికంగాను, రాజకీయంగాను భారతదేశ ప్రాబల్యం క్షీణించి పోతుంది. కాగా, భారతదేశంలోని అత్యధికభాగం వ్యవసాయిక దేశంగా మారిపోయి, అవిజసంపత్తంతా బ్రిటన్‌కు ఎగుమతిచేస్తూ, దాని దయాధర్మాలకు భారతదేశం వేచిచూస్తూ కూర్చొనవలసివస్తుంది.

"ప్రజాశ్రేయస్సును, వివిధజాతుల శ్రేయస్సును అలక్ష్యంచేసి మతప్రాతిపదికపై భారత దేశాన్ని విభజించడంవల్ల హిందు, ముస్లిం విభేదాలు హెచ్చుపెరిగిపోయి, మతవిభేదాలు బయలుదేరి శాంతికి ముప్పు వాటిల్లుతుంది.

సర్వదా బ్రిటిష్ ప్రభుత్వాన్ని సమర్థిస్తున్న సంస్థానాధిపతుల అధికారాన్ని ఈ విభజన ప్రణాళిక ఏ మాత్రం మార్చబోదు. కాగా, రాజకీయంగా భారత పునర్నిర్మాణానికై బ్రిటిష్ ప్రభుత్వం తయారుచేసిన ప్రణాళికలో, భారతదేశంలోగల అశేష ప్రజాకోటి ఆశయాలకు అనుగుణమైన నిర్ణయంగాని లేదా వారు ఇన్నాళ్ళనుంచి కోరుతున్న కోర్కెలను తీర్చగల ఒక్క అంశంగాని లేనేలేదు. పైగా ఈ ప్రణాళిక లక్ష్యం ఒక్కటే బ్రిటిష్ ఇంపీరియలిజానికి తగురక్షణ ఏర్పాటు చేసుకొనడమే ఆ ఏకైకలక్ష్యం."

## విలంబన తగదని ఆస్ట్రేలియా భావం

### ఇండొనీసియా సమస్యను మిత్రరాజ్యసమితికి ప్రతిపాదించడంలో భావం

కాన్‌బెర్రా, ఆగస్టు 1—

ఇండొనీసియా సమస్యలో తదితర మార్గాలద్వారా పరిష్కారించడానికి చాలా విలంబన జరుగగలదని భావించడంవల్లనే, ఇంతకాలయాపన జరగడం ఇష్టం లేకపోవడంచేత ఈసమస్యను మిత్రరాజ్య సమితికి ఆస్ట్రేలియా ప్రతిపాదించినట్లు ఉన్నతమైన అధికార వర్గాలవలన తెలిసిందని మిత్రరాజ్యసమితికి ఇండొనీసియా సమస్యను ఇండియా ప్రతిపాదించడంవల్ల అసలు సంగతి [illegible] ఆస్ట్రేలియా ప్రతిపాదన [illegible] తెలిసింది.

ఇండొనీసియా సమస్యను పరిష్కరించ [illegible] అమెరికా [illegible] ఇండొనీసియా సమస్యను మిత్రరాజ్య సమితికి ఆస్ట్రేలియా ప్రతిపాదించిందనికూడా ఈ విలేఖరి వ్రాస్తున్నారు.

# ఇండియన్ యూనియన్: భారత సంస్థానాలు

## పరస్పర భావి సంబంధ బాంధవ్యాలకు సంబంధించిన నియమావళి అంతిమ స్వరూప నిర్ణయం

### వీటిలో తిరిగి మార్పులు జరగవట: వీటినే సంస్థానాధీశులు ఆమోదించాలట

న్యూఢిల్లీ, జూలై 31—

నేడు సంస్థాన ప్రతినిధులకు, భారతప్రభుత్వ ప్రతినిధులకు జరిగిన సమావేశంలో ఇండియన్ యూనియన్‌లో చేరగల సంస్థానాలు జేయదగు ప్రకటన ముసాయిదాపై కడపటినిర్ణయం జరగడమేకాకుండా, యథారీతి ఒడంబడికల విషయమై కూడా చర్చ జరిగినట్టు తెలుస్తున్నది. ఈ ముసాయిదాలలో సంస్థానాల ప్రతినిధులు చేసిన సవరణలు చేర్చబడ్డవని, నేటి మధ్యాహ్న సమావేశంలో పాల్గొన్న 45 సంస్థాన ప్రతినిధులలో ఎవరుకూడా ఆక్షేపణలు తెలుపలేదని తెలుస్తున్నది.

ఈ ముసాయిదాలలో మరి ఎట్టి సవరణలు జరగబోవని, వీటిని యథాతథంగా సంస్థానాలు ఆమోదించవలసి వుంటుందని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

"సంస్థానాలు ఇండియన్ యూనియన్‌లో చేరడానికి చేయదగు ప్రకటన తుది ముసాయిదా స్వరూప మిది:-

.......సంస్థానాలు ఇండియన్ యూనియన్‌లో చేరడానికి చేయదగు ప్రకటన."

"1947 భారత స్వాతంత్ర్య చట్టం ప్రకారం 1947 ఆగస్టు 15 వ తేదీనాటికి ఇండియా అనే పేరుతో స్వతంత్ర అధినివేశ రాజ్యం నెలకొంటున్నది. గవర్నర్ జనరల్ ప్రత్యేకించదగు మినహాయింపులతోను, మార్పులతోను, కూర్పులతోను, చేర్పులతోను, 1935 భారత ప్రభుత్వచట్టం కూడా అనువర్తిస్తూనే వుండగలదు."

"ఈ విధంగా గవర్నర్ జనరల్ అంగీకరించగల 1935 భారత ప్రభుత్వచట్టం ప్రకారం భారత సంస్థానాలు, సంస్థానాధీశుని ప్రకటన ద్వారా ఇండియా అధినివేశంలో చేరడానికి అవకాశం కలదు."

"కాగా... సంస్థానాధీశుడైన నేను నా సంస్థానంలో సర్వస్వతంత్రాధికారాలు నిర్వహిస్తూ, ఇందుమూలంగా ఇండియన్ అధినివేశంలో చేరదగు ప్రకటనను అంగీకరిస్తున్నాను.

(1) "ఇండియా గవర్నర్ జనరల్ గాని అధినివేశ శాసనసభ గాని ఫెడరల్‌కోర్టు గాని అధినివేశ కార్యకలాపంకోసం నెలకొల్పబడగల మరొక అధినివేశ ప్రభుత్వాధికారి గాని అధినివేశ ప్రభుత్వానికి సంస్థానాలతో సంబంధించిన వ్యవహారాలలో, నా ప్రకటనలో పొందుపరచిన కొన్ని షరతులకు లోబడి, 1947 ఆగస్టు 15 వ తేదీని నెలకొనగల అధినివేశంలో కూడా అనువర్తించగల 1935 భారతప్రభుత్వం చట్టానికి భంగం కాకుండా తమ అధికారాలను చెలాయించగలరనే ఉద్దేశంతోనే నేను ఇండియన్ డొమినియన్‌లో చేరుతున్నానని ఇందుమూలంగా ప్రకటిస్తున్నాను.

(2) నేనుచేసిన ఈ ప్రకటనవల్ల, సంస్థానాలకు అనువర్తించినంతవరకు ఆ చట్టం (1935) లోని నిబంధనలను అచరణలో పెట్టడానికే ప్రయత్నాలు జరుగగలవని హామీ యిస్తున్నాను.

(3) షెడ్యూల్‌లో ఉదహరించిన విషయాలను—అంటే, అధినివేశ శాసనసభ ఈ సంస్థానం కోసం చేయగల చట్టాలను నేను అంగీకరిస్తున్నాను.

(4) "ఈ సంస్థాన పరిపాలనకు సంబంధించిన అధినివేశ శాసనసభ చట్టాల విషయమై సంస్థానాధీశునికి గవర్నర్ జనరల్‌కు ఏర్పడిన ఒడంబడిక జరిగే పక్షంలో, అలాంటి ఒడంబడిక కూడా నా ప్రకటనలోని భాగంగా పరిగణింపబడగలదనే హామీతోనే నేను ఇండియన్ డొమీనియన్‌లో చేరుతున్నానని ఇందుమూలంగా ప్రకటిస్తున్నాను.

(5) ఇండియన్ డొమినియన్‌లో చేరడానికి నేను చేసిన ప్రకటనలోని నిబంధనవల్ల 1935 నాటి చట్టంలో జరుగగల సవరణలుగాని, 1947 నాటి భారత స్వాతంత్ర్య చట్టంలో జరుగగల సవరణలుగాని, సప్లిమెంటరీ ప్రకటన ద్వారా నా అంగీకారం జరిగేవరకు చెల్లవు.

(6) "ఈ సంస్థానం నిర్బంధంగా వేరొక భూభాగాన్ని సంపాదించమని చట్టం చేయడానికి డొమినియన్ ప్రభుత్వానికి ఏలాటి అధికారము లేదు. కాని, ఈ సంస్థానానికి చెందే డొమినియన్ చట్టం డొమినియన్ ప్రభుత్వం ఏ ప్రాంతాన్నయినా సంపాదించడం అవసరమైతే, ఆ ప్రభుత్వం అభ్యర్థనపైన ఆ ప్రాంతాన్ని సంపాదించడమో, లేక నావశంలోవున్న ప్రాంతాన్ని అప్పగించడమో ఉభయులకు సమ్మతమైన ఒడంబడికద్వారానైతేనేమి, ఒడంబడిక చెల్లకపోతే ఇండియా ప్రధాన న్యాయమూర్తి నియమించగల మధ్యవర్తి పరిష్కారానికి లోబడిగాని జరపగలను.

(7) "భావిభారత రాజ్యాంగాన్ని అంగీకరించమని గాని, భావిభారత రాజ్యాంగం ప్రకారం పాలనా వ్యవస్థ మార్చుకోవలసిందనిగాని నేను చేసిన ఈ ప్రకటన నన్ను ఏమాత్రమూ నిర్బంధించదు.

(8) "సంస్థానంలో నా సర్వ స్వతంత్రాధికారానికి హానికలిగించే షరతులైతేనేమి, నేనిప్పుడు సంస్థానాధీశుడుగా అనుభవిస్తున్న అధికారాలకుగాని, సంస్థానంలో ప్రస్తుతంవున్న చట్టాలకు ఏమాత్రమూ భంగంకలిగించే షరతులైతేనేమి నేను చేసిన ప్రకటనలో లేవు.

(9) సంస్థానంతరఫున నేను చేసిన ఈ ప్రకటనలో నాకు సంబంధించిన ప్రతిష్ఠలు నా వారసులకు కూడా చెందుతాయి.

"1947 ఆగస్టు ... నాడు నేను ఈ ప్రకటనను జారీచేశాను."

"నేను ఇందుమూలంగా ఈ ప్రకటనను అంగీకరిస్తున్నాను. 1947 ఆగస్టు [illegible] ఇండియా గవర్నర్ జనరల్" "డొమినియన్‌లో చేరదగు సంస్థానాలకు సంబంధించిన షెడ్యూల్ విషయాలలో డొమినియన్ [illegible] (ఆ ప్రకటించే) షెడ్యూల్ [illegible]

(1) రక్షణ— డొమినియన్ సైన్యం, పదాతి సైన్యం, వైమానికదళాలు డొమినియన్ నెలకొల్పగల ఇతర సాయుధ సేన, సంస్థానాలలోనేగాని, సంస్థానాలద్వారాగాని నిర్వహింపబడుతున్న సాయుధసేన.

(2) నౌకా, పదాతి వైమానికదళాల కార్యక్రమం, కంటోన్మెంటు ప్రాంతాల పరిపాలన.

(3) ఆయుధాలు, మందుగుండు సామాను.

(4) ప్రేలుడు ఆయుధాలు. విదేశ వ్యవహారాలు.

(1) ఇతర దేశాలతో ఒడంబడికలు. ఇండియాకు వెలుపల వున్న అధినివేశానికి చెందిన నేరస్థులు మొదలైనవారి అప్పగింత.

(2) ఇండియాకు ఇతర దేశీయులవలన, ఇండియానుంచిగాని, యూనియన్‌లో చేరే సంస్థానాలనుంచిగాని ఇతరుల బహిష్కరణ, ఇండియా వెలుపలికి వెళ్లే యాత్రికులు మొదలైనవారి రాకపోకలు.

(3) తటస్థత.

రహదారులు:—(1) తంతి, తపాలా (టెలిఫోన్, వైర్‌లెస్, (బ్రాడ్‌కాస్టింగ్, తక్కినవి.)

(2) ఫెడరల్ రైల్వేలు: రక్షణ, పరిపాలనా బాధ్యతల విషయమై చిన్న రైల్వేలు తప్ప తక్కిన అన్నిరైల్వేల శాసనాధికారం.

(3) ఓడల రవాణా, నౌకా నిర్మాణం, నౌకా సేనల అధికారం.

(4) రేవులో ఓడలగడువు.

(5) పెద్దరేవులు. వాటి పరిమితి రేవు అధికారాలు మొదలైనవి.

(6) విమానాలు, విమానాశ్రయాల అవకాశం, విమానయానం, విమానాశ్రయాలు మొదలైనవాటి వ్యవస్థ.

(7) ఓడలు, విమానాల గమనాగమనాలు సురక్షితంగా సాగడానికి లైట్‌హౌస్ మొదలైనవాటి నిర్మాణం.

(8) ఓడలద్వారా, విమానాలద్వారా ప్రయాణం.

(9) ఒక యూనిట్‌లోని పోలీసువారికి ఆ యూనిట్ వెలుపలవున్న రైల్వే ప్రాంతంలో కూడా అధికారాలు.

(1) 1935 నాటి భారత ప్రభుత్వ చట్టపు నిబంధనలకు లోబడి, డొమినియన్ శాసనసభకు ఎన్నికలు.

(2) పైన ఉదహరించిన విషయాలకు సంబంధించిన నేరాలు.

(3) పైన ఉదహరించిన విషయాల విచారణ, విచారాలు.

(4) సంస్థానానికి సంబంధించిన న్యాయస్థానంలో కాకుండా తక్కినన్యాయస్థానాలలో పైన ఉదహరించిన విషయాల విచారణ జరిగేపక్షంలో సంస్థానాధీశుని అనుమతితోనే జరగాలి.

## టెల్ అవీవ్‌పై బ్రిటిష్ సైనికుల క్రూర ప్రతీకారం: నడివీధులలోపడి విచక్షణ లేకుండా యూదులపై కాల్పులు

జెరూసలెం, ఆగస్టు 1—

యూదుల నగరమైన టెల్-అవీవ్‌లో ముఖ్యమైన వీధులగుండా నిన్న సాయుధ కవచ శకటాలు పోతూ, దుకాణాలపైకి, దారినపోతున్న ప్రయాణికులపైకి తుపాకులు ప్రేల్చినవని, ఇందుమూలంగా కనీసం అయిదుగురు యూదులైనా మరణించి వుంటారని, 15 మందికి గాయాలు తగిలినవని యూదీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

అయితే పొద్దుపోయిన పిదప టెల్ అవీవ్‌లో సైనికదళాలు లేవని బ్రిటిష్ సైనిక కార్యాలయం ప్రకటించింది.

టెల్‌అవీవ్‌లో గల సైనికులందరు వారి శిబిరాలలోనే వున్నారని, సైనిక కార్యాలయ ప్రతినిధి అన్నారు.

నాట్యాహానవద్ద ఉరితీయబడిన ఇద్దరు బ్రిటిష్ సైనికుల శవాలు వెల్లడు ప్రేలాడుతూ కనిపించిన పిదపనే పై సంఘటన జరిగిందట.

మొదట వచ్చినవార్తలలో టెల్ అవీవ్‌పై బ్రిటిష్‌సేనలు దాడిచేసి, వెనకా ముందు చూడకుండా దారిని పోయేవారిని కాల్చినవని వివరించబడింది.

యూదుపౌరులకు బ్రిటిష్ సైనికులకు మధ్య జరిగిన పోరాటంలో గాయపడిన ఏడుగురు యూదులు ఆసుపత్రికి గొనిపోబడ్డారని కూడా తెలిసింది. ఈ వార్తలు అందుతూవుండగానే, ఒకసాయుధ పోలీసు శకటంపై ఒకరు తుపాకి ప్రేల్చగా ప్రమాద హెచ్చరికలు చేయబడినవి.

టెల్ అవీవ్‌లో రెండు గంటలసేపు సైనికులు, పోలీసులు దాడిచేయడంవల్ల అయిదుగురు యూదులు మరణించినారని, చాలామందికి గాయాలు తగిలినవని జెరూసలెంలో పోలీసులకు రిపోర్టులు చేరినవి.

టెల్ అవీవ్ ఉత్తరభాగంలో ఒక కాఫీహోటలు మీద సైనికులు లేక పోలీసులు ఒక గ్రెనేడ్ విసిరినారట.

తక్షణమే గస్తీకాస్తున్న సాయుధ పోలీసు శకటాలన్నీ రప్పించబడి, పోలీసులతుపాకులన్నీ సోదా చేయబడినవని పోలీసువారి ప్రకటనలో వివరించబడింది.

## యు. పి. లో హిందూమహాసభ ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమ ప్రారంభం: కార్యాచరణ సమితి సభ్యుల అరెస్టు

లక్నో, ఆగస్టు 1—

యు. పి. హిందూమహాసభ ప్రతిపాదించిన షరతులపై రాష్ట్రీయ ప్రభుత్వానికి, హిందూమహాసభకు మధ్య నడుస్తున్న రాయబారాలు గత రాత్రి భగ్నంకాగా, నేటి ఉదయాన ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమాన్ని హిందూ మహాసభ ప్రారంభించింది.

యు. పి. హిందూమహాసభ కార్యాచరణ సమితిసభ్యులను ఉమ్మడిగా గతరాత్రియే యు. పి. ప్రభుత్వం అరెస్టుచేసింది.

నేటి ఉదయాన 20 మంది హిందూ మహాసభ వలంటీరులు కాంగ్రెసు వ్యతిరేక నినాదాలతో బయలుదేరి, అమీనుద్దౌలా పార్కులో హిందూ మహాసభ పతాకాన్ని ప్రతిష్ఠాపించడానికి ప్రయత్నించగా వారిని పోలీసులు అరెస్టుచేశారు.

గతరాత్రి హిందూ మహాసభ నాయకులు, వర్కర్లు మొత్తం 28 మందిని పోలీసులు అరెస్టు చేశారు వీరిలో పరారీలోవున్న కార్యాచరణ సమితి సభ్యులుకూడా వున్నారు.

లక్నోలోను, తదితర ముఖ్య నగరాలలోను శాంతి, భద్రతల రక్షణకై తగు ఏర్పాట్లను పోలీసులు చేశారు.

అయితే హిందూమహాసభ ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమానికి నాలో నియంతగా నియమించబడిన మహంత్ దిగ్విజయనాథ్ ఇంతవరకు అయిపు లేదు.

### తొలి వార్తలు

మొట్టమొదట అరెస్టు చేయబడినవారు యు. పి. హిందూమహాసభ కార్యదర్శి శ్రీ కిషన్ చంద్ సేఠ్, కార్యాచరణసంఘ సభ్యుడు జగన్నాథ్ రావు.

యునైటెడ్ ప్రావిన్స్ ప్రజారక్షణచట్టాన్ని కూడా యు. పి. ప్రభుత్వం అమలు జరిపింది.

నేటి ఉదయం ఢిల్లీ నుంచి లక్నోకు మరలి వచ్చిన ప్రధాని పండిట్ గోవిందవల్లభ్‌పంత్ హిందూమహాసభ ప్రత్యక్ష చర్యోద్యమం మొట్టమొదటి డైరెక్టర్ మహంత్ దిగ్విజయనాథ్‌తో సంభాషించారు.

ప్రధాని పంత్‌తో మాట్లాడిన తర్వాత దిగ్విజయనాథ్‌ను అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి ఇంటర్వ్యూచేయగా ప్రధానిమాటలు తనకు సంతృప్తికలిగించలేదని హిందూమహాసభ గౌరవ ప్రతిష్ఠలను నిలుపుకొనడానికి ప్రత్యక్షచర్యకంటె మార్గాంతరంలేదని నొక్కి వక్కాణించారు.

మహంత్ దిగ్విజయనాథ్ నేటిరాత్రి జరిగిన బహిరంగసభలో హిందూమహాసభ ప్రత్యక్షచర్య కార్యక్రమాన్ని వక్కాణించారు.

(యు. పి. హిందూమహాసభ ప్రత్యక్షచర్య ఆగస్టు 1 వ తేదీనుంచి ప్రారంభించనుండడం (ఆంధ్రప్రభ) పాఠకులకు ఇదివరకే తెలుసు.)

### మంత్రి సంపూర్ణానంద్ ఉత్తరం

యు. పి. ప్రభుత్వం విద్యాశాఖామంత్రి శ్రీ సంపూర్ణానంద్ మహంత్ దిగ్విజయనాథ్‌కు వ్రాసిన ఉత్తరానికి జవాబుగా వ్రాసినలేఖను యు. పి. హిందూ మహాసభ జూలై 30 వ తేదీ నాడు చర్చించింది.

ఈ వుత్తరంవల్ల కూడా ప్రభుత్వంతో జరుపుతున్న రాయబారాల పరిష్కారానికి అవకాశాలేమీ కనిపించనట్టు తెలుస్తున్నది.

బొంబాయి, జూలై 30—

ఈజిప్టు, బర్మాదేశాలనుంచి బియ్యం కోటాలు, కొన్ని దేశాలనుంచి గోధుమ కోటాలు దిగుమతి కావడంవల్ల బొంబాయికి ఆహార వస్తువులు అతి వేగంగా భారత ప్రభుత్వం పంపింది.

బియ్యం, గోధుమల కొరత ఏర్పడడంవల్ల బొంబాయిలో జూలై 28 నుంచి రేషన్ కోటా తగ్గించబడ్డది. ఆగస్టు 3 నుంచి తిరిగి ఈ కోటా హెచ్చింపబడగలదని తెలుస్తున్నది.

## అధికార స్వీకరణ కార్యక్రమం

### రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో రాజేన్‌బాబు ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 31:—

రాజ్యాంగ పరిషత్తు నేడు జరిపిన సమావేశంలో, ఆగస్టు 15 వ తేదీనాడు జరగబోయే కార్యక్రమాన్ని ప్రకటిస్తూ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ యిలా అన్నారు.

"మేము భావించిన కార్యక్రమం కింది విధంగా వుంటుంది. ఆగస్టు 14 వ తేదీన అర్ధరాత్రి సమయంలో ఈ పరిషత్తు సమావేశ మౌతుంది. గడియారం సరిగ్గా 12 గంటలు కొట్టేసరికి, మన కార్యక్రమాన్ని ప్రారంభించడమో లేక కార్యక్రమాన్ని పూర్తి చేసికాని, యిటీవల చేయబడిన నూతన చట్టం కింద అధికారాన్ని స్వీకరించడమో జరుగుతుంది.

"లార్డ్ మౌంట్‌బాటెన్ వద్దకువెళ్ళి, గవర్నర్-జనరల్ పదవిని ఆమోదించవలసిందిగా ఆయనను కోరడానికి ఒకతీర్మానం చేయడం ద్వారా కానీ, లేక మరొకవిధంగా కానీ, మనం పరిషత్తు నాయకునికి అధికారమిస్తాము. అంతే. మన ఆభీష్టంపైననే, జరుగుతున్నట్టు గవర్నర్ జనరల్ నియామకాన్ని సక్రమ పరచడానికి, ఆ నాయకునికి మనం అధికారమిస్తాము. యింలోని. నూతన మంత్రివర్గ సభ్యుల కూడా, గవర్నర్-జనరల్‌కు పరిషత్తు ద్వారా తెలియపరుస్తారు. ఇదే, రాత్రిపూట జరిగే క్రమం. మరునాటి ఉదయం 10 గంటలకు మనం యిక్కడ సమావేశమవుతాము. ఆ సమావేశానికి గవర్నరు జనరల్ కూడా అవుతారు. ఏవో కొన్ని లాంఛనాలు తర్వాత, మనం అధికారాన్ని స్వీకరిస్తాము.

"రాత్రిపూట, పగటిపూట జరిగే సభలకు సంబంధించిన వివరాలను కమిటీలోను. మరికొందరితోను సంప్రతించి నిర్ణయిస్తాము.

"ఆ వుత్సవానికి, విదేశాల ప్రతినిధులను ఇండియా ప్రభుత్వంలోని వున్నతాధికారులను ఆహ్వానించడం అవసరం. ఆ సందర్భాన్ని పత్రికా ప్రతినిధులందరు హాజరుకావడం వికం. అందువల్ల, ఈ కార్యక్రమానికి హాజరుకావలెనని కోరే వారికందరకు స్థలం సమకూర్చడం కష్టసాధ్యం. వీలైనంతవరకు ఉచితంగా స్థానం దొరికేటట్టు కార్యక్రమాన్ని యింటే సాధ్యమైనంత పరిషత్తు పరిశీలిస్తున్నాము."

అంతకుముందు శ్రీ హెచ్. [illegible] ప్రసంగిస్తూ యిలా అన్నారు.

ఆగస్టు 15 వ తేదీనాటి కార్యక్రమాన్ని [illegible] యించడంలో అధ్యక్షుడిదే అంతిమ నిర్ణయం కావాలి. ఈవిషయంలో వారు నిర్ణయాలు తేయుటకు బయటివారికి ప్రమేయం లేదు. "వందే మాతరం గీతాన్ని, టాగూరుగారి జాతీయగీతాన్ని కార్యక్రమంలో చేర్పించమని అధ్యక్షుని కోరుతున్నాను."

బయటివారు నిర్ణయాలు చేయకముందే చేసేలేదని, తామే ఈ కార్యక్రమాన్ని నిర్ణయిస్తామని, అధ్యక్షుడు హామీ యిచ్చారు.

ఆగస్టు 14, 15 వ తేదీనాటి సభా గురించి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రకటన తర్వాత, శ్రీ మహావీర్ త్యాగి మాట్లాడుతూ లార్డ్ మౌంట్‌బాటెన్‌ను గవర్నర్-జనరల్‌గా నియమించే విషయంలో పరిషత్తుకు సంబంధం లేదనీ, ఆయన నియామకాన్ని పరిషత్తు ఆమోదించలేదనీ, అందువల్ల దానికి సంబంధించిన కార్యక్రమాన్ని పరిషత్తు నెరవేర్చాలని భావించడం లేదనీ చెప్పారు.

ఇంతవరకు కార్యక్రమం విషయమై ఆఖరి నిర్ణయం లేదనీ జరుగలేదనీ, ఈ విషయంలో సభ్యులు తన సూచనలను ప్రతిపాదించడానికి సిద్ధంగా వున్నానని డాక్టర్ రాజేంద్రప్రసాద్ చెప్పారు.

శ్రీ త్యాగి యిలా అన్నారు.

ఈ విషయాన్ని తిరిగి తవ్వడానికి నా కిష్టం లేదు. లార్డ్ మౌంట్‌బాటెన్‌ను, గవర్నర్ జనరల్‌గావుండమని కోరడం జరిగిపోయింది. దానికి ఆయన ఆమోదించాడు కూడా. ఈ రాజకీయాలతో పరిషత్తుకు ఏమీ సంబంధంలేదు కనుక దానికి సంబంధించిన కార్యక్రమాన్ని వదలివేయాలని నేను సూచించాను. కౌన్సిల్ భవనంలో యింతమంది అతిథులకు సౌకర్యం కలిగించడం సాధ్యంకాదు కనుక, ఈ వుత్సవాన్ని ఎర్రకోటలో (రెడ్‌ఫోర్ట్‌లో) జరపమని నా సలహా."

రాజ్యాంగ పరిషత్తు ప్రథమ సమావేశం జరిగిన కౌన్సిల్‌హాల్‌లోనే ఈ వుత్సవాన్ని జరపాలనీ, అతిథులకు సౌకర్యం కలిగించే విషయాన్ని రాజ్యాంగ పరిషత్తు సెక్రెటేరియట్ పరిశీలించగలదని అధ్యక్షుడు చెప్పారు. రాజ్యాంగ పరిషత్తుకు సంబంధించినంతవరకు ఖాదీ జాతీయపతాకా వుపయోగించబడతాయని కూడా ఆయన చెప్పారు.

ఈ నిర్ణయాన్ని రాష్ట్రప్రభుత్వాలన్నిటికీ కూడా తెలియపరిచారట.

ఆగస్టు 14 వ తేదీనాటి అర్ధరాత్రివరకు సమావేశం వాయిదాపడింది.

## బర్మా విషపు చిక్కుళ్ళు

### ఇద్దరు బాలికల దుర్మరణం: తల్లిదండ్రులకు ప్రమాదం

తిరుపతి, జూలై 30—

బర్మానుంచి వచ్చిన విషపు చిక్కుళ్ళను ఉడకబెట్టుకొని తినడంవల్ల సాలూరు గ్రామంలోని బోయల తాలూకు ఇద్దరు ఆడపిల్లలు చనిపోయారు. వీరి తల్లిదండ్రులు కూడా ఆ గింజలు తినడంవల్లనే జబ్బుపడి మంచం పట్టారు, అయితే వెంటనే చికిత్స జరగడంవల్ల ప్రమాదం జరగలేదు.

# భారతదేశ విభజన

## సరిహద్దుల నిర్ణయసూత్రాలు: కామన్సులో వివరణ

### పుణ్యక్షేత్రాలను గురించి కామన్సు సభలో హెండర్సన్ వివరణ

లండన్, జూలై 30—

ఇండియా ఉపమంత్రి ఆర్థర్ హెండర్సన్, నేడు కామన్సుసభలో సరిహద్దునిర్ణయానికి సంబంధించిన ప్రశ్నకు జవాబు చెబుతూ, సరిహద్దును నిర్ణయించడంలో, ఆయాప్రాంతాలలోని అధిక సంఖ్యాకులను మాత్రమే ప్రాతిపదికగా తీసుకోవక, తక్కిన కారణాలను కూడా పరిగణించాలని అన్నారు.

"సరిహద్దు నిర్ణాయక సంఘంలో భారత స్వాతంత్ర్య చట్టం మూడవక్లాజుపై నేను ఇది వరకే వివరించినట్లు, జనాభాకాక, తక్కిన కారణాలేవో, వాటి ప్రాముఖ్యం ఎంతో నిర్ణయించవలసింది సరిహద్దు నిర్ణాయక సంఘమే. సరిహద్దు నిర్ణాయక సంఘం నిర్ణయించేసమయంలో ఒకజాతికి చెందిన పుణ్యక్షేత్రాలుకూడా "తక్కిన కారణాల క్రింద భర్తించవలసినదే" అని హెండర్సన్ అన్నారు.

## విభక్త రాష్ట్రాలలో ఆస్తిపాస్తుల పంపకం

### వివాదాల పరిష్కారానికై ఒక సంఘాన్ని నియమించాలని వైస్రాయి సూచన

కలకత్తా, జూలై 30—

ఆస్తిపాస్తుల పంపకంవిషయంలో విభక్త బెంగాల్ పంజాబ్ రాష్ట్రాలమధ్య ఉత్పన్నం కాగల వివాదాలను పరిష్కరించే నిమిత్తం ఒక పాదకసంఘాన్ని నియమించవలసి యున్నట్లుగా బెంగాల్ విభజన పరిశీలక సంఘంలో వైస్రాయి మౌంట్ బాటెన్ తెలుపుతున్నది.

పూనికి అధ్యక్షులుగా సర్ పాట్రిక్ (ఇండియా చీఫ్ జస్టిస్) నియమించ ఆయన సూచించారు

## ఏకత్ర పంజాబ్ సరిహద్దులు

### ఆగస్టు 6 వ ఆందోళన

### నాటికి శిక్కుల నిర్ణయం

లాహోర్, జూలై 30—

నాన్‌కానా పుణ్యక్షేత్రం తూర్పు పాకిస్థాన్‌లో వుండేటట్లుగా అని తెలియజేస్తూ దేశమంతటా శిక్కులు సభలు. సమావేశాలు జరపాలని శిక్కు రాజకీయ మహాసభ నిర్ణయం

మహాసభ సమావేశం జూలై 27, నాన్‌కానా సాహెబ్‌లో జరిగింది.

6 వ శిక్కులందరూ తమ పనులను ఆపి పుణ్యదేవాలయాలు, శిఖ్ [illegible] మారిది, తూర్పు పంజాబ్ రాష్ట్రంలో [illegible] పంజాబ్ సరిహద్దులు నిర్ణయించబడగా సభలను జరపాలని ఈ సందర్భంలో

## సరిహద్దు శాసనసభలో సభ్యుల సంఖ్య

### పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తు సభ్యులకు లీగ్ విజ్ఞప్తి

పెషావర్, జూలై 30—

సరిహద్దు శాసనసభలో నూతన రాజ్యాంగ విధానం ప్రకారం కనీసం 120 మంది సభ్యులు వుండేలాగ చేయాలని పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు సభ్యులకు విజ్ఞప్తిచేస్తూ సరిహద్దురాష్ట్ర ముస్లిం లీగ్‌వారు నేడు ఒక తీర్మానం చేశారు. పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తులోని ముస్లిం లీగ్ సభ్యుడు సర్దార్ బహదూర్ ఖాన్ ఈ తీర్మానం సందర్భంలో చర్యతీసుకోవాలని వదలి వారు కోరారు. నూతన రాజ్యాంగ విధానం కొరాన్ ధర్మసూత్రాల ప్రాతిపదికపై ఏర్పడాలనికూడా వారు ఒక తీర్మానం చేశారు.

## కలకత్తాలో మతకలహ తీవ్రత

### ఇద్దరి మరణం: ఎనిమిదిమందికి గాయాలు

కలకత్తా, జూలై 31—

కలకత్తాలో గురువారం జరిగిన మతకలహాలలో ఇద్దరు మరణించారనీ, 8 మంది గాయపడ్డారనీ ఈరాత్రి అంబ్యులెన్సు కార్యాలయంవారు [illegible] తెలుస్తున్నది.

బౌబాజారులో జరిగిన సంఘటనల [illegible]

[illegible]

రా, జంక్షా, సిటీవార్ ప్రాంతాలకుచెందిన [illegible] జరిగాయిగాని ఆవేకొంత వెక్కుకోదగ్గవికావు.

1 వ పేజీ తరువాయి

# భద్రతాసంఘంలో ఇండొనేసియా సమస్యపై చర్చ

దానికై ప్రత్యేకంగా నియోగించబడిన ప్రతినిధి లండన్‌లో వున్నారు. ఆయన ఇంకా ఇక్కడకు రాలేదు ఆయన ఎంత శీఘ్రంగా ప్రయాణం చేసే విమానంలో బయలుదేరినప్పటికీ, ఇక్కడికు చేరే సరికి రెండు మూడు రోజులు పట్టవచ్చు. పైగా తెప్పించవలసిన పత్రాలు ఇంకా అనేకం వున్నవి.

### సత్వర చర్యకు ఆవశ్యకత

"అప్పటికే మేము సాధ్యమైనంత త్వరితంగా వ్యవహరించవలసిందనే భద్రతా సంఘాన్ని కోరుతున్నాం. భద్రతా సంఘం సమ్ముఖాన అనేక సమస్య లున్నవి. వాటిలో కొన్ని ముఖ్యమైనవి. ఈజిప్టు ప్రధాని తన ఫిర్యాదు విచారణకు ఎన్నో రోజులనుంచి వేచివున్నారు. బాల్కన్ రాజ్యాల తగాయిదా ఒకటి పరిష్కారం కావలసివుంది.

"ఇవి అన్ని యోచించవలసిన విషయాలే. అయితే ఇండొనేసియాలోని పరిస్థితినిబట్టి, ఈ సమస్యను అన్నిటికంటె ముందుగా పరిశీలించడం ఆవశ్యక మౌతున్నది.

"ఈ మా సూచనలోని అంతర్యాన్ని ఈజిప్టు గ్రహించి సానుభూతి ప్రదర్శించగలదని నేను విశ్వసిస్తున్నాను.

"భద్రతాసంఘంలో సభ్యత్వంగల ఒక రాజ్యం సాగిస్తున్న ఈ ఘోరాతిఘోర యుద్ధాన్ని రోజుల తరబడిన తీవ్ర మైన ఆరాటంతో, భీతితో అవలోకిస్తున్నాం అయితే ఓర్పుకు కూడా మితివుంది. భద్రతా సంఘానికి ఫిర్యాదు చెయ్యక ఇంకా తాత్సారం చెయ్యడంవల్ల మేము విధి విహితాన్ని నిర్వర్తించడంలో సర్వవిధాల వైఫల్యం పొందడమే కాగలదు.

"బ్రిటన్‌పై ఈజిప్ట్ ఫిర్యాదుకంటె, గ్రీస్ సరిహద్దులలోని పోరాటంకంటె కూడా ఇది ముఖ్యమైన సమస్యే అని మేము భావిస్తున్నాము."

"ఫిర్యాదులోని గుణదోషాల విమర్శపై ఏదో ఒక నిర్ణయం చెయ్యడానికి యత్నించక భద్రతా సంఘం తన చర్చను యుద్ధవిరమణకు తోడ్పడదగు చర్యల నిర్ణయంపట్లనే కేంద్రీకరించగలదని ఆశిస్తున్నాం."

"ఇండియా, హాలెండ్‌ల ప్రతినిధులు సభలో హాజరై వున్నారు. ఏదో ఒక ప్రభుత్వపు ప్రతినిధి వెంటనే చర్చలో పాల్గొనడానికి అవకాశం లేకపోయినప్పటికీ భద్రతాసంఘం తన కార్యక్రమాన్ని కొనసాగించవచ్చునని తలపోస్తున్నాం. సంఘం ఆహ్వానించేపక్షంలో చర్చలో పాల్గొనడానికి ఇండియా, నెదర్‌లాండ్స్ ప్రభుత్వాల ప్రతినిధులు సిద్ధంగా వున్నారు.

"సంఘంలో సభ్యత్వంగల రాజ్యాలుగాని, వివాద పడుతున్న ప్రభుత్వాలు గాని, ఇండొనేసియన్ రిపబ్లిక్ గాని ఈ సందర్భంలో విలంబన వహించవని నేను నిశ్చయంగా చెప్పగలను.

"మిత్రరాజ్య సమితి తరఫున వ్యవహరించి, అవసర చర్యలను తీసుకోడానికే భద్రతా సంఘం సృష్టించబడినందున, ఈ సంఘం తొలి చర్యగా చర్చతో నిమిత్తంలేకుండా ఎజెండాను ఆమోదించాలని కోరుతున్నాను.

భద్రతా సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆస్కార్ లాంగ్ (పోలెండ్) ఆహ్వానించిన మీదట ప్రేక్షకస్థానంలోని మొదటివరుసలో కూర్చున్న ఇండియా ప్రతినిధి మిస్టర్ బి ఆర్. సేన్, నెదర్‌లాండ్స్ ప్రతినిధి డాక్టర్ వాన్ [illegible] లిద్దరువచ్చి టేబుల్‌కు ఒకకొకపక్క ఒకరు, మరొక కొనన ఒక రు కూర్చున్నారు,

సిరియా ప్రతినిధి వెంటనే లేచి ఇండియా, నెదర్‌లాండ్స్‌ల ప్రతినిధుల నాహ్వానించారుగాని ఇండొనేసియన్ ప్రతినిధిని ఆహ్వానించలేదన్నారు.

ఇండొనేసియన్ ప్రతినిధిని ఆహ్వానించడానికి నిర్ణయించిన తరవాత భద్రతాసంఘం ఆ ప్రతినిధి హాజరయేలోపుగా కూడా చర్చసాగించవచ్చునని. ఇండొనేసియాలో భీషణసమరం జరుగుతూవున్నదనే మాటను విస్మరించరాదని రష్యన్ ప్రతినిధి అన్నారు.

### డచ్చి ప్రతినిధి ఆక్షేపణ

ఇండొనేసియన్ ప్రతినిధిని ఆహ్వానించడంవల్ల సమస్యపట్ల పక్షపాతభావం ఏర్పడడానికి అవకాశం వుంటుందని నెదర్‌లాండ్స్ ప్రతినిధి డాక్టర్ వాన్ క్లెఫెన్స్ ఆక్షేపించారు.

ఇండొనేసియాలో అనేక దీవులు సెలిబెస్, సుమత్రా, జావా మొదలైనవి కలవనీ. ఇవి అన్నీ కూడా లింగాడ్జటి ఒడంబడిక ప్రకారం ఇండొనేసియా యునైటెడ్ స్టేట్స్ అనే పేరుతో ఒక ఫెడరేషన్‌లో చేరగలవనీ, తూర్పు ఇండొనేసియా, బోర్నియోలకంటె ఇండొనేసియాకు సర్వస్వతంత్రాధికారాలు హెచ్చుగా ఏవీలేవని చెప్పి ఇతడు ఇలా అన్నాడు:

"ఇండొనేసియాలో రిపబ్లికన్ ప్రభుత్వం ఏర్పడి వుండవచ్చు గాని అది సర్వస్వతంత్ర ప్రభుత్వం కాదు. అట్టిదానిని సభకు ఆహ్వానించడం సముచితం కాబోదు.

"కొన్ని రాజకీయ లక్ష్యాల సాధనకోసమే ఈరిపబ్లికన్ ప్రభుత్వం జైగాన్‌లో ఏర్పాటుచెయ్యబడింది. ఇప్పుడు రిపబ్లిక్ అధ్యక్షులుగావున్న డాక్టర్ సోకర్నోను జపనీస్ అధికారులు తమ ప్రధాన కార్యాలయానికి పిలిపించి. ఒక ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యమని ఆదేశించారు. ఏరాజ్యం రిపబ్లిక్‌ను సర్వస్వతంత్ర ప్రభుత్వంగా గుర్తించబడలేదు. సాధారణ ప్రభుత్వంగా మాత్రమే ఫెడరేషన్‌లో చేరదగు ఇతర రాష్ట్రాల వంటిదిగా మాత్రమే గుర్తించింది.

### "భద్రతాసంఘానికే ఇది సవాల్"

ఆస్ట్రేలియన్ ప్రతినిధి కర్నల్ హాడ్గ్సన్ నెదర్‌లాండ్స్ ప్రతినిధికి అడ్డువచ్చి ఈ విధంగా అన్నారు.

"[illegible] కొన్నిరోజులలోను సంభవించిన సంఘటనలు ఆస్ట్రేలియన్ ప్రభుత్వానికి అత్యధికంగా [illegible] ఇండొనేసియా, ఆస్ట్రేలియాల [illegible] ఏర్పడినవి [illegible] ఇండొనేసియన్ [illegible] ఆస్ట్రేలియా [illegible] భావం.

"ఈ వివాదం ఆటవికంగా ఆగ్నేయ ఆసియా సుస్థిరతకే [illegible] ఆస్ట్రేలియాకు నష్టం కలగడం తప్పించనక భద్రతా సంఘానికి ఫిర్యాదు చెయ్యవలసిన బాధ్యత మాకు గలదని భావిస్తున్నాం.

"ఇండొనేసియాలో ప్రస్తుతం జరుగుతున్నవి "పోలీసు చర్యలు" మాత్రమే కావనీ, పెద్దిపెట్టున యుద్ధమే జరుగుతున్నదనీ భద్రతాసంఘం గమనించవలసివుంది. అంతర్జాతీయ చట్టాలు అనువర్తించదగు రెండు ప్రభుత్వాలమధ్య సాగుతున్న సమరమది.

"ఇండొనేసియాను ఒకరాజ్యంగా పరిగణించదగు పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

"గత నవంబర్ 15 వ తేదీని చెరిబాన్ ఒడంబడికపై నెదర్‌లాండ్స్, ఇండొనేసియన్ రిపబ్లిక్ ప్రభుత్వాల ప్రతినిధులు సంతకాలుచేయడం మొదటిది.

రిపబ్లిక్ ప్రభుత్వానికి జావా, మధుర, సుమత్రాలపై గల ప్రభుత్వాధికారాన్ని డచ్ ప్రభుత్వం లింగాడ్జటి ఒడంబడికలో గుర్తించడం రెండవది.

బ్రిటన్, అమెరికా, ఇండియా, ఆస్ట్రేలియా, అరబ్ లీగ్ సభ్యత్వంగల రాజ్యాలతో సహా అనేక దేశాలు ఇండొనేసియా రిపబ్లిక్‌ను గుర్తించడం మూడవది.

ఈజిప్టు, సిరియా, ఇరాక్ దేశాలు ఇండొనేసియాతో రాయబారుల నియామకానికి ఏర్పాట్లు చేసుకోడమేగాక మైత్రి ఒడంబడికలు చేసుకొన్నట్లు తెలుస్తున్నది. వాస్తవానికి గత నవంబర్ 18 వ తేదీని అరబ్ రాజ్యాలను, రిపబ్లిక్‌ను గుర్తించే విషయమై యోచించవలసినదిగా అరబ్ లీగ్ ప్రతిపాదించింది. ఇది నాలుగవది.

లింగాడ్జటి ఒడంబడిక 17 వ షరతునుబట్టి మధ్యవర్తిత్వం చేసే రాజ్యాలకు అంతర్జాతీయ న్యాయస్థానపు జడ్జి అధ్యక్షుని నామినేట్ చెయ్యడానికి వీలున్నది. అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పును ప్రత్యేకంగా రాజ్యాలే కోరవలసి వుండడంవల్ల ఇండొనేసియా ప్రతిపత్తివిషయంలో దీనిని గమనించడం ముఖ్యం. ఇది అయిదవది.

రిపబ్లిక్ ప్రతిపత్తి ఈవిధంగా స్థిరపడి, శాంతికి ప్రమాదం సంభవించినట్లు రూఢిఅయినందున ఈసందర్భంలో అవసరమైన చర్యలు తీసుకొనడం భద్రతా సంఘానికి సముచితంమాత్రమేగాక విధివిహితం కూడా.

### సముచిత చర్య లేవి?

"భద్రతాసంఘం తీసుకోదగు సముచితచర్య లేవి: యుద్ధం జరుగుతున్నదో లేదో పరిశీలించి నిర్ణయించవలసిన అగత్యంలేదు. తరువాత నిర్ణయించదగు చర్యల సంగతి ఎలావున్నప్పటికీ, ముందు యుద్ధచర్యలను ఆపు చేయడం భద్రతా సంఘానికి ముఖ్యం.

"లింగాడ్జటి ఒడంబడిక షరతుల ప్రకారం మధ్యవర్తిత్వం ద్వారా తమ వివాదాలను నెదర్‌లాండ్స్, ఇండొనేసియాలు పరిష్కరించుకోవలసి వున్నప్పటికీ, మధ్యవర్తిత్వానికి యత్నం జరగలేదు. మరొక దేశ ప్రముఖుని తీర్పరిగా కోరుకోలేదు. అంతర్జాతీయ న్యాయస్థానం అధ్యక్షుణ్ణి ఈ సందర్భంలో తగు చర్యతీసుకోవలసినదిగా ఎవరూ కోరలేదు.

"ముందు యుద్ధం నిలిపివేయించడం. ఆ తర్వాత లింగాడ్జటి ఒడంబడిక 17 వ షరతు ప్రకారం మధ్యవర్తిత్వానికి ఏర్పాటుచెయ్యడం. ఇవే తాత్కాలికంగా సముచిత చర్యలని ఆస్ట్రేలియన్ ప్రభుత్వం భావిస్తూ ఈ క్రింది తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నది:

"డచ్ - ఇండొనేసియన్ బలాలు చేస్తున్న యుద్ధం మిత్రరాజ్య ప్రణాళిక 31 వ సూత్రం క్రింద శాంతికి ప్రమాదం సంఘటిస్తున్నందున మిత్రరాజ్య ప్రణాళిక 40 వ సూత్రాన్నిబట్టి నెదర్‌లాండ్స్, ఇండొనేసియన్ ప్రభుత్వాలు ఏ పక్షపు బాధ్యతలకు, హక్కులకుకూడా భంగం కలగకుండా ఈ క్రింది చర్యలకు బద్ధంకావలెనని భద్రతాసంఘం ఆదేశిస్తున్నది,

"మొదటిది యుద్ధ విరమణ. రెండవది బటేవియాలో 1947 మార్చి 25 వ తేదీని సంతకాలు చేసికొన లింగాడ్జటి ఒడంబడిక 17 వ షరతుకు అనుగుణంగా మధ్యవర్తిత్వంద్వారా తమ వివాదాన్ని పరిష్కరించుకోవడం."

కర్నల్ హాగ్సన్ ఇంకా ఇలా అన్నారు:

"భద్రతాసంఘ సభ సమ్ముఖానికి వచ్చిన అత్యవసర సమస్యలలో ఇది ఒకటి.

"ఈ సమస్యలో పక్షపాత భావానికి తావులేదు. మేము ఎవరినీ నిరసించడంలేదు. జననష్టం, ఆస్తిపాస్తులనష్టం ఇంకా కొనసాగకుండా యుద్ధం నిలిపివేసి, వివాదంలోని మంచిచెడ్డలను మధ్యవర్తి నిర్ణయానికి వదలమనే చెబుతున్నాం. మా సూచన ఏకగ్రీవంగా ఆమోదించబడగలదనే మేము ఆశిస్తున్నాం.

"ఇది భద్రతాసంఘ చిత్తశుద్ధిని పరీక్షించదగు సమస్యగా మేము భావిస్తున్నాం. దీనితోనే ప్రపంచ శాంతి రక్షణ విషయమై తగుచర్యలు తీసుకోవలసిన భద్రతాసంఘం తన లక్ష్యసాధనకు నిలబడడమో పతనం పొందడమో తేలిపోగలదని భావిస్తున్నాం. ఇది భద్రతాసంఘానికే ఒక సవాల్, దీనిని సంఘం ఎదుర్కొనగలదనే మా ఆశ."

### సిరియన్ ప్రతినిధి సూచన

ఇటీవల నెదర్‌లాండ్స్, ఇండొనేసియాల మధ్య జరిగిన ఒడంబడికనుబట్టి ఇండొనేసియా స్వతంత్ర రాజ్యం అయినట్లుగా తామే భావించినందునే ఇండొనేసియా రిపబ్లిక్‌ను అరబ్ లీగ్ సభ్యత్వంగల రాజ్యాలు గుర్తించినవని సిరియన్ ప్రతినిధి ఫారిస్ ఎల్ ఖోరీ అన్నారు. కాగా మిత్రరాజ్యసమితికూడా ఇండొనేసియాను స్వతంత్ర రాజ్యంగా గుర్తించి ప్రతినిధిని ఆహ్వానించడం సముచితమని సూచించారు.

ఇండొనేసియన్ ప్రాతినిధ్యం విషయమై ఒక నిర్ణయం [illegible]

ఇండొనేసియన్ ప్రాతినిధ్యం విషయమై ఒక నిర్ణయానికి రావలసినదిగా ఆయన సభ్యులను కోరారు.

ఇండొనేసియన్ ప్రతినిధిని ఆహ్వానించడం [illegible] అనగత్యమని, న్యాయరీత్యా [illegible] ఆ తర్వాత నిశ్చయించే పద్ధతిని [illegible] ఆహ్వానించడం అఫలితమేయమని మిస్టర్ హెర్షెల్ జాన్సన్ అన్నారు.

ఆస్ట్రేలియన్ తీర్మానం ఏ చర్చలేకుండా ఆమోదించడం ప్రమాదకరమని ఫ్రాన్సు ప్రతినిధి ముష్యూర్ అలెగ్జాండర్ పరోడీ అన్నాడు.

ఫ్రాన్సును రష్యన్ ప్రతినిధి అంద్రీగ్రోమికో సమర్థిస్తూ ఇండొనేసియాలో ఏమి జరుగుతున్నదో ఇంతవరకు ఎవరూ చెప్పనేలేదన్నారు.

"సమస్యను సమగ్రంగా చర్చించకుండా కొంత మంది తీర్మానాన్ని ఆమోదింపజేయ జూస్తున్నారనికూడా ఇతడు అన్నారు.

### డచ్ ప్రతినిధి ఆరోపణలు

తనవాదం వినకుండా సంఘం ఆస్ట్రేలియా ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆమోదింపజాలదని చెప్పి, డచ్చి ప్రతినిధి ఇలా అన్నారు:

"ఇండొనేసియన్ రిపబ్లిక్ డచ్చివారిని ఇంకా హామీ ఖైదీలుగా నిర్బంధించివుంచే దురలవాటును మానలేదు. గత మార్చిలో చేసుకొన్న ఒడంబడికను ఇండొనేసియనులు కనీసం వెయ్యిసార్లు అయినా అతిక్రమించివున్నారు. దీనికి నిదర్శనంగా చూపదగు పత్రాలను వెంటనే అందజేయవలసిందని నేను ఈస్టిండీస్ ప్రభుత్వాన్ని కోరివున్నాను. లింగాడ్జటి ఒడంబడిక షరతులకు అనుగుణంగా డచ్చివారితో రిపబ్లికనులు ఎప్పుడూసహకరించలేదు. ప్రతివిషయంలోను వాగ్దానాలు— పేరుకు మట్టుకే గాని— ఒక్కటి పాలించే జాడలేదు. నిజంగా నిర్మాణాత్మక సహకారమే వారి అభిలాష అయివుంటే కనీసం హామీఖైదీలైనా విడుదల చెయ్యబడి వుండేవారు.

"జూన్ మాసాంతానికి 700 మందిని హామీ ఖైదీలుగాను, 10,000 మందిని ఇతరత్రాను ఇండొనేసియనులు నిర్బంధించివుంచారు.

"వీరందరు జపనీస్ సైన్యాలు ఇండొనేసియాను ఆక్రమించుకొన్న సమయంలో వీటిచే నిర్బంధించబడినవారు. వీరిని నిర్బంధించి వున్న శిబిరాలలో పరిస్థితి ఘోరం, గత 15 సంవత్సరాలలోను ప్రపంచంలో ఎక్కడా, వీటిలో ఏర్పడివున్నట్టి దారుణ పరిస్థితులు నెలకొనివుండలేదు."

"రిపబ్లిక్ ప్రభుత్వంపట్ల దేశంలో గౌరవం, భయం, భక్తిలేవు.

డచ్చి ప్రభుత్వంతో రాయబారాలు జరపడానికి వచ్చే రిపబ్లికన్ రాయబారులపై అధికారుల మాటనే వినరు. ఒక వంక సాయుధులైన ముఠాలు ప్రజలను దోచుకుంటూనే వున్నవి.

"ఈ పరిస్థితిలో నియంతృత్వ ధోరణులు కలిగి, ప్రజలను అణచివేసే అధర్మ ప్రభుత్వానికి జావా, సుమత్రా ప్రజలను వదిలివేయడం క్షేమం కాదని నెదర్‌లాండ్స్ ప్రభుత్వం భావించింది. ప్రజలు శాంతియుతంగా జీవించ గలగడానికే మేము ఈ అల్లరులను అణచి వేయ దలచుకొన్నాం. ఇది ఇంపీరియలిజం. పునస్థాపనకాదు."

ఇండొనేసియనులతో భాగస్వామిత్వాన్ని మేము కోరుతున్నాం.

"ఈ ఫిర్యాదును విచారించడానికి భద్రతా సంఘానికి అవకాశంలేదు. అలాఅని రిపబ్లిక్‌తో మేము పరిష్కారానికి ఉత్సాహించడం లేదనుకోరాదు. సాధ్యమైనంత త్వరలో లింగాడ్జటి ఒడంబడికకు అనుగుణంగా పరిష్కారం చేసుకోగల పరిస్థితి జావా, సుమత్రాలలో జరిగిన చర్యల ఫలితంగా ఏర్పడగలదనే మేము తలపోస్తున్నాం.

"శాంతి భద్రతలు నెలకొనగానే ఒక మిత్ర రాజ్యం—అమెరికా వంటిదాని సహాయంతో ఈ సంభాషణలు ప్రారంభించగలం.

"ఈస్టిండీస్ దీవులకువెళ్లి పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికి తమ ప్రతినిధులను పంపవలసినదిగా నెదర్‌లాండ్స్ ప్రభుత్వం ఇతర రాజ్యాలను కోరనున్నది "

"ఈస్టిండీస్ దీవులలో నూతన వ్యవస్థా స్థాపనకు నెదర్‌లాండ్స్ ప్రభుత్వం అత్యధిక కృషిచేస్తున్నది. మా సత్ప్రయత్నాన్ని మీరు నిరోధించే పక్షంలో దానికి మీరే బాధ్యులు కాగలరు."

అమెరికా ఈవరకే తన మధ్యవర్తిత్వ సంసిద్ధతను తెలిపిందని మిస్టర్ హెర్షల్ జాన్సన్ అన్నారు.

సమావేశం శుక్రవారంరాత్రి ఎనిమిదిగంటలకు వాయిదా వేయబడింది.

## చిట్టగాంగ్ ప్రాముఖ్యం

### తూర్పుబెంగాల్ ప్రభుత్వం నిర్ణయం

కలకత్తా, జులై 31—

బెంగాల్‌విభజన జరగడంవల్ల చిట్టగాంగ్‌ను బ్రహ్మాండమైన వాణిజ్య, వ్యాపార, పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధిపరచాలనీ, ఇందుకోసమై ప్రత్యేకంగా 28 వేల ఎకరాలభూమిని తీసికొని అభివృద్ధి కార్యక్రమాలక్రింద 4½ కోట్ల రూపాయలను వెచ్చించాలని తూర్పుబెంగాల్ ప్రభుత్వం నిర్ణయించినట్లు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియాకు తెలియవస్తున్నది.

(7 వ కాలం తరువాయి)

లేటన్ రానందున అతనిస్థానే మిస్టర్ ఎల్. ఎస్. ఎమ్‌హర్స్ట్ అధ్యక్షత వహించారు.

ఈ సభకు లార్డ్ పెథిక్‌లారెన్స్, లార్డ్ కాన్లే. పార్లమెంటు సభ్యుడు మిస్టర్ రెజినాల్డ్ సోరెన్సన్, ఇంకా లండన్‌లోని ఇతర రాజకీయ, పారిశ్రామిక ప్రముఖులుకూడా హాజరయారు.

### అతిథేయులు రానేలేదు

మన ప్రత్యేక విలేఖరి ఇలా వ్రాస్తున్నారు:

ఈ సభను ఏర్పాటు చేసిన భారతదేశపు మిత్రులసంఘానికి చెందిన అనేకమంది ప్రముఖులు, ఎర్ల్ మన్స్టర్, కింగ్స్లే మార్టిన్, హెచ్. ఎన్. బ్రెయిల్స్‌ఫర్డ్, సర్ స్టాఫర్డ్ క్రిప్స్, [illegible] హాజరు కానేలేదు. [illegible] అధ్యక్షత [illegible] లార్డ్ లిస్టోవెల్ ఆహ్వానాన్ని అంగీకరించిన ఇండియా హై కమీషనర్ ఎమ్. కె. వెల్లోడి మున్నగువారు సభకు ఎందుకు రాలేదని ప్రశ్నించగా, భారతదేశపు స్టర్లింగ్ నిల్వల సమస్యను గురించి ఈ విధంగా బహిరంగ సభలో చర్చించడం బ్రిటిష్ కోశాగమంత్రికి సుతరామూ ఇష్టంలేదని, ప్రముఖ నాయకులు సభకు రాకపోవడానికి ఇదే కారణమై వుంటుందని తెలిసింది.

## ఇండియా, పాకిస్థాన్‌లు

### వచ్చే మార్చివరకు ఒకే నాణెముల చెలామణీ

న్యూఢిల్లీ, జులై 30—

విభజన కార్యకలాపం సవ్యంగా జరగడానికి నియమితమైన నిపుణులసంఘం సిఫారసుల మేరకు ఆయా ప్రభుత్వాలలో పనిచేయడానికి ఇష్టపడేవారికే ఇండియా ప్రభుత్వంలో నైతేనేమి, పాకిస్థాన్ ప్రభుత్వంలో నైతేనేమి ఉద్యోగులుగా నియమిస్తారని నమ్మకంగా తెలుస్తున్నది.

రెండు ప్రభుత్వాలకు సంబంధించిన ఆయా శాఖల ప్రధానాధికారుల ఎన్నిక పూర్తయింది. రెండు అధినివేశ ప్రభుత్వాలలోను పనిచేయడానికి ఇష్టపడేవారిని నియమించే బాధ్యత ఈ అధికారుల బాధ్యతేనని తెలుస్తున్నది. ఆగస్టులోగా నియమించాలనే నియమం తంతి, తపాలావంటి పెద్ద శాఖలపట్ల వర్తించదు. ఈలాంటి శాఖలలోని వుద్యోగుల నియామకం అక్టోబర్ నెలకుగాని పూర్తికాదు అక్కౌంటెంట్సు, సాంకేతిక నిపుణులవంటి వుద్యోగుల నియామకానికి కనీసం ఆరునెలలైనా పడుతుందని అనుకుంటున్నారు. నిపుణుల సంఘం నిర్ణయాల ప్రకారం దాదాపు 60,000 కు పైగా ఉద్యోగుల మార్పు జరగగలదు.

తంతి, తపాల్, రైల్వేలు, వాణిజ్య కంట్రోల్స్, పన్నులు మొదలైనవాటిని గురించి పరిశీలించడానికి నియమింపబడ్డ నిపుణుల సంఘాలుకూడా తమ నివేదికలను అందజేశాయి. ఈ సంఘాలు చేసిన కొన్ని చిన్నచిన్న అంశాలు తప్పతక్కిన ప్రధానాంశాలను ప్రభుత్వం ఆమోదించింది.

ఆయా అధినివేశానికి చెందిన కంట్రోల్స్ విషయమై రెండవ అధినివేశంతో సంప్రతించి సవరణలు జరిపే హక్కుమీద ఇప్పటి విధానమే అమలులో వుండగలదు. రెండవ అధినివేశంతో సంప్రతించ తీరాలనే మాట మీ లేదు ఎగుమతి దిగుమతుల కంట్రోల్స్‌ను రెండు అధినివేశప్రభుత్వాలు వేర్వేరుగా జరుపుతున్నప్పటికీ. ఇక ఆరునెలలవరకు ఇప్పటి విధానంలో మార్పుండదు. ఉభయ అధినివేశాలకు వాణిజ్యం నిరాఘాటంగా సాగగలదు. ఏ వ్యాపారాన్నైనా ఒక ప్రభుత్వమే ప్రత్యేకంగా వుంచుకోడం, ప్రత్యేక వ్యాపారంపై విచక్షణ వుండదు.

తంతి, తపాలా శాఖల విషయమై ఇదివరకే జరిగిన ఏర్పాట్లకు తోడు వచ్చే సెప్టెంబర్‌వరకు ఇప్పటి తపాలా బిళ్లలనే ఉభయప్రభుత్వాలు వుపయోగిస్తాయి. ఆ తర్వాత పాకిస్థాన్ ప్రభుత్వం వేరే తపాలా బిళ్లలను అచ్చు వేసుకుంటుంది.

### ప్యాస్‌పోర్టు అవసరం లేదు

ఉభయ ప్రభుత్వాలు పరస్పరం ప్రతికూల చర్యలకు పూనుకుంటే తప్ప, ఉభయ ప్రభుత్వాలలోను రాకపోకలకు ప్రత్యేకం అనుమతి అవసరం వుండదు. రాజ్యాంగంలో మార్పు జరిగేవరకు ఉభయ ప్రభుత్వాల ప్రజలు కామన్‌వెల్త్ పౌరసత్వం(అంతఃపౌరసత్వం)అనుభవించాలని స్థిరపడినాన సంఘం సూచించినట్లు తెలుస్తున్నది.

### సమానమైన నాణేలు

1948 మార్చి 31 వరకు ఇండియాలోను, పాకిస్థాన్‌లోను ఒకే విధమైన నాణేలు చెలామణి కావాలని నాణేల సంఘం సూచించినట్లు తెలుస్తున్నది. ఇండియా రిజర్వు బ్యాంకు కూడా ఉభయ అధినివేశాలలోను పని చేస్తుంది, కాగా ఇకమీద ఆరు నెలలవరకు సిద్ధపరచే నాణేలను పాకిస్థాన్ ప్రాంతంలో చెలామణి చేయడం ద్వారా అంతవరకు చెలామణిలో వున్న ఇండియా ప్రభుత్వం నాణేలను వుపసంహరించడానికి అవకాశం కలుగుతుంది. ఈలోగా రిజర్వు బ్యాంకు ఉభయ ప్రభుత్వాలలోను పనిసాగిస్తూ వుంటుంది. 1948 అక్టోబరులోగా పాకిస్థానుకు ప్రత్యేకనాణేలు, రిజర్వు బ్యాంకు ఏర్పడగలదు.

కంట్రాక్టుల విషయంలో ఉభయ ప్రభుత్వాలు కంట్రాక్టుదారుల అన్నిహక్కులను కాపాడడానికి ఆయా స్థలాలను కంట్రాక్టు లాభాలను అనుసరించి కంట్రాక్టు వ్యయాలు నిర్ణయించబడగలవు

ఆస్తి, అప్పుల పరిహార సమస్యే ఇంతవరకు పరిష్కారంకాని ప్రధానసమస్య. దీనికి సంబంధించినవి స్టెర్లింగ్ నిల్వలు, మిలిటరీస్టోర్సు మొదలైనవి. తక్కిన సంఘాల సూచనలకు ఇరుపక్షాలవారు ఒడంబడినప్పటికీ, ఆస్తిపాస్తుల పంపకం మాత్రం ప్రస్తుతం ఫెడరల్‌కోర్టు ప్రధాన న్యాయమూర్తి సర్ పాట్రిక్ స్పెన్స్ అధ్యక్షతను ఆగస్టు 15 న జరగగల మధ్యవర్తి విచారణసంఘం జోక్యంలేకుండా జరగబోదని అనుకొంటున్నారు.

## బంగాళాదుంపల కంట్రోలుధర

### 220 పౌనుల బస్తా రు. 40 లు

కోనూర్, జులై 30—

నీలగిరిప్రాంతాలలో బంగాళాదుంపలు పండించే రైతులు అనేకమంది ఉదకమండలంలోని కలెక్టరును గాంచి [illegible], ప్రభుత్వంవారి బంగాళాదుంపల "సీలింగ్‌ధర" చాలా అన్యాయంగా వున్నదని, 220 పౌనుల బంగాళాదుంపల బస్తాకు రు 33 ల ధరవల్ల తమకు ఏమీ గిట్టుబాటుకాదని ధరవిషయంలో ప్రభుత్వంవారు పునరాలోచన చేయాలని తెలియజేశారు.

బంగాళాదుంపల ధరల నిర్ణయసలహా సంఘం వారు ఈ విషయాన్నిగురించి తీవ్రంగా చర్చలు జరిపిన తరవాత 270 పౌనుల బంగాళాదుంపల బస్తా ఖరీదు రు 40 లకు నిర్ణయించాలని ప్రభుత్వంవారికి సూచించారు.

# "బాకీలను ఎగబెట్టడం బ్రిటన్‌కు పాడిగాదు"

## ఇండియా స్టెర్లింగ్ నిల్వలపై లండన్‌లో జరిగిన చర్చలో ప్రొఫెసర్ కోల్ ఉద్ఘాటన

లండన్, జులై 30

"బ్రిటన్ ప్రస్తుతం తాను ఆర్థికంగా క్రుంగిపోయివున్నదనే నెపంతో భారతదేశానికి తాను ఇవ్వవలసిన స్టర్లింగ్ నిల్వలను తీర్చజాలననడం సమంజసంకా" దని నేడు భారతదేశపు స్టర్లింగ్‌నిల్వలనుగురించి చర్చించే నిమిత్తం లండన్ సెవాయ్ హోటేల్‌లో భారతదేశపు మిత్రుల సంఘంచే యేర్పాటు చెయ్యబడిన సభలో ఉపన్యసిస్తూ ప్రఖ్యాత బ్రిటిష్ ఆర్థిక శాస్త్రవేత్త ప్రొఫెసర్ జి. డి. హెచ్. కోల్ స్పష్టంచేశారు.

సభలో ఈ సమస్య ఏవిధమైన దాపరికం, కల్ల, కపటం లేకుండా కూలంకషంగా చర్చించబడింది. బ్రిటిష్‌వారి తరఫున ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన ఆర్థిక శాస్త్రవేత్త డాక్టర్ ఆర్. ఎఫ్. హెరాడ్, భారతదేశం తరఫున డాక్టర్ పి. ఎస్. లోకనాథన్ చర్చలో పాల్గొన్నారు. ఈ చర్చను ముగిస్తూ ప్రఖ్యాత ఆర్థిక శాస్త్రవేత్త ప్రొఫెసర్ జి. డి. హెచ్. కోల్ ఉపసంహారోపన్యాసం చేశారు. సభకు అనేక మంది ప్రముఖులు హాజరయారు.

డాక్టర్ హెరాడ్ బ్రిటన్ "ఒక్క దమ్మిడి అయినా" చెల్లించదని చేసిన ప్రకటన ప్రకారం తనమాట నిలపెట్టుకోవాలని హెచ్చరించారు.

డాక్టర్ లోకనాథన్ బ్రిటన్ తన నైతిక సంబంధమైన బాధ్యతను గౌరవించాలని స్పష్టం చేశారు.

భారతదేశానికి ఎగుమతులద్వారా వచ్చే ధనం పోను అది దిగుమతులు చేసుకొనే సరకుకు సాలుకు పదికోట్ల పౌనులు అధికంగా వ్యయపరుస్తున్నది ఆ విధంగానే బ్రిటన్ తనకు ఎగుమతులద్వారా వచ్చేధనం పోను తన దిగుమతుల కొరకు 40 కోట్ల పౌనులను అధికంగా వ్యయపరుస్తున్నది. ఇప్పుడు ఈ సమస్య విషయమై చర్చించేటప్పుడు ఈ రెండుమొత్తాలను దృష్టిలో వుంచుకొని, వాటిని సమన్వయించి ఏకసమస్యగా పరిగణించవలసి వున్నది. లేకపోయినట్లయితే భారతదేశపు అభివృద్ధి ప్రణాళికలకు, తక్షణం అవసరమైన ఆహార పదార్థాలసప్లయికు భంగం వాటిల్లుతుంది. చర్చను ముగిస్తూ ప్రొఫెసర్ కోల్ అంతర్జాతీయనీతి పరిపూర్ణంగాపాటించ బడదగినదని. భారతదేశానికి బాకీపడినస్టర్లింగ్ నిల్వలను ఆదేశంతో సంప్రతించకుండా బ్రిటన్ ఎగవెయ్యడానికి తనకుతానై నిశ్చయించిందనే ప్రసక్తే అసలు రాకూడదని విశ్వసిస్తున్నానని తెలియజేశారు.

### బ్రిటన్ వాదం

డాక్టర్ హెరాడ్ ఇలా అన్నారు: "భారతీయ ప్రతినిధులు తమ ప్రజల శ్రేయస్సుకొరకు శక్తి వంచనలేకుండా పాటుపడి, సాధ్యమైనంత ఎక్కువగా యీ నిల్వలను వసూలుచెయ్యవలసిన మాట నిజమే.

"అయితే, ఈ నిల్వలలో చాలా తక్కువ భాగాన్నిమాత్రమే మనం చెల్లించగలుగుతామన్నది అందరకు తెలిసిన విషయమే. ఈ పరిస్థితిని బ్రిటన్ స్పష్టంచెయ్యవలసి వున్నది. బ్రిటిష్‌వారు సంపాదించుకొన్న ఆస్తులను భారతీయులకు పరిహారంగా యిచ్చివేయడంద్వారా బ్రిటన్ ఇదివరకే 30 కోట్ల పౌనులవరకు భారతదేశానికి చెల్లించింది. యుద్ధంలో సహాయంచేసినందుకు ఇంతపెద్దమొత్తంయిచ్చి బ్రిటన్ భారతదేశాన్ని ఈ విధంగా సత్కరించింది. గత 12 మాసాలలోను భారతదేశపుస్టర్లింగ్‌నిల్వలు 15 కోట్లపౌనులవరకు చెల్లించబడ్డాయి. అనగా, ఈ సంవత్సరంలోను బ్రిటిష్ పౌరులు ఇబ్బంది అయినా, తమ అవసరాలను చాలావరకు మానుకొని తమ వస్తువులను భారత దేశానికి పంపించారన్నమాట. యుద్ధంవల్ల బ్రిటన్ విపరీతంగా నష్టపడింది. ఇది కాక, ఇప్పుడు మా ఎగుమతులను నూటికి 75 వాళ్లు హెచ్చించుకోవలసివున్నది. ఇది సాధించలేకపోతే మేము పొత్తిగా క్రుంగిపోవలసి వస్తుంది. మా మిత్రదేశమై మాతోపాటు యుద్ధంలో పాల్గొన్న భారతదేశానికి మేము 350 కోట్ల పౌనులు ఎందుకు చెల్లించాలని ప్రతి సామాన్య బ్రిటిష్ పౌరుడు ప్రశ్నిస్తున్నారు. నిజానికి "ఒక్కదమ్మిడి అయినా" చెల్లించనవసరం లేదని అతడు వాదిస్తున్నారు. బ్రిటన్‌కు దీనిని చెల్లించే స్తోమత చేకూరిననాడు బ్రిటిష్ పౌరుడు ఈ విధంగా ప్రశ్నించరు. అప్పుడు బ్రిటన్ భారతదేశానికి ఎంతైనా సహాయం చెయ్యవచ్చు బ్రిటన్ ప్రస్తుతం ఆర్థికంగా క్రుంగిపోయి వున్నది "

### ఇండియా వాదం

డాక్టర్ లోకనాథన్ ఇలా అన్నారు.

"నేడు భారతదేశంలో రాజకీయ వాతావరణం పూర్తిగా మారిపోయింది. మేము బ్రిటన్‌తో ఇకపై దీర్ఘ సన్నిహిత సుహృద్భావపూర్వక [illegible] సంబంధాలను కలిగివుండాలనే వాంఛిస్తున్నాము. కాని, బ్రిటన్ భారతదేశ సమస్యలను కూడా గుర్తుంచుకోవాలి. బ్రిటన్ ప్రస్తుతం ఆర్థికంగా క్రుంగిపోయివున్నదంటే నేను అంగీకరించజాలను త్వరలోనే కోలుకోగల సామర్థ్యం బ్రిటన్‌కు వున్నది. కనుక, అది తాను ఋణపడిన దేశాల స్టర్లింగ్ నిల్వలను కొంతవరకైనా చెల్లించవలసి వున్నది.

"భారతదేశపు స్టర్లింగ్ నిల్వలలో వున్నవి యుద్ధవ్యయాలు ఒక్కటేకావు. వాటిలో తప్పకుండా తీర్చవలసిన బాకీలు ఇంకా ఎన్నో [illegible] వున్నవి. భారతదేశం సాలుకు 10 కోట్ల పౌనులు చొప్పున [illegible] దేశాలకు చెల్లించవలసివున్నది. పైగా, [illegible] దేశం దిగుమతి చేసుకొంటున్న సరకులకు ఆస్ట్రేలియా, అర్జెంటీనా, బర్మా, బ్రెజిల్, [illegible] మున్నగు దేశాలు యుద్ధానికి పూర్వం [illegible] కంటె మూడు నాలుగురెట్లు పెంచి [illegible] చేస్తున్నవి. ఈ ఇబ్బందులను ఎలాగ [illegible] అని భారతదేశం పరితపిస్తూ [illegible] చిస్తున్నది. ఈ విషయంలో బ్రిటన్, భారతదేశాలు కలిసి పరస్పర సహకారంతో పనిచేసినప్పుడే అన్యోన్యమైత్రి నిరూపించబడుతుంది. [illegible] "ఒక్కదమ్మిడి అయినా" చెల్లించ దల్చుకోలేదని వినడానికి నాకు చాలా కష్టంగా వున్నది. ఇట్టి వైఖరి భారతీయులకు బ్రిటిష్‌వారిపై ద్వేషం దానికి దారితీస్తుంది.

"బ్రిటన్, భారతదేశంతో సంప్రతించకుండా అమెరికాతో ఒక అప్పు ఒడంబడిక చేసుకోవడంవల్ల భారతదేశం తన స్టర్లింగ్ నిల్వల కొంతభాగాన్ని కొట్టివెయ్యవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇది చాలా అన్యాయం.

"కనుక, దమ్మిడీ అయినా చెల్లించబోమనడం కూడదు. ఈ సమస్య పరిష్కారం ఈ స్టర్లింగ్ నిల్వలసమస్య సక్రమంగా పరిష్కరించబడడంమీదనే భారతదేశపు భావి ప్రణాళికలన్నీ ఆధారపడి వున్నవి."

### ప్రొఫెసర్ కోల్

చర్చను ముగిస్తూ ప్రొఫెసర్‌కోల్ అన్నారు:

"బ్రిటన్ యుద్ధం ప్రారంభించి తన సామ్రాజ్య భాగమైన భారతదేశాన్ని కూడా యుద్ధంలో దింపింది. కనుక భారతదేశానికి యీ బాకీని తీర్చవలసిన నైతిక బాధ్యత బ్రిటన్‌పై వున్నది.

ఈ బాధ్యతను నిర్వహించడం కష్టమే అయితే బ్రిటన్ ఆర్థికంగా క్రుంగివున్నదనే నెపంతో భారతదేశానికి తాను ఇవ్వవలసిన స్టర్లింగ్‌బాకీని తీర్చననడం సమంజసంకాదు. ఈ సందర్భంలో తీర్చలేననే ప్రసక్తే అసలు రాకూడదు. బాకీని తీర్చలేక పోవడానికి తన ఆర్థికదుస్థితి న్యాయసమ్మతమైన సాకుకాజాలదు. ఇంకా, బ్రిటన్ తన పరిస్థితిని భారతదేశానికి వివరించి ఈ విషయంలో తన కేమి సదుపాయం చెయ్యగలదో అడగవచ్చు. మన అప్పులను తీర్చకుండా మనకుబాకీపడిన దేశాలచే కొట్టివేయించుకోడానికే పూనుకొనినాడు మనం బాకీపడిన మనకంటె భాగ్యవంతమైన దేశాలను ఆ విధంగా కొట్టివెయ్యమని ముందు కోరడం న్యాయం అంతేకాని, ఈకొట్టివేతలు భారతదేశంవంటి పేద దేశాలతో ప్రారంభించడం సమంజసంకాదు.

"బ్రిటిష్ సామాన్య పౌరులందరు భారతదేశానికి "ఒక దమ్మిడి అయినా" చెల్లించకూడదని అంటున్నారని నేనూ అంగీకరించను: కావలిసే, "స్టర్లింగ్ నిల్వలను మనం చెల్లించవచ్చునా?" అని వీధినిపోయే బ్రిటిష్ పౌరులను ప్రశ్నించి చూడండి. ప్రతి ఆరుగురిలోను అయిదుగురు "ఈ విషయం మేమెన్నడూ వినలేదని" సమాధానం చెబుతారని నేను గట్టిగా చెప్పగలను."

ఈ సభకు అధ్యక్షత వహించవలసిన లార్డ్

(మిగతా 4 వ కాలంలో)

వెల్లింగ్‌డన్, మద్రాసులో
ప్రస్తుతం ప్రదర్శన
స్టాండర్డ్ పిక్చర్సువారి
"బైరాంఖాన్"
తారాగణం: జాగీర్‌దార్, మెహతాబ్, నేవీద్, షానవాజ్ ప్రభృతులు
డైరెక్టర్:— జి. జాగీర్‌దార్
ఈ క్రింది విలాసానికి వ్రాయండి:
స్క్రీన్ వరల్డ్ ఎంటర్‌ప్రైజెస్
గాంధీనగర్ బెంగుళూరుసిటీ

# నిజాం సంస్థానంలో ఘోర దమననీతి పునఃప్రజ్వలన

## స్టేట్ కాంగ్రెసుకు చెందిన నాయకుల అరెస్టులు

### నిరసన తెలపబోయిన విద్యార్థులపై లాఠీచార్జి

(మన విలేఖరి)

హైదరాబాద్ దక్కన్, జులై 31—

హైదరాబాదు సంస్థాన కాంగ్రెస్ వాదులలో ప్రముఖులైన పండిట్ నరేంద్రజీ, ఆర్య సమాజానికి చెందిన గంగారాం, వామనరావు, దత్తాత్రేయ ప్రసాద్ గార్లు ముగ్గురను నిన్న సాయంత్రం హైదరాబాదు ప్రభుత్వం అరెస్టు చేసింది. హైదరాబాదు రక్షణచట్టం క్రింద వీరు అరెస్టు చేయబడినారని వివరించబడింది.

నిన్న నాందేడ్‌లో బహిరంగసభలపై విధించబడిన నిషేధాజ్ఞను ఉల్లంఘించినందుకుగాను, శ్రీ జీవన్‌రావు బోరాంకర్ అరెస్టు చేయబడినట్లుగా కాంగ్రెస్‌వర్గాలవారిద్వారా తెలుస్తున్నది. దాదాపు 5 వేలమంది ప్రజలు పాల్గొన్న బహిరంగసభలో నైజాం ప్రభుత్వ విధానాన్ని విమర్శిస్తూ, సంస్థానంలో ప్రజలకు బాధ్యత వహించగల ప్రభుత్వాన్ని నిర్మించవలసిన అవశ్యకతను వివరిస్తూ శ్రీ బోరాంకర్ ఉపన్యసించినాడట. ఈ సందర్భంలో మతోద్రేకానికి లోనుగాక ప్రశాంతంగా సమస్త దేశాన్ని ఎదుర్కొంటున్న క్లిష్టతర సమస్యలను జాగ్రత్తగా పరిశీలించవలసిందని ముస్లిములకు ఆయన వినతి చేసినాడట.

### విద్యార్థులపై లాఠీచార్జి

హైదరాబాదు, జులై 31—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకర్తయు అయిన పండిట్ నరేంద్రజీని నిన్న అరెస్టు చేసినందుకు నిరసనగా, నేడు విద్యార్థులు సమ్మె సాగించుతూ, ఊరేగింపు ఉదయం దేశ్లగా, వారిపై పోలీసులు లాఠీచార్జి చేయుటవల్ల అయిదుగురికి గాయాలు తగిలాయి. ఇంతలో ఇద్దరువిద్యార్థులకు బాగా గాయాలు తగిలాయి.

సుల్తాన్ బజార్ పోలీసు స్టేషన్ పైపు ఊరేగింపు వెళుతూ వుండగా, ఎదురుగా అటు వెళ్లకూడదని విద్యార్థులకు పోలీసు హెచ్చరించారు. అందుకు విద్యార్థులు నిరాకరించగా, పోలీసులు లాఠీచార్జి చేశారు.

ఈ విద్యార్థుల సమావేశంలో స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ ఉపన్యసించి, శాంతంగా వెళ్ళిపోవలసిందని విద్యార్థులకు సలహా ఇచ్చారు. వారి సలహాప్రకారం విద్యార్థులు వెళ్లిపోయారు.

పండిట్ నరేంద్రజీ అరెస్టుకు నిరసనగా నేడు హైదరాబాదు, సికింద్రాబాదులలో కొందరు హర్తాళ్ చేశారు. దాదాపుగా హిందూ దుకాణాలన్నీ మూసివేయబడినవి. నగర వీధులలో పోలీసులు గస్తీ కాస్తున్నారు. పండిట్ నరేంద్రజీ అరెస్టువల్ల నిరసన తెలుపుతూ, నేటి ప్రభుత్వ చర్యను ఖండిస్తూ నిజాం కాలేజీ విద్యార్థులు, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు కొందరు కలసి తీర్మానం చేశారు.

### నైజాం ఫర్మానా

హైదరాబాదు, జులై 31—

శాంతికాముకులైన ప్రజల ప్రాణ, విత్త, మానాల సంరక్షణార్థమై తగు సన్నాహాలు చేయబడినవని వివరిస్తూ నేడు నైజాం ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. ప్రశాంతిని భగ్నంచేయడానికి ప్రయత్నించేవారిపై కఠినచర్యలు తీసుకోనబడగలవని కూడా ఈ ప్రకటనలోనే నైజాం ప్రభుత్వం వివరించింది.

### హైదరాబాదు ప్రధాన న్యాయమూర్తి పదవి

#### సర్ అబ్దుల్ రహమాన్ నిరాకరణ

హైదరాబాదు, జులై 32—

మద్రాసు హైకోర్టు మాజీ న్యాయమూర్తి సర్ అబ్దుల్‌రహమాన్, హైదరాబాద్ కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించబడగా, ఆపదవిని ఆయన నిరాకరించినాడని తెలుస్తున్నది.

### రెసిడెన్సీల రద్దు

బెంగుళూరు, జులై 31—

ఆగస్టు 15వ తేదీన బెంగుళూరులో రెసిడెన్సీ రద్దు చేయబడగానే, రెసిడెన్సీలో పెర్మనెంటు ఉద్యోగులైనవారు భారత ప్రభుత్వం స్వదేశ సంస్థానాల శాఖకు మార్చబడగలరని తెలుస్తున్నది. కాగా తాత్కాలికంగా రెసిడెన్సీలో నియమించబడినవారిని, భారతప్రభుత్వం ఆదేశానుసారం ఉద్యోగాలనుంచి బర్తరఫ్ చేస్తున్నారు. కొద్దిమంది ఉద్యోగులతో గల రెసిడెన్సీకోర్టు స్వదేశ సంస్థానాల శాఖలో చేర్చబడి, మైసూరు సంస్థానానికి అనుబంధ శాఖగా బనగానపల్లి, సాందూర్ సంస్థానాల వ్యవహారాలలో జోక్యం కలిగించుకొనదగు అధికారాలుకూడా ఇవ్వబడగలవని తెలుస్తున్నది.

## హైదరాబాద్ కర్తవ్యం

### ఇండియన్ యూనియన్‌లో హైదరాబాదు చేరాలని పల్లెపల్లెలో ఆగస్టు 7వ తేదిని సభలు జరపమని శ్రీ రామానందతీర్థ విజ్ఞప్తి

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

హైదరాబాదు (దక్కన్), జులై 31—

ఆగస్టు 7వ తేదీన "ఇండియన్ యూనియన్‌లో, హైదరాబాదు సంస్థానం చేరాలని ప్రజాభిప్రాయాన్ని ప్రకటించడానికై దినోత్సవాన్ని జరపవలసిందిగా, హైదరాబాదు ప్రజానీకాన్ని హెచ్చరిస్తూ నేడు స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రామానందతీర్థ ఒక ప్రకటన చేశాడు.

ఏ క్షణంలోనైనా, తననుగాని, తదితర స్టేట్ కాంగ్రెసు నాయకులనుగాని నైజాం ప్రభుత్వం అరెస్టు చేయవచ్చునని, అయినప్పటికీ ప్రశాంతంగా ఆగస్టు 7వ తేదీన హర్తాళం జరిపి, నైజాం ప్రభుత్వం విధానంపట్ల ప్రజల తిరస్కారభావాన్ని ప్రకటించవలసిందనికూడా ఈ ప్రకటనలో శ్రీ రామానందతీర్థ వివరించాడు.

నిన్న హైదరాబాదు స్టేట్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం పూర్తికాగానే, అధ్యక్షుడు శ్రీ రామానందతీర్థ చేసిన ప్రకటన పాఠమిది:—

"రాజ్యాంగపరిషత్తు అధ్యక్షునికి టెలిగ్రాములు లేఖలు పంపవలసిందని స్టేట్ కాంగ్రెసు కోరిన వెంటనే, ప్రజలు ఉత్సాహంతో ఆ కార్యక్రమాన్ని కొనసాగించినందుకు వారిని నేను అభినందిస్తున్నాను.

జులై రెండవవారంలో హైదరాబాదులో నేను ఏర్పాటుచేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో నైజాం ప్రభుత్వంపై నైతికంగా వత్తిడి తెచ్చేందుకు, ఇండియన్ యూనియన్‌లో చేరే విషయమై ప్రజలు ఎంతగా సుముఖంగా వున్నారో విశదీకరించేందుకు మాత్రమే ఈ కార్యక్రమాన్ని నేను సూచించాను. ఈఉద్యమం ఫలితాన్ని నైజాం ప్రభుత్వం లెక్కచేయక పోయినట్లయితే, మరొక ఉద్యమాన్ని సాగించవలసి వస్తుందనికూడా నేను హెచ్చరించాను. కాలగతిని నైజాం ప్రభుత్వం గుర్తించగలదని నేను ఇప్పటికీ విశ్వసిస్తున్నాను. ప్రభుత్వమేమి, ప్రభుత్వ మద్దతుదార్లేమి ఎంతగా ప్రోత్సహిస్తున్నప్పటికీ, మత విద్వేషాలను ఎంతగా రెచ్చగొట్టుతున్నప్పటికీ, విపత్కర పరిస్థితులను కల్పించరాదని స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం అభిప్రాయపడుతున్నది ప్రభుత్వమేమి, ప్రభుత్వ మద్దతు దార్లేమి సాగిస్తున్న కృత్యాలను స్టేట్ కాంగ్రెస్ పరిశీలిస్తున్నది. స్టేట్ కాంగ్రెస్‌లోని ప్రముఖ నాయకులను ఒక్కొక్కరినే అరెస్టుచేస్తూ, స్టేట్ కాంగ్రెసునే అణచివేయడానికి నైజాం ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

అప్పుడే మూడు జిల్లాలలో బహిరంగసభలను ప్రభుత్వం నిషేధించింది.

కాంగ్రెసు సభ్యులను అరెస్టు చేయడమేమి నిషేధాజ్ఞలను అమలు జరపడమేమి రోజురోజుకు ఎక్కువవుతున్నాయి. ఉద్యమాన్ని ప్రారంభించక పూర్వమే స్టేట్ కాంగ్రెసు నాయకులందరిని అరెస్టు చేయడమే ప్రభుత్వ సంకల్పంగా గోచరిస్తున్నది.

"హైదరాబాదు సంస్థానం ప్రతినిధివర్గం ఢిల్లీలో సాగిస్తున్న రాయబారాలలో సుముఖ నిర్ణయం జరుగగలదని ఒక్కనాడూ నేను ఆశించలేదు.

"యథారీతి ఒడంబడికలపై సంతకాలు పెట్టడానికి నైజాం ప్రభుత్వం సమ్మతించినట్లు వార్త వచ్చింది. అది కేవలం ప్రభుత్వానికి సదుపాయం కలిగజేయడానికి ఉపకరించే ఒడంబడికయే. రాజ్యాంగచట్టరీత్యా హైదరాబాదు సంస్థానం ప్రతిపత్తికి దీనితో ఎట్టి సంబంధం లేనేలేదు.

ఆగస్టు 15వ తేదీకి పూర్వమే ముఖ్యమైన శాఖలలో సర్వాధికారాలను ఇండియన్ డొమినియన్‌కు ఇస్తూ, ఇండియన్ డొమినియన్‌లో ఒక భాగంగా హైదరాబాదు వ్యవహరించగలదని నిరూపించుకొనగలదా అన్నదే ప్రధాన సమస్య.

"ఇందును గురించి ఆలోచించడానికైనా నైజాం ప్రభుత్వం ప్రయత్నించనేలేదు. అందుచేత మన ఉద్యమాన్ని ఇంకా విలంబన చేయడం మంచిదికాదు. అనగా, అహింసాపూర్వకంగా నైజాంవిధానాన్ని మనం అమోదించ జాలమని, దాన్ని మనం గర్హిస్తున్నామని వివరించడమే మన్నమాట. అందుచేత 1947 ఆగస్టు 7వ తేదీన "ఇండియన్ యూనియన్‌లో హైదరాబాదు చేరాలనే విషయమై దినోత్సవం జరపవలసిందిగా హెచ్చరిస్తున్నాను. ఆగస్టు 7వ తేదీన సంపూర్ణంగా హర్తాళ్ సాగించబడాలి కార్మికులు, విద్యార్థులు సమ్మె చేసి ఉదయాన పతాకవందనోత్సవంజరిపి, సాయంత్రం బహిరంగసభలు ఏర్పాటుచేసి, "ఇండియన్ యూనియన్‌లో హైదరాబాదు చేరాలి" అని తీర్మానాలు చేయాలి. బహిరంగసభలు జరుపుకొనడానికై చట్టంప్రకారం ప్రభుత్వోద్యోగులకు ముందుగా తెలియజేయవలసివున్నప్పటికీ, అట్టి నోటీసులను ఇవ్వనేరాదు. నైజాంప్రభుత్వ విధానాన్ని ప్రజానీకం ఆమోదించజాలదని విశదీకరించడానికి ఇది ఒక మార్గం మాత్రమే.

ఆగస్టు 7వ తేదీన కార్యక్రమం అంతా ప్రశాంత పరిస్థితులలో సాగించాలి. దినోత్సవం క్రమశిక్షణగా జరగాలి. ఎంతగా ఇతరులు విద్వేషాలను రేకెత్తించడానికి ప్రయత్నించినా, ప్రజానీకంమాత్రం ఓర్పుతో వ్యవహరించాలి. ప్రశాంతంగా మనం వ్యవహరిస్తేనే మన కార్యక్రమాన్ని నిర్వహించడానికి తగు శక్తిసామర్థ్యాలు మనకు సిద్ధించగలవు, మన ప్రయత్నాలను విచ్ఛిత్తి చేయడానికి ప్రయత్నాలు జరగవచ్చు. అయితే మనకోర్కె ధర్మసమ్మతమైనది. అదే మనకు శక్తి. భారతదేశంలో స్వాతంత్ర్యాన్ని ప్రేమించే సర్వ శక్తులు మనకు అండగా నిలువ గలవని నాకు తెలుసు. మన పోరాటాన్ని వారు ఆశీర్వదించారుకూడా.

"నన్నుగాని, తదితర నాయకులనుగాని ఏ క్షణంలోనైనా నైజాం ప్రభుత్వం అరెస్టు చేయవచ్చు. హైదరాబాదులో ప్రజాస్వామిక ప్రభుత్వానికి విజయం చేకూరవలెనంటే ఎంతటి త్యాగాలకైనా మనం సిద్ధంకావాలి. ఈ విషమసమయంలో మనం వివాదాలకు లోనుగారాదు. ఎవ్వరిపైన మనకు వాత్సల్యం లేనేలేదు. మన పోరాటం మతదృష్ట్యాగాని, వర్గదృష్ట్యాగాని సాగించబడుతున్నది కానేలేదు. మత, కుల, వర్గ విచక్షణలు లేకుండా హైదరాబాదు సంస్థానంలో ప్రజ అందరి అభ్యుదయాన్ని మనం కాంక్షిస్తున్నాము. ఈ లక్ష్యంతోనే మనం కృషి చేస్తున్నాము. కాగా ఈ విషమసమయంలో స్టేట్ కాంగ్రెస్ ఆహ్వానానికి ప్రజాకోటి తరలిరాగలదని నేను ఆశిస్తున్నాను"

### శాంతి, భద్రతల రక్షణ

#### పోలీసులకు నైజాం ఫర్మానా

హైదరాబాదు, జులై 30:—

నిన్న పోలీస్ డైరెక్టర్ జనరల్ అధ్యక్షతను జిల్లా పోలీసు సూపరింటెండెంట్ల సమావేశం జరిగింది. ఈ సమావేశం శాంతి భద్రతల రక్షణ సమస్యను గురించి చర్చలు జరిగాయి. శాంతి భద్రతలు విచ్ఛిత్తి చేయడానికై ప్రయత్నించేవారి [illegible]

మద్రాసు, ఆగస్టు 1—

[illegible] మద్రాసుకు వచ్చారు.

## నైజాం సంస్థానంలోని విమానాశ్రయాలు

### నష్టపరిహారాన్ని గురించి భారతప్రభుత్వంతో రాయబారాలు

హైదరాబాద్ (దక్కన్) జులై 29—

యుద్ధకాలంలో భారతప్రభుత్వంకోసం నిజాం ప్రభుత్వం బీదర్, [illegible], ఆలేర్, వరంగల్, రాయచూరు, ఆదిలాబాద్, [illegible] రాణాలలో కొంతై లక్షల రూపాయలను ఖర్చుపెట్టి కట్టించిన విమానాశ్రయాలను రెండు నెలల క్రితం స్వాధీనం చేసుకునే సందర్భంలో యివ్వవలసిన నష్టపరిహారాన్ని గురించి ఉభయ ప్రభుత్వాల మధ్య రాయబారాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

విమానాశ్రయాల నిర్మాణానికైయిన మొత్తం ఖర్చులో నిజాంప్రభుత్వం ఆరవ వంతు కంటె ఎక్కువ యివ్వవలటుకోలేదని కూడా తెలుస్తున్నది.

## పోలీసు కాల్పులను విచారించడానికి దర్యాప్తు సంఘం

హైదరాబాద్ (డక్కన్) జులై 28—

ఇటీవల రాయ్‌కోట్‌లో జరిగిన పోలీసు కాల్పులను గురించి విచారించే నిమిత్తం ఒక దర్యాప్తు సంఘాన్ని నియమించడానికి హైదరాబాద్ ప్రభుత్వం నిర్ణయించిందని అధికార పూర్వకంగా తెలుస్తున్నది.

ఈ సంఘంలో సరఫరాల శాఖామంత్రి శ్రీ పింగళి వెంకటరామరెడ్డిగారు, కార్మిక శాఖామంత్రి మిస్టర్ అబ్దుల్‌రహీం ఈ సంఘంలో సభ్యులుగా వుంటారు.

## కేంద్ర వేతన నిర్ణయ సంఘం సిఫార్సులు

### ఇండియా ప్రభుత్వ నిర్ణయం

న్యూ ఢిల్లీ, జులై 30—

కేంద్రవేతన నిర్ణయ సంఘంవారు సిఫార్సు చేసిన వేతనాలు, వేతన నిర్ణయవిధానాలనుగురించి ఇండియా ప్రభుత్వంవారి నిశ్చయాలు కొన్ని నిబంధనల రూపంగా "ఇండియా గెజెట్"లో ప్రకటింపబడుతున్నవి. కరువు బత్తెం, ఇంటి అద్దె, నష్టపరిహారపు అలవెన్సులను మంజూరుచేస్తూ అధికారరీత్యా ఇదివరకే ఉత్తరువులను ప్రభుత్వంవారు పంపించారు. భారతదేశ విభజన కార్యక్రమపు పనులలో ప్రభుత్వశాఖలన్నీ పనిచేస్తుండడంవల్ల, అన్ని రకాల ఉద్యోగులకు నూతన వేతనాల నిర్ణయం చేయడం అసాధ్యం గనుక నే నూతన వేతనాల షెడ్యూలును కూడా అసంపూర్తిగానే ప్రభుత్వంవారు ప్రకటించారు. కేంద్రవేతన నిర్ణయసంఘంవారి సిఫార్సుల ప్రకారం క్రిందితరగతి ఉద్యోగులకు కూడా హెచ్చుజీతాలు ఇవ్వాలనే ఇండియా ప్రభుత్వంవారు నిర్ణయించారని, అందువల్లనే వేతనాల విషయంలో తొందరపడి ఏ నిర్ణయం చేయలేదని తెలుస్తున్నది. అసంపూర్తిగా ప్రకటింపబడిన వేతనాల షెడ్యూలులో పేర్కొనబడని ఉద్యోగుల జీతాల విషయంలోకూడా ప్రభుత్వంవారు త్వరలో ప్రకటన చేస్తారని తెలుస్తున్నది.

## జమీందారీ బిల్లు

### స్వరూపనిర్ణయం జరిగిందట

మద్రాసు, జులై 31—

ఆగస్టు 9వ తేదీనాడు జరుగు మంత్రివర్గ సమావేశంలో జమీందారీ బిల్లు మీద చర్చలు జరిపి అంతిమ నిర్ణయం చేస్తారని తెలుస్తున్నది. జమీందారులకు నష్టపరిహారం చెల్లించాలని కూడా జమీందారీ బిల్లులో వివరింపబడిందట.

## మద్రాసు ప్రాథమిక విద్యా విధాన చట్టం

మద్రాసు, జులై 31—

మద్రాసు ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ ఆక్టు (1920) కు 1946 లో కొన్ని సవరణలు చేయబడినవి. అయితే నిర్బంధ ప్రాథమిక విద్యావిధానం అమలుజరపడానికి అనువుగా పైచట్టంలోని నిబంధనలకు సంబంధించిన కొన్నిరూల్సును మార్పుచేయాలని ప్రభుత్వంవారు నిర్ణయించారు.

ఈ సవరణలను గెజెట్‌లో ప్రకటిస్తారు.

1946 లో చేసిన సవరణలప్రకారం, నిర్బంధ ప్రాథమిక విద్యా విధానం ప్రవేశపెట్టబడిన ప్రాంతంలోని విద్యాశాఖ అధికారులను ట్రాన్స్‌ఫర్‌చేయడానికి, తమపిల్లలను బడికిపంపించని పోషకులను శిక్షించడానికిని వీలు కలుగజేయబడింది.

## మంత్రి కూర్మయ్య

మద్రాసు, ఆగస్టు 1—

మద్రాసు ప్రభుత్వం హరిజనోద్ధరణ శాఖ మంత్రి వి. కూర్మయ్యగారు ఆగస్టు 2వ తేదీన మద్రాసునుంచి బయలుదేరి ఏలూరు వెళ్తారు. 3వ తేదీన ఏలూరు నుంచి బయలుదేరి 4, 5, తేదీలలో బెజవాడలో ఉండి, 6వ తేదీ ఉదయానికి మద్రాసు వస్తారు.

## కొవ్వూరు గృహనిర్మాణ సంఘం

కొవ్వూరు, జులై 30—

[illegible] గృహనిర్మాణానికి పనికివస్తుందని నిర్ణయించారు.

## చెన్నరాష్ట్రంలోని ఆహార సమస్య

### పరిష్కారానికి ప్రభుత్వ ప్రయత్నాలు

#### మద్రాసు ప్రధాని వివరణ

మద్రాసు, ఆగస్టు 1—

"మద్రాసురాష్ట్రానికి ఆహారపదార్థాల సరఫరా విషయంలో మా సాయశక్తులా ప్రయత్నం చేస్తున్నాం. ఆహారపదార్థాలులభించే ప్రతిప్రాంతాల నుంచి ఏదోవిధంగా ఆహారధాన్యాలు తీసుకు రావడానికి ప్రయత్నిస్తున్నాం" అని మద్రాసు ప్రధాని రామస్వామిరెడ్డియారుగారు "ఆంధ్రప్రభ" విలేఖరితో మద్రాసురాష్ట్రంలోని ఆహారపరిస్థితిని గురించి సంభాషిస్తూ "ఢిల్లీలో ఇంతకాలంఉన్నారు కదా? ఆహార పదార్థాలు మనరాష్ట్రానికి అధికంగా తెప్పించడానికి ఏమైనా ప్రయత్నం చేశారా?" అని అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ అన్నారు.

ఒరిస్సారాష్ట్రంలో 1000 టన్నుల జొన్నలు లభిస్తవని ప్రధానికి ఢిల్లీలో ఉండగా తెలిసిందని, ఈ సంగతి తెలియగానే ఆ జొన్నలను మద్రాసు రాష్ట్రానికి సరఫరా చేయవలసిందని కోరుతూ ప్రధాని రెడ్డియార్‌గారు ఒరిస్సా ప్రధానికి లేఖ వ్రాశారని కూడా పై సంభాషణలో ప్రధానిగారు తెలియజేశారు. ఆహారధాన్యాల సంపాదన విషయంలో ప్రతి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇదేవిధంగా కోరుతామని కూడా ప్రధాని రెడ్డియార్‌గారు తెలియజేశారు.

ఎనిమిది ఔన్సుల రేషనింగుతో తృప్తిపడేది భారతదేశం మొత్తం మీద మద్రాసు రాష్ట్రం ప్రజలే నని కూడా ప్రధానిగారు వివరంగా చెప్పారు.

ఆహారధాన్యాల ధరల నిర్ణయమే గాక ఆహార సమస్యా పరిష్కారబాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించ పెట్టేవరకు పరిస్థితులు నిరాశాజనకంగానే ఉంటవని కూడా ప్రధానిగారు చెప్పారు.

## న్యాయశాఖ, కార్యనిర్వాహక శాఖల విభజన ప్రణాళిక

### మంత్రివర్గ ఉపసంఘ నియామకం

మద్రాసు, జులై 31—

న్యాయశాఖను, కార్యనిర్వాహకశాఖను విడదీయాలని మద్రాసుప్రభుత్వంవారు నిశ్చయించారన్నసంగతి ఆంధ్రప్రభ చదువరులకు విదితమే. న్యాయశాఖ, కార్యనిర్వాహకశాఖ విభజనప్రణాళికను ప్రథమంగా మంత్రివర్గ ఉపసంఘంవారు పరిశీలించాలని ఇదివరలో నిర్ణయింపబడింది. ఆ నిర్ణయం ప్రకారమే ప్రభుత్వంవారు మంత్రివర్గ ఉపసంఘాన్ని నియామకం చేశారు.

ఈ సంఘానికి న్యాయశాఖామంత్రి డాక్టర్ పి. సుబ్బరాయన్‌గారు చైర్మన్‌గా వుంటారు. పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి భక్తవత్సలంగారు, పారిశ్రామికశాఖామంత్రి సీతారామరెడ్డి గారు, నివాణాశాఖామంత్రి డేనియల్ థామస్‌గారు, వ్యవసాయశాఖామంత్రి కె. మాధవమీనన్‌గారు సభ్యులుగా వుంటారు.

ఈ కమిటీకి న్యాయశాస్త్ర విషయాలలో అనుభవంగలిగిన వ్యక్తి సలహాదారుగానూ, కార్యదర్శిగానూ వుంటాడు. దీనికి బహుశా ఏదో ఒక జిల్లా జడ్జీగారిని నియమిస్తారు.

ఈ విభజన ప్రణాళికను పరిశీలించుటకుగాను నియమింపబడిన ప్రత్యేకసంఘంవారి సలహాలను, హైకోర్టువారి సూచనలను, రెవిన్యూబోర్డువారి విమర్శలను, పబ్లిక్‌సర్వీస్ కమిషన్‌వారి సూచనలను కార్యదర్శి పరిశీలిస్తారు. కమిటీ కార్యదర్శి ఉద్యోగకాలం ఆరునెలలు. ఈ కార్యదర్శి నియామకాన్నిగురించి త్వరలో ప్రభుత్వ ప్రకటన జరుగుతుందని తెలుస్తున్నది.

## రాష్ట్రీయ రవాణా సంఘం

### అనధికార సభ్యుల పేర్లు

మద్రాసు, జులై 30—

ప్రభుత్వంవారిచే మార్చి 14వ తేదీన నియమింపబడిన రాష్ట్రీయ రవాణా సంఘం ఈ క్రింది అనధికార సభ్యులతోనూ, సంస్థానాల ప్రతినిధులతోనూ పనిచేస్తుందని ప్రకటింపబడింది.

సంస్థానాల ప్రతినిధులు:—తిరువాన్కూరు—ఎన్. రామమూర్తి, మైసూరు—ఆర్. రామకృష్ణా, పుదుక్కోట—రావు బహదూర్ వి. భుజంగరావు—కొచ్చిన్—పోలీసు కమీషనర్, హైదరాబాదు, నైజాం ప్రభుత్వం [పేరుపంపలేదు]

రాష్ట్రంలోని తదితరసభ్యులు—ఎ. ఎమ్. జాన్‌స్టన్, ఇ. ఎ వాట్‌సన్, సయ్యద్ మహమ్మద్ రౌథర్, బి. కె. ఎస్. రావు, ఆర్. జె. పెర్రీ, జె ఎఫ్. సి రైనాల్డ్సు.

ఈ సభ్యులంతా రెండు సంవత్సరాలు కమిటీ సభ్యులుగా ఉంటారు. కమిటీ సమావేశాలలో ఇతర ప్రతినిధులను కూడా అవసరమైతే, కమిటీవారు కో ఆప్ట్ చేసుకోవచ్చునని నిర్ణయింపబడింది.

## చెన్నపురిలో ప్రభుత్వపు బస్సులు

మద్రాసు, జులై 31—

మద్రాసు నగరంలో ప్రభుత్వంవారిచే నడపబడుతున్న బస్సుల కండక్టర్లు కొందరు ప్రయాణీకులవద్ద డబ్బు వసూలు చేసికూడా టిక్కెట్లు ఇవ్వడంలేదని, [illegible] టిక్కెట్లు ఇచ్చి వాటిని తిరిగి తీసుకొని మరొకరికి ఇస్తున్నారని, ఈ వ్యవహారాన్ని గురించి ప్రభుత్వానికి అనేకులు తెలియజేశారని మద్రాసు ప్రభుత్వం వాణిజ్యశాఖామంత్రి డేనియల్ థామస్‌గారు "ఆంధ్రప్రభ" విలేఖరికి తెలియజేస్తూ ఈ విషయాన్ని గురించి ప్రజలు శ్రద్ధవహించాలని, ఇలాంటి నేరం కండక్టరులుచేస్తే వెంటనే ప్రభుత్వానికి తెలియజేయాలని కూడా చెప్పారు.




1903 సంవత్సరం డిశెంబరు 17-వ తేదీని అమెరికా దేశస్థుడైన ఆర్విల్లి రైట్ అనునాతడు మొట్ట మొదటగా విమానంలో 12 నిమిషాలు ప్రయాణం చేశాడు. మనుష్యుడు గాలిని జయించడాని కిదే మొదలు. ఈ రోజుల్లో విమానాలు ఒక ఖండాన్నుండి మరోఖండానికి కొన్నిగంటల్లో పోతున్నాయి. కలకత్తానుండి 900 మైళ్లలోనున్న ఢిల్లీకి సునాయాసంగా 6-30 గంటలలో పోవచ్చు. మనుష్యుని తెలివితేటలకీ, సాహసానికీ నిజంగా అంతులేదు. కాని, నేటి బాంబుల విమానాలు వెనుకటి కాలంలో చెంగీజ్ ఖాన్, తైమూరు దండయాత్రలకంటే భయంకరంగా ఉన్నాయి. మన తరువాతి తరాల్వారు విమానాల్ని భయంకరమైన వస్తువులుగా పరిగణిస్తారా? అది జాతులు తమతమ సమస్యల్ని పరిష్కరించుకునే బుద్ధికుశలతమీద ఆధారపడి ఉంటుంది.

మన బుద్ధికుశలత నుపయోగించి ధరల్ని తగ్గించడమెలాగన్నది ఇంకొక చిక్కును విడదీయవచ్చును. మన జీవితానికి ముఖ్యంకాని వస్తువు లెన్నో ఉన్నాయి. కొన్ని కొన్ని సరుకుల్ని ధరలు తగ్గేదాకా కొనకుండా మానేయవచ్చును. కొనుక్కోడానికి కొన్నాళ్లు వాయిదావేస్తే, డబ్బు మిగులుతుంది, ధరలూ తగ్గుతాయి; ఈ విధంగా డబ్బువిలువ హెచ్చుతుంది. అజాగ్రత్తగా ఖర్చుపెట్టినా, తెలివితక్కువగా దాచుకున్నా, ధనశ్లథనం (ఇన్‌ఫ్లేషన్) వస్తుంది. దీనివల్ల ఎక్కకికీ, జాతికీకూడా నష్ట మొస్తుంది. ఎలా ఉపయోగించుకుంటే నీ డబ్బు నీకు ఫలితమిస్తుందో చూసుకో.

ఇన్ష్యూరెన్సు, సహకారసంఘాలూ, పోస్టాఫీసు, సేవింగ్స్ బాంకి ఎకౌంట్లూ, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లూ, ప్రభుత్వరుణాలూ మంచివి. భూములూ, యిళ్లూ, వెండి బంగారాలూ, నగలూ, ఆహార పదార్థాలూ, లాభిస్తాయని యితర వస్తువులూ కొనకు. ఇప్పుడు వాటిధర లెక్కువ. ముందు ముందు అవి చవకౌతాయి.

ధరల్ని అరికట్టు

అనవసరంగా ఖర్చుపెట్టకు

భారత ప్రభుత్వం, న్యూ ఢిల్లీ, ఫైనాన్సు డిపార్టుమెంటుచే ప్రకటింపబడినది.

ACI/78-7C



మరుచటి పోటీపందెములో




ఒరిస్సా, నైజామ్సు, ఆంధ్ర జిల్లాలు, తమిళనాడులకు ఏజంట్లు:

సీతారామ జనరల్ స్టోర్సు,

బర్హంపురం - సికింద్రాబాద్ - బెజవాడ - మధుర



ఫాన్సీ సిల్కు రిబ్బనులు

మానుఫాక్చరర్సు

బి. కె. శ్రీనివాసన్ బ్రదర్సు

714, చిక్‌పేట — బెంగుళూరు సిటీ



NEO-VIT MALTED MILK

తల్లులకు, పిల్లలకు, దుర్బలురకు, వయోవృద్ధులకు, రోగగ్రస్తులకు, మొత్తంమీద ఆరోగ్యం పొందడానికి

ఇదేగాక

గర్భిణీ స్త్రీలకు స్తన్యమిచ్చి బిడ్డలను పోషించే స్త్రీలకు

Nevila's Milk-Food

చంటిపిల్లలకు మాతృస్తన్యంతో సమంగా ఉపకరించగల ఆరోగ్యవర్ధక ఆహారం.

నియో-విట్ లేబరేటరీస్ లిమిటెడ్,

9-బి, సహనగర్ రోడ్, కలకత్తా

దీ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు: "ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్స్" నార్త్ బీచ్ రోడ్డు, మద్రాసు.

స్థానిక ఆఫీసులు

(ఎస్ప్లనేడ్, ఎగ్మోర్, ట్రిప్లికేన్, మౌంట్ రోడ్, మైలాపూర్, త్యాగరాయనగర్, పరశువాకం.)

(మదరాసురాష్ట్రంలోని ముఖ్యమైన పట్టణాలన్నిటిలోను, బొంబాయిలోను బ్రాంచిలు, సబ్ ఆఫీసులు వున్నవి.)

విదేశాలలో బ్రాంచిలు

కులాలంపూర్, పెనాంగ్, సింగపూర్

| | |
|---|---|
| జారిచెయ్యబడిన మూలధనం | రు. 72,00,000 |
| కోరిన మూలధనం | రు. 53,00,000 |
| రిజర్వు నిధి | రు. 60,72,602 |

(మేము అన్నిరకాల బ్యాంకింగ్ వ్యాపారం చేస్తాం వివరాలకు ఏ బ్యాంక్ ఆఫీసుకైనా వ్రాయవచ్చును.)

ఎస్. గోపాల అయ్యర్
సెక్రటరి.

# ఇండియా ప్రెసిడెంట్

## నేరస్థులను క్షమించడానికి తగు అధికారం కలిగివుండాలని రాజ్యాంగ పరిషత్తు నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 31— ఫెడరల్ చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన నేరస్థులను క్షమించడానికి యూనియన్ అధ్యక్షునికి హక్కువుంటుందని సూచిస్తూ సర్ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ ప్రతిపాదించిన సవరణను రాజ్యాంగపరిషత్తు సమావేశం నేడు ఆమోదించింది.

మరణశిక్ష విధించబడిన నేరస్థులను క్షమించే అధికారాలు రాష్ట్రీ గవర్నర్లకువలె యూనియన్ అధ్యక్షునికికూడా వుండాలని శ్రీ అనంతశయనం అయ్యంగార్ ప్రతిపాదించిన సవరణను కూడా పరిషత్తు ఆమోదించింది.

రాష్ట్రాలకు మాత్రమే అనువర్తించేటట్టు అధ్యక్షుని అధికారాలను పరిమితపరుస్తూ, సంస్థానాల తరఫున సర్ బి. ఎల్. మిత్తర్ వేరొక సవరణను ప్రతిపాదించారు. దీనిపైన దీర్ఘంగా చర్చ జరిగినతర్వాత, తన ప్రతిపాదనను గురించి ఒత్తిడిచేయబోనని ఆయన చెప్పారు.

మొదట ప్రతిపాదించబడిన క్లాజు స్వరూపం కిందివిధంగా వున్నది:

"క్రిమినల్ జూరిస్ డిక్షన్‌గల ఏ కోర్టు అయినా విధించిన శిక్షలను తగ్గించడానికి, ఆ నేరస్థులను క్షమించడానికి యూనియన్ అధ్యక్షునికి అధికారం వుంటుంది. శాసనంద్వారా ఆ అధికారాన్ని అధ్యక్షుడు యితర అధికారులకుకూడా సంక్రమింపజేయవచ్చు."

ఈ క్లాజుకు బదులుగా, సర్ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ కింది నిబంధనను సూచించారు:

క్రిమినల్ జూరిస్ డిక్షన్‌గల ఏ కోర్టు అయినా కింద వివరించబడిన నేరాలు చేసినవారికి విధించిన శిక్షను, అమలుపరచడానికి గాని, తగ్గించడానికి గాని, ఆయా నేరస్థులను క్షమించివేయడానికిగాని యూనియన్ అధ్యక్షునికి అధికారం వుంటుంది.

(1) యూనిట్ శాసనసభల శాసన నిర్మాణాధికారాలకు లోబడకుండా, ఒక్క ఫెడరల్ పార్లమెంటు మాత్రమే శాసన నిర్మాణం చేయగల అంశాలకు సంబంధించిన శాసనాలకు విరుద్ధంగా చేసిన నేరాలు.

(2) కోర్టు మార్షల్ విచారించే నేరాలు.

యూనియన్ అధ్యక్షుడు అటువంటి అధికారాలను ఫెడరల్ శట్టంద్వారా యితర ప్రభుత్వ అధికారులకు కూడా సంక్రమింపజేయవచ్చు. కాని ఈ సర్ క్లాజు కోర్టుమార్షల్ విధించిన శిక్షను రద్దుపరచడానికిగాని, తగ్గించడానికిగాని, ఆ నేరస్థుని క్షమించడానికిగాని ఫెడరేషన్‌లోని ఏ సైనికోద్యోగికి గల ఏ అధికారాన్ని మార్పుచేయగూడదు."

ఈ సవరణను గురించి మాట్లాడుతూ సర్ బి. ఎల్. మిత్తర్ ఇలా అన్నారు:

"ఈ సవరణను ఆమోదించేటట్టయితే, రాష్ట్రాలకు సంబంధించిన విషయాల్లోనే అధ్యక్షునికి అధికారం వుంటుంది కాని సంస్థానాలకు సంబంధించిన విషయాల్లో ఆయనకు అధికారం వుండదు. కాని, యూనియన్ శాసనాలకు సంబంధించిన నేరాల విషయంలో యూనియన్ అధ్యక్షునికే అంతిమ నిర్ణయాలు చేసే సర్వాధికారాలువుండాలని నేను గుర్తిస్తున్నాను. అయినా ప్రస్తుతం సంస్థానాధిపతులు చలాయిస్తున్న అధికారాలను తగ్గించుకోడానికి సంస్థానాలు యిష్టపడవు. ఇక, యూనియన్ అధ్యక్షుడు, సంస్థానాధిపతి కూడా ఆయా అధికారాలను చలాయించడమే పర్యవసానం. సంస్థానాధిపతికి ప్రస్తుతం గల అధికారాలను ఆయనకే వదలివేసి, ఆ అధికారాలను యూనియన్ అధ్యక్షునికి కూడా కట్టబెడుతూ సవరణను ప్రతిపాదిస్తే, దానిని అంగీకరించడం నాకు సమ్మతమే."

సర్ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ ఇలా అన్నారు:

"ఈ క్లాజువల్ల, ఫెడరల్‌శట్టంద్వారా యితర అధికారులకు సంక్రమింపజేయగల అవకాశం వున్నప్పటికీ, నేరస్థులను క్షమించే అధికారాన్నిటినీ అధ్యక్షునికే కట్టబెట్టడం జరుగుతున్నది.

"నేను ప్రతిపాదించిన సవరణ ఫెడరల్ చట్టానికి సంబంధించిన విషయాలలోమాత్రమే అధ్యక్షునికి అధికారం వుంటుంది. రాష్ట్రాలుగాని, సంస్థానాలుగాని నిర్మించిన చట్టాలకు, మామూలు క్రిమినల్ చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన నేరస్థులను క్షమించే అధికారం ఆయా సంస్థానాధికారులకు గాని, రాష్ట్రాధికారులకుగాని వుంటుంది.

"ఈ సవరణను ప్రతిపాదించేటప్పుడు కొంతమంది సంస్థానాధిపతుల విషయమై శంకించాను. ప్రస్తుతం తాము చలాయిస్తున్న అధికారాలను ఏమాత్రం తగ్గించుకోడానికికూడా వారు అంగీకరించరు. తమకుగల అధికారాలే, సంస్థానేతర అధికారులకు వుండడానికికూడా వీరు అంగీకరించరు. ఇందువల్ల, ఆయా అధికారాలను తాము వినియోగించే విధానంలోను, ఫెడరేషన్ అధ్యక్షుడు వినియోగించే విధానంలోను కొంతవరకు సంఘర్షణ కలుగవచ్చునని వీరి అభిప్రాయం. అందువల్ల, సాధ్యమైతే ఈ సంఘర్షణలకు అవకాశం కలుగకుండా నివారించగలమని నాకు నమ్మకం కలిగింది. కావుననే, నాసవరణలో నేరాలను రెండు తరగతులకింద విభజించాను. (1) అధ్యక్షుడు మాత్రమే శిక్షించగల నేరాలు అంటే, ఫెడరల్ చట్టానికి విరుద్ధంగా చేయబడిన నేరాలన్నీ మాట (2) సంస్థానాధిపతిగాని, రాష్ట్ర గవర్నర్‌గాని క్షమించగల నేరాలు.

"ఈ సందర్భంలో పరిషత్తు ఒక విషయాన్ని గమనించాలి. నా సవరణవల్ల, సంస్థానాధిపతి ప్రస్తుతం చలాయిస్తున్న అధికారాలలో తగ్గింపు గితే, ప్రస్తుతం క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌కింద రాష్ట్ర ప్రభుత్వాలు చలాయిస్తున్న అధికారాలలో కూడా తగ్గింపు జరుగుతున్నది. నా సవరణవల్ల ఈ విషయంలో, సంస్థానాలు, రాష్ట్రాలుకూడా ఒకే అంతస్థులో వుంటవి.

"ఇక కేంద్రప్రభుత్వం అజమాయిషీ కింది సైనికోద్యోగాలు చేసేవారు (ఇండియన్ ఆర్మీ) శిక్షల విషయంలోను, క్షమాపణల విషయంలోను, యితర సౌకర్యాల విషయంలోను ఫెడరేషన్ అధ్యక్షుని పై ఆశపెట్టుకోవడం అత్యంత సముచితం."

శ్రీ అనంతశయనం అయ్యంగార్ తన సవరణను ప్రతిపాదిస్తూ యిలా అన్నారు:

"రాష్ట్రాలలో విధించబడిన మరణ శిక్షల విషయంలో నేరస్థులను క్షమించే అధికారాలు రాష్ట్రీ గవర్నర్లకు వున్నట్టుగానే, ఫెడరేషన్ అధ్యక్షునికికూడా వుండాలని నా సవరణ సూచిస్తున్నది. ఆ అధికారాలను ప్రస్తుతం గవర్నర్-జనరల్ చలాయిస్తున్నాడు.కూడా. సర్ గోపాలస్వామి అయ్యంగార్ ప్రతిపాదించిన సవరణను నేను బలపరుస్తున్నాను. తమకుగారామే ఫెడరేషన్ అధికారానికి వదలివేసిన విషయాలకు సంబంధించిన నేరాలలో, సంస్థానాధికారులు తమ తొలి అధికారాలను (క్షమించే అధికారాలు) చలాయింపదల్చితే, కుడిచేతితో యిచ్చి ఎడమచేతితో తీసికోడమే కాగలదు."

రాష్ట్రాలకు మాత్రమే అనువర్తించేటట్టు అధ్యక్షుని అధికారాలను పరిమిత పరచాలని మిస్టర్ మహమ్మద్ షరీఫ్ మాట్లాడారు. సంస్థానాధిపతుల సర్వస్వతంత్రాధికారాలకు భంగం కలిగించే ఏవిషయాన్ని ఆమోదించినా, అది సంఘర్షణలకు దారితీయగలదని ఆయన అభిప్రాయపడ్డారు.

శ్రీ గోపాలకృష్ణ విజయవర్గీయ, శ్రీ చెంగల్వరాయ రెడ్డి మాట్లాడుతూ, సర్ గోపాలస్వామి అయ్యంగార్ సవరణను బలపరచారు.

ఫెడరల్ చట్టానికి విరుద్ధంగా చేయబడిన నేరాల విషయంలో ఫెడరేషన్ అధ్యక్షుడే అంతిమ నిర్ణయాలు చేసే సర్వాధికారిగా వుండాలనీ, ఈ విషయమై, ఏ ఒకరిలోనో విశ్వాసం వుండాలి కాని, యిద్దరి, ముగ్గురిలో వుండకూడదనీ, సంస్థానాల ప్రయోజనాలకుమాత్రమే కాక, ఇండియా కంతకుకూడా సర్ గోపాలస్వామి అయ్యంగార్ ప్రతిపాదించిన సవరణ అనుకూలంగానే వున్నదనీ, శ్రీ చెంగల్వరాయ రెడ్డి చెప్పారు.

ఈ సమయంలో, సర్ బి. ఎల్. మిత్తర్ తన సవరణను వుపసంహరించుకొంటానని చెప్పారు. కాని, శ్రీ హిమ్మత్‌సింగ్, శ్రీ కె. మాహేశ్వరి (అటువంటి సవరణకే వీరు నోటీసు యిచ్చివున్నారు.) ప్రసంగింప దలచినందువల్ల, చర్చ కొనసాగించబడింది.

శ్రీ మాహేశ్వరి యిలా అన్నారు.

"నేరస్థులను క్షమించే అధికారం గవర్నర్లకు లేదు గనుక, ప్రస్తుతం సంస్థానాధీశులు చెలాయిస్తున్న ఆ అధికారాన్నికూడా తగ్గించడమో, వుపసంహరించడమో జరగాలని సర్ గోపాలస్వామి అయ్యంగార్ చేసిన వాదం నాకు తృప్తికరంగాలేదు. ఏమయినా, సంస్థానంలో సంస్థానాధిపతి గౌరవానికి, హోదాకుభంగం కలుగకూడదు. ఇంతవరకు సంస్థానాధిపతి చెలాయిస్తూన్న అధికారాన్ని ఆయన చేతులనుండి తప్పించివేస్తే, ఆయన గౌరవానికి భంగం కలుగుతుంది. ఈ విషయాన్ని సాకల్యంగా పరిశీలించడానికి ప్రతివారికి అవకాశం కలిగించే నిమిత్తం ఈ క్లాజుపై చర్చను వాయిదావేయాలని సూచిస్తున్నాను."

శ్రీ కె. ఎమ్. మున్షీ, యిలా అన్నారు.

సంస్థానాలు ఫెడరేషన్‌లో చేరేటప్పుడు, సంస్థానాలలో ఫెడరల్ చట్టాన్ని అనువర్తింపజేయడానికి అంగీకరించాయి. ఫెడరల్ ప్రభుత్వం అంతిమ నిర్ణయాలు చేసే సర్వాధికారయుతమైన ప్రభుత్వమని, అటువంటి ఫెడరల్ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహించే అధ్యక్షునికి మాత్రమే, శిక్షలను తగ్గించే అధికారం కానీ, నేరస్థులను క్షమించే అధికారం కానీ వుండాలనీ—యింతవరకు కూడా సంస్థానాలు అంగీకరించాయి. యునైటెడ్ స్టేట్సుకు విరుద్ధంగా చేయబడిన నేరాలను తగ్గించడానికి కానీ, ఆ నేరస్థులను క్షమించడానికి కానీ, అమెరికన్ రాజ్యాంగం ప్రకారం అధ్యక్షునికి అధికారం వున్నది. రాజ్యాంగ సిద్ధాంతదృష్ట్యా మాత్రమేకాక, వ్యవహారాలను క్రమప్రకారం నిర్వహించడానికికూడా, అటువంటి నిబంధనను మన నూతన రాజ్యాంగాలలో పొందుపరచడం అవసరం. ఈ విషయాలన్నీ కేంద్రప్రభుత్వం వునికికే సంబంధించిన అతి ముఖ్యమైన విషయాలు కావడంచేత. నేరస్థులను క్షమించే అధికారం ఫెడరల్ ప్రభుత్వ అధినేతకు తప్ప వేరెవరికీ కట్టబెట్టకూడదు.

సర్ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్, శ్రీ అనంతశయనం అయ్యంగార్ ప్రతిపాదించిన సవరణలను, సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ బలపరచారు. ఆయన యిలా అన్నారు.

"యూనియన్ అధికారానికి సంస్థానాలు వదలివేసిన విషయాలలో, సంస్థానాలకు యిక సర్వస్వతంత్రాధికారాలు వుండవు. అమెరికన్ యూనియన్‌లోని సంస్థానాలు, యిప్పటికి అనేక విషయాలలో సర్వ స్వతంత్రాధికారాలు కలిగివున్నవి కాని, ఫెడరల్ విషయాలలో మాత్రం అధికారాలన్నీ యూనియన్‌కే చెందుతాయి.

"ఫెడరల్ చట్టానికి, ప్రతిపౌరుడు బద్ధుడై వుండాలనీ, ప్రతిపౌరునికి ఫెడరల్ ప్రభుత్వానికి మధ్య నేరుగా సంబంధ బాంధవ్యాలు వున్నవనీ, ఫెడరల్ విధానంలోని ప్రాథమిక సిద్ధాంతం. అటువంటి ఫెడరల్ చట్టానికి ఎవరైనా విరుద్ధంగా ప్రవర్తించినట్లయితే ఆ నేరస్థులను క్షమించే అధికారం ఫెడరేషన్ ప్రతినిధికే వుండాలి."

మిస్టర్ నజీముద్దీన్ అహమ్మద్ ఈ అభిప్రాయాన్ని బలపరచారు. చర్చకు బదులిస్తూ సర్ గోపాలస్వామి అయ్యంగార్ ఇలా అన్నారు.

"శ్రీ అనంతశయనం అయ్యంగార్ ప్రతిపాదించిన సవరణ రాష్ట్రాలకు మాత్రమే అనువర్తిస్తుంది అందువల్ల రాష్ట్రాలకు, సంస్థానాలకు మధ్య భేదం కలిగించినట్టు [illegible] అంటేరాదు. నా సవరణవల్ల రాష్ట్రాలు సంక్రమింపగల అధికారాలు, ఈ సవరణవల్ల [illegible] న్నాయి. అయినా అది అంత పెద్ద విఘ్నం కాదు. శ్రీ అనంతశయనం అయ్యంగార్ సవరణను పరిషత్తు ఆమోదించితే, నామట్టుకు నాకు అభ్యంతరంలేదు."

సర్ గోపాలస్వామి అయ్యంగార్ ప్రతిపాదించిన సవరణను, శ్రీ అనంతశయనం అయ్యంగార్ ప్రతిపాదించిన సవరణనుకూడా పరిషత్తు ఆమోదించింది.

### ఫెడరల్ పార్లమెంటు నిర్మాణం

కేంద్రంలోని స్టేట్‌కౌన్సిల్, ప్రజా శాసనసభల నిర్మాణానికి సంబంధించిన 14 వ క్లాజుకు సర్ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ ప్రతిపాదించిన సవరణను పరిషత్తు ఆమోదించింది. ఈ సవరణ, అసలు క్లాజుకు బదులుగా, కేంద్ర నిబంధనను ప్రతిపాదిస్తున్నది.

"స్టేట్ కౌన్సిలులోని సభ్యుల సంఖ్య, ప్రజా శాసనసభలోని సభ్యుల సంఖ్యలో సగానికి మించకూడదు. నిర్దిష్టమైన ఎన్నికకై ప్రత్యేకించబడిన నియోజకవర్గాల నుంచి కానీ, 1937 వ సంవత్సరపు ఐరిష్ రాజ్యాంగంలోని 18 (7) వ సెక్షన్‌ను అనుసరించి కానీ, స్టేట్ కౌన్సిల్‌కు 25 శాతానికి ఎక్కువ మంది సభ్యులు ఎన్నుకోబడకూడదు. స్టేట్ కౌన్సిల్‌లోని తక్కిన సభ్యులు యూనిట్లకు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాలనుంచి ఎన్నుకోబడాలి. యూనిట్లకు ప్రాతినిధ్యం వహించే పద్ధతులను తరువాత వివరించడం జరుగుతుంది. మొదట చెప్పిన 25 మందికాక, తక్కిన సభ్యులలో నూటికి 40 వంతులు మాత్రమే భారత సంస్థానాలకు ప్రాతినిధ్యం వహించాలి.

స్టేట్ కౌన్సిల్ సభ్యుల ఎన్నిక విధానం క్రింది విధంగా వుంటుంది. స్టేట్ కౌన్సిల్‌లోని సభ్యులు ఏయే యూనిట్లకు ప్రాతినిధ్యంవహిస్తారో ఆయా యూనిట్ల శాసనసభలచే ఎన్నుకోబడుతారు. ఏ యూనిట్‌లో అయినా రెండు శాసనసభలు వున్నట్టయితే, అసెంబ్లీ మాత్రమే ఈ ఎన్నికలో పాల్గొంటుంది.

అసలు క్లాజుప్రకారం, ప్రజా శాసనసభలోని సభ్యుల సంఖ్య, 500 కు మించి వుండదు. కాని, ప్రతి 7,50,000 మందికి ఒక్కొక్క ప్రతినిధికి తక్కువ కాకుండాను, ప్రతి 500,000 మందికి ఒక్కొక్క ప్రతినిధికి మించకుండాను ప్రజా శాసనసభలో ప్రాతినిధ్యం వహించ గలిగేటట్టు చేయడానికి నియోజకవర్గాలను పరిమితపరచరు.

సర్ గోపాలస్వామి అయ్యంగార్ యిలా వరించారు.

"స్టేట్‌కౌన్సిల్, ప్రజాశాసనసభలలోని సభ్యుల సంఖ్యానిర్ణయాన్ని, ఫెడరేషన్‌లోని యూనిట్ల మధ్య జరగవలసిన సంస్థానాల పంపకాన్ని, రెండుశాసనసభలకు ప్రతినిధులను ఎన్నుకొనే విషయంలో చిన్న చిన్న సంస్థానాలు, ఏ యే విధానాలలో అనుసరించి తమ పొందిన చిన్న రాష్ట్రాలతో చేరాలన్న విషయాన్ని యితర విషయాలను, యూనియన్ రాజ్యాంగవిధాన నిర్ణాయక సంఘం పునఃపరిశీలించవలసి వున్నది. ఆ సంఘం తయారుచేసే నివేదికను, యూనియన్ రాజ్యాంగపు ముసాయిదాతో చేర్చవచ్చు.

### బేరార్ సమస్య

స్టేట్‌కౌన్సిలుకు ప్రతినిధులను ఎన్నుకొనే రాష్ట్రాల షెడ్యూల్‌లో సి. పి. లోని బేరార్‌నుకూడా చేర్చాలని ప్రతిపాదించబడిన సవరణను పరిషత్తు ఆమోదించింది.

మిస్టర్ నజీముద్దీన్ అహమ్మద్, శ్రీ షిబ్బన్‌లాల్ సాక్సేనా, బీగం అజీజ్‌రసూల్, శ్రీ జయనారాయణ్ వ్యాస్ చర్చలో పాల్గొన్నారు.

సర్ గోపాలస్వామి అయ్యంగార్ సవరణను, సంస్థాన ప్రజల తరఫున శ్రీ జయనారాయణ్ బలపరుస్తూ యిలా అన్నాడు.

"సర్ గోపాలస్వామి అయ్యంగార్ సవరణ, అసలు క్లాజుకంటె వుత్తమంగా వున్నది. భావనగర్, జూనాగడ్, నవనగర్, మొదలైన అనేక సంస్థానాలు, ప్రజాశాసనసభకు ప్రతినిధులను ఎన్నుకొనజాలవు.

"ఏమైనా, కొన్ని సంస్థానాలలోని సభ్యుల ఎన్నికను గురించి పరిషత్తు తికమకపడుతుంది. పంజాబ్‌లోని ఒక సంస్థానంలో, సంస్థానాధిపతి పుత్రుడు, కోడలు సంస్థానాలకు ఎన్నుకోబడి, ప్రజామంత్రులుగా నియమించబడినారు. అనేక సంస్థానాలలో వోటర్ల లిస్టులన్ని తప్పులు తడికెలనీ, శాసనసభల ఎన్నికలు బూటకమనీ పరిషత్తు గ్రహించాలి."

సవరణను గురించి మాట్లాడుతూ, హీరాలాల్ యిలా అన్నాడు:

"ప్రజా శాసనసభకు జరిగే ఎన్నికల విషయంలో, ప్రతి 500,000 మంది ఒక్క ప్రతినిధిని ఎన్నుకొంటారని చెప్పారు. ఈ సంఖ్యను 10,00,000 నుంచి 500,000కు తగ్గించివేయడం అపేక్షణీయంకాదు ఇందువల్ల, దామోక్కియ సాతంత్ర్యంవున్నా, లేకపోయినా అనేకచిన్నచిన్న స్థానాలకు ఫెడరల్ పార్లమెంటులో ప్రాతినిధ్యం లభిస్తుంది.

సవరణను, దానికి తరువాత క్లాజులను పరిషత్తు ఆమోదించింది.

తరువాత, మధ్య కాలపు యేర్పాట్లను గురించి నివేదికలోని తొమ్మిదవ భాగాన్ని పరిషత్తు పరిశీలించింది. ఈ సందర్భంలో, 1947 వ సంవత్సరపు భారత స్వాతంత్ర్యపు బిల్లు కింద అనుసరించబడుతున్నట్టుగా, 1935 వ సంవత్సరపు చట్టాన్ని నిర్వచిస్తూ, 1 వ క్లాజుని సర్ ఎన్ గోపాలస్వామి అయ్యంగార్ వుపపాదించిన సవరణను పరిషత్తు ఆమోదించింది.

అసలు క్లాజు ప్రకారం, యిటీవల చేయబడిన చట్టాన్ని అనుసరించి స్థాపితమైన ఇండియా ప్రభుత్వం నద్దనుంచి, ఆస్తిపాస్తులను, అప్పులను, కౌలను, యితర అధికారాలను, ఫెడరేషన్ ప్రభుత్వం స్వీకరిస్తుంది.

ఫెడరల్‌కోర్టు నెరవేర్చే విధులకు సంబంధించిన ఒక ముఖ్యమైన సవరణను సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ ప్రతిపాదించగా పరిషత్తు ఆమోదించింది. అసలు ముసాయిదా ప్రకారం ప్రివీకౌన్సిల్ నాసించవలసినవేవరకు ఫెడరల్ కోర్టు నే సుప్రీం కోర్టుగా వ్యవహరించవలసి వుంటుంది. నూతన రాజ్యాంగం అమలులోనికి వచ్చి ప్రీవీ కౌన్సిల్‌లో పరిష్కారం కాకుండా వున్న కేసులను, కొత్త రాజ్యాంగం అమలులోనికి రానట్టుగానే పరిష్కరించవచ్చు.

సర్ అల్లాడి సవరణ ఈ విధంగా వున్నది

"నూతన రాజ్యాంగం అమలులోకి రాగానే, ఇండియన్ యూనియన్‌లోని ఏ కోర్టు నుంచి అయినా వచ్చే అప్పీళ్లు, అప్పీళ్లు, మొదలైనవాటిని టేకికోడానికి కాని, పరిష్కారం తీయడానికి కాని, బ్రిటిష్ ప్రభుత్వం విశేషాధికారాల వినియోగంలో వున్నన్నమైన క్రిమినల్ విషయాలలో కాని ప్రీవీకౌన్సిల్‌కు గల అధికారాలు అంతరించిపోతాయి. ఆ సమయానికి, పరిష్కారంకాకుండా ప్రీవీ కౌన్సిల్ విచారణలో వున్న కేసులను వెంటనే సుప్రీం కోర్టుకు ట్రాన్స్‌ఫర్ చేయాలి. ఈ నిబంధనను అమలుజరపడానికి, అవసరమైతే ఫెడరేషన్ పార్లమెంటు యితర నిబంధనలు చేయవచ్చు."

సర్ అల్లాడి యిలా వివరించారు:

"బ్రిటిష్ కామన్‌వెల్తులో కూడా, అధినివేశ రాజ్యాలు పొందిన నూతన ప్రతిపత్తికి తగినట్టుగా, న్యాయ నిర్వహణలో వాటికి స్వయంనిర్ణయాధికారం వుండడం అవసరమని గుర్తింపబడింది. కెనడాలోను, దక్షిణాఫ్రికాలోను కూడా, ప్రీవీ కౌన్సిల్ జుడిషల్ కమిటీకి అప్పీలు చేసుకొనే హక్కులేదు. ఆస్ట్రేలియాలో, ఆస్ట్రేలియా హైకోర్టుకు తప్ప అసలు అప్పీల్ చేసుకొనే హక్కు లేదు. బ్రిటిష్ కామన్‌వెల్తులోని డొమినియన్లలోనే పరిస్థితులు ఇలావున్నప్పుడు ఇండియా రిపబ్లిక్‌గా మారిన తర్వాతకూడా, జుడిషల్ కమిటీకి అధికారాలు వుండడం వూహింపలేని విషయం.

ప్రీవీకౌన్సిల్‌లోవున్న కేసులు సుప్రీంకోర్టుకు ట్రాన్స్‌ఫర్ కావాలనే మనం నిబంధనను ఏర్పరుస్తున్నాము. మన శాసన నిర్మాణంలో జుడిషల్ కమిటీ కోర్పువుండదనే నా విశ్వాసం.

ఈ సవరణను పరిషత్తు ఆమోదించింది. తక్కిన క్లాజులు పరిషత్తు రేపటి సమావేశంలో చర్చింపబడుతాయి.

## బర్మా రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు

### మాంగ్‌షూ సాబ్వా ఎన్నిక

రంగూన్, జులై 30— బర్మా సరిహద్దు ప్రాంతాల నాయకుడు, ఒక షాన్‌సంస్థాన పరిపాలకుడు అయిన మాంగ్‌షూ సాబ్వా నేడు ఏకగ్రీవంగా బర్మా రాజ్యాంగపరిషత్తు అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు. ఇంతవరకు రాజ్యాంగపరిషత్తు అధ్యక్షుడుగా పనిచేసిన థాకిన్ నూ ప్రస్తుతం బర్మా తాత్కాలిక ప్రభుత్వ ఉపాధ్యక్షుడుగా వున్నారు.

మద్రాసు, అగస్టు 1— మద్రాసుప్రభుత్వం రెవిన్యూశాఖామంత్రి కళా వెంకట్రావుగారు నిన్న సాయంకాలం కాలికట్‌కు బయలుదేరి వెళ్లారు.

అంతకుముందు ఢిల్లీకి గాని, అజ్మీరు, మార్వారుకు గాని ప్రాతినిధ్యం వహించే సభ్యుని స్థానం ఖాళీ అయితే, ఆ ఖాళీని పూర్తిచేయడానికి సలహా సంఘాలద్వారా సభ్యుని నియమించకుండా, నేరుగా ఎన్నిక జరిపించాలని లాలా దేశబంధుగుప్త చేసిన ప్రతిపాదన ఆమోదించబడింది.

అత్యధిక ప్రజాదరణాభిమానాలు పొందిన అగరుబత్తులు
మైసూరు M.R. జట్టప్పవారి
ప్రేమలీల అగరు వత్తులు
ప్రేమలీల స్పెషల్ అగరు వత్తులు
ప్రేమలీల జవ్వాది వత్తులు
స్టాకిస్టు: యునైటెడ్ కన్సర్న్, 54, బందరు వీధి, మద్రాసు

జయప్రదమైన 3 వ వారం
"సాగర్"లో - "క్రౌన్ టాకీస్"లో
నిత్యం మూడు ప్రదర్శనలు: మ. 3. సా. 6-15. రా. 9-30 గంటలకు
శోభనాచలవారి "గొల్లభామ"
అప్పటివరకు తయారైన చిత్రాలలో
అత్యుత్తమమైనదిగా ప్రజలచే ప్రశంసింపబడుతున్న చిత్రం

# డిస్పోజల్స్

రీజినల్ కమిషనర్ [డిస్పోజల్స్], సదర్న్ సర్కిల్. యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్, ఎస్ప్లనేడ్, మద్రాసు.

1947 అగస్టునెలలో వేలం కార్యక్రమం ఇది. మరొకరీతిగా నిర్ణయంకానిచో వేలం ప్రతిసారి పగలు 10 గంటలకు ప్రారంభమౌతుంది.

| వరుస నంబరు | తేదీ | స్థలం | స్టోర్ వివరణ | వేలం వేసేవారు |
|---|---|---|---|---|
| 1. | 5-8-47 | డిస్పోజల్ షో రూమ్, యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్ మద్రాసు | సర్‌ప్లస్—చిర్డ్‌షాట్, కావో లిన్, అనేక సైజులలో డ్రిల్స్ వగైరా. (పెరంబూర్, హుబ్లీల లోని ఎమ్. ఎస్. ఎమ్ రైల్వే వర్క్‌షాపులవద్ద వున్నవి.) | మెసర్స్ జక్‌రియా సన్స్ |
| 2. | 6-8-47 | ఆర్. ఐ. ఎ. ఎఫ్. సైట్ రెడ్‌హిల్స్ | సాల్వేజ్ స్టోర్స్— ఎమ్. ఎస్. చెయిన్స్, కేబిల్స్, షాకిల్స్ మెరైన్ ఇంజన్ అండ్ స్పేర్స్, మిసలేనియస్ స్టోర్స్, డీసెల్ షవర్ యూనిట్స్, బార్జ్ వగైరా | లిమిటెడ్, మద్రాసు. |
| 3. | 7-8-47 | డిస్పోజల్స్ షోరూమ్ యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్ మద్రాసు | సర్‌ప్లస్ వెహికిల్స్— వెహికిల్స్ డిపో, అలమది, ఆవడి వద్ద వున్నవి. | మెసర్స్ దారి అండ్ కో., మద్రాసు |
| 4. | 8-8-47 (పగలు 9-30 గం) | మదుక్కరై, ఎస్. ఐ. రైల్వే | సర్‌ప్లస్ స్టోర్స్— గ్రాఫైట్ ఫ్లేక్స్, డోర్ హాండిల్స్, కప్‌హుక్ కార్డేజ్ వగైరా వంటివి. కోయంబత్తూరు గారిసన్ ఇంజనీర్‌కింద వున్నవి. | మెసర్స్ ఫ్రాంక్ అబ్రహాం బెంగుళూరు. |
| 5. | 8-8-47 (సా. 3 గం) | ఓ. సి. ఆర్. ఐ. ఎ. ఎఫ్. కోయంబత్తూరు. | సాల్వేజ్—ఒక డిస్‌ఇన్‌ఫెక్టర్ | |
| 6. | 8-8-47 | ఇంజనీరింగ్ పార్కు, అర్కోణం. | సర్‌ప్లస్—సర్వేసింగ్, హెస్సియన్ బిటుమనైజ్డ్, ప్రిఫాబ్రికేటెడ్-15251 రోల్స్ | మెసర్స్ గారీ అండ్ కో., మద్రాసు. |
| 7. | 9-8-47 (ఉ. 10 గం) | బోన్స్‌ఆకిన్ కాంపౌండ్ సేలం. | సర్‌ప్లస్— టెలిగ్రాఫిక్ పోల్స్ వుడెన్ 18 అడుగులు 270 నంబరు | మెసర్స్ ఫ్రాంక్ అబ్రహాం బెంగుళూరు. |
| 8. | 9-8-47 (మ. 2 గం) | ఎం. ఇ. ఎస్. ఆఫీస్, సేలం. | సర్‌ప్లస్— పోర్క్స్ డిగ్గింగ్, కొడాలీస్, ట్రోవెల్స్, జాయింటింగ్ ఫైల్స్, హాక్‌సాబ్లేడ్స్ వగైరా | |
| 9. | 11-8-47 | ఎస్ ఎల్. టి. హాంబూన్ డిపో, తూత్తుకుడి. | సర్‌ప్లస్— లింక్స్, వాషర్స్, షెడైన్, షైరాడ్స్, యోక్స్, క్రేన్స్, ఆంకర్స్, స్నాచ్‌బ్లాక్స్, చెయిన్స్, ఫెండర్స్, పంప్స్, వైరింగ్ అండ్ ఫ్లెక్సిబుల్ కేబిల్స్ అనేక సైజులలో, ఫ్యూజెస్ జాయింట్ బాక్సెస్, వెల్డింగ్ సెట్స్ - అండ్ ఎక్విప్‌మెంట్ కంప్రెసర్స్, షేపింగ్ మెషీనరీ, ట్రాన్స్‌ఫార్మర్స్ వగైరా. | మెసర్స్ దారీ అండ్ కో., మద్రాసు |
| 10. | 11-8-47 | 502 టి ఎస్ స్టోర్స్ డిపో, ఆవడి. | సర్‌ప్లస్— మిన్‌కా - బార్జెస్ (పడగొట్టబడినవి) బార్జెస్, వాషర్స్ యొక్క నిర్మాణానికి అవసరమైన పనిముట్లు. | మెసర్స్ ముర్రే అండ్ కో., మద్రాసు. |
| 11. | 11/12-8-47 | ఆర్. ఎ. ఎఫ్. సైట్, కోలార్. | మామూలు సాల్వేజ్ వస్తువులు, అన్‌సర్వీసబుల్ వెహికిల్స్. | మెసర్స్ ఫ్రాంక్ అబ్రహాం, బెంగుళూరు. |
| 12. | 13-8-47 | సబ్ డివిజనల్ ఆఫీసర్, ఎం. ఇ. ఎస్. కన్ననూర్. | సర్‌ప్లస్— వెంటిలేషన్ ట్యూబుల్స్ వెదుళ్లు, కర్ర సంబాయి, గ్లాస్ కెమి డ్రల్, స్టవ్స్ సబ్బుతోసహా వగైరా. | మెసర్స్ ముర్రే అండ్ కో, లిమిటెడ్, మద్రాసు. |
| 13. | 13/14-8-47 | హిందుస్తాన్ ఎయిర్ క్రాఫ్ట్ లిమిటెడ్, బెంగుళూరు. | సర్‌ప్లస్ ఫ్లేక్స్ అల్లా, అల్యూమినియం టిక్, రిలేపానెల్స్, హార్డ్ పేపర్ తిలపసామగ్రి, వగైరా. | మెసర్స్ ఫ్రాంక్ అబ్రహాం బెంగుళూరు. |
| 14. | 16-8-47 | ఆర్. ఎ. ఎఫ్. సైట్ ఎల్లహంక | ఎయిరో స్క్రాప్ | |
| 15. | 19-8-47 | ఆర్. ఎన్. స్టోర్ డిపో, విశాఖపట్నం. | సర్‌ప్లస్—మోటార్‌బోట్స్, మెరైన్ ఎంజిన్స్, డొమెస్టిక్ రిఫ్రిజిరేటర్ (కాబినెట్), [illegible] | మెసర్స్ గారీ అండ్ కో, మద్రాసు |
| 16. | 19-8-47 | విలియమ్ జాక్స్ అండ్ కో, 37, 2వ లైన్‌బీచ్, మద్రాసు | సర్‌ప్లస్— ఇండిజీనస్, అండ్ ఇంపోర్టెడ్ ఇంజన్ రూమ్ అండ్ డెక్ స్టోర్స్ - మిస్సింగ్ మెషీన్, ఫైర్ బ్రిక్స్, గ్రాస్‌హాంకెన్, కావర్‌టాక్స్, సెల్ఫ్ ఇనర్ట్, ఐరన్ ప్రూఫ్ మున్నగునవి. | మెసర్స్ గారీ అండ్ కో మద్రాసు |
| 17. | 20-8-47 | నేవల్ ఆఫీసర్ ఇన్-చార్జి, విశాఖపట్నం. | సర్‌ప్లస్—రాక్స్, పెద్దవి, చిన్నవి. | మెసర్స్ గారీ అండ్ కో మద్రాసు |
| 18. | 20-8-47 | ఎస్. టి. డి. తాంబరం. | మామూలు సాల్వేజ్ వస్తువులు అన్‌సర్వీసబుల్ వెహికిల్స్ | [illegible] |
| 19. | 21-8-47 | మిలిటరీ ఫారం, విశాఖపట్నం. | సర్‌ప్లస్—మిల్క్ మెషర్, బాటిల్ క్రేట్, మిల్క్‌కాన్స్ వగైరా. | మెసర్స్ గారీ అండ్ కో మద్రాసు |
| 20. | 21/22-8-47 | ఎస్. ఎస్. డి. ఆవడి | సాధారణమైన సాల్వేజ్ వస్తువులు | మెసర్స్ దారీ అండ్ కో మద్రాసు. |
| 21. | 22-8-47 | ఇ. ఎస్. డి. వాల్తేర్ | సర్‌ప్లస్—బోల్ట్స్‌హుక్ గాల్వనైజ్డ్ కాంపౌండ్ వాటర్ ప్రూఫింగ్, షాకిల్స్, బాక్స్ - న్యూక్లియర్ పిన్‌తోసహా, ఇంజన్ - డ్రివెన్ ఆక్సిలరేటర్, వించెన్‌క్రాబ్, వైర్‌నెట్టింగ్ వగైరా. | మెసర్స్ గారీ అండ్ కో మద్రాసు. |
| 22. | 23-8-47 | మద్రాసు పోర్ట్ ట్రస్ట్ | సర్‌ప్లస్ హోస్, కాన్వాస్, బ్రాంచ్ పైపర్స్, సెల్లర్ పైపర్స్, నాజిల్స్, లాడర్ ఎక్స్‌టెన్షన్స్ వగైరా ఫైర్‌ఫైటింగ్ సామగ్రి. | మెసర్స్ దారీ అండ్ కో, మద్రాసు |
| 23. | 23-8-47 | ఇ. బి. ఒ. డి. ఆవడి | సర్‌ప్లస్ టూల్స్, హామర్స్, ఇంజనీరింగ్, బాల్‌పీన్ హాండిల్డ్ వగైరా, ఎం. టి. స్పేర్స్ వగైరా. | మెసర్స్ దారీ అండ్ కో, మద్రాసు |
| 24. | 25-8-47 | ఎం. టి. సాల్ డిపో, ఆవడి | అన్‌సర్వీసబుల్ వెహికిల్స్ | జక్‌రియా సన్స్ లిమిటెడ్, మద్రాసు |
| 25. | 25-8-47 | జాక్ ఏరియా, కాకినాడ | సర్‌ప్లస్ పాత్రి కేటెడ్ ఎం. ఎస్. రాడ్స్, ఆస్ఫాల్ట్, లీక్-ప్రూఫ్ కాంపౌండ్, సిప్టర్స్ వగైరా. | మెసర్స్ గారీ అండ్ కో, మద్రాసు |
| 26. | 26-8-47 27-8-47 | 337 ఎం. యు. ఆర్. ఎ. ఎఫ్. ఆవడి | ఎయిరో స్క్రాప్, ఇతర సాల్వేజ్ వస్తువులు. | మెసర్స్ దారీ అండ్ కో, మద్రాసు |
| 27. | 28-8-47 | నేవల్ డిపో, ఆవడి | సర్‌ప్లస్ ఎయిర్ - డ్రిల్లింగ్ అండ్ రివెట్ మెషిన్స్, టార్చెస్ కట్టింగ్ అండ్ వెల్డింగ్, పంప్ స్లడ్జ్, హింజెస్, బోల్ట్స్ బటర్ ఫ్లయి నట్స్‌తోసహా, వగయిరా. | మెసర్స్ ముర్రే అండ్ కో, మద్రాసు |
| 28. | 29-8-47 | షైర్ రెన్ స్టేషన్, హైకోర్టు బీచ్ ఎదుట, మద్రాసు | సర్‌ప్లస్ సోమర్ ఫీల్డ్ ట్రాక్, ఫిట్టింగ్స్ లేకుండా 60 రోల్స్. | మెసర్స్ దారీ అండ్ కో, మద్రాసు |
| 29. | 29-8-47 (మ. 2 గం) | సప్లయి డిపో, మద్రాసు ఫోర్ట్ | 40/45గ్యాలన్ బారెల్స్, 4గ్యాలన్ మరియు 4/5 గ్యాలన్ డ్రమ్ములు. | |
| 30. | 29-8-47 | ఆర్డ్నెన్స్ డిపో, ఆవడి | సర్‌ప్లస్ షోవెల్స్ (5 పౌ. హెల్వ్‌డ్) ప్లాంజెస్, కెటిల్‌కాంప్, ఓవల్ వగైరా, వాడిస్‌కార్ట్ ట్రాన్స్‌పోర్ట్ వగయిరా. | మెసర్స్ జక్‌రియా సన్స్, లిమిటెడ్, మద్రాసు |

షరా:—1. వేలం కేటలాగులకు ఇతర వివరాలకు ఆయా అంశం యెదుట సూచించిన వేలం వేయువారికి వ్రాయండి.

2. వేలం వేసేరోజుకు రెండు రోజులు ముందుగా, సరకు వున్నచోట వాటిని పరిశీలించవచ్చు.

## "ఆంధ్రరాష్ట్ర స్థాపనలో విలంబన తగదు"

బందరు సభలో తీర్మానం

(మన విలేఖరి)

బందరు, జులై 27—

బందరు పురమందిరంలో జాతీయ సేవాసంఘం వారి యాజమాన్యాన, నిన్న సాయంకాలం శ్రీ పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రి, కోనూరి చంద్రశేఖరరావుగార్లు, తదితరులు ప్రసంగాలు చేశారు.

నిజాం రాష్ట్రంలో బాధ్యతాయుత ప్రభుత్వం స్థాపించాలని, సంస్థానం ఇండియన్ యూనియనులో చేరాలని సంస్థాన కాంగ్రెసు వారు ప్రారంభించనున్న ఉద్యమానికి సర్వవిధ సహాయం చెయ్యాలని సభవారు తీర్మానం చేశారు

సభికులు బర్మా నాయకుల హత్యను గురించి సానుభూతిని తెలియజేశారు. ఆంధ్రరాష్ట్రం వెంటనే ఏర్పడి తక్కిన రాష్ట్రాలతోపాటు ఎన్నికలు జరపడానికి ఏర్పాట్లు చెయ్యవలసిందిగా రాజ్యాంగ పరిషత్తు సభ్యులను, ముఖ్యంగా ఆంధ్రసభ్యులను కోరుతూ తీర్మానం చెయ్యబడింది.

ఆంధ్రరాష్ట్రానికి బందరు ముఖ్యపట్టణం అవడానికి సర్వవిధాల తగివున్నదనే అభిప్రాయం సభవారు ప్రకటించారు.

బందరులో "లా" కాలేజీని స్థిరంగా ఉంచడానికి తగిన ఏర్పాట్లుచెయ్యవలసిందిగా విశ్వవిద్యాలయం అధికారులను కోరుతూ తీర్మానం చెయ్యబడింది. జాతీయకళాశాలలో ముందు హైస్కూలును, తరువాత కాలేజీనిస్థాపించి, వ్యవసాయం ఎంజనీరింగ్ మున్నగు వృత్తి విద్యలకు ప్రాధాన్య మివ్వవలసిందిగా కళాశాలపరిషత్తువారిని సభికులు కోరారు.

బందరురేవును అభివృద్ధి పరచవలసిందిగా డ్రెడ్జరును స్థిరంగా బందరురేవులో పెట్టవలసిందిగా తీర్మానం చెయ్యబడింది.

బెజవాడలో స్థాపింపబోయే ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులుగారి కంచు విగ్రహానికి విరాళాలు వసూలుచెయ్యడానికి, పట్టణంలోని కక్షలను నివారించడానికి రెండు ఉపసంఘాలు నియమింపబడ్డవి.

## ఆంధ్రరాష్ట్రదీక్షా దినోత్సవం

కాకినాడ, జులై 30—

27 వ తేదీ ఆదివారం సాయంత్రం 5-30 గంటలకు రామారావుపేట ఈశ్వర పుస్తక భాండాగారంవద్ద శ్రీ అత్తిలి సూర్యనారాయణగారి అధ్యక్షత "ఆంధ్రరాష్ట్ర దీక్షా దినోత్సవం" జరిగింది.

శ్రీ కనకదండి గోపాలకృష్ణశాస్త్రి, భమిడిపాటి కృష్ణనారాయణ శర్మ, గోపరాజు సాంబశివ ఎన్, అవతారంగార్లు ప్రసంగించారు.

ఆగస్టు 15 వ తేదీ నాటికి ప్రత్యేక ఆంధ్రరాష్ట్రనిర్మాణం జరగాలనీ, భారతదేశ స్వాతంత్ర్య పతాకంతోపాటు ఆంధ్రపతాకంగూడా ఆంధ్రులెల్లరూ దాని ప్రతిష్ఠించాలనీ తీర్మానాలు చెయ్యబడినవి.

## రేపల్లె రేషన్ డిపోలలో బియ్యం కొరత

రేపల్లె, జులై 30—

రేపల్లెలోని బియ్యం డిపోలలో నాలుగైదు రోజులనుంచి బియ్యంలేక డిపోలు మూసివేశారు. మిల్లు యజమానుల మోసంవల్ల ఒక్క డిపోకు కూడా బియ్యం దొరకలేదు. ఇందువల్ల సామాన్య ప్రజలలో తీవ్రమైన అలజడి కలిగింది. నేటి పుదయం శ్రీ ముప్పి సత్యనారాయణగారి నాయకత్వాన దాదాపు నాల్గువందలమంది స్త్రీలు, పురుషులు, పిల్లలు అంతా తాలూకా రేషనింగు తహసీల్‌దారు వద్దకు వెళ్ళి జరిగిన విషయాలు అన్ని చెప్పిన మీదట ఆయన మిల్లు యజమానులను, డిపో యజమానులను పిలిపించి అన్ని విషయాలుతెలుసుకొని తక్షణం డిపోలవారికి అప్పుడప్పుడేవున్న నిలవను యిప్పించారు.

బెజవాడ, జులై 30—

జులై 29 వ తేదీని అకస్మాత్తుగా మరణించిన విద్యార్థి కాంగ్రెస్ సేవకుడు శ్రీ గుజ్జారి రామచంద్ర రావుగారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ సభలు, సమావేశాలు జరపవలసిందిగా కృష్ణాజిల్లా విద్యార్థికాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ కాన్ను కృష్ణగారు ప్రాథమికసంఘాలను హెచ్చరిస్తున్నారు.

## పెనుగొండలో కళాశాల స్థాపన

విరాళాల సేకరణ యత్నం

పెనుగొండ, జులై 28—

అనంతపురం జిల్లా, "నేషనల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్" వారి యాజమాన్యాన పెనుగొండలో వచ్చే సంవత్సరం నుంచి సెకండరీగ్రేడ్ కాలేజీని స్థాపించడానికి నిశ్చయింపబడింది.

శ్రీ కల్లూరు సుబ్బారావుగారి (ఎమ్. ఎల్. ఏ) అధ్యక్షతను 27 వ తేదీని యిక్కడ పెనుగొండ డివిజన్ ప్రతినిధులు, పురప్రముఖులు సమావేశమై కళాశాలను స్థాపించాలని తీర్మానం చేశారు.

కళాశాల స్థాపనకు విరాళాలు వసూలు చెయ్యడానికి ఇరవైమంది సభ్యులతో ఒక ఉపసంఘం నియమింపబడింది. దానికి శ్రీ కె వి. శ్రీనివాస రెడ్డిగారు (అడ్వకేటు) కార్యదర్శి. కాలేజీస్థాపనకు కావలసిన ప్రయత్నాలన్నిటిని చురుకుగా చెయ్యవలసిందిగా సభ్యులు నేషనల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్‌వారిని కోరారు.

ఈ కాలేజీకి శ్రీ కృష్ణ దేవరాయల పేరు పెట్టడానికి ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

శ్రీ కృష్ణదేవరాయలు వేసవిలో పెనుగొండలో విశ్రాంతి తీసుకునే వాడట.

## కొల్లేటి ముంపు

రైతుల కష్ట నష్టాలు

బాపడానికి కృషిచేస్తామని

మంత్రి భక్తవత్సలం వాగ్దానం

ఆకివీడు, జులై 30—

ఇటీవల ఆకివీడు గ్రామానికి మంత్రి భక్తవత్సలంగారు వచ్చిన సందర్భంలో శ్రీ గోకరాజు శ్రీ రామరాజుగారి అధ్యక్షతను హుమయూన్ టాకీసులో బహిరంగసభ జరిగింది.

పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల రైతులు సభకు హాజరై కొల్లేటి ముంపును గురించి తమ కష్ట, నష్టాలను తెలియజేశారు. కొల్లేటి ముంపు విషయమై ప్రభుత్వంవారు తగిన శ్రద్ధ తీసుకుంటే, సగం భారత దేశానికి కావలసిన ధాన్యం సప్లయి కాగలదని రైతులు నొక్కి చెప్పారు.

శ్రీ భక్తవత్సలంగారు రైతుల కోర్కెను నెరవేరుస్తానని వాగ్దానం చేశారు. సభ ముగిసిన తర్వాత ఆయన స్వయంగావెళ్లి ముంపును పరిశీలించారు.

## "సంస్కృతం సజీవ భాష"

పి. వి. రాజమన్నార్ ఉద్ఘాటన

మద్రాసు, జులై 30—

"మన వేదాలు, ఉపనిషత్తులు సంస్కృత భాషలో రచింపబడినవి. భారతజాతి విజ్ఞానవికాస పరిణామాలు సంస్కృతభాషలో సజీవంగా ప్రతిబింబిస్తున్నవి. అలాంటి సంస్కృతభాషను మృతభాష అనడం న్యాయంకాదు" అని న్యాయమూర్తి పి. వి. రాజమన్నార్‌గారు జార్జిటవున్‌లోని ముత్యాలుపేట హైస్కూల్ ఉపాధ్యాయపదవినుంచి రిటైర్ కాబోతున్న శ్రీ సోమదేవశర్మగారి గౌరవార్థం ఏర్పాటు చేయబడిన సమావేశంలో మాట్లాడుతూ, చెప్పారు. ఆయ ఇంకా ఇలా అన్నారు.—

"హిందూ ధర్మం యుగయుగాలనుంచి సజీవంగానే ఉన్నది. పరదేశీయుల పరిపాలనవల్లగాని, అన్యదేశీయుల దురాక్రమణవల్లగాని హిందూ ధర్మం ఛిన్నాభిన్నంగాకుండా అనాదినుంచి సహజైతన్యంగానే వున్నది. దీనికి కారణం శంకరాచార్యులవంటి మహా మేధావంతుల కృషిమాత్రమే కాకుండా, అనేకమంది పండితులు హిందూ ధర్మ ప్రచారంచేయడంకూడా. హిందూధర్మ వాహిని అవిచ్ఛిన్నమైనట్టిది.

రాజమండ్రి, జులై 30—

కొన్ని అనివార్య కారణాలవల్ల తూర్పు గోదావరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యాలయం కోటిపల్లినుంచి రాజమండ్రికి మార్చబడింది.

పెనుగొండ ఫిర్కా రజక మహాసభ శ్రీ లంక పేరయ్యగారి అధ్యక్షతను పెనుగొండ బోర్డు ఎలిమెంటరీ స్కూలులో ఆగస్టు 3 వ తేదీని జరుగుతుంది.

# ఆంధ్రరాష్ట్రవార్తలు

### నిడదవోలు

జులై 27 వ తేదీరాత్రి మద్రాసుప్రభుత్వం పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ ఎం భక్తవత్సలం గారు శ్రీ మాగంటి బాపినీడు (ఎం. ఎల్. ఏ) గారితో యిక్కడకువచ్చారు. బ్రాహ్మణగూడెం, దారవరం, తదితరగ్రామాల రైతులు శ్రీ ఏ. అమ్మిరాజుగారి నాయకత్వాన మంత్రివద్దకు రాయబారం వెళ్ళి, అప్పారావు కాలవను ఎక్కువభూమిని సాగు చెయ్యడానికి వీలుగా బాగుచేయవలసిందని కోరారు ప్రతిసంవత్సరం ముంపువల్ల పొలాలకు కలిగే యిబ్బందినిగురించికూడా ఆయనకు చెప్పారు.

* * *

ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో నిడదవోలు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యాన హరిజన దేవాలయ ప్రవేశం జరపడానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నవని తెలుస్తున్నది.

* * *

నిడదవోలు పంచాయతీబోర్డువారు ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్యోత్సవం జరపడానికి ఐదు వందల రూపాయలు మంజూరుచేశారు.

### గూడూరు

ఇటీవల జాతీయ విద్యా కుటీరంలో శ్రీ నక్కా రంగనాయకమ్మగారి అధ్యక్షతను గూడూరు తాలూకా కాంగ్రెసుకమిటీ సమావేశమైంది హిందీ పాఠశాలను నడపడానికి, నిమ్నజాతులకు పాఠ్య పుస్తకాలను ఉచితంగా సప్లయి చెయ్యడానికి, తాలూకాలోని అన్ని గ్రామాలలో ఆగస్టు 15 వ తేదీని జాతీయపతాకాలను ప్రతిష్ఠించడానికి తీర్మానాలు చెయ్యబడ్డవి.

### పొన్నూరు

పొన్నూరు ఇండియన్ బ్యాంకులో 28 వ తేదీని రు. 500/-లు చోరీజరిగిందని బ్యాంకుమేనేజరు పొన్నూరు పోలీసువారికి రిపోర్టుచేశారు పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు. ప్రతిరోజూ రాత్రిళ్లు పొన్నూరు, నిడుబ్రోలులలో దొంగతనాలు, విపరీతంగా జరుగుతున్నవి.

### శ్రీకాకుళం

25 వ తేదీ సాయంత్రం శ్రీకాకుళంలో ఉత్తర విశాఖజిల్లా నీటివసతి, గ్రామపురోభివృద్ధి సంఘ సర్వసభ్యసమావేశం శ్రీ గేదెల చంద్రయ్య నాయుడుగారి అధ్యక్షతను జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి సుమారు 500 మంది ప్రతినిధులు హాజరైనారు, వంశధారా ప్రాజెక్టుకు ప్రత్యేకంగా ఒక ఎగ్జిక్యూటివ్ ఎంజనీరును నియమించాలనీ, జిల్లాలోని నీటివసతులను ఏర్పాటు చెయ్యడానికి నియమింపబడ్డ సిబ్బంది చాల తక్కువనీ, సత్వరం ఉద్యోగవర్గాన్ని వృద్ధిచెయ్యాలనీ, రాజకీయ ఖైదీలందరిని స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో విడుదల చెయ్యాలని తీర్మానాలు చేశారు.

### తిరుపతి

26 వ తేదీని తిరుపతి క్రేన్ కార్మికుల సమావేశం జరిగింది. కార్మిక సంఘం స్థాపింపబడింది.

* *

ఇటీవల తిరుపతి సబ్ మేజిస్ట్రేటు శ్రీ యస్. యల్. నరసింహంగారు, గంజాయిని దగ్గర వుంచుకొన్నందుకు, గంజాయి మొక్క పెంచినందుకు ఒక వ్యక్తికి రు 50/ జరిమానా విధించారు.

* *

ప్రొహిబిషన్ పోలీసు ఉద్యోగి పాకాల సమీపంలో వున్న గానుగపూడి గ్రామంలో సోదాచేసి సుమారు 500 గాలనుల సారాయి, సారాయిని తయారుచేసే కొన్నిపనిముట్లను పట్టుకున్నారు. ఈ సందర్భంలో 17 గురిపై నేరం మోపబడింది.

### నిడుబ్రోలు

23 వ తేదీన ఒకగాలను సారాయి తీసుకొనిపోతుండగా అరెస్టుచెయ్యబడ్డ యింటూరు వీరరాఘవస్వామికి శ్రీ ఎం. కృష్ణస్వామిమొదలియారు (ఎక్సైజు సి. ఐ. డి. యిన్‌స్పెక్టరు) రు. 200 లు జరిమానా విధించారు జరిమానా చెల్లించినమీదట అతడు విడుదల చెయ్యబడ్డాడు.

# స్వాతంత్ర్య దినోత్సవం

## ఆగస్టు 15, 16 తేదీలను సెలవు దినాలుగా ప్రకటించడానికి మద్రాసు ప్రభుత్వంవారి నిర్ణయం

మద్రాసు, ఆగస్టు 1—

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా ఇదివరకు ప్రకటించినట్టుగా ఆగస్టు 15 మాత్రమే గాకుండా, ఆగస్టు 16 వ తేదీ (శనివారం) కూడా సెలవుదినంగా ప్రకటించడానికి మద్రాసు ప్రభుత్వం తలపెట్టిందని పత్రికా ప్రతినిధులతో నిన్న సాయంకాలం ప్రసంగిస్తూ మద్రాసు ప్రధాని శ్రీ ఓ. పి రామస్వామిరెడ్డియార్ అన్నారు.

ఆగస్టు 17 ఆదివారం రంజాన్ పండుగ అవడంవల్ల, ఆగస్టు 18 సెలవుదినం. అంతేత ప్రభుత్వోద్యోగులకు ఆగస్టు 15లగాయతు ఆగస్టు 18వరకు, వరుసగా నాలుగురోజులు సెలవు కలిసివస్తుంది.

ప్రస్తుత యేర్పాట్లనుబట్టి, రాష్ట్ర ప్రధానమంత్రులందరూ ఆగస్టు 15 వ తమ తమ రాష్ట్రప్రధాన నగరాలలోనే వుండి, స్వాతంత్ర్య దినోత్సవాలలో పాల్గొంటారని కూడా శ్రీ రామస్వామిరెడ్డియార్ తెలియజేశారు.

స్వాతంత్ర్య దినోత్సవం, ఆగస్టు 15 వ తేదీన మద్రాసు ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామిరెడ్డియార్ చెన్నపురిలోనే వుండి, స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొంటారని తెలుస్తున్నది.

మిగతా మంత్రులలో చాలామంది కూడా ఆనాడు మద్రాసులోనే వుంటారట.

న్యూ ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్యదిన ప్రారంభ మహోత్సవానికి మద్రాసు ప్రభుత్వం తరఫున డాక్టర్ పి. సుబ్బరాయన్ హాజరౌతారని తెలియవస్తున్నది, ఆగస్టు 14 వ తేదీని, ఆయన న్యూఢిల్లీకి విమానంమీద బయలుదేరి వెళుతారు.

### ప్రభుత్వోద్యోగులకు బోనస్ ఇవ్వబోరట

స్వాతంత్ర్యదినోత్సవ చిహ్నంగా ప్రభుత్వోద్యోగులకు ఏమయినా ప్రత్యేకంగా బోనస్ యివ్వబడుతుందా అని ఒక పత్రికాప్రతినిధి ప్రశ్న వేయగా శ్రీ రెడ్డియార్ ఇలా సమాధానమిచ్చారు.

"ప్రభుత్వోద్యోగులకు ఏవిధమైన బోనస్ యివ్వబడదు. ప్రస్తుతం, మద్రాసు ప్రభుత్వం యెటువంటి ఆర్థిక పరిస్థితిలో వున్నదో మీకు తెలిసిన విషయమే గదా."

### ఫోర్టు సెంట్‌జార్జిపై జాతీయ పతాక

దాదాపు రెండు శతాబ్దాలుగా బ్రిటిష్ పతాకం ఎగురవేయబడుతున్న ఫోర్టు సెంట్‌జార్జిపై ఆగస్టు 15 వ, భారతదేశచరిత్రలో ప్రథమ పర్యాయంగా స్వతంత్రభారత పతాక ఎగురవేయబడుతుంది.

స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా, ఫోర్టుసెంట్‌జార్జిలో వున్న జండా స్తంభం మద్రాసు ప్రభుత్వానికి అప్పజెప్పబడుతుంది.

కొత్త జాతీయపతాకాలను ప్రయివేట్ సంస్థలకు, ప్రజలకు పంపిణీ చేసే ఏర్పాట్లను ప్రభుత్వం చేయడంలేదని ఒక పత్రికాప్రకటన తెలుపుతున్నది.

చెన్నపురి హోటళ్ళ యజమానులు సమావేశమై స్వాతంత్ర్య దినోత్సవాన్ని వైభవంగా జరపాలని, ఆ నాడు రు. 1500 లు ఖర్చుపెట్టి కార్పొరేషను విద్యార్థులకు మిఠాయిలు [illegible] నిర్ణయించుకున్నారు. స్వాతంత్ర్యదినోత్సవంనాడు హోటళ్లలో పనిచేసేవారికి ప్రత్యేకంగా సెలవు [illegible]

మద్రాసు [illegible] హిందీప్రచార సభవారు ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్యదినోత్సవం జరుపదలచుకున్నారు. [illegible] సభలు జరుగుతవి. హిందీప్రచారకులు, హిందీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో సహాయం చేయాలని అర్గనైజర్ శ్రీ కె. ఆర్. విశ్వనాథన్‌గారు కోరుతున్నారు. ఇతర వివరాలను ఆయనను జి. టి. శంబుచెట్టివీధిలో కలుసుకొని తెలుసుకోవచ్చు.

రాష్ట్రంలోని ఆహార పరిస్థితి విషమంగా ఉన్నది గనక ఆగస్టు 15 వ తేదీ నాటి ఆనందోత్సవాల సమయంలో ప్రభుత్వంవారు పిల్లలకు మిఠాయిలను పంచిపెట్టరని తెలుస్తున్నది.

అంతేగాకుండా, ఇతర సంస్థలుగాని వ్యక్తులుగాని మిఠాయిలు పంచిపెట్టాలనుకుంటే 30 మందికంటె ఎక్కువమందికి మిఠాయిలు పంచి పెట్టరాదని, ఇందుకుగాను ప్రభుత్వంవారు ప్రత్యేకంగా రేషనులివ్వరని తెలుస్తున్నది.

### ఆంధ్ర జిల్లాకాంగ్రెస్‌కమిటీ కార్యక్రమం

వివిధ ఆంధ్ర సంఘాల ప్రతినిధులతో, మద్రాసు జిల్లా ఆంధ్ర కాంగ్రెస్‌కమిటీ, నిన్న వి. పి హాలులో సభజరిపి, ఆగస్టు 15 వ తేదీన అన్ని సంఘాలవారు కలసి స్వాతంత్ర్య దినోత్సవం వైభవోపేతంగా జరపాలని నిర్ణయించేసింది. సభకు శ్రీ కె. వి. రెడ్డిగారు అధ్యక్షత వహించారు.

వాలంటీర్లను చేర్చుకోనడానికి, ఉత్సవాలకు బ్రహ్మాండమైన ఏర్పాట్లను చేయడానికి వివిధ సంఘాలు ఏర్పాటు చేయబడ్డవి.

ఆంధ్రజిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం లోను (మౌంట్‌రోడ్, నరసింగపురం స్ట్రీట్‌వద్ద ఈ కార్యాలయంవుంది,) అఖిలభారతపారిశ్రామిక ఖాదీ, కళా వస్తుప్రదర్శనశాలకు సంబంధించిన కార్యాలయంలోను, పార్క్‌టౌన్‌లోవున్న వి. పి. హాలులోను జాతీయపతాకాలు, ఆంధ్రపతాకాలు లభ్య మౌతాయి.

### పొన్నూరులో

పొన్నూరు, జులై 28—

పొన్నూరు కాంగ్రెస్ కమిటీవారు శ్రీ ఎ సాంబశివరావుగారి అధ్యక్షతన సమావేశమై ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం జరపడానికి, జాతీయోద్యమంలో పాల్గొన్న పొన్నూరు కాంగ్రెస్ సేవకులను సన్మానించడానికి తీర్మానించారు.

### సి. పి. లో ఖైదీలు

కొందరి విడుదలకు,

కొందరికి శిక్షతగ్గింపుకు

రాష్ట్రప్రభుత్వం నిర్ణయం

నాగపూర్, జులై 30—

ఆగస్టు 15 వ తేదీన, సి పి జైళ్లలో కొందరిని విడుదల చేయడానికి, మరికొందరికి ప్రత్యేకంగా శిక్ష తగ్గించడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని ఒక పత్రికా ప్రకటన తెలుపుతున్నది.

పది ఏళ్లకు తక్కువగా శిక్ష విధించబడి శిక్షాకాలంలో సగంభాగం శిక్ష అనుభవించిన ఖైదీలు విడుదల చేయబడతారు, పదిఏళ్ళకు మించి శిక్ష విధింపబడినవారిలోను, [illegible] శిక్ష విధింపబడినవారిలోను [illegible] శిక్ష అనుభవించిన వారు మాత్రం విడుదల చేయబడతారు.

మిగత ఖైదీలకు [illegible] ప్రభుత్వం శిక్షను తగ్గిస్తున్నది.

జులై 29 లగాయతు, ఆగస్టు 15, 1947 లోపల [illegible] శిక్ష విధింపబడినవారికి. [illegible] ప్రభుత్వం [illegible] శిక్షగా దానిని తగ్గిస్తున్నది.

అయితే, సైనిక చట్టంక్రింద శిక్షవిధింపబడినవారికి, నేరాలు చేయడంలో అలవాటుపడినవారికి శిక్ష తగ్గించబడదు.

సి. పి. లో రాజకీయ ఖైదీలు లేనే లేరని పత్రికా ప్రకటన తెలుపు తున్నది.

# విపణి వీధి

### సవరను రేటు

మద్రాసు, ఆగస్టు 1—

| | రు. అ. పై. |
|---|---|
| నవరం చిల్లరధర | 78. 8-0 |
| పాట్లా బంగారం | 108 12-0 |
| మూసా బంగారం | 107- 4-0 |
| వెండి వందతులాలు | 177. 0-0 |
| వెండి తులం | 1-12-0 |
| **ఆముదం** | |
| బారువ | 345- 0-0 |
| **పంచదార** | |
| 2 అందరు "శోహట్టు" | 65- 7-0 |
| **వేరుశెనగగింజలు** | |
| (531 పౌనులు) మెసిన్ వరకు కొత్తది "బజారు ధర" 147-0-0 | 148- 0-0 |
| వేరుశెనగనూనె బజారు ధర (రెడి) | 318- 0-0 |
| **కొబ్బరినూనె** | |
| (38 ఫౌన్లు) గల డబ్బి 1 కి | 32- 4-0 |

### న్యూయార్క్ ప్రత్తి [అక్టోబర్]

జులై 31—

| | |
|---|---|
| నేటి ఓపెనింగు | 33.70 |
| నేటి క్లోజింగు | 33.96 |

1947 సర్వజిత్‌నామ సంవత్సర
అధికశ్రావణ బహుళ పాడ్యమి
శనివారం ఆగస్టు 2-వ తేదీ
పాడ్యమి పూర్తిగా
శ్రవణం నక్షత్రం రాత్రి 8-35 గంటలవరకు
వర్జ్యం: రాత్రి 1-50 నుంచి 3-35 గంటలవరకు

## బొంబాయిలో ఆంధ్ర సహకార పరపతి సంఘం

దాదర్, జులై 28—

బొంబాయి ఆంధ్ర సహకార పరపతిసంఘం 15 వ వార్షికోత్సవం జులై 27 వ తేదీని శ్రీ వి. రామలింగస్వామిగారి అధ్యక్షతను జరిగింది. నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది.

## ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ

కడపజిల్లా మైదుకూరులో

జరపడానికి సన్నాహాలు

పదమటిలంక, జులై 28—

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంగారు కిందివిధంగా ప్రకటన చేస్తున్నారు:

"ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ ఆగస్టు 23, 24, 25 తేదీలలో కడపజిల్లా మైదుకూరుకు సమీపంలో వున్న ఆనందాశ్రమంలో జరపడానికి నిర్ణయింపబడింది. రాయలసీమలో జరుగనున్న ఈ మహాసభకు విశాలాంధ్రంలోని అన్నిప్రాంతాలనుంచి గ్రంథాలయ సేవకులు, ఉద్యమాభిమానులు విరివిగావచ్చి యీ కార్యక్రమం జయప్రదంగా జరిపించాలని కోరుతున్నాను.

"గ్రంథాలయాలకు, వయోజన, విద్యాప్రచారానికి సంబంధించిన వ్యాసాలు వ్రాసి పంపదలచుకున్నవారు, "ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘకార్యదర్శి, ఆనందాశ్రమం, మైదుకూరుపోస్టు, కడపజిల్లా" అని వ్రాసి ఆగస్టు 20 వ తేదీ లోపుగా చేరేటట్లు పంపించాలి. ఇవి మహాసభలో చదువబడుతవి ముఖ్యమైనవి మహాసభ సంచికలో ప్రకటించబడుతవి.

"ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ సభ్యులుగ చేరిన వ్యక్తులు, సంస్థలు మహాసభకు ప్రతినిధులుగ రావచ్చును. సంఘసభ్యులుగా చేరిన గ్రంథాలయాలు ఒక్కొక్కటి ఇద్దరేసి ప్రతినిధులను మహాసభకు పంపడానికి అవకాశమున్నది. ప్రతినిధి రుసుము సంఘసభ్యులకు రు 2/-; ఇతరులకు రు 3/-లు. ప్రతినిధులందరికీ మహాసభ సంచిక ఉచితం."

## డాక్టర్ సుబ్బరాయన్

మద్రాసు, జులై 30—

మద్రాసు ప్రభుత్వం హోంశాఖామంత్రి డాక్టర్ సుబ్బరాయన్‌గారు నేటిరాత్రి మద్రాసునుంచి సేలంకు బయలుదేరివెళ్లారు. ధర్మపురం నియోజకవర్గంనుంచి మద్రాసు అసెంబ్లీసభ్యుడుగా సుబ్బరాయన్‌గారు ఎన్నుకోబడవలసి వున్నది గనక ఎన్నికల సంచార కార్యక్రమంలో పాల్గొనడానికిగాను వెళ్లారని తెలుస్తున్నది. సుబ్బరాయన్‌గారు ఆగస్టు 4 వ తేదీన తన నామినేషన్ దాఖలుచేస్తారని తెలుస్తున్నది.

సుబ్బరాయన్ శాసన సభ సభ్యుడు కాకపోయినప్పటికీ ఇండియా ప్రభుత్వ చట్టప్రకారం మంత్రిగాను, శాసనసభ నాయకుడుగానూ నియమింపబడ్డారు. అయితే ఈ నియామకం జరిగిన ఆరు నెలలలోగా అసెంబ్లీ సభ్యుడుగా ఎన్నిక కావలసిఉన్నది. ఇందుకోసమే ధర్మపురం నియోజకవర్గంలోనుంచి ఎన్నుకోనబడిన అసెంబ్లీ సభ్యుడు రాజీనామా చేశాడు. ఆ నియోజక వర్గానికి జరుగు బై-ఎలక్షనులో సుబ్బరాయన్‌గారు పోటీచేస్తారు.

హోసూరు తాలూకా కాంగ్రెస్ ప్రచారకుల అత్యవసర సర్వసభ్య సమావేశం హోసూరులో శ్రీ [illegible] సత్రంలో ఆగస్టు 3 వ తేదీని మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుంది.

* * *

బెజవాడ తాలూకా యువజనసంఘ కార్యవర్గ సమావేశం ఆగస్టు 3 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు కంకిపాడులో సంఘ కార్యాలయంలో జరుగుతుంది.


శాంతి...సంపూర్ణ ఉపశాంతి!



గ్రైపిజ్
పిల్లలజీర్ణకోశ వ్యాధులకు
స్మిత్ స్టేనిస్ట్రీట్ అండ్ కంపెనీ లిమిటెడ్ కలకత్తా, బొంబాయి, మద్రాసు
SSK 147 T

ఆంధ్రా రహాట్
60 అడుగుల లోతువరకు బావులలోనుంచి నీరు తోడును



బలిష్ఠమైన పనిముట్లు
హెచ్చు మన్నిక
చక్కని పనితనము
ఖర్చులేని నడక
సరసమైన ధర

నారింజ, పసుపు, పొగాకు తోటలకు యెంతలోతు బావులనుంచి అయినను నీరు తోడవచ్చును. రెండెడ్లుగాని, రెండు దున్నపోతులతో నైనను మూడుమోటల నీరు కడుసులభముగా తోడవచ్చును. సామానులు యావత్తు బలిష్ఠమైన స్టీలు యాంగ్లెర్సుతోను, షాఫ్టింగులతోను తయారు అయినవి.
వివరములకు వ్రాయుడు:
డైమండ్ మెషినరీ మాన్యుఫ్యాక్చరింగ్ వర్క్సు
పట్టాదారులు:
ఆంధ్రా యిండస్ట్రియల్ సిండికేట్
ఇంజనీర్సు - - - బెజవాడ

బిటా కేఫిన్
(తలనొప్పి బిళ్లలు)
తలనొప్పి, పంటినొప్పి, కాళ్లనొప్పి, నిద్రలేకుండుట, కీళ్లనొప్పులు, మలేరియా, స్త్రీల బహిష్టు నొప్పులు, అలసట, వగైరా అన్నిటికి గ్యారంటీగా పనిచేయును వాడుకొను విధము పొట్లములో నుండును.
పొట్లం 3 బిళ్లలు 1 అణా




బిటాలాక్స్
(చాక్‌లెట్ బేది బిళ్లలు)
సుఖవిరేచనము కలిగించి మలబద్ధమును పోగొట్టి మంచి జీర్ణశక్తి నిచ్చును.
పొట్లం 2 బిళ్లలు 1 అణా
అన్ని మందుల షాపుల్లోను లభ్యమగును.
Stockists Messrs. DADHA & Co. P. T. Madras
తయారుచేయువారు:
BOMBAY TABLET MFG., CO.,
P.O. Box 2092, BOMBAY-2.

శ్యామలా స్టార్ వజ్రములు
రిజిస్టర్డ్ నం. 97986



నాగరికములకు అసలైన వజ్రములవలె ప్రకాశించును
వి. పి. పి. ఆర్డర్లు వెంటనే గమనించబడును
ఉత్పత్తిదారులు:
శ్యామలా కెమికల్ డైమండ్ వర్క్సు
ప్రొప్రయిటర్. డి. ఆర్. రంగయ్యార్
నం. 1, పెద్ద సౌరాష్ట్ర వీధి - - తిరుచ్చినాపల్లి

SUNSHINE Glaxo
సన్‌షైన్ గ్లాక్సో
పిల్లలకు పుష్టి నొసగుతుంది
ఇండియాలో డిస్ట్రిబ్యూటర్లు.
హెచ్. జె. ఫాస్టర్ అండ్ కో., లిమిటెడ్
బొంబాయి - కలకత్తా - మద్రాసు - లాహోరు
శిశుపోషణ విషయమై అమూల్యమైన సలహాలిచ్చే పుస్తకం 4 అణాల తపాలా బిళ్ళలు పంపితే లభిస్తుంది. ఈ క్రింది విలాసానికి మీ పేరును, విలాసాన్ని స్పష్టంగా ఇంగ్లీషులో విడివిడి అక్షరాలతో వ్రాసిపంపండి. హెచ్. జె. ఫాస్టర్ అండ్ కో., లిమిటెడ్. పి. ఓ. నెం. 202, బొంబాయి నెం. 1

ముక్కుపొగాకు
కొరికను, వాసన, గుణము
యేజెంట్లు కావలెను.
వీటిలోకూడిన పొగాకును ఉపయోగించండి
P. R. నటరాజ కవుండర్, గోబిశెట్టి పాళయం.


Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express", Press, 400, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. ఆదివారం THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 4475.

సంపుటి 9 సంచిక 31
8 పేజీలు వెల :: రెండణాలు
మద్రాసు ఆదివారం
3-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

806344

### లాల్ ఖిల్లా: నవభారత సైనిక కార్యాలయస్థానం

న్యూఢిల్లీ, ఆగస్టు 1—
నవభారత సైనిక కార్యాలయాన్ని చరిత్రప్రసిద్ధి గాంచిన లాల్‌ఖిల్లాలో ఏర్పాటు చేయడానికి నిర్ణయించబడింది. ఇండియా సర్వసేనానిగా నియమించబడిన జనరల్ సర్ రాబ్ లాక్ హార్ట్‌కు, ఆయన పరివారానికి స్వాగత మివ్వడానికి తగు ఏర్పాట్లు ఇక్కడనే జరుగుతున్నాయి.

### శ్రీ జైరాందాస్ దౌలత్‌రామ్

పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తుకు రాజీనామా

కరాచీ, ఆగస్టు 1—
పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తుకు సింధ్ మైనారిటీల ప్రతినిధిగా ఎన్నుకోబడిన శ్రీ జైరామ్ దాస్ దౌలత్‌రామ్ తన సభ్యత్వానికి రాజీనామా యిచ్చారని తెలుస్తున్నది. ఆయన బీహార్ గవర్నర్‌గా నియమించబడినున్నారు.

# జావా యుద్ధం: తక్షణ విరమణకై భద్రతాసంఘం ఆదేశం

## వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకొనవలసిందని ఉభయపక్షాలకు సలహా

## మధ్యవర్తిత్వం నెరపడానికి అమెరికా సమ్మతి

### ఇండొనీషియన్ సమస్యను ఇక ఎజెండానుంచి ఎత్తివేయదగునని బ్రిటిష్ ప్రతినిధి సూచించగా సోవియెట్ రష్యా ప్రాతికూల్యం

లేక్ సక్సెస్, ఆగస్టు 2—
యుద్ధం తక్షణమే విరమించవలసినదిగా నెదర్‌లాండ్స్, ఇండొనీసియాలను భద్రతాసంఘం ఆదేశించింది.

మధ్యవర్తిత్వం ద్వారాగాని, తదితర శాంతియుత విధానాలద్వారా గాని తమ వివాదాన్ని ఉభయపక్షాలు పరిష్కరించుకొని, ఆ పైనాన్ని తమకు తెలియజేయవలసినదిగా కూడా భద్రతాసంఘం నిర్ణయించింది.

భద్రతాసంఘ నిర్ణయానికి అనుకూలంగా ఎనిమిది రాజ్యాలు వోటు వేసినవి. బ్రిటన్, ఫ్రాన్స్, బెల్జియంలు మాత్రం వోటు వెయ్యలేదు.

అమెరికా మధ్యవర్తిత్వానికి డచ్చి ప్రభుత్వం అంగీకరించిందని డచ్చి ప్రతినిధి ప్రకటించగా తాను ముందు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆస్ట్రేలియన్ ప్రతినిధి ఉపసంహరించుకొన్నాడు.

ఇండొనీసియనులతో వచ్చిన తగాయిదాలో అమెరికా మధ్యవర్తిత్వ ప్రతిపాదనకు నెదర్లెండ్స్ ప్రభుత్వం సమ్మతించిందని డచ్చి ప్రతినిధి భద్రతా సంఘ సభలో ప్రకటించడంతో జావాలో వెన్వెంటనే యుద్ధం నిలిపివేయమని కోరుతూ తాను ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆస్ట్రేలియా నేడు ఉపసంహరించుకొంది.

[అయితే అమెరికన్ విదేశాంగ శాఖ నేటి సాయంకాలం ఒక ప్రకటన చేస్తూ, భద్రతా సంఘంలో అమెరికన్ ప్రతినిధి చెప్పినట్లు స్వయంగా మధ్యవర్తిత్వం చేస్తానని అమెరికా అనలేదనీ, ఉభయ పక్షాలమధ్య రాయబారాలు పునరారంభం కాగలవనే ఉద్దేశంతోనే, మధ్యవర్తిగా వ్యవహరించడానికి తాను సిద్ధంగా వున్నట్లు అమెరికా, నెదర్లెండ్స్‌కు సూచించిందనీ పేర్కొన్నది. ఇదేవిధమైన ప్రతిపాదనను దేనినీ యునైటెడ్ స్టేట్స్ ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు ఇంతవరకు చెయ్యలేదట.]

డచ్చి ఇండొనీసియనులు యుద్ధం నిలిపి, తమ వివాదంలో మిత్రరాజ్యసమితి మధ్యవర్తిత్వానికి అవకాశ మివ్వాలన్న ఆస్ట్రేలియా తీర్మానాన్ని గురించి యోచించడంకోసం భద్రతాసంఘం నేడు సమావేశమైన కొన్ని నిమిషాలకే డచ్చిప్రతినిధి డాక్టర్ ఫాన్ క్లెఫెన్స్ అమెరికా మధ్యవర్తిత్వానికి నెదర్లెండ్స్ ప్రభుత్వం సంతోషంతో సమ్మతించిందని చెబుతూ, ఇలా అన్నాడు:

"అమెరికా ప్రయోజనకరంగా మధ్యవర్తిత్వం చెయ్యదగు విధానంపై సంప్రతింపులకు నెదర్లెండ్స్ ప్రభుత్వం సిద్ధంగా వున్నది."

ప్రస్తుతానికి ఇండొనీసియన్ సమస్యపై చర్చను నిలిపివేసి, అమెరికా మధ్యవర్తిత్వానికి అవకాశ మిమ్మని బ్రిటన్ సూచించగా సోవియెట్ ప్రతినిధి ఆంద్రీ గ్రోమికో వ్యతిరేకిస్తూ "అలా చేయడం మిత్రరాజ్యసమితిని అలక్ష్యం చేసినట్లే కాగల" దన్నాడు.

ఇండొనీసియాలో నెదర్లెండ్స్ ప్రభుత్వం దురాక్రమణకు పూనుకొన్నదని నిందిస్తూ, ముష్యూర్ గ్రోమికో ఈ విధంగా అన్నాడు:

"ఇండొనీసియాలో స్థానిక సంఘర్షణలు మాత్రమే జరుగుతున్నవనీ, అవి శాంతికి ప్రమాదకరంకావనీ డాక్టర్ ఫాన్ క్లెఫెన్స్ అంటున్నాడు. దీనికి మేము సమ్మతించం. పెద్దయుద్ధాలు స్వల్ప సంఘర్షణలనుంచే ప్రారంభమౌతాయి."

"ప్రస్తుత యుద్ధచర్యలు ప్రారంభంకావడానికి పూర్వం డచ్చి-ఇండొనీసియన్ సైన్యాలు ఏ స్థానాలలోవున్నవో వాటికి మరలిపోవడం అభిలషణీయమని భద్రతాసంఘం భావిస్తున్నదో" అని ఆస్ట్రేలియా తీర్మానానికి ఒక సవరణను గ్రోమికో ప్రతిపాదించాడు."

ఆ తర్వాత సమావేశం రాత్రికి వాయిదా పడింది. రాత్రి సమావేశం ప్రారంభం కాగానే అమెరికా ప్రతిపాదనకు అనుకూలంగా తన తీర్మానాన్ని ఉపసంహరించుకొంటున్నానని ఆస్ట్రేలియన్ ప్రతినిధి ప్రకటించాడు.

### చర్చ

ఆస్ట్రేలియా ప్రతిపాదించిన తీర్మానంపై నేడు ఒక నిర్ణయానికి రావలసిందిగా అధ్యక్షుడు డాక్టర్ ఆస్కార్ లాంగ్ (పోలెండ్) నిన్నరాత్రి సభలో కోరాడు.

అయితే నేడు సమావేశం ప్రారంభం కాగానే బెల్జియం ప్రతినిధి ముష్యూర్ ఫెర్డినాండ్ ఫాన్ లాంగెన్ హోవ్ తమకు లభించిన స్వల్ప భోగట్టాను ఆధారంచేసుకొని తొందరపడి ఎట్టి నిర్ణయం చెయ్యరాదని సభ్యులను హెచ్చరించాడు.

యుద్ధం విరమించమని భద్రతాసంఘం ఇప్పుడాదేశించినట్లయితే అది మొత్తం సమస్యకే భంగం కలుగుతుందనీ, చర్చ జరగకుండా ఆదేశించరాదని అన్నాడు. డచ్చిప్రతినిధి అన్నట్లు ఇది అంతరంగిక సమస్యే అయినందున భద్రతాసంఘం జోక్యం కలిగించుకొనడం అనుచితమన్నాడు.

ఈ ఘట్టంలోనే ఉన్నట్లుండి డచ్చి ప్రతినిధి ఫాన్ క్లెఫెన్స్ లేచి అమెరికా మధ్యవర్తిత్వ ప్రతిపాదనను నెదర్లెండ్స్ ప్రభుత్వం అంగీకరించిందన్నాడు. ఈ సందర్భంలో ప్రయోజనకరంగా మధ్యవర్తిత్వం కొనసాగు విధానంపై సంప్రతింపులకు డచ్చి ప్రభుత్వం సిద్ధంగా వుందన్నాడు.

### బ్రిటన్ సూచన

ప్రస్తుతానికి భద్రతాసంఘం ఇండొనీసియా సమస్యను అలా నిలిపివేసి అమెరికా మధ్యవర్తిత్వానికి అవకాశ మివ్వవలసిందని బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ వేలెంటైన్ లాఫర్డ్ అన్నాడు.

ఇతడు ఇంకా ఈవిధంగా అన్నాడు:

"రెండు స్వతంత్రరాజ్యాలమధ్య జరుగుతున్న యుద్ధ మిదియని మనకు నచ్చజెప్పగల వాదోపవాదాలను వేటినీ మనం వినలేదు. రాజకీయంగా గాని, ఆర్థికంగా గాని అంతర్జాతీయ వివాదానికి దారితీయదగు పరిస్థితి ఇండొనీసియాలో ఏర్పడి వున్నట్లు తెలుస్తున్నది. ఈ పరిస్థితి ఆసియాకు నష్టదాయకమని అంగీకరించక తప్పదు.

"అమెరికా మధ్యవర్తిత్వానికి డచ్చివారు అంగీకరించారు కనుక ఆస్ట్రేలియా ప్రతిపాదించిన విధానాల ననుసరించి వర్తించక, అమెరికా మధ్యవర్తిత్వం విషయాన్ని గురించి సంఘం ఈ సమస్యను పరిణామం పూర్తిగా తేలేవరకు అలా వుంచడం యుక్తం."

అమెరికన్ ప్రతినిధి మిస్టర్ హెర్షల్ జాన్సన్ ప్రసంగిస్తూ ఆస్ట్రేలియా ప్రతిపాదించిన తీర్మానం రెండు గట్టి చిక్కులను తెచ్చిపెడుతున్నదని అన్నాడు. ఇండొనీసియా నిజంగా స్వతంత్ర రాజ్యమౌనా కాదా అన్న ప్రశ్న వచ్చింది అని, భద్రతా సంఘానికి ఈ ఫిర్యాదును విచారించే అర్హత కలదా లేదా అన్నది తెలుపవలెనని అన్నాడు.

ఈ రెండు చిక్కులను విశదీకరించగలవిధంగా

(మిగతా 3 వ పేజీలో)

### కాశ్మీర్‌కు జిల్జిట్ అప్పగింత

న్యూఢిల్లీ, ఆగస్టు 1—
ఆగస్టు ఒకటవ తేదీనుంచి జిల్జిట్ లీజ్ డివిజన్ కాశ్మీర్ మహారాజుకు స్వాధీనం చేయబడగలదని నేడు వెలువడిన అసాధారణ గెజెట్‌లో పొలిటికల్ డిపార్టుమెంటు వివరించింది.

### ఇండియా గవర్నర్లకు భత్యాల పెంపకం

కామన్సు ఆమోదం

లండన్, ఆగస్టు 1—
ధనవ్యయాభివృద్ధినిబట్టి, ఇండియాలోని గవర్నర్ల భత్యాలను పెంచడానికి అవకాశ మివ్వ దలచిన ప్రభుత్వం ఉత్తరువును నేడు కామన్సు ఆమోదించింది.

ఇదేవిధంగా బర్మా గవర్నర్, బర్మా హైకోర్టు జడ్జీల భత్యాలను పెంచడానికికూడా ఇదే విధంగా బిల్లును ఆమోదించింది.

### సయాం, ఇండియాల మధ్య రాయబారులు

న్యూఢిల్లీ, ఆగస్టు 1—
ఇండియా, సయాములమధ్య రాయబారులని మార్చుకొవడానికి ఇండియా, సయాం ప్రభుత్వాలు సమ్మతించినవని నేడు అధికారపూర్వ ప్రకటించబడింది.

ఈ రెండు దేశాలమధ్య గల సంబంధ బాంధవ్యాలు వృద్ధిపొందగలవని ఈ రెండు ప్రభుత్వాలు విశ్వసిస్తున్నట్లు కూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

### ముస్లింలీగ్ పతాకం మార్పు

కరాచీ, ఆగస్టు 1—
ముస్లింలీగ్ పతాకంలో కొన్ని మార్పులను చెయ్యడానికి ముస్లింలీగ్ హైకమాండ్ నిర్ణయించిందని లీగ్‌వర్గాలద్వారా తెలుస్తున్నది. ఈ పతాకం తెలుపుభాగంలో పాకిస్థాన్‌లోని మైనారిటీ ప్రాతినిధ్యం వహించగల విధంగా తెల్లగీతలు అరుగగలవట.

అతి ముఖ్యమైన వార్త

## కొత్త జాతీయ పతాకాలు

(మైసూరు సిల్క్‌పై ముద్రించినవి)



1947 ఆగస్టు 15 వ తేదీని నూతన జాతీయ పతాకాన్ని ధరించడం ఎగరవేయడం మీరు గర్వింపదగిన విషయం. అదేరీతిగా ఈ నూతన జాతీయ పతాకాలను కొత్త చిహ్నంతోసహా చేనేత పట్టుబట్టలపై ముద్రించి, మేము ఉత్పత్తిచేసిన ఖరీదుకే భారతదేశం అంతటికీ అందజేసే భాగ్యం కలిగినందుకు మేము గర్విస్తున్నాము.

| చిన్న సైజులు | | ఒకటికి వెల | పెద్ద సైజులు | | ఒకటికి ధర |
|---|---|---|---|---|---|
| 2½"×1½" | A | రు. 0-1-0 | 27"×18" | E | రు. 3-8-0 |
| 6"×4" | B | రు. 0-4-0 | 3'×2' | F | రు. 10-0-0 |
| 9"×6" | C | రు. 0-12-0 | 6'×4' | G | రు. 25-0-0 |
| 18"×12" | D | రు. 1-8-0 | 9'×6' | H | రు. 50-0-0 |

చిన్న సైజులలో రు. 20/- కి మించిన అన్ని ఆర్డర్లవిషయంలో తపాలాఖర్చు ఉచితం. పెద్ద సైజులలో కొత్త చిహ్నం ఎంబ్రాయిడరీ పనిద్వారా చిత్రించబడుతుంది. త్వరగా సరకు చేరడానిమిత్తం ఇండియాలో విమాన సర్వీసుద్వారా సరకు పంపుతాము.

కాలవిలంబన చేయకుండా నిశ్చయంగా, సరకు చేరాలంటే, ఆర్డర్ పూర్తి విలువను మనియార్డరు ద్వారా గాని, మరొకరీతిగా గాని అంపజేయాలి.

విలువను ముందుగా చెల్లించిన ఆర్డర్లవిషయంలో ముందుగా సరకు పంపుతాము. చేసిన వరుసక్రమానే ఆర్డర్లన్నీ పంపబడుతాయి.

ఈశ్వర హాల్

ప్రొప్రయిటర్స్: టి. గంగాధరస్వామి
లింగశెట్టిపేట, బెంగుళూరు సిటీ
టెలిగ్రాములు: ESTHALL



స్వతంత్ర భారత జాతీయ పతాక. అశోకచక్ర రూపం దీనిలో ప్రత్యేకంగా గమనించవలసిన విషయం.

## ఇండియానుంచి బ్రిటిష్ సేనల ఉపసంహారణ

### ఆగస్టు 17 వ తేదీని ప్రారంభం కాగలదా?

న్యూఢిల్లీ, ఆగస్టు 1—
"బ్రిటిష్ సైనికుల వుపసంహారణ అనతికాలంలోనే ప్రారంభం కానున్నది. మొదటిజట్టు, ఆగస్టు 17 వ తేదీన బొంబాయినుంచి బయలుదేరుతుంది" అని అధికార పూర్వకంగా ప్రకటించ బడింది.

ఇండియా, పాకిస్థాన్‌ల నుంచి బ్రిటిష్ సైనికుల వుపసంహారణ త్వరలోనే ప్రారంభమౌతుందనీ, బ్రిటిష్ సైనికుల మొదటిజట్టు, లాంఛన ప్రాయమైన సైనిక విన్యాసం జరిపి, ఆగస్టు 17 వ తేదీన బొంబాయి నుంచి బయలుదేరుతుందని అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

ఇండియా, పాకిస్థాన్‌లలోని బ్రిటిష్ సైనిక దళాలు యికముందు సైనిక కార్యక్రమాలను నిర్వర్తించబోవు. శాంతి, భద్రతల రక్షణకుకూడా అవి బాధ్యత వహించవు ఇండియన్ యూనియన్, పాకిస్థాన్ ప్రభుత్వాలే ఈ విషయాలలో తగు జాగ్రత్త వహించవలసి వుంటుంది.

ప్రస్తుతం ఇండియన్ డొమినియన్‌లోను, పాకిస్థాన్‌లోను వున్న బ్రిటిష్ సేనకు చెందిన యూనిట్‌లు, వుపసంహరణ కార్యక్రమం పూర్తి అయ్యేవరకు, మేజర్-జనరల్ ఎల్. జి. విజ్లర్ యాజమాన్యంక్రిందవుంటవి 1947 వ సంవత్సరం ఆగస్టు 15 వ తేదీనుంచి, ఇండియా పాకిస్థాన్‌లలోని బ్రిటిష్‌సైనికులకు ఈయన జనరల్ ఆఫీసర్ కమాండింగ్‌గా పనిచేస్తాడు.

### కేవలం ఊహకల్పితమని లండన్‌లో యుద్ధ కార్యాలయ ప్రతినిధి ప్రకటన

లండన్, ఆగస్టు 1—
ఇండియా, పాకిస్థాన్‌లనుంచి త్వరలోనే బ్రిటిష్ సైనికులవుపసంహరణ ప్రారంభమవుతుందనీ, వీరిలో మొదటి జట్టు ఆగస్టు 17 వ తేదీన బొంబాయినుంచి బయలుదేరుతుందనీ న్యూఢిల్లీ రేడియో ప్రకటించినవార్తనుగురించి యుద్ధకార్యాలయ ప్రతినిధి ఒకడు నేటిరాత్రి వ్యాఖ్యానిస్తూ, బ్రిటిష్‌సైనికుల వుపసంహరణకు తేదీనిర్ణయం చేయడం కేవలం వూహాకల్పితమని చెప్పాడు.

"సైనికుల వుపసంహరణకై మేము తేదీ నిర్ణయించలేదు. నాకు తెలిసినంతవరకు అసలు ఆవిషయంలో నిర్ణయమే జరగలేదు. ఇదంతా వూహాకల్పితమని తోస్తున్నది" అనికూడా ఆయన చెప్పాడు.

## భారత విమానంపై దౌష్ట్యం

### డకోటాను కూల్చివేసిన డచ్‌వారి అక్రమచర్య పట్ల ఇండియా ప్రభుత్వంవారి ఆక్షేపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 1—
ఇండొనీసియాలు భారతీయ విమానాన్ని డచ్చి విమానాలు కూల్చివేసిన సందర్భంలో భారత ప్రభుత్వం ఇక్కడి డచ్చి రాయబారికి నేడు ఒక తీవ్రమైన ఆక్షేపణను అందజేసింది. విమానం పోయినందుకు నష్టపరిహారంతో పాటు మరణించినవారి కుటుంబాలకు, గాయపడినవారికి పరిహారం యివ్వవలసిందన్న ప్రతిపాదనను కూడా భారతప్రభుత్వం సమర్పించిందని నేడు వెలువడిన ఒక ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

### విమాన రక్షణకు బాధ్యత డచ్ వారిదే

మలయా ప్రభుత్వ వివరణ

సింగపూర్, ఆగస్టు 1—
మలయా ప్రభుత్వపు పౌరవిమానయానశాఖ వారు నేడు అధికార పూర్వకంగా ఒక ప్రకటన చేస్తూ సింగపూర్, జోగ్జకార్తాలమధ్య వార్తా సౌకర్యాలు లేనందున బటేవియాలోని డచ్ వారి కంట్రోల్ అధికారికి ముందుగను భారతీయ విమానం ప్రయాణాన్ని గురించి తెలియచేయబడిందనీ, కాగా వారిదే బాధ్యత అవుతున్నదనీ అన్నది.

### అమెరికాలో భారతపతాకం

ఇండియారాయబారి కార్యాలయంపై ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు

వాషింగ్టన్, ఆగస్టు 2—
ఆగస్టు 15 వ తేదీన వాషింగ్టన్‌లోని భారత రాయబారి కార్యాలయంపై నవభారత జాతీయ పతాక ప్రతిష్ఠాపన సందర్భంలో ఇండియా రాయబారి మిస్టర్ అసఫాలీ ఉపన్యాసం; ప్రెసిడెంట్ ట్రూమన్ సందేశం బ్రాడ్‌కాస్టు చేయడానికి ఏర్పాట్లు చేయబడినవి.

ఈ సందర్భంలో జరుగనున్న ఉత్సవానికి అమెరికా విదేశాంగమంత్రి మిస్టర్ జార్జి మార్షల్ హాజరు కాలేకున్నాడు. ఆయనకు బదులుగా, ఉపవిదేశాంగమంత్రి హాజరవుతారు. అనేకమంది అధికారులకు ఆహ్వానాలు పంపబడినవి.

మిస్టర్ అసఫాలీ ఉపన్యాసం ముందుగా రికార్డు చేయబడి, ఇండియా స్వాతంత్ర్యదినోత్సవంలో వివిధ భారతీయ సంఘాలు జరపగల సభలలో కూడా ఈ ఉపన్యాసంరికార్డే చేయబడుతుంది.

## జావాదీవి ఉత్తరకోస్తాపై డచ్ యుద్ధనౌక కాల్పులు

### తూర్పు జావాకేంద్రం మలాంగ్ నగరం నలుగడల అతి భయంకర సమరం

బటేవియా, ఆగస్టు
ఒక డచ్చి యుద్ధనౌక జావా ఉత్తర కోస్తాలో రిపబ్లికనులకు మిగిలివున్న తుది రేవుపట్టణం రెంబాంగ్‌కు, మోండోలికోకు మధ్యగా నిన్న కాల్పులు సాగించిందని జోగ్జకార్తానుంచి నేడు వెలువడిన రిపబ్లికన్ ప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

తూర్పు జావాలోని మలాంగ్ నగరం (డచ్చిసేనలు నిన్న ప్రవేశించిన కేంద్రం) నలుగడల భీషణ సంగ్రామం రేగుతున్నదనికూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

డచ్ విమానాలు సుమత్రాలోని సింపానోటిగన్ విమానాశ్రయంపై క్రిందుగా ఎగురుతూ కాల్పులు సాగించినవని ఇండొనీసియన్ రిపబ్లిక్ న్యూస్ ఏజన్సీ అంటారా ప్రకటించింది.

జావా దక్షిణకోస్తా రేవుపట్టణం తిజిలట్‌జాప్‌పై డచ్ బలాల విజృంభణను పేర్కొంటూ ఒక టాంకు, 16 మోటారుశకటాలు, మూడు మోటార్ సైకిల్స్‌తో బన్యుమాస్‌లో ప్రవేశించిన డచ్చి సైనికులను ఇండొనీసియనులు తరిమివేశారని, ఆ యిదు టాంకులు మాత్రం పర్వాకార్తో పై కాల్పులు సాగిస్తున్నవని నేటి రిపబ్లికన్ సైనిక ప్రధానకార్యాలయం ప్రకటన తెలుపుతున్నది.

మరొక డచ్ సైనికదళం జావా దక్షిణకోస్తాలోని క్రోజాకు దగ్గరగా వచ్చిందనీ, రిపబ్లికనులు ఆ బలాన్ని కూడా వెనుకకు నెట్టివేశారనీ ఈ ప్రకటన తెలుపుతున్నది.

### డచ్చి ప్రకటన

తిజిలట్‌జాప్ హార్బరులోని పెట్రోల్ టాంకులను, ప్రేల్చివేసి, చెరకు, పుగాకు, కోకో తోటలను రిపబ్లికనులు డచ్చివారికి వశపడకుండా ధ్వంసం చేశారని డచ్చి సైనిక ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

సుమత్రాలోని మెడాన్‌పై డచ్చి సైన్యాలు పురోగమిస్తున్న సమయంలో 2,000 మంది చైనీస్ పౌరులు సుమత్రా ఈశాన్యకోస్తా పట్టణాలనుంచి ఖాళీచేయించబడ్డారని నేడు వెలువడిన మరొక డచ్చి ప్రకటన తెలుపుతున్నది.

సుమత్రాలోని రబ్బరు తోటలను కొన్నిటిని ఇండొనీసియనులు తమ ఖాదిగ్గ విధానాన్ని అనుసరించి ధ్వంసం చేస్తున్నప్పటికీ, జాపనీస్ ఆక్రమణకాలంలో జరిగిన దానికంటె ఎక్కువ విధ్వంసన జరగలేదనికూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

మధ్యజావాలోని ప్రజలకు ధనం, వస్తుసామగ్రి అప్పు ఇవ్వవలసినదిగా కోరుతూ రిపబ్లికన్ ప్రభుత్వం ఒక విజ్ఞప్తి చేసిందని అంటారా నేడు ప్రకటించింది.

రిపబ్లిక్ కొత్తగా 135 రూపాయలు (సుమారు 11 షిలింగులు) నోట్లను చెలామణీలో పెట్టిందట.

### మాస్కో పత్రిక ప్రకటన

మాస్కో, ఆగస్టు 1—
ఏడుకోట్లమంది ఇండొనీసియనులపై హాలెండ్ దీర్ఘకాలిక యుద్ధాన్ని కొనసాగించడం అసంభవమని "రెడ్ స్టార్" పత్రికను ఉదహరిస్తూ మాస్కో రేడియో నేడు ప్రకటించింది.

### భద్రతాసంఘ సభ నిర్ణయం

నేటి మధ్యాహ్నం వరకు అమలు జరగలేదట

యుద్ధం యథాప్రకారం సాగుతూనే వుండట

బటేవియా, ఆగస్టు 2—
యుద్ధం విరమించవలసినదిగా భద్రతాసంఘం నిన్నరాత్రి చేసిన తీర్మానానికి అనుగుణంగా నేటి మధ్యాహ్నం(స్థానికకాలమానం)వరకు ఎట్టి చర్య తీసుకొనబడలేదని, జావా సుమత్రాలలో ఇంకా పోరాటం జరుగుతున్నదని తెలుస్తున్నది.

డచ్చి సైన్యాలు తిజిలిట్ జాపరోడ్డుమీది పర్వోకార్తోను ఆక్రమించుకొన్నవని నేటి డచ్చి ప్రకటన తెలుపుతున్నది.

### బ్రిటన్‌పై ఈజిప్ట్ ఫిర్యాదు

ఆగస్టు 5 వ తేదీని భద్రతాసంఘంలో విచారణ ప్రారంభం

లేక్ సక్సెస్: ఆగస్టు 1—
బ్రిటన్‌కు వ్యతిరేకంగా ఈజిప్టు చేసిన ఫిర్యాదుపై విచారణ మొదట అనుకొన్నట్లుగా ఆగస్టు 5 వ తేదీనే ప్రారంభ మౌతుందని మిత్రరాజ్యసమితి భద్రతాసంఘం సిరియా ప్రతినిధి ఫరీస్ ఎల్. ఖౌరీ నేడు ప్రకటించాడు. ఇతడే భద్రతా సంఘ సమావేశానికి నేడు అధ్యక్షత వహిస్తాడు.

అయితే, భద్రతాసంఘం ఇండొనీసియా సమస్యకు గాని, గ్రీస్ సమస్యకుగాని అధికతర ప్రాముఖ్యం యివ్వదలచాలని నిశ్చయించే పక్షంలో ఈ విచారణతేదీ మార్పుబడవచ్చు. కాని, భద్రతా సంఘం ఇతరసమస్యలను దూరంగా వుంచి ఏదో ఒక్క సమస్యనే పూర్తిఅయ్యేవరకు విచారణజరుపుతూ కూర్చోడానికి వీలులేదు గనుక అది తక్కిన సమస్యలను అవి ఆగస్టు 5 న ఈ ఈజిప్టు ఫిర్యాదుపై విచారణ ప్రారంభిస్తుందని ఎల్. ఖౌరీ వివరించాడు.




ఆధునికులు కార్యభార నిమగ్నులై వుంటారు. వారికి నమ్మకమైన సరకులే కావాలి. సరకులను ఎంచుకోవడంతో వారు కాలాన్నివ్యర్థపరచలేరు. అందుచే వారు నమ్మకమైన సరకులను ఉపయోగిస్తుంటారు .....

జాబ్‌కో ఫౌంటింక్ వ్రాతకు శ్రేష్ఠమైన మీడియం

జయభారతమ్ కంపెనీ, మద్రాసు, బెంగుళూరు, ఎర్నాకుళం

## మద్రాసు చిత్రాలు

మీ రెఫ్లెక్టరైనా లైట్‌హౌస్ చూశారా? చూడాలంటే "పుస్తకశాల, కచ్చేరీ రోడ్డు, మద్రాసు 4" అని వ్రాయండి. వెల రు. 1. హైకోర్టు, జెమినీ, మ్యూజియం ఎన్నైరా ఎన్నో ఫొటోలతో నిండివుంది. ఈపుస్తకం చూస్తే, మద్రాసు చూచినట్లే వుంటుంది. అంతా వందలు ఖర్చుపెట్టి మద్రాసులో చూచే చిత్రాలన్నీ మీరు ఒక రూపాయితోనే చూచి ఆనందించగలరు.

## ఉత్తమరకం

కలకత్తా చెరుకు గానుగలు
వప్పు రాట్నాలు
ఇతర వ్యవసాయపు పనిముట్లు
సకాలంలో సప్లయి చేస్తాం
ది సూర్య ఎంజినీరింగ్ వర్క్సు
బోడా కనకరాజు అండ్ సన్సు
తాపేశ్వరం, తూర్పు గోదావరి
రైల్వేస్టేషన్: ద్వారపూడి

## అమ్మకం

ఆయిల్ ఇంజన్ అమ్మకానికి: (1) 8 బి. హెచ్. పి. క్రైన్, పెటర్ ఇంజన్‌తో 4/4 పంపు సహా; (2) 6 బి. హెచ్. పి. ఫక్కాల్ ఆయిల్ ఇంజనుతో 3/3 పంప్ సెట్టుతోసహా: (3) 12½ బి. పి. హెచ్. ఫిల్డింగ్ తో 4/4 పంప్ సెట్టుతోసహా; (4) 16 బి. హెచ్. పి. ఫిల్డింగ్‌తో 6/5 పంప్ సెట్టుతోసహా. పైన తెలిపిన ఆయిల్ ఇంజన్లను స్వయంగా వచ్చి నడిపి చూచుకోవచ్చును. ఇంజన్లు కావలసినచో, స్వయంగా రావలెను. విలాసం:-ఎం. ఎన్. దేవరాజనాయుడు, పాండిరోడ్, విజపురం, సౌత్ ఆర్కాట్ జిల్లా

## వేలం నోటీసు

కాన్ని ఫోర్డ్ 3 టన్నర్స్ (కన్వెన్షనల్ టైప్) వాటర్ ట్యాంకర్స్, బ్రేక్‌డౌన్స్, వర్క్‌షాప్ లారీలు, బి. ఎస్. ఎ. మోటార్ సైకిల్స్. సర్ గోవిందరోడ్, త్యాగరాయనగర్‌లో వైహికల్స్ పార్కువద్ద ఆగష్టు 5 వ తేదీ మంగళవారంనాడు పగలు 10-30 గంటలకు వేలం వేయబడుతాయి.
—ముర్రేస్.

**అమ్మకమునకు - నివేశన స్థలములు**

కాకినాడ సూర్యారావుపేటలో గానుగడి ప్రక్కనున్న హవేలీ ప్లాటులో. వివరములకు: శ్రీ కోటగిరి వెంకయ్యగారు, చర్చి స్క్వేరు, జగన్నాధపురం, కాకినాడ.

అతిస్వల్పముగా వాడుకచేసిన అరు మార్షల్ రోటరీలు అన్ని సామానులతో అమ్మెదము.

బోడా కనకరాజు,
తాపేశ్వరం, తూర్పు గోదావరి


## సింధులో రాష్ట్రపతి పర్యటన
### వారం రోజులకు కార్యక్రమం నిర్ణయం

కరాచీ, ఆగస్టు 1—

సింధురాష్ట్ర పరిస్థితిని పరిశీలించడానికై శ్రీమతి సుచేతా కృపలానీ సమేతుడై, కాంగ్రెసు అధ్యక్షుడు కృపలానీ రేపు ఢిల్లీనుంచి ఇక్కడికి వస్తాడు.

కరాచీలో ఆచార్య కృపలానీకి నిమిషమైనా తీరికలేకుండా కార్యక్రమం నిర్ణయించబడింది. ఆదివారం సాయంత్రం సింధురాష్ట్ర కాంగ్రెసుసంఘం, సింధు అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ సభ్యుల సంయుక్త సమావేశంలో ఆచార్య కృపలానీ ఉపన్యసిస్తాడు.

ఆగస్టు 3 వ తేదీనుంచి రాష్ట్రంలో పర్యటన ప్రారంభించి, 10 వ తేదీకి తిరిగి కరాచీవచ్చి, మరునాడు కృపలానీ ఢిల్లీ వెళుతాడు.

బీహారుగవర్నరుగా నియమింపబడనున్న శ్రీ జయరామ్‌దాస్ దౌలత్‌రామ్ ఆగస్టు 8 వ తేదీకి కరాచీ వస్తాడు.

## గ్రామాధికారులు: స్థానికసంస్థల ఎన్నికలు

మద్రాసు, జులై 31—

జిల్లాబోర్డు, పంచాయితీబోర్డు, మునిసిపల్ కౌన్సిల్ మొదలైన స్థానికసంస్థలకు జరుగు ఎన్నికలలో సభ్యులుగాగాని, అధ్యక్ష, ఉపాధ్యక్షులుగాగాని పోటీచేయదలచుకొన్న గ్రామ మునసబులు పై సంస్థల సభ్యులుగా ఎన్నికకాబడినచో, వాటిసభ్యులుగా నున్నంతకాలం తమ మునసబు గిరీకి శెలవుపెట్టాలనిప్రభుత్వంవారు మునసబులకు ఉత్తరువులు పంపించారని తెలుస్తున్నది.

మద్రాసు, ఆగస్టు 2—

ఈ నెల 3 వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఆంధ్ర విజ్ఞాన సమితిభవనంలో "మద్రాసు: ఆంధ్రులు" అనే విషయాన్నిగురించి శ్రీ గిడ్డీ లింగయ్యనాయుడు, హైన్నెరి రామలక్ష్మమ్మగార్లు ప్రసంగిస్తారు.

శ్రీ ఎమ్. కె. వి. రెడ్డిగారు అధ్యక్షత వహిస్తారు.


# ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1947 ఆగస్టు 3, ఆదివారం


## భద్రతాసంఘ నిర్ణయం

తక్షణం యుద్ధాన్ని విరమించాలని, శాంతియుతంగా సమస్యా పరిష్కారానికి ఉభయపక్షాలు ప్రయత్నించాలని ఇండొనీసియా విషయమై ప్రపంచ భద్రతాసంఘం తీర్మానించింది. తక్షణం యుద్ధ విరమణను కోరడం, శాంతియుత పరిష్కార యత్నాన్ని సూచించడం —ఇంతవరకు ఈ తీర్మానం నిరాక్షేపణీయమైనదే కావచ్చు.

కాని, తక్కిన విధాల ఇది ఎంతైనా ఆక్షేపణీయమనడంలో ఆవంతైనా అనుమానం లేదు.

ఇండొనీసియాతో తమకు జరిగిన ఒడంబడికలను భగ్నపరిచింది. డచ్‌వారే. ఇండొనీసియనులపై యుద్ధాన్ని ప్రారంభించి, హత్యాకాండను, రక్తపాతాన్ని కొనసాగించింది కూడా డచ్‌వారే. తమ కిరాతక చర్యల ఫలితంగా ప్రపంచ శాంతికి ప్రమాదాన్ని సంభవింపజేసింది కూడా డచ్‌వారే.

అయినప్పుడు డచ్‌వారిని నిష్కర్షగా ఖండించడం భద్రతాసంఘం ధర్మం కాదా? ఈ ధర్మాన్ని అది నిర్వర్తించకపోగా, తక్షణం ఉభయపక్షాలు యుద్ధాన్ని విరమించాలనడంతో, యుద్ధ ప్రారంభ బాధ్యత డచ్చివారిపై ఎంతగా కలదో, ఇండొనీసియనులపై అంత కలదనే ధ్వనిలేదా?

ఇక, రాయబారాలకేమి, శాంతియుత పరిష్కారానికేమి ఇండొనీసియా సర్వదా సంసిద్ధమే. లింగార్జటీ ఒడంబడికలో వివాదగ్రస్త సమస్యలను మధ్యవర్తుల ద్వారాగాని, అన్య శాంతియుత పద్ధతుల ద్వారా గాని పరిష్కరించుకొనాలని స్పష్టంగా ఒక నియమం కలదనీ, దీన్ని నిర్లక్ష్యంచేసి డచ్‌వారు ప్రస్తుత యుద్ధాన్ని ప్రారంభించారనీ డాక్టర్ సొకర్నో, డాక్టర్ షారియర్ మొదలైన ఇండొనీసియన్ రిపబ్లికన్ నాయకులు ఇటీవల పదే పదే ప్రకటించి వున్నారు. లింగార్జటీ ఒడంబడికను ఈ విధంగా తృణీకరించిన డచ్‌వారు భద్రతాసంఘం సూచనను సయితం త్రోసిపుచ్చగల అవకాశం లేకపోలేదు గదా? ఈ పరిస్థితిలో శాంతియుతంగా వివాద పరిష్కారాన్ని చేసుకొనమని చెప్పడంతో సరిపుచ్చక, తగు మధ్యవర్తిత్వానికి భద్రతాసంఘం స్వయంగా ఏదైనా ఏర్పాటు చేసివుండవలసింది కాదా?

ఒక దేశం మరొకదాన్ని నిరంకుశంగా పరిపాలించ గోరడమేమి, ఇందుకు యుద్ధాన్ని సాధనం చేసుకొనడమేమి అతి ఘోరం. ఇట్టి మహా దుష్కృత్యం జరిగినప్పుడు ప్రపంచ భద్రతాసంఘాన్ని పోలిన సంస్థ ధర్మనేత్రాన్ని తెరవకపోతే దానికి నైతికబలం ఎలా సిద్ధిస్తుంది? ప్రపంచ జాతి రక్షణను అది ఎలా సాధించగలుగుతుంది?

అయితే, డచ్‌వారు ఇండొనీసియాలో సాగిస్తున్న కిరాతక చర్యలను పోలిన వాటిపట్ల భద్రతాసంఘంలోని అగ్రరాజ్యాలు కొంతవరకు ఔదాసీన్యం ప్రదర్శించడానికి తగు బలీయమైన కారణం లేకపోలేదు.

హాలెండ్‌వలె, బ్రిటన్, ఫ్రాన్సు, బెల్జియం, అమెరికాలుకూడా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సామ్రాజ్య తత్వ రాజ్యాలే. అంచేత వాటి హృదయంలో డచ్‌వారి చర్యలపట్ల ఎంతో కొంత సానుభూతికే గాని, జుగుప్సకు స్థానం లేదు.

తక్షణమే యుద్ధాన్ని విరమించి, శాంతియుత పరిష్కారానికి ప్రయత్నించదగుననే నాతితీవ్ర తీర్మానానికి సయితం అనుకూలంగా ఓటు చేయక బ్రిటన్, ఫ్రాన్సు, బెల్జియం రాజ్యాలు తాటస్థ్యాన్ని వహించడానికి తమవలెనే ఇంపీరియలిస్టు రాజ్యమైన డచ్‌వారి పట్ల వారికిగల సానుభూతే కారణం.

ఈ తాటస్థ్యంలో గర్భితమైవున్న వైఖరి నేడు ఇండొనీసియాలో కాకపోతే, రేపు మరొకచోట ప్రపంచ శాంతికి ప్రమాదాన్ని సంఘటిల్ల చేయగలదనడం నిర్వివాదం.

ఈ ప్రమాదాన్ని ఇండియావలె ప్రతిరాజ్యం గుర్తించినప్పుడే మానవ జాతికి శాంతి సౌఖ్యాలైనా, అభివృద్ధి వికాసాలైనా.

## టెల్ అవీవ్‌లో యూదుల దురాగతాలు
### యూదు ఏజన్సీ ఖండన

జేరూసలెం, ఆగస్టు 2—

గురువారంనాటి రాత్రి టెల్ అవీవ్‌లో జరిగిన అల్లరుల ఫలితంగా మరణించిన అయిదుగురు యూదులకు అంత్యక్రియలు జరిపే నిమిత్తం ఊరేగింపు బయలుదేరిన సందర్భంలో యూదులు బ్రిటిష్ కార్యాలయాలపై దాడులు సలిపి ఒక ఆర్. ఎ. ఎఫ్ శకటాన్ని, ఒక బ్రిటిష్ సైన్యానికి చెందిన మోటారు ట్రక్కును తిరగద్రోసి దగ్ధపరిచారు.

ఈ సంఘటనలలో బ్రిటిష్ సైనికు లెవరూ లేరని బ్రిటిష్ సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

యూదు జట్లు జిల్లా కమిషనర్ కార్యాలయాన్ని, బార్‌క్లేస్ బ్యాంక్‌ను, పోస్టు ఆఫీసును చుట్టుముట్టి దాడులు జరిపారు. పోలీసులు లాఠీ ఛార్జీ జరిపేలోపల వారు బ్యాంక్ సింహద్వారాన్ని బ్రద్దలు కొట్టారు.

నిన్న మధ్యాహ్నం దౌర్జన్యవాదులు యూదు ఏజన్సీ చుట్టూవున్న రక్షణ మండలంలో ప్రవేశించడానికి దాడిసలిపారు. కాని, అది విఫలమైపోయింది. ఒక యూదు యువకుడు అవరోధంగా నిర్మించబడిన ఇనప ముళ్లతీగలపై దావను కప్పి పైకి ఎక్కి ఆవరణలోకి తుపాకి కాల్పడం ప్రారంభించాడు. మరొక యూదు బ్రెన్ తుపాకులతో కావలివుంచబడిన స్థావరంపైకి ఒక బాంబును విసిరాడు. వీరిద్దరిపైకి ఎవరూవచ్చి పడకుండా రక్షణార్థం మరొక యిద్దరు యూదులు ఎదురుగావున్న తోటలోనుంచి తుపాకులను ప్రయోగించారు. ఈ సందర్భంలో ఒక యూదు మరణించాడు. మరియిద్దరు పట్టుబడ్డారు. పట్టుబడినవారిలో ఒకనికి గాయాలు తగలాయి.

టెల్ అవీవ్‌లో జరిగిన యీ అల్లరులను గురించి సమగ్రంగా విచారణ జరపబడాలని ఉత్తరువు చెయ్యబడింది. ఇటువంటి సంఘటనలు తిరిగి సంభవించకుండా వుండడానికి తగుచర్య తీసుకుంటున్నారు.

నిన్న జరిగిన యూదు ఏజన్సీ కార్యవర్గ సమావేశం పూర్తికాగానే, ఇట్టి దౌర్జన్యకాండ వెంటనే అంతమొందాలని, దౌర్జన్య వాదులు జాతీయ బాధ్యతలను విడనాడి ఇద్దరు బ్రిటిష్ సార్జెంట్లను హత్యచెయ్యడంమూలంగానే బ్రిటిష్‌సైనికులు ఆగ్రహావేశపరవశులై చెలరేగి అమాయికపౌరుల దుర్మరణాలకు కారకులయ్యారని స్పష్టంచేస్తూ ఒక ప్రకటన చెయ్యబడింది.

### పై చర్య

ఈ దౌర్జన్యాలను అంతమొందించే నిమిత్తం పాలస్తీనా హైకమిషనర్ సర్ ఆలన్ కన్నింగ్‌హాం, యూదు ఏజన్సీ రాజకీయ శాఖాధికారిణి మిసెస్ గోల్డా మెయర్‌సన్‌ల మధ్య ఒక సమావేశం జరిగింది. బ్రిటిష్ వారు ఈ సందర్భంలో ఇకముందు ఎట్టి చర్య తీసుకుంటారో చూడాలని పాలస్తీనా ఎదురు చూస్తున్నది.

చట్టవిరుద్ధమైన యూదు ప్రతిఘటనోద్యమ సంఘం హగానా బ్రిటిష్ సైనికులను అపహరించడానికి దౌర్జన్యవాదులు ఇంకా ప్రయత్నించ వచ్చునని ఒక హెచ్చరిక చేసింది. ఇర్గున్ మున్నగు యూదు దౌర్జన్య సంస్థల కార్యక్రమాలను గురించి ఏమైనా భోగట్టాలుతెలిస్తే వెంటనే యూదురక్షణ సంస్థలకు తెలియజెయ్యవలసిందని హగానా అన్ని యూదువర్గాలవారికి ఒక విజ్ఞప్తికూడా చేసింది.

## వాస్తవిక ప్రజాస్వామ్యం
### కాంగ్రెస్‌ను ప్రతిఘటించగల పక్షం లేనిదే అసాధ్యమని
### శ్రీ కేల్కార్ హెచ్చరిక

పూనా, ఆగస్టు 1—

నేడు ఇక్కడ జరిగిన మహారాష్ట్ర రాజకీయ సభలో మహారాష్ట్ర నాయకుడు శ్రీ యన్. సి. కేల్కార్ ఉపన్యసిస్తూ భారతదేశంలో వాస్తవిక ప్రజాస్వామ్యం [illegible] ప్రభుత్వ అధికారంలోవున్న పార్టీని (కాంగ్రెస్) ప్రతిఘటించగల [illegible] ఎన్నికలలో [illegible] కాంగ్రెసు [illegible] ప్రతిపక్షంగా ఎన్నికలలో [illegible] అన్నాడు.

# ఇండియన్ యూనియన్‌లో చేరే 22 సంస్థానాల నిర్ణయం
## ఆగస్టు 1 వ తేదీలోపుగా ఈ విషయంలో జరగదగు లాంఛనాల కార్యకలాపం పూర్తికాగలదట
### తిరువాన్కూర్, బరోడా, బికనీర్, కొచ్చిన్, రాజ్‌పిప్లా సంస్థానాధిపతులుకూడా సమ్మతించినవారిలో కలరని న్యూఢిల్లీనుంచి అధికార ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 1—

తగు ఒడంబడికలు చేసుకొని, ఇండియన్ డొమినియన్‌లో చేరడానికి 22 సంస్థానాలు సమ్మతిని తెలిపినట్టుగా నేడు అధికార పూర్వకంగా ప్రకటింపబడింది.

ఇండియన్ డొమినియన్‌లో చేరడానికి సమ్మతించినవానిలో తిరువాన్కూర్, బరోడా, కొచ్చిన్, రాజ్‌పిప్లా సంస్థానాలుకూడా వున్నట్టు ఈ అధికార ప్రకటనలో వివరించబడింది.

ఇండియన్ డొమినియన్‌లో చేరడానికి సమ్మతించినట్టుగా నేటి ప్రకటనలో వివరించబడిన 22 సంస్థానాలే గాక, ఇంకా మరికొన్ని సంస్థానాలు కూడా చేరగలవని తెలుస్తున్నది. అయితే ఢిల్లీలో జరిగిన రాయబారాలలో ఇట్టి సంస్థానాల తరపున, ఆ సంస్థానాధిపతులుగాక, మంత్రులు మాత్రమే పాల్గొని వుండడంచేత, సంస్థానం తరపున అధికార పూర్వకంగా ప్రకటించడానికి ఈ మంత్రులకు అధికారంలేకపోయింది. ఈమంత్రులు అందరు తక్షణమే బయలుదేరి తమ తమ సంస్థానాధిపతులతో సంప్రదించడానికి వెడుతున్నారు. కాగా, ఆగస్టు 10 వ తేదీనాటికి అన్ని సంస్థానాలు యూనియన్‌లో చేరడానికి తగు ఒడంబడికలపై సంతకాలు చేయగలవని తెలుస్తున్నది.

నేడు వెలువడిన భారత ప్రభుత్వ ప్రకటన పాఠ మిది:—

"జులై 25 వ తేదీన వైస్రాయి అధ్యక్షతన సంస్థాన ప్రతినిధుల సమావేశం జరిగిన పిదప చిత్తు నియమావళిని గురించి, యథాతీతి ఒడంబడికలను గురించి సంస్థాన ప్రతినిధులతో స్వదేశ సంస్థానాలశాఖ చర్చలు సాగిస్తున్నది. ఈ నియమావళి, యథాతీతి ఒడంబడికలు ఇప్పుడు అంతిమంగా నిర్ణయించబడి, సంస్థాన ప్రతినిధుల చేత ఆమోదించబడినవి. ఈ ఒడంబడికలపై సంతకాలుచేసే నిమిత్తమై సంస్థానాలకు స్వదేశ సంస్థానాలశాఖ పంపుతున్నది.

"ఇటీవల తిరువాన్కూర్ దివాన్ సర్ సి. పి. రామస్వామిఅయ్యర్ ఢిల్లీ వచ్చినపుడు ఆయనతో వైస్రాయి సంభాషించిన సంగతి అందరికి విదితమే. ఈ సమాలోచనల ఫలితంగా, ఇండియన్ డొమినియన్‌లో చేరడానికి (దేశరక్షణ, విదేశాంగ వ్యవహారాలు, రహదారుల శాఖలలో యూనియన్‌కు సర్వాధికారా లివ్వగల నియమావళి పత్రంపై సంతకం చేయడానికి) తిరువాన్కూర్ మహారాజా సమ్మతించాడు ఢిల్లీనుంచివెళ్లిపోబోతూ తానుకూడా ఈ నియమావళిని ఆమోదించగలనని బరోడా మహారాజా కూడా వైస్రాయికి చెప్పారు. ఇదే విధంగా కొచ్చిన్ మహారాజా, రాజ్‌పిప్లా మహారాజా కూడా తమ సమ్మతిని తెలియజేశారు.

"ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న సంస్థానాధిపతులతో నేడు వైస్రాయి ఇష్టాగోష్ఠి సమాలోచనలను జరిపాడు. ఇండియన్ డొమినియన్‌లో చేరడానికి (డొమినియన్‌తో తగు ఒడంబడికలు చేసుకొనడానికి) ఈ క్రింది సంస్థానాధిపతులు ఆమోదించారు.

"గ్వాలియర్ మహారాజా, పాటియాలా మహారాజా, కోటా మహారాజా, బికనీర్ మహారాజా, జోధ్‌పూర్ మహారాజా, దుంగార్‌పూర్ మహారాజా, ధార్ మహారాజా, నవానగర్ మహారాజా, ఝూత్వార్ మహారాణా, పన్నా మహారాజా, తేహ్రీగర్వాల్ మహారాజా, సాంగ్లి మహారాజా, సితామౌ మహారాజా, పాలిటానా ఠాకూర్ సాహెబ్, ఫల్టాన్ రాజా, ఖైరాగ్రహరాజా, సాండూర్ మహారాజా.

"ఇతర సంస్థానాలుకూడా ఇండియన్ డొమినియన్‌తో తగు ఒడంబడికలు చేసుకొనడానికి సుముఖంగా నున్నవని తెలుస్తున్నది. అయితే, ఢిల్లీలో జరిగిన రాయబారాలలో ఆ సంస్థానాల తరపున మంత్రులు మాత్రమే పాల్గొన్నారు. తమ సంస్థానాల తరపున వీరే అంతిమ నిర్ణయం చేయజాలరు. కనుక ఈ నియమావళిని తమ సంస్థానాధిపతులకు చూపించడానికిగాను తమ సంస్థానాలకు వెంటనే బయలుదేరి వెడుతున్నారు. ఇంతవరకు అంతిమనిర్ణయానికి రాజాలని ఏవో కొన్ని సంస్థానాలుతప్ప, మిగిలినవన్నీ ఆగస్టు 10 వ తేదీనాటికి నియమావళిపై సంతకాలు చేయగలవు."

## ఇండియన్ యూనియన్‌లో క్రైస్తవ మతం
### గాంధీజీ వివరణ

రావల్పిండి, ఆగస్టు 1—

"విదేశ క్రైస్తవ ప్రచారకులు భారతదేశంనుంచి వెళ్లిపోవలసినపనిలేదు. ఇండియన్‌యూనియన్‌లో భారతీయక్రైస్తవులు అత్యున్నతఉద్యోగాలు సంపాదించడానికి అన్ని అవకాశాలు వుండగలవు." అని గాంధీజీ నేడు పంజాబ్ సరిహద్దురాష్ట్ర ఢిల్లీ క్రైస్తవ విద్యార్థి లీగ్‌అధ్యక్షుని ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

ఇండియన్ యూనియన్‌లోని క్రైస్తవేతరులు స్వేచ్ఛగా క్రైస్తవమతాన్ని అవలంబించవచ్చునా? అని ప్రశ్నించగా ఆ సంగతి ఇండియన్ యూనియన్ రాజ్యాంగపరిషత్ నియమాలపై ఆధారపడి వుంటుందని గాంధీజీ జవాబు చెప్పారు.

"ఏసుక్రీస్తు ప్రపంచానికి శాంతి, ప్రేమల సందేశాన్ని అందించడానికి వచ్చారు. కాని, ఆయన, అనుయాయులుమాత్రం ప్రపంచానికి అందించింది దౌర్జన్యం దుఃఖం. "నీలాగే నీపొరుగువాళ్లను కూడా ప్రేమించు" అనే సిద్ధాంతం గల క్రైస్తవులలోనే ఎన్నో విభేదాలు పొడసూపినవి" అని అన్నారు.

## ఇండొనీసియాకు ఆయుధసామగ్రి
### తీసుకొని వెళ్లడానికి బొంబాయి రేవుకు డచ్చినౌక వచ్చిందట

బొంబాయి, ఆగస్టు 1—

ఇండొనీసియాకు సాయుధ కవచశకటాలను తీసుకొనివెళ్లడానికై ఒక డచ్చినౌక బొంబాయి రేవుకువచ్చింది. దానికి సరుకెత్తకుండా చేయవలసిందని బొంబాయి పోర్టు అధ్యక్షుణ్ణి, బొంబాయి ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు కోరగా, భారతప్రభుత్వం ఆదేశించనిదే కానలా చేయజాలనని ఆయన సమాధానమిచ్చినాడట. ఆ మీదట బొంబాయి ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు మిస్టర్ యస్. యస్. మీరాజ్‌కార్ నేడు పండిట్ నెహ్రూకు ఈ విధంగా ఒక తంతి నిచ్చారు:

"బొంబాయి రేవులోవున్న ఒక డచ్చినౌక ఇండొనీసియాకు సాయుధకవచశకటాలను తీసుకొనివెళ్ళడానికి సరుకెత్తుకుంటున్నది."

"భారత ప్రభుత్వం ఆదేశించనిదే నౌకకు సరుకెత్తకుండా తాము నిరోధించజాలమని బొంబాయి పోర్టు అధికారులు అంటున్నారు. వెంటనే సరుకు ఎత్తకుండా ఆదేశించవలసిందని కోరుతున్నాము. ఈ విషయంలో కార్మికులమేము, బొంబాయి [illegible] చాలా కలవరపడుతున్నాము."

పాండిచేరి, ఆగస్టు 1—

భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఆగస్టు 15 వ తేదీని సెలవుగా ప్రకటించడానికి ఫ్రెంచి ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

## డాక్టర్ షారియర్
### ఆదివారంనాడు న్యూయార్క్‌కు పయనం

న్యూఢిల్లీ, ఆగస్టు 2—

ఇంతవరకు జరిపిన ఏర్పాటుల ప్రకారం ఇండొనీసియనులకు డాక్టర్ షారియర్ రేపు బయలుదేరి న్యూయార్క్‌కు వెళ్లగలడని తెలుస్తున్నది. (యు. పి. ఐ.)

## పాకిస్థాన్ గవర్నర్ జనరల్ పరివారం
### ఆగస్టు 7 వ తేదీన కరాచీకి మిస్టర్ జిన్నా పయనం

కరాచీ, ఆగస్టు 1—

పాకిస్థాన్ గవర్నర్ జనరల్‌గా నియమించబడిన జనాబ్ జిన్నా పరివారంలో, మిలిటరీ సెక్రటరీ కర్నల్ జె. బిర్నీ, ప్రయివేట్ సెక్రటరీ మిస్టర్ డబ్ల్యు. అబ్బాసి (ఐ. సి. యస్) మరొక ముస్లిము అంగరక్షకులు వుండగలరని తెలుస్తున్నది.

కర్నల్ బిర్నీ రేపు ఢిల్లీనుంచి కరాచీ చేరగలడని తెలుస్తున్నది.

తదితరులందరు ఆగస్టు 7 వ తేదీన మిస్టర్ జిన్నాతో కలసి ప్రత్యేక విమానంలో ఢిల్లీనుంచి ఇక్కడికి వస్తారు.

పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తు డిప్యూటీ కార్యదర్శి మిస్టర్ కె. అలీపాక్ నేడిక్కడికి వచ్చారు.

క్లిఫ్టన్ బీచ్ సమీపంలోనున్న మెహతా భవనాన్ని పాకిస్థాన్ ప్రభుత్వం కోసమై హిందు ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నది.

పాకిస్థాన్ కేంద్రప్రభుత్వోద్యోగులకు వసతి చేకూర్చడానికై, నేటినుంచి, కరాచీలోవున్న అన్ని విద్యాలయాలు, నెలరోజులదాకా మూసివేయబడినవి. కొన్ని ప్రాథమిక విద్యాలయాలుమాత్రం వచ్చేవారంనుంచి ఆరుబయట మైదానంలో విద్యాలయాలను నడిపాలని ప్రయత్నిస్తున్నవి.

## బొంబాయి సినిమాహాలులో బాంబు ప్రేలుడు
### ముగ్గురిమరణం: 70 మందికిగాయాలు

బొంబాయి, ఆగస్టు 2—

బొంబాయి నగరమధ్యలోవున్న నాగపాడలో ఒక సినిమాహాలులో శుక్రవారం సాయంత్రం బాంబు ప్రేలడంవల్ల ముగ్గురు మరణించారు. 70 మంది గాయపడ్డారు. ఈబాంబు టైంబాంబు అయి వుంటుందని కొందరు అభిప్రాయపడుతున్నారు.

బొంబాయి [illegible] జరిగిన [illegible] సంఘటనలో ఒకరు మరణించారు, పలుగురు గాయపడ్డారు.

## తాజా వార్తలు
### ఆంథోనిపిళ్లై విడుదల
### తిరిగి ప్రజారక్షణచట్టం క్రింద డిటెన్షను

మద్రాసు, ఆగస్టు 2—

చెంగల్పట్టుజిల్లా కలెక్టరు ఉత్తరువుల ప్రకారం ఆంథోనీపిళ్లైగారిని రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలచేశారు. వెంటనే వెల్లూరు జైలులోని డిటెన్షను కాంపుకు ఆంథోనిపిళ్లైగారిని తీసుకొనివెళ్ళారు.

ప్రభుత్వంవారిచే జారీచేయబడిన నిషేధపు ఉత్తరవులను ధిక్కరించిన రాజద్రోహనేరం క్రింద ఆంథోనీపిళ్లైగారికి సైదాపేట సబ్ డివిజనల్ మేజస్ట్రేటు ఒక సంవత్సరం శిక్ష విధించాడు.

## సోషలిస్టుపార్టీ భవితవ్యం
### కాంగ్రెసు వైఖరిపైనే దాని సహకార సమస్య ఆధారపడి వుండగలదట
### జయప్రకాశ్ వివరణ

గయ, ఆగస్టు 1—

సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, పాకిస్థాన్‌లో కూడా సోషలిస్టు పార్టీ వుండగలదని, కాంగ్రెస్‌తో సోషలిస్టు పార్టీ సహకరించేది లేనిదీ ఇకముందు కాంగ్రెసు అనుసరించగల విధానంపై ఆధారపడి వుండగలదని అన్నారు.

ఇన్నాళ్లనుంచి ఎట్టి స్వరాజ్య సముపార్జనకై భారత ప్రజానీకం పోరాటం సాగించి అనేక త్యాగాలను చేసిందో, ఆ స్వరాజ్యం ఇంకా సిద్ధించనేలేదని, విభజనవల్ల భారతదేశం శక్తి క్షీణించి పోయిందని, రెండు డొమినియన్లలోను ఏదో ఒకటి విదేశ సహాయాన్ని అర్థించకతప్పనిసరిదానికి నిదర్శనాలు కానవస్తున్నవని, సమైక్యభారతవర్షం ప్రపంచంలో ఇప్పటికంటె అత్యధిక ప్రాబల్యాన్ని పొందివుండేదనికూడా జయప్రకాశ్ అన్నారు.

తాను ఇంతకాలంనుంచి ప్రచారం చేస్తున్నట్టు ప్రజా విప్లవం జరిగి వున్నట్టయితే, ఇంతటి రక్తపాతం సంభవించి వుండేదికాదని, అప్పుడు భారతావని విభజించబడేది కాదని ఆ విప్లవమే మతసమస్యల పరిష్కరించివుండేదని జయప్రకాశ్ అన్నారు.

హిందూ రాజ్యాన్నేమి, ముస్లిం రాజ్యాన్నేమి, సంస్థాపించవలెనన్న వాదనను విమర్శిస్తూ, ఇట్టి ఆశయం ఇటు ఇండియన్ యూనియన్‌కుఅటు పాకిస్థాన్‌కు నష్టదాయకమేనని అన్నారు.

బీహారులో ప్రస్తుతం ప్రభుత్వం అమలు జరుపుతున్న ప్రజాశాంతిరక్షణచట్టాన్ని విమర్శిస్తూ, ఇందుమూలంగా ప్రజాసేవకులు జైళ్లలో నిర్బంధింపబడినారని అన్నారు.

ఈ సందర్భంలోనే సోషలిస్టులు అహింసావిధానాన్ని అనుసరించాలని కూడా జయప్రకాశ్ హెచ్చరించారు.

## భాషా రాష్ట్రాలు ఆంధ్రుల కర్తవ్యం

న్యూఢిల్లీ, జులై 31—

భాషారాష్ట్ర సమితి కార్యదర్శి శ్రీ గుమ్మిడిదల సుబ్బారావుగారు న్యూఢిల్లీనుంచి ఈ విధంగా ప్రకటన చేస్తున్నారు:

"భాషాప్రయుక్తరాష్ట్ర విభజనసూత్రం 1911 వ సంవత్సరంలో రాజుగారి ప్రకటనలో అంగీకరింపబడింది. తరువాత కాంగ్రెస్, సైమన్‌కమీషన్ శాసనసభలు కూడా ఆమోదించినవి.

"ఆగస్టు 15 వ తేదీకి స్వాతంత్ర్యం వస్తున్నది. ఆసమయంలో భారతప్రభుత్వంవారు ఒక ముఖ్య ప్రకటన చేస్తారు. భాషా ప్రయుక్తరాష్ట్ర విభజనసూత్రం వెంటనే అమలు జరుపుతామని వారు ఆప్రకటనలో తెలియ జెయ్యవలసిందిగా యిటీవల యిక్కడ జరిగిన ఆంధ్ర సభలో తీర్మానం చెయ్యబడింది.

"ఈ అభిప్రాయమే ఆంధ్రరాష్ట్రం కోరేవారందరు వ్యక్తిగతంగాను, సంస్థలతరపున తంతిరూపకంగా భారతప్రభుత్వ ఉపాధ్యక్షుడు పండిట్ నెహ్రూకు వెంటనే తెలియజెయ్యాలని కోరుతున్నాము. ఈ సమయంలో ఆంధ్రులెవ్వరు అశ్రద్ధ చెయ్యరని నమ్ముతున్నాను."

మద్రాసు, ఆగస్టు 1—

తిరువాన్కూర్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిస్టర్ పి. థానుపిళ్లె త్రివేండ్రం నుంచి నిన్న సాయంత్రం ఇక్కడకు విమానంమీద వచ్చారు.

మద్రాసు, ఆగస్టు 1—

స్వాతంత్ర దినోత్సవాల సందర్భంలో టి. ఎస్. కె. ప్రెస్ కార్మికులకు రు. 5000/ల బోనస్ ఇస్తానని టి. ఎస్. కె. ప్రెస్. యజమాని బి. నాగిరెడ్డిగారు ప్రకటించారు.

## ఆంగ్లభాషా వ్యామోహం
### గాంధీజీ నిరసన
### భాషాదాస్యం ఘోరతరమని ఉద్ఘాటన

రావల్పిండి, ఆగస్టు 1—

గాంధీజీ నిన్న సాయంకాలం మునిసిపల్ కమిటీ అధ్యక్షుడు శ్రీ దేవరాజ్ ఆనంద్ ఇంట జరిగిన ప్రార్థన సమావేశంలో ప్రసంగిస్తూ, కొందరు హిందూ యువకులు అమృతసర్ రైల్వేస్టేషన్ వద్ద జరిపిన నల్లజెండాల ప్రదర్శనం ప్రస్తావించి, ఆ ప్రదర్శనాలు "గాంధీ వెనుదిరిగి [illegible]" అనే నినాదాలతో చాలా వుద్రిక్తంగా వుండినవని, ప్రశాంతంగా వుండినట్టయితే తాను [illegible] వారికి నేనేమి అపకారం, హాని కలిగించానో తెలుసుకొనేవాణ్ణని అన్నారు.

ప్రార్థన సమావేశం జరిగిన ఇల్లు చుట్టుముట్టూ అనుకున్న సమయానికి ముందే వేలవేలు ప్రజలతో కిటకిటలాడిపోయింది. అనేకమంది ప్రజలు చుట్టుప్రక్కలవుండే ఇంటికప్పులమీద చెట్లమీద ఎక్కి గాంధీజీ భాషణ విన్నారు. దారిఅంతా గుంపులతో నిండినందున ప్రజల రాకపోకలు కూడా ఆగిపోవడంవల్ల గాంధీజీ తన ప్రసంగాన్ని సంగ్రహించవలసివచ్చింది.

"రాంధున్" (రామ నామస్మరణ) తర్వాత గాంధీజీ ప్రసంగిస్తూ తనకువచ్చిన రెండు ఉత్తరాలకు జవాబు చెప్పదలచానంటూ ఇలా అన్నారు: "మొదటి వుత్తరం ఇంగ్లీషులో వుంది. విషయం బాగానే వుంది. కాని అంతమాత్రాన నాకేమీ సమాధానం కలుగలేదు.

"బ్రిటిష్‌వారు భారతదేశంనుంచి వెళ్లిపోతున్నప్పటికీకూడా, మనం ఇంగ్లీష్ భాషా వ్యామోహం నుంచి విడివడనంత బానిసతనానికి అలవాటు పడ్డాము. బ్రిటిష్‌వారి ఆయుధాలకు తల ఒగ్గడం కన్న వారి భాషకు లొంగడం ఘోరతరమైన దాస్యం. ప్రతిభాషకూ కొన్ని పరిమితులలో స్థానం కలదు.

"దక్షిణాఫ్రికాలోని జైలులను, దర్బానులోని గుజరాతి నేర్చుకోమని నేను విజ్ఞప్తిచేసినను అలాగే ఇక్కడ సమావేశమైన సోదర సోదరీమణులందరూ ఇంగ్లీషు నేర్చుకోవాలని పట్టుబట్టను కూడా. అది సంభవంకాదు. అవసరంకాదు కూడా. నా మాతృభాష గుజరాతి. నేను దానిని ఎంతో ప్రేమిస్తాను. కాని, దానినే దేశ జాతీయభాషగా చేయాలన్న కామం చెప్పుడూలేదు, గుజరాతీ మాట్లాడేవారు అతికష్టంమీద ఒక కోటి వుంటే వుండవచ్చు. కాని, హిందూస్థానీ మాతృభాషగాకల వారు దాదాపు 21 కోట్లు. వారికి చదువను, వ్రాయను వచ్చునా అనేప్రశ్న లేదు. హిందూస్థానీ దేవనాగరి, ఉరుదు లిపులలో వ్రాయవచ్చు.

రెండో వుత్తరం ఉరుదూ లిపిలోవుంది. దస్తూరీ ముద్దొస్తున్నది. దేవనాగరి, ఉరుదు, రెండులిపులూ నేర్చుకోవాలని నేను నా దగ్గరికివచ్చిన ప్రతివారిని ప్రోత్సహిస్తూనే వుంటాను. నా పిల్లలకు కూడా ఇంగ్లీషుకంటె ఉరుదూనే నేర్పిస్తాను.

ఇంగ్లీషులో వుత్తరం వ్రాసిన అతను తనతో పాటు రావల్పిండిలో ఒకవారం కోసమైనా హిందువులు పడేబాధలను కండ్లారా చూడదని కోరుతూ, కాశ్మీరుకు పోవలసిన అవసరం ఏముందని ప్రశ్నించాడు. ఆ వుత్తరానికి నా సమాధాన మిది:-నేను ఢిల్లీకి వచ్చినప్పటినుంచి పంజాబుకు రావాలనే అనుకుంటున్నాను. లాహోరు అమృతసర్, రావల్పిండి నగరాలను చూడాలనుకుంటున్నాను. కాని, నేను భగవంతుని చేతుల్లోవాడి నని నా భావం. భగవంతుడే విశ్వప్రపంచాధినేత, మన కార్యక్రమాన్ని ఆయన తారుమారు చేయగలడు. కాశ్మీర్ ప్రయాణ సందర్భంలో ఒకరోజు లాహోర్, అమృతసర్‌లోను, రెండురోజులు రావల్పిండిలోను కాశ్మీర్‌లో కనీసం 10దినాలన్నాగడుపుదామని అనుకున్నాను. కాని ఇప్పుడు కాశ్మీర్‌లో రెండు, మూడు రోజులకంటె ఎక్కువ వుండలేను. పంజాబులో ఇంకా లేకపోయినా పంజాబును నేను మరువలేదు. ఏమి చేయమన్నారో నేను ఆగస్టు 15 తేదీకిగా నవఖాలీచేరాలి, నేను రామభక్తుణ్ణి. మాట నిలబెట్టుకోమని రాముడు నన్ను ఆదేశించాడు.

"ఇక రెండోవుత్తరంసంగతి:—నేను నాప్రార్థనలలో ఖురాన్‌ను పఠించడాన్ని ఉత్తరం వ్రాసినతను ఆక్షేపించాడు. ప్రజలు గోలచేసి కూడా శాంతంగావుంటే ఖురాన్ గీతాన్ని కూడా వినివుండేవారు. అది చాలా అందమైన గీతం.

అది ఖురాన్‌లో అరబ్బీ లిపిలోవున్నంత మాత్రాన ఎందుకు నిషేధించాలి? చదువడం ఎందుకు మానాలి? ఇలాటి అభిమానాలకు నేను సమ్మతించను. హిందువులవలె ఒకే స్థలంలో నివసించాలంటే, ప్రజలు సమానబుద్ధిని అలవరచుకోవాలి.

దారితప్పి వెళ్లే ముస్లిములతో పోరాడడానికి ప్రేమకంటె మరొక ఆయుధంలేదు. ప్రేమవిధానం అభిమతం కానప్పుడు కసితీర్చుకొనే మోటుమార్గం వుండనేవుంది. అయినా, ఇతరుల మత గ్రంథాలను అవమానపరచడం ఏమిటో నాకు అర్థం కావడం లేదు.

## బేరార్ భవితవ్యం
### ఇంకా రాయబారాలు సాగుతునే వున్నవట

నాగపూర్, ఆగస్టు 1—

"బేరార్-నైజాం మధ్యగల సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. ఈ సమస్యపై ఇంకారాయబారాలు నడుస్తూనే వున్నాయి." అని స్వతంత్ర బేరార్ సంఘాధ్యక్షుడు మిస్టర్ బ్రిజ్‌లాల్‌బియానీ నేడు యునైటెడ్‌ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరితో అన్నారు.

ఇటీవల ఢిల్లీలో పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్ గార్లతో మిస్టర్ బియానీ సంభాషించారు.

# ఇండియా చట్టం
## 1935 నాటి దానిలో జరగనున్న మార్పులు

న్యూఢిల్లీ, ఆగస్ట్ 1—

ఇండియన్ డొమినియన్‌కు అనువర్తించేటట్టుగా మార్పులు చేయబడిన 1935 వ సంవత్సరపు భారత ప్రభుత్వపు చట్టం ముసాయిదా పరిశీలనార్థం రాజకీయనాయకులకు పంపబడిందని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈ ముసాయిదాలో కింది ముఖ్యవిశేషాలు గోచరిస్తున్నాయి. 1935 వ సంవత్సరపు భారత ప్రభుత్వ చట్టంలోగల మొత్తం 321 సెక్షన్‌లలోను దాదాపు 105 సెక్షన్‌లు ఆగస్ట్ 15 వ తేదీనుంచి మినహాయించబడతవి. అంతేకాక, అనేక నిబంధనలుగల సబ్ క్లాజులను ఎత్తివేసి, కొత్త నిబంధనలను ప్రవేశపెట్టారుకూడా. 1935 సంవత్సరపు చట్టంలోగల 1, 2 షెడ్యూల్స్ మినహాయించబడినాయి. గవర్నర్-జనరల్, గవర్నరు విచక్షణాధికారాలకు సంబంధించిన మూడవ షెడ్యూల్‌నుగురించి ప్రస్తుతం పరిశీలన జరుగుతున్నది. శాసనసభ్యులకు, ఉన్నత న్యాయాధికారులకు నిర్దేశించబడిన రాజభక్తి ప్రమాణస్వీకారాలను గురించి వివరించే నాల్గవ షెడ్యూల్‌నుంచి "భారత చక్రవర్తి" కి సంబంధించిన విషయాలన్నీ ఎత్తివేయబడినాయి.

ఈ విధంగా అయిదు సంవత్సరాలపాటుగా అహోరాత్రాలు కృషిచేయడంవల్ల తయారైన 1935 వ సంవత్సరపు చట్టం గుర్తుపట్టడానికి వీలులేనంతగా మార్చివేయబడుతున్నది.

ఈ మార్పులన్నీ భారత స్వాతంత్ర్యపు బిల్లులోని 9 వ సెక్షన్‌ను అనుసరించి చేయబడినాయి. సెక్షన్ ప్రకారం, భారత స్వాతంత్ర్యపు బిల్లు నిబంధనలను అమలుపరచే నిమిత్తం, ఈ సంవత్సరం భారత ప్రభుత్వపు చట్టంలో చేయడానికి గవర్నర్-జనరల్‌కు అధికారం వున్నది.

15 వ తేదీలో అంతరించిపోగల 105 సెక్షన్లు తరబడిగా జాతీయవాదులు ప్రతిఘటించిన విషయాలకు సంబంధించినవే. ఈ [illegible] భారత సంస్థానాలతో చక్రవర్తికి గల సంబంధాలు, వైస్రాయి గవర్నర్-జనరల్, గవర్నర్లు అనుసరించవలసిన నియమ నిబంధనలు, శాంతిభద్రతలను కాపాడడానికి గవర్నర్-జనరల్‌కుగల ప్రత్యేకబాధ్యతలు, ప్రభుత్వము వహించవలసిన ఆర్థిక సుస్థిరత, మైనారిటీల భారత సంస్థానాల హక్కులకు, సంస్థానాల హక్కులకు వుండవలసిన రక్షణలు విషయాలు పేర్కొనబడినాయి. యీ మంత్రి, తనిఖీ చేసే [illegible] రద్దుచేయబడింది. దీనితోపాటు దీనికి చెందిన క్లాజులు—ఇండియా కార్యాలయ ఆర్థికమంత్రికి అవసరమైన ఆర్థిక సహాయం చేయవలసిన బాధ్యత బ్రిటిష్ ప్రభుత్వంపై వున్నదనే విషయమును వివరించిన క్లాజులు కూడా రద్దుచేయబడి[illegible]

బ్రిటిష్, సంస్థానాలకు మధ్యగల బాంధవ్యాలను వివరించే క్లాజులు రద్దయిపోతవి. వీటితో పాటు, రాజకీయ అవసరాల వల్ల చక్రవర్తి మంత్రి [illegible] విషయంలో భారతప్రభుత్వం ఆర్థికసహాయం చేయవలసిన బాధ్యతలు రద్దయిపోతాయి.

పారిశ్రామిక సంబంధించిన క్లాజులు రద్దయిపోతాయి. ఈ క్లాజుల ప్రకారం ఇంగ్లండులో రిజిస్టర్ చేయబడిన బ్రిటిష్ కంపెనీలకుగాని ఇండియాలో స్థాపించబడిన బ్రిటిష్ కంపెనీలకుగాని ఇతరులతోపాటు సమానసౌకర్యాలు కలిగించ[illegible]

అనే యీ ఉద్దేశంతోనే కొన్నివిధులను నెరవేర్చాలని [illegible] కోరడానికి గవర్నర్-జనరల్‌కు ముందు అధికారం వుండదు. [illegible] గవర్నర్లకు కూడా యిక [illegible] అధికారాలు వుండవు "తన విచక్షణను వరించి" "తన వ్యక్తిగత నిర్ణయాన్ని అనుసరించి" అనే వాక్యాలను చట్టంనుంచి పూర్తిగా తీసివేస్తున్నారు. "ఫెడరేషన్" బదులు యికమీదట "డొమినియన్" అనేపదం వ్యవహరించబడుతుంది. ఫెడరల్ చట్టాలు డొమినియన్ చట్టాలుగా వ్యవహరించబడుతాయి.

అదిగాక, యింకా 200 మార్పులు చేయబడినాయి.

# శిఖ్ఖు సంస్థానాల యూనియన్ నిర్మాణం
## ప్రణాళిక ముసాయిదా నిమిత్తం ఉపసంఘ నియామకం

లాహోర్, ఆగస్టు 1—

శిఖ్ఖులు నివసించే ప్రాంతాలను ఒక యూనియన్ కిందికి చేరవేసి, దానిని ఇండియన్ యూనియన్‌లో చేర్చే ఉద్దేశంతో ఒక ప్రణాళికను ముసాయిదా వ్రాయడానికై శిరోమణి అకాలీదళ కార్యవర్గ సభ్యులు నేటి సమావేశంలో ఎనమండుగురు సభ్యులతో ఒక ఉపసంఘాన్ని నియమించారు. ఈ సందర్భంలో నేటి సమావేశంలో సర్దార్ అమర్‌సింగ్ దోసంజ్, సర్దార్ అజిత్ సింగ్ (సరిహద్దురాష్ట్రం మాజీమంత్రి) సర్దార్ భూపేందర్ సింగ్‌మన్, సర్దార్ జగజీత్ సింగ్ మన్ (ఎం. ఎల్. ఏ) జ్ఞానీదార్ ప్రతాప్ సింగ్ కాంగ్రెస్ ప్రభుతనాయకులు పాల్గొన్నారు

పాటియాలా సంస్థానంలోని శిఖ్ఖులు అక్కడి ప్రజాసంస్థాన అసెంబ్లీలో శిఖ్ఖులకు నూటికి 75 వంతులచొప్పున ప్రాతినిధ్యంవుండాలనీ, తమ అసెంబ్లీకి శిఖ్ఖుప్రతినిధులను ఎన్నుకోడానికి శిఖ్ఖు వోటర్లకు హక్కువుండాలనీ కోరుతున్నారు. ఈ వాంఛలను బలపరుస్తూ సభవారు ఒక తీర్మానం చేశారు. పాటియాలా సంస్థానానికి శిఖ్ఖుపరిపాలకుడే [illegible] సంబంధాన్ని [illegible] శిఖ్ఖులవాంఛను పాటియాలా మహారాజా గౌరవించాలని సభవారి అభిప్రాయంఅయివున్నది.

పాటియాలాసంస్థానంలోని శిఖ్ఖుమంత్రి,శిఖ్ఖు అభిప్రాయానికి వ్యతిరేకంగా మహారాజుకు సలహాలిచ్చినందుకు అసంతృప్తిని ఇండిస్తూ సభవారు ఒక తీర్మానం చేశారు.

1 వ పేజీ తరువాయి

# ఇండొనీసియా యుద్ధం: భద్రతాసంఘ నిర్ణయం

ఒక ప్రతిపాదనచేస్తూ ఉభయపక్షాలు యుద్ధం మాని శాంతిపూర్వక పరిష్కారానికి అంగీకరించాలని అన్నారు.

### రష్యా ప్రాతికూల్యం

ఇండొనీసియా సర్వస్వతంత్ర ప్రతిపత్తిని గురించి సందేహించే ప్రతినిధులతో తాను ఏకీభవించజాలనని సోవియట్ ప్రతినిధి మిస్యూర్ ఆంద్రీ గ్రోమికో అన్నారు. ఈ సమస్యను విచారించడానికి భద్రతా సంఘానికి అన్నివిధాల అర్హత కలదనే తాను భావిస్తున్నానన్నారు.

అమెరికా మధ్యవర్తిత్వానికి అవకాశమిచ్చి సమస్యను బుట్టదాఖలాచెయ్యడంవల్ల మిత్రరాజ్య సమితిని త్రోసిరాజనడమే కాగలదన్నారు.

నెదర్లాండ్స్ ప్రభుత్వం ఇండొనీసియాలో దురాక్రమణ జరిపిందని నిందిస్తూ ఇలా అన్నారు:

"ఇండొనీసియాలో పరిమితంగా మాత్రమే పోలీసు చర్యలు జరుపుతున్నామని డచ్చివారు అన్నంతమాత్రాన అది శాంతికి ప్రమాదకరం కాకపోదు. లింగాడ్జటీ ఒడంబడికలోని కొన్ని షరతులను ఇండొనీసియనులు నెరవేర్చకపోవడం వల్లనే ఈ చర్యలు అవసరమైనవని అనడం కేవలం కుతర్కమే కాగలదు.

"ఒకవేళ ఇది నిజమైనప్పటికి డచ్చిప్రభుత్వం దురాక్రమణ జరపడానికి ఏమాత్రం అవకాశంలేదు. అంతర్జాతీయ రాజకీయ సిద్ధాంతాలదృష్ట్యా ఇండొనీసియన్ ప్రభుత్వంలో ఏవో లోపాలు వున్నవని డచ్చిప్రభుత్వం ఆరోపిస్తున్నది. ఇది నిజమైనా సైనిక బలప్రయోగానికి పూనుకోవలసినపనిలేదు.

"ఇండొనీసియాలో సంఘర్షణలకు స్థానికంగా మట్టుకే ప్రాముఖ్యంకలదని డచ్చిప్రతినిధి వాదం దీనికి మేము అంగీకరించం. స్వల్పసంఘర్షణల నుంచే పెనుసంగ్రామాలు ప్రారంభమౌతాయి."

బ్రిటన్ సూచనప్రకారం చర్చను నిలుపు చెయ్యడంవల్ల మిత్రరాజ్యసమితిని అలక్ష్యంచెయ్యడమేగాక, ఇంతకుముందు డచ్చిబలాలు ఆక్రమించుకొనివున్న స్థానాలనుబట్టి డచ్చిప్రభుత్వానికి మరింత అనుకూలపరిస్థితి ఏర్పడగలదనీ, కనుకనే తాను బ్రిటన్ ప్రతిపాదనను అంగీకరించజాలననీ కూడా గ్రోమికో అన్నారు.

### 'బ్రిటన్, అమెరికాలకు ఇది ముందే తెలుసు'

ఇండొనీసియాలోని పరిస్థితి తీవ్రంగా లేనట్టు సూచించడానికి కొందరు ప్రతినిధులు వెలిబుచ్చుతున్న ధోరణిని రష్యా ఆమోదించజాలదన్నారు. డచ్చివారు ఇండొనీసియనులపై తాము తీసుకోదలచిన చర్యలనుగురించి బ్రిటన్, అమెరికాలకు ముందే తెలియజేశారని ఆరోపించారు.

ఈ పరిస్థితిలో ఒక నిర్ణయానికి రాకుండా భద్రతాసంఘం వెనుకంజ వెయ్యరాదని, బ్రిటిష్ సూచనప్రకారం ఇండొనీసియా సమస్యను చర్చించకుండావిరిపివేయడంవల్ల అత్యవసర పరిస్థితిలో చర్య తీసుకోలేని అశక్త సంస్థ అనే అపకీర్తి భద్రతాసంఘానికి సంభవించగలదనీ మిస్యూర్ గ్రోమికో అన్నాడు.

ఆ తర్వాతనే ఆతను ఆస్ట్రేలియా తీర్మానానికి ఒక సవరణను ప్రతిపాదించారు. తదనంతరం సమావేశం వాయిదాపడింది.

రాత్రి తిరిగి సభ ప్రారంభం కాగానే తాను హేగ్‌నుంచి ఒక టెలిఫోన్ వార్తను నిరీక్షిస్తున్నాననీ, రెండుగంటలసేపు వ్యవధి నిమ్మనీ డచ్చి ప్రతినిధి వాన్‌క్లెఫెన్స్ కోరగా అధ్యక్షుడు నిరాకరించి, ఇంకా పదిమంది సంభాషించవలసి వున్నారు.

యుద్ధచర్యలు విరమించవలసిందని ఆదేశించే ఆస్ట్రేలియన్ తీర్మానానికిగాని, అమెరికన్ ప్రతిపాదనకుగాని అనుకూలంగా తాను ఓటు చెయ్యజాలననీ, అలా వోటు చెయ్యడంవల్ల మొత్తం సమస్యకే ముప్పురాగలదనీ బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ లాఫర్డ్ అన్నారు.

### డచ్చివాదంలో అనేక అసంబద్ధాలు

డచ్చి ప్రతినిధి ఆరోపణలు పెక్కు అపోహలకు తావిస్తున్నవనీ, అసంబద్ధంగా వున్నవనీ అయితే అధ్యక్షుడు సంక్షేపంగా ప్రసంగించాలని సూచించడంవల్ల తాను వివరాలలోకి పోజాలననీ భారత ప్రతినిధి బి. ఆర్. సేన్ అన్నారు.

అమెరికా ప్రతిపాదించినతీర్మానాన్నే ఇండియా బలపరుస్తున్నదని ఈయన అన్నారు.

డచ్చి బలాలు యుద్ధాత్పూర్వపు స్థానాలకు ఉపసంహరించబడనిష్పక్షంలో రాయబారాలకు డచ్చివారికి అనుకూలపరిస్థితి ఏర్పడగలదన్నారు.

మా సేనలను ప్రజలు సుస్వాగత మిస్తున్నారన్న డచ్చి ప్రతినిధి పలుకులు గమనార్హమైనవి. భారతప్రజలకు ఇటువంటి ఇంపీరియలిస్టు ఎత్తులలో అధికమైన అనుభవం కలదనీ కూడా మిస్టర్ సేన్ అన్నారు.

తమ బలాలను ఉపసంహరించుకొంటే రిపబ్లికన్ మూకలు తిరిగివచ్చి దారుణ ప్రతీకారచర్యలను జరపగలవని డచ్చిప్రతినిధి హెచ్చరించారు.

అమెరికా తీర్మానాన్ని ఆమోదించడం విజ్ఞత కానేరదని చైనీస్ప్రతినిధి డాక్టర్ హిసియా అన్నారు. పరతంత్రరాజ్యాలపై ప్రధాన రాజ్యాలు యుద్ధం సాగించడం చట్టరీత్యా సమ్మతమైనా, నైతికంగా విరుద్ధమని కూడా ఈయన అన్నారు.

ఆస్ట్రేలియన్ ప్రతినిధి అమెరికా తీర్మానానికి అవకాశమిస్తూ తన తీర్మానాన్ని ఉపసంహరించుకొంటున్నానని అన్నారు.

తనసవరణను ఆమోదించవలసిందని గ్రోమికో పట్టుబట్టారు కాని ఆ సవరణ ఓటుకుపెట్టగా వీగిపోయింది ఒక్క రష్యా, పోలెండులు మాత్రమే అనుకూలంగా ఓటువేసినవి.

అధ్యక్షుడు ఫారిస్ ఎల్‌ఖోరీ (సిరియా) నెదర్లాండ్స్, ఇండొనీసియన్ ప్రభుత్వాలకు భద్రతా సంఘ నిర్ణయం తెలియజేయబడగలదని, ఆ నిర్ణయానికి బద్ధులై ఉభయప్రభుత్వాలు వెన్వెంటనే తదనుగుణంగా ప్రవర్తించాలని అన్నారు.

అమెరికా తీర్మానంపై రాము వోటువేయక పోవడం వీటోను ప్రయోగించినట్లుగా పరిగణించబడనేరదని బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ లాఫర్డ్ వివరించారు.

ఈ సమస్యను చర్చించదగు అధికారం భద్రతా సంఘానికి కలదా లేదా అనే సందేహంతోనే తాము వోటువేయలేదని ఫ్రాన్సు, బెల్జియం ప్రతినిధులు అన్నారు.

చర్చ సోమవారంనాటికి తిరిగి వాయిదా వేయబడింది. అనాడే గ్రీస్ సమస్యకూడా చర్చకు వస్తుంది.

## బ్రిటిష్ ప్రభుత్వ ప్రయత్నం
### భద్రతాసంఘం వెలుపలనే పరిష్కరించే విషయాలు

లండన్, ఆగస్టు 1—

డచ్ ఇండొనీసియన్ వివాదం సందర్భంలో ఇంకా కొత్తచర్యలను చేటినీ భద్రతాసంఘం తీసుకొన్నకుండా డచ్‌వారిని పరిష్కారం విషయమై బ్రిటన్ ఎక్కువగా ఒత్తిడిపెట్టవచ్చునని ఇక్కడి రాజకీయవర్గాలవారు విశ్వసిస్తున్నారు.

భద్రతాసంఘసభలో ఇంకా చర్చ అనివార్యంగా కనిపిస్తున్నప్పటికీ, రష్యా ప్రాతినిధ్యంతో కూడిన అంతర్జాతీయ విచారణసంఘ నియామకానికి, దర్యాప్తుకు అవకాశంలేకుండా పరిష్కారం సంభవమని ఈ వర్గాలవారు అనుకొంటున్నారు.

లింగాడ్జటీ ఒడంబడికనాటికి డచ్, ఇండొనీసియన్ బలాలు ఏ స్థానాలలో వున్నవో వాటికి తిరిగి పోవాలని ఇండియా, ఆస్ట్రేలియాలు ఒకవేళ పట్టుపట్టుతవేమో అని ఈ వర్గాలు ఆందోళన చెందుతున్నవి కూడా.

బ్రిటన్, అమెరికాల ఆమోదంతోనే ఇండొనీసియాలో డచ్ బలాలు యుద్ధం ప్రారంభించినవని డచ్ పత్రికలు ప్రకటిస్తున్నవని హేగ్ నుంచి వచ్చిన ఒక వార్త తెలుపుతున్నది.

ఈ సందర్భంలో రాయిటర్ విలేఖరి ఇలా తెలుపుతున్నారు:

"ఇండొనీసియాలో యుద్ధం విరమింపజేసే విషయంలో బ్రిటన్, అమెరికాలు సంయుక్తంగా యత్నించడమే తరువాతి చర్య కాగలదని అధికార వర్గాలవారు అనుకొంటున్నారు. అయితే బ్రిటన్‌ను వదలిపెట్టి ఒక్క అమెరికాయే మధ్యవర్తిత్వం నెరపుతనని అనడానికి, డచ్ ప్రభుత్వం ఆమోదించడానికి దోహదమిచ్చినపరిస్థితు లేవో ఇంతవరకు బ్రిటిష్ అధికార వర్గాలవారు వెల్లడించలేదు.

లండన్‌లో పెక్కుమంది అమెరికా మధ్యవర్తిత్వంపట్ల ఇండొనీసియన్ రిపబ్లిక్ వైఖరి ఏ విధంగా వుండగలదా అనే యోచిస్తున్నారు.

## "భద్రతాసంఘ నిర్ణయానికి బద్ధులం"
### షారియర్ ప్రకటన

న్యూఢిల్లీ, జులై 31:—

మాజీ ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ షారియర్ నేడు ఈ విధంగా ఒక ప్రకటన చేశారు.

"డచ్చి ఇండొనీసియన్ వివాదం సందర్భంలో ఇండొనీసియన్ రిపబ్లిక్ ఏ నిష్పాక్షిక మధ్యవర్తిత్వాన్ని అయినా ఆమోదించగలదని, మిత్రరాజ్య ప్రణాళిక సూత్రాలకు అనుగుణంగా భద్రతాసంఘం చేసే నిర్ణయానికి, విధించే బాధ్యతలకు కట్టుబడగలదని ప్రకటించడానికి రిపబ్లిక్ ప్రభుత్వం నాకు ఆదేశిస్తున్నది."

## భద్రతాసంఘ సత్వర నిర్ణయంపై తృప్తి

లేక్‌సక్సెస్, ఆగస్టు 2—

భద్రతాసంఘం తక్షణ యుద్ధ విరమణను ఆదేశిస్తూ చేసిన నిర్ణయాన్ని ఉభయపక్షాలు ఎంతవరకు అమలు జరుపుతనే విషయంలో పెక్కుమంది ప్రతినిధులు సందేహిస్తున్నప్పటికీ, సంఘం శీఘ్రంగా చర్య తీసుకోవడంపై మొత్తమీద ఇక్కడ అనేకులు సంతృప్తి వెలిబుచ్చారు.

యుద్ధవిరమణ ఉత్తరువును నెదర్లాండ్స్ అమలు జరపగలదా అని అడిగిన ప్రశ్నకు డచ్చి ప్రతినిధి డాక్టర్ వాన్ క్లెఫెన్స్ సమాధానమీయ నిరాకరించారు. బాధ్యతాయుతులైన ఇండొనీసియన్ అధికారులకు ఈ వర్తమానం అందజేయడం ఎలాగని మిత్రరాజ్యసమితి ఉద్యోగులు తికమకలు పడుతున్నారు.

ఉభయపక్షాలు తమ సేనలను పూర్వపు స్థానాలకు గొనిపోవడం సమస్య ఇంకా పరిష్కారం కాలేదనీ, ఈ సమస్యను తాము తిరిగి చర్చకు గొనిరావచ్చునని భారతప్రతినిధి మిస్టర్ బి. ఆర్. సేన్‌రాయిటర్ విలేఖరితో అన్నారు.

## లంకలో ఎన్నికలు
### ఆగస్టు 23 నుంచి ప్రారంభం

కొలంబో, ఆగస్టు 1—

సోల్బరీ రాజ్యాంగ విధానాన్ని అనుసరించి లంక పార్లమెంటు ఎన్నికలు ఆగస్టు 23 నుంచి ప్రారంభమై సెప్టెంబరు 20 వరకు జరుగుతవని [illegible] గెజెట్ ప్రకటన తెలుపుతున్నది. 89 నియోజకవర్గాలలోను 11 నియోజకవర్గాలలో ఆగస్టు 23 వ తేదీ ఎన్నికలు జరుగుతవి. ఆ తరువాత 19 రోజులు వేర్వేరు తేదీలలో ఎన్నికలు జరుగుతవి.

కొత్తపార్లమెంటు అక్టోబర్‌లో సమావేశమవుతుంది. ఆ తరువాత బ్రిటిష్ కామన్‌వెల్తులో భాగంగా ఉండేవిధంగా బాధ్యతాయుత ప్రభుత్వం సాధించబడుతుంది.

# బొంబాయి రేవులో డచ్చి నౌక
### రేవు కార్మికుల ప్రతికూల ప్రదర్శన

బొంబాయి, జులై 31—

బొంబాయిలోని అలెగ్జాండర్ రేవులో డచ్చి నౌక ఎస్. ఎస్. లాంబ్‌కో ఆగగానే రేవు కార్మికులు ప్రతికూల ప్రదర్శనలు జరిపారు. ఓడలో రవాణాకు పెట్రోల్ టిన్నులను గొనివచ్చిన మోటారులారీలు రేవుకార్మికుల తిరస్కార ఫలితంగా రవాణా కాకుండనే వెనుదిరిగి పోయినవి

## కలకత్తా విద్యార్థుల తీర్మానం

కలకత్తా, ఆగస్టు 1—

కలకత్తాలోని పెక్కు విద్యార్థి ఉద్యమాలు నేడు సమావేశమై ఇండొనీసియాకు సహాయం చెయ్యడం కోసం అధిక ప్రాతినిధ్యంగల ఒక సంఘాన్ని ఏర్పాటు చెయ్యవలెనని తీర్మానించారు.

బెంగాల్‌రాష్ట్రీయ ట్రేడ్‌యూనియన్ జనరల్ కౌన్సిల్ సమావేశమై డచ్చిఓడలు ఇండియాలోని ఏ రేవులనూ ఉపయోగించు కోకుండా ఇండియా, పాకిస్థాన్‌ల ప్రభుత్వాలు నిషేధించాలని ఒక తీర్మానం చేసింది.

ఇండియన్ నేషనల్ అంబ్యులెన్స్‌దళంవారు ఇండొనీసియనుల సహాయానికి వైద్యదళాన్ని, మందులను పంపే ఏర్పాట్లు పూర్తిచేశారట.

## హిందూస్థాన్‌లోని ముస్లింలు
### స్వాతంత్ర్య దినోత్సవం జరపమని విజ్ఞప్తి

కాన్‌పూర్, జులై 30—

ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాలు అత్యుత్సాహంతో జరపవలసినదిగా హిందూస్థాన్‌లోని ముస్లిములను కోరుతూ కాన్‌పూర్ జమియత్ ఉల్‌ఉలేమా అధ్యక్షుడు నేడు ఒక విజ్ఞప్తిచేశారు.

ఆ విజ్ఞప్తిలో ఆయన యిలా అన్నారు:

"హిందువులు, ముస్లిములు విశేషంగా త్యాగాలు చేయడంవల్లనే మనకు స్వాతంత్ర్యం సిద్ధిస్తున్నది. భారత విభజన ప్రతిదేశభక్తుని కల్లోలపరచింది. అయితే, ఈ విభజన తాత్కాలికమైనదే మాత్రమే నని, బ్రిటిష్‌వారి పరిపాలన కారణంగానే ఆ విభజన జరిగిందనీ, ఇండియా తిరిగి సమైక్యం కాగలదని మనం జ్ఞప్తిలో వుంచుకోవాలి."

## అస్సాం ముస్లింలు
### భారతజాతీయ పతాకాన్ని అత్యధికంగా గౌరవించాలని లీగ్ నాయకుని ప్రకటన

గౌహతి, జులై 31—

స్వాతంత్ర్య దినోత్సవంనాడు, అస్సాం ముస్లింలు, వేలకొలదిగా ముందంజవేసి, భారత జాతీయ పతాకంపట్ల తమకున్న ప్రేమ, భక్తి గౌరవాలను ప్రదర్శించ వలసినదిగా కోరుతూ, అస్సాంరాష్ట్రీ ముస్లింలీగ్ తాత్కాలికాధ్యక్షుడు మిస్టర్ అబ్దుల్లా నురుల్‌హక్ నేడు ఒకప్రకటన చేశారు.

## పంజాబ్ సరిహద్దు నిర్ణాయక సంఘం
### బహిరంగ విచారణ పరిసమాప్తి

లాహోర్, జులై 31—

పంజాబ్ సరిహద్దు నిర్ణాయకసంఘం బహిరంగవిచారణ నేటితో పూర్తయిందని సంఘకార్యదర్శులు నేడు ప్రకటించారు.

నేటి వుదయం 10 గంటలకు హైకోర్టు ఆవరణలో సరిహద్దు నిర్ణాయక సంఘం సమావేశమైంది. 11-35 వరకు సర్దార్ హర్నాం సింగ్, సొంధిగారలు శిఖ్ఖుల పక్షాన, 12 నుంచి సాయంకాలం నాలుగు గంటల వరకు మిస్టర్ సెతల్వాడ్ హిందువుల పక్షాన వాదించారు. ఇంతటితో బహిరంగ విచారణ సమాప్తమైంది.

సరిహద్దు నిర్ణాయకసంఘం, అధ్యక్షుడు సర్ సిరిల్‌రాడ్‌క్లిఫ్ అధ్యక్షతన సిమ్లాలో సమావేశం కాగలదు. ఆగస్టు 7 వ తేదీ వరకు సమావేశాలు జరుగగలవు.

## విద్యా విధాన సవరణకు మేధావంతుల సహకారం
### విద్యాశాఖామంత్రి విజ్ఞప్తి

కంచీవరం, జులై 30—

"పెకంతరి విద్యావిధానంలో ప్రభుత్వంవారు మార్పులు చేయబోతున్నారు. ఈ మార్పులపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవాలని ప్రభుత్వం వారి అభిప్రాయం. ఈ విషయంలో మేధావంతుల సలహాలు అత్యవసరంగా కావాలి" అని విద్యాశాఖ మంత్రి అవినాశిలింగం చెట్టియార్ గారు, సోమసుందర కన్యావిద్యాలయ బాలికాపాఠశాల వార్షికోత్సవ సందర్భంలో మాట్లాడుతూ చెప్పారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"కాలేజీలలోనూ, హైస్కూళ్ళలోనూ కూడా పాఠ్యగ్రంథాలు విద్యార్థులకు, విద్యార్థినులకు ఒకే విధంగా ఉండా? లేదా? అనే సమస్యను గురించి అనుభవంగలవారు ప్రభుత్వానికి సూచనచేయాలని కోరుతున్నాను. వైద్యశాస్త్రం, పరిశోధనవంటి విషయాలలో విద్యార్థులు, విద్యార్థినులు వేరువేరు పాఠ్యగ్రంథాలు చదువవలసిన అవసరంలేదు. అయితే భారతీయసంస్కృతికి సంబంధించిన విషయాలుకూడా మహిళామణులు నేర్చుకొన్ననాడే మన జాతీయసంస్కృతి అభివృద్ధి చెందుతుంది."

నాన్‌కింగ్, ఆగస్టు 1—

చైనీస్ స్టేట్‌కౌన్సిల్ నేడు కొన్ని షరతులతో జపాన్‌తో తిరిగి వాణిజ్యం ప్రారంభించడానికి ఆమోదించింది. జపాన్‌తో శాంతిసంధిపై సంతకాలు జరిగేవరకు ఇట్టినిశ్చయంచెయ్యవద్దని పారిశ్రామిక, వ్యాపారసంస్థలు వత్తిడిచేసినా [illegible]

# మిత్రరాజ్యసమితి వాణిజ్య సమావేశం
### ఇండొనీసియా ప్రభుత్వాన్ని ఆహ్వానించడానికి నిశ్చయం
### భారత ప్రతినిధి సూచనకు ఆమోదం

లేక్‌సక్సెస్ (న్యూయార్క్), ఆగస్టు 1—

నవంబర్‌లో క్యూబారాజధాని హవానాలో జరగబోయే మిత్రరాజ్యసమితి వాణిజ్య సమావేశానికి ఇండొనీసియన్ రిపబ్లిక్‌నుకూడా ఆహ్వానించాలని భారతదేశప్రతినిధిచేసినసూచన నేడు మిత్రరాజ్యసమితి ఆర్థిక, సాంఘిక సమావేశంలో ఆమోదించబడింది.

భారత ప్రతినిధిచే చెయ్యబడిన యీ సూచనకు ఆరుదేశాల ప్రతినిధులు అనుకూలంగాను, నాలుగు దేశాలవారు ప్రతికూలంగాను వోటుచేశారు. ఎనిమిది దేశాల ప్రతినిధులు వోటుచెయ్యకుండా తటస్థంగా వుండిపోయారు. ఈ సూచనకు బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా, నెదర్లాండ్స్ ప్రతినిధులు వ్యతిరేకంగా వోటుచేశారు.

భారతదేశ ప్రతినిధిచే చెయ్యబడిన సూచన ఈ క్రిందివిధంగావున్నది.

"ఇండొనీసియన్ రిపబ్లిక్ తన విదేశవ్యాపార వ్యవహారాల విషయంలో వాస్తవ స్వాతంత్ర్యం కలిగివున్నదని, మిత్రరాజ్యసమితి వాణిజ్యసమావేశంలో ఇండొనీసియా రిపబ్లిక్ ప్రభుత్వం పాల్గొనడంవల్ల ఆసమావేశం అధికతరసార్థకత పొందగలదని మిత్రరాజ్యసమితి ఆర్థిక సాంఘిక సంఘం గుర్తిస్తున్నది కనుక ఈ సంఘం మిత్రరాజ్య సమితి వాణిజ్యసమావేశంలో వచ్చి పాల్గొనవలసిందని ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రభుత్వాన్ని ఆహ్వానించడానికి తీర్మానిస్తున్నది.

## జపాన్ శాంతిసంధి సమావేశం
### నిశ్చయాలు అగ్రరాజ్య చతుష్టయంచే చెయ్యబడాలని చైనా కోరిక

వాషింగ్టన్, ఆగస్టు 1—

అమెరికాచే ఏర్పాటు చెయ్యబడుతున్న పదకొండు దేశాల జపాన్ శాంతిసంధి సమావేశంలో అగ్రరాజ్య చతుష్టయంలో అధిక సంఖ్యాకంగా ఆమోదించబడిన విషయాలే అమలుజరపబడాలనే సూత్రం అవలంబించబడాలని చైనా కోరుతున్నదని బాధ్యతగల రాయబారవర్గాలద్వారా తెలియవచ్చింది.

అమెరికా విదేశాంగ కార్యాలయం సమావేశానికి రావలసిందని తాను పంపిన ఆహ్వానానికి చైనా సమాధానం పంపిందని ప్రకటించిందిగాని దానిలోని వివరాలను మాత్రం బహిర్గతం చెయ్యలేదు.

అయితే, చైనా విదేశాంగ మంత్రి నాన్‌కింగ్‌లోని అమెరికా రాయబారితో జరిపినసంభాషణలలోను వాషింగ్టన్‌లోని చైనారాయబారి అమెరికా విదేశాంగ కార్యాలయాధికారులతో జరిపిన చర్చలలోనుకూడా ఈ జపాన్ శాంతిసంధి సమావేశంలో చెయ్యబడే నిశ్చయాలన్నీ అగ్రరాజ్య చతుష్టయం (బ్రిటన్, అమెరికా, రష్యా, చైనాలు)లో మూడు రాజ్యాలవారిచే ఏకగ్రీవంగా ఆమోదించబడినవిగా వుండాలని వారు స్పష్టపరచినట్టు తెలుస్తున్నది.

ఈ విధానం అమెరికా యేర్పాటు చేసినదానికి విరుద్ధంగా వున్నది. ఈ సమావేశంలో చెయ్యబడే నిశ్చయాలన్నీ దీనిలో పాల్గొనే దేశాలలో మూడింట రెండు వంతుల దేశాలచే ఆమోదించబడాలని అమెరికా ఉద్దేశిస్తున్నది.

### సమావేశం వాయిదా పడవచ్చు

జపాన్ శాంతిసంధి విషయమై ప్రాథమిక సంభాషణలు జరిపే నిమిత్తం అమెరికా యేర్పాటు చేసిన సమావేశం ఆగస్టు 19 వ తేదీని ప్రారంభించడానికి ప్రస్తుతానికి నిశ్చయించబడినప్పటికీ అమెరికా ఈ సమావేశాన్ని వాయిదా వేస్తుందని నేడు ఇచ్చటి బాధ్యతగల రాయబారవర్గాలలో విశ్వసించబడుతున్నది.

రష్యా ఇటి సమావేశంలో తాను పాల్గొనజాలనని స్పష్టంగా చెప్పివేసింది. ఇంక బ్రిటన్, తక్కిన డొమినియన్ దేశాలు, ఈ విషయం చర్చించడానికే కాన్‌బెర్రాలో ఆగస్టు 26 వ తేదీని కామన్వెల్తు దేశాలు సమావేశం కావడానికి యేర్పాటుచేసుకొన్నవి గనుక దానికి అభ్యంతరం జరగకుండా అమెరికా తలపెట్టిన యీ సమావేశాన్ని వాయిదావెయ్యమని కోరాయి.

## యూరోపియన్ శాంతిసంధులు
### ధ్రువపరచడాన్ని వాయిదా వెయ్యమని రష్యా విజ్ఞప్తి

లండన్, జులై 30—

ఇటలీ, రుమేనియా, హంగేరీ, బల్గేరియా, ఫిన్లెండ్‌లతో చేసుకొన్న శాంతిసంధులను ధ్రువపరిచేకార్యక్రమాన్ని పూర్వపు శత్రురాజ్యాలు (జర్మనీ, ఇటలీ మున్నగునవి) వాటిని ధ్రువపరిచేదాకా మిత్రరాజ్యాలు వాయిదా వెయ్యవలసిందని సోవియట్ రష్యా తన రాయబారిద్వారా బ్రిటన్‌ను కోరిందని నేడు లండన్‌లో ఒక విదేశాంగ కార్యాలయాధికారి తెలియజేశారు.

మొదటి అయిదు శాంతిసంధులు ధ్రువపరచబడడానికి తనకెట్టి అభ్యంతరంలేదని కూడా రష్యా తెలియజేసిందట.

రష్యా ఈ విషయంలో తన సమాధానం పంపడంలో ఆలస్యం చెయ్యడమే కాకుండా ఇప్పుడు కార్యక్రమాన్ని వాయిదా వెయ్యాలనికూడా కోరుతున్నది.

ఈ శాంతి సంధులను సాధ్యమైనంత శీఘ్రంగా అమలు జరపాలని ఎదురుచూస్తున్న బ్రిటన్ ఈ రష్యన్ ప్రతిపాదనకు అంగీకరించపోవచ్చు.

కలకత్తా, జులై 31—

వచ్చే సోమవారంనుంచి కలకత్తానుంచి కూర్పు పాకిస్థాన్ ప్రభుత్వోద్యోగులు ఢాకాకు బయలుదేరి వెళతారని తెలుస్తున్నది.

# విపణి వీధి

### సవరను రేటు

మద్రాసు, ఆగస్టు 2—

| | రు. అ. పై. |
|---|---|
| సవరం చిల్లరదర | 73-0-0 |
| పాట్లా బంగారం | 108-14-0 |
| మూసా బంగారం | 107-10-0 |
| వెండి వందతులాలు | 175-8-0 |
| వెండి తులం | 1-13-0 |
| **ఆముదం** | |
| బారువ | 345-0-0 |
| **పంచదార** | |
| 2 అందరు "లోహట్లు" | 65-7-0 |
| **వేరుశెనగగింజలు** | |
| (53 పౌనులు) మెషిన్ సరకు కొత్తది "బజారు దర" | 147-0-0 147-0-0 |
| వేరుశెనగనూనె బజారు దర (రెడి) | 316-0-0 317-0-0 |
| **కొబ్బరినూనె** | |
| (38 పౌన్లు) గల డబ్బి 1 కి | 32-4-0 |

### న్యూయార్క్ ప్రత్తి [అక్టోబర్]

ఆగస్టు 31—

| | |
|---|---|
| నేటి ఓపెనింగు | 34.94 |
| నేటి క్లోజింగు | 32.50 |

1947 సర్వజిత్‌నామ సంవత్సర అధికశ్రావణ బహుళ విదియ ఆదివారం ఆగస్టు 3-వ తేదీ
పాడ్యమి ఉదయం 7-29 గంటలవరకు
ధనిష్ఠ నక్షత్రం రాత్రి 11-53 గంటలవరకు
వర్జ్యం. లేదు.

## మద్రాసు రేడియో
### ఆదివారం, ఆగస్టు 3

211 మీటర్లలో: ఉదయం 7-0 స్వాగతం. 7-10 అరియకుడి రామానుజఅయ్యంగార్ (రికార్డులు). 7-30 టాకీగీతాలు. 8-15 టాకీగీతాలు. 8-30 చిత్రమయజగత్తు (తెలుగు). 9-0 రికార్డులు. మధ్యాహ్నం 12-30 రికార్డులు. 1-0 నిలయవిద్వాంసుల వాద్యగోష్ఠి. 2-5 దిలీపుబా. 2-15 పిల్లలకు కార్యక్రమం (తెలుగు). 3-0 సుశీలా అమృతరామన్ (గాత్రం) సాయంకాలం 4-0 సినిమా పాటలు. 5-30 ఎం. జి నాగోజీ రావు (గాత్రం). 6-20 కె. సి దే (రికార్డులు). 6-30 ఎ. వి. వెల్లమ్మాళ్ (గాత్రం). రాత్రి 7-0 ఎస్. శంకరన్ (గాత్రం) రాత్రి 7-45 వి. నేతు రామయ్య (పిడేలు). 8-30 మాయవరం వి. సరస్వతి (గాత్రం).

41.32 మీటర్లలో, సాయంకాలం 6-30 గ్రామస్థులకు కార్యక్రమం (తెలుగు).

## మైసూరులో సత్యాగ్రహోద్యమం
### అనివార్యం కావచ్చునని శ్రీ భాష్యం సూచన

హైదరాబాదు (దక్కన్), ఆగస్టు 1—

"ఆగస్టు 9 తేదీ దాటినిమ్మట బాధ్యతాయుత ప్రభుత్వ నిర్మాణానికి నమ్మకిస్తూ మైసూర్ దివాన్ ప్రకటన చేయని పక్షంలో సత్యాగ్రహాన్ని సాగించడం వినా, స్టేట్ కాంగ్రెస్‌కు మరొక మార్గం వుండబోదు" అని మైసూరుస్టేట్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. టి. భాష్యంగారు నేటి ఉదయం విమానంలో ఇక్కడికి వచ్చిన వెంటనే పత్రికా విలేఖరి ఇంటర్వ్యూ చేయగా అన్నారు.

ఆగస్టు 9 వ తేదీన మైసూరులో సత్యాగ్రహ ప్రారంభాన్ని గురించి నిర్ణయించడానికై కాంగ్రెసు సంఘ సమావేశం నిర్ణయించబడింది.

## ఆగస్టు వీరులకు తిరిగి ఉద్యోగాలు
### బీహార్ ప్రభుత్వ చర్య

రాంచి, జులై 29—

1942 ఆగస్టు ఉద్యమంలో ఉద్యోగాలనుంచి బర్తరఫ్ చేయబడిన జంషెడ్‌పూర్ పోలీసులందరికీ, ఆగస్టు 15 లోపల తిరిగి ఉద్యోగాలివ్వబడుతవని అతి విశ్వసనీయంగా తెలియవస్తున్నది.

బీహార్ రాష్ట్రంలో 12 మంది రాజకీయఖైదీలు ఇంకా శిక్ష అనుభవిస్తున్నారట. స్వాతంత్ర్య దినోత్సవసందర్భంగా వీరందరూ విడుదల చేయబడగలరని కూడా తెలుస్తున్నది.

తెనాలి, జులై 31—

శ్రీ జంపాల సాంబశివరావుగారు (ఎన్నికోద్యోగి) ఈ విధంగా ప్రకటన చేస్తున్నారు.

"ఆగస్టు 11, 12, 13 14 తేదీలలో తెనాలి తాలూకాలోని అన్ని గ్రామ కాంగ్రెస్ సంఘాల ఎన్నికలు, ఆంధ్రరాష్ట్రీ రాజకీయ మహాసభ ప్రతినిధుల ఎన్నికలు జరుగుతవి. కార్యవర్గం ఆయిదుగురికి మించకూడదు. ప్రతినిధులను కార్య వర్గంనుంచి ముగ్గురిని ఎన్నుకోవాలి."




డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు
రాజమండ్రి
(మందులను ప్రసిద్ధముగ తయారుచేయువారు)

కేశకుసుమ్
ప్రశస్తమైన తలనూనె
వెంట్రుకలు రాలిపోవు. మురద వుండదు. శిరోజ వృద్ధికి, మృదుత్వానికి, సౌందర్యానికి అత్యద్భుత సాధనం.
RATHOD TRADING COMPANY.
21, THOLASINGAM ST. SOWCARPET, MADRAS

ఏటా - అశోక
ఫీలపాలిత ఏర్పడినది. శ్వేతర క్తప్రదరములు, ఋతుశూల ఋతుబద్ధము, నడుమునొప్పి, నిద్ర లేకుంటుట, బలహీనము మొదలగు గర్భాశయ వ్యాధులను పోగొట్టి, టానిక్కుగా పనిచేయును. గర్భిణీస్త్రీల వ్యాధులకు అమోఘమైనది.
మద్రాసు రాష్ట్రమునకు ఏజెంట్లు:
దాదా అండ్ కో., పి. టి. మద్రాసు
అన్ని టవున్లలోను స్టాకిస్టులు కావాలి.

టాన్సో-క్యూర్
ఆపరేషన్ లేకయె గొంతులోనికండలను హరించును.
సెలకు మందు సీసా రు. 4/.
మావద్ద అన్నిరకములఆయుర్వేద ఔషధములుదొరకును.
శ్రీచెన్నకేశవఫార్మసి,మునిపట్నం.

టెక్స్‌టైల్ మిల్లులకు, పవర్‌లూమ్, హాండ్ లూమ్ ఫ్యాక్టరీలకు ముఖ్యమైన ప్రకటన నం. 1.
మీకు కావలసిన బాబిన్స్, షటిల్స్, స్టీల్ రీడ్స్, వైర్ హీల్డ్స్, కాటన్ హీల్డ్స్, పికర్స్, బఫర్స్, పికింగ్ బాండ్స్ వగైరా టెక్స్‌టైల్ సామగ్రికి అంతటికి ఈ క్రింది విలాసానికి వ్రాసి, ఆర్డర్లు ఇవ్వవలసిందని కోరుచున్నాము.
మెసర్స్ నందువామ్ పటేల్ అండ్ కో.
48/49 అల్లీ చేంబర్స్, టామరిండ్ లేన్, ఫోర్ట్, బొంబాయి.

బహిష్టు
ఏ కారణంవలన, ఎంత కాలంగా నిలిచిపోయినా, "దుంటకి రేచక"ని ఉపయోగిస్తే, 24 గంటలలో నిరపాయంగా సులభంగా బహిష్టు అవుతుంది. అమోఘంగా పని చేస్తుంది. కాంట్రాక్టు వ్రాసి ఇస్తాము గవర్నమెంటు రిజిస్టర్డ్, గ్యారంటీడ్ రు 4-4-0.
"దంపతి-సఖి" మీ ఇష్టానుసారం సంతాననిగ్రహం. అమోఘంగా పనిచేస్తుంది విరపాయమైనది; శాశ్వత గుణమిచ్చేది రు 4-4-0. తాత్కాలిక గుణమిచ్చేది రు 2-0-0
వి. పి. ఖర్చు 12 అణాలు ప్రత్యేకం.
శక్తి "మదన విలాస్ రసాయన్" నిర్వీర్యతను, నరాల దౌర్బల్యం, శక్తిహీనత మందగొట్టుతనం మున్నగువాటిని అత్యద్భుతంగా పారద్రోలుతుంది 7 రోజులు ఉపయోగిస్తేచాలు. దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి.
వెల రు. 2-8-0.
Kaviraj M. Kabyatirtha
70, Cornwalis Street, Calcutta.

# లివరెట్స్



లివరెట్సు కంపెనీ, తణుకు.

దత్తమండలాలకు డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్స్ ఇందిర మెడికో సర్జికల్ హాల్, అనంతపురం.

## దక్కన్
ఆరు బీడీలనే వాడుడు

మావద్ద ప్రఖ్యాతిబడసిన మైసూరు, నిప్పాని, పండరాపూరు, ఆలంపూరు మొదలగు పట్టణములయొక్క పొగాకులతో తయారు చేయబడినవి. సర్వజన యోగ్యమైన బీడీలు అన్ని చోట్ల దొరకును. ఒక్కసారి వాడి చూచిన మీకే తెలియును.

సోల్ ఏజంటు:
కండే సూర్యనారాయణ,
ఖమ్మంమెట్టు — — నైజాం

గుఱ్ఱంమార్కు అమృతాంజనము

కృష్ణా, గుంటూరు వ. గోదావరి జిల్లాలకు
సోల్ ఏజంట్లు:
వియోకాంటినెంటల్ ఏజెన్సీస్, బెజవాడ.

## రాజ్ సిరాలు
ఫౌంటెన్ కలములకు ప్రశస్తమైనవి
వి. ఎస్. కుమారన్ & బ్రదర్సు, చీరాల

## మీ నెత్తిపై చర్మము

తలవెంట్రుకలలోనుంచి కనిపిస్తున్నదా? అయితే, రాలిపోతున్న వెంట్రుకల స్థానంలో క్రొత్తవి మొలవడం లేదన్నమాట. ఇలాగ క్రమక్రమంగా వెంట్రుకలు రాలడంమూలంగా, మీకు పూర్తిగా బట్టతల సంప్రాప్తిస్తుంది. బట్టతల, ముసలితనం చిహ్నాలను రెండింటిని రానివ్వకుండా మిమ్ము కేశవర్ధిని సంరక్షించగలదు. అట్టి పరిస్థితిలో అనవసరంగా మీరు అనాకారానికి పాల్పడడం ఎందుకు?

శరదృతువులో ఆకులు రాలిపోయినా, చెట్లు వసంతకాలంలో తిరిగి చిగురుస్తాయి. కాని, మనం ఒకదశలో అశ్రద్ధచేస్తే, ఒకసారి రాలిపోయిన వెంట్రుకలు మళ్ళీ రావు. కాబట్టి, మీరు వెంట్రుకలను రాలిపోనివ్వక, కేశవర్ధినిని సకాలంలో ఉపయోగించి, యౌవనాన్ని కాపాడుకొండి.

సకాలంలో—అని ఎందుకంటున్నామంటే, మీరు సరియైన సమయంలో కేశవర్ధినిని వాడకపోతే, మీ వ్యాధినివారణకు అవకాశాలను కోల్పోతారు ఆవిధంగా పూర్తిగా బట్టతల అవడానికి దారిచ్చినవారౌతారు. అందువల్ల జాగుచేయకుండా, అమూల్యమైన కాలాన్ని శిరోజవృద్ధికి వినియోగించుకొండి ఇందుకు తగు కాలం మించకపూర్వమే

# కేశవర్ధిని

ఉపయోగించండి!

| | |
|---|---|
| కేశవర్ధిని | 12 అణాలు |
| కేశవర్ధిని వాజా | 12 అణాలు |

[illegible] స్ప్రింగ్ బ్లాక్ ప్రత్యేకం.
మా డీలర్లనుండి, లేక ఈ క్రిందివిలాసంనుంచి పొందవచ్చును:
సౌత్ ఇండియా కెమికల్స్
కోయంబత్తూరు

[illegible] సకలానికి [illegible] "మనోరీన్" [illegible] వెల రు 2/- [illegible] ప్రత్యేకం. [illegible]
Kaviraj B K CHAKRABORTY,
Bidhyabhushan, Vishag Patna
1158 Cornowallis Street, Calcutta.


# సోషలిస్ట్ రిపబ్లికన్ పార్టీ

## శ్రీ శరత్ చంద్రబోస్ సంస్థాపించిన నూతన భారత రాజకీయపక్షం

కలకత్తా, ఆగస్టు 1—

శ్రీ శరత్‌చంద్రబోస్ సోషలిస్ట్ రిపబ్లికన్ పార్టీని కొత్తగా ఏర్పరుస్తున్నట్లు నేడు ఒక ప్రకటన చేశారు.

"భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని ఒనగూర్చడమే ఈ కొత్తపార్టీ ప్రధానలక్ష్యం. ఇంకా దీని లక్ష్యాలివి: విదేశరాజ్యాల పలుకుబడినుంచి, కంట్రోల్‌నుంచి భారతదేశానికి సంపూర్ణంగా విముక్తి కలిగించడం; భారత సంస్థానాలలో నిరంకుశ పరిపాలనను అంతమొందించడం; భాషాప్రయుక్త పద్ధతులపై సోషలిస్ట్ రిపబ్లిక్ సంస్థల స్థాపన; ఈదేశంలో సోషలిస్ట్ రిపబ్లిక్ సంస్థల యూనియన్ స్థాపన.

ఈ కొత్తపార్టీ నేతాజీ సుభాస్‌చంద్రబోస్ ఆశయాలను నేపరతుగా ఆమోదిస్తుంది. నేతాజీ తలపెట్టిన, ప్రారంభించిన యత్నాలను కొనసాగించడమే ఈ పార్టీవారి ప్రధానోద్దేశం.

విభక్త భారతదేశం ఆర్థికంగా చాలా వెనుకబడి వుంటుందనీ, దాని రాజకీయ శక్తికూడా కుంటుపడుతుందనీ ఈ పార్టీ అభిప్రాయపడుతున్నది. అందువలన తిరిగి సోషలిస్టు సూత్రాల ప్రాతిపదికపై యావద్భారతదేశ సమైక్యత చేకూర్చడానికి ఈ పార్టీ కృషిచేస్తుంది. బ్రిటిష్‌వారి పలుకుబడి, అధికారాలు, కంట్రోల్‌నుంచి ఇండియాకు విముక్తికలిగించడానికి ఈ పార్టీ దీక్షగా పనిచేస్తుంది. ఇండియాలో బ్రిటిష్ ప్రయోజనాలకు ఎంతమాత్రం ఆస్కారంలేకుండా చేస్తుంది. భారతదేశంలో ప్రతీపవర్గాలు బ్రిటిష్ సామ్రాజ్యవర్గాలతో భాగస్వామ్యం, ఒడంబడికలు చేసుకునే యత్నాలను భంగపరచడానికికూడా ఈ కొత్త పార్టీ పాటుపడుతుంది.

భారతదేశంలోని భాషాప్రయుక్త ప్రాంతాలు సంపూర్ణంగా స్వేచ్ఛ, సర్వస్వతంత్రాధికారాలు కలిగివుండడం, వాటి అభివృద్ధికి ఎట్టి అంతరాయాలు లేకుండడం చాలాముఖ్యమని, ఈ విషయంలో యూనియన్ ప్రభుత్వం జోక్యం కలిగించుకోకూడదని ఈ పార్టీ అభిప్రాయపడుతున్నది.

స్వతంత్ర భారతదేశంలో భూమిని వాస్తవంగా దున్నేవానికే భూమిపై హక్కువుండాలని ఈపార్టీ దృఢవిశ్వాసం. అందువలన భూస్వామ్య విధానాన్ని అంతమొందించడం. గ్రామస్థులకు ఋణభారాన్ని తొలగించడం ఈ పార్టీ ప్రధానాశయం. సహకార పద్ధతులలోను, కార్మీయ పద్ధతులలోను వ్యవసాయాభివృద్ధిని ఈ పార్టీ ప్రోత్సహిస్తుంది. దేశంలోని కీలకపరిశ్రమలన్నీ దేశప్రజలకే చెందాలనీ, అవి ప్రభుత్వ యాజమాన్యం క్రింద వుండాలనీ, ప్రజోపయోగం నిమిత్తం ఒక ఉత్పత్తి ప్రణాళికను అనుసరించి ఈ పరిశ్రమలు నడపబడుతుండాలనీ ఈ పార్టీ అభిప్రాయపడు తున్నది.

విస్తృత్త సరఫరాద్వారా దేశంలో సోషలిస్టు సూత్రాలపై పారిశ్రామికాభివృద్ధికి కృషి చేయడమే యూనియన్ ప్రభుత్వానికి, దానికింద వుండే రిపబ్లిక్ ప్రభుత్వాలకు ముఖ్యవిధిగా ఈ పార్టీ భావిస్తున్నది. యావద్భారతదేశం సక్రమంగా అభివృద్ధి చెందడం నిమిత్తం యూనియన్ ప్రభుత్వమే ఒక కేంద్ర పారిశ్రామిక పునర్నిర్మాణ సంఘాన్ని నియమించాలనీ, దానిద్వారా దేశంలో దేశ పరిశ్రమలను, అభివృద్ధిచేయాలనీ ఈ పార్టీ అభిప్రాయపడుతున్నది.

ఇండియాలో వివిధ భాషాప్రాంతాలు పరస్పర వ్యవహారాల సందర్భంలో హిందూస్థానీ భాషనే ఇంగ్లీషు అక్షరాలతో వ్రాయాలని ఈ పార్టీ అభిప్రాయం.

ఇంకా ఈ పార్టీ ఆశయాలివి: "దేశంలో అన్ని సంఘాలు వారివారి మతవిధుల నిర్వహణ సందర్భంలో స్వేచ్ఛాధికారాలు కలిగివుండాలి. ప్రజలకు యూనివర్సిటీ విద్యతోసహా ఉచితంగా విద్య నేర్పాలి. సంఘంలో స్త్రీ, పురుషులకు సమానంగా హక్కులు వుండాలి దేశంలో సాంఘిక, వైజ్ఞానిక ప్రజాజీవన రంగాలలో అగ్రస్థానం అలంకరించడానికి స్త్రీలకు హక్కు వుండాలి. స్వతంత్ర భారతదేశంలో ప్రజలందరూ [illegible]న్నతికి తగిన సేవచేయాలి. అందుకు ప్రతిఫలంగా ప్రభుత్వంనుంచి అన్నవసతి సదుపాయాలు కోరడానికి ప్రజలకు హక్కు వుండాలి భారతదేశంలో యువకులు నిర్బంధంగా సైన్యంలో పనిచేయాలి.

భారతదేశం సజీవంగా వుండాలంటే, మన హృదయాలలో పాతుకుపోయిన మతవైషమ్యాలను సమూలంగా పెకిలించవలసి వుంటుందనీ, మనను ఎదుర్కొనే ప్రతిసమస్యను జాతీయ, సాంఘిక దృక్పథంతోనే పరిష్కరించ నవసరం లేదనీ ఈ పార్టీ అభిప్రాయపడుతున్నది.

నేతాజీ సుభాస్ చంద్రబోస్ ఆదర్శాలను, కార్యక్రమాన్ని అమలుజరపడంనిమిత్తం ప్రజలందరూ ఐకమత్య, క్రమశిక్షణలతో మెలగి సోషలిస్టు రిపబ్లికన్ పార్టీగా ఏర్పడాలని ఈ పార్టీ ప్రకటిస్తున్నది.

ఈ మధ్య కలకత్తాలో జులై 11, 12, 13 తేదీలలో సుభాస్ వైజ్ఞానికసంస్థలో జరిగిన మహాసభలో సభ్యులు ఇట్టి కొత్తపార్టీ నిర్మాణావశ్యకతను గురించి నొక్కి చెప్పారు. ఈ సభవారు ఈ విషయంపై ఒక తీర్మానం చేసినమీదట నేను నా సహచరులతోను, దేశం అంతటాగల మిత్రులతోను, వివిధమతాలకు చెందినవారితోను ఆలోచించినమీదట, ఇట్టి పార్టీని వెంటనే స్థాపించడానికి నిశ్చయించుకున్నాను.కాబట్టి "సోషలిస్టురిపబ్లికన్" పార్టీ అనే పేరుతో నేను ఒక పార్టీ ఏర్పడినట్లు ప్రకటిస్తున్నాను.

## విద్యార్థుల కర్తవ్యం

### శ్రీ జి. రామచంద్రన్ ప్రకటన

మద్రాసు, జులై 29—

అఖిలభారత కాంగ్రెస్‌కమిటీ తాలూకు విద్యార్థి శాఖ కార్యదర్శి ఈ క్రింది ప్రకటనచేశారు:

"విద్యార్థులు అవలంబించవలసిన కార్యక్రమ విధానాలనుగురించి తెలియజేయవలసిందని అనేక రాష్ట్ర విద్యార్థిసంఘాలవారు మా కార్యాలయానికి లేఖలు వ్రాస్తున్నారు దేశంలోని రాజకీయ పరిస్థితుల విపరీత పరిణామాలనుబట్టి ఈ క్రింది కార్యక్రమాన్ని విద్యార్థులంతా వెంటనే అమలుపరచాలని కోరుతున్నాను.

"మతసామరస్యం:- ఈ విషయాన్నిగురించి మన నాయకులు ఎంతోకాలంనుంచి చెబుతున్నారు మతసామరస్యం కావాలని కాంగ్రెసు, లీగులు కూడా కోరుతున్నవి కనుక విద్యార్థులలో మత సామరస్యం కలగజేయడానికి వెంటనే పూనుకోవాలి.

"కులతత్వ నిర్మూలనం:- హిందూసంఘంలోనేగాకుండా తదితర సంఘాలలోకూడా కులతత్వజాడ్యం బాగా వ్యాపించింది. ఈ జాడ్యం ఉన్నంతవరకు మతసామరస్యం చేకూర్చడం చాలాకష్టం. కనక విద్యార్థులంతా కులభేదాలకు తావీయక సర్వమత సమతాభావంతో కలిసి మెలిసి ఉండటానికి ప్రయత్నించాలి.

"ఆర్థిక సమానత్వం:—మహాత్మా గాంధీ నిర్మాణ కార్యక్రమంలో ఇది ముఖ్యమైంది. విద్యార్థులంతా నిర్మాణ కార్యక్రమ విధానాన్ని గురించి శ్రద్ధగా పరిశీలించి, దీని ప్రాముఖ్యాన్ని గురించి అర్థం చేసుకొని, వయోజన విద్యాప్రచారం, గ్రామాలలో ఆరోగ్య ప్రచారం, క్లబ్బులు, గ్రంథాలయాల ద్వారా విజ్ఞాన ప్రచారం మొదలగువానికి పూనుకోవాలి.

"నిర్మాణ కార్యక్రమ కేంద్రాలు:—గ్రామాలలోను, కూలివాడలలోను కొన్ని నిర్మాణ కార్యక్రమ కేంద్రాలను ఏర్పాటుచేసుకొని, వాటిద్వారా నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించాలి. ఈ ఈ విషయంలో సలహాలు కావాలంటే మాకు తెలియజేస్తే వెంటనే తగిన సలహా, సహాయం చేస్తాం."



"లక్సు టాయిలెట్ సబ్బుతో మీచర్మమును శుద్ధముగను, అందముగను యుంచుకొనండి" అని కూమారి ఎస్. రాజం చెప్పుచున్నది

సినిమా తారలకు సౌందర్య మునిచ్చు సబ్బు

LTS. 168-111-40 TL LEVER BROTHERS (INDIA) LIMITED

## "సమధర్మ" అను తెలుగు
అతివాద జాతీయ వారపత్రిక త్వరలో వెలువడనున్నది

సుమారు 15 సంవత్సరములు జాతీయోద్యమంలో కారాగార మొనర్చి, మదరాసు కుట్రకేసులలో మనకు చిరపరిచితులగు శ్రీ టి కన్ననుగారి సంపాదకత్వమున త్వరలో వెలువడనున్నది. ప్రతులకు త్వరపడుడు. ఏజెంటులు యీ దిగువ చిరునామాకు వ్రాయండి.

సమధర్మ,
8, షణ్ముగరాయన్ వీధి - తాండలపేట - మద్రాసు

## నేతాజీ ఆమ్లా హెయిర్ ఆయిల్

సువాసనతో కూడిన వనమూలికలతో తయారుకాబడినది. తలవెంట్రుకలను పెంచును. కురుల్ను బలమునిచ్చి నల్లగ నిగనిగలాడు నిసిపాటి వెంట్రుకల నిచ్చుటలో సాటిలేనిది తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేను కొరకుట మొదలగువాటిని నివారించును. వాడినయెడల గుణమును గుర్తించగలరు. పోస్టేజి ప్రత్యేకం సీసా 1 కి రూ. 1-8-0.

శ్రీ కృష్ణా సోపు వర్క్సు; శివాలయం వీధి, బెజవాడ

## కుష్ఠు ★ బొల్లి

గ్యారంటీ చికిత్స

వాడబడుచున్నవి మా ఔషధరాజములే!

"స్వర్గానుభవం" తిరిగి అంతటనూ

అయ్యా,

మీ ఒకటో రకమైన అత్యద్భుత కుష్ఠురోగ నివారిణి నా వ్యాధిని సంపూర్ణంగా పోగొట్టినది. కాబట్టి మీ ఔషధం కుష్ఠురోగులపాలిట నిజంగా వరప్రసాదమే. "నా శరీరం మీది మచ్చలన్నీ పూర్తిగా మాయమైపోయాయి. సర్వత్రా స్వర్గానుభవం కలుగుతున్నది. ఇదివరకు మచ్చలుపడిన భాగాలలో ప్రస్తుతం చెమటకూడా పట్టుతున్నది. దీనినిబట్టి వ్యాధి సంపూర్ణంగా నివారణ అయినట్లే పర్యవసానం ఏర్పరచుకుంటున్నాను."

ఇట్లు,
(సం) రొంగాలి అప్పలస్వామి నాయుడు
డెంకాడ, విజయనగరం తాలూకా.

క్రొత్తగా అచ్చువేయబడిన మా పెద్ద తెలుగు కేటలాగులు,
10 భాషలలో కేటలాగులు, యోగ్యతాపత్రములు
ఉచితము!
ఇతర మందులు వాడుటకు పూర్వమే కార్డు వ్రాయుడు, నేడే!
పోస్టుఖర్చులు పంపనక్కరలేదు

# రెడ్డి & కో

(రిజిస్టర్డ్)
గోపాలపురము, తణుకు, తూర్పుగోదావరిజిల్లా
● బ్రాంచి ఆఫీసులు ●

| బెజవాడ | వాల్తేరు | సికింద్రాబాదు | కటక్ |
|---|---|---|---|
| గాంధీచౌకం | ఆర్ ఎస్ వాల్తేరు | 8060, కింగ్స్ వే | బక్సిబజార్ |

★ నెల్లూరు ★ కాపువీధి
ఫజల్ నగర్ గోరఖ్‌పూర్


## గ్రహస్థితి:

వృషభంలో రాహువు, మిథునంలో శుక్ర బుధులు, కటకంలో సూర్య శుక్ర శనులు, తులలో గురువు, వృశ్చికంలో కేతువు, మకర కుంభ మీన మేషాలలో చంద్రుడు.

● ● ●

బంగారు ధర ఈవారం 6, 7 తేదీలలో తేజీ వస్తుంది.

● ● ●

వేరుశనగ నూనె, పప్పుల ధరలు గత వారంకన్న ప్రోత్సాహకరంగా కనబడుతవి మార్పులు ఎక్కువ.

● ● ●

పసుపు ధరలో గత వారంకన్న కొంచెం తేజీ రాగల సూచనలున్నవి.

★ ★ ★

# తారాబలం-చంద్రబలం

[ఆగస్టు 3 వ తేదీ ఆదివారంనుంచి, ఆగస్టు 9 వ తేదీ శనివారంవరకు]

**మేషం** [అశ్విని, భరణి, కృత్తిక 1 పా.]
మీరు ఈ వారంలో మంచి ఉచ్చస్థితిలోకి పోవటానికి అనుకూలమయిన అవకాశాలు వస్తవి. కుటుంబంలో గత 2, 3 వారాలలో కనుపిస్తున్న కలహాలు ధనవ్యయం ఈవారం తగ్గిపోతవి. వ్యవహారాలలో అనుకూలమయిన కాలం అయినప్పటికీ ఇతరుల మనసు నొప్పించటంకాని, ఎక్కువ ఆశకు పోవటంకాని జరగకుండా మాత్రం చూచుకొనటం అవసరం. సభలలో గౌరవం కీర్తిపొంద గలుగుతారు. మీ వృత్తికి భంగం కలుగుతుందని ఒకటి రెండు పర్యాయములు కనుపించినా ఆదుర్దా పడవలసిన పరిస్థితులు రావు ఆదాయం పెరుగుతుంది. బంధువులవద్దనుంచి శుభవార్తలు, ఆధారం లేకూడిన ఉత్తరాలు వస్తవి విద్యార్థులకు ఉత్సాహంగా విద్య సాగుతుంది మానసికంగా శ్రమపడి పనిచెయ్యవలసినవారికి ఈ వారం శుభప్రదం. ప్రయాణాలు సుఖంగా జరుగుతవి. వారాంతంలో స్త్రీలతో కలహాలు వస్తవి. 6, 7 లలో కారణం లేనిభయం, త్రిప్పట ప్రయోజనంలేని ఖర్చులు.

**వృషభం** [కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.]
ఈవారం మీ ఉత్సాహానికి భంగం కలిగే కొన్ని సంఘటనలు జరగటంవల్ల ఈవారం మీరు చెయ్యదలచుకొన్న ముఖ్యమయిన పనులలో స్వల్పమయిన మాంద్యం ఏర్పడి దానిమూలంగా ధనవ్యయంకూడా ఏర్పడుతుంది. మీకు ఎంత ఉత్సాహశక్తి, వ్యవహార జ్ఞానమూ ఉన్న స్వకీయ విషయాలలో ఇతరుల సలహా కోరటంవల్ల కొన్ని సందర్భాలలో కలహాలు పెంచుకొనటం జరుగుతుంది. మీవృత్తి ఉద్యోగాలు ఏలోపమున్నా లేకుండా సాధారణంగా నడుస్తవి. మిత్రులుకాని లేక మరెవరైనా మిమ్ములను జామీనువంటి పనులలో దించటానికి సలహాలిస్తారు. మీరు తొందరపడక జాగ్రత్తగా ఉంటటం అవసరం. స్త్రీలకు ఈవారం మానసికంగా బాధ, బంధువుల క్షేమవార్తలు ఆలస్యంగా రావటంవల్ల ఈలోపుగా ఆదుర్దాకలుగుతుంది. చోరభయం, విషజంతు భయం, జాగ్రత్తగా ఉంటటం మంచిది. 7, 8, 9 లలో అంది వచ్చినట్లు కనుపించిన పనులు తప్పిపోతవి, మిత్రులతో కలహప్రసంగాలు వస్తవి. స్వల్ప ధనలాభం.

**మిథునం** [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.]
ఈవారం మిమ్మలను అనుసరించుకొని బంధుమిత్రులు మీమాటప్రకారం నడుచుకొంటారు. మీరు ఏపని ఆరంభించినప్పటికీ ఎలా చెయ్యగలమా అని మొదట ఆలోస్తారు. అయినప్పటికీ గోచారబలంవల్ల అన్నీఅనుకూలంగా ఆపే జరిగిపోతవి. అలా జరగటానికి మీ బుద్ధి బలమే కారణం అని చెప్పాలి. ఆదాయం పెరుగుతుంది. మీరు చెప్పిన ఆలోచనలకు ఎక్కువ ఇతరులు ఆటంకాలు చెప్పినా అంతమాత్రంచేత మీరు నిరుత్సాహం పడవలసిన అగత్యం అవసరం లేదు. ఎకువులను కొనటానికి ఈవారం శుభప్రదమయినది ప్రయాణాలు చెయ్యవలసివస్తుంది. కాని మీరు అనుకొన్నంత కష్టంకాని, ధనవ్యయంకాని ఉండవు పుణ్యకార్యాలు చేస్తారు ఈసమయంలో భూములు కొనటంకాని, ఇండ్లుకట్టటనుగురించి ప్రయత్నిస్తే కొద్దిరోజులలో అనుకూలించగల అవకాశాలున్నవి గణితశాస్త్రజ్ఞులకు, ప్లీడర్లకు ఈవారం అనుకూలంగా వుంటుంది. గౌరవం సంపాదిస్తారు. 4, 5, 6 లు ఆకస్మాత్తుగా ధనలాభం మిత్రులసహాయం లభిస్తుంది.

**కర్కాటకం** [పునర్వసు 4 పా. పుష్యమి. ఆశ్లేష]
మీకు ప్రస్తుతంలో ఏ ఆలోచన నిలకడగా ఉండదు. మీరు అనుకున్న కొన్ని పనులు మీ ఉద్దేశ్యం ప్రకారం జరుగకపోవటం వల్ల మనస్సుకు హుషారు కనుపించదు. ధనాదాయం అధికంగానే ఉన్నా, కుటుంబంలోనూ బంధుమిత్రుల మూలంగానూ ఖర్చులు విపరీతంగా అవుతవి. ప్రస్తుతంలో ఎవరు ఎన్ని విధాలుగా మిమ్మలను స్తోత్రం చేసినప్పటికీ మీ వల్ల కార్యసాధన చేసుకొనటానికి, ధన సహాయం పొందటానికి మాత్రమే అనే సంగతి మరచిపోవద్దు వృత్తిలో అభివృద్ధి కనపడుతుంది అనేక రకాల మనుష్యులతో పరిచయం లభిస్తుంది. ధన విషయంలో చిన్న చిన్న పేచీలు కనుపించినా మీకు ఏ విధంగానూ గౌరవలోపంకాని, ధన నష్టంకాని రాదు వ్యవహార పరిష్కారానికి అనుకూలంగా ఉంది, గురువారంనాడు శివునకు అభిషేకం చేసుకొనండి. కార్యసిద్ధి,వ్యవహారాలలో జయం కలుగుతుంది. ప్రయాణాలు సుఖంగా జరుగుతవి శుభవార్త. 4, 5 లలో శ్రమ, ధనవ్యయం వృత్తిలో ఆటంకాలు, కలహాలు.

**సింహం** [మఖ పుబ్బ, ఉత్తర 1 పా.]
ఈ వారంవిశేషం అనుకూలంగా ఉండే సూచనలు లేవు. ప్రధానంగా దేహారోగ్యం బాగుండదు. ధనవ్యయం అమితం, స్థిమితం ఉండదు. ప్రయాణాలు యెక్కువ. అయితే యీ ప్రయాణాలలో కొన్ని ముఖ్య వ్యవహారాలు పరిష్కారం కావడానికి వీలున్నది. వృత్తి, ఉద్యోగాలలో స్థానం మార్పులు వచ్చే సూచన లున్నవి. ఈ మార్పులు ప్రస్తుతం కొంత కష్టతరంగా కనబడినా, ముందు ముందు ఆ మార్పులవల్ల చాలా లాభదాయకంగా ఉంటుంది. భూములుగురించి, ఇండ్లనుగురించి చేసే ప్రయత్నాలు ఫలించగలవనే శుభవార్త వింటారు. వివాహాది శుభకార్య ప్రయత్నాలు ఒకదారికి వచ్చే వీలు ఉంది. అయితే, ప్రస్తుతం మీరు చేసే ప్రతి ప్రయత్నానికీ కొందరు వ్యతిరేక ప్రయత్నాలుచేసి చికాకు కలిగించడానికి యత్నిస్తుంటారు. మీరు దేవునిమీద భారంవేసి మీప్రయత్నాలు ధైర్యంలో సాగించటం మంచిది. అపజయం కలగదు. హోదా పెరుగుతుంది. 4, 5 లలో ఆటంకం, మనస్సుకు అశాంతి, అధికవ్యయం, అనారోగ్యం.

**కన్య** [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]
ఈ వారం గడచిన అనేకవారాలకన్నా మేలుగా ఉంటుంది. [illegible] కలుగుతుంది. ధనాదాయంతోపాటు ధనవ్యయం యెక్కువవుతుంది. వృత్తి వ్యాపారాలలో కొందరు మీకు [illegible] గౌరవం, ధనలాభం [illegible] మీ కార్యాలు [illegible] అధికారుల [illegible] ఉంటారు [illegible] అనుకూలమవుతవి. వృత్తి, వ్యాపార [illegible] లలో ప్రయాణాలు చేయవలసివస్తుంది తుచున్నది. వెళ్ళినచోట కలహాలు రాకుండా చూచుకొనండి. ఇతరులు యెంత రెచ్చగొట్టినా మీరు చల్లగా మాట్లాడి పరిస్థితులు విషమించకుండా చూచుకొనడం ముఖ్యం. శుభ సంతోషకార్యాలలో ఆనందంగా కాలం గడుస్తుంది. వారాంతంలో ఆరోగ్యం సరిగా ఉండదు. 6, 7 లో రావలసిన ధనాన్నిగురించి తగాదాలు ప్రయాణాలు, శ్లేష్మ దిక్కుతవల్ల అనారోగ్యం.

**తుల** [చిత్త 3, 4 పా: స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]
ఇదొక విచిత్రమైనకాలం. ఒక్కొక్కప్పుడు యెంతో బాగున్నట్లు కనబడుతుంది. కొన్ని సమయాలలో బహుచికాకుగా అసంతృప్తిగా కనబడుతుంది. వృత్తి ఉద్యోగాలలో ఆదాయం పెరుగుతుంది. గౌరవం పెరుగుతుంది; దానికి పదింతలుగా కార్యభారం పెరుగుతుంది. ప్రయాణాలు చెయ్యటం జరుగుతుంది. ఆ ప్రయాణాలవల్ల కార్యానుకూలత ఉంటుంది. ఈ వారంలో మధ్య కాలంలో వృత్తిలో కలహాలు, స్వల్పఅనారోగ్యం చెయ్యవచ్చు. పుణ్యకార్యాలు జరుగుతవి. వివాహాది శుభకార్య ప్రయత్నాలు చురుకుగా తృప్తికరంగా నెరవేరుతవి. అధికారుల చేతులలోని వ్యవహారాలు నెరవేరుతవి. భాగస్తులను చేర్చుకొని చేసేవ్యాపారాలలో అనుకూలత ఉంటుంది. యంత్రాలతో, ప్రింటింగ్ ప్రెస్సులతో వ్యాపారం చేసేవారికి లాభకరం. 8,9 లలో పంచారం, కీర్తి, కార్యసిద్ధి.

**వృశ్చికం** [విశాఖ 4 పా. అనూరాధ, జ్యేష్ఠ.]
ఈ వారం వృత్తివ్యాపారాలలో చాలా శుభప్రదంగా ఉంటుంది. గతవారంకన్నా ఆదాయం పెరుగుతుంది. మీరు ఏమాటచెప్పినా పదిమందిలో గౌరవం పొందగలుగుతారు. ఈ సమయంలో బాధ్యత గల కొన్ని వ్యవహారాలు పైనవేసుకుని జయప్రదంగా నిర్వహించగలుగుతారు. కాని, శ్రమ, ధనవ్యయం ఆరంభంలో కలహాలుతప్పవు. ఎన్ని ఇబ్బందులు కనుపించినా మీ ధైర్యమే మిమ్ములను కాపాడి సంఘంలో నిలబెడుతుంది. బంధువులు మీకు వ్యతిరేకంగా మాట్లాడుతూ ఉండటంవల్ల మధ్యమధ్య మీ ఉత్సాహానికి భంగం కలుగుతుంది. గురువారంనాడు ఈశ్వరునకు అభిషేకము, పూజలు జరిపించుకొనటం అన్ని విధాలా శ్రేయోదాయకం. ఇతరుల కలహాలలో మధ్యవర్తిత్వం చెయ్యటంకాని, అధికారులతో పేచీలుపడటంకాని అనుకూలంకాదు. సాధ్యమైనంతవరకు ఖర్చులు తగ్గించుకోటానికి ప్రయత్నించండి 8, 9 లలో అనారోగ్యం, శత్రుబాధ, వ్యాపారవృత్తిలో కలహాలు [illegible].

**ధనుస్సు** [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]
ఈ వారం చాలా విచిత్రంగా ఉంటుంది పైకి అన్నివిధాలుగానూ సౌకర్యాలు ఉన్నట్లు కనుపిస్తవి కాని మీరు అనుభవించవలెనని అనుకొనే సమయానికి [illegible] ఇతరులు అని [illegible] ధనం వచ్చేటట్లు కనపడుతుంది కాని, [illegible] సమయంలో [illegible] [illegible] వ్యాపారాలలో [illegible] [illegible] శుభవార్త వింటారు. కార్య ఆరోగ్యం సరిగాయుండదు. గొప్పగొప్ప ఆలోచనలు ప్రయత్నాలు చేసి చికాకుపడతారు. 8, 9 లలో మనస్సుకు చికాకు ఎక్కువ. నెరవేరని ఆలోచనలు.

**మకరం** [ఉత్తరాషాఢ 2, 3, 4 పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]
ఈవారం చాలా శుభప్రదమయినది. మీరు ఈ సమయంలో ధైర్యంతో, నూతన కార్యసాధనకు దిగటానికి అనుకూలంగా ఉంది. మీ ఆరోగ్యం మాత్రం తిన్నగా యుండక మీ ఆదాయానికి మధ్యమధ్య ఆటంకాలు కలుగుతుంటవి. నమ్మకంగా మీవద్ద ఉన్నవారిని నమ్మి బాధ్యతలు వారికి విడిచిపెట్టటంకాని, ధనం చేతికిఇచ్చి అజాగ్రత్తగా ప్రవర్తించటం కాని మంచిది కాదని కనపడుతున్నది విలువగల వస్తువులు కొనటంలో ఇతరులు మిమ్ములను మోసగించటానికి యత్నిస్తారు. చోరభయం అధికం. ఉపాధ్యాయులకు, వాక్చాతుర్యంతో జీవించేవారికి ఈ వారం యోగదాయకమయినది. సాటివారిలో గౌరవం పొందగలుగుతారు. సౌఖ్యం అనుభవించదగిన కాలం, పుణ్యకార్యాలు అనుకున్నట్లు జరిగిపోతవి. ప్రయాణాలలో శ్రమ కనుపించినా ఫలితం తృప్తికరంగా ఉంటుంది 3,4,5, లలో శుభవార్త. మాటల నేర్పుతో జనవశీకరణ.

**కుంభం** [ధనిష్ఠ 3, 4 పా. శతభిష, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]
మీరు వ్యర్థమయిన ఆలోచనలు పెట్టుకొని మనసును పాడుచేసుకొనటం అంత మంచిది కాదు మీ ఆలోచనలకు అనుకూలంగా మిత్రసహాయం, కార్యసిద్ధి ఉండే బాధకనుపించదు కాని ప్రస్తుత గ్రహస్థితినిబట్టి అట్టి సూచనలు చాలా తక్కువ. పైకిమాత్రం మిత్రులు కార్యం నెరవేర్చినట్లుగా మాటలు చెబుతారు. తీరా సమయంలో తప్పుకు తిరుగుతారు. కనుక మీరు మీ సమర్థతోనుబట్టి పనులలో ప్రవేశించటంమంచిది, తప్పనిసరి అయితే తప్ప ఇతరులకు అప్పులు ఇవ్వటం, ఇతరుల వ్యవహారాలు పైనపెట్టుకొనటం ఇలాంటివి చెయ్యవద్దు. మీ ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. అధికారులతోనూ గొప్ప హోదాలలో ఉన్నవారితోనూ పేచీలు వస్తవి. కోర్టు వ్యవహారాలు శ్రమదాయకంగా కనుపిస్తవి మీకు ఇష్టంలేని పదార్థాలు భుజించటం, మీ ఉద్దేశానికి వ్యతిరేకపు పనులు చెయ్యటం అవసరమవుతవి. వృత్తిలో శ్రమతోకూడిన అభివృద్ధి. 5, 6, 7 లలో ఆదాయం బాగుంటుంది. కుటుంబంలో కలతలు, అనారోగ్యం.

**మీనం** [పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర, రేవతి.]
మీ రాశికి ఈ వారం ఆశావహముగానూ, ఫలితం దక్కకుండానూ ఉంటుంది. మీరు సాహసించేపనులు పోవాలని ప్రయత్నించినా మిత్రుల సహాయ మూలంగా కొన్ని పనులు ధన వ్యయానికి తీయవలసిటంవల్ల మరి కొన్ని పనులు నిలిచిపోతుంటవి. వ్యాపార వృత్తులలో ప్రోత్సాహకరంగా ఉంటుంది స్థిరాస్తులను వృద్ధిచేసే ఆలోచనలు వస్తవి. ప్రస్తుతంలో ఒక నిర్ణయం జరిగే సూచనలు కనుపించవు. వ్యవహార విషయాలు అనుకూలిస్తవి అధికారులవల్ల ఆదరం లభిస్తుంది బుధవారంనాడు విష్ణుసహస్రనామ పారాయణం చేయించుకొనటం చాలా శ్రేయస్కరం. ధనాదాయం పెరుగుతుంది [illegible] ఆగిపోతుంది.

—పాతూరి సుబ్బరాయ శాస్త్రి

ఉద్యానవృద్ధిలో 63 ఏళ్ల విశేషానుభవాన్ని పురస్కరించుకుని పోఛావారు విత్తనాలు ఉత్పత్తి చేస్తారు. అందుకే సాధారణ పరిస్థితిలో పోఛావారి విత్తనాలు, మొలకలు, మొక్కలు చక్కగా ఎదిగి, ఆరోగ్యమైన పుష్పాలను, కూరగాయలను, ఫలాలను ఇస్తాయి.

కోరితే కేటలాగు ఉచితం

**PESTONJEE P. POCHA & SONS LTD.**
ESTD. 1884
8 NAPIER ROAD, - - - - POONA
*Pocha's Seeds Satisfy!*

**IODISAL అయోడిసాల్**
(రక్తశుద్ధికారకం)

రక్తశుద్ధిచేస్తుంది. విరేచనసాధనగా పనిచేసి, నరాలను సక్రమ స్థితిలో వుంచుతుంది. గనేరియా, కీళ్లవాతం, కంటినొప్పి, తామర, కురుపులు, చిడుము మున్నగువాటిమూలంగా కలుగు చర్మవ్యాధులను నివారిస్తుంది. వెల సీసా ఒకటికి రు. 2.

ఎల్లచోట్ల లభిస్తుంది

ఉత్పత్తిదారులు
THE SOUTH INDIAN MFG. CO., MADURA.
ఏజెంట్లు. రాజన్ డ్రగ్ స్టోర్స్, తైనియ్యప్పనాయక్ వీధి, మద్రాసు 3
సీతారామ జనరల్ స్టోర్స్, బెజవాడ, సికింద్రాబాదు, బరంపురం, మధుర.
గిరిజా మెడికల్ స్టోర్స్, బెంగుళూరు సిటి.
సిలోన్ ఏజెంట్లు:— గనే అండ్ కంపెనీ,
96, ధాడమ్ రోడ్, పోస్టు, కొలంబో.



**పులిమార్కు కాగితములు**
"ఓవర్లాండ్"
వైట్ (తెల్ల) బాంక్
బాన్-రాగ్ క్వాలిటి    పౌను 1కి అణాలు 7/5
(కంట్రోల్ చేయబడిన మిల్లు ధర)
**బెంగాల్ పేపర్ మిల్ కం॥లి**
మేనేజింగ్ ఏజెంట్లు.
బాల్మర్ లారీ అండ్ కో., లిమిటెడ్ 103, క్లయివ్ స్ట్రీట్, కలకత్తా
మెసర్స్ విల్సన్ అండ్ కో., 6/8, బహాంటేర్ స్ట్రీట్, జార్జిటౌన్, మద్రాసు.




లోహముమీద బంగారు రేకు అంటించి [illegible]
రు 500/- ల యినాం [illegible] 10 [illegible]

**స్వదేశీ గోల్డు కవరింగు వస్తువులు (రిజిస్టర్డు)**
చిలకలపూడి P O - మచిలీపట్నం - 'TULI' SWADESHI

**MISSED MENSES**
Restored at any stage by use of LUMARI (Tabs) & prevents future troubles! speedy and harmless!! Rs 3-, Special Rs. 5 & Extra-Special Rs 8- (VP As 12)
Mrs P DEVEE, FDS (M.A.),
Tollygunge CALCUTTA
Stockist —HARRY & SON
93, China Bazar Rd, MADRAS.


గాంధీ జోస్యాలు
[illegible]


# శ్రీనగర్ లో గాంధీజీ

## సంస్థాన ప్రజల అఖండ స్వాగతం

### మహాత్ముని కృషితో తాము పూర్తిగా సహకారం నెరపగలమని ముస్లిం నాయకుల ప్రకటన

శ్రీనగర్, ఆగస్టు 1— గాంధీజీ నేటి సాయంకాలం ఐదు గంటలకు [illegible] శ్రీనగర్ వచ్చారు. వేలకొలది ప్రజలు రోడ్ల ప్రక్కన నిలబడి, గాంధీజీకి స్వాగతమిస్తూ జయజయధ్వానాలు చేశారు.

బేగం అబ్దుల్లా (షేక్ అబ్దుల్లా సతి) శ్రీనగర్ వెలుపల గాంధీజీకి స్వాగతమిచ్చి, ఆయనను పుష్పమాలలతో సత్కరించింది. గాంధీజీ [illegible] కిశోరీలాల్ ఇంటికి బయలుదేరారు. బేగం అబ్దుల్లా కూడా గాంధీజీని అనుసరించింది. గాంధీజీ కాశ్మీర్ జాతీయ మహాసభకు అతిథిగా వున్నారు. కిశోరీలాల్ ఇంటి వరకు ప్రజలు తండోపతండాలుగా గాంధీజీవెంట వచ్చారు. గుంపులనుంచి "క్విట్ కాశ్మీర్" నినాదాలు బయలుదేరగానే గాంధీజీ వాటిని వారించారు.

ఒకగంట విశ్రమించిన తర్వాత గాంధీజీ వెలుపలికి వచ్చారు. ఆయనకోసం వేచివున్న ప్రజలు ఆయనను చూచారు. గుమిగూడిన ప్రజలు శాంతంగా వెళ్ళిపోవాలని గాంధీజీ విజ్ఞప్తిచేశారు. ఈ సాయంకాలం ప్రార్థన సమావేశం వుండదని, రేపటి ప్రార్థన సమావేశానికి రావలసిందని గాంధీజీ కోరాడు.

కాశ్మీర్ ప్రధాని పండిట్ రామచంద్రకాక్ శనివారం ఉదయం గాంధీజీని చూస్తాడని వినికిడి. సంస్థాన రాజకీయ పరిస్థితినిగురించి వీరిద్దరూ తమ భావాలను తెలుపుకుంటారట.

తర్వాత, గాంధీజీ కాశ్మీర్ మహారాజానుకూడా చూడవచ్చునని అనుకుంటున్నారు. గాంధీజీ ఆగమనం గిరిగిత్ పునః ప్రదానోత్సవం కాకతాళీయంగా ఒకేరోజు జరగడం సంభవించింది. నేడు కాశ్మీర్, జమ్మూలంతటా సెలవుదినం. నేటి ఉదయం సంస్థానంలోని అన్నికోటలలోను ఫిరంగులు మ్రోగాయి.

### ముస్లిం మహాసభ నాయకుల సహకారం

జమ్ము, కాశ్మీర్ ముస్లిం మహాసభ కార్యాచరణ సంఘాధ్యక్షుడు మౌల్వీ నూరుద్దీన్ నేడు గాంధీజీ కాశ్మీర్ ఆగమనం గురించి క్రిందివిధంగా పత్రికా ప్రకటన చేశారు:—

"కాశ్మీర్ సంస్థానంలోని దౌర్జన్యంతొలగించి, ఇప్పటి అభ్యుదయ నిరోధక ప్రభుత్వం అణచిపెట్టిన పౌరసత్వాలను మరల ప్రజలకు ఇప్పించడంలో గాంధీజీ చేయగల ప్రతి ప్రయత్నాన్ని కాశ్మీర్ ముస్లిమ్ మహాసభ బలపరచాలి రాజకీయ ప్రతిష్టంభనను తొలగించి, రాజకీయ బందీలందరిని విడుదల చేయడానికి ఆయన చేయదగు అన్ని ప్రయత్నాలను మనం బలపరచాలి.

ముస్లిం మహాసభే ప్రభుత్వ దమన విధానానికి ఎక్కువగా గురిఅయింది. ముస్లింమహాసభ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కార్య నిర్వాహకులు తమ ప్రాథమిక స్వత్వాలకోసం పోరాడినందుకు 10 నెలలు నిర్బంధింపబడ్డారు. ఇండియన్ యూనియన్ లో చేరమని కాశ్మీర్ మహారాజును నిర్బంధించడానికి నేను కాశ్మీర్ రావడం లేదని గాంధీజీ అనడం ప్రశంసనీయం."

### తొలివార్తలు

శ్రీ నగర్, ఆగస్టు 2— నేడుఉదయం వివిధజాతీయసంస్థల నాయకులు పలువురు గాంధీజీని చూచి సంభాషించారు.

ఆదివారంకూడా ఆయనతో సంభాషణలు జరుపుతారు.

గాంధీజీ ప్రయాణశ్రమను సహించారుగాని, కొంతబడలినట్లు కనిపిస్తున్నారు.

నిన్నటి ఉదయం 10 గంటలకు గాంధీజీ కాశ్మీర్ సంస్థానం సరిహద్దులోని కోహట్ కు రాగానే, కాశ్మీర్ ప్రధాని, కార్యదర్శులు ఇద్దరు ఆయనకు స్వాగతమిచ్చి, సీలువేసిన కవరును అందించారు. కాశ్మీర్ జాతీయమహాసభ కార్యకర్తలు కూడా గాంధీజీకి కోహట్ వద్ద స్వాగతం ఇచ్చారు.

ప్రధాని గాంధీజీకి పంపినవుత్తరంలో సంస్థాన ప్రభుత్వం పక్షాన ఆయనకు స్వాగతం చెబుతూ ఇద్దరు కార్యదర్శులను రెండు మోటారు కార్లను ఆయన ఉపయోగంకోసం అప్పజెప్పారు.

జిల్లామేజస్ట్రేటు, పోలీస్ అధికారులు గాంధీజీ కారును కోహట్ నుంచి శ్రీ నగర్ వరకు కావలా కాస్తూ వచ్చారు.

### ప్రతికూల ప్రదర్శనాలు

గాంధీజీ రాంపూర్ వద్ద గంటసేపు విశ్రమించి శ్రీ నగర్ యాత్ర సాగించారు.

కాశ్మీర్ లోయలో రెండవ పెద్దపట్టణమైన బరమూలావద్ద (శ్రీ నగర్ కు 35 మైళ్లు) కాశ్మీర్ జాతీయ మహాసభవారు గొప్ప సన్మానసభను ఏర్పాటు చేశారు కాని ముస్లిం మహాసభ ప్రతికూల ప్రదర్శనాలవల్ల సభ ఆపివేయవలసివచ్చింది.

ముస్లిం మహాసభ అనుయాయులు, కాంగ్రె[illegible] గాంధీజీ [illegible] గాంధీజీ వున్న కారు [illegible]

### పంజాబ్ లో మకాం చేయజాలనందుకు గాంధీజీ చింత

రావల్పిండి, జులై 31— [illegible] సందర్భంలో గాంధీజీ ఇలా అన్నారు.

"[illegible] నేను నా కర్తవ్యం. అది ఢిల్లీ కానివ్వండి, పెషావర్ కానివ్వండి, నవఖాలి కానివ్వండి, నేను ఎక్కడ వున్నా అక్కడినుంచి నోఖలి ప్రజానీకానికి సేవ చేయడమే నా విధి. నవఖాలీలోని మైనారిటీలకు నేను ఇచ్చిన హామీని నిలుపుకొనడానికి, "విజయమో, వీరస్వర్గమో" అనే నా విద్యుక్తధర్మాన్ని నిర్వహించడానికి నేను తిరిగి నవఖాలీకి వెళతాను."

### కాశ్మీర్ కు నెహ్రూ సందేశం

శ్రీనగర్, జులై 31— గాంధీజీ కాశ్మీర్ యాత్ర సందర్భంలో ఏర్పాటు చేయబడిన ఆహ్వాన సంఘానికి కాశ్మీర్ ఖ్యాతికి, గాంధీజీ యశస్సుకు తగ్గ సన్నాహాలు చేయవలసిందిగా పండిట్ నెహ్రూ సందేశం పంపారు.

కాశ్మీర్ ముస్లింమహాసభ కార్యాచరణ సంఘాధ్యక్షుడు మౌల్వీ నూరుద్దీన్ నేడొక ప్రకటనచేస్తూ రాజకీయ ప్రతిష్టంభనను పరిష్కరించడానికై గాంధీజీ చేయనున్న ప్రయత్నాలను తాము సమర్థించాలని, ఆయనకు స్వాగతమివ్వాలని వివరించారు.

## కలకత్తా మత కలహ పరిస్థితి

### ఇద్దరి మరణం : 8 మందికి గాయాలు

కలకత్తా, ఆగస్టు 1— రాత్రి 10 గంటలువరకు, కలకత్తాలో 8 మతకలహ సంఘటనలు జరిగినట్లుగా వార్తలు చేరినవని బెంగాల్ ప్రభుత్వం ఈ రాత్రి ఒక ప్రకటన చేసింది.

సంపుకూర్ ప్రాంతంలో జరిగిన ఒక తీవ్ర సంఘర్షణలో మందుగుండు ఆయుధాలు ఉపయోగించబడ్డవి. ఈ సందర్భంలో ఎవరో దుండగీండ్రు ఇద్దరుస్త్రీలను తుపాకీతో పేల్చి చంపేశారు. ఈ సంఘర్షణలో ఇటుకలుకూడా విసరివేయబడ్డవి. ఒక పోలీసు ఈ సందర్భంలో గాయపడ్డాడు. పరిస్థితిని అదుపులోకి పెట్టడానికి పోలీసులు నాలుగు బారులు పేల్చారు. అక్కడికక్కడే 8 మందిని అరెస్టుచేశారు.

బౌ బజార్, ముచిపడ్డా, బట్లాల్లా ప్రాంతాలలో దారినపోయే బస్సుమీద, కారులమీద ద్రావకాన్ని విసరివేశారు. ఈ సందర్భంలో ఒకనికిమాత్రమే కొద్దిగా వొళ్ళు కాలిందని తెలుస్తున్నది బుర్రాబ్లాలో ఒకనిపై దాడి జరిగిన సందర్భంలో పోలీసులు నలుగురిని అరెస్టు చేశారు.

రాత్రి 10 గంటలవరకు చేరిన వార్తలవల్ల ఈ రోజు కలహాలలో ఇద్దరు మరణించారనీ 9 మంది గాయపడ్డారనీ తెలుస్తున్నది.

సీబ్ పూర్ పోలీస్ స్టేషన్ అధికారంక్రిందవున్న ప్రాంతంలో జరిగిన చిన్న సంఘటన మినహా, హౌరాలో రోజంతా ప్రశాంతంగా వుంది.

### లాహోర్ పరిస్థితిలో అభివృద్ధి

లాహోర్, ఆగస్టు 1— శుక్రవారంనాడు లాహోర్ లో ఒక బాంబు పేలింది. మూడుజిల్లు దగ్గరపరచబడ్డవి. అయితే, మతకలహ పరిస్థితిలో చాలావరకు అభివృద్ధి కనపడుతున్నదని అధికార రీత్యా తెలియవస్తున్నది.

ఒక పూజా స్థలంనుంచి ప్రజలు వస్తుండగా, ఈ మధ్యాహ్నం, ఛాంబర్లేన్ రోడ్ వద్ద ఒక బాంబు ప్రేలి 8 మంది గాయపడ్డారు.

ఈ సందర్భంలో, ఒక దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ తో సహా నలుగురు అరెస్టు చేయబడ్డారు

బజాజ్ హట్టాలో ఈ ఉదయం ఒక దుకాణం తగులపెట్టబడింది. మంటలు పక్క యింటికి కూడా వ్యాపించడంవల్ల మరికొంత నష్టం వాటిల్లింది.

### హొషియర్ పూర్ లో మతకలహ ప్రజ్వలన

లాహోర్, ఆగస్టు 1— హొషియర్ పూర్ పట్టణంలో జులై 29 న హఠాత్తుగా మతకలహాలు తీవ్రరూపం దాల్చాయనీ, వివిధభాగాలలో బహిరంగంగా సంఘర్షణలు జరిగాయనీ ప్రతాప్ దినపత్రికకు సంబంధించిన హోషియర్ పూర్ విలేఖరి తెలుపుతున్నారు.

జులై 29 లగాయతు మూడురోజులుగా జరిగిన కలహాలలో 10 మంది మరణించారనీ, 18 మంది గాయపడ్డారని ఆ విలేఖరి తెలియపరిచారు.

### పంజాబ్ పరాజీ మంత్రి

#### తుపాకి కాల్పులకు బలి

లాహోర్, జులై 31— పంజాబ్ మాజీమంత్రి మేజర్ ఆషిక్ హుస్సేన్, [illegible] కారులో వెళుతుండగా తుపాకిగుండు దెబ్బకు గురిఅయి మరణించారు.

ముబారీవద్ద కారును ఆపుచేయమని పోలీసు అరచినాట మేజర్ హుస్సేన్ కారును ఆపు చేయకుండా వెళ్ళిపోతూవుండగా, పోలీసు కాన్ స్టేబుల్ తుపాకి పేల్చారు. [illegible] మరణించారు. పోలీసు కాన్ స్టేబుల్ ఈ సందర్భంలో అరెస్టుచేయబడినారు.

#### లాహోర్ [illegible]

[illegible]

#### అమృతసర్ వద్ద పదిమంది మరణం

అమృతసర్, జులై 31— అమృతసర్ కు 27 మైళ్ళదూరంలోవున్న నగోకి గ్రామంలో మతకలహాలు చెలరేగడంవల్ల పదిమంది మరణించారు, 6 గురు గాయపడ్డారు.

## శ్రీ పట్టం థానుపిళ్లై ఢిల్లీ ప్రయాణం

### సర్దార్ పటేల్ నుంచి అత్యవసర ఆహ్వానం మీద

(మన విలేఖరి)

తిరువేంద్రం, జులై 31— తిరువాన్కూర్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పట్టం థానుపిళ్లై నేటిరాత్రి విమానం మీదుగా ఢిల్లీ బయలుదేరారు.

సర్దార్ వల్లభాయి పటేల్ అత్యవసరఆహ్వానం పైన తాను ఢిల్లీకి వెళ్ళుతున్నానని "ఆంధ్రప్రభ" విలేఖరి ఇంటర్వ్యూ చేయగా ప్రయాణ సందర్భంలో అన్నారు. సర్దార్ పటేల్ ను చూస్తానని తప్ప మరే విషయమూ ఆయన వివరించలేదు.

ఆగస్టు 1 వ తేదీనాడు జరుగవలసిన "తిరువాన్కూర్ ప్రజాదినోత్సవానికి" థానుపిళ్లై అధ్యక్షత వహించవలసి వుండింది.

తాను ఢిల్లీకి ప్రయాణమయ్యే సందర్భంలో శ్రీ థానుపిళ్లై క్రిందివిధంగా ప్రకటించారు.—

నేను ఢిల్లీకి వెళ్ళవలసివచ్చింది. రేపు జరుగగల తిరువాన్కూరు ప్రజాదినోత్సవంలో పాల్గొనలేకున్నాను. ఈ ప్రజాదినోత్సవాన్ని నూటికి నూరుపాళ్ళు అహింసాత్మకంగాను, శాంతియుతంగాను జరుపాలని నొక్కిచెబుతున్నాను. ఉత్సవంలో పాల్గొనే విద్యార్థులు శాంతి విధానంలో అతిశ్రద్ధ వహించాలని నాకోరిక. శాంతిపూర్వక పద్ధతులలో స్టేట్ కాంగ్రెస్ ఆశయాలను వివరించి, తీర్మానాలు జరుపాలి. సంస్థానంలోని ప్రతిసంఘీయులు ఉత్సవాల్లో పాల్గొని స్టేట్ కాంగ్రెస్ అహింసాతత్వ ప్రతిష్ఠను కాపాడగలరని ఆశిస్తున్నాను.

## బహిరంగ సభలపై నిషేధం

### తిరువాన్కూర్ ప్రభుత్వం ఉపసంహరణ

తిరువాన్కూరు, జులై 31— తిరువాన్కూరు ప్రభుత్వం క్రింది విధంగా ప్రకటన చేసింది:

"తిరువాన్కూర్ సంస్థానం ఇండియన్ యూనియన్ లో చేరే విషయమై ఇంతవరకు గల సమస్య ఇప్పుడు పరిష్కృతమైంది గనుక, ఇదివరకు బహిరంగ సభలపై విధింపబడ్డ నిషేధం ఇప్పుడు తొలగింపబడింది.

"ఇటీవల జరుగుతున్న సంఘటనలనుబట్టి, శాంతికి భంగం కలిగించగల చర్యల విషయమై మాత్రం ప్రభుత్వం హెచ్చరించక తప్పదు.

"శాంతిరక్షణకోసం మాత్రమే సేనలను నెలకొల్పాము. వాటిని వినియోగించే అవకాశమే వుండబోదని చట్టబద్ధులైన ప్రజలకు హామీ యిస్తున్నాము."

## అమ్మకం పన్ను

### ఏజెంట్లు చెల్లింపవలసిన అవసరం లేదు

#### హైకోర్టు తీర్పు

మద్రాసు, జులై 31— నిర్ణీతకాలంలో అమ్మకపుపన్ను చెల్లించలేదని ఆర్. టి. నరసింహారెడ్డిగారిపై ప్రభుత్వంవారు పెట్టినకేసులో మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి ఎస్. చంద్రశేఖర అయ్యర్ గారు తీర్పు చెప్పారు. ఏజెంటు అమ్మకపు పన్ను చెల్లించవలసిన అవసరం లేదని క్రిందికోర్టువారు చెప్పిన తీర్పును అంగీకరిస్తూ న్యాయమూర్తి చంద్రశేఖరయ్యర్ గారుదర్ పై కేసును కొట్టివేశారు.

నరసింహారెడ్డిగారు 1944-45 సంవత్సరాలలో రు. 12,000 ల వ్యాపారం చేశారు. దానికిగాను రు. 1200 అమ్మకం పన్ను చెల్లించవలసిందని నోటీసు ఇచ్చారు. అమ్మకం పన్ను చెల్లించవలసిన అవసరం లేదని 1944 జనవరి 5 వ తేదీన నరసింహారెడ్డిగారు సమాధానం చెప్పారు. అప్పుడు 21 రోజులలోగా పై పన్ను చెల్లించాలనికూడా వెంటనే నోటీసు ఇచ్చారు. అప్పటికీకూడా పన్ను చెల్లించకపోవడం చేత చిత్తూరు కమర్షియల్ టాక్స్ ఆఫీసరుగారు నరసింహారెడ్డిగారిని ప్రాసిక్యూట్ చేశారు. తాను ఏజెంటుగానే పనిచేస్తున్నారుగాని, వర్తకుడుగా వ్యాపారం చేయడంలేదు గనుక అమ్మకం పన్ను చెల్లించవలసిన అవసరం లేదని కోర్టువారికి నరసింహారెడ్డిగారు అప్పీలు చేసుకొన్నారు. క్రిందికోర్టులో వీరి అప్పీలు న్యాయమైనదని తీర్పు చెబుతూ అమ్మకంపన్ను చెల్లించవలసిన అవసరంలేదని కూడా ఆ తీర్పులో తెలియజేశారు. ఈ తీర్పుపై ప్రభుత్వంవారు ఈ విషయాన్నిగురించి హైకోర్టుకు అప్పీలు చేశారు. నరసింహారెడ్డి ఏజెంటుగా పనిచేస్తున్నారు గనక అమ్మకంపన్ను చెల్లించవలసిన అవసరంలేదని క్రింది కోర్టు తీర్పును అంగీకరిస్తూ హైకోర్టులో న్యాయమూర్తి చంద్రశేఖరయ్యర్ పై అప్పీలును విచారణ చేసి తీర్పు చెప్పారు.

## ఆచార్య రంగాగారి పర్యటన

బెజవాడ, ఆగస్టు 28— ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య రంగాగారు ఆగస్టు 6 వ తేదీనుంచి 15 వ తేదీ వరకు ఈ క్రింది కార్యక్రమం ప్రకారం పర్యటన చేస్తారు.

"5, 6 తేదీలలో బళ్లారి, 7, 8 తేదీలలో అనంతపురం, 9 వ తేదీని పశ్చిమగోదావరి, 10, 11 తేదీలలో [illegible] కృష్ణాజిల్లాలో పర్యటనచేస్తారు. 12-వ తేదీన నైజాం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ [illegible] వుంటారు. 13, 14 తేదీలలో తూర్పుకృష్ణాజిల్లాలో సంచారం చేస్తారు. 15 వ తేదీని బెజవాడలో జరిగే బహిరంగసభకు అధ్యక్షతవహిస్తారు."




1947 రకము
ఈ కాలానికి తగిన
క్రొత్తరకం పంకా

**ఫోనిక్స్ పంకాలు**
EWI LTD. SYMBOL OF QUALITY

**దీ ఇంజనీరింగ్ వర్క్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్**
చెన్నరాజధానికి సోల్ ఏజెంట్లు:
**ది ఇండియన్ ట్రేడింగ్ కంపెనీ**
310-11, లింగిచెట్టి వీధి :: జి. టి. మద్రాసు.

ధరల తగ్గింపు: రెండేళ్లకిందట ముడిపదార్థముల ధరలు పెరిగిన కారణాన, ముఖ్యమైన, సర్వసామాన్యమైన ఔషధాల ధరలన్నీ హెచ్చింపబడినవి. వాటి ధరలన్నీ ఇటీవల బాగా తగ్గించబడినవి. (శారిబాది సరసకుమాత్రము తగ్గించబడలేదు) కాబట్టి, మా అభిమానులు, పాత కొతాదారులు, స్టాకిస్టులు ఇదివరలోవలె ధారాళంగానరకు తెప్పించుకోవచ్చు. కేటలాగుకై మా సాధన ఔషధాలయా బ్రాంచీలకు, సోల్ ఏజెంట్లకు వ్రాయండి.

ఇదే

సర్వోత్తమమైన రక్తశుద్ధి సాధనం



సారిబాది సార్స!

సిఫిలిస్, గనేరియా, గ్లీట్, గౌట్, ఎగ్జిమా, కీళ్ళవాతం, కురుపులు, కంతులు, తామర, మొటిమలు, స్కాబీస్, రాషెస్, ఆక్నిస్, దాళ వుండుకు సంబంధించిన క్రిములు, విష పదార్థాలు రక్తంలోనే వుంటాయి. సారిబాది సార్స రక్తశుద్ధి సాధనంగా అనేకదశలుగా పేరు గాంచివున్నది. అది యకృత్తును, పిత్తకోశాన్ని సక్రమ స్థితిలోవుంచి, రక్తంలోనుంచి విషపదార్థాలను, మాలిన్యాన్ని తొలగించి, స్వచ్ఛమైన నూతనరక్తాన్ని ఒసగి ఈ వ్యాధులను కుదుర్చుతుంది.

మాణిక్య రస: సిఫిలిస్ మూలంగా వచ్చే చర్మవ్యాధులు తీవ్రంగా పీడించేటప్పుడు, మాణిక్య రసను సారిబాది సార్స తో పాటు వాడితే సత్వరం సంపూర్ణంగా వ్యాధి నివారణకాగలదు.



అధ్యక్షుడు:—డాక్టర్ జోగేశ్ చంద్ర ఘోష్ ఎం ఎ, ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్. సి. ఎస్ (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా), భాగల్పూర్ కాలేజిలో మాజీ రసాయన శాస్త్రాధ్యాపకుడు.

**సాధనఔషధాలయ ఢాకా**

బ్రాంచీలు, ఏజెన్సీలు—భారతదేశం అంతటా, విదేశాలలోను కలవు.

బ్రాంచిలు: 17-ఎ. బ్రాడ్వే, మద్రాసు
115, నంతపేట, మైసూరు
సిల్వర్ జూబిలీ పార్క్ రోడ్, బెంగుళూరు

చెన్నరాజధానికి ఏకైకాధికార సంస్థానాలకు సోల్ ఏజెంట్లు:
శ్రీనివాస మెడికల్ అండ్ ఫాన్సీ మార్ట్
రేపల్లె (గుంటూరు జిల్లా)

మిడ్‌లాండ్ టీ

1, ½, ¼ పౌన్సుల లేబిల్ బ్రాండు డస్టు ప్యాకెట్లు, ఇంకా ఇతర అన్నిరకాలు కూడ ఉను. కేసులలో ప్యాకెట్లు సరసమైన ధరలకు ఇవ్వబడును. టిలన్సీ. నీలగిరులలోని ఎస్టేటు తోటలలో పెంచబడినవి. ఏజెంట్లు కావలెను.

MAKE Yourself FRESH WITH MIDLAND TEA

A QUALITY PRODUCTION

THE MIDLAND TEA COMPANY

DINDIGUL


# రూపవాణి

## చలనచిత్ర పరిశ్రమలో మాంద్యం కారణం

చలన చిత్రరంగంలోని ప్రముఖ నిర్మాతలు కొందరు వాణిజ్య, ఆర్థిక మాంద్యాల కారణంగా నిర్మాణాన్ని నిలుపుచెయ్యడం సందర్భాన నటీనటులు—ముఖ్యంగా ఇటీవల చిత్రరంగంలో ప్రవేశించినవారు—ఎంత నష్టంచెంది, ఎట్టి దిక్కు పరిస్థితిలోపడ్డారో తెలుసుకొనాలని ఒక ఫిలింరచయిత ఒక ప్రశ్నావళిని తయారుచేసి పంపగా, బొంబాయి ఫిల్మిస్తాన్ లిమిటెడ్ వారి చిత్రాలు 'షికారీ', 'ఎయిట్‌డేస్' మొదలైన వాటిలో నటించి పైకివస్తున్న తార 'వీరా' వ్రాసి పంపిన సమాధానాలే ఈ వ్యాసం. —ఎడిటర్.

"నిజానికి ఈ నిర్మాతలు తీసుకొన్న చర్యకు నటీనటులు ఏమాత్రం బాధ్యులుకారు. తమ్ము ఆదరించి, అభివృద్ధిలోనికి రావడానికేమి, చలన చిత్రకళకు సేవచెయ్యడానికేమి అవకాశ మిచ్చిన నిర్మాతలను నష్టపెట్ట ముంచేపాటి అవివేకులుకారు. అయితే పరిస్థితిని యథాతథంగా చర్చించడానికి యత్నిద్దాం. నా మనస్సుకు ఈ క్రింది కారణాల వల్లనే నిర్మాతలు చిత్రనిర్మాణానికి స్వస్తిచెప్పక తీరని పరిస్థితి ఏర్పడినట్లు తట్టుతుంది.

మొదటిది మతకలహాలు. ఇవి నిర్మాతలు తమ పెట్టుబడులను తిరిగి సంపాదించుకొనడానికి తీవ్ర విరోధం కలిగించినవి. థియేటర్లలో ప్రదర్శనల నుంచి వచ్చే ఆదాయంపైనే పరిశ్రమ విశేషంగా ఆధారపడుతుంది. మతకలహాలమూలంగా పరిస్థితులు కల్లోలితమైన నగరాలలో—పట్టణాలలో—సినిమాలు చాలా నష్టపడ్డవి. అల్లరులు రేగిన ప్రాంతాలలో సినిమాథియేటర్లు కాసీకూడా సంపాదించేవికావు.

రెండవది నిర్మాతల అపసవ్యకార్యక్రమం. ఇది విలంబనకు, మితిమీరిన వ్యయానికి దారితీసి నిర్మాత లాభాన్ని తగ్గిస్తుంది. ఒక్కొక్కపుడు ఏమీ మిగలకపోవడం, పైపెచ్చు నష్టంరావడం కూడా సంభవించి నిర్మాతను నిరుత్సాహపరుస్తుంది.

మూడవది అనుభవశూన్యుల పెత్తనం. అనుభవం లవలేశమైనా లేని కొత్త నిర్మాతలు, కొత్త దర్శకులు అసంఖ్యాకంగా రంగంలో ప్రవేశిస్తున్నారు. ఈ అనుభవపూజ్యత ఫలితం నష్టం. అయితే కొత్తదర్శకులు, కొత్త నిర్మాతలు రంగంలో ప్రవేశించరాదని నే ననను. విద్యాధికులైనవారు ఈ బాధ్యతలను వహించాలనే నేను వాదిస్తాను. కాని అనుభవం సంపాదించాలి. ఫిలిం దర్శకత్వంమీది పుస్తకాలు చదివినంత మాత్రంలో దర్శకత్వం విశిష్టంగా సాగించడం కష్టం.

"ఏ కొత్తవైన దర్శకుని దగ్గరైనా కొన్నినెలలపాటు తర్ఫీదునొంది మరీ రంగంలో దిగడం సముచితం, లాభప్రదమూను. చిత్రనిర్మాణం కేవలం కళమాత్రమేకాదు, శిల్పంకూడా. కళ భావప్రేరితమైతే, శిల్పం శ్రమఫలితమౌతుంది. ఈ రెండింటి సమ్మేళనంవల్లనే చక్కని చిత్రం తయారౌతుంది.

నాలుగవది దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక మాంద్యం. యుద్ధకాలంలో చేతులనిండా ఆడిన డబ్బు ఇప్పుడు తగ్గిపోతున్నది. నాటి సంరంభం నేడు చల్లబడుతూవుంది. అన్నిపరిశ్రమలతోపాటు, ఫిలిం పరిశ్రమను కూడా మాంద్యం కొంచెం కొంచెంగా ఆవరిస్తూవుంది.

ఆయిదవది ఒకేసారి మూడు నాలుగు చిత్రాలలో నటిస్తున్న తారలనే నిర్మాతలు ఎన్నుకోవడం. అలా ఎన్నుకోవడంవల్ల నిర్మాణానికి విపరీతమైన విలంబనజరుగుతూ, నిర్మాతకు నష్టం కలిగిస్తుంది. అయితే ఈ విషయంలో దోషం నటీనటులదికాదు. ఒక కార్యక్రమం సిద్ధంచేసుకొని, దానిని నిర్మాతలు చ తప్పకుండా అనుసరిస్తే విలంబన కవకాశం వుండదు. సాధారణంగా చిత్రానికి మొత్తంగా అంతటిని ప్రతిఫిలిం నిర్ణయించుకొండంవల్ల మూడు సంవత్సరాల వరకూ నిర్మాణం కొనసాగినా అది పూర్తిఅయ్యే వరకూ నటిస్తూ వుండవలసిందే. నిర్మాత షూటింగ్ ప్రోగ్రాముతో బయలుదేరడం కల, కల్లకూడా. 'సెట్స్' అనుకొన్ననాటికి ఎప్పుడు తయారుకావు. ఇలాంటి నిర్మాతలతో వేగలేకనే నటీనటులు నాలుగైదు చిత్రాలలో నటించడానికి భ్రమపడతారు.

పది వారాలలో చిత్రం పూర్తిఅయ్యేపక్షంలో ఒక చిత్రం తర్వాత మరొక చిత్రంలో నటించడానికే సర్దయించుకుంటారు. అలా చెయ్యడంవల్ల ప్రతీ చిత్రంలోను శ్రద్ధగా, విశిష్టంగా అభినయించడానికికూడా వీలిక ఆసక్తి వుంటుంది.

నేను కొత్తతారనే అయినా నాకు ఫిల్మిస్తాన్ వారితో కొన్ని సంవత్సరాల కాంట్రాక్టువుంది. కనక ఈ చర్య నన్నేమీ బాధించదు."

అరుణ ప్రకాశ్ పిక్చర్స్‌వారు "చంద్రకల్యాణి" అనేచిత్రం తయారు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

'స్ట్రేంజ్ ఉమన్' అనే చిత్రంలో హాలీవుడ్ నటీ హెడీ లామర్

## చిత్రజగతి

బ్రహ్మరథం చిత్రం పూర్తిచేసిన శ్రీ చిత్రపు నారాయణ మూర్తిగారు త్వరలో "అగ్నిపరీక్ష" అనే చిత్రాన్ని ప్రారంభించనున్నారు.

ఛత్రపతి పిక్చర్స్‌వారి "రాధిక" చిత్రం పూర్తి అయి విడుదలకు సిద్ధంగా వున్నట్లు తెలుస్తున్నది.

## హాలీవుడ్ చిత్రాలు

### ఇరవై లక్షల డాలర్లకు తక్కువగా ఒకటీ తయారుకాదట

హాలీవుడ్, జూలై 31— హాలీవుడ్‌లో సుమారు పదిలక్షల డాలర్ల వ్యయంలో తయారయ్యే చిత్రాలు మాయమౌతూ వున్నాయి. చక్కని సంగీత నృత్య సంభరితమైన చిత్రంగాని, మొదటి తరగతి "స్టంట్" చిత్రాన్నిగాని తయారుచెయ్యాలంటే 15 లక్షల డాలర్లకు తక్కువ కిట్టుబాటు కాదట.

2,00,000 డాలర్లు రచయితకే ఇచ్చి అంతంత మొత్తాలే నాయకానాయక పాత్రలు ధరించేవారికిస్తే చిత్రం ఇక ఏవిధంగా చూచినా 20 లక్షల డాలర్లకు తక్కువవ్యయంలో కిట్టుబాటుకాదని నిర్మాతలు అంటున్నారు.

పేరమౌంట్, మెట్రోగోల్డ్విన్, ట్వంటియత్ సెంచరీఫాక్స్, వార్నర్ బ్రదర్స్, యూనివర్సల్ స్టుడియోలు బి తరగతి (రెండోరకం) చిత్రాలు తయారు చెయ్యడమే మానుకొన్నవట.

మద్రాసు, ఆగస్టు 1— మద్రాసు అసెంబ్లీ సమావేశం సెప్టెంబరు 22 వ తేదీన, లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశం సెప్టెంబరు 28 వ తేదీన జరుగుతుందని తెలుస్తున్నది.

## విద్యార్థులు: వ్యవహార దక్షత

### రివెన్యూ మంత్రి ఉపన్యాసం

మద్రాసు, జూలై 31— "దేశ పరిపాలనా బాధ్యత వహించడానికి విద్యార్థులు సిద్ధంగా ఉండాలి. అంతే కాకుండా పరిపాలన చేయడానికి కావలసిన వ్యవహార దక్షతనుకూడా అలవరచుకోవాలి" అని రెవిన్యూ మంత్రి కళా వెంకట్రావుగారు చెట్‌పట్‌లోని వైశ్య హాస్టలు సాహిత్య సమితి సమావేశానికి అధ్యక్షత వహిస్తూ చెప్పారు. మంత్రిగారు ఇంకా ఇలా అన్నారు.—

"నవ యుగోదయం కాబోతున్నది విద్యార్థులు తమ విధ్యుక్త ధర్మాలను గుర్తుంచుకోవాలి. అంతర్జాతీయ వ్యవహారాలలో భారతదేశ ప్రతిపత్తి అధికం కావడానికి అత్యవసరంగా కావలసిన వ్యవహార దక్షతను అలవరచుకోవాలి. దేశసేవ చేయడంలో నూతన విధానాలను అవలంబించాలి. అలాగాకపోతే ఇకముందు దేశ పరిపాలన చాలా కష్టతరమౌతుంది."

భారతదేశ ఆర్థిక పునర్నిర్మాణాన్ని గురించి ముచ్చటిస్తూ మంత్రిగారు ఇలా అన్నారు:

"ఆర్థిక ప్రణాళికలను తయారుచేసే ముందు కొన్ని విషయాలను గమనించాలి. దేశజనాభా నానాటికి పెరుగుతున్నది. వ్యవసాయంమీద జీవించేవారు నానాటికి పెరుగుతున్నారు. అయితే వ్యవసాయం చేయడానికి లాయకీగా ఉండే భూమి చాలా తక్కువగా ఉండడంవల్ల అనేక చిక్కులు కలుగుతున్నవి.

మంత్రిగారి తరువాత ఆర్. సూర్యనారాయణరావుగారు ఉపన్యసించారు. వి. ఆర్. అశ్వత్థ నారాయణగారి అభివందనలతో సమావేశం ముగిసింది.

## చెన్నపురిలో అద్దెకొంపలకు అగచాట్లు

మద్రాసు, జూలై 31— మద్రాసులో అద్దెకొంపలు కావాలని 2000 మంది మద్రాసు కలెక్టరుకు అప్లికేషన్లు పెట్టుకొన్నారు. అయితే, అందరికీ కావలసిన కొంపలు దొరకడంలేదు. కొన్ని ఇళ్ళుమాత్రమే ఖాళీగా ఉన్నవని అద్దె కంట్రోలు చట్టం ప్రకారం కలక్టరుగారికి కొంతమందిమాత్రమే తెలియజేశారట. ఈ విషయంలో అత్యవసర చర్యలు తీసుకోవాలని, మద్రాసు నగరంలో ఎన్ని ఇళ్ళు ఖాళీగా ఉన్నవో వెంటనే కనిపెట్టడానికి గాను ప్రత్యేకంగా కలెక్టరుగారు శ్రద్ధ తీసుకొన్నారు. ఖాళీగా ఉన్న గృహాలుకూడా చాటుమాటుగా ఎవరికో ఒకరికి అద్దెకు ఇస్తున్నారేగాని ఖాళీగా ఉన్నదని తనకు తెలియజేయడం లేదని కలెక్టరుగారు తెలియజేస్తున్నారు.

అద్దె కొంపలు కావాలనే వారికి కొన్ని గృహాలు చూపించారని, అయితే ఆ గృహాలు బాగా లేవని చాలామంది చెబుతున్నారని, అలాంటివారికి ఇక ముందు తిరిగి మరోగృహాన్ని ఏర్పాటుచేయరని కూడా కలెక్టరుగారు చెప్పారు. ఈ సందర్భంలో అద్దె కంట్రోలు చట్టంలో కొన్ని సవరణలు చేస్తారని తెలుస్తున్నది.

ఉల్లాసం కలిగించే కాల్‌గేట్స్ టాల్‌కమ్ పౌడర్‌తో మీరుకూడా స్నానంవల్ల కలిగే హాయిని, చల్లదనాన్ని చాలాసేపు వుంచుకోవచ్చు. అది చెమ్మను పీల్చుకుంటుంది—గంటలకొలది మీకు హాయిగాను, ఉత్సాహంగాను వుంటుంది.

మీ యిష్టంవచ్చినంత తరచుగా కాల్‌గేట్ పౌడరును ముఖానికి అద్దుకోండి అది మీ చర్మాన్ని నున్నగాను, పరిమళభరితంగాను వుంచుతుంది.

కాల్‌గేట్స్ మెడికేటెడ్ బేబీటాల్క్ కూడా వున్నది—అది పసిబిడ్డల చర్మానికి ఉపకారంతివి. చల్లదనాన్ని యిస్తుంది. మీ శిశువును క్రిముల నుంచి, వ్యాధులనుంచి కాపాడండి.

కాల్‌గేట్ COLGATE బోరేటెడ్ బేబీ పౌడర్ టాల్‌కమ్ పౌడర్స్ పాండర్ ఎన్ లార్



ఎ. వి. ఎస్. వారి "లుకోరియా క్యూర్"

స్త్రీల సమస్త గర్భాశయ వ్యాధులకు దివ్యౌషధము.

80 మాత్రల ప్యాకెటు రు. 2-8-0 - ప్యాకింగ్, పోస్టేజి అదనం.

ఆయుర్వేద వైద్యనిలయం

| | | |
|---|---|---|
| రామానాయుడుపేట. | — | మచిలీపట్నం. |
| భవాని మెడికల్‌స్టోర్సు | — | రాజమండ్రి. |
| శివరాం అండ్ సన్సు | — | మచిలీపట్నం. |
| బెజవాడ మెడికల్‌స్టోర్సు | — | బెజవాడ. |

శిరోజవర్ధిని, హెయిర్ టానిక్

ప్రకృతి కనుగుణంగా, శిరోజాలను సంరక్షిస్తుంది.

శిరోజవర్ధినిలోగల దినుసులు ప్రతి వెంట్రుక మొలకెత్తే చోట రంధ్రంలో ప్రవేశించి, అక్కడ పుష్టిని కలిగించగలవు — ప్రకృతి కనుగుణమైన విధంగా. దీనిలో కలిసిన ద్రవ్యాల ప్రభావంవల్ల జుట్టుకు క్రొత్త జీవం వస్తుంది. ఆరోగ్యకరమైన జుట్టుపెరుగుతుంది సహజమైన కాంతి చేకూరుతుంది. దురద, చుండు లేకుండా చర్మాన్ని శుభ్రంగా వుంచి కాపాడుతుంది.

శిరోజవర్ధిని ఉపయోగిస్తే ఈ చెప్పిన గుణాలన్నీ కనబడ తవి.

ఉపయోగించే విధానం

మీ ప్రాంతంలో దొరికే స్వచ్ఛమైన కొబ్బరి నూనెగాని, నువ్వుల నూనెగాని, మరియే యితర వెజిటబుల్ నూనెగాని తెచ్చి, ఆయిదు లేక ఏడు ఔన్సుల ఆ నూనెను ఒక శుభ్రమైన ఖాళీ సీసాలో పోయండి ఆ సీసాలో ఒక్క ఔన్సు శిరోజవర్ధిని నూనె కలపండి సీసా బాగా కుదపండి ఆమోఘమైన తలనూనె తయారవుతుంది.

ఏషియన్ కెమికల్ ప్రాడక్ట్



జండు - హెపోపెరమ్

రక్తమును వృద్ధిపరచుటలో మిక్కిలి శ్రేష్టమైనది

ఇందు

లివర్ యక్ట్రాక్టు, అయము, కాల్సియం గ్లిసరోఫాస్ఫేట్సుమాల్టు కలవు

ఆంధ్రదేశమునంతు ఈ క్రింద జండు ఏజంట్లవద్దను, యితర మందుల షాపులలోను దొరకును

(1) ధన్వంతరి మెడికల్ స్టోర్సు - తాడేపల్లిగూడెం
(2) ఆంజనేయ మెడికల్ స్టోర్సు - నూజవీడు
(3) దుర్గా మెడికల్ స్టోర్సు - కావలి
(4) సాంబశివ మెడికల్ స్టోర్సు - ఏలూరు

సోల్ ఏజెంట్లు:

దామోదర్ అండ్ కంపెనీ

113, నైనియప్ప నాయక్ వీధి, మదరాసు.



మేహధ్వంసిని

శరీరము కృశించి మానవుని జీవచ్ఛవముజేయు పిరంగిపుండు, మేహవాయువు, మేహవ్రణము, మేహజ్వరము, చర్మ వ్యాధులు, కీళ్లనొప్పులను "మేహధ్వంసిని" నివారించి, రక్తమును శుద్ధిపరచి నరములకు శక్తినిచ్చును. సేవించుటకు రుచికరము. ప్రత్యేకంగా పథ్యములేదు. ఇంజక్షనులు అవసరము లేకుండా గనోరియా, మేహములకు అద్భుతముగా పనిచేయును.

పెద్ద సీసా 1-8 ఔ. రూ. 4-12-0.
మీడియం ,, రూ. 2-10-0.

స్టాకిస్టులు కావలెను. ఎల్లెడలా అమ్మబడుతుంది.

అస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెని

చిక్‌పేట్, బెంగుళూరు సిటీ



మేలురకం గడియారాలు

పూర్తిగా జ్యువెల్స్ కలవి, స్విస్‌మేడ్, లీవర్ మెషీన్, పటంలో రీతిగా వుంటాయి. 5 సంవత్సరాల గ్యారంటీ.



| నం. 141 (12 లైన్స్) | | నం. 145 (కర్వుడ్) | |
|---|---|---|---|
| క్రైరిట్ క్రోమియం కేస్ | రు. 25/- | క్రైరిట్ క్రోమియం కేస్ | రు. 40/- |
| సుపీరియర్ క్వాలిటీ | రు. 40/- | ,, 15 జ్యువెల్స్ | రు. 72/- |
| రోల్డ్‌గోల్డ్ 10 సం॥ గ్యారంటీ | రు. 58/- | రోల్డ్‌గోల్డ్ 10 సం॥ గ్యారంటీ | రు. 60/- |
| ,, 15 జ్యువెల్స్ | రు. 85/- | ,, 15 జ్యువెల్స్ | రు. 80/- |



| నం. 151 (హెవీ ... కస్టమర్) | | నం. 154 (స్త్రీల సైజు) | |
|---|---|---|---|
| క్రైరిట్ క్రోమియం కేస్ | రు. 32/- | క్రైరిట్ క్రోమియం కేస్ | రు. 50/- |
| సుపీరియర్ క్వాలిటీ | రు. 40/- | రోల్డ్‌గోల్డ్ 10 సం॥ గ్యారంటీ | రు. 65/- |
| రోల్డ్‌గోల్డ్ 10 సం॥ గ్యారంటీ | రు. 60/- | ,, 15 జ్యువెల్స్ | రు. 95/- |
| ,, 15 జ్యువెల్స్ | రు. 90/- | | |

అలారమ్ టైంపీస్ రు. 22/- సుపీరియర్ క్వాలిటీ రు. 30/-

పోస్టేజీ, ప్యాకింగ్ 10 అణాలు అదనం. ఏ తెలుగులిపిలోనైనా ఆర్డర్ ఇవ్వవచ్చును.

WATSON & CO., 50, Kalighat Road, Calcutta (A V.)

RP. 30-392 TL

REXONA PROPRIETARY LIMITED



బెంగాల్ శిల్కు చీరలు

యెప్పుడున్నూ మావద్ద నిండా స్టాకు వుండును. వెలలు నిండా నయముగా వుండును. బయట ఆర్డర్లును అపుడపుడే గమనించుము.

ఆనంద్‌రామ్ షామ్‌సుందర్

మొత్తముగా వ్యాపారము చేయబడును

228/3 గోవిందప్ప నాయక్ వీధి, జి. టి. మద్రాసు

బ్రాంచి: షామ్ శిల్కు హవుస్

20/3 గన్నమారాయుడు, .. వీధి, జి. టి. మద్రాసు

యమ్. ఆనంద్‌రామ్

30, దివాన్ సూరప్ప లైను, బెంగుళూరు సిటీ



ఆయుర్వేదౌషధములు

ప్రశస్తమైనవి తయారుచేయుసంస్థ

వేంకటేశ్వరఆయుర్వేదనిలయం.

చింపలూరు

అలమూరు పోస్టు, తూర్పుగోదావరి జిల్లా

ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 37 బ్రాంచియి గలవు.

దా. ర. 2729 } 10,000 రూపాయలకుపైగా నయము చేయబడినవి

టాన్‌సినాల్

TONSINOL



గొంతు కండలకు (టాన్‌సిల్సు)

కత్తి కోతలేని మందు

40 రోజులకు మాత్రలు అండ్ సొల్యూషన్ రు. 9-0-0; 20 రోజులకు రు. 5-0-0. వి. పి. చార్జి 0-14-0. టాన్‌సినాల్ అన్ని మందులషాపుల్లో దొరకును.

టాన్‌సినాల్ లేబొరేటరీ

58, గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు 1



కోరింత దగ్గు

దాబా తీవర శ్వాస వ్యాధి

కోరింత దగ్గుకు అమోఘంగా పనిచేసే ఫుండుల్లకు కొని భద్రపరచుకొండి 8 రోజులలో వ్యాధినివారణ అందరు కెమిస్టులవద్ద లభిస్తాయి,

టి. ఎన్. స్టోర్సు,

కాలు శెట్టి స్ట్రీట్, జి. టి. మద్రాసు.



నారసింహ లేహ్యము

(బంగారు శేకరది)

మేహరోగము, విస్ఫోట, విస్ఫత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము,పొలుమారిక మొదలగువాని నివారించి మిక్కిలి బలము, వీర్యవృద్ధిని, ధాతుపుష్టిని కలిగించుటలో అత్యుత్తమమైనది. 2 డబ్బీలు కొనుము. 20 తులముల డబ్బి రు. 3-4-0. వి. పి. ఖర్చు ప్రత్యేకం. పి. సి. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

మద్రాసు బ్రాంచి: 7, సీనుమొదలి వీధి, జి. టి.



మీ ఆహారము రుచికరముగా ఆకలి అగునట్లు సులభముగ జీర్ణమగునట్లు చేయుటకు

వి వెంకటర్

ఇంగువ

వర్ధీవన్దాస్ హిరజీ అండ్ కో.

194, గోవిందప్ప నాయకన్ వీధి, మద్రాస్



"జన్మనిగ్రహం" మఖజాత్య నివారణకు, జన్మ నిగ్రహమునకు అమెరికాలో, ...న సాధనాలు అమ్మకానికి కలవు. అంతా తెలియజేస్తున్నారు. త్రిలకాడుగు 1-8 రు. 2-8-0. లకు 6 గల పెట్టె రు. 3-0-0. ఖర్చువేరు. డాక్టర్ ఎ. శేషగిరిరావు, చికాకోలు.



దేశాయిగారి

వనితా జీవర్

అకాల బహిష్టు, శ్వేతరక్తి ప్రదరములు, జుతుకూల మొదలగు స్త్రీల గర్భాశయరోగములను గుణపరచును. బుడ్డి 15 రు. 1-12-0

దేశాయిగారి

బ్రహ్మి ఆమ్లా

వెంట్రుకలు వృద్ధిపరచుటకును, మెదడునకు చల్లదనమునకును బుడ్డి 1కి 1-0-0

దొరకుచోట్లు:—

బెజవాడ:— శ్రీ చంద్రమౌళీశ్వర కంపెనీ.
రాజమండ్రి:— ఈశ్వరదాస్ కంపెనీ.
గుడివాడ:— డి. సత్యనారాయణరావు.
ఏలూరు:— సాంబశివ మెడికల్ స్టోర్సు.
మండపేట:— కె. ఏసయ్య బ్రదర్సు.

దామోదర్ అండ్ కో

ఆఫికన్ షాపు బిల్డింగ్సు — బెజవాడ



బహిష్టు ఆగినదా? విచారింపవద్దు.

హెచ్చరిక.—శాస్త్రీయమైన మందులను వాడవద్దు. పేరొందిన వైద్యుని (గవర్న మెంటు లైసెన్సుడు) 'రజో-నియా హరిణి' తిని కొనుడు. ... ... 4, 5 మాసములుగా నిలిచిపోయినను 24 గంటలలో తిరిగి ... ... ... 3—8—0 వి. పి. అ 0—12—0లు రోడ్డుకి ... ... మందు. ఒక మాసికములోపల తినినచో ... ఆరోగ్యం. ... వైద్యులచేతను, ప్రజలచేతను పొగడబడినది గ్యారంటీ యివ్వబడును ... రు 5/- తాత్కాలికము రు 2-8. వి. పి. అ 12 అణాలు యింగ్లీషులో వ్రాయుడు KAVIRAJ—M BHATTACHARYA (A.M.), KAVYA VYAKARANTIRTHA VISHAGACHARYA 120D/L, Upper Circular Road, CALCUTTA-19.


# ★ డచ్ వారి దోపిడికి ఇండొనీసియా ఇక తలవొగ్గడం కలలో వార్త

ప్రొఫెసర్ హెరాల్డ్ జె. లాస్కీ

డచ్చి ప్రభుత్వం ఇండొనీసియాలో తనకు వచ్చిన మతిభేదాలను ఎదుర్కొన్నారుగాంగ్ ప్రభుత్వం ... రించ బూనుకొన్నది ద్వితీయ ప్రపంచసంగ్రామం అంతమొందిన పిమ్మట ఇంతటి మహోపద్రవకరమైన నిశ్చయాన్ని తీసుకొన్నదేశా లేవీలేవనే చెప్పవచ్చు. ఈ చర్య ఎంతమాత్రం సమర్థనీయం కాదు దీనికో సామరస్యపూర్వకంగా శాంతిని నెలకొల్పే నిమిత్తం ఇంతవరకు లార్డ్ ఇన్వర్ ఛాపెల్ సావధానచిత్తంతో సాగించిన కృషి అంతా వృథా అయిపోవడమే కాకుండా యూరోపియన్ సామ్రాజ్యతత్వం ఎడల ఆసియావాసులకు తిరిగి భయసందేహాలు రేకెత్తడానికి ఇది దోహదం చేస్తుందికూడా. ఇది మిత్రరాజ్యసమితిని కనుమ్రాయడానికి బుద్ధిపూర్వకంగా చెయ్యబడిన యత్నమనడానికేమీ సందేహం లేదు. ఏ దేశం మధ్యవర్తిత్వం చేస్తానని ముందుకు వచ్చినా డచ్చిప్రభుత్వం నిరాకరించడం చూస్తూ వుంటే మధ్యవర్తి పరిష్కారానికి అంగీకరిస్తానని ఆదిలో డచ్చి ప్రభుత్వంచేసినబాస చిత్తశుద్ధితో చేసినదేనా అని శంకించవలసిన అవసరం కలుగుతుంది. తమ అధికారాన్ని నిలబెట్టుకోడానికి డాక్టర్ సోకర్నో, ఇతర ఇండొనీసియన్ మితవాదప్రముఖులు చేసినకృషి యావత్తు డచ్చివారు అవలంబించిన యీ ఘాతక చర్యతో ఒక్కసారిగా భగ్నమై పోతుంది. ఇండొనీసియన్లపట్ల డచ్చివారు అవలంబిస్తున్న వైఖరిని భారతీయుల పట్ల బ్రిటిష్‌వారు అవలంబించిన వైఖరితో పోల్చి చూసినట్టయితే డచ్చివారు ఇంకా గ్రుడ్డిగా యుద్ధానికి పూర్వం వున్న పరిస్థితులనే మనస్సులో వుంచుకొని మసలుతున్నారని, యుద్ధానంతరం ఆగ్నేయ ఆసియాలో ప్రజ్వలితమైన మహత్తర రాజకీయ చైతన్యాన్ని, అపూర్వ శక్తులను వారు గమనించనే లేదని తోచక మానదు. ప్రస్తుతం వారికి తాత్కాలిక విజయాలు చేకూరినా అనతికాలంలోనే వారు బ్రహ్మాండమైన విప్లవాన్ని ఎదుర్కోవలసి రావడం మాత్రం తథ్యం. అప్పుడు వారు కర్తవ్య మూఢులై విస్సహాయ స్థితికి రాక తీరదు.

యూరోపియన్ రాజకీయ వేత్తలలో ఒక్కరు కూడా యీ చర్యను సమర్థించక పోవడం గమనించ దగిన విషయం. ఈ సమస్య విషయంలో మిస్టర్ బెవిన్ అతి జాగ్రత్తతో వ్యవహరిస్తున్న ప్పటికీ డచ్చివారు తీసుకున్న చర్యను స్పష్టంగా ఖండించడానికి అతడు వెనుదియ్యలేదు. ఇండొనీసియాలో డచ్చివారు అక్రమ యుద్ధం ప్రారంభించడం భారతీయులకు విపరీతమైన ఆగ్రహం కలిగించింది. ఆస్ట్రేలియన్ కార్మికులు డచ్చి ఓడలలో సరకులు ఎక్కించడానికి, దింపడానికి నిరాకరిస్తున్నారు. డచ్చివారి ఘోరచర్యను తీవ్రంగా ఖండిస్తూ, ఇది మిక్కిలి శోచనీయమని స్పష్టంచేస్తూ బ్రిటిష్ లేబర్‌పార్టీ ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. విమానాలను, టాంకులను యథేచ్ఛగా వినియోగిస్తూ ఇది పరిమితమైన సైనికచర్యమాత్రమే అని చెబుతూ దీనికి "పోలీసు చర్య" అని పేరుపెట్టి డాక్టర్ బీల్ తన బాధ్యతలనుంచి తప్పించుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. హాలెండ్ దాటివస్తే ఈ మాట ఎవరూ నమ్మరు. ఈవిధంగా లింగ్గాజాటి ఒడంబడికను అమలుజరపడానికి అనువైన పరిస్థితులను కల్పిస్తున్నానని అతడు తన చర్యను సమర్థించుకో చూడవచ్చు. నిజానికి అతడు ఆ ఒడంబడిక అమలు జరగడానికి ఇండొనీసియాలో ఇప్పుడు వున్న మహత్తర అవకాశాలను నాశనం చేస్తున్నాడు.

"ఇండొనీసియాలో తిరుగుబాటు కాల్చడానికి ఎప్పుడైతే ఉపక్రమించబడిందో అప్పుడే అక్కడ ఒక నూతన పరిస్థితి ఉద్భవించిం" దని మిస్టర్ బెవిన్ కామన్సుసభలో అన్నాడు. ఈ అమానుష చర్యతో ఇండొనీసియాలో ఒక నూతన విద్వేష భావం బయలుదేరుతుంది. దీనివల్ల దూరప్రాచ్య దేశాలన్నింటిలోను డచ్చివారిపట్ల అసహ్యం ప్రబలుతుంది. ఇది ఎంత ఎక్కువకాలం ఇలా వుంటే అంత ఎక్కువగా హాలెండ్‌లో డచ్చి సమైక్యతకు భగ్నకారణ మౌతుంది. యుద్ధనష్టాలనుంచి తేరుకోవాలంటే హాలెండ్ ప్రజలలో ఇప్పుడే సమైక్యత ఎక్కువ అవసరం. ఇంతేకాదు. హాలెండ్ ప్రపంచంలోని సోషలిస్టువర్గాల సానుభూతిని పూర్తిగా గోల్పోతుంది. ఈ దమననీతి సామ్రాజ్యతత్వయుగానికి సంబంధించినది. ఇది చాలాకాలం కొనసాగినట్టయితే డచ్చివారు తమకు ఇండొనీసియానుంచి లభించే సాధన సంపత్తిని పూర్తిగా వదలుకోవలసి రావడమే కాకుండా ఆ ప్రాంతంలోని డచ్చి పౌరుల ప్రాణాలకు— మొత్తంమీద శ్వేతజాతులవారి ప్రాణాలకే హాని కలుగుతుంది. ఇంతవరకు తమ సమస్య సామరస్య పూర్వకంగా పరిష్కరించబడుతుందని ఆశించిన ఇండొనీసియన్లలో, యూరోపియన్ తన ప్రయోజనాలను కాపాడుకొనే నిమిత్తం వీలైతే పశుబలాన్ని ప్రయోగించడానికి వెనుదియ్యడనే నమ్మకం దృఢతర మౌతుంది. ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించడం సాధ్యమే అని నమ్ముతున్న డచ్చి రాజకీయ వేత్తలుకూడా కొంతమంది వున్నారనడానికేమీ సందేహంలేదు. అయితే, ద్వితీయ ప్రపంచ యుద్ధం సమాప్తం కాగానే ఇండొనీసియాలో తమ అధికారాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలని పట్టుబడిగల డచ్చి వర్గాలు తీవ్రంగా కృషిచేశాయి. తమ అకుంఠిత కృషి ఫలితంగా ఇండొనీసియాలో యేర్పడిన ప్రస్తుత విపత్కర పరిస్థితికి వారు కారకు లయారు.

లార్డ్ ఇన్వర్‌చాపెల్ అమితమైన ఓరిమితో, రాజనీతి చతురతతో రూపొందించిన రాజీ విధానానికి వీరు ఎంతమాత్రం అంగీకరించదల్చుకో లేదు.

ఈ అభివృద్ధి నిరోధకులైన డచ్చి రాజకీయవేత్తలు 1941 తరువాత హాలెండ్ జపాన్‌కు లొంగిపోవడంవల్ల తమకెంతటి ఉన్నత ప్రాప్తించిందో, తాము దానివాం ... ఇండొనీసియన్ల ... ... తమకెంత ప్రతికూలంగా మారిపోయాయో గుర్తించలేదు. స్వాతంత్ర్యోద్యమంవల్ల తాము ఇండొనీసియాకు తిరిగి రాలేదని, 1945 ఆగస్టుమాసంలో జపాన్ ఓడిపోవడంతో శత్రుశేషాన్ని నాశనం చెయ్యడంకోసం ఇండొనీసియాకు వచ్చిన బ్రిటిష్‌సేనల వెనకాలవచ్చామని వారు అవగాహన చేసుకోదల్చుకో లేదు.

హాలెండులోగల ఈ అభివృద్ధి నిరోధకశక్తులు సాధ్యమైనంతత్వరితంగా లోగడ తమ డచ్చివారికిగల ప్రాబల్యాన్ని తిరిగి సమకూర్చుకోవాలని ప్రయత్నిస్తున్నవి. వెనక ఇంతగా ఇండొనీసియాపై నిరంకుశత్వాన్ని సాగించడంవల్లనే, జపాన్ విజయంతో ఇండొనీసియాలో జాతీయతత్వం, స్వాతంత్ర్య పిపాస ఉప్పొంగినవని వీరు గ్రహించనట్టే తోస్తున్నది. దేశభక్తితో, జాతీయతత్వంతో, స్వాతంత్ర్యపిపాసతో బయలుదేరిన విప్లవాగ్ని జ్వాలలలో ఒక ఇంపీరియలిస్టు ప్రభుత్వం మట్టుపెట్టడం, తన సర్వశక్తులను, తనసమస్తాన్ని పణమిడినప్పుడే. ఇంతటిత్యాగాలను డచ్చివారు చేయనేలేరు.

కాని, ఇట్టి దురాక్రమణకు సమకట్టడం సమస్త ప్రపంచకోపతాపాలకు గురికావడం వినా డచ్చివారికి ఒరిగేదేమీ లేనేలేదు.

ఈ చర్యవల్ల నవశక్తితోనే తమ అధికారరక్షణకు డచ్చివారు ప్రయత్నించవలసిన అగత్యం ఏర్పడింది. అట్లు గౌరవంగల ఏ దేశం డచ్చివారికి ఈ విషయంలో సహాయం చేయలేదు. కాగా ఎంతకాలంవరకు ఇట్టి విధానాన్ని డచ్చివారు సాగించగలరోకూడా అనుమానాస్పదమే.

ఒక స్వాతంత్ర్యానుభూతినిపొందిన ఆరుకోట్ల అరవైలక్షల ఇండొనీసియన్ ప్రజలు, తిరిగి పారతంత్ర్యాన్ని ఆమోదించగలరనుకోవడం కేవలం భ్రమ. ఒకవేళ, తాము ఇండొనీసియాను తిరిగి జయించడం వల్ల స్థానికంగావున్న సమస్యలను పరిష్కరించకుండా, మరి కొంతకాలందాకా వాయిదా వేయడానికి అవకాశం లభించగలదని డచ్చివారు అనుకొంటే, వారు ఘోరాతిఘోరమైన తప్పిదాన్ని చేసినట్టే ఇండొనీసియా ప్రశాంతంగా వుంటేనే డచ్చివారి కేమైనా లాభిస్తుంది. శాశ్వతంగా సైనిక బల సహాయంచేతనే పరిపాలించడానికి వీలైన దేశాన్ని దోచుకొనడం అసంభవం.

## డచ్చివారికి బ్రిటన్ గుణపాఠం

బ్రిటిష్ ఇంపీరియల్‌చరిత్రనైనా చూచి, డచ్చివారు గుణపాఠాన్ని నేర్చుకొనివుండవలసింది. దాస్యాన్ని నిరసించుయు, సర్వదా మాత్సర్యాన్ని కలిగివున్న వారితో కంటే, స్నేహితులతోనే ఎక్కువ వ్యాపారాన్ని చేయడం సుసాధ్యమనే ఈ గుణపాఠం. ఎంతకాలమైతే సైనికబలప్రయోగం ద్వారా తమ ప్రాబల్యాన్ని కాపాడుకొనదానికి డచ్చివారు యత్నిస్తారో, అంతకు పదింతలకాలం దాకా ఇండొనీసియనులలో, తమపై విశ్వాసాన్ని కలిగించుకొనజాలరు. ఇదంతా కేవలం ఒక చెట్టుమీద కూర్చొని, ఆ చెట్టునే నరకుతున్న వెర్రివాని కథవలె వున్నది.

అంతర్జాతీయ శాంతిభద్రతలకు ఇండొనీసియా సమస్య తెచ్చిన ముప్పుతో సంబంధంలేకుండానే, ఎన్నిరకాలుగా డచ్చివారి కిదినష్టదాయకమో వివరించాము.

మిత్రరాజ్య సమితిసిగాని తుదకు ఏయే ప్రభుత్వం సహాయంవల్ల తనకు ఇండొనీసియా తిరిగి లభించిందో, అట్టి బ్రిటన్, అమెరికాలలో ఏ ఒకదాన్నిగాని డచ్చి ప్రభుత్వం సలహా చెయ్యనే లేదు.

డచ్చి ప్రభుత్వం ఈ మార్గాన్ని అనుసరించడం వల్ల, ప్రపంచంలోని అనేక రాజ్యాలు తమ సమస్యలను పరిష్కరించకొనడానికై సైనిక బల ప్రయోగానికే దిగవచ్చు. తనకు డచ్చి ప్రభుత్వంపై ఏ మాత్రం ప్రాబల్యంవున్నా, ఆ ప్రాబల్యాన్నంతా వినియోగించి, సాధ్యమైనంత త్వరితంగా, తాము చేసిన తప్పిదాన్ని డచ్చివారు గుర్తించేటట్టుగా ప్రతి ప్రభుత్వం వ్యవహరించగలదని ప్రతివారు ఆశిస్తున్నారు.

ఈయుగంలో-20 వ శతాబ్దంలో, మధ్య యుగం నాటి-18 వ శతాబ్దంనాటి, దురాక్రమణకు గడంగడం తిమార్గం గానివిషయం.

ఆసియా, యూరోప్ ఖండాల మధ్యనే విద్వేషాగ్ని రగుల్కొనడానికి డచ్చివారి చర్య దోహదమిస్తుంది. డచ్చి ప్రభుత్వ చర్యను నిరసించడంలో పండిట్ నెహ్రూ ప్రయోగించిన తీవ్రపదజాలంలో ఇది స్పష్టంగా ద్యోతకమవుతున్నది, నిజంగా ఇది బాధకరమైన విషయమైనా ముమ్మాటికీ సత్యమే.

డచ్చి ప్రభుత్వ చర్యయే మిత్రరాజ్యసమితి కార్యక్రమాన్నంతా బూడిదపాలు చేయడానికేమి, తన్మూలంగా మిత్రరాజ్యసమితియే అంతరించడాని కేమిదోహద మివ్వగలదనికూడా పండిట్ నెహ్రూ సూచించాడు. ఇప్పటికీ ప్రపంచమంతటినీ అతలాకుతలం చేస్తున్న విద్వేష మాత్సర్యాలు మరింత పెచ్చుపెరగడానికి వినా, మరొకదాన్ని డచ్చి ప్రభుత్వ చర్య సాధించలేదు. తుదకు డచ్చివారికైనా లవలేశంగానైనా ఇందువల్ల లాభం చేకూరబోదు.

ప్రపంచ యుద్ధ సంగ్రామంనుంచి తాము నేర్చుకొన్న గుణపాఠాన్ని విశదీకరించడానికి అవకాశం లభించినపుడు, దాన్ని వదలివేసి, ఇంతటి నికృష్టమైన చర్యకు ఏ ప్రభుత్వమూ దిగబోదు. బుద్ధిపూర్వకంగా వదలివేసిన రాజకీయ విజ్ఞతను ప్రదర్శించడానికి ఇదే అదను.

తానుచేసిన తప్పిదాన్ని ఎంత త్వరితంగా డచ్చి ప్రభుత్వం గ్రహిస్తుందో, అంత త్వరితంగా యూరప్ పునరుజ్జీవించడాని కేమి, తన్మూలంగా ప్రపంచంలో అత్యంత ప్రాబల్యాన్ని సంపాదించకొనడానికేమి అవకాశం లభిస్తుంది.

## ఇండియన్ యూనియన్‌లో సంస్థానాల ప్రవేశం

### బికనీర్ ప్రధాని శ్రీ పనిక్కర్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 1—

బికనీర్‌సంస్థాన ప్రధాని సర్దార్ కే. ఎం. పనిక్కర్ నేడు చేసిన బ్రాడ్‌కాస్ట్ ప్రసంగంలో సంస్థానాల పరిస్థితిని ఇలా వర్ణించాడు:

"బ్రిటిష్‌ప్రభుత్వం భారతదేశంనుంచి వైదొలగడంమూలంగా సంస్థానాలస్థితి ఏ విధంగా వుండగలదో గ్రహించడం అంతసులభమైందికాదు. భారతదేశంలో 560కి పైగావున్న సంస్థానాలు బ్రిటిష్‌పరిపాలనాసమయంలో రాజ్యాంగదృష్ట్యా భారతభాగాలుకావు. వీటిని బ్రిటిష్‌ప్రభుత్వంతో రక్షణ మొదలైన విషయాలలో ఒడంబడికలు చేసుకొన్న ప్రత్యేక పాలకులు పాలిస్తున్నారు గనక సిద్ధాంతరీత్యా ఇవి అన్యప్రాంతాలే.

"ఈ సిద్ధాంతం అంతరార్థాలు చాలా వున్నవి. మనం భారతదేశ చిత్రపటాన్ని ఒకమారు పరికిస్తే, గంగలోయ మినహాయించి తక్కిన బ్రిటిష్ ఇండియా అంతా స్వదేశ సంస్థానాల మధ్య ఎలా గజిబిజిగా వుందో స్పష్టపడుతుంది. నిజానికి పాకిస్థాన్ ప్రాంతాన్ని మినహాయిస్తే, సంస్థానాధీకుల అధీనంలోవున్న ప్రాంతం విస్తీర్ణంలో బ్రిటిష్ ఇండియా ప్రాంతంతో సరిసమానమనే చెప్పవచ్చు.

"మనం మధురనుంచి అహమదాబాదుకు ప్రయాణంచేస్తే, ఈ రెండు నగరాలమధ్య బ్రిటిష్ ప్రాంతం అతికష్టంమీద మనకు కనిపిస్తుంది. సంస్థానాలు స్వతంత్రమైతే నేమి, గత 100 ఏండ్లుగా నెలకొన్న పరిపాలనావ్యవస్థను తారుమారు చేస్తే నేమి, అధినివేశము, సంస్థానాలూ సవ్యంగా పని సాగించలేవు. ఇండియన్‌యూనియన్ సమైక్యతను కాపాడడంకోసం చర్యతీసుకోవడంమాత్రం అవసరమని స్పష్టం.

"కాగా, మరొక రాజీమార్గాన్ని అనుసరించాలి. ఇందుకోసం సంస్థానప్రతినిధులతో సంప్రతించిన మీదట, ప్రస్తుత సమస్యాపరిష్కారానికి ఇప్పుడున్న ఆర్థిక పరిపాలనా విధానాలపై యథాతథ ఒడంబడికలు జరుపుకొని, రక్షణ, రహదారులు, విదేశాంగ వ్యవహారాలు-ఈ మూడింటివిషయంలో 1935 నాటి ఇండియాప్రభుత్వచట్టం ప్రాతిపదికమీద కొన్ని షరతులతో ఒడంబడికలు చేసుకొని ఇండియన్ యూనియన్‌లో చేరడం తగినమార్గమని నిర్ణయానికి వచ్చాము.

ఈ నిర్ణయానికి గల ప్రాముఖ్యం మొట్టమొదట తెలియబోవచ్చు కొన్ని వారాల క్రితంవరకు ఎన్నో సంస్థానాలు స్వాతంత్ర్యం ప్రకటించుకొందామని ఉబలాటపడ్డవి.

భౌగోళిక పరిస్థితి ఎలావున్నప్పటికీ తమకు ఇష్టంవున్న ఏదో ఒక అధినివేశంలో చేరవచ్చునని, ఏది చెందింపనిదేనిని సంబంధబాంధవ్యాలు పెట్టుకోవచ్చునని కొన్ని సంస్థానాలు అభిప్రాయపడుతున్నవి. దీనివల్ల ఎలాటి అపాయం ఏర్పడగలదో ఒక క్షణం తీరిగ్గా ఆలోచిస్తే తెలియగలదు.

"భౌగోళిక పరిస్థితినిబట్టి సంస్థానాలు సన్నిహితమైన యూనియన్‌లో చేరడం అనివార్యమని ఇటీవల జరిగిన నరేంద్రుల సమావేశంలో వైస్రాయి సమంజసంగా అన్నది గుర్తిస్తే, ఏ యూనియన్‌లో చేరడానికైనా సంస్థానాల నిర్ణయాన్ని భౌగోళికకారణాలు పరిమితంపరుస్తున్నవి. ఇప్పుడు రెండు అపాయాలు తొలిగాయి. సంస్థానాలు ఇండియన్ యూనియన్‌లో చేరడం సమువిరయ. ఈ పరిస్థితిలో పెద్ద సంస్థానాధీకులు ప్రదర్శించిన దేశభక్తి, పరిజ్ఞానమూ ప్రశంసనీయం. ఇవి ప్రజల కృతజ్ఞతకు పాత్రమయాయి.

మన మహోన్నత మాతృభూమిలోని సామాన్య ప్రజానీకానికి హితం చేకూర్చాలనే వాంఛతో రాజులు, రైతులు ఏకమై, మనమింక మహోత్తమ స్వాతంత్ర్య ప్రస్థానం కొనసాగిద్దాం.

## శ్రీ వి. కె. కృష్ణమీనన్ లండన్‌లో ఇండియా తరపున హైకమిషనర్‌గా నియామకం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 1—

శ్రీ వి. కె. కృష్ణమీనన్‌ను బ్రిటన్‌లో ఇండియా హైకమిషనర్‌గా నియమించినట్లు ఇండియా ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది. 1947 వ సంవత్సరం ఆగస్ట్ 15 వ తేదీన శ్రీ కృష్ణమీనన్ ఈ కొత్త ఉద్యోగాన్ని స్వీకరిస్తాడు.

ప్రస్తుతం లండన్‌లోని ఇండియా హైకమీషనర్ కొన్ని విధులను మాత్రమే నిర్వర్తిస్తున్నాడు. ఆగస్ట్ 15 వ తేదీనుంచి, యిక అన్ని అధికార విషయాలలోను ఆయన ఇండియా ప్రతినిధిగా వ్యవహరిస్తాడు. లండన్‌లోని యితర డొమినియన్ల హైకమీషనర్లు నిర్వహించే విధులను ఆయన నెరవేరుస్తాడు.

### బ్రిటన్‌తో సుహృద్భావ సంబంధాలు

56 మంది భారతీయులు, పార్లమెంటు సభ్యులు గల సమావేశంలో శ్రీ వి. కె. కృష్ణమీనన్ మాట్లాడుతూ బ్రిటన్‌తో సుహృద్భావసంబంధబాంధవ్యాలు నెలకొల్పుకోవాలనీ స్వీయ స్వాతంత్ర్యాన్ని నిర్మాణమార్గంలో వినియోగించాలనీ ఇండియా కాంక్షిస్తున్నదని చెప్పాడు.

లార్డ్ పెథిక్ లారెన్స్ వైస్రాయి మౌంట్‌బాటెన్‌తో చేసిన కృషిని ప్రశంసిస్తూ, వీరుభయులుకూడా భారతీయుల విశ్వాసాన్ని చూరగొన్నారనీ ఇండియా లిగ్ ఇంగ్లాండులో యింకా వ్యవహరిస్తునే వుంటుందనీ బ్రిటన్‌తో యిదివరకే గల సుహృద్భావ బాంధవ్యాలను దృఢపరచగలదనీ చెప్పాడు.

ఈ సమావేశానికి మిస్టర్ విలియం డోబీ అధ్యక్షత వహించాడు. ఇండియా వుపమంత్రి మిస్టర్ ఆర్థర్ హెండర్సన్, ఇండియా లీగ్ పార్లమెంటరీ శెక్రటరీ రెవరెండ్ సోరెన్‌సన్ మొదలైన ప్రముఖులు హాజరయారు.

## స్వదేశ సంస్థాన ప్రజా దినోత్సవం

### ఆగస్టు 7 వ తేదీని జరపమని విద్యార్థులకు విద్యార్థి కాంగ్రెస్ అధ్యక్షుని విజ్ఞప్తి

మద్రాసు, ఆగస్టు 1—

అఖిలభారత విద్యార్థి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రవీంద్రవర్మ క్రింది విధంగా ప్రకటిస్తున్నారు:

ప్రజాస్వామిక, బాధ్యతాయుత ప్రభుత్వం కోసం సంస్థాన ప్రజలు జరిపే మహాసంగ్రామన్ని అఖిలభారత విద్యార్థి కాంగ్రెస్ బలపరుస్తున్నది. ఇండియన్ యూనియన్‌లో సంస్థానాలు అనివార్యంగా చేరినంతమాత్రాన సంస్థాన ప్రజల ఉద్యమం సమాప్తమైనట్లు భావించరాదు. సంస్థానాధీశులు ఒకవైపు ఇండియన్ యూనియన్‌లో చేరుతున్నప్పటికీ, వరొకవైపు తమ నిరంకుశ పరిపాలనను అంటిపెట్టుకొనే వున్నారు.

"తిరువాన్కూర్, హైదరాబాద్ వంటి సంస్థానాలలో విద్యార్థిలోకంపైన ప్రభుత్వాలు తీవ్ర ... వేసి విద్యార్థి ఉద్యమాన్ని అణచివేయడానికి, విద్యార్థుల శక్తిసామర్థ్యాలను నాశంచేయడానికి తాపలసిన అన్ని చర్యలు తీసుకుంటున్నవి.

"ఇలాటి చర్యలవల్ల నిరసన తెలపడానికీ, సంస్థాన ప్రజా సంగ్రామ బాధ్యతాయుత ప్రభుత్వ ... విద్యార్థి ... ఆగస్టు 7 వ తేదీని ... "సంస్థాన ప్రజా దినోత్సవం" ... జరపాలని, ... విద్యార్థులను ... జరపవలసిన ... అభ్యర్థిస్తున్నాము."

## హైదరాబాద్ సంస్థానంలోని రైల్వే భూములు

### ఆగస్ట్ 2 వ తేదీన తమకు సంక్రమిస్తాయని నైజాం ప్రకటన

హైదరాబాద్, (దక్కన్) ఆగస్టు 1—

నైజాం ప్రభుత్వం కింది విధంగా ఒక ప్రకటన చేసింది.

"హైదరాబాద్ సంస్థానంలోని రైల్వేభూములు 1947 వ సంవత్సరం ఆగస్టు 2 తేదీన నైజాం ప్రభుత్వానికి స్వాధీనం చేయబడాలని రాజప్రతినిధికి నైజాం ప్రభుత్వానికి మధ్య అంగీకారం కుదిరింది. ఈభూములుగల ప్రాంతాలు ప్రస్తుతం బ్రిటిష్ ఇండియా ప్రభుత్వపు యాజమాన్యం కింద వున్నవి.

"ఆగస్టు 2 వ తేదీన పుదయం 10 గంటల నుంచి, ఈ ప్రాంతాలు నైజాం ప్రభుత్వపు యాజమాన్యం క్రిందికి వస్తాయి. ఆ విధియే ... ఈ ప్రాంతాలన్నీటిని, సంస్థానంలో ... వున్న ... కూడా ... బ్రిటిష్ ఇండియా కోర్టుల యాజమాన్యం క్రింది ... క్రిమినల్ ... ... ఆ తేదీనే ... కోర్టులకు ... విచారణ. ... అక్కడి ... కొంతకాలం వరకు బ్రిటిష్ ఇండియన్ చట్టాల ప్రకారమే జరుగుతుంది."

క్రిమినల్ కేసుల విచారణ కొరకు, సికిందరాబాద్, ఔరంగాబాద్ రైల్వే మేజిస్ట్రేట్ కోర్టు అదకోడల క్రిందకు రాగల ప్రాంతాలు ఈ ప్రకటనలో పేర్కొనబడినాయి.


BATHING DIVERSITIES NO. 2



ప్రిఫెక్ట్ టాయిలెట్ సబ్బు

అన్నపానాలవలె స్నానం అతిముఖ్యం

ఆత్మశాంతి, స్నానానందానుభూతికి మౌనం తోడ్పడుతుందని జపాన్‌దేశస్థుల అభిప్రాయమై వుండవచ్చు. కాని, వాస్తవంగా స్నానానందానుభూతికి మోడీవారి ప్రిఫెక్ట్ టాయిలెట్ సబ్బు ముఖ్య సాధనం.

మోడీ సోప్ వర్క్సు

మోడీనగర్, యు. పి.

MODI SOAP WORKS MODINAGAR, U.P.

ఏజెంట్లు: మెసర్సు కార్ అండ్ కో, 2, తంబుచెట్టి వీధి, జి. టి. మద్రాసు.



డి. ఎమ్. ఎమ్. స్పెషల్ జవ్వాజి బత్తి

డి. ఎమ్. ఎమ్. పారిజాతక్ బత్తి 28

డి. ఎమ్. ఎమ్. ప్రభూస్ అగర్‌బత్తి

రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్

పై ట్రేడ్‌మార్కు గల వస్తువులనే కొనుక్కోడానికి శ్రద్ధవహించండి. ఈ వస్తువులే మీరు పెట్టినధరకు సంపూర్ణమైన సంతృప్తిని ఇవ్వగలవు. ఈ ట్రేడ్‌మార్కు గల కంపెనీ విశేషానుభవం గలిగి, వస్తు ప్రాశస్త్యానికి ఖ్యాతివహించినది.

ఎం. ముద్దన్న అండ్ సన్సు

హైక్లాస్ పెర్‌ఫ్యూమర్సు 158, ఎవెన్యూ రోడ్, బెంగుళూరు సిటీ

బ్రాంచీలు:—

15-బి, గోవిందప్ప నాయకన్ స్ట్రీట్, జార్జిటౌన్, మద్రాసు.

"నెహ్రూ టౌన్" 7 వ క్రాస్ రోడ్డు, రాబర్ట్‌సన్ పేట, కె. జి. ఎఫ్.



ప్రకటన

శ్రీ దుర్గా ట్రేడింగ్ కంపెనీ, సోల్ ఏజెంట్లు: శ్రీ దుర్గా గ్లాస్ వర్క్సువారు తమ ఆఫీసును 18, ఆదియప్ప నాయకన్ స్ట్రీట్, జి. టి. మద్రాసుకు మార్చారు.

ఈ దిగువ వస్తువులనుగురించి మాకు వ్రాయ గోరుతున్నాము

కాతాదారుల ట్రేడ్ మార్కులతో, ముద్రలతో అన్ని మాదిరుల ఖాళీ సీసాలు, చెంబులు, చిమ్నీలు, ఊరగాయ జాడీలు తదితర వినోదకరమైన గాజు పాత్రలు అందమైనవి, నాణ్యమైనవి.






కృష్ణా లేబరేటరీ వారిచే తయారుచేయబడినది



మునుపటి చౌక ధరలకే:— అన్ని గడియారాలు స్విట్జర్లాండ్‌లో తయారైనవి. సరియైన కాలాన్ని చూపిస్తాయి 3 ఏళ్ళ గ్యారంటీ.



నం 31



నం 32

మెరుస్తున్న క్రోమియమ్ కేస్ రు 40/-
" సుపీరియర్ రు 45/-
రోల్డ్‌గోల్డ్ 10 సం॥లు గ్యారంటీ రు 52/-

మెరుస్తున్న క్రోమియమ్ కేస్ రు 45/-
" మధ్య సెకండ్ల ముల్లు రు. 50/-
రోల్డ్‌గోల్డ్ 10 సం॥లు గ్యారంటీ రు 56/-

పోస్టేజి 12 అణాలు. ఒక్కసారి 2 గడియారాలకు ఆర్డరు చేసేవారికి పోస్టేజి ఉచితం. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే. క్యాటలాగులు అగిపోయాయి.

Britannia Watch Co., P.B. 11403, Calcutta (M.6)

# రక్తవృద్ధికి

పుష్టిత్వమునకు నరముల బ్లడ్-టోన్ దివ్యరసాయనము




ఈ దివ్యరసాయనం. మీకు వినూత్నారోగ్యం, శాశ్వతోత్సాహశక్తులు ఒనగూర్చుతుంది. రక్తశుద్ధి, శక్తివృద్ధి సాధనం. నరాలకు పటుత్వం చేకూర్చుతుంది.

మోడల్ ఫార్మశీ బెజవాడ

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: రాజా రామచంద్రలాల్ అండ్ కో., 620, ట్రిప్లికేన్ హైరోడ్, మద్రాసు 5.



తెనుగు పత్రికా లోకాని కొక నూతన రావం! వస్తోంది!

# కంఠీరవ

సచిత్ర మాసపత్రిక

ఉన్నతాశయాలతో, నూతన భావాలతో, చక్కటి కథలూ, గేయాలు, సినిమా వ్యాసాలు, విమర్శనలు, వ్యంగ్య చిత్రాలతో, పరికొత్త తీరులతో సర్వాంగ సుందరంగా త్వరలో వస్తుంది.

విడి ప్రతిక 0-4-0. సం॥ చందా రు. 3-8-0

సంపాదకుడు: బి. విశ్వేశ్వరరావు

రచయితలు: తమ చక్కటి రచనలనుపంప మనవి.

ఏజంట్లు: ప్రతిచోటా ఏజంట్లు కావాలి.

వెంటనే దరఖాస్తులు పంపుకొన గోరుచున్నాము.

మేనేజరు: కంఠీరవ

18, అయ్యామొదలి వీధి, సౌకారుపేట, మద్రాసు 1



గాంధీ సిల్వర్ పెన్: జర్మనీలో తరిఫీదుపొందిన నిపుణులచే తయారుచెయ్యబడింది - సులంగా వ్రాస్తుంది-బంగారు పాళీ-ఇరిడియమ్ పాయింట్-ట్యూబ్‌లెస్ కూడా ఎక్కువకాలం పనిచేస్తుంది-ఇదే మున్నగు రాజకీయ నేతలచే ఉపయోగించబడింది. తృప్తికరంగా లేకపోతే డబ్బు వాపసు ఇవ్వబడుతుంది. రు. 10 పోస్టేజి ప్రత్యేకం.

ఏ. ఎస్. మూర్తి, చికాకోల్.



దేశ ప్రసిద్ధిపొందిన బాంబే స్టయిల్ రాజా బ్రాండ్ గాజులు

రోల్డుగోల్డుపై బంగారు రేకున కవరింగ్ చేయబడినవి (గిల్టు వగైరా కానేకావు)

10 సం॥ గ్యారంటీ




పెద్దసైజు 2-4" జంట 7-0-0, 2-2" 6-8-0

2-0" సైజు 5-8-0, 1-7" బేబీ సైజు 4-0-0

24" జంట నెక్లెస్ 1కి 8-0-0

రౌండు పోసల్ హారం 1కి 13-0-0

పోస్టు ఖర్చులు 0-12-0

వలయువారికి కేటలాగు పంపబడును

రాజా గోల్డు కవరింగ్ కంపెనీ,

రాజా బిల్డింగ్స్, పోస్టుబాక్సు నెం. 22

రాజాపేట - మచిలీపట్నం






గోలీపంట — అమ్మకం, బాపా


## ప్రకటన

... మా చిన ... 

మేనేజరు,

"ఆంధ్రప్రభ"

ఇండొనేసియా సమస్య విషయంలో మిత్రరాజ్యసమితికి ఇండియా ఫిర్యాదు చేయనున్నదని పండిట్ నెహ్రూ ప్రకటించినప్పటి పత్రికా విలేఖరుల సమావేశ దృశ్యం

# యు. పి. హిందూ మహాసభ ప్రత్యక్ష ప్రతిఘటన

## రాయబారాల వైఫల్యంపై ప్రభుత్వ ప్రకటన

లక్నో, ఆగస్టు 1—

యు. పి. హిందూ మహాసభ ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమంపట్ల తమ వైఖరిని వివరిస్తూ, దాము సంఘర్షణవారించడానికి ఎట్టి ప్రయత్నాలు చేసిందీ తెలుపుతూ యు. పి. ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

విదేశీయుల హస్తగతమైన అధికారం మనకు సంక్రమించబోతున్న యీ సంధి సమయంలో, వేయి సంవత్సరాల పిమ్మట నేటికి మన సంస్కృతికి, సాంప్రదాయాలకు ఉచితమైనరీతిని ప్రభుత్వాన్ని నిర్మించుకోవడానికి అవకాశం కలిగిన ఈ తరుణంలో ఈ విధంగా ఒక సంరంభం ప్రజ్వరిల్లచేయడం ఆత్మవ్యాఘాత కృత్యమవుతుందని, చాలా శోచనీయమని ఆ ప్రకటనలో తెలియజేయబడింది.

లక్నోలో యిప్పటికి వారం రోజులనుంచి యు. పి. ప్రభుత్వానికి హిందూమహాసభకు జరిగిన రాయబారాలను ప్రభుత్వం సమీక్షిస్తూ నిన్న యు. పి. ప్రధాని పండిట్ పంత్‌తో హిందూమహాసభ ప్రతినిధి మహంత్ దిగ్విజయనాథ్ సంప్రతించినట్టు, ఆ పిమ్మట మహంత్ సూచనమీదనే ప్రత్యక్ష ప్రతిఘటన కార్యక్రమాన్ని విరమించి, తన్మూలంగా శాంతివాతావరణమేర్పడితే తీవ్రసమస్యలను చర్చించి నిర్ణయించడానికి సాధ్యం కాగలదని, ఇందుకుగాను ప్రధాని, హిందూమహాసభ ప్రతినిధులు సెప్టెంబర్ మొదటివారంలో సమావేశం కావచ్చునని ప్రభుత్వం ఆయనకు ఒకలేఖ వ్రాసినట్టు తెలియచేశారు. కాని మహంత్ దిగ్విజయనాథ్ ప్రత్యుత్తరమిస్తూ తాను హిందూమహాసభ ప్రత్యక్ష ప్రతిఘటన కార్యక్రమాన్ని విరమించవలసిందిగా కార్యాచరణ సంఘం వారికి సలహా ఈయజాలనని తెలిపాడు.

ఈ పరిస్థితిలో ప్రభుత్వం రాష్ట్రంలో లా, ఆర్డర్లను కాపాడడానికి అవసరమైన చర్యలకు గడంగక గత్యంతరం లేదని, ఈ సందర్భంలో ప్రజలు తమతో సహకరించగలరని ఆశిస్తున్నామని ఆ ప్రకటనలో సూచించారు.

### హిందూమహాసభ వాంఛితాలు

యు. పి. హిందూమహాసభ వాంఛితాలు క్రింది విధంగా ఉన్నవి:

(1) ప్రభుత్వశాఖ లన్నింటిలోను ముఖ్యంగా పోలీసుశాఖలో ముస్లిములకు జనాభానుబట్టి దామాషా ప్రకారం ఉద్యోగా లివ్వాలి.

(2) సాయుధ పోలీసుదళంలోకి హోంగార్డు సంస్థలోకి హిందువులనే రిక్రూట్ చేస్తూ హిందువులకు ముస్లిములకు గలనిష్పత్తిని సరిచేయాలి.

(3) కోర్టులలో, పోలీసు, యితర ప్రభుత్వ శాఖలలో హిందీయే రాజభాషగా ఉండాలి.

(4) ఆయుధ శాసనాన్ని సవరిస్తూ అసెంబ్లీ సభ్యులందరు తుపాకులు ధరించడానికి హక్కు కలుగజేయాలి.

(5) హోంశాఖ మంత్రిపదవి హిందువుకే యియ్యాలి.

(6) సరిహద్దురాష్ట్రంనుంచి పంజాబునుంచి వచ్చే శరణార్థులకు తగిన వసతి జేయడానికి యు. పి. ప్రభుత్వం యేర్పాట్లు చేయాలి.

(7) స్వయంసేవక సంఘంలో ప్రభుత్వోద్యోగులు పాల్గొనరాదని ఉన్న నిషేధాన్ని తొలగించాలి.

### లాహిరీ ఖండన

కలకత్తా, ఆగస్టు 1—

యు. పి. బీహార్ ప్రభుత్వాలు ఆ రాష్ట్రాలలో ఆగస్టునుంచి హిందూమహాసభ ప్రారంభించదలచిన ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమాన్ని అణచివేయడానికి తలపెట్టిన చర్యను ఖండిస్తూ అఖిలభారత హిందూమహాసభ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి శ్రీ అసుతోష్‌లాహిరీ నేడొక ప్రకటనచేశారు.

రాజకీయంగా తమకు ప్రత్యర్థులుగా ఉన్నవారి దావాలను, ఉద్యమాలను అణచివేస్తూ, పౌరస్వాతంత్ర్య మనేది లేకుండాచేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వాలు పూనుకొన్నవని ఆయన ఆ ప్రకటనలో ... హిందూమతానికి సంబంధించిన ఉత్సవాలు, ఊరేగింపులు ... హిందూమహాసభ ప్రచారకులను దావాలు వేయుమంచని ... ఉండడం పౌరస్వాతంత్ర్యాన్ని అణగ్రొక్కడం కాదా అని ఆయన ప్రశ్నించారు.

హిందువుల న్యాయమైన హక్కులను రక్షించుకోవడానికి, పౌరస్వాతంత్ర్యం ... హిందూమహాసభ ప్రత్యక్ష ప్రతిఘటన ... ఎందాక ... అన్నారు.

### బీహారులో ప్రత్యక్ష ప్రతిఘటన వాయిదా

పాట్నా, జూలై 31—

బీహార్ రెవిన్యూమంత్రి శ్రీ ... బీహార్ రాష్ట్ర హిందూ మహాసభ కార్యాచరణ సంఘ ... శ్రీ సీతారాం ... బీహారు ప్రభుత్వంపై ప్రత్యక్ష ప్రతిఘటన

... కార్యక్రమం ఆగస్టు 9 వ తేదీవరకు ఆపి ఉంచారు.

ఈ నిర్ణయాన్ని శ్రీ శేంకా ప్రకటిస్తూ రాష్ట్రప్రభుత్వం హిందూ మహాసభ వాంఛితాలను గురించి విచారించి పరిష్కరించడానికి సిద్ధంగా ఉండగా అనవసరంగా తొందరపడడం ధర్మం కాదని కూడా తెలియజేశారు.

### గోరఖ్‌పూరులో అరెస్టు

గోరఖ్‌పూర్, ఆగస్టు 1—

యు. పి. హిందూ మహాసభ ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమ సందర్భంలో ప్రభుత్వం చేసిన ఉత్తరువుల ననుసరించి యిచ్చట పోలీసువారు నేడు సాయంత్రం జిల్లా హిందూమహాసభ కార్యదర్శి శ్రీ లక్ష్మీ శంకరవర్మను, బజరంగ్ లాల్ చంద్ గోటియా, బాబా నేమినాథ్‌గార్లను అరెస్టు చేశారు. హిందూ దుకాణదారులు చాలామంది నేడు తమ దుకాణాలను మూసివేశారు. మహారాణా ప్రతాప్ హైస్కూల్ విద్యార్థులు సమ్మెచేశారు.

గోరఖ్‌పూర్‌లో సభలు ఉత్సవాలు జరపరాదని నిషేధిస్తూ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 144 సెక్షన్ క్రింద ఉత్తరువు చేయబడింది. రోడ్లకూడలిలోను, కొన్ని ముఖ్యమైనచోట్ల నేడు ఉదయం నుంచి పోలీసు పహరా పెట్టారు.

## ఇండో-బ్రిటిష్ నౌకా వ్యాపార రాయబారాల వైఫల్యం

### బ్రిటిష్ ప్రభుత్వంతో భారత ప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 1—

భారత నౌకానిర్మాణం, వ్యాపారాదుల గురించి బ్రిటిష్ నౌకాయజమానులతో రాయబారాలు జరపడానికి ఇంగ్లాండు పోయిన భారత రాయబారులను అప్పుడే ఇండియాకు బయలుదేరి రావద్దని భారత ప్రభుత్వం కోరినట్టు తెలుస్తుంది. ఇంతవరకు తిరిగి రాయబారాలు జరిగే సూచనలు కాన్పించకపోయినా భారత ప్రభుత్వం ఆవిధంగా కోరడానికి కారణం యింకా రాయబారాలు పునఃప్రారంభం కాగలవనే ఆశ వారికి ఉండబట్టే. ఇదివరలో ఇంకో—బ్రిటిష్ నౌకా ప్రతినిధుల సమావేశం విఫలమైనదానిమీదట బ్రిటిష్ ప్రభుత్వానికి, భారత ప్రభుత్వానికి ఉత్తర ప్రత్యుత్తరాలు కొన్ని జరిగినవి. వాటిఫలితం ఏమవుతుందో యింకా తెలియదు.

### భారత ప్రతినిధుల ప్రయాణం

(మన ప్రత్యేక విలేఖరి)

లండన్, జూలై 31—

భారత నౌకా రాయబార ప్రతినిధులు స్వస్థానాలకు బయలుదేరుతున్నారు. సర్ బి. పి. సింగ్ రాయ్ రేపు కలకత్తాకు విమానంలో బయలుదేరుతున్నారు. శ్రీ వాల్చంద్, ఇతర సభ్యులు, మిస్టర్ మాస్టర్ తప్ప ఖండాంతరానికి వెళుతున్నారు. మిస్టర్ మాస్టర్ లండన్‌లోనే గ్లాస్గోలో సింధియా క్రొత్త ఓడ సముద్ర ప్రవేశ మహోత్సవానికిగాను ఆగారు.

## పశ్చిమ పంజాబ్ లీగ్ అసెంబ్లీ పార్టీ

### నాయకత్వానికి ఫిరోజ్‌ఖాన్ నూన్‌తో మామ్‌దోత్ ఖాన్ పోటీ

లాహోర్, ఆగస్టు 1—

పశ్చిమ పంజాబ్ ముస్లింలీగ్ అసెంబ్లీపార్టీ నాయకత్వానికి మామ్‌దోత్‌ఖాన్, మిస్టర్ ఫిరోజ్ ఖాన్ నూన్ మ్యాంమే పోటీచేస్తున్నారు. ఈ సందర్భంలో ... లాహోర్‌లో ... జరిగే ... లీగ్ అసెంబ్లీపార్టీ సమావేశంలో జరుగుతుంది.

ఈ ... లీగ్ కేంద్ర పార్లమెంటరీబోర్డు కొత్తగా ఒక నిర్ణయాన్ని చేసి దానిని పంజాబ్ ముస్లింలీగ్ అధ్యక్షునికి తెలియపరిచింది. ఈ నిర్ణయంవల్ల, ముస్లింలీగ్ పార్టీలోవున్నవారెవరైనా ప్రస్తుత పంజాబ్ లీగ్ అసెంబ్లీ పార్టీ ... పశ్చిమ పంజాబ్ అసెంబ్లీ పార్టీలలో ...

... మామ్‌దోత్‌ఖాన్, ... పంజాబ్‌లీగ్ అసెంబ్లీ ... ముస్లింలీగ్ అసెంబ్లీ పార్టీ నాయకత్వానికి పోటీచేయవచ్చునా అని

# బామా అరెస్టు

### ఆంగ్‌శాన్ ప్రభృతుల హత్య సందర్భంలో

కోర్టులో నిందితుల వాఙ్మూలం

రంగూన్, ఆగస్టు 1—

బర్మా మాజీప్రధాని డాక్టర్ బామాను పోలీసులు నేటిసాయంత్రం అరెస్టు చేశారు. యుద్ధ సమయంలో, జపానుప్రాపు అండతో స్థాపితమైన బర్మా ప్రభుత్వానికి అధినేతగా పనిచేసిన డాక్టర్ బామా, గతసంవత్సరం టోకియోలో బ్రిటిష్‌వారికి లొంగిపోయారు. తర్వాత ఆయనను రంగూన్‌లో విడుదల చేశారు.

జూలై 21 వ తేదీనుంచి ఆయనజాడ తెలియ రాలేదు. బంధువులతో వుంటున్నాడని కూడా తర్వాత వార్తలు వచ్చాయి.

చిటగాంగ్‌లో, బర్మాప్రభుత్వం వలన ఉద్యోగిగా పనిచేస్తున్న కియాథాంగ్‌ను కూడా పోలీసులు అరెస్టు చేశారు. పశ్చిమ రంగూన్‌లోని ఆయన గృహంలో మందుగుండు సామగ్రి, ఆయుధాలు పట్టుబడినందువల్ల ఈ అరెస్టు జరిగినట్టు తెలుస్తున్నది.

బర్మా తాత్కాలిక ప్రభుత్వ పుపాధ్యక్షుడు యు ఆంగ్‌శాన్‌ను, ఆరుగురు మంత్రులను హత్య కావించారని నేరం మోపబడిన ఆరుగురు వ్యక్తులు, రంగూన్ మేజిస్ట్రేట్ వద్ద నేడు హాజరై వాఙ్మూలం యిచ్చారు. ఈ కోర్టు సమావేశం రహస్యంగా జరిగింది.

### బర్మా రాజ్యాంగ పరిషత్తు బై - ఎలెక్షన్లు

ఆగస్టు 16 వ తేదీని పోలింగ్

రంగూన్, ఆగస్టు 1—

ఇటీవల హత్యగావించబడిన బర్మా నాయకుల మరణంవల్ల బర్మా రాజ్యాంగ పరిషత్తులో ఖాళీ అయిన స్థానాలకు జరిగే ఎన్నికలకు ఆగస్టు 16 వ తేదీని పోలింగ్ జరుగుతుందని ఇక్కడ నేడు అధికారరీత్యా ప్రకటించబడింది. అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఆగస్టు 7 వ తేదీలోగా అందేటట్టు పంపాలనికూడా ఆ ప్రకటనలో వున్నది.

## జర్మనీ శాంతిసంధి సంభాషణలు

### అక్టోబర్ 1 వ తేదీని లండన్‌లో డిప్యూటీ విదేశాంగమంత్రుల సభ

లండన్, జూలై 31—

అగ్రరాజ్య చతుష్టయం విదేశాంగమంత్రుల సమావేశం జరగడానికిముందు వాటి డిప్యూటీ విదేశాంగమంత్రుల సమావేశం లండన్‌లో అక్టోబర్ 1 వ తేదీని జరపవలసిందని బ్రిటన్ పంపిన ఆహ్వానానికి రష్యా అంగీకరించింది. అమెరికా కూడా అంగీకరిస్తూ తన సమాధానాన్ని తయారుచేసింది.

రష్యా సమాధానం నేడు లండన్‌లో అధికారరీత్యా ప్రకటించబడింది. పారిస్‌లో ఆహ్వానాన్ని గురించి ఇంకా ఆలోచించబడుతున్నదని, ఫ్రాన్సు కూడా అంగీకరిస్తుందనే దృఢంగా విశ్వసించబడుతున్నదని తెలుస్తున్నది.

ఈ డిప్యూటీ మంత్రుల సమావేశంలో జర్మన్ ఆస్ట్రియన్ సంధి షరతులను గురించి చర్చిస్తారని కూడా తెలుస్తున్నది.

## ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

మద్రాసు, ఆగస్టు 1—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్, ప్రధానకార్యదర్శి ఈ విధంగా ప్రకటనచేస్తున్నాడు.

"ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గసమావేశం ఈ నెల 12 వ తేదీ వుదయం, 10 గంటలకు, కృష్ణాజిల్లా పటములంకలో జరుగుతుంది. మునిసిపల్ ఎన్నికలు, జమిందారీబిల్లు, తదితరముఖ్య విషయాలు చర్చించబడుతవి కార్యవర్గసభ్యులెల్లరు హాజరు కాగోరుచున్నాను.

"పటములంకకు బెజవాడలో దిగాలి."

ఒంగోలు, జూలై 30—

... రాజకీయ ... ఒక సమావేశం ... జరిపిన సందర్భంలో ... పార్లమెంటరీ ... కారీచేసినట్టు తెలుస్తున్నది

... ఎంపిక ... అవకాశాన్ని ... లీగ్ కేంద్ర పార్లమెంటరీబోర్డు ఈ నిర్ణయాన్ని తీసుకొన్నది.


# రీటా తలవెంట్రుకలను పెంచును

రీటా కురుల్లకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్. తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేనుకొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకువేల వాడి గుణమును పొంది యున్నారు. మీరుకూడ నేటినుండియే రీటా వాడుడు.

రీటా హిందూదేశ మంతటా దొరకును

వెల సీసా 15 అణాలు

శారదా జున్నార్‌కర్

ఇటీవల నా శిరోజాలకు 'రీటా' హెయిర్ టానిక్ ఉపయోగించడం మొదలుపెట్టాను. రాలిపోతున్న వెంట్రుకలను అది అద్భుతంగా నివారించినట్లు నాకు స్పష్ట నిదర్శనలు కనిపించాయి దానిలో జుట్టుకు పట్టువంటి నిగనిగనిచ్చే ద్రవ్యాలున్నవి. 'రీటా' అద్భుతమైన హెయిర్ టానిక్ అని నేను గట్టిగా చెప్పగలను.

# రీటా హెయిర్ టానిక్



# విదేశీయులుకూడా దీనిని ప్రశంసించివున్నారు

## 'మహాశక్తి-దాత' అద్భుత మహిమ : కాంగ్రెస్ సిఫారసులు

వ్యాధిపీడితుల కందరికీ దీనిని వాడవలసినదిగా సిఫారసుచేయాలని పాఠకులకు విజ్ఞప్తిచేస్తున్నాను. —కాంగ్రెస్, ఢిల్లీ

షరా.—ఈక్రింది వ్యాసాన్నిగురించి గాని, దానిలో ప్రకటించిన యోగ్యతాపత్రాల నిజాయితీనిగురించి గాని ఎవరికైనా ఎట్టి అనుమానమైనా కలిగినపక్షంలో, వారు షాజహాన్‌పూర్‌లోని మా హెడ్ఆఫీసుకువచ్చి అన్నిసందేహాలను నివారించుకోవచ్చును. (ప్రచురణకర్త)

ఇటీవల పండిట్ ఠాకూర్‌దత్ శర్మ వైద్యభూషణ్‌తో మహాఘనత వహించిన భావల్పూర్ నవాబు మామగారైన ఖలీఫా హయ్యత్ మహమద్‌ఖాన్‌తో సంభాషించారు. ఈ సంభాషణను గురించి "దేశ్ ఉపకారిక్" పత్రిక దాని పాఠకులకు తెలియజేసివున్నది. ఈ సందర్భంలో ఖలీఫా ఈ క్రింది సంగతులను శర్మాజీకి తెలిపినారు. ఖలీఫాకు కొంతకాలం క్రిందట కల్లాత్ కొండలలోని మహాత్మా రత్నగిరి ఒక ఔషధాన్ని ఇచ్చాడట. ఆ ఔషధాన్ని పాలవ్యాపారంచేసే ఒక వృద్ధుడు పొరపాటున సేవించడం జరిగిందట. దీనిఫలితంగా పాలవ్యాపారంచేస్తున్న ఆ ముసలివాడు మూడు వివాహాలు చేసుకున్నాడు. ఈ సంగతి తెలియగానే శర్మాజీ వెళ్లి ఆ మహాత్ముని కలుసుకుని ఆ అద్భుతౌషధాన్ని ఉత్పత్తిచేసే పద్ధతిని తెలుసుకోగలిగాడు. ఆ పద్ధతి ప్రకారం మేము కూడా ఆ ఔషధాన్ని తయారుచేసి, నిరాశోపహతులైనఅనేక వేలమంది రోగులకు యిచ్చి, దాని ప్రభావాన్ని పరీక్షించివున్నాము.

ఈ ఔషధ ప్రభావాన్ని పరీక్షించినవారు స్పష్టంగా ఇలా ప్రకటించారు: మందు పుచ్చుకున్న రెండు రోజులలోనే రోగి, తనకు ఆరోగ్యం, శక్తి సామర్థ్యాలు చేకూరుతున్నట్లు గుర్తించుకోగలుగుతాడు. వారం రోజులలోపున అతని శరీర లావణ్యం వికసిస్తుంది మూడు వారాలలో శరీరత్వం అంతా పూర్తిగా మారిపోతుంది. నలభై రోజులలో అతనికి సంపూర్ణంగా ఆరోగ్యం చేకూరుతుంది. తూనికకూడా ఎన్నో సేర్లు హెచ్చుతుంది. పురుషులలో వీర్యనష్టం, రాత్రులందు రేతస్ఖలనం, నపుంసకత్వం, రక్తక్షీణం, అకలిమాంద్యం, ఉబ్బసం దగ్గు క్షయ, బ్రాంకైటిస్, లివర్, స్ప్లీన్ వ్యాధులు మున్నగువాటిని, స్త్రీలలో ల్యూకోరియా వగైరాను ఈ ఔషధం సర్వ్యాత్రిస్తుంది. ఈ ఔషధి ప్రయోగం మూలంగా ఆయుర్వృద్ధి, పునర్యౌవన ప్రాప్తి చేకూరుతుంది.

మిస్టర్ సి ఆర్ జె ఎస్ ఎ ఎం బి ఎస్. ... సూపరింటెండెంట్ ... జాన్ పిల్లా ... ఇలా వ్రాస్తున్నారు. "మహాశక్తిదాత" ఔషధ ప్రయోగం మూలంగా, నాకు భారతదేశీయ ఔషధాల ప్రభావంపై తిరిగి విశ్వాసం ... ఈ ఔషధాన్ని సేవించిన ... యొక్క తూనిక 12 పౌనులు పెరిగింది. ఆయన ఆరోగ్యం ... స్వరూపమే పూర్తిగా మారిపోయినందున. మిత్రులుకూడా ఆయనను గుర్తు పట్టలేకపోయారు. శ్రీ కె. కె. దత్తాగారికి ఈ ఔషధం మూలంగా దీర్ఘకాలంగావున్న మూలశంక నివారణ అయింది. ఆయన తూనికకూడా 8 పౌనులు హెచ్చింది. పది సంవత్సరాలకు పూర్వంనాటికన్న నేడు ఆయన ఆరోగ్యస్థితి బాగా చక్కబడింది. మెసర్స్ రామ్‌బక్ష్ లాల్ మోహన్, భోపాల్, ఈ ఔషధాన్ని వాడినందున మరణశయ్యపై నున్న వానిని బతికించడానికి సాధ్యపడిందని తెలుపుతున్నారు. డాక్టర్ రామేశ్వర్ దయాళ్ వైద్య (గౌహనా) తాము ఈ ఔషధాన్ని 330 మంది రోగులకు ఇచ్చి చూచినట్లు, ప్రతిసారీ దానిమూలంగా జయప్రదంగా ఫలితాలు కనిపించినట్లు తెలుపుతున్నారు.

మిస్టర్ ఆర్ ఎస్. (బరేలీ) తమకు అతిమూత్రం వ్యాధి తొలగిపోయిందని, సూచించారు. ప్రస్తుతం ఆయన 20 సంవత్సరాల యువకునిరీతిగా వున్నట్లు ఆయన తెలిపినారు. శ్రీ ఆర్. ఎస్. నందన్ (ఆఫ్రికా) ఈ ఔషధానికి ప్రపంచంలోని మరేట్టి ఔషధం సాటిరాజాలదని ధైర్యంగా సూచిస్తున్నారు.

పై ప్రముఖులేకాక, కాశ్మీర్ మాజీగవర్నర్, కె బి. సి. హెచ్. ... రాజాబహదూర్, నాబోర్‌రాజ్ కార్యదర్శి, సుల్తాన్‌పురంపాలెమ్ (సిలోన్), శ్రీ ఎం. కృష్ణస్వామి (మైసూరు సంస్థానం), శ్రీ కె. గోపాలకృష్ణ, జిల్లా కోర్టులు, గుంటూరు; డాక్టర్ అవినాష్ చంద్ర చక్రవర్తి (ఢాకా), శ్రీ నకింకాంత్ ఆయుర్వేదాచార్య (దర్భంగా), లేడీ డాక్టర్ ... మొదలైన ప్రముఖులు ఈ 'మహాశక్తి-దాత' ఔషధప్రభావాన్ని ప్రశంసిస్తూ వ్రాసివున్నారు.

దీనిపేరు, ఉత్పత్తిచేయువార్ల పేరు, దాని రేట్సు ... మా పేరట ... రిజిస్టర్ చేయబడినవి.

... 40 రోజుల పాటు "మహాశక్తిదాత"ను ... మేము హామీ ... సిఫారసు చేస్తున్నాము ఈ ఔషధాన్ని ఉత్పత్తిచేయు పద్ధతి ఇది:

20 తులాలు ... ఒక తులం స్వచ్ఛమైన తెల్ల ఆర్సెనిక్‌తోను మాష పరిమాణం భీమ్‌సేన్ కపూర్‌తోను ఫ్రూట్‌జెమారి రసంతో బాగా నూరాలి. తేర్లు పిడికలువేసి. దీనిని బాగా మరగ రెండుసార్లు, పైవాన్నే ఒకతులం స్వచ్ఛమైన హార్‌డల్‌వార్కీని, 1½మాషప్రమాణం భీమ్‌సేన్ కపూర్‌తో చేర్చి బాగానూరి తరువాత పై ప్రక్రియనే తిరిగి సాగించాలి. తదనంతరం ఒకొక్క పద్ద తికి నాల్గేసిసార్లు జరపాలి ఆ విధంగా ఔషధాన్ని 16 సార్లు పుటంవేయాలి. ఈ ఔషధానికి దాని తూనికకు సమప్రమాణం "ఇంద్ర-బాదు"ను బాగా ఎండినదానిని చేర్చి. దానినంతటినీ ఒక ఇనపపెనంలో మరగబెట్టాలి అప్పుడు బూడిదను ఊదివేసి, దానినంతటినీ నాలుగు నెలలపాటు భూమిలో పాతిపెట్టివుంచాలి. తరవాత, మీరు వ్యాధినిబట్టి వైద్యసలహా ప్రకారం పగలు, సాయంకాలం ... 40 రోజులు ఈ ఔషధాన్ని సేవించారంటే, దాని మహత్తర ప్రభావఫలితం మీకు ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇంకా వివరాలు తెలుసుకోదలచినవారు సమాధానానికై 0-1-6 తపాలా బిళ్ల పంపుతూ మాకు వ్రాయాలి. ఈ ఔషధాన్ని మీరు స్వయంగా తయారు చేసుకోదలచుకోని పక్షంలో, 80 మోతాదులకు (అనగా 40 రోజులకు) సరిపడే మందు సరిపారై మాకు వ్రాయవచ్చును. వెల రు 6-14-0 (ప్యాకింగ్, తపాలా ఖర్చులతో సహా).

విదేశాలనుంచి ఆర్డరు ఇచ్చేటప్పుడు ఆర్డరుతో పాటు ఎం. ఓ ద్వారాగాని, పోస్టల్ ఆర్డర్ ద్వారాగాని 12 షిల్లింగులు పంపాలి.

మా ఔషధం జగద్విఖ్యాతి గాంచివున్నది ... దీని అనుకరణలను చూచి మోసపోవద్దు.

The Manager,
SHYAM CHAKRA KARYALAYA
(Regd.)
No. 423, Cawnpore (U.P.)
H O Shahjahanpur.

Our Agents —
1 Mr Raghubir Singh, Sri Guru Nanak Aushadhalaya, Dashasmed Ghat Benares City.
2 Pt Nathu Ram Sharma, Maharishi Ayurvedic Karyalaya Khari Baoli, Delhi
3 Mr C J Madapatt, Roman Catholic Church Pappinisseri (P.O.) N. Malabar (S.I.)
4 Nagpur R Srinivasa Iyer, Sri Gopala Krishna Stores, 44, Mutt St., Kumbakonam.


Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press, 100, Wallajah Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 183
6 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు సోమవారం
4-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

## రాష్ట్రమంత్రివర్గంచే కొత్త ప్రమాణం

మద్రాసు, ఆగస్టు 3—

ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో ఆనాడే అవతరించగల ఇండియన్ డొమినియన్‌పట్ల భక్తి ప్రపత్తులతో విశ్వసనీయంగా వ్యవహరించగల రాష్ట్రీయ మంత్రివర్గాలేమి, గవర్నర్లేమి కొత్త ప్రమాణాలు స్వీకరించడం ముఖ్య కార్యక్రమమని తెలుస్తున్నది. అయితే కొత్త ప్రమాణం ముసాయిదా ఇంకా తయారు కాలేదట.

## సైబీరియా అభివృద్ధి

లండన్, ఆగస్టు 3—

సోవియట్ రష్యా ఆగ్నేయ ఆసియా సరిహద్దులోని సైబీరియన్ ప్రదేశాలను సైనికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెయ్యడానికి పూనుకొన్నట్లు "కంపైర్మెన్" విలేఖరి వ్రాస్తున్నాడు.

సైబీరియా రిపబ్లిక్ జనాభానుబట్టి సోవియట్ రిపబ్లిక్‌లోని రాష్ట్రాలలోనేమి, నగరాలలోనేమి 36 వదిగా పరిగణించబడుతున్నది. [illegible]

పంచవర్ష ప్రణాళికలో సైబీరియా అభివృద్ధికి బడ్జెట్‌లో నాలుగవవంతు ప్రత్యేకించబడిందట.

# జావాలో ఇప్పటికీ యుద్ధం: డచ్చి ప్రభుత్వం నిరంకుశత్వం

## భద్రతా సంఘ నిర్ణయాన్నే నెదర్లెండ్సు త్రోసిరాజనగల సూచనలు

## వెనుకటి సరిహద్దులకు సేనలు తిరిగిపోవాలని రిపబ్లిక్ హెచ్చరిక

### మిత్రరాజ్యసమితి నిర్ణయానికి హర్షం

### డచ్చివారు లింగాడ్జటీ ఒడంబడికను త్రోసివేయగా ఫెడరేషన్‌లో చేరే బాధ్యత తొలగిందని వివరణ

బటేవియా, ఆగస్టు 2—

ఇండొనీసియాలో యుద్ధం విరమించవలసిందన్న భద్రతాసంఘం తీర్మానంతో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామని ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రభుత్వం నేటిరాత్రి ప్రకటించింది.

ఉభయపక్షాలు తమ సైన్యాలను 1948 అక్టోబర్‌లో నిర్ణయించుకొన్న సరిహద్దునకు ఉపసంహరించుకోవాలని ఒక షరతునుకూడా పెట్టింది.

ఇండొనీసియాలో యుద్ధం విరమించవలసిందన్న భద్రతాసంఘం తీర్మానంతో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామని ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రభుత్వం నేటిరాత్రి ప్రకటించింది.

ఉభయపక్షాలు తమ సైన్యాలను 1948 అక్టోబర్‌లో నిర్ణయించుకొన్న సరిహద్దునకు ఉపసంహరించుకోవాలని ఒక షరతునుకూడా పెట్టింది.

రేడియోలో బ్రాడ్‌కాస్ట్ చేయబడిన ప్రభుత్వప్రకటన ఇంకా ఈవిధంగా వున్నది:

శాంతికి ప్రమాదం సంభవించడానికి దౌర్జన్య చర్య జరగడానికిగాని అవకాశము లేకుండా తమ సైన్యాలను ఇండొనీసియన్ సమూహంనుంచే ఉపసంహరించుకోవలసిదిగా భద్రతాసంఘం నెదర్లెండ్సుకు ఉత్తరువు యివ్వడం అవసరం.

ఇండొనీసియాలో శీఘ్రంగా యుద్ధం విరమించడం సంభవం చెయ్యడంకోసం ఒక రాయబారసంఘాన్ని ఏర్పాటుచేసి పరిస్థితిని స్వయంగా పరిశీలించడంకోసం అక్కడకు పంపవలసినదిగా భద్రతాసంఘానికి విజ్ఞప్తిచేస్తున్నది.

లింగాడ్జటీ ఒడంబడికను డచ్చి ప్రభుత్వమే ఉల్లంఘించింది. డచ్ ఇండొనీసియన్ సంబంధ తమకు తామై నెదర్లెండ్సు ప్రభుత్వం తెంచుకోవడం ఫలితగా ఏర్పడుతున్న రిపబ్లికన్ ప్రభుత్వం పూర్తిగా తిరస్కరిస్తున్నది.

లింగాడ్జటీలో ఏర్పడదగు ఇండొనీసియా యునైటెడ్ స్టేట్స్ ఫెడరేషన్‌లో సభ్యరాజ్యంగా చేరవలసిన బాధ్యతనుంచి విముక్తమై, తన యిచ్చవచ్చిన రొప్పున స్వతంత్రంగా వ్యవహరించడానికి, సంయుక్తరాజ్యాలవ్యవస్థలో చేరడానికి రిపబ్లిక్‌కు ఇప్పుడు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు లభిస్తున్నవి.

"భద్రతాసంఘం అహ్వానించే పక్షంలో లేక్ సక్సెస్‌కు వచ్చి అవసరమైన భోగట్టాను ఇవగల ప్రతినిధులను పంపడానికి రిపబ్లిక్ సర్వసంసిద్ధమై వున్నది."

తన తరపున భద్రతాసంఘసభలో డచ్ ఇండొనీసియన్ వివాదసమస్యను ప్రవేశపెట్టి సహాయం చేసిన ఇండియా, ఆస్ట్రేలియాలకు ఇండొనీసియన్ రిపబ్లిక్ ఈ ప్రకటనలో కృతజ్ఞతను తెలియజేసింది.

భద్రతా సంఘసభ నిర్ణయం పూర్తిపాఠం తెలిసేవరకు ఎట్టి వ్యాఖ్యానాన్ని చెయ్యడానికి డచ్చి అధికారవర్గాలవారు నిరాకరిస్తున్నారు.

తూర్పు, పశ్చిమ జావాలలో ఇండొనీసియన్ బలాలు జోగ్జకార్తా రేడియోతో సంబంధం లేకుండా విచ్ఛేదించబడినవని, ఈ సైన్యాలు దళాలుగా, విడివిడిగా యుద్ధం సాగించడం తథ్యం, కనక యుద్ధం విరమించవలసినదిగా వారికి ఆదేశించడం అసంభవమని రిపబ్లికనులు అన్నారు.

తూర్పు, పశ్చిమ జావాలలో వరిపంటకు ప్రధానకేంద్రాలైన భాగాలన్నీ ఇప్పుడు డచ్చివారి ఆధీనంలో చిక్కుపడినవని వారు అన్నారు.

డచ్చివారిని అక్కడ బలపడనిచ్చి పౌరపరిపాలనకు, రిపబ్లికన్ ప్రాబల్య నిహతికి అవకాశమిస్తే, ఆదిలో ఆశించిన లక్ష్యాలను వారు విశేషంగా సాధించినట్లే కాగలదని కూడా ఈ వర్గాలవారు అంటున్నారు.

### జవాబుకు గడువు నిర్ణయించలేదు

లేక్‌సక్సెస్, ఆగస్టు 2—

భద్రతాసంఘం ఉత్తరువుకు డచ్చి, ఇండొనీసియన్ ప్రభుత్వాలు రెండూ, రెండు మూడు రోజులలో సమాధానం మీయగలవని తాము ఆశిస్తున్నామని ఒక మిత్రరాజ్యసమితి ఉద్యోగి అన్నాడు.

ఇటువంటి సందర్భాలలో జవాబులకు గడువు నిర్ణయించేసంప్రదాయం ఏదీ మిత్రరాజ్య ప్రణాళికలో లేదని, సాధారణంగా రాజకీయ విషయాలకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాల విషయంలో జరిగే విలంబన సంశయితే కొంపమునిగిపోదని ఈ ఉద్యోగి అన్నాడు.

### రిపబ్లికన్ వర్గాల ఆశాభంగం

భద్రతాసంఘం నిర్ణయంపై

బటేవియా, ఆగస్టు 2—

ఇంతవరకు యుద్ధంలో వశపరచుకొన్న ప్రాంతాలను వదిలిపెట్టవలసిందని డచ్చి సూచించకుండా, ఉభయపక్షాలను యుద్ధం విరమించమని ఆదేశిస్తూ భద్రతాసంఘం చేసిన నిశ్చయం రిపబ్లికన్ వర్గాలకు తీవ్రమైన ఆశాభంగం కలిగించింది.

ఈ విషయంలో యుద్ధం ఆగగలదా అని వారు సందేహిస్తున్నారు.

## ఆస్ట్రేలియా ఉపసంహరణ

### బ్రిటన్ ఒత్తిడిజేసిందా?

కాన్‌బెర్రా, ఆగస్టు 2—

ఇండొనీసియా సమస్యపై భద్రతాసంఘ సభలో చర్చ జరిగినప్పుడు బ్రిటిష్ ప్రతినిధి ముఖాముఖంగా వున్నాడని తన తీర్మానాన్ని ఉపసంహరించుకోవలసినదిగా బ్రిటన్ ఆస్ట్రేలియాను ఒత్తిడి పెట్టిందని వ్యాపించిన వార్తలపై వ్యాఖ్యానించడానికి ఆస్ట్రేలియన్ ప్రధాని మిస్టర్ చిఫ్లీ నిరాకరించాడు.

ఈ సందర్భంలో బ్రిటన్ అలాంటి ఒత్తిడి తెచ్చిందని అధికారవర్గాలకు ఆశ్చర్యం కలిగించలేదు. ఇండొనీసియా వివాదం భద్రతాసంఘం పరిష్కారం కావడం అభిలషణీయమని బ్రిటిష్ ప్రభుత్వం ఆస్ట్రేలియాకు సూచించిందట.

ఇటువంటి పరిష్కార విలంబన కారణమైతే విస్తృత యుద్ధ జనకం కావచ్చునని మిస్టర్ చిఫ్లీ బ్రిటిష్ ప్రభుత్వానికి సమాధాన మిచ్చారట.

నిజానికి ఆస్ట్రేలియాకూడా మధ్యవర్తిగా వ్యవహరించి వివాదాన్ని పరిష్కరింపజేయడంపట్ల కుతూహలం కలిగివున్నదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ప్రస్తుతంలో భద్రతాసంఘానికి ఇండొనీసియా సమస్యవంటి క్లిష్టసమస్యలను పరిష్కరించే శక్తి వున్నదా లేదా అని బ్రిటన్, అమెరికాలే సందేహిస్తున్నవని వ్యక్తమౌతున్నది.

ప్రయోజనకరమైన చర్యలను గైకొనదగు శక్తి భద్రతా సంఘానికి సమకూడాలంటే ఇంకా కొంతకాలం పట్టాలని ఈ రెండు దేశాలు తలపోస్తున్నవట.

### భద్రతాసంఘ సభ 'ఆజ్ఞ'లకు సమ్మతించం

లేక్‌సక్సెస్, ఆగస్టు 2—

తక్షణమే యుద్ధం విరమించవలసినదిగా డచ్చివారిని, ఇండొనీసియాను "ఆహ్వానించే" భద్రతాసంఘసభ తీర్మానాన్ని తాను ఆమోదించడానికి సిద్ధంగానే వున్నప్పటికీ, భద్రతాసంఘం "ఆజ్ఞ" చెయ్యడానికి సమ్మతించబోమని నిన్నరాత్రి నెదర్లాండ్సు ప్రభుత్వం భద్రతాసంఘసభకు తెలియజేసింది.

ఇండొనీసియాలో యుద్ధం విరమించవలసిందని ఆదేశించే తీర్మానంపై సభ్యులు వోటుచేయడానికి సిద్ధపడిన సమయంలోనే డాక్టర్ వాన్ క్లెఫెన్స్ హేగ్‌లోని నెదర్లెండ్సు ప్రభుత్వంతో టెలిఫోన్‌లో సంభాషించినవిమ్మట పైవిధంగా ప్రకటించాడు.

### పంజాబ్‌నుంచి వైద్యదళ సహాయం

లాహోర్, ఆగస్టు 2—

పంజాబ్ పాకిస్తాన్ అంబ్యులెన్స్ అసోసియేషన్‌వారు నలుగురు డాక్టరులు, 20 మంది ప్రథమ చికిత్సా నిపుణులు గల ఒక వైద్యదళాన్ని ముందుగా ఇండొనీసియాకు పంపడానికి నిశ్చయించారు.

ఈ సందర్భంలో నేడు మరొక సమావేశం జరిపి జనాబ్ జిన్నా సలహాను కోరడానికి నిర్ణయించుకొన్నారు కూడా.

## అమెరికా వైఖరి అంతర్యం

### భద్రతా సంఘ సభలలో రష్యా తెస్తున్న ప్రతిష్టంభనలకు స్వస్తి చెప్పడమేనట

### ఆసియాలో యూరప్‌పట్ల విద్వేషం పెరగగలదని భయంకూడా ఒక కారణమట

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

వాషింగ్టన్, ఆగస్టు 1—

ఇండొనీసియాలో యుద్ధం కొనసాగినట్లైతే ఆసియా అంతట యూరప్‌పట్ల విద్వేషం పెంపొందగలదన్న ఆందోళనతోనే అమెరికా మధ్యవర్తిత్వానికి పూనుకొన్నట్లు తోస్తుంది.

ఇండొనీసియా వివాదంపై మిత్రరాజ్య సమితికి ఫిర్యాదు చెయ్యడంలో నాయకత్వం వహించిన ఇండియా, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్‌లను యుద్ధ కారణాలను స్వయంగా తెలుసుకొనడానికి వెళ్ళే రాయబారంలో పాల్గొనవలసినదిగా తప్పక ఆహ్వానించగలదని అనుకొంటున్నారు.

భద్రతాసంఘంలో ప్రతివిషయంలోను రష్యా తెచ్చిపెడుతున్న ప్రతిష్టంభనను తొలగించడానికి పశ్చిమ యూరోపియన్ రాజ్యాలన్నీ సమిష్టిగా కృషిచెయ్య సన్నాహిస్తున్న సందర్భంలో అమెరికా మధ్యవర్తిత్వ ప్రతిపాదన మరీ ముఖ్యమైనదిగా పలువురు తలపోస్తున్నారు.

గ్రీస్, ఇండొనీసియావంటి ప్రమాదకరమైన స్థానిక సమస్యను పరిష్కారంలో అనవసర కాలయాపనను అమెరికా సహించబోదని కూడా ఈ ప్రతిపాదన తెలుపుతున్నది.

ఇండొనీసియా సమస్య తెగ తెంపులుకాకుండా కాలయాపన జరిగినకొలదీ ఆసియాలో యూరోపియన్ రాజ్యాలపట్ల విద్వేష విముఖత్వాలు మరింత విషమించగలవని పెక్కురాజ్యాలు గ్రహించినవి.

ఈ సందర్భంలో ముఖ్యంగా ముస్లిం రాజ్యాల వైఖరికూడా ప్రముఖరాజ్యాలు గమనిస్తున్నవి.

"వాషింగ్టన్‌పోస్ట్" పత్రిక నేడు సంపాదకీయం వ్రాస్తూ "బాధగ్రస్తవివాదాన్ని అనుసరించడంద్వారా డచ్చి బలాలకు ఇండొనీసియనులు అధికనష్టం కలిగించడంమాట అలావుండగా, ఇండొనీసియాలో యుద్ధం సాగినకొలదీ డచ్చివారిపట్ల, యూరప్‌పట్ల విముఖత్వం హెచ్చుగల"దని అన్నది.

ముఖ్యంగా ఇండొనీసియనులు ముస్లిములే అయినందున ముస్లిం రాజ్యాలకు తప్పక ఇండొనీసియాపట్ల సానుభూతి కలగగలదని కూడా ఈ పత్రిక వ్రాసింది. ముస్లింరాజ్యాల వైఖరికి అమెరికాలో అధికప్రాముఖ్యం ఇవ్వబడుతున్నదట.

### మధ్యవర్తిత్వానికి అమెరికా సిద్ధం

డచ్చి విదేశాంగమంత్రికి అమెరికన్ రాయబారి సూచన

హేగ్, ఆగస్టు 2—

ఇండొనీసియాలో యుద్ధం విరమించవలసిందని ఆదేశిస్తూ భద్రతాసంఘం నిన్న చేసిన తీర్మానాన్ని గురించి చర్చించడంకోసం డచ్చి మంత్రివర్గం నేటి మధ్యాహ్నం సమావేశమౌతున్నది.

హేగ్‌లోని అమెరికన్ రాయబారి మిస్టర్ హెర్మన్ బరూచ్ నేడు విదేశాంగమంత్రి కౌంట్ వాన్ బోయెట్‌జెలర్ వాన్ ఓస్టర్‌హోవెన్‌ను కలుసుకొని డచ్చి ఇండొనీసియన్ వివాదపరిష్కారంలో మధ్యవర్తిత్వానికి అమెరికా సిద్ధంగావుందని తెలియజేశాడు.

## "రష్యాకు బుద్ధిచెప్పాలి"

### అమెరికన్ ఉద్యోగి నిశిత విమర్శ

అమెరికాలో కలవరం

(మన విలేఖరి)

న్యూయార్క్, ఆగస్టు 2—

గతరాత్రి అమెరికన్ ఉద్యోగులలో కలవరం బయలుదేరింది. ఇంతవరకు బాధ్యతగల అమెరికన్ ఉద్యోగులలో ఎవ్వరూ రష్యామీద నిశిత విమర్శకు గడంగలేదు. కాగా, విదేశాంగ వ్యవహారాలశాఖకు చెందిన ఒక ఉపసంఘాధ్యక్షుడు కౌరెస్సీ ఈడెన్ ఒక అమెరికన్ పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ తక్షణమే రష్యాపై యుద్ధం ప్రకటించాలని వివరించగా, అమెరికన్ ఉద్యోగులలో ఇంతగా కలవరం బయలుదేరింది. ఈయన కెనడాలో జన్మించాడు. బ్రిటన్, యూరోపుల ఆర్థిక సమస్యలను పరిశీలించడానికి త్వరలో లండన్ వెళ్లనున్న ఉపసంఘానికి ఈయన అధ్యక్షుడు. ఈ వ్యాసంలో మిస్టర్ ఈడెన్ ఇంకా ఇలా వ్రాశారు:—

"ముందు యూరోప్‌ను, ఆ పిదప ప్రపంచాన్నంతటినీ స్వాధీనం చేసుకోవాలని తాను ఆశిస్తున్నట్టుగా రష్యా అసందిగ్ధంగా స్పష్టపరిచింది. మనకు అనాదిగావస్తున్న ఆచారం ప్రకారం ఈ సంగతి మనమేమీ పట్టించుకోకుండా వున్నాము. మన బలాబలాలను పరీక్షించుకోవలసిన సమయం ఏతెంచింది.

"ఇప్పటికే మనం సైనికదళాలను చాలావరకు తగ్గించివేసినా, మనం తనకంటే శక్తివంతులమని రష్యాకు నిరూపించడానికి తగు సైనిక సంపత్తి మనకువుంది.

"సైనిక బలాన్ని ప్రయోగించకుండానే, దానికి సముచితమైన స్థానాన్ని సోవియట్ రష్యాకు మనం చూపించగలం స్వశక్తి నిగ్రహించి, సభ్యతగల దేశంవలె రష్యా వ్యవహరించజాలకపోతే, మిత్రరాజ్యసమితినుంచి దాన్ని మనం బహిష్కరించాలి.

ఒకసారి మిత్రరాజ్యసమితినుంచి బహిష్కరింపబడితే, తిరిగి ఉత్కృష్ట స్థానాన్ని సమకూర్చుకునేందుకు రష్యా ప్రయత్నించవలెనైనా ప్రయత్నించాలి, లేదా సభ్యతగలదేశాల సమాఖ్య సైనికబల సంపత్తినియాది క్రమశిక్షణలో వర్తించడం నేర్చుకోవాలి.

ప్రపంచంలో సోవియట్ రష్యా విద్రోహిగా పరిగణించబడుతుంది.

ఇప్పటికే నైతికంగా మాత్రమే ప్రతిఘటించవగలమని రష్యా భావిస్తున్నది. ఆ కృషిలో మనం కృతకృత్యులం కాజాలకపోతే, తుదకు సైనికసంపత్తి ద్వారానైనా మనం రష్యాను జయించాలి. ఈ విధంగా మన నిశ్చయాన్ని సోవియట్ రష్యాకు తెలియచేయవలసిన సమయం ఆసన్నమైంది. యుద్ధాన్ని తప్పించవలెనంటే సమాధానానికి రావడం ఒక్కటే మార్గం. కాని, రష్యాతో సమాధానాన్ని సాధించడం అసంభవమని తోస్తున్నది.

ఈ వ్యాసంలోనే చరిత్రలో అపూర్వమైన విధంగా నిర్దాక్షిణ్యంగా విమర్శనసాగిస్తూ, నిరంకుశత్వానికి నిలయమైన దేశంగా రష్యాను మిస్టర్ ఈడెన్ వర్ణించాడు. రష్యా నాయకులను కూడా ఇదేవిధంగా ఈయన విమర్శించాడు.

ఈయన రిపబ్లికన్ పక్షానికిచెందినవాడే. అయినప్పటికీ యుద్ధసమయంలోను, యుద్ధానికిపూర్వం ప్రెసిడెంట్ రూజ్వెల్టు విదేశాంగ విధానాన్ని సమర్థించేవారిలో ఈయన అగ్రగణ్యులుగా ఎంచబడేవాడు.

## శాంతియుత పరిష్కారానికి ఇప్పటికీ అవకాశం కలదట

### డచ్చి రాయబారి విచిత్ర ప్రకటన

### అమెరికన్ ఉపవిదేశాంగమంత్రితో సమాలోచనలు

వాషింగ్టన్, ఆగస్టు 2—

అమెరికాలోని డచ్చిరాయబారి డాక్టర్ వాన్ క్లెఫెన్స్ నేడు అమెరికన్ ఉపవిదేశాంగమంత్రి మిస్టర్ రాబర్ట్ ఏ. లోవెట్‌ను కలుసుకొని ఇండొనీసియా పరిస్థితిపై అరగంటసేపు సంభాషించాడు.

సమావేశానంతరం డాక్టర్ క్లెఫెన్స్ పత్రికా విలేఖరులతో "శాంతియుత పరిష్కారం జరగగలదనే" తాను విశ్వసిస్తున్నా నన్నాడు.

అమెరికా, భద్రతా సంఘసభ ఈ సందర్భంలో కలిగించుకొన్నందున ఇండొనీసియాలోనికి నెదర్లెండ్సు బలాలు ఇక యుద్ధం విరమించగలవా అని అడిగిన ప్రశ్నకు తాను తొందరపడి సమాధానం చెప్పజాలనని, హాలెండ్‌నుంచి కొత్త ఆదేశాలు అందగల వనుకొంటున్నానని ఈయన అన్నాడు.

"అయితే ఇండొనీసియనులుకూడా ఆ విధంగా యుద్ధం విరమివేస్తారోలేదో నాకు తెలియదు. 1946 అక్టోబర్ 14 వ తేదీని ఉభయపక్షాలమధ్య యుద్ధ విరామపు ఒడంబడిక జరిగింది. అప్పటినుంచీ వారు యుద్ధం మానలేదు." అని కూడా డాక్టర్ వాన్‌మూక్ అన్నాడు.

### "పోలీసు చర్యలు విక్షణంలోనైనా ఆగిపోగలవు"

వాన్‌మూక్ ప్రకటన

బటేవియా, ఆగస్టు 2—

"జావా, సుమత్రాలలో సాగుతున్న "పోలీసు చర్యలు" నెదర్లెండ్సు ప్రభుత్వం ఆదేశించే పక్షంలో ఏ క్షణంలోనైనా నిలిపివేయబడగలవు" అని డచ్చి ఈస్టిండీస్ లెఫ్టినెంట్ గవర్నర్ జనరల్ డాక్టర్ హ్యూబర్టస్ వాన్‌మూక్ రాయిటర్ విలేఖరితో అన్నాడు.

ఇండొనీసియాలో యుద్ధంపై భద్రతాసంఘ సభలో జరుగుతున్న చర్చను గురించి వ్యాఖ్యానించిన సందర్భంలో డాక్టర్ వాన్ మూక్ పైవిధంగా అన్నాడు.

### డచ్చి ప్రభుత్వంతో చర్చకు కమిషనర్ల ఆగమనం

ఆమ్‌స్టర్‌డాం, ఆగస్టు 2—

ఇండొనీసియన్ రిపబ్లిక్‌తో రాయబారాలకు వచ్చిన డచ్చి కమిషనర్స్ జనరల్‌లోని ఇరువురు— ప్రొఫెసర్ విలియంహార్మర్‌వాన్, మిస్టర్ మాక్స్ వాన్‌పోల్ నేడు బటేవియానుంచి నెదర్లెండ్సు ప్రభుత్వంతో సంప్రతింపులకోసం ఇక్కడకు విమానంలో వచ్చారు.

జావా సుమత్రాలలోని ప్రస్తుత పరిస్థితినిగురించి ప్రశ్నించగా సక్రమంగా వ్యవహరించడానికి రిపబ్లికనులు సిద్ధపడేపక్షంలో రాయబారాలకు ఎప్పుడూ అవకాశం వుందని మిస్టర్ వాన్ పోల్ అన్నాడు.

## మహాత్ముని ప్రార్థన సభలపై కాశ్మీర ప్రభుత్వం నిషేధం

### గాంధీజీ సందర్శనానికై వచ్చిన వేలాది ప్రజానీకం అసంతృప్తితో తిరుగుముఖం

శ్రీనగర్, ఆగస్టు 1—

గాంధీజీ దర్శనార్థం నేటి సాయంకాలం వేలకొలది శ్రీనగర్ పౌరులు ఆయనబసవద్ద చేరినారు. నేటి సాయంకాల ప్రార్థనలలో పాల్గొనవచ్చుననే ఉద్దేశంతోనే వారువచ్చారు. అంతట గాంధీజీ బాల్కనీకివచ్చి, పౌరులకు దర్శనమిచ్చి ఇలా అన్నారు:

"నేటి సాయంకాల ప్రార్థనసమావేశం జరగదు. మీరందరూ ప్రశాంతంగా ఇక్కడనుంచి మరలిపొమ్మంది. బహిరంగ సమావేశాలలో ప్రార్థన జరపడాన్ని నేను మహాభాగ్యంగా పరిగణిస్తాను. కాని, అలా జరపడానికి అధికారులు నాకు అనుమతి యివ్వనప్పుడు అటువంటి ప్రార్థన సమావేశాలు ఏర్పాటు చేయడమే నా అభిమతంకాదు. నేనెలాగైనా ప్రార్థన సమావేశాలు జరిపితీరాలనే మీరనుకుంటే అయితే, మీరు ప్రభుత్వాన్నికోరి దాని అనుమతి పొందండి.

"నేను మిమ్మల్ని, బేగం అబ్దుల్లాషేక్‌ను దర్శించడం నిమిత్తం ఇక్కడికి వచ్చాను. షేక్ అబ్దుల్లా సత్యాగ్రహి. పాకిస్తాన్‌కు హిందుస్థానానికి మధ్యనేడేటు పెంచేదృష్టికోణంతో నేను ఇక్కడికిరాలేదు. పాకిస్తాన్ నిర్మాణానికి ఇదివరకే సమ్మతించబడింది. ఇక ఆవిషయమై తిరిగి కెలుకుకో నవసరంలేదు."

మహాత్ముడు తన బసయొద్దకు చేరిన వేలకొలది ప్రజలకు దర్శనమివ్వడంకోసం నేడు ఐదారు పర్యాయాలు బసలోనుంచి పైకి రావలసి వచ్చింది.

బేగం షేక్ అబ్దుల్లాతో గాంధీజీ నేడు చాలాసేపు కాశ్మీర్ పరిస్థితినిగురించి రహస్య సంభాషణ సాగించారు.

నేడు రాత్రివేళప్పుడుకూడా తమ దర్శనార్థం వేలకొలది ప్రజలు బసముందు చేరగా, వారి ఉత్సాహాతిశయాలనుచూచి గాంధీజీ తన ఆనందాన్ని తెలియపరిచినాడట.

### గాంధీజీతో కాశ్మీర్ ప్రధాని సంభాషణ

కాశ్మీర్ ప్రధాని పండిట్ రామచంద్రకాక్, నేటి ఉదయం గాంధిమహాత్ముని బసకువచ్చి, మహాత్మునితో ఒక్క గంటకుపైగా సంభాషించారు.

## మహాత్ముని నవఖాలీ ప్రయాణం

### మధ్యలో సోదేపూర్ ఆశ్రమంలో మకాం

కలకత్తా, ఆగస్టు 3—

గాంధిమహాత్ముడు నవఖాలీపోయే మార్గమధ్యంలో ఆగస్టు 10 వ గాని, 11 వ గాని సోదేపూర్ ఆశ్రమంలో దిగవచ్చునని యిక్కడ తెలిసింది.

సోదేపూర్లో గాంధిమహాత్ముడు ఒకటి రెండు రోజులు విశ్రాంతిపుచ్చుకొని అక్కడనుంచి నవఖాలీకి ఆగస్టు 15 లోగా చేరగలరు.

సోదేపూర్లో గాంధి మహాత్ముడు వుండే ... [illegible] ... నాయకులు సహా ... చేయనున్నారు.

## జిన్నాకు మాంచెస్టర్ గార్డియన్ హితవు

### సిక్కుల రక్షణకు హామీ యివ్వాలని

లండన్, ఆగస్టు 2—

పాకిస్తాన్‌లో సిక్కులపై ముస్లింలకు అధికప్రాబల్యం వుండదని హామీయిస్తూ, జిన్నా సిక్కులను పాకిస్తాన్‌లో వుండమని ఆహ్వానించాలని మాంచెస్టర్ గార్డియన్ పత్రిక నేడు హితవు చెప్పింది.

ఆగ్రా, ఆగస్టు 2—

ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్, ఖాన్ అబ్దుల్లాఖాన్ వెంటరాగా నేడు ఢిల్లీనుండి ఇక్కడికి వచ్చాడు. వారు స్థానిక కాంగ్రెస్ నాయకులతో చర్చించారు. తాజ్‌మహల్, ఫతేపూర్ సిక్రీలను చూచి ఢిల్లీకి వెళ్లారు.

## జోగ్జకార్తా రక్షణ సన్నాహాలు

### అంతిమ ప్రతిఘటనకు సిద్ధంకమ్మని రిపబ్లికన్ సేనానికి ఆదేశం

### సురబాయా, సెమరాంగ్‌లకు పశ్చిమంగా యుద్ధం

బటేవియా, ఆగస్టు 2—

డచ్చి సైన్యాలు ముట్టడించే సందర్భంలో అంతిమ ప్రతిఘటనకు అనుగుణంగా రిపబ్లికన్ రాజధాని నగరం జోగ్జకార్తా రక్షణలను బందోబస్తు చెయ్యవలసిందని రిపబ్లిక్ సైన్యాధిపతులు తమ సేనాని లెఫ్టినెంట్ జనరల్ సెడిర్ సోమొహార్డ్జోను ఆదేశించారు.

జోగ్జకార్తానగరం, పరిసరప్రాంతాలు కూడా యుద్ధ మండలంగా ప్రకటించబడ్డాయి.

జావాలో యుద్ధ ప్రారంభమైనప్పటినుంచి రిపబ్లిక్ రాజధాని నగరం జోగ్జకార్తాను ఆక్రమించుకొనే తలంపులేదని డచ్చివారు చెప్పినా బలాలు సెమరాంగ్‌నుంచి జోగ్జకార్తావైపుకి తమబలాలను పంపిస్తున్నారని రిపబ్లికనులు ప్రకటనలు చేస్తూ వచ్చిన విషయమే ఈవార్త తెలియజేస్తున్నది.

ఇండొనీసియన్ బలాలు మెడాన్‌కు దక్షిణంగా 62 మైళ్ళదూరంలోని ఉత్తర సుమాత్రా రాజధాని నగరం పెమటాంగ్ సియాంటార్‌ను తిరిగి వశపరచుకొనడంకోసం అతితీవ్రమైన ఎదురుదెబ్బలు జరుపుతున్నవని నేటిరాత్రి వెలువడిన రిపబ్లిక్ సైనిక ప్రధానకార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

ఈ ముట్టడి సందర్భంలో అధికంగా యుద్ధసామగ్రి 13 టాంకులు ఇండొనీసియనులకు వశపడినవని ఈ ప్రకటన తెలుపుతున్నది.

అయితే ఈ వార్త నిజంకాదని డచ్‌వారు అంటున్నారు.

సురబాయాకు తూర్పున 26 మైళ్ళ దూరంలోని జావా ఉత్తరకోస్తా రేవు పట్టణం పాంసోయురన్‌నుంచి తమ ఎదురుదాడి ఫలితంగా డచ్చి బలాలు ఉపసంహరించబడినవని కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

సురబాయాకు పశ్చిమంగాను, నైరృత్యంగాను భీషణ సమరం సాగుతున్నదని, డచ్చి విమానాలు విచ్చలవిడిగా విమానదాడులు జరుపుతున్నవనీ, జోగ్జకార్తా విమానాశ్రయంపైన కూడా ఇవి బాంబులు వేసినవని తెలుస్తున్నది.

సుమత్రాలో పడాంగ్‌కు తూర్పున అరుమైన దూరంలోని నారోంగ్ వద్ద ఆయుధబలాలూ డచ్చి ఇండొనీసియన్ బలాలమధ్య జరిగిన తీవ్ర పోరాటంలో 66 మంది డచ్చి సైనికులు హతులైనారని మరొక రిపబ్లికన్ సైనిక ప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

ఒకచోట శత్రుసైనికులు వెనుకకు నెట్టివేశారని, మరొకచోట డచ్చి బలాలు లొంగిపోయినవని, రెండు డచ్చిటాంకులు వశపడినవని ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

(మిగతా 2 వ పేజీలో)

## ఆగ్రాలో గుప్త ఆయుధ సామగ్రి

ఆగ్రా, ఆగస్టు 2—

ఆగ్రా సెంట్రల్ ఆర్డినెన్స్‌డిపో సమీపంలో వున్న పాడుపడిన పాతబావిలో రహస్యంగా దాచబడిన మందుగుండు సామగ్రి నేడు బయటపడింది. దాదాపు 1,000 మెషినుగన్ తోటాలు, మరికొంత మిలిటరీ సామగ్రి పట్టుబడింది.

పాండుచ్చేరి, ఆగస్టు 1—

ఫ్రెంచి ఇండియా ప్రభుత్వంవారు స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో ఆగస్టు 15 వ తేదీని సెలవుదినంగా ప్రకటించ దలచినట్లు తెలుస్తున్నది.

శ్రీరంగనాథన్ (ఫ్రెంచి ఇండియా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి) కారైకాల్‌లో ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తూ, భారతస్వాతంత్ర్యదినోత్సవాన్ని ఫ్రెంచి ఇండియా జరపవలసిన ఆవశ్యకతను గురించి నొక్కి చెప్పారు.

పారిస్, ఆగస్టు 3—

గత సెప్టెంబర్‌లో జరిగిన అల్లరుల సందర్భాన అనేకమంది ఫ్రెంచివారిని హత్యచేసినందుకు పది మంది వియట్‌నమీస్ జాతీయోద్యమ సభ్యులు నిన్న సైగాన్‌లో ఉరితీయబడ్డారని పారిస్ చేరిన వార్తలు తెలుపుతున్నవి.

**పండిత జవహర్‌లాల్ ఆత్మకథ**
రు. 10-0-0
తెనుగు అనువాదము. ముదిగంటి జగన్నాథ శాస్త్రి. పల్లెజూరు గ్రంథమండలి. తెనుగు ప. గోదావరిజిల్లా.

**అమ్మకానికి**
ఎండిన ముడి మేక చర్మాలు, గొర్రె చర్మాలు, ఆవుచర్మాలు లభిస్తాయి. వెంటనే వ్రాయండి: జోషీ అండ్ కో 38 మెయిన్‌రోడ్ రాయపురం మద్రాసు.

## మద్రాసు కార్పొరేషన్ టెండర్ నోటీసు

రాయపురంలో సూర్యనారాయణచెట్టి వీధిలో ధోబీఖానావద్ద 12 అంగుళాల మధ్యకొలతగల నూతిని త్రవ్వి, ఇటుకలతో నిర్మించడం నిమిత్తం పంపే సీల్డ్ టెండర్లను మద్రాసు కార్పొరేషన్ కమిషనర్, రిప్పన్‌బిల్డింగ్స్‌లో తమ కార్యాలయంలో 12-8-1947 వ సాయంకాలం 3 గంటల వరకు స్వీకరిస్తారు.

టెండర్ ఫారములు స్పెసిఫికేషన్లు ప్లానులు వగైరాను సెట్టు ఒకటికి రు 3/- చొప్పున మద్రాసు కార్పొరేషన్ ఇంజనీరుకు చెల్లించి పొందవచ్చును.

కార్పొరేషన్ ట్రెజరీలో రు 120/-ని చెల్లించినట్లు ఒక చెలాన్‌ను కూడా ప్రతి టెండర్‌తోను చేర్చిపంపాలి. టెండర్లను తెరిచే సమయంలో టెక్కు-లనుగాని, రొక్కాన్నిగాని స్వీకరించరు. మరెట్టి వర్తుబాటూ చేయబడదు. ఈ పని విలువ రు. 4,350/-గా అంచనా వేయబడింది.

రిప్పన్ బిల్డింగ్స్, మద్రాసు, 31-7-1947. — వి. నరసింహమ్, కమిషనర్.

## నోటీసు

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయున దేమనగా తెనాలితాలూకా వరహాపురం కాపురస్తురాలు కోట వెంకటసుబ్బయ్యగారి భార్యనైన నా పేరటికి 11-3-47 తేదిన వేమూరులో వున్న శ్రీ వెంకటేశ్వర రైస్‌మిల్లు మేనేజర్లు శనివర్తి గురవయ్య, బాలయ్య అందు కంపెనీ వారు రు. 1,500/-లకు వ్రాయించి ఇచ్చిన ప్రామిసరీనోటు వరహాపురం, వేమూరు మధ్యదారిలో అజాగ్రత్తవల్ల పోయినది. సదరు ప్రామిసరీనోటు దొరికినవారు నాకు తిరిగి యివ్వవలసినదిగా కోరుచున్నాను. సదరు ప్రామిసరీనోటుపై నేను ఇది వరకూ ఎవరికినీ ఏవిధమైన ఎండార్సుమెంటుగాని ఇర్ధరుగాని చేసియుండలేదు. ఇట్లు, కోట రాజమ్మ.

## మద్రాసు ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్

### ఉపాధ్యక్షుడు శ్రీ శర్మ రాజీనామా

మద్రాసు, ఆగస్టు 2—
మద్రాసు కార్మికనాయకుడు శ్రీ పి. ఆర్. కె. శర్మ (ఎం. ఎల్. సి.) అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మద్రాసు శాఖ అధ్యక్షపదవికి, సభ్యత్వానికి రాజీనామాయిచ్చి భారతజాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్‌లో చేరారు. శ్రీ శర్మ 1928 నుంచి ట్రేడ్ యూనియన్‌లో పని చేస్తున్నారు.

రాజీనామాకు కారణమేమని "ఆంధ్రప్రభ" విలేఖరి ఇంటర్వ్యూచేసి ప్రశ్నించగా శ్రీ శర్మ ఇలా అన్నారు.

"అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్మికుల క్షేమంకోసం పాటుపడుతుందేమోనని ఇదివరకు చూచాను. కాని అదేమీ కనుపించలేదు. కమ్యూనిస్టులు స్వప్రయోజనంకోసం ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌ను వుపయోగించుకుంటున్నారు కనుక, నాకిక స్థానంలేదు.

## అఖిలభారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్

### తమిళనాడు కమిటీ స్థాపన

మద్రాసు, ఆగస్టు 2—
అఖిలభారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తమిళనాడుశాఖ శ్రీ పి. ఆర్. కె. శర్మ (ఎం. ఎల్. సి.) అధ్యక్షతను స్థాపించబడింది. శ్రీ ఆర్. కుప్పుస్వామి (ఎం. ఎల్. ఏ) శ్రీ సి. వెంగళ్వారాయన్ ఎం. ఎస్. ఎం. రైల్వే కార్మిక ప్రతినిధి, కె. రామచంద్రన్ (ఎస్. ఐ. ఆర్. రైల్వేకార్మికుల ప్రతినిధి) డాక్టర్ గోపాలస్వామి, శ్రీ కె. ఓ. కసస్వామి, డాక్టర్ పి. వరదరాజులు నాయుడుగారలు సభ్యులు.

## వేతన నిర్ణయ సంఘం నివేదికపై అసంతృప్తి

### సమ్మె చేయడానికి రైల్వే కార్మికుల సమాలోచన

న్యూఢిల్లీ, ఆగస్టు 2—
అఖిలిండియా రైల్వేమెన్ ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం నేడు జరిగింది. రైల్వేబోర్డు అధికారులకూ ఫెడరేషన్‌కూ జరిగిన సంప్రతింపుల్నిగురించి కార్యదర్శి నివేదిక చదివారు.

వేతనసంఘ నివేదికపై చర్చలు జరిగాయి. ఫెడరేషన్ వాంఛలను తీర్చనిపక్షంలో సమ్మె చేయాలనే తీర్మానం ప్రతిపాదించాలని పలువురు సూచించినట్లు తెలుస్తున్నది.

మరల రేపటికి సమావేశం వాయిదాపడ్డది. రేపు జరిగే సమావేశంలో ఏ నిర్ణయమూ ప్రకటింపబడుతుంది.

ఫెడరేషన్ అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ్ సమావేశానికి అధ్యక్షత వహించారు. కాని కొన వరకు వుండలేదు.

# విజయలక్ష్మి మాస్కో పయనం

## నవభారత జాతీయపతాకం ప్రతిష్ఠాపించబడిన విమానంలో

### ఢిల్లీ విమానాశ్రయంవద్ద ప్రజాసమూహం వీడ్కోలు

న్యూఢిల్లీ, ఆగస్టు 3—
సోవియెట్ రష్యాలో తొలి భారతరాయబారి పదవిని స్వీకరించే నిమిత్తమై, నేటి ఉదయం 7 గంటలకు ప్రత్యేకవిమానంలో శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇక్కడనుంచి బయలుదేరి వెళ్ళింది.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ వెంట, ఆమె పరివారమైన ప్రధాన కార్యదర్శి మిస్టర్ ఎ. వి. పాయ్, అడిషనల్ సెక్రటరీ డాక్టర్ ఘోష్, ఆమె కుమార్తె చంద్రలేఖ పండిట్, అంగరక్షకులు, మరి కొందరు సేవకులుకూడా వెళ్ళారు.

శ్రీమతి విజయలక్ష్మికి వీడ్కోలివ్వడానికై విమానాశ్రయంవద్దకు నేడు వేలాది ప్రజలు వచ్చారు. వీరిలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ రాజేంద్రప్రసాద్, సర్ గిరిజా శంకర్ బాజ్‌పాయ్, ఢిల్లీలోని చైనారాయబారి, విదేశాంగ వ్యవహారాలశాఖోద్యోగులు వున్నారు.

శ్రీమతి విజయలక్ష్మిని తీసుకొని వెళుతున్న విమానంపై నవభారత జాతీయపతాకం ప్రతిష్ఠాపించబడింది. కొత్త జాతీయ పతాకాన్ని ధరించిన విమానాలలో ఇదే మొదటిది. ఈ విమానం ఏ యే రాజ్యాలగుండా వెళుతుందో ఆ ప్రభుత్వాలకు ఈ సంగతి వివరించబడింది. అధికారపూర్వకంగా ఆగస్టు 15 వ తేదీనుంచి మాత్రమే ఈ పతాకాన్ని ప్రతిష్ఠాపించదగును కనుకనే, ఇలా అన్ని ప్రభుత్వాలకు ఈ సంగతి తెలియజేయవచ్చింది.

1 వ పేజీ తరువాయి

# ఇండొనేసియాలో యుద్ధం

ఇప్పటికి ఇండొనేసియా యుద్ధంలో డచ్చి సైనికులు 59 మందిని హతుత్తైనారని, 137 మంది గాయపడ్డారని, 16 గురు కనిపించటంలేదని తెలుస్తున్నది.

### సెమరాంగ్ దగ్గర డచ్చి పురోగమనం

సెమరాంగ్‌కు పశ్చిమ దిశనున్న పెకెలోపై డచ్చిబలాలు టాంకు, నౌకాదళ సహాయంతో ముట్టడులు జరిపినవనీ, టాంకులు ఆ తర్వాత సుకరెజో వైపుగా పురోగమించినవనీ, సుకరెజోకు వుత్తరంగా ఆత్యాత పోరాటం జరిగిందనీ తెలుస్తున్నది.

మొజొకెర్తో ప్రాంతంలోకూడా పోరాటం జరుగుతున్నదని రిపబ్లికనులు అంటున్నారు.

### రిపబ్లిక్ గొరిల్లాలతో ముగ్గురు బ్రిటిషువారు

తూర్పుజావాలోని మలాంగ్ చుట్టూవున్న కొండలలోని రిపబ్లికన్ గొరిల్లాలతో ముగ్గురు బ్రిటిషువారు వున్నట్లు తెలుస్తున్నది.

వీరు మిస్టర్ ఫ్రెడరిక్ వుడ్స్ అనే ఆతడు (వయస్సు 44) ఆతనిభార్య, మిస్టర్ అల్బర్ట్ ఆషర్ (వయస్సు 68).

వీరు మూడు నెలల క్రితం ఇప్పుడు డచ్చివారి ఆధీనంలో వున్న ఒక గుడ్డల మిల్లును పునః ప్రతిష్ఠాపింప జేయడం కోసమని జావాకు వచ్చారు.

వీరు మలాంగ్ ప్రాంతంలోని ప్రసిద్ధ పర్వత కేంద్రం సెలెక్టాకు వెళ్ళివున్నట్లు తెలియవస్తున్నది.

సెలెక్టా పూర్తిగా నుగ్గునూచమై వుందని, ఆ ప్రాంతంపై పర్యాలోకన చేసివచ్చిన డచ్చి వైమానికులు అన్నారు.

### రిపబ్లిక్ రేడియో ప్రసారానికి నిరోధం

#### డచ్చి బలాలచే విద్యుచ్ఛక్తి సరఫరా విచ్ఛేదం?

బటేవియా, ఆగస్టు 2—
యుద్ధం విరమించవలసిందన్న భద్రతా సంఘం ఉత్తరువుపై నేటి డచ్చి సైనిక ప్రధాన కార్యాలయ ప్రకటన మూకీభావం వహించింది.

మధ్యజావాలో అగ్నిజ్వాలలు రేగుతున్న పోమెకోవార్తోలో డచ్చి బలాలు ప్రవేశించినవని మాత్రమే ప్రకటించింది.

జోగ్జకార్తాలోని ఇండొనేసియన్ రేడియో కేంద్రం నేడు మామూలువేళలలో వినిపించలేదు. ఇండొనేసియన్ న్యూస్ ఏజన్సీ కూడా తన వార్తలను సక్రమంగా బ్రాడ్‌కాస్ట్ చెయ్యలేకపోయింది.

దీనినిబట్టి జోగ్జకార్తాకు పశ్చిమంగా 75 మైళ్ళలోను, ఉత్తరంగా 35 మైళ్ళదూరంలోను వున్న డచ్చి బలాలు జోగ్జకార్తా విద్యుచ్ఛక్తి సరఫరాను విచ్ఛిన్నం చేసివుండవచ్చునా అని అనుమానిస్తున్నారు.

ఇండొనేసియనులు తమ రేడియో ట్రాన్స్‌మిటర్ యంత్రాలను మరొంచోటుకు మార్చుకొంటున్నారేమో అని కూడా అంటున్నారు.

తూర్పు జావాలోని ఇండొనేసియన్ గొరిల్లాలు డచ్చి వార్తా, సరఫరా మార్గాలను విచ్ఛేదించినవని డచ్చివారు తమ ప్రకటనలో తెలియజేశారు.

### ఈజిప్టు కార్మికుల నిర్ణయం

#### డచ్చి ఓడ ప్రయాణాన్ని నిరోధించదలిచారాలని

కైరో, ఆగస్టు 2—
సూయెజ్‌కాలువ రేవులలోని ఈజిప్షియన్ కార్మికులు 2,000 మంది డచ్చి సైనికులను గొనిపోతున్న డచ్చిఓడ "వోలెండా" ప్రయాణానికి తోడ్పడరాదని నిర్ణయించుకొన్నట్లు వాఫ్డిస్టు పత్రిక "అల్ మిశ్ర" నేడు ప్రకటించింది.

"ఇండొనేసియాలోని తమ సోదరులను హతమార్చడానికి డచ్చిప్రభుత్వం ఈజిప్టు సముద్రం మీదుగా సేనలను ఆయుధాలను పంపుతున్నందుకు ఈజిప్షియన్ కార్మికులు ఆగ్రహోదగ్రులై వున్నారు." అనికూడా అన్నది.

**సూయెజ్ ఏడెన్ కొం[illegible] గల్ఫ్ [illegible] రేవు కార్మికులకు డచ్చి ఓడ వోలెండాకు [illegible] సహాయనిరాకరణంతో**

తని జోగ్జకార్తా రేడియో మొన్న విజ్ఞప్తిచేయడం ఫలితమే ఈ నిర్ణయం.

### మదరాసు హార్బర్ కార్మికులకు వినతి

మదరాసు, ఆగస్టు 2—
మదరాసు హార్బర్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ ఆర్. రాధాకృష్ణమూర్తి, నగరంలోని ట్రేడ్ యూనియనులకు ముఖ్యంగా పోర్ట్ ట్రస్ట్ హార్బర్ నవివారికి ఒక విజ్ఞప్తి నందజేస్తూ ఇండొనేసియన్ ప్రజల స్వాతంత్ర్యాన్ని భంగపుచ్చడంకోసం వని వెళ్ళే ఏ నౌకకు సామగ్రిని చేర్చడంగాని, దించడంగాని జరపవద్దని విజ్ఞాపన చేశారు.

ఇండొనేసియన్ రిపబ్లిక్ విజయానికి మదరాసు ప్రజలంతా కృషిచెయ్యాలని కూడా ఆయన అన్నారు.

## కో-ఆపరేటివ్ సబ్ రిజిస్ట్రార్ల సమావేశం

మద్రాస్, ఆగస్టు 2—
రాష్ట్రంలోని కో-ఆపరేటివ్ సబ్ రిజిస్ట్రార్ల సమావేశం నేటివుదయం శ్రీ జి. రాజమన్నార్ చెట్టి అధ్యక్షతక్రింద జరిగింది. సహకారసంఘాల రిజిస్ట్రార్ రావుబహదూర్ జె. సి. ర్యాన్ సమావేశాన్ని ప్రారంభించారు.

సభ్యులకు స్వాగతం చెబుతూ శ్రీ రాజమన్నార్ చెట్టి యిలా అన్నారు.

"ప్రైమరీ బ్యాంకుల కార్యాచరణ విధానాన్ని గురించి అప్పులకొరకు దాఖలుచేయబడే దరఖాస్తులను పరిష్కరించవలసిన విధానాన్ని గురించి, చర్చించి నిర్ణయాలు చేయడానికి, ఈ సమావేశం నిర్వహించబడింది. భూమితనఖాబ్యాంకుల విషయంలో ఎక్కువ విలంబన జరుగుతున్నదని కొంత మంది విమర్శిస్తున్నారు. అప్పులను, కాలవిలంబన లేకుండా మంజూరుచేయడానికి గలవిధానం యేదైన వున్నదేమో సూచించవలెనని సభ్యులను కోరుతున్నాను.

"యుద్ధంమూలంగా పెరిగినపోయిన ధరల ప్రకారం, భూమి తనఖాబ్యాంకులు అప్పులు యివ్వలేవు. అందువల్ల అప్పులు యిచ్చేటప్పుడు యుద్ధాపూర్వం వున్న ధరలనే మేము గణనకు తీసికొన్నాము.

"ప్రస్తుతం భూమి తనఖాబ్యాంకులు, ఒకటి రెండుసార్లు మాత్రమే అప్పులు యిస్తున్నాయి. భూములను అభివృద్ధిపరచుకోడానికి, వుత్పత్తిని అధికం చేయడానికి అయితే తప్ప, మూడవసారి అప్పులు యివ్వడం లేదు."

మిస్టర్ జె. సి. ర్యాన్ మాట్లాడుతూ యిలా అన్నారు.

అధికారులు తలపెట్టిన ప్రణాళికలన్నీ విజయవంతంకావడానికి, సహకార సంఘాల వుద్యోగులే కారణం. మనకుగల సమస్యలన్నిటిని చర్చించుకొని, నిర్మాణాత్మకమైన నిర్ణయాలు చేసుకోడానికి వీలుగా ఈసమావేశం జరగడం ముదావహం.

"అప్పులు ఇవ్వడమే విషయం, వెనుక సహకారసంఘాలపరిశీలనకై భారతప్రభుత్వం నియమించిన సంఘం ఆలోచించింది. అసలు ఋణాలు తీర్చుకొనే సందర్భంలో రైతులకు 'తోడ్పడటమే' ఈ సంఘాల ముఖ్యలక్ష్యం. కాని ఆ ఆశయం పూర్తిగా సిద్ధించలేదు."

హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టులవల్ల విద్యుచ్ఛక్తిని వుపయోగించగలిగేటట్లు రైతులకు తోడ్పడాలని ఎలెక్ట్రిక్ పంపులు కొనడానికి ప్రభుత్వం భూమి తనఖాబ్యాంకుల రైతులకు అప్పులు [illegible] భూమితనఖాబ్యాంకులు జాయింటులోనలు యివ్వవచ్చునని కూడా ఆయన చెప్పారు.

### తూర్పు పంజాబు నాయకులు

లాహోర్, ఆగస్టు 3—
పంజాబ్ విభజన కార్యకలాపం గురించి కాంగ్రెస్ ప్రధానమంత్రితోను సర్దార్ బల్దేవ్‌సింగ్‌తోను సంప్రదింపులు కొనసాగించడానికై తూర్పుపంజాబ్ కాంగ్రెస్ పార్టీనాయకుడు డాక్టర్ గోపీచంద్ భార్గవ పంతిక్ పార్టీనాయకుడు సర్దార్ స్వర్ణసింగ్ నేడు విమానంలో ఢిల్లీ బయలు దేరారు.

## పాకిస్తాన్‌లో మైనారిటీల హక్కుల రక్షణ

### కరాచీ కాంగ్రెస్‌వాదుల సభలో రాష్ట్రపతి కృపలానీ హెచ్చరిక

కరాచీ, ఆగస్టు 2—
రాష్ట్రపతి ఆచార్య జె. బి. కృపలానీ, నేడు సింధురాష్ట్ర కాంగ్రెస్‌సంఘం కార్యవర్గసభ్యుల, సింధు అసెంబ్లీకాంగ్రెస్‌పక్ష సభ్యుల సంయుక్త సమావేశంలో ఉపన్యసిస్తూ, దేశవిభజనకు కారణభూతమైన భారత రాజకీయపరిస్థితిని విశదపరిచినట్లు తెలుస్తున్నది. పాకిస్తాన్‌లో మైనారిటీల హక్కులరక్షణకు అవలంబించవలసిన భావి కార్యక్రమాన్ని గురించి కూడా రాష్ట్రపతి కృపలానీ ముచ్చటించాడట. ఈ సంయుక్త సమావేశం దాదాపు రెండుగంటలసేపు సాగిందట.

సరిహద్దురాష్ట్రంలో దేరాగాజీ ఖాన్‌లోను, పశ్చిమ పంజాబ్‌లో కొన్ని ప్రాంతాలలోను ఇటీవల మతకలహాలమూలంగా నష్టపడిన ఆర్తులు కొందరు నేటి సాయంకాలం ఆచార్య కృపలానీ వద్దకు రాయబారం వచ్చారు. ఈ రాయబారులు తాము ఢిల్లీని యు. పి. లోని పట్టణాలనుచేరుకొని, అక్కడ స్థిరనివాసాలు ఏర్పరుచుకోదలచినట్లు రాష్ట్రపతికి తమవాంఛలను తెలియజేశారు. వారు ధనసహాయం, ఇతర సదుపాయాలు కోరారు. ఇలా విజ్ఞప్తిచేసుకోడం నిమిత్తం ఈ రాయబారులు ప్రత్యేకంగా స్వస్థలాలనుంచి కరాచీకి వచ్చారు. వారికి తగినంత సహాయం చేస్తామని రాష్ట్రపతి అభయమిచ్చినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రపతి కృపలానీ అనారోగ్య కారణం మూలంగా ఆయన సింధుపర్యటన కార్యక్రమాన్ని ఆగస్టు 4 వ తేదీనుంచి ప్రారంభిస్తారు. ఆయన పర్యటన కార్యక్రమంకూడా కొద్దిగా మారింది.

ఆచార్య కృపలానీకి భారత వాణిజ్యసంఘాలు రేపు సమ్మానం చేస్తాయి. రేపు సాయంకాలం ఆయన ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తారు.

## తూర్పు బెంగాల్ హిందువుల రక్షణ

### తూర్పు బెంగాల్ హిందూమహాసభకు సర్దార్ పటేల్ సందేశం

కలకత్తా, ఆగస్టు 2—
"తూర్పు: ఉత్తరబెంగాల్ ప్రాంతంలోని హిందువులు కూడా మనం సంపాదించగల స్వాతంత్ర్యంలో భాగస్వాములు కానంతవరకు మనం స్వాతంత్ర్యాన్ని పూర్తిగ అనుభవించలేము" అని భారత తాత్కాలిక ప్రభుత్వం హోంశాఖ సభ్యుడు సర్దార్ వల్లభాయి పటేల్ నేడు కలకత్తాలో ప్రారంభమైన తూర్పు బెంగాల్ హిందూ మహాసభకు సందేశం పంపారు. ఈ సందేశం అధ్యక్షుడు శ్రీ శ్యామప్రసాద్ ముఖర్జీపేర పంపబడింది. సందేశంలో పటేల్ ఇంకా ఇలా అన్నారు.

"మన మాతృదేశాన్ని విదేశ దాస్యంనుంచి విముక్తం చేయడానికి తూర్పు, ఉత్తర బెంగాల్ హిందువులు చేసిన త్యాగాన్ని పడిన కష్టాలను ఎవరైనా విస్మరించగలరా? వారి భావి యోగక్షేమాలపట్ల ఇండియన్ యూనియన్ ప్రభుత్వమూ, ఇండియన్ యూనియన్ ప్రజలు, భావి పరిస్థితుల దృష్ట్యా అతిశ్రద్ధ వహించాలి. వారిని సమీకరించడానికి, వారికి సహాయపడడానికి చేసే ప్రతి ప్రయత్నమూ సఫలంకావాలని ఆశిస్తున్నాను."

### ముఖర్జీ ప్రసంగం

తన అధ్యక్ష ప్రసంగంలో శ్రీ శ్యామప్రసాద ముఖర్జీ ఇలా అన్నారు. "బెంగాల్ విభక్తమైనప్పటికీ, ఈ సరిహద్దులవల్ల తూర్పు బెంగాల్, పశ్చిమ బెంగాల్ హిందువుల మనస్సులుమాత్రం కిట్టు బడవు. భారత దేశం సమైక్యం అయేవరకు, సంపూర్ణస్వాతంత్ర్యానుభూతి అసంభవం.

"తూర్పు బెంగాల్‌లోని హిందూసోదరులను పశ్చిమ బెంగాల్ హిందువులు ఆదుకోవడం నైతిక బాధ్యత. తూర్పు బెంగాల్‌లోని అల్పసంఖ్యాకుల రక్షణ గురించి పరిశీలించడానికి పశ్చిమ బెంగాల్ నుంచి ఒక ప్రతినిధిని పంపవలసిన అవసరం ఎంతైనా వుంది."

తూర్పుబెంగాల్‌లోని సంపన్నులు ఇతర ప్రాంతాలకు వలస రావడంవల్ల తక్కిన హిందువులలో భీతాహం వ్యాపిస్తుందని ముఖర్జీ అన్నారు.

ఈ మహాసభకు తూర్పుబెంగాల్‌నుంచి దాదాపు 500 ప్రతినిధులు వచ్చారు.

### హిందువులకు ఫజ్లుల్‌హక్ హామీ

బారిసాల్, ఆగస్టు 2—
మాజీ బెంగాల్ ప్రధాని మిస్టర్ ఫజ్లుల్‌హక్ నేడు ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ, తాను సదా సర్వకాలం నా సహోదరులని, అక్కచెల్లెండ్రని భావిస్తున్నవారిని రక్షించడంకోసం నా ప్రాణాన్ని ఒడ్డడానికైనా నేను వెనుదీయనని వాక్కు-వక్కాణించారు.

బారిసాల్ లోని హిందువులు భయపడి వలస పోతున్నందురు చాలా విచార పడుతున్నానని, ఇకమీద మతకల్లోలం వుండబోదని, హిందువులు స్వగృహాలను విడువవలసినవసరంలేదని హక్ అన్నారు. అల్పసంఖ్యాకులను రక్షించగలమని నాసి ముస్లింనాయకులు కూడా ప్రకటించాలని హక్ హెచ్చరించారు. పాకిస్తాన్‌అంటేనే హిందువులను అణచివేయడమని భావించేతులలో, అని రాజకీయపు ఎత్తుతప్ప మరేమీ కాదని హక్ అన్నారు.

### ఘోష్, సుహ్రావర్దీల సంయుక్త ప్రకటన

కలకత్తా, ఆగస్టు 2—
"ప్రస్తుతం రాజకీయ పరిస్థితి మారుతున్నది. స్వాతంత్ర్యం దిగ్గదిల్లుతున్నది. అలాంటప్పుడు, మనం స్వాతంత్ర్యానికి అర్హులమని ఋజువు చేసుకుందాము" అని బెంగాల్‌ప్రధాని ఎచ్. ఎస్. సుహ్రావర్దీ, పశ్చిమబెంగాల్ ప్రధాని డాక్టర్ పి. సి. ఘోష్‌గారలు సమష్టి ప్రకటనచేశారు. **కలకత్తాలో అరాజకం జరగకుండా వహించు**

# బర్మా మంత్రివర్గం మార్పులు

## గవర్నర్ సమక్షంలో కొత్తమంత్రులచే ప్రమాణాలు

రంగూన్, ఆగస్టు 2—
బర్మా కార్యవర్గంలోని సభ్యుల పోర్ట్‌ఫోలియోలో ఒక్క ప్రధాని విషయంలో తప్ప మిగిలినవి పూర్తిగా మార్పుచేయబడినవని నేడు అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

పాత మంత్రివర్గం రాజీనామాలను బర్మా గవర్నర్ సర్ హ్యూబర్ట్‌రాన్స్ అంగీకరించి కొత్త సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారని ప్రభుత్వం భవనంనుంచి వెలువడిన ఒక ప్రకటన తెలుపుతున్నది.

కొత్త కార్యవర్గంలో సభ్యులపేర్లు-వారి పోర్ట్‌ఫోలియోలు.

ప్రధాని: సమాచారశాఖ మంత్రి: థాకిన్‌న్యూ
రక్షణ సమస్యల సలహాదారు, పోర్ట్‌ఫోలియో లేని మంత్రి కర్నల్ బో సెట్ యా.
విదేశాంగ వ్యవహారాల సలహాదారు, పోర్ట్‌ఫోలియో లేని మంత్రి థాకిన్ ఉన్‌ బా.
హోం, న్యాయశాఖలు: యుక్యాన్‌విన్.
ఆర్థిక, రెవెన్యూశాఖలు: యుటిన్‌టుట్.
ట్రాన్స్‌పోర్ట్, రహదారి యు మ్యా (ప్యాభ్సి).
వాణిజ్యం, సరఫరాలు-యు బాగ్యాన్ జిమ్.
వ్యవసాయం, గ్రామ ఆర్థికశాఖలు: థాకిన్ టిక్
పరిశ్రమ, కార్మికశాఖలు మాహిక్ విన్ మాంగ్
ఆరోగ్యం, ప్రత్యేక సర్వీసులు-యు అంగ్ శాన్ వాయ్.
జాతీయ పునర్నిర్మాణం - యు మాయా (హెంజాడా.)
పబ్లిక్‌వర్క్స్, పునః ప్రతిష్ఠాపన, విద్యాశాఖ-సాకాంపోభిన్.
సరిహద్దుల ప్రాంత సమస్యల సలహాదారు, పోర్ట్‌ఫోలియోలేని మంత్రి సావోఖన్ హికియా. (మోంగిట్ షాన్ తెగనాయకుడు.)

### ఇమిగ్రేషన్ ఉద్యోగి అరెస్టు

రంగూన్, ఆగస్టు 2—
ఇటీవల హత్యల సందర్భంలో సంబంధం కలదని కలకత్తా నుంచి గొనిరాబడిన ఒక బర్మీస్ ఇమిగ్రేషన్‌శాఖ ఉద్యోగి ఇక్కడ రంగూన్‌లో నిర్బంధాన వుంచబడ్డారు.

### మరికొన్ని అరెస్టులు

రంగూన్, ఆగస్టు 1—
ఇటీవల ప్రభుత్వాన్ని కూలద్రోయడానికై ఆంగ్‌శాన్ ప్రభృతులను హత్య చేసిన సందర్భంలో పోలీసులు కుట్రదారులకోసం ఇంకా అన్వేషణ సాగించి అరెస్టులు చేస్తున్నారని తెలుస్తున్నది.

నేడే కొత్తగా ఒక పోలీస్‌ఇన్‌స్పెక్టర్ అరెస్టు చెయ్యబడ్డారు.

రంగూన్‌లో కర్ఫ్యూ పరిమితి ఏరు గంటలకు తగ్గించబడింది.

# జాతీయ పతాక స్వరూపం

## ఆదిలో ఉద్దేశించినదానికి భిన్నంకాదని గాంధి మహాత్ముని నిర్వచన

అహమ్మదాబాద్, ఆగస్టు 3—
"కాంగ్రెస్ పతాకంగా ఉంటున్నదే భారత జాతీయపతాకం కాబోతున్నదని కొందరంటున్నారు. అది పొరపాటు. ఇప్పుడు జాతీయ పతాకం అని పిలుస్తూ, తెలియకుండానే అనవసరంగా హడావిడి చేసేవారందరు కాంగ్రెస్‌ను అవమానపరుస్తున్నారు" అంటూ నేడు గాంధీ మహాత్ముడు "జాతీయపతాక" అనే శీర్షికను హరిజన్‌లో ఒక వ్యాసం వ్రాశారు. ఆ వ్యాసంలో ఆయన యిలా వివరించారు:

"జాతీయపతాక" అనేది ఆ పేరుతో 1921 లో కాంగ్రెస్ ద్వారా దేశం అంగీకరించింది. అందుచేత ఒకప్పుడు కాంగ్రెస్ పతాకంగా ఉండి నేడు భారత జాతీయ పతాక అయిందనడం పొరపాటు. ఇప్పుడు "జాతీయపతాక" అని పిలుస్తూ పూర్వ సందర్భాలు తెలియకుండానే గావచ్చు వారు కాంగ్రెస్‌ను అవమానపరుస్తున్నారు. 1885 లో కాంగ్రెస్ పుట్టిన నాటినుంచి జాతీయంగానేఉంది. అది ఏదో ఒక పక్షానికి ప్రాతినిధ్యం వహించలేదు. దేశంలోని అన్నిపక్షాలకు, భారతీయులందరకు అది ప్రాతినిధ్యం వహించింది. ఇట్టి మహాజాతీయ సంస్థ యేనాడైనా ఒక పక్షాన్ని వహించి ఆత్మహత్య చేసుకోవచ్చు. అటువంటి విపత్తు రాకుండవలెననే బహుళ ప్రార్థన. క్వాదే ఆజాం జిన్నా కాంగ్రెస్ పేరుకు జాతీయమేగాని అది ఆచరణలో హిందూ తత్వాన్నే వెల్లడిస్తుందని ఎత్తి పొడుస్తున్నట్లు యెప్పటికైనా జరగబోతుందేమో?

ప్రస్తుతం పతాకవిషయమే వచ్చిస్తాను. ఇంతకూ జరిగిందేమిటంటే కాంగ్రెస్ భారతదేశాన్ని రెండుగా విభజించడానికి కారణమైనా బ్రిటిష్ ఆధిపత్యంనుంచి దాన్ని విముక్తి చేయగలిగింది. అంతేకాకుండా అత్యధిక విశాల భూభాగాన్ని స్వాధీనంచేసుకోగలిగింది. అందుచేత కాంగ్రెస్ దౌర్జన్యరాహిత్యంగా బ్రిటిష్ ప్రభుత్వాధికారంపై ఎన్నోసంరంభాలు పతాకంకోసం జరిపింది. ఆపతాకంక్రిందనే స్వదేశీ ప్రభుత్వం నిర్వహింపబడుతుంది. అటువంటి పతాకాన్ని నేడు ప్రదర్శిస్తున్నప్పుడు ఉబ్బి తబ్బిబ్బులు కానక్కరలేదు. హిమాలయ పర్వతారోహణ చేస్తూ మార్గ మధ్యన చిత్ర విచిత్ర దృశ్యాలను చూచి ఆనందించినప్పుడుండే ఆనందం, ఉత్సాహోద్వేగం పర్వతాగ్రాన్ని చేరినప్పుడుంటుందా? అయితే యింతవరకు ఏర్పడిన ఆ పర్వతాగ్రాన్ని చేరజాలక పోయినారన్నమాట జ్ఞాపకముంచుకుంటే, ఇంకా మన అవర్యం చూపమేరలోనే ఉందని, అది చేరడానికి చేసే ప్రయత్నంలో ఆనందం ఉందని సత్యం గోచరిస్తుంది.

### 1921 నాటి మాట

నేను 1921 ఏప్రిల్ 13 వ తేదీని "యంగ్ ఇండియా"కు ఒక వ్యాసం వ్రాశాను. దాన్ని మళ్లీ ఇవ్వాళ చదివాను. అందరు ఆ వ్యాసాన్ని ఒక్కసారి పారజూడవలసిందనే నా సలహా. ఈ సంచికలో అది పునః ముద్రింప బడింది. ఇప్పుడు పతాకంలో యేదైనా మంచిమార్పు చేశామంటే ఆదిలో ఉద్దేశించిన దాని కనుగుణంగా ఉండాలి. అలా లేనప్పుడు ఆదినిష్పత్తి యోజకమనే నా భావం. అందుచేతనే నేను హెచ్చరిక చేయవలసి వచ్చింది.

కొందరు ఆదిలో అనుకొన్నభావం అంతరించిందంటున్నారు. నూతన యుగం ప్రారంభమైనదని. దాంతో నూతన కాలానుగుణభావాలు తలయెత్తినవని అంటున్నారు. తల్లి వృద్ధురాలైన కారణంగా వికృతాకారి అని భావించే సుపుత్రుడెవడైనా ఉంటాడేమో నాకు తెలియదు. మేలిమి బంగారానికైనా మెరుగుపెట్టవచ్చు. కాని, తన తల్లికి మెరుగుపెట్టగల కుమారుడు యింక ముందు పుట్టవలసిందే. ఆదివరలో పతాకం ఏవిధంగా ఉండెనో ఆవిధంగా ఉంచి మన రాజ్యాంగపరిషత్సభ్యులు మార్చకుండా ఉంటే పోయిందేమీ లేదనే నా భావన. ఇప్పుడు చేయబడిన మార్పులో రాట్నచక్రం ఉండడం ఏ వ్యక్తిత్వానో సంతోషపెటటానికి కాదు, అది గాంధి అట పస్తువని కొందరు సమర్థిస్తున్నారు. కాని స్వరాజ్యం ఒక్క వ్యక్తి కోసం కావలసిందేకాదు అది కోట్లకుకూడా కావలసిందే. అందుచేతనే మనం ఆశోకచక్రం సింహాలతో కూడా కావలెనని కళాదృష్టితోనే ఆవికూడా చేర్చడానికి దానిలో స్థలం చాలలేదు. అయినా ఎక్కడో ఒకచోట ఆ చక్రంలో సింహాలను కూడా చేరిస్తేగాని మనకు తృప్తిఉండదు. ఇంతవరకు మనం తిన్న పిరికిమందు చాలు. ఎవ్వరూ కూడా దీనులు దౌర్జన్యరాహిత్య ప్రతాపాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకోలేదు. మనం దాన్ని చూచినప్పుడే దాన్ని గురించి మాట్లాడగలం. సింహము వనరాజు అని మనకందరకు తెలిసిందే. దానికి మేకలు, గొర్రెలు ఆహారం. మనకి నాగరక ఖాదీ ధరించడానికి వీనువు కలుగుతున్నది. ఇందులోను చక్కని గుడ్డ తయారవుతుంది. మన పూర్వీకులు గుడ్డను గాలికి, వానకు అడ్డంగా ఉండడానికి ఉపయోగించుకున్నారు. ఇప్పుడు మనం గుడ్డను అందంకోసం ఉపయోగించుకుంటున్నాము. అందుచేత శరీరావయవాలు అన్నీ కనబడేటట్లుగా వలువలే ఉండవలెనని కూడా కోరిక. అటువంటప్పుడు కొత్తపతాకానికి ఖాదీ అవసరమే ఉండనక్కరలేదు. మనపట్నాలలోని దుకాణాల కిటికీలకు ఖాదీతెరలువేసి వాటిని వికృతంచేయడం యిష్టం ఉండదు. అయితే మనం గ్రామాలలో ఉండేవారు ఖాదీ ధరిస్తే నేరంకాదని, వృద్ధస్త్రీలు తమ కుటీరాలలో రాట్నం త్రిప్పవచ్చునని ఒప్పుకున్నా గొప్పవిషయమే.

పైచెప్పిన విధంగా ఉండే పతాకం ఎంత అందంగా ఉన్నాసరే దాని ఎదుట నేను అభివందనం చేయను.

### మరి ఒక నిర్వచన

మరికొందరు నూతనపతాకం ఆదిలో ఏర్పడిన దానికంటె మెరుగుగా ఉన్నట్లు భావిస్తారు. దానిమీద రాట్నం వుండడం సముచితమని, అంతేగాకుండా చక్రం మాత్రం ఉండి కదురు భాగం లేకపోవడం లోపంకాదని ఆది కళాదృష్టితో చేయబడిందని వారు భావిస్తున్నారు. అయినా ప్రతిబొమ్మలోను అన్నీవుండవు. కొన్ని చూచేవారు ఊహించుకోవాలి, ఒకబొమ్మకోరాట్నంవుందంటే దానితోపాటు వడికేవారు ఏకులుకూడా ఉన్నట్లే భావించాలి. అదేవిధంగా ఇప్పుడుచేసిన మార్పు విషయంలోకూడా భావించవలసిందే. ఆ భావనతో చూస్తే యిప్పుడు చేసిన మార్పు ఏదో ఉద్దేశంతో చేసింది కావని నిష్పాక్షిక బుద్ధికి తోచకపోదు. ఈ చక్రంతోపాటునిన ప్రస్తుతపతాకం చేతితో వడికి చేతితో నేసిన ఖాదీలోనే తయారుచేయబడుతుంది. చేతితో నేసిని ప్రత్తినూలుతో నేసినా పట్టునూలుతో నేసినా ఒకటే. ఆదిలో ఉన్న భావనలో మార్పులేనప్పుడు కళాదృష్టితో మార్పు చేసినప్పుడు ఎవ్వరు దాన్ని అవమానించజాలరు. మనం కావలెనని [illegible] మనదేశం విశేషంతో యుద్ధంలో విగిపిన్నప్పుడు ఆ యుద్ధం చేయుమే [illegible] అదితక్కువ రవవుకైనా స్థానంవుండాలి. అంతేగాకుండా దుర్బలజాతికనుగుణమగు రీతిస దేశానికై ప్రాణాలర్పించినవారి స్మారక చిహ్నంగా కూడా అది ఉపయోగించాలి. ఇంకా ఈ పతాక నిర్వచనను ఎన్నివిధాలుగా చేసినా, అవి అంతిదావానికి విరుద్ధంగా లేనంతవరకు ప్రమాదంలేదు. మేధావంతులు ఆ పతాకంలోని వ్యాఖ్యానాన్ని యాసికి అంతరార్థాల నెన్నైనా తీయవచ్చు. పతాకం మీద చక్రాన్ని చూడగానే ఒక సామ్రాజ్యాన్ని స్థాపించి, ప్రజాహృదయ సామ్రాజ్య చక్రవర్తి కావలెననే తలంపుతో ఆ ఐహిక సామ్రాజ్యాన్ని విడనాడి బౌద్ధమత వ్యాప్తికి కారకుడైన అశోకమహాచక్రవర్తి స్మరణకు రాగలడు. అదే ధర్మచక్రం.

రాట్నాన్ని ఈవిధంగా నిర్వచించినప్పుడు భారతదేశంలోని కోట్లాది ప్రజానీక జీవనానికి అది ఎంత ముఖ్యమైందో కూడా బోధపడుతుంది. అది ఆశోకచక్రంవలె ఉండదనుకుంటాను. ఆ సాన్నిధ్యాన్ని తీసుకోవడంవల్ల సామాన్య పోరాటంలో ప్రేమధర్మమూర్తిని తిలకించడమవుతుంది. ఆ ధర్మాన్ని పాలించవలెననే భావాన్ని కూడా అది

## తాజావార్తలు

కరాచీ, ఆగస్టు 3—
మాస్కోకు భారత రాయబారిగా పోతున్న శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడు సపరివారంగా యివ్వాళ మధ్యాహ్నం కరాచిమీదుగా విమానంలో వెళ్ళారు.

* * *

బటేవియా, ఆగస్టు 3—
భారతదేశంలోని విమాన క్షేత్రాలలో దిగరన్న కారణంచేత కాబోలు నేడు బటేవియా నుంచి ఆమ్‌స్టర్డం పోవలసిన విమానాలు బయ దేరలేదు.

## మద్రాసు గవర్నర్

### సర్ ఆర్చిబాల్డ్ నైయే ఉంటారు

మద్రాసు, ఆగస్టు 3
ఆగస్టు 15 తరువాత ఇండియా డొమినియ ఏర్పడినప్పుడు మద్రాసురాష్ట్ర గవర్నరు సర్ ఆర్చిబాల్డునై ఉండడానికి మద్రాసు ప్రభుత్వం అంగీకారాన్ని భారత ప్రభుత్వ పొందినట్లు నేడు మద్రాసు ప్రధాని తెలిపారు. సర్ ఆర్చిబాల్డ్‌నై ఈ సంవత్సరాంతం వరకు గవర్నరుగా ఉంటారు.

గవర్నరు నియామకంలో మార్పు చేయడచేతే ఇండియా ప్రభుత్వం మద్రాసు ప్రభుత్వం సంప్రతిస్తుందని కూడా ప్రధాని అన్నారు.

మద్రాసు, ఆగస్టు
మద్రాసు హైకోర్టు జడ్జి మిస్టర్ జస్టిస్ బ్రీన్ పాకిస్తాన్ డొమినియనులో పదవిచేపట్ట అంగీకరించినట్లు, యింకా ఉత్తరువులు తెలుస్తుంది.

## ఉరవకొండ చేనేతపారిశ్రామికులకు సహాయం

### మంత్రివద్దకు రాయబారం

మద్రాసు, ఆగస్టు
అనంతపురం జిల్లా కాంగ్రెస్ సంయుక్త దర్శి బుక్కిపట్ల బసప్ప, ఉరవకొండ కాంగ్రెస్ కార్యదర్శి జె. రామలింగయ్య, కొండ వీవర్సు సొసైటి డైరెక్టరు యం. కంగారలు నిన్న మంత్రి సీతారామరెడ్డిగారి రాయబారంపోయి ఉరవకొండ చేనేత మికులకు గల సంబరనూలు కొరతను చియు, చేనేతవృత్తిపై ఆధారపడి రేషన్ లేనివారికి కార్డు లిచ్చే విషయాన్నిగురించి, కొండ గ్రామంలోని దొంగమగ్గాలను విషయాన్ని గురించి ఒక మెమొరాండం ర్పించారు. ఉరవకొండ హరిజనులు కట్టించుకొనుటకు సరిపైన స్థలమును వుచితము యిప్పించుటను గూర్చి మంత్రి కూర్మయ్యగారికి ఒక మెమొరాండమును సమర్పించారు. అందులకు మంత్రులు త్వరగా తగుయేర్పాట్లు చేయగలమని తెలియ జేశారు.

## మదరాసులో బిరుదు ప్రదానోత్సవం

మద్రాస్, ఆగస్టు 3—
మద్రాస్ కలెక్టర్ శ్రీ ఎస్. ఎస్. ఆధ్వర్యాన ఐ. సి. ఎస్. [illegible] విక్టోరియాపబ్లిక్ హాలులో దర్బార్ జరిపి, గతసంవత్సరం బిరుదులు పొందినవారికి, సనదులను యిచ్చారు.

ప్రముఖ వ్యక్తులు అనేకమంది ఈ వుత్సవానికి హాజరయినారు. సిటీ రిజర్వుపోలీసులు సైనిక వందనం చేశారు.

మద్రాస్ కలెక్టర్ సనదుల నిస్తూ యిలా అన్నారు.

"బిరుదు ప్రదానం చేయడం చరిత్రాత్మక సంప్రదాయం. వివిధసంస్థలవారు ఈ విషయాన్ని గురించి తీవ్రంగా విమర్శించారు. పరిస్థితులలో [illegible] ఈ సంప్రదాయవిధానాన్ని కూడా మార్పుచేయవలసిన అవసరం వున్నది.

కాని, అప్లైన వారిలను ప్రభుత్వం గౌరవించడం ఆపేసినట్లయితే, అవశ్యకం కాదని నా అభిప్రాయం.

## గుత్తి రైల్వేస్టేషన్ కార్మికుల సమ్మె

మద్రాసు, జులై 31—
ఎమ్. అండ్. ఎస్. ఎమ్. రైల్వే జనరల్ మేనేజరు చేసిన ప్రకటనను బట్టి గుత్తి రైల్వే స్టేషను కార్మికులు సమ్మెచేస్తున్నారని తెలుస్తున్నది.

ఓవ్యాం రేషన్‌లో కొంతభాగం మొక్కజొన్నలు ఇస్తున్నారని, మిల్లుస్టేషన్ తప్పుడవగాను, [illegible] రేషన్ చాలడంలేదని, కార్మికులు ఈసమ్మె చేశారని తెలుస్తున్నది.

మొక్కజొన్నల రేషన్ విషయంలో ప్రభుత్వానికి తెలియజేయాలనుకేనని రైల్వే అధికారులు కార్మికులకు తెలియజేశారు. మిగతా కోర్కెల విషయంలో వెంటనే విచారణ చేయగలమనికూడా రైల్వే అధికారులు కార్మికులకు వాగ్దానంచేశారు. ఈ వాగ్దానం జరిగిన తరువాత సమ్మె విరమించబడింది.

సమ్మెవల్ల బొంబాయి—మద్రాసు రైలు 6 గంటలు ఆలస్యంగాను, మద్రాసు—బొంబాయి రైలు 6 గంటలు ఆలస్యంగాను వచ్చినవి.

## శ్రీ లింగమూర్తిగారి స్మారక సభ

అనకాపల్లి, జులై 29—
శ్రీ కోడుకొండ లింగమూర్తిగారి మూ[illegible] వర్ధంతి మొన్న శ్రీ గాంధీ ఆశ్రమంలో జరిగినది. శ్రీ జయంతి గంగన్నగారు అధ్యక్షత వహించారు. రు 700 లు పేద విద్యార్థుల స్కాలర్‌షిప్ నిమిత్తం యివ్వబడ్డవి.

# పాకిస్థాన్‌లో స్వాతంత్ర్య దినోత్సవాలు

### లీగ్ సభ్యులకు లియాకత్ అలీఖాన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 2—

మిస్టర్ లియాకత్ అలీఖాన్ (అఖిలభారత ముస్లింలీగ్ ప్రధానకార్యదర్శి) ఈ క్రింది ప్రకటన చేశారు:

"ఆగస్టు 15 వ తేదీనుంచి పాకిస్థాన్ ఏర్పడుతున్నది గనుక ఆరోజున ఉత్సవాలను ఏవిధంగా జరపడం సముచితమో సూచించాలని కోరుతూ అనేక సంస్థలు పలువురువ్యక్తులు నాకు విజ్ఞప్తి చేసివున్నారు. ప్రజలు, సంస్థలు, వాటి స్థితినిబట్టి పరిస్థితినిబట్టి సముచితరీతిని ఈ పుణ్యదినం జరపవచ్చు. కాని, సర్వసాధారణంగా ఉత్సవాలు ఈ క్రింది రీతిగా జరగడం సముచితం."

పాకిస్థాన్ జాతీయ పతాకాన్ని అన్ని ప్రభుత్వ భవనాలమీద, ప్రజాసంస్థలమీద, ఎగరవేయాలి. ముస్లిములు తమ ఇళ్ళపై ముస్లింలీగ్ పతాకాలను ఎగరవేయవచ్చును.

అతి పవిత్రమైన రంజాన్‌లో కడపటి శుక్రవారంనాడు పాకిస్థాన్ రాజ్యంస్థాపించబడుతున్నది. కాబట్టి ఆరోజున శుక్రవారం ప్రార్థనల అనంతరం భగవత్కారుణ్యంపట్ల కృతజ్ఞతా సూచకంగా ప్రార్థనజరపడానికి ప్రత్యేకావకాశం లభిస్తుంది.

ఆ రోజున బహిరంగసభలపైన, ఊరేగింపుల నిషేధంలేని ప్రాంతాలలో అట్టివాటిని ఏర్పాటుచేయవచ్చును. అట్టినిషేధంవున్న ప్రాంతాలలో శాంతిభద్రతల రక్షణ అతిముఖ్యంకాబట్టి, ఎవ్వరూ శాసనము ధిక్కరించకూడదు. రాత్రివేళ భవనాలు విద్యుద్దీపాలతో అలంకరించవచ్చును.

# పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ సన్నాహాలు

కలకత్తా, ఆగస్టు 2—

ఆగస్టు 15 వ తేదీన ప్రభుత్వ భవనాలన్నింటి మీదా యూనియన్ పతాకను ప్రతిష్ఠాపించడంతో స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరపాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయించిందని తెలుస్తున్నది. ఈ విభజనమూలంగా బెంగాల్ లో అనేకమంది విభజించబడడంచేత, ప్రభుత్వ ఉత్సవాలు అంత ఉత్సాహకరంగా వుండబోవని

[illegible] నుంచి శిక్షననుభవిస్తున్న ఖైదీలను విడుదలచేయడమేగాక, పత్రికలనుంచి లోగడ స్వాధీనం చేసుకొన్న ధరావతులను ఆయా పత్రికల యజమానులకు అప్పజెప్పి, ఆగస్టు 15 వ తేదీలోగా రాజకీయ ఖైదీల్ని విడిచిపెట్టిన విషయం లో కూడ జారీ చేయబడిన వారంట్లను రద్దు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదట.

# కరాచీకి రాష్ట్రపతి కృపలానీ ఆగమనం

కరాచీ, ఆగస్టు 2—

శ్రీమాన్ ఆచార్య జె. బి. కృపలానీ, శ్రీమతి కృపలానీతో సహా నేడే విమానంలో ఢిల్లీనుంచి కరాచీ చేరుకున్నారు. విమానాశ్రయం వద్ద ఉభయులకు స్థానిక కాంగ్రెస్‌వాదులు స్వాగతమిచ్చారు.

ఆచార్య కృపలానీ ఇక్కడ రెండు రోజులుండి, ఆయనకు హిందుస్థాన్ సంఘ హీరానంద్ కరంచంద్ ఆతిథ్యమొసగు అనంతరం ఆచార్య కృపలానీ సింధు పర్యటన సాగిస్తారు.

అనుభవజ్ఞులు అతి చౌక!
సన్ టెయిలరింగ్ హౌస్
బొంబాయి మ్యూచువల్ బిల్డింగ్సు,
324, లింగిచెట్టి వీధి, మద్రాసు 1.
మా అందంగా, చౌకగా జాతీయపతాకాలు పోల్ సైజులోను, పెద్ద సైజులలోను అణా అర్ధరూపాయవరకు ఖరీదు గలవాటిని తయారుచేస్తున్నాము. టోకుధరలు: బటన్ సైజు రూపాయకు 20; మీడియం సైజు రూపాయకు 10. ఇంకా పెద్ద సైజులకు వ్రాయండి. రొక్కం మొత్తాన్ని చెల్లిస్తూ త్వరలో ఆర్డర్లు ఇవ్వండి.

మేలురకం వాచీలు
అన్ని గడియారాలు స్విట్జర్లెండ్‌లో తయారైనవి. అన్నిటిలోను జ్యూవెల్సుకలవు. దృఢమైనవి. మన్నికలవి. లివర్‌మూవ్‌మెంటు. 5 ఏళ్ల గ్యారంటీ. ప్రతి వాచీతోను రోల్డ్‌గోల్డ్ పాళీగల యు. ఎస్. ఎ. ఫౌంటెన్ పెన్ ఒక లెదర్‌బ్యాండ్ ఉచితం.



నెం. 11. క్రోమియం కేస్ రు. 38/-
„ సుపీరియర్ క్వాలిటీ రు. 44/-
రోల్డ్‌గోల్డ్ (10 సం॥ గ్యారంటీ) రు. 60/-
15 జ్యూవెల్స్ స్టెయిన్‌లెస్ స్టీల్ రు. 72/-
రోల్డ్‌గోల్డ్ 15 జ్యూవెల్స్ రు. 90/-



నెం. 13. క్రోమియం కేస్ రు. 25/-
„ 15 జ్యూవెల్స్ సుపీరి
యర్ క్వాలిటీ రు. 45/-
రోల్డ్‌గోల్డ్ (10 సం॥ గ్యారంటీ) రు. 60/-
రోల్డ్‌గోల్డ్ 15 జ్యూవెల్స్ రు. 82/-
తపాలా ఖర్చు 12 అణాలు. ఒక్కసారి రెండు గడియారాలు కొనేవారికి తపాలా ఖర్చు ఉచితం. మూడు గడియారాలకొనే రేడియో వాచీలు. 12½ ఆదనం. [illegible]
JUBILEE WATCH CO.
Post Box No. 12213, Calcutta, (A. P.)

# స్వాతంత్ర్య దినోత్సవాలు

## వివిధ ప్రాంతాలలో ప్రభుత్వాల సన్నాహాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 2—

ఇండియన్ డొమినియన్ సంస్థాపనోత్సవ సందర్భంలో, ఆగస్టు 15, 16 తేదీలు సెలవుదినాలుగా పరిగణించబడుతాయని ఇండియా ప్రభుత్వం ప్రకటించింది.

## మద్రాసులో

మద్రాసు, ఆగస్టు 3—

మద్రాసుమంత్రులు నిన్న సాయంకాలం నిర్ణయించుకున్నప్రకారం ఆగస్టు 15 వ తేదీ తెల్లవారుజామున 5-30 గంటలకు చెన్నరాజధానిలో అన్ని ప్రభుత్వకార్యాలయాలమీద స్వతంత్రభారతజాతీయ పతాకాలు ఎగరవేయబడుతాయి. మద్రాసునగరంలో సెంట్‌జార్జ్ కోటలో పతాకస్తంభంపైన కూడా నూతన జాతీయపతాకాన్ని ఎగరవేస్తారు. ఆరోజున ఉదయం 5-30 గంటలప్పుడు మాత్రమే ఇందుకు శుభముహూర్తం కుదిరిందట.

ఆగస్టు 15 వ తేదీ లగాయతు వారంరోజులు నిత్యం జాతీయపతాకాన్ని ఎగరవేస్తుండాలని నిశ్చయించబడింది.

ఆగస్టు 15 వ తేదీ సాయంకాలం 5 గంటలకు ఐలెండ్‌గ్రౌండ్స్‌లో పెరేడ్ జరుగుతుంది. దానిలో మద్రాస్ సిటీపోలీసులు, రాయల్‌గూర్ఖాదళాలు, రాయల్ భారతనావికులు, రాయల్ భారత వైమానికులు పాల్గొంటారు. ఈ పెరేడ్ సందర్భంలో మద్రాస్‌గవర్నర్ జాతీయపతాకాన్ని ఎగరవేస్తారు. ఈ ఉత్సవంలో మద్రాసు ప్రధానమంత్రి ఇతర మంత్రులుకూడా పాల్గొంటారు.

ఈ ఉత్సవ సందర్భంలో పురప్రముఖులను, వివిధ రాజకీయసంస్థల, వాణిజ్యసంఘాల అధ్యక్షకార్యదర్శులను, మద్రాసు షెరీఫ్, మేయర్, మద్రాసు హైకోర్టు జడ్జీలు మున్నగువారిని ఆహ్వానించడానికి మంత్రులు నిశ్చయించుకున్నారు.

జిల్లాలలో కలెక్టర్లు దర్బారులు బహిరంగ సభలు ఏర్పాటుచేయాలని నిశ్చయించబడింది. మద్రాసునగరంలో మాత్రం ప్రభుత్వ యాజమాన్యాన బహిరంగసభలు జరగవు.

చెన్నరాజధానిలో ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూల్సు, మిడిల్‌స్కూల్సు, హైస్కూల్సులో విద్యార్థులకు "భారత స్వాతంత్ర్య దినోత్సవం నాడు" మిఠాయి పంచిపెట్టాలనికూడా నిశ్చయించబడింది.

మిఠాయి తయారుచేసే ఖర్చుల సందర్భంలో ఎంతమంది విద్యార్థులుంటారో, అన్ని అణాలు తమ వాటా చెల్లించడానికి మద్రాసు ప్రభుత్వం నిశ్చయించింది. ఈ విద్యాసంస్థల యజమానులు ఇంతకన్న హెచ్చు సొమ్మును కూడా ఖర్చుపెట్టవచ్చును.

ఎం. ఎస్. ఎం. రైల్వే అధికారులు ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్యదినోత్సవం జరపడానికి ఏర్పాటుచేస్తున్నారు. ఈ రైల్వే అధికారులు ఈ సందర్భంలో తమ కార్యాలయోద్యోగులకు రెండు రోజులు సెలవు ఇవ్వడానికి నిశ్చయించుకున్నారు.

మద్రాసు పోర్ట్‌ట్రస్ట్ అధికారులు ఆగస్టు 15 వ తేదీని జాతీయపతాకాన్ని ఎగరవేసి, మిఠాయి పంచిపెట్టడానికి నిశ్చయించుకున్నారు.

## మద్రాసు మేయర్ విజ్ఞప్తి

మద్రాసు మేయర్ శ్రీ టి. సుందరరావు నాయుడుగారు స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంలో ఒక ప్రకటన చేస్తూ, ఆరోజున నగరవాసులు తమ ఇళ్ళను అలంకరించుకొని, ఆత్మానందంగా ఉత్సవం జరపాలని విజ్ఞప్తి చేశారు.

ఆరోజున పగలు 10 గంటలకు రిప్పన్ బిల్డింగ్సులో పతాకోత్సవం జరుగుతుంది.

కార్పొరేషన్ అధికారులు ఆరోజున కార్పొరేషన్ పాఠశాలలలోని పిల్లలకు మిఠాయి పంచిపెట్టడమే కాక, కార్పొరేషన్‌కు చెందిన అనాథశరణాలయాలలోను, స్పెషల్ హోమ్‌లోను నివసించేవారికి పిండివంటలు చేసి పెట్టదలచినారు.

మద్రాసు నగరంలోను, రాజధానిలోను బాలికలు జరిపే స్వాతంత్ర్య దినోత్సవాలలో చేరడానికి గర్ల్ గైడ్ సంఘంవారు నిశ్చయించుకున్నారు.

## అన్నదానం విషయమై ప్రభుత్వ వివరణ

మద్రాసు, ఆగస్టు 1—

ఆగస్టు 15 వ తేదీన బీదలకు అన్నదానం చేయడం గురించి ఆలోచనజరిపి, ప్రస్తుత ఆహార క్లిష్ట పరిస్థితి దృష్ట్యా, అన్నదానానికి పూనుకొనడం శ్రేయస్కరంకాదని మద్రాసు ప్రభుత్వం నిర్ణయించిందట. అదనంగా రేషన్లు సప్లయిచేసే స్థితిలో లేమని మద్రాసు ప్రభుత్వం భావించింది.

అయితే, ఆనాడు అన్నదానం చెయ్యదలచుకొన్న ప్రయివేట్ సంస్థలు అదనంగా రేషన్లు కోరకుండా, తమకు తామే బియ్యం పోగుచేసుకొనే పూచీపైన, 30 మంది బీదప్రజలకు అన్నదానం చెయ్యడానికి మద్రాసు ప్రభుత్వం అనుమతి యివ్వదలచుకున్నది.

ఒక కారం పదార్థం, ఒక తీపి పదార్థం మించి వంటకాలు లేకుండా, ఆనాడు తేనీటి విందులు ఆరగించవచ్చునని ప్రభుత్వం ఉత్తరువు చేయదలచుకొన్నది.

## పోలీసు విన్యాసాలు

స్వాతంత్ర్య దినోత్సవంనాడు జిల్లా కలెక్టర్లు జిల్లా ప్రధాన నగరాలలో పోలీసులచేత ప్రత్యేకంగా విన్యాసం (పెరేడ్) జరిపించాలని మద్రాసు ప్రభుత్వం ఉత్తరువుచేసింది. ఆనాడు జరిగే విన్యాసాలలో జిల్లా కలెక్టర్లు స్వయంగా పాల్గొనాలి.

విన్యాసాలు ఏ సమయంలో జరగాలో జిల్లా కలెక్టర్లకు మద్రాసు ప్రభుత్వం తర్వాత తెలియపరుస్తుంది.

ఢిల్లీలో రాజ్యాధికార ప్రదాన మహోత్సవం జరుగుతున్న సమయంలోనే ఈ విన్యాసాలుకూడా జరపాలని ప్రభుత్వం ఉద్దేశించింది. స్వాతంత్ర్య దినోత్సవంనాడు మధ్యాహ్నంవేళ జిల్లా కలెక్టర్లు "దర్బార్"లు జరపాలని కూడా ప్రభుత్వం ఆదేశించింది.

ఖైదీల విడుదల సందర్భంలో జిల్లా కలెక్టర్లు కొత్తవిన్యాసాలను చేయాలని ప్రభుత్వం ఆజ్ఞాపిస్తున్నది.

విడుదలకు పూర్వం ఖైదీలను సమావేశపరచి, చరిత్రాత్మక స్వాతంత్ర్య దినోత్సవం, వారి విడుదలకుగల కారణంగురించి వారికి పురప్రముఖులు సవివరంగా చెప్పాలనీ, ఇకముందు సత్ప్రవర్తన పరులై సంచరించేటట్లుగా వారికి జ్ఞానోదయం కలిగించాలనీ, ఈ సందర్భంలో జిల్లాకలెక్టర్లు తగిన ఏర్పాట్లు చేయాలనీ మద్రాసు ప్రభుత్వం అభిలషిస్తున్నది.

## బాలభటులకు విజ్ఞప్తి

మద్రాసు, ఆగస్టు 2—

ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంలో మద్రాసు రాష్ట్ర బాలభటసంఘం (బాయ్‌స్కౌట్స్ అసోసియేషన్) కమీషనర్ సర్ ఏ. లక్ష్మణస్వామి మొదలియార్ ఈ ప్రకటన చేశారు.

"అధికారరీత్యా జరిగే స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొనవలసినదని, పతాక ప్రతిష్ఠాపన జరిగే స్థలంలో ప్రత్యేకంగా విన్యాసాలు జరపవలెనని బాలభట సంఘాలను ఇండియా బాలభట సంఘం చీఫ్ కమీషనర్ సర్ తేజ్ బహదూర్ సప్రూ కోరారు. ఈ సందర్భంలో జిల్లాసంఘాల వారందరూ విశేషంగా ప్రచారంజరిపి, శ్రీ సప్రూ కోరినరీతిగా ఉత్సవాలు జరిగేటట్లు చూడవలసినదని కోరుతున్నాను.

భారతదేశంలో వున్న బాలభటులందరూ ఆనందోత్సవాలను తగురీతిగా జరపవలసినదని హిందూస్థాన్ బాలభటసంఘం నేషనల్ కమీషనర్ డాక్టర్ హృదయనాథ్ కుంజ్రూ సూచనలను పంపారు.

ఉత్సవం వందేమాతరం పాటతో ప్రారంభమౌతుంది. జాతీయపతాకంతో బాలభటులు విన్యాసం జరుపుతారు.

## మోటారు కార్మికులకు సూచనలు

సాయంత్రం సరిగా నాలుగుగంటలకు, ఎక్కడవున్న బస్సులను అక్కడే ఆపివేయాలనీ, ప్రయాణీకులు బస్సు నుంచి కిందకుదిగి జాతీయ పతాకానికి వందనమర్పించాలనీ, మూడు నిమిషాలయిన పిమ్మట యథావిధిగా బస్సుల రాకపోకలు జరగాలనీ మోటారు కార్మికులకు, మద్రాసు మోటారు రవాణా, సాధారణ కార్మికుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ యం. సీతారామ్ నాయుడు సూచనలను పంపారు.

డ్యూటీలోవున్నా, లేకపోయినా మోటారు కార్మికులందరూ త్రివర్ణపతాకం గల బాడ్జీలు ధరించాలనీ, బస్సుల మీద జాతీయపతాకాలను ఎగురవేయాలనీ కూడా ఆయన కోరారు.

## "ఆంధ్ర కాంగ్రెసు" సన్నాహాలు

మద్రాసు, ఆగస్టు 1—

మద్రాసు తెలుగుజిల్లా కాంగ్రెస్ కమిటీ యాజమాన్యాన వివిధ కార్మిక, వర్తక, విద్యార్థిసంఘాల ప్రతినిధులతో శ్రీ ఎమ్. కె. వి. రెడ్డిగారి అధ్యక్షతను యిటీవల వి. పి. హాలులో సభ జరిగింది.

ఆగస్టు 15 వ తేదీని పెద్దయెత్తున సమిష్టిగా స్వాతంత్ర్యోత్సవం జరపడానికి నిర్ణయించబడింది. అనేకమంది వాలంటీర్లను చేర్చుకోడానికి అనేక కమిటీలు నియమింపబడినవి.

జాతీయపతాకలు, ఆంధ్రపతాకలు, ఆంధ్రజిల్లా కాంగ్రెస్ కమిటీవారివద్దను (నెం. 10 నరసింగపురంవీధి, మౌంట్‌రోడ్ మద్రాసు) ఆలిండియా ఇండస్ట్రియల్, ఖాదీ, ఆర్ట్ ఎగ్జిబిషన్ ఆఫీసులోను (వి. పి. హాల్, మద్రాస్)లోను దొరకగలవు.

ఈ ఉత్సవాలు జయప్రదంగా జరగడానికి ఆంధ్రపౌరులెల్లరు సంపూర్ణసహాయం చెయ్యాలని శ్రీ ఎమ్. కె. వి. రెడ్డిగారు కోరుచున్నారు.

## మదనపల్లిలో

స్వాతంత్ర్యోత్సవం మదనపల్లిలో అమితోత్సాహంతో జరపాలని జులై 30 వ తేదీని సుమారు 50 సంస్థల ప్రతినిధులతో పట్టణ కాంగ్రెసు యాజమాన్యాన సభ జరిగింది. జాతీయపతాక చిత్రాలను, దేశీయనాయకుల బొమ్మలను చిత్రించిన "బెలూనులను" అత్యధికంగా తయారుచేయించి అన్నిచోట్ల ఆ నాటికి అమ్మకానికి సిద్ధంచేయిస్తే బాగుంటుందని ప్రభుత్వానికి సలహా యివ్వబడింది. ఆనాడు విస్తారంగా బీదలకు అన్నదానం చెయ్యాలని నిశ్చయింపబడింది.

## కొవ్వూరులో

ఆగస్టు 15 వ తేదీని యిక్కడ స్వాతంత్ర్యోత్సవం జరపడానికి స్థానికోద్యోగులతో, పురప్రముఖులతో, వివిధసంఘాల ప్రతినిధులతో జులై 30 వ తేదీని ఒక ఉపసంఘం నియమింపబడింది.

## కొచ్చిన్‌లో

ఎర్నాకుళం, ఆగస్టు 1—

కొచ్చిన్ ప్రభుత్వంవారు భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఆగస్టు 15 వ తేదీని సెలవుదినంగా ప్రకటించారు. ఆ రోజున అక్కడి మునిసిపాలిటీలన్నీ జయప్రదంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరపనున్నవి.

## ఒరిస్సాలో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు

కటక్, జులై 31—

ప్రభుత్వ భవనాలపైన, ఇతర భవనాలపైన జాతీయ పతాకాలను ఎగురవేసి, పోలీసు విన్యాసాలను జరిపి, స్వాతంత్ర్య దినోత్సవం మహా వైభవోపేతంగా జరపడానికి ఒరిస్సా ప్రభుత్వం సంకల్పించింది.

[illegible] ప్రతికూల ఉద్యమంలో పాల్గొని శిక్షను అనుభవిస్తున్న ఖైదీలను విడుదల చేయడానికి, కమ్యూనిస్టులపై విచారణలో వున్న కేసులను ఉపసంహరించుకోడానికి కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

కటక్‌లో జరిగే పోలీసుల విన్యాసంలో ఒరిస్సా ప్రధాని శ్రీ హరేకృష్ణ మెహతాబ్ వందనస్వీకారం చేస్తారు. మిగతా 5 జిల్లాల ప్రధాన నగరాలలో జరిగే విన్యాసాలలో మిగిలిన మంత్రులు [illegible] వందనస్వీకారం చేస్తారు.

ఆగస్టు 16 న [illegible] మునిసిపల్ ఆఫీసులో [illegible]

స్వాతంత్ర్య దినోత్సవ చిహ్నంగా ఒరిస్సా రాష్ట్రంలో మూడురోజుల సెలవు ప్రకటించబడుతుంది.

# ఫ్లారిడానుంచి ఏడు అమెరికన్ విమానాల రహస్య ప్రయాణం

### మరొక విదేశంవైపుగా

వాషింగ్టన్, ఆగస్టు 2—

అమెరికన్ విమానబలానికి చెందిన ఏడు విమానాలు ఫ్లారిడా నుంచి మాయమై మరొక విదేశం వైపుగా వెళుతున్నవని అమెరికన్ విదేశాంగశాఖ నేడు ప్రకటించడంతో కరిబియన్ సముద్రంలోని డొమినికన్ దీవి రిపబ్లిక్‌పై దండయాత్ర ప్రమాదారహస్యం మరింత నిగూఢమైనట్లు తెలుస్తున్నది.

ఫ్లారిడా కస్టమ్సు కలెక్టర్ ఫ్లారిడాలోని అన్ని విమానాశ్రయాలకు ఈ ఏడు విమానాలను గురించి హెచ్చరిక చేశానని అన్నారు.

ఇవి అమెరికా ఆధీనంగా మిగిలిపోయిన విమానాలలో అమ్మివేసిన బాపతు విమానాలై వుండవచ్చునని ఒక అమెరికన్ సైనికోద్యోగి అన్నాడు.

క్యూబాలోని విప్లవకారులు దండయాత్రకు యత్నిస్తున్నారని ముందు వాషింగ్టన్‌లో ఆరోపించిన డొమినికన్ రిపబ్లిక్ రాయబారి ఈ విమానాలనుంచిగాని, గత గురువారంనాడు బయలుదేరినట్లు తెలిసిన నౌకల సంచలనాన్ని గురించి తనకేమీ తెలియదన్నాడు.

# పరమాణుశక్తి

## విజ్ఞానశాస్త్ర పరిశోధనలకు నూతన సాధనం

ఓక్‌రిడ్జ్ (టెనెస్సీ), ఆగస్టు 2—

పరమాణుశక్తి మున్ముందు శాంతప్రయోజనాలకు ఉపయోగించగల అవకాశాలను గురించి యునైటెడ్ స్టేట్స్ పరమాణుశక్తి పరిశోధకసంఘం వారు ఈ క్రింది సంగతులు తెలుపుతున్నారు:

క్లింటన్ లేబరేటరీలో రేడియో ధార్మికశక్తి ఒకవస్తువు (ఐసోటోప్) యురేనియంనుంచి ఉత్పత్తిచేయబడింది. దీనిసహాయంతో అనేకనూతన పరిశోధనలు సాగించడానికి వీలుపడుతున్నది.

వారు ఉత్పత్తిచేసిన రేడియో ధార్మిక వస్తువులను ఎంత స్వల్ప పరిమాణాన్ని శరీరంలోకి ఎక్కించినా, అది శరీరంలో ఏభాగంలో వున్నదో ఎక్కడికి వెళుతున్నదో సులభంగా పరిశీలించవచ్చునట. కంతులు (కాన్సర్) సందర్భంలో పరిశోధనలకు ఈ వస్తువులు ఉపయోగించబడుతున్నవి.

ఈ రేడియో ధార్మికశక్తిగల వస్తువుల మూలంగా హృదయ వ్యాధులనుగురించి అనేక కొత్త విషయాలు తెలుసుకోడానికి వీలుపడినది.

రేడియో ధార్మికశక్తిగల ఒక రకం పెన్సిలిన్ కనిపెట్టబడింది. దానిమూలంగా అసలు ఔషధం ఏవిధంగా వ్యాధులను నివారిస్తుందో, ఎందుకు నివారిస్తుందో తెలుసుకోడానికి వీలుపడుతున్నదట.

ఇట్టిరేడియో ధార్మికశక్తిగల భాస్వరాన్ని ఉపయోగించి బాక్టీరియా అనే సూక్ష్మక్రిములు శరీరంలో ప్రవేశించినది మొదలు వ్యాధి ముదిరేవరకు, రోగి తిరిగి స్వస్థత చెందేవరకు ఆక్రిముల వివిధ దశలలో ఏవిధంగా ప్రవర్తిస్తాయో కనిపెట్టడానికి వీలుపడుతున్నది. ఆదేరీతిగావ్యవసాయం, యంత్ర నిర్మాణం, మున్నగు అనేకరంగాలలో పరిశోధనలకు ఈ రేడియో ధార్మికశక్తిగల వస్తువులు తోడ్పడుతున్నవి.

# ఫ్రెంచి కోస్తాలోని యూదు శరణార్థులం

## దూరదేశాలకు పంపివేయ బ్రిటన్ నిర్ణయం

లండన్, ఆగస్టు 2—

ఫ్రెంచి మెడిటరేనియన్ కోస్తాలోని లెబేక్ రేవులో ఆయుదురోజులనుంచి మూడు బ్రిటిష్ ఓడలలో తిష్టవేసుకొని కూర్చున్న యూదు శరణార్థులు పాలస్తీనా మినహా మరెక్కడికైనా తిరిగి వెళ్ళిపోవడానికి నిర్ణయించుకొనే గడువు ఇక 48 గంటలలో ముగియనున్నదని హెచ్చరిస్తూ, 48 గంటల తర్వాత ఓడలనుంచి దిగని యూదులను బ్రిటిష్‌వారి ఆధీనంలోని ఏదోఒక దూర ప్రాంతానికి పంపివేస్తామని ఓడల అధికారులు తెలియజేశారు.

బ్రిటిష్ మంత్రివర్గం ఈ సందర్భంలో చేసిన నిర్ణయమే ఇది అని తెలుస్తున్నది.

# బలవంతంపై ఈజిప్ట్ సంతకం పెట్టింది"

## ప్రధాని నొక్రాషీ పాషా ప్రకటన

లండన్, ఆగస్టు 1—

1936, ఆంగ్లో-ఈజిప్టియన్ సంధిపై ఈజిప్ట్ సంతకంపెట్టడంతో సూయజ్ కాలువప్రాంతంలో యథేచ్ఛగా తన సేనలను నిలుపుకోడానికి బ్రిటన్‌కు హక్కు సిద్ధించిందని నేడు లండన్‌లో ఒక విదేశాంగ కార్యాలయాధికారి విశదం చేశారు.

ఈ ఆంగ్లో-ఈజిప్షియన్ సంధిపై ఈజిప్ట్ బలవంతంమీద సంతకం పెట్టవలసివచ్చిందని న్యూయార్క్‌లో ఈజిప్టు ప్రధాని నొక్రాషీ పాషా చేసిన ప్రకటనను గురించి తన అభిప్రాయం చెప్పమని కోరగా ఆ అధికారి "అది సత్యంకా"దని తెలియజేశారు.

## ఈజిప్టు ప్రధాని ఆశాభావం

వాషింగ్టన్, ఆగస్టు 1—

నేడు అమెరికా విదేశాంగమంత్రి మిస్టర్ జార్జి మార్షల్‌తో ఈజిప్ట్ ప్రధాని 40 నిమిషాలసేపు సంభాషించి రాగానే ఇలా ప్రకటించారు:

"భద్రతాసంఘ విచారణలో ఈజిప్టుకు తప్పక విజయం చేకూరుతుందని నాకు గట్టినమ్మకం వున్నది. మా వాదం పూర్తిన్యాయమైనది."

తాను అమెరికా విదేశాంగమంత్రితో జరిపిన సంభాషణలు సుహృద్భావ పూర్వకంగా సాగినవని కూడా ఆయన తెలియజేశారు. పిమ్మట ఈజిప్టు ప్రధాని ప్రెసిడెంట్ ట్రూమన్‌ను సందర్శించే వైట్‌హౌస్‌కు వెళ్లారు.

# నూతన సాంఘిక వ్యవస్థ

## "సర్వమానవ సమత్వమే ప్రాతిపదికగా నిర్మించబడాలి"

### కాంగ్రెస్ భావి కార్యక్రమంపై శంకరరావుదేవ్ వివరణ

### "మొత్తం దేశానికంతటికీ ప్రాతినిధ్యం వహించి కృషిచేయగల సంస్థ ఇప్పుడే అత్యవసరం"

న్యూఢిల్లీ, ఆగస్టు 2—

"భారతదేశం సంపూర్ణ స్వాతంత్ర్యం పొందింది. ప్రపంచరాజ్యాలలో సముచితస్థానం ఆక్రమించడానికి, దేశసమైక్యత అత్యావశ్యకం. ఈ గురుతరబాధ్యతను నిర్వహించగల సంస్థ కాంగ్రెసుకంటె వేరొకటిలేదు. కనుక, కాంగ్రెసు పని చేయవలసిన ఆవశ్యకత యిప్పుడే అధికంగా వున్నది." అని కాంగ్రెసు భావికార్యక్రమాన్నిగురించి వివరిస్తూ, ఆలిండియా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ శంకరరావుదేవ్ నేడొక ప్రకటన చేశారు.

ఆంతేకాక, ఈ చారిత్రిక విషమఘట్టంలో భారతదేశం రాజకీయంగాను, సాంఘికంగాను, ఆర్థికంగానుకూడా క్రమప్రకారం అభివృద్ధి చెందాలంటే, సుస్థిర ప్రభుత్వాన్ని స్థాపించగలిగి, ప్రజావిశ్వాసాన్ని చూరగొనగల బలీయమైన ఒక రాజకీయపక్షం కావాలి. ఈ విధులన్నిటినీ ఒక్క కాంగ్రెస్ మాత్రమే నిర్వర్తించగలదు.

"విదేశపరిపాలననుంచి సంపూర్ణ స్వాతంత్ర్యం పొందాలనే చరిత్రాత్మకమైన కాంగ్రెస్ ఆశయం సిద్ధించింది. కాని, స్వాతంత్ర్యంకొరకై కృషి చేసినట్టుగానే భారతదేశ సమైక్యతకుకూడా కాంగ్రెస్ కృషిచేసింది. స్వాతంత్ర్యం సిద్ధించింది కాని, భారతదేశ సమైక్యతమాత్రం—తాత్కాలికంగానే అని ఆశిద్దాము— చేజారిపోయింది. అందువలన, భారతదేశ సమైక్యత పునరుద్ధరింపబడేవరకు కాంగ్రెస్ కర్తవ్యం సమాప్తి కాదు.

అయినప్పటికీ కాంగ్రెస్‌కు స్వస్తి చెప్పాలని, కొందరు కాంగ్రెస్ వాదులు ఆలోచిస్తున్నారు. ఈ విషయాన్ని వారు బహిరంగంగా చాటుతున్నారు కూడా. కాంగ్రెస్ నిర్వహించే వుపయోగకరమైన కార్యక్రమం యేమీలేదని, ఒకవేళ వున్నా భవిష్యత్తులో కాంగ్రెస్ ఆ కార్యక్రమాన్ని నిర్వహించలేదనీ వీరి అభిప్రాయం. కాంగ్రెస్ సంస్థ పెట్టుబడిదారులకు, బ్లాక్‌మార్కెట్ వ్యాపారం చేసేవారికి పూర్తిగా కైవసం కాకపోయినా, వారిదే నేడు కాంగ్రెస్‌లో ప్రాబల్యమని వీరికి దృఢ విశ్వాసం.

కాంగ్రెస్ సంస్థను రద్దు పరచాలని వాదించే వారిలో, కాంగ్రెస్ గోత్రులలో ప్రబలిన పదవీ వ్యామోహానికి యీసడించి, ప్రజాసేవకు ప్రయోజనాలను కాంగ్రెస్ రక్షించలేదని తీర్మానించుకొన్నవారు కూడా కొందరు వున్నమాట వాస్తవం. అందువల్ల తీవ్ర సంస్కరణాభిలాషగల నూతన రాజకీయపక్షాలు రంగంలోకి రావాలని వారు భావిస్తున్నారు.

"కాలగతిని అనుసరించి పరిణామం చెందగల సత్తావున్నట్టు కాంగ్రెస్ నిరూపించింది. చరిత్రాత్మకమైన నూతన బాధ్యతలను కాంగ్రెస్ ఇప్పుడు స్వీకరించాలి. ఈ గురుతరబాధ్యతలను స్వీకరించడానికి తగు రీతిగా కాంగ్రెస్ పరిణామం చెందకపోతే, మనం సర్వనాశనానికి పాల్పడ వలసి వస్తుంది. వివిధరాజకీయ,ఆర్థికసిద్ధాంతాలతో విభిన్న కార్యక్రమాలతో నూతన రాజకీయపక్షాలు పుట్టవచ్చాయి. ప్రజావిశ్వాసంలో చీలికలు యేర్పడుతాయి. దానితో ప్రజాశక్తి మొక్కవోతుంది. పర్యవసానంగా, స్వప్రయోజనపరులందరు యేకమై తమ స్థావరాలను బలపరచుకొంటారు. ప్రజలశక్తి విశ్వాసాలను చూరగొనగలిగిన సంస్థ కాంగ్రెస్ మినహా వేరొకటి లేదు.

"బ్రిటిష్‌వారు అధికార ప్రదానంచేసి, దేశం నుంచి వైదొలగిపోతున్నారు. "క్విట్ ఇండియా" తీర్మానంలో మనంచేసిన నిర్ణయం పూరించబడింది. కాని, మన ఆశయంలో అర్ధభాగమే సిద్ధించింది. కనుక మనం బాహ్యనిర్బంధాలను తొలగించివేయడమేకాక, సామాన్య మానవుని జీవితాన్ని సుఖవంతంచేయడానికి మనం సాధించిన స్వాతంత్ర్యాన్ని వినియోగించాలి. ఈ నిర్మాణాత్మక ప్రయత్నం మనకు కొత్తకాదు. అహింసా విధానాలపై నిర్మితమైన మన విప్లవోద్యమం చరిత్రలో అద్వితీయం. మనది నిర్మాణాత్మకమైన విప్లవం. మన స్వాతంత్ర్యాశయం నానాటికే సుస్పష్టం కావడమే కాక, ఆర్థిక సాంఘిక విషయాలలో ప్రతిబింబిస్తున్నది కూడా.

## రాజకీయ ప్రజాస్వామ్యం

రాజకీయ ప్రజాస్వామ్యానికి కాంగ్రెస్ కట్టుబడివున్నది. మన స్వరాజ్యం ప్రజాస్వామికంగానే వుంటుంది. పరిపాలన ప్రజలకే చెందుతుంది. ప్రజల కొరకు ప్రజలే పరిపాలిస్తారు. అందువల్ల, కాంగ్రెస్ ఆశయం కింది విధంగా వుండగలదని చెప్పవచ్చు.

"శాంతియుత, ప్రజాస్వామిక విధానాలద్వారా (సమ్మెలు, సత్యాగ్రహంతో సహా) భారతదేశంలో సోషలిస్టు డెమాక్రసీని స్థాపించి నిర్వహించాలి. ఈ నూతన వ్యవస్థలో అధికారం పూర్తిగా ప్రజలకే చెందుతుంది."

"సంపూర్ణ స్వాతంత్ర్యం పొందడానికి, భారతదేశం సమైక్యంగా వుండడం అత్యావశ్యకమని కాంగ్రెస్ విశ్వసిస్తున్నది. ఇరుపక్షాలకు చెందిన ప్రజాసామాన్యం వాంఛించినపుడే, వేరుపడిపోయిన ప్రాంతాలు తిరిగి ఐక్యంకాగలవు."

## ఆర్థిక సమానత్వం

"ఆర్థిక సమానత్వంపైన నిర్మితమైనప్పుడుకాని ప్రజాస్వామ్యం యథార్థంకాదు. [illegible] ప్రస్తుతసంఘంలో ఆర్థికంగా ఎంతో అసమానత్వం కనబడుతున్నది. ఈ అసమానత్వాన్ని తొలగించవలసి వున్నది. అదేవిధంగా, ప్రజాస్వామ్యం కూడా యథార్థం కావడానికి, ఆర్థిక సమానత్వం యేర్పడడమేకాక, పరిశ్రమల వికేంద్రీకరణకూడా జరగాలి. భారీ పరిశ్రమలను కేంద్రీకరించడంవల్ల కాని, పరిశ్రమలను వికేంద్రీకరణ చేయడంవల్ల కాని ఆర్థిక సమానత్వాన్ని స్థాపించవచ్చు. మొదటిది నియంతృత్వానికి దారితీస్తుంది. రెండవది ప్రజాస్వామ్యానికి దోహదమిస్తుంది. ఆర్థిక, రాజకీయాధికారాలు కొద్దిమంది చేతులలో బిగిసిపోవడం జనబాహుళ్య స్వాతంత్ర్యానికి భంగకరం. పరిశ్రమలను వికేంద్రీకరణ చేయాలని చాటడమే ఆర్థిక రంగంలో కాంగ్రెస్ నిర్వర్తించే కార్యక్రమం. ఆదేవిధానంపై జాతీయ పునర్నిర్మాణం జరపడానికే గాంధీజీ నాయకత్వం కింద కాంగ్రెస్ ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని యేర్పరచింది. ప్రస్తుత పరిస్థితులలో, దేశరక్షణ, శాంతిభద్రతలకు ఆముఖ్యంగా సాధ్యమైనంతవరకు పరిశ్రమలను వికేంద్రీకరణ చేయడమే మన విధానం కావాలి. ప్రజాప్రయోజనాల దృష్ట్యా, ఏయే పరిశ్రమలను ప్రభుత్వ యాజమాన్యం కిందకు తీసికొనిరావాలో, ఏయే పరిశ్రమలను వికేంద్రీకరణచేయాలో, జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత నిర్ణయించబడుతుంది. వికేంద్రీకరణచేయబడిన పరిశ్రమలను సహకారపద్ధతులపై నిర్వహించవచ్చు. ఉత్పత్తి పంపకాల సహకార సంఘాలు యేర్పడాలి.

## వినియోగానికే ఉత్పత్తి

దోపిడీవిధానానికి స్వస్తిచెప్పడానికి, ఏ విషయంలో అయినా కొన్ని ప్రత్యేకవర్గాలవారికే సర్వాధికారాలు, అవకాశాలు వుండకుండా చేయడానికి, కాంగ్రెస్ లక్షిస్తున్నది. లాభాలకొరకు కాక, కేవలం వినియోగార్థమే వుత్పత్తిచేయాలి.

శారీరకంగా శక్తివంతులైన స్త్రీ పురుషు లందరకు పనిదొరకేటట్టుగా, సాంఘికవ్యవస్థని పరిశ్రమలు కూడా పునర్నిర్మితం కావాలి. పరిశ్రమల నిర్వహణలో కార్మికులకుకూడా క్రమక్రమంగా స్థానం యివ్వాలి. కార్మికుల జీవనపరిస్థితులను బాగుపరచాలి. కార్మికులకు సౌకర్యాలు కలిగించాలి.

"రైతుకు, ప్రభుత్వానికి మధ్యనున్న వ్యక్తులను తొలగించివేయడానికి కాంగ్రెస్ కంకణం కట్టుకున్నది. పరిశ్రమల వికేంద్రీకరణ విధానాన్నే మన వ్యవసాయంకూడా అనుసరించాలి. ఈ విధానం ప్రకారం భూమిమీద రైతుకే అధికారం వుంటుంది. కాని, భూమి చిన్నచిన్న విభాగాలుగా చెల్లాచెదరు కాకుండా, భూస్వామి అయిన ప్రతిరైతుకు కొన్ని యెకరాలకు తక్కువ వుండకూడదని శాసనం చేయబడుతుంది. వికేంద్రీకరణ పద్ధతులపై సాగింపబడే వ్యవసాయం సాధ్యమైనంతవరకు సహకారపద్ధతులపై జరగాలి. దీనికి ప్రభుత్వం సహాయపడాలి.

"సాంఘిక సమానత్వంతో, అందరకు న్యాయం కలుగగల నూతన వ్యవస్థను నిర్మించడమే కాంగ్రెస్ ఆశయం. ఆ వ్యవస్థలో హెచ్చు తగ్గులుండవు. ప్రత్యేక సౌకర్యాలు అనుభవించే వారికి స్థానం వుండదు. జన్మకారణంగా ఎవరికీ గౌరవ ప్రతిపత్తులు కలుగవు. సమానత్వం అనుభవించే స్వేచ్ఛాజీవులు గల ఆ ఆదర్శ సాంఘికవ్యవస్థలో మానవుని ప్రతిపత్తి, అతను నెరవేర్చే సాంఘిక విధులపైననే ఆధారపడి వుంటుంది. అతను చేసిన సంఘ సేవకు మాత్రమే అతనికి గౌరవం లభిస్తుంది.

"జనశక్తి సామర్థ్యాలను అనుసరించి, ప్రతివ్యక్తి శారీరకంగాను, మానసికంగాను కృషి చేస్తూ వుంటాడు. అయితే, వ్యక్తిగత లాభాన్ని కాని, వర్గక్షేమాన్నికాని, వుద్దేశించక సంఘ శ్రేయస్సును ఆపేక్షించి మాత్రమే అతను నిరంతరం కృషిచేస్తాడు.

## నిర్మాణావశ్యకత

"ఈ గురుతర బాధ్యతను నెరవేర్చాలంటే, కాంగ్రెస్ యికముందు పుణ్యమమాత్రంగానే వుండకూడదు. విదేశ పరిపాలనను కూలదోసే ప్రయత్నంతో, వివిధ రాజకీయ పక్షాలకు ఆశ్రయంగా వున్నప్పటిస్థితిని కాంగ్రెస్ అధిగమించాలి. నిర్దిష్టమైన సాంఘిక, ఆర్థిక ఆదర్శాలతోను, వాటిని సిద్ధింప చేసుకోడానికై అనుసరించవలసిన కార్యక్రమాలతోను సక్రమ శిక్షణ గలిగిన రాజకీయ పక్షంగా కాంగ్రెస్ మారిపోవాలి.

"సంస్థానాలతోసహా, యావద్భారత దేశం కొరకు కాంగ్రెస్ కృషిచేయాలి. ఆ ఆశయాలతో ఏకీభవించి తత్సిద్ధికై కష్టించే వారందరు కాంగ్రెస్‌లో సభ్యత్వం వహించాలి. ప్రజా సామాన్యంపై ఆధారపడిన నిర్మాణానికి భంగం కలుగకుండా, ప్రత్యేక విధులను నెరవేర్చే సంస్థలకు, (అఖిలభారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్ మొదలైనవి) కాంగ్రెస్‌లో ప్రాతినిధ్యం వుంటుంది.

"అఖిల భారత చరకా సంఘం, అఖిల భారత గ్రామ పరిశ్రమల సంఘం మొదలైన నిర్మాణాత్మక సంస్థలను కాంగ్రెస్ గుర్తించాలి. ఈ సంస్థల తోడ్పాటుతో, తమ జీవితాలను తామే నిర్వహించగలిగేటట్లుగా ప్రజలను సుశిక్షితం చేయాలి. ప్రజాస్వామిక స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తూ, దానిని పరిరక్షించుకోడానికి వారికి శిక్షణ అత్యావశ్యకం."

లక్నో, ఆగస్టు 2—

సోషలిస్టు నాయకుడు ఆచార్య నరేంద్రదేవ్ నేడు జయప్రకాశ్ నారాయణ్ ఆహ్వానంపై న్యూఢిల్లీ వెళ్లారు.

తెలుగు
(మాసపత్రిక)
ఆగస్టు 15 వ తేదీ
భారత స్వాతంత్ర్యంతో ప్రారంభం,
తెలుగు భాష, తెలుగు కళలు, తెలుగు వెలుగులు, తెలుగువారి ఆంధ్రరాష్ట్రోద్యమం మొదలైన అన్ని తెలుగు విషయాలనుగూర్చి ప్రత్యేక వ్యాసాలతో చిత్ర విచిత్రాలతో బయలుదేరుతోంది.
రచయితలందరు తమ ప్రత్యేక రచనలతో ప్రోత్సహింప ప్రార్థన. వెల 8 అణాలు
అన్నిచోట్ల ఏజంట్లు కావాలి. వివరాలకు వ్రాయండి:—
Manager: NAVA BHARAT PUBLICATIONS LTD., Mylapore, MADRAS.

లస్టర్
లస్టర్
టానిక్ TONIC

వీర్య శక్తి ప్రబల మెక్కుదున్నది: తినిన ఆహార పదార్థములను జీర్ణించుకొనడానికై నరములకు శక్తి అవసరము. అటువంటి నైతన్య మిచ్చి శరీరమును పోషించుటకు లస్టరు అతిశ్రేష్ఠమైనది. లస్టరును ఉపయోగించుటవల్ల, పచనము, పుష్టవ్యాధి, మలబద్ధకము, అజీర్ణ మేహజడపులు, విశ్వశక్తి, నరముల దౌర్బల్యము, శైత్యవ్యాధులు ఇవన్నియూ మాయమై శక్తియు, శరీరమునకు కాంతియు వచ్చును.
వెల పెద్ద సీసా 4.4.0 మీడియం 2-8-0
ది లస్టర్ మ్యానుఫాక్చరింగ్ కంపెనీ
చిక్‌పేట, బెంగుళూరు సిటీ.

(బహిష్టు) ఏ హేతువువలన ఆగిపోయినను. నిరపాయమైన ఋతుప్రవర్తిని (గవర్నమెంటు రిజిస్టరు) సేవించినచో పెక రోజులలో తిరిగి యథాప్రకారము మొదలు ఒట్టును. రూ. 3. సంతాన నిరోధమునకు వర్తించి కాత్కాలికము రూ. 2.
ఎల్లకాలము రూ. 4-8-0. వి. పి. అదనం 13
(ఓజోబీజము) పిల్లకాయవాపు. కూరకాలు, [illegible] వాతరోగము, వి. హెచ్. ఆయిల్‌తో వెంటనే నివారింపబడును. మొద్దబారుట, నొప్పి, వాపు, క్షణమే పోవును. రు. 3.
లోనికి మందు రూ. 2. వి. పి. అదనం 0-13-0
KAVIRAJ R. N. CHAKRAVARTY (A.F.)
Bhowanipore : : CALCUTTA 25
Stockists: APPAH & CO., 286, China Bazar Road or Esplanade, MADRAS.

200 దేశీయ నాయకులు
సినిమా స్టారులు మొదలైన ఫోటోలు అచ్చువేయబడినవి. ఒకే సైజు 200 ఫోటోలు 14 పాకెట్ల సైజు ఆల్బములలో వి. పి. పి. ద్వారా రు. 4/-లు. ఏజంట్లు కావలెను.
జీన్‌టాల ఏజెన్సీలు — రాజమండ్రి.

గాలియాతగ్రంథకర్తగారి
రసాయన చూర్ణ
నిత్య యౌవనమునకు
రూ. అణా
40 రోజులకు 10 తు, ప్యాకెట్టు 10-0-0
20 — 5 — 5-8-0
10 — 2½ — 3-0-0
గాలియాతగ్రంథకర్తగారి
దివ్య చూర్ణాలు
మొండివ్యాధులను ఖండించును
యోగి, యస్. వి. ఆచార్య
సింగరాయకొండ, నెల్లూరు జిల్లా
ఆంధ్రదేశమునందు ముఖ్య నగరములలో ఏజంట్లు గలరు

కుష్టు ★ బొల్లి
నల్లిగా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

స్త్రీల ఆరోగ్యం
ఋతుబాధానివృత్తికి వైద్యుని అవసరం "రేజో పిల్స్" మీకు లభిస్తాయి. వాటిని ఉపయోగించి బాధానివృత్తి పొందండి. సీసా వెల రు. 5-8-0.
GIRI & CO., Bombay 14.

# భారతదేశానికి స్వాతంత్ర్య సంసిద్ధి

## "ధర్మబలానికి తలవొగ్గక తప్పక పోవడంవల్ల బ్రిటన్ ఆమోదించింది"

ఇంగ్లీషు పిల్లలకొరకు నేను యిటీవల గాంధీజీ జీవితచరిత్రను వ్రాశాను. బి. బి. సి. వారు నాకీ అవకాశం కలిగించినందుకు చాలా సంతోషమైంది. మన పాఠశాలలలో అటువంటి పాఠాలను బోధించడంవల్ల మన పిల్లలు విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని అలవరచుకొని ఏక ప్రపంచవాసులు కావడానికి తయారవుతున్నారు. ప్రాక్పశ్చిమ దేశవాసులు, యెప్పుడు కార్యశీలితలలోనే పరస్పరం అర్థం చేసుకొంటారో అప్పుడు మాత్రమే, యుద్ధాన్నికానీ, ఇంపీరియలిజాన్నికానీ మనం తుదముట్టించగలము.

కాని, ఒక మహాప్రవక్తను గురించి పసిపిల్లలకు సామాన్యభాషలో వివరించిచెప్పడం అంత సులభసాధ్యంకాదు. పై పెచ్చు, స్వల్పంగానైనా గాంధీజీ పోలికలు కలిగిన పాశ్చాత్యనాయకుడు ఒక్కడు కూడా లేడు. అందువల్ల, భారతప్రజా సామాన్యం అనుభవిస్తున్న దారిద్ర్యంగురించి, అమృతసర్‌లో జరిగిన సంఘటన గురించి వారికి కొంత వివరించి, తర్వాత శాసనోల్లంఘనోద్యమంవల్ల కలిగిన రాజకీయ, నైతికపరిణామాలను గురించి చర్చించవలసివచ్చింది. డాలర్లమీద, అణుబాంబులమీద నడిచే ప్రపంచంలో అసలు నైతికశక్తికి ఎంత ప్రాధాన్యం ఉన్నదో గమనించాలి. పసిపిల్లల మనస్సులలో నేడు నాటే బీజాలే, 20 సంవత్సరాల అనంతరం ప్రపంచంలో అనుసృతం కాగల విధానాలను నిర్ణయిస్తాయి.

రచన
**హెచ్. యన్. బ్రెయిల్స్‌ఫర్డ్**

ఒక కైవసు అధికార ప్రదానానికిసంబంధించిన విషయాలను గురించి భారతనాయకులతో బ్రిటిష్ వైస్రాయి చర్చలు సాగిస్తున్న తరుణంలో, మనం ఈ సమస్యా పరిశీలన జరుపుతున్నామని నా అభిప్రాయం. 18 వ శతాబ్దంలో ప్రారంభమైన బ్రిటిష్ పరిపాలన సౌమ్యంగాను, యిష్టపూర్వకంగాను అంతరించిపోయింది. తుదిమట్టంలో భారతీయులు ఒత్తిడి పెట్టలేదు. స్వాతంత్ర్యం కావాలని, తమ ఆశీస్సాన్ని వారు యేకగ్రీవంగా ప్రకటించారు. అది కాక, భారత ప్రజాశీస్సాన్ని నెరవేర్చడానికి బ్రిటన్ నిర్ణయించింది. అదే నిర్ణయానికి బ్రిటన్ కట్టుబడిపోయింది. ఇక సర్వజనామోదకరంగా అధికార ప్రదానం జరుగగల విధానాన్ని నిర్ణయించడమే క్లిష్ట సమస్యగా పరిణమించింది. చివరకు, ప్రజాస్వామికవిధానాల ప్రకారం అదికూడా పరిష్కారమైపోయింది.

### విలంబనకు కారణాలు

అయితే, ఈ సుముహూర్తానికై 1948 వ సంవత్సరంవరకు భారతదేశం ఎందుకు నిరీక్షించవలసివచ్చింది?

భారతీయుల నమ్మకంపైనే బ్రిటిష్ పరిపాలన కొనసాగిందని చరిత్రను పరికించేవారెవరు వాదించరు. జాతీయ చైతన్యం కలిగిన తర్వాత, బ్రిటిష్‌పరిపాలన నిర్బంధంగానే కొనసాగింది. ఈ రోజులలోని పోరాటాలు అహింసాత్మకమే అయినప్పటికీ, భారతదేశాన్ని పునః జయించవలసి వచ్చింది. అన్నివేళల, శాంతి సమయంలో కూడా మిలిటరీ బలాల అండదండలవల్లనే బ్రిటన్ విశేషాధికారాలను చలాయించింది.

ఈ ప్రశ్నకు లాంఛనంగా చెప్పుకొనే సమాధానం—అంటే, స్వయం పరిపాలనాధికారం అనుభవించడానికి భారతీయులు యిప్పుడే అర్హత సంపాదించుకొన్నారనీ, యింతవరకు బ్రిటిష్ పరిపాలకులు అందుకు కావలసిన శిక్షణను యిస్తున్నారనీ చెప్పే సమాధానమన్న మాట—సంతృప్తికరంగా వుండదు.

గతించిన శతాబ్దంలో బ్రిటిష్‌వారు అనుసరించిన విధానానికి మాత్రమే ఈ సమాధానం అనువర్తిస్తుంది. తూర్పు ఇండియా కంపెనీ,భారతదేశంలో పాశ్చాత్య విద్యావిధానాన్ని ప్రవేశపెట్టింది భారతీయులకు స్వపరిపాలనలో శిక్షణ యిచ్చే వుద్దేశంతో కాదు. చిన్న చిన్న ఉద్యోగాలకు భారతీయులను తయారుచేయడమే వారి లక్ష్యం. సిపాయిల తిరుగుబాటువల్ల బ్రిటిష్ పరిపాలకుల ప్రతిష్ఠకు భంగం కలిగినప్పుడు, ప్రజాస్వామిక విధానాలద్వారా, వారు భారతీయులకు సౌకర్యాలు కలిగించక, సంస్థానాధిపతులను బుజ్జగించడం, ధనవంతులకు అనుకూలంగా ప్రవర్తించడం, హిందు, ముస్లిముల మధ్య విభేదాలు కల్పించడం మొదలు పెట్టారు.

మార్లే-మింటో పథకంవల్ల కానీ, మాంటేగ్-చెమ్స్‌ఫర్డ్ పథకంవల్ల కానీ, కొన్ని ప్రజాస్వామిక సంస్కరణలు అమలైనమాట వాస్తవం. అయినా, ప్రజలందరు జాతీయోద్యమం ప్రారంభించి పెద్ద పెట్టున ఉద్యమాలు జరిగినతర్వాతకాని, ఈ సంస్కరణలు ప్రవేశపెట్టబడలేదు.

కాంగ్రెస్ సంస్థ వృద్ధిపొంది, అనుయాయులు ఎక్కువ అవుతున్నకొద్దీ, దానికి అనుగుణంగా, సంస్కరణలుకూడా ఎక్కువ ప్రవేశపెట్టబడుతూ వచ్చాయి. ఏమయినా మూడు సార్లు శాసనోల్లంఘనోద్యమాలు జరిగిన తర్వాత, 1935 వ సంవత్సరపు చట్టంలో, అధికారప్రదానం చేయడానికి ఒక ప్రణాళికను ఆమోదించారు.

### శాసనోల్లంఘనోద్యమాల పరిణామాలు

ఈ శాసనోల్లంఘనోద్యమాలవల్ల కలిగిన పరిణామాలను మనం ప్రధానంగా సమన్వయించుకోవాలి. వీటి ఫలితం భారతీయులపై కలిగింది. 1930 వ సంవత్సరంలో గాంధీజీ ఉద్యమం అనుసరించి వారెల్లా ప్రవర్తించిందీ నేను చూశాను. లక్షమంది అనుయాయులతో ఆయన కారాగారంలో వున్నప్పటికీ, ఆధ్యాత్మిక సంపద వల్ల, ఆయన అదివరకే స్వాతంత్ర్యాన్ని పొందారని నేను గ్రహించాను.

పోలీసుల లాఠీ దెబ్బలకు గురిఅయి, స్వేచ్ఛగా కారాగారప్రవేశంచేసి, అష్టకష్టాలు పడినవారందరు హృదయాలలో యిదివరకే స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నారు. విదేశపరిపాలకులకు యిక వారు తలవొగ్గరు. పోరాటంలో వారికి అనేక సార్లు అపజయం కలగవచ్చు. కాని, మానసికంగా వారు ఎన్నటికీ లొంగిపోరు. విదేశీయుల పరిపాలనకిందనే వుండమని తమ మొహాలమీద వ్రాసిపెట్టలేదని వారు గ్రహించారు.

ఈ ఉద్యమాలవల్ల, ప్రత్యక్షంగా కలిగిన పరిణామాలకంటె, నైతికంగా కలిగిన పరిణామాలు చాలా ముఖ్యమైనవి. భూమిపన్ను, ఉప్పుపన్ను, సారాయి పైపన్నులు మొదలైనవి నష్టమై, పోలీసులను కూడా అదనంగా నియమించవలసి రావడంచేత ప్రభుత్వాదాయం దెబ్బతిన్నది. ఈ భారమంతా పన్నులు చెల్లించే భారతీయులమీదనే పడింది. బ్రిటిష్ వస్త్రాల బహిష్కారణవల్ల, లాంకషైరుకు కొంతకాలం నష్టం వాటిల్లింది. కాని, బ్రిటిష్‌వారికి యింతకంటె పెద్దనష్టం కలిగింది. భారతదేశంలోని బ్రిటిష్‌వారిలో కలిగిన పరివర్తనం—స్వతంత్రంకోరదలచిన కోట్లకొలది ప్రజలమధ్య, అక్కడక్కడ విసరివేయబడినట్లుగా తామున్నామని - వారు గ్రహించారు. అయితే, బ్రిటిష్ పరిపాలనను పూర్తిగా స్తంభింపజేయగలిగినంత తీవ్రతను సహకారనిరాకరణోద్యమాలు పొందలేదు.

భారతదేశంలో సాగుతున్న నిర్బంధవిధానాలనుగురించి, సినీమాలద్వారాకానీ, పత్రికలద్వారాకానీ బ్రిటిష్‌వారు స్పష్టంగా తెలిసుకోడానికి వీలు కాకుండా బ్రిటిష్‌ప్రభుత్వం కొంత జాగ్రత్తవహించింది. కాని, భారతీయులను ప్రేమించి పూజించే నాయకులతో తెలుగు విడిపోయాయని ప్రతివారికీ తెలుసు. దానికే నేను సిగ్గుతో కుమిలిపోయాను. ఉద్యమాలు సాగుతున్న కాలంలో, శాంతిభద్రతలను కాపాడవలసి వున్నదని చెప్పేవారుకూడా ఏ సంస్కరణలనయినా పరిశీలించడానికి సిద్ధపడేవారు.

గాంధీని గురించి, ఆయన భావాలను గురించి వీరు అర్థం చేసుకొంటున్నకొద్దీ, నిర్బంధ విధానాన్ని పరిత్యజించాలనే దృఢవిశ్వాసం వారిలో పెరుగుతూవచ్చింది. భారతీయులు ఉపయోగించిన నైతికశక్తివల్ల బ్రిటిష్ ప్రజలలో గల ఉత్తమగుణాలన్నీ జాగరితమైనాయి. భారతదేశంతో సంబంధబాంధవ్యాలు యేర్పడినది మొదలు, స్వయం పరిపాలనాధికారం వుండాలని విశ్వసించే యింగ్లీషు వారందరు వుదారంగానే ప్రవర్తించేవారు. వారి ఆశయాలను గురించి 1830 వ సంవత్సరంలోనే మెకాలే ప్రకటించారు. కాని, భారతీయులు తమంతట తాము ముందుకు రానిదే వారు ఎక్కువ సాధించలేక పోయారు.

### ధర్మబలం-చరిత్రక పరివర్తన

నైతికశక్తివల్లనే, భారత స్వాతంత్ర్యం సిద్ధించిందని మనం భావించవచ్చునా? నిశ్చయంగా: అది లేనిపక్షంలో, భారతదేశం నేడు స్వాతంత్ర్య ప్రాంగణంలో ప్రవేశించ గలిగేదికాదు. అయితే, యింకో విషయాన్నికూడా మనం గణనకు తీసుకోవాలి. చారిత్రిక పరివర్తనాలకు అనుకూలంగావున్న సమయాలలోనే నైతికశక్తిని ప్రయోగించాలి. 18 వ శతాబ్దంలో గాంధీజీ జన్మించి, శాసనోల్లంఘనోద్యమం సాగించివున్నట్టయితే, ఆకాలంలోని ఆయన సమకాలికులలో ఏదైన పరిణామం కలిగేదా అని నా సందేహం.

ఇదంతా, దురవగాహమైన ప్రాచ్యజాతిలో గలిగిన మానసిక వైపరీత్యంగా అప్పటి బ్రిటిష్ పరిపాలకులు భావించుకొనేవారు. థోరో, టాల్‌స్టాయి చేసిన కృషివల్ల, ఈ కాలంలో మనం కొంతవరకు అవగాహన చేసుకో గలిగాము.

ద్వితీయ ప్రపంచ సంగ్రామం ముగిసినతర్వాత భారతదేశాన్ని పట్టివుంచడానికి, అవసరమైన సాధనసంపత్తి తనకులేదని బ్రిటన్‌కు బాగా తెలుసు.

ఆసియాఖండంకు కీలకంగా వున్న భారతదేశ ప్రాముఖ్యాన్ని బ్రిటిష్ వారు గ్రహించారు. ఈ దృక్పథంవల్ల కూడా, భారతదేశంతో చెలిమిగా వుండడం బ్రిటనుకు ఆత్యావశ్యకమై పోయింది.

చివరకు, స్వాతంత్ర్యం సులభంగా లభ్యం కావడానికి వేరొకక కారణం వున్నది. గత శతాబ్దంలో బ్రిటిష్ భారతదేశాల మధ్యగల సంబంధబాంధవ్యాలు తారుమారు అయినాయి. మొదట, బ్రిటిష్ పరిపాలనవల్ల భారతదేశంలో వలసదేశాల ఆర్థిక విధానం అవలంబించబడింది. ముడిపదార్థాలను, కావలసినంతగా తీసుకువెళ్లి, ఉత్పత్తిచేసిన సరకులను యిష్టంవచ్చినట్లు విక్రయించడానికి బ్రిటనుకు భారతదేశం ఒక పెద్ద మార్కెట్ అయిపోయింది.

ఈ సంబంధంవల్ల, సంవత్సరాలు గడచిన కొద్దీ బ్రిటనుకు కోట్లకొలది లాభాలు కలుగుతూ వచ్చాయి. 1930-1940 సంవత్సరాల మధ్య ఈ పరిస్థితి భారతదేశంపైన కొద్దిగా మెరుగుపడింది. తర్వాత, క్రమక్రమంగా పారిశ్రామికాభివృద్ధి పొంది, భారతదేశం ఈ వలస విధానంనుంచి బయటపడింది.

ద్వితీయ ప్రపంచ సంగ్రామం ప్రారంభమైన తర్వాతనే దీని యధార్థం బయటపడింది. బ్రిటన్‌కు గాను యిచ్చిదేరిన బాకీలను అనతికాలంలోనే తీర్చగలిగినట్లుగా, భారతదేశం బ్రిటన్‌కు, యితర మిత్రరాజ్యాలకు సరకులను సరఫరాచేసింది. ఇదివరకు యితరదేశాలకు తానే బాకీపెట్టింది. ఇప్పుడు, భారతదేశానికి బ్రిటన్ 120 కోట్ల పౌన్లు బాకీపడింది. పాత సంబంధాలు అవిచ్ఛిన్నంగా తారుమారైపోయినంత, భారతదేశానికి ఆర్థిక స్వాతంత్ర్యం అందుబాటులోకి వచ్చింది.

భారతదేశం ఆర్థిక స్వాతంత్ర్యం పొందినపుడు, దానికి రాజకీయ స్వాతంత్ర్యం కూడా సిద్ధించగలదని చారిత్రిక సిద్ధాంతం.

ఈ విధంగా, అప్రత్యక్షంగా కలిగిన చారిత్రిక పరిణామాలవలనే స్వాతంత్ర్యం సిద్ధించింది. ఈ విషయంలో ఎక్కువ విలంబన జరుగకుండాచేసి, నైతికశక్తి ప్రయోగంతో గాంధీజీ విజయం పొందారు.

## అధికార స్వీకరణ

### ఆగస్టు 15 న స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం వివరిస్తూ రాజ్యాంగ పరిషత్తు కార్యదర్శి ప్రకటన

న్యూ ఢిల్లీ, ఆగస్టు 2—

ఆగస్టు 15 వ తేదీని జరుగగల అధికార స్వీకరణదినోత్సవ కార్యక్రమాన్ని రాజ్యాంగపరిషత్తుకార్యదర్శి నేడు ప్రకటించారు.

ఆగస్టు 14 వ తేదీ అర్ధరాత్రి రాజ్యాంగపరిషత్తు ప్రత్యేకసమావేశం జరిపి, గవర్నర్ జనరల్, అధినివేశమంత్రుల నియామకం ప్రకటిస్తుంది. 15 వ తేదీని వుదయం ప్రమాణస్వీకరణ జరుగుతుంది. సైనికవిన్యాసాలలో గవర్నర్ జనరల్ జాతీయపతాకచ్ఛాయలో సైనికవందనం స్వీకరిస్తారు.

**ఇండియన్ డొమినియన్ అంతటా భారతస్వాతంత్ర్యదినోత్సవం ఏర్పాట్లు అత్యుత్సాహంగా జరుపబడుతున్నవి.**

ఇండియా మాజీ మంత్రి లార్డ్ పెథిక్‌లారెన్స్ ప్రత్యేకం బ్రాడ్‌కాస్ట్ ప్రసంగం చేస్తారు.

ప్రకటన వివరాలివి:—

ఇండియన్ యూనియన్ రాజ్యాంగపరిషత్తు ఆగస్టు 14 వ తేదీ రాత్రి 11-30 కు ప్రత్యేక సమావేశం జరిపి నూతన నాయకుని ఎన్నుకుంటుంది. గవర్నర్ జనరల్ నియామకానికి, రాజ్యాంగ పరిషత్తు నాయకుని అభిమతంమీదనే గవర్నర్ జనరల్ మంత్రివర్గ నియామకానికి రాజ్యాంగ పరిషత్ ఆమోదాన్ని నూతన నాయకుడు వైస్రాయి భవనానికి వెళ్లి వైస్రాయికి వెంటనే తెలియజేస్తారు.

అధికార స్వీకరణోత్సవం ఆగస్టు 15 వ తేదీ ఉదయం 8-30 కు ప్రారంభం కాగలదు. మొట్టమొదట, గవర్నర్ జనరల్ ప్రధాన న్యాయమూర్తి సమక్షంలో ప్రమాణం స్వీకరిస్తారు. తర్వాత గవర్నర్ జనరల్ సమక్షంలో ప్రధాని, తక్కిన మంత్రులు ప్రమాణ స్వీకారం చేస్తారు. అధికార స్వీకరణోత్సవం జరిగిన వెంటనే, అతిథులందరూ రాజ్యాంగపరిషత్‌నుంచి వెళ్ళిపోతారు.

9-40 కి ప్రభుత్వ భవనంలోని దర్బార్ భవన ప్రాంగణంనుంచి వూరేగింపు బయలుదేరుతుంది. మంత్రులుకూడా సింహద్వారంనుంచి రాజ్యాంగ పరిషత్‌కు వెళ్తారు.

9-50 కి గవర్నర్‌జనరల్ దంపతులు అంగరక్షకులు వెంటరాగా ప్రభుత్వపు బగ్గీలో ప్రభుత్వ భవనంనుంచి బయలుదేరి, 9-55 కు రాజ్యాంగ పరిషత్తు చేరుకుంటారు.

రాజ్యాంగ పరిషత్తువద్ద గవర్నర్ జనరల్ సైనిక వందనం స్వీకరిస్తారు. ఆ తర్వాత రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడు గవర్నర్ జనరలుకు స్వాగత మిచ్చి తీసుకువెళ్తారు.

తర్వాత గవర్నర్ జనరల్ ప్రసంగిస్తారు. రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడు దానికి జవాబుగా ప్రసంగిస్తారు.

రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుని ప్రసంగం సమాప్తం కాగానే, గౌరవసూచకంగా 31 పిరంగులు మ్రోగుతాయి. రాజ్యాంగ పరిషత్ భవనం పైన, తక్కిన ప్రభుత్వ భవనాలపైన జాతీయ పతాకం ప్రతిష్ఠించబడుతుంది.

10-35 కు వైస్రాయి దంపతులు రాజ్యాంగ పరిషత్తును వదలి ప్రభుత్వభవనానికి వెళ్లుతారు.

సాయంకాలం ఆరుగంటలకు వైస్రాయిదంపతులు అంగరక్షకులతోపాటు మెమోరియల్ ఆర్చ్‌కు సమీపంలో వున్న ప్రిన్సెస్ పార్కుకు వెళ్లుతారు.

పార్కువద్ద యూనియన్‌ప్రధాని, ఇండియా సర్వసేనాని వారికి ఎదుర్కోలు ఇస్తారు. మౌంట్‌బాటన్ సేనలను పరిశీలించిన తరువాత, సైనిక వందనం అందుకుని పతాక స్తంభంవద్దకు రాగానే జాతీయపతాకం ప్రతిష్ఠింపబడుతుంది. గవర్నర్‌జనరల్ సైనిక వందనం గ్రహించిన తర్వాత, 31 పిరంగులు గర్జిస్తాయి.

తర్వాత సైనిక విన్యాసాలు జరుగుతాయి. సేనలతోపాటు రాయల్ విమానదళాలు ఆకాశంలో విన్యాసాలు జరుపుతాయి. సైనిక విన్యాసాలు ముగియగానే, 6-45 కు గవర్నర్ జనరల్ దంపతులు ప్రభుత్వభవనానికి వెళ్ళుతారు.

ఢిల్లీ నగరంలోని ప్రభుత్వ భవనాలు, వార్ మెమోరియల్ మొదలైనవి విద్యుద్దీప మాలికలచే అలంకరింపబడుతాయి. బాణసంచా కాల్చబడుతుంది. రాత్రి 8-45 కు ప్రభుత్వ భవనంలో విందు జరుగుతుంది.

బడిపిల్లలకు మిఠాయీలు, ఒకవైపు తారీఖుతో పాటు జైహింద్ అని, మరొకవైపు జాతీయ పతాకం చెక్కిన స్వాతంత్ర్య పతాకాలు బహూకరిస్తారు. దేవాలయాలలోను మసీదులలోను చర్చీలలోను ప్రార్థనలు జరుపడానికి వ్యక్తిగత సంస్థలు కొన్ని ఏర్పాట్లు చేస్తున్నవి.

లాల్‌ఖిల్లావద్ద విపరీతంగా బాణసంచా కాలుస్తారు.

## కాందిశీకుల సమస్య

### కేంద్రసహాయ సంఘ సభ్యులతో కాంగ్రెస్ ప్రధానమంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 1—

కాందిశీకులకు పునరుజ్జీవన, పునర్నిర్మాణ కార్యాలు జరుగుచేసే విషయంగురించి చర్చలు జరిపేందుకు కేంద్రసహాయ సంఘసభ్యులతో కాంగ్రెస్ ప్రధాన మంత్రులు జూలై 29 న రాత్రి ఒక సమావేశం జరిపారు.

ఈ సంఘంలో కేంద్ర సహాయసంఘంవారికి సర్వవిధాల తోడ్పడాలని రాష్ట్రప్రభుత్వాలు వాగ్దానంచేసినట్లు తెలుస్తున్నది.

ఈ సంఘంలో సభ్యురాలైన శ్రీమతి సుచేతా కృపలానీ కాందిశీకులకు పునర్నివాస కార్యాలను గాను నిధులను (ఫండ్సు) ప్రోగుచేయాలని, కల్లోలపీడితులకు ఆగస్టు 9 లగాయతు 15 వరకు విరాళాలు ప్రోగుచేయాలని విజ్ఞప్తిచేస్తూ ఒక ప్రకటనచేసింది.

## హిందూమహాసభ కార్యవర్గ అత్యవసర సమావేశం

### న్యూ ఢిల్లీలో, ఆగస్టు 9, 10 తేదీలలో

పూనా, ఆగస్టు 2—

అఖిల భారత హిందూమహాసభ కార్యవర్గం అత్యవసర సమావేశం ఆగస్టు 9, 10 తేదీలలో న్యూ ఢిల్లీలో జరుగుతుందని మహాసభ అధ్యక్షుడు శ్రీ యల్. బి. భోపట్కర్ ప్రకటిస్తున్నారు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితి, యు. పి. బీహార్ రాష్ట్రాలలో మహాసభ తలపెట్టిన ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమం, మరికొన్ని విషయాలు గురించి కార్యవర్గం పరిశీలన జరుపుతుందట.

## యు. పి. హిందూ మహాసభ ప్రత్యక్ష చర్య

### కాన్పూర్‌లో అరెస్టులు

కాన్పూర్, ఆగస్టు 1—

నేటి వుదయం కాన్పూరు హిందూ మహాసభ అధ్యక్షునితోపాటు ముగ్గురు హిందూ మహాసభ ప్రచారకులు అరెస్టుచేయబడ్డారు. ఆ తర్వాత అరెస్టు చేయబడ్డ మరి నలుగురిని పోలీసులు వదలివేశారు.

కాన్పూర్‌పట్టణం కీలకస్థలాలలో శాంతిభంగం కలుగకుండా పోలీసులు కావలా కాస్తున్నారు. మేజిస్ట్రేటుతోపాటు పోలీసులు నగరమంతటా గస్తీ తిరుగుతున్నారు.

### అలహాబాద్‌లో

అలహాబాద్‌జిల్లా మేజిస్ట్రేట్ విధించిన 144 వ నిబంధనను ఉల్లంఘించినందుకు అలహాబాద్‌లో ముగ్గురు హిందూమహాసభ ప్రచారకులు అరెస్టు చేయబడ్డారు. వీరిని నైనిటాల్ సెంట్రల్ జైలుకు తీసుకొని వెళ్ళారు.

### లక్నోలో హిందూ మహాసభ ఎం. ఎల్. సి. అరెస్టు

లక్నో, ఆగస్టు 2—

డోక్రావాని కుంవర్ సురేష్, ప్రకాశ్‌సింగ్, మరొక యు. పి. హిందూమహాసభ కార్యాచరణ సంఘసభ్యుడు నిన్న అరెస్టు చేయబడ్డారు.

వీరు 12 గురు స్వయం సేవకుల జట్టుతో 144 వ నిబంధనను ఉల్లంఘించడానికి ప్రయత్నించడంవల్ల అరెస్టు చేయబడ్డారు.

12 గురు స్వయం సేవకుల మరొక జట్టు కూడా అరెస్టు చేయబడింది.

### ఇదివరకు 96 మంది అరెస్టు

ఇంతవరకు అరెస్టయిన హిందూమహాసభ ప్రచారకుల సంఖ్య 96.

పోలీసులు నేడుకూడా ముందుజాగ్రత తీసుకొన్నారు. నేడేమీ దుర్ఘటనలు జరుగలేదు.

### డాక్టర్ యన్. బి. ఖరే ఖండన

న్యూ ఢిల్లీ, ఆగస్టు 1—

తిలక్‌వర్ధంతి దినోత్సవ సందర్భంలో ఇక్కడ జరిగిన ఒక సభలో, అల్వార్ సంస్థాన ప్రధాని డాక్టర్ యన్. బి. ఖరే ఉపన్యసిస్తూ, యు. పి. లో హిందూమహాసభ తలపెట్టిన ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమంపట్ల యు. పి. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని ఖండించారు.

డాక్టర్ ఖరే యిలా అన్నారు:

"ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమాన్ని సరిగా ప్రారంభించక పూర్వమే హిందూసభ నాయకులను యు. పి. కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టుచేసి జైళ్ళలో బంధించింది.

ముస్లింలీగ్ జరిపిన ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమంవల్ల దేశంలో తీవ్రతరమైన సంక్షోభం ఏర్పడింది. అయినా, ముస్లింలీగ్‌ను తాత్కాలిక ప్రభుత్వంలోకి ఆహ్వానించడంలో కాంగ్రెస్ ఈషన్మాత్రం సంకోచించలేదు.

హిందువుల న్యాయమైన కోర్కెలను కాంగ్రెస్ అంగీకరించదు. కాని దేశ విభజనవంటి అర్థం లేని కోర్కెలను సమ్మతించి హిందువులపై ముస్లింలను అధికారం చెలాయించనిస్తుంది.

ముస్లింలీగ్ సహకారాన్ని పొందడంలో, 1916 లక్నో ఒడంబడికను సూత్రమే అనుసరించడమని లోకమాన్య తిలక్ హెచ్చరించారు. కాంగ్రెస్ దీని చెవినిపెట్టలేదు. అందుచేతనే కాంగ్రెస్ దేశాన్ని అదుపులోకి పెట్టుకో లేకపోయింది. గీతా ప్రబోధాలను అనుసరించి మహావీరులు కమ్మని హిందువులకు వినతి చేస్తున్నాను."

## పాకిస్తాన్‌లో చైనా రాయబారి

నాన్‌కింగ్, ఆగస్టు 2—

లోగడ ఇండియాలో అన్ని దేశాలకంటె ముందుగా తనరాయబారిని నియమించిన చైనా, ఇప్పుడు పాకిస్తాన్ డొమినియన్‌లో రాయబారిని నియమించడానికి సమాలోచనలు సాగిస్తున్నదని నేడు చైనా విదేశాంగశాఖ కార్యాలయోద్యోగుల ద్వారా తెలిసింది.

ఇండియన్ యూనియన్‌కు, పాకిస్తాన్ డొమినియన్‌కు సమష్టిగా ఒకేరాయబారిని నియమించవలెనా, లేక ప్రత్యేకంగా ఒక్కొక్కదానికి ఒక్కొక్క రాయబారిని నియమించవలెనా అన్న విషయంపై ఇంకా నిర్ణయం జరుగక పోవడమే విలంబనకు కారణము.

ఒకవేళ రెండింటికి వేరువేరుగా నియమించవలసి వస్తే, ఇద్దరికి సమానప్రతిపత్తి ఇవ్వబడగల దనికూడా తెలుస్తున్నది.

బర్మాలో రాయబారి నియామకాన్ని గురించి కూడా చైనా విదేశాంగ కార్యాలయంలో సమాలోచనలు జరుగుతున్నట్లు తెలిసింది.

## పాకిస్తాన్ కేంద్రప్రభుత్వం

### కొన్ని శాఖలు లాహోరులో ఏర్పాటుచేయబడగలవట

లాహోర్, ఆగస్టు 2—

కరాచీలో ఇండ్లకొరతమూలంగా పాకిస్తాన్ కేంద్రప్రభుత్వానికి చెందిన కొన్ని శాఖలు, పోస్టల్, టెలిగ్రాఫ్‌శాఖలు మొదలైనవి తాత్కాలికంగా లాహోరులో ప్రారంభించబడగలవని తెలుస్తున్నది. లాహోరునుంచి తూర్పు పంజాబ్ ప్రభుత్వంవెళ్లి పోగలదు కనుక పాకిస్తాన్ కేంద్ర ప్రభుత్వానికి ఎన్ని భవనాలు లభించగలవో ప్రస్తుతం విచారణసంఘం విచారిస్తున్నదట.

## పాకిస్తాన్‌లో హరిజనులు

### మతాంతరీకరణ సమస్యపై గాంధీజీ వివరణ

అహమ్మదాబాదు, ఆగస్టు 1—

"మతం.మతవిశ్వాసాలు.వ్యక్తిగతమైన విషయం. అది ఆత్మగౌరవ ప్రతిష్ఠలకంటెకూడా మహనీయమైనది. వాస్తవంగా అది ఎంతటి దమననీతినైనా ప్రతిఘటించగలిగి వుండాలి" అంటూ నేడు వెలువడిన హరిజన్ పత్రికలో "నిమ్నజాతులు" అనే శీర్షికక్రింద గాంధీజీ ఒకవ్యాసం వ్రాశారు.

ఈ వ్యాసంలో గాంధీజీ ఇంకా ఇలా వ్రాశారు:

"ఒక విలేఖరి నాకు ఉత్తరంవ్రాస్తూ ఒక ప్రాంతంలోని నిమ్నజాతులను పాకిస్తాన్ ప్రాంతంలో చేర్చినట్టయితే, ఇస్లాం మతాన్ని స్వీకరించడంవినా, వారికి మరొకమార్గం వుండబోదని ఆ లేఖలో వ్రాశారు. ఆయన బాగా చదువుకొన్నవాడే. పైగా ఆయన అసెంబ్లీ సభ్యుడుకూడా.

"అంచేత ఇప్పుడు వచ్చిన సమస్య పాకిస్తాన్ ప్రాంతంలో విడివిడిగా నివసిస్తున్న నిమ్నజాతులకు ఏమి సంభవించగలనున్నదనే వారు. ఇస్లాంను స్వీకరించవలసిందేనా? దుస్తులను మార్చుకొన్నట్లుగా, ఎవరైనా మతాన్ని మార్చుకొనడం సంభవిస్తే, వారికి మతంవల్ల విశ్వాసంలేదనే చెప్పవలసివస్తుంది. మతం ఆత్మకు సంబంధించినది. అది ఆత్మగౌరవ ప్రతిష్ఠలకంటె అమూల్యమైనది. అంచేత వాస్తవంగా అది ఎంతటి దమననీతినైనా ప్రతిఘటించగలిగివుండాలి. నిర్బంధంగా మతాంతరీకరణ జరగగలదని భయపడుతున్నవారికి నిగ్రహశక్తి ఇంకా ఎక్కువగావుండాలి. అయితే ఇట్టి భయాన్ని లేకెత్తించేవారి సంగతి ఏమిటి? స్వేచ్ఛగా అన్యమతాన్ని స్వీకరిస్తున్నవారిని చూచి, నిర్బంధ మతాంతరీకరణకు గురిఅయినవారని చాలా ఎక్కువగా పొరపాటు పడటం జరుగుతున్నదని చాలాసార్లు నాతో కొందరు వాదించారు. అయితే ఇట్టివాదనవల్ల తేలే పర్యవసానమేమీలేదని నా అభిప్రాయం. తమ స్నేహితులు, బంధువులు, లేక ఎరిగివున్నవారు మతాంతరులు కావడంవల్ల అభివృద్ధి పొందుతున్నారని తెలుసుకొని వీరుకూడా అన్యమతాన్ని స్వీకరించడం ప్రతియుగంలోను జరుగుతున్నదే.

"ఇక్కడ నేను ఇటీవలచెప్పిన మాటలను గురించి ఆ విలేఖరి వ్రాసిన విషయాన్ని వివరిస్తాను. వ్యక్తిగతమైన మతాన్నిగురించి నేను వెలువరించిన అభిప్రాయాలు సన్యాసులైన వారికే తగిపోగలవు గాని, జీవితంలో అనేక వ్యామోహాలకు గురికాగల గృహస్థులకు నా అభిప్రాయం తగిపోజాలదని ఆ విలేఖరి వ్రాశారు. ఈ విలేఖరి వాదనను నేను ఆమోదించజాలకపోయినా, ఆయన వాదనలో కొంత సత్యం లేక పోలేదని నేను ఆమోదించకతప్పదు. అందులోనూ నిమ్నజాతులను గురించి, తమ జాతివారే యైన సవర్ణహిందువుల ఆలక్ష్యభావానికి గురియైన హరిజనులను గురించి, ఈ వాదనవచ్చినప్పుడు తప్పకుండా ఆమోదించవలసిందే. అంచేత, అగ్రజాతులమని విర్రవీగుతూ, సోదర ప్రజలను ఆలక్ష్యం చేస్తున్న సవర్ణ హిందువుల కాఠిన్యభావపు వర్తనుంచి తప్పించుకొనడానికై హరిజనులు మతాంతరీకరణకై జరిగే నిర్బంధాలకు తలవొగ్గవచ్చు. సర్వసాధారణంగా అందుకు మోసాలైనా కాకపోయినా ఉచితంగా భూములివ్వడంద్వారానేమి, ఉద్యోగాల నివ్వడంద్వారానేమి, ఈ మతాంతరీకరణ కార్యక్రమం అంతర్లీనంగా సాగుతూ వుంటుంది."

## బెంగాల్‌లో మిలిటరీ అక్కౌంట్సు ఉద్యోగుల సమ్మె సమాప్తి

కలకత్తా, ఆగస్టు 1—

బెంగాల్‌లోని మిలిటరీ అక్కౌంట్సు డిపార్టుమెంట్ ఉద్యోగులు 30 రోజులనుంచి కొనసాగిస్తున్న సమ్మె నేటితో సమాప్తమయింది.

ఇండియన్ యూనియన్ ఆర్థికశాఖాసభ్యుడు ఉద్యోగుల కోర్కెలను మన్నించడం కారణంగా సమ్మె విరమించబడింది.

సిబ్బంది ఉద్వాసనను వాయిదా వేయడానికి, జూన్ 30 ఆ తర్వాత ఉద్యోగాలనుంచి పంపివేసినవారిని తిరిగి ఉద్యోగాలలోకి తీసుకొనడానికి ఇండియన్ యూనియన్ ఆర్థికశాఖాసభ్యుడు అంగీకరించాడట.

## అమృతసర్‌లో తీవ్ర కల్లోల పరిస్థితి

### హత్యలు, గృహదహనాలు

అమృతసర్, ఆగస్టు 2—

అమృతసర్‌లో నేడు మతకల్లోల పరిస్థితి అతితీవ్రంగా వుంది. మొత్తం 16 సంఘటనలు జరిగాయి. ఆరుగురు హత్య చేయబడ్డారు. ఐదుగురికి కత్తిపోట్లు తగిలాయి. ఒకచోట గృహదహనం జరిగింది. నాటుబాంబులు పేలాయి.

### గ్రామాలలో సంక్షోభం

అమృతసర్ పరిసర గ్రామసీమలలో కల్లోలం నానాటికి ఎక్కువవుతున్నదని, శాంతి స్థాపనకోసం అదనంగా పోలీసు సిబ్బంది పంపబడిందని పోలీసు సూపరింటెండెంటు ఎల్. వి. డీన్ నేడు ప్రకటించారు.

### లాహోర్‌లో శాంతి

లాహోర్, ఆగస్టు 1—

లాహోర్‌లో నేడు సాయంకాలం నాలుగు గంటలవరకు ఏలాటి దుర్ఘటనా జరగలేదు.

నిన్నరాత్రి షర్కపూరా పంతెనవద్ద(?) ఒక సైకిల్ వాలా చంపబడ్డాడు. మస్జిద్ దర్వాజా వెలుపల వున్న ఒక కుటీరం కాల్చివేయబడింది. కసేరా బాజార్‌లో కొంత కల్లోలం జరిగింది.

నేటి వుదయం పోలీసులు కృష్ణనగర్‌లో సోదాలు జరిపి కొందరిని అరెస్టుచేశారు.

### ఖరగ్‌పూర్‌లో పోలీసుకాల్పులు

మిడ్నపూర్, ఆగస్టు 1—

ఈ మధ్యాహ్నం ఖరగ్‌పూర్‌లో జరిగిన కొన్ని సంఘటనల ఫలితంగా పోలీసు కాల్పులు జరిగాయి. ఇద్దరికి గాయాలు తగిలాయి. జిల్లా మేజస్ట్రేటు వెంటనే 48 గంటల కర్ఫ్యూ విధించారు.

### బొంబాయిలో ప్రశాంత పరిస్థితి

బొంబాయి, ఆగస్టు 2—

శనివారం మధ్యాహ్నంవరకు బొంబాయిలో ఏదుర్ఘటనా జరుగలేదని బొంబాయిప్రచారక శాఖ డైరెక్టర్ రాత్రి ప్రకటించారు.

నిన్న రాత్రి ఒక సినిమాహాలువద్ద జరిగిన బాంబు ప్రేలుడు ఫలితంగా పోలీసు కమిషనర్ "అరబ్ కానీతారా"(?) అనే సినిమాను ఒక నెలవరకు నిషేధించారు. ఈ సినిమా మతకల్లోలానికి దోహదమిచ్చినట్లు భావింపబడుతున్నది.

## సైనికదళాల విభజన సంపూర్తి

### పదింట రెండు వైమానిక దళాలను పాకిస్తాన్‌కివ్వ నిర్ణయం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 2—

రాయల్ ఇండియన్ వైమానికదళంలో గల ముస్లిములు, నాన్‌ముస్లిముల విభజన ముగిసింది. పాకిస్తానుకు రెండు వైమానికదళాలు, మిగతా 8 దళాలు ఇండియన్ యూనియన్‌కు ఇవ్వబడినవని తెలుస్తున్నది.

అయితే ప్రస్తుతం అదనంగా భారత ప్రభుత్వం యాజమాన్య క్రిందనున్న యంత్రాలతో మరొక వైమానిక దళం నిర్మించబడి, పాకిస్తాన్ కివ్వబడగలదని, ఇందుకు అవసరమైన మనుష్యులు పాకిస్తానుకు లభ్యం కాగలరో లేదో ఇంకా తెలియలేదని, దీనితో సాయుధబలాల విభజన పూర్తి అయినట్టే నని కూడా తెలుస్తున్నది.

## జపాన్‌తో వ్యక్తిగత సంస్థల వాణిజ్యం

### పునః ప్రారంభించడానికి అనేకమంది అమెరికనుల దరఖాస్తులు

(మన ప్రత్యేక విలేఖరి)

వాషింగ్టన్, జూలై 31—

జపాన్‌తో పరిమితమైన వ్యక్తిగత వాణిజ్యం పునఃప్రారంభించడానికి నిశ్చయించబడిన ఆగస్టు 15 వ తేదీకి జపాన్ వెళ్ళడానికి అనుమతి కోరివచ్చినందని కొంచుగా 400 మంది అమెరికన్ వ్యాపారస్థుల వద్దనుంచి అమెరికా వాణిజ్యశాఖకు దరఖాస్తులు చేరినట్లు తెలుస్తున్నది.

అమెరికన్ వ్యాపారస్థుల దరఖాస్తులు ఇంకా వస్తున్నవని కూడా తెలుస్తున్నది.

## భారతీయ క్రైస్తవులకు శ్రీ రత్నస్వామి.గారి విజ్ఞప్తి

న్యూ ఢిల్లీ, ఆగస్టు 2—

భారత స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంలో భారతీయ క్రైస్తవులు పాల్గొనవలెనని ఆలోజనవారు కృతజ్ఞతాసూచకంగా చర్చీలలో ప్రత్యేక ప్రార్థనలు జరిపాలని విజ్ఞప్తి చేశారు.

ఇంద్రియపుష్టి తగ్గినదని వ్యసనపడనేల!
"పంచబాణ రసాయనము"
వెంటనే సేవింపుడు
20 రోజులకు 40 మాత్రలు. వెల రు. 10/- మాత్రమే.
వాడుకలోనున్న 100 విధములగు ఆయుర్వేద ఔషధములు దొరకును. కేటలాగు ఉచితం
ఆయుర్వేదాచార్య శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి.
ఆంధ్రరత్న ఆయుర్వేదనిలయం, బ్రాడీపేట, గుంటూరు

అఖిల ఆసియా మహాసభ సమీక్ష:

# ప్రాచ్యజాతికి గాంధీజీ సందేశం

## ఆసియా ఖండానికి భారతదేశ నాయకత్వం

### ఢిల్లీ మహాసభ జయప్రద పరిసమాప్తి మహనీయ దృశ్యాలు

శ్రీ భాస్కర్ల సూర్యనారాయణమూర్తి

ఇటీవల ఢిల్లీలో జరిగిన సంస్థాన ప్రతినిధుల సమావేశం సందర్భంలో సంస్థానాధిపతులకు, వారి మంత్రులకు సంస్థానాల శాఖాసభ్యుడు సర్దార్ పటేల్ విందుచేసినప్పటి దృశ్యం. ఈ చిత్రంలో వైస్రాయి సతీమణి, డాక్టర్ షారియర్, సర్దార్ పటేల్, వైస్రాయి వరుసగా వున్నారు.

గత మార్చినెలలో న్యూఢిల్లీలో జరిగిన అఖిల ఆసియా మహాసభను సమీక్షచేస్తూ, శ్రీ భాస్కర్ల సూర్యనారాయణమూర్తిగారు వ్రాసిన వ్యాసావళిలో ఇది చిట్టచివరిది. ఈ తుది వ్యాసంలో ప్రాచ్యజాతికి గాంధీజీ సందేశాన్నిగురించి, డాక్టర్ షారియర్ ఉద్బోధనుగురించి శ్రీ మూర్తిగారు ప్రస్తావించారు. మహాసభ జయప్రద సమాప్తికి సంబంధించిన మహనీయదృశ్యాలను వర్ణించారు. —ఎడిటర్, ఆంధ్రప్రభ.

అఖిల ఆసియామహాసభ తుదిసమావేశం ప్రారంభానికి మూడుగంటలముందే బ్రహ్మాండమైన ప్రజాసమూహం పాతకోటకు రావడం ప్రారంభమైంది. మహాత్ముడు, డాక్టర్ షారియర్ సభలో ఉపన్యసిస్తారనే వార్తే యింత హెచ్చుమంది రావడానికి కారణం. పోలు పైకప్పు తీసేశారు. కుర్చీలుకూడా తీసేసి బరకాలు పరచారు. ప్రతినిధులకు అతిథులకు మాత్రం కుర్చీలు ఉన్నాయి. మహాత్మునికొరకు ప్రత్యేకంగా దిండు వేశారు. ధ్వంసమైపోయిన భారతీయ వైభవాన్ని జాగరితకు ఆ పాలు పురుజిస్తోంది(?). ప్రతినిధివర్గ సభ్యులుకూడా చాలా ముందే రావడం ప్రారంభించారు. అంతా, అక్కడే పాతబడిపోయారు. వారు [illegible] పదకొండు రోజుల పండుగ తరువాత అలసి శరణువారి చుట్టాలు మసలినట్టు వుంది.

ప్రజలలో మొదటిరోజు ఉత్సాహం, సంతోషం లేదు. ఇండొనేసియా ప్రతినిధివర్గానికి ముందుగా డాక్టర్ షారియర్ భార్యా సమేతంగా నడుస్తూ ప్రేక్షకులకు వందనం చేశారు. ప్రజలు హర్షధ్వానాలు చేశారు. కాని అందరికీ అతడు షారియర్ అని తెలియదు. చివరివరకు అతడికోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. కొరియా, టిబెట్ ప్రతినిధివర్గాలుమాత్రం యీరోజున కూడా ప్రజల్లో వరకు ఆస్కారం యిచ్చారు. ఆసియాలో చాలా విచిత్రమైన రకాల మనుష్యులున్నారనుకొన్నారు ప్రజలు. సరోజినీదేవి కొద్దిగా ఆరోగ్యంగా ఉండకుండల్ల సభకు వచ్చింది. సరిగా 6 గంటలకు ఆమె అధ్యక్షస్థానంలో కూర్చున్నది. సూరపరంగు చీరతో సరోజినీనాయుడు వెంట చిందుగా ఉంది. అంతలో గాంధీజీ వస్తున్నారనే పుకారు విని ప్రజలంతా ఒక్కసారి లేచారు కాని, వచ్చారు పండిట్ నెహ్రూ వచ్చారు. ప్రజలు "జవహర్‌లాల్‌కీ జై" అని గోలచేశారు. ఈ సభకు కొద్దిగా సామాన్యప్రజలకు సంబంధించిన కళ కట్టింది. రెండురూపాయలు టిక్కెట్టు పెట్టడం సామాన్యప్రజల అందుబాటులో లేనిదే అయినా దాదాపు 30 వేలమంది వచ్చారు. ఒక ప్రక్క ప్రజల్ని పర్లడం బహుకష్టమైపోయింది. నెహ్రూలాంటివారు లేచి ప్రజలలోకి వెళ్ళి వారిని పట్టగా గౌరవ తగ్గింది. ఆచార్య కృపలాని మరి కొందరు ప్రతినిధులు కార్యక్రమం ప్రారంభమైన తరువాత వచ్చారు.

నేటి కార్యక్రమం మూడు దేశాల ప్రతినిధివర్గ సభ్యుల మహాసభకు తమ శుభసందేశాలియ్యడంతో ప్రారంభమైంది. ప్రథమంగా ఫిలిప్పీన్స్‌వర్గ నాయకుడు అలెగ్జాండ్రో డి శాస్ట్రో హర్షధ్వానాల మధ్య లేచి మాట్లాడుతూ, తమ దేశం ఈ మధ్యనే రక్తపాతరహితంగా విప్లవం సాధించిందన్నారు. బొటర్ మంగోలియా ప్రతినిధివర్గనాయకుడు మాట్లాడుతూ త్వరలో స్వాతంత్ర్యాన్ని పొందనున్న భారత దేశానికి విజయం కలగాలని ఆశీస్సు లందించారు. కొరియా ప్రతినిధి ఆసియా రాజ్యాల ఐక్యత సాధించాలని ఉద్ఘోషించారు. ఈయన ఇంగ్లీషు సాగదీయడం సరదాగాఉంది. కొరియావర్గంలోని స్త్రీప్రతినిధి వేదిక మీదకు వచ్చి ప్రపంచ మహిళకు చేసిన సేవకు ప్రతిఫలంగా సరోజినీదేవికి ఒక కొరియా ఆటబొమ్మ బహూకరించింది. ఆసియా ప్రజలకు నాయకత్వం వహించి సాధించిన విజయ చిహ్నంగా పండిట్ నెహ్రూకు మరొక ఆటబొమ్మ నిచ్చింది. ఆ బొమ్మలు చూచి ప్రజలు బ్రహ్మాండమైన హర్షధ్వానాలు చేశారు. ఈజిప్టు ప్రతినిధి మోమిన్ మాట్లాడుతూ ఆసియా రాజ్యాల ఐక్యతావాంఛ మరి ఏ యితర రాజ్యాలమీద కత్తి కట్టడానికి కాదన్నాడు. ప్రపంచ రాజ్యాలన్నీ పరస్పర సహకారంతో మానవజాతికి శాంతి అభ్యుదయ స్వాతంత్ర్యాలను సమకూర్చడానికి యిది నాందీ ప్రస్తావన అన్నాడు.

### గాంధీజీ ఆగమనం

ఇరాన్ ప్రతినిధి విన సొంపైన పర్షియన్‌భాషలో ప్రారంభించాడు. అంతలో, సరోజినీదేవి ఆసియా దేశాల పురుషోత్తముడు మహాత్మాగాంధి వస్తున్నాడని చెప్పింది. ఆ పర్షియన్ భాష గాంధీజీ కూడా వింటారు కాబట్టి, కాస్సేపు ఉపన్యాసం ఆపమన్నది. ప్రజలంతా లేచారు. బ్రహ్మాండమైన [illegible] గోల. ఎటునుంచి వస్తున్నారో అని యావన్మంది అన్ని ప్రక్కలకు చూస్తున్నారు. ఏవైపునుంచి వచ్చేదీ ఎవ్వరికీ తెలియలేదు. అంతా గొడవ తప్ప మరేమీలేదు. అంతలో మహాత్ముడు ప్రక్కగేటులో నుంచి వచ్చి [illegible] ప్రత్యక్షమయ్యారు. అక్కడి ప్రత్యేకంగా [illegible] వేశారు. గాంధీజీ సమస్కరించి [illegible] హర్షధ్వానాలు [illegible] గాంధీ [illegible] గౌరవంగా [illegible] చూశారు. ఆ గొడవ [illegible] అణిగేందుకు కొంత వ్యవధి పట్టింది. ఇరాన్ ప్రతినిధి [illegible] మాట్లాడు తున్నా, మహాత్ముని అమృతవాణిని వినాలని ఉత్సాహపడే ప్రజలకు [illegible] ఉపన్యాసం కొంచెం విసుగుపుట్టించింది.

ఈ ఉపన్యాసం [illegible] వచ్చిన [illegible] డాక్టర్ షారియర్ [illegible] అభ్యుదయాలు [illegible] హర్షధ్వానాలు [illegible]

వారెవరుల కెందుకో ఇండొనేసియా అన్నా, షారియర్ అన్నా ఒక విధమైన సన్నిహితత్వం ఏర్పడింది. ఎంతసేపు డాక్టర్ షారియర్‌ను గురించిన ఆలోచనే. అప్పుడే కాలేజీ వదలిన కుర్రాడులా ఉన్నాడు. కాని, ఆయన ఉపన్యాసాన్ని ప్రజలంతా చాలా భక్తి, శ్రద్ధలతో నిశ్శబ్దంగా విన్నారు. ఆయన ప్రారంభంలో తనపట్ల, తన దేశంపట్ల భారతదేశం ప్రదర్శించిన ప్రేమాభిమానాలకు కృతజ్ఞత తెలిపారు. ఆసియా సర్వతో ముఖాభివృద్ధిని పొంది, పరిపూర్ణవికాసం చెంది, సర్వోత్తమపద్ధతులపై ప్రపంచశాంతిని,అభివృద్ధిని సాధించే ప్రయత్నమే యీ ఆసియా మహాసభ అన్నారు. ప్రపంచంలోని విభిన్న జాతుల మధ్య స్నేహాన్ని, సుహృద్భావాన్ని పెంపొందించడమే మనలక్ష్యం అంటూ, ప్రాచ్య జాతుల మధ్య ప్రబలిన సత్యబంధం న్యాయబంధం, ప్రేమబంధం అయిన ఆ అసామాన్య బంధాన్ని బలీయంచేసి, ఏక ప్రాచ్యజాతిని. ఏక ప్రపంచాన్ని అవతరింపచేయడానికి కృషి చేయడం మనవిధి అని పునర్ఘోషించారు.

### షారియర్ ప్రసంగం

షారియర్ అధ్యక్ష పీఠానికి కొంచెం దిగువ వున్న కుర్చీలో కూర్చున్నారు. రెండు ప్రక్కలా నెహ్రూ, షారియర్‌లు కూర్చుంటే సరోజినీదేవి యింకా అందంగా ఉంది. షారియర్ ఉపన్యాసం పూర్తికాగానే ఆమె లేచి మనదేశానికి పితృసమానులైన మహాత్ముడ్ని యీ సభకు తన ఆశీస్సు లందియ్యమని కోరుతున్నానంది. ప్రజల ఆనందానికి మేరలేదు. మహాత్ముడు ఇంగ్లీషులో ఉపన్యాసం ప్రారంభించారు. ఆయన ఇంగ్లీషు ఉపన్యాసం వినడం యిదే మొదటిసారి. కాని, దురదృష్టవశాత్తు ఉపన్యాసంలో హెచ్చుభాగం ఒక ముక్కకూడా వినిపించలేదు. అయినప్పటికి మహాత్మునిపైగల భక్తిమూలంగా అంతా వినడానికి ప్రయత్నించారు. ఇంగ్లీషులో మాట్లాడ్డం గురించి చెబుతూ తనమాతృభాషఅయిన గుజరాతీలో మాట్లాడితే ఎంతో ఈ మహాసభలో హిందూస్థానీలో మాట్లాడినా అంతే కాబట్టి, ఇంగ్లీషు మాట్లాడ్డం తప్పు లేదన్నాడు. మైకు సరిగా తన ఉపన్యాసాన్ని అందరివద్దకు తీసుకువెళ్ళలేకపోతే అది తన తప్పు కాదనే సరికి ప్రజలంతా విరగబడి నవ్వారు. ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ, న్యూఢిల్లీలో మీరు చూచే మనుష్యులు నిస్తేజులు, నిర్వీర్యులైన ప్రాణావశిష్టులు అంటూ నిజమైన భారతదేశం 7 లక్షల గ్రామాలలోనున్న 38 కోట్ల భారతీయులే అని చెప్పేసరికి పట్టణవాసులలో నాగరికతలో బ్రతుకుతున్నామనుకునే ప్రేక్షకులు కుంచుకుపోయారు. ప్రాచ్యజాతుల ప్రాచీనత్వాన్ని, సత్యతా సంస్కృతుల ప్రతిష్ఠను ఉగ్గడిస్తూ ప్రపంచ ప్రవక్తలందరూ ప్రాచ్యఖండానికి చెందినవారేననీ, వారందరూ యిచ్చిన ప్రేమసందేశం తన ప్రతి రక్తబిందువులో అంతర్లీనమైనందున ఏకప్రపంచ అవతరణతప్ప అన్యవిషయాన్ని అర్థించలేనంటూ ప్రవక్తల ప్రేమసందేశాన్నందించారు. అంత ఉత్కృష్ట ఆశయాలతో బయలుదేరిన క్రైస్తవ మతం పాశ్చాత్యప్రపంచానికి వెళ్ళేసరికి వికృత రూపం దాల్చిందని చెప్పడానికి గాంధీజీ చాలా బాధపడ్డారు. ప్రపంచానికి ప్రాచ్యజాతులు ఇవ్వగల సందేశాన్నిగురించి చెబుతూ ప్రేమతో, సత్యంతో పాశ్చాత్యప్రపంచాన్ని ఆసియా జయించవలసి ఉందనే నిశ్చల విశ్వాసంతో ప్రతినిధులంతా తమ దేశాలకు వెళ్ళాలన్నాడు. మన ప్రవక్తల ప్రేమసందేశాన్ని, సత్యసందేశాన్ని అర్థం చేసుకొని దానిని స్వీకరించడానికి అర్హత సంపాదించుకుంటే జ్ఞాన జ్యోతికోసం ప్రాకులాడే పాశ్చాత్యప్రపంచాన్ని ప్రేమతో జయించి జ్ఞాన భిక్ష నుపెట్టినవాళ్ళ మవుతామన్న గాంధీజీ సందేశాన్ని శిరసావహించినట్లు ప్రతినిధులు, ప్రేక్షకులు హర్షధ్వానాలు చేశారు. ప్రేమ సత్యాలను గుడువుంగా(?) స్వీకరించి ఆటంబాంబు విపత్తులోనున్న ప్రపంచాన్ని రక్షించవలసిన బాధ్యత ప్రాచ్యజాతిదేనని ఉద్బోధించారు మహాత్ముడు. ప్రవక్తల సందేశాల సారాన్ని జీర్ణించుకున్న మహాత్ముడు ఆసియా ఖండంలో జన్మించిన ప్రవక్తే అనుకొని ముగ్ధులయ్యారు ఆ అమృతవాణిని వింటూ. సత్యమే భగవంతుడని [illegible] గాంధీజీ. ప్రేమ సత్య[illegible] ఆసియాజాతుల [illegible] అమరసందేశం. [illegible] ఆసియాలోనే జన్మించిన ఆసియావాసుల [illegible]

### బహూకరణ

తరువాత చైనా ప్రతినిధివర్గ నాయకుడు మాట్లాడుతూ రాబోయే అఖిల ఆసియామహాసభ సమావేశం 1949 లో చైనాలో జరపాలని చైనాదేశం ఆశిస్తున్నదన్నాడు.

మహాసభకు జయప్రదంగా [illegible] ... [illegible] రాగానే మహాత్ముడు వెళ్ళాడు. ఆయన వెళ్ళటంతో ప్రజలంతా లేచిపోయాంచే సరోజినీదేవి వాళ్ళకు ఆశపెట్టడానికి యింకా నెహ్రూ, తాను మాట్లాడతామని చెప్పింది.

ప్రపంచ వ్యవహారాల భారతీయ సంఘ కార్యదర్శి డాక్టర్ అప్పాదొరై ఈ మహాసభను జయప్రదంగా నడిపిన యావన్మందికి అభినందనాలిచ్చారు. పండిట్ నెహ్రూ మాట్లాడతాడనగానే బ్రహ్మాండమైన హర్షధ్వానాలు. హిందూస్థానీలో పండిట్ నెహ్రూ ఉపన్యసించారు. తిరుగుముఖం పట్టినవాళ్ళంతా మళ్ళావచ్చికూర్చుని బహుశ్రద్ధగా విన్నారు. సర్వసభ్యసమావేశంలో పదిరోజుల చర్చలఫలితంగా శాశ్వతంగా ఆసియావ్యవహారాల సంఘాన్ని స్థాపించడానికి చేయబడ్డనిర్ణయాన్ని తెలియజేస్తూ ఆ తాత్కాలిక సంఘానికి తన్ను అధ్యక్షుడుగా ఎన్నుకున్నారన్నారు. హర్షధ్వనులు చెలరేగాయి. ప్రపంచరాజ్యాల సమావేశాలలో యీ మహాసభను పోలుస్తూ యిది పటాటోప ప్రదర్శనం కాకుండా ఆసియాఖండానికేగాక, సర్వప్రపంచానికి అభ్యుదయమార్గం చూపించగల సందేశాన్నిచ్చే ఉత్తమసమావేశం అయిందన్న విశ్వాసాన్ని వెల్లడించారు. లోపభూయిష్ఠమైన పాశ్చాత్యనాగరికత తమ ఆవరించిన అంధకారాన్ని పటాపంచలు చేయడానికి ప్రాచ్యవిజ్ఞానజ్యోతిని వెలిగించేబాధ్యత ఆసియావాసులదే నని, ముందు ప్రాచ్యవిజ్ఞానాన్ని ఆసియావాసులు చక్కగా అర్థంచేసుకుని అవగాహనచేసుకుంటే కాని, అవిజ్ఞానంలోగల మహత్తర శక్తిని ప్రపంచానికి అందియ్యలేమని పండిట్‌జీ అన్నారు. ఆసియా స్తబ్దమైనదికాదని, వివిధ దేశాల సామ్రాజ్యశక్తుల కదనరంగంగా ఉండడానికి యిక ఎంతమాత్రం సహించబోదని, వ్యాపారం ద్వారా ఆసియా నిక దోచుకోవడం సాధ్యంకాదని, ఆత్మగౌరవవిరాజితులైన మానవసంఘమే ఆసియా అని గుర్తుచేస్తూ, మనమహోజ్వల భవితవ్యంలో చారిత్ర్యాత్మక సంఘటనగా నిలువగల యీ మహాసభకు ప్రపంచ భవితవ్య నిర్ణయబాధ్యత సిద్ధించిందని హెచ్చరించారు. ఇట్టి బాధ్యతానిర్వహణకు ప్రాతిపదికగా సంకుచిత జాతీయతత్వాన్ని విడిచి ఆసియాదేశాలన్నీ అంతర్జాతీయతత్వాన్ని అవలంబించాలన్నారు. ప్రాచ్యఖండంనుంచి దారిద్ర్యాన్ని పారద్రోలడమే అఖిల ఆసియామహాసభ ముఖ్యలక్ష్యాలలో ఒకటని చెబుతూ, దారిద్ర్యం అన్ని దేశాలకు సమానంగా వర్తించేసమస్య కాబట్టి మనం ఎక్కడికివెళ్ళినా ముందు యీ దారిద్ర్య సమస్యను పరిష్కరించి ప్రజల జీవనప్రమాణాన్ని హెచ్చించడానికి కృషిచేయాలని ఆసియా జాతులను హెచ్చరించారు. ఆసియా మహాసభలోని సభ్యదేశాలన్నింటిలోను ఆసియాకు సంబంధించిన విషయాలు బోధించే కళాపీఠాలు స్థాపించబడాలని ఉద్బోధిస్తూ, ఢిల్లీలో వెంటనే విశ్వవిద్యాలయంలా ఉండే కళాపీఠ నిర్మాణానికి పూనుకోవాలన్నాడు. భారతదేశంలోని ప్రస్తుత పరిస్థితుల్ని పరిశీలిస్తూ, సహజ ప్రసవవేదన లేకుండా సంపూర్ణ స్వాతంత్ర్యం ఉదయించదు కాబట్టి, భవితవ్యంలో విశ్వాసం వుంచి ఆసియారాజ్యాలు పురోగమించాలని హర్షధ్వానాల మధ్య పండిట్‌జీ తన గంభీరోపన్యాసాన్ని ముగించారు. తన ఉపన్యాసంలో చివరిభాగం ఇంగ్లీషులోనే చెప్పారు.

### సరోజినీదేవి మహోపన్యాసం

ఇక సరోజినీదేవి మహాసభ కార్యక్రమాన్ని ముగిస్తూ లోకాద్భుతమైన ఉపన్యాసంచేసింది. ఈ పదిరోజులలో విన్న ఉపన్యాసాలలో సరోజినీదేవి ఉపన్యాసాలకే ప్రథమ తాంబూలమని యావన్మంది ఐక్యకంఠంతో అంగీకరించారు. అమరప్రాచ్యానికి చెందిన మనం సృష్టి ప్రారంభంనుంచి వున్న మనం, అనంతకాలంవరకు నిలిచే మనం ప్రపంచానికి సందేశాన్ని ఇయ్యవలసివున్నదంటూ సరోజినీదేవి తన ఉపన్యాసం ప్రారంభించింది. ఈ పదిరోజులనుంచి విన్న ప్రతినిధుల ఉపన్యాసాలలోను, పరస్పరం అర్థంచేసుకోవాలని, అన్యోన్యమైత్రి అభివృద్ధి కావాలని, సహకారంకోసం పాటుపడాలని, సమైక్య ఆసియా సంస్థాపన జరగాలనే ఒక ప్రబలమైన వాంఛ ప్రతిధ్వనించిందని నేడు మనం ఒక నూతన సౌభ్రాతృత్వ ప్రపంచం సృష్టించామని, ఆమె అన్నది.

సరోజినీదేవి కవిత్వాన్ని సంగీతంతోను, ఉద్రేకంతోను వినిపించింది, అవి కొన్ని [illegible] వాక్యాలు. ప్రజలు [illegible]

"ప్రేమతో [illegible], ప్రేమతో [illegible], ప్రేమతోనే స్వాతంత్ర్యాన్ని సంపాదించు"మనే భారతదేశ సందేశాన్ని అందిచ్చిన మహాత్ముని "ప్రేమసందేశాన్ని మీమీ దేశాలకు తీసుకుపొం"డని ఆజ్ఞాపించింది. "అంధకారపు టంచులకు వచ్చామని గుర్తించరాదా. అంధకారమే అంతరించిందనే విశ్వాసంతో, ధైర్యంతో లేవండి. ఆ నిస్పృహలోనుంచి లేవండి. లేచి [illegible] ఐక్యతతో పురోగమించు"మని శాసించింది దానిని ఉపన్యాసం [illegible] "నైటింగేల్ ఆఫ్ ఇండియా" అనే [illegible] యీ వేళ యిలా ఉపన్యసించేటందుకు వచ్చిందనుకు యావన్మంది యిప్పుడైనా సమస్కరించారు. శ్రమకు ఫలితం దక్కిందని భారతీయులు కూడా సంతృప్తితో నిండుహృదయాలతో యింటి ముఖం పట్టారు. ఉపన్యాసానంతరం కొన్ని నిమిషాలు హర్షధ్వానాలు ఆగనేలేదు. ప్రతినిధులు, ప్రేక్షకుల చెవులలో ఆసియావాణి ప్రతిధ్వనిస్తూనే వుంది. ఈ అమృతవాణి రెండేళ్ళ తరువాత చైనాలో కూడా గింగురుమంటుంది. విజ్ఞాన సముపార్జనకు చైనావరకైనా వెళ్ళమన్న మహమ్మదు ప్రవక్త ప్రవచనం సరోజినీదేవి వాణిలో ఆసియా మహాసభచరిత్రలో స్థిరమైపోయింది. పదిరోజుల పండుగ యీ వేళటితో సమాప్తమయింది.

కాని, మనం పూర్తిచేయడానికి ముందు ఒకటి రెండు విషయాలుచూచి మరీ ముగిద్దాం.

ఆసియా రాజ్యాలమధ్యవున్న ప్రయాణపు యిబ్బందులకు టిబెట్ ప్రతినిధివర్గ ప్రయాణం ప్రబలనిదర్శనం. వారు హిమాలయాల అవలి ప్రక్కనుంచి 21 రోజులు ప్రయాణంచేసి, ఢిల్లీ చేరగలిగారు. వారు అన్నిరకాల వాహనాలు ఉపయోగించారు. లాసాలో ఫిబ్రవరి 26 వ తేదీన బయలుదేరారు గుర్రాలమీద, తరువాత కారుమీద 15 రోజుల ప్రయాణం. అక్కడనుంచి రైలుమీద కలకత్తా చేరారు. కలకత్తా నుంచి ఢిల్లీకి విమానప్రయాణం. ఇంతముందే బయలుదేరకపోతే వీరుకూడా సమావేశం తరువాత చేరివుండేవారు. వీరు మార్చి 18 నాటికే ఢిల్లీవచ్చారు, ఇందువల్ల మనకు స్పష్టం అయ్యేది ఆసియాదేశాలు అన్ని విధాలా వెనుకబడి ఉన్నాయనే. ఇండొనేసియా ప్రతినిధివర్గాన్ని తేవడానికి ప్రత్యేక విమానం వెళ్లింది. ఇండొనేసియా ప్రతినిధి డాక్టర్ షారియర్‌ను సభకు తేవడానికి ఒక ప్రత్యేక విమానం. అది కూడా రెండుగంటలు ఆలస్యమై ఎప్పుడో అర్థరాత్రి దిగింది. 12 ఏళ్లనుంచీ కంటిలో ఒత్తులు వేసుకుని కాచుకుకూర్చున్న ప్రియురాలిని ఒక్కకరస్పర్శతో పలుకరించారు షారియర్. ఇండొనేసియా, భారతదేశ ప్రతినిధులు కౌగలించుకుని అభివందనాలు చెప్పుకుంటే ప్రేక్షకుల కళ్లు ఆనందంతో చెమ్మగిల్లాయి. అది ఆసియా ఐక్యతకు కౌలిచిహ్నమనిపించింది. ఆసియా రాజ్యాలు ప్రథమంగా సాధించవలసిన విజయం రహదారుల విషయంలో, దీనిని ప్రతినిధుల ప్రయాణపు ఇబ్బందులు స్పష్టం చేశాయి.

### నాగపల్లి నిష్ఠూరం

ఏప్రిల్ రెండవ తేదీ ఆసియా రాజ్యాల చరిత్రలో అత్యంత ప్రాముఖ్యమైనరోజు. ఆసియా దేశాలన్నీ దగ్గరకు వచ్చాయి. మనసిచ్చి మాట్లాడుకున్నాయి. వాటి ఫలితాలుగా ఒక శాశ్వత సంఘాన్ని స్థాపించుకున్నాయి. అన్నిటికంటే ముఖ్యంగా ఒకరినొకరు తెలుసుకొనడానికి అర్థం చేసుకొనడానికి, మిత్రత్వాలు పెంచుకోవడానికి మంచి సమయం దొరికింది. అది అట్టి అఖిల ఆసియా మహాసభ తుదిరోజు. ఇంత గొప్పగా జరిగిన మహాసభకు ప్రయాణ సౌకర్యాలు లేని అనేక ఆసియా రాజ్యాలనుంచి వేలకొలదిమైళ్లు ప్రయాణంచేసి వచ్చారు ప్రతినిధులు. ప్రారంభదినానికి రాలేక పోయినా, మధ్యలోను అధమం చివరిరోజుకైనా రాగలిగారు కొందరు. కాని మన ప్రయాణ సౌకర్యాల యిబ్బందికి ప్రత్యక్షనిదర్శనం ఏప్రిల్ నాలుగవతేదీకి చేరిన మరొక సోవియట్ ఆసియా రాజ్యప్రతినిధివర్గం. వీరిలో మెండాఫ్, ట్లియాసాఫ్ మరొక స్త్రీ ప్రతినిధి వున్నారు. వీరు అధమం ఆఖరి రోజుకైనా రావాలనే సంకల్పంతో బయలుదేరారట. వీరు వచ్చేసరికి మహాసభ ప్రతినిధులు చాలావరకు తిరుగు ముఖంకూడా పట్టారు. కాని, అంతమాత్రాన వారు నిరుత్సాహ పడలేదు. అదే వారి పట్టుదలలో ఉన్న తీవ్రత. ఉన్నవారిని కలుసుకున్నారు. పండిట్ నెహ్రూకు తమ శుభ సందేశాలందిచ్చారు. మహాసభ సందర్భంలో తయారైన విషయాలన్నిటినిగూర్చిన కాగితాలు పట్టుకుని తిరిగి వెళ్లారు వారు ఆసియా మహాసభకు మరొక సోవియట్ ఆసియా సహకారాన్ని అందించి వెళ్లారు. మహాసభకు వచ్చిన ప్రతినిధులందరు చాలా శ్రమకులోనై వచ్చినవారే వీరిలో కొందరు నెలరోజులు ప్రయాణం చేసినవారుకూడా వున్నారు.

మహాసభ మహదానందంగా పూర్తి అయింది. కాని, ఈ మహాసభ సందర్భంలో నాగపల్లి నిష్ఠూరం లేకపోలేదు తెల్లవారితే మహాసభ తుదిరోజు. మహాత్ముడు, డాక్టర్ షారియర్ సభకు వస్తారని తేలింది. ఆ ఉపన్యాసాలతో పాటు కొద్దిమంది ప్రతినిధివర్గనాయకులు మాట్లాడతారని వదంతి. దానితో ఈజిప్టువర్గనాయకుడు ముస్తఫా మోమిన్ అధ్యక్షురాలికి ఒక లేఖ పంపాడు. దానిలో హీబ్రూ విశ్వవిద్యాలయం నుంచి వచ్చిన పాలస్తీనా ప్రతినిధులను మహాసభలో మాట్లాడనిస్తే, తాను యిక మాట్లాడనన్నాడు. అంతే కాదు. అసలు పాలస్తీనా దేశీయులు కాని, ఆసియావాసులుకాని కానటువంటి యూరోపియన్ యూదులను పాలస్తీనా ప్రతినిధులుగా యీ మహాసభ అంగీకరించినందుకే తన అసమ్మతిని తెలిపాడు. పాలస్తీనా యూదుల్ని యీ సభకు పిలవడం చాలా దురదృష్టమంటూ, యిదే జరక్కపోతే ఎనిమిది అరబ్బురాజ్యాలు ప్రతినిధులను పంపివుండేవన్నాడు. అంతతో ఆగలేదు. అసలు వేయవలసిన స్వాగతంవేసే వదిలాడు. వర్గ సమావేశాల్లోను, సర్వసభ్య సమావేశాల్లోను యూదుల ప్రచారానికి ఆస్కారమిచ్చారని, వారు తమ హక్కుల గురించి ఉపన్యసించడానికి వ్రాయడానికి అన్ని సదుపాయాలు యిచ్చి వారితో సహా [illegible] కాకుండా, అరబ్బు [illegible] అయిందన్నాడు.

ఇటువంటి బాహే మరొకటి వియట్‌నాం ప్రతినిధివర్గం వారు కూడా పంపించారు. వీరి నిష్ఠూరం కొచ్చిన్ చైనాను మహాసభకు ఆహ్వానించారని. కొచ్చిన్ చైనా ప్రతినిధివర్గం ఫ్రెంచివారిచేత పంపబడినదని, వారికి స్వతంత్ర వియట్‌నాంతో సమానగౌరవం యివ్వడం తమను అగౌరవపరచినట్టే అని వీరి వాదం. ఒకవేళ కొచ్చిన్ చైనా ప్రతినిధిని మహాసభలో మాట్లాడనిస్తే తాముమాట్లాడమని కూడా తెలియజేశారు. ఇటువంటి పేచీలు యింకా ఒకటి రెండు దేశాల విషయంలో వచ్చాయి. టిబెట్‌ను పిలవడం ఒక దేశానికి యిష్టం లేకపోతే,బూటాన్‌నుపిలవడం మరొకరికి యిష్టంలేదు. కాని, సర్వసమాన సౌభ్రాతృత్వమే మన పరమలక్ష్యమనుకుని బయలుదేరిన తరువాత ఒకదేశం చిన్నది కాబట్టి దానిని ఆహ్వానించకూడదనడం అన్యాయం. అయితే వియట్‌నాం వారు అగౌరవం అని భావించడం కూడా అంతంత మాత్రమే. సామ్రాజ్యతత్వం నాశనం కాబోయే రోజులు దగ్గర పడ్డాయి. ఇంతలో తొందరపడి మనతోటివారితో కయ్యానికి దిగలేం. ఈ వేళ అక్కడ ఫ్రెంచి ప్రాబల్యం లేదనలేం. కాని, రేపు అదికూడా వియట్‌నాంతో కలియవచ్చు. అందుమూలంగా యీ పేచీలను మహాసభవారు పట్టించుకోవడం కష్టం. అయినా, చివరకు అంతా శుభాంతం కావడం ముదావహం. సరోజినీదేవి చాలా చాకచక్యంతో పేచీలురాకుండా నిర్వహించింది. కాని, యీ సందర్భంలో అరబ్బులీగు ప్రతినిధి నిష్ఠూరం త్రోసివేయడానికి వీలులేదు. అరబ్బుదేశాలకు యూదులకు మధ్యవున్న పేచీలు అందరికీ విదితమే. భారతదేశం అనేకసార్లు అరబ్బుల ఆశయాలను సమర్థించింది. కాని, యీ మహాసభలో రాజకీయాలను దూరంగా వుంచుదామనే ఆదుర్దాలో అరబ్బు యూదు ప్రతినిధుల మధ్య మనం ఎవరినో ఒకరిని నిర్ణయించుకోవాలని నిర్వాహకులు ఊహించలేక పోయారు. దానికి తోడు మహాసభ రెండవనాడే యీ తుపాను రేగింది. అప్పుడైనా కార్యకర్తలు ఒక నిర్ణయానికి రావలసి వుండేది. కాని, ఏదో ఒకసారి ఆహ్వానించారు. తరువాత వారిని ప్రతినిధులుగాఅంగీకరించ మనడం మర్యాదకాదని ఈజిప్టువారి కోరిక ననుసరించి పాలస్తీనా నాయకుణ్ణి తుదిసమావేశంలో మాట్లాడనీయలేదు. మొదటినుంచీ బయటివారికి తెలిసినంత వరకు భారతదేశం, మహాసభ కార్యకర్తలు, అరబ్బు రాజ్యాలను సంతోషపెట్టడానికే ప్రయత్నించారు. అయినా నిష్ఠూరం తప్పలేదు. ఆఖరిమాత్రాన మహాసభ ఆశయాలకు కాని, విజయానికి కాని, ఎట్టినష్టం రాలేదు. చివరకు అన్నిదేశాలవారు సంతోషంగా వెళ్లారు.

తుదకు ఎలాగైతేనేమి చరిత్రాత్మక ఆసియా మహాసభ పరిసమాప్తమైనది. మహాసభలో ఆసియా దేశాల ఉత్తమ ఉపన్యాసకుల బంగారు పలుకులు విన్నాము, అయితే, యీ సంచలనాని కంతటికి పరమావధి ఏమిటి? దీనివలన మనమేమిసాధించాం ఏంసాధించబోతున్నాం, "అనే ప్రశ్నలు ప్రతివ్యక్తిని ఎదుర్కొంటున్నాయి. ఆసియా దేశాల ఆత్మగౌరవాన్ని పునరుద్ధరించి సమైక్యతను సాధించడమే యీ మహాసభ పరమలక్ష్యమయితే అది సర్వవిధాలా నెరవేరిందనే చెప్పాలి. మహాసభలో పాల్గొన్న ప్రతినిధులు పరస్పరం సుహృద్భావం స్నేహ సంబంధాలు పెంపొందించుకున్నారు శతాబ్దాల తరబడి దూరమైపోయిన ఆత్మబంధువులు తిరిగి కలుసుకున్నారు. ఇక ప్రపంచంలో ఏ శక్తీ, తమను దూరం చేయలేదనే ఒక నిశ్చిత నిర్ణయానికి వచ్చారు.

### ఫలితాలు

అయితే, యిది కాక మహాసభ యింకేం సాధించినదని అడగవచ్చు. ఇంతకాలం దాస్యంలో క్షీణించి, ప్రపంచంతో సంబంధాలు లేకుండా వేరైపోయిన ఆసియా దేశాలన్నీ గాఢ నిద్రలోనుంచి మేల్కొంచి పరాయి ప్రభుత్వాల దోపిడిని, అధికారాన్ని, జాత్యహంకారాన్ని ఒక్క నిమిషంకూడా సహించమని ఎలుగెత్తి చెప్పాయి ఆసియా దేశాల చరిత్రలో ప్రప్రథమంగా జరిగిన యీ మహాసభలో పరస్పరం తెలుసుకోవడం తప్ప సాధించేది లేదనిపించింది.

అయితే ఈ మహాసభ ప్రారంభంనుంచి ప్రతినిధులంతా [illegible] వెంటనే ఆసియా సంయుక్త రాజ్యాల కేంద్రసంస్థ నొకదానిని స్థాపించాలని ఉద్దేశం. అన్నారు కాని, యింతవరకు యుద్ధపు నష్టాల నుంచి కోలుకోలేదు, స్వాతంత్ర్యమే కాని అనేక ఆసియా రాజ్యాలు అలాగే వుండగా, రాజకీయ వివాదాలు వారించే సంయుక్త రాజ్యాల మహాసంస్థ [illegible] సమయం కాదు [illegible] విజయం శాశ్వతంగా ఆసియా [illegible] మధ్య [illegible] సమస్యలు [illegible] అర్థం చేసుకోవడానికి అనువుగా వుండేటట్టు ఒక ఆసియా వ్యవహారాల సంఘం స్థాపించబడింది.

ఇకముందు ఈ సంఘం చేయవలసింది. చేయగలిగింది చాలావుంది. ప్రాచ్యజాతి సమస్యలను గూర్చిన పూర్తి వివరాలు, భోగట్టాలు సేకరించబడాలి ఆయాదేశాలలోవున్న ఉపసంఘాలు ప్రథమంగా ప్రపంచంలో నగమున్న ఆసియాదేశాలను గురించి తెలిసేటట్టు చేయాలి. వివిధఆసియాదేశాలలో వైజ్ఞానిక ఆర్థికసహకారానికి బ్రహ్మాండమైనంత ఆస్కారంవున్నది. వివిధదేశాలమధ్య యిట్టి సహకారం వృద్ధిచేయడానికి యీ సంఘం వారు నడుంకట్టాలి. అంతే కాకుండా అనేకసభలు సమావేశాలు ఏర్పరచడం మూలంగాకూడా యీ ఆశయాన్ని సాధించవచ్చు. ఆసియా రాజ్యాల మధ్య సాంస్కృతిక, వైజ్ఞానిక సంబంధాలు, సుహృద్భావం పెంపొందింపజేయడానికి ఆయా దేశాలలో సంఘాలు ఏర్పరచాలి. ఒకదేశంనుంచి మరొకదేశానికి అట్టి ప్రతినిధివర్గాలను పంపడానికి హెచ్చుగా ప్రయత్నించాలి. అయితే, వీరి కార్యక్రమం వీటితోనే ఆగిపోతే అది ఆసియా జాతులకన్నింటికి ఉపయోగించే సంస్థ కాలేదు. నేడు కాకపోతే రేపైనా యిది రాజకీయాల పట్టంయకు తీరవలసిందే. ప్రపంచశాంతికోసం సౌభ్రాతృత్వంకోసం అయినా, స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అవలంబించడానికి నిర్ణయించుకున్న ఆసియాదేశాలన్నీ సంయుక్తంగా ప్రపంచశాంతికియాల్లో స్వతంత్రరాజ్యాంగవిధానాన్ని అవలంబించవలసివుంది. కాని, దీనికి ప్రస్తుతం కొన్ని యిబ్బంది లున్నాయన్నారు పెద్దలు. ఇప్పుడిప్పుడే స్వతంత్రమవుతున్న ఆసియాదేశాలలో జాతీయతా హెచ్చుగావుంది. కాబట్టి, వారికి ప్రపంచశాంతికియాల్లో ప్రవేశించడానికి, విశాలత్వం అలవరచుకోవడానికి వ్యవధి యివ్వాలంటారు. కాలంలో యీ సంఘం సంయుక్తరాజ్యాల సమితి సభ ఆసియావిభాగం అయితే, ఆశ్చర్యపడనక్కరలేదనే పెద్దల ఆశాపూరితవాక్కులే యింకా సంఘం గురించి ఆలోచించడానికి దోహదం చేస్తున్నాయి. ఆసియా మేల్కొంచింది. ముందు యింకా ముందుకు పురోగమిస్తోంది. ప్రేమ[illegible]కంలో, విజ్ఞానజ్యోతిలో, ప్రపంచంలో ఆసియా యథాస్థానం సంపాదిస్తే కాని మార్గం లేనేలేదు.

## బ్రిటిష్ డాలర్ నిల్వల తరుగుదల

### కొంతవరకు స్టర్లింగ్ మారకం ఫలితమే

#### కామన్సులో కోశశాఖా కార్యదర్శి వివరణ

లండన్, ఆగస్టు 1— నిన్న రాత్రి బ్రిటిష్ కామన్సుసభలో జరిగిన చర్చలో "బంగారం నిల్వలను ఖర్చుపెట్టబోమని ప్రభుత్వం స్పష్టంగా హామీ యివ్వగలదా" అని అడిగినప్రశ్నకు సమాధానమిస్తూ బ్రిటిష్ కోశశాఖ కార్యదర్శి మిస్టర్ గ్లెనవిల్ హాల్ ఇలా అన్నారు:

"బ్రిటన్ డాలర్ నిల్వలు అతివేగంగా ఖర్చయిపోతున్నవంటే దానికి స్టర్లింగ్ మారకపు యేర్పాట్లు కూడా కొంతవరకు కారణమని చెప్పవచ్చు. బ్రిటిష్ ప్రభుత్వం తన బంగారం నిల్వలను కూడా ఖర్చుచెయ్యడం ప్రారంభించబడదని విషయం ఇంకా ఆలోచించబడవలసివున్నది. ఇంకోశాంగమంత్రి నిశ్చయించవలసిన అంశం. అటువంటి అగత్యం యేర్పడినప్పుడు అవలంబించవలసిన విధానాన్ని నిశ్చయించుకొనే హక్కు ఆతనికి వున్నది. అయితే, మునుముందు యేర్పడగల పరిస్థితులలో ప్రభుత్వం ఏమి చెయ్యాలనేది నిశ్చయించుకుంటుందో నేను ముందుగానే ఊహించి చెప్పజాలను. ఒకటిమాత్రం ప్రస్తుతం పరిస్థితి మాత్రం క్లిష్టంగానే వున్నది.

"ఇంతమాత్రంచేత నిస్పృహ చెందవలసిన అగత్యంలేదు. లండన్ త్వరలోనే ప్రపంచంలో ప్రముఖ ఆర్థిక వ్యాపార కేంద్రాలలో తన ప్రథమస్థానాన్ని పొందుతుందని ప్రభుత్వం ఆశిస్తున్నది.

"స్టర్లింగ్ విడుదల చెయ్యబడిన దేశాలు తమకు కావలసిన సరకును బ్రిటన్‌నుంచే క్రయానికి తీసుకోగలవని ఆశిస్తున్నాము కాని, ఆ దేశాలు తమ సరకును విడుదలచెయ్యబడిన స్టర్లింగ్‌ను వినియోగించి అమెరికాలో కొనుక్కోవచ్చును కూడా. అట్టి సమయాలలో బ్రిటన్ డాలర్‌నిల్వలు ఖర్చు అవుతాయి"

## చర్చిలకు ప్రభుత్వం విరాళాలు

కలకత్తా, జులై 31

భారతదేశంలో చర్చిల (క్రైస్తవదేవాలయాలు) సంరక్షణకై ఇంతవరకు ప్రభుత్వమిస్తున్న విరాళాలు, 1948 మార్చినుంచి రద్దు చేయబడగలవని తెలుస్తున్నది.

ప్రస్తుతం చర్చీలలో ప్రభుత్వం జీతభత్యాలపై పనిచేస్తున్నవారు 100 మంది చాప్లెన్లు (పాదరులు) వున్నారు. వారిలో 75 మంది ఆగస్టు వ తేదీనే తొలగించబడగలరని, మిగతవారు సంవత్సరాంతానికి తొలగించబడగలరని తెలుస్తున్నది. (యు. పి.)

"ఆంధ్రప్రభ"

1947 జులై 1 వ తేదీ లగాయతు ప్రకటన రేట్లు

డిస్‌ప్లే ప్రకటనలు

లోపలి పుటలలో సింగిల్ కాలం అంగుళానికి ఒక దఫాకు రు. 6-8-0 చొప్పున, 101 అంగుళాలకు, ఆ పైన కాంట్రాక్టుకు సింగిల్ కాలం అంగుళానికి రు. 5 చొప్పున.

మొదటి పేజీ 50% అదనం
గరిష్ఠపు స్పేస్ 10"×2 కాలములు
కనీసపు స్పేస్ 2"×2 కాలములు

సోలస్ పొజిషన్ 100% అదనం
గరిష్ఠపు స్పేస్ / కనీసపు స్పేస్ } 10"×3 కాలములు

కంపెనీ ప్రాస్పెక్టసు వగైరా

పూర్తిపేజీ రు. 900. సగంపేజీ రు. 450.

సగం పేజీకి తగ్గితే, కాలం అంగుళానికి రు. 7 చొప్పున.

కంపెనీ మీటింగుల రిపోర్టులు, బ్యాలెన్సు షీట్లు, లీగల్ నోటీసులు, గవర్నమెంటు, మునిసిపల్, లోకల్ బాడీస్ ఎన్నికల ప్రణాళికలు కాలం అంగుళం రు. 7 చొప్పున.

## వేదిక

### స్వాతంత్ర్యోత్సవం

అర్యా!

ఈ సంవత్సరం ఆగస్టు 15 వ తేదీన, మనదేశానికి స్వాతంత్ర్యం లభిస్తుందనీ, అందుకై ప్రభుత్వంవారూ వారోజు సెలవు పరిగణించారని, దేశమంతటా నానా ఉత్సవాలు జరపాలని, ప్రభుత్వంవారు ఆ పుణ్యదినానికి ఏనిష్పయం చెయ్యదలచుకున్నారో యిదివరలో మీరు ప్రచురించారు నిజంగా ఇదిమొంతో ప్రాముఖ్యత వహించిన రోజుగా మనదేశచరిత్రలో వర్ణింపబడవలసిన విషయమే. ఇంతకు మించిన సంతోషం మనకు సాధారణంగా లభించదు అయిన. అయినా, ఈ సమయంలో మన మొక చిన్నవిషయం గ్రహించాలి. ఉత్సవా లెప్పుడైనా అమితంగా అనుభవిస్తున్న సుఖ సంతోషాలకు ప్రతిబింబాలుగా వుండాలి గదా: అటి సౌఖ్యసమయాలలో జరిపే ఉత్సవాలే రాణించగలవు.

నేడిట్టి సుఖసంతోషాలు మనదేశప్రజలకు వున్నవా అని విచారించాలి. ఒకవంక, కట్ట బట్ట లేక, మానభంగానికి వెంచి—పుట్టిన బొంతనే అతుకులు కుట్టి తగిలించుకుంటూ, మరొకవంక బొట్టకూటికి లేక, రోజుకు ఏడెనిమిది బొన్నుల చేయనుతో. (అదీ సక్రమంగా దొరకినచో యీ మాత్రమే) వెన్నెముకకు అంటుకొన్న కడుపుతో—జీవచ్ఛవాలవలె, నానావిధ బాధాపరిపీడిత ప్రజానీకానికి ఆనంద సౌఖ్యాలు ఉండగలవా? మానవునికి కావలసినవానిలో నతి ముఖ్యమైనవి రెండి, బట్ట" ఒకటి ప్రాణరక్షణార్థం—రెండవది మానరక్షణార్థము. ఈ రెండును దుర్లభమైనప్పుడు జీవితానికి ఆనందసౌఖ్యా లేవిధంగా వుంటవి. నిత్యక్షామములమై, నిత్యాన్న వస్త్రాది దానాదులచే ప్రసిద్ధికెక్కిన మనదేశం, నేడు దేశపరిపాలకుల అవివేకంవల్ల శ్మశానప్రాయమై, దుర్భిక్షనివాసమైంది. ప్రజలు శల్యావశిష్టులుగా వున్నారు.

దేశంలో ఎటుచూచినా రాక్షసకృత్యం ప్రబలి, హత్యలు, మతకలహాలు, విధ్వంసకచర్యలు, గృహదహనాలు, మానభంగాలు జరుగుతున్నవి. బుద్ధిబలం శూన్యమైనా కంలో విహరించే పశువులు, పశువులు చరించే వేళలు, నిశ్చింతగా ఆహారం తింటుకొని సుఖిస్తున్నవి. కాని, బుద్ధిబల సంపన్నులయినప్పటికీ నేటిమానవులకు యిరువది శతాబ్దంలో నైతం అన్నవస్త్రాదులు దొరకడం లేదు. ఇట్టి బాధలన్నీ తొలగిపోతే కదా సంతోషం: కడుపునిండా తిండి, ఒంటినిండా బట్ట అయినా అత్యవసరం గదా! ఆగస్టు 15 వ తేదీ యన్నచో, పిండివంటలతో భుజించి, నూత్న వస్త్ర ధారణచే వెలుగొంది, పాంథిక జీవిత చరితో నూత్న జీవితం ఆరంభించడానికి దోహదపడే "ఉగాది" పండుగవంటిది. అమిత వైభవంబరాలతో ఊరేగింపులు, సభలు, ఉత్సవాలు జరిపి, ఇల్లు జేరినంతనే క్షామదేవత వంటయింట తాండవమాడుతుంటే మనస్సుకు శాంతి ఉంటుందా?

ఆగస్టు 15 వ తేదీనుంచి రోజుకు 14 ఔన్సుల ఆహారధాన్యం, కట్టుకోడానికి కావలసినంతవస్త్రం, ప్రభుత్వంవారు యిప్పించే యేర్పాట్లను త్వరలో చెయ్యాలని కోరుతున్నాను ఇవి ప్రజలకు దొరికినతర్వాతనే వారి మనస్సులకు శాంతి, ఉత్సాహం కలుగుతవి. అప్పుడే ఉత్సవం సార్థకమౌతుంది.

అనంతపురము, 27-7-47 — ఇట్లు, జగర్లపూడి రామచంద్రశర్మ.

### కోసిగిలో జిల్లాబోర్డు హైస్కూలు

బళ్లారిజిల్లా కలెక్టరుచే ప్రారంభోత్సవం

బళ్ళారి, ఆగస్టు 1—

ఆదోని తాలూకాలోని కోసిగిలో జిల్లాబోర్డు హైస్కూలు ప్రారంభోత్సవాన్ని బళ్ళారి జిల్లా కలెక్టరు అనంతరామన్‌గారు జరిపారు. ప్రారంభోత్సవ సందర్భంలో జరిగిన సమావేశంలో మహమ్మద్ ఇస్మాయిల్ (ఎమ్. ఎల్. యే). టి. జి. తిమ్మయ్యసెట్టి గారలు మొదలగు ప్రముఖులు ఉపన్యసించారు.

జిల్లాబోర్డు హైస్కూలు నిర్మాణానికిగాను కోసిగి గ్రామస్థులు రు 32000 లను చందాల రూపంగా వసూలు చేశారు.

### అఖిలభారత పారిశ్రామిక ఖాదీ ప్రదర్శనం

రాష్ట్రపర్యటన విజ్ఞప్తి

మద్రాసు, ఆగస్టు 2—

అఖిలభారత పారిశ్రామిక ఖాదీ ప్రదర్శన సహాయ కార్యదర్శి ... వెంకటరాయుడుగారు, యిలా ప్రకటిస్తున్నారు.

చెన్నపురి ఆంధ్ర మహాసభ ఆవరణలో ఆగస్టు 31 వ తేదీనుంచి సెప్టెంబరు 14 వ తేదీ వరకు అఖిలభారత పారిశ్రామిక ఖాదీ ప్రదర్శనము ఏర్పాటు చేయబడుతున్నది.

ఈ ప్రదర్శనంలోనే ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ఖాదీ పరిశ్రమలకు ... ప్రదర్శనాన్ని ఏర్పాటు చేస్తున్నారు ... ఈ పర్యాటనలో ... కోరుతున్నారు.

సామాన్య ప్రజలకు ప్రదర్శనలో ... గ్రామీణ ప్రదర్శనంలో ... ఏర్పాటు చేస్తున్నారు. ... ప్రదర్శనం జరుపుటకై ... ఆగస్టు 20 వ తేదీ లోగా తమ ... మా కార్యాలయానికి పంపించాలని కోరుతున్నాను.

... వస్తువులు ప్రదర్శనానికి ... పంపవలెను ... తయారు చేసి ప్రదర్శనానికి పంపించ దలుచుకొన్నాం కనుక ఈ విషయానికి ... సాహిత్యాభిలాషులంతా సహాయం చేయాలని కోరుతున్నాను.

# ఆంధ్రరాష్ట్రవార్తలు

### బాపట్ల

జులై 28 వ తేదీని కాంగ్రెసు ఆఫీసు ఆవరణలో పురజనులసభ జరిగింది శ్రీ వేదాంతం వాసుదేవరావు గారు అధ్యక్షత వహించారు బాపట్లలో గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెస్ ఆగే ఏర్పాటు చెయ్యవలసిందని ఎమ్ అండ్ ఎస్. ఎమ్. రైల్వే అధికారులను కోరుతూ తీర్మానం చెయ్యబడింది.

ఇటీవల బాపట్ల పట్టణ కాంగ్రెసువారు శ్రీ వేదాంతం వాసుదేవరావుగారి అధ్యక్షతను సమావేశమై ఇన్‌ఫార్మల్ రేషనింగ్ విధానం ఉపయోగకరంగాలేనందున పట్టణంలో స్టాట్యూటరీ రేషనింగ్ ప్రవేశ పెట్టవలసిందని ప్రభుత్వంవారిని కోరుతూ తీర్మానం చేశారు.

ఇటీవల బాపట్ల ఉత్పత్తి కొనుగోలుదార్ల సహకార సంఘం డైరెక్టర్లు శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను సమావేశమై, ఆగస్టు 15 వ తేదీ రాత్రి స్వాతంత్ర్యదినోత్సవం జరపడానికి తీర్మానం చేశారు.

### పార్వతీపురం

జులై 27 వ తేదీని పార్వతీపురం హరిజనవాడలో శ్రీ వారణాసి సుందరనారాయణగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో హరిజన సంఘం స్థాపించబడింది.

జులై 27 వ తేదీని పార్వతీపురంలో కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ల ఎన్నికలు జరిగినవి.

### చిలకలూరిపేట

జులై 27 వ తేదీని చిలకలూరిపేటలో స్థానిక కాంగ్రెసు సభ్యులు 31 మంది, శ్రీ అబ్బరాజు వేణుగోపాలకృష్ణమూర్తిగారి సమక్షంలో సమావేశమై చిలకలూరిపేట కాంగ్రెసు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

### కాకినాడ

జులై 29 వ తేదీ ఉదయం తొమ్మిదిగంటలకు యీస్టు గోదావరి జిల్లా యువజనకాంగ్రెస్ ఆర్గనైజింగ్ కమిటీసమావేశం కాకినాడ మంత్రిప్రగడవారి సత్రంలో శ్రీ చిట్టూరి అప్పారావుగారి అధ్యక్షతను జరిగింది వివిధతాలూకాలనుంచి యువజనకాంగ్రెస్ అధ్యక్షులు, కార్యదర్శులు గూడా ప్రత్యేక ఆహ్వానంపై హాజరైనారు. ఆగస్టు 9 వ తేదీనుంచి 15 వ తేదీవరకు స్వాతంత్ర్యవారంగా పరిగణించి ఉత్సవాలు జరుపవలసిందిగా యువకులను కోరుతూ తీర్మానం చెయ్యబడింది. జిల్లా యువజనకాంగ్రెస్ ఆధ్వర్యాన సెప్టెంబరు నెలలో రాజకీయ శిక్షణ శిబిరం రాజకీయ తాలూకాలో నడపడానికి తీర్మానించబడింది. ప్రతిమజిల్లా యువజనకాంగ్రెసు మహాసభలు త్వరలో జరుపడానికి తీర్మానిస్తూ అందుకు తగిన కార్యక్రమాలు చురుకుగా సాగించడానికి ఒక ఉపసంఘం నియమింపబడింది.

### నర్సాపురం

జులై 27 వ తేదీని శ్రీమతి అయ్యదేవర బాలాత్రిపురసుందరమ్మగారి అధ్యక్షతను, నర్సాపురం పట్టణ మహిళాసంఘం యాజమాన్యాన పౌరస్త్రీల సభ జరిగింది. రాజోలు తాలూకా మహిళాసంఘం కార్యదర్శి శ్రీమతి బి. సత్యవతీ దేవిగారు "ఘోషా" పద్ధతిని గురించి ప్రసంగించారు అధ్యక్షులు స్త్రీల ప్రస్తుత పరిస్థితులను గురించి మాట్లాడారు.

### మదనపల్లి

జులై 30 వ తేదీని విద్యార్థి వసతిగృహానికి ప్రారంభోత్సవం జరిగింది. శ్రీ పి. నారాయణ రెడ్డిగారు అధ్యక్షత వహించారు, ఇక్కడ వర్ణవివక్షత పాటించకుండా విద్యార్థులను చేర్చుకుంటారని ఆయన తెలియజేశారు.

### సెంట్‌జార్జి కోటనుంచి బ్రిటిష్ సైనికుల ఉపసంహరణ

వారిస్థానే శిఖ్కుసైనికుల నియామకం

మద్రాసు, ఆగస్టు 2—

భారత దేశానికి అధినివేశ ప్రతిపత్తి లభించిన సందర్భంలో, దేశంలోని బ్రిటిష్‌సేనలు ఉపసంహరింపబడడానికే నిశ్చయించబడింది. ఈ సందర్భంలో ప్రప్రథమం మద్రాస్‌లో సెంట్ జార్జికోటవద్ద మార్పుజరిగింది. ఈ కోటవద్ద కాపలావుండే బ్రిటిష్ సైనికులు రోజూ మారుతుంటారు. కాబట్టి రోజూ ఆవిషయంలో విశేషం లేకపోయినా, నేడు మాత్రం యూరోపియన్ సైనికులస్థానే భారతీయ సైనికులు కాపలా వుంచబడినారు.

ఇదివరకు సెంట్‌జార్జికోటవద్ద ఎస్సెక్స్ రెజిమెంట్ వుండేది. రెజిమెంటులోని సైనికులే కోటవద్ద కావలా వుండేవారు. నేడు ఈ ఎస్సెక్స్ రెజిమెంటు ఉపసంహరించబడింది దానిస్థానే శిఖ్ఖుల లైట్ ఇన్‌ఫెంట్రీ రెజిమెంటు వుంచబడింది. మద్రాస్ సబ్ ఏరియా సంరక్షణ విధులను ఇకమీద ఈ లైట్ ఇన్‌ఫెంట్రీ రెజిమెంటు నిర్వహిస్తుంది.

ఎస్సెక్స్ రెజిమెంటులోని సైనికులు ఈకోటను వదలిపెట్టేముందు నిన్న సాయంకాలం పెరేడ్ జరిపినారు. అప్పుడు వారికి మిత్రులు వీడ్కోలు ఒసగినారు. ఈ రెజిమెంటును ప్రస్తుతం బెంగుళూరుకు పంపుతున్నారు. తరవాత ఎస్సెక్స్ రెజిమెంటు ఇండియా నుంచి పైదొలగుతుంది.

శిఖ్ఖుల లైట్ ఇన్‌ఫెంట్రీ రెజిమెంటు ఇదివరకు సెంట్‌జార్జికోట ఎదుట సౌత్ బీచ్‌రోడులో దేరాలలోవుండేది. ఇప్పుడా సైనికులు కోటలోని బారకాసులలో ప్రవేశించారు.

మద్రాసు సబ్ ఏరియా సేనాని మేజర్ జనరల్ వాడీ ఈ కొత్త శిఖ్ఖు రెజిమెంటును ఆగస్టు 4 వ తేదీని తణిఖీ చేస్తారు.

### ఉద్యోగుల లంచగొండితనం

నిర్మూలనకు ప్రభుత్వ ప్రయత్నాలు

మద్రాసు, ఆగస్టు 1—

ఉద్యోగులు లంచాలు పుచ్చుకొనే దురభ్యాసాన్ని సమూలంగా నాశనం చెయడానికిగాను ప్రభుత్వంవారు అవలంబించవలసిన విధానాలను సూచించవలసిందిగా ప్రభుత్వంవారు ఒక కమిటీని నియామకం చేశారు.

ఈ సందర్భంలో కమిటీవారు ఒక ప్రశ్నావళిని తయారుచేసి, రాష్ట్రంలోని అధికారులు, అనధికారులలో సూచనలు చేయగలరనే నమ్మకం ఉన్నవారికి మాత్రమే ఆ ప్రశ్నావళి కమిటీవారు పంపించారు వారి సమాధానాలు వచ్చినతరువాత కొంతమందితో ప్రత్యక్షంగా సంభాషణలు జరుపుతారు. రెండునెలలలోగా ఈ కార్యక్రమాన్ని ముగించుకొని కమిటీవారు తమ రిపోర్టును ప్రభుత్వానికి పంపుతారని తెలుస్తున్నది.

### "పుగాకు పంట తగ్గింపండి"

శ్రీ దావిన సుబ్బారావుగారి విజ్ఞప్తి

తెనాలి, జులై 31—

అఖిలభారత పుగాకు ఉత్పత్తిదారుల సంఘ కార్యదర్శి శ్రీ దావిన సుబ్బారావుగారు క్రింది ప్రకటన చేస్తున్నారు.—

"దేశంలో తింటికొరత హెచ్చుతున్న కొలది పుగాకు ఉత్పత్తి గూడా పెరిగిపోతున్నది.

ప్రస్తుత ఆహారపరిస్థితిని యిప్పుడేమేం రుపును గమనించి ముఖ్యంగా పుగాకు మార్కెటు మందంగా ఉన్నసంగతి కూడా తెలుసుకుని ధాన్యం పంటలకు అనువైన భూములలో ఆహారపంటలనే పండించాలని రైతులను కోరుతున్నాను."

### విద్యార్థి సభలో సంఘర్షణ

కొందరి అరెస్టు: పలువురికి గాయాలు

లక్నోలో తిలక్ వర్ధంతి దినోత్సవ సందర్భంలో సంఘటన

లక్నో, ఆగస్టు 1—

తిలక్‌వర్ధంతి దినోత్సవ సందర్భంగా, విద్యార్థి కాంగ్రెస్ ఆధ్వర్యాన ఎ పి సేన్ హాలులో (లక్నో విశ్వవిద్యాలయానికి చెందినది) ఈ ఉదయం జరిగిన సభలో, హిందూ విద్యార్థి సమాఖ్యకు, విద్యార్థి కాంగ్రెస్‌కు చెందిన బద్ధవైరంగల ఇరువర్గాల విద్యార్థులకు సంఘర్షణ జరిగింది.

ఈ సందర్భంలో శ్రీ సి. పి గుప్తాకు (యు. పి. (ప్రధానికి పార్లమెంటరీ కార్యదర్శి). పన్నెండుమంది విద్యార్థులకు గాయాలు తగిలినవి. శ్రీ సి. పి. గుప్తాను ఉపన్యసించమని కోరగా ఆయన సభకు హాజరయ్యారు.

హిందూవిద్యార్థి సమాఖ్యను బలపరిచేవారు సభ జరిగేహాలును చుట్టుముట్టారు. సభ జరుగుతూ వుండగా వారిలో కొందరు హాలులోకి బలవంతంగా తోసుకువచ్చారు. లోపలకు ప్రవేశించకుండా ఇతరవర్గంవారు వీరిని బైటకు త్రోసివేయగా సంఘర్షణ ప్రారంభమైనది, ఈ సందర్భంలో ఇటుకలు, కర్రలు కూడా ఉపయోగించబడినవి, పరిస్థితి చక్కబడే సూచనలు కనపడకపోవడంవల్ల సభా నిర్వాహకులు, సభావేదికపై ఆసీనులైవున్న ఆచార్య నరేంద్రదేవ్ (ప్రముఖ సోషలిస్టు నాయకుడు). శ్రీ సి పి. గుప్తా చుట్టూ మూంచుకొని ఎట్టిప్రమాదం వాటిల్లకుండా కాపాడ ప్రయత్నించారు.

స్వాతంత్ర్యోద్యమంలో ముందంజవేసిన విద్యార్థులే ఇట్టి దుష్ప్రవర్తనలకు దిగడం ఘోరాతిఘోరమైనదని శ్రీ సి పి. గుప్తా సభలో ఉపన్యసిస్తూ అన్నారు. స్వాతంత్ర్యంవల్ల రాదగు గురుతర బాధ్యతలను వహించడానికి సమాయత్తులు కమ్మని విద్యార్థులకు ఆయన వినతి చేశారు శ్రీ గుప్తా ఉపన్యాస సందర్భంలోకూడా అల్లరులు జరిగాయి.

శ్రీ గుప్తా కారుడ్రైవర్‌పైనకూడా దాడి జరిగింది. కారుముందు వున్న జాతీయపతాకాన్ని ఒక వర్గంవారు తొలగించివేశారు. సభ రద్దుచేయబడిన పిమ్మట, ఇరువర్గాల విద్యార్థులు యూనివర్సిటీ ప్రాంతంలో రెండు ఊరేగింపులను జరిపారు. యూనివర్సిటీ లైబ్రరీ సమీపంలో ఇరువర్గాలవారు ఇటుకలను విసరుకొన్నారు.

విద్యార్థులు చెదిరి పోతూవుండగా, సాయుధ పోలీసులు ఆ ప్రదేశానికివచ్చి 8 మందిని అరెస్టు చేశారు

ఒంటిగంటకు యూనివర్సిటీ మూసివేయబడింది.

### ఆంధ్రరాష్ట్ర దీక్షాసభ

బెజవాడ, జులై 27—

నేటి సాయంత్రం ఆరు గంటలకు శ్రీరామమోహన లైబ్రరీహాలులో భాషాప్రయుక్త రాష్ట్ర సమితివారి ఆదేశానుసారం పశ్చిమ కృష్ణాజిల్లా ఆంధ్రరక్షణవారి ఆధ్వర్యాన ఆంధ్రరాష్ట్ర దీక్షసభ జరిగింది. ఆగస్టు 15 వ తేదీలోపున తాత్కాలిక పరిపాలనలో (ప్రత్యేకాంధ్రరాష్ట్ర) నిర్మాణం జరగాలని, ఏర్పడిన ... సిద్ధయించడానికి ఉపసంఘాన్ని నియమించాలనీ వెంటనే ఆంధ్రపరిపాలనం ... రాష్ట్రాలోని ... కోరుతూ తీర్మానం చెయ్యబడింది శ్రీ పాపురాటి వెంకటనారాయణం, పెద్దిరాజు సూర్యనారాయణరావు. జీబు వెంకయ్యనాయుడు, ద్రోణంరాజు రామచంద్రరావు. సూరిశెట్టి కృష్ణమూర్తి చిల్లపల్లి సూర్యనారాయణరావుగార్లు తదితరులు ఉపన్యసించారు.

షోలాపూర్, ఆగస్టు 2—

గతరాత్రి కొన్ని కత్తిపోటు సంఘటనలు జరగడంవల్ల, షోలాపూర్ నగరంలో నేటు ఉదయం 7 గంటలనుంచి 23 గంటల కర్ఫ్యూ విధించబడింది.

### తిరుచునాపల్లిలో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణం

ప్రభుత్వ ప్రయత్నాలు

మద్రాసు, ఆగస్టు 1—

"ఫాస్ఫాటిక్ ఎరువులు"ను తయారుచేయడానికిగాను తిరుచునాపల్లికి దగ్గరగా ఒక ఎరువుల ఫ్యాక్టరీని నిర్మించాలని ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారని తెలుస్తున్నది.

ఫ్యాక్టరీ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందట. తిరుచునాపల్లి ప్రాంతంలో "ఫాస్ఫాటిక్ నాడ్యూల్సు" అనే కోడిగుడ్డు ఆకారంగా ఉండేరాళ్ళు దాదాపు 80 లక్షలటన్నులు లభిస్తవని తెలుస్తున్నది. ఆ రాళ్లను పై ఫ్యాక్టరీ ద్వారా ఎరువుగా మార్చాలని ప్రభుత్వంవారు సంకల్పించారని తెలుస్తున్నది.

ఈ ఫ్యాక్టరీలో సంవత్సరానికి 9000 టన్నుల ఎరువులు ఉత్పత్తిచేయవచ్చునని అంచనావేస్తున్నారు, ఈ ఎరువులవల్ల 3.6 లక్షల ఎకరాల భూమిని సారవంతం చేయడానికి వీలుంటుందని తెలుస్తున్నది.

ఇంతవరకు భారతదేశంలోని రైతులు సూపర్ ఫాస్ఫేటు ఎరువులనుమాత్రమే ఉపయోగిస్తున్నారు. వీటిధరకూడా చాలాజాస్తీగా ఉంది. అయితే ఈ మధ్యను అమెరికాలో చేసిన ప్రయోజనాలనుబట్టి ఫాస్ఫేటు ఎరువులవల్ల భూమికి మంచి సారం కలుగుతుందని ఎక్కువ పంటలు పండుతవని నిర్ణయింపబడింది, సూపర్ ఫాస్ఫేటు ఎరువుల టన్ను ఖరీదు రు 250 లు. అయితే తిరుచునాపల్లిలో ఫ్యాక్టరీ నిర్మాణంజరిగిఫాస్ఫేటు ఎరువులు తయారుచేస్తే టన్ను ఖరీదు రు 150/ లకు మాత్రమే సరఫరాచేస్తారట. దీనివల్ల పై ఎరువుల ఉపయోగంతో ఎక్కువ పంటలు పండటమేగాకుండా, ఎరువులకు ఇదివరకు ఖర్చుచేసే దానిలో 13 లక్షల రూపాయలు తక్కువ ఖర్చు రాష్ట్రంలోని రైతులకు అవుతుందని తెలుస్తున్నది.

### ఆంధ్రదేశంలో హైడ్రోజినేషన్ ఫ్యాక్టరీ

కాలికట్, జులై 31—

ఇదివరలో కాలికట్‌లో హైడ్రోజినేషన్ ఫ్యాక్టరీ టెక్నలాజికల్ ఇన్‌స్టిట్యూటు నిర్మాణానికి గాను మద్రాసు ప్రభుత్వ బడ్జెటులో కొంతధనం కేటాయించ బడింది. అయితే ఈ ఫ్యాక్టరీని ఆంధ్రజిల్లాలలో నిర్మించాలని మద్రాసు ప్రభుత్వంవారు నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

కాలికట్ పరిసరాలలో "వెస్టుహిల్" అనే చోట ఈ ఫ్యాక్టరీ నిర్మాణంచేయడానికికూడా ఇదివరకు నిర్ణయింపబడింది, ఫ్యాక్టరీనిర్మాణానికి కావలసిన యంత్రాలు మొదలగునవికూడా ఈ ప్రాంతానికి తీసుకొచ్చారు. నిర్మాణానికి కావలసిన ప్రాథమిక ప్రయత్నాలుకూడా పూర్తికావచ్చినవి. అయితే ఇప్పుడే ఫ్యాక్టరీనిర్మాణం కాలికట్‌లో కాకుండా ఆంధ్రజిల్లాలలో చేయాలని ప్రభుత్వం వారు నిశ్చయించుకొన్నారట.

### అలమూరుదగ్గర వంతెన నిర్మాణం

డిసంబరు నెలలో పని ప్రారంభిస్తారట

మద్రాసు, ఆగస్టు 2—

అలమూరుదగ్గర గోదావరినదిపై వంతెన నిర్మాణం చేయడానికి కావలసిన ప్లానులు, ఎస్టిమేట్లు, తయారుచేయడం పూర్తికావచ్చిందని, డిసంబరు నెలలో వంతెన నిర్మాణానికి పని ప్రారంభిస్తారని తెలుస్తున్నది.

ఈ వంతెన నిర్మాణానికి రు. 60 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది.

వచ్చే నెలలో మరో రెండు పెద్ద వంతెనలను రు. 29 లక్షల వ్యయంతో నిర్మాణం చేయడానికి కూడా ప్రభుత్వంవారు ప్రయత్నం చేస్తున్నారని తెలుస్తున్నది.

ఈ రెండు పెద్ద వంతెనలలోనూ, ఒకటి అంకిరాయిచత్రం దగ్గర కొల్లడంనదిపై 9 లక్షల వ్యయంతో నిర్మిస్తారట రెండోది తిరుచునాపల్లి జిల్లాలో కావేరినదిపై పుగనూరుదగ్గర 20 లక్షలతో నిర్మిస్తారట.

### రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు

నూతనంగా స్థాపించరని ఆరోగ్యశాఖ మంత్రి ప్రకటన

మదనపల్లి, జులై 31:—

ఆరోగ్యవరంలోని క్షయ ఆస్పత్రిని పరిశీలించడానికిగాను మద్రాసు ప్రభుత్వ ఆరోగ్యశాఖ మంత్రి ఎ బి. శెట్టిగారు నిన్నసాయంకాలం మదనపల్లికి వచ్చారు.

మదనపల్లి రైల్వే స్టేషనుకు దగ్గరగావున్న మిలిటరీ హాస్పిటలు భవనాలను ప్రభుత్వంవారు స్వాధీనం చేసుకొని దానిలో మరో క్షయఆస్పత్రిని స్థాపించాలన్న ప్రయత్నాన్ని ప్రభుత్వంవారు మానుకొన్నారని ఆరోగ్యశాఖామంత్రి తెలియజేశారు.

విద్యార్థుల తరఫున వచ్చిన రాయబారివర్గంతో సంభాషిస్తూ రాష్ట్రంలో ఇప్పట్లో మరో కొత్త మెడికల్ కాలేజీ స్థాపన చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వంవారికి లేదని, ఇప్పుడు ఉన్నకాలేజీలనే అభివృద్ధిచేసి అధికంగా విద్యార్థులను చేర్చుకోడానికి అవకాశాలు కలిగజేయాలని ప్రభుత్వం వారు నిశ్చయించారని తెలియజేశారు.

మద్రాసు ఆగస్టు 1—

జస్టిస్ బయర్స్‌కు 26 రోజుల సెలవును మద్రాసు గవర్నరు మంజూరు చేశారు. జస్టిస్ బయర్స్ ఈ సెలవులలో కొంతకాలం భారతదేశంలోనూ, కొంతకాలం ఇంగ్లండులోనూ ఉంటారు. సెలవుల అనంతరం మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి పదవినుంచి రిటైర్ అవుతారు.

గత వారం మద్రాసులో జరిగిన సంస్కరణ వివాహం

వరుడు శ్రీ తోట వెంకటేశ్వరరావు

వధువు శ్రీమతి సూర్యకుమారి

### తిరువాన్కూర్ ప్రజాదినోత్సవం

తిరువేంద్రంలో హర్తాళ్:

విద్యార్థుల ఊరేగింపు

తిరువేంద్రం, ఆగస్టు 1—

తిరువాన్కూర్ స్టేట్ కాంగ్రెస్ అభ్యర్థన ప్రకారం "తిరువాన్కూర్ ప్రజాదినోత్సవ" సందర్భంగా నేడు తిరువేంద్రంలో దుకాణాదారులు పూర్తిగా హర్తాళ్ చేశారు. నగరంలో దుకాణాలన్నీ మూసివేయబడినవి విద్యార్థు లెవ్వరూ తమ పాఠశాలలకు హాజరుకాలేదు. కొందరు విద్యార్థులు ఊరేగింపులు జరిపారు కాని పోలీసులు అడ్డగించలేదు. హర్తాళ్ చాలా ప్రశాంతంగా జరిగింది.

సంస్థాన కాంగ్రెస్ నాయకులు కొందరు ఈరోజు నగరపరిస్థితిని స్వయంగా పరిశీలిస్తున్నారు. హింసాత్మక చర్యలకు దిగవలదని, ముఖ్యంగా విద్యార్థులకు వారు సలహా లిస్తున్నారు.

### మధురలో

మధుర, ఆగస్టు 1—

తిరువాన్కూర్ ప్రజాదినోత్సవ సందర్భంగా ఈ సాయంత్రం అమెరికన్ కాలేజి కాంపౌండ్‌లో విద్యార్థులు పౌరులు కలిసి ఒక బహిరంగసభ జరిపారు.

సత్వర సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వస్థాపనకై తిరువాన్కూర్ ప్రజలు జరుపుతున్న పోరాటాన్ని బలపరుస్తూ సభలో ఒకతీర్మానం ఆమోదించబడింది.

ఇండియన్ డొమినియన్‌లో చేర నిర్ణయించినందుకు తిరువాన్కూర్ ప్రభుత్వాన్ని సభ అభినందించింది. అయితే, సంస్థానంలో సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వం నెలకొల్పబడేవరకు ప్రజలు తమ పోరాటాన్ని జరుపుతూనే వుండవలెనని సభ హెచ్చరించింది.

జిల్లాలనుంచి ఇప్పటివరకు చేరిన వార్తలవల్ల సంస్థానమంతటా హర్తాళ్ జరిగిందని తెలుస్తున్నది.

బ్రహ్మాండమైన సభ

ఈ సాయంత్రం రైల్వేస్టేషన్ మైదానంలో శ్రీ పి. బాలకృష్ణన్ తంపి అధ్యక్షతను ఒక బ్రహ్మాండమైన సభ జరిగింది. సభకు వేలకొలది ప్రజలు హాజరయ్యారు. తిరువేంద్రంలో ఇటీవల జరిగిన సభలకు ఎన్నడూ అంతమంది ప్రజలు హాజరు కాలేరు.

తిరువాన్కూర్ దివాన్ సర్ సి పి రామస్వామయ్యర్, ఆ పదవినుంచి తొలగించబడాలనీ సంస్థానంలో తాత్కాలిక ప్రజాప్రభుత్వం నెలకొల్ప బడాలనీ సభలో తీర్మానించ బడ్డది.

ఉదయంవేళ విద్యార్థులు వేర్వేరుగా సభలు జరిపినట్లు తెలుస్తున్నది.

నగరంలో పోలీసులు, మిలిటరీవారు గస్తీ తిరుగుతున్నారు.

వార్తా పత్రికలను అమ్మే బాలురు కూడా హర్తాళ్‌లో పాల్గొనడంవల్ల మద్రాసు దినపత్రికలు, ఇతర దినపత్రికలు నేడు నగరంలో పంచిపెట్టబడలేదు.

### ఏసంస్థానం స్వతంత్రంగా ఉండ దగదు

శ్రీ కోటంరాజు రామారావుగారి హెచ్చరిక

తెనాలి, జులై 30—

జులై 27 వ తేదీ సాయంత్రం తెనాలి లజపతిరాయ్ మెమోరియల్ క్లబ్బులో శ్రీ కోటంరాజు రామారావుగారి గౌరవార్థం సభ జరిగింది. శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణగారు (వకీలు) అధ్యక్షత వహించారు.

శ్రీ రామారావుగారు ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గురించి ప్రసంగిస్తూ ఆగస్టు 15 వ తేదీని మనకు వచ్చే స్వాతంత్ర్యం అసంపూర్ణమైనందువల్ల అనేకులు నిరుత్సాహపడుతున్నారని చెప్పారు. ఆయన యింకా యిలా అన్నారు

1928 వ సంవత్సరం కాంగ్రెస్ మహాసభలో పండిట్ నెహ్రూ ప్రసంగిస్తూ గాంధీజీ జీవితకాలంలో మనకు అధినివేశ ప్రతిపత్తేగాని సంపూర్ణ స్వాతంత్ర్యం రాదని చెప్పారు. నేడు ఆయన ఆ అధినివేశ ప్రతిపత్తి కోసమే బుద్ధిపూర్వకంగాకోరి బ్రిటిష్ అమాత్యవర్గంతో ఒడంబడిక చేసుకున్నాడు. ఇండియా డొమినియన్‌గా వ్యవహరించడంవల్ల పెద్దచిక్కులనేవిం కలుగగలవు సమగ్ర భారత సంపూర్ణ స్వాతంత్ర్యం సిద్ధించేవరకు భారతీయులెవ్వరు విశ్రాంతి పొందరాదు.

"అన్యాయంను బర్మావారు కలిగింపగల ప్రమాదం ఉన్నది. భారతదేశానికి అన్యాయం రాజకీయ సౌలభ్యం పాకిస్తాన్ స్థాపనవల్లపోయింది. పాకిస్తాన్ ప్రాంతంలోనూడా పోవడానికి వీలులేదు. సముద్రప్రయాణం తప్పనిసరి ..."

"600 ఏండ్ల తర్వాత నేటికి హిందువులు స్వాతంత్ర్యం పొందడం ఆనందదాయకమే ఏ సంస్థానం స్వతంత్రంగా వుండడానికి వీలు లేదు. నైజాం విషయంలో ఒక రాజనీతి, కాశ్మీర్ విషయంలో యింకొక రాజనీతి పాటించడం హాస్యాస్పదం."

### సభలు: సమావేశాలు

పాతపట్నం తాలూకా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం ఆగస్టు 7 వ తేదీని మెళియాపుట్టిలో జరుగుతుంది.

### రామపాదసాగర్ ప్రాజెక్టు నిర్మాణం

తణుకులో శ్రీ భక్తవత్సలంగారి ప్రకటన

తణుకు, జులై 28—

పబ్లిక్‌వర్క్సుశాఖామంత్రి శ్రీ భక్తవత్సలంగారు జిల్లాశాసనసభ్యులు, పబ్లిక్‌వర్క్సు ఉద్యోగులతో యిటీవల తణుకుకువచ్చారు. వారు కొత్తగా కాలువలు, వంతెనలు నిర్మించబోయే స్థలాలను చూచారు.

తరువాత స్థానిక పురమందిరంలో చేరిన కొద్దిమంది ప్రజలనుద్దేశించి మంత్రి రామపాదసాగర్ ప్రాజెక్టు సంబంధించిన ప్రణాళికలన్నీ సిద్ధమైనవని, త్వరలో పని ప్రారంభింపబడుతుందని చెప్పారు. కొందరు వ్యక్తులు కొన్నిపార్టీలు ప్రభుత్వాన్ని శంకిస్తూ చేస్తున్న ప్రచారంనమ్మవద్దని ఆయన హెచ్చరించారు. ఉభయగోదావరి జిల్లాలను కలుపే గోదావరివంతెన పని త్వరలో ప్రారంభంకాగలదని ఆయన చెప్పారు.

అధ్యక్షత వహించిన అల్లూరి సత్యనారాయణ రాజుగారు ఆగస్టు 15 వ తేదీ ప్రాముఖ్యాన్ని గురించి ముచ్చటించారు.

### మిల్లుల మూసివేత

తణుకు, జులై 29—

రైతులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ధాన్యంవిక్రయించనందున శ్రీ వెంకటరాయ రైస్‌మిల్లు మేనేజరు తణుకు, శ్రీ రుక్మిణీకృష్ణ రైస్‌మిల్లు భీమవరంవారు ధాన్యంకొని మిల్లులను ఆడించడం మానివేసినట్టు తెలుస్తున్నది. ప్రభుత్వంవారు ధాన్యంసప్లయిచేస్తే మిల్లులను ఆడిస్తామని వారు చెబుతున్నారట.

### షోలాపూర్‌లో కర్ఫ్యూ

షోలాపూర్, ఆగస్టు 3—

నేడు షోలాపూర్‌లో 24 గంటల కర్ఫ్యూ విధించబడ్డది. కర్ఫ్యూ నేడు ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమయింది. శుక్రవారం రాత్రి కొందరు కత్తిపోట్లకు గురికావడం ఫలితమే ఈ కర్ఫ్యూ.

### [illegible]

సవరను రేటు

మద్రాసు, ఆగస్టు 2—

| | రు. అ. పై. |
|---|---|
| సవరం దిల్లీరరర | 73-0-0 |
| పాట్లా బంగారం | 108 14-0 |
| మూసా బంగారం | 107- 10-0 |
| వెండి వందతులాలు | 175- 8-0 |
| వెండి తులం | 1-13-0 |

**1947 సర్వజిత్‌నామ సంవత్సర అధికశ్రావణ బహుళ విదియ సోమవారం ఆగస్టు 4-వ తేదీ**

విదియ ఉదయం 9-8 గంటలవరకు

శతభిషం నక్షత్రం రాత్రి 7-48 గంటలవరకు

వర్జ్యం: ఉ॥ 7-45 నుంచి 9-20 గంటలవరకు

### మద్రాసు రేడియో

**సోమవారం, ఆగస్టు 4**

211 మీటర్లలో: ఉదయం 7.0 స్వాగతం, 7-10 కె. వి. కేశవభాగవతార్ (రికార్డులు) 7-30 ఎస్. సరోజిని (గాత్రం). 8-15 హిందీ గీతాలు. 8-30 టి. కె. రంగనాథన్ (గాత్రం), మధ్యాహ్నం 12-30 హైస్కూలు విద్యార్థులకు కార్యక్రమం (ఇంగ్లీషు). 1.40 ఫిలిం పాటలు, (రికార్డులు). 2-5 క్లారొనెట్. 2.15 హైస్కూలు విద్యార్థులకు కార్యక్రమం (తెలుగు). 2-45 హెచ్. రామచంద్రశాస్త్రి (మురళి) రికార్డులు, సాయంకాలం 5-30 పీతా చెల్లప్ప (గాత్రం). 6-20 ఎన్. పి. పార్థసారథి (వీణ). రాత్రి 7-15 రికార్డులు. 7-45 జంత్ర సమ్మేళనం 8-0 మీనాక్షి రామకృష్ణన్ (గాత్రం). 9-15 లోకం తెలుగు నాటకం. రచన: పి. శివరామ్ 10-0 రికార్డులు.

41.32 మీటర్లలో: సాయంకాలం 6-30 గ్రామస్థుల కార్యక్రమం. రాత్రి 7-30 వయోజన విద్య. శ్రీ జి. హరిసర్వోత్తమరావుగారు తెలుగులో ప్రసంగం.


## జెనిత్‌వారి లక్ష్యం ప్రజాసేవయే

కాబట్టి వారివద్దనే భీమా చేయించుకొండి

**ది జెనిత్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్**

స్థాపితం 1916 లో — హెడ్ ఆఫీసు: బొంబాయి

జీవితభీమా. అగ్ని, ప్రమాద, నౌకా భీమా. కార్మికుల నష్టపరిహార భీమా, మున్నగు అన్నిరకాల భీమా వ్యాపారాలు నిర్వహిస్తారు

వివరాలకు ఈ క్రింది విలాసానికి వ్రాయండి:

ఎస్. నరసింహాచార్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, గాంధీనగర్, బెజవాడ

లేక, ఈ క్రింది బ్రాంచి ఆఫీసుకు వ్రాయండి:

**ది జెనిత్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్**

113, ఆర్మీనియన్ వీధి

పోస్టుబాక్సు నం. 224 - - - మద్రాసు.1

కాస్ట్రోలిన్ అత్యుత్తమమైన తలనూనె. కళ్లకు చలవచేసి, కేశవృద్ధికి తోడ్పడుతుంది. వెంట్రుకలు మృదువుగా నిగనిగ మెరుస్తుండేలాగ చేస్తుంది.

Castroline HIGHLY PERFUMED CASTOR OIL with Vitamin 'F'

A PRODUCT OF THE NATIONAL TRADING CO., BOMBAY 2.

డిస్ట్రిబ్యూటర్లు: కె వి. నారాయణరావు అండ్ బ్రదర్స్, బెజవాడ

ఈ పచ్చ ప్యాకెట్ మీకు నచ్చుతుంది!

రూబీ సిగరెట్లు




10 గల ప్యాకెట్ వెల అ. 2 1/2

శ్రీ సాందూర్ టొబాకో కంపెనీ, లిమిటెడ్

యశ్వంత్‌నగర్ - - - - - ఎం. ఎస్. ఎం. రైల్వే


Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express", Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపటి 10 సంచిక 181
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు మంగళవారం
5-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

806346

# ఇండొనీసియాలో యుద్ధ విరమణ

## 4వ తేదీ సోమవారం అర్ధరాత్రినుంచి

## డచ్ లెఫ్టినెంట్ గవర్నర్ జనరల్ ఫాన్‌మూక్ ప్రకటన

### ఇండొనీసియన్ రిపబ్లిక్ ఉపాధ్యక్షునితోపాటు ఏడుగురి విడుదల

బటేవియా, ఆగస్టు 3—

ఇండొనీసియాలో ఒక పక్షంరోజులకు పూర్వం ప్రారంభించిన సైనికచర్యలను ఆగస్టు 4 వ తేదీ సోమవారం అర్ధరాత్రివేళనుంచి నిలిపివేయవలసినదిగా డచ్ బలాలకు ఉత్తరువు చెయ్యబడిందని డచ్ లెఫ్టినెంట్ గవర్నర్ జనరల్ డాక్టర్ హ్యూబర్టస్ ఫాన్‌మూక్ నేటిరాత్రి రేడియోలో ప్రకటించాడు.

"మిత్రరాజ్య ప్రణాళిక 39 వ సూత్రం డచ్-ఇండొనీసియన్ వివాదం విషయంలో అనువర్తించని కారణాన నెదర్లెండ్స్ ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకొనడానికి భద్రతా సంఘ సభకు అవకాశంలేదని విశ్వసిస్తున్నప్పటికీ; భద్రతా సంఘ సభ తనతీర్మానంలో తెలిపిన కోరికను మన్నించడానికే నెదర్లెండ్స్ ప్రభుత్వం నిర్ణయించుకొన్నది" అని డాక్టర్ ఫాన్‌మూక్ తన ప్రకటనలో అన్నాడు.

దుస్సహ పరిస్థితి కారణంగా అనివార్యమైన పరిమితంచేసే అవకాశం కలిగినట్టైతే, ఆ అవకాశాన్ని అలక్ష్యం చెయ్యడం తన అభిమతంకాదని డచ్ ప్రభుత్వం మరొకసారి ఋజువుచెయ్యబోతున్నదనికూడా డాక్టర్ ఫాన్‌మూక్ తన బ్రాడ్‌కాస్ట్ ప్రకటనలో తెలిపాడు.

జులై 20 వ తేదీనుంచి బటేవియా డాక్టర్ షారియర్ భవనంలోనే దానవున్న ఇండొనీసియన్ రిపబ్లిక్ ఉపప్రధాని ఏ. కె. గనీ, ఆరుగురు ఇండొనీసియన్ నాయకులు నేడు డచ్ అధికారులచే విడుదల చెయ్యబడ్డారు.

డా. ఫాన్‌మూక్ ఇంకా ఈ విధంగా అన్నాడు:

శాంతిభద్రతలను రెచ్చగొట్టే వైఖరిని విడిచి పెట్టగలిగితే ఉడంబడికను సక్రమంగా అమలులో పెట్టగలగడానికై రిపబ్లిక్‌కు డచ్చి మరొక అవకాశాన్ని ఈయగోరినది.

ఈ మాధ్యవర్తిత్వాన్ని పూర్తిగా ప్రయోజన కరం అమెరికా నెరవేర్చగలగాలని కూడా నెదర్లెండ్స్ ప్రభుత్వం మదిన్నిశ్చయంగా ఆశిస్తున్నది.

జావా, సుమత్రాలలోని ఏ ప్రాంతాలలోనైతే శాంతి భద్రతల పరిరక్షణకు డచ్చివారు స్వయంగా బాధ్యత వహించడం అవసరమో వాటిని స్పష్టంగా త్వరలోనే సూచిస్తాం.

ఆ ప్రాంతాలలోని పరిస్థితిని గురించి వాస్తవము తెలిసినంతనే ఈ స్పష్టీకరణ జరగగలదు.

ఆయా ప్రాంతాలలోని పరిస్థితుల పరిణామం తెచ్చిపెడుతున్న ప్రమాదాన్నిబట్టి ప్రజల ప్రాణరక్షణపట్ల, ఆస్తిపాస్తుల రక్షణపట్ల తనకు గల బాధ్యతను పూర్తిగా నెరవేర్చడానికి నెదర్లెండ్స్ ప్రభుత్వం నిశ్చయించుకొంది. బాధ్యతా నిర్వహణకై తనకు గల అన్నివిధ సాధనాలను వినియోగించవలసిన మాటా నెదర్లెండ్స్ ప్రభుత్వం నొక్కిచెబుతున్నది.

భద్రతాసంఘ సందేశాన్ని డచ్‌వారుగాని, తాము గాని గానీ మరొక మధ్యవర్తిమార్గంద్వారా జోగ్జకార్తాలోని రిపబ్లికన్ ప్రభుత్వానికి తెలియజేయ వలసినది తాము బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియాలకు గాని, ఇండియాకుగాని సూచించడం సంభవమని అన్నాడు.

రేపు అర్ధరాత్రివేళకే సరిగా యుద్ధం విరమించవలసినదిగా తమ సేనలను ఆదేశించడానికి రిపబ్లిక్‌కు వ్యవధి వుండకపోవచ్చునని, నాలుగు రిపబ్లికన్ మండలాలలోని సేనానులకు యుద్ధ విరమణ ఉత్తరువు నందజేయడంలో చిక్కులు ఏర్పడవచ్చునని ఆయన అన్నాడు.

భద్రతాసంఘం సందేశాన్ని డాక్టర్ కోయెట్స్ తనకు అందజేసిన సమయంలో యుద్ధవిరమణ సమస్యనుగురించిగాని, రాయబారాల పునరారంభాన్ని

(మిగతా 3 వ పేజీలో)

## జావాలో డచ్చివారి కుతంత్రం

### విభజించి పాలించే సూత్రాన్ని అనుసరిస్తున్న సూచన

మెడాన్‌కు స్వపరిపాలన ప్రదానంలోని ఆంతర్యం

బటేవియా, ఆగస్టు 3—

మెడాన్ పౌరులు కొన్నివేలమంది తూర్పు సుమత్రాను ప్రత్యేక స్వతంత్రరాజ్యంగా చేసి, ఇండొనీసియా యునైటెడ్ స్టేట్స్ ఫెడరేషన్ చేర్చవలసినదని ప్రత్యక్షంగా సూచించారని నేడు నెదర్లెండ్ ఇన్ఫర్మేషన్ ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

తూర్పు సుమత్రాలో మేలైన రబ్బరు, ప్రశస్తమైన పొగాకుతోటలు ఎన్నో వున్నవి.

పెక్కుమంది పౌరులు డచ్చి పతాకాలతో విల్హెల్మినా రాణి పేరున జయధ్వానాలు చేస్తూ, తూర్పు సుమత్రాలో శాంతిభద్రతలను నెలకొల్పినందుకు కృతజ్ఞత తెలియజేశారని కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

"ఇండొనీసియాలో నిర్మాణాత్మకవర్గానికి చెందినవారని మీ వైఖరే తెలుపుతున్నది." అని అక్కడి డచ్ కమీషనర్ డాక్టర్ జె. వాండ్ వెల్ వీరి నుద్దేశించి అన్నాడట.

రిపబ్లిక్‌నుంచి వశపరుచుకొన్న భూభాగాన్ని అనేక చిన్నచిన్న రాష్ట్రాలుగా విభాగించి, "విభజించి పాలించే" సూత్రాన్ని డచ్చివారు అనుసరిస్తున్నారని రిపబ్లికన్ వర్గాలు పదేపదే ఆరోపిస్తున్నవి. డచ్ ఉద్యోగులు గత వారంలో మొత్తం రిపబ్లిక్ భూభాగంలో ఏడు కొత్త రాష్ట్రాలు ఆవిర్భవించగలవని జోస్యం చెప్పారు.

ప్రజల అభిమతాన్ని అనుసరించే ఈ రాష్ట్రాల నిర్మాణం ప్రతిపాదించబడుతున్నదట.

## ఇండొనీసియాలో ఇండియా రాయబారి

న్యూఢిల్లీ, ఆగస్టు 3—

ఇండొనీసియాలో రాయబారిని నియమించడం విషయమై భారత ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తున్నదని యునైటెడ్ ప్రెస్ తెలుపుతున్నది. డాక్టర్ షారియర్ ఇటీవల ఢిల్లీలో ఈ విషయాన్ని గురించి పండిట్ నెహ్రూతో సంప్రతించాడట.

## పాకిస్థాన్‌లో జాతీయపతాక

కరాచీ, ఆగస్టు 3—

ఆగష్టు 15 వ తేదీన కరాచీలోవున్న భారత ప్రభుత్వ ఆహార పదార్థాల డైరెక్టర్ కార్యాలయం మీద ఇండియా జాతీయపతాక ప్రతిష్ఠాపించబడగలదని తెలుస్తున్నది.

పాకిస్థాన్ మొత్తంలో ఇండియా జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠాపించుకొనగల ప్రభుత్వ కార్యాలయం ఇది ఒక్కటే ననికూడా తెలుస్తున్నది.

(యు. పి. ఐ.)

## డచ్చి కె. ఎల్. ఎం. విమానాలపై నిషేధం

ఇండియాలో దిగరాదని

కరాచీ, ఆగస్టు 3—

పెట్రోల్ నింపుకొనడం మొదలైన సౌకర్యాల కోసం కరాచీలో దిగరాదని డచ్ కె. ఎల్. ఎం. విమానాలను నిషేధిస్తూ, ఇండియా ప్రభుత్వం ఒక ఉత్తరువు చేసింది. ఈ ఉత్తరువు కరాచీలోని డచ్ అధికారులకు ఆగస్టు రెండవ తేదీ రాత్రి అందజేయబడింది.

# "భద్రతాసంఘ ఆదేశాన్ని శిరసావహిస్తున్నాము"

## ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రకటన

### మధ్యవర్తిత్వానికి పెక్కు రాజ్యాల ప్రతినిధులతో సంఘం ఏర్పాటుచెయ్యమని సూచన

### సేనల ఉపసంహరణ జరగనిదే ఉత్తరువు ప్రయోజనకరం కాజాలదని హెచ్చరిక

బటేవియా, ఆగస్టు 4—

పద్నాలుగు రోజులనుంచి ఇండొనీసియాలో సాగుతున్న యుద్ధాన్ని నిలిపివేయవలసినదిగా భద్రతా సంఘ సభ చేసిన ఉత్తరువును అమలుజరపడంలో యావచ్ఛక్తినీ వినియోగించడానికి తాను సంసిద్ధమై వున్నానని ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రభుత్వం జోగ్జకార్తా రేడియోలో నిన్న రాత్రి అధికారపూర్వకంగా ఒక ప్రకటనను బ్రాడ్‌కాస్ట్ చేసింది. తమ వివాదంలో మధ్యవర్తిత్వం నెరపడానికి పెక్కు దేశాల ప్రతినిధులుగల ఒక సంఘాన్ని నియమించవలసిందిగా భద్రతా సంఘాన్ని రిపబ్లిక్ ప్రభుత్వం కోరింది కూడా.

ఈ ప్రకటనలోనే ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రభుత్వం ఈ క్రింది విషయాలను సూచించింది.

మొదటిది: డచ్చివారు ఇండొనీసియనులు అంగీకరించదగు పెక్కుదేశాల ప్రతినిధులతో కూడిన సంఘం మధ్యవర్తిత్వం భద్రతా సంఘ సభ విస్పష్టపరచాలని జరిగినదానికి రిపబ్లిక్ సూత్ర ప్రాయంగా [illegible].

రెండవది: యుద్ధవిరమణకై రేగియున్నంగా తాము భద్రతా సంఘ సభను కోరడానికి అనుగుణంగా మిత్రరాజ్య ప్రణాళిక లక్ష్యాలకు, సిద్ధాంతాలకు మిత్రరాజ్యాలమితి [illegible] సూచించే నిర్ణయాన్ని భద్రతాసంఘసభ చేసినందుకు ఆ నిర్ణయానికి ఇండొనీసియన్ రిపబ్లిక్ అత్యంత ప్రాధాన్యాన్ని ఇస్తున్నది.

మూడవది: రిపబ్లిక్‌కు ఇంకా భద్రతాసంఘ సభ సందేశం అధికారికంగా అందలేదు. అది త్వరలో అందగలదనే ఆశిస్తున్నది.

నాలుగవది: గత రెండు సంవత్సరాల అనుభవాన్ని పురస్కరించుకొని ఇండొనీసియన్ [illegible] ఉపసంహరించుకునే వరకు రిపబ్లిక్ భావిస్తున్నది.

అయిదవది: భద్రతాసంఘం సభ నిర్ణయం సక్రమంగా, న్యాయయుక్తంగా అమలుజరగడానికి అనుగుణంగా ఆ నిర్ణయాన్ని వినియోగించడానికి [illegible] రిపబ్లిక్ [illegible].

[illegible]

ఉభయపక్షాల సైన్యాలు గత సంవత్సరం అక్టోబర్ 14 వ తేదీన నిర్ణయించుకొన్న [illegible] రిపబ్లిక్ [illegible].

ఇండొనీసియా [illegible] ఇండొనీసియనుల మధ్య [illegible] వివాదంలో ప్రారంభమైన సంబంధబాంధవ్యాల చరిత్రలో డాక్టర్ ఫాన్‌మూక్ నిన్నరాత్రి చేసిన రేడియో ప్రకటనలో మరొకఅధ్యాయం ప్రారంభమౌతున్నదనికూడా రిపబ్లికన్ ప్రభుత్వప్రకటన తెలుపుతున్నది.

యుద్ధ విరమణవిషయమై రేడియోలో ప్రకటన చెయ్యడానికిముందే డచ్చిఅధికారులు ఏడుగురు ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రముఖులను విడుదల చేశారు.

## బటేవియాలోని రిపబ్లిక్ కార్యాలయాలు

### పునః ప్రారంభానికి 'తాత్కాలికంగా' అనుమతించమని డాక్టర్ కోయెట్స్ ప్రకటన

బటేవియా, ఆగస్టు 4—

భద్రతాసంఘ సభ యుద్ధవిరమణ సందేశాన్ని జోగ్జకార్తాకు నిన్నరాత్రి ప్రొద్దుపోయినతరువాత ఒకసారి నేటిఉదయం మరొకసారి డచ్చి రేడియో బ్రాడ్‌కాస్ట్ చేసింది.

బటేవియాలోని ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రభుత్వ కార్యాలయాల పునఃప్రారంభానికి "తాత్కాలికంగా" అనుమతించబడినదని డాక్టర్ ఫాన్‌మూక్ మంత్రివర్గ నాయకుడు డాక్టర్ పి. జె. కోయెట్స్ నేటిఉదయం అన్నాడు.

అరెస్టు చెయ్యబడిన రిపబ్లికన్ ప్రజల కేసులను డచ్ అటార్నీ జనరల్ పరిశీలిస్తున్నాడని, అప్పుడే చాల మంది విడుదల చెయ్యబడ్డారని ఆయన అన్నాడు.

[illegible] విచారించడానికి తగిన సిద్ధమైన గల యుద్ధ ఖైదీలు. అరెస్టయిన ఇతర పౌరులు ఇకా నిర్బంధంలో వుంచబడతారని కూడా డాక్టర్ కోయెట్స్ అన్నాడు.

ఇ [illegible], ఆగస్టు 3—

[illegible] అరెస్టు చేయబడినారు.

## షారియర్ హెచ్చరిక

### "ఇండొనీసియన్ రిపబ్లికు ప్రజలపై ఇక అక్రమంగా, అన్యాయంగా చర్యలు జరపమని డచ్ ప్రభుత్వం పూచీపడాలి"

బొంబాయి, ఆగస్టు 4—

"ఇండొనీసియనులపై అక్రమం, అసమంజసం కాగల చర్యలను తిరిగి జరపబోమని డచ్‌వారు హామీ నివ్వాలి" అని మాజీ ఇండొనీసియన్ ప్రధాని, రిపబ్లిక్ అధ్యక్షుని సలహాదారు అయిన డాక్టర్ షారియర్ నేడు అన్నాడు.

ఢిల్లీనుంచి నిన్న విమానంమీద బొంబాయికి వచ్చిన డాక్టర్ షారియర్ నేటి ఉదయం విమానంలో లేక్‌సక్సెస్‌కు బయలుదేరి వెళ్ళాడు.

అమెరికాకు బయలుదేరి వెళ్లడానికి పూర్వం డాక్టర్ షారియర్ పత్రికాప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ ఇలా అన్నాడు:—

"ఇండొనీసియాలో పెక్కు సమస్యలు నిజంగా పరిష్కారం కానేలేదు.

ఈ పరిస్థితిలో అంతర్జాతీయంగా జరిగిన ఈ చర్య పర్యవసాన పరిణామాలు ఏ విధంగా వుండగలవో నాకు బోధపడడంలేదు. భద్రతాసంఘం ఉభయపక్షాలమధ్య ఏర్పడిన చిక్కులను పరిశీలించి, పరిష్కరించి, అక్కడి సంఘటనలను గమనిస్తూ వుండగలదో, లేదో నాకు గ్రాహ్యం కావడంలేదు.

"కేవలం యుద్ధంమాత్రమే విరమించబడి ఆతర్వాత మరేమీ సంభవించనిపక్షంలోనేమి, తాము గెలుచుకొని ఆక్రమించుకొన్న ప్రాంతాలలో బలాలను తమ ప్రాబల్యాన్ని స్థిరపరుచుకొనడానికి డచ్చివారికి అవకాశమిచ్చేపక్షంలోనేమి డచ్చివారికే అధికంగా ప్రయోజనం సమకూడగలదు. ఈ కారణంచేతనే పరిస్థితి స్పష్టంగా లేదని నేను అనగలుగుతున్నాను.

"కాగా, ఒడంబడికను డచ్‌వారు అతిక్రమించడానికిపూర్వం ఇండొనీసియనులకు ఏ ప్రతిపత్తి వుండెదో, అక్కడనుంచే కొత్త సమావేశాలు ప్రారంభం కావడం ఆవశ్యకమని రిపబ్లికన్ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

"ఇండొనీసియన్ ప్రజలపట్ల డచ్‌వారు సాగించిన అక్రమ అన్యాయపు చర్యల న్యాయ్యానే వారి పక్షంలో యోచించవలసి వుంటుంది. ఈ విషయాలన్నీ తరచిచూచి పరిష్కరించ జాలగలవారికి భద్రతాసంఘానికి అవకాశం కలదో లేదో నాకు స్పష్టమవడంలేదు. కనుకనే వాస్తవిక పరిస్థితులను తెలిసికొనడానికి నేను అమెరికాకు బయలుదేరి వెళుతున్నాను."

మధ్యవర్తిత్వం ఏ విధంగా వుండగలదన్న ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ: డాక్టర్ షారియర్ ఇలా అన్నాడు:

"యుద్ధ విరమణకు భద్రతాసంఘం చేసిన నిర్ణయాన్ని, ఇండియా ఆస్ట్రేలియాలో చేసిన ప్రతిపాదనలను రిపబ్లికన్ ప్రభుత్వం ఆమోదించినాననే మధ్యవర్తిత్వాన్ని పూర్తిగా మన్నిస్తున్నది."

అయితే ఈ మధ్యవర్తిత్వం ఎవరు నేర్పగలరో, ఏవిధంగా నేర్పగలరో తనలో బోధపడడం లేదని ఈయనన్నాడు.

తాము ఆక్రమించుకున్న ప్రాంతాలను బలపరచుకొనడానికి డచ్చివారికి అవకాశం ఇవ్వబడుతుందో, లేక, యుద్ధాత్పూర్వపు స్థానాలకు తమ సేనలను ఉపసంహరించుకోవలసినదిగా ఆదేశించబడుతారో ఇంకా నిర్ణయం కావలసివుందన్నాడు.

ఇండియా ఆస్ట్రేలియాల ప్రతిపాదనలలో కొంత తేడా వున్నదని, ఇండియా ప్రతిపాదనలో వాదనకు ఎక్కువ అవకాశం కలదనీ, అయితే ఉభయదేశాల ప్రతినిధులుకూడా ఇండొనీసియా విషయమై వాదించడంలో తోడ్పడ్డారనీ డాక్టర్ షారియర్ అన్నాడు.

ఒక్క యుద్ధ విరమణ ఉత్తరువును అమలు జరిపి పూరుకోవడం నిష్ప్రయోజనమే కాగలదనీ, కనక ఇట్టి చర్యలను తిరిగి జరపబోమని డచ్ వారినుంచి హామీ కోరాలనికూడా ఈయన అన్నాడు.

లేక్‌సక్సెస్‌లో తన కార్యభారం త్వరలో ముగియగలదని తాను త్వరలోనే ఇండియా మీదుగా ఇండొనీసియాకు తిరిగి వెళ్ళిపోగలనని ఆశిస్తున్నానని కూడా మాజీ రిపబ్లికన్ ప్రధాని అన్నాడు.

## బొంబాయికి షారియర్ ఆగమనం

తొలివార్త

బొంబాయి, ఆగను 3—

మాజీ ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ షారియర్ నేడు ఢిల్లీనుంచి ఇక్కడికు విమానంలో వచ్చాడు రేపు విమానంలో అమెరికాకు బయలుదేరి వెళుతున్నాడు.

విమానాశ్రయం నగర రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. కె. పటేల్, బొంబాయి మేయర్ ఏ. పి. సబావాలా హాతిసింగ్ దంపతులు డాక్టర్ షారియర్‌ను కలుసుకొన్నారు.

ఇండొనీసియన్ ప్రజలపట్ల భారత ప్రజలు చూపిన సానుభూతి సహాయాలు తనకు ఆశ్చర్యానందాలు కలిగించినవని ఈయన అన్నాడు.

ఇండొనీసియా సమస్య చర్చించవలసినున్న భద్రతా సంఘ సభ కార్యక్రమాన్ని తాను అతిశ్రద్ధగా పరిశీలిస్తున్నానన్నాడు.

న్యూయార్క్‌కు పయనమై వెళ్ళడానికిపూర్వం బొంబాయిలోని అమెరికన్ కాన్సల్‌ను కలుసుకొంటానన్నాడు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ మిత్రరాజ్య సమితి తన్ను ఆహ్వానించలేదని, భద్రతాసంఘం లోని భారతప్రతినిధి ప్రతిపాదనకు [illegible] మిస్టర్ ఆసఫాలీ తాను కలుసుకొంటానని డాక్టర్ షారియర్ అన్నాడు.

బొంబాయిలో ఈయన శ్రీ హాతిసింగు అతిథిగా వుంటున్నాడు.

# కొత్త గవర్నర్లు

## ఇండియా కార్యాలయం ప్రకటన

### సి. ఆర్, త్రివేది, పక్వాసా, దౌలత్‌రామ్, కట్జూలు

### మద్రాసు, బొంబాయి, అస్సాములకు పాతవారే

### సింధు రాష్ట్రానికి గులాం హుస్సేన్ హిదయతుల్లా

లండన్, ఆగస్టు 3—

ప్రస్తుతం మద్రాసు, బొంబాయి, అస్సాం రాష్ట్రాల గవర్నర్లుగా పనిచేస్తున్నవారిని ఆగస్టు 15 వ తేదీని ఇండియన్ డొమినియన్ నెలకొన్న తర్వాత కూడా ఆ రాష్ట్రాల గవర్నర్లుగా పనిచేయమనికోరగా, వారు అందుకు అంగీకరించారని నేడు ఇండియా కార్యాలయం ప్రకటించింది.

లెఫ్టినెంట్ జనరల్ సర్ ఆర్చిబాల్డ్ నై—మద్రాసు.
కలనల్ సర్ డేవిడ్ జాన్ కోల్విల్లీ—బొంబాయి.
సర్ మహమ్మద్ అక్బర్ హైదరీ—అస్సాం.

తక్కిన రాష్ట్రాలకు క్రింద సూచించినవారిని ఆగస్టు 15 వ తేదీ తర్వాత గవర్నర్లుగా నియమించడానికి జార్జిరాజు అంగీకరించాడు.

### ఇండియన్ యూనియన్‌లో

శ్రీ సి. రాజగోపాలాచారి—పశ్చిమ బెంగాల్.
సర్ చందూలాల్ ఎం. త్రివేదీ—తూర్పు పంజాబ్.
శ్రీ మంగల్‌దాస్ పక్వాసా—మధ్యరాష్ట్రం, బేరార్.
శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం—బీహార్.
డాక్టర్ కైలాస్‌నాథ్ కట్జూ—ఒరిస్సా.

### పాకిస్థాన్ రాష్ట్రాలలో

సర్ రాబర్ట్ ఫ్రాన్సిస్ మూడీ—పశ్చిమ పంజాబ్.
సర్ గులాం హుస్సేన్ హిదయతుల్లా—సింధు.
సర్ జార్జ్ కన్నింగ్‌హాం—సరిహద్దురాష్ట్రం.

సంయుక్తరాష్ట్రాల గవర్నర్‌గా డాక్టర్ బి. సి. రాయ్ నియామకాన్ని మున్ముందు ఆమోదించడానికి జార్జి రాజు అంగీకరించాడు. డాక్టర్ బి. సి. రాయ్ ప్రస్తుతం అమెరికాలో వున్నాడు. సంయుక్తరాష్ట్రాల తాత్కాలిక గవర్నర్ నియామకాన్ని గురించి ప్రత్యేక ప్రకటన త్వరలో జరగగలదు.

తూర్పు బెంగాల్ గవర్నర్ పదవినిగురించి ఇండియన్ కార్యాలయం మరొక ప్రకటన చేస్తుంది.

డాక్టర్ బి. సి. రాయ్ వచ్చేవరకు సంయుక్తరాష్ట్రాల గవర్నర్ పదవిని నిర్వహించడానికి శ్రీమతి సరోజినీనాయుడు అంగీకరించినట్టు న్యూఢిల్లీ వార్తలు తెలుపుతున్నవి.

రాష్ట్ర గవర్నర్ పదవిని ఒక మహిళ నిర్వహించడం ఇదే ప్రథమం.

"స్వేచ్ఛను ప్రేమించే విహంగాన్ని పంజరబద్ధం చేస్తున్నారు" అని శ్రీమతి సరోజినీదేవి తన తాత్కాలిక గవర్నర్ పదవినిగురించి విలేఖరులు ప్రశ్నించగా అన్నది.

## గవర్నర్స్-జనరల్ నియామకం

### ప్రభుత్వ ప్రకటన

ఇండియా కార్యాలయం క్రిందివిధంగా ప్రకటిస్తున్నది:

"జులై 10 వ తేదీని కామన్సుసభలో ఇండియా ఇండిపెండెన్స్ బిల్లును రెండవసారి ప్రతిపాదిస్తూ బ్రిటిష్ ప్రధాని బిల్లు ఆమోదింపబడగానే ఇండియన్ యూనియన్‌కు లార్డ్ మౌంట్‌బాటెన్‌ను, పాకిస్థాన్‌కు మహమ్మదాలీ జిన్నాను గవర్నర్స్ జనరల్‌గా నియమించాలనే సూచనను జార్జిరాజు సమ్మతించగలడని తెలిపాడు.

"కాగా, ప్రస్తుతం రాజు మౌంట్‌బాటెన్‌ను ఇండియన్ యూనియన్‌కు, మిస్టర్ మహమ్మదాలీ జిన్నా (బారిస్టర్-ఎట్-లా)ను పాకిస్థాన్‌కు గవర్నర్స్ జనరలుగా నియమించడానికి అంగీకరించాడు.

"భారతదేశంలోని రాష్ట్రాల ఇప్పటి గవర్నర్లంతా వైస్రాయికి తమ రాజీనామాలు అందజేశారు.

"మద్రాసు, బొంబాయి, అస్సాం రాష్ట్రాల గవర్నర్లు మాత్రం ఆగస్టు 15 తర్వాతకూడా ఆ రాష్ట్రాల గవర్నర్లుగా వ్యవహరించాలని కోరగా వారు అందుకు అంగీకరించారు.

"క్రిందివారిని రాష్ట్రాల గవర్నర్లుగా నియమించడానికి జార్జిరాజు అంగీకరించాడు:—

"ఇండియన్ డొమినియన్: పశ్చిమ బెంగాల్—మిస్టర్ సి. రాజగోపాలాచారి. తూర్పుపంజాబ్—సర్ సి. ఎం. త్రివేది. మధ్యరాష్ట్రం, బేరార్—మిస్టర్ మంగల్‌దాస్ పక్వాసా. బీహార్—మిస్టర్ జయరాందాస్ దౌలత్‌రాం. ఒరిస్సా—డాక్టర్ కైలాస్‌నాథ్ కట్జూ.

"పాకిస్థాన్ డొమినియన్: పశ్చిమ పంజాబ్—సర్ రాబర్ట్ ఫ్రాన్సిస్ మూడీ. సింధు-సర్ గులాం హుస్సేన్ హిదయతుల్లా, సరిహద్దు రాష్ట్రం-సర్ జార్జి కన్నింగ్‌హాం.

"ప్రస్తుతం అమెరికాలో వున్న డాక్టర్ బి. సి. రాయ్‌ని సంయుక్త రాష్ట్రాల గవర్నరుగా నియమించడానికి మున్ముందు అంగీకరిస్తాననికూడా జార్జిరాజు అన్నాడు. తాత్కాలిక గవర్నర్ పదవిని గురించి ప్రత్యేక ప్రకటన జరగగలదు.

"తూర్పు బెంగాల్ గవర్నర్ నియామకాన్ని గురించికూడా మున్ముందు ప్రకటిస్తారు."

బొంబాయి గవర్నర్ సర్ జాన్ కోల్విల్లీ ఉద్యోగకాలం త్వరలో సమాప్తి కానున్నప్పటికీ, ఈ సంవత్సరం కడపటివరకూ గవర్నర్‌గా పనిచేయడానికి అంగీకరించాడని తెలుస్తున్నది.

నూతన గవర్నర్ల జీవిత విశేషాలు:—

### శ్రీ ఎం. పక్వాసా

సి. పి., బేరార్ గవర్నర్‌గా నియమింపబడనున్న శ్రీ మంగల్‌దాస్ మనోహర్‌రాం పక్వాసా 1882 మే 7 వ తేదీని జన్మించాడు. బొంబాయి ఎల్ఫిన్‌స్టన్ పాఠశాలలోను, కళాశాలలోను విద్యాభ్యాసం చేశాడు. బి. ఎ. లో ధీరజ్‌లాల్ మథురాదాస్ విద్యార్థివేతనాన్ని, ఎల్. ఎల్. బి. లో

(మిగతా 3వ పేజీలో)

ది గోదావరి షుగర్స్ అండ్ రిఫైనరీస్ లిమిటెడ్

ఫ్యాక్టరీ భవనాల శంకుస్థాపనోత్సవం

డాక్టర్ బి. వి. నాథ్, సి. ఐ. ఇ., డి. ఎస్. సి. ఎఫ్. ఆర్. ఐ. సి. (లండన్) ఎఫ్. ఎన్. ఐ., ఎఫ్. ఏ. ఎస్. సి.,

(ఇదివరలో ఢిల్లీ ఇంపీరియల్ అగ్రికల్చరల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్, మద్రాసు వ్యవసాయశాఖ డైరెక్టర్)చే

తణుకు (పశ్చిమ గోదావరి జిల్లా)లో

కంపెనీ ఫ్యాక్టరీ నిర్మాణ స్థలంవద్ద 1947 ఆగస్టు 8 వ తేదీ శుక్రవారం సాయంకాలం 5.30 గంటలకు జరపబడుతుంది

ఈ సందర్భంలో సభకు రావుబహదుర్ ఎన్. సీతారామ స్వామినాయుడు, ఎల్. ఏజి. (నెల్లూరుమీదవున్న హెడ్‌క్వార్టర్స్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్) అధ్యక్షత వహించడానికి దయతో అంగీకరించారు

ఈ శంకుస్థాపనోత్సవానికి తమ మిత్రుల నందరిని కంపెనీ డైరెక్టర్లు బోర్డువారు ఆహ్వానందంగా ఆహ్వానిస్తున్నారు

## టెండర్ నోటీసు

ఇందుమూలముగా తెలియజేయునది యేమనగా 1947-48 వ సంవత్సరమునకు ఈ క్రింది వాను ఖరచినవాటిని సరఫరాచేయుటకు సీల్డు టెండర్లు 20-8-47 వ తేదిన సాయంకాలము 5 గంటల వరకు తీసుకొనబడును. టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారి విలాసమునకు పంపవలెను.

1. 80 నీటుల నోటీసు బోర్డులు (Street Notice Boards)
2. ఆఫీసు స్టేషనరీ.
3. పెట్రోమాక్సు లయిట్లు, లేబీ పెట్రోమాక్సు లయిట్లు స్పేరు పార్టులు.
4. ఎండు గడ్డి, పచ్చిక.
5. పులవపిండి.

మరియు కోతులను పట్టి 15 మైళ్లదూరములో వదలుటకు.

ఇతర వివరములకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు వ్రాసి తెలుసుకొనవచ్చును.

జి. వి. క్రిష్ణయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
వంమనేరు పంచాయతీబోర్డు ఆఫీసు, 1-8-47.

## అమ్మకానికి

ఎండిన ముడి మేక చర్మాలు, గొర్రె చర్మాలు, అత్యధిక వర్షాల లభిస్తాయి. వెంటనే వ్రాయండి: జోషీ అండ్ కో 38 మెయిన్‌రోడ్ రాయపురం మద్రాసు.

## అమ్మకము

మావద్ద 22", 24", 26" పై జుల కిల్లాతు ప్రెస్సులు, పెల్లర్లు, కాటాగుల్లు తయారుగాయున్నవి. కావలసినవారు అత్యవసరముయిా క్రింది వ్రాయకోరె వారు:

ది నేషనల్ యింజినీరింగ్ వర్క్సు.
జోడే అప్పారావు (పార్టనర్), కాకినాడ

"Break Pills" దిగంబర మునిపుంగవులచే [illegible]. తన విషాదముల చేర్పక, కస్తూరి, [illegible] హిమాలయపర్వత వనమూలికలతో [illegible] లోకములో [illegible] కలిగించుటకు [illegible] రు. 5/- డాక్టర్ ఎ. కనకరాజు, చికాకోలు.


## «నిజాం బేరారును ముట్టడించలేదు»

### శ్రీ శంకరరావ్‌దేవ్ ప్రకటన

నాగపూర్, ఆగస్టు 2:—

బేరార్ ప్రజలు కలవరపడక, నానాటికీ సంక్లిష్టమవుతున్న రాజకీయ పరిణామాన్ని ఓర్పుతో గుర్తిస్తూ వుండాలని అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శి శంకరరావ్‌దేవ్ నేడు పత్రికా రచయితల సమావేశంలో ఉద్బోధించారు. బేరార్ కాంగ్రెస్ నాయకులు, తక్కిన ప్రజానాయకులు బేరార్ సమస్యను క్లిష్టతరం చేస్తున్నారని, ఆక్షేపిస్తూ, ఇటీవల బేరార్ స్వతంత్ర సంఘం చేసిన తీర్మానాన్ని ప్రస్తావించారు. నిజంగా నిజాం బేరార్‌పై దాడి జరిపే పక్షంలో లేనిపోని పుకార్లు వ్యాపింపజేసేవారంతా బేరారును ఎలా రక్షించగలుగుతారో తాను గ్రహించలేకున్నానని శ్రీ దేవ్ ఆశ్చర్యం ప్రకటించారు. బేరార్‌ను ముట్టడించడమంటే అతి సాహసానికి నిజాం పాల్పడదని శంకర్‌దేవ్ తన అభిప్రాయం ప్రకటించాడు.

బేరార్ ప్రజలు కేంద్రప్రభుత్వంపై విశ్వాసం వుంచాలని. కేంద్రప్రభుత్వం ఈ సందర్భంలో తగినచర్యలు తీసుకుంటుందని, ప్రస్తుతంవున్న ప్రభుత్వం కాంగ్రెస్‌వారిదే గనుక కాంగ్రెస్ సంఘాలన్నీ ప్రభుత్వంతో సహకరించాలని కోరారు.

## చైనా అంతర్యుద్ధం:

## కమ్యూనిస్టులపై కొత్తముట్టడికి సన్నాహం

### ప్రభుత్వ సేనల సమీకరణ

షాంగ్‌హై, ఆగస్టు 3—

గత నెలలో కమ్యూనిస్టు సేనల వశమైన సారిన్‌పింగ్ రైల్వే కూడలిపై కొత్తముట్టడి జరిపేందుకుగాను ఈశాన్య చైనాలోని హోపే రాష్ట్ర రాజధాని పాటింగ్‌కు ఆగ్నేయంగావున్న హోకీన్ వద్ద చైనా ప్రభుత్వ సేనలు సమీకరించబడుతున్నవని చైనా పత్రికల వార్తవల్ల తెలుస్తున్నది.

మంచూరియాలోని ముక్డెన్‌చాన్‌చున్‌ల మధ్యగల రైల్వే మార్గాన్ని బాగుచేయడానికై అదనంగా కొన్ని దళాలు పంపబడినవి. ఈ రైల్వే మార్గం ఇటీవల జరిగిన యుద్ధంలో బాగా దెబ్బతినిపోయింది. ఇక తిరిగి సంఘటనలు జరగక పోయినట్టయితే రెండు నెలల్లో ఈ రెండు నగరాలమధ్య రైళ్లు నడవగలవట.

## "వైస్రాయ్:భవనం" పేరు మార్పు

న్యూఢిల్లీ, ఆగస్టు 3—

ఆగస్టు 15 వ తేదిన ప్రభుత్వాధికారం డొమినియన్ ప్రభుత్వానికి అప్పగించబడగానే, "వైస్రాయిభవనం" పేరు మార్చబడుతుందని. అనాటినుంచి అది "ప్రభుత్వభవనం"గా వ్యవహరింపబడగలదని తెలుస్తున్నది.


# ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక

1947 ఆగస్టు 5, మంగళవారం


## యుద్ధ విరమణ

వారు ఏదేశానికి చెందిన వారైనా, ఒక్క మూసలో పోతపోయబడిన వారే ఇంపీరియలిస్టు లందరు.

ఇండొనీసియాలో యుద్ధ విరమణను గురించి డచ్ లెఫ్టినెంట్ గవర్నర్ జనరల్ డాక్టర్ ఫాన్ మూక్ చేసిన ప్రకటన మనకు సుపరిచితమైనదిగా కానరావడానికి విభిన్నదేశస్థులైనప్పటికీ సామ్రాజ్యవాదులలో కానవచ్చే ఈ సన్నిహితత్వమే కారణం.

"అక్రమ చర్యలు", "శాంతి భద్రతల రక్షణ", "అనివార్యమైనందున సాయుధబల ప్రయోగం"—ఇత్యాది పదజాలాన్ని బ్రిటిష్ ఇంపీరియలిస్టులు మనకు సుపరిచితం చేశారు. అంచేత ఈ పదజాలాన్నే నేడు ఇండొనీసియా విషయంలో డచ్ యింపీరియలిస్టులు ఉపయోగిస్తున్నారంటే, ఎంతటి స్వార్థానికి ఎంతటి క్రౌర్యానికి, ఎంతటి కపటానికి ఇవి మేలిముసుగులో మనం ఊహించుకొనగలము.

అందరు యింపీరియలిస్టులవలెనే డాక్టర్ ఫాన్ మూక్ కూడా శ్రీరంగ నీతులను చెప్పడంలో, ధర్మపన్నాలు ఏకరవు పెట్టడంలో ఆరితేరినవాడు గనుక, దౌష్ట్యానికి దిగినవారేమి, దురాక్రమణకు యత్నించిన వారేమి, దౌర్జన్యాల్ని ప్రారంభించినవారేమి ఇండొనీసియనులేనని, తాము అవ్యాజానురాగ కరుణా విశేషంతో కేవలం ఇండొనీసియనుల యోగక్షేమాల రక్షణకై శక్తివంచనలేని కృషిచేస్తున్నామని నిన్న బటేవియా నుంచి తాను చేసిన బ్రాడ్‌కాస్ట్ ప్రసంగంలో ధ్వనించారు.

ఈ ప్రసంగం ఎవరిని మోసగించినా, ప్రాచ్యజాతిని—ముఖ్యంగా భారతీయులను—మోసగించలేదు.

హాలెండ్ పాశ్చాత్య దేశమైతే, ఇండొనీసియా ప్రాచ్యదేశం. దానికీ, దీనికీ మతంలోగాని, భాషలోగాని, విజ్ఞానంలోగాని, సంస్కృతిలోగాని, సాంప్రదాయాలలో గాని ఎట్టి సంబంధం లేదు. బ్రిటిష్‌వారు ఇండియాను పరిపాలించడం ఎంత విపరీతమో, డచ్‌వారు ఇండొనీసియాపై ఆధిపత్యాన్ని వహించడం అంత విపరీతమే. అంచేత బ్రిటిష్ వారికి "క్విట్ ఇండియా" కర్తవ్యమైనట్టే. డచ్‌వారికి "క్విట్ ఇండొనీసియా" తప్ప మరి కర్తవ్యం లేదు.

అయితే, డాక్టర్ [illegible] మూక్ ప్రకటనను చూ[illegible]డచ్‌వారు ఇందుకు ఎంతమాత్రం సుముఖంగా లేరని స్పష్టపడుతున్నది. ఇండొనీసియా సమస్య అమెరికా మధ్యవర్తిత్వం ద్వారానో, మిత్రరాజ్య సమితి శ్రద్ధాసక్తుల ద్వారానో, అన్య విధంగానో పరిష్కారం కాగలలోపల, ప్రస్తుత యుద్ధచర్యల ప్రారంభానికి పూర్వం డచ్‌బలాలు ఎక్కడ నిలిచివున్నవో అక్కడికి అవి తిరిగి వెళ్ళడం ప్రస్తుతం కనీస ధర్మం. ఈ కనీస ధర్మాన్ని డచ్‌వారు మన్నించగలరనే సూచన డాక్టర్ ఫాన్‌మూక్ ప్రకటనలో లేదు సరిగదా, తాము గతపక్షంలో జరిగిన యుద్ధంలో ఆక్రమించుకున్న భూభాగాలలో శాంతి, భద్రతల రక్షణ బాధ్యత తమదేనని ఆయన అంటున్నాడు కూడా.

ఈ విపరీత ప్రతిపాదనను సహించినపక్షంలో ప్రస్తుత యుద్ధ విరమణ—డాక్టర్ షారియర్ చెప్పినట్టు—డచ్‌వారికి అత్యంత ప్రయోజనకారిగా పరిణమించవచ్చు. ఈ ప్రమాదాన్ని నివారించాలన్నా—ఇండొనీసియనులకు న్యాయం జరగాలన్నా—డచ్ బలాలు పక్షంనాటి తమ స్థానాలకు మరలిపోవడమే కాకుండా, ఇండొనీసియా సమస్య పరిష్కారం కాగలలోపల తిరిగి ఏదో ఒక సాకుతో డచ్‌వారు యుద్ధచర్యలకు దిగబోరనే హామీ కూడా ముఖ్యావసరం.

కాగా, ఇండొనీసియా సమస్యపై భద్రతా సంఘం చేసిన తీర్మాన పాఠం అధికారరీత్యా ఇప్పటివరకు ఇండొనీసియా రిపబ్లికన్ ప్రభుత్వానికి అందజేయబడలేదట. ఇండొనీసియాను ఒక స్వతంత్రరాజ్యంగా మిత్రరాజ్య సమితి ఇప్పటికీ గుర్తించడంలేదని దీని తాత్పర్యమా? అయితే, డచ్-ఇండొనీసియన్ వివాదంలో జోక్యం కలిగించుకొనడానికి భద్రతా సంఘానికి హక్కులేదని డాక్టర్ ఫాన్‌మూక్ చేస్తున్న వాదాన్ని మిత్రరాజ్య సమితి ఆమోదిస్తున్నదని అనుకోవలసిందేనా? ఇదే నిజమైతే ఇండొనీసియాలో యుద్ధ విరమణను ఆదేశిస్తూ, భద్రతాసంఘం తీర్మానాన్ని ఎందుకు చేసింది?

ఇండొనీసియా విషయంలో బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాల వైఖరిని చూడగా, "మీ పనిని మీరు అల్లరి పడకుండా చక్కబెట్టుకొనరాదా?" అని డచ్‌వారికి చెప్పడం వలెనే కానవస్తున్నది. ఈ వైఖరిని పాశ్చాత్య ప్రపంచంలో ఎవరు హర్షించినా ప్రాచ్యజాతిలో ఒక్కరు కూడా హర్షించరు. నేడు తాను ప్రబుద్ధ ప్రాచ్యజాతితో—ప్రదీప్త ప్రాచ్య ప్రజతో—వ్యవహరిస్తున్నానని పాశ్చాత్య ప్రపంచం గుర్తించకపోతే, అందుకు తగు మూల్యాన్ని రక్తరూపంలో, అశ్రువుల రూపంలో అది చెల్లించక తప్పదు.

## అధికార స్వీకరణ

### రాజ్యాంగ పరిషత్తు సన్నాహ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 3:—

ప్రభుత్వాధికారాన్ని రాజ్యాంగ పరిషత్తు స్వీకరించడానికిగాను, ఆగస్టు 14 వ తేదీరాత్రి 11-30 గంటలకు ఇండియా రాజ్యాంగ పరిషత్తు ప్రత్యేక సమావేశం జరగగలదని. మరునాడు అనగా ఆగస్టు 15 వ తేదిన అధికార స్వీకరణోత్సవ సందర్భంలో ఉదయం పదిగంటలకు తిరిగి రాజ్యాంగ పరిషత్తు సమావేశం జరగగలదని వివరిస్తూ రాజ్యాంగ పరిషత్తు కార్యాలయంనుంచి నేడొక ప్రకటన వెలువడింది.

14 వ తేదీరాత్రి జరుగగల రాజ్యాంగ పరిషత్తు సభకు ప్రేక్షకులకై టిక్కెట్లు మామూలుగానే ఇవ్వబడగలవని, అయితే చాలామంది ప్రేక్షకుల టిక్కెట్లకోసం రాగలరు కనుక ఆగస్టు 7 వ తేదీ దాటిన పిమ్మట రాగల అర్జీ కేషన్లు మాత్రమే ఆమోదించబడగలవని ఈ ప్రకటనలో వివరించబడింది.

ఆగస్టు 15 వ తేదీన జరగగల స్వాతంత్ర్య దినోత్సవ సమావేశానికి ప్రత్యేకంగా కార్డు లివ్వబడగలవని, ఈసమావేశానికి మాత్రం ఒక్కొక్క రాజ్యాంగ పరిషత్తు సభ్యునికి ప్రేక్షకస్థానాలలో ఒక్కొక్క స్థానం కేటాయించబడగలదనికూడా వివరించబడింది. ఆ స్థానానికి తనబంధువును సభ్యుడు సూచించవచ్చునని. ఈ విధంగా సభ్యులందరు సూచించగలవారికి స్థానాలు లభించిన పిమ్మట మిగిలినవి మాత్రమే ఇతరుల కివ్వబడగలవని. ఇతరుల విషయంలో సభ్యులచే శిఫారసు చేయించుకున్నవారికే ముందు స్థానాలు కేటాయించబడగలవని ఈ సందర్భంలో సభ్యులందరికీ రాజ్యాంగ పరిషత్తు కార్యాలయంనుంచి ఉత్తరాలు పంపబడినవని వివరించబడింది.

15 వ తేదిన జరగగల సమావేశానికి ప్రేక్షకస్థానాలలో తనకు కేటాయింపబడినదానిని ఎవరికివ్వదలచినదో వివరిస్తూ ఆగస్టు 7 వ తేది లోగానే సభ్యులు రాజ్యాంగపరిషత్తు కార్యాలయానికి తెలియజేయాలనికూడా వివరించబడింది.

## సర్ చందూలాల్

లాహోర్, ఆగస్టు 3—

తూర్పు పంజాబుకు గవర్నర్‌గా నియమింపబడిన సర్ చందూలాల్ త్రివేదీ, ఆగస్టు 6 వ తేదీన లాహోరువచ్చి ఒక రోజు ప్రస్తుత పంజాబ్ గవర్నరువద్ద అతిథిగా వుంటారని అభిజ్ఞవర్గీయంగా తెలుస్తున్నది.

పంజాబ్ విభజన విషయమై సంప్రతించడానికి ఇటీవల ఢిల్లీ వెళ్లిన తూర్పు పంజాబ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ గోపీచంద్ భార్గవ పాంథిక్ అసెంబ్లీపార్టీ నాయకుడు సర్దార్ స్వర్ణసింగ్ గారలు సర్ చందూలాలును చూచి సంభాషించినవికూడా తెలుస్తున్నది.

## గాంధీమహాత్మునితో తిరిగి కాశ్మీర్ దివాన్ సంభాషణ

### మహారాజా వద్దకు గాంధీజీ పయనం

శ్రీనగర్, ఆగస్టు 3—

కాశ్మీర్ ప్రధాని రాయ్‌బహదూర్ రామచంద్ర కాక్ నేడు మరొకమారు గాంధీజీని చూచారు.

నేటి వుదయం కాశ్మీర్ ప్రధాని గాంధీజీతో దాదాపు గంటసేపు సంభాషించారు. ఈ సంభాషణ లనుగురించి స్పష్టంగా తెలియరాకపోయినప్పటికీ, కాశ్మీర్ భావిసమస్యను గురించి సమగ్రంగా చర్చలు జరిగివుంటాయని అనుకొంటున్నారు.

నిన్న గాంధీజీ పలువురు కాశ్మీర్ జాతీయ మహాసభ నాయకులతో సంభాషించారు.

గాంధీజీ నేడు కాశ్మీర్ మహారాజును చూచారు. గాంధీజీని తీసుకొనిరావడానికి మహారాజా తన బావమరదిని పంపారు.

ఏదైనా ఒక డొమినియన్‌లో చేరుతారా లేక స్వతంత్రంగా వుండదలచారా? అని విలేఖరులు రామచంద్ర కాక్‌ను ప్రశ్నించగా, కాశ్మీర్ ప్రభుత్వం ఇదివరకు అందరితోను స్నేహంగా ప్రవర్తించినట్లే ఇకమీదకూడా ప్రవర్తిస్తుందని అన్నాడు.

### పండిట్ మహాసభ రాయబారం

అఖిల కాశ్మీర్‌సంస్థాన పండిట్ మహాసభవారు నిన్న గాంధీజీవద్దకు రాయబారంవెళ్ళి కాశ్మీర్ పరిస్థితినిగురించి తమ దృక్పథాన్ని వివరించారు. కాశ్మీర్ హిందూ నౌజవాన్ సంఘము, కాశ్మీర్ విద్యార్థి సమాఖ్య కూడా గాంధీజీవద్దకు రాయబారంవెళ్ళాయి.

గాంధీజీ నేడు కాశ్మీర్ నేషనల్ ఆస్పత్రిని చూచారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెషిన్ మొదలైనవారు గాంధీజీకి స్వాగతమిచ్చారు. హుంజా గిల్గిట్ రాజా తన వజీర్లతోపాటు గాంధీజీని చూచారు. గాంధీజీ స్వామీ సంత్‌దేవ్ ఇంటికి వెళ్ళి వారిని చూచారు.

గాంధీజీ నేటివుదయం జాతీయ మహాసభ నాయకులు బేగం అబ్దుల్లా, ఖ్వాజా అహ్మదుల్లా, డాక్టర్ పెషిన్‌గారలతో సంభాషించారు.

### ముస్లింమహాసభ ఆక్షేపణ

గాంధీజీ కాశ్మీర్ ఆగమనం గురించి జమ్ము, కాశ్మీర్ ముస్లింమహాసభ ఒక ప్రకటన చేసింది. సంస్థానాలు డొమినియన్‌లో చేరదలచినప్పుడు తమ భౌగోళిక వర్తిస్థితిని జ్ఞాపకం వుంచుకోవాలని గాంధీజీ చెప్పిన దానిని ముస్లిం మహాసభ ప్రకటన ప్రశంసించింది. గాంధీజీ కాశ్మీర్ రాజకీయాలలో జోక్యం కలిగించుకోరాదని, అలాచేసేపక్షంలో పరిస్థితి మరింత విషమిస్తుందని ముస్లిం మహాసభ హెచ్చరించింది.

కాశ్మీర్ రాజకీయాలలో జోక్యం కలిగించుకోవద్దని కొందరు ముస్లిం మహాసభవారు గాంధీజీకి తంతులు పంపినట్టు కూడా తెలుస్తున్నది.

### ప్రథమ ప్రార్థన సమావేశం

గాంధీజీ మొట్టమొదటి ప్రార్థన సమావేశం ఖుర్షీద్‌బాగ్‌లో జరిగింది. దాదాపు 20 వేల మంది పాల్గొన్నారు.

గాంధీజీ 18 అడుగుల ఎత్తైన దాబామీద కూర్చున్నారు. బేగం అబ్దుల్లా ఖురాన్ గీతాలు పఠించింది. డాక్టర్ సుశీలా నయ్యార్, ఆభాగాంధీ, మనూగాంధీగారలు గీతా, జింద్ అవెస్తా (పార్సీమత గ్రంథం)లనుంచి శ్లోకాలు చదివారు. ప్రార్థన సమయంలో అతి నిశ్శబ్దంగా వున్నది. గాంధీజీ ప్రసంగించలేదు. ప్రశాంతంగా అందరు వెళ్లిపోవలని చేతిని వూపారు. ఎందరో ప్రభుత్వోద్యోగులు కూడా ప్రార్థన సమావేశంలో పాల్గొన్నారు.

## జాతీయ మహాసభ ప్రత్యేక సమావేశం

### ప్రజల విపరీత కోలాహలం: గాంధీజీ నిష్క్రమణ

శ్రీనగర్, ఆగస్టు 3—

కొంతకాలంవరకు శ్రీనగర్‌లో బహిరంగ సభలు నిషేధించబడినందున, గాంధీజీప్రార్థన సమావేశాలను తను బసచేసిన ఇంటి ఆవరణంలోనే జరుపుతున్నారు.

నేడు గాంధీజీ జాతీయమహాసభ ప్రధాన కార్యాలయం ముజాహిద్‌మంజిల్‌లో సమావేశ పరచిన ప్రత్యేక సభలో వుపన్యసించవలసింది. ముజాహిద్ మంజిల్‌కు గాంధీజీ వస్తారనే వార్తను విని ప్రజలు మంజిల్ ఆవరణలోను, మంజిల్ చుట్టూతా మూగారు. గాంధీజీ వచ్చేవేళకు 3లక్షల మంది లాడుతున్నజనం "గాంధీజీకి జై, షేక్ అబ్దుల్లా జిందాబాద్" అనే నినాదాలతో గాంధీజీని చూడడంకోసం కారును చుట్టుముట్టింది. గాంధీజీ కారుదిగి ఉపన్యాస వేదికమీదికి రావడం కూడా కష్టసాధ్యమైంది. జనాన్ని సర్దడానికి పోలీసులు, స్వయంసేవకులు దాదాపు 20 నిమిషాలు ప్రయత్నించి విఫలులైనారు. గాంధీజీ సభావేదికనుంచి ప్రజల కోలాహలాన్ని చూచి సహించలేక కోపంతో సభాస్థలాన్ని వదలిపెట్టి వెళ్లారు. గాంధీజీ కారువెళ్లడానికి జనాన్ని సర్దడంలో పోలీసులు లాఠీలు కూడా ప్రయోగించవలసి వచ్చింది.

గాంధీజీ వెళ్లినతర్వాత దాదాపు 20 వేల జనం నిరాశులై మరలిపోయారు.

## మద్రాసు మంత్రులు

మద్రాసు, ఆగస్టు 4—

మద్రాసు లెజిస్లేటివ్‌కౌన్సిల్ అధ్యక్షులు ఆర్. బి. రామకృష్ణరాజుగారు నిన్నను తిరుపతి నగరానికి బయలుదేరి వెళ్ళారు.

రివెన్యూ శాఖ మంత్రి కళా వెంకట్రావుగారు, స్థానిక పరిపాలనా శాఖ మంత్రి కె. మాధవమేనన్‌గారు నేటి ఉదయం కాలికట్ నుంచి మద్రాసుకు వచ్చారు.

అటవీ శాఖ మంత్రి బి. గోపాలరెడ్డిగారు, నెల్లూరు నుంచి మద్రాసుకు వచ్చారు.

స్థానిక పరిపాలనా శాఖ మంత్రి కె. చంద్రమౌళిగారు తెనాలి నుంచి మద్రాసుకు వచ్చారు.

## తూర్పుజావాలో ఇంకా తీవ్రయుద్ధం

### పశ్చిమజావా రేవుపట్టణం డచ్చిబలాల వశం

### జావాకు తూర్పుగాగల మధురదీవిలో నెదర్లెండ్సు సైన్యాల ప్రవేశం

జోగ్జకార్తా, ఆగస్టు 3—

తూర్పు జావాలోని మలాంగ్‌కు తూర్పుగాగల కొండ లలోయలు నెదర్లెండ్సుదగ్గర తీవ్ర సమరం సాగిస్తున్న డచ్ బలాలు మలాంగ్‌కు దక్షిణంగా వున్న బంజెర్ కేంద్రపుగా పురోగమిస్తున్నవని నేటి ఇండొనీసియన్ రిపబ్లికన్ సైనిక ప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

సెమరాంగ్‌కు ఆగ్నేయంగా 20 మైళ్ల దూరంలోని రైల్వే జంక్షన్ కెడుంగ్జాటీపై ఒక డచ్ విమానం బాంబులు వేసిన సందర్భంలో పెక్కుమంది ప్రజలు, రైల్వే ఉద్యోగులు మరణించారని కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది. పూంగ్ దగ్గర పెట్రోలు డాబాలు రెండూ నుగ్గునూచమై పోయినవట.

### తజిలత్ జాప్ ఆక్రమణ

నేడు డచ్చిన్ నౌకాశాఖ వెలువరించిన ప్రకటననుబట్టి పశ్చిమ జావాలో రిపబ్లికనుల ఆధీనంలో మిగిలివున్న తురుదేవుపట్టణం తజిలత్ జాప్‌ను డచ్చిబలాలు ఆక్రమించుకొన్నవని తెలుస్తున్నది.

కొన్ని సైన్యాలు నౌకలమీదుగా రేవులోదిగి హార్బర్ ప్రాంతాన్ని ఆక్రమించుకోగా, కొన్ని భూతల సైనికదళాలు మరొకదిశనుంచి పట్టణంలో ప్రవేశించినవని ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

పట్టణం, హార్బరు కూడా చాలామటుకు నష్టపడివున్నవని. తమ భూదగ్ధవిధానాన్ని అనుసరించి ఇండొనీసియన్ సేనలు రేవు ప్రాంతంలోని పెట్రోల్ గిడ్డంగులను అగ్నిదగ్ధం చేశారని, పట్టణం వాసయోగ్యంగా లేదనికూడా ఈ ప్రకటన సూచిస్తున్నది.

తూర్పు జావాలోని మలాంగ్‌కు తూర్పుగా పోరాటం జరుగుతున్నదని. సుమత్రా తూర్పు కోస్తాలో మెదాన్‌కు దక్షిణంగా 30 మైళ్లదూరంలోని బ్రాస్తాగీని పెమటాంగ్ సియాంటర్ నుంచి పురోగమించిన డచ్చి సైన్యాలు ఆక్రమించుకొన్నవనికూడా ఈ ప్రకటన సూచిస్తున్నది.

### 400 మంది డచ్ పౌరుల నిర్గమనం

సింగపూర్, ఆగస్టు 2:—

మలాంగ్ నుంచి 400 మంది డచ్చి సంతతికి చెందిన యూరేషియనులను రిపబ్లికన్ ప్రభుత్వం ఖాళీ చేయించి మరొకచోటుకు చేర్చిందని జోగ్జ కార్తా రేడియో నేడు ప్రకటించింది.

జోగ్జకార్తాను ప్రత్యేక సైనికమండలంగా ప్రకటించడానికి రిపబ్లికన్ మంత్రివర్గం నిశ్చయించిందనుని, తుదివరకు పోరాడి రాజధాని నగరాన్ని రిపబ్లికన్‌బలాలు కాపాడుకొంటాయని కూడా ఈ రేడియో ప్రకటించింది.

పెమటాంగ్ సియాంటర్‌లోని రిపబ్లికన్ బ్యాంకులో సుమత్రాలోని సంపన్నులు, ఎస్టేట్ దారులు దాచుకొన్న కొన్ని లక్షల గిల్డర్ల విలువగల ఆభరణాలు డచ్చి సైన్యాలకు కనిపించినవట.

ఉత్తర సుమత్రాలో డచ్చి, అమెరికన్ యాజమాన్యంలోని 70,000 ఎకరాల రబ్బరు తోటలు ఇప్పటికీ ఇండొనీసియనులక్రిందనే వున్నవని తెలుస్తున్నది.

## యుద్ధ ప్రమాదం సంభవిస్తే, దాన్ని ఎదుర్కొనడానికి అమెరికా సర్వసన్నద్ధత

వాషింగ్టన్, ఆగస్టు 3—

ఒకవేళ అమెరికాను మరొక యుద్ధప్రమాదం ఎదుర్కొనే పక్షంలో, అనాటికి సంసిద్ధంగా వుండడానికి వీలుగా, 2,30,13,48,000 డాలర్ల విలువగల 60 ఫ్యాక్టరీలను ప్రత్యేకించాలని తాను భావిస్తున్నానని, ఈ ఫ్యాక్టరీలన్నీ ప్రభుత్వానికి చెందినవే కాగలవని నేడు అమెరికా ప్రభుత్వం యుద్ధశాఖ ఒక ప్రకటించిన నివేదికలో వుంది.

ఈ నివేదికలో అమెరికన్ యుద్ధశాఖామంత్రి కెనెత్ రాయల్ ఇలా వివరించారు:—

"తగినంత వ్యవధి వుంటే, అమెరికన్ పారిశ్రామికవేత్తలు తమ ఫ్యాక్టరీలలో యుద్ధ సామగ్రిని ఉత్పత్తిచేయగలరని, అన్ని దేశాలకంటె ఎక్కువగా కూడా యుద్ధ సామగ్రిని ఉత్పత్తి చేయగల సమర్థులని ఈతరంలోనే రెండు సార్లు నిరూపించబడింది.

"అయితే శాస్త్రవిజ్ఞానం నానాటికి శరవేగంతో పురోభివృద్ధి చెందుతూ వుండడంవల్ల ఈ సారి కూడా మనకు తగినంత వ్యవధి లభించగలదనుకోలేము.

"కాగా, వాస్తవిక పరిస్థితులను గ్రహించి, భవిష్యత్తులో మన రక్షణకు తగు సన్నాహాలు చేసుకొనడానికై అమెరికన్ యుద్ధశాఖ కృషి చేస్తున్నది.

"తిరిగి దురాక్రమణ ప్రారంభంకాగలపక్షంలో ఆదిలోనే దాన్ని అరికట్టడానికి తగు సాధన సంపత్తిని సంసిద్ధంగా వుంచడమేమి, లేదా అట్టి సాధన సంపత్తిని తక్షణమే ఉత్పత్తి చేయడానికి తగు పరికరాలను సంసిద్ధంగా వుంచడమేమి మా ప్రధాన లక్ష్యం"

60 ఫ్యాక్టరీలను ప్రభుత్వం నడపడానికి సంవత్సరానికి 2,51,22,000 డాలర్లు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది.

దాదాపు 7,76,393 యంత్రాలను, దాదాపు 35 కోట్ల డాలర్ల విలువగల తదితర పరికరాలను అట్టిపెట్టుకొనడానికి యుద్ధశాఖ అధికారమిచ్చింది.

ఈ యంత్రసామగ్రిపై వైమానికదళాలకు, టెక్నికల్ సర్వీసులకు అని మార్కు వేయబడివున్నవి.

అమెరికా వైమానిక నౌకాదళాల మందుసామగ్రి నిల్వలద్వారా అమెరికాలో విరివిగా లభ్యంకాని, అతిముఖ్యమైన ఖనిజాలను దాదాపు 250 కోట్ల డాలర్ల విలువగల వానిని నిలువచేయడానికికూడా అమెరికన్ యుద్ధశాఖ తగు కార్యక్రమాన్ని పూర్తిచేసిందని ఈ నివేదికలో వివరించబడింది.

త్వరలోనే అన్నిరకాల ఆయుధ సామగ్రితోను పదాతిదళాలను విమానాలలో చేరవేయడానికి తగు సన్నాహాలను అమెరికా పూర్తిచేయగలదని వివరిస్తూ జనరల్ డీవార్స్ ఇలా అన్నారు:—

"విమానాలలో ప్రయాణంచేసి వెళ్ళి, ఎక్కడైనా దిగగల ఒక పదాతిదళం, దాన్ని ఎక్కడైనా చేరవేయగల ఒక వైమానిక దళం నిర్మించబడినపుడు యుద్ధప్రమాదాన్ని తొలగించి, శాశ్వతంగా శాంతిని మనం కాపాడడానికి అవకాశం వుండగలదు."

## «యాటంబాంబు ఇక ప్రయోగింపబడదు»

### అమెరికా సేనాని జోస్యం

న్యూయార్క్, (న్యూజెర్సీ) ఆగస్టు 2—

తిరిగి యుద్ధం సంభవిస్తే ఇక యాటంబాంబు ప్రయోగింపబడబోదని తాను విశ్వసిస్తున్నానని అమెరికన్‌పదాతిదళ సేనాని జనరల్ జాకోబ్ ఎల్. డివార్స్ అన్నాడు.

ఇచ్చట జరిగిన సభలో ఉపన్యసిస్తూ, ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో విషవాయువు ఏ విధంగా ప్రయోగింపబడకుండా పోయిందో, అదేవిధంగా ఇంకొకయుద్ధంసంభవిస్తే దానిలో యాటంబాంబును ప్రయోగించకుండా ఉండడానికి సేనాధిపతులు నిర్ణయించవచ్చునని అన్నాడు.

ఒకసారి యాటంబాంబు ప్రయోగింపబడితే, వెంటనే అవతలపక్షంవారు కూడా యాటంబాంబును ప్రయోగించవచ్చునని. కాగా అంతు లేకుండా యాటంబాంబులు ప్రయోగం జరపడం వల్ల ఏపక్షంవారికి సుస్థిరమైన విజయం లభించకపోవచ్చునని, ముమ్మరంగా రణరంగంలో యాటంబాంబులు ప్రయోగించ బడేదీ లేనిదీ అప్పటి పరిస్థితులపైనే ఆధారపడి ఉండగలదని అన్నాడు.

## «చెన్నపురి మనదే»

### ఆంధ్ర యువజన సమితి ద్వితీయ వార్షికోత్సవంలో టి. విశ్వనాథంగారి ఉద్ఘాటన

మద్రాసు, ఆగస్టు 4—

"భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందికాని మనకు మాత్రం ఆంధ్రరాష్ట్రం రాలేదు" అని తెన్నేటి విశ్వనాథం (ఎమ్. ఎల్. ఏ.) గారు శ్రీ చెన్నపురి ఆంధ్ర యువజన సమితి ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో మాట్లాడుతూ చెప్పారు. ఈ సమావేశానికి స్వామి వెంకటాచలంశెట్టిగారు అధ్యక్షత వహించారు.

"మద్రాసు నగరం ఎవరిది?" అన్నవిషయాన్ని గురించి ముచ్చటిస్తూ శ్రీ విశ్వనాథంగారు ఇలా అన్నారు:—

"మద్రాసు నగరం మనదే. మద్రాసు నగరంలోని మన హక్కులను మనం కాపాడుకోవాలి.

"మద్రాసునగరం లేకుండా ఆంధ్రరాష్ట్ర నిర్మాణంజరిగితే దక్షిణాదిలో ఆంధ్రుల పలుకుబడి తగ్గిపోతుంది. కార్పొరేషన్ లెక్కల ద్వారా, రెవిన్యూ బోర్డు రికార్డులద్వారా మద్రాసునగరం మనదే నని ఖచ్చితంగా ఋజువుచేయవచ్చు."

"చెన్నపురిలోని కార్పొరేషన్ పాఠశాలలో తెలుగు బిడ్డలకు తెలుగు భాష నేర్పకపోవడం చాలా అన్యాయం. మన దేశానికి స్వతంత్రం వచ్చింది. ఇంక పోతే మన రాష్ట్ర నిర్మాణానికి ప్రయత్నం చేయాలి. ఆంధ్రులంతా ఏకం కావాలి. ఆంధ్రరాష్ట్ర నిర్మాణం చేసుకోవాలి."

తరువాత టి. తిరుమలరావుగారు ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:—

"ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి కాంగ్రెసు హైకమాండ్‌వారు వాయిదావేశారు."

"మద్రాసునగరంలో జరిగిన పారిశ్రామిక అభివృద్ధి ఆంధ్రుల కృషిఫలితమే. మిగతావారంతా జీవనభృతి సంపాదించుకోడానికిగాను చెన్నపురికి వచ్చారు."

తరువాత స్వామి వెంకటాచలంశెట్టిగారు ఉపన్యసిస్తూ, ఆంధ్రులలో ఐకమత్యం లేకపోవడంవల్లనే ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరగలేదని చెబుతూ, ఇప్పటికైనా తెలుగుభాష మాట్లాడేవారంతా ఏకం కావాలని చెప్పారు.

వి. యస్. దాస్యంశెట్టి, రాఘవరావు, కె. వీరభద్రశాస్త్రి, టి. ఎస్. శర్మ మొదలగువారు కూడా ఉపన్యసించారు.

జి. రంగయ్యనాయుడుగారి అభివందనంతో సభ సమాప్తమైనది.

మద్రాసు, ఆగస్టు 4—

కార్మిక శాఖామంత్రి డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్‌గారు నిన్న ఉదయం వందవాసికి వెళ్ళి సాయంకాలానికి మద్రాసు తిరిగి వచ్చారు.

## తిరిగి రైల్వే సమ్మె ప్రమాదం?

న్యూఢిల్లీ, ఆగస్టు 4—

అఖిలిండియా రైల్వే మెన్సు ఫెడరేషన్‌చే నియమించబడిన రాయబార సంఘం సూచించగల షరతులను రెండు డొమినియన్ ప్రభుత్వాలు (ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాలు) ఆమోదించజాలకపోయిన పక్షంలో దేశమంతటా రైల్వే సమ్మె జరగగలదని తెలుస్తున్నది.

నేడు ఢిల్లీలో జరిగిన అఖిలిండియా రైల్వే మెన్సు ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్ సమావేశంలో, నిరుడు జరిగిన గోరఖ్‌పూర్ మహాసభలో ఫెడరేషన్ ప్రతిపాదించిన షరతులను ప్రభుత్వం నిరాకరించినందుకు నిరసన తెలుపుతూ ఒక తీర్మానం చేయబడినట్టు తెలుస్తున్నది.

ఈ సమావేశం పూర్తికాగానే ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ యస్. గురుమూర్తిగారు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో ముచ్చటిస్తూ ఇలా అన్నారు:—

"ఫెడరేషన్‌కు అనుబంధంగా చేర్చబడిన సంస్థలన్నీ సెప్టెంబరు 3 వ తేదీలోగా సమ్మె సాగించే విషయంలో ఓటు తీసుకోవాలని శ్రీ జ్యోతిబాసు ప్రతిపాదించిన సవరణ స్వల్పమెజారిటీతో ఆమోదించబడింది.

దాదాపు 8 గంటలసేపు తీవ్రమైన చర్చ జరిగిన పిమ్మటనే ఈ నిర్ణయం జరిగిందట.

(యు. పి. ఐ)

## హిందూ మహాసభ ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమం

### బీహార్ రాష్ట్రంలో నాయకుల అరెస్టులు

పాట్నా, ఆగస్టు

హిందూమహాసభ బీహార్ రాష్ట్ర కార్యసంఘం ప్రథమకార్యదర్శి శ్రీ శీలరాంజీ నేడు అరెస్టు చేయబడినారు. బీహార్ హిందూమహాసభ ప్రధానకార్యాలయమైన మందిర్‌కు పోతూవుండగా ఈ అరెస్టు జరిగింది.

హిందూమహాసభ వాంఛితాల విషయంలో బీహార్ ప్రభుత్వంతో పరిష్కారం సాధించే శ్రీ శిమ్కా ఈ సాయంత్రం [illegible] చేరవలసివుండని ఈ సందర్భంలో తెలుస్తున్నది.

శిమ్కా అరెస్టు జరగగానే, ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమానికి తాను పూనుకొన్నట్లు హిందూ సంఘం ద్వితీయ నియంత శ్రీ రామానంద్ బీహార్ ప్రభుత్వానికి తెలియజేశారు. ఉద్యమంలో చేరి బీహార్ హిందువులను, ముఖ్యంగా హిందూ స్త్రీలను ఆయనకోరారు. వారి సహాయ సహకారాలు స్వత్వాలకొరకు జరుపుతున్న ఈ మహోద్యమంలో, బీహార్ మంత్రివర్గానికి తీరని నష్టాలు వాటిల్ల గలదని శ్రీ రామానంద్‌సింగ్ [illegible]న్నారు. ఈ ఉద్యమానికి భాగ్యద్వారం [illegible] పతాకమని ఆయన ప్రకటించారు.

లోగడ జరిగిన సంభాషణల ప్రకారం ప్రతిఘటనోద్యమాన్ని వాయిదా వేయాలని హిందూమహాసభ అంగీకరించినా, శ్రీ శిమ్కాను అరెస్టుచేసి బీహార్ ప్రభుత్వమే విషమస్థితి కల్పించినదని పాట్నాజిల్లా హిందూ మహాసభ అధ్యక్షుడు శ్రీ పవన్‌కిశోర్‌ప్రసాద్ [illegible] ప్రకటనచేశాడు. హిందూ మహాసభ వాంఛలను పరిష్కరించడమనే ఉద్దేశమే [illegible] ప్రభుత్వానికి లేదని ఆయన ఖండించాడు.

## యు. పి. లో పరిస్థితి

### కాశీలో అరెస్టులు

కాశీ, ఆగస్టు

కాశీ జిల్లా హిందూ మహాసభ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాంబిహారీ శుక్లా నేడు అరెస్టు చేయబడినారు. ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమ కాశీలో ఇంతవరకు 6 అరెస్టులు జరిగినా.

### అలహాబాద్‌లో

అలహాబాద్, ఆగస్టు

అలహాబాద్‌లో నేడు కూడా హిందూ మహాసభ ప్రచారకుల అరెస్టు జరిగింది. ప్రజారక్షణ చట్టంక్రింద ఏడుగురు హిందూ మహాసభ ప్రచారకులు అరెస్టుచేయబడినారు. యు. పి. హిందూమహాసభ ఉపాధ్యక్షుడు పండిత్ గోపీనాథ్ కుంజ్రూ, అలహాబాద్ హిందూ కార్యదర్శి శ్రీ అమరనాథ్‌కౌల్‌కూడా ప్రస్తుతం వీరినందరినీ నైనీసెంట్రల్‌జైలులో వుంచారు.

నిన్నటిరోజున హిందూమహాసభ ప్రచారకుల అరెస్టు జరిగిన కారణంగా, నేడు నగరంలో కొందరు దుకాణదారులు హర్తాళ్ చేశారు.

### దేశపాండే ఖండన

బొంబాయి, ఆగస్టు 3—

ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమాన్ని ప్రారంభించే పూర్వమే మహంత్ దిగ్విజయనాథ్‌తో సహ యు. పి. హిందూమహాసభ కార్యనిర్వాహక సంఘాన్ని జైళ్లలో బంధించినందుకు యు. పి. ప్రభుత్వంచర్యను శ్రీ వి. జి. దేశపాండే (అఖిలభారత హిందూమహాసభ కార్యదర్శి) ఖండించారు.

బేరార్‌లో, స్వతంత్ర బేరార్‌సంఘం. ఆగస్టు 4 లోపల ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమాన్ని ప్రారంభించలేని పక్షంలో, ఆ ఉద్యమానికి హిందూ మహాసభయే సారథ్యం వహించగలదని. ఆ ఉద్యమంలో బేరార్‌లోని ప్రభుత్వ భవనాలపైనే నైజాం పతాకాలు తొలగించబడతాయని దేశపాండే అన్నారు.

## విద్యార్థుల విడుదల

మద్రాసు, ఆగస్టు 3—

బి. అండ్ సి. మిల్లులో సమ్మెజరిగిన సందర్భంలో అరెస్టుచేయబడిన నటేశన్‌శెట్టి, ఏ. బాలకృష్ణమీనన్, అమరనాథ్ అను ముగ్గురు విద్యార్థులను పెరోలుమీద ఒకనెలరోజులు విడుదల చేశారు. మద్రాసు యూనివర్సిటీ సెప్టెంబరు పరీక్షకు హాజరుకావడానికి అనుకూలంగా ప్రభుత్వం వారు పై ముగ్గురు విద్యార్థులను విడుదలచేశారు.

# జలంధర్‌లో కల్లోల ప్రజ్వలన

## 16 మంది మరణం: 14 మందికి గాయాలు

జలంధర్, ఆగస్టు 3:—

ఫిల్లౌర్ తహసీల్‌లో జాండ్ గ్రామవాసులను దుండగీండ్రు ఆయుధాలతో ఎదుర్కొన్న సందర్భంలో 16 మంది మరణించినట్లు, 14 మంది గాయపడినట్లు తెలుస్తున్నది.

మానంబ్ గ్రామంలో కూడా దుండగీండ్రు అత్యాచారాల సందర్భంలో ఇద్దరు మరణించారు.

అంతట దుండగీండ్రచర్యలను అరికట్టడానికై జిల్లా అధికారులు వెంటనే సేనలను రప్పించి, వివిధ ప్రాంతాలలో వుంచారు. ప్రస్తుతం ఈ తాలూకాలో పరిస్థితి అదుపులోకి వచ్చిందనే అధికారులు తెలుపుతున్నారు.

ఫిల్లౌర్ తహసీల్‌లో ఒక గ్రామం మీద దుండగీండ్రముఠా పడినట్లు వార్త చేరగానే, జిల్లా మేజస్ట్రేటు, పోలీసు సూపరింటెండెంటును వెంటబెట్టుకొని, అక్కడికి వెళ్ళారు. తీరా వెళ్లి చూచేసరికి వార్త నిరాధారమైనదని తెలిసింది.

## లాహోరులో పోలీసు శవం

లాహోరు, ఆగస్టు 3—

లాహోరులో ఒక పోలీసు కానిస్టేబుల్ శవం నిన్న సాయంకాలంలగాయతు కనిపించలేదు. అది నేటి వుదయం షైజ్‌బాగ్ ప్రాంతంలో యూసఫ్ స్ట్రీట్‌లో దొరికింది. ఆ పోలీసును ఎవరో గొంతుక పిసికి చంపారట. అతని తుపాకి కూడా శవం ప్రక్కనే పడివున్నది. ఈ కేసు విషయమై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ధరమ్‌పూర్‌లో ఒక ప్రార్థన మందిరంపై రెండు టపాకాయలు విసరబడినవి. దానివలన ఎట్టి నష్టం సంభవించలేదు. ఈ సందర్భంలో ప్రశ్నించడం నిమిత్తం కొంతమందిని పోలీసు స్టేషనులో వుంచారు.

మోరీగేట్ బయట నేటి వుదయం ఒక ఇల్లు దగ్ధపరచబడింది.

## కపూర్థలలో ముగ్గురి హత్య

కపూర్థల సంస్థానంలో ఫాగ్వారా వద్ద ఒక గ్రామంలో ముగ్గురు హత్య చేయబడినట్లు తెలుస్తున్నది. ఇద్దరు దుండగీండ్రు ఆయుధాలతో ఒక కుటుంబంలోని నలుగురిపై బడ్డారు. ఈ సంఘటనలో ఒక చిన్న బిడ్డ మాత్రం కొద్దిపాటి గాయాలతో తప్పించుకుంది. తక్కిన ముగ్గురు మరణించారు. ఈ హత్యలనుగురించి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## జబల్పూర్ సమీపంలో మతకలహం: ఇద్దరి మరణం

జబల్పూరు, ఆగస్టు 3:—

జబల్పూరుకు దాదాపు 20 మైళ్ల దూరాన వున్న గ్రామంలో ఇటీవల బయలుదేరిన మతకలహం సందర్భంలో ఇద్దరు మరణించారు. 18 గాయపడ్డారు.

వెంటనే జిల్లా అధికారులు అక్కడికి వెళ్లి, పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఆ గ్రామంలో సాయంకాలం లగాయతు ఉదయం వరకు కర్‌ఫ్యూ ప్రవేశపెట్టబడింది.

## నేటికీ కలకత్తాలో మతకలహాలు

### ముగ్గురి మరణం; 45 మందికి గాయాలు

కలకత్తా, ఆగస్టు 2—

రాత్రి 10 గంటలవరకు చేరినవార్తలవల్ల నేడు నగరంలో మొత్తం 18 సంఘటనలు జరిగినట్లు బెంగాల్ ప్రభుత్వం ఈ రాత్రి ఒక ప్రకటన చేసింది. కలహాలలో ముగ్గురు మరణించారు. 45 మంది గాయపడ్డారు.

అంబ్యులెన్సుశాఖవారు చేసిన ప్రకటనప్రకారం ఇద్దరు మరణించారనీ, 16 మంది గాయపడ్డారనీ తెలుస్తున్నది.

బెంగాల్ ప్రభుత్వ ప్రకటనలో ఇంకా యిలా వుంది:

బెలియాఘాట్, టాల్‌తొల్లా, చిట్‌పూర్ ప్రాంతాలలో జరిగిన నాలుగు సంఘటనలలో మందుగుండు సామగ్రి ఆయుధాలు వుపయోగించబడినవి.

బెలియాఘాట్‌లో దొమ్మి జరిగింది. దుండగీండ్రు కొన్ని ఇళ్లను కూడా తగులబెట్టారు. ఈ సంఘటనలలో ఒకరు మరణించారు. ముగ్గురు గాయపడ్డారు. పరిస్థితిని అదుపులోకి పెట్టడానికి మిలిటరీవారు యత్నిస్తున్నారు.

బాంబుతో దాడి జరిపిన మూడు ఘోరసంఘటనలు గురించి టాల్‌తొల్లా, మనిక్‌తలల్లా పోలీసు స్టేషన్లకు వార్తలు చేరాయి. ఈ సందర్భంలో 18 మంది అరెస్టు చేయబడినారు. బుర్రా బజార్, బౌ బజార్ ప్రాంతాలలో దారిన పోయేవాండ్లపై, కారులపై ద్రావకం విసరబడింది. ఈ ప్రాంతాలలో 9 అరెస్టులు జరిగాయి. పార్క్‌స్ట్రీట్, బల్‌గంజ్, చిట్‌పూర్, హేర్‌స్ట్రీట్ ప్రాంతాలలో చెదురుమదురుగా నాలుగు సంఘటనలు జరిగాయి.

## స్త్రీ వేషాలతో దుండగీండ్ర దురంతాలు

### హౌరాలో అరెస్టులు

హౌరాలో నేడు పెక్కుచోట్ల మతకలహ సంఘటనలు జరిగినవి. శివపూర్ ప్రాంతానికి చెందిన ఒక భాగంలో దుండగీండ్రు బాంబులను, మందుగుండు సామగ్రిని, ఆయుధాలను ప్రయోగించి ఘోర దురంతాలు సాగించారు. ఈ దుర్ఘటనలలో నలుగురు మరణించారు. ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ముగ్గురి జాడ తెలియడం లేదు.

ఈ సందర్భంలో పోలీసులు జరిపిన సోదాలలో 9 షెల్ తోటాలు పట్టుబడినవి. పోలీసులు 21 మందిని అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరు దుండగీండ్రు చీరలను కట్టుకొని వున్నారు.

బాంబులను విసరివేయడంవల్ల రెండు ప్రదేశాలలో ఇళ్లు తగులబడినవి. అయితే, రెండుచోట్ల కూడా మంటలు వెంటనే ఆర్పివేయబడినవి.

హౌరాకుచెందిన ఒక భాగంలో ఉన్నట్టుండి ఒకరు బాంబును విసిరి వేశారు, అయితే ఎవ్వరికి గాయాలు తగిలలేదు. గోలాబారి ప్రాంతంలో ప్రచారం నిమిత్తం ఉపయోగించే ఒక కారును ఇంటి మేడమీదనుండి ఎవరో దుండగీండ్రు [illegible] చేశారు. ఈ సందర్భంలో కూడా ఎవరు గాయపడలేదు.

నాగుకోపేటనుండి దుండగీండ్రు కాల్పులు చేసిన ప్రదేశాన్ని హిందూముస్లిం ప్రజలు చుట్టుముట్టి దర్యాప్తు జరపడంలో పోలీసులకు తోడ్పడ్డారు.

# జెయిల్ నుంచి తప్పించుకుని పారిపోవడానికి ఆంగ్‌శాన్ హంతకుల విఫల యత్నం

రంగూన్, ఆగస్టు 3—

ఆంగ్‌శాన్ ప్రభృతుల హత్య సందర్భంలో అరెస్టు చేయబడి సెంట్రల్ గోల్ జైలులో నిర్బంధించబడివున్నవారు నేడు జైలును బద్దలుకొట్టి పారిపోవడానికి యత్నించినారని తెలుస్తున్నది.

నిర్బంధితుల యత్నాన్ని జైలు అధికారులు ప్రతిఘటించినారని, తుదకు ఒక్కరుకూడా వారి [illegible]పోయారని ఒక బర్మా పత్రిక ప్రకటించింది.

జపాన్ ఆక్రమణక్రింద బర్మా వున్నరోజులలో ప్రధానిగా వ్యవహరించిన బామాను గతి ఆదివారంనాడు ఆంగ్‌శాన్ ప్రభృతుల హత్య సందర్భంలో పోలీసులు అరెస్టుచేశారు. ఆయన్ను రంగూన్‌కు ఉత్తరంగా 70 మైళ్ల దూరంలో తారావాడీ జైలుకు పంపినారని నేడు ప్రకటించబడింది. బామా కుటుంబంలోనివారందరిని వారి ఇంట్లోనే నిర్బంధంలో వుంచినారనికూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

జనరల్ ఆంగ్‌శాన్, హత్యగావించబడిన ఇతర బర్మామంత్రులపట్ల సంతాపసూచనగా నేడు బర్మా ముస్లిములు ఊరేగింపు జరిపారు.

బర్మా నాయకులు హత్యగావించబడినప్పటినుంచి ఈ 15 రోజులలోను 15,00,000 మంది పౌరులు మృత నాయకులపై పూలు వుంచారని, కాగా బర్మా ప్రజానీకంలో పదింట ఒక్కరు ఆంగ్‌శాన్ ప్రభృతులపట్ల తమ సానుభూతిని తెలియజేసినారని ప్రభుత్వంచే నియమించబడిన అంత్యక్రియల ఉపసంఘం నేడు ప్రకటించింది.

## విదేశాలలో రాయబారుల నియామకం

రంగూన్, ఆగస్టు 3—

బర్మా మంత్రివర్గం పునర్నిర్మింపబడడంచేత, విదేశాలలో రాయబారుల నియామకాన్ని గురించి బర్మా ప్రభుత్వం ఆలోచనలు సాగిస్తున్నదని అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా విలేఖరి వ్రాస్తున్నారు.

ఈ సమస్య మొత్తంగా పునరాలోచనకు వచ్చిందని, ఉదాహరణకు లండన్‌లో, లోగడ బర్మా హైకమీషనరుగా నియమించవలెనని నిర్ణయించబడిన యు టెన్ టట్ ప్రస్తుతం ఆర్థికమంత్రిగా నియమించబడడంచేత, ఆయన స్థానంలో వేరొకరిని హైకమీషనరుగా నియమించవలెనా లేదా అని ప్రస్తుతం మంత్రివర్గం ఆలోచిస్తున్నదని కూడా ఈ విలేఖరి వ్రాశారు.

కొత్తగా ఏర్పడిన రాజకీయపరిస్థితి కారణంగా, లోగడ ఇండియాలో బర్మా హైకమీషనరుగా నియమించబడిన సర్ మాంగ్‌గాయి ప్రయాణం వాయిదా వేయబడినట్లుగా తెలిసిందని కూడా ఈ విలేఖరి వ్రాశారు.

1 వ పేజి తరువాయి

## కొత్త గవర్నర్లు

అర్హాస్ట్ విద్యార్థి వేతనాన్ని పొందారు. 30 ఏండ్లు సొలిసిటర్‌గా పనిచేశారు. 1932 రాజకీయ వుద్యమంలో 14 నెలలు, 1940 వుద్యమంలో 12 నెలలు, 1942-43 వుద్యమంలో 17 నెలలు కారాగారశిక్ష అనుభవించారు. ఇప్పుడు బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షులు.

### సర్ సి. త్రివేదీ

సర్ చందూలాల్ త్రివేదీ 1893 జులై 2 వ తేదీని జన్మించారు. బొంబాయి ఎల్ఫిన్‌స్టన్ కళాశాలలోను, సెయింట్‌జాన్ కళాశాల (ఆక్స్‌ఫర్డ్)లోను చదివినతర్వాత 1907లో ఐ. సి. ఎస్. పరీక్షలో వుత్తీర్ణులై మధ్యరాష్ట్రాలలో 1921 నవంబర్‌వరకు అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేశారు. 1932 నుంచి 35 వరకు భారత ప్రభుత్వం హోంశాఖ ఉపకార్యదర్శిగా నియమింపబడ్డారు. 1935 నుంచి 38 వరకు భారతప్రభుత్వం కార్యాలయ వ్యవస్థాపకసంఘానికి కార్యదర్శిగాను, 1937 నుంచి 1942 మార్చివరకు సి. పి., బెరారు రాష్ట్రాల ప్రభుత్వం ప్రధాన కార్యదర్శిగాను, 1942 జులై నుంచి 1946 జనవరి వరకు భారత ప్రభుత్వం యుద్ధశాఖ కార్యదర్శిగాను వున్నారు.

### డాక్టర్ కె. ఎన్. కట్జూ

1887 జూన్ 17 వ తేదీని జననం. జవోరా (సెంట్రల్ ఇండియా)లో వున్న దార్ హైస్కూల్‌లోను, ఫోర్మన్ క్రిస్టియన్ కళాశాలలోను (లాహోర్), మ్యుయిర్ సెంట్రల్ కళాశాల (అలహాబాద్)లోను విద్యాభ్యాసం. 1908 నుంచి 1914 వరకు కాన్పూరులో వకీలు వృత్తి. 1914 లో అలహాబాద్ హైకోర్టులో న్యాయవాదవృత్తి. 1919 లో "డాక్టర్ ఆఫ్ లాస్" పట్టం. చాలాఏండ్లు సంయుక్తరాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సభ్యుడు. 1935-37 అలహాబాద్ మునిసిపల్‌బోర్డ్ ఛైర్మన్. ప్రయాగ మహిళా విద్యాపీఠాధ్యక్షుడు. అలహాబాద్ జిల్లా వ్యవసాయసంఘాధ్యక్షుడు. 1918 నుంచి 43 వరకు అలహాబాద్ "లా జర్నల్" సంపాదకుడు. కాశీ విశ్వవిద్యాలయ కార్యనిర్వాహకవర్గసభ్యుడు. 1937 లో సంయుక్తరాష్ట్రప్రభుత్వం న్యాయ, పరిశ్రమ,అభివృద్ధిశాఖలమంత్రి. 1939లో రాజీనామా. 1940 ఫిబ్రవరి 16 నుంచి అఖిలభారత కాంగ్రెస్ సంఘసభ్యుడు. 1940 వ శాసనోల్లంఘనోద్యమంలో 18 నెలల శిక్ష. 1941 నవంబర్‌లో విడుదల. భారతరక్షణ చట్టంక్రింద 1942 ఆగస్టునుంచి 1943 ఏప్రిల్ వరకు నిర్బంధం. 1946 లో మరల సంయుక్తరాష్ట్ర మంత్రిత్వం. విదేశాలలో ఎన్నోమార్లు భారత రాయబారవర్గాలసభ్యత్వం. క్రిమినల్ నేరాలు, కుట్రల గురించి గ్రంథం రచించారు. సివిల్, అండ్ క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్‌పై వ్యాఖ్య.

### డాక్టర్ బి. సి. రాయ్

డాక్టర్ బిధన్ చంద్ర రాయ్, ఎమ్. డి., ఎమ్. ఆర్. సి. పి., ఎఫ్. ఆర్. సి. ఎస్. (ఇంగ్లాండు) కలకత్తాలో సుప్రసిద్ధవైద్యుడు. 16 ఏండ్ల కాంగ్రెస్‌వాది. సహాయనిరాకరణోద్యమంలో పాల్గొన్నారు. బెంగాల్‌లో స్వరాజ్యపార్టీ స్థాపనకు దేశబంధు చిత్తరంజన్‌దాసుకు తోడ్పడ్డారు. 1930, 32 శాసనోల్లంఘనోద్యమంలో పాల్గొని శిక్ష అనుభవించారు. శాసనసభల ఎన్నికలలో కాంగ్రెస్ పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు స్థాపించాలని [illegible] డాక్టర్ అన్సారిగారితో పాటుపడ్డారు. కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు మొదటి కార్యదర్శి. 1933 లో కలకత్తా కార్పొరేషను మేయరు. గాంధీజీ వుపవాససమయంలోను, తక్కిన నాయకులకును చికిత్సకుడు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మాజీ సభ్యుడు. అఖిలభారత వైద్యసంఘానికి కొన్ని సంవత్సరాలు అధ్యక్షుడు. కలకత్తా విశ్వవిద్యాలయానికి కొంతకాలం ఉపాధ్యక్షుడు. బెంగాల్‌లోని ఎన్నోసంస్థలతో సంబంధం కలవారు. ప్రస్తుతం సంయుక్తరాష్ట్రాల గవర్నర్‌గా నియమింపబడ్డారు.

### జయరాందాస్ దౌలత్‌రాం

బీహార్ గవర్నర్‌గా నియమితుడు కానున్న జయరాందాస్ దౌలత్‌రాం 1892 లో హైదరాబాద్ (సింధు) లో జన్మించారు. 1915 లో ఎల్. ఎల్. బి. పట్టం పుచ్చుకొని, 1916 నుంచి 19 వరకు కరాచీలో న్యాయవాదిగా వున్నారు. 1916 లో హోంరూల్ వుద్యమంలో పాల్గొన్నారు. 1919 లో సత్యాగ్రహోద్యమంలో పాల్గొన్నారు. 1917 నుంచి అఖిలభారత కాంగ్రెస్ సంఘ సభ్యుడు. 1920-21 సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నారు. 1921 లో "ది హిందు" (కరాచీ) పత్రికా సంపాదకుడు రెండేండ్లు కఠినశిక్ష అనుభవించారు. 1925-26 హిందూస్థాన్ టైమ్స్ (ఢిల్లీ) సంపాదకుడు, 1926-29 బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు. ఆ తర్వాత అఖిలభారతవిదేశ వస్త్ర బహిష్కారసంఘ కార్యదర్శి అయినందున కౌన్సిల్ సభ్యత్వానికి రాజీనామా. ఉప్పు సత్యాగ్రహయోధుడు. 1930 ఏప్రిల్ 16 నాడు కరాచీలో జరిగిన పోలీస్ కాల్పులలో గాయపడ్డారు.

1931-34 అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శి. 1928-41 కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీసభ్యుడు 1930, 1934 రాజకీయ వుద్యమంలో నాలుగుమార్లు కారాగార శిక్ష. 1945 లో విడుదల. భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు. సుప్రసిద్ధ పత్రికారచయిత.

### శ్రీ సి. రాజగోపాలాచారి

పశ్చిమ బెంగాల్ కాబోవు గవర్నర్, భారత తాత్కాలిక ప్రభుత్వసభ్యుడు శ్రీ సి. రాజగోపాలాచారి సేలంజిల్లా హోసూర్ దగ్గరి గ్రామంలో 1879 జన్మించారు. బెంగుళూరు సెంట్రల్ కళాశాలలోను మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాల న్యాయ కళాశాలలోను విద్యాభ్యాసం. 1900 నుంచి మంచి ప్రాక్టీసు. న్యాయవాదివృత్తి విడచి 1919 లో సత్యాగ్రహోద్యమంలోను, 1920 లో సహాయనిరాకరణోద్యమంలోను పాల్గొన్నారు. గాంధీజీ జెయిలులోవున్నప్పుడు "యంగ్ ఇండియా" పత్రికకు సంపాదకుడు. 1921-22 లో అఖిలభారతకాంగ్రెస్ ప్రధానకార్యదర్శి. సహాయనిరాకరణోద్యమం మొదలుకొని 1941 వరకు, ఆ తర్వాత 1946 లోను కాంగ్రెస్‌వర్కింగ్‌కమిటీ సభ్యుడు. మొదటినుంచి 1935 వరకు అఖిలభారత చరఖాసంఘ సభ్యుడు. మద్యపాన నిషేధ సంఘం మాజీ అధ్యక్షుడు. దక్షిణభారత హిందీ ప్రచారక సభ మాజీ ఉపాధ్యక్షుడు. 1937 లో మద్రాసు రాష్ట్ర ప్రధాని. 1939 లో అందరితోపాటు రాజీనామా. వార్ధా కాంగ్రెస్ సమావేశంలో కలిగిన అభిప్రాయభేదాలవల్ల 1942 ఏప్రెల్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీనుంచి రాజీనామా. 1944 లో గాంధీ జిన్నా సంప్రతింపులలో గాంధీజీకి సహాయకులు. సోక్రటీస్, మార్కస్ ఆరేలియస్, భగవద్గీత, మహాభారతం, ఉపనిషత్తులు మొదలైన వాటిని గురించి తమిళంలో ఎన్నో పుస్తకాలు రచించారు. కొన్ని కథలు హిందీ, ఇంగ్లీషుభాషలలో అనువదింపబడ్డవి. మద్యపాన నిషేధం గురించి ఒక ఉద్గ్రంథం రచించారు. భారత రాజకీయసమస్యలపైన "వే ఔట్", "రికన్సిలియేషన్" అనే కరపత్రాలు రచించారు.

## "యుద్ధమేమిటి?"

### మాంట్‌గోమరీ విచిత్ర సమాధానం

సింగపూర్, ఆగస్టు 3—

బ్రిటిష్ సైనికశాఖ ప్రధానోద్యోగి ఫీల్డ్‌మార్షల్ మాంట్‌గోమరీ నేడు పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ, వ్యక్తిగత పనులమూలంగా తాను ఇంటికి వెళ్లుతున్నానని చెబుతూ "ఇల్లు వదలిపెట్టి వచ్చి చాలారోజులైందని నేను అనుకుంటున్నాను" అన్నారు.

ఒకవేళ మరొక సంగ్రామం ప్రారంభమైతే, సింగపూర్‌కు సహాయం చేయడానికి బ్రిటిష్‌సేనలు రాగలవా అని ఒకరు ప్రశ్నించగా "యుద్ధం ఏమిటి? ఇంకొక యుద్ధం వస్తుందని నేను ఎన్నడూ వినలేదే" అని మాంట్‌గోమరీ అన్నారు.

[illegible] 10 వ తేదీని [illegible] ఆహారసంఘ సమావేశం జరుగుతుంది. టి. టి. లక్ష్మణస్వామి మొదలియార్‌గారు ఆహారసంఘ అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. టి. టి. కృష్ణమాచారిగారు సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

1 వ పేజీ తరువాయి

# ఫాన్ మూక్ ప్రకటన

గురించిగాని సంభాషించలేదని ఇతడు అన్నారు.

తనకు వ్రాసిన లేఖలో "యువర్ ఎక్సెలెన్సీ" అని డాక్టర్ ఫాన్‌మూక్ సంబోధించినందున ఉపప్రధానిగా తన హోదాను అతడు గుర్తించినట్లు స్పష్టపడుతున్నదని కూడా డాక్టర్ గనీ అన్నారు.

ఇప్పటికి డచ్‌వారి నిర్బంధంలోవున్న ఇండొనీసియన్ ప్రముఖులలో బటేవియా మేయర్, డిప్యూటీ మేయర్లు వున్నారు.

## 14 రోజుల యుద్ధం పరిసమాప్తి

డాక్టర్ ఫాన్‌మూక్ రేడియో ప్రకటననుబట్టి ఇండొనీసియాలో తాత్కాలిక ప్రభుత్వ స్థాపనకై రెండునెలలపాటు సాగిన చర్చలు విఫలమై జులై 20, 21 వ తేదీని డచ్చివారు ప్రారంభించిన "పోలీసు చర్యలు" రేపు అర్ధరాత్రితో అనగా 14 రోజులకు పిదప సమాప్తి నొందగలదని విదితమౌతున్నది.

నేటిరాత్రి సంభవించిన ఈ పరిణామం ఎవరికీ ఆశ్చర్యం కలిగించలేదు. ఇట్టిది జరగవచ్చునని పలువురు తలపోస్తూనే వున్నారు.

విడుదలచెయ్యబడిన ఏడుగురు ఇండొనీసియన్ ప్రముఖులలోను విదేశాంగ ఉపమంత్రి డాక్టర్ మహమ్మద్ తఫ్జీల్, మాజీ సమాచార శాఖామంత్రి మహమ్మద్ నట్సీర్ కూడా వున్నారు.

డచ్చివారి "పోలీసు చర్యల"కు పూర్వం సాగిన రాయబారాలు వైఫల్యం పొందినప్పటినుంచీ ఈ రిపబ్లికన్ నాయకులను డచ్చి అధికారులు నిర్బంధంలో వుంచారు.

రాయబారాలకై జోగ్జకార్తానుంచి వచ్చిన రిపబ్లికన్ ప్రతినిధివర్గంలోని ఇతర సభ్యులు తిరిగి జోగ్జకార్తాకు వెళ్ళిపోగా డాక్టర్ గనీ, డాక్టర్ తఫ్జీల్ ఇద్దరుమాత్రం బటేవియాలో వుండిపోయి, ఆ తర్వాత నిర్బంధించబడ్డారు.

మాజీ రిపబ్లిక్ ప్రధాని షారియర్ భవనంచుట్టూ వుంచబడిన డచ్చి సైనికులు నేటి మధ్యాహ్నం ఉపసంహరించబడ్డారు.

డాక్టర్ షారియర్ భవనంలోనే ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రముఖులను డచ్‌వారు నిర్బంధంలో వుంచారు.

## మిత్రరాజ్యసమితి ఉద్యోగుల సంతృప్తి

### డచ్చి ప్రభుత్వ ప్రకటనపై

లేక్‌సక్సెస్, ఆగస్టు 3—

భద్రతాసంఘ నిర్ణయానికి అనుగుణంగా ఇండొనీసియాలో రేపు అర్ధరాత్రి యుద్ధం విరమించబడగలదని బటేవియానుంచి వెలువడిన డచ్ ప్రకటనపట్ల లేక్‌సక్సెస్‌లోని మిత్రరాజ్య సమితి ఉద్యోగులు సంతృప్తిని ప్రకటించారు.

నెదర్లాండ్స్, ఇండొనీసియాలనుంచి భద్రతాసంఘనిర్ణయాన్ని అంగీకరించినట్లు వర్తమానాలు వచ్చేవరకు అధికారపూర్వకంగా సమితి ఉద్యోగులు ఏవ్యాఖ్యానం చేసేటట్లులేరు. ఉభయ ప్రభుత్వాలనుంచి ఈ ఆమోదం ఏ క్షణంలోనైనా అందగలదని అనుకొంటున్నారు.

డచ్చి మంత్రివర్గం నిన్న సమావేశమై యుద్ధవిరమణ విషయంలో చేసిన ఉత్తరువును గురించి వాషింగ్టన్‌లోని డచ్చి రాయబారి డాక్టర్ ఫాన్ క్లెఫెన్స్ భద్రతాసంఘానికి తెలియజేయగలరని అనుకొంటున్నారు.

## ఇండియామీదుగా విమాన ప్రయాణాలు

బటేవియా, ఆమ్‌స్టర్‌డాం మధ్య సాగే రాయల్ నెదర్లాండ్స్ విమానాల సర్వీస్ తాత్కాలికంగా విరమించెయ్యబడిందన్న వార్తలు ఒక అపోహనుంచి ఉత్పన్నమైనవని హేగ్ అధికారవర్గాలవారు నేటిరాత్రి అన్నారు.

బటేవియానుంచి నేటి ఉదయం బయలుదేరవలసిన డచ్ విమానం బయలుదేరలేదనీ, ఇండియాలోని విమానాశ్రయాలలో డచ్ విమానాలు దిగరాదని నిషేధిస్తూ ఇండియా ప్రభుత్వం చేసిన ప్రకటనే దీనికి బహుశా కారణమై వుండవచ్చుననీ బటేవియానుంచి ఇంతకుముందు నెదర్లాండ్స్ న్యూస్ ఏజన్సీ ప్రకటించింది.

ఇండియా ప్రభుత్వం ఈ సందర్భంలో డచ్ విమానాలను దిగవీయవలదని తన విమానాశ్రయాలకు ఎట్టి ఉత్తరువు చేసివుండలేదని తెలుస్తున్నది. కాగా మామూలుగా ఈ విమానాలు తమ ప్రయాణాలను సాగించవచ్చుననీ, హేగ్‌లో అధికారవర్గాలవారు సూచిస్తున్నారు.

## "మధుర" దీవిలో రక్షణ చర్యలు

### డచ్ కార్యాలయం కొత్త ప్రకటన

బటేవియా, ఆగస్టు 4:—

జావకు తూర్పుగా మధురదీవిలోని 40,00,000 మంది ప్రజలు రిపబ్లికన్ సైన్యం నుంచి తమ్ము కాపాడవలసిందని కోరినందున వారి విషయమై "రక్షణ చర్యలు" తీసుకోబడినవని డచ్చి సైనిక ప్రధాన కార్యాలయంనుంచి నేడు వచ్చిన తాజా వార్తలు తెలుపుతున్నవి.

సంవత్సరంతరబడినా తాము తిండికి మొగము వాచివున్నామని, ఆహారసరఫరాల సహాయం చెయ్యమనికూడా దీవి ప్రజలు కోరారట.

మధురదీవిలో డచ్చిదళాలు దిగింది లేనిదీ ప్రకటనలో ఉదాహరించబడలేదు కాని విశ్వసనీయమైన వర్గాలు చెబుతున్న వార్తలనుబట్టి డచ్చి సైనికులు దిగారనే తెలుస్తున్నది. ఈ వార్తలు ఇంకా ధృవపడలేదు.

అన్నానికి అలమటిస్తున్న ఈ ప్రజలకు బియ్యం అందచేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నవనికూడా డచ్చివారు ప్రకటించారు.

కలకత్తా, ఆగస్టు 3.—

డమ్‌డమ్ విమానాశ్రయంలోని [illegible] నేడు సమావేశమై డమ్‌డమ్ విమానాశ్రయం మీదుగా ఏ డచ్ విమానాన్ని వెళ్ళనీయరాదని నిర్ణయించుకొన్నారు.

## "ఇది మిత్రరాజ్యసమితికి తొలి వాస్తవిక విజయం"

### భద్రతాసంఘ నిర్ణయంపై అరబ్ లీగ్ కార్యదర్శి అజ్జాంపాషా తృప్తి

క్లీవ్‌లాండ్, (ఓహియో) ఆగస్టు 3—

"ఇండొనీసియా విషయంలో భద్రతాసంఘం చేసిన నిర్ణయం మిత్రరాజ్యసమితికి ప్రథమ వాస్తవిక విజయమని, ఈ విజయంమూలంగా ప్రాచ్య దేశాలన్నీ, మిత్రరాజ్యసమితి గౌరవప్రతిష్ఠలు హెచ్చుగలవనీ అరబ్ లీగ్ కార్యదర్శి అబ్దుల్ రహమాన్ అజాంపాషా నేడు అన్నారు.

అమెరికాలోని అరబ్‌ల సమావేశంలో ప్రసంగించడంకోసం ఇతడు క్లీవ్‌లాండ్‌కు వెళుతున్నారు.

"ఇండొనీసియాను స్వతంత్ర రాజ్యంగా గుర్తించినట్లు తన నిర్ణయంలో భద్రతాసంఘం సూచించడంవల్ల ఇండొనీసియాను సర్వస్వతంత్ర రాజ్యంగా గుర్తించడానికి [illegible] అరబ్ లీగ్ చేసిన నిర్ణయం ధ్రువపడుతున్నది" అని చెప్పి, అజాంపాషా ఇంకా ఈ విధంగా అన్నారు:

"ఇంపీరియలిజానికి వ్యతిరేకంగా అరబ్ రాజ్యాలు చేసిన నిర్ణయాన్ని మిత్రరాజ్య సమితిలోని ఇతర రాజ్యాలుకూడా ఇక అనుసరించగలవనే మేము ఆశిస్తున్నాం."

క్లీవ్‌లాండ్‌లో అజాంపాషా ప్రసంగించే సమావేశానికి 20000 మంది అరబ్‌లు హాజరు కాగలరని, ఈజిప్టు, సూడాన్ సమస్యలు, వాటి విషయంలో అరబ్‌లీగ్ వైఖరి వివరిస్తూ అజాంపాషా ఉపన్యసిస్తారని ఆతని ప్రతినిధి అన్నారు.

"ఇండొనీసియా, ఈజిప్టులమధ్య రాయబారుల నియామకానికి, వాణిజ్య సంబంధ బాంధవ్యాలను ఏర్పాటుచేసుకొనడానికి నిర్దేశించబడ్డ ఒక ఒడంబడిక మూడునెలలక్రితమే జరిగింది. ఇతర అరబ్ రాజ్యాలుకూడా రిపబ్లిక్‌తో ఇదే విధంగా ఒడంబడికలు చేసుకొన్నవి."

## కాశీలో క్రమంగా ఆంగ్లభాషకు స్వస్తి

బెనారస్, ఆగస్టు 3—

హిందీ ప్రచారంలో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానానికి, అనధికార సంస్థల తీవ్రప్రయత్నానికి ఫలస్వరూపంగా ఆంగ్లభాష క్రమంగా బెనారస్ ప్రజల జీవితమార్గంనుంచి అదృశ్యం అవుతున్నది.

టెలిఫోన్ ఆపరేటర్లు ఇంగ్లీషు శబ్దాలకు మారుగా హిందీనే తరుచుగా వుపయోగిస్తున్నారు: "హల్లో" అనే దానికి మారుగా "జీ" అని, "నంబర్‌ప్లీజ్" అనడానికి "సంఖ్యా" అని, "నో రిప్లయ్" అనడానికి బదులు "కోయీ ఉత్తర్ నహీ" అని వ్యవహరించడం పరిపాటిగా వున్నది.

మోటార్‌కార్ల పేర్లు నంబర్లు కూడా హిందీలోనే క్రమంగా కనిపిస్తున్నవి.

స్థానికకాంగ్రెస్ కార్యాలయానికి జిల్లా మేజిస్ట్రేట్‌నుంచి ఇటీవల హిందీభాషలో ఒక ప్రకటన చేరింది. హిందీభాషలో ప్రభుత్వ ప్రకటన రావడం ఇదే ప్రథమం.

# కొరియాలో తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణం అసంభవమట

స్యోవుల్ (కొరియా), ఆగస్టు—

కొరియాలో తాత్కాలిక ప్రభుత్వనిర్మాణానికై కృషిచేస్తున్న రష్యా, అమెరికా ప్రతినిధుల సమష్టి ఉపసంఘంలోని రష్యా ప్రతినిధివర్గ నాయకుడు కర్నల్ జనరల్ టి. యఫ్. ష్టికోవ్ నేడు అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు చేసిన ప్రకటనను ఖండించారు. అమెరికా ప్రతినిధి మేజర్ జనరల్ ఎ. వి. బ్రౌన్ చేసిన ప్రకటన సమష్టిసంఘం కృషికి అవరోధకరంగావున్నదని, అమెరికా ప్రతినిధివర్గం సంఘ విద్రోహులకు, [illegible] సహాయం చేయడానికి వేస్తున్న ఎత్తు వినా ఇది వేరొకటికాదని కూడా రష్యా ప్రతినిధి అన్నారు.

కొరియా తాత్కాలిక ప్రభుత్వంలో మితవాద వర్గాలకు ప్రాతినిధ్యం లేకుండా చేయాలని ప్రయత్నాలు జరుగుతున్న వన్నెవదంతులను కూడా ఈయన ఖండించారు.

ఆగస్టు 15 వ తేదీ లోపుగానే, ఎట్టినిర్ణయాలు జరుగకుండా సమష్టిసంఘం విచ్ఛిత్తి కాగలదని సైనికాధికారులు భావిస్తున్నారు.

## బ్రిటన్‌పై ఈజిప్ట్ ఫిర్యాదు

### మంగళవారంనాడే చర్చ ప్రారంభం కాగలదట

లేక్‌సక్సెస్, ఆగస్టు 3—

ఇండొనీసియా, గ్రీక్ సమస్యలు ఎంతటి ప్రధానమైనప్పటికీ, బ్రిటన్‌పై ఈజిప్టుచేసిన ఫిర్యాదును మంగళవారంనాడు భద్రతాసంఘం విచారించగలదని, భద్రతాసంఘాధ్యక్షుడు ఫారిస్ ఎల్‌ఖౌరీ (సిరియా ప్రతినిధి) నేడు అన్నారు.

మొదటిరోజు చర్చలు చాలాభాగం ఈజిప్టు ప్రధాని నొక్రాషీ పాషా ప్రకటనతో పూర్తి కాగలవని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

ఈజిప్టు ఫిర్యాదు నమోదు చేయబడిన పిమ్మట, ఈ సమస్య మరి కొంతకాలంవరకు వాయిదా వేయబడవచ్చునట.

ఈజిప్టు ప్రతినిధులు ఏ విధంగా వాదించబోతున్నారో ఇంతవరకు ఎన్నిసార్లు అడిగినా బ్రిటిష్ ప్రభుత్వానికి ఈజిప్టు ప్రభుత్వం తెలియపరచనే లేదని. అందుచేత తక్షణమే ఈజిప్టు వాదనకు బ్రిటన్ సమాధాన మివ్వజాలదని బ్రిటిష్ ప్రతినిధి అన్నారు.

## గోపాలస్వామి అయ్యంగార్

### బిరుదుల పరిత్యాగం

న్యూఢిల్లీ, ఆగస్టు 4—

తనకుగల బిరుదులను సర్ యన్. గోపాలస్వామి అయ్యంగార్ పరిత్యజించినారని తెలుస్తున్నది.

ఈసంగతి వివరిస్తూ లార్డ్ మౌంట్‌బాటెన్‌కు శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ లోగడ లేఖ వ్రాసినారని వారిసనదులు ప్రస్తుతం మద్రాసులో వున్నవని అవి ఢిల్లీచేరగానే వైస్రాయికి అప్పగించబడగలవనికూడా తెలుస్తున్నది.

# గుజరాత్‌లో ఆహారదుస్థితి

## ఆకలియాత్రలు, రొట్టెల లూటీలు

అహమదాబాద్, ఆగస్టు 4—

గుజరాత్, కథియవార్ ప్రాంతాలలో పలుచోట్ల ఆకలిప్రదర్శనాలు, రొట్టె దొంగతనాలు విరివిగా జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నవి.

కథియవార్‌లోని కొన్ని గ్రామాలలో [illegible] ప్రజలు తండోపతండాలుగా ఆహారధాన్యాలు కావాలని నినాదాలు చేస్తూ వీధులవెంట తిరుగుతున్నారనేవార్తలు విని ప్రభుత్వం అదనంగా పోలీసుసిబ్బందిని పంపింది.

నిలువచేసిన ధాన్యాన్ని తమకు ఇవ్వలేదనే కోపంతో ఒక గ్రామంలోని ధాన్యవర్తకుని ప్రజలు గొడ్డలితో కొట్టారు.

బరోడా సంస్థానంలోని పేట్లాద్ పట్టణంలో ప్రత్యేకవ్యక్తులు నిలువచేసిన ధాన్యాన్ని [illegible] చేయాలని స్థానిక అధికారులపై ఒత్తిడి చేస్తూ ఆకలి ప్రదర్శనాలు జరిగాయి. అధికారులు వ్యాపారస్థులవశంలో వున్నధాన్యాన్ని స[illegible] సంఘానికి అప్పగించాలని వెంటనే ఆజ్ఞాపించి, ఇకమీద కూడా చర్యలు తీసుకుంటామని ప్రజలకు వాగ్దానం చేశారు.

## అల్ప సంఖ్యాకుల హక్కుల రక్షణ

కలకత్తా, ఆగస్టు 3

పాకిస్థాన్‌లోని అల్పసంఖ్యాకుల మత, [illegible]కీయ, ఆర్థిక హక్కుల రక్షణకు, వారి మత, సంస్కృతిరక్షణకు చట్టాలు చేయాలని పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తును కోరుతూ తూర్పు బెంగాల్ హిందూ మహాసభ నేడు తీర్మానించింది.

గడచిన మూడురోజులుగ డాక్టర్ శ్యామాప్రసాద్‌ముఖర్జీ అధ్యక్షతన జరుగుతున్న బెంగాల్ హిందూ మహాసభ కి సమావేశం సమాప్తమైంది. పాకిస్థాన్‌లోని అల్పసంఖ్యాకుల రక్షణ తీర్మానాన్ని శ్రీ ఎన్. సి. ఛటర్జీ ప్రతిపాదించారు.

పాకిస్థాన్‌లోని అల్పసంఖ్యాకులపట్ల, న్యాయంగాను, ధర్మంగాను ప్రవర్తించగలమనే హామీ పాకిస్థాన్ ప్రభుత్వంనుంచి పొందడంకోసం యూనియన్ ప్రభుత్వమూ బ్రిటిష్ ప్రభుత్వమూ ఒత్తిడిచేయాలని తీర్మానం సూచింపబడ్డది.

పాకిస్థాన్ పతాకం, అన్ని మతవర్గాలకు అనుకూలంగా వుండాలని, ఇష్టంలేనివారు పాకిస్థాన్ పతాకను ప్రతిష్ఠించాలనే నిర్బంధం వుండరాదని తీర్మానించారు.

తూర్పు పంజాబ్‌నుంచి హిందువులు అనివార్యపరిస్థితులలో తప్ప వలసపోరాదని, పాకిస్థాన్ ఇండ్లు వారిండ్లు గల ప్రభుత్వోద్యోగులు ఉద్యోగాలు మానివేయరాదని, ఉభయ బెంగాల్ రాష్ట్రాలు జనాభా నిష్పత్తిపైన ఉద్యోగులను నియమించాలని తీర్మానింపబడ్డది.

తూర్పు బెంగాల్, ఉత్తర బెంగాల్ ప్రాంతాలనుంచి వలసపోయిన వారందరూ తమ ఇండ్లకు మరలివచ్చి, పరిస్థితులు సానుకూలపడి, జిన్నా వాగ్దానాన్ని పాకిస్థాన్ ప్రభుత్వం తప్పక కొనసాగించేవరకైనా ఓర్పుతో వుండాలని తీర్మానించారు.


# క్షౌరానికి మీకెంత ఖర్చు?

ఇతనికి వారి ఖర్చు అధికమా?

• ఇతడు వారానికి మూడు క్షౌరాలకు 6 అణాలవరకు ఖర్చుచేస్తున్నాడు. కాబట్టి వారంలోని ఏడు రోజులలో నాలుగు రోజులు ఇతడీ విధంగా కనిపిస్తుంటాడు. ఇతని గడ్డం కూడా చాలా బిరుసెక్కివుంటుంది. క్షౌరానికిని వారానికి 6 అణాలు ఖర్చు చాలా అధికమే అనాలి.

ఇతనికి వారి ఖర్చు తక్కువా?

• ఇతడు నిత్యం "7 ఓ'క్లాక్" బ్లేడ్సుతో క్షౌరం చేసుకుంటాడు. ఐదు బ్లేడ్ల ప్యాకెట్ ఆతనికి 6 అణాలకు లభిస్తుంది. ప్రతీ బ్లేడు ఎన్నోరోజులు ఉపయోగిస్తుంది. కాబట్టి ఆతనివారానికి మూడు క్షౌరాలకు అయ్యే ఖర్చుతో, ఇతడు అనేకసార్లు క్షౌరం చేసుకోగలుగుతున్నాడు: శుభ్రంగా స్వయంగా క్షౌరం చేసుకోడమే మేలు. చౌక కూడా!

రోజూ 7 ఓ' క్లాక్ బ్లేడ్సుతో క్షౌరం చేసుకుంటే మీ కెంతో లాభం

7 o'clock
SLOTTED BLADES
7 ఓ' క్లాక్ స్లాటెడ్ బ్లేడ్స్




అ. 6
5 బ్లేడ్ల ప్యాకెట్

ఈ బ్లేడ్స్ వాడితే తక్కువ ఖర్చుతో అనేకసార్లు మీరు క్షౌరం చేసుకోవచ్చు



డాక్టర్ శ్రీపాద
కృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు
రాజమండ్రి
ఔషధములను ప్రసిద్ధముగ తయారుచేయువారు)

ప్రొసిల్కు రిబ్బనులు
మానుఫాక్చరరు:
కె. శ్రీనివాసన్ బ్రదర్స్
చిక్‌పేట — బెంగుళూరు సిటీ

హృదయం: ఊపిరితిత్తులకు

“ధాత్రీ ప్రభ”
మిరియాలు, అభ్రకం, ముత్యము
[illegible]
రక్షాశ్రమం: ఆయుర్వేద ఫార్మసి.
పార్కురోడ్డు :: బెజవాడ
ఏజంట్లు: పట్నంబజారు, గుంటూరు, నరసరావుపేట, జగ్గయ్యపేట, నరసాపురం.

టికెట్లు తయారుచేసేవారికి, లోహపు రేకు సామగ్రి తయారుచేసేవారికి ఇది చాలా ముఖ్యమైన విషయం
మీ రికార్జుల్లో రెండు లోహపు ముక్కలను వెల్డ్ చేయవలసివస్తే, విద్యుచ్ఛక్తి సహాయం కూడ్డాయితే, స్పాట్ వెల్డింగ్‌పద్ధతి నేల అనుసరించరాదు? ఆపద్ధతిని పని అతిశీఘ్రంగా జరుగును, చాలా దృఢంగా వుండును, చవకైనదీ కూడా. దీనినిగురించిన వివరణ పత్రంకొరకు ఈ విలాసానికి వ్రాయండి:
హాజిస్ డబ్ల్యు. వార్డ్ లిమిటెడ్,
38, క్లయివ్ స్ట్రీట్, కలకత్తా.

యౌవన సౌకుమార్యాన్ని
సంరక్షించుకోడానికి
నిత్యం ఉపయోగింపవలసినది
కామినియా స్నో
— రిజిస్టర్డ్ —
అనుకరణలను చూచి మోసపోవద్దు
ఇండియాలో తయారైన స్నోలలో శ్రేష్ఠమైనది.
బుడ్డి ఒకటికి వెల రు. 1/-
వి. పి. ఖర్చులు ప్రత్యేకం.
ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ
285, జుమ్మా మసీద్, బొంబాయి


# అఖండ భారతవర్షం

## ఇదే నేటికీ కాంగ్రెసు లక్ష్యమని, శాంతియుత పద్ధతులపై దీనిసాధనకు అది కృషి జరపగలదని రాష్ట్రపతి కృపలానీ ప్రకటన

కరాచీ, ఆగస్టు 3—

రాష్ట్రపతి ఆచార్య కృపలానీ నేడు కరాచీలో పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ, కాంగ్రెస్ సంస్థ ఇకముందుకూడా సమైక్య భారత లక్ష్య సంసిద్ధి నిమిత్తం శాంతియుత పద్ధతులలో కృషిచేస్తుందని ప్రకటించారు.

“భారతదేశంలో విభక్త ప్రాంతాలకు రెండింటికీ పరస్పర సన్నిహిత సంబంధం ఏర్పడేవరకు, వాటి రెండింటిలో శాంత్యభ్యుదయాలు నెలకొననేరవు,” అనికూడా ఆయన ఈ ప్రకటనలో ఉద్ఘాటించారు.

ఆచార్య కృపలానీ ఇంకా యిలా అన్నారు:

“ఒక ప్రాంతంలోని పౌరులందరూ అక్కడి ప్రభుత్వంపట్ల భక్తివిశ్వాసాలు కలిగి తమకు గౌరవప్రదమైన పద్ధతిలో దానికి సహకారం చేయాలి. అంతేగాని, ప్రజలు అక్కడినుంచి అన్యప్రాంతాలు చేరుకోడం నాకు సమ్మతంకాదు. ఒక దేశంలో ప్రజలు గౌరవప్రదంగా జీవించడం సాధ్యంకానిపక్షంలో, అక్కడ నూతన ప్రభుత్వస్థాపన సందర్భంలో ప్రజల యత్నాలు విఫలమైన పక్షంలో, వారు ఆ దేశాన్ని వదలిపెట్టవచ్చు.”

భారత సంస్థానాలు ఇండియన్ యూనియన్‌లో చేరకపోవడం వాటికే ప్రమాదకరమని ఆచార్య కృపలానీ అన్నారు.

“ఇండియాకు అధికార ప్రదానం జరిగేవరకు ఏది ఎలా వుండబోతుందో నిర్ణయించలేము. కాబట్టి, పాకిస్థాన్‌లో కాంగ్రెస్ సంస్థ ఇదివరలో వలెనే పనిచేస్తూ వుంటుం” దని రాష్ట్రపతి అన్నారు.

### పౌరులకు విజ్ఞప్తి

పౌరులకు ఆచార్య కృపలానీ ఇలా విజ్ఞప్తి చేశారు: ఒకప్రాంతంలోని ప్రజలందరూ అక్కడి ప్రభుత్వంపట్ల భక్తివిశ్వాసాలుకలిగివుండి, తమకు గౌరవప్రదమైన పద్ధతిలో దానికి సహకారం చేయాలి. అక్కడ ప్రజాపీడన జరిగినచో దానిని ప్రజలు తీవ్రంగా ప్రతిఘటించాలి. పిరికితనం మూలంగానే కొందరు ఆ ప్రాంతాన్ని వదలిపెట్టాలనుకుంటారు.

“ఒకదేశంలో ప్రజలు గౌరవప్రదంగా జీవించడం అసాధ్యమనిపించినపక్షంలో, అక్కడ నూతన ప్రభుత్వస్థాపనసందర్భంలో వారియత్నాలు విఫలమైనపక్షంలో, వారు ఆ ప్రాంతాన్ని వదలిపెట్టడం సముచితంకావచ్చు. అంతేగాని, ఎవ్వరూ దేశాన్నివిడిచివెళ్లాలని నేను సలహా యివ్వను. గత విషయాలను స్మరించి, వారు భీతిల్లకూడదనే నా అభిప్రాయం. వెనుకటి సంఘటనలు ప్రజల మనస్సును బాగా పట్టి వుంటాయి కాబట్టి కొంతకాలం వరకు పరిస్థితి ఆందోళనకరంగానే వుండవచ్చు. కాని, పాకిస్థాన్ స్వతంత్రరాజ్యంగా వుండదలచుకుంటే, అది భారతదేశానికి సహకారంచేయక తప్పదని, మైనారిటీలకు అది న్యాయం ఒనగూర్చక తప్పదని నా అభిప్రాయం.

“పాకిస్థాన్ రాజ్యాంగవిధానంలో మైనారిటీల రక్షణకు సంబంధించిన ఏర్పాట్లు చేర్చబడాలనే నా అభిప్రాయం.

“సమైక్య భారతదేశాశయాన్ని కాంగ్రెస్ విడనాడలేదు. భారతదేశంలోని విభక్తప్రాంతాలకు రెండింటికీ తిరిగి పరస్పర సన్నిహిత సంబంధం ఏర్పడేవరకు, వాటి రెండింటిలో శాంత్యభ్యుదయాలు నెలకొననేరవనే నా దృఢ విశ్వాసం. ఇక్కడ ఏకత్వం గురించిన ప్రశ్నయే ఉత్పన్నంకాదు. మన రాజ్యాంగ విధానం ఫెడరల్ ప్రాతిపదికపై ఏర్పడింది. కాబట్టి రాష్ట్రాలు పాకిస్థాన్‌లోనేమి, ఇండియాలోనేమి, ఎక్కడ వున్నప్పటికీ, దేశరక్షణకు, అభ్యుదయానికి అనుగుణంగా వాటికి రాష్ట్రీయ పరిపాలన విషయంలో వీలైనంతవరకు సర్వస్వతంత్రాధికారా లుంటాయి. అన్యసంబంధం లేకుండా స్వతంత్రంగా వుండడమనే ఆశయాన్ని ప్రపంచమంతటాగల ప్రభుత్వాలు కాలక్రమంలో ఏర్పరుకోవలసి వుంటుంది. సమైక్య భారత దేశాశయసంసిద్ధి నిమిత్తం కాంగ్రెస్‌సంస్థ ఇకముందుకూడా శాంతియుతంగా యత్నాలు కొనసాగిస్తూ వుంటుంది.

### ద్వంద్వ విధులు

“కాంగ్రెస్‌సంస్థ రెండు విధులను నిర్వహించవలసివున్నది. మొదట అది స్వాతంత్ర్య సాధనకు కృషిచేయాలి. అంతేకాక, అది సాంఘిక, ఆర్థిక రంగాలలో అభ్యున్నతికై నిర్మాణకార్యక్రమాన్ని కొనసాగించాలి. స్వాతంత్ర్యం అంటే విదేశ సామ్రాజ్యతత్వంద్వారా విధించబడిన ప్రతిబంధకాలను తొలగించడమనే కాంగ్రెస్ అభిప్రాయం. కాని, ఇట్టి ప్రతిబంధకాలను తొలగించినంత మాత్రాన మనకు వాస్తవమైన స్వాతంత్ర్యం లభించదన్న విషయాన్ని కాంగ్రెస్ గుర్తించి వున్నది. ఆర్థిక, సాంఘిక ప్రయోజనాల నిమిత్తం నిర్మాణ కార్యక్రమాన్ని ఇంకా కొనసాగించవలసివున్నది. ఇకమీద కాంగ్రెస్ దీక్షగా నిర్మాణ కార్యక్రమాన్ని అనుసరిస్తుంది. ఈ యత్నం సందర్భంలో ప్రభుత్వానికి ప్రజలు సహకారం చేయాలి.”

### పాకిస్థాన్‌లో కాంగ్రెస్ సంస్థ

పాకిస్థాన్‌లో కాంగ్రెస్ సంస్థ ఏరూపంగా వుండగలదనే ప్రశ్నకు రాష్ట్రపతి ఆచార్య కృపలానీ ఇలా జవాబిచ్చారు:

“ఇండియాకు అధికారప్రదానం జరిగేవరకు ఏది ఎలావుంటుందో నిర్ణయంకాదు కాబట్టి, పాకిస్థాన్‌లో కాంగ్రెస్ సంస్థ ప్రస్తుతరీతిగానే పనిచేస్తుంటుంది. పరిస్థితి కుదుటబడినమీదట పాకిస్థాన్‌లో కాంగ్రెస్‌సంస్థ ఆవశ్యకతనవసరాలను గురించి, అవసరమైతే అది వుండవలసిన స్వరూపాన్నిగురించి మనం నిర్ణయించుకోవచ్చు. కాంగ్రెస్ సంస్థ ప్రస్తుత స్వరూపంలో వున్నంతకాలం, పాకిస్థాన్‌లోని కాంగ్రెస్ సంఘాలు ఇండియాలోని కాంగ్రెస్ సంస్థకు శాఖలుగానే వుంటాయి.”

భారత సంస్థానాలను గురించిన ప్రశ్నకు రాష్ట్రపతి కృపలానీ ఇలా జవాబిచ్చారు:

“భారత సంస్థానాలు ఇండియన్ యూనియన్‌లో చేరకపోవడం వాటికే ప్రమాదకరం. ఈ ప్రమాద పరిస్థితిని గుర్తించే అనేక సంస్థానాలు ఇండియన్ యూనియన్‌లో చేరినవి.”

### బేరార్

బేరార్‌ను గురించి ఆచార్య కృపలానీ ఇలా అన్నారు: “బేరార్ స్థితి ఇండియాలో ఏ విధంగా వుండగలదో కాంగ్రెస్‌కు తెలుసు. కాబట్టి బేరార్ విషయమై కాంగ్రెస్ దీర్ఘంగా ఆలోచించవలసిన పనిలేదు. బానిసభారతదేశంలో వున్నప్పటికన్న స్వతంత్ర భారతదేశంలో వున్నప్పుడు బేరార్ స్థితి ఎన్నటికీ హీనం కాజాలదు.

### పఠానిస్థాన్

“పఠానిస్థాన్ నిర్మాణప్రతిపాదన సందర్భంలో కాంగ్రెస్ వైఖరిని స్పష్టపరుస్తూ రాష్ట్రపతి కృపలానీ ఇలా అన్నారు: “పఠానిస్థాన్ ఒక్క దేశరక్షణ, విదేశాంగ విధానాల విషయంలో తప్ప ఇక మిగతా అన్నివిషయాలలోను సర్వస్వతంత్రరాజ్యంగా వుండగలదు. అట్టి స్థితికి ఖాన్‌సోదరులు సమ్మతించివున్నారు.

“ఈ విషయంలో కాంగ్రెస్ సంస్థకు, గాంధి మహాత్మునికి గల అభిప్రాయం కూడా ఇదే. ఇట్టి వైఖరి, భారతసంస్థానాల పట్ల కాంగ్రెస్ అవలంబిస్తున్న వైఖరికి అనుగుణంగానే వున్నది. జాతీయపక్షానికి చెందిన పఠానులు కూడా పఠానిస్థాన్‌కు ఇట్టి స్థితి చేకూరడానికి సమ్మతిస్తున్నారు. దేశరక్షణ, విదేశాంగ విధానం, రహదారుల విషయంలో ఇండియాలోని విభక్త ప్రాంతాలలో దేనిలోనో ఒకదానిలో చేరడం విషయమై నిర్ణయించుకోడానికి పఠానులు స్వాతంత్ర్యం కోరుతున్నారు. ఈ రెండు సంగతులను కాంగ్రెస్ గుర్తించి వున్నది.

### పాకిస్థాన్ పతాకంపట్ల మైనారిటీల వైఖరి

“పాకిస్థాన్ జాతీయపతాకంపట్ల మైనారిటీలు భక్తివిశ్వాసాలు కనపరచాలా” అనే ప్రశ్నకు ఆచార్య కృపలానీ ఇలా సమాధానమిచ్చారు: మతానికి, సంఘానికి ప్రాతినిధ్యమిచ్చే పతాకాన్ని పాకిస్థాన్ అసెంబ్లీ నిర్ణయించినపక్షంలో, దానికి కాంగ్రెస్ వాదులు గౌరవించ నవసరంలేదు.”

### “హింద్” అనవచ్చు

“హిందుస్థాన్” అనడానికిబదులు “ఇండియా” అనే పదప్రయోగాన్నే భారత రాజ్యాంగ పరిషత్తు అవలంబించడానికి నిశ్చయించుకున్న కారణాలను విశదపరుస్తూ, ఆచార్య కృపలానీ ఇలా అన్నారు: “హిందుస్థాన్ అంటే ఇది కేవలం హిందువులకు మాత్రమే నిలయమన్న అర్థం స్ఫురిస్తుంది. అది ఎంతమాత్రం నిజంకాదు. దీనికి మరొక మంచిపేరు నిర్ణయించబడేవరకు దీనికి ఇండియా అనే పేరునే వుంచనివ్వండి. నామట్టుకు దీనిని “హింద్” అనడం సముచితమనిపిస్తున్నది.”

### ధనికవాదులు: కాంగ్రెస్

ధనికవాదుల విషయంలోను, బ్లాక్‌మార్కెట్ వ్యాపారం చేస్తున్నవారి విషయంలోను కాంగ్రెస్ ఏట్టిచర్య తీసుకుంటుందనే ప్రశ్నకు ఆచార్య కృపలానీ ఇలా సమాధానమిచ్చారు:

“ధనికవాదతత్వం ప్రబలంగా వున్నంతకాలం ప్రభుత్వంపై దాని పలుకుబడి వర్తిస్తూనే వుంటుంది. ధనికవాదతత్వం వున్నప్పుడు, దాని ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థను, ప్రభుత్వ విధానాన్ని నిర్ణయించడం [illegible]. ఇండియాకు రాష్ట్రాధికారాలు సిద్ధించినప్పుడు, ప్రభుత్వం [illegible] మార్గాన్ని అనుసరించలేదు. అట్టిస్థితిలో ప్రభుత్వం ఆదర్శప్రాయంగా వ్యవహరించలేదు. అది ఏదో విధంగా దానిని చూడకొని, శాంతియుతంగా, అభ్యుదయకరంగా దాని కార్యక్రమాన్ని నిర్వహించక తప్పదు. హింసద్వారా విప్లవం సాగినట్టి రష్యా వంటి దేశాలలో పరిస్థితి ఇందుకు భిన్నంగా వుంటుంది.

“ఇండియాలో మనం అహింసను ఒక ధర్మంగా అనుసరిస్తున్నాము. ఇక్కడ అన్నిపనులూ పరిణామక్రమాన్ని అనుసరించి సాగవలసివుంటుంది. రాష్ట్రాలలో ప్రతి కాంగ్రెస్ ప్రభుత్వం జమీందారీ విధానాన్ని రద్దుచేయడానికి నిశ్చయించుకున్నది. తరువాత ఆ ప్రభుత్వాలు దేశపరిశ్రమలను క్రమక్రమంగా సంఘపరంచేయడానికి పూనుకుంటాయి. పరిశ్రమలను ప్రభుత్వం వెంటనే జాతిపరం చేసినపక్షంలో, పరిపాలనాదక్షత ఎంతమాత్రం లేనట్టి ఉద్యోగులపై ప్రజల ఆర్థిక వ్యవస్థను చక్కబరచవలసిన బాధ్యత పడుతుంది. వెనుకటి పరిస్థితి ఫలితంగా నేటికీ పరిపాలనలో అవినీతి ప్రబలంగా వున్నది. అవినీతికి, అసమర్థతకు గురియైన పరిపాలకులు ప్రజల ఆర్థికజీవన వ్యవస్థను చక్కబరిచే బాధ్యతను జయప్రదంగా నిర్వహించజాలరు. పరిశ్రమలను నేడు జాతిపరం చేయడమంటే, ప్రభుత్వాధికారులకు అవసరమైన దానికన్న అదనంగా అధికారాలు అప్పగించినట్లౌతుంది. అది దేశానికి కూడా క్షేమకరంకాదు. జాతీయ స్వాతంత్ర్యానికై అనేక దేశాలు పోరాడి స్వాతంత్ర్యాన్ని సాధించాయి. కాని, ఈ ప్రక్రియలో వాటిలో ఎన్నో తారుమార్లు జరిగాయి. కాని, రాజ్యాధికారప్రదానం సందర్భంలో ఇండియాలో జరిగిన తారుమార్లు బహుస్వల్పమనవచ్చు. విదేశీయుల బెయొనెట్ల ద్వారా నెలకొల్పబడిన శాంతికి మనం అలవాటుపడివున్నాము. ఒకటిన్నర శతాబ్దంగావున్న ఈ శ్మశాన శాంతి మనలను విప్లవసమయంలో జీవితం చాలా ప్రమాదభరితంగా వుంటుదన్న సంగతిని మరపింపజేసింది.

### మిశ్రమ మంత్రివర్గాలు

కాంగ్రెస్-ముస్లింలీగ్ మిశ్రమ మంత్రివర్గాల స్థాపన సమస్యను గురించి ఆచార్య కృపలానీ ఇలా అన్నారు:

“మంత్రివర్గంలోని సభ్యులందరి లక్ష్యాలు, ఆశయాలు సమానమైవుండాలి. కాంగ్రెస్ మంత్రివర్గాలలో ముస్లింలీగ్‌వారు చేరదలచినచో, వారు శాసనసభలకు, పరిపాలనకు సంబంధించినంతవరకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని విధిగా ఆమోదించాలి.

అదేరీతిగా కాంగ్రెస్‌వాదులు ముస్లింలీగ్ మంత్రివర్గాలలో చేరదలచినచో, వారు లీగ్ ఆశయాలను ఆమోదించాలి. మంత్రి వర్గ ఐక్యత, సమష్టి బాధ్యతస్థితులను కాపాడడంనిమిత్తం వారు అట్టి వైఖరిని అవలంబించాలి.’

“సింధురాష్ట్రంలో ప్రస్తుతం పరిస్థితి కల్లోలితంగా వున్నందువల్ల నేను సింధు పౌరుడను గనుక ఇక్కడికి వచ్చాను. సింధు నివాసులలో హిందువులు ముస్లిములనే విచక్షణను నేను పాటించను. సింధు హిందువులకు నవఖాలీలోని ముస్లిములకన్న సింధులోని ముస్లిములు సన్నిహితులనే సంగతి నాకు తెలుసు. నేను భారతదేశ పౌరుడను. పాకిస్థానేను, హిందుస్థానేను రెండింటిని నేను నా స్వదేశంగా భావిస్తున్నాను. నాకు ప్యాస్‌పోర్ట్ అనవసరం. నాకు ఇష్టంవచ్చిన చోటుకునేను వెళతాను. వెళ్లడానికి నాకుహక్కుకలదు. నాహక్కును స్థిరపరుచుకోడానికి అవసరమైతే జెయిలుకు వెళ్లడానికికూడ నేను సిద్ధపడుతాను.”

### మైనారిటీలకు విజ్ఞప్తి

కరాచీ, ఆగస్టు 3—

రాష్ట్రపతి ఆచార్య కృపలానీ నేటి సాయంకాలం రామ్‌బాగ్ మైదానంలో బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, ఇలా అన్నారు: “పాకిస్థాన్‌లో మైనారిటీలకు తగినంత సంరక్షణ లభించని పక్షంలో, మా కెంతమాత్రం అభిమతం కాకపోయినప్పటికీ, హిందూ మెజారిటీ రాష్ట్రాలలో గాని విపరీత పరిణామాలు గోచరిస్తాయి. తిరిగి ఎదురు దెబ్బ తీయడం, లేక పగసాధించడమనే వుద్దేశం మాకు ఎంతమాత్రం లేకపోయినప్పటికీ, ప్రత్యర్థులను ఎవ్వరూ ధిక్కరించలేరు. ప్రతిక్రియకు ప్రతిక్రియ వుండి తీరుతుందికదా?”

“సింధులోని మైనారిటీలు ధైర్యాన్నికోల్పోయి అన్యప్రదేశాలకు వలస వెళ్లకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను.”

శ్రీమతి కాకిబెన్ లాల్‌వానీ (ఆచార్యకృపలానీ సహోదరి) థాలీ అమ్మకంద్వారా వసూలు చేసిన రు. 10,000 ను నిధియనికి బహూకరించింది.

రాష్ట్రపతి కృపలానీ నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగించినమీదట మరి అయిదు సమావేశాలలో పాల్గొన్నారు. ఆయన వర్తక [illegible] పుర ప్రముఖోద్యోగులు [illegible].

## కాంగ్రెస్ పునరుజ్జీవనం

### అత్యవసరమని జయప్రకాశ్

### శ్రీ శంకరరావుదేవ్ ప్రకటనపట్ల హర్షామోదాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 3—

సర్వమానవ సమత్వమే ప్రాతిపదికగా నూతన సాంఘిక వ్యవస్థను నిర్మించడమే కాంగ్రెసు భావి కార్యక్రమం కాగలదని వివరిస్తూ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శంకరరావుదేవ్ విన్నచేసిన ప్రకటనపట్ల హర్షం తెలుపుతూ, ఇండియాలో సోషలిజమ్ సంస్థాపనకై కాంగ్రెసు సాగించనున్న కృషితో సోషలిస్టుపార్టీ సంపూర్ణంగా సహకరించగలదని విశదీకరిస్తూ, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేటి రాత్రి ఒక ప్రకటన చేశారు.

కాంగ్రెసు సంస్థ సంపూర్ణంగా పునర్నిర్మించబడాలని, అవకాశవాదులైన వారిని, సంఘవిద్రోహులను ముందుగా కాంగ్రెసునుంచి బహిష్కరించవలెనని అదే సోషలిజమ్ సంస్థాపనకు కృషిచేయడం అసంభవమని ఈ ప్రకటనలో శ్రీ జయప్రకాశ్ వివరించారు.

కాంగ్రెసును పునర్నిర్మించడానికై శ్రీ శంకరరావుదేవ్ సాగించగల కృషిని సోషలిస్టు పార్టీ జాగ్రత్తగా పరిశీలించగలదని. అవసరమైతే ఈ కృషిలో శ్రీ దేవ్‌తో సోషలిస్టులు సహకరించగలరని కూడా జయప్రకాశ్ అన్నారు.

కాంగ్రెసు పునరుజ్జీవనకై జరగగల కార్యక్రమం జయాపజయాలపైనే కాంగ్రెసు భవితవ్యమేమి, దానితో సోషలిస్టుపార్టీకి ముమ్ముందు వుండగల సంబంధ బాంధవ్యాలేమి ఆధారపడివుండగలవని కూడా ఈ ప్రకటనలో జయప్రకాశ్ పేర్కొన్నారు.

## [illegible]

సవరను రేటు

మద్రాసు, ఆగస్టు 4—

| | రు. అ. పై. |
|---|---|
| సవరం చిల్లరధర | 73-0-0 |
| పాట్లా బంగారం | 108-12-0 |
| మూసా బంగారం | 107-8-0 |
| వెండి వందతులాలు | 175-0-0 |
| వెండి తులం | 1-13-0 |

1947 సర్వజిత్‌నామ సంవత్సర అధిక శ్రావణ బహుళ తదియ మంగళవారం ఆగస్టు 5-వ తేదీ

తదియ పగలు 10-17 గంటలవరకు
పూర్వాభాద్ర నక్షత్రం తె. 3-17 గంటలవరకు
వర్జ్యం: ఉ॥ 8-37 నుండి 10-19 గంటలవరకు

## మద్రాసు రేడియో

### మంగళవారం, ఆగస్టు 5

211 మీటర్లలో: ఉదయం 7-0 స్వాగతం, 7-10 ఎస్. వి. సుబ్బయ్య భాగవతర్, (రికార్డులు) 7-30 కోటా వైదయ్య (క్లారొనెట్) 8-15 టాకీ గీతాలు, 8-30 టి. వి. శ్యామల (గాత్రం) మధ్యాహ్నం. 1-0 మహిళామండలి: 1-40 రికార్డులు. 2-5 సారంగి; 2-15 హైస్కూలు విద్యార్థులకు కార్యక్రమం. (తెలుగు). 2-45 రికార్డులు. సాయంకాలం 4-0 ఎలిమెంటరీస్కూలు పిల్లలకు కార్యక్రమం (తెలుగు). 5-30. నరిదె సుబ్బారావు (ఫిడేలు). 6-20 టి. వి. వెంకట్రామ అయ్యర్. (గాత్రం). రాత్రి 7-15 బాలగంధర్వ (రికార్డులు) 7-45 చెంబై వైద్యనాథభాగవతార్ (గాత్రం) 8-40 కె. దక్షిణామూర్తి ఓదువర్ (గాత్రం). 10-0 టి. సుబ్రహ్మణ్యం సోదరులు (నాగస్వరం).

41.32 మీటర్లలో: సాయంకాలం 6-30 గ్రామస్థులకు కార్యక్రమం (తెలుగు). రాత్రి 7-30. “పట్నవాసం” తెలుగు “సీరియల్‌నాటకం” రచన పాలగుమ్మి పద్మరాజు.

## చెన్నరాష్ట్రంలోని ముస్లిం ఐ. సి. ఎస్. ఉద్యోగులు

మద్రాసు, ఆగస్టు 3—

మద్రాసు రాష్ట్రంలోని ముస్లిం ఐ. సి. ఎస్. ఉద్యోగులు, ముస్లిం ఇండియన్ పోలీసు ఉద్యోగులు యావన్మంది కూడా తాము పాకిస్థాన్ డొమినియన్ ప్రభుత్వంలో పనిచేస్తామని ప్రభుత్వం వారికి తెలియజేసినట్టుగా తెలుస్తున్నది. భారతదేశ విభజన జరగడంవల్ల, ఆగస్టు 15 తరువాత భారతదేశంలో ఇండియా, పాకిస్థాన్ డొమినియన్ ప్రభుత్వాలు ఏర్పడుతాయి గనుక మీరు ఏ ప్రభుత్వంలో పనిచేస్తారు? అని రాష్ట్రాలలోని ఐ. సి. ఎస్., ఐ. పి. ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వంవారు ప్రశ్నించినసందర్భంలో మద్రాసు రాష్ట్రంలో ముస్లిం ఐ. సి. ఎస్; ఐ. పి. ఉద్యోగులంతాకూడా పాకిస్థాన్ డొమినియన్ ప్రభుత్వంలోనే పని చేస్తామని తెలియపరచారట.

ఈ ఉద్యోగులందరు ఆగస్టు 15 తరువాత మద్రాసు రాష్ట్ర ప్రభుత్వంనుంచి పాకిస్థాన్ డొమినియన్ ప్రభుత్వంలో పనిచేయడానికిగాను వెళతారని అధికారరీత్యా నేడు ప్రకటించబడింది.

### న్యాయమూర్తి షహబుద్దీన్

మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి షహాబుద్దీన్ గారు కూడా పాకిస్థాన్ డొమినియన్ ప్రభుత్వంలోనే పనిచేయడానికి సుముఖత్వం చూపుతున్నారని తెలుస్తున్నది. అయితే ఈ విషయాన్ని గురించి ఏవిధమైన రూఢివార్త తెలియడంలేదు. న్యాయమూర్తి షహబుద్దీన్‌గారుకూడా ఇండియన్ సివిల్ సర్వీసు ఉద్యోగే. మద్రాసు హైకోర్టులో ఉన్న ఇద్దరు ముస్లిం జడ్జీలలోనూ జస్టిస్ షహబుద్దీన్‌గారు ఒకరు, రెండవవారు జస్టిస్ యాహ్యాఆలీగారు.

## గుడివాడకు మంత్రి భక్తవత్సలంగారి ఆగమనం

గుడివాడ, జులై 30—

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, దుగ్గిరాల బలరామకృష్ణయ్య, మాగంటి అంకినీడుగార్లతో మంత్రి శ్రీ భక్తవత్సలంగారు ఇక్కడికి నేటి మధ్యాహ్నం వచ్చారు.

ఆయన కైకలూరు సమీపంలోవున్న కొల్లేరు ముంపును చూడడానికి ఎంజనీర్లతోకలిసి స్టీమ్ లాంచిపై వెళ్లారు. ముంపువల్ల కలిగే నష్టాన్ని తొలగించడానికి అక్కడి ఉప్పుటేరును లోతుగాత్రవ్వి సముద్రంలోకి దారిచెయ్యడం ఉపయోగకరమని ఇంజనీర్లు చెప్పారు. ఈ పనికి 55 లక్షల రూపాయలు మంజూరు చేశామని మంత్రి తెలియజేశారు.

ఆయన అక్కడనుంచి పేయవంక అనే గ్రామానికి వెళ్ళారు. అక్కడి బంజరుగావున్న 3,000 ఎకరాల భూమిని సాగులోకి తెచ్చే ఏర్పాట్లు చెయ్యాలసిందని రైతులు మెమొరాండంను సమర్పించారు. సాధ్యమైనంత త్వరలో తగు ప్రయత్నాలు చేస్తానని మంత్రి వాగ్దానం చేశారు.

శ్రీ భక్తవత్సలంగారు గుడివాడ వచ్చి ట్రావెలర్స్ బంగళాలో జిల్లా కలెక్టరు అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో రైతుల ప్రస్తుత బాధ్యతను గురించి, కర్తవ్యాన్ని గురించి ప్రసంగించారు.

మద్రాసు, ఆగస్టు 4—

మద్రాసు ప్రభుత్వం పార్లమెంటరీ కార్యదర్శి డాక్టర్. సీతారామరెడ్డిగారు మద్రాసునుంచి బెంగుళూరు మీదుగా కొల్లిగల్‌కు నిన్న సాయంకాలం బయలుదేరి వెళ్లారు. హోసూరుకు కూడావెళ్లి ఆగస్టు 6 వ తేదీ నాటికి మద్రాసు తిరిగివస్తారని తెలుస్తున్నది.


దద్దుర్లు పూర్తిగా మాసిపోయాయి

గత సంవత్సరమంతా చర్మంపై దద్దుర్లమూలంగా చాలా బాధపడ్డాను. ముఖానికి దేనిని వాడినా వ్యర్థం. మంట అధికమయేది. వాల్డెర్మాను వాడింది అనాయాసంగా చాలా గుణం కనిపించింది ఒకటి రెండునాళ్లు వాడగానే క్రమేణా దద్దుర్లుతగ్గి ఇప్పటికి పూర్తిగా మాయమైనది.”
మిసెస్ ఇ. ఎస్.

క్రీమ్ అయినా జిడ్డులేదు
జిడ్డులేని తెల్లటి వాల్డెర్మా చర్మానికి రాసుకోగానే, అందలి క్రిమినాశన ఔషధాలు [illegible] చర్మం అడుగుకు దిగి, చర్మవ్యాధులకు మూలకారణమైన అనేకరకాల క్రిములను సంహరించి, చర్మాన్ని శుభ్రపరుస్తాయి. [illegible] ఎగ్జీమా, డెర్మటైటిస్, [illegible] సామాన్యమైన సమస్త చర్మవ్యాధులు మాయమౌతాయి. వాల్డెర్మా [illegible] అను పొలగిస్తుంది గనుక, తిరిగి వ్యాధి సోకదు.

వైద్యులు పరిశోధించినది
చర్మవైద్యులు పరిశోధించినది. వాల్డెర్మా మరకలుపడదు. చర్మంపై వాడినట్లే కనిపించదు. [illegible]

సోల్ ఏజెంట్లు:
హూసన్ కుక్ అండ్ సన్ లిమిటెడ్
డిస్ట్రిబ్యూటర్లు, పోస్టుబాక్సు 291
హార్నబీ రోడ్, బొంబాయి

DOUBLE-ANTISEPTIC
Valderma
THE Non-Greasy BALM



ముఖ్యంగా గుర్తించండి
నూతన జాతీయపతాకాలు

పట్టు పతాకాలకోసం అత్యధికంగా ఆర్డర్లు వస్తుండగా వాటిని పెద్ద ఎత్తున ఉత్పత్తిచేసి, వేలకొలది డీలర్లద్వారా ఇండియా అంతటా వాటిని పంపిణీపెట్టడానికి మా యావచ్ఛక్తిని వినియోగించి కృషిచేస్తున్నాము.

అత్యల్ప వ్యవధిలో, అత్యధిక పరిమాణం పట్టుపతాకాలను సరఫరాచేసే ఘనత చెన్నరాజధానికే చెందుతున్నది. ఇండియాలో బహు దూరప్రాంతాలకు మేము సకాలంలో అందినట్లు ముందుగా సరకు పంపవలసివున్నది. కాబట్టి ఈ రాజధానిలోని ప్రజలకు సరకు సరఫరా రెండు రోజులు ఆలస్యం కాగలదు. కనుక వారు మమ్ము క్షమించాలి.

రంగులు, రసాయనవస్తువులు కొంతనా వున్నవి. అవి మాకు విమానంలో సకాలంలో చేరగలవనుకుంటున్నాము అవి అలా చేరనిపక్షంలో కొంతవచ్చే కొన్ని సైజుల పతాకాలకు 5-8-1947 అనంతరం చేరే ఆర్డర్లను అంగీకరించి మేము తప్పనిసరిగా నిరాకరించవలసివస్తుంది.

మేము ఒప్పుకున్న ఆర్డర్లను అంగీకరించి పరిష్కరించినమీదట మావద్ద అదనంగా మిగిలే పతాకాలను 13-8-1947 వరాయం మా ఫ్యాక్టరీవద్ద అమ్ముతాము. ఆ తేదీలనాయకు మేము [illegible] పంపము.

హిందుస్థాన్ ఫాబ్రిక్స్, గుడియాత్తం

శాంతి... సంపూర్ణ ఉపశాంతి!



గ్రైపిజ్ పిల్లలజీర్ణకోశ వ్యాధులకు
స్మిత్ స్టానిస్ట్రీట్ అండ్ కంపెనీ లిమిటెడ్ [illegible]
SSK 14 T-46




డిస్ట్రిబ్యూటర్లు: కె. వి. నారాయణరావు అండ్ బ్రదర్స్, బెజవాడ


Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express", Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 185
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం
6-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

# భారతదేశంలోని బ్రిటిష్ సేనల ఉపసంహరణ

## 1948 జూన్ నాటికి పూర్తికాగలదట

### ఇండియాలో బ్రిటిష్ సైనికచరిత్ర సమాప్తి

**జనరల్ వేడ్ వీడ్కోలు ప్రసంగం**

మద్రాసు, ఆగస్టు 5— "భారత మహా ఖండ రక్షణ బాధ్యతను, పొలు ఎన్ని సంవత్సరాల నుంచో, ఎన్నో తో కలిసి పోరాడిన కోటి భారతసైనికు అప్పగించవలసిన సమయం వచ్చింది" విస్మయం ఫోర్టుసెంట్‌జార్జిలో ప్రథమ దళానికి వీడ్కోలు చెబుతూ మద్రాసు కమాండింగ్ జనరల్ ఆఫీసర్ మేజర్ వేడ్ అన్నాడు.

సంవత్సరాల పిమ్మట నేటితో ఇండియా బ్రిటిష్ సైనికచరిత్ర తుది అధ్యాయం కావడానికి ఈ ఉత్సవమే చిహ్నం" అని ఆయన అన్నాడు. 1764 లో బ్రిటిష్ ప్రథమదళం ఇండియాకు వచ్చింది. అది

(మిగతా 5 వ పేజీలో)

### ఆగస్టు 16 వ తేదీన బొంబాయినుంచి తొలి జట్టు ప్రయాణం

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఆగస్టు 5— ఆగస్టు 16 వ తేదీనాడు లార్డ్ మౌంట్‌బాటెన్ బొంబాయి వెళ్లగలడని తెలుస్తున్నది. ఆ నాడు ఇండియానుంచి ఉపసంహరించబడగల బ్రిటిష్ సైనికదళాలలో మొదటిజట్టు బొంబాయి రేవునుంచి బయలుదేరగలదని, దీనికి వీడ్కోలివ్వడానికే గవర్నర్ జనరల్ బొంబాయి వెడుతున్నాడని తెలుస్తున్నది.

ఆగస్టు 16 వ తేదీనుంచి నిర్దిష్టమైన గడవులో ఇండియానుంచి బ్రిటిష్ సేనలుపసంహరించబడగలవని, మొత్తంమీద వచ్చే సంవత్సరం మార్చి ఆఖరునాటికి లేదా మహా విలంబన జరిగితే జూన్ నెలాఖరుకుగాని, ఒక్క బ్రిటిష్ సైనికుడైనా ఇండియాలో వుండబోడని తెలుస్తున్నది. అయితే, ఇండియా ప్రభుత్వం కావాలని కోరి తెచ్చుకున్న సైనికోద్యోగులు కొందరు మాత్రం వుంటారు.

### శ్రీమతి సరోజనికి యు.పి. ఆక్టింగ్ గవర్నర్ పదవి

**జార్జిరాజు ఆమోదం**

లండన్, ఆగస్టు 4— యు. పి. గవర్నరుగా ఆగస్టు 15 నుంచి డాక్టర్ బిధన్ చంద్రరాయ్‌ను నేడు నియమించారు. డాక్టర్ రాయ్ యునైటెడ్ స్టేట్సులో ఉండడంచేత ఆయన ఉద్యోగంలోకి వచ్చి చేరేటంతవరకు ఆక్టింగ్ గవర్నరుగా శ్రీమతి సరోజని నాయుడును నియమించడానికి జార్జిరాజు అంగీకరించాడు.

### జావాలో: ఇండియా రాయబారి నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 5— నేతాజీ సుభాస్ చంద్రబోసు నిర్మించిన ఆజాద్ హింద్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన శ్రీ రాఘవన్‌ను కె. యల్. పంజాబీ స్థానంలో ఇండొనేసియాలో ఇండియా కాన్సల్ జనరల్‌గా భారత ప్రభుత్వం నియమించినట్లు తెలిసింది. (యు. పి. ఐ.)

### "క్విట్ ఈజిప్ట్"

**భద్రతా సంఘ సభలో బ్రిటన్‌పై ఈజిప్ట్ ఫిర్యాదు**

**నేడే చర్చ ప్రారంభం**

లేక్‌సక్సెస్, ఆగస్టు 5— వెంటనే ఈజిప్టునుంచి బ్రిటిష్ సేనలు ఉపసంహరించబడాలని, సూడాన్‌పై పారిపాలనా బాధ్యతను ఈజిప్టుకు అప్పగించి, సూడాన్‌నుంచి తక్షణమే బ్రిటన్ వైదొలగిపోవాలని కోరుతూ మిత్రరాజ్యసమితి భద్రతా సంఘానికి బ్రిటన్‌పై ఈజిప్టు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై నేటి మధ్యాహ్నం [illegible] గంటలనుంచి విచారణప్రారంభం కాగలదని అధికారపూర్వకంగా ప్రకటించబడింది.

నేటి మధ్యాహ్నం భద్రతాసంఘంలో బ్రిటన్‌పై తమ ఫిర్యాదును ఈజిప్ట్‌ప్రధాని ప్రతిపాదించడంతో విచారణ ప్రారంభ మౌతుంది.

భద్రతాసంఘంలోని బ్రిటన్ శాశ్వత ప్రతినిధి సర్ అలెగ్జాండర్ కెడొగన్ బ్రిటన్ తరపున ఈజిప్ట్‌ప్రధానికి సమాధానమిస్తారు. ఇంతవరకు భద్రతాసంఘ సమావేశంలో జరిగిన చర్చలన్నిటికంటె ఈ చర్చ అతిఉత్సాహకరంగా వుండగలదని రాజకీయవేత్తలు అనుకుంటున్నారు.

ఉభయపక్షాల వాదనలను, వారికిగల సాక్ష్యంతో పూర్తిగా వినేవరకు తా మేమీచెప్పజాలమని చాలా మంది ప్రతినిధులు అంటున్నారు. అయితే న్యాయశాస్త్రరీత్యా బ్రిటన్‌కే గెలిచే అవకాశం కలదని అందరు అంటున్నారు.

ఈ చర్చలో అమెరికా అవలంబించదగు వైఖరి తమకు అనుకూలంగా వుండగలదని ఇక్కడి ఈజిప్షియన్ రాయబారి కార్యాలయోద్యోగులు భావిస్తున్నారు.

ప్రెసిడెంట్ ట్రూమన్, విదేశాంగమంత్రి జార్జి మార్షల్ తాను చెప్పినదంతా సావధానంగా విన్నారని గత వారంలో ఒక ప్రకటనచేస్తూ ఈజిప్ట్ ప్రధాని నొక్రాషీ పాషా అన్నపలుకులే వీరి ఆశాభావానికి కారణం. గతవారంలో ఇండొనేసియా సమస్యపై అమెరికా తీసుకొన్న శ్రద్ధకూడా వీరికి కొంతవరకు ఉత్సాహకారణమైంది.

#### సూడాన్ ప్రతినిధికి అవకాశ మివ్వాలని వివరణ

లండన్, ఆగస్టు 4— బ్రిటన్‌పై ఈజిప్ట్ చేసిన ఫిర్యాదుపై భద్రతా సంఘం విచారణ సాగించే సందర్భంలో సూడాన్ ప్రతినిధి వాదించడానికి అవకాశ మివ్వాలని సూడానీస్ ఉమ్మాపార్టీ ప్రతినిధి యాకూబ్ ఉస్మాన్ నేడు లండన్‌లో ఒకప్రకటన చేశారు.

బ్రిటన్, ఈజిప్టుల రెండింటి పెత్తనంలేకుండా సూడాన్ సర్వ స్వతంత్రంగా వుండాలని ఈ పార్టీ లక్ష్యం.

స్వాతంత్ర్యం తమజన్మహక్కని, కాగా తమకు స్వాతంత్ర్య సముపార్జనకై కృషిచేయడానికి తాము దృఢసంకల్పంతో వున్నామని ఏ ప్రభుత్వమైనా, ఏ దేశమైనా తమ వాదనను వినడానికి నిరాకరించినట్లయితే, అది సత్యాన్ని తెలుసుకోడానికి వెరుస్తున్నట్లే కాగలదని, ప్రైగా ప్రాబల్యసాధనకై అది [illegible] ప్రయత్నిస్తున్నట్లే చెప్పవలసి వస్తుందని, కాగా మిత్రరాజ్య సమితి ప్రతిష్ఠ నిరర్థకమే కాగలదని కూడా ఈసందర్భంలో మిస్టర్ ఉస్మాన్ అన్నాడు.

#### కెయిరోలో షారియర్

కెయిరో, ఆగస్టు 5— బొంబాయినుంచి న్యూయార్కుకు బయలుదేరి వెళుతున్న మాజీ ఇండొనేసియన్ ప్రధాని డాక్టర్ షారియర్ నేడు కెయిరో చేరగలడని, [illegible] కొన్ని రోజులుండి ఆ తర్వాత అమెరికాకు బయలుదేరుతాడని, కెయిరోనుంచి [illegible] వెళ్తారని తెలుస్తున్నది.

### ఇండో-చైనాలో కూడా త్వరలోనే యుద్ధసమాప్తి

**వియత్‌నాం రిపబ్లిక్ అధ్యక్షుని సూచన**

సైగాన్, ఆగస్టు 4— ఇండొనేసియాలో యుద్ధవిరమణకై ఉత్తరువు జరగడంతో ఏడు నెలలుగా ఫ్రెంచి వియత్‌నాం బలాలమధ్య సాగుతున్న యుద్ధంకూడా విరమించబడగలదనే ఆశ రేకెత్తింది.

ఇండొనేసియన్ ప్రజలకు సైన్యాలకు వియత్‌నాం రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ హోచిమిన్ ఒక సందేశాన్ని అందచేస్తూ ఇండొనేసియా, వియత్‌నాంలలోని యుద్ధానికి కారణభూతమైన పరిస్థితులు ఒకటేనని, ఉభయులకు సమష్టి విజయం త్వరలోనే ప్రాప్తించగలదని తా నాశిస్తున్నానని అన్నాడు.

## నిజాం సంస్థానంలో భారత ప్రభుత్వ సైనికులు

### ప్రస్తుతం 13,600 మంది కలరని

### ఒడంబడిక ప్రకారం క్రమంగా వారి ఉపసంహరణ జరగగలదని కామన్సులో హెండర్సన్ వివరణ

లండన్, ఆగస్టు 4— హైదరాబాద్ సంస్థానంలో ప్రస్తుతం 13,600 మంది భారత ప్రభుత్వ సైనికులు కలరని, వీరిలో 360 మంది బ్రిటిష్ సైనికులని ఇండియా ఉపమంత్రి, మిస్టర్ హెండర్సన్ నేడు కామన్సుసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా వివరించాడు.

భారతప్రభుత్వం హైదరాబాద్ ప్రభుత్వంతో సంప్రతించి నిర్ణయించుకొన్న కార్యక్రమం ప్రకారం ఈ సైనికుల ఉపసంహరణ జరుగుతున్నదని, ఉపసంహరణ ఈ సంవత్సరాంతంలోగా సమాప్తం కావచ్చునని హెండర్సన్ అన్నాడు. సైనికదళాలు మొట్టమొదట, సాంకేతిక దళాలు కట్టకడపట ఉపసంహరించ బడగలవని కూడా ఆయన వివరించాడు.

గూర్ఖా సేనల భవిష్యత్తునుగురించి నేపాల్, భారత, ఇంగ్లాండు ప్రభుత్వాలమధ్య జరుగుతున్న సంప్రతింపుల ఫలితం త్వరలో తేలడానికి సత్వర చర్యలు తీసుకుంటున్నామని హెండర్సన్ మరొక ప్రశ్నకు సమాధానమిచ్చాడు. ఇంతలోగా గూర్ఖా సేన భారత సేనలో భాగంగా ప్రధానసేనాని పరిపాలన క్రింద వుండగలదని, సంప్రతింపుల ఫలితాన్ని సాధ్యమైనంత త్వరలో కామన్సుసభ్యులకు తెలియజేస్తాననికూడా హెండర్సన్ అన్నాడు.

పార్లమెంటుకు మొట్టమొదట తెలుపకుండా గూర్ఖా సేనలలోని బ్రిటిష్ ఆఫీసర్లను తొలగించరాదనే హామీ వుందా? అని, ఆగస్టు 15 వ తేదీ తర్వాత గూర్ఖా సేన ఇండియాప్రభుత్వంవశంలో వుంటుందా? లేక, పాకిస్థాన్ ప్రభుత్వ పాలనలోనా? అని బ్రిగేడియర్ లో (కన్సర్వేటివ్) ప్రశ్నించాడు.

హెండర్సన్:— ఆగస్టు 15 తర్వాత గూర్ఖా సేనలు ఇండియన్, పాకిస్థాన్ సేనల సర్వసేనాధిపతి జనరల్ లాక్‌హార్ట్ ఆధిపత్యంలో వుండగలవు."

ఇప్పటి గూర్ఖాసేనలను పాకిస్థాన్‌కైతేనేమి, ఇండియన్ యూనియన్‌కైతేనేమి మార్చబోమని మాత్రం బ్రిటిష్ ప్రభుత్వపక్షాన హామీ ఇవ్వలేనని హెండర్సన్ కల్నల్ గామ్మెన్ డంకన్ (కన్సర్వేటివ్) ప్రశ్నకు సమాధాన మిచ్చాడు.

కల్నల్ డంకన్:— "ఈ సంగతి పూర్తిగా బ్రిటిష్ ప్రభుత్వానికే సంబంధించింది కాదా? మరెవరైనా నిర్ణయించేవారున్నారా?"

ఎర్ల్ వింటర్టన్ (కన్సర్వేటివ్):— "గూర్ఖాల విషయంలో బ్రిటిష్ ప్రభుత్వానికి బాధ్యతే లేదనా మీ సూచన?"

హెండర్సన్:— "మనకు లేని విషయాలను గురించి నేనేమీ సూచించడం లేదు. నూతన పరిస్థితిని బట్టి, గూర్ఖాసేనల భవిష్యత్తు మూడుప్రభుత్వాల నిర్ణయంపై ఆధారపడివుంటుందనిమాత్రమే నా అభిప్రాయం."

మిస్టర్ డబ్ల్యు. వేన్ (కన్సర్వేటివ్)— "గూర్ఖాసేనల భవిష్యత్తునుగురించి నేపాళ్ ప్రభుత్వం తన అభిప్రాయాన్ని ప్రకటించిందా?"

హెండర్సన్:— "ప్రస్తుతం జరుగుతున్న చర్చలలో నేపాల్ ప్రభుత్వం తన అభిప్రాయాన్ని ప్రకటించడానికి ఎంతో అవకాశం కలదు."

మిస్టర్ ఆంథోనీ ఈడెన్ (ప్రతిపక్ష శాఖాలిక నాయకుడు):— "మనం స్వతంత్ర నేపాల్ ప్రభుత్వంతో విదేశాంగ కార్యాలయంద్వారా వ్యవహరిస్తున్నాము కదా. ఈ సందర్భంలో [illegible] నేపాల్‌కు ప్రత్యేక బాధ్యతలేదా? నేపాల్ బ్రిటిష్ ప్రభుత్వాలకు సంప్రతింపులు ప్రారంభమయ్యే ముందుగా వుభయ ప్రభుత్వాల బాధ్యత విషయమై పూర్తి ప్రాముఖ్యం ఇవ్వాలని హామీ కోరుతున్నాను."

హెండర్సన్:— "నేపాల్‌ప్రభుత్వం ఇదివరకే తన అభిప్రాయం ప్రకటించిందని, జరుగుతున్న చర్చలలో ఇంకా తనభావాలను ప్రకటించడానికి అవకాశం వుందని నేను హామీ యిస్తున్నాను."

#### హైదరాబాద్ లెజిస్లేటివ్ అసెంబ్లీ

హైదరాబాద్, ఆగస్టు 4— హైదరాబాద్ సంస్థానం లెజిస్లేటివ్ అసెంబ్లీ మరుసటి సమావేశం ఆగస్టు 24 వ తేదీన జరుగగలదని అధికారరీత్యా ప్రకటించబడింది.

## ఇండొనేసియాలో తిరిగి శాంతిస్థాపన

### ఇండొనేసియా సమస్యల పరిశీలన

**భద్రతాసంఘం జరపగలదని అధ్యక్షుని ప్రకటన**

న్యూయార్కు, ఆగస్టు 4— ఇండొనేసియాలో సత్వరంగా సంభవిస్తున్న పరిణామాన్నిబట్టి డచ్ ఇండొనేసియన్ సైన్యాలమధ్య యుద్ధ విరామవు ఒడంబడిక, సైన్యాల ఉపసంహరణ, మధ్యవర్తిత్వం మొదలైన సమస్యలను మిత్రరాజ్యసమితి ఎదుర్కొనవలసి వచ్చింది.

ఈ సమస్య లన్నీకూడా సవివరంగా పరిశీలించబడగలవని భద్రతాసంఘం అధ్యక్షుడు ఫారిస్ ఎల్ ఖోరీ నేడు అన్నారు.

అయితే ఎప్పుడు పరిశీలించేదీ ఉభయప్రభుత్వాలు అధికారపూర్వకంగా సమాధానాలు అందచేసినతరువాత [illegible] సంఘం ఎజెండాపైన అది ఆధారపడి వుండదని ఆయన అన్నాడు.

**హాలెండ్ సందేశం**

లేక్‌సక్సెస్, ఆగస్టు 4— భద్రతాసంఘం నేటిసాయంకాలం సమావేశమైనప్పుడు ఇండొనేసియాలో నేటి రాత్రి (ఇండియా కాలమానాన్ని బట్టి 10-30 గంటలనుంచి, యుద్ధం విరమించవలసినదిగా తమ బలాలకు ఉత్తరువు చేసినట్లు నెదర్లెండ్స్ ప్రభుత్వంనుంచి సమాధానం వచ్చిందని అధ్యక్షుడు ఫారిస్ ఎల్ ఖోరీ అన్నాడు.

భద్రతాసంఘసభ ఆదేశం అందినట్లు ఇండొనేసియన్ రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ షరిఫుద్దీన్‌నుంచి కూడా ఒక సమాధానం అందిందని, అయితే ఇండొనేసియన్ బలాలకు యుద్ధం విరమించవలసినదిగా ఏదైనా ఉత్తరువులు చెయ్యబడినవో ఆ వైనం ఏదీ సూచించబడలేదన్నాడు.

ఇండొనేసియన్ ప్రభుత్వానికి భద్రతాసంఘం

(మిగతా 2 వ పేజీలో)

### యుద్ధం విరమించుమని రిపబ్లికన్ బలాలకు సోకర్నో ఉత్తరువు

**అంతర్జాతీయ మధ్యవర్తిత్వం అవసరమని రిపబ్లిక్ ప్రధాని షరిఫుద్దీన్ ప్రకటన**

బటేవియా, ఆగస్టు 5— ఇండొనేసియాలో 15 రోజులపాటుసాగిన యుద్ధం నిన్న అర్ధరాత్రి యుద్ధ విరమణ ఉత్తరువుతో అధికారపూర్వకంగా పరిసమాప్తినొందింది. శాంతి నెలకొన్నది. భద్రతాసంఘం ఉభయపక్షాలకుచేసిన విజ్ఞప్తికి అనుగుణంగా డచ్చి ప్రభుత్వనిర్ణయాన్ని డాక్టర్ వాన్‌మూక్ నిన్న బటేవియా రేడియోద్వారా ప్రకటించగా ఇండొనేసియన్ రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ సోకర్నో రిపబ్లికన్ బలాలకు యుద్ధం విరమించవలసినదిగా నేడు జోగ్జకార్తా రేడియోనుంచి ఒక ఉత్తరువు బ్రాడ్‌కాస్ట్ చేశాడు.

డచ్చి బలాలన్నిటికీ యుద్ధవిరమణ ఉత్తరువు అందజేయడానికి 36 గంటలు పట్టిందని, పెక్కుదళాలు అప్పుడే పోరాటం నిలిపివేసినవనీ ఒక డచ్చి ప్రతినిధి అన్నాడు.

భద్రతాసంఘసభ సందేశాన్ని అందజేయడంలో జరిగిన విలంబనకు రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ షరిఫుద్దీన్ విచారం వెలిబుచ్చాడని, బటేవియాలోని రిపబ్లిక్ ప్రతినిధులకు ఆ సందేశం నిన్న ఉదయం ఏడు గంటలకు అందజేయబడిందని జోగ్జకార్తా రేడియో ప్రకటించింది.

భద్రతాసంఘసభ సందేశాన్ని ఒక డచ్ విమానం జోగ్జకార్తా విమానాశ్రయంపై వదలివేసి వెళ్ళిన గంటన్నరకు నాలుగు డచ్ విమానాలు విమానాశ్రయం ప్రక్కనేవున్న నాలుగు గ్రామాలపై క్రిందుగా ఎగురుతూ కాల్పులు సాగించినవనికూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

భద్రతాసంఘానికి ఇండొనేసియన్ రిపబ్లికన్ ప్రభుత్వం ఒక సమాధానాన్ని జోగ్జకార్తా రేడియోలో నేటిరాత్రి బ్రాడ్‌కాస్ట్‌చేస్తూ, డచ్చివారు యుద్ధ విరమణ ఉత్తరువును పాటిస్తారనే హామీ ఏమీలేదుగనుకనే తాము డచ్ ఇండొనేసియన్ వివాదపరిష్కారానికి పెక్కురాజ్యాల ప్రతినిధులతో ఒక సంఘాన్ని నియమించమనికోరామన్నది.

1946 లో యుద్ధ విరమణకు ఉభయపక్షాలు ఉత్తరువుచేసిన సందర్భంలో అప్పుడు ఆగ్నేయ ఆసియాలో బ్రిటిష్ కమిషనరుగా వున్న లార్డ్ కిలార్న్ మధ్యవర్తిగా వ్యవహరించాడనీ, నాటి పరిస్థితులకు, నేటి పరిస్థితులకు తేడా కలదనీ రిపబ్లికన్‌ప్రభుత్వం తెలిపింది.

ఇండొనేసియన్ ప్రజలే అనుసరించదగు ఒక రక్షణ విధానాన్ని తాము ఏర్పాటుచేసుకొనివున్నందున ఉభయపక్షాలసేనలమధ్య నిర్దిష్టంగా సరిహద్దులను నిర్ణయించడం దుస్తరమని, ఇందుకనే యుద్ధ విరమణ సాఫీగా, ప్రయోజనకరంగా జరగడంకోసం ఒక అంతర్జాతీయ సంఘాన్ని ఏర్పాటు చెయ్యవలసినదిగా తాము కోరుతున్నామని ఈ సమాధానం తెలుపుతున్నది.

ఇండొనేసియన్ ప్రజలపై డచ్చివారు సైనిక చర్యలనే గాక, సివిల్ చర్యలనుకూడా విరమించవలసినదిగా తమ ఉత్తరువును అనువర్తింపచేయ్యాలని సూచించింది.

తమకు భద్రతాసంఘ సందేశం అందజేయబడడంలో జరిగిన విలంబనకు రిపబ్లిక్ ప్రధాని మిక్కిలి విచారిస్తున్నాడన్నది.

**అనిశ్చిత పరిస్థితి తొలగింది**

పోరాటం నిలిపివేయవలసిందని నాలుగు రోజులక్రితం భద్రతాసంఘం చేసిన విజ్ఞప్తికి అనుగుణంగా [illegible] రోజులపాటు జరిగిన ఈ "చిన్న యుద్ధాన్ని" విరమించవలసిందని డచ్చి అధికారులు [illegible] ఇండొనేసియన్లు [illegible] వెంటనే ఉత్తరువు [illegible] లేదో అన్న అనిశ్చిత పరిస్థితిని [illegible] డాక్టర్ సోకర్నో చేసిన రేడియో బ్రాడ్‌కాస్ట్ తొలగించింది.

డాక్టర్ సోకర్నో రేడియోలో యుద్ధ విరమణను ఆదేశిస్తూ బ్రాడ్‌కాస్ట్ చెయ్యడానికి పూర్వం

(మిగతా 3 వ పేజీలో)

## ఆగస్టు 15: రాజకీయ బందీలను విడుదల చేయుమని సంస్థానాధీశులకు డాక్టర్ పట్టాభిగారి విజ్ఞాపన

న్యూ ఢిల్లీ, ఆగస్టు 4— భారతదేశం బ్రిటిష్ దాస్యబాధనుంచి విముక్తి పొందుతున్న సందర్భంలో సంస్థానాలలోని రాజకీయ ఖైదీల నందరినీ విడుదల చేయవలసిందని సంస్థానాధీశులకు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు (అఖిలభారత సంస్థాన ప్రజామండలి వర్కింగ్ ప్రెసిడెంటు) విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారు ఇంకా ఇలా అన్నారు: "భారత సంస్థానాధీశులు గతాన్ని విస్మరించి, తమ సంస్థానాలలో బందీలుగావున్న రాజకీయ ఖైదీలనందరినీ విడుదలచేస్తారనే నమ్మకంతోను, [illegible] కూడా ఇదివరలో సంస్థానాధీశులు చేసిన [illegible] ఇకముందు వారంతా [illegible] సద్భావంతో మెలగుతారనే నమ్మకంతోను [illegible] సంస్థానాధీశులకు, సంస్థానప్రజలకు ఉభయులకు [illegible] ప్రస్తుతం ఈ రీతిగా విజ్ఞప్తిచేస్తున్నాను.

ఇటీవల కొన్ని వారాలలోపునే మీకు, మాకు [illegible] పరిస్థితి ఏర్పడింది. [illegible] వీలుపడింది. [illegible] సద్భావం [illegible] అందరికి సాధ్యపడుతుంది."

## హైదరాబాద్‌లో మతకలహ ప్రజ్వలన

### ఒకని మరణం: పన్నెండు మందికి గాయాలు

### పోలీసువారి సత్వర జోక్యంతో వెనువెంటనే తిరిగి శాంతిస్థాపన

హైదరాబాద్, ఆగస్టు 4— హైదరాబాద్‌కు శివార్లయిన అలియాబాద్‌లో నిన్న జరిగిన మత సంఘర్షణమూలంగా ఒకడు హతుడైనాడు; 12 గురు గాయపడ్డారు. కలహవార్త చేరినవెంటనే పోలీసులు కలహరంగానికి పరుగుతో వెళ్ళి, శాంతి నెలకొల్పారు. ముందు జాగ్రత్తలు తీసుకొంటున్నారు కూడా.

ఒక మతవర్గంవారు కొందరు కత్తులు, బల్లేలు, లాఠీలు పుచ్చుకొని మరొకమతవర్గంవారి ఇండ్లపై దాడిచేశారని, ముట్టడింపబడ్డవారు తమ ఇండ్ల కప్పులెక్కి తుపాకులు కాల్చారని తెలుస్తున్నది. ప్రతికూల మతవర్గంవారు మరికొందరు గుమిగూడగా హోరాహోరీ పోరాటం జరిగింది.

పోలీసులు అలియాబాద్‌లోని చాలా ఇండ్లను సోదాచేశారు. కాంగ్రెస్‌నాయకులు, పోలీసుశాఖ మంత్రి, తక్కిన అధికారులు కల్లోల ప్రాంతాన్ని పరిశీలించి, శాంతితో మెలగమని ప్రజలను హెచ్చరించారు. వారికి ఏలాటి భయమూవుండదని హామీ ఇచ్చారు. కల్లోల ప్రాంతంనుంచి కొందరు స్త్రీలను, పిల్లలను సురక్షిత ప్రాంతాలకు చేర్చారు.

మతకల్లోలంలో మరణించినవాని శవాన్ని ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తీసుకొనిరాగానే, ఆస్పత్రి వెలుపల తండోపతండాలుగా మూగిన జనం ఉద్రేకంతో ఆస్పత్రి ఆవరణలోనికి తోసుకొని వచ్చారు. అదివరకే సిద్ధంగావున్న పోలీసులు వారిని చెదరగొట్టారు. శవాన్ని అధికారులు వారి బంధువులకు అప్పగించారు. పెద్ద వూరేగింపుతో శవం తీసుకొనిపోబడింది.

**ప్రభుత్వ ప్రకటన**

అలియాబాద్ దుర్ఘటనను గురించి నేటి సాయంకాలం ప్రభుత్వం క్రింది విధంగా ప్రకటించింది:-

"గడచినరాత్రి హైదరాబాద్ సమీపంలోని అలియాబాద్‌లో జరిగిన చిన్న మత సంఘర్షణ కారణంగా ఒకడు మరణించాడు; దాదాపు 12 గురికి గాయాలు తగిలాయి.

"ఒక మత వర్గానికి చెందిన ముగ్గురు కత్తులు పుచ్చుకొని వెళ్లుతుండగా, వారిని మరొక మత వర్గానికి చెందిన 12 గురు కత్తులు, బల్లేలు, తుపాకులతో ముట్టడించారట. ఇరుపక్షాలు బలపరిచేవారు సంఘటనలో పాల్గొన్నారు. తుపాకులు పేల్చినట్లు కూడా తెలుస్తున్నది. బలపరచిన వారిలో ఒకరు వెంటనే మరణించారు. మరి అనేకులకుకూడా గాయాలు తగిలాయి. వీరిలో ఇద్దరు ప్రమాదస్థితిలో వున్నారు. ప్రతికూల మత వర్గం వారిలోనలుగురికి సామాన్యమైన గాయాలు తగిలాయి.

"కల్లోలవార్త విన్నవెంటనే పోలీస్ కమిషనర్ నవాబ్ దీన్ యార్‌జంగ్ కల్లోల ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. పరిస్థితి ఇప్పుడు పూర్తిగా అదుపులోకి వచ్చింది."

### నిజాంలో సైనిక విన్యాసాలు, శిబిరాలు

**నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు**

హైదరాబాద్, ఆగస్టు 4— పరస్పర ప్రతికూల వర్గాలకు, ఉద్యమాలవారికి సంఘర్షణ కలిగే అవకాశంవుందనే దృష్టితో ఏ ప్రత్యేక సంస్థగాని మిలిటరీ కవాతు నైతేనేమి, సాయుధ విన్యాసాలైతేనేమి జరపగూడదని నిజాం ప్రభుత్వం "హుకుం" జారీచేసినట్లు ప్రకటన వెలువడింది.

సైనిక విన్యాసాలను ప్రదర్శించడానికి శిబిరాలను స్థాపించడానికి పూనుకుంటున్న రాజకీయ సంస్థలుగాని, మతసంస్థలుగాని హైదరాబాద్ రాజధానిలో అయితే పోలీసు కమిషనరుకు, జిల్లాలలో అయితే జిల్లాపోలీసు అధికారులకు కనీసం ఒక నెలముందైనా అర్జీ దాఖలు చేసుకోవాలని ప్రకటనలో వివరింపబడింది.

ప్రజల న్యాయమైన కార్యకలాపంలో జోక్యం కలిగించుకోవడం ప్రభుత్వం ఉద్దేశం కాదని, ప్రత్యేక సంస్థల కార్యకలాపాన్ని అదుపులో పెట్టడమే దీని వుద్దేశమని ప్రకటన తెలుపుతున్నది. ఈ నిషేధాజ్ఞను తీవ్రంగా అమలు జరపడానికి ప్రభుత్వం నిశ్చయించినట్లు పౌర, రాజకీయ సంస్థలకు ప్రభుత్వం యిందు మూలంగా తెలియజేస్తున్నది.

### సరిహద్దు నిర్ణాయక సంఘ నివేదికలు

న్యూఢిల్లీ, ఆగస్టు 5— [illegible] పంజాబ్, బెంగాల్ సరిహద్దు నిర్ణాయక సంఘ నివేదికలు [illegible] అందజేయబడినవి. [illegible] తేదీన ఉభయ సంఘాల అధ్యక్షుడు సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్ సిమ్లా నుంచి ఢిల్లీ రాగలడని, మర్నాడే నివేదిక ప్రకటించబడగలదని కూడా తెలుస్తున్నది.

### జూన్ 3 ప్రణాళిక

**సంస్థానాలకు వర్తించబోదని హెండర్సన్ ప్రకటన**

లండన్, ఆగస్టు 4— ఇండియా, పాకిస్థాన్ అధినివేశాల అవతరణకు కారణమైన జూన్ 3 వ తేదీ బ్రిటిష్ ప్రభుత్వ ప్రణాళిక నిర్మాణసందర్భంలో నరేంద్రమండలితో నైతేనేమి, భారత సంస్థానాధీశులతో నైతేనేమి బ్రిటిష్ ప్రభుత్వం సంప్రతించనేలేదని ఇండియా వుపమంత్రి ఆర్థర్ హెండర్సన్ నేడు కామన్సు సభలో లెఫ్టినెంట్ కల్నల్ సర్ థామస్ మూర్ ప్రశ్నకు జవాబు చెప్పారు.

జూన్ 3 వ తేదీ బ్రిటిష్‌ప్రణాళిక బ్రిటిష్ భారత ప్రాంతాలకే వర్తించగలదని 18 వ పేరాలో వివరింపబడిందని, సంస్థానాలపట్ల 1946 మే 12 బ్రిటిష్ అమాత్య ప్రణాళికలో బ్రిటిష్ ప్రభుత్వం వివరించిన వైఖరిలో మార్పు ఉండబోదనికూడా హెండర్సన్ అన్నాడు.

### సి. పి. బేరార్ గవర్నర్ నియామకం

**నిజాంతో సంప్రదించే జరిగిందట**

న్యూఢిల్లీ, ఆగస్టు 4:— శ్రీ మంగళదాస్ పక్వాసాను సి. పి. అండ్ బేరార్ గవర్నరుగా నియమించడంవల్ల బేరార్ భవిష్యత్తును గురించిన ఆందోళనఅంతా సమసిపోయినట్లే అని యిక్కడ రూఢిగా తెలుస్తున్నది. నిజాముతో సంప్రతించినమీదటనే గవర్నరు నియామకం జరిగినట్లుకూడా భావింపబడుతున్నది.

కథియవాడ్‌తో చేరిన చిన్న సంస్థానాల విషయంలోకూడా ఇటువంటి సమస్యే వచ్చింది. సార్వభౌమాధిపత్యం అంతరించడంవల్ల చిన్న సంస్థానాలేవీ పెద్ద సంస్థానంతో కలిసి ఉండనక్కరలేదనే సూచించబడింది. ఆ చిన్నసంస్థానాధిపతులు [illegible] యథేచ్ఛగా ఉండదలచుకున్నారు.

భారత
స్వాతంత్ర్య దినోత్సవ
కేలండరు
18"×12" అంగుళాల సైజులో 13 రేకులు నాయకులతో వెలువడినది
100 కేలెండర్లు రు. 20/-
ఆర్డరుతో 25% అడ్వాన్సు పంపవలెను
జనరల్ ఏజెన్సీలు - రాజమండ్రి

## ప్రకటన

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా: నా స్వార్జితముగా సంపాదించిన ఇల్లు, భూములు, ఇతర ఆస్తులనుగురించి నేను ఎవరికి ఏ విధమైన కాగితములు వగైరాలు వ్రాయించి యుండలేదు. నా అల్లుడగు నల్లపునేని చలమయ్య, యింకా నా విరోధులగు కొంతమంది కోర్టుకేగా కొన్ని కాగితములు సృష్టించుటకు ప్రయత్నించుచున్నట్లు తెలియుచున్నది. నేను లోకులకు ఋణమున్నులేదు. అట్టివి ఏవైనా సృష్టించుకున్నను నన్ను బద్ధపరుపజాలవు.

గోపాలంవారిపాలెం, 1-8-47. } చిటిపోతుకరక్కు మామిడి వీరయ్య భార్య, తున్నమ్మ.

## ప్రకటన

శ్రీ పి. శేషయ్య చౌదరిగారు మా దినపత్రిక అమ్మకానికి ఒంగోలులో ఏజెంటుగా నియమింపబడినారు. మేనేజర్, "ఆంధ్రప్రభ"

## అధికార స్వీకరణ మహోత్సవం

### అప్పటి కప్పుడే బ్రాడ్‌కాస్టు చేయుటానికి సన్నాహాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 5—

14 వ తేదీ అర్ధరాత్రివేళ రాజ్యాంగ పరిషత్తు ప్రభుత్వాధికారాన్ని స్వీకరించే సందర్భంలో సభ జరిగేటందు అప్పటికప్పుడే బ్రాడ్‌కాస్టు చేయడానికి ఆలిండియా రేడియో సన్నాహాలు పూర్తి చేసినట్లు తెలుస్తున్నది. మరునాటి రాజ్యాంగ పరిషత్తు సభ కార్యక్రమాన్ని కూడా ఇదేవిధంగా ఆలిండియా రేడియో బ్రాడ్‌కాస్టు చేస్తుంది.

ఇండియాలోను, విదేశాలలోను ప్రదర్శించే నిమిత్తమై 14 వ తేదీరాత్రి, 15 వ తేదీ ఉదయాన జరిగే రాజ్యాంగపరిషత్తుసభ కార్యక్రమాన్ని ఇండియాలోని సినిమాసంస్థలు కొన్ని విదేశ సినిమాసంస్థలు కొన్ని సినిమాలు తీయడానికి ఏర్పాట్లు పూర్తిచేసుకుంటున్నవి.

## విద్యార్థి రుసుం హెచ్చింపు

### జీతాలు చెల్లించకుండా క్లాసులకు హాజరుకావాలని అలహాబాద్ విద్యార్థుల నిర్ణయం

అలహాబాద్, ఆగస్టు 4—

అలహాబాద్‌లోని స్కూళ్ల, కాలేజీల విద్యార్థి ప్రతినిధులు నిన్న ఇక్కడ సమావేశం జరిపి, అలహాబాద్ విద్యార్థులు, హెచ్చుచేయబడిన జీతాల్ని రుసుమును చెల్లించకుండా, తమ తమ క్లాసులకు హాజరుకావాలని నిర్ణయం చేశారు.

కేంద్రకార్యాచరణసంఘాన్ని ఏర్పాటుచేయడానికి ఈవిద్యార్థిసభ నిర్ణయించింది. విద్యాసంస్థలవారు సంస్థకు సబుగురుచెప్పున ప్రతినిధులను పంపవలసినదిగా సభ కోరింది. కార్యాచరణసంఘ ప్రతినిధుల ఎన్నిక ఆగస్టు 4, 5, 6 తేదీలలో జరుగుతుంది.

## ఉరవకొండ చేనేత సహకార సంఘాలు

### మంత్రులవద్దకు రాయబారం

మద్రాసు, ఆగస్టు 5—

ఉరవకొండ పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి జె. రామలింగయ్య, అనంతపురం జిల్లా కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి బుక్కిట్ల బసప్ప, ఉరవకొండ ఫిర్కా కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి ఎ. కంబదగాల్లు నేడు మంత్రి కళ్లూరి చంద్రమౌళి, మంత్రి కళా వెంకట్రావుగారలవద్దకు రాయబారంవెళ్ళి ఉరవకొండ వీవర్ల సొసైటీ కాలనీకి గ్రాంటు యివ్వవలెనని, సహకార సంఘములకు యెక్కువ ప్రాధాన్యము యివ్వవలెనని, తొలగింపబడిన 50 మగ్గములకు నంబరునూలు యిప్పించవలెనని కోరారు. దానిపై వారు గ్రాంటు యిచ్చుటనుగురించి ఆలోచింపబడునని, 2, 3 మాసములలో రాష్ట్రమునందుగల మగ్గములన్నియు సహకార సంఘములలో విధిగా చేర్పించి బ్లాక్ మార్కెటును, అరికట్టుటకు ప్రభుత్వం తలపెట్టిందని, 50 మగ్గములకు వెంటనే నూలు యిప్పించెదమని చెప్పారు.

ఉరవకొండ తాలూకాలోని రైతుల యిబ్బందులనుగురించి ధాన్యసేకరణ విధానాలగురించి, తుంగభద్రా ప్రాజెక్టు మైనర్ స్కీముక్రింద నిర్మించుటచే ఉరవకొండ తాలూకాకు కొత్తగా లాభములేని విషయాన్నిగురించి మెమొరాండమును సమర్పించగా అందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందని త్వరిగా సహాయముచేయ ప్రయత్నించెదమని చెప్పారు.

తెక్కలి తాలూకా రచయితల కార్యాచరణ సంఘ సమావేశం ఈ నెల 11 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు జరుగుతుంది.

రాజాంపేట తాలూకా కాంగ్రెస్ ఆర్యవసర సమావేశం 8 వ తేదీని శ్రీ కామిసెట్టి వరదయ్యగారి నత్రంలో జరుగుతుంది.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1947 ఆగస్టు 6, బుధవారం

# స్వాతంత్ర్య భానూదయవేళ-1

మరి తొమ్మిది పగళ్లు, తొమ్మిది రాత్రిళ్లు గడిస్తే చాలు,—భారత స్వాతంత్ర్య భానూదయం జరుగుతుంది.

మన స్వాతంత్ర్యానికి తొలి ఘాత 1757 లో ప్లాసీ యుద్ధభూమిలో తగిలింది. కాని, దీన్ని నాడు మన జాతి గుర్తించలేదు. ప్లాసీ యుద్ధానంతరం రాజు తర్వాత రాజు— రాష్ట్రం తర్వాత రాష్ట్రం— బ్రిటిష్ దాస్యం కిందికిపోతున్నా, స్వాతంత్ర్య వంచితులమై పోతున్నామనే ఆవేదన మనలో రేకెత్తలేదు.

ఈ ఆవేదన ఓం ప్రథమంగా రేకెత్తడం 1857 ప్రాంతాల. దీని ప్రత్యక్షఫలితమే,—1857 లో ప్రజ్వలించిన ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం. ఈ సంగ్రామంలో పరాజయం పొందిన పిమ్మట జాతిలో నైరాశ్యం, నిస్పృహ జనించింది.

ఇది కొంత తొలగి, తిరిగి మన జాతి స్వాతంత్ర్యాన్ని గురించి కలలు గనడం 1880 చాయలలో.

ఈ కలలు ఒక నిర్దిష్ట రూపాన్ని ధరించి దేశ దాస్యాన్ని లజ్జాకరమైనదిగా మనం పరిగణించడం 1905 నాటి నుంచి.

ఇక, బానిస బ్రతుకు దుస్సహమనే భావం మనలో ప్రబలింది 1917 నుంచి.

గడిచిన ముప్పయి సంవత్సరాలలో స్వాతంత్ర్య భానూదయం ఎప్పుడెప్పుడని మనం ఎదురుచూడని రోజు లేదు. మరి తొమ్మిది పగళ్లు, తొమ్మిది రాత్రిళ్లు గడిస్తే చాలు,— ఆ శుభసమయం వస్తుంది.

అయినా, ఈ తొమ్మిది పగళ్ళు, ఈ తొమ్మిది రాత్రిళ్ళు మనకు కేవలం పద్దెనిమిది యుగాలవలె తోస్తున్నవి:

దాదాపు రెండు శతాబ్దాలు దాస్యబాధతో కుమిలినవారికి తొమ్మిది పగళ్లు, తొమ్మిది రాత్రిళ్లు ఇంత దుస్సహంగా పరిణమించడం వింతగా తోచవచ్చుకాని, నిజానికి దీనిలో వింత లేదు. ప్రియాగమనానికై అనేకాబ్దాలు వేచివున్నవానికి తుది కొలది ఘడియలే అతి దుర్భరం. యావజ్జీవ శిక్ష పడినవానికి కారాగార బంధవిముక్తి పూర్వపు కొలది క్షణాలే అత్యంత దుస్సహం.

జాతీయ స్వాతంత్ర్యం ఎట్టిదో మనకు తెలియదు; మన తండ్రులకు తెలియదు; మన తాతలకు తెలియదు. అంతకుపూర్వపు వారికి అది కొంతవరకు తెలుసునేమో: మనకు తెలిసింది జాతీయ పారతంత్ర్యబాధే. ఈ బాధ విరగడై పోవడమేమి. స్వాతంత్ర్యం సిద్ధించడమేమి ఎట్టి అనుభూతి కాగలదు?

ఇది ప్రస్తుతం మనం ఊహించుకొనవలసినట్టిదే: ఇది మనకు అనుభవైకవేద్యం కావడం ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్య భానూదయమైన వెనకే।

ఈ వినూత్న విశిష్టానుభూతి కోసం మన హృదయం ఆరాటపడుతున్నది. కాని, ఇదే సమయంలో విభిన్న, విరుద్ధభావాలు మన హృదయాన్ని కలిచివేస్తున్నాయి కూడా.

జాతీయ స్వాతంత్ర్యం సిద్ధిస్తున్నా, భారతవర్షం అఖండత్వం తగ్గుమై పోయిందని విచారం ఒకవైపున.

ఆదినివేళ ప్రతిపత్తితో ప్రారంభమౌతున్న మన రాజకీయ స్వాతంత్ర్యం ఎంత శీఘ్రంగా, సమగ్రంగా సంపూర్ణ స్వాతంత్ర్యంగా పరిణమించగలదనే వేగిరపాటు మరొకవైపున.

స్వాతంత్ర్య సముపార్జనకై తమ జీవితాలను అంకితం చేసినవారిలో అనేకులు దాన్ని అనుభవించడానికి నేడు లేరుగదా అని ఆవేదన వేరొకవైపున.

పరప్రభుత్వం తొలగడంతో పాటు మన దారిద్ర్యబాధ తొలగి, శాంతి సుభిక్షాలు నెలకొనగలవా అని సంకోచం ఇంకొకవైపున.

ఈ విభిన్న, విరుద్ధభావాల కారణంగా మన హృదయాన్ని నేడు సంతోష సంభ్రమోద్వేగాలతోపాటు భయ సంశయ విచారాలు కూడా రాజ్యం చేస్తున్నవి.

భవిష్యత్తును గురించి మన విశ్వాసం దృఢమైనదే; ధ్రువమైనదే. ఆత్మశక్తిలో మన విశ్వాసం నిశ్చలమైనదే.

అయితే, మహోజ్జ్వల భవిష్యత్తు దిశలో మన పురోగమనానికి ఎన్ని ప్రతిబంధకాలు కలవో— ఎంతటి ప్రతిబంధకాలు కలవో— మనకు తెలుసు కూడా. అందువల్లనే ఆనందోత్సవానికి సన్నద్ధపడుతూనే మనం ఆత్మపరీక్ష చేసుకొంటున్నాము.

స్వాతంత్ర్య భానూదయంతో నవశకం ప్రారంభంకానున్న ఈ సమయంలో ఇట్టి ఆత్మపరీక్ష మన భవితవ్యాన్ని పదిలపరచుకొనడంలో అతి ప్రయోజనకారికాగల దనడం నిర్వివాదం గదా?

## లీగర్ల వింత కోర్కెలు

### దాదాపు సిల్హెట్ జిల్లాకు రెండింతలు పైగా కావాలట

అస్సాం సరిహద్దు నిర్ణాయక సంఘం విచారణ ప్రారంభం

కలకత్తా, ఆగస్టు 4—

అస్సాం సరిహద్దుల నిర్ణయ సమస్యను గురించి, బెంగాల్ సరిహద్దు నిర్ణాయక సంఘం నేడే విచారణ ప్రారంభించింది.

నేడు సరిహద్దు నిర్ణాయక సంఘానికి ముస్లిం లీగ్ తరపున, తూర్పు బెంగాల్ ప్రభుత్వం తరపున నివేదికలు సమర్పించబడ్డాయి.

సూర్మాలోయ మొత్తంగా తూర్పు బెంగాల్‌లో చేర్చబడాలని, అసగా సిల్హెట్ జిల్లా, కాచార్ ప్రాంతాలు మొత్తంగా తూర్పు బెంగాల్‌లో చేర్చబడాలని ముస్లిం లీగ్ వాదం.

గోల్పారాజిల్లా అంతా, కామరూప్‌లోని మూడు తాలూకాలు, బ్రహ్మపుత్రానదికి దక్షిణవైపున గల రెండు మౌజాలు, గారో మండలప్రాంతం, సిల్హెట్ జిల్లా అంతా ఖాసీ, జయంతి కొండలలో కొంతభాగం కాచార్‌జిల్లాలోని రెండు సబ్ డివిజనులు తూర్పు బెంగాల్‌లో చేర్చబడాలని తూర్పు బెంగాల్ ప్రభుత్వం ప్రకటించింది.

## భారత ప్రభుత్వ చట్టం సవరణలు

### మిస్టర్ జిన్నా అధ్యక్షతన పాకిస్థాన్ నిర్మాతల సమాలోచనలు

న్యూఢిల్లీ, ఆగస్టు 5—

పాకిస్థాన్ డొమినియన్‌కు అనువర్తించేటట్టుగా, 1935 నాటి భారత ప్రభుత్వ చట్టాన్ని సవరించే విషయమై పాకిస్థాన్ మంత్రివర్గంలో చేరగల సభ్యులు, న్యాయశాస్త్రధురీణులు మిస్టర్ జిన్నాతో సంప్రదిస్తూ, సమాలోచనలు జరుపుతున్నారని తెలుస్తున్నది.

సవరించబడిన చట్టం ముసాయిదాను అంతిమంగా నిర్ణయించడానికి, పాకిస్థాన్ ప్రభుత్వ కార్యాలయ సంస్థాపన సందర్భంలో ఉత్పన్నం కాగల సమస్యలను చర్చించి, పరిష్కరించడానికి, విదేశాలలో రాయబారులను నియమించడానికి పాకిస్థాన్ పతాకాన్ని నిర్ణయించడానికి ప్రతినిత్యం వారు జనాబ్‌జిన్నా ఇంట్లో సమావేశమౌతున్నారు.

1935 నాటి భారత ప్రభుత్వ చట్టంలోని అనేక సెక్షనులు తొలగించబడగలవని, మరికొన్ని క్లాజులు చేర్చబడగలవని, పాకిస్థాన్ డొమినియన్‌లో ఇండియన్ ఇండిపెండెన్స్ ఆక్టులోని క్లాజులు అమలుజరుపబడడానికి వీలుగా ఈ సవరణలుండగలవని తెలుస్తున్నవి.

గవర్నర్ జనరల్‌కు, గవర్నర్లకు గల విశేష అధికారాలు, ప్రత్యేక బాధ్యతలకు సంబంధించిన క్లాజులు రద్దు జేయడం తథ్యమని తెలుస్తున్నది. (యు. పి. ఐ.)

న్యూఢిల్లీ, ఆగస్టు 4—

ఇండోర్ మహారాజా నేడు వైస్రాయితో సంభాషించారు. భవిష్యత్తులో రెండు డొమినియన్లతోను ఇండోర్ సంస్థానం ఏర్పరుచుకొనదగు సంబంధ బాంధవ్యాలను గురించి, వీరిరువురు చర్చించినారక ఇంతవరకు ధృవమైన సమాచారం తెలియలేదు. ఐనా తన వైదర్శిక పరిస్థితినిబట్టి ముందుకు ఇండియన్ యూనియన్‌లోనే చేరడానికి ఇండోర్ [illegible]

## రాజాజీ గవర్నరు పదవీస్వీకరణ

### 14 వ తేదీ అర్ధరాత్రివేళ

కలకత్తా వాణిజ్యవేత్తల హర్షామోదాలు

కలకత్తా, ఆగస్టు 5—

పశ్చిమ బెంగాల్ గవర్నరుగా నియమింపబడిన శ్రీ సి. రాజగోపాలాచారిగారు ఆగస్టు 14 వ తేదీన కలకత్తా రాగలరని, 14 వ తేదీ అర్ధరాత్రియే ప్రమాణంచేసి, గవర్నర్‌పదవిని రాజాజీ స్వీకరించగలరని తెలుస్తున్నది.

పశ్చిమ బెంగాల్‌కు గవర్నరుగా రాజాజీ నియమింపబడిన వార్త బెంగాల్ మితవాద కాంగ్రెస్ నాయకులలో అత్యంత ఉత్సాహం కలిగించింది.

రాజాజీని పశ్చిమ బెంగాల్ గవర్నరుగా నియమించడం ముదావహమని, ఆయనవల్ల ముస్లిములకు, తదితర మైనారిటీలకు న్యాయం జరుగగలదని తాను విశ్వసిస్తున్నానని ఒక లీగ్ నాయకుడు అన్నాడు. యూరోపియన్ వర్తకులుకూడా రాజాజీ నియామకంపట్ల సంతోషం కనబరిచారు.

## పదవులనుంచి వైదొలగుతున్న గవర్నర్లు

### వైస్రాయికి వీడ్కోలు చెప్పడానికి ఢిల్లీ వెడతారట

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 4—

ఆగస్టు 15 వ తేదీ పిమ్మట ఇండియానుంచి తమ పదవులను వదలుకొని వెళ్లనున్న గవర్నర్లందరు, లార్డ్ మౌంట్‌బాటెన్‌కు వీడ్కోలు చెప్పడానికై వచ్చే వారంలో ఢిల్లీ వస్తున్నారు. యు. పి. గవర్నర్ సర్ ఫ్రాన్సిస్ వైలీ, సర్ ఓలఫ్ కెరో (సరిహద్దు రాష్ట్రం). సర్ యస్. పి. బేర్ని (సి.పి), సర్ముఖిడే (బీహార్), సర్ ఇవాన్ జెంకిన్స్ (పంజాబ్) వచ్చేవారంలో ఢిల్లీ వస్తారన్న మాట.

## 2,31,000 టన్నుల ధాన్యం

### అక్టోబర్ నెలలో భారతదేశానికి దిగుమతి కాగలదట

న్యూఢిల్లీ, ఆగస్టు 4—

అక్టోబర్ మాసంలో 2,31,000 టన్నుల ధాన్యం భారతదేశానికి దిగుమతి కాగలదనీ, అప్పటినుంచి దేశంలోని ఆహారపరిస్థితిలో కొంత అభివృద్ధి కనపడగలదని కేంద్ర ఆహారశాఖోద్యోగులు భావిస్తున్నారు.

అయితే, ప్రస్తుతంలో రేషన్లు హెచ్చుచేసే సూచనలు లేవు. వచ్చేసంవత్సరకు రేషన్లు ఇలాగే వుంటవట. రాజపుటానా కథియవార్‌లోని కొన్ని భాగాలలో మినహా వచ్చేయేడాదిపంట సక్రమంగా వుండగలదని భావించబడుతున్నది.

### తూర్పు పాకిస్థాన్‌కు సింధు గోధుమలు

కరాచి, ఆగస్టు 4—

సింధు ప్రభుత్వం, తూర్పుపాకిస్థాన్‌కు 32 వేల టన్నుల గోధుమను పంపుతున్నదట.

భారతప్రభుత్వం ప్లానుకు, ఈ కేటాయింపుకు ఎట్టి సంబంధం లేదని తెలియవస్తున్నది.

## పెరుగ్వే రాజధానిపై విప్లవసేనల ముట్టడి

బ్యూనోస్ ఎయిర్స్, ఆగస్టు 5—

తిరుగుబాటుదార్ల సేనలు తెప్పలలోను, చిన్న చిన్న పడవలలోను వచ్చి, దిగి పెరుగ్వే రాజధాని అసన్సియాన్‌ను ముట్టడిస్తున్నవి. ఈ సేనలు దేశం ఉత్తర భాగంలో 120 మైళ్లదూరంలోవున్న తమ ప్రధాన కార్యస్థానంనుంచి నదీ మార్గాన అతివేగంగా అక్కడకు పురోగమించివచ్చాయి.

ప్రభుత్వం తిరుగుబాటుదార్ల ప్రధాన కార్యస్థానమైన కాన్సెప్సియాన్‌ను పట్టుకొని, స్వాధీనంచేసుకొన్నామని, తిరుగుబాటుదార్ల నాయకుడు కర్నల్ ఫ్రాంకోను అరెస్టు చేశామని ప్రకటించి ఇంకా అయిదురోజులైనా పూర్తిగా కాలేదు. ఇంతలో హఠాత్తుగా రాజధానిపై యీ ముట్టడి జరిగింది.

అర్జెంటీనా సరిహద్దులకు పారిపోయి వస్తున్న కాందిశీకులు రాజధాని ఇంచుమించు పూర్తిగా తిరుగుబాటుసేనలచే చుట్టిపెయ్యబడిందని, నగరం ఆగ్నేయభాగంలో నిలపబడిన రక్షణ సేనలు సైన్యంతో కలిసిపోయినవని తెలుపుతున్నారు.

తిరుగుబాటుదార్ల నాయకులు నదిలోని తమ నౌకాదళంలోని ఒక స్టీమర్‌లోనుంచి రేడియో ద్వారా "తిరుగుబాటుచేసి ప్రభుత్వాన్ని కూలద్రోయ్యడంలో సహాయం చెయ్యవలసిం" దని నగర పౌరులకు విజ్ఞప్తిచేశారు.

1 వ పేజీ తరువాయి

తన అందజేసిన విధానం సక్రమంగాలేదని ఆస్ట్రేలియన్ ప్రతినిధి కర్నల్ విలియం హాగ్సన్ విమర్శించారు.

ఇండొనేసియనులకు ఈ సందేశం అందజేయడంలో విలంబన చేసినందుకు తమ ప్రభుత్వానికి రాము తెలియజేయకొనకుండా రిపబ్లికన్ ఉద్యోగులను వారించినందుకు ఇతరు డచ్ అధికారులను నిందించాడు.

ఇండొనేసియాలోని పరిస్థితులను స్వయంగా సంఘానికి నివేదించడంకోసం ఒక బాధ్యతగల మిత్రరాజ్యసమితి ఉద్యోగిని పంపాలన్నాడు.

ఈ విషయమై తాను సెక్రెటేరియట్‌లో సంప్రదిస్తానని అధ్యక్షుడు అన్నారు.

ఆ తర్వాత భద్రతాసంఘం ఇండొనేసియా సమస్యపై మరేమీ చర్చించక గ్రీకుసమస్యపై

## డచ్ వారిని వెనకవేసుకుని ఇండొనీసియనులపై "లండన్ టైమ్సు" దురాగ్రహ ప్రకటన

లండన్, ఆగస్టు 5—

జోగ్జకార్తా ప్రభుత్వం సమర్థంగా వ్యవహరించలేదనీ, కఠినంగా పరిపాలిస్తున్నదనీ నిందిస్తూ లండన్ "టైమ్సు" పత్రిక నేడు సంపాదకీయం వ్రాసింది.

ఇండొనేసియా స్వాతంత్ర్య ప్రియులైన ప్రజలకు రిపబ్లిక్ ప్రభుత్వం ఎంతవరకు ప్రాతినిధ్యం వహించగలదో దానిని మిత్రరాజ్యసమితి పరిశీలించాలన్నది.

ఈ పత్రిక ఇంకా ఈ విధంగా వ్రాస్తున్నది:

తనపక్షంవారికి తప్ప మిగిలినవారి మనుగడ విషయంలో తనకేమీ నిమిత్తంలేనట్లు జోగ్జకార్తా మంత్రివర్గం వ్యవహరించిందని స్పష్టమౌతున్నది. సమృద్ధిగా ఆహార ధాన్యాలు వుండికూడా జావాలో పెక్కుమంది తిండికి లేక అటమటిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తరువులను పాలించే అలవాటు లేని రిపబ్లిక్ సేనాపతులు యుద్ధ విరమణ ఉత్తరువును అమలుజరుపుతారో లేదో ఇప్పటికి సందేహంగానే వుంది.

జావా, మదుర దీవులలో ప్రజలకు రిపబ్లిక్‌పట్ల ఎంతవరకు మోజువున్నదో నిష్పాక్షిక విచారణ జరిపి తెలుసుకొంటే, శాంతి పరిష్కారానికి మిత్రరాజ్యసమితి అత్యధికమైనకృషి జరిపినట్లే కాగలదు.

పెక్కుమంది స్వపరిపాలన రాష్ట్రవిధానాన్ని కోరుతూవుండడాన్నిబట్టి రిపబ్లిక్ ప్రజానీకానికంతటికీ ప్రాతినిధ్యం వహింపజాలదనే తోస్తుంది.

డచ్చి సార్వభౌమాధికారాన్ని రిపబ్లిక్ ఆమోదించింది కనక ఈ వివాదం అంతరంగిక సమస్యే అవుతున్నదని డచ్చి ప్రభుత్వం ఆదినుంచి అంటూనే వుంది.

"రిపబ్లిక్ సర్వస్వతంత్రాధికారం, భద్రతాసంఘ నిర్ణయాధికారం, రెండూ సందిగ్ధ సమస్యలుగానే పరిణమించిన సమయంలో అతి చాకచక్యంగా ఆ విషయాల విలావుంచి భద్రతాసంఘం నిర్ణయించింది. అన్నిటికంటె ముఖ్య విషయం భద్రతా సంఘ నిర్ణయాన్ని అంగీకరించి, అమెరికా మధ్యవర్తిత్వానికి డచ్‌వారు అంగీకరించడం.

## దేశానికి చేసిన సేవకు కృతజ్ఞత

### రాజకీయ బాధితులకు ఇవ్వాలని మద్రాసు ప్రభుత్వ సహాయం?

మద్రాసు, ఆగస్టు 5—

ఆగస్టు 15 వ తేదీన భారత స్వాతంత్ర్యభానూదయవేళ, స్వాతంత్ర్య సముపార్జనకృషిలో దేశానికి సేవచేసినవారిపట్ల కృతజ్ఞతా సూచకంగా "రాజకీయ బాధితు"లకు ఉచితంగా కొంతభూమి నివ్వాలని మద్రాసు ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

ఇట్టి రాజకీయ బాధితులు ప్రతి ఒక్కరికి కనీసం 5 ఎకరాలైనా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్టుకూడా తెలుస్తున్నది.

ఆగస్టు 9 వ తేదీన జరుగనున్న మద్రాసు మంత్రివర్గ సమావేశంలో ఈ విషయమై అంతిమ నిర్ణయం జరుగగలదని, ఆపిదప అధికారప్రకటన వెలువడగలదనికూడా తెలుస్తున్నది.

## "జీవనవ్యయ ప్రమాణం తగ్గించబడాలి"

### పారిశ్రామిక ప్రణాళికలు అమలుజరపడానికి అత్యవసరమని రిజర్వ్‌బ్యాంక్ డైరెక్టర్ల నివేదిక

కలకత్తా, ఆగస్టు 4—

"దేశంలో హెచ్చిపోతూవున్న జీవనవ్యయ ప్రమాణం సాధ్యమైనంతవరకు తగ్గించబడి, సంఘంలో నానాటికి క్షీణిస్తున్న మధ్యమతరగతి ప్రజల ఆర్థికస్థితి, నెలజీతాలకు పనిచేసే ఇతర బీదప్రజల ఆర్థికస్థితి వెంటనే చక్కబడడానికి తగినయేర్పాట్లు చెయ్యబడక పోయినట్టయితే పారిశ్రామిక ప్రణాళికలను కార్యరూపం పొందించడం అసాధ్యమైపోతుం"దని జూన్ 30, 1947 తో అంతమయ్యే సంవత్సరానికి రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బోర్డ్ డైరెక్టర్లు తయారుచేసిన నివేదిక స్పష్టంచేస్తున్నది.

## శ్రీమతి విజయలక్ష్మి

టెహరాన్, ఆగస్టు 4—

సోవియెట్ రష్యాలో తొలి ఇండియా రాయబారిగా నియమించబడిన శ్రీమతి విజయలక్ష్మి పండిట్ విమానంలో మాస్కోకుపెరుతూ నేడిక్కడికి వచ్చింది. విమానాశ్రయంవద్ద పర్షియన్ విదేశాంగ శాఖోద్యోగులు, బ్రిటిష్, తదితరదేశాల రాయబారులు ఆమెకు స్వాగతమిచ్చారు.

విమానాశ్రయంనుంచి ఇరాన్ ప్రభుత్వపు వేసంగి రాజధానియైన హోటల్ దర్బన్‌కు శ్రీమతి పండిట్ గొంపోబడింది. ఇక్కడ ఇరాన్ ప్రభుత్వానికి ఈమె అతిథిగా వుంటుంది.

## నాటక కళా పరిషత్తు కార్యవర్గ సమావేశం

గుడివాడ, ఆగస్టు 4—

ఆంధ్రనాటక కళా పరిషత్తు కార్యవర్గసమావేశం 3 వ తేదీని బెజవాడలో శ్రీ రాజారంగయ్యప్పారావుగారి అధ్యక్షతను జరిగింది.

శ్రీ విశ్వనాథకవిరాజుగారి అకాల మరణానికి విచారం తెలుపుతూ తీర్మానం చెయ్యబడింది.

నాటక కళా పరిషన్మహాసభలు డిసెంబరు తుదివారంలో బెజవాడలోజరపడానికి నిర్ణయింపబడింది.

## డాక్టర్ సుబ్బరాయన్

మద్రాసు, ఆగస్టు 5—

మద్రాసు అసెంబ్లీకి ధారాపురం నియోజకవర్గం నుంచి జరగవలసిన బై ఎలెక్షనుకు డాక్టర్ సుబ్బరాయన్ గారొక్కరే అభ్యర్థి. నామినేషను సక్రమంగా వుంటే 7 వ తేదీ పరిశీలనానంతరం ఆయనను ఎన్నుకొన్నట్లుగా ప్రకటిస్తారు.

## తాజా వార్తలు

బటేవియా, ఆగస్టు 5—

ఇండొనేసియాలో యుద్ధవిరమణ ఉత్తర్వు నిర్ణయించిన గడువు దాటిన పిమ్మటకూడా బటేవియా అనుమతిపైన డచ్చి మిలిటరీ పోలీసులు దాడి చేశారు. బటేవియాలో ఇంకా రిపబ్లికన్ ప్రభుత్వంక్రింద వున్న సంస్థ ఇది ఒక్కటే. దాదాపు 50 మంది [illegible] డచ్చి పోలీసులు అరెస్టు చేశారు.

## జిల్లాబోర్డుల భవిష్యత్తు

### త్వరలో నిర్ణయం

మద్రాసు, ఆగస్టు 5—

ఈ రాష్ట్రంలో జిల్లాబోర్డుల భవిష్యత్తు యింతలో తేలేటట్టు లేదని తెలుస్తున్నది. ఏదైనా ఈ సారి అసెంబ్లీ సమావేశమైనప్పుడు గ్రామపంచాయితీలకు సంబంధించిన బిల్లు ప్రవేశపెట్టేవరకు మాత్రం తేలదు.

అందుచేత యిప్పట్లో జిల్లాబోర్డుల ఎన్నికలు త్వరలో జరిగే సూచనలు కనిపించవు.

ప్రభుత్వంవారు పంచాయతులకు ఎక్కువ అధికారాలు యిచ్చి వాటిని స్వతంత్ర సంస్థలుగా చేయ సుద్దేశించినందువల్ల, జిల్లాబోర్డులకు ఏమి అధికారాలు సంక్రమిస్తవో, అసలు జిల్లాబోర్డులుంటవో ఉండవో చెప్పడం కష్టం.

జిల్లాబోర్డుల నుంచడమా, ఉంచకపోవడమా, అనే అంశం పంచాయతీల శాసనం జరిగిన తరువాతగాని ఆలోచనకు రాదని తెలుస్తున్నది.

### మంత్రివర్గ ఉపసంఘం చర్చలు

గ్రామ పంచాయతీల బిల్లు తయారుచేసే సందర్భంలో విచారించడానికిగాను నియమింపబడిన మంత్రివర్గ ఉపసంఘం నేడు ఉదయం సెక్రెటేరియట్‌లో మంత్రి చంద్రమౌళిగారి అధ్యక్షతను సమావేశమైంది. పంచాయతీబోర్డుల అధికార ప్రయోజనాల గురించి కొన్ని చిత్తునిబంధనలు తయారుచేయబడినవి.

పంచాయతీబోర్డు ఎన్నికలకు నియోజకాధికారం భారత రాజ్యాంగ పరిషత్తు నిర్ణయించిన విధంగానే ఉండగలదని అంగీకరించినట్టు తెలుస్తుంది.

అద్వైతార్ల పరిపాలనకాలంలో తయారుచేయబడిన పంచాయతీబిల్లును ప్రాతిపదికగా పెట్టుకొని, అది యెంతవరకు తమ ఆదర్శాలకు సరిపోతుందో, దానిలోనే యెట్టిమార్పులు చేయదగునో ఆలోచింపదనికూడా తెలుస్తుంది.

మద్రాసు మంత్రివర్గం ఆగస్టు 9 వ తేదీ సమావేశమైనప్పుడు ఈ ఉపసంఘ నివేదిక చర్చకు వస్తుంది. అప్పుడే ఈ బిల్లు తుదిస్వరూపం తేలుతుంది. ఈసారి అసెంబ్లీ సెప్టెంబరులో సమావేశమైనప్పుడు పంచాయతీబిల్లు ప్రవేశపెట్టగలదని కూడా తెలుస్తుంది.

## 1946 డిసెంబరులో అమ్మినవారికి కూడా ధాన్యం బోనస్

### ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానాలు

(మన విలేఖరి)

నిడుబ్రోలు, ఆగస్టు 4—

ఆంధ్రరాష్ట్ర కిసాను కాంగ్రెసు కార్యవర్గ సమావేశము నిన్న రైతాంగ విద్యాలయంలో శ్రీయుత గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను జరిగింది.

సమావేశమునకు అఖిలభారత కిసానుకాంగ్రెసు అధ్యక్షులు ఆచార్య రంగా, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సి. బాలిరెడ్డి, స్వామి ప్రేమానందం, జి. యల్. నారాయణ, నాగినేని వెంకయ్యగార్లు వచ్చారు.

ఈనాందారీ రైతులు, జమీందారీ రైతులు, సేవకులు 100 మంది ప్రత్యేక ఆహ్వానముమీద సమావేశ చర్చలలో పాల్గొన్నారు. కవులుదార్లకు, భూస్వాములకు ఉండవలసిన సంబంధ బాంధవ్యాలు, ఫలసాయ పంపకమునుగూర్చి దాదాపు 1 గంట చర్చ జరిగిన తరువాత ఒకముసాయిదా తయారుచేయబడింది.

తరువాత ఆహారసమస్య, ఎరువుల సప్లయి, రాయలసీమ ఆర్థికాభివృద్ధి, యిరిగేషన్ వసతులు మొదలైన సమస్యలపై తీర్మానాలు చేయబడినవి. 1946 డిసెంబరు నెలలో ధాన్యం అమ్ముకున్న వారికికూడా బోనసు యిచ్చేలాగు చేయాలని గవర్నమెంటువారిని కోరుతూ తీర్మానించారు.

బెజవాడ, ఆగస్టు 4—

ఆంధ్రరాష్ట్ర హిందీప్రచారసంఘం కార్యదర్శి శ్రీ ఉన్నవ రాజగోపాలరావుగారు ఈవిధంగా ప్రకటన చేస్తున్నారు:

"స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపుకోడానికి వీలుగా ఈ నెల 16, 17 తేదీలలో జరగవలసిన హిందీపరీక్షలు 23, 24 తేదీలకు వాయిదా వెయ్యబడినవి."

## చేనేత పరిశ్రమ రక్షణావశ్యకత

### చిత్తూరుజిల్లా చేనేత కాంగ్రెస్ ద్వితీయమహాసభ కోర్కెలు

నగరి, ఆగస్టు 4—

నగరి సినిమాహాలులో జులై 31 వ తేదీ ఉదయం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘ ఉపాధ్యక్షులైన శ్రీ పి. తిమ్మారెడ్డిగారి అధ్యక్షతను చిత్తూరుజిల్లా చేనేత కాంగ్రెస్ ద్వితీయ మహాసభ అతివైభవంగా జరిగింది.

శ్రీ పీరి శ్రీనివాసులు చెట్టిగారు ఆహ్వానసంఘం తరపున ప్రతినిధులకు ప్రేక్షకులకు స్వాగతం చెబుతూ, జిల్లాలోని చేనేత సమస్యలను గూర్చి వివరంగా చెప్పారు.

అఖిలభారత కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ యన్. వి. నాయుడుగారు పతాకప్రతిష్ఠాపన జరిపారు.

చెన్నరాష్ట్ర చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారు మహాసభను ప్రారంభించారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘ ఉపాధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డిగారు అధ్యక్షోపన్యాసంలో యిలా చెప్పారు.

"జాతీయ కాంగ్రెసు సంస్థదృష్టి యిన్నిరోజులకు బ్రిటిషు సామ్రాజ్యవాదాన్ని భారతదేశాన్నుండి పారద్రోలుటలో కేంద్రీకరింపబడింది. ఈ మహా పోరాటంలో జయించాము రాజకీయ స్వేచ్ఛను పొందాము.

"కాని మహాత్మాగాంధి, దేశంలోవుండే కోట్లాది బీదప్రజలు కష్టించినా కడుపునిండక బాధపడ్డ మూగజనానికి మేమూ మనుష్యులమేనని చెప్పుకొనుటకు అవకాశంలేని పతిత ప్రజలు మొదలగువారికి ఆర్థిక సాంఘిక దాస్యం పోయేవరకూ దేశానికి మోక్షం లేదంటున్నారు. రైతులు, కార్మికులు, చేనేత పారిశ్రామికులు వివిధ వృత్తులవారు, స్త్రీలు, యువకులు, విద్యార్థులు, హరిజనులు, ఆదివాసి ప్రజలు మొదలగు వారందరు వారి వారి సంఘాలద్వారా అభివృద్ధి చేసికొని వారి వారి ఆర్థిక సాంఘిక స్వాతంత్ర్యాలను తల్లి సంస్థయగు కాంగ్రెస్ సంస్థకు అనుబంధ సంఘాలుగా యేర్పడి సాధించుకోవాలని మహాత్ముని వుద్దేశం.

"ఆచార్యరంగాగారి అధ్యక్షతన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం, ఆదర్శప్రాయంగా ఈ అభివృద్ధికి సర్వతోముఖంగా అన్ని వృత్తులవారిని సమీకరించుకొని నాయకత్వం వహించగలిగిన కాంగ్రెస్ ఒక్కటేనని రుజువుపరచగలిగినది.

"స్వరాజ్యసిద్ధిలో కాంగ్రెస్ అంకితమై పోయినదని చెప్పేవారిని, వృత్తులను కాంగ్రెస్ రక్షించి కాపాడలేదని వాదించేవారిని యేమనవలెనో తెలియకున్నది"

చెన్నరాష్ట్ర చేనేత కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి శ్రీ అక్కలం కోటయ్యగారు పురాతనకాలంనుంచి చేనేత పరిశ్రమ పూర్వవైభవమును గూర్చి, అది పతనంచెందిన విధానమునుగూర్చి వివరముగా చెప్పి, గత పదిసంవత్సరాలుగా రక్షణలేక చేనేత పారిశ్రామికుల ఐక్యత ప్రాతినిధ్య సంస్థలుండుటచే పారిశ్రామికుల దైనందిన సమస్యలను సంతృప్తికరంగా పరిష్కరిస్తూ, బట్టల మిల్లుల పోటీనుండి చేనేతపరిశ్రమ రక్షింపాలనే ప్రధానోద్దేశంతో పనిచేస్తున్న చేనేత కాంగ్రెసులో చేనేత వారంతా చేరి, సంఘటిత శక్తితో తమ హక్కులకై పోరాడాలని హెచ్చరించారు.

శ్రీ యిప్పా రామయ్యనాయుడు, శ్రీ [illegible] అయ్యర్, శ్రీ ఆనెం కన్నయ్య నాయుడుగార్లు ఉపన్యసించినమీదట, మహాసభలో తీర్మానాలు చేయబడినవి.

జిల్లా నూలుకోటా హెచ్చించాలని, యిప్పుడు నిజముగా పనిచేస్తున్న మగ్గాలకు నూలు సమానముగా యివ్వాలని, కూలి కంట్రోల్ విధానమును రద్దుచేయాలని, బట్టల యంత్రాల స్థాపనను నిషేధించి, బట్టల యంత్రాల పోటీనుండి చేనేత పరిశ్రమను రక్షించాలని, ఖద్దరు అభివృద్ధికి తీవ్రప్రయత్నం పూనుకోవాలని ప్రభుత్వమును కోరుతూ తీర్మానాలు చేశారు.

శ్రీ కె. కుమారస్వామి చెట్టిగారి అభివందన సముతో సభ జయప్రదంగా ముగిసింది.

## గుంటూరు జిల్లాలో రంగునూలు పంపకం

### 15 వ తేదీ తరువాత కోటాలు రద్దుకాగలవు

జిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

గుంటూరు, ఆగస్టు 2—

గుంటూరు జిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బిట్రా వేంకట సుబ్బారావుగారు ఈ విధంగా ప్రకటన చేస్తున్నారు:

"జిల్లాలో నూలు రేషన్ కార్డులుగల చేనేత కార్మికు లందరికి రంగునూలు సమంగా అందడానికి వీలుగా నూలు పొందవలసిన గడువు ఈ నెల 15 వ తేదీవరకు పొడిగిస్తూ ఈ జిల్లా టెక్స్‌టైల్ అధికారులు రంగునూలు డీలర్లు అందరికి యిటీవల ఉత్తరువులు జారీచేసినారు. సదరు వుత్తరువులలో జూన్ 26 వ తేదీనుంచి ఆగస్టు 15 వ తేదీవరకు పొందవలసిన రంగునూలు గరిష్ట పరిమితి నిర్ణయించబడింది. ఇంతవరకు రంగునూలు ముట్టకుండావున్న కార్డులవారు త్వరపడి 15 వ తేదీలోగా తమకు రావలసిన కోటాను జిల్లాలో వర్తకునివద్దనైనా తెచ్చుకోవచ్చును. 15 వ తేదీనాటికి నిలవవున్న కోటాలు రద్దుకాగలవు. గడువు పొడిగించబడదు."

మద్రాసు, ఆగస్టు 5—

బెంగుళూరు జైలునుంచి తప్పించుకొని పారిపోయిన రంగరాజ్ అనేవానిని మద్రాసుపోలీసులు టీ. బై ర్వేస్టేషనులో నిన్నరాత్రి అరెస్టు చేశారు.

మద్రాసు, ఆగస్టు 5—

అగ్గారావు అనే మారుపేరుతో పాలవేకోటిబార్ అనేవారు మద్రాసు హార్బరు ఆవరణలోకివస్తూండగా పోలీసులు అరెస్టుచేశారు.

# గ్రీసు సరిహద్దు సంఘటనలు

## విదేశ ప్రభుత్వాల జోక్యమే కారణమని రష్యా వాదన

### భద్రతాసంఘసభలో ఓటమి

లేక్‌సక్సెస్, (న్యూయార్క్), ఆగస్టు 4— రాత్రి మిత్రరాజ్యసమితి భద్రతాసంఘ సమావేశంలో గ్రీసు పరిస్థితిపై సోవియెట్ రష్యా ప్రతిపాదించిన తీర్మానం చర్చించబడింది.

సరిహద్దుల సమీపంలో సంఘటనలు జరగడానికి గ్రీక్ ప్రభుత్వమే కారణమని, సరిహద్దుల మధ్య సంఘర్షణలకు గ్రీస్ అంతరంగిక సమస్యలే ప్రధాన కారణమని, ఈ అంతరంగిక సమస్యలు వివాదగ్రస్తం కావడానికి విదేశీయుల జోక్యం కలిగించుకొనడమే కారణమని ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

వెంటనే గ్రీస్‌నుంచి విదేశీసేనలు ఉపసంహరించి, గ్రీసుకు ఇతరదేశాలు చేయగల ఆర్థిక సహాయాన్ని పరిశీలించడానికి ఒక ప్రత్యేక ఉపసంఘాన్ని నియమించాలనికూడా రష్యా ప్రతిపాదించిన తీర్మానంలో వివరించబడింది.

ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ రష్యా ప్రతినిధి అంద్రియా గ్రోమికో ఉపన్యసించారు. గ్రీసుకు కొన్ని విదేశరాజ్యాలు చేస్తున్న ఆర్థిక సహాయం దాన్ని ఆర్థికంగాను, రాజకీయంగాను దాస్యశృంఖలాలతో బంధించడానికి వేస్తున్న ఎత్తు తేనని మిస్టర్ గ్రోమికో అన్నారు.

తుదకు ఈ తీర్మానంపై ఓటుతీసుకోగా రష్యా ఓడిపోయింది. తీర్మానానికి అనుకూలంగా రెండు ఓట్లు, ప్రతికూలంగా 9 ఓట్లు వచ్చాయి. పోలెండు, రష్యాలుమాత్రమే తీర్మానానికి అనుకూలంగా ఓటు చేశాయి.

# పత్రికా స్వాతంత్ర్యం

## మిత్రరాజ్యసమితి సభలో [illegible]దాలున్న ఇండియా ప్రతిపాదన గెలుపు

లేక్‌సక్సెస్, ఆగస్టు 5— [illegible] జరగనున్న మిత్రరాజ్యసమితి సమావేశం పత్రికా స్వాతంత్ర్యం, వార్తా ప్రచురణ [illegible] గురించి పరిశీలించి, వార్తాప్రచారక [illegible] ధనికవాదుల చేతుల్లో పడిపోతే పత్రికా [illegible]నికి గొడ్డలిపెట్టు కాగలదు కనుక, [illegible] నిరోధించేందుకై సూచనలు చేయవలసిం[illegible] ఇండియా చేసిన ప్రతిపాదన గతరాత్రి మిత్ర[illegible] ఆర్థిక, సాంఘిక కౌన్సిల్ ప్రత్యేక [illegible] ఆమోదించబడింది.

[illegible] జరిగిన ఓటింగులో బ్రిటిష్ పాల్గొనలేదు. ఇండియా ప్రతిపాదనకు అంగా 13 మంది ఓటుచేశారు. ప్రతి[illegible]గా ఒకరుకూడా ఓటుచేయలేదుగాని అయిదు సభ్యులు మాత్రం ఓటింగులో పాల్గొనలేదు.

సమావేశం ఎజెండాలో ఈ విషయాన్ని ఇవి ప్రత్యేకసంఘం నిర్ణయించింది.

అంతర్జాతీయ పోటీలో విలువగల స్వాతంత్ర్యం వార్తా సంస్థలకు 'చెక్కెసరకు, శాశ్వతంగా వాటికి కొన్ని రక్షణలు కల్పించవలెనని [illegible] చేసిన మరొక ప్రతిపాదనపై అమెరికా, ప్రతినిధివర్గాలు చేసిన ఆక్షేపణల కారణం. ఈ ప్రతిపాదనలోని మాటలను సవరించ[illegible] ఇండియా ప్రతినిధివర్గం కోరబడింది.

మద్రాసు, ఆగస్టు 4— [illegible]తంలో నారీ స్వాతంత్ర్యదినోత్సవ [illegible] ప్రారంభోత్సవం జరపడానికిగాను ఆగస్టు 13 వ తేదీన శ్రీమతి సరోజినీ నాయుడుగారు మద్రాసు వస్తారని తెలుస్తున్నది. ప్రారంభోత్సవ సమావేశానికి శ్రీమాన్ చక్రవర్తుల రాజగోపాలాచారిగారు అధ్యక్షతవహిస్తారు. వీరిద్దరుకూడా ఆగస్టు 11 వ నాటికి మద్రాసు వస్తారు.


పాదుపైనది
శక్తివంతమైనది
దృఢమైనది



వివరాలకు వ్రాయండి
ది ఉషా సూయింగ్ మెషీన్
నెం. 1, మెలోనీ రోడ్, త్యాగరాయనగర్, మద్రాసు 17



ఆహారము బలము ఆనందము

మానవుని జీవితావశ్యకములో ఈ మూడు గుణములు నిచ్చునది

ముప్పర్తి క్యాషు ఇండస్ట్రీస్ (మోరి) వారి

2 అణాలు -: వేపుడు జీడిపప్పు గుండ్లు :- 4 అణాలు

ప్యాకెట్ల మాదిరిలో అమ్మబడుచున్న

M. C. I బ్రాండుమాదిరి కొనండి

తిరుటకు రుచి శరీరమునకు శక్తి వెల సులభము

సంపూర్ణ అనుభవముగల పనివాండ్రచే శాస్త్ర సమ్మతమైన పద్ధతులతో మా స్వంత ఫ్యాక్టరీలో తయారుచేయబడిన జీడిపప్పులో ప్రశస్తమైన గుండ్లుయేరి, వెన్నకాచిన నేతితో వేయించి, ఉప్పు, పరిశీలించి, ప్యాకింగుచేసి బజారులో అమ్ముటకు పంపబడుచున్నది. ఇవి సర్వావసరములకు ఉపయోగించుటకు వీలగునవి. పిన్నలు, పెద్దలు, రోగులు, పుష్టికోరువారందరు కొనదగినవి.

హోల్ సేల్ వ్యాపారులు:— ముప్పర్తి మహాలక్ష్మీ బ్రదర్సు
జీడిపప్పు టోకు వ్యాపారులు:— మోరి అండ్ బెజవాడ

NB:— మా ప్యాకింగు మాదిరిలో యితరులు తయారుచేయుచున్నారు వాటినిచూచి మోస పోక M. C. I. బ్రాండుమాదిరి కొనండి.


# బ్రిటన్ ఆర్థిక దుస్థితి

## లేబర్ ప్రభుత్వ విధానాలే కారణమని కామన్సులో మిస్టర్ చర్చిల్ నిశిత విమర్శ

### పెద్ద ఇండియాను విడిచివచ్చి, చిన్న పాలస్తీనాకై దేవులాటతగదని హెచ్చరిక

వుడ్‌స్టాక్ (ఆక్స్‌ఫర్డ్‌షైర్), ఆగస్టు 4— యుద్ధకాలంలో బ్రిటిష్ ప్రధానిగా పనిచేసిన మిస్టర్ విన్‌స్టన్ చర్చిల్ జర్మనులు, జపాన్‌వారు పూర్తిగా వోడించబడిన పిమ్మటకూడా ఇంత అనతికాలంలో బ్రిటన్ ఇంత దుస్థితి పాలౌతుందని తాను కలలోనైనా భావించలేదని నేడు ఉద్ఘాటించారు.

ప్రస్తుత లేబర్ ప్రభుత్వం ప్రధాన పరిపాలనా విషయాలలోనేమి, రాజకీయ వ్యవహారాలలోనేమి ఒక నిర్దిష్టమైన సమగ్ర విధానాన్ని అవలంబించక, ఎప్పటికప్పుడు ఎంతతోస్తే అంత చేస్తూవుండడంవల్లనే బ్రిటన్‌కు ఈ దుస్థితి సంప్రాప్తించిందనికూడా అతడు స్పష్టం చేశారు.

మిస్టర్ చర్చిల్ తన జన్మస్థలమైన బ్లెన్‌హీమ్ పాలెస్ ఆవరణలో జరిగిన ఒక పెద్ద సభలో ఉపన్యసిస్తూ పైవిషయాలు తెలియజేశారు. బ్రిటన్ ఆర్థికస్థితిని ఎదుర్కొనేనిమిత్తం బ్రిటిష్‌ప్రభుత్వం చెయ్యబోయే సూచనలనుగురించి, బ్రిటిష్‌జాతి పరిస్థితిని గురించి చర్చించేనిమిత్తం పార్లమెంటులో బుధవారంనుంచి రెండు రోజుల పాటుచర్చజరగనున్నది. ఈ అంశాలను గురించి బహిరంగంగా చర్చించే నిమిత్తమే నేటి సభ యేర్పాటుచెయ్యబడింది. దీనికి 50,000 మంది హాజరైనారు.

లేబర్ ప్రభుత్వం అమెరికానుంచి అప్పు స్వీకరించిన సందర్భంలో అంగీకరించిన షరతులను గురించి విమర్శిస్తూ మిస్టర్ చర్చిల్ ఇలా అన్నారు:

"ఈ ఆంగ్లో-అమెరికన్ అప్పు ఒడంబడిక వలితంగా అమెరికాలో వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇది కేవలం మన సోషలిస్టు ప్రభుత్వంవారి తప్పేకాదు. బ్రిటిష్ ఉద్యోగులు మన కవసరమైన షరతులను గుర్తుగా కొనడంకూడా దీనికి దోహదం చేసింది. ఏమైతేనేమి, అమెరికాలో ధరలు పెరిగిపోవడంవల్ల మనం తెచ్చుకొన్న అప్పు త్వరగా ఖర్చయిపోతున్నది. మనం అనుకొన్న ప్రకారం మనకు కావలసినంత సరకు లభించడంలేదు. మనదేశం ప్రస్తుతం బుణాలపాలై వున్నది. ఈ విషయాన్ని అమెరికా ప్రభుత్వం గుర్తించి, మనకు అవసరమైన సరకును అమెరికావద్ద అప్పుతెచ్చుకొన్న డాలర్లను వినియోగించి ఒక్క అమెరికాలోనే కొనుక్కోవాలనే షరతును కొంతసడలించి,మనం కొంత సరకును మన స్టర్లింగును వినియోగించు కొని మన డొమినియన్ దేశాలలోగాని, కాలనీలలోగాని, కొనుక్కోడానికి అనుమతిస్తుందని ఆశిస్తున్నాను. మనదేశపునరుజ్జీవనానికి మనకుడాలర్లు చాలా అవసరం. మనం యదాస్థితికి వచ్చేసరికి కొంతకాలం పడుతుంది. కనుక అంతకాలంవరకు మనం డాలర్లను వ్యర్థం చెయ్యకుండా జాగ్రత్తగా ఖర్చు పెట్టుకోవలసి వున్నది.

"మరొక ముఖ్యవిషయం: మన సోషలిస్టు ప్రభుత్వం తన చిత్తంవచ్చినట్లు ఎంతతోస్తే అంతచేస్తూ ఒక నిర్దిష్టమైన సమగ్ర విధానాన్ని అవలంబించక పోవడంవల్ల మనం అప్పుగాతెచ్చు కొన్న డాలర్లు పరిశ్రమల పునస్థాపన, ప్రధాన ఆహారపదార్థాల దిగుమతులు మున్నగు అత్యవసర విషయాలకొరకు వినియోగించబడక, అవి అమెరికన్ ఫిల్ములు, పొగాకు, సంద్లు మొదలైన వస్తువులకొరకు అమెరికాలోనే వెచ్చించబడుతున్నవి.

"మనం తెచ్చుకొన్న అప్పంతా ఇంచుమించుగా ఖర్చుఅయిపోయేవరకు మన ప్రభుత్వం ఈవిధంగా ఉపేక్షచేసింది. రేపు బుధవారం పార్లమెంటు చర్చలో మిస్టర్ అట్లీ మన దేశానికి ప్రాప్తించిన ఆర్థిక దుస్థితిని ఎదుర్కొనే నిమిత్తం ఏవో సూచనలు చెయ్యబోతున్నారు. ఈ సూచనలు ఒకసంవత్సరం క్రిందటగాని, కనీసంఆరుమాసాల క్రిందటగాని చెయ్యబడివున్నట్లయితే వాటివల్ల మనకు విశేషప్రయోజనం చేకూరివుండేది.

"ప్రభుత్వానికి పరిస్థితులు తెలియకకాదు. కాని వారు ఉపేక్షాభావంతో కచ్చితమైన విధానాన్ని దేనినీ అవలంబించక పోవడమే ఈ దుస్థితికి కారణం. వారు కంట్రోలువిధానాలనుగురించి ఆలోచించడంతో, కొత్తనిబంధనలను తయారుచెయ్యడంతో ఇంతకాలం ప్రొద్దుపుచ్చారు. దేశపు పారిశ్రామికాభివృద్ధిని, జాతీయప్రణాళికలను వారు విస్మరించారు.

"ప్రభుత్వవిధానాలలో విఫలమైనవాటిలో నేలబొగ్గువిధానం ఒకటి. నేలబొగ్గుగనులు ప్రభుత్వపరం చెయ్యడంతో బొగ్గుఉత్పత్తి అర్చు హెచ్చిపోయింది. ప్రస్తుతం యంత్రసామగ్రి వృద్ధిచెయ్యబడినప్పటికీ, కార్మికుల సంఖ్య విశేషంగా హెచ్చించబడి నప్పటికీ 1941 లో కంటె నేడు సాలుకు మన బొగ్గుఉత్పత్తి 1 కోటి 50 లక్షల టన్నులు తగ్గిపోయింది.

"ఈ సంవత్సరం కోశాంగమంత్రి దేశసౌభాగ్యాభివృద్ధి నిమిత్తం యుద్ధానికి పూర్వపు సంవత్సరాలలోకంటె మూడురెట్లు ధనం వ్యయంచేస్తున్నారు. ఫలితం? సౌభాగ్యం మాట అలావుంచి జీవనప్రమాణం తగ్గిపోయింది; పౌరులు అనేక అవసరవస్తువులను మానుకొని జీవించవలసి వస్తున్నది. పైగా, ఇంతకంటె గడ్డుకాలం మనకింకా ముందు రాబోతున్నదని, అది కొన్ని సంవత్సరాలవరకు వుండవచ్చునని ప్రభుత్వం అప్పుడే స్పష్టంచేస్తున్నది."

#### జర్మనీలో బ్రిటిష్ మండలం పరిపాలన

ప్రభుత్వం ధనాన్ని ఏవిధంగా దుబారా చేస్తున్నది వివరిస్తూ మిస్టర్ చర్చిల్ ఇలా అన్నారు:

"ప్రభుత్వం పెద్ద పెద్ద డాలరుమొత్తాలను బ్రిటిష్‌వారి ఆధీనంక్రిందవున్న జర్మనీభాగంలో వ్యయపరుస్తున్నది. దీని ఫలితంగా అచ్చటి ప్రజలో నానాటికీ అసంతృప్తి తీవ్రతరంకావడం తప్ప సత్ఫలితం శూన్యం. ఇదంతా ధనాన్ని వృధాచెయ్యడంకాదా? విజయం సిద్ధించినపిమ్మట జర్మనుల పరిపాలనా వ్యవహారాలు జర్మనులకే అప్పగించి మనం వారికి అవసరమైన సహాయంచేస్తూ వుండవలసింది. అలాగకాక మన ప్రభుత్వం వారి పరిపాలనాభారంయావత్తు తన నెత్తిని పెట్టుకొని దానిని సక్రమంగా నిర్వహించలేకపోతున్నది.

#### పాలస్తీనా విధానం అవివేకం

"బ్రిటన్ సుమహత్తరమైన భారతదేశాన్ని, జర్మాను చేతులార పోగొట్టుకొన్నది. కాని, ఎన్ని కష్టనష్టాలువచ్చినా లక్ష్యపెట్టక ఇప్పుడొక చిన్న పాలస్తీనాను నిలబెట్టుకోడానికి విశ్వప్రయత్నం చేస్తున్నది. ఇంతకంటె అవివేకం మరొకటి వుంటుందా?

"పాలస్తీనాను వదలుకోవడంవల్ల మనకు వచ్చే నష్టమేమీలేదు. సుమారు 30 సంవత్సరాలనుంచి పాలస్తీనా బాధ్యతను మనం స్వయంగా పైనపెట్టుకొని గౌరవప్రదంగా నిర్వహించుకొని వస్తున్నాము. ఈ పాలస్తీనా బాధ్యత మనకు అవసరంలేదని మిత్రరాజ్యసమితికి తెలియచెయ్యవలసిందని సంవత్సరం క్రిందటే నేను మన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాను. కాని, అప్పుడేమి చెయ్యడానికి మన మంత్రివర్గం నిశ్చయించుకోలేక నోరుతెరచి చూస్తూ కాలక్షేపం చేశారు. ఇప్పటికి కూడా పాత అదే చేస్తున్నారు.

"మన అభివృద్ధి ప్రణాళికలను ఆచరణలో పెట్టగల సమర్థమైన ప్రభుత్వం మనకు కావాలి. దేశక్షేమంకొరకు పాటుపడగల సమర్థులకు సముస్తావకాశాలు, స్వేచ్ఛ చేకూరాలి. ప్రజలకు పైకిరావడానికి అవకాశాలు, కార్యోత్సాహం లభించాలి. అప్పుడు వారు ధనాన్ని పొదుపుగా పెట్టిస్తూ, గృహ నిర్మాణ దశతను అలవరచుకోగలుగుతారు. ఇవి లభించకపోతే ప్రజల జీవనప్రమాణం నానాటికి తగ్గిపోయి జీవితం దుర్భరమైపోతుంది. ప్రస్తుత జనసంఖ్యలో కనీసం మూడవవంతు క్షీణించి పోగలదనడానికేమీ సందేహంలేదు.

#### ఆంగ్లభాషాజాతుల సమైక్యతావశ్యకం

"బ్రిటన్ అమెరికాతో ఇతోధిక సంబంధబాంధవ్యాలను పెంపొందించుకోవలసివున్నది. ఈ రెండు దేశాలమధ్య సామాన్య మిత్రత్వం చాలదు. ఆంగ్లభాష మాట్లాడే జాతులన్నీ కలిసి సౌభ్రాతృత్వంతో చెయ్యిచెయ్యికలిపి ఏకత్వంతో పురోగమించిననాడే మనకు ముక్తివున్నది. ప్రపంచంలో సుస్థిర శాంతి స్థాపించబడాలంటే, మానవాళీకంతో అత్యధిక భాగం స్వాతంత్ర్యంతో సౌఖ్యప్రదంగా జీవించాలంటే ఇదొక్కటేమార్గం.

"అయితే, యూరోపియన్ దేశాల సమైక్యతకూడా మిక్కిలి అవసరమే. యూరప్‌సమైక్యతకు, ఆంగ్లభాషాజాతుల సమైక్యతకు మధ్య విభేదమైన సంబంధమేదీలేదు. ఈ రెండుకూడా మొత్తం ప్రపంచ క్షేమంకొరకు స్థాపించబడిన మిత్రరాజ్యసమితికి దోహదం చేస్తాయి.

"కనుక, ఈ యూరోపియన్ రాజ్యాల సమైక్యతా ప్రణాళికను బ్రిటిష్ కన్సర్వేటివ్‌లు పూర్తిగా సమర్థిస్తారని విశ్వసిస్తున్నాను. మిస్టర్ బెవిన్ ఈ ప్రణాళికను తాను ఎన్నడూ వ్యతిరేకించలేదని నేడు కామన్సులో ప్రకటించడం ముదావహం. అతడిప్పుడి ప్రణాళికను

(మిగతా 6వ కాలంలో)

# 1వ పేజీ తరువాయి

## ఇండొనీసియా

రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ అమీర్ షరీపుద్దీన్ జోగ్యకార్తా రేడియోలో ఒక ప్రకటనను బ్రాడ్‌కాస్ట్‌చేస్తూ తమకు భద్రతాసంఘ నిర్ణయం అత్యవసరిగా తెలియజేయబడినందునను, వార్తా సౌకర్యాలు సరిగా లేనందునను తమబలాలు యుద్ధం విరమించడంలో కొంత విలంబన జరగవచ్చునని హెచ్చరించారు.

జులై 20 వ తేదీకి పూర్వం సరిహద్దులకు డచ్‌బలాలు వుపసంహరించబడాలని అన్నారు.

డచ్ ఇండొనీసియన్ వివాదం ఒక కొత్త ప్రాతిపదికపైనే పరిష్కరించబడాలని రిపబ్లిక్ కోరుతున్నదన్నారు. ఇండొనీసియన్ యుద్ధ ఖైదీలను డచ్ అధికారులు విడుదలచెయ్యాలని కూడా సూచించారు.

బిలిటన్, బాంగ్కా, రివొదీవులకు స్వపరిపాలనాధికార ప్రదానం చెయ్యడంద్వారా ఇండొనీసియా యునైటెడ్‌స్టేట్స్ స్థాపనను కోహడమిచ్చే లింగ్గడ్జటి ఒడంబడికను డచ్చివారు ఉల్లంఘించివేశారనీ ఇప్పుడు రిపబ్లిక్ మరొకరాజ్యం మధ్యవర్తిత్వాన్ని గాక అంతర్జాతీయ రాయబారం తీర్పునే వాంఛిస్తున్నదని డాక్టర్ షరీపుద్దీన్ అన్నారు.

యుద్ధం విరమించవలసినదిగా ఉత్తరువు చెయ్యడానికి రిపబ్లిక్ తలపోస్తున్నప్పటికీ, అయితే తమ సైన్యాలన్నిటికీ ఆ ఉత్తరువును అందచేయడంలో కావచ్చు విలంబన కారణంగానేమి, రాజకీయ విషయంలో ఏర్పడిన చిక్కుల మూలంగానేమి దానిని ఆచరణలో పెట్టడానికి కొంత విలంబన కావచ్చునని ఇతడు అన్నాడు.

## బేషరతుగా యుద్ధ విరమణ

### ఉత్తరువు ప్రకటన

యుద్ధవిరమణకు బేషరతుగా ఉత్తరువుచెయ్యడానికే రిపబ్లిక్ నిశ్చయించుకొన్నదనిచెప్పి, ఈ ఉత్తరువును పాలించడానికి ఒక ప్రతినిధివర్గాన్ని ఏర్పాటుచెయ్యనగునని ఇతడు సూచించాడు.

ప్రస్తుతం డచ్‌వారు ఇండొనీసియాలో ప్రోత్సహిస్తున్న ప్రత్యేక స్వపరిపాలన రాష్ట్రాల నిర్మాణానికేగాక తమ విరుద్ధప్రచారానికి కూడా స్వస్తిచెప్పాలని ఇతడు అన్నాడు.

ఇవన్నీ ఒక్కసారిగా జరగడం కష్టమనేమాట రిపబ్లిక్‌కు తెలుసుననీ, అయితే ఈ సూచనలకు రిపబ్లిక్‌కు తప్పక కట్టుబడివుండగలదని కూడా డాక్టర్ అమీర్ షరీపుద్దీన్ అన్నాడు.

డచ్చివారి దురాక్రమణ చర్యలవల్ల, ప్రకటనలవల్ల లింగాడ్జటి ఒడంబడిక ఇక రద్దయిపోయినట్లే లెక్క అనీ, ఆ ఒడంబడికకు తాను బద్ధమైవుండవలసిన అగత్యం లేదనే రిపబ్లిక్‌భావిస్తున్నదనీ అన్నారు.

## భద్రతా సంఘాధ్యక్షునకు కృతజ్ఞతా సందేశం

రిపబ్లిక్ ప్రధాని భద్రతా సంఘాధ్యక్షుడు పారిస్ ఎల్‌ఖోరికి ఒక సందేశాన్ని అందజేస్తూ యుద్ధవిరమణ ఉత్తరువు తమకు చేరిందని తెలిపినట్లు రిపబ్లికనుల ఆధీనంలోగల సురకార్తా రేడియో ప్రకటించింది.

ఉభయపక్షాలనుకూడా యుద్ధం విరమించవలసిందిగా ఆదేశించినందుకు భద్రతా సంఘానికి రిపబ్లిక్ ప్రధాని కృతజ్ఞత తెలియజేశాడనికూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

## ఇప్పుడున్న స్థానాలలోనే డచ్చి సేనల ప్రతిష్ఠ

### నెదర్లెండ్స్ ప్రతినిధి ప్రకటన

బటేవియా, ఆగస్టు 5— యుద్ధవిరమణ ఉత్తరువును డచ్చి బలాలన్నిటికి అందజేయడానికి 36 గంటలు పట్టిందని, అన్నిబలాలకు ఉత్తరువును అందజేయడం పూర్తి అయిందని ఒకడచ్చి ప్రతినిధి నేడు అన్నాడు.

తూర్పు, పశ్చిమ జావాలలోను, దక్షిణ, ఈశాన్య సుమంత్రాలోను కూడా డచ్చి సైన్యాలు ఇప్పుడు ఏస్థానాలలోనైతే వున్నవో అక్కడనుంచే సరిహద్దుల నిర్ణయం జరగగల దన్నాడు.

డచ్ ఇండొనీసియన్ వివాదంలో మధ్యవర్తిత్వం కొనసాగేవరకు తమ ఆధీనంలోని ప్రాంతాలలో డచ్‌వారు సివిల్ ప్రభుత్వ పరిపాలనకు పునఃప్రతిష్ఠాపనకు యత్నిస్తారన్నాడు.

రిపబ్లికన్ బలాలు ప్రస్తుతం ఉన్న స్థానాలలో ఇకముందుకూడా వుండే పక్షంలో వారి యుద్ధవిరమణ ఉత్తరువు సక్రమంగా పాలించబడడానికి అవకాశం వుంటుందన్నాడు.

డచ్చి సైనిక శ్రేణులకు ఇంచుమించుగా 20 మైళ్ల దూరంలోనే ఇప్పుడు రిపబ్లిక్ సైన్యాలున్నాయి.

జావా మధ్య భాగంలో జోగ్యకార్తా చుట్టు 1,50,000 మంది రిపబ్లికన్ సైనికులు కేంద్రీకరించబడివుంటారని, వీరు డచ్చి సైనిక స్థానాలకు కొనసాగే వరకు రాకుండా వుంటే, మధ్యవర్తిత్వం సాగేకాలంలో శాంతిపరిరక్షణకు సదవకాశం వుండగలదనీ డచ్ వర్గాలవారు అభిప్రాయపడుతున్నారని కూడా ఇతడు అన్నాడు.

## జావాకు తూర్పున మధుర దీవిలో భీషణ యుద్ధం

### సురబాయా రంగంలో కూడా

బటేవియా, ఆగస్టు 5— యుద్ధ విరమణ ఉత్తరువు ప్రకటించడానికి పూర్వం జావాకు తూర్పున మధుర దీవిలో డచ్చి [illegible] భీషణయుద్ధం [illegible] జరిగిందని [illegible] ఇండొనీసియా [illegible] సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

సురబాయారంగంలో డచ్చివారి విశృంఖలంగా [illegible] రిపబ్లికన్ [illegible] సైన్యాలతో [illegible] ఈ ప్రకటన తెలుపుతున్నది.

మధుర దీవిపై దండయాత్రజరుపుచున్న ఒక డచ్చినౌకను తిరిగి మురబాయాకు పలాయనం చిత్త

# ఆంగ్‌శాన్ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి జరిగిన కుట్ర

## మిలిటరీ గిడ్డంగులనుంచి ఆయుధాల అపహరణ ఒకభాగమేనట

రంగూన్, ఆగస్టు 4— ఆంగ్‌శాన్ ప్రభృతుల హత్యానంతరం, చాలా మరతుపాకులు, మందుసామగ్రి మిలిటరీ గిడ్డంగులనుంచి దొంగిలించబడిన విషయంలో విచారణ ప్రారంభించిన మిలిటరీకోర్టు కార్యక్రమం పూర్తి అయింది. ఈ మిలిటరీకోర్టు నివేదిక రేపో, ఎల్లుండో ప్రకటించబడుతుంది.

ఈ ఆర్డినెన్స్ డిపోనుంచి దొంగిలించబడిన ఆయుధ సామగ్రిని బర్మా ఫాసిస్టు వ్యతిరేక మండలి ప్రతిపక్ష వర్గాలచేత, బర్మా ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి వినియోగించబడి వుండేదని. అయితే ఇప్పుడు వారి ప్రయత్నాలు అరికట్టబడినవని బర్మా ఉద్యోగులు భావిస్తున్నారు.

గత వారాంతంలో 73 బ్రెన్ తుపాకులు, చాలా మందుసామగ్రి, 36000 బ్రెన్ తుపాకీతూటాలు, మరి కొన్ని ఆయుధాలు జిల్లా అంతటలోను పట్టుబడినవని తారావాడీ జిల్లానుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఆంగ్‌శాన్ ప్రభుత్వం హత్యానంతరం అరెస్టు చేయబడిన బర్మా మాజీ ప్రధాని యుసామ ఆగస్టు 15 వ తేదీలోగా లండన్‌కు విమానంలో ప్రభుత్వం పంపగలదని బర్మా పత్రికలలో ప్రచురించబడిన వార్తలను, బర్మా ప్రభుత్వ ప్రతినిధి నేడు ఖండించారు.

రంగూన్‌కు ఉత్తరంగా 40 మైళ్ల దూరంలో నున్న పెగూ జైలులోని 200 మంది నిర్బంధితులు నిరాహారదీక్ష సమ్మె సాగిస్తున్నారని నేడు ప్రకటించబడింది.

# దేవనాగరలిపిగల హిందీయే రాజభాష కావాలి

## హైదరాబాద్ హిందీ ప్రచారసభ ఆంధ్రశాఖవారి తీర్మానం

గుడివాడ, ఆగస్టు 3— హైదరాబాద్ హిందీ ప్రచారసభ ఆంధ్రశాఖ కార్యవర్గంవారు నిన్న సమావేశమై—ప్రజావరిషత్తువారు, కేంద్ర ప్రభుత్వంవారు తమ వ్యవహారాలన్నిటిలో దేవనాగరలిపిగల హిందీభాషనే ఉపయోగించాలని తీర్మానం చేశారు.

గించేటట్లు చేశామనికూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

## మధుర దీవిపై డచ్చివిమాన పతాకం

బటేవియా, ఆగస్టు 5— మధుర దీవిపైకి వచ్చిన ఒక నెదర్లెండ్ విమానాన్ని రిపబ్లికన్ విమాన శతఘ్నులు మార్చివేసినవని నేడు డచ్చి ప్రభుత్వం ప్రకటించింది.

## తూర్పు ఇండొనీసియా మంత్రివర్గం

### భద్రతాసంఘం జోక్యం ఖండన

బటేవియా, ఆగస్టు 5— ఇండొనీసియా యునైటెడ్ స్టేట్స్‌లో ఒక రాష్ట్రంగా చేరగలదని ప్రతిపాదించబడ్డ తూర్పు ఇండొనీసియా మంత్రివర్గం డచ్ ఇండొనీసియన్ వివాదంలో భద్రతాసంఘం జోక్యం కలిగించుకోడాన్ని తాను ఆమోదించజాలనని అన్నట్లు బటేవియా రేడియో ప్రకటించింది.

# డచ్చి విమానాలపై నిషేధాజ్ఞ

## ఇండియా ప్రభుత్వానికి డచ్ రాయబారి వినతి

హేగ్, ఆగస్టు 4— ఆమ్‌స్టర్‌డంనుంచి ఇండియామీదుగా బటేవియాకు వెళ్లే కె. ఎల్. ఎం. రాయల్ డచ్ విమానాలపై నిషేధాజ్ఞను తొలగించవలసిందని న్యూఢిల్లీలోని డచ్ రాయబారి డాక్టర్ టి. హెచ్. లాంపింగ్ ఇండియా ప్రభుత్వాన్ని కోరినట్లు అధికారపూర్వకంగా తెలుస్తున్నదని నెదర్లెండ్స్ న్యూస్ ఏజన్సీ ప్రకటించింది.

ఇండియా మీదుగా ప్రయాణం సాగించవద్దని ఇండియా ప్రభుత్వం నిషేధించిన మాట నిజమేనని రాయల్ డచ్ ఎయిర్‌లైన్స్ అధికారులు నేడు ధ్రువపరిచారు:

## కరాచిలో 38 మంది ప్రయాణీకులకు ఇబ్బంది

కరాచి, ఆగస్టు 5— డచ్చి విమానాల సర్వీస్ నిషేధించబడినందున ఆమ్‌స్టర్‌డాంనుంచి బటేవియాకు పోయే ప్రయాణీకులు 38 మంది కరాచీలో చిక్కుబడిపోయారని తెలుస్తున్నది.

## డచ్చి ఓడల బహిష్కరణ

### బొంబాయి పైలట్ ఉద్యోగి ప్రకటన

బొంబాయి, ఆగస్టు 4— బొంబాయి పోర్ట్ ట్రస్ట్ సీనియర్ పైలట్ ఉద్యోగి కె. ఆర్. ఎస్. కాన్ట్రైన్ నేడు ఒక ప్రకటనచేస్తూ డచ్చి ఓడలన్నీ—ఏ సామగ్రి సరఫరాలకు ఐయలుదేరినప్పటికీ బహిష్కరించవలెనని [illegible] నిర్ణయం పైలట్ ఉద్యోగులు తమ బాధ్యతపైన తీసుకొన్నారనీ [illegible] యూనియన్ గాని, ఇండియన్ సీమెన్ ఫెడరేషన్ గాని [illegible] సంబంధమూ లేదని అన్నారు.

### బొంబాయి హార్బర్‌లో రెండు డచ్చినౌకలు

బొంబాయి రేవులో "జాంబోర్, ఓస్ఫులా" అనే రెండు ఓడలు వున్నాయి. జాంబోర్ ఓడపైనుండి [illegible] రేవుకార్మికు[illegible] నిరోధించినందున అది అలానే వుండిపోయింది. రెండవ నౌక ప్రయాణం పోర్ట్ ట్రస్ట్ పైలట్ ఉద్యోగుల నిర్ణయం కారణంగా అనిశ్చితంగానే వుంది.

# యూరోప్ దేశాలలో ఇండియా రాయబారుల నియామకం

## నిశ్చయం జరగడానికి కొంతకాలం పట్టవచ్చు

(మన ప్రత్యేక విలేఖరి)

లండన్, ఆగస్టు 4— మిస్టర్ కృష్ణమీనన్ లండన్‌లో ఇండియా తరఫున హైకమిషనర్‌గా నియమించబడడంతో ఇతర యూరోపియన్ రాజ్యాలలో ఇండియా తరఫున ఎవరెవరు రాయబారులుగా నియమించబడతారా అనేప్రశ్న ఉత్పన్నమవడం సహజం.

ఇండియాప్రభుత్వం ఇంకాకొంతకాలంవరకు యూరోపియన్ దేశాలకు పూర్తిగా రాయబారి హోదాగల ప్రతినిధులను పంపదని తెలుస్తున్నది.

ప్రస్తుతం ఇండియాలో నూతనప్రభుత్వస్థాపన సందర్భంలో మంత్రులుగాను, ఇతర పరిపాలకాధికారులుగాను పనిచెయ్యడానికి అనేకమంది సమర్థులు, అనుభవజ్ఞులు అయిన స్త్రీలు, పురుషులు అవసరంవుంటారు గనక ఇండియా ప్రభుత్వం యూరోపియన్ రాజ్యాలకు రాయబారులుగా ఎవరెవరిని పంపాలో నిశ్చయించడానికి కొంతకాలం పట్టవచ్చు.

ఈ సందర్భంలో ఇండియా ప్రభుత్వం సోషలిస్టుపార్టీవారి అభిప్రాయం కోసంకూడా వేచివుండవచ్చును. ఆగస్టు 15 వ తేదీని స్థాపించబడనున్న నూతనఇండియాప్రభుత్వాన్ని సమర్థించబోతున్నదో లేదో సోషలిస్టుపార్టీ ఇంకా తనవైఖరిని సుస్పష్టంగా ప్రకటించలేదు.

సోషలిస్టుపార్టీ నూతన ప్రభుత్వానికి అండగా నిలవడానికే నిశ్చయించుకొనేపక్షంలో ఆపార్టీలోని ప్రముఖులను దేశంలోను, విదేశాలలోనుకూడా ఉన్నత పదవులను స్వీకరించవలసిందని ఇండియా ప్రభుత్వం ఆహ్వానించవచ్చు.

# పాలస్తీనాలో యూదుల ప్రతిహింసా ఘోష

## మరికొంతమంది బ్రిటిష్ సైనికులను ఉరితీయవలెనని విప్లవోద్యమం హెచ్చరిక

జెరూసలెం, ఆగస్టు 4— ఇంకా ఏడుగురు బ్రిటిష్‌సైనికులను ఉరితీయవలసివున్నదని యూదు విప్లవకారుల సంస్థ ఇర్గున్ జివోయీ నిన్న తన రహస్య రేడియోలో బ్రాడ్‌కాస్ట్‌చేసింది. సరిగా ఇదేసమయంలో ఇద్దరుబ్రిటిష్ సైనికులను హత్య చేసినందుకుగాను ప్రతీకారంగా పోలీసులు, సైనికులు కలిసి అమాయిక ప్రజానీకంపై సాగించిన ఘాతుక చర్యలకు తగు ప్రతిఫలాన్ని అనుభవించవలసి వుంటుందని రహస్య యూదీయ రక్షణ సంఘం హగానా కూడా తన రేడియోద్వారా హెచ్చరించింది.

ఈ రెండు హెచ్చరికలు విడివిడిగా, తమ సొంత రేడియోలలో ఈ రెండు సంస్థలచేత గతరాత్రే ప్రకటించబడినవి.

ఈ సంవత్సరం తొమ్మిదిమంది విప్లవోద్యమ నాయకులు ఉరితీయబడినారని, దానికి ప్రతీకారంగా ఇంకా మరికొందరు బ్రిటిష్ సేనానులను ఉరితీయవలసి వున్నదని యూదీయ విప్లవసంస్థ ఇర్గున్ రేడియో ప్రకటించింది. ఆ ప్రకటనలోనే యూదీయ విప్లవోద్యమం ఇంకా ఇలా వివరించింది:

"మా అగ్రనాయకులపట్ల మాకుగల విధ్యుక్తధర్మాన్ని అనుసరించి మాత్రమే మేము పైనను మార్టిన్‌ను (బ్రిటిష్ సేనానులు) ఉరితీశాము" బ్రిటిష్‌వారిని బ్రతికివుండగానే హత్యచేయాలన్నదే తమ ఉద్దేశమని అందుకు తగుదిహ్నం కూడా ఉరితీసినవారిపై వున్నదని ఈ బ్రాడ్‌కాస్టులో యూదీయ విప్లవసంస్థ వివరించింది.

రహస్య యూదీయ రక్షణసంఘం హగానా తన బ్రాడ్‌కాస్టులో వెంటనే ప్రతీకార విధానాన్ని విరిచివేయడానికి తగుకట్టుదిట్టాలు చేయవలసిందని బ్రిటిష్ అధికారులను హెచ్చరించింది.

ఉరితీయబడిన ఇద్దరు బ్రిటిష్ సేనానులను వెదకడంలో హగానా సహాయంచేసింది.

నేడు టెల్ అవీవ్‌లో రెండు సంఘటనలు జరిగినట్టుగా వార్తలు వచ్చాయి.

రెహోవత్, డీర్ యర్కెల్ మధ్యగల రైల్వే లైనును విప్లవకారులు విధ్వంసం చేయడంవల్ల ఒక అరబ్బు మరణించినాడని, మరొకరికి తీవ్రమైన గాయాలు తగిలినవని ఈ వార్తలో వివరించబడింది.

అక్రమంగా వలసవచ్చిన 4500 మంది యూదులను పాలస్తీనానుంచి మూడు నౌకల పంపగా, ఆ నౌకలనుంచి దిగబోమని వారన్నారని, ఈ మూడు నౌకలు దిబెక్ రేవులో వున్నవని నౌకలలోనున్నవారికి చికిత్స చేయడానికై రెడ్‌క్రాస్ సంఘానికి చెందిన ముగ్గురు డాక్టర్లు వెళ్ళినారని పారిస్‌నుంచి ఒక వార్త వెలువడింది.

(3వ కాలం తరువాయి)

తప్పకుండా సమర్థిస్తారని గట్టిగా నమ్ముతున్నాను. ప్రస్తుతం అమెరికా విదేశాంగమంత్రి మిస్టర్ జార్జి మార్షల్ యూరోపియన్ దేశాల సహాయార్థం ఆచరించిన మార్షల్ ప్రణాళిక ఇంతకాలంనుంచి నేను సూచిస్తూవచ్చిన యూరోపియన్ దేశాల సమైక్యతా సిద్ధాంతాన్ని ఆధారంగా చేసుకొనే తయారు చెయ్యబడింది.

"యూరప్‌ను పరస్పర సంబంధంలేని రెండు [illegible] విభాగించడం మంచిదికాదని కొందరు [illegible] వింటున్నాము. అయితే, [illegible] రెండు భాగాలుగా విభాగించాలని [illegible] ఎంతమాత్రంకాదు. ఒకవేళ అట్టి [illegible] అయిపోయినాను ఆ తప్పు మాదికాదు. కాని ఈ రెండు భాగాలలోను విశేషం ప్రకాశించినట్టి [illegible] వారిమధ్య యేర్పడిన విభేదాలు మంచువలె [illegible] యూరప్ యావత్తు ఒక్కటై నిలుస్తుంది.

"నేనిప్పుడు వ్యక్తంచేసిన అభిప్రాయాలన్నీ [illegible], మన దేశీయ, విదేశాంగ విధానాల విషయంలో కన్సర్వేటివ్‌పక్షం అవలంబిస్తున్నాను.

పండిత డి. గోపాలాచార్యులువారి

అయోనా

గర్భాశయ రోగనివారిణి

బాలకాలంగా గర్భాశయ రోగములతో పీడింపబడుచు, మూలబడి మూల్గుతున్న ఆమె నేడు ఆరుగ్యతల నుండి విముక్తి నొంది, సంపూర్ణారోగ్యము, వెనువెంటనే పిండులు, విలాసములలో పాల్గొంటూ ఉత్సాహపూరిత జీవితమును గడుపుచున్నది.

ఆయుర్వేదాశ్రమము లిమిటెడ్ మదరాసు 17



## ఆగస్టు 15

స్వాతంత్ర్య దినోత్సవం

మీ నాయకులకు, బంధు మిత్రులకు శ్రేష్ఠమైన ఇండిపెండెన్స్ గ్రీటింగ్ కార్డులు పంపండి. [illegible] గ్రీటింగ్ కార్డులు కవర్లతో హో డు. [illegible] తపాలా ఖర్చు ఉచితం

గ్రోస్ లెక్కను కొనేవారికి 12½% తగ్గింపు ఆలస్యమైతే ఆశాభంగం, కాబట్టి వెంటనే ఆర్డర్లను బుక్ చేసుకొండి

మాహత్ ఏజెన్సీస్, 6, తంబుచెట్టి వీధి, మద్రాసు



స్వాతంత్ర్యపు దినోత్సవ సందర్భంలో గుడ్డలు తగ్గింపు ధరలు

ఆగస్టు 6వ తేదీ లగాయతు 16వ తారీఖువరకు మావద్ద అన్ని రకముల చీరెలు వగైరా [illegible] మాలు హోల్‌సేలు రేటుపైన 4/ [illegible] విక్రయించబడును. ఇట్లు

గ్రంధి సత్యనారాయణ, చినరాపూరు రోడ్డు [illegible]



అమ్మకానికి

ఎండిన ముడి మేక చర్మాలు, గొర్రె చర్మాలు, ఆవుచర్మాలు లభిస్తాయి. వెంటనే వ్రాయండి [illegible] అండ్ కో 38 మెయిన్‌రోడ్ రాయపురం మద్రాసు



కుష్టు ★ బొల్లి

సగైరా మేహమచ్చలు, వెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స; క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి, (ప్రొప్రయిటరు, బి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.



కాళ్లపై కురుపులు 3 రోజులలో నివారణ

మీకు ఒక్కక్షణం కూడా తోచకుండా పెర్రెక్కించే రీతిగా, కాళ్లపై కురుపులు దురదపెట్టడం, మంటతం ఎప్పుడైనా వుంటుందా? మీ చర్మం బిటలువేయడం, లేత వారలు ఊడిపోవడం, లేక, నెత్తురుకారడం ఎప్పుడైనా సంభవిస్తుందా? ఇటివాధలకు కారణభూతమైన క్రిములు ప్రపంచం అంతటా వ్యాపించివున్నాయి. వాటికి అతెలెట్స్ ఫుట్, సింగపూర్ ఇచ్, దోబీ ఇచ్, అని అనేక పేర్లు వున్నవి. ఇట్టి బాధలను, వాటికి మూలకారణమైన క్రిములను సంహరించినమిదట గాని, నివారించడానికి వీలుపడదు. నిక్సోడెర్మ్ (NIXODERM) అనే నూతన వృష్టివిశేషం దురదను 7 నిమిషాలలో పోగొట్టుతుంది. 24 గంటలలో క్రిములను సంహరిస్తుంది. మూడు రోజులలో చర్మాన్ని మృదువుగా, పరిశుభ్రంగా అద్దంలాగ చేస్తుంది. ఈ నిక్సోడెర్మ్ (NIXODERM) కాళ్ళమీద కురుపులనే కాక, ముఖంమీదగాని, శరీరంమీదగాని తీట, మొటిమలు, కురుపులు, రజాలు, తామర మొదలగునవి ఎంత బాధిస్తున్నా, వాటిని కూడా జయప్రదంగా నివారించగలదని గ్యారంటీ చేయబడినది. అలాగజరగనిచో, ఖాళీప్యాకేజిని తిప్పి పంపితే, సొమ్ము వాపసుచేయబడుతుంది. నేడే మీ కెమిస్టునుకోరి నిక్సోడెర్మ్ (NIXODERM) తెంపా పింపండి. ఈ సంరక్షణ మీకు హామీ నొసగుతుంది.

Nixoderm నిక్సోడెర్మ్ చర్మవ్యాధులకు

RD. 343.

# ఖరగ్‌పూర్ అల్లరులు

## 29 మంది మరణం: 106 మందికి గాయాలు

కలకత్తా, ఆగస్టు 4.—

ఖరగ్‌పూర్ ప్రాంతంలోను, ఖరగ్‌పూర్ సమీప ప్రాంతాలలోను ఇటీవల జరిగిన అల్లరులలో 29 మంది మరణించారనీ, 106 మంది గాయపడ్డారనీ నేడు కలకత్తాకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది. అయితే, ఈ వార్తలు అధికార రీత్యా ధ్రువపడలేదు.

అల్లరులవల్ల రు 3,50,000 ల ఆస్తి నష్టం కలిగినదని అంచనా వేయబడింది. ప్రభుత్వం ఇంతవరకు రు 49,000 లను విరాళంగా యిచ్చింది.

పశ్చిమ బెంగాల్ ప్రధాన మంత్రి డాక్టర్ పి. సి. ఘోష్ అల్లరులు జరిగిన ప్రదేశానికి విమానంలో వెళ్ళి, తిరిగి సాయంత్రానికి కలకత్తా చేరుకున్నారు.

డాక్టర్ ఘోష్ మిద్నపూర్ పట్టణంలో ఒక బహిరంగసభలో ఉపన్యసించారు. శాంతి, భద్రతలను పునస్థాపించవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. [illegible] పరిపాలనావిషయంలో పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టి పక్షపాత బుద్ధి చూపదని ముస్లిములకు హామీ యిచ్చారు.

## బొంబాయిలో కర్ఫ్యూ

బొంబాయి, ఆగస్టు 4.—

ఉత్తర బొంబాయిలోవున్న కొన్ని భాగాలలో [illegible] ఒక వారం రోజులవరకు కర్ఫ్యూ విధించబడింది. రాత్రి [illegible] గంటలనుంచి ఉదయం [illegible] గంటలవరకు యిక్కడ కర్ఫ్యూ అమలులో [illegible].

### పోలీసు కాల్పులు

బొంబాయి, ఆగస్టు 3.—

[illegible] పోలీసులు [illegible] వెల్చారని. ఈ సందర్భంలో గాయపడ్డారని. ఆదివారం సంఘటనలు తెలుపుతున్న ఒక ప్రకటన తెలుపుతున్నది. ఆ ప్రకటనలో ఇంకా ఇలా వుంది: [illegible] కత్తితో పొడవబడినారు. [illegible] గాయాలు [illegible].

[illegible] ఒక [illegible] ప్రేలుడువల్ల ముగ్గురు [illegible]. ఈ సందర్భంలో [illegible] మందిని అరెస్టుచేశారు.

### అమృతసర్‌లో ప్రశాంతి

అమృతసర్, ఆగస్టు 4.—

ఇంతవరకన్నా, అమృతసర్‌లో నేడు ప్రశాంతమున్నది. నగరంలో నేడు ఆరు సంఘటనలు జరిగి, 10 మంది గాయపడినారని తెలుస్తున్నది. [illegible] పల్లెప్రాంతంలో మాత్రమే అల్లరులు జరగలేదు.

### సోమవారంనాటి పరిస్థితి

అమృతసర్, ఆగస్టు 3.—

అమృతసర్‌లో ఇంకా కల్లోలాలు జరుగుతూనే [illegible].

[illegible] సమయంలో కొన్ని సంఘటనలు గలవి. రైల్వే రైలుకు దక్షిణంగావున్న నగర ప్రాంతంలో ఈరోజు మధ్యాహ్నం 12 నుంచి రేపు ఉదయం 5 గంటలవరకు జిల్లా మేజిస్ట్రేటు కర్ఫ్యూను తిరిగి విధించారు.

నగరంలోని వివిధభాగాలలో నేడు ఆరుగురు కత్తిపోట్లకు గురయ్యారు. వీరిలో ఇద్దరికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

ఒక ఫ్యాక్టరీలో బాంబుప్రేలి 14 మంది గాయపడ్డారు.

### బీహార్ గ్రామాలలో పోలీసుల సోదాలు

పాట్నా, ఆగస్టు 3.—

బీహార్ షరీఫ్ సబ్ డివిజన్‌కు చెందిన నాలుగు గ్రామాలలో ఒకేమారు ఆగస్టు 1 వ తేదీన 150 మంది సాయుధ పోలీసులు సోదాలుజరిపి, రైఫిళ్ళు, మరతుపాకీలు, కత్తులు, ఇతర ఆయుధాలు, మందుగుండుసామగ్రి పట్టుకొన్నారు. ఒక సౌర్ గ్రామంలో, దోపిడీదారుడు సాయుధులై ఒక యింటిలోపడి దోచుకొనడంవల్ల పోలీసులు ఈ సోదాలను జరిపారు.

ఈ సందర్భంలో యింతవరకు పలుగురు అరెస్టుచేయబడినారు.

### షోలాపూర్‌లో కర్ఫ్యూ పొడిగింపు

షోలాపూర్, ఆగస్టు 4.—

షోలాపూర్ జిల్లా మేజిస్ట్రేటు నగరంలో అమలులోవున్న కర్ఫ్యూను ఈ ఉదయం 7 గంటల లగాయతు 24 గంటలవరకు పొడిగిస్తూ ఉత్తరువు జారీచేశారు. శనివారం ఉదయం 7 గంటలనుంచి ఇక్కడ కర్ఫ్యూ అమలులోనే వుంది.

శుక్రవారం రాత్రి ప్రారంభమైన అల్లరులలో ఇప్పటివరకు 32 మంది కత్తిపోట్లకు గురయ్యారు. వీరిలో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు.

### కథియవార్‌లో ఆయుధాలజప్తు

[illegible], ఆగస్టు 3.—

ఇక్కడ పోలీసులు కొన్ని ఇళ్ళలో సోదాజరిపి, లైసెన్సులులేని రివాల్వర్లు, ఇతర ఆయుధాలు పొందివున్న కారణాన చాలామందిని అరెస్టు చేశారు.

### లాహోర్‌లో కర్ఫ్యూ పొడిగింపు

లాహోర్, ఆగస్టు 4.—

లాహోర్ నగరంలో కర్ఫ్యూను ఆగస్టు 15 వరకు పంజాబ్ గవర్నర్ పొడిగించారు. కర్ఫ్యూ గంటలు [illegible] మారలేదు. రాత్రి 11 గంటలు మొదలు ఉదయం మూడు గంటల వరకు కర్ఫ్యూ అమలులో ఉంటుంది.

# సరిహద్దు రాష్ట్ర ప్రభుత్వం తొలగించే ప్రయత్నం

## అతి ప్రమాదకారణమని జిన్నా హెచ్చరిక

సిమ్లా, ఆగస్టు 4.—

"అధికారంయొక్క ఆర్భాటంచేతనేమి, అంతకులోవుగానైతేనేమి సరిహద్దురాష్ట్రంలోని డాక్టర్ ఖాన్‌సాహెబ్ మంత్రివర్గాన్ని తొలగించడానికి ప్రయత్నిస్తే విషమపరిస్థితి ఏర్పడగలదు" అని సరిహద్దురాష్ట్రం ఆర్థిక, ప్రచారశాఖలమంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా నేడు పత్రికా విలేకరుల ఇంటర్వ్యూలో అన్నారు.

సరిహద్దురాష్ట్ర మంత్రివర్గానికి అత్యధిక సంఖ్యాకులైన శాసనసభ్యుల, ఓటర్ల బలంకలదని ఖన్నా అన్నారు.

"పఖానిస్తాన్" ఉద్యమం రాజకీయపు ఎత్తు అనదాన్ని ఖండిస్తూ, ఖన్నా ఇలా అన్నారు: "పఖానిస్తానా, లేక పాకిస్తానా అనే ప్రశ్నపై కొత్త ఎన్నికలు జరపాలన్న మా కోరిక ఎందుకు అంగీకారంకాదో మాకు అర్థంకావటంలేదు. పఖానిస్తాన్ భావం నానాటికి ప్రజలలో నాటుకుపోతున్నది. ఎన్నికలలో తమ విజయం తప్పదని పఖానిస్తాన్ ప్రచారకులకు గట్టి నమ్మకం వుంది."

"కొత్త ఎన్నికలు జరపాలని ముస్లింలీగ్‌వారు కోరినట్లైతే మేము పఖానిస్తాన్ ప్రాతిపదికపై కొత్త ఎన్నికలు జరపమని కోరడం అసంగత మేమీ కాదు."

పాకిస్తాన్ రాజ్యాంగ పరిషత్తులో సరిహద్దు రాష్ట్రం ప్రతినిధుల పాల్గొనడం గురించి ఇదివరకు ఏ నిర్ణయమూ జరగలేదని ఖన్నా అన్నారు.

# పంజాబు సరిహద్దు దళం

## మేజర్ రీస్ నాయకత్వాన సంస్థాపన

లాహోర్, ఆగస్టు 4.—

పంజాబులో వివాదగ్రస్తమైన పన్నెండు మండలాలలోను "పంజాబు సరిహద్దుదళం" అనే పేరుతో ప్రత్యేకం ఒక తటస్థ సైనికదళాన్ని రెండు డొమినియన్ల అంగీకారంతో స్థాపించినట్లు ఆ దళనాయకుడు మేజర్ జనరల్ రీస్ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో తెలియజేశారు.

మేజర్ జనరల్ రీస్ సలహాదార్లుగా పాకిస్తాన్ డొమినియన్ బ్రిగేడియర్ మహమ్మద్ అయూబ్‌ఖాన్‌ను, ఇండియన్ యూనియన్ ప్రతినిధిగా బ్రిగేడియర్ దిగంబర సింగ్‌ను నియమించారు.

# నాగోడు సంస్థానం

## ఇండియన్ యూనియన్‌లో చేరడానికి నిర్ణయం

నాగోడు, ఆగస్టు 4.—

నాగోడు సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేర నిర్ణయించుకొన్నట్టు నేడు ప్రకటించబడింది. ఆ విధంగా సంస్థానశాఖకు తెలియజేశారు.

సోమవారంనాడు మతకలహ పరిస్థితిలో ఎట్టి మార్పులేదని అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియాకు ఈ రాత్రి అధికారరీత్యా తెలియవచ్చింది.

షెరన్‌వాలా గేట్ సమీపంలో గతరాత్రి రైలులో వుండి యెవరో బాంబు విసిరివేయగా ఒకరు మరణించారని తెలుస్తున్నది.

దల్ మొహల్లాలో గత రాత్రి ఒక పోలీసుపై ఎవరో బాంబు విసిరివేశారు. అయితే పోలీసుకు గాయం తగలలేదు. ఈ సంఘటన తర్వాత జరిగిన అల్లరిలో మాత్రం ఒక కానిస్టేబిల్ గాయపడ్డారు.

కాశ్మీర్ బజార్‌లో ఈ మధ్యాహ్నం ఒకనిని దుండగీండ్రు ముట్టడించి గాయపరిచారు.

అగజన్‌పురాలో కాలేదని వదలివేయబడివున్న ఒక యిల్లు దగ్ధపరచబడింది. వాడాదెహాలోను హాక్‌నవాల్‌రోడ్డులోను బజాజ్ హట్టాలోను దహన చర్యలు జరిగాయి.

నగరంలోను, నగర పరిసర ప్రాంతాలలోను మామూలుగా పోలీసులు, మిలిటరీవారు, గస్తీ తిరుగుతున్నారు.

### మనవాల గ్రామంపై ఘోరదాడి

లాహోర్, ఆగస్టు 4.—

లాహోర్ జిల్లాలోని మనవాల గ్రామంపై ఈ ఉదయం ఒక ముఠా దాడిచేయడంవల్ల ఒకరు మరణించారు. ఇంకొకరు గాయపడినారు. శాంతి సంస్థాపనకై పోలీసులు ఆ గ్రామానికి పంపబడినారు.

### కలకత్తా పరిస్థితిలో అభివృద్ధి

కలకత్తా, ఆగస్టు 4.—

కలకత్తాలో పరిస్థితి కొంత చక్కబడింది. సాయంకాలం ఐదు గంటలవరకు కలహాలవల్ల ఎవ్వరు మరణించలేదు.

రాత్రి 8 గంటలవరకు [illegible] నగరంలో మూడు సంఘటనలు జరిగాయని, ఆరుగురుమాత్రమే గాయపడ్డారని బెంగాల్ ప్రభుత్వం ఈ రాత్రి ప్రకటనచేసింది.

బెలియాఘాట్ ప్రాంతంలో జరిగినసంఘటనలో బాంబులు, మందుగుండు సామగ్రి ఆయుధాలు ఉపయోగించబడినవి. ఆమ్‌హర్స్ట్ స్ట్రీటుకు చెందిన ఒక భాగంలోకూడా ఇటువంటి సంఘటనే జరిగింది గాని ఎవ్వరూ గాయపడలేదు. బెలియాఘాట్ ప్రాంతంలో పోలీసులు ఒకసారి తుపాకులను పేల్చారు. అయితే ఎవ్వరూ గాయపడలేదు.

### హౌరాలో

హౌరాలోకూడా పరిస్థితి కొంత చక్కబడింది. నేడు మొత్తం 4 సంఘటనలు మాత్రమే జరిగాయి. నగరపోలీసులు సోదాలు జరిపి 26 మందిని అరెస్టు చేశారు.

ఒక ప్రాంతానికి చెందిన ఒక భాగంలో [illegible] ఆయుధాలను, మందుగుండు సామగ్రిని, [illegible] గతరాత్రి పోలీసులు పట్టుకొన్నారు. ఈ సందర్భంలో 83 మందిని అరెస్టు చేశారు.

గౌలబారిలో జరిగివున్న ఒక యిల్లు తగలబెట్టబడింది. ఖిదర్‌పూర్, ఇంట్రాప్రాంతంలో కొద్దిగా అల్లరులు జరిగాయి.

# స్మట్స్ మొండితనం

## మాలపల్లిచట్టాన్ని రద్దుపరచబోడట

న్యూఢిల్లీ, ఆగస్టు 4.—

దక్షిణాఫ్రికాలో భారతీయులకు ప్రతికూలంగా చేయబడిన చట్టాలలో (మాలపల్లిచట్టం సహా) దేన్నీ రద్దుచేయబోవడంలేదని దక్షిణాఫ్రికా యూనియన్ ప్రధాని జనరల్ స్మట్స్ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు వ్రాసినట్టు తెలుస్తున్నది.

ఈ సందర్భంలో పండిట్ నెహ్రూకు జనరల్ స్మట్సుకు ఉత్తర ప్రత్యుత్తరాలు చాలా నడచినవి. మిత్రరాజ్యసమితి చేసిన తీర్మానాన్ని గుర్తించబోమంటేదని జనరల్ స్మట్సు స్పష్టంచేశాడట.

జనరల్ అసెంబ్లీ ఎదుట విచారణకు రావలసి వుంటుంది. ఈ సమస్య ఆ సెంబ్లీ అజెండాలో 20 వ అంశంగా [illegible] బర్చకు రానున్నది. ఆలోగా భారత ప్రభుత్వంవారు మిత్రరాజ్యసమితి తీర్మానాన్ని అనుసరించి జనరల్ అసెంబ్లీకి పంపడానికిగాను ఒక నివేదికను తయారు చేస్తున్నారు.

ఇప్పుడు సమాధానమేమీ సాధ్యంకానందువల్ల దక్షిణాఫ్రికా భారతీయసమస్య మిత్రరాజ్యసమితి

# ఇండియాలోని హైకోర్టు జడ్జీలు

## విధిగా పించనిచ్చి పంపించివేసే ప్రశ్న లేదని

## కామన్సులో మిస్టర్ హెండర్సన్ ప్రకటన

లండన్, ఆగస్టు 4.—

మిస్టర్ ఆర్థర్ హెండర్సన్ (ఇండియా ఉపమంత్రి) నేడు కామన్సులో ఒక ప్రశ్నకు జవాబిస్తూ ఇండియాలోని హైకోర్టుజడ్జీలలో ఎవ్వరినీ తప్పనిసరిగా రిటైర్ కావలసిందిగా పట్టుపట్టే ప్రశ్న ప్రస్తుతం ఉత్పన్నం కాదన్నారు.

మిస్టర్ నియాల్ మెక్‌పర్‌సన్ (కన్సర్వేటివ్ పక్షీయుడు) ఇలా ప్రశ్నించారు:— "ఇండియన్ సివిల్ సర్వీసునుంచి హైకోర్టుజడ్జీలుగా నియమింపబడినవారిని విర్బంధంగా రిటైర్ కావలసిందన్నప్పుడు, వారు న్యాయప్రకారం జడ్జీలుగా 11½ సంవత్సరాలు పనిచేసినా, లేక 60 సంవత్సరాల వయసులో రిటైర్ అయినా, లేక 80 సంవత్సరాల వయసులోవునే ఆరోగ్యకారణాల మూలంగా రిటైర్ అయినా, వారికి రావలసిన అదనపు పింఛనులో కొంతభాగం ఇప్పుడు లభిస్తుందా? అనగా వారికి నష్టపరిహారం ఏదైనా చెల్లించబడుతుందా?"

ఈ ప్రశ్నకు మిస్టర్ హెండర్సన్ ఇలా జవాబిచ్చారు: "వీరి స్థితికి ఇండియన్ సివిల్ సర్వీస్ ఉద్యోగుల స్థితికి గల తేడా ఇది: ప్రస్తుత రాజ్యాంగ విధానంప్రకారం వారిపై కార్యదర్శికి కంట్రోల్ వుండదు. ముమ్మందు ఏర్పడనున్న పాకిస్తాన్, ఇండియా డొమినియన్ ప్రభుత్వాల ప్రతినిధులు న్యాయశాఖను స్వతంత్రంగా వుంచాలనే సూత్రం అతిముఖ్యమైనదని ఆమోదించివున్నారు. అంతట వారి కోరికపై ప్రస్తుతం, ఇండియాలో జడ్జీలుగా పనిచేస్తున్నవారి ఉద్యోగ షరతులు, వారి హక్కులు, పదవికాల పరిమితిని గురించిన హామీ ఇండియన్ ఇండిపెండెన్సు చట్టంలో సెక్షన్ 10 (2) (బి) లో చేర్చబడింది.

"ఈ జడ్జీల స్వతంత్రతకు భంగం కలిగేటట్లుగా రాజ్యాంగ విధానంలో తీవ్రమైన మార్పులు జరిగేపక్షంలో, వారికి అదనంగా రావలసిన పించనువాటాను ఇప్పించడానికి రెండు డొమినియన్ ప్రభుత్వాల ప్రతినిధులు అంగీకరించివున్నారు. ఈ పరిస్థితిలో న్యాయశాఖ శాసనరీత్యా కార్యవర్గాలలో సంబంధంలేకుండా స్వతంత్రంగా వుండేటంతకాలం, హైకోర్టుజడ్జీలకు అదనపు పించనునుగాని, నష్టపరిహారాన్నిగాని కోరడానికి అర్హతవుండదని బ్రిటిష్‌ప్రభుత్వం నిశ్చయించుకున్నది."

మిస్టర్ వుడ్రో వైయాట్ (కార్మికపక్ష ప్రతినిధి):— "ఇండియాలోగాని, పాకిస్తాన్‌లోగాని పనిచేయడానికి కలకత్తా పోలీసుశాఖకు చెందిన బ్రిటిష్ సబార్డినేట్ ఉద్యోగులు సమ్మతించడంలేదు. వారి విషయంలో ఎట్టి ఏర్పాటు చేయబడుతున్నది?"

మిస్టర్ హెండర్సన్:— "ఇండియన్ ఇండిపెండెన్సు చట్టంపై రెండవసారి చర్చసాగిన సందర్భంలో ప్రధానమంత్రి తెలిపినప్రకారం కేంద్ర ప్రభుత్వం క్రింద నేమి, రాష్ట్రీయ ప్రభుత్వాల క్రింద నేమి పనిచేస్తున్న ప్రభుత్వోద్యోగుల అందరి విషయంలోను ప్రస్తుతం వున్న ఉద్యోగవర్ధకులు, షరతులు ఇకముందు కూడా వర్తిస్తాయని భారతీయపక్షాల నాయకులందరూ వాగ్దాన మిచ్చివున్నారు. ఆ వాగ్దానం ఈ రకం ఉద్యోగుల విషయంలో కూడా వర్తిస్తుంది.

"ఒక ఉద్యోగి కలకత్తా పోలీసు శాఖలో పనిచేయడానికి ఇష్టపడనిచో, అతని ఉద్యోగషరతులను బట్టి అతని విషయమై రాష్ట్రీయ ప్రభుత్వమే నిర్ణయించవలసి వుంటుంది."

బ్రిగేడియర్ లో:— "1948 జూలై 1 వ తేదీ లగాయతు భారతసైన్యంలో కొందరు బ్రిటిష్ ఉద్యోగులు పనిచేసివున్నారు. ఇంకా ముమ్మందు పనిచేయబోతారు. వారు ఇండియాలోని సైన్యంలోగాని, పాకిస్తాన్‌లోని సైన్యంలోగాని ప్రస్తుతం పనిచేస్తున్నారు. వారు తర్ఫీదు పొందిన సేవలను పురస్కరించుకొని, "1948 జూలై 1 వ తేదీ అనంతరం ఉన్నతోద్యోగాలలోకి ప్రామోట్ చేయబడిన ఉద్యోగులకు ఆ ఉన్నతోద్యోగాన్నిబట్టి రావలసిన 'హక్కు పెన్షన్ లభించు' దనే హామీ, గనుక రద్దుచేయిస్తారా? ఈ దాలింగ్ 1946 జూలై లగాయతు అమలులోకి రావలసినదిగా 1947 జూలైలో ఏవిధంగా ప్రకటించబడింది?"

మిస్టర్ హెండర్సన్:— "ఇండియన్ సర్వీసు ఉద్యోగుల పించనులు బ్రిటిష్ కోర్టు ప్రాతిపదికపై నిర్ణయించబడి వున్నవి. మీరు ఉదహరించిన దాలింగ్ 1946 ఏప్రిల్ లగాయతు బ్రిటిష్ కోర్టులో వున్నది. సరి మార్పు వరకు ఆ దాలింగ్ ఇండియన్ సర్వీస్ విషయంలో వర్తించడంలేదని గుర్తించబడింది. ఈ విషయమై సైన్యంతో ఇండియా మంత్రి ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తున్నారు."

కమాండర్ నోబుల్ అడిగిన మరొక ప్రశ్నకు మిస్టర్ హెండర్సన్ ఇలా జవాబిచ్చారు: "ఇండియన్ ఆర్మీసెన్స్ ఫ్యాక్టరీలలో భారత ప్రభుత్వంచే నియమించబడిన యూరోపియన్ ఉద్యోగుల విషయంలో 7,118 కమాండ్ పత్రంలోని నష్టపరిహారం చెల్లింపువిధానాన్ని వర్తింపజేశారు."

"ఇండియా మంత్రిచే నియమించబడినవారికి నష్టపరిహారంకోరే అర్హత విషయమై ప్రస్తుతం ఆలోచింపబడుతున్నది. వీరైనంత త్వరలో ఆ విషయాన్ని కమాండర్ నోబుల్‌కు తెలియజేస్తాను."

కమాండర్ నోబుల్:— "ఈ యూరోపియన్ ఉద్యోగులు తమ ప్రావిడెంట్‌ఫండు, సెలవు విషయమై ముఖ్యంగా ఆందోళన చెందుతున్నారన్న సంగతి మీకు తెలుసా?"

అంతట మిస్టర్ హెండర్సన్ ఈ విషయాలను గురించి కూడా ఆలోచింపబడుతుందని అభియమిచ్చారు.

# ఫార్వర్డ్ బ్లాక్

## సోషలిస్ట్ రిపబ్లికన్ పార్టీతో సమైక్యం చేయవలెనని

## నాగపూర్ సభలో తీర్మానం

నాగపూర్, ఆగస్టు 3.—

ఆదినివేశ ప్రతిపత్తి అంగీకరించే విషయంలోను, భారత విభజనకు సమ్మతించే విషయంలోను కాంగ్రెస్ హైకమాండ్‌తో ఫార్వర్డ్ బ్లాక్‌కు ఎట్టి అభిప్రాయభేదాలువున్నా, సి. పి. రాష్ట్రంలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవాలలో ఫార్వర్డ్ బ్లాక్ ప్రచారకులు పాల్గొనవలెనని నాగపూర్ నగర ఫార్వర్డ్ బ్లాక్ గతరాత్రి సభ జరిపి నిర్ణయించింది. సభకు శ్రీ ఆర్. యస్. రూయికర్ అధ్యక్షత వహించారు.

అయితే, ఫార్వర్డ్‌బ్లాక్ ప్రచారకులు, ఆగస్టు 15 వ తేదీన విడిగా సభలు జరిపి, భారత సైన్యంలోని పెద్ద ఉద్యోగాలలో బ్రిటిష్‌వారిని నియమించడంగురించి, తదితర ప్రధాన సమస్యలు గురించి తమతమ అభిప్రాయాలను స్పష్టపరచుకోవచ్చునని వివరపరచింది.

బేరార్ ప్రజల పోరాటాన్ని బలపరుస్తూ సభ ఒక తీర్మానం చేసింది.

శరత్‌చంద్రబోస్ కొత్తగా, సోషలిస్ట్ రిపబ్లిక్ పార్టీని స్థాపించడంపట్ల హర్షం తెలుపుతూ సభ ఒకతీర్మానాన్ని ఆమోదించింది.

నేతాజీ సుభాస్ చంద్రబోస్ కార్యక్రమాన్ని, విధానాన్ని శరత్‌బోస్ పార్టీ అంగీకరించడం వల్ల ఫార్వర్డ్ బ్లాక్‌ను ఆ పార్టీతో సమైక్యం చేయడానికై తగు చర్యలను తీసుకొనవలసి ఫార్వర్డ్ బ్లాక్ అధ్యక్షుడు సర్దార్ శార్దూల్ సింగ్‌ను సభకోరింది.

# సింధునుంచి ఆహారపదార్థాలు

## తిరుగు ప్రాంతాలకు సరఫరా చేయడానికి కృషి

కరాచీ, ఆగస్టు 3.—

భారత ప్రభుత్వం ఆహారశాఖ రీజనల్ కమీషనర్ మేజర్ జనరల్ ఎ. వి. ఆర్నాల్డ్ నేడు లాహోర్‌నుంచి విమానంలో ఇక్కడికివచ్చారు.

కొద్దిరోజులు ఇక్కడవుంటి, సింధు ప్రభుత్వోద్యోగులనుకలుసుకొని ప్రాథమికప్రణాళికప్రకారం తిరుగు ప్రాంతాలకు ఆహార పదార్థాలను సరఫరా చేసే విషయమై ఈయన సంభాషిస్తారట.

### ఆర్నాల్డ్ ఆశాభావం

కరాచీ, ఆగస్టు 4.—

పాకిస్తాన్ రాజ్యస్థాపనజరిగినతర్వాత కూడా సింధు ప్రభుత్వంవారు గోధుమ, బియ్యం, తవుడు ఎగుమతి చేస్తామని భారత ప్రభుత్వంవారికి యిదివరలో చేసిన వాగ్దానాలను నిలబెట్టుకుంటారు.

ఈ వార్తను యిప్పుడిక్కడికి ఉన్న ప్రాంతీయ ఆహార శాఖకమీషనర్ మేజర్ జనరల్ ఆర్నాల్డ్ ప్రకటనచేస్తూ, ఆగస్టు 15 వ తేదీ తర్వాత ఇండియన్ డొమినియన్‌లోని తిరుగుప్రాంతాలకు సింధురాష్ట్రంనుంచి సుమారు 40,000 టన్నుల ధాన్యం సరఫరా చెయ్యబడగలదన్నారు.

ఓడలలోను, రైలుద్వారా ఈ రుగుతున్న ఆహారధాన్యం రవాణా సంతృప్తికరంగానే ఉన్నదనికూడా ఆయన చెప్పారు.

# శ్రీ జి. వి. మవ్లాంకర్

## రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా ఎన్నిక

బొంబాయి, ఆగస్టు 4.—

రాజ్యాంగపరిషత్తు సభ్యత్వానికి రాజీనామా యిచ్చిన శ్రీ ఎల్. ఎమ్. మనేగారి స్థానంలో శ్రీ జి. వి. మవ్లాంకర్ [illegible] కానబడ్డారు.

[illegible]

# భారతీయ విమానంపై దౌష్ట్యం

## దచ్చి ఆరోపణలకు పట్నాయక్ సమాధానం

కటక్, ఆగస్టు 3.—

జోగ్జకార్తా దగ్గర ఇటీవల డచ్చి విమానాలు కాల్చివేసిన భారతీయవిమానం తనకు నిర్దేశించబడ్డ మార్గాన్ని అనుసరించి ప్రయాణం చెయ్యలేదంటూ బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి చేసిన ఆరోపణను ఆ విమానాన్ని ముందునడిపిన భారతీయ వైమానికుడు ఒరిస్సా అసెంబ్లీసభ్యుడు అయిన మిస్టర్ బి. పట్నాయక్ సమాధానమిస్తూ అంతర్జాతీయ విమానయానంలో నిర్దిష్టమార్గం ఏదీ వుండదని, బయలుదేరే చోటునుంచి చేరేచోటుకు అది చేరుకొనే వేళనుగురించి తెలియజేయడమే అవసరమని అన్నారు.

ఈ సందర్భంలో తన విమానానికి సింగపూర్ కంట్రోల్‌టవర్ బయలుదేరవచ్చుననే సూచన చేసిందనీ, జోగ్జకార్తాకు చేరదగు వేళకూడా తెలియచేసిందనీ, కాగా అంతర్జాతీయ విమానయానం బాధ్యత పూర్తిగా నెరవేర్చబడినట్లేనని ఈయన అన్నారు.

మిస్టర్ పట్నాయక్ ఇంకా ఇలా అన్నారు. "ఇండోనీషియాలో యున్న ఒక డచ్చి సైనిక ప్రతినిధి అన్నట్లు ఇది మహాపరాధం కాబోదు. వాతావరణం అనుకూలంగాలేక విమానం మరో మార్గాన్ని అనుసరించినంత మాత్రాన దానిని కూల్చివేయాలనే సూత్రం ఎక్కడా లేదు.

"డచ్చివారు న్యాయవిరుద్ధంగా వర్తించలేదన్న మలయా గవర్నర్ సెక్రెటరీ జనరల్ ప్రకటన కూడా సముచితం కాదు.

"ముఖ్యంగా డచ్చి విమానాన్ని జోగ్జకార్తాలో భారతీయ విమానం వచ్చేవరకు వేచివుండవలసినదిగా ఆదేశించి పంపించినట్లే కనిపిస్తుంది.

విమానం జోగ్జకార్తా చేరుకొనేవేళ మార్గంలోని రేడియోస్టేషనులకు విమానం వైర్లెస్‌ద్వారా తెలిపింది. విమానాశ్రయంలో దిగడానికి పదినిమిషాలకు పూర్వం ఏ విమాన మైనా వైర్లెస్‌ద్వారా వార్తాప్రసారం నిలిపివేస్తుంది. ఆ సమయంలోనే దాడి జరపవలసిందిగా డచ్చి వైమానికులకు ఉత్తరువు చేసి ఆ విమానాన్ని పంపినట్లు కనిపిస్తుంది.

"మా విమానానికి రెడ్‌క్రాస్ గుర్తులు లేవు. కాని అంతకు ముందురాత్రి సింగపూర్‌లో ని బ్రిటిష్ రేడియో జోగ్జకార్తాకు బయలుదేరే భారతీయ విమానం ముందుగా కాని పోతున్నదని ప్రకటించింది.

"ఇది దుశ్చింతలో సాగించిన దురాగతం. ఈ సందర్భాన ఎట్టి సాకులను ఇండియా ప్రభుత్వం అంగీకరించదనే నా నమ్మకం."

# సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్

## బిరుద పరిత్యాగం

మద్రాసు, ఆగస్టు 4.—

రాజ్యాంగ పరిషత్ సభ్యుడు సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ కూడా తన దివాన్ బహదూర్, సర్ బిరుదాలను పరిత్యజించినట్లు నేడు వైస్రాయికి జాబు వ్రాశారు.

ఈ సందర్భంలో ఆయన ఇలా ప్రకటించారు: "విదేశ బిరుదాలను రద్దుచేయాలని, వాటిని భారతీయులు అంగీకరించరాదని, నూతన భారత రాజ్యాంగంలో గల నిబంధనలనుబట్టి, రాజ్యాంగ పరిషత్ సభ్యుడను, కాని స్వతంత్ర భారత పౌరుడను అయిన నేను బ్రిటిష్ ప్రభుత్వం గౌరవ మర్యాదలు అవసరంలేదని భావిస్తున్నాను, కాగా, నేను నా సర్ బిరుదాన్ని, దివాన్ బహదూర్ బిరుదాన్ని పరిత్యజిస్తున్నాను. వైస్రాయికి ఈ సంగతి త్వరలో తెలియజేస్తున్నాను."

# భారతీయుల బహిష్కరణ[illegible]

## భారతప్రభుత్వంలో సంప్రతించడానికి బర్మా సంసిద్ధత

న్యూఢిల్లీ, ఆగస్టు 4.—

బర్మాకు భారతీయులవలసవిషయమై బర్మా ప్రభుత్వం భారతప్రభుత్వంతో సంప్రతించడానికి ఇష్టపడుతున్నదని తెలుస్తున్నది. ప్రస్తుత బర్మా కల్లోలపరిస్థితిలో ఈలాటిసంప్రతింపులు అవసరమని బర్మాప్రభుత్వం భావించిందట. కాని ఈ సంప్రతింపులు వెంటనే జరిగే సూచనలు కనిపించడంలేదు.

# 'త్రివర్ణ పతాకాన్ని గౌరవించాలి'

## బీహార్ ముస్లిం విద్యార్థులకు వినతి

పాట్నా, ఆగస్టు 4.—

ప్రజాసంస్థలకు చెందిన భవనాలపైన, విద్యాలయాలపైన త్రివర్ణ పతాకాలను ఎగురవేసే సందర్భంలో, గత సంవత్సరంలోవలె, ఈ యేడు వివాదాలకు దిగవద్దని బీహార్ రాష్ట్రంలోని ముస్లిం విద్యార్థులను బీహార్ ముస్లిం విద్యార్థి సమాఖ్య అధ్యక్షుడు కోరాడు.

విద్యార్థి వసతిగృహాలపైన కూడా త్రివర్ణపతాకాన్ని ఎగురవేయడానికి అంగీకరించమనీ, ఇప్పుడది కుల, మత, వర్గ, వర్ణ విచక్షణలేని ఇండియన్ యూనియన్ జాతీయ చిహ్నమవడంవల్ల ఆ పతాకాన్ని గౌరవించాలనీ ఆయన వినతిచేశాడు.

# తూర్పుపంజాబ్ ప్రభుత్వ కార్యాలయాలు

## సిమ్లాకు మార్పు ప్రారంభం

లాహోర్, ఆగస్టు 4.—

తూర్పు పంజాబ్ ప్రభుత్వ కార్యాలయాలు లాహోర్‌నుంచి సిమ్లాకు నేటినుంచి మార్చబడుతున్నవి. ఈ పని ఆగస్టు 8 నాటికి పూర్తికావచ్చు

# బెంగాల్ సరిహద్దు నిర్ణాయక సంఘం

## ఈ వారంకడపట అంతిమ నిర్ణయ ప్రకటన

కలకత్తా, ఆగస్టు 4.—

బెంగాల్ సరిహద్దు నిర్ణాయకసంఘం నేడు సిల్హెట్ సమస్యను విచారణ చేసిన సందర్భంలో కాంగ్రెస్, హిందూ మహాసభవారు సమష్టిగా మెమోరాండం అందజేశారు. సిల్హెట్‌లోని శ్రీమంగళ్, కమల్‌గంజ్, కులావురా, బాన్యాచాంగ్, నాబీగంజ్, దేరాయి-ఈ ఆరు థానాలు ముస్లిమేతర అధికసంఖ్యాక ప్రాంతాలు గనుక, వీటిని అస్సాంలో చేర్చాలని మెమోరాండంలో కోరారు.

ముస్లింలీగ్‌వారు, తూర్పు బెంగాల్ ప్రభుత్వమూ వేర్వేరు మెమోరాండములు అందజేశాయి. పూర్తా సిల్హెట్ జిల్లాతోపాటు కామరూప్ జిల్లాలోని మూడు థానాలు, బ్రహ్మపుత్రనదికి దక్షిణంగావున్న రూర్చు, పశ్చిమ దామరియాలోని రెండు బస్తీలు, గోల్‌పారా జిల్లా అంతా, గారో, ఖాసీకొండలు, దార్జిలింగ్, జాల్‌పేట, కూచ్‌బిహార్, పూర్ణియాజిల్లాలోని ఎక్కువభాగము పాకిస్తాన్‌లో చేరాలని ముస్లింల వాంఛ.

బెంగాల్ సరిహద్దు నిర్ణాయక సంఘం విచారణ తర్వాత, ఈ వారం కడపట సంఘాధ్యక్షుడు సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్‌తో సమావేశం జరుపుతారని, ఈ సమావేశం తరువాత అంతిమనిర్ణయం ప్రకటింపబడుతుందని తెలుస్తున్నది.

# తూర్పు బెంగాల్‌లోని మైనారిటీల రక్షణ

## పశ్చిమ బెంగాల్ ఏజెంట్-జనరల్ నియామకం ఆవశ్యకమని

## శ్రీ పి. ఎన్. బెనర్జీ సూచన

కలకత్తా, ఆగస్టు 4.—

తూర్పుబెంగాల్‌లోని హిందువుల రక్షణకుగాను కలకత్తా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ పి. యన్. బెనర్జీ కొన్నిసూచనలు చేస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తూర్పు బెంగాలులో ఢాకా ప్రధానస్థానంగా చేస్తూ ఏజెంటు జనరల్‌ను నియమిస్తే యుక్తంగా ఉంటుందని సూచించారు.

ఆ ఏజెంట్ జనరల్ తూర్పు బెంగాల్‌లోని మైనారిటీ జాతివారికి సంబంధించిన విషయాలన్నింటినీ తూర్పుబెంగాల్ ప్రభుత్వంతో సంప్రతించి నిర్ణయించవచ్చునని ఆయన వివరించారు. తూర్పు పాకిస్తాన్ డొమినియన్ ఇండియన్ యూనియన్‌లోని ముస్లిములకుకూడా భయమేమీ లేకుండ దానికి యిట్టి రక్షణనే కోరితే అందు కంగీకరించదగునని ఆయన అభిప్రాయం.

తూర్పు బెంగాల్‌లో 1200 హైస్కూల్సు, 25 కాలేజీలు ఉన్నవి. తూర్పు బెంగాల్‌లో మైనారిటీ జాతివారి చారిత్రక విజ్ఞాన సంస్కృతుల రక్షణకై తూర్పు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు రెండు, ఆ రాష్ట్రాలలోని విశ్వవిద్యాలయాలు ఆ సందర్భంలో వెంటనే రాయబారాలు జరపడం యుక్తమని కూడా శ్రీ బెనర్జీ ప్రతిపాదించారు.

# ఛోటా నాగ్‌పూర్

## ప్రత్యేకరాష్ట్రంగా వుండవలెనని శ్రీ లక్రా వాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 4:—

నవభారతంలో ఛోటానాగపూర్ ప్రత్యేక రాష్ట్రంగావుండవలెనని తాంచి ఆదివాసి నాయకుడు శ్రీ బి. లక్రా గతవారంలో గాంధీజీకి స్వయంగా తెలియజేశారు.

ఈ విషయంలో గాంధీజీ ఖచ్చితంగా ఏమీ చెప్పలేదట. కొద్దిరోజులనుంచి తనను కలుసుకోమని మాత్రం శ్రీ లక్రాను గాంధీజీ కోరారట.

ఈ సందర్భంలో రాజ్యాంగపరిషత్తు రాజ్యాంగ సలహాదారు సర్ బి. యన్. రావును కూడా శ్రీ లక్రా కలుసుకొన్నారు. ప్రాంతీయ పరిపాలనా ప్రతిపాదననే ఆదివాసులు అంగీకరించాలని సర్ బి. యన్. రావు సలహా యిచ్చారట.

ఆదివాసుల సమస్యగురించి శ్రీ లక్రా రాజ్యాంగ పరిషత్తుకు ఒక మెమొరాండంను అందజేస్తారని తెలుస్తున్నది.

# పి. బి. సీల్‌పై అభియోగం

## ఫౌంటెన్‌పెన్‌లు దొంగిలించాడని

లండన్, ఆగస్టు 2.—

ఇంగ్లాండులోని భారతీయ కాంగ్రెస్‌సంఘాధ్యక్షుడు 48 ఏండ్ల సుప్రసిద్ధ పత్రికారచయిత పి. బి. సీల్ నేడు లండన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరయ్యారు. పి. బి. సీల్‌పై జోసెఫ్ శవరినాదన్ అనే ఇండియన్ బారిస్టర్ ఫౌంటెన్‌పెన్‌ను దొంగిలించారనే నేరంమోపబడింది. డి. మెనర్స్ నాట్ అనేఆమె కలాన్నికూడా దొంగిలించినట్టు సీల్‌పై నేరంమోపబడింది.

ఈ సందర్భంలో పోలీస్‌వారు కోర్టులో 10 ఫౌంటెన్‌కలాలు హాజరుపర్చారు. వాటిలో ఒకటి తనదని నాట్ సతి గుర్తించింది.

శవరినాదన్ వాఙ్మూలమిస్తూ, సీల్ తనకలాన్ని ఒకరోజు వ్రాసుకొనడానికి ఇమ్మన్నాడని, మరల తిరిగి అడుగగా దానిని తాకట్టుపెట్టినట్లు సీల్ తనతో అన్నాడని తెలిపారు.

తాను నిర్దోషినని సీల్ వాదించాడు. తనపై ఇలాటి నేరం మోపడానికి ఏదో కుట్ర వుందని సీల్ అన్నారు.

ఆగస్టు 8 వ తేదీకి విచారణ వాయిదా పడింది.

# హైదరాబాదుకు బియ్యం, గోధుమలు

హైదరాబాద్, ఆగస్టు 4:—

హైదరాబాదుకు భారత ప్రభుత్వం ఆగస్టు మాసానికి 9 వేల టన్నుల బియ్యం, 6 వేల టన్నుల గోధుమ, గోధుమపిండి, 3 వేలటన్నుల జొన్నలు కేటాయించినట్టు తెలుస్తుంది.


# హోప్‌లెస్

అతిసారానికి, జిగట, రక్తవిరోచనాలకి అద్భుతమైన ఔషధం.

అతిసారం, జిగట, రక్త విరోచనాలు, వాంతులు, ఇబ్బునవల్లవచ్చిన జ్వరం వీటిని తగ్గించును. అసాధ్యమైన జబ్బులన్నీ ఈ మందుకి సాధ్యమౌతాయి.

6 మాత్రలు గల ప్యాకెట్ 6 అణాలు.

# క్యాప్‌సినాల్

దగ్గు, రొంపల్ని అశ్రద్ధగా చూడకండి

ఎందుకంటే [illegible] రకరకాల వ్యాధుల్ని తెచ్చిపెడుతుంది, [illegible]

క్యాప్‌సినాల్" సహాయపడుతుంది. దగ్గులు, రొంపలు, ఇన్‌ఫ్లుయంజా మొదలైన వ్యాధుల్ని నివారణ చేస్తుంది. 6 మాత్రలు గల ప్యాకెట్ 4 అణాలు.

4 ప్యాకెట్లకు తక్కువ వి. పి. లో పంపబడవు.

అన్నిషాపులలోనూ దొరకును

ది లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ

చిక్‌పేట బెంగుళూరుసిటీ

# మూలవ్యాధి నివారిణి

[illegible] వైద్యుల్ని ఆవేదనపెట్టుతుంటే తిరిగి రాకుండా నివారించును. [illegible] లేపనం. మీ బాధ ఎంత దుర్భరమైనా, దీర్ఘకాలముగానున్నా కొలదిరోజులలో ఈ లేపనము బాధనివారణ కాగలదు. గుణమునకు గ్యారంటీ — [illegible] డబ్బు వాపసుచేయబడును [illegible]

Dr. B. A. SWAMI, [illegible]
P. O. Jeypore Dt., Koraput, ORISSA

# పౌంత్రీ ఉపకరణాలు

"అన్నిరకాల పౌంత్రీ ఉపకరణాల [illegible] పెంపకానికి—పౌల్ట్రీ యంత్రాలు, [illegible] కోడి పెట్టెలు, ఇనుప క్లాసింగ్ [illegible] ఇనుపనిర్మాణములు [illegible] క్రింది చిరునామాకు వ్రాయండి:

థామస్ డబ్ల్యూ. వార్డ్ లిమిటెడ్,
88, క్లైవ్ స్ట్రీట్, కలకత్తా

# రాజ్ సిరాలు

ఫౌంటెన్ కలములకు ప్రశస్తమైనవి

వి. ఎస్. కుమారన్ & బ్రదర్సు, [illegible]

## MISSED MENSES

Restored at any stage by use of KUMARI (Tabs) & prevents future troubles! speedy and harmless!! Rs. 3-, Special Rs. 5/- & Extra-Special Rs. [illegible] (V.P. As. 12).

Mrs. P. DEVEE, F.D.S. (M.A.),
Tollygunge, CALCUTTA
Stockist:—HARRY & SON,
93, China Bazar Rd., MADRAS.

# మూత్ర పిండాలను పునరుజ్జీవింప జేస్తుంది

మీకు యౌవనోత్సాహం, యౌవనం చేకూరుతుంది

స్త్రీ పురుషులకు త్వరలో వృద్ధాప్యం సంప్రాప్తించడానికి అన్నిటికన్న మూత్రపిండాలు సక్రమంగా పనిచేయనందున కలిగే బాధలే ముఖ్య కారణం. ఇందుమూలంగా మీకు రాత్రులందు నిద్రలేమి, మంట, మూత్రవిసర్జనలో మంట, నరాల బాధ, మాంద్యం, కళ్లనొప్పులు, కండ్లు మసకలు, మోకాళ్ళ ఉబ్బడం, ఆకలిలేమి, శక్తిహీనత మొదలగు బాధలు సంప్రాప్తిస్తాయి. ఎందుకంటే, మీ కండరాలలోను, కీళ్లలోను చేరుతున్న ఆమ్లజనిదాలను, విషపదార్థాలను రక్తంలోనుంచి మూత్రపిండాలు తొలగించలేకపోతేందుమూలంగానే ఈ బాధలు సంప్రాప్తిస్తాయి. సిస్టెక్స్ (CYSTEX) 24 గంటలలోపున మూత్రపిండాలలోని క్రిములను సంహరించి, మూత్రపిండాలను బలపరుస్తుంది అందులోని ఆమ్లజనిదాలను, విషపదార్థాలను తొలగిస్తుంది. గుణం కనిపించకపోతే, సొమ్ము వాపసు పొందే పూచీమీద ఏ కెమిస్టునుండి అయినా మీరు సిస్టెక్స్ (CYSTEX) ను పొందండి. తక్షణం ఈ పని చెయ్యండి. 24 గంటలలో మీకు గుణం కనిపిస్తుంది. వారం రోజులలో వ్యాధి పూర్తిగా నివారణ కాగలదు. ఈ పూచీ మీకు సంరక్షణ కొనగలుగుతుంది. ప్రస్తుతం మూడు సైజులలో లభిస్తుంది. మూత్రపిండాల బాధ, కీళ్లనొప్పి బాధల నివారణౌషధం.

Cystex సిస్టెక్స్

AA. No. BD 18/A.

# రైల్వే సమ్మె

## ఆలోచనల విరమణ

### జనరల్ కౌన్సిల్ కొత్తనిర్ణయం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 4—

ఆలిండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్ నేడు ఢిల్లీలో సమావేశం జరిపి, రైల్వే పనివారల వాంఛితాలపట్ల రైల్వేబోర్డు అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా, సమ్మె చేసే విషయమై తక్షణం ఓటు తీసుకోవాలని విన్నచేసిన నిర్ణయాన్ని మార్చుకొన్నది.

అయితే, తక్షణం ఆమోదింపబడవలసిన కనీస కోరికలను జనరల్ కౌన్సిల్ తయారుచేసింది. సెప్టెంబర్ 15 వ తేదీలోపల ఈ కోరికలు మన్నింపబడని పక్షంలో సమ్మెచేసే విషయమై ఫెడరేషన్ ఓటు తీసుకొంటుంది.

రైల్వే పనివారల ఇతర కోరికలు విషయమై ఆలోచన జరపడానికి రెండు డొమినియన్ ప్రభుత్వాలకు (ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలకు), జనరల్ కౌన్సిల్ ఏడాది వ్యవధి యివ్వ దలచుకొన్నది.

కౌన్సిల్ సభ్యులలో ఏర్పడ్డ అభిప్రాయభేదాలు తొలగించబడినవనీ, సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించేరీతిగా నేడు ఈ నిర్ణయాలు చేయబడినవనీ తెలుస్తున్నది.

నేడు జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉపన్యసించారు. స్వాతంత్ర్యోదయ సమయంలో కార్మికులు నిర్వహించవలసిన బాధ్యతలు గురించి శ్రీ జయప్రకాశ్ సభలో సవివరంగా వివరించారట.

కార్మికుల విషయంలో ప్రభుత్వం అనుసరించిన విధానాలకు స్వస్తిచెప్పడానికి డొమినియన్ ప్రభుత్వాలకు తగిన వ్యవధి యివ్వాలనికూడా శ్రీ జయప్రకాశ్ నొక్కివక్కాణించారట.

విభజనవల్ల రైల్వే కార్మికులు ఎట్టికష్టనష్టాలకు గురికాకుండా కాపాడాలని రైల్వే అధికారులను హెచ్చరిస్తూ సభ చేసిన తీర్మానం చేసింది. ఇండోనేషియా విషయంలో డచ్చి అవలంబిస్తున్న విధానాన్నికూడా సభ ఖండించింది.

## బర్మా భావి రక్షణ

### త్వరలో బ్రిటిష్ రాయబారవర్గ ప్రయాణం

లండన్, ఆగస్టు 4—

బ్రిటిష్ యుద్ధకార్యాలయం ఉపమంత్రి మిస్టర్ జాన్ ఫ్రీమన్ అధ్యక్షత ఈ వారమే కడపట బర్మా భావి రక్షణ విషయమై సమాలోచనల నిమిత్తం ఒక రాయబారవర్గం వెళ్లనున్నదని వేదిరాత్రి అధికారికంగా ప్రకటింపబడ్డది.

ఈ రాయబారంలో భూ, జల, వాయు సేనల ప్రతినిధులు, బర్మాకార్యాలయ ప్రతినిధి సభ్యులుగా వుంటారు.

బర్మా పక్షాన రాయబారాన్ని, బ్రిటిష్ ప్రభుత్వానికీ మధ్య జరిగిన సంప్రతింపులఫలితంగా రక్షణ [illegible] వెళ్లనున్నదని తెలుస్తున్నది. బర్మా ప్రజాప్రభుత్వానికి అప్పగించడంమూలంగా కలుగగల రక్షణ సమస్యలను ఈ రాయబారం చర్చిస్తుంది.

## బర్మాలో రక్షణ చర్యలు

### కొన్ని కొత్తచట్టాల నిర్మాణం

రంగూన్, ఆగస్టు 4—

12 రోజులక్రితం బర్మాలో రాజకీయ హత్యలు జరిగాయి కాబట్టి, దేశమంతటా రక్షణకోసం అనేక కట్టుదిట్టాలు చేయడానికి బర్మా ప్రభుత్వం నేడు కొన్ని కొత్త చట్టాలను చేసింది.

దేశంలో ప్రస్తుతం వున్న అరాజకాన్ని బట్టి, మిలిటరీ పరంగానూ, ప్రజా సేకరణ నిమిత్తం కొన్ని శహదార్లు మొదలైన వాటిని రక్షించడానికి ఒక చట్టం చేశారు. మరొకటి జపాన్ యుద్ధ [illegible] కంట్రోల్ చేయడానికి, మిలిటరీ సరఫరాలను [illegible] విరోధించడానికి మరొక చట్టం చేయబడింది.

## గాంధీజీ విగ్రహం

### బీహార్ షరీఫ్‌లో ప్రతిష్ఠించడానికి ఏర్పాట్లు

పాట్నా, ఆగస్టు 4—

పాట్నా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన ఆగస్టు 1 వ తేదీని బీహార్ షరీఫ్‌వద్ద జరిగిన బహిరంగ సభలో గాంధీజీ విగ్రహాన్ని పాలరాతితోగాని, లోహంతోగాని అనుగ్రహ నారాయణ్‌సింగ్ పార్కులో స్థాపించాలని నిర్ణయించబడింది.

విగ్రహ ప్రతిష్ఠాపనకు కావలసిన నిధిని సేకరించడానికి రెండు సంఘాలు స్థాపించబడ్డవి. సభకు వచ్చినవారు రు 1100 లు వాగ్దానం చేశారు.

## దేవనాగరి లిపి అభివృద్ధి

### యు. పి. ప్రభుత్వంచే ఉపసంఘం నియామకం

లక్నో, ఆగస్టు 4—

దేవనాగరిలిపి అభివృద్ధిని గురించి విచారించి సలహా యీయడానికి యు. పి. ప్రభుత్వం ఆచార్య నరేంద్రదేవ్ (యం. యల్. ఎ) అధ్యక్షతను ఏడుగురు సభ్యులతో ఒక ఉపసంఘాన్ని నియమించింది.

---

గుంటూరుజిల్లా రజకజన సేవాసంఘం కార్యవర్గ సమావేశం తెనాలి రజకపేటలో శ్రీ పెనుగొండ శ్రీ రాములుగారి యింట్లో 15 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుంది.

### 1 వ పేజి తరువాయి

మద్రాసులో దిగింది. పోర్టు సెంట్ జార్జిలో విడిసింది." అని ఆయన వివరించారు.

ఈ కవాతు, అభివందన సమయంలో మద్రాసు మిలిటరీ ఉద్యోగులు చాలామంది తమ కుటుంబాలతో వచ్చారు.

## మిస్టర్ ఖుహ్రోకు సింధు ప్రధాని పదవి నిశ్చయం

(మన విలేఖరి)

కరాచీ, ఆగస్టు 4—

మిస్టర్ గులాంహుస్సేన్ హిదయతుల్లా (సింధు ప్రధాని) సింధురాష్ట్రం గవర్నర్‌గా ఎంపికోబడినందున ఆయన స్థానే మిస్టర్ ఖుహ్రో సింధు ప్రధాని అవడం నిశ్చయమే.

జనాబ్ జిన్నాతో సంప్రతించడం నిమిత్తం మిస్టర్ ఖుహ్రో ఢిల్లీకి వెళ్లి, మరలివచ్చినారు. ఢిల్లీనుంచి మరలిరాగానే ఆయన తమ సహచరులను కలుసుకొని వారితో సంభాషించారు. ఇత్పూర్వం తంగా ఇదివరకు ఆయన ప్రధాని అవడం విషయంలో ప్రాతికూల్యం అంతా తొలగిపోయింది.

సింధు ముస్లింలీగ్ అసెంబ్లీ పార్టీకి నాయకుడుగా మిస్టర్ ఖుహ్రోను ఏకగ్రీవంగా ఎన్నుకుంటారు. ఈ స్థానానికి ఇదివరకు పోటీచేసినవారు తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకుంటున్నట్లు నేడు తెలియజేశారు. సింధు ముస్లింలీగ్ అసెంబ్లీ పార్టీ బహుశా వచ్చేవారంలో సమావేశమై మిస్టర్ ఖుహ్రోను నాయకుడుగా ఎన్నుకుంటారు.

పీర్‌జాదా అబ్దుస్‌సత్తార్, మిస్టర్ గులామ్ ఆలీఖాన్ తాల్పూర్, మీర్ బందే ఆలీఖాన్ తాల్పూర్, పీర్ ఇలాహీబక్ష్ నేడు ఒక సమష్టి ప్రకటనచేస్తూ, దానిలో తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకుంటున్నట్లు తెలియజేశారు. నూతనంగా సింధురాష్ట్రాన్ని, పాకిస్థాన్‌ను నిర్మించడానికి అందరూచేరి సమష్టిగా కృషి చేయవలసిన ఈ ముఖ్య సమయంలో, నాయకత్వం విషయమై ఘర్షణపడడమనేది రాష్ట్రానికి ఎంత మాత్రం క్షేమకరంకాదని వారు ప్రకటనలో సూచించారు. ఈ పరిస్థితిలో వారు తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకోడానికి, మిస్టర్ ఖుహ్రోనే ఏకగ్రీవంగా నాయకుడుగా ఎన్నుకోడానికి నిశ్చయించుకున్నట్లు తెలియజేశారు.

సింధులో, నూతన మంత్రివర్గస్వరూపం ఏ విధంగా వుండబోతుందో ఇంకా తెలియడం లేదు. ఈ మంత్రివర్గంలో ప్రస్తుతపు మంత్రులందరూ వుంటారనీ, మరొక లీగ్ సభ్యుడు మంత్రివర్గంలో చేరవచ్చుననీ విషయజ్ఞులు అనుకుంటున్నారు.

## తూర్పుపంజాబ్ మంత్రివర్గం

### ఆదిలో ఇద్దరు మంత్రులేనట

(మన విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఆగస్టు 4—

కాంగ్రెసు హైకమాండుతో పార్లమెంటరీబోర్డు జరిపిన సమాలోచనల ఫలితంగా, ఆదిలో తూర్పు పంజాబ్ మంత్రివర్గంలో ఇద్దరే మంత్రులుండాలని నిర్ణయించబడిందని. డాక్టర్ గోపీచంద్ భార్గవా, సర్దార్ స్వరన్ సింగ్‌లు మంత్రులుగా నియమించబడవలెనని, వివిధశాఖలను నిర్వహించడానికై చాలామంది పార్లమెంటరీ కార్యదర్శులను నియమించాలని నిర్ణయించబడిందనికూడా తెలుస్తున్నది. ఈ సంగతి తూర్పు పంజాబ్ గవర్నరుగా నియమించబడిన సర్ చందులాల్ త్రివేదికి తెలియజేయబడిందట. సైనికదళాల విభజన సందర్భంలో సర్ చందులాల్ ప్రస్తుతం ఇక్కడే వున్నారు.

## భారతదేశ ఆహార సమస్య

### మంత్రి రాజన్ హెచ్చరిక

మద్రాసు, ఆగస్టు 4—

"మనకు స్వరాజ్యం వచ్చింది. ఆకలిమంటలతో ఆనందదినోత్సవాలు చేసుకొంటున్నాం. "అధిక ఆహారోత్పత్తి చేస్తాం." "అన్నపూర్ణ ఇంటిలో అన్నానికి కరువులే దనిపిద్దాం", "మన మాతృభూమి స్వయంపోషకంగా ఉండడానికి కృషిచేద్దాం" అని ఆనందదినోత్సవం నాడు అందరూ ప్రతిజ్ఞచేసుకోవాలి" అని యంగ్ మెన్ ఇండియన్ లీగ్ సమావేశంలో ఉపన్యసిస్తూ మద్రాసు ప్రభుత్వ ఆహార శాఖామంత్రి డాక్టర్ రాజన్‌గారు చెప్పారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:-

ఇంతకాలంనుండీ అర్జెంటైనానుంచి సయాం వరకు గల దేశాలను "గుప్పెడు అన్నంపెట్టండి" అంటూ ముష్టి ఎత్తాం. బానిస భారతజాతికి ఆహార ధాన్యాలు ఇవ్వడానికి ఎవ్వరు సిద్ధపడతారు? ఆదిగాకుండా మనం దిగుమతిచేసుకొన్న ఆహార ధాన్యాలకు బదులుగా ఏ సరుకులను ఇతరదేశాలకు ఎగుమతిచేస్తాం?"

పట్టణాలలో నివసిస్తున్నవారిని గురించి డాక్టర్ రాజన్ ఇలా అన్నారు:—

"బియ్యం రేషన్ ఎనిమిది ఔన్సులు చేసినందుకు, బస్తీ ప్రజలందరు, ప్రభుత్వంమీద కారాలు మిరియాలు నూరుతున్నారు. అయితే వీరికోసం అర్థాకలితో, అన్నివేళలా, ఆలుబిడ్డలతో సహా, కష్టపడి పంటలు పండిస్తున్న పల్లెటూరి బీదరైతుల గురించి ఈ బస్తీ పెద్దలు ఏమాత్రం ఆలోచించరు. ఇప్పటికైనా ఈ ఎనిమిది ఔన్సుల బియ్యం అన్నం పల్లెలలోని పేద రైతులవల్లనే లభిస్తున్నదనే విషయాన్ని బస్తీలలో నివసించేవారు గుర్తించాలి."

### ఖైదీలకు మిఠాయి

మద్రాసు, ఆగస్టు 4—

ఆగస్టు 15 వ తేదీన జరుగు ఆనందోత్సవాల సందర్భంలో మద్రాసు ప్రభుత్వంవారు కొంతమంది ఖైదీలను విడుదలచేయడమే గాకుండా, ఆ రోజున రాష్ట్రంలోని వివిధప్రాంతాల జైళ్లలో వున్న ఖైదీలకుకూడా మిఠాయి పంచిపెట్టడానికి ఏర్పాటు చేస్తున్నారని తెలుస్తున్నది.

## ఇండియన్ యూనియన్‌లో చిన్న సంస్థానాల ప్రవేశం

కలకత్తా, ఆగస్టు 5—

త్రిపుర, మణిపూర్, ఖాసీ సంస్థానాలు ఇండియన్ యూనియన్‌లో చేరడానికి నిర్ణయించిన దని తెలుస్తున్నది. (యు. పి. ఐ.)

# హిందూమహాసభవారి హ్రస్వదృష్టి: యు. పి. ప్రధాని పండిట్ పంత్ నిశిత విమర్శ

## ప్రజాప్రతినిధులపై అమాయకపు ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆరోపణ

కాన్పూరు, ఆగస్టు 3—

నేటి సాయంత్రం ఫూల్‌బాగ్‌లో 50,000 మంది ప్రజలు హాజరైన మహాసభలో పండిట్ గోవిందవల్లభపంత్ ప్రసంగిస్తూ యిలా అన్నారు:

"హిందూమహాసభ నాయకులు సాగిస్తున్న ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమం స్వాతంత్ర్యానికి ప్రజల విరుద్ధమైంది. ఈ ఉద్యమం ప్రజాప్రతినిధులపైన నడపబడడంచేత వారు ప్రజాక్షేమానికే భంగకరంగా ప్రవర్తిస్తున్నవారవుతున్నారు. బహుకాలం మహత్తరమైనత్యాగాలు చేసి తీవ్రతరమైన సమరంసాగించి దేశం స్వాతంత్ర్యాన్ని పొందబోతున్న ఈ సందిగ్ధ సమయంలో హిందూ మహాసభవారు అవలంబించిన వైఖరి చాలా విపరీతంగావున్నది. భారతదేశం తన దాస్య శృంఖలాలను త్రెంచుకుని స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను భవించనున్న ఈ ముహూర్తంలోకంటె అత్యధిక ఆనందం మరొకప్పుడు పొందలేము. ఇంతటి భాగ్యం మనకు గాంధీజీ, పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్ మున్నగువారి నాయకత్వంవల్లనే సిద్ధించింది. హిందూమహాసభ నాయకులు వాస్తవిక దృష్టిలేక మతానికి ప్రమాదం వాటిల్లిందని ఘోషిస్తూ ప్రజానీకాన్ని తప్పుత్రోవన పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు."

### గాంధీజీకి జోహార్లు

మహాత్మా గాంధీకి జోహారులర్పిస్తూ పండిట్ పంత్ ఇలా అన్నారు: "భారతీయ సంస్కృతి రక్షణకు, గోవధను నివారించడానికి గోరక్షసంఘాలస్థాపనకు గాంధీజీ ముఖ్యంగా బాధ్యుడు. అస్పృశ్యతను తొలగించినవాడు ఆయనే. బ్రిటిష్ ప్రభుత్వం నిమ్నజాతులకు ప్రత్యేక నియోజక వర్గాలు ఏర్పాటు చేయనున్నప్పుడు ప్రాణాలు ఒడ్డి ఎదిరించినవాడు గాంధీజీయే. బ్రిటిష్ ప్రభుత్వం తొలగిపోయి హిందువులను విడదీసే ప్రయత్నాన్ని మానుకొన్నది. హిందూ సంస్కృతిని, దేశంలోని స్వాతంత్ర్యోద్యమాన్ని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు నేలమట్టంచేయనున్నప్పుడు ఈ హిందూ మహాసభ నాయకులు ఎక్కడ వున్నారు?

### ప్రజలకు హెచ్చరిక

బ్రిటిష్‌వారు భారతదేశంలో నెలకొనడానికి తోడ్పడుతు, స్వాతంత్ర్యసమరాన్ని కుంటుపరుస్తున్నవారి మాటలకు మోసపోవద్దు. భారతదేశంలోని బ్రిటిష్ సైనికుల ఆహారంకోసం బ్రిటిష్‌వారు గోవధ జరుపుతున్నప్పుడు ఈ హిందూ మహాసభ నాయకులు నోరైనా కదిపారా? ఇప్పుడు బ్రిటిష్‌వారు దేశంనుంచి వెళ్లపోతుండగా వీరి గోభక్తి ఆకస్మాత్తుగా పుటికివచ్చింది! ఇదివట్టిమోసం తప్ప మరేమీకాదు. 1942 లో గాంధీజీ "క్విట్ ఇండియా" నినాదాన్ని ఉద్ఘోషించినప్పుడు హిందూ మహాసభ నాయకులు బ్రిటిష్‌ప్రభుత్వంతో చేతులు కలిపి స్వాతంత్ర్య ప్రస్థానంలో అడ్డంకులు కల్పించారు.

### నూతన యుగం

"నూతన యుగం అవతరించనున్నది. ఆగస్టు 15 వ తేదీని మనం స్వతంత్రులం కాగలము. దేశ విభజనకు మన సంతోషం కొంత కుంగిపోతున్నప్పటికీ, భారతేతిహాసంలో ఇది మహత్తర సంఘటన. మనకు సంపూర్ణ స్వాతంత్ర్యం లభించిందిగనుక, మనం ఆనందించవలసిన తరుణమిది. ఆచరిత్రాత్మకదినం నాడు ఆనందోత్సవాలకు ప్రతీకంగా ప్రదర్శనాలు, నల్లజెండాల ప్రదర్శనాలు జరిపేవారు ద్రోహులు. ఆ చర్యలవల్ల వారి ముఖం కళంకితం కాగలదు. అలాంటివారు కాన్పూరులో వుండరని నా పూర్ణ విశ్వాసం. ఆగస్టు 15 వ తేదీని మీరు ఉచితరీతిని ఉత్సవాలు జరపాలి.

"ఇకమీద పౌరులందరికి సమాన గౌరవ ప్రతిపత్తులు, హక్కులు వుంటాయి. ఎవరికి అన్యాయం జరుగదు. న్యాయ సమానత్వాలే హిందూమతానికి పునాది. మతంపేరిట ఎవరికి అన్యాయం జరుగదు. పంజాబ్, బెంగాల్, సరిహద్దు రాష్ట్రాలలో బుద్ధిపూర్వకంగా జరుగుతున్న హత్యలను మనం ఆపివేయాలి."

"అల్పసంఖ్యాకులకు అధిక ప్రాతినిధ్యం తొలగించడానికి పోలీసు మొదలైన శాఖలలో హిందీని ఉపయోగించడానికి ఆజ్ఞలు జారీచేశామని, కార్మిక కర్షకుల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం పాటుపడింది, ఇకమీదకూడా పాటుపడగలదు.

### అసంగత వాంఛలు

"బ్రిటిష్ రాజ్యంలో హాయిగావున్న రాజులు, మహారాజులు, మహంతులు, రాణీలు ఇప్పుడు నిస్సహాయులు అవుతున్నారు. వారి జమీందారీలు కూడా త్వరలో రద్దుకాగలవు. జమీందారీల రద్దును ప్రతిఘటించమని వారు ప్రజలను అర్థించలేరు గనుక, మతంపేరిట ప్రజలను మోసంచేసి, దారి తప్పించాలని చూస్తున్నారు. హిందూ మహాసభవారి వాంఛలు పూర్తిగ అసంగతం.

"ప్రత్యక్షచర్య జరుపుతామనే వారి బెదిరింపులకు [illegible] నేను మిమ్ములను కోరుతున్నాను. మీరు న్యాయంగా ప్రవర్తిస్తే త్వరలో భారతదేశం [illegible] కాగలదని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను."

### మౌంట్‌బాటెన్ నియామకం

కాంగ్రెసువారు మౌంట్‌బాటెన్‌ను ఇండియన్ గవర్నర్ జనరల్‌గా నియమించినందుకు కొందరు ఆక్షేపించగా పంత్ ఇలా అన్నారు: "మౌంట్‌బాటెన్ నియామకంపట్ల కాంగ్రెస్ వివేకాతిశయమును, రాజనీతిజ్ఞత తెలియగలదు. [illegible] గవర్నరు జనరల్‌గా నియమించబడ్డసంగతి ప్రపంచానికి తెలుసుకాలేదా?"

### హిందూమహాసభ ప్రముఖుల అరెస్టు

నిషేధాజ్ఞను ఉల్లంఘించి జరుపబోయే ఒక ఊరేగింపును గురించి [illegible] సహా ముగ్గురు హిందూ సభ ప్రచారకులు అరెస్టు చేయబడినారు.

శ్రీ రాజేంద్రమణిశాస్త్రి, (కాన్‌పూర్ హిందూ సభ అధ్యక్షుడు.) శ్రీ అంబాప్రసాద్ గుప్తా (హిందూసభ కార్యవరణసంఘం అధ్యక్షుడు) ఈ సాయంత్రం కాన్‌పూర్‌లో బహిరంగసభ జరగదని ప్రభుత్వానికి హామీ యిచ్చారట. శ్రీ కర్మతో సంబంధాలు తెంచుకొన్నామని, ఆయన తలపెట్టిన కార్యక్రమాలతో తమకెట్టి సంబంధం లేదని కూడా వారు ప్రభుత్వానికి తెలియపరిచారట.

### లక్నోలో 13 మంది అరెస్టు

లక్నో, ఆగస్టు 3—

యు. పి. హిందూమహాసభ తలపెట్టిన ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమ సందర్భంలో అరెస్టయిన హిందూసభ వాలంటీర్లు 14 మంది నేడు విడుదల చేయబడినారు. సత్ప్రవర్తన విషయమై ప్రభుత్వానికి పూచీకత్తులను అందజేసిన పిమ్మటే వీరి విడుదల జరిగింది.

144 వ సెక్షన్‌కింద జారీచేయబడిన ఉత్తరువును ఉల్లంఘించడంవల్ల నేడు పదముగ్గురు ఒక ఇట్టుగా అరెస్టుచేయబడినారు. వీరిలో బాటిరాజా కుమారుడు కున్వార్ ఓమ్‌కార్‌సింగ్, కున్వార్ వీరేంద్ర వీర్‌సింగ్ వున్నారు.

## బాల్కన్ రాజ్యాల సమ్మేళనం

### యుగోస్లావ్-బల్గేరియా ఒడంబడిక నాంది కాగలదట

### గ్రీస్ సరిహద్దు సంఘటనలపై రహస్యమైన క్లాజు వున్నదట

లండన్, ఆగస్టు 5—

గతవారంలో పూర్తిచేయబడిన బల్గేరియా-యుగోస్లావ్ ఒడంబడిక యుద్ధం పూర్తి అయిననాటినుంచి శత్రురాజ్యాలలో మిత్రమండలికి చెందిన రాజ్యం చేసుకొన్న ఒడంబడికలలో మొదటిదని బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించింది.

బల్గేరియా-యుగోస్లావ్ ఒడంబడిక పైవిధంగా వ్యాఖ్యానంచేస్తూ, ఈ ఒడంబడికను బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని, యుద్ధానంతర చరిత్రలో ఇది అతి ముఖ్యమైన ఘట్టం కాగలదని విదేశాంగ కార్యాలయం భావిస్తున్నదని, విదేశాంగ కార్యాలయప్రతినిధి అన్నారు.

సోఫియాలోని బ్రిటిష్ రాయబారి మిస్టర్ జాన్ జెనెట్ సెలవుపై నిన్న (ఆదివారంనాడు) లండన్ వచ్చారు. ఈ సందర్భంలోనే ఈయన విదేశాంగ కార్యాలయానికి వెళ్ళి, ఈ ఒడంబడిక వివరాలను వివరించారు.

మార్షల్ టిటోకు బల్గేరియా ప్రధాని మిస్టర్ డి. ఆబ్రాష్‌కు మధ్య జరుగుతున్న రాయబారాల ఫలితంగా సుంకాల విషయంలోను, పరస్పర సహాయంలోను 1946 డిసెంబరులో యుగోస్లావియా, అల్బేనియాల మధ్య జరిగినటువంటి ఒడంబడిక బల్గేరియా, యుగోస్లావ్‌ల మధ్య జరుగవచ్చునని ఇక్కడి రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

బాల్కన్ రాజ్యాలన్నీ ఒక ఫెడరేషన్‌గా ఏర్పడ్డానికి, ఆర్థికంగా ఒక కూటంగా ఆ రాజ్యాలు వృద్ధిపొందడానికి ఈ రాయబారాలు నాందికావచ్చునని కూడా రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

అయితే, మిత్రరాజ్య సమితి విచారణ జరుపుతున్న గ్రీస్ సరిహద్దు సంఘర్షణల విషయం, గ్రీస్ ప్రభుత్వంలో గల అభిప్రాయభేదాలు యుగోస్లావ్ బల్గేరియా ఒడంబడికలో ఉదహరించబడినవని తెలుస్తున్నది.

గ్రీక్ మెసిడోనియా భవిష్యత్తుపై బాల్కన్ రాజ్యాలు అనుసరించ తగు వైఖరిని గురించి ఈ ఒడంబడికలో రహస్యంగా ఏదైనా క్లాజు చేర్చబడిందో లేదో నని ఏథెన్సులో (గ్రీసు రాజధానిలో) కొంత ఆందోళన ప్రారంభం కావచ్చు. ఈ విషయమై లండన్‌లో ఏ మాత్రం ఆచోకీ తెలియడంలేదు.

బల్గేరియాలోని ప్రతిపక్ష నాయకుడు కౌలా పెట్కాఫ్ విచారణ నేటినుంచి ప్రారంభమౌతుంది. ఈ విషయాన్నిగురించి కూడా బల్గేరియాలోని బ్రిటిష్‌రాయబారి బ్రిటిష్‌విదేశాంగ కార్యాలయానికి నివేదించినాడని తెలుస్తున్నది. ప్రభుత్వంపై సైనిక విప్లవం ప్రారంభించి, ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కుట్ర పన్నుతున్నాడనే ఆరోపణపై గత జూన్‌లో మిస్టర్ పెట్కాఫ్ అరెస్టుచేయబడినాడు.

## రష్యాకు ఓటమి

### మిత్రరాజ్య సమితి సభ్యత్వ నిర్ణయసంఘంలో

లేక్‌సక్సెస్, ఆగస్టు 5—

మిత్రరాజ్యసమితిలో సభ్యత్వానికై ఆస్ట్రియా, మరికొన్ని మాజీ శత్రురాజ్యాలు పెట్టుకొన్న దరఖాస్తుల విచారణ వాయిదా వేయాలని గతరాత్రి రష్యాచేసిన ప్రతిపాదనను మిత్రరాజ్యసమితి సభ్యత్వనిర్ణయసంఘం త్రోసిపుచ్చింది.

రష్యా ప్రతిపాదనకు ప్రతికూలంగా ఆరు, అనుకూలంగా [illegible] ఓటు వచ్చాయి. ఆస్ట్రేలియా, [illegible] రష్యాకు అనుకూలంగా ఓటుచేశాయి.

---

లండన్ ఆగస్టు 4—

శ్రీ కె. కె. [illegible] గారి సంపాదకత్వం క్రింద లండన్‌నుంచి "[illegible]" అనే ఒక కొత్త మాసపత్రిక ప్రకటించబడుతున్నది. ఈ పత్రిక ఒక పక్షానికి గాని, రాజకీయానికిగాని సంబంధించినదికాదు. విదేశాలలో నివసిస్తున్న 40 లక్షలమంది భారతీయులకు ఇండియాకు నూతన సంబంధం బాంధవ్యాలు ఏర్పరచడానికి ఈ పత్రిక ప్రారంభించబడింది.

## బాంబులను తయారుచేసినా, వాడినా మరణదండన: శాంతిరక్షణకు పంజాబ్‌లో తీవ్ర శాసనాలు

లాహోరు, ఆగస్టు 4—

పంజాబ్ గవర్నర్ భారత ప్రభుత్వ చట్టంలో 93 వ సెక్షన్ ప్రకారం ఈ క్రింది నాలుగు కొత్త చట్టాలను చేసినట్లు పంజాబ్ అసాధారణ గెజిట్టులో నేడు ప్రకటించబడింది:—

(1) పంజాబ్ స్థిరాస్తి స్వాధీన (తాత్కాలికాధికారాల) చట్టం; (2) పంజాబ్ భూముల దురాక్రమణ (ఎమర్జెన్సీ అధికారాల) చట్టం; (3) పంజాబ్ స్పెషల్ ట్రిబ్యునల్ (ట్రిబ్యునల్స్) చట్టం; (4) పంజాబ్ కల్లోలితప్రాంతాల (సవరణ) చట్టం.

పంజాబ్ స్థిరాస్తులను తాత్కాలికంగా కోరడానికి, స్వాధీనంచేసుకోడానికి అధికారం నిమిత్తం మొదటి చట్టం చేయబడింది.

అక్రమంగా భూములను ఆక్రమించుకొని, వాటిలో వ్యవసాయం సాగించేవారిని శిక్షించడానికి హద్దుమీరి భూములలో ప్రవేశించినవారిని వెళ్లగొట్టడానికి రెండవచట్టం ఏర్పడివున్నది.

క్రిమినల్ నేరాలు చేసినవారిని విచారించడం నిమిత్తం మూడవచట్టం తయారుచేయబడింది.

చట్ట విరుద్ధ ప్రయోజనాలనిమిత్తం ప్రేలుడు వస్తువులను ఉత్పత్తిచేసేవారికి వాటిని దగ్గరవుంచుకునేవారికి మరణదండన విధించడం నిమిత్తం పంజాబ్ కల్లోలిత ప్రాంతాల (సవరణ) చట్టం ఏర్పడింది.

## కేప్‌టౌనులో భారత స్వాతంత్ర్య దినోత్సవం

### ఇండియన్ కాంగ్రెస్ విజ్ఞప్తి

కేప్‌టౌన్, ఆగస్టు 4—

కేప్‌రాష్ట్రంలోని భారతీయులందరు ఆగస్టు 15 వ తేదీని దుకాణాలన్నీమూసి వ్యాపారం కట్టిపెట్టి భారత స్వాతంత్ర్య దినోత్సవం జరుపవలసిందిగా కేప్ ఇండియన్ కాంగ్రెస్ కార్యవర్గం ఆ రాష్ట్రంలోని భారతీయులకు విజ్ఞప్తి చేసింది. ఆరోజు సభలు, ఉత్సవాలు జరిపి ప్రార్థనాభివందన లాచరించవలసిందిగా కూడా కోరారు.

### శ్రీ శీలభద్రయాజి ప్రకటన

పాట్నా, ఆగస్టు 3—

ఆగస్టు 9 విప్లవ దినోత్సవాన్ని జరపడం గురించి ఫార్వర్డుబ్లాక్ ప్రధాన కార్యదర్శి శ్రీ శీలభద్రయాజి ఒక కార్యక్రమాన్ని సూచించారు.

ఆగస్టు 9 - చరిత్రాత్మక విప్లవ దినాన్ని మరవడం మరణ వాఙ్మూలాలపై సంతకం చేయడం కాగలదని, ఆగస్టు 9-వ తేదీననే, 1942 లో భారత ప్రజలు క్విట్ ఇండియా నినాదం క్రింద చరిత్రనే సృష్టించారనీ ఒక ప్రకటనలో శ్రీ యాజి అన్నారు.

ఇండ్లపైన, భవనాలపైన జాతీయ పతాకాలను ఎగరవేసి, వీధులు, రోడ్లు చిత్రవిచిత్రంగా అలంకరించి, ఆగస్టు వీరుల స్మృతి చిహ్నాలకు వందనాలర్పించి, మధ్యాహ్నవేళ ఊరేగింపులు జరిపి ఈ ఉత్సవాన్ని జరపాలని ఆయన సూచించారు.

బహిరంగసభలలో క్విట్ ఇండియా తీర్మానాన్ని వివరపరచి, బ్రిటిష్ ప్రణాళికను కాంగ్రెస్ ముస్లింలీగ్ నాయకులు అంగీకరించడంపట్ల అసమ్మతి తెలియపరచాలని కూడా ఈ సందర్భంలో శ్రీ యాజి సూచించారు.

## ఆగస్టు 15 స్వాతంత్ర్య సంచికల ప్రకటన

### న్యూస్ ప్రింట్ కంట్రోల్ ఆర్డరు దినపత్రికలకు మాత్రం వర్తించదు

న్యూఢిల్లీ, ఆగస్టు 4—

ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్యదిన విశేష సంచికలను ప్రచురించే సందర్భంలో న్యూస్ ప్రింట్‌కంట్రోల్ ఆర్డర్ వర్తించదని భారత ప్రభుత్వంచేసిన ప్రకటన దినపత్రికలకు మాత్రమే వర్తిస్తుందని. అర్ధపేపర్ యిందులో చేరదని ఇక్కడ అధికారరీత్యా స్పష్టంచేయబడింది.

## పాకిస్థాన్ పతాక స్వరూప నిర్ణయం

కరాచీ, ఆగస్టు 4—

పాకిస్థాన్ పతాక స్వరూపం నిర్ణయించబడినదట, ఈజెండాలో తెల్లటి నిలువుచార వుంటుంది. ఈచార వెడల్పు మొత్తం పతాకం పొడుగులో మూడవవంతు వుంటుంది. తక్కిన రెండువంతులు ఆకుపచ్చ రంగు వుంటుంది. దానిలో ఒక నెలవంక, ఒకనక్షత్రం చిత్రించబడి వుంటాయి.

తెల్లచార మరీ ప్రస్ఫుటంగా కనిపించటంకోసం దాని ముందు (పతాక స్తంభంవైపు వుండే కొనను) మరొక సన్నటి ఆకుపచ్చచార వుండాలని కొందరు సూచిస్తున్నారు.

గవర్నర్ జనరల్‌కు వుండే స్వంత పతాకం పీలవర్ణం కలిగివుంటుందట. దానిపై బంగారు వర్ణంలో ఒక కిరీటం చిహ్నం "పాకిస్థాన్" అనే అక్షరాలు వుంటాయట.

ఆగస్టు 15 వ తేదీ ప్రమాణస్వీకరణనంతరం ఈ రెండు పతాకాలు గవర్నమెంటు హౌస్‌పై ఎగరవేయబడుతాయట.

## లోకల్‌బోర్డులలో ముస్లింలకు ప్రాతినిధ్యం

### ప్రభుత్వ ప్రకటన

మద్రాసు, ఆగస్టు 4—

"లోకల్ బోర్డులలోనూ, ప్రభుత్వ ఉద్యోగాలలోనూ ముస్లింలకు ఇదివరకు ఇస్తున్న ప్రాతినిధ్యం ఇకముందుకూడా ఇస్తామని మద్రాసు ప్రభుత్వంవారు వాగ్దానం చేశా"రని అబ్దుల్ హమీద్‌ఖాన్‌గారు చేసిన ప్రకటనకు సమాధానంగా ప్రభుత్వంవారు నేడొక ప్రకటన చేశారు:

ప్రభుత్వ ప్రకటనబట్టి హమీద్‌ఖాన్‌గారి ప్రకటనలోని విషయాలు సమర్థనీయకావని, ఆయన ప్రకటించినట్లు ప్రభుత్వంవారు వాగ్దానం చేయలేదని తెలుస్తున్నది.

---

కొవ్వూరు తాలూకా ఎయిడెడ్‌స్కూల్స్ మేనేజర్ల సంఘ మహాసభ 9 వ తేదీ మధ్యాహ్నం నిడదవోలు ఈమనివారి ప్రాథమిక పాఠశాలలో జరుగుతుంది.

## పాకిస్థాన్ గవర్నర్ జనరల్

### పదవీస్వీకరణకై ఏర్పాట్లు

కరాచీ, ఆగస్టు 4—

పాకిస్థాన్ డొమినియన్ గవర్నర్ జనరల్‌గా నియమింపబడిన మిస్టర్ యం. ఏ. జిన్నా, కరాచీలో ఆగస్టు 15 వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు గవర్నమెంట్ హౌస్‌లో ఉద్యోగ స్వీకరణ ప్రమాణం చేస్తారు. ఆ పిమ్మట మిస్టర్ లియాఖత్ ఆలీఖాన్ నాయకత్వాన మంత్రుల ప్రమాణ స్వీకరణ జరుగుతుంది.

### కరాచీ కార్పొరేషన్ నిర్ణయం

కరాచీ, ఆగస్టు 4—

పాకిస్థాన్ గవర్నర్-జనరల్‌గా నియమింపబడిన మిస్టర్ జిన్నాకు, సింధు గవర్నరుగా నియమించబడిన మిస్టర్ గులాం హుసేన్ హిదయతుల్లాకు పౌరసన్మానం చేయడానికి కరాచీ మునిసిపల్ కార్పొరేషన్ నిర్ణయించింది. మిస్టర్ జిన్నాకు ఆగస్టు 7 వ తేదీని, మిస్టర్ హిదయతుల్లాకు ఆగస్టు 15 వ తేదీని సన్మానపత్రాలు సమర్పింపబడుతవి.

బీహార్ గవర్నరుగా నియమింపబడిన శ్రీ జయరాందాస్ దౌలత్రాంకు, కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య కృపలానీకికూడా సన్మానపత్రాలు సమర్పించే విషయంలో కార్పొరేషనులోని కాంగ్రెస్ ముస్లిం లీగ్ పార్టీలు ఒక సమాధానానికి వచ్చినట్లు తెలుస్తుంది.

### లార్డ్ మౌంట్‌బాటెన్‌కు మిస్టర్ జిన్నా సత్కారం

కరాచీ, ఆగస్టు 4—

వైస్రాయి మౌంట్‌బాటెన్ దంపతుల ఆగమన గౌరవార్థం ఆగస్టు 13-వ తేదీ రాత్రి పాకిస్థాన్ డొమినియన్ గవర్నర్ జనరల్ మిస్టర్ జిన్నా రాజోచిత సత్కారంగా విందుచేస్తారని తెలుస్తుంది.

ఆగస్టు 14 వ తేదీని పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తులో లార్డ్ లూయీ మౌంట్‌బాటెన్ రాజ సందేశాన్ని చదువుతారని తెలుస్తుంది.

### పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెస్‌సభ్యుల సమావేశం

కరాచీ, ఆగస్టు 4—

పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తులోని కాంగ్రెస్ సభ్యులసమావేశం ఆగస్టు 9 వ తేదీ సాయంత్రం 5 గంటలకు కరాచీ స్వరాజ్యభవనంలో జరుగుతుందని, అప్పుడు పార్టీకార్య నిర్వాహకులఎన్నిక జరుగుతుందని డాక్టర్ చొయిత్రాం గిద్వానీ ప్రకటనచేశారు. అందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య కృపలానీ ఒప్పుకున్నారు.

### కరాచీలో 700 మంది పాకిస్థాన్ ప్రభుత్వోద్యోగులు

కరాచీ, ఆగస్టు 4—

ఆదివారం రాత్రినుంచి పాకిస్థాన్ స్పెషల్ రైళ్ళు కరాచీ చేరుతున్నవి. నేడు చేరిన ఒక రైలులో దాదాపు 700 మంది ప్రభుత్వోద్యోగులు వున్నారు. మరికొన్ని రోజులవరకు ఇట్టి స్పెషల్ రైళ్ళు కరాచీకి వస్తూనే వుంటాయట.

### ఆస్ట్రేలియాలో కొత్త హైకమిషనర్

న్యూఢిల్లీ, ఆగస్టు 5—

సర్ రఘునాథ పరంజపే స్థానంలో ఆస్ట్రేలియాలో ఇండియా హైకమీషనర్‌గా మిస్టర్ కె. యల్. పంజాబ్ నియమించబడగలవని తెలుస్తున్నది. (యు. పి. ఐ.)

## వ్యవసాయ ఆదాయాలపై పన్ను

### ప్రభుత్వపు బిల్లు

మద్రాసు, ఆగస్టు 4—

వ్యవసాయ ఆదాయాలపై పన్ను విధించడానికిగాను మద్రాసు ప్రభుత్వంవారు తయారుచేసిన బిల్లును సెప్టెంబర్‌లో జరుగు అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టరని తెలుస్తున్నది. అదిగాకుండా ఈ బిల్లును ఆ తరువాత జరిగే అసెంబ్లీ సమావేశాలలోనైనా ప్రవేశపెడతారా లేదా అనే విషయాన్ని గురించికూడా ఏ విధమైన సమాచారం తెలియడంలేదు.

## పచ్చి ఎరువు విత్తనాల సాగు

### ప్రభుత్వసహాయం

మద్రాసు, ఆగస్టు 5—

పచ్చి ఎరువు విత్తనాల సాగు హెచ్చుపరచడానికి, మద్రాసు ప్రభుత్వంవారు వ్యవసాయశాఖ డైరెక్టర్ సూచించినవిధంగా పచ్చి ఎరువు [illegible] రైతులకు 160 [illegible] 6-4-0 [illegible] అంగీకరించారు.

[illegible] రైతులకు వ్యవసాయశాఖ విత్తనాలు [illegible] క్రింద [illegible]. నగరం మద్రాసు ప్రభుత్వము, [illegible]. ఇందుమూలంగా [illegible] ఏర్పడుతుంది" అని ప్రభుత్వం ప్రకటించింది.

ఈ క్రొత్త స్కీము ప్రభుత్వంవారు [illegible] ఉద్దేశింపబడింది.

ప్రభుత్వంవారు [illegible] మేలురకం జొన్న, [illegible] పచ్చి ఎరువు విత్తనాలు ఎక్కువగా పండడానికిగాను [illegible] ఒక స్కీము తయారుచేస్తూ పచ్చిఎరువు విత్తనాలు [illegible] మీద 180 [illegible] ఇస్తారు [illegible]. ఈ పచ్చిరొట్ట [illegible] పండేటప్పుడు ఎరువు విత్తనాలు [illegible] చేసుకో మద్దేశించారు. ఒకవేళ అది వసూలు కాకపోతే ఆ వసూలుకాని మొత్తాన్ని భారత ప్రభుత్వం, మద్రాసు ప్రభుత్వం సగం భరిస్తవి.

## బందరులో గూండాల సన్నాహం

### ఆరుగురి అరెస్టు

బందరు, ఆగస్టు 4—

గత మంగళవారంనుంచి బందరు పట్టణంలో గూండాల చర్యలు ప్రారంభమైనవి. బాకీలు, బల్లెములు, గొడ్డళ్లు ధరించి వీధులలో తిరుగుతున్నారు. పోలీసువారు అల్లరులను నివారించడానికి, దుండగీండ్రను పట్టుకోడానికి ముమ్మరంగా పనిచేస్తున్నారు. ఇప్పటికి ఆరుగురు అరెస్టు చెయ్యబడ్డారు. మరికొందరికి వారంట్లు జారీ చెయ్యబడ్డవి. వారు ఎక్కడో రహస్యంగా దాగొని వున్నట్లు తెలుస్తున్నది.

రెండుపార్టీలవారికి గల వెనుకటి వైరమే ఈ కొట్లాట ప్రయత్నాలకు కారణమని తెలుస్తున్నది.

## శ్రీ వావిళ్ల వెంకటేశ్వరశాస్త్రిగారి షష్టిపూర్తి సన్నాహం

బొబ్బిలి, జులై 31—

శ్రీ వావిళ్ల వెంకటేశ్వరశాస్త్రిగారి షష్టిపూర్తి మహోత్సవం జరపడాన్ని గురించి ఆలోచించడానికి నిన్న బొబ్బిలి హైస్కూలు ప్రధానోపాధ్యాయుని అధ్యక్షతను సభ జరిగింది.

శ్రీ వావిళ్ల వెంకటేశ్వరశాస్త్రిగారికి ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు "కళా ప్రపూర్ణ" బిరుదును యివ్వడం ఉచితమనీ, "త్రిలింగ" వారపత్రికను దిన పత్రికగా మార్చాలని తీర్మానం చెయ్యబడింది.

## తూర్పు గోదావరి జిల్లా ఆయుర్వేద వైద్యమండలి

సామర్లకోట, ఆగస్టు 3—

తూర్పుగోదావరిజిల్లా ఆయుర్వేద వైద్యమండలి నిన్న సామర్లకోట బాలికాపాఠశాలాభవనంలో కాకినాడ వాస్తవ్యులు భిషగాచార్య శ్రీగొర్తి ముక్కల సుబ్రహ్మణ్యశాస్త్రిగారిఅధ్యక్షతనసమావేశమైంది.

మద్రాసు ప్రభుత్వంవారు దేశీయ వైద్య ప్రణాళికను అమలు పరచాలని, ఆసవారిష్టాలపై నిషేధాన్ని తొలగించాలని వక్తలు ప్రసంగించారు.

నూతన కార్యవర్గం ఎన్నుకోబడ్డది.


# హెచ్చరిక

ఇందుమూలంగా పౌరులకు వ్యాపారులకు తెలియజేయడ మేమనగా, ఈక్రింద సూచించిన ట్రేడ్‌మార్కులు, పేర్లు మెసర్స్ అమర్‌చంద్ శోభాచంద్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్, 95, నైనియప్ప నాయక వీధి, మద్రాసు 3, వారి ఆస్తి. కాబట్టి పైనతెలిపిన ట్రేడ్ మార్కులను, పేర్లను ఎవరైనా అనుకరించినా, ఇన్‌ఫ్రింజ్ చేసినా, లేక, వాటితో ఎట్టిరీతిగా వ్యవహరించినా, అట్టి దుర్వినియోగం చేసినందుకు సివిల్, క్రిమినల్ రీత్యా వారిపై చర్య తీసుకోబడుతుంది.

REGISTERED

ZAMA OIL

TRADE MARK

లక్ష్మీ బ్రాండ్

జామా ఆయిల్

## లేఖలు

# మద్రాసులో తెలుగు విద్యార్థుల కర్తవ్యం

ఆర్యా!

మద్రాసు ఆంధ్ర విద్యార్థి విజ్ఞానసమితి 1942 వ సంవత్సరంలో స్థాపింపబడింది. ఆంధ్రుల ఆచార వ్యవహారాలను, సభ్యత సాంప్రదాయాలను, భాషా, సంస్కృతులను విరివిగా ప్రచారంచేసే నిమిత్తం ప్రారంభంలో యీ సంఘాన్ని స్థాపించారు. మొదటి రెండు సంవత్సరాలు ఆంధ్ర విద్యార్థి విజ్ఞానసమితి తెలుగు పెద్దల సహకారంతో, పత్రికా రచయితల సహాయంతో, కార్య కలాపాలను కొనసాగించింది. శ్రీ కొండ రామమూర్తి గారు ప్రారంభోత్సవం జరిపారు. అన్ని వర్గాల విద్యార్థులు అత్యుత్సాహంతో పనిచేశారు.

కాని, 1945 లో కొంతమంది సమితి వేదికను తమ పార్టీ రాజకీయ ప్రచారంకోసం ఉపయోగించుకోదలచుకోడంవల్ల ఆంధ్ర విద్యార్థి ఉద్యమం నడలిపోయింది.

ఈ మధ్య తమిళ నాయకుల ప్రకటనలు వాస్తవారహితంగా ఉన్నవి. ఆంధ్రరాష్ట్ర సమస్య అందరినీ కలవరపెడుతున్నది. ముఖ్యంగా మద్రాసులో ఆంధ్ర విద్యార్థులకు అనేక అన్యాయాలు జరుగుతున్నవి. ఎంతోకాలంనుంచి స్థిరపడిన ఆంధ్ర విద్యార్థులకు మద్రాసు మెడికల్ కాలేజీలలో సీట్లు దొరకడంలేదు. మద్రాసు ఎన్నికలో విద్యయం కానప్పుడే, కొన్ని హైస్కూళ్ళలో తమిళంలోనే బోధ జరుగుతున్న. తెలుగు తీసివేస్తున్నారు.

కాబట్టి, ఆంధ్ర విద్యార్థులందరు, అన్ని కళాశాలలవారు కలిసి పనిచేసి ఒక బలవత్తరమైన ఆంధ్రవిద్యార్థి ఉద్యమాన్ని లేవదీయాలి. విద్యార్థులందరు కూడా తమ కళాశాలలలో విద్యార్థి సంఘాలను నెలకొల్పడంవల్ల తిరిగి మనఉద్యమం బలపడుతుంది. ఇది మన కనీసధర్మం. లేకపోతే, మనకు నైతికపతనం తప్పదు. మనం అంతాకలిసి సంఘటితశక్తితో పనిచేస్తే మన విద్యార్థి ఉద్యమం మహత్తర ప్రయోజనాలను సాధించి తీరుతుంది, విద్యార్థులందరు తమ గురుతరబాధ్యతను గుర్తించి ముందుకువచ్చి పనిచేసి, ఆంధ్రవిద్యార్థి విజ్ఞాన సమితిని తిరిగి ఒక మహాసంస్థగా నెలకొల్పవలసిందని కోరుతున్నాను. దీనికి అన్నివర్గాల విద్యార్థులు ఆంధ్రరాష్ట్రసమస్యను దృష్టిలో ఉంచుకొని కలిసి పనిచేయవలసినదని కోరుతున్నాను.

మద్రాసు, 24-7-1947 } ఇట్లు, కె. వి. సుబ్బారావు, బి. ఎస్. సి., అధ్యక్షుడు:—ఆంధ్రవిద్యార్థి విజ్ఞానసమితి

# "ప్రజారక్షణచట్టాన్ని రద్దుచేయాలి"

## లేబర్ యూనియన్ సభ తీర్మానం

మద్రాసు, ఆగస్టు 3—

ప్రజారక్షణ చట్టం క్రింద నిర్బంధంలో ఉంచబడిన డిటిన్యూలకేసుల విచారణ జరపడానికిగాను ప్రభుత్వంవారిచే నియమింపబడిన సలహాసంఘ సమావేశం శుక్రవారంనాడు జరిగింది.

ఈ సంఘానికి మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి షహబుద్దీన్‌గారు అధ్యక్షులు. అడ్వొకేట్ జనరల్ కె. రాజాఅయ్యర్, టి. ఆర్. వెంకట్రామశాస్త్రియార్ గార్లు సంఘసభ్యులుగా ఉన్నారు.

తమమీద పెట్టబడిన కేసుల పునఃపరిశీలచేయాలని డిటిన్యూలు పేట్టుకొన్న అప్లికేషనలను కమిటీవారు పరిశీలించారు. వీరిని నిర్బంధంలో ఉంచడానికి గల కారణాలను తెలియజేయవలసిందిగా ప్రభుత్వంవారిని కోరాలని ఈ సమావేశంలో నిర్ణయింపబడింది. తమ కేసులు పునఃపరిశీలన చేయవలసిందని దాదాపు 240 డిటెన్యూలు అప్లికేషను పెట్టుకొన్నారని తెలుస్తున్నవి.

పై విషయాన్ని గురించి ప్రభుత్వంనుంచి సమాధానం రాగానే సలహాసంఘంవారు తిరిగి సమావేశ మౌతారని, బహుశా ఆగస్టు 7 వ తేదీన ఈ సమావేశం జరగవచ్చునని తెలుస్తున్నది. జిల్లాలవారీగా డెటిన్యూల కేసులు కమిటీవారు విచారిస్తారనికూడా తెలుస్తున్నది.

### ప్రజారక్షణ చటాన్ని రద్దుచేయాలి

కాంగ్రెసు సమితి నగరంలో మద్రాసు లేబరు యూనియన్ అధ్వర్యంక్రింద జరిగిన బహిరంగ సభలో ఆగస్టు 15 వ తేదీలోగా ప్రజారక్షణ చట్టాన్ని రద్దుచేయాలని తీర్మానించబడింది. ఈ సభకు అనేకవేలమంది కార్మికులు హాజరైరి. బి. వి. కల్యాణసుందరం మొదలియార్‌గారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

పౌర రక్షణ సమితివారి యాజమాన్యాన త్యాగరాయనగర్‌లో జరిగిన సమావేశంలోకూడా రాజకీయ ఖైదీలను విడుదలచేయాలని, ప్రజారక్షణ చట్టం రద్దుచేయాలని తీర్మానించబడింది. సి. ఎస్. నారాయణస్వామి అయ్యగారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. పి. మనవలచౌదరి, ఎస్. కృష్ణమూర్తిగార్లు ఈ సమావేశంలో ఉపన్యసించారు.

పశ్చిమ గోదావరిజిల్లా రెండవ ఎడుకల మహాసభ శ్రీ గొట్టుముక్కల వెంకన్న (ఎం. ఎల్. ఏ.)గారి అధ్యక్షతను 10 వ తేదీని నిడదవోలులో జరుగుతుంది.

# 15 వ తేదీలోగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణం

## డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు 200 టెలిగ్రాములు

తెనాలి, జులై 31—

ఆగస్టు 15 వ తేదీలోగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరిపి దానికి తాత్కాలిక ప్రభుత్వాన్ని స్థాపించవలసిందిగా కోరుతూ ఇండియన్ యూనియన్ రాజ్యాంగ పరిషత్ అధ్యక్షులు శ్రీ రాజేంద్రప్రసాద్‌గారికి 200 టెలిగ్రాములు, ఉత్తరాలు సంస్థలతరఫున, వ్యక్తులతరఫున యిటీవల పంపబడినవి.

# ప్రకాశం పబ్లిక్‌హాల్

## ఆర్థిక ఉపసంఘసభ

బెజవాడ, జులై 27—

నేటి ఉదయం తొమ్మిది గంటలకు ప్రకాశం పబ్లిక్‌హాల్ ఆర్థిక ఉపసంఘ సమావేశం శ్రీ టేకు వెంకయ్యనాయుడుగారి అధ్యక్షతను జరిగింది. ప్రకాశం పబ్లిక్‌హాల్ నిర్మాణానికి ఆంధ్రదేశంలో సహాయపడగోరేవారి సౌకర్యార్థం ఆయాప్రాంతాలలోని ఆంధ్రాబ్యాంకులో, భారత లక్ష్మి బ్యాంకులో చెలానా పద్ధతిని సొమ్ము జమకట్టుకునే ఏర్పాట్లు చెయ్యవలసిందిగా ఈ బ్యాంకుల అధికారులను కోరుతూ తీర్మానం చెయ్యబడింది.

విశాఖపట్నంజిల్లా సోంపేట, పెద శ్రీరామపురం హరిజనపేట వాస్తవ్యులు హాలు నిర్మాణనిధికి విరాళం పంపినందుకు యీసంఘము వారు తమ కృతజ్ఞతను తెలియజేశారు.

# తాడేపల్లిగూడెంలో అల్యూమినియమ్ పనివారి సమ్మె

(మన విలేఖరి)

తాడేపల్లిగూడెం, జులై 31—

ఇక్కడి అల్యూమినియమ్ ఫుకాణాలన్నీ కొద్ది రోజులనుంచి మూసివెయ్యబడినవి. జీతనాల విషయమై యజమానులతో జరిగిన వివాదాలఫలితంగా పనివారు సమ్మెచేస్తున్నట్టు తెలుస్తున్నది.

# మలగవేలిలో గాంధీజీ శిలావిగ్రహం

(మన విలేఖరి)

ఆదోని, ఆగస్టు 2—

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో మలగవేలి గ్రామంలో గాంధీజీ శిలావిగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం జరిపించడానికి స్థానిక యువజన సంఘంవారు నిర్ణయించుకున్నారు. గ్రామంమధ్య ఉన్నతమైన ప్రదేశంలో చక్కని కట్టడం నిర్మింపబడింది. శ్రీ పేకూరు. సుబ్రహ్మణ్యంగారు (ఎమ్. ఎల్. సి, బళ్లారి, ప్రారంభోత్సవం చేస్తారు.

# ప్రకాశం పంతులుగారు

మద్రాసు, ఆగస్టు 5—

మద్రాసు మాజీప్రధాని శ్రీ టి. ప్రకాశంపంతులుగారు ఢిల్లీకి రాజ్యాంగపరిషత్తు సమావేశానికిపోయి నేడు ఉదయం కలకత్తామెయిలులో మద్రాసుకు తిరిగి వచ్చారు.

# సర్ ఎస్. వి. రామమూర్తి

మద్రాసు, ఆగస్టు 3:—

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంక్రింద పనిచేస్తున్న సర్ ఎస్. వి. రామమూర్తి (ఐ. సి. ఎస్.)గారికి మద్రాసు ప్రభుత్వంవారు జులై 21 నుంచి ఒక నెల రోజులు శెలవు మంజూరు చేశారు.

# శ్రీ వి. సుబ్బయ్య

పాండిచేరి, ఆగస్టు 3—

పండిట్ జవహర్‌లాల్ కబురుచేయడంవల్ల శ్రీ వి. సుబ్బయ్య ఢిల్లీ వెళ్లి యున్నాడని తెలుస్తున్నది. ఈయన ఫ్రెంచి పార్లమెంటుసభ్యుడు.

మద్రాసు, ఆగస్టు 4—

సర్కారు జిల్లాలలోని ఉత్పత్తి కొనుగోలుదార్ల సంఘాల భవిష్యత్తును గురించి నిర్ణయించడానికిగాను ప్రభుత్వంవారిచే నియామకం చేయబడిన పరిశీలక సంఘ ప్రధాన కార్యాలయం మద్రాసులోనే ఉంటుందని, సెక్రటేరియెట్‌లోని భవనాలలో ఒకచోట ప్రత్యేకంగా ఈ ఆఫీసును ఏర్పాటు చేస్తారని తెలుస్తున్నది.

మద్రాసు, ఆగస్టు 4—

ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో మిఠాయిలు పంచిపెట్టడానికిగాను ప్రభుత్వంవారు ఒక్కొక్క విద్యార్థికి ఒక అణాచొప్పున ముంజూరు చేస్తే రాష్ట్రం మొత్తంమీద 2 లక్షలరూపాయలు అవుతుందని అంచనా వేయబడింది.

కాకినాడ, ఆగస్టు 3—

శ్రీ తల్లాప్రగడ రామచంద్రరావుగారు హిందుస్తాన్ స్కౌట్ సంఘపక్షాన తెలుగు జిల్లాలలో స్కౌటు ఉద్యమ వ్యాప్తికై "వీర" పత్రికను ఆగస్టు 15 వ తేదీనుంచి ప్రచురించ బోతున్నారట.

నంజనగూడు పండ్లపొడివారి
కూలెక్స్ TRADE MARK
కుటుంబ అవసరాలు
కాస్మస్ కస్తూరి మాత్రలు
కర్‌జన్ గోరోజనమాత్రలు
బాలక్స్ బేది మాత్రలు
నవ నవ తైలము వేసవిలో వరప్రసాదము
COPYRIGHT
ఏజంట్లు: యునైటెడ్ కన్సర్న్, 54. బందరువీధి, మద్రాస్.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express", Press, 100, Wallajah Road, Mount Road, Madras.

# ఆంధ్రరాష్ట్రవార్తలు

### కాకినాడ

కాకినాడ అన్నపూర్ణ సమాజం హాలులో జులై 30వ తేదీ సాయంకాలం సంగీత విద్వత్సభవారి నెలవారీ గానసభ జరిగింది. సంగీతవిద్వాన్ శ్రీ పాలమూటు రామ భాగవతర్ సభికులను రంజింపజేశారు.

### నిడుబ్రోలు

నిడుబ్రోలులో ప్రారంభింపబడనున్న ట్రైనింగ్ సెంటరుకు హాస్టలును నిర్మించడానికి శ్రీ పాములపాటి వరంధరామయ్యగారు 40 సెంట్ల స్థలాన్ని ఉచితంగా యివ్వడానికి అంగీకరించినట్టు తెలుస్తున్నది.

### వెదురేశ్వరం

ఇటీవల వెదురేశ్వరం చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి విక్రయసంఘం శ్రీ కాదిసెట్టి వర్యకాలుగారి అధ్యక్షతను సమావేశమై, శ్రీ గుడిమెట్ల రామలింగంగారిని అధ్యక్షులుగను, ముగ్గుర్ని నరసింహంగారిని ఉపాధ్యక్షులుగను, మరి నలుగురిని కార్యవర్గ సభ్యులుగను ఎన్నుకొన్నారు.

### విలాసారు

జనవరి 15 వ తేదీని జె. సుందరరావు అనే యేండ్ల బాలుని హత్యచేసినాడనే అభియోగంపై ముత్తా వెంకటరత్నం అనేవానికి పశ్చిమ గోదావరి జిల్లా సెషన్స్‌జడ్జి శ్రీ టి. డి. రామయ్యపంతులుగారు జులై 30 వ తేదీని ఉరిశిక్షవిధిస్తూ తీర్పు చెప్పారు.

### వెర్ఘంపాడు

వల్లూరు తాలూకా మోర్ఘంపాడు గ్రామంలో కాంగ్రెస్ కేంద్రసేవాసమితి అధ్యక్షులు శ్రీ తంగెడ మల్లికార్జునరావుగారి అధ్యక్షతను 29 వ తేదీని బహిరంగసభ జరిగింది. తాలూకా సేవాసంఘం ఆర్గనైజరు శ్రీ పి. హనుమరెడ్డిగారు రైతుకూలీ కాంగ్రెస్ సంఘం స్థాపనావశ్యకతనుగురించి, స్వతంత్ర భారతదేశంలో గ్రామప్రజలబాధ్యతలను గురించి ప్రసంగించారు.

### చల్లపల్లి

1 వ తేదీని చల్లపల్లివిద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యాన బాల గంగాధరతిలక్ వర్ధంతి జరిగింది. సభకు 200 మంది హాజరైనారు. శ్రీమతి మాలెంపాటి శారదాంబగారు (దివితాలూకా మహిళా సంఘం కార్యదర్శిని) సభకు అధ్యక్షత వహించారు. కృష్ణాజిల్లా విద్యార్థి ఫెడరేషన్ ఆర్గనైజరు శ్రీ మండవ కృష్ణరావుగారు సభను ప్రారంభించారు.

### మదనపల్లి

మదనపల్లి బిసెంటు కళాశాలాంధ్ర సారస్వత పరిషత్తు యాజమాన్యాన బెంగుళూరు సెంట్రల్ కాలేజీ ఆంధ్రోపన్యాసకులు శ్రీ వెల్లటూరు వెంకటరామశర్మ (యం. ఓ. యల్.) గారు "సాహిత్యం, సంగీతం" అనే విషయాన్ని గురించి జులై 31 వ తేదీన ప్రసంగించారు. కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ టి.యస్.ఆర్. కృష్ణమూర్తి (బి. ఓ. యల్.) గారు అధ్యక్షతవహించారు. సంగీతం రక్తికట్టడానికి చక్కని సాహిత్యం అవసరమని, త్యాగరాజ కృతులలోని సాహిత్యం భావయుతమైనదని శ్రీ శర్మగారు చెప్పారు. విద్వాన్ పట్టపర్తి నారణాచార్యులుగారు రాయలకాలంనాటి సాహిత్యాన్ని గురించి, తిక్కన కవితా విశేషాలనుగురించి ఉపన్యసించారు.

### కొణతంచి

1 వ తేదీని గాంధీమైదానంలో గ్రామకాంగ్రెస్ పక్షాన శ్రీ కొణతంచి చక్రధరరావు పంతులుగారి అధ్యక్షతను తిలక్ వర్ధంత్యుత్సవ బహిరంగ సభజరిగింది. శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠి, డాక్టర్ కె. హెచ్. ఓ. కృష్ణమూర్తి, ముదిగొండ పున్నయ్య, కె. సీతారామరావు, అనుముల రామగోవిందశర్మగార్లు తిలక్ మహాశయుని జీవితం గురించి, ప్రస్తుత దేశ పరిస్థితులనుగురించి ఉపన్యసించారు.

### కొత్తపేట

కొత్తపేట స్థానికోన్నత పాఠశాల విజ్ఞాన సమితి ప్రారంభోత్సవం జులై 31 వ తేదీ సాయంకాలం శ్రీ తురగా పురుషోత్తం (ఎమ్. ఎల్. సి.) గారిఅధ్యక్షతను జరిగింది. శ్రీ వేదుల వెంకట్రావుగారు సంస్కృతానికి ఆంధ్రభాషకుగల సన్నిహిత సంబంధాన్నిగురించి ఉపన్యసించారు. శ్రీ కందుకూరి రామచంద్రరావుగారు విజ్ఞానాన్ని గురించి ప్రసంగించారు.

### అనకాపల్లి

2 వ తేదీని శ్రీ బొంతాయి జీవదయామండలి ఆంధ్రప్రచారకశాఖవారి యాజమాన్యాన శారదా గ్రంథాలయ భవనంలో డాక్టరు కోరుకొండ సుబ్బారావుగారి అధ్యక్షతను వ్యవసాయ పశుసంరక్షణ సభ జరిగింది. వ్యవసాయానికి ఉపయోగపడే పశువులవధను ప్రభుత్వంవారు నిషేధించాలని తీర్మానం చెయ్యబడింది.

# ప్రభుత్వ వ్యవహారాలలో కులవిభేదాల రద్దు

## తెన్నేటి విశ్వనాథంగారు తయారుచేసిన బిల్లు వివరాలు

మద్రాసు, ఆగస్టు 2—

హిందూ సంఘంలోని కులభేదాలను ప్రభుత్వంవారు గుర్తించరాదనే ఉద్దేశంతో కులభేదాల రద్దు బిల్లును మద్రాసు అసెంబ్లీలో తెన్నేటి విశ్వనాథం (ఎమ్. ఎల్. యే.) గారు ప్రవేశపెట్టబోతున్నారు. ఆ బిల్లు పూర్తి పాఠాన్ని విశ్వనాథంగారు ప్రకటించారు. ఆ ప్రకటనలలో ఈక్రింది వివరాలు తెలియజేయబడినవి.

జాతీయ క్షేమ దృష్ట్యా ప్రభుత్వంవారు కుల, మత, వర్గ భేదాలను గుర్తించకుండా ఉండాలంటే ఈ క్రింది విధంగాచట్టం చేయాలి.

1. (అ) ఈ చట్టం కులభేదాల రద్దు చట్టం అని పిలువబడుతుంది. (ఆ) ఈ చట్టం రాష్ట్రం అంతటికీ వర్తిస్తుంది. (3) వెంటనే ఈ చట్టం అమలులోకి వస్తుంది.

(2) (అ) "హిందూ" అనే పదం హిందూ మతానికి చెందిన కుటుంబంలో జన్మించిన ప్రతివారికి చెందుతుంది. ఈ రాష్ట్రంలో జన్మించిన క్రిస్టియన్, ముస్లిం, పార్శీ, శిఖ్ఖులుగాక మిగతా హిందువులందరికీ వర్తిస్తుంది.

(ఆ) "కులం" అనే పదం బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులు లేక హరిజనులని పిలువబడే వారికేమి లేక స్థానికంగా మరేదైనా పేరుకలిగిన కులాలకేమి, వర్గాలకేమి వర్తిస్తుంది.

(ఇ) "పబ్లిక్" లేక "ఆఫీషియల్" అన్నమాట ప్రభుత్వం వారి యొక్కగాని, స్థానిక సంస్థల యొక్కగాని పరిపాలనావ్యవహారాలు— శాసన, కార్యనిర్వాహక, న్యాయశాఖలు— కున్నూ, ప్రభుత్వంవారి ఉత్తరువుల ప్రకారం గాని లేక శాసనరీత్యాగాని, స్థాపింపబడిన లేక నిర్వహింపబడుతున్న లేక సహాయం తీసుకొంటున్న ప్రతిసంస్థకు ఈ పదం వర్తిస్తుంది.

(3) ఆచారాలకు, సాంప్రదాయాలకు, శాసనానికి సంబంధించినంతవరకు విరుద్ధంగాకుండా, ఇకనుంచి ప్రభుత్వ వ్యవహారాలకు సంబంధించి నంతవరకు హిందూ సంఘంలోని కుల, మత వర్గ విభేదాలు రద్దుచేయబడినవి.

(4) (అ) ఈ చట్టం అమలులోకివచ్చిన తరవాత ఏ ఒక్క హిందువుకూడా "అఫీషియల్ లేక పబ్లిక్ వ్యవహారాలకు సంబంధించినంతవరకు" తాను ఫలానాకులానికి, వర్గానికిచెందినవాడని చెప్పుకోవడం గాని వ్రాసుకోవడం గాని, ప్రభుత్వానికి తెలియజేయడంగాని చేయవలసిన అవసరంలేదు.

(ఆ) పత్రికా ప్రకటనలలో వ్యక్తులుగాని లేక లోకల్ బోర్డులుగాని లేక సంస్థలుగాని లేక ప్రభుత్వంవారుగాని కుల, మత, వర్గాలను అనుసరించి ఉద్యోగాలను ఇస్తామని ప్రకటన చేయకూడదు. కరపత్రాలు ప్రకటించకూడదు.

(5) ఈ క్రింది షెడ్యూలులో వివరింపబడినట్టుగాని లేక ప్రభుత్వపు నోటిఫికేషనులలో అప్పుడప్పుడు కులానికి, వర్గానికి, మతానికి సంబంధించిన గుర్తుల ఉపయోగాన్ని, ఈ చట్టం అమలులోకివచ్చిన తరువాత ఏ హిందువుకూడా చేయకూడదు.

షెడ్యూలు:— అవదాని, ఆచారి, అయ్యర్, అయ్యంగార్, చెట్టి, చెట్టియార్, చౌదరి, దీక్షితర్ దొర, గౌండర్, గుప్త, మీనన్, మొదలియార్, నాయుడు, నాయకర్, నాయర్, నంబియార్, నంబూద్రిపాద్, పంతులు, పిళ్లె, రెడ్డి, రెడ్డియార్, రావు, శాస్త్రి, శర్మ, సోమయాజులు, శ్రేష్ఠి, వర్మ వగైరాలు.

(6) నాలుగు, అయిదు సెక్షనులలో తెలిపిన విధంగా ఏ వ్యక్తి అయినా కుల, మత, వర్గ రీత్యాగినా లాభం పొందడానికి ప్రయత్నిస్తే ఒక నెల రోజులకు మించకుండా జైలులో పెట్టడంగాని లేక రు 1000/- మించి జుల్మానాగాని లేక రెండూగాని శిక్షగా విధించడానికి ఈ చట్టం ప్రకారం వీలున్నది.

(7) గవర్నమెంటుకు సంబంధించిన శాసనంలోని అఫీషియల్ లేక పబ్లిక్ రికార్డులు, ఆజ్ఞలు, ఆర్డర్లకు సంబంధించిన నిబంధనలు లేక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లుగాని కుల, మత, వర్గ విభేదాలకు సంబంధించిన ఇదివరకటి "రిఫరెన్సులు" ఇకముందు లేనట్లే భావించబడి, శాసనరీత్యా అమలుజరపబడవు.

# 19 వ ఆంధ్ర రాష్ట్ర రాజకీయ మహాసభ

## ఆహ్వాన సంఘాధ్యక్షుని ప్రకటన

మదరాసు, ఆగస్టు 2—

19 వ ఆంధ్ర రాష్ట్ర రాజకీయ మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ ఎమ్. కె. వి. రెడ్డిగారు కింది ప్రకటన చేస్తున్నారు:

"19 వ ఆంధ్రరాష్ట్ర రాజకీయ మహాసభ సెప్టెంబరు 6,7 తేదీలలో జరగనున్నది. ఏర్పాట్లు పెద్ద యెత్తున చురుకుగా జరుగుతున్నాయి. ఏ జిల్లానుంచి ఎంతమంది ప్రతినిధులు సభకు వస్తారో ముందుగా తెలిస్తేనేగాని, భోజన వసతులు యేర్పాటు చెయ్యడం సాధ్యంకాదు. వివిధ కాంగ్రెసు సంఘాలవారు తమ తమ ప్రాంతాలనుంచి యెంతెంతమందిని పంపదలచుకున్నదీ ఆగస్టు 15 వ తేదీ లోగా తెలియజెయ్యగోరుతున్నాను.

కాంగ్రెసు సంఘాలవారందరు యిప్పటినుంచే తమ తమ ప్రాంతాలలో మహాసభను గురించి ప్రచారం సాగించి, వేలకొలదిగా ప్రజలు హాజరయ్యేటట్లు చూడాలని కోరుచున్నాను. ఈ సమయంలో మనం చూపే ఐక్యత, పట్టుదల పైనే ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణం ఆధారపడివున్నది కనుక అన్ని కాంగ్రెసు సంఘాలవారు మహాసభ జయప్రదంగా జరిగేలాగు తోడ్పడుతారని ఆశిస్తున్నాను."

# విద్యార్థుల జీతాల హెచ్చింపుపై నిరసన

## విద్యార్థి కాంగ్రెసు ప్రకటన

మద్రాసు, ఆగస్టు 4:—

కాలేజీలలోనూ పాఠశాలలలోనూ జీతాలు హెచ్చించినందుకు వ్యతిరేకాన్ని తెలియజేస్తూ ఆగస్టు 8 వ తేదీన చెన్నరాష్ట్రంలోని విద్యార్థులందరు నిరసనదినోత్సవం జరపవలసిందని కోరుతూ రాష్ట్రంలోని తమిళనాడు, ఆంధ్ర, కేరళ, మద్రాసునగర, విద్యార్థి కాంగ్రెస్ శాఖలవారు ప్రకటించారు.

ఆనాటి సమావేశాలలో విద్యార్థుల జీతాలు హెచ్చించినందుకు నిరసనను తెలియజేస్తూ, ఉపాధ్యాయులు న్యాయమైన కోర్కెలను బలపరుస్తూ తీర్మానాలుచేసి ప్రభుత్వంవారికి పంపించాలనికూడా ఆ ప్రకటనలో తెలియజేశారు.

కృష్ణాజిల్లా యువజనసంఘ సర్వసభ్య సమావేశం గుడివాడలో 7 వ తేదీని జరుగుతుంది.

## బులియన్ మార్కెట్

### సవరను రేటు

మద్రాసు, ఆగస్టు 5—

| | రు. అ. పై. |
|---|---|
| సవరం చిల్లరధర | 73. 4.0 |
| పాట్లు బంగారం | 109-10-0 |
| మూసా బంగారం | 108. 6-0 |
| వెండి వందతులాలు | 176. 8.0 |
| వెండి తులం | 1-12-6 |

### ఆముదం

| | |
|---|---|
| ధాను | 345- 0.0 |

### పంచదార

| | |
|---|---|
| 2 అందరు "ఉయ్యూరు" | 65- 7.0 |

### వేరుశెనగగింజలు

| | | |
|---|---|---|
| (581 పౌనులు) మెషిన్ నరకు కొత్తది "బజారు ధర" | 140- 0.0 | 146. 0.. |
| వేరుశెనగనూనె బజారు ధర (రెడి) | 312- 0.0 | 315. 0.0 |

### కొబ్బరినూనె

| | |
|---|---|
| (88 తొలాల) గల డబ్బి 1 కి | 30. 0.0 |

### న్యూయార్క్ ప్రత్తి [అక్టోబర్]

ఆగస్టు. 4—

| | |
|---|---|
| నేటి ఓపెనింగు | 33.47 |
| నేటి క్లోజింగు | 33.07 |

1947 సర్వజిత్‌నామ సంవత్సర అధికశ్రావణ బహుళ చవితి బుధవారం ఆగస్టు 6-వ తేదీ

చవితి పగలు 10.58 గంటలవరకు

ఉత్తరాభాద్ర నక్షత్రం తె॥ 4-16 గంటలవరకు

వర్జ్యం: ప॥ 1-17 నుంచి 2.57 గంటలవరకు

# మద్రాసు రేడియో

## బుధవారం, ఆగస్టు 6

211 మీటర్లలో: ఉదయం 7-0 స్వాగత 7-10 వి. ఫి. శటగోపన్ (గాత్రం). 7-30 పద్మావతి (వీణ). 8-15 టాకీగీతాలు (రికార్డులు). 8-30 మేనక, సుశీల (గాత్రం). మధ్యాహ్నం 1-40 రికార్డులు, 2-5 గోటువాద్యం, 2-15 హైస్కూలు విద్యార్థులకు కార్యక్రమం (తెలుగు). 2-45 కన్నకుడి వెంకటరామయ్యర్ (రికార్డులు). సాయంకాలం 4-0 స్త్రీలకు కార్యక్రమం (ఇంగ్లీషు). 5-30 ఎస్. బి. దినకరరావు. 6-20 ఎస్. రాజం, పి. సుందరి గాత్రం, రాత్రి 7-0 అలిమేలు వెంకటరామన్ (గాత్రం). 7-15 రికార్డులు, 8-0 దధీచి (తెలుగు నాటకం) రచన: రుక్మిణీనాథశాస్త్రి. 8-30 వేదక్కంచేరి ఎస్. ఎస్. మణిభాగవతార్ (గాత్రం), 9-15 ముగ్గురు ఫిడేళ్లు, 10-0 దాసరి పదాలు-ఎస్. శ్రీనివాసరావు.

41.32 మీటర్లలో: సాయంకాలం 6-30 గ్రామస్థులకు కార్యక్రమం (తెలుగు). 7-30 చిత్తూరు గోపాలకృష్ణన్ (ఫిడేలు).

# ఆంధ్రదేశంలో స్వాతంత్ర్యదినోత్సవం

### వెంకటగిరిలో

వెంకటగిరి, ఆగస్టు 1:—

నేటి సాయంత్రం 9 గంటలకు వెంకటగిరి పట్టణ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశం జరిగింది. ప్రత్యేకాహ్వానంపై పౌరులు పలువురు హాజరైనారు.

ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్యోత్సవం జరిపేవిధానం గురించి ఆలోచింపబడ్డది. 14 వ తేదీ రాత్రి 12 గంటల నుంచి 15 వ తేదీ సాయంత్రం 6 గంటలవరకు జరగవలసిన కార్యక్రమం నిర్ణయింపబడింది. ఉత్సవం జయప్రదంగా జరగడానికి మూడు ఉపసంఘాలు నియమింపబడ్డవి.

### నిడుబ్రోలులో

నిడుబ్రోలు, ఆగస్టు 2—

ఇక్కడ ఆగస్టు 15 వ తేదీని జరుగనున్న స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో శ్రీమతి భారతీదేవిగారు మహాసభకు అధ్యక్షత వహిస్తారనీ, శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు సభను ప్రారంభిస్తారనీ, "ఆంధ్ర ప్రభ" పత్రికా సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు పతాకోత్సవం జరుపుతారని తెలుస్తున్నది.

# మద్రాసు ప్రధాని రేడియో ఉపన్యాసం

మద్రాసు, ఆగస్టు 4—

స్వాతంత్ర్య దినోత్సవసందర్భంలో మద్రాసు ప్రధాని రామస్వామి రెడ్డియార్‌గారు ఆగస్టు 14 వ తేదీన మద్రాసురేడియో స్టేషన్‌నుంచి స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యాన్ని గురించి తెలుగులోనూ, తమిళంలోనూ, ఉపన్యసిస్తారు.

# రైళ్లలో పత్రికల విక్రయం

తాడేపల్లిగూడెం, జులై 22:—

ఇటీవల జరిగిన తాడేపల్లిగూడెం పత్రికా విలేఖరుల సమావేశంలో రైళ్లలోను, రైల్వెస్టేషనులలోను ఇతర ఏజెంట్లకు చెందిన ప్రాంతాలకు వెళ్లి పత్రికలు, పుస్తకాలు అమ్మడం చాలా అక్రమమైన పని అనీ, పత్రికల మేనేజర్లు, రైల్వేవారు యిట్టి అన్యాయాన్ని తొలగించాలని ఒక తీర్మానం చెయ్యబడింది.

# విద్యార్థి కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

గుడివాడ, ఆగస్టు 2—

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ఆగస్టు 1 వ తేదీన 8 గంటలకు బెజవాడ రామమోహన లైబ్రరిలో జరుగుతుందని అధ్యక్షులు కె. కృష్ణారెడ్డిగారు ప్రకటిస్తున్నారు.

వైబ్రో గర్భాశయ రోగ నివారిణి

సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి సత్సంతానమును కలుగజేయుటలో యీ వైబ్రో మిక్చరు ఘనత వహించినది. అన్ని మందుల షాపులలో దొరకును.

వివరములకు:

కృష్ణా లేబరేటరీ - బెజవాడ




కృష్ణాలేబరేటరి వారిచే తయారుచేయబడినది

ఎ. వి. ఎస్. వారి "లుకోరియా క్యూర్"

స్త్రీల సమస్త గర్భాశయ వ్యాధులకు దివ్యౌషధము.

30 మాత్రల ప్యాకెట్టు రు. 2-8-0 - ప్యాకింగ్, పోస్టేజి అదనం.

ఆయుర్వేద వైద్యనిలయం

| | | |
|---|---|---|
| రామానాయుడుపేట. | — | మచిలీపట్నం. |
| భవానీ మెడికల్‌స్టోర్సు | — | రాజమండ్రి. |
| శివరాం అండ్ సన్సు | — | మచిలీపట్నం. |
| బెజవాడ మెడికల్‌స్టోర్సు | — | బెజవాడ. |

శ్యామళా స్టార్ వజ్రములు

రిజిస్టర్డ్ నం. 97986

నాగరికములకు అసలైన వజ్రములవలె ప్రకాశించును

వి. పి. పి. ఆర్డర్లు వెంటనే గవనించబడును

ఉత్పత్తిదారులు:

శ్యామళా కెమికల్ డైమండ్ వర్క్స్

ప్రొప్రయిటర్: డి. ఆర్. రంగయ్యర్

నం. 1, పెద్ద సౌరాష్ట్ర వీధి - - తిరుచ్చినాపల్లి




"ఆంధ్రప్రభ"

1947 జులై 1 వ తేదీ లగాయతు ప్రకటన రేట్లు

డిస్‌ప్లే ప్రకటనలు

లోపలి పుటలలో సింగిల్ కాలం అంగుళానికి ఒక తడవకు రు. 6-8-0 చొప్పున, 101 అంగుళాలకు, ఆపైన కాంట్రాక్టుకు సింగిల్ కాలం అంగుళానికి రు. 5 చొప్పున.

మొదటి పేజీ 50% అదనం

గరిష్ఠపు స్పేస్ 10"×2 కాలములు

కనీసపు స్పేస్ 2"×2 కాలములు

సోలస్ పొజిషన్ 100% అదనం

గరిష్ఠపు స్పేస్ } 10"×3 కాలములు
కనీసపు స్పేస్ }

కంపెనీ ప్రాస్పెక్టసు వగైరా

పూర్తిపేజీ రు. 900. సగంపేజీ రు. 450.

సగం పేజీకి తగ్గితే, కాలం అంగుళానికి రు. 7 చొప్పున.

కంపెనీ మీటింగుల రిపోర్టులు, బ్యాలెన్స్ షీట్సు, లీగల్ నోటీసులు, గవర్నమెంటు, మునిసిపల్, లోకల్ బాడీస్ ఎన్నికల ప్రణాళికలు కాలం అంగుళం రు. 7 చొప్పున.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 186
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు గురువారం
7-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

## "ఏషియాటిక్" శబ్ద నిరసన

న్యూయార్క్, ఆగస్టు 6—

"ఏషియాటిక్" అనేపదం న్యూనతా సూచకమైనందున దాన్ని మిత్రరాజ్యసమితికి సంబంధించిన వ్యవహారాలలో ఉపయోగించడాన్ని మానివేయాలని ప్రపంచ ఆర్థిక, సాంఘిక పునర్నిర్మాణసంఘంలోని చైనా, ఇండియా ప్రతినిధులు సూచించారు.

## చైనాకు బ్రిటిష్ పార్లమెంటరీ రాయబారం

### అక్టోబరులో పోగలదని కామన్సులో స్పీకర్ ప్రకటన

లండన్, ఆగస్టు 6—

చైనాకు బ్రిటిష్ పార్లమెంటరీ రాయబారం మొటి అక్టోబరులో వెళ్లనున్నదని నేడు కామన్సుసభలో స్పీకర్ ప్రకటించారు.

ఆయన ఆ ప్రకటనలో ఇలా తెలియజేశారు:

"యుద్ధం ముగిసి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నది. ఇప్పటికైనా యుద్ధసమయంలో మనకు మిత్రంగావున్న చైనాకు బ్రిటన్ నుంచి పార్లమెంటరీ రాయబారం పంపడం యుక్తంగా ఉంటుందని భావించబడింది. చైనా ప్రభుత్వంకూడా ఇదే భావాన్ని కనబరుస్తూ అక్టోబరులో అట్టి రాయబారం చైనాకు రావలసిందిగా ఆహ్వానించింది. బ్రిటిష్ ప్రభుత్వంకూడా ఆ సూచనను అంగీకరించింది.

రాయబారంలో వెళ్ళడానికి క్రింద తెలుపబడిన వారు అంగీకరించినట్లు స్పీకర్ ప్రకటించారు: లార్డ్ అమ్మన్, (లేబర్) లార్డ్ అమ్మరీ, (లిబరల్) మిస్టర్ మార్లెవీ, (లేబర్) మిస్టర్ జే. హారిసన్, (లేబర్) మిస్టర్ డబ్ల్యు. హెచ్. డబ్ల్యు. రాబర్ట్సు, (లిబరల్) లెఫ్టినెంట్ కర్నల్ మార్టిన్ లిండ్సే (కన్సర్వేటివ్).

స్పీకర్ ఇంకా యిలా ఆ ప్రకటనలో తెలియజేశారు:—

"ఇదివరలో ఇటువంటి రాయబారం 1942 లో యుద్ధం ముమ్మరంగా ఉన్న రోజులలో చైనాకు

(మిగతా 1వ కాలంలో)

# ఇండొనీసియాలో తిరిగి డచ్‌వారి దురాగతాలు

## యుద్ధ విరమణ నిర్ణయానికి భిన్నంగా కిరాతకచర్యలు

### అమెరికా ప్రతిపాదన

#### మధ్యవర్తిత్వం నెరపగలనని వివరణ

డచ్చివారి ఆమోదం: రిపబ్లికన్‌ల సంగతి ఇంకా తెలియలేదు

బటేవియా, ఆగస్టు 6—

ఇండొనీసియా ఉపాధ్యక్షుడు డాక్టర్ గనిని అమెరికా కాన్సల్ జనరల్ మిస్టర్ వాల్టర్ [illegible] ఇండొనీసియా సమస్యను [illegible] అమెరికా మధ్యవర్తిత్వం వివరించారు. అమెరికా ప్రతిపాదనను డచ్చివారు ఆమోదించారు.

ప్రతిపాదనను ఇండొనీసియా రిపబ్లిక్ [illegible] అమెరికన్ ప్రముఖులుగల [illegible] సంఘాన్ని ఇండొనీసియాకు అమెరికా ప్రభుత్వం తక్షణమే పంపగలందనికూడా [illegible] మిస్టర్ ఫుల్ చెప్పారు.

ఈ ప్రతిపాదనను రిపబ్లిక్ రాజధాని [illegible] పంపించేందుకు తగుమార్గం తనకు [illegible] టెలిఫోన్ మార్గాన్ని బటేవియాలోని [illegible] తెగగొట్టి, రిపబ్లికన్ రేడియో [illegible] డచ్చివారు వశపరచుకున్నారని [illegible] డాక్టర్ గని సమాధానమిచ్చారని

ప్రతిపాదన ఏ విధంగా రిపబ్లికన్ [illegible] బటేవియాలోని [illegible] పంపించగలనని [illegible]

[illegible] జోగ్జకార్తా రేడియోలో బ్రాడ్‌కాస్టులో [illegible] సమస్యపై మధ్యవర్తిత్వానికి [illegible] మిత్రరాజ్యసమితి విచారణ ఇండొనీసియాకురానిదే డచ్చివారితో రాయబారాలు సాగించబోరని రిపబ్లిక్ [illegible] అన్నారు.

#### ఆస్ట్రేలియాకు గని విజ్ఞప్తి

బటేవియా, ఆగస్టు 6—

ఆస్ట్రేలియా కౌన్సిల్ జనరల్‌ను కలుసుకొని [illegible] డచ్చి వివాదంలో మధ్య [illegible] నెరపగలవని అమెరికా చేసిన ప్రతిపాదనను [illegible] రేడియోద్వారా రిపబ్లికన్ ప్రభుత్వ అధికార పూర్వకంగా తెలియజేయవల [illegible] ఆస్ట్రేలియన్ ప్రభుత్వానికి సందేశం పంపమని రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు ఎ. కె. గని [illegible]

## కొన్ని గ్రామాలపై డచ్ విమానాల అగ్నివర్షం

### మిత్రరాజ్యసమితి మధ్యవర్తిసంఘం విచారణకు స్వయంగా రానంతవరకు హాలెండ్‌తో రాయబారాలు జరపమని రిపబ్లిక్ ప్రధాని ప్రకటన

సింగపూర్, ఆగస్టు 6—

కొంబాంగ్‌ను స్వాధీనపరచుకొనడంద్వారా ఇండొనీసియాలో యుద్ధాన్ని విరమించవలసిందిగా భద్రతాసంఘం చేసిన హెచ్చరికను డచ్చి ప్రభుత్వం అలక్ష్యం చేసిందని రిపబ్లికన్ ప్రధాని డాక్టర్ అమీర్ షరిఫుద్దీన్ గతరాత్రి విదేశ వ్యవహారాల సంఘంలో ఉపన్యసిస్తూ ఉద్ఘాటించాడు.

ఇండొనీసియాకు మిత్రరాజ్యసమితి విచారణ సంఘం చేరేవరకు డచ్చివారితో రిపబ్లికన్ ప్రభుత్వం ఏ విధమైన రాయబారాలను సాగించబోదని కూడా ఈ సందర్భంలో రిపబ్లికన్ ప్రధాని తెగవేసి చెప్పారు.

డచ్చివారితో తనకు వచ్చిన విభేదంలో మధ్యవర్తిత్వాన్ని నెరపడానికి ఎవరు వచ్చినా ఇండొనీసియా ఆమోదించబోదని, మిత్రరాజ్య సమితిచే నియమించబడగల ఒక విచారణ సంఘం తీర్పును ఇండొనీసియా అంగీకరించగలదని కూడా ఈ సందర్భంలో డాక్టర్ షరిఫుద్దీన్ అన్నాడు.

ఇండొనీసియా రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ షరిఫుద్దీన్ ఉపన్యాసం జోగ్జకార్తా రేడియోలో బ్రాడ్‌కాస్టు చేయబడింది.

ఇండొనీసియాకు మిత్రరాజ్య సమితి విచారణ సంఘం రానిదే, డచ్చివారితో రిపబ్లికన్ ప్రభుత్వం ఏ విధమైన రాయబారాలను సాగించబోదని ఇండొనీసియా ప్రధాని అన్నాడు.

యుద్ధ విరమణ ఆదేశం అమలులోనికి వచ్చిన తరవాత రెండున్నర గంటలకు జోగ్జకార్తాకు పశ్చిమంగా 100 మైళ్ళ దూరంలో వున్న కొంబాంగ్‌ను డచ్చిసేనలు వశపరచుకొన్నవని డాక్టర్ షరిఫుద్దీన్ అన్నాడు.

జోగ్జకార్తా విమానాశ్రయానికి సమీపంలోగల గ్రామాలపై నాలుగు డచ్చి విమానాలు దాడులు చేశాయని నేడు జోగ్జకార్తా రేడియో ప్రకటించింది.

### డచ్చిసేనల ముట్టడులు

బటేవియా, ఆగస్టు 6—

గతరాత్రి 12 గంటలనుంచి యుద్ధవిరమణ ఉత్తరువులు అమలులోనికి వచ్చినప్పటికీ, ఇంకా డచ్చి సేనలు యుద్ధాన్ని సాగిస్తూనే వున్నవని ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రతినిధులు నేడు విమర్శించారు.

ఇండియానుంచి మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యస్థానంగల లేక్‌సక్సెస్‌కు వెళుతున్న ఇండొనీసియా మాజీ ప్రధాని డాక్టర్ షారియర్‌కు రిపబ్లిక్ ఉపప్రధాని డాక్టర్ ఎ. కె. గనీ ఒక కేబుల్ పంపుతూ యుద్ధవిరమణ ఉత్తరువులు అమలులోనికి వచ్చిన పిదపకూడా డచ్చిసేనలు సాగిస్తున్న దాడులను గురించి భద్రతాసంఘానికి వివరించవలసిందని కోరారు. డచ్చివారివశమైన అనేక నగరాలను తిరిగి స్వాధీనపరచుకున్న రిపబ్లికన్ సేనలపై డచ్చిసేనలు ఇంకా దండయాత్రలను సాగిస్తూనే వున్నవనికూడా డాక్టర్ గని ఈ కేబుల్‌లో వివరించారు.

జావాకు ఈశాన్యంగావున్న పరిసరాలకు ప్రఖ్యాతిగాంచిన మదురదీవి రక్షణకై తగు చర్యలు తీసుకొనబడినవని నేడు డచ్చి ప్రభుత్వం చేసిన ప్రకటనలో వివరించబడింది. ఈ దీవిలో గత సోమవారంనాడు డచ్చిసేనలు దిగినవి.

తూర్పు జావాలోని సురబాయాకు పశ్చిమంగా వున్న ప్రాంతంలోను, సెంట్రల్ జావాలోని కొంబాంగ్ ప్రాంతంలోను, సుమత్రా ఉత్తర, మధ్య, పశ్చిమ ప్రాంతాలలోను యుద్ధచర్యలు సాగించబడుతున్నవని కూడా వార్తలు వచ్చినవి.

డచ్చిసేనలు చాలాదూరం పురోగమించాయని, అయితే యుద్ధవిరమణ ఉత్తరువులవల్లనేవారు పురోగమనాన్ని నిలిపివేసినారని కూడా నెదర్లెండ్సు ప్రభుత్వ ప్రకటనలో వివరించబడింది.

### డచ్చిసేనలకు సూచనలు

నెదర్లెండ్సు ఈస్ట్ ఇండీస్ సైన్యాధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ వాన్‌స్పూర్ నేడు తన సేనలకు ఉత్తరువుచేస్తూ విరమణ ఉత్తరువులను ప్రచారం చేయడానికి తగు సాధనాలు లేకపోవడం చేతనో, లేక యుద్ధాన్ని విరమించడానికి ఇష్టం లేకపోవడంవల్లనో, రిపబ్లికన్‌లు యుద్ధవిరమణ ఆదేశాలను పాటించకపోవచ్చునని, అయితే ఇంతమాత్రంచేత డచ్చిసేనలు యథేచ్ఛగా సంచరించరాదని హెచ్చరించారు.

దేశంలో శాంతిభద్రతలను రక్షించవలసిన బాధ్యత [illegible] ఇంతవరకు [illegible] తగినచర్యలు తీసుకొనవలసిందని కూడా ఈ ఉత్తరువులో వివరించారు.

### ఏగుమతి, దిగుమతులకు అవరోధం

ప్రస్తుతం డచ్చివారి పరిరక్షణ క్రిందనున్న

(ఆ పైన కాలం)

ప్రాంతాలకు ఆయుధసామగ్రి దిగుమతి కాకుండా, ఆ ప్రాంతాలనుంచి ఎట్టి ఎగుమతులు బయటి దేశాలకు పోకుండా డచ్చి నౌకాదళ గస్తీవలాలు పహారా ఇస్తున్నవని ఈస్ట్ ఇండీస్‌లోని నెదర్లెండ్సు నౌకాదళసేనాని యస్. పి. ఎల్. [illegible] ప్రకటించారు.

### "డచ్చివారు మొండికెత్తితే మేము యుద్ధం సాగించవలసి వుంటుంది"

#### రిపబ్లిక్ ఉపాధ్యక్షుని వివరణ

బటేవియా, ఆగస్టు 6—

ప్రశాంతతతో దీక్షవహించి [illegible] ఇతరులు రెచ్చగొడుతున్నా కర్తవ్య విమూఢులు కావలదని ఇండొనీసియా రిపబ్లికన్ సేనలను హెచ్చరిస్తూ, సుమత్రానుంచి ఇండొనీసియా రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ హట్టా నేడు బ్రాడ్‌కాస్టు చేశారు.

అయితే గతరాత్రి అమలులోనికి తేబడిన యుద్ధ విరమణ ఉత్తరువులను డచ్చివారు నిర్లక్ష్యం చేసినట్లయితే, అప్పుడు రిపబ్లికన్‌లు యుద్ధం సాగించవలసి వస్తుందనికూడా డాక్టర్ హట్టా అన్నారు.

రిపబ్లిక్ ఉపాధ్యక్షుని బ్రాడ్‌కాస్టు పూర్తిఅయిన తక్షణమే రిపబ్లిక్ సర్వసేనాని జనరల్ సోదెర్మన్ దళనూత్రబద్ధమైన సందేశాన్ని తన సేనలకు బ్రాడ్‌కాస్టు చేశారు.

డచ్చిసేనలు దాడి సాగించకపోయినట్లయితే, ప్రస్తుతం యెక్కడవున్న దళాలు అక్కడే వుండాలని, తమ శ్రేణులను రక్షించుకొంటూ, జాగ్రత్తగావుండాలని కూడా ఈ సందేశంలో రిపబ్లిక్‌సేనలను సర్వసేనాని హెచ్చరించారు.

మిగతా ఉత్తరువులు క్రమేణా వెలువడుతవి.

### డచ్చి మంత్రివర్గ సమావేశం

రేపు నెదర్లెండ్సు మంత్రివర్గం ప్రత్యేక సమావేశం జరుగగలదని. ఈ సమావేశంలో కమీషన్ జనరల్ సభ్యులు కూడా పాల్గొనగలరని హేగ్ నుంచి ఒక రాయిటర్ వార్త వచ్చింది.

యుద్ధ విరమణ ఉత్తరువులు అమలులోనికి వచ్చిన పిదప, బటేవియాలో రిపబ్లిక్ ప్రభుత్వం యాజమాన్యం క్రింద నున్న ఆసుపత్రిపై డచ్చి మిలిటరీపోలీసులు దాడిచేసి 50 మంది ఇండొనీసియన్ డాక్టర్లను నిర్బంధించినారని నిన్న "ఆంధ్రప్రభ" తాజావార్తలలో ప్రకటించింది.

దాదాపు 16 రోజుల క్రితం తమతో సహకరించవలసిందని ఈ డాక్టర్లను డచ్చిప్రభుత్వం కోరింది. వారు నిరాకరించినారని రిపబ్లికన్ వర్గాలద్వారా తెలుస్తున్నది. సిక్‌మన్ చరిత్రస్థానాలయం నుంచి కలరా క్రిములు అపహరింపబడిన సందర్భంలో ఈ దాడిజరిగిందని డచ్చి వర్గాలవారు అంటున్నారు.

ఇండొనీసియా రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎ. కె. గని నేడు భద్రతాసంఘానికి ఒక కేబుల్ పంపుతూ, ఇండొనీసియా ప్రధాని డాక్టర్ షరిఫుద్దీన్‌కు యుద్ధవిరమణ సందేశాన్ని అందజేయడంలో జరిగిన విలంబనబాధ్యతను స్వీకరించడానికి నిరాకరించారు.

భద్రతాసంఘం సందేశం ఆగస్టు 3 వ తేదీన బటేవియాకు చేరింది. అయితే ఆ సాయంత్రం 7.30 గంటలకు [illegible] నికి ఆ సందేశం చేరేవరకు [illegible] రిపబ్లిక్ ప్రభుత్వానికి సందేశాలను పంపడానికిగల మార్గాలన్నింటిని డచ్చివారు వశపరచుకొని, ఏ విధమైన సంకేతాలను రిపబ్లిక్ ప్రభుత్వానికి పంపవలసిన అవకాశాలను [illegible], అందుచేతనే భద్రతా సంఘ సందేశాన్ని జోగ్జకార్తాకు డచ్చివారే బ్రాడ్‌కాస్టు చేయవలసివచ్చిందనికూడా ఈ కేబుల్‌లో డాక్టర్ గని వివరించారు.

### "రిపబ్లిక్‌ను గుర్తించాలి"

#### డచ్చి లేబర్‌పార్టీ వాదన

హేగ్, ఆగస్టు 6—

భద్రతాసంఘం ఎలా నిర్ణయించినప్పటికీ ఇండొనీసియాకు పరిశీలకులను పంపుతున్నాను [illegible]

(ఆ పైన కాలం)

## "డచ్చివారికే శ్రేయోదాయకం"

### భద్రతాసంఘ నిర్ణయంపై డాక్టర్ షారియర్ విమర్శ

కెయిరో, ఆగస్టు 5—

ఇండొనీసియాలో యుద్ధ విరమణను ఆర్డరిస్తూ భద్రతాసంఘం చేసిన నిర్ణయం డచ్చివారికే శ్రేయోదాయకం కాగలదని, ఇండియానుంచి అమెరికా వెళుతూ నేడిక్కడికి వచ్చిన ఇండొనీసియా మాజీ ప్రధాని డాక్టర్ షారియర్ అన్నారు.

దాదాపు 100 మంది ఇండొనీసియనులు డాక్టర్ షారియర్‌కు విమానాశ్రయంవద్ద స్వాగతమిచ్చిరి.

## పాలస్తీనాలో అరెస్టులు

### యూదీయ దౌర్జన్యవాదులకు తోడ్పడుతున్నారనే అభియోగంపై ముగ్గురు మేయర్లనుకూడా డిటెయిన్ చేయడానికి నిర్ణయం

లండన్, ఆగస్టు 5—

పాలస్తీనాలో యూదీయ విప్లవకారుల సంస్థ "ఇర్గున్ జువై ల్యూమీ"ని బలపరుస్తున్నారన్న కారణాన, పలువురు రివిజనిస్టుపార్టీ నాయకులు నేడు అరెస్టు చేయబడినారు. అరెస్టు చేయబడినవారిలో టెల్ అవీవ్, నథాన్యాల మేయర్లుకూడా వున్నారు.

పాలస్తీనా రివిజనిస్టుపార్టీ నాయకుల అరెస్టును గురించిన వార్తను ధ్రువపరుస్తూ, హైకాంట్‌హాల్ (నౌకాధికారి) ప్రభుత్వ పక్షాన ఇలా అన్నారు: సివిల్, మిలిటరీ అధికారులు ఐకమత్యంగా తేరన్నవార్తను ఖండిస్తున్నారు. అక్కడి హైకమీషనర్ జనరల్ సర్ అలన్ కన్నింగ్‌హామ్‌కు బ్రిటిష్‌వారు సంపూర్ణ సహకారం చేస్తామని అభయమొసగి వున్నారు.

పాలస్తీనాలోని సివిల్, మిలిటరీ అధికారులు కలిసి జాగ్రత్తగా ఆలోచిస్తున్నారు. వారు లండన్‌లోని బ్రిటిష్ వలసశాఖ కార్యాలయంతోకూడా సమాలోచిస్తున్నారు. వారు తీసుకోవలసిన చర్యను గురించికూడా సమగ్రంగా చర్చిస్తున్నారు.

### మరొక బ్రిటిష్ పౌరుని అపహరణ

జెరూసలెం, ఆగస్టు 6—

పాలస్తీనాలో నథాన్యా అనే ప్రసిద్ధనగరంలో ఇద్దరు బ్రిటిష్ సైనికులు ఉరితీయబడినారు. ఆ నగరం మేయర్‌ను, పాలస్తీనా రివిజనిస్టుపార్టీ ప్రముఖనాయకులను కొందరిని నేడు అధికారులు అరెస్టుచేసినట్లు తెలుస్తున్నది.

టెల్‌అవీవ్‌వద్ద సాయుధవాణిజ్యైన యూదీయులు ఆదనంగా మరొక బ్రిటిష్ పౌరుని అపహరించినట్లు వార్త చేరింది.

ఆలస్యంగాద్వారా ఈ వార్త చేరగానే టెల్ అవీవ్‌లో నాలుగుకాలాలను బ్రిటిష్ సైనికులు ముట్టడించారు.

ఒక యూదీయ ప్రతినిధి నేటి రివిజనిస్టుపార్టీ నాయకుల అరెస్టులను గురించి వ్యాఖ్యానిస్తూ, విప్లవకారులు విప్లవంలో [illegible] ప్రతిఘటన విచ్ఛిన్నమైపోయున్నదన్నారు.

నేడు అరెస్టు కాబడిన రివిజనిస్టు పార్టీ నాయకులలో డేవిడ్ సైపర్ కూడా వున్నారు.

(ఆ పైన కాలం)

ఆతడు స్టెర్న్ విప్లవకారుల వర్గ స్థాపకుడైన అబ్రహాం స్టెర్న్‌కు సోదరుడు. ఈ అబ్రహాం స్టెర్న్ ఇదివరలో పోలీసులతో పోరాటంలో మరణించాడు.

డాక్టర్ ఆరిక్ ఆల్ట్‌మన్ (రివిజనిస్టు పార్టీ అధ్యక్షుడు) కూడా నేడు అరెస్టు చేయబడినవారిలో వున్నారు. అతడు రేపు యునైటెడ్ స్టేట్సుకు విమానంలో వెళదామనుకున్నాడు. అతడు నిర్బంధకుడానికి వెళ్ళేముందు విమానాశ్రయ కార్యాలయానికి వెళ్లి తన ప్రయాణం రద్దు అయినట్లు తెలియజేశాడు.

### ముగ్గురు మేయర్ల అరెస్టు

టెల్ అవీవ్ మేయర్ మిస్టర్ ఇస్రాయిల్ రుకాక్‌ను, నథాన్యానగరం మేయర్ అగు మిస్టర్ బెన్ అమ్మీని, రమత్‌గాన్ మేయర్ అగు మిస్టర్ క్రివిట్లీని పోలీసులు అరెస్టుచేసినట్లు తెలుస్తున్నది.

ఇద్దరు బ్రిటిష్‌సైనికులు అపహరించబడిన మునుపటిరోజుని హత్యచేయబడినారు. వారి శవాలను అన్వేషించడంలో సంపూర్ణంగా సహకారం చేస్తున్నట్లు నథాన్యా మేయర్ మిస్టర్ అమ్మీ వాగ్దానం మొసగినాడు. నథాన్యావద్ద ఒక నారింజతోటలో ఆ శవాలు కనిపించగలవని తనకు ఇర్గున్ జువై ల్యూమీ విప్లవకారులద్వారా తెలిసినట్లు బ్రిటిష్ పోలీసు ప్రధాన కార్యాలయానికి నథాన్యామేయర్ తెలియజేశాడు. "బ్రిటిష్‌వారికి ఇరవై సంవత్సరాలు సహకారం చేసినందుకు నాకు దక్కిన ఫలితం ఇది" అని ఆయన అన్నాడు.

పాలస్తీనా రక్షణ నిబంధనలక్రింద ఈ నాయకులు అరెస్టు చేయబడినట్లు పాలస్తీనా ప్రభుత్వం ప్రకటించింది.

వీరిలో ప్రతి ఒక్కరిని అరెస్టు చేయడానికి ప్రత్యేక నిర్బంధాలు కనిపిస్తున్నవని మిలిటరీ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

### సికిందరాబాద్‌లో పౌరరక్షణ సంఘం

హైదరాబాద్, ఆగస్టు 5—

స్థానిక న్యాయవాదులు, వర్తకులు కాసిన సభ్యులు గల పౌరరక్షణ సంఘం సికిందరాబాద్‌లో నెలకొల్పబడింది.

మంత్రగండ్రు వ్యాపింపజేస్తున్న నీతి వార్తల దుష్ఫలితంగా ప్రజలలో వ్యాపించిన భీతావహాన్ని తొలగించి, శాంతి భద్రతల విషయంలో తగిన చర్య తీసుకోవడం ఈ పౌరరక్షణ సంఘం ధ్యేయం.

### ఫీల్డుమార్షల్ మాంట్‌గోమరీ

కరాచి, ఆగస్టు 6—

ఫీల్డుమార్షల్ మాంట్‌గోమరీ నేడు ఉదయం కరాచీనుంచి లండనుకు బయలుదేరి పోయినాడు.

మద్రాసు, ఆగస్టు 6—

శ్రీమాన్ [illegible] తెలంగాణ గవర్నరుగా నియమించినందుకు తమ సంతోషాన్ని తెలియజేస్తూ అల్లా సిద్దాంతీగారు రాజగోపాలాచారిగారికి తంతి పంపారు.

(ఆ పైన కాలం)

నాయకులు విదేశ రాజ్యాలకు హోలెండ్ [illegible] నెదర్లెండ్సు [illegible] ప్రచారం చేసింది.

[illegible] రిపబ్లిక్ ప్రభుత్వాన్ని [illegible] డచ్చి లేబర్‌పార్టీలోని [illegible] ప్రముఖులు ప్రతిపాదించారు.

## ఇండియా స్టర్లింగ్ నిల్వలు

### ఈజిప్టుతో జరిగినట్లు తాత్కాలికపు ఒడంబడిక

#### ఆరు నెలలలోపల 6 కోట్ల పౌనులను చెల్లించడానికి బ్రిటన్ ఆమోదం

బొంబాయి, ఆగస్టు 6—

ఇండియాకు బ్రిటన్ ఈయవలసిన స్టర్లింగ్ ఋణం విషయంలో తాత్కాలికంగా ఈజిప్టు స్టర్లింగ్ ఋణపరిష్కారపద్ధతిని ఒక పరిష్కారం లండన్‌లో కుదిరినట్లు తెలియవచ్చింది.

ఈ ఒడంబడిక ఆరుమాసాలవరకు అమలులో వుంటుందట. ఈలోగా ఇండియా, పాకిస్థాన్ డొమినియన్‌లకు సుమారు ఆరుకోట్లపౌనులు చెల్లిస్తారట. దాన్ని డాలర్లరూపంగాగాని, మరి ఏవిధంగానైనాగాని పుచ్చుకొనవచ్చునని, నిర్ణయింపబడిందట.

అయితే కొత్తగా యేర్పడనున్న డొమినియన్ ప్రతినిధులమధ్య ఈ మొత్తాన్ని పంచుకొనే విషయంలో పరిష్కారం కుదరలేదు. ఇది ఆస్తి అప్పుల పరిష్కారానికి సంబంధించిన విషయం. ఆ సందర్భంలో నియమింపబడనున్న పంచాయతీ దారులే దీనివిషయంకూడా నిర్ణయించగలరు.

స్టర్లింగ్ ఋణాల సమస్య పూర్తి పరిష్కారం విషయంలో రాయబారాలు అక్టోబర్ ఆఖరుకు ప్రారంభం కావచ్చునని, అప్పుడు ఇండో-పాకిస్థాన్ రాయబారులు లండన్‌కు పోగలరని తెలుస్తుంది.

## గ్రీసులోని బ్రిటిష్ సేన

### తక్షణ ఉపసంహరణకు నిర్ణయం

ఏథెన్సు, ఆగస్టు 6—

గ్రీసులోని తన సేనలు ఉపసంహరించుకొనడానికి నిర్ణయించుకొన్నానని నేడు బ్రిటన్ గ్రీస్ ప్రభుత్వానికి తెలియజేసింది.

అయితే ఈ సందర్భంలో వలానా తేదీనుంచి ఉపసంహరిస్తామని తెలియజేయలేదు. బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ పాట్రిక్‌రీలీ బ్రిటిష్ సైన్య ఉపసంహరణగూర్చి మాత్రం తెలియజేశారు. సేనలను తొలగించినా గ్రీస్ విషయంలో బ్రిటన్ శ్రద్ధ వహించే వుంటుందని ఆయన గ్రీక్ ప్రభుత్వానికి హామీనిచ్చారు.

బాల్కన్ సరిహద్దులో 600 మైళ్ళ పొడుగునా కొండలలో గొరిల్లాలపై యుద్ధంచేయడానికి గ్రీక్‌లు ప్రయత్నాలు జరుపుతూ 50 వేల మందితో సైనికబలం వృద్ధిచేసుకోవాలని యనుకుంటుండగా మిస్టర్ రీలీ యీ ప్రకటన చేశారు. ఈ ప్రకటన జరిగిన కొన్ని గంటలకు గ్రీక్ విమానాలు మర్కు గ్రీస్‌లో ఆరబోవా వద్దనున్న గ్రీస్ సైన్యాన్ని ఓడించిన 500 మంది గొరిల్లాలపై దాడిజరిపినట్లు తెలియవచ్చింది. గ్రీస్‌లో జనరల్ రాన్ నాయకత్వాన బ్రిటిష్ సైనికులు 8,600 మందివరకు ఉన్నారు.

## బ్రిటన్ సైనిక బలాలు

### జాతీయార్థిక దుస్థితి నివారణకై పదిలక్షలకు తగ్గించడానికి ఆలోచన

లండన్, ఆగస్టు 5—

బ్రిటిష్ సాయుధబలాల సంఖ్య పది లక్షలవరకు తగ్గించి వెయ్యబడవచ్చు. ఈ చర్యవల్ల ఇటలీ, ఆస్ట్రియా, గ్రీస్, మధ్యప్రాచ్యాలలో నిలపబడిన బ్రిటిష్ బలాల సంఖ్య చాలావరకు తగ్గిపోతుంది. ప్రస్తుతపు ఆర్థిక దుస్థితిని ఎదుర్కొనే నిమిత్తం బ్రిటిష్ ప్రభుత్వం అవలంబించబోతున్న ఈ విధానం మంత్రివర్గంలోని రక్షణ సంఘంచే మంగళవారంనాడు చర్చించబడింది.

దేశంలోని పరిశ్రమలను, కార్మికులను కంట్రోల్ చేసే నిమిత్తం విశేషాధికారాన్ని స్వీకరించే వుద్దేశంతో బ్రిటిష్ ప్రధాని పార్లమెంటులో ప్రవేశపెట్టిన "సప్లయిలు, సర్వీసుల బిల్లు"లో ప్రతిపాదింపబడిన సూచనలను గురించికూడా బ్రిటిష్ మంత్రివర్గం సమాలోచించింది.

ప్రస్తుత ఆర్థిక క్లిష్టపరిస్థితిని ఎదుర్కొనే నిమిత్తం బ్రిటిష్ ప్రభుత్వం వెనక యుద్ధాన్ని విజయవంతంగా కొనసాగించడానికి వినియోగించిన అధికారాలకంటె విశేషతరమైన అధికారాలను స్వీకరించే వుద్దేశంతో నేడు పార్లమెంటులో "సప్లయిలు, సర్వీసుల బిల్లు"ను ప్రవేశపెట్టిందని రాయిటర్ రాజకీయ విలేఖరి ఫ్రెంచ్ [illegible] వ్రాస్తున్నారు.

ఈ బిల్లు ప్రభుత్వానికి దేశంలోని కార్మికులపై కంట్రోల్ అధికారాన్ని తిరిగి స్వీకరించడానికి, అవసరమైనంతగా పనిచేస్తున్న పారిశ్రామిక యాజమాన్యాన్ని తొలగించడానికి, పెట్టుబడులు క్రమపద్ధతి ననుసరించి జరిగేటట్లు వృత్తియనులు చెయ్యడానికి, జాతీయ పునరుద్ధరణ కార్యక్రమాల నన్నిటిని అమలుచేయడానికి అధికారాలు [illegible]

ఈ బిల్లు ప్రభుత్వం దేశపు ఆర్థిక, పారిశ్రామిక వ్యవహారాలలో తీసుకురానున్న అనేక మార్పులను సూచిస్తుంది. రేపు బ్రిటిష్ పార్లమెంటులో ప్రధాని మిస్టర్ అట్లీ ఈ సూచనలను ప్రతిపాదిస్తారు. ఈ సందర్భంలో ఆయన 90 నిమిషాలు చేస్తే ఉపన్యాసముండగలదని తెలుస్తున్నది.

శ్రీనగర్, ఆగస్టు 5—

కాశ్మీర సంస్థాన ప్రధానమంత్రి రామచంద్రకాక్, మహాత్మా గాంధీతో దాదాపు ఒక గంటసేపు సంభాషణ జరిపారు.

## కాంగ్రెస్ భావి

### ఢిల్లీవర్గాల ఊహలు

న్యూఢిల్లీ, ఆగస్టు 6—

ప్రయోజనం స్వాతంత్ర్యం సిద్ధించినప్పటికీ గనుక, కాంగ్రెస్ ఇంతవరకు పోరాటాలు చేయకుండా [illegible] వుండేపక్షంలో దానిఉద్దేశం ఏమిటి? సామ్రాజ్యవాద ప్రతిఘాతాల పూర్ణ్యమింకోసం అన్నివర్గాలు చేరిన సంస్థగా ఇదివరకు పనిచేసినట్లుకాక, సాంఘిక ఆర్థిక కార్యక్రమాలతో రాజకీయ పక్షంగా పనిచేయాలా? మొదలైన సమస్యలు నేడు కాంగ్రెసు నాయకులను ఆలోచనా ప్రయత్నంలో పెట్టుతున్నవి.

భారత రాజ్యాంగ నిర్మాణాన్ని అనుసరించి కాంగ్రెసు ప్రతిపత్తి, కార్యక్రమాలలోకూడా మార్పులు జరగాలని ఇటీవల జరిగిన రాజ్యాంగ పరిషత్తుకు హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుల నిర్ణయించుకుంటూ సూచించినట్లు తెలుస్తున్నది.

మహాసభ అఖిల భారత కాంగ్రెస్ సంఘ సమావేశం సెప్టెంబరు మాసంలో బొంబాయిలో జరుగగలదని తెలుస్తున్నది.

## లీనను కలుసుకోమని ట్రూమన్‌పై ఒత్తిడి

### సంక్షోభాన్ని మహోపద్రవంనుంచి రక్షించే నిమిత్తం

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూయార్క్, ఆగస్టు 6—

మాస్కోలో స్టాలిన్‌తో ముఖాముఖి సంభాషించే నిమిత్తం విదేశాంగమంత్రి మిస్టర్ లీను, సెనేటర్ వాండెన్బర్గ్‌ను వెంటబెట్టుకొని వెంటనే ఒకసారి మాస్కో వెళ్ళవలసిందని ప్రెసిడెంట్ ట్రూమన్‌ను ఒత్తిడి చేస్తున్నారు.

ప్రెసిడెంట్ ట్రూమన్ సంపూర్ణంగా నీరసించిపోయారు. ఈ కాలంలోనే బ్రిటన్‌కు సంభవించనున్న ఆర్థిక పతనం ఫలితంగాను, మార్షల్ యూరప్ సహాయ పథకం రష్యా నిరాకరించడంవల్ల ప్రపంచంలో యేర్పడగల మహోపద్రవ పరిస్థితిని నివారించేందుకు ప్రెసిడెంట్ ట్రూమన్ ఒకసారి మాస్కో పోయి జనరలిస్సిమో స్టాలిన్‌తో ముఖాముఖి మాట్లాడడంవల్లనే అధికప్రయోజనం చేకూరగలదని భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

ప్రెసిడెంట్ ట్రూమన్ ఇప్పుడు మాస్కో ప్రయాణానికి సంసిద్ధంగా వున్నారా, లేదా అనే విషయం ఇంకా తెలియదు. కాని, ప్రెసిడెంట్ ట్రూమన్ ఇటీవల డెమోక్రాటిక్ సెనేటర్లతో జరిపిన అంతరంగిక సంభాషణలలో ప్రస్తుతం ప్రపంచ క్లిష్టపరిస్థితి ఎంతటి తీవ్రరూపం దాల్చిన్నదో అమెరికన్లకు తెలియకుండేదని అన్నట్లు తెలుస్తున్నది. ఆ సంభాషణలలో "యుద్ధం" అనే పదం అతడు నాలుగుసార్లు ఉపయోగించాడట.

(7 వ కాలం తరువాయి)

పోయింది. ఇప్పుడు తిరిగి పార్లమెంటరీ రాయబారం చైనాకు పోనుండడంతో పార్లమెంటు, బ్రిటిష్ ప్రజలు చైనా విషయంలో శ్రద్ధవహిస్తున్నట్లు, ఇదివరకు రాయబారులను సత్కరించిన చైనా నమ్మింది. ఈ సద్భావ రాయబారం జయప్రదంగా తమ కార్యాన్ని నిర్వహించడానికి చైనా తోడ్పడుతుందనే నేను విశ్వసిస్తున్నాను.

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి&సన్సు
రాజమండ్రి (M.S.M.RY)
మా250 రకముల శాస్త్రీయౌషధములును
మాఅనుభూతమందులనుమాగ్రంథములునుమావద్దను
మాఏజంట్లుఅందరివద్దనుఎల్లప్పుడుసిద్ధముగనుండును
B:మాకుఆంధ్రదేశమందు సుమారు100ఏజన్సీలుకలవు.

## పండిత జవహర్‌లాల్ ఆత్మకథ

రు. 10-0-0

తెనుగు అనువాదము, ముదిగంటి జగన్నాథ శాస్త్రి. పల్లెటూరు గ్రంథమండలి. తణుకు ప. గోదావరిజిల్లా.

## అమ్మకానికి

ఎండిన మురి మేక ఎర్మాలు, గొర్రె ఎర్మాలు, అవుచర్మాలు లభిస్తాయి. వెంటనే వ్రాయండి: జోషీ అండ్ కో 38 మెయిన్‌రోడ్ రాయపురం మద్రాసు.

## అమ్మకానికి

టూరింగ్ సినిమాసెట్టు, సంపూర్ణంగా అన్ని అమర్పులతోసహా, సక్రమంగా పనిచేస్తున్న స్థితిలోవున్నది. ప్రదర్శనలు జరిగేటప్పుడు వచ్చి పరిశీలించవచ్చు. వెంటనే ఈ క్రింది విలాసానికి వ్రాయండి. బాక్సునం-2203. మద్రాసు. 2.

## ఆయుర్వేద పశువైద్యశాల

అరండల్‌పేట-గుంటూరు

శ్రీ డాక్టర్ యేళ్ళ శ్రీరాములు నాయుడుగారి పశువైద్యము ఎల్లరకు అందుబాటులో నున్నదని గుంటూరు చుట్టుప్రక్కల రైతులు కోరుటవలన ఈనెలాఖరులోపు తెనాలి వైద్యశాల తరఫున బ్రాంచి తెరువబడును గాన త్వరపడుడు.

ఇట్లు,
ఫార్మసీ మేనేజర్.

## త్రివర్ణ జాతీయ పతాకము

సైజు 1½"×1"

ఆర్టుపేపరుమీద ముద్రింపబడి పిన్నులతోసహా 100 రు. 2-2-0

తపాల ఖర్చులు ప్రత్యేకము

కావలసినవారు:
టి. ఆర్. చంద్రన్
325, తంబుచెట్టి పేట, జి. టి. మద్రాసు

## మద్రాసు కార్పొరేషన్

## నోటీసు

కృష్ణాంపేటలోని స్పెషల్ హోం బిల్డింగ్సు అభివృద్ధి, మరికొన్ని కట్టడాలు చేర్చడం వంటర్ధంలో సీల్‌వేసినంపే టెండర్లను మద్రాసు కార్పొరేషన్ కమీషనర్ 14-8-1947 మధ్యాహ్నం 3 గంటలవరకు స్వీకరిస్తారు.

టెండర్లు పంపేవారు ఎర్నెస్టుమనీగా రు 360./- ను కార్పొరేషన్ ట్రెజరీలో జమకట్టి, ఛెలానును టెండర్‌తో చేర్చిపంపాలి. టెండర్‌ను తెరిచే సమయంలో రొక్కంగాని, చెక్కుగాని స్వీకరించబడదు; ఇతర నష్టవాటు చేయరు. ఈ పని విలువ దాదాపు రు 16,000/- అని అంచనా వేయబడింది.

రిప్పన్ బిల్డింగ్స్, మద్రాసు, 4 ఆగస్టు 1947 — సి. నరసింహమ్, కమీషనర్.

## ప్రకటన

శ్రీ పి. శేషయ్య చౌదరిగారు మా దినపత్రిక అమ్మకానికి ఒంగోలులో ఏజెంటుగా నియమించబడినారు.

మేనేజర్,
"ఆంధ్రప్రభ"

"జన్మనిగ్రహం" సులభసాధ్య నివారణకు, జన్మనిగ్రహానికి అమెరికాలో, కనిపెట్టిన సాధనాలు అమ్మకానికి కలవు. అంతా వాడుతున్నారు. ఫ్రెంచిరకపు 1-8 రు. 2-8-0, స్థిరమైనది 6 గల పెట్టె రు. 3-0-0, ఖర్చుసేరు. ఏజంటు: డాక్టర్ ఎ. కనకరాజు, చీరాల.

## రాష్ట్రంలోని మెడికల్ ఉద్యోగాలు

మద్రాసు, ఆగస్టు 6—

సివిల్ అసిస్టెంటు సర్జన్‌లు, సబ్-అసిస్టెంటు సర్జన్‌లకు ఒకేవిధంగా వేతనాలు ఇవ్వాలని, వీరి ఉద్యోగ హోదాలకన్నా ఒకేవిధంగా చూడాలని సర్జన్-జనరల్ తయారుచేసిన సూచనలను గురించి ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారని తెలుస్తున్నది.

సివిల్ అసిస్టెంటుసర్జన్‌ను, ఎ. తరగతిలోనూ సబ్-అసిస్టెంటు సర్జనును, బి. తరగతిలోని నాన్-గెజెటెడ్ ఉద్యోగులుగా ప్రభుత్వంవారు గుర్తిస్తారని తెలుస్తున్నది. అయితే బి. తరగతి నుంచి, ఎ. తరగతికి ప్రొమోటుచేయబడాలంటే కొన్ని నిబంధనలనుకూడా ప్రభుత్వంవారు ఏర్పాటుచేశారని తెలుస్తున్నది.

సివిల్ అసిస్టెంటు సర్జనుల నియామకానికిగాను సర్వీసుకమీషనువారు ప్రయత్నిస్తున్నారని 267 సీట్లలోనూ, యుద్ధంలో పనిచేసినవారికి 178 సీట్లు, 38 దళితులకు నిర్ణయింపారనికూడా తెలుస్తున్నది.

మద్రాసు, ఆగస్టు 6—

స్వాతంత్ర్యదినోత్సవంనాడు మూర్‌మార్కెట్టును విద్యుద్దీపాలతో అలంకరించాలని; భారత జాతీయపతాకను ప్రతిష్ఠాపనచేయాలని, పిల్లలకు మిఠాయి పంచిపెట్టాలని మూర్‌మార్కెట్టు వర్తక సంఘంవారు నిర్ణయించుకొన్నారు.

సౌత్ ఇండియా రైల్వేవారుకూడా ఆనాడు రైల్వే స్టేషన్ భవనాలను విద్యుద్దీపాలతో అలంకరించి, జాతీయ జెండా ప్రతిష్ఠాపనచేయాలని నిశ్చయించారు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1947 ఆగస్టు 7, గురువారం

# స్వాతంత్ర్య భానూదయవేళ-2

జాతీయ స్వాతంత్ర్యం అకారణంగా పోదు; అవలీలగా రాదు; అప్రయత్నంగా నిలవదు.

మనం జాతీయ స్వాతంత్ర్యాన్ని కోల్పోతే, దానికి ప్రబలమైన కారణాలు అనేకం లేకపోలేదు.

యూరోపియనులు మన దేశానికి వచ్చినప్పుడు దీన్ని జయించవలె నన్న ఉద్దేశం వారికి లేదు. దీన్ని తాము జయించ గలమని వారు కలలోనైనా అనుకోలేదు కూడా. వారిక్కడికి కేవలం వర్తక వ్యాపారాలకోసం వచ్చారు. ఆ రావడం కూడా అతి భయభక్తులతో, వినయ విధేయతలతో. వాణిజ్య సౌకర్యాలను కల్పించమని, వర్తక కేంద్రాలను నిర్మించు కొనడానికి అనుమతించమని "మీ దాసానుదాసులము" అంటూ వారు ఆదిలో వేడుకున్నారు.

అప్పటికి ఉత్తరాన మొగల్ సామ్రాజ్యం కొంత దెబ్బ తిని వున్నప్పటికీ, దానికి శిధిలావస్థ పట్టలేదు. దక్షిణాన మహారాష్ట్రులు మహాశక్తివంతులై వున్నారు. దేశంలోని తక్కిన భాగాలలోకూడా మొగల్ పాదుషాకు సామంతులుగానో, స్వతంత్రరాజులుగానో వివిధ పరిపాలకులు ధీరతతో రాజ్యచక్రాన్ని త్రిప్పుతున్నారు. అందువల్ల ఆనాడు యూరపియన్ దేశస్థు లెవరైనా భారతదేశ జైత్రయాత్రను తలపెడితే, అది కేవలం పిచ్చివాని పగటికలవలెనే తోచివుండేది.

అయితే, నాటి భారతదేశ శక్తి సంపదలు పైమెరుపులే. అసూయలు, అంతఃకలహాలు, ప్రజాపీడన, పాపపూరిత జీవితం—ఇట్టి దుష్టగుణాలతో—దుర్మార్గ వర్తనతో—నాటి భారతదేశపరిపాలకులు కేవలం "మేడిపండు"వలె వున్నారు.

దీన్ని యూరోపియనులు గ్రహించడానికి కొంతకాలంపట్టింది. పైగా, ఒక్కసారిగా కాకుండా క్రమక్రమంగా వారు ఈ విషయాన్ని గుర్తించ గలిగారుకూడా.

భారతదేశం పైకి అతి పాటవం కలదిగా కానవస్తున్నప్పటికీ, ఒక్క గట్టి ఊపుఊపితే పండినపండువలె అది తమ ఒడిలో రాలగలదని గుర్తించి నందునే, యూరోపియనులు దాన్ని జయించడానికి తమలో తాము గట్టిగా పోటీ పడ్డారు. ఈ పోటీలో డచ్‌వారు, పరాసువారు, పోర్చుగీస్‌వారు ఓడిపోగా, విజయమేమి, దాని భోగమేమి బ్రిటిష్‌వారికి దక్కింది.

మన విశాలదేశాన్ని జయించడానికి బ్రిటిష్‌వారు స్వంత సైన్యాలనుగాని, స్వంత కోశాగారాన్ని గాని దాదాపు వినియోగించనే లేదు. వారు మన దేశాన్ని జయించింది మన సిపాయిలతో, మన డబ్బుతో; జయించినదాన్ని ఇంతకాలంగా భుక్తపరచుకొన్నది కూడా మన సహాయంతోనే!!

మన దేశంలో బ్రిటిష్ సామ్రాజ్యానికి పునాదులు వేసిన క్లైవ్, ఆ పునాదులను నేలమట్టంపైకి వేసిన వారన్ హేస్టింగ్సు మొదలైనవారు సేనాధిపతులు కారు; రాజ్యాంగవేత్తలు కారు; వ్యవహారదక్షులు కారు. సమకాలిక బ్రిటిష్ సంఘంలో వారు వ్యర్థులుగా భావింపబడినట్టివారు; విద్రోహులుగా పరిగణించబడినట్టివారు. అట్టివారే మన దేశంలో బ్రిటిష్ పతాకను ప్రతిష్ఠించ గలిగినారంటే, నాడు శారీరకంగా, మానసికంగా, నైతికంగా మన ప్రజలేమి, మన పరిపాలకులేమి ఎంత అధోగతిలోనున్నారో మనం సులభంగానే ఊహించుకోవచ్చు.

మేజర్ బి. డి. వసు వ్రాసిన "ది రైజ్ ఆఫ్ ది క్రిస్టియన్ పవర్ ఇన్ ఇండియా" అనే చారిత్రక గ్రంథాన్ని ఆసాంతంగా చదివితే, బ్రిటిష్‌వారి బలదర్పాలు గాని, వారి శక్తిసామర్థ్యాలు గాని, వారికి మన దేశాన్ని కట్టబెట్టలేదని, ఇందుకు కారణాలు మనవారి ధనలోభం, అధికార వ్యామోహం, స్వామిద్రోహం, కపటవర్తన మొదలైనవేనని ఎవ్వరికైనా స్పష్టంగా తెలుస్తుంది.

ఇండో-బ్రిటిష్ చరిత్రలో ఏ ముఖ్యయుద్ధాన్ని చూచినా, దానిలో ఎవరో ఒకరు ఎంతో కొంత స్వామిద్రోహం చేయబట్టే, బ్రిటిష్‌వారు విజయం సాధించినట్టు కానవస్తుందనడంలో అత్యుక్తి ఎంతమాత్రం లేదు.

జాతిక్షేమాన్ని కానక, వ్యక్తిగత ప్రయోజనాలను కాంక్షించడం; జాతీయ గౌరవ రక్షణను లక్షించక, స్వకీయ, స్వార్థానికి తన శరీరాన్నీ, తన ఆత్మను కూడా అమ్ముకొనడం —ఇంత హేయంగా మన రాజులేమి, ప్రజలేమి వర్తించడం వల్లనే మనం స్వాతంత్ర్యాన్ని కోల్పోయాము.

ఈ హేయవర్తననుంచి కొంతవరకు బయటపడబట్టే ఈనాడు "మరి ఎనిమిది పగళ్లు, ఎనిమిది రాత్రిళ్లు, గడిస్తే, స్వాతంత్ర్య భానూదయం జరుగుతుంది" అని మనం ఆగస్టు 15 వ తేదీకి ఎదురు చూడ గలుగుతున్నాము. ఈ హేయవర్తననుంచి పూర్తిగా బయటపడితేనే కలకాలం వరకు ఆగస్టు 15 వ తేదీ మనకు స్వాతంత్ర్య దినోత్సవం కాగలదు.

## కాంగ్రెసు సంఘాలకు రాష్ట్రపతి సూచన

### ఆగస్టు 14, 15, 16 తేదీలలో శరణార్థులకై నిధిని వసూలుచేయమని

న్యూఢిల్లీ, ఆగస్టు 6—

ఆగస్టు 14, 15, 16 తేదీలలో శరణార్థులకు సహాయం చేయడానికై నిధిని వసూలుచేయవచ్చునని రాష్ట్రీయ, జిల్లాకాంగ్రెసు సంఘాలకు కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్య కృపలానీ ఈ విధంగా సలహాఇచ్చారు:

"మనదేశానికి దాస్యవిముక్తిపట్ల ఈ శుభసమయంలో మనం అందుకు తగినట్టుగా పండుగ చేసుకొనడం సమంజసం. అయితే పవిత్రమైన ఈ సమయంలో మతవిభేదాలకు గురియై, నానా తిప్పలు పడుతూ, మనతో ఆనందించడానికి నోచుకొనలేని మన సోదరప్రజానీకాన్ని మనం విస్మరించలేము.

ఆగస్టు 15 వ తేదీన వారుకూడా మనవలెనే ఆనందతరంగాలలో మునిగి తేలవలసిన వారేకాని, వారి నేటి దుర్భరపరిస్థితి ఇలాంటి అవకాశం వారికి లేకుండా చేసింది. నేడు తలదాచుకోడానికి నెలవు, కట్టుకోడానికి గుడ్డ, తినడానికి తిండి లేక దేశదిమ్మరులవలె తిరుగు[illegible] మన సోదరులకు కొంతసహాయం చేయనిదే, మన ఆనందోత్సవాలు పూర్తికాబోవు." అంచేత ఆగస్టు 14, 15, 16 తేదీలలో శరణార్థుల సహాయనికై కాంగ్రెసు సంఘాలు నిధిని వసూలుచేయవచ్చునని నేను సూచిస్తున్నాను."

## తాజా వార్తలు

## మునిసిపల్ ఎన్నికలు

### తేదీల నిర్ణయం

మద్రాసు, ఆగస్టు 6—

మునిసిపల్ కౌన్సిలు ఎన్నికలు 1947 అగస్టు, సెప్టెంబర్ నెలలలో జరుప నిర్ణయించబడినట్టు నేడు ప్రభుత్వంవారు ప్రకటించారు.

ఎన్నికల నోటీసు ప్రకటన ఆగస్టు 14. నామినేషన్లు దాఖలు ఆగస్టు 25, 26, 27 తేదీలు నామినేషన్ల పరిశీలన ఆగస్టు 28. అప్పీలు తేదీలకు [illegible] క్రమమైన నామినేషన్ ప్రకటన సెప్టెంబర్ 8. అప్పీలు ఉంటే సెప్టెంబర్ 8, [illegible] సెప్టెంబర్ 20, వోట్లు లెక్క సెప్టెంబరు 30.

## శ్రీ ప్రకాశ్

### పాకిస్థాన్‌లో ఇండియా తరఫున హైకమిషనర్

లక్నో, ఆగస్టు 5—

ఇండియన్ యూనియన్ రాజ్యాంగ పరిషత్తు సభ్యులైన శ్రీ ప్రకాశ్‌గారిని పాకిస్థాన్‌లో ఇండియాపై హైకమిషనర్‌గా నియమించినారని విశ్వసనీయంగా తెలియవస్తున్నది.

## అమెరికాలో భారత స్వాతంత్ర్య దినోత్సవం

### పవిత్రంగా జరపడానికి ఇండియాలీగ్ నిర్ణయం

న్యూయార్క్, ఆగస్టు 5—

ఆగస్టు 15 వ తేదీన బ్రిటన్‌నుంచి ఇండియాకు అధికారం అప్పగించబడే సందర్భంలో అతి సామాన్యంగా, పవిత్రంగా స్వాతంత్ర్యోత్సవాన్ని జరపవలెనని అమెరికాలోని ఇండియాలీగ్ నిర్ణయించింది. ఈ స్వాతంత్ర్యోత్సవం న్యూయార్క్‌లోని ఒక పెద్ద హోటలులో జరపబడగలదని ప్రకటిస్తూ, సభ్యులను ఆహ్వానిస్తూ, ఇండియాలీగ్ అధ్యక్షుడు మిస్టర్ జె. జె. సింగ్ ఇలా ప్రకటించారు:—

"బ్రిటిష్‌వారి చేతుల్లో నుంచి భారతీయులకు అధికారం రావడానికి గడువుగా ఆగస్టు 15 వ తేదీ నిర్ణయించబడిన సంగతి మీకు విదితమే. ఆనాడు తమ కిష్టమైన పక్షంలో బ్రిటిష్ కామన్‌వెల్తు నుంచి వైదొలగిపోవడానికి సైతం అధికారంతో సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని అనుభవించగల రెండు డొమినియన్లు ఆనాడు భారతదేశంలో అవతరిస్తాయి."

"మానవ చరిత్రలోనే ఆగస్టు 15 వ తేదీ మహిమాన్వితమైన దినమనడంలో అతిశయోక్తిలేదు. కాగా, ఈ సందర్భంలో తగురీతిగా పవిత్రంగా ఆగస్టు 15 వ తేదీ సాయంత్రంవేళ ఇండియాలీగ్ [illegible] జరుపుతుంది. ఇన్నాళ్లు భారత దేశం [illegible] స్వాతంత్ర్య సమరంలో దానికి [illegible] పరిచినవా రందరు ఈ ఉత్సవంలో పాల్గొనవలెనని మేము ఆశిస్తున్నాము."

ఇండియా లీగ్ సభ్యులలో అత్యధికులు అమెరికన్ పౌరులే.

## కేంద్రరాష్ట్రప్రభుత్వాల ఆర్థిక విషయాలు

### ప్రముఖులతో సంప్రదింపులు జరపడానికి ప్రభుత్వ నిర్ణయం

మద్రాసు, ఆగస్టు 5—

కేంద్రప్రభుత్వానికి, రాష్ట్రప్రభుత్వానికి మధ్య ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన విషయాలను గురించి ఆర్థిక నిపుణులతో సంప్రదింపులు జరపడానికిగాను, మద్రాసు ప్రభుత్వ ఆర్థిక శాఖ మంత్రి బి. గోపాలరెడ్డిగారు ఆగస్టు 11 వ తేదీన ఒక సమావేశాన్ని సెక్రెటేరియట్‌లో జరపడానికి నిశ్చయించారు. ఈ సమావేశానికి ప్రధాని రామస్వామిరెడ్డియార్‌గారు అధ్యక్షత వహిస్తారు.

రాష్ట్రి ఆర్థిక విషయాలేగాక కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన ఆర్థిక విషయాలను గురించి కూడా ఈ సమావేశంలో చర్చలు జరుపుతారు. సమావేశంలో ఈ క్రింది ప్రముఖులు పాల్గొంటారు:

టి. ఎ. రామలింగం చెట్టియార్, సి. ఆర్. శ్రీనివాసన్, టి.టి. కృష్ణమాచారి, ఆచార్య కే. టి. దొరస్వామి అయ్యర్, సర్ ఆర్. ఎమ్. అలగప్ప చెట్టియార్, మహమ్మద్ ఇస్మాయిల్ సాహెబ్, ఎమ్. ఎ. మజీద్, సి. శేషాచలం, టి. విశ్వనాథం, రెవిన్యూ మంత్రి కళా వెంకటావుగారు. ఆర్థిక శాఖ మంత్రి బి. గోపాలరెడ్డిగారు.

## ఇండియాకు గోధుమ పదార్థాల ఎగుమతి

### సింధుప్రభుత్వం ఆపుచేయాలని పాకిస్థాన్ ప్రభుత్వం తంతివార్త

కరాచీ, ఆగస్టు 5—

ఇండియాకు గోధుమ పదార్థాల ఎగుమతిని ఆపివేయమని సింధు ప్రభుత్వానికి పాకిస్థాన్ (ప్రాంతీయ) ప్రభుత్వం తంతివార్త పంపినట్లు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరికి సింధు ప్రభుత్వ సివిల్ సప్లయిస్ మంత్రి మిస్టర్ గులాం అలీఖాన్ తాల్పూర్ తెలియపరిచారు.

ఆయన యింకా యిలా అన్నారు:

"ఇండియాకు గోధుమ పదార్థాలను పంపడం సింధు ప్రభుత్వం ఆపివేసింది. వాగ్దాన ప్రకారమైతే యింకా 32 వేల టన్నులను పంపవలసివుంది. అయితే, మొత్తం పంపవలసిన గోధుమ కోటా విషయంలో మాత్రం సింధు ప్రభుత్వం ఎట్టి అన్యాయంచేయదు.

భారతప్రభుత్వంతో సంప్రదించిన పిమ్మటే పాకిస్థాన్ (ప్రాంతీయ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని చేసింది. అధినివేశరాజ్యాలు ఏర్పడిన పిమ్మట కొంత ప్రాంతాలకు గోధుమ కోటాలను హెచ్చు చేయాలనే ఉద్దేశంతో ఈ ఏర్పాటుచేసుకోబడినవని తెలుస్తున్నాను."

కరాచీలో వున్న కొచ్చిరో జిల్లాలోను మేజర్ జనరల్ ఎ. సి. అర్నాల్డ్, (భారతప్రభుత్వం డిప్యూటీ హై కమీషనర్) సింధ్‌ప్రధానితోను, ఆహారశాఖోద్యోగులతోను చర్చలు జరిపారు. ఈ రోజునే ఆయన న్యూఢిల్లీకి విమానంలో వెళ్ళారు.

తిరువేంద్రం, ఆగస్టు 5—

ప్రభుత్వాన్ని అగౌరవపరచే వ్రాతలు వున్న కారణంచేత మద్రాసునుంచి వెలువడే దినపత్రికను (తమిళ దినపత్రిక), జయకేరళం (మళయాళ) వారపత్రికను తిరువాన్కూర్ ప్రభుత్వం నిషేధించింది.

# ఇండొనేసియాలో పరిస్థితి: రిపబ్లికన్ ప్రభుత్వంపక్షాన భద్రతాసంఘానికి ఫిర్యాదు

సింగపూర్, ఆగస్టు 6—

యుద్ధ విరమణ గడువుపూటిన పిమ్మట ఆయా చోట్ల డచ్చి సేనలు ఆ ఆదేశాన్ని అలక్ష్యం చేసినవని నేడు మిత్రరాజ్యసమితి భద్రతా సంఘాధ్యక్షునికి జోగ్జకార్తా రేడియో ద్వారా రిపబ్లికన్ ప్రభుత్వం అధికారపూర్వక సందేశాన్ని పంపింది.

కాంబాంగ్ ఆక్రమణ, నిన్నసాయంత్రం 4 గంటలకు పింజిట్ గ్రామంపై తుపాకుల ప్రయోగం, మతాంగ్‌కు దక్షిణంగా వైమానికదళాల గస్తీ, తూర్పు జావాలోని గ్రిసెక్ ఆక్రమణ, మధుర, సుమత్రాలలో శత్రు విశ్లేషకార్యక్రమాన్ని సాగించడం ఈ ఆరు సంఘటనలుగా రిపబ్లికన్ ప్రభుత్వం వివరించింది.

## రిపబ్లికన్లపై డచ్చివారి ప్రతి ఆరోపణ

బటేవియా, ఆగస్టు 6—

ఆగస్టు 5 వ తేదీన యుద్ధ విరమణ ఆదేశం అమలులోనికి వచ్చినపిదప, అయిదుసార్లు ఈ ఆదేశాన్ని రిపబ్లికన్ ప్రభుత్వం నిర్లక్ష్యంచేసిందని నేడు వెలువడిన డచ్చి ప్రభుత్వంవారి ప్రకటనలో వివరించబడింది.

యుద్ధవిరమణ ఆదేశం అమలులోనికి వచ్చిన పిదప కాంబాంగ్‌ను డచ్చి సేనలు స్వాధీనపరుచుకొన్న వన్న ఆరోపణను ఖండిస్తూ ఆగస్టు 4 వ తేదీనే ఈ ఆక్రమణ జరిగిందని ఈ ప్రకటనలో డచ్చి ప్రభుత్వం వివరించింది.

## కామన్సులో జావా ప్రసక్తి

### నిష్కల్మష హృదయంతో కృషిచేశామని బ్రిటిష్ విదేశాంగ ఉపమంత్రి సంతృప్తి

లండన్, ఆగస్టు 5—

సుమారు 17 గంటలసేపు కామన్సుసభ సమావేశం జరిగిన పిమ్మట నేటిపుదయం సభ్యులందరు అలసిపోయివున్న సమయంలో బ్రిటిష్ విదేశాంగశాఖ ఉపమంత్రి మిస్టర్ క్రిస్టఫర్ మేహ్యూ "ఇండొనీసియా విషయంలో బ్రిటన్ మనస్సులో ఏ విధమైన కల్మషం, స్వార్థంలేకుండా పనిచేసింది. ఈ సందర్భంలో బ్రిటన్ చేసిన సేవకు మనమందరం గర్వించవలసివున్న"దని తెలియజేశారు.

రాత్రి తెల్లవారేవరకు కామన్సుసభలో రవాణా సౌకర్యాలను ప్రభుత్వపరం చెయ్యడానికి వుద్దేశించబడిన బిల్లుకు లార్డ్సు సభ ప్రతిపాదించిన సవరణలపై చర్చ జరిగింది. సుదీర్ఘమైన ఆ చర్చ ముగియగానే కార్మికపక్ష సభ్యుడు మిస్టర్ ఎవో. లాంగ్డెన్ ఇండొనీసియా సమస్యనుగురించి అడిగిన ప్రశ్నకు విదేశాంగశాఖ ఉపమంత్రి పైవిధంగా సమాధానమిచ్చారు.

మిస్టర్ లాంగ్డెన్ ఇలా అన్నారు:

"ఇండొనీసియా సమస్య అత్యంత ప్రధానమైనది. దీనిపై ప్రపంచ వాణిజ్య వ్యాపారాభివృద్ధి ఒక్కటేకాక ప్రపంచశాంతి, ఇండొనీసియాప్రజల స్వాతంత్ర్యం కూడా ఆధారపడివున్నవి. ప్రస్తుతానికి అక్కడ యుద్ధం విరమించబడినప్పటికీ అంతటితో యీ సమస్య పరిష్కరించబడిందనుకొనడానికి వీలులేదు.

"ఇండొనీసియన్లు డచ్చి సామ్రాజ్యవాదుల ఆటలను సాగనివ్వరు. బ్రిటిష్ ప్రభుత్వం నెల రోజులకు పూర్వమే తగిన చర్యతీసుకొని వున్నట్లయితే డచ్చివారు ఇండొనీసియన్లపై ఈ విధంగా పశుబలాన్ని ప్రయోగించి వుండకపోదురు. మధ్యవర్తిత్వంమాకు వినబడకూడదని డచ్చి ప్రధానే వక్కాణించారు.

"డచ్చి ప్రభుత్వం ఈ అక్రమ యుద్ధానికి పూనుకోవడంతో మనదేశానికి, ఇండొనీసియన్లకు జరిగిన నష్టంచాలక డచ్చి ప్రధాని యిట్టి వైఖరిని అవలంబించడం మరీ విపరీతంగావున్నది. దీనివలన ఇండొనీసియా వ్యవహారంలో కలుగజేసుకోవద్దని బెదరించడం అనుకుంటాను. ఇప్పటికే డచ్చివారు ఇండొనీసియాలో అధికభాగాన్ని, కీలక స్థానాలను ఆక్రమించుకొని వున్నారు. ఈ యుద్ధ విరమణను లక్ష్యంచెయ్యకుండా ఈ వైఖరిని పూనడంవల్ల వారు తమ చిత్తంవచ్చినరీతిగా బేరాలాడవచ్చునని వారి వుద్దేశం అయివుంటుంది.

"తమ జీవనాధారం కొరకు, తమ స్వాతంత్ర్యంకొరకు పోరాడుతున్న ఒక ఉత్తమ జాతిపై డచ్చివారు ఇట్టి అక్రమ యుద్ధాన్ని ప్రకటించారు. దీనిని ఆపుచేయించే నిమిత్తం మనం డచ్చివారిపై ఆంక్షలను విధించవలసి వున్నది."

దీనికి సమాధానంగా మిస్టర్ క్రిష్టఫర్ మేహ్యూ ఇలా అన్నారు:

"ఇండొనీసియాలో యుద్ధం సంభవించకుండా ఉభయపక్షాలను ఒక సమాధానానికి తీసుకురావడానికి బ్రిటన్ మొదటినుంచీ కృషిచేస్తున్నది. వీరి ఉభయులమధ్య మాధ్యవర్తిత్వంచేసి సామరస్యం కుదర్చడానికి మనం అనేకసార్లు ప్రయత్నించాం. ఈ విషయంలో మనకు చేతనైన సహాయం యావత్తు చెయ్యడానికి సర్వదా సంసిద్ధంగా వున్నామని తెలియజేస్తూనే వున్నాము. దీనికి మనం ఎన్నడూ వెనుదీయ్యలేదు. యుద్ధం అంతమొందించబడి, ఉభయపక్షాలు సామరస్యపూర్వకంగా సమాధానానికి రావడానికి తిరిగి సంప్రతింపులు ప్రారంభింపబడాలనే బ్రిటిష్ ప్రభుత్వం వాంఛిస్తున్నది.

"దూరప్రాచ్యంలో వినియోగించడానికి వీలులేకుండా బ్రిటిష్ ప్రభుత్వం యూరప్‌కు ఆయుధాల ఎగుమతిని నిషేధించింది. దూరప్రాచ్యంనుంచి సప్లయిలనుకూడా నిషేధించింది. ఈ విషయంలో మనకార్యాలను సమర్థించుకోవలసిన అవసరంలేదు. ఇండొనీసియా సమస్య విషయంలో మనస్సులో ఏవిధమైన కల్మషం, దురాలోచన లేకుండా కృషిచేశాము. ఈ సందర్భంలో బ్రిటన్ చేసిన కృషికి మనం గర్వించవలసి వున్నది.

"డచ్చివారు యుద్ధవిరమణకు ఉత్తరువు చెయ్యడం ముదావహం. పూర్వపద్ధతి ద్వారా ఈ సమస్యకొక తక్షణ పరిష్కారమార్గం అన్వేషించబడగలదని, మనం ఇంతవరకుచేసిన కృషి దీనికి దోహదంకాగలదని ఆశిస్తున్నాము."

## డచ్చివారిచేకూల్చబడిన ఇండియా విమానం

### కామన్సుసభలో ప్రశ్న

లండన్, ఆగస్టు 5—

నిన్న కామన్సు సభలో ఇండియా డకోటా విమానాన్ని డచ్చివారు కూల్చివేసిన సంగతిని గురించి ఇండిపెండెంటు లేబర్ పార్టీ సభ్యుడు డి. యన్. ప్రిట్ విదేశాంగ శాఖ కార్యదర్శిని ఇలా ప్రశ్నించారు:—

"జూలై 29వ తేదీని మందులను గొనిపోతున్న సివిల్ విమానాన్ని డచ్చిసైనిక విమానం జోగ్జకార్తా సమీపంలో కూల్చివేయడంవల్ల దానిలోగల బ్రిటిష్ పౌరులు చాలామంది మరణించారుకదా. మరి ఆ విషయంలో మీరేమి చర్య గైకొనబోతున్నారో చెప్పగలరా?"

ఇందుకు విదేశాంగశాఖా ఉపకార్యదర్శి మిస్టర్ క్రిష్టాఫర్ మేహ్యూ ఇలా సమాధానమిచ్చారు:—

"దురదృష్టకరమైన ఈ సంఘటనను గురించి వివరాలను పంపవలసిందిగా, అందుకు తగిన ప్రతివారికి సందేశాలు పంపబడ్డాయి. అయితే పూర్తిగా ఇంకా సమాధానంరాలేదు. కాగా, ఎట్టిచర్య తీసుకొనవలెనని ఆలోచన జరుగుతున్నదో నేను చెప్పలేను. ప్రస్తుతం మీరు అడిగిన ప్రశ్నలోగల విమానం భారత ప్రభుత్వంవారిచేత రిజిస్టరు చేయబడింది. అంచేత భారత ప్రభుత్వానికే వివరాలు పంపబడనవి."

## రావల్పిండిలో గాంధీజీ

శ్రీనగర్, ఆగస్టు 5—

రావల్పిండికి దగ్గరగా ఉన్న వాహ్ శరణార్థుల సహాయక సంఘాన్ని పరిశీలించడానికి గాను మహాత్మాగాంధీ నేటి మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు: ఇచ్చట ఉన్న మిలిటరీ బ్యారకులలో దాదాపు 9,000 మంది శరణార్థులు ఉన్నారు. శరణార్థులలో అనేకమంది గాంధీజీని కలుసుకొని తాము అనుభవించిన బాధలనుగురించి వివరంగా తెలియజేశారు. కల్లోలాల సమయంలో తగిలిన ఏడు తుపాకిగుండ్ల గాయాలను ఒక చిన్నబాలిక గాంధీజీకి చూపించింది.

ఇక్కడ ఉన్న కస్తూరిబా బాలికా పాఠశాలను చూసినతరువాత రంజా సాహెబ్ అనే వృద్ధ సిక్కు గురువును చూడ్డానికి కూడా గాంధీజీ వెళ్ళారు. అక్కడ వున్న శరణార్థులను కూడా కలుసుకొని గాంధీజీ కొన్ని ఉపశమనవాక్యాలు చెప్పారు.

సిక్కుల దేవాలయాలు పాకిస్థాన్ ప్రాంతంలో ఉండటాన్ని సిక్కుజాతి ఎన్నడూ సహించదని అక్కడ ఉన్నవారిలో అనేకమంది గాంధీజీకి తెలియజేశారు.

అక్కడనుంచి తిరిగి వాహ్ శరణార్థులసహాయ కేంద్రానికి గాంధీజీవచ్చారు. సాయంకాలం జరిగిన ప్రార్థన సమావేశంలో అనేక వేలమంది శరణార్థులు పాల్గొన్నారు. అనేకమంది కాంగ్రెసు పెద్దలు గాంధీజీని కలుసుకొని సంప్రదింపులు జరిపారు. గాంధీజీ, గాంధీజీ అనుచరులంతా రావల్పిండినుంచి నేటిరాత్రి రైలులో బయలుదేరి లాహోర్ వెళ్ళారు.

## లాహోరుకు గాంధి మహాత్ముని రాక

లాహోర్, ఆగస్టు 6—

గాంధిమహాత్ముడు సపరివారంగా నేడు ఉదయం రావల్పిండినుంచి లాహోరు వచ్చారు. ఇచ్చట గాంధిమహాత్ముడు శ్రీమతి రామేశ్వరి నెహ్రూ అతిథిగా నున్నారు. ఆయననేడు సాయంత్రమే ఇక్కడనుంచి బయలుదేరుతున్నారు.

స్టేషనువద్ద గాంధిమహాత్మునకు కాంగ్రెస్‌నాయకులు స్వాగతమిచ్చారు. స్టేషనుకు వచ్చిన వారిలో డాక్టర్ గోపీచంద్ భార్గవ, సర్దార్ స్వర్ణసింగ్, బ్రిజలాల్ నెహ్రూ దంపతులు గలరు.

## దూరప్రాచ్యదేశాల ఆర్థిక వ్యవహారాల సంఘం

### స్వపరిపాలనాధికారం లేని దేశాల అసోసియేట్ సభ్యత్వానికి ఆమోదం

లేక్‌సక్సెస్, ఆగస్టు 6—

ఆసియా, దూరప్రాచ్య దేశాల ఆర్థికవ్యవహారాలసంఘంలో స్వపరిపాలనాధికారంలేని దేశాల ప్రతినిధులు అసోసియేట్ సభ్యులుగా వుండవచ్చుననే సూచన నేటి రాత్రి మిత్రరాజ్యసమితి ఆర్థిక సాంఘిక సంఘ సమావేశంలో ఆమోదించబడింది.

ఈ తీర్మానానికి 14 మంది అనుకూలంగా వోటుచేశారు. ప్రతికూలురెవరులేరుగాని, సోవియట్ యూనియన్, బైలోరష్యా, చెకోస్లొవేకియా, ఫ్రాన్సు ప్రతినిధులు వోటుచెయ్యకుండా తటస్థంగా వూరుకొన్నారు. ఈ క్రిందిదేశాలలో ఏ దేశమైనా ఈ సంఘంలో అసోసియేట్ సభ్యత్వం పొందవచ్చునని, అట్టి దేశానికి వోటింగ్ హక్కుమాత్రం వుండదని, దాని సభ్యత్వ దరఖాస్తు ఒకసభ్య స్వతంత్రరాజ్యం ద్వారా పంపబడాలని ఈ తీర్మానంలో స్పష్టం చెయ్యబడింది.

సభ్యత్వానికి అర్హమైన దేశాలు:

ఉత్తర బోర్నియో, బ్రూనియో, సారవాక్, బర్మా, లంక, ఇండో-చైనీస్ ఫెడరేషన్, హాంగ్‌కాంగ్, మలయన్ యూనియన్, సింగపూర్, నెదర్లాండ్సు ఇండీస్.

మద్రాసు, ఆగస్టు 6—

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో ఒక గ్రామంనుంచి, మరొక గ్రామానికి ధాన్యం రవాణాను నిషేధిస్తూ నేడు మద్రాసు ప్రభుత్వం ఉత్తరువుచేసింది.

## జర్మనీలోని మిత్రరాజ్యాల మండలాల సమైక్యత

### మిత్రరాజ్యసైన్య ప్రధాన కార్యాలయపు పునరుద్ధరణకు బెవిన్ అసమ్మతి

లండన్, ఆగస్టు 4—

బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాల ఆధ్వర్యంక్రిందవున్న జర్మనీ మండలాలను ఆర్థికంగానూ, రాజకీయంగానూ సమైక్యంచేసేనిమిత్తం అక్కడ మిత్రరాజ్యసైన్య ప్రధానకార్యాలయాన్ని పునరుద్ధరించి దానికి పూర్వంవలెనే అమెరికా యుద్ధతంత్రకార్యాలయాధ్యక్షుడు జనరల్ డ్వైట్ ఐసెన్‌హోవర్‌ను సర్వసేనానిగా నియమించాలని నేడు బ్రిటిష్ కామన్సు సభలో కన్సర్వేటివ్ సభ్యుడు మిస్టర్ హెరాల్డ్ మాక్‌మిలన్ ఒక సూచన చేశారు.

మిస్టర్ మాక్‌మిలన్ ఇలా అన్నారు:

"పశ్చిమ జర్మనీ సమైక్యతా ప్రణాళికలలో ఫ్రాన్సుకుకూడా బ్రిటన్, అమెరికాలతో సరిసమానమైన ప్రతిపత్తి యివ్వబడాలి. ఫ్రాన్సు కడు సమర్థమైనది: ఏ ప్రణాళికనైనా జయప్రదంగా కొనసాగించడానికి గాని, భగ్నంచెయ్యడానికి గాని దానికి సామర్థ్యం వున్నది.

"పశ్చిమజర్మనీ, యూరప్‌ల ఆర్థికస్వాతంత్ర్యం గుర్తించబడాలి. ఫ్రెంచి, అమెరికన్, బ్రిటిష్ మండలాలు మూడు సమైక్యమొనరించబడాలి.

"జర్మనీలోని వివిధభాగాలు ఆర్థిక స్వాతంత్ర్యంగల వేరువేరు మండలాలుగా విభజించబడడం మిక్కిలి అనర్థదాయకం. వీటి సమైక్యత పరస్పర ఆర్థిక సహకార్యం కూడినదై వుండాలి."

"జర్మనీకి ఇతోధికమైన వ్యవసాయపాలనాధికారం చేకూరాలి. మిత్రరాజ్యాలవారు జర్మనీకి పాలకులుగా కాక సలహాదార్లుగా పనిచెయ్యాలి. ఆ విధంగా అప్పటి మన సేనల సంఖ్యను తగ్గించుకోవచ్చు.

"జర్మనీ విషయంలో మన ప్రభుత్వం నిర్దిష్టమైన విధానాన్ని దేనినీ అవలంబించలేదు."

బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ బెవిన్ చర్చకు సమాధానమిస్తూ జర్మనీలో మిత్రరాజ్య సైన్య ప్రధాన కార్యాలయం పునరుద్ధరించబడాలనే సూచనను త్రోసిపుచ్చుతూ యుద్ధకాల సర్వసైన్యాధ్యక్షుడు వుండడం అవసరమే శాంతి స్థాపనకు కృషిచేస్తున్న యీ సమయంలో అట్టి యేర్పాటు అసంగతమని వివరించారు.

మిస్టర్ బెవిన్ యింకా యిలా అన్నారు:

"జర్మనీలో సక్రమమైన ప్రభుత్వం వరకు తీసుకోబడవలసిన చర్య క్రమంగా జరగాలి గాని ఒక్కసారిగా తీసుకోరాదు. పైగా, జర్మనీకి ఇతోధిక వ్యవసాయాధికారమివ్వబడాలని సూచిస్తూ, అక్కడ మిత్రరాజ్య సైన్య ప్రధాన కార్యస్థానాన్ని పునరుద్ధరించి నియంతృత్వం నెరపాలనడం అసందర్భంగా వున్నది.

"ఫ్రెంచి విదేశాంగమంత్రి ఎమ్. బిడాల్ట్ మొన్న సోమవారంనాడు ఫ్రెంచిపార్లమెంటులో జర్మనీపట్ల ఫ్రెంచిప్రభుత్వ వైఖరిని వివరిస్తూ చేసిన ప్రసంగాన్నిబట్టి జర్మనీలో బ్రిటిష్-అమెరికన్ మండలాలలో ఇదివరకే స్థాపించబడిన ఆర్థికసమైక్యతా విధానంలో ఫ్రాన్సు చేరకొంటున్నది.

"మరొక ముఖ్యవిషయం: జర్మనీ తూర్పు, పశ్చిమ మండలాలుగా విభజించబడిందని అంగీకరించజాలను. జర్మనీ విభజించబడకుండా వుండడానికే నేను శక్తివంచనలేకుండా పాటుపడతాను."

## జర్మనీపట్ల ఫ్రెంచి విధానం

### ఏమీ మారలేదని ఫ్రెంచివిదేశాంగ మంత్రివర్గ ప్రకటన

పారిస్, ఆగస్టు

సోమవారంనాడు కామన్సు సభలో బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఎర్నెస్ట్‌బెవిన్ మాట్లాడుతూ జర్మనీపట్ల ఫ్రెంచి విధానం మారిందనిచేసిన ప్రకటనలో యేమాత్రం సత్యం లేదని ఫ్రెంచి విదేశాంగ కార్యాలయం నేడు ప్రకటించింది.

రూర్ పరిశ్రమల విషయంలో ఫ్రాన్సు ఆశయాలను జర్మనీ యాజమాన్యానికి తిరిగి ఇయ్యడం ఒప్పుకోదని ఆ ప్రకటనలో స్పష్టం చేయబడింది.

రూర్ ఆధిపత్యం మిత్రరాజ్యాలకు, జర్మనీ పశ్చిమ యూరపు కంతకు లాభకరంగా ఉండేటట్లు ఉండడం ముఖ్యమని ఫ్రెంచి విదేశాంగ మంత్రివర్గ ప్రకటనలో వివరించారు.

ఆ ప్రకటనలో యింకా యిలా వుంది:

"జర్మనీ పరిశ్రమ అన్నింటి విషయంలో కూడా రూర్ పరిశ్రమల విషయంలో మాత్రం నాలుగు అగ్రరాజ్యాల ఆధిపత్యం ఎంతో [illegible] మిస్టర్ బెవిన్ అంగీకరించడం లేదన్నారు. కానీ ఈ విషయం భవిష్యత్తుకు సంబంధించింది. జర్మనీని గురించి నాలుగు అగ్రరాజ్యాలమధ్య ఒడంబడిక చేసుకోవచ్చు. జర్మనీ ఆర్థిక వ్యవస్థ నిర్ణయించేసిందాకా ఆగక రూర్ ఆధిపత్యం అగ్రరాజ్యాలకు ఉండవలెనని ఫ్రాన్సు అభిప్రాయం."

## గవర్నర్ల నియామకం

### హరిజనులకు ప్రాతినిధ్యం

బొంబాయి, ఆగస్టు 6—

అఖిలభారత హరిజన సమితి అధ్యక్షులు ఎమ్. ఎల్. యాత్రి, కార్యదర్శి భగత్ అమీచంద్ గార్లు చేసిన ప్రకటనలో భారతీయులను గవర్నర్లుగా నియమించినందుకు తమ సంతోషాన్ని తెలియజేస్తూ ఒక హరిజనునికూడా గవర్నరుగా నియమించనందుకు తమ నిరసనను తెలియజేశారు. భారత జాతీయ కాంగ్రెస్‌కూడా హరిజనుల న్యాయమైన కోర్కెలపట్ల నిరసనభావం చూపించడం చాలా ఆశ్చర్యంగా ఉన్నదని చెబుతూ ఈ సంవత్సరాంతానికి తిరిగి ఇద్దరు భారతీయ గవర్నర్లను నియమించేటప్పుడు ఒకరినైనా హరిజనులను నియమించాలని తమ ప్రకటనలో తెలియజేశారు.

# రామ్‌పూర్‌లో తీవ్ర కల్లోలం

## సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరిందని స్థానిక మహమ్మదీయుల క్రోధావేశాలు

## ప్రభుత్వ కార్యాలయాలపై ప్రజాసమూహాల ముట్టడులు

### పోలీసుల తుపాకికాల్పుల ఫలితంగా ఆరుగురి మరణం

లక్నో, ఆగస్టు 6—

రామ్‌పూర్ సంస్థానంలో కల్లోలం చెలరేగినట్లు బెరిలీ, మొరాదాబాదుల నుంచి చేరిన వార్తలనుబట్టి తెలుస్తున్నది. దౌర్జన్యంగా ప్రవర్తించిన జనసమూహంపై సంస్థాన పోలీసులు తుపాకులు పేల్చగా, ఆరుగురు మరణించినట్లు, పలువురు గాయపడినట్లు ఈ వార్తలనుబట్టి తెలుస్తున్నది. కల్లోలిత ప్రాంతంలో 48 గంటలసేపు కర్ఫ్యూ ప్రవేశపెట్టబడిందట. రామ్‌పూర్ నవాబు రాజభవనంవద్ద, ప్రభుత్వ భవనాలవద్ద పోలీసులను, మిలిటరీని కావలా వుంచారట.

రామ్‌పూర్ సంస్థానం భారత రాజ్యాంగ పరిషత్తులో చేరడంవల్ల అసమ్మతి సూచకంగా సంస్థాన ముస్లిం మహాసభవారు ప్రారంభించిన ఉద్యమమే ఈ కల్లోల పరిస్థితికి ముఖ్య కారణమట.

రామ్‌పూర్ సంస్థాన ప్రచురణ శాఖోద్యోగి నేడు ఈ క్రింది ప్రకటనచేశారు:

మొన్నటిదినం రామ్‌పూర్‌లో సంస్థాన ప్రజలు పోలీసుశాఖ ప్రధాన కార్యాలయంపై విరుచుకుపడిన సందర్భంలో జనసమూహంపై పోలీసులు తుపాకులు పేల్చారు. అప్పుడు ఇద్దరు మరణించారు. తొమ్మండుగురు గాయపడ్డారు.

అంతకుపూర్వం పోలీసులు లాఠీచార్జిచేశారట. అంతట ప్రజలు పోలీసులపై ఇటుకరాళ్లు విసరగా అప్పుడు పదముగ్గురు పోలీసు ఉద్యోగులు, పోలీసులు గాయపడ్డారు. సంస్థాన ప్రజలు ఈ కల్లోలం సందర్భంలో కొన్ని ప్రభుత్వ భవనాలకు నిప్పుపెట్టారు. వారు హైకోర్టులోని రికార్డులను కూడా దగ్ధపరిచారు.

గత జూన్ మొదటివారం లగాయతు రామ్‌పూర్ సంస్థాన ముస్లిం మహాసభవారు ఈ సంస్థానం భారత రాజ్యాంగపరిషత్తులో చేరినందుకు అసమ్మతి సూచకంగా ఆందోళనసాగిస్తూనే వున్నారు. ఈ సంస్థానం పాకిస్థాన్‌లో చేరాలని ఆ సభవారు కోరుతున్నారు. రామ్‌పూర్ సంస్థానం భారత రాజ్యాంగపరిషత్తులో చేరాలని సలహాచెప్పినవారు ప్రధానమంత్రి మిస్టర్ బి. హెచ్. జయాదీ గనుక ఆయనను వెంటనే ఆ పదవినుంచి తొలగించాలని కూడా ముస్లిం మహాసభవారు కోరివున్నారు.

ప్రభుత్వంపై తీవ్రమైన నిందావాక్యాలుగల కరపత్రాలను వారు ముద్రించి ఆగస్టు 1 వ తేదీ లగాయతు ప్రజలకు పంచిపెట్టడం ప్రారంభించారు. తదనంతరం వారు బహిరంగసభలను, ఊరేగింపులను ఏర్పాటుచేశారు. ప్రజాశాంతిభద్రతల ఆర్డినెన్స్‌ప్రకారం సంస్థానంలో ఆగస్టు 2 వ తేదీని ఊరేగింపులు నిషేధించబడినవి. ఈ నిషేధాజ్ఞ అమలులోకి వచ్చినమీదట ముస్లిములు జుమ్మా మసీదులో సమావేశమై తరవాత ఒక ఊరేగింపును ఏర్పాటుచేశారు. తత్ఫలితంగా ఆగస్టు 2 వ తేదీని ముస్లిము మహాసభ కార్యనిర్వాహకులు కొందరు అరెస్టు చేయబడినారు. సంస్థానాధికారులు అరెస్టుచేయబడిన నాయకులతో రాయబారాలుసాగించి, పరిష్కారమార్గం అన్వేషించదలచినారు. కాని, ఆ రాయబారాలు విఫలమైనవి.

ఆగస్టు 3 వ తేదీని స్థానిక కళాశాలలలోను, హైస్కూళ్ళలోను గల ముస్లిం విద్యార్థులు సంస్థాన ముస్లిం మహాసభవారిపట్ల సానుభూతి సూచకంగా అనేక ఊరేగింపులను ఏర్పాటుచేశారు. కాని, వీటి విషయంలో అధికారులు చర్యతీసుకోలేదు.

నాల్గవతేదీ శేకుపకాముల విద్యార్థులు తిరిగి అనేక ఊరేగింపులు ఏర్పాటుచేశారు. అప్పుడు కూడా వాటిని అంతకు క్రిందటి దినంవలెనే నిర్లక్ష్యం చేశారు. తదనంతరం దాదాపు వెయ్యి మందిప్రజలు సర్దార్ తహసిల్‌లో చొరబడ్డారు. పోలీసుశాఖ ప్రధాన కార్యాలయం, మేజిస్ట్రేటు కోర్టు అక్కడే వున్నవి. పోలీసులు హెచ్చరించినప్పటికీ జనసమూహం ఆ ప్రాంతాన్ని వదలిపెట్టలేదు. అప్పుడు జనసమూహాన్ని చెదరగొట్టడానికై పోలీసులు లాఠీచార్జి చేశారు. తత్ఫలితంగా ప్రజలు పోలీసులపై ఇటుకరాళ్లు విసరగా, పదముగ్గురు పోలీసు ఉద్యోగులు, పోలీసులు గాయపడ్డారు. తిరిగి ప్రజలు తహసిల్‌లో చొరబడడానికి రెండవసారి ప్రయత్నించారు. అంతట మేజిస్ట్రేటు తప్పనిసరిగా ప్రజలపై పోలీసుకాల్పులకు ఉత్తరువు జారీచేయవలసి వచ్చింది. ఈ కాల్పులఫలితంగా ఇద్దరు మరణించారు. తొమ్మండుగురు గాయపడ్డారు.

### మిలిటరీపై ప్రజల దాడి

కొంతసేపటివరకు జనసమూహం చెదిరిపోయినట్లే కనిపించింది. కాని, తరవాత అనేకవేల మంది తహసిల్‌లోకి విరుచుకుపడి పోలీసులను, మిలిటరీని ఎదుర్కొన్నారు. సైనికశాఖకు, ఉద్యోగులకు సంబంధించిన ఏడు శకటాలను వారు సంపూర్ణంగా దగ్ధపరిచినారు. ముగ్గురు ఉద్యోగులు తమవద్దవున్న రివాల్వర్లను పేల్చారు కాని, ఎవ్వరూ గాయపడలేదు. జనసమూహం చెదిరిపోయింది. తరవాత సమీపంలోవున్న ఒక మసీదులోనుంచి ప్రజలు పోలీసులపై ఇటుకరాళ్లను చాలాసేపు విసిరారు. సాయంకాలం ఆయేసరికి తిరిగి ప్రజలు అక్కడచేరి తహసిల్‌పై తుపాకులు పేల్చారు. అంతట తహసిల్‌లోవున్న పోలీసులు, మిలిటరీ బయటికి రాలేక లోపల చిక్కుబడిపోయారు. ఆ భవనంలో మంటలు వ్యాపించగా పోలీసులు, మిలిటరీ ఆత్మరక్షణ నిమిత్తం బైటికి రావలసివచ్చింది. వారు అలా వెళ్ళిపోతుండగా వారిపై దుండగీండ్రు రెండుసార్లు తుపాకులు పేల్చారు. అంతట పోలీసులు తిరిగి తుపాకులు పేల్చగా, ప్రజలు ఇద్దరు మరణించారు.

ఇక అటుపైన దుండగీండ్రు గృహదహనానికి పూనుకున్నారు. వారు అనేక ప్రభుత్వ భవనాలను, పోలీసు ఉద్యోగుల ఇళ్లను దగ్ధపరిచారు. ప్రప్రథమం తహసిల్ భవనం సంపూర్ణంగా దగ్ధపరచబడింది. కాని, పోలీసులు సకాలంలో ఖజానాను తొలగించి భద్రపరచగలిగారు. తరవాత ప్రజలు హైకోర్టు భవనంలో ప్రవేశించి, అక్కడి రికార్డులను సంపూర్ణంగా దగ్ధపరిచారు. ఒకవిని తగలబెట్టి చంపారు. తరవాత వారు ఒక సినిమా భవనాన్ని దగ్ధపరచడానికి యత్నించారు. కాని, సకాలంలో మిలిటరీ అక్కడికి వచ్చినందున, ఆ భవనానికి విశేష నష్టం సంభవించలేదు.

దుండగీండ్రు అనేక ప్రదేశాలలో టెలిఫోన్ తీగలను, విద్యుచ్ఛక్తి ప్రవహించే తీగలను తెంపివేసినారు. టెలిఫోన్ ఎక్స్చేంజి కార్యాలయానికు కూడా నష్టంకలగజేశారు. రాత్రివేళ పెట్రోల్‌ఖానాను దగ్ధపరచడానికి యత్నాలు జరిగినవి. కాని, మిలిటరీవారు జనసమూహాన్ని చెదరగొట్టి, మంటలను ఆర్పివేసి, విశేషనష్టం కలగకుండా చేశారు.

దుండగీండ్రు జనసమూహంలో ఒక న్యాయవాదిని బాకుతో పొడిచారు. కొంతసేపటికి అతడు మరణించాడు. ఇక్కడ పరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానేవున్నది. ప్రజలు ప్రాణాపాయకరమైన ఆయుధాలను, తుపాకులను పుచ్చుకొని వీధులలో తిరుగుతున్నారు. మరికొన్ని భవనాలను దగ్ధపరచడానికి, ఉద్యోగవిధులు నిర్వహిస్తున్న పోలీసులను, మిలిటరీని ఎదుర్కోడానికి ఏదేవిధే యత్నాలు జరుగుతున్నవి. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికై అధికారులు తీవ్రంగా కృషి చేస్తున్నారు.

### పరిస్థితి అదుపులోకి వచ్చిందట

రామ్‌పూర్‌కు బెరిలీనుంచి సేనలు పంపబడినవి. ఈ సేనలు సంస్థానంలో కల్లోలిత ప్రాంతాలలో గస్తీచర్యలు సాగిస్తున్నవి.

రామ్‌పూర్ సంస్థానప్రధాని మిస్టర్ బి. హెచ్. జయాదీ నేడు విలేకరితో ఇలా అన్నారు: "పరిస్థితి చాలావరకు చక్కబడింది. అదృష్టవశాత్తు పరిస్థితి మతకలహాలరూపంగా పరిణమిల్లలేదు."

రామ్‌పూర్‌లో కల్లోలపరిస్థితి అదుపులోకి వచ్చిందనీ, అక్కడ ప్రశాంతపరిస్థితి ఏర్పడిందనీ యు. పి. ప్రభుత్వ ప్రచురణశాఖ డైరెక్టర్‌కు చేరిన తాజావార్తనుబట్టి తెలుస్తున్నది.

## "హిందీ విశారద" విద్యాలయాల స్థాపన

బెజవాడ, ఆగస్టు 3—

ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘ కార్యదర్శి శ్రీ ఉన్నవ రాజగోపాలరావుగారు ఈ విధంగా ప్రకటనచేస్తున్నారు.

"రాయలసీమలోను విశాఖపట్టణంలోను హిందీ ప్రచారకులు కొరతగా ఉన్నారు. ఈ కొరతను తీర్చడానికి విశాఖపట్టణంలోను, [illegible] జిల్లాలోను [illegible] విద్యాలయాలను స్థాపించి సెప్టెంబరు 1 వ తేదీనుంచి [illegible].

"ఈ విద్యాలయాలలో [illegible] భోజన [illegible] ఏర్పాట్లుగూడా చేయబడుతవి. ప్రవేశపరీక్షలో ఉత్తీర్ణులయినవారికే ప్రవేశం [illegible]. ఆగస్టు 10 వ తేదీలోగా దరఖాస్తులు చేరాలి."

# బెంగాల్‌లో కొత్త ఆర్డినెన్స్

## దుండగీడులను నిర్దాక్షిణ్యంగా మట్టుబెట్టడానికి నిర్ణయం

కలకత్తా, ఆగస్టు 6—

బెంగాల్‌లో సాగుతున్న మతకలహాల సందర్భంలో మొత్తం రాష్ట్రానికి వర్తించగల ఒక ఆర్డినెన్సును నేడు బెంగాల్ గవర్నర్ జారీచేశాడు. ఈ ఆర్డినెన్స్ వెంటనే అమలులోకి రాగలదు.

కల్లోల ప్రాంతాలలో శాంతిభద్రతలకు సంబంధించిన శాసనాలను ధిక్కరించేవారిని తుపాకితో కాల్చివేయడానికేమి, తత్తుల్యమైన చర్య జరపడానికేమి, ప్రతి మేజిస్ట్రేట్‌కు, అసిస్టెంట్ సబ్‌ఇన్స్‌పెక్టర్ హోదాకు తక్కువకాని ప్రతి పోలీస్ ఉద్యోగికి, ఈ ఆర్డినెన్స్‌ద్వారా అధికార మివ్వబడింది. అయిదుగురుగాని, ఐదుగురికిపైనగాని ఒకచోట సమావేశంకారాదని కూడా ఈ ఆర్డినెన్సు పేర్కొన్నది.

రాష్ట్రప్రభుత్వం యావత్తు రాష్ట్రాన్నిగాని, రాష్ట్రంలోని కొంత భాగాన్నిగాని కల్లోలిత ప్రాంతంగా ప్రకటించవచ్చు.

ప్రస్తుతం బెంగాల్ అసెంబ్లీ పనిచేయడంలేదు గనుక, కల్లోలితప్రాంతాలలో శాంతి, భద్రతలను నెలకొల్పడానికి, అరాజకాన్ని తొలగించడానికి సముచితచర్యలు తీసుకోడం అత్యవసరమని గవర్నర్ భావించినట్లు ఆర్డినెన్స్ ఉపోద్ఘాతంలో వివరింపబడింది.

### కలకత్తాలో బాంబుల ప్రేలుడు

నేడు కలకత్తాలో ఆరుచోట్ల బాంబులు ప్రేలినట్టు వార్తలు వచ్చాయి. ఎవరికీ అపాయం కలగలేదు.

నిన్నరాత్రి మానిక్‌టోలాలో రెండు ప్రతికూలపక్షాలవారు ఇటుకలతో కొట్టుకొన్నారు. ఎవరికీ గాయాలుతగులలేదు. జనాన్ని చెదరగొట్టడానికి పోలీసులు 12 బారులు కాల్చారు. ఎవరికీ గాయాలు తగులలేదు.

చిత్పూర్ ప్రాంతంలోని కొన్ని ఇండ్లను సోదాచేసి నాటుతుపాకులు, నాటుమందుగుండుసామాను నిలువచేసుకొన్న ముగ్గురిని అరెస్టుచేశారు.

నేటిసాయంకాలం ఐదుగంటలవరకు హౌరాలో నాలుగుసంఘర్షణలు జరిగినట్టు తెలుస్తున్నది. నలుగురికి గాయాలు తగిలాయి. ఈ నాలుగు సంఘర్షణల్లోను బాంబులు విసరబడ్డవి. ఈ సందర్భంలో పోలీసులు 22 మందిని అరెస్టుచేశారు.

## బెంగాల్ అల్పసంఖ్యాకుల రక్షణ సమస్య

### ఉభయ ప్రధానుల హామీ

కలకత్తా, ఆగస్టు 6—

తూర్పు, పశ్చిమబెంగాల్ ముస్లింలీగ్ పార్లమెంటరీ పార్టీనాయకుల ఎన్నికలు జరిగిన వెంటనే సమావేశమైన సభలో తూర్పుబెంగాల్ భావిప్రధాని క్వాజా నజీముద్దీన్, పశ్చిమబెంగాల్ ప్రధాని డాక్టర్ పి. సి. ఘోష్‌గారలు ప్రసంగిస్తూ తమ రాష్ట్రాలలోని అల్పసంఖ్యాకులపట్ల న్యాయంగాను, ధర్మంగాను ప్రవర్తిస్తామని, వారి ధన, మాన, ప్రాణాలను తమ ప్రభుత్వాలు రక్షింపగలవని హామీ యిచ్చారు.

తూర్పు బెంగాల్ ముస్లింలీగ్ పార్టీ నాయకుని ఎన్నికకోసం బెంగాల్‌రాష్ట్రంలోని వివిధప్రాంతాలనుంచి వచ్చినవారిని చూడడానికి డాక్టర్ ఘోష్ నేడు అసెంబ్లీ భవనానికి వచ్చాడు. డాక్టర్ ఘోష్‌ను, నజీముద్దీన్‌ను సభికులు పుష్పమాలలతో సన్మానించారు.

### నజీముద్దీన్ ప్రసంగం

క్వాజా నజీముద్దీన్ తన ప్రసంగంలో ఇలా అన్నాడు:

"పశ్చిమబెంగాల్ ప్రధాని ఇక్కడికి వచ్చి తూర్పు బెంగాల్ ప్రతినిధులతో సంబంధబాంధవ్యాలు కలిగించుకొనడానికి ఇంతత్వరలో ప్రయత్నించడం మహత్తర శుభశకునం. పశ్చిమబెంగాల్‌లో తన పరిపాలనలోవున్న ముస్లింసోదరులను హిందువులతో సమానంగా చూడగలనని తూర్పు బెంగాల్ ముస్లింలకు హామీ యివ్వడానికే డాక్టర్ ఘోష్ ఇక్కడికి వచ్చారని నా విశ్వాసం. ముస్లింలీగ్ మంత్రివర్గంలో వున్నట్టే ఇకమీద కూడా ముస్లింలకు రక్షణవుండగలదని, ఇప్పుడు ఇక్కడ సమావేశమైన ముస్లింలకు తమ ధన, ప్రాణాలకు రక్షణవుండదని భయపడే ముస్లింలకు డాక్టర్ ఘోష్ మాటలతో కాక, చేతలతో హామీ ఇవ్వాలి.

"తూర్పు పాకిస్థాన్‌లో వున్న అల్పసంఖ్యాకులను రక్షించడం మాత్రమేకాక వారిపట్ల వుదారంగా ప్రవర్తించగలమని తూర్పు పాకిస్థాన్ రాష్ట్రం పక్షాన నేను డాక్టర్ ఘోష్‌కు హామీయిస్తున్నాను. హిందువులు మాలో ఒకరనే భావం కలిగించేటట్టు ప్రవర్తిస్తామనికూడా హామీ యిస్తున్నాను."

తనను నాయకుడుగా ఎన్నుకొని గౌరవించినందుకు నజీముద్దీన్ ధన్యవాదాలు తెలిపాడు. తన బాధ్యతలను న్యాయంగాను, ధర్మంగాను నిర్వహిస్తానని కూడా తెలిపాడు.

### డాక్టర్ ఘోష్ హామీ

డాక్టర్ ప్రఫుల్లచంద్రఘోష్ పశ్చిమబెంగాల్ ప్రభుత్వ పక్షాన అల్పసంఖ్యాకులకు హామీయిస్తూ, నజీముద్దీన్ సహాయంతో అల్పసంఖ్యాకులకు అన్యాయం జరగకుండా చూస్తానని అన్నాడు. తప్పులేమైనా జరిగేపక్షంలో వాటిని సవరించుకొనడానికి తాను సిద్ధంగా వున్నానని అన్నాడు. ఉభయ ప్రభుత్వాల పరస్పరసహకారంతో నూతన సమైక్య బెంగాల్‌ను, తద్వారా అఖండభారతాన్ని నిర్మించగలమని అన్నాడు.

ఇటీవల మిద్నపూర్‌లో జరిగిన మతకలహాల ప్రసక్తి తెచ్చి, ఉభయమతవర్గాలవారు చాలా నష్టపడ్డారని, సరైన లెక్కలు తీయవలసిందిగా అధికారులకు ఆదేశించానని డాక్టర్ ఘోష్ అన్నాడు. ఏదైనా ముప్పు జరిగేపక్షంలో మొట్టమొదట [illegible] తెలిపితే [illegible] తీసుకోగలనని ఘోష్ అన్నాడు. హిందూ ముస్లిం [illegible] ఇంకా [illegible] డాక్టర్ ఘోష్ అన్నాడు.

## ఫ్రెంచి ఇండియాకు నూతన ప్రతిపత్తి

### ఆగస్టు 15 న ప్రకటన జరిగే సూచన

### స్వపరిపాలనాధికారం శూన్యమట

పారిస్, ఆగస్టు 5—

ఫ్రెంచి ఇండియా పునర్నిర్మాణంగురించి ఒక నూతన ప్రణాళికను 6 వ తేదీని ఫ్రెంచి మంత్రివర్గం అంగీకరించనున్నట్టు నేటిరాత్రి అతివిశ్వసనీయంగా తెలియవచ్చింది.

ఈ ప్రణాళిక ముసాయిదాను సిద్ధపరుస్తున్న నిపుణులసంఘం ప్రత్యేక సమావేశాలు నేటి రాత్రితో సమాప్తమయినవి.

ఈ ప్రణాళికలో ఫ్రెంచి ఇండియా ప్రజలకు స్వతంత్రాధికారాలు ఇవ్వదగు పెద్దమార్పులేమీ తలపెట్టలేదని, ఇదివరకు వున్న గవర్నరును, ఫ్రెంచి ఇండియా అసెంబ్లీని కలిపి గవర్నమెంట్ కౌన్సిల్ అనే పేరుతో వ్యవహరించడానికి మాత్రం తగు అవకాశం కలిగించబడిందని అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఈ గవర్నమెంట్ కౌన్సిల్‌ను కార్య నిర్వాహణలో మంత్రివర్గానికి సమానంగా గుర్తించినప్పటికీ, సభ్యులకు మంత్రులనే వ్యవహారం మాత్రం వుండదు.

ఇండియాలోవున్న ఐదు ఫ్రెంచి స్థానాలలోని మునిసిపల్ పరిపాలనలో ఎక్కువ అధికారాలు కలిగించే నిబంధనద్వారా ప్రణాళికలో స్వయం ప్రభుత్వాధికారాలు మునుపటికంటె ఎక్కువగా ఇవ్వబడ్డవట. ఈ ఎక్కువ అధికారాలు, చంద్రనగర్, పుదుచ్చేరి, మాహి, కారైక్కాల్, యానాంలకు వర్తిస్తాయి.

తక్కిన ఫ్రెంచి ఇండియా పరిపాలన విధానంలో మార్పేమీ లేదని తెలుస్తున్నది. ఈ ఐదు ఫ్రెంచిఇండియా ప్రాంతాల పరిపాలన గవర్నరు, అసెంబ్లీ నిర్వహణలో వుండగలదు. ప్రజలు ఫ్రెంచి ప్రజలుగా పరిగణింపబడగలరు.

ఫ్రెంచి ఇండియా ప్రాంతాల ప్రజలకు ఉభయ పౌరసత్వాలు వుండాలని జాతీయ వాదులు, మితవాదులు కూడా ఆందోళన జరుపుతున్నారు గనుక, ఫ్రెంచి ఇండియా పౌరులు ఫ్రెంచి పౌరులుగా పరిగణింపబడగలరని ప్రణాళికలో నిర్దేశించడం వివాదగ్రస్తంగా వున్నది.

### స్వతంత్ర భారతంతో మైత్రి

ఫ్రెంచి ఇండియా ప్రాంతాలు బ్రిటిష్ ఇండియా భాగాలతో, ఆర్థిక విషయాలలోను, ముఖ్యంగా 1941 న నెలకొల్పబడ్డ సుంకాల విధానంలోను ఇకమీద కూడా ఇప్పటిలాగే వ్యవహరించడానికి ప్రణాళికలో నిబంధనలు చేయబడ్డవి. ఈ నిబంధనలను స్థిరపరచడానికి ఫ్రెంచి యిండియా ప్రభుత్వం స్వతంత్రభారతంతో మైత్రి ఒడంబడికలు చేసుకొనదలచినట్టు తెలుస్తున్నది. ఈ ఒడంబడికమీద ఫ్రెంచి ఇండియా ప్రభుత్వంపక్షాన గవర్నర్ సంతకం చేస్తాడు.

ఫ్రెంచి ఇండియా నూతన ప్రతిపత్తి వచ్చేవారంలోగా అధికారికంగా అంగీకరింపబడగలదని, భారత స్వాతంత్ర్య ప్రకటన జరిగే ఆగస్టు 15 వ తేదీనాడే ఫ్రెంచి యిండియా గవర్నరు ఎడ్వర్డ్ బారన్ పుదుచ్చేరిలో అధికారికంగా ప్రకటించగలడని అభిజ్ఞవర్గాలనుంచి తెలుస్తున్నది.

### ఉభయ పౌరసత్వాలు

ఫ్రెంచి ఇండియా ప్రజలకు నూతన ప్రతిపత్తిలో ఉభయపౌరసత్వాలు ఇవ్వడం [illegible] ప్రభుత్వ ప్రతినిధుల సమావేశంలో [illegible] "కాంబాట్" పత్రిక ప్రకటించింది.

ఫ్రెంచి ఇండియా ప్రజలకు ఫ్రెంచి, భారతీయ పౌరసత్వాలు రెండూ ఇవ్వబడగలవని ఫ్రెంచి ఇండియా గవర్నర్-జనరల్ ఎం. సి. ఎస్. బారన్ అన్నట్లు కాంబాట్ పత్రిక తెలిపింది.

[illegible]

ఆంధ్ర రాష్ట్ర కిసాన్ [illegible] మహాసభ [illegible] 9, 10 తేదీలలో నెల్లూరు [illegible] భవనంలో జరుగుతుంది.


అతి శీఘ్రంగా బాధ నివారణకు

డాక్టర్లు ఈ కొత్తరకపు శుద్ధిచేసిన ఆస్పిరిన్ వాడుతున్నారు!

బాధ నివారించడంలో "ఆలసిల్" అతి శీఘ్రంగా పనిచేస్తుందన్నది బాగా ఋజువైన విషయం. డాక్టర్లు, స్పెషలిస్టులు దీన్ని అనుభవంమీద విస్తారంగా ఉపయోగిస్తున్నారు. కొట్టి మీకు ఆస్పిరిన్ అవసరమైనప్పుడు దానియొక్క అపారంగా శుద్ధిచేసిన కొత్తరూపమైన "ఆలసిల్"ను సేవించండి.

"ఆలసిల్"లో పరిశుద్ధమైన ఆస్పిరిన్ చేరియుండుటచే కాక అది నీటిలోగాని నాలుకమీద గాని వెంటనే కరిగిపోగుండి గనుక సేవించటం సులభం, తేలికగా జీర్ణమవుతుంది.

"ఆలసిల్"లో ఆమ్లపిత్తాన్ని హరించి శీఘ్ర ఫలితాన్ని కలిగించే "ఆలోకల్" చేరియుండటం వల్ల ఔషధ సేవానంతరం ఎట్టి వికారములూ కలుగనే కావు.

"ఆలసిల్" సాధారణంగా ఒకటిరెండు మాత్రలే బాధను నివారించును. పెద్దవారికి, బిడ్డలకుకూడా నిరపాయమైనది. గుండె కాయకు చెరుపుచెయ్యదు. అలవాటుగా పరిణమించదు.

తలనొప్పి, జలుబు, ఇన్ఫ్లూయెంజా, పంటినొప్పి, నరాలపోటు, కీళ్లవాతపు నొప్పి, నడుంనొప్పి, తుంటినొప్పి, నిద్రాభంగం, బహిష్టు నొప్పులు నివారించేందుకు "ఆలసిల్" సేవించండి.

Alasil

కెమిస్టులందరివద్ద నే అన్ని స్టోర్లలోను దొరుకుతుంది.

డిస్ట్రిబ్యూటర్లు:
గ్రాహమ్స్ ట్రేడింగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్., పో.బా. నెం. 3205, మద్రాసు. బొంబాయి, కరాచి, కలకత్తాలకును మరి, మలబార్ కోస్తాకు ది ఇంగ్లీష్ అండ్ స్కాటిష్ జాయింట్ కో-ఆపరేటివ్ హోల్‌సేల్ సొసైటీ లిమిటెడ్., కాలికట్. (7)

• COATINGS
• SHIRTINGS
• SAREES

Ambica MILLS Ltd.
AHMEDABAD






LAKSHMI POLICIES
MEAN PROMPT SETTLEMENT OF CLAIMS
LAKSHMI INSURANCE COMPANY LTD.
HEAD OFFICE : LAHORE — BRANCHES ALL OVER INDIA

| మద్రాసు : | కోయంబుత్తూరు : | హైదరాబాద్ : |
|---|---|---|
| 4/165, ఆర్మీనియన్ స్ట్రీట్, జి. టి. | 5/11-బి, ఇంపీరియల్ బ్యాంక్ రోడ్డు. | [దక్కన్] అబిడ్ రోడ్డు. |



పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ & స్ప్లీను వ్యాధులను నివారించును

డాక్టరు పిల్లా పాపయ్యపాత్రుడు & బ్రదర్,

11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.

| కుంభకోణము బ్రాంచి : | తిరుచినాపల్లి బ్రాంచి : |
|---|---|
| 7, సారంగపాణి కోవిల, తూర్పువీధి. | 15, పుగళియపిళ్లె వీధి, తెప్పకుళం P O. |

తైలము తయారు చేయువారికిని అత్యావశ్యకము

కేశ వృద్ధికి

కాశ్మీర్-కుసుం

అనుపమమూలికము

వేసి ఎండలో పెట్టి వాడుకొనవలయును

మీరు వాడుకొను నూనెలోనాన

ఏజంట్లు: యునైటెడ్ కన్సర్న్, 54 బందరువీధి, మద్రాస్.



నేతాజీ ఆమ్లా హేరాయిల్

సువాసనతో కూడిన వనమూలికలతో తయారుకాబడినది. తలవెంట్రుకలను పెంచును, కుదుళ్ళకు బలమునిచ్చి నల్లగ నిగనిగలాడు నిజపాటి వెంట్రుకల విద్యుటలో సాటిలేనిది. తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు ఇట్టితల, పేను కొరకుట మొదలగువాటిని నివారించును. వాడినయెడల గుణమును గుర్తించగలరు. పోస్టేజి ప్రత్యేకం సీసా 1 కి రూ 1-8-0

శ్రీ కృష్ణా సోపు వర్క్సు, శివాలయం వీధి, బెజవాడ



CIBOL సైబాల్

మొటిమలు, అడుసుపుండ్లు, గజ్జికురుపులు, నెత్తురుగడ్డలు, కాలినపుండ్లు, తామర మొదలయినవాటికి అమోఘమయిన ఔషధం.

ఎల్లచోట్ల లభిస్తుంది

ఉత్పత్తిదారులు

THE SOUTH INDIAN MFG. CO., MADURA.

ఏజెంట్లు : రాజన్ డ్రగ్‌స్టోర్స్, నైనియప్పనాయక్ వీధి, మద్రాసు 3.
సీతారామ జనరల్ స్టోర్స్, బెజవాడ, సికింద్రాబాదు, ఐరిహంపురం, మధుర
గిరిజా మెడికల్ స్టోర్స్, బెంగుళూరు సిటీ.

సిలోన్ ఏజెంట్లు:— గనే అండ్ కంపెనీ, 96, హామ్‌రోస్ పోస్టు, కొలంబో.



ఆయుర్వేదౌషధములు

ప్రశస్తమైనది తయారుచేయు సంస్థ

వేంకటేశ్వరఆయుర్వేదనిలయం.

చిరపలూరు

అలమూరు పోస్టు, తూర్పుగోదావరి జిల్లా.

మద్రాసు బ్రాంచి: 21, ఈస్టు మాడా స్ట్రీటు, మైలాపూరు

## తూర్పు బెంగాల్ అసెంబ్లీ పార్టీ

### నాయకుడుగా నాజిముద్దీన్ ఎన్నిక

### సుహ్రావర్దీ పరాజయం

కలకత్తా, ఆగస్టు 6—

మాజీ బెంగాల్ ప్రధాని ఖ్వాజా నాజిముద్దీన్ తూర్పు బెంగాల్ ముస్లిం లీగ్ అసెంబ్లీ పార్టీ నాయకుడుగా నేడు ఎన్నుకోబడ్డారు.

పోటీ చేసిన ప్రస్తుత ప్రధాని హెచ్. ఎస్. సుహ్రావర్దీ 36 వోట్ల తేడాతో ఓడిపోయారు. నాజిముద్దీనుకు 75 వోట్లు, సుహ్రావర్దీకి 39 వోట్లు వచ్చాయి.

కేంద్ర లీగ్ పార్లమెంటరీబోర్డు సభ్యుడు మిస్టర్ ఐ. ఐ. చుండ్రీగర్ ఎన్నికలు జరిపారు.

సిల్హెట్ ముస్లింలీగ్ సభ్యులు 77 మందితో పాటు మొత్తం 119 మంది తూర్పు బెంగాల్ లీగ్ అసెంబ్లీ సభ్యులలో 115 మంది మాత్రమే హాజరయారు. వీరిలో 75 మంది నాజిముద్దీనుకు, 39 మంది సుహ్రావర్దీకి వోటుచేశారు. ముగ్గురు హాజరు కాలేదు. మరొకనివోటు చెల్లదని నేడు గెజెట్ ప్రకటించింది.

వోటింగు బాలెట్ విధానంపై దాదాపు గంట సేపు జరిగింది. నాజిముద్దీన్ జయిస్తారని ఇది వరకే అనుకున్నారు, ఈ విజయవార్త తెలియగానే శాసనసభ్యులలో ఆనందం వెలరేగిపోయింది. సుహ్రావర్దీ ఓటింగులో పాల్గొనలేదు. నాజిముద్దీన్ అసెంబ్లీ సభ్యుడు కాదు గనుక లాబీలో కనిపించారు.

### పశ్చిమ బెంగాల్ లీగ్ నాయకుడు

నాజిముద్దీన్ ఎన్నిక జరిగిన వెంటనే పశ్చిమ బెంగాల్ ముస్లింలీగ్ అసెంబ్లీ పార్టీనాయకుని ఎన్నిక మిస్టర్ ఐ. ఐ. చుండ్రీగర్ అధ్యక్షతన జరిగింది. ఎచ్. ఎస్. సుహ్రావర్దీ నాయకుడుగా పోటీలేకుండా ఎన్నుకోబడ్డారు.

## ఆంగ్లేయ జాతీయ గీతానికి స్వస్తి

### మద్రాసులోని సినీమాహాల్సు యజమానుల నిర్ణయం

మద్రాసు, ఆగస్టు 6—

"దేవుడు రాజును రక్షించుగాక" అనే ఆ జాతీయగీతాన్ని ఆగస్టు 15 వ తేదీ తర్వాత చెన్నపురిలోని సినిమాహాలులలో వినిపించరాదని నిర్ణయించబడింది.

మద్రాసు నగరంలోని సినిమాహాలుల యజమానులు నిన్న సమావేశమై ఈ నిర్ణయం చేసినారు. ప్రత్యేకంగా ఇంగ్లీషు సినిమాలు ప్రదర్శించే హాలుల యజమానులుకూడా ఈ నిర్ణయానికి కట్టుబడి ఉండటానికి అంగీకరించారు. అంతేకాకుండా ఆంగ్లేయజాతీయగీతానికి బదులు "వందేమాతరం" లాంటి మరో భారత జాతీయగీతాన్ని సూచించవలసిందని దక్షిణభారత ఫిలింఛాంబర్ వారిని కోరుతూకూడా తీర్మానించారు. గీతాన్ని వినిపించాలి అనే విషయం ఇంకా ఛాంబరువారు నిర్ణయిస్తారని తెలుస్తున్నది.

## ఖాన్ ఇఫ్తికార్ హుస్సేన్

### పశ్చిమ పంజాబ్ ముస్లింలీగ్ అసెంబ్లీపార్టీనాయకుడుగా ఎన్నిక

లాహోర్, ఆగస్టు 6—

ముస్లింలీగ్ కేంద్రపార్లమెంటరీ బోర్డు సభ్యుడు చౌదరీ ఖాలిక్‌జ్జమాన్ అధ్యక్షతన జరిగిన పశ్చిమ పంజాబ్ ముస్లింలీగ్ పార్లమెంటరీ పార్టీ ఎన్నికలలో ఖాన్ ఇఫ్తికార్‌హుస్సేన్ (మందోత్ నవాబ్) ఏకగ్రీవంగా నాయకుడుగా ఎన్నుకోబడ్డారు.

తూర్పు పంజాబ్ ముస్లింలీగ్ అసెంబ్లీ పార్టీ నాయకుడుగా చౌదరీ మహమ్మద్ హసన్ ఎన్నుకోబడ్డారు.

పశ్చిమ పంజాబ్ లీగ్ అసెంబ్లీసభ్యులు 88 మందిలో 51 మంది, తూర్పు పంజాబ్ ఎన్నికలలో 22 మంది పాల్గొన్నారు.

### కార్యనిర్వాహకులు

పశ్చిమ పంజాబ్, తూర్పు పంజాబ్ అసెంబ్లీ పార్టీ కార్యనిర్వాహకులుకూడా ఎన్నుకోబడ్డారు:- పశ్చిమ పంజాబ్ అసెంబ్లీపార్టీ ఉపనాయకుడు, సర్దార్ షౌకత్ హయాత్‌ఖాన్, చౌదరీ మహమ్మద్ హుస్సేన్ చాతా కార్యదర్శి, మెహర్ మహమ్మద్ ఆరిఫ్ పార్టీవిప్.

తూర్పు పంజాబ్ అసెంబ్లీపార్టీ ఉపనాయకుడు సుఫీ అబ్దుల్ హమీద్. రాణా నాసిరుల్లాఖాన్ కార్యదర్శి. మియా బాగ్ అలీ చీఫ్‌విప్

### ఫిరోజ్ ఖాన్ నూన్ ఉపసంహరణ

పశ్చిమ పంజాబ్ అసెంబ్లీపార్టీ నాయకత్వానికి తాను పోటీచేయనంటూ ఫిరోజ్‌ఖాన్‌నూన్ ఎన్నికలకు మూడుగంటలకు ముందు క్రిందివిధంగా ప్రకటన చేశారు:—

"నేడు పాకిస్తాను అతిక్లిష్ట సమస్యలెన్నో ఎదుర్కొంటున్నవి. పాకిస్తాన్ జాతీయ ఐకమత్యం ఎంతో అవసరం. ఏ ముస్లింప్రజానీకం రక్తస్రవంతులతోను, మహోత్తమ త్యాగాలతోను మనం స్వాతంత్ర్యం సంపాదించామో ఆప్రజానీకం త్యాగశక్తిని మనం అలవరచుకోవాలి. పశ్చిమ పంజాబ్ పైనె పోయినందున, మందోత్‌ఖాన్ పశ్చిమపంజాబ్ అసెంబ్లీపార్టీ సభ్యుడు కాదనే అభిప్రాయంతో నన్ను పశ్చిమ పంజాబ్ అసెంబ్లీ పార్టీ నాయకుడుగా వుండమని సభ్యులుకోరగా అంగీకరించాను. కాని, ఈ ఎన్నికపద్ధతి ముస్లింలకుహానికరంగా పరిణమించే సూచనలు కనిపించినందున నా పేరు పశ్చిమ పంజాబ్ ముస్లింలీగ్ పార్టీ నాయకత్వం పోటీకి సూచించరాదని నిశ్చయించుకొన్నాను."

## విద్యార్థి కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

బెజవాడ, ఆగస్టు 4—

శ్రీ కాన్నకృష్ణగారు (కృష్ణాజిల్లా విద్యార్థి కాంగ్రెస్ కార్యదర్శి) ఈ విధంగా ప్రకటన చేస్తున్నారు:

"ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ఈనెల 9,10 తేదీలలో గుంటూరులో జరుగుతుందని యిదివరలో ప్రకటించబడ్డది. కాని, కొన్ని కారణాలవల్ల సమావేశం బెజవాడకు మార్చబడింది. 10 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు బెజవాడలో సభ జరుగుతుందని, ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. కృష్ణారెడ్డిగారు తెలియజేశారు. ఈ సమావేశంలో ముఖ్యాతిముఖ్యమైన విషయాలు చర్చించబడుతవి. కార్యవర్గ సభ్యులంతా తప్పక హాజరుకావాలని కోరుతున్నాను."

## రాజకీయ బందీలు

### కాంగ్రెసు రాష్ట్రాలలో నివారందరిని ఆగస్టు 15 వ తేదిని విడుదలచేయడం సంభవం

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఆగస్టు 6—

ఆగస్టు 15 వ తేదీన జరిగే స్వాతంత్ర్యదినోత్సవాలలో ముఖ్యభాగంగా రాజకీయ ఖైదీలు, ఇతర ఖైదీలు విడుదలచేయబడగలరని విశ్వసనీయంగా తెలియవస్తున్నది. ఈ విషయంలో, కేంద్రప్రభుత్వానికి, రాష్ట్రప్రభుత్వాలకు అప్పుడే ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా జరిగాయట.

ఇండియాలో ఇప్పుడు దాదాపు అన్నిరాష్ట్రాలలోను కాంగ్రెస్ ప్రభుత్వం వుండడంవల్ల, ఇండియాలోని అన్ని రాష్ట్రాలలోను తప్పకుండా రాజకీయ ఖైదీలను విడుదల చేస్తారని తెలుస్తున్నది.

ఫీల్డ్ మార్షల్ క్లాడ్ ఆకిన్‌లెక్ యింకా భారత సర్వసేనాధిపతిగా వుండడంవల్ల బోసుసేనలను విడుదల చేసేవిషయంలో యిదమిత్థంగా ఏ నిర్ణయమూ జరగలేదు. బోసుసేనలలో కొద్దిమందిని విడుదలచేయడాన్ని ఈయన ఇదివరలో ఆటంకపరిచిన సంగతి జగద్విదితమే. అయితే, వారిని విడుదలచేసే పక్షంలో రాజీనామా చేస్తానని ఈయన కొద్ది నెలల క్రితం బెదిరించడంవల్ల ఇప్పుడు బోసుసేనల విడుదల విషయంలో ఏ నిర్ధారణ జరగలేదని మాత్రం భావించకూడదు. వీరి విడుదల విషయంలో త్వరలోనే నిర్ణయం జరగగలదు. ఘోర పైశాచికకృత్యాలు చేసినవారు మినహా, మిగతా ఖైదీల విడుదలగురించి రాష్ట్రప్రభుత్వాలు పరిశీలన జరుపుతున్నవి.

### మద్రాసులోని ఖైదీలు

మద్రాసు, ఆగస్టు 6—

రాజకీయ ఖైదీలుకానివారిని ఎంతమందిని విడుదల చేయాలో తరగతివారీగా చిన్న మద్రాసు ప్రభుత్వం పూర్తిగా తయారుచేసి వుంచిందట.

ఆగస్టు 9 వ తేదీన జరిగే మద్రాసు మంత్రివర్గ సమావేశంలో రాజకీయ ఖైదీల విషయమై నిర్ణయం జరగగలదని తెలుస్తున్నది.

### మిల్లులుకూడా సెలవు ప్రకటించాలట

స్వాతంత్ర్య దినోత్సవం వైభవోపేతంగా జరపడానికి మిల్లు, ఫ్యాక్టరీల యజమానులు, టీ, కాఫీతోటల యజమానులు, ఆగస్టు 15, 16 తేదీలలో తమ కార్మికులకు, ఉద్యోగులకు సెలవు ప్రకటించాలనీ, యజమానులు తమ మిల్లులను, ఫ్యాక్టరీలను విద్యుద్దీపాలతో చిత్రవిచిత్రంగా అలంకరించాలనీ కోరుతూ మద్రాసు ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

### మిఠాయిలకు రూ 3 లక్షల వ్యయం

రాష్ట్రంలోని హైస్కూల్ విద్యార్థులకు మిఠాయి పంచిపెట్టడానికి ప్రభుత్వాని కయేఖర్చు లక్ష రూపాయలని అంచనా వేయబడింది.

ప్రాథమిక పాఠశాలలలోని విద్యార్థులకు మిఠాయి పంచిపెట్టడానికి 2 లక్షల రూపాయల వుతుందని ఇదివరకే అంచనా వేయబడింది. అంచేత ప్రత్యేకం మిఠాయిలకని విద్యార్థికి అణాచొప్పున ప్రభుత్వం, మొత్తం రూ. 3 లక్షలు ఖర్చుపెట్టవలసివుంటుందట.

ఆగస్టు 15 న ఉదయం 7 గంటల లోపల మద్రాస్ కలెక్టర్ ఆఫీస్‌పైన జాతీయపతాకాన్ని ఎగురవేస్తారు. మద్రాసు కలెక్టరే పతాకాన్ని స్వయంగా ఎగురవేస్తారట.

### చెన్నపురిలో స్వాతంత్ర్యదినోత్సవ కార్యక్రమం

ముస్లిం ప్రభుత్వోద్యోగుల సంఘం, మరికొన్ని సంఘాలు ప్రజాసంస్థలుకూడా చెన్నపురిలో స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపుతవి. ఊరేగింపు, పతాక ప్రతిష్ఠాపన, చిన్నపిల్లలకు మిఠాయి పంచిపెట్టడం—వీరికార్యక్రమంలో ప్రధానాంశాలు.

యంగ్‌మెన్స్ ఇండియన్ అసోసియేషన్‌కూడా స్వాతంత్ర్య దినోత్సవం జరుపుతుంది. సమస్త కులాలవారు కలిసి గోఖలేహాలులో విందారగిస్తారు. పేద బాలబాలికలకు యుక్కడే అన్నదానం చేస్తారు. వ్యాయామవిద్యలో కొన్ని ప్రదర్శనలు కూడా గోఖలేహాలులో జరుగుతవి.

హరిజనులందరు స్వాతంత్ర్య దినోత్సవాన్ని తగురీతిగా జరుపమని మద్రాస్ డిప్రెస్డ్‌క్లాస్ లీగ్ కార్యదర్శి విజ్ఞప్తి చేశారు.

### ముస్లిములు స్వాతంత్ర్యదినోత్సవం జరపవలెనని మిస్టర్ బషీర్ అహ్మద్ వినతి

భారత ముస్లిములు, నాన్‌ముస్లిం సోదరుల సహకారంతోను, వ్యక్తిగతంగాను ఆగస్టు 15 వ స్వాతంత్ర్యదినోత్సవాలు జరుపవలసినదిగా దక్షిణ భారత ముస్లిం విద్యాసంఘ కార్యదర్శి మిస్టర్ బషీర్ అహ్మద్ సయ్యద్ వినతిచేశారు.

విదేశ పరిపాలనా పీడ వదలి స్వాతంత్ర్యం సిద్ధించిన ఆగస్టు 15 స్వాతంత్ర్యదినోత్సవాన్ని భారతజాతిలో అంతర్భాగమైన ముస్లిం ప్రజాకోటి కూడా తగురీతిగా జరపవలెనని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

కాని భారత నిర్మాణంలో ముస్లిములు తగు పాత్ర వహించాలని ఆయన హెచ్చరించారు.

### బొంబాయిలోని ఖైదీలు

#### 2 వేలమంది విడుదల జరుగుతుంది

బొంబాయి, ఆగస్టు 6—

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బొంబాయి రాష్ట్రంలోని 2 వేలమంది ఖైదీలను విడుదల చేస్తామని బొంబాయి ప్రభుత్వ హోంశాఖామంత్రి శ్రీ మొరార్జీదేశాయి ఒకసభలో బహిరంగ పరిచారు.

స్వాతంత్ర్యదినోత్సవ కార్యక్రమం నిర్ణయించడానికి ఈ సాయంత్రం బొంబాయి పురప్రముఖులు ఈ సభ జరిపారు. సభకు బొంబాయి మేయర్ శ్రీ యం. ఏ. పటేల్‌వాలా అధ్యక్షతవహించారు.

శ్రీ యస్. కె. పాటిల్ (బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు) ప్రస్తుతానికి అందజేసిన కార్యక్రమాన్ని సభ ఆమోదించింది.

నడిరాత్రి 12.5 నిమిషాలకు (ఆగస్టు 16 ఉదయించిన 5 నిమిషాలకు) కాంగ్రెసు భవనంపైన ఇతర భవనాలపైన కాంగ్రెసు పతాకాన్ని ఎగురవేయాలనీ, భారత వీరుల విగ్రహాలను పుష్పమాలలతో అలంకరించాలనీ, భారతవీరుల స్మృతి చిహ్నంగా రెండు నిమిషాల నిశ్శబ్దత పాటించాలనీ శ్రీ పాటిల్ అందజేసిన కార్యక్రమంలో సూచించబడింది. ఊరేగింపులు జరిపి సాయంత్రం "ఓవల్"లో బ్రహ్మాండమైన సభ ఏర్పాటు చేయాలనికూడా సూచించబడింది.

ఓడలు, ఫ్యాక్టరీలు సైరెన్‌లతో జయనినాదాలు చేస్తవి. సాయంకాలం మిలిటరీ వారు విన్యాసం జరుపుతారు.

బొంబాయిలో ఏ ఉత్సవంలోను "వందేమాతరం" పాడబడదు. (ఈ జాతీయగీతం విషయమై యిదివరలో ముస్లిములు ఆక్షేపణ తెలిపిన సంగతి జగద్విదితమే).

స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలలో సంపూర్ణంగా సహకరిస్తామని బొంబాయి రాష్ట్ర ముస్లిముల తరపున రాష్ట్ర ముస్లింలీగ్ అధ్యక్షుడు మిస్టర్ ఇబ్రహీం హామీ యిచ్చారు.

## చెన్నపురిలో స్వాతంత్ర్య దినోత్సవం

### ఏనుగులు, గుఱ్ఱాలతో పెద్ద ఊరేగింపు

#### ఆంధ్రా కాంగ్రెసుకమిటీ ఏర్పాట్లు

మద్రాసు, ఆగస్టు 6—

మద్రాసుజిల్లా ఆంధ్రా కాంగ్రెసుకమిటీ సమావేశంలో స్వాతంత్ర్య దినోత్సవంనాడు జరపవలసిన కార్యక్రమ నిర్ణయం జరిగింది.

ఆగస్టు 15 వ తేదీ 3 గంటలకు వి. పి. హాలు నుంచి పెద్ద ఊరేగింపు నాగేశ్వర ఘాట్‌కు బయలుదేరుతుంది. ఒక బండిని త్రివర్ణపతాకాలతో అలంకరించి, ఆ బండిమీద భారతమాత చిత్రపటాన్ని ఊరేగిస్తారు. ఈ బండికి 30 జతలఎడ్లను కడతారు. ఊరేగింపులో రెండు ఏనుగులు, 1000 మంది వాలంటీర్లు పాల్గొంటారు. 50 మంది వాలంటీర్లు జాతీయ చిహ్నాలను పట్టుకొని 50 గుఱ్ఱాల మీద ఊరేగుతారు. ఊరేగింపు జరిగిన తరువాత నాగేశ్వరపార్కు (హైకోర్టుబీచ్) వద్ద పెద్ద బహిరంగసభ జరుపుతారు.

తాడేపల్లిగూడెం "విజ్ఞానసమితి" వార్షికోత్సవం సెప్టెంబరు 18 వ తేదీన, యిచ్చట జరుపుటకు నిశ్చయించబడింది. శ్రీయుతులు పొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారిని అధ్యక్షులుగాను, పెద్దాడ రామస్వామిగారిని ఉపన్యాసకులుగాను ఆహ్వానించుటకు తీర్మానించారు.

# "ఇండియన్ యూనియన్‌లో నిజాం సంస్థానం విధిగా చేరవలసిందే"

## నేడు గ్రామగ్రామాన ప్రజానీకం చేయవలసిన గంభీరోద్ఘోష

### హైదరాబాద్ ప్రజానాయకుని విజ్ఞాపన

హైదరాబాద్, ఆగస్టు 3—

నిజామాంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సర్దార్ జమలాపురం కేశవరావుగారు కింది ప్రకటన చేస్తున్నారు:

మహాత్మాగాంధీ నాయకత్వాన అఖిల భారత కాంగ్రెస్ చేసిన అఖండత్యాగంవల్ల ఆగస్టు 15 వ తేదీనాడు భారత ప్రజలకు స్వాతంత్ర్యం సిద్ధిస్తున్నది. నైజాంప్రభుత్వం న్యాయమైన దూరదృష్టితో వ్యవహరించినట్లయితే, మనంకూడా వుత్సాహంతో సంస్థాన భవిష్యత్తుకై కృషిచేయగలిగే వాళ్లం. కాని భారత యూనియన్‌లోనైనా చేరటానికి నైజాం ప్రభుత్వం నిరాకరించింది.

"ఆగస్టు 7 వ తేదీన "నిజాం సంస్థానం భారత యూనియన్‌లో చేరాలనే" ఆందోళన చేయడానికి నిర్ణయం చేయబడినది. స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షులైన శ్రీ రామానందతీర్థ అనారు చేయవలసిన కార్యక్రమాన్ని వివరిస్తూ ప్రకటనచేశారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా కాపు పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నట్టుగా నైజాం ప్రభుత్వం మొండిపట్టు పట్టింది. నిరంకుశ దమనవిధిని నియమంలేకుండా ప్రయోగిస్తున్నది. ఒక వరంగల్లేకాదు, బీదరేకాదు, ఔరంగాబాదేకాదు రాజధానీ నగరమైన హైదరాబాదు పట్టణంనుంచి పల్లెటూళ్లవరకు, మిలిటరీ, పోలీసుల సంయుక్త పరిపాలన తాండవమాడుతున్నది. పట్టణాల్లోని జనులు ముస్లిం గుండాం పరిపాలనకు భయపడి, తమ వృత్తి, వ్యాపారాల్ని కట్టిపెట్టి దేశాలపాలవుతున్నారు.

ప్రజలలో చైతన్యాన్ని, కాంగ్రెసు ప్రాబల్యాన్ని నిర్మూలించడానికి బహిరంగంగా ప్రయత్నాలు చేస్తున్నారు. తాలూకాలోని ప్రముఖ కాంగ్రెస్ కార్యకర్తలను, కమ్యూనిస్టులనే నెపంతో అరెస్టు చేస్తున్నారు. ప్రజాచైతన్యాన్ని అణచివేయటానికి సాగింపబడుతున్న ఈ పైశాచిక తతంగంలో సాధారణ న్యాయవిచక్షణలుకూడ పాటింపబడటం లేదు. బాధ్యతాయుత ప్రభుత్వాన్ని సాధించటానికి కాంగ్రెస్ సర్వత్యాగాలు చేయటానికి సిద్ధంగాయున్నది. అశేషప్రజానీకం కాంగ్రెస్ అడుగుజాడల్లోనడచి, నిరంకుశప్రభుత్వ విధానాన్ని ఎదుర్కొంటుంది. ప్రపంచచరిత్ర ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఏ శక్తీ నిలవజాలదని చాటుతున్నది. ఆగస్టు 15 వ తేదీనాడు స్వాతంత్ర్య మహోత్సవాన్ని జరుపుకుంటున్న భారతదేశమే దానికి సాక్షి, ప్రమాణము. గూండాలు, ప్రభుత్వోద్యోగులు పోలీసు, మిలిటరీలనుమాచి భయపడవద్దనీ, ధైర్యమూ, శాంతి, సహనాలు అవలంబించవలసిందనీ సోదరప్రజానీకానికి, నా తోటి కార్యకర్తలకూ విజ్ఞప్తిచేస్తున్నాను. ప్రభుత్వ పశుబలప్రయోగాన్ని ధైర్యంగా స్వీకరించాలి. మీ మీస్థానాలను విడువవద్దు. దౌర్జన్యాన్ని అన్నివిధాలా ప్రతిఘటించుదాం. ఇతర సంస్థలు, ప్రజలు, మేము సాగిస్తున్న పోరాటంలో విధిగా పాల్గొని, యావద్భారతదేశ కల్యాణానికై పాటుబడగలరని ఆశిస్తున్నాను."

## హైదరాబాద్ ప్రజాపోరాటం

### యావద్భారత ప్రజాపోరాటమేనని వివరణ

#### సోదర ఆంధ్రప్రజానీకానికి నిజాం ఆంధ్రకాంగ్రెసు ధన్యవాదాలు

హైదరాబాద్, ఆగస్టు 3—

నిజాం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ టి. హయగ్రీవాచారిగారు నైజాం ప్రజల పోరాటంపట్ల చూపిన సానుభూతికి సోదర ఆంధ్రులను అభినందిస్తూ ఈ విధంగా ఒక ప్రకటన చేశారు:—

"ఇటీవల నైజాం సంస్థానంలో వరంగల్లు, మరికొన్ని ప్రదేశాలలో జరిగిన ఘోరాలపట్ల, ముఖ్యంగా పవిత్రమైన ఆశయాల సిద్ధికై మేము సాగిస్తున్న పోరాటంపట్ల నేటివరకుకూడా ఆంధ్రదేశంలోని ఎన్నో పట్టణాలలోను, గ్రామాలలోను ప్రజలు సభలద్వారా, తీర్మానాలద్వారా గాఢమైన సానుభూతిని చూపించారు. ఇందుకు నైజాం సంస్థాన ప్రజలపక్షాన, ముఖ్యంగా తెలంగాణలోని ఆంధ్రుల తరఫున సోదర ఆంధ్రప్రజానీకానికి కృతజ్ఞతలను వెల్లడిస్తున్నాను. నైజాం ప్రజలపట్ల ఆంధ్రదేశంలో ఇంత సానుభూతి కలగడానికి ముఖ్యకారణమైన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘంవారిని, ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఆచార్య రంగాగారిని ప్రత్యేకంగా అభినందించవలసియున్నది.

"పవిత్రమైన మా సత్యాగ్రహోద్యమం ప్రారంభమైంది. ఏనాటికానాడు స్టేట్ కాంగ్రెస్ ప్రచారకులను, కార్యకర్తలను అరెస్టుచేయడం, వరంగల్లు, మధిర మొదలగు గ్రామాలపై, పోలీసు, మిలిటరీ దాడులు అధికతరం కావడం జరుగుచున్నది. వరంగల్లు మొదలగు ప్రదేశాలలో అల్లర్లు యథాప్రకారంగానే సాగుచున్నవి. ఎన్ని అవాంతరాలు వచ్చినా మా యీ పోరాటాన్ని సాగించడమే విద్యుక్తధర్మంగా భావిస్తున్నాము.

"ఈ సత్యాగ్రహోద్యమాన్ని కేవలం నిజాం ప్రజల క్షేమానికేకాక, యావద్భారత క్షేమానికై కూడా స్టేట్‌కాంగ్రెస్ నిర్వహిస్తున్నది. స్వతంత్రంగావుండి నిరంకుశంగా పశుబలాన్ని అభివృద్ధి చేసుకుంటున్న హైదరాబాదు సంస్థానం భారతదేశక్షేమానికి, ముఖ్యంగా ఆంధ్రదేశానికి చాలా ప్రమాదకరంగా పరిణమించి తీరుతుంది. నాజీలకు తుల్యమైన ఈ శక్తిని నేటినుండే మేము మాత్రమే కాక మాతో మీరుకూడాచేరి మన సమష్టి బలాన్నంతా ఉపయోగించి నాశనంచేయవలసియున్నది. కనుక ఇకముందు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌సంఘం,

## వరంగల్ పట్టణ విద్యార్థుల సమ్మె

### హైదరాబాద్ విద్యార్థుల పట్ల సానుభూతి సూచనగా

వరంగల్, ఆగస్టు 2—

హైదరాబాద్ విశ్వవిద్యాలయం, మరికొన్ని హైస్కూళ్ల విద్యార్థులు సంస్థాననాయకుల అరెస్టు సందర్భంలో సానుభూతి సమ్మె జరిపినందుకు వారిపై పోలీసువారు లాఠీచార్జి చేశారు. అయిదుగురికి బలమైనగాయాలు తగిలినవి. బాధితులైన విద్యార్థులపట్ల సానుభూతిని ప్రదర్శిస్తూ వరంగల్ విద్యార్థులు సుమారు 1,500 మంది 2 వ తేదీని సమ్మెజేసి, రామ మందిరంలో సమావేశమై హైదరాబాద్ పోలీసుల దురాగతాలను ఖండిస్తూ తీర్మానం చేశారు.

## మేయర్ నిలబడి సమాధానం చెప్పాలా?

### చెన్నపురి మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో వాదోపవాదాలు

మద్రాసు, ఆగస్టు 6—

"కౌన్సిలర్ల ప్రశ్నలకు సమాధానం చెప్పేటప్పుడు మేయరు కూర్చోవాలా ? నుంచోవాలా ?" అనే విషయంమీద నిన్న జరిగిన మద్రాసు కార్పొరేషన్ కౌన్సిలు సమావేశంలో తీవ్ర వాదోపవాదాలు జరిగినవి. ఈ సమావేశానికి మద్రాసు మేయరు టి. సుందరరావు నాయుడుగారు అధ్యక్షత వహించారు.

కౌన్సిలర్ల ప్రశ్నలకు మేయరు నిలబడి సమాధానం చెప్పాలని, కూర్చునే సమాధానం చెబితే కౌన్సిలర్లను అగౌరవ పరచినట్లని చెపుతూ, జి. సెల్వాపతి చెట్టిగారు "పాయింట్ ఆఫ్ ఆర్డర్" తెచ్చారు. ఆ సందర్భంలో ఈ క్రిందివాదోపవాదం జరిగింది.

సెల్వాపతి:—మేయరుగారూ ! మీరు కూర్చుని సమాధానం చెప్పకూడదు. దయచేసి నిలబడి సమాధానం చెప్పండి.

మేయరు:—ఆనాదిగా వస్తున్న ఆచారాన్ని నేను వదులుకోదలచలేదు.

సెల్వాపతి:—మీరు కౌన్సిలు క్రమశిక్షణ కట్టుబడి ఉండాలి.

మేయరు:— నేను కూర్చుని సమాధానం చెప్పడంవల్ల కౌన్సిలర్లను అగౌరవపరచడంలేదు. ఈ విషయంలో మీరు తప్ప మరెవ్వరూ ఆక్షేపణ చెప్పడంలేదు.

సెల్వాపతి:—అలాగయితే నేనూ కూర్చునే మాట్లాడుతాను. అప్పుడు నేను మిమ్మల్ను అగౌరవపరిచానని మీరు అనుకోకూడదు.

మేయర్:— అయితే మీమాట నాకు వినిపించలేదని అంటాను.

సెల్వాపతి:— నేను బిగ్గరగా మాట్లాడతాను.

ఇలా కొంతసేపు చర్చ జరిగింతరువాత అవసరమైన కొన్ని సమయాలలో నిలబడి సమాధానం చెబుతానని మేయరుగారు చెప్పారు.

## హరిజనోద్ధరణ విచారణ సంఘం

### ఆంధ్రదేశంలో సంచారం

మద్రాసు, ఆగస్టు 1—

హరిజనోద్ధరణ సంఘ సమావేశం దివాన్ బహదూర్ వి. భాష్యం అయ్యంగార్ అధ్యక్షత క్రింద సెక్రటేరియట్‌లో జరిగింది. సంఘకార్యక్రమ నిర్ణయానికి కావలసిన సమాచారాన్ని సేకరించడానికిగాను రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో పర్యటన చేయాలని ఈ సమావేశంలో నిర్ణయం జరిగింది. ఈ క్రింది సభ్యులు నిర్ణయించబడిన ప్రాంతాలలో పర్యటన చేయాలనికూడా తీర్మానించుకొన్నారు.

దివాన్ బహదూర్ వి. భాష్యం అయ్యంగార్ (నాయకుడు) వి. ఎస్. మూర్తి, ఎన్. ఎమ్. ఆర్. సుబ్బరామన్, ఎన్. వెంకటసుబ్బయ్యార్, ఎల్. ఎన్. గోపాలస్వామి (కార్యదర్శి.) వీరంతా ఆగస్టు 23 వ తేదీన బయలుదేరి వారంరోజులలో గ్రామ పర్యటన ముగిస్తారు.

ఆంధ్రదేశంలో గోదావరి, కృష్ణా, గుంటూరు ప్రాంతాలలో కొన్నిచోట్లకు కూడా పోవాలని నిర్ణయించబడింది.

### ప్రభుత్వ సూచనకు ఆమోదం

మద్రాసు, ఆగస్టు 6—

మద్రాసు నగరాన్ని 50 డివిజనులుగా విభజించాలని. దీనివల్ల డివిజనల్ కౌన్సిలర్‌ను ఎన్నుకోడానికి వీలుగా ఉండడమేకాక, షెడ్యూలు తరగతులు, ముస్లింలు, ఇండియన్‌క్రిస్టియన్‌లు, ఆంగ్లో-ఇండియన్‌లు మొదలగువారికి ప్రత్యేకంగా కౌన్సిల్‌సీట్లు ప్రత్యేకించడానికి వీలుంటుందని ప్రభుత్వంవారు నిర్ణయించి, ఒక ప్రణాళికను తయారుచేసి కార్పొరేషన్‌వారికి పంపారు. కొన్ని మార్పులతో ఈ ప్రణాళిక నిన్న జరిగిన కౌన్సిల్ సమావేశంలో అంగీకరించబడింది.

మన్నిక ఎక్కువ
వెల తక్కువ

దానిని పరిశీలించండి....తరువాత దానితో వ్రాయండి. ఎటువంటి పాళీ వస్తుందో తెలుస్తుంది. పాళీ మెత్తగా ఉన్నది. ఎందుకంటే, పాళీ 14 క కారెట్ అసలు బంగారం. శాశ్వతమైన ఓస్మి ఇరిడియమ్‌తో దాని మొనచేయబడింది. మెంట్‌మోర్ ఫీడ్, లివర్, గ్రాఫ్‌లతో దొరుకుతుంది.




వెల రు. 15!

ఇంగ్లండులో చేయబడినది

MENTMORE
Auto-Flow
మెంట్‌మోర్ ఆటో-ఫ్లో

వ్యాపార వివరాలకు సోల్ డిస్ట్రిబ్యూటర్స్: ముల్లర్ అండ్ ఫిప్స్ (ఇండియా) లిమిటెడ్ క్వీన్స్ మాన్షన్స్, బాస్టన్ రోడ్, బొంబాయి.

భారత స్వాతంత్ర్య దినోత్సవ కేలండర్లు
18"×12" అంగుళాల సైజులో 18 దేశీయ నాయకులతో వెలువడినవి
100 కేలెండర్లు రు. 20/-
ఆర్డరుతో 25% అడ్వాన్సు పంపవలెను
జెన్‌టాల ఏజెన్సీలు - రాజమండ్రి

బిడ్డయొక్క దగ్గు
త్వరగా నయమగును

మీ బిడ్డకు దగ్గుగాని, పడిశముగాని రాగానే తక్షణమే యీవిధముగా జేయుము వక్షము, రొమ్మును "కారసోల్ వేపర్ రబ్బు"తో రుద్దుము. దాని యొక్క ఉష్ణతవల్ల రొమ్మునొప్పి వెంటనే తగ్గును. దీనినుండి వెలువడిన ఆవిరి నోటిద్వారా, ముక్కు ద్వారా ఊపిరితిత్తులలో శ్వాసనాళములలో ప్రవేశించును. "కారసోల్ వేపర్ రబ్బు" అతి ఊపిరి బాధలకు ప్రశస్తమయిన చికిత్స.

కారసోల్ వేపర్ రబ్బు
దగ్గు, పడిశము, పొడిదగ్గు, శ్వాసకాశ దగ్గులను పోగొట్టును. ఒక డబ్బి 8 అణాల చొప్పున ప్రతిచోట దొరుకును.




3 నిమిషాలలో ఉబ్బసంవ్యాధి క్రిములు సంహారం

గొంతుక ఆడిపోయినట్లు, ఆయాసపెట్టినట్లు గురక తెప్పిస్తున్నట్లు ఉబ్బసము, శ్వాసకాస, మీ శరీరానికి విషప్రాయమై ఆరోగ్యాన్ని చెడగొట్టి, గుండెను దుర్బలపరుస్తాయి. మెండాకో (MENDACO) అనునది అమెరికన్ వైద్యుడు కనిపెట్టిన ఔషధం. అది 3 నిమిషాలలో ఉబ్బసంవ్యాధి క్రిములను సంహరిస్తుంది, రక్తాన్ని శుభ్రపరుస్తుంది, శరీరానికి నూతనశక్తి, ఉత్తేజాన్ని కలిగిస్తుంది. అందువలన మీకు రాత్రులందు హాయిగా నిద్ర, మంచి జీర్ణశక్తి, జీవితమంతా లభిస్తుంది. మెండాకో (MENDACO) జయప్రదంగా మీకు 24 గంటలలోపున బాధతొలగింది, సులభంగా శ్వాస పీల్చడానికి వీలుపడేలాగ చేస్తుంది. 8 రోజులలో ఉబ్బసాన్ని సంపూర్ణంగా పోగొట్టుతుంది, లేనిచో ఖాళీ ప్యాకేజిని పంపినచో సొమ్ము వాపసు చేయబడుతుంది. మెండాకోను (MENDACO) నేడే మీ కెమిస్టునుండి తెప్పించుకోండి. ఇది మీకు పూర్తిగా వుండగలదు. ఉబ్బసాన్ని,

Mendaco
మెండాకో
శ్వాసకాసకు, జ్వరానికి అద్భుత నివారణౌషధం.

Ad. No. BD 341.

మురుగు కాలువలలోను, ఇతర మురికిప్రదేశములలోను నివశించుచు, బొద్దంకి తనతో వచ్చు క్రిములను మన వేలు, సరంజామా ఆహారములపైన వ్యాపింపజేయును.

కావున ఇండియాలో అస్వస్థత అంత ఎక్కువగానుండుటలో ఆశ్చర్య మేమియులేదు. నిజానికి, పీడాకరములగు యీ జీవులతో మలినపరుపబడిన మన యిండ్లలో ఎవరైన జీవకులతో మిగిలియున్నా రంటే చాల ఆశ్చర్యమే.



ఈ పీడను వదలించుకొను విధాన మిదిగో. టార్చిబ్రాండ్ డి డి టి. మిక్కిలి చౌక, మరియు అత్యధిక ప్రయోజకత్వముగల బొద్దంకుల సంహారిణి.

టార్చిబ్రాండ్ డి డి టీ ని వాడువిధము

గోడలు, మైకపు సరంజామాలపైన చెమ్మగా నుండునంతవరకు దీనిని పిచకారి చేయుడు. అది ఆరిపోయి కంటికి కనుపడని పొరగా ఏర్పడి, వారములే కాదు నెలలవరకు కూడ చెడిపోకుండా నుండును. ఈ పొర బొద్దంకులు, ఈగలు, దోమలు, చీమలు, నల్లులు, పేలు, చిమటలు, రెక్కలులేని పురుగులు, మరియు యితర గృహ సామాన్యకీటకములను నాశనముచేయును.

ఉపయోగించినచో, టార్చిబ్రాండ్ డి డి టి యొక్క ప్రయోజకత్వమును మీరు గుర్తించగలరు. ఈ డి డి టీకిని యితర డి డి టి తయారీలకును పోలికలేదు. పడగొట్టు ప్రయోజనము, దూరకాలపు ప్రయోజనము, రెండును దీనివల్ల కలుగును. ఈ పిచకారి చెయ్యబడిన కీటకములు క్రిందబడును. ఇంతేకాక టార్చిబ్రాండు డి డి టి పిచకారి చేయబడిన గోడకుగాని, మరి యితర భాగమునకుగాని అంటుకొనిన కీటకములు తప్పక చనిపోవును. దీనిని పిచకారిచేయ నారంభించుము. పీడాకరములగు కీటకములు నశించి, మీ యిండ్లయందు త్వరలో పీడబాధ తొలగును. ఈ ఆశ్చర్యకరమగు నూతన కీటకసంహారిణిని ఈ రోజునుండే మీరు వాడిచూడుడు.




అన్నిచోట్ల దొరకును. వెలుగుచున్న "టార్చి" గల నలుపు పసుపువన్నె లేబిలునే కోరుడు.

టార్చి బ్రాండ్ డిడిటి

తయారుచేయువారు: ది ప్రోగ్రెసివ్ కెమికల్ కార్పొరేషన్ లిమిటెడ్. ★ సోల్ అమ్మకపు ఏజెంట్లు: ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.

# భారత ఆర్థిక సమైక్యత

## భగ్నపరచడం అత్యంత ప్రమాదకరమని రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్ హెచ్చరిక

కలకత్తా, ఆగస్టు 6—

"భారతదేశాన్ని రాజకీయకారణాలచేత రెండు గావిభజించవలసివచ్చినా ఆర్థికంగా మాత్రం భారతదేశం అఖండంగా ఉండేవిధంగా ఉభయ రాజ్యాలు పరస్పరం సాధ్యమైనంతవరకు ఒక ఒడంబడిక చేసుకోవడానికి సర్వప్రయత్నాలు చేయడం ముఖ్యం. శాంతివలెనే సౌఖ్యం కూడా అవిభాజ్యమనే నగ్నసత్యం ఎన్నో కష్టాలను అనుభవించిన మీదట ప్రపంచం అంతటా గ్రహించబడింది. భౌగోళికంగా, ఆర్థికంగా ఏకఖండమైన భారతదేశానికి రాజకీయంగా యేర్పడిన యీ ఉపాంగాలు రెండు ఇండియా, పాకిస్థాన్ ఆ సత్యాన్ని మాత్రం విస్మరించరాదు" అంటూ నిన్న నిక్కడ జరిగిన ఇండియా రిజర్వుబ్యాంక్ వార్షిక సర్వసభ్యసమావేశంలో మాట్లాడుతూ రిజర్వుబ్యాంక్ గవర్నర్ సర్ చింతామణి దేశముఖ్ ఉద్ఘోషించాడు.

ఆయన ఉపన్యాసంలో ఇంకా యిలా చెప్పారు:—

"ఇండియా యూనియన్, పాకిస్థాన్ ఆర్థిక విషయాలలో సంపూర్ణబాధ్యతలను వహించేవరకు ఇప్పుడున్నవిధంగానే ఆర్థికసంబంధాలు ఉండేటట్లు ఒక ఒడంబడిక చేసుకోవచ్చు. ఈ రెండు డొమినియన్లమధ్య ఆర్థికంగా కుదుర్చుకోవలసిన సమస్యలెన్నో ఉన్నవి. దేశమంతా ఒకటిగా ఉండగలదనే భావనతో దేశంలో భూవసతి ఎంత ఉందో, ధనం ఎంత ఉందో, పనిపాటలు ఎంతవరకు జరగగలవో, ఉత్పత్తి మారకం ఎలా జరుగుతుందో లెక్కలువేశాము. ఇప్పుడు దేశవిభజన మూలంగా ఇవన్నీకూడా తిరిగి లెక్కవేయవలసి ఉంటుంది. దానిమూలంగా ఇంతవరకు ఉద్దేశించిన ప్రకారం ఆర్థికవిధానాల నవలంబించడానికి అవరోధం కలుగవచ్చు. అందుచేత రాజకీయంగా దేశవిభజన జరిగినా ఉభయప్రభుత్వాలు ఆర్థికంగా ఏకంగా వర్తించడానికి సాధ్యమైనంతవరకు ప్రయత్నాలు చేయడం అవసరం.

### ధరల నిర్ణయావశ్యకత

"దేశ ఆర్థిక పరిస్థితికి ముఖ్యమైన ధరల విషయం చూస్తే చాలా ఆందోళనకరంగా ఉంది. రోజు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నవి. యుద్ధ సమయంలో 1942-43 లోను, 1943-44 లో తప్పితే యింతగా ఎప్పుడూ పెరగలేదు. అందుచేత ధరలను న్యాయంగా ఒక పద్ధతిని నిర్ణయించేయడం సంఘానికి, ప్రజలకుకూడా చాలా మంచిది. ఈ సందర్భంలో కార్మికులు తమకిచ్చే మజూరీని ఎక్కువ చేయవలెనని, ఉత్పత్తిదారుల జీవనవ్యయం పెరిగిపోతున్నదని, ధరలు పెరగవలెనని కోరకుండా తమకువచ్చే లాభాలను కొంతవరకు తగ్గించుకొని కార్మికులకు ఎక్కువ సౌకర్యాలు చేస్తూ వుండాలి.

### కంట్రోల్స్ భవిష్యత్తు

కొన్ని వస్తువులమీద అవసరంగా కంట్రోల్సు ఉండడం మూలంగా పరిపాలనా సౌకర్యం లేకపోగా ప్రజలు కొందరు న్యాయనిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. అయినా కొన్ని ముఖ్యవస్తువుల విషయంలో కంట్రోల్స్ ఉండకతప్పదు. అటు ఉంటప్పుడు అవి పటుతరంగా సమర్థతతో పాలించబడడానికి ప్రయత్నం చేస్తేనే లాభం ఉంటుంది. రాజకీయ కారణాలచేత దేశ విభజన జరగడం మూలానకూడా కంట్రోల్స్ ఉండవలసిన అగత్యం ఏర్పడ్డది. ఇదివరలో రెండు ప్రాంతాల మధ్య జరుగుతున్న వ్యాపారం ఇకముందు రెండు విదేశాలమధ్య జరిగే విధంగా జరగాలి.

యునైటెడ్ స్టేట్సులో వలె ధరలను స్వేచ్ఛగా తగ్గించుకొనే పద్ధతిని ప్రారంభిస్తే బాగుంటుంది.

1947 ప్రారంభంలో వినోదవస్తు సామగ్రిమీద బులియన్‌మీద దిగుమతి కంట్రోల్సు కొంత విసించవలసి వచ్చిందంటే దేశంలో మారకం వృథాగాకుండా చేయడానికే. మనకు రావలసిన స్టర్లింగ్ ఋణాల విషయం పూర్తిగా తేలేవరకు, ఏ కేటా ఎంతరాగలదో నిర్ణయమయ్యేవరకు విదేశ మారకం విషయం అనిశ్చితంగా ఉంటుంది. కాబట్టి కొన్ని సంవత్సరాలపాటు విదేశ వ్యాపారం కంట్రోల్సు ఉండవలసిన అవసరం ఉంది.

### బ్యాంకింగ్ పద్ధతుల విమర్శ

సర్ చింతామణి బ్యాంకింగ్ పద్ధతులను విమర్శిస్తూ యిలా అన్నారు:

"సెక్యూరిటీ వ్యాపారంలో వచ్చిన లాభాలను కూడా లెక్కవేసి లాభాలు పంచే ధోరణి యింకా కనిపిస్తున్నది. ఆ లాభాలు న్యాయంగా రిజర్వు నిధిలోకి పోవాలి. కొన్ని బ్యాంకులు తమ ఆయవ్యయ పట్టికలను ఆర్భాటంతో లోపాలను కప్పిపుచ్చి చూపడం గలదు. దానిమూలంగా ఆ బ్యాంకులు నమ్మకమైనవనే భ్రమ కల్పిస్తున్నవి. కాని అందుచేత వాటికే నష్టం. ఈ సందర్భంలో బ్రిటిష్ బ్యాంకులు అనుసరించిన పద్ధతి ప్రకారం ఈ దేశంలోని బ్యాంకులు తమ వెలసరి లెక్కలలో లేని రొక్కం వున్నట్టుగా చూపించకుంటే బాగుంటుంది.

అంతర్జాతీయ బ్యాంకు, ద్రవ్యనిధి విఅంగా కావలసిన దేశాలకు సహాయం చేయగల్గినవి. కాని, ఆసహాయం కోరే రాజ్యాలు ఆర్థికంగా, పటుతరంగా ఉండాలి. అంటే ఆ ప్రభుత్వాలు వృథా వ్యయంచేయకుండా, మూలధనం పెంచుకుంటూ, అత్యధిక ఉత్పత్తి శక్తిని అలవరచుకొనేవైపై ఉండాలి.

ఇంతే ద్రవ్యోల్బణం పొత్తిగాలేకుండాచేయాలి. ఆ ధనమూలాన్ని కొద్దికాలంలో అధికోత్పత్తికి తోడ్పడని పారిశ్రామికాభివృద్ధికి కూడా వినియోగించరాదు. విదేశాలలో ఋణం చేసేటట్లయితే ఆ ధనాన్ని దేశావసరాలను ఇట్టి ముందు వెనకలు నాలోచించి ఆహారం, గుడ్డ, ఉన్న దొరికగా పెద్దుపత్తి. మంచి రవాణాసౌకర్యాలు మున్నగు వని ఏర్పడేటట్లు వినియోగించుకోవాలి. ఇంకా దేశంలో ద్రవ్యోల్బణ పరిస్థితులుండగా పెద్ద పెద్ద అభివృద్ధి కార్యాలు ప్రారంభం చేస్తేమాత్రం ద్రవ్యనష్టమే కాకుండా సాంఘికంగాను, ఆర్థికంగాను మహా విపత్తు సంభవిస్తుంది.

ప్రపంచమంతటా డాలర్ కరువైపోతున్నది. యుద్ధవిరామం నుంచి యిప్పటివరకు దేశాల్లో ఉన్న సమయంలో డాలర్లు లేకపోతే అభివృద్ధి మందం గావడమేగాక, వెనకబడటం కూడా సంభవమే. ఈ పరిస్థితిలో యునైటెడ్ స్టేట్సు డాలర్ ఋణాలను స్వయంగానైనా లేక అంతర్జాతీయ సంస్థల ద్వారానైనా యివ్వాలి. ఇది కేవలం అపద్ధర్మమే. ఇందుకు స్థిరపరిష్కారమార్గం యునైటెడ్ స్టేట్సు తాను ఎగుమతిచేసే వస్తువుల ధరలు తగ్గించాలి, దిగుమతులను ఎక్కువ చేసుకోవాలి, తన ఎగుమతులను తగ్గించుకోకుండానే తనకు రావలసిన ద్రవ్యాన్ని రాబట్టుకోవచ్చు.

డబ్బు నాణెముల విలువ తగ్గించకుండా డబ్బు సులభంగా అందుబాటులో ఉండేవిధంగా అభివృద్ధి కావడం అవసరం. ఇతరదేశాలలోకూడా ఇదే పద్ధతి అనుసరింపబడుతున్నది: ఆ దేశాలలో ద్రవ్యానికి పెట్టుబడికిగల సంబంధమెటువంటిదో ఏ విధంగా ధనవ్యయం చేయాలో ఒక పద్ధతిని అభివృద్ధి అయింది. ఆదేశాలలోనే డబ్బు సులభంగా అందుబాటులో ఉండేపద్ధతుల నవలంబించేటప్పుడు ఆర్థికంగా వెనకబడిఉన్న ఇండియా విషయంలో ఎక్కువ అవసరం.

ఇప్పుడు యునైటెడ్ స్టేట్సులోను, బ్రిటనులోనువలె ఈ దేశంలోను పారిశ్రామిక కార్యాలకు కావలసిన డబ్బు సులభంగా పుడుతున్నది."

సర్ చింతామణి అంతట రిజర్వు బ్యాంకు బోర్డు లాభాలలో 6 కోట్ల 61 లక్షలు తగ్గినవని తెలియజేశారు. అందుకు కారణం స్టర్లింగ్‌లో పెట్టిన డబ్బుపై వచ్చే ఆదాయం తగ్గడంవల్లనే అన్నారు. అంతేగాకుండా 1946 జూన్ 30 నాటికి 1694 కోట్ల స్టర్లింగు నిలవవుండగా 1947 జూన్ 30 నాటికి అది 1566 కోట్లకు తగ్గింది. అయినా ముఖ్యంగా వీటిమీద ఈ సంవత్సరం రావలసిన లాభం రాలేదు.

# పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు కార్యక్రమం

## కార్యదర్శి కరాచీ ఆగమనం

కరాచీ, ఆగస్టు 5—

పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు కార్యదర్శి మిస్టర్ బషీర్ అహమద్ నేడు ఢిల్లీనుంచి విమానంలో కరాచీ వచ్చారు. వెంటనే తన కార్యకలాపంలో నిమగ్నుడైనారు.

"మా కార్యక్రమం నిరాడంబరంగాను, హృదయ పూర్వకంగాను, ఉత్సాహవంతంగాను వుండగలదు. రాజ్యాంగ విధానం ప్రధాన సూత్రాలను ఇంకా మేము నిర్ణయించలేదు గనుక, సభ్యులు తమ సూచనలను స్వేచ్ఛగా మాకు తెలుపవచ్చు" అని బషీర్ అహమద్ పత్రికా ప్రతినిధులతో అన్నారు.

అన్ని ప్రాంతాల ప్రతినిధులు సమావేశమై పాకిస్థాన్ రాజ్యాంగ విధానాన్ని నిర్ణయిస్తారని ఆతనన్నారు.

### అస్సాం గవర్నరుకు తంతి

సిల్హెట్ జిల్లాకు చెందిన రాజ్యాంగపరిషత్తు సభ్యులను ఆగస్టు 10 వ తేదీన జరుగగల పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు ప్రథమ సమావేశంలో పాల్గొనేటట్లు ఆదేశించాలని గవర్నరును కోరుతూ బషీర్ అహమద్ నేడొక తంతిపంపారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యులందరు తమ వెంట ఆనవాలు పత్రాలు తీసుకురావాలని అభ్యర్థించారు.

# పఠానీస్థాన్ సమస్య

## "తక్షణమే పరిష్కారం కాకపోతే అంతర్జాతీయ రంగంలో తుపాను తథ్యం"

### సరిహద్దు స్పీకర్ వివరణ

పెషావర్, ఆగస్టు 5—

నేడు సరిహద్దు అసెంబ్లీ స్పీకర్ నవాబ్జాదా అల్లా నవాజ్ ఒక ప్రకటనచేస్తూ, సమయానికి తగు విశాల దృక్పథాన్ని చూపి, పఠానీస్థాన్ సమస్యపై గౌరవప్రదమైన సమాధానాన్ని కుదర్చవలసిందని లార్డ్ మౌంట్‌బాటెన్‌ను, మిస్టర్ జిన్నాను, పండిట్ నెహ్రూను విజ్ఞప్తిచేశాను.

ఈ సమస్యను ఈ ... పరిష్కరించ జాలకపోయినట్లయితే, దాన్ని మిత్రరాజ్యసమితికి ... సాధ్యమైనంత తొందరగా పరిష్కరించవలసిందని. ఈ సమస్య పరిష్కారంలో ఏమి విలంబన జరిగితే అంతకంతగా అంతరంగికంగాను, విదేశాలద్వారాను ప్రమాదం సంభవించి, ఇందుమూలంగా అంతర్జాతీయరంగంలో తుపాను చెలరేగగలదనికూడా నవాబ్జాదా అల్లానవాజ్ హెచ్చరించాడు. (యు. పి. ఐ.)

# "ఆంగ్లో-ఈజిప్షియన్ వైషమ్యాల తీవ్రత ప్రపంచశాంతికి అతి ప్రమాదకరం"

## "ఈజిప్టులోని అన్ని బ్రిటిష్ సైనికబలాలను తక్షణమే నిర్నిబంధంగా ఉపసంహరించాలి"

### భద్రతాసంఘ సమావేశంలో ఈజిప్షియన్ ప్రధాని నొక్రాషీ పాషా ఉద్ఘాటన

లేక్‌సక్సెస్, ఆగస్టు 6—

నేడు మిత్రరాజ్య సమితి భద్రతా సంఘ సమావేశంలో బ్రిటన్‌పై ఈజిప్టు పిర్యాదును ప్రతిపాదిస్తూ ప్రస్తుతం ఈజిప్టు, బ్రిటన్‌ల మధ్యగల విద్వేషం ప్రపంచశాంతికే ప్రమాదకరమని, ఈజిప్టులో కొంతభాగాన్ని బ్రిటన్ అక్రమించుకొనడమే ఈ వివాదానికి ప్రధానకారణమని ఈజిప్టు ప్రధాని నొక్రాషీపాషా అన్నాడు.

బ్రిటన్‌పై ఈజిప్టు ప్రధాని చేసిన ఆరోపణలకు బ్రిటిష్ ప్రతినిధి సర్ అలెగ్జాండర్ కడొగన్ సమాధానమిస్తూ 1936 నాటిసంధిపై ఇరుపక్షాలవారు స్వేచ్ఛగా సంతకం చేసినారని, కాగా మిత్రరాజ్యసమితి ఎజెండాలోనే దీన్ని చేర్చడానికి వీలులేదని అన్నాడు.

బ్రిటిష్ ప్రతినిధి సమాధానం పూర్తి కాగానే విచారణ సోమవారందాకా వాయిదా వేయబడింది. నేటి చర్చ పూర్తి అయిన పిమ్మట భద్రతా సంఘ సమావేశంలో అమలులోగల ఓటింగ్ విధానాన్నిబట్టి, తప్పక ఈ విచారణలో ఈజిప్టు ఓడిపోగలదని రాజకీయవేత్తలు అంటున్నారు.

బ్రిటన్‌పై ఈజిప్టు పిర్యాదును భద్రతా సంఘ సమావేశంలో ప్రతిపాదిస్తూ ఈజిప్టు ప్రధాని నొక్రాషీపాషా ఇలా అన్నారు:-

"నైల్ లోయనుంచి, సూడాన్‌నుంచి, ఈజిప్టు సరిహద్దులలోగల తదితర ప్రాంతాల నుంచి తన సైనిక దళాలను వెంటనే ఉపసంహరించ వలసిందిగా బ్రిటన్‌ను ఆదేశించవలసిందని మిమ్మల్ని అర్థిస్తున్నాము. తక్షణమే బ్రిటన్ సేనలు ఉపసంహరించబడాలని, ఒక్క సైనికుడుకూడా లేకుండా అందరు పూర్తిగా ఉపసంహరించబడాలని, బేషరతుగానే ఈ ఉపసంహరణ జరగాలని మీరు హెచ్చరించాలని మేము కోరుతున్నాము.

"1899 నుంచి సూడాన్‌లో బ్రిటన్ నిర్వహిస్తున్న పరిపాలనా కార్యభారాన్ని తక్షణమే వదలివేసుకొని, మా సోదరులైన సూడాన్ వాసులు తతిమ్మా ఈజిప్టుతో కలిసిమెలసి కష్టసుఖాల ననుభవించే అవకాశం కల్పించవలసిందని హెచ్చరించాలనికూడా మిమ్మల్ని అర్థిస్తున్నాము."

బ్రిటిష్-ఈజిప్షియన్ సంబంధ బాంధవ్యాలను సమీక్షచేస్తూ, 1936 లో జరిగిన ఆంగ్లో-ఈజిప్షియన్ సంధిలోని షరతులు మిత్రరాజ్యసమితి ప్రణాళికకు పూర్తిగా భిన్నమైనవని, ఈజిప్టుకు సంపూర్ణ స్వపరిపాలనాధికారం 1936 నాటి సంధిలో లేకపోవడమే దీనికి కారణమని ఈజిప్టు ప్రధాని అన్నాడు.

ఈజిప్టుకు, సూడాన్‌కు మధ్యగల సంబంధ బాంధవ్యాలను వివరిస్తూ, ప్రచారంద్వారా, దమననీతివల్లను సూడాన్ ప్రజాభిప్రాయాన్ని మట్టుపెట్టడానికి బ్రిటన్ ప్రయత్నిస్తున్నదని, ఈజిప్టుతో సమైక్యం కావలెననే సూడాన్ ప్రజలు వాంఛిస్తున్నారని నొక్రాషీ పాషా అన్నాడు.

"సూడాన్‌పైన పెత్తనం చేయడానికి, తమ అభిప్రాయాలను, లక్ష్యాలను సూడాన్‌పైరుద్దడానికి బ్రిటిష్ వారెవరు? వారికేమి అధికారం వుంది? సూడాన్‌కు బ్రిటిష్‌వారు పూర్తిగా విదేశీయులే." అనికూడా నొక్రాషీ పాషా అన్నాడు.

1936 నాటి సంధి షరతులను సవరించే సందర్భంలో గత సంవత్సరం జరిగిన రాయబారాల ప్రసక్తితెచ్చి, తమపట్టును, పీడకుండా, ఇతరుల పట్ల ఎంతో ఉదారవైఖరిని అవలంబించినట్లుగా ప్రపంచానికి కనుపించడానికై బ్రిటిష్ ప్రభుత్వం ప్రయత్నించిందని, సూడాన్‌పై తన ఆధిపత్యాన్ని సురక్షితం చేసుకోడానికిగాను, రాయబారాలు ప్రారంభమైనప్పటినుంచి ఈజిప్టును విపరీత పరిస్థితులలో పెట్టడానికే బ్రిటన్ ప్రయత్నించిందని వివరిస్తూ మిస్టర్ నొక్రాషీపాషా ఇలా అన్నారు:—

"ఈజిప్టు ప్రభుత్వం యాజమాన్యాన ఈజిప్టు సూడాన్‌లు సమైక్యం కావడానికి బ్రిటిష్‌విదేశాంగ మంత్రి మిస్టర్ బెవిన్ ఆమోదించారు. అయితే ఏం యదార్థంగా ఈ సంగతిని గుర్తించడం కానే కాదు. ఆవిధానం భవిష్యత్తులో నిర్ణయించబడగల ఒకగడువునాటికి ఈజిప్టునుంచి సూడాన్ విడిపోడానికి ఈజిప్టు ఆమోదించాలని షరతు పెట్టబడింది. అంటే ఈ సమైక్యత ఎన్నాళ్ళువుండగలదో బ్రిటన్ దయాధర్మాలపై ఆధారపడి వుండగలదన్నమాట."

తదనంతరం సూడాన్ వాసులకు ఈజిప్టు ప్రజలకు మధ్య వివాదాన్ని రేకెత్తించడానికి బ్రిటిష్ వారు యత్నించినారనికూడా వివరించి ఈజిప్టు ప్రధాని నొక్రాషీపాషా ఇలా అన్నారు.

"మధ్యప్రాచ్యంలో నేడు ప్రారంభమౌతున్న ప్రమాదకర పరిస్థితులను సర్వప్రపంచం గుర్తిస్తున్నది. మధ్యప్రాచ్య రాజకీయాలలో అరబ్ లీగుకు అశేష ప్రాబల్యం ఏర్పడింది. అయినప్పటికీ ఈజిప్టు తన భవితవ్యాన్ని చూచి బెగదొందవలసిన అవసరంలేదు. మా దేశానికి మేమే పరిపాలకులం కావలెనికోరడం అనుచితమా."

### బ్రిటిష్ ప్రతినిధి సమాధానం

ఈజిప్టు ప్రధాని నొక్రాషీపాషాను భద్రతా సంఘంలోని బ్రిటన్ శాశ్వత ప్రతినిధి సర్ అలెగ్జాండర్ కడొగన్ సమాధానమిస్తూ 1936 లో జరిగిన సంధిపై ఉభయపక్షాలు స్వేచ్ఛగా సంతకాలు చేసినారని, ఆ ఒడంబడికకే 1956 వరకు బ్రిటన్, ఈజిప్టులు కట్టుబడి వ్యవహరించవలసి వున్నదని వివరిస్తూ ఇలా అన్నారు.

"ఈ సంధిని ఉభయపక్షాలు ఆమోదించబడితే. ఈ సమస్యను చర్చించడానికి మిత్రరాజ్యసమితికే అధికారంలేదు. అందుచేత ఎజెండానుంచి ఈ సమస్యను ఎత్తివేయాలి."

1936 నాటి సంధిలోని షరతులన్నీ న్యాయశాస్త్రరీత్యా ధర్మసమ్మతమైనవని వివరిస్తూ, ఈ సంధియే లేకపోయినట్లయితే ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో మిత్రమండలి విజయ మొందివుండడమేమి, మిత్రరాజ్యసమితి సంస్థాపించబడివుండడమేమి అసంభవమై వుండేదని అన్నాడు.

ఈ సందర్భంలోనే విదేశసేనలు ఒక దేశంలో వున్నంతమాత్రంచేత ఆ దేశ స్వాతంత్ర్యానికి ముప్పు వాటిల్లదని వివరిస్తూ, ఇందుకు ఉదాహరణగా బ్రిటిష్. ఫిలిప్పీన్స్ కేంద్రాలలో అనేకచోట్ల అమెరికన్ సేనలు కలవని అన్నాడు.

సూడాన్ సమస్యను గురించి ముచ్చటిస్తూ తమ భావినిగురించి నిర్ణయం చేసుకొనే అధికారం సూడాన్ వాసులకు వుండాలన్న ప్రాతిపదికపైనే ఆంగ్లో-ఈజిప్షియన్ రాయబారాలు భగ్నమైపోయినవని, సూడాన్ అభివృద్ధిపొందినపిదప స్వపరిపాలనాధికారాన్ని పొందవలెనని మాత్రమే బ్రిటన్ ఆశిస్తున్నదని అన్నాడు.

తన వాదనను ముగిస్తూ 1956 వరకు 1936 నాటి సంధి షరతుల సవరించవలసిందని కోరడానికి ఈజిప్టుకు అధికారంలేదని, కాగా ఈ సమస్యను భద్రతాసంఘం చర్చించడానికి వీలులేదని సర్ అలెగ్జాండర్ అన్నాడు.

నేడు భద్రతాసంఘసభ ప్రారంభం కాగానే ఈజిప్టు పిర్యాదుపై నొక్రాషీపాషా వాదనను. దానికి బ్రిటిష్‌ప్రతినిధి సమాధానాన్ని విన్నపిదప, మిగతా చర్చను వాయిదావేసి గ్రీస్ సమస్యను చర్చించాలని అమెరికన్ ప్రతినిధి సూచించాడు. అదేవిధంగా బ్రిటిష్ ప్రతినిధి సమాధానం పూర్తి కాగానే మిగతా చర్చ సోమవారంనాటికి వాయిదా వేయబడింది.

# అమెరికా సహాయంపై వియత్నాం ఆశాభావం

## స్నేహపూర్వక సంబంధ బాంధవ్యాలను ఏర్పరచుకొనడానికి సంసిద్ధత

సైగాన్, ఆగస్టు 4—

కొచ్చిన్-చైనాలోని వియత్‌నామీస్ కార్యవర్గం పత్రికయైన "ది వాయిస్ ఆఫ్ మార్క్సిజమ్" లో "వియత్‌నామ్, అమెరికాలు" అనే శీర్షిక క్రింద నేడు వ్యాసం ప్రకటించబడింది.

ఆయుధాలకొరకు, యంత్ర సామగ్రి కొరకు, సాంకేతిక యంత్రాలకొరకు, వైద్యశాస్త్ర బోధన కొరకు అమెరికా సహాయానికై వియత్‌నాం రిపబ్లిక్ ఎదురుచూస్తున్నదని ఈ వ్యాసంలో వివరించబడింది.

"అమెరికాతో మేము చేసుకొన్న సంధులు మా జాతీయ స్వాతంత్ర్యానికి అవరోధం కాకుండా వుండగలపక్షంలో, అమెరికాతో రాయబారాలు సాగించడానికేమి. అమెరికాకు స్వాగతమివ్వడానికేమి మేము చాలా సంతోషిస్తాము.

"అమెరికాకు, డాక్టర్ హో చిమిన్ అధ్యక్షతన నిర్మించబడిన వియత్‌నాం కు స్నేహపూర్వక సంబంధ బాంధవ్యాలు ఏర్పడవచ్చు" ననికూడా ఈ వ్యాసంలో వివరీకరించబడింది.

ఆగస్టు 15 వ తేదీన హనోయ్‌లో ప్రకటించడానికిగాను వియత్‌నాంకు కొత్త ప్రణాళికను ఫ్రెంచి హైకమీషనర్ మెరుగులు పెట్టుతున్న సమయంలో ఈ వ్యాసం ప్రకటించబడింది.

# శ్రీ కృష్ణమీనన్

## ఇండియా లీగ్ కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తాడట

లండన్, ఆగస్టు 6—

లండన్‌లో ఇండియా హైకమీషనర్‌గా నియమించబడిన శ్రీ వి. కె. కృష్ణమీనన్ సెయింట్ పాన్‌క్రాస్ బరో సభ్యత్వానికి, తానే స్వయంగా స్థాపించిన ఇండియా లీగ్ కార్యదర్శి పదవికి రాజీనామా చేయగలడని తెలుస్తున్నది.

ఇకముందు ఇండియా లీగ్ నిర్వహించవలసిన కృషిని గురించి రేపు లండన్‌లోని భారతీయులందరు కలిసి సమావేశమై చర్చిస్తారు.

శ్రీ కృష్ణమీనన్ గౌరవార్థమై ఇండియా హైకమీషనర్ కార్యాలయంలోని భారతీ యోద్యోగులు ఇండియా హౌస్‌లో, ఆయన హైకమీషనర్ పదవిని స్వీకరించగానే విందును ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. శ్రీ కృష్ణమీనన్ ఇండియా హైకమీషనర్‌గా నియమించబడినందుకు భారతీయోద్యోగులు చాలా సంతోషిస్తున్నారు.

లండన్‌లో ఆగస్టు 15 వ తేదీన ఇండియాలీగ్ ఏర్పాటుచేస్తున్న స్వాతంత్ర్య దినోత్సవ సమయములో పఠించడానికై చాలామంది భారత నాయకులు సందేశాలు పంపారు.

# "బెంగాలీలకు సిగ్గుచేటు"

## రాజాజీ గవర్నర్ పదవిపై శరత్ బోస్ నిశిత విమర్శ

కలకత్తా, ఆగస్టు 6—

"శ్రీ సి. రాజగోపాలాచారిని పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా నియమించడం పశ్చిమబెంగాలుకు, పశ్చిమబెంగాల్ ప్రజలకు మాత్రమే గాక భారత స్వాతంత్ర్య యోధులందరికి అవమానకరం" అని వివరిస్తూ శ్రీ శరత్ చంద్రబోస్ నేడొక ప్రకటన చేశారు. ఆ ప్రకటనలో ఇలా వుంది:

"ప్రజలకు మరపు ఎక్కువ, కాని, శ్రీ రాజగోపాలాచారి విషయంలో మాత్రం ఆ లోకరూఢి చెల్లదనుకుంటాను. రాజగోపాలాచారికి బెంగాల్ అన్నీ. బెంగాలీలన్నా—ముఖ్యంగా త్రిపురి కాంగ్రెస్‌నుంచి, ఎలాటి భావం కలదో అందరెరిగినదే. బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలు రెండూ స్వరాజ్య సంపాదనకు చిక్కులు కలిగిస్తున్నవనే కారణంతో ఈ రెండు రాష్ట్రాలను పరిత్యజించాలని అన్నవ్యక్తి ఈయన. ఈ సందర్భంలో ఇతను చేసిన ప్రసంగాలను దేశమంతా ఖండించింది. భారత విభజన ప్రణాళిక నిర్మించిన వారు ఈయన, యుద్ధ సమయంలో భారత విభజన కోసం సంప్రతింపులు జరిపినవారు కూడా ఇతనే. నేడు విభజన వాస్తవంగా పరిణమించినప్పటికీ, బెంగాలీలు మాత్రం దానికి సమ్మతించరు.

"పరిపాలకుడుగా ఇతను పూర్తిగా అసమర్థుడు. ఐ. సి. ఎస్ ఉద్యోగులకు, పోలీసులకు తలవంచి తాబేదారీ చేయడం, అరెస్టులు, చిన్నచిన్న మిషలపైన రాజకీయ కార్యకర్తలపై దమననీతి, దౌర్జన్యం మొదలైనవి రాజగోపాలాచారి మద్రాసు ప్రధానిత్వంలో ప్రధాన లక్షణాలు. గడచిన ఎన్నికల సందర్భంలో మద్రాసు పూర్తిగా ఈతనిని వెలివేసింది. మద్రాసు వెలివేసిన వానిని బెంగాల్ ఇప్పుడు గౌరవించవలసివచ్చింది.

కాంగ్రెస్ అనుచరుడుగా యుద్ధసమయంలో ఇతని ప్రవర్తన శోచనీయం." క్విట్ ఇండియా తీర్మానాన్ని ఇతను ప్రతిఘటించి, దేశంలోను, విదేశాలలోనుకూడా దానికి ప్రతికూలంగా ప్రచారం జరిపాడు. కాంగ్రెసు, భారతదేశమూ 1942 లో మహా క్లిష్టపరిస్థితిలో వున్నప్పుడు కాంగ్రెస్‌తో సంబంధం వదలుకొని, కాంగ్రెస్ అధికారం స్వీకరించడానికి ముందు 1946 లో మరల కాంగ్రెసులో చేరాడు. పశ్చిమబెంగాల్ గవర్నరుగా అలాటి వ్యక్తిని నియమించడంద్వారా కాంగ్రెస్ హైకమాండ్ పశ్చిమబెంగాల్‌కు ఎంతో అపకారం చేసింది. బెంగాల్ ప్రజలు రాజగోపాలాచారి నియామకాన్ని తీవ్రంగా ఖండించి, రద్దుచేయించడానికి ఆందోళన జరుపుతారని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను."

# బేరార్‌పై నిజాం స్వతంత్రాధికారం

## ఏ రూపానా సహించబోమని స్వతంత్ర బేరార్‌సంఘం హెచ్చరిక

ఆకోలా, ఆగస్టు 6—

బేరార్‌పై నిజాం సర్వ స్వతంత్రాధికారాన్ని, ఏరూపంలోనైనా సరే అంగీకరించమని. నేడు శ్రీ బ్రిజలాల్ బియాని అధ్యక్షతన నేడు సమావేశమైన స్వతంత్ర బేరార్ కార్యాచరణ సంఘం తీర్మానించింది. 40 మంది పురప్రముఖులు సమావేశంలో పాల్గొన్నారు.

తీర్మానంలో ఇంకా ఇలా వుంది:—"బేరార్ ప్రజాభిప్రాయానికి, స్వతంత్ర బేరార్ సంఘం మునుపటి తీర్మానానికి ప్రతికూలంగా, బేరార్ సమస్యపై భారతప్రభుత్వం నిజాం ప్రభుత్వంతో చేసుకొనే ఏ ఒడంబడికా చెల్లదు."

ఆగస్టు 15 వ తేదీ తర్వాత జాతీయ పతాకంతో పాటు నిజాం పతాకం కూడా ఎగిరే కార్యకలాపాలన్నిటినీ బహిష్కరించాలని, స్వతంత్ర బేరార్ సంఘం ప్రజలకు ఆదేశించింది. ఆగస్టు 15 వ తేదీ తర్వాత నిజాంపట్ల తమకున్న రాజభక్తిని విసర్జించవలసిందిగా బేరార్ ప్రతినిధులైన సి. పి. అసెంబ్లీ సభ్యులకు ఆదేశించింది.

నిజాంపట్ల గల రాజభక్తిని పరిత్యజిస్తూ ఆగస్టు 14 వ తేదీ అర్ధరాత్రి బహిరంగసభలు జరపాలని స్వతంత్ర బేరార్‌సంఘం కోరింది.

# సి. బి. యమ్. హైస్కూలు విద్యార్థుల సమ్మె

విశాఖపట్నం, జులై 31—

డిటెన్షన్ విధానం రద్దుకావాలని ఎ. వి. ఎన్. కాలేజీ విద్యార్థి శ్రీ జి. లింగారెడ్డిగారు ఆంధ్రా యూనివర్శిటీవద్ద నిరశనవ్రతం సాగిస్తున్న సందర్భంలో విశాఖపట్నం మిసెస్ ఎ. వి. ఎన్. కాలేజీ, ఆంధ్ర విశ్వవిద్యాలయం సైన్సుకాలేజీ విద్యార్థులు సి. బి. యమ్. హైస్కూలు విద్యార్థులు శ్రీ లింగారెడ్డిగారిపట్ల సానుభూతిని ప్రకటిస్తూ జులై 28 వ తేదీన తరగతులకు హాజరు కావడం మానివేశారు. దానిని పురస్కరించుకొని సి. బి. యమ్. హైస్కూలు హెడ్‌మాస్టరు ముగ్గురు విద్యార్థులను స్కూలునుంచి పంపివేశారు. ఎన్నిరాయబారాలు జరిపినా ప్రయోజనం కనబడనందున 29 తేదీనుంచి హైస్కూలు విద్యార్థులందరు సమ్మె సాగిస్తున్నారు.

# దేశభాషల అభివృద్ధికి ప్రత్యేక విద్యా సంస్థలు అనవసరం

## విద్యాశాఖమంత్రి హెచ్చరిక

తిరుపతి, ఆగస్టు 6—

మద్రాసు ప్రభుత్వ విద్యాశాఖామంత్రి శ్రీ టి. యస్. అవినాశిలింగంచెట్టిగారు మొన్న తిరుపతికి వచ్చి వెంటనే తిరుమలకు వెళ్ళి, అచ్చట ఏడు కొండలవానిని దర్శించి నిన్న చిత్తూరు వెళ్ళారు.

ఆయన చిత్తూరులోని బోర్డు ఉన్నత పాఠశాలను, షర్మన్ బాలికా పాఠశాలను చూచారు. తరువాత ఆయన తిరుపతికి వచ్చి ప్రాచ్య కళాశాలను, వేంకటేశ్వర కళాశాలను, రెండింటిని తనిఖీచేశారు. కళాశాలకు నిర్ణయించిన స్థలాన్ని కూడా చూచారు.

ప్రాచ్యకళాశాల తమిళ విద్యార్థి సంఘాన్ని ప్రారంభిస్తూ ఆయన యిలా చెప్పారు:

"దేశభాషల అభివృద్ధికి ప్రత్యేక కళాశాలలు అవసరంలేదు. అన్య దేశస్థుల పరిపాలన క్రిందనే "హిందూ భోజనశాల", "ఇండియన్ మెడికల్ కళాశాల" వంటి సంస్థలు ఉంటవి. భారతదేశానికి సంబంధించినప్పుడు వాటికి ప్రత్యేక సంస్థలు అవసరంలేదు. దేశభాషలకు అన్ని కళాశాలలలోను స్థానం ఉన్నది. అప్పుడే ఆ భాషలకు గౌరవం ఉంటుంది."

### విద్యార్థుల కర్తవ్యం

శ్రీ వెంకటేశ్వర కళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవంచేస్తూ విద్యాశాఖామంత్రి ఈ విధంగా చెప్పారు.

"యువకులు కష్టజీవితానికి భయపడకూడదు. హిందూదేశ భవిష్యత్తు ఆశాజనకంగా ఉండాలంటే విద్యార్థులు, యువకులు తమకు కలుగుతున్న చిన్న చిన్న అసౌకర్యాలకు సహించడం అలవరచుకోవాలి. స్వతంత్ర భారతదేశంలో యువకులు నిర్వహించవలసిన బాధ్యతలు అనేకంగా ఉన్నవి. అందుచేత దేశక్షేమంకొరకు విద్యాయువకులు స్థైర్యాన్ని అలవరచుకోవాలి."

# "సోషలిస్టు పార్టీని రద్దు చేయాలి"

## ఆచార్యరంగా అభ్యర్థన

గుంటూరు, ఆగస్టు

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షులు ఆచార్య రంగా క్రిందివిధంగా ప్రకటిస్తున్నారు:—

"కాంగ్రెస్ భావి కార్యక్రమంగురించి శ్రీ శంకరరావ్‌దేవ్ ఇటీవలచేసిన ప్రకటనను ప్రశంసిస్తున్నాను. శంకరరావ్‌దేవ్ ప్రకటన, వల రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుల రాష్ట్రపతి లాహీ అధ్యక్షతను నిర్ణయించిన దాని సారాంశం కాగా, రాష్ట్రపతికి, కాంగ్రెస్ కార్యదర్శికి యంలో అభిప్రాయభేదమేమీ లేదు.

"ఆగస్టు 15 వ తేదీ తర్వాత ప్రజాసీకం సేవకోసం పాటుపడక గాంధీజీ విస్పష్టపరచడం ఎంతో ముఖ్య ప్రస్తుత సాంఘిక విప్లవయుగ బాధ్యతలనుగురించి. ప్రజాస్వామిక మజ్దూర్, ప్రజా పంచాయత్ రాజ్య ద్వారా, పట్టణం, కుగ్రామమని భేదంలేక ప్రజల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడ స్వామిక సూత్రాలపై సాంఘికాభివృద్ధి సాధించాలని నా విశ్వాసం.

"కాంగ్రెస్ పునర్నిర్మాణాన్ని సోషలి ప్రశంసించినందుకు నేను సంతోషిస్తు కాగా, సోషలిస్టులు తమ సంస్థను రద్దు కాంగ్రెసును ప్రజాహిత సంస్థగా నెలకొ కాంగ్రెసులో చేరాలని అభ్యర్థిస్తున్నా

బొంబాయి, ఆగ

స్వాతంత్ర్యోత్సవాలను సినిమాలద్వారా ... యన్ మోషన్ పిక్చర్ ప్రొడ్యూసర్స్ అ షన్ తగునన్నాహాలను చేస్తున్నది. రాజ్యాంగ పత్తు కార్యకలాపాన్ని, వైస్రాయి భవనంలో గల వుత్సవాన్ని ఫిల్మ్ తీయించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నారు. ఇదే బొంబాయిలోకూడా సన్నాహాలు జరుగు...


ప్రథమ చెన్నరాష్ట్ర పండ్ల, కూరగాయల వర్తకు కమిషన్ ఏజెంట్ల మహాసభ 1947

కార్యాలయం: 12, బందర్ వీధి, జి. టి. మద్రాసు

పై మహాసభ 1947 సెప్టెంబర్ 5 6, 7 తేదీలలో మద్రాసు, సెంట్ మేరీస్ హాల్‌లో జరుగుతుంది. ఈ మహాసభలో డెలిగేట్లు కాదలచిన పండ్ల వర్తకులు, కూరగాయల వర్తకులు, కమిషన్ ఏజెంట్లు 1947 ఆగస్టు 20 వ తేదీలోపున డెలిగేటు రుసుము రు. 10/-ని చెల్లించి, తమ పేర్లను రిజిస్టర్ చేయించుకోవాలని మహాసభ ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి చేస్తున్నారు. డెలిగేట్లకు అన్ని సదుపాయాలు చేయబడును. డెలిగేట్లు పై కార్యాలయానికి తీర్మానాలను 1947 ఆగస్టు 20 వ తేదీనిగాని అంతకు ముందుగాగాని చేరునట్లు పంపాలి.

జి. శ్రీరాములు నాయుడు.
ప్రధాన కార్యదర్శి.
12, బందర్ వీధి, జి. టి. మద్రాసు.



స్వాతంత్ర్య దినోత్సవం జరపండి
ఖద్దర్ సిల్క్ జాతీయ పతాకం ఎగరవెయ్యండి

| | ఒక్కొక్కటి | | ఒక్కొక్కటి |
|---|---|---|---|
| 2"×2" | అ. 2/- | 18"×27" | రు. 3.12.0 |
| 4"×6" | అ. 6/- | 24"×36" | రు. 6. 8.0 |
| 6"×9" | అ. 10/- | 30"×45" | రు. 9. 0.0 |
| 12"×18" | రు. 2/8/- | 36"×54" | రు. 13. 8.0 |

జిల్లాలనుంచి చేరే ఆర్డర్ల విషయంలో సత్వరం సరకు పంపబడుతుంది
ఆర్డర్లతో వాటి పూర్తి విలువను పంపాలి
బెంగాల్ సిల్క్ ఎంపోరియమ్
228/4, గోవిందప్ప నాయక్ స్ట్రీట్, జి. టి. మద్రాసు






మన ఆహారంలో శరీరదార్ఢ్యతకై ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజలవణాలు ఇంతింత ఉండాలన్నమాట తెలిసికూడా లోపాలను గమనించకుండా మనకలవాటు అయిన ఆహారమును మాత్రమే తీసుకుంటాము.

మన ఆహారములో సాధారణంగా విటమిన్లు ఒకటి రెండు ఖనిజలవణాలో మొదలైన శరీర రక్షకు కావలసినవి లోపిస్తున్నాయి. ఈ లోపం తీర్చడానికే అనేక విటమిన్ల సారమిశ్రమముతో మెక్లెక్ వారి "మల్టివిటమిన్" అనే బిళ్ళలు తయారయాయి, ఇదిగాక ప్రొటీన్లు మొదలైన యితర మూలవస్తువులు లోపించినచోట కావలసిన ఇతర పోషక ఆహారాలున్నాయి. అందుచే మీరు అలవాటు పడ్డ యే ఆహారమే తీసుకున్నా లోపాలను సవరించుటకు మెక్లెక్ వారి పోషకఆహారములను తీసుకొనుట ఆరోగ్యానికి అత్యావశ్యకమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు

మెక్లెక్ న్యూట్రిమెంటుస
మీ ఆహార పదార్థాలను సమ పాలనంచేయును

వివరాలను ఈ క్రింది వారినడగండి.
మెక్లెక్ న్యూట్రిమెంట్సు అండ్ ఫార్మాస్యూటికల్సు, లిమిటెడ్
99, ఎ. ఆర్మీనియన్ స్ట్రీట్ జి. టి. మద్రాసు.

MNP. 44 Tel

బ్రాంచి ఏజెంట్: పుష్పవనమ్ స్టోర్సు, ట్రాక్టిస్ రోడ్, తిరువల్లిక్కేణి, మ్రాసు.
గిరి. కోయంబుత్తూరు జిల్లాలకు, టోకు ఏజెంటు: వి. బాలపట్టాభి, స్ట్రీట్, కోయంబుత్తూరు.

చర్మ వ్యాధులకు
డెర్మటాల్
ప్రశస్తమైన మలామా


ప్రకటన
చెర్వు కాశీనాధంగారికి మె॥ సత్యనారాయణగారికి వేరియనుగా వున్నది. రాగలవు.
ఇట్లు, పి. రామనాధం.


జౌసౌందర్యం

వేలకొలది స్త్రీలు ప్రతిదినం 'కామినియా'ఆయిల్ ఉపయోగించి వారి శిరోజ సౌందర్యాన్ని పెంపొందింపజేసుకుంటున్నారు. అది కురులు బాగా పెరగడానికి తోడ్పడుతుంది కలవనిస్తుంది. జుట్టు నైర్మల్యం కలి

కామినియా ఆయిల్
(రిజిస్టర్డ్)
ఫ్లైలీసీసాకు ఒకఅణా స్టాంపు పంపండి.

టో దిల్ బహార్
(రిజిస్టర్డ్)
ఘోరమైన పరిమళ ద్రవ్యం.
దేశీయులకు ఉల్లాసం కలిగించేది. ఈ పరిమళం అత్యంతాకర్షణీయమైనది. దీని పరిమళం తగ్గకుండా, చాలాకాలం నిలిచివుంటుంది. ఫ్లైలీసీసాకు 4 అణాల స్టాంపు పంపండి. దరు పెర్ఫ్యూమరీ వర్తకులవద్దను. మిస్టులపత్రను అమ్మబడుతుంది.
హోల్ ఏజెంట్లు:
ఆంగ్లో-ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ., బొంబాయి, 2.

క్రింద కనుపరచిన ఆర్డర్ మరియు ఐనరెడింగ్ సెట్లు శ్రీఘ్రంగానే మా చేరనున్నవి. [illegible] 9 కే. వి. ఎ [illegible] సెట్లు 400 [illegible] 3 ఫేస్, 50 [illegible] ఒక 400 [illegible] కే. [illegible] తెంపరేటింగ్ సెట్లు, 400 [illegible] స్థితిలో [illegible] స్థితిలో [illegible] అన్ని [illegible] వివరాలు తెలియగోరువారు ఈ క్రింది [illegible] వ్రాయండి:
మస్ [illegible] లిమిటెడ్,
క్లైవ్ స్ట్రీట్, కలకత్తా.


# "స్వతంత్రభారతంలో కూటికి, గుడ్డకు కరువు ఉండరాదు"

## ఏలూరువద్ద సభలో
### హరిజన నాయకుని హెచ్చరిక

ఏలూరు, ఆగస్టు 4—

ఏలూరుకు మూడు మైళ్ళలోవున్న పాత ముప్పరు గ్రామంలో నిన్న సాయంకాలం శ్రీ వెముల మూడి నాగరత్నంగారి అధ్యక్షత క్రింద హరిజనుల బహిరంగసభ జరిగింది. సభకు చుట్టుపట్ల గ్రామాలనుండి హరిజనులు, క్రైస్తవులు చాలా మంది వచ్చారు.

శ్రీ దాసరి వందనంగారు సభా సమావేశానికి కారణాలను వివరిస్తూ ఇలా అన్నారు:

భారతదేశచరిత్రలో నూతనశకం రేపు 15 వ తేదీ నుంచి ప్రారంభం కాబోతున్నది. బ్రిటిషువారు భారతీయులకు స్వాతంత్ర్య మిచ్చి వైదొలగిపోతున్నారు. భారతస్వాతంత్ర్య స్థాపన ఆ తేదీని జరుగుతుంది. అందుకై దేశమంత ఆనాడు ఉత్సవాలను అతివైభవంగా జరపాలి. ఇంతకుమించిన సంతోషం మనకు లభించదు. కాబట్టి మనం అంతా కలసి 15 వ తేదీని స్వాతంత్ర్య దినోత్సవం వైభవంగా జేయాలని కోరుతున్నాను. అయితే, ప్రజలు కూడుకు, గుడ్డకు మొగంవాచి పోయారు. అందులో మన జాతి మరీని. బజారులో కావలసినంత గుడ్డఉంది. మనకిప్పించే దాతలేరు. బోనసు ఇవ్వడంలోకూడా ప్రభుత్వం మనకు చాలా కష్టం కలుగజేసింది. అడిగినదే తడవుగా మనమందరం సభలుజరు. డిసెంబరు నెలలలో ఎక్కువగ ధాన్యం అమ్మినాము. కాబట్టి ప్రభుత్వం ఇది గమనించి నవంబరు, డిసెంబరు మాసాలలో ధాన్యం అమ్మిన వారికికూడా బోనసు ఇవ్వాలని చెప్పారు.

15 వ తేదీని స్వాతంత్ర్య దినోత్సవం వైభవంగా జరపాలని నవంబరు డిసెంబరులో ధాన్యం అమ్మినవారికి ముఖ్యంగా హరిజనులకు, క్రైస్తవులకు బోనసు ఇప్పించాలని ప్రభుత్వంవారిని కోరుతూ తీర్మానాలు చేశారు.

# స్వాతంత్ర్యోత్సవానికి రు 750 లు మంజూరు

## పేరాల పంచాయతీబోర్డువారి తీర్మానం

చీరాల, ఆగస్టు 1—

పేరాల పంచాయతీబోర్డువారి ప్రత్యేక సమావేశం మొన్న శ్రీ ఆర్. డి. నాధం పంతులుగారి అధ్యక్షతను జరిగింది. 15 వ తేదీని స్వాతంత్ర్య దినోత్సవం చెయ్యడానికి తీర్మానం చెయ్యబడింది. ఆ సందర్భంలో పాకీవారికి, తక్కిన చిన్న ఉద్యోగులకు ఖద్దరు బట్టలు ధర్మం చెయ్యడానికి నిశ్చయించబడింది. ఆనాటిఉత్సవానికి మొత్తం 750 రు. ఖర్చు చెయ్యడానికి తీర్మానం చెయ్యబడింది.

## చీరాల బోర్డువారిచే
### రెండు వందలు మంజూరు

చీరాల పంచాయతీబోర్డువారి సమావేశం నిన్న శ్రీ ఊటుకూరి ఉపేంద్రగుప్తగారి అధ్యక్షతను జరిగింది. 15 వ తేదీని స్వాతంత్ర్యోత్సవం జరపడానికి రు 200/లు మంజూరు చేశారు. ఆ రోజున తమ తక్కువజీతం సిబ్బందికి ఖద్దరు దుస్తులు ఉచితంగా యివ్వడానికి రు 550/లు మంజూరు చేస్తూ తమ గుమస్తాలకు ఒకనెల జీతం బోనసుగా యివ్వడానికి తీర్మానం చేశారు.

## సత్తెనపల్లిలో స్వాతంత్ర్య దినోత్సవ సన్నాహాలు

సత్తెనపల్లి, ఆగస్టు 4—

ఈనెల 15 వ తేదీని స్వాతంత్ర్య దినోత్సవం జరపడానికి యిక్కడ పెద్దయెత్తున ప్రయత్నాలు జరుగుతున్నవి. ముఖ్యమైన వీధులలో పందిళ్లువేసి పచ్చతోరణాలతో, జాతీయపతాకాలతో అలంకారాలు చెయ్యడానికి సన్నాహాలు చేస్తున్నారు.

వర్తక సంఘంవారు రు 2,000/- ఖర్చుతో పేదలకు ఆనాడు అన్నదానం చెయ్యదలచుకున్నారు. గాంధీచౌకువద్ద వినోదప్రదర్శనాలు ఏర్పాటు చెయ్యడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి.

మోటారు బస్సువారందరు ఆరోజు బస్సులన్నిటిని అలంకరించి, ఊరేగింపులో పాల్గొనాలని తీర్మానించుకున్నారు.

# ఆచార్య రంగా

## బళ్లారి, అనంతపురం జిల్లాలలో పర్యటన

(మన విలేఖరి)

నిడుబ్రోలు, ఆగస్టు 4—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు ఆచార్య రంగాగారు బళ్లారి, అనంతపురం జిల్లాలలో వారం రోజులు పర్యటన చేయడానికి నేడు బయలుదేరి వెళ్లారు.

తమ పర్యటన సందర్భములో తుంగభద్రా ప్రాజెక్టు స్థలాలను సందర్శిస్తారు. రాయలసీమలోని క్షామ ప్రదేశాలన్నిటిని ముఖ్యంగా సందర్శించి అచ్చటి ప్రజల సాధక, బాధకాలను విచారిస్తారని. పర్యటన అనంతరం రాయలసీమ క్షామ పరిస్థితులనుగూర్చి ఒకప్రకటన చేస్తారని తెలుస్తున్నది.

# ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్

నిడుబ్రోలు, ఆగస్టు 4—

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు కార్యవర్గ సమావేశం యీ నెల 10 తేదీని బెజవాడలో జరుగుతుందనీ, యిటీవల అఖిలభారత విద్యార్థి సంఘంవారు ఉదయపూర్‌లో సమావేశమై చేసిన తీర్మానములను గురించి చర్చిస్తారనీ, యిప్పుడున్న సంఘాలను మార్పుచేసి నూతన సంఘాలను నియమించడమా లేదా అనే విషయం మీద చర్చిస్తారని, జీతాల పెంపుదల, సేవాదళ నిర్మాణం వగైరా విషయాలు విచ్చయమవుతవని తెలుస్తున్నది.

# ఆంధ్రరాష్ట్రవార్తలు

## వెలిగరం

జులై 29 వ తేదీ మంగళవారం సాయంత్రం 7 గంటలకు తిరుత్తణి తాలూకా వెలిగరం గ్రామంలో శ్రీ పాకాల వెంకటాసుబ్బానాయుడుగారి అధ్యక్షతను జమీన్ రైతుల మహాసభ జరిగింది. శ్రీ పి. తిమ్మారెడ్డిగారు (ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ఉపాధ్యక్షులు), ప్రగడ కోటయ్య (ఆంధ్రరాష్ట్ర చేనేత కాంగ్రెసు కార్యదర్శి), పొలకల రామచంద్రారెడ్డి, అక్కుల కోటయ్య, మాదిరాజు సుబ్రహ్మణ్యంరాజుగార్లు రైతుసంఘావశ్యకతను గురించి, రైతుల కర్తవ్యాన్నిగురించి ప్రసంగాలు చేశారు. జమీన్ రైతులు న్యాయమైన పన్ను చెల్లించాలని, అన్యాయమైన పన్నులు చెల్లించరాదని వారు చెప్పారు. సభకు సుమారు 5,000 మంది రైతులు హాజరైనారు.

## రంపచోడవరం

ఇటీవల శ్రీ పుసులూరి కోదండరామయ్యగారు రెడ్డి పోలవరం తాలూకాలో సంచారం పూర్తిచేసుకొని ఈ గ్రామం వచ్చారు. ఆ సందర్భంలో బహిరంగసభ ఏర్పాటుచెయ్యబడింది. ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్య దినోత్సవం జరపవలసిందనీ, అనేకులను కాంగ్రెస్‌లో సభ్యులనుగా చేర్చవలసిందనీ, ఏజెన్సీ అభివృద్ధికొరకు కృషి చెయ్యవలసిందనీ ఆయన చెప్పారు.

## పేరాల

పేరాల పంచాయతీ బోర్డువారు శ్రీ రావూరి నరేంద్రనాధం పంతులుగారి అధ్యక్షతను సమావేశమై, తమకు మునిసిపాలిటీ అక్కరలేదని, ఒకవేళ మునిసిపాలిటీ స్థాపించాలని ప్రభుత్వంవారు నిశ్చయించుకుంటే, దక్షిణాన జాండ్రపేట పంచాయితీ బోర్డును, ఉత్తరాన ఈపురుపాలెం పంచాయితీ బోర్డును కలిపి, ఒకేపెద్ద మునిసిపాలిటీని స్థాపించవలసిందని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

## చిత్తూరు

చిత్తూరుజిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు సూపర్‌వైజర్ల సమావేశం 3.4 తేదీలలో బ్యాంకు భవనంలో జరిగింది. బ్యాంకు అధ్యక్షులు శ్రీ జి. గురువప్పనాయుడుగారు బ్యాంకు అభివృద్ధి విషయమై సూపర్‌వైజర్లకు సలహా లిచ్చారు. అర్ధ సంవత్సరానికి కార్యక్రమం నిర్ణయించబడింది.

## సింహాద్రిపురం

సింహాద్రిపురం కేంద్రంలోని యావన్మంది ఉపాధ్యాయులు జులై 28 వ తేదీన శ్రీ కొత్తపల్లి పెద్దారెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై "సింహాద్రిపురం ఫిర్కా ప్రాథమికోపాధ్యాయ యూనియన్" అనే పేరుతో ఒక సంఘాన్ని స్థాపించారు.

# బనగానిపల్లె సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వం ఆవశ్యకత: స్టేట్ కాంగ్రెస్ మహాసభ తీర్మానం

(మన విలేఖరి)

నంద్యాల, ఆగస్టు 3—

"స్వాతంత్ర్య సంపాదనకై బ్రిటిష్‌వారిపై కాంగ్రెసు 60 సంవత్సరముల పిమ్మట త్రివర్ణ పతాకం తన స్వరూపాన్ని, ప్రాతినిధ్యాన్ని సార్థకపరచుకుంది. ఆగస్టు 15 వ తేదీనుండి కాంగ్రెసు జెండా ప్రజలదిమాత్రమే కాకుండా భారతదేశ ప్రభుత్వ పతాకమై యుంటుంది. అంతులేని ఆయుధ, సైన్య సంపత్తిగల బ్రిటిష్ ప్రభుత్వమే కాంగ్రెసు పతాకాన్ని క్రింద పడగొట్టలేనపుడు, ఒక చిన్న సంస్థానంలో కతికటిన సంకుచిత ఉద్యోగులు ఈ పతాకాన్ని ఆగౌరవపరుస్తారనుకోవడం వట్టి భ్రమ" అని జులై 27 వ తేదీ ఆదివారం బనగానిపల్లె సంస్థాన కాంగ్రెసు ప్రారంభోత్సవ సందర్భంలో కాంగ్రెసు జెండాను ప్రతిష్ఠిస్తూ సుప్రసిద్ధ కాంగ్రెస్ నాయకులగు శ్రీ నివర్తి. వెంకటసుబ్బయ్య (యం. యల్. ఎ.) గారు ఉద్ఘాటించారు.

అంతకు ముందురోజు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్యగారిని తాత్కాలిక దివాన్ నజీరు హుశేన్‌గారు ఆహ్వానించి, దివానుగారు ఢిల్లీకి వెళ్లియుండినందువలన కార్యక్రమమును వాయిదా వేసుకొనవలసిందిగా కోరారు. కాని, అందుకు శ్రీ వెంకటసుబ్బయ్యగారు అంగీకరించలేదు.

27 వ తేదీ మధ్యాహ్నం మహాత్మాగాంధీ, తదితర కాంగ్రెసు నాయకుల ఛాయాపటములలో ఉత్సవమైన పిమ్మట, కాంగ్రెసుకార్యాలయంవద్ద శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్యగారు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. స్టేటు కాంగ్రెసుసభను ప్రారంభిస్తూ ప్రజలు వేలకొలదిగా స్టేటు కాంగ్రెసులో చేరి, సంస్థకు బలంచేకూర్చి, ప్రజాప్రభుత్వమును స్థాపించుటకు కృషి చేయవలసిందిగా కోరారు. బ్రిటిష్‌వారితో 60 సంవత్సరాలు పోరాటం జరిపి కాంగ్రెసువారు బ్రిటిష్‌వారిని దేశాన్ని వదిలిపొయ్యేటట్లు చేసినారని, ఎనలేని దేశభక్తులు తమ రక్తాన్ని దేశస్వాతంత్ర్యంకోసం అర్పించారని, కష్టముల నెదుర్కొని, త్యాగం చేశారని ఆయన చెప్పారు. "ఈజెండాకు అత్యంతమైన శక్తి కలదు. దీనిని ఎదుర్కొనుట కెవ్వరు సాహసించలేరు. భారత ప్రభుత్వ పతాకంగా ఆగస్టు 15 నుంచి ఇది మారుతుంది, కొంతమంది యిచ్చటి ఉద్యోగస్థులు స్టేటు కాంగ్రెసు సక్రమ కార్యక్రమాలకు వ్యతిరేకభావంగలవారై వున్నందులకు విచారిస్తున్నాను" అని ఆయన అన్నారు.

ప్రజాప్రతినిధులు, ప్రజామంత్రులతో ప్రభుత్వం నడపబడుతుందని, నవాబ్ సాహెబుగారు దర్బారులో జులై 1 వ తేది గావించిన ప్రకటన చాలా ఉదారమైనదనిచెప్పి, అందులకు నవాబు సాహెబుగారిని అభినందించారు. తాత్కాలికంగా నవాబుగారిచే ఏర్పరచబడిన ప్రభుత్వం ప్రజా ప్రాతినిధ్యం వహించని కొద్ది అధికారులకు నిరంకుశాధికారాలు యిచ్చియుండుట శోచనీయమన్నారు. అధికారులు తమ నిరంకుశాధికారాలకు స్వస్తిచెప్పి, వారికి నిజమైన యజమానులగు ప్రజలకు సేవజేయుట అలవరచుకోవాలన్నారు. తాము తమ తోటి సోదర సేవకుల సహాయంతో సంస్థాన ప్రజలకు రాజకీయ హక్కులకు పోరాడుతామని హామీ యిచ్చారు.

భీమునిపాడు స్వచ్ఛంద సేవాదళం పతాకకు వందనసమర్పణ గావించారు. హైదరాబాదు సంస్థాన కాంగ్రెసుకుచెందిన శ్రీ రామరావు, రామరావుగారి సతీమణిగారలు జండా అభినందన గేయాలను పాడారు.

పిమ్మట సంజవేముల వాస్తవ్యులగు శ్రీ పెండికంటి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో శ్రీ కె. వి. నారాయణరావు, శ్రీ యం. వెంకట సుబ్బారెడ్డి, శ్రీ నాగన్న, శ్రీ నాగభూషణం, శ్రీ స్వామి హంసానంద, శ్రీ జె. సత్యనారాయణ, శ్రీ ఎ. నరసింహశర్మ, శ్రీ వెంకట సుబ్బయ్య, స్టేటు కాంగ్రెసులో ప్రజలు మిక్కుటంగా చేరి ప్రజాప్రభుత్వాన్ని స్థాపించుటకు పని చేయవలసినదిగా కోరారు.

జులై 1 వ తేదీన నవాబుగారు చేసిన ప్రకటన అసంతృప్తిగానున్నా, భారత రాజ్యాంగ పరిషత్తులో బంగనపల్లె ప్రవేశించుననినవాబుగారు చేసిన ప్రకటన యెడల సంతోషం వెలిబుచ్చుతూ, సంస్థాన ఉద్యోగస్థులు ప్రయోజన వోటింగు ద్వారా త్వరలో ఎన్నికలు జరుపుమని కోరారు. త్వరలోనే బంగనపల్లె రాజకీయ మహాసభను జరుపుటకును, ఆ సభకు డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారిని ప్రారంభకులుగానుండ గోరుచూ తీర్మానించారు.

రాజ్యాంగ చిత్తుచట్టమును తయారుచేయుటకు శ్రీ నివర్తి. వెంకటసుబ్బయ్య, (యం. యల్. ఎ) శ్రీ పెండికంటి వెంకట సుబ్బయ్య, శ్రీ యం. వెంకట సుబ్బారెడ్డి, శ్రీ ఎ. నాగభూషణంగార్లు గల ఉపసంఘమును ఎన్నుకొన్నారు. మరొక ఉపసంఘము ఆర్థికాభివృద్ధి కార్యక్రమ నివేదికను తయారుచేయుటకు ఏర్పాటు చేశారు.

రాత్రి భీమునిపాడు బుర్రకథదళంవారు, శ్రీ నేతాజీ సుభాష్‌బోసు. ఆజాద్ హింద్ ఫౌజు చరిత్రలను బుర్రకథగా చెప్పారు.

# రాజకీయ ఖైదీల విడుదల

## వెంటనే జరగాలని
### హరిసర్వోత్తమ రావుగారి ప్రకటన

మద్రాసు, ఆగస్టు 4—

ఆంధ్రమహాసభ కార్యనిర్వాహక సంఘాధ్యక్షుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు ఈక్రింది ప్రకటన చేస్తున్నారు.

"ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నాం. ఆనాడు దేశంలో నూతనశోభ ఏర్పడుతుంది. బానిస భారత జాతి స్వేచ్ఛావాయువులు పీలుస్తుంది. భారత ప్రజానీకం ఇకనుండి ఐక్యమార్గంలో ముందడుగు వేస్తుంది. కారుచీకట్లు పోయి కాంతిరేఖలు కానవస్తున్నవి.

"ప్రస్తుతం కాంగ్రెస్‌వారు అధికారంలో ఉన్నారు. విదేశీయుల పాలనలో కారణంలేకుండా, విచారణలేకుండా, కాంగ్రెస్ నాయకులు కూడా ఒకప్పుడు అనేక బాధలు పడ్డారు. అంతేకాదు, అనేక అనుభవాలనుకూడా గడించారు. అనేక కారణాలవల్ల-వాటి విషయం నే నిప్పుడు చర్చించదలచలేదు — విదేశీయులు ఉపయోగించిన ఆయుధాలనే ప్రస్తుతం పరిపాలన చేస్తున్న కాంగ్రెసువారుకూడా తమ రాజకీయ ప్రత్యర్థులమీద ప్రయోగించవలసివచ్చింది. అయితే స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో రాజకీయ బందీలను, డిటిన్యూలను, విడుదల చేయవలసిన అవసరం ఉందనే విషయాన్ని కాంగ్రెసు నాయకులు గుర్తించకపోతే, బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిపిన పోరాటంలో తాము బోధించిన సిద్ధాంతాలకే ప్రస్తుతం వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని బుజువౌతుంది.

"రాజకీయ బందీలను విడుదలచేయడంవల్ల కాంగ్రెసు పలుకుబడి హెచ్చడమే కాకుండా దేశంలోని నూతనరాజకీయ వాతావరణాన్నిబట్టి రాజకీయబందీలు తమ అభిప్రాయాలను మార్చుకోవడమే గాకుండా జాతీయ పురోభివృద్ధికిగాను నూతన కార్యవిధానాలు అవలంబించడానికి కూడా వీలు కలుగుతుంది.

"మద్రాసు రాష్ట్రం విషయంలో నేనొకసంగతి చెప్ప దలచుకొన్నాను. ప్రకాశం మంత్రివర్గం వారు తయారుచేసిన ప్రజారక్షణచట్టం శాసనరీత్యా ఇంకా ఉండటం గర్హనీయమైన విషయం. మన పరిపాలన మనం చేసుకుంటున్నప్పుడు. ప్రజాస్వామిక సూత్రాల ప్రకారం మనవ్యవహారాలు మనం చేసుకుంటున్నప్పుడు అలాంటి శాసనం ఉండవలసిన అవసరంలేదు. స్వాతంత్ర్య దినోత్సవంలోగానే ఆశాసనాన్ని ఆత్యవరంగా రద్దు చేయాలి. మామూలు ఖైదీలకన్నా, త్రాగుబోతు నిర్బంధితులకన్నా, రాజకీయ ఖైదీలను నిర్బంధించడం చాలా అన్యాయం. ఈనాడు రాజకీయంగా తిరుగుబాటు చేసినవారు కొంతకాలానికి దేశపాలకులు అవుతారు" అని నేను ఏనాడో చెప్పాను. అదీగాకుండా రాజకీయ ప్రత్యర్థుల సమాధానపడడం కలిగి ఉండటం చాలా అవసరం. మన రాజకీయ ప్రత్యర్థిని యథార్థంగా గుర్తించి, వారి ప్రతిమతనను ఓర్పుతో సహించకలిగిననాడే, ప్రజాస్వామ్య విధానంలో జీవితం గడపడానికి అర్హులమవుతాం.

"ప్రత్యర్థులకు మనం ఎంత సుముఖత్వంగా ఉంటే వారివల్ల మనకు అంత తక్కువ అపకారం జరుగుతుంది ఈ విషయాన్ని ప్రభుత్వంవారు గుర్తిస్తారని. అహింసా సిద్ధాంతాన్ని తు త తప్పకుండా అమలుపరుస్తారని తలుస్తాను."

# విపణి వీధి

సవరను రేటు

మద్రాసు, ఆగస్టు 6—

| | | రు. అ. పై. |
|---|---|---|
| సవరం బిల్లరధర | | 78- 4-0 |
| పొడి బంగారం | | 109- 0-0 |
| మూసా బంగారం | | 107-12-0 |
| వెండి వందతులాలు | | 176- 8-0 |
| వెండి తులం | | 1-12-6 |
| **ఆముదం** | | |
| బారువ | | 845- 8-0 |
| **పంచదార** | | |
| 2 అందరు "ఉయ్యూరు" | | 65- 7-0 |
| **వేరుశెనగగింజలు** | | |
| (531 పౌనులు) మెషిన్ సరకు కొత్తది "బజారు ధర" | 147- 0-0 | 150- 0-0 |
| "ఆఫీసు" | | 153-0-0 |
| **వేరుశెనగనూనె** | | |
| బజారు ధర (రెడి) | 317- 0-0 | 322- 0-0 |
| **కొబ్బరినూనె** | | |
| (36 పౌనులు) గల డబ్బి 1 కి | | 29- 0-0 |

న్యూయార్కు ప్రత్తి [అక్టోబర్]

ఆగస్టు, 5—

| | |
|---|---|
| నేటి ఓపెనింగు | 33.08 |
| నేటి క్లోజింగు | 33.48 |

1947 సర్వజిత్‌నామ సంవత్సర
అధికశ్రావణ బహుళ పంచమి
గురువారం ఆగస్టు 7-వ తేదీ
పంచమి పగలు 11-2 గంటలవరకు
రేవతి నక్షత్రం తె॥ 4.47 గంటలవరకు
వర్జ్యం: సా॥ 4-31 నుంచి 6-9 గంటలవరకు

## మద్రాసు రేడియో
### గురువారం, ఆగస్టు 7

211 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం, 7-10 రికార్డులు. 7-30 మాధ్రి మంగళం రామచంద్రన్ (గాత్రం). 8-15 టాకీగీతాలు (రికార్డులు). 8-30 టి. కేశవులు (ఫిడేలు). మధ్యాహ్నం 1-0 మహిళా మండలి (తెలుగు). 2-5 వీణ, 2-15 హైస్కూలు విద్యార్థులకు కార్యక్రమం (తెలుగు). 2-45 శాంతాఆప్టే (రికార్డులు). సాయంకాలం 4-0 ఎలిమెంటరీస్కూలు పిల్లలకు కార్యక్రమం (తెలుగు). 5-30 పి. ఎస్. గోవిందస్వామిపిళ్ళై (నాగస్వరం). 6-20 సుందరి తంపి (గాత్రం). రాత్రి 7-15 హీరాబాయి బరోడేకర్ (రికార్డులు). 7-45 మహనీయసంస్థలు, "అఖిల ఆసియా మహాసభ" (తెలుగులో ప్రసంగం). 8-15 రాగం, తానం, పల్లవి, ఎస్. వి. పార్థసారథి. 41-32 మీటర్లలో: సాయంకాలం. 6-30 గంటలకు గ్రామస్థులకు కార్యక్రమం (తెలుగు). రాత్రి 7-30 "పట్నవాసం" (తెలుగు). సీరియల్ నాటకం రచన:- పాలగుమ్మి పద్మరాజు.

# తెనాలిలో మంత్రి శ్రీ చంద్రమౌళిగారు

## ఢిల్లీ విశేషాల వివరణ

తెనాలి, ఆగస్టు 3—

మంత్రి కల్లూరి చంద్రమౌళిగారు ఢిల్లీ నుండి మద్రాసుకుపోతూ తెనాలిలో 2 వ తేదీన దిగారు. పలువురు మిత్రులు, జిల్లాబోర్డు, మునిసిపల్ అధికారులు మంత్రిగారికి స్టేషన్ వద్ద స్వాగతమిచ్చారు. శ్రీ పిడ్డమూడి గోపాలకృష్ణయ్యగారి ఆతిథ్యము పొంది మధ్యాహ్నం వారి స్వగ్రామం మోటారులో వెళ్లి సాయంకాలం తెనాలి వచ్చారు.

మిత్రుల యిష్టాగోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ చంద్రమౌళిగారు ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినం చాలా వైభవోపేతంగా జరుపుటకు ఢిల్లీలో యేర్పాట్లు జరుగుతున్నవని, కాంగ్రెసు హైకమాండు వారు జాతీయ మంత్రివర్గాన్ని ఏర్పరచడంలోనేమి, తదితర నియామకాలలోనేమి పార్టీదృష్టితోగాక జాతీయ దృక్పథంతో సంచరించారని, చెప్పారు. బాబు రాజేంద్రప్రసాద్ ప్రజాపరిషత్పతి ప్రతిపత్తిని పెంచుచు దేశ గౌరవానికి తగినట్లు అధ్యక్షులుగా నిర్వహిస్తున్నారని, పండిట్ నెహ్రూ ఇండొనీషియా విషయంలో ప్రప్రథమంగా ప్రపంచంలో జోక్యం కలుగజేసుకొని మిత్రరాజ్య సమితికి విజ్ఞప్తి పంపడంలో ప్రపంచ జాతులన్నిటికి ఇండియాపై గౌరవము యినుమడింప జేసిందని అన్నారు.

రాత్రికి శ్రీ వెలువోలు సీతారామయ్యగారింటిలో శ్రీ చంద్రమౌళిగారు విందారగించి మెయిలులో మద్రాసు వెళ్ళారు.

# హిందూస్థానీ పరీక్షలు

## ఆగస్టు 23, 24 తేదీలకు వాయిదా

మద్రాసు, ఆగస్టు 2—

శ్రీ మోటూరు సత్యనారాయణగారు (దక్షిణ భారత హిందీ ప్రచారసభ కార్యదర్శి) కింది ప్రకటన చేస్తున్నారు:

"భారత స్వాతంత్ర్య దినోత్సవం జరపడం కోసం ప్రభుత్వంవారు ఆగస్టు 15,16 తేదీలు సెలవు రోజులుగా ప్రకటించారు. విదేశరాజ్యాధికారం, విదేశ భాషా సంస్కృతులు నాటితో అంతమైనట్లు సూచించడానికి హిందీ ప్రచారకులు, హిందీవిద్యార్థులు ఉచితరీతిని ఉత్సవంచేస్తారు. హిందీ ప్రచారసంఘంవారు ఉత్సవ కార్యక్రమం తయారుచేశారు. వారు దానిని త్వరలో అందరికి అందజేస్తారు.

"ఈ నెల 16,17 తేదీలలో జరపడానికి యిదివరలో నిర్ణయింపబడ్డ హిందూస్థానీ పరీక్షలు 23, 24 తేదీలకు మార్చబడ్డవి. పరీక్ష వ్యవస్థాపకులు, విద్యార్థులు దయచేసి ఈ మార్పును గుర్తింపకోరుతున్నాను."





క్యాటలాగు ఉచితం! ఒరిజినల్ క్యాటలాగు ఉచితం!
రంగూన్ వెంగపేశ డైమండ్స్
అండ్
బేబీ స్పెషల్ డైమండ్స్
(కాంతికి ఖ్యాతి గాంచినవి)

సరాఫ్ వ్యాపారులందరివద్దను లభించును.
ప్రొప్రయిటరు: పి. నంబి నాయుడు
షరాఫ్ మర్చంట్ - బిగ్ బజార్ - తిరుచినాపల్లి
షరా:— ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఇంగ్లీషులోనే వ్రాయాలి

శాంతి...సంపూర్ణ ఉపశాంతి!



గ్రైపిజ్ పిల్లల జీర్ణకోశ వ్యాధులకు
స్మిత్ స్టేనిస్ట్రీట్ అండ్ కంపెనీ లిమిటెడ్ కలకత్తా, బొంబాయి, మద్రాసు, [illegible]
SSK 147 T-G

కుష్టు ★ బొల్లి
అన్నిరకముల కుష్టులకు, బొల్లి వ్యాధులకు, ఇతర చర్మ వ్యాధులకు గ్యారంటీగా పనిచేయుచున్నవి
మా ఔషధరాజములే!!




క్రొత్తగా అచ్చువేయబడిన మా తెలుగు పెద్ద కేటలాగులు, 10 బాషలలో ముద్రించియున్న కేటలాగులు, యోగ్యతాపత్రములు ఉచితము!
రెడ్డి & కో.,
(రిజిస్టర్డ్)
H. O. గోపాలపురం
(వయా) తణుకు, తూర్పుగోదావరి జిల్లా


Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Republic" Press, 144, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 187
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శుక్రవారం 8-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

## లండన్ పాకిస్థాన్ వాదులలో హృదయ పరివర్తనం

(మన విలేఖరి) లండన్, ఆగస్టు 7—

ఆగస్టు 15 వ తేదీన జాతీయ పతాక ప్రతిష్ఠాపనోత్సవంలో పాల్గొనవలెనని లండన్‌లోని పాకిస్థాన్ వాదులు నిర్ణయించారు. గతాన్ని విస్మరించి, ఇండియన్ డొమినియన్‌తో అత్యంత స్నేహపూర్వకంగా వ్యవహరించగలమని పాకిస్థాన్‌వాదులు నాతో అన్నారు.

# అమెరికా మధ్యవర్తిత్వానికి ఇండొనీసియా వైముఖ్యం

## ఏదో ఒకదేశం జోక్యంతో సమస్య పరిష్కారం కావాలని ప్రధాని షరిఫుద్దీన్ ప్రకటన

### అంతిమ పరిష్కారం ఇండియా, సయాం, ఫిలిప్పీన్సు ప్రతినిధుల సమేతంగా మిత్రరాజ్యసమితి సంఘం వస్తేనే సాధ్యమని హెచ్చరిక

### మధ్యవర్తిత్వం నెరపడానికి యునైటెడ్‌స్టేట్సుతో పాటు ఆస్ట్రేలియా సన్నద్ధత

బటేవియా, ఆగస్టు 7—

ఇండొనీసియా సమస్యను అంతిమంగా పరిష్కరించడానికై ఒక పరిష్కార సంఘాన్ని నియమించవలసిందిగా మిత్రరాజ్యసమితిని రిపబ్లికన్ ప్రభుత్వం కోరగలదని నేడు జోగ్జకార్తాలో ప్రధాని షరిఫుద్దీన్ అన్నారు.

అంతర్జాతీయ పరిష్కార సంఘం విచారణ సలపనిదే ఇండొనీసియా సమస్య పరిష్కారం కాబోదని వివరిస్తూ, అట్టి సంఘంలో అమెరికా, బ్రిటన్ ఆస్ట్రేలియా, ఇండియా, ఫిలిప్పీన్సు, సయామ్‌లకు ప్రాతినిధ్యం వుండాలని కూడా డాక్టర్ షరిఫుద్దీన్ అన్నారు.

ఈ సందర్భంలోనే మధ్యవర్తిత్వం నెరపగలనని అమెరికా చేసిన ప్రతిపాదనను రిపబ్లిక్ ప్రభుత్వం ఆమోదించవచ్చుననికూడా ప్రధాని సూచించారు. ఈ విషయమై నేడు రిపబ్లికన్ మంత్రివర్గం సమాలోచనలు సాగిస్తున్నది.

ఇండొనీసియాకు వచ్చి అక్కడి "వాస్తవిక పరిస్థితులను" గమనించడంకోసం పరిశీలకులను పంపవలసినదిగా ఇండొనీసియన్ రిపబ్లిక్ 14 విదేశ ప్రభుత్వాలను కోరిందని రిపబ్లికన్ మంత్రివర్గం ప్రతినిధి గత రాత్రి అన్నారు.

ఈ ప్రతినిధి ఇంకా ఇలా అన్నారు:—

భద్రతాసంఘాన్ని తాము ఇండొనీసియాకు పంపవలసినదిగా కోరిన విచారణసంఘంలోని సభ్యులుగాక అదనంగా అరబ్ రాజ్యాలనుకూడా ఇండొనీసియా రిపబ్లిక్ ఆహ్వానిస్తున్నది. రిపబ్లిక్ ఆహ్వానించిన 14 రాజ్యాలు ఇవి: రష్యా, ఫ్రాన్సు, చైనా, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్, ఈజిప్ట్, సిరియా, లెబనాన్, సౌదీ అరేబియా, పర్షియా, ఇండియా, పాకిస్థాన్, సయాం, ఫిలిప్పీన్సు.

ఇండొనీసియా సమస్యపై తాను మధ్యవర్తిత్వం నెరపగలనని అమెరికా చేసిన ప్రతిపాదనను బటేవియా రేడియోద్వారా రిపబ్లికన్ ప్రధాని డాక్టర్ షరిఫుద్దీన్‌కు బటేవియాలోని అమెరికన్ రాయబారి మిస్టర్ ఫుట్ గతరాత్రి తెలియజేశారు.

అమెరికా ప్రతిపాదన విషయమై నేటి పదయాన రిపబ్లికన్ ప్రభుత్వం చర్చిస్తున్నట్లు తెలిసింది.

నేడు జోగ్జకార్తాలో ఒక ప్రకటనచేస్తూ పరిష్కార సంఘాన్ని మిత్రరాజ్యసమితి నియమించనిదే ఇండొనీసియా సమస్య పరిష్కారం కాబోదని అన్నారు.

ఈ సందర్భంలోనే జోగ్జకార్తానుంచి రిపబ్లికన్ ప్రభుత్వ కార్యాలయాన్ని సుమత్రాలోని పడాంగ్‌కు ఈశాన్యంగా 60 మైళ్ల దూరంలోనున్న బుకిటింగికి మార్చేందుకు సన్నాహాలు పూర్తి అయినవని కూడా డాక్టర్ షరిఫుద్దీన్ అన్నారు. ఇక్కడే రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు మిస్టర్ హట్టా తన కార్యాలయాన్ని ప్రారంభించి నడుపుతున్నారు. ఇక్కడనుంచి జోగ్జకార్తాకు రేడియో ద్వారా అనుక్షణం వర్తమానాలను మిస్టర్ హట్టా తెలుసుకొంటూనే వున్నారు. ఈ విషయాన్ని వివరిస్తూ జోగ్జకార్తాకు పడమరగా 80 మైళ్ల దూరంలో వున్న కరంగాన్‌జాన్‌పై పు కొండాంగ్ నుంచి డచ్చివారు దాడిని ప్రారంభించిన పిదప ఎట్టి విపరీత పరిస్థితులనైనా ఎదుర్కొనడానికై రిపబ్లికన్ సేనలు సంసిద్ధంగానున్నవని కూడా డాక్టర్ షరిఫుద్దీన్ అన్నారు.

### ఆస్ట్రేలియా ప్రతిపాదన

డచ్చి ఇండొనీసియా వివాదంలో అమెరికాతోకలసి మధ్యవర్తిగా పని చేయడానికి తాను సంసిద్ధంగా వున్నానని నేడు ఆస్ట్రేలియన్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రతిపాదనను అధికారపూర్వకంగా రేడియోద్వారా రిపబ్లికన్ రాజధాని జోగ్జకార్తాకు ఆస్ట్రేలియన్ ప్రభుత్వం పంపింది.

ఇండొనీసియా వివాదంలో పరిష్కారం జరగవలెననియే భద్రతాసంఘం నిర్ణయించిందిగాని మధ్యవర్తిత్వం సాగించవలెనని కాదని, అందుచేత ఇండొనీసియా సమస్యను పరిష్కరించడానికై అమెరికాతో చేరడానికి తాను సంసిద్ధంగా వున్నానని ఈ ప్రకటనలో ఆస్ట్రేలియా వివరించింది.

### డచ్చివాణిజ్య బహిష్కరణ

#### ఆస్ట్రేలియన్ ట్రేడ్‌యూనియనుల నిర్ణయం

బటేవియా, ఆగస్టు 6—

ఒకవ్రక్క యుద్ధవిరమణ ఉత్తరువును ఉల్లంఘించారని పరస్పరం డచ్చివారు, ఇండొనీసియనులు ఆరోపణ, ప్రత్యారోపణలు చేసుకొంటున్న సమయంలో ఆస్ట్రేలియన్ ట్రేడ్ యూనియనులు హాలెండ్‌తో వాణిజ్యాన్ని విచ్ఛేదించడానికి నేడు చేసుకొన్న నిర్ణయంపట్ల ఆస్ట్రేలియాలోని డచ్చి రాయబారి తీవ్రమైన ఆందోళనను వెలిబుచ్చారు.

నేడు ఇతడు ఆస్ట్రేలియన్ ప్రధానిని కలుసుకొన్నారు. డచ్చి ఓడలను ఎగుమతి దిగుమతుల నిషేధించిన ట్రేడ్ యూనియనుల నిర్ణయాన్ని ఆస్ట్రేలియన్ ట్రేడ్ యూనియనుల కౌన్సిల్ సెక్రటరీ మిస్టర్ ఆల్బర్ట్ మాంక్ సమర్థించారు.

### అమెరికాపై డచ్చి కమ్యూనిస్టుల విమర్శ

ఇండొనీసియాలో డచ్చి ప్రభుత్వ విధానం అశాంతికి, అంతర్యుద్ధానికి దోహదమీయగలదనీ అమెరికా మధ్యవర్తిత్వం కారణంగా హాలెండ్ అమెరికాకు దాసానుదాసురాలుగా వుండే పరిస్థితి తప్పదనీ డచ్ కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం నేడు అన్నది.

ఈ సమస్య భద్రతాసంఘం ఆధ్వర్యాన హాలెండ్, ఇండొనీసియాలు ముఖాముఖిని పరిష్కరించుకొనవలసిన ఉత్తమమనీ, సంవత్సరాంతం లోపుగా డచ్చిబలాలు ఇండొనీసియానుంచి ఉపసంహరించబడాలనీ సూచించింది.

### మార్షల్ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 6—

అమెరికా మధ్యవర్తిత్వానికి అంగీకరించగలవనీ ఉభయ పక్షాలు తెలిపినంతనే అమెరికానుంచి మధ్యవర్తిత్వ సంఘ సభ్యులు బయలుదేరగలరని విదేశాంగ మంత్రి మిస్టర్ జార్జిమార్షల్ నేడు ప్రకటించారు.

### షారియర్ రాకలో విలంబన

న్యూయార్క్, ఆగస్టు 6—

మాజీ ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ షారియర్‌ను కలుసుకొనడానికి వచ్చిన భారత రాయబారి కార్యాలయోద్యోగులు, ఇతర సంస్థల ప్రతినిధులు విమానంలో షారియర్ రాకపోవడంతో ఆశాభంగం పొందారు.

అయితే ఆయన కైరోలో దిగాడని, ఆ తర్వాత న్యూయార్క్‌కు బయలుదేరి వస్తాడని తెలిసింది.

### బొగ్గుగనిలో సుల్తాన్ ఆభరణాలు

బటేవియా, ఆగస్టు 6—

సుమత్రా వాయవ్యకోస్తాలోని టాక్లోజిసం దగ్గర ఒక బొగ్గుగనిలో సియాకు సుల్తాన్ నగలు డచ్చిసేనలకు కనిపించినవని నెదర్లెండ్సు న్యూస్ ఏజన్సీ నేటి రాత్రి ప్రకటించింది.

### డచ్చి విమానాల నిషేధం

హేగ్, ఆగస్టు 6—

ఇండియా మీదుగా డచ్చి కె. ఎల్. ఎం. విమానాల ప్రయాణంపై విధించిన నిషేధాజ్ఞను తొలగించే విషయమై ఇండియా ప్రభుత్వంతో న్యూఢిల్లీలోని డచ్ రాయబారి జరిపే సంభాషణలు సాగిస్తున్నమాట నిజమేనని నేటి డచ్చి విదేశాంగ కార్యాలయం అధికారపూర్వకంగా ప్రకటించింది.

### బొంబాయి రేవులో డచ్చి నౌకలు

బొంబాయి, ఆగస్టు 6—

బొంబాయి రేవులోవున్న డచ్చిఓడ 'లాంబోక్' యుద్ధసామగ్రిని దేనినీ గొనిపోదని పోర్ట్‌ట్రస్ట్ అధికారులు హామీఇచ్చినపిదప ఆ ఓడను రేవునుంచి వెళ్ళనివ్వడానికి [illegible] అనుమతించారు.

## బ్రిటన్ ఆర్థిక దుస్థితి

### 1940 లో నాజీ దండయాత్ర ప్రమాదంతో పోలిన జాతీయ ప్రమాదమని ప్రధాని అట్లీ హెచ్చరిక

#### జాతికి జాతి కఠోరవ్రత ధారణచేసి, సమధిక త్యాగాలను చేయాలని ఉద్బోధ

లండన్, ఆగస్టు 6—

ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామం మూలంగా 1940 లో బ్రిటన్ మహా విపన్న పరిస్థితిలో పడినప్పుడు కొలదిమంది వ్యక్తులు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, ప్రతిభ, త్యాగాల మూలంగా ఆ పరిస్థితినుంచి మనం గడిచి గట్టెక్కగలిగాం. నేడు బ్రిటన్ మరొక మహా యుద్ధ ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నది. ఎవరో కొలదిమంది చేసే కృషిమూలంగా ఈ పోరులో గెలుపొందలేము. బ్రిటిష్‌ప్రజలు యావన్మందీ సమష్టిగా ప్రయత్నించినపుడే దీనిలో విజయం సాధించగలం. ఈ సమష్టి యత్నానికి బ్రిటిష్‌వారు సిద్ధపడగలరనే— తిరిగి మనం విజయం పొందగలమనే నేను విశ్వసిస్తున్నాను" అని బ్రిటిష్‌ప్రధాని మిస్టర్ క్లెమెంట్ అట్లీ కామన్సుసభలో నేడు ఎదుర్కొంటున్న ఆర్థిక విషమ పరిస్థితిపై జరిగిన ప్రధానచర్చను ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు.

పరిస్థితిని అధిగమించడానికై బ్రిటన్ ప్రభుత్వరంగాలను గురించి మిస్టర్ ప్రధాని సూచనలివి:

కొంతమంది కార్మికులు మామూలుకంటె ఎక్కువ కాలపరిమితిలో పనిచెయ్యాలి.

బొగ్గుగనుల కార్మికులను రోజుకు అర గంటయేగాక అదనంగా మరొక గంట పనిచెయ్యవలసిందిగా ఆదేశించాలి.

హెచ్చించడంలో సహకరించ నిరాకరించే వారు, ఉత్పత్తిని హెచ్చించడానికి అవకాశం అసమర్థంగా వ్యవహరించే సంస్థలను ప్రభుత్వం శిక్షిస్తుంది. బొగ్గు, ఉక్కుల ఉత్పత్తి హెచ్చించే సందర్భంలో గరిష్ఠ ప్రమాణం విధించబడుతవి.

స్వదేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తి హెచ్చించాలి. వలసరాజ్యాల సంపదలను పెంచడానికి కొత్తయత్నం జరగాలి. బ్రిటన్ సేనల్ని ఇంకా తగ్గించబడవచ్చు. అలాగే పరిస్థితి సంభవించేపక్షంలో కాయకష్టం చేసే కార్మికులకుమాత్రం కొంత సదుపాయం ఉండి, సరఫరాలను పరిమితం చెయ్యడం, హోటళ్లలోను, రెస్టారెంట్లలోను విలాసాలకోసం, సంపన్నులకోసం జరిగే వస్తువులను తయారుచెయ్యడం కొంత నిరోధిస్తారు.

దిగుమతులు:— డాలర్లు ముఖ్యమైన ఖాద్యధాన్యాలను కొనుక్కొనడానికే వినియోగించబడి దిగుమతులు చాలామట్టుకు తగ్గించివేయబడతవి. అంటే ఒకేపద్ధతి ఆహారానికి విసిగి విదేశాలనుంచి దిగుమతి అవుతున్న ఖరీదువైన భోజన పదార్థాలు తిరిగి మటుమాయమౌతాయి. విదేశీయ చలనచిత్రాలకోసం అవుతున్న వ్యయంకూడా తగ్గించివేస్తారు.

ఎగుమతులు:— ఎగుమతులు యుద్ధాత్పూర్వం సాగిన విస్తృతికంటె వచ్చే సంవత్సరం మొదటి భాగంలో నూటికి 140 వంతులు, రెండవ అర్ధభాగంలో నూటికి 160 వంతులు హెచ్చింపు.

విదేశాలలోను బ్రిటిష్ సైన్యం నుంచి 2,00,000 మందిని వచ్చే ఏప్రిల్ లోపుగా విడుదల చెయ్యడం ద్వారాకూడా ఆర్థిక పరిస్థితి చక్కబరచడానికి యత్నించండి.

ప్రయివేటు మోటారుకారు యజమానులకు, ప్రయాణీకులకు ఇప్పుడు ఇవ్వబడుతున్న పెట్రోల్ రేషన్ ఇంకా తగ్గించబడుతుంది. బ్లాక్‌మార్కెట్లో వ్యాపారం చేసేవారిపై ప్రభుత్వం చర్య తీసుకొంటుంది.

ఈ సూచనలన్నీ విన్న సాధారణ ప్రజలు "ఎక్కువ పని—తక్కువ భోజనం—ఇదే వీటి అంతరార్థం" అంటారు.

బ్రిటన్ డాలర్ పరిస్థితిని గురించి చర్చించడానికి అమెరికా సిద్ధంగా వున్నదనికూడా మిస్టర్ అట్లీ అన్నారు. ప్రపంచం అంతటా ఏర్పడిన డాలర్‌కొరతే ప్రస్తుతం బ్రిటన్ ఆర్థిక విషమపరిస్థితికి కారణమని బ్రిటిష్ ప్రధాని సందించారు.

### చర్చ

బ్రిటన్ ఆర్థిక స్థితిగతులపై కామన్సు సభలో రెండురోజుల చర్చ నేడు ప్రారంభమైన సమయాన సభాభవనంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడి వుంది. ప్రేక్షకుల గ్యాలరీలు క్రిక్కిరిసి పోయినవి.

[illegible] సభ్యుల కోరికపైనే ఈ చర్చ [illegible]. మాజీ బ్రిటిష్ [illegible] మంత్రి మిస్టర్ ఆలివర్ స్టాన్లీ కన్సర్వేటివ్ ప్రతిపక్షం తరపున చర్చను ప్రారంభిస్తూ అమెరికా దయాదాక్షిణ్యాలపైనే బ్రిటన్ ఆధారపడి వుండవలసిన పరిస్థితి సంభవించరాదన్నారు. అట్టి పరిస్థితికి బ్రిటిష్ ప్రజానీకం సమ్మతించబోదన్నారు.

బ్రిటిష్ ప్రజల యోగక్షేమాల నిమిత్తం ఎట్టి చర్యలను తీసుకోవడం సమంజసమని బ్రిటిష్ ప్రధాని నేటి మధ్యాహ్నం సూచించనున్నారో, ఆ చర్యలు సంవత్సరం క్రితం తీసుకోవడమే సమంచితమై వుండేదన్నారు.

కొన్ని వారాల క్రితం వరకు బ్రిటన్ ఆకాశం నుంచి ఏదో అమృతభాండం పడగలదనే వైఖరినే అవలంబిస్తూవచ్చిందని, ఈ వైఖరి మూలంగా ప్రజలకు నైరాశ్యం, ఆవేదన మాత్రమే మిగిలినవనీ మిస్టర్ స్టాన్లీ అన్నారు.

అమెరికా ఇచ్చిన ఋణం ఏ అంచనాలనుబట్టి చూచినప్పటికీ నాలుగు సంవత్సరాలపాటు వినియోగం కావలసివుండగా ఒక్క సంవత్సరంలో పూర్తిగా వినియోగించి వేయబడుతున్నదని విమర్శించారు. ప్రభుత్వం ఈ పరిస్థితి సంభవించకుండా వారించి వుండవలసిందన్నారు.

గత రెండేళ్లలోను ఇన్‌ఫ్లేషన్‌కు దోహదమిచ్చి, బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థ తారుమారుచేసిన "పాతకానికి" బాధ్యుడు బ్రిటిష్ కోశాంగమంత్రి మిస్టర్ హ్యూడాల్టనే అని నిందించారు.

ప్రభుత్వపు సెక్యూరిటీలలో పెట్టుబడివల్ల తమ ద్రవ్యానికి ఎట్టి భయం వుండబోదని ఆశించిన ప్రజలు సెక్యూరిటీలలో విలువ తగ్గడంమూలంగా సెక్యూరిటీలలో పెట్టిన సొమ్ములో అరవవంతు నష్టపడ్డారనీ, శాంతికాలంలో ఇంతటి మహా విపర్యయం ఇదివరకెప్పుడూ సంఘటిల్లలేదనీ చెప్పి, మిస్టర్ స్టాన్లీ ఇలా అన్నారు:

"ఈ ఆర్థికదుస్థితి నుంచి తప్పించుకొనడానికి కఠోరవ్రతధారణ తప్ప మరొకమార్గంలేదని మేము గ్రహించాం."

"ఆంగ్లో అమెరికన్ ఋణం ఒడంబడికలో బ్రిటన్ తనకు కావలసిన వస్తుసామగ్రి కొనుగోలు విషయాలలో అమెరికాకు వ్యతిరేకంగా పక్షపాత భావాన్ని ప్రకటించరాదన్న షరతుకు అర్థం ఇతర దేశాలనుంచి బ్రిటన్ తనకు అవసరమైన సరకు కొనరాదననమే కాగలదు."

"ప్రభుత్వం ఈ పరిస్థితిలో ఏమి చెయ్యదలచుకొన్నది? దేశం సర్వనాశనమై పోతూ వుండగా ప్రభుత్వం చూస్తూ ఊరుకోరాదు.

"ఏ చర్యతీసుకోకుండా ఉపేక్ష వహించడంవల్ల జాతి విధ్వంసమై పోగలదు. ప్రపంచానికి అనభిలషణీయం, అపరిమితంగా మనకు అసాధ్యం అయిన బాధ్యతలనుంచి మనకు విముక్తి కలిగించడానికి ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలి.

"బ్రిటన్ విమోచనానికి ప్రభుత్వం పట్టిన చర్యలు అవసరమని ప్రతిపాదించినప్పటికీ, వాటిని మేము సమర్థిస్తాం. [illegible] ఏమి చెయ్యవలచుకొనలేదు. కాని బ్రిటన్ రక్షణ మాత్రం దేనికైనా సర్వసంసిద్ధులమై వున్నాం."

### అట్లీ ప్రసంగం

బ్రిటన్ ఆర్థిక దుస్థితిపై కామన్సు సభలో ప్రకటన చెయ్యడానికి ప్రధాని మిస్టర్ అట్లీ లేచినప్పుడే ప్రభుత్వం పట్ల అభిమానం గల సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

ప్రతిపక్ష నాయకుడు మిస్టర్ విన్‌స్టన్ చర్చిల్ సోమవారంనాడు చేసిన ఉద్వేగపూరిత ప్రసంగానికి తాను ఆనాడు సమాధానమివ్వదలచుకొనలేదని మిస్టర్ అట్లీ అన్నారు. ఇతరదేశాలలో ప్రతికూల పరిణామాలవల్ల కొన్ని మార్పులు ఆయన

(మిగతా 3 వ పేజీలో)

## భోపాల్ నవాబ్

### ఒకదారికి వస్తున్న సూచనలు

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఆగస్టు 6—

ఇండియన్ యూనియన్‌తో తగు ఒడంబడికలు చేసుకుని, యూనియన్‌లో భోపాల్ సంస్థానం చేరగలదని తాజా వార్తలవల్ల తెలుస్తున్నది.

నిన్న, నేడుకూడా వైస్రాయి లార్డ్ మౌంట్‌బాటెన్‌తో భోపాల్ నవాబు జరిపిన సమాలోచనల ఫలితంగా ఈ నిర్ణయం జరిగిందట.

అయితే, హైదరాబాదు సంస్థానం సంగతి ఇంకా తేలనేలేదు.

ఇండియన్ యూనియన్‌లో చేరడానికి ఆరు ముస్లిం సంస్థానాలు అప్పుడే నిర్ణయించినవి. భోపాల్‌కూడా ఇండియన్ యూనియన్‌లో చేరడానికి నిర్ణయించిన పక్షంలో జావోర్, బాల్పూర్, తదితర సంస్థానాలుకూడా యూనియన్‌లో చేరగలవని తెలుస్తున్నది.

రాంపూర్‌లో ఎలాంటి కల్లోలం ప్రజ్వరిల్లినా, లోగడ తాను నిర్ణయించినట్లుగా, ఇండియన్ యూనియన్‌లోనే చేరడానికి రాంపూర్ నవాబ్ స్థిరసంకల్పుడై వున్నారు.

మయూర్‌భంజ్, బస్తర్ సంస్థానాధీశులు ఇటీవల న్యూ ఢిల్లీ వచ్చినపుడు సంస్థానాల యూనియన్‌లో చేరడానికై తయారుచేయబడిన నియమావళిపై తమ తమ సంస్థానాల తరపున సంతకాలు చేసినారని తెలుస్తున్నది.

## శ్రీమతి విజయలక్ష్మి పండిట్

### మాస్కో వైమానికాశ్రయంలో ఇండియా రాయబారికి సోవియెట్ అధికారుల అఖండ సన్మానం

మాస్కో, ఆగస్టు 6—

స్వతంత్రభారత జాతీయపతాకం ఎగురుతూవుండగా, ఇండియన్ విమానంలో సోవియెట్‌రష్యాలో భారతీయ రాయబారిణిగా నియమించబడిన శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడు ఇచ్చటికి వచ్చింది.

నల్లటిటోపీ, తళతళా మెరుస్తున్న వెండి అంచులుగల నల్లటి చీరెతో, తెల్లటి చెప్పులతో, వెండివలె మెరుస్తున్న ఉన్నికోటుతో ఇండియన్ విమానంనుంచి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ దిగింది. శ్రీమతి పండిట్‌కు సోవియెట్ విదేశాంగ కార్యాలయానికి చెందిన వివిధ దేశాల రాయబారుల తాత్కాలిక కార్యదర్శి మిస్టర్ కొచెట్కాఫ్ స్వాగత మిచ్చారు. ఎర్రగులాబీల గుత్తిని సమర్పించారు. చిరునవ్వులు వెదజల్లుతూ ఆ గులాబీ గుత్తిని శ్రీమతి పండిట్ తీసుకొన్నది.

తదనంతరం శ్రీమతి పండిట్ కుమార్తె చంద్రలేఖ పండిట్ విమానంనుంచి దిగింది.

శ్రీమతి విజయలక్ష్మికి స్వాగతమివ్వడానికి మాస్కోకు 20 మైళ్ళ దూరంలో వున్న వైమానికాశ్రయానికి రష్యాలోని బ్రిటిష్ రాయబారి యఫ్. ఆర్. రాబర్ట్సు, మిసెస్ రాబర్ట్సు, రష్యాలోని కెనడా రాయబారి, న్యూజీలెండ్ రాయబారి, ఆస్ట్రేలియా రాయబారికూడా వచ్చారు.

తనకు స్వాగతమివ్వడానికి వచ్చినవారందరికి తనతోపాటు వచ్చినవారందరిని శ్రీమతి పండిట్ పరిచయం చేసింది.

ఇండియా రాయబారిణి పరివారంలో వచ్చిన మరొక యువతి శ్రీమతి పండిట్‌కు రకరకాల పువ్వులుగల మరొక గుత్తిని బహూకరించింది.

తదనంతరం కారులో ఎక్కి, సరాసరి తనకై ఏర్పాటుచేయబడిన హోటలుకు శ్రీమతి పండిట్ వెళ్ళింది. ఇక్కడికి వచ్చేటప్పటికి శ్రీమతి పండిట్‌కు జలుబుచేసింది. అందుచేత సరాసరి హోటల్‌లోకే వెళ్ళి, అక్కడనే రేపుకూడా విశ్రాంతి తీసుకోదలచింది.

ఇండియా రాయబారిణి సహాయకుడు మిస్టర్ ఎ. వి. పాయ్, రాయబారిణి ప్రధాన కార్యదర్శి [illegible], ఇండియా రాయబారిణి నివసించడానికి సోవియెట్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన భవనాన్ని చూడడానికి వెళ్లారు. అయితే ఈ భవనం అలంకారాలు ఇంకా పూర్తికాలేదు కనుక [illegible] శ్రీమతి పండిట్ హోటలులోనే [illegible].

[illegible] శ్రీమతి విజయలక్ష్మి [illegible].

శ్రీమతి పండిట్ ప్రయాణంచేసిన విమానంపై ఎగురుతున్న స్వతంత్ర భారత పతాకం, ప్రతివారిని ఆకర్షించింది. [illegible] ఆ పతాకాన్ని గురించి తనను అడిగినవారికి [illegible] అన్నారు.

## ఆస్తిపాస్తుల విభజన సమస్య

### ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య భేదాభిప్రాయాలు

#### మధ్యవర్తి పరిష్కారం కోరనున్న సూచన

న్యూ ఢిల్లీ, ఆగస్టు 6—

నేడు వైస్రాయి అధ్యక్షతను జరిగిన విభజన సంఘ సమావేశంలో ఆస్తిపాస్తుల విభజన నియమాలపై పాకిస్థాన్, ఇండియా ప్రభుత్వాలకు ఒడంబడిక కుదురలేదని, మధ్యవర్తి పరిష్కారానికి వదలాలని నిశ్చయించబడిందని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

వచ్చే వారం కాగల రాజ్యాధికారం అప్పగింతలకుపూర్వం జరిగిన తుది సమావేశం ఇదే. ఈ సమావేశంలో ఆస్తిపాస్తుల పంపకాన్ని గురించి వివిధ ఉపసంఘాలు పంపిన నివేదికలపై చర్చ జరిగినట్లు తెలుస్తున్నది.

ఉభయ ప్రభుత్వాలకు ఒడంబడిక కుదరనందున మధ్యవర్తి విచారణ సంఘం నిర్ణయానికి వదిలాలని నిశ్చయించబడింది. ఇండియా ప్రధాన న్యాయమూర్తి సర్ పాట్రిక్ స్పెన్సు అధ్యక్షతన మధ్యవర్తి విచారణసంఘం నెలకొల్పబడుతుంది. ఫెడరల్ కోర్టు న్యాయమూర్తి శ్రీ కానియా సభ్యుడుగా వుంటారు. పాకిస్థాన్ ప్రభుత్వం మరొకరిని నియమిస్తుంది.

తర్వాత వచ్చిన వార్త ఈ విధంగా తెలుపుతున్నది:—

"నేటి అంతిమ సమావేశంలో జరిగిన విభజన [illegible] ఆస్తిపాస్తుల పంపకం గురించి [illegible] సమస్యలు మధ్యవర్తి పరిష్కారానికి పంపబడగలవని తెలుస్తున్నది.

1,800 కోట్ల ప్రభుత్వ ఋణంలో పాకిస్థాన్ వాటా 30 కోట్లే [illegible] ఈ ఋణవిభజనవిషయమై ప్రధానంగా చిక్కులు వచ్చాయని తెలుస్తున్నది.

## ఇండియా డొమినియన్ మంత్రివర్గం

### పోర్టుఫోలియోల నిర్ణయం

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఆగస్టు 6—

ఇండియన్ డొమినియన్ తొలి ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, డొమినియన్ ప్రభుత్వ సభ్యులందరికి ఏయే శాఖలు కేటాయించబడినవో వివరించినారని తెలుస్తున్నది.

ఈలోగానే అన్ని విఘ్నాలు జరిగిపోయినా, ఆగస్టు 14 వ తేదీ రాత్రి రాజ్యాంగ పరిషత్తు నామకః డొమినియన్ ప్రధానిని ఎన్నుకొంటుంది.

కేంద్ర ప్రభుత్వంనుంచి ముస్లింలీగ్ సభ్యులు వైదొలగేవరకు పాతమంత్రులు 8 మంది ఇప్పటి శాఖలనే నిర్వహిస్తూ వుంటారని తెలుస్తున్నది.

పండిట్ నెహ్రూ:— విదేశాంగ వ్యవహారాలు, కామన్‌వెల్త్ రిలేషన్సు, ప్రధాని పదవి;

సర్దార్ పటేల్:— హోం, ఇన్‌ఫర్మేషన్, బ్రాడ్‌కాస్టింగ్, స్వదేశసంస్థానాలశాఖలు: ఉపప్రధాని పదవి;

డాక్టర్ రాజేన్‌బాబు:— ఆహారం వ్యవసాయ శాఖలు;

జగజీవన్‌రామ్:— కార్మికశాఖ;

మౌలానా ఆజాద్:— విద్యాశాఖ;

డాక్టర్ జాన్ మత్తయ్:— ట్రాన్స్‌పోర్ట్, రైల్వే శాఖలు;

సర్దార్ బలదేవ్‌సింగ్:— దేశరక్షణశాఖ;

సి. హెచ్. భాభా:— వాణిజ్యశాఖ.

పై విధంగా ముస్లింలీగ్ సభ్యులు తొలిగేవరకు వీరే ఈ శాఖలను నిర్వహిస్తూవుంటారన్న మాట.

డొమినియన్ ప్రభుత్వంలో చేరగల కొత్త సభ్యులకు ఈ కిందిశాఖలు కేటాయించబడినవని తెలుస్తున్నది:—

డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ — పారిశ్రామిక, సరఫరాశాఖలు

రఫీ అహమ్మద్ కిద్వాయ్ — రహదారుల శాఖ;

సర్ ఆర్. కె. షణ్ముగంచెట్టి:— ఆర్థికశాఖ;

యన్. వి. గాడ్గిల్ — వర్క్సు మైన్సు విద్యుచ్ఛక్తి శాఖలు;

శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ — ఆరోగ్య శాఖ

డాక్టర్ అంబేద్కర్:— న్యాయశాఖ

పైవిధంగా డొమినియన్ ప్రభుత్వశాఖలు కేటాయించబడినవని వివరిస్తూ ప్రతిసభ్యునికి విడివిడిగా లేఖలను పండిట్ నెహ్రూ పంపినట్లు కూడా తెలుస్తున్నది. అయితే ఈ విషయమై అధికారప్రకటన 14 వ తేదీ అర్ధరాత్రికిగాని వెలువడడానికి అవకాశంలేదు.

## బ్రిటిష్ మంత్రివర్గంలో మార్పులు

### ఇండియాకు అధికార దత్తత మూలంగా సంభవమట

లండన్, ఆగస్టు 6—

ఆగస్టు 15 వ తేదీ ఇండియాకు పాకిస్థాన్‌కు అధికారాన్ని దత్తంచేయడం మూలంగా బ్రిటిష్ మంత్రివర్గంలో కొన్ని మార్పులు జరగగలవన్న అందుకు సంబంధించిన ప్రకటన వచ్చేవారం వెలువడుతుంది. ఇండియా కార్యాలయం వచ్చేవారంలో అంతరిస్తుంది. దానితోపాటు భారత మంత్రి పదవికూడా పోతుందని రాయిటర్ రాజకీయ విలేఖరి ఫ్రేజర్ వైయిటన్ తెలుపుతున్నారు.

మంత్రివర్గంలో మార్పులు ఈ క్రింది విధంగా ఉంటవి:

బ్రిటిష్‌ప్రభుత్వం కొత్తగా ఒక మంత్రిని నియమిస్తుంది. ఇప్పుడు ఇండియా బర్మా సహాయ మంత్రిగావున్న మిస్టర్ ఆర్థర్ హెండర్సన్‌కు ఆ ఉద్యోగమిస్తారు. ఆయన ఇండియా, పాకిస్థాన్—బ్రిటనుల మధ్య కామన్‌వెల్తు రిలేషన్సు సంబంధాల నెరపుతూఉంటారు. ఇకను ఇండియా, బర్మామంత్రిగా ఉంటున్న లార్డ్ లిస్టొవెల్ బర్మాకు అధికారాన్ని సంక్రమింపజేసేవరకు బర్మా మంత్రిగా ఉంటారు.

మిస్టర్ హెండర్సన్ కామన్సుసభలో బర్మా వ్యవహారాల మంత్రి విధులను నిర్వర్తిస్తుంటారు. కామన్‌వెల్త్ రిలేషన్సుశాఖ మంత్రిగా ఉన్న లార్డు అడిసన్ కామన్‌వెల్త్ ఆఫీసు ప్రధానాధికారిగా ఉంటారు. మిస్టర్ ఆర్థర్ బాటమ్లీ కామన్‌వెల్తు రిలేషన్సుశాఖ సహాయమంత్రిగా ఉంటారు.

## ఇండియాలోని బ్రిటిష్ సేనలు

### ఆగస్టు 15 తరువాత అల్లరులు జరిగితే జోక్యం కలిగించుకోవు

#### కామన్సులో రక్షణశాఖ మంత్రి వివరణ

లండన్, ఆగస్టు 6—

ఆగస్టు 15 తరువాత ఇండియాలో ఉండే బ్రిటిష్ సేనల కర్తవ్యమేమిటని నేడు పార్లమెంటులో మిస్టర్ జోసెఫ్ విన్సు (లేబర్) అడిగిన ప్రశ్నకు రక్షణశాఖ మంత్రి మిస్టర్ అలెగ్జాండర్ సమాధానం చెబుతూ ఇలా అన్నారు:

"ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలే తమతమ రాజ్యాలలో శాంతి భద్రతల రక్షణ బాధ్యత వహించి ఉంటవి. ఆ ప్రాంతాలలో అల్లరులు లేచినా జరిగితే బ్రిటిష్ సేనలేమీ వాటి నణచడానికిరావు. అవి ప్రత్యేకమైన చర్య తీసుకోవలసిన బాధ్యత ఉండదు."

## తెలుగు సినిమా

ఆగస్టు సంచిక

15 వ తేదీకి వెలువడుతుంది

సినిమా కథలు, చిత్ర సమీక్షలు, వ్యాసాలు ఎన్నో బొమ్మలతో చాలా అందంగా తయారవుతుంది.

సం॥ చందా రు. 6/-

విడిప్రతి 0-8-0

వి. పి. లు పంపబడవు

మేనేజరు, తెలుగు సినిమా, సైదపేట, మద్రాసు.

## సూర్య ప్రభ

ఆగస్టు సంచిక వెలువడినది

సంచిక 0-4-0

యేజంట్లు లేని ప్రతిపూర్లో యేజంట్లు కావలెను త్వరపడి వారికి వెంటనే వ్రాయండి.

సెప్టెంబరునుంచి సం॥ చందా 4-8-0.

సంచిక 0-6-0.

చందాదారులకు దీపావళి సంచిక ఉచితం

మేనేజరు, సూర్యప్రభ, మద్రాసు.

## భారత స్వాతంత్ర్య దినోత్సవ కేలండరు

16"×12" అంగుళాల సైజులో 13 దేశీయ నాయకులతో వెలువడినది

100 కేలెండర్లు రు. 20/-

ఆర్డరుతో 25% అడ్వాన్సు పంపవలెను

జీవన్‌లాల ఏజెన్సీలు - రాజమండ్రి

## స్త్రీల ఆరోగ్యం

బహుకాలానివృత్తికి వైద్యుడు అవసరం "రేటో పిల్స్" మీకు లభిస్తాయి. వాటిని ఉపయోగించి బహిష్కృత్తి పొందండి. సీసా వెల రు. 5-8-0.

GIRI & CO., Bombay 14.

## హైస్పీడు స్కౌల్ రిబ్బనులు

మాకుపొక్కరరు :

టి. కె. శ్రీనివాసన్ బ్రదర్స్

714, చిక్‌పేట — బెంగుళూరు సిటి

## కుష్ఠు ★ బొల్లి

కుష్ఠు మచ్చలు, తెగ, పవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స; శ్యాంపులాగు ఉచితం. డి. వి. రెడ్డి, బ్రాహ్మణులు, డి. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డ్) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

## అమ్మకానికి

పంటిక మంచి మేక చర్మాలు, గొర్రె చర్మాలు, అవుచర్మాలు లభిస్తాయి. వెంటనే వ్రాయండి: జోషీ అండ్ కో 88 మెయిన్‌రోడ్ రాయపురం మద్రాసు.

## ప్రకటన

మేళ్లచెర్వు కాశీనాధంగారికి

మీ అన్న మె॥ సత్యనారాయణగారికి చాలా సీరియసుగా వున్నది. అర్జంటుగా రాగలవు.

ఇట్లు, పి. రామనాథం.

## ప్రకటన

శ్రీ పి. శేషయ్య చౌదరిగారు మా దినపత్రిక అమ్మకానికి ఒంగోలులో ఏజెంటుగా నియమింపబడినారు. మేనేజర్, "ఆంధ్రప్రభ"


## "గాంజెస్" కాదు "గంగ"

### యు. పి. ప్రభుత్వం ఆజ్ఞ

లక్నో, ఆగస్టు 6—

భారతదేశంలో బ్రిటిష్ పరిపాలన కారణంగా అపభ్రంశమైన భౌగోళిక నామధేయాలను సంస్కరించడానికి యు. పి. ప్రభుత్వం నిశ్చయించింది. విదేశీయుల అపస్వరోచ్చారణవల్ల పుట్టిన ఈ అపభ్రంశ రూపాలు రాజకీయ దాస్య దుష్ఫలితంగా ప్రజల సంస్కృతిలో ప్రవేశించాయని యు. పి. ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది.

ఈ నిర్ణయ ప్రకారం "గాంజెస్" ను మరల "గంగా" అని, "జమ్నా" ను మరల "యమున" అని, "మట్రా"ను "మధుర" అని, "ఇంద్రాచల్" పర్వతపంక్తిని "వింధ్యాచల్" పర్వతపంక్తి అని వ్యవహరిస్తారు.

రాష్ట్రంలోని నదులు, పట్టణాలు, పర్వతాలు మొదలైనవాటిపేర్ల జాబితాను ప్రభుత్వం సిద్ధపరిచింది. సంస్కరించిన ప్రకారం వీటిపేర్లను వాడాలని అన్ని కార్యాలయాలకు ఆజ్ఞలు పంపింది.

మద్రాసు, ఆగస్టు 6—

రాష్ట్రంలోని అన్ని దేవాలయాలలోనూ, పూజామందిరాలలోనూ, మతసంస్థలలోను ఆగస్టు 15 వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవంనాడు ప్రత్యేకంగా పూజలు జరిపించడానికి ప్రభుత్వధర్మాదాయ దేవాలయబోర్డు కమీషనర్ల సమావేశంలో నిర్ణయించబడింది.


# ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1947 ఆగస్టు 8, శుక్రవారం


## స్వాతంత్ర్య భానూదయవేళ - 3

బ్రిటిష్‌వారు మన దేశాన్ని జయించడానికి మన జాతి నైతిక పతనం ప్రధాన కారణమైనట్టే, బ్రిటిష్ దాస్యంనుంచి మనం విముక్తిపొందడానికి నైతికంగా మన జాతి పునరుజ్జీవనమే ముఖ్య సాధనమైంది.

నైతికపతనం ఎంత సులభమో, నైతిక పునరుజ్జీవనం అంత కష్టసాధ్యం. మొదటిది కొండ దిగడమైతే, రెండవది కొండపై కెక్కడం!

నైతికపతనం ఎంత స్వల్పమైనా, ఆ కళంకంనుంచి తప్పించుకొనడం అతి కష్టం. ఇక, ఆ పతనం కేవలం అధఃపాతాళానికే అయినప్పుడు, దానినుంచి బయల్పడ్డం ఎంత కష్టమో వేరుగాచెప్ప నవసరం లేదు.

మనపై బ్రిటిష్‌వారి ఆధిపత్యం నెలకొన్ననాటికి మనం నైతికంగా అధఃపాతాళంలోనే వున్నాము.

నాటికి మనకు మిగిలింది మత విశ్వాసాలు కాదు; మత మౌఢ్యాలు. నాటికి మనం అనుసరిస్తున్నవి సాంఘిక ఆచారాలుకాదు; సాంఘిక దురాచారాలు. నాటికి మన కున్నవి లక్ష్యాలు కాదు; స్వార్థాలు.

ఈ ఘోర దుస్థితికి నాటి ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిస్థితులు కారణమై వుండవచ్చు.

ఇస్లాం ఆదిలో ఒక మహా ఝంఝామారుతం వలె భారతదేశంపై విరుచుకుపడి, తన మార్గంలో నిలిచిన ప్రతి దాన్నీ కూకటి వ్రేళ్ళతో పెకలించివేయడానికి ప్రయత్నించింది. ఇట్టి ప్రయత్నం ఎంత తీవ్రంగా జరిగితే, దాన్ని ప్రతిరోధించే కృషి అంత తీవ్రంగానూ జరగడం సహజం. ఈ సహజ పరిణామ ఫలితమే హిందూసంఘం విభిన్న సిద్ధాంతాలను, సంప్రదాయాలను, సంస్కృతులను సమ్మేళవించే తన అత్యద్భుతశక్తిని కోల్పోవడమైనా, కాలగతినిబట్టి పరివర్తనాన్ని చెందడాన్ని మానడమైనా, దురాచారాలని తెలిసికూడా వరదా, బాల్యవివాహాలు మొదలైనవాటిని అనుసరించడమైనా.

ఆత్మరక్షణ నిమిత్తం హిందూ సంఘం తన చుట్టూ పెద్ద పెద్ద గోడలను కట్టుకోగా, వాటిని పడగొట్టివేయాలనే విప్లవయత్నంలో ముస్లిములు తమ తొలి శక్తినీ, పాటవాన్నీ కోల్పోయారు. పైగా, బానిస యజమానికూడా క్రమంగా బానిస అంతస్తుకు దిగజారడం కద్దు. రాజ్యభోగాన్ని అనుసరించి వుండే భోగలాలసత నైతికపతనానికి దారితీయడం నయితం సహజమే. ఈ అన్ని కారణాలవల్లనే బాబర్, హుమాయూన్, అక్బర్‌లను పోలిన ధీరోదాత్తు లుద్భవించిన మొగల్ వంశంలోనే అలంగీర్ పాదుషా తదనంతరం నిర్వీర్యులైనవారు, నిస్తేజులైనవారు జనించారు.

బ్రిటిష్ ఆధిపత్యం మన దేశంపై నెలకొన నారంభించిన నాటికి హిందువులవలె ముస్లిములుకూడా నైతికంగా అధఃపాతాళంలో వున్నారనడానికి ఇందో—బ్రిటిష్ చరిత్రే ప్రత్యక్ష తార్కాణం. బ్రిటిష్‌వారు పరిపాలకులుగా మన దేశంలో కాలూనడానికి తొలి అవకాశాన్ని కలిగించినవాడు ఆర్కాట్ నవాబు. ఈ అవకాశాన్ని విస్తరింపజేసుకొనడానికి తోడ్పడినవాడు కొరాన్‌పై ప్రమాణం చేసిన తర్వాత కూడా సురాజుద్దౌలాపట్ల స్వామిద్రోహానికి పాల్పడ్డ మీర్‌జాఫర్.

అయితే, బ్రిటిష్‌దాస్యంలో మనం పడిపోవడానికి ముస్లిములే కారణం అనడంకంటె మహాపచారం లేదు. ఈ విషయంలో ముస్లిము లెంత బాధ్యులో, హిందువులు సయితం అంత బాధ్యులే మన దేశాన్ని బ్రిటిష్‌వారికి జయించిపెట్టిన సిపాయీలలో మహమ్మదీయు లెందరో, హిందువులుకూడా అందరే.

దేశ దాస్యాన్ని అనివార్యంచేసిన ఈ నైతికపతనంనుంచి మన జాతి బయటపడ్డానికి దాదాపు ఒక శతాబ్దంపాటు ఎందరో మహాపురుషులు విభిన్నరంగాలలో అహోరాత్రాలు అశేషకృషిని సాగించవలసి వచ్చింది.

మన దేశం స్వాతంత్ర్యాన్ని పొందడానికి మన రాజకీయ సమరాలే కారణమనిగాని, మన రాజకీయ నాయకులే కారకులనిగాని భావించడంకంటె పొరపాటు లేదు.

ఇది స్థూలదృష్టికి వింతగా తోచవచ్చునేమో గాని, అయినా నిజానికి మన రాజకీయ స్వాతంత్ర్యానికి పునాదులను వేసినవారు రాజా రామమోహన్‌రాయ్, ద్విజేంద్రనాథ్ టాగూర్, దయానంద సరస్వతి, రామకృష్ణ పరమహంస, వివేకానంద, రామతీర్థ, అరవిందయోగి మొదలైన మత సంస్కర్తలు; రానడే, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, సర్‌సయ్యద్ అహమ్మద్‌ఖాన్, వీరేశలింగం పంతులు మొదలైన సంఘ సంస్కర్తలు; బంకించంద్ర చటర్జీ, రవీంద్రనాథ్ టాగూర్, సర్ మహమ్మద్ ఇక్బల్ మొదలైన సారస్వత వేత్తలు.

ఇందరు ఇన్ని రంగాలలో ఇంతగా కృషిచేయడంవల్ల, క్రమక్రమంగా—నెమ్మది నెమ్మదిగా—మన జాతి నైతిక పునరుజ్జీవనాన్ని పొందినమీదటనే ఒక తిలక్, ఒక గాంధి, ఒక జిన్నా, ఒక నెహ్రూ మన రాజకీయ రంగంలో తలయెత్తడం సంభవమైంది.

అయితే, ఈ రాజకీయ నాయకులలో గాంధీజీ స్థానం విశిష్టమైనదే కాదు; విభిన్నమైనదికూడా. ఆయన మనజాతి నైతిక పునరుజ్జీవనం కారణంగా తలయెత్తిన వాడు మాత్రమే కాదు; దానికి నాయకత్వం వహించి, దాన్ని రాజకీయాలకు ప్రాతిపదికగాచేసి, దానికి విప్లవ స్వరూపమిచ్చి, స్వాతంత్ర్య సముపార్జన రూపంలో ఒక పరిణతికి తెచ్చినవాడు.

భారత నైతిక విప్లవకారులలో అసామాన్యుడు గనకనే, భారత స్వాతంత్ర్య నిర్మాతలలో గాంధీజీ స్థానం అసామాన్యం.

గాంధీజీ ప్రారంభించిన ఈ నైతిక విప్లవం పరిపూర్తి చెందితేనే, మనకు సంక్రమించనున్న స్వాతంత్ర్యం సార్థకం కావడమైనా, సుస్థిరత్వాన్ని పొందడమైనా.

## కాశ్మీర్ భవితవ్య నిర్ణయబాధ్యత కాశ్మీర్ ప్రజానీకానిదేనని గాంధి మహాత్ముని ఉద్ఘాటన

వాహ్, ఆగస్టు 5—

గాంధిమహాత్ముడు ఇక్కడ ప్రార్థనసభలో ప్రసంగిస్తూ న్యాయనిర్ణయం ప్రకారం ఆగస్టు 15 వ తేదీ కాశ్మీర్, జమ్ముసంస్థానాలు స్వాతంత్ర్యం పొందగలవని అన్నారు. "అయితే ఆ సంస్థానం ఆవిధంగా ఎంతోకాలం ఉండదు. అది ఇండియా యూనియన్‌లోగాని, పాకిస్థాన్‌లోగాని చేరవలసిందే. ఆ అంశాన్ని కాశ్మీర్ మహారాజా, మహారాణికూడా వెంటనే అంగీకరించారు. అందుకు నాకు సంతోషంగాఉంది.

"అమృతసర్‌సంధి కేవలం విక్రయపత్రం. అది ఆగస్టు 15 తో అంతరిస్తుంది. ఆసంధి ఒడంబడిక అంతరించినపుడు సంస్థానం తిరిగి బ్రిటిష్‌వారికి పోతుందా, లేక ఇండియాకు సంక్రమిస్తుందా, ఇండియాకైతే ఏపార్టీకి అనే సమస్య ఉంది. ఇందులోగల న్యాయశాస్త్రపు చిక్కులలోకి పోకుండా లోకజ్ఞానంతో చూస్తే కాశ్మీర్ దేశస్థులే కాశ్మీర్ జమ్ము భవిష్యత్తు నిర్ణయించుకో గలరని చెప్పక తప్పదు. అది ఎంత త్వరలో జరిగితే అంత మంచిది. ప్రజాభిప్రాయం కనుక్కోవడం ఎలా అనే ప్రశ్న ఉంది. ఆ విషయం రెండు డొమినియన్‌లు, కాశ్మీర్ మహారాజా, కాశ్మీరీలు వారిమధ్య నిర్ణయించుకోవచ్చు. ఈ నలుగురు కలిసి ఒక నిర్ణయానికి రాగలిగితే ఎంతో కష్టం తీరుతుంది. కాశ్మీరం ఒక పెద్ద సంస్థానం. భారతదేశం అంతటిలోను కూడా దానికి దేశరక్షణ విషయంలో అత్యంత ప్రాముఖ్యం కలదు" అన్నారు గాంధీజీ.

గాంధిమహాత్ముడు ఉపన్యాసంలో యింకా యిలా చెప్పారు :

"నేను యీ వాహ్‌లో ఉన్న శరణార్థుల మకాముకు రాగలిగినందుకు సంతోషిస్తున్నాను. ఇక్కడ ఆసుపత్రిలో ఉన్న రోగులనుకూడా చూడగలిగినందుకు సంతోషంగా ఉంది. పంజాబుకు రెండోసారి రాగలగడం కూడా సంకోచదాయకమే. ఈ మకాంలో శరణార్థుల ప్రతినిధులతో మాట్లాడాను. ఆ విశేషాలు చెప్పేముందు నేను కాశ్మీర్‌పోయి వచ్చిన సందర్భాలు చెబుతాను.

"నేను కాశ్మీర్‌లో సభలుచేదామని, ఉపన్యాసాలిద్దామని ఉద్దేశించలేదు. అక్కడ ప్రచారకులతో మాట్లాడుదామనుకున్నాను. నేను కాశ్మీరులో ఉన్న మూడురోజులు షేక్ అబ్దుల్లాభార్య బేగం సాహెబా నా వెంటనే ఉంది. నేను మహారాజా సాహెబ్‌ను, మహారాణీసాహెబాను, ప్రధాన మంత్రి కాక్ సాహెబ్‌ను చూచాను. కాని కాశ్మీరీల నాయకుడగు షేక్ అబ్దుల్లాను మాత్రం చూడలేకపోయాను. అయినా నేను అక్కడికి షేక్ అబ్దుల్లాను చూడ దానికిపోలేదు. కాశ్మీర్‌లో ఒక రోజు, జమ్ములో ఒక రోజు ప్రార్థనసభలు జరిపాను. ఆ సభలకు వేలకొలది జనం వచ్చింది.

"కాశ్మీర్‌లో అధికసంఖ్యాకులు ముస్లిములు. అయినా షేక్ సాహెబ్ కాశ్మీరీలలో కాశ్మీర్ దేశభక్తిని ప్రకోపింపజేశారు. బ్రిటిష్ రాజ్యాధిపత్యం ఆగస్టు 15 న అంతరిస్తుంది. ఆరోజు నిజమైన సార్వభౌమాధిపత్యం ప్రారంభమౌతుంది.

### ప్రజాభిప్రాయమే తిరుగులేని శాసనం

గాంధీజీ కాశ్మీరీల సార్వభౌమాధిపత్యం గురించి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు. "వారిభాష ఒకటి, వారి సంస్కృతీ ఒకటే. నాకు తెలిసినంతవరకూ వారంతా ఒకటే. కాశ్మీర్ హిందువులు, కాశ్మీర్ ముస్లిములకు నాకు భేదం కనిపించలేదు. నా వద్దకు వచ్చిన రాయబార వర్గాలను చూచినప్పుడల్లా. రాయబారులలో హిందువులు ఎక్కువగా వున్నారా ముస్లిములు ఎక్కువగా వున్నారా అని కనుక్కోడం నాకు కష్టమనిపించింది. అదెలాగున్నా, కాశ్మీర్ ప్రజాభిప్రాయమే తిరుగులేని శాసనమని నిస్సంకోచంగా నేను చెప్పగలను. ఈ సత్యాన్ని మహారాజా, మహారాణి గుర్తించినందుకు సంతోషిస్తున్నాను."

### కాందిశీకులకు అభయం

కాందిశీకుల ప్రసక్తితెచ్చి గాంధీజీ ఇలా అన్నారు. "వాహ్ కాందిశీక శిబిరంలో దాదాపు 9,000 మంది వున్నారు. ఆగస్టు 15 వ తేదీని తలచుకుంటె భయమౌతున్నదని నాతో సంభాషించిన హిందువులు, శిఖ్ఖులు విచారం ప్రకటించారు. అలాంటి భయమేమీ వుండదని నా విశ్వాసం. ఎందుకంటే, ముస్లింలు వారి చిరవాంఛితమైన పాకిస్థానును పొందారు. కనుక, పంజాబ్‌లోవున్న శిఖ్ఖులతోను, హిందువులతోను వారు కలహించవలసిన అవసరంలేదు. ఇదికాక, పాకిస్థాన్‌లోని ముస్లిమేతరులను ముస్లింలలాగే భద్రంగా చూస్తామని జిన్నాసాహెబ్, తక్కిన ముస్లింనాయకులు హామీ ఇచ్చారు. వారి హామీని మీరు పూర్తిగా విశ్వసించాలి.

"ఒకవేళ వారి హామీలు నిజంకాకపోతే, కాందిశీకుల భయసందేహాలు నిజమైతే, ఇస్లాం వినాశం ప్రారంభమైం దన్నమాట. ముస్లిం నాయకులు అలాటి ఆత్మఘాతక చర్యలతో కళంకితులు కారని విశ్వసిస్తున్నాను."

భయసందేహాలకు తావీయవద్దని కాందిశీకులకందరినీ-స్త్రీలను పురుషులను-గాంధీజీ కోరారు. నవఖాళీప్రయాణం తాను మానివేయగలిగితే, ఆగస్టు 15 వ తేదీని వాహ్‌లో వారిమధ్యనే గడపగలనని అన్నారు. రెండోపక్షంలో ఏది వుత్తమమో దానినే ఆచరించాలని కోరారు.

### సుశీలా నయ్యర్ నియామకం

డాక్టర్ సుశీలా నయ్యర్ గాంధీజీ ప్రసంగాన్ని వ్రాసుకొనడం కాందిశీకులు చూశారు. సుశీలా నయ్యర్ పశ్చిమ పాకిస్థాన్‌లోని గుజరాత్ జిల్లా వాసిని. ప్రార్థన సమావేశానికి రాకముందు గాంధీజీ ఆమెతో సంప్రదించివచ్చారు. ఆమె తనతోపాటు నవఖాళీకి రావటంకన్నా బ్రిటిష్, 15 వ తేదీనాడు భయమేమి లేకుండా కాందిశీకులు గడపడం కోసం. తనకు మారుగ వాహ్ కాందిశీక శిబిరంలో వుండమని గాంధీజీ ఆమెను కోరారు. ఆమె అంగీకరించింది. సుశీల నయ్యర్‌కు అలాటి భయమేమీ లేదని గాంధీజీకి తెలుసు. ఆమె, ఆమెసోదరుడు ప్యారేలాల్‌జీ గాంధీజీవెంట నవఖాళీ వెళ్లారు కూడా. నవఖాళీలో తిప్పెర జిల్లాల ప్రాంతంలో ఆమెను తాను నియమించినప్పటికి, రోగులకు సేవచేయడం ద్వారా ఆమె ముస్లింలలోను, హిందువులలోను కూడా పేరుపడి సంపాదించిందని గాంధీజీ కాందిశీకులకు తెలిపారు.

రావల్పిండి ప్రాంతాలలో గల కాందిశీకులకు ఏలాటి భయములేదని ముస్లిమైన జిల్లా కమిషనరే తనకు వార్తపంపారు. గనుక, హిందువులు, శిఖ్ఖులు తాము ముస్లింలవలె భద్రంగా, సురక్షితంగా వున్నట్లు భావించవచ్చునని గాంధీజీ అన్నారు.

## శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు "సర్" బిరుదవిసర్జన

మద్రాసు, ఆగస్టు 7—

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు సర్ సి. ఆర్. రెడ్డిగారు తన "సర్" బిరుదాన్ని విసర్జించారు.

ఈ విషయాన్ని ఆసోసియేటెడ్ ప్రెస్ ద్వారా ప్రకటిస్తూ సర్ సి.ఆర్. రెడ్డిగారు ఇలా అన్నారు.

"ఇటీవల నేను వ్రాసిన లేఖలోని యీ క్రింది భాగం నా అభిప్రాయాలను, నేను ఈ విధంగా నిశ్చయించడానికి గల కారణాలను సువ్యక్తంచేస్తుంది.

"ఇండియన్ యూనియన్ శాంతి భద్రతలకు ప్రమాదాలు, భావి అభివృద్ధికి అంతరాయాలు సంభవించవనుకోడానికి వీలులేదు. అందుచేతనే ప్రతిపౌరుడికి, అతడిదివరకు అవలంబించిన రాజకీయసిద్ధాంతాలు, అతని ప్రస్తుతాభిప్రాయాలు ఎట్టివైనప్పటికీ, తన సోదర ప్రజలతో కలిసి పనిచేస్తూ తన దేశీయ రాజ్యాంగాన్ని గౌరవించడం, విధ్యుక్తధర్మమై వున్నది. మన రాజ్యాంగం ఇట్టి బిరుదులను విసర్జించాలని విధించింది. వీటిని విసర్జించక పోవడం న్యాయశాస్త్రదృష్ట్యా శిక్షాపాత్రం కాకపోయినప్పటికీ ఈ నిశ్చయాన్ని పాటించవలసిన నైతికబాధ్యత ప్రతి పౌరునిపైన వున్నది.

"కనుక, న్యాయశాస్త్రరీత్యా వీటిని తప్పకుండా విసర్జించవలసిన అగత్యమేమీ లేకపోయినప్పటికీ మన నూతన రాజ్యాంగంపట్ల హృదయపూర్వకమైన గౌరవంతో నేను నా "సర్" బిరుదాన్ని విసర్జించడానికి నిశ్చయించుకొని అందుకు అనుమతిని కోరుతున్నాను."

## యూసా సోదరుని అరెస్టు

### బర్మా మంత్రుల హత్య సందర్భంలో మరికొందరి అరెస్టు

రంగూన్, ఆగస్టు 6—

బర్మా మాజీ ప్రధాని యూసా సోదరుడు యుకుగైని నిన్నరాత్రి పోలీసువారు అరెస్టుచేశారు. ఆయన తన సోదరుని కారాగారంలోనుంచి విడిపించడానికి జెయిలు అధికారులను ప్రోద్బలం చేస్తూ కుట్రపన్నుతున్నాడనే అనుమానంమీద అరెస్టుచేయబడ్డాడు.

ఈ మధ్య జరిగిన హత్యల విచారణ సందర్భంలో యుద్ధ ఖైదీగా ఉంటున్న జపనీసు మిలిటరీ పోలీసు ఆఫీసరు నొకని అరెస్టు చేసినట్లు అధికారరీత్యా తెలియవచ్చింది.

రంగూనులోను, యితర జిల్లాలలోను కూడా కొందరు బర్మీసు పోలీసువారు అరెస్టు చేయబడ్డారు.

గవర్నరు కోరికమీద ఆదివారం "ప్రార్థన దినం"గా పరిగణింప బడుతుందని నేడు ప్రభుత్వ ప్రకటన చేయబడింది.

### బర్మాకు క్రిప్స్ రాక

లండన్, ఆగస్టు 6—

బ్రిటిష్ వర్తక వాణిజ్య సంస్థ అధ్యక్షుడు సర్ స్టాఫర్డ్ క్రిప్స్ ఆగస్టు మాసాంతంలో బర్మా పోవడం నిశ్చయమని బర్మాకార్యాలయం నేడు ప్రకటించింది. ఆయనతోబాటు ఆయన భార్య, సిబ్బంది, బర్మా కార్యాలయోద్యోగి సర్ గిల్బర్ట్ లెయిట్ కూడా వెళ్లనున్నారు.

## నొక్రాషీ పాషా రాజీనామా పెట్టవచ్చు

### మిత్రరాజ్య సమితిలో ఈజిప్ట్ ఫిర్యాదు విఫలమయ్యే పక్షంలో—

అలెగ్జాండ్రియా, ఆగస్టు 6—

మిత్రరాజ్యసమితిలో ఈజిప్టుప్రధాని నొక్రాషీ పాషా వాదం ఎలాగూ నెగ్గదు గనక అతడు స్వదేశానికి తిరిగి రాగానే తన ప్రధానిపదవికి రాజీనామా నిస్తాడని ఇటీవల ప్రభుత్వప్రతికూలపక్ష పత్రికలు సూచించడం మొదలుపెట్టాయి. నొక్రాషీ పాషా స్థానంలో రాజకీయాలలో విశేషంగా అనుభవంగల ఈజిప్టురాజు సన్నిహితబంధువు సభీపాషా నియమించబడవచ్చునని ఒక పత్రిక సూచించింది.

షెరీఫ్ సభీపాషా, మిత్రరాజ్యసమితికి ఈజిప్టు చేసిన ఫిర్యాదు విఫలమైపోయే పక్షంలో 1936 నాటి ఆంగ్లో-ఈజిప్షియన్ సంధి సవరణ విషయమై ఈజిప్టు బ్రిటన్‌తో సంప్రతింపులను పునః ప్రారంభించవచ్చునని నేను సూచించారు.

మద్రాసు, ఆగస్టు 6—

మద్రాసు అసెంబ్లీ సభ్యులంతా ఇండియన్ డొమినియన్ ప్రభుత్వానికి భక్తి కలిగి ఉంటామనే "ప్రభుత్వ భక్తి ప్రమాణాన్ని" సెప్టెంబరు 22 వ తేదీన జరుగు మద్రాసు అసెంబ్లీ సమావేశ సమయంలో చేస్తారని తెలుస్తున్నది.

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలు సభ్యులుకూడా సెప్టెంబరు 29 వ తేదీన పై ప్రమాణాన్ని చేస్తారని తెలుస్తున్నది.

## "కాంగ్రెసును కొత్త సంస్థగా మార్చాలి"

### శ్రీ శంకరరావుదేవ్ వివరణ

వార్ధా, ఆగస్టు 7—

"కష్టపడేవారికే సర్వాధికారం లభించేటట్లుగా కృషీవలునికే భూమిపై సర్వాధికారం, పారిశ్రామికునికే పరిశ్రమలలో సర్వాధికారం సిద్ధించేటట్లుగా సాంఘిక ప్రజాస్వామ్యం ప్రాతిపదికగా రాజ్యాంగ విధానాన్ని నిర్మించేందుకుగాను ఆగస్టు 15 వ తేదీ దాటినసిమ్మట భారతదేశాన్ని పునర్నిర్మించేందుకై మీ రందరు కృషిచేయాలి" అంటూ నేడు గాంధీభవనంలో జరిగిన కాంగ్రెస్ సర్వోదయ సమావేశంలో కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శంకరరావ్‌దేవ్ ఉపన్యసించారు.

ఈ సందర్భంలోనే ఆచార్య శంకరరావ్‌దేవ్ ఇలా అన్నారు:-

"కాంగ్రెస్‌లక్ష్యమైన స్వాతంత్ర్యం సిద్ధించింది కనుక తన విధానాన్ని, లక్ష్యాన్ని, కార్యక్రమాన్ని మార్చుకొని కొత్త సంస్థగా కాంగ్రెస్ వికాసమొందుటకుగాను అవసరమైన కృషిని కాంగ్రెస్ వాదులు సాగించాలి."

## చిట్టగాంగ్‌లో భీకర క్షామం

కలకత్తా, ఆగస్టు 5—

కనీవినీ యెరుగని వరదలవల్ల చిటగాంగ్ జిల్లాలో నాలుగింట మూడువంతులు నీటిమయమై పోయిందనీ, కొంత ప్రాణనష్టంకూడా జరిగిందనీ చిట్టగాంగ్ జిల్లాబోర్డు ఉపాధ్యక్షుడు తంతి ద్వారా తెలుపుతున్నారు.

వరదలవల్ల ఆస్తినష్టం కలిగిన ప్రదేశాలలోని 250 కేంద్రాలలో రెడ్‌క్రాస్ సంఘంవారు వరద పీడితులకు తగుసహాయం చేస్తున్నారని రెడ్‌క్రాస్ సంఘ జిల్లా కార్యదర్శి తెలియపరిచారు.

పాలు, మందులు, గుడ్డలు, నీటిని శుభ్రపరచే బిళ్ళలు వరద పీడితులకు రెడ్‌క్రాస్ సంఘం యిస్తున్నదట. అయితే, ఈ సహాయం చాలదని, బైటనుంచికూడా సహాయంకావాలనీ తెలుస్తున్నది.

### ఇప్పటికీ కుంభవృష్టి

చిట్టగాంగ్ జిల్లాలోని కొన్ని ప్రాంతంలో అప్పుడే క్షామం బయలుదేరిందనికూడా తెలుస్తున్నది.

చాలాచోట్ల బియ్యం దొరకడంలేదు. ఆహారపదార్థాల ధరలు విపరీతంగా పెరిగిపోయినవి. ఇప్పటికి చిట్టగాంగ్‌లో కుంభవృష్టి వుంది.

### పైరులనష్టం

వరదలవల్ల పంటలు పూర్తిగాపోయినవనీ, ఒక్క జిల్లాలోకూడా ఆహారసరఫరాలేదని ముస్లింలీగ్ కేంద్రసహాయసంఘ కోశాధికారి మిస్టర్ ఎ. ఎమ్. ఇస్లాంఖాన్ తెలియజేస్తున్నారు.

రుంగియా, రోవజాన్, పటక్‌చేరి, బోవక్‌ఖాలీ, హతజారీ, పటియా, సత్కనియా, చకరి, అన్వర్‌తాణాలు పూర్తిగా నీటిమయమై పోయినవట. ఎక్కువమంది ప్రజలు తిండికి గింజలులేక ఆకలితో అలమటిస్తున్నారట.

ముస్లింలీగ్ కేంద్ర సహాయసంఘం ధన, ధాన్యరూపంలో కొంత సహాయం పంపింది.

## సైనిక కార్యాలయం

### లాల్‌ఖిల్లాకు మార్చబడదా?

న్యూ ఢిల్లీ, ఆగస్టు 6—

ప్రస్తుతం భారత సైనిక దళాలకు ప్రధాన కార్యాలయంగా వున్నది. ఇకముందు ఇండియన్ డొమినియన్ సేనల ప్రధాన కార్యాలయం కాగలదని లోగడ వదంతి బయలుదేరింది. ఇది అసత్యమని తెలుస్తున్నది.

ఆగస్టు 15 వ తేదీని ఇండియా, పాకిస్థాన్ సైనికదళ కార్యాలయాలు అమలులోనికి రాగలవని కాగా, ఈ కార్యాలయాన్ని పత్రికలలో వివరించబడినట్టుగా లాల్‌ఖిల్లాకు మార్చవలసిన అవసరం లేదని తెలుస్తున్నది.

## క్యుమింటాంగ్‌నుంచి మార్షల్ లీ బహిష్కరణ

### చైనా విభజనోద్యమంలో పాల్గొన్నాడని ఆరోపణ

షాంగై, ఆగస్టు 6—

చైనాజాతీయప్రభుత్వాన్ని నిష్కళంకచిత్తంతో విమర్శించే మార్షల్ లీ చి-షెంగ్ నేడు చైనాప్రభుత్వంలోని ప్రజలతమ రాజకీయపక్షమైన క్యుమింటాంగ్ పార్టీనుంచి బహిష్కరించబడ్డాడు. మార్షల్ లీ వెనక జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ క్రింద చైనా సర్వసేనానిగా పనిచేశాడు.

ఈ బహిష్కరణకు అధికారరీత్యా ఎట్టికారణాలు తెలపబడలేదుగాని మార్షల్‌లీ, చైనానుంచి దక్షిణచైనా వేరుపడిపోవాలని సాగుతున్న ఉద్యమంలో చేరాడని నాన్‌కింగ్‌లోని కొన్ని రాజకీయ వర్గాలవారు ఆరోపిస్తున్నారు.

క్యుమింగ్‌టాంగ్ కేంద్రకార్యవర్గంలో ఒకప్పుడు సభ్యుడుగాపనిచేసిన మార్షల్‌లీ ప్రస్తుత జాతీయ ప్రభుత్వం ప్రజాస్వామిక సూత్రానికి విరుద్ధంగా పనిచేస్తున్నదని విమర్శిస్తూ, చైనాకు అమెరికా సహాయం చేస్తున్నందుకు తన అసమ్మతిని ప్రకటించారు.

ఇతడు 1933 లో జనరలిజ్మోకు వ్యతిరేకంగా బయలుదేరిన ఫ్యూకిన్ తిరుగుబాటులో పాల్గొన్నాడు కాని, చైనా—జపాన్ యుద్ధం ప్రారంభం కావడంతో తిరిగి ప్రభుత్వంలోచేరి పనిచేశాడు.

## హిందూ మహాసభ ప్రచారకుల ఆస్తి జప్తు

### లక్నో మేజిస్ట్రేట్ ఉత్తరువులు పంపినాడట

లక్నో, ఆగస్టు 5—

యు. పి. హిందూ మహాసభ ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమ సందర్భంలో జారీ చేయబడిన ప్రజాశాంతి రక్షణ శాసనం కింద, ముగ్గురి ప్రముఖుల హిందూ మహాసభ ప్రచారకుల ఆస్తులను జప్తు చేయవలసినదిగా లక్నో నగర మేజిస్ట్రేటు ఉత్తరువులు జారీ చేసినట్లు విశ్వసనీయంగా తెలియవస్తున్నది.

## తాజా వార్తలు

న్యూ ఢిల్లీ, ఆగస్టు 7—

"హిందూస్థాన్ శాంతి, అభ్యుదయాలను పొందుగాక అని కోరుతున్నా"నని కరాచీకి ప్రయాణమై వెళుతూ పాకిస్థాన్‌కు గవర్నర్-జనరల్‌గా నియమించబడిన మిస్టర్ ఎమ్. ఎ. జిన్నా ఒక సందేశం ప్రకటించారు.

మిస్టర్ జిన్నా తన సోదరి మిస్ ఫతీమాజిన్నా సమేతంగా నేటి మధ్యాహ్నం 12-45 గంటలకు ఇక్కడనుంచి కరాచీకి బయలుదేరారు.

## విదేశ దండయాత్రలను సమష్టిగా ప్రతిఘటించాలి

### పాకిస్థాన్ సాయుధబలాలకు మేజర్-జనరల్ కరియప్ప విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 6—

భారత సైన్య ప్రధాన కార్యాలయ సభ్యులు నేటి సాయంకాలం పాకిస్థాన్‌లో పనిచెయ్యడానికి వెళ్ళిపోతున్న సభ్యులకు చేసిన వీడ్కోలు విందు సందర్భంలో మేజర్-జనరల్ కరియప్ప "విదేశాలనుంచి శత్రు దండయాత్రలకు గురికాకుండా రెండు డొమినియన్ల రక్షణ విషయంలో ఇకముందు కూడా మనమందరం కలిసి సమష్టిగా కృషిచేస్తాము" అని ప్రకటించారు.

ఆయన ఇంకా ఇలా అనానారు:—

"జీవితమంతా అనేక సైనిక శాఖలలో గడిపిన మనం అందరం సోదరులవలె కలిసి జీవించాము; కలిసి పనిచేశాము; యుద్ధరంగాలలో కలిసి యుద్ధం చేశాము. విచక్షణ, భేదం అనేవి ఎరుగకుండా ఇంతకాలం మన సైనికదళాలు అనేక యుద్ధరంగాలలో అసమాన ధైర్యసాహసాలతో పోరాడి అఖండ విజయాలను సంపాదించాయి. మనం ఇప్పుడు విడిపోతుంటే ఇచ్చిన ప్రత్యేక యథాపూర్వ సోదరభావాన్ని స్నేహ సామరస్యాలను మనం విడనాడకుండా కాపాడుకోవాలని కోరుతున్నాను. మనం రెండుసైన్యాలుగా ఇప్పుడు విడిపోతున్నాము, కాని ఎవరేమిచెప్పినా, ఎవ్వరేమి చేసినా మన స్వచ్ఛమైన ఎప్పటి స్నేహ సౌహార్దాలకు భంగంరాకుండా జాగ్రత్త వహిస్తామని నే హృదయపూర్వకంగా ఆశిస్తున్నాను.

"విదేశాలనుంచి ఎట్టి శత్రువులు దండెత్తి వచ్చినా మనం సమష్టిగా వారిని ప్రతిఘటించగలమని ఆశిస్తున్నాము. ఈ మహత్తర విషయాన్ని మనం పదిలంగా గుర్తునందు వుంచుకొన్నట్లయితే మన నాయకులు మన రెండు డొమినియన్ల రెండు ప్రబలతరములైన ఉత్కృష్ట రాజ్యాలను నిర్వహించే కార్యక్రమంలో విఘ్నంతగా గ్నులు కాగలుగుతారు.

### బ్రిగేడియర్ రాజా సమాధానం

పాకిస్థాన్ తరపున సమాధానమిస్తూ బ్రిగేడియర్‌రాజా ఇలా అన్నారు:

"ఇండియా సాయుధబలాలతో చెయ్యి కలిపి పనిచేసి అలవరచుకొన్న సంప్రదాయం ఇకముందుకూడా పాకిస్థాన్ సైనికులు అవసరమైనప్పుడు వారు ఇండియాతో కలిసి ఒక్క భారతదేశ ప్రజల క్షేమం కోసమేకాక, విశ్వమానవ శ్రేయస్సు కొరకు కృషిచేస్తారు.

"సంప్రదాయ సిద్ధమైన ఆ కృత్యాన్ని, సామరస్య దృష్టిని కొని ప్రపంచ శాంతి అభ్యుదయ మార్గదర్శకులు కావాలని నేను పాకిస్థాన్ ఇండియాపౌరుల ఉభయులకు విజ్ఞప్తి చేస్తున్నాను."

ఈ విందుకు వైస్రాయి లార్డ్, లేడీ మౌంట్‌బాటెన్ పండిట్ నెహ్రూ, సర్దార్ బల్‌దేవ్‌సింగ్, ఫీల్డ్-మార్షల్ సర్ క్లాడ్ ఆకిన్లెక్ ప్రభృతులు హాజరయ్యారు.

## మిత్రరాజ్య సమితి పాకిస్థాన్ సభ్యత్వం

### చిక్కు రాగలదా?

లేక్‌సక్సెస్, ఆగస్టు

ఆగస్టు 15 వ తేదీని భారత విభజన తరువాత మిత్రరాజ్య సమితిలో ఇండియా సభ్యత్వం ఏవిధంగా ఉండాలనే అంశం మిత్రరాజ్య సమితి అధికారులకు ఒక క్లిష్ట సమస్యగా ఏర్పడినట్లు రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నారు.

మిత్రరాజ్యసమితి సెక్రెటేరియట్ రెండు విధాల పరిష్కారమార్గాన్ని సూచిస్తున్నది

ఒకటి:— ఇండియా ఇప్పుడున్న ఇండియా స్థానాన్నే వహిస్తూ పాకిస్థాన్ నూతన సభ్యత్వానికి దరఖాస్తు పెట్టుకోవచ్చు.

రెండవది:— ఇప్పుడు ఇండియాకున్న సభ్యత్వాన్ని రద్దుచేస్తూ ఇండియా, పాకిస్థాన్ రెండూ కూడా సభ్యత్వానికి దరఖాస్తు పెట్టుకోవడం మరొకమార్గం.

బ్రిటిష్ ప్రభుత్వం మూడోవిధంగా ఒక సూచన చేస్తున్నది. అది యేమిటంటే ఇపుడున్న భారత ప్రాతినిధ్యం మూలంగా ఇండియాకు పాకిస్థాన్‌కు సభ్యత్వం కలుగజేయడం. అయితే యిందుకు కొన్ని ఆక్షేపణలు చెబుతున్నారు. దీని మూలంగా ఇతర దేశాలలో వేరువేరు భాగాలంటే ఒక స్థానానికి రెండు స్థానాలీయవలసిన ఆధారం కొత్తగా ఏర్పరచినట్లవుతుందంటారు.

యునైటెడ్‌స్టేట్సు ఈ సందర్భంలో ఇంకా ఒక నిశ్చయానికి రానట్లు బ్రిటిష్ ఇండియన్ నాయకుల ఉద్దేశాలను తెలుసుకుంటున్నట్లు తెలిసింది.

అయితే ఏ విధంగానైన ఈ సమస్యపై భద్రతా సంఘంలో వివాద రాకుండా రాజకీయ పర్యాలోచనలతో అందరకు అనుకూలంగా ఉండేపరిష్కారపద్ధతికి రావలెననేభావం వ్యాప్తంగా ఉంది.

బ్రిటన్ సూచించినట్లు పాకిస్థాన్‌కు కూడా సహజంగా సభ్యత్వం కలుగజేయడానికి ఇండియాయొక్క అధికారులు అభ్యంతరం పెడితే కష్టమని బ్రిటిష్ ప్రతినిధివర్గాలవారు భావిస్తున్నారు.

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ భారతదేశ ప్రాతినిధ్యంవిషయంలో నిర్ణయం చేయడానికి ఆరువారాల వ్యవధివుంది. ఈలోగా మిత్రరాజ్యాధికారులు రాయబారాలు శీఘ్రంగా జరుపగలరనుకుంటున్నారు.

## ఆంధ్ర విజ్ఞాన సమితి

మద్రాసు, ఆగస్టు 7—

కవితాసమితి చెన్నపురి శాఖ యాజమాన్యాన ఆంధ్ర విజ్ఞాన సమితి భవనమున శుక్రవారం 8 వ తేదీ సాయంకాలం 5.30 గంటలకు కవితాఘోష జరుగుతుంది. శ్రీరంగం శ్రీనివాసరావు, నారాయణబాబు, ఆరుద్ర పిలకా గణపతి, పురిపండ అప్పలస్వామి, దేశిరాజు కృష్ణశర్మగార్లు తమతమ పద్యరచనలను చదువుతారు. శ్రీ మహమ్మద్ ఖాసింఖాన్‌గారు సమీక్షిస్తారు. శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు అధ్యక్షత వహిస్తారు.

# ఫ్రెంచి ఇండియా భవిష్యత్తు

## ఫ్రెంచి మంత్రివర్గం చర్చించగలదట

పారిస్, ఆగస్టు 6 —

ఆగస్టు 8 వ తేదీన జరుగనున్న ఫ్రెంచి మంత్రివర్గ సమావేశంలో ఫ్రెంచి ఇండియా మంత్రివర్గ భవిష్యత్తును గురించి చర్చించాలని ఫ్రెంచి మంత్రివర్గం నిర్ణయించింది.

## చంద్రనగర్‌లో సమ్మె సన్నాహం

ఫ్రెంచి ఇండియాలోగల చంద్రనగర్‌లో గత రాత్రి జరిగిన బహిరంగ సమావేశంలో ఫ్రెంచి ప్రభుత్వంవల్ల విరసన సూచనగా ఆగస్టు 9 వ తేదీన సమ్మె సాగించవలెనని తీర్మానించబడినట్లు ఫ్రెంచి వార్త సంస్థ ఒక వార్తను ప్రకటించింది.

ఈ బహిరంగసభలో చంద్రనగర్ మేయర్ ఉపన్యసిస్తూ, చంద్‌నగర్ బెంగాల్‌లోని ఒక భాగమేనని, ఇంపీరియలిస్టు ఫ్రాన్సుతో తనకుగల సంబంధ బాంధవ్యాలన్నింటిని తెగ త్రెంపులు చేసుకొనడానికి దానికి హక్కు కలదని అన్నాడని కూడా ఈ వార్తలోవుంది.

## స్టర్లింగ్ ఋణ పరిష్కారం

### తాత్కాలికంగా ఇండో-బ్రిటిష్ ఒడంబడిక దృవం

లండన్, ఆగస్టు 6—

లండన్‌లో బ్రిటిష్‌ప్రతినిధులకు భారతప్రభుత్వ ప్రతినిధులకు మధ్య ఇండియాకు బ్రిటన్ ఈయవలసిన స్టర్లింగ్ ఋణం విషయంలో రాయబారాలు జరిగి తాత్కాలికంగా ఒక ఒడంబడిక కుదిరినట్లు బ్రిటిష్ కోశాంగశాఖ నేడు ధృవపరచింది.

ఈ ఒడంబడిక జులై 15 నుంచి ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధులు లండన్ చేరేవరకు అమలులో ఉంటుందని ఒక కోశాంగ శాఖోద్యోగి చెప్పారు. భారత ప్రతినిధులు అక్టోబరులో బయలుదేరి లండన్ రావచ్చు ననుకొంటున్నారు.

## పాకిస్థాన్ మంత్రులు

### కరాచీకి ఆగమనం

కరాచీ, ఆగస్టు 6—

పాకిస్థాన్ ప్రభుత్వం ఆర్థిక మంత్రి లియాకత్ ఆలీఖాన్, పతీ పుత్ర సమేతులై నేడు ఢిల్లీనుంచి ప్రత్యేక విమానంలో ఇక్కడికి వచ్చారు.

సాయంకాలం 6-40 కి విమానం మారిపూర్ విమానాశ్రయంలో దిగింది. ప్రజలు లియాకత్ ఆలీఖానుకు ఘనమైన స్వాగతమిచ్చారు. సింధురాష్ట్ర గవర్నర్ మిస్టర్ గులాం హుసేన్ హిదాయతుల్లా, తదితర పాకిస్థాన్ సివిల్, మిలిటరీ ఉద్యోగులు ఆయనను చూచారు. విమానాశ్రయంలోవున్న సైనికదళం లియాకతలీఖానుకు సైనిక వందనం చేసింది. తర్వాత లియాకత్ అలీఖాన్ అబ్దుల్లా హరూన్ ఇంటికి కారులో వెళ్లారు. అక్కడే ఇప్పటిమట్టుకు బసచేస్తారు.

పాకిస్థాన్ ప్రభుత్వం రవాణాశాఖామంత్రి మిస్టర్ అబ్దుల్ రబ్‌నిష్తార్ నేడు లాహోర్ నుంచి రైలులో ఇక్కడికివచ్చారు.

## కరాచీకి బెంగాల్ నాయకుల ప్రయాణం

కలకత్తా, ఆగస్టు 6—

తూర్పు బెంగాల్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ కిరణశంకరరాయ్, పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు హిందూసభ్యులు తొమ్మిది మంది నిన్న బయలుదేరి కరాచీవెళ్ళారు.

పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు ముస్లింలీగు సభ్యులు ఏడుగురు రేపు బయలుదేరి కరాచీ పోతున్నారు.

మిస్టర్ హెచ్. యస్. సుహ్రావర్దీ, ఖ్వాజా నాజీముద్దీన్ 8 వ తేదీ బయలుదేరిపోతారు.

## గవర్నర్‌గా సరోజినీదేవి ప్రమాణ స్వీకరణ

### సనాతన భారతీయ సంప్రదాయసిద్ధంగా జరుగగలదట

లక్నో, ఆగస్టు 6 —

శ్రీమతి సరోజినీదేవి యు. పి. గవర్నరుగా ఆగస్టు 14 వ తేదీ రాత్రి సనాతన భారతీయ సంప్రదాయాన్ని అనుసరించి ప్రమాణ స్వీకారం చేస్తుందని యు. పి. ప్రధాని పండిట్ గోవింద వల్లభపంత్ నేడు పత్రికా రచయితలకు ప్రమాణ స్వీకరణ కార్యక్రమం గురించి వివరించారు.

ప్రభుత్వ భవనంలో 14 వ తేదీ రాత్రి 10 గంటలకు అతిథిసత్కారం జరుగుతుంది. భారతీయ సంగీతం కచ్చేరీ ఏర్పాటుచేస్తారు. 11-15 కు ప్రమాణ స్వీకరణ కార్యకలాపం మంత్రోచ్చారణలతోను, ప్రార్థనలతోను ప్రారంభమౌతుంది. అర్ధరాత్రికి ప్రమాణ స్వీకరణ జరుగగలదు.

## వైస్రాయి భవనం పేరుమార్పు

న్యూఢిల్లీ, ఆగస్టు 6 —

1947 ఆగస్టు 15 వ తేదీన ప్రభుత్వాధికారం రాజ్యాంగ పరిషత్తుకు అప్పగించబడటంతో "గవర్నర్ జనరల్, వైస్రాయి హౌస్, న్యూఢిల్లీ" అని, "వైస్రాయి లాడ్జి, సిమ్లా" అని ఇంతవరకున్న [illegible] వరుసగా "గవర్నమెంట్ హౌస్, న్యూఢిల్లీ" "గవర్నర్ జనరల్స్ లాడ్జ్, సిమ్లా" అని వ్యవహరించబడునని వివరిస్తూ నేడు భారత ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

మద్రాసు, ఆగస్టు 6 —

ఢిల్లీలో ఆగస్టు 10 వ తేదీనుంచి సమావేశమౌతున్న ఇండియన్ పోస్ట్సు అండ్ టెలిగ్రాఫ్ యూనియన్ సమావేశానికి మద్రాసునుంచి 50 మంది ప్రతినిధులు వెళ్ళారు.

1 వ పేజీ తరువాయి

# బ్రిటన్ ప్రమాదావస్థలో

ఉపన్యాసంలో కలవని, అవి బ్రిటన్‌కు కొంత అపకృతినే సలపగలవనీ అన్నాడు.

అమెరికా ఇచ్చిన ఋణాన్ని బ్రిటన్ విచ్చలవిడిగా, నిష్ప్రయోజకంగా ప్రభుత్వం ఖర్చుపెట్టిందన్న ఆరోపణ "అబద్ధం" అన్నాడు.

అమెరికా ఋణం ఈ సంవత్సరాంతం లోపుగా పూర్తిగా ఉపయోగించబడగలదన్నాడు.

ప్రస్తుత పరిస్థితికి కారణభూతమైన సంఘటనలను సమీక్షిస్తూ 1946 సంవత్సరాంతానికి 1938 నాటికంటె నూటికి 111 వంతున బ్రిటన్ ఎగుమతులు హెచ్చిన వన్నాడు.

బ్రిటన్‌లో అధికంగా పునర్నిర్మాణ కార్యక్రమంసాగిందనీ, అయితే మరీ తక్కువ వ్యవధిలో ఎక్కువ కార్యభారాన్ని నిర్వర్తించడానికి యత్నించడంవల్లనేమి, కంట్రోల్స్‌ను తొందరపడి మరీ ముందుగా తొలగించడంవల్లనేమి కొన్ని చిక్కులు, ఆశాభంగాలు కలిగిన వనీ అన్నాడు.

యూరప్‌లోని ఇతరదేశాలలో పునర్నిర్మాణ కార్యక్రమం మెల్లగాసాగడం. విదేశాలలో పరిష్కరించుకోవలసిన బాధ్యతలు అధికంగావుండడం— ఈబాధ్యతల నిర్వాహణలో విలంబన అనివార్యం కావడం ఇవి అన్ని బ్రిటన్‌కు ప్రతికూలంగానే పరిణమించినవనీ, వీటిని చక్కబరచడం బ్రిటన్ చేతిలోని పనికాదని మిస్టర్ అట్లీ అన్నాడు.

అమెరికా నుంచి ఋణం తీసుకోవడం ప్రారంభించిన తర్వాత దిగుమతి వస్తు సామగ్రి ధర నూటింటి 20 వంతున హెచ్చించన్నాడు.

### డాలర్ కొరత

ఇటీవల సంఘటనలలో ముఖ్యమైనది డాలర్ కొరత అన్నాడు. 1946 మొత్తం బ్రిటన్ డాలర్ కొరత 55 కోట్ల పౌను లుందన్నాడు.

బ్రిటన్‌కు అమెరికా, కెనడాలలోగల ఋణం నిలువ 93 కోట్ల 5 లక్షలలో ను ఇప్పటికి 68,75,00,000 పౌనులు వుపయోగించుకోబడిం దన్నాడు.

స్టర్లింగ్‌ను డాలర్లుగా మార్చటం సమస్య మూలంగా ప్రపంచంఅంతటా డాలర్ కొరవ ఏర్పడిందనీ ఋణం ఒడంబడికలోని కొన్ని బాధ్యతల నిర్వహణవిషయమై ఈ చిక్కు బ్రిటన్‌కు ప్రయాసకలిగిస్తున్నదనీ అన్నాడు.

బ్రిటన్ డాలర్ పరిస్థితిపై చర్చ జరపడానికి అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ జార్జి మార్షల్ అంగీకరించాడని వెల్లడించాడు.

యూరప్ ఆర్థికస్వాస్థ్యానికి మార్షల్ ప్రతిపాదించిన ప్రణాళిక సమాలోచనలు ఈ సంక్షోభ అత్యంతరకరం కాబోదని. మార్షల్ ప్రణాళికవల్ల తనకింకా కొత్త సహాయం అందగలదనే ఊహను ఆధారంచేసుకొని బ్రిటన్ తన ప్రయత్నాలు చెయ్యకాదనీ మిస్టర్ అట్లీ అన్నాడు.

ప్రస్తుత క్లిష్టపరిస్థితిని తొలగించుకొనడానికి ప్రభుత్వం తలపెట్టిన చర్యలను వివరిస్తూ స్వదేశంలోని ప్రధాన పరిశ్రమలను, సంపదలను ఎక్కువగా అభివృద్ధి చేసుకోవాలన్నాడు. దిగుమతి కాదగు వస్తువుల ఉత్పత్తి, ఎగుమతి కాదగు సరకుల ఉత్పత్తి హెచ్చింపును కొనసాగించాలన్నాడు.

అవసరంకానివి అన్నితగ్గించి వేయాలన్నాడు.

సాధ్యమైనంత త్వరలో బ్రిటన్ స్వయంపోషకంగా వుండగలగడానికి వీలుగా బ్రిటన్‌లో ఉత్పత్తిని మొత్తంమీద హెచ్చించాలన్నాడు.

వలసరాజ్యాలలో ఉత్పత్తి హెచ్చించే ప్రణాళికలను ఆచరణలో పెట్టటం కూడా అత్యవసరమని చెప్పి ఇలా అన్నాడు.

బొగ్గు :—వారానికి అయిదురోజుల పనిపద్ధతినే రోజుకు అదనంగా మరొక అరగంటసేపు బొగ్గుగని కార్మికులచే పని చేయించవలసినదిగా కార్మికనాయకులకు ప్రతిపాదించబడింది. సెప్టెంబర్ నుంచి వచ్చే ఏప్రిల్‌వరకు వారానికి 40,00000 టన్నుల బొగ్గు ఉత్పత్తికావాలని ఒక ప్రమాణం నిర్దేశించబడ్డది.

ఉక్కు విషయంలో 1947 కు 1,25,00,000 ఇన్‌గాట్ టన్నులు 1948 కి 1,40,00,000 టన్నులు ఉత్పత్తి కావాలని నిర్ణయించబడ్డది. బొగ్గు సరవరాకోసం ప్రయాణీకులకు కొన్ని సదుపాయాలు తగ్గించబడతవి.

ఆహారం :— 1951-52 నాటికి బ్రిటన్‌లో 10 కోట్ల పౌనుల విలువగల ఆహారధాన్యాల ఉత్పత్తి జరగాలి.

ఎగుమతులు:— "ఎగుమతులను ఇంకా హెచ్చించాలి. 1948 లో 1930 నాటి ఎగుమతుల కంటె నూటికి 140 వంతున మొదటి ఆర్నెల్లలోను, నూటికి 160 వంతున రెండవ అర్ధసంవత్సరంలోను హెచ్చింపు జరగాలి. ప్రధాన పరిశ్రమల విషయంలోనే ముఖ్యంగా ఉత్పత్తి హెచ్చాలి. అవసరమైతే పనిచేసే గంటల కాలపరిమితి హెచ్చించాలి. ఈ సందర్భంలో వివిధ పరిశ్రమ సంస్థల యజమానులు సహకరించాలి. సహకరించనివారిపై ప్రభుత్వం చర్య తీసుకొనడానికి వెనుదీయదు.

విదేశాలలోని సాయుధ బలాలు:—"ప్రస్తుతం విదేశాలలోని సాయుధబలాలలో 5,00,000 మంది వున్నారు. వీరిలో కొందరు స్త్రీలుకూడా వున్నారు.

1947 డిసెంబర్ నాటికి 1,33,000 మందిని ఉపసంహరించుకోవా లనుకొంటున్నాం. 1948 మార్చినాటికి ఉపసంహరించుకోబడే సైనికుల సంఖ్య 2,00,000 కావచ్చు.

"విదేశాలలోని బ్రిటిషేతర సైనికులు 34,000 మంది [illegible] ప్రభుత్వం భరిస్తున్నది. వీరిని స్వదేశాలకు పంపివేసే ఏర్పాటు చేస్తున్నాం.

"అయితే [illegible] విదేశాంగ విధానంలో [illegible] విదేశాంగ విధానం ఆధారపడే పటిష్ట విధానంలోగాని మార్పు ఏమీ వుండదు."

"బ్రిటిష్ నాయకులు [illegible] బ్రిటన్ [illegible] కాలంలో అనుసరించవలసిన కఠిన విధానం సూచించబడుతూవుంది"

దిగుమతుల తగ్గింపునుగురించి మిస్టర్ అట్లీ ఇలా వివరించారు :

"పిక్చరు : విదేశాలనుంచి వచ్చేవాటి ఆదాయంలో నూరింట 25 కంటె ఎక్కువగా విదేశాలకు పంపకుండా పరిమితంచెయ్యడానికి ప్రభుత్వం తలపోస్తున్నది.

పెట్రోల్ : ప్రయివేట్ మోటారుకార్లకు ఇస్తున్న పెట్రోల్‌లో మూడవవంతు. డాక్టర్లు మొదలైన వారికి అదనంగా ఇస్తున్న దానిలో పదవవంతు అక్టోబర్‌నుంచి తగ్గించబడుతుంది.

విదేశాలలో ప్రయాణం చేసేవారికి అనుమతిచే అలవెన్స్‌కూడా అక్టోబర్ మొదటితేదీనుంచి 75 పౌనులనుంచి 35 పౌనులకు తగ్గించబడుతుంది.

విలాస వస్తువుల దిగుమతులలో 50,00,000 పౌనుల విలువగలవి తగ్గించి వేయబడుతవి.

కలప దిగుమతులలో కోటి పౌనుల విలువగల దిగుమతులు తగ్గించివేయబడుతవి.

డాలర్ విలువలేని దేశాలనుంచి ఆహార ధాన్యాలు కొనడం నెలకు 1,20,00,000 పౌనుల వంతున తగ్గించివేయాలని—ఆ దేశాలనుంచి మరీ ముఖ్యమైన ఆహార ధాన్యాలే కొనాలని ప్రభుత్వం నిర్ణయించింది.

"సాధ్యమైనంతవరకు రేషన్లు తగ్గించం, తగ్గించడం తప్పనిసరిఅయితే శాయకష్టం చేసే కార్మికులకు ప్రత్యేక సదుపాయం చేస్తాం.

### ద్రవ్యంపై కంట్రోల్

"సుస్థిర ఆర్థిక వ్యవస్థను తారుమారుచేసే క్రయవిక్రయాలకు తావీయకుండా ప్రయివేట్ సంస్థల ద్రవ్యాన్ని, ప్రజలద్రవ్యాన్ని కంట్రోల్ చేసే చర్యలు తీసుకోబడుతవి. కీలక పరిశ్రమలలోని కార్మికులకోసం వసతి ఏర్పాటుచేసే యత్నాలు పునఃప్రారంభమౌతవి."

వేతనాలు హెచ్చించవలదనీ, పనిచేసే పరిస్థితులలోకూడా మార్పు కోరవలదనీ కార్మికులకు మిస్టర్ అట్లీ విజ్ఞాపనచేశారు.

ఎగుమతుల సౌలభ్యానికి ధరలు న్యాయ సమ్మతంగా వుండడం అవసరమన్నాడు.

వాణిజ్య సంస్థలు వాటాదార్లకు ఎక్కువ లాభాలు పంచిపెట్టరాదన్నాడు. బ్లాక్ మార్కెట్ వ్యాపారం చేసేవారిపై తీవ్రచర్యలు తీసుకొనబడుతవనీ, ప్రజాభిప్రాయమే అమూల్యమైన ఆయుధంగా ఉపకరించాలనీ మిస్టర్ అట్లీ అన్నాడు.

అధికారంలో కన్సర్వేటివ్ ప్రభుత్వంవున్నా, లేబర్‌ప్రభుత్వంవున్నా ఈ చిక్కులు తప్పక పోయేవని చెప్పి, బ్రిటిష్‌ప్రధాని ఈ విధంగా అన్నాడు :

"ఇతర ప్రభుత్వాలవలెనే లేబర్ ప్రభుత్వం ఈ కకొన్ని తప్పులు చేసిన మాట నిజమే. ఒక వేళ కన్సర్వేటివులే అధికారంలో వుంటే ఇవి కాకున్న మానె—మరేవో తప్పులను చెయ్యవచ్చు."

### మిశ్రమప్రభుత్వం ఏర్పడబోదు

ఈ పరిస్థితిలో మిశ్రమప్రభుత్వ స్థాపనమాట ఏమీ లేదని చెప్పి మిస్టర్ అట్లీ తన ప్రసంగాన్ని ఈవిధంగా ముగించాడు.

"తారతమ్యం లేకుండా ప్రజలు అంతా త్యాగం చెయ్యడమే మా సంకల్పం. దుర్బలులను, బాలబాలికలను యుద్ధకాలంలో వలెనే కాపాడడం మా అభిమతం. ఈ ఆర్థిక విషమపరిస్థితినుంచి గడిచి గట్టెక్కడానికై మనం ఎంతకాలం సమరం సాగించవలసి వుంటుందో నేను చెప్ప లేను.

1940 లో ఈ బ్రిటన్‌కు మహోపద్రవపరిస్థితి సంభవించింది. అయితే కొందరి ధైర్యసాహసాలవల్ల, ప్రతిభవల్ల, ఆత్మత్యాగంవల్ల ఆ విపత్తు తొలగిపోయింది. నేడు మనకు సన్నిహితమైన యుద్ధంలో కొందరి కృషివల్ల విజయం సాధించలేము. బ్రిటిష్ ప్రజానీకం యావత్తు సమష్టిగా యత్నం చేసినపుడే మనం ఈ సమరంలో విజయాన్ని సాధించగలం.

"బ్రిటిష్ ప్రజానీకం ఈ సందర్భంలో జరగదగు సమష్టి యత్నానికి తోడ్పడగలదనే. ఈ యుద్ధంలో మనం గెలుపొందగలమనే నేను విశ్వసిస్తున్నాను."

పెట్రోల్ రేషన్ తగ్గింపువల్ల 5,00,000 టన్నుల పెట్రోల్ దిగుమతి చేసుకో వగత్యం వుండదని. 40,00,000 పౌనులు కలిసివస్తుందని మిస్టర్ అట్లీ అన్నాడు.

బ్రిటిష్ ప్రధాని ఉపన్యాసానంతరం కామన్సు సభలోని ప్రధాన సభ్యులు చర్చను కొనసాగించారు.

చర్చ తిరిగి రేపు బ్రిటిష్ కోశాంగశాఖామంత్రి మిస్టర్ హ్యూడాల్టన్‌చే పునః ప్రారంభించబడుతుంది.

బ్రిటిష్ పారిశ్రామిక సంస్థ కార్మికుల్లు, యాజమానుల ప్రతినిధులు నేటిరాత్రి బ్రిటిష్ కార్మిక శాఖామంత్రి అధ్యక్షతను సమావేశమై ప్రభుత్వంతో సహకరించగలమని వాగ్దానం చేశారు.

నేటిమధ్యాహ్నం ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ జనరల్ కౌన్సిల్ సమావేశమై ప్రభుత్వం తిరిగి యుద్ధకాలపు ఉద్యోగుల కంట్రోల్‌ను ప్రవేశపెట్టడాన్ని తాను ఆమోదిస్తున్నానని ప్రకటించింది.

### చర్చిల్ ప్రభృతులు వ్యతిరేకంగా వోటువెయ్యవచ్చు

లండన్, ఆగస్టు 7—

బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ ప్రతిపాదించిన చర్యలవల్ల బ్రిటన్ ఆర్థికదుస్థితి తొలగదనే ఊహతో నేటిసాయంకాల చర్చకు పిమ్మట చర్చిల్ నాయకత్వాన కన్సర్వేటివ్‌పక్షం ప్రభుత్వానికి వ్యతిరేకంగా వోటువెయ్యవచ్చునని తెలుస్తున్నది. రాయిటర్ రాజకీయ విలేకరి [illegible] వ్రాస్తున్నాడు.

### బ్రిటన్‌కు ఆస్ట్రేలియా ఋణం

మెల్‌బోర్న్, ఆగస్టు 6—

బ్రిటన్ ఆర్థికంగా చితికిపోయివుండగా ఆస్ట్రేలియా చూస్తూ ఊరుకొనటం న్యాయంకాదని, ఆస్ట్రేలియా 50 [illegible] బ్రిటన్‌కు ఒక కోటి పౌనులు ఋణం ఇవ్వవలసినదని వాదించారు.

## గాంధీమహాత్ముడు

కలకత్తా, ఆగస్టు 6—

గాంధిమహాత్ముడు పాట్నా నుంచి ఇక్కడికి ఆగస్టు 11 వ తేదీ వస్తాడని తెలుస్తుంది.

ఇక్కడ ఒకటి రెండు రోజులుండి ఆగస్టు 12, 13 తేదీల నేటికి నవఖాలీ చేరుకుంటారట.

# భారత నౌకావాణిజ్య రాయబారాలు

## ఇండియాకు తిరిగి రావలసి-దిగా భారత ప్రభుత్వం ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 6—

బ్రిటిష్ నౌకల యజమానులతో భారత నౌకా నిర్మాణ వ్యాపారాలను గురించి సంప్రతించడానికి భారత ప్రభుత్వం పంపిన రాయబారం విఫలమైన కారణంగా ఆ రాయబారులు ఇండియాకు తిరిగి వచ్చేస్తున్నారు. ఇప్పట్లో తిరిగి రాయబారాలు జరిగే అవకాశం ఉన్నట్లు కనిపించదు.

ఇప్పుడిప్పట రాయబారాలు తిరిగి జరిగే సూచన లేనందున భారతప్రతినిధులను ఇండియాకు తిరిగి రావచ్చునని భారత ప్రభుత్వమే లండన్‌లోని హైకమిషనరుకు తెలియజేసిందట. ఆదివరలో బ్రిటిష్ ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లు. ఆ ఫలితం యేవిధంగా ఉంటుందో చూడామని బయలుదేర వద్దన్నారు.

ఇకముందు బ్రిటిష్ నౌకల యజమానులతో భారత ప్రతినిధులు రాయబారాలు జరిపినా భారత ప్రభుత్వం భారత నౌకా వ్యాపారం అభివృద్ధి చేసుకొనే విషయంలో బ్రిటన్‌తో గాకుండా ఇతర దేశాలతోకూడా ఆలోచనలు జరపవచ్చు. ఈ సందర్భంలో నూతన వాణిజ్యశాఖ సభ్యుడు మిస్టర్ సి. హెచ్. భాభా అప్పుడే ఆలోచిస్తున్నట్టు తెలియవచ్చింది.

# బాల్కన్ రాజ్యాలు

## తమ సమస్యలను తమలోతాము పరిష్కరించుకోడానికి వీలులేదని భద్రతాసంఘ నిర్ణయం

లేక్‌సక్సెస్, ఆగస్టు 6—

బాల్కన్ దేశాలు తమ సమస్యలను తమలో తామే శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పోలిష్ ప్రతినిధి తెచ్చిన తీర్మానం నేడు మిత్రరాజ్యసమితి భద్రతాసంఘంలో ఓడించబడింది. ఈ తీర్మానానికి అనుకూలంగా రష్యా, పోలెండు దేశాలప్రతినిధులు మాత్రమే వోటు చేశారు.

తక్కిన తొమ్మండుగురు సభ్యులు వోటు చెయ్యకుండా తటస్థంగావూరుకున్నారు.

అధ్యక్షుడు ఆరిస్ ఆల్‌ఖౌరీ (సిరియా) రష్యా వీటో చేసినప్పటికి గత సంవత్సరం నియమించబడిన బాల్కన్ రాజ్యాల పరిశీలక సంఘం ఇంకా పనిచేస్తున్నదని స్పష్టంచేశారు.

## బాల్కన్‌రాజ్యాల వివాదాలు

### ఇండోనీసియా సమస్యవలె పరిష్కరించడానికి రష్యానిరాకరణ

లేక్‌సక్సెస్, ఆగస్టు 7—

నిన్నరాత్రి భద్రతాసంఘంలో ఇండోనీసియా యుద్ధం ఆపుచెయ్యబడిన పద్ధతినే బాల్కన్ వివాదాలుకూడా పరిష్కరించబడాలని ఆస్ట్రేలియా ప్రతినిధి చేసినసూచనను రష్యాప్రతినిధి అండ్రే గ్రోమికో త్రోసిపుచ్చారు.

ఆస్ట్రేలియా ప్రతినిధి గ్రీస్ సరిహద్దులలో జరుగుతున్న సంఘటనలు శాంతికి ఉపద్రవం తెచ్చి పెడుతున్నవని ప్రకటిస్తూ, అక్కడ సంఘర్షణలు జరగకుండా వెంటనే తగు చర్య తీసుకోమని ఆల్బేనియా, బల్గేరియా, గ్రీస్, యుగొస్లావియాలను ఉత్తరువు చెయ్యవలసిందని మిత్రరాజ్య సమితిని కోరారు.

బాల్కన్ రాజ్యాలు తమ సమస్యలను తమలో తాము శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పోలెండ్ ప్రతినిధి చేసిన ప్రతిపాదన నిన్న వీగిపోయిన పిమ్మట భద్రతాసంఘం ఈ విషయమై ఒక రాజీ విధానాన్ని తయారుచేసి సోమవారం నాడు సమర్పించే నిమిత్తం ఒక ప్రత్యేక ఉపసంఘాన్ని నియమించడానికి నిశ్చయించింది.

## శ్రీ సి. రాజగోపాలాచారి

### పశ్చిమ బెంగాల్ గవర్నరుగా 14 తేదీ రాత్రి ప్రమాణస్వీకరణ

కలకత్తా, ఆగస్టు 6—

స్వాతంత్ర్యోత్సవ కార్యక్రమం ప్రకారం పశ్చిమ బెంగాల్ గవర్నరు శ్రీ సి. రాజగోపాలాచారి ఆగస్టు 14 వ తేదీ రాత్రి ప్రమాణ స్వీకారం చేయగలదని పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ పి. సి. ఘోష్ నేడు ప్రకటించారు.

మరుసటిరోజు కొత్త గవర్నరు, ప్రభుత్వ భవనంపై శాసనసభ్యులు, మంత్రులు, పురప్రముఖుల సమక్షంలో ఇండియన్ యూనియన్ పతాకను ప్రతిష్ఠిస్తారు. తర్వాత ప్రభుత్వం కారులో అసెంబ్లీ భవనానికి వెళ్తారు. అక్కడ బెంగాల్ పోలీసు దళాలు, కలకత్తా పోలీసు దళాలు. యూనివర్సిటీ ట్రైనింగ్ కోర్ దళాలు, భారత వైమానిక దళాలు గవర్నరుకు సైనికవందనం చేస్తాయి. గవర్నరు అసెంబ్లీలో ప్రసంగించి అధికారం అప్పగింత నిబంధనలను ప్రకటిస్తారు.

ఆ తర్వాత ప్రధాని డాక్టర్ పి. సి. ఘోష్ ఇండియన్ యూనియన్ పతాకాన్ని అసెంబ్లీ భవనంపై ఎగురవేస్తారు. ఫోర్ట్ విలియంనుంచి ఫిరంగులు గర్జిస్తాయి. ప్రభుత్వ భవనాలపైన [illegible] భవనాలపైని ఏకకాలంలోనే జాతీయ పతాక ప్రతిష్ఠ జరుగుతుంది.

ప్రభుత్వ భవనాలపై విద్యుద్దీప అలంకారాలు వుంటవని, సమీపజిల్లాల ప్రాంతాలలో ప్రజలు వ్యక్తిగత భవనాలలో సమావేశాలు జరిపారని అధికారరీత్యా ప్రకటించబడింది.

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీస్పీకర్ ఎన్నిక ఆగస్టు 16 వ తేదీన జరపడానికేర్పాట్లు జరుగుతున్నవి.

## పాకిస్థాన్ దినోత్సవానికి రెండు లక్షలు ఖర్చు

కరాచీ, ఆగస్టు 6—

పాకిస్థాన్ దినోత్సవాలు జరపడానికి సింధు ప్రభుత్వం రెండులక్షలరూపాయలు మంజూరు చేసింది. ఇందులో లక్షరూపాయలు కరాచీలోను ఒక్కొక్క జిల్లాకు 10 వేలచొప్పున ఖర్చు చేస్తారు.

# రాంపూరుకు భారత సైనికదళాలు

## కల్లోలాన్ని అణచడానికి సత్వర ప్రయాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 6—

రాంపూర్ కల్లోల పరిస్థితిని అదుపులోకి తేవడానికి భారతప్రభుత్వ సైనికదళాలు భారత ప్రభుత్వం [illegible] రాంపూర్ వెళ్లాయని తెలుస్తున్నది.

రాంపూర్ నవాబు సర్దార్ వల్లభాయి పటేలును చూచి కల్లోలాన్ని శాంతింప జేయుటానికి భారత ప్రభుత్వ సైనికదళాలను పంపమని కోరినట్లు తెలుస్తున్నది. నేడు అదనపు దళాలు కూడా వెళ్ళుతున్నవి.

# మంత్రివర్గాలలో మైనారిటీలకు ప్రత్యేక స్థానాలు

## కేటాయించబడవలసిన అవసరం లేదని వివరణ

### రాజ్యాంగపరిషత్తు సలహాసంఘం నిర్ణయాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 6—

గతవారంలో రాజ్యాంగపరిషత్తు సలహాసంఘం సమావేశమై మైనారిటీ హక్కుల సలహాసంఘ నివేదికను ఆమోదించినట్లు తెలుస్తున్నది.

శాసనసభల ఎన్నికలలో ముస్లిములకు, ఇండియన్ క్రిస్టియనులకు, నిమ్నజాతులవారికి అత్యధిక ప్రాతినిధ్య మివ్వవలసిన అవసరం లేదనిమాత్రమే. మంత్రివర్గాలలో మైనారిటీలకోసం కొన్ని స్థానాలను ప్రత్యేకించవలసిన అవసరం లేదనికూడా మైనారిటీల హక్కుల సంఘం చేసిన సూచనను సలహాసంఘం ఆమోదించిందట.

కేంద్ర, రాష్ట్రీయ శాసనసభలలో ఆంగ్లో-ఇండియనుల ప్రాతినిధ్యాన్ని గురించి చాలా తడవు చర్చించినపిదప, ఆంగ్లో-ఇండియనులకు స్థానాలను ప్రత్యేకించవలసిన అవసరంలేదని శ్రీ పండిట్ గోవిందవల్లభ పంత్ ప్రతిపాదించిన తీర్మానాన్ని సలహాసంఘం ఆమోదించింది. అయితే, ఎన్నికలద్వారా ఆంగ్లో-ఇండియనులకు శాసనసభలలో ప్రాతినిధ్యం లభించకపోయినట్లయితే, రాష్ట్రీయ శాసనసభలలో ఆ వర్గాన్ని నామినేట్ చేయడానికి గవర్నర్లకు, ఫెడరల్ పార్లమెంటుకు, ఫెడరేషన్ అధ్యక్షునికి అధికారం వుండాలని నిర్ణయించబడిందని తెలుస్తున్నది.

పార్శీవారికి శాసనసభలలో కొన్ని స్థానాలు ప్రత్యేకించబడవలెనని సర్ హోమీ మోదీ పట్టుపట్టలేదని, పండిట్ పంత్ ప్రతిపాదనను ఆమోదిస్తూ పార్శీవారు పురోభివృద్ధి గాంచినవారు కావడంచేత తగు ప్రాతినిధ్యాన్ని సమకూర్చుకొనగలరని సర్ మోదీ అన్నాడని తెలుస్తున్నది.

శిక్కులకు కొన్ని స్థానాలను కేటాయించే విషయమై చర్చను వాయిదా వేయడానికి సలహాసంఘం నిర్ణయించిందట.

కేంద్ర, రాష్ట్రీయ సర్వీసులలో వివిధవర్గాలవారిని నియమించే టప్పుడు ప్రభుత్వ పాటకాన్ని దృష్టిలో పెట్టుకొని మైనారిటీలకు తగు ప్రాతినిధ్యం కల్పించడానికి ప్రయత్నించవలెనని మిస్టర్ అలీ జహీర్ ప్రతిపాదించిన సూచనను సలహాసంఘం ఆమోదించిందట.

మైనారిటీలకు సమకూర్చబడిన రక్షణలు సంతృప్తికరంగా అమలు జరుపబడుతున్నవో లేదో పరిశీలించి, రాష్ట్రీయ శాసనసభలకు నివేదించడానికై అధికారులను నిర్ణయించే హక్కు గవర్నర్‌కు, కేంద్ర శాసనసభకు నివేదించడానికై అధికారులను నిర్ణయించేహక్కు ఫెడరేషన్ అధ్యక్షునికి వుండాలని తీర్మానించబడిందని తెలుస్తున్నది.

ప్రస్తుతం ఇండియాలో అమలులోగల న్యాయశాఖావిధానం ఇస్లాం మత సిద్ధాంతాలతో అన్వయం కాజాలదని, వివాహాలకు, విడాకులకు తదితర విషయాలకు సంబంధించిన వివాదాలను క్లాజా న్యాయశాస్త్రరీత్యా పరిష్కరించాలని మౌలానా అఫీజుల్ రహమాన్, అబ్దుల్ క్వయామ్ అన్సారీ కలిసి మైనారిటీ హక్కుల వివరణ సంఘాధ్యక్షునికి వ్రాసిన లేఖనుకూడా సలహా సంఘం చర్చించింది. కొంతసేపు చర్చించినపిదప ఈ సమస్య చట్టనిర్మాణానికి సంబంధించినదని కాగా దానిని సలహాసంఘం చర్చించవలసిన అవసరంలేదని నిర్ణయించింది. (యు. పి. ఐ.)

తూర్పు గోదావరిజిల్లా యువజన కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం 9 వ తేదీన పిఠాపురం తాలూకా లక్ష్మీనరసాపురంలో జరుగుతుంది.

# స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో అందరు రాజకీయ బందీల విడుదలకు మద్రాసు ప్రభుత్వ నిర్ణయం

మద్రాసు, ఆగస్టు 7—

ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం నాడు రాష్ట్రంలోని డిటెన్యూలనందరినీ విడుదల చేయాలని మద్రాసు ప్రభుత్వం నిర్ణయించినట్లు అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది.

రాజకీయ ఖైదీలుకానివారి విషయంలో, ఇదివరలో నిర్ణయించుకొన్నట్లు 2 వేలమందినే కాకుండా, అదనంగా వెయ్యిమందిని విడుదల చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఢిల్లీనుంచి ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామి రెడ్డియార్ మద్రాసుకు మరలివచ్చినప్పటినుంచి, రాష్ట్రంలోని డిటెన్యూలందరి విడుదలవిషయమై, మంత్రివర్గం దీర్ఘంగా ఆలోచనజరిపింది. డిటెన్యూలను విడుదలచేయాలనే మంత్రివర్గం ఎక్కువగా ఆశించినట్లు తెలుస్తున్నది.

మద్రాసు ప్రజాశాంతిరక్షణచట్టంకింద ఈ డిటెన్యూలు నిర్బంధంలో వుంచబడ్డారు. వీరిలో చెక్కుమంది కమ్యూనిస్టులేనట. కమ్యూనిస్టు డిటెన్యూలు దాదాపు 240 మంది వున్నారు.

రాజకీయనేరాలవల్ల శిక్షవిధింపబడిన వారి విషయంలో ఎట్టినిర్ణయము జరగలేదు. జిల్లా మేజిస్ట్రేటులు వారి నేరం శిక్షమొదలైన విషయాలుగురించి తగుపరిశీలనజరిపి నివేదికను పంపవలసినదిగా ప్రభుత్వంకోరింది.

రాజకీయఖైదీలుకాని వారిలో మరికొందరిని విడుదల చేయాలని నిన్నటి మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం చేయబడింది. మద్యపాన నిషేధాజ్ఞకు విరుద్ధంగా ప్రవర్తించడంవల్ల శిక్ష అనుభవిస్తున్న ఖైదీలతో సహా మొత్తం 2 వేల మందిని విడుదల చేయాలని ప్రభుత్వం ఇదివరలో నిర్ణయించింది. అయితే నిన్నటి నిర్ణయం ప్రకారం అదనంగా వేయిమంది విడుదల చేయబడుతారు. రాష్ట్రంలో మొత్తం 16 వేల మంది ఖైదీలు వున్నారట.

## ఆగస్టు 15 న మద్యనిషేధం

స్వాతంత్ర్య దినోత్సవం ఆనందోత్సాహాలతోను, బాధ్యతతోను జరపడానికిగాను ఆనాడు మద్యపానం జరగకుండ ప్రభుత్వం నిషేధాజ్ఞను జారీచేయవచ్చునని తెలుస్తున్నది.

## మద్రాసులో సైనిక విన్యాసాలు

వాలాజా బ్రిడ్జి (మౌంట్‌రోడ్‌వద్ద) సమీపంలో వున్న ఐలెండ్ రోడ్‌వద్ద, ఐరియల్ గ్రౌండ్‌రోడ్ వద్ద ఆగస్టు 15 న మిలిటరీ విన్యాసం జరుపుతుందని బ్రిగేడియర్ ఓ. జె. విల్సన్ హాపెన్‌జన్ నిన్న ఉదయం పత్రికా ప్రతినిధుల సమావేశంలో తెలియ పరచారు.

మన్రో, శిలావిగ్రహంవద్ద సాయంత్రం 5 గంటలకు (ఆగస్టు 15 న) మద్రాస్ గవర్నర్ త్రివర్ణపతాకాన్ని ఎగురవేస్తారట.

విన్యాసాలలో పాల్గొనే వారికి మినహా, మిగతా సైనికులకు, ఆగస్టు 15, సెలవుదినంగా ప్రకటించబడినదని తెలుస్తున్నది.

### ప్రభుత్వపు బస్సులు

ఆగస్టు 15 న, మధ్యాహ్నం 12-30 గంటల మొదలు 2-30 గంటలవరకు ప్రభుత్వపు బస్సులు నడవవు. బస్సు కార్మికులు ఆ సమయంలో వర్క్‌షాపువద్ద సమావేశమై జాతీయ పతాకాన్ని ఎగరవేసి, మిఠాయిలను పంచిపెట్టి స్వాతంత్ర్య దినోత్సవం జరుపుతారు. ఈ సమావేశంలో రవాణా శాఖ సభ్యుడు మిస్టర్ డేనియల్ థామస్ ఉపన్యసించవచ్చునని తెలుస్తున్నది. వీరికి రెండురోజుల సెలవు ప్రకటించబడుతుంది. ఒకరోజు కొందరు కార్మికులు, మరొకరోజు మిగతా కార్మికులు సెలవు తీసుకొంటారు.

ఆగస్టు 15 న సినిమా ప్రదర్శనలు లేకుండా థియేటర్లను మూయమని యజమానులకు తెలియపరచవలసినదిగా. సినిమా థియేటర్లలో పనిచేసే ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు.

## సౌత్ ఇండియన్ రైల్వే వారి కార్యక్రమం

సౌత్ ఇండియన్ రైల్వేకు సంబంధించి సూళ్ళలో ఆగస్టు 15 న వినోదాలు ఏర్పాటుచేయమని, ఉద్యోగుల పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టమని, స్టేషన్‌లను, ఇతర భవనాలు చిత్ర విచిత్రంగా అలంకరించమని సౌత్ ఇండియన్ రైల్వే అధికారులు సూచనలు పంపారు. ఎగ్మూర్ రైల్వేస్టేషన్‌లోకూడా స్వాతంత్ర్యోత్సవం వైభవోపేతంగా జరపడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి.

### బాలభటుల విన్యాసం

ఆగస్టు 15 న సాయంత్రం 5 గంటలకు. బాలికా భటులు పెన్లర్ పార్కులో విన్యాసాలు జరుపుతారట.

## ఖైదీలను విడుదలచేయమని ఆంధ్ర కాంగ్రెస్‌కమిటీ తీర్మానం

మద్రాసుజిల్లా ఆంధ్రకాంగ్రెస్‌కమిటీ, నిన్న సాయంత్రం, శ్రీ కె. వి. రెడ్డిగారి [illegible] సమావేశమై మద్రాసు రాష్ట్రంలోని రాజకీయ ఖైదీలను, డిటెన్యూలను విడుదలచేయమని మద్రాసు ప్రభుత్వాన్ని తిరిగి కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

## చెన్నపురిలో మహిళల సన్నాహం

మద్రాసు మహిళలు ఆగస్టు 15 న [illegible] కాలం, దాన్‌స్కేటింగ్ హాలులో [illegible] జరుపుతారు. అక్కడనుంచి [illegible] గంటలకు ఊరేగింపుగా ఐలెండ్ గ్రౌండ్‌కు బయలుదేరి అక్కడ జరిగే బ్రహ్మాండ సభకు విన్యాసానికి హాజరౌతారు.

స్వాతంత్ర్య దినోత్సవం జరపడానికి రాష్ట్రీయ క్రైస్తవులు కూడా [illegible] చేస్తున్నారు.

## ప్రమాణస్వీకరణ కాలం మార్చమని ఏలూరు జ్యోతిష సూచన

ఇండియన్ డొమినియన్ మంత్రులు 14 నడిరాత్రి ఒంటిగంటకన్నా, ఆగస్టు ఉదయం 8-12 గంటలకు అధికార స్వీకారం చేయడం శుభదాయకమని [illegible] ఏలూరు ప్రసిద్ధ జ్యోతిష్కులు శ్రీ రామలింగశాస్త్రి, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు [illegible] తెలియపరిచారు.

## చైనా కమ్యూనిస్టులకు రష్యా సహాయం

వాషింగ్టన్, ఆగస్టు

చైనా కమ్యూనిస్టులకు షాంటంగ్ ద్వీపకల్పంలోని చెఫూరేవుద్వారా సోవియట్ రష్యా సహాయం అందజేయబడుతున్నదని చైనా అధికారులు తెలియజేశారు.

ఈ విషయం ప్రపంచ సముద్రతల [illegible] నిఘా ఇచ్చటి తమ కేంద్ర ప్రధాన [illegible]కి పంపిన నిష్పాక్షికమైన నివేదికలో [illegible] బడిందని కూడా ఈ అధికారులు తెలిపారు.


ఆగస్టు 15 వ తేదీకి వెలువడుతుంది.

జ్యోతి

(పక్షపత్రిక : కాని : నిష్పాక్షికం)

సారస్వతం : రాజకీయాలు : విజ్ఞానవిషయాలు.

ప్రముఖుల రచనలతో, ఉజ్జ్వలభావ దీప్తులతో

ఆంధ్రజాతిలో నవజీవన జ్యోతిని వెలిగించడానికి వస్తున్నది.

ఏజంట్లు కావలెను

వివరాలకు :

మేనేజరు, "జ్యోతి" కార్యాలయం, మారిస్‌పేట, తెనాలి.

మీరు కూడా యింకా ఎంతో అందంగా వుండవచ్చు

"ఎంత ఆకర్షణీయంగా వున్నా"వని మీ ప్రియునిచే అనిపించుకోవాలనా మీకోరిక? అట్లయితే, కాశ్మీర్ బొకే ఫేస్ పౌడర్‌ను వాడండి. అది అతిమృదువైనది. అది త్వరగా రాలిపోదు. మీ చర్మవర్ణంతో కలిసేలాటి రమ్యమైన అనేక వర్ణాలలో లభిస్తుంది. దీని రమ్యమైన పరిమళం చాలాసేపు నిలిచిఉంటుంది. మీకై ప్రత్యేకమైన ఈ కాశ్మీర్ బొకే ఫేస్ పౌడర్‌లో "మూన్ డీ లైట్" చేర్చబడినది. పురుషులను ఆకర్షించేది పరిమళం. కాశ్మీర్ బొకే పరిమళ విలాస వస్తువులను వాడి మీ సౌందర్యానికి సమగ్రత చేకూర్చుకొండి.

# వెంటనే ప్రజాసమరం ప్రారంభించడానికి మైసూర్ స్టేట్ కాంగ్రెస్ నిర్ణయం

## బాధ్యతాయుత ప్రభుత్వ సమస్యపై జరిగిన రాయబారాల వైఫల్యం

(మన విలేఖరి)

బెంగళూరు, ఆగస్టు 7—

మైసూర్ స్టేట్ కాంగ్రెసు ప్రతినిధులకు మైసూరు దివానుకు జరుగుతున్న రాజ్యాంగ సంభాషణలు విఫలం కావడం మూలంగా బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనకోసం సంస్థానంలో వెంటనే మహోద్యమం కొనసాగించడానికి నిశ్చయించామని, నిన్న సాయంకాలం జరిగిన పత్రికా రచయితల సమావేశంలో మైసూరు స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. చెంగల్‌రాయ రెడ్డిగారు ఉద్ఘాటించారు.

దివానుతో స్టేట్ కాంగ్రెస్ జరుపుతున్న సంభాషణలు ఫలించవలసిందేనని, సంభాషణల సందర్భంలో దివాను చూపిన వైఖరే విఫలత కంతటికి కారణమని శ్రీ రెడ్డిగారు అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:—

"కాగా, ప్రజావాంఛలను నెరవేర్చ డానికి కాంగ్రెస్ అనివార్యంగా చర్య తీసుకొనవలసి వచ్చింది. స్టేట్ కాంగ్రెస్ ఉద్యమం కొనసాగిస్తూ ముందంజవేయాలి. గత్యంతర మేమీలేదు.

"ఉద్యోగుల మాయమాటలకు లేయపోయిన రాజనీతిజ్ఞులు, దేశభక్తులు మరల వాస్తవ స్థితిని గ్రహించగలరని ఆశిస్తున్నాను."

మైసూరుప్రభుత్వం వెంటనే చేయవలసినవవిని గురించి శ్రీ చెంగల్‌రాయరెడ్డిగా రిలా అన్నారు:

"చరిత్రాత్మకమైన ఆగస్టు 15 వ తేదీని సుఖసంతోషాలు, సానుభూతి సద్భావాలు ఇనుమడించాలంటే మైసూరు అసెంబ్లీ పార్టీనాయకుడు శ్రీ హనుమంతయ్యను, తక్కిన రాజకీయబందీలను విడుదలచేయాలి. ఆంక్షలను, బహిష్కరణాజ్ఞలను రద్దుపరచాలి, పదవులు రద్దుచేసిన న్యాయవాదులకు మరల పదవులు ఇవ్వాలి. సంస్థానప్రజలకు సంపూర్ణ పౌరస్వత్వాలు ఇవ్వాలి. ఇకనుంచి ఇండియన్ జాతీయ పతాకం సంస్థాన ప్రభుత్వ భవనాలపై విహరించాలి. రాజులు ప్రజలు కూడా తమ ఇండ్లపై ఇండియన్ జాతీయపతాకను ప్రతిష్ఠించుకొనడం గౌరవాతిశయంగా భావించుకోవాలి.

"ఇండియన్ యూనియన్ రాజ్యాంగ పరిషత్తులోని మైసూరు స్టేట్ కాంగ్రెస్ ప్రతినిధులు, ప్రస్తుత మైసూరు ప్రభుత్వపు అభ్యుదయ విరోధక విధానాన్ని సాధ్యమైనంతవరకు వివరించారు. రాజ్యాంగ పరిషత్తుకు సంస్థాన ప్రతినిధుల ఎన్నికలలో జరిగిన అన్యాయాలను గురించి రాజ్యాంగ పరిషత్ అధ్యక్షునికి తెలిపారు కూడా.

"సంస్థానాలలో ఆదర్శప్రాయమైన రాజ్యాంగ విధానాన్ని స్థాపించాలని రాజ్యాంగ పరిషత్తు కోరవచ్చు. అలాంటి రాజ్యాంగాన్ని అంగీకరించడంలో మాకు ఏలాటి అభ్యంతరము వుండబోదు."

### సత్యాగ్రహం తేదీ నిర్ణయం

నిరుడు జరిగిన స్టేట్ కాంగ్రెస్ మహాసభ తీర్మానంప్రకారం ఇదివరకే సత్యాగ్రహం ప్రారంభించాలిగదా. ఎందుకు ఆలసిస్తున్నారని ప్రశ్నించగా రెడ్డిగారు ఇలా అన్నారు. "సత్యాగ్రహం ప్రారంభించడానికి ముందు అన్నివిధాలా సమాధాన ప్రయత్నాలు జరపాలని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ మాకు సలహాయిచ్చారు. ఇప్పుడు దివాన్ సంభాషణలను భగ్నంచేశారు. స్టేట్ కాంగ్రెస్ వెంటనే సత్యాగ్రహం చేయడంకంటే గత్యంతరంలేదు. సత్యాగ్రహం ఖచ్చితంగా ఎప్పుడు ప్రారంభించాలో రేపు కార్యవర్గం నిర్ణయిస్తుంది. ఆ నిర్ణయాన్ని ఆగస్టు 9 వ తేదీని సమావేశం కానున్న అఖిల మైసూర్ సంస్థాన కాంగ్రెస్‌సంఘం అంగీకరించాలి."

### కొత్త ఎన్నికలు

మైసూరు సంస్థానంలో కొత్త ఎన్నికలు, నూతన రాజ్యాంగప్రకారం ఇండియన్ యూనియన్ ఎన్నికలు జరిగేటప్పుడే బహుశ జరుగగలవని మైసూరు దివాన్ ఢిల్లీలో వుండగా సూచించాడని రెడ్డిగా రన్నారు.

ఫెడరల్ పార్లమెంటులోని అసెంబ్లీలో మైసూరుకు 12 స్థానాలు, కౌన్సిల్‌లో 8 స్థానాలు, మొత్తం 20 స్థానాలు వుండగలవనికూడా చెంగల్‌రాయరెడ్డి అన్నారు.

# నిజాం నిరంకుశ పరిపాలన

## సహించడం భారతదేశానికి, ముఖ్యంగా ఆంధ్రజాతికి అత్యంత ప్రమాదకరం కాగలదని డాక్టర్ లం. సుందరం హెచ్చరిక

బొంబాయి, ఆగస్టు 3—

బొంబాయి ఆంధ్రమహాసభవారి ఆధ్వర్యం క్రింద రామనారాయణ్ రుయాకాలేజీలో ఏర్పాటు చేయబడిన సమావేశంలో "స్వతంత్ర హైదరాబాద్ సంస్థానం, ఆంధ్రులభవిష్యత్తు" అన్న విషయాన్నిగురించి డాక్టర్ లంక సుందరంగారు ఉపన్యసించారు.

ఈ సమావేశానికి విల్సన్ కాలేజీ ప్రొఫెసర్ ప్రకాశగిరి రామమూర్తిగారు అధ్యక్షతవహించారు. లంక సుందరంగారు తమ ఉపన్యాసంలో ఇలా అన్నారు:—

"హైదరాబాదు సంస్థానం కనక సర్వస్వతంత్రాన్ని పొందితే భారతదేశ శాంతి భద్రతలకే ముప్పు వాటిల్లుతుంది. సంస్థానంలోని ఆమకోట్ల మంది ప్రజలలో నూటికి తొంభైమందికి కూడా నైజాం ప్రభువుమీద నమ్మకంలేదు. నైజాం నిరంకుశ పరిపాలనే దీనికి కారణం. హైదరాబాదులోని తూర్పుజిల్లాలనుంచి, వరంగల్లునుంచి, దాదాపు లక్షమంది ప్రజలు, బెజవాడ మొదలగు ఆంధ్ర ప్రాంతాలకు లేచిపోయారంటే, నైజాం పరిపాలన ఎంత జనకంటకమో ఋజువౌతున్నది."

"ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరగబోతున్నది. తెలంగాణాలోని 80 లక్షల మంది ఆంధ్రులను గురించి ఆంధ్రజాతి ఎన్నటికీ మరచిపోదు. హైదరాబాదును పరిపాలిస్తున్న కొద్దిమంది ముస్లింలు తెలంగాణా ఆంధ్రులసంస్కృతిని, విజ్ఞానాన్ని, భాషను నాశనంచేసి చివరకు "కట్టు-బొట్టు" లను కూడా మార్చాలని కనిపెట్టి చేస్తున్న ప్రయత్నాలను ఆంధ్రజాతి ఎన్నటికీ సహించదు. అదీగాక, తూర్పు, పశ్చిమాలలోని సరిహద్దు ప్రాంతాలను గురించి నైజాం ప్రభుత్వం ఇండియన్ యూనియన్‌తో లేనిపోని వివాదాలు పెట్టుకోవడం ఖాయమనే సంగతి అప్పుడే స్పష్టంగా కనిపిస్తున్నది. బేరార్, మచిలీపట్టణం, రాయలసీమ జిల్లాలను దురాక్రమణ చేయడానికి నైజాం ప్రభుత్వం చేయబోయే ప్రయత్నాలను ఎదుర్కొనడానికి ఆంధ్రులు, మహారాష్ట్రులు ఏకం కావలసిన సమయం వచ్చింది."

మచిలీపట్టణంవిషయంలో తనకూ, సర్ అక్బర్ హైదరీ, సర్ వాల్టర్ మాంక్టన్‌కూ మధ్య 1936 లో సిమ్లాలో జరిగిన సంభాషణలను గురించి ప్రస్తావిస్తూ ఇలా అన్నాడు:—

"నైజాం సలహాదారులు ఛత్తారీ నవాబ్, లేక హైదరీ, లేక ఇస్మాయిల్, ఎవరైనప్పటికీ వారి ఆశయం ఒక్కటే. హైదరాబాదులో సర్వస్వతంత్ర ముస్లింప్రభుత్వ స్థాపనచేయడమే వారి ఆశయం. కోటిన్నరహిందువులను తమ పరిపాలనలో వుంచుకోవాలనే వారిప్రయత్నం. "షరియత్" ప్రకారం హైదరాబాదు సంస్థానం పరిపాలింపబడేకాలం సమీపిస్తున్నది. పాలకులు ముసలుగా ని ఏమతానికి చెందినవారనే విషయం అనవసరం. అయితే భారతదేశం మధ్య మతరీత్యా పరిపాలన సాగింపబడే ప్రభుత్వ నిర్మాణం జరగడం మాత్రం ఎన్నటికీ సాధ్యం కాదు. అది సార్వభౌమత్వానికే మనం సహించకూడదు."

నైజాం ప్రభుత్వ సాయుధబలాల పునర్నిర్మాణాన్ని గురించి ముచ్చటిస్తూ ఇలా అన్నాడు:—

"సంస్థాన సైన్యదళాలను అభివృద్ధిచేస్తున్నానని నైజాం ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి తెలియజేసింది. సంస్థానంలోని ముస్లింలకు ఆయుధాలు సరఫరా చేయబడుతున్నవనే విషయం నానాటికి ఋజువౌతున్నది. అంతేకాదు. పంజాబు, సరిహద్దు రాష్ట్రాల ముస్లింలకు కూడా హైదరాబాదునుంచి ఆయుధాల సరఫరా జరుగుతున్నట్లు తెలుస్తున్నది. దీన్ని సహించడానికి వీలులేదు. ఇండియన్ యూనియన్‌తో నైజాం ఒడంబడికలు చేసుకొన్నప్పటికీ, ప్రస్తుతం నైజాం అనుసరిస్తున్న విధానంవల్ల ఇండియన్ యూనియన్ శాంతి, భద్రతలకు భంగం కలగదనుకోవడం వట్టి భ్రమ.

"హైదరాబాదు సరిహద్దులలో నైజాంప్రభుత్వం అవలంబించే క్రూరవిధానాలవల్ల ఎప్పటికైనా బేరార్‌లోని మహారాష్ట్రులు, రాయలసీమలోని ఆంధ్రులు, కోస్తాజిల్లాల ప్రజలు శాంతిగా జీవించడం అనేది కల్ల. ఈ విషయంలో ఏవిధంగానైనా ఇండియన్ యూనియన్ కలుగజేసుకోవలసిన అవసరం కలదు."

హైదరాబాదును ఆర్థికంగా బహిష్కరిస్తేఏర్పడబోయే సమస్యలను గురించి ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"బందరుమీద నైజాంకు ఎట్టి హక్కులేదని 1932 లో డేవిడ్‌సన్ కమిటీవారు ఋజువుచేశారు. అంతేకాదు. రాయలసీమజిల్లాలు నైజాంస్వయంగా వదులుకున్న ట్టివని కూడా వారు నిర్ణయించారు. అయితే, బందరురేవును నైజాం వాడుకోవాలంటే కొన్ని షరతులకు లోబడాలి. తన ఓడల మీద నైజాంపతాకం ఎగురవేసుకోవచ్చు. కాని, 5% దిగుమతి సుంకం చెల్లించి గోదావరినదిమీద తన ఓడలు నడుపుకుంటే ఆంధ్రులేకాక ఇండియన్‌యూనియన్‌కూడా అడ్డుపెట్టదు."

"తూర్పువైపుకు పుంతకావాలని నైజాంకోరినా, దానికోసం ప్రయత్నించేసినా సాయశక్తులా ఎదిరించాలి. నైజాం కోరుకున్న పుంతలో ఆంధ్రదేశానికి సంబంధించిన తొమ్మిది ప్రధానపట్టణాలు ఉన్నవనే సంగతి గుర్తుంచుకోవాలి."

హైదరాబాదు స్వాతంత్ర్యం పొందడంవల్ల పునర్నిర్మాణ కార్యక్రమానికి ఎలాంటి అడ్డంకులు కలుగుతవో వివరిస్తూ డాక్టర్ సుందరంగారు ఇలా అన్నారు:

"తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణవిషయంలో నైజాం ప్రభుత్వం తన "రౌంటిబేయు" చూపించింది దీనికుతంత్రాలు. కుట్రలవల్లనే ఆ ప్రాజెక్టు నిర్మాణం జరగడానికి వీలులేకుండా ఉన్నది. రామపాదసాగర నిర్మాణం విషయంలో నైజాం ప్రభుత్వపై ఖరి ముందు ముందు బాగా తెలుస్తుంది."

"గోదావరినది, భద్రాచలంనుంచి, నాసిక్‌వరకు హైదరాబాద్‌లోని కొన్ని ప్రదేశాలమీదుగా ప్రవహిస్తున్నది. ఈ నదీ ప్రవాహాన్ని అడ్డడానికి నైజాం ప్రభుత్వం ప్రయత్నంచేస్తే, ఆంధ్రజాతి ఊరుకోరాదు. ఈ విషయంలో యూరప్‌లోని "డాన్యూబ్ నది కమీషన్"లాగనే "గోదావరినది కమీషన్"ను ఏర్పరచవలసిన అవసరం ఎంతైనా కలదు."

### హైదరాబాద్ ఉద్యమానికి ఆంధ్రదేశ సహాయం

#### శ్రీ కాశేశ్వరరావుగారి అధ్యక్షతన ప్రముఖ సంఘస్థాపన

బెజవాడ, ఆగస్టు 6—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రజలు సాగించే స్వాతంత్ర్యోద్యమానికి తోడ్పడడంకోసం శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి అధ్యక్షతను ప్రముఖుల సంఘం నెలకొల్పబడింది. ఈ సంఘానికి శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య, శ్రీ గోపరాజు రామచంద్రరావుగారలు కార్యదర్శులు. ఆంధ్రరాష్ట్రంలోని పలుపురు ప్రముఖులు, శాసనసభ్యులు సంఘసభ్యులు. ఈ సంఘ ప్రధాన కార్యాలయం బెజవాడ.

### ఇండియా ప్రభుత్వంతో హైదరాబాద్ చర్చలు

#### నిజాం మంత్రివర్గానికి ఛత్తారీ నవాబ్ నివేదిక

హైదరాబాద్, ఆగస్టు 6—

నేడు జరిగిన హైదరాబాద్ ప్రభుత్వం మంత్రివర్గం అత్యవసర సమావేశంలో ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన హైదరాబాద్ రాయబారవర్గనాయకుడు ఛత్తారీనవాబ్, తక్కిన సభ్యులు ఢిల్లీలో జరిపిన సంప్రతింపులను గురించి తెలియజేసినట్టు వినికిడి.

#### కంటోన్మెంట్ ప్రాంతాల అప్పగింత

ఆగస్టు 14 వ తేదీ రాత్రి రెసిడెన్సీలు రద్దు కానున్నవి గనుక ఇంతవరకు రెసిడెంటు పరిపాలనలోవున్న సికిందరాబాద్‌లో కొంతభాగం, బొలారం, తిరుమల్గిరి మొదలైన బ్రిటిష్ కంటోన్మెంటు ప్రాంతాలు ఆ నాటిరాత్రే నిజాం ప్రభుత్వానికి అప్పగించబడగలవని తెలుస్తున్నది.

హైదరాబాద్ రెసిడెంటు మిస్టర్ సి. జి. హెర్బర్ట్ పుద్యోగవిరమణకు ముందు సెలవుతీసుకుంటున్నాడని తెలుస్తున్నది. రెసిడెంటు నిన్న రాత్రి నిజామును, తక్కిన ఉన్నత ప్రభుత్వోద్యోగులకు విందు చేశారు.

ఆగస్టు 15 వ తేదీకి ముందు నిజాం రెసిడెంటు వీడ్కోలు విందు జరుపుతారు.

### సంస్థాన నాయకుల అరెస్టు

#### విద్యార్థుల సంచలనం

హైదరాబాద్ (దక్కన్), ఆగస్టు 2—

ఇటీవల హైదరాబాద్ సంస్థానంలోని ప్రముఖ నాయకులు అరెస్టు చెయ్యబడ్డ సందర్భంలో నగరంలోని వివిధకాలేజీ, హైస్కూళ్ల విద్యార్థులు నిజాంకాలేజీ మైదానంలో సమావేశమై ప్రభుత్వ దమననీతిని విమర్శిస్తూ తీర్మానంచేశారు. విద్యార్థుల కర్తవ్యాన్నిగురించి ప్రసంగాలు చెయ్యబడ్డవి.

### మత కలహాల భయం

#### యూనివర్శిటీ హాస్టల్‌నుంచి 200 మంది విద్యార్థుల నిర్గమనం

హైదరాబాద్, ఆగస్టు 7—

హైదరాబాద్‌నగరంలో మతకలహాలు జరుగగలవనే భీతాహంలో దాదాపు 200 మంది ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి వసతిగృహాలను వదలి వెళ్లారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంతంలో మతకలహాలు ప్రజ్వరిల్లగలవనే వార్తలు నిరాధారాలని విశ్వ విద్యాలయ విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు నేడొక ప్రకటన చేశారు.

ఈలాటి నిరి వార్తలను అణచడానికి ప్రతి విద్యార్థి వసతిగృహంలోను పై తరగతి విద్యార్థులతో సంఘాలు స్థాపించబడ్డవి. సందేహమైతేనేమి, హిందువు అయితేనేమి కలప్రతి విద్యార్థి వెంటనే ఈ సంఘ సభ్యులకు తెలియజేయాలనికూడా సంఘం నిర్ణయించింది.

ఈ సంఘాల స్థాపన తర్వాత వసతి గృహాలలో వున్న పైతరగతి విద్యార్థులు, తక్కిన విద్యార్థులు నిన్న మధ్యాహ్నం విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని అధ్యక్షతలో సమావేశమై మతకలహ భీతాహం నిరాధారమని ఋజువు పరుచుకొని, విశ్వవిద్యాలయంలో శాంతి వాతావరణాన్ని ఉన్నదున్నట్లుగా కాపాడాలని తీర్మానించారు.

హైదరాబాద్, ఆగస్టు 7—

హైదరాబాద్, సికింద్రాబాద్ లలోని బహిరంగ ప్రదేశాలలో వ్యష్టిగా గాని, సమష్టిగా గాని, కత్తులు, బల్లేలు, తుపాకులు, లాఠీలు, తక్కిన ప్రమాదకరమైన ఆయుధాలు తీసుకొని పోరాదని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సిటీపోలీస్ చట్టంక్రింద నేడు ఉత్తరువు జారీ చేశారు.

### బులియన్ మార్కెట్

సవరను రేటు

మద్రాసు, ఆగస్టు 7—

| | రూ. అ. పై. |
|---|---|
| సవరం చిల్లరధర | 73- 2-0 |
| పొట్లా బంగారం | 109- 8-0 |
| మూసా బంగారం | 108- 4-0 |
| వెండి వందతులాలు | 176- 0-0 |
| వెండి తులం | 1-12-0 |

న్యూయార్క్ ప్రత్తి [అక్టోబర్]

ఆగస్టు, 5—

| | |
|---|---|
| నేటి ఓపెనింగు | 33.63 |
| నేటి క్లోజింగు | 33.53 |

1947 సర్వజిత్‌నామ సంవత్సర అధికశ్రావణ బహుళ షష్టి శుక్రవారం ఆగస్టు 8-వ తేదీ

షష్టి పగలు 10-36 గంటలవరకు
అశ్విని నక్షత్రం తె॥ 4-48 గంటలవరకు
వర్జ్యం: రా॥ 12-30 నుంచి 2-6 గంటలవరకు

### మద్రాసు రేడియో

#### శుక్రవారం, ఆగస్టు 8

211 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం, 7-10 గ్రామఫోన్ రికార్డులు, 7-30 వి. ఎ. లలిత (గాత్రం). 8-15 సినిమా రికార్డులు 8-30 వి. హరిహర అయ్యర్ (గాత్రం). 1-40 సినిమా రికార్డులు. 2-5 ఫిడేలు. 2-45 గ్రామఫోన్ రికార్డులు. 4-0 ఎలిమెంటరీస్కూళ్ల విద్యార్థుల కార్యక్రమం, 5-30 ఎస్. త్రిపురసుందరి (గాత్రం). 6-20 మన్నార్‌గుడి ఆర్. సాంబశివన్ (గాత్రం). 7-0 ఆంధ్ర సమ్మేళనం, 7-15 రికార్డులు. 7-45 గ్రామఫోన్ రికార్డులు. 8-30 వి. శ్రీకాంత అయ్యర్ (వీణ). 9-40 ఆర్. నారాయణస్వామి (గాత్రం). 10-0 గ్రామఫోన్ రికార్డులు.

41.32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు. 7-20 గ్రామఫోన్ రికార్డులు.

31.3 మీటర్లలో మధ్యాహ్నం 2-0 ఫిడేలు. 2-5 తెలుగులో వార్తలు.

41.32 మీటర్లలో 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7-15 తెలుగులో వార్తలు. 7-30 గ్రంథ పరిచయం (టి. వి. రంగాచార్యులు గారిచే గ్రంథ సమీక్ష). 9-30 గ్రామఫోన్ రికార్డులు.

మద్రాసు, ఆగస్టు 6—

స్వాతంత్ర్య దినోత్సవంనాడు మద్రాసు నగరములో జరపవలసిన కార్యక్రమాన్ని నిర్ణయించడానికిగాను చెన్నపురిలోని అనేక మహిళా సంఘాల ప్రతినిధులు బాంక్వెటింగు హాలులో సమావేశమై ఆనాటి కార్యక్రమాన్ని నిర్ణయించుకొన్నారు.

### ఖమ్మంమెట్టులో పోలీసుల ప్రదర్శనాలు

#### ప్రజల పలాయనం

ఖమ్మంమెట్టు, ఆగస్టు 3—

జులై 30 వ తేదీని ఖమ్మంమెట్టుకు సమీపంలో నున్న తెల్దారుపల్లి గ్రామంలో ముస్లిం గూండాలు చేసిన దౌర్జన్యాల ఫలితంగా గాయపడ్డ రైతులనేకులు ఖమ్మమెట్టు ఆసుపత్రిలో చేర్చబడ్డారు.

తెల్దారుపల్లి గ్రామంలో మొన్న రిజర్వుపోలీసు దళం నియమింపబడింది. పోలీసువారు గ్రామస్థులను హింసిస్తూ, వారివద్దనుంచి ధనం తీసుకుంటున్నట్లు తెలుస్తున్నది. ఈ సందర్భంలో 20 మంది గ్రామస్థులలో అరెస్టు చెయ్యబడ్డారు. వారందరు గూండాలచేత, పోలీసువారిచేత బాధింపబడ్డవారే.

నేటిపుదయం నగర వీధులలో మరఫిరంగులు గల మోటారు, బాష్పవాయు ప్రయోగ పరికరాలు పోలీసువారు ప్రదర్శిస్తూ ప్రజలను భయపెడుతున్నారు. ఇప్పటికి కొన్ని వందలమంది ఖమ్మంమెట్టు విడిచిపెట్టి ఆత్మరక్షణార్థం యితర ప్రాంతాలకు పోతున్నారు.

### గుడివాడ, తెనాలి మునిసిపాలిటీలు

#### ముస్లింలకు, హరిజనులకు ప్రత్యేక స్థానాలు

మద్రాసు, ఆగస్టు 6—

గుడివాడ, తెనాలి, మునిసిపాలిటీలలో ఈ క్రింది విధంగా కొన్ని స్థానాలను ప్రత్యేకించాలని ప్రభుత్వంవారు ప్రకటించారు.

గుడివాడ:—ముస్లిం 2, హరిజనులు 2, ఇండియన్ క్రిస్టియన్ 1 స్త్రీలు 2.

తెనాలి:—ముస్లిం 2, హరిజన్ 1, ఇండియన్ క్రిస్టియన్ 2, స్త్రీలు 2.

### ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేట్ ఎన్నికలు

మద్రాసు, ఆగస్టు 6—

ఈ క్రిందివారు ఆంధ్రా యూనివర్శిటీ సెనేట్ ఎన్నికైనారు:—ఎ. గోవిందాచార్యులు (ఎమ్. ఎల్. సి.) జి. వెంకటరెడ్డి (ఎమ్. ఎల్. సి.) ఎ. కాళేశ్వరరావు (ఎమ్. ఎల్. ఎ). ఎమ్. వెంకట సుబ్బయ్య (ఎమ్. ఎల్. ఎ). కె. షణ్ముగం (ఎమ్. ఎల్. ఎ.). అమ్మవారి జమీందారు, కపిలేశ్వరపురం జమీందారు, ఉభయభాషా ప్రవీణ కె. సుబ్బరామయ్యగారు.

మద్రాసు, ఆగస్టు 6—

ఆగస్టు 10 వ తేదీని "రాజకీయ ఖైదీల దినోత్సవం" రాష్ట్రం అంతటా జరపవలసిందని తమిళనాడు కాంగ్రెసు, కమ్యూనిస్టు నాయకులు, అనేక కార్మిక, విద్యార్థి, రైతు, యువజన, సంఘాల కార్యదర్శులు తెలియజేస్తున్నారు

TOILET POWDER

KALAPI INDUSTRIES, BOMBAY, 2
Sole Agents: KALAPI STORES, BOMBAY, 2

0 దేశీయ నాయకులు

స్టాంపుల మొదలైన ఫోటోలు అచ్చువేయబడి తయారు చేయబడినవి. 200 ఫోటోలు 16 పైజా ఆల్బములలో వి. పి. పి. ద్వారా పంపుతాము. ఏజంట్లు కావలెను.

ఏజెన్సీలు — రాజమండ్రి.



సపదక్షండి 'బిస్‌మాగ్' తీసుకోండి

అజీర్ణము వల్లనైనా అనేకవేళలు అయానకంతో, అజీర్ణంతో, కడుపులో యితర తీర్ణాశయవేదనలతో బాధపడుతుంటే, ప్రతిసారి (BISMAG) బిస్‌మాగ్ పుచ్చుకొనే అలవాటు చేసుకోండి. త్వరలో మాయమౌతుంది. బిస్‌మాగ్ (బైసురేటెడ్ మెగ్నీషియా) భోజనానంతరం గాని, బాధ వేధించడం మొదలైనప్పుడు గాని తీసుకుంటే తక్షణ ఉపశమనం కలుగుతుంది. వెంటనే ఏ డిపో కవి దగ్గర్లో ఉండే దగ్గర కెమిస్ట్ వద్ద తీసుకోండి.



ఇండియాలో పోల్ డిస్ట్రిబ్యూటర్లు:
మూవెర్స్ అండ్ కంపెనీ లిమిటెడ్.
బొంబాయి, కలకత్తా, మద్రాసు, లాహోర్.

దేహ దార్ఢ్యం రలో సిద్ధించగలదు

మీరు నీరసంగా ఉన్నారా? శక్తిలేమివల్ల, బలహీనతవల్ల, రక్తశుద్ధి లేకపోవడంవల్ల, ఆరోగ్యం కోల్పోయినట్లు బాధపడుతున్నారా? మీ ఒంట్లో రక్తం తగినంతగా లేదా? అలా అయితే, బ్యూరాయిడ్స్ (BUROIDS) మీకు సంతోషం కలిగిస్తుంది. దానిని అమెరికన్ డాక్టర్ కనిపెట్టారు. బ్యూరాయిడ్స్‌కు (BUROIDS) ఈ క్రింది నాలుగు లక్షణాలు ఉన్నవి. 1. గ్రంథులకు ఉత్తేజనం కలిగిస్తుంది. 2. రక్తవృద్ధి బాగా కలుగజేస్తుంది. 3. నరాలకు క్యాల్షియమ్ పుష్టి చేస్తుంది. 4. మిమ్మల్ని పడుచువారినిగా చేసి జీవితాన్ని బాగా అనుభవింపజేస్తుంది. మీరు బ్యూరాయిడ్స్‌తో (BUROIDS) దేహాన్ని పునర్నిర్మాణం చేసుకోండి. మీరు క్రొత్తవారు అవుతారు. మీ శరీరంలోని నూతన శక్తిని మీకు చూపిస్తాను. జీవితం మళ్ళీ సుఖప్రదంగా, బాగా ఉంటుంది.

నేడే మీరు మీ కెమిస్ట్‌వద్దనుంచి బ్యూరాయిడ్స్ (BUROIDS)ను మీకు సంపూర్ణ సంతృప్తిని కలిగించే గ్యారంటీ మీద తెప్పించుకోండి. ... ఖాళీ పాకెట్ వాపసు చేసి, డబ్బు తీసుకోండి.

Buroids బ్యురాయిడ్స్

No. B. D. 30-4.

ప్రపంచంలో రుచి నిర్ణయంలో మీ నాలుకను మించిన సున్నితమైన సాధనం మరేదీ లేదు. రుచిలేని పదార్థాలు దానికినచ్చవు. అనేక విరోచన సాధనాలను వాడినప్పుడు, నోరు అసహ్యంగా వుంటుంది. కాని, 'స్వస్తిక్' మెడిసినల్ కాస్టర్‌ఆయిల్ విషయంలోమాత్రం ఇలా వుండదు. ఎందుకంటే, రుచి లేకపోవడమే కాక, దానికి వాసన, రంగుకూడా వుండదు. నేడే ఒకసీసా తెప్పించుకోండి.

SWASTIK
MEDICINAL CASTOR OIL
Unmatched For Quality
SWASTIK OIL MILLS LIMITED
WADALA BOMBAY

సేల్స్ డిపో: నం. 14, G. స్ట్రింగర్ స్ట్రీట్ (లోన్‌స్క్వేయరు), మద్రాసు
సేల్స్ డిపో: అవ్యాన్ శ్రీనివాసాచార్ వీధి, బెంగుళూరు సిటీ.



సెంటినల్ అస్యురెన్స్ కంపెని, లిమిటెడ్ బొంబాయి
(ఇండియాలో స్థాపితం)
జీవితభీమా, అగ్ని, మోటార్, నౌకా, కార్మిక నష్టపరిహారం, కంట్రీక్రాఫ్ట్ వగైరా భీమా వ్యవహారాలు నిర్వహిస్తాము.
జనరల్ డిపార్టుమెంటు ఆఫీసు: మద్రాసు
291, లింగిచెట్టి వీధి, మద్రాసు 1.
జీవిత భీమాశాఖ: బెంగుళూరు
66/2, 4 వ క్రాస్‌లేన్, గాంధినగర్, బెంగుళూరు
ప్రాతినిధ్యంలేని ప్రాంతా లన్నిటిలో ప్రతినిధులు కావలెను





సూచనలు కనిపించిన తక్షణమె పిల్లల లివరు స్త్రీపురుషులకు
జమ్మివారి లివర్ క్యూర్ వాడండి
హూకో
జమ్మి వెంకటరమణయ్య & సన్సు హెడ్ ఆఫీసు మైలాపూరు మద్రాసు.



నంజనగూడు పండ్లపొడివారి
Koolex
కూలెక్స్
కుటుంబ ఔషధాలు
కాస్మస్ కస్తూరి మాత్రలు
కర్‌జన్ గోరోజనమాత్రలు
బాలక్స్ బేది మాత్రలు
వేసవిలో వరప్రసాదము
ఏజంట్లు: యునైటెడ్ కన్సర్న్, 54. బందరువీధి, మద్రాస్.



"ఆంధ్రప్రభ"

1947 జులై 1 వ తేదీ లగాయతు ప్రకటన రేట్లు

డిస్‌ప్లే ప్రకటనలు

లోపలి పుటలలో సింగిల్ కాలం అంగుళానికి ఒక దఫాకు రు. 6-8-0 చొప్పున, 101 అంగుళాలకు, ఆపైన కాంట్రాక్టుకు సింగిల్ కాలం అంగుళానికి రు. 6 చొప్పున.

మొదటి పేజీ 50% అదనం
గరిష్ఠపు స్పేస్ 10''×2 కాలములు
కనీసపు స్పేస్ 2''×2 కాలములు

సోలస్ పొజిషన్ 100% అదనం
గరిష్ఠపు స్పేస్ / కనీసపు స్పేస్ } 10''×3 కాలములు

కంపెని ప్రాస్పెక్టసు వగైరా

పూర్తిపేజీ రు. 900. సగంపేజీ రు. 450.

సగం పేజీకి తగ్గితే, కాలం అంగుళానికి రు. 7 చొప్పున.

కంపెనీ మీటింగుల రిపోర్టులు, బ్యాలెన్స్ షీట్సు, లీగల్ నోటీసులు, గవర్నమెంటు, మునిసిపల్, లోకల్ బాడీస్ ఎన్నికల ప్రణాళికలు కాలం అంగుళం రు. 7 చొప్పున.


Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express", Press, 109, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 188
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శనివారం
9-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

## ఇండియా, పాకిస్థాను

### త్వరలో హైకమీషనర్ల నియామకం

కరాచీ, ఆగస్టు 8—

ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాలలో పాల్గొనడానికి వీలుగా ఇండియా ప్రభుత్వం కరాచీలోను, పాకిస్థాన్ ప్రభుత్వం ఢిల్లీలోను, తమ తమ హైకమిషనర్లను నియమించనున్నట్టు తెలుస్తున్నది. హైకమీషనరుల పేర్లు బహుశా ఈ వారాంతంలోనే ప్రకటితం కావచ్చు.

# తెలంగాణాలో సత్యాగ్రహ మహోద్యమ విజృంభణ

## సర్దార్ కేశవరావు, వెంకటరాజులగారి అరెస్టు

## "ఇక నా జీవితశేషం పాకిస్థాన్‌లోనే": గాంధీజీ ప్రకటన

లాహోర్, ఆగస్టు 7—

"ఇక నా జీవితశేషం పాకిస్థాన్‌లోనే. తూర్పు బెంగాల్‌లోనో, పశ్చిమ పంజాబ్‌లోనో సరిహద్దురాష్ట్రంలోనో దాన్ని గడపనున్నాను" అని తన్ను చూడవచ్చిన కాంగ్రెస్ ప్రచారకులు వేసిన ప్రశ్నలకు సమాధానంగా గాంధీజీ చెప్పారు.

ఆయన యింకా యిలా అన్నారు:

"పశ్చిమ పంజాబునుంచి ప్రజలు పారిపోతున్నారని వినడానికెంతో బాధగా వున్నది. లాహోర్ నుంచి మహమ్మదీయేతరులు ఖాళీచేసి పోతున్నారని తెలుస్తున్నది. ఇది యెంతమాత్రం జరగకూడని పని. లాహోర్ ధ్వంసమైపోతున్నదని మీరనుకున్నట్లయితే, పారిపోకుండా అక్కడే నిలిచి, నగరంతోపాటు ధ్వంసంకండి."

పంజాబు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ లెహన్‌సింగ్ అడిగిన ప్రశ్నకు జవాబుచెబుతూ గాంధీజీ యిలా అన్నారు:

"పాకిస్థాన్ పతాకంక్రింద మైనారిటీలకందరికి సమానమైన హక్కులు, సంపూర్ణరక్షణ ఉండగలవని హామీ యివ్వబడ్డట్టయితే వారందరు ఆపతాకను గౌరవించవలసిందే. దానికి వందన మాచరించరాదని కెట్టిసందేహం ఉండనక్కరలేదు. నెలవంకగుర్తు ఉన్నంతమాత్రంచేత మీరు పాకిస్థాన్ పతాకను బహిష్కరించకూడదు. కాని, ఒక్క సంగతి మాత్రం చెప్పకతప్పదు. నేను సూచించిన విధంగా హామీ యివ్వకపోతే మాత్రం ఆపతాకకు వందనం చేసేయడం కాదు దానికి నిరాకరిస్తాను."

భారత జాతీయ పతాకను గురించి ఆయన ఇలా అన్నారు,

"భారత జాతీయ పతాకమీద చరఖా గుర్తులేకపోతే నేను దానికి వందనం చెయ్యనని స్పష్టంగా చెబుతున్నాను. భారత జాతీయపతాక ఏవిధంగా ఉండాలో ప్రప్రథమంలో నిర్ణయించింది నేను. చరఖాచిహ్నం లేని భారత జాతీయపతాకను నేను ఊహించలేను. నూతనపతాకంపై చక్రం చరఖాను కూడా సూచిస్తుందని పండిట్ నెహ్రూ మున్నగువారు మనకు చెప్పారు."

### నవఖాలీకి గాంధీజీ ప్రయాణం

లక్నో, ఆగస్టు 7—

గాంధీజీ నేడు కలకత్తామెయిలులో లక్నో మీదుగా పాట్నాకు వెళ్ళారు. ఆయన పాట్నాలో ఒకరోజు వుండి, తరువాత నవఖాలీకి బయలుదేరుతారు.

బారైలీ, లక్నో స్టేషన్‌లలో అసంఖ్యాకంగా ప్రజలు గాంధీజీ దర్శనార్థం వచ్చారు. గాంధీజీ తలుపుదగ్గరకు వచ్చి సమస్కరిస్తూ ప్రజలకు దర్శనమిచ్చారు. బారైలీ స్టేషన్‌లో హరిజన నిధికి సుమారు 1000 రూపాయలు వసూలయాయి.

### పాకిస్థాన్ రాజ్యాంగ స్వరూపం

కరాచీలో ఊహలు

కరాచీ, ఆగస్టు 8—

మిస్టర్ జిన్నా, తదితర ముస్లింలీగ్ నాయకులు ఇక్కడకు రావడంతో, పాకిస్థాన్ రాజ్యాంగ స్వరూపం సందర్భంగాగల ప్రధానసమస్యలపై చర్చలు జరుగుతున్నాయి.

మిస్టర్ జిన్నా పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తు అధ్యక్షులుగానే వుంటారా, పాకిస్థాన్ డొమినియన్ ప్రధానమంత్రిగా ఉంటారా, పాకిస్థాన్ ప్రభుత్వంలో ... విశేషాలు ... [illegible] ... వర్గాలలో చర్చింపబడుతున్నవి.

### ఇండియాలో మైనారిటీల సమస్య

న్యూఢిల్లీ, ఆగస్టు 7—

నేడు ఢిల్లీ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మహాసభలో ... [illegible] ... ఇండియాలో మైనారిటీల ... [illegible] ... మిస్టర్ గ్రాంట్ అంటూ అన్నారు.

### బర్మాలో ఇంతవరకు 257 మంది అరెస్టు

అంగ్‌శాన్ ప్రభృతుల హత్య సందర్భంలో

రంగూన్, ఆగస్టు 8—

బర్మాలో జరిగిన అంగ్‌శాన్ ప్రభృతుల హత్య సందర్భంలో ఇంతవరకు 257 మందిని అరెస్టు చేసినట్లు అధికారరీత్యా ప్రకటించబడింది.

ఈనెల 6 వ తేదీ నుంచి నిర్బంధంలో వున్నవారిలో ఎంతమంది దగ్గర తమ నేరాలను ఒప్పుకొన్న వాఙ్మూలాలను తీసుకొనేదీ మేజిస్ట్రేట్లకు అప్పగించినదీ ఇంకా తెలియవలసి ఉన్నది.

#### థారావతి జిల్లాలో [illegible] అరెస్టు

విశేషంగా, ఆయుధాలు మందుగుండు స్వాధీనం

రంగూన్, ఆగస్టు 8—

స్వతంత్ర ప్రజామండలి థారావతి జిల్లా శాఖ ఏడుగురు పార్టీనాయకులు గత నెలలో పోలీసులచే అరెస్టు చెయ్యబడ్డారని వెలువడిన వార్తను గురించి ప్రశ్నించగా అధికారి దానిపై వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

పత్రికలు, థారావతి ప్రజామండలి సభ్యుల రక్షణ నిమిత్తం యివ్వబడిన ఆయుధాలు మందుగుండును అధికారులు పట్టుకొని స్వాధీనం చేసుకున్నారని కూడా ప్రకటించాయి.

థారావతి పౌరులు తమ గృహాలలో నిర్బంధంలో వుంచబడ్డారని తెలుస్తున్నది.

థారావతి ప్రాంతంలో రోజా సోదాలు జరుపబడి ఆయుధాలు, మందుగుండు విస్తారంగా స్వాధీనం చేసుకోబడుతున్నవని గత పదిహేను రోజులనుంచి అధికారరీత్యా ప్రకటించబడుతున్నవి.

గత జరిగిన అంగ్‌శాన్ ప్రభృతుల హత్యకు సంబంధించిన వివరాలు పైకి ప్రకటించకుండా రహస్యంగా వుంచడానికి ప్రభుత్వం అతి జాగ్రత్త వహిస్తున్నది.

ఈ కేసులో ఏవిధమైన అనధికారప్రకటనలు చేయకూడదని ప్రభుత్వోద్యోగులందరకు వుత్తరువులు జారీచెయ్యబడినట్టు అధికారరీత్యా తెలుస్తున్నది.

#### రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భవనం

రంగూన్, ఆగస్టు 8—

బర్మా ప్రభుత్వం రంగూన్‌లోని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భవనాన్ని రు. 6,15,000 లకు కొనివేసిందని నేడిక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది.

బర్మా ప్రభుత్వ కోశాగారం ఈ రిజర్వ్‌బ్యాంక్ నుంచి ... [illegible] ... అధికారాలను ... [illegible] ... కొనసాగుచున్నదని ... [illegible] ... వివరించవలసివుంది.

#### జయరామ్‌దాస్

పాట్నా, ఆగస్టు 7—

బీహారు గవర్నరుగా రాబోవు జయరామ్‌దాస్ దౌలత్‌రామ్ ఢిల్లీనుంచి ఆగస్టు 14 వ తేదీన పాట్నా చేరుకొంటారు.

#### భోపాల్ నవాబు

[illegible] 7—

నేడు భోపాల్‌నవాబు ఢిల్లీనుంచి ... [illegible] ... వచ్చారు.

## స్వామి రామానందతీర్థ అరెస్టు: ఆ వెనువెంటనే విడుదల

### వరంగల్‌లోని దుస్సహ పరిస్థితిపై వైస్రాయికి తంతి

బెజవాడ, ఆగస్టు 7—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ తెలంగాణాశాఖ నేడు తెలంగాణా జిల్లాలలో దాదాపు 150 స్థలాలలో సత్యాగ్రహోద్యమం ప్రారంభించింది.

తెలంగాణా కాంగ్రెస్ అధ్యక్షుడు సర్దార్ జమలాపురం కేశవరావు గారు శ్రీ కె. వెంకటరాజుగారితోసహా బెజవాడకు 35 మైళ్ళలోని మధిరలో అరెస్టు చేయబట్టారని "ఆంధ్రప్రభ" బెజవాడ విలేఖరి తెలుపుతున్నారు.

ఇండియన్ యూనియన్‌లో హైదరాబాద్ సంస్థాన ప్రవేశాన్ని సాధించడానికి నిర్ణయించబడిన దీక్షాదినం నేడు నిజాం సంస్థానం మొత్తంలో జరపబడిందని "ఆంధ్రప్రభ" హైదరాబాద్ విలేఖరి వ్రాస్తున్నారు.

నేటి వుదయం స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ పతాకోత్సవం జరుపడంతో దీక్షాదినం ప్రారంభమైంది. హైదరాబాద్, సికిందరాబాద్‌లలోని దుకాణాలు — చాలమట్టుకు హిందువులవి మూసివేయబడ్డవి. విద్యార్థులు — ఎక్కువమంది హిందువులు బళ్ళను మానివేశారు. ప్రభుత్వేతర కార్ఖానాలలోని కార్మికులు కూడా పని మానివేశారు.

స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థను పోలీసులు అరెస్టుచేసి 15 నిమిషాల తర్వాత విడుదలచేశారు. మరికొంతమంది కాంగ్రెస్ వాదులనుకూడా అరెస్టుచేసి జుల్మానాలు విధించి విడుదల చేశారు.

స్వామి రామానందతీర్థ కాంగ్రెస్ పతాకాన్ని ప్రతిష్ఠిస్తూ స్టేట్‌కాంగ్రెస్‌వాంఛలను పునరుద్ఘాటిస్తూ ఇలా అన్నారు," నేడు బహిరంగసభల నిషేధాన్ని లాంఛన ప్రాయంగా ఉల్లంఘించడంలో వుద్దేశ్యం, హైదరాబాద్ ఇండియన్ యూనియన్‌లో చేరకుండడంపట్ల నిరసన తెలుపడం మాత్రమే. నిజాం సంస్థానంలోని అత్యధికసంఖ్యాకుల వాంఛితాన్ని ప్రభుత్వం ఉపేక్ష చేయరాదని తెలుపడానికి మాత్రమే.

"మా వుద్యమం ఏ ప్రత్యేక మతవర్గాన్ని, కొందరు వ్యక్తులను, వుద్దేశించికాదని పుంటాపథంగా ప్రకటిస్తున్నాను. ముస్లింలను వుద్దేశించి ఏ మాత్రమూ కాదు. మన వుద్యమం సఫలం కాగలదని నా సంపూర్ణ విశ్వాసం.

"మన వాంఛాసిద్ధికి ఇంకా మనమెంతో త్యాగం చేయవలసివుంది. నేడు నేను ప్రతిష్ఠిస్తున్న పతాక ఇండియా ప్రజలకు స్వాతంత్ర్యం ప్రసాదించినట్టే హైదరాబాద్ ప్రజలకు కూడా ఇవ్వగలదని నేను మీకు జ్ఞాపకపరుస్తున్నాను.

"మన వుద్యమం సంపూర్తిగా అహింసాత్మకమని నేను విస్పష్టపరుస్తున్నాను. ప్రజలు సంపూర్ణ శాంతితో మెలగాలని అభ్యర్థిస్తున్నాను."

### 25 మంది అరెస్టు

నేటిసాయంకాలం హైదరాబాద్ దినోత్సవ సందర్భంగా సుల్తాన్ బజారులో జరగవలసిన బహిరంగ సభాస్థలాన్ని పోలీసులు ఆక్రమించుకొనడం మూలంగా జరుగలేదు.

సమావేశానికి అధ్యక్షత వహించవలసి స్వామి రామానందతీర్థ మరికొందరు కాంగ్రెస్ వాదులతో సాయంకాలం ఐదు గంటలకు సభాస్థలానికి వెళ్ళారు అక్కడ పోలీసులు తిష్ఠవేసి వుండడం చూచి గడియార స్తంభం వద్దకు నేరుగా వెళ్ళి చుట్టుపట్ల గుమిగూడిన ప్రజలను వుద్దేశించి ప్రసంగించారు.

ఆసందర్భంలో హాజరుగావున్న అసిస్టెంట్ పోలీసు కమిషనర్ ఆయన ప్రసంగం చేసినట్టు ఎరిగిజేంచనని అన్నారు. నిషేధాజ్ఞలను వుల్లంఘించిన కారణాన నేడు 25 మందిని పోలీసులు అరెస్టుచేసి, వెంటనే విచారణజరిపి రు 5 నుండి రు 10 వరకు జుల్మానాలు విధించి విడుదలచేశారు.

### రామానందతీర్థ అరెస్టు విడుదల

... [illegible] ... స్వామి రామానందతీర్థ నేడు ... [illegible] ... విడుదలచేసినట్లు తెలిపారు.

"... [illegible] ..."

"... [illegible] ..."

#### ప్రభుత్వ ప్రకటన

నేడు ఏలాటి మచ్చటన జరుగకుండా ప్రశాం-

### కేశవరావు, వెంకటరాజుగార్ల అరెస్టు వివరాలు

సర్దార్ కేశవరావు, శ్రీ వెంకటరాజుగారలు ... [illegible] ... బహిరంగసభ నిషేధాజ్ఞలను వుల్లంఘిస్తు మధిరలో జరుపబడిన బహిరంగ సమావేశంలో ప్రసంగించారు.

ఇండియన్ యూనియన్‌లో హైదరాబాద్ సంస్థానం చేరాలా, వద్దా అని నిర్ణయించవలసినవారు ప్రజలే కాని, పాలకులుకాదని సర్దార్ కేశవరావుగారు తమ ప్రసంగంలో వుద్ఘాటించారు. ఇండియన్ యూనియన్‌లో హైదరాబాద్ చేరాలని హిందువులు ముస్లిములు ఆందోళన జరపాలని అభ్యర్థించారు.

మధిర తహసీల్దారు మిస్టర్ జె. షామీద్ అక్బర్, పోలీస్ ఇన్‌స్పెక్టరుతోను, రిజర్వుపోలీసు దళంతోను సభాస్థలానికి వచ్చి సర్దార్ జమలాపురం కేశవరావుగారిని, శ్రీ కే. వెంకటరాజుగారిని అరెస్టుచేసి పోలీసు స్టేషనుకు తీసుకొని వెళ్ళారు.

హిందూ దుకాణాలన్ని వుదయంనుంచి మూసివేయబడ్డవి. స్థానిక హైస్కూల్ విద్యార్థులు దాదాపు 350 మంది స్కూలుకు వెళ్లడం మానివేశారు. సమావేశం ప్రశాంతంగా జరిగింది.

### బొంబాయిలో హైదరాబాద్ దీక్షాదినం

కార్మికులు రాని కారణం నాలుగు మిల్లుల మూసివేత

బొంబాయి, ఆగస్టు 7—

హైదరాబాద్ దీక్షా దినం సందర్భంగా బొంబాయి మిల్లులలో పనిచేస్తున్న హైదరాబాద్ కార్మికులు దాదాపు 12 వేల మంది నేడు పని మానివేసిన కారణంగా బొంబాయిలోని నాలుగు టెక్స్‌టైల్ మిల్లులు మూసివేయబడ్డవి. మరి మూడు మిల్లులలోని కార్మికులుకూడా ఎలువురు పని మానివేశారు.

రేపు గేటు వద్ద పికెటింగ్ చేశారనే నేరంపై ఇద్దరు రేపుఉనివారు అరెస్టు చేయబడ్డారు.

### హైదరాబాదులో రాక్షసరాజ్యం

వైస్రాయికి వరంగలు పరకుల టెలిగ్రాం

(మన విలేఖరి)

బెజవాడ, ఆగస్టు 7—

వరంగల్లులో జూలై 30 వ తేదీన దాడిజరిగినప్పటి ... [illegible] ... వరంగల్లు ... [illegible] ... వైస్రాయి లార్డ్ మౌంట్‌బాటెన్‌కు ... [illegible] ... హైదరాబాద్ ... [illegible] ...

(మిగతా 2 వ పేజీలో)

## "దేశవిభజనను నేను గుర్తించబోను": కృపలానీ ఉద్ఘాటన

### "పాకిస్థాన్‌లో ప్రవేశించడానికి ప్యాస్‌పోర్టు అవసరమంటే సత్యాగ్రహం చేస్తాను"

కరాచీ, ఆగస్టు 7—

"భారత విభజనను నేను ఎప్పుడూ అంగీకరించను. పాస్‌పోర్టు నిబంధనలు నాపై విధిస్తే సత్యాగ్రహం చేస్తాను" అని రాష్ట్రపతి ఆచార్య కృపలానీ నేడు దాదూలో జరిగిన బహిరంగసభలో ఉద్ఘాటించారు.

భౌగోళికంగాను, సంస్కృతిలోను, నాగరికతలోను, ఏకఖండమైన భారతదేశాన్ని విభజించడమే అసమంజసం. ఆస్తిని పంచుకొంటున్న ఇద్దరు సోదరులనుచూసి భగవంతుడు నవ్వుకుంటున్నాడు. ఎందుకంటే ఆఆస్తి వాస్తవానికి తనదే. వారిదికానేకాదు," అనికూడా రాష్ట్రపతి అన్నారు.

పాకిస్థాన్ ప్రభుత్వం అల్పసంఖ్యాకులను న్యాయంగాను, ధర్మంగాను చూడనట్లయితే దానికి ప్రతీకారం తప్పదని రాష్ట్రపతి హెచ్చరించారు.

సింధులోని హిందువులు పారిపోవడం తగదని తీవ్రంగా విమర్శించారు.

### "ఇండియా, పాకిస్థాన్ యూనియన్ త్వరలో ఏర్పడుతుందని నా జోస్యం"

కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య కృపలానీ ఇదే సభలో "త్వరలో ఇండియా, పాకిస్థాన్‌ల యూనియన్ యేర్పడగలదని నా జోస్యం" అని కూడా అన్నారు.

ఆచార్య కృపలానీ ఉపన్యసిస్తూ ఇంకా యిలా అన్నారు:

"... [illegible] ... నేను భారతదేశం అవిభాజ్యమైనదని భావిస్తాను.

"నాపై ప్యాస్‌పోర్టు నిర్బంధాలు ప్రయోగిస్తే సత్యాగ్రహం చేస్తాను.

"మైనారిటీ వర్గంవారు పాకిస్థాన్‌లో తమ గౌరవాన్ని నిలబెట్టుకుంటూ, ప్రభుత్వాధికారులు కోరినట్లయితే వారితో గౌరవప్రదంగా సహకరించాలి."

మైనారిటీవర్గంవారు ఐకమత్యంగా వుండాలని ఆచార్య కృపలానీ ఉద్బోధిస్తూ యిలా అన్నారు:

"ఒక వర్గంవారి బలం వారిసంఖ్యనుబట్టి కాదు. మహారాష్ట్రులు సంఖ్యలో తక్కువగా వున్నప్పటికీ వారు ఐకమత్యంగావున్న కారణంచేత మొగల్ సామ్రాజ్యాన్ని గజగజ లాడించారు.

"గత 65 సంవత్సరాలనుంచి కాంగ్రెస్‌వారు ఏ హక్కులకోసమై పోరాడారో, పాకిస్థాన్ సాధనతో ముస్లిం ప్రజలు వాటిని పొందక తప్పదు."

ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య త్వరలో యూనియన్ యేర్పడగలదని కృపలానీ జోస్యంచెబుతూ యిలా అన్నారు:

"ఇండియాలో కాంగ్రెస్‌వారు జమీందారీ పద్ధతిని రద్దుచేస్తుంది. పరిశ్రమలను జాతీయం చేస్తుంది. వీటిమూలంగా పాకిస్థాన్‌లో కూడా మార్పులు రాగలవు. ఆ వెమ్మట ఇండియా, పాకిస్థాన్ యూనియన్ యేర్పడక తప్పదు."

సింధులోని హిందువులు ఇండియాకు వలసపోరాదని కృపలానీ హెచ్చరించారు.

నిన్నరాత్రి ఆచార్య కృపలానీ లార్కానాకు బయలుదేరారు.

### అట్లీ ప్రభుత్వానికి తీవ్ర ప్రతిఘటన?

లండన్, ఆగస్టు 8—

ప్రధాని అట్లీ ప్రకటించిన అత్యవసర చర్యలకోసం ... [illegible] ... గత 24 గంటలలో జరిగిన సంఘటనల మూలంగా ప్రభుత్వం తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కోవలసి వుంటుందని విశ్వసనీయవర్గాలవారు రాయిటర్ రాజకీయ విలేఖరితో అన్నారు.

పార్లమెంటులో గల కార్మిక పక్ష సభ్యులు 400 మంది, కొందరు సభ్యులకోరికపై ... [illegible] ... సమావేశం కాగలరని, బ్రిటన్‌లో ... [illegible] ... పరిస్థితిని తొలగించడానికి ప్రభుత్వచర్యలు తగినటుగా లేవని విమర్శలు జరుగగలవని ఈ వర్గాలవారంటున్నారు.

### చిటగాంగ్‌లో వరద బాధితులు

నిలవ నీడలేక పడుతున్న బాధలు

[illegible], ఆగస్టు 7—

... [illegible] ... బయానికి వెళ్ళ, తమకు తలదాచుకునే నెలవును,

తనడానికి తిండినీ సూపించవలసి కోరారు.

వరద బాధితులకు సహాయం చేయడానికి ... [illegible] ... మిస్టర్ జిన్నాకు ... [illegible] ... పాకిస్థాన్ విద్యార్థుల ... [illegible] ... రక సంఘం టెలిగ్రాములు పంపింది.

### బ్రిటిష్ సేనానుల కుతంత్రాలు

సైనికదళాలను జాతీయం చేయడానికి ప్రతిబంధకాలు

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 7—

ప్రస్తుతం భారత సైనికదళంలో గల ఉన్నత బ్రిటిష్ సైనికాధికారులు తయారుచేసిన ప్రణాళికలు ఇండియన్ డొమినియన్ ప్రభుత్వంచేత ఆమోదింపబడినట్టయితే, ఇండియా సైనికదళంలో ఉన్నత పదవులలో బ్రిటిష్‌వారే వుండగలరని అతి విశ్వసనీయమైనవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఆవెలో ముస్లింలీగ్ నాయకులతోను, లీగ్‌పట్ల అభిమానం గల ముస్లిం ఉద్యోగులతోను స్నేహం చేసుకోవడం ద్వారాను ఆ విదప భారతీయులపట్ల అత్యంత ప్రేమాభిమానాలు గలిగివున్నవారివలెను వ్యవహరిస్తూ మెల్లిగా, సైనికదళాలు విభజించబడడంవల్ల, సైనికోద్యోగాలలో అందరు భారతీయులే నియమించబడడం ప్రస్తుతానికి విరమించబడిందని తాత్కాలిక ప్రభుత్వసభ్యుల వద్దనుంచి, విభజనసంఘంనుంచి, బ్రిటిష్ సైనికోద్యోగులు హామీ పొందారు.

పైగా ఆగస్టు 15 వ తేదీ తరువాత కూడా సైనికోద్యోగాలలో ఉండాలని బ్రిటిష్‌వారెవరైనా అభిలషించినపక్షంలో ... [illegible] ... కలిగేవిధంగా విపరీత ప్రచారం జరిగింది. కాని, తీరా విచారించగా మొత్తం 19 మంది మేజర్ జనరల్స్‌లోను 16 మంది స్వేచ్ఛగానే తమ పదవులను నిర్వహించడానికి ఆమోదాన్ని తెలియజేశారు. ఇదేవిధంగా మొత్తం 280 మంది బ్రిగేడియర్లలోను 260 మంది, మిగతా పదవులలోగల అనేకమంది బ్రిటిష్ ఉద్యోగులు ఇండియాలోనే ఉద్యోగం చేయడానికి ఆమోదించారు. పైగా ప్రస్తుతం తాము తీసుకుంటున్న జీతభత్యాలు మారకూడదని కూడా వారు సూచించారట.

కాగా, ఇందుమూలంగా సైనిక దళాలను జాతీయం చేయడం అసాధ్యమవడమే గాక, అందుకు చాలాధనం వెచ్చించవలసి రాగల పరిస్థితులను వీరు ఏర్పరిచారు.

ఇంతవరకు జరిగిన దానిలో అత్యంతకష్టమైనదల్లా ఒకటే. ఈ ప్రతిపాదనలను బ్రిటిష్ కమాండర్లు రూపొందించడమే. వాటిని పరిశీలించి, ఆమోదించవలసిన అధికారం డొమినియన్ ప్రభుత్వానికి సంక్రమించింది. చాలామంది బ్రిటిష్ ఉద్యోగులు ప్రస్తుత పదవులలోవుంచి ... [illegible] ... సైనిక ప్రధానకార్యాలయం సూచించింది. ఈ ప్రతిపాదనలు ఆమోదించబడితే, సైనిక దళాలను జాతీయం చేయడమేమి, దేశభక్తులు సైనికదళాలలో చేరడానికేమి, అవకాశాలు సన్నగిల్లగలవని తెలుస్తున్నది.

## కరాచీకి జనాబ్ జిన్నా రాక

### పౌరుల అఖండ స్వాగతం

కరాచీ, ఆగస్టు 7—

పాకిస్థాన్ కాబోవు గవర్నర్ జనరల్ జనాబ్ మహమ్మదాలీ జిన్నా నేటి సాయంకాలం ఢిల్లీ నుండి ప్రత్యేకవిమానంలో కరాచీ వచ్చారు. విమానాశ్రయంవద్ద ప్రజలు ఆయనకు అఖండంగా స్వాగత మిచ్చారు.

స్వాగతసందర్భంలో కరాచీకి వార్తాపత్రికల కోలాహలం కలిగింది. వందలకొలది కెమేరాలు సిద్ధపడి వున్నాయి. సినిమాకెమేరాలు వేలకొలది ఛాయా చిత్రాలను తీసుకున్నాయి. పాకిస్థాన్ జిందాబాద్, జనాబ్ జిన్నా జిందాబాద్ అనే నినాదాలతో విమానాశ్రయం ప్రతిధ్వనించింది.

పట్టు షేర్వాని ధరించి జనాబ్‌జిన్నా అత్యుత్సాహంతో విమానంనుండి దిగారు, స్వాగత సందర్భంలో సింధు మంత్రులు, పూలమాలలు వేయగా నిరాకరించారు. సింధుమంత్రులు అక్కడవున్న కొందరు, అల్పసంఖ్యాకవర్గాల సభ్యులను జిన్నాకు పరిచయం చేశారు.

### కరాచీలో మండల్, గజ్నుఫరలీఖాన్

కరాచీ, ఆగస్టు 8—

పాకిస్థాన్ తాత్కాలిక కేంద్ర ప్రభుత్వం హోంశాఖసభ్యుడు మిస్టర్ గజ్నుఫరలీఖాన్, న్యాయశాఖ సభ్యుడు జోగేంద్రనాథ్ మండల్ నేటిరాత్రి సింధుఎక్స్‌ప్రెస్‌లో ఇక్కడికివచ్చారు. రైలుస్టేషనులో వారిని సింధురాష్ట్ర ముస్లింలీగ్ అధ్యక్షుడు యూసఫ్ అబ్దుల్లా హరూన్ ఎం. ఏ. గారలు స్వాగత మిచ్చారు. ఐ. ఐ. చుండ్రిగర్ తప్ప తక్కిన పాకిస్థాన్ మంత్రులందరూ వచ్చినట్టే.

### మరికొందరు ప్రభుత్వోద్యోగులు

400 పాకిస్థాన్ ప్రభుత్వోద్యోగులు సకుటుంబంగా నేడు స్పెషల్ రైలులో పాకిస్థాన్ రాజధానికి వచ్చారు.

పాకిస్థాన్ పదాతిసేనల సేనాని జనరల్ సర్ ఫ్రాంక్ మూసెర్వీ ఆగస్టు 13 వ తేదీన కరాచీ వస్తారు. నౌకా, విమాన సేనాపతులుకూడ అనాడే వస్తారు.

### పాకిస్థాన్ వుత్సవాలు

జిన్నా కరాచీ ఆగమనానికి సంతోష సూచకంగా, రేపు 8 వ తేదీ సింధు రాష్ట్రమంతటా సెలవు ఇవ్వబడిందని సింధు ప్రభుత్వం ప్రకటించింది.

పాకిస్థాన్ వుత్సవాలకు సింధు ప్రభుత్వం తాత్కాలికంగా రు. 2,00,000 మంజూరు చేసింది. మరణశిక్షలు రద్దుచేయడానికి, మనవి ఖైదీలను, అంగవైకల్యంగల ఖైదీలను విడుదల చేయడానికి నిర్ణయింపబడింది.

2,000 మంది పేదలకు అన్నదానం జరుగుతుంది. కరాచీ జైలులోని ఖైదీలకు మిఠాయీలు పంచుతారు.

### "హిందూస్థాన్ కాంత్యభ్యుదయాలు"

జనాబ్ జిన్నా వీడ్కోలుసందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 7—

"హిందూస్థాన్ కాంత్యభ్యుదయాలను నేను కాంక్షిస్తున్నాను." అని పాకిస్థాన్ కాబోవు గవర్నర్ జనరల్ జనాబ్ మహమ్మదాలీ జిన్నా నేడు కరాచీకి ప్రయాణమయ్యే సందర్భంలో ఒకప్రకటన చేశారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: పాకిస్థాన్ నిర్మాణ సందర్భంలో నాకు అభినందనలు, శుభాకాంక్షలు పంపిన వారందరికి నేను ధన్యవాదాలు అర్పిస్తున్నాను. అందరికీ ప్రత్యేకంగా జవాబులు వ్రాయాలనే నా వాంఛ. కాని నాకు వేలకొలది సందేశాలు అందినవి ఇప్పటి కార్యభారాన్నిబట్టి వాటన్నిటికి ప్రత్యేకంగా జవాబులు వ్రాయలేకున్నందుకు క్షమాపణ కోరుతున్నాను.

"ఢిల్లీ ప్రజలకు నా వీడ్కోలు. ఢిల్లీలో అన్ని మత వర్గాలలోను నాకు ఎందరో మిత్రులున్నారు ఈ చరిత్రాత్మక మహాసన్నివేశంలో ప్రజలందరూ శాంతితో నివసించాలని న్యాయమూర్తిగా అభ్యర్థిస్తున్నాను గతాన్ని విస్మరించి హిందూస్థాన్ పాకిస్థాన్‌లనే సర్వ స్వతంత్ర రాజ్యాలుగా నూతన సంబంధాలు ప్రారంభించాలని. హిందుస్థాన్ కాంత్యభ్యుదయాలు ఆకాంక్షిస్తున్నాను."

### కరాచీకి ప్రయాణం

జనాబ్ జిన్నా సహోదరి మిస్ ఫాతిమా జిన్నాతోపాటు నేటి మధ్యాహ్నం 12.45 కు ప్రత్యేక విమానంలో కరాచీ బయలుదేరారు. జిన్నా ప్రయాణం అతిరహస్యంగా జరిగింది. జిన్నా ... [illegible] ... విమానాశ్రయానికి కారులో వెళ్లారు.

... [illegible] ...

వైస్రాయి సైనిక కార్యదర్శి, ... [illegible] ... తదితర ఉద్యోగులు విమానాశ్రయంలో జనాబ్ జిన్నాకు వీడ్కోలు ఇచ్చారు.

ఢిల్లీ, 10 ఔరంగజేబు రోడ్డులోవున్న తన ఇంటిని జిన్నా రామకృష్ణదాల్మియాకు అమ్మినట్టు తెలుస్తున్నది.

కరాచీ ప్రయాణానికిముందు ... [illegible] ... మిత్రులు, అభిమానులు ... [illegible] ... కూడా ... [illegible] ...

న్యూఢిల్లీ, ఆగస్టు 7—

సి. వి. ... [illegible] ... పాకిస్థాన్ ... [illegible] ... కొన్నారు.

## అమ్మకానికి

ఎండిన ముడి మేక చర్మాలు, గొర్రె చర్మాలు, ఆవుచర్మాలు లభిస్తాయి. వెంటనే వ్రాయండి: జోషీ అండ్ కో 38 మెయిన్‌రోడ్ రాయపురం మద్రాసు.

బెజవాడలోని బిషప్ అజరయ్య హైస్కూలు (బాలికా పాఠశాల) లో పనిచేయడానికి ఇద్దరు టీచర్లు వెంటనే కావలెను. (1) సర్టిఫైడ్ డ్రాయింగ్ టీచర్. (2) ఒక సెకండరీ గ్రేయిండ్ టీచర్, స్త్రీ అయితే మంచిది. ప్రిన్సిపాల్‌కు వ్రాయండి.

## టెండర్ నోటీసు

ఆర్. ఎఫ్. రోడ్ (రైల్వేఫీడర్ రోడ్) ను సిమెంట్ కాంక్రీటింగ్ చేయుటనిమిత్తం సీల్ వేసి పంపే టెండర్లు 29-8-1947 సాయంకాలం 4 గంటలవరకు స్వీకరించబడుతాయి. టెండర్ డాక్యుమెంట్లను, ఇతర వివరాలను మునిసిపల్ ఆఫీసులో ఆఫీసుపనిచేసేరోజులలో ఏరోజునైనా రు. 5/- చెల్లించి పొందవచ్చును. ప్రతి టెండర్ తోను రు. 1600 సెక్యూరిటీ డిపోజిట్ కూడా పంపాలి.

మునిసిపల్ ఆఫీసు, గుడివాడ. 6-8-1947 — (సం) ఎస్. రామమూర్తి, కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్.

## కావలెను

రు. 60 వేతనంపై పనిచేయడానికి ఏజెంట్లు కావలెను. ప్యాకెట్లలోను, సెస్సైజులోను గల మా తేయాకును కనీసం 600 పౌనులు అమ్మడానికి పూచీ పడాలి. శాంపిల్సుకు, వివరాలకు 8 అణాలు తపాలా బిళ్ళ పంపుతూ వ్రాయండి:—

ఆర్బీ అండ్ కో., కోయంబత్తూరు.

## మద్రాసు కార్పొరేషన్

## నోటీసు

31-8-1948 వరకు జావలాకకల్ గార్డెన్సుకు కొర్దుమూలం వరవరా నిమిత్తం పంపే సీల్డు టెండర్లను కార్పొరేషన్ కమిషనర్, రిపన్ బిల్డింగ్సులో తమ కార్యాలయంలో 1947 ఆగస్టు 19 వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరిస్తారు. టెండర్ షరతులను మద్రాసు కార్పొరేషన్ హెల్త్ ఆఫీసరునుండి పొంద వచ్చును.

రిపన్ బిల్డింగ్స్, మద్రాసు, 8 ఆగస్టు 1947 — కె. నరసింహమ్, కమిషనర్.





# ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1947 ఆగస్టు 9, శనివారం

## స్వాతంత్ర్య భానూదయవేళ - 4

నైతిక పతనమే మనం స్వాతంత్ర్య వంచితులమై పోవడానికి మూల కారణమని అమోదిస్తే, నైతిక పునరుజ్జీవనమే తిరిగి మనం స్వాతంత్ర్యం పొందడానికి ప్రధాన కారణమౌతున్నదని అంగీకరిస్తే, మన స్వాతంత్ర్యాన్ని రక్షణకు ముఖ్యావసరం నైతిక బలమేనని వేరుగా చెప్పవలసిన పనిలేదుగదా!

మన దేశపు సరిహద్దుల వెలుపల నుంచి దండయాత్ర ప్రమాదం సంభవిస్తే, దాని నుంచి కాపాడుకొనడానికి నైతిక బలం ఎంత అవసరమో, మన దేశ సరిహద్దుల లోపల ప్రజాస్వామికత్వ సిద్ధాంతాలకు విరుద్ధంగా దుష్టశక్తులు ప్రబలితే, వాటినుంచి మన స్వేచ్ఛను కాపాడుకోడానికికూడా అంత నైతిక బలం అవసరం.

స్వాతంత్ర్య సంరక్షణకు ప్రధానావశ్యకత,—నిత్య జాగరూకత.

తన ఆస్తిపాస్తుల విషయంలో, తన యోగక్షేమాల విషయంలో, తన బంధుమిత్రుల విషయంలో సర్వసాధారణంగా ప్రతి వ్యక్తి జాగరూకుడయ్యే వుంటాడు. కాని, స్వాతంత్ర్య రక్షణకు కావలసినది ఇంతకంటె విపులమైన జాగరూకత; ఇంతకంటె విశిష్టమైన జాగరూకత.

సంఘం పదిలంగా నున్నప్పుడే పౌరులు పదిలం. జాతి పురోభివృద్ధి చెందితేనే వ్యక్తులకు పురోభివృద్ధి.

పౌరులతో కూడినదే సంఘమనడం నిజం. వ్యక్తులులేని నాడు జాతి లేదనడం కూడా నిజమే. అయితే, ప్రాధాన్యం పౌరులకు, వ్యక్తులకు కారాదు; సంఘానికే, జాతికే కావాలి.

ప్రతి పౌరునీ, ప్రతివ్యక్తినీ కాపాడ్డమే, అతనికి కలిమి, బలిమిని చేకూర్చడమే సంఘ లక్ష్యం కావాలి; అదే జాతికి ఆశయం కావాలి. అయితే, సంఘాభివృద్ధికి, జాతి క్షేమానికి ప్రతిబంధకంగా ఏవ్యక్తినీ, ఏ పౌరునీ సహించరాదు; క్షమించరాదు.

ఇట్టి దృక్పథం అలవడ్డానికి ఎంతో నైతిక బలం కావాలి. ఈ నైతిక బలం కొరవడి నందునే పెక్కు దేశాలలో స్వాతంత్ర్యం నామమాత్రంగా — కాదు, అపహాస్యంగా — పరిణమిస్తున్నది.

ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామంలో పరాజయానికి పూర్వం జర్మనీ, ఇటలీ, జపానులపై ఏ ఏదేశానికీ ఆధిపత్యంలేదు. కాని, వాటిని స్వతంత్ర రాజ్యాలనడం అపదాన్నే అపభ్రంశం చేయడమై వుంటేది కాదా?

ఈ దేశాల పౌరులు కేవలం స్వీయ క్షేమాన్నే అతి ప్రధానంగా యెంచుకున్నారు. దీని ఫలితంగానే ఫాసిస్టులు ప్రాబల్యంలోకి రావడమైనా, అందరి క్షేమానికి భంగం కలగడమైనా!

ఉదాహరణకు, జర్మనీలో హిట్లర్ పదవిలోకి వచ్చిన కొత్తలో యూదీయులను నాజీలు ఏమి బాధలు పెడితే తమకేమని తక్కినవారు మిన్నకున్నందునే, యూదీయుల అధోగతి అనతికాలంలో అందరికీ పట్టింది.

ఈ నగ్న సత్యాన్ని దృష్టిలో పెట్టుకుని మనజాతి ఇతోధిక నైతిక బలాన్ని సంపాదించుకొనక పోతే, మన స్వాతంత్ర్యం నిలవదు; నిలిచినా నామమాత్రంగానే!

14 వ పేజీ తరువాయి

## నిజాంలో సత్యాగ్రహం

గూండాలు, పోలీసులు, సైనికులు ఘాతకచర్యలను సాగిస్తున్నారు. బందిపోట్లు, హత్యలు, గృహదహనాలు వారికి నిత్యవినోదాలైపోయాయి. ఈ విధంగా వరంగల్లులో నేడు రాక్షసరాజ్యం సాగుతున్నది. మహమ్మదీయేతరుల ఆస్తి మాన ప్రాణాలకక్కడ ఏవిధమైన రక్షణలేదు. అచ్చటి ప్రభుత్వ ముస్లిములను ప్రోత్సహించి వారికి బాహాటంగా ఆయుధాలను సప్లయిచేస్తూ మహమ్మదీయేతరుల సామాన్య ఆత్మరక్షణ యేర్పాటులను కూడా నిర్దాక్షిణ్యంగా నిషేధించింది. జూన్ 27 వ తేదీని ముస్లిములు హైదరాబాద్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరిపారు. ఆదే దారుణ హింసాకాండ ప్రారంభించబడడానికి సూచనగా తీసుకోబడింది. పిమ్మట సాయుధులైన ముస్లిం గూండాలు జట్టులు జట్టులుగా వీధులలోకొరబడి హిందువులనుహింసించడం, హత్యచెయ్యడం, వారి గృహాలను దోచుకొని, వాటికి నిప్పు అంటించడం మొదలుపెట్టారు. పౌరుల అభిమానాన్ని చూరకొన్న డాక్టర్ నారాయణరెడ్డిని అతని గృహం ముందే పట్టపగలు హత్య గావించారు. వరంగల్లు సుబేదారు, కలెక్టరు వుండే పట్టణం. ముస్లిములు అధికసంఖ్యాకులుగా వున్నచోట్ల పోలీసులు ఈ దారుణ హింసాకాండను ప్రేక్షకులవలె వినోదంగాచూస్తూ నిలబడతారు. కాని, హిందువు లెక్కడైనా ఆత్మరక్షణకొరకు గుమిగూడితే వారిపై తుపాకులు కాలుస్తారు. రెండు విధాలాకూడా హిందువులే - హింసకు గురి అవుతున్నారు. పింఛారీలు జరువంటి దారుణాలను ఆచరించేవారని ముసలమ్మలు చెబుతారు. ఈ ప్రపంచంలో మాకు గలసర్వస్వం వరంగల్లులోనే వున్నది. దారుణపమానమ్ముల్యులకు మేము అక్కడకు తిరిగివెళ్ళకుండా నివారిస్తున్నాని. హైదరాబాద్, సికిందరాబాద్, మున్నగు నగరాలనుంచి మా సోదరహిందువులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని భయాస్తులై పారిపోయిరావడం మేము రోజూ చూస్తున్నాము. మమ్ముల్ని భగవంతుడైనా రక్షిస్తాడా?"

## "ఇతరుల ఒత్తిడికి నైజాం లొంగబోడు"

### "న్యూహైదరాబాద్" వ్యాఖ్య

హైదరాబాద్ (దక్కన్), ఆగస్టు 6—

హైదరాబాద్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరుతుందా, లేదా అనే సమస్యనుగురించి "న్యూహైదరాబాద్" అనే నిజాం ప్రభుత్వ పక్షపత్రిక తన సంపాదకీయ వ్యాసంలో ఇలా వ్రాసింది.

"అనేక మహత్తరసమస్యలపై ఇప్పుడు నిశ్చయాలు జరగవలసివున్నది. సంస్థానాల సమస్య వాటివాటి చారిత్రక, రాజకీయ, పరిపాలనాపరిస్థితులపై ఆధారపడి వుంటుంది. ఈ పరిస్థితులు ఒక్కొక్క సంస్థానంలో ఒక్కొక్క విధంగావుంటాయి. కనుక, సంస్థానాలనన్నింటిని కలిపి వాటికి సమష్టిగా ఒకటే పరిష్కారమార్గం సూచించడానికి యత్నించడం విడుగుకు, రియ్యానికి ఒకటే మంత్రం వుపయోగించినట్టు వుంటుంది. అట్టి పరిష్కారంవల్ల అనేక విపత్కర ఫలితాలు ఏర్పడతాయి. వాస్తవ పరిస్థితులను విస్మరించ జూడడం అవివేకం. ఇటీవల సంస్థానాలు ఏదో ఒక డొమినియన్‌లో చేరితీరాలని అధికారపూర్వకంగా వివరించబడింది. ఈ సందర్భంలో కొన్ని సంస్థానాలు అప్పుడే తమనిశ్చయాలను ప్రకటించాయి కూడా. సార్వభౌమాధికారం రద్దుకావడంతో రెండు డొమినియన్లలో దేనిలోకూడా చేరకుండా వేరుపడి స్వతంత్రంగా వుండడానికి తగు సమర్థత గలసంస్థానాలు ఆవిధంగా నిశ్చయించుకోడానికి ఎట్టి ఆక్షేపణ వుండబోదన్నది నిర్వివాదాంశం. ఒకసారి వాగ్దానం చెయ్యబడిన విషయాలు కార్యరూపం పొంది తీరవలసిందే. వాటిని నిరాకరించడానికి వీలులేదు. ఈ విషయంలో ఏవిధమైన ఒత్తిడికి అవకాశం లేదు. తన యిష్టం వచ్చినరీతిని నిశ్చయించుకోడానికి ప్రతి సంస్థానానికి హక్కువున్నది.

"ప్రస్తుత రాజకీయపరిస్థితులలో నిజాం అవలంబించదలచుకొన్న విధానమే సరియైనది. ఈ విధానాన్నే నిజాం ఒక ఫర్మానాద్వారా ప్రకటించారు; దానినే ప్రధాని తన బ్రాడ్‌కాస్ట్ ప్రసంగంలో పునరుద్ఘాటించారు.

"తన సంస్థాన ప్రజావర్గాలలో దేనిని బాధించే వుద్దేశంతో హైదరాబాద్ ప్రభుత్వం ఎట్టి నిశ్చయాలను చెయ్యదు.

"గడువుపోజు అతివేగంగా సమీపిస్తున్నమాట నిజమే. అయినా, హైదరాబాద్ ఒత్తిడివల్ల తొందరపడి బలుగులేని నిశ్చయాలను చేస్తుందనుకోడానికి ఎంతమాత్రం వీలులేదు.

"అయితే ఒంటిమాత్రం నిశ్చయంగా చెప్పవచ్చు. [illegible] హైదరాబాదు [illegible]. ఎట్టి నిశ్చయాలను [illegible] సంస్థానప్రజలలో [illegible] బాధించేవిగా వుండవు."

హైదరాబాద్, ఆగస్టు 7—

ఉస్మానియా యూనివర్సిటీ యూనియన్ అధ్యక్షతను నేడు జరిగిన బహిరంగసభలో ఇండియన్ యూనియన్‌లో చేర్పు పెర్యలను అందిస్తూ ఒక తీర్మానం ఆమోదించబడ్డది.

## సరిహద్దు రాష్ట్రంలో రాజకీయోద్యమం

### తీవ్రతరం చేయబడగలదని డాక్టర్ ఖాన్‌సాహెబ్ హెచ్చరిక

పెషావర్, ఆగస్టు 7—

సరిహద్దు రాష్ట్ర ప్రధాని డాక్టర్ ఖాన్‌సాహెబ్ నేడు ఒక ఇంటర్వ్యూలో పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ రంజాన్ నెల గడచిపోగానే సరిహద్దు రాష్ట్రంలో రాజకీయోద్యమం తీవ్రతరం చేయబడగలదని నొక్కిచెప్పారు.

సరిహద్దు రాష్ట్ర గవర్నర్‌గా సర్ జార్జి కన్నింగ్ హామ్ నియామకంపట్ల మీరేమి అభిప్రాయ పడుతున్నారని ఒక విలేఖరి ప్రశ్న వేయగా సరిహద్దు ప్రధాని యిలా అన్నారు.

"నాతో సంప్రతించకుండా ఈ నియామకం జరిగినప్పుడు నేను నాఅభిప్రాయాన్ని ఎలా బహిర్గతం చేయగలను?"

### త్వరలో లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశం

సరిహద్దు రాష్ట్ర లెజిస్లేటివ్ అసెంబ్లీ కొద్ది రోజులలో సమావేశం కానున్నదనీ, సరిహద్దు రాష్ట్ర ప్రతినిధులు పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు సభకు హాజరు కావాలో లేదో అన్న విషయమై ఆ సమావేశంలో నిర్ణయం చేయబడగలదనీ డాక్టర్ ఖాన్‌సాహెబ్ ఈ ఇంటర్వ్యూ సందర్భంలోనే తెలియపరిచారు.

### స్వాతంత్ర్య దినోత్సవాలు

స్వాతంత్ర్య దినోత్సవాల గురించి ఆయన యిలా అన్నారు.

"ఆగస్టు 15, 16 తేదీలు సెలవు దినాలుగా ప్రభుత్వం ప్రకటిస్తున్నది. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం ఇదివరకే తయారుచేయబడింది. ప్రజలకు చెందిన భవనాలపై, ఆగస్టు 15 న, పాకిస్థాన్ పతాకం ఎగురవేయాలని ఈ కార్యక్రమంలో సూచించబడింది."

## విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గసభ

వార్ధా, ఆగస్టు 8—

ఇండియాలో విద్యార్థి ఉద్యమాన్ని పునరుజ్జీవింపచేయడానికి, సమష్టిరంగాన్ని ప్రారంభించడానికి తగుమార్గాలను నేడిచ్చట ప్రారంభం కానున్న అఖిలభారత విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గం చర్చిస్తుంది.

## విద్యార్థులపై లాఠీప్రయోగం

### నిజాం ప్రభుత్వం సంజాయిషీ

హైదరాబాద్, ఆగస్టు 5—

ఇటీవల సుల్తాన్ బజారులో విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీచార్జిగురించి పత్రికలలో విరుద్ధమైనవార్తలు ప్రచురింపబడ్డవంటూ, నిజాం ప్రభుత్వం నేడొక ప్రకటనచేసింది:—

"వాస్తవమైన సంగతి యిది. శ్రీ నరేంద్రప్రసాద్ సక్సేనా అరెస్టుకు నిరసనగా జులై 31 వ తేదీన హైస్కూలు, కాలేజీ విద్యార్థులు ఊరేగింపు జరిపారు. అక్షేపణీయమైన, రెచ్చకొట్టే నినాదాలతో వీధులలో ప్రదర్శనాలు జరిపారు. ఇలాటి వూరేగింపులపై ఇదివరకే హైదరాబాదులో నిషేధంవుంది. నిషేధాజ్ఞలుకూడా హైదరాబాద్ పట్టణంలో అమలులో వున్నవి.

"ఇలా వున్నప్పటికీ విద్యార్థులపట్ల ఎంతో దయచూపాము. విద్యార్థులు చేసిన చిన్నచిన్న అవిధేయ కార్యాలను ప్రభుత్వం మన్నించింది.

"పోలీసులు విద్యార్థుల వూరేగింపు వెంట వూరకె కావలాగా వెళ్ళారు.

"కాని, సుల్తాన్ బజారులో ప్రవేశించగానే ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు మరొకవిధంగా ప్రవర్తించారు. విద్యార్థులు రెచ్చగొట్టే నినాదాలు చేయడమేకాక, పోలీస్ ఇన్స్పెక్టరును కొట్టడం మాత్రమేకాక, పోలీసులపై రాళ్ళు విసరారు. దీనిఫలితంగా ఒక పోలీసుకు గాయాలు తగిలాయి. ఈ సందర్భంలో శాంతి, భద్రతలను కాపాడడానికి, అల్లరి మూకను చెదరగొట్టడానికి పోలీసులు అతి స్వల్పంగా లాఠీ ప్రయోగం చేయవలసి వచ్చింది.

## నాయకులు విద్యార్థులను రెచ్చగొడుతున్నారట

### నిజాం ప్రభుత్వం ఆగ్రహావేశాలు

హైదరాబాద్, ఆగస్టు 6—

స్వప్రయోజనాపేక్షతో విద్యార్థులను రెచ్చగొట్టరాదని ప్రజాసంస్థల నాయకులను హెచ్చరిస్తూ, *విచ్చిన్నకర చర్యలకు దిగవలదని* విద్యార్థులను అభ్యర్థిస్తూ నిజాం ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

ఆ ప్రకటనలో యిలా వుంది:

"కొందరు రాజకీయనాయకులు, మతసంస్థలవారు ఉద్రేకపూరిత ఉపన్యాసాలనిచ్చి యువక విద్యార్థుల కోపోద్రేకాలను రెచ్చగొడుతున్నారనీ, సమ్మెలు, ప్రదర్శనాలు, ఊరేగింపులు జరపడంలోను, నినాదాలు చేయడంలోను వారిని పురిగొల్పుతున్నారని తెలుస్తున్నది.

"నాయకుల ఉపన్యాసాల ప్రతిఫలంగా, విద్యార్థులు తమ అమూల్యమైన కాలాన్ని వృథాపరచుకొంటారు, అంతేకాక వీటివల్ల దేశంలోని శాంతికే తీరనిముప్పు వాటిల్లగలదు.

"విద్యార్థులెవ్వరూ ఇటువంటి విచ్చిన్నకర్మలకు *దిగవలదని నిజాం ప్రభుత్వం అభ్యర్థిస్తున్నది.* స్వప్రయోజనపరులై విద్యార్థులను రెచ్చగొట్టే ప్రజాసంస్థల నాయకులపై తీవ్రచర్యలు తీసుకొనబడగలవని ప్రభుత్వం హెచ్చరిస్తున్నది. ఈ సందర్భంలో విద్యార్థుల తలిదండ్రులు, సంరక్షకులు కూడా తగుజాగ్రత వహించవలసిందని ప్రభుత్వం కోరుతున్నది."

## త్రిపుర సంస్థానంలో విపరీతమైన వరదలు

### పంట, పశు, ప్రాణ, ఆస్తి నష్టాలు

ఫెని (తూర్పు బెంగాల్), ఆగస్టు 7—

త్రిపుర సంస్థానానికి చెందిన ఫెనిసబ్ డివిజన్ బెలోనియాలోని అత్యధికభాగాలు విపరీత వరదలవల్ల నీటిమయమై పోయినవి.

లక్షమంది ప్రజలకు నిలువ నీడ లేకుండా పోయింది. 5 వేల మంది స్త్రీలు, పసిపిల్లలు అనేకచోట్ల తలలు దాచుకొని దుర్భరజీవితం గడుపుతున్నారు. ముస్లింలీగ్ వాలంటీర్లు నిన్నటి రోజల్లా వరదపీడితులకు సాయం చేయడంలో నిమగ్నులై వున్నారని తెలుస్తున్నది.

వరదలలో పశువులు కొట్టుకొని పోయినవి. లెక్కలేనన్ని ఇళ్ళు కూలిపోయినవి.

ప్రాణనష్టంకూడా కలిగినదేమోనని ప్రజలు భీతి చెందుతున్నారు.

ఇంటి కప్పులపైన, చెట్లపైన చేరి కొందరు ప్రజలు ప్రాణాలను కాపాడుకొంటున్నారు.

పెక్కుచోట్ల పంటనష్టం కలిగింది. బియ్యం గింజయినా దొరకడంలేదు.

### చిట్టగాంగ్ జిల్లాలో

చిట్టగాంగ్, ఆగస్టు 7—

పటియా మండలానికిచెందిన ఏడుగ్రామాలు పూర్తిగా నీటిమయమై పోయినవి. పశునష్టం విశేషంగా జరిగింది. అనేకమంది ప్రాణాలుకూడా కోల్పోయినట్లు తెలుస్తున్నది.

రంగూనియా ఠాణాతోసహా 5 ఠాణాలలో కూడా ఇంత విపరీతనష్టమే కలిగినట్టు వార్తలు చేరినవి. ఈ ప్రాంతనివాసులు హృదయవిదారక గాథలు యెన్నో చెబుతున్నారు.

## ఆంధ్ర విశ్వవిద్యాలయం

### కెమికల్ టెక్నాలజీ యం. యస్. సి. పరీక్షాఫలితాలు

వాల్తేర్, ఆగస్టు 7—

1947 జూన్‌లో జరిగిన కెమికల్ టెక్నాలజీ యం. యస్. సి. డిగ్రీ పరీక్షలో క్రింది నెంబర్లవారు కృతార్థులైనట్లు ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు:

I క్లాసు: 283, 285, 289.

II క్లాసు: 284, 287, 288, 282, 286, 290. నెంబర్ల ఫలితాలు పర్యాయితీ ప్రకటింపబడవు.

## "రాజభక్తి పరాయణులు"

### బ్రిటన్ లాభంకోసం ఇండియాను పరిపాలించి పెట్టినందుకు ఇండియన్ సివిల్ సర్వీస్ ఉద్యోగులకు పార్లమెంటు కృతజ్ఞత

లండన్, ఆగస్టు 7—

నేడు కామన్సుసభవారు, ప్రభువులసభవారు ఇండియాలో బ్రిటిష్, ఇండియన్ సివిల్, మిలిటరీ సర్వీసుల కృషిని ప్రశంసించారు.

కామన్సుసభలో ప్రధాని అట్లీ "చరిత్ర ప్రసిద్ధిగాంచినసివిల్, మిలిటరీ సర్వీసుల పరిసమాప్తి" అని ఉదహరించి, "భారత ప్రజలు స్వపరిపాలనకు అర్హులయేటట్లు శిక్షణ యివ్వడానికి మహత్తర కార్యం జరుపబడింది." అన్నారు.

ఇండియాలో సివిల్, మిలిటరీ సర్వీసులను ప్రశంసించుతూ ప్రధాని అట్లీ కామన్సు సభలో తీర్మానం ప్రతిపాదించి, ఇండియన్ సివిల్ సర్వీసు వుద్యోగులు భక్తివిశ్వాసాలతో, అతి సమర్థతతో పనిచేశారని ఉగ్గడించారు.

ఇండియన్ మెడికల్ సర్వీసును, ఇతర సర్వీసులను కూడా ప్రధాని అట్లీ ప్రశంసించి, భారత సైన్యాలను యీ క్రింది విధంగా అభినుతించారు:

"ధైర్యస్థైర్యాలకేమి, భక్తిశ్రద్ధలతో తమ విధిని నెరవేర్చడంలో నేమి, శక్తిసామర్థ్యాలకేమి భారత సైన్యాలు అనేక యుద్ధరంగాలలో పేరు ప్రఖ్యాతులు సంపాదించాయి."

ప్రభువుల సభలో ఇండియా మంత్రి లార్డ్ లిస్టోవెల్ ఇండియన్ సివిల్ సర్వీసులను ప్రశంసిస్తూ, "ఈ కొద్దిమంది వుద్యోగులు చేసిన సేవకు మనం ఋణం తీర్చుకోలేము" అన్నారు.

ఇండియన్ సివిల్, మిలిటరీ సర్వీసులను ప్రస్తుతిస్తూ ప్రతిపాదించబడిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

ప్రభువుల సభలోను, కామన్సు సభలోను కూడా ప్రతిపక్షసభ్యులు ప్రభుత్వంతో ఏకీభవించారు.

లార్డ్ లిస్టోవెల్ ఉపన్యసిస్తూ, బ్రిటిష్ పరిపాలనలో ఇండియన్ సివిల్ సర్వీసు వుద్యోగులు సహకరించిన కారణంచేతనే, కల్లోలంలేకుండా భారతప్రభుత్వాధికారం అప్పగించడానికి సాధ్యపడుతున్నదన్నారు:

ప్రతిపక్షం తరఫున శాలిస్బరీ ప్రభువు ఉపన్యసిస్తూ యిలా అన్నారు.

"ఇండియాను మనం సంకెళ్లతో బంధించామని విశాలవిజ్ఞాలు తెలియని కొందరు అప్పుడప్పుడు అనుకుంటున్నారు. కాని, భారత ప్రజల భక్తి విశ్వాసాలను సంపాదించిన కొలదిమంది సివిల్ సర్వీస్ వుద్యోగులు, కొలది మంది బ్రిటిష్ వుద్యోగులు మాత్రం భారతదేశాన్ని పరిపాలించగలిగారు. వీరే దేశంలో న్యాయాన్ని, శాంతి భద్రతలను కాపాడారు."

కామన్సు సభలో ప్రధాని అట్లీ తెల్పిన అభిప్రాయాలతో కన్సర్వేటివ్ సభ్యుడు ఆంథోనీ ఈడెన్ ఏకీభవించారు.

## స్వాతంత్ర్య దినోత్సవం

కొలంబో, ఆగస్టు 7—

సింహళంలోని యావన్మంది భారతీయులు ఆగస్టు 15, స్వాతంత్ర్యదినోత్సవాన్ని జయప్రదంగా జరపవలెనని సింహళ భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మిస్టర్ యస్. తోన్‌డమన్ నేడు ఒక విజ్ఞప్తి చేశారు.

ఇండియా స్వాతంత్ర్య సముపార్జనను ప్రశంసించి, లంకకూడా సంపూర్ణంగా స్వతంత్ర కాగలదని ఆశిస్తున్నట్టు మిస్టర్ తోన్‌డమన్ అన్నారు.

సభలు జరిపి, పతాకాలు ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరపమని సింహళ భారతీయులను ఆయన కోరారు. భారత వణిక్ ప్రముఖులు, ఎస్టేటు యజమానులు ఆగస్టు 15 వ తేదీన తమ ఉద్యోగులకు సెలవు ప్రకటించమని వినతి చేశారు.

### భారత కార్యాలయాల మూసివేత

కొలంబోలోవున్న భారత ప్రతినిధి ఇండియన్ హైకమిషనర్ కార్యాలయాలు, కండిలోవున్న ఇండియన్ ఏజెంట్ కార్యాలయం ఆగస్టు 15, 16 తేదీలలో మూసివేయబడుతవి.

స్వాతంత్ర్య దినోత్సవంనాడు మసీదులలోను, దేవాలయాలలోను, చర్చీలలోను ప్రార్థనలు జరపాలని, దుకాణాలు, కార్యాలయాలపైన, బండ్లు, కారులపైన జాతీయ పతాకాలను ఎగురవేయాలని సింహళంలోని భారత ప్రతినిధి కార్యాలయం సూచించినదట.

### పత్రికలు కోల్పోయిన ధరావత్తు

#### బొంబాయి ప్రభుత్వం తిరిగి యిచ్చివేస్తుందట

బొంబాయి, ఆగస్టు 7—

బొంబాయి రాష్ట్రంలోని పత్రికలు కోల్పోయిన ధరావత్తులను తిరిగి ఇచ్చివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియాకు తెలియవస్తున్నది.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా, పత్రికలపట్ల సౌహృద్భావం చూపడానికై ప్రభుత్వం ఈ నిర్ణయంచేసినట్టు తెలుస్తున్నది.

ఈ సందర్భంలో, అధికారరీత్యా ఒక ప్రకటన త్వరలో వెలువడగలదట.

### కొచ్చిన్‌లో

(మన విలేఖరి)

ఎర్నాకులం, ఆగస్టు 6—

కొచ్చిన్ సంస్థానప్రజలు, భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఆనందోత్సాహాలతో జరపడానికి ఆగస్టు 15, 16 తేదీలను సెలవు దినాలుగా కొచ్చిన్ ప్రభుత్వం ప్రకటించింది. ఆగస్టు 15 వ ఉదయం 10-30 గంటలకు ప్రతిగ్రామంలోను పతాకవందనమహోత్సవం జరపడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది.

స్కూలు పిల్లలకు మిఠాయి పంచిపెట్టబడుతుంది. ఈ శుభ సందర్భంలో సంస్థానంలోని అందరు రాజకీయ ఖైదీలు విడుదల చేయబడుతారు. విచారణలోవున్న కేసులుకూడా ఉపసంహరించుకోబడుతాయి.

### బొంబాయిలో

బొంబాయి, ఆగస్టు 6—

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా, బొంబాయి రాష్ట్రంలో నూటికి 15 వంతులు భూమిశిస్తు తగ్గించమని ప్రభుత్వానికి ఒక సూచన చేసింది. ఈ విషయమై బొంబాయి ప్రభుత్వం ఆలోచన జరుపుతున్నదని తెలియవస్తున్నది. భూమిశిస్తు తగ్గింపు భూధామీదులకు అనువదింప చేయబడుతుందట.

### పుదుక్కోటలో

పుదుక్కోట, ఆగస్టు 5—

స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా, పుదుక్కోట సంస్థానంలో, ఆగస్టు 15, 16, 17, తేదీలు సెలవు దినాలుగా ప్రకటించబడినవి.

### ఢిల్లీలో

న్యూఢిల్లీ, ఆగస్టు 6—

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఢిల్లీలో బీదలకు, అనాథులకు అన్నదానం చేయబడుతుంది.

ఈ సందర్భంలో అన్నదాన కార్యక్రమాలు జరిపే ఢిల్లీరాష్ట్ర స్వాతంత్ర్య దినోత్సవ సంఘంవారికి రూ 5,000 లు విరాళం యివ్వడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

### విద్యార్థులకు ఉచిత సినిమా ప్రదర్శనలు

ఢిల్లీలోని స్కూలు విద్యార్థులకు ఆగస్టు 15, 16 తేదీలలో ఉచిత సినిమా ప్రదర్శనలు వుంటవి.

స్వాతంత్ర్య దినోత్సవ చిహ్నంగా కొన్ని మెడల్సును తయారుచేసి ప్రజలకు, ప్రభుత్వోద్యోగులకు వాటిని విక్రయించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసింది. అయితే, ఈ అమ్మకం ఆగస్టు 14 తేది నుంచి జరుగుతుంది. స్కూల్ విద్యార్థులకు యివి ఉచితంగా యివ్వబడుతవని ఇదివరలోనే ప్రకటించబడింది.

### అహ్మదాబాద్‌లో

అహ్మదాబాద్, ఆగస్టు 7—

స్వాతంత్ర్య దినోత్సవాలకుగాను రు. 15,000 లు వ్యయపరచడానికి అహ్మదాబాద్ మునిసిపాలిటీ నిర్ణయించింది. ఆగస్టు 15 న ఉత్సవాల కార్యక్రమం తయారు చేయడానికి కూడా ఒకసంఘం నియమించబడింది.

### గయలో

గయ, ఆగస్టు 6—

పండిట్ నెహ్రూ గౌరవార్థం గయలో ఒక గోపురాన్ని నిర్మించడానికి, 1942, ఆగస్టు మాసంలో పోలీసు కాల్పులు జరిగిన ప్రదేశంలో వీరమరణం పొందినవారి స్మృతి చిహ్నంగా ఒక నిర్మాణం చేయడానికి, స్వాతంత్ర్య దినోత్సవాల నిర్వాహణసంఘం (గయ) నిర్ణయించింది.

బుద్ధగయ, మహంత్, ఆగస్టు 15 న పేదల అన్నదానానికై రూ *5,000 ల* విరాళాన్ని యిచ్చారు.

### డాక్టర్ లక్ష్మీపతిగారి అభ్యర్థన

ఆయుర్వేద వైద్యులు దేశమంతటా స్వాతంత్ర్య దినోత్సవాలలో పాల్గొనాలనీ, ప్రజాసేవకే వారి జీవితాలను అంకితం చేయాలనీ అభ్యర్థిస్తూ అఖిలిండియా ఆయుర్వేదిక్ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ ఎ. లక్ష్మీపతిగారు నిన్న ఒక ప్రకటన చేశారు.

ఆయుర్వేద వైద్యానికి వైభవదశ తిరిగి చేకూరగలదని శ్రీ లక్ష్మీపతిగారు ఆ ప్రకటనలో అన్నారు.

### విద్యార్థులకు మిఠాయి

ఆగస్టు 15 తేదీన, రాష్ట్రంలోని విద్యార్థులందరికి స్వంతం ఖర్చుపైన విస్కెరమెంట్లను, బిస్కట్లను, మిఠాయిలను ప్రభుత్వం పంచిపెడుతుంది.

### కలకత్తాలో

కలకత్తా, ఆగస్టు 6—

ఆగస్టు 15 న జరిగే స్వాతంత్ర్య దినోత్సవాలలో ఎట్టి వివాదాలకు అవకాశం వుండకూడదని వివరిస్తూ బెంగాల్ రాష్ట్ర కాంగ్రెస్ సంఘ కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ కమిటీలకు సర్క్యులర్‌లను పంపారు.

తూర్పు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలోని ఏ ప్రదేశంలోనూ నిషేధాజ్ఞను ధిక్కరించి సభలుగాని, ఊరేగింపులుగాని జరపరాదనీ, దుర్ఘటనలకు దారితీసే ఉత్సవాలను మానుకొనడమే ఉత్తమమని ఆ సర్క్యులర్‌లో వివరించబడింది.

తూర్పు బెంగాల్‌లోను, సిల్హెట్‌లోను స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో త్రివర్ణ జాతీయపతాకాలను ఎగురవేయాలని. అయితే, ఈలోపల పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు పాకిస్థాన్ యూనియన్ పతాకాన్ని నిర్ణయించిన పక్షంలో రెండు జాతీయపతాకాలను ఎగురవేయాలని కూడా బెంగాల్ రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి సూచించారు.

### ముస్లిముల కార్యక్రమం

కలకత్తా, ఆగస్టు 7—

పాకిస్థాన్ లేదా లీగ్ పతాకాన్ని ఎగురవేసి, ప్రత్యేక ప్రార్థనలు, ఊరేగింపులు జరిపి, దీపాలతో గృహాలను అలంకరించి తూర్పు బెంగాల్ ముస్లిములు స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరపవలెనని బెంగాల్ రాష్ట్ర లీగ్ కార్యవర్గ తీర్మానించింది.

అయితే, నిషేధాజ్ఞను అతిక్రమించి ఏ ప్రదర్శనలోను ఊరేగింపులు జరపబడవు.

పశ్చిమ బెంగాల్‌లో మిస్టర్ జిన్నా సూచనప్రకారం ముస్లిములు స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుతారు.

## యు. పి. లో హిందూమహాసభ ఉద్యమం

### త్వరలోనే విరమించబడగలదని సూచనలు

లక్నో, ఆగస్టు 7—

నేడు యు. పి. ప్రధాని పండిట్ గోవిందవల్లభ పంత్‌తో అఖిలభారత హిందూమహాసభ కార్యదర్శి శ్రీ అశుతోష్‌లహరి యు. పి. లో హిందూమహాసభ ప్రారంభించిన ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమాన్ని గురించి ముచ్చటించారు.

ప్రధానితో సంభాషించి వచ్చిన వెంటనే శ్రీ విలేఖరి ఇంటర్వ్యూ చేయగా, హిందూమహాసభ వాంఛలనుగురించి యు. పి. ప్రభుత్వం బహిరంగ ప్రకటన చేసినట్లయితే, ప్రశాంత వాతావరణాన్ని స్థాపించే నిమిత్తమే ఉద్యమాన్ని హిందూమహాసభ విరమించగలదని శ్రీ అశుతోష్ లహరి అన్నారు.

భాషా సమస్యపైన, వివిధ మతాల అత్యధిక ప్రాతినిధ్య సమస్యపైన హిందూమహాసభ కోర్కెలకు తాను తలఒగ్గినట్టుగా కనిపించడం యు. పి. ప్రభుత్వాని కెంతమాత్రం ఇష్టం లేదు. అయితే స్వతస్సిద్ధంగానే ప్రస్తుతం మారడంవల్ల ఈ విషయాలలోనే కొత్త విధానం తానే అనుసరిస్తున్నట్టుగా నిరూపించదలచినట్టు, యు. పి. ప్రభుత్వానికి హిందూమహాసభకు వున్న విభేదాలు అత్యంత స్వల్పమైనవనీ, ఉభయులకు సంతృప్తికరంగా పరిష్కరించడానికి అవకాశం లేకపోలేదని కూడా...

హిందూమహాసభ ప్రత్యక్షమాన్ని అణచడానికై ప్రభుత్వం అవలంబిస్తున్న దమననీతి, వివాదగ్రస్త విషయాల ప్రాధాన్యతను పొందదని, విభజన న్యాయచట్టాన్ని ధిక్కరించనివారిపై, దాన్ని ఎరుగనివారిపై ఇంతటి చర్యలు ప్రభుత్వం తీసుకోవడం అక్రమమని పంత్‌తో తాను చెప్పినానని శ్రీ లహరి అన్నారు.

అరెస్టు చేయబడిన హిందువుల ఆస్తిపాస్తులను వేలం వెయ్యడం ఒక రిసీవరుకు అప్పగించడానికి ప్రభుత్వం అనుకొనడంలేదని తనతో అన్నాడని శ్రీ లహరి అన్నారు.

ఢిల్లీలో ఆగస్టు 9, 10 తేదీలలో అఖిలభారత హిందూమహాసభ కార్యవర్గ సమావేశానికి హాజరుకావడానికి శ్రీ యు. పి. హిందూమహాసభ ప్రత్యక్షచర్యోద్యమం ప్రథమనియంత శ్రీ నాదన్‌ను విడుదలచేయవలసిందని పంతును తాను కోరినానని శ్రీ లహరి అన్నారు.

## "ఉద్యమాన్ని వాయిదావేయండి"

### బీహార్ హిందూమహాసభకు డాక్టర్ ముఖర్జీ సలహా

పాట్నా,

ఆగస్టు 9, 10 తేదీలలో ఢిల్లీలో హిందూమహాసభకు నాయకులు హాజరు వీలుగా ఆగస్టు 11 వ తేదీదాకా ప్రత్యక్షచర్యోద్యమాన్ని నిలిపివుంచవలసిందని హిందూమహాసభ నాయకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ సలహా ఇచ్చారు.

## హిందూ మహాసభపై పంత్ నిశిత విమర్శ

బులందశహర్, ఆగస్టు

"ఇన్నాళ్లనుంచి మనం సాగించిన స్వాతంత్ర్య సమరం ఫలితంగా, అనేకవిధ అనేక కష్టాల ఫలితంగా ఇప్పుడు భారత స్వతంత్రం కాబోతుంటే, ఇప్పుడు దేశం ఎవ్వరూ ప్రత్యక్ష ప్రతిఘటనను ప్రారంభించినది ప్రజా విద్రోహక చర్యయని విస్పష్టంగా ఎవ్వరైనా విమర్శిస్తారు." అంటూ నేడిక్కడికి వచ్చిన యు. పి. ప్రధాని పండిట్ గోవింద వల్లభ పంత్ ఉపన్యసిస్తూ, హిందూ మహాసభ ఉద్యమాన్ని నిశితంగా విమర్శించారు.

ప్రజలచే ఎన్నుకొనబడిన ప్రజాప్రభుత్వంపై ఏ పక్షమైనా ఉద్యమాన్ని ఆది ప్రజలపై ఉద్యమాన్ని ప్రారంభించడమే కాగలదని, ప్రజాస్వామ్యంలో ప్రత్యక్ష ప్రతిఘటనకు అవకాశమే లేదనికూడా ఈ సందర్భంలో పండిట్ పంత్ అన్నారు.

## యు. పి. లేబరు కమిషనర్ దుర్మరణం

కాన్పూర్, ఆగస్టు 7

యు. పి. లేబర్ కమిషనర్ మిస్టర్ బి. బి. సింగ్ నిన్నరాత్రి తనయింట్లో చచ్చి పడివున్నారు.

ఈ విషాదం సంభవించిన దెలా జరిగిందో దాని కారణమేమిటో తెలియదు. ఈ సంగతి తెలియగానే జిల్లామేజిస్ట్రేటు, పోలీసు సూపరింటెండెంటు సింగ్ బంగళాకుపోయి ఆయన వేసుకున్న చొక్కాలు సోదాచేయగా ఎవరికో వ్రాసిన 11 లేఖలు కనిపించినవట.

శ్రీ బి. బి. సింగ్‌వ్రాసిన 11 ఉత్తరాలలో, రెండు ఆయన కొడుకుకు వ్రాసినవట. మిగతావి యు. పి. అక్కౌంటెంట్ జనరల్‌కు, తన బ్యాంకర్లకు, ఇన్స్యూరెన్సు కంపెనీవారికి వ్రాసినవైనవట. పరలోకంనుంచి దీవెనలు పంపుతానని తనకుమార్తెలకు వ్రాసిన ఉత్తరాలలో శ్రీ సింగ్ అన్నాడట. తనకు వున్న బాకీని ఇచ్చివేయవలసినదని బ్యాంకర్లకు వ్రాసిన ఉత్తరాలలో శ్రీ సింగ్ కోరాడట.

# భద్రతాసంఘంలో తిరిగి ఇండొనేసియా సమస్యపై చర్చ

## ఇటీవలి యుద్ధానికి పూర్వం తామున్న సరిహద్దులకు డచ్ సేనలు తరలిపోవాలని ఇండియా సూచన

### లేనిచో ఒడంబడిక కుదరడం అసాధ్యమని బి. ఆర్. సేన్ హెచ్చరిక

### అమెరికా ప్రమేయాన్ని ఆమోదించినప్పటికీ, అంతర్జాతీయ పరిష్కర్తల సంఘం నియామకం జరగాలని ఇండొనేసియా పట్టుదల

బటేవియా, ఆగస్టు 8—

భద్రతాసంఘ సభలో నిన్నరాత్రి ఇండొనేసియా సమస్యపై చర్చ జరిగినపుడు భారత ప్రతినిధి మిస్టర్ బి. ఆర్. సేన్ ప్రసంగిస్తూ డచ్చి, ఇండొనేసియన్ సైన్యాలను, అవి ఇటీవలి పోరాటానికి పూర్వం ఏస్థానాలలో వున్నవో అక్కడికి తరలిపోవలసినదిగా ఉత్తరువు చెయ్యవలసిందని భద్రతా సంఘానికి ప్రతిపాదించాడు.

ఈ రీతిగా డచ్చి, ఇండొనేసియన్ బలాల ఉపసంహరణ జరగని పక్షంలో శాంతి సమాలోచనల సందర్భాన ఇండొనేసియనులు అతిక్లిష్టమైన పరిస్థితిలో పడగలదని ఆయన అన్నాడు.

ఇండొనేసియా వివాదాన్ని పరిశీలించడం కోసం ఒక అంతర్జాతీయ విచారణ సంఘాన్ని నియమించమన్నికూడా మిస్టర్ సేన్ భద్రతాసంఘాన్ని కోరాడు.

జపనీస్ ఆక్రమణనుంచి ఇండొనేసియాకు విమోచనం కాగలగడంనుంచి ఇటీవల డచ్ ఇండొనేసియనులమధ్య రాయబారాలు సాగడంవరకు నడిచిన వృత్తాంతాన్ని సమీక్షించి లింగార్జటీ ఒడంబడిక షరతులకు నెదర్లెండ్స్ ప్రభుత్వం తన ఇచ్చానుగుణమైన వ్యాఖ్యానం చేసిందని ఆరోపించాడు.

ఒక్క సంయుక్త డచ్ ఇండొనేసియన్ పోలీస్ దళ నిర్మాణం విషయంలో తప్ప మిగిలిన అన్ని ప్రతిపాదనలకు ఇండొనేసియనులు అంగీకరించడానికి సంసిద్ధులైనారన్నారు.

యుద్ధం ఇప్పుడు నిలిచిపోయినప్పటికీ ఉభయ పక్షాల సేనలు యుద్ధపూర్వస్థానాలకు ఉపసంహరించబడే సమస్య ఇంకా మిగిలివుందన్నాడు.

ఇది జరగనిపక్షంలో శాంతి సమాలోచనల సందర్భాన ఇండొనేసియనులకు అనుకూల పరిస్థితి ఏర్పడబోదన్నాడు.

ఇండొనేసియా వివాదంలో ప్రమేయం కలిగించుకొనడానికి అమెరికా సదుద్దేశంతో చేసిన ప్రతిపాదనను ఇండియా హర్షిస్తున్నదనీ. అయితే ఆ సమస్యను అంతర్జాతీయ విచారణసంఘమే పరిష్కరించడాన్ని మనస్ఫూర్తిగా ఆమోదించగలదనికూడా మిస్టర్ సేన్ అన్నాడు.

#### డచ్చి ప్రతినిధి ఆక్షేపణ

సంయుక్త పోలీస్‌దళ నిర్మాణం కారణంగానే ఇండొనేసియా రాయబారాలలో ప్రతిష్టంభన ఏర్పడలేదని, ప్రతిష్టంభనకు అనేక కారణాలు కలవని నెదర్లెండ్స్ ప్రతినిధి డాక్టర్ వాన్ క్లెఫెన్స్ అన్నాడు.

హామీ లైదీలు కొన్ని ప్రాంతాలలో కరవుకు కారణమైన దిగ్బంధన, యుద్ధవిరామపు ఒడంబడిక ఉల్లంఘన, అల్లరులను అణచివేయడంలో రిపబ్లిక్ ప్రభుత్వం అశక్యత, ఇవి అన్నీకూడా ప్రతిష్టంభనకు కారణాలే అని డచ్ ప్రతినిధి ఆరోపించాడు.

ఇండొనేసియనుల ధనకారణంగా మధుర దీవిలోని ప్రజలలో నూరింట 18 గురు ఉదార్తిచే మరణించారని నూరింట 27 మంది రోగపీడితులైనారని డాక్టర్ క్లెఫెన్స్ అన్నాడు.

ఈ పరిస్థితిని తాము కొనసాగనీయలేరమన్నాడు.

భారత ప్రతినిధి ప్రసంగానికి పూర్వం అమెరికాతోపాటు తమ్మకూడా ప్రమేయం కలిగించుకోనీ పోవలసిందన్న ఫిలిప్పీన్స్ కోరికను భద్రతా సంఘం తిరస్కరించింది.

### అమెరికా ప్రమేయానికి రిపబ్లిక్ ఆమోదం

బటేవియా, ఆగస్టు 7—

డచ్-ఇండొనేసియన్ వివాదపరిష్కార మార్గాన్వేషణ సందర్భంలో ప్రమేయం కలిగించుకొంటానంటూ అమెరికా చేసిన ప్రతిపాదనను ఇండొనేసియా నిన్న ఆమోదించింది.

అమెరికా ప్రతిపాదనకు సమాధానమిస్తూ సాధ్యమైనంతత్వరలో అంతర్జాతీయ విచారణ సంఘాన్ని ఇండొనేసియాకు పంపవలసినదిగా భద్రతాసంఘాన్ని ఒత్తిడిపెట్టమని ఇండొనేసియన్ రిపబ్లిక్ ప్రభుత్వం అమెరికన్ ప్రభుత్వాన్ని కోరింది.

ఇండొనేసియాలో యుద్ధచర్యల విరమణ ఏ రీతిగా సాగుతున్నదో అది ప్రపంచ-రాజ్యాలకు తెలియజేయడంలో అలిండియా రేడియో మధ్యవర్తిగా వ్యవహరించవచ్చునని సూచిస్తూ జోగ్జకార్తా రేడియో ఇండియా ప్రభుత్వానికి విజ్ఞాపన చేసింది.

ఇండొనేసియా వివాదంలో ప్రమేయం కలిగించుకోగలనని అమెరికా చేసిన ప్రతిపాదనకు డచ్చి— ఇండొనేసియన్ ప్రభుత్వాలు రెండూ యుద్ధవిరమణకు సమ్మతించిన మూడు రోజుల అనంతరం, ఉభయపక్షాలను యుద్ధం నిలిపివేయవలసిందని భద్రతాసంఘం ఆదేశించిన వారానికి పిమ్మటనే ఇండొనేసియా రిపబ్లిక్ జోగ్జకార్తా రేడియోలో తన అంగీకృతిని బ్రాడ్‌కాస్టు చేసింది.

దీనికి 24 గంటలకు పూర్వం జోగ్జకార్తా రేడియో ఒక రిపబ్లిక్ అధికారి ప్రకటనను ఉదహరిస్తూ భద్రతా సంఘం పంపదగు అంతర్జాతీయ విచారణ సంఘానికి తోడు మరి ఏడ్చాలుగు రాజ్యాలను పరిశీలకులను పంపవలసినదిగా రిపబ్లిక్ ప్రభుత్వం ఆహ్వానించిందని జోగ్జాకార్తా రేడియో ఒక ప్రకటన చేసింది.

#### మధ్యవర్తి నిర్ణయానికి డచ్‌వర్గాల వైముఖ్యం

అంతర్జాతీయ విచారణ సంఘ నిర్ణయం జరిగ[illegible]నను గురించి వినగానే డచ్చివారి అధీనంలో గల బటేవియాలోని నెదర్లెండ్స్ అనధికారవర్గాలవారు వైముఖ్యాన్ని వెలిబుచ్చారు.

అనేకమంది ప్రతినిధులు గల విచారణ సంఘాన్ని ఏర్పాటుచెయ్యడంవల్ల, ఆ సభ్యులు ఒక నిర్ణయానికి రావడంలో చిక్కు ఏర్పడగలదనీ, పైగా పక్షపాతభావం చూపించగలరని డచ్‌వారు అనుమానించే ప్రతినిధులు కూడా ఆ సంఘంలో చేర్చబడవచ్చునని వీరు అన్నారు.

#### అమెరికాకు రిపబ్లిక్ సూచన

శాంతియుతంగా డచ్ ఇండొనేసియన్ వివాదం పరిష్కారం కాగల తుది ఆశ అంతర్జాతీయ విచారణసంఘనిర్ణయంపైనే ఆధారపడివుందన్న తమ సూచనను అమెరికా, బ్రిటన్, నెదర్లెండ్స్‌లు అంగీకరించగలవనే రిపబ్లికనులు తలపోస్తున్నారనీ, రెండు సంవత్సరాలపాటు సాగిన రాయబారాలు, మధ్యవర్తిత్వ ప్రయత్నాలు తుదకు యుద్ధాన్ని వారించలేకపోయినవనీ, ఇండొనేసియన్ రిపబ్లిక్ అమెరికాకు తెలిపిన సమాధానంలో సూచించింది.

బటేవియాలోని అమెరికన్ రాయబారి మిస్టర్ వాల్టర్ ఫుటే అమెరికా తరపున మధ్యవర్తిత్వం విషయమై రేడియోలో ప్రకటించిన ప్రతిపాదనకు రిపబ్లికన్ ప్రభుత్వం, ప్రజలు కూడా కృతజ్ఞతను వెలిబుచ్చుతున్నారని కూడా సమాధానంలో తెలియజేసింది.

మధ్యవర్తి నిర్ణయమే పరిష్కారానికి మార్గమని యుద్ధవిరమణ ఉత్తరువులో సూచించిన భద్రతాసంఘ నిర్ణయానికి, మిత్రరాజ్యసమితి లక్ష్యానికి రిపబ్లిక్ ప్రభుత్వం కట్టుబడి వుండగలదనికూడా అన్నది.

ఏ దేశాలైనా వివాదపడి యుద్ధానికి పూనుకోదగు పరిస్థితి ప్రాపించినప్పుడు, అట్టిపరిస్థితి నివారించి వివాద పరిష్కారం చెయ్యగలశక్తి రిపబ్లిక్‌కు కలదని ఋజువు చెయ్యడానికి తార్కాణంగా ఒక సంఘటన అవసరమని, రిపబ్లిక్ చేసిన ప్రతిపాదనను అమెరికా బలపరిచే పక్షంలో అమెరికా మానవకోటికి మహోపకృతి చేసినట్లు కాగలదని అన్నది.

నెదర్లెండ్స్, ఇండొనేసియన్ ప్రభుత్వాలు విచారణ సంఘనిర్ణయానికి కట్టుబడి సంగీకరించగలవని విచారణసంఘం పరిష్కారంమూలంగా తగాయిదా పూర్తిగా తీరే అవకాశం వున్నట్లు రిపబ్లిక్ ప్రభుత్వం విశ్వసిస్తున్నదనికూడా తన సమాధానంలో తెలిపింది.

ఇండొనేసియన్ అధికారులు తమ దృక్పథాన్ని పూర్తిగా వివరించగలగడంకోసం ఒక ప్రతినిధిని యిందు జోగ్జకార్తాకు పంపవలసిందనికూడా రిపబ్లిక్ ప్రభుత్వం అమెరికాను కోరింది.

ఇండొనేసియన్ రిపబ్లిక్ రెడ్‌క్రాస్ నేడు జోగ్జకార్తా రేడియోలో అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థకు ఒక సందేశాన్ని బ్రాడ్‌కాస్ట్‌చేస్తూ రిపబ్లికన్ భూభాగంమీదుగా వెళ్లే రెడ్‌క్రాస్ విమానాలు సురక్షితంగా ప్రయాణం చెయ్యడానికి తాము హామీ పడగలమనీ, డచ్ విమానాల విషయంలో మట్టుకు హామీపడలేమనీ ప్రకటించింది.

#### సమాలోచనలకు చీప్లీ ఆదుర్దా

అమెరికాతోపాటు డచ్ ఇండొనేసియన్ వివాద పరిష్కారం సందర్భాన మధ్యవర్తిత్వం నెరపడానికి ఆస్ట్రేలియా సంసిద్ధంగా వున్నదని ఆస్ట్రేలియన్ ప్రధాని మిస్టర్ జోసెఫ్ చీప్లీ కాన్‌బెర్రాలో నేడు ఒక ప్రకటన చేస్తూ ఇలా అన్నాడు.

ఉభయపక్షాల మధ్య యుద్ధ విరమణ ఒడంబడిక జరిగివున్నప్పటికీ పరస్పర రాయబారాలకు గాని, సంప్రదింపులకు కాని అవకాశం లేనందున ఇండొనేసియాలో పరిస్థితి ఎర్మాదగర్భితమై వుంది. ప్రతి రోజు కూడా ఉభయ పక్షాల సేనల మధ్య సంఘర్షణలు రేగడానికి అవకాశం వుంది. ఈ సంఘర్షణలో రాయబారాలు కొనసాగకుండా అత్యంతరాయం కల్పించబడగలవు.

"యుద్ధవిరమణకు, రాయబారాల పునఃప్రారంభానికిమధ్య గడువు అనవసరంగా వుండరాదు."

ఉభయపక్షాలు ఆస్ట్రేలియా మధ్యవర్తిత్వం కూడా తమ వివాదపరిష్కారానికి తోడ్పడగలదని భావించే పక్షంలో అమెరికాతో పాటు మధ్యవర్తిత్వం నెరపడానికి ఆస్ట్రేలియన్ ప్రభుత్వం సిద్ధంగా వుంది. భద్రతాసంఘంలో ఏ సదవిప్రాయంతో ఆస్ట్రేలియా ఈ సమస్యను ప్రవేశపెట్టిందో, అదే విధమైన నిష్పాక్షిక వైఖరితో ఆస్ట్రేలియా మధ్యవర్తిత్వ ప్రతిపాదన చేస్తున్నది.

#### డచ్ ఆరోపణ

మరి నాలుగుచోట్ల ఇండొనేసియన్ సైన్యాలు కొత్తగా యుద్ధ విరమణ ఉత్తరువును ఉల్లంఘించినవని నేటి డచ్ ప్రకటనలు ఆరోపించినవి. [illegible]

## ఫ్రాన్సు కొత్త పథకం

### వియత్‌నాం రిపబ్లిక్ విషయంలో

ఇండో - చైనాలోని ఫ్రెంచి హైకమీషనర్ ప్రకటన

సైగాన్, ఆగస్టు 7—

వియత్‌నాం రిపబ్లిక్ కోసం ఫ్రాన్సు కొత్తగా తయారు చేసిన ఒక "ప్రణాళిక" వివరాలను తాను త్వరలోనే వెల్లడిస్తానని ఇండో-చైనాలోని ఫ్రెంచి హైకమీషనర్ ముష్యూర్ ఎమిలీ బొలార్ట్ నేడు ప్రకటించడంతో గత డిసెంబర్ మాసాంతంనుంచీ ఫ్రెంచి, వియత్‌నాం సేనల మధ్య సాగుతున్న యుద్ధం ముగిసి శాంతి నెలకొనగలదనే ఆశ పెక్కుమందికి కలిగింది.

ఇండోచైనాలో యుద్ధం త్వరలో ముగియడం తమ అభిమతమని ఫ్రెంచి, వియత్‌నాం ప్రభుత్వాలు రెండూ తెలియజేశాయి. అయితే రాయబారాలకు ముందుగా ఫ్రెంచి హైకమీషనర్ నుంచే సూచన జరగాలని వియత్‌నమీస్ పట్టుపట్టారు. బొలార్ట్ ప్రకటనపట్ల తన ఆమోదాన్ని వెలిబుచ్చుతూ వియత్‌నాం రేడియో "ఇండోచైనాలో ఫ్రెంచివారి ఇంపీరియలిజం అసంగతమైంది. అది తిరిగి ఎప్పటికీ ఏర్పడబోదు." అని వ్యాఖ్యానించింది.

## యుగోస్లావియాపై అమెరికా వెలి

### మార్షల్ టిటో ఆరోపణ

బెల్‌గ్రేడ్, ఆగస్టు 7—

అమెరికా, యుగోస్లావియా చుట్టూ ఒక విధమైన ఆర్థిక దిగ్బంధనను విధిస్తున్నదని యుగోస్లావ్ ప్రధాని మార్షల్ టిటో నేడు ఒక ఇంటర్వ్యూ సందర్భంలో అన్నాడు.

యుగోస్లావియా పునర్నిర్మాణానికి అవసరమైన యంత్ర సామగ్రిని తాము అమెరికాలో కొనుకోడానికి అమెరికన్ ఉద్యోగులు అనుమతించక పోవడం, అమెరికాకు ప్రయాణాలు చెయ్యడానికి అనుమతించకపోవడం, మొదలైనవి ప్రస్తుతంలో జరుగుతున్నవనీ, మొత్తంమీద యుగోస్లావియాను 'వెలి' వేయడానికి అమెరికా యత్నిస్తున్నదనీ మార్షల్ టిటో అన్నాడు.

లోని ముగ్గురిని, మరి నలుగురు యూరోపియనులను రిపబ్లికనులు హత్యచేశారనికూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

### డచ్ దురాగతానికి మరొక నిదర్శన

ఒక డచ్ టాంకు, మధ్య జావా టంగుంగ్‌లో ప్రవేశించినదని, డచ్ పతాకాన్ని అక్కడ పాతినదని నేటిరాత్రి ఒక ఇండొనేసియన్ రేడియో ప్రకటన తెలుపుతున్నది.

సోమవారం అర్ధరాత్రి ప్రకటించబడిన యుద్ధ విరమణ ఉత్తరువులను డచ్‌వారు అతిక్రమించి తూర్పు జావాలో మంజన్ మీద కూడా ముట్టడి జరిపారని ఈ బ్రాడ్‌కాస్టులో తెల్పబడింది.

డచ్ విమానాలు రిపబ్లికన్ ప్రాంతంపై ఏడు సార్లు పర్యాలోకన జరిపినవని, గోంబోంగ్ నుంచి పురోగమించిన డచ్ దళాలు తిరిగి గోంబోంగ్‌కు పురోగమించినవనీ కూడా తెల్పబడింది.

### ఫ్రాన్సుకు ఇది గుణపాఠం

పారిస్, ఆగస్టు 8—

ఇండొనేసియాలో యుద్ధవిరమణ ఉత్తరువు కారణంగా ఫ్రాన్సు వలసరాజ్యాల విషయంలో కూడా ఫ్రెంచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా క్షోభ్యం కలిగించుకోబడవచ్చునని వామపక్ష పత్రిక "ఫాంక్ టెరీయర్" నేడు హెచ్చరించింది.

ఫ్రాన్సు తన వలస రాజ్యాలపట్ల మరింత సముదార వైఖరిని వహించవలసివుంటుందనికూడా ఈ పత్రిక సూచించింది.

### ఆస్ట్రేలియాలో డచ్ ఓడల బహిష్కరణ

సిడ్నీ, ఆగస్టు 7—

ఇండొనేసియా యుద్ధంమూలంగా డచ్చి ఓడలను బహిష్కరించడానికి ఆస్ట్రేలియన్ ట్రేడ్ యూనియన్‌లు చేసిన నిర్ణయం ఫలితంగా ఇండియాను, ఇంగ్లాండుకు వెళ్ళవలసిన ప్రధాన సరఫరాలు నిలిచిపోయినవనీ. ఆస్ట్రేలియన్ ప్రభుత్వం ఈ సందర్భంలో అధిక ఆందోళన చెందుతున్నదనీ తెలుస్తున్నది. ట్రేడ్ యూనియన్‌ల నిర్ణయాన్ని పరిశీలించడానికిగల అవకాశాలను తాను పరిశీలిస్తున్నానని ఆస్ట్రేలియన్ ప్రధాని మిస్టర్ చిఫ్లీ అన్నాడు.

### లిడ్డాలో డచ్ విమానం

జెరూసలెం, ఆగస్టు 8—

హాలెండ్‌నుంచి డచ్ ఈస్టిండీస్‌కు పయనించే ఒక డచ్ విమానం ఇంధనలోపం [illegible] విశ్రాంతి [illegible] ఆగి [illegible]

## కామన్‌వెల్త్ రాజ్యాలలో ఆహారోత్పత్తికి బ్రిటన్ కృషి

శాసనరీత్యా బ్రిటన్‌లో నూతన సంస్థ స్థాపన

(మన ప్రత్యేక విలేఖరి)

మెల్‌బోర్న్, ఆగస్టు 8—

బ్రిటన్ దాదాపు అయిదుకోట్ల పౌనుల పెట్టుబడితో "ఓవర్‌సీస్ ఫుడ్ కార్పొరేషన్" అను పేరుతో ఒక సంస్థను స్థాపించనున్నది. వచ్చే అక్టోబర్‌లో కామన్సులో ప్రవేశపెట్టబడే ఒక శాసనంద్వారా ఈ సంస్థ ఏర్పడుతుంది. ఈ సంస్థ బ్రిటిష్ సామ్రాజ్యంలో వివిధ దేశాలలో ఆహారోత్పత్తికి పూనుకుంటుంది. బ్రిటన్‌కు ఆహార పదార్థాల సరఫరా పరిస్థితిని సుస్థిరపరచడానికి, అధినివేశ రాజ్యాలలోను, వలసరాజ్యాలలోను గల ప్రస్తుత క్లిష్ట ఆర్థిక పరిస్థితిని చక్కబరచడం నిమిత్తం అక్కడి ఆహారోత్పత్తిని వృద్ధి చేయడానికి ఈ సంస్థ కృషి చేస్తుంది.

ఈ సందర్భంలో తాత్కాలికంగా ఒక సంస్థ ఆఫ్రికాలో మేనేజిమెంటు ఏజెంట్లక్రింద పని చేస్తున్నది. శాసనరీత్యా ఈ కార్పొరేషన్ ఏర్పడగానే, దానికి ఆఫ్రికాలోని వ్యవహారాలను మేనేజింగ్ ఏజెంట్లు అప్పగిస్తారు.

## బియ్యం ఎగుమతికి సయాం కార్యక్రమం

### కేటాయింపు సంఘ నియామకం

బాంకాక్, ఆగస్టు 7—

సయామీస్ ప్రభుత్వంవారు ఆగస్టు 31 వ తేదీతో త్రైపాక్షిక ఒడంబడిక రద్దుకానున్నది కాబట్టి తదనంతరం విదేశాలకు బియ్యం ఎగుమతి చేయడానికి ఒక ప్రణాళికను సిద్ధపరుచునట్లు నమ్మకంగా తెలుస్తున్నది.

1946 మే నెలలో సయామీస్ ప్రభుత్వం బ్రిటన్, అమెరికాలతో చేసుకున్న ఒడంబడిక ప్రకారం అది దూరప్రాచ్యభాగంలో క్షామపీడిత ప్రాంతాలకు 12 లక్షల టన్నులు బియ్యం అందజేయవలసివచ్చింది.

సయామీస్ ప్రభుత్వం బియ్యం ఎగుమతుల సందర్భంలో కోటాల కేటాయింపు సంఘాన్ని నెలకొల్పుతుందట. ఈ సంఘం అంతర్జాతీయ ఆహారసంస్థకు సహకరిస్తూ పనిచేస్తుంది. ఇది ఆరు నెలల కొకసారి, సయాము వద్ద ఎగుమతికి లభ్యం కాగల బియ్యం పరిమాణాన్ని గురించి సలహా లిస్తుంటుంది.

ఇక అంతర్జాతీయ ఆహార సంస్థ సింగపూర్‌లోని దాని ఉపసంఘానికి, లభ్యమయే బియ్యం పరిమాణాన్ని గురించి తెలియపరుస్తుంది. అంతట ఆ ఉపసంఘం అవసరమగువారికి నౌకా సదుపాయం చేస్తుంది.

సయాములో బియ్యం సరఫరా కాబవారు హాంకాంగ్, మలయా, బోర్నియో, నెదర్లెండ్స్ ఈస్ట్ ఇండీస్‌లకు ప్రపంచ సముద్రదళ సంఘానికి ఫిలిప్పీన్స్ దీవులలోని అమెరికన్ సంస్థకు, ఇండియాలోని రైస్ సిండికేట్ సంస్థకు బియ్యం ఎగుమతి చేయనున్నారట.

సయామీస్ ప్రభుత్వ వాణిజ్యశాఖ క్రింద ఒక నౌకల సమీకరణసంఘంకూడా ఏర్పరచబడుతుంది.

ఆగస్టు మాసాంతానికి సయాంలో ఎగుమతికి 3,50,000 టన్నులు బియ్యం వుంటుందట.

త్రైపాక్షిక ఒడంబడిక షరతులప్రకారం ఇదివరలో బియ్యాన్ని ఉచితంగా సరఫరాచేయవలసి వచ్చింది. ఆగస్టు అనంతరం బియ్యం సరఫరా ఉచితంగా జరగాలా, లేక అందుకు సొమ్ము తీసుకోవచ్చునా అనే విషయాన్ని గురించి ప్రస్తుతం రాయబారాలు సాగుతున్నట్లు తెలుస్తున్నది.

లార్డ్ కిల్లార్న్ (ఆగ్నేయ ఆసియాలో బ్రిటిష్ స్పెషల్ కమీషనర్) నిన్ననే బాంకాక్ చేరుకున్నాడు. ఆగస్టు అనంతరం సయామునుంచి బియ్యం ఎగుమతిసందర్భంలో ఆయన సయాము ప్రభుత్వంతో సంప్రదించనున్నాడు.

## బర్మా నౌకాదళాన్ని తగ్గించకోడానికి యత్నం

రంగూన్, ఆగస్టు 8—

యుద్ధానికి పూర్వం బర్మాకు నౌకాబలం ఎంత వుండేదో ప్రస్తుతం అంతేవుంచుకొని మిగిలిన దానిని తగ్గించడానికి నిశ్చయించబడిందని నేడొక నౌకాదళ ఉన్నతాధికారి తెలియజేశాడు.

ప్రస్తుతం బర్మా ప్రభుత్వంచే సమాలోచించబడుతున్న ఈ సూచనలు కార్యరూపం పొందినట్లయితే బర్మా ప్రపంచం అంతటిలోకి మిక్కిలి చిన్న నౌకాదళంగల దేశమౌతుంది.

బర్మా ఇలా తన నౌకాబలాన్ని తగ్గించుకోవాలని నిశ్చయించడానికి అధికవ్యయం భరించడానికి వీలులేని దాని ప్రస్తుత ఆర్థిక క్లిష్టపరిస్థితే కారణం.

బర్మా ప్రజలకు రాష్ట్రాధికార ప్రదానం జరగడంవల్ల ఉత్పన్నమయే రక్షణ సమస్యలను గురించి చర్చించేనిమిత్తం ఈ వారం ఇక్కడకు వస్తున్న బ్రిటిష్ రక్షణ కమిషన్‌తో సంప్రదించడానికి ఒక బర్మా రక్షణ రాయబార వర్గం ఏర్పాటు చెయ్యబడుతున్నదనికూడా ఈ అధికారి వెల్లడించాడు.

బర్మా తన నౌకాదళం బర్మా పౌరులచేతనే నిర్వహించబడుతుందని ఒక అధికార ప్రకటన [illegible]

## పాలస్తీనాలోని రైలుమార్గాలపై యూదీయ దౌర్జన్యోద్యమ వాదులచే తీవ్రమైన ముట్టడులు

జెరూసలెం, ఆగస్టు 7—

పాలస్తీనా పరిస్థితినిగురించి ఫీల్డ్ మార్షల్ మాంట్‌గోమరీకి నివేదించడంకోసం అక్కడి బ్రిటిష్‌సేనాని లెఫ్టినెంట్ జనరల్ గార్డన్ మాక్‌మిలన్ నేడు కెయిరో వెళ్లినసమయంలో ఈ యూదుదౌర్జన్యవాదులు పాలస్తీనా రైలుమార్గాలపై తిరిగి దెబ్బతీశారు.

ఫీల్డ్‌మార్షల్ మాంట్‌గోమరీ పాయిడ్ నుంచి లండన్‌కు రేపులు బయలుదేరివెళతాడని తెలుస్తున్నది.

యూదు దౌర్జన్యవాదులు ఒక గూడ్సుబండిలోని 12 పెట్రోల్ వేగన్లను పట్టాలనుంచి తొలగించడమేగాక 250 గజాల మేరలో ఒక మందుగనిని పేల్చి పట్టాలను ధ్వంసం చేశారు.

ఈ సందర్భంలో యూదు దౌర్జన్యవాదులతో సంబంధంకలదనే అనుమానంపై యూదు మితవాదులను కూడా అరెస్టు చేసినందుకు బదులుగా బ్రిటిష్ సైనిక లక్ష్యంపై దెబ్బతీసిన కక్షతో దెబ్బ తీయనున్నాం అని ఇర్గున్ జువై ల్యూమీ ప్రకటించింది.

### బ్రిటిష్ నౌకలలోని యూదు శరణార్థులు

మార్సెయిల్స్, ఆగస్టు 7—

పాలస్తీనాకు బయలుదేరి ఆకర్వాత బ్రిటిష్ అధికారులచే ఫ్రెంచి కోస్తాకు తిరిగి పంపివేయబడి పదిరోజులనుంచి ఒకఒడ్డుకు దిగక ఓడలలోనే భీష్మించుకొని కూర్చున్న 4,500 మంది యూదుశరణార్థులకు రేపు ఒడ్డుకు వెళ్లనిపక్షంలో ఒక బ్రిటిష్ వలసరాజ్యానికి బహుశా కెన్యాకు పంపివేస్తామని బ్రిటిష్ అధికారులు చెప్పనున్నారట.

హైఫా, జాఫా రేవులనుంచి నారింజపళ్లను బహుళంగా ఎగుమతి చెయ్యడంకోసం అక్కడకు వాటిని పంపే రైళ్లపై ముట్టడులు తీవ్రంగా సాగిస్తామని యూదు దౌర్జన్యవాదు లన్నారు.

ఈ విషయాన్ని పారిస్‌నుంచి నిన్న మార్సెయిల్స్‌కు వచ్చిన యూదు ఏజన్సీ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ మోషన్నే వెల్లడిస్తూ ఫ్రెంచి అధికారులు జరిపేవాదాన్ని చెడచెవిని పెట్టవలసినదని బ్రిటిష్ ఓడలలోని యూదు శరణార్థులకు ఆదేశించాడు.

యూదు శరణార్థు లున్న మూడు ఓడలను ఫ్రెంచి కోస్తానుంచి తీసుకుపోవలసిందని ఫ్రెంచి ప్రభుత్వం బ్రిటన్‌ను కోరిందట.

## కలకత్తాలో పోలీసు కాల్పులు

### మత కలహ పరిస్థితిలో అభివృద్ధి లేదట

కలకత్తా, ఆగస్టు 7—

గతరాత్రి, ఈ రోజు కలకత్తాలో జరిగిన మతకలహాలలో మందుగుండు సామగ్రి అయుధాలు, బాంబులు ఉపయోగించబడినవి. ఈ సంఘటనల దుష్ఫలితంగా ఏడుగురు మరణించారు. 60 మంది గాయపడ్డారు. పోలీసులు, సైన్యాలు అనేక సందర్భాలలో తుపాకీలను పేల్చవలసి వచ్చింది.

పశ్చిమబెంగాల్ ప్రధాని డాక్టర్ పి. సి. ఘోష్, కొందరు మంత్రులు వెంటరాగా, కల్లోలిత ప్రాంతాలను స్వయంగా సందర్శించారు.

ఒక సినిమాహాలు కప్పు కూలిపోవడంవల్ల ఇద్దరు మరణించారు. 12 మంది దాకా గాయాలు తగిలినవి.

## మైసూరులో ప్రజాసమర ప్రారంభం

### సంస్థాన కాంగ్రెస్ తాత్కాలిక నిర్ణయం

(మన ప్రత్యేక విలేఖరి)

బెంగుళూరు, ఆగస్టు 7—

మైసూరు సంస్థాన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు నేడు ఒక్కపెట్టున పదిగంటలసేపు సమావేశమై, తక్షణం సంస్థానం అంతటా సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించడానికి తాత్కాలికంగా, ఏకగ్రీవంగా నిశ్చయించుకున్నట్లు నాకు అతి విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది. ఈ సత్యాగ్రహోద్యమం సందర్భంలో ప్రప్రథమంగా సంస్థాన కాంగ్రెస్‌వారు బహిరంగసభలు, ఊరేగింపుల సందర్భంలో జారీచేయబడిన నిషేధాజ్ఞలను నవ్విటిని ఉల్లంఘిస్తారట బహిష్కరణ ఉత్తరువులను కూడా ఉల్లంఘిస్తారట.

మైసూరు సంస్థాన కాంగ్రెస్ వాదులు ఇటీవల కొన్ని సంవత్సరాలుగా సంస్థాన ప్రభుత్వం నిషేధాజ్ఞలను జారీచేస్తున్నందుకు వాటిని తీవ్రంగా ఖండించివున్నప్పటికీ వారు నిషేధాజ్ఞలను ఉల్లంఘించకుండా వాటికి అనుగుణంగానే వర్తిస్తుంటూ వచ్చారు. పౌరస్వాతంత్ర్యాలను భంగపరచడానికి జరుగుతున్న యత్నాలను ప్రతిఘటించవలసినసమయం ఇప్పుడు ఆసన్నమైనట్లు సంస్థాన కాంగ్రెస్ నాయకులు దృఢంగా విశ్వసిస్తున్నందున, వారు ఈ విధంగా నిషేధాజ్ఞలను ఉల్లంఘించడానికి నిశ్చయించుకున్నారు.

ఈ సందర్భంలో నేడు సంస్థాన కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు చేసిన తీర్మానాన్ని, ఆగస్టు 9 వ తేదీని మైసూరులో జరుగనున్న అఖిల మైసూరు కాంగ్రెస్ సంఘ సమావేశంలో సభవారి ఆమోదం నిమిత్తం ప్రవేశపెట్టనున్నారట.

సంస్థాన ప్రజలు ప్రభుత్వంపై చేస్తున్న ఒత్తిడి సందర్భంలో, సంస్థానంలోని ప్రముఖ వ్యక్తులతోను, వివిధ ప్రధానపక్ష ప్రతినిధులతోను ఒక సమాలోచన సంఘాన్ని మైసూరు ప్రభుత్వం స్థాపించదలచినట్లుగా కూడా నాకు తెలుస్తున్నది. మైసూరు మహారాజాకు మైసూరుదివాను రాజ్యాంగ సంస్కరణలను తెలియజేసే సందర్భంలో ప్రకటించనున్నాడట.

కాని, ఇలా సమయం మించినమీదట ఇప్పుడు సంస్థాన ప్రభుత్వం చేసే సద్భావసూచనవలన ఏమి ప్రయోజనం వుండగలదో చెప్పలేము. ఈ సందర్భంలో ఒక ప్రముఖ కాంగ్రెస్ నాయకుడితో నేను సంప్రదించగా, సంస్థాన కాంగ్రెస్‌ను ఈ మార్గంలో పెట్టడానికే ప్రభుత్వం ఇట్టి ఎత్తు వేస్తున్నదనీ. ఈ ఎత్తులకు సంస్థాన కాంగ్రెస్ ఎంతమాత్రం లొంగదనీ తెలిపినారు. సొంతబాధ్యతాయుత తాత్కాలిక ప్రభుత్వాన్ని స్థాపించాలన్న ప్రజావాంఛను గురించి అధికారులు ప్రస్తుతం సమాలోచించడం లేదనే తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, ఆగస్టు 7—

రావల్పిండి, జీలమ్, అట్టక్ జిల్లాలనుంచి వచ్చే కాందిశీకులకు వసతి సౌకర్యాలు కలుగజేసే నిమిత్తం ఢిల్లీ సమీపంలో కొంతస్థలాన్ని కేంద్ర సహాయక సంఘం తీసుకొన్నదని తెలుస్తున్నది.

## అంతర్జాతీయ ద్రవ్యనిధినుంచి బ్రిటన్‌కు ఋణం

బ్రిటిష్ కోశాంగమంత్రి డాల్టన్ సూచన

లండన్, ఆగస్టు 7—

బ్రిటన్‌కు అమెరికా ఇచ్చిన ఋణం బహుశా అక్టోబర్ నెలనాటికి పూర్తిగా వినియోగించబడవచ్చునని బ్రిటిష్ కోశాంగమంత్రి కామన్సుసభలో బ్రిటన్ ఆర్థిక దుస్థితిపై చర్చ పునఃప్రారంభిస్తూ అన్నాడు.

నిన్న మిస్టర్ అట్లీ సూచించిన "తగ్గింపు చర్యల"ను అమలు జరపడానికి వ్యవధి మరి కొంత పొడిగించబడవచ్చునని చెప్పి, బ్రిటన్‌కు ఇంకా కెనడా ఋణం మొత్తంలో 50 కోట్ల డాలర్లు, బంగారం, డాలర్ నిలువలో 80 కోట్ల డాలర్లు మిగిలి వున్నదని అన్నాడు.

మూడు రెండు గంటలసేపు సాగించిన తన ప్రసంగంలో డాలర్ సమస్యపై బ్రిటన్, అమెరికాల మధ్య జరగదగు సంభాషణల వివరాలను [illegible] తెలుపక, ప్రపంచమంతటా డాలర్ కొరవ [illegible]గా హెచ్చుతున్నదని వివరించాడు.

అంతర్జాతీయ ద్రవ్యనిధినుంచి తనకు కావలసినవాన్ని తీసుకోదగు హక్కు బ్రిటన్‌కు [illegible] ద్రవ్యనిధి ప్రయోజనాను చేసే విషయమై రాబోయే [illegible] వార్షిక సమావేశంలో చర్చింపబడ[illegible] డాల్టన్ అన్నాడు.

[illegible] ద్రవ్య నిధినుంచి ఋణం తీసు[illegible] ఇప్పుడు అత్యంతరకరంగా వున్న [illegible] ఒకటేవడ్డీ, ఋణం, కాలపరిమితినిబట్టి వడ్డీ రేటు హెచ్చుతూ వుంటుంది.

[illegible] డాల్టన్‌కు పూర్వం బ్రిటిష్ కోశాంగ [illegible] పనిచేసిన సర్ జాన్ ఆండర్సన్ కన్న ప్రతిపక్షం వైఖరిని వివరిస్తూ ప్రధాని అట్లీ నిన్న చేసిన ప్రకటన [illegible] కలిగిస్తున్నదని ప్రస్తుతం బ్రిటన్ దుస్థితిని తొలగించడానికి ఆయన [illegible]బలిపట్టివిగా లేదని అన్నాడు. [illegible]లో డిఫ్లేషన్ చర్యలను తీసుకోవ[illegible]డా ఈయన సూచించాడు.

### [illegible]న్ ఆర్థిక దుస్థితి [illegible]నికి వ్యతిరేకంగా [illegible]పక్షం వోటు

లండన్, ఆగస్టు 7—

దుస్థితిపై రెండు రోజులుగా [illegible] ప్రతిపక్షంవర్గంవారు ప్రతి[illegible] వోటువేశారు. [illegible]మైన అడ్జర్నమెంట్ తీర్మా[illegible] ప్రభుత్వానికి అనుకూలంగా [illegible] వ్యతిరేకంగా 170 వోట్లు వచ్చినవి.

### [illegible]మేనియాలో [illegible]త్యాలకు భంగం

#### అమెరికా అధిక్షేపణ

వాషింగ్టన్, ఆగస్టు 7—

పౌరస్వాతంత్ర్యాన్ని అణచి[illegible] దర్పంలో యునైటెడ్ స్టేట్సు [illegible] ఆందోళన తెలుపుతూ పంపిన [illegible] రుమేనియా పంపిన ప్రత్యుత్తరం [illegible] సంతృప్తికరంగాలేదని నే టి ప్రక[illegible]

[illegible]కిపాన్ పక్షనాయకుడుగా డాక్టర్ [illegible]మేనియాను అరెస్టుచేసినందుకు [illegible] తెలిపింది.

[illegible]డ్ స్టేట్సు విదేశాంగశాఖ రుమేనియా ప్రభుత్వ[illegible]రాన్ని తిరస్కరిస్తూ బుకారెస్టులో [illegible] ద్వారా అందజేయబడిన క్రొత్త [illegible]ాన్ని ప్రకటించింది.

రుమేనియా ప్రభుత్వం అలాటి ప్రజల [illegible] హక్కులను రక్షిస్తామని హామీ ఇచ్చి [illegible] ప్రజాకళ దద్దదలసేరుతో విరం[illegible]గా ప్రవర్తిస్తున్నట్లు అమెరికా పంపిన అక్షే[illegible]ంలో కలదు.

### సరిహద్దులో అల్బేనియన్ సేనల సరంభం

ఏథెన్స్, ఆగస్టు 8—

[illegible]నియన్ సరిహద్దులకు విశేషంగా సేనలు [illegible]కూడుతున్నవని నేడు జినీవానుంచి వచ్చిన వార్తలనుబట్టి తెలుస్తున్నదని నేటిరాత్రి గ్రీక్ వార్తా సంస్థ ప్రకటించింది.

యుద్ధ పరికరాలను చేరవేస్తున్న సైన్యానికి చెందిన మోటారు లారీలు ఈ రోడ్డుపై సంతతం [illegible]తున్నవనికూడా ఈ వార్తలు తెలుపుతున్నవి.

ఆల్బేనియా సరిహద్దు వెనుక గ్రీకులచే బలవంతంగా పనిచేయించి యుద్ధ స్థావరాలు నిర్మిస్తున్నారని కూడా గ్రీక్ వార్తా సంస్థ ప్రకటించింది.

### రష్యా - పోలెండ్ ప్రత్తి ఒడంబడిక

వార్సా, ఆగస్టు 7—

పోలెండ్ సోవియెట్ రష్యాల మధ్య జరిగిన క్రొత్త ఏకిసాలు ఒడంబడిక ప్రకారం 1947 వ సంవత్సరంలో పోలెండ్‌కు రష్యా 50,000 టన్నుల ప్రత్తిని పంపుతుందని నేడిక్కడ వెల్లడి చెయ్యబడింది. ఈ ఒడంబడిక పూర్తి వివరాలు ఇంకా ప్రకటించబడలేదు. దీనితో పోలెండ్‌కు అవసరమైన ప్రత్తిలో నూటికి 70 వంతులు లభిస్తుంది.

### హంగరీకి అమెరికా ఋణం రద్దు

వాషింగ్టన్, ఆగస్టు 6—

అమెరికా ప్రభుత్వం హంగరీకి వాగ్దానంచేసిన 70,00,000 డాలర్ల ఎగుమతి-దిగుమతి ఋణం రద్దు చెయ్యబడిందని అమెరికా విదేశాంగ మంత్రి [illegible]

ఏజంట్లు త్వరపడండి! ఆంధ్ర రిపబ్లిక్ నేడే చందాదారులుగా చేరండి!

(విశాలాంధ్రంలోని 5 కోట్ల తెలుగువారి ఏకైక వార్తా వారపత్రిక)

ప్రథమ సంచిక స్వాతంత్ర్య ప్రత్యేక సంచికగా డెమ్మీ ఆర్టుపేపరులో 16 పేజీలతో ఆగస్టు 15 న వెలువడుతుంది. ఆచార్య యన్. జి. రంగాగారు ప్రారంభోత్సవం చేస్తారు.

దేశభక్త వెంకటప్పయ్య. గొల్లపూడి సీతారామశాస్త్రి, ఉన్నవ లక్ష్మీనారాయణ, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, ఆచార్య రంగా, మామిడిపూడి వెంకటరంగయ్య, రాయప్రోలు సుబ్బారావు, కురుగంటి సీతారామయ్య, చిలుకూరి నారాయణరావు, మాదేమంద రామారావు, కోటంరాజు రామారావు, వావిలాల గోపాలకృష్ణయ్య, దేశిరాజు కృష్ణశర్మ, పిల్లలమర్రి హనుమంతరావు, యం. వి. శాస్త్రి, విశ్వనాథ సత్యనారాయణ, ప్రభృతుల రచనలతో, మహాయోగి అరవింద, విశ్వకవి రవీంద్రులపై ప్రత్యేక వ్యాసాలతో, ఢిల్లీ, మద్రాసు కేంద్రాల ప్రత్యేక విలేఖరుల వార్తా వివరాలతో, సర్వాంగ సుందరంగా వెలువడుతుంది. ప్రథమ సంచిక.

పోస్టేజీతో సహా: సంవత్సర చందా రు. 10-0-0 అర్ధ సం॥ చందా రు. 5-8-0

విడిపత్రిక 3 అణాలు. ప్రత్యేక సంచికలు చందాదారులకు ఉచితం.

తెలుగు మాట్లాడే అన్నిచోట్లా ఏజెంట్లు కావాలి.

వివరాలకు: మేనేజరు, ఆంధ్ర రిపబ్లిక్. 1 వ లైను అరండల్‌పేట, గుంటూరు.

SUNSHINE Glaxo

సన్‌షైన్ గ్లాక్సో

పిల్లలకు పుష్టి నొసగుతుంది

ఇండియాలో డిస్ట్రిబ్యూటర్లు: హెచ్. జె. ఫాస్టర్ అండ్ కో. లిమిటెడ్ బొంబాయి - కలకత్తా - మద్రాసు - లాహోరు

శిశుపోషణ విషయమై అమూల్యమైన సలహాలిచ్చు [illegible] ఈ క్రింది విలాసానికి మీ పేరును, విలాసాన్ని స్పష్టంగా ఇంగ్లీషులో [illegible] వ్రాసి పంపండి. హెచ్. జె. ఫాస్టర్ అండ్ కో., లిమిటెడ్ పి. ఓ. నెం 202, బొంబాయి నెం 1.

## రేవా సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వం

### మహారాజు ప్రకటన

రేవా, ఆగస్టు 7—

ఇటీవల ఢిల్లీలో వైస్రాయితోను, సర్దార్ పటేలు గారితోను సంభాషణలు జరిపి తిరిగి వచ్చిన రేవా సంస్థానం మహారాజా నేడు జరిపిన దర్బారులో, తన సంస్థానంలో ప్రవేశపెట్టదలచుకున్న బాధ్యతాయుత ప్రభుత్వ ప్రణాళికనుగురించి ప్రకటన చేశారు.

ఆ ప్రణాళికకు సంస్థానంలోని ప్రధాన వర్గాల వారందరు సమ్మతించారని, అది దాదాపుగా బికనీర్ సంస్థానంలో ప్రవేశపెట్టబడ్డ ప్రణాళికను పోలివుంటుందని మహారాజు చెప్పారు.

ఈ నూతన విధానం ప్రకారం సంస్థానంలో రెండు సభలు ఉంటవి. శాసనసభలో ఏ తరగతి వారికి ప్రత్యేక స్థానాలు కేటాయించబడవు. కౌన్సిల్లో ఇలాకీదార్లకు, పావాయిదార్లకు నూటికి యాభై వంతున స్థానాలు కేటాయించబడుతవి. శాసనసభలోని అత్యధికసంఖ్యాకులు ఎన్నుకున్న మంత్రులు ప్రధాని నాయకత్వాన సంస్థానాధీశ్వరునికి పరిపాలనా విషయమై సలహాలు యిస్తుంటారు. ఇతర మంత్రులు ప్రధానమంత్రి సలహాను అనుసరించి నియమింపబడుతారు. వారు ఏ సభకు చెందినవారైనా కావచ్చు.

మహారాజా యిలా అన్నారు: "నూతన ప్రణాళికను ప్రవేశపెట్టడానికై చురుకుగా ప్రయత్నాలు జరుగుతున్నవి. ఇప్పుడు ఉన్న కౌన్సిల్ శీఘ్రం రద్దుచెయ్యబడుతుంది. తాత్కాలికపు ఏర్పాటుగా కొత్త కౌన్సిల్ నియమింపబడుతుంది. దానిలో వివిధవర్గాలకు చెందిన ప్రజాప్రతినిధులే ఉంటారు. కౌన్సిల్లో ప్రధాని, ఆరుగురు మంత్రులు ఉంటారు. లాల్ యస్వంత్‌సింగ్‌ను ప్రధానిగా నేను నియమింప దలచుకున్నాను."

## మద్రాసు మంత్రులు

మద్రాసు, ఆగస్టు 6—

మద్రాసు ప్రభుత్వ పారిశ్రామిక శాఖా మంత్రి శ్రీ. హెచ్. సీతారామరెడ్డిగారు బెంగుళూరునుంచి నేటి ఉదయం మద్రాసు తిరిగివచ్చారు.

మంత్రి డేనియల్ తామస్‌గారు దిండిగల్‌నుంచి నేటి ఉదయం మద్రాసుకు తిరిగి వచ్చారు.

మద్రాసు, ఆగస్టు 7—

మిస్టర్ జె. ఎల్. ఆండర్ ఉడ్‌ను మద్రాసు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌గాను, ఎ. వి. [illegible] గారిని మద్రాసు సిటీ పోలీసు కమీషనర్‌గాను ప్రభుత్వంవారు నియమించారు.

కర్నల్ ఎస్. ఎల్. భాటియాగారిని సర్జన్ జనరల్‌గా నియమించారు.

కర్నల్ టి. ఎస్. గిల్ (ఐ. ఎమ్. ఎస్.) ను జైళ్ల ఇన్‌స్పెక్టరు జనరల్‌గా నియమించారు.

ఈ నియామకాలను మద్రాసు ప్రధాని రామస్వామిరెడ్డియార్‌గారు పత్రికా విలేఖరుల సమావేశంలో తెలియజేశారు.

కర్నూలు జిల్లా కాంగ్రెస్ సేవకుల సమావేశం 13 వ తేదీని గార్గేయపురంలో మిస్టర్ సాదిక్ అలీ అధ్యక్షతను జరుగుతుంది.

# స్వాతంత్ర్య దినోత్సవం: మద్రాసు ప్రభుత్వం ఔదార్యం

## మొత్తం దాదాపు నాలుగువేలమంది ఖైదీలను విడుదల చేయడానికి, 40 మంది ఉరిశిక్షలను రద్దుచేయడానికి నిర్ణయం

మద్రాసు, ఆగస్టు 8—

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఆనంద సూచకంగా మొత్తం నాలుగువేల మందికి పైగా నిర్బంధితులను విడుదల చేయడానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఈ సందర్భంలోనే ఉరిశిక్ష విధించబడిన వారిని దాదాపు 40 మందినికూడా మద్రాసు ప్రభుత్వం విడుదల చేయగలదని తెలుస్తున్నది.

ఆదిలో దాదాపు రెండు వేలమంది నిర్బంధితులనే విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, తదనంతరం కేంద్రప్రభుత్వం యిచ్చిన సలహా ననుసరించి, తిరిగి నిర్బంధితుల విడుదల సమస్యలను ఆదినుంచి పరిశీలించి, విచక్షణ నుపయోగించి, వెనుకలోగడ విడుదల చేయడానికి నిర్ణయించిన వారికంటె ఎక్కువమందిని విడుదల చేయాలని మద్రాసుప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఇలా విడుదల చేయబడనున్న వారిలో మద్యపాన నిషేధాన్ని అతిక్రమించినందుకు గాను, శిక్షల ననుభవిస్తున్న నిర్బంధితులలో విధించ బడిన శిక్షలు నాల్గవవంతును అనుభవించిన వారందరు విడుదల చేయబడగలరని తెలుస్తున్నది.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ప్రస్తుతం జైలులోవున్న రాజకీయ నిర్బంధితులను, విచారణలోనున్న రాజకీయ నిర్బంధితులను అందరినీ విడుదలచేయవలసిందని మద్రాసు ప్రభుత్వాన్ని అర్థిస్తూ మద్రాసు రాష్ట్రీయ లేబర్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. చక్రయ్య చెట్టియార్ నేడొక ప్రకటన చేశారు.

మద్రాసు రాష్ట్రీయ లేబర్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. చక్రయ్యచెట్టియార్, తమిళరాష్ట్ర సంఘాధ్యక్షుడు యం. పి. శివజ్ఞాన గ్రామణి, తమిళనాడు కాంగ్రెసు సంఘం కార్మిక ఉపసంఘ సభ్యుడు ఆర్. వెంకట్రామన్, టి. యస్. రామానుజం, మోహన్‌కుమార మంగళం, మరికొందరు కలసి రాజకీయ నిర్బంధితులనందరిని విడుదల చేయాలని కోరుతూ ఇంకొక ప్రకటన చేశారు. నేడు రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న ఆహారసమస్యను పరిష్కరించడానికేమి, జాతీయ పునరుజ్జీవన కార్యక్రమాన్ని అమలు జరపడానికేమి రాజకీయ నిర్బంధితుల నందరినీ విడుదలచేయడం అత్యవసరమని ఈ ప్రకటనలో వారు వివరించారు.

రాజకీయ నిర్బంధితుల విడుదల నర్థిస్తూ ఆగస్టు 10వ తేదీన ప్రజలు బహిరంగసభలు జరిపి, తీర్మానాలు చేయాలనికూడా ఈ ప్రకటనలో వీరు సూచించారు.

## మద్రాసు రాష్ట్రంలో స్వాతంత్ర్యదినోత్సవ కార్యక్రమాలు

### ప్రభుత్వ ప్రకటన

మద్రాసు, ఆగస్టు 7—

మద్రాసు రాష్ట్రంలో ఆగస్టు 15 న అధికారరీత్యా జరిగే స్వాతంత్ర్యదినోత్సవ కార్యక్రమాలు గురించి ప్రభుత్వం క్రింది ప్రకటన చేసింది:

ఆగస్టు 15, 16 తేదీలలో సెలవు ప్రకటించబడింది.

ప్రభుత్వ భవనాలనన్నింటిపైన ఆగస్టు 15 న ఉదయం 8-30 గంటలకు జాతీయ పతాకాలు ఎగురవేయబడుతవి. ఆగస్టు తర్వాతకూడా ఆరు రోజులవరకు భవనాలపై జాతీయ పతాకాలు ఏరోజుకారోజు ఎగురవేయబడుతవి.

చెన్నపురిలో ఆగస్టు 15 వ తేదీన, సాయంత్రం 6 గంటలకు ఐలెండ్‌గ్రౌండ్‌వద్ద సైనిక విన్యాసం జరుగుతుంది. అక్కడే మద్రాసు గవర్నరు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. ఆ సందర్భంలో గవర్నర్ గౌరవార్థం తుపాకులు పేల్చబడుతవి. తర్వాత సైనికులు, పోలీసులు విన్యాసం జరుపుతారు. వీటి నన్నిటినీ ఫిలింతీయడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి.

రాష్ట్రంలోని, పట్టణాలలోను, నగరాలలోను కూడా మద్రాసులోవలెనే, ఆగస్టు 15న సాయంత్రం 6 గంటలకు పతాక ప్రతిష్ఠాపనోత్సవం జరుగుతుంది. ఆ సందర్భంలో కలెక్టర్ జాతీయపతాకాన్ని ఎగురవేసి వందన స్వీకారం చేస్తారు. తర్వాత పోలీసుల విన్యాసం 6 గంటలకు "దర్బార్" జరుగుతుంది.

మద్రాసులోని ముఖ్యమైన ప్రభుత్వభవనాలను, జిల్లా ప్రధాన నగరాలలోని ప్రభుత్వ భవనాలను, అత్యధిక తేజోవంతమైన విద్యుద్దీపకాంతిలో కన్నులపండువుగా కనిపింపచేయడానికి ప్రభుత్వం తగిన యేర్పాటులను చేస్తున్నది.

### విమానాల నుంచి పూలవర్షం

చెన్నపురిలోని ప్రధాన దేవాలయాలపైన, సైనికవిన్యాసం జరిగే ఐలెండ్‌గ్రౌండ్ మీద విమానాల నుంచి పూలవర్షం కురిపించడానికి కూడా తగిన యేర్పాట్లు చేయబడుతున్నవి. ఐలెండ్‌గ్రౌండ్స్‌లో (ఆగస్టు 15 వ) రాత్రి 9 గంటలకు బాణాసంచా కాల్చబడుతుంది. విద్యాలయాలలో పతాక ప్రతిష్ఠాపన జరుగుతుంది.

విద్యార్థులకు మిఠాయి, బిస్కట్లు, పెప్పర్మెంట్లు ప్రభుత్వం స్వంతఖర్చుపైన పంపిణీ చేస్తుంది. అయితే, ప్రభుత్వం విద్యార్థికి అణాకన్న యెక్కువ ఖర్చుపెట్టదలచుకోనలేదు.

అన్నదానాల నిమిత్తం అదనంగా రేషన్లు సప్లయిచేసే స్థితిలో ప్రభుత్వం లేదు. అయితే, బియ్యం ప్రోగుచేసి అన్నదానం చేయగలిగినవారికి అనుమతి యివ్వవలసినదిగా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. ఆనాడు జరిగే రేసిటివిందులో ఒక తీపి పదార్థం, ఒక కారపదార్థం మించి ఎట్టి వంటకాలు ఉపయోగించరాదు.

### జాతీయ పతాకాలు

#### పార్సెల్సు ద్వారా పంపవచ్చు

న్యూఢిల్లీ, ఆగస్టు 7—

ఆగస్టు 15 వరకు పోస్టు ద్వారా, రైల్వే పార్సిల్ ద్వారా జాతీయపతాకాలను ఒకచోట నుంచి మరొకచోటకు పంపవచ్చునని ఇండియా ప్రభుత్వం నేడు కొత్తగా ఉత్తరువు చేసింది.

పోస్టుద్వారా గుడ్డలను పంపడం 1946 లో ప్రభుత్వం నిషేధించింది. అయితే స్వాతంత్ర్య దినోత్సవాలను జాతీయపతాకాలు అత్యవసరమై వుండడంవల్ల, కేంద్రప్రభుత్వం ఆగస్టు 15 వరకు ఈ నిర్ణయాన్ని చేసింది.

### బీహారులో 3 రోజుల సెలవు

పాట్నా, ఆగస్టు 6—

స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా ఆగస్టు 14, 15, 16 తేదీలను సెలవుదినాలుగా బీహార్ గవర్నర్ ప్రకటించారు.

### యు. పి. లో మరణశిక్షల తగ్గింపు

లక్నో, ఆగస్టు 7—

కాన్పూరుజైలులో ఉరితీయబడవలసివున్న యు. పి. ఖైదీలు 18 మందిని ఉరితీయకుండా వారికి ద్వీపాంతరవాస శిక్షగా తగ్గించడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించినట్లు అతి విశ్వసనీయంగా తెలియవస్తున్నది.

యు. పి. రాష్ట్రంలోని జైళ్ళలోవున్న 20 వేల మంది ఖైదీలలో 2,500 మందిని ఆగస్టు 15 లోపలనే ప్రభుత్వం విడుదల చేస్తుందని తెలుస్తున్నది.

### ఢిల్లీలో

న్యూఢిల్లీ, ఆగస్టు 6—

ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాలను కాంగ్రెస్‌తో కలిసి జరపడానికి ఢిల్లీ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ నిర్ణయించింది.

స్వాతంత్ర్య దినోత్సవాలు విజయవంతంగా జరపడానికిగాను కాంగ్రెస్‌తో చేతులుకలపమని కమ్యూనిస్టుపార్టీ అనుయాయులను, కార్మికులను ప్రజలను అర్థిస్తూ ఢిల్లీ రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ వారు ఒకతీర్మానం కూడా చేశారు.

ఉత్సవాలు సమష్టిగా జరిపేనిమిత్తం కార్యక్రమాన్ని తయారుచేయడానికని బొంబాయి, అహ్మదాబాద్ కాంగ్రెస్ సంఘాలవలె ఢిల్లీ కాంగ్రెస్ సంఘం కూడా ముస్లింలీగును, కమ్యూనిస్టు పార్టీని, ఇతర సంస్థలవారిని ఆహ్వానించాలని కూడా ఢిల్లీ కమ్యూనిస్టుపార్టీ సూచించినట్లు ఈ సందర్భంలో తెలియవస్తున్నది.

### మైసూరు సంస్థానంలో

బెంగుళూరు, ఆగస్టు 6—

ఆగస్టు 15, 16 సెలవు దినాలుగా మైసూరు ప్రభుత్వం ప్రకటించింది. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ప్రభుత్వ భవనాలన్నింటిపై సంస్థాన పతాకాలు ఎగుర వేయబడుతవి.

## స్వతంత్ర భారతంలో పరిశ్రమలు

### శ్రీ శంకరరావుదేవ్‌చే కాంగ్రెసు లక్ష్యం వివరణ

వార్ధా, ఆగస్టు 6—

నేడు గోవిందరామ్ సేక్సారియా వాణిజ్యకళాశాల విద్యార్థుల సమావేశంలో కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శంకరరావుదేవ్ ఉపన్యసిస్తూ, ఇలా అన్నారు:-

"రాజకీయ విప్లవంలో విజయం పొందాము. అయితే సాంఘిక విప్లవాన్ని సాగించే భారం మీపైబడింది.

"కిసాన్, మజ్దూర్, ప్రజారాజ్య సంస్థాపనమే కాంగ్రెసు లక్ష్యం. ఈ లక్ష్యం సిద్ధించేవరకు కాంగ్రెసు కృషిచేస్తూనే వుంటుంది. స్వతంత్ర భారతవర్షంలో ముఖ్య పరిశ్రమలన్నింటిని మనం జాతీయం చేయడమేగాక, చిన్న పరిశ్రమలను వికేంద్రీకరణ పద్ధతిని నిర్మించేందుకు కూడా మనం కృషిచేయాలి".

## ఇస్లాం సూత్రాలపై పాకిస్థాన్ రాజ్యాంగ విధానం

### ఘజన్ఫర్ ఆలీఖాన్ ఉద్ఘాటన

కరాచీ, ఆగస్టు 6—

"ఇస్లాం మతానుగుణ్యమైన న్యాయసూత్రాలు, ప్రజాస్వామ్యం సిద్ధాంతాలు ప్రాతిపదికగా పాకిస్థాన్ రాజ్యాంగ విధానం, శాసనాలు నిర్మింపబడగలవు" అని నేడు రహిమియార్‌ఖాన్ రైల్వే స్టేషన్ వద్ద నాయకులకు స్వాగత మివ్వడానికి సమావేశమైన గ్రామస్థుల మహాసభలో ఘజన్ఫర్ ఆలీఖాన్ ఉద్ఘాటించారు. ఆయన యింకా యిలా అన్నారు:

"పాకిస్థాన్‌లోని ముస్లింలు నిర్వహించవలసిన భారం మహత్తరమైనది. వారందరు ఐకమత్యం క్రమశిక్షణ కలిగి, మహమ్మదీయేతర పౌరులకు సంపూర్ణ రక్షణ యివ్వడంవల్లనే శక్తి సమన్వితమైన రాజ్యం నిర్మాణం కాగలదు.

"ద్రోహులు, పంచమాంగదళంవారి విషయమై మనం బహుజాగ్రత్తగా ఉండాలి. వారిలో కొందరు ముస్లింలలో సంక్షోభం, చీలికలు కలిగించడానికి చురుకుగా పనిచేస్తున్నారు. పాకిస్థాన్ స్థాపనకు ప్రతికూలంగా పనిచేసిన మరికొందరు యిప్పుడు ఓడిపోయినప్పటికీ, తిరిగి తలయెత్తి పాకిస్థాన్ రాజ్య పరిపాలనకు ప్రతిబంధకాలు కల్పిస్తూ ప్రచారం చేస్తారు. మన సంఘంలోనే వుండి బహునేర్పుతో చేసే ఈ శత్రువుల చర్యలకు ముస్లింలు మోసపోకూడదు."

కేంద్రప్రభుత్వ న్యాయశాఖా సభ్యుడు మిస్టర్ జోగేంద్రనాథ్ మండల్ కరాచీలోని పత్రికా విలేఖరులతో యిలా అన్నారు:

"బలసంపన్నమైన పాకిస్థాన్ రాజ్యనిర్మాణానికి నిమ్నజాతులవారందరు సంపూర్ణసహకారం చేస్తారు. పాకిస్థాన్ అత్యుత్కృష్టమైన సాధన సంపత్తిగల రాజ్యం కాగలదని నా దృఢవిశ్వాసం. చిటగాంగ్‌ను గొప్ప రేవుపట్టణంగా మార్చాలని ఆలోచిస్తున్నాను. జనపనార వ్యాపారానికి అది ఉపయోగపడగలదు."

## పాకిస్థాన్ ప్రభుత్వానికి సర్వవిధాలా సహాయం

### మాజీ పంజాబు ప్రధాని ప్రకటన

లాహోరు, ఆగస్టు 4—

పాకిస్థాన్ ప్రభుత్వానికి సర్వవిధాలా సహాయం చేస్తానని పంజాబు మాజీ ప్రధాని మాలిక్ ఖిజర్ హయ్యత్‌ఖాన్ తివానా నేడు ప్రకటించారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"పాకిస్థాన్ ప్రభుత్వానికి సహాయంచేయబోనని అనేకమంది నామీద దుష్ప్రచారం చేస్తున్నారు. నా సర్వసంపదలు పాకిస్థాన్ ప్రాంతంలోనే ఉన్నవి. కనక భవిష్యత్తులో పాకిస్థాన్ ప్రభుత్వానికి సర్వవిధాలా సహాయం చేయాలని నిశ్చయించుకొన్నాను."

## వేషభాషలలో నిరాడంబరత

### అవసరమని సింధు స్త్రీలకు శ్రీమతి కృపలాని ఉద్బోధ

(మన విలేకరి)

కరాచీ, ఆగస్టు 4—

శ్రీమతి సుచేత కృపలానీ సింధు స్త్రీల సమావేశంలో ప్రసంగిస్తూ అక్కడిస్త్రీల నవనాగరికతా వ్యామోహాన్ని తీవ్రంగా విమర్శించింది.

నవఖాలీలో, పంజాబ్‌లో శానివిధంగా పర్యటన చేసింది ఆమె వివరించిచెప్పింది. తాను పెదిమలకు రంగులుపూసుకొని పరులదృష్టిని ఆకర్షించేలాగ అందమైనదుస్తులు ధరించకపోవడంవల్ల గుండాలు ఆమెను గమనించనేలేదని చెప్పింది. ఆడంబరమైన చీరలపైన, కృత్రిమాలంకారాలపైన కరాచీ స్త్రీలకు గల వ్యామోహాన్ని ఆమె విమర్శించింది కూడా.

నిరాడంబరంగా జీవించదలచుకున్న వారికి నిరాడంబరమైన దుస్తులు అవసరమనీ, ఈ విషయంలో ప్రాణంకంటె మానమే ఎక్కువగా భావించే ప్రాచీనరాజపుత్ర వనితలను అనుసరించడం ఉచితమని ఆమె హెచ్చరించింది.

భయభ్రాంతులై స్వస్థలాలను విడిచిపెట్టి పోవడాన్నికూడా ఆమె నిరసించింది.

## సింహళం భవిష్యత్తు

### లండన్ సంభాషణలపట్ల లంక గవర్నర్ సంతృప్తి

కొలంబో, ఆగస్టు 6—

లండన్‌నుంచి కొలంబోకు తిరిగివచ్చిన లంక గవర్నర్ సర్ హెన్రీ మాంక్-మేసన్ మూర్, లంకలో సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపన విషయమై తాను ఒక నెలనుంచి బ్రిటిష్ వలసల శాఖామంత్రి మిస్టర్ ఆర్థర్ క్రీచ్-జోన్స్‌తో జరిపిన సంభాషణలు సంతృప్తికరంగా సాగినవని, ప్రముఖ సమస్యలన్నీ కూలంకషంగా చర్చింపబడ్డాయని తెలియజేశారు.

జూన్ 18 వ తేదీన వెలువడిన బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటన ననుసరించి లంకకు నూతన ప్రతిపత్తిని ప్రసాదించడానికి అవసరమైన పార్లమెంటు చట్టం స్వరూపాన్ని గురించి, దేశరక్షణ విదేశవ్యవహార సమస్యలను గురించి, ప్రభుత్వోద్యోగుల సర్వీసు, పెన్షన్ నిబంధనలను గురించి ప్రధానంగా చర్చించామని కూడా ఆయన తెలియజేశారు.

ఈ సంభాషణలలో ప్రస్తుతం బ్రిటన్‌లోవున్న లంక ఆర్థిక శాఖా కార్యదర్శి సర్ ఆలివర్ గూనెటిల్లేక్ కూడా పాల్గొన్నారు.

బాపట్ల తాలూకా గ్రామ కాంగ్రెస్ సంఘాల అధ్యక్ష కార్యదర్శుల సంయుక్త సమావేశం శ్రీ పుల్లెల తయ్యన్నగారి అధ్యక్షతను చీరాల బసవన్ హాలులో 12 వ తేదీ సాయంత్రం 4 గంటలకు జరుగుతుంది.

## తిరిగి గవర్నర్ పదవీస్వీకరణ కారణాలు

### త్వరలో మద్రాసు గవర్నర్ ప్రకటన

(మన ప్రత్యేక విలేకరి)

తిరుచినాపల్లి, ఆగస్టు 7—

మద్రాసు గవర్నర్ వివిధ రాజకీయవిషయాలనుగురించి, తాము మరికొంతకాలం చెన్నరాజ్యానికి గవర్నర్‌గా వుండాలన్నవిజ్ఞప్తిని ఆమోదించడానికి కారణభూతమైన పరిస్థితిని గురించి వివరిస్తూ ఆగస్టు 15 వ తేదీ ప్రాంతాలలో ఒక ముఖ్యప్రకటన చేస్తారని నమ్మకంగా తెలుస్తున్నది.

## కొత్త గవర్నర్లు

### శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం

#### కరాచీ ఆగమనం

కరాచి, ఆగస్టు 7—

బీహార్ గవర్నర్‌గా నియమింపబడిన శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం న్యూఢిల్లీనుంచి విమానంమీద నేడిక్కడకు వచ్చారు. డ్రిగ్ రోడ్ విమానాశ్రయంవద్ద ఆయనకు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు స్వాగతమిచ్చారు.

కాంగ్రెస్ రాష్ట్రపతిని కలుసుకొనడానికి ఆగస్టు 8 న, శ్రీ జయరాందాస్ హైదరాబాద్‌కు (సింధు) వెడుతున్నారు. ఆయన అక్కడ ఒకరోజు మాత్రమే వుంటాడట. సక్కర్‌నుంచి ఆదేరోజున ఆచార్య కృపలానీ హైదరాబాద్‌కు (సింధు) వెడుతున్నారు.

ఆచార్య కృపలానీ, శ్రీ జయరాందాస్ కూడా కరాచీనుంచి న్యూఢిల్లీకి ఆగస్టు 12 న బయలుదేరి వెడతారట.

### డాక్టర్ కైలాసనాథ కట్జూ

#### అలహాబాద్ ఆగమనం

అలహాబాద్, ఆగస్టు 6—

ఒరిస్సా గవర్నరుగా నియమింపబడిన డాక్టర్ కైలాసనాథ్ కట్జూ ఈ ఉదయం లక్నోనుంచి ఇక్కడకు వచ్చారు.

ఆగస్టు 12 న ఈయన ఒరిస్సాకు బయలుదేరుతున్నారు. ఈలోపుగా ఈయన ఒకరోజున ఢిల్లీ సందర్శించవచ్చునని తెలుస్తున్నది.

యు. పి. ప్రభుత్వమంత్రిపదవినుంచి డాక్టర్ కట్జూ ఆగస్టు 12 న విరమిస్తారు.

## రామ్‌దాస్ నౌకా భంగం

### ప్రభుత్వ విచారణ

న్యూఢిల్లీ, ఆగస్టు 7—

ఇటీవల బొంబాయిలో రామ్‌దాస్ నౌకకు జరిగిన దుర్ఘటనను గురించి అధికారరీత్యా సమగ్ర విచారణ జరపవలసిందిగా భారతప్రభుత్వంవారు ఉత్తరువు చెయ్యాలని అనుకుంటున్నట్లు తెలుస్తున్నది. విచారణ జరపడానికి బహుశః బొంబాయి న్యాయాధికారి నియమించబడవచ్చు. బొంబాయిలోని వాణిజ్యనౌకాశాఖ ప్రధానోద్యోగికి త్వరలో ఈ విషయానికిసంబంధించిన ఉత్తరువు జారీ చెయ్యబడుతుంది.

ఇటువంటి ప్రమాదాలు యికముందు జరగకుండాను, ప్రమాదం సంభవించిన నౌకలకు సత్వర సహాయంలభించడానికి వీలుగాను తీసికోగలచర్యలనుగురించి కూడా భారతప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు.

నౌకాదుర్ఘటనవిషయమై స్వయంగా పరిశీలన చేస్తున్న నౌకాశాఖ చెందినసలహాదారుడు తొలి నివేదికను యిదివరకే ఢిల్లీకు పంపారు.

## జంషెడ్‌పూర్‌లో శ్రీ ప్రకాశం పంతులుగారు

జంషెడ్‌పూర్, ఆగస్టు 6—

రాష్ట్రేతరాంధ్రుల కష్టసుఖాలను పరిశీలించడంకోసం పర్యటనచేస్తున్న శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు ఈనెల 1 వ తేదీని ఇక్కడికి వచ్చారు. ఈ పట్టణంలోని వివిధ సంస్థలను పరిశీలన చేస్తూ స్థానిక ఆంధ్రసంఘం కూడా చూచారు.

ఆయన రాకకై ఎదురుచూస్తున్న ఆంధ్రసంఘ సభ్యులు గొప్ప సన్మానించేసి, ఆయనకు సంఘ చరిత్రను తెలియజేశారు. సంఘం చేస్తున్న సేవను ప్రశంసించి రాష్ట్రేతరాంధ్రులవిషయమై ఎక్కువ శ్రద్ధ తీసుకుంటానని శ్రీ ప్రకాశంగారు వాగ్దానం చేశారు.

## డాక్టర్ నారాయణ్ ప్రసాద్ సి. ఐ. ఇ బిరుద పరిత్యాగం

అలహాబాద్, ఆగస్టు 6—

ఆగ్రా విశ్వవిద్యాలయాధ్యక్షుడు డాక్టర్ నారాయణ్ ప్రసాద్ అస్థానా తన సి. ఐ. ఇ. బిరుదును పరిత్యజించి, అందుకు సంబంధించిన పతకాన్ని గవర్నర్‌కు అప్పగించారు.

## పశ్చిమ గోదావరి జిల్లా విజ్ఞానసమితి

తాడేపల్లిగూడెం, ఆగస్టు 6—

పశ్చిమ గోదావరి జిల్లా విజ్ఞాన సమితి ద్వితీయ వార్షికోత్సవం సెప్టెంబర్ 18 వ తేదీని జరుగుతుంది. శ్రీ [illegible] సత్యనారాయణ మూర్తిగారు అధ్యక్షులుగాను, శ్రీ వేదాల రామసామిగారు ఉపన్యాసకులుగాను ఆహ్వానింప బడ్డారు.

మద్రాసు, ఆగస్టు 6—

సరకులను ఒక చోటనుంచి మరొకచోటికి రవాణా చేయడానికి వినియోగించే మోటారు బండ్లు, రోజుకు ఎన్నిపర్యాయాలు పైసరకులను మోసుకొనిపోవచ్చో కూడా ఆమోటారుబండ్ల పర్మిట్ల మీద రవాణాశాఖఅధికారులు నమోదుచేయడానికి వీలుగా ప్రభుత్వంవారు మద్రాసు మోటారువాహనాల చట్టంలో కొన్ని సవరణలు చేశారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 7—

సైన్యాలు నేడు జాయింటుమంత్రివర్గ సమావేశానికి అధ్యక్షత వహించారు.


భారతప్రశస్తి

స్త్రీల ఆరోగ్య భాగ్యానికి
లోధ్ర
కేసరికుటీరం లిమిటెడ్, మద్రాస్
EASTERNS.394
ఒరిస్సా, నైజామ్సు, ఆంధ్ర జిల్లాలు, తమిళనాడులకు ఏజంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు,
బర్హంపురం - సికింద్రాబాద్ - బెజవాడ.

వ్రాయుటలో శ్రేష్ఠమైనవి రేడియో సిరాలు
హోల్ ఏజంట్లు:
మద్రాసు, ఆంధ్ర సర్కారు జిల్లాలు
శర్మా ట్రేడింగు కంపెనీ
67, బిగ్‌స్ట్రీట్, ట్రిప్లికేను మద్రాసు
వర్తకులు పై విలాసమునకు వ్రాయ వ్రాస్తే
రేడియో సిరాలు తమ శ్రేష్ఠతచే దినదిన ప్రజాభిమానమును బడసి ప్రసిద్ధి గాంచుచు వర్తకులకు వ్యాపార వృద్ధి, లాభములు.


ప్రకటన

మేళ్లచెర్వు కాశీనాదంగారు
మీ అన్న మె॥ సత్యనారాయణగారు
చాలా సీరియసుగా వున్నారు
అర్జంటుగా రాగలరు.

ఇట్లు, [illegible]





వేరువేరుగా వున్న కవలపిల్లలు

ప్రకాశరావు యువకుడు. అతడు మూర్తిగారి అందమైన కవల పిల్లలలో ఒక అమ్మాయిని వివాహ మాడెను.



శాంత భర్తతో ఒకటిరెండు వారములు పుట్టింటికి వెళ్ళెదనని చెప్పెను.

ప్రకాశరావు సరే అనెను. కాని ఆమె లేకుండా ఒంటరిగా వుండలేక వెంటనే బయలుదేరి రావలసినదని ఒక పెద్ద ఉత్తరము వ్రాసెను.



శాంత తల్లి అక్కడకు వచ్చి కొద్ది రోజులు వుండమని జవాబు వ్రాసెను. ఉత్తరము చేరినది తడవుగా బయలుదేరి వెళ్ళెను.

శాంత చిన్న చెల్లెలు బావగారిని హాస్యము చేయ దలచి కవలలకు ఒకే రకము దుస్తులతో తయారు చేసి తన భార్యను తెలుసుకొనుమనెను.

ప్రకాశరావు భార్యకు కాలినస్ టూత్ పేస్టు వాడుట నేర్పెను. దాని మీగడవంటి నురుగు ఆమె దంతములను తెల్లగా మెరియునట్లు చేసెను. అతడు వారి నిద్దరిని చూచునప్పుడు వారు నవ్విరి. వెంటనే తేలికగా తెల్లని దంతములను బట్టి తెలిసికొనెను.

KOLYNOS




కాలినస్—ఖర్చు తక్కువ—మీ టూత్ బ్రష్‌నకు సగము మాత్రము అవసరము.

KI TEL I

నా దగ్గర దుర్గంధమా?



పెద్దవారిలో 76% మందికి దుర్గంధం వున్నది

10 మందిలో 7 గురికి కాల్‌గేట్ టూత్ పౌడర్ దుర్వాసనను వెంటనే తొలగిస్తుందని శాస్త్ర పరీక్షవల్ల ఋజువైంది.

డబ్బును దాచుకోండి! ప్రత్యేకించి ఇంత మాయ్యలకంటె కాల్గేట్ పెద్దటిన్ను మరి 30 సార్లకు ఎక్కువవరకు ఉపయోగపడానికి సరిపోతుంది. మరీ పెద్ద టిన్ను 46 సార్లకు ఎక్కువ సరిపోతుంది. తక్కిన వాటికంటె వెల అధికం కాదు. చుట్టలు కాల్చేవారికి! కాల్గేట్ టూత్ పౌడర్ పొగాకు వాసన పోగొట్టడానికి సులభంగా పనిచేస్తుంది! నేడే కాల్గేటును తెప్పించుకోండి.




CLEANS BREATH AS IT CLEANS TEETH

కాల్‌గేట్ టూత్ పౌడర్
కాల్‌గేటును నేడే తెప్పించుకోండి

# ఆంధ్రరాష్ట్రంలో తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణం సంభవమా!

తణుకు, ఆగస్టు 6—

ఢిల్లీనుంచి మద్రాసుకు తిరిగివస్తున్న మద్రాసు మాజీ ప్రధాని టి. ప్రకాశంపంతులుగారిని తణుకు వద్ద "ఆంధ్రప్రభ" విలేఖరి కలుసుకొని ఇంటర్వ్యూ చేయగా త్వరలోనే ఆంధ్రరాష్ట్రనిర్మాణం తప్పకుండా జరుగుతుందని చెప్పారు.

"ఆంధ్రరాష్ట్రంలో తాత్కాలిక ప్రభుత్వస్థాపన జరగడానికి ఏమైనా అవకాశంవున్నదా?" అన్న ప్రశ్నకు సమాధానంగా "కాంగ్రెసు నాయకులు ఈ విషయాన్నిగురించి ఆలోచిస్తున్నారు" అని అన్నారు.

# మద్రాసు రోడ్డు ట్రాఫిక్‌బోర్డు

## అనధికారసభ్యుల నియామకం

మద్రాసు, ఆగస్టు 6—

ఈ క్రిందివారిని రోడ్ ట్రాఫిక్ బోర్డులో అనధికారసభ్యులుగా ప్రభుత్వంవారు నియమించారు. వీరు ఈ బోర్డులో ఒక సంవత్సరం సభ్యులుగా ఉంటారు.

వి. వంకీపతరెడ్డి ఎమ్. ఎల్. ఏ. (అనంతపూరు) టి. అనంతాచారి ఎమ్. ఎల్. ఏ. (బళ్ళారి) పి. ఎస్. ముత్తురంగమొదలియార్ ఎమ్. ఎల్. సి. (చెంగల్పట్టు) ఎమ్. బాపినీడు ఎమ్. ఎల్. ఏ. (గోదావరి), ఎమ్. వెంకటరాజు ఎమ్. ఎల్. ఏ. (గుంటూరు) కె. ఈశ్వర ఎమ్. ఎల్. ఏ. (సౌత్ కెనరా) కె. రాజారామనాయుడు ఎమ్. ఎల్. ఏ. (చిత్తూరు), కె. ఎ. నాచప్పగౌండర్ ఎమ్. ఎల్. ఏ. (సేలం) టి. ఎస్. అరుణాచలం ఎమ్. ఎల్. ఏ. (తిరుచునాపల్లి) పి. ఎల్. ఎన్ [illegible] ఎమ్. ఎల్. ఏ. (విశాఖపట్టణం) డి. [illegible] పాండియన్ ఎమ్. ఎల్. ఏ. (తిరుచునాపల్లి) [illegible] కొక్కాయ్ గౌండర్, ఎమ్. ఎల్. ఏ. (నీలగిరి) పి. కె. నాయర్ ఎమ్. ఎల్. ఏ. (మలబార్)

# రాష్ట్రంలో ధాన్యసేకరణ

## ఈ వారంలో కొంత అధికమేనట

మద్రాసు, ఆగస్టు 6—

జులై 31 వ తేదీతో అంతగు వారం రోజులలోనూ రాష్ట్రం అంతటా క్రిందటివారంకంటే ఎక్కువగానే ధాన్యసేకరణ జరిగింది. క్రిందటి వారంలో 21,347 టన్నుల ధాన్యసేకరణ జరిగితే ఈ వారంలో 35,132 టన్నుల ధాన్యసేకరణ జరిగింది. "బోనస్" ఇస్తామని ప్రభుత్వంవారు ప్రకటించడంవల్లనే ధాన్యసేకరణ విరివిగా జరుగుతున్నదని తెలుస్తున్నది.

ధాన్యసేకరణ హెచ్చుగా జరగడంవల్ల ప్రభుత్వం వద్ద అధికంగానే ఆహారధాన్యాలు నిల్వ ఉంటున్నవి. వారంలో 184,680 టన్నుల ధాన్యం నిలవలోఉంటే క్రిందటివారం 184,285 ఈ మాత్రమే నిల్వలోవున్నవి.

ఈనెల ఆఖరువారంలో సింధురాష్ట్రంనుంచి 5000 టన్నుల బియ్యం దిగుమతి అవుతవని తున్నది. 1000 టన్నుల గోధుమలుకూడా దీనినుంచి ఓడలో ఈ రాష్ట్రానికి దిగుమతి [illegible]న్నారు.

# నిర్బంధ ప్రాథమిక విద్యా విధానం

మద్రాసు, ఆగస్టు 6—

ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ ఆక్టులోని నిబంధనలలో మద్రాసు ప్రభుత్వంవారు చేసిన సవరణల చిత్తుముసాయిదా ప్రకటించబడింది. నిర్బంధ ప్రాథమిక విద్యా విధాన కార్యక్రమాన్ని దిగ్విజయంగా అమలుపరచడానికి అనువుగా ఈ సవరణ చేయబడినది.

నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టబోయే ప్రాంతంలో ఏర్పాటుచేయబడిన కమిటీ అధ్యక్షుడు, పైనసవరణల ప్రకారం ఆ ప్రాంతంలో బాలురను పాఠశాలకు పంపించని తల్లిదండ్రులకు నోటీసులు జారీచేయడానికి వీలున్నది. అయితే పాఠశాలకు పంపించని తల్లిదండ్రులకు పై అధ్యక్షుడు పెనాల్టీ విధించడానికి కూడా అవకాశంకల్పించబడింది.

ఆగస్టు 1 వ తేదీలోగాగాని, లేక ఆతరువాతగాని నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టే యెడల పై నిబంధనలు అమలుపరచడంలో కొంతమార్పు ఉంటుంది.

# ఆరులక్షల రూపాయల విలువగల వజ్రాలు

## విమాన టపాలో దొంగతనం

కరాచీ, ఆగస్టు 6—

ఆంట్వర్పులోని యూరపియన్ కంపెనీవారు ఆరులక్షల రూపాయల విలువ చేసే వజ్రాలను రెండు రిజిష్టరు కవరులలో పెట్టి విమాన టపా ద్వారా బొంబాయికు పంపించారు.

విమాన టపాలో ఆ రెండు వజ్రాల కవరులు లేవని కరాచీ పోస్టాఫీసుకు వచ్చినతరువాత కనిపెట్టబడింది. వీటినిగురించి పోలీసువారు తీవ్రంగా సోదాలు చేస్తున్నారు. ఇంతకుపూర్వం మరొక ఎనిమిది కవర్లు [illegible] కరాచీ పోస్టాఫీసులో కనిపించలేదని తెలుస్తున్నది.

మద్రాసు, ఆగస్టు 7—

మద్రాసు ఎలక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్‌ను ప్రభుత్వంవారు స్వాధీనంచేసుకొని, ఆ కార్పొరేషను వాటాలు ఆస్తులకు, యంత్రాలకు దాదాపు 1.4 కోట్ల రూపాయలు చెల్లించడానికి మద్రాసు ప్రభుత్వంవారు తాత్కాలికంగా అంగీకరించారు. ఈ కార్పొరేషన్‌ను ఆగస్టు 29 లోగా ప్రభుత్వంవారు స్వాధీనం చేసుకుంటారు.

# ఆంధ్రదేశంలో స్వాతంత్ర్య దినోత్సవ సంరంభం

బళ్ళారి, ఆగస్టు 3—

స్వాతంత్ర్య దినోత్సవంనాడు జరపవలసిన కార్యక్రమ నిర్ణయానికిగాను ఎ. వీరాస్వామిగారి అధ్యక్షతక్రింద కాంగ్రెసు కమిటీ సమావేశం జరిగింది. ఆనాడు పోలీసులు, రిజర్వుపోలీసులు భారత జాతీయ పతాకాలు పట్టుకొని బళ్ళారిపట్టణంలో ఊరేగాలనే అభిప్రాయాన్ని అనేకమంది వెలిబుచ్చారు. జిల్లాకలెక్టరు, జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడూకూడా, భారతీయ పతాకాలను పట్టుకొని ఆ ఊరేగింపును నడపాలని మరికొంతమంది సూచించారు. 1942 లో అలీపురం జైలులో ఆని పోయిన ఖైదీలను సమాధిచేసిన చోటికి ఆనాడు అధికారులు, అనధికారులుకూడా వెళ్ళి "ఆ జాతీయ వీరుల హృదయశాంతి"కి ప్రార్థనలు జరపాలని కూడా సూచింపబడింది.

## కర్నూలులో

కర్నూలు, ఆగస్టు 4—

ఆంధ్రరాష్ట్ర క్రైస్తవ కాంగ్రెస్ కార్యవర్గం వారు జులై 30 వ తేదీని బేస్తారపేట (కర్నూలు)లో డాక్టర్ ఎడ్వర్డు మున్నంగిగారి అధ్యక్షతను ఆయన స్వగృహంలో సమావేశమైనారు.

ఇంతవరకు ఆంధ్రరాష్ట్ర స్వతంత్రక్రైస్తవసంఘ అని పిలువబడుతున్న సంస్థ ఆగస్టు 1 వ తేదీనుంచి ఆంధ్రరాష్ట్ర క్రైస్తవ కాంగ్రెస్ అని పిలువబడుతుందని ఏ శాఖకు చెందినవారైనా, ఆంధ్రరాష్ట్రంలోని సర్వక్రైస్తవ సంఘాలు ఆగస్టు 15 వ తేదీని ప్రత్యేక ప్రార్థనలు—సభలు జరిపి కృతజ్ఞతార్పణలు చెల్లించాలని ప్రతి క్రైస్తవుని యింటిపైన, బడిపైన, గుడిపైన, త్రివర్ణ పతాకం ప్రతిష్ఠించి వందనార్పణం చెల్లించాలని తీర్మానాలు చెయ్యబడ్డవి.

## రాజమండ్రిలో

రాజమండ్రి, ఆగస్టు 4—

తాంపేట యువజన కాంగ్రెస్ యాజమాన్యాన శ్రీ దామరాజు శ్రీనివాసరావుగారి అధ్యక్షతను ఆగస్టు 15 వ తారీఖున జరుపబోవు స్వాతంత్ర్య దినోత్సవం యేర్పాట్లను గూర్చిన బహిరంగ సభ జరిగింది.

తాంపేట వీధులు జాతీయ జెండాలతో అలంకరించి, మామిడాకుల తోరణాలతో అలంకరించి, దేశనాయకుల చిత్రపటాలతో పెద్దఊరేగింపుజరిపి, ఆ రాత్రి జాతీయ పతాకం కమల వందనముగా చెయ్యడానికి నిర్ణయింపబడింది.

ఈ మహోత్సవానికి అయ్యే ఖర్చుల నిమిత్తం సుమారు రు. 1500/— తాంపేటలోని ఉత్సాహవంతులు దేశాభిమానులు వాగ్దానమిచ్చారు.

## బందరులో

బందరు, ఆగస్టు 3—

ఆగస్టు 15 వ తేదీని బందరులో స్వాతంత్ర్య దినోత్సవం అత్యంత వైభవంగాజరిపే విధానం గురించి ఆలోచించడానికి పురమందిరంలో స్థానిక కాంగ్రెసు సంఘయాజమాన్యాన విస్తృతాయం కాలం బహిరంగసభ జరిగింది. దానికి జిల్లాకలెక్టరు శ్రీ నరసింహరాజుగారు అధ్యక్షతవహించారు.

శ్రీ చెరుకువాడ వెంకటనరసింహం పంతులుగారు మున్నగుప్రముఖులు ఉపన్యసించారు. ఉత్సవ కార్యక్రమం తయారుచెయ్యడానికి జిల్లాకలెక్టరుగారు అధ్యక్షతను ఒక పెద్ద కమిటీ నియమింపబడింది.

## ఉప్పాడలో

ఉప్పాడ, ఆగస్టు 3—

2 వ తేదీ సాయంత్రం శ్రీ వడాల సూర్యారావుగారి అధ్యక్షతను ఉప్పాడ పంచాయితీబోర్డు ఆఫీసులో జరిగిన సమావేశంలో, 15 వ తేదీని ప్రజాసంస్థలపై జాతీయపతాకాలను ప్రతిష్ఠించడానికి ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. ఆరోజున స్కూలుపిల్లలచే జాతీయ గీతాలు పాడిస్తూ, ఊరేగింపు జరిపి పంచాయితీ ఆఫీసువద్ద తీపు బండాలు పంచిపెట్టాలని నిర్ణయింపబడింది.

## రామచంద్రపురంలో

రామచంద్రపురంలో, ఆగస్టు 5—

రామచంద్రపురం స్థానికపంచాయితీబోర్డు వారు 5 వ తేదీని బులుసు సూర్యనారాయణమూర్తిగారి అధ్యక్షతను సమావేశమై ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్రదినోత్సవం జరపడానికి పంచాయితీబోర్డు ఆఫీసుపై జాతీయపతాకం ప్రతిష్ఠించడానికి రు. 300 మంజూరు చేశారు.

## కాకినాడలో

కాకినాడ, ఆగస్టు 4—

3 వ తేదీని స్వరాజ్య గ్రంథాలయం కౌన్సిల్ సభ్యులు సమావేశమై 15 వ తేదీని స్వాతంత్ర్య దినోత్సవం జరపడానికి బాలబాలికలకు పండ్లు, మిఠాయి పంచిపెట్టడానికి, వక్తృత్వ, సంగీత పోటీలు జరిపి బహుమానాలివ్వడానికి తీర్మానించారు.

## నాగాయలంకలో

నాగాయలంక, ఆగస్టు 4—

నాగాయలంక పంచాయతీబోర్డు వారు ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్యదినోత్సవం జరపడానికి జాతీయపతాకం ఆఫీసు భవనంపై ప్రతిష్ఠించడానికి నిర్ణయించి ఉత్సవకార్యక్రమానికి రు. 400/— మంజూరు చేశారు.

## బెజవాడలో

బెజవాడ, ఆగస్టు 5—

గ్రామోద్యోగీయ కళాశాల వారి విద్యార్థి సంఘంవారు ప్రిన్సిపాల్ శ్రీ [illegible] సూర్యసుందరరావుగారి అధ్యక్షతను సమావేశమై 15 వ తేదీని స్వాతంత్ర్య దినోత్సవం జరపడానికి జాతీయ పతాకను కళాశాల భవనంపై ప్రతిష్ఠించడానికి తీర్మానించారు.

బెజవాడ గాంధీనగర్ డివిజనల్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శిరివూరి కోటేశ్వరరావుగారు ఈ విధంగా ప్రకటన చేస్తున్నారు.

"బెజవాడ గాంధీనగర్ డివిజనల్ కాంగ్రెస్ సంఘసభ్యులు శ్రీ బసవరాజు రంగశాయి గారి అధ్యక్షతను నేడు సమావేశమై క్రింది విధంగా స్వాతంత్ర్యదినోత్సవం జరపడానికి నిర్ణయించారు.

"స్వాతంత్ర్యదినోత్సవం 14 వ తేదీ రాత్రి నుంచి 15 వ తేదీవరకు దీపావళి పండుగవలె వైభవంగా జరుగుతుంది. జాతీయపతాక ప్రతిష్ఠింపబడుతుంది. దేశంకోసం త్యాగంచేసిన వారందరికి కాంగ్రెస్ కమిటీ ఆధిపత్యాన 15 వ తేదీ మధ్యాహ్నం సన్మానం చెయ్యబడుతుంది.

"ప్రత్యేక ఆహ్వానాలు పంపడానికి వ్యవధి చాలనందున ఈ ప్రకటనే ఆహ్వానంగా భావించి దేశంకోసం త్యాగంచేసిన కాంగ్రెస్ సేవకులందరు సభకు తప్పకహాజరు కావాలని కోరుతున్నాను."

## నూజివీడులో

నూజివీడు, ఆగస్టు 7—

పంచాయితీ బోర్డువారు 6వ తేదీని సమావేశమై స్వాతంత్ర్యదినోత్సవ వ్యయానికి రు 1,116/- మంజూరు చేశారు. ఆ సొమ్ము స్థానిక కాంగ్రెస్ సంఘంవారి కివ్వబడుతుంది. పంచాయితీబోర్డు ఉద్యోగులందరికి ఒక నెలజీతం ఉచితంగా యివ్వడానికి తీర్మానింపబడింది.

స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం జరపడానికి మూడు ఉపసంఘాలు, ఒక కేంద్రసంఘం నియమింపబడ్డవి.

## కాళహస్తిలో

కాళహస్తి, ఆగస్టు 6—

చంద్రగిరి కాళహస్తి డివిజన్ యువజన కాంగ్రెస్ యాజమాన్యాన పౌరులెల్లరు 15 వ తేదీని సమావేశమై జాతీయపతాకానికి వందనం చెయ్యదలచుకున్నారు. రాత్రి 7 గంటలకు కాళహస్తి టవున్‌లో పతాకప్రతిష్ఠాపన జరుగుతుంది. తరువాత శ్రీ డి. ఎమ్. ఎన్. మూర్తిగారి అధ్యక్షతను బహిరంగసభ జరుగుతుంది.

## పెదకళ్ళేపల్లిలో

పెదకళ్ళేపల్లి, ఆగస్టు 6—

ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్య దినోత్సవం జరుపబడుతుంది. ఆ సందర్భంలో గాంధిమహాత్ముని శిలావిగ్రహ ప్రతిష్ఠాపన జరపడానికి నిర్ణయింపబడింది. గ్రామంలోని వివిధ సంస్థలవారు కలిసి ఒక కమిటీని నియమించి చందాలు వసూలు చేస్తున్నారు.

## తునిలో

తుని, ఆగస్టు 7—

స్థానిక పంచాయితీ బోర్డువారు 6 వ తేదీని శ్రీ వాకచర్ల కృష్ణమరాజుగారి అధ్యక్షతను సమావేశమై ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్య దినోత్సవం జరపడానికి, బోర్డుభవనంపై స్వాతంత్ర్య పతాకను ప్రతిష్ఠించడానికి తీర్మానించి ఆ సందర్భంలో అయ్యే ఖర్చులకు రు. 500/-లు మంజూరు చేశారు.

## పొన్నూరులో

పొన్నూరు, ఆగస్టు 6—

ఆర్య వైశ్య యువజనసంఘంవారు 4 వ తేదీని శ్రీ కొమ్మూరి సీతారామయ్యగారి అధ్యక్షతను సమావేశమై 15 వ తేదీని స్వాతంత్ర్యోత్సవం జరపడానికి, సంఘకార్యాలయంపై జాతీయపతాకను ప్రతిష్ఠించడానికి తీర్మానం చేశారు.

# స్వాతంత్ర్య దినోత్సవంలో రజకులందరు పాల్గొనాలి

## సంఘాధ్యక్షుని ప్రకటన

నర్సాపురం, ఆగస్టు 5—

ఆంధ్రరాష్ట్ర రజకజన సేవాసంఘ అధ్యక్షుడు శ్రీ కోలమూరి వెంకటరామయ్యగారు ఈ విధంగా ప్రకటనచేస్తున్నారు.

"ఆగస్టు 15 వ తేదీ మనదేశానికి స్వాతంత్ర్యోత్సవదినం. కనుక ఆరోజున ఆంధ్రరాష్ట్రంలోని రజకులందరు యిండ్లు, వీధులు అలంకరించుకొని స్వాతంత్ర్య పతాకాలను ధరించి మీమీగ్రామాలలో జరిగేఉత్సవాలలో పాల్గొని, రాత్రి దీపాలువెలిగించుకొని మీ దేశభక్తిని వెల్లడిచెయ్యాలని కోరుతున్నాను. మన జీవితంలోయింతకంటె గొప్ప పండుగదినం చూడబోము."

## పండిట్ నెహ్రూకు కానుక

విరుద్రోలు, ఆగస్టు 5—

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మద్రాసు రాష్ట్ర చేనేత కార్మికుల కాంగ్రెస్ నేడు పండిట్ జవహరలాల్ నెహ్రూకు ఒక ఖాదీ "షేర్వాణీ" కానుకగా పంపింది.

# కొల్హాపూర్ ప్రజలకు పట్టాభి సందేశం

## ఇండియన్ యూనియన్‌లో చేరడానికె ఆందోళన సాగించవలసిందిగా

కొల్హాపూర్, ఆగస్టు 8—

కొల్హాపూర్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరాలని, సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని నిర్మించవలెనని ప్రచారం సాగించవలసిందిగా కొల్హాపూర్ సంస్థాన ప్రజాసభల అఖిలభారత సంస్థానప్రజామండలి తాత్కాలిక అధ్యక్షుడు డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు నేడు సందేశం పంపారు.

ట్రావన్‌కూర్, హైదరాబాదు ప్రజలవలెనే సంస్థానం స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకోకుండా ఆందోళన సాగించవలసినదని మాతా ఈ ప్రకటనలో డాక్టర్ పట్టాభి వివరించారు. సంస్థానప్రజాభిప్రాయాన్ని వివరించడానికై శాంతియుతంగా బహిరంగసభలను జరపవలసిందని, అవసరమైతే అహింసాయుతంగా ఉద్యమాన్ని కూడా సాధించవలసిందని ఈ సందేశంలో డాక్టర్ పట్టాభి వివరించారు.

# ముస్లింలుకూడా స్వాతంత్ర్య దినోత్సవం జరపాలి

## మిస్టర్ ఎమ్. ఎ. సలాం ప్రకటన

గుంటూరు, ఆగస్టు 6—

ఆగస్టు 15 వ తేదీన ఆంధ్రదేశంలోని ముస్లింలు కూడా స్వాతంత్ర్యదినోత్సవం జరపవలసిందిగా మిస్టర్ ఎమ్. ఎ. సలాం (ఎమ్. ఎల్. ఏ.) ప్రకటిస్తూ ఇలా అన్నారు:

"రాజ్యాంగపరిషత్తు సమావేశంలోని ముస్లింలీగ్ సభ్యులనాయకుడు చౌధరీ ఖలీక్ జ్జమాన్ చేసిన ప్రకటనసుబట్టి మనంకూడా ఇండియన్ యూనియన్‌లోనే ఉండే భారతజాతీయ పతాకాన్ని గౌరవించాలి. ఈ విషయాన్ని గురించి రాష్ట్ర ముస్లింలీగ్ నాయకులతో సంప్రదించగా ఈ విషయంలో అనుమానాలకు తావులేదని, భారత జాతీయపతాకాన్ని గౌరవించాలనికూడా వారు తెలియజేశారు. గనక ఆనాటి ఆనందోత్సవాలలో ఆంధ్రదేశంలోని ముస్లింలుకూడా పాల్గొనాలని కోరుతున్నాను."

## మద్రాసు రాష్ట్ర ముస్లిములకు మిస్టర్ ఇస్మాయిల్ అభ్యర్థన

మద్రాసు, ఆగస్టు 7—

కాంగ్రెస్ తదితర మిత్రబృందంతో సహకరించి, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని భారతదేశ చరిత్రలో చిరస్మరణీయ దినంగా నిలిచిపోయేటిగా, వైభవోపేతంగా జరపవలసినదని మద్రాసు రాష్ట్ర ముస్లిములను కోరుతూ రాష్ట్ర ముస్లింలీగ్ అధ్యక్షుడు మిస్టర్ యం. మహ్మద్ ఇస్మాయిల్ సాహెబ్ నేడు, ఒక ప్రకటన చేశారు.

## కృపలానీ ప్రకటన ఖండన

ఆ ప్రకటనలో ఆయన ఇలా అన్నారు:

"పాకిస్థాన్‌లోని మైనారిటీలు స్వాతంత్ర్య దినోత్సవాలలో పాల్గొనవలదని కాంగ్రెస్ రాష్ట్రపతి ప్రకటించారు. ఇది చాలా శోచనీయం. ఇది ఎంతైనా, ఆక్షేపించదగిన ప్రకటన కూడా. ఆ యిసా, ఈ ప్రకటనవల్ల ముస్లిములు నిరుత్సాహం చెందడం కాని, వెనుకంజ వేయడంకాని తగదు. కోటలాది ప్రజలకు విదేశపరిపాలనాపీడ వదలి స్వాతంత్ర్యం సిద్ధిస్తున్న ఈ చరిత్రాత్మక సందర్భంలో ఇతరనాయకులు ఏవిధమైన ప్రకటనలు చేసినా ముస్లిములు నిరుత్సాహపడకూడదని వినతి చేస్తున్నాను.

ఇటువంటి శుభసందర్భంలో మనం మన మహోన్నత్వాన్ని యావద్భారతీయుల వద్దనే కాకుండా ఇప్పటివరకు మనను పరిపాలించి శాంతియుతంగా నేడు అధికారప్రదానం చేస్తున్న బ్రిటిష్ వారిపట్లకూడా ప్రదర్శించాలి.

భారతచరిత్రలో అపూర్వఘట్టంగా శాశ్వతమయ్యే కీలిని, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని అందరితో సహకరించి జరపవలసినదిగా ముస్లిం సోదర, సోదరీమణుల యావన్మందిని అభ్యర్థిస్తున్నాను.

## త్రివర్ణ పతాక ప్రాముఖ్యం

స్వాతంత్ర్య దినోత్సవాలలో ఇండియన్ యూనియన్ జాతీయ పతాకాన్నే ఉపయోగించాలి. లీగ్ పతాకాలు వున్న ముస్లిం లీగ్ కార్యాలయాలపైన త్రివర్ణ పతాకాలను కూడా ఎగరవేయాలి.

ఇస్లాం సిద్ధాంతాలకు విరుద్ధమవడంవల్ల దేవతా విగ్రహాలతో జరిపే ఉత్సవాలలో మాత్రం ముస్లిములు పాల్గొనరు.

స్వాతంత్ర్య దినోత్సవాలు ప్రశాంతంగా, క్రమపద్ధతిలో జరపవలెనని నేను ముఖ్యంగా కోరుతున్నాను. ఈ శుభ సందర్భంలో ఎవరు ఉద్రేక పరచరని నాకు గట్టినమ్మకం వుంది. దురదృష్టవశాత్తు అటువంటి దుశ్చర్య జరిగినా దాని విషయమై తదనంతరం ఆలోచించుకోవచ్చును. అంతవరకు ముస్లిములు సంపూర్ణమైన ఓర్మితో ప్రవర్తించాలి. అప్పుడే మనం ధీరుల మనే కాకుండా సంపూర్ణంగా సుశిక్షితులమని యావత్ప్రపంచానికి చాటగలుగుతాము.

మద్రాసు ప్రజలు యావన్మంది ఒకరితో ఒకరు హృదయపూర్వకంగా సహకరించి, ఒకరినొకరు ఆదరించి, గౌరవించి స్వాతంత్ర్య మహాదినోత్సవాన్ని భారత చరిత్రలో చిరస్మరణీయ దినంగా చేయమని అభ్యర్థిస్తున్నాను."

## మిస్టర్ సఫియుద్దీన్ సాహెబ్ అభ్యర్థన

బొంబాయి, ఆగస్టు 7—

దావూదీ బొహ్రావర్గంవారి మతగురువు, సర్దార్ సైదీన్ తాహెర్ సఫియుద్దీన్ స్వాతంత్ర్య దినోత్సవాలు జరపడం గురించి తనమతంవారికి సూచనలు పంపారు.

ఆగస్టు 15, 16 తేదీలలో ఇతర మతస్థులతో పాటుగా తన మతంవారికి కూడా స్వాతంత్ర్య దినోత్సవాలు జరపవలెనని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

# పోస్టల్‌ముద్రలో "జైహింద్"

## స్వాతంత్ర్యానికి చిహ్నంగా

న్యూఢిల్లీ, ఆగస్టు 6—

ఆగస్టు 15 వ తేదీన భారతదేశానికి అధికార ప్రదానం జరిగినందుకు చిహ్నంగా పోస్టుముద్రలలో "జైహింద్" అనే మాటను ఇంగ్లీషులోను, హిందీలోను, ఆగస్టు 15 వ తేదీనుంచి చేర్చడానికి పోస్టల్ శాఖ సిద్ధపడింది. ఈ ప్రత్యేక ముద్రలను ఇండియన్ యూనియన్‌లోని అన్ని హెడ్ పోస్టాఫీసులు ఆగస్టు 15 వ తేదీనుంచే ఉపయోగించగలవనికూడా ప్రకటించబడ్డది.

న్యూఢిల్లీ, ఆగస్టు 7—

జూన్ నెలలో, కేంద్ర వ్యవసాయశాఖ మంజూరు చేసిన 23 రాష్ట్రీయ అధికాహారోత్పత్తి ప్రణాళికలకయ్యే ఖర్చు 27,00,000 రూపాయలకు కొద్దిగా మించగలదని అంచనా వేయబడింది. అయితే, ఈ మొత్తంలో, 24,00,000 రూపాయలు బొంబాయి ప్రభుత్వానికే ముట్టచెప్పబడినవట.

# చెన్నరాష్ట్రంలో ధాన్యసేకరణ

## సివిల్ సప్లయిస్ కమీషనర్ వివరణ

బెజవాడ, ఆగస్టు 5—

మద్రాసు ప్రభుత్వ సివిల్ సప్లయిస్ కమీషనర్ మిస్టర్ సి. హెచ్. మాస్టర్ మన్‌ను "ఆంధ్రప్రభ" విలేఖరి ఇంటర్‌వ్యూ చేయగా మిగులు జిల్లాలలోని ప్రజలు, తరుగుజిల్లాలవారికి అధికంగా ఆహార ధాన్యాల సరఫరా చేస్తారా చేయరా అనే విషయాన్ని తెలుసుకోడానికిగాను కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాలలో పర్యటన చేస్తున్నానని ఆయన అన్నారు. తరుగుజిల్లాలలో కరువు ప్రమాదం ఏర్పడబోతున్నదనే విషయాన్నికూడా మిగులుజిల్లాలవారు గ్రహించాలని మాస్టర్ మన్ చెప్పారు.

క్రిందటి సంవత్సరంలో నవంబరు, జులై నెలల మధ్య 1,32,000 టన్నుల ధాన్యాదులు ఎగుమతి చేయబడినవని, ఈ సంవత్సరంమాత్రం 75,000 టన్నులుమాత్రమే ఎగుమతిఅయినవని చెబుతూ కృష్ణాజిల్లాలోనివారు ఇతర ప్రాంతాలలోని తమ సోదరులకు అధిక సహాయంచేయాలనికూడా ఈ సందర్భంలో మాస్టర్ మన్ తెలియజేశారు.

జులై ఆఖరువారంలో ధాన్యసేకరణ అధికంగానే జరిగిందని, ఇదేవిధంగా ఇకముందుకూడా జరుగుతుందనే నమ్మకం తనకు వున్నదనీ కూడా చెప్పారు.

ఇతర రాష్ట్రాల సహాయం అవసరం లేకుండా మన రాష్ట్రంలోని ఆహార పదార్థాలను, అంటే ఒక జిల్లాలోని పంటలను మరో జిల్లాకు సరఫరా చేసుకొంటూ మూడునెలలపాటు రాష్ట్ర ఆహార సమస్యను మనమే చక్కబరచుకొంటే ఏ ప్రమాదం సంభవించదనికూడా మాస్టర్ మన్ చెప్పారు.

గుంటూరు జిల్లాలోనివారికి సరిపోవు ఆహార పదార్థాలు మాత్రమే జిల్లాలో నిల్వ ఉన్నవి కనుక, గుంటూరు జిల్లానుంచి ఇతరప్రాంతాలకు ఎగుమతి చేయడానికి నిర్ణయించిన ధాన్యం కోటాలనురద్దు చేయవలసినదని గుంటూరుజిల్లా కలెక్టరుకోరగా ఆ విషయాన్ని గురించి ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారని మిస్టర్ మాస్టర్‌మన్ చెప్పారు.

జులై నెలలోని ధాన్యసేకరణ లెక్కలనుబట్టి చూస్తే బోనస్ ఇస్తామని ప్రభుత్వం చేసిన ప్రకటనకు రైతులు తృప్తిపడినట్లు తెలుస్తున్నదని కూడా ఆయన చెప్పారు.

బోనస్ విషయంలో ప్రభుత్వంవారు మరి మూడు విధానాలను అనుసరిస్తే ధాన్యసేకరణ ఇంకా చురుకుగా జరుగుతుందని చెబుతూ ఆ విధానాల వివరాలనుకూడా ఆయన తెలియజేశారు.

ప్రభుత్వంవా రిచ్చే బోనస్‌లో సగం బోనస్, ఎరువులు కొనుక్కోడానికి వీలుగా కూపన్లు ఇస్తున్నారు. అయితే ఈ కూపన్లతో ఎరువులేకాకుండా, అధికోత్పత్తికి తోడ్పడే ఏ వస్తువులైనా రైతులు కొనుక్కోడానికి అవకాశం కల్పించాలి. పాయపనిముట్లు, విత్తనాలు వగైరా.

ప్రస్తుతం ప్రభుత్వంవా రిచ్చే బోనస్ సగం డబ్బు రూపంలోనూ, మిగతాది ఎరువులు మొదలగువాని రూపంలోను ఇస్తున్నారు. అయితే, ఇకముందు అలాచేయకుండా ప్రభుత్వం ఇచ్చేబోనస్ అంతా ఒకేపర్యాయం రైతులు కావలసిన వ్యవసాయపు పనిముట్లు వగైరాలు కొనుక్కోడానికి వీలుగా కూపనులు ఇవ్వాలి. అంతే కాకుండా 1947 డిసెంబరు 1 నుంచి బోనస్ ఇస్తే ఇంకా చురుకుగా ధాన్యసేకరణ జరుగుతుంది.

# నర్సింగ్‌లో శిక్షణ

## ఇంగ్లండుకు పంపడానికి అభ్యర్థినులు

న్యూఢిల్లీ, ఆగస్టు 7—

ఇంగ్లండులో, నర్సింగ్‌లో పోస్టు గ్రాడ్యుయేట్ శిక్షణ పొందడానికి కేంద్రప్రభుత్వం క్రిందివారిని ఎన్నుకొన్నది.

మిస్ జి. యల్. సుందరి, శ్రీమతి జి. పి. అంబాళ్, మిస్ టి. పీటెర్.

మద్రాసు ప్రభుత్వం మిస్ కె. ఆర్. అమ్మాళ్‌ను ఎన్నుకొన్నది.

ఇంగ్లండులో తగిన విద్యా సంస్థలలో వీరిని చేర్పడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి.

# పరువుపై బాంబు

## శ్రీ సి. ఆర్. నారాయణ్ సింగ్‌పై జరిగిన హత్యా ప్రయత్నం

మీరట్, ఆగస్టు 6—

అసోరా గ్రామంలో మోటారుపైన వెళుతుండగా శ్రీ సి. ఆర్ నారాయణ్‌సింగ్ (యు. పి. యమ్. యల్. ఏ.) పరువుప్రక్కగా ఎవరో రెండు నాటుబాంబులను విసిరారు.

ఒక బాంబుమాత్రమేప్రేలి కొంత ఆస్తినష్టం కలుగజేసింది. శ్రీ నారాయణ్‌సింగ్ మాత్రం కొద్ది దూరంలో ప్రమాదం తప్పించుకొన్నారు.

## లియల్‌పూర్‌లో ప్రశాంతి

లియల్‌పూర్, ఆగస్టు 6—

36 గంటల కర్ఫ్యూ విధించబడినపిమ్మట, నేడు లియల్‌పూర్‌లో పూర్తిగా ప్రశాంతత ఏర్పడింది. జరిగిన సంఘటనలలో మొత్తం ముగ్గురు మరణించారు; ఆరుగురు గాయపడ్డారు.

పూనా, ఆగస్టు 5—

సి. పి. బేరార్‌కు గవర్నర్‌గా నియమించబడిన శ్రీ మంగళ్‌దాస్ పక్వాసా, శ్రీ యన్. వి. గాడ్గిల్ గౌరవార్థం పూనాపత్రికా రచయితలసంఘం విందు చేసింది.

విందులో శ్రీ పక్వాసా ఉపన్యసిస్తూ మహారాష్ట్రుల ఆశయ సిద్ధికై తానెంతైనా తోడ్పడగలనని హామీయిచ్చారు.

స్వతంత్ర దేశంలో ప్రభుత్వం నిర్వహించవలసిన బాధ్యతను శ్రీ గాడ్గిల్ తన ప్రసంగంలో వివరించారు. భారతదేశంలో స్వాతంత్ర్యం సిద్ధించడంవల్ల పత్రికలు నిర్వహించవలసిన బాధ్యతలు హెచ్చుకాగలవని అన్నారు. ఇండియా నిర్మాణ కార్యక్రమానికి పూనా కొనవలెనని ఈ సందర్భంలో ప్రభుత్వానికి పత్రికల సహకారంకూడా ఎంతయిన అవసరమని శ్రీ గాడ్గిల్ అన్నారు.

అన్ని రోడ్లకూ అన్ని బరువులకూ




ప్రథమ చెన్నరాష్ట్ర పండ్ల, కూరగాయల వర్తకుల కమిషన్ ఏజెంట్ల మహాసభ 1947

కార్యాలయం: 12, బందర్ వీధి, జి. టి. మద్రాసు

పై మహాసభ 1947 సెప్టెంబర్ 5, 6, 7 తేదీలలో మద్రాసు, సెంట్ మేరీస్ హాల్‌లో జరుగుతుంది. ఈ మహాసభలో డెలిగేట్లు కాదలచిన పండ్ల వర్తకులు, కూరగాయల వర్తకులు, కమిషన్ ఏజెంట్లు 1947 ఆగస్టు 20 వ తేదీలోపున డెలిగేట్ రుసుము రు. 10/-ని చెల్లించి, తమ పేర్లను రిజిస్టర్ చేయించుకోవాలని మహాసభ ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి చేస్తున్నారు. డెలిగేట్లకు అన్ని సదుపాయాలు చేయబడతాయి. డెలిగేట్లు పై కార్యాలయానికి తీర్మానాలను 1947 ఆగస్టు 20 వ తేదీలోగాని, అంతకు ముందుగాగాని చేరునట్లు పంపాలి.

జి. శ్రీరాములు నాయుడు,
ప్రధాన కార్యదర్శి,
12, బందర్ వీధి, జి. టి. మద్రాసు

రవిచుట్టనిరా మార్కా
మీనంపాళయము ముక్క పొగాకు
కారము, వాసన, గుణము వీటిలోకూడిన పొగాకును ఉపయోగించండి
యేజెంట్లు కావలెను:—
P.R. నటరాజ కవుండర్,
పొగాకు వ్యాపారం . . . . గోబిశెట్టి పాళయం

జయప్రదమైన 4 వ వారం
ప్రజలు తండోపతండాలుగా వచ్చి చూస్తున్నారు
సాగర్‌లో
3 ప్రదర్శనలు: శుక్ర, శని, ఆదివారాలలో 2 ప్రదర్శనలు వారంలో ఇతర రోజులలో సా. 6-15, రా. 9-30 గం.
క్రౌన్ టాకీస్‌లో
రోజూ 3 ప్రదర్శనలు: మ. 3, సా. 6-15, రా. 9-30 గంటలకు
శోభనాచలవారి జానపద గాథ గొల్లభామ

శ్యామలా స్టార్ వజ్రములు
రిజిస్టర్డ్ నం. 97986



నాగరికములకు అసలైన వజ్రములవలె ప్రకాశించును
వి. పి. పి. ఆర్డర్లు వెంటనే [illegible]
[illegible]
శ్యామలా కెమికల్ డైమండ్ వర్క్సు
ప్రొప్రయిటర్: పి. ఆర్. రంగయ్యార్
నం. 1, పెద్ద సౌరాష్ట్ర వీధి - - తిరుచ్చినాపల్లి

ఆనందోత్సాహాల పునఃప్రాప్తి

పండిత డి. గోపాలాచార్యులవారి
అయణా
గర్భాశయ రోగనివారిణి

బాలకాలంగా గర్భాశయరోగముతో పీడింపబడుచు, మూలబడి మగ్గుతున్న ఆమె నేడు అద్భుతంగా మందు విముక్తి నొంది, సంపూర్ణారోగ్యము, వెనుకటివలెనే విందులు, వినోదములలో పాల్గొంటూ ఉత్సాహపూరిత జీవితమును గడుపుచున్నది.

ఆయుర్వేదాశ్రమము లిమిటెడ్
మదరాసు 17



**ది ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్**

హె: "ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్స్" నార్త్ బీచ్ రోడ్డు, మద్రాసు.

స్థానిక ఆఫీసులు
సెంట్ ఎగ్మోర్, ట్రిప్లికేన్, మౌంట్ మైలాపూర్, త్యాగరాయనగర్, వగైరా

(మదరాసురాష్ట్రములోని ముఖ్యమైన పట్టణములోను, బొంబాయిలోను బ్రాంచిలు వగైరా యున్నవి.)

విదేశాలలో బ్రాంచిలు
ఈపోహ్, పెనాంగ్, సింగపూర్

| | |
|---|---|
| ముఖ్యబడి వసూలు | |
| ఇచ్చిన మూలధన | రు. 72,00,000 |
| మూలధనం | రు. 53,00,000 |
| నిధి | రు. 62,00,000 |

అన్నిరకాల బ్యాంకింగ్ వ్యాపారం వివరాలకు ఏ బ్యాంక్ ఆఫీసుకైనా వ్రాయండి.

ఎస్. గోపాల అయ్యర్, సెక్రటరీ.



భారత స్వాతంత్ర్య దినోత్సవ కేలండరు

10"×12" అంగుళాల సైజులో 18 దేశీయ నాయకులతో వెలువడినది
100 కేలెండర్లు రు. 20/-
ఆర్డరుతో 25% అడ్వాన్సు పంపవలెను
జీన్‌బాల ఏజెన్సీలు - రాజమండ్రి



ప్రయాణీకులకు ఇష్టం




లోహపుడబ్బీలో ప్యాకుచేయబడినది. కారదు, పగులదు.

స్టానిస్ట్రీట్ సాలిడ్ బ్రిల్లియంటైన్ జుట్టు అతి నిగనిగమని మెరుస్తూ ఉండేటట్లు దువ్వుకొన గలుగుటకుగాను, దేశములో దినుసులో అయ్యే అతి మేలైన నిర్మలమైన వస్తువులను చాలా జాగ్రత్తతో మేళవించి పరిశుభ్రపరచుట మూలముగా తయారు చేయబడినది. ఒక డబ్బీ వెల అ 10 లు

స్మిత్ స్టానిస్ట్రీట్ & కంపెని, లిమిటెడ్ కలకత్తా బాంచె మదరాసు ఆక్నో అమ్ముల్ సర్కరాని.

SSK153



1947 ఆగస్టు 3 మరిచిపోకండి!

కైలాసపర్వత వనమూలిక (రిజిష్టర్డ్) 31-7-47 నాటి మొదలు ఒక్క మోతాదుతో ఉబ్బసం నివృత్తి అవుతుంది.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

BRAHMACHARI G. DAS,
Sri Sidh Brahmacharya Sewa Ashram,
P. O. CHITRAKOT (U. P.)



"Break Pills" దిగంబర మునిపుంగవులచే కనిపెట్టబడినది. రస పదార్థము చేర్చక, కస్తూరి, బంగారు, హిమాలయపర్వత వనమూలికలతో మూసలితనము లోకములో లేకుండ చేయుటకు వీర్యపటుత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు సీసా రు. 5/- డాక్టర్ ఎ. కనకరాజు, చికాకోల్.


# లేఖలు

## ఆంధ్రులు పదవులకు అనర్హులా?

అయ్యా!

ఇటీవల భారత జాతీయప్రభుత్వంలో తెందగల మంత్రుల పేర్లనుగురించి అనేక ఊహాగానాలు చెలరేగుతున్నవి. కాని, యూహలలో ఆంధ్రుని పేరుమాత్రం కానరాకపోవడం మిక్కిలి శోచనీయం. ఆగస్టు 15 వ తేదీ అనంతరము భారతదేశంలోని వివిధరాష్ట్రాలకు గవర్నర్లుగా నియమింపబడ్డవారిజాబితా ప్రకటింపబడింది. ఈ జాబితాలోకూడా ఆంధ్రునిపేరులేదు. స్వాతంత్ర్యసముపార్జనాయత్నంలో నిరుపమాన త్యాగాలనుచేసిన ఆంధ్రులకు, అకుంఠిత దేశభక్తిని ప్రదర్శించిన తెనుగుజాతికి స్వతంత్ర భారతావనిలో పూర్తిగా అన్యాయం జరిగేటట్టున్నది. యావద్భారతదేశంలోని ఆంధ్రుల జనసంఖ్య సుమారు మూడుకోట్లు. భారతదేశంలోని భాషలలో తెనుగు మూడవ స్థానం ఆక్రమిస్తున్నది. అయినప్పటికీ, భారత జాతీయ మంత్రుల నియామకంలోను, భావిభారత రాష్ట్రాల గవర్నర్ల నియామకంలోను ఆంధ్రులను నిర్లక్ష్యం చెయ్యడానికి కారణంఏమిటి? ఆంధ్రులో గవర్నర్ పదవులను అలంకరించగల ప్రతిభావంతులు, నాయకులు లేరా? ఒకప్పుడు భారతదేశంలో సువిశాల సామ్రాజ్యాన్ని స్థాపించి పాలించిన ఆంధ్రజాతికి నేడు భారత జాతీయ ప్రభుత్వంలో స్థానంలేకపోవడం ప్రాచీనాంధ్ర మహోజ్వల చరిత్రకు తీరని కళంకం - నేటి ఆంధ్రులకు అవమానం.

ఇకనైనా ఆంధ్రులుమేల్కొని, తమకు జరుగుతున్న అన్యాయంతెలుసుకొని జాతీయ ప్రభుత్వంలోను, రాష్ట్రాల గవర్నర్ పదవులలోను ఆంధ్రులు సముచితస్థానం ఆక్రమించగలిగేలాగ ఆందోళన చెయ్యాలి. ఈ విషయమై సభలుజరిపి, తీర్మానాలుచేసి, పండిట్ నెహ్రూకు పేలకొలది తీర్మానములు పంపాలని కోరుతున్నాను.

గన్నవరం. 5-8-1947 — ఇట్లు, తుర్లపాటి వెంకటకుటుంబరావు.

## ఆంధ్రరాష్ట్ర రాజకీయ మహాసభ కార్యాలయం

### కార్పొరేషన్ స్టేడియంలో

మద్రాసు, ఆగస్టు 7—

ఆంధ్రరాష్ట్ర రాజకీయ మహాసభ కార్యదర్శి డాక్టర్ కె. వి. స్వామిగారు ఈ విధంగా ప్రకటన చేస్తున్నారు:

"ఆంధ్రరాష్ట్ర రాజకీయ మహాసభ కార్యాలయం నేటిపుదయం 10 గంటలకు కార్పొరేషన్ స్టేడియంలో శ్రీ ఎం. కె. వి. రెడ్డిగారిచే ప్రారంభింపబడింది. మహాసభ వివరాలు కార్యాలయంలో కార్యదర్శిని కలుసుకొని తెలుసుకోవచ్చు.

"అఖిలభారత ఖాదీ వస్తుప్రదర్శనంకూడా జరుగుతున్నది. వివిధ శాఖలలో పాల్గొనదలచుకున్నవారు ఆయా కార్యదర్శులను కలుసుకోవచ్చును."

## "దేవదాసీచట్టం ఆంధ్ర జిల్లాలకుకూడా వర్తించాలి"

### జగన్నాధశర్మగారి ప్రకటన

విజయనగరం, ఆగస్టు 4—

విజయనగరం మహారాజావారి సంగీత కళాశాల ప్రొఫెసర్ నాట్యాచార్య శ్రీ జగన్నాధశర్మగారు ఈ విధంగా ప్రకటనచేస్తున్నారు:

"ఆంధ్రేతరులలో మాత్రమే బాలికలను దేవదాసీ వృత్తికి అర్పించే ఆచారం ప్రబలంగా ఉన్నది. ఆంధ్రులలో నాగవాస, కూర్మాపు, జక్కుల, సాని, భోగపుజాతులనబడేవారిలో కన్యలు దేవాలయాలకు బదులు మేళాలకు అర్పింపబడుతున్నారు. దేవదాసీ బిల్లు లో బాలికను దేవదాసీగా అర్పించడం నిషేధింపబడ్డది. మేళం, మేజువాణీలకు అర్పించడం కూడా నిషేధింపబడాలి. అప్పుడుగాని ఈ చట్టం ఆంధ్రజిల్లాలకు వర్తించదు."

## టెక్కలి నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల మెమొరాండం

(మన విలేఖరి)

టెక్కలి, ఆగస్టు 4—

నిన్న సాయంత్రం యిక్కడ జరిగిన నాన్ గెజెటెడ్ ఉద్యోగుల సంఘ సర్వసభ్య సమావేశంలో విశాఖ పట్టణంలో జరుగనున్న 26 వ రాష్ట్రీయ మహాసభలో ప్రవేశపెట్టడానికి మెమొరాండం తయారు చెయ్యబడి ఆమోదింపబడింది.

శ్రీ జి. జి. నారాయణగారు సభకు అధ్యక్షత వహించారు.

మద్రాసు ప్రభుత్వం వారు మార్పుచేసిన జీతాలవల్ల ఎట్టి ప్రయోజనం పొందని క్లర్క్‌మెన్, మున్నగు ప్రభుత్వోద్యోగులకు యితర శాఖలలో పనిచేస్తున్న వారితో పాటుగా జీతాలు ఎక్కువచేసి ఉచిత విద్య, వైద్య, గృహవసతి సౌకర్యాలు, సర్వీసు ప్రావిడెంట్ ఫండు వగైరాలు చెయ్యవలెనని మెమొరాండంలో వివరింపబడ్డవి.

రాష్ట్రీయ మహాసభకు యిదివరలోనే ప్రతినిధులుగా ఎన్నుకోబడ్డ శ్రీ మండూరు వెంకటరమణమూర్తి, సబ్ మేజిస్ట్రేటు గోనెల నరసింగరావుగార్లు మెమొరాండమును ప్రవేశపెట్టడాము.

బాపట్ల, ఆగస్టు 5—

1920 వ సంవత్సరంనుంచి కాంగ్రెసులో ఆచంచలదీక్షతో పనిచేస్తూ అనేక పర్యాయాలు కారాగారశిక్ష అనుభవించిన శ్రీ నూతలపాటి రంగయ్యగారు 3 వ తేదీన మద్రాసులో స్వర్గస్థులైనారు. వారి కళేబరం నిన్న ఇక్కడికి తీసుకురాబడింది. జమ్ములపాలెం గ్రామంలో ఉత్తరక్రియలు జరిగినవి.

# ఆంధ్రరాష్ట్రవార్తలు

## పొన్నూరు

ఇటీవల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు యిచ్చటికివచ్చిన సందర్భంలో శ్రీరంగపురం కాలువ క్రింద సాగు అయ్యే భూముల రైతులు ఆయనను కలుసుకొని నీరు రావడంలేదని, పైరు యెండిపోతున్నదని చెప్పుకోగా ఆయన రెండవ నెంబరు బ్రాంచి కాలువకు మాత్రం పన్నెండుగంటల కొంపరకి తూము ఏర్పాటు చెయ్యడానికి ఉత్తర్వులు చేశారు. దీనివల్ల కొన్ని యకరాలకు మాత్రం నీరు వస్తుంది. ఒకటవనెంబరు బ్రాంచికాలువకు మాత్రం యెట్టి తూములివ్వలేదు.

జులై 29 వ తేదీన యిచ్చటి యిండియన్ బ్యాంకు బ్రాంచిలో రు 500/- లు అపహరించబడ్డవని వచ్చిన రిపోర్టుమీద పొన్నూరు పోలీసువారు బ్యాంకు జవానులు దాలిపర్తి బాలకోటయ్య, తాడిబోయిన రామారావుగార్ల యిండ్లను సోదాచేశారు. సోదాలో ఏమీ దొరకలేదని తెలుస్తున్నది.

## తాడేపల్లిగూడెం

4 వ తేదీని జిల్లాబోర్డు లైబ్రరీలో రాష్ట్రీయ లైబ్రేరియనుల మహాసభ జరిగింది. శ్రీ దాయనం వెంకట్రామయ్యగారు సభకు అధ్యక్షతవహించారు. సుమారు 25 మంది లైబ్రేరియనులు తదితరులు సభలో పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయ సంఘాధ్యక్షులు శ్రీ తేతలి సత్యనారాయణగారు గ్రంథాలయాల ప్రస్తుత స్థితిగతులను వివరిస్తూ లైబ్రేరియనుల కర్తవ్యాన్ని గురించి వివరించారు. లైబ్రేరియనుల జీతాలు ఎక్కువ చెయ్యాలని తీర్మానం చెయ్యబడింది.

3 వ తేదీ సాయంకాలం తాడేపల్లిగూడెం పోలీసు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీ జి. శ్రీమంత్‌గారు, పెంటపాడులో జూదం సాగుతుండగా కొందరిని పట్టుకొన్నారు. జూదపుసొమ్ము సుమారు 110 రూపాయలు మాత్రం దొరికిందట. ఇంతవరకు 10 మందిని అరెస్టుచేశారు.

## వినుకొండ

4 వ తేదీ సాయంత్రం వినుకొండలో విద్యార్థి ఫెడరేషను, విద్యార్థి కాంగ్రెసు సంఘాల యాజమాన్యాన బహిరంగసభ జరిగింది. శ్రీ గోపాలుని సత్యనారాయణగారు (విద్యార్థి ఫెడరేషను కార్యదర్శి) అధ్యక్షత వహించారు. శ్రీ వి. శివప్రసాద్‌రావు, కె. వి. హనుమంతరావు, డాక్టర్ రామనాధంగార్లు స్థానిక విద్యార్థుల యిబ్బందులను గురించి ఉపన్యసించారు.

## చిక్కవోలు

జులై 31 వ తేదీన చిక్కవోలులో జరిగిన కోఆపరేటివ్‌స్టోర్సు డైరెక్టర్ల యెన్నికలలో తొండపు వెంకటరెడ్డిగారు అధ్యక్షులుగాను, వంగా వీరన్నగారు కార్యదర్శిగాను, శ్యామల చిన వీరన్నగారు సహాయకార్యదర్శిగాను, ముల్లంగి గున్నేశ్వరరావు, శ్యామల కామిరెడ్డిగార్లు డైరెక్టర్లుగాను యెన్నుకోబడ్డారు.

## ఎలమంచిలి

4 వ తేదీని సర్వసిద్ధి నియోజక వర్గంలోని కాంగ్రెస్ ప్రచారకులు శ్రీ నాగుమంతి కేశవరావుగారి అధ్యక్షతను సమావేశమైనారు. సర్వసిద్ధి నియోజకవర్గంనుంచి మద్రాసు అసెంబ్లీకి సర్వసిద్ధి నియోజకవర్గవాస్తవ్యులయిన వారినే అభ్యర్థులుగా నియమించవలసిందని ఆంధ్రరాష్ట్ర కమిటీవారిని కోరుతూ తీర్మానం చెయ్యబడింది.

## శ్రీకాకుళం

శ్రీకాకుళంలో ఈనెల 1 తేదీని స్థాపించబడ్డ విశాఖజిల్లా జాతీయ చేనేత కాంగ్రెసుకు శ్రీ మల్లిపెద్ది కృష్ణమూర్తిగారు అధ్యక్షులుగాను, శ్రీ కాశిన అప్పలస్వామిగారు కార్యదర్శిగాను ఎన్నుకోబడ్డారు. చెన్నరాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెసు ఆధీనంలో యిది పనిచేస్తుంది.

## తిరుత్తణి

శ్రీ కె. వరదాచారి (ఎమ్. ఎల్. ఎ.) గారి అధ్యక్షతను తిరుత్తణి తాలూకా ఉపాధ్యాయుల ఫెడరేషన్ సమావేశం స్థానికోన్నత పాఠశాలలో 3 వ తేదీని జరిగింది. ఉపాధ్యాయుల కష్టాలను గురించి, కర్తవ్యాన్ని గురించి ప్రసంగాలు చెయ్యబడ్డవి.

## రామేశ్వరం

4 వ తేదీని రాజోలుతాలూకా రామేశ్వరంగ్రామ యువజన సంఘసమావేశం శ్రీ నరసింహమూర్తిగారి అధ్యక్షతను స్కూలు ఆవరణలో జరిగింది. "ఆహార సమస్య, యువకుల బాధ్యత" అనే విషయాన్నిగురించి శ్రీ ఎస్. వి. రత్నంగారు ఉపన్యసించారు. ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్యోత్సవం వైభవంగా జరపాలని తీర్మానం చెయ్యబడింది. రాష్ట్రంలోని రాజకీయ ఖైదీలందరిని విడుదల చెయ్యాలని ప్రభుత్వంవారిని కోరుతూ మరొక తీర్మానం చెయ్యబడింది.

## గుంటూరు

ఇటీవల గుంటూరు మునిసిపల్ పనివారి సర్వసభ్య సమావేశం డాక్టర్ కొమ్మరాజు అచ్చమాంబ గారి అధ్యక్షతను జరిగింది.

అచ్చమాంబగారు ఆగస్టు 15 వ తేదీ ప్రాముఖ్యాన్నివివరిస్తూ స్వాతంత్ర్యం ప్రతిభారతీయుని అనుభవంలోకి వచ్చేలాగ కార్మికులందరూ సంఘీభవించి కృషిచెయ్యాలని, ప్రజారోగ్యం విషయమై తగినంత శ్రద్ధతీసుకుంటూ విధులను సక్రమంగా నిర్వహించాలని ఉద్బోధించారు. కేంద్రప్రభుత్వ పనివారి సంఘం వారిని మునిసిపల్ కార్మికులకు కూడా వర్తింపచెయ్యాలని తీర్మానం చెయ్యబడింది.

## తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం తాలూకా "క్లాత్ అండ్ యార్న్ మర్చెంట్సు" సంఘంవారు 5 వ తేదీని శ్రీ మామిడి వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను సుబ్బరాయుడిభవనంలో సమావేశమైనారు. ఇంతవరకు ఈ సంఘానికి అధ్యక్షులుగా వున్న శ్రీ మామిడి వెంకటేశ్వరరావుగారిపై ప్రవేశపెట్టబడ్డ విశ్వాసరాహిత్య తీర్మానం ఓటింగులో వీగిపోయింది. కాని, ఆయన అధ్యక్షపదవికి రాజీనామా యివ్వదలచుకున్నానని చెప్పారు.

అధ్యక్షపదవికి వేరొక ప్రతిపాదన జరుగనందున ఆ విషయం మరొక సమావేశానికి వాయిదా వేయబడింది.

## సూజావిడు

1 వ తేదీని సూజావిడు హైస్కూలులో శ్రీ ధన్యంరాజు అప్పారావుగారి అధ్యక్షతను తిలక్ వర్ధంతి సభ జరిగింది. శ్రీ చెరుకుపల్లి బుచ్చి రామయ్యగారు, తిలక్ ఆశయాలను గురించి జీవిత విశేషాలను గురించి ప్రసంగించారు. శ్రీ తాడేపల్లి సాంబమూర్తి శాస్త్రిగారు భారతీయ సంస్కృతిని గురించి ఉపన్యసించారు.

## చౌడేపల్లి

ఈనెల 2 వ తేదీని చౌడేపల్లి హరిజనమందిరంలో యువకులు సమావేశమై వైశ్యవిజ్ఞాన సమితిని స్థాపించారు. శ్రీ ఎస్. ఆర్. అశ్వర్థనారాయణగారు అధ్యక్షులుగాను, శ్రీ బి. ఎస్. మునివెంకటప్పగారు కార్యదర్శిగాను ఎన్నుకోబడ్డారు.

స్వాతంత్ర్య దినోత్సవం బహువైభవంగా జరపడానికి తీర్మానం చెయ్యబడింది.

## రాజమండ్రిలో ప్రసూతి వైద్యాలయ ప్రారంభోత్సవం

రాజమండ్రి, ఆగస్టు 4—

ఇక్కడ ఉచిత ప్రసూతి వైద్యాలయం ప్రారంభోత్సవం నిన్నటిరోజున తూర్పుగోదావరిజిల్లా కలెక్టరు శ్రీ రఘోగారిచే జరుపబడింది. ఆ సందర్భంలో డాక్టర్ పాలకోడేటి గురుమూర్తిగారి అధ్యక్షతను వైద్యాలయం ఆవరణలో జరిగిన సభకు పలువురు పురప్రముఖులు హాజరైనారు.

ప్రార్థనానంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ, యిట్టి ప్రసూతి వైద్యాలయాల ఆవశ్యకత మన దేశంలో యెంతోవున్నదని, అందులో ముఖ్యంగా మన ఆంధ్రావనిలో యిట్టి వైద్యాలయాలు చాలా అరుదని, ఈ వైద్యాలయ నిర్మాణం, నేటికి యీ పూర్వస్థితికి రావడానికి శ్రీ దంగేటి నారాయణస్వామిగారి నిరంతర కృషే ముఖ్యకారణమని తెలియజేశారు.

తరువాత 1944 వ సంవత్సరంనుంచి నేటివరకు ఈ ఉచితప్రసూతి అనుపత్రి నివేదికను శ్రీ నారాయణస్వామిగారు సమర్పిస్తూ, యీ ప్రసూతి ఆలయ నిర్మాణ పరిస్థితులను ఆమూలాగ్రంగా క్రిందివిధంగా తెలియజేశారు.

"యుద్ధకారణంచేత 1942 లో ఆహారపదార్థాల ఖరీదులన్నీ విపరీతంగా పెరిగిపోయినపుడు బీదవారికి సహాయం చెయ్యాలనే ఉద్దేశంతో ఈ పట్టణంలో 2 చౌకబియ్యపు డిపోలు స్థాపించబడినవి. ఆ డిపోలకు సహకారిగా నుండడానికి అప్పట్లో పోలీసు సర్కిల్ యిన్స్‌పెక్టరుగా వున్న డి. సుబ్బారావుగారి ప్రయత్నంవల్ల ఒక ఫెయిర్ ప్రయిస్ డిపో, అనగా కంట్రోలు వస్తువులను న్యాయమైన ధరలకు అమ్మే డిపోను స్థాపించారు. ఈ డిపోల అభివృద్ధి కొరకు నిరంతరం యెట్టి ఫలాపేక్షలేని సహృదయంతో శ్రీ నారాయణస్వామిగారు పాటుపడడం చేత, ప్రారంభించిన మూడవ సంవత్సరంలో 5 వేల రూపాయలు, 4 వ సంవత్సరంలో 6600 రూపాయలు నికరలాభాలు ఆ డిపోలు సంపాదించగలిగినవి. ఈ లాభాలను యుక్తమార్గంలో వినియోగించాలని ఉన్నకొద్ది అవకాశంతో ఒక ఉచిత ప్రసూతి అనుపత్రిని నెలకొల్పాలని శ్రీ నారాయణస్వామిగారు, మిత్రుల సలహాకొను, సహాయంతోను తీర్మానించుకొన్నారు. పురప్రముఖు లెల్లరును యీ వున్నతోద్దేశాన్ని ఆమోదించి, శ్లాఘించి కార్యసాధనానికి వీలైనంతవరకు ప్రోత్సహించారు. పుర ప్రముఖులు తదితరుల వద్దనుంచి విరాళాలను వసూలుచేసే సందర్భంలో శ్రీ నారాయణస్వామిగారికి సాయపడిన డాక్టర్ గురుమూర్తి, డి. సుబ్బారావు, జి. వరదరావు, యం. లక్ష్మీపతి, వాసిరెడ్డి రాములు, సప్పా సూర్యనారాయణగార్ల కృషి చాలా ప్రశంసనీయం. నేటికి ఈ అనుపత్రి భవన నిర్మాణం పూర్తియైనది. సుమారు 70,000 రూపాయలు ఖర్చుఅయినది. ఈ డిపోలు నేటివరకు సంపాదించిన 25,000 రూపాయలు కూడా ఖర్చు పెట్టబడినవి. విరాళాలవల్ల 42,000 రూపాయలు యిప్పటివరకు వసూలైనవి. ఇంకను దీనికి కాంపౌండు గోడ, లైటింగు, ఫర్నిచర్, మందులు చాలా కావలసియున్నవి—ప్రజలందరి సహాయం చేకూరితే ఈ అనుపత్రి చిరస్థాయిగావర్ధిల్లి యెంతో ఉపయోగపడగలదు."

రేడీ నై రాష్ట్రీయ వెల్‌ఫేర్ ఫండునుంచి ఈ ప్రసూతివైద్యాలయానికి మంజూరు చేయబడిన 26,000 రూపాయలు శ్రీ రెబ్బాప్రగడ సుబ్బారావుగారు సభలో అధ్యక్షునికి అందజేశారు.

తరువాత కర్నల్ రాజా, సబ్‌జడ్జి కన్నబాబుగారు, పెన్మెట్స సత్యనారాయణగారు ఉపన్యసించారు.

క్రింద పేర్కొన్న పురప్రముఖులు భూరివిరాళాలిచ్చి ఈ విద్యాలయ నిర్మాణానికి తోడ్పడ్డారు.

నేట్ రాజుచంద్ర శివన్నారాయణ రు. 10,000. ఆలపాటి భాస్కరరామయ్య రు. 4,000. రాజమండ్రి అర్బనుబేంకు సేవ పేర్‌మానుఫాక్చరింగ్ అసోసియేషను రు 3,150, సేట్ ఎడుకురాం ఓయాన్ 3,000, కోటికొండ వావరాజమ్మ రు. 3,000, రాజమండ్రి నూనెవర్తకసంఘం రు. 3,000 ప్యారేపు వెంకప్పారావు రు. 2,000, అడ్డేపల్లి కోటనాద్రి రు. 2,000, పప్పుగోళ్ల వెంకటభోగేశ్వరరావు రు. 2,000 కోనాల నూకరాజు రు 1,500, జి. వరదరావు రు. 1,250, వాకలపూడి రెడ్డి రాములు రు. 1250, బలిమిరెడ్డి అప్పలస్వామి రు. 1,250 దేవసెట్టి వెంకటరత్నం రు. 1,250, డాక్టర్ గురుమూర్తి రు. 1,250, మండపల్లి రామారావు ప్రభుత్వ రు. 1,250, మద్దిలాల్ పోపట్ లాల్‌షాహ్ రు. 1,120 హోతా పిచ్చిరెడ్డియ్య రు. 1,000.

మధిర, ఆగస్టు 3—

నేటిపుదయం మధిర కాంగ్రెస్ కార్యకర్త శ్రీ పాకాలపాటి సంతయ్యగారిని పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక అధికారులు, పోలీసులు గ్రామంలోని యువకుల్ని అరెస్టుచేయడానికి తిరుగుతున్నారు. ఈ పూరివారు అనేకులు యిక్కడినుంచి ఇతర ప్రాంతాలకు వెళ్ళిపోయారు.

# బులియన్ మార్కెట్

### వెండి రేట్లు

మద్రాసు, ఆగస్టు 8—

| | రు. అ. పై. |
|---|---|
| పవరం చిల్లరధర | 73- 0-0 |
| పొల్లా బంగారం | 109- 8-0 |
| మూసా బంగారం | 108- 0-0 |
| వెండి వందతులాలు | 176- 0-0 |
| వెండి తులం | 1-13-0 |
| **ఆముదం** | |
| జాతువ | 345- 0-0 |
| **పంచదార** | |
| 2 అందరు "ఉయ్యూరు" | 65- 7-0 |

**వేరుశెనగగింజలు**

| | | |
|---|---|---|
| (531 పౌనులు) మెసిన్ వరకు కొత్తది | | |
| "బజారు ధర" | 146- 0-0 | 148- 0-0 |
| "ఆఫీసు" | | 152-0-0 |
| "నమ్మరు నూనె" | 317-0-0 | 318- 0-0 |
| వేరుశెనగనూనె | | |
| బజారు ధర (రెడి) | 304- 0-0 | 310- 0-0 |
| **కొబ్బరినూనె** | | |
| (38 వీసెలు) గల డబ్బి 1 కి | | 29-8-0 |

1947 సర్వజిత్‌నామ సంవత్సర అధికశ్రావణ బహుళ సప్తమి శనివారం ఆగస్టు 9-వ తేదీ

సప్తమి పగలు 9-49 గంటలవరకు
భరణి నక్షత్రం తె॥ 4-17 గంటలవరకు
వర్జ్యం: పగలు 2-11 నుంచి 3-45 గంటలవరకు

## మద్రాసు రేడియో

### శనివారం, ఆగస్టు 9

211 మీటర్లలో: ఉదయం 7-0 స్వాగతం. 7-10 ఆర్. రుక్మిణి (గాత్రం). రికార్డులు. 7-30 బి. వి. రామన్ (గాత్రం). 8-15 టాకీగీతాలు. 8-30 ఎ. జి. సుందరవల్లి (గాత్రం). మధ్యాహ్నం 12-30 రికార్డులు. 1-0 మహిళామండలి. 1-40 రికార్డులు. 2-5 మురళి, సాయంకాలం 5-30 జి. నగరాజరావు (వీణ). 6-20 ఎ. లక్ష్మి (గాత్రం). రాత్రి 7-45 డి. కె. పట్టమ్మాళ్ (గాత్రం). 9-45 నిలయ విద్వాంసుల వాద్య గోష్ఠి గానం. అనసూయాదేవి వి. సీతాదేవి.

41.32 మీటర్లలో: సాయంకాలం 6-30 గ్రామస్థులకు కార్యక్రమం (తెలుగు). రాత్రి 7-30 "పల్నవాసము" తెలుగు సీరియల్ నాటకం రచన: పాలగుమ్మి పద్మరాజు.

## అనకాపల్లి హిందీ ప్రచార సభ

### పట్ట ప్రదానోత్సవం

అనకాపల్లి, ఆగస్టు 3—

చోడవరం హైస్కూలు హిందీ ఉపాధ్యాయులు శ్రీ గౌరాంగరావు (విద్వాన్) గారి అధ్యక్షతను హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులైన 70 మంది విద్యార్థులకు సర్దార్ గొల్లపూడి సీతారామ శాస్త్రిగారిచే ప్రమాణ పత్రాలు యివ్వబడ్డవి. తరగతికి ఒకటి చొప్పున బహుమానాలు కూడా యివ్వబడ్డవి.

హిందీ ప్రాముఖ్యతనుగురించి అధ్యక్షులు, శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగారు, దిగుమర్తి వెంకటరామస్వామి పంతులుగారు, చంద్రభట్ల అప్పన్నశాస్త్రిగారు ఉపన్యసించారు.

## దొంగధాన్యం రవాణా

బాపట్ల, ఆగస్టు 5—

ఇటీవల గూడపల్లినుంచి గోవాడ రైస్ మిల్లుకు 82 బస్తాల ధాన్యం పర్మిట్లులేకుండా తీసుకుపోతుండగా పొన్నూరు పోలీసు సర్కిల్ ఇన్స్‌పెక్టరు వాటిని పట్టుకొని ధాన్యం రవాణాచేస్తున్న వారిపై కేసుపెట్టారు. బాపట్ల అడిషనల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేటు శ్రీ డి. సుబ్బారావుగారు విచారణచేసి ముద్దాయిలకు రెండు నెలలు ఖైదు, నూరు రూపాయలు జరిమానా విధించారు.

### 67 బస్తాలధాన్యం పట్టుబడింది

జమ్ములపాలెంనుంచి 10 బండ్లమీద తీసుకుపోబడుతున్న 67 బస్తాల ధాన్యం చీరాల అసిస్టెంటు సప్లయి ఆఫీసర్, బాపట్ల స్పెషల్ డ్యూటీ పోలీసు సబ్ ఇన్స్‌పెక్టరు, ఉప్పుటూరువద్ద పట్టుకున్నారు.

## పేరాలలో చేనేత వయోజన విద్యాలయ స్థాపన

పేరాల, ఆగస్టు 1—

ఈ వారం పేరాలలో ఆంధ్రరాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెసు సంఘం కార్యవర్గం ప్రథమ సమావేశం శ్రీ ఆచార్య సుందెం వెంకట్రాములుగారి యాజమాన్యాన జరిగింది. సభికులకు శ్రీ కోటయ్యగారు స్వాగతమిచ్చారు.

ఆంధ్రరాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెసుపక్షాన పేరాలలో చేనేత వయోజన విద్యాలయం స్థాపించడానికి తీర్మానించి ఒక ఉపసంఘం నియమించబడింది.

## సభలు: సమావేశాలు

కడపజిల్లా ఆంధ్రమహాసభ కార్యవర్గ సమావేశం 11 వ తేదీ ఉదయం రాజంపేట కామిసెట్టి వారి భవనంలో శ్రీ గాడిచర్ల సర్వోత్తమరావుగారి అధ్యక్షతను జరుగుతుంది.

అనకాపల్లి షాపు ఎంప్లాయీస్ యూనియన్ చతుర్థ వార్షికోత్సవం 10 వ తేదీ సాయంత్రం 4 గంటలకు గాంధీ ఆశ్రమంలో శ్రీ పాలకోడేటి సూర్యప్రకాశరావుగారి అధ్యక్షతను జరుగుతుంది.


అనేక సం॥ ప్రజాదరాభిమానాలు పొందిన అగరువత్తులు

మైసూరు M.R. ఐట్టప్పవారి
ప్రేమలీల అగరు వత్తులు
ప్రేమలీల స్పెషల్ అగరు వత్తులు
ప్రేమలీల జవ్వాది వత్తులు
స్టాకిస్టు: యునైటెడ్ కన్సర్న్స్, 54, బందరు వీధి, మద్రాసు



ఆంధ్రా రహాట్

60 అడుగుల లోతువరకు బావులలోనుంచి నీరు తోడును



★ బలిష్ఠమైన పనిముట్లు ★ హెచ్చు మన్నిక ★ చక్కని పనితనము ★ ఖర్చులేని నడక ★ సరసమైన ధర

నారింజ, పసుపు, పొగాకు తోటలకు యెంతలోతు బావులనుంచి అయినను నీరు తోడవచ్చును. రెండెడ్లుగాని, రెండు దున్నపోతులతో నైనను మూడుమోటల నీరు కడుసులభముగా తోడవచ్చును. సామానులు యావత్తు బలిష్ఠమైన స్టీలు యాంగ్లెర్సుతోను, షాఫ్టింగులతోను తయారు అయినవి.

వివరములకు వ్రాయుడు:
డైమండ్ మెషినరీ మాన్యుఫ్యాక్చరింగ్ వర్క్సు
పట్టాదారులు:
ఆంధ్రా యిండస్ట్రియల్ సిండికేట్
ఇంజనీర్సు - - - బెజవాడ





**1945** సం॥రం ఆగస్టు 6-వ తేదీని ఆటంబాంబు వేయడం చేత జపానుపట్టణం హిరోషిమాలోని 250,000 తుందీ హతమై పోయారనే రహస్యవార్త విని ప్రపంచకం భయవిభ్రాంతమైంది. జపానులో పడవేసిన మరో ఆటంబాంబు నాగసాకీ నగరాన్ని నాశనంచేసింది. సర్వవినాశకరమైన ఈ ఆయుధమంటే, ప్రపంచమంతా గడగడలాడుతోంది నేడు

కాని, పరమాణుశక్తితో ఎన్నో మంచిపనులు చేయడానికవకాశముంది. బొగ్గూ, నూనీ, విద్యుచ్ఛక్తీ చేసే పనుల్ని ఇది చేయగలదు దానికయే ఖర్చు వాటికయే ఖర్చులో యెన్నో వంతూఉండదు మానవుని ధనాన్ని, సౌఖ్యాన్ని వృద్ధిచేయగల అనంతమైన శక్తులు దానిలో ఇమిడి ఉన్నాయి. అయితే, బ్రహ్మాండమైన యీనూతనసాధనాన్ని మానవ కల్యాణానికుపయోగిస్తారా లేక వారిని పీడించుటకుపయోగిస్తారా అనేది మానవుల ఐక్యబుద్ధిమీద ఆధారపడి ఉంటుంది.

బుద్ధికుశలతవల చిక్కులలోనున్న మనుష్యులను బాధిస్తూచేయుచున్న ధరలు పెరిగిపోడమనే మహాసమస్యను పరిష్కరింపవచ్చును. నీవునీడబ్బును ఆజాగ్రత్తగా ఖర్చుచేసినా, తెలివితక్కువగా దాచుకున్నా, ధనస్ఫీతనం (ఇన్‌ఫ్లేషన్) రావడానికి సహాయం చేస్తావు. కాని, నీవు కొనడాన్ని కొన్నాళ్లు వాయిదావేసి, డబ్బు దాచుకుంటే, ధరల్ని తగ్గించడానికి మాకు తోడుపడతావు. ఇప్పటిధరల్లుడబ్బులిలువ పాడుచేస్తున్నాయని జ్ఞాపకముంచుకో. తప్పనిసరి అయితేకాని కొనకు.

నీ డబ్బును ఇన్సూరెన్సూ, సహకారసంఘాలూ, పోస్టాఫీసు సేవింగ్స్ బాంక్ ఎక్కౌంట్లూ, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లూ, ప్రభుత్వ ఋణాలలాంటి సురక్షితమైన సలాల్లో దాచుకో.

భూములూ, యిళ్లూ, వెండి బంగారాలూ, షేరులూ, ఆహార పదార్థాలూ, వృత్తి సరుకులూ, లాభిస్తాయనే యితర సరుకులూ కొనకు. వాటి ప్రస్తుతపుధరలు అధికం. అవిముందుముందు పడిపోవచ్చు.



ధరల్ని అరికట్టు
అనవసరంగా ఖర్చుపెట్టకు
భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ, ఫైనాన్సు డిపార్టుమెంటుచే ప్రకటింపబడినది.


Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express", Press, 100, Wallajah Road, Mount Road, Madras.

ఆదివారం
Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 4475.

సంపుటి 9 సంచిక 32
8 పేజీలు వెల :: రెండణాలు
మద్రాసు ఆదివారం
10-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

# దక్షిణాదికి సన్నిహితభావిలో ఘోర క్షామప్రమాదం

## తూర్పు భారతంలో కూడా క్లిష్ట ఆహార పరిస్థితి

### పంటక్షేమంగా వుంటే పరిస్థితి విషమం కాకపోయినా, అధిక ధాన్యసేకరణ జరిగితేనే ప్రమాద నివారణ

న్యూఢిల్లీ, ఆగస్టు 8—

ఇండియాలో ప్రాచ్య, దక్షిణమండలాలలో ఆహార పరిస్థితి మిక్కిలి విషమించినందున, అక్కడ క్షామం నూటికి యాభైపాళ్లు తప్పకపోవచ్చునేమోనని ఆహారశాఖకు చెందిన ఒక ప్రముఖ ఉద్యోగి నేడు తెలియజేశాడు. ఆగస్టు, సెప్టెంబర్ నెలలే చాలా గడ్డుకాలమని ఆయన అన్నాడు. పంజాబ్, రాజపుత్రస్థానం, గుజరాత్, కథియవార్‌లలో వర్షాభావం మూలంగా అక్కడి ఆహార సమస్య మిక్కిలి విషమించిందట. అయితే, అక్కడ పంట నష్టం ఎంతో ఇంకా తెలియడం లేదట.

ప్రస్తుత పరిస్థితిలో విదేశాలనుంచి ధాన్యాదుల దిగుమతి అయితే తప్ప గడవడం కష్టమనిపిస్తున్నదట. అధినివేశ ప్రభుత్వం ఏర్పడినమీదట అది ఆదిలోనే ఇట్టి గడ్డుసమస్యను ఎదుర్కోవలసి వచ్చిందని ఆయన అన్నాడు.

ఇండియాలో వివిధ ప్రాంతాలలో ఆహార సరఫరా పరిస్థితిని గురించిన సంఖ్యలను పరిశీలిస్తే, పరిస్థితి ఎంతతీవ్రంగా వున్నదో తెలియగలదు. సెప్టెంబర్ 1 వ తేదీనాటికి చెన్నరాజధానిలో నిల్వవున్న ఆహార పదార్థాలు 15 రోజులకు మాత్రం సరిపోతాయట. అంత పెద్ద రాజధానిలో అంత తక్కువగా సరకు వున్నదంటే పరిస్థితి మిక్కిలి ఆందోళనకరమైన దన్నమాటే.

ఈ విషమపరిస్థితిలో కష్టాలు గట్టెక్కాలంటే వచ్చేనెలలోపున తీవ్రతరంగా ధాన్యసేకరణ జరగడం ఒక్కటేమార్గం. … పరిష్కారింకాగలదు కాని, ఇది సాధ్యమవుతుందని కావనిపిస్తున్నది. గతసంవత్సరం చెన్నరాజధానిలో మొత్తం 3,827 వేల టన్నుల ధాన్యం పండగా ఏటేటా ఆగస్టునాటికి 1,226 వేల టన్నులమాత్రం సేకరించబడింది. ఈ సంవత్సరం 4,795 వేల టన్నుల ధాన్యం పండగా, ఇప్పటికి 1,105 వేల టన్నులమాత్రం సేకరించబడినది.

#### దక్షిణ సంస్థానాలలో

తిరువాన్కూరు సంస్థానంలో రోజు యిచ్చే రేషన్ ప్రమాణం ఆరు ఔన్సులకు, కొచ్చిన్‌లో ఎనిమిది ఔన్సులకు తగ్గించబడింది.

సెప్టెంబర్ 1 వ తేదీ నాటికి ఆరెండు సంస్థానాలలోవున్న ఆహారపదార్థాల నిల్వ అయిదు రోజులకు మాత్రం రేషన్లను సరఫరా చేయడానికి సరిపోతుందట. వీటి పరిసరాలలో గల మైసూరు సంస్థానంలో పరిస్థితి కొంత మెరుగనిపిస్తున్నా, అక్కడైనా ఈసారి పంటలు సంతృప్తికరంగా సకాలంలో అందకపోతే అక్టోబర్‌నాటికి పరిస్థితి విషమించగలదు. దక్కన్ సంస్థానాలలో ఆహార పరిస్థితి అంతగా విషమించలేదు కాని, వాటిలో అన్నిటికన్న పెద్దదైన హైదరాబాదు సంస్థానంలో సెప్టెంబర్ 1 వ తేదీనాటికి వుండే ఆహారపదార్థాలనిల్వ అయిదురోజులకు మాత్రమే సరిపోగలదట. బొంబాయిరాష్ట్రం ఈగడ్డుకాలాన్ని ఏదోవిధంగా గడుపుకోగలదు గాని, గుజరాత్‌లో ఈసారి పంటలు నష్టమైనందున అక్కడ విషమ పరిస్థితి ఏర్పడింది. ఇక ఇండియా తూర్పుభాగంలో బీహార్ రాష్ట్రంలో నెలకు సరాసరి 3,000 టన్నుల ధాన్యం కావలసివుండగా సెప్టెంబర్ 1 వ తేదీ నాటికి 3,000 టన్నుల ధాన్యం మాత్రం నిల్వ వుండగలదట.

ఈ గడ్డు సమయంలో రవాణా ఏర్పాట్లకు ఎంతమాత్రం ప్రతిబంధకాలు ఏర్పడరాదని … లేదు. కాబట్టి, బొగ్గుగనుల్లో జరగ బొగ్గు ఉత్పత్తి … తగిన కట్టుదిట్టాలను ప్రభుత్వం చేసినట్లు తెలుస్తున్నది.

#### బెంగాల్‌లో పరిస్థితి అంతగా విషమించలేదు

నాలుగు సంవత్సరాల క్రింద ఘోర క్షామ ప్రమాదానికిగురియైన బెంగాల్‌లో ప్రస్తుతం పరిస్థితి అంతగా విషమించివుండలేదు. అయినప్పటికీ సెప్టెంబర్ 1 వ తేదీ నాటికి ఆహార పదార్థాల నిల్వ 15 రోజులకు మాత్రమే సరిపోతుందట. ప్రస్తుతం బెంగాల్‌లో వున్న ధాన్యాదులు, పశ్చిమ బెంగాల్‌కు, తూర్పు బెంగాల్‌కు సమానంగా పంచబడుతున్నవట. ఈ పంపకం, కేవలం రేషన్ చేయబడిన ఆహారపదార్థాల విషయంలో మాత్రమే వర్తిస్తుంది. గనుక పశ్చిమ బెంగాల్‌కు అంతగా నిరుపాయం లేదు. కాబట్టి అక్కడ ఆహార పరిస్థితి విషమించ వచ్చు.

పశ్చిమ బెంగాల్‌లో కలకత్తాకూడా వున్నది. తూర్పు బెంగాల్‌లోవున్న పశ్చిమ బెంగాల్‌లో రేషనింగ్ అమలులోవున్న ప్రాంతాలు అధికంగా వున్నవి. బెంగాల్‌లో ఈసారి పంటలు సంతృప్తికరంగా వున్నాయి. అవి అక్టోబర్‌నాటికి కోతకు వస్తాయి. అధికంగా అవి సమయానికి అందుకో

(మిగతా 2 వ పేజీలో)

## బేరార్‌లో జాతీయ పతాకం

నాగపూర్, ఆగస్టు 8—

ఆగస్టు 15 వ తేదీనాడు (స్వాతంత్ర్యదినోత్సవంనాడు) బేరార్‌లోని ప్రభుత్వ భవనాలపై ఏపతాకం ఎగరాలని సి. పి. ప్రభుత్వం అడగగా, ఇండియన్ యూనియన్ త్రివర్ణ పతాకాన్ని మాత్రమే ప్రతిష్ఠించవలసిందని భారతప్రభుత్వం హోంశాఖ చెప్పినట్టు తెలుస్తున్నది. నైజాంపతాకంగాని, బ్రిటిష్ పతాకంగాని బేరార్‌లో కనుపించవోదట.

## నిజాం నిర్ణయం మారదా?

### మైసూరు సంస్థానం

#### ఇండియన్ యూనియన్‌లో చేరడానికి నిర్ణయం

త్వరలో అధికార ప్రకటన

(మన విలేఖరి)

బెంగుళూరు, ఆగస్టు 8—

మైసూరు సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరడానికి నిశ్చయించింది. ఈ సందర్భంలో త్వరలో అధికార ప్రకటన వెలువడగలదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

#### ఇండియన్ యూనియన్‌లో 9 సంస్థానాలకే ప్రవేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 8—

ఇండియన్ యూనియన్‌లో సంస్థానాలు చేరటకు ఇటీవల సిద్ధపరచిన నియమావళిపైన, ఒడంబడికలపైన టెహ్రీ, కొరియా, ఛత్తర్‌పూర్, రాంపూర్, దతియా, కిషన్‌గఢ్, …, చర్ఖారీ, సాంగ్లి, షాహపురా, రాందుర్గ్, …, మయూర్‌భంజ్, ఇ స్తర్ సంస్థానాధీశులు సంతకాలు చేసి గవర్నర్ జనరల్ అంగీకారానికి పంపినట్టు తెలుస్తున్నది.

### సంస్థానాల పౌరులకు ప్యాస్‌పోర్టుల మంజూరీ

కొత్త ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 7—

ఆగస్టు 15 వ తేదీన సార్వభౌమాధికారం అంతరించడం మూలంగా రెసిడెంట్లు, పొలిటికల్ ఏజంట్లు ఉపసంహరింపబడడంవల్ల, ఇదివరకు వారు జరుపుతున్న ప్యాస్‌పోర్టు మొదలైనవి జారీ చేయవలసిన సంస్థానాలకు సన్నిహితంగావున్న రాష్ట్ర ప్రభుత్వాలకుగాని, స్థానిక ప్రభుత్వాలకుగాని తాత్కాలికంగా అప్పగించినట్టు నేడు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

మార్పు వివరాలివి: హైదరాబాద్ రెసిడెన్సీ—మద్రాసు ప్రభుత్వం. మైసూరు-మద్రాసు ప్రభుత్వం. సెంట్రల్ ఇండియా- (ఎ) యు. పి. ప్రభుత్వం (రేవా, బుందేల్‌ఖండ్ ఏజన్సీ). (బి) - సి. పి. ప్రభుత్వం (ఇండోర్, భోపాల్, మాల్వా ఏజన్సీలు). రాజపుతానా - అజ్మీర్, మార్వార్, బరోడా, పశ్చిమ భారత సంస్థానాలు, గుజరాత్ - బొంబాయి. పంజాబ్ సంస్థానాలు - పంజాబ్. తూర్పు సంస్థానాలు-బెంగాల్. కాశ్మీర్-పంజాబ్. గ్వాలియర్, రాంపూర్, బెనారస్ - యు. పి. ప్రభుత్వం. మద్రాసు సంస్థానాలు- మద్రాసు. కొల్హాపూర్, దక్కన్ సంస్థానాలు- బొంబాయి.

### ఇండియా యూనియన్ ఆశయాలు

నెహ్రూ ఉపన్యాసం రికార్డులుగా తయారు చెయ్యబడ్డాయి

న్యూఢిల్లీ, ఆగస్టు 8—

గత డిసెంబరు 13 వ తేదీన "స్వతంత్ర ఇండియా యూనియన్ ఆశయాలు" గురించి రాజ్యాంగ పరిషత్తులో పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ చేసిన చరిత్రాత్మక ఉపన్యాసం గ్రామఫోన్ రికార్డులుగా తయారుచెయ్యబడినట్లు తెలుస్తున్నది. ఇంగ్లీషులో నాలుగు రికార్డులు, హిందూస్థానీలో రెండు రికార్డులు తయారు చెయ్యబడ్డాయి.

ఈ రికార్డులు స్వాతంత్ర్య దినోత్సవంనాటికి అమ్మకానికి రాగలవని వార్తా తెలుస్తున్నది.

### మారబోదని మంత్రి రహీం ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 7—

"హైదరాబాద్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లోగాని, పాకిస్తాన్‌లోగాని చేరదు. స్వతంత్రంగా వుంటుంది" అని నిజాం ప్రభుత్వం స్థానిక స్వపరిపాలనశాఖామంత్రి మిస్టర్ అబ్దుల్ రహీం నేడు అన్నారు. అబ్దుల్ రహీం, ఢిల్లీకి సంప్రతింపులకోసం ఇటీవల వెళ్లిన హైదరాబాద్ రాయబారివర్గంలో సభ్యుడు.

"మేము స్వతంత్రులుగా వుండడానికి నిశ్చయించాము. విదేశాంగ వ్యవహారాలను రక్షణను ఏ అధినివేశానికి అప్పగించబోము. కాగా, ఈ సందర్భంలో మేము సంప్రతింపులు జరుపవలసిన పనిలేదు" అని కూడా రహీం అన్నాడు.

### ఇండియన్ యూనియన్‌లో సంస్థానాల ప్రవేశం

ఆగస్టు 14 వ తేదీ కడపటి గడువు

హైదరాబాద్, ఆగస్టు 8—

ఇండియన్ యూనియన్‌లో చేరడానికి సిద్ధపరచిన నియమావళిపైన, యథారీతి ఒడంబడికపైన సంతకాలు చేసినట్లు, ఒడంబడిక పత్రాలను పంపుతున్నట్లు కేంద్రప్రభుత్వ స్టేట్‌శాఖకు లెక్కలేనన్ని తంతులు వస్తున్నవి.

ఇండియన్ యూనియన్‌లో సంస్థానాధీశులు చేరినట్టు ఆగస్టు 10 వ తేదీలోగా ఇండియా ప్రభుత్వానికి తెలియాలట. తపాలా మొదలైన ఇబ్బందులవల్ల ఆగస్టు 10 వ తేదీలోగా తమ అంగీకారాన్ని సంస్థానాధీశులు పంపకపోతే, ఆగస్టు 14 వ తేదీలోగానైనా సంస్థానాధీశులుగాని, సంస్థానప్రతినిధిగాని తంతిద్వారా తమ అంగీకారాన్ని తెలుపవచ్చునని ఇప్పుడే వారినుంచి తెలియవచ్చింది. ఆగస్టు 14 వ తేదీ వరకు తమ అంగీకారాన్ని తెలుపని సంస్థానాలను ఇండియన్ యూనియన్‌లో చేరనట్లుగా ఇండియా ప్రభుత్వం భావిస్తుంది. 14 వ తేదీ తర్వాత చేరదలచిన సంస్థానాలు కొత్తగా సంప్రతింపులు సాగించవలసి వుంటుందట.

ఇండియన్ యూనియన్‌లో చేరని సంస్థానాల విషయంలో ఇప్పుడున్న ఒడంబడికలను రద్దు చేసి, భారత స్వాతంత్ర్యచట్టం 7 వ క్లాజు ప్రకారం క్రొత్త ఏర్పాట్లు చేయడానికి ఇండియా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సూచింపబడింది.

ఈ సందర్భంలో హైదరాబాద్ రాయబారవర్గం ఇండియా ప్రభుత్వంతో ఇంకా సంప్రతింపులు సాగిస్తున్నదేవుంది. ఇండోర్, భోపాల్, కొల్హాపూర్, మైహార్ సంస్థానాలు ఇదివరకు తమ నిర్ణయాన్ని తెలుపలేదు.

### ఆసియా విషమ ఆహారపరిస్థితి

వాషింగ్టన్, ఆగస్టు 8—

యూరప్ పశ్చిమభాగంలోను, కేంద్రంలోను మరుసటి సంవత్సరం ఆహారపరిస్థితి క్లిష్టంగా వుంటుందని, ఆసియాలో పరిస్థితి క్లిష్టంగా వుండ వచ్చని మిత్రరాజ్యాల ఆహార వ్యవసాయ సంస్థ పరిశీలించినట్లు తెలుస్తున్నది.

జనీవాలో ఆగస్టు 25 వ తేదీనుంచి ప్రారంభం కానున్న తృతీయ వార్షికసభ … ఆహార సంబంధమైన సంఖ్యా వివరాలను సేకరించారు. వాటినిబట్టి 1947-48 లో యూరోపులోను, ఆసియాలోను ఆహార పదార్థాలు తీవ్రంగా లోపిస్తాయని, అప్పుడు ప్రజల ప్రాణాలను సంరక్షించడం ఎలాగనే సమస్య ఏర్పడగలదని విశదమైనదట.

## తిరిగి పాత ఊళ్ల పేర్లు

మద్రాసు, ఆగస్టు 8—

మద్రాసు రాష్ట్రంలో బ్రిటిష్ ప్రభుత్వ పరిపాలనకాలంలో అపభ్రంశమైపోయిన నగరాల పేర్లను సవరించడానికి మద్రాసు ప్రభుత్వం నిశ్చయించినట్టు తెలుస్తున్నది.

ఉదాహరణకు: ఆంధ్రదేశంలో బెజవాడ విజయవాడగను, రాజమండ్రి, రాజమహేంద్రవరముగను ఇకమీదట వ్యవహరించ బడగలవు.

## ఆగ్నేయ పంజాబ్‌కు క్షామప్రమాద భీతి

మేతలేనందున పశునష్టం

లాహోరు, ఆగస్టు 7—

ఈ సంవత్సరం పంజాబ్ ఆగ్నేయభాగంలో వర్షాభావం మూలంగా క్షామప్రమాదం ఏర్పడవచ్చుననే భీతి కలుగుతున్నది.

పంజాబ్ ఆగ్నేయభాగంలో, ముఖ్యంగా హిస్సార్ జిల్లాలో పశువులమేత కరవైనది. అందువలన ఆ ప్రాంతంలో ఆవులు, గేదెలు, మేకలు మొదలైనవి తిండిలేనందున మలమలమాడి మరణిస్తున్నవి.

చెరువులు పూర్తిగా ఎండిపోయాయి. ఆ జిల్లాలో ఎక్కడా ఒక గడ్డిపోచైనా కనిపించడం లేదు. కొన్ని ప్రాంతాలలో ప్రజలు మంచినీళ్ల కోసం ఎన్నోమైళ్లదూరం వెళ్లవలసివస్తున్నదట. అధికారులు ఇట్టి ప్రాంతాలకువెళ్లి, ప్రజలకు సాధ్యమైన సదుపాయాలు చేస్తున్నారు.

ఈ క్షామదశ ప్రస్తుతం పశువులమరణానికి కారణమౌతున్నది. కొన్నిరోజులలోపున వర్షాలు కురవకపోతే పంటలుపూర్తిగా ధ్వంసమైపోతాయి. దానినిబట్టి ఆగ్నేయ పంజాబ్‌కు అంతటికీ క్షామప్రమాదం తప్పదనిపిస్తున్నది.

## స్వతంత్ర భారత ప్రధాని

### ఆగస్టు 14 వ తేదీ రాత్రి రాజ్యాధికార స్వీకరణ చేసినంతనే నెహ్రూను ఎన్నుకొనడానికి ఏర్పాట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 8—

బ్రిటిష్ నిరంకుశ పరిపాలనకు స్వస్తిచెప్పి, భారత స్వాతంత్ర్య సమర నాయకులు రాజ్యాధికారాన్ని స్వీకరించగల స్వాతంత్ర్య మహా పర్వదినోత్సవాన్ని వైభవోపేతంగా జరపడానికి ఢిల్లీలో విపుల సన్నాహాలు జరుగుతున్నవి.

ఆగస్టు 14/15 నడిరాత్రి జరిగే రాజ్యాంగ పరిషత్తు సమావేశ కార్యక్రమాలలో భాగంగా, సర్దార్ వల్లభాయి పటేల్ ప్రతిపాదనపై రాజ్యాంగ పరిషత్, నాయకుడుగాను, ఇండియన్ డొమినియన్ ప్రధానిగాను పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఎన్నిక జరగగలదని తెలుస్తున్నది.

భారత స్వాతంత్ర్యదిన ప్రారంభమహోత్సవ సందర్భంగా ఢిల్లీలో ఆగస్టు 14/15 నడిరాత్రి జరిగే రాజ్యాంగపరిషత్తు సమావేశం భారతదేశచరిత్రలో సాటిలేనిసన్నివేశంగా నిలిచిపోగలదని ప్రస్తుతం తలపెట్టిన కార్యక్రమాలే సూచిస్తున్నవి.

ఈ చరిత్రాత్మక ఉత్సవాన్ని సందర్శించవలసినదిగా కోరుతూ భారతసంస్థానాధిపతులకు, రాయబార కార్యాలయ ప్రతినిధులకు, ప్రముఖ ప్రభుత్వోద్యోగులకు, అధికారులకు రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ … చేతికాగితంపై ముద్రింపబడిన ఆహ్వానాలను పంపారు.

సమావేశం జరిగే హాలు చుట్టూ దేశదేశాల జాతీయపతాకాలను ప్రదర్శిస్తారు. … చిత్రపటాలు వున్నచోటల్లా … పతాకాలను కడతారు. ఇటీవలనే ఆ చిత్రపటాలను తొలగించారు. ఆ స్థలంలో బంగారం ప్రేములు మాత్రం ఇప్పుడు మిగిలి వున్నవి.

అసెంబ్లీ ఛేంబర్‌లో సాధ్యమైనంత మందికి చోటుచూపడానికి ఎన్నో ప్రయత్నాలు జరుగుతున్నవి. పరిషత్ కార్యక్రమాలు గురించిన రేడియో ప్రసారాన్ని చెవులారా అఖిలాంధ్రప్రజలు వినడానికికూడా విపుల సన్నాహాలు చేయబడుతున్నవి. రాయబార కార్యాలయ ప్రతినిధులకు ప్రత్యేక స్థానాలు ఏర్పాటు చేయబడుతున్నవి. సభాధ్యక్షుని వేదికకు ప్రక్కగా వీరికి సీట్లు ఏర్పాటు చేయబడుతవి.

నడిరాత్రి సమావేశం సూక్ష్మప్రాయంగా వుండగలదని తెలుస్తున్నది.

ఆగస్టు 14, రాత్రి 11-30 గంటలకు రాజ్యాంగ పరిషత్తుసభ్యులు సమావేశమై సర్దార్ వల్లభాయి పటేల్ ప్రతిపాదనపై సభానాయకునిగాను, ఇండియన్ డొమినియన్ ప్రథమ ప్రధాని మంత్రిగాను పండిట్ నెహ్రూను ఎన్నుకొను జరుపుతారు. … ఇండియా గవర్నర్ జనరల్ పదవి నిర్వహించవలసినదిగా లార్డ్ మౌంట్‌బాటెన్‌ను … కోరడానికై ప్రభుత్వ … నాటికి …

ఆగస్టు 15 ఉదయం 8-30 గంటలకు రాజ్యాంగ పరిషత్తు సభ్యులు తిరిగి సమావేశమౌతారు. 10 గంటలకు … గవర్నర్ జనరల్ అసెంబ్లీ హాలుకు వస్తారు.

భారతీయులకురాజ్యాధికారం అప్పగిస్తూ బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ప్రకటనను లార్డ్ మౌంట్‌బాటెన్ సభకు చదివి వినిపింపచేస్తారు. దీనికి జవాబుగా డాక్టర్ రాజేంద్రప్రసాద్ సమాధానం చెబుతారు.

#### పోస్టాఫీసులపై జాతీయ పతాకాలు

ఇండియన్ డొమినియన్‌లోని పోస్టాఫీసు లన్నింటిపైన ఆగస్టు 15 న జాతీయ పతాకాలను ఎగురవేయవలసినదిగా పోస్టు అండ్ టెలిగ్రాఫ్స్ డైరెక్టర్ జనరల్ సూచనలు పంపినట్లు తెలుస్తున్నది. ఈ సందర్భంలో తంతి, తపాలా ఉద్యోగులకు ఆయన అభినందన సందేశం పంపుతారు.

#### ముస్లిములకు విజ్ఞప్తి

ముస్లిములు ఆగస్టు 15 వ స్వాతంత్ర్యదినోత్సవం జరుపవలసినదిగా మౌలానా హాఫిజుర్ రహ్మాన్ (అఖిలభారత మజ్లిస్-ఎ-అహ్రార్ మాజీ అధ్యక్షుడు) నేడు విజ్ఞప్తి చేశారు.

## పాకిస్తాన్ అప్పులు

న్యూఢిల్లీ, ఆగస్టు 8—

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ఆస్తి, అప్పుల పంపకం పూర్తికావడంతో 200 కోట్లకు పైగా, 400 కోట్లకు లోపుగా పాకిస్తాన్‌కు అప్పు తేలవచ్చునని తెలుస్తున్నది.

పాకిస్తాన్ ప్రాంతాలకు చెందినవారిపేర గవర్నమెంటు బాండులు, సెక్యూరిటీలు దాదాపు 30 కోట్ల రూపాయలమేరకు కలవనికూడా ఈ సందర్భంలో తెలుస్తున్నది.

## ఇండియన్ యూనియన్ ప్రవేశానికి సంస్థాన నియమావళి

### షరతుల మార్పుకోసం ఇండోర్ సంస్థానం ప్రయత్నిస్తున్నదట

(మన విలేఖరి)

ఇండోర్, ఆగస్టు 8—

ఇండోర్ ఆంగ్లేయ ప్రధాని మిస్టర్ హార్టన్ నేటి సాయంకాలం … అతి రహస్యంగా జరిగిన పత్రికా సమావేశంలో ప్రసంగిస్తూ, సంస్థానము ఇండియన్ యూనియన్‌లో చేరడానికి సిద్ధపడిన నియమావళిలో కొన్ని షరతులను మార్పుచేయడానికి ప్రయత్నిస్తున్నామని, ఆగస్టు 15 వ తేదీకి ఏ నిర్ణయమూ ప్రకటించగలమని అన్నారు. ఈ సమావేశంలో 30 మంది పత్రికా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇండోర్ సంస్థానం పాకిస్తాన్ అధినివేశంలో చేరవలెనుకోవడని స్పష్టపరిచినప్పటికీ నియమావళిలోని షరతులు ఇండోర్ మహారాజా ఇష్టప్రకారం సవరించుకునేందుకు ఇండోర్ భావి పరిస్థితి ఎలా వుంటుందనే నిర్ణయం మాత్రం ప్రధాని హార్టన్ స్పష్టపరచలేదు. ఇండోర్ మహారాజా పరిస్థితి ఫలితంగా స్టేట్ కాంగ్రెసువారితో మహారాజాకు … ముఖ్యమైన మార్పులు చేసినట్టునూ హార్టన్ అన్నట్టు తెలుస్తున్నది.

ఇండోర్ మహారాజా, తాను ఇటీవల ఢిల్లీ వెళ్ళిన సంగతి ప్రస్తావిస్తూ, ఈ మధ్య భారత స్వాతంత్ర్య చట్టం గురించి సమగ్రంగా తెలుసుకొనడానికి, సర్ జయకర్‌తో సంప్రతించడానికి వెళ్ళామని, జయకర్ ప్రీవీ కౌన్సిల్ పనిలో నిమగ్నులై వున్నందున, మహారాజా జబ్బుపడినందున సంప్రతించలేకపోయామని హార్టన్ అన్నాడు. మహారాజా ఆహ్వానంపై ఆగస్టు 9 వ తేదీని సర్ జయకర్ ఇండోర్ రాగలరని, రాగానే సంప్రతింపులు ప్రారంభం కాగలవని హార్టన్ అన్నాడు. ఆగస్టు 15 నాటికి ఇండోర్ పరిపాలనలో సంస్కరణలు జరుగగలవని కూడ హార్టన్ అన్నాడట.

ఉభయ అధినివేశాలలోను సంబంధబాంధవ్యాలు పెట్టుకోవాలని ఇండోర్ మహారాజా మొదట ఆశించాడని, మహారాజాపరంగా ప్రకటించిన అభిప్రాయాలను కొందరు ప్రజలు అంగీకరించనంతమాత్రాన కలిగే నష్టమేమీ లేదని హార్టన్ అన్నాడు.

ఉపన్యాసపాఠం ముందుగా ఇవ్వవలసిందని నేను కోరగా, తాను పనితొందరలో వున్నానని, అయినా ఈ సభ … చేయలేక పోయానని హార్టన్ అన్నాడు.

#### ప్రజామండల్ అభిప్రాయం

సమావేశానంతరం నేను ప్రముఖ ప్రజామండల్ నాయకుని ఇంటర్వ్యూచేయగా, ప్రధాని తన ప్రసంగంలో ఇండియన్ యూనియన్‌లో ఇండోర్ చేరేసమస్యను స్పష్టపరచలేదు. గనుక ప్రజామండల్ నిర్ణయంలో ఏలాటి మార్పు వుండబోదని అన్నాడు.

ఇండోర్ ప్రజామండల్ మహాసభ ఆగస్టు 9 వ తేదీని జరుగనున్నది. ఇండోర్ ప్రభుత్వం ఇండియన్ యూనియన్‌లో చేరాలని, వెంటనే బాధ్యతాయుత ప్రభుత్వం స్థాపించాలని, ఈ రెండు వాంఛలపైన ఆగస్టు 15 ప్రత్యక్ష చర్య జరుపడానికి నిశ్చయించనున్నట్లు ఈనెల 9 వ తేదీని ప్రజామండల్ మహాసభ అనుమతించనున్నట్లు తెలుస్తున్నది.

## తూర్పు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు

### సహకరించగలవని ప్రజలకు నాయకుల సంయుక్త విజ్ఞాపన

కలకత్తా, ఆగస్టు 8—

"తూర్పు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు అత్యంతమైత్రితో పనిచేయవలయును." అని నేను బెంగాల్ ప్రధాని హెచ్. ఎస్. సుహ్రావర్దీ, పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ పి. సి. ఘోష్, తూర్పు బెంగాల్ లీగ్ అసెంబ్లీ పార్టీ నాయకుడు ఖ్వాజా నజీముద్దీన్‌లు సంయుక్త ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో ఇంకా యీ క్రింది విధంగా తెల్పబడింది:

"మా మధ్య ఏవైనా భేదాభిప్రాయాలు ఏర్పడినట్లయితే, వాటిని పరస్పరం శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి ప్రయత్నిస్తాము.

"అల్పసంఖ్యాక ప్రజలు … ప్రవర్తించడం, శాంతియుతంగా …

"బెంగాల్ రెండు భాగాలలో కూడా మైనారిటీలకు న్యాయం జరిపేందుకు మాకోరిక. కాని, రెండు

(మిగతా 7 వ కాలంలో)

(7 వ కాలం తరువాయి)

భాగాలు సౌభాగ్యవంతం కావడానికై మైనారిటీలు ప్రభుత్వాలతో సహకరించాలి."

—సరిహద్దు నిర్ణాయక సంఘం తీర్పు నెరవేరాక ప్రజలు శిరసావహించాలని కూడా విజ్ఞాపన చేశారు.

## ఫ్రెంచి ఇండియాకు "నేతి బీరకాయ" స్వాతంత్ర్యం

### మొత్తం ఆరుగురిలో ముగ్గురు నామినేటెడ్ సభ్యులతో పాలకసంఘాన్ని నిర్మిస్తారట

పారిస్, ఆగస్టు 8—

ఫ్రెంచి మంత్రివర్గం నేటి తన సమావేశంలో ఫ్రెంచి ఇండియాలోని ఫ్రెంచి వాణిజ్య కేంద్రాల పరిస్థితిని గురించి ఫ్రెంచి వలసశాఖ మంత్రి మొస్యూర్ మారియస్ మౌటెట్ ప్రతిపాదించిన నివేదికను పరిశీలించినమీదట, ఫ్రెంచి ఇండియాకు ఆరుగురు సభ్యులుగల పాలకసంఘాన్ని నెలకొల్పడానికి నిశ్చయించింది. ఈ ఆరుగురు సభ్యులలో ముగ్గురిని ఫ్రెంచి ఇండియాలో అసెంబ్లీ ఎన్నుకుంటుంది; తక్కిన ముగ్గురిని ఫ్రెంచి ప్రభుత్వం నియమిస్తుంది.

ఫ్రెంచి మంత్రివర్గం పక్షాన సమాచార శాఖ మంత్రి మొస్యూర్ పీర్ బోర్డన్ ప్రసంగిస్తూ, ఫ్రెంచి ఇండియా వాణిజ్యకేంద్రాల పరిపాలన విషయంలో … అన్నారు.

పుదుచ్చేరిలో ఒక ఫ్రెంచి పాఠశాల నిర్మాణానికి మంత్రివర్గం అంగీకరించింది.

ఫ్రెంచి ఇండియా పరిస్థితి … భారతదేశంనుండి బ్రిటిషువారు వైదొలగినందువల్ల సంభవించిన పరిస్థితిని గుర్తించింది. బ్రిటిషువారు వైదొలగిన తర్వాత జరుపవలసిన ఒడంబడికలను గురించి, ఫ్రెంచి ఇండియాలో ఫ్రెంచి గౌరవ ప్రతిష్ఠలు నిలుపుకోవడం గురించి మంత్రివర్గం చర్చిస్తున్నది.

ఇదివరకు సూచించినట్లు ఫ్రెంచి ఇండియా ప్రజలకు ఉభయ పౌరస్వత్వం ఇవ్వడానికి ఫ్రెంచి ప్రభుత్వం నిశ్చయించింది. ఇదివరకువలెనే ఫ్రెంచి ఇండియాకు ఫ్రెంచి పార్లమెంటులో ప్రాతినిధ్యం వుండడానికి అంగీకరించింది.

ఢిల్లీలోని బ్రిటిష్ ప్రతినిధులకు, ఫ్రెంచివారికి … ఒడంబడిక జరుపుకొనేందుకు సంప్రతింపులు జరుగుతున్నవని అభిజ్ఞవర్గాలనుంచి … ఫ్రెంచి ఇండియాకు ఇదివరకు బ్రిటిష్ … భాగాలకు … గురించి ఏర్పాట్లు జరుగుతున్నవని కూడా అభిజ్ఞవర్గాలు తెలుపుతున్నవి.

ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్న

జాబ్‌కో ఫౌంటింక్




స్ఫటికంవలె నిర్మలమైన ఈ సిరా మీ కలాలకు ఎట్టి అనర్థం రాకుండా కాపాడుతుందనే విషయాన్ని మా ఖాతాదారులు తెలుసుకున్నారు. అప్పటినుంచి ఇప్పటి వరకు వారు ఇదే సిరాను ఉపయోగిస్తున్నారు.

జయభారతమ్ కంపెనీ, మద్రాసు, బెంగుళూరు, ఎర్నాకుళం

## నోటీసు

పుంగనూరు తా॥ తీమగాని పల్లెలోవుండే రాయదుర్గం నరసింహయ్య నాకు తండ్రి. అతనికి నేనొక్కడే కొమారుడను. అతడు 70 సం॥ల ముసలివాడు స్థిరచిత్తములేదు అతనికి దుర్బోధ చేసి ఆస్తిని అపహరించవలెనని కొందరు ప్రయత్నిస్తున్నారు. మా తండ్రి యేలాటి అప్పు లున్నూ చేసియుండలేదు. నగదు ఆస్తి వున్నందున అప్పుచేయవలసిన ప్రమేయం లేదు. అతడు ఆస్తిని యేలాటి పరాధీనము చేసినను చెల్లవని యిందు మూలమున తెలియజేయడమైనది.

రాయదుర్గం మునుస్వామి.

---

మద్రాసు కార్పొరేషన్

## నోటీసు

ఈ క్రింది కాంట్రాక్టు పనులకు వేర్వేరుగా పంపే సీల్డ్ టెండర్లను రిప్పన్ బిల్డింగ్సులో 1947 ఆగస్టు 19 వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలవరకు కమిషనరు స్వీకరిస్తారు. ప్రతి టెండర్‌కు నిర్ణీతమైన ఫారమునే ఉపయోగించాలి. టెండర్ ఫారమును ఫారము ఒకటికి రు. 1/-చొప్పున స్పెషల్ ఇంజనీరుకు చెల్లించి, వాటిని పొందవచ్చును. ప్రతి టెండర్‌తోను, ఈ క్రింద ఆయా కాంట్రాక్టుల ఎదుట సూచించిన టెండర్ డిపోజిటును కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించినట్లు ఒక రసీదుమకూడా చేర్చి పంపాలి:

| | టెండర్ డిపోజిట్టు రూపాయలు |
|---|---|
| (1) డి. ఎం. నం. 156 10,000 పారలు స్లేకెడ్ లైమ్ సరఫరా | 100/- |
| (2) డి. ఎం. నం. 157 3 లక్షల 2" చేంబర్‌లో కాల్చిన ప్లాట్ ఫారం మోల్డెడ్ ఇటుకలు సరఫరా | 1,000/- |
| (3) డి. ఎం. నం. 158 2,00,000 మునుపు ఒకటి న్నర అంగుళం 1½" ఇటుక గిండి సరఫరా | 500/- |
| డి. ఎం. నం. 159 2,000 మునుపు ఒరుగులు [illegible] సరఫరా | 50/- |
| డి. ఎం. నం. 160 1,00,000 మునుపు ఒకటి [illegible] సరఫరా | 200/- |

[illegible] బిల్డింగ్స్, మద్రాసు, 8, ఆగస్టు 1947. డి. నరసింహం. కమీషనరు.

---

**జవహర్‌లాల్ ఆత్మకథ**

రు. 10-0-0

తెలుగు అనువాదము, ముదిగంటి జగన్నాథ శాస్త్రి [illegible] 'గ్రంథమండలి'. తణుకు ప. గోదావరిజిల్లా.

---

**ఆమ్మకమునకు - వివేకన స్థలములు**

సూర్యారావుపేటలో ఖామగుడి ప్రక్క [illegible] పేట తోటలో. వివరములకు: శ్రీ కోట గిరి వెంకయ్యగారు, చర్చి స్క్వేరు, జగన్నాథ కాకినాడ.

---

## దక్కన్

**ఆదు బీడీలనే వాడుడు**

పూర్వర ప్రఖ్యాతిగాంచిన మైసూరు, విప్పాలి, పంతకాపూడు, ఆలంపూరు మొదలగు పట్టణముల యొక్క పొగాకులతో తయారు చేయబడినవి. సర్వజన యోగ్యమైన బీడీలు అన్ని చోట్ల దొరకును. ఒక్కసారి వాడి చూచిన మీకే తెలియును.

సోల్ ఏజంటు:

**కండే సూర్యనారాయణ,**

ఖమ్మంమెట్టు — — నైజాం

---

భారత
స్వాతంత్ర్య దినోత్సవ
కేలండరు

18"×12" అంగుళాల సైజులో 13 దేశీయ నాయకులతో వెలువడినది

100 కేలెండర్లు రు. 20/-

ఆర్డరుతో 25% అడ్వాన్సు పంపవలెను

జీవన్‌లాల ఏజెన్సీలు - రాజమండ్రి

---

## మద్రాస్ గవర్నర్ సర్ ఆర్చిబాల్డ్ నై

మద్రాసు, ఆగస్టు 8—

మద్రాస్ గవర్నర్ సర్ ఆర్చిబాల్డ్ నై నేడు ఉదయం దక్షిణమండల పర్యటన ముగించుకొని మద్రాస్ తిరిగివచ్చారు.

గవర్నర్ దంపతులు శ్రీరంగం దేవాలయం లోకి పోయినప్పుడు దేవునికి అలంకరించే రత్నాల ఆభరణాలు చూచారు. రంగనాథస్వామికి తొడిగేనవరత్నాల అంగీని చూచారు. వేయి స్తంభాల మండపం ఎక్కి శ్రీరంగం దీవిని కోటలను చూచారు.

గవర్నరు దంపతులు వెళ్లబోయేముందు దేవాలయపు ఏనుగులు వాటి తుండములతో పేరి గౌరవించినవి.

---

# ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1947 ఆగస్టు 10, ఆదివారం

## స్వాతంత్ర్య భానూదయవేళ - 5

బానిసత్వం పోనున్నది; స్వాతంత్ర్యం రానున్నది.

ఇది అందరికీ ఆనందోత్సవానికి సమాన కారణమేగాని, స్వాతంత్ర్యం విషయమై వివిధ వ్యక్తులకు—వివిధ వర్గాలకు— విరుద్ధాభిప్రాయాలుండక తప్పదని మనం గుర్తించాలి.

పరజాతి పరిపాలన తొలగిపోవడమే స్వాతంత్ర్యమైతే, స్వాతంత్ర్యాన్ని గురించి ద్వివిధాభిప్రాయాలకు తావేలేదు.

కాని, స్వాతంత్ర్యం అంత పరిమితార్థం గలది కాదు; అంత పరిమిత ప్రయోజనం కలది కూడా కాదు.

పైగా, పరజాతి పరిపాలన నిశ్చయంగా బానిసత్వమైనప్పటికీ, స్వజాతి పరిపాలన అన్ని సందర్భాలలో, అన్ని సమయాలలో— విధిగా స్వాతంత్ర్యంకాదు కూడా.

కొన్నికొన్ని ఘట్టాలలో స్వజాతి పరిపాలన, పరజాతి పరిపాలన కంటె దుస్సహ బానిసత్వంగా పరిణమించవచ్చు కూడా.

అంచేత స్వాతంత్ర్యాన్ని గురించి పరజాతి పరిపాలనకు స్వస్తి జరగడానికి మించిన—అంతకంటె నిర్దిష్టమైన— అంతకంటె విస్పష్టమైన—నిర్వచనాన్ని మనం నిర్ణయించుకోవాలి.

మనం కోరదగిన—మనం కోరవలసిన, స్వాతంత్ర్యం స్వరూపాన్ని నిర్ణయించుకునే సందర్భంలో మన దేశ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొనడం ప్రధాన కర్తవ్యం.

మనది పేదదేశం; అతి పేద దేశం. ప్రపంచం మొత్తంపై మన దేశాన్ని మించి దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నది లేదు.

ఈ దుర్భర దారిద్ర్యం వల్లనే మన దేశంలో ఆయుఃప్రమాణం అతి స్వల్పం; మరణ సంఖ్య అత్యధికం. శిశుమరణాల రూపంలో గర్భశోకం మనదేశంలో నున్నంతగా దేనిలో లేదు.

తిన తిండికి, కట్ట గుడ్డకు, నిలవ నీడకు—చివరికి నీటికికూడా మనకు కరవే! అయినప్పుడు మనకు ఆరోగ్య మెక్కడిది? ఆనంద మెక్కడిది?

నిజానికి మనది జీవితం కాదు మనుగడ. మనం బ్రతకడం లేదు; దాన్ని ఎలాగో వెళ్ళమార్చుకుంటున్నాము.

అశేష ప్రజానీకం ఇంతటి ఘోర దీనావస్థలో వుండగా, కొద్దిమంది —బహు కొద్దిమంది— రాజాధిరాజులలో సయితం అసూయను రేకెత్తించగలపాటి ఐశ్వర్యంతో తులతూగుతున్నారు. దుర్భర దారిద్ర్యం వలెనే, భోగభాగ్యాలు కూడా మనదేశంలో కానవచ్చినంతగా మరి ఎక్కడను కానరావు.

ఈ వైపరీత్యానికి స్వస్తి చెప్పనిది స్వాతంత్ర్యం కాగలదా?

బ్రిటిష్‌వారితో పాటుగా కొన్ని వర్గాలవారు మన ప్రజలను ఇంత కాలంగా యథేచ్ఛగా దోచుకున్నారు. ఈ దోపిడిని అరికట్ట గలిగినప్పుడే, దీనితోపాటు మొత్తం జాతీయ సంపత్తిని దశగుణంగా— కాదు, సహస్రాధికంగా— అభివృద్ధి చేసి, దానిలో ప్రతిపౌరుని భాగస్వామిగా చేసినప్పుడే, మనకు వాస్తవంగా స్వాతంత్ర్యం సిద్ధించినట్టు!

ఆకలిగొన్నవానికి భగవంతుడు సాక్షాత్కరించవలసింది, అన్నం రూపంలోనే అని ఒక సందర్భంలో గాంధీజీ పలికి వున్నారు.

మన జాతికి జాతి ఆకలిగొని వున్నది. దానికి స్వాతంత్ర్యం సాక్షాత్కరించవలసింది అన్నరూపంలోనే. మనది వెలితి బ్రతుకు. మనకు స్వాతంత్ర్యం ప్రసన్నం కావలసింది సుభిక్ష, సమృద్ధి రూపాలలోనే!

పెట్టుబడిదారులకు మరింతగా లాభాలు, చదువుకున్నవారికి మరి కొన్ని ఉద్యోగాలు, పదవీ వ్యామోహం గలవారికి దాని పరితృప్తికి బహుళావకాశాలు—ఇంత మాత్రమే అయితే, ఆగస్టు 15 వ తేదీని జరగనున్నది స్వాతంత్ర్య భానూదయం కాదు.

---

## బియ్యాల రేషన్

### తగ్గించబడదని మద్రాసు ప్రభుత్వ ప్రకటన

మద్రాసు, ఆగస్టు 8—

మలబారు, కోయంబత్తూరు, సౌత్ కెనరాజిల్లాలలో బియ్యం రేషన్ అరఔన్సులు చేస్తారని కొన్ని పత్రికలు ప్రకటించిన వార్తలు నిజంకాదని ప్రభుత్వంవారు ఈ క్రింది ప్రకటన చేశారు:—

బియ్యం రేషన్ అరఔన్సులు చేయాలనే ఉద్దేశం ప్రభుత్వంవారికి లేదు. రాష్ట్రంలో చాలా తక్కువ బియ్యం నిల్వలో ఉన్నమాట నిజం; అయితే ఇతరప్రాంతాలనుంచి బియ్యం దిగుమతి కాబడే సూచనలు కూడా కన్పించడంలేదు. అయితే అధికంగా బోనస్ ఇస్తామని ప్రభుత్వంవారు ప్రకటించడంవల్ల రాష్ట్రంలో ధాన్య సేకరణ అధికంగా జరుగుతున్నది. ఇలాగే ఇకముందు కూడా అధికంగా ధాన్య సేకరణ జరుగుతుందనే నమ్మకం ప్రభుత్వంవారికి ఉన్నది. ప్రతి జిల్లాలోనూ ఇదివరకు అమలుజరుపుతున్న రేషనింగును ఇకముందు కూడా అమలుజరపాలని, ప్రభుత్వంవారు పట్టుదలతో ఉన్నారు.

**మద్రాసులో బియ్యాల నిలవలు**

మద్రాసు, ఆగస్టు 8—

మద్రాసునగరంలో మూడువారాలకు సరిపోయే బియ్యం నిల్వలోఉన్నవని తెలుస్తున్నది. ఇదివరకటికంటె ప్రస్తుతపు నిల్వల ఎక్కువేనట.

గుంటూరులోకూడా మూడు వారాలకు సరిపోయే ఆహారధాన్యాలు నిల్వలో ఉన్నవనికూడా తెలుస్తున్నది.

---

## బ్రిటన్‌కు రాదల్చుకొన్న భారతీయ విద్యార్థులు

### తగిన ఏర్పాటులేనిదే రాకూడదని డాక్టర్ హింగోరానీ హెచ్చరిక

లండన్, ఆగస్టు 8—

ఆస్పత్రులలో శిక్షణపొందేనిమిత్తం బ్రిటన్‌కు రాదల్చుకొన్న భారతీయ మెడికల్ విద్యార్థులను ఉద్దేశించి హార్లేస్ట్రీట్‌లోని ప్రఖ్యాత నేత్రవైద్య నిపుణుడు డాక్టర్ ఆర్. యు. హింగోరానీ ఇలా ఒక ప్రకటన చేస్తున్నారు.

"బ్రిటిష్ ఆస్పత్రులలో ప్రవేశం దొరుకుతుందనే ఆశతో ఇంకా అనేకమంది భారతీయ మెడికల్ విద్యార్థులు ఈ దేశం వస్తున్నారు. ఇక్కడ వారు వృధాగా దరఖాస్తులను పెడుతూ నెలలతరబడి తమకాలం వ్యర్థం చేసుకుంటున్నారు. చివరకు వారు వుండడానికి వసతిఎక్కడ దొరికితే అక్కడ పరీక్షలకు చదువవలసివస్తున్నది. ప్రాక్టికల్ ట్రెయినింగ్ పొందడానికికూడా వీరికి పరిస్థితు లేమాత్రం అనుకూలంగా లేవు.

"బ్రిటన్‌లోని ఆస్పత్రులన్నీ జనసమ్మర్దంతో కిటకిటలాడుతున్నవని, బ్రిటిష్ మెడికల్ విద్యార్థులకే వాటిలో ప్రవేశం దొరకడం లేదని భారతదేశంలో గ్రహించడం లేదు.

"ఈ పరిస్థితి ఇంకా ఇలాగ ఒకసంవత్సరం వరకు వుంటుంది. బ్రిటన్‌లో విద్య నభ్యసింపదల్చుకున్న భారతీయవిద్యార్థులు తాము చేరదల్చుకొన్న విద్యాలయాలలో ప్రవేశం దొరుకుతుందో లేదో ముందు ఇండియా హైకమీషనర్ ద్వారా ప్రయత్నించి తగిన యేర్పాట్లు చేయించుకుని గాని ఇక్కడికు రాకూడదు."

---

## రాయచూరులో సత్యాగ్రహం

రాయచూర్, ఆగస్టు 8—

హైదరాబాద్ దీక్ష దిన సందర్భంలో ఇక్కడ రామశాలా మైదానంలో జరిగిన బహిరంగసభలో రాయచూర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ గుడిహాళ్ హనుమంతరావు, శ్రీ ఆర్. జి. జోషి, శ్రీ సోమపంటి నారాయణప్పగారలు ప్రభుత్వ నిషేధాజ్ఞలను ధిక్కరించి సత్యాగ్రహం చేశారు. ఈ సందర్భంలో పోలీసువారు జోక్యం కలిగించుకోలేదు. [illegible] మూడు [illegible] న్యాయవాదులు కోర్టులు వెళ్లడం మానివేశారు.

---

కరాచీ, ఆగస్టు 7—

విభజనను గురించిన వివాదాలను పరిష్కరించగల మధ్యవర్తి సంఘంలో పాకిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధిగా లాహోరు హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ మహమ్మద్ ఇస్మాయిల్ నియమింపబడినట్లు అభిజ్ఞవర్గాలవలన తెలుస్తున్నది.

---

1 వ పేజి తరువాయి

## క్షామ ప్రమాదం

గలవు కాబట్టి ఆహార సమస్య విషయంలో ఇండియాలో దక్షిణమండలానికి ప్రస్తుతం వున్నంతబాధ బెంగాల్‌కు వుండబోదు.

**వర్షాభావంమూలంగా పంటల నష్టం**

అసలు ఇదివరకే బూజు తెగుళ్లమూలంగా గోధుమపంటలకు విపరీతంగా నష్టం సంభవించి వున్నది. అది అలావుండగా రాజపుత్రస్థానం, పంజాబ్, గుజరాత్, కథియవార్ ప్రాంతాలలో ఈసారి వర్షాభావంమూలంగా పంటలు నష్టమైనవి. అందువలన అక్కడి విషమపరిస్థితి మరీ తీవ్రతరమౌతున్నది. అక్కడ ప్రస్తుతం ఎంతనష్టం సంభవించిందో ప్రభుత్వానికి ఇంకా తెలియలేదు. అయినా, అక్కడి నష్టాన్నిగురించి వివరాలు తెలుసుకోడానికి, ఇక్కడి ఇబ్బందులు తీరే ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

రానున్న రెండు నెలలలో విదేశాలనుంచి దిగుమతి కాగల ధాన్యాదుల పరిమాణాన్ని లెక్కవేసుకుని చూడడమైనది. ఇదికాక, బైటనుంచి తెచ్చుకోనిదే అవసరంగా ధాన్యాదులు చేరగల అవకాశం కనిపించడంలేదు. అందువలన దేశప్రజలు ప్రస్తుతం స్వదేశంలో పండిన ధాన్యాదుల మీదనే పూర్తిగా ఆధారపడవలసి వుంటుంది. ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కోడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషిచేయాలి. ప్రభుత్వ యత్నాలకు ప్రజలు సహకారంచేయాలి. ఇలా జరిగితే తప్ప, ఈ ప్రమాదాన్ని నివారించడం కష్టం. దేశంలో అసలే క్లిష్టంగావున్న ఆహారపరిస్థితి ఇతర సమస్యల మూలంగా క్లిష్టతర మొనర్చబడినట్లు తెలుస్తున్నది.

**ఉప్పు కొరత**

యు. పి., ఢిల్లీ, బీహార్‌లలో ప్రజలను ఉప్పు కొంత మిక్కిలి పీడిస్తున్నది. పుష్టికరమైన ఆహారానికి నిత్యం కొంత ఉప్పునుకూడా సేవించడం ముఖ్యావసరం. ఇదివరకే ప్రజలు అనేక ఆహార పదార్థాల వాడుకను తగ్గించుకోవలసి వచ్చింది. ఆట్టి పరిస్థితిలో తగినంత ఉప్పును తప్పనిసరిగా వాడవలసి వస్తుంది. కొన్ని రాష్ట్రాలలో ఉప్పుపై కంట్రోల్ తొలగించబడినందున, తత్ఫలితంగా వాటి బ్లాక్‌మార్కెట్ వ్యాపారం పెచ్చుపెరిగిపోతున్నదట.

ప్రస్తుతం రవాణ సౌకర్యాలు చాలకపోవడం కూడా కొంతవరకు ఉప్పు కరువుకు కారణమట. ఈ సమస్యవల్ల ధాన్యాదుల రవాణకు కూడా తీవ్ర విఘాతం కలిగింది. సరకుల రవాణ సందర్భంలో ధాన్యాదులకే ప్రథమావకాశం ఇవ్వాలనే ఏర్పాటు వున్నప్పటికీ అవసరమైనప్పుడు కావలసినన్ని వేగన్లు లభించడంలేదట. యుద్ధకాలంలో ఎడతెరిపి లేకుండా వేగన్లను వాడడం మూలంగా అవి చెడిపోవడమే ప్రస్తుతం వేగన్ల కొరతకు కారణమట. అందువలన అరిగిపోయిన ఇంజన్లను, వేగన్లను తీసివేసి, తగినన్ని కొత్తవాటిని ప్రవేశపెట్టడానికి పాద్యపడకున్నదట.

**ఇన్‌ఫ్లేషన్ ఫలితం**

దేశంలో ఇన్‌ఫ్లేషన్ నానాటికి అధికమౌతున్నది. బొగ్గుధర ఇదివరకే పెరిగిపోయింది. త్వరలోనే వస్త్రాలధరలుకూడా పెరిగే సూచనలు కనిపిస్తున్నవి. అన్నంతరవాత ప్రజలకు ముఖ్యావసరమైనవి ఇవి రెండే. వీటి రెండింటి ధరలు హెచ్చిందంటే తత్ఫలితంగా ఆహార పదార్థాల ధరలుకూడా పెరుగుతాయి. దీనిమూలంగా వచ్చే రెండు నెలలలోను పరిస్థితిలో పెద్ద మార్పు కనిపించకపోవచ్చు. కాని, ముమ్ముందు వీటి విషమఫలితాలు ప్రజలను చాలా పీడించగలవు. ఆహారపదార్థాల ధరలు, ప్రజావసరమైన సరకుల ధరలు చరవర పెరిగినప్పుడు ధాన్యసేకరణ మరీ క్లిష్టతరం కాగలదు. దక్షిణ ఇండియాలో ధాన్యానికి ప్రభుత్వం నిర్ణయించిన ధరకన్న హెచ్చుధరను వ్యవసాయదారు కోరుతున్నారు. క్రమేణా ఇతర ప్రాంతాలలోని వ్యవసాయదారులుకూడా ఇదేరీతిగా హెచ్చుధర కోరవచ్చు.

---

## రాష్ట్రీయ అభివృద్ధి ప్రణాళికలు

### అనుకొన్న కేంద్రప్రభుత్వ సహాయం అందకపోవచ్చు

బొంబాయి పునర్నిర్మాణశాఖామంత్రి వివరణ

సూరత్, ఆగస్టు 8—

దేశంలో పరిస్థితులు మారిపోవడంవల్ల దేశాభివృద్ధి ప్రణాళికలనిమిత్తం ఇదివరలో కేంద్రప్రభుత్వం వాగ్దానంచేసిన ఆర్థికసహాయం యావత్తు తప్పకలభిస్తుందని రాష్ట్రప్రభుత్వాలు ఆశపెట్టుకోరాదని భారత ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకు తెలియజేసింది.

నేటిసాయంకాలం జరిగిన సూరత్ వాణిజ్య మండలి సమావేశంలో ఈ విషయం వెల్లడిస్తూ యుద్ధానంతర పునర్నిర్మాణ శాఖామంత్రి శ్రీ ఎల్. యం. పటీల్ ఇలాఅన్నారు:

"ఈ ప్రకటనవల్ల బొంబాయిరాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలకేమీ అంతరాయంకలగదు. రాష్ట్రీయ యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమంకొరకు బొంబాయిప్రభుత్వం 89 కోట్ల రూపాయలను వెచ్చించడానికి నిశ్చయించింది. ఈ మొత్తంలో 17½కోట్లమాత్రమే కేంద్రప్రభుత్వం చేవాగ్దానం చెయ్యబడింది. స్వయంపోషకములైన ప్రణాళికలను ఆధారంలో, పెట్టేనిమిత్తం రాష్ట్రప్రభుత్వం అప్పు చెయ్యవలసివస్తున్నది. ఈ అభివృద్ధి ప్రణాళికలనిర్వహణానికి అవసరమైన ధనాన్ని సంపాదించగలననే ప్రభుత్వం విశ్వసిస్తున్నది."

సూరత్ వాణిజ్యమండలి అధ్యక్షుడు మిస్టర్ బహుభాయి జరివాలా మంత్రికి స్వాగతమిస్తూ, ఆర్థికాభివృద్ధి సక్రమంగా జరిగేనిమిత్తం పట్టణాలలోని చిన్న చిన్న పరిశ్రమలు అభివృద్ధి నొందడానికి తగిన అవకాశం యివ్వబడాలని, ప్రభుత్వం వాటికి తప్పకుండాసహాయం చెయ్యాలని విజ్ఞప్తిచేశారు.

---

## పాకిస్థాన్ అవతరణ

### కరాచీలో సమధిక సన్నాహాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 8—

కరాచీలో పాకిస్థాన్ డొమినియన్‌కు ఆగస్టు 13, 14 తేదీలలో అధికారాన్ని అప్పగించడానికై ఒక పెద్ద కార్యక్రమం తయారు చేయబడింది.

ఈ సందర్భంగా వెలువడిన ప్రభుత్వప్రకటన ఈ క్రిందివిధంగా తెల్పుతున్నది:

"ఆగస్టు 13 వ తేదీ బుధవారంనాడు వైస్రాయి మౌంట్‌బాటెన్ సతీసమేతంగా పలం విమానాశ్రయంనుంచి బయలుదేరి కరాచీకి సాయంకాలం 5 30 నిమిషాలకు చేరుకుంటారు. కరాచీ విమానాశ్రయంలో సింధు ప్రధాని, ఇతరమంత్రులు మౌంట్‌బాటెన్ దంపతులకు స్వాగత మిస్తారు. రాత్రి 8-30 నిమిషాలకు గవర్నమెంటుహౌసులో విందు, ఆ పిమ్మట 10 గంటలకు ఆహ్వానసభ జరుగుతాయి.

"ఆగస్టు 14 వ తేదీ గురువారం ఉదయం 9 గంటలకు గవర్నమెంటుహౌసునుంచి వైస్రాయి దంపతులు రాజ్యాంగపరిషత్తుభవనానికి వెళ్ళుతారు. అక్కడ వైస్రాయికి సైనికమర్యాద జరుగుతుంది. రాజ్యాంగపరిషత్తు అధ్యక్షుడు వైస్రాయికి స్వాగతమిస్తారు.

"రాజ్యాంగ పరిషత్తులో మౌంట్‌బాటెన్ అధికార ప్రదానంగురించి ప్రకటన చేస్తారు."

అధ్యక్షుడు వైస్రాయికి సమాధానంగా ప్రకటన చేస్తారు.

9-40 నిమిషాలకు వైస్రాయి దంపతులు రాజ్యాంగపరిషత్తునుంచి బయలుదేరుతారు. ఆయన గౌరవార్థం 31 ఫిరంగులు ప్రేల్చబడగలవు.

పిమ్మట, మౌంట్‌బాటెన్, జిన్నాలు కలిసి ఒకేకారులో కూర్చుని కరాచీనగరంలో కొన్ని రాజమార్గాలవెంట వెళ్ళుతారు. రెండవకారులో మౌంట్‌బాటెన్ సతి, జిన్నా కుమార్తె కూర్చుంటారు. దారిపొడవునా రాయల్ ఇండియన్ నౌకాదళం సైనికులు, బ్రిటిష్, ఇండియన్ కాల్బలసైనికులు, రాయల్ వైమానికులు పహరా వుంటారు.

వైస్రాయి, జిన్నా, తదితరులు 10-5 నిమిషాలకు గవర్నమెంటు హౌసుకు వస్తారు. వైస్రాయి దంపతులు ఉదయం 11 గంటలకు గవర్నమెంటు హౌసునుంచి బయలుదేరి, 11.30 నిమిషాలకు విమానాశ్రయంనుంచి బయలుదేరి, సాయంకాలం 3-30 నిమిషాలకు ఢిల్లీ చేరుకుంటారు.

**పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తు**

కరాచీ, ఆగస్టు 8—

పశ్చిమ పంజాబు కాంగ్రెస్ అసెంబ్లీ పార్టీ నాయకుడు భీమసేన్ సచార్, ఏ. ఎన్. గుజ్రాల్‌లు పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తుకు హాజరుకావడానికి నేడు లాహోరునుంచి కరాచి చేరారు.

వీరు వచ్చిన రైలులోనే ఆరుగురు ముస్లిం లీగ్ సభ్యులు వచ్చారు. వీరిలో సర్దార్ షౌకత్ హయత్‌ఖాన్, షేక్ కర్మత్ అలీఖాన్ లు వున్నారు.

పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తుసభ్యులు మొత్తం 69 మందిలో 58 మంది 10 వ తేదీ ఆదివారం నాటి తొలి సమావేశానికి హాజరు కాగలరని భావించబడుతున్నది.

వారందరు రేపటికి కరాచీ చేరుకోగలరు. కాంగ్రెస్ సభ్యులు, లీగ్ సభ్యులు తమతమపార్టీల నాయకులు మున్నగువారిని ఎన్నుకోడానికి వేర్వేరుగా సమావేశాలు జరుపుతారు.

పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు త్వరలో తన పని ముగించగలదని భావించబడుతున్నది.

**పరిశోధక శాఖ వుద్యోగి**

అలీఘర్, ఆగస్టు 7—

అలీఘర్ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ అజీజ్ అహమ్మద్ పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తులో పరిశోధక శాఖోద్యోగిగా నియమించబడినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

**కరాచీలో చుంద్రిగర్**

కరాచీ, ఆగస్టు 8—

పాకిస్థాన్ ప్రభుత్వంలో వాణిజ్య శాఖామంత్రి ఐ. ఐ. చుంద్రిగర్ నేడు న్యూఢిల్లీనుంచి కరాచి చేరారు.

**పాకిస్థాన్ ప్రభుత్వంలో ఉద్యోగాలు**

ఆహారశాఖ కార్యదర్శిగా సర్ హ్యూబర్ట్ నియామకం

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 8—

ఇండియా గవర్నమెంటులో జోక్టు, విమాన తపాలాశాఖ కార్యదర్శి సర్ హెరాల్డ్ హ్యూబర్ట్, పాకిస్థాన్ ప్రభుత్వంలో ఆహార, వ్యవసాయశాఖ కార్యదర్శిగా నియమించబడినట్లు తెలుస్తున్నది.

హైదరాబాదు సంస్థానం సప్లయి శాఖామంత్రి వి. గ్రిగ్సన్ పాకిస్థాన్‌లో ఆహారశాఖ కమిషనర్‌గా నియమించబడ్డారు. వ్యవసాయశాఖ డిప్యూటీ కార్యదర్శి అజీజ్ అహమ్మద్ తూర్పు బెంగాల్‌కు ప్రధాన కార్యదర్శిగా నియమింపబడ్డారు.

**ఇండియా, పాకిస్థాన్‌ల హైకమిషనరు**

కరాచీ, ఆగస్టు 7—

ఆగస్టు 15 వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవాలలో పాల్గొనడానికి స్వయంగా ఇండియా, పాకిస్థాన్‌లు సకాలంలో పరస్పరం హైకమిషనర్లను నియమించుకోగలవు. ఈ కమిషనర్ల పేర్లు ఈ వారంలోనే ప్రకటింపబడగలవు.

**లండన్‌లో పాకిస్థాన్ హై కమిషనర్**

న్యూఢిల్లీ, ఆగస్టు 8—

లండన్‌లో ప్రథమ పాకిస్థాన్ హైకమిషనర్‌గా హబీబ్ రహిమ్ తూలా నియమించబడినట్లు తెలుస్తున్నది.

---

## ఇండియా, పాకిస్థాన్‌ల సమైక్యత

### డాక్టర్ పట్టాభిగారి వివరణ

కాశీ, ఆగస్టు 7—

భారతదేశంలో నూటికి 25 వంతులు మాత్రమే గల ముస్లిములు ప్రత్యేక పాకిస్థాన్ రాజ్య సంస్థాపనను వాంఛిస్తే, పాకిస్థాన్‌లో వుండగల నూటికి 30 మంది మహమ్మదీయేతరులు సమైక్య భారత వర్గాన్ని అర్థించడానికి హక్కు వున్నది. హిందూస్థాన్‌లో పాకిస్థాన్ సంస్థాపనకు, పాకిస్థాన్‌లో హిందూస్థాన్ సంస్థాపనకు ఉద్యమాలు ప్రారంభం కావడంతో పాకిస్థాన్ వాదులు సత్యాన్ని తెలుసుకొని దేశవిభజన ఎంత అస్వాభావికమైనదో గుర్తించగలరు." అని నేడిచ్చట జరిగిన బహిరంగసభలో ఉపన్యాసం పూర్తి కాగానే ఒకరు వేసినప్రశ్నకు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు సమాధాన మిచ్చారు.

సరిహద్దురాష్ట్రంలో పఠానిస్థాన్ సంస్థాపనోద్యమం ఎంతవరకు సముచితమైనదని ప్రశ్నించగా, కాంగ్రెసు తటస్థవైఖరి దాల్చినపుడు రెఫరెండంలో ముస్లింలీగ్‌కు నూటికి 50 9 ఓట్లు మాత్రమే వచ్చినవని, దీనినిబట్టి కాంగ్రెసు ఏమాత్రం ప్రయత్నించివున్నా రెఫరెండం ఫలితాన్ని పూర్తిగా మార్చగలిగివుండేదని స్పష్టపడిందని డాక్టర్ పట్టాభి అన్నారు.

## పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు

### జిన్నాయే అధ్యక్షుడుగా వుండగలడట

కరాచీ, ఆగస్టు 8—

మిస్టర్ జిన్నా పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తు అధ్యక్షుడుగానే వుంటాడని లీగ్‌వర్గాలవారు తలపోస్తున్నారు.

పాకిస్థాన్ డొమినియన్ చెయ్యబోయే ప్రథమ చర్య మిత్రరాజ్యసమితి ఆమోదాన్ని పొందడానికి ప్రయత్నించడం: ఇందుకోసం పాకిస్థాన్ ప్రధమమంత్రి ఒకరు వాషింగ్టన్‌కు వెళ్లగలరు.

పాకిస్థాన్ ప్రచారక కార్యాలయం పని ప్రారంభించడానికి త్వరితంగా యేర్పాట్లు జరుగుతున్నాయి.

పాకిస్థాన్‌ప్రభుత్వంకూడా ఆగస్టు 15 వ తేదీ తరువాత స్టాంపులపై తనముద్ర వేసుకుంటుంది.

## శ్రీమతి విజయలక్ష్మి

### ఇంకా సుస్తీగానే వున్నదట

(మన విలేఖరి)

మాస్కో, ఆగస్టు 8—

ఇండియా రాయబారి కార్యాలయోద్యోగులే నేడు మాస్కోలో అధికంగా ఆకర్షించబడుతున్నారు. గ్రాండ్ హోటల్స్‌నుంచి నగరంవరకు అనేకసార్లు తిరుగుతున్నారు. రాయబారిణి శ్రీమతి విజయలక్ష్మిపండిట్ ఇంకా సుస్తీగానే వుంది.

ఆమె గొంతు పూర్తిగా బొంగురు పోయింది. ఆమె వైద్యుడే మందు ఇస్తున్నారు. విన్నంతా శ్రీమతి విజయలక్ష్మి పండిట్ విశ్రాంతి తీసుకొన్నది.

## అమ్మకం పన్ను హెచ్చింపు

### మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం

మద్రాసు, ఆగస్టు 8—

మద్రాసు మంత్రివర్గ సమావేశం నిన్నసాయంకాలం సెక్రటేరియట్‌లో జరిగింది. అమ్మకాలపై విధించే పన్నును హెచ్చించడాన్నిగురించి ఈ సమావేశంలో చర్చలు జరిగినవని, దీనికిగాను మద్రాసు జనరల్ సేల్స్‌టాక్సు ఆక్టులో కొన్ని సవరణలు చేయాలని నిర్ణయం జరిగిందని తెలుస్తున్నది.

రేపు జరుగు మంత్రివర్గ సమావేశంలో ఈ విషయాన్నిగురించిన అంతమనిర్ణయం జరుగుతుందని కూడా తెలుస్తున్నది. సవరణలకు మంత్రివర్గం వారు రేపు అంగీకారం చూపితే, సెప్టెంబరులో జరుగు అసెంబ్లీ సమావేశంలోనే ఆ సవరణలతో కూడినబిల్లును ప్రభుత్వంవారు ప్రవేశపెడతారని తెలుస్తున్నది. మంత్రివర్గంవారు చేయు సవరణల ప్రకారం ఆ బిల్లును ఆక్టోబరు 1 నుంచే అమలులో పెట్టాలనే నిర్ణయం ప్రస్తుతంలోనే జరిగిందట అయితే ఈ బిల్లును సెలెక్టుకమిటీవారు పరిశీలించవలసి ఉన్నది గనుకనూ, సెప్టెంబరు మూడవవారంలోగాని అసెంబ్లీ సమావేశం జరగదు గనుక, ఆక్టోబరు 1 నుంచి ఈ బిల్లు అమలుజరపడానికి ప్రయత్నిస్తారని కూడా తెలుస్తున్నది.

## యూరప్ ఆర్థికదుస్థితిపై చర్చ

వాషింగ్టన్, ఆగస్టు 8—

యూరప్ ఆర్థిక పరిస్థితినిగురించి చర్చించడం కోసం వచ్చే ఆటం రాలుకాలంలో అమెరికన్ కాంగ్రెస్ ప్రత్యేక సమావేశం జరపనున్నదని అమెరికన్ ఆర్థిక ఉపమంత్రి మిస్టర్ విలియం క్లేటన్ వాషింగ్టన్‌నుంచి సూచించినట్లు నమ్మకంగా తెలుస్తున్నది.

మిస్టర్ క్లేటన్ గతవారంలో పశ్చిమ యూరప్‌లోని ముగ్గురు ప్రధాన అమెరికన్ రాయబారులతో సంప్రదింపులు జరిపిన పిమ్మటనే ఈ సూచన చేశారట.

---

## గాంధి మహాత్ముడు

నవఖాలీకి ప్రయాణం

పాట్నా, ఆగస్టు 8—

గాంధీజీ నేటి సాయంకాలం ఢిల్లీ ఎక్స్‌ప్రెస్సులో కలకత్తా బయలుదేరారు. ఎక్స్‌ప్రెస్ ఒక గంట ఆలస్యంగా వచ్చింది.

బీహార్ ప్రభుత్వ ఆర్థికశాఖామంత్రి శ్రీ ఎ. ఎన్. సిన్హా, విద్యామంత్రి శ్రీ బి. ఎస్. వర్మ, అభివృద్ధిశాఖా మంత్రి డాక్టర్ సైయద్ మహమూద్ గాంధీజీకి రైలుస్టేషనులో వీడ్కోలు యిచ్చారు.

**పాట్నాలో**

గాంధీజీ నవఖాలీ వెళ్లతూ నేటి వుదయం పాట్నా వచ్చారు. మిస్ మనుగాంధీ, శ్రీమతి ఆవాగాంధీ మొదలైనవారు గాంధీ వెంట వచ్చారు.

దారిపొడుగున, ప్రతిస్టేషనువద్ద ప్రజలు దర్శనం ఇవ్వవలసిందని ఇబ్బందిపెట్టడంవల్ల గాంధీజీ అర్ధరాత్రివరకు సరిగా నిద్రపోలేదు. ఆతరువాత కొంత విశ్రమించారు.

గాంధీజీ బీహార్ అభివృద్ధిశాఖామంత్రి సైయద్ మహమూద్ ఇంట బసచేశారు. కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ మహామాయా ప్రసాద్, శ్రీమతి మృదులా సారాభాయిగారలు గాంధీజీకి స్టేషనులో స్వాగత మిచ్చారు. తరువాత కుడు, ప్రభుత్వము అన్యధా భావించకపోతే, ఖాలీలో దాదాపు రెండువారాలుండి, తర్వాత అందులో కొన్నిరోజులు గడుపుతానని సాయంకాలం జరిగిన ప్రార్థన సమావేశంలో గాంధీజీ అన్నారు.

## కలకత్తాలో గాంధీజీ

కలకత్తా, ఆగస్టు

గాంధీజీ నేటివుదయం 7-15 కు ఢిల్లీ ట్రైన్‌లో పాట్నానుంచి కలకత్తా వచ్చారు. ట్రైన్ 1¼ గంట ఆలస్యంగా వచ్చింది.

గాంధీజీ వెంట మిస్ మనుగాంధీ, అవాగాంధి వచ్చారు.

పశ్చిమబెంగాల్‌రాష్ట్ర ప్రధాని డాక్టర్ చంద్రఘోష్‌కు రాజకీయ కార్యదర్శి శ్రీ ప్రసాద్ చౌధురి (ఎం. ఎల్. ఎ.) శ్రీ ఖాదీ ప్రతిష్ఠాన్ అధ్యక్షుడు శ్రీ సతీశ్ చంద్ర గుప్త మొదలైన ప్రముఖులు గాంధీజీకి స్టేషనువద్ద అఖండస్వాగత మిచ్చారు. రైల్వే కార్మిక వర్గం పక్షాన కలకత్తా రైల్వే వర్కర్స్ ఉద్యోగికూడా రైలుస్టేషనుకు వచ్చి రయారు.

గాంధీజీ ప్రస్తుతం సోదేపూర్ ఆశ్రమం చేశారు.

కలకత్తా, ఆగస్టు

గాంధీజీ నవఖాలీ యాత్ర విషయంలో క్రమం ఇంకా నిర్ణయించబడలేదని, నవఖాలీలోని శరణార్థులకు ఒకటి రెండు రోజులు గాంధీజీ వెళ్లగలడని తెలుస్తున్నది.

## ఫారెస్టు శాఖోద్యోగ

### మద్రాసు లోసర్వీసులో ఉండేవారి పట్టిక

మద్రాసు, ఆగస్టు

అటవీశాఖలో పనిచేస్తున్న యూరోపియన్ ఉద్యోగులంతా ఆగస్టు 15 వ తేదీనాటికి ఉద్యోగాలను వదలివేస్తారు. ఇంక మిగిలిన ఈ క్రింది ఇండియన్ ఉద్యోగులు ఈ రాష్ట్రం అటవీశాఖలో పనిచేస్తారు.

మిస్టర్ జె. ఎ. మాస్టర్, డి. కె. రావు, ఆర్. రంగనాథన్, కేశవన్ ఉన్నినాయర్, ఎన్. శర్మ, ఎమ్. డి. పహాసి, ఎన్. కె. రాజు, ఎన్. ఆర్. రావు, వి. ఎస్. కుప్పుస్వామి, కె. పింగ్, కె. టి. మాథ్యూస్, ఎస్. [illegible], ఇ. ఎ. లాన్‌రాడో, ఎన్. ఎస్. జేట్, ఎ. ఖాన్, జె. బెనర్జీ, వి. ఎస్. కృష్ణస్వామి, పి. వెంకటరమణి, ఎ. హమీద్‌ఖాన్.

**పశువైద్యశాఖ**

పశువైద్యశాఖకు డైరెక్టరుగా ఉన్న టి. జె. హర్లీ మాత్రం ఆపదవిలోనే ఉంటారు. పశువైద్యశాఖలో ఈయన ఒక్కడే యూరోపియన్ ఉద్యోగి.

**చీఫ్ ఇంజనీర్**

చీఫ్ ఇంజనీర్‌గా నున్న మిస్టర్ ఆర్. మాకిన్‌తోష్ ఆగస్టు 15 తర్వాత వెళ్ళిపోతారు. గనుక ఆ ఉద్యోగానికి మరొకరిని నియమించరాదని, ఆ ఉద్యోగిని అధికంగా నియమించడం అనవసరమని మద్రాసుప్రభుత్వంవారు నిర్ణయించారని తెలుస్తున్నది. భవనాల రక్షణలకు సంబంధించినంతవరకు ప్రధాన ఇంజనీర్‌గా పైపదవిని [illegible] మిస్టర్ మాకిన్‌తోష్ నిర్వహించారు. అయితే ఇకముందు ఈ ఉద్యోగి నిర్వహించేపని ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్, రహదార్ల ఇంజనీరు చేస్తూవుంటారట. ఉద్యోగాల పునర్నిర్మాణవిషయంలో సూచనలు చేయడానికిగాను నియమింపబడిన మంత్రివర్గ ఉపసంఘంవారు ఈ సందర్భంలో చేసినసూచనను ప్రభుత్వంవారు అంగీకరిస్తూ ఈ నిర్ణయం చేశారని తెలుస్తున్నది.

అయితే ప్రస్తుతం చేసిన ఏర్పాటుగనుక సరిపాలనకు కావలసినవ్యవహారాలకిత్యా కష్టంగాకనిపిస్తే మరల తిరిగి మార్పుజరపడానికి వీలుంటుందనికూడా తెలుస్తున్నది.

**మిగిలినవారి జీత, భత్యాలు**

ఈ రాష్ట్రంలో ఆగస్టు 15 తరువాత పనిచేసే ఐ. సి. ఎస్. ఉద్యోగులకు ఇదివరకు ఇచ్చే జీతాలు, సెలవులలో ఏమీ మార్పుండదని తెలుస్తున్నది. అయితే జీతాలవిషయంలో రాష్ట్రప్రభుత్వంవారు చేసే మార్పులు నూతనంగా ఉద్యోగాలలో ప్రవేశించేవారికి మాత్రమే వర్తిస్తవిగాని పూర్వంనుంచి పనిచేసేవారికిమాత్రం వర్తించవని తెలుస్తున్నది.

**కరువు భత్యాలు**

ఇంక కొంతకాలం మాత్రమే ఉద్యోగం చేసి రిటైరు కాబోయే ఉద్యోగులు ఆగస్టు 15 వ తరువాతకూడా పనిచేస్తూ ఇదివరకు లాగానే కరువుభత్యాలుకూడా పొందడానికి ప్రభుత్వం వారు అంగీకరించారని తెలుస్తున్నది.

ఈ ఉద్యోగులకు భారతదేశంలోని అన్నిరాష్ట్రాలవారు ఒకేవిధంగా కరువుభత్యాలు ఇచ్చేఏర్పాటు చేయవలసిందని మద్రాసుప్రభుత్వంవారు కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశారట.

# అట్లీ ప్రభుత్వ విజయం

## ఆర్థికదుస్థితి నివారణకు ప్రత్యేకాధికారాల సాధన

### రెండవసారి చర్చ సందర్భాన "సప్లయిల సర్వీసుల బిల్లు"కు కామన్సు ఆమోదం

లండన్, ఆగస్టు 8—

బ్రిటన్ ఆర్థిక విషమ పరిస్థితిని తొలగించగలగడానికి వీలిచ్చే అత్యవసరాధికారాలను సాధించడానికి తాను సాగించిన పోరాటంలో విజానికి నేడు లేబర్ ప్రభుత్వం విజయం సాధించింది.

1940 లో నాజీలనుంచి డన్‌కర్క్ దగ్గర బ్రిటిష్ బలాలకు ఘోర పరాజయం సంభవించిన సమయంలో అప్పటి ప్రధాని మిస్టర్ విన్‌స్టన్ చర్చిల్ ప్రభుత్వాని కివ్వబడిన అధికారాలతో సరితూగగలవి సప్లయిల, సర్వీసుల బిల్లు"లో చేర్చబడినవి. ఈ బిల్లుపై నేడు రెండవసారి వారీగా చర్చ జరిగింది.

చర్చ పూర్తికావడానికి ముందు బిల్లును తిరస్కరిస్తూ కన్సర్వేటివ్ ప్రతిపక్షంవారు ప్రతిపాదించిన సవరణకు 251 మంది అనుకూలంగాను, 148 మంది వ్యతిరేకంగాను వోటు చెయ్యడంతో అది వీగిపోయింది.

రెండవసారి చర్చ జరగడంతో ఒక గట్టు [illegible]ను అధిగమించినట్లు లేబర్ ప్రభుత్వం భావిస్తున్నప్పటికీ సోమవారంనాడు కామన్సుసభలో మూడవసారి చర్చకు ప్రతిపాదించబడినప్పుడు కన్సర్వేటివులు తిరిగి తీవ్ర విమర్శకు దిగవచ్చునని అనుకొంటున్నారు.

బుధవారంనాడు పార్లమెంటు వాయిదా పడక పూర్వమే ప్రభువుల సభలో దీనినిపంపి ఆమోదింపజేయాలని ప్రభుత్వం తలస్తుంది.

కన్సర్వేటివ్ ప్రతిపక్ష నాయకుడు మిస్టర్ చర్చిల్ నేడు ఈ బిల్లును తీవ్రంగా [illegible] "ఇది నియంతృత్వ ప్రభుత్వంవలె వ్యవహరించడానికి అనుమతించవలె ప్రతిపాదన అంతర్యం. అంతకుమించి ఉ" అని మిస్టర్ చర్చిల్ అన్నారు.

"ప్రధాన కారకుడైన మిస్టర్ మారిసన్ "రక్తం చిందించ ద్వారా విప్లవంగొనివచ్చే కుట్రను దేనినీ" తాము [illegible] లేదన్నారు.

"ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు, [illegible] జీవిత విధానానికి ముప్పుతెచ్చిపెట్టేదిగా ఈ బిల్లునువిమర్శిస్తూ మిస్టర్ చర్చిల్ ఇలా అన్నారు:"

రక్తపాతం జరగడం లేదన్నమాటే [illegible] యుద్ధంనుంచి సంభవించే అనర్థాలన్నీ మించిన అనర్థాలుకూడా నేడు మన [illegible] సంభవిస్తున్నాయి. ప్రభుత్వ ప్రతిపాదనల [illegible] పార్లమెంటు, చిరకాలంగా అది అనుభవిస్తున్న అధికారాలు రద్దుకాగలవనే సూచన ఉన్నది."

ఇదునీతి నెదుర్కొనడానికి బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ తలపెట్టిన చర్యలకు ముఖ్యంగా పార్లమెంటులోని ప్రధాన లేబర్ సభ్యులనుంచే ప్రతిబంధకాలు ఇప్పటికీ కలుగుతున్నవి. మిస్టర్ అట్లీ తన ప్రతిపాదనలలో ధనికవర్గాలకు హెచ్చు లాభాలు పంచవలదనీ, ఆర్జించవలదనీ విజ్ఞాపనచేస్తూ కార్మికులనే విశేషంగా త్యాగం చెయ్యవలసినదిగా కోరడని కొంతమంది సభ్యులు ఫిర్యాదు చేస్తున్నారు. సుమారు 100 మంది సభ్యులు సోమవారంనాడు పార్టీ సమావేశం జరపవలసిందని కోరారు. సోమవారంనాటి పార్టీ సమావేశం పెద్ద పంచాయతీగా పరిణమించగలదని రాయిటర్ విలేఖరి తెలుపుతున్నారు

ప్రభుత్వ చర్యలలో పెక్కు, పూర్తిగా నెరవేర్చబడడంలేదని లెబర్‌పక్ష సభ్యుడు మిస్టర్ హెచ్. జి. హగిన్ అన్నారు.

ప్రతిపక్షం తరపు వాదాన్ని సర్ డేవిడ్ మాక్స్‌వెల్ ఫెయీ ముగిస్తూ 1945 చట్టంలో రెండు ప్రధాన రక్షణ నిబంధనలను—పరిశ్రమల కంట్రోల్, కార్మికసేవకు ఆదేశం—ఈ రెండు ఆవరణలో పెట్టబడినవనే విషయాన్ని మరిచి పోరాదన్నారు.

#### ప్రభుత్వ సమాధానం'

చర్చకు హోంశాఖామంత్రి మిస్టర్ చుటర్ ఈడే సమాధానమిస్తూ తాము ఇప్పుడు పొందగోరుతున్న అధికారాలు 1495 చట్టంలో లేవన్నారు.

సోమవారం సమావేశంలో మూడవసారి చర్చ జరిగిన పిదప బిల్లు ప్రభువుల సభకు పంపబడుతుంది.

## ఆంగ్లో-సోవియట్ వాణిజ్య సంభాషణలు

### పునః ప్రారంభానికి యత్నాలు

లండన్, ఆగస్టు 8—

బ్రిటిష్, సోవియెట్ ప్రభుత్వాలు రెండూకూడా తిరిగి వాణిజ్యవిషయిక సంభాషణలను కొనసాగించడానికి ప్రయత్నిస్తున్నవని నేటి రాత్రి లండన్‌లో విశ్వసనీయంగా తెలియవచ్చింది.

వాణిజ్య సంభాషణలు పునఃప్రారంభించబడాలని సోవియెట్ ప్రభుత్వం బ్రిటన్‌ను కోరిందని ప్రకటించబడిన పిమ్మట ఇటీవల మాస్కోకు వెళ్లివచ్చిన బ్రిటిష్ ప్రతినిధివర్గ నాయకుడు విదేశ వాణిజ్యశాఖామంత్రి అయిన మిస్టర్ హారోల్డ్ విల్సన్ బ్రిటన్ తిరిగి యీ సంభాషణలను కొనసాగించడానికి పూనుకొంటున్నదని తెలియజేశారు.

అమెరికా ఒత్తిడివల్ల సంప్రతింపులను పునఃప్రారంభించడానికి బ్రిటన్ నిరాకరించిందన్న వార్తను ఖండిస్తూ ఆతడిలా అన్నాడు.

"ఉభయపక్షాలుకూడా సంప్రతింపులను తిరిగి ప్రారంభించాలనే వాంఛిస్తున్నవి. కాని, 1941 నాటి సివిల్‌సప్లయిల ఒడంబడిక ప్రకారం ఆగస్టు 1 వ తేదీ వరకు సోవియట్ ప్రభుత్వం నిర్వహించవలసిన బాధ్యతలనింకా పూర్తి గావించ లేదు. కనుక, సోవియట్ ప్రభుత్వం తన వాగ్దానాలను పూర్తిగా చెల్లించుకొనే వరకు ఈ సంప్రతింపులను ఆరంభించడానికి వీలులేకుండా పోతున్నది."

ఇప్పుడు జరగవలసిన ఒడంబడికకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాలను పరిష్కరించినట్లయితే వాణిజ్య వ్యవహారాలను గురించి సంప్రతింపులు ప్రారంభించగలమని సోవియట్ ప్రభుత్వం బ్రిటన్‌కు తెలియజేసినట్లు తెలుస్తున్నది. ఆర్థిక వ్యవహారాల పరిష్కారం విషయంలోనే గతమాసం ఉభయప్రభుత్వాల మధ్య సంప్రతింపులు విఫలమైపోయాయి. ఈ కొత్త సోవియట్ ప్రతిపాదనసుబట్టి చూడగా సంప్రతింపులను తిరిగి ప్రారంభించడానికి గల అవకాశమేమీ కనబడదు.

## అమెరికన్ విదేశ విధానం

### సెప్టెంబరులో ట్రూమన్ చే అతి ప్రధాన ప్రకటన?

వాషింగ్టన్, ఆగస్టు 8—

అమెరికా విదేశాంగ విధానం గురించి ప్రెసిడెంటు ట్రూమన్ సెప్టెంబర్‌నెల మొదటివారంలో ప్రధాన ప్రకటన చెయ్యగలడని భావింపబడుతున్నది.

రయోడి జనీరోలో అఖిల అమెరికా రక్షణ సమావేశంలో ప్రెసిడెంటు ట్రూమన్ ఉపన్యసిస్తూ ప్రకటన చెయ్యగలడని వైట్ హౌస్‌లో సన్నిహిత సంబంధంగల వారంటున్నారు.

### ఓడరేవుల [illegible] గుర్తింపు

మద్రాసు, ఆగస్టు 8—

ఆగస్టు 15 వ తేదీ తర్వాత మద్రాసు ప్రభుత్వంవారు [illegible] "[illegible]"ను [illegible] రనికూడా తెలుస్తున్నది.

# ఆగ్నేయఆసియాకు ముప్పు

## పరిష్కారానికి అంతర్జాతీయ విచారణ సంఘ నిర్ణయమే శరణ్యమని సూచన

### డచ్-ఇండొనీసియన్ వివాదం మూలంగా అని లండన్ 'టైమ్సు' హెచ్చరిక

లండన్, ఆగస్టు 8—

ఇండొనీసియా వివాదం విషయంలో అసలు అక్కడి వాస్తవిక పరిస్థితులను తెలుసుకొనడానికి ఒక అంతర్జాతీయ విచారణ సంఘాన్ని నియమించవలసిన తనసూచనను లండన్ 'టైమ్సు' పత్రిక నేడు పునరుద్ఘాటిస్తూ ఈస్టిండీస్ దీవులలో రాజకీయ, ఆర్థిక పునఃప్రతిష్ఠాపన జరగకుండా ఫాసిజం ఛాయలుగల సిద్ధాంతాలను అనుసరించే కొందరు వ్యక్తులు వాదిస్తున్నట్లు డచ్చివారు ఆరోపిస్తున్నారనీ, డచ్చి ఆరోపణల నిజానిజాలు తెలుసుకొనడానికైనా అంతర్జాతీయ విచారణ సంఘం పరిశీలన అవసరమని అన్నది.

"టైమ్సు" పత్రిక తన సంపాదకీయ వ్యాసంలో ఇంకా ఇలా వ్రాసింది:

"న్యాయరీత్యా మిత్రరాజ్య సమితికి ఈ వ్యవహారంలో జోక్యం కలిగించుకోవలసిన పనిలేదని నెదర్లెండ్స్ ప్రభుత్వం వాదించకుండా తన పట్టుదలను సడలించవలసివుంది.

"యుద్ధవిరమణ ఉత్తరువును ఇండొనీసియనులు ఉల్లంఘించారని డచ్‌వారు, డచ్‌సైన్యాలు అతిక్రమించినవని రిపబ్లికనులు పరస్పరం ఆరోపణలు చేసుకొంటున్నారు. ఉభయపక్షాలను ఏకం చెయ్యడానికి వీలుగా వెంటనే చర్య తీసుకోనట్లయితే తిరిగి యుద్ధం ప్రజ్వలించకమానదు.

"అలా ఉభయపక్షాలు ఏకం కాదగువర్త్య ఏవిధంగా వుండాలన్న సూత్రంవిషయంలో ఉభయపక్షాలమధ్య తీవ్రవిభేదాలు వ్యాపించివున్నవి.

"మిత్రరాజ్య ప్రణాళిక రెండవ సూత్రాన్నిబట్టి తనకు గల పరిమితాధికారాన్ని భద్రతాసంఘం గుర్తిస్తూ తన ఆదేశాన్ని మూడు అంశాలకే కేంద్రీకరించింది.

ఉభయపక్షాలనూ యుద్ధం మానమంది. తమ వివాదాన్ని మధ్యవర్తి నిర్ణయంద్వారాగాని, తదితర శాంతియుత విధానాలద్వారాగాని పరిష్కరించుకోమన్నది. పరిష్కార ప్రయత్నాలను తమకు తెలుపుతూ వుండమంది.

కొన్ని రాజ్యాలు ఇంతకంటె ఎక్కువగా ఆదేశించే అధికారం భద్రతా సంఘానికి లేవనిగా, మరికొన్ని రాజ్యాలు ఈ ఆదేశాలు అంతప్రయోజనకరం కావాల వన్నారు.

భద్రతా సంఘం స్వయంగా జోక్యం కలిగించుకోవాలని ఆసియా రాజ్యాలు ఒత్తిడి పెరుగుతున్నవి భద్రతా సంఘ సభలో ఓడిపోయిన రష్యా ప్రతిపాదనను ఇండియా నిన్న తిరిగి ప్రతిపాదిస్తూ ఉభయపక్షాల సేనలను తమ పూర్వస్థానాలకు లరలిపోవలసినదిగా భద్రతాసంఘం ఆదేశించాలన్నది.

దుండగీంద్ర ఆల్లరులతో ఇప్పటికే కల్లోలితమైపోయిన ప్రాంతాన్ని తిరిగి వారిపరం చెయ్యడానికి దోహదమిచ్చే ఈ చర్య సమంజసంకాదని మా మతం.

"న్యాయదృష్ట్యా డచ్చివారి చర్య నిరాక్షేపణీయమైనదే కావచ్చుకాని ఈ సందర్భంలో యోచించవలసిన విషయాలు అనేకం వున్నవి. ఆసియారాజ్యాలన్నీ ఇండొనీసియన్ రిపబ్లిక్‌ను బలపరుస్తున్నవి.

"వివాదంలోని గుణదోషాలకు సంబంధించిన కారణాలను పురస్కరించుకొని యూరప్ సామ్రాజ్యవాదశక్తులకూ నవ ఆసియాజాతీయ శక్తులకు మధ్య సంఘర్షణ జరుగుతున్నట్లు భావిస్తున్నవి.

"ఈ సందర్భంలో ఉచితానుచితాలను నిర్ణయించడానికి ఒకటే మార్గంవుంది. అది అంతర్జాతీయ పరిశీలన.

ఒట్టరీత్యా దీనికి అంగీకరించే బాధ్యత డచ్ ప్రభుత్వానికి లేకపోవచ్చు. కాని తమ యోగక్షేమాలదృష్ట్యానేమి, ప్రాచ్య పాశ్చాత్య రాజ్యాల సంబంధ బాంధవ్యాల దృష్ట్యానేమి దీనికివారు అంగీకరించక తప్పదు.

"ఇప్పుడు ఆగ్నేయ ఆసియాలో శాంతికే ప్రమాదం సన్నిహితమై వుంది. మిత్రరాజ్యసమితి ఇండొనీసియా వివాద పరిష్కారానికై మహత్తర బాధ్యతను నిర్వహించడంలో ఈ స్వల్ప మైన అభ్యంతరానికి వదలుకొనడానికి నెదర్లెండ్స్ ప్రభుత్వం సిద్ధపడగలదనే మేము ఆశిస్తున్నాం."

# న్యూయార్క్‌లో షారియర్

## విమానాశ్రయందగ్గర అఖండ స్వాగతం: మధ్యాహ్నం 'హేంప్‌షైర్' భవనంలో పత్రికా ప్రతినిధుల సభ జరుపుతానని ప్రకటన

### ఇతరదేశాల పంచాయితీకి డచ్‌వారి వైముఖ్యం

న్యూయార్క్, ఆగస్టు 8—

ఇండొనీసియా పరిస్థితిని గురించి మిత్రరాజ్యసమితికి సర్వవిషయాలను విపేదించడంకోసం ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రభుత్వం తరపున ప్రత్యేక రాయబారిగా బయలుదేరివెళ్ళిన మాజీ రిపబ్లిక్ ప్రభుత్వ ప్రధాని డాక్టర్ సుతన్ షారియర్ నిన్న రాత్రి రెండుగంటలకు కెయిరోనుంచి విమానంలో ఇక్కడకు వచ్చాడు.

విమానాశ్రయం దగ్గర పెక్కుమంది ఇండొనీసియనులు, భారతప్రభుత్వ ప్రతినిధులు, అరబ్ లీగ్ ప్రతినిధులు ఆయనకు స్వాగతమిచ్చారు.

తాను బసచేస్తున్న "హేంప్‌షైర్" భవనంలో మధ్యాహ్నం పత్రికాప్రతినిధుల సమావేశం జరుపుతానని డాక్టర్ షారియర్ అన్నాడు.

#### పంచాయితీ నిర్ణయానికి డచ్చి వైముఖ్యం

హేగ్, ఆగస్టు 8—

ఇండొనీసియా వివాదంలో ఇండియా ప్రతిపాదించినట్లు భద్రతాసంఘం నియమించదగు అంతర్జాతీయ విచారణసంఘం పంచాయతీకి (ఉభయపక్షాల వాదాలను విని చేసేతీర్పు) గాని, మరేదేశం మధ్యవర్తిత్వం నిర్ణయానికిగాని నెదర్లెండ్స్ ప్రభుత్వం సమ్మతించదని నేటిరాత్రి ఇక్కడ అధికారపూర్వకంగా తెలుస్తున్నది.

యుద్ధవిరామపు ఒడంబడికను ఉభయపక్షాలు సక్రమంగా పాటించడాన్ని మిత్రరాజ్య సమితి పర్యవేక్షించడానికి నెదర్లెండ్స్ ప్రభుత్వం వ్యతిరేకించదనే వార్తపై వ్యాఖ్యానించడానికి ఈ వర్గం నిరాకరించింది.

#### మిత్రరాజ్య సమితికి బోర్నియో సూచన

బటేవియా, ఆగస్టు 8—

పశ్చిమ బోర్నియోకు డచ్ ప్రభుత్వాధికారులచే అధ్యక్షుడుగా నియమించబడ్డ పాంటియానాక్ సుల్తాన్ తాను ఆదివారంనాడు అమెరికాకు విమానంమీద బయలుదేరి వెళుతున్నానని, ఇండొనీసియాలోని రిపబ్లికన్ ప్రాంతాల స్థితిని మిత్రరాజ్యసమితికి, అమెరికన్ ప్రజలకు తెలియజేయుటమే తన ప్రయాణంలోని అంతర్యమని నేడు ప్రకటించాడు.

నాటాలిం ఫెడరల్ ప్రభుత్వంలో ప్రాధాన్యం ద్వారా ఇండొనీసియన్ రిపబ్లిక్ ఫెడరేషన్‌లో చేరగల ఇతర రాజ్యాలతో సహకరించవలెనని తాను ఆశిస్తున్నానని తూర్పు ఇండొనీసియా ప్రభుత్వం మకాస్సర్ నుంచి ప్రకటించింది.

స్వపరిపాలనాధికార సమన్వితమైన తూర్పు ఇండొనీసియా ప్రభుత్వం ఆర్థికంగా రిపబ్లిక్‌పై ఆధారపడవలసివుంటుందని రిపబ్లికన్ ఉద్యోగులు అన్నారని కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

తూర్పు ఇండొనీసియాకు వ్యతిరేకంగా రిపబ్లిక్ ప్రతికూలప్రచారాన్ని మాని, లింగాడ్జటి ఒడంబడికపట్ల తూర్పు ఇండొనీసియన్ ప్రభుత్వదృక్పథాన్ని మన్నించగలనని వాగ్దానం చేసే పక్షంలో రిపబ్లిక్‌తో తాను సుహృద్భావ సంబంధ బాంధవ్యాలను నెలకొల్పుకొనడమేగాక, రాజకీయ నిర్బంధితులను విడుదల చేయగలనని కూడా రిపబ్లికన్ ప్రభుత్వం ప్రకటించింది.

## జాతీయ పతాకలు

### రాష్ట్ర క్షేమనిధి

మద్రాసు, ఆగస్టు 8—

మద్రాసు రాష్ట్ర క్షేమనిధి ప్రచారక ఉపసంఘం కార్యదర్శి శ్రీ ఎస్. నారాయణ్‌గారు ఈవిధంగా ప్రకటన చేస్తున్నారు:

"మద్రాసు రాష్ట్ర క్షేమనిధి సంఘం వారు పతాక దినోత్సవం జరిపి. రాష్ట్రప్రజలకందరికి 14, 15 తేదీలలో జాతీయపతాకలను విక్రయించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందువల్ల వచ్చే సొమ్ము నిరుపేదలకు, గాయపడ్డవారికి వినియోగింపబడుతుంది. ప్రజలు అత్యధిక సంఖ్యాకులుగా పతాకలను కొని, పతాకోత్సవం జయప్రదంగా జరిపి. పేదలకు సహాయం చెయ్యవలసిందని క్షేమనిధి సంఘంవారు కోరుతున్నారు."

లాహోర్, ఆగస్టు 7—

[illegible], ఢిల్లీ ప్రాంతాలలో జరిగిన రెండు చిన్నసంఘటనలు మినహా నేడు లాహోర్‌నగరం పూర్తిగా ప్రశాంతత వహించింది.

(మిగతా 4 వ కాలంలో)

యన్ అధినివేశ సేనలను సమగ్రంగా పరిపాలించగల ఇండియన్ యూనియన్ ప్రధాన కార్యాలయం నెలకొల్పబడదేవరకు. గూర్ఖాదళాల వ్యవస్థను, ఇండియా, పాకిస్తాన్ సేనల, ఉభయ అధివేశాలలోను వున్న బ్రిటిష్ సైనికుల వ్యవస్థకు బ్రిటిష్ సర్వసేనానే బాధ్యుడు.

# యుద్ధవిరమణ ఉత్తరువును డచ్చివారు ఉల్లంఘిస్తూపోతే, ఇండొనీసియాలో మరింత తీవ్ర భూదగ్ధవిధానం

బటేవియా, ఆగస్టు 8—

జావా మధ్యభాగంలోని టాంగుంగ్‌లో ఒక డచ్చి టాంకు ప్రవేశించి నెదర్లెండ్స్ పతాకాన్ని ప్రతిష్ఠించిందని ఇండొనీసియన్ రిపబ్లిక్ నేటిరాత్రి జోగ్జకార్తా రేడియోలో ప్రకటించింది.

సోమవారంనాటి అర్ధరాత్రినుంచి అమలులోకి వచ్చిన యుద్ధవిరమణ ఉత్తరువుకు వ్యతిరేకంగా డచ్చిబలాలు తూర్పు జావాలోని మంజాన్‌పై ముట్టడి జరిపినవని చెప్పి, ఈ ఉల్లంఘన చర్యలు నిలిచిపోని పక్షంలో తాము "భూదగ్ధ విధానాన్ని" ఇంకా తీవ్రంగా అనుసరించగలమని ఇండొనీసియన్ రిపబ్లిక్ స్పష్టపరిచింది.

డచ్ సైన్యాల చర్యల ఫలితంగా రబ్బర్, కాఫీ రిపబ్లికనులచే అపారంగా ధ్వంసం చెయ్యబడినవనికూడా జోగ్జకార్తా రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

జావా దక్షిణ కోస్తా పట్టణం గాంబోంగ్ నుంచి తూర్పుగా పురోగమించిన డచ్ సైన్యాలు ఆ పట్టణానికి తిరిగి వెళ్లిపోయినవనికూడా రిపబ్లిక్ ప్రకటన తెలుపుతున్నది.

## మధుర దీవిలో తీవ్ర పోరాటం

జావాకు ఈశాన్యంగావున్న మధుర దీవిలో అతిభీషణమైన పోరాటం జరుగుతున్నదని ఇండొనీసియన్ సైన్యాధికారులు జోగ్జకార్తా రేడియోలో ప్రకటించారు.

యుద్ధవిరమణ ఉత్తరువు జరిగిన రెండు రోజులకు పిమ్మట, ఆగస్టు ఆరవతేదీని డచ్చి సైనికులు పమికేశాన్ పట్టణాన్ని, మధురదీవి రాజధానీ నగరం బంగ్‌కాలాన్‌ను ఆక్రమించుకొన్నారనీ, బంగ్‌కాలాన్‌లో ప్రజలు నెదర్లెండ్స్ బలాలను ప్రతిఘటిస్తున్నారనీ వీరు ఆరోపించారు.

డచ్చిబలాలు నేటిఉదయం రెండుసార్లు యుద్ధవిరమణ ఉత్తరువు నతిక్రమించారని ఒక రిపబ్లికన్ ప్రభుత్వ ప్రతినిధి నేడు జోగ్జకార్తా రేడియోలోనే అన్నారు.

తూర్పు జావాలోని మలాంగ్ కొండప్రాంతం నుంచి రిపబ్లికన్ గోరిల్లాలు తిరోగమించిన పిదప ఆ ప్రాంతంలోనే చిక్కుపడిపోయిన ముగ్గురు బ్రిటిష్ పౌరుల అజాపజా తెలియలేదని బటేవియా డచ్చి అధికారులు అన్నారు.

యుద్ధ విరమణ ఉత్తరువుకు పిమ్మట 11 మంది డచ్ సైనికులు నిహతులైనారని, 27 గురు గాయపడ్డారని, ఒకరు కనిపించడం లేదని నేటి డచ్చి సైనిక ప్రధానకార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

సురబాయా పశ్చిమంగా డచ్చిబలాల అధీనంలో గల ఒక రేవుపట్టణంపై ఇండొనీసియనులు కాల్పులు సాగించారనికూడా ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

### ఆసుపత్రి ఉద్యోగుల ఆక్షేపణ

గత మంగళవారంనాడు డచ్ మిలిటరీ పోలీసులు బటేవియాలోని ఆసుపత్రిలో ప్రవేశించడంవల్ల, సెప్టెంబర్ 15 వ తేదీని ఆసుపత్రి భవనాలను ఆక్రమించుకొనడానికి డచ్ అధికారులు ప్రతిపాదించడంవల్ల డచ్ లెఫ్టినెంట్ గవర్నర్ జనరల్‌కు ఆసుపత్రిలోని 300 మంది నర్సులు, 50 మంది డాక్టర్లు ఆక్షేపణ తెలియజేశారు.

### రిపబ్లిక్ ప్రధాని వినతి

చైనీస్ ప్రజలతో సహకరించేవారి ఆస్తిపాస్తులను కాపాడవలసిందని ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రధాని రిపబ్లిక్ దేశభక్తులను ఉద్దేశించి రేడియోలో ఒక విజ్ఞప్తిని బ్రాడ్‌కాస్ట్ చేశారు.

## హాలెండ్‌కు యుద్ధసామగ్రి

### ఇండియాప్రభుత్వం ఉత్తరువు

న్యూఢిల్లీ, ఆగస్టు 8—

ఇండొనీసియాకు డచ్ వాణిజ్య నౌకలలో మిలిటరీలారీలు, తదితర యుద్ధసామగ్రి పంపబడగలదనే అనుమానంతో ఇండియా రేవులలోని కార్మికులందరూ డచ్ నౌకలకు ఏ సరకునుగాని చేర్చ నిరాకరించినట్లు తెలుస్తున్నదని నేడు ఇండియా ప్రభుత్వం ఒక ప్రకటనచేస్తున్నది.

ఇండియా ప్రభుత్వంతోను, తాత్కాలిక పాకిస్తాన్ ప్రభుత్వంతోను సంప్రతించినమీదట నెదర్లెండ్స్ ప్రభుత్వానికి అందజేయబడవలసివున్న మిలిటరీ సామగ్రిని కదపక స్తంభింపజేయవలసినదిగా ఉత్తరువులు చెయ్యబడినవనీ, ఇండియా రేవులలో ఇప్పుడున్న డచ్ నౌకలు ఆ సామగ్రిని గొనిపోవని సాయుధబలాల ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

# గూర్ఖా దళాల భవిష్యత్తు

## ఉభయ ప్రభుత్వాలకు ఒడంబడిక

న్యూఢిల్లీ, ఆగస్టు 8—

ప్రస్తుతం భారతసేనలలో భాగంగావున్న గూర్ఖాదళాల భవిష్యత్తును గురించిన ప్రధాన సూత్రాలపై బ్రిటిష్, భారత నేపాల్ ప్రభుత్వాలకు ఒక ఒడంబడిక కుదిరినట్లు నేడు అధికారరీత్యా ప్రకటించబడింది. ఈఒడంబడికలోని షరతులపైన, వివరాలపైన ఇంకా చర్చ జరుగవలసివుంది.

2, 6, 7, 10 గూర్ఖారైఫిల్స్‌లోని మొకటి రెండు దళాలు, వాటి సైనిక కేంద్రాలు బ్రిటిష్ ప్రభుత్వంక్రింద వుండడానికి ఏర్పాటుచేయబడింది. తక్కిన గూర్ఖా బెటాలియనులన్నీ, ఇండియన్ యూనియన్ సేనలోనే వుండగలవు. కాని, (యుద్ధకాలంలో నెలకొల్పబడ్డ) అన్ని రెజిమెంట్లకు చెందిన మూడవ,నాలుగవ దళాలు మాత్రం తాత్కాలికంగానే వుంటాయి. ఇండియన్ యూనియన్ ప్రభుత్వంక్రిందనైతే నేమి, బ్రిటిష్ ప్రభుత్వం క్రిందనైతే నేమి పనిచేయాలనే నిర్ణయం ఏ గూర్ఖాకు వర్తించదు.

బ్రిటిష్ ప్రభుత్వం క్రింద పనిచేయాలని సూచించిన 2, 6, 7, 10 గూర్ఖా రైఫిల్స్‌లోని 8 దళాలకూడా ఉద్యోగపు షరతుల సంతృప్తికరంగా వున్నప్పుడే పనిచేయవచ్చు. ఈ సందర్భంలో నేపాల్ ప్రభుత్వంతో సంప్రతించడానికి బ్రిటిష్, భారత ప్రభుత్వం రాయబార వర్గాలు త్వరలో నేపాల్ వెళ్లనున్నవి.

ఆగస్టు 15 వ తేదీనుంచి ఇండియన్ అధినివేశ ప్రభుత్వం క్రిందవున్న గూర్ఖాదళాలు భారత సేనాధిపతి అధికారంలో వుంటాయి.

పాకిస్థాన్‌లో అధినివేశం క్రిందవున్న గూర్ఖాదళాలు ఇండియన్ యూనియనుకు మార్చేవరకు పాకిస్థాన్ సేనాధిపతి అధికారంలో వుంటాయి. విదేశాలలోవున్న గూర్ఖాదళాలు బ్రిటిష్ సర్వసేనాని వశంలోవుంటాయి.

గూర్ఖాదళాలతోపాటు ఇండియన్ యూని

(మిగతా 7 వ కాలంలో)

# ఆగస్టు 15

భారతస్వాతంత్ర్య భానూదయంనాడే

## ఆంధ్రప్రభ నవమ జన్మదినోత్సవము

రాజమండ్రి శ్రీ గజలక్ష్మి సినిమాహాలులో రాత్రి 8½ గంటలకు జరుపబడును

అధ్యక్షులు:—మద్దూరి అన్నపూర్ణయ్యగారు.

ఉపన్యాసకులు:—శ్రీ దివాకర్ల వెంకటావధాని, బులుసు రామక్రిష్ణరావు. ఈతుపుగంటి రత్నమాంబ. కొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి. చుండి జగన్నాథం. [illegible] శాస్త్రి మొదలగు వివిధరంగాలలో ప్రఖ్యాతివడసిన హేమాహేమీలు. "ఆంధ్రప్రభ నేటి బహుళవ్యాప్తి"ని గూర్చి పోటీకై మేము అనుకొన్నదానికంటె వ్యాసాలు చాలా విపరీతంగా వచ్చినందున, నాలుగవ బహుమానంగా నార్ల వెంకటేశ్వరరావుగారి "కొత్తగడ్డ" పుస్తకాన్ని బహూకరిస్తాం.

వివిధ నాటక ప్రదర్శనాలు:—దేశభక్తిపూరితమైన ఉత్తేజవంతమునైన ప్రజారాజ్యం, తెలుగు జెండా:—ఈ రెండు నాటకాలలో రెండు రంగాలు. గయోపాఖ్యానంలో ఒక సీను. నార్ల వెంకటేశ్వరరావుగారి కొత్తగడ్డ ఏకాంకిక నాటిక ప్రదర్శించబడును. నటనా చాతుర్యమునందేగాక, తమ గాన మాధుర్యంచేత మిమ్ములను ఆనందతరంగ డోలికలలో ఉయ్యాల లూగించగల సమర్థులగు జొన్నలగడ్డ సీతారామశాస్త్రి సోదరులు, అప్పల నరసయ్య, రావులపర్తి ట్రూపు యీ ప్రదర్శనములో పాల్గొనుట యెంతో ముదావహము. ఇదియే నా హృదయపూర్వకమైన ఆహ్వానము.

ఇట్లు, భవదీయుడు, మ. వెంకటకృష్ణ, ఆంధ్రప్రభ ప్రతినిధి, రాజమండ్రి.


ప్రకటన

AIL AIRWAYS (INDIA) Limited

ప్యాసింజర్ — ఫ్రైట్

రాయల్ ఎయిర్ మెయిల్ సర్వీసులు

కలకత్తా :: విశాఖపట్టణం :: మద్రాసు :: బెంగుళూరు

ఎంక్వైరీ ఆఫీసు బుకింగ్ ఆఫీసు

1947 ఆగస్టు 10 వ తేదీ లగాయతు

ఈ క్రింది విలాసాలవద్ద రాత్రింబవళ్లు తెరువబడివుంటుంది

నం 9, మౌంట్‌రోడ్ మద్రాసు

టెలిఫోన్ : 84344 టెలిగ్రాములు : "AIRAID"

థామస్ కుక్స్ సబ్-ఆఫీసు

హోటలు కాన్నిమారా

ఉ. 8 నుంచి మ. 8 గం. వరకు టెలిఫోన్ : 86194



"గింజనుబట్టే మొక్క"

మంచిదైతే మొక్క మంచి దౌతుంది

పోచావారు ఎంచిన మేలు విత్తనాలే దండి.

పోచావారు ఫలవృక్షాలకు, పూలమొక్కలకు కూరగాయలకు. మేలు రకం విత్తనాలు. దుంపలు. మొక్కలు, ఉద్యాన కృషిపరికరాలు సరఫరా చేస్తారు.

కోరితే కేటలాగు ఉచితం

PESTONJEE P. POCHA & SONS LTD.
6 NAPIER ROAD, POONA
Pocha's Seeds Satisfy!



దేశాయిగారి
వనితా జీవక్

[illegible] బహిష్టు, శ్వేతరక్త ప్రదరములు, బుతువుల మొదలగు స్త్రీల గర్భాశయరోగములను గుణపరచును. బుడ్డి 1కి రు. 1-12-0

దేశాయిగారి
బ్రాహ్మీ ఆమ్లా

వెంట్రుకలు వృద్ధిపరచును. శిరస్సునకు చల్లదనమును యిచ్చును బుడ్డి 1కి 1-0-0

దొరకుచోట్లు —
బెజవాడ:— శ్రీ చంద్రశేఖరేశ్వర కంపెనీ.
రాజమండ్రి — [illegible] కంపెనీ
గుంటూరు:— బి. సత్యనారాయణరావు
ఏలూరు:— [illegible] మెడికల్ హాల్.
[illegible]:— [illegible]

దామోదర్ అండ్ కో
[illegible] — బెజవాడ

# బ్రిటిష్ టోరీవర్గాల కుట్రలు

## తిరిగి రాజ్యాధికార సంపాదనకై

ప్రొఫెసర్ హెరాల్డ్ జె. లాస్కీ

అట్లీ మంత్రివర్గం అధికారంలోకి వచ్చె.

మూడవ సంవత్సరం ప్రారంభం కాబోతున్నది. ఈ సంవత్సరారంభంలోనే దేశంలో ఆర్థిక మాంద్యస్థితి ఏర్పడడంచేత, తిరిగి అధికారాన్ని హస్తగతం చేసుకొనడానికై ప్రయత్నాలు చేయడానికి టోరీలకు అవకాశం చిక్కుతున్నది.

వచ్చే శీతకాలంలోగా బ్రిటన్ అత్యంత ప్రమాద పరిస్థితులను ఎదుర్కొనవలసివస్తుంది. డాలర్లు అదృశ్యమైపోతూవుండడంచేత, కార్మికుల కొరత ఏర్పడడంచేత, అతిముఖ్యమైన ఆహారం, బొగ్గు, కలప, ఉక్కు వగైరా వస్తువులు కొరతగావడంచేత అత్యంత క్లిష్టపరిస్థితులను బ్రిటన్ ఎదుర్కొనవలసివస్తుంది. కాని, బ్రిటన్ దిగుమతులను తగ్గించుకొనక విధిలేదు. అట్లీ ప్రభుత్వం అనేకమార్గాలను అనుసరించడం ద్వారా ఈ క్లిష్టపరిస్థితులను తప్పించాలని ప్రయత్నించింది. అయితే భవనాలనిర్మాణానికి, బొగ్గు పరిశ్రమకు, ట్రాన్స్‌పోర్టు, ఎలెక్ట్రిసిటీ పరిశ్రమలను జాతీయం చేయడానికై అట్లీ ప్రభుత్వం ఇస్తున్న విరామాలవల్ల సద్యఃఫలితం వుండబోదు కాగా, దాదాపుగా వచ్చే 12 నెలలు లేబర్ ప్రభుత్వం అనేక సాధక బాధకాలను ఎదుర్కొనవలసి వస్తుంది. ఆ పిదప లేబర్ ప్రభుత్వప్రణాళిక దిగ్విజయంగా సాగిపోవచ్చు. అందుచేతనే ఈ 12 నెలలలోగానే 1931 నాటి పరిస్థితులను కల్పించడానికై టోరీలు చాలాకృషి సాగించవచ్చు.

ఇంతవరకు టోరీ పార్టీ చేస్తున్నప్రచారం, లేబర్ ప్రభుత్వంపై అది సాగిస్తున్న విమర్శలు మొదలైనవన్నీ ఈ లక్ష్యంతోనే సాగించబడుతున్నట్లు తోస్తున్నది. అనాచరణయోగ్యములైన సిద్ధాంతాలను అమలుజరపడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తూవుండడంచేత, ప్రభుత్వం అసమర్థతవల్ల ప్రజలు అనవసరంగా బాధలకు లోనగుతున్నారని టోరీపార్టీ ప్రచారం చేస్తున్నది. ఇటీవల ముఖ్యంగా మిస్టర్ షిన్వెల్, మిస్టర్ స్ట్రాచీలపై అమిత విమర్శ ప్రారంభించింది. గృహిణుల సమావేశాలని ప్రచారం కావించబడుతున్న సమావేశాలకు ఉన్నిదుస్తులతో కుర్చీలోనుంచి దిగివచ్చి, ఏ వస్తువుకోసమైనా "క్యూ" (వరుసగా ఒకరివెనకాల మరొకరుమంచే పద్ధతి")లో నిలబడేవారి దుస్థితిపట్ల సానుభూతిని తెలుపుతూ వుంటారు. టోరీలు అధికారంలోనికి వచ్చిన మరునాడే ఈ "క్యూ" పద్ధతి పోతుందని, అనగా ధారాళంగా అన్ని వస్తువులు లభ్యం కాగలవని వీరివాదం. బ్రిటన్ సర్వనాశనమై పోతున్నదని జోస్యాలు చెబుతూ వుండడమే టోరీ పత్రికల నిత్యకృత్యం. విదేశీయులు ఈ కట్టుకథలను విని, తమ పార్టీపై సానుభూతి కలిగివుండగలరనే విశ్వాసమే టోరీలు ఈపైరీతి అవలంబించడానికి కారణం. లేబర్ ప్రభుత్వం పాటవం సన్నగిల్లిపోయిందని విదేశీయులు విశ్వసించగలరన్న భావమే దీనికి ముఖ్యకారణం.

ఇది కేవలం తొలి ఎత్తుమాత్రమే. అయితే బ్రిటన్ శక్తి ఉడిగిపోయిందని సోషలిస్టులు అసమర్థులై వ్యవహారాలను పాడుచేసినారని ప్రజలలో ద్వేషభావం కలిగించడానికి ప్రయత్నించడమే గాక, జాతీయం చేయబడిన పరిశ్రమలలో సమర్థులైనవారిని ఉన్నత పదవులలో నియమించడానికి మారుగా రాజకీయంగా తమకు సన్నిహితులైనవారికే మంత్రులు ఉద్యోగాలిస్తున్నారనికూడా టోరీలు ప్రచారం చేస్తున్నారు.

ఉద్యోగుల నియామక విషయంలో మంత్రుల అధికారాలను నిర్ణయించగలబిల్లు లార్డ్సుసభనుంచి ప్రతిపాదించబడితే, దానిని ప్రభుత్వం త్రోసిపుచ్చగలదనికూడా వారు ప్రచారం చేస్తున్నారు.

స్కాట్లండ్‌కు స్పెషల్ ట్రాన్స్‌పోర్ట్ బోర్డును నియమించడానికి ప్రభుత్వం నిరాకరించినపుడు, ప్రభుత్వాన్ని ఒక స్కాటిష్ లేబర్ పార్టీ సభ్యుడు సమర్థిస్తే అతడేదో ఒక ఉద్యోగానికి ఆశపడుతున్నాడని, అతడు మిస్టర్ బెవిన్ విదేశాంగ విధానాన్ని విమర్శిస్తే, ప్రభుత్వాన్ని వత్తిడిపెట్టియైనా మంత్రి కావలచి అతడిలా చేస్తున్నాడని ప్రచారం చేయడం టోరీ పత్రికలకు పరిపాటి అయింది.

నిజ మాలోచిస్తే, రాజకీయాలతో నిమిత్తం లేని ఉద్యోగాలలో నియమించబడిన లేబర్ పార్టీ సభ్యులు బహు కొద్దిమంది మాత్రమే. నిజానికి విదేశాలలో గల బ్రిటిష్ రాయబారులపై ఆధారపడవలసి రావడంచేతనే విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ అనేక ఇక్కట్లకు లోనవుతున్నాడు. విదేశాలలో గల బ్రిటిష్ రాయబారులందరు పాతకాలపు సామ్రాజ్య తత్వానికి అలవాటుపడి, కరుడుగట్టిన టోరీలుగా మారిపోయి వుండడమే ఇందుకు కారణం. గనులను జాతీయంచేసే సందర్భంలో నేషనల్ కోల్ బోర్డుకు తా నిష్టంవచ్చిన వారిని నియమించడానికి అవకాశం గలిగివుండి కూడా ఆ అధికారాన్ని ఆయన వినియోగించుకొనలేదని మిస్టర్ షిన్వెల్ నిశితంగా విమర్శించబడుతున్నమాట వాస్తవం. ఇందువల్లనే ఈ సమస్యను గురించి కామన్సుసభ చర్చించే అవకాశంకూడా లేకపోయింది.

ఒక మంత్రి ఎవరినైనా ఒకపదవిలో నియమిస్తే తనపక్షీయులకు ఆ ఉద్యోగం ఇచ్చాడని, కాగా పక్షపాతంతో వ్యవహరిస్తున్నాడని విమర్శించడం, ఒకవేళ అతడు ఎవ్వరినీ నియమించక పోతే తనపై గలబాధ్యతను తప్పించుకొనడానికి, అందుమూలంగా విమర్శను తప్పించుకొనడానికి అతడు ప్రయత్నిస్తున్నాడని వ్యాఖ్యానించడం పరిపాటి. ఇంతకీ తేలిందేమంటే మంత్రి ఏమి చేసినా ఏదో ఒకదురుద్దేశ్యంతో, ఆయన అవిచేసినట్లే లెక్క.

ఇక పౌరస్వత్వాలను వమ్ము చేయడానికి లేబర్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని చెప్పడానికి టోరీలు సాగిస్తున్న ప్రచారం ఇంకా విచిత్రంగా వుంది.

పత్రికల మంచి చెడ్డలనుగురించి ఒక విచారణసంఘం విచారణ సాగిస్తున్నది. పత్రికలకు న్యూస్ ప్రింట్ కోటా తగ్గించబడింది. ఇందుమూలంగా ఒక్కొక్క పత్రిక ఒక్కొక్క పేజీని తగ్గించవలసి వస్తుంది. తనపై పత్రికలు విమర్శలు చేయడానికి అవకాశం లేకుండా చేయడానికి న్యూస్ ప్రింట్ కోటాను ప్రభుత్వం తగ్గించిందని టోరీల ప్రచారం. ఒకవేళ అప్పటికీ ఒక పత్రిక ప్రభుత్వాన్ని విమర్శించడానికి పూనుకుంటే ఆ పత్రికనే ప్రభుత్వం నిషేధించివేయగలదని కూడా భయ పెట్టుతున్నారు. తగినంత నిల్వలేక పోవడంవల్ల న్యూస్ ప్రింట్ కోటాలను విధిలేక ప్రభుత్వం తగ్గించిందని వీరికి తెలియదు కాబోలు పాపం.

అయితే న్యూస్ ప్రింట్ ధారాళంగా సరఫరా చేయబడినపుడు ఆటపాటలకు సంబంధించిన వార్తలేతప్ప పత్రికలలో మరొకవార్తలు కన్పించనే కన్పించవు.

అయితే పత్రికలకు న్యూస్ ప్రింట్ కోటాను తగ్గిస్తూ ప్రభుత్వం అనేక ప్రణాళికలను ప్రచురించడానికి ఎంతో కాగితాన్ని ఖర్చుచేస్తున్నదని మరొక విమర్శ.

అయితే ఇక్కడ మనం ఇంకోసంగతి గమనించాలి. పత్రికల స్థితిగతులనుగురించి రాయల్ కమీషన్ విచారణ జరిపినపుడు మొదట సాక్ష్యమిచ్చిన ఒక జర్నలిస్టు తన పత్రిక యజమాని ఆ పత్రికలో ఎవరెవరి పేర్లు కనపడరాదో ఒక జాబితా తయారుచేసి తన కిచ్చాడని చెప్పాడు.

ఇక టోరీ ప్రచారానికి లార్డ్సు సభ చేస్తున్న దోహదం చాలావుంది. ఏ చట్టాన్నైనా తాను సవరిస్తే, ఆ సవరణను తప్పక ప్రభుత్వం తిరస్కరించగలదని తెలిసివుండి కూడా అనేక ముఖ్యమైన చట్టాలకు సవరణలు ప్రతిపాదించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజలలో ద్వేషభావాన్ని పురిగొల్పడానికి లార్డ్సుసభ దోహదమిచ్చింది.

### మిశ్రమ మంత్రివర్గ నిర్మాణానికి ప్రచారం

పైగా మిశ్రమ ప్రభుత్వ స్థాపన జరిగితీరాలని కూడా ప్రచారం సాగించబడుతున్నది. అట్లీ మంత్రివర్గంలో విభేదాభిప్రాయాలు లేకపోయినట్లయితే ఎన్నడో మిశ్రమ మంత్రివర్గం నిర్మించబడివుండేదని, మంత్రివర్గానికి కామన్సులోని లేబర్ పార్టీకి విభేదాలు కూడా వుండడం దీనికి ఒక కారణమనికూడా ప్రచారం సాగించబడుతున్నది. టోరీలసహాయం లేనిదే దేశానికి అవసరమైన ధనాన్ని తాను సేకరించజాలనని ప్రభుత్వానికి కూడా తెలుసునని మరికొన్ని వదంతులు. ప్రధాని పదవినుంచి అట్లీ వైదొలగగలడని, మిస్టర్ బెవిన్ ప్రధానియై దేశాన్ని రక్షించేనిమిత్తమై చర్చిల్‌తో కలిసి మిశ్రమ మంత్రివర్గాన్ని నిర్మించగలడని వేరొక వదంతి. అట్లీయే స్వయంగా, రహస్యంగా, మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పరచడానికి తానేదిచేయవలెనో వివరించవలసిందిగా ప్రతిపక్ష నాయకులను అడుగుతున్నాడని మరొక వదంతి.

1931 లో రామ్సే మాక్డొనాల్డ్ చేసినదానికంటె కూడా తీవ్రంగా, లేబర్ పార్టీని విచ్ఛిన్నం చేయనిదే తాను మిశ్రమ మంత్రివర్గాన్ని స్థాపించలేనని తప్ప మరొక సంగతి మిస్టర్ అట్లీకి తెలియనే తెలియదు. అయితే ఏం. మిశ్రమ మంత్రివర్గ నిర్మాణం టోరీలకు అత్యవసరం. వీరి కొక విధానమంటూ ఏదీ లేనేలేదు. పైగా దేశశ్రేయస్సుకై తాము పరిపాలనలోనికి రావడం అత్యవసరమని ప్రజానీకానికి టోరీలు విశ్వాసం కల్పించి

(మిగతా 5 వ పేజీలో)

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు
రాజమండ్రి
(మందులు ప్రసిద్ధముగ తయారుచేయువారు)

నారసింహలేహ్యము
(బంగారు చేరినది)




మేహములు, నిస్సాక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, పాండుమేహము మొదలగువాని నివారించి మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, ధాతుపుష్టిని కలిగించుటలో అత్యుత్తమమైనది. 2 డబ్బీలు వాడుడు. 20 తులములు డబ్బి రు. 3-4-0. వి. పి. ఖర్చి ప్రత్యేకం. పి. వి. ఎ. అండ్ కంపెని, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.
మద్రాసు బ్రాంచి: 7, సినుమొదలి వీధి, జి. టి.

కేశకుసుమ్
ప్రశస్తమైన తలనూనె
వెంట్రుకలు రాలిపోవు. చురద వుండదు. శిరోజవృద్ధికి, మృదుత్వానికి, సౌందర్యానికి అత్యద్భుత సాధనం.
RATHOD TRADING COMPANY
27, THOLASINGAM ST., SOWCARPET, MADRAS

డాక్టర్ అప్పారావుగారి
"గనోసైడ్"
గనేరియావ్యాధి ప్రారంభములోగాని, దీర్ఘకాలమునుండి యున్నదిగాని స్త్రీ పురుషులకు ఎనిమిది రోజులలో నివారణ కాగలదు. అనేకమంది వాడియున్నారు. వెల డబ్బారు. 5/- (అయిదు రూపాయలు). అన్నిచోట్ల ఏజంట్లు కావలయును.
సోల్ ఏజంట్లు:—
వి. సేతురాం అండ్ కో
గాంధినగరం - - - బెజవాడ
కృష్ణా, గుంటూరు, నెల్లూరు అండ్ సీడెడ్ జిల్లాలకు ఏజంట్లు:
మెట్రో స్టోర్సు, గాంధినగరం, బెజవాడ

for
RINGWORM
& SKIN DISEASES



50 సంవత్సరాలుగా ప్రఖ్యాతిపొందినది. 24 గంటలలో నివారణ విషయమై గ్యారంటీ. ఇతరులు మరిచిపడరు. అనుకరణలనుచూచి మోసపోవద్దు.
SAPAT LOTION
SAPAT & CO LTD.
BOMBAY, 2.

బహిష్టు ఆగినదా? విచారింపవద్దు.
హెచ్చరిక. ఆశాస్త్రీయము మందులను వాడకుడు. [illegible] (గవర్నమెంటు [illegible]) [illegible] కొనుడు. [illegible] 4, 5 మాసములుగా [illegible] 24 గంటలలో తిరిగి ప్రవృత్తి ప్రారంభమగును గ్యారంటీ [illegible] ఖరీదు రు 3—8—0. [illegible] రు 12—0 ఉ రోధక [illegible] ఆరోగ్యం, బహిష్టు [illegible] గ్యారంటీ యివ్వబడును. ఖరీదు [illegible] రు 5/- [illegible] 12 [illegible]
RAJVAI—M BHATTACHARYA
KAVYA VYAKARANTIRTHA
170-11 Upper Circular Road, CALCUTTA-19.


## గ్రహస్థితి:

వృషభంలో రాహువు. మిధునంలో కుజుడు. కటకంలో సూర్య బుధ శుక్ర శనులు. తులలో గురువు. వృశ్చికంలో కేతువు. మేష వృషభ మిధున కర్కాటకాలలో చంద్రుడు.

బంగారు ధర ఈ వారంలో 14, 15, 16 లలో కొంచెం తేజీ వచ్చేసూచన ఉన్నవి.

పసుపు ధరలో ఆరంభంలో మందిక నిపించినా తిరిగి తేజీ వస్తుంది.

వేరుసెనగ నూనె, పప్పు ధర 18 తరువాత తేజీవస్తుంది.

# తారాబలం-చంద్రబలం

[అగస్టు 10 వ తేదీ ఆదివారంనుంచి, ఆగస్టు 16 వ తేదీ శనివారంవరకు]

**మేషం** [అశ్విని, భరణి, కృత్తిక 1 పా.]
గతవారంలో ఉన్నంత అసంతృప్తికరంగా ఉండదు. పరిస్థితులు చాలావరకు ఆశాజనకంగా కనబడుతవి. అయితే ఆస్తులనుగురించి చింత, వాటి నిమిత్తమై ధనవ్యయం, శ్రమ మొదలయినవి తటస్థపడేటట్లు కనబడుతున్నవి. స్వజనంతో విరోధం వస్తుంది. లౌకిక వ్యవహార విషయాలలో అనుకూలత తక్కువ. శ్రమ యెక్కువ. తరచు సాహసగుణం గల సంభాషణలు, సాహసకార్యాలకు ఉబలాటం యెక్కువవుతవి. కాని, కొంత నిదానంగా ఉండటం మంచిది. తొందరపడి ఏ వ్యవహారమూ చెయ్యరాదు. "ఈ పనులు ఈ వారమే తేలిపోవాలి" అని వేగిరపడవద్దు. సంతోష కార్యాలకుగాను విశేషంగా ధనం ఖర్చవుతుంది. కుటుంబంలోని వ్యత్యాస పరిస్థితులవల్ల మనస్సు పరిపరివిధాల పరుగెత్తుతూ ఉంటుంది. దేహారోగ్యం సరిగా వుండదు. అందుకు తగినట్లు జాగ్రత్తపడటం మంచిది. వృత్తి, వ్యాపారాలలో అలక్ష్యం, అనాలోచన—ఇవి వద్దు. శాంతం అవసరం. 13, 14 లో అనారోగ్యం, సంచారం, వాహనభయం గాయాలు.

**వృషభం** [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]
బయటి ఆడంబరం విశేషంగా ఉంటుంది. ఎక్కడికి వెళ్లినా గౌరవం జరుగుతుంది. మీ మాట అంటే భయభక్తులతో చూస్తారు. కాని, ఇదంతా యోగమని మీరనుకోరు. ఎన్ని ఉన్నా, మనశ్శాంతి ఉండదు. ఎంతధనం వచ్చినా డబ్బు కష్టం తప్పదు. కుటుంబంలో లోలోపల కలతలు తప్పవు. దీనికి తగినట్లు అప్పుడప్పుడు ఆరోగ్యం కూడా చెడుతూ ఉంటుంది. మీకు సహాయంగా ఉంటారని ఎవరినైనా దగ్గర చేర్చుకొంటే వారే మీకు యిబ్బందులు తయారు చేస్తారు. మిత్రులతో కలిసి ప్రయాణాలు చేస్తారు. వృత్తి, ఉద్యోగాలలో ప్రస్తుతం శ్రమ యెక్కువగాని, ఉపయోగ మంతగా ఉండదు. పుత్రోత్సవం వంటి సంతోష సంఘటనలకు అవకాశం ఉన్నది. వ్యవహారవిషయాలలో మిత్రులుగా ఉన్నవారివల్ల ఏమీ ఉపయోగం ఉండదు. భూమి సంబంధమైన ఏ ప్రయత్నాలైనా కొంతవరకు అనుకూలమవుతవి. కాని, ఖర్చు లెక్కువ. సాంఘిక రాక్యాలలో గౌరవం వస్తుంది. 15, 16 లలో శుభసంతోష కార్యాలకై ధన వ్యయం, బంధు మిత్రులతో ఆనంద కాలక్షేపం.

**మిధునం** [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.]
ఈ వారం ఏమీ ప్రశాంతంగా ఉండేటట్లులేదు. మీకు తరచూ చికాకు, కోపం యెక్కువవుతవి. ప్రతివారితోనూ కలహాలు వస్తవి. దీనికి తగినట్లు సంచారం యెక్కువ. మనస్సుకు నిలకడ ఉండదు. **డబ్బు ఖర్చుయెక్కువ. పదిమందిలో గౌరవం** యెక్కువ. కాని, అందుకు తగిన ధనాదాయం ఉండదు. ఈ వారం శత్రుభయం యెక్కువ. కొన్ని ముఖ్య వ్యవహారాలలో యిదివరకు వ్యతిరేకులుగా ఉన్న కొందరివల్ల ఉపకారం జరుగుతుంది. ఇండ్లు కొనటం, మారటం మొదలయిన ప్రయత్నాలు ఈ వారం అనుకూలంకావు. భోజన సౌఖ్యం ఉండదు. నౌకర్లు మారటం జరుగుతుంది. సాహస స్వభావం గల వ్యవహారాలేవిచేసినా నష్టంవస్తుంది. వివాహాది ప్రయత్నాలు ఒకదారికి రావు. కోర్టుకచేరీలలో అనుకూలత తక్కువ. అరణ్యంవంటి ప్రదేశాలకు ప్రయాణం చెయ్యరాదు. చోరభయానికి సూచన కనబడుతున్నది కనుక జాగ్రత్త; 11, 12 లలో శుభకరంగా కనబడదు; ఖర్చులెక్కువ; సుఖవిలాస సౌఖ్యాలు.

**కర్కాటకం** [పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష.]
మీ రెదురుచూచినదానికన్నా చాలా యెక్కువ లాభదాయకంగా ఉంటుంది. అయితే ఒకే పనికి మీరొక విధంగా ప్రయత్నాలు సాగిస్తూ ఉంటే, మరొక మార్గాన ఆపనులు అనుకూలమయి, మీకు ఆశ్చర్యం కలుగుతుంది. వృత్తి ఉద్యోగాలలో లాభకరమయిన మార్పులు రాగల సూచనలున్నవి. ఈ మార్పులవల్ల క్రమక్రమంగా యెక్కువ అభివృద్ధి కలుగుతుంది. ప్రస్తుతం మీ జీవితమార్గంలో కలిగే మార్పులు చూచి యితరులు అసూయపడతారు. లోగడ వచ్చిపడిన పెద్దచిక్కులు తొలగిపోతవి. ధనాదాయం అంతగా ఉండదు గౌరవాధికారాలు కొన్ని అనుభవిస్తారు. అప్పుల సహాయం అధికంగా లభిస్తుంది. అప్పు చెయ్యవద్దు. స్పెక్యులేషన్, లాటరీవంటి పనులలో శ్రమ, ఖర్చు యెక్కువ. ఆదాయం అందుకు తగినట్లుండదు. 13, 14 లలో శుభవార్త. వృత్తి, ఉద్యోగాలలో మార్పులు రాగల సూచనలు.

**సింహం** [మఖ. పుబ్బ, ఉత్తర 1 పా.]
మనుష్యుని సమర్థత చిక్కు సమయాలలోనే బయటకు వస్తుంది. ఈ వారం మీకు అటువంటి సంఘటనలు కొన్ని తటస్థపడతవి. మీరు ధైర్యంతో నిలవవలసివస్తుంది. వృత్తి ఉద్యోగాలలో మీరు ఎదురుచూచిన అభివృద్ధిప్రయత్నాలను మీ విరోధులు కొంచెం దెబ్బకొట్టినట్లు మీకు తెలుస్తుంది. కాని, మీరు తొందరపడి కలహాలకు దిగవద్దు. శాంతంగా పరిస్థితులను చక్కచేసుకునే అవకాశాలు వస్తవి. కోర్టువ్యవహారాలు ఈ వారం ఎటూ తేలవు. కొంత అసంతృప్తికరంగా కూడా కనబడవచ్చు. మంచి హోదాలో వున్న మనుష్యులు కొందరు మీ సహవాసంలోకి వచ్చి మిమ్మల్నికూడా ఆమలో చేర్చుకోటానికి ప్రయత్నిస్తారు. మీరు జాగ్రత్తతో అటువంటి అవకాశాలు రాకుండా చూచుకోటం మంచిది. దేహారోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవలెను. 13, 14 లలో ధనాదాయవృద్ధి శుభకార్యప్రయత్నాలలోను అనుకూలత.

**కన్య** [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]
ఈ వారం మీకే ఆశ్చర్యకరంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాలలో ముందుకు పోవటానికి మీరు ఎన్నివిధాల ప్రయత్నించినా అడుగు ముందుకు సాగదు. ప్రతివారూ మీకు సహాయం చేసేటట్లే కనబడతారు. కాని, ఆ సహాయం ఫలించదు. **అంతమాత్రంచేత నిరాశచెందవలసిన అవసరం** కూడాలేదని గట్టిగా కనబడుతున్నది. ఒకటి రెండు వారాల తరువాత శుభప్రదంగా ఉంటుంది. సంసార విషయాలు తృప్తికరంగా ఉండవు. అందువల్ల మీ ధనాదాయ ప్రయత్నాలకు కూడా కొంత ఇబ్బంది కలుగుతుంది. దేహారోగ్యం కొద్దిగా చెడుతుంది. తలలోనిభాగాలలో బాధ ఏర్పడుతుంది. వారం రెండవభాగంలో పత్రుపక్షుల సహవాసం దొరుకుతుంది. రేసు చట్టావంటి పనులలో దిగవద్దు. 12. 18 లలో వృత్తిలో గౌరవం, ప్రయాణం, ధనవ్యయం.

**తుల** [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ, 1,2, 3 పా.]
ఈ వారం ముందుగా అనుకొనని పనులుకొన్ని చేస్తారు. మీరు మనస్సుకు తృప్తిలేని సమయాలలో ఇష్టంలేకపోయినా కొన్నిఖర్చులు చెయ్యవలసి వస్తుంది. ఎప్పుడూ అవసరంగా ఆలోచనలు చెయ్యటంవల్ల మీ ఆరోగ్యానికికూడా భంగం కలిగే సూచనలున్నవి. ధనవంతులసహాయంతో మీరులోగడ చెయ్యలేమని అనుకొని ఊరుకున్న పనులు అనుకూలంగా జరిగిపోతవి. ఈ వారం ఎక్కువగా కుటుంబాన్ని గురించిన ఆలోచనలు, చికాకు ఎక్కువ. మీ అంచనాకు మించిన ఆదాయం వస్తుంది. దూరప్రయాణాలు చెయ్యవలెనని అనుకొంటారు. కాని సుఖంగా జరిగే అవకాశాలు కనుపించవు. లాటరీ, స్పెక్యులేషన్ మొదలయిన మార్గాలలో నష్టసూచనవుంది. వ్యవహారాల సందర్భాలలో ధనవ్యయం కనుపించినా పర్యవసానంలో అనుకూలం జరుగుతుంది. 11-12 తేదీలలో మనోవ్యధ, ధనవిషయంలో కలహాలు, సంచారం.

**వృశ్చికం** [విశాఖ 4 పా. అనూరాధ, జ్యేష్ఠ.]
మీకు సాధ్యమయినంతవరకు ఏ విషయంలోనూ తొందరపడకుండా జాగ్రత్తగా ఆలోచించి చెయ్యడం అవసరం. మీకు ధన,కుటుంబ విషయాలలోనూ, వ్యవహార విషయాలలోనూ ఈ వారం ఎక్కువ శుభదాయకమయినది కాదు. వీలున్నంతవరకు ఖర్చులు తగ్గించుకొనటం మంచిది. ఉష్ణప్రకోపం వల్లనూ, శైత్యదోషం వల్లనూ అనారోగ్యం చేస్తుంది. వృత్తి, ఉద్యోగాలలో ప్రస్తుతం ఒక్కొక్క స్థానాలు పోయినా సుఖదాయకమైన కాలం మాత్రం కాదు. ఇతరుల ధనవ్యవహారాలు పైన పెట్టుకుంటే మీరున్యాయంగా ప్రవర్తించినా అపవాదులు, విరోధాలు వస్తవి. వారాంతంలో చోరభయం. సేవకులలో కలహాలు వస్తవి. ఈ వారంలో కొత్త వ్యవహారాలలోను దిగవలసివస్తుంది అని కనబడుతుంది. 15, 16 లలోను ధనలాభం, వ్యాపారవృద్ధి, శుభసంతోషకార్యాలు.

**ధనుస్సు** [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]
మీ చేతిమీదుగా ఈ వారం అనేక గొప్ప కార్యాలు జరుగుతవి. సంఘంలో గౌరవంపొందుతారు. మీ ఉద్యోగ వృత్తులలో న్యాయ్యంగా కాలం గడుస్తుంది. ఒకటి రెండు నాటుల ఆదాయంలో కొంచెం మాంద్యం కనుపించినా మొత్తం మీద తృప్తికరమయిన ఫలితం ఉంటుంది. బంధువులపక్షనుంచి మనస్సుకు విచారం కలిగించేవార్తలు వస్తవి. ఆడంబరమయిన పనులలో అధికమయిన ధన వ్యయం చేస్తారు. మీరు పైన పెట్టుకొన్న **సంఘకార్యాలు సుఖంగా, గౌరవప్రదంగా జరిగి**పోతవి. ఈ సమయంలో కుటుంబంలోని వారి ఆరోగ్యం సరిగా యుండక మీ ఉత్సాహానికి భంగం కలుగుతుంది. ఏసందర్భంలోనూ ఇతరుల మనస్సుకు నొప్పికలిగించే మాటలు అనవద్దు. దానివల్ల మీకే ఇబ్బంది ఉంది. విందు భోజనాలు 15, 16 లలో ధన వ్యయం, పెద్దవారితో పరిచయం వృత్తిలో మాంద్యం, శ్రమ.

**మకరం** [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2, పా.]
మీరు ఓర్పుకలిగి పరిస్థితులకు అనుగుణంగా సంచరిస్తూ వచ్చినట్లయితే ఈ వారం అంతా కూడా చాలా శుభప్రదంగా ఉంటుంది. అనవసరంగా పట్టుదలలు పెట్టుకొనటం, ప్రారంభించిన ప్రతి పనిని కాదో పేదో తేల్చవలెననటం అంతయుక్తమైన పద్ధతి కాదు. దానివల్ల మీ వ్యాపార ఉద్యోగాలలో చిక్కులుకూడా ఏర్పడవచ్చు. అంతేకాకుండా ఈ వారంలో లౌకికప్రజ్ఞ కలిగినటువంటి మిత్రులు అనేకమంది మీకు తటస్థపడుతారు. వారిసహాయంవల్ల మీకు చాలా ఉపకారం జరుగుతుంది. జంపు, కొంపు పనికిరాదు. ధనవిషయంలో ఈ వారం చాలా జాగ్రత్తగా ఉండటం అవసరం. ఖర్చులు తగ్గించుకోటానికి ప్రయత్నించకపోతే చాలా చిక్కులు ఏర్పడుతవి. ప్రయాణాలు చెయ్యవలసిన అవకాశాలు వస్తవి. కాని, ప్రయాణాలు సాగించటం అంత ఉత్తమంకాదు. 13, 14 లలో మిత్రులతో కలహం, అసౌఖ్యం.

**కుంభం** [ధనిష్ఠ 3, 4 పా. శతభిష, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]
ఈ వారం చాలా సంతోషదాయకంగా గడుస్తుంది. లాభకరంగా కూడా ఉంటుంది. వృత్తి ఉద్యోగాలలో మన్నన గౌరవం ఎక్కువ అవుతవి కుటుంబ విషయాలలో కూడా తృప్తికరంగానే ఉంటుంది. ధనాదాయం పెరుగుతుంది. దానితో పాటు ఖర్చులున్నూ ఎక్కువ అవుతవి. అయితే అసంతృప్తి అనేది ఉండదు. వస్త్రాలు, ఆభరణాలు విలాసవస్తువులు కొనటం మీకిష్టంలేకపోయినా తప్పనిసరిగా కొనటం జరుగుతుంది ముందుకాలంలో మీకు సహాయభూతులు కాగల యోగ్యులయిన పెద్దమనుష్యులతో కొత్తగా స్నేహం ఏర్పడుతుంది. వ్యక్తి ప్రసంగాలలో జోక్యం కలిగించుకోవద్దు. బంధువుల వ్యవహారాలలో విశేషంగా జోక్యం కలిగించుకోవద్దు. ఉత్సాహావేశంలో సాహసకార్యాలకు దిగవద్దు. 11, 12 లలో విందుభోజనాలు, బంధుమిత్ర సమావేశం, సంఘ గౌరవం.

**మీనం** [పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర, రేవతి.]
ఈ వారం విశేషంగ విజయప్రదంగా ఉన్నదనిపించకపోయినా చిక్కులు ఏమీ లేకపోవటం సంతోషించతగిన విషయం. పరిస్థితులు అంత ఉత్సాహదాయకంగా కనబడవు. వారాంతంలో కొంత వరకు తృప్తికరంగా ఉంటుంది. ఈ వారంలో ఒకటి రెండు వ్యవహారపేచీలు ఏర్పడుతవి. అవి ఏర్పడుతవని ఇంతకుముందే మీకు తెలుసు. వీటితోపాటు కుటుంబంలోకూడా శ్రమఎక్కువ అవుతుంది. డబ్బుకు ఇబ్బందిగా ఉంటుంది. దేహారోగ్యం కొద్దిగా చెడుతుంది. ఇండ్లు భూములు మొదలయినవి కొనటానికిగాని, ఇంటేవిధంగా నయినా మార్చటానికిగాని, ఈ వారం అనుకూలంగాలేదు. అయితే ప్రయత్నాలు విఫలం కావు. వివాహాదిశుభకార్యప్రయత్నాలు చాలావరకు అనుకూలమయేటట్లే కనబడుతవి. ముఖ్యంగా చెయ్యవలసిన దూరప్రయాణాలు ఈవారం జరుగు. 15-16 లలో పిల్లలకు అనారోగ్యం ధనవ్యయం, పనులలో ఆలస్యం.

పాతూరి సుబ్రహ్మణ్య శాస్త్రి

మిడ్‌లాండ్ టీ
1, ½, ¼ 2 ఔన్సుల టీకి ప్రాంతు ప్యాకెట్లు, ఇంకా ఇతర అన్నిరకాలు దొరకును. కేసులలో ప్యాకెట్లు సరసమైన ధరలకు ఇవ్వబడును. టీలన్నీ, నీలగిరులలోని ఎత్తైన తోటలలో పెంచబడినవి. ఏజెంట్లు కావలెను.

MAKE YOURSELF
FRESH WITH
MIDLAND TEA
A
QUALITY PRODUCTION
THE MIDLAND TEA COMPANY
DINDIGUL

ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమి
("ఇండియాలో ఇండియన్ జాయింట్ స్టాక్ బ్యాంకులలో అన్నిటికన్న పెద్దది")
స్థాపన—డిసెంబర్, 1911
అథరైజ్డ్ కాపిటల్ రు. 5,25,00,000 · రిజర్వు, ఇతర నిధులు రు. 3.70
ఇష్యూడ్ కాపిటల్ రు. 5,25,00,000 · డిపాజిట్ 31/12/46 నాటికి రు. 1,18.52
పెయిడ్ అప్ కాపిటల్ రు. 2,61,73,725
హెడ్ఆఫీసు—మహాత్మాగాంధీ రోడ్డు ఫోర్ట్, బొంబాయి.
ఇండియా అంతటా బ్రాంచీలు, పే ఆఫీసులు 180 కి పైగా కలవు.
మేనేజింగ్ డైరెక్టర్—మిస్టర్ హెచ్. సి. కాప్టెన్ జె పి.
డైరెక్టర్లు—సర్ హోమీ మోడీ, కె బి. ఇ, దినాడి రోమరుగారు, కతలదాస్ కాంజీగారు, ఎ. దినాయ్‌గారు, బాపూజీ దాదాభాయ్, లామ్‌గారు, ధరంసీ మూరార్జీ, హెచ్ ఎస్. కమిస్సరియట్‌గారు, సర్ ఆర్దేషిర్ దలాల్, కె. పి. ఐ. ఇ.
లండన్ ఏజెంట్లు—మెస్సర్సు. బార్‌క్లేస్ బ్యాంక్ లిమిటెడ్ అండ్ మెస్సర్సు. మిడ్‌ల్యాండ్ బ్యాంక్ లిమిటెడ్
న్యూయార్కు ఏజెంట్లు—ది గ్యారంటీ ట్రస్ట్ కంపెనీ ఆఫ్ న్యూయార్క్.
అన్నిరకాల బ్యాంకింగ్ వ్యవహారాలు నిర్వహిస్తారు. దక్షిణ ఇండియాలో బ్రాంచీలు—ఆదోని, ఆలెప్పీ, ఆల్వాయి, అనంతపురం, బెంగుళూరు, బళ్లారి, కన్ననూరు, చిదంబరం, కోయంబత్తూరు, దిండిగల్, ఏలూరు, ఎర్నాకుళం, ఈరోడ్, గుంటకల్లు, గుంటూరు, కొట్టాయం, కోయిల్‌పట్టి, కుంభకోణం, కర్నూలు, మద్రాసు, మధుర, నంద్యాల, రాజమండ్రి, సేలం, తంజావూరు, తిరుచ్చి, తిరుపతి, తూతుకుడి, విజయవాడ, వేలూరు, … మొదలైనవి.
ఈ బ్యాంకువారి సర్వీసు నిమిత్తం ఎగ్జిక్యూటర్, ట్రస్టు వ్యవహారాలు నిర్వహిస్తుంది.

1 పిల్లవాడు ఏడుస్తున్నాడు
(కారణంలేకుండానే)
2 అతనికి
గ్రైప్ సిరప్ ఇవ్వండి

(అసహ్యమైన రుచిలేదు)
3 పిల్లవాడు నవ్వుతున్నాడు

ఉత్పత్తిదారులు: ది మైసూర్ ఇండస్ట్రియల్ & టెస్టింగ్ లేబరేటరీ లిమిటెడ్, మల్లేశ్వరం, బెంగుళూరు.
సోల్ ఏజెంట్లు: బెస్ట్ అండ్ కంపెనీ, లిమిటెడ్ పోస్టుబాక్సు నెం. 83, మద్రాసు.
ఒక ITL ప్రోడక్టు

బాధల నొప్పులనుండి
సత్వర విముక్తి

మీ బాధ ఎంత యిబ్బందమైనా, దీర్ఘకాలంగావున్నా, కొన్ని చుక్కలు జామా ఆయిల్‌ను రుద్దితే కొద్ది నిమిషాలలోనే బాధ తొలగిపోతుంది. ఈ అమృత సాధనాన్ని వాడిచూడండి!
జామా ఆయిల్
అమర్‌చంద్ శోభాచంద్.
కెమిస్టులు, డ్రగ్గిస్టులు
95, నైనియప్ప నాయక్ వీధి - - పి. టి. మద్రాసు, 3

తెలుగువారికి కల్పతరువు
మిల్కోబిన్
తల్లులకు పుష్కలంగా క్షీరవృద్ధి కలిగించే అత్యుత్తమ సాధనం.
మోడర్న్ ఫార్మశి
బెజవాడ
హోల్ డిస్ట్రిబ్యూటర్లు:
రాజా రామచందర్ అండ్ కో.,
620, ట్రిప్లికేన్ హైరోడ్, మద్రాసు 5.



టెక్స్టైల్ మిల్లులకు, పవర్ లూమ్, హాండ్ లూమ్ ఫ్యాక్టరీలకు
ముఖ్యమైన ప్రకటన నం. 1.
మీకు కావలసిన బాబిన్స్, షటిల్స్, స్టీల్ రీడ్స్, వైర్ హీల్డ్స్, కాటన్ హీల్డ్స్, పికర్స్, బఫ్ఫర్స్, పికింగ్ బాండ్స్ వగైరా టెక్స్టైల్ సామగ్రికి అంతటికీ ఈ క్రింది విలాసానికి వ్రాసి, ఆర్డర్లు ఇవ్వవలసిందని కోరుతున్నాము.
మెసర్స్ చందుభాయ్ పటేల్ అండ్ కో.
48/49 అల్లీ ఛేంబర్స్. టామరిండ్ లేన్, ఫోర్టు, బొంబాయి.



మీ ఆహారము
రుచికరముగా
ఆకలి అగునట్లు
సులభముగ జీర్ణమగునట్లు
చేయుటకు
వి వెచ్ ఆర్
ఇంగువ
వెంకట్రామన్ హెర్బ్ అండ్ కో.
194, గోవిందప్ప నాయకన్ వీధి, మద్రాస్

కోరింత దగ్గు
చాలా భీకరమైన వ్యాధి
కోరింత దగ్గుకు అమోఘంగా పనిచేసే మందులను కొని భద్రపరుచుకొండి
8 రోజులలో వ్యాధినివారణ
అందరు కెమిస్టులవద్ద లభిస్తాయి.
జి. ఎస్. స్టోర్స్,
1, ఎర్రబాలు చెట్టి స్ట్రీట్, జి. టి. మద్రాసు.



టాన్సో-క్యూర్
ఆపరేషన్ లేకయే
గొంతులోనికండలను హరించును
నెలకు మందు సీసా రు. 4/.
మావద్ద అన్నిరకముల ఆయుర్వేద ఔషధములు దొరకును.
శ్రీ చెన్నకేశవ ఫార్మశి, మచిలీపట్నం.



బహిష్టు సకాలానికి కాకపోతే ఆందోళన పడకండి. "హిస్టోరిన్" బిళ్లలవల్ల ఒక్కరోజులో నిరపాయంగా పని జరుగుతుంది. వెల రు. 2/- మాత్రమే. పోస్టుచార్జీ ప్రత్యేకం. ఉత్తరాలు ఇంగ్లీషులోనే వ్రాయాలి.
Kaviraj B. K CHAKRABORTY,
Bidhgabhushan, Vishag Patna
115/8 Cornowallis Street, Calcutta.



బహిష్టు
ఏ కారణంవలన, ఎంత కాలంగా నిలిచిపోయినా, "యుంబికి రేడు"ని ఉపయోగిస్తే, 24 గంటలలో నిరపాయంగా సులభంగా బహిష్టు అవుతుంది. అమోఘంగా పనిచేస్తుంది. కాంట్రాక్టు వ్రాసి ఇస్తాము గవర్నమెంటు రిజిష్టర్డ్, గ్యారంటీడ్ రు. 4-4-0
"గణపతి-సిల" మీ ఇష్టానుసారం సంతాన నిగ్రహానికి అమోఘంగా పనిచేస్తుంది నిరపాయమైనది, శాశ్వత గుణమిచ్చేది రు 4-4-0 తాత్కాలిక గుణమిచ్చేది రు 2-0-0
వి. పి ఖర్చు 12 అణాలు ప్రత్యేకం
శక్తి "[illegible]" [illegible]
వెల రు [illegible]
Kaviraj M Kabyatirtha
70, Cornwallis Street, Calcutta.


# దారిద్ర్య నిర్మూలనం: దోపిడీ నిలుపుదల

## స్వతంత్ర భారతంలో ప్రప్రథమ కర్తవ్యాలు

### డాక్టర్ జాన్ మత్తయ్

19 వ శతాబ్దారంభంనుంచి వివిధ దేశాలలో జరుగుతూ వచ్చిన పారిశ్రామికాభివృద్ధి చరిత్రను మనం గమనించినట్లయితే, పారిశ్రామికంగా ముందుకు పోతున్నప్పటికీ జనం వెనుకబడే వున్నారని తెలుస్తుంది. పెట్టుబడిదార్ల ప్రభావంలో ఎక్కడ వారి ఆశలు సంపత్తులపై ఆధారపడేటట్టు చెయ్యడమే పరిపాటి. అప్పుడు జాతీయోద్యమమే ఈ పెద్ద పెద్ద పెట్టుబడిదార్లకు, ధనవంతులకు వ్యాపారాభివృద్ధికి సాధనంగా ఉపకరిస్తుంది. జాతీయోద్యమం నిర్వహణకు ఆర్థిక పుష్టి కూడా అవసరమే. జాతీయోద్యమంలో పాల్గొంటూ తల దాచుకోవడం ద్వారా ఈ పెట్టుబడిదార్లకు విదేశ వ్యాపారస్థుల పోటీ రాకుండా రక్షణ లభిస్తుంది.

కాని, ఈ సందర్భంలో మనం గుర్తించుకోవలసిన ముఖ్య విషయం ఒకటి వున్నది: మన జాతీయోద్యమం సంస్థాపించబడి, పెట్టుబడిదార్ల సహాయ సంపత్తితో విజయాన్ని సాధించి పోరాటం ముగిసిన వెనుక మనం ఎప్పటికంటె అధికంగా ఈ పెట్టుబడిదార్ల ఆధీనంలోపడి పోయి వారి చెప్పు చేతలలో మెలగవలసినవార మౌతాము.

భారతదేశంలో మనం ప్రస్తుతం యీ ఘట్టానికే చేరాము. మన స్వాతంత్ర్యం సార్థకం కావాలంటె మన పోరాటాన్ని కొనసాగించి ఈ పెట్టుబడిదార్ల ప్రాబల్యం, ఆధిపత్యాలను మనం పూర్తిగా వదిలించుకోలేకపోయినా, చాలావరకు తగ్గించుకోవాలి. ఇదే మన ప్రస్తుత కర్తవ్యం. ఈ పోరాటమే అన్నింటికంటె శ్రమకరమైనది, దీర్ఘమైనది. మన సాధన సంపత్తినంతను వినియోగించి దీని నిప్పును ధైర్య సాహసాలతో ప్రతిఘటించి పోరాడటానికి మనం నడుముకట్టుక పోయినట్లయితే మనం పొందుతున్న స్వాతంత్ర్యం వ్యర్థమై పోతుంది.

#### మరొక పోరాటం

ఇప్పుడు మనపై విదేశీయుల ఆధిపత్యం ఇంచుమించు పూర్తిగా అంతరించింది. జాతీయతత్వం స్వార్థపూరితమైనది. మనదేశంలో మనం కనీసం జాతి అంటే ఏమిటో, దాని గౌరవప్రపత్తులు ఎట్టివో గ్రహించగలిగాము. మనలను ఏకజాతిగా చేసిన మన అందరకు సమానమైన చరిత్ర సంప్రదాయ సంస్కృతులు. ఆధ్యాత్మిక దృక్పథాల మాట అటుంచి, ఈ ఉత్తమ జాతీయతత్వాన్ని మనం అలవరచుకోగలగడానికి ప్రధాన కారణం మనం అందరం కూడా సమానంగా ద్వేషిస్తున్న ఒక ప్రబల శత్రువును సమష్టిగా ప్రతిఘటించవలసి రావడమే. ఈ ప్రబల శత్రువు మనపై రాజ్యం చేస్తున్న విదేశీయాధిపత్యమే. ఇప్పుడీ ప్రబల శత్రువు పూర్తిగా నిర్మూలింపబడినట్టే. కనుక, ఇంతవరకు మనం ఏకజాతిగా కట్టుబడి సమైక్యతతో కలిసివుండడానికి ఉపకరించిన ఈ ప్రబలతర శక్తి ఇప్పుడు అదృశ్యమైపోతున్నది. అందుచేతనే ఇంతకాలం మనం అకుంఠితదీక్షతో ఈ విదేశీయాధిపత్యానికి వ్యతిరేకంగా సాగించిన పోరాటాన్ని ఇప్పుడు దాని స్థానే మరొక అనర్థకరశక్తికి వ్యతిరేకంగా త్రిప్పి కొనసాగించక పోయినట్టయితే ఇంతకాలం సాగించిన పోరాట ఫలితంగా ఉద్భవించిన అపూర్వ శక్తులు తగిన వినియోగం లేక నిష్ప్రయోజనాలై పోతాయి. కనుక, ఈ జాతీయ శక్తులను సమీకరించి మళ్లీ దేనిపై ప్రయోగించాలన్నదే మన ప్రస్తుత సమస్య. ఈ శక్తుల ప్రయోగానికి అర్హమైన దానిని మనం అన్వేషించజాలని నాడు మన స్వాతంత్ర్యం వ్యర్థమై పోతుంది.

విదేశీయాధిపత్యాన్ని సమష్టిగా ప్రతిఘటించి పోరాడుతున్నప్పుడు మనం పొందిన ఉత్సాహోద్వేగాలను, సంఘీభావాన్ని, నిర్మాణాత్మక దృక్పథాన్ని అందజెయ్యగల కృషిగాని, పోరాటంగాని మనమందరం మళ్లీ సమష్టిగా కలిసి పాల్గొనడానికిప్పుడు సిద్ధంగా ఏదైనా వున్నదా?

ఉన్నది: మనదేశానికి అత్యంత అవసరమైన, పుష్టికరమైన ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడమే మళ్లీ మన మందరం చెయ్యి, చెయ్యి కలిపి సమష్టిగా నిర్వహించవలసిన గురుతర కార్యభారం. స్వాతంత్ర్య సముపార్జనకొరకు మనం ఇంతవరకు సాగించిన పోరాటమంతటి మహత్తర పోరాటమూ మళ్లీ యీ సందర్భంలో మనం సాగించవలసి వున్నదని మనం గ్రహించాలి. ఈ ముఖ్య విషయాన్ని మనం గుర్తునందుంచుకొనకపోతే ఇప్పటి మన స్వాతంత్ర్యోదయం అడవిని కాసిన వెన్నెలవలె నిష్ప్రయోజనమై పోతుంది.

ఈ మహత్తర ఆర్థిక వ్యవస్థా నిర్మాణ కార్యక్రమంలో రెండు ప్రధాన ఘట్టాలున్నవి:

మొట్టమొదటిది, దారిద్ర్య నిర్మూలన సమస్య. నేటికి కూడా మన ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు ప్రాణాలను నిల్పుకోడానికి తగిన శక్తికూడా లేని గర్భదరిద్రులుగా వున్నారు. ఈ దుర్భర నికృష్ట పరిస్థితిని మనం ముందు నిర్మూలించాలి. ఇది మనం ఏవిధంగాను తప్పించుకోడానికి వీలులేని ప్రధాన తమ సమస్య.

#### అసమత్వ నిర్మూలనం

మన దేశంలోని దారిద్ర్యాన్నేకాక సాంఘిక జీవితానికి [illegible] ఆర్థిక సంబంధమైన అసమానత్వాలను కూడా నిర్మూలించవలసి వున్నది. ఇదికూడా మొదటిదానితో సరిసమానమైన ప్రాముఖ్యంగల సమస్య.

మనం సాధించిన స్వాతంత్ర్యానికి [illegible] రాజకీయ సౌధం ఈ సాంఘిక [illegible] నిర్మూలింపబడితేనే [illegible] స్థిరంగా నిలబడాలంటే.

[illegible] రాజకీయ నిర్మాణాన్ని [illegible] చెయ్యాలంటే మన ప్రజలలో ప్రబలంగావున్న అసమత్వాలను రూపుమాపవలసివున్నది.

ధనమే సర్వ అనర్థాలకు మూలమని అనడం మనం వింటూవుంటాము. కాని, [illegible] ఎంత అనర్థదాయకమో, ధనాభావం కూడా అంతే అనర్థదాయకం. ధనంలేనివారు [illegible] [illegible] [illegible] [illegible]

[illegible]

వరాలమధ్య వుండే ఆర్థికస్థితి వ్యత్యాసాలు చాలా వరకు సన్నగిలిపోవాలి.

#### పరిష్కార మార్గాలు

ఈ ఆర్థిక సమానత్వాన్ని మనం సరిగా సాధించడం ఎలాగ?

ఇటీవలి సంవత్సరాలలో చాలామంది అంటున్నట్టు సాధ్యమైనంత ఎక్కువమందికి ఉద్యోగాలు కల్పించడం ఓం ప్రథమంగా అవసరం.

కేవలం భారీ పరిశ్రమల స్థాపన వలన మాత్రమే ఇది జరగజాలదు. వ్యవసాయం, గృహపరిశ్రమలు విరివిగా అభివృద్ధి కావడం వలన అనేకమందికి ఉద్యోగాలు లభించగలవు. ఆర్థిక సమానత్వం సాధించడానికి ముందుగా ఇది అవసరం.

ఉద్యోగాలు లభించి, తన్మూలంగా కొనుగోలు శక్తి వృద్ధి అయినంత మాత్రాన మనం ఆశిస్తున్నదంతా జరగజాలదు. ఇవి జరిగినప్పటికీ ఆర్థికంగా హెచ్చు తగ్గులు వుండకపోవు.

"ఆర్థిక సమానత్వం ఒక పద్ధతిగా మాత్రమే ఏర్పడగలదు. అది ప్రతి వ్యక్తి అవసరాలకు సరిపోగా మిగిలిన ధనంపై ప్రభుత్వానికి కంట్రోలు వుండడం. అప్పుడు ప్రభుత్వం దానితో ఆర్థికంగా హెచ్చు తగ్గులను తొలగించ గలుగుతుంది.

నా అభిప్రాయంలో మనం బహుశా ఈదేశంలో ఈ ప్రశ్నను తప్పించజాలము.

"ఈ సమస్యను మనం సకాలంలో త్రికరణ శుద్ధిగా పరిష్కరించడానికి పూనుకుంటే తప్ప అతి విషమ పరిస్థితులలో చిక్కుకోవలసివస్తుంది.

ఈ పనిని ప్రభుత్వం అనేక విధాలుగా చెయ్యగలదు, కంట్రోల్సు పద్ధతి నమలుజరపడం వల్లనో, వివిధ పరిశ్రమలు మున్నగువాటిపై యాజమాన్యం వహించడంవల్లనో, లేదా వాటిని సొంతంగా సాగించడంవల్లనో, తగిన రీతిగా పన్నులు విధించడంవల్లనో ప్రభుత్వం పైన తెల్పినరీతిగా చెయ్యగలుగుతుంది.

స్వాతంత్ర్య సాధన ఫలితంగా మనం ప్రప్రథమంగా స్త్రీ పురుషులు సమాన ఆర్థిక స్వాతంత్ర్యం పొందగల సంఘాన్ని సృష్టించాలని నేను ఆశిస్తున్నాను. ఆ నమ్మకం, ఆర్థిక సమానత్వాన్ని సాధించాలనే భావం వారిలో ఉత్పన్నం కాగలదు. ఆర్థిక సమానత్వం మూలంగా వారిలో ఆత్మగౌరవం పట్ల శ్రద్ధజనించి, తత్ఫలితంగా పొరుగువారి పట్ల విశాలభావం కలిగివుండాలనే వాంఛ కలగగలదు. ఈ అభిప్రాయం కలిగిననాడు ఆర్థిక సమానత్వాన్ని సాధించాలనే పట్టుదల, అందుకు తగిన శక్తి కలగగలదని నా విశ్వాసం,

వ్యాపారంలో లాభం రాగలదనే ఆశను చంపరాదని అంటే, నేను వున్నట్టుగా కాక, స్వల్పంగా లాభం తీసుకోడానికి అవకాశం వుంచబడగలదని నమ్ముతాను.

అధికంగా ఉత్పత్తులు చెయ్యాలనే వాదనలోనాకు విశ్వాసంకలదు. కాని, ఉత్పత్తులు న్యాయంగా పంపిణీ చెయ్యబడనిపక్షంలో, అధికోత్పత్తివలన ప్రమాదమే జరగగలదు. అధికోత్పత్తి జరపడంలో గల ఉద్దేశం నశించగలదు,

అధికోత్పత్తులవలన రాగల లాభాలు కొద్దిమందికిమాత్రమే దక్కినట్లయితే, అధిక సంఖ్యాకుల కొనుగోలుశక్తి చాలాతక్కువైపోగలదు.

ఎందుకంటే ఒక వ్యక్తి కొనుగోలుశక్తి పరిమితంగా మాత్రమే వుంటుంది.

కాని, ఆ లాభాలు అధికసంఖ్యాకులకు సంప్రాప్తించినట్లయితే, ప్రజలకొనుగోలుశక్తి ఎక్కువై ఉత్పత్తులకు ప్రోత్సాహంగా వుండగలదు.

అందుచేత, నేను అధికోత్పత్తి పద్ధతిలో విశ్వాసం కలవాడనైనప్పటికీ, ఆ ఉత్పత్తులు న్యాయంగా జనబాహుళ్యానికి పంపిణీ జరగనిదే ఫలితం ఉండబోదని అంటాను.

ఉత్పత్తులను లాభంకోసం జరిపినా, లేక ప్రజాసేవ చెయ్యాలనే తలంపుతో జరిపినా, అది వారివారి యిష్టాన్నిబట్టి వుంటుంది.

కాని, లాభదృష్టిని పూర్తిగా తొలగించడం చాలా కష్టమని నా అభిప్రాయం. ఏమైనా, ఉత్పత్తులను అధికం చెయ్యాలని మన తలంపు కాబట్టి, అనేక తరాలనుంచి సాంప్రదాయంగా వస్తున్న లాభదృష్టిని పూర్తిగా తొలగించడానికి పూనుకోకపోవడమే వివేకవంతమని అనుకుంటాను.

ఒకపని చెయ్యడంలో మానవులకు రెండు ఆశలు వుంటాయి. ఈ రెండింటిలో లాభం పొందాలనే కోరిక ప్రబలంగా వుంటుంది. రెండవది ప్రజాసేవాసక్తి. ముఖ్యంగా, ప్రపంచంలో చాలా వెనుకబడివున్న మన దేశంలో లాభదృష్టి మరీ ఎక్కువ.

మానవులు నిజంగా నాగరికత కలవారైతే ప్రజాసేవాసక్తియే ప్రధానంగా వుండగలదు. కాని, అంతవరకు వెళ్ళడానికి ఇంకా చాలాకాలం పట్టగలదు. మనం ఆదర్శప్రాయంగా వుండాలంటే, మానవజాతి భవిష్యదభివృద్ధిలో మనకు విశ్వాసం వుంటే, లాభదృష్టిని ఏనాటికి సేవాసక్తి త్రోసిరాజు చెయ్యడం సాధ్యపడదనే నిరాశచెంద నవసరంలేదని నా అభిప్రాయం. అయితే ఇందుకు చాలాకాలం అవసరం.

[ఇది డాక్టర్ జాన్ మత్తై ఢిల్లీ రోటరీ క్లబ్బులో ఈ నెల 7 వ తేదీని చేసిన ఉపన్యాసం.]

# పుదుచ్చేరిలో 120 మంది అరెస్టు: స్వాతంత్ర్య దినోత్సవ ప్రచారం చేసినందుకు

(మన విలేఖరి)

పుదుచ్చేరి, ఆగస్టు 8—

స్వాతంత్ర్యదిన ప్రచార సందర్భంలో [illegible] ఉల్లంఘించి, స్థానిక కాంగ్రెస్‌వాదులు ప్రభాత్ ఫేర్‌లు, భజనలు ఏర్పాటు చేసినందువల్ల, నిన్నటినుంచి 120 మంది అరెస్టు చేయబడ్డారు.

ట్రేడ్ యూనియన్ ప్రచారక దళాలు ప్రచార కార్యక్రమాన్ని కొనసాగిస్తూనేవున్నవి. అరెస్టులు జరుగుతునే వున్నవి.

ఫ్రెంచి ఇండియా గవర్నర్ బారన్ ప్రకటించిన సంస్కరణ ప్రతిపాదనలను ఫ్రెంచి ఇండియా కాంగ్రెస్, కమ్యూనిస్టులు నిరాకరించారు. ఈ ప్రతిపాదనలను ప్రజలు నిరాకరించవలసిందిగా కాంగ్రెస్‌వారు, కమ్యూనిస్టులు నిన్న సాయంకాలం ప్రచారం చేశారు.

రాజకీయసంస్థలు జరిపే ప్రభాత్ ఫేర్‌లను ఫ్రెంచి-ఇండియా ప్రభుత్వం నిషేధించినట్లు నమ్మకంగా తెలుస్తున్నది.

ఆగస్టు 15 వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవాల్లో ప్రజలందరు పాల్గొనాలని నిన్న సాయంకాలం ట్రేడ్‌యూనియన్ ప్రచారకసంఘాలు ఫేర్‌లు భజనలు జరిపాయి. ఈసందర్భంలో నవాబ్ జాన్ సంబంధం అనేకులు ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ సభ్యులు అరెస్టుచేయబడ్డారు. మరికొందరుకూడా అరెస్టు చేయబడ్డారు.

వారంటులేని ఈ అరెస్టులకు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ నిరసనతెలుపుతూ సంపూర్ణపౌరస్వాతంత్ర్యం నెలకొల్పాలని ప్రభుత్వాన్నికోరుతూ ఫేర్‌లు. భజనలు జరపడానికి నిశ్చయించింది. ట్రేడ్ యూనియన్‌తో సహకరించి పోరాటంకొనసాగించడానికి విద్యార్థి ఫెడరేషన్ కూడా నిశ్చయించింది. ప్రభుత్వవిధానానికి నిరసన ప్రకటించిన కారణంగా విద్యార్థినాయకులు అరెస్టు చేయబడ్డారు.

పౌరసత్వాలు పూర్తిగ తొలగింపబడగలవని రాజకీయ వర్గాలలో ఆలజడిగావుంది.

## కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థన

ఫ్రెంచి సామ్రాజ్యవాదులు ప్రజాభీష్టానికి విరుద్ధంగా బలవంతంగానైనా సరే తమ రాజ్యాంగాన్ని అమలుపరచవచ్చుననే భావంతో నూతన రాజ్యాంగ సంస్కరణల సందర్భంలో పౌరస్వత్వాలను అణుస్తున్నారనే సత్యాన్ని ప్రజలు గుర్తించాలని కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థించింది. పౌరస్వాతంత్ర్యాలను సమర్థిస్తూ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ జరిపే ప్రతి అహింసాత్మకవుద్యమానికి అన్ని విధాలా తోడ్పడుతామని కూడా కమ్యూనిస్టుపార్టీ ప్రకటించింది.

ట్రేడ్ యూనియన్ ప్రచారక దళాలు తమ ప్రచారక కార్యక్రమాన్ని కొనసాగిస్తూనే వున్నవి. ప్రభుత్వం అరెస్టులుకూడా సాగిస్తూనే వుంది. ఇంతవరకు 120 మంది అరెస్టు చేయబడ్డారు. ప్రభాత్ ఫేర్‌లు జరిపినవారిని పోలీసులు హోటేలు [illegible] అరెస్టు చేశారు. ప్రచారక దళాలను మొత్తంగా అరెస్టు చేస్తున్నారు.

## శ్రీ సుబ్బయ్యా అభ్యర్థన

[illegible] ప్రజల [illegible] [illegible] ప్రభుత్వ [illegible] [illegible]

ఫ్రెంచి ఇండియా [illegible] గురించి [illegible] [illegible] నెల [illegible] ఫ్రెంచి ఇండియా గవర్నరు ఎం. సి. ఎఫ్. బారన్ నేడు భారతదేశానికి బయలుదేరారు.

## ఫ్రెంచి ప్రభుత్వానికి "అల్టిమేటమ్"

### ఫ్రెంచి ఇండియాను స్వతంత్రంగా ప్రకటించకపోతే స్వంత ప్రభుత్వ నిర్మాణం

#### మాహే ప్రజాపక్షం తీర్మానం

చంద్రనగర్, ఆగస్టు 7—

ఇండియాలో తమపాలనక్రింద గల అన్ని ప్రాంతాలు సర్వస్వతంత్రమైనట్టుగా వెంటనే ప్రకటిస్తూ, ఇలోగా తాత్కాలిక ప్రభుత్వాలను నిర్మించవలసిందని ఫ్రెంచి ప్రభుత్వాన్ని కోరుతూ మాహే మహాజనపార్టీ తీర్మానించింది.

ఈ తీర్మానంలో వివరింపబడిన విధంగా ఫ్రెంచి ప్రభుత్వం ప్రకటించకపోతే మాహేలో మహాజనపార్టీ స్వంత ప్రభుత్వాన్ని సంస్థాపించగలదని కూడా హెచ్చరించ బడింది. ఈ తీర్మానం పారిస్‌లోని ఫ్రెంచి ప్రభుత్వానికి, పండిట్ నెహ్రూకు కూడా పంపబడింది.

## పండిట్ శుక్లా 71 వ జన్మ దినోత్సవం

రాయపూర్, ఆగస్టు 7—

సి. పి. ప్రధాని పండిట్ రవి శంకర్ శుక్లా 71 వ జన్మ దినోత్సవ సందర్భంగా, నేడు రాయపూర్‌లో వివిధ సంఘాలవారు ఆయనకు స్వాగత పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంలో పండిట్ శుక్లాకు రు. 1,61,000 లు నిధి సమర్పించబడింది.

జబల్‌పూర్‌లో కాంగ్రెస్ భవన నిర్మాణానికి, స్వాతంత్ర్య వీరుల స్మృతిచిహ్నంగా అక్కడ జరిగే ఒక నిర్మాణానికి పండిట్ శుక్లా ఈ మొత్తంలో రు 50,000 ల విరాళం యిచ్చారు.

మిగతా మొత్తాన్ని ప్రజాసేవకు వినియోగించమని జబల్‌పూర్ జిల్లా కాంగ్రెస్ కమిటీకి యిచ్చారు.

(4 వ పేజీ తరువాయి)

నట్లుగా చూపినదైనాలేపు దేశం సంగతి, ప్రజల సంగతి ఏలావున్నా, దోలిల నాయకులైన చర్చిల్, ఈడెన్, సాల్జ్, ఒల్లర్ వినా, [illegible] [illegible] [illegible], ఈ విషయాన్ని [illegible] [illegible] [illegible]

కాని, భవిష్యత్తును గురించి ప్రభుత్వాన్ని, [illegible] [illegible] [illegible] [illegible] అనుభవమును గుర్తించి, [illegible] బ్రిటన్‌లో [illegible] [illegible] [illegible] ఎమర్జెన్సీ సిద్ధాంతాన్ని [illegible] ఈ విధంగా టోరీలు ప్రచారం చేస్తున్నట్టు కనిపిస్తున్నది.

## మాతృదేశ సేవయే ప్రతి పౌరుని కర్తవ్యం

### డాక్టర్ కట్జూ వివరణ

(మన విలేఖరి)

అలహాబాదు, ఆగస్టు 7—

"ప్రతి భారతీయుడు తన మాతృభూమిపట్ల తనకుగల విద్యుక్తధర్మాన్ని నెరవేర్చాలి. స్వాతంత్ర్యం వచ్చింది. బాధ్యతాయుతమైన పదవులను నిర్వహించడానికి తగినంతమంది లేరు. ఇకముందు ఎన్నో అవకాశాలు మీకు లభిస్తాయి, మీశక్తి సామర్థ్యాలను ప్రదర్శించుకోవడానికి తగు సమయం వచ్చింది" అంటూ ఒరిస్సాకు గవర్నర్‌గా నియమించబడిన డాక్టర్ కైలాసనాథ్ కట్జూ నేటి సాయంత్రం అలహాబాదు విశ్వవిద్యాలయ విద్యార్థుల సమావేశంలో ఉపన్యసించారు.

"ఇంతవరకు మనం ప్రకృతికి విరుద్ధమైన రీతిగా జీవిస్తున్నాము. తన జీవితమంతా ఉన్న తోద్యోగుల మెప్పుబడసి, వారిద్వారా కొన్ని సౌకర్యాలు బడయడమే మనలో చాలామందికి జీవిత లక్ష్యం. ప్రజాభిప్రాయాన్ని సరకుచేయక విదేశ పరిపాలకుల అడుగులకు మడుగులొత్తి భారతావని ఆ చంద్రార్కం బానిసగా జీవించడానికి తగు కృషి చేయడమే తమజీవితపరమావధి అనుకొనే వారు చాలామంది లేకపోలేదు. ఇక ఆ దుర్భర పరిస్థితులు తొలగిపోయినవి కనుక, ఇక మీదే కాల వ్యవహారములను చూచుకొనడానికి, మీ ప్రభుత్వాన్ని మీరే నిర్వహించుకొనడానికి మీరు ముందుకు రావాలి.

"బ్రిటిష్ పరిపాలనను మనం అంతమొందింప జేయగలిగాము. కాగా మనసమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. సరిగదా క్రొత్త సమస్యలు వచ్చాయి.

ఈ సమస్యలను మనం పరిష్కరించవలసి వుంది. ప్రతివాడూ యథాశక్తిని దేశానికి, ప్రభుత్వానికి, సేవచేయవచ్చు. నేడు దేశవిభజనవల్ల మన హృదయాలు శోకవిహ్వలితములై వుండవచ్చు. కాని. నేడు మనం స్వతంత్రుల మన్న విషయాన్ని విస్మరించరాదు. కాగా, స్వాతంత్ర్యాన్ని మనం కాపుకోవాలి. మీవిధిని మీరు నెరవేర్చండి. ఇదే నాసలహా."

## పాకిస్థాన్ పతాక స్వరూప నిర్ణయం

కరాచి, ఆగస్టు 7—

పాకిస్థాన్ నూతనపతాక స్వరూపం ప్రస్తుతం లీగ్ హైకమాండుచే నిర్ణయించబడింది. పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తువారి ఆమోదానికై ఆగస్టు 11 వ తేదీన పంపబడగలదని నేడు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈ పతాకం పొడవు వెడల్పులు మూడు, రెండు నిష్పత్తిలో వుంటాయి. పతాక త్రిభాగం నాలుగవవంతు నిలువునా తెల్ల గీతగా వుంటుంది. మిగిలిన భాగం చిక్కని ఆకుపచ్చ రంగులోవుంది మధ్యగా చంద్రవంక, దానిలో పంచరేఖలుగల నక్షత్రం వుంటుంది.

## తూర్పు బెంగాల్ తాత్కాలిక గవర్నర్

లండన్, ఆగస్టు 8—

సర్ ఫ్రెడరిక్ చమర్స్ బోర్న్ ఆగస్టు 15 వ తేదీనుంచి తూర్పు బెంగాల్ గవర్నర్‌గా నియమించబడ్డాడని నేడు ఇండియా కార్యాలయం ప్రకటించింది.

శాశ్వతంగా గవర్నర్ నియామకం జరిగేవరకు సర్ ఫ్రెడరిక్ తూర్పు బెంగాల్ గవర్నర్‌గా పని చేస్తారు.

అతి శీఘ్రంగా బాధ నివారణకు
ఈ కొత్తరకవు శుద్ధిచేసిన ఆస్పిరిన్ తీసికొనండి!
ఈ నాటికి శాస్త్రపరిశోధన "అలేసిల్"ను సృష్టించింది. ఇది శుద్ధమైన ఆస్పిరిన్. కుంచి బాధనివారణ గుణాన్ని, అస్లు ఉపశమనాన్ని [illegible] "అలూకాల్" కలవ [illegible] కలిగివున్నది. నరాలబాధలకు మూలం, తరుచు జీర్ణకోశం. "అలేసిల్" జీర్ణకోశపు ఒడుదుడుకులను సరిచేస్తుంది. "అలేసిల్" ఆదిత్వరగా నుమిస్తుంది. [illegible] కరిగిపోతుంది. [illegible]
వైద్యులూ, దంత వైద్యులూ విస్తారంగా "అలేసిల్" సిఫారసు చేస్తున్నారు. దీని విశేష ప్రయోజనాలను, గ్రహించాలని వచ్చేసారి మీరు ఆస్పిరిన్ కొనాలనుకున్నప్పుడు దాని యొక్క శుద్ధిపరచి, నిర్ణయించిన శాస్త్రయుక్తమైన "అలేసిల్" సేవించి ఎంత శీఘ్రంగా మీకు ఉపశమనం కలుగుతుందో చూడండి. "అలేసిల్" బాధాపు రుచిలేనిది. పెద్దలకూ, పిల్లలకూ ఒకేవిధంగా నిరపాయకరమైనది. తలనొప్పి, జలుబు, ఇన్‌ఫ్లూయెంజా, పంటి నొప్పి, నరాలనొప్పులు, స్త్రీలకు [illegible] కడుపునొప్పి, కంటినొప్పి, నిద్ర [illegible] బాధలు, నిరావరించేందుకు "అలేసిల్" సేవించండి.
Alasil
కెమిస్టులందరి వద్ద, అన్ని స్టోర్లలోను దొరుకుతుంది.
డిస్ట్రిబ్యూటర్లు: గ్రాహమ్స్ ట్రేడింగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్
పో. బా. నం. 1205, మద్రాసు. బొంబాయి, కరాచి, కలకత్తాలకును పీటే. [illegible] కోస్తాకు ది ఇంగ్లిష్ అండ్ స్కాటిష్ జాయింట్ కో-ఆపరేటివ్ [illegible] సొసైటీ లిమిటెడ్, కాలికట్.



పశువులమందులు
డాక్టర్ శ్రీరాములు చౌదరిగారి
అన్నిరకముల పశువుల మందులు
పశువైద్యగ్రంథాలు మావద్ద దొరుకును
ఆంధ్రదేశమందు 50 ఏజెన్సీలుగల
సహదేవవశ వైద్య ఫార్మసి, తెనాలి



డి. ఎమ్. ఎమ్. స్పెషల్ జవ్వాజి
డి. ఎమ్. ఎమ్. పారిజాతక్ బత్తి 28
డి. ఎమ్. ఎమ్. ప్రధాన్ అగర్‌బత్తి
రిజిస్టర్డ్ DMM ట్రేడ్ మా
పై ట్రేడ్ మార్కు గల వస్తువులనే కొనుక్కోడానికి శ్రద్ధవహించండి. ఇవి మీకు పెట్టినదరకు సంపూర్ణమైన సంతృప్తిని ఇవ్వగలవు. ఈ ట్రేడ్‌మార్కు గ విశేషానుభవం గలిగి, వస్తు ప్రాశస్త్యానికి ఖ్యాతివహించినది.
ఎం. ముద్దన్న అండ్ స
హైక్లాస్ పెర్ఫ్యూమర్స్ 158, ఎవెన్యూ రోడ్, బెంగుళూరు
బ్రాంచీలు:
15-బి, గోవిందప్ప నాయకన్ స్ట్రీట్, జార్జిటౌన్, మద్రాసు.
"నెహ్రూ టౌన్" 7 వ క్రాస్ రాబర్ట్‌సన్ పేట, కె. జి. ఎ






ఈ లాంపులు, స్టవ్‌లు దిగుమతి యైన సరుకులకంటె శ్రేష్ఠమైనవని స్పష్టంగా యిప్పటికే స్థాపితమైనది. గారంటీ చీటీ యివ్వ గలంత శ్రేష్ఠత్వము మనకు హామీ
DAZZLE PRODUCTS LIMITED
42/1, CHETLA ROAD, ALIPORE, CALCUTTA.
మద్రాసు రాజధానిలో (సంస్థానాలతో సహా) సోల్ రిప్రజెంటేటివ్స్:—
M/S కె. రాంసన్ అండు కో (1913) 206, పూనమల్లి హైరోడ్డు, మద్రా



IODISAL అయోడిసాల్
(రక్తశుద్ధి ఔషధం)
రక్తశుద్ధిచేస్తుంది. విరేచనసాధనగా పనిచేసి, నరాలను సత్రమ స్థితిలో వుంచుతుంది. గనేరియా, కీళ్లవాతం, యెముకనొప్పి, తామర కురుపులు, చిడుము మున్నగువాటిమూలంగా కల్గుగు చర్మవ్యాధులను నివారిస్తుంది. వెల సీసా ఒకటికి రు
ఎల్లచోట్ల లభిస్తుంది
ఉత్పత్తిదారులు
THE SOUTH INDIAN MFG. CO., MADURA.
ఏజెంట్లు రాజన్ డ్రగ్ స్టోర్స్, వైనియప్పనాయక్ వీధి, మద్రాసు 3
సీతారామ జనరల్ స్టోర్స్, బెజవాడ. తిరుచ్చిరాపల్లి, బరహంపురం, మధు
గిరిజా మెడికల్ స్టోర్స్, బెంగుళూరు సిటీ.
సిలోన్ ఏజెంట్లు:— గనే అండ్ కంపెనీ,
86, డామ్‌రోడ్, పోస్టు, కొలంబో.

# రాజా స్నో హేర్ఆయిల్ కస్తూరి సోపు

కేశవృద్ధికి
మొటిమల నివారణకు
చర్మ సౌందర్యానికి
ఉత్తమ సాధనం

MANYAM & Co., MADRAS & BANGALORE.



## న్యూ ఏజెన్సీస్

స్టేషన్ రోడ్డు — గుంటూరు

భాగాకు బ్యారన్ ఫర్నేసులు, స్పేర్‌పార్టులు, ఎక్స్‌పెల్లర్లు, ఎక్స్‌పెల్లర్ స్పేర్‌పార్టులు, టిన్నులు (4 గాలన్లవి) పొగాకు ప్రెస్సులు, సిమెంటు రాళ్ళు తయారుచేయు యంత్రములు, టార్పాలిన్లు (17'×17', 12 అ. గుండ్రనివి యితర సైజులలోను) యితర యిండస్ట్రియల్ స్పేర్ పార్టులు వగయిరాలు తరసమైన రేట్లకు దొరుకుతాయి. బస్సు&లారీ బాడీలు సరసమైన రేట్లతో శీఘ్రకాలములో కట్టియివ్వబడును.



## మేహధ్వంసిని



శరీరము కృశించి మానవుని జీవచ్ఛవముచేయు పిరంగివుండు, మేహవాయువు, మేహ్వణము, మేహజ్వరము, చర్మ వ్యాధులు, కీళ్లనొప్పులను "మేహధ్వంసిని" నివారించి, రక్తమును శుద్ధిపరచి నరములకు శక్తినిచ్చును. సేవించుటకు రుచికరము. హెచ్చుగా పథ్యములేదు ఇంజక్షనులు అవసరము లేకుండా గనోరియా, మేహములకు అద్భుతముగా పనిచేయును.

పెద్ద సీసా 1-8 రు. 4-12-0.
మీడియం „ 2-10-0.

స్టాకిస్టులు కావలెను. ఎల్లచోట్లా అమ్మబడుతుంది.

లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెని
చిక్‌పేట్, బెంగుళూరు సిటీ



ప్రఖ్యాతి కుష్టు ★ బొల్లి చిక్ష్యాత్ (?)

గ్యారంటీ చికిత్స

వాడబడుచున్నవి మా ఔషధరాజములే:

కుర్లా బొంబాయి, 25-12-44
యస్. హెచ్. షర్కి, గిరిదత్తభువక్,
న్యూమిల్ వార్డు, కుర్లా, బి. యస్. డి.

"మంచి గుణం కనిపించింది"

అయ్యా,

నా కుమారుడు కుష్టురోగంవల్ల బాధపడుతుండటం మూలాన మీవద్ద మందు తీసుకోవడం ప్రారంభించాడు. ఆ మందు వాడటం మొదలుపెట్టిన వద్దనుంచి మంచి గుణం కనిపించింది. క్రమక్రమముగా మా కుర్రవాడి వ్యాధి నయమైనకొద్దీ, మీకు తెలియచేస్తుంటాను. తర్వాత పుచ్చుకోవలసిన ఔషధంకూడా దయయుంచి వెంటనే పంపించండి.

మీ విశ్వాసపాత్రుడు,
(సం) యస్. హెచ్. షర్కి

కుటుం, 1-1-45
హృదానంద బిస్వాల్, కుకుటగ్రామం రాజోల్,
హిందోల్ సంస్థానం.

క్రొత్తగా అచ్చువేయబడిన మా పెద్ద తెలుగు కేటలాగులు, 10 భాషలలో కేటలాగులు, యోగ్యతాపత్రములు

ఉచితము!

ఇతర మందులు వాడుటకు పూర్వమే కార్డు వ్రాయుడు, నేడే! పోస్టుబిళ్లలు పంపనక్కరలేదు

రెడ్డి & కో
(రిజిస్టర్డ్)
పాలకొల్లు తాలూకు, తూర్పుగోదావరిజిల్లా

○ బ్రాంచి ఆఫీసులు ○

| బెజవాడ | వాల్తేరు | సికింద్రాబాద్ | కటక్ |
|---|---|---|---|
| గాంధీనగరం | ఆర్. ఎస్. పోస్టు | 2560, కింగ్స్ వే | బక్సీబజార్ |

★ నెల్లూరు ★ — కాపువీధి
ఫటిల్ నగర్ — గోరక్‌పూర్

## శ్రీమతి విజయలక్ష్మీ పండిట్

### సోవియెట్ విదేశాంగ కార్యాలయోద్యోగులతో సంభాషణ

మాస్కో, ఆగస్టు 8—

భారత రాయబారి శ్రీమతి విజయలక్ష్మీపండిట్ నేటి సాయంకాలం సోవియట్ విదేశాంగ కార్యాలయానికి వెళ్లింది. ఎం. ఆంద్రేయి విషిన్‌స్కీ విజయలక్ష్మికి స్వాగతం చెప్పారు. ఎంతో సుహృద్భావంతో సంభాషణలు జరిగాయి.

శ్రీమతి విజయలక్ష్మి నిన్నటి రాంపభారం నుంచి నేడు కొంత తేరుకుంది. నిన్నంతా తన హోటల్‌లోనే గడిపింది. మెట్రోపోల్‌లో అతి ముఖ్యులైన అతిథులకోసం ప్రత్యేకించబడిన విడిది ఆమెకు, ఆమె కుమార్తె శ్రీమతి చంద్రలేఖ పండిట్‌కు ఏర్పాటు చేశారు. రెండో అంతస్తులోవున్న ఈ విడిదిలో ఒక పెద్ద గది, రెండు చిన్న పడకగదులు, విశాలమైన స్నానాలగది వసారా వున్నవి. రాయబారకార్యాలయం జరిగేటప్పుడు మెట్రోపోల్ భారతీయులకు తాత్కాలికంగా ప్రధాన కార్యాలయం.

18 సంవత్సరాలుగా స్లావోనిక్ భాషలలో కృషి చేసిన డాక్టర్ ఎచ్. ఘోషాల్ సాంస్కృతిక సంబంధ వుద్యోగిగాను, ప్రధాన ద్విభాషిగాను ప్రథమకార్యదర్శి హోదాతో నియమింపబడ్డాడు. ఘోషాల్ రష్యావెళ్ళడం ఇదే తొలిసారి: ఈయన ఇంతవరకు భారత ప్రభుత్వం సమాచార, ప్రచారకశాఖలలో పనిచేశాడు. రష్యాలోని శాస్త్రజ్ఞులతోను, రచయితలతోను మేధావులతోను సాధ్యమైనంత త్వరలో సంబంధ బాంధవ్యాలు కలిగించుకొంటామని డాక్టర్ ఘోషాల్ నేడు రాయిటర్ ప్రతినిధితో అన్నాడు. ఈ సంవత్సరం మొదట్లో ఢిల్లీలో జరిగిన సైంటిఫిక్ కాంగ్రెస్ సందర్భంలో కొందరు రష్యాశాస్త్రజ్ఞులను తాను చూచానని, తనపని పూర్తిగా సంస్కృతిక సంబంధించేకాని, రాజకీయాలతో సంబంధించింది కాదని, ఘోషాల్ అన్నాడు. రష్యా, భారతదేశాల సంస్కృతిక సంబంధాన్ని ఇతోధికంగా అభివృద్ధి పరచడానికి ఇది మంచి తరుణమని అయన అన్నాడు.

---

బొంబాయి, ఆగస్టు 8—

శ్రీ భులాభాయిదేశాయి స్మారకచిహ్నంగా ఒక సంస్థను బొంబాయిలో స్థాపించే విషయమై పరిశీలన జరపడానికి సర్ చమన్‌లాల్ సెతల్వాడ్ అధ్యక్షతకింద 34 మంది సభ్యులుగల ఒకసంఘం నేడు నియమించబడింది.

# ఇండియా స్టర్లింగ్ నిల్వలు

## తాత్కాలికపు ఒడంబడికపై సంతకాలు పైవారంలోనట

(మన ప్రత్యేక విలేఖరి)

లండన్, ఆగస్టు 8—

స్టర్లింగ్ నిల్వలవిషయమై ఇండియా, బ్రిటన్‌ల మధ్య ఒక ఒడంబడిక కుదిరిందనీ, దీనిపై బహుశా ఆగస్టు 11 వ తేదీనో, 12 వ తేదీనో సంతకాలు జరుగుతాయని తెలుస్తున్నది.

ఈ ఒడంబడికలోని వివరాలుమాత్రం ఇంకా వెల్లడించబడలేదు.

అయితే, ఆలస్యంగా అందిన ఒక ఆగస్టు 6 వ తేదీ రాయిటర్ వార్తనుబట్టి, ఇండియా స్టర్లింగ్‌నిల్వల విషయమై జూలై 15 నుంచి ఈ సంవత్సరాంతంవరకు అమలులో వుండే ఒక తాత్కాలికపు ఒడంబడిక కుదిరిందని, తద్వారా ఈ నిల్వలనుంచి ఆరుకోట్ల పౌనులు స్వేచ్ఛగా మారే కరెన్సీ రూపంలో విడుదల చెయ్యబడతాయని ప్రకటితమైన ఒకవార్తను బ్రిటిష్‌కోశశాఖ అధికారరీత్యా ఖండించిందని తెలుస్తున్నది.

ఇండియా, ఇరాక్‌లతో స్టర్లింగ్ నిల్వల విషయమై ఒడంబడికలు జరగడంలో విలంబన కావడానికి శీఘ్రంగా ఖర్చయిపోతున్న బ్రిటన్ డాలర్ రిజర్వు సమస్యే కొంతవరకు కారణమని రాయిటర్ ఆర్థిక విషయ సంపాదకుడు వ్రాస్తున్నాడు.

ఇంతేకాక, ఈ సంవత్సరంలో సంప్రతింపులు సాగిస్తున్న బ్రిటిష్‌ప్రతినిధులు స్టర్లింగుమారకానికి తగిన అవకాశాలను అమెరికా కల్పించగలదో లేదో ముందు తెలుసుకొనేవరకు స్టర్లింగ్ మారకానికి సంబంధించిన యిట్టి ఒడంబడికలను చేసుకోవడం అర్థంలేనిపని అని కూడా భావిస్తున్నారు.

## బీహార్ ప్రభుత్వానికి సోషలిస్టుల అంత్య సందేశం

### మూడు నెలలలోగా పరిస్థితులు చక్కబడకపోతే, మంత్రివర్గాన్ని తొలగించడానికి యత్నిస్తారట

మాంఘీర్, ఆగస్టు 7—

విభాగిత భారతావని తిరిగి ఏకమయ్యేందుకు సోషలిస్టుపార్టీ కృషిచేస్తుందని నేడిచ్చట జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ సోషలిస్టుపార్టీ కార్యదర్శి పండిట్ రామానందమిశ్రా అన్నాడు. ఈ సందర్భంలో తన ఎన్నికల ప్రణాళికను బీహార్ మంత్రివర్గంచేత అమలుజరిపించడానికి సోషలిస్టుపార్టీ ప్రయత్నిస్తుందని, అది అసాధ్యమని తోచినపుడు బీహార్ మంత్రివర్గాన్నే పదవినుంచి తొలగింపచేయడానికి సోషలిస్టుపార్టీ కృషిచేయగలదనికూడా పండిట్ మిశ్రా అన్నాడు.

"వచ్చే మూడు నెలలలోగా పరిస్థితులు చక్కబడకపోతే, ప్రభుత్వంపైకి ప్రజలను రెచ్చగొట్టడం సోషలిస్టుపార్టీ విధ్యుక్తధర్మ మవుతుంది.

## భారత నౌకా వాణిజ్య రాయబారాలు

### బ్రిటిష్-ఇండియన్ ప్రభుత్వాలమధ్య తిరిగి ప్రారంభమయ్యే సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 7—

బ్రిటిష్, ఇండియన్ నౌకా నిర్మాణ వ్యాపారాలలో ఉభయులు సహకరించే విషయంలో భారత ప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వంతో ప్రభుత్వ హోదాలో ఈ సారి రాయబారాలు ప్రారంభించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది.

లండనులో బ్రిటిష్ నౌకల యజమానులతో సమావేశం విచారణాంశాలను గురించి, చర్చ పరిమితిని గురించి ఒక ఒడంబడిక కుదరనందున భగ్నమై ఉండవచ్చు. అయినా బ్రిటనుతో వ్యాపారం చేయడంలో ఎక్కువ నౌకలను భారతదేశం నిర్మించుకోవడంలోను, భారత నౌకలకు నూతన సముద్ర వ్యాపారమార్గాలను కలుగజేయడంలోను బ్రిటిష్ నౌకల యజమానులు ఎంతవరకు ఇండియన్ కంపెనీలతో సహకారం చేయగలరనే అంశం తేల్చుకోవలసిఉన్నది. ఆ సందర్భంలో భారత ప్రభుత్వమే స్వయంగా రాయబారాలు జరుప నిశ్చయించినట్లు తెలుస్తుంది.

### బ్రిటను కలుగజేసుకోవలెనని మాంఛెస్టర్ గార్డియన్ సూచన

మాంఛెస్టర్, ఆగస్టు 8—

బ్రిటిష్ నౌకావ్యాపారస్థులకు భారత నౌకా వాణిజ్య ప్రతినిధులకు రాయబారాలు జరగడానికి బ్రిటన్ జోక్యం కలుగజేసుకోవలెనని సూచిస్తూ మాంఛెస్టర్ గార్డియన్ నేడు సంపాదకీయం వ్రాసింది. భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందడంతో ఇంకో, బ్రిటిష్ సంబంధాలు అన్ని రంగాలలో చక్కబడవలెనని, ఆ ఉద్దేశంతోనే భారతప్రభుత్వం రాయబారం పంపిందని. ఏ కారణంచేతనేమి ఆ రాయబారాలు విఫలమైనట్లు తెలుస్తున్నదని భారతదేశం తన సముద్రతీర వ్యాపారాన్ని తాను చేసుకుంటూ ఇండియా యూరపులమధ్య సముద్రవ్యాపారంలో తనకు సగభాగం ఉండవలెనని, దూరప్రాచ్య వ్యాపారంలో నూటికి 66 వంతులు ఉండవలెనని కోరడంలో తప్పులేదని సూచించింది.

నేడు అందుకు కావలసిన నౌకలు నావికులు భారతదేశానికి లేకపోవచ్చు. కాని అవి నెమ్మదిమీద ఏర్పడగలవు. ఇప్పుడు భారతనౌకల యజమానులు వేర్వేరు కంపెనీలుగా నౌకా మహాసభలో చేరనీయవలసిందిగా కోరుతున్నారు. ఈ సందర్భంలో బ్రిటిష్ నౌకల కంపెనీలు సహకార సానుభూతిభావంతో మెలగడం మంచిది.

భారతదేశంతో వ్యాపారం జరపడంలో కూడా భారత ప్రభుత్వ సద్భావం అవసరమని, ఆ ప్రభుత్వం భారత నౌకల యజమానుల విషయంలో శ్రద్ధవహించాలని తెలుసుకోదగునని, ఆ రాయబారాలు ఎంత త్వరలో ప్రారంభిస్తే అంత ఉభయులకు మంచిదని మాంచెస్టర్‌గార్డియన్ సలహానిచ్చింది.

మా అమ్మ చాలా మంచిది

శిశువుకు అవసరాలు ఎన్నో లేకపోవచ్చు. అవి స్వల్పమైనవే కావచ్చు. అన్నం పెట్టడం, స్నానం చేయించడం, దుస్తులు మార్చడంతో సరిపోవు. నిజంగా హాయి కలగాలంటే, ప్రతిసారి స్నానం చేయగానే సుఖప్రదమైన కుసన్స్ వైట్‌క్రాస్‌ను నా దేహంమీద పూర్తిగా చల్లాలి. ఆ తరువాత చెమట, చర్మం ఒరుసుకోడం మొదలయినవాటి బాధలు నా కేమీ కలగవు: నా శరీరం పట్టువలె మృదువుగా వుంటుంది.

ఇంగ్లాండు కుసన్స్‌వారి సుప్రసిద్ధ టాయిలెట్లు ఇండియా అంతటా దొరుకును. ముల్లర్ అండ్ ఫిప్స్ లిమిటెడ్ వారి బ్రాంచీలద్వారా సరఫరా అగుచున్నవి.

Cussons
WHITE CROSS
BABY POWDER



## హైదరాబాదు స్టేట్ బ్యాంక్

(1350 ఫసలీలోని XIX చట్టం ప్రకారం స్థాపితం — సభ్యుల లిమిటెడ్ లయబిలిటీతో)

హెడ్ ఆఫీసు — హైదరాబాదు దక్కన్

| | రూపాయలు (ఓ. ఎస్.) |
|---|---|
| ఆమోదింపబడిన మూలధనం | 1,50,00,000 |
| జారీచేయబడిన, చందా వేయబడిన మూలధనం | 75,00,000 |
| రిజర్వు నిధి | 12,75,000 |

మద్రాసు ఆఫీసు: ప్యారీస్ ఓల్డ్ బిల్డింగ్

HIGHLY MEDICATED TOILET
కురులకు మనోహర సువాసన
లీలా జాస్మిన్ హెయిర్ ఆయిల్
మెదడునకు చలువ బలము
BEAUTIFUL HAIR GROWER
లీలా టాయిలెట్ వర్క్సు తెనాలి

అనంతమైన చిక్కులలో సత్యాన్ని తెల్పగలవి సర్వసాధారణ వస్తువులే

ఈ ప్రపంచంలో నానాటికి చిక్కులెక్కువౌతున్నవి. మన గొప్పనాయకు లందరూ అందరి సహకార సద్భావాలనూ కోరుతారు. చాలినంతకాలం సావధానంగా ఆలోచిస్తే, అన్ని చిక్కులకూ తగు సమాధానాల్ని కనిపెట్టవచ్చు. ఈ చిక్కులన్నిటిలో సత్యం తేటతెల్లంగానూ, తేలికగానూ కానవస్తుంది. 'ఆస్ప్రో' ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలకు సులభంగా, సూటిగా పరిహారమార్గం సూచిస్తుంది. ఆరోగ్యం కాపాడుకొనుట సులభసాధ్యమే: మీరు ఆరోగ్యవంతులుగా వుండవలెననే ప్రకృతిసైతం కోరుతుంది. కాని, ఆధునిక జీవనంలోగల చిక్కులు మీకు అడ్డుతగులుతున్నవి. ఏ మాత్రం జ్వరంకాని, నొప్పికాని వచ్చినా, తలనొప్పి, అమిత నిరుత్సాహం మిమ్మావరిస్తుంది. అట్టివానిని అతి శీఘ్రముగానూ, అతి సులభముగానూ నిర్మూలించగలుగుతారు. మీకు కావలసిందెల్లా ఒకటి రెండు చిన్నబిళ్ళలు. అవి అద్భుతప్రభావంగలవి. చిన్నవి. వ్యర్థమైన తెలుపురంగువి. ఆరోగ్యాన్ని కాపాడుటలో అవి ప్రకృతితో సహకరిస్తూ, మీ ఆరోగ్యభాగ్యాన్ని పునస్సమాయత్తం చేయుటలో ప్రకృతికి సాయపడుతవి. అనారోగ్య మనుతెరను తొలగిస్తవి. సత్యమైన ఆరోగ్యం, సుఖం మీ కుటుంబంలో తాండవించేటట్లు చేస్తవి.

ఒక చిన్నబిళ్ల మీకు ఆరోగ్యాన్నిస్తుంది

అది ప్రకృతితో సహకరిస్తుంది ప్రతి ఘటించదు

'ఆస్ప్రో' గుండెకాయను హానిచెయ్యదు

'ఆస్ప్రో'

నొప్పినీ, జ్వరాన్నీ నిర్మూలిస్తుంది

'ఆస్ప్రో'

నొప్పినీ,జ్వరాన్నీ నిర్మూలిస్తుంది. పురుషులకూ స్త్రీలకూ, బిడ్డలకూ చేయగలమేళ్ళు

తలనొప్పులను 5 నిమిషాల్లో ఆపివేస్తుంది.
పోటునొప్పులను ఒకే రాత్రిలో పోగొట్టుతుంది.
జ్వరాన్ని కొన్ని నిమిషాల్లో హాతిస్తుంది.
పళ్లనొప్పిని, నరాల నొప్పులను వెంటనే లపుతుంది.
పోటులనూ నొప్పులనూ మాన్పుతుంది.
నిద్ర రానివారికి చక్కని నిద్రనిస్తుంది.
మంటలను ఉపశమింప చేస్తుంది.
స్త్రీలకు స్వభావంగా రాగల బాధలను ఆపుతుంది.
పుక్కిలించినచో, గొంతుకప్పులను మాన్పుతుంది.
శీతలం, ఇన్‌ఫ్లుయెంజాలను నివారణగా పనిచేస్తుంది.
కీళ్లనొప్పులతో కూడిన (డెంగ్యూ) జ్వరాన్ని వెంటనే నిర్మూలిస్తుంది.
అంటువ్యాధులను పటుమాయం చేస్తుంది.

డిస్ట్రిబ్యూటర్లు:
టి. ఎల్. మారిసన్, సన్ అండ్ జోన్స్
(ఇండియా) లిమిటెడ్.
పోస్టుబాక్సు: 1370, మదరాసు.
(ఫోన్: 4460) మరియు బ్రాంచీలు

అన్ని చోట్లా దొరకుతుంది



## జండు - హెపోపెరమ్

రక్తమును వృద్ధిపరచుటలో మిక్కిలి శ్రేష్టమైనది

ఇందు లివర్ యక్స్ట్రాక్టు, అయఃము, కాల్షియం గ్లిసరోఫాస్ఫేట్సువాట్లు కలవు.

ఆంధ్రదేశమునందు ఈ క్రింద జండు ఏజంట్లవద్దను, యితర మందుల షాపులలోను దొరుకును

(1) ధన్వంతరి మెడికల్ స్టోర్సు - తాడేపల్లిగూడెం
(2) ఆంజనేయ మెడికల్ స్టోర్సు - నూజవీడు
(3) దుర్గా మెడికల్ స్టోర్సు - కావలి
(4) సాంబశివ మెడికల్ స్టోర్సు - ఏలూరు

సోల్ ఏజెంట్లు:
దామోదర్ అండ్ కంపెనీ
113, నైనియప్ప నాయక్ వీధి, మదరాసు.





లోహముమీద బంగారు రేకు అంటించి తయారుచేసిన ఆభరణములు కావని రుజువుచేసిన రు. 500/- లు యినాం. వలయువారికి కేటలాగు పుచితము. 10 సం॥లు గ్యారంటీ

స్వదేశీ గోల్డు కవరింగు వర్క్సు (రిజిష్టర్డు)

చిలకలపూడి P. O. - మచిలీపట్టణం - 'TEL,' SWADESHI

స్టోర్ ఏజంటు:— కె. అయ్యేతీరాం, బెజవాడ.

## విటా - అశోక
ఋతుపాలిటి వర్ధనపాదిని. శ్వేత కప్రదరములు, ఋతుకాల బుటుబద్దము, నడుమునొప్పి, నిద్ర లేకుండుట, బలహీనము మొదలగు గర్భాశయ వ్యాధులన్ని పోగొట్టి, టానిక్కుగా పనిచేయును. గర్భిణీస్త్రీల వ్యాధులకు అమోఘమైనది.
మద్రాసు రాష్ట్రమునకు ఏజెంట్లు:
దాదా అండ్ కో., పి. టి. మద్రాసు
అన్ని టవున్లలోను స్టాకిస్టులు కావలెను.

గుర్రం మార్కు
అమృతాంజనము
కృష్ణా, గుంటూరు వ గోదావరి జిల్లాలకు హోల్ సేల్ ఏజంట్లు
కాంటినెంటల్ ఏజన్సీస్, బెజవాడ

## రాజ్ సిరాలు
ఫౌంటెన్ కలములకు ప్రశస్తమైనవి
కుమారన్ & బ్రదర్సు, చీరాల

## గాంధీ జోస్యులు
భవిష్యత్తు గురించి 5 ప్రశ్నలకు జవాబు రు. 2-0-0 వి. పి. ఖర్చు 0-5-0. జయపొతరణి అదృష్ట యంత్రం, రు 3. జాతక సకల ఫలితాలు కాలం వృత్తి తెలుపబడెను.
ఆశ్రమం, తిరుత్తణి, ఎం. ఎస్. ఎం.

...అమోఘమైన మహామహిమ ...క అశ్రమ ఉత్పన్నాదివారకు ...సన్ను సోప్తమిలారు 31.8.47 ఉత్సవం సంపూర్ణంగా వివారణ ...ప్రత్యక్షతరాలు ఇంగ్లీషులో నే ...
MA NAGA BABA AYURVED, P.O., CHITRAKOT, U.P.

MISSED MENSES
at any stage by use of (Tabs) & prevents future ... speedy and harmless !! Rs. 3-, ... Rs. 5/- & Extra-Special Rs. 8/-. As. 12).
P DEVEE, F.D.S. (M.A.), Tollygunge, CALCUTTA
Stockist:—HARRY & SON, China Bazar Rd, MADRAS.


# రాజకీయ బాధితులకు భూవసతులు

ప్రభుత్వ నిర్ణయాలు

మద్రాసు, ఆగస్టు 7—

రాష్ట్రంలోని రాజకీయ బాధితులకు ఉచితంగా భూవసతి సౌకర్యాలు కలిగించడానికి మద్రాసు ప్రభుత్వంవారు ఒక ప్రణాళికను తయారుచేశారని తెలుస్తున్నది.

1921 నుంచి మహాత్మా గాంధీ నాయకత్వం క్రింద ప్రారంభింపబడిన సహాయ నిరాకరణ ఉద్యమాలలో పాల్గొని, తమచదువులకు స్వస్తి చెప్పి, రాజకీయాలలో పాల్గొని అనేకకష్టనష్టాలకు పాల్పడినవారికి సహాయం చేయడానికిగాను ఈ ప్రణాళికను తయారుచేశారు. అయితే రాజకీయ బాధితులను నిర్ణయించే విషయంలోనూ, వారికి సహాయం చేయడం విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వంవారికే అంతిమనిర్ణయాధికారం ఉన్నదని కూడా తెలుస్తున్నది.

భారత స్వాతంత్ర్య పోరాటంలో అనేక కష్టాలు పడిన రాజకీయబాధితులకేగాక ఆజాద్ హింద్ ఫౌజు వారికికూడా భూవసతులను ఏర్పరచాలని ప్రభుత్వంవారు నిర్ణయించారని తెలుస్తున్నది.

మద్రాసు ప్రభుత్వంవారు త్వరలోనే జమీందారీలను రద్దుచేయడంవల్ల రాజకీయ బాధితులకు సహాయం చేయడానికి కావలసిన భూమి ప్రభుత్వం వారివశంలో ఉంటుంది. చిన్న తరగతులవారుగా రాజకీయబాధితులకు అనేక విధాల సహాయం చేయడానికికూడా వీలు కలుగుతుందని తెలుస్తున్నది.

రాజకీయ బాధితులలో ఉద్యోగాలు చేయడానికి అవసరమైన అర్హతలుగాని, విద్యగాని లేకుండా, అనేక బాధలు పడుతూ జీవనభృతికి కూడా సంపాదించుకోలేని బీదవారికి మాత్రమే పై ప్రణాళికవల్ల సహాయం జరిగేటట్లు ఏర్పాటులు చేస్తున్నారని తెలుస్తున్నది. కనుక రాజకీయ బాధితులలో అధిక సంఖ్యాకులు ఈ ప్రణాళికద్వారా సహాయం పొందాలనే ప్రయత్నం చేయరని కూడా తెలుస్తున్నది.

రాజకీయ బాధితుల నందరినీ ఒకచోటికి చేర్చి తరువాత వారి సమిష్టి సహకార వ్యవసాయ ప్రణాళికలను తయారుచేసి, ఆ ప్రాంతాలలో నివసించేవారు గనుక బాధ్యతవహించి పనిచేయడానికి సిద్ధపడితే పై వ్యవసాయ ప్రణాళికలను ప్రభుత్వం వారు అమలులో పెడుతారనికూడా తెలుస్తున్నది.

# పాకాల రైల్వే కార్మికులు

ఎక్కువ రేషన్‌లకై ఆందోళన

పాకాల, ఆగస్టు 8—

2 వ తేదీ ఉదయం 11 గంటలకు సుమారు 250 మంది రైల్వే కార్మికులు బారుబదీరి 12 ఔన్సుల రేషన్ వెంటనే యివ్వాలనీ, అందరికి మిల్లుగుడ్డ అందచెయ్యాలనీ, పాకాల లోకో ఫోర్‌మన్ నిరంకుశత్వం నశించాలనీ, నినాదాలు చేస్తూ డి. టి. ఎస్. టి. ఆఫీసుకు వెళ్లారు. లోకో షెడ్లల్లో ఒక గంటసేపు అకస్మాత్తుగా పని మానివేసి ఊరేగింపులో వచ్చి కలిశారు. డి. టి. ఎస్. టి. వెంటనే కార్మిక ప్రతినిధులతో సంప్రతించి, ఫోనులో మద్రాసు రైల్వే ఏజంటుతో మాట్లాడారు. రేషన్లు 10 ఔన్సుల చొప్పున యివ్వడానికి ఏజెంటు ఒప్పుకున్నారు. డి. టి. ఎస్. టి. మిల్లుగుడ్డల విషయమై కలెక్టరుకువ్రాసి తెప్పించుతానని వాగ్దానంచేసినమీదట కార్మికులు తిరిగి వచ్చారు.

సాయంత్రం బహిరంగసభ జరిగింది. మిస్టర్ హబీబ్ (డ్రైవరు) అధ్యక్షత వహించారు. శ్రీ మునిరత్నం (బ్రాంచి కార్యదర్శి), నల్లయ్య (ఫిట్టరు), నాగులు (ఆర్గనైజరు) గుత్తి, గుంటకల్ కార్మికుల వీరోచిత పోరాటాన్ని ప్రసంగించారు.

# స్వాతంత్ర్య దినోత్సవం

## తెలుగువారి భారీతనానికి తగినట్టు జరపడానికి ఊరూర, వాడవాడ పెద్దయెత్తున ప్రయత్నాలు

కొవ్వూరు, ఆగస్టు 7—

కొవ్వూరు పంచాయితీబోర్డువారు ఆగస్టు 15వ తేదీని భారత స్వాతంత్ర్య దినోత్సవం జరపడానికి నిశ్చయించి ఉత్సవ కార్యక్రమానికి రు. 600/- మంజూరు చేశారు.

### తిరుపతిలో

వెంకటేశ్వరాలయం ధర్మకర్తలు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ప్రత్యేక పూజలు ఏర్పాట్లు చేస్తున్నారు. దేవాలయ గోపురం దీపాలతో అలంకరింపబడుతుంది. ఆ రోజు ప్రత్యేకంగా గరుడోత్సవం జరుగుతుంది. దేవస్థానం అనాధశరణాలయంలోను, బీదల శరణాలయంలోను ఉన్నవారికి క్రొత్త బట్టలు పంచిపెట్టబడుతవి. బీదలకు అన్నదానం జరుగుతుంది.

### ఏటుకూరులో

4 వ తేదీని నేషనల్ మిలీషియా సభ్యులు సమావేశమై 15వ తేదీని స్వాతంత్ర్య దినోత్సవం వైభవోపేతంగా జరపడానికి నిశ్చయించుకున్నారు. వ్యాయామశాలవారు, జాతీయభజనసంఘం వారు ఆ రోజున ప్రదర్శనాలు జరపడానికి అంగీకరించారు. విరాళాలు వసూలుచెయ్యడానికి జాతీయ నాయకుల నాహ్వానించి పతాకోత్సవం జరపడానికి నిశ్చయింపబడింది.

### ఏలూరులో

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారి అధ్యక్షతను ఏలూరు వివిధ సంస్థలు, సంఘాలు, పురప్రముఖులు సమావేశమై 15 వ తేదీని స్వాతంత్ర్య దినోత్సవం అతివైభవంగా జరపడానికి నిశ్చయిస్తూ ఉత్సవ కార్యక్రమంలోని వివిధశాఖలకు ఉపసంఘాలను నియమించారు.

### యడ్లపల్లిలో

15 వ తేదీని స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో గ్రామస్థులందరి తరఫున బీదలకు అన్నదానం చెయ్యడానికి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు 15 బస్తాల బియ్యం, రు 1,500/- యివ్వడానికి నిశ్చయించుకున్నట్లు తెలుస్తున్నది. గ్రామ పంచాయితీ వారు రు 200/- మంజూరు చెయ్యడానికి ఆలోచిస్తున్నారు.

### చీపురుపల్లిలో

చీపురుపల్లి తాలూకా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం 7 వ తేదీని శ్రీ ముట్నూరు సూర్యనారాయణగారి అధ్యక్షతను జరిగింది. ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్య సంసిద్ధి దినోత్సవం తాలూకాలోని అన్ని గ్రామాలలో జరపడానికి, తీర్మానం చెయ్యబడింది.

### నిడుబ్రోలులో

పంచాయితీబోర్డువారు శ్రీ నన్నపనేని నాగయ్య చౌదరిగారిఅధ్యక్షతనయిటీవలసమావేశమై ఆగస్టు 15వ తేదీన, స్వాతంత్ర్య దినోత్సవం జరపడానికి నిశ్చయించి, ఉత్సవం ఖర్చులక్రింద రు 50/- మంజూరుచేశారు.

### పిఠాపురంలో

6 వ తేదీ సాయంకాలం చరఖాసంఘం కొట్టులో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యాన పౌరులందరు సమావేశమై ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్యదినోత్సవం జరపడానికి నిర్ణయించారు. అందుకుగాను ఆరు ఉపసంఘాలు నియమించారు.

### టెక్కలిలో

7వ తేదీని స్థానిక కాంగ్రెసు సంఘ యాజమాన్యాన జరిగిన బహిరంగ సభలో ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్య దినోత్సవం వైభవంగా జరపడానికి నిర్ణయం జరిగింది 18 మంది సభ్యులతో ఉపసంఘం నియమింపబడింది.

### సామర్లకోటలో

5 వ తేదీని ముస్లింలీగ్‌వారు సమావేశమై 15 వ తేదీని స్వాతంత్ర్యదినోత్సవం పాకిస్థాన్ దినోత్సవం జరపడానికి బీదలకు, బాలబాలికలకు చిరుతిండ్లు పంచిపెట్టడానికి తీర్మానించారు.

### తోటాడలో

గ్రామస్థులందరు సమావేశమై 15 వ తేదీని స్వాతంత్ర్య దినోత్సవం దీపావళివలె జరపడానికి నిర్ణయించుకుని కనీసం రు 300 లు ఖర్చు చెయ్యడానికి తీర్మానించుకున్నారు.

### ఆదవానిలో

15 వ తేదీని జరుగనున్న స్వాతంత్ర్యదినోత్సవసమయంలో బట్టలవర్తకసంఘంవారు 3,000 గజాలగుడ్డను చొక్కాలు, రవికలు కుట్టించి బీదలకు యివ్వడానికి నిశ్చయించుకొన్నారు.

మునిసిపల్ ఆఫీసుపై జాతీయపతాక ప్రతిష్ఠింపబడుతుంది. ఆటలు, పోటీలు ఏర్పాటుచెయ్యబడుతవి. బాలబాలికలకు మిఠాయిపంచిపెట్టబడుతుంది.

### యర్రగుంటపల్లిలో

15 వ తేదీని స్వాతంత్ర్య దినోత్సవం అత్యంత వైభవంగా జరపడానికి ఒక కమిటీ నియమింపబడింది. ఉత్సవ కార్యక్రమానికి రు 500/- ఖర్చుచెయ్యడానికి తీర్మానం చెయ్యబడింది. నాడు బీదలకు అన్నదానం జరుగుతుంది.

## రైతాంగానికి హెచ్చరిక

బెజవాడ, ఆగస్టు 6—

ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు ఈ విధంగా ప్రకటన చేస్తున్నారు:

"ఆగస్టు 15 వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవంగా ప్రకటించబడింది. ఆనాడు గ్రామ గ్రామాన విజయోత్సవాలు జరపాలి. 60 సంవత్సరాలు పైగా అనేక త్యాగాలు చేసి, పరాయి ప్రభుత్వంనుంచి విముక్తి పొందడానికి కృషిచేసిన రైతాంగం వ్యవసాయ కూలీలు ముఖ్యంగా దానికి అది పర్వదినం. ఆనాడు అన్ని పార్టీలవారు జాతి మత విచక్షణ లేకుండా రాష్ట్ర కాంగ్రెసు సంఘంవారి కార్యక్రమం ప్రకారం స్థానిక కాంగ్రెస్ సంఘాలతో కలిసి విజయోత్సవాలు జరపాలని కోరుతున్నాను.

గృహాలపై పతాకలు ఎగరాలి, గృహ, గ్రామ అలంకారాలు జరగాలి. బీదలకు అన్నదానం

చెయ్యాలి. సభలుజరిపి పతాకవందనము చెయ్యాలి. వెనుకపడివున్న ప్రజలసేవకై దీక్ష తీసికోవాలి."

## ఉపాధ్యాయుల కార్యక్రమం

గుంటూరు, ఆగస్టు 5—

ఆంధ్రరాష్ట్ర ఎలిమెంటరీ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. లక్ష్మయ్యగారు ఈవిధంగా ప్రకటన చేస్తున్నారు:

"ఉపాధ్యాయ సోదరులందరు 15 వ తేదీని కింది విధంగా స్వాతంత్రం దినోత్సవం జరుపాలని కోరుచున్నాను.

ఉదయం బాల బాలికలతో ఊరేగింపు జరిపి, పాఠశాలలలో విద్యార్థుల సభలు ఏర్పాటుచెయ్యాలి. స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యాన్ని గురించి వివరిస్తూ స్కూలు భవనాలపై జాతీయ పతాకలను ప్రతిష్ఠించాలి. విద్యార్థులకు పండ్లు, మిఠాయి పంచిపెట్టాలి.

"సాయంకాలం బహిరంగ సభలు జరిపి విద్యావశ్యకతను గురించి విపులంగా చెప్పాలి. స్వతంత్రభారతావనిలో విద్యావ్యాప్తికి సర్వశక్తులు ధారపోసి కృషి చేస్తానని ప్రతి ఉపాధ్యాయుడు తన దీక్షను ప్రకటించాలి."

## లేబరు స్కూళ్ల ఉపాధ్యాయులకు పి. సి. రెడ్డిగారి విజ్ఞప్తి

నెల్లూరు ఆగస్టు 8—

మద్రాసురాష్ట్ర లేబర్ స్కూళ్ల ఉపాధ్యాయ సంఘం గౌరవాధ్యక్షుడు పి. సి. రెడ్డిగారు (ఎమ్. ఎ. ఎల్. ఎల్. బి.) ఈ విధంగా ప్రకటన చేస్తున్నారు:

"రాష్ట్రంలోని లేబర్ స్కూళ్ల ఉపాధ్యాయులందరు స్వాతంత్ర్య దినోత్సవం సముచితారంభరంగా జరపాలని కోరుతున్నాను. 15 వ తేదీ ఉదయం 8 గంటలకు జాతీయపతాకను ప్రతిష్ఠాపన చేసి ఉత్సవంలోని అభిప్రాయం వివరించిచెప్పాలి. ఆటపాటలు, ఊరేగింపులు గ్రామస్థులతో సహకరించి జరపవచ్చు."

## ఆంధ్రమహాసభవారి ఆదేశం

గుంటూరు, ఆగస్టు 7—

శ్రీ గాదిచర్ల హరిసర్వోత్తమరావుగారు ఈ విధంగా ప్రకటన చేస్తున్నారు:

"స్వాతంత్ర్య దినోత్సవం" ఆంధ్రులు జరపవలసిన విధానం గురించి ఆలోచించడానికి ఆంధ్ర మహాసభ కార్యకర్తల ఉపసంఘంవారు ఈ నెల 8 వ తేదీని గుంటూరులో సమావేశమైనారు. స్వాతంత్ర్య దినోత్సవంలో, ఆంధ్రులెల్లరు పాల్గొనవలసిందని తీర్మానంచేస్తూ, ఆంధ్రదేశమంతటా బహిరంగ సభలు జరిపి, రాజ్యాంగ పరిషత్తు వారు సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి కావలసిన ఏర్పాటులన్నిటినీ తమ ప్రణాళికలో చేర్చవలసిందని కోరుతూ తీర్మానాలు చేసి రాజ్యాంగ పరిషత్తుకు తంతిమూలంగా తెలియ చెయ్యవలసిందని ఉపసంఘంవారు కోరుతున్నారు."

## కాంగ్రెసు ప్రచారకుల సమావేశం

శ్రీ ఓబులరెడ్డిగారి ప్రకటన

బెజవాడ, ఆగస్టు 8—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు ఈ విధంగా ప్రకటన చేస్తున్నారు:

"స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంవల్ల, 14, 15 తేదీలలో తాడిపత్రిలోను, దిగువమాపంలోను జరుగనున్న కాంగ్రెస్ ప్రచారకుల సమావేశానికి హాజరుకావడం సాధ్యపడదని రాయలసీమలోని కాంగ్రెస్ ప్రచారకులు, జిల్లా సంఘాలవారు తెలియజేశారు. అందుచేత జనాబ్ సాదిక్ అలీ కార్యక్రమం రద్దు చెయ్యబడింది. కర్నూలుకు పాతిక మైళ్లదూరంలోగల గార్గేయపురంలో జరగనున్న ప్రచారకుల సమావేశం రాయలసీమ కాంగ్రెస్ ప్రచారకుల మహాసభగా మార్చబడుతుంది.

"అందుచేత కాంగ్రెస్ సంస్థలకు, కాంగ్రెస్ అభిమాన సంస్థలకు చెందిన సభ్యులెల్లరు ఆ మహాసభకు హాజరు కావాలని కోరుతున్నాను. మహాసభ 13 వ తేదీ ఉదయంనుంచి ప్రారంభమౌతుంది. చిత్తూరు, కడప, అనంతపురం, బళ్లారి, కర్నూలు జిల్లాల కాంగ్రెస్ సంస్థలవారు ఈ మార్పును గమనించి, మహాసభ జయప్రదంగా జరగడానికి సంపూర్ణ సహాయం చెయ్యాలని కోరుతున్నాను."

## జాతీయ పతాకను శిరసావహించేవారందరు ఉత్సవంలో పాల్గొనవచ్చు

శ్రీ ఓబులరెడ్డిగారి వివరణ

బెజవాడ, ఆగస్టు 8—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు ఈవిధంగా ప్రకటన చేస్తున్నారు:

"కాంగ్రెస్ యాజమాన్యాన జరిగే స్వాతంత్ర్య దినోత్సవాలలో కమ్యూనిస్టుపార్టీ వారిని కూడా పాల్గొననివ్వవచ్చునా అని కాంగ్రెస్ సేవకులు కొందరు అడుగుతున్నారు. కనుక, ఈవిషయమై మళ్లీప్రకటన చెయ్యడం అవసరం.

"ఏ పార్టీవారైనా, ఏ వాదులైనా సరే. తమ సొంత పార్టీ పతాకాలు లేకుండా, జాతీయ పతాక క్రిందనే చేరదలచుకున్నవారందరు ఈ ఉత్సవంలో పాల్గొనవచ్చు."

పాలకొల్లు, ఆగస్టు 7—

శ్రీ బొల్లా వెంకటసుబ్బారావుగారు (పాలకొల్లు) తన "రావుసాహెబ్" బిరుదును విసర్జించారు.

# మద్రాసులోని ఐ.సి.ఎస్. ఉద్యోగులు

ఆగస్టు 15 తర్వాతకూడా ఉద్యోగాలలో వుండేవారివిషయమై గెజెట్ ప్రకటన

మద్రాసు, ఆగస్టు 8—

దిగువ తెలియపరిచిన ఐ. సి. యస్. ఉద్యోగులు, ఆగస్టు 15 తర్వాతకూడా మద్రాసు రాష్ట్రంలోనే తమతమ సర్వీసులలోవుండి పని చేయగలరని నేడు గెజెట్ ప్రకటన చేయబడింది.

### భారతీయ ఉద్యోగులు: (49 మంది)

సర్ యస్. వి. రామమూర్తిగారు, శ్రీయుతులు యస్. రంగనాథన్, కె. రామున్నిమీనన్, వి. రామలింగం, సి. కె. విజయరాఘవన్, ఏ. యస్. పంచాపకేశయ్యర్, వి. యస్. భిడ్వా, వి. యస్. హెజ్మాడి, బాలచంద్ర కోమన్, సి. రాజగోపాలన్, డబ్ల్యు. ఆర్. ఎస్. సత్యనాథన్, పి. ఎన్. రామస్వామి, ఎం. వి. సుబ్రహ్మణ్యన్, ఎన్. టి. ఎస్. ఎస్. రాఘవన్, యస్. వెంకటేశ్వరన్, పి. వి. బాలకృష్ణ అయ్యర్, టి. యస్. రామచంద్రన్, కె. యం. ఉన్నిరేన్, ఓ. పుల్లారెడ్డి, యస్. డి. కృష్ణారావు, ఆర్. యమ్. సుందరం, యస్. యస్. అరుణాచలం, యం. అనంతనారాయణన్, పి. వి. సుబ్రహ్మణ్యన్ ఎన్. యం. యస్. శివరామన్, టి. ఎ. వర్ఘీస్, జి. వెంకటేశ్వర అయ్యర్, టి. యం. యస్. మణి, కె. శ్రీనివాసన్, పి. యస్. విశ్వనాథ అయ్యర్, హెచ్. అనంతనారాయణ అయ్యర్, కె. యన్. అనంతరామన్, పి. రామకృష్ణ అయ్యర్, కె. జి. మీనన్, పి. యం. జయరాజన్, ఏ. ఏ. రామకృష్ణన్, ఎస్. ఆర్. తైవార్, టి. టి. రామన్‌నాయర్, కె. యస్. వెంకటరామన్, యస్. ఏ. అయ్యంగార్, టి. రాజా, సి. వి. మాథ్యూ, యస్. సుబ్రహ్మణ్యన్, వి. వి. వరసింహన్, యస్. యస్. మణి, పి. గోవిందన్‌నాయర్, ఆర్. ప్రసాద్, పి. యం. నాయర్, యమ్. గోపాల్ మీనన్.

### యూరోపియన్ ఉద్యోగులు

మిస్టర్ జస్టిస్ యల్. సి. హారిసిల్, మిస్టర్ జస్టిన్ ఎ. సి. హాప్వెల్, మిస్టర్ ఇ. ఇ. మాక్, డి. డబ్ల్యు. డాడ్వెల్, హెచ్. హెచ్. కార్లెస్టన్, ఆర్. సి. యస్. బెల్, డబ్ల్యు. జార్డినస్, యఫ్. డబ్ల్యు. ఏ. మారిస్, ఏ. హెచ్. సదెరన్, జి. యస్. సాన్‌డెర్స్, పి. క్రాంబీ, యఫ్. డబ్ల్యు. వి. డన్‌లప్, జె. వి. గ్రిఫిత్స్, ఇ సి. అల్లార్డిస్, జె. పరె, జె. పి. ఎల్. గ్విన్, ఐ. రైస్, జోన్స్, సర్ జేమ్సు ఐర్విన్ (మద్రాసు గవర్నర్‌కు, కార్యదర్శి వున్నంతవరకు ఈయన యిక్కడే వుంటారు).

మిస్టర్ వి. ఓ. కూరి ఉద్యోగంలో వుంద దలచుకొన్నాడో లేక, ఉద్యోగంనుంచి విరమించదలచుకొన్నాడో యింకా తేల్చి చెప్పలేదు.

### ఇండియన్ పోలీస్ సర్వీస్ ఉద్యోగులు

రాజ్యాధికార ప్రదానం జరిగిన పిమ్మట కూడా మద్రాసు రాష్ట్రంలో తమతమ సర్వీసులలో వుండే ఇండియన్ పోలీస్ సర్వీస్ ఉద్యోగుల పేర్ల పట్టీని మద్రాసు ప్రభుత్వం ప్రకటించింది. ఆ పట్టీలో దిగువ తెలియపరిచిన 29 మంది ఉద్యోగులు వున్నారు:

శ్రీయుత టి. జి. సంజీవి పిళ్లై, సి. కె. మోనప్ప, టి. ఆర్. రాజరత్నం, యం. కృష్ణ మీనన్, ఏ. నారాయణ రావ్, జి. ఆర్. దేవరాజ అయ్యంగార్, పి. వి. భాస్కరన్, ఎ. కె. కున్నిరామన్ నంబియార్, యమ్. బాలకృష్ణ మీనన్, ఆర్. యం. మహాదేవన్, కె. శంకరన్ నాయర్, యస్. పార్థసారథి అయ్యంగార్, వి. సుబ్బరాయన్, యస్. బాలకృష్ణ శెట్టి, మిస్టర్ యల్. ఏ. బిషప్, యస్. యల్. అన్ దర్‌వుడ్, ఒ. బి. ఒ.రెల్, ఇ. యస్. క్రెంజర్, ఏ. ఆర్. బి. ట్రస్కాట్, జె. ఇ. డి. బాజెల్, జె. ఆర్. రె-ఫెర్రె, జె. యల్. రాన్‌సన్, ఏ. వి. పాత్రో, టి. ఏ. హర్వే, ఒ. యల్. స్ట్రాన్, యఫ్. వి. అర్కట్, జె. దేవసహాయం, ఖాన్ మొహిద్దీన్ హుస్సేన్ సాహెబ్, మహ్మద్ షరాఫుద్దీన్ సాహెబ్.

# ఆంధ్ర, ఉత్కళ సరిహద్దు సమస్య

జనాబ్ సాదిక్ అలీ విపరీత భావాలు

బరంపురం, ఆగస్టు 8—

జనాబ్ సాదిక్ అలీ (అఖిల భారత కాంగ్రెస్ సంఘ కార్యదర్శి) నేటి ఉదయం మెయిలులో యిచ్చట దిగినసందర్భంలో పట్టణ ప్రముఖులు చాలామంది వారిని కలుసుకొని సగౌరవంగా పూళ్ళోకి తీసుకొనివచ్చారు. వారితో నేటి ఉదయం ఆంధ్రభాషాభివర్ధనీ సమాజంలో పదిహేను నిముషాలపాటు యిష్టాగోష్టి జరిగింది. అందులో వారు ఈ ప్రకారం చెప్పారు.

"ఉత్కళ ఆంధ్ర సరిహద్దు సమస్యల విషయమై పర్యాలోచించి ఒక నిర్ణయానికి రావడానికి శ్రీ శంకరరావుదేవ్ గారు నియమితులైనారు. వారు యీనాటికి రావలసిఉండెగాని, అనివార్యమైన పనితొందరలలో రాలేకపోయినారు. ఈ విషయాలలో నేను జోక్యం కలిగించుకొని ఏమీ చెప్పజాలను. ఒకరితోనొకరు సహకరించాలి. ఇందులో ఎవరు సహకరించకపోయినా సమరం తప్పను అంగీకరించి నాకు భయంవున్నది. వారు చాలా తప్పులు - పొరపాటులు అవి తప్పులను ప్రోత్సహిస్తున్నాయి. ... చాలా పెద్దది అని వింటున్నాను. ... అందులో సగభాగం ఒరిస్సాలో ఎందుకు కలపకూడదు?" (సాదిక్ అడిగిన ప్రశ్నకు) మోచర్ల సీతారామయ్యగారు "సగమే కాదు పూర్తిగాకూడా కలిపివేసి ఒరిస్సారాష్ట్రాన్ని మిగత రాష్ట్రాలకంటె పెద్దది చెయ్యవచ్చు. కాంగ్రెస్ తలచుకుంటే ఏదిచెయ్యలేదు గనుక!" అని సూటిగా జవాబు చెప్పారు. ఇంతటితో ఈ ప్రసంగం ముగిసింది.

కాస్సెల్స్ పంఖాలు సరిక్రొత్త నమూనాలలో తయారుచేయబడినవి. పంఖాల తయారీలో ఇప్పుడు వచ్చిన క్రొత్త హంగులన్నీ వీటిలో అమర్చబడినవి. వీటికి రెండు చివరలను బాల్ బేరింగులు బిగించివుండటంవల్ల, మోతలేకుండా, తకరారు చెయ్యకుండా పనిచేస్తవి. ఇవి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ సప్లైస్, న్యూఢిల్లీ వారి అప్రూవుడు కాంట్రాక్టు లిస్టులో ఉన్న బ్రిటిష్ స్టాండర్డు నిర్దిష్ట లక్షణాలప్రకారం తయారుచేయబడినవి.
నమూనాలు: లక్ష్మీ ★ ఆజాద్ కాస్సెల్స్
గ్యారంటీ- రెండేండ్లు తకరారు లేకుండా పనిచెయ్యటానికి
కాస్సెల్స్ ఫాన్ - ఫ్యాన్లు
వ్యాపారపు వివరాలకు: కాస్సెల్స్ లిమిటెడ్, సబ్జిమండీ, ఢిల్లీ.
టెలిగ్రాం: 'కాస్సెల్స్', టెలిఫోను: ఢిల్లీ 6472

## జయ భారత్
తెలుగు వారపత్రిక రాజమండ్రి
సంపాదకుడు:— శ్రీ ... అప్పలస్వామయ్య
... సంపాదకుడు:— శ్రీ ... నరసింహారావు
ఆగస్టు 15 వ తేదీనుంచి ప్రారంభమగును
సాలుచందా రు 6/- విడిప్రతి 2 అణాలు
... ఏజంట్లు కావలెను ...
మేనేజర్: జయ భారత్, రాజమండ్రి

మొటిమలు ఆమె అందమును పాడుచేసినవి ....
క్రుషన్ ఆమె వాడువరకు

చర్మమునకు సంబంధించిన అనేకవిధము లగు వ్యాధులు లోపలికి ఔషధమును వాడి తేనే జయప్రదముగా చికిత్స చేయుటకు వీలగును. మిసెస్ ప్రేమనాథ్ దీనిని కనుగొనక పూర్వము 23 సంవత్సరములు బాధపడినది. కృతజ్ఞతను చూపుచూ ఇట్లు ఉత్తరము వ్రాసినది:—
"23 సంవత్సరములు ముఖముమీద తెల్లని చిన్న మచ్చలు కలిగి బాధపడ్డాను. అప్పుడప్పుడు చికిత్స చేయుచునేయున్నాను. మచ్చలు ముఖమంతటను వ్యాపించి, ఎన్ని వాడినను ప్రయోజనములేకపోయినది. చాలా చాలా ఆయింటుమెంట్లు గూడా తెప్పించాను కాని, గుణము కనుపించలేదు అందరు "నీ ముఖముమీద మచ్చలు ఏమిటి?" అని అడిగే వారు. అందువలన ఎవరి ఎదుటను నిలబడి మాట్లాడుటకు భయంగాఉండేది. క్రుశ్చెన్‌ను గురించి చాలా చదివేను. వాడుటకు నిశ్చయించుకున్నా, ఇప్పటికి మూడునెలలనుంచి వాడుచున్నాను. ముఖముమీద మచ్చలు ఒకటిగూడా లేవని చెప్పుటకు చాలా సంతోషంగావుంది. లోపలికి మందు తీసుకోవాలని నాకు ఎవ్వరూ సలహా యివ్వలేదు. ఇందుకు మీకు 'ఎన్ని అభివందనములు చేసినను చాలవు" మిసెస్ ప్రేమనాథ్.
శరీరములోని విషపదార్థములను అవయవములు వెళ్లలించలేకున్నందువలన, రక్తములో మలినములు ఏర్పడి తద్వారా చర్మవ్యాధులు సంభవించును. దేహములో క్రుశ్చెన్ సాల్ట్సు అద్వితీయమైనవి. క్రుశ్చెన్‌లో కలిసిన ఆరు లవణములు కాలేయము, మూత్రపిండములు, ప్రేగులు వీటియొక్క కార్యములను సక్రమముచేసి, రక్తములోని మాలిన్యములను పూర్తిగా వెళ్లలించును.

అందరు కెమిస్టులు, వ్యాపారస్థులవద్ద దీని ధర రు. 1/10/-.

ఆయుర్వేదౌషధములు
ప్రశస్తమైనవి తయారుచేయుసంస్థ
వేంకటేశ్వరఆయుర్వేదనిలయం
చిలపలూరు
ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరి జిల్లా.
మద్రాసు బ్రాంచి: 21 ఈస్టు మాడా స్ట్రీటు, మైలాపూరు

ఎ. వి. ఎన్. వారి "లుకోరియా క్యూర్"
స్త్రీల సమస్త గర్భాశయ వ్యాధులకు దివ్యౌషధము
30 మాత్రల ప్యాకెట్టు రు 2 8-0 - ప్యాకింగ్, పోస్టేజీ అదనం.
ఆయుర్వేద వైద్యనిలయం

| | | |
|---|---|---|
| రామానాయుడు పేట, | — | మచిలీపట్నం |
| భవానీ మెడికల్‌స్టోర్సు | — | రాజమండ్రి |
| శివరాం అండ్ సన్సు | — | మచిలీపట్నం. |
| బెజవాడ మెడికల్‌స్టోర్సు | — | బెజవాడ. |



మోటార్లు నడిపేవారికి అన్నిరకాల టయర్లను పరిశోధించిన మీదట ఫయర్‌స్టోన్ గమ్-డిప్డ్ టయర్లు ఎక్కువ మైళ్ల ప్రయాణం చేస్తాయని, వాటివలన అధికంగా భద్రత చేకూరుతుందని తెలుసును.
Firestone
నేడు ఉత్తమం ★ రేపు సర్వోత్తమం

10,000 రూపాయిల్ని కేసులు నయముగా చేయబడినవి

# టాన్సినాల్

గొంతులో పెరుగు మాంసపుబిళ్లలను ఆపరేషన్ లేకనే గ్యారంటీగా కుదుర్చును. "టాన్సినాల్" అన్ని మందుల షాపులలోను అమ్మబడును. 40 రోజులకు రు. 9/- 20 రోజులకు రు. 5/-
టాన్సినాల్ లేబరేటరీ, 63, గోవిందప్ప నాయకన్ వీధి, మద్రాసు-1.






శరీరం శుభ్రంగా వుండాలి, అంతః పరిశుభ్రత అంత కన్న ముఖ్యం. నిత్యం గ్లాసుడు ఆండ్రూస్ అంతః పరిశుభ్రత చేకూర్చును. ఆండ్రూస్ ఇలా పని చేస్తుంది.

"అంతః పరిశుభ్రతే ఆరోగ్యానికి ప్రధానం!"

మొదట ... ఆండ్రూస్ నోటిని శుభ్రపరుస్తుంది.
తరవాత ... జీర్ణకోశంలోకి వెళ్లి, ఆమ్లాన్ని పోగొట్టును.
పిదప ... యకృత్తును సరిచేసి, పైత్యాన్ని పోగొట్టును.
తుదకు ... ప్రేగులను శుభ్రపరిచి, విషపదార్థాలను పారదోలి, మలబద్ధాన్ని పోగొట్టి, రక్తపుపోటు తగ్గించి, శుద్ధిచేస్తుంది.

**ANDREWS LIVER SALT** చిన్నవి, పెద్దవి టిన్నులు ఎల్లచోట్ల లభిస్తుంది.
చలవచేసి — ఉల్లాసం — చురుకుతనం కలిగిస్తుంది 106A



ఆహారము బలము ఆనందము
మానవుని జీవితావశ్యకములో ఈ మూడు గుణములు నిచ్చునది
ముప్పర్తి క్యాషు ఇండస్ట్రీస్ (మోరి) వారి

2 అణాలు -: వేపుడు జీడిపప్పు గుండ్లు :- 4 అణాలు
ప్యాకట్ల మాదిరిలో అమ్మబడుచున్న
**M. C. I** బ్రాండుచూచి కొనండి

తియ్యని రుచి శరీరమునకు శక్తి వెల సులభము

సంపూర్ణ అనుభవముగల పనివాండ్రచే శాస్త్ర సమ్మతమైన పద్ధతులతో మా స్వంత ఫ్యాక్టరీలో తయారుకాబడిన జీడిపప్పులో ప్రశస్తమైన గుండ్లుయేరి, వెన్నకాచిన నేతితో వేయించి, రుచికలిపి, పరిశీలించి, ప్యాకింగుచేసి బజారులో అమ్ముటకు పంపబడుచున్నది. వక పర్యాయము వాడినవారికి నిదర్శనము కాగలదు. చిన్నలు, పెద్దలు, డాక్టర్లు, పుర్నో గట్టుఁచే కొనియాడబడినది.

హోల్ డిస్ట్రిబ్యూటర్లు:— ముప్పర్తి మహలక్ష్మి బ్రదర్సు
జీడిపప్పు టోకు వ్యాపారస్థులు:— మోరి అండ్ బెజవాడ
NB:— మా ప్యాకింగు మాదిరియే యితరులు తయారుచేయుచున్నారు వాటినిచూచి మోస పోవక, M. C. I. బ్రాండుచూచి కొనండి.



# వైబ్రో — గర్భాశయ రోగ నివారిణి

సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి సత్సంతానమును కలుగజేయుటలో మిక్కిలి ఘనత వహించినది. మా వైబ్రో అన్ని మందుల షాపులలో దొరకును.

వివరములకు:
కృష్ణా లేబరేటరీ - బెజవాడ




కృష్ణాలేబరేటరి వారిచే తయారుచేయబడినది



జెనిత్ వారి లక్ష్యం ప్రజాసేవయే
కాబట్టి వారివద్దనే భీమా చేయించుకోండి
ది జెనిత్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్
స్థాపితం 1916 లో హెడ్ ఆఫీసు : బొంబాయి
జీవితభీమా, అగ్ని, ప్రమాద, మోటారు భీమా, ...
...
ది జెనిత్ అస్యూరెన్సు కంపెని లిమిటెడ్
113, ఆర్మీనియన్ వీధి
పోస్టుబాక్సు నం. 224 - - - మద్రాసు-1


# రూపవాణి

## జర్మనీలో ఫిలిం పరిశ్రమ

### పునరుద్ధరణకు అమెరికన్ సైన్యాధికారుల సహాయం

జర్మనీనుంచి తిరిగి చలనచిత్రాలు త్వరలో రాబోతున్నాయి. ముఖ్యంగా ఇవి బ్రిటిష్ చిత్రాల మాదిరిగానే అమెరికాలో ప్రదర్శించు కొనడానికి, డాలర్లు సంపాదించుకొనడానికి అవకాశమిస్తామని అక్కడి అమెరికన్ ఆక్రమణ సైన్యాధికారులు వాగ్దానంచేశారు. జర్మనీ ఆర్థిక వ్యవస్థ చక్కబడడానికి ఇది అవసరమని వీరు సూచిస్తున్నారు.

ద్వితీయప్రపంచ మహాసంగ్రామ కాలంలో హిట్లర్ ప్రభుత్వం చలనచిత్రాలను, నాజీ సిద్ధాంతాల ప్రచారానికి వినియోగించింది. ఆ ప్రచారక చిత్రాలు ప్రపంచంలోని ఏ దేశం చిత్రాలు కూడా పోటీకి నిలబడజాలినంత విశిష్టంగా వున్నవట.

యుద్ధం ముగిసిన పిదప జర్మనీలో చలనచిత్రాల నిర్మాణానికి తిరిగి యత్నాలు జరిగాయి. కొన్ని చిత్రాలు తయారైనాయికూడా.

జర్మన్ చలన చిత్ర దర్శకులలో అనన్య సామాన్య ప్రతిభావంతులున్నారు. ఎర్నెస్ట్ లూబిష్, ఫ్రిట్జ్ లాంగ్, రాబర్ట్ సియోడ్మక్ లను జర్మన్ చిత్ర దర్శకులలో ప్రముఖులని చెప్పవచ్చు. రాబర్ట్ సియోడ్మక్ తయారుచేసిన "ది కిల్లర్స్" అనే చిత్రం 1946 లో తయారైన ఉత్తమ చిత్రాలలో ఒకటిగా పరిగణించబడ్డది.

ఈ దర్శకులు తిరిగి బెర్లిన్ కు వెళ్లకపోయినా జర్మనీలో స్టుడియోలు, యంత్ర పరికరాలు అన్నీ సమగ్రంగా వున్నందువల్ల తిరిగి అవి యుద్ధపూర్వపు ఔన్నత్యాన్ని పొందడానికి సర్వావకాశాలు వున్నాయి. జర్మనీలోని "యూఫా" ఫిలిం స్టుడియో ప్రపంచ ప్రసిద్ధిపొందినదని వేరుగా చెప్ప నవసరంలేదు. అమెరికాలో జర్మన్ చిత్రాలను ప్రదర్శించే పక్షంలో అమెరికన్ ఫిలిం నిర్మాతలు ఆక్షేపణచెయ్యకుండా మిస్టర్ ఎరిక్. ఏ. జాన్ స్టన్ అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

మూకీలకాలంలో కూడా జర్మన్ చిత్రాలు అతి విశిష్టంగా తయారయ్యేవి.

ఆరోజులలో "ది కాబినెట్ ఆఫ్ డాక్టర్ కాలిగరి", "ది వే ఆఫ్ ఆల్ ఫ్లెష్" అనే రెండు చిత్రాలను చూసిన విమర్శకులు బ్రిటన్ లోగాని, హాలీవుడ్ లోగాని అటువంటి చిత్రాలు ఎన్నడూ తయారు కాలేదన్నారు.

జర్మనీలో సమర్థులైన నటీనటులు వున్నారు. స్వస్థానాన్ని కోవిడుయన్నారు వీరిలో పెక్కుమంది ఇప్పుడు తిరిగి బెర్లిన్ కు వచ్చివున్నారు. కాగా యుద్ధానికి పూర్వంయీదిరిగా రకరకాల చిత్రాలను తయారు చెయ్యడానికి జర్మనులకు అవకాశం వున్నప్పటికీ, ప్రస్తుతంలో ఉత్తర, దక్షిణ జర్మనీలమధ్య వ్యాపించిన విభేదాలను చక్కబరుచుకొనడానికి, ఫెడరల్ వ్యవస్థా నిర్మాణాన్ని బలపరచడానికి దోహద మీయగల చిత్రాలను నిర్మించడానికే జర్మనులు ఉద్యుక్తులై వున్నట్లు కనిపిస్తుంది.

కొంతకాలంవరకు జర్మన్ ప్రభుత్వం అజమాయిషీలోనే చిత్రనిర్మాణం కొనసాగవచ్చు.

ప్రభుత్వం అజమాయిషీ కొంతవరకు ఉపయోగకరం కాగలదనడానికి సందేహంలేదు. రష్యాలో చలనచిత్రాలు ప్రభుత్వం ఆధ్వర్యాన్నే విడుదల చెయ్యబడుతాయి. ఇవి అత్యద్భుతంగా వుంటాయి.

అయితే ఒక విషయం. జర్మన్ చలనచిత్ర పరిశ్రమ పునరుజ్జీవనకు అమెరికన్ ఆక్రమణ మండలంలోని సైన్యాధికారులు చేస్తున్న కృషికి సోవియెట్ ప్రభుత్వం ఎంతవరకు సహకరిస్తుందో చెప్పలేం.

తూర్పు యూరప్ లో వాటి ప్రదర్శనకు అవకాశం యివ్వడంకూడా సందేహాస్పదమే.

ఏమైనా జర్మనీ పునర్నిర్మాణ పునఃప్రతిష్టాపనలకు దోహద మిచ్చే చిత్రాలు ఇక జర్మనీలో తయారు కాగలవు.

ఇటీవల రష్యన్ ఆక్రాంత మండలంలో జర్మన్ చిత్రాలు కొన్ని తయారైనాయి. ఇవి చాలా బాగున్నవని చూసినవారు అన్నారు.

ఇటువైన తయారయ్యే చిత్రాలు త్వరలోనే ప్రపంచంలోని సమస్త దేశాలలోను ప్రదర్శించబడడానికి అవకాశంవుంది.

ఈ చిత్రాలు సాంకేతికంగానేమి, ఇతరత్ర దృష్టులలోనేమి మరేదేశపు చిత్రాలకు తీసిపోవని నిరూపించగలవని, ఇదివరకు తయారైన చిత్రాలను చూసినవారు అంటున్నారు.

"జుగ్నూ" చిత్రంలో సురయా

## విశేష వీధి

### సవరను రేటు

మద్రాసు, ఆగస్టు 9—

| | రు. అ. పై. |
|---|---|
| సవరం చిల్లరధర | 73- 4-0 |
| పాట్లా బంగారం | 109- 4-0 |
| మూసా బంగారం | 107-14-0 |
| వెండి వందతులాలు | 177- 0-0 |
| వెండి తులం | 1-12-6 |

### వేరుశెనగగింజలు

(531 పౌనులు) మెసిన్ సరకు కొత్తది

| | | |
|---|---|---|
| "బజారు ధర" | 144- 0-0 | 145- 0-0 |
| "ఆఫీసు" | | 150-0-0 |
| "సమ్మరు నూనె" | 317-0-0 | 318- 0-0 |
| వేరుశెనగనూనె | | |
| బజారు ధర (రెడి) | 308- 0-0 | 310- 0-0 |

### న్యూయార్కు ప్రత్తి [అక్టోబర్]

ఆగస్టు 8—

| | |
|---|---|
| నేటి ఓపెనింగు | 34.35 |
| నేటి క్లోజింగు | 33.35 |

1947 సర్వజిత్‌నామ సంవత్సర
అధికశ్రావణ బహుళ అష్టమి
ఆదివారం ఆగస్టు 10-వ తేదీ
అష్టమి ఉదయం 8-33 గంటలవరకు
కృత్తిక నక్షత్రం తె॥ 3-25 గంటలవరకు
వర్జ్యం: పగలు 3-44 నుంచి 5-17 గంటలవరకు

## మద్రాసు రేడియో

### ఆదివారం, ఆగసు 10

211 మీటర్లలో; ఉదయం 7-0 స్వాగతం, 7-10. రికార్డులు, 7-30 రికార్డులు, 8-15 రికార్డులు. 9-0 జంత్ర వాద్యాలు (రికార్డులు.) మధ్యాహ్నం 12-30. రికార్డులు. 1-0 విలయ విద్వాంసుల వాద్యగోష్ఠి; 2-5 దిల్‌రుబా, 2-15 పిల్లలకు కార్యక్రమం (తెలుగు). 3-0. దేవకోట నారాయణ అయ్యర్ (వీణ). సాయంకాలం 4-0 టాకీ గీతాలు, 5-30 ఎన్. చెన్నకేశవన్ (గాత్రం). 6-20 వినా చౌదరి రికార్డులు. 6-30 అనంతలక్ష్మి నాగరాజన్. రాత్రి 7-0 మధుర టి. వెంకటేశన్, 7-45 మారెళ్ల కేశవరావు (ఫిడేలు). 8-30 ఎస్. సి. హంస దమయంతి (గాత్రం). 41-32 మీటర్లలో; సాయంకాలం 6-30 గ్రామస్థులకు కార్యక్రమం (తెలుగు) 7-30 శ్రోతల పరిచయం.

## విదేశ చిత్రాలపై బ్రిటన్‌లో పన్ను

### హాలీవుడ్ పరిశ్రమకు గొప్పదెబ్బ

లండన్, ఆగస్టు 7—

ఇటువైన బ్రిటన్ లో ప్రదర్శించడానికై తెప్పించబడే విదేశ చలనచిత్రాలు ఆర్జించే ద్రవ్యంపై బ్రిటిష్ ప్రభుత్వం నూరింట 75 వంతున పన్ను విధించినట్లు బ్రిటిష్ కోశాంగగాశాఖ నేడు ప్రకటించింది.

ఈ ఉత్తరువు నేటి నుంచే అమలులోకివస్తుంది. బ్రిటన్ లో విదేశ చలనచిత్రం ఏదైనా విక్రయించబడితే ఆ విలువపైన నూటికి 300 వంతున సుంకం చెల్లించాలని నిర్ణయించింది. యింతవరకు సుంకం అడుగుకు అయిదు పెన్నీలవంతుననే వుంటూవచ్చింది.

విదేశ చిత్రాలను బ్రిటన్ లో అమ్మివేయక థియేటర్లలో డిస్ట్రిబ్యూటర్ల ద్వారాగాని, స్వయంగాగాని ఏ కంపెనీలైనా విడుదలచేస్తే ఆ చిత్ర ఆర్జించే ద్రవ్యంలో నూరింట 75 వంతున సుంకం రూపంగా బ్రిటిష్ ప్రభుత్వం వసూలు చేస్తుంది.

బ్రిటన్ లో ప్రదర్శించబడే విదేశచిత్రాలు అవి సంపాదించే డబ్బులో నూటికి 25 వంతున కంటె ఎక్కువగా స్వదేశాలకు పంపడానికి వీలివ్వం అంటూ బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ కామన్సు సభలో మొన్నచేసిన ప్రకటనకు అనుగుణంగానే బ్రిటిష్ ప్రభుత్వం ఈ చర్యను తీసుకొంది.

తమ చిత్రాలు బ్రిటన్ లో ప్రదర్శించి సాలుకు సుమారు 1,70,00,000 పౌనులు సంపాదించుకొంటున్న అమెరికన్ చిత్రనిర్మాతలకు ఇది విభ్రాంతి కలిగించింది.

అమెరికన్ మోషన్ పిక్చర్సు అండ్ ప్రొడ్యూసర్సు అసోసియేషన్ అధ్యక్షుడు క్రిందటినెలలో పన్ను ... బ్రిటిష్ కోశాంగమంత్రి డాక్టర్ డాల్టన్ తో సంప్రదించి, ఈ పన్ను లేకుండా చెయ్యాలని యత్నించారు.

అమెరికన్ చిత్రాలు సంపాదించే డబ్బు బ్రిటన్ లోనే వుంచే ఏర్పాట్లు చేస్తామన్నారు.

కామన్వెల్తు దేశాలలో తయారయ్యే చిత్రాలకు కూడా ఈ పన్ను వర్తిస్తుందట.

ఇప్పటికే బ్రిటన్ కు వచ్చివున్న చిత్రాలకుగాని, ... చిత్రాలకే ఇది వర్తిస్తుందని కూడా బ్రిటిష్ కోశాంగశాఖ ప్రకటించింది.

### అమెరికన్ నిర్మాతల ఆంక్ష

న్యూయార్కు, ఆగస్టు 8—

బ్రిటిష్ప్రభుత్వం ఉత్తరువునుగురించి తెలిసిననంతనే అమెరికన్ చిత్ర నిర్మాతలు సమావేశమై బ్రిటన్ కు తమ చిత్రాలను ఇక పంపరాదని తీర్మానించుకొన్నారు. ఈ ఆంక్ష ఎంతకాలం అమలులో వుంటుందో వివరించలేదు.

కృష్ణవల్లి, సుందరీబాయి, కొత్తమంగళం సుబ్బు, నారాయణరావులతో "మిస్ మాలిని" అని జెమినీవారు తమిళంలో ఒక చిత్రం తయారుచేశారు. ఈ చిత్రం బహుశా సెప్టెంబర్ లో విడుదలకావచ్చునని తెలుస్తున్నది.

"ఇట్ ఈజ్ ఎ వండర్‌ఫుల్ లైఫ్" చిత్రంలో డోనా రీడ్

## చిత్రజగతి

రెండు సంవత్సరాలుగా తయారౌతున్న "చంద్రలేఖ" అనే చిత్రం ఈ సంవత్సరాంతాన విడుదల చేస్తారట.

* *

ఉదయశంకర్ "కల్పన" చిత్రం పూర్తి అయింది. ఎడిటింగ్ జరుగుతూవుంది. త్వరలోనే 50 కేంద్రాలలో విడుదలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## డాక్టర్ బి. వి. నాథ్

### కాశీ విశ్వవిద్యాలయ వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్‌గిరి

బెజవాడ, ఆగస్టు 6—

మద్రాసు ప్రభుత్వం వ్యవసాయశాఖ డైరెక్టరుగా పనిచేసిన డాక్టర్ బి. వి. నాథ్ గారిని, వారి ... కాశీ విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ ... అంగీకరించమని ... ఈ నెలాఖరులోపున ... 

బెజవాడ, ఆగసు 8—

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు:

"... గ్రామీణుల కాంగ్రెస్, ... కాంగ్రెస్ అభిమానం గల నాయకుల ... సమావేశం బెజవాడవద్ద పటమటలంకలో 12, 13 తేదీలలో జరుగుతుంది. ... సంబంధించిన వివిధ సమస్యలను గురించి చర్చిస్తారు."

## విషపు చిక్కుళ్ల బిస్కెట్లు

### తణుకులో భయోత్పాతం

తణుకు, ఆగస్టు 6—

విషముకోసున్న బిస్కెట్లు, యితర తినుపదార్థాలు, కొందరు మనుష్యులు పిల్లలకు పంచిపెట్టి చంపుటకు ప్రయత్నిస్తున్నారనే భయోత్పాతం పట్టణమంతటా వ్యాపించింది. ఈ బిస్కెట్లు గుమ్మాలముందు తెల్లవారేటప్పటికే విరజల్లి వుంటున్నవి.

ఈ బిస్కెట్లు తిన్న కుక్కలు, కాకులు కూడా చనిపోయినవి.

స్థానిక హైస్కూలు అధికారులు పిల్లలకు యీ బిస్కెట్లు ముట్టుకోవద్దని హెచ్చరిస్తూ నోటీసులు పంపుతున్నారు. పట్టణమంతటా యీ బిస్కెట్లను గూర్చి విపరీతంగా చెప్పుకొంటున్నారు.

## ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సభ

### వాయిదా

బెజవాడ, ఆగసు 7—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కంచుమర్తి రామచంద్రరావు గారు ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు.

"ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశం 12 వ తేదీ ఉదయం, 10 గంటలకు పటమటలంకలో జరుగుతుందని ప్రకటించాము. సభ్యులకు నోటీసులు కూడా పంపాము. కాని కారణాంతరాలవల్ల మార్పు చెయ్యవలసివచ్చింది. కార్యవర్గసభ 13, 14 తేదీలలో యనమలకుదురులో ఉదయం 10 గంటలకు జరుగుతుంది. కనుక, సభ్యులెల్లరు ఈ మార్పు గమనింప గోరుచున్నాను."

"లక్సు టాయ్‌లెట్ సబ్బుతో మీచర్మమును శుద్ధముగను, అందముగను యుంచుకొనండి" అని కుమారి ఎన్. రాజం చెప్పుచున్నది

సినిమా తారలకు సౌందర్యమునిచ్చు సబ్బు

LTS. 168-111-40 TL LEVER BROTHERS (INDIA) LIMITED

# నేతాజీ ఆమ్లా హేరాయిల్

సువాసనతో కూడిన వనమూలికలతో తయారుకాబడినది. తలవెండ్రుకలను పెంచును, కుదుళ్ళకు బలమునిచ్చి నల్లగ నిగనిగలాడు నిడుపాటి వెండ్రుకల నిచ్చుటలో సాటిలేనిది. తలవెండ్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేను కొరకుట మొదలగువాటిని నివారించును. వాడినయెడల గుణము గుర్తించగలరు. హోల్సేలు ప్రత్యేకం సీసా 1 కి రూ. 1-8-0.

శ్రీ కృష్ణా సోపు వర్క్సు, శివాలయం వీధి, బెజవాడ



ధరల తగ్గింపు: రెండేళ్లకిందట ముడిపదార్థములు ధరలు పెరిగిన కారణాన, ముఖ్యమైన, సర్వసామాన్యమైన ఔషధాల ధరలన్నీ హెచ్చించబడినవి. వాటి ధరలన్నీ ఇటీవల బాగా తగ్గించబడినవి. (శారిబాది సరససమాత్రము తగ్గించబడలేదు) కాబట్టి, మా అభిమానులు, పాతకొత్తాదారులు, స్టాకిస్టులు ఇదివరలోవలె ధారాళంగాసరకు తెప్పించుకోవచ్చు. కేటలాగుకై మా సాధన ఔషధాలయా బ్రాంచీలకు, హోల్ ఏజెంట్లకు వ్రాయండి.

ఇదే

సర్వోత్తమమైన రక్తశుద్ధి సాధనం



శారిబాది సార్స!

సిఫిలిస్, గనేరియా, గ్లీట్, గౌట్, ఎగ్జిమా, కీళ్లవాతం, కురుపులు, పుండ్లు, తామర, మొటిమలు, స్కాబిస్, రాషెస్, ఆక్నీస్, రాచపుండుకు సంబంధించిన క్రిములు, విషపదార్థాలు రక్తంలోనే వుంటాయి. శారిబాది సార్స రక్తశుద్ధి సాధనంగా అనేకదశాబ్దాలుగా పేరు గాంచివున్నది. అది యకృత్తును, పిత్తకోశాన్ని సక్రమస్థితిలోవుంచి, రక్తంలోనుంచి విషపదార్థాలను, మాలిన్యాన్ని తొలగించి, స్వచ్ఛమైన నూతనరక్తాన్ని ఒసగి ఈ వ్యాధులను కుదుర్చుతుంది.

మా విశ్వాసం: సిఫిలిస్ మూలంగా వచ్చే చర్మవ్యాధులు తీవ్రంగా పీడించేటప్పుడు, మాణిక్యరసను శారిబాదిసార్సతో నిత్యం వాడితే సత్వరం సంపూర్ణంగా వ్యాధి నివారింపగలదు.

అధ్యక్షుడు:— డాక్టర్ జోగేశ్ చంద్ర ఘోష్ ఎం. ఏ, ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్. సి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా), భాగల్పూర్ కాలేజిలో మాజీ రసాయన శాస్త్రోపాధ్యాయుడు.

# సాధన ఔషధాలయ ఢాకా

బ్రాంచీలు, ఏజన్సీలు—భారతదేశం అంతటా, విదేశాలలోను కలవు.

బ్రాంచీలు: 17-ఎ. బ్రాడ్వే, మద్రాసు
115, సంతపేట, మైసూరు
సిల్వర్‌జూబిలి పార్కురోడ్, బెంగుళూరు

చెన్నరాజధానికి ఉత్తరభారత సంస్థానాలకు సోల్ ఏజెంట్లు:
శ్రీనివాస మెడికల్ అండ్ ఫాన్సీమార్టు
రేపల్లె (గుంటూరు జిల్లా)


Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express", Press, 100, Wallajah Road, Mount Road, Madras

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపటి 10 సంచిక 189
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు సోమవారం 11-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

## అహమ్మద్ నగర్ కోటపై భారత జాతీయ పతాక

అహమ్మద్‌నగర్, అగస్టు 9—

స్వాతంత్ర్య ప్రోత్సవంనాడు, (ఆగస్టు 15 వ తేదీ ఉదయాన) అహమ్మద్ నగర్ కోటపై జాతీయపతాకాన్ని ఆచార్య నరేంద్రదేవ్ ప్రతిష్ఠాపిస్తాడు. 1942 విప్లవంలో పెక్కుమంది కాంగ్రెసు నాయకులు బంధించబడింది ఈ కోటలోనే. వీరిలో ఆచార్య నరేంద్రదేవ్ కూడా వున్నాడు.

## పాకిస్థాన్ ప్రజా పరిషత్తు

### శ్రీ జోగేంద్రనాథ్ మండల్ తాత్కాలిక అధ్యక్షుడుగా ప్రారంభం

కరాచీ, అగస్టు 10—

నేడిక్కడ పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు సభ ప్రారంభమైంది. తొలి సమావేశానికి తాత్కాలిక అధ్యక్షుడుగా శ్రీ జోగేంద్రనాథ్ మండల్ ఎన్నుకొనబడినాడట.

తనను పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు తాత్కాలిక అధ్యక్షుడుగా యెన్నుకొన్నందుకు సభ్యులకు ధన్యవాదాలర్పిస్తూ, పాకిస్థాన్ పౌరులందరికీ స్వతంత్రపాకిస్థాన్ రాజ్య సౌఖ్యప్రదాయిని కాగలదని మిస్టర్ మండల్ అన్నాడు.

ఈ సందర్భంలోనే ఖాయిదే ఆజం మహమ్మదాలీ జిన్నాకు జోహారు లర్పిస్తూ, ఆయన యాజమాన్యాన పాకిస్థాన్ రాజ్యం స్వర్గసౌధం కాగలదని మిస్టర్ మండల్ అన్నాడు.

నేటి ఉదయం పదిగంటలకు సరిగా పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు సమావేశం ప్రారంభమైంది. తాత్కాలిక అధ్యక్షుడుగా శ్రీ జోగేంద్రనాథ్ మండల్‌ను మిస్టర్ లియాకత్ అలిఖాన్ ప్రతిపాదించగా, మిస్టర్ నజీముద్దీన్ బలపరిచాడు. అంతట శ్రీ మండల్ అధ్యక్షస్థానాన్ని స్వీకరించాడు.

### జార్జి మార్షల్ సందేశం

వాషింగ్టన్, అగస్టు 9—

పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు ప్రారంభోత్సవం సందర్భంగా అమెరికా విదేశాంగ మంత్రి జార్జి మార్షల్ సందేశం పంపిస్తూ, పాకిస్థాన్ పట్ల అమెరికన్ ప్రజలు "అతిశ్రద్ధ" కలిగి వున్నారన్నాడు.

ఈ సందేశాన్ని పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షునిపేర పంపుతూ ఇంకా యీ క్రింది విధంగా తెలియచేశాడు:

"మీరు ప్రారంభిస్తున్న మహత్తరకార్యం విజయవంతంగా కొనసాగించాలని మీకు, తదితర

(మిగతా 1వ కాలంలో)

# "ఆగస్టు 15 వ తేదీతో సామ్రాజ్యాల శకానికే స్వస్తి"

## "ఆసియా ఖండాన్ని యూరప్ దోచుకోనడం దుస్సహం"

### ప్రాచ్యజాతి రక్షణనిమిత్తం మన్రో సిద్ధాంతాన్ని పోలినది అత్యవసరమని పండిట్ జవహర్‌లాల్ హెచ్చరిక

న్యూఢిల్లీ, అగస్టు 9—

"ఇండియా, ఆసియాల చరిత్రలోనే కాక, అఖిలప్రపంచ చరిత్రలో కూడా ఆగస్ట్ 15 వ తేదీ మహత్తరదినం" అని స్వాతంత్ర్య సప్తాహాన్ని జరపడానికి నేటి సాయంత్రం సమావేశమైన బహిరంగసభలో ఉపన్యసిస్తూ పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ చెప్పాడు.

దాదాపు 150 సంవత్సరాల క్రిందట బ్రిటిష్‌వారు ప్రారంభించిన సామ్రాజ్య పరిపాలనాధ్యాయం ఆగస్టు 15 వ తేదీతో ముగిసిపోతున్నది. మొదట వారు దారిచూపించగా తక్కిన యూరోపియన్ యింపీరియలిస్టు రాజ్యాలు కొనసాగిస్తూ వచ్చిన దోపిడీ విధానం భారతదేశ స్వాతంత్ర్య ప్రకటనతో సిద్ధాంతరీత్యా అంతరించి పోతుంది. ఆచరణలోకూడా ఇది యిక చాలావరకు అంతమై పోగలదు.

ఆయన యింకా యిలా అన్నాడు.

"భారతదేశ స్వాతంత్ర్యానికీ, యితరదేశాల స్వాతంత్ర్యానికీ లంకె వేయబడింది. విదేశరాజ్యాలవారు ఆసియాలోని యితర బలహీన దేశాలమీద ప్రాబల్యం వహించడానికి భారతదేశ పారతంత్ర్యం సాధనగా వుపయోగపడింది. ఇంగ్లండ్ నుంచి భారతదేశానికి వచ్చేమార్గంలో వుండడంచేత కొన్ని చిన్న చిన్న దేశాలు బ్రిటిష్‌వారి అధికారంకిందకు తీసికోబడినాయి. ఈ దేశాలన్నీ కూడా యిక క్రమక్రమంగా యింపీరియలిస్టుల పట్టునుండి బయట పడుతాయి.

"అంతర్జాతీయ రాజకీయాలలో భారతదేశం ప్రముఖపాత్రను ధరించడం నిశ్చయం. ఇండొనీసియా స్వాతంత్ర్య రక్షణకై భారతదేశం ప్రపంచాన్ని అప్పుడే ఎలుగెత్తి పిలిచింది. ఆసియా ఖండంలో విదేశాల సేనా నివహాలు వుండవలసిన అగత్యం లేదని, ఇండొనీసియా సమస్యపై, నేను ప్రసంగించినపుడు చెప్పిన పలుకులను తిరిగి జ్ఞాపకం చేస్తున్నాను.

"ఉత్తర అమెరికాలో కానీ, దక్షిణ అమెరికాలో కానీ ఏ విదేశ రాజ్యాధిపత్యము సహించబోమని వెనుక ప్రెసిడెంట్ మన్రో ప్రతిపాదించిన సిద్ధాంతంవల్ల, విదేశ ప్రాబల్యంలో పడిపోకుండా దాదాపు వంద సంవత్సరాలపాటు అమెరికా సురక్షితంగా వున్నది. అటువంటి సిద్ధాంతాన్నే ఆసియాదేశాలకు కూడా అనువర్తింప చేయవలసిన సమయం ఆసన్న మయింది.

"డచ్చి ప్రభుత్వం నమ్మకద్రోహం చేసిందని రిపబ్లికన్‌లు, రిపబ్లికన్‌లు నమ్మకద్రోహం చేశారని డచ్చిప్రభుత్వం ఒకరిపై ఒకరు ఆరోపించుకుంటున్నారు. ప్రత్యేకంగా ఆయావిషయాలను లోతులకు పోయి విచారించను. కాని, ఒక దేశపు సేనలు వేరొకదేశంలో వుండడాన్ని సిద్ధాంతరీత్యా నేను ప్రతిఘటిస్తాను. పరదేశాలలో సేనలను వుంచడం చాలా తప్పు. ఈ విషయాన్ని అంగీకరిస్తే, తమ చర్యలను సమర్థించుకోడానికి యిక డచ్చివారికి అవకాశం వుండదు. కొన్ని సంవత్సరాల క్రిందటనే స్వీయ రక్షణ చేసికోలేకపోయిన హాలండ్, తిరిగి నేడు సామ్రాజ్యాన్ని యేలడానికి హక్కులేదు. ఇండొనీసియన్‌ల విజయం, వారి శక్తిసామర్థ్యాలమీదనే ఆధారపడివుంటుంది. అయినా, ఆసియా ఖండంలో విదేశాలసైనికబలాలు వుపయోగించబడితే, దానిని మనం సహించబోమని స్పష్టపరుస్తున్నాను.

"ప్రస్తుతం, స్వాతంత్ర్యోదయ సమయంలో, మనం ఆనందంతోపాటు విచారాన్నికూడా అనుభవిస్తున్నాము. అయిదు సంవత్సరాల క్రిందట ప్రారంభించిన "క్విట్ ఇండియా" వుద్యమం జయప్రదంగా ముగిసినందుకు నాకు సంతోషంగా వున్నది. కాని, నేను ఆశించినరీతిగా స్వతంత్ర భారతం వుద్భవించలేదు బ్రిటిష్ అధికారం అంతరించిపోతున్నది. ఆ విషయంలో సందేహంలేదు. కాని, అనేక క్లిష్టసమస్యలను వదలివేసి వారు వెళ్లిపోతున్నారు. బలసంపన్నమైన సమైక్య భారతదేశంకొరకు కృషిచేసినవారందరికి దేశవిభజన అత్యంతహృదయవిదారకంగా వున్నది. కాని, గత్యంతరం లేకపోవడంచేత కాంగ్రెస్ దీనికి అంగీకరించవలసివచ్చింది. దేశం రాజకీయంగా విభక్తమైపోయినా, నేను లెక్కచేసేవాడిని కాను [illegible]

"[illegible] కొద్ది సంవత్సరాలలోను, కొంతమంది నాయకులు విద్వేషాన్ని ప్రబోధించి, [illegible] ప్రజలను [illegible] పురిగొల్పడం భారతదేశపు దురదృష్టం. ఇది చాలా తీవ్రమైన విషయం అపీశ్వాస. విద్వేషంతో కూడిన భావాలను సంగ్రహించడం సులభసాధ్యం కాదు.

"అనేక కారణాలవల్ల దేశవిభజనకు కాంగ్రెస్ అంగీకరించవలసివచ్చింది. ముఖ్యంగా పంజాబ్, బెంగాల్‌లనుంచి [illegible]

[illegible] పరిణమించాయి. విభజనను అంగీకరించమని, లేక విభజనను కోరమనీ, ఈ రెండు రాష్ట్రాలలోని ప్రముఖులు కూడా మమ్మల్ని అభ్యర్థించారు.

"అసలు కొంతమంది ప్రజలు తక్కిన భారతదేశంలో కలిసి వుండడానికి యిచ్చగించడం లేదన్న విషయాన్ని కూడా కాంగ్రెస్ యెదుర్కోవలసి వచ్చింది. దేశం సమైక్యంగా వుండడం మంచివిషయమే. కాని, యిది వట్టి తీర్మానాలతో సాధ్యమయేది కాదు. యావన్మందీ కూడా దానికి అంగీకరించాలి. ఇష్టంలేని ప్రాంతాలతో యూనియన్ నిర్మాణం చేయడంకంటె, దేశవిభజనే శ్రేయస్కరమని కాంగ్రెస్ గ్రహించింది.

"రెండు చెడుగులలో యేదో ఒకదానిని మనం అంగీకరించ వలసి వచ్చింది. తక్కువ హానికరమైన విధానాన్ని మనం అవలంబించాము.

"భారతదేశ సమైక్యతను పరిరక్షించడానికి హింసాప్రయోగానికి దొరకొన్నట్టయితే, విషమ పరిణామాలు కలిగివుండేవి. అంతర్యుద్ధమే చెలరేగి వున్నట్టయితే, చాలా కాలంవరకు భారతదేశపు పురోభివృద్ధి నిలిచిపోయేది. ప్రస్తుతం భారతదేశం యెదుర్కోవలసివున్న సమస్యలు చాలా తీవ్రమైనవి. వాటి విషయంలో ఎంతమాత్రం విలంబన జరగడానికి వీలులేదు.

"భారతదేశంలోని విభక్త ప్రాంతాల మధ్య నూతన సంబంధ బాంధవ్యాలు నెలకొని, చివరకు విభజనవల్ల కలిగిన చెడుగులను కూడా పరిహరిస్తాయని ఆశిస్తున్నాను.

"గత సంవత్సరం, భారతీయులు మతోన్మాదంవల్ల తమ ప్రతిష్ఠకు కొంతవరకు కోల్పోయారు. వారిప్పుడు ఒకవిధమైన వర్గదృష్టిని అలవరచుకొన్నారు. దేశాభివృద్ధికొరకు ప్రభుత్వం అనేక ప్రణాళికలను తయారుచేసింది కాని, ప్రజల ఈ సంకుచిత భావాలవల్ల వాటిని ఆచరణలో పెట్టడానికి వీలుకాకుండా వున్నది.

"కార్మికులకు అధిక వేతనాలు యివ్వాలని ఆందోళన జరుగుతున్నది, వారికి అధిక వేతనాలు యివ్వడానికి నేను సుముఖుడనే కాని, దీనికి తగినట్లుగా, ఖజానాలో డబ్బు వుండాలి. అందువల్ల, ఈసమయంలో అన్నివిధాల వుత్పత్తిని అధికంచేసి ఎక్కువడబ్బు సంపాదించడమే ప్రప్రథమ కర్తవ్యం. న్యాయమైన కోర్కెలతో అయినప్పటికీ, యెవరైన సమ్మె చేసినట్టయితే, అది ప్రజలకు వెన్నుపోటు కాగలదు."

స్వాతంత్ర్య సప్తాహోత్సవ సందర్భంలో, నేటి వుదయం జాతీయ పతాకాన్ని యెగురవేస్తూ, రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ యిలా అన్నాడు.

"స్వతంత్రమైన ఇండియా ప్రభుత్వం ప్రజలకు శాంతి భద్రతలను చేకూరుస్తుంది. అస్పృశ్యతను, దారిద్ర్యాన్ని తొలగిస్తుంది. విద్యా వ్యాప్తికి, వ్యాధి నిర్మూలనానికి పాటుపడుతుంది

"1942 లో జరిగిన వుద్యమమే, భారత స్వాతంత్ర్యం కొరకు చేయబడిన చిట్టచివరి పోరాటం. అయిదు సంవత్సరాల కిందట ప్రారంభించబడిన ఆ పోరాటం, యిప్పుడు విజయప్రదంగా పూర్తి అయింది. త్వరలో అధికారం భారతీయులకు వైవసం కాబోతున్నది. ఈ స్వాతంత్ర్యోత్సవాన్ని జరుపుతున్నపుడు, అందు నిమిత్తమై తమ జీవితాలను త్యాగంచేసిన దేశభక్తులను ప్రజలు విస్మరింపరాదు. ఈ స్వాతంత్ర్య సంసిద్ధికొరకు వేలకొద్ది ప్రజలు తమ సర్వస్వాన్ని త్యాగంచేశారు [illegible]

"స్వాతంత్ర్య [illegible]

(మిగతా 4 వ పేజీలో)

## నిజాం మంత్రివర్గం

### అత్యవసర సమావేశం

(మన విలేఖరి)

హైదరాబాద్, అగస్టు 9—

నిజాం ప్రభుత్వం మంత్రివర్గం ప్రధాని ఛతారీ అధ్యక్షతన నేడు అత్యవసర సమావేశం జరిపినట్లు తెలుస్తున్నది.

హైదరాబాద్ సంస్థానానికి, ఇండియన్ యూనియన్‌తో వుండదగు భావి సంబంధ బాంధవ్యాలను గురించి అతి తీవ్రంగా చర్చలు జరిగినట్లు తెలు

న్యూఢిల్లీ, అగస్టు 8—

అఖిలభారత సంస్థాన ప్రజామండలి స్థాయి సభ్యత్వానికి తాను లోగడ ఇచ్చిన రాజీనామా పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఉపసంహరించుకొన్నాడని కార్యదర్శి పండిట్ హీరాలాల్ శాస్త్రి నేడొక ప్రకటన చేశాడు.

## కలకత్తాలో దారుణచర్యలు

### ప్రజల క్రోధోపశమనానికి అవసరమైతే ఆత్మార్పణ చేస్తానని గాంధీజీ అభిభాషణ

#### ముస్లిం లీగ్ మంత్రివర్గ హింసా విధానంపై నిశిత విమర్శ

కలకత్తా, అగస్టు 10—

ప్రజల ఆగ్రహావేశాలను అరికట్టడానికి ఉపకరించగలదని తెలిస్తే, సంతోషప్రదంగా తన జీవితాన్ని త్యాగం చేయగలనని నిన్న సాయంత్రం ప్రార్థనసభలో ఉపన్యసిస్తూ గాంధీజీ అన్నాడు.

ఈ సందర్భంలో అచ్చగా కలకత్తా పరిస్థితిని గురించియే గాంధీజీ ఉపన్యసించాడు.

తాను నవఖాలీ వెళ్లడానికి ఇక్కడికి వచ్చినాననీ, అయితే నిన్నల్లా కలకత్తా కష్టకథలను వినడంతోనే సరిపోయిందని గాంధీజీ అన్నాడు.

కొంతమంది ముస్లిం స్నేహితులు, కొంతమంది హిందూస్నేహితులు కూడా హిందువులకు పిచ్చెత్తినట్టుగా తోస్తున్నదని వివరిస్తూ అయితే ఇంతమాత్రంచేత ముస్లిములకు విజ్ఞత చేకూరిందని కాదంటూగాంధీజీ ఇంకా ఇలా అన్నాడు.—

"ఇప్పుడు ముస్లిం పోలీసులు, అధికారులు పదవులనుంచి తొలగించబడి, వారిస్థానాలలో హిందువులు నియమించబడ్డారు, అందువల్ల తమ కిప్పుడు స్వాతంత్ర్యం సిద్ధించిందని భావిస్తూ, ముస్లింలీగ్ మంత్రివర్గంలో ఏదీ చేయడానికైనా తమకు ఎలాస్వాతంత్ర్యం వున్నదని ముస్లిములు భావించారో ఆదేవిధంగా ఇప్పుడు హిందువులు భావిస్తున్నారని తెలుస్తున్నది.

"ముస్లిం లీగ్ మంత్రివర్గంహయాంలో ఏమి జరిగిందో నే విప్పుడు పరిశీలించబోవడం లేదు. నాతోటిసేవకుడైన డాక్టర్ పి. సి. ఘోష్ మంత్రివర్గం ఏమిచేస్తున్నదో తెలుకోనావాలని నేను కుతూహలపడుతున్నాను. ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని కలకత్తాలో ముస్లిములు జీవిస్తున్నారన్నమాట వాస్తవమేనా? ఇది నిజమే అయితే అది కాంగ్రెసు మంత్రివర్గానికే అప్రతిష్ఠాకరం,

"నవఖాలీకి వెళ్లేముందు కలకత్తాలో అంటుకొని పోతున్న అగ్నిజ్వాలలను చల్లార్చవలసిందని నన్నుకోరారు. ప్రజలక్రోధావేశాలను రూపుమాపడానికి ఉపకరించగలదని తోస్తే, సంతోషంగా నా ప్రాణాలను వదలివేయడానికి నేను సిద్ధంగా వున్నాను."

"కలకత్తాలో నేడు జరుగుతున్న సంఘటనలు కేవలం దుండగీండ్రులచర్యలేనని నేను ఎన్నడూ ఆమోదించలేను. మనస్సులలోగల క్రోధావేశాలు హింసాకాండకు పురికొల్పుతూ జరిగే సంఘటనలే దుండగీండ్రుల చర్యలు.

"రాజకీయ, దుండగీండ్రుల చర్యలని ఇప్పుడు [illegible]

పూనా, అగస్టు 9—

[illegible] వద్దయుండ్వారా స్వదేశంలో సిద్ధం ఉత్పత్తిని ప్రోత్సహించడానికి వైసీస్ ప్రభుత్వం ఒక ప్రణాళికను సిద్ధంచేసిందని వైసీస్ ఆర్థిక మంత్రివర్గ కార్యాలయప్రతినిధి నేడు అన్నాడు.

[illegible]

## 15 వ తేదీన రాజ్యాంగ పరిషత్తు కార్యక్రమం

### ఫిల్మ్‌గా తీయబడుతుంది

న్యూఢిల్లీ, అగస్టు 10—

అగస్టు 15 వ తేదీన ఇండియా రాజ్యాంగ పరిషత్తు కార్యక్రమమంతా ఫిల్మ్ తియ్యడానికి ఏర్పాటు జరుపబడినట్లు తెలుస్తున్నది. వార్తా చిత్రాలకు ప్రసిద్ధిచెందిన అనేక విదేశాల ఫిల్మ్ కంపెనీలు ఈ సందర్భంగా లైసెన్సులకోసం, సౌకర్యాలకోసం దరఖాస్తులు పెట్టాయి.

## ఖాయిదే ఆజాం జిన్నా

### ఆగస్టు 15 నుంచి ఈవిధంగా సంబోధించాలని తీర్మానం

కరాచి, అగస్టు 10—

అగస్టు 15 వ తేదీనుంచి మహమ్మదాలీ జిన్నా పాకిస్థాన్ ప్రభుత్వానికి చెందిన పత్రాలలో "ఖాయిదే ఆజాం మహమ్మదాలీ జిన్నా" అని సంబోధించాలని నిర్ణయించబడింది. పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తులో ఈ సందర్భంగా లియాకత్ ఆలీఖాన్ తీర్మానం తేగలడు.

## మైసూర్‌లో సత్యాగ్రహోద్యమం

### ప్రారంభించడానికి సంస్థాన కాంగ్రెస్ నిర్ణయం

మైసూర్, అగస్టు 9—

బాధ్యతాయుత ప్రభుత్వం కొరకు వెంటనే ఉద్యమం ప్రారంభించాలని మైసూర్ సంస్థాన కాంగ్రెస్ కార్యవర్గం చేసిన తీర్మానాన్ని మైసూర్ కాంగ్రెస్ కమిటీ నేటిరాత్రి ఆమోదించింది. అయిదున్నర గంటలపాటు, తీవ్రంగా చర్చ జరిగింది. దాదాపు 23 సవరణలు, పునఃసంహరించుకోబడడమో, వీగిపోవడమో జరిగింది. ఈ తీర్మానానికి వ్యతిరేకంగా 7 మంది మాత్రమే వోటు చేశారు.

న్యూఢిల్లీ, అగస్టు 8—

[illegible]

(7 వ కాలం తరువాయి)

[illegible]

## భారత రాజ్యాంగ పరిషత్తు

### 14 వ తేదీ అర్ధరాత్రి సమావేశంలో దేశంపట్ల భక్తివిశ్వాసాల ప్రమాణ స్వీకరణ

#### స్వాతంత్ర్య సమరరంగంలో అసువులను బాసిన వీరులకు రెండు నిమిషాలపాటు ప్రేమాంజలి

న్యూఢిల్లీ, అగస్టు 9—

భారత రాజ్యాంగ పరిషత్తు ఆగస్టు 14 వ తేదీ అర్ధరాత్రివేళ సమావేశమైనపుడు, రెండు తీర్మానాలను—దేశంపట్ల పరిషత్ సభ్యుల విశ్వాస ప్రమాణాన్ని సూచిస్తూ ఒకదాన్ని, ఇండియన్ డొమినియన్‌కు లార్డ్ మౌంట్‌బాటెన్‌ను గవర్నర్ జనరల్‌గా పరిషత్తు నాయకుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆహ్వానించనగునని ఆదేశిస్తూ మరొకదాన్ని—ఆమోదించగలదని అనుకుంటున్నారు.

రెండవది కేవలం లాంఛనప్రాయమైనదని, కాంగ్రెస్ నాయకుల పూర్వ నిర్ణయాన్ని ధ్రువపరచడానికే నిర్దేశించబడ్డదని తెలుస్తున్నది.

మునుపటి సంప్రదాయ ప్రకారం పరిషత్ సభ్యులు ప్రమాణ మేమీతీసుకొనకనే, రాజ్యాంగ పరిషత్తులోగాని, అధ్యక్షమందిరంలోగాని వున్న రిజిస్టర్‌లో సంతకంచేసి పరిషత్తు సమావేశంలో పాల్గొనవచ్చును. కాని దేశంపట్ల విశ్వాస ప్రకటన ప్రమాణం అవసరమని ప్రస్తుతం నిర్ణయించబడినట్లు తెలుస్తున్నది. విశ్వాస ప్రమాణం ముసాయిదా అంతిమ స్వరూపాన్ని రేపటి సమావేశంలో సారథ్యసంఘం నిర్ణయిస్తుంది.

ఈచరిత్రాత్మక సమావేశాన్ని బహుశా రవీంద్రకవీంద్రుని గీతికాపఠనంలో ప్రారంభించవచ్చునని సూచించబడింది. సుప్రసిద్ధ గాయకురాలు, రాజ్యాంగ పరిషత్తు సభ్యురాలు శ్రీమతి సుచేతా కృపలానీని రవీంద్రుని గీతికలను పఠించవలసిందిగా అభ్యర్థించనున్నారని అనుకుంటున్నారుకూడా.

### స్వాతంత్ర్యవీరులకు జోహారు

14 వ తేదీ అర్ధరాత్రివేళ, రాజ్యాంగపరిషత్ భవనంలో ఖంగు, ఖంగున, 12 గంటలు ప్రతిధ్వనించేలాగా ఆలిండియా రేడియో వారితో ఏర్పాట్లు చేయబడ్డవి.

భారత స్వాతంత్ర్యంకోసం ప్రాణాలు ధారపోసిన వీరుల గౌరవ స్మృతి చిహ్నంగా రాజ్యాంగ పరిషత్ సభ్యులందరు రెండు నిమిషాలపాటు లేచి నిశ్శబ్దంగా నిలుచుంటారు. తర్వాత సమావేశం వాయిదా పడుతుంది.

అర్ధరాత్రి సమావేశం బహుశా, ఇదివరకే జాతీయ గీతంగా భారతమంతటా విఖ్యాతమైన శ్రీ బంకిం చంద్రఛటర్జీ వందేమాతరంమంగళంతో సమాప్తం కాగలదట. అయినా రాజ్యాంగపరిషత్తు ఇదివరకు జాతీయగీతాన్ని ఇదమిత్థమని నిర్ణయించలేదు,

ఇంతటితో అర్ధరాత్రి సమావేశం సమాప్తం కాగలదు. వెంటనే పరిషత్ నాయకుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వైస్రాయి బసకువెళ్లి ఆయనను గవర్నర్‌జనరల్‌గా వుండమని ఆహ్వానిస్తాడు. మంత్రులపేర్లనుకూడా తెలుపుతాడు.

### మరుసటి ఉదయం

మరుసటి ఉదయం ఇండియన్ యూనియన్ మంత్రులు ప్రభుత్వ భవనంలో ప్రమాణ స్వీకారం తర్వాత పండిట్ నెహ్రూ నాయకత్వంలో వూరేగింపుగా కారులో బయలుదేరుతారు. వీరివెంట రాయబారవర్గ సభ్యులు, సర్వసేనాని, భారతసేనాని, సంస్థానాధీశులు, ప్రత్యేకంగా ఆహ్వానింపబడిన అతిథులు బయలుదేరుతారు.

ఉదయం 10 గంటలకు కొంచంముందుగా లార్డ్ మౌంట్‌బాటెన్ సతీసమేతుడై ప్రభుత్వపు గుర్రపుబండిలో బయలుదేరి కౌన్సిల్ మందిరానికి వస్తాడు. కౌన్సిల్ మందిరం తూర్పు ముంగిలిలో గవర్నర్ జనరల్ దంపతులకు భారత నౌకా, వైమానిక దళాలు సైనికవందనం చేస్తాయి. రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ మౌంట్‌బాటెన్‌ను ఆహ్వానిస్తాడు. కౌన్సిల్ భవనానికి అనుకొనివున్న మార్గంగుండా వెళ్లి గవర్నర్ జనరల్, అధ్యక్షుడు ప్రవేశించే ద్వారంగుండా కౌన్సిల్ భవనంలో ప్రవేశిస్తారు. సభావేదికపైన వున్న మూడు సింహాసనాలలో వైస్రాయి దంపతులు, డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆసీనులౌతారు.

వైస్రాయి శాసనసభలో ప్రసంగిస్తున్నప్పుడు వైస్రాయిణి వైస్రాయి దంపతులకోసం ప్రత్యేకింపబడ్డ స్థానంలో [illegible]

గవర్నర్ జనరల్ రాజ్యాంగపరిషత్తులో ప్రసంగించినాక, [illegible] అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ జవాబు [illegible] రెండుప్రసంగాలు ముగియగానే, రాజ్యాంగపరిషత్ కార్యదర్శి [illegible] భారతజాతీయ పతాక రాజ్యాంగ పరిషత్ భవన గోపురంపై ప్రతిష్ఠింపబడుతుంది. 31 ఫిరంగులవల్ల డచ్ సైన్యం దండయాత్ర [illegible]

గులు మ్రోగుతాయి. గవర్నర్ జనరల్ వెంటనే భవనాన్ని వదలి వెళ్ళుతాడు,

పబ్లిక్ వర్క్స్ శాఖవారు భవన గోపురంపై జెండాకర్రను నాటుతున్నారు. గోపురం ఎత్తుగా వుండడంవల్ల పతాకాన్ని ఎగురవేయడం సులభమైన పని కాదు గనుక, దీనికోసం ప్రత్యేకంగా

(మిగతా 2 వ పేజీలో)

## ఇండొనీసియా జాతి మొత్తానికి స్వాతంత్ర్యం

### ఇదే మా ప్రస్తుత లక్ష్యమని పత్రికా ప్రతినిధుల సభలో డాక్టర్ షారియర్ ఉద్ఘాటన

న్యూయార్క్, అగస్టు 9—

"లింగాడ్జటీ ఒడంబడిక అతిక్రమణకు, యుద్ధప్రకటనకు డచ్‌వారే బాధ్యులు. ఒడంబడికను రద్దుచేసినది డచ్చివారే కనక మేము ఇక ఇండొనీసియా యునైటెడ్ స్టేట్స్ నిర్మాణానికి అంగీకరించబోము. ఒక్క రిపబ్లిక్‌ను మాత్రమే గాక మొత్తం ఇండొనీసియా అంతటినీ ఒకే ఒక జాతిగా పరిగణించి సర్వస్వతంత్రాధికారాలను ఇవ్వాలనే వాదించనున్నాం. ఈ వాదంనుంచి ఒక్కమెట్టు అయినా కిందికి దిగబోము" అని మాజీ ఇండొనీసియన్ ప్రధాని డాక్టర్ షారియర్ నేటి మధ్యాహ్నం పత్రికా ప్రతినిధుల సభలో ఉద్ఘాటించాడు.

మాజీ ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ షారియర్ నేటి మధ్యాహ్నం పత్రికా ప్రతినిధుల సభలో ప్రసంగిస్తూ, డచ్ ఇండొనీసియన్ వివాదంలో అమెరికా మధ్యవర్తిత్వ ప్రతిపాదనను రిపబ్లిక్ ప్రభుత్వం ఆమోదించింది కనక యావద్విషయాలను స్వయంగా విని, విని, తెలుసుకొనడానికే తాను స్వయంగా మిత్రరాజ్యసమితికి వచ్చానన్నాడు.

"అమెరికన్ ప్రభుత్వోద్యోగులతో పరిచయం కలిగించుకోవడానికి కూడా నాయీ రాక అవకాశమిస్తుంది" అన్నాడు.

వివాద పరిష్కారానికి తాను నిర్దిష్టంగా ఏ ప్రతిపాదనలనైనా గొనివచ్చినదీ లేనిదీ చెప్పజాలనన్నాడు.

భద్రతాసంఘ నిర్ణయానికి మీ ప్రభుత్వం కట్టుబడగలదా అని ఒకరు ప్రశ్నించగా "ఆ విషయమై ఇప్పుడేమీ చెప్పలేను" అన్నాడు.

మిత్రరాజ్య సమితిలోని ఇతర రాజ్యాల మధ్యవర్తిత్వాన్ని- ముఖ్యంగా అరబ్‌రాజ్యాల మధ్యవర్తిత్వాన్ని కోరుతారని వ్యాపిస్తున్న వదంతుల మాటేమిటని అడిగ్గా, "ఆ విషయమై ఈ క్షణంలో నేను చెప్పవలిగింది ఏమీలేదు. ఆ సంగతిని కూడా నేను తెలుసుకోవలసివుంది." అని డాక్టర్ షారియర్ అన్నాడు.

"ఈ వివాదానికి డచ్‌వారే బాధ్యులు. గత నవంబర్‌లో ఉభయపక్షాల మధ్య జరిగిన ఒడంబడిక రిపబ్లిక్ ప్రభుత్వానికి తృప్తి నిచ్చింది. ఆ ఒడంబడిక తప్పక ఆచరణసాధ్యం కాగలదనే తలపోసింది. కాని అది డచ్ ప్రభుత్వాన్ని తృప్తిపరచలేకపోయింది యుద్ధాన్ని ప్రకటించి, ఒడంబడికను ఉల్లంఘించింది.'' అని ఇతడు అన్నాడు.

డచ్‌వారిలో కలసి చైనీస్ కూడా ఇండొనీసియనులపై యుద్ధం సాగిస్తున్నారనే వార్తపై వ్యాఖ్యానిస్తూ డాక్టర్ షారియర్ అన్నదిది:

"ఇండొనీసియాలో మొత్తం అయిదులక్షల మంది చైనీస్ వున్నారు. కొంతమంది డచ్‌వారితో కలిసి పోరాడుతూ వుండవచ్చు. అయితే కొంతమంది చైనీస్ రిపబ్లిక్ పక్షాన కూడా యుద్ధం చేస్తున్నారు"

డచ్‌వారి యుద్ధచర్యలనుగురించి చెబుతూ, దండయాత్రకంటె అనేకరెట్లు ఉద్ధతితో సాగిందని అన్నాడు.

"డచ్‌వారు ఉద్దేశపూర్వకంగా సాగించిన యుద్ధమిది. వారు ముందే సర్వసన్నాహాలు చేసుకొన్నారు, సమగ్రంగా ముందుచేసుకొన్న ఏర్పాట్లను తు. చ. తప్పకుండా అనుసరించే యుద్ధాన్ని విజృంభించి సాగించారు," అని ఇతడు అన్నాడు.

భద్రతాసంఘసభలో ఇండొనీసియా తరఫున ఫిర్యాదుచేసిన ఇండియా ఆస్ట్రేలియాల ప్రతినిధులను కూడా తానుకలుసుకొనగోరారని డాక్టర్ షారియర్ అన్నాడు.

**డాక్టర్ షారియర్ ఇంకా ఈవిధంగా అన్నాడు:**

"యుద్ధవిరమణకు ఉత్తరువుచేసిన భద్రతాసంఘం ఇటువైన ఆ ఉత్తరువు నమలుజరపడానికి మాత్రమేగాక శాంతికి సన్నిహితమైన ప్రమాదాన్నికూడా తొలగించడానికి ఎట్టి నిర్దిష్ట చర్యలను గైకొనగలదో అని రిపబ్లిక్ ప్రభుత్వం శ్రద్ధాసక్తులతో నిరీక్షిస్తున్నది,

"ఇండొనీసియాలో ఉభయపక్షాలుకూడాయుద్ధవిరమణ ఉత్తరువును సక్రమంగా పాలించేటట్లుచూడడానికి ఒక విచారణసంఘాన్ని పంపవలసినదని మా ప్రభుత్వం భద్రతా సంఘానికి ఒక సూచన చేసింది.

### యుద్ధానికి బాధ్యులు డచ్‌వారే

"ఒడంబడిక షరతులను నెరవేర్చడానికి డచ్ ప్రభుత్వం నిరాకరించడంవల్లనే ఇండొనీసియాలో ప్రస్తుతం కల్లోలం సంభవించింది.

"భద్రతా సంఘ నిర్ణయాలకు అనుగుణంగానే అమెరికా మా వివాదంలో ప్రమేయం కలిగించుకొని మధ్యవర్తిత్వం నెరపగలదనే నమ్మికతోనే మేము అమెరికా ప్రతిపాదనకు సమ్మతించాం.

"ఈ సందర్భంలో తనకు అవసరమని తోచిన చర్యలను కొనసాగించడం సందర్భాన అమెరికాతో సహకరించవలసినదిగా ఇండియా, ఆస్ట్రేలియా వంటి ఇతర దేశాలనుకూడా భద్రతాసంఘం ఆదేశించడం ప్రయోజనకరం కాగలదని మేము ఆశిస్తున్నాం."

భద్రతాసంఘ సభలో తమ తరఫున ఫిర్యాదు చేసినందుకు ఆస్ట్రేలియాను అభినందిస్తూ డాక్టర్

(మిగతా 4 వ పేజీలో)

## కనబడలేదు

ఆర్. రత్నంగుప్త. వయస్సు 20 సంవత్సరములు వలచనగా ఎర్రగా నుండును. 3 మాసములుగా కనబడలేదు. ఏదైనా కంపెనీ తరపున ఆర్డర్లు బుకింగుచేయును. ఒక వేళ పేరు మార్చుకొని వుండవచ్చును. చూచినవారు ఈ క్రింది అడ్రసునకు దయచేసి తెలియజేయుడు.

క్షేమ్సు పర్ఫ్యూమరీ కంపెనీ, ఎగ్మూరు—మద్రాసు.

## మా చందాదారులకు

1947 ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో "ఆంధ్రప్రభ" విశేష సంచికను ప్రత్యేక వ్యాసాలతో, చిత్రాలతో ప్రచురిస్తున్నాము. ఈ సంచికను దినపత్రికతోబాటు మా చందాదారులకు అందజేస్తాము. దాని ఖరీదు అరణాలు. ఇదివరకు చెల్లించిన చందా మొత్తం నుంచి ఆమకట్టుకోబడుతుంది.

మానేజర్.


## మద్రాసు కార్పొరేషన్
## టెండర్ నోటీసు

3700 కాడు బ్యారల్స్ను ఎన్. డి. ఓ. స్టోర్సు, (మిలిటరీయార్డ్) నోశవరంనుంచి ఎగ్మూరు, బ్రిక్ కాంక్ రోడ్ లోని కార్పొరేషన్ స్టోర్సుకు బండ్లలో చేర్పడానికై పంపే సీల్డ్ టెండర్లను 18-8-1947 మధ్యాహ్నం 3 గంటలవరకు కమిషనర్ స్వీకరిస్తారు.

ఎర్నెస్ట్ మనీ డిపోజిట్ గాను, 1000/-ను కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించినట్లు ఒక చెలాన్ ను కూడా ప్రతి టెండర్ తోను చేర్చి పంపాలి.

వీరికి ప్రత్యేకంగా టెండర్ ఫారములు లేవు. టెండర్లు పంపదలచినవారు వారి స్వంత లెటర్ హెడ్స్ మీదనే ప్రతి 100 బ్యారెల్స్ను బండ్లలో చేర్చి తెచ్చడానికి వారి రేట్లను సూచించవచ్చును.

టెండర్ ఆమోదించబడిన వ్యక్తి ఇంజనీరు ఉత్తరువుల ప్రకారంగాని, ఆయన అసిస్టెంట్ల సూచనల ప్రకారంగాని బ్యారెల్స్ను చేర్చడానికి సమ్మతించాలి. టెండర్ను ఆమోదించిన తేదీ నగాయతు పదిహేను రోజులలోపున ఈ పనిని పూర్తిచేయవలసి వుంటుంది.

రిప్పన్ బిల్డింగ్స్, మద్రాసు, 7-8-1947. — పి. నరసింహమ్, కమిషనర్.

## ఫాన్సీ సిల్కు రిబ్బనులు

మానుఫాక్చరరు:

డి. కె. శ్రీనివాసన్ బ్రదర్సు

714, చిక్ పేట — బెంగుళూరు సిటి

## కుష్టు ★ బొల్లి

సైగిరా సీహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స; క్యాటలాగు ఉచితం. ఉ. వి. శెట్టి, ప్రొప్రయిటరు. బి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.


## పౌరశాఖలలోని ముఖ్యపదవులు

### బ్రిటిష్ వారిని తొలగించి భారతీయులను నియమించవలసిన అవశ్యకం

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 8—

రాయల్ ఇంజనీర్స్ వర్గానికి చెందిన 14 మంది బ్రిటిష్ ఉద్యోగులు ఇండియా సర్వే డిపార్టుమెంటులో వున్నారని తెలుస్తున్నది. వారు బ్రిటిష్ వారు కావడంచేత, పైగా సైనికదళాలలో లోగడ పని చేసినవారు కావడం చేత, ఈ శాఖలోని భారతీయులందరికంటే వీరే ఉన్నత పదవులలో వున్నారు. సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ లోను, టంకశాలలోను మరొక 8 మంది రాయల్ ఎంజినీర్స్ వున్నారు రైల్వేశాఖలో రైల్వే బోర్డు కమీషనర్ తో సహా నాలుగు ఉన్నతోద్యోగాలలో బ్రిటిష్ వారే వున్నారు. వీరందరు మిలటరీవారే. పైగా భారతీయులను తొలగించి వారి స్థానాలలో వీరు నియమించబడినారు. జాతీయ ప్రభుత్వం అధికారాన్ని స్వీకరించగనే వీరందరిని తొలగించి, అందుకు తగు యోగ్యతలుగల భారతీయులను ఈ పదవులలో నియమించవలసివుంటుంది.

టెహరాన్, ఆగస్టు 7—

రైలుమీదుగా యిమేనియాసరిహద్దుదాటి ప్రయాణంచే గోరిన ప్రయాణీకులను అది వీలుపడదని సరిహద్దులోని యిమేనియా అధికారులు తెలియజేశారు. సరిహద్దులను బంద్ చేసినట్లు యిమేనియన్ ప్రభుత్వం ఏసూచన చెయ్యలేదు.

రైల్వేకంపెనీలుమాత్రం ఏసమాధానం చెప్పకుండా టిక్కెట్లడొమ్ము వాపస్ చేశాయి.

## పుదుచ్చేరిలో 50 మంది స్త్రీల అరెస్టు

### ఊరేగింపులపై నిషేధాజ్ఞ: ప్రజల ఉల్లంఘన

పుదుచ్చేరి, ఆగస్టు 9—

పుదుచ్చేరిలో బహిరంగ సభలను వూరేగింపులను నిషేధిస్తూ జారీచేయబడిన నిరోధపుటుత్తరువుల వుల్లంఘన యింకా సాగుతూనే వున్నది. 50 మంది స్త్రీ ప్రచారకులు నిన్న ఒక వూరేగింపును బయలుదేరదీసారు. వీరందరినీ పోలీసులు కస్టడీలోకి తీసికొన్నారు.

సంపూర్ణ పౌరస్వత్వాలకు హామీ యిచ్చేవరకు ప్రజలు తమ పోరాటాన్ని సాగించగలరని కమ్యూనిస్టు పార్టీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ప్రకటించింది.

బయటిప్రాంతాలనుంచి వూరేగింపులు భజన సమాజాలు పుదుచ్చేరి నగరంలో ప్రవేశిస్తున్నాయి. నిషేధపు టుత్తరువులను వుల్లంఘిస్తూ, నిన్న వుదయం ఒక పెద్ద బహిరంగసభ జరిపారు. ఈ బహిరంగసభకు 10,000 మంది హాజరయారు.

ట్రేడ్ యూనియన్ నాయకులు వైద్యలింగం రంగనాధన్ లు మాట్లాడుతూ, పౌరస్వత్వాలకొరకై సాగించబడే పోరాటంలో ప్రజలందరు పూర్తిగా పాల్గొనాలని చెప్పారు.

మిల్లులలో పనిచేసే గుమాస్తాలు 200 మంది ఒక వూరేగింపును బయలుదేరతీశారు. సాయుధులైన పోలీసులు వారిని సెంట్రల్ పోలీసు స్టేషన్ వద్ద చుట్టుముట్టారు. ఊరేగింపును చాలించడానికి నిరాకరించిన గుమాస్తాలపట్ల సానుభూతి సూచకంగా విద్యార్థులు, కార్మికులు జట్లుజట్లుగా ప్రదర్శనలు జరిపారు. ఈ ప్రదేశమంతా సాయుధులైన పోలీసులు కాపలా కాస్తున్నారు.

నేడు జరగవలసివున్న విద్యార్థికాంగ్రెస్ సమావేశాన్ని ప్రభుత్వం నిషేధించింది. ఈ నిషేధాన్ని, విద్యార్థి నాయకుల అరెస్టులను ప్రతిఘటిస్తూ, మూడు కాలేజీలలోని విద్యార్థులు సమ్మె చేశారు. దాదాపు 1000 మంది విద్యార్థులు నినాదాలు చేస్తూ ముఖ్యమైన వీధులగుండా ఊరేగింపులను జరిపారు.

సంపూర్ణ స్వాతంత్ర్యంకొరకు ఉద్యమం సాగించేనిమిత్తం వివిధపక్షాలతో స్వాతంత్ర్య సముపార్జన సంఘాన్ని స్థాపించాలని జాతీయ ప్రజాస్వామికపక్షం (నేషనల్ డెమోక్రాటిక్ ఫ్రంట్) కార్యదర్శి సెనెటర్ పకీర్ స్వామిపిళ్లై ఒక విజ్ఞప్తిచేశారు.

### ఉద్యమ నిర్వహణకు సంఘస్థాపన

సెనెటర్ పకీర్స్వామిపిళ్లైగారు (జాతీయ ప్రజాస్వామికోద్యమసంఘ కార్యదర్శి) సంపూర్ణ స్వాతంత్ర్య సంసిద్ధికై ఉద్యమాన్ని సాగించడం నిమిత్తం ఒక అఖిలపక్షసంఘాన్ని స్థాపించవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## "క్విట్ ఇండియా" ప్రదర్శనాలు

పారిస్, ఆగస్టు 9—

ఫ్రెంచి ఇండియా రాజధానిపుదుచ్చేరిలో రెండు రోజులనుంచి జరుగుతున్న "క్విట్ ఇండియా" ప్రదర్శనాల సందర్భంలో ఫ్రెంచి అధికారులు 150 మందిని అరెస్టుచేశారని నేడు పుదుచ్చేరి నుంచివచ్చిన వార్తవల్ల తెలుస్తున్నది.

ప్రదర్శకులు "క్విట్ ఇండియా" నినాదాలను చేసుకుంటూ నగరవీధులలో ఊరేగారని కూడా ఆ వార్తలో వున్నది.

## మిల్లు కార్మికుల సమ్మె: నగరంలో హర్తాళం

పుదుచ్చేరి, ఆగస్టు 9—

బట్టల మిల్లు కార్మికులు భజనచేస్తూ ఊరేగుతుండగా వారిని పోలీసులు 18 గంటలసేపు ఆపివేసి, తదనంతరం ముందుకు సాగనిచ్చారు. ఈలోపున మిల్లు కార్మికులపట్ల సానుభూతి సూచకంగా సమ్మెకట్టారు, నగరంలో దుకాణాలు మూసివేయబడినవి.

విద్యార్థి ఫెడరేషన్, విద్యార్థి కాంగ్రెస్ ఫ్రెంచి భారత జాతీయ కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీ ట్రేడ్ యూనియన్లు మున్నగు సంస్థల సమష్టి యాజమాన్యాన సెంట్రల్ పోలీస్ స్టేషన్ ఎదుట ప్రదర్శనలు జరిపినారు.

## ఫ్రెంచి ఇండియాలో గొప్ప సంస్కరణలు

### ముష్యూర్ బారన్ ప్రకటన

పారిస్, ఆగస్టు 9—

ముష్యూర్ బారన్ (ఫ్రెంచి ఇండియా గవర్నర్) నేడు ప్రయివేటు సెక్రటరీ [illegible] తో సహా కరాచీ చేరుకున్నారు. ఆయన పుదుచ్చేరివెళ్లేమార్గంలో ఇక్కడ నేటి రాత్రి ఆగిన సందర్భంలో అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరికి ఈ క్రింది సంగతులు వెలిబుచ్చినారు:

"ప్రస్తుతం ఇండియా, ఫ్రాన్సుల మధ్య విరోధాలకు అపోహాలకు తావులేకుండా వాస్తవంగా స్నేహ సంబంధం ఏర్పడడానికే ఫ్రెంచి ఇండియా ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఈ సందర్భంలో భారతదేశంలో రాజకీయ పరిణతికి అనుగుణంగా ఫ్రెంచి ఇండియాలోకూడా గొప్ప రాజ్యాంగ సంస్కరణలను ఫ్రెంచి ప్రభుత్వం ప్రవేశపెట్టదలచింది. భారతదేశం స్వతంత్రదేశం కాబోతున్నందుకు ఫ్రెంచి ప్రజలు హర్షిస్తున్నారు. మానవ సంతతియొక్క ప్రపంచశాంతిని చేకూర్చే యత్నాలకు ఇండియా ఎంతో తోడ్పడగలదని ఫ్రెంచి ప్రభుత్వం ఆశిస్తున్నది."

# అందరు డిటెన్యూల విడుదల

## ఆగస్టు 15 వరకు విధించబడగల అన్ని మరణశిక్షల రద్దు కూడా

### స్వాతంత్ర్య సంసిద్ధి దినోత్సవ సందర్భంలో మద్రాసు ప్రభుత్వంవారు జరిపిన నిర్ణయం

మద్రాసు, ఆగస్టు 8—

స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంలో అన్ని మరణ శిక్షలను, (ఇప్పటికే విధింపబడివున్న వాటినీ, ఆగస్టు 15 లోపల విధించబడే వాటినీ) ద్వీపాంతరవాస శిక్షలుగా తగ్గించడానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రజాశాంతి రక్షణ చట్టంక్రింద నిర్బంధించబడిన అందరు డిటెన్యూల విడుదల ఆగస్టు 15 వ తేదీన గాని, ఆ లోపలగాని జరగగలదు.

దౌర్జన్య చర్యలు చేసిన కారణంగా కాకుండా, ఇతర కారణాలచేత శిక్షించబడిన రాజకీయ ఖైదీలను విడుదలచేసే విషయంకూడా ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు. దౌర్జన్య చర్యలు చేయని కొందరు రాజకీయ ప్రచారకులపై ప్రస్తుతం విచారణలోనున్న కేసులనుకూడా ఉపసంహరించుకొనే విషయం ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు.

## మహోత్సవ సన్నాహాలు

మద్రాసు, ఆగస్టు 8—

లక్ష్మీపురం యువజనసంఘం స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుతున్నది. ఉదయం 8 గంటలకు (ఆగస్టు 15 న) శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు పతాకప్రతిష్ఠాపనోత్సవం జరుపుతారు.

నాన్ గెజెటెడ్ ప్రభుత్వోద్యోగుల సంఘం, పెరంబూర్ భారత్ చరఖా క్లబ్, పోస్టుమెన్, లోయర్ గ్రేడ్ ఉద్యోగుల యూనియన్ వారు కూడా స్వాతంత్ర్యదినోత్సవాలను జరుపుతారు. యంగ్ మెన్స్ ఇండియన్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఆగస్టు 16 శనివారం సాయంకాలం నాలుగు గంటలకు గోఖలేహాలులో పాటలపోటీ జరుగుతుంది.

### త్యాగరాయనగర్ లో

త్యాగరాయనగర్ లో స్వాతంత్ర్యదినోత్సవాలు జరిపే నిమిత్తమై నియమించబడిన సంఘం కార్యదర్శులు ఈ క్రిందివిధంగా తెలుపుతున్నారు.

విజయరాఘవాచారి రోడ్ (త్యాగరాయ నగర్) సమీపంలోవున్న మైదానంలో ఆగస్టు 15, శుక్రవారం ఉదయం 8.45 గంటలకు పతాక వందన మహోత్సవం జరుగుతుంది. శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు జాతీయపతాకాన్ని ఎగురవేస్తారు.

### జాతీయ గీతాలకు బహుమతులు

జాతీయ దినోత్సవాలను చిరస్మరణీయం చేయగల మూడు చక్కటి గీతాలకు బహుమతులు ఇవ్వబడుతవి. తెలుగు, హిందీ, తమిళ భాషలలో వీటిని రచించి ఆగస్టు 13 న, 10 గంటలలోపల చేరేటట్లు, ఈ సంఘ కార్యాలయానికి పంపాలి. (త్యాగరాయ నగర్ హిందూస్థానీప్రచారకసభ ఆవరణలో ఈ కార్యాలయం వుంది).

### ముస్లిం విద్యార్థులకు విజ్ఞప్తి

మద్రాసు, ఆగస్టు 8—

స్వాతంత్ర్యదినోత్సవాన్ని అందరు ముస్లిమ్ విద్యార్థులు జరుపవలసినదిగా వినతిచేస్తూ మద్రాసు రాష్ట్ర ముస్లిమ్ విద్యార్థి సమాఖ్య అధ్యక్షుడు మిస్టర్ యమ్. ఏ. మెహకారీ నేడు ఒక ప్రకటన చేశారు. ఇస్లాం పతాకంతోపాటు త్రివర్ణపతాకాన్ని కూడా ముస్లిమ్ విద్యార్థులు గౌరవించాలని ఆయన కోరారు.

### బెజవాడలో

బెజవాడ, ఆగస్టు 9—

బెజవాడ వైద్య సంఘ సభ్యులు, భారత వైద్య సంఘానికిచెందిన బెజవాడశాఖవారు ఆగస్టు 15 వ తేదీన ఉదయం 7.30 గంటలకు స్వాతంత్ర్య దినోత్సవం జరపవలెనని నిర్ణయించారు.

### రైల్వే పనివారల తీర్మానం

రైల్వే అధికారులు, రైల్వేఉద్యోగులలో బర్తరఫ్ చేయబడినవారి విషయంలోను ఉద్యోగాలనుంచి పంపించి వేయబడినవారి విషయంలోను, భారత స్వాతంత్ర్య సంసిద్ధి శుభ సందర్భంగా శిక్షను కొంతవరకు తగ్గించాలనీ, రైల్వే ఉద్యోగులపై జరుగుతున్న విచారణలను ఉపసంహరించుకోవాలనీ, గ్రేడులు, ఇంక్రిమెంటులు తగ్గించినవారికి యిప్పుడవి మంజూరు చేయాలనీ కోరుతూ, బెజవాడ యమ్. యస్. యమ్. రైల్వే ఉద్యోగులు ఆగస్టు 6 వ సమావేశమై తీర్మానించారు.

తీర్మానాన్ని రైల్వేబోర్డుకు, భారత ప్రభుత్వానికి యమ్. యస్. యమ్ రైల్వేజనరల్ మేనేజరుకు, అఖిలిండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ అధ్యక్షునికి టంతివార్తలద్వారా తెలియపరిచారు.

### సూరంపాలెంలో

6 వ తేదీ సాయంత్రం స్థానిక యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం శ్రీ [illegible] గారి అధ్యక్షతను కాంగ్రెస్ కార్యాలయంలో జరిగింది. [illegible] ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం గురించి [illegible] జరిగింది.

### కాశ్మీరులో

శ్రీనగర్, ఆగస్టు 8—

ఆగస్టు 15 న స్వాతంత్ర్యదినోత్సవం జరుపవలసినదిగా కాశ్మీర ప్రజలను, కాశ్మీర్ జాతీయమహాసభ 'వార్ కౌన్సిల్' నేడు వినతి చేసింది.

ప్రభుత్వ పరిపాలనకు నిరసన చిహ్నంగా ప్రతి శుక్రవారము హజ్రత్ బాల్ లో జరిగే సత్యాగ్రహం ప్రస్తుతానికి ఆపు చేయవలసినదిగా కూడా కౌన్సిల్ కోరింది.

సంస్థానంలో హిందూ-ముస్లిం ఐక్య

[illegible] పెంపొందింపచేయడానికి తీవ్రమైన కృషి చేయవలసినదిగా జాతీయమహాసభ ప్రచారకులను కౌన్సిల్ కోరింది.

### బర్మాలో

రంగూన్, ఆగస్టు 8—

బర్మా జాతీయ నాయకుల దుర్మరణంవల్ల ఏర్పడిన విషాదవాతావరణంలో ఆగస్టు 15 భారత స్వాతంత్ర్యదినోత్సవాన్ని బర్మా భారతీయులు జరుపదలచుకొనలేదు.

కాని, రంగూన్ లో మాత్రం స్వాతంత్ర్యదినోత్సవచిహ్నంగా సిటీ హాల్ లో బహిరంగసభ జరుగుతుంది. ఇండియన్ హైకమీషనర్ కార్యాలయంవద్ద పతాకప్రతిష్ఠాపనోత్సవంకూడా ఏర్పాటు చేయబడుతుంది. అయితే ఊరేగింపులు మాత్రం జరగవు.

బర్మాలో భారతప్రభుత్వ ప్రతినిధి మిస్టర్ ఆర్. యం. రవూఫ్ కు ఆగస్టు 15 న ఇండియన్ హైకమీషనర్ హోదా యివ్వబడగలదని తెలుస్తున్నది.

### థాకిన్ నూ రేడియో ప్రసంగం

రంగూన్, ఆగస్టు 8—

బర్మాలోని భారతీయ పాఠశాలలన్నీ ఆగస్టు 15 వ తేదీన మూసివేయబడుతవని అధికారరీత్యా ప్రకటించబడింది.

బర్మా ప్రధాని మిస్టర్ థాకిన్ నూ, రంగూన్ లోని భారత ప్రభుత్వ ప్రతినిధి డాక్టర్ రవూఫ్ ఆరోజు రేడియోలో ఉపన్యసిస్తారు.

### కథియవార్ సంస్థానాలలో

రాజ్ కోట్, ఆగస్టు 8—

కథియవార్ సంస్థానాలలోని ప్రముఖ సంస్థానాల పరిపాలకులు ఆగస్టు 6, 7 తేదీలలో నవనగర్ జామ్ సాహెబ్ అధ్యక్షతక్రింద సమావేశమై స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరపవలెనని నిర్ణయించారు.

1 వ పేజి తరువాయి

స్వయం సేవకులను నిలిపినున్నారు. స్వయం సేవకులు గుంపులుగుంపులుగా వస్తున్నారు.

గవర్నర్ జనరల్ కౌన్సిల్ మందిరం వదలి వెళ్లుతున్నప్పుడు భారత పదాతి సైనిక దళాలు సైనిక వందనం జరుపుతాయి. కాగా, ఈ సందర్భంలో మూడు సేనలకు చెందిన దళాలు మర్యాద జరుపుతాయి.

### అతిథులకు ఏర్పాట్లు

రాజ్యాంగ పరిషత్ సమావేశాన్ని చూడవచ్చే అతిథులకు స్థలసౌకర్యం ఏర్పాటు చేయడం రాజ్యాంగ పరిషత్ కార్యాలయానికి చాలా ఇబ్బందిగా వుంది. పరిషత్ మందిరంలో 240 స్థానాలు మాత్రమే వున్నాయి. ఈ సంఖ్యకు 12 రెట్లు పైగా అర్జీలు వచ్చాయి. ఇంకా తంతిలు, వుత్తరాలు, ఫోనులు వస్తున్నవి. కష్టం మీద 40 మందికి స్థలసౌకర్యం కలిగించవచ్చు. ప్రత్యేక సందర్భంలో కొందరికి వేదికకు ఇరుప్రక్కలా, హాలులోను నేలమీదను కూర్చునే ఏర్పాట్లు చేస్తారు. రాయబారివర్గసభ్యులు, [illegible], ఉన్నత వుద్యోగులు మాత్రమే గాక, స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ఢిల్లీ పౌరులు కూడా సమావేశంలో పాల్గొనడానికి అనుమతింపబడ్డారు.

### ఢిల్లీలో మరికొన్ని ఏర్పాట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 9—

ఢిల్లీ రాష్ట్రంలోని 70 వేలమంది విద్యార్థులకు ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్య [illegible] మిఠాయీలు పంచిపెడతారు. [illegible] ఢిల్లీలో 14 సినిమా హాలులలోను, కొత్త ఢిల్లీలోని నాలుగు సినిమాహాలులలోను [illegible].

[illegible] 10 వేల [illegible].

[illegible] 11 గంటలకుగాని, [illegible] పతాకప్రతిష్ఠ వెంటనే 31 ఫిరంగులతో గౌరవం [illegible].

15 వ తేదీ సాయంకాలం ఆరు గంటలకు ఇండియా గేట్ వద్ద పతాక వందనోత్సవం జరుగగలదు. దాదాపు 8000 మంది అతిథులకు స్థానాలు ఏర్పాటుచేస్తారు. కాశ్మీరీ దర్వాజా, ఢిల్లీ దర్వాజా, అజ్మీర్ దర్వాజాలలోను, ఢిల్లీకోట మహాద్వారం లోనూ, విద్యుద్దీప మాలికలతో అలంకరిస్తారు. ఇమాప్ మొదలైన ప్రాంతాలను కూడా అలంకరిస్తారు.

## మద్రాసు అసెంబ్లీ

### సెప్టెంబరు 15 వ తేదీని సమావేశం

రాష్ట్రీయ రాజ్యాంగంపై చర్చ జరిగవచ్చు

మద్రాసు, ఆగస్టు 10—

మద్రాసు అసెంబ్లీ ఇదివరలో ప్రకటించినట్లు సెప్టెంబరు 22 న గాక సెప్టెంబరు 15 వ తేదీ సమావేశ మవుతుందని తెలుస్తుంది. సెప్టెంబరు 18 దాకా ఆసమావేశం జరుగుతుంది. ఆ పిమ్మట సెప్టెంబరు 26 న సమావేశమై నెలాఖరు దాకా జరుగుతుంది. తరువాత రెండురోజులు అక్టోబరు 1, 2 తేదీలలో సమావేశం జరుగదు.

అక్టోబరు 1 వ తేదీని మరి ఎనిమిది జిల్లాలలో మద్య నిషేధం ప్రారంభం జేయబోతున్నందువల్ల మంత్రులు, అసెంబ్లీ సభ్యులు వెళ్ళవలసి ఉంటుందని ఆ రెండురోజులుగాకుండా అక్టోబరు 3 వ తేదీని అసెంబ్లీ సమావేశ మయ్యేటట్లు నిర్ణయింపబడింది. ప్రభుత్వం బిల్లులచర్చ పూర్తి అయ్యేవరకు ఈ సమావేశం జరుగుతుంది.

మద్రాసు లెజిస్లేటివు కౌన్సిల్ సెప్టెంబరు 16 వ తేదీ సమావేశమవుతుంది.

### కార్యక్రమ సూచన

అసెంబ్లీ సమావేశంలో రాష్ట్ర ఆహారపరిస్థితిని గురించి చర్చిస్తారని తెలుస్తుంది. రాష్ట్ర రాజ్యాంగాన్ని గురించి కూడా చర్చించవచ్చు.

ఏప్రిల్ 1 తరువాత ఆర్థిక స్థాయిసంఘం చేసిన సూచనలబట్టి సప్లిమెంటరీ బడ్జెట్ కూడా ప్రవేశపెట్టబడుతుంది. అమ్మకం పన్ను, వినోదాలపై పన్ను, పందెములపై పన్ను సవరణ బిల్లులు ప్రవేశపెట్టబడుతవి.

అనధికారసభ్యుల బిల్లులు బుధవారం గాకుండా గురువారం చర్చించడానికి ప్రత్యేకించవలెనని సభానాయకుడు డాక్టర్ పి. సుబ్బరాయన్ ఒక ఉపపాదన చేస్తారు.

### సర్ స్టూవర్ట్ టౌన్ రాజీనామా

మద్రాసు అసెంబ్లీలో యూరోపియన్ వర్గ నాయకుడు సర్ స్టూవర్టుటౌన్ తన సభ్యత్వానికి రాజీనామానిచ్చారు. ఆ స్థానానికి జరిగేఎన్నికలకు ప్రభుత్వంవారు తేదీలు నిర్ణయించారు. ఆగస్టు 19 అసెంబ్లీలో స్థానం ఖాళీయైనట్లు ప్రకటన, నామినేషనులు సెప్టెంబరు 6, పరిశీలన సెప్టెంబరు 9, పోటీ వుంటే పోలింగు అక్టోబరు 6, వోట్ల లెక్క అక్టోబరు 8.

### శ్రీ వి. వి. గిరి స్థానానికి ఎన్నిక

మద్రాసు అసెంబ్లీకి సర్వసిద్ధి గ్రామ నియోజకవర్గంనుంచి సభ్యుడుగా ఎన్నుకోబడిన శ్రీ వి. వి. గిరిగారిని లంకలో భారత ప్రభుత్వ ప్రతినిధిగా నియమించినందున ఆ స్థానం ఖాళీ అయింది. ఆ ఖాళీ ఏర్పడినట్లు గెజెట్టులో ఆగస్టు 26 వ తేదీ ప్రకటిస్తారు. సెప్టెంబరు 13 న నామినేషన్లు, సెప్టెంబరు 19 న పరిశీలన, పోటీ ఉంటే అక్టోబరు 14 న పోలింగు, వోట్లలెక్క అక్టోబరు 17 నిర్ణయింపబడినవి.

## గాంధీజీ నవఖాలీ ప్రయాణం

### సోమవారంనాడు

కలకత్తా, ఆగస్టు 9—

గాంధిమహాత్ముడు నేడు సాయంత్రం సోదేపూరులో ప్రార్థనానంతరం ప్రసంగిస్తూ తాను నవఖాలికి ఆగస్టు 11 వ తేదీ సోమవారం బయలుదేరిపోనున్నట్లు ప్రకటించారు.

కలకత్తా కార్పొరేషను మాజీమేయర్ మిస్టర్ యస్. యం. ఉస్మాన్ గాంధీజీతో మాట్లాడారు.

ఆయన కలకత్తా పరిస్థితిని గురించి ముస్లిం లీగు దృష్ట్యా గాంధిమహాత్మునకు తెలియజేశారు. రేపు మళ్లీ ఆయన గాంధిమహాత్మునితో మాట్లాడుతారు.

### బెంగాలు గవర్నరుతో చర్చ

గాంధిమహాత్ముడు పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ పి. సి. ఘోష్ తోకూడా కలిసి గవర్నరును చూచి మాట్లాడారు. వారు కలకత్తాలో అల్లరుల పరిస్థితిని గురించి చర్చించినట్లు తెలుస్తుంది. దాదాపు ఒకగంట సమావేశం జరిగింది. గాంధీజీ సోమవారం ఉదయం చిటగాంగ్ ఎక్స్ప్రెస్ లో నవఖాలీ వెళుతున్నారు. ఆ ఎక్స్ప్రెస్ సోదేపూరులో ఆగి గాంధీజీని, వారి పరివారాన్ని ఎక్కించుకొంటుంది.

## మైనారిటీలను పాకిస్తాన్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయజాలదు

### రాష్ట్రపతి హెచ్చరిక

షికార్ పూర్, ఆగస్టు 8—

రాష్ట్రపతి ఆచార్య కృపలానీ సక్కర్ నుంచి నేటిమధ్యాహ్నం యిక్కడికివచ్చి ఒక బహిరంగ సభలో యిలా ప్రసంగించారు:

"జూన్ 3 వ తేదీనాటి బ్రిటిష్ ప్రకటనను, కాంగ్రెస్ [illegible] ఆమోదించింది [illegible] కలిగేటట్లు కాంగ్రెస్ ప్రయత్నించింది. పాకిస్తాన్ లో రెండు కోట్లమంది హిందువులు వుండిపోతున్నప్పటికీ, హిందూస్థాన్ లో నాలుగున్నరకోట్లమంది ముస్లిములు వున్నారు. అందువల్ల, పాకిస్తాన్ లోని హిందువులపట్ల పాకిస్తాన్ ప్రభుత్వం నిరాదరణ చూపలేదు.

"ప్రతీకార చర్యలలో కాంగ్రెస్ కు విశ్వాసం లేదని నేను ఘంటాపథంగా చెప్తున్నాను. అయినప్పటికీ ఒకచోట తప్పు జరుగుతున్నప్పుడు, రెండవచోట తప్పనిసరిగా ప్రతీకారం జరుగుతుంది. జనాభా నిష్పత్తినిబట్టి ప్రభుత్వోద్యోగాలు యివ్వాలని సింధ్ ప్రభుత్వం నిశ్చయించగానే, ముస్లిముల సౌకర్యాలకు భంగం కలిగేటట్లు యితర రాష్ట్రప్రభుత్వాలుకూడా అదేవిధంగా చర్యతీసికొన్నాయి.

మైనారిటీలందరు ఐక్యం కావాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

రాష్ట్రపతి, నేటి రాత్రి జకోబాబాద్ కు బయలుదేరారు.

## హిందూమహాసభ స్వాతంత్ర్య దినోత్సవం జరపబోదట

### కార్యవర్గంవారి నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 9—

అఖిలిండియా హిందూమహాసభ కార్యవర్గంవారు ఇక్కడ నేటి వుదయం మూడుగంటలసేపు సమావేశం జరిపారు.

ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా హిందూమహాసభ అవలంబించవలసిన వైఖరిగురించి కార్యవర్గంవారు ముఖ్యంగా చర్చించినట్లు తెలుస్తున్నది.

కార్యవర్గంవారి నిర్ణయంప్రకారం, హిందూమహాసభవారు స్వాతంత్ర్యదినోత్సవంలో పాల్గొనరు. దేశవిభజనపట్ల అసమ్మతితెల్పుతూ ఆనాడు సభలు జరుపుతారని తెలుస్తున్నది.

ఈ మధ్య యు. పి. లో సంచారం చేసి ప్రధాని పంత్ తో సంభాషించిన ప్రధానకార్యదర్శి అషుతోష్ లహిరి, యు. పి. లో హిందూమహాసభ వారి ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమ వివరాలను గురించి కార్యవర్గంవారికి నివేదించారు. ప్రధాని పంత్ తో తాను జరిపినసంభాషణ ఫలితంకూడా వారి కెరుకపరిచారు.

నేడు కార్యవర్గానికి హిందూమహాసభ మాజీ అధ్యక్షుడు వి. డి. సావర్కార్, డాక్టర్ మూంజీ, డాక్టర్ గోకుల్ చంద్ నారంగ్, దేశ్ పాండేలు హాజరయారు.

హిందూమహాసభ కార్యవర్గం తిరిగి ఆదివారం ఉదయం సమావేశమవుతుంది. బీహార్, యు. పి.లలో ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమం గురించి అప్పుడు తుది నిర్ణయంచెయ్యగలరని భావించబడుతున్నది.

## స్వాతంత్ర్యోత్సవాలలో శిఖ్ఖులు పాల్గొనరాదు

### అకాలీదళం నాయకుని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 8—

ప్రభుత్వంతో సంబంధంకలవారు తప్ప ఇతర శిఖ్ఖులెవరూ స్వాతంత్ర్యదినోత్సవాలలో పాల్గొనక ఆనాడు మాతృదేశం ఐకమత్యంకోసం ప్రార్థనలు మాత్రం జరపవలసిందని శిరోమణి అకాలీదళాధ్యక్షుడు జ్ఞాని కర్తార్ సింగ్ హెచ్చరించారు.

ఆయన ఇంకా యీవిధంగా ప్రకటించారు:

"ఏమైనా, మనసోదరులైన ఇతరవర్గాలవారు జరపగల స్వాతంత్ర్య దినోత్సవాలకు అటంకపరచరాదు.

"తమదేశం, తాము విభజించబడినందుకు శిఖ్ఖులు చింతిల్లుచున్నారు.

"ఇండియాలో నయితం రాజకీయ రంగంలో శిఖ్ఖుల రాజకీయ ప్రతిపత్తి ఇంకా సంతృప్తికరంగా నిర్ణయం కాలేదు. ఇండియా చిరవాంఛిత స్వాతంత్ర్య భానూదయం పట్ల సంతోషం పొందడంలో శిఖ్ఖులు ఇతరులకు తీసిపోరు. స్వాతంత్ర్య సాధనకై శిఖ్ఖులు తమ కాయశక్తులా పాటుపడ్డారు. అయినప్పటికీ, ఇండియాలో తమ భావి అభివృద్ధికరంగా వుండగలదనే ధైర్యం కలిగేవరకు, వారి ఐకమత్యం రక్షించబడగలదని నమ్మకం కలిగేవరకు శిఖ్ఖులు సంతోషపడవలసిందేమీ లేదు."

## దక్షిణాఫ్రికాలో స్వాతంత్ర్య దినోత్సవం

కేప్ టౌన్, ఆగస్టు 9—

కేప్ ద్వీపకల్పంలోని భారతీయులు ఏడువేలకుపైగా ఆగస్టు 15 వ తేదీని ఇండియా, పాకిస్తాన్ డొమినియనులు ఏర్పడే సందర్భంలో ప్రార్థనలు, సభలు జరుపుతారు. ఆరోజు 500 మంది భారతీయులు తమ కొట్లు మూసివేస్తారు.

దక్షిణాఫ్రికా ముస్లిములు ఆగస్టు 17 వ తేదీని పాకిస్తాన్ స్థాపన దినోత్సవం జరుపుతారు. కేప్ ముస్లింలీగ్ భారతదేశానికి స్వాతంత్ర్యం యిచ్చినందుకు బ్రిటిష్ ప్రభుత్వంపట్ల కృతజ్ఞత తెలుపుతూ తీర్మానం చేస్తారట. రెండు డొమినియన్లు బ్రిటిష్ కామన్ వెల్తులోనే ఉండవలెనని కోరుతూ మరొక తీర్మానంకూడా చేస్తారు.

## అస్సాంలో నిమ్నజాతులకు సహాయం

గౌహతి, ఆగస్టు 9—

ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో నిమ్నజాతులకుగాను 25 వేలు ఖర్చుపెట్టడానికి అస్సాం ప్రభుత్వం అంగీకరించినట్టు తెలిసింది.

అస్సాంజిల్లా కాంగ్రెస్ సంఘాలు తమ తమ మండలాలలోని ముస్లింలీగు సంస్థలను కూడా స్వాతంత్ర్య దినోత్సవాలలో పాల్గొనవలసిందిగా ఆహ్వానించినవట.

## బెంగాల్ ఖైదీల విడుదల

### తూర్పు పాకిస్తాన్ నిర్ణయం

ఢాకా, ఆగస్టు 8—

పాకిస్తాన్ స్థాపనదినోత్సవం సందర్భంగా రాజకీయ ఖైదీలను విడుదల చెయ్యడానికి తూర్పు పాకిస్తాన్ మంత్రివర్గం నిర్ణయించింది. వీరి విడుదల ఆగస్టు 15 వ తేదీ ఉదయం 8 గంటలకు జరుగగలదు.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కూడా 2500 మంది ఖైదీలను విడుదల చెయ్యడానికై యోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

పూనా, ఆగస్టు 8—

ఆగస్టు 15, 16, 17 తేదీలలో, పూనాలోగాని, పూనా జిల్లాలోగాని ఊరేగింపులు జరపరాదని లోగడ జారీచేయబడిన నిషేధాజ్ఞను, స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా నేడు జిల్లా మేజిస్ట్రేటు కొన్ని షరతులపైన సడలించారు.

## భారత దేశంలో బ్రిటిష్ పరిపాలనకు స్వస్తి

### ఇండియా లీగ్ హర్షం

లండన్, ఆగస్టు 8—

లండన్ లోని ఇండియా లీగ్ కార్యవర్గం ఒక తీర్మానం చేస్తూ భారతదేశంలో సామ్రాజ్య పరిపాలన అంతరించిపోయినందుకు హర్షం వెలిబుచ్చింది. భారత సమైక్యతకు స్వస్తి చెప్పిన తర్వాతనే స్వాతంత్ర్యం సిద్ధించినందుకు విచారిస్తూ, త్వరలోనే బలసంపన్నమైన సమైక్యభారతం పునఃస్థాపించగలదని కార్యవర్గం విశ్వసిస్తున్నట్లు ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

లండన్ లో ఇండియా హైకమీషనర్ గా నియమింపబడిన శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఇలా అన్నారు.

"ప్రస్తుతం, బ్రిటిష్ ప్రభుత్వం "క్విట్ ఇండియా" విధానాన్నే అవలంబిస్తున్నప్పటికీ, భవిష్యత్తులో ఇండియాలీగ్ నిర్వర్తించవలసిన విధులు చాలా వున్నవి. ఇంపీరియలిస్టు అనే మనం దెబ్బతీశాము. అత్యంత బలిష్టమైన సామ్రాజ్యబంధాలను తెంచివేసి పలు దేశాల ప్రజలకు స్వాతంత్ర్య మార్గం చూపించాము. దట్ యింపీరియలిజాన్ని [illegible] ప్రతిఘటించడం చాలా గొప్ప విషయం.

స్వాతంత్ర్య సముపార్జనలో ప్రముఖ పాత్ర ధరించిన గాంధీజీ, సర్దార్ పటేల్, [illegible] నెహ్రూలకు నా జోహారులు. ఆ తర్వాత సమర్థుడైన ఆ మహత్తర వ్యక్తి లార్డ్ మౌంట్ బాటెన్ కు కూడా నేను జోహారులు అర్పిస్తున్నాను. భారతదేశానికి చివరి వైస్రాయిగా ఘనమైన కృషి చేశారు."

ఇండియా లీగ్ కార్యదర్శిత్వానికి మీనన్ రాజీనామా యిచ్చారు. నూతనంగా కార్యదర్శులను, పార్లమెంటులో బ్రిటిష్ మిస్టర్ జూలియన్ సిల్వర్ మన్ ను, భారతీయ మిస్టర్ జె. యన్. హామీద్ ను ఎన్నుకొన నిర్ణయించబడింది.

## జమీందారులకు గాంధీజీ హితోపదేశం

### "సద్భావంతో భూములను విడిచివెయ్యండి"

పాట్నా, ఆగస్టు 9—

గాంధీజీ నేటి సాయంత్రం ప్రార్థన వేళాన్ని పాట్నా విశ్వవిద్యాలయం ఆవరణలో జరిపారు.

తను భారతదేశానికంతకు చెందినవాడనని విధంగా ప్రతివ్యక్తి భావించినట్లయితే జనకు అర్థమే వుండదని గాంధీజీ అన్నారు.

గాంధీజీ ఇంకా యిలా అన్నారు:

మిస్టర్ జిన్నా హిందూస్థానీ [illegible] టికి. పాకిస్తాన్ వారిలకు సేవ చేయ అక్కడికి వెళ్లారు. హిందూ ముస్లిం కలహాలకు ఇక ఎట్టి కారణం లేదని కూడా మిస్టర్ [illegible] అన్నారు.

కిసాన్ - జమీందార్ సమస్య ప్రశ్న [illegible] గాంధీజీ యిలా అన్నారు.

భారతదేశ ప్రజలు శ్వేతజాతి పరిపాలకులను ఈ దేశంనుంచి వెళ్ళగొడుతున్నారు. ఇటువంటప్పుడు, భారతప్రజలు ఎంతమాత్రం జమీందారులకు తలవొగ్గడానికి ఇష్టపడరు. జమీందారులు తమంత తామే సద్భావంతో భూములపై హక్కు వదులుకోవాలని నా సలహా.

"భూములను తమ స్వాధీనంలో ఉంచుకోడానికి జమీందారులు దౌర్జన్యానికి పూనుకుంటారని కొందరు భయపడుతున్నారు. కాని, జమీందారులు ఆ విధంగా చేస్తారని నేను నమ్మను.

అయినప్పటికీ, జమీందారులు ఒక వేళ ఆయుధ ప్రయోగం చెయ్యాలని నిశ్చయించుకుంటే, వారితుపాకుల లైసెన్సులను ప్రభుత్వం రద్దు చెయ్యాలి.

"అంతకంటె కూడా, హిందువులైనా, ముస్లిములైనా అందరి లైసెన్సులను కూడా రద్దు చేయాలని ప్రభుత్వానికి నా సలహా. అడవిమృగాలనుంచి ప్రజలను రక్షించడానికి మాత్రమే ప్రభుత్వానికి ఆయుధాలు వుండాలి."

## పోస్టల్ ఇన్సూరెన్స్, సేవింగ్స్ అక్కౌంట్

### డొమినియన్ ప్రభుత్వం బాధ్యతల వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 9.

1947 ఆగస్టు 15 వ తేదీన ఇండియా, పాకిస్తాన్ డొమినియనులు రెండూ సంస్థాపింపబడగానే, ఆ డొమినియనులలో వుండగల పోస్టల్ ఇన్సూరెన్స్ పాలసీల విషయంలోను ఆ డొమినియన్ ప్రభుత్వమే బాధ్యతను స్వీకరించగలదని గవర్నర్ జనరల్ ఆదేశించినట్లుగా, నేడు వెలువడిన అసాధారణ గెజెట్ లో ప్రకటించబడింది. విభజన కౌన్సిల్ లోగల ఉభయ డొమినియన్ ప్రభుత్వం ప్రతినిధుల ఆమోదంతోనే గవర్నర్ జనరల్ ఈ ప్రకటన చేసినట్లుగాకూడా వివరించబడింది.

రెండు డొమినియనులు ఆగస్టు 15 వ తేదీన సంస్థాపించబడనున్నప్పటికీ, పోస్టాఫీసు సేవింగ్స్ బాంక్ లోను, పోస్టాఫీసు డిఫెన్సు సేవింగ్స్ సర్టిఫికేట్లలోను, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లలోను డబ్బును దాచుకొన్నవారు, తమ డబ్బును ఒకచోటనుంచి మరొక చోటుకు మార్చుకొనడంలో లోగడ అనుభవిస్తున్న హక్కులను ఇంకాముందుకూడా అనుభవించగలరనికూడా ఈ ప్రకటనలో గవర్నర్ జనరల్ వివరించారు.

ఈ ప్రకటనకూడా విభజన కౌన్సిల్ లోని ఉభయ డొమినియన్ ప్రభుత్వాల ప్రతినిధుల సమ్మతిపైనే గవర్నర్ జనరల్ చేసినట్లుగా వివరించబడింది.

సుప్రసిద్ధనటులు శ్రీ మిుంజులూరి కృష్ణారావుగారి వర్ధంత్యుత్సవం, 23 వ తేదీ శనివారం ఏలూరులో హిందూ యువజనసంఘం హాలులో ఉయ్యూరు కుమారరాజా శ్రీ రంగయ్యప్పారావుగారి అధ్యక్షతను జరుగుతుంది.

# కలకత్తాలో కల్లోల పరిస్థితి

## కాల్పుల ఫలితంగా ఇద్దరు సాయుధ సైనికుల మరణం

కలకత్తా, ఆగస్టు 9—

కలకత్తా నగరంలో కల్లోలపరిస్థితి చక్కబడే సూచనలు కనిపించడంలేదు. నిన్న సాయుధ సైనికులు ఇద్దరు రెండుప్రదేశాలలో జరిగిన కాల్పుల సంఘటనల సందర్భంలో మరణించారు. ఒక సైనికునిపై ఎవరో కొందరు ఒక మోటారులో నుంచి తుపాకులు పేల్చిచంపారు.

చిత్పూర్ ప్రాంతంలో దుండగీండ్రు ఇళ్ళను దగ్ధపరిచి, ప్రజలపై ఇటుకబెడ్డలు విసిరారు.

సాయుధ సైనికులపై ఒక ఇంటిలో నుంచి ఎవరో తుపాకులు పేల్చారు. అప్పుడు ఒకరు మరణించారు. కొందరు గాయపడ్డారు. ఆ సందర్భంలో ఆ ఇల్లు సోదాచేయగా దానిలో బాంబులు, తూటాలు దొరికినవి. ఆ ఇంటిలోని వారిని 25 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

## కల్లోలిత ప్రాంతాలలో గవర్నర్ పర్యటన

గవర్నర్ శనివారంనాడు బెల్లియఘాటా, చిత్పూర్‌లలోని కల్లోలిత ప్రాంతాలలో పర్యటన సాగించారు.

బెల్లియఘాటాలో శాంతి సుల సహాయార్థం బ్రిటిష్ సైనికులు వచ్చి వున్నారు. ఇటీవల కొన్ని రోజులుగా ఈ ప్రాంతంలోనే కల్లోలం విశేషంగా చెలరేగి నందున, అక్కడ గస్తీ దళాలను బలపరిచి వున్నారు.

## అమృతసర్‌లో

అమృతసర్, ఆగస్టు 9—

శ్యాంరాయ్‌సాం కాసింగ్‌లో రెండురోజుల క్రిందట బాకుపోటుకు గురియైన ఒక బ్యాంకరు నేడు ఆసుపత్రిలో మరణించాడు. అతడు ఆ ప్రాంతంలో ఒక శాంతిస్థాపనసంఘాన్ని ఏర్పరిచాడు.

హరిండా వద్ద ఒక కాలువలో మూడు శవాలు కొట్టుకొచ్చినవి. చెహర్త వద్ద ఒక స్త్రీని ఎవరో బాకుతో పొడిచారు. ఒక మునిసిపల్ ఉద్యోగిని దుండగీండ్రు హత్యచేశారు. పుల్లీఘర్‌లో ఒక రైతు పుతు (పీరుల ఊరేగేవాడు) బాకుపోటుకు గురియయాడు. వేర్కాలో ఒకడు, బాబా బకాలాలో ఇద్దరు బాకుపోట్ల మూలంగా గాయపడబడినారు.

ఖార్సరీ పోలీసుస్టేషన్ అజ్నాయిపి కింద ఉన్న వల్లీగ్రామంలో కల్లోలం సందర్భంలో ఒకరు మరణించారు; నలుగురు గాయపడ్డారు.

## లియాల్‌పూర్‌లో తొమ్మండుగురి మరణం

లియాల్‌పూర్, ఆగస్టు 9—

లియాల్‌పూర్‌లో నేడు పరిస్థితి ప్రశాంతంగానే వున్నది. నిన్నరాత్రి కర్ఫ్యూవేళలో ప్రజలు ఒకరిపైనొకరు ఇటుకబెడ్డలు విసురుకున్నారు. అందువలన నేడు దుకాణాలు మూయబడివున్నవి.

క్రమేణ ముస్లిములతోను, హిందువులతోను, సిక్కులతోను శాంతి స్థాపనసంఘం ఒకటి ఏర్పడింది. ఈ సంఘ సభ్యులు వీధులవెంటవెళ్ళి పౌరులు ప్రశాంతంగా వుండవలసిందని విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ సోమవారం కల్లోలాలు ప్రారంభించిన తరి లగాయతు ఇప్పటికి తొమ్మండుగురు మరణించినట్లు, 18 మంది గాయపడినట్లు తెలుస్తున్నది.

## సిల్హెట్‌లో ఘోర దురంతాలు

### అస్సాం హోం శాఖామంత్రి ప్రకటన

షిల్లాంగ్, ఆగస్టు 7—

సిల్హెట్‌జిల్లాలో మైనారిటీవర్గాలవారికి తీవ్ర సంక్షోభం ఏర్పడిందనీ, సిల్హెట్‌లోపలి ప్రాంతాలలో గూండాలు ఘోరదురంతాలకు దిగుతున్నట్లు ఏరోజుకారోజు వార్తలువచ్చేరుతున్నవనీ నేడు ఒక ఇంటర్వ్యూలో అస్సాం హోం శాఖామంత్రి తెలియపరిచారు.

అస్సాం కోరిన ప్రాంతాలలో, మతకలహాలు చెలరేగగలవని ప్రజలు భీతిచెందుతున్నట్లు, ఈ సందర్భంలో ఎట్టి హింసాకాండ జరగకుండా ముందు జాగ్రత్తలు తీసికొనడం అత్యవసరమని వారు అభిప్రాయపడుతున్నట్లు శ్రీ బసంతకుమార్ దాస్ ఈ సందర్భంలోనే తెలియజేశారు.

సిల్హెట్‌లో శాంతిసంస్థాపన సందర్భంగా అస్సాం ప్రభుత్వోద్యోగులు చేసిన యేర్పాట్లు ఆగస్టు 15 తర్వాత కూడా వుండగలవనీ, అయితే ఆగస్టు 15 నుంచి బెంగాల్ ప్రభుత్వం స్వంతంగా యేర్పాట్లు చేసుకొనేవరకు వారు తూర్పు బెంగాల్ ప్రభుత్వోద్యోగులుగా పరిగణింపబడుతారనీ కూడా ఆయన వివరించారు.

## ఫ్రాన్సుకు ఫీల్డ్ మార్షల్ మాంట్‌గోమరీ పయనం

లండన్, ఆగస్టు 9—

ఫీల్డ్‌మార్షల్ లార్డ్ మాంట్‌గోమరీ ఆగస్టు 27 వ తేదీన ఫ్రాన్సుకు వెళ్ళి 30 వ తేదీవరకు అక్కడ వుంటారని తెలుస్తున్నది. [illegible]

## [illegible] తరువాయి

[illegible]

"గాంధీజీ నాయకత్వాన్ని అనుసరించి మనం [illegible] ... వల్లనే, మనకు శాంతి సౌఖ్యాలు చేకూరాయి."

# ఇప్పటికీ మధ్యజావాలో తీవ్రయుద్ధం

## రిపబ్లికనులు రబ్బరుతోటలను కాల్చి వేస్తున్నారని డచ్చివారి ఆరోపణ

బటేవియా, ఆగస్టు 9—

యుద్ధ విరమణ ఉత్తరువు జరిగిన పిమ్మట బటేవియా పడమటి సరిహద్దులనుంచి నగరంలోనికి చొచ్చుకురావడానికై ఇండొనీసియనులు చేస్తూవచ్చిన ప్రయత్నాలన్నీ విఫలం చెయ్యబడినవని నేటి డచ్ ప్రకటన తెలుపుతున్నది.

యుద్ధ విరమణకు పిదప 13 గురు డచ్ సైనికులు నిహతులైనారనీ, 32 మంది గాయపడ్డారనీ, ఒకని ఆచూకీ తెలియడంలేదని ప్రకటన తెలుపుతున్నది.

సురబాయాకు పశ్చిమంగా రండెగన్ కులన్ దగ్గర 300 మంది ఇండొనీసియన్‌లు జరిపిన ముట్టడిని డచ్ సైనికులు కొంతనష్టపడి చెదరగొట్టారని, సెమరాంగ్ ప్రాంతంలో ఒక డచ్ సైనిక స్థానంపై రిపబ్లికనులు కాల్పులు సాగించగా డచ్ శతఘ్నిదళాలు తిరిగి కాల్పులు జరిపినవనికూడా ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

క్లాంపోక్ దగ్గర రిపబ్లికనులచే నిర్బంధింపబడివున్న 800 మంది భారతీయులు డచ్ సైనికులు గాంబోకును ఆక్రమించుకొనడానికి పూర్వం అక్కడకు బలవంతాన పంపించబడ్డారని ఈ ప్రకటన ఆరోపించింది.

సాలటిగా ప్రాంతంలో రిపబ్లికనులు ఇప్పటికి రబ్బరు తోటలను దగ్ధం చేస్తున్నారని 800 మంది డచ్చి వారిని 200 మంది చైనీస్ పౌరులను జావా ఉత్తరకోస్తా రేవుపట్టణం పాకలాంగన్ నుంచి ఎక్కడికో తరలించుకపోయారని, ఆ తర్వాత చైనీస్ ప్రజలను డచ్ బలాలు విడిపించ గలిగినవనికూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

### డచ్ అధికారుల తిరస్కృతి

ఇండొనీసియాలో యుద్ధ విరమణకు సంబంధించిన వార్తలను మధ్యస్థరాజ్యంగా భద్రతా సంఘానికి ఆలిండియా రేడియోలో బ్రాడ్‌కాస్ట్ చెయ్యవలసిందన్న తమవినతిని ధ్రువపరచవలసినదిగా ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూ, తాము పంపదలచుకొన్న "కేబుల్" వార్తను ఇండియాకు అందజేయడానికి డచ్ అధికారులు నిరాకరించారని రిపబ్లిక్ ఉపప్రధాని డాక్టర్ ఎ. కె. గని నేడు అన్నారు.

ఈ కేబుల్ వార్తలోని ప్రతిపాదన అంతర్జాతీయ ఒడంబడికలకు, నిబంధనలకు విరుద్ధమని డచ్ అధికారులు తనకు తెలియజేశారనికూడా ఇతడు అన్నాడు.

## డచ్చి ఓడలపైన విమానాలపైన నిషేధం

### ఇండియా, లంకల సంయుక్తచర్య సంభవం

కొలంబో, ఆగస్టు 9—

డచ్చి కె. ఎల్. ఎం. విమానాలు ఇండియా మీదుగా బటేవియాకు పోరాదని ఇండియా ప్రభుత్వం ఉత్తరువు చేసినందున ఆ విమానాలు ఇప్పుడు లంకలోని నెగోంబో విమానాశ్రయం దగ్గర దిగి, పెట్రోల్ నింపుకొని ప్రయాణాలు సాగిస్తున్నవని తెలుస్తున్నది.

లంక అధికారులు డచ్ విమానాల విషయంలో ఇండియా ప్రభుత్వం ప్రకటించిన విశేషాల వివరాలను తెలుసుకొంటున్నారని, దీనినిబట్టి ఇండియా ప్రభుత్వంవలెనే లంక ప్రభుత్వంకూడా డచ్ విమానాలపైన, ఓడలపైన చర్యతీసుకోవడం సంభవమనీ అంటున్నారు.

కొలంబో హార్బర్‌లో ప్రతికూల ప్రదర్శనలు జరిగిన "లాంబాక్" డచ్ నౌక కొలంబో హార్బర్‌లో ఆగి, నేడు సింగపూరుకు బయలుదేరిపోనున్నదనీ తెలుస్తున్నది.

1 వ పేజీ తరువాయి

# డాక్టర్ షారియర్ వివరణ

షారియర్ ఇలా అన్నారు:

"ఇండియా ఇండొనీసియాలమధ్య అధిక సాన్నిహిత్యం ఏర్పడివుంది. భద్రతాసంఘం ఇండియానుకూడా ఇండొనీసియా వివాద పరిశీలనకు వినియోగించేపక్షంలో ఇండియాకూడా తన విధ్యుక్తాన్ని సక్రమంగా నెరవేర్చగలదనే విశ్వసిస్తున్నాం.

"ముస్లిం రాజ్యాలతో ముఖ్యంగా అరబ్ లీగ్‌లోని వాటితోను, పాకిస్థాన్‌తోనుగల సంబంధ బాంధవ్యాల విషయంలోకూడా మేము ఇదే విధమైన అన్యోన్యతను అభిలషిస్తున్నాం."

### "మధ్యవర్తిత్వం విఫలమైతే"

ఒకవేళ మధ్యవర్తిత్వం, పంచాయతీ నిర్ణయం కూడా విఫలమయ్యేపక్షంలో ఏమి జరగగలదన్న ప్రశ్నకు సమాధానమిస్తూ "తిరిగి డచ్చివారు జరపదగు యుద్ధచర్యలను ప్రతిఘటించి కాపాడుకొనడమే మా కర్తవ్యం కాగలదు"దన్నారు.

### "ఒకేఒక సర్వస్వతంత్ర రాజ్య నిర్మాణం మా లక్ష్యం"

డచ్చి ఇండొనీసియన్ ప్రభుత్వాలమధ్య ఇటుపైన జరగదగు సంభాషణలలో రిపబ్లిక్ అవలంబించదగు విధానాన్ని సూచించమని కోరగా డాక్టర్ షారియర్ ఇలా అన్నారు:

"1949 లో రిపబ్లిక్‌కు సర్వస్వతంత్రాధికారాలు ఈయబడగలవని పూచీపడుతూ అంతవరకు మామూలు మనుగడకు లోటులేకుండా చేసేపక్షంలో రిపబ్లికనులు తృప్తిపడగలరు.

"1945 లో లింగడ్జటీ ఒడంబడిక జరగడానికి పూర్వం రిపబ్లిక్ వాదించిన ఒక విషయాన్ని ఇప్పుడు ముందుకు గొనివస్తున్నది. లింగడ్జటీ ఒడంబడిక ప్రకారం ఇండొనీసియా యునైటెడ్ స్టేట్స్ స్థాపనకు ఇప్పుడు రిపబ్లిక్ సమ్మతించబోదు.

"రిపబ్లిక్ ప్రాంతాలకు మాత్రమేగాక యావత్తు ఇండొనీసియానుకూడా ఒకే ఒక జాతిగా పరిగణించి సర్వస్వతంత్రాధికారాలు ఇవ్వాలని వాదించనున్నది. దానినుంచి ఒక మెట్టు అయినా క్రిందికి దిగబోదు" మిత్రరాజ్యసమితిలోని డచ్ ప్రతినిధితో తాను సంభాషించబోననికూడా డాక్టర్ షారియర్ అన్నారు.

## మిత్రరాజ్య సమితికి చైనీస్ సంఘాల ఫెడరేషన్ వినతి

బటేవియా, ఆగస్టు 9—

ఇండొనీసియా వివాదపరిష్కారం సందర్భంలో మానవకోటి యోగక్షేమాల, న్యాయపరిరక్షణల పేరున ప్రజారక్షణనే ప్రప్రథమ లక్ష్యంగా భావించి వర్తించవలసినదిగా బటేవియాలోని చైనీస్ సంఘాల ఫెడరేషన్ మిత్రరాజ్య సమితికి విజ్ఞప్తిచేసింది.

ఇండొనీసియాలోని చైనీస్ [illegible] ఇండొనీసియా విషయంలో [illegible] ఫెడరేషన్ [illegible] బటేవియా రేడియోలో [illegible] బ్రాడ్‌కాస్ట్ చేశారు.

[illegible] ఇండొనీసియాలో చైనీస్ ప్రజలు [illegible] అనేక విధాల అవమానింపబడుతున్నారనీ అన్నారు.

చైనీస్‌లు [illegible] (సుమారు 40,00,000 గిల్డర్స్) [illegible] సూచించారు.

## అంతర్జాతీయ సహకారానికి రిపబ్లిక్ సంసిద్ధత

### సోకర్నో ప్రకటన

జోగ్జకార్తా, ఆగస్టు 9—

తన స్వాతంత్ర్యానికి భంగంరాదనిహామీ ఇచ్చేపక్షంలో అంతర్జాతీయంగా సహకరించడానికి ఇండొనీసియన్ రిపబ్లిక్ సంసిద్ధమై వున్నదని రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ సోకర్నో అన్నాడు.

"ఇంతవరకు మేము కష్టపడి సాధించిన స్వాతంత్ర్యం నిజానికి పూర్తిగా రద్దయి పోగల విధాన పరిమితం చెయ్యబడదని తగినంత హామీ విచ్చే పక్షంలో ఇండొనీసియన్ రిపబ్లిక్ అన్ని దేశాలతోను, తుదకు నెదర్లెండ్సుతో కూడా సహకరించగలదు." అని కూడా డాక్టర్ సోకర్నో అన్నాడు.

ఈయన వారంరోజుల ఒక రహస్య స్థలానికి వెళ్ళి వుంటున్నాడు. నిన్న ఉదయం జోగ్జ కార్తాకు వచ్చి, తిరిగి వెళ్ళిపోయాడట.

## భద్రతాసంఘానికి పాసో యెండన్‌పార్టీ ఆక్షేపణ

బటేవియా, ఆగస్టు 9—

పశ్చిమ జావాలోని పాసో యెండన్ స్వాతంత్ర్యోద్యమ నాయకుడు సోయరా కార్తలాగవా భద్రతా సంఘానికి ఆక్షేపణ పంపిజేస్తూ, ఇండొనీసియా అంతటికీ డాక్టర్ షారియర్ ఏకైక ప్రతినిధి అని చెప్పడానికి తాను అంగీకరించమన్నాడు.

డచ్‌వారు జరిపిన పోలీసు చర్యలను తనపార్టీ పూర్తిగా ఆమోదించిందన్నాడు.

జోగ్జకార్తా, సోలా ప్రాంతాలలోకూడా డచ్ అధికారులు సైనిక చర్యలను జరపనగునని కూడా కార్తలాగవా సూచించినట్లు డచ్‌న్యూస్ ఏజన్సీ ప్రకటించింది.

## టెలవివ్‌దగ్గర సాయుధసంఘర్షణ

### యూదు, ద్వోమ్యవాదులకు పోలీసులకుమధ్య

జెరూసలెం, ఆగస్టు 9—

టెలవివ్‌కు వెలుపల పర్మానెంట్ కేంపులో [illegible] యూదు [illegible] వాదులు [illegible] సైనికులను [illegible] లోని రెండు [illegible] సందర్భంలో, వారిపై [illegible] పోలీసులకు మధ్య సాయుధసంఘర్షణ జరిగింది.

[illegible] పోలీసులు అరెస్టు చేశారు. [illegible] గాయపడ్డారు. [illegible]

[illegible] సైనికులు స్వల్పంగా గాయపడ్డారు.

## ఆగ్నేయ ఆసియా రాజ్యాల సమాఖ్య

### రక్షణ విషయాలలో అత్యవసరమని బ్రిటిష్ పత్రిక వివరణ

మాంచెస్టర్, ఆగస్టు 9—

దేశరక్షణ, విదేశాంగ విధానాలలో సమైక్యంగా వ్యవహరించవలసిందని ఇండియా, పాకిస్థాన్‌లను హెచ్చరిస్తూ, కొత్త డొమినియన్లు రెండింటితోను కలసి రక్షణ విషయాలలో ఒక సమాఖ్య నేర్పరుచుకోవలసిందిగా బర్మా, లంకలను హెచ్చరిస్తూ, ఈ సమాఖ్యలో మలయాకూడా చేరవచ్చునని సలహానిస్తూ లిబరల్ పత్రిక "మాంచెస్టర్ గార్డియన్" నేడు సంపాదకీయం వ్రాసింది.

హిందూ మహాసముద్రతీరం భావి రక్షణ సమస్యను గురించి వ్రాస్తూ ఈ ప్రాంతంలో ఇక రక్షణ సన్నాహాలను బ్రిటన్ సాగించలేదని, ఈ ప్రాంతంమధ్యన ఇండియా వుండడంచేత, నైసర్గికంగా దానికి సిద్ధించిన ప్రాధాన్యతను బట్టి పశ్చిమాన ఏడెన్‌నుంచి, తూర్పున సింగపూర్ వరకు రక్షణకు కట్టుదిట్టాలను చేసుకొనవలసిన బాధ్యత ఇండియాపై పడినదని ఈ వ్యాసంలో వివరించబడింది.

స్వతంత్ర పాకిస్థాన్, స్వతంత్ర ఇండియా, స్వతంత్ర బర్మా, బహుశా స్వతంత్ర సింహళం కూడా సంస్థాపించబడవచ్చునని. అప్పుడు ఈ దేశాలన్నింటిలోను దేనికి తగు శక్తిసామర్థ్యాలుగల సైనికబలాలు వుండకపోవచ్చునని సాంఘిక, ఆర్థిక సంబంధ బాంధవ్యాలలో ఒకదానిపై మరొకదేశానికి గల విభేదాలను తరచిచూస్తే ఏదీ మరొకదానితో సంధికి సిద్ధం కాకపోవచ్చునని, కాగా ఈ విధంగా హిందూ మహాసముద్ర ప్రాంతమంతా ఛిన్నాభిన్నమై పోవడంవల్ల, నేడున్న అంతర్జాతీయ రాజకీయ వాతావరణంలో వీటిమధ్య సమైక్యత కనిపించడం అసంభవమని వివరిస్తూ ఇంతమాత్రంచేత విధ్వంసనానికి దారితీయగల మహోపద్రవం వాటిల్లబోదని విశదీకరిస్తూ ఇంకా ఇలా వ్రాసింది:—

"ఏ మైనా అనుసరించ తగిన విధానం ఇది ఒక్కటే. ఏ దేశంలో ఆ జాతీయపక్షాలకు అధికారాన్ని బ్రిటిష్‌ప్రభుత్వం అప్పగించితేరాలి. అంతే ఈ ప్రాంతమంతా రక్షణవిషయంలో ముక్కలు రేవడం తథ్యమున్నమాట.

"కాగా, ఇంతవరకు బ్రిటిష్‌సామ్రాజ్యంక్రింద నున్న ఆసియాదేశాలు స్వయం నిర్ణయ హక్కులు ఇప్పుడు స్వతంత్రంగా నుండడంచేత, భవిష్యత్తులో దురాక్రమణశక్తికి గురికాకుండా ఈదేశాలన్నీ కలసి పరస్పర సహకారంతో, సమన్వయంతో ఒక దేశరక్షణ విధానాన్ని కొనసాగించడమే నేడు పరిష్కరింపబడవలసిన సమస్య.

"అందుచేత సైనికదళాలను సయితం ఇండియా పాకిస్థాన్‌లు పంచుకొన్నప్పటికీ, ఈ రెండు దేశాలు కలసి— నిజంగా ఇది ఆ రెండుదేశాల రక్షణకే అత్యవసరం కూడా— దేశరక్షణ, విదేశాంగ విధానాల విషయంలో సమైక్యంగా యికముందు వ్యవహరించడం నేడు అత్యవసరంగా తోస్తున్నది.

"ఇక బర్మా, సింహళం, బహుశా మలయా కూడా ఈ రెండుదేశాలలోను, అనగా ఇండియా పాకిస్థాన్‌లలో రక్షణకై ఒక సమాఖ్యను ఏర్పరుచుకొనడం రెండవవిషయం.

"రక్షణ విషయంలో ఇట్టి సమష్టి విధానాన్ని ఈ దేశాలు రూపొందించుకొనకపోతే, ఈదేశాలమధ్య పొడచూపగల విభేదాలు పరిష్కారం కాకపోతే, ప్రపంచంలో దేశాలమధ్య సహకారమే అంతరించవచ్చు.

"కాగా, రాజకీయ, ఆర్థిక సమస్యల విషయంలో ఈ ప్రాంతానికంతటికీ సంబంధించిన ప్రాంతీయసంఘాలు వున్నట్లుగానే రక్షణ విషయంలోకూడా ఒక సంఘం వుండాలి, అయితే ఇట్టి ప్రతిపాదనకు చాలామంది అభ్యంతరాలు చెప్పవచ్చు, కాని ఆగ్నేయ ఆసియా దేశాలన్ని స్వేచ్ఛగా ఒక సమ్మేళనను ఏర్పరుచుకొనజాలకపోతే, వెనుకటివలెనే ఇకముందుకూడా బ్రిటిష్ సామ్రాజ్యంలోనే ఆదేశాలు వుంటేనే గాని వాటికి రక్షణ లభించబోదు."

## రష్యాపై వెలి

### ప్రపంచాభ్యుదయానికి అత్యవసరమని హూవర్

శాన్‌ఫ్రాన్సిస్కో, ఆగస్టు 9—

ప్రస్తుతం దాపరించనున్న మహోపద్రవం నుంచి ప్రపంచాన్ని ఉద్ధరించే నిమిత్తం రష్యా, దాని ఉపగ్రహ రాజ్యాలలో నిమిత్తం లేకుండానే తక్కిన ప్రపంచ దేశాలన్నీ కలిసి ఒక ప్రత్యేక శాంతి సంధిని చేసుకోడానికి తగిన యేర్పాటు చెయ్యవలసిందని అమెరికా మాజీ అధ్యక్షుడు హెర్బర్ట్‌హూవర్ అమెరికా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తన 73 వ జన్మదినంనాడు ప్రకటించడానికి ఉద్దేశించబడిన ఒక ప్రకటనలో మిస్టర్ హూవర్ ఇలా అన్నారు:

"యుద్ధం అంతమై అప్పుడే రెండు సంవత్సరాలైంది. అయినా ప్రపంచంలో ఇంకా శాంతి నెలకొనలేదు. ఉత్పత్తి పునరుజ్జీవింపబడలేదు. దేశాలలో భయం అధికమైంది. మరొక ప్రపంచయుద్ధ [illegible] రష్యా సహకారాన్ని [illegible] స్వతంత్ర రాజ్యాలకు [illegible] రష్యా దాని ఉపగ్రహ రాజ్యాలలో నిమిత్తం లేకుండా తక్కిన రాజ్యాలన్నీ కలిసి ఒక శాంతిసంధిని చేసుకొని తద్వారా [illegible] అంతర్జాతీయ [illegible] ఈ రెండింటిలో [illegible] యితే కావలసినంత ఆయుధబలం గల అమెరికా [illegible]

# "మద్రాసు ఆంధ్రుల సొమ్ము"

## తమిళులు తమదనడం తగదని హెచ్చరిక

### ఆంధ్రయువకులు ఐకమత్యంతో పోరాడాలని ఉద్బోధ

మద్రాసు, ఆగస్టు 9—

"మద్రాసునగరం ఆంధ్రులసొమ్ము" అని నేటి వుదయం తేనరిహైస్కూలులో జరిగిన మద్రాసు జిల్లా ఆంధ్రకాంగ్రెస్ సంఘ సమావేశంలో సంఘాధ్యక్షుడు ఎం. కె. వి. రెడ్డిగారు ఉద్ఘాటించారు.

ఆలిండియా కాంగ్రెస్ కమిటీ "క్విట్ ఇండియా" తీర్మానంచేసిన తేదీ ప్రాముఖ్యాన్ని తెల్పి, ఆగస్టు విప్లవోద్యమంలో ఆంధ్రుల పాత్ర అనన్య సామాన్యమైనదని అన్నారు.

"ఆంధ్రుల సమ్మతంపై మద్రాసుకు వచ్చి వున్న తమిళులు తమకు "మెజారిటీకలదని అంటూ, ఆంధ్రుల న్యాయమైన కోర్కెలను విమర్శిస్తున్నారు. ఆంధ్రయువకులు ఐకమత్యంగా వుండి, తమహక్కులకై పోరాడాలి."

పిమ్మట శ్రీమతి అమ్మన్న రాజా, తిరుమల రావుగార్లు ఇండియా స్వాతంత్ర్యం పొందగలగడానికి కాంగ్రెస్ కారణమని ఉపన్యసించారు."

## ఇండియా పాకిస్థాన్‌లకు క్రిప్స్ ఆగమనం

లండన్, ఆగస్టు 7—

భారత రాజ్యాంగప్రణాళిక నిర్మాణానికి అట్లీ ప్రధానికి తోడ్పడిన సర్ స్టాఫర్డ్ క్రిప్స్, ఆగస్టు 15 వ తేదీన అధికారం అప్పగింతల తర్వాత, 15 రోజులలోగా ఇండియా, పాకిస్థానులకు లాంఛనప్రాయంగా వచ్చి చూస్తాడని తెలుస్తున్నట్లు రాయిటర్ రాజకీయ విలేఖరి ఫ్రేజర్ వైటన్ కేబిల్‌ద్వారా తెలుపుతున్నారు.

బర్మా ప్రభుత్వం అభ్యర్థనపై బర్మా నూతన రాజ్యాంగ విధానాన్ని గురించి సలహా యివ్వడానికి సర్ స్టాఫర్డ్ క్రిప్స్ ఆగస్టు 28 వ తేదీన విమానంలో బర్మాకు బయలుదేరుతున్నారు.

బర్మాకు వెళ్తూ బహుశా 28, 29 తేదీలలో పాకిస్థాన్ రాజధాని కరాచీలో దిగుతారు.

మొట్టమొదటి, పాకిస్థాన్ గవర్నర్ జనరల్ అఖిలభారత ముస్లింలీగ్ అధ్యక్షుడు జనాబ్ జిన్నాను మొట్టమొదట చూస్తారు. తర్వాత ఢిల్లీ బయలుదేరి, ఇండియా ప్రభుత్వ ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూను, గవర్నర్ జనరల్ అడ్మిరల్ లార్డ్ మౌంట్‌బాటన్‌ను చూస్తారు.

ఇంగ్లాండు ప్రస్తుత ఆర్థిక దుస్థితి నుంచి గట్టెక్కడానికి సహాయపడినవారిలో సర్ స్టాఫర్డ్ క్రిప్స్ కూడా ఒకరుగనుక ఆయన ఎక్కువకాలం వెలుపల వుండడానికి వీలులేదు. అందుకోసం క్రిప్స్ ఒకరోజు ఇండియాలోను, ఒకరోజు పాకిస్థాన్‌లోను వుంటారు. జిన్నా నెహ్రూలతో సంభాషణకూడా పూర్తిగా లాంఛనప్రాయంగా ఉండగలదేగాని రాజకీయంగా వుండదనికూడా తెలుస్తున్నది. బర్మాలో 10 రోజులుండి, పనిముగిసిన వెంటనే లండనుకు బయలుదేరుతాడు.

## ప్రపంచ శాంతి స్థాపన

### అవకాశాలు ఆరోజుకారోజు దూరమౌతున్నవట

లండన్, ఆగస్టు 10—

బ్రిటన్‌లోను, యూరప్‌లోను ఆర్థిక దుస్థితి మూలంగా ఒత్తిడి హెచ్చి ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలోనుకూడా రాజకీయ సంచలనం అధికంగా సాగుతున్నదని రాయిటర్ రాజకీయ విలేఖరి సిల్వెయన్ ఘూంగియోట్ వ్రాస్తున్నారు.

యూరప్ ఆర్థిక స్వాస్థ్యానికి మార్షల్ ప్రణాళిక ప్రతిపాదించబడిన తదుపరి గడచిన రెండు మాసాలలోను అనేక సమస్యల సమాలోచనలు జరుగుతున్నవి.

బ్రిటన్ ఆర్థికదుస్థితిపై ఆంగ్లో అమెరికన్ సంభాషణలు త్వరలోనే బహుశా వాషింగ్టన్‌లోనే ప్రారంభంకావచ్చునని తెలుస్తున్నది.

సెప్టెంబర్ మాసారంభంలోనే యూరోపియన్ రాజ్యాల ఆస్తి అప్పులనుగురించి పారిస్‌లో ఇటీవల సమావేశమైన ఆ రాజ్యాలసభ తననివేదికను అందజేయవలసివుంది. సెప్టెంబర్‌లోనే మిత్రరాజ్యసమితి అసెంబ్లీసభ జరుగుతుంది. కాగా అనేక అంతర్జాతీయ సభలు అమెరికాలో జరగనున్న అవకాశాన్ని పురస్కరించుకొని అమెరికా స్వదేశంలోను, విదేశాలలోను, తాను అనుసరించగల విధానాన్ని ప్రపంచంలోని వేర్వేరు ప్రాంతాలనుంచి వచ్చే రాజనీతి కోవిదులకు విశదం చెయ్యగలదని అనుకుంటున్నారు.

బ్రిటన్‌లో డాలర్ కొరవ కారణంగా ఏర్పడిన విషమ పరిస్థితి, హంగరీ, బల్గేరియాలలోని పరిస్థితి, రష్యా సహకారనిరాకరణ వైఖరి—వీటి నన్నిటినిబట్టి సాధ్యమైనంత త్వరలో యూరప్‌లోను, దూరప్రాచ్యంలోను కూడా శాంతిస్థాపన కాగల అవకాశాలు ఆరోజు కారోజు దూరమౌతున్నవని పరిశీలకులు అంటున్నారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 9—

ఇండియా ప్రభుత్వ [illegible] శ్రీ [illegible] తెలుస్తున్నది. [illegible]

[illegible]

హాయిగా వుండగలదు. మన అవసరాలకు పోను మిగిలిన ఆహార పదార్థాలను [illegible] వినియోగించుకోవచ్చు. కాని, ఇది అపలక్షణీయం కాదు."

## ఆంగ్‌సాన్ హంతక బృందం

### యు సాతో పాటు అరెస్టు చేయబడినవారిలో గుర్తించబడినారట

రంగూన్, ఆగస్టు 9—

జూలై 19 వ తేదీన ఆంగ్‌సాన్ ప్రభృతులను హత్యచేసిన ఆరుగురు హంతకులు గుర్తించబడినారని నేడు బర్మా ప్రభుత్వం ప్రకటించింది.

బర్మా మాజీ ప్రధాని యు సా భవనంలో, ఆయనతోపాటుగా అరెస్టుచేయబడిన మోచిట్‌పార్టీ బృందంలోనే ఈ ఆరుగురుకూడా వున్నారని ఈ ప్రకటనలో ప్రభుత్వం వివరించింది.

అయితే ఈ ఆరుగురి పేర్లను బర్మా ప్రభుత్వం ఇంకా రహస్యంగానే ఉంచిపెట్టింది.

## ఆంగ్‌సాన్ సతి విజయం

రంగూన్, ఆగస్టు 9—

జూలై 19 తేదీన హత్యగావించబడిన బర్మా నాయకుడు ఆంగ్‌సాన్ సతి, నేడు బర్మా రాజ్యాంగ పరిషత్తు సభ్యురాలుగా పోటీలేకుండా ఎన్నుకొనబడింది.

ఆంగ్‌సాన్ సతీమణిగాక బర్మా ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి సభ్యులుమరొక ఆరుగురు కూడా నేడు పోటీలేకుండానే రాజ్యాంగపరిషత్తుకు ఎన్నుకొనబడినారు.

బర్మా మంత్రులు హత్యగావించబడడంవల్ల ఖాళీయైన స్థానాలకు ఇక ఆగ 16 వ తేదీని ఎన్నికలు జరుగవలసిన అవసరంలేదు.

### బ్రిటిష్ రక్షణ రాయబారవర్గం

బర్మా ప్రభుత్వానికి అధికార ప్రదానం మూలంగా ఉత్పన్నం కాగల దేశరక్షణ సమస్యలను ఇష్టాగోష్ఠి రాయబారాలను సాగించడానికై బర్మాకు రానున్న బ్రిటిష్ రక్షణ రాయబారవర్గం రేపు ఇక్కడకు చేరగలదని తెలుస్తున్నది.

ఈ రాయబారవర్గంతో సమాలోచనలు సాగించగల బర్మా రాయబారవర్గానికి దేశరక్షణ శాఖా సభ్యుడు బో లెట్‌యా నాయకత్వం వహిస్తాడు.

ఈ రాయబారవర్గంలో ఆర్థిక శాఖాసభ్యుడు యూటిన్‌టట్, హోంశాఖాసభ్యుడు క్యా ఫీన్ కూడా వుంటారు.

ఆగస్టు 15 వ తేదీన భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఏర్పాటుచేసిన పతాకప్రతిష్ఠాపనోత్సవంలో బర్మా గవర్నర్ సర్ హెర్బర్ట్‌రాన్స్ పాల్గొంటాడని, బర్మాప్రధాని థాకిన్‌నూ ఆనారు భారతదేశానికి అభివందన సందేశాలు చేయగలరని ప్రకటించబడింది. నాయకుల హత్యతో బర్మా అంతా [illegible] కావడంచేత, ఈ సందర్భంలో [illegible] చేయబడలేదు.

## మిత్రరాజ్య సమితిలో పాకిస్థాన్ సభ్యత్వం

### భారత ప్రభుత్వం పూర్తిగా సమర్థించగలదు

న్యూఢిల్లీ, ఆ[illegible]

భారతదేశం విభజింపబడినపిమ్మట లోగడ అంతర్జాతీయ రంగంలో ఏ పదవిని అనుభవిస్తున్నదో, అదేవిధంగా కూడా, అంతర్జాతీయ ప్రతిపత్తిని అనుభవించడానికి పాకిస్థాన్ ప్రభుత్వం ఆమోదించినారని తెలుస్తున్నది. కాగా, సమితిలో నేమి, తదితర అంతర్జాతీయ [illegible] నేమి ఇండియా ప్రతిపత్తి ఏమాత్రం [illegible] దన్నమాట.

అయితే, బ్రిటిష్ ప్రభుత్వంద్వారా కొరకై మిత్రరాజ్యసమితికి పాకిస్థాన్ అప్లికేషన్ పెట్టుకోగలదని, తక్షణ అవసరమైన చర్యను బ్రిటిష్‌ప్రభుత్వ[illegible] గలదని తెలుస్తున్నది. మిత్రరాజ్యసమితిలో పాకిస్థాన్‌కు సభ్యత్వం చేకూర్చేవిషయంలో పాకిస్థాన్‌ను భారతప్రభుత్వం పూర్తిగా [illegible] గలదనికూడా తెలుస్తున్నది.

అయితే విభజనవల్ల కొన్ని [illegible] పరిణామాలు కలుగకపోలేదు. భారత[illegible] లయంలోని బీరువాలు, బిల్లలను [illegible] వాలన్న నిర్ణయంప్రకారం అతిరహస్య[illegible] లను దాచుకొనడానికి వున్న [illegible] కూడా పాకిస్థాన్ ఇండియా[illegible] విభజించబడినవి. అయితే ఇలాంటి బీరువాలన్నిటికి ఒకే రకమైన తాళపుచెవి వున్నందు[illegible] ఐది, ఈ బీరువాల పంపకం [illegible] దగు అసందర్భపు పరిస్థితులను [illegible] గురించి సమాలోచనలు సాగించి ఇలాంటి బీరువాలన్నీ భారత ప్రభుత్వానికి ఇచ్చివేయవలెనని, అందుకుబదులు పాకిస్థాన్‌కు భారత ప్రభుత్వం [illegible] కుదకు నిర్ణయించబడింది.


**మా జాతీయపతాకాలకై విశేషంగా ఆర్డర్లు పంపుతున్నవారికి**

పూర్వకంగా మా కృతజ్ఞతను తెలియజేస్తున్నాము. కాని, వాటిని వి. పి. పి. ద్వారా తెలియజేయడానికి చింతిల్లుతున్నాము. అయినా, సకాలంలో ఆర్డర్లను నిర్వహించడానికి [illegible] శక్తిని వినియోగించి కృషిచేస్తున్నాము. ఢిల్లీనుంచి మాకు చేరిన అధికారయుత [illegible] ప్రకారం మేము జాతీయపతాకాలను తయారు చేస్తున్నాము. ఈ పతాకాలను కొనదలచినవారు మాకు వెంటనే ఆర్డర్లతోపాటు ఆర్డర్‌సొమ్ము మొత్తాన్ని పూర్తిగా అడ్వాన్సుగా [illegible] 12 వ తేదీ అనంతరం చేరే ఆర్డర్లను ఆగస్టు 15 వ తేదీలోపున నిర్వహించడానికి [illegible]

మాకు దేశంలో వివిధభాగాలనుంచి విశేషంగా టెలిగ్రామ్ మనియార్డర్లు వచ్చి చేరడం [illegible] విలాసం పూర్తిగా లేనందు, అట్టి ఆర్డర్లను నిర్వహించడం విషయంలో మాకు చాలా [illegible] అందువలన మాకు టెలిగ్రామ్ మనియార్డర్లు పంపిన అభిమానులు, [illegible] వారి పూర్తి విలాసాన్ని పరిగాభ్రాని మాకు అందచేయవలసిందని కోరుతున్నాము.

ఇతర వివరాలకు మాకు వ్రాయండి:

**ఈశ్వరహాల్ శ్రీ టి. గంగాధరస్వా[illegible]**

కబ్బన్‌పేట, బెంగుళూరు

టెలిగ్రాము: "ESTHALL" టెలిఫోన్

**స్టార్ రంగూన్ వజ్రములు**

శ్రేష్ఠమయిన అసలయిన బర్మా డైమండ్ స్టార్ ఎక్స్ స్పెషల్ క్వాలిటీ కమలములను ఉత్పత్తి చేయువా[illegible]

**A. సుబ్బరాయులు శెట్టి**

షరాబ్ వ్యాపారం - - తిరుచినాపల్లి

ధరలవివరాలకై వ్రాయండి:—

వి. పి. ద్వారా ఆర్డర్ యిచ్చేవారికి సత్వరం సరకు పంపుతాము

ఇంద్రియపుష్టి తగ్గినదని వ్యసనపడనేల!

**"పంచబాణ రసాయనము"**

తెంటనె సేవింపుము

20 రోజులకు 40 మాత్రలు. వెల రు. 10/- మాత్రమే.

వారుకలోనున్న 300 సిద్ధములగు ఆయుర్వేద ఔషధములు దొరకును. తెలుగు [illegible]

ఆయుర్వేదాచార్య శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి,

ఆంధ్రరత్న ఆయుర్వేదనిలయం, బ్రాడీపేట, గుంటూరు

**పుష్పం మీ అదృష్టమును చెప్పగలదు**

మీరు ఒక్క సంవత్సరములోగా పుటిల్లె శుభాశుభ సమాచారాలను అవి రాబోవు సమయమునకంటె ముందే తెలుసుకోవలెనంటే, నేడే ఒక కార్డుమీద మీయొక్క అభిమాన పుష్పముయొక్క పేరు వ్రాసి పంపండి. అంతే. ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండుమాసాలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభముంది, ఆపాయాలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడు దొరుకుతుంది. నౌకరీలో వృద్ధి, సతిపతుల సౌఖ్యము, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షా ఫలితము, పెండ్లిగింద్లి, భూమి లేక ఆస్తివలన సుఖము, ఎవరితోనైనా స్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవశంగానైనా ధనప్రాప్తి వంటి విషయాలను మీ కార్డు చేరినతేదీ లగాయతు ఒక సంవత్సరంలోపల పుటిల్లేనాటివి వివరంగా ఆయా మాసాలయొక్క ఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి వారి వి. పి. ద్వారా పంపుతాము. పోస్టేజీ వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయంకూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షించవలననే తెలుస్తుంది. మేము జ్యోతిషవిద్యలో ఎంత గట్టివాళ్ళమైందీనీ. ఇది తప్పని ఋజువుచేస్తే, యిచ్చిన కిమ్మతు డబ్బు వాపసుచేస్తాము. 4 (2-68)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P.) HOSHIARPORE.

కాపీ అరుణాలు (4)
49, మూర్ స్ట్రీట్ — మద్రాస్ 7

ఆగస్టు 15 రాసులకు
1 ప్రజారాజ్యం (నాటకం) 2 విజయధ్వని (కావ్యం)
కర్తలు: శాస్త్రి వెంకటసుబ్బయ్య, ధూర్జటి
ఓకటి సుబ్రహ్మణ్యం, సరస్వతీ బుక్కుడిపో
బెజవాడ.

రోమ నిర్మూలనకు వాడండి
రిజిష్టర్డ్ నం.290
రాజారాణీ స్నో
రెసబ్బులుగల పెట్టె వెల ఒక రూపాయి
టి. వి. లాల్ & కో, బొంబాయి. 2

భారత స్వాతంత్ర్య దినోత్సవ కేలండరు
14½" అంగుళాల సైజులో 18 జేతీల నాయకులతో వెలువడినది
100 కేలెండర్లు రు. 20/-
ఏజంట్లకు 25% అడ్వాన్సు పంపవలెను
కాల ఏజెన్సీలు - రాజమండ్రి

సిగ్గు ఆగినదా! కలవరము వద్దు!!
రేవి పిల్లు
... రు. 7-0-0. రూ. 9-0-0 స్పెషల్
(V P P EXTRA)
BEENU & CO.,
... మింట్ స్ట్రీట్, మద్రాసు
ఏజంట్లు కావలెను

ఆగస్టు 3 పుటిచివేరకండి!
మేమేమ మాసపత్రిక (రిజిష్టర్డ్) 31-7-47
... ఉచ్చవం విచ్చ...
శర (బ్రహ్మచర్య ఇంగ్లీషులోనే)
BRAHMACHARI G. DAS,
Brahmacharya Sewa Ashram,
O. CHITRAKOT (U. P.).

STANG LAPE For HYDROCELE
Lap cures all types of Hydroceles. However deep-rooted and disease may be, it is the permanent cure for Hydrocele, Rheumatism, Lumbago, Muscular Pain, Swelling, Paralysis, Pneumonia, weakness of the lungs, in the waist and—congestions, as it is the waste through urines.
Price Rs 10|-. Postage extra.
Sole Distributors
L. P. CHANDARANA & CO.
POST BAG 2342
BOMBAY 2.

స్త్రీల ఆరోగ్యం
బాధానివృత్తికి వైద్యుడు అవసరం "రేజో" మీకు లభిస్తాయి. వాటిని ఉపయోగించి నివృత్తి పొందండి. సీసా వెల రు. 5-8-0.
GIRI & CO, Bombay 14.

200 దేశీయ నాయకులు
స్టారులు మొదలైన ఫోటోలు అచ్చువేసిన ... 200 ఫోటోలు 16 పోకెట్లు సైజు ఆల్బములలో వి. పి. ద్వారా రు. 4/-లు. ఏజంట్లు కావలెను.
జీవన్లాల ఏజెన్సీలు — రాజమండ్రి

"జన్మనిగ్రహం" సుఖశాస్త్ర వివరణకు, జన్మనిగ్రహానికి అమెరికాలో ... సాధనాలు అమ్మకానికి కలవు. ... ఖరీదు రు. 1-8 రు. 2-8-0. ... ఖర్చు వేరు ... డాక్టర్ ఎ. ... చికాకోలు.

బహిష్టు ...
KAVIRAJ R. N. CHAKRAVARTY (A.P.)
Bhowanipore CALCUTTA 25
Stockists: APPAH & CO., 226, China Bazar Road or Esplanade, MADRAS

# "నిజాం యూనియన్‌లో చేరితీరవలసిందే"

## దీక్షదినాన్ని దిగ్విజయంగా జరిపినందుకు ప్రజలకు స్టేట్ కాంగ్రెసు అధ్యక్షుని అభినందన

### బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడేవరకు సంస్థానంతో ఎట్టి ఒడంబడికలను చేసుకోవలదని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి

## బేరార్ ముస్లింలీగ్ హృదయ పరివర్తనం

### బేరార్ తగువులో నైజాం ప్రభుత్వాన్ని సమర్థించరాదని నిర్ణయం

అకోలా (బేరార్), ఆగస్టు 8—

బేరార్ విషయమై నైజాం ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలలో గాని ఇకముందు తీసుకొనబోతున్న చర్యలలో గాని బేరార్ ముస్లిములు ఏవిధంగాను జోక్యం కల్గించుకొనరాదని, మిస్టర్ రఫీషా అధ్యక్షతన గత రాత్రి జరిగిన సి. పి. బేరార్ రాష్ట్రీయ ముస్లింలీగ్ కార్యవర్గం తీర్మానించింది.

ముస్లింలీగ్ కార్యవర్గం ఆమోదించిన తీర్మానంలో ఇంకా ఇలా వుంది:—

"బేరార్‌ను తిరిగి స్వాధీనం చేసుకొనడానికై నైజాం ప్రభుత్వం సాగించగల కృషిని నిరోధించడానికై బేరార్ ప్రజానీకం సాగించగల ఉద్యమానికి బేరార్ ముస్లిములు ప్రతిబంధకాలు కల్పించబోరు."

రాష్ట్రీయ మంత్రివర్గం స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో తయారుచేసిన కార్యక్రమాన్ని అమలుజరపడంలో ఇండియన్ పౌరులుగా బేరార్ ముస్లిములు సంపూర్ణంగా సహకరించగలరని మరొక తీర్మానాన్ని కూడా లీగ్ కార్యవర్గం ఆమోదించింది.

(మన విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 8—

హైదరాబాద్ దీక్ష దినోత్సవంలో హైదరాబాద్ ప్రజలు అసంఖ్యాకంగా పాల్గొన్నందుకు స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ స్వామి రామానందతీర్థ అభినందిస్తూ ప్రకటన చేశాడు.

హైదరాబాద్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరడం అనివార్యమని ప్రజలందరు తమ దృఢ నిశ్చయాన్ని ప్రదర్శించినందుకు సంతోషం ప్రకటించాడు.

రామానందతీర్థ ప్రకటనలో ఇలా అన్నారు:- దీక్షదినసందర్భంలో మతకలహాలు జరుగక పోవడం మహాభాగ్యమేకాక, సంతోషకరం కూడా. మతకలహాలు జరుగకుండా కట్టుదిట్టాలు చేసిన పోలీసుశాఖ, మిలిటరీవారు, ప్రభుత్వంలో సహకరించిన ఇత్తెహాదుల్ముసల్మీన్‌వారు ప్రశంసనీయులు. ప్రభుత్వం, తను ఇష్టపడితే మతకలహాలను అరికట్టగలదని ఇందుమూలంగా స్పష్టపడడం లేదా?

### ప్రభుత్వానికి హితవు

నిన్న జరిగిన బహిరంగసభ నిషేధ వుల్లంఘనాన్ని గురించి ప్రస్తావిస్తూ రామానందతీర్థ ఇలా అన్నాడు. "గవర్నమెంట్ పోలీసు నన్ను అరెస్టు చేసి, వెంటనే విడుదల చేశారు. ఈ సమయంలో నన్ను అరెస్టుచేయడం మంచిదిగాదని ప్రభుత్వం భావించిందికాబోలు! నేటి ప్రధాన రాజకీయ సమస్యను నిర్ణయించడంలో కూడా ప్రభుత్వం సంకోచపడుతుందని స్పష్టపడడంలేదా? నేడు సంస్థాన ప్రజలందరు ఏకగ్రీవంగా తమ మనో వాంఛను ప్రకటించడంవల్ల ప్రభుత్వం వెంటనే తన సంకోచాన్ని పరిత్యజించి ఇండియన్ యూనియన్‌లో చేరడానికి నిశ్చయించాలని నా సూచన.

### ప్రజలకు హెచ్చరిక

"ప్రజలుమాత్రం అపోహపడవద్దని ఈ సందర్భంలో నేను హెచ్చరిస్తున్నాను. అరెస్టులు జరుగుతున్నట్లు జిల్లాలనుంచి వార్తలు వస్తున్నవి. ప్రజలను అణచడానికి పెద్ద సేనలు తయారవుతున్నవి. హైదరాబాద్ ఇండియన్ యూనియన్‌లో చేరబోదని ఇటీవలనే మంత్రులలో ఒకడైన అబ్దుల్ రహీం పత్రికాప్రతినిధుల సభలో సుస్పష్టంగా అన్నాడు. ఈ వార్తలే నిజమైతే, హైదరాబాద్ ప్రభుత్వం, తను ఏకాంతంగా వుండడంవల్ల వినాశోన్ముఖం రాగలదని, ప్రజలు తమ ఉన్నతాశయమైన ప్రజాస్వామిక స్వాతంత్ర్య సంసిద్ధి కోసం ఎన్నోకష్టాలుపడి, త్యాగాలు చేయవలసి వుంటుందని నేను హెచ్చరిస్తున్నాను. సంస్థానం వెలివేసినట్లు వుండడంవల్ల ఇంటా, బయటాకూడా ఎంతో ఇబ్బందిపడవలసి వస్తుంది."

### భారత ప్రభుత్వానికి సూచన

ఇండియన్ యూనియన్ చేరేవిషయమై ప్రధాన సూత్రాలపై ఒడంబడిక కుదిరేవరకు, సంస్థానంలో ప్రజాస్వామిక విధానం నెలకొనేవరకు, ఇండియా ప్రభుత్వం హైదరాబాద్ సంస్థానంతో యథారీతి ఒడంబడికలు జరుపుకొనరాదనికూడా రామానందతీర్థకోరారు. ఈ క్లిష్ట సమయంలో ప్రజలు తమపాత్రను నిర్వహించాలనికూడా అభ్యర్థించారు. స్టేట్‌కాంగ్రెస్ ప్రారంభించిన సత్యాగ్రహోద్యమాన్ని ప్రజలు ఇతోధికం చేయాలనికూడా అన్నాడు. ఇదివరకు నిర్ణయించిన కార్యక్రమంలో మార్పులేదనికూడా తెలిపాడు.

### ఆగస్టు 15 న

ఆగస్టు 15 వ తేదీన భారత స్వాతంత్ర్య దినోత్సవం జరపాలని, దాని కార్యక్రమం త్వరలో ప్రకటించగలమని అన్నాడు. తమ న్యాయమైన లక్ష్యం సిద్ధించేదాకా ప్రజాస్వామిక శక్తులన్నీ ఏకోన్ముఖం కావాలని రామానందతీర్థ హెచ్చరించాడు.

### రామానందతీర్థ తెలంగాణా పర్యటన

(మన విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 9—

హైదరాబాద్ స్టేట్‌కాంగ్రెస్ అధ్యక్షుడు, శ్రీ స్వామి రామానందతీర్థ, తెలంగాణలో పర్యటన చేసి బహిరంగసభలలో ప్రసంగించనున్నాడని నేడు స్టేట్‌కాంగ్రెస్ ప్రకటించింది. రామానందతీర్థ తెలంగాణా కాంగ్రెస్ వాదులను చూచి, సత్యాగ్రహోద్యమ నిర్వహణలో వారికి మార్గదర్శకంగా ఉపదేశాలు కూడా చేస్తారట.

స్వామీజీ ఆగస్టు 10 వ తేదీని ఖమ్మంమెట్టు వెళ్ళి, పరిసర పట్టణాలలో కూడా, పర్యటనచేసి 13 వ తేదీకి హైదరాబాద్ మరలి వస్తారు.

### ఔరంగాబాద్ కాంగ్రెస్‌వాదుల అరెస్టు

ఔరంగాబాద్, ఆగస్టు 8—

హైదరాబాద్ స్టేట్‌కాంగ్రెస్ సత్యాగ్రహం సందర్భంలో, ఔరంగబాద్ కాంగ్రెస్‌నాయకుడు శ్రీ మాణిక్‌చంద్ పాండే ను మరి ఆరుగురు కాంగ్రెస్‌వాదులను నిన్న సాయంకాలం పోలీసులు అరెస్టు చేశారు.

నిన్న సాయంకాలమూ రాత్రింతకూడా, ఆశ్వారూఢులైన పోలీసులూ, సైనికులూ పట్టణంలోని కీలకస్థలాలలో కాపలా వుండిరి.

## ఖమ్మంమెట్టులో లాఠీఛార్జి

### ఆరుగురికి గాయాలు: ఇద్దరి అరెస్టు

### దీక్షదిన సందర్భంలో ప్రభుత్వ దమననీతి

(మన విలేఖరి)

బెజవాడ, ఆగస్టు 8—

హైదరాబాద్ దీక్షదిన సందర్భంలోగా ఖమ్మంమెట్టులో జరిగిన సమావేశంలో పోలీసులు జరిపిన లాఠీచార్జీ మూలంగా ఆరుగురికి గాయాలు తగిలాయి. సమావేశంలో ప్రసంగించిన శ్రీ కె. కృష్ణరావు, శ్రీ హీరాలాల్ గారలను పోలీసులు అరెస్టు చేశారు.

### వరంగల్లులో అరెస్టులు

వరంగల్‌లో పూర్తిగా హర్తాళం జరుపబడినట్లు ఇక్కడికి వార్తలు వచ్చాయి. విద్యార్థులు బళ్ళు మానేశారు. వరంగల్లులో శ్రీ మాదిసెట్టి లక్ష్మీనరసయ్యగారిని, హనుమకొండయ్య శ్రీ శ్రీ కె. భద్రయ్యగారిని అరెస్టు చేశారు.

ఇదివరకు మధురలో అరెస్టుచేయబడ్డ సర్దార్ జమాల్‌పురం కేశవరావు శ్రీ కె. వెంకటరామారావు గారలను ఒరంగల్ సెంట్రల్ జెయిలుకు తీసుకొనివెళ్లారు.

### అష్టిలో అరెస్టులు

అష్టి, ఆగస్టు 8—

ఆగస్టు 7 వ తేదీ జరిగిన హైదరాబాద్ దీక్ష దినంలో బీడ్, అష్టిలలోకూడా పూర్తిగా హర్తాళ్ జరిగింది.

బీడ్‌జిల్లా కాంగ్రెస్‌సంఘ కార్యదర్శి శ్రీ పి. చిప్పల్‌గోంకర్ అరెస్టు చేయబడ్డారు.

తెలంగాణా అంతటా హైదరాబాద్ దీక్షదినం జరపబడిందని వార్తలపై వార్తలు వస్తున్నాయి. ఖమ్మంమెట్టులో లాఠీచార్జి తప్ప మరెక్కడా దుర్ఘటనలు జరుగలేదని తెలుస్తున్నది.

### ఇల్లెందులో అరెస్టు

ఇల్లెందులో 7 వ తేదీ సాయంకాలం బహిరంగసభ జరుపబడింది. పతాకాన్ని ఎగురవేశారు. శ్రీ వై. నాగిరెడ్డి, శ్రీ వి. వెంగళరెడ్డి గారలు బహిరంగసభలో అరెస్టు చేయబడ్డారు.

### నాందేడులో నిర్బంధం

(మన విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 8—

హైదరాబాద్ దీక్ష దినసందర్భంలో నాందేడులో జరిగిన బహిరంగసభలో శ్రీ గోవిందరావుమూర్తే, శ్రీ విఠల్‌రావ్ పోదేగారలు అరెస్టు చేయబడ్డారు.

... కాంగ్రెస్‌వాదులు హర్తాళ్ జరిపారు.

### ఆర్మూరులో

ఆర్మూరులో బహిరంగసభను నెర్పుతున్న నిజామాబాద్ జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ... రావు, ... శ్రీ ఎస్. ... శ్రీ ... అరెస్టు చేశారు.

... శ్రీ ... కాంగ్రెస్‌వాదులు అరెస్టయినారు.

### హైదరాబాదు రాయబారుల ఢిల్లీ ప్రయాణం

నిజాం ప్రభుత్వంచే పత్రికా ప్రకటన ఖండన

హైదరాబాద్, ఆగస్టు 9—

నిజాం ప్రభుత్వం క్రిందివిధంగా ప్రకటిస్తున్నది:—

## "స్నేహితులు లేనివారికి స్నేహితుండను"

### సర్ సి. పి. తో సర్దార్ పటేల్ చలోక్తి

మద్రాసు, ఆగస్టు 8—

"తిరువాన్కూరు సమాచార్" పత్రికలో ఈ క్రింది విషయాలు ప్రకటింపబడినవి. మే 1 వ తేదీన తిరువాన్కూరు దివాన్ సర్ సి. పి. రామస్వామి అయ్యర్ ఢిల్లీ వెళ్లినప్పుడు సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు, సర్ సి. పి. కి మధ్య ఈ క్రింది ఉత్తరప్రత్యుత్తరాలు జరిగినవట.

### పటేల్ లేఖ

మిస్టర్ రామస్వామి అయ్యర్,

స్నేహితులు లేనివారికి స్నేహితుడుగా వుండటం నా స్వభావం. మీరు స్వయంకృతాపరాధంవల్ల ప్రస్తుతం ఆ దుస్థితిలో పడినందున రేపు రాత్రి పది గంటలకు మా యింటికి భోజనానికి రావలసిందని కోరుతున్నాను. మీరు క్షేమమని తలుస్తాను.

### సర్ సి. పి. సమాధానం

మిస్టర్ సర్దార్ పటేల్,

మీ ఉత్తరం నాకు చాలా సంతోషం కలిగించింది. ఉత్తరంలోని భావం నేను గ్రహించాను అయితే "స్నేహితులులేనివాడిని" మీరుఅనుకొన్న వ్యక్తిని కాని స్నేహితుడు. రేపు రాత్రి 10 గంటలకు భోజనానికి రమ్మని ఇదివరకే కోరాడు. ... మీ ఆహ్వానాన్ని ... చేసుకుంటూ మీ ఆహ్వానానికి నా అభివందనాలు.

### ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యాలయం మార్పు

మద్రాసు, ఆగస్టు 7—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ... ఈ క్రిందివిధంగా ప్రకటించారు.

"... అనేకసార్లు ... ఇబ్బంది కలుగుతున్నది ... మేము ఒక ప్రకటన చేసేవరకు రాష్ట్ర కాంగ్రెస్ సంఘంతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపగోరేవారు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం, 84 ప్రైకాఫ్స్ రోడ్, వేపేరి, మద్రాసు అని వ్రాయగోరుతున్నాము."

## ఇండియా - పాకిస్తాన్ పోస్టల్ సంబంధాలు

### అక్టోబరు నుంచి టెలిఫోను రేట్లు మారగలవట

న్యూ ఢిల్లీ, ఆగస్టు 8—

ప్రస్తుతం అమలులోవున్న పోస్టల్ రేట్లే 1948 మార్చి 31 వ తేదీదాకా పాకిస్తాన్, ఇండియాల మధ్య అమలులో వుండగలవని తెలుస్తున్నది. అయితే ఇప్పటి టెలిఫోన్ రేట్లు మాత్రం అక్టోబరు నెలాఖరువరకు మాత్రమే అమలులో ఉండగలవట. ప్రస్తుతం అమలులోవున్న పోస్టు బిళ్లలు కూడా అక్టోబరు వరకే రెండు డొమినియన్‌లలోనూ అమలులోవుండగలవని, ఆ పిదప పాకిస్థాన్ డొమినియన్‌లో అమలులోవుండే పోస్టుబిళ్లలపై "పాకిస్థాన్" అని ముద్రవేయబడగలదని, ఆ బిళ్లలు పాకిస్థాన్‌లో మాత్రమే చెల్లగలవని తెలుస్తున్నది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు, సేవింగ్స్ బ్యాంకు లెక్కలు మొదలైనవి అక్టోబరు దాకా యిదే రీతిగానే వుండగలవని, తరువాత మాత్రం ఈ పద్ధతులక్రింద ధనాన్ని దాచుకొనేవారు తమ లెక్కలను ఎక్కడకు మార్చుకొనవలసింది నిర్ణయించుకోడానికి అధికారం వుండగలదని తెలుస్తున్నది.

1947 మార్చి దాటినవిమ్మటనే స్వరాజ్య పోస్టు బిళ్లలు చెలామణిలోనికి రాగలవని; ఈ బిళ్లలను అచ్చువేయవలసివుండడమే ఇందుకు కారణమని తెలుస్తున్నది. అయితే పోస్టు బిళ్లలపై పోస్టాఫీసులు వేసే ముద్రలలో మాత్రం "జై హింద్" అనే పదం ఆగస్టు 15 వ తేదీనుంచి చేర్చబడుతుంది. ఇంగ్లీషు, హిందీభాషలు రెండింటిలోను "జై హింద్" అనే మాట వుంటుంది.

## మోటారు రవాణా

### జాతీయం చేయడానికి మంత్రివర్గ సమావేశంలో అంగీకారం

మద్రాసు, ఆగస్టు 9—

మద్రాసు మంత్రివర్గసమావేశం గవర్నర్ అధ్యక్షతక్రింద జరిగింది మద్రాసులోని మోటారు రవాణాను. మోటారుబండ్లను జాతీయం చేయడానికిగాను తయారుచేసిన ప్రణాళికలు ఈ సమావేశంలో అంగీకరింపబడింది.

ఈ ప్రణాళికప్రకారం ప్రథమంలో 76 లక్షల రూపాయలు ఖర్చుఅవుతుందని, తరువాత సాలీనా 67 లక్షలరూపాయలు ఖర్చుఅవుతుందని అంచనా వేయబడింది. ఈ ప్రణాళికను అమలుపరిస్తే చాలా లాభం కలుగుతుందని తెలుస్తున్నది.

## యస్. యస్. యల్. సి. స్కీములో సంస్కృతానికి స్థానం

మద్రాసు, ఆగస్టు 10—

మద్రాసుప్రభుత్వం యస్. యస్. యల్. సి. స్కీములో ఏయేభాషలు చదవాలో నిర్ణయం చేయడంలో సంస్కృతం, పర్షియన్, అరబిక్ భాషలకు స్థానంలేకుండా చేసినందున ఆందోళనచేయగా ప్రభుత్వంవారొక ప్రకటనచేస్తూ ఆభాషలనుకూడా చేర్చారు. ఆ భాషలను చదవకుండా చేద్దామని తమఉద్దేశంకాదని స్పష్టంచేశారు.

## మద్రాసు ప్రభుత్వానికి ఆర్థిక సలహాదారు

మద్రాసు ఆగస్టు 10—

రాష్ట్రం ఆర్థికాభివృద్ధిని గురించి మద్రాసు ప్రభుత్వానికి సలహానివ్వడానికి ఒక ఉద్యోగిని నియమించ ప్రభుత్వం అంగీకరించింది. నిన్నజరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆ ఉద్యోగానికి ఉచితమైన జీతంమీద ఎవరినైనా నియమించడానికి ప్రధానికి అధికారమీయబడింది.

## ఈడుపుగల్లులో ఉన్నత పాఠశాల

మద్రాసు, ఆగస్టు 9—

కృష్ణాజిల్లా ఈడుపుగల్లులోని బోర్డుమాధ్యమిక పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్చి 1947-48 సంవత్సరంలో ఫోష్టుపారం ప్రారంభించడానికి మద్రాసు ప్రభుత్వం విద్యాశాఖాధికారి అంగీకరించారు.

## పయోజనులకు ఓటింగ్ అధికారం

భారతజాతి ద్వర్యూధంలో విప్లవకరమైన మార్పును తీసుకొని రాగలదట

మద్రాసు, ఆగస్టు 9—

రాజ్యాంగపరిషత్తు సిఫార్సున్న రాజ్యాంగ విధానంలో ఓటింగ్ అధికారాన్ని ... మూలంగా, ... సాయంకాలం ...

### శ్రీ ... రాజు ... ప్రసంగాలు

హాస్పేట్ ... ఆగస్టు 8—

... పత్రికలో ప్రసిద్ధి ... వాని వ్యక్తిని విసర్జించదేదని శ్రీ మా దిరాజు కోటేశ్వరరావుగారు వ్రాస్తున్నారు.

ఆంధ్రరాష్ట్ర రాడికల్ విద్యార్థిమహాసభ ఈనెల 23,24 తేదీలలో గుంటూరులో జరిగే విద్యాలయం ప్రొఫెసర్ శ్రీమతి కళ్యాణిసేన్‌గారి అధ్యక్షతను జరుగుతుంది.

## 1947 సర్వజిత్‌నామ సంవత్సర అధికశ్రావణ బహుళ నవమి సోమవారం ఆగస్టు 11-వ తేదీ

నవమి ఉదయం 6.56 గంటలవరకు
దశమి. తె॥ 4.57 గంటలవరకు
రోహిణి నక్షత్రం తె॥ 6.27 గంటలవరకు
వర్జ్యం. సా॥ 6.34 నుండి 8.5 గంటలవరకు

## మద్రాసు రేడియో

### సోమవారం, ఆగసు 11

211 మీటర్లలో: ఉదయం 7.0 స్వాగతం 7.10 ... లక్ష్మీనారాయణ అయ్యర్ ... 8.50 ... 1.40 ... 2.5 ... 2.15 ... 2.45 ... 6.30 ఎం ఎస్. కాం ... 6.20 లల్ పి. ఎం. జీ (వీణ) రాత్రి 7.45 జంత్ర సమ్మేళనం. 8-15 మీ కేవిస్తారు: "తెలుగు నాటకం. 8.40 ఎస్. రాధాకృష్ణనయుడు (క్లారొనెట్) 10 లకు. 41.32 మీటర్లలో: సాయంకాలం 6.30 గ్రామస్థులకు కార్యక్రమం (తెలుగు). రాత్రి 7.30 నిమ్నజాత్యుద్ధరణ తెలుగు ప్రసంగం:— ఉ. వీరభద్రరావు.



మీ చర్మ సౌందర్యాన్ని, సౌకుమార్యాన్ని రక్షించే మహత్తరశక్తిగల టాల్కమ్ పౌడర్ మీ వద్ద వున్నదా?
National's BORATALC
Medicinal & toilet TALCUM POWDER
A PRODUCT OF THE NATIONAL TRADING CO., BOMBAY 2
డిస్ట్రిబ్యూటర్లు: కె. వి. నారాయణరావు అండ్ బ్రదర్స్, బెజవాడ

శిరోజవర్ధిని, హెయిర్ టానిక్
ప్రకృతి కనుగుణంగా, శిరోజాలను సంరక్షిస్తుంది.
శిరోజవర్ధినిలోగల దినుసులు ప్రతి వెంట్రుక మొలకెత్తే చోట రంధ్రంలో ప్రవేశించి, అక్కడ పుష్టిని కలిగించగలవు — ప్రకృతి కనుగుణమైన విధంగా. దీనిలో కలిసిన ద్రవ్యాల ప్రభావంవల్ల జుట్టుకు క్రొత్త జీవం వస్తుంది. ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుతుంది. సహజమైన కాంతి చేకూరుతుంది. దురద, మందు లేకుండా చర్మాన్ని శుభ్రంగా వుంచి కాపాడుతుంది
శిరోజవర్ధిని ఉపయోగిస్తే ఈ చెప్పిన గుణాలన్నీ కనబడుతవి.
ఉపయోగించే విధానం
మీ ప్రాంతంలో దొరికే స్వచ్ఛమైన కొబ్బరినూనెగాని, నువ్వుల నూనెగాని, మరియే యితర వెజిటబుల్‌నూనెగాని తెచ్చి, అయిదు లేక ఏడు ఔన్సుల ఆ నూనెను ఒక శుభ్రమైన ఖాళీ సీసాలో పోయండి ఆ సీసాలో ఒక్క ఔన్సు శిరోజవర్ధిని నూనె కలపండి. సీసా బాగా కుదపండి ఆమోఘమైన తలనూనె తయారవుతుంది.
ఏషియన్ కెమికల్ ప్రాడక్ట్

గవర్న మెంట్ ఆఫ్ ఇండియా
డిస్పోజల్స్ వేలం
వేలం ద్వారా అమ్మకములు
ఇకనుంచి, మంచిస్థితిలో ఉండి ఉపయోగానికి పనికివచ్చే సర్‌ప్లస్ స్టోర్సు రాములవేలం అమ్మకములు నియతంగా జరుగుతవి, ఈవేలం అమ్మకములను డైరక్టరేట్ జెనరల్ ఆఫ్ డిస్పోజల్స్ వారు జరుపుతారు.
ఈవేలం అమ్మకములలో రెండు ముఖ్యవిధానాలు అనుసరించ బడుతవి.
ఎ. సరుకు ఉన్న ప్రదేశంలో నియతకాలాలలో వేలం అమ్మకములు:—అదే ప్రదేశంలో ఒక డిపోలోగాని, అనేక డిపోలలోగాని ఉన్న మంచి సర్‌ప్లస్ స్టోర్సును చేతిలోఉన్న నిల్వలన్నీ విడుదల అయ్యేవరకు నియతకాలాలలో వేలం అమ్మకములు జరపటం చేతిలోఉన్న సరుకు అమ్మకానికి వీలుగా ఉండేటట్లు రూ 25,000 లు రూ 1,00,000 ల మధ్య, విలువగల లాట్లుగా ఏర్పరచబడి అమ్మబడుతవి.
బి. వేలం అమ్మకాలు:—(i) కాన్వెజ్ డిపోలలో ఉన్న తీరమౌనా, ఉపయోగార్హములు కాని సరకు వేలం అమ్మకములు, (ii) వాటంతట అవి ప్రోగయి పెరిగిన సర్‌ప్లస్ స్టోర్స్ వేలం అమ్మకములు జరుగుతవి,
రెండు తెగలకుచెందిన వేలములయొక్క తేది, కాలము, ప్రదేశము, సరకుయొక్క వివరములు, స్థూలంగా అమ్మకముల గురించిన వివరాలు, తెలిపే ప్రకటనలు క్రమం తప్పకుండా పత్రికలలో, ముఖ్యంగా స్థానిక పత్రికలలో ప్రకటింపబడుతవి.
అనేమారు ప్రకటనలు డైరక్టరేట్ జెనరల్ ఆఫ్ డిస్పోజల్స్, న్యూఢిల్లీవారు ప్రకటించే పక్ష డిస్పోజల్స్ బులిటెన్‌లో కూడా ప్రకటింపబడుతవి. ఆరుసెలలకు రూ 5-లు చందా ముందుగా చెల్లించేవారికి ఆ పక్ష డిస్పోజల్స్ బులిటెన్ వస్తుంది.
వేలం అమ్మకములు స్థానికంగా కరపత్రాలు, పోస్టరు మూలంగా వెల్లడి చేయబడుతవి.
ప్రకటనలకోసం ఎదురు చూడండి. రీజనల్ కమీషనరును కలుసుకొని స్టోర్సు, కార్యక్రమం వివరాలు, అమ్మక సరకులకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోనండి.
డైరక్టరేట్ జెనరల్ ఆఫ్ డిస్పోజల్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీవారి ప్రకటన
A C 292 76.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express", Press, 160, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 190
6 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు మంగళవారం
12-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు. 806353

## పాండుచేరిలో ప్రజావిజయం

(మన విలేఖరి)

పాండుచేరి, ఆగస్టు 11— నిన్న ఉదయం నగరంలో జరిగిన ప్రదర్శనంలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు పాల్గొనడంతో బహిరంగ సభలపైన, ఊరేగింపులపైన ఫ్రెంచి ఇండియా ప్రభుత్వం లోగడ విధించిన నిషేధాజ్ఞను రద్దు చేసింది. నేటి ఉదయంనుంచి నగరంలో మామూలు పరిస్థితులు ఏర్పడినవి.

## రాజ్యాంగ పరిషత్తు ఆగస్టు 14 వ తేదీ సమావేశం

### రాత్రి 11 గంటలకే ప్రారంభమౌతుంది

న్యూఢిల్లీ, ఆగస్టు 10— ఆగస్టు 14 వ తేదీ రాత్రి జరగడానికి నిర్ణయించబడిన రాజ్యాంగ పరిషత్తు సమావేశం ముందు ప్రకటించబడినట్లు రాత్రి 11-30 గంటలకు కాక 11 గంటలకే ప్రారంభమౌతుందని నేడు ప్రకటించబడింది.

# "పరిస్థితిలో మార్పురాకపోతే, అక్టోబర్‌నాటికి క్షామం"

## మద్రాసురాష్ట్ర ఆహార పరిస్థితిపై డాక్టర్ రాజన్ ప్రకటన

### ప్రమాద నివారణలో సహాయానికి ప్రజలకు విజ్ఞప్తి

మద్రాసు, ఆగస్టు 11— "ఆహార పరిస్థితి ఏమీ మార్పులేకుండా ప్రస్తుతం వున్నట్టుగానేవుంటే అక్టోబర్ మాసాంతానికి రాష్ట్రమంతట మనం విపరీతమైన ఆహార క్షామాన్ని ఎదుర్కోవలసి వుంటుం"దని నేటి ఉదయం లెజిస్లేటివ్ కౌన్సిల్ హాల్‌లో జరిగిన రాష్ట్ర ఆహార విషయక సలహాసంఘ సమావేశంలో ఆహారశాఖామంత్రి డాక్టర్ టి. ఎన్. ఎస్. రాజన్ వెల్లడించాడు.

డాక్టర్ రాజన్ ఇలా అన్నారు:

"ప్రస్తుత పరిస్థితి ఇలా వున్నది: ఆగస్టు 1 వ తేదీకి నిలవవున్న బియ్యం 1,84,880 టన్నులు, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మూడు మాసాలలోను బియ్యం సేకరణ సుమారు 2,20,000 టన్నులు వుండవచ్చునని అంచనా వెయ్యబడింది. ఈ మూడు మాసాలలోను దిగుమతి కావలసిన బియ్యం 28,400 టన్నులు. ఈ విధంగా ఆగస్టు 1 వ తేదీనాటికి ప్రభుత్వం చేతులలో ప్రత్యేకంగా నిలవవున్న బియ్యం మొత్తం సుమారు 4,33,000 టన్నులు. ప్రస్తుతం అమలులోవున్న రేషనింగ్ ప్రకారం వచ్చేమూడు మాసాలలోను రాష్ట్రంలో ఖర్చయే బియ్యం మొత్తం 4,37,000 టన్నులని అంచనా వెయ్యబడింది.

"దీనినిబట్టిచూస్తే, అక్టోబర్ మాసాంతం నాటికి మన రాష్ట్రానికి అవసరమైన మొత్తం బియ్యంలో 4. 325 టన్నులు కొరత రాగలదని స్పష్టమౌతున్నది. ఇంతే కాదు. అక్టోబర్ మాసాంతానికి మనకువున్న నిలవలను అన్నింటిని పూర్తిగా వినియోగించి వేసుకుంటాము. గనక అప్పటికి మనకు 4 000 టన్నుల కొరత కూడా యేర్పడుతుందని, మన ప్రజలకు సప్లయి చెయ్యడానికి అప్పుడు మనదగ్గర ఏమీ వుండదని మీరు గుర్తించాలి. ఇదంతాకూడా పరిస్థితులు ఇప్పుడు వున్నమాదిరిగానే ఏ విధమైన మార్పులేకుండా మరి మూడు మాసాలదాకా ఇలాగే వుండినట్టయితేనే."

ఈ మహా విపత్కరపరిస్థితిని గడిచి గట్టెక్కగలిగే నిమిత్తం ప్రభుత్వాధికారులలో ఇతోధికంగా సహకరించవలసిందని ఆహార విషయక

(మిగతా 2 వ పేజీలో)

## గ్రీస్ సరిహద్దులో బల్గరియన్ సేనలు

### సరిహద్దు మూసివేస్తామని ప్రభుత్వ ప్రతినిధి సూచన

ఏథెన్సు, ఆగస్టు 10— గ్రీస్ సరిహద్దు పొడుగున బల్గరియన్ సేనలు కేంద్రీకరించబడుతున్నవని, అయితే గ్రీసుకు వ్యతిరేకంగా ఎట్టి ఆకస్మిక చర్యలు జరగకపోవచ్చునని ఒక గ్రీక్ సైనికశాఖ ప్రతినిధి అన్నాడు.

గ్రీస్ ఉత్తర సరిహద్దులను ప్రభుత్వం మూసివేయదలచుకొన్నదనీ, ఏ గొరిల్లాల మండలాన్ని అయినా ప్రభుత్వం 48 గంటలలో ధ్వంసం చెయ్యగలదనీ ఇతడు అన్నాడు.

గ్రీస్ ఉత్తర సరిహద్దులోని రాజ్యాలు గొరిల్లాలకు పూర్తిగా సహాయపడుతున్నవని, ఇతడు ఆరోపించాడుకూడా.

## బెలూచిస్థాన్ కొండ జాతులకు జిన్నా హామీ

కరాచీ, ఆగస్టు 10— పాకిస్థాన్ గవర్నర్-జనరల్‌గా నియమింపబడిన మిస్టర్ ఎమ్. ఎ. జిన్నా, బెలూచిస్థాన్‌లో ప్రవేశముండి అమలులోవున్న ఆచారాలు, [illegible] ఇకముందు కూడా ఏమీ మార్పులేకుండా అమలుజరుపబడుతుందని, "రివాజు" ఆచార వ్యవహారాలలో ఎట్టి జోక్యం కలిగించుకోబడదని బెలూచిస్థాన్ కొండజాతులవారికి హామీ యిచ్చారు.

మిస్టర్ జిన్నా ఇలా వివరించారు:

బెలూచిస్థాన్ కొండజాతులవారు పాకిస్థాన్ డొమినియన్‌లోనే చేరతామని తమ స్థిరసంకల్పం ప్రకటించారు. కనుక ముస్లింరాజ్యంలో వారి అభివృద్ధికి, అభ్యుదయానికి తగిన ఏర్పాట్లు [illegible]

## ఇండియన్ యూనియన్‌లో చేరని సంస్థానాలు దుడుకుతనంచేస్తే, భారత ప్రభుత్వం సహించబోదు

న్యూఢిల్లీ, ఆగస్టు 10— యూనియన్‌లో సంస్థానాల ప్రవేశానికి సిద్ధపరచబడిన నియమావళిలో నేమి, యూనియన్‌తో సంస్థానాధీశులకు జరగవలసిన యధారీతి ఒడంబడికలలోనేమి సంస్థానాధీశులు కోరిన షరతులన్నీ పొందుపరచబడ్డవి కాబట్టి, ఇక వాటిలో సవరణలు జరుగబోవని స్టేట్ శాఖవారు తెలిపినట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

యూనియన్‌లో చేరని సంస్థానం తన ప్రజలపైన, పరిసరాలలోని చిన్న సంస్థానాలపైన దౌర్జన్యం జరిపిన పక్షంలో ఇండియన్ ప్రభుత్వం జోక్యం కలిగించుకో[illegible]టు.

ఈ సందర్భంలో ఇండోర్ ప్రభుత్వం నియమావళిలో కొన్నిమార్పులు చేయాలని స్టేట్‌శాఖను కోరినట్లు, స్టేట్‌శాఖ దానికి అంగీకరించినట్లు ఇండోర్ పత్రికలు ప్రకటించిన వార్తలు నిరాధారమైనవని న్యూఢిల్లీ వర్గాలు అన్నాయి అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఇండోర్ మహారాజా అయితేనేమి, సంస్థాన ప్రధాని మిస్టర్ హార్టన్ అయితేనేమి ఇటీవల ఢిల్లీవచ్చినప్పుడు ఈ సందర్భమై స్టేట్‌శాఖతో సంప్రతించనే లేదని తెలవబడింది. ప్రవేశ నిబంధనావళిలోను, యధారీతి ఒడంబడికలలోను సంస్థానాల కోర్కెలు పూర్తిగా తీర్చబడినవి కాబట్టి ఇకమీద ఏలాటి మార్పులు జరుగబోవని స్పష్టపరుపబడిందట.

ఇండోర్, ఆగస్టు 15 వ తేదీలోగా ఇండియన్ యూనియన్‌లో చేరకపోతే, యధారీతి ఒడంబడికలవల్ల కలుగగల లాభాలు దానికి వుండబోవట. అంతే, ఆగస్టు 15 వ తేదీ తర్వాత ఇండియన్ యూనియనుకు, ఇండోరుకు సంబంధ బాంధవ్యాలు వుండవు దీనిఫలితంగా సంస్థానానికి చాలానష్టం కలుగనున్నది.

### ఇండియా ప్రభుత్వం జోక్యం

ఇండియన్ యూనియన్‌లోచేరకుండా, ఆగస్టు 15 వ తేదీ తర్వాత స్వతంత్రంగా వుండదలచిన సంస్థానాలు సంస్థానాధీశుల స్వార్థంకోసం, జాతి [illegible]కోసం, చిన్న సంస్థానాలపైన నేమి, ప్రజాప్రాముఖ్యాన్ని అణచివేయడానికైతేనేమి దౌర్జన్యానికి పూనుకొనేపక్షంలో చిన్న సంస్థానాలను, సంస్థానప్రజలను ఆదుకొనడానికి ఇండియన్ ప్రభుత్వం తగిన సాధనసంపత్తితో సిద్ధంగావుందని తెలుపుతూ సంస్థానసైనికాధికారులకు రహస్యంగా ఆజ్ఞలు పంపబడ్డవని ఇండోర్ నుంచి వార్తలువస్తున్నవి. ఇండోర్ ప్రభుత్వం ప్రజాక్షేమానికి, సంస్థాన క్షేమానికి భంగకరంగా జాతీయ ప్రతికూల విధానాన్ని అనుసరిస్తున్నదని ఈ సందర్భంలో స్పష్టపరుపబడింది.

### దేవాస్, ధార్ సంస్థానాలకు రహస్యలేఖ

#### ఇండియన్ యూనియన్‌లో చేరవద్దని

(మన ప్రత్యేక విలేఖరి)

ధార్, ఆగస్టు 9— ఇండియన్ యూనియన్ ప్రవేశనియమావళిలో సంస్థానాధీశుల ఇష్టప్రకారం సవరణలు జరపని పక్షంలో కాశ్మీర్, భోపాల్, ఇండోర్, హైదరాబాద్ మొదలైన సంస్థానాలు నియమావళిలో సంతకాలు చేయబోవని ఈ సంస్థానాధీశులు సెంట్రల్ ఇండియాలోని దేవాస్ (జూనియర్) ధార్ సంస్థానాధీశులకు పంపిన [illegible] లేఖ [illegible] లభించింది.

ఆ లేఖ [illegible]— "[illegible] సంబంధ బాంధవ్యాలు [illegible]

(మిగతా 3 వ పేజీలో)

## "తిరిగి దేశం సమైక్యం కావడం తథ్యం": శ్రీమతి సరోజినీదేవి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఆగస్టు 10— నేడు విభజించబడుతున్న భారతావని తిరిగి సమైక్యం కాగలదని, వారు సరిహద్దు రాష్ట్రవాసులైనా, బెంగాల్ వాసులైనా వారి హృదయస్పందనం ఒక్కటేనని, వారిమధ్యగల ప్రేమాతిశయాలు అవిభేద్యమైనవని, యు. పి. తాత్కాలిక గవర్నర్‌గా నియమించబడిన శ్రీమతి సరోజినీదేవి, నేడు తన గౌరవార్థమై అఖిలభారత మహిళా సభవారు జరిపిన విందులో ఉపన్యసిస్తూ ఉద్ఘాటించింది. ఈ విందుకు ప్రభుత్వ సభ్యులు, రాయబారులు, ఇంకా అనేకమంది ప్రముఖులు వచ్చారు.

బిడ్డలవద్దకు తల్లివలె యు. పి. కి తాను వెళ్ళుతున్నానని, వారికిగల కార్యమైనా 31 రోజులవరకు మాత్రమే స్వీకరించడానికితాను ప్రధాని పండిట్‌తో కంట్రాక్టు చేసుకున్నాననివివరిస్తూ హిందూ ముస్లిం సంస్కృతులకు ఆవాసమైన యు. పి. లో తనకు చాలామంది స్నేహితులున్నారని, యు. పి. ప్రజలు వాస్తవంగా సమైక్యం కాగలరని తాను విశ్వసిస్తున్నానని శ్రీమతి సరోజినీదేవి అన్నది.

భారతదేశంలోని ఏ రాష్ట్రానికి చెందిన ప్రజలైనా సమైక్యం కాగలరని తాను విశ్వసిస్తున్నానని వివరిస్తూ, దేశ విభజన ప్రసక్తితెచ్చి, ఈవిభజన తాత్కాలికమైనదేనని రాజ్యాంగ శాస్త్రప్రవీణులు ప్రజలను విభజించజాలరని వివరిస్తూ శ్రీమతి సరోజినీదేవి ఇంకా ఇలా అన్నది:—

"నేడు భయంవల్లనో, విద్వేషంవల్లనో, పాపభావంవల్లనో ఈ విభజన జరిగింది. నేడు విడిపోతున్నవారు తిరిగి సమైక్యమౌతారు. అందుచేత భారతదేశాన్ని తిరిగి సమైక్యపరచడానికి దోహదమివ్వదగు వైఖరినే ప్రతివారు అవలంబించడం అత్యవసరం."

విందు ప్రారంభం కాగానే శ్రీమతి సరోజినీదేవిని ఆహ్వానిస్తూ శ్రీమతి రఘునందనశరణ్, శ్రీమతి హన్నాసేన్‌గారలు ఉపన్యసించారు.

## సంస్థానాల అభివృద్ధి నిరోధక వైఖరి

### ఇక సహించబోమని డాక్టర్ లోహియా హెచ్చరిక

(మన విలేఖరి)

[illegible], ఆగస్టు 10— "హింసతోను, బెదిరింపులతోను పోరాడిజనాబ్ జిన్నా పాకిస్థాన్ సంపాదించాడు. కాని, దీనిని మేము సహించలేము. అభివృద్ధిని నిరోధించే ఏ సంస్థానానికి ఇకమీద తలఒగ్గము." అని డాక్టర్ రామమనోహరలోహియా గతరాత్రి యవోట్మల్‌లో ప్రసంగించాడు.

సంస్థానప్రభుత్వాలు ద్రోహులని, స్వాతంత్ర్యం కోసం పోరాడే సంస్థానప్రజలు ద్రోహులుకారని లోహియా అన్నాడు.

హైదరాబాద్ సంస్థానం ప్రజాస్వామ్యానికి శత్రువు గనుక, దానిని రద్దుచేయాలని లోహియా ప్రజలను హెచ్చరించాడు. నిజాం సేనలు బేరార్‌పై దాడిజరిపేటట్టయితే కేంద్ర ప్రభుత్వ సేనలు ప్రతిఘటించగలవని శ్రీ శంకరరావ్‌దేవ్ ఇటీవలచేసిన ప్రకటనకు లోహియా విచారం ప్రకటించాడు. మన సత్యాగ్రహం, అహింసాత్మక నిరాయుధసేనే కిసాన్ మజ్దూర్ ప్రజా రాజ్యస్థాపనకోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని లొంగదీసిం దనడం మరువరాదని లోహియా హెచ్చరించాడు.

న్యూయార్కు, ఆగస్టు 10— లండన్ పాకిస్థాన్ హై కమీషనర్ కార్యాలయాన్ని ఏర్పాటు చెయ్యడంకోసం వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయ కార్యదర్శి మిస్టర్ ముయిజుద్దీన్ అహమ్మద్ నేడు విమానంపై లండనుకు బయలుదేరివెళ్ళాడు.

## ఇండియన్ యూనియన్‌లో చేరడానికి మైసూర్, కొల్హాపూర్, కథియవాడ్ సంస్థానాల నిర్ణయం

(మన విలేఖరి)

బెంగుళూరు, ఆగస్టు 10— మైసూరు సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరడానికి నిశ్చయించుకొన్నదని నేడు మైసూరు మహారాజా ప్రకటించాడు.

కథియవాడ్ సంస్థానాధీశులు, కొల్హాపూర్ మొదలైన దక్కన్ సంస్థానాధీశులు యూనియన్ ప్రవేశ నియమావళిపైన, యధారీతి ఒడంబడికపైన సంతకాలు చేశారు.

ప్రకటన వివరాలివి:— "మైసూరు మహారాజా మైసూరు సంస్థానంపైన తన సర్వాధికారాలు అమలుజరుపడంతోపాటు ఇండియన్ యూనియన్ ప్రవేశ నియమావళిని అమలుజరపడానికి 1947 ఆగస్టు 9 వ తేదీన ఇష్టపడ్డారు. ప్రవేశ నియమావళిలో పరిమిత పరిధిననుసరించి మాత్రమే ఇండియన్ అధినివేశ ప్రభుత్వం మైసూరు వ్యవహారాలలో జోక్యం కలిగించుకోగలదనే విశ్వాసంతో మైసూరు మహారాజా ఇందుమూలంగా ఇండియన్ యూనియన్‌లో చేరుతున్నారు."

### కొల్హాపూర్ సంస్థానప్రవేశం

కొల్హాపూర్, ఆగస్టు 10— కొల్హాపూర్ సంస్థానం ఇండియన్ అధినివేశంలో చేరడానికి అంగీకరించినదని, [illegible] రాజ్యాంగ పరిషత్తు సభలో పాల్గొనగలదని నేడు మహారాజా అధికారపత్రికా ప్రకటించారు. కొల్హాపూర్ సంస్థాన రాజ్యాంగ సలహాదారు శ్రీ ఎ. బి. లాతే కొల్హాపూర్ సంస్థానం పక్షాన రాజ్యాంగ పరిషత్తులో ప్రాతినిధ్యం వహించగలరని మహారాజా తన ప్రకటనలో వివరించాడు.

కొల్హాపూర్ సంస్థానవర్గంలో చేరిన దక్కన్ సంస్థానాలు— సవిజాకిన్, ముధోల్, జాట్, మిరజ్ (సీనియర్), కురుంద్వాడ్ (జూనియర్), జంఖండి, అక్కల్‌కోట్—కూడా ఇండియన్ అధినివేశంలో చేరడానికి అంగీకరించి యధారీతి ఒడంబడికలలో సంతకాలు చేశాయి.

### కథియవాడ్ సంస్థానాల అంగీకారం

న్యూఢిల్లీ, ఆగస్టు 10— నవానగర్ జాంసాహెబ్, తక్కిన కథియవాడ్ సంస్థానాధీశులతోపాటు, యూనియన్ ప్రవేశ నియమావళిలోను, యధారీతి ఒడంబడికలోను సంతకాలు చేశారు. ఈ [illegible] ప్రభుత్వం [illegible] తెలిపినట్టు తెలుస్తున్నది.

## ఖాయిదే ఆజం జిన్నా

### పాకిస్థాన్ ప్రజాపరిషత్తు అధ్యక్షునిగా ఎన్నిక

కరాచీ, ఆగస్టు 11— నేటి ఉదయం పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడుగా మిస్టర్ జిన్నా ఏకగ్రీవంగా ఎన్నుకొనబడ్డాడు, విపరీతమైన హర్షధ్వానులమధ్య మిస్టర్ జిన్నా అధ్యక్షపీఠాన్ని స్వీకరించాడు.

### తొలివార్తలు

కరాచీ, ఆగస్టు 10— పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తు సమావేశం నేడిక్కడ ప్రారంభమయింది. ("ఆంధ్రప్రభ" ఈ వార్తను నిన్ననే ప్రకటించింది, తక్కినవివరాలను నేడిక్కడ ప్రచురిస్తున్నాము.) సమావేశం అంత ఉత్సాహకరంగా లేదు. ఇండియన్ యూనియన్ రాజ్యాంగపరిషత్తు ప్రారంభసమావేశ దృశ్యాలలో లవలేశమైనా ఈ సమావేశంలో కనబడలేదు.

మిస్టర్ జిన్నా, తన సోదరిని వెంటబెట్టుకొని, పరిషత్తు సభాభవనంలో ప్రవేశించేటప్పుడు వేలకొద్దీ ప్రజలు స్వాగతం చెప్పారు. సమావేశం దాదాపు గంటన్నరసేపుమాత్రమే జరిగింది. పరిషత్తు తిరిగి రేపుసమావేశమవుతుంది. రేపటిసమావేశంలోనే మిస్టర్ జిన్నా రాజ్యాంగపరిషత్తుకు శాశ్వత అధ్యక్షుడుగా ఎన్నుకోబడుతాడు.

పరిషత్తు సమావేశం కాగానే, శ్రీ జోగేంద్రనాథ్ మండల్‌ను తాత్కాలికాధ్యక్షుడుగా ఎన్నుకోవాలని మిస్టర్ లియాఖత్ అలీఖాన్ ప్రతిపాదించాడు. ఖ్వాజా నజీముద్దీన్ ఈ ప్రతిపాదనను బలపరచాడు. అప్పుడు శ్రీ జోగేంద్రనాథ్ మండల్ హర్షధ్వానాలమధ్య లేచి, అధ్యక్షస్థానాన్ని అలంకరించాడు.

సమావేశ ప్రాముఖ్యాన్ని సూచిస్తూ శ్రీ జోగేంద్రనాథ్ మండల్ యిలా అన్నాడు:

"సభ్యులు, తమ హక్కులు, సౌకర్యాలతో, తమ విధులను, బాధ్యతలను కూడా గ్రహించాలి. మైనారిటీ ప్రజలకు ప్రభుత్వం రక్షణలు, సౌకర్యాలు కలిగించడంవల్ల, ప్రభుత్వం పట్ల వారు విశ్వాసంతో, బాధ్యతాయుతంగా మెలగవలసి వున్నది. కొత్తగా కేంద్రశాసనసభ యేర్పడేవరకు, శాసననిర్మాణం చేసేబాధ్యతకూడా ఈ పరిషత్తుమీద వున్నప్పటికీ, పాకిస్థాన్‌కు రాజ్యాంగనిర్మాణం చేయడమే ఈ పరిషత్తుకు ప్రధమ కర్తవ్యం."

తమ తమ అధికార పత్రాలను సమర్పించి, రిజిస్టర్‌లో సంతకం చేయవలసిందిగా, పరిషత్తు కార్యదర్శి మిస్టర్ బషీర్ అహమ్మద్ సభ్యులను ఆహ్వానించాడు. సిల్కుషేర్వాణీ, అచ్కన్‌లు ధరించి, మిస్టర్ జిన్నా సంతకం చేయడానికి బయలుదేరేసరికి సభ్యులందరు హర్షధ్వానాలు చేశారు. కెమేరాల సందడి ఎక్కువై పోయింది. మిస్టర్ జిన్నా సంతకం చేసిన తర్వాత నెమ్మదిగా నడచివెళ్ళి అధ్యక్షుడితో కరచాలనం చేశాడు. తర్వాత మిస్టర్ లియాఖత్ అలీఖాన్ రిజిస్టర్‌లో సంతకం చేశారు. శ్రీ కిరణ్ శంకర్‌రాయ్ సంతకం చేసినపుడు తిరిగి హర్షధ్వానాలు మిన్నుముట్టాయి. 69 మంది సభ్యులకు 62 మంది నేడు సంతకాలు చేశారు.

రాజ్యాంగ పరిషత్తు కొత్తగా నిబంధనలను యేర్పరచేవరకు, కేంద్ర శాసన సభా నిబంధనలను అనుసరించవలెనని సూచిస్తూ, మిస్టర్ లియాఖత్ అలీఖాన్ మొట్టమొదటి తీర్మానాన్ని ప్రతిపాదించాడు. అసెంబ్లీ విధానాలను నిర్ణయించడానికి కొన్ని నిబంధనలు అవసరమనీ, ఆ విషయమై పరిశీలించడానికి ఒక సంఘాన్ని నియమించేవరకు కేంద్రశాసనసభ నియమావళినే అనుసరిస్తే తీరిపోతుందనీ, మిస్టర్ లియాఖత్ అలీఖాన్ చెప్పారు. పరిషత్తు రోజూ వుదయం 10 గంటలనుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సమావేశమవుతుందని కూడా ఆయన చెప్పారు.

తను సమావేశానికి హాజరు కాని సమయాలలో అధ్యక్షస్థానం అలంకరించడానికి పరిషత్తులో నలుగురు సభ్యులను నియమించడానికి అధ్యక్షునికి (ఆయన ఎన్నిక అయిన తర్వాత) అధికారమిస్తూ మిస్టర్ లియాఖత్ అలీఖాన్ ప్రతిపాదించిన తీర్మానాన్ని పరిషత్తు ఆమోదించింది.

రేపటి వుదయం 10 గంటలవరకు సమావేశం వాయిదాపడింది.

పరిషత్తులో మొత్తం 69 మంది సభ్యులున్నారు. వారిలో, తూర్పు బెంగాల్ నుంచి 31 ముస్లిములు, 13 మంది సాధారణ స్థానాలనుంచి యెన్నుకోబడిన సభ్యులు; పశ్చిమ పంజాబ్‌నుంచి 12 మంది ముస్లిములు, ముగ్గురు హిందువులు, యిద్దరు శిఖ్ఖులు; సరిహద్దు రాష్ట్రంనుంచి ముగ్గురు ముస్లిములు, సింధ్ రాష్ట్రంనుంచి ముగ్గురు ముస్లిములు. సాధారణ స్థానంనుంచి యెన్నుకోబడిన ఒక సభ్యుడు; బెలూచిస్థాన్‌నుంచి ఒక ముస్లిం వున్నారు. మొత్తం 50 మంది ముస్లిములు 17 మంది హిందువులు, యిద్దరు శిఖ్ఖులు పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తులో సభ్యులుగా వున్నారు.

శ్రీ కిరణ్ శంకర్‌రాయ్, [illegible] గాంధీ టోపీలు ధరించి, [illegible] సమావేశానికి హాజరుకావడం ఒక గమనార్హమైన విషయం.

జాతీయ పత్రికా విలేఖరులు. విదేశీ పత్రికా విలేఖరులు కూడా అనేకమంది సమావేశానికి హాజరయారు. కాని, ప్రేక్షకస్థానాలు ఖాళీగానే వున్నవి. [illegible] మిస్ ఫాతిమా జిన్నా, [illegible] సమావేశానికి [illegible] పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తుకు మిస్టర్ జిన్నా అధ్యక్షునిగా ఎన్నుకోబడినట్టు ప్రకటించగలరు. అధ్యక్ష పదవికి ఆయన పేరు ఒక్కటే సూచించబడింది.

## రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెసుపార్టీ సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 10— రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెస్ పార్టీ అత్యవసర సమావేశం కాన్‌స్టిట్యూషన్ హాల్‌లో ఆగస్టు 14 వ తేదీ సాయంకాలం మూడుగంటలకు జరుగుతుందని, సభ్యులందరు ఈ ప్రకటననే నోటీసుగా భావించి సమావేశానికి హాజరుకావాలని కాంగ్రెస్ పార్టీ చీఫ్ విప్ శ్రీ సత్యనారాయణ్ సిన్హా ప్రకటిస్తున్నారు.

## రాజకీయ బాధితులకు మద్రాసు ప్రభుత్వం సహాయం

### తలకు అయిదు ఎకరాల మాగాని భూమి నివ్వదలచినట్టుగా ప్రకటన

### సహకారసేద్యాన్ని సాగిస్తే ఇంకా ఎక్కువ వసతులు

మద్రాసు, ఆగస్టు 11— స్వాతంత్ర్య భానూదయవేళ, స్వాతంత్ర్య సముపార్జనా సంగ్రామంలో తమ సర్వస్వాన్ని త్యాగంచేసిన, రాజకీయబాధితులకు బహుంకరణగా తలకు అయిదు ఎకరాల మాగానిభూమి నివ్వడానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయించినదని వివరిస్తూ మద్రాసు రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు నేడొక ప్రకటన చేశారు.

శ్రీ కళా వెంకట్రావుగారు చేసిన ప్రకటనపాఠమిది:—

"స్వాతంత్ర్య భానూదయమవుతున్నది. మహోత్కృష్టమైన స్వాతంత్ర్య సముపార్జనా సంగ్రామంలో అనేకమందిసోదరులుచేసిన అపార త్యాగాల ఫలితంగానే నేడు మనం సర్వ స్వతంత్ర ప్రజాస్వామిక రాజ్యాన్ని సంస్థాపించగలిగాము.

"ఈ త్యాగధీరులు చాలామంది నిరాడంబరంగా, స్వాతంత్ర్య సమర శంఖారావం వినబడగానే తమ సర్వస్వాన్ని త్యాగంచేసిన వారున్నారు. దేశభక్తి ప్రపూరితులను, స్వాతంత్ర్యయోధులను ఏదో రకంగా బహూకరించడం ప్రతిదేశానికి ఆచారం.

"అయితే, రాజకీయ బాధితులలో ఒక్కరుకూడా ఈ బహుమతులకోసం ఇంతవరకు కోరలేదంటే, వారు స్వచ్ఛందంగా ఇంతటి మహత్తర త్యాగాలను చేసినారంటే, వారి త్యాగశీలత గోచరిస్తుంది. నిజానికి వారేవిధమైన ప్రతిఫలాన్ని కోరడంలేదు.

ఈ స్నేహితులు అనుభవించిన అశేష సాధకబాధకాలకు ప్రతిఫలంగా వారిని ఏదో ఒక రకంగా బహూకరించాలని మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విధంగాచేయడం తన ప్రధాన కర్తవ్యమనికూడా మద్రాసుప్రభుత్వం భావించింది. అందుచేత వారికి కొంత భూమినివ్వడం ద్వారా, సంతృప్తికరంగా జీవించడానికి తగు ఉపాధిని వారికి కల్పించడానికి మద్రాసుప్రభుత్వం నిర్ణయించింది.

"రాజకీయ బాధితులకు ఏవిధంగా భూమి ఇవ్వబడగలదో వివరిస్తూ విడిగా మద్రాసు ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తున్నది."

"ఆ ప్రభుత్వ ప్రకటనకొక ఇంకా రెండు మాటలు చెప్పదలచాను. తమకు కావలసిన భూమిని నిర్ణయించమని ప్రభుత్వం ప్రకటించగలగడంవల్లోగా, ఆయా జిల్లా కలెక్టర్లకు రాజకీయ బాధితులు తమ కోర్కెను తెలియజేస్తూ అర్జీలు పంపుకోవాలని. ఈ విధంగా బహూకరించబడే భూములు అన్యాక్రాంతం చెయ్యబడడానికి వీలులేనట్టివని వివరించదలిచాను.

"ఈ విధంగా అర్జీలు పెట్టుకొనేవారికి భూములను ఎంచిపెట్టే విషయంలో కలెక్టరుకు సలహా నివ్వడానికి ఈ పంపకాన్ని నిర్దేశం చేయడానికి ఒక్కొక్కజిల్లాలో ముగ్గురు అనధికారులతో ఒక ఉపసంఘం నియమించబడుతుంది.

ఏ విషయంలోనైనా కలెక్టరుకు, అనధికార సంఘానికి అభిప్రాయభేదాలు పొడసూపినపక్షంలో అంతిమ నిర్ణయానికై ఈ విషయాన్ని ప్రభుత్వానికి నివేదించడానికి ఆ ఉపసంఘానికి సంపూర్ణాధికారం వుంటుంది.

ఏ ప్రాంతంలోనైనా చాలా బంజరుభూములు లభ్యం కాగలపక్షంలో, రాజకీయ బాధితులు ఒక సహకారసంఘంగా ఏర్పడి, అట్టి భూములు తమకు కొనసగలమని కోరినపక్షంలో, సహకారసేద్యాన్ని [illegible] పక్షంలో సలహాలివ్వడంలో నేను, కో ఆపరేటివ్ డిపార్టుమెంటు ద్వారా అప్పులు నిప్పించడం ద్వారా నేను, ఇదికొన్ని మినహాయింపుల ద్వారా నేను ఇట్టి సహకార సంఘాలకు ప్రభుత్వం ఇంకా సహాయం చేయగలదు.

[illegible] ఈ రాజకీయబాధితులు [illegible] వారి త్యాగానికి తగిన ప్రతిఫలంగా భావించగలరని మద్రాసు ప్రభుత్వం విశ్వసిస్తున్నది."

## సరిహద్దురాష్ట్రం గవర్నర్

### జార్జి కన్నింగ్‌హాం నియామకానికి గఫర్‌ఖాన్ తీవ్రనిరసన

పెషావర్, ఆగస్టు 10— ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ క్రిందివిధంగా ప్రకటించాడు:

"సర్ జార్జి కన్నింగ్‌హాంను పాకిస్థాన్ అధినేత ప్రభుత్వం సరిహద్దురాష్ట్రానికి మొదటి గవర్నరుగా నియమించడం అబ్బురమేమీకాదు. స్వాతంత్ర్య సంగ్రామంలో ధీరులైన పఠానులు చేసిన అపారత్యాగాల ఫలితాలను వారు పొందకుండా చేయడానికి, వారిపై బ్రిటిష్‌వారు ఆధికారం వుంచడానికి తీసుకు, బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు కుట్రలు జరుగుతున్నట్టు మేము ఇదివరకే సందేహించాము. ఇండియన్ యూనియన్ వారు తమ రాష్ట్రాల గవర్నర్ల నియామక సందర్భంలో ప్రజల అభిప్రాయం తీసుకున్నారు. కాని, మా రాష్ట్రం పూర్తిగా ఉపేక్షింపబడింది. ఇదిగాక, ఇండియన్ యూనియన్ గవర్నర్లుగా, విదేశ పరిపాలనను తొలగించడానికి పోరాడిన త్యాగులను నియమించగా, మారాష్ట్రంలో మాత్రం, పఠానుల స్వాతంత్ర్యాభిలాషను అణచడానికి పూర్తిగా పని చేసినసామ్రాజ్య వాదితత్వంపేరుకుపోయిన పింఛన్ పుచ్చుకొన్న తెల్లవాడు గవర్నర్‌గా నియమింపబడ్డాడు. పాకిస్థాన్ గవర్నరు జనరల్ పఠానును కాని, భారత దేశంలో 10 కోట్ల ముసల్మానులలో ఒక ముస్లిమునుకాని నియమించలేక పోయారా? నూతన పాకిస్థాన్ ప్రభుత్వం పాత బ్రిటిష్ కాలపు బ్రిటిష్ సామ్రాజ్యవాద ప్రభుత్వంకంటె భిన్నంగా వుండదని దీనిమూలంగా స్పష్టం కావడంలేదా,"

## అమృతసర్‌లో కర్ఫ్యూ

అమృతసర్, ఆగస్టు 10— గతరాత్రి అమృతసర్‌లోని వివిధ భాగాలలో కల్లోలాలు జరగడంవల్ల ఈ రోజు సాయంత్రం 3 గంటలవరకు నగరమంతటా కర్ఫ్యూ విధించబడింది.

ఏమంత ప్రమాదం జరగకపోయినా నగరంలో [illegible] ప్రాంతంలో రెండు బాంబులు ప్రేలడంవల్ల నలుగురు గాయపడ్డారు. ఇదే ప్రాంతంలో పోలీసులు తుపాకులను పేల్చడంవల్ల ఒకరు మరణించారు; ఒకరు గాయపడినారు.

నేడు మొత్తం నగరంలో ఐదు ఇండ్లు తగలబెట్టబడినవి.

## అమ్మకము

మావద్ద 22", 24", 25" సైజుల పిల్లరు ప్రెస్సులు, షెల్లర్లు, కాటాగుళ్లు తయారుగాయున్నవి. కావలసినవారు అడ్రస్సుకుయీ క్రింది వ్రాయకోరెదము:

ది నేషనల్ యింజనీరింగ్ వర్క్సు, భోదే అప్పారావు (పార్ట్‌నర్), కాకినాడ



## భారత స్వాతంత్ర్య దినోత్సవ కేలండరు

18"×12" అంగుళాల సైజులో 13 దేశీయ నాయకులతో వెలువడినది
100 కేలెండర్లు రు. 20/-
ఆర్డరుతో 25% అడ్వాన్సు పంపవలెను
జీవన్‌లాల ఏజెన్సీలు - రాజమండ్రి



అత్యంతసిద్ధమైన, అమోఘమైన మహాయుహిమా శ్రీకృష్ణ "చిత్రకోట ఆశ్రమ ఉబ్బసవ్యాధినివారణ బాటి". ఒక్క మోతాదును పౌర్ణమినాడు 31.8.47 వ తేదీని సేవిస్తే, ఉబ్బసం సంపూర్ణంగా నివారణ కాగలదు. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే స్పష్టంగా విలాసం వ్రాయాలి.

Manager,
MAHATMA NAGA BABA AYURVED,
Ashram P.O., CHITRAKOT, U.P.


## మా చందాదారులకు

1947 ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్య ఉత్సవ సందర్భంలో "ఆంధ్రప్రభ" విశేష సంచికను ప్రత్యేక వ్యాసాలతో, చిత్రాలతో ప్రచురిస్తున్నాము. ఈ సంచికను దినపత్రికతోబాటు మా చందాదారులకు అందజేస్తాము. దాని ఖరీదు అదనం. ఇదివరకు చెల్లించిన చందా మొత్తం నుండి జమకట్టుకోబడుతుంది.

మానేజర్.

## కలకత్తాలో తిరిగి పోలీసు కాల్పులు

### బెలియాఘాటలో లాటీలు

కలకత్తా, ఆగస్టు 10—

కలకత్తాలో నేడు జరిగిన మతకలహాలలో ఇద్దరు మరణించిరనీ 18 మంది గాయపడ్డారనీ అధికారులు రాత్రి 8.30 గంటలకు ఒక ప్రకటన చేశారు.

విన్నటి సంఘటనలలో గాయపడిన వారిలో ఇద్దరు నేడు ఆసుపత్రిలో మరణించారట.

బొరాలో 17 చోట్ల మతకలహాలు జరిగాయి. ముగ్గురుమాత్రమే గాయపడ్డారు. బెంగాల్ ప్రభుత్వం ఇలా ప్రకటించింది:

రాత్రి 10 గంటలవరకు, 12 చోట్ల మతకలహాలు జరిగినట్లు వార్తలు చేరాయి.

బెలియాఘాటలో 5 ఇండ్లు దగ్ధపరచబడినవి. రెండుచోట్ల లాటీలుకూడా జరిగాయి.

మూడు సందర్భాలలో పోలీసులు, మిలిటరీవారు 12 బాణాలు పేల్చారు.

## హిందూస్థాన్ రెడ్ ఆర్మీ

### బేరార్‌లో శ్రీమతి కమలాదేవిచే ప్రారంభోత్సవం

వర్ధా, ఆగస్టు 10—

హిందూస్థాన్ రెడ్‌ఆర్మీ వారు నిన్న యోట్‌మల్‌లో (బేరార్‌లో వుంది) బ్రహ్మాండమైన సమావేశం జరిపారు.

డాక్టర్ రామ్ మనోహర్‌లోహియా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. శ్రీమతి కమలాదేవి చటోపాధ్యాయ సభకు ప్రారంభోత్సవం జరిపింది. 20 వేలమంది జనసమూహంతో సభ క్రిక్కిరిసిపోయింది. శ్రీ మగన్‌లాల్ బగాడి, శ్యామ్‌లాల్, దండేకర్, తదితర సి. పి. సోషలిస్టునాయకులు సభకు హాజరయ్యారు.

సంస్థాన ప్రజల సమస్యా పరిష్కార సాధనకై సమైక్య పోరాటం జరపడానికి ప్రజలు సుశిక్షితులై వుండాలనీ, వాస్తవ సోషలిస్టు ప్రజా స్వామిక సంస్థాపనకు ప్రజల సహకారం అవసరమనీ శ్రీమతి కమలాదేవి ఉపన్యాస సందర్భంలో ఉద్ఘాటించింది.

## ఆకాశరామన్న ఉత్తరాలు

మద్రాసు, ఆగస్టు 11—

చెన్నరాష్ట్రంలోని యూరపియన్ ఉద్యోగులను బెదిరిస్తూ అనేకమంది "ఆకాశరామన్న" ఉత్తరాలు వ్రాస్తున్నారని తెలుస్తున్నది. ఈ సందర్భంలోనే తనకుచేరిన ఆకాశరామన్న ఉత్తరాన్ని ఒక అమెరికన్‌ఉద్యోగి ప్రభుత్వంవారికి పంపించాడట.

(1 వ పేజీ తరువాయి)

సలహా సంఘ సభ్యులకు విజ్ఞప్తిచేస్తూ డాక్టర్ రాజన్ ఇంకా ఇలా అన్నారు:

"శక్తివంచన లేకుండా ప్రభుత్వానికి ఇతోధికంగా తోడ్పడవలసిందని మిమ్మల్ని కోరుతున్నాను. మునుపెన్నడూ ఆహారాన్ని అధికంగా సేకరించవలసిన అవసరం ఎంతైనా వున్నది. ఆహారం మనకు లభించనినాడు మన మూడరం తిండిలేక మాడిపోవడం తప్ప గత్యంతరం మేమీ లేదు."

డాక్టర్ రాజన్ చెన్నచేసిన ఉపన్యాసం 4 వ పేజీలో


# ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1947 ఆగస్టు 12, మంగళవారం


## స్వాతంత్ర్య భానూదయవేళ - 6

అన్నిరోజు లెట్టివో, పండుగరోజు లట్టివే. ఒకరోజు పండుగరోజు కావడానికి దానికి మనం ఆపాదించుకునే ప్రత్యేకతే కారణం; దానికి మనం సమకూర్చుకునే విశిష్టతే కారణం.

ఇదే శకాలకుకూడా వర్తిస్తుంది. ఒకటి పాత శకం కావడం, మరొకటి కొత్తది కావడం, ఒకటి అంధకారభరితమైనది కావడం, మరొకటి మహోజ్జ్వలమైనది కావడం, కాలగతిపై ఆధారపడి వుండదు. శకాల స్వరూపాన్నీ, స్వభావాన్నీ నిర్ణయించేది కేవలం మానవప్రయత్నమే.

మానవుడు మార్పు చెందనంత వరకు అది పాత శకం; మార్పు చెందితే అది నవశకం. అతడు అభ్యున్నతి పథాల మెట్టితే, అది మహాశకం; అధోగతిపాలైతే అది హైన్యశకం.

ఆగస్టు 15 వ తేదీతో ఒక పాత శకం అంతరించి, ఒక కొత్తశకం ప్రవేశిస్తున్నదని విశేషానంద సంభ్రమోద్వేగాలను చెందుతున్న మనమందరం ఈ విషయాన్ని విస్మరించరాదు.

అప్రయత్నంగా మనకు రాజకీయ స్వాతంత్ర్యం లభించనట్టే, మనం నూతన జీవితాన్ని ప్రారంభించనిదే నవశకం ప్రవేశించబోదు.

బానిస బ్రతుకుకు, స్వాతంత్ర్య జీవితానికి ఎంతో అంతరం కలదు.

స్వాతంత్ర్యంవల్ల కొన్నిహక్కులు సిద్ధించడంతోపాటు ఎన్నో బాధ్యతలు సంక్రమించగలవు. వాటిని గుర్తెరిగి, తదనుగుణ్యంగా వర్తించగలిగితేనే మనకు వాస్తవంగా స్వాతంత్ర్యం లభించినట్టు.

స్వాతంత్ర్యసంసిద్ధితో ముఖ్యంగా మనలో మానసిక విప్లవం రావాలి. పూర్వపుపద్ధతులపై ఆలోచించడం మనం మానినప్పుడే, పూర్వపద్ధతిని వర్తించడాన్ని మానగలగడం సాధ్యపడుతుంది.

ఒకడు ఎక్కువ, మరొకడు తక్కువ, ఒకడు యజమాని, మరొకడు బానిస—ఇట్టి భావాలు మనలో లోతుగా వ్రేళ్లు తన్ని వున్నాయి. వీటిని పూర్తిగా తొలగించివేస్తేనేగాని, మనకు అభివృద్ధి లేదు; అభ్యుదయం లేదు.

మనలో పాతభావాల ప్రాబల్యానికి మనం నిత్యం చేసే అనేక పద ప్రయోగాలే తార్కాణం.

"శ్రీ జిల్లా కలెక్టర్ గారు", "శ్రీశ్రీశ్రీ జమీందారువారు", "చిత్తగించండి", "దివ్యచిత్తానికి తేవాలి" "పలానావారి విన్నపాలు", "చేసుకునే మనవి ఏమనగా"—ఈ విధంగా మర్యాద అనుకుని, ఒకరికి లేనిపోని అధిక్యత నివ్వడం, మనం లేనిపోని న్యూనత ఆపాదించుకొనడం—ఇది పరిపాటి అయిపోయింది. ఈ దురభ్యాసానికి స్వస్తి చెబితేనే, సర్వజనులకు సమాన స్వత్వాలతో, సమస్త పౌరులకు సమానావకాశాలతో సముజ్జ్వలమైన నూతన సాంఘిక వ్యవస్థ అవతరించడం.

"పెట్టి పుట్టినవాడు", "పూర్వజన్మ సుకృతం" మొదలైన భావాలు కూడా ప్రజాస్వామిక సిద్ధాంతాలకు విరుద్ధమైనవే. స్వతంత్ర దేశంలో—ప్రజాస్వామిక రాజ్యంలో—ప్రతి ఒక్కడు పెట్టి పుట్టినవాడే కావాలి; ప్రతి ఒక్కడు పూర్వజన్మలో సుకృతం చేసుకున్నవాడే కావాలి. ఒకనికి భోగభాగ్యాలు, మరొకనికి మర్కర దారిద్ర్యం లలాట లిఖితాలని నమ్మేదికాని— చెప్పేదికాని—స్వతంత్రదేశం కాదు; ప్రజాస్వామిక సంఘంకాదు.

ఈ అన్ని విషయాలను గుర్తించిన పక్షంలో మనలో ఆగస్టు 15 వ తేదీతో ఎంతటి తీవ్ర మానసిక విప్లవం జరగాలో సుబోధం కాదా?

## యూరపియన్లతో మైత్రిగా వుండాలి

### ప్రజలకు మద్రాసు ప్రభుత్వం ఉద్బోధ

మద్రాసు, ఆగస్టు 11—

మద్రాసు రాష్ట్రంలోని కొందరు యూరపియన్ పౌరులకు "మీపై దౌర్జన్యప్రయోగం జరుపుతాము" అని బెదిరిస్తూ ఆకాశరామన్న వుత్తరాలు వచ్చినట్లు ప్రభుత్వానికి విజ్ఞాపనలు పంపబడ్డాయి.

వీటిలో ఒక విజ్ఞాపన అమెరికన్ కన్సలేట్ నుంచి వచ్చింది.

ప్రజలు యూరపియన్ పౌరులతో సద్భావం కలిగివుండాలనీ, యూరపియన్ పౌరులు ఆగస్టు 15 వ తేదీ పిమ్మట కూడా ఈ రాష్ట్రంలో వుండగలరని ప్రభుత్వం ఈ క్రిందివిధంగా ప్రకటిస్తున్నది.

ఆగస్టు 15 వ తేదీన ఇండియా ప్రభుత్వాధికారం ఇండియన్లకు అప్పగించబడిన తరువాత ఇండియాలో యూరపియనులు వుండరని ప్రజలలో కొన్నివర్గాలలో అభిప్రాయ మేర్పడినట్లు ప్రభుత్వానికి తెలియవచ్చింది. ఈ అభిప్రాయం పొరపాటు. అసలు సంగతి ఇది:

ప్రభుత్వోద్యోగాలలోవున్న కొందరుయూరోపియనులు ఆగస్టు 15 వ తేదీలోగాని, ఆనాడుగాని పదవులనుంచి పంపివెయ్యబడవచ్చు. లేదా రిటైరుకావచ్చు. అయినప్పటికి వ్యాపారాలలోను, ఇంకా ప్రభుత్వోద్యోగాలలోను, ఇంకా ఇతర వ్యాపారాలలోనుగల యూరపియనులు ఇండియాలోనేవుంటారు. మామూలు ప్రకారం వారు తమ తమ పనులు చేసుకొంటూవుంటారు.

"ఈ దేశంలోవుండగల యూరపియనులకు, ఇండియనులకు అత్యంతమైత్రి వుండగలదని ప్రభుత్వం గట్టిగా ఆశిస్తున్నది."

## "ప్రస్తుత ప్రభుత్వం చేతకానిది"

### డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా విమర్శ

"ఆహారపరిస్థితిని, బట్టలపరిస్థితిని చక్కబరచలేకపోతున్నది"

వర్ధా, ఆగస్టు 10—

కాంగ్రెస్ సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామ్ మనోహర్ లోహియా నేటి సాయంత్రం బహిరంగసభలో ఉపన్యసిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం చేతకానిదనీ, ఆహారపరిస్థితిని, బట్టల పరిస్థితిని చక్కబరచలేక పోతున్నదనీ అన్నారు.

దేశంలో ఆహారానికి, బట్టలకు కొరతయేర్పడడం గురించి చెబుతూ యిలా అన్నారు.

"బట్టల ఎగుమతిని నిల్పివేసినట్లయితే దేశంలో కోరెడు బట్ట వుండగలదు. అయితే, ఆహారపదార్థాలను దిగుమతి చేయించే నిమిత్తం ఎగుమతిచేసే బట్టనుమాత్రం నిల్పకూడదు."

భారతసంస్థానాల ప్రసక్తితెచ్చి లోహియా ఇలా అన్నాడు:

"బేరార్ సమస్యవంటి సమస్యల్ని మాత్రమే పరిష్కరించుకోగలగడం మాత్రంకాక, దేశద్రోహకరంగా ప్రవర్తిస్తున్న సంస్థానాల ఆటలు సాగకుండా ప్రజలు చెయ్యగలరు.

## ఋణవిముక్తికి కొత్తఋణాలు

### నిజాం నాన్‌గెజిటెడ్ ఉద్యోగులకు ప్రభుత్వం మంజూరు

హైదరాబాద్, ఆగస్టు 9—

నిజాం సంస్థానంలోని నాన్ గెజిటెడ్ ప్రభుత్వోద్యోగుల ఋణవిముక్తి పొందడానికి తక్షణ సహాయంక్రింద అరునెలల జీతాన్ని నిజాం ప్రభుత్వం మంజూరుచేసింది అయితే, ఈమొత్తం వేయిరూపాయలవరకే మంజూరు చేయబడింది.

రూ 250 ల లోపు జీతంవున్న ఉద్యోగులకు మాత్రం ఈ అప్పు మంజూరు చేయబడింది.

ఈ ఋణాన్ని నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు 60 వాయిదాలలో చెల్లించాలి. నూటికి రు 3-8-0 చొప్పున వడ్డీనికూడా వసూలు చేయబడుతుంది.

తమ వాంఛలు తీర్చనిపక్షంలో సమ్మె చేస్తామని నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు మొదట ప్రకటించి తిరిగి ఆగస్టు 8 న ఆ సమ్మెను వాయిదా వేసినట్లు "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

అయితే, అప్పులతీర్చుకొనే నిమిత్తం ధనరూపంలో తక్షణ సహాయం మంజూరు చేయమని తమ వాంఛితాలలో ఒకటిగా వారు ప్రభుత్వాన్ని కోరారట.

## మంచూరియాలో సైన్య సమీకరణ: చైనీస్ తీవ్రతర ప్రతిఘటన

### కమ్యూనిస్టు అధికారుల ఉత్తరువు

షాంగై, ఆగస్టు 10—

15 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాల వయస్సు లోపునగల దృఢగాత్రులైన స్త్రీ పురుషులందరను సైన్యంలోనికి సమీకరిస్తూ మంచూరియాలోని చైనీస్ కమ్యూనిస్టులు ఒక ఉత్తరువు చేసినట్లు ఇక్కడకు నేడుచేరిన ప్రభుత్వవర్తమానాలు తెలుపుతున్నది.

చైనా అంతటా సర్వసైనికసమీకరణ చెయ్యాలని ప్రతిపాదిస్తూ చైనీస్ ప్రభుత్వం ఈమధ్య చేసిన ప్రకటన ఇది ఎదురెత్తుగా పెక్కుమంది భావిస్తున్నారు.

సైనిక శిక్షణను పర్యవేక్షించడానికి హార్బిన్‌లో ఒక సైనికోద్యోగుల సంఘం ఏర్పాటు చెయ్యబడింది.

ఉభయపక్షాలు ఎంతగా సమీకరణ పద్ధతులను ఆచరణలో పెట్టుకొన్నప్పటికీ, ఆయుధ సామగ్రి విషయంలో వ్యత్యాసం ఉన్నంతకాలం పెద్దఎత్తున యుద్ధం సాగడానికి అవకాశంలేదని షాంగైలోని తటస్థ రాజ్యపరిశీలకులు అన్నారు.

హోపే, జెహోల్, చహార్ రాష్ట్రాల గవర్నర్లు పీకింగ్, టీన్‌ట్సీన్‌ల మేయర్లు జనరలిస్సిమో ఛాంగ్ కై షేక్ ప్రధానకార్యాలయంలో కలుసుకొని ఉత్తర చైనాలో సైనిక, సివిల్ ప్రభుత్వాలను బలపరచదగు విధానాలను గురించి చర్చించారు.

### యూలిన్‌పై చైనీస్ కమ్యూనిస్టుల ముట్టడి

ఉత్తర షాన్సీరాష్ట్రంలో ఆయువుపట్టువంటి నగరమైన యూలిన్‌పై చైనీస్ కమ్యూనిస్టు సైన్యాలు ముట్టడులు జరుపుతున్నవని తెలుస్తున్నది.

నగరానికి నైరుతిదిక్కుగా వున్న బలాలతో తన సేనలను మిలాఖత్ చెయ్యడానికి చైనీస్ కమ్యూనిస్టు సేనాని జనరల్ పెంగ్‌చే యత్నిస్తున్నాడు.

చైనీస్ కమ్యూనిస్టు సేనలు ఓంప్రథమంగా యూలిన్‌పై ఆగస్టు అయిదవతేదీన ముట్టడి జరిపినవనీ, రెండురోజుల పోరాటానికి పిమ్మట నగరద్వారాలదగ్గర నగరంలోని ప్రభుత్వ సేనలచే చెదరగొట్టబడినవనీ ప్రభుత్వ అనుకూల వర్గాలవారు అన్నారు.

## ఆగస్టు 15 నుంచి మనకు రాబోయేది స్వరాజ్యంగాని, స్వాతంత్ర్యంకాదని

### కాంగ్రెస్‌పై జయప్రకాశ్ విమర్శ

అహమ్మదాబాద్, ఆగస్టు 10—

"దేశంలో స్వాతంత్ర్య దినోత్సవం జరపడం సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లు ప్రజలలో సంతోషం కలిగించడం లేదు. గత 20 సంవత్సరాలనుంచి లక్షలకొలది ప్రజలు జెయిళ్ళకు వెళ్ళడం ఆగస్టు 15 వ తేదీనుంచి రాగల 'స్వరాజ్యం' కోసం కాదు" అని సోషలిస్టుపార్టీ నాయకుడు జయప్రకాశ్ నారాయణ నేడు బహిరంగ సభలో ఉద్ఘాటించాడు.

జయప్రకాశ్ ఇంకా యిలా అన్నాడు:

గత కొంది నెలలుగా దేశంలో జరుగుతున్న సంఘటనలనుబట్టి, దేశం విధ్వంసం చెయ్యబడుతున్నట్లు కానవస్తున్నది. బ్రిటిష్‌వారితో వైరాలగవలసిందని చెప్పడానికిమారుగా నాయకులు బ్రిటిష్‌వారు తయారుచేసిన దేశవిభజన ప్రణాళికను అంగీకరించారు. నాయకులు గాంధీజీ సలహాను పాటించలేదు.

"దేశంలో మరొక స్వాతంత్ర్యసమరం జరగడంవలన సంభవించివుండే నష్టం, మతకలహాల మూలంగా దేశానికి సంభవించిన నష్టంలో పదవ వంతైనా వుండదు.

"దేశవిభజన మూలంగా కొంతకాలంలో ఇంకా విభజనలుజరిగి, అంతఃకలహాలు విజృంభించగలవు. హిందూ, ముస్లింరాజ్యాలను స్థాపించాలనే కోరికలమూలంగా దేశమంతా జ్వాలామయం కాగలదు. ఇందుమూలంగా, హిందూ ముస్లిం రాజ్యాలు యేర్పడకపోవడమేకాక, విదేశ పాలన పునస్థాపించబడగలదు.

"ప్రస్తుతం సాధించబడిన విజయం కొలది సంవత్సరాలలో గతిస్తుంది.

"భారత సంస్థానాలలో హిందూ పరిపాలన, ముస్లిం పరిపాలన కూడా కలవు. కాని, వాటిలో స్వాతంత్ర్యం మాత్రం సున్న.

"స్వాతంత్ర్యాన్ని పొందిన పిమ్మట నూటికి నూరుపాళ్ళు పేదప్రజలు స్వరాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నాలు చెయ్యాలి."

"ఆకలితో బాధపడుతున్నవారికి అన్నంపెట్టి, కట్ట గుడ్డలేనివారికి బట్టయివ్వాలి. బ్రిటిష్‌వారి ప్రాబల్యం అంతరించినపిమ్మట దేశంలోగల సాంఘిక దురాచారాల్ని రూపుమాపాలి.

"పీడప్రజలచే స్వరాజ్యాన్ని స్థాపించడం మూలంగా హిందూస్థాన్, పాకిస్థాన్‌లు తిరిగి కలియగలవు. కాని, అందుకు బదులుగా ఈరెండు యూనియనులలో పగ సాధించాలనే తలంపు వుంటే రెండూ కూడా నాశనం కాగలవు.

"ప్రపంచం సోషలిజం దిశగా పురోగమిస్తున్నది. కాంగ్రెస్‌వారు సోషలిస్టు వినాదాలను చెయ్యడం మాత్రమే చాలదు. వారు సోషలిజాన్ని ఆచరణలో పెట్టాలి.

"కాంగ్రెస్‌వారు పెట్టుబడిదారుల కంట్రోలును తొలగించకపోతే, స్వాతంత్ర్య సమరాన్ని సాగించిన కాంగ్రెస్ సోషలిస్టు పార్టీవారు శాసన సభలలో ప్రతిపక్షంగా నిలిచి, ప్రజలబలంతో అధికారాన్ని వశపరుచుకోగలరు.

"రాష్ట్రాలలో కాంగ్రెస్ పరిపాలన 93 వ సెక్షన్ పరిపాలనను పోలివుంది. కొన్ని విషయాలలో అంతకంటెకూడా అధ్వాన్నంగావుంది.

అధికాహారోత్పత్తి వుద్యమం దేశంలో క్షామ పరిస్థితి కల్పించింది. ఉరితీయగలమని కాంగ్రెస్‌వారు బెదరించిన బ్లాక్‌మార్కెట్ వర్తకులు ఇంతకుముందుకంటె బాగుపడుతున్నారు.

కలెక్టర్ల మాటలప్రకారం నడుస్తున్న కాంగ్రెస్ మంత్రులు దేశమంతటా సామ్యవాద విప్లవంతేగల యువకుల సహాయం పొందాలి.

"కాంగ్రెస్ క్షీణించుచున్నది అందుచేత వారు అనుసరించే మార్గాల్ని మానుకోనైనా మానుకోవాలి. లేదా, మార్చుకోనైనా మార్చుకోవాలి."

మద్రాసు, ఆగస్టు 11—

దక్షిణభారత లిబరల్ ఫెడరేషన్ (జస్టిస్‌పార్టీ) కేంద్రకార్యవర్గం నిన్న సాయంకాలం మెమోరియల్‌హాల్‌లో సర్ పి. టి. రాజన్ అధ్యక్షతక్రింద సమావేశమై ఆగస్టు 15 విదేశపరిపాలనకు స్వస్తి చెప్పే శుభదినంకావడంచేత తమపార్టీవారు ఆనాడు జరిగే స్వాతంత్ర్యదినోత్సవాలలో పాల్గొనవచ్చునని తీర్మానించింది.

రాష్ట్రప్రయుక్త రాష్ట్రాలనిర్మాణనిపై పార్టీ సభ్యులు తక్షణకర్తవ్యాలు తీసికోవాలని కార్యవర్గం కోరింది.

## సూడాన్ స్వాతంత్ర్యోద్యమం

### భద్రతాసంఘానికి సూడాన్ ప్రతినిధుల రాయబారం

లేక్ సక్సెస్, ఆగస్టు 11—

నేడు మిత్రరాజ్య సమితి భద్రతాసంఘంలో బ్రిటన్‌కు వ్యతిరేకంగా ఈజిప్టుచేసిన ఫిర్యాదుపై విచారణ తిరిగి కొనసాగించబడుతుంది. ఈ సందర్భంలో సూడాన్ నుంచి రెండు పరస్పర విరుద్ధాశయాలు గల రాజకీయ పక్షాల ప్రతినిధులు విమానంలో న్యూయార్క్‌కు బయలుదేరారు. ఈ సూడాన్ రాజకీయ పక్షాలు రెండింటిలోను ఒకటి సూడాన్ ఈజిప్టుతో కలిసివుండాలని, మరొకటి సూడాన్ విడిపోయి స్వతంత్రంగా వుండాలని వాదిస్తాయి.

సూడాన్ ఈజిప్టు పరిపాలనక్రిందే స్థానిక స్వపరిపాలనాధికారంగల భాగంగా వుండాలని వాదించే సూడాన్ అషిగ్గా పార్టీనాయకుడు ఇస్మాయిల్ ఎల్. అజారీ కైరోనుంచి న్యూయార్క్‌కు బయలుదేరాడు. సూడాన్ "స్వాతంత్ర్యోద్యమ" పక్షానికి చెందిన ఇద్దరు ప్రతినిధులు సూడాన్ సర్వస్వతంత్ర రాజ్యంగా వుండాలని వాదించేనిమిత్తం ఇంతకుముందే అమెరికా రాజధానికి ప్రయాణమై వెళ్ళారు.

సూడాన్ స్వాతంత్ర్యోద్యమపక్షంవారు, తన ప్రతినిధులువచ్చి తమ వాదాన్ని వినిపించేవరకు భద్రతాసంఘంలో నేటి ఈజిప్టు ఫిర్యాదు విచారణను వాయిదా వెయ్యవలసిందని కోరుతూ మిత్రరాజ్యసమితి సెక్రటరీ జనరల్‌కు నేడొక కేబుల్ పంపించారు.

ఆ కేబుల్‌లో ఇలా వున్నది:

"భద్రతాసంఘంలో ఈజిప్టు ప్రధాని నొక్రాషీ పాషాచేసిన ప్రకటనలో సూడాన్ ప్రజల చరిత్రను గురించి, వారి ఆశయాలను గురించి వాస్తవ పరిస్థితులు బుద్ధిపూర్వకంగా కప్పిపుచ్చబడ్డాయి. ఈజిప్టు తన సామ్రాజ్యాన్ని విస్తరింప జేసుకొనే వుద్దేశంతో నైలులోయను తన రాజ్యంలో కలుపుకోడానికి ప్రయత్నిస్తున్నది.

"అపహరించబడిన తమ పూర్వ స్వాతంత్ర్య, సౌభాగ్యాలను అంతర్జాతీయ న్యాయసంస్థ ద్వారా గాని, ఇతర సాధనాలచేతగాని తిరిగి సంపాదించుకోవాలన్నదే సూడాన్ ప్రజల ప్రబల వాంఛ"

"సూడాన్‌పై ఈజిప్టు, బ్రిటన్‌లకు సమిష్టి పరిపాలనాధికారాన్ని ప్రసాదించిన 1899, 1936 సంవత్సరాలనాటి సంధులను మేము నిరాకరిస్తున్నాము. అవి మా సమ్మతం లేకుండా మాపై పరిపాలన సాగించడానికి ఈజిప్టు, బ్రిటన్‌లు చేసుకొన్న అక్రమ సంధులు."

సూడాన్ స్వాతంత్ర్యోద్యమ ప్రతినిధులు ముగ్గురు ఇంతకుముందే న్యూయార్క్‌లో వున్నారు. ఇప్పుడు మరొక ఇద్దరు ప్రతినిధులు, సద్దీక్ ఎల్ మాహ్దీ, జిల్లా జడ్జీ మహమ్మద్ సాలె షాంగేటీ అక్కడకు వెళుతున్నారు.

## రాజాజీకి సన్మానం

న్యూఢిల్లీ, ఆగస్టు 10—

పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా నియమించబడిన శ్రీ సి. రాజగోపాలాచారిగారి గౌరవార్థం ఇక్కడ నేటిసాయంకాలం రక్షణశాఖాసభ్యుడు సర్దార్ బలదేవ్‌సింగ్, గనులశాఖాసభ్యుడు మిస్టర్ సి. హెచ్. భాభా చేసిన సన్మానానికి అతిథులు 1,000 మందికిపైగా హాజరయారు.

ఈ సన్మానానికి వచ్చిన ప్రముఖులలో పైప్రాయి, లేడీ మౌంట్‌బాటెన్, పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, ఇతర తాత్కాలిక ప్రభుత్వ సభ్యులు, విదేశరాయబారులు, శ్రీమతి సరోజినీనాయుడు, ఇంకా పెక్కుమంది సివిల్, మిలిటరీ అధికారులు వున్నారు.

## భారతదేశ భావి రక్షణ

### ఆగస్టు 15 వ తేదీనాడు ఇండియా, పాకిస్థాన్ సంయుక్త రక్షణ సంఘ సంస్థాపన

### గవర్నర్ జనరల్ జారీచేసిన ఆరు కొత్త ఉత్తరువులు

న్యూఢిల్లీ, ఆగస్టు 10—

1947 నాటి సంవత్సరం భారత స్వాతంత్ర్య చట్టంలోని నిబంధనలను అనుసరించి, గవర్నర్ జనరల్ నేటి సాయంత్రం ఆరు వుత్తరువులను జారీచేశారు. సంయుక్త రక్షణ సంఘం అధికారాలను, దేశవిభజనవల్ల హైకోర్టుల జూరిస్‌డిక్షన్‌లో కలుగగల మార్పులను ఈ వుత్తరువులు నిర్వచిస్తున్నవి.

అసలు దావాలలోకానీ, అప్పీల్ దావాలలోకానీ, యితర జూరిస్‌డిక్షన్‌లలోకానీ, కొత్త డొమినియన్‌లు మార్పులు చేసేవరకు ప్రస్తుతం వున్న శాసనాలే అమలులో వుంటాయని ఈ వుత్తరువులు నిర్వచిస్తున్నవి.

తగు అధికారాలుగల శాసనసభకానీ, యితర అధికారాలు కానీ, ఆగస్టు 15 వ తేదీనో, ఆతర్వాతనో చేయగలిగే నిబంధనలకు లోబడే హైకోర్టులకు సంబంధించినంతవరకు, ఈవుత్తరువులు వర్తిస్తాయి.

బెంగాల్, పంజాబ్‌ల హైకోర్టులకు సంబంధించిన వుత్తరువుల ప్రకారం, రెండు కొత్త హైకోర్టులు (తూర్పు బెంగాల్‌కు ఒకటి, పశ్చిమ పంజాబ్‌కు ఒకటి) నెలకొల్పబడినాయి.

సంయుక్త రక్షణ సంఘానికి సంబంధించిన వుత్తరువులలో, 1948 సంవత్సరం ఆగస్టు 1 వ తేదీలోపల ఏదో ఒక నిర్ణీతమైన తేదీ వరకు ఈ వుత్తరువులు అమలులో వుంటాయని, ఇండియా గవర్నర్ జనరల్; పాకిస్థాన్ గవర్నర్ జనరల్ కలిసి వుత్తరువులు చేయవచ్చునని పేర్కొనబడింది.

ఈ వుత్తరువుల పూర్తి పాఠం కింది విధంగా వున్నది:

1947 వ సంవత్సరం సంయుక్త రక్షణసంఘం వుత్తరువు:— 1947 వ సంవత్సరపు భారత స్వాతంత్ర్య చట్టంలోని 9 వ సెక్షన్, 1 వ సబ్-సెక్షన్ వల్ల సంక్రమించిన అధికారాలను వినియోగించడంలోను, 11 వ సెక్షన్, 1 వ సబ్ సెక్షన్‌ను అనుసరించి, గవర్నర్—జనరల్ కింది వుత్తరువులను జారీ చేస్తున్నారు:

(1) ఈ వుత్తరువు 1947 వ సంవత్సరం సంయుక్త రక్షణసంఘం వుత్తరువుగా వ్యవహరించబడుతుంది.

(2) ఈ వుత్తరువు వెంటనే అమలులోనికి వస్తుంది.

(3) 1948 వ సంవత్సరము ఏప్రిల్ 1 వ తేదీనుంచి ఈ వుత్తరువులు అమలులో వుంటవు.

ఏదో ఒక నిర్ణీతమైన తేదీవరకు ఈ వుత్తరువులు అమలులో వుంటాయని ఇండియా గవర్నర్—జనరల్—, పాకిస్థాన్ గవర్నర్-జనరల్ కలిసి, వుత్తరువులు జారీచేయవచ్చు.

2 (1) ఈ వుత్తరువును సమన్వయపరచుకొనే సందర్భంలో 1889 వ సంవత్సరపు సమన్వయచట్టం (ఇంటర్‌ప్రిటేషన్ ఆక్ట్) అనువర్తిస్తుంది.

(2) ఈ వుత్తరువులో,—"భారత సైన్యాలు" అన్నపదానికి, 1947 వ సంవత్సరం భారత స్వాతంత్ర్యచట్టంలో వివరించబడిన అర్థమే వుంటుంది.

"డొమినియన్ సైన్యాలు" అన్నపదానికి, పాకిస్థాన్ డొమినియన్ సేనలనికానీ, ఇండియన్ డొమినియన్ సేనలనికానీ అర్థం వుంటుంది.

3 (1) 1947 వ సంవత్సరం ఆగస్టు 15 వ తేదీనుంచి, ఇండియా, పాకిస్థాన్‌లకు సంయుక్త రక్షణసంఘం ఒకటి నెలకొల్పబడుతుంది.

(2) ఈ సంయుక్త రక్షణసంఘంలో కిందివారు సభ్యులుగా వుంటారు:

(1) ఇండియా గవర్నర్-జనరల్ (2) ఇండియా రక్షణశాఖామంత్రి, (3) పాకిస్థాన్ రక్షణశాఖామంత్రి, (4) ఇండియా, పాకిస్థాన్‌ల లోని సైన్యాలకు అధినేతగా పనిచేసే సుప్రీం కమాండర్.

(4) సంయుక్తరక్షణ సంఘానికి, ఇండియా గవర్నర్-జనరల్ స్వతంత్రుడైన అధ్యక్షుడుగా పనిచేస్తారు.

(5) ఈ వుత్తరువు అమలులోనికి వచ్చేవరకు భారతదేశంలోనికి సైన్యాలకు సర్వసేనానిగావుండే వ్యక్తినే తర్వాత సుప్రీం కమాండర్‌గా నియమిస్తారు.

(6) 1. ఏ డొమినియన్ రక్షణ శాఖామంత్రి అయినప్పటికీ, ఏ కారణాలవల్లనైనా సంయుక్త రక్షణసంఘం సమావేశాలకు హాజరు కాలేని పక్షంలో, తన బదులుగా ఆ సమావేశానికి హాజరు కమ్మని వేరొక మంత్రినికానీ, హైకమీషనర్‌ను కానీ నియమించడానికి ఆయనకు అధికారం వుంటుంది. ఆ విధంగా నియమించబడిన మంత్రికానీ, హైకమీషనర్‌కానీ, ఆయా సమావేశాలలో రక్షణశాఖామంత్రికిగల అధికారాలను కలిగి వుంటారు.

(2) ఏ కారణాలవల్లనైనా సుప్రీం కమాండర్, సంయుక్త రక్షణ సంఘం సమావేశానికి హాజరుకాలేక పోయినట్లయితే, తనకు బదులుగా, తన ముఖ్య సహాయకులలో యెవరినైనా ఆ సమావేశానికి హాజరు కమ్మని నియమించడానికి ఆయనకు అధికారం వుంటుంది. ఆ విధంగా నియమించబడిన వ్యక్తి ఆయా సమావేశాలలో సుప్రీం కమాండర్‌కుగల అధికారాలన్నిటినీ కలిగివుంటారు.

(7) సంయుక్త రక్షణసంఘం జరిపే ఏ సమావేశంలో అయినా, రక్షణశాఖామంత్రి, వెరొక మంత్రిని వెంట నిడుకొని రావచ్చు. రక్షణశాఖామంత్రికానీ, సుప్రీంకోర్టుకానీ, సమావేశం జరుగుతున్నప్పుడు, ఎవరినైనా పిలిస్తే వలహాదారు హోదాలో వచ్చి ఆయనకు సహాయపడవచ్చు.

(8) ఈ కింది విషయాలు సంయుక్త రక్షణ సంఘం ప్రత్యేకాధికారాలకింద వుంటవి.

(ఎ) రెండు డొమినియన్‌ల మధ్య భారత సైన్యాలను విభజించడం, రెండు డొమినియన్‌లకు సరిపడా రక్షణదళాలను ఏర్పరచడం. ప్రత్యేక సైన్యాలుగా వాటిని పునర్నిర్మించడం.

(బి) అవిభక్తంగా పునర్నిర్మాణం చేయడానికి సైనికోద్యోగులను, యితరులను బదిలీచేయడం, కేటాయించడం.

(సి) యంత్రసామగ్రిని, తదితర సామగ్రిని రెండు ప్రాంతాలకు కేటాయించడం, రెండు ప్రాంతాలకు మార్పించడం.

(డి) సంయుక్త రక్షణసంఘం ప్రత్యేకించవలసిన నావికా వైమానిక, సైనిక దళాలు సంయుక్త రక్షణ సంఘం అవసరమని భావించినంతకాలం ఇవి దాని అధికారం కింద వుంటవి.

(ఇ) నావిక, వైమానిక, సైనికదళాల సాధరణ పరిపాలన, రెండు డొమినియన్‌ల సైనిక దళాలలోను క్రమశిక్షణను కోరడం.

(ఎఫ్) రెండు డొమినియన్‌ల సైనిక దళాలలోను జీతభత్యాలివ్వడానికి, ఆహార వస్త్రాలను సరఫరా చేయడానికి, వైద్య సహాయం చేయడానికి తగిన యేర్పాట్లుచేయడం.

(జి) రాష్ట్రప్రభుత్వాలచేత ప్రస్తుతం కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించబడిన ప్రదేశాల హద్దులమధ్య యిప్పుడు పనిచేస్తున్న సైనికదళాలు యికముందు పనిచేయబోయే సైనికదళాలు,

(హెచ్) ప్రస్తుతం విదేశాలలో వున్న సైనిక దళాలు.

అయితే సంయుక్త రక్షణసంఘం అధికారాలు ఈ క్రింది విషయంలో మాత్రం అనువర్తించవు.

(1) ఈ నిబంధనలోని (జి) (హెచ్) సెక్షన్‌లలో పేర్కొనబడిన సైనిక దళాలకు తప్ప, డొమినియన్‌లోని సైనికదళాలకు ఆయుధాలు మార్చడం, ఒక చోటనుంచి వేరొకచోటికి బదిలీచేయడం మొదలైనవి.

(2) ఏ డొమినియన్ కొరకైనా, ఉద్యోగులను యితరులను రిక్రూట్‌చేయడం, వారిని శిక్షణగరపడం.

ఈ నిబంధనలోని (డి)(జి)(ఎఫ్) సెక్షన్‌లలో పేర్కొనబడిన కొన్ని విషయాలలోకాక ఇతర అన్ని విషయాలలో కాని రక్షణ గల అధికారాలను 1948 వ సంవత్సరం ఏప్రిల్ 1 వ తేదీ లోపలనే వ్యవస్థమైనంత త్వరలో పూర్తి సంహరించుకోడానికి సంయుక్త రక్షణ సంఘం తగుచర్యలు తీసికొంటుంది.

(9) ఈ వుత్తరువు ప్రకారం రక్షణ మంత్రి మండలి అధికారాలను వినియోగించే సందర్భంలో, సంయుక్త రక్షణ సంఘం జారీచేసే వుత్తరువులను పూర్తిగా అమలుజరిపేటట్లుగా, రెండు డొమినియన్‌ల కార్యనిర్వహణాధికారాలు వినియోగించబడుతాయి.

(10) సంయుక్త రక్షణ సంఘం చేసేనిర్ణయాలను అమలు జరిపే బాధ్యత సుప్రీం కమాండర్‌పై వున్నది. ఈవిషయంలో సంయుక్త రక్షణ సంఘం సూచించే విధానాలకు అనుగుణంగానే సుప్రీం కమాండర్ వర్తించుకోవాలి.

(11) బ్రిటిష్ ప్రభుత్వ సైన్యాలకు చెందివుండి ఏ డొమినియన్ సైనికదళంలో అయినా తాత్కాలికంగా పనిచేసే వుద్యోగికి ప్రమోషన్ యివ్వడం కానీ, ఆ వుద్యోగిని వేరొకచోట నియమించడం గానీ, సుప్రీం కమాండర్‌తో సంప్రతించిన మీదనే జరగాలి.

(12) ఈ వుత్తరువులోని నిబంధనలవల్ల, భారత సైన్యంలో పనిచేసే వారెవరైనా, ప్రస్తుతం సుప్రీం కమాండర్ అధికారం కిందకు వచ్చేటట్లయితే, సుప్రీంకమాండర్ ఆయా వ్యక్తుల విషయాలలో కిందిఅధికారాలను కలాయుస్తారు.

(ఎ) 1911 వ సంవత్సరం భారతసైనికచట్టానికి బద్ధులైనవారి విషయంలో సర్వసేనానిగా అధికారం కలిగివుంటారు.

(బి) 1932 వ సంవత్సరం భారతవైమానిక చట్టానికి బద్ధులైనవారివిషయంలో ఎయిర్ కమాండర్ ఇన్ చీఫ్‌గా అధికారాలను కలిగివుంటారు.

ఇటువంటి అధికారాలను సుప్రీంకమాండర్ కలాయున్నప్పుడు, 1911 భారతసైనికచట్టం ప్రకారం కానీ 1932 వ సంవత్సరం భారత వైమానిక చట్టం ప్రకారంగాని, సంయుక్త రక్షణ సంఘం కేంద్ర ప్రభుత్వాధికారాలకు వినియోగించవచ్చు.

(13) సంయుక్త రక్షణ సంఘానికి యిద్దరు కార్యదర్శులు నియమించబడుతారు. పాకిస్థాన్ గవర్నర్ జనరల్ ఒక కార్యదర్శిని, ఇండియా గవర్నర్ జనరల్ ఒక కార్యదర్శిని నియమిస్తారు. ఇతర వుద్యోగులను కూడా, సంయుక్త రక్షణ సంఘం అధికారంకిందనే నియమించబడతారు.

(14) సంయుక్త రక్షణ సంఘం ఉత్తరువును అనుసరించి, ఒక ఆర్థిక సంఘం ఏర్పడుతుంది. ఖర్చుల లెక్కవ్రాయడంకానీ ఖర్చుల విషయమై సూచనలు చేయడంగానీ మొదలైన విధులను ఈ సంఘం నెరవేరుస్తుంది.

(15) సంయుక్త రక్షణ సంఘంవల్ల కలిగే ఖర్చులన్నిటినీ, ఇండియా, పాకిస్థాన్‌ల డొమినియన్‌లు భరించవలసివుంటుంది. ఏ నిష్పత్తి ప్రకారం, ఇండియా, పాకిస్థాన్‌లు ఈ ఖర్చులను భరించవలసివుంటుందో దానిని గురించి సంయుక్త రక్షణసంఘమే నిర్ణయిస్తుంది.

ఒంగోలు, ఆగస్టు 5—

శ్రీ ఎ. ప్రకాశరావు (రేషనింగు ఆఫీసరు)గారు ఈనెల 2 వ తేదీ కావలి తాలూకానుండి లారీలో తీసుకొనివెళుతున్న 12 బస్తాల ధాన్యం రక్షణ వరకు నియమము [illegible]

# "మీరు నడుం బిగిస్తేనే ఈ కష్టాలను గడిచి మనం గట్టెక్కడం"

## బ్రిటన్ ఆర్థికదుస్థితి నివారణ యత్నాల సందర్భంలో బ్రిటిష్ ప్రజానీకానికి ప్రధాని క్లెమెంట్ అట్లీ విజ్ఞాపన

లండన్, ఆగస్టు 10—

బ్రిటన్‌కు సన్నిహితమైన ఆర్థికదుస్థితిని గడిచి గట్టెక్కడంకోసం ప్రభుత్వం తలపెట్టిన "విస్తృతప్రణాళిక"ను ఆచరణలో పెట్టడం విషయంలో సమష్టిగా కృషి చెయ్యవలసిందని బ్రిటిష్ ప్రజానీకానికి ప్రధాని మిస్టర్ అట్లీ నేటిరాత్రి రేడియోలో ఒక విజ్ఞప్తిని బ్రాడ్‌కాస్ట్ చేశారు.

ప్రణాళిక వివరాలన్నీ తక్షణమే తెలియచేయడం అసాధ్యమనీ, తమ సౌఖ్యాన్ని కొంతవరకు త్యాగం చెయ్యడానికి, ఎక్కువ గంటలు పని చెయ్యడానికి, కష్టపడడానికి, కొత్తకొత్త విధానాలను నేర్చుకోవడానికి, సుస్థిర వాణిజ్యవిధానాల పునరవతరణను అవలోకించడానికి, హెచ్చు వేతనాలనుగాని, పనిచేసే పరిస్థితిలో మార్పునుగాని కోరకుండా వుండడానికి ప్రజలు సిద్ధపడాలని మిస్టర్ అట్లీ అన్నారు.

## కొన్ని నెలలలోనే టోరీ ప్రభుత్వం

### చర్చిల్ నాయకత్వంలో ఏర్పడవచ్చునని లిటిల్‌టన్ జోస్యం

నార్త్‌హాం, ఆగస్టు 9—

యుద్ధకాలాన బ్రిటిష్ మంత్రివర్గంలో ఉత్పత్తి శాఖ మంత్రిగావున్న కన్సర్వేటివ్ ప్రముఖుడు ఆలివర్ లిటిల్‌టన్ కొంతమంది పార్టీ సభ్యుల సమావేశంలో నేటిరాత్రి ప్రసంగిస్తూ కొన్ని మాసాలలోపుగానే మిస్టర్ విన్‌స్టన్ చర్చిల్ నాయకత్వంలో కన్సర్వేటివ్ ప్రభుత్వం అధికారంలోకి రాగలదని తాను అనుకొంటున్నానన్నారు.

"మనం స్వయంపోషక పరిస్థితిలో వుంటున్నామని నిరూపించకుండా అమెరికాను ఇంకా ధన సహాయం చెయ్యవలసిందని కోరజాలం" అన్నారు.

"బ్రిటన్‌లో కార్మికులు వారానికి అయిదు రోజులుమాత్రమే పనిచెయ్య గలగడం కోసం తెనడా, అమెరికాలలోని కార్మికులను వారానికి ఆరురోజులు పనిచెయ్యవలెనని ఆశించలేం" అని కూడా మిస్టర్ లిటిల్‌టన్ అన్నారు.

## అట్లీ ప్రభుత్వం చిక్కులో

## బెవాన్, షిన్‌వెల్ రాజీనామాచేస్తారా?

### పార్టీలో చీలికలురాగల ప్రమాదం కూడా

లండన్, ఆగస్టు 10—

ఒకవంక తన మంత్రివర్గంలో విషమస్థితి, మరొకవంక విభేదాల కారణంగా లేబర్‌పార్టీయే చీలికలురాగల ప్రమాదం సన్నిహితమైవున్న సమయంలోనే బ్రిటన్ ఎదుర్కొంటున్న ఆర్థికదుస్థితిని గురించి బ్రిటిష్ ప్రజానీకానికి మిస్టర్ అట్లీ నేటి రాత్రి విజ్ఞాపన చేశారని తెలుస్తున్నది.

తప్పక పరిశ్రమను జాతీయం చేసే విధానం ప్రభుత్వం ఇటీవల చేసిన నిర్ణయం కారణంగా ఆరోగ్యశాఖ మంత్రి మిస్టర్ అనూరిన్ బెవాన్, బొగ్గు, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి మిస్టర్ ఇమ్మాన్యుయల్ షిన్వెల్ తమ పదవులకు రాజీనామా ఇవ్వవచ్చునని వారాంతాన ఇక్కడ వ్యాపించిన వార్తలు సూచిస్తున్నవి. నేటి (ఆదివారపు) పత్రికలు పెక్కు ఈ వార్తలను ప్రకటించినవి కూడా.

దేశం ఆర్థికంగా ఎదుర్కొంటున్న మహా సంక్షోభ పరిస్థితి దృష్ట్యా ఉక్కుపరిశ్రమను జాతీయం చేసే విషయం తాను తలపెట్టిన ప్రణాళికను ప్రస్తుతానికి ప్రభుత్వం ఆయుర్దా వేసి తెలుస్తున్నది.

ఉక్కు పరిశ్రమలో ఉక్కు, ఇనుము పరిశ్రమలతో సహా [illegible] వియోజకవర్గం తరఫున ఇచ్చిన ఈ వాగ్దానం [illegible] ఈ నిర్ణయానికి పూర్తిగా వ్యతిరేకం. ఉక్కుపరిశ్రమను జాతీయం చేసే విధానం అమలు జరపని పక్షంలో తాను రాజీనామా చేస్తానని అన్నట్లు తెలియవస్తున్నది. ఈ వార్త విషయం ప్రకటించినవి. ఈ వార్త విజయం గురించి ఎవరూ అనలేదని రాయిటర్ విలేకరి తెలుపుతున్నారు.

ఇటీవల ప్రాపించిన ఆర్థిక క్లిష్టస్థితి నెదుర్కొనడానికి కఠోరమైన సోషలిస్టు కార్యక్రమాన్ని అనుసరించాలని వాదించే లేబర్ పార్టీ లోని "తీవ్రవాదుల"కు నాయకత్వం వహించే మిస్టర్ బెవాన్, మిస్టర్ షిన్వెల్ లిద్దరూ మంత్రివర్గంనుంచి వైదొలగవచ్చునని పెక్కు పత్రికలు ప్రకటించినవి.

ఈ విదేశాంగ విధానంపై రెండేళ్లక్రితం పార్లమెంటులోని లేబర్‌పార్టీ సభ్యులు కొందరు మిస్టర్ రిచర్డ్ క్రాస్‌మన్ నాయకత్వాన సాగించిన తిరుగుబాటు కంటె ప్రస్తుతపు వామపక్ష సభ్యుల తిరుగుబాటు మరీ ఉధృతంగా బలవత్తరంగా వున్నట్లు తెలుస్తున్నది. రెండేళ్ల క్రితం పార్లమెంటులో లేబర్‌పార్టీ అత్యధికమైన మెజారిటీ సంపాదించుకొన్న తరువాత, ఇప్పుడు సన్నిహితమవుతున్నంతగా పార్టీరాజకీయ సమైక్యతకు మరెప్పుడు విచ్ఛిత్తి ప్రమాదం సంభవించలేదట.

తన ప్రధాన సహచరులతో రేపటి పార్లమెంటరీ లేబర్ పార్టీ రహస్య సమావేశానికి ప్రధాని మిస్టర్ అట్లీ హాజరైనపుడు పార్టీ విప్లవకారులనుంచి ఇంతవరకు ఎప్పుడు కని విని ఎరుగనంత తీవ్రమైన సవాల్‌ను ఎదుర్కొనగలడని పత్రికలు సూచిస్తున్నవి.

ఈ సమావేశంలో తన రాజీనామాను గురించి మిస్టర్ అనూరిన్ బెవాన్ ప్రకటించవచ్చునని ఒక పత్రిక వ్రాసింది.

గారు కోశాంగ శాఖ న్యూయార్క్‌లో అమ్మకానికి రాగల స్టర్లింగ్‌లను కొని అట్టే పెట్టేలా ఏర్పాటు జరపాలని వీరు అంటున్నారు. అయితే ఇట్టి ఏర్పాటు జరగడానికి కాంగ్రెస్ వచ్చే జనవరిలో సమావేశం జరిపేవరకు వేచివుండవలసివుంటుందని, చెబుతూ, అమెరికా ఋణం బ్రిటిష్ కోశాంగ మంత్రి మిస్టర్ డాల్టన్ సూచనప్రకారం అక్టోబర్ నెలనాటికే పూర్తిగా వినియోగమైపోగలదని సూచించాడని కూడా ఈ వర్గాలవారు అన్నారు.

మార్షల్ ప్రణాళికపై బ్రిటన్ ఆధారపడబోదు అని బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ చేసిన ప్రకటన ను బట్టి అమెరికా సహాయాన్ని బ్రిటన్ ఆశించడం లేనట్లుగా గాక, అమెరికానుంచి మార్షల్ ప్రణాళిక ద్వారాకంటె మరింతత్వరగా, నిర్దిష్టంగా లభించగల ఆర్థిక సహాయంమైనే బ్రిటన్ ఆధారపడుతున్నట్లుగా కనిపిస్తుంది.

రెండవసూచన: బ్రిటన్‌లో డాలర్ కొరత ఏర్పడడంతో అమెరికా ఎగుమతులు మందగించగలవని ఇదివరలో కొందరు అన్నారు ఇప్పుడు అధికారవర్గాలు తిరిగి ఆ సూచన యథార్థం కావచ్చునని అంటున్నారు. ఈ సందర్భంలో మొత్తంమీద అతి తీవ్రపరిణామాలు ఏర్పడగలవని వీరు సూచిస్తున్నారు.

విదేశాలనుంచి ఆహారపదార్థాల దిగుమతులు తగ్గించివేయడగలవని ప్రభుత్వం చేసిన ప్రకటనలోని అంతర్యం-ప్రపంచం మొత్తంమీద డాలర్ల కొరవ, స్టర్లింగ్ మారకంకారణంగా విదేశ వస్తువుల ఖరీదులో మాంద్యం ఏర్పడగలదనేనట. ఓజానికి బ్రిటన్‌లో డాలర్లు లేకపోవడమే ఈ నిర్ణయానికి కారణం. ఈ చిక్కును అమెరికా సర్దుబాటు చెయ్యనిపక్షంలో ధరలకు సంబంధించినంతవరకు అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థ ఏదో ఒక రూపాన గట్టిదెబ్బతినక తీరదు. అట్టి పరిణామే సంభవిస్తే, బ్రిటన్ ఇరకాటం, ఇబ్బంది హెచ్చువచ్చు. కాని, అమెరికామాత్రం అధికంగా నష్టపడుతుంది.

మూడవది: అమెరికా బ్రిటన్‌కు సముదారంగా సహాయం చెయ్యవచ్చునన్నది. అయితే నిజానికి ప్రపంచం మొత్తంమీద డాలర్ కొరవను తగ్గించడంకోసమే ఈ సహాయం ఉద్దేశించబడిందని కొందరు అంటున్నారు.

## బ్రిటన్ విదేశాంగవిధానం మారాలి

### రష్యన్ అభిజ్ఞవర్గాల సూచన

మాస్కో, ఆగస్టు 10—

బ్రిటన్ ఆర్థిక దుస్థితిగల కారణాలనుగురించి సోవియట్ పత్రికలు నేడు తమ వ్యాఖ్యానాన్ని ఈ విధంగా సూచించినవి.

మొదటిది: అమెరికా ఆర్థిక వ్యవస్థలో అత్యధిక నాస్తిహిత్యాన్ని ఏర్పాటు చేసుకోవడంద్వారా బ్రిటన్ తన విదేశాంగ విధానంలో ఘోర తప్పిదం చేసింది.

రెండవది: [illegible] అర్థిక వ్యవస్థను చక్కబరచుకొనడానికి అవకాశమున్న చర్యలను బ్రిటిష్ లేబర్ ప్రభుత్వం తీసుకొనలేకపోయింది. పెద్ద భూస్వాములు [illegible] ఉపయోగించడం [illegible] జాతీయం చెయ్యడం సందర్భంలో [illegible].

మూడవది: విదేశాలలో సైన్యాలను [illegible] బ్రిటిష్ కోశాంగ [illegible].

ఈ కారణాల [illegible] బ్రిటన్ [illegible] విధానాన్ని పూర్తిగా మార్చుకోవడం [illegible].

## అమెరికా సహాయంపై బ్రిటన్ ఆశ

లండన్, ఆగస్టు 8—

గతవారంలో బ్రిటిష్ ప్రభుత్వ వర్గాలనుంచి అధికంగా అంతర్జాతీయ ప్రాముఖ్యం వహించదగు మూడు ప్రధానసూచనలు వెలువడి అనేకులకు ఆశ్చర్య విభ్రాంతులను కలిగించినట్లు రాయిటర్ ఆర్థిక విలేకరి వ్రాస్తున్నారు.

ఈ మూడు సూచనలలో ఒకటి స్టర్లింగ్ విలువ తగ్గింపునకు సంబంధించింది. ఈ సందర్భంలో వెలువడుతున్న వార్తలు కేవలం పుకార్లుమాత్రమే కావచ్చు. అమెరికా తిరిగి ఏదో ఒక విధంగా బ్రిటన్‌కు ఆర్థికంగా సహాయపడే దాక ఇచ్చిన ఋణాన్ని స్టర్లింగ్‌లోకి మార్చుకోవలసిన బాధ్యతనుంచి అమెరికా ఋణవిషయంలో [illegible] అమెరికానుంచే తెచ్చుకోవలెనని [illegible] గ్రూలను కొనుక్కోవాలనే బాధ్యతనుంచి [illegible] స్టర్లింగ్ విలువ తగ్గింపజేసే [illegible] బాధ్యతాయుత వర్గాలవారు తెలుపుతున్నారు.

బ్రిటన్‌కు తగుసహాయం జరగాలంటే అమెరికన్ కాంగ్రెస్ అమెరికన్ ప్రభుత్వ కోశాగారం [illegible] ప్రత్యేకించి స్టాంక్ అఫ్ [illegible].

## సర్ చందూలాల్ త్రివేది

### సిమ్లానుంచి పయనం

[illegible], ఆగస్టు 10—

[illegible]

## శ్రీమతి విజయలక్ష్మి పండిట్

### వచ్చేవారం పదవీ స్వీకరణ

మాస్కో, ఆగస్టు 8—

మాస్కోలోని భారత రాయబారి, శ్రీమతి విజయలక్ష్మి పండిట్, తన నియామక పత్రాలను వచ్చేవారం క్రెమ్లిన్‌కు అందజేయగలదని తెలుస్తున్నది. సోవియట్ యూనియన్ అధ్యక్షునికి కాని, ఆయన సహాయకునకు కాని, ఆవిడ తన అధికార పత్రాలను అందజేస్తుంది.

"మదాం అంబాసిడర్" అని సాధారణంగా ఆవిడను గురించి యిక్కడ వ్యవహరిస్తూ వుంటారు. ఆవిడ, తన వ్యక్తిత్వంచేతను, స్వభావంచేతను మెట్రోపోల్ హోటల్‌లో ఒకవిధమైన అభిప్రాయాన్ని కలుగజేస్తున్నది.

ఎంబసీ సభ్యులు ఈ అరంతస్థుల హోటల్‌లో తరచు కనబడుతూ వుంటారు. విదేశాల రాజ ప్రతినిధులు ఆవిడను కలిసికోడానికి నిరీక్షిస్తున్నారు. శ్రీమతి విజయలక్ష్మికి పూర్వం, మదాం కొల్లోన్‌టాయ్ మాత్రమే రాయబారి పదవిని నిర్వహించింది. ఆవిడ, స్వీడన్‌లో సోవియట్ రాయబారిగా వుండేది. ఆ పదవిని చాలించుకొని, ప్రస్తుతం రష్యాలోనే వుంటున్నది. శ్రీమతి విజయలక్ష్మిపండిట్, మాస్కోలో పూర్తిగా స్థిరపడిన తర్వాత, వీరిద్దరి మధ్య ఒక సమావేశం జరుగవచ్చునని తెలుస్తున్నది.

ఆగస్టు 15 వ తేదీన బాహాటంగా వుత్సవాలు జరుపకూడదని శ్రీమతి విజయలక్ష్మిపండిట్ నిర్ణయించినట్లు తెలుస్తున్నది. ఎంబసీ వుద్యోగులు ఆరోజున వారిలో వారే స్వాతంత్ర్యోత్సవం జరుపుకొంటారట.

### శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఆరోగ్యం

(మన విలేకరి)

మాస్కో, ఆగస్టు 8—

మాస్కోలో భారత రాయబారి శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌కు ఇంకాను నీరసంగానే వున్నది. ఆవిడ గొంతు బొంగురుపోయింది. సొంత డాక్టరే వైద్యం చేస్తున్నారు. కొద్దిగా, రొట్టె, వెన్న, టీ తాగినతర్వాత నిన్న రోజంతా ఆవిడ పక్కమీదనే పడుకొని వున్నది.

## ఫ్రెంచికోస్తాలోని మూడు బ్రిటిష్ ఓడలు

### యూదు శరణార్థులతో రేపు పయనమై వెళ్లవచ్చునట

పారిస్, ఆగస్టు 10—

పక్షం రోజులక్రితం పాలస్తీనానుంచి దిలేక్ రేవుకు 4,500 మంది యూదు శరణార్థులను గొనివచ్చిన మూడు బ్రిటిష్ ఓడలు రేపు ఉదయం జిబ్రాల్టర్ వైపుగా పయనమై వెళ్లవచ్చునని ఫ్రెంచి [illegible] సన్నిహితంగల అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

అయితే ఈ ఓడలు చేరుకోగల గమ్యస్థానం [illegible] ప్రకటించబడలేదు.

### [illegible] యూదు-అరబ్ సంఘర్షణ

టెల్ అవీవ్, ఆగస్టు 11—

[illegible]

రంగూన్, ఆగస్టు 10—

"రంగూన్" నౌక [illegible]

"రంగూన్ [illegible]" నౌక [illegible]

## ఇండోనీసియా వినతి

### ప్రపంచ భద్రతా సంఘ సభలో నలుగురు రిపబ్లికు ప్రతినిధులు పాల్గొనడానికి అనుమతించ వలసిందిగా విజ్ఞాపన

బటేవియా, ఆగస్టు 11—

భద్రతాసంఘ సభకు ఇండోనీసియా సమస్యపై అతి ముఖ్యమైన బోగట్టాను తెలియజేయడానికి వచ్చే సమావేశంలో నలుగురు రిపబ్లిక్ ప్రతినిధుల ప్రవేశానికి అనుమతించవలసిందని జోగ్జకార్తా రేడియోలో ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ అమీర్ షరిఫుద్దీన్ భద్రతాసంఘం అధ్యక్షునకు ఒక విజ్ఞాపన బ్రాడ్‌కాస్టు చేశారు.

ఇండొనీసియాలో డచ్చివారు ఇంకా సైనిక చర్యలు సాగిస్తూ నేవున్నారని భద్రతా సంఘానికి ఇండొనీసియన్ రిపబ్లిక్ తెలియజేసినట్లు జోగ్జకార్తా రేడియో నిన్న ఒక ప్రకటనచేసింది.

ఉభయపక్షాల వాదాలు విన్నమీదటగాని ఎట్టి నిర్ణయాన్ని భద్రతాసంఘం చెయ్యజాలదు కనుక ఈ విషయంలో తమ కోరికకు సమ్మతించవలసిందని రిపబ్లిక్ ప్రధాని తన విజ్ఞాపనలో సూచించాడు.

బ్రాడ్‌కాస్ట్ చెయ్యడానికి ముందు "ఇండొనీసియా స్వతంత్ర వాణి"గా పేర్కొంది.

ఇంకా 40 పెద్ద రబ్బర్, కాఫీ, తేయాకు తోటలను అగ్నిదగ్ధం చేయడానికి రిపబ్లిక్ నిశ్చయించుకొన్నదని చెప్పింది.

ఇండొనీసియా వివాద పరిష్కారానికి రాదగు అంతర్జాతీయ విచారణ సంఘంలో దైనా పాల్గొనడాన్ని ఇండొనీసియన్ రిపబ్లిక్ హర్షించగలదని ఇక్కడి రిపబ్లికన్ వర్గాలవారు అన్నారు.

చైనీస్ ప్రజలను రిపబ్లికనులు బాధపెట్టడం లేదని, డచ్చివారు ఆక్రమించుకొన్న ప్రాంతాలలోనే వారికి కష్టాలు కలుగుతున్నవని రిపబ్లిక్ ఉపప్రధాని డాక్టర్ ఏ. కె. గని నేడు అన్నారు. జోగ్జకార్తాకు తనతోకూడా రావలసిందని డాక్టర్ గని తెలిపిన కోరికను బటేవియాలోని అమెరికన్ రాయబారి మిస్టర్ వాల్టర్ ఫుటే నిరాకరించారు. విదేశాంగ ఉపమంత్రి డాక్టర్ తమ్జీర్‌ను అమెరికన్ విమానంలో జోగ్జకార్తాకు గొనిపోవడానికి కూడా మిస్టర్ ఫుటే నిరాకరించారు.

### రిపబ్లికనులచే యుద్ధ విరమణ ఉత్తరువు ఉల్లంఘన

#### డచ్చి ఆరోపణ

బటేవియా, ఆగస్టు 10—

ఇండొనీసియాలో రిపబ్లికన్ సేనలు యుద్ధ విరమణ ఉత్తరువును క్రొత్తగా పెక్కుచోట్ల ఉల్లంఘించినవని, నేడు డచ్ బోర్నియో, దక్షిణ సెలిబస్ దీవులలో సంఘర్షణలుకూడా జరిగినవని నేటి డచ్చి ప్రకటన ఆరోపిస్తున్నది.

బోర్నియోవాదుల ముఠాలు జావా, బోర్నియోలలో ఎక్కడెక్కడ డచ్ గస్తీ సైనిక స్థానాలపై ముట్టడులు జరిపినదీ ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

యుద్ధ విరమణ ఉత్తరువుకు పిమ్మట డచ్ సైనికులు 18 మంది నిహతులైనారని, 43 గురు గాయపడ్డారని కూడా ఈ ప్రకటన తెలియచేస్తున్నది.

### డచ్ సేనలపై నిషేధాజ్ఞ

#### సింగపూర్ ప్రభుత్వ నిర్ణయం

సింగపూర్, ఆగస్టు 9—

డచ్ బలాలకు సైనిక సౌకర్యాలను ఏమీ చెయ్యరాదంటూ బ్రిటిష్ ప్రభుత్వం అందజేసిన ఆదేశానికి అనుగుణంగా నెదర్లెండ్స్ సైనికులు సింగపూర్‌లో ప్రవేశించరాదని సింగపూర్ ప్రభుత్వం నేడు ఒక ఉత్తరువు ప్రకటించింది.

ఒక్క లెయిజాన్ ఉద్యోగులు, యుద్ధాపరాధ విచారణ సంఘోద్యోగులు, యుద్ధ నిహతులైన వారి అంత్యక్రియల నిర్వహణ సంఘోద్యోగులు మాత్రమే సింగపూర్ మీదుగా వెళ్లవచ్చునట.

### చైనీస్ ప్రజలు డచ్‌సైన్యంలో చేరవచ్చు

#### జావాలోని చైనీస్ ప్రతినిధి ప్రకటన

హాంకాంగ్, ఆగస్టు 10—

ఇండొనీసియన్ దౌర్జన్యాలనుంచి తమ్ము కాపాడుకొనడంకోసం పెక్కుమంది చైనీస్ ప్రజలు డచ్ సైన్యంలో చేరవచ్చునని జావాలోని చైనీస్ ప్రతినిధి ఒకరు అన్నారు.

ఇండొనీసియనులు చైనీస్‌పై దౌర్జన్యాలు కొనసాగిస్తే ఇది తప్పక సంభవిస్తుందని అని మనిపాదావాసి చైనీస్ ప్రతినిధి [illegible] చెప్పాడు అన్నారు.

ఇండొనీసియనులు చైనీస్ ప్రజల ఆస్తిపాస్తులను [illegible] [illegible]

[illegible]

### లింగాడ్జటి ఒడంబడిక

#### డచ్‌వారే రద్దుచేశారట

బటేవియా, ఆగస్టు 10—

నిన్న అమల్లో పెట్టడానికి ఆయుధ విరమణ [illegible]

ముందుగానే లింగాడ్జటీ ఒడంబడికను డచ్‌వారు రద్దుచేశారని డాక్టర్ గని న్యూయార్క్‌లోని రిపబ్లిక్ మాజీ ప్రధాని డాక్టర్ షారియర్‌కు తెలియచేశారు.

## ఢిల్లీ-కరాచీ స్పెషల్ రైలు

### గిద్దర్‌బహా స్టేషన్ సమీపంలో ఘోరప్రమాదం

#### నలుగురి మరణం 20 మందికి గాయాలు

లాహోర్, ఆగస్టు 10—

గిదర్బ, ఒల్లానా రైల్వేస్టేషన్ల మధ్య నిన్న రాత్రి 10-30 గంటలకు ఘోర, రైలు ప్రమాదం జరిగింది. ఈ స్టేషన్లమధ్య రైలుమార్గంలో ఒక బాంబు ప్రేలడంవల్ల ఢిల్లీనుంచి కరాచీ వెడుతున్న స్పెషల్ రైలు, ముందు రెండు పెట్టెలు పట్టాలనుంచి తొలగిపడిపోయినవి. ఇంజన్ డ్రైవరు, గార్డు గాయపడకుండా తప్పించుకొన్నారు. పెట్టెలు బోల్తా పడ్డంవల్ల నలుగురు ప్రయాణీకులు వెంటనే మరణించారు 20 మందికి గాయాలు తగిలినవి.

ప్రయాణీకులకు తగు రీతిని సహాయం చేయడానికి లాహోర్‌నుంచి మూడు రైలుబండ్లు పంపబడినవి. యన్. డబ్ల్యు. రైల్వే చీఫ్ కమర్షియల్ మేనేజర్, డిప్యూటీ చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్ ప్రమాదం జరిగిన ప్రదేశానికి వెళ్లారు.

ఈ రైలు ప్రమాదం గురించి, భటిండా స్టేషన్‌లో ఆగస్టు 12 నుంచి మిస్టర్ క్యు. యఫ్. రహ్మన్ (లాహోర్‌లోని గవర్నమెంటు రైల్వే ఇన్స్‌పెక్టర్) విచారణ జరుపుతారని. ప్రమాదం గురించి తెలిసినవారు, 12, 13 తేదీలలో ఆయనకు ఏమయినా సాక్ష్యం చెప్పవచ్చునని పంజాబ్ ప్రభుత్వం ఒక ప్రకటన ద్వారా తెలియపరిచింది.

### పండిట్ నెహ్రూ

న్యూ ఢిల్లీ, ఆగస్టు 11—

నేటి ఉదయం విమానంలో బయలుదేరి పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ అలహాబాదు వెళ్లారు. రేపు సాయంత్రానికి తిరిగి ఇక్కడికి వస్తారు.

## లియాకత్ ఆలీ ఆర్భాటం

### ఇండియన్ యూనియన్‌లోని మైనారిటీలను హింసిస్తే పాకిస్థాన్‌లోని ముస్లిములు కలుగజేసుకొనవలసివస్తుందట

కరాచీ, ఆగస్టు 10—

"పాకిస్థాన్‌లోని మైనారిటీలు సముచితమైన రక్షణలన్నీ లభించగలవని, వారిపట్ల న్యాయంగానేకాకుండా సుహృద్భావ పూర్వకంగా పాకిస్థాన్ నాయకులు వ్యవహరించగలరని పదేపదే వివరించబడినా, హిందూస్థాన్‌లో మెజారిటీవర్గం ఇటీ చిత్తశుద్ధిని ప్రకటించడమే లేదు." అంటూ మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ నేడొక ప్రకటన చేశారు.

ఈ ప్రకటనలో మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ ఇంకా ఇలా అన్నారు—

"మైనారిటీ వర్గంపై మెజారిటీవర్గంసాగిస్తున్న దౌర్జన్యాలనుగురించి హృదయ విదారకమైనవార్తలు వస్తున్నాయి.

గతాన్ని విస్మరించి, పరస్పర విద్వేషాలను మరచిపోయి సౌజన్యంలో వ్యవహరించవలసిందని ముస్లిం నాయకులుచేసిన విజ్ఞాపనలు వ్యర్థమైనట్లు స్పష్టంగా తేలుతున్నది. హృదయ విదారకమైన వివరాలను విశదీకరించడం నాకిష్టంలేదు. కాని, ధన, మాన, ప్రాణాలకు అమితనష్టం చేకూరుతున్నది.

పశ్చిమ బెంగాల్, తూర్పు పంజాబ్ యు. పి. మరికొన్ని భారతసంస్థానాలలో మాత్రమేకాకుండా హిందువులు మెజారిటీగావున్న మరికొన్ని ప్రాంతాలలో కూడా ముస్లిములు నేడు అత్యంత భయభ్రాంతులై ప్రాణాలను గుప్పెట్లలో పెట్టుకొని కాలంవెళ్లబోసుకుంటున్నారు పాకిస్థాన్‌లోని మైనారిటీ వర్గమైన నాన్‌ముస్లిములు రక్షించబడడమేగాక న్యాయమైన హక్కులనిచ్చి, సహృద్భావ పూర్వకంగా వారిపట్ల వ్యవహరించగలమని నిష్కర్షగా హామీ ఇవ్వబడినా, హిందుస్థాన్‌లోని మెజారిటీ వర్గమేమి, అవర్గ నాయకులేమి ఇందుకు తగు చిత్తశుద్ధిని ప్రదర్శించడంలేదు.

### కృపలానిపై విమర్శ

"పైగా, అత్యంత బాధ్యత గల కాంగ్రెసు అధ్యక్షుడే ఇటీవల సింధు రాష్ట్రంలో పర్యటన చేస్తూ, స్థానిక హిందువులను వారి ప్రభుత్వంపట్ల శత్రుత్వాన్ని దాల్చవలసిందని ప్రోత్సహిస్తున్నాడు. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనరాదని వారిని హెచ్చరిస్తున్నాడు. హిందువులు మెజారిటీగా గల ప్రాంతాలలో మైనారిటీలపై విద్వేషంతో హిందువులు అత్యాచారాలు సాగించడానికి దోహదమిచ్చే విధంగావారిని రెచ్చగొడుతున్నాడు.

న్యాయాధికారాన్ని తామే నిర్వహిస్తూ. బీహారులో చేసినట్లుగా హిందూ ప్రజానీకం యథేచ్ఛగా వ్యవహరించవచ్చునని మిస్టర్ కృపలానీ అన్నట్లుగా నేను పత్రికలలో చూశాను.

"ఇదేవిధంగా యు. పి. సి. పి. లలోగల కాంగ్రెసు నాయకులు ముస్లిములను బహిరంగంగా హెచ్చరిస్తున్నారు హిందూ ఆధిపత్యానికి లొంగకపోతే, ఎన్నో బాధలకు గురికావలసి వస్తుందని వారు బాహాటంగా చాటుతున్నారు.

"ఇట్టివి అనేక లక్షలమంది ముస్లిములకు అవమానకరమైన విశాలమైనదేశ పరిపాలన బాధ్యత ఆమోదించిన ఒక ప్రధాన రాజకీయ-పక్షపు నాయకులు [illegible] విద్వేషపూరిత ప్రసంగాలను, వారి మైత్రిని [illegible] పరిశీలించవలసిందని సర్వప్రపంచాన్ని కోరుతున్నాను.

కాంగ్రెసు నాయకులపైకి త్వరలోనే ఏర్పడనున్న రెండు స్వతంత్రరాజ్యాలలోను శాంతి, అభ్యుదయాలకు దోహదకరం కాగలదో లేదో నిర్ణయించుకోవలసిందిగా ప్రపంచాన్ని నేను ప్రశ్నిస్తున్నాను.

"నేడు ప్రముఖ రాజ్యాంగసమస్యలపై ప్రధాన మతవర్గాలమధ్య జరిగిన ఒడంబడికకు కాంగ్రెసు అధ్యక్షుని వైఖరి పూర్తిగా విరుద్ధమైనదని కూడా ఈ సందర్భంలో నేను సూచించదలిచాను. విస్మృతి చెర్లాల అడుగుతున్నారని, విన్నటిదనుక మనమే ఏ కల్లోలాన్ని, ఏ విద్వేషాన్ని నిరసించమో తిరిగి ఆ కల్లోలం ప్రబల్లిడానికే దోహదమిస్తున్నారని మిస్టర్ కృపలానికి, హిందూ నాయకులకు హెచ్చరిక చేస్తున్నాను.

గతాన్ని విస్మరించి, ప్రధాన మత వర్గాలు రెండూ పరస్పర సుహృద్భావంతో కలిసి మెలిసి సమష్టిగా కృషిచేయజాలని పక్షంలో, హిందుస్థాన్ గాని, పాకిస్థాన్‌గాని పురోభివృద్ధి గాంచనేరదని మేము విశ్వసిస్తున్నాము కనుక మేము ఇప్పటికీ అవలంబిస్తున్న వైఖరినే ఇక ముందుకూడా అవలంబించడానికి ప్రయత్నిస్తాము. అయితే న్యాయచట్టాలను ధిక్కరించి యథేచ్ఛగా సంచరించడంలో ఉభయ మతాలకు చెందిన ప్రజానీకం ఒక దానినొకటి మరొకటి ఏమాత్రం తీసిపోదని నేను ఉద్ఘాటిస్తున్నాను.

"హిందువులు యథేచ్ఛగా వ్యవహరించవచ్చునని మిస్టర్ కృపలానీ పోలిన కాంగ్రెసు నాయకులే ప్రోత్సాహం చేస్తూవుంటే, దానికి తగు దుష్ఫలితాలు పొడసూపకపోవని ఆశించడం శుద్ధ తెలివితక్కువతనం. ఇక్కడ మిస్టర్ కృపలానీ అన్నమాటలనే నేనుకూడా అంటాను: అనగా ఇట్టి దుష్ఫలితాలను ప్రపంచంలో ఏ ప్రభుత్వం సహించబోదని, దాని మూలాన్ని ఎంతటి చిక్కులు సంభవించనున్నా, వాటిని నిరోధించడానికే ప్రయత్నించగలదని స్పష్టంగా వివరించదలిచాను.

"ఇట్టి వీపరీతధోరణిని కట్టిపెట్టి కాంగ్రెసు సుహృద్భావాలను ప్రతిష్ఠాపించడంలో మీతో సహకరించవలసిందని కాంగ్రెసు, హిందూ నాయకులను నేను హెచ్చరిస్తున్నాను. హృదయపూర్వకంగా కల్లోలాలను నిరోధించదలచుకుంటే తమ జండులే ఇంకా సాగిస్తున్న ఈ కల్లోలాన్ని వారు అరికట్టగలరు. ఇది వారు చేయజాలకపోతే పాకిస్థాన్, హిందూస్థాన్‌ల రక్షణభారం భగవానుడిదే.

భారతదేశ ఖనిజ సంపద నెం. 4

బొగ్గు

బీహార్ గనులలోని అమూల్య వస్తువు



దేవతలకు నిలయమైన మౌంట్ ఒలింపస్‌కు వెళ్ళే మార్గంలో లైగూరియా, ఎల్లిస్ అను గ్రామాలలో కమ్మరి పనివారు 2300 సంవత్సరాలకు పూర్వం ఒక ఖనిజవస్తువును నిప్పు చేసుకోడానికి ఉపయోగించేవారు... భారతదేశంలో 1774 లో చినాగురిపద్ద నేలబొగ్గు పరిశ్రమ ప్రారంభమైనది. అంతకుపూర్వం నేలబొగ్గు గనులను త్రవ్వినట్లు ఎక్కడా వ్రాత మూలంగా ఆధారాలు కనిపించవు. కాని, అంగార్ పత్థర్ (అంగారప్రస్తు అనే సంస్కృత పదానికి వికృతి) కలిగిన (గని ఉనికి తెలియజేసిన) [illegible] గ్రామాలు [illegible] హిందూ [illegible] ముస్లిం పరిపాలనకాలంలో నేలబొగ్గు సంగతి తెలుసు [illegible]. నేడు మధ్యరాష్ట్రాలు, బీహార్, ఒరిస్సా, బెంగాల్, [illegible] హైదరాబాదు సంస్థానంలోను బొగ్గుగనులు వున్నవి. ఇండియా మొత్తం [illegible] నేలబొగ్గులో [illegible] బీహార్‌లో ఉత్పత్తి [illegible] అమూల్యమైన [illegible] కోల్-గ్యాస్, బెంజీన్, క్రెసోల్ [illegible] నేలబొగ్గులో [illegible] ఇవన్నీ [illegible] అమూల్యమైన నేలబొగ్గు [illegible] రంగులు, [illegible] అమూల్యమైన [illegible] లభిస్తున్నవి.

I.C.I.

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్

కలకత్తా బొంబాయి మద్రాసు న్యూఢిల్లీ కరాచీ [illegible] [illegible]

1 వ పేజి తరువాయి

## సంస్థానాలు

ఎంతో సుహృద్భావంతో వర్ధిల్లుతూవచ్చాయి. మీరు రాజ్యాంగ పరిషత్తులో చేరారో లేదో నాకు తెలీదు. ఇటీవల నవరింపబడిన ప్రవేశనియమావళిలో మీరు సంతకం చేసివుండరని ఆశిస్తున్నాను. నియమావళిలో ఇంకా కొన్ని సవరణలు చేయడానికి ఢిల్లీలో చర్చలు జరుగుతున్నట్లు నాకు తెలిసింది.

"ఈ క్లిష్టపరిస్థితిలో సంస్థానాధీశులందరు ఏకమత్యంతో ప్రతిఘటించాలని ఆగస్టు 15 వరకైనా మీరు నిర్ణయించుకోవాలి. మీరు మాతోచేరి భావి కార్యక్రమాన్ని నిర్ణయించడంలో సహాయపడగలరని హృదయపూర్వకంగా కోరుతున్నాను. కాశ్మీర్ మహారాజా, నేను ఇంకా ఏ నిర్ణయానికి రాలేదు. ప్రవేశనియమావళిలో సంతకంచేయడం గురించి తిరువాన్కూర్ మహారాజా వైఖరి ఏమిటో నాకు తెలీదు. కాని, నియమావళిలో ఇంకా సవరణలు చేయనివక్షంలో సంతకాలు చేయరాదని నిర్ణయించి మాతో తిరువాన్కూరుమహారాజా చేరగలరని ఆశిస్తున్నాను.

### పెద్ద సంస్థానాలతో చేరిన చిన్న సంస్థానాలు

#### భావి ప్రతిపత్తిని గురించి ఆగస్టు 15 లోగా ప్రకటన

బరోడా, ఆగస్టు 16—

ఆగస్టు 15 వ తేదీ తర్వాత పుండగల బరోడా సంస్థానానికి సంబంధించిన 252 చిన్న సంస్థానాల ప్రతిపత్తినిగురించి, గుజరాత్, కతియావాడ్ సంస్థానాలకు చేరిన చిన్న సంస్థానాల ప్రతిపత్తిని గురించి భారత ప్రభుత్వం అతిశీఘ్రంగా ఆలోచిస్తున్నదని బరోడా దివాన్ సర్ వి. ఎల్. మిత్తర్ నేడు ఒకచోట అన్నారు.

ఈ సందర్భంలో చిన్న సంస్థానాల ప్రతిపత్తిని వివరిస్తూ ఇండియన్ యూనియన్ ప్రభుత్వం త్వరలో ప్రకటన చేయనున్నది.

బ్రిటిష్ గుజరాత్ ప్రాంతం, గుజరాత్ సంస్థానాలు కలిసి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ బరోడాగా స్థాపించబడున్నారనే వార్త నిరాధారమని సర్ మిత్తర్ అన్నారు. వాస్తవానికి, ఇండియన్ యూనియన్‌లో బరోడా ఒకభాగంగా వుండటం కూడా ఇంకా నిర్ణయించవలసి వుందని మిత్తర్ అన్నారు.

### ఇండోర్ ప్రజలకు నెహ్రూ సందేశం

(మన విలేఖరి)

ధార్, ఆగస్టు 9—

ఆగస్టు 15 వ తేదీ తర్వాత అహింసాత్మక ప్రత్యక్షోద్యమాన్ని ప్రారంభించాలని నిశ్చయించడానికి నిన్న సమావేశం జరిపిన ఇండోర్ ప్రజామండల్ సప్తమ మహాసభకు భారత ప్రభుత్వం ఉపాధ్యక్షులు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సందేశం పంపారు. సందేశంలో ఇలావుంది:—

"చారిత్రాత్మకమైన భారత స్వాతంత్ర్యోద్యమంలోని చరిత్రాత్మక ఘట్టంలో సమావేశమయే ప్రజామండల్ వార్షిక సమావేశానికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు."

భారతదేశం స్వాతంత్ర్య ప్రాంగణంలోవున్న ఈ పరిస్థితిలో సంస్థానాల భావిని గురించి నిర్ణయించవలసినవారు 'మీరే' అని డాక్టర్ రాజేంద్రప్రసాద్, భారత తాత్కాలిక ప్రభుత్వ ఆహారమంత్రి సందేశం పంపారు.

ప్రజా మండల్ మహాసభ వ్యవహారరీత్యా ప్రకరోజు సమావేశం ప్రధాన రాజకీయ తీర్మానం అంగీకరించడంతో సమాప్తమైంది. ఇప్పటి ప్రభుత్వస్థానే, సంస్థాన అసెంబ్లీ సభ్యులతో నూతన ప్రభుత్వం స్థాపించాలని శ్రీ వైజ్‌నాథ్ మహోదయుడు ప్రతిపాదించిన సవరణతోపాటు రాజకీయతీర్మానం ఆమోదింపబడింది.

ఇండోర్, ఆగస్టు 10—

ఇండోర్ ప్రజావాంఛలను ఇండోర్ సంస్థాన ప్రభుత్వం తీర్చని పక్షంలో అహింసాత్మక సత్యాగ్రహోద్యమం ప్రారంభించడానికి ఇండోర్ ప్రజామండల్ కేంద్ర కార్యనిర్వాహక వర్గానికి అధికారమిస్తూ నిన్న జరిగిన ఇండోర్ ప్రజామండల్ సప్తమ మహాసభ సమావేశంలో తీర్మానింపబడింది.

సంస్థానంలో వెంటనే బాధ్యతాయుతప్రభుత్వం నెలకొల్పాలని, ఆగస్టు 15 వ తేదీలోగా ఇండియన్‌యూనియన్‌లో చేరాలని తీర్మానంలో కోరబడింది.

భారతదేశం స్వాతంత్ర్యం పొందినందుకు సంతోషం ప్రకటిస్తూ, సంస్థానసేవలోవున్న విదేశీయులను వెంటనే తొలగించాలని మరొక తీర్మానంలో మహారాజాను కోరారు.

### కాశ్మీర్ పాకిస్థాన్‌లో చేరాలి

#### ముస్లింలీగ్ కార్యాచరణ సంఘాధ్యక్షుని ప్రకటన

శ్రీనగర్, ఆగస్టు 9—

కాశ్మీర్ సంస్థానం పాకిస్థాన్‌లో చేరాలని జమ్మూకాశ్మీర్ ముస్లిం మహాసభ కార్యాచరణ సంఘాధ్యక్షుడు మౌల్వీ నూరుద్దీన్ నేడొక ప్రకటన చేశారు.

కాశ్మీర్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరదగునా, పాకిస్థాన్‌లో చేరదగునాఅని భావిని నిర్ణయించడం విషయమై గాంధీజీ చేసిన ప్రకటనలో భౌగోళిక సంబంధాన్ని సూచించలేదని నూరుద్దీన్ ఆక్షేపించారు.

యుద్ధతంత్రరీత్యాకూడా కాశ్మీర్ అతిముఖ్యమయినదని గాంధీజీ నొక్కి చెప్పడంబట్టికూడా కాశ్మీర్ పాకిస్థాన్‌లో చేరడం ముఖ్యమని నూరుద్దీన్ అన్నారు.

మద్రాసు, ఆగస్టు 9—

పూనమల్లి హైరోడ్డులోనూ, మౌంటురోడ్డు నుంచి సైదాపేటలోని మార్మలాంగ్ వంతెనవరకున్నూ "మెర్క్యురీ లైట్లు"ను ఏర్పాటుచేస్తారు. దీనికిగాను ఇంచుమించు 1 లక్షా 50 వేల రూపాయల వ్యయం అవుతుందని అంచనా వేయబడింది.

## చెన్నరాష్ట్ర ఆహారపరిస్థితి

### సేకరిస్తే అయిదులక్షల టన్నుల ధాన్యం కలదని, పొదుపుగా వాడుకుంటే అక్టోబర్‌వరకు ఇప్పటి రేషన్‌కు ఢోకాలేదని డాక్టర్ రాజన్ ఉద్ఘాటన

మద్రాసు, ఆగస్టు 11—

డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ (మద్రాసు ఆహారశాఖా మంత్రి) నిన్న సాయంకాలం లక్ష్మీపురం యువజన సంఘ యాజమాన్యాన జరిగిన సమావేశంలో ఉపన్యసిస్తూ, బియ్యం నిల్వను పొదుపుగా వాడుకుంటే ప్రస్తుతపు ఎనిమిది ఔన్సుల రేషన్‌ను తగ్గించవలసిన అవసరం లేకుండానే ఈ సంవత్సరం అక్టోబర్ వరకు గల గడ్డుకాలాన్ని అధిగమించవచ్చుననే ఆశను ప్రకటించారు.

డాక్టర్ రాజన్ ఇంకా ఇలా అన్నారు:

"మున్ముందు రానున్న గడ్డు రోజులలో భారత ప్రభుత్వంవారు తమనుంచి ఎట్టి సహాయాన్ని ఆపేక్షించకూడదని మద్రాసు ప్రభుత్వానికి నిష్కర్షగా తెలియజేసివున్నారు. గత సంవత్సరంకన్న ఈ సారి 5,00,000 టన్నుల బియ్యం అధికంగా ఉత్పత్తిచేయబడినది. కాబట్టి దానిమీద మద్రాసు ప్రభుత్వం ఎంతో ఆశపెట్టుకున్నది. కానవాలను మరింత తీవ్రతరంగా అమలు జరిపడం మూలంగానే ఈ ఆశ సఫలం కాగలదు."

రైతులకు బోనస్ ఇవ్వడమనే తత్వాన్ని నే సంతగా ప్రోత్సహించను. బోనస్ ఇస్తే, దాని మూలంగా ప్రజావసరమైన అన్ని వస్తువులధరలు సర్వత్రా పెరిగిపోతాయి. ప్రభుత్వంవారు ఇప్పటి వరకు బోనస్ రూపంగా రు 2,60,87,600 చెల్లించివున్నారు.

ఆగస్టు 11 వ తేదీన సెక్రటేరియట్‌లో రాష్ట్రీయ ఆహార సలహాసంఘ ప్రతినిధులను సమావేశపరుస్తున్నాను. ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రతినిధులు, అధికార ప్రతినిధులు జిల్లాలనుంచి ఆహ్వానింపబడినారు. ఆ సమావేశంలో ప్రభుత్వంవారు తాము ఆహారసమస్య సందర్భంలో చేసిన అనేక సమస్త విషయాలను, ఈ సమస్యాపరిష్కారానికి వారు తీసుకొంటున్న చర్యను, మున్ముందు అవలంబించనున్న పైఖరిని సభ్యప్రతినిధులకు తెలియజేస్తారు.

అన్యదిశంగా ఆహారపదార్థాలు ఉత్పత్తిచేసేవారి ప్రతినిధులు, వాణిజ్య సంస్థల ప్రతినిధులు, కొనుగోలుదార్ల ప్రతినిధులు కూడా ఆహ్వానింపబడుతున్నారు.

సెప్టెంబర్ 16 వ తేదీ లగాయతు మద్రాసు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నవి. ఆ సమావేశంలో మొదటి రెండురోజులు ఆహార పరిస్థితిని గురించి సమగ్రంగా చర్చించడానికి కేటాయించబడినవి. అక్టోబర్‌నెలలో లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో కూడా ఆహారపరిస్థితిని గురించి చర్చ జరుగుతుంది.

### రాజధానిలో ధాన్యాదులలోటు

"ధాన్యాల విషయంలో లోటు ఈ రాజధానిని చాలా తీవ్రంగా పీడిస్తున్నది. ఇరవై, ముప్ఫై సంవత్సరాలుగా మన రాజధానిలో ఆహార పదార్థాల లోటుగా వున్నప్పటికీ, ఆ కాలంలో బియ్యం విస్తారంగా పండే ఆగ్నేయ ఆసియా దేశాలనుంచి మనకు పుష్కలంగా ధాన్యాదులు లభిస్తుండేవి. అందువలన అప్పటిలో ఆలోపం మన కంతగా కనిపించలేదు. కాని, యుద్ధ పరిస్థితి పలితంగా మనం ప్రస్తుతం అధిగమింప శక్యంకాని పరిస్థితిని యెదుర్కోవలసి వచ్చింది. ఇదివరకు యెట్టి కంట్రోల్ లేకుండా ఇండియాకు స్వేచ్ఛగా సరకు దిగుమతి అయేది. అటువంటి దిగుమతులన్ని ఇప్పుడు ఒక్కసారిగా నిలిచిపోయినవి. తత్ఫలితంగా చెన్నరాజధానిలో సాలుకు రెండుమూడు లక్షలటన్నుల ఆహారపదార్థాల కొరత శాశ్వతంగా ఏర్పడింది. ప్రస్తుతం మనం రోజుకు 12 ఔన్సులచొప్పున రేషన్ ఇవ్వదలచుకున్నచో, ఈ కొరతకింకా సాధనాలు ఆలోచించుకోవాలి. విదేశాలనుంచి ధాన్యాదులను తెప్పించుకొని, కొంతవరకు ఈ కొరతను తీర్చుకోవచ్చు. కాని, ఈవిషయంలో స్వతంత్రంగా చర్య తీసుకొనడానికి ఏ రాష్ట్రానికీ అధికారం లేదు. కేంద్రప్రభుత్వానికి కంట్రోల్ అధికారం వుండడం మూలాన, పేదవానికి, కొనుగోలుదారుకు, ధాన్యాదులు ఉత్పత్తిగాని ప్రాంతాలలో ఆహారపదార్థాలు కంట్రోల్ ధరకు లభించగలవు. అదే వారికి ఈ విధానంలోగల సదుపాయం."

### ధాన్యాదుల సేకరణ: పంపకం

ధాన్యాదుల సేకరణ, పంపకం సందర్భంలో తీర్మానాలను గురించి డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ ఇలా అన్నారు: "పరిపాలన అదర్శప్రాయంగా నిర్దుష్టం కాగలదనుకోలేము.

"ప్రస్తుతం మనవద్ద వున్న ధాన్యాదుల నిల్వ ఒక నెలకు లేక 45 రోజులకు సరిపోవచ్చు. బియ్యం రేషన్ ప్రమాణాన్ని ప్రస్తుతం రీతిగా ఎనిమిదిఔన్సుల చొప్పుననేవుంచి, ఈ నిల్వను 1947 అక్టోబర్ వరకు అతి పొదుపుగా వాడుకున్న పక్షంలో, ఎలాగో గడచిపోవచ్చునని ప్రభుత్వం ఆశిస్తున్నది. విదేశాలనుంచి ధాన్యాదులు లభించగలవని ఆశపెట్టుకోడానికి వీలులేకున్నది. రానున్నగడ్డు కాలంలో భారతప్రభుత్వంవారు తమనుంచి మద్రాసు ప్రభుత్వంవారు ఎట్టి సహాయాన్ని అపేక్షించకూడదని నిష్కర్షగా తెలియజేసివున్నారు. ఇటీవల సేకరించిన సంఖ్యావివరాలను బట్టి గత సంవత్సరం కన్న ఈ సంవత్సరం 5,00,000 టన్నులు బియ్యం అధికంగా ఉత్పత్తి అయినట్లు తెలుస్తున్నది. అందువలన కానవాళ్ళను తీవ్రతరంగా అమలుజరిపడం మూలంగానో, వేరే మరే ఉపాయంమూలంగానో ఈ అదనపు ఎరువును సంపాదించడానికి మద్రాసు ప్రభుత్వం యత్నిస్తున్నది. ఈ పరిమాణం మీదనే మద్రాసు ప్రభుత్వం ఆశపెట్టుకున్నది.

### రైతులకు బోనస్ చెల్లింపు: కేంద్ర ప్రభుత్వ ప్రాతికూల్యం

రైతుల వద్ద అదనంగావున్న ధాన్యాన్ని ప్రభుత్వానికి అప్పగించడం నిమిత్తం వారికి హెచ్చుధర చెల్లించే పద్ధతిని మద్రాసు ప్రభుత్వం ప్రోత్సహించజాలదు. అట్టివర్య, కేంద్ర ప్రభుత్వానికి ఏంతమాత్రం సమ్మతంకాదు. ఏమంటే, ఒకసారి ధాన్యాదుల ధరలను హెచ్చిస్తే, తక్కిన [illegible]

### అధికాహారోత్పత్తి

"ధాన్యాదుల ఉత్పత్తిని హెచ్చించడానికి భారత ప్రభుత్వం, రాష్ట్రీయప్రభుత్వాలు వాటి యావచ్ఛక్తిని వినియోగించి కృషిచేస్తున్నవి. ఉత్పత్తిని హెచ్చించడానికి ఎంతటి శక్తివంతమైన పద్ధతులను అవలంబించినప్పటికీ, మనం అనుకున్నరీతిగా ఫలితాలు కలగడానికి కనీసం అయిదు సంవత్సరాలు పడుతుంది. వాస్తవంగా ప్రస్తుతం ఉత్పత్తి హెచ్చినది. కాని, ఈ ఉత్పత్తి హెచ్చింపు జనాభా పెరుగుదలకు ఎంతమాత్రం అనుగుణంగా లేదు.

"నేటి పరిస్థితి చాలా నిరాశాజనకంగావున్నది. ఈ విషయంలో అన్నివర్గాలూ ప్రభుత్వానికి సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

ఒక ప్రశ్నకు డాక్టర్ రాజన్ జవాబిస్తూ గత పదిహేనురోజులలో ధాన్యసేకరణ పరిస్థితి చాలా వరకు చక్కబడింది. కాబట్టి, బోనస్ చెల్లింపు ఫలితాలు దీనివలన ద్యోతకమౌతున్నదన్నారు.

ఉత్పత్తిదారులకు ఎరువుల స్వరూపంలో బోనస్ చెల్లింపు సందర్భంలో డాక్టర్ రాజన్ ఇలా అన్నారు: "ప్రస్తుతం ఎరువుల సరఫరా పరిస్థితి చాలా క్లిష్టంగావున్నది. అందువలన ఉత్పత్తిదారుల అంతరి అవసరాలను తీర్చడం సాధ్యపడుతుందో సాధ్యపడదో చెప్పలేను. అట్టివారి స్థితిలో మరొకవిధంగా ఉత్పత్తిదారులకు సహాయం చేయడాన్ని గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

"గ్రామ, తాలూకా, జిల్లా సంఘాలు ప్రజాశ్రేష్ఠానికి అనుగుణంగా స్థాపింపబడినవి. కాని వాటి ఫలితాలు ప్రోత్సాహకరంగాలేవు. అవి చాలా మందంగా ధాన్యాదులను సేకరిస్తున్నవి.

"ఇటీవల అయిదులక్షల యెకరాల బీడులక్షల ఎకరాలభూమి సాగుకిందికి తీసుకరాబడింది. ఇంకా వీలైనంత భూమిగాన్ని సాగుకింద పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది."

### ఇండియాలో ఇంకా పాకిస్థాన్‌లు

#### ఏర్పడే ప్రమాదం వున్నదని సావర్కార్ హెచ్చరిక

#### పార్టీ విభేదాలులేక హిందువులు ఏకం కావాలని ఉద్బోధ

న్యూఢిల్లీ, ఆగస్టు 9—

నేటి సాయంత్రం అఖిల భారత హిందూ మహాసభ సమావేశం జరిగింది. చాలా రాష్ట్రాలనుంచి వచ్చిన అనేకమంది హిందూ మహాసభానాయకులు దేశ విభజనకు కాంగ్రెసే కారణమంటూ విమర్శించిన తరువాత, వి. డి. సావర్కార్ సమావేశాన్ని ముగిస్తూ యిలా అన్నారు.

"హిందువులు ఐకమత్యం కలగక, తమ హక్కులను రక్షించుకోక, మున్ముందు రాగల ప్రమాదాన్ని గ్రహించక, ఇండియానుంచి వేరుచెయ్యబడిన భాగాల్ని తిరిగి సంపాదించడానికి ప్రయత్నించకపోతే, కొంది సంవత్సరాలలో మన మధ్యనే ఇంకా అనేక పాకిస్థాన్‌లు యేర్పడగలవు."

సమావేశానికి హాజరైన కొందరు యువకులు సభ ముగిసినవిమ్మట బయటకు వెళ్ళిపోతూ సావర్కారు ఉపన్యాసాన్ని విమర్శించగా, మరి కొందరు యువకులు వారితో కలహించడం, కొట్లాటం జరిగింది. ఇంతలో పోలీసునుంచి నాయకులు బయటకువచ్చి వారిని విడిపించి పంపివేశారు.

నేడు ఉపన్యసించినవారిలో దేవేంద్రనాథ మహోపాధ్యాయ, మంటిరాజా, రాజా పూరణ్‌కుమారి (షెర్కోట), డాక్టర్ మూంజే, గోస్వామి, ఎం. సి. శర్మ మొదలైనవారు వున్నారు.

ఈ సభకు డాక్టర్ ఎస్. పి. ఖరే అధ్యక్షత వహించి వుండవలసింది. కాని, ఆయన రాలేకపోయినందున సావర్కారు అధ్యక్షత వహించారు.

స్వతంత్ర ఇండియా "హిందూస్థాన్" అని ప్రకటించుకోవాలనీ, హిందూ ఆదాయసిద్ధికై అది కృషిచెయ్యాలనీ వక్తలు ఉద్బోధించారు.

పార్టీ (విభేదాలు లేకుండా హిందువు లందరు ఏకం కావాలని సావర్కారు ఉద్బోధిస్తూ యిలా అన్నారు.)

"మొఘలిస్థాన్ కావాలనీ, మియోస్థాన్ కావాలనీ, ఇంకా యితరస్థాన్‌లు కావాలనీ ముస్లిములు అప్పుడే కోరికలుకోరడం మొదలుపెట్టారు. హిందూస్థాన్ రాష్ట్రాలలో తమకు ప్రత్యేకంగా జిల్లాలు యివ్వాలంటున్నారు. పాకిస్థాన్‌లు స్థాపిస్తామని ముస్లిం నరేంద్రులు బెదిరిస్తున్నారు. ఈ బెదిరింపులను సాగనిస్తే ఇండియాలో కొంది సంవత్సరాలలో అధమం పద్నాలుగు పాకిస్థాన్‌లైనా యేర్పడగల ప్రమాదంవుంది.

[illegible]

## ఆహార పదార్థాలు

### బియ్యంపై కంట్రోల్ చాలదని, పప్పుదినుసులు మొదలైనవాటిపైకూడా అవసరమని, ధాన్యం బోనస్ తగదని మద్రాస్ సభలో ప్రసంగాలు

మద్రాసు, ఆగస్టు 10—

మద్రాసు రాష్ట్రీయ ఆహార మహాసభ నేటి ఉదయం గోఖలేహాల్‌లో జరిగినప్పుడు పలువురు వక్తలు ప్రభుత్వానికి ఈ క్రింది విధంగా విజ్ఞప్తి చేశారు:

సరకుల సరఫరాపరిస్థితి చక్కబడేవరకు ఆహారధాన్యాల విషయంలో మాత్రమేకాక, పప్పుదినుసులు, పాలు మున్నగు ప్రధాన ఆహారపదార్థాలమీద కూడా కంట్రోల్ విధానాలను వుంచి, వాటిని అమలు జరుపుతున్నట్లు తమ విధానాన్ని ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలి. అలా చేసినప్పుడే బ్లాక్ మార్కెటింగ్ వ్యాపారాన్ని, దొంగ నిల్వలను తగురీతిని అరికట్టడం సాధ్యపడుతుంది. బోనస్ విధానంవల్ల వ్యవసాయదారులు కొనట్టి పెద్దపెద్ద భూస్వాములకే లాభిస్తున్నదిగాని, పేద రైతుకు లభించడంలేదు కాబట్టి, ఆ విధానాన్ని ప్రభుత్వం రద్దుచేయాలి.

ప్రభుత్వ యాజమాన్యం కింద, దేవాలయాల, మఠాల యాజమాన్యం కింద వున్న భూములలో సమష్టి వ్యవసాయ విధానాన్ని ప్రభుత్వ వ్యవసాయ విధానాన్ని ప్రవేశపెట్టి, అధికంగా అధికాహారోత్పత్తికి తోడ్పడవలసిందనికూడా సభ్యులు ప్రభుత్వాన్నికోరారు. ప్రభుత్వ ఆహార సంఘాలను పునర్నిర్మాణం చేయాలనికూడా సభ్యులు కోరారు. ఈ మహాసభకు శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ టి. జి. లక్ష్మణస్వామి మొదలియార్ (డిప్యూటీ మేయర్, ఆహ్వాన సంఘాధ్యక్షుడు) స్వాగతోపన్యాసంచేస్తూ, ఆహార పదార్థాలను దొంగ నిల్వచేసేవారి ఆస్తులను బ్లాక్‌మార్కెట్ వ్యాపారం సాగించేవారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనపరుచుకోవాలని విజ్ఞప్తిచేశారు.

### అధ్యక్షోపన్యాసం

శ్రీ టి. టి. కృష్ణమాచారిగారి అధ్యక్షోపన్యాసం చేస్తూ ఇలా అన్నారు: "ఆహార పదార్థాల ఉత్పత్తి క్రమేణ క్షీణిస్తున్నది. జనాభా విపరీతంగా పెరిగిపోతున్నది. గ్రామప్రజలు జీవన భృతికై పట్టణాలు చేరుకుంటున్నారు. వీటి అన్నిటి ఫలితంగానే ఆహారపరిస్థితి విషమిస్తున్నది. ధాన్యం పండించవలసిన భూములలో వాణిజ్యపు పంటలను పండిస్తున్నందుకు రైతులను మూర్ఖులుగా వర్ణిస్తే ప్రయోజనంలేదు.

"ధాన్యం ఉత్పత్తి, సేకరణ, సక్రమంగా పంపకం, ఇవి ప్రభుత్వం నిర్వహించవలసిన ముఖ్య విధులు. మిగులు జిల్లాలలో ధాన్యంపై కంట్రోల్ తొలగించాలనే ప్రతిపాదనను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. అట్టి చర్య మూలంగా బ్లాక్ మార్కెట్‌వ్యాపారం మరీ ప్రబలమౌతుంది. తత్ఫలితంగా ఆహార పరిస్థితి మరికొంత విషమిస్తుంది.

"ధరల కంట్రోల్ లేకపోవడమే గొప్ప లోపం. సరకుల ధరలను మాటికి 60 మొదలు 70 వంతులవరకు పెరగనివ్వవచ్చు. మధ్య తరగతివారు జీతాల హెచ్చింపుగాని, బోనస్‌గాని కోరడంలేదు. సరకులధరలు స్థిరపరిచి, కంట్రోల్ చేయాలనే వారు ముఖ్యంగా కోరుతున్నారు. పది ఎకరాలకన్నా ఎక్కువ భూమిగలవారందరు ఒక నిర్ణీత పరిమాణం ప్రకారం ధాన్యాన్ని ఎల్లప్పుడు సేకరణ సంఘాలకు తప్పనిసరిగా అప్పగించేలాగ ప్రభుత్వం ఏర్పాటుచేయాలి. ఆహారపదార్థాల ధరలు పెరగకూడదు. రైతులకు వస్తురూపంగానే బోనస్ ఇవ్వాలి. ఆ వస్తువులైనా, తిరిగి వారు బజారులో అమ్ముకోడానికి వీలుపడనివైవుండాలి.

"భూములులేని వ్యవసాయదారుల పేర్లను రిజిస్టర్ చేయాలి. అప్పుడు వారి స్థితిగతులను గురించి ఆలోచించడానికి సాధ్యపడుతుంది.

"ధాన్యాదులు పండించే భూములను వాణిజ్యపు పంటలను నిషేధించడానికి వెంటనే ఆర్డినెన్సు చేసి తరవాత దీనికై శాశ్వతంగా ఒక శాసనం చెయ్యాలి. సమష్టి వ్యవసాయ పద్ధతులను ప్రభుత్వం ప్రోత్సహించాలి. అట్టివాటికి ప్రభుత్వం ధనసహాయం చేయాలి. దేవాలయ ధర్మాదాయ భూములను అహారోత్పత్తినిమిత్తం ప్రభుత్వం వినియోగించవచ్చు. ధరలతగ్గింపు, తీవ్రతరంగా సేకరణయత్నాల నిర్వహణవిషయమై ఆందోళన చేయాలి. కంట్రోల్‌విధానాలను రద్దుచేయాలన్న ఉద్యమంలో ప్రజానీకం చేరకుండా చేయాలి.

"ధాన్యసేకరణవిధానం సంపూర్ణంగా విఫలమైనదనవచ్చు. ఆంధ్రరాష్ట్రంలో తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు అనే అయిదు జిల్లాలలో గత సంవత్సరం 6,22,000 టన్నులు ధాన్యం సేకరించబడింది. ఈ సంవత్సరం 4,12,000 టన్నులు మాత్రమే సేకరించబడింది. దీనికంతా ఎవరు బాధ్యులు? బోనస్ విధానం ఎప్పుడూ ఉత్పత్తిని హెచ్చించడానికి దోహదమీయగలదు, అధైనా భూమిని దున్నే రైతులకు, పదిఎకరాలకన్న తక్కువ భూమిగలవారికి మాత్రమే వర్తించాలి.

అంతేగాని, ఈ విధానం బ్లాక్ మార్కెట్ వ్యాపారాన్ని ప్రోత్సహించరాదు. భూందాయిలో పడె రైతులకు ఎరువు లివ్వడమే నా అభిమతం."

బోనస్ చెల్లింపు విధానాన్ని రద్దుచేయాలని విజ్ఞప్తిచేస్తూ, శ్రీ ఎస్. ఎస్. వరదాచారిగారు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. దానిని శ్రీ కె. జి. శివస్వామిగారు బలపరిచగా ఆ తీర్మానం ఆమోదించబడింది.

ప్రజావసరమైన సరకులధరలు పెరగడానికి తీసుకుంటున్న చర్యలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరుతూ శ్రీ వరదాచారిగారు ప్రవేశపెట్టిన రెండవ తీర్మానాన్నికూడా సభవారు ఆమోదించారు.

అధికాహారోత్పత్తి నిమిత్తం సమష్టి వ్యవసాయ పద్ధతులను ప్రవేశపెట్టాలని, ప్రభుత్వం క్రింద, దేవాలయాలకింద, మఠాలకిందవున్న భూములను ఇందుకు ఉపయోగించాలని కోరుతూ శ్రీ ఎస్. ఎస్. వరదాచారిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభవారు ఆమోదించారు.

మార్కెట్లు నిర్మూలనకు చతుస్సూత్రాత్మకమైన ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు దానిని సభ్యులు ఆమోదించారు.

అన్ని వస్తువుల మీదా ఇకముందుకూడా కంట్రోల్ వుంచాలని కోరుతూ శ్రీ సి. వి. రాజగోపాలాచారిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కూడా సభవారు ప్యాసు చేశారు.

ఒక్క ఆహార ధాన్యాల ధరలనే కాక, పాలు, పప్పుదినుసులు, చేపలు, మాంసం మున్నగువాటి ధరలను కూడా కంట్రోల్ చేయాలని కోరుతూ శ్రీ శర్మగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని కూడా సభవారు ప్యాసు చేశారు.

ప్రభుత్వ ఆహార సలహా సంఘాలను పునర్నిర్మాణం చేయడానికి సిఫారసులు చేస్తూ శ్రీ వి. భూవరాహన్‌గారు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఆయన మరికొన్ని తీర్మానాలు ప్రతిపాదిస్తూ వ్యవసాయదారుల ఋణాలను రద్దుచేస్తూ ప్రభుత్వం ఆగస్టు 15 వ తేదీన ఒక ఆర్డినెన్సు ప్యాసుచేయాలని కోరారు.

ధాన్యసేకరణ చురుకుగా సాగడం నిమిత్తం రాష్ట్రీయ ప్రజా ఆహార సంఘస్థాపన విషయమై మరొక తీర్మానం చేయబడింది. మరికొన్ని తీర్మానాలు చేసిన మీదట శ్రీ కె. జి. శివస్వామిగారి అభినందనలతో సభ ముగిసింది.

### పల్లె పడుచులపై అత్యాచారం

#### సింధురాష్ట్రంలోని ఒక గ్రామంలో ఘోర సంఘటన

కరాచీ, ఆగస్టు 10—

లర్కానా జిల్లాలోని ఒక గ్రామంలో, 37 మంది సాయుధులైన గూండాలు ఒక ముగాగాచేరి ముగ్గురు స్త్రీలను బలాత్కరించి యెత్తుకుపోయినట్లు తెలుస్తున్నది.

జిల్లాపోలీస్ సూపరింటెండెంట్, సాయుధులైన పోలీసులను వెంటబెట్టుకొని ఆ గ్రామానికి వెళ్ళారు.

### "అహింసా సూత్రం కొరగానిది"

#### దేశవిభజనకు అదే కారణమని టాండన్

#### యువకులు దేశరక్షణకు విజృంభించాలని ఉద్బోధ

బారైలీ, ఆగస్టు 7—

"పాకిస్థాన్‌నుంచి హిందువులు వైదొలగిపోవాలనే తలంపుతో ముస్లిములు అక్కడి మైనారిటీలను హడలగొడుతున్నారు." అని బాబు పురుషోత్తమదాస్ టాండన్ నేటిసాయంత్రం ఇక్కడ పెద్ద బహిరంగసభలో ఉపన్యసించారు.

పురుషోత్తమదాస్ టాండన్ ఇంకా యిలా అన్నారు.

"బాధ్యతాయుతులైన నాయకులు ఉండగా, సరిహద్దులనుంచి పంపుతున్న వార్తల ప్రకారం, ఆ ప్రాంతాలలో ముస్లిం లీగర్ల బెదిరింపుల వలన హిందువులు అష్టకష్టాలు పడుతున్నట్లు తెలుస్తున్నది. లక్షలకొలది రూపాయల విలువ చేసే హిందువుల ఆస్తులు ముస్లిముల ఇష్టానుసారం దిగవిడువ బడుతున్నాయి.

"నేను గాంధీజీ అహింసావిధానంతో ఎంతమాత్రం ఏకీభవించడంలేదు. అహింసావిధానం ఎందుకూ కొరగానిదైపోయింది. ఇండియా విభజనకు ఈ అహింసా సూత్రమే చాలావరకు కారణం.

"కాంగ్రెస్‌వారు సమాధానవైఖరి అవలంబిస్తూవున్నందుచేతనే మిస్టర్ జిన్నా కోరికలు అప్పుడప్పుడు పెరుగుతూ వచ్చాయి."

భారత యువకులు నిజమైన క్షత్రియులవలె విజృంభించి తమ మాతృదేశాన్ని రక్షించుకోవాలని టాండన్ హెచ్చరించారు.

ఇంకా యిలా అన్నారు:

"దౌర్జన్యాన్ని దౌర్జన్యంతో ప్రతిఘటించాలి. మీ రందరు ధైర్య సాహసాలు కలిగి, భోగాలను విడనాడాలి. భావి భారత దేశానికి గౌరవం తేగలరీతిగా శిక్షణ పొందాలి. భారత మహిళలు ఝాన్సీ లక్ష్మీబాయివలె ఆదర్శప్రాయంగా వుండాలి."

ఇండియన్ యూనియన్‌లోనూ, పాకిస్థాన్‌లోనూ గోహత్యలు జరగకుండా చెయ్యాలని ఆయన అని, రోహిల్ ఖండ్‌లో హిందూరక్షదళం స్థాపించబడినట్లు ప్రకటించారు.

ఇంతకుముందు పురుషోత్తమదాస్ టాండన్ హిందూస్థానీ సేవాదళం ప్రదర్శనకు హాజరయారు.

### గుంటూరుజిల్లా చేనేత కాంగ్రెస్ మహాసభ

#### ఆహ్వానసంఘ నియామకం

(మన విలేఖరి)

పేరాల, ఆగస్టు 5—

నిన్న సాయంత్రం పేరాలలో నేతాజీ వ్యాయామమండలి ఆవరణలో చేనేత పారిశ్రామికుల సమావేశం శ్రీ గోలి సుదర్శనంగారి అధ్యక్షతన జరిగింది. గుంటూరు జిల్లా జాతీయ చేనేత కాంగ్రెస్ ప్రతినిధుల మహాసభ ఆహ్వానసంఘం ఏర్పాటుచేయబడింది శ్రీ చేట్రోలు కోటీశ్వరరావుగారు అధ్యక్షులుగను, నంద రామారావుగారు ఉపాధ్యక్షులుగను, చేట్రోలు సుబ్బారావుగారు ప్రధాన కార్యదర్శిగను ఎన్నుకోబడ్డారు.


స్టేనిస్ట్రీట్



చికెన్ కాన్‌సన్‌ట్రేటెడ్ ఎసెన్స్

ఇది చాలా ఉత్తమ తరగతికి చెందినది. విశేషాలనుండి దిగుమతి అయ్యేవాటితో సమానంగా ఉంటుంది. ఆరోగ్యం కలిగి బాగాబాగా తంపబడిన కరుకు కోడిపిల్లలనుంచి ప్రత్యేక పద్ధతిలో తయారుచేయబడినది.

స్మిత్ స్టేనిస్ట్రీట్ అండ్ కంపెనీ లిమిటెడ్

కలకత్తా బొంబాయి మద్రాసు కాన్పూర్ అమృతసర్ ఢిల్లీ

S.S.K.146 TA.

"బకెట్లు తయారుచేసేవారికి, లోహపు రేకు సామగ్రి తయారుచేసేవారికి ఇది చాలా ముఖ్యమైన విషయం

మీ రీ రోజుల్లో రెండు లోహపు ముక్కలను రివెట్ చేయనక్కరలేదు, విద్యుచ్ఛక్తి సహాయం వున్నట్లయితే, స్పాట్ వెల్డింగ్ పద్ధతి నేల అనుసరించకూడదు? అవద్ధతివల్ల పని అతిత్వరగా జరుగును. చాలా దృఢంగా వుండును. చవకైనదికూడా. దీనినిగురించిన వివరణ పత్రంకొరకు ఈ విలాసానికి వ్రాయండి:

థామస్ డబ్ల్యు. వార్డ్ లిమిటెడ్,

99, క్లయివ్ స్ట్రీట్, కలకత్తా.

యౌవన సౌకుమార్యాన్ని సంరక్షించుకోడానికి నిత్యం ఉపయోగింపవలసినది

కామినియా స్నో

రిజిస్టర్డ్

అనుకరణలను చూచి మోసపోవద్దు

ఇండియాలో తయారైన స్నోలలో శ్రేష్ఠమైనది. బుడ్డి ఒకటికి వెల రు. 1/-

వి. పి. ఖర్చులు ప్రత్యేకం.

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ

285, జుమ్మా మసీద్, బొంబాయి

క్షౌరానికి మీకెంత ఖర్చు?

ఇతనికి పలె ఖర్చు అధికమా?

● ఇతడు వారానికి మూడు క్షౌరాలకు 6 అణాలవరకు ఖర్చుచేస్తున్నాడు. కాబట్టి వారంలోని ఏడు రోజులలో నాలుగు రోజులు ఇతడీ విధంగా కనిపిస్తుంటాడు. ఇతని గెడ్డం కూడా చాలా కరుకెక్కివుంటుంది. క్షౌరానికని వారానికి 6 అణాలు ఖర్చు చాలా అధికమే అనాలి.



ఇతనికి పలె ఖర్చు తక్కువా!

● ఇతడు నిత్యం "7 ఓ'క్లాక్" బ్లేడ్సుతో క్షౌరం చేసుకుంటాడు. ఐదు బ్లేడ్ల ప్యాకెట్ అతనికి 6 అణాలకు లభిస్తుంది. ప్రతీ బ్లేడు ఎన్నోరోజులు ఉపయోగిస్తుంది. కాబట్టి అదితలివానికి మూడు క్షౌరాలకు అయ్యే ఖర్చుతో, ఇతడు అనేకసార్లు క్షౌరం చేసుకోగలుగుతున్నాడు: స్వయంగా క్షౌరం చేసుకోడమే మేలు. చౌక కూడా!

రోజూ 7 ఓ' క్లాక్ బ్లేడ్సుతో క్షౌరం చేసుకుంటే మీ కెంతో లాభం

7 o'clock SLOTTED BLADES

7 ఓ' క్లాక్ స్లాటెడ్ బ్లేడ్స్




అ. 6
5 బ్లేడ్ల ప్యాకెట్

ఈ బ్లేడ్స్ వాడితే తక్కువ ఖర్చుతో అనేకసార్లు మీరు క్షౌరం చేసుకోవచ్చు

# మద్రాసు నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సమావేశం

## ప్రభుత్వం జీతాలు హెచ్చుచేయాలని తీర్మానం

### స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా బోనస్ యివ్వాలని విజ్ఞప్తి

మద్రాసు, ఆగస్టు 11—

మద్రాసులోని నాన్‌గెజిటెడ్ ప్రభుత్వోద్యోగులు నిన్నసాయంకాలం బాంక్వెటింగ్ హాల్‌లో వార్షికసమావేశం జరిపి స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రకటించబడిన రెండు రోజుల సెలవుతోపాటు ఉత్సవాలు ఆనందోత్సాహాలతో జరపడానికిగాను నాన్‌గెజిటెడ్ ప్రభుత్వోద్యోగులకు బోనస్‌కాని, ఏరూపంలోనైనా కొంత భత్యంకాని మంజూరు చెయ్యవలసినదిగా మద్రాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

తంజావూరు నాన్‌గెజిటెడ్ ప్రభుత్వోద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ టి. యస్. కళ్యాణ సుందరంపిళ్లై ఈ మహాసభకు అధ్యక్షత వహించారు. 2,500 మందికిపైగా సభ్యులు మహాసభకు హాజరయ్యారు.

సభలో మిస్టర్ యం. ఏ. యస్. జాద్దీ సాహెబ్, శ్రీ యస్. రామస్వామి నాయుడు, శ్రీ కళ్యాణ సుందరంపిళ్లై ఉపన్యసించిన పిమ్మట మిస్టర్ యస్. ఏ. దేవరాజ్ (కార్యదర్శి) సభకు అభి సందేశాలను వినిపింపజేశారు. మద్రాసు స్పీకర్ శ్రీ జె. శివషణ్ముగంపిళ్లై కూడా సభకు సందేశం పంపారు.

### తీర్మానాలు

మహాసభ పెక్కు తీర్మానాలను ఆమోదించింది.

కేంద్రవేతనసంఘం సిఫారసుచేసిన జీతాలను మద్రాసులో కూడా అమలుపరచవలసినదనీ, ఈ సంఘం సిఫారసులపై కేంద్రప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి అద్దె అలవెన్సును, కరువుభత్యాన్ని కూడా యిక్కడ కూడా అమలుపరచవలసినదనీ మద్రాసు ప్రభుత్వాన్ని కోరడానికి మహాసభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ప్రభుత్వంతో క్రొత్తగా రాయబారాలు జరపాలని ఇందునిమిత్తమై 7 గురు సభ్యులతో ఒక రాయబారసంఘాన్ని నియమించాలనీ, కేంద్రవేతన సంఘం సిఫారసులను అమలుజరపడానికి ప్రభుత్వానికి రెండు నెలల వ్యవధి యివ్వాలనీ రాష్ట్ర మహాసభకు సిఫారసుచేయడానికి కూడా ఒక తీర్మానం ఆమోదించబడింది. రాష్ట్ర మహాసభ విశాఖపట్టణంలో ఆగస్టు 23 న జరుగుతుంది.

మిస్టర్ దేవరాజ్ అభినందనలతో సమావేశం సమాప్తమయింది.

# అమెరికాలో బ్రిటిష్ చిత్రాలు

## ప్రదర్శన నిషేధించబడవచ్చునట

### బ్రిటన్ పన్నుకు మరొక ప్రతీకార చర్య

వాషింగ్టన్, ఆగస్టు 8—

బ్రిటన్‌లో ప్రదర్శించబడే విదేశ చలనచిత్రాల ఆదాయం మీద 75 సెంటులు పన్ను క్రింద వసూలు చేస్తామని బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించగానే బ్రిటన్‌కు అమెరికన్ చిత్రాలను ఇంక పంపకూడదని అమెరికన్ చిత్రనిర్మాణ సంస్థలు ప్రకటించడంపై పరిశీలకులు వ్యాఖ్యానిస్తూ అమెరికన్ ఫిలిం డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీలు అమెరికాలో బ్రిటిష్ చలనచిత్రాల పంపిణీని విరోధించవచ్చునని అంటున్నారు.

వచ్చేవారం ఆంగ్లో అమెరికన్ ఋణ నిబంధనల సవరణ సంభాషణల సందర్భాన బ్రిటన్ పన్ను విధింపు, అమెరికా ప్రతీకారం చర్చించబడగలవని అమెరికన్ విదేశాంగ కార్యాలయ వర్గాలవారు అన్నారు.

అమెరికన్ చిత్రాలు బ్రిటన్ ఆర్థిక వ్యవస్థలో ఒక భాగమనీ, బ్రిటన్ ఆర్థికదుస్థితి తొలగేమార్గాలు తాము సూచించామని అమెరికన్ మోషన్‌పిక్చర్స్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మిస్టర్ ఎరిక్ ఏ. జాన్‌స్టన్ అన్నారు.

ఆరునెలలవరకు ఏ ఇబ్బందీవుండదనీ, అప్పటికి కూడా నిషేధం కొనసాగితే బ్రిటన్‌లోని సినిమా థియేటర్లను మూసివేయవలసివుంటుందని బ్రిటిష్ సినిమాప్రదర్శనాల సంఘ కార్యదర్శి డబ్ల్యు. ఆర్. ఫుల్లర్ అన్నారు.

# నైజాంనుంచి కుటుంబాల వలస

## పొన్నూరు, నిడుబ్రోలు ప్రాంతాలకు

(మన విలేఖరి)

నిడుబ్రోలు, ఆగస్టు 7—

హైదరాబాద్, సికింద్రాబాద్‌లనుంచి నైజాం సంస్థానంలోని యితర ప్రాంతాలనుంచి తమ సర్వస్వాన్నీ వదలివేసి, యిప్పటికీ చుట్టుపట్ల వూళ్లకు జనం వస్తున్నారు. వీరందరు వారివారి ప్రాణాలు దక్కించుకోడానికే వస్తున్నామని చెబుతున్నారు. పొన్నూరు, నిడుబ్రోలులలో వీరు వుండటానికి సుమారు నలుబది యిండ్లవరకు అద్దెలకు తీసుకున్నట్లు తెలుస్తున్నది.

ఇప్పటినుండి పనులమీద యితర ప్రాంతాలకు వెళ్లేవారలకు రైలు స్టేషనులో టిక్కెట్లు యివ్వడంలేదని తెలుస్తున్నది. ఏ కారణం చేతగాని ప్రయాణీకులు బెజవాడనుంచి [illegible] వస్తున్నారట. ఆందువల్ల ఒంగోలులో [illegible] టిక్కెట్లు యివ్వడంలేదనీ తెలుస్తున్నది. ఇలా వచ్చే ప్రయాణీకులు నైజాం ప్రాంతాలవారేనట.

(4 వ కాలం తరువాయి)

అశిస్తున్నదల్లా ప్రతినిమిషాన్ని ప్రజాసేవకు వినియోగించుతూ 125 ఏండ్లు జీవించాలని మాత్రమే. అయితే ధర్మవర్తనం లేకపోతే ఇట్టి ఆశకూడా నిరర్థకమే కాగలదు."

# లంచగొండితనం నిర్మూలనానికి ప్రభుత్వం ఆర్డినెన్సును ప్రకటించాలని

## శ్రీ ముత్తురంగ ముదలియార్

మద్రాసు, ఆగస్టు 10—

నిన్న బాంక్వెటింగ్ హాలులో జరిగిన మద్రాసు జిల్లా కాంగ్రెసు వర్కర్ల సమావేశంలో శ్రీ సి. యన్. ముత్తురంగ ముదలియార్ ఉపన్యసిస్తూ రాష్ట్రంలో చెలరేగిన బ్లాక్‌మార్కెట్ వ్యాపారాన్నీ, ప్రభుత్వోద్యోగులలో విజృంభించిన లంచగొండితనాన్నీ తీవ్రంగా ఖండిస్తూ, అట్టి ప్రభుత్వోద్యోగులను బర్తరఫ్ చేయడానికై ప్రభుత్వం ఒక ఆర్డినెన్సును ప్రకటించాలని హెచ్చరించారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన శ్రీ తిరువేంగడం ఉపన్యసిస్తూ మద్రాసు రాష్ట్రంలోగల భారీపరిశ్రమలు అన్నింటిని స్వాతంత్ర్య దినోత్సవం నాడు జాతీయంచేస్తూ ప్రభుత్వం ప్రకటన చేయాలని ఉద్ఘాటించారు.

సమావేశానికిపూర్వం అధ్యక్షుడు శ్రీ తిరువేంగడం, ఆహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ యం. కన్నియప్పన్, శ్రీ. నారాయణస్వామినాయుడుగారలు పాతకాంగ్రెసు భవనంనుంచి, మౌంట్‌రోడ్ గుండా, బాంక్వెటింగ్‌హాల్‌వరకు ఊరేగించబడినారు.

బాంక్వెటింగ్‌హాలు ప్రాంగణంలో జాతీయపతాక ప్రతిష్ఠాపనోత్సవాన్ని జరుపుతూ, నాయకత్వానికై పెనుగులాడక, అంతరంగిక విభేదాలను విస్మరించి, ప్రజాహితం పురోభివృద్ధికై సమైక్యంతో కృషిచేయడమేగాక గాంధీజీ లక్ష్యం ప్రకారం అతిత్వరలో సిద్ధించనున్న స్వాతంత్ర్యాన్ని రక్షించేందుకు కూడా కృషిచేయవలెనని శ్రీ ముత్తురంగముదలియార్ అన్నారు.

సెంట్‌జార్జికోటలోనహా ప్రభుత్వభవనాలన్నిటిపైన ఇండియన్‌యూనియన్‌పతాకం ప్రతిష్ఠాపించబడనున్నందుకు సంతోషాన్ని వెలిబుచ్చుతూ, స్వార్థరహితంగా గాంధీజీ చేసినకృషివల్లనే నేటి స్వాతంత్ర్యం సిద్ధించనున్నదని, ఇక దేశాన్ని అభ్యుదయంచేయడానికై ప్రణాళికలను తయారుచేసి, వాటిని అమలుజరపడమే ఇక తరువాయి అని శ్రీ ముత్తురంగముదలియార్ అన్నారు.

పరస్పర విభేదాలన్నింటిని విస్మరించి, అధికార వ్యామోహాన్నివీడి, ఒకేపతాకంకింద సమైక్యంగా కాంగ్రెసువర్కర్లు అందరువిలచి స్వాతంత్ర్యంసిద్ధిస్తున్న ఈ శుభసమయంలో గాంధీజీసిద్ధాంతాలప్రకారం కృషిచేయకపోతే, నేడు లభించనున్న స్వాతంత్ర్యం చాలాకాలం నిలువబోదని హెచ్చరించారు.

ఇకనుంచి తాము ప్రజాసేవకులమని ప్రభుత్వోద్యోగులు గ్రహించాలని, ప్రజలచే ఎన్నుకొనబడిన మంత్రులు నిర్వహించగల కార్యక్రమాన్ని అమలుజరిపే భారం ప్రభుత్వోద్యోగులపైనే ఉండడంచేత, వారిలో హృదయపరివర్తనం కలగడం అత్యవసరమని హెచ్చరిస్తూ, నేడు రాష్ట్రంలో పెచ్చుపెరిగి వున్న బ్లాక్‌మార్కెట్ వ్యాపారాన్ని, ప్రభుత్వోద్యోగులలో అశేషంగా ప్రబలివున్న లంచగొండితనాన్ని నిరసిస్తూ, అవినీతిపరులైన ప్రభుత్వోద్యోగులను బర్తరఫ్ చేయడానికై ప్రభుత్వం ఒక ఆర్డినెన్సును ప్రకటించడం మంచిదని శ్రీ ముత్తురంగ ముదలియార్ సూచించారు.

ఆపిదప 1942 ఆగస్టు ఉద్యమంలో ప్రాణాలను సమర్పించిన వీరుల సంస్మరణకై సభలో ఒక నిమిషంసేపు నిశ్శబ్దం పాటించబడింది.

తదనంతరం ప్రతినిధులకు స్వాగత మిస్తూ ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ యం. కన్నియప్పన్ (యమ్. యల్. ఏ.) ఉపన్యసించారు. ఈ సందర్భంలో అనేక వస్తువుల ధరలు పెరిగి పోతున్నవని, వాటిని ప్రభుత్వం కంట్రోలు చేయాలని సూచిస్తూ, అలా కంట్రోలుచేసే ముందు ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వం తెలుసుకోవాలని అన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో పాల్గొనడానికి వీలుగా ఆగస్టు 14 వ తేదీ నాడే రాజకీయ నిర్బంధితుల నందరిని ప్రభుత్వం విడుదల చేయాలనికూడా ఈ సందర్భంలో శ్రీ కన్నియప్పన్ సూచించారు.

### కాంగ్రెసు వర్కర్లలో విభేదాలు

సభను ప్రారంభంచేస్తూ కాంగ్రెసు వర్కర్లు చాలామంది నిమ్నాతిస్తు పార్టీపట్ల సానుభూతి కలిగి వున్నారని విమర్శించారు. ఏ పక్షానికిచెందిన రాజకీయ బంధితులనైనా వారు స్వాతంత్ర్యోత్సవాలలో పాల్గొనడానికి వీలుగా ఆగస్టు 14 వ తేదీ నాటికే విడుదల చేయవలెననికూడా అన్నారు.

తదనంతరం కాంగ్రెసు నాయకులు, వర్కర్లు అనే రెండు వర్గాలు ఏర్పడ్డాన్ని విరసిస్తూ, ఒకే ఒక వర్గం అదికూడా వర్కర్ల వర్గమే వుండాలని అన్నారు.

# సర్ షణ్ముగంచెట్టియార్ నియామకం విమర్శ

యూనియన్ ప్రభుత్వంలో ఆర్థికంగా సర్ ఆర్. కె. షణ్ముగంచెట్టియార్ నియమించబడగలరన్న వదంతిని విమర్శిస్తూ, ఇట్టి నియామకాలను చేసేటప్పుడు తమిళరాష్ట్రం కాంగ్రెసుసంఘాన్ని సంప్రదించడం అత్యవసరమని అన్నారు.

రాజకీయ బాధితులకై తలకొక 5 ఎకరాలను ప్రభుత్వ మివ్వనున్న సంగతి ముచ్చటిస్తూ ఈ రాష్ట్రంలో మఠాలక్రిందనున్న ఆస్తిపాస్తులను కూడా ప్రభుత్వం పంచవచ్చునని అన్నారు.

తదనంతరం శ్రీ కన్నియప్పన్‌ను అధ్యక్షపదవికి సూచిస్తూ శ్రీ కె. కామరాజ నాడార్ ఉపన్యసించారు.

భావి స్వతంత్ర భారతంలో ప్రజాభ్యుదయానికి కృషిచేయగలవారొక్కరే ప్రజాసేవకులుగ నుండగలరని, కాగా పరస్పర విభేదాలను విస్మరించి [illegible] కృషిచేయాలని హెచ్చరించారు.

తదనంతరం విద్యాశాఖామంత్రి శ్రీ టి. యస్. అవినాశిలింగంచెట్టియార్, శ్రీ కామరాజ నాడార్ ప్రతిపాదనను సమర్థిస్తూ ఉపన్యసించారు. ఈ సందర్భంలో ఆగస్టు 15 వ తేదీ నాటిని [illegible] మంత్రివర్గాల బాధ్యత ఇనుమడించగలదని, కాగా ప్రతి పౌరుడు తన వంతు భాగాన్ని స్వీకరించవలసివున్నదని అన్నారు. కాంగ్రెసు సంస్థలో వర్కర్లు, నాయకులు అని రెండు వర్గాలుండరాదని, ఇక వర్కర్లు మాత్రమే వుండగలరని, భావి భారతంలో ప్రజాభ్యుదయానికి కృషిచేసేవారు తప్ప

# 'మీ వృత్తి ఉత్కృష్టతను గ్రహించి మసలండి'

## కలకత్తా పోలీసులకు గాంధీజీ హితోపదేశం

కలకత్తా, ఆగస్టు 10—

నేటి సాయంకాలం సోదేపూర్ ఆశ్రమంలో ప్రార్థనానంతరం ఉపన్యసిస్తూ గాంధీజీ ఇలా అన్నారు:

కలకత్తాలో కల్లోలిత ప్రాంతాలకు ఒకసారి వచ్చి చూడవలసిందని ఇచ్చటి ముస్లిం మిత్రులు కోరడంవల్ల నా నవఖాలీ ప్రయాణం కొద్దిరోజులపాటు వాయిదా వేసుకొని ఆ స్థలాలను చూడదానికి నిశ్చయించుకొన్నాను. కలకత్తాలో ఈ ఉన్మాదాన్ని నిర్మూలించడానికి నేను చెయ్యగలిగినదంతా చెయ్యదల్చుకొన్నాను.

"నా జీవితకాలమంతా నేను ఏ విధమైన పక్షపాతం లేకుండా ఉభయవర్గాలను సేవించడానికే వినియోగించాను. నేను మనం స్వాతంత్ర్య ప్రాంగణాన్ని చేరాకకూడా ఈ ఉభయ మతవర్గాలవారు ఇంకా ఉన్మాదులవలె ప్రవర్తిస్తున్నారంటే ఇంక నేను నా జీవితాన్ని భగవదర్పణం చెయ్యడం తప్ప నాకు మార్గాంతరం గోచరించడంలేదు. నేను సజీవుడనై వుండి ఇట్టి ఉన్మాదం చూడదల్చుకోలేదు."

ఈ ప్రకటనబట్టి గాంధీమహాత్ముడు ఉపవాస దీక్షను పూనడానికి ఉద్దేశిస్తున్నట్లు ద్యోతకమౌతున్నదని కొందరు ఆశ్రమవర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు.

కలకత్తా పోలీసులు పక్షపాతబుద్ధితో తమ విధిని సక్రమంగా నిర్వహించడంలేదని చెయ్యబడుతున్న ఆరోపణలను గురించి ముచ్చటిస్తూ గాంధీజీ ఇలా అన్నారు:

"అతి నికృష్టమైన మతవర్గవిద్వేషభూతం పోలీసు శాఖనుకూడా ఆవహించినట్లయితే మన భవితవ్యం నిస్పృహాస్పదంకాక తప్పదు. పోలీసు శాఖాసభ్యులు తమ వృత్తి ఔత్కృష్ట్యాన్ని గ్రహించి సంచరిస్తారని ఆశిస్తున్నాను."

ప్రార్థనసమావేశానికి ప్రజలు తండోపతండాలుగావచ్చారు. ప్రార్థనను, తన ప్రసంగాన్ని వినదల్చుకుంటే అందరునిశ్శబ్దంగావుండాలని ముందు గాంధీజీ గొడవచేస్తున్న ప్రేక్షకులను హెచ్చరించవలసివచ్చింది. అంతటప్రేక్షకులందరు నిశ్శబ్దంగా కూర్చుండి గాంధీజీ ఉపన్యాసం విన్నారు.

గాంధీజీ ఇలా అన్నారు:

"అసలు నేను నవఖాలీకి రేపు బయలుదేరవలసివున్నది.

కాని, కొందరు ముస్లింమిత్రులు నాదగ్గరకు వచ్చి నవఖాలీకి బయల్దేరేముందు ఒకసారి కలకత్తాలోని కల్లోలిత ప్రాంతాలను చూడవలసిందని నన్ను మరిమరీ కోరారు. కనుక, కలకత్తా ప్రజల ప్రస్తుత ఉన్మాదాన్ని ఎంతవరకు నిర్మూలించడానికి నేను తోడ్పడగలనో చూడడానికి నిశ్చయించుకొన్నాను. ఒకవేళ ఎదైనా దురదృష్ట సంఘటన సంభవించి నేను నవఖాలీ వెళ్ళడం పడకపోయినట్లయితే, బీహార్ విషయంలో నేనిదివరకే చెప్పినట్లు, నా జీవితాన్ని భగవదర్పణం చెయ్యదలుచుకొన్నాను. నేడు నేను బెంగాల్ మంత్రులను, ఇతరులను కూడా కలుసుకొని సంభాషించాను. హిందువులచే విధ్వంసక్రియలు అచరించబడ్డాయని చెప్పబడుతున్న ప్రాంతాలకు వెళ్ళి చూడడానికి ప్రయత్నిస్తాను. కలకత్తాలో ఒకప్పుడు హిందువులు నివసించే ప్రాంతాలకే నేడు హిందువులు వెళ్ళడానికి వీలులేకుండా చెయ్యబడిందనికూడా తెలుస్తున్నది.

హిందూ ప్రాంతాలలోని పరిస్థితికూడా ఇలాగే వున్నది. మానవులు ఇంత నికృష్టస్థితికి దిగిపోయారని విని నేను సిగ్గుతో తలవొంచుకున్నాను. ఆయా ప్రాంతాలకు వెళ్ళి ఈ ఉదంతాలలో ఎంత సత్యం వున్నదో నాకు స్వయంగా చూడాలని వున్నది. కలకత్తాలో ప్రస్తుతం ముస్లిములు నూటికి 23 మంది మాత్రమే వున్నారని నాకు చెప్పారు. కలకత్తాలో ఇంత అల్పసంఖ్యాకులుగా వున్న ముస్లిములు అత్యధిక సంఖ్యాకులుగా వున్న హిందువులను బాధిస్తున్నారంటే దీనికి ప్రభుత్వం అల్పసంఖ్యాకులను ప్రోత్సహించి అయినా వుండాలి, లేక ప్రభుత్వం అంత అసమర్థమైనదైనా అయిన వుండాలని మనం అనుకోకుండా వుండలేము. వెనక ముస్లిం పోలీసులు, అధికారులు ఏవిధంగా ప్రవర్తించారో నేడు కాంగ్రెస్ మంత్రివర్గం అధికారంలోకి వచ్చాక హిందూపోలీసులు, అధికారులు కూడా సరిగా అదేవిధంగా ప్రవర్తిస్తున్నారని నాకు తెలపబడింది. హిందూ పోలీసులుకూడా పక్షపాత బుద్ధితో సంచరిస్తున్నారట. అతి నికృష్టమైన ఈ మతవర్గవిద్వేషభూతం పోలీసు శాఖను కూడా ఆవహించినట్లయితే మన భవితవ్యం నిస్పృహాస్పదం కాక తప్పదు. పోలీసు శాఖోద్యోగులు తమవృత్తి ఉత్కృష్టతను చక్కగా గ్రహించి మసలుతారని ఆశిస్తున్నాను."

# ఇండియా విభజనకు హిందూసభ అసమ్మతి

## సమైక్యభారతదేశాన్ని సాధించాలని నిశ్చయం

న్యూఢిల్లీ, ఆగస్టు 10—

నేడు రెండవ రోజున అఖిలిండియా హిందూ మహాసభ సమావేశం జరిగింది. మత ప్రాతిపదికపై ఇండియాను విభజించడం పట్ల అసమ్మతి తెల్పుతూ తీర్మానం చేశారు.

మాజీ హిందూ మహాసభాధ్యక్షుడు వి. డి. సావర్కార్ నేటి సమావేశానికికూడా అధ్యక్షత వహించారు.

దేశ విభజనను హిందువులు అంగీకరించరాదని తీర్మానంలో హెచ్చరించబడింది. ప్రజాభీష్టం అనుమతిలేనిదే దేశ విభజనకు సమ్మతించి నందుకు కాంగ్రెస్ విమర్శించబడింది.

సమైక్య స్వతంత్ర భారతదేశాన్ని సాధించడానికి హిందువులందరు కంకణబద్ధులు కావాలనీ, హిందీ జాతీయభాష కావాలనీ, ఇండియాను హిందూరాజ్యంగా చెయ్యాలనీ తీర్మానంలో కోరబడింది.

తీర్మానంలో పేర్కొనబడిన విధానాన్ని అమలుజరపడం నిమిత్తమై కార్యక్రమం తయారుచేసే నిమిత్తం ఒక సంఘం నిర్మించబడింది.

ఎన్. సి. ఛటర్జీ, చౌధ్రీ సర్ రామ్ (సెంట్రల్ ఎం. ఎల్. ఏ.) మున్నగువారు ఉపన్యసిస్తూ, బ్రిటిష్ ప్రణాళికను ఆమోదించిన కాంగ్రెస్‌ను విమర్శించారు.

# అఖిలఆసియా విద్యార్థి మహాసభ

## ఇండొనీసియాలో కల్లోల కారణంగా ఇండియాలోనే జరుగుతుందట

న్యూఢిల్లీ, ఆగస్టు 8—

ఈ సంవత్సరం నవంబర్‌నెలలో ఇండొనీసియాలో జరగవలసివున్న అఖిల ఆసియా విద్యార్థి మహాసభ సమావేశం, 1948 వ సంవత్సరం మార్చినెలలో ఇండియాలోనే జరపడానికి నిర్ణయించబడింది. ఈ సమావేశం, గత జనవరి నెలలో అఖిల ఆసియా మహాసభ జరిగిన ఢిల్లీ పురాణ ఖిల్లాలో జరుగవచ్చునని తెలుస్తున్నది.

ఇండొనీసియాలో ప్రస్తుతం కల్లోల పరిస్థితులు వుండడం చేత, ఈ నిర్ణయం చేయబడిందట. మహాసభ కార్యక్రమ నిర్ణాయక సంఘం సెప్టెంబర్ రెండవ వారంలో న్యూఢిల్లీలో సమావేశమై మహాసభకార్యక్రమ వివరాలనుగురించి పరిశీలిస్తుంది.

## ఇండొనీసియాలో విద్యార్థి ఉద్యమం

న్యూఢిల్లీ, ఆగస్టు 8—

ఇండొనీసియాలోని విద్యార్థి వుద్యమాన్ని, విద్యార్థుల సాంఘిక, ఆర్థిక పరిస్థితులను పరిశీలించడానికి, ఇండియా, బర్మా, చైనా, ఇరాన్, అరేబియాల నుంచి, విద్యార్థుల విషయ పరిశీలకసంఘం ఒకటి, సెప్టెంబర్‌లో ఇండొనీసియా వెళ్లనున్నదని తెలుస్తున్నది.

# బాన్స్‌డా మహారాజా పదవీత్యాగం

## అనారోగ్య కారణంగా

న్యూఢిల్లీ, ఆగస్టు 10—

బాన్స్‌డా మహారాజా శ్రీ గిరీంద్ర సింహజీ ప్రతాప్ సింహజీ అనారోగ్య కారణంగాను, వృద్ధాప్యం [illegible] పదవీత్యాగం చేయ నిశ్చయించుకొన్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

[illegible] మహారాజా [illegible] సింహాసనానికి [illegible] మహారాజా [illegible] అంగీకరించారు. బాన్స్‌డా గుజరాత్ ఏజన్సీలో వుంది.

# మానవ సేవయే జీవితాశయం

## గాంధీజీ వివరణ

అహమ్మదాబాద్, ఆగస్టు 10—

నేడు వెలువడిన హరిజన్ పత్రికలో "ఆత్మసంశోధనం" అనే శీర్షికకింద గాంధీజీ ఇలా ఒక వ్యాసం వ్రాశారు:—

"ప్రస్తుతం భారతదేశంలో జరుగుతున్న కల్లోలంపై నేను పడుతున్న ఆవేదనను ప్రతిబింబిస్తున్న ఇటీవలి నా ఉపన్యాసాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్న ఒక ఇంగ్లీషు సోదరి నాకీవిధంగా వ్రాసింది.

"ఈ హృదయావేదన, నరకకూపంగా మారిన పరిస్థితులు మీలో బయలుదేరిన నిస్పృహను, గమనిస్తే మీ జీవిత కాలాన్ని 125 సంవత్సరాలకంటె పెంచుకోవాలని నా అభిప్రాయం."

"నా ఆయుః ప్రమాణాన్ని 125 ఏండ్లకంటె పెంచుకోవలసిందని ఆమె వ్రాసినది నన్ను [illegible] భగవానుడు ఎంత నిర్దేశిస్తే అంతవరకే జీవించగలను.

శివునాజ్ఞ లేనిదే ఏమియైనా కుట్టబోదని విశ్వసించేవారిలో నేనొకడను. అయితే, నేనింతవరకు

(మిగతా 1వ కాలంలో)

# నవశకం: నూతన సమస్యలు

## రాయలసీమ పర్యటనలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు ఆచార్య రంగా వివరణ

ఆదవాని, ఆగస్టు 7—

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘ అధ్యక్షులు ఆచార్య యన్. జి. రంగా (సెంట్రల్ యం. యల్. ఏ)గారు 5, 6 తేదీలలో, ఆదోని తాలూకా ఎమ్మిగనూరు, చౌటపల్లి, మాధవరం, తుంగభద్ర, పెద్ద తుంబళం గ్రామాదులను, ఆలూరుతాలూకా జోహరాపురం, మొలగవెల్లి, నేమకల్లు, నగరదొణ, ఆలూరు, హాలహర్వి, ముద్దనగేరి గ్రామాదులను పర్యటనచేస్తూ ఆదోనికి నిన్నసాయంకాలం వచ్చారు.

జిల్లా కాంగ్రెస్‌వారి ఆధ్వర్యాన మునిసిపల్ హైస్కూలు ఆవరణలో బహిరంగసభ జరిగింది. సభకు దాదాపు వెయ్యికి పైగా జనులు వచ్చారు.

సభకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు టి. జి. తిమ్మయ్యసెట్టిగారు అధ్యక్షత వహించారు. జాతీయగీతాలతో సభ ప్రారంభమైంది.

కిసాన్‌సంఘ కార్యకర్త శ్రీ నరసింహారెడ్డిగారు సభను ప్రారంభిస్తూ రైతుకూలి ప్రజారాజ్య సాధనకై రైతాంగం - రైతు శ్రేయోభిలాషులు అందరును పాటుబడాలని. హెచ్చరించారు.

డాక్టరు జియ్యర్ దాసు, అఖిలభారత హరిజనసంఘం ఆంధ్రశాఖకార్యదర్శి ఉపన్యసిస్తూ హరిజనోద్ధరణకై సర్వులు పూనుకోవలెనని కోరారు. నైజాం ఆక్రమణనుంచి రక్షించుకోవలసిన బాధ్యత ప్రజలపై గలదని ఇతరజాతులవారు హరిజనుల దైన్యకార్యాలను ఉపయోగించుకొని, తమ తమ దేశరక్షణ చేసుకోవాలని తెలియచేశారు. హరిజనుల హక్కులు సరిగా కాపాడకపోతే, వారు హిందూసంఘంనుంచి తొలగిపోవాలనికూడా నొక్కి చెప్పారు.

అనంతరం ఆచార్య రంగాగారు ఇలా ఉపన్యసించారు:

"ఆగస్టు 15 వ తేదీన భారతదేశం స్వాతంత్ర్యం పొందనున్నది. ఆనాడు దేశమంతా స్వాతంత్ర్య దినోత్సవాలు జరుగుతాయి, ముఖ్యంగా మన ఆంధ్రరాష్ట్రంలో ఈ స్వాతంత్ర్యదినోత్సవానికి. విపులసన్నాహాలు ప్రజలు చేస్తున్నారు; అయితే ఆంధ్ర బళ్లారిజిల్లా ప్రజలపై ఈస్వాతంత్ర్యదినోత్సవసందర్భంలో ఒక బాధ్యత ఉన్నది. సుమారు మూడు శతాబ్దాల క్రితం దక్షిణాపథంలో ప్రతిభావంతులు, వివిధ దేశాలకు చాటినటువంటి విజయనగర సామ్రాజ్యాన్ని పడగొట్టి దక్షిణాపథాన తమ ఆధిక్యతను స్థాపించుకొన్న ఆంగ్లేయులు మనలను వదలిపోతూన్నారు. అట్టి మహత్తర సమయంలో, ఏ స్వాతంత్ర్య రక్షణకొఱకై తమ సర్వస్వం ధారపోసి, తపించి, ప్రాణాలు అర్పించారో: ఆ స్వాతంత్ర్యభానూదయవేళ, విజయనగర సామ్రాజ్య యోధుల స్మరణ నిమిత్తం, వారి ఆత్మశాంతి నిమిత్తం, అజీర్ణ శిథిలాల మధ్య విజయధ్వజం ప్రతిష్ఠించి, పతాకాన్ని ఎత్తి, స్వాతంత్ర్యోత్సవం జరపడం మిక్కిలి ప్రశంసనీయం, ధర్మం, విధి.

"విజయనగర సామ్రాజ్యనిర్మాతయగు విద్యారణ్య యతీంద్రులవారు భువనేశ్వరీ కరుణాకటాక్షంలో తుంగభద్రా తీరాన లెక్కలేనన్ని ప్రాజెక్టులు నిర్మించారు. అవి చిరస్మరణీయంగా ఉన్నాయి."

ఇంకను, మత సామరస్యం గురించి సహకార సంఘాల ఆవశ్యకతను గూర్చి రంగాగారు మాట్లాడారు. మాజీ ప్రధాని శ్రీ ప్రకాశంపంతులుగారి నిర్మాణ కార్యక్రమం శ్రేష్ఠమైనదని, అట్టి నిర్మాణ కార్యక్రమ బుద్ధివికాసం గలవారు ప్రస్తుత మంత్రివర్గంలోన లేరని, గాంధీ నిర్మాణ కార్యక్రమాన్ని అమలులో నుంచిన ఇప్పటి కెప్పుడో స్వరాజ్యంవచ్చివుండేదని అట్టి భాగ్యం అబ్బలేదని ఆయన అన్నారు.

అధ్యక్షుని అంత్యోపన్యాసానంతరం సభ ముగిసింది.

స్వయం సేవకదళం నిమిత్తం, భాషాప్రయుక్త రాష్ట్ర విభజన నిమిత్తం, ఆర్థిక సహాయమవసరమని శ్రీరంగాగారు కోరగా జిల్లాలో తాలూకాలకంగా 1196 రూపాయలు వసూలైనవి.

రాత్రి 8 గంటలకు శ్రీ రంగాగారు డాక్టర్ జియ్యర్‌దాసుగారు హరిజన హాస్టలును దర్శించారు.

**యమ్మిగనూరులో** 6 వ తేదీ ఉదయం ఆచార్య రంగాగారు ఆదోనినుంచి యమ్మిగనూరు గ్రామం వెళ్లారు. శ్రీ రంగాగారి వెంట, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడును శ్రీ జియ్యర్ దాసుగారు, కర్నూలుజిల్లా కిసాన్ సంఘ కార్యకర్త శ్రీ నరసింహారెడ్డిగార్లు ఉన్నారు. యమ్మిగనూరు గ్రంథాలయాన్ని శ్రీ రంగాగారు దర్శించారు. తర్వాత చేనేత పారిశ్రామికసభ యేర్పాటు గావించబడింది. సభకు శ్రీ మాచిని సోమప్పగారు అధ్యక్షత వహించారు. శ్రీ జియ్యరుదాసుగారు సభను ప్రారంభంచేస్తూ శ్రీ ఆచార్య రంగాగారు ప్రజల స్థితిగతులనూ, వివిధసంఘాల వృత్తులనూ, ఆవశ్యకతలనూ, నిర్మాణ కార్యక్రమం గురించి, మహాత్ముని సందేశాన్ని గురించి పర్యటన చేస్తున్నారని చెప్పారు.

తర్వాత కిసాన్ వర్కరు బళ్లారి నరసింహంగారు, రైతులు, కూలీలు, ఇతరులు స్వాతంత్ర్యాన్ని సమంగా అనుభవించాలని, పారిశ్రామికులకు నిష్పత్తిప్రకారం వలితా లివ్వాలని చెప్పారు.

శ్రీ రంగాగారు ఉపన్యసిస్తూ కులం, మతం, పేరులతో సంస్థలు జరుగకూడదని హరిజన వృద్ధికై పాటుపడాలని చేతివృత్తులను పునరుద్ధరించాలని రాజ్యాంగాధికారం ప్రజల చేతులలో ఉండాలని చెప్పారు.

**మాధవరంలో** గ్రామ కాంగ్రెస్ సంఘం వారు శ్రీ వెంకటేశ్వరరావు అధ్యక్షతను సభ జరిపి, సభలో శ్రీ రంగాగారికి 116 రూపాయలు సమర్పించారు. శ్రీ లక్ష్మిరెడ్డిగారు ఇన్‌ఫార్మల్ రేషనింగ్ తీసివేయించాలని కోరారు.

**తుంగభద్రలో** మార్గమైనందున తుంగభద్రలో శ్రీ రంగాగారు ఇన్‌ఫార్మల్ రేషనింగ్ గూర్చి ప్రజాభిప్రాయాన్ని అడిగారు. ప్రజలు ధాన్యం ఉత్పత్తిదారుల మహాసభలు యేర్పాటుచేసి, ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపుకోవాలని సలహాయిచ్చారు.

**రాంపురంలో** ఈ గ్రామంలో ధాన్యసేకరణలో అధికారులు అమానుషకృత్యాలు చేస్తున్నారని, ఒకతడవ ఇచ్చినదిచాలక - రెండవతడవ కూడా ధాన్యసేకరణ చేస్తున్నారని-ధాన్యంధర పెంచాలని ప్రజలు కోరారు—

హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ వర్కర్లు తమ సహాయంకొరకు కొందరిని ఆంధ్రజిల్లాలనుంచి వర్కర్లను పంపవలసినదిగా రంగాగారిని కోరారు. రంగాగారు పంపుతానని చెప్పారు—

**చౌటపల్లిలో** ఈ ఊరి కోటలో గ్రామ కాంగ్రెస్ రైతు కాంగ్రెస్ సేవ—కూలీలసభ జరిగింది. శ్రీ రంగాగారు, శ్రీ టి. జి. తిమ్మయ్యగారు మాట్లాడారు.

మద్రాసు, ఆగస్టు 8—

స్కూల్‌ఫైనల్ పరీక్షా పత్రాలు దొంగిలించిన సందర్భంలో రాజగోపాలం, చెల్లయ్య అనేవారి మీద పెట్టబడిన కేసువిచారణ ఇంకా జరుగుతూనే ఉన్నది.

# గాంధీజీ ఆరోగ్యం

## ముఖవర్చస్సులో విశేషాభివృద్ధి

### 1939 లో ఆరోగ్యస్థితి ఎలావున్నదో నేడుకూడా అలాగే వున్నది

కలకత్తా, ఆగస్టు 10—

డాక్టర్ సునీల్‌బోస్ నేడు గాంధీజీ శరీరారోగ్యం పరీక్షించి ఇలా ఒక ప్రకటనచేశారు.

"నవఖాలీలో ప్రస్తుతం వర్షకాలం కావడంవల్ల జీర్ణకోశసంబంధమైన వ్యాధులు, మలేరియాజ్వరం విశేషం వ్యాప్తిలో వుంటాయి గనుక అక్కడ గాంధీజీ వారంరోజులు, మహాఅయితే పదిరోజులకంటె ఎక్కువ వుండకూడదు.

"నేను క్రిందటిసారి గాంధీజీ ఆరోగ్యస్థితిని పరీక్షించి ఎనిమిది సంవత్సరాలైంది. 1939 లో ఆయన శరీరారోగ్యస్థితి ఎలావున్నదో ఇప్పుడు కూడా అలాగేవున్నది. విశేషించి ఆయన ముఖవర్చస్సు, రంగు విశేషంగా అభివృద్ధిపొందాయి. ఆయన బరువునేడు 113 పౌనులు వున్నది. 1939 లో 112-114 పౌనుల బరువు వుండేవారు. హృదయకోశం, ఊపిరితిత్తులు చక్కగావున్నవి. నాడి సక్రమంగా నిమిషానికి 68 సార్లు కొట్టుకుంటున్నది. రక్తపుపోటు 180-110 వున్నది కాని, ఆయన చాలా శ్రమపడుతున్నందువల్ల రక్తపుపోటు కొలవడంవల్ల ఇలావున్నది. ఇందుకై ఆందోళన చెందవలసిన విషయమేమీలేదు.

"నవఖాలీలో ప్రస్తుతం వర్షకాలం కావడంవల్ల అక్కడ జీర్ణకోశానికి సంబంధించిన వ్యాధులు మలేరియాజ్వరం విశేషంగా వ్యాప్తిలోవుంటాయి గనక గాంధీజీ అక్కడ వారంరోజులు, అప్పటికి పదిరోజులకంటె ఎక్కువ వుండకూడదు. మొత్తంమీద గాంధీజీ ప్రస్తుత ఆరోగ్యస్థితి చక్కగా వున్నది."

# కలకత్తాలో గాంధీజీమకాం

## ఒకటి, రెండురోజులు పొడిగించబడవచ్చు

కలకత్తా, ఆగస్టు 10—

కలకత్తాలోని ప్రస్తుత [illegible] గాంధీమహాత్ముడు ఇంకా ఒకటి, రెండు రోజులదాకా కలకత్తావిడచి నవఖాలీ బయలుదేరకపోవచ్చునని తెలుస్తున్నది.

కలకత్తా ముస్లింనాయకులు గాంధీజీవద్దకు బారంవచ్చి ఆయనతో ప్రస్తుతం కలకత్తాలో మతకలహ పరిస్థితిని గురించి వర్ణించారు. [illegible] కలకత్తా మాజీ మేయర్ మిస్టర్ ఎస్. యం. ఉస్మాన్ కూడా వున్నారు. వారు తమ కష్టనష్టాలను గురించి వివరిస్తూ ఆయన [illegible] రాండలను సమర్పించి నవఖాలీకి బయలుదేరేముందు ఒకసారి వచ్చి కల్లోలిత ప్రాంతాలను చూడవలసిందని ఆయనను కోరినట్లు తెలుస్తున్నది. మహాత్మాజీ వారి విజ్ఞప్తిని మన్నించి కలకత్తాలో కల్లోలితప్రాంతాలను దర్శించడానికి నిశ్చయించుకొన్నారని, అందుచేత తన నవఖాలీ ప్రయాణం ఒకరోజు వాయిదా వేసుకొన్నట్లు కూడా తెలుస్తున్నది.

పిమ్మట ప్రధాని డాక్టర్ పి. సి. ఘోష్ [illegible] వచ్చిన బెంగాల్ మంత్రివర్గ సభ్యులు గాంధీజీని సందర్శించి మతకలహాలను అణచివేసే నిమిత్తం బెంగాల్ ప్రభుత్వం తీసుకోదల్చుకొన్న చర్యలను గురించి ఆయనకు నివేదించారు.

ట్రేడ్‌మార్కు-కన్న ఘనమైనది.

గుడ్డయొక్క నేతను, దానియొక్క మాదిరినిబట్టి గుడ్డయొక్క యోగ్యతను తత్సంబంధమైన నిపుణులు తమ అభిప్రాయమును యివ్వగలరు. అయితే ఎంచను వీలులేని తరాగిరాకిదారులు తమ స్వానుభవమువలన గుడ్డమీద ముద్రితమైన గొఱ్ఱెమార్కు గుడ్డయొక్క యోగ్యతకు, విలువకు గ్యారంటి యున్నదని ఎరుగుదురు. లభించదగు యోగ్యతలోకెల్ల ఉత్కృష్టమైనది... సాధ్యమైనంత తక్కువ ధరలోనున్నవి. దొరకుటే దుర్లభముగానుండు, మరియు ఊహింప శక్యముగాని ధరలుగల ఈదినాలలో ఈరెండు కూడియుండుట చాలా అరుదు.

ఈ గొఱ్ఱెమార్కుగల గుడ్డలను కొనుటలో నిపుణులేకాని, మీరేకాని మీ అభిప్రాయమును వేరే విధముగా బలపరుచజాలరు.

ఉలన్: ఆల్ ఉల్ సూటింగ్ బ్లాంకెట్లు—ట్రావెలింగ్ రగ్గులు—ట్వీడ్లు ఫైన్ ఉల్లను మరియు యూనియన్ వస్త్రాలు.

దూది గుడ్డలు: షెల్లా వస్త్రాలు—ఫైన్ లాంగ్‌క్లాత్—గోల్డ్ స్టాండర్డ్ వస్త్రాలు—తెల్ల లాంగ్‌క్లాత్ మరియు రంగుల లాంగ్‌క్లాత్—సుర్మా సూటింగులు—టస్సాన్లు—డ్రిల్లులు ట్విల్లులు వగైరా

సిల్కు: 44/45 అంగుళముల వెడల్పుగల అనేక రంగుల సిల్కులు.

తయారించేవారు: ది బెంగళూరు ఉలన్, కాటన్ & సిల్కు మిల్స్ కం|| లి||

ఏజంట్లు, కార్యదర్శులు మరియు కోశాధ్యక్షులు: బిన్నీ అండ్ కంపెనీ (మదరాసు) లిమిటెడ్

"గొఱ్ఱె మార్కు" ధరించుటకు యోగ్యమైన గుడ్డకు.

# నిజాంలో నిరంకుశత్వం

## హైదరాబాదులో 42 మంది అరెస్టు

### సూర్యాపేటలో పోలీస్ లాఠీచార్జిమూలంగా 10 మందికి తీవ్రమైన గాయాలు

(మన విలేఖరి)

సూర్యాపేట, ఆగస్టు 10—

హైదరాబాద్ దీక్షదిన సందర్భంగా సూర్యాపేటలో జరిగిన ఊరేగింపుపై నిజాం పోలీసులు జరిపిన లాఠీఛార్జి ఫలితంగా 10 మందికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

ఏడుగురు కాంగ్రెస్ సత్యాగ్రహులను శ్రీయుతులు వి. నరసయ్య, వి. శేషాద్రి, కె నాగచంద్రన్, కె. నారాయణ. జి. జానయ్య, పి. వెంకట నారాయణ, పండిట్ విశ్వామిత్రగర్లను అరెస్టుచేశారు.

చట్టవిరుద్ధంగా సభలు జరిపారనే నేరంపై హైదరాబాద్‌లో 10 వ తేదీని 42 మందిని అరెస్టుచేశారు. వీరిలో 15 గురికి మేజిస్ట్రేటు రు 10 నుంచి రు 15 వరకు జుల్మానాలు విధించి విడుదలచేశారు.

స్థానిక కాంగ్రెస్ సంఘం యాజమాన్యాన నిన్న వుదయం ఇక్కడ హైదరాబాద్ దీక్షదినో త్సవం ప్రారంభింపబడింది.

సూర్యాపేట పట్టణంలో పూర్తిగ హర్తాళ్ జరుపబడింది. విద్యార్థులు బళ్ళు మాని వేశారు. గూండాల బెదరింపులకు భయపడకుండా వ్యాపారస్థులు తమ దుకాణాలను మూసివేశారు.

పండిట్ విశ్వామిత్ర, శ్రీ వేంకట నారాయణ గారల అధ్వర్యంలో 500 మంది యువకులు కాంగ్రెస్ భవనంనుంచి నిషేధాజ్ఞను వుల్లంఘిస్తూ వూరేగింపు బయలు దేరదీశారు. పోలీస్ సూపరింటెండెంట్ రిజర్వు పోలీసులతో వూరేగింపును అడ్డగించి లాఠీచార్జికి హుకుం చేశారు. 10 మంది తీవ్రంగా గాయపడ్డారు; 7 గురు అరెస్టుచేయబడ్డారు.

### కాంగ్రెస్ నాయకులపై దౌర్జన్యం

హైదరాబాద్, ఆగస్టు 9—

బీదర్ జిల్లా కాంగ్రెసు ప్రచారకులు శ్రీయుతులు కె. ఎన్. రాజ్, దేశపాండేగారలను గూండాలు హులికేర్ గ్రామంలో ఆగస్టు 2 వ తేదీన కొట్టి స్టేట్ కాంగ్రెస్ ప్రధానకార్యాలయం ప్రకటించింది. శ్రీ రాజ్ ను బీదర్ ఆస్పత్రిలో చేర్చారు.

స్టేట్ కాంగ్రెస్ ఆదేశంపై మహారాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు ముకుంద పార్థాంప్కర్ తో సహచరులతోపాటు జిల్లాబోర్డు, ఆహార, ...పూల సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.

### మాణిక్ చంద్‌పై దౌర్జన్యం

ఆగస్టు 7 వ తేదీన స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు మాణిక్ చంద్ పహాడేను పోలీసులు కొట్టారు. నిన్న సాయంకాలం ఆయనను హైదరాబాద్‌కు తీసుకొనివచ్చారు.

### ఓరంగల్లులో

ఓరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ కాలిపాక కృష్ణారావు, డాక్టర్ జి. వుపేంద్రరావు, హీరాలాల్‌గారలు ఓరంగల్లులో 7 వ తేదీన అరెస్టుచేయబడ్డారు.

మెదక్ జిల్లాలోని జోగిపేటలో ఆగస్టు 7 న పూర్తిగా హరతాళ్ చేయబడింది. సాయంకాలం శ్రీ శ్యామరావ్‌జీకి మహారాజాగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో శ్రీ బస్య మానయ్య గుప్త, పుంబర్గె ఈశ్వరలాల్, గోవింతరావు మహోల్కర్‌గారలు ప్రసంగించారు.

### నారాయణ్ ఖేడ్‌లో గూండాల బెదరింపు

బీదర్ జిల్లా నారాయణ్ ఖేడ్‌లో పూర్తిగా హర్తాళ్ జరపబడింది. ఆగస్టు 7 వ తేదీని దుకాణాలు మూసివేసినట్లయితే లూటీ జరపగల మని కొందరు సాయుధులైన గూండాలు దుకాణదారులను బెదరించారట.

### ఆంధ్రరాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ స్థాపన

రాష్ట్ర చేనేత కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

నిడుబ్రోలు, ఆగస్టు 7—

చెన్నరాష్ట్ర చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఈ విధంగా ప్రకటన చేస్తున్నారు:

"ఈ నెల 12 వ తేదీన పటమటలంకలో అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఆంధ్ర శాఖను స్థాపించడానికి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సహాయ కార్యదర్శి శ్రీ గౌతు లచ్చన్నగారు కృషి చేస్తున్నారు. కాని అన్నిజిల్లాల చేనేత సంఘాలవారు ఆ సభకు జిల్లాకు ఇద్దరు ప్రతినిధుల చొప్పున పంపవలసిందని కోరుతున్నాను. వ్యవధి చాలనందున ఈ ప్రకటనే ఆహ్వానంగా భావించి కార్యక్రమంలో పాల్గొనవలసిందని అన్నిజిల్లా సంఘాలను కోరుతున్నాను."

మద్రాసు, ఆగస్టు 10—

ఆగస్టు 15 వ తేదీన జరుగనున్న స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో మద్రాసు హైకోర్టుమీద జాతీయపతాక ప్రతిష్ఠాపన చేయవలసిందని మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కోరుతూ మద్రాసు అడ్వొకేట్స్ అసోసియేషన్ వారు తీర్మానం చేశారు.





ప్రశస్తమైన సిగరెట్లనే కాల్చండి

నెల్సన్స్ సిగరెట్లు

నేవీకట్ 10 గల్ల ప్యాకెట్ వెల అ. 2 1/2

ది సాందూర్ టొబాకో కంపెనీ, లిమిటెడ్

యశ్వంతనగర్ - - - - - ఎం. ఎస్. ఎం. రైలే






గొయంగి ఇన్‌సెక్‌సైడ్స్ లిమిటెడ్ బొంబాయి



## జయ భారత్

తెలుగు వారపత్రిక: రాజమండ్రి

సంపాదకులు:—శ్రీ ... అన్నపూర్ణయ్య

సహాయ సంపాదకులు:— శ్రీ ... నరసింహారావు

ఆగస్టు 15 వ తేదీనుంచి ప్రారంభమగును

సాలుసరి చందా రు 6/- విడి ప్రతి 2 అణాలు

...

మేనేజర్ : జయ భారత్, రాజమండ్రి


# ఆంధ్రరాష్ట్రవార్తలు

### మదనపల్లి

తిరిపెంటు ఏగాణాల ఆంధ్ర సారస్వత పరిషత్తు యాజమాన్యాన "సారస్వతియజనం" రెండు రోజులపాటు జరిగింది. పరిషదధ్యక్షుడు శ్రీ టి. ఎస్. ఆర్. కృష్ణమూర్తిశాస్త్రిగారు అధ్యక్షత వహించారు. బెంగుళూరు సెంట్రల్ కాలేజీ ఆంధ్రోపన్యాసకులు వెల్లలూరి వేంకటరాఘవశర్మగారు "సాంస్కృతం సంగీతం" అనే విషయాన్ని గూర్చి ఉపన్యసించారు. ప్రొద్దుటూరు వాస్తవ్యులు పుట్టపర్తి నారాయణాచార్యులుగారు రాయలనాటి సాహిత్యాన్ని గూర్చి వుపన్యసించారు. పరిషత్కార్యదర్శి కె. జయచంద్రారెడ్డిగారు అభివందనా లర్పించారు. పరిషత్తు నాట్యమండలివారు "విషాదతిమ్మరుసు" నాటకాన్ని ప్రదర్శించారు.

### శ్రీకాకుళం

విశాఖజిల్లా ప్రథమ జాతీయ చేనేత కాంగ్రెస్ ప్రతినిధుల సమావేశం యిటీవల శ్రీ కాకుళంలో శ్రీ మల్లిపెద్ది కృష్ణమూర్తిగారి అధ్యక్షతను జరిగింది. నైజాం ప్రభుత్వంవారి చర్యను నిరసిస్తూ తీర్మానం చెయ్యబడింది.

### రాజమహేంద్రవరం

ఆగస్టు 6 వ తేదీని హోటల్ వర్కర్సు యూనియన్ సర్వ సభ్య సమావేశం శ్రీ మామిడి అప్పారావుగారి అధ్యక్షతను జరిగి కార్యదర్శి శ్రీ కె. మార్కండేయుల రాజీనామాను అంగీకరించి, 15వ తేదీ సెలవుదినంగా ప్రకటించమని యజమానులను కోరుతూ తీర్మానించారు.

రాజమండ్రినుంచి "కిసాన్" అనే జాతీయ మాసపత్రిక వెలువడడానికి శ్రీ రుద్రరాజు రామలింగరాజుగారు ప్రచురణకర్తగా డిక్లరేషన్ పొందారు. శ్రీ గోపీచంద్, మామిడి అప్పారావు గారలు దీని సంపాదకులు. ప్రథమ సంచిక సెప్టెంబర్‌లో వెలువడుతుందని తెలుస్తుంది

### భద్రాచలం

స్థానిక బోర్డుహైస్కూలు ప్రధానోపాధ్యాయుని పీఠోత్సవ సందర్భంలో 4 వ తేదీని ఉత్సవం జరిగింది, విద్యార్థులు, పురప్రముఖులు అనేకులు ఆహ్వానింపబడ్డారు. శ్రీ టి. ఎస్. స్వామినాథన్ (ఐ. సి. ఎస్.) అధ్యక్షతను సభ జరిగింది. ప్రధానోపాధ్యాయుని సేవ ప్రశంసింపబడింది. పండితుల ఆశీస్సులు, బాలబాలికల వినోద ప్రదర్శనాలు జరిగినవి.

6 వ తేదీని భద్రాచలం, కూనవరం, దుమ్ముగూడెం గ్రామాలప్రజలు శ్రీ ఆంజనేయమండపం వద్ద శ్రీ చల్లా కోటీశ్వరశర్మగారి అధ్యక్షతను సమావేశమైనారు. శ్రీ రామదర్శనార్థం వస్తుండే లక్షలకొలది ప్రజల సౌకర్యంకోసం టెలిఫోన్ ఏర్పాటు చెయ్యవలసిందని ప్రభుత్వం వారిని కోరుతూ తీర్మానం చెయ్యబడింది.

### తాడిపత్రి

స్థానికవిద్యార్థి కాంగ్రెస్‌వారి యాజమాన్యాన 7 వ తేదీని శ్రీ రవీంద్రనాథ టాగూర్ వర్ధంతి శ్రీ సి. ఓబిరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ రామాచారి, (బి. ఎ. బి. ఇ. డి.), పి. సత్యనారాయణ (బి. ఎ. ఇ.డి.) గార్లు, పలువురు విద్యార్థులు ప్రసంగాలు చేశారు.

### పందిళ్లపల్లి

పందిళ్లపల్లి కాంగ్రెస్ సంఘ యాజమాన్యాన శ్రీ కొండా సుబ్బారెడ్డిగారి అధ్యక్షతను 2 వ తేదీ జరిగినసభలో పందిళ్లపల్లికి రైల్వేస్టేషను ఆవశ్యకతను వివరిస్తూ యింతవరకు దానికొరకు రైల్వే అధికారులతో చేసిన ప్రయత్నాలను తెలియచేసి ప్రజల ఆర్థికసహాయం, సహకారం కావాలని శ్రీ పి. సి. పున్నయ్యగారు విజ్ఞప్తిచేశారు.

### మద్రాస్‌లో స్వాతంత్ర్య దినోత్సవాలు

మద్రాసు, ఆగస్టు 9—

ఆగస్టు 15 వ తేదీన, మద్రాస్‌లో కిందిసంస్థలవారు స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుతారు.

వాణీ రిక్రియేషన్ క్లబ్, రాయపురం; బందర్ స్ట్రీట్ వ్యాపారస్థులు; వై. ఎమ్. సి. ఎ., ఎస్ప్లనేడ్; సౌత్ ఇండియా మోటార్ సైకిల్ అసోసియేషన్; 18 వ డివిజన్ కాంగ్రెస్ సభ; గుడ్ షెప్పర్డ్ చర్చ్; మద్రాస్‌జిల్లా ముస్లింలీగ్; ముస్లిం వాణిజ్యమండలి; దక్షిణ భారత వాణిజ్యమండలి.

### స్థానిక సంస్థలకు ఉత్తరువులు

మద్రాస్, ఆగస్టు 9—

స్వాతంత్ర్య దినోత్సవాన్ని తగురీతిగా జరపవలసిందని మద్రాసు ప్రభుత్వం స్థానిక సంస్థలకు వుత్తరువులు యిచ్చింది.

### శ్రీ ప్రకాశం పంతులుగారి విజ్ఞప్తి

ఆంధ్ర రాజకీయ ప్రచారకులు, నగరంలోని ఆంధ్ర, కర్ణాటక, గుజరాతీ, మార్వాడీ సంఘాల ప్రతినిధులు నిన్నసాయంత్రం పీపిల్స్ పార్కులో సమావేశమైనారు. సభకు శ్రీ కె. వి. రెడ్డిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ టంగుటూరు ప్రకాశం పంతులుగారు ఉపన్యసిస్తూ యిలా అన్నారు.

"ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరపడంలో యితర ప్రాంతాలకు మద్రాసు మార్గదర్శకమయ్యేటట్టుగా మనం ప్రయత్నించాలి. ఆగస్టు 15 వ తేదీనుంచి, ప్రజల అభీష్టకు చెల్లుబడి అవుతుంది కాని, వ్యక్తుల అభీష్టమే చెల్లదు. ఈ సంతోష సమయంలో అన్ని సంఘాలవారు కలిసివుండడం శుభ సూచకం"

### బొంబాయిలో కార్యక్రమం

బొంబాయి, ఆగస్టు 9—

బొంబాయిలో ఆగస్ట్ 15 వ తేదీన స్వాతంత్ర్యోత్సవం జరపడానికి ఇండియా ప్రభుత్వ శాఖలవారు యేర్పరచిన కార్యక్రమం ప్రకారం, పతాకవందనోత్సవాలు, సైనికుల విన్యాసాలు, బాణసంచా కాల్పులు మొదలైనవి జరుగుతాయి.

ఆగస్ట్ 14 వ తేదీన, అర్ధరాత్రి 12 గంటలు కొట్టగానే, జి ఐ. పి; బి. బి. సి. ఐ. రైల్వేల యింజన్‌లు ఎలక్ట్రిక్ రైళ్ళ యింజన్‌లు కూతలు వేసి, ఇండియన్ డొమినియన్ సంస్థాపనను వ్యక్త పరుస్తవి.

రాయల్ భారతనౌకాదళంవారు, రాయల్ భారత వైమానికదళంవారు కూడా, సైనిక విన్యాసాలలో పాల్గొంటారు.

ఆగస్టు 15 వ తేదీన వుదయం 10.30 గంటలకు గవర్నర్, మంత్రులు నూతన ప్రమాణాలను స్వీకరిస్తారు. ఆ సందర్భంలో రాయల్ ఇండియన్ ఆర్టిలరీవారు గౌరవచిహ్నంగా 31 ఫిరంగులను మోగిస్తారు.

### నరశింగ్‌పూర్ సంస్థానంలో జాతీయ పతాకంపై నిషేధం

ఒరిస్సా, సి. పి. సంస్థానాల ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ సారంగధర్ దాస్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, నరసింగ్‌పూర్ సంస్థానంలో ఆగస్ట్ 15 వ తేదీన జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠించకూడదని, వూరేగింపులను బయలుదేరతీయకూడదని, బహిరంగ సభలు జరుపరాదని అధికారులు, నిషేధపు వుత్తరువులు జారీ చేశారని చెప్పారు. నరసింగ్‌పూర్ సంస్థానం గూండాల చట్టాన్ని 19 గ్రామాలలో అమలు జరిపారు.

రాజకీయ ఖైదీలను విడుదల చేయమని, ఒరిస్సా, సి పి సంస్థానాల పాలకులకు శ్రీ సారంగధర్ దాస్ విజ్ఞప్తిచేశారు.

### సి. పి. లో 1300 మంది రాజకీయ ఖైదీల విడుదల

నాగపూర్, ఆగస్టు 9—

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో సి. పి బీరార్‌లలో 1300 మంది రాజకీయ ఖైదీలను విడుదల చేయబడుతున్నట్లు తెలుస్తున్నది.

### విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వంలో ప్రాతినిధ్యం

గుంటూరుజిల్లా ఫెడరేషను తీర్మానాలు

(మన విలేఖరి)

నిడుబ్రోలు, ఆగస్టు 4—

గుంటూరుజిల్లా విశ్వకర్మ లిబరల్ ఫెడరేషన్ వారు, అధ్యక్షుడు శ్రీ వెనుకుపర్తి చిన్నయాచార్యులుగారి అధ్యక్షతన సమావేశమై 14 కోట్ల జనాభా కలిగిన చెన్నరాష్ట్ర విశ్వబ్రాహ్మణుల అవసరాలు రాష్ట్రప్రభుత్వంలోను, స్థానికసంస్థలలోను గుర్తింపబడాలని కొంతమందిని నామినేట్ చేసుకోవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఇటీవల వరంగల్లులో జరిగిన దురంతాలను ఖండిస్తూ నైజాం ప్రాంతాలనుంచి వచ్చే కాందిశీకులకు అన్ని సౌకర్యాలు కలుగజేయడానికి నైజాం ప్రజల బాధ్యతాయుత ప్రభుత్వాన్ని నెలకొల్పడానికి చేసేప్రయత్నాలలో సహాయపడడానికి యిలాంటి దురంతాలు జరుగకుండా నిరోధించేందుకు తగుసహాయం చేయాలని తీర్మానించారు.

### మునిసిపల్ ఎన్నికలు

రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

మద్రాసు, ఆగస్టు 10—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ కార్యదర్శి క్రింది ప్రకటన చేస్తున్నారు.

మునిసిపల్ ఎన్నికలకు ప్రభుత్వం తేదీలు ప్రకటించింది. ప్రభుత్వ ప్రకటన ననుసరించి ఆగస్టు 25 వ తేదీన నామినేషన్లు దాఖలుచేయవలసివుంది. అందువల్ల ఈలోగానే కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయం జరుగవలసివుంది. అయితే కృష్ణా, గుంటూరు జిల్లాలలో లోగడ రాష్ట్ర కాంగ్రెస్‌సంఘం అప్పీళ్ల విచారణ పూర్తికాలేదు. మరికొన్నిచోట్ల యిటీవల కొత్తగా దరఖాస్తుచేసిన వారుకూడా వున్నారు. కనుక కృష్ణా, గుంటూరు జిల్లాలనుంచి వివిధ మునిసిపల్ స్థానాలకు, రాష్ట్ర సంఘానికి అప్పీలుచేసినవారు, రాష్ట్రం మొత్తం మీద యిటీవల కొత్తగా దరఖాస్తులు దాఖలుచేసిన వారు ఆగస్టు 13 వ తేదీ ఉదయం, కృష్ణాజిల్లా ఎనమలకుదురులో సమావేశం కానున్న రాష్ట్ర కార్యవర్గంయెదుట తమ సాక్ష్యం ఆధారాలతో సహా హాజరు కాగోరుతున్నాము.

వ్యవధి లేనందున యిలా చేయవలసివచ్చినది. కనుక పైచెప్పిన రెండురకాల వారు తప్పక హాజరవుతారని విశ్వసిస్తున్నాము. అన్ని జిల్లాల కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు కూడా తప్పక హాజరై అభ్యర్థుల నిర్ణయంలో తోడ్పడగలరని ఆశిస్తున్నాము.

### మదనపల్లి సబ్‌కలెక్టర్

పాకిస్థాన్‌లో పనిచేయాలని వాంఛ

(మన విలేఖరి)

మదనపల్లి, ఆగస్టు 9—

మదనపల్లి సబ్‌కలెక్టరు జనాబ్ బి హెచ్. ఉస్మానీ ఐ. సి యస్. పాకిస్థాన్‌లో పనిచెయ్యగోరి బదిలీ చెయ్యవలసిందిగా ప్రభుత్వాన్ని కోరినట్లు తెలుస్తున్నది.

### సోంపేటలో హరిజన దేవాలయ ప్రవేశం

సోంపేట, ఆగస్టు 8—

నిన్న సోంపేట పట్టణ కాంగ్రెసుసంఘ యాజమాన్యాన పట్టణంలోను దేవాలయా లన్నిటిలోను, కాఫీ హోటళ్లలోను హరిజనుల ప్రవేశం అతిపైభవంగా జరిగింది ... విశాఖ జిల్లా ... శ్రీ కొత్తపల్లి పున్నయ్యగారి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ వారణాసి భానుమూర్తి, ఎన్. వాసుదేవ్, కె. వర్పయ్యగారలు ఉపన్యసించారు.

## విపణి వీధి

### సవరను రేటు

మద్రాసు, ఆగస్టు 11—

| | రు. అ. పై. | |
|---|---|---|
| సవరం దిల్లరదర | 73- 4-0 | |
| పొట్లా బంగారం | 109- 6-0 | |
| మూసా బంగారం | 108- 0-0 | |
| వెండి వందతులాలు | 177- 0-0 | |
| వెండి తులం | 1-12-6 | |

### వేరుశెనగగింజలు

| | | |
|---|---|---|
| (581 పౌనులు) మెసిన్ సరకు కొత్తది | | |
| "బజారు ధర" | 144- 0-0 | 145- 0-0 |
| "ఆఫీసు" | 148- 0-0 | 149- 0-0 |
| "నమ్మరు నూనె" | 308- 0-0 | 310- 0-0 |
| వేరుశెనగనూనె | | |
| బజారు ధర (రెడీ) | 308- 0-0 | 310- 0-0 |

### ఆముదం

| | |
|---|---|
| బాదవ | 345- 0-0 |

### పంచదార

| | |
|---|---|
| 2 అంతకు "ఉయ్యూరు" | 65- 7-0 |

### కొబ్బరినూనె

| | |
|---|---|
| (38 పౌన్లు) గల డబ్బి 1 కి | 29-8-0 |

1947 సర్వజిత్‌నామ సంవత్సర అధిక శ్రావణ బహుళ ఏకాదశి మంగళవారం ఆగస్టు 12-వ తేదీ

ఏకాదశి రాత్రి. 2-45 గంటలవరకు

మృగశిర నక్షత్రం రాత్రి 12-52 గంటలవరకు

వర్జ్యం: ఉ॥ 7-23 నుంచి 9-8 గంటలవరకు

## మద్రాసు రేడియో

### మంగళవారం, ఆగస్టు 12

211 మీటర్లలో: ఉదయం 7-0 స్వాగతం, 7-10 రికార్డులు. 7-30 నేలంకె ఎల్. రంగదాస్ (మురళి). 8-15 టాకీగీతాలు. 8-30 వి. చంద్ర (గాత్రం). మధ్యాహ్నం 1-0 మహిళామండలి. 1-40 టాకీగీతాలు. 2-5 సారంగి. 2-15 విద్యార్థులకు కార్యక్రమం (తెలుగు). నేలరకములు- బి. ఎ. రామారావు ప్రసంగం, 2-45 రాజన్ పుష్పవనం (గాత్రం). సాయంకాలం 4-0 ఎలిమెంటరీ స్కూలు పిల్లలకు కార్యక్రమం. 5-30 సెండూరి సింహాద్రి అప్పలాచారి (గాత్రం). 6-20 వి సోమసుందరం (గాత్రం). రాత్రి 7-15 కే ఎల్ సైగల్ (రికార్డులు). 7-45 కారైకుడి సాంబశివఅయ్యర్ (వీణ). 8-40 మీరాసాహిబ్ (గాత్రం). 10-0 టి. ఎన్. రాజరత్నంపిళ్లై (నాగస్వరంరికార్డులు). సాయంకాలం 6-30 గ్రామస్థులకు కార్యక్రమం, (తెలుగు). రాత్రి 7-30 "పట్నవాసం" తెలుగు సీరియల్ నాటకం రచన:- (పాలగుమ్మి పద్మరాజు).

### "మహిళోద్యమంలో విబేధాలు కూడదు"

కృష్ణాజిల్లా మహిళాసంఘ కార్యవర్గ తీర్మానాలు

కృష్ణలంక, ఆగస్టు 6—

3 వ తేదీని బెజవాడలో జరిగిన కృష్ణాజిల్లా మహిళాసంఘ కార్యవర్గ సమావేశంలో ఈ దిగువ తీర్మానాలు ఆమోదింపబడ్డవి:

ఆగస్టు 15 వ తేదీన కృష్ణాజిల్లాలోని గ్రామాలన్నిటిలో స్వాతంత్ర్య దినోత్సవం జరపడానికి మహిళాసంఘాలన్నీ కృషిచెయ్యాలని కృష్ణాజిల్లా మహిళాసంఘం కోరుతున్నది.

వేర్వేరు మహిళాసంఘాలు స్థాపింపబడడం వల్ల మహిళలలో చీలిక లేర్పడి వారి అభ్యుదయానికి భంగం కలుగగలదని, స్త్రీలందరు ఆంధ్రరాష్ట్ర మహిళాసంఘం (అఖిలభారత మహిళా సంఘశాఖ)లో పనిచెయ్యాలని కోరుతూ తీర్మానం చెయ్యబడింది.

ఆంధ్రరాష్ట్ర మహిళామహాసభ బెజవాడలో జరపడానికి నిర్ణయింపబడింది.

జిల్లాలో మహిళాసంఘాలు విరివిగా స్థాపించి నడిపించడానికి నెలకు రు 30/- గౌరవవృత్తిపైన ఒక ప్రచారకురాలిని నియమించడానికి నిశ్చయింపబడింది

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో పండిత్ నెహ్రూను అభినందిస్తూ టెలిగ్రామ్ పంపడానికి తీర్మానం చెయ్యబడింది.

సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణకార్యక్రమానికి పూనుకోవలసిందనికోరుతూ పండిట్ నెహ్రూకు టెలిగ్రామ్ పంపడానికి నిర్ణయింపబడింది.

### నంద్యాల హైస్కూలు భవన నిర్మాణ సహాయక సంఘం

(మన విలేఖరి)

నంద్యాల, ఆగస్టు 2—

నంద్యాల పురపాలకసంఘ ఉన్నతపాఠశాలలో గత శుక్రవారంనాడు శ్రీ దేశపాండ్య సుబ్బరావుగారి అధ్యక్షతను, హైస్కూలు భవననిర్మాణ సహాయక సంఘం యేర్పాటు గావింపబడింది. సమావేశకర్త, కమీషనర్, స్పెషల్ ఆఫీసరు శ్రీ యస్ వి. జగ్గారావుగారు సమావేశ ఉద్దేశం తెలిపారు. హైస్కూలు భవనాల అభివృద్ధిపరచడానికి విద్యార్థులకు ఎక్కువ వసతుల గల్పించడానికి విరాళాల ప్రోగుచేయడం కోసం శ్రీ విపత్తి వెంకటసుబ్బయ్య (యం. యల్ ఏ.). శ్రీ శి వెంకటరెడ్డి (యం. యల్. ఎ.): శ్రీ రాజా పెద్దసుబ్బరాయుడు. అత్మకూరు నాగభూషణం, ఎలుకూరు ఎల్లయ్యశెట్టి; శ్రీ చేరాయ సుబ్బరామయ్యగారు మొదలుగాగల సభ్యులు ఆర్థికసంఘానికి ఎన్నుకోబడ్డారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎ. నారాయణరెడ్డిగారు ప్రత్యేకాహ్వానంపై సమావేశానికి హాజరై చర్చలలో పాల్గొన్నారు.


## మచ్చలు మాయమగును!

"అద్భుతమైన ఈ చికిత్సను కొన్ని వారాలక్రితం తెలుసుకొన్నంతవరకు, నా ముఖముమీద మచ్చలతో చాలాసార్లు అవస్థపడ్డాను, వాల్డర్మా ... అని యిప్పుడు నా ముఖం నిర్దుష్టంగా వున్నది. ... అన్నిటికీ, అవసరమైనప్పుడు సిద్ధంగా ఒక బుడ్డి ఈ వాల్డర్మ ఆంటీసెప్టిక్ మందును యిక యెప్పుడు దగ్గర వుంచుకుంటాను."

శ్రీమతి ఐ. టి. బ్లాక్‌బరన్.

### జిడ్డులేని మీగడవంటి మందు

జిడ్డులేని తెల్లని వాల్డర్మ చర్మముమీద రుద్దిన మొదటిసారికే, దానిలోవున్న రెండు విషనివారక ద్రవ్యములు వెంటనే పనిచేయ మొదలుపెట్టును. అవి చర్మములోనికి చొచ్చుకొనిపోయి, మలినములను తొలగించును, చర్మవ్యాధులకు విశేషముగా కారణభూతమయిన వివిధ క్రిమి సముదాయములను సంహరించును.

మంట ఆగిపోవును. ఎగ్జిమా, డర్మటైటిస్, కురుపులు, దద్దుర్లు, మొటిమలు, సాధారణ చర్మవ్యాధులు అంతరించును.

వాల్డర్మ యొక్క కొత్త ఆయిల్-ఇన్ వాటర్ ఎమల్షన్ బేస్‌వల్ల విషపదార్థమంతయు పడిగట్టబడి, తిరిగి అంటువ్యాధి రాకుండ చేయబడును.

చర్మ కాష్ఠవేత్తలచే పరీక్షింపబడి, వాల్డర్మ మరకకాదు. చర్మంమీద కనబడదు. శరీరంమీద యెచ్చటనైనా, ఎప్పుడయినా వాడవచ్చును.

మంచి కెమిస్టులవద్ద, డీలర్లవద్ద దొరకును.

పోల్ ఏజెంట్లు:

థామస్ కుక్ అండ్ సన్ లిమిటెడ్

డిస్ట్రిబ్యూటర్లు, పోస్టుబాక్సు 291

హారన్‌బీ రోడ్, బొంబాయి




DOUBLE-ANTISEPTIC

Valderma

THE Non-Greasy BALM



## వెంటనే డెలివరీ



7½ హెచ్. పి. హార్లీ-డేవిడ్‌సన్

మోటార్‌సైకిళ్లలో ఆధునికమైన, సర్వోత్తమమైన ఈ మెషీన్లు గంటకు 80 మైళ్ళ చొప్పున ప్రయాణంచేయగలవు. గ్యాలన్ పెట్రోల్‌తో దాదాపు 60 మైళ్ళు ప్రయాణం చేస్తాయి.

స్పెసిఫికేషన్స్:—ట్విన్‌సిలెండర్. 4 స్ట్రోక్‌ఇంటన్: డిస్‌ప్లేస్‌మెంట్ 45 12 క్యూబిక్ ఇంచస్; బోర్ 2¾", స్ట్రోక్ 3—13/16". 3 స్పీడ్ గేర్‌బాక్స్. 6-వోల్ట్ బ్యాటరీ - ... ఇగ్నిషన్. డైనమో లైటింగ్ సెట్.

స్టాక్ మిక్కిలి పరిమితంగా వున్నది.

మా దగ్గర విశేషంగా స్టాక్ చేయబడిన విడిభాగాలు కంట్రోల్ ధరలకు లభించగలవు.

Allen Berry

& COMPANY LIMITED

62, HAZRA ROAD, CALCUTTA

డాల్మియా - జెయిన్ ఎంటర్‌ప్రయిజ్

శాఖలు

| | |
|---|---|
| కలకత్తా - 24 బి. పార్క్ స్ట్రీట్. | ఢిల్లీ - 32. ... రోడ్డు |
| బొంబాయి - 17 బి ... | ... - ... రోడ్డు, ... |
| న్యూఢిల్లీ - 13-17జ ... | ... |
| మద్రాసు - 1-0 111. ... | ... |
| లాహోరు - 59, ... | ... |

A.B/5



మన స్వాతంత్ర దినం రోజున

## విక్టరీ స్టోర్సు (గుంటూరు) లిమిటెడ్

పోస్టుబాక్సు 59, గుంటూరులో

షేర్లు కొని యీ క్రింది లాభములు పొందండి

1. షేర్లదారులకు ప్రత్యేకధరలు
2. ముందు షేర్లదారులకు సరకు సప్లయిచేయబడును
3. డైరెక్టరులు కావచ్చును

వ్యాపారం:—మోటారుకారులు, రేడియోలు, ఎలక్ట్రికల్ వగైరా అనేకరకముల సామాను తెప్పించబడును.

సాధారణ షేరు రు. 50 ప్రిఫరెన్సు షేరు రు. 100

దరఖాస్తుఫారములు అన్నిబ్యాంకులలో దొరకును

ప్రాస్‌పెక్టస్ వుచితం



## శ్రేష్ఠమయిన ఆరుగుళ్ల సేఫ్టీ పిస్టల్

లైసెన్సు లేదు 1948 న్యూ మోడల్




ఈ పిస్తోలును గురించి విశేషించి పొగడతలోకే మార్యాదికి దీపంచూపించిన ట్లౌతుంది. అయినా ఈ పిస్తోళ్ళు అమెరికాలో తయారై ఇటీవలె చేరినట్లు తెలియపరచవచ్చు. దీని విశేషమేమనగా, దీనిలో ఒక్కసారి ఆరు పాట్లుపడ్తే ఒక చేంబరు వున్నది. పేల్చినప్పుడు ఈ చేంబరు గిరగిర తిరుగుతుంది. అందు వలన 12 పాట్లను త్వరగా ఒకదానివెనుక ఒకటి పేల్చవచ్చును. పిస్తోలును పేల్చే వ్యక్తి కూడా ఆశ్చర్యపడే, భయపడేటంత పెద్దధ్వని వినబడును. మీ ప్రాణ ... మంచి పిస్తోలు లభించదు. దీనిని చూచినంత మాత్రాన, ... భయపడి పారిపోతాయి. నిజమైన రివాల్వర్‌ ... సైజు 5¾" × 4". నాణ్యం 1" వాల్యు (అలారమ్ డిస్క్స్) ఈ పిస్తోల్‌ను ... మేము మాత్రమే ఇట్టి పిస్తోళ్ళు సరఫరాచేస్తున్నాము. 7777 నంబరు 55 పాట్లతో వెల రు. 4-8-0; 8888 నంబరు శ్రేష్ఠమయిన రకం. 55 పాట్లతో వెల రు. 5-13-0; 9999 నంబరు 85 పాట్లతో వెల రు. 6-12-0; ఎక్స్ట్రా స్పెషల్‌క్వాలిటీ 100 పాట్లతో రు. 8-12-0 ... 1-8-0 ... 1-8-0.

AMERICAN TRADING CO. (A.P.M.) JULLUNDUR CITY.


Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Andhra Prabha" Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 191
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం
13-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

## సరిహద్దు నిర్ణాయక సంఘ నివేదిక

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఆగస్టు 11—

సరిహద్దు నిర్ణాయక సంఘాధ్యక్షుడు సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్ నివేదికపై నేడు సంతకం చేశాడనీ, అది లార్డ్ మౌంట్‌బాటెన్‌కు అందజేయబడిందనీ తెలుస్తున్నది. ఈ నివేదిక ఒకటి, రెండు రోజులలో ప్రకటితంకావచ్చునట.

# "ఇండియాను శక్తివంతం, సౌఖ్యవంతం చెయ్యండి"

## భారత ప్రజకు సర్దార్ పటేల్ హెచ్చరిక

### "తొలి కర్తవ్యం సాధించినదాన్ని స్థిరపరచుకొనడమే"

న్యూ ఢిల్లీ, ఆగస్టు 11—

"ప్రస్తుతం మన ప్రథమ కర్తవ్య మేమిటంటే, మనలను మనం స్థిరపరచుకొనడం, సమీకరించుకొనడం, బలపరచుకొనడమే. తక్కిన పనులన్నీ ఆ తర్వాత" అని భారత ప్రభుత్వం హోం శాఖా సభ్యుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య సప్తాహోత్సవ సందర్భంలో ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ఉద్ఘాటించారు.

కాంగ్రెస్‌వారు విభజనకు భయపడి కాని పరాజితులు కాగలమనే బుద్ధితోగాని అంగీకరించలేదని పటేల్ నొక్కి వక్కాణించారు. దేశంలోని ప్రస్తుత పరిస్థితినిబట్టి ఇప్పుడు జరిగిన విధంగా విభజన కావడం ఎంతో ఉచితమని, దానిని గురించి తానేమీ విచారపడనని పటేల్ అన్నారు. కొన్ని వారాలలోగా దేశాన్ని, సేనను, ప్రభుత్వశాఖలను విభజించడం మహత్తర కార్యమని, ఇప్పుడు వేరుపడిన వారు కూడా తమ భ్రాంతి తొలగగానే తక్కిన భారత దేశంతో ఐక్యం చెందడం తప్పదని పటేల్ అన్నారు.

### ప్రజలకు విజ్ఞప్తి

గడచిన రెండు సంవత్సరాలుగా జరిగిన సంఘటనలు ప్రజలు తమ స్మృతిపథం నుంచి తొలగించుకోవాలని సర్దార్ పటేల్ అభ్యర్థించారు. గుండెలమీది కుంపటిలాంటి గత సంఘటనలను మరచి, ఏకదీక్షతో, ఏకైకహృదయంతో, భారత దేశాన్ని శక్తివంతంగాను, సుఖవంతంగాను, అభ్యుదయవంతంగాను ఒనర్చడానికి ప్రజలు పూనుకోవాలని పటేల్ కోరాడు. బ్రిటన్‌లోని సోషలిస్టు ప్రభుత్వం మరొక గంట పనిచేయవలసిందని కార్మికులను అభ్యర్థిస్తుండగా మన దేశంలోని సోషలిస్టులు, తక్కినవారు కార్మికులను సమ్మె చేయమని, ఎక్కువ జీతాలకోసం పోరాడమని రెచ్చగొట్టడం విపరీతమని పటేల్ ఆక్షేపించాడు.

ఈ రెచ్చగొట్టడాలవల్ల, మరల నాసిక్ కర పత్రాలు, దుష్పరిణామాలు తప్ప మరేమీ జరుగవని పటేల్ హెచ్చరించారు. (నాసిక్ జెయిల్‌లోనే మొట్టమొదట సోషలిస్టులు తమ కార్యక్రమం ముసాయిదా వ్రాశారు)

### లియాకత్ అలీఖాన్ ప్రసంగంపట్ల సంతృప్తి

పాకిస్థాన్‌లోని అల్పసంఖ్యాకులకు రక్షణ వుండగలదనీ, వారి హక్కులకుకూడా రక్షణ వుండగలదనీ నేడు పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తులో మిస్టర్ లియాకత్ అలీఖాన్ ప్రసంగించినందుకు పటేల్ ప్రశంసించారు. లీగువారి ఆలాటి ఉదారప్రతిపాదన ఇండియాలోకూడా ఆలాటి భావాలనే కలిగించగలవని అన్నారు.

### ప్రథమ కర్తవ్యం

ప్రస్తుతం చేయవలసిన పనిని నిర్వచిస్తూ పటేల్ ఇలా అన్నారు. "సంస్థానాలన్నీ వెంటనే ఇండియన్ యూనియన్‌లో చేరేటట్లు చేయడం మన మొదటిపని. ఏ సంస్థానమూ ఇండియన్ యూనియన్‌లో చేరక వెలివేసినట్లు వేరుగా వుండజాలదు. మొదట చేయవలసిన పనులకు మనం మొదటచేయాలి. సంస్థానాలు యూనియన్‌లో చేరేటట్లుచేసి, యూనియన్‌ను శక్తివంతంగా చేయడం మన మొట్టమొదటిపని. సంస్థానాలలో ప్రజాస్వామ్య పరిపాలన నెలకొల్పాలని కోరే సంస్థానప్రజల వాంఛ తర్వాత ఆలోచించవలసిన ప్రత్యేక సమస్య. ప్రజాప్రభుత్వంకోసం ఆందోళనజరిపే ప్రజల విద్వేషంతో సంస్థానాధీశులు ఎంతకాలం వేగగలరో నాకు తెలీకుండా వుంది.

భారతదేశాన్ని విదేశ పరిపాలననుంచి విముక్తి పరచాలని కాంగ్రెస్ శపథం చేసింది. ఎన్నో త్యాగాలుచేసి, ఎన్నో కష్టాలుపడి వారిని తొలగించడంతో కృతార్థమైంది. దీనితోపాటు కాంగ్రెస్ అఖండభారతం కోసమూ, అన్ని మతవర్గాల ఐకమత్యంకోసమూ, కూడా ఎంతో పాటుపడింది. కాని [illegible] విజయం పొందలేకపోయింది. [illegible]

ప్రస్తుతం మనమీలాంటి అవస్థలో బాధపడకూడదు.

"భారత విభజనలో కాంగ్రెస్‌కుగల బాధ్యతను నిరాకరించడానికి నేను వెనుకాడను. ఎంతో ఆలోచించినమీదటకాని మేము విభజనకు అంగీకరించలేదు. ఇదివరకు భారతవిభజనను నేను ప్రతిఘటించినప్పటికీ, ఇకమీద భారతాన్ని అఖండంగా వుంచడంకోసం ఇప్పుడు విభజనఅవసరమని విశ్వసించాను.

### నా అనుభవం

"ముస్లింలీగువారు ప్రభుత్వంలో వుండగా మనం నిర్మాణాత్మకంగా ఏమీ చేయలేమని ఒక సంవత్సరం అనుభవంతో గ్రహించాను. లీగ్ ప్రతినిధులు ప్రభుత్వంలో వున్నంతకాలం ప్రతిష్టంభన కలిగించడమూ, ఇబ్బంది పెట్టడమూ, తప్ప మరేమీ చేయలేదు. ప్రభుత్వ ఉద్యోగాలలో వున్న దాదాపు ప్రతి ముస్లిము, కొందరుతప్ప, ముస్లింలీగును బలపరచడం నేను చూచాను. ఈవిధంగా ప్రభుత్వంలో [illegible] ప్రవేశించింది. దీనిని ఇలాగే ఉపేక్షిస్తే దేశవినాశం తప్పదని నాకు నమ్మకం కలిగింది.

కలకత్తా హత్యలు ప్రారంభం కావడంతో దేశమంతట మతకలహాలు వ్యాపించి హిందువులు, ముస్లిములు పరస్పర పరివారాలకు వెళ్ళడం ఒకప్పుడు అతిసాహసంగా పరిణమించింది. ఈ పరిస్థితి ఇంకా కొన్ని ప్రాంతాలలో లేకపోలేదు. దేశపు ఆర్థికవిధానం కూడా దెబ్బతిన్నది. ధన, మాన ప్రాణాలకు రక్షణ లేకపోయింది.

### కాంగ్రెసు అంగీకరించిన కారణం

నానాటికి పతనానికి దారితీస్తున్న ఈ దుస్థితి నుంచిగట్టెక్కడానికి మనమున మధ్య మూడోపక్షం వారిని, బ్రిటిష్‌ప్రభుత్వాన్ని తొలగించడం అవసరమని కాంగ్రెస్ భావించింది. 1948 నాటికి వెళ్లిపోతామని ఆయారాష్ట్రాలలోని ప్రభుత్వాలకు అధికారం అప్పగిస్తామని బ్రిటిష్‌వారు చేసిన ప్రకటనమూలంగా అస్సాం, పంజాబ్ సరిహద్దురాష్ట్రాలలోని మంత్రివర్గాలను కూలద్రోయడానికి ప్రయత్నాలు జరిగాయి. లీగు అస్సాం, సరిహద్దు రాష్ట్రాలలో ఓడిపోయినా, పంజాబులో విజయం సాధించింది. లీగు ఉద్యమంమూలం దుఃఖమూ రక్తపాతమూ లెక్కలేకుండా జరిగింది. అమాయక ప్రజల హత్యాకాండనుఆపి సరైన పరిష్కారం చేసుకొనడంకోసం కాంగ్రెసు విభజనకు అంగీకరించి, బెంగాల్, పంజాబ్ విభజననుకూడాకోరింది. కాంగ్రెస్ విభజనకు అంగీకరించడం లీగ్ బెదిరింపులకు భయపడిగాని, కాళ్లబేరానికివచ్చిగానికాదు. నేడు భారతవిభజన కష్టైదుట కనిపించే వాస్తవ విషయమైనప్పటికీ స్థిరంగా వుండబోదు. ఇప్పుడు విడిపడిపోయిన భాగాలు మరల తక్కిన భారత ప్రాంతంతో కాలక్రమేణ చేరగలవని నా విశ్వాసం. భారతదేశం ఏకైక ఖండం, అవిభాజ్యం. సముద్రంవైపు ప్రవహించే నదులను ఎవరైనా విభజించగలరా? ముస్లింలు భారతదేశంగుండా వెళ్లాలి. వారి పుణ్యతీర్థాలు, సాంస్కృతిక కేంద్రాలు, ఇండియాలోనే వున్నవి. వారు పాకిస్థాన్‌లో ఏమిచ్చేస్తారో తెలుసుకోలేకుండా వున్నారు. త్వరలో మరల రాగలరని కూడా నా అభిప్రాయం.

### పాకిస్థాన్‌కు హామీ

"భారత విభజన విషయంలో కాంగ్రెసును ప్రతిఘటించినవారు ఎక్కువమంది ఇదివరకు స్వాతంత్ర్య సమరంలో ఏమాత్రంమో పాల్గొనినవారే. విభజన జరిగినప్పటికీకూడా ఎంతో సాధనసంపత్తుల 80 వంతులభూమి ఇండియాలోనే వుందని మనం మరువరాదు. 20 వంతులు మాత్రం పాకిస్థాన్ వశంలో [illegible]

### ఇండియా కర్తవ్యం

[illegible]

(మిగతా 8 వ పేజీలో)

## పాకిస్థాన్‌లో ఇండియా హైకమీషనర్

న్యూ ఢిల్లీ, ఆగస్టు 11—

పాకిస్థాన్ డొమినియన్‌లో ఇండియా హైకమీషనర్‌గా శ్రీ ప్రకాశ నియమించబడినట్లు నేడు అధికారపూర్వకంగా ప్రకటించబడింది. ఈయన రేపు ఉదయం ఢిల్లీనుంచి కరాచీకి బయలుదేరి వెడతారు.

## ఇండియా డొమినియన్ ఆగస్టు 13 న కొత్త మంత్రుల ఇష్టాగోష్ఠి

### రాజ్యాంగ పరిషత్తుకు నెహ్రూ నాయకత్వం

(ఆంధ్రప్రభ ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఆగస్టు 11—

కేంద్రప్రభుత్వ నూతన మంత్రివర్గసభ్యుల ఇష్టాగోష్ఠి సభ ఆగస్టు 13 వ తేదీని జరుగుతుందని తెలుస్తున్నది.

సర్ ఆర్. కె. షణ్ముఖంచెట్టి ఆగస్టు 12 వ తేదీకి న్యూ ఢిల్లీ వస్తారు. ఆయనరాగానే కొత్త సభ్యులందరు సమావేశమై పోర్ట్ ఫోలియోల విభజనను గురించి, తదితర సమస్యలనుగురించి చర్చిస్తారు.

పరిషత్తుసభ్యులలో ఒక ప్రముఖుడు రాజ్యాంగ విషయికమైన ఒక ఆక్షేపణ తెలిపినందువల్లనే పరిషత్తులోని కాంగ్రెస్‌పార్టీ నాయకుని ఎన్నుకొనడానికి సమావేశమౌతున్నట్లు తెలుస్తున్నది.

పరిషత్తులోని కాంగ్రెస్‌పార్టీకి పండిట్ నెహ్రూ నాయకుడుగా నిస్సందేహంగా ఎన్నుకోబడగలడు. రాజ్యాంగపరిషత్తుకు నాయకుడు, ఇండియా డొమినియన్‌కు తొలి ప్రధాని కాగలడని నిశ్చయంగా చెప్పవచ్చు.

ఇంతవరకు రాజ్యాంగపరిషత్తుకు నాయకుడంటూ ప్రత్యేకంగా ఎవరూలేరు. కాంగ్రెస్ అధ్యక్షుడే పార్టీ సమావేశాలకు కూడా అధ్యక్షత వహిస్తూ వచ్చారు.

డొమినియన్ రాజ్యాంగ విధానం సిద్ధమై, కొత్తమంత్రివర్గ నిర్మాణం సన్నిహితమైన సమయంలో ఈ లాంఛనం విధివిహితంగా పాటించవలసివస్తున్నది.

కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా ఎన్నుకొనబడిన పిదప పండిట్ నెహ్రూ గురువారం నాటి మధ్యాహ్నం గవర్నర్ జనరల్‌ను కలుసుకొని మంత్రులపేర్లు ("ఆంధ్ర ప్రభ"లో ఈవరకే ప్రకటించబడ్డాయి) అందజేస్తారు. కొత్త మంత్రివర్గాన్ని గురించి రాజ్యాంగ పరిషత్తులో ఎట్టి ప్రకటన జరగదు.

ఆగస్టు 14 వ తేదీ రాత్రి సుమారు ఎనిమిది గంటలకు సర్దార్ పటేల్, సర్ రాధాకృష్ణన్‌లు ప్రతిపాదించదగు తీర్మానానికి అనుగుణంగా సెక్రటేరియట్ పునర్నిర్మాణానికి సంబంధించిన నివేదికపై రాజ్యాంగ పరిషత్తు నాయకుడు సంతకం చేస్తారు.

కొత్త మంత్రివర్గం ఇవాళోరేపో నిర్మించబడగు [illegible] ఉద్యోగాలలో ఏర్పడిన కొరవ [illegible] జరగడని [illegible] అనుకొంటున్నారు.

## "మైనారిటీల అభ్యుదయమే నా ప్రధానలక్ష్యం"

### శ్రీ ప్రకాశ సందేశం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 11—

పాకిస్థాన్ డొమినియన్‌కు ఇండియా హైకమిషనర్‌గా నియమించబడిన శ్రీ ప్రకాశ తన ప్రయాణానికి పూర్వం భారత ప్రజలకు ఒక సందేశాన్ని ఇలా అందజేశారు:

అతి కష్టమైన, సున్నితమైన కార్యనిర్వహణకు నన్ను నియమించడంద్వారా భారత ప్రభుత్వం నాయెడల వెలిబుచ్చిన విశ్వాసం నా హృదయాన్ని కదిలించి వేసింది. నామిత్రుల, అభిమానుల సహాయంతో ఈ క్లిష్టకార్యాన్ని నిర్వహించగలననే అనుకొంటున్నాను. ఇండియన్ యూనియన్‌లోను, పాకిస్థాన్‌లోను గల మైనారిటీల అభ్యుదయమే నా లక్ష్యమని వేరుగా చెప్పనగత్యంలేదు. పాకిస్థాన్ ప్రభుత్వ సభ్యులు నాకు సుపరిచితులు మిత్రులు కావడంవల్ల పాకిస్థాన్ ప్రభుత్వం నాకు పూర్తిగా సహకరించగలదనే నేను విశ్వసిస్తున్నాను."

కరాచీ చేరగానే శ్రీ ప్రకాశ జనాబ్ జిన్నాకు అతిథిగావుంటారు.

న్యూ ఢిల్లీ, ఆగస్టు 12—

ఇండియన్ డొమినియన్‌లో మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్‌గా డాక్టర్ జీవరాజ్ మెహతా నియమించబడినారు.

ఆగస్టు 15 వ తేదీని, ఈయన కొత్తఉద్యోగం స్వీకరిస్తారు.

## ఇండోనీసియా వివాదం

### అమెరికా మధ్యవర్తిత్వ ప్రతిపాదనకు రిపబ్లిక్ ప్రభుత్వ సమాధానం నేటిరాత్రిగాని, రేపురాత్రిగాని అందజేయబడుతుందట

### సోకర్నోతో అమెరికన్ రాయబారి సమావేశం

బటేవియా, ఆగస్టు 11—

డచ్ ఇండొనేసియన్ వివాదంలో అమెరికా మధ్యవర్తిత్వానికి ఇండొనేసియన్ రిపబ్లిక్ సమ్మతించడం సందేహాస్పదమని జోగ్జకార్తాలోని రాజకీయ వర్గాలవారు నేడు సూచిస్తున్నారు.

బటేవియాలోని అమెరికన్ రాయబారి డాక్టర్ వాలర్ ఫుటే నేడు ప్రత్యేక విమానంలో జోగ్జకార్తాకువచ్చి రిపబ్లికన్ అధ్యక్షుడు డాక్టర్ సోకర్నోను, ప్రధాని షరీఫుద్దీన్‌ను, ఇతరమంత్రులను కలుసుకొన్నారు. అమెరికా మధ్యవర్తిత్వ ప్రతిపాదననుగురించే వీరు సంభాషించి వుంటారనుకొంటున్నారు.

డాక్టర్ ఫుటే వెళ్ళిపోయిన తర్వాత రిపబ్లికన్ మంత్రివర్గం రెండుగంటలసేపు సమావేశం జరిపింది. ఆ తర్వాత ఇండొనేసియా రేడియో డచ్ విమానం దాడి జరుపుతున్నదంటే తర్వాత తిరిగి దాడి గాక, బెదిరింపే జరిగింది అని అన్నది.

అమెరికా ప్రతిపాదనకు నేటిరాత్రిగాని, రేపుగాని రిపబ్లిక్కు సమాధానమిస్తుందని జోగ్జకార్తా రేడియో అన్నది.

## శాంతి ప్రయత్నాలను ద్విగుణీకృతం చెయ్యండి

### నెహ్రూ, జిన్నాలకు ఇండొనేసియన్ ప్రముఖుల వినతి

బటేవియా, ఆగస్టు 11—

ఇండొనేసియాలో డచ్‌వారి దురాగతాలను, దురాక్రమణ చర్యలను వారించడానికై ద్విగుణీకృతంగా కృషి చెయ్యవలసిందని ఇండొనేసియన్ రిపబ్లిక్కు ప్రముఖులు ఇండియాకు నేటిరాత్రి జోగ్జకార్తా రేడియోలో ఒక విజ్ఞప్తిని బ్రాడ్‌కాస్టు చేశారు.

ప్రపంచశాంతి ఏర్పడాలంటే ఇండియా సూచించినట్లుగా యుద్ధాత్పూర్వపు సరిహద్దులకు డచ్ సైన్యాల ఉపసంహరణ అత్యవసరమన్నారు.

న్యూఢిల్లీలో జరిగిన అఖిల ఆసియా రాజ్యాల మహాసభకు ఇండొనేసియా నుంచి వచ్చిన ప్రతినిధులే ఈ విజ్ఞాపనను బ్రాడ్‌కాస్టు చేస్తూ, తమ ప్రతినిధి వర్గాధ్యక్షుడు డాక్టర్ అబు హనీఫాను పశ్చిమ జావాలోని సుకబోమి దగ్గర జులై 23 వ తేదీని డచ్ బలాలు ఖైదీగా నిర్బంధించినవని అన్నారు.

వీరుతమ సందేశాన్ని పండిట్ నెహ్రూను, జనాబ్ జిన్నాను ఉద్దేశించే బ్రాడ్‌కాస్టు చేశారు.

ఇండియా ప్రతిపాదించినట్లుగా ఇండొనేసియాకు భద్రతాసంఘం ఒక అంతర్జాతీయ విచారణ సంఘాన్ని పంపినపుడే యుద్ధ విరమణ ఉత్తరువు సక్రమంగా పాలించే ఏర్పాట్లు జరగగలవన్నారు.

"అంతర్జాతీయ విచారణసంఘంలో ఇండియాకు ప్రాతినిధ్యం వుండగలదనే మేము ఆశిస్తున్నాం." అనికూడా వీరు అన్నారు.

ఆగస్టు 15వ తేదీని ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధిస్తున్నందుకు తమ అభినందనలు అందజేశారు.

ఇండొనేసియన్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ "సోబ్సి" అఖిలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు ఒక విజ్ఞాపనసందేశాన్ని అందజేస్తూ భద్రతాసంఘసభలో రేగుతున్న డచ్ ఇండొనేసియన్ వివాదంలో మధ్యవర్తిత్వం నెరపవలసినదిగా ఇండియా ప్రభుత్వాన్ని కోరమని సూచించింది.

ఆస్ట్రేలియన్ ట్రేడ్ యూనియన్‌కు కూడా ఇదే విధంగా ఇంతకుముందే ఒక సందేశాన్ని బ్రాడ్‌కాస్ట్ చేసింది.

### లంక లేబర్ యూనియన్‌కు వినతి

ఇండియా, ఆస్ట్రేలియా, మలయాల వలెనే డచ్చి ఓడలను, విమానాలను కూడా బహిష్కరించవలసిందని లంకలోని కార్మికులను కోరుతూ ఒక విజ్ఞప్తిని జోగ్జకర్తా రేడియో బ్రాడ్‌కాస్ట్ చేసింది.

ఇండొనేసియాలోని ఇస్లాం యువజనసంఘం ఇరాక్ ప్రభుత్వానికి ఇండియా, ఈజిప్టు, పాకిస్థాన్, తదితరదేశాలవలెనే డచ్ సేనలను పంపడంలో తోడ్పాటు నిరాకరించవలెనని విజ్ఞప్తిచేసింది.

### డచ్‌వారిచే యుద్ధ విరమణాజ్ఞ ఉల్లంఘన

జావాలోని సైనిక పరిస్థితిని గురించి జోగ్జకార్తా రేడియో ఒక ప్రకటనచేస్తూ డచ్‌బలాలు కొత్తగా 15 చోట్ల యుద్ధవిరమణ ఉత్తరువును ఉల్లంఘించాయని అన్నది.

తూర్పు జావాలోని మోడ్జకార్టో దగ్గర ఒక డచ్ టాంకు ధ్వంసంచెయ్యబడిందని కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

బొంబాయి, ఆగస్టు 11—

బొంబాయిలోని టెక్స్‌టైలు కార్మికులకు నాలుగు 2,00,000 మందికి స్వాతంత్ర్య దినోత్సవ పండుగకు బోనస్ ఇస్తారని తెలుస్తున్నది.

## స్వామి రామానంద తీర్థ

### మధిరలో అర్ధరాత్రివేళ తిరిగి నిజాం స్టేట్ కాంగ్రెసు అధ్యక్షుని అరెస్టు

మధిర, ఆగస్టు 12—

నిన్న అర్ధరాత్రివేళ నైజాం స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడగు స్వామి రామానంద తీర్థను పోలీసువారు మధిరలో అరెస్టు చేసి, ఖాజీపేటకు తీసుకొనిపోయినారు.

## కొత్త వియత్‌నాం ప్రభుత్వ నిర్మాణ యత్నాలలో ఫ్రెంచివారికి ఆశాభంగం

### హోచిమిన్‌కు వ్యతిరేకంగా నాయకత్వం వహించనని బావోదాయ్ విస్పష్ట ప్రకటన

సైగాన్, ఆగస్టు 11—

వియట్‌నామ్ రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ హోచిమిన్‌కు వ్యతిరేకంగా తాను ప్రభుత్వానికి నాయకత్వం వహించబోనని మాజీ అన్నాం చక్రవర్తి బావోదాయే నేడు ప్రకటించడంతో కొత్త వియట్‌నామ్ ప్రభుత్వనిర్మాణానికై ఫ్రెంచి వారు సాగిస్తూ వచ్చిన చర్యలు ఆకస్మికంగా నిలిచి పోయినవని అభిజ్ఞ రాజకీయ వర్గాలవారు నేడు అన్నారు.

ఫ్రెంచి హై కమిషనర్ ముష్యూర్ ఎమిలీ బొలార్టు తరపున హానోయిలో ఒక ఉద్యోగి బుధవారంనాడు పారిస్‌కు వెళ్ళి ఈ విషయమై ఫ్రెంచి ప్రభుత్వంతో సంప్రతిస్తాడని తెలుస్తున్నది.

ఇండో-చైనాపట్ల ఫ్రాన్సు అనుసరించగల విధానాన్ని గురించి ముష్యూర్ బొలార్ట్ చేస్తాడన్న ప్రధాన ప్రకటన ఆగస్టు 15 వ తేదీని జరగదని అధికార ప్రకటన వెలువడింది. డాక్టర్ హోచిమిన్‌కు అంగీకారం కానివిధంగా తన విధానాన్ని మార్చమని ఫ్రెంచి ప్రభుత్వం బొలార్ట్‌కు ఆదేశించవచ్చునని ఆంతస్థరాజ్యవర్గాల వారు అన్నారు.

[illegible] ఈ వర్గాలవారు అన్నారు.

### ఫ్రెంచిప్రధానిపట్ల విశ్వాసం

(ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీసభ్యుల ప్రకటన)

పారిస్ ఆగస్టు 11—

ఫ్రాన్సులో మునిసిపల్ ఎన్నికల [illegible] విశ్వాసాన్ని ప్రకటించింది.

ఓటింగ్‌లో ప్రధానికి అనుకూలంగా 404 వోట్లు, వ్యతిరేకంగా 184 వోట్లు వచ్చినవి.

8,000 కు తక్కువజనాభాగల గ్రామాలలో రెండుసార్లు వోటువేయడంద్వారా మెజారిటీ నిర్ణయాన్నిబట్టి తమ ప్రతినిధిని ఎన్నుకొంటాయి. ఈ పద్ధతి ననుసరించడంలో నష్టంవుందని కమ్యూనిస్టులు ఆక్షేపించారు.

మొదటిసారి వోటింగ్‌లో కమ్యూనిస్టు అభ్యర్థి గెలిచినా, రెండవసారి వోటింగ్‌లో అన్నిపక్షాలవారు ఏకమై తొలినిర్ణయాన్ని తారుమారు చెయ్యవచ్చునని వీరు సూచించారు.

## బ్రిటన్ క్రొత్త సప్లయి సర్వీసుల బిల్లు

### కామన్సు సభలో ఇంకా చర్చ

లండన్ ఆగస్టు 12—

[illegible] నేటిఉదయం 6-30 గంటలకు కూడా పూర్తి కాలేదని తెలుస్తున్నది.

బిల్లుపై నేడు కామన్సుసభ మూడవసారి చర్చ [illegible]

[illegible]

[illegible] లేబర్ పార్టీలోని [illegible] ప్రభుత్వం [illegible] తృప్తి నొందలేదని తెలుస్తున్నది.

## రాజ్యాంగ పరిషత్తు:

## రాజ్యాధికార స్వీకృతి

### 15 వ తేదీ చారిత్రక కార్యకలాప వివరాలు

### పరిషత్తుసభ్యుల ప్రమాణ స్వీకరణ

న్యూ ఢిల్లీ, ఆగస్టు 11—

భారత రాజ్యాంగ పరిషత్తు భారతరాజ్యాధికార స్వీకరణ సమావేశం ఆగస్టు 14 వ తేదీ రాత్రి 11 గంటలకు శ్రీమతి సుచేత కృపలానీ వందే మాతరం గీతాగానంతో ప్రారంభమవుతుంది.

ఆ పిమ్మట అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ చిన్న ఉపన్యాసం చేస్తారు.

అది కాగానే సభ్యులందరు భారత స్వాతంత్ర్య సమరంలో పాల్గొని ఇండియాలోనేమి, ఇతర దేశాలలోనేమి మరణించినవారి సంస్మరణార్థం రెండు నిమిషాలు నిలబడి తమ సానుభూతిని తెల్పుతారు.

పండిట్ నెహ్రూ అంతట పరిషత్తుసభ్యులందరు స్వీకరించవలసిన ప్రమాణాన్ని గురించిన తీర్మానాన్ని ఉపపాదిస్తారు.

రాజ్యాంగ పరిషత్ సభ్యుల ప్రమాణ స్వీకారానికి సంబంధించిన పండిట్ నెహ్రూ తీర్మానాన్ని ముస్లింలీగ్ పార్టీ నాయకుడు చౌదరీ ఖలీక్జమాన్, సర్ రాధాకృష్ణన్ బలపరుస్తారని తెలుస్తున్నది.

ఈ తీర్మానం జరగగానే అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ లేచి ప్రమాణపత్రాన్ని చదువుతారు. ఆ సమయంలో సభ్యులు కూడా లేచి ప్రమాణం స్వీకరిస్తారు.

తరువాత భారత రాజ్యాంగ పరిషత్తు భారత ప్రభుత్వ అధికారాన్ని స్వీకరించిందనీ, 1947 ఆగస్టు 15 నుంచి లార్డ్ మౌంట్‌బాటెన్ ఇండియా గవర్నర్ జనరల్‌గా ఉండవలెననే సూచనను పరిషత్ అంగీకరించిందని వైస్రాయికి తెలుపవలసినదిగా అధ్యక్షుడు ప్రతిపాదిస్తారు.

శ్రీమతి హన్సా మెహతా రాజ్యాంగ పరిషత్తుకు భారతస్త్రీల పక్షాన జాతీయపతాకాన్ని బహూకరిస్తుంది. శ్రీమతి సుచేత "సారే జహాంసె అచ్ఛా హిందూస్తాన్ హమారా", "జనగణమన" కీర్తనలలోని కొన్ని పాదాలు పాడడంతో సభ ముగుస్తుంది. సభ ముగియగానే అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్, పండిట్ నెహ్రూ వైస్రాయి మందిరానికి పోయి రాజ్యాంగపరిషత్తు అధికారాన్ని స్వీకరించిందనీ, ఆయనను (లార్డ్ మౌంట్ బాటెన్‌ను) ఇండియాకు గవర్నర్ జనరల్‌గా ఎన్నుకుందని తెలియజేస్తారు.

### రాజ్యాంగపరిషత్తు సభ్యుల ప్రమాణ పాఠం

న్యూ ఢిల్లీ, ఆగ 11—

భారత రాజ్యాంగపరిషత్తు అధికారాన్ని స్వీకరించడానికై ఆగస్టు 14 వ తేదీ అర్ధరాత్రి జరగనున్న సమావేశంలో సభ్యులు స్వీకరించనున్న ప్రమాణపత్ర పాఠం:

"తాము చేసిన త్యాగాలు, అనుభవించిన కష్టనష్టాల ఫలితంగా భారత ప్రజలు స్వాతంత్ర్యాన్ని పొందగలిగిన ఈ పవిత్ర సమయంలో భారత రాజ్యాంగ పరిషత్తు సభ్యుడనైన నేను "(సభ్యుని పేరు)" ఈ ప్రాచీనభూమి ప్రపంచంలో గౌరవప్రదమైన తన అత్యున్నత స్థానాన్ని పొందగలగడానికి, ప్రపంచశాంతి, మానవాభ్యుదయాలకొరకు హృదయ పూర్వక కృషి సాగించగలగడానికి అనుగుణంగా భారతదేశాన్ని, ప్రజలను సేవించడంకోసం నేను జీవితాన్ని అంకితంచేస్తున్నాను."

### 15 వ తేదీ ఉదయం కార్యక్రమం.

న్యూ ఢిల్లీ, ఆగస్టు 11—

ఆగస్టు 15 వ తేదీ ఉదయం రాజ్యాంగపరిషత్తు సభ సమావేశపు ఎజెండా ఇది:

గవర్నర్ జనరల్ లార్డ్ మౌంట్ బాటెన్ సతీసమేతంగా పరిషత్తు భవనానికి వస్తారు. అధ్యక్షుడు వారిని వేదిక దగ్గరకు తీసుకుపోతారు.

అధ్యక్షుడు వేర్వేరు ప్రాంతాలనుంచి, ప్రముఖులనుంచి వచ్చిన సందేశాలు చదువుతారు.

గవర్నర్ జనరల్ ప్రసంగం. అధ్యక్షుని సమాధానం.

అసెంబ్లీ భవనంపై భారత జాతీయపతాక ప్రతిష్ఠాపన. గవర్నర్ జనరల్ దంపతుల నిర్గమనం.

## మిత్రరాజ్య సమితిలో పాకిస్థాన్‌కు సభ్యత్వం

### ఇండియా ప్రభుత్వం బలపరుస్తుంది

న్యూఢిల్లీ, ఆగస్టు 8—

మిత్రరాజ్యసమితిలో సభ్యత్వానికై పాకిస్థాన్ ప్రభుత్వం బ్రిటిష్‌ప్రభుత్వంద్వారా దరఖాస్తుచెయ్యగలదనీ, బ్రిటిష్‌ప్రభుత్వం వెంటనే శ్రద్ధవహించగలదనీ తెలుస్తున్నది. పాకిస్థానుకు సభ్యత్వం యివ్వాలని ఇండియా ప్రభుత్వం పూర్తిగా బలపరచగలదని భావించబడుతున్నది.

నాగపూర్, ఆగస్టు 11—

అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ కార్యవర్గ సమావేశం కలకత్తాలో ఆగస్టు 23 వ తేదీని ప్రారంభమవుతుందని తెలుస్తున్నది. ఈ సమావేశంలో ఇటీవల శ్రీ శరత్‌చంద్రబోస్‌చే స్థాపించబడిన సోషలిస్టు రిపబ్లికన్ పార్టీకి ఫార్వర్డ్ బ్లాక్‌కు మధ్య వుండవలసిన సంబంధ బాంధవ్యాలను గురించి చర్చించబడుతుందట.

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు
రాజమండ్రి (M.S.M.RY)
మా 250 రకముల శాస్త్రీయౌషధములును
మా అనుభూతమందులను మా గ్రంథములును మావద్దను
మా ఏజంట్లు అందరివద్దను ఎల్లప్పుడు సిద్ధముగనుండును
B: మాకు ఆంధ్రదేశమందు సుమారు 100 ఏజన్సీలు కలవు

స్వాతంత్ర్య దినమును టపాసులతో, బాణసంచాతో, మతాబాలతో ఆరంభించండి
50 వస్తువులు 5 రూపాయలు
ఆ వైభవం నిమిత్తం ప్రత్యేకముగా అనేక నూతనమైన బ్రహ్మాండమైన వాటిని ఉత్పత్తిదారులు అసలు ధరకు దిగువ కనబడిన విలాసమువారికి సప్లయిచేసినారు.
12-8-47 మొదలు 16-8-47 వరకు
T S ABDEALLY & BRS, No 7, Malayaperumal St., Madras.
Manufactured by:— Standard Fireworks Industries, SIVAKASI

## మా చందాదారులకు

1947 ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో "ఆంధ్రప్రభ" విశేష సంచికను ప్రత్యేక వ్యాసాలతో, చిత్రాలతో ప్రచురిస్తున్నాము. ఈ సంచికను దినపత్రికతోబాటు మా చందాదారులకు అందజేస్తాము, దాని ఖరీదు అక్కరలేదు. ఇదివరకు చెల్లించిన చందా మొత్తం నుంచి జమకట్టుకోబడుతుంది.

మానేజర్.

"మిల్క్-మెయిడ్" బ్రాండ్ తీయని మీగడ పాలడబ్బాలు మీప్రాంతంలో పెద్దపెద్ద డీలర్లవద్ద తగినంత నిల్వవున్నవి. సరకు మీకు ధారాళంగా లభిస్తుంది. స్థానికంగా అమ్మకాల పన్ను వున్న పక్షంలో, దానితో సహా డబ్బా ఒకటికి చిల్లరధర రు. 1-2-0 కు మించకూడదు. మిమ్ము ఇంతకన్న ఎవరైనా ఎక్కువధర కోరితే, వారివద్ద నుంచి తప్పని సరిగా క్యాష్‌మెమో పుచ్చుకొని దానిని మాకు పంపండి.

నెసిల్స్, నెసిల్స్‌హౌస్,
30, సెకండ్‌లైన్‌బీచ్, మద్రాసు.

అతిస్వల్పముగా వాడుకచేసిన ఆరు మార్షల్ రోటరీలు అన్ని సామానులతో అమ్మెదము.

బోడా కనకరాజు,
రామేశ్వరం, తూర్పుగోదావరి

**భారత స్వాతంత్ర్య దినోత్సవ కేలండరు**
18"×12" అందగాల సైజులో 18 దేశీయ నాయకులతో వెలువడినది
100 కేలెండర్లు రు. 20/-
ఆర్డరుతో 25% అడ్వాన్సు పంపవలెను
జీన్‌టాల ఏజెన్సీలు - రాజమండ్రి

## ప్రకటన

కృష్ణా, గుంటూరు జిల్లాలలో పుగాకు క్యూరింగ్ చేసే రైతులు తమకు కావలసిన బొగ్గు సప్లయికి వారి వారి ప్రాంతాలలోని బొగ్గు కంట్రోల్ ఇన్‌స్పెక్టర్లకు 1947 నవంబర్ 30 వ తేదీలోపుగా తమ దరఖాస్తులను ఈ క్రింది వివరాలతోపాటు అందజేయాలి:

1. రైతు పేరు.
2. ఉన్న బారెన్‌ల సంఖ్య, లైసెన్సు నంబరు.
3. ఎంత బొగ్గు కావలసిందీ వివరాలు.
4. బొగ్గు మీ సొంత పొగాకు క్యూర్ చేసుకోవడానికా, లేక ఇతర రైతులనుంచి తెచ్చిన పుగాకు క్యూరింగ్‌కా. ఇతర రైతులనుంచి తెస్తే వారి పేర్లు.
5. ఏ రైల్వేస్టేషన్‌నుంచి బొగ్గు సప్లయి అందజేయాలో ఆ స్టేషన్ పేరు.

నిర్ణీతమైన గడువు తేదీకి పిమ్మటవచ్చే దరఖాస్తులు పరిశీలించబడవు. నాలుగవ అయిటంక్రింద చెప్పే వివరాలు తనిఖీ చెయ్యబడవచ్చును కనక దరఖాస్తుదారులు తప్పువివరాలు ఇవ్వరాదు.

ఎం. టి. రాజు,
ప్రొవిన్షియల్ కోల్ కంట్రోలర్.

## మద్రాసు కార్పొరేషన్
## టెండర్ నోటీసు

లాటరైట్ రాళ్లతో మేగజైన్ రోడ్ (ఆరవ డివిజన్)కు రెండు ప్రక్కల రివెటింగ్ చెయ్యడం సందర్భంలో రిపన్ బిల్డింగ్స్‌లో కార్పొరేషన్ ఆఫీస్‌లో కమీషనర్‌చే 22-8-1947 వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలవరకు టెండర్లు అంగీకరించబడను.

"టెండరు ఫారములు, కొలతల వివరాలు కూడాను కార్పొరేషన్ ఇంజనీర్‌కు సెట్ 1కి అయిదు రూపాయలు ఇచ్చి పుచ్చుకోవచ్చు.

ప్రతి టెండర్‌తోను 125 రూపాయలు కార్పొరేషన్ ఖజానాకు దరావతుగా చెల్లించి, ఆ చెలాన్‌ను జతచేర్చి పంపాలి. టెండర్లు ఓపెన్‌చేసే సమయంలో చెక్కుగాని, రొక్కం చెల్లింపుగాని ఆమోదించబడదు. పనికి మొత్తం 5,500 రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వెయ్యబడుతున్నది.

రిప్పన్ బిల్డింగ్స్, వి. నరసింహం,
8, ఆగస్టు 1947. కమీషనరు.

**MISSED MENSES**
Restored at any stage by use of KUMARI (Tabs) & prevents future troubles! speedy and harmless!! Rs. 3-, Special Rs. 5|- & Extra-Special Rs. 8|-. (V.P. As 12)
Mrs. P. DEVEE, F.D.S. (M.A.),
Tollygunge, CALCUTTA
Stockist:—HARRY & SON,
93, China Bazar Rd., MADRAS.

## సభలు: సమావేశాలు

13 వ తేదీ సాయంత్రం 4-30 గంటలకు [illegible] కాలేజీలో శ్రీ [illegible] తెలుగు సంఘం ప్రారంభోపన్యాసం చేస్తారు.

**ఆంధ్రప్రభ**
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1947 ఆగస్టు 13, బుధవారం

# స్వాతంత్ర్య భానూదయవేళ - 7

స్వాతంత్ర్యానుభూతికి ప్రథమార్హత,—ఆత్మవిశ్వాసం.

ఆత్మవిశ్వాసం లేనివాడు స్వతంత్రుడైనప్పటికీ బానిసతో సమానుడే.

ఆత్మవిశ్వాసం అహంకారంగా పరిణమించగల ప్రమాదం లేకపోలేదు. నిజానికి ఆ రెండింటికి భేదం తరతమాలలోనే.

అహంకారి ఆత్మవిధ్వంసనాన్ని కోరి తెచ్చుకుంటాడు. అయితే అహంకారిగా సర్వవిధ్వంసనం సయితం ఆత్మవిశ్వాస రహితమైన నిస్తేజ—నిర్వీర్య—నీరస జీవితం కంటె ఎంతైనా వాంఛనీయం.

ఆత్మ విశ్వాసాన్ని— దానితోపాటు సహజంగా ఆత్మగౌరవాన్ని— కోల్పోయినందునే మనజాతి బానిసత్వానికి పాల్పడవలసి వచ్చింది. ఆత్మ విశ్వాస ప్రదీప్తి వల్లనే అది తిరిగి ఈనాటికి స్వాతంత్ర్యాన్ని పొందుతున్నది. ప్రస్తుతం అది పొందుతున్న ఈ స్వాతంత్ర్యం పదికాలాలపాటు నిలవడం మనలో నేడు కొనవస్తున్న ఆత్మవిశ్వాసం ద్విగుణీకృతమైనప్పుడే.

హనుమంతుడు సర్వశక్తి సంపన్నుడే. కాని, అతనికి ఆత్మ విశ్వాసం లేదు. ఎవరో ఒకరు ప్రోత్సహించనిదే—పురికొల్పనిదే —ఏ పనికీ పూనుకోలేడు. తన బలసంపత్తికారణంగా వానరరాజు కావలసిన హనుమంతుడు తనకంటె ఎంతో హీనబలుడైన సుగ్రీవునికి బంటు కావలసివచ్చింది. ఇండియా హనుమంతుడని, ఇంగ్లండు సుగ్రీవుడని అనుకున్న పక్షంలో గడిచిన రెండు శతాబ్దాలలో బ్రిటన్‌కు భారతదేశపు బానిసత్వకారణం ఇట్టే తెలిసిపోతుంది.

మనకు ఇంతటి అంగబలం కలదనిగాని, అంతటి అర్థబలం కలదనిగాని ఉవ్విళ్లూరితే ప్రయోజనం శూన్యమే. ఆత్మవిశ్వాస సమేతమైతేనే ఈ అంగబలం, ఈ అర్థబలం సంపత్తిగా మారడమైనా, దాన్ని మనం భోగించడమైనా.

ఒకనాడు మనదేశస్థులు తెరచాప పడవలపై మహాసముద్రాలను దాటి వెళ్ళారు. తమ ఢాకామజ్లీలను, తమ కలంకారీ అద్దకాలను మాత్రమే కాకుండా, తమ గాజు పెంకులను కూడా దేశదేశాలలో అమ్ముకు వచ్చారు. ఆనాటి ఈ వ్యాపారంలో ఇతరులను దోచుకొనడం ఒక భాగమైతే, ఆదోపిడిని వర్జించాలిగాని. ఆ నాటి ఈ ఆత్మవిశ్వాసం తిరిగి మన సొత్తు కావాలి.

ఈ ఆత్మ విశ్వాసమే లేకపోతే, మనదేశంనుంచి అవిద్య తొలగదు, అజ్ఞానం తొలగదు; దారిద్ర్యం తొలగదు; దైన్యం తొలగదు.

ఎవరికి వారిచ్చుకొనగల విలువ కంటె అన్యులు ఎన్నటికీ ఎక్కువ విలువ నివ్వబోరు. అంతే కాదు. తాను చేతకానివాడినని భావించుకునే వానిచేత ఏ పనీ కదలదు.

ఆత్మ నిందను మహాదోషదృష్టితో చూస్తే, ఆత్మస్తుతిని కూడా అనవచ్చు. స్వోత్కర్ష చేసుకునే వ్యక్తి ప్రజ్ఞను రాకపోతే, కనీసం కొన్ని సందర్భాలలోనైనా తనను గురించి తాను చెప్పుకునే మాటలలో కొన్నింటికైనా తాను అర్హుడనేనని నిరూపించుకోవలసివుంటుంది. ఇక, ఆత్మనింద చేసుకునే వ్యక్తి పడిపోగల అగాధానికి అంతులేదు.

"ప్రపంచంలో ఏజాతికీ మనం తీసిపోము. అన్యులకు సాధ్యమైంది మనకు అసాధ్యంకాబోదు. నా కృషికి, నా విజయానికి అవధి నేను నిర్ణయించుకొనవలసినట్టిదే"— ఇంతటి ఆత్మ విశ్వాసం మనలో ప్రదీప్తం కాకపోతే, ఆగస్టు 15 వ తేదీనాడు మనం వెలిగించుకునేవి మట్టి ప్రమిదలలో ఆముదపు దీపాలే!

## సోషలిస్టులు వైదొలగాలట
## లేదా, కాంగ్రెస్‌తో సహకరించాలట
### శంకరరావ్ దేవ్ సవాలు

బొంబాయి, ఆగస్టు 11—

"కాంగ్రెస్‌తో సహకారం చెయ్యగలమన్న సోషలిస్టులు వాగ్దానభంగం చేసేయెడల వారు కాంగ్రెస్‌సభ్యులు కాకుండావుంటే సమంజసంగా వుంటుంది" అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శంకరరావ్‌దేవ్ నేడు ఒక ప్రకటన చేశారు.

శంకరరావ్‌దేవ్ ఇంకా యిలా అన్నారు:

"శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఈమధ్య బొంబాయి, అహమ్మదాబాదులలో యిచ్చిన ఉపన్యాసాలనుబట్టి, నూతన రాజ్యాంగచట్టాన్ని అనుసరించి జరిగే ఎన్నికల సందర్భంగా సోషలిస్టు పార్టీతరఫున ఉద్యమాన్ని ప్రారంభింపాలని స్పష్టంగా తెలుస్తుంది.

ఈ ఉపన్యాసాలనుబట్టి, కాంగ్రెస్ సోషలిస్టు పార్టీవారు కాంగ్రెస్‌లో ఒకవర్గంగా కాక, కాంగ్రెస్‌ను ప్రతిఘటించే వర్గంగా పనిచెయ్యడానికి నిశ్చయించుకున్నట్లు ఎవరికైనా తోచకమానదు.

తటస్థంగా వుందామా, కాంగ్రెస్‌తో సహకరిద్దామా అని సోషలిస్టు పార్టీవారు ఊటాయిటూ ఊగిసలాడారు. చివరకు ప్రస్తుతంలో కాంగ్రెస్ నాయకత్వాన్ని, ప్రభుత్వాన్ని పూర్తిగా తెగనాడాలని నిశ్చయించుకున్నారు.

"కాంగ్రెస్ సహకరించాలనే ప్రమాణాన్ని భంగపరచదలచుకున్నవారు కాంగ్రెస్ సభ్యత్వాల్ని వదలుకుంటున్నామనికూడా ప్రకటిస్తే సమంజసంగా వుంటుంది. అప్పుడు, భావి [illegible] ప్రతిపత్తిలో ఒక ప్రత్యేకపార్టీ తన అభిప్రాయాలను ప్రచారం చేసుకోడానికి ఎంత స్వేచ్ఛ వుండగలదో వీరికికూడా అది వుండగలదు."

## రాజాజీ భావికార్యక్రమం
### ఇష్టాగోష్ఠి సమావేశంలో వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10—

బెంగాల్ గవర్నర్‌గా నియమించబడిన శ్రీ సి. రాజగోపాలాచారి ఆగస్టు 14 వ తేదీని ఉదయం న్యూఢిల్లీనుంచి కలకత్తాకు ప్రత్యేక విమానంలో బయలుదేరి వెళుతారు. ఆగస్టు 14, 15 తేదీలలో జరగవలసిన ఉత్సవాల కార్యక్రమం గురించి సంప్రతించడానికి రాజాజీకి అంతరంగిక కార్యదర్శిగా నియమించబడిన శ్రీ వి. యస్. చక్రవర్తి నేడిక్కడకు వచ్చాడు.

బెంగాల్ ప్రజలవద్దనుంచి, ప్రజాసంస్థలవద్దనుంచి తనకు రోజూ అభినందన సందేశాలు, తంతివార్తలు చేరుతున్నవనీ, పశ్చిమ బెంగాల్‌కు తాను చేసే సేవయే వీటికి ఉచితరీతిని సమాధానం చెప్పగలదని యునైటెడ్‌ప్రెస్ ఆఫ్ ఇండియా ప్రత్యేక విలేఖరితో నేను ఇష్టాగోష్ఠి జరిపిన సందర్భంలో రాజాజీ అన్నాడు.

కలకత్తాలో తాను వసించనున్న ప్రభుత్వభవనం మహావిశాలమైనదనీ, 120 గదులలో ఒంటరిజీవితం ఎలా గడపగలనో అర్థంకావడంలేదనీ రాజాజీ అన్నాడు.

కొద్ది రోజులలో తనకుమార్తె (దేవదాస్ గాంధీ సతీమణి), మనుమలు, మనుమరాండ్రు తనతో వసించడానికి కలకత్తా వస్తారట.

శ్రీ సి రాజగోపాలాచారి ఇంకాఇలాఅన్నాడు.

ఆఫీసు కార్యక్రమాలకు భంగంకలగకుండా వుండేపక్షంలో సాధ్యపడితే, బారక్‌పూర్‌లోని ప్రభుత్వభవనమే నచ్చుతుంది. హుగ్లీనది ఒడ్డున, ఆ గ్రామసౌందర్యం నన్నెంతయినా పరవశ పరచగలదు.

కలకత్తాలో నేటికీ కల్లోలపరిస్థితి వుండడం శోచనీయం. సత్వరభావిలో కలకత్తా యథాస్థితికి రాగలదని ఆశిస్తున్నాను.

కలకత్తాలోని విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ పుణ్య నివాసస్థలం జాతీయ సంస్మరణ చిహ్నంగా యిప్పటివరకు భద్రపరచబడక పోవడం చాలా బాధాకరంగావుంది. గవర్నర్ పదవి స్వీకరించగానే ముందు ఈ కార్యసాధనకే పూనుకొంటాను.

ప్రజాసేవయే పరమలక్ష్యంగా నేను పశ్చిమ బెంగాల్‌కు వెళుతున్నాను. పశ్చిమ బెంగాల్ ప్రజలు సుహృద్భావం ప్రదర్శించగలరనే గట్టి నమ్మకం నాకు వుంది.

బెంగాల్ ప్రజల [illegible] బెంగాలీ భాషను నేర్చుకోవాలి. [illegible] బెంగాలీ మిత్రుడు నాకు సూచించాడు. [illegible] బెంగాలీ [illegible] బెంగాలీ నేర్చుకొనడం [illegible] మంచిదేకాని [illegible] అనవసరమే

మద్రాసు, ఆగస్టు 11—

మన్రోవిగ్రహందగ్గర ఆగస్టు 15 వ తేదీన జరిగే మిలటరీ విన్యాసాలలో చెన్నపురిలోని బాలభటసంఘాలవారు కూడా పాల్గొంటారని తెలుస్తున్నది.

## ఇండియా, పాకిస్థానులమధ్య పరస్పర సహకారం
### అత్యవసరమని ఆచార్య కృపలానీ

కరాచీ, ఆగస్టు 11—

నేటి సాయంకాలం కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య కృపలానీ, బీహార్ గవర్నరుగా నియమించబడిన శ్రీ జయరామ్‌దాస్ దౌలత్‌రామ్ గార్లకు కరాచీ కార్పొరేషన్‌వారు సన్మానపత్రం సమర్పించిన సందర్భంలో సమాధానమిస్తూ, అతిథులు ఇద్దరూ ఇండియా, పాకిస్థానుల మధ్య పరస్పర సహకారం, సుహృద్భావాలు వుండవలసిన ఆగత్యాన్ని గురించి వక్కాణించారు.

ఆచార్య కృపలానీ భారతదేశ విభజిత భాగాలు రెండూ ఇలాగ వేరువేరుగా అల్పకాలం వుండజాలవని తాను దృఢంగా విశ్వసిస్తున్నానని, రెండు డొమినియన్ల అభివృద్ధి శాంతిస్థాపనపైన, మత వర్గ సామరస్యంపైన ఆధారపడి వుంటుందని విశదంచేసి స్థానిక పరిపాలనా సంస్థల విధులను గురించి ముచ్చటిస్తూ వాటి నిర్వహణలో ప్రభుత్వ జోక్యం వుండరాదని స్పష్టంచేశారు.

పిమ్మట శ్రీ జయరామ్‌దాస్ దౌలత్‌రామ్ మాట్లాడుతూ బీహార్ గవర్నర్‌గా తాను బీహార్ రాష్ట్రపు పునరుద్ధరణ, పునర్నిర్మాణాల కొరకు కృషిచేస్తానని విశదంచేశారు.

ఈ సన్మానానికి కరాచీ కార్పొరేషన్ ముస్లిం కౌన్సిలర్లు హాజరుకాలేదు.

ఈ సందర్భంలో ఇచ్చటి భారతీయవర్తకులు కాంగ్రెస్ అధ్యక్షుడికి రు. 10,000 లతో ఒక పర్సును బహూకరించారు.

ఆచార్యకృపలానీ, శ్రీ జయరామ్‌దాస్ దౌలత్‌రామ్‌గార్లు ఉభయులు ఇక్కడినుంచి రేపు మధ్యాహ్నం విమానంలో ఢిల్లీ వెళుతున్నారు.

### లియాకత్ అలీకి కృపలానీ సమాధానం

మిస్టర్ లియాకత్ అలీఖాన్ ఆగస్టు 11 వ తేదీని చేసిన ప్రకటనకు సమాధానంగా కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్యకృపలానీ ఈక్రింది ప్రకటన చేస్తున్నారు:—

"ఆగస్టు 11 వ తేదీని మిస్టర్ లియాకత్ అలీఖాన్ చేసిన ప్రకటనను నేను చూశాను. దానిలో ఆగస్టు 15 వ తేదీని జరిగే ఉత్సవాలలో పాల్గొనవద్దని నేను పాకిస్థాన్ ప్రాంతాలలోని మైనారిటీ వర్గాలవారికి సలహా యిచ్చానని ఆయన నాపై నిందవేశారు. ఈ సందర్భంలో నాచే ఇవ్వబడిందన్న సలహాలోని మాటలను మిస్టర్ లియాకత్ అలీ ఉద్ధరించి చూపితే బాగుండును. జూలై మాసం మధ్యలో ఢిల్లీలో జరిగిన కాంగ్రెసు కార్యవర్గ సమావేశం పూర్తిఅయిన వెంటనే పాకిస్థాన్ ప్రాంతాలలో జరిగే భారత స్వాతంత్ర్యోత్సవాలకు సంబంధించి కాంగ్రెస్ సంఘాలను వుద్దేశించి నేనొక సర్క్యులర్ జారీచేశాను. ఇండియా దాస్యవిముక్తి జరిగినందుకు పాకిస్థాన్ ప్రాంతాలలోని కాంగ్రెస్ సంఘాలు ఉత్సవాలను ఏర్పాటు చెయ్యరాదని నేను స్పష్టం చేసివున్నాను. పాకిస్థాన్ ప్రభుత్వం జరపదల్చుకొన్న ఉత్సవాలకు, దీనికి ఏమీ సంబంధం లేదు. నిజానికి బాధ్యతగల లీగ్ నాయకులెవరూ పాకిస్థాన్ ప్రాంతాలలో ఆగస్టు 15 న ఉత్సవాలు జరగాలని ప్రకటించి వుండలేదు.

ఆగస్టు 15 వ పాకిస్థాన్ ప్రభుత్వంచే ఏర్పాటు చెయ్యబడే ఉత్సవాలలో పాల్గొనవచ్చు కూడదు అనే సమస్యను నేను సింధురాష్ట్రానికి వచ్చిన పిమ్మట కాంగ్రెస్‌వారు, మైనారిటీవర్గాల సభ్యులు నాముందుపెట్టారు. వారందరకు నేను అంతరంగికంగా సంభాషించినప్పుడు బహిరంగంగాను కూడా స్వతంత్ర పాకిస్థాన్ స్థాపించబడినందుకు ఆనందించేవారందరు ఆ ఉత్సవాలలో పాల్గొనవచ్చునని సలహా యిచ్చాను.

కాని అట్టి ఆనందోత్సాహాలు పొందక దేశ విభజన జరిగినందుకు చింతించేవారు ఆటి ఉత్సవాలలో పాల్గొనడంకంటె వంచన, స్వార్థపరత వేరేవుండబోదు అట్టివారు ఉత్సవాలలో పాల్గొనడం వల్ల వారికిగాని, ప్రభుత్వానికిగాని ఎట్టి ప్రయోజనం వుండబోదు.

పాకిస్థాన్ రాజ్యంపట్ల మైనారిటీవర్గాలవారి వైఖరిని గురించి వివరిస్తూ నేను ఆగస్టు 8 వ తేదీని కరాచీలో ఇలా అన్నాను:

"ప్రజలందరు, వారేయే ప్రాంతాలలో నివసిస్తున్నవారైనప్పటికీ, తమ ప్రభుత్వంపట్ల స్వామిభక్తిని కలిగి ప్రవర్తించాలి వారు తమ ప్రభుత్వంతో గౌరవప్రదంగా సహకరించాలి. కాని, ఆప్రభుత్వం దమననీతిని అవలంబిస్తేమాత్రం వారు సహించక ప్రతిఘటించాలి రాజ్యంలో గౌరవప్రదంగా జీవించడానికి అసాధ్యమైపోయి, ప్రభుత్వాన్ని సంస్కరించడానికి తాము (మైనారిటీ వర్గాలు) చేసిన ప్రయత్నాలనీ వ్యర్థమైపోయినను ఆరాజ్యాన్ని విడిచి వెళ్లిపోవడానికి వారికి స్వేచ్ఛవున్నది. అయితే, దేశం విడిచిపెట్టి, వెళ్లిపొమ్మని నేనెవరికీ సలహా యివ్వడంలేదు. గతించిన సంఘటనల కారణంగా వారు ఇంకా భయ, సందేహాలు పెట్టుకొని కూర్చోకూడదు. జరిగిపోయిన దారుణ సంఘటనల దుర్భర ఫలితాలు కొంతకాలం వరకు వుండక తప్పదు.

కాని, పాకిస్థాన్ సర్వస్వతంత్ర రాజ్యంగా నిలవాలంటే అది ఇండియాతో సహకరించక తీరదని నాకు గట్టినమ్మకం వున్నది. పాకిస్థాన్‌లో మైనారిటీలకు తగిన రక్షణ లభించాలి.

"భారతదేశం సమైక్యమైనదై వుండాలనే ఆదర్శాన్ని కాంగ్రెస్ వదలలేదు ఇండియా, పాకిస్థానులమధ్య ఇతోధిక సన్నిహిత సంబంధం ఏర్పడితేనే రెండు రాష్ట్రాలకు శాంతి అభ్యుదయాలు కలగజాలవని నా దృఢవిశ్వాసం ఇప్పుడింకా [illegible]. ఒక ఫెడరల్ రాజ్యాంగం ఇండియా పాకిస్థాన్‌లలోని రాష్ట్రాలకు మొత్తం దేశాభివృద్ధికి అభ్యుదయాలకు లోబడి ఆర్థికమైన స్వతంత్రాధికారాలను ప్రసాదిస్తున్నది. ఇతరప్రపంచంతో సంబంధం లేకుండా వేరువడి స్వతంత్రంగా వుండాలనే ఆదర్శాన్ని ప్రపంచదేశాలు క్రమంగా విడనాడవలసి వస్తున్నది.

కాంగ్రెస్ తన ఆదర్శమైన సమైక్య భారతవర్షాన్ని సాధించే నిమిత్తం శాంతియుతంగా సర్వప్రయత్నాలను చేస్తుంది.

నేను కొన్ని సభలలో ఉపన్యసిస్తూ, "నవ్వుతూ మనం పాకిస్థాన్‌ను సాధించాము ఇంక యుద్ధం చేసి హిందూస్థాన్‌ను ఆక్రమించుకోవా"లని సింధు రాష్ట్రంలోను, ఇతర ప్రాంతాలలో కూడా కొందరు ముస్లిములు చేస్తున్న వినాదాలను గురించి హెచ్చరించాను. [illegible] ఇట్టినినాదాలను [illegible] ఏ విధంగా [illegible] మానుమనికోరాను. ఇండియన్ సైన్యాలు పాకిస్థాన్ సరిహద్దులను [illegible] పాకిస్థాన్‌లోని హిందువులు [illegible] నేను స్పష్టపరిచాను. కనీసం అప్పటి హిందువులందరు [illegible] వుంచబడతారు. పాకిస్థాన్ సైన్యాలు ఇండియాపై దండెత్తడానికి ప్రయత్నించినా [illegible] విధంగానే జరుగుతుంది. ఉభయ మత వర్గాలలోను మౌఢ్యంతో ప్రవర్తించేవారికి నేనీ హెచ్చరిక చెయ్యడం సముచితమేనని విశ్వసిస్తున్నాను. నేను ఉభయ మతవర్గాలను ప్రేమిస్తున్నాను గనుకనే ఇట్టి హెచ్చరికచేశాను. నేనీ హెచ్చరికను మతవర్గాభిమానంతో కాక విశ్వ జన ప్రేమను పురస్కరించుకొని చేశాను.

# జిన్నాకు "ఖాయిదేఆజాం" బిరుదు యివ్వడంపై విమర్శ
## పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తులో తీవ్ర చర్చ

కరాచీ, ఆగస్టు 12 —

నేడు పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తులో లియాకత్ అలీఖాన్, ఆగస్టు 15 నుంచి ప్రభుత్వ పత్రాలలో, ఉత్తరువులలో, లేఖలలో జిన్నాను ఖాయిదేఆజమ్ అని సంబోధించాలి" అని తీర్మానం ప్రతిపాదించగా వాదోపవాదాలు జరిగాయి.

ఇంతకు పూర్వం లియాకత్ అలీఖాన్ తెచ్చిన మరొక ప్రతిపాదన ఏకగ్రీవంగా ఆమోదించబడింది. పాకిస్థాన్ పౌరుల ప్రాథమిక హక్కులు, మైనారిటీల సమస్యలుగురించి రాజ్యాంగ పరిషత్తుకు సలహాయిచ్చే సంఘాన్ని నియమించాలని ఈ తీర్మానం.

ఈ సంఘం సభ్యులు 15 మంది వుంటారు. వీరుకాక రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు కూడా ఒక సభ్యుడు. ఇంకా ఏడుగురు సభ్యులను నామినేట్ చెయ్యడానికి అధ్యక్షునికి అధికారం యివ్వబడింది. ఈ సభ్యులు రాజ్యాంగ పరిషత్తు సభ్యులే కానవసరంలేదు.

ఈ సంఘ సభ్యులుగా లియాకత్ అలీఖాన్, సర్దార్ అబ్దుర్‌రాబ్ నిస్తార్, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, లాలా భీమసేన్ సచార్, ఖురో, ఘజ్నఫర్ అలీఖాన్, ప్రేమ్‌హరిబర్మా, బిరత్ చంద్రమండల్, జోగేంద్రనాథ్‌మండల్, బీగమ్ షానవాజ్ మున్నగువారున్నారు.

జిన్నాను "ఖాయిదే ఆజామ్" అని సంబోధించాలంటూ లియాకత్ అలీఖాన్ ప్రతిపాదనచేస్తూ యిలాఅన్నారు:

"ఖాయిదే ఆజాం అంటే నాయకోత్తముడని అర్థం. మిస్టర్ జిన్నా పాకిస్థాన్‌కు నాయకోత్తముడనడంలో ఎవరికైనా సందేహమున్నదని అనుకోను.

పాకిస్థాన్ నాయకుని అందరు ఒకేవిధంగా సంబోధించడం అవసరమని భావించబడింది. ఈ ప్రతిపాదనను బలపరచనివారుంటారని అనుకోను."

తూర్పు బెంగాల్ కాంగ్రెస్ ప్రతినిధి భూపేంద్ర కుమార్ దత్ తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ యిలా అన్నారు:

నేను ఒక సూత్రాన్నిబట్టి ప్రతిఘటిస్తున్నాను. ఇది 1947 వ సంవత్సరం. రాజ్యాంగ పరిషత్తులో ఇటువంటి తీర్మానం తేవడం ఈ రోజులకు తగదు. ఇదివ్యక్తిగతమైన చిక్కువిషయం. అందుచేత నేను ఇందుపై ఉపన్యసించదలచుకోలేదు. కాని, లియాకత్ అలీఖాన్ ఈ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని అధ్యక్షుడు కోరాలని అడుగుతున్నాను."

ఈ తీర్మానాన్ని శిరీషచంద్ర చటోపాధ్యాయ కూడా ప్రతిఘటించారు. జిన్నాకే బిరుదులంటే యిష్టంలేదనుకుంటానన్నారు. ఇంకా యిలా అన్నారు:

"అధ్యక్షుడు" నాయకోత్తముడనడంలో సందేహం లేదు. మిస్టర్ జిన్నాను ఏవిధంగాను ఆగౌరవపరచాలని నా అభిప్రాయం కాదు. కాని, బిరుదులు యివ్వడం నాకు సమ్మతంకాదు."

ధీరేంద్రనాథ్ దత్తాకూడా తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ, జిన్నాను అగౌరపరచాలని తన తలంపు కాదన్నారు. బిరుదప్రదానాలను మేము ప్రతిఘటిస్తున్నా మన్నారు.

"మా అభిప్రాయం సోషలిజాన్ని కోరిన ప్రభుత్వం స్థాపించాలని సోషలిస్టు రాజ్యాలలో ప్రజలు బిరుదప్రదానాలను ప్రతిఘటించారు.

"బిరుద ప్రదానాలు రాజ్యాంగపరిషత్తు విధి కాదు. బిరుద ప్రదానాలే వుండరాదనే సూత్రంపై ఈ తీర్మానాన్ని ప్రతిఘటిస్తున్నాను."

కాంగ్రెసు సభ్యులను విమర్శిస్తూ జోగేంద్రనాథ్ మండల్ ఉద్రేకపూరితుడై యిలా అన్నాడు:

"మిస్టర్ జిన్నా ముస్లిములకు మహత్తర నాయకుడు మాత్రమేకాక, పాకిస్థాన్‌కు నాయకపుంగవుడనీ, దేశ నాయకోత్తములలో ఒకడని కాంగ్రెస్‌పార్టీ నాయకుడు కిరణ్ శంకర్‌రాయ్ అభినుతించారు.

"ఖాయిదే ఆజాం అంటే నాయకోత్తముడని అర్థం. ఖాయిదే ఆజాం బిరుదుకు మిస్టర్ జిన్నా తగినవారు. అదే బిరుదుతో ప్రపంచ ప్రఖ్యాతి చెందినవారు."

కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఈ తీర్మానాన్ని ఉపసంహరించమని చేసిన కోరికను అధ్యక్షుడు చికాకు పడవలదని మండల్ కోరాడు. ఖాయిదే ఆజాం అని సంబోధించడం సభవారి కోరిక అని అంటూ ఇంకా యిలా చెప్పారు.

"ఈ తీర్మానాన్ని ఆమోదించాలి. ఈ తీర్మానం చెయ్యడం రాజ్యాంగపరిషత్తువారికి చాలాముఖ్యం.

"ఖాయిదే ఆజాం అన్నది బిరుదుకాదు. ఇది అభిమానపూర్వకంగా యివ్వబడే బహూకృతి."

మిస్టర్ జిన్నాను ఉద్దేశించి యిలా అన్నాడు: "ఈ సంబోధన మీకు కొత్తదికాదని నాకు తెలుసు. ఒక లాంఛనం తీర్చడానికి మాత్రమే ఈ తీర్మానంచెయ్యడంలో ఉద్దేశం.

"మిస్టర్ జవహర్‌లాల్ నెహ్రూను పండిట్ నెహ్రూ అనీ, మిస్టర్ గాంధీని మహాత్మా గాంధీ అనీసంబోధిస్తారు. కీర్తిశేషుడైన సి. ఆర్. దాస్‌ను దేశబంధు అని సంబోధిస్తారు."

"ఇండియా రాజ్యాంగ పరిషత్తు బిరుదులను రద్దుచేసి, మిస్టర్ గాంధీని మిస్టర్ గాంధీగా మాత్రమే, మిస్టర్ నెహ్రూను మిస్టర్ నెహ్రూగా మాత్రమే సంబోధిస్తే మిస్టర్ జిన్నాను మిస్టర్ జిన్నా అనిమాత్రమే సంబోధించాలని ప్రతిపాదించగలను.

"ఇది బిరుదప్రదానంకాదు. అయినప్పటికీ, తీర్మానాన్ని ప్రతిఘటించడమే పనిగా పెట్టుకుని ప్రతిఘటించారు."

## రైల్వే కార్మికులకు జయప్రకాశ్ హెచ్చరిక

బొంబాయి, ఆగస్టు 9—

అఖిలభారత రైల్వే కార్మికుల ఫెడరేషన్ అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ ఇలా ప్రకటించారు:

తొందరపడి ఏ నిర్ణయం చేయకుండా, సెప్టెంబరు 15 వరకు గడువుపెట్టడం వల్ల అఖిలభారత రైల్వే కార్మిక ఫెడరేషన్‌వారు చాలా ఓర్పుగానూ, బాధ్యతతోనూ వ్యవహరించారని చెప్పవచ్చు. అయితే రైల్వే కార్మికులు మాత్రం ఇలా గడువు పెట్టడానికి ఇష్టపడక పోవడమే గాకుండా, ఫెడరేషన్‌మీద చాలా కోపంగా కూడా ఉన్నారు."

"ఫెడరేషన్ కౌన్సిలు సమావేశం పూర్తి కాగానే, ఢిల్లీలో రైల్వే శాఖా సభ్యుని, రైల్వేల చీఫ్ కమిషనర్‌ను నేను కలుసుకున్నాను. ఫెడరేషన్ వారి నిర్ణయానికి, కార్మికుల అభిప్రాయాలపట్ల వారు చాలా సుముఖత్వాన్ని కనపరచారు. కనుక రైల్వే కార్మికుల తరఫున ఫెడరేషన్‌వారు తెలియజేసిన నాలుగు కోర్కెలను వారు వెంటనే తీర్చగలరని నేను ఆశిస్తున్నాను."

"ఈ సందర్భంలో రైల్వే కార్మికులకు ఒక హెచ్చరిక చేస్తున్నాను. క్రమశిక్షణతో మెలగుతూ, ఉషారుగా పనిచేస్తూ, తమ సంఘాలను బలవత్తరంగా నిర్మాణం చేసుకోవాలని కోరుతున్నాను. తొందరపడి, కొంతమంది మిమ్ములను తప్పుత్రోవలో పెట్టడానికి ప్రయత్నిస్తారు. అనధికారంగా ప్రవర్తిస్తూ అనేక కలహాలు కలిగిస్తారు. కనక ఈ విషయంలో జాగ్రత్త వహించాలి. రైల్వే కార్మికుల ఫెడరేషన్ కాని లేక మీ ప్రాంతంలోని యూనియన్‌గాని అధికార రీత్యా ప్రకటన చేయనిదే మీరేపని తొందరపడి చేయకూడదు. నిర్మాణరీత్యా ఐక్యంగావుండి, క్రమశిక్షణతో మెలగిననాడు విజయం మనదే."

## ఆగస్టు 9
### బొంబాయిలో 54 మంది అరెస్టు

మద్రాసు, ఆగస్టు 11—

శాసనరీత్యా అమలు జరుపుతున్న వంటచెరుకు రేషనింగ్‌ను 1948 మార్చి 31 కి తర్వాత కూడా అమలు జరపకుండా ఉండాలని ప్రభుత్వంవారు నిర్ణయించారని తెలుస్తున్నది.

ఆగస్టు 9 ఉత్సవాల సందర్భంలో వీరంతా కూడా ఒక లారీలో ఎక్కి నినాదాలుచేస్తూ బొంబాయి నగరంలో తిరుగుతున్నారని, ఈ నినాదాలవల్ల నగరంలో చాలా అలజడికలిగిందనీ, కొన్ని ప్రాంతాలలో అల్లరులు కూడా జరిగినవని పోలీసులు కోర్టులలో తెలియజేశారు.

అరెస్టుచేయబడినవారిలో ఇద్దరికి 10 ఏండ్ల వయస్సు మాత్రమే ఉండడంవల్ల వారిని పోలీసులు వదిలివేశారు, మిగతా 52 మందికి ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు రు 8 లు, జుల్మానాగాని లేక ఒకరోజు జైలుగాని అనుభవించాలని శిక్ష విధించారు.

## కోరుకొల్లు గ్రామంలో విపరీతమైన పశునష్టం

కోరుకొల్లు, ఆగస్టు 4—

కోరుకొల్లు గ్రామ రైతు సంఘాధ్యక్షుడు శ్రీ [illegible] ఈ విధంగా ప్రకటన చేస్తున్నారు:

"ఈ సంవత్సరం జూలై ఆరంభంనుండి ఈ గ్రామంలో, యిప్పటికి 60 పశువులు చనిపోయి [illegible] జబ్బులుగా వున్నాయి. [illegible] తెలిసినప్పటికీ [illegible] సరియైన గుణం లేదు [illegible] వెటర్నరీ డిపార్టుమెంటువారికి గ్రామాధికారుల ద్వారా తెలియజెయ్యబడింది కాని, ఇంతవరకు ఏవిధమైనసహాయం లభించలేదు. ఇదివరలో ప్రతి తాలూకాకు ఒకసంచారవైద్యుడు వుండేవాడు. నేను భీమవరం, నర్సాపురం, తణుకు యీ మూడుతాలూకాలకు, ఒకేసంచారవైద్యుడు పనిచేస్తున్నట్లు తెలుస్తున్నది. [illegible] పశువులు విపరీతంగా [illegible] రైతాంగం విపరీతంగా కలవరపడుతున్నారు. ఈ చుట్టుపట్ల గ్రామాలలోకూడా ఈ వ్యాధులు వున్నట్లు తెలుస్తున్నది. వెంటనే ప్రభుత్వంవారు పశువైద్యశాఖవారు తగుఏర్పాటుచేసి రోగాన్ని నిరోధించని రైతాంగానికి సహాయపడకపోతే తీరనినష్టం వస్తుంది. పశునష్టంద్వారా ఆహారోత్పత్తికికూడా దెబ్బతగులుతుంది. కాబట్టి వెంటనే తగుసహాయం చేయగలందులకు కోరుతున్నాను."

3 వ పేజీ తరువాయి

## జిన్నా హామీ

పనిలోను, తమకు జోక్యం వున్నదని భావించాలనే వుద్దేశంతోనే ఈ సవరణను ప్రతిపాదించాను. ఒక ప్రదేశానికి జాతీయపతాకాన్ని నిర్ణయించడం మామూలు విషయంకాదు.

ప్రజల ఆశయాలకు, భావాలకు ఈ పతాకం సంకేతం. దేనిని రక్షించడానికి, ప్రజలు మృత్యుద్వారం సమీపించడానికైనా సంసిద్ధులే. మైనారటీలకు యింతకంటె ఎక్కువ అంగీకారయోగ్యం చేయాలనే నేను సవరణను ప్రతిపాదించాను. కేవలం ఒక్క మతవర్గానికే చెందక, ముస్లిములు, హిందువులు, శిఖ్ఖులు— అందరు నివసించే ఈ పాకిస్థాన్ రాజ్యానికే యిది జాతీయ పతాకమని మిస్టర్ లియాకత్ అలీఖాన్ చెప్పినందుకు నేను చాలా హర్షించాను. అందరివిశ్వాశాన్ని చూరగొనడానికి ఇది చాలావరకు వుపయోగపడింది.

"ఏమైనా, ఈ పతాకాన్ని నిర్ణయించేముందు మైనారటీవర్గాల నాయకులను కూడా సంప్రతించివుంటే సమంజసంగా వుండేది. ఇప్పటికైనా మించిపోయిందిలేదు. అతిముఖ్యమైన ఈవిషయంలో ప్రసంగించడానికి మైనారటీ వర్గాలవారు ప్రారంభిస్తున్నారు. విరోధాలు కల్పించాలని ఈ వుద్దేశ్యం కాదు. పరస్పరం అర్థంచేసుకొవాలి, దేశంలోని ఉభయరాజకీయ పక్షాల ఆశయాలకు అనుగుణంగా, దేశ భవితవ్యాన్ని నిర్ణయించడానికి కృషిచేయడంవల్లనే పాకిస్థాన్ సిద్ధించింది. ప్రత్యేకమైన రాజ్యం కావాలని మైనారిటీలు వాంఛించడం వారికి న్యాయంకావాలి. ఇతరులతో కలిసి పనిచేయడానికి వారికి సమానావకాశాలు కావాలి."

శ్రీ దేవేంద్రనాథ్‌దత్త సవరణను బలపరుస్తూ యిలా అన్నాడు.

"ఈ పతాకం, ముస్లింలీగ్‌పార్టీ పతాకాన్ని చాలావరకు పోలివున్నది. కాంగ్రెస్‌పార్టీ దేశంలోని వివిధమత వర్గాలకు ప్రాతినిధ్యం వహించలేదు. ఆ పతాకంలో చిత్రితమైన వర్ణాలు జాతికిగల సుగుణాలనే సూచిస్తాయని చెప్పబడింది. అందువల్ల, దానికి, దీనికి పోలిక లేదు.

### చర్చకు లియాకత్ అలీ సమాధానం

చర్చకు బదులుచెబుతూ, ఈ ముస్లింలీగ్ పతాకం ఒకటి కాదని మిస్టర్ లియాకత్ అలీఖాన్ పునరుద్ఘాటించారు, యింకా యిలా అన్నారు:

"ఆగస్టు 15 వ తేదీన పాకిస్థాన్ [illegible] ప్రతిష్ఠితమవుతుంది. ఆ రోజున పాకిస్థాన్‌కు స్వీయ పతాకం కావాలి. తెలుపు రంగుకు ప్రాధాన్యం యివ్వాలని మేము ప్రయత్నించాము. పతాకంలో నాలుగోవంతు భాగాన్ని [illegible] అంతర్భుక్తం చేసుకొన్న శ్వేతవర్ణమే ఆక్రమిస్తుంది.

"అయినా, పాకిస్థాన్‌లో ఏడువర్గాల ప్రజలు లేనందుకు సంతోషంగా వున్నది. మైనారిటీలు మైనారిటీమాత్రమే సృష్టించగలరు. రాజ్యాంగ పరిషత్తులోని ముస్లింసభ్యులకూడా ఈ పతాకం గురించి తెలియదు. ఢిల్లీలో మేము కొద్దిమంది మాత్రమే ఈ నమూనాను తయారుచేశాము.

"నా ముస్లిం సహచరులు ఈ పతాకం చూడడం ఇదే మొదటిసారి అందువల్ల, మైనారిటీలను సంప్రతించలేదనే ప్రశ్న వుదయించదు. రాజ్యాంగ పరిషత్తు కార్యక్రమంలో, ప్రతిఘట్టంలో మైనారిటీలతో కలసి పనిచేయాలనే సంకల్పంతో పరస్పరం సహకరించుకొంటూ, కృషిచేయాలని మేము వాంఛిస్తున్నాము కాని, పరస్పరం ప్రతిఘటించుకొంటూ మాత్రంకాదు. ప్రస్తుత ప్రత్యేక పరిస్థితులవల్ల, తగినంత వ్యవధిలేకపోవడంవల్ల దేశంలోని, ప్రతి మారుమూలలలోను పాకిస్థాన్ జాతీయ పతాకం ప్రతిష్ఠితం కావలసి వున్నందువల్ల, సభ్యులు సవరణను గురించి ఒత్తిడి చేయరని ఆశిస్తున్నాను.

సవరణపై అధ్యక్షుడు వోటింగ్ తీసికొన్నాడు. సవరణ వీగిపోయింది. తీర్మానంలో వివరించబడిన ప్రకారం జాతీయపతాకాన్ని ఆమోదించారు.

కొన్ని విషయాలను గురించి ప్రసంగించడానికి శ్రీ కిరణ్ శంకర్ రాయ్ అధ్యక్షుని అనుమతి కోరాడు. ఆయన ప్రసంగాన్ని వినడానికి పరిషత్తు యిచ్చగించినప్పటికీ, నియమనిబంధనావళి ప్రకారం తాను అవిధంగా అనుమతి యివ్వజాలనని మిస్టర్ జిన్నా చెప్పారు.

### కాంగ్రెస్ ఆమోదం

శ్రీ కిరణ్ శంకర్ రాయ్ యిలా అన్నాడు.

పరిషత్తు ఈ విషయంలో నిర్ణయించినతర్వాత, ఈ పతాకాన్ని పాకిస్థాన్ జాతీయపతాకంగా మేము ఆమోదిస్తున్నాము.

తాను సమర్పించిన రెండుపతాకాలను జాతీయ వస్తుప్రదర్శనశాలలో (నేషనల్ మ్యూజియంలో) వుంచాలని ప్రస్తుతానికి అవి పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుని అధీనంలోనే వుండాలని మిస్టర్ లియాకత్ అలీఖాన్ ప్రతిపాదించారు.

(1) పరిషత్తు కార్యక్రమ నియమావళిని గురించి. (2) అధ్యక్షుని అధికారాలనుగురించి (3) పరిషత్తులో [illegible] ముఖ్యమైన విషయాలనుగురించి సాధ్యమైనంత త్వరలో రిపోర్టు తయారుచేయడానికి ఏడుగురు సభ్యులు (వీరిని పరిషత్తు ఎన్నుకొంటుంది) ఒక అధ్యక్షుడు (ఆయనను పరిషత్తు అధ్యక్షుడు నియమిస్తాడు) వుండేటట్లుగా ఒక సంఘాన్ని నియమించాలని సర్దార్ అబ్దుర్ రాబ్‌నిస్తార్ ప్రతిపాదించిన తీర్మానాన్ని పరిషత్తు ఆమోదించింది.

సమావేశం రేపటికి వాయిదా పడింది.

మద్రాసు, ఆగస్టు 11—

చెన్నపురిలో మోటారు రవాణాను అక్టోబరునాటికి ప్రభుత్వంవారు స్వాధీనపరచుకొంటారు. అప్పుడు బస్సులమీద ప్రయాణంచేసే వారికికూడా [illegible] ప్రవేశపెడతారని తెలుస్తున్నది. ఈ పద్ధతి ప్రస్తుతం ట్రాములకు మాత్రమే ఉన్నది.

# తక్కినవారితోపాటు మైనారిటీలకు సమాన స్వత్వాల నివ్వగలమని ఖాయిదేఆజం జిన్నా అభయహస్తం

కరాచీ, ఆగస్టు 11—

నేటిపుదయం పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తులో అధ్యక్షుడుగా మిస్టర్ జిన్నా ఎన్నుకోబడినట్లు జోగేంద్రనాథ్ మండల్ ప్రకటించిన తరువాత, లియాకత్ అలీఖాన్, సర్దార్ అబ్దుర్ రాబ్ నిష్టార్లు వెంటరాగా మిస్టర్ జిన్నా అధ్యక్షస్థానంలో ఆసీనుడు కాగా, సభ్యులు కరతాళధ్వనులు చేశారు. మిస్టర్ జిన్నా అధ్యక్షస్థానాన్ని అలంకరించడానికి పూర్వం శ్రీ జోగేంద్రనాథ్ మండల్‌తో కరస్పర్శ చేశారు.

మిస్టర్ జిన్నాను అభినందించినవారిలో లియాకత్ అలీఖాన్ మొదటివారు. పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడుగా ఎన్నుకోబడినందుకు మిస్టర్ జిన్నాను అభినందించడానికి తాను ఎంతో గర్వపడుతున్నానని ఆయన అన్నాడు.

రక్తపాతం జరగకుండా, విప్లవం లేకుండా ప్రపంచంలో అయిదవ పెద్దరాజ్యాన్ని స్థాపించడం చరిత్రలో అపూర్వసంఘటన అనికూడా ఆయన అన్నాడు.

లియాకత్ అలీఖాన్ తరువాత, కాంగ్రెస్‌పార్టీ నాయకుడు కిరణ్‌శంకర్‌రాయ్ జిన్నాను అభినందించాడు. పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తులో కాంగ్రెస్ అనుసరించగల విధానం ప్రసక్తితెచ్చి ఇండియా విభజనకు కాంగ్రెస్‌పార్టీ చింతిల్లుతున్న అయినప్పటికీ పాకిస్థాన్ ఏర్పడింది గనుక, పాకిస్థాన్‌లోని కాంగ్రెస్‌పార్టీవారు ప్రభుత్వంపట్ల విశ్వాసపాత్రులై వుండగలరనీ అన్నాడు.

పాకిస్థాన్‌లోని పౌరుల మధ్య జాతి, మత, విభేదాలను పాటించక అందరినీ సమానంగా చూచే పక్షంలో కాంగ్రెస్ పార్టీ సహకారం లభించగలదని జిన్నాకు హామీ యిస్తున్నాననికూడా అన్నాడు.

మిస్టర్ జిన్నా ముస్లిములకు మహత్తరనాయకుడనీ చరిత్రలో లిఖించబడగలడని శ్రీ కిరణ్‌రాయ్ అభినందించిన పిమ్మట, సింధుకు మంత్రి కాగల ఎం. ఏ. ఖుర్రో మిస్టర్ జిన్నా "మీ రాజకీయ దక్షత మూలంగా మీ నిరంతర కృషిమూలంగామాత్రమే, ముస్లిముల సంకల్పం మూలంగా మాత్రమే పాకిస్థాన్ ఏర్పడింది" అని ప్రస్తుతించాడు.

మిస్టర్ ఖుర్రో పిమ్మట శ్రీ జోగేంద్రనాథ్ మండల్ మిస్టర్ జిన్నాను అభినందించాడు. మైనారిటీవర్గాల ఆర్థిక, రాజకీయ, సాంఘికాభివృద్ధి కృషి జరపడానికి తనకు తగినంత బలం లేకపోయినప్పటికీ మైనారిటీల పట్ల మిస్టర్ జిన్నా పరిపూర్ణ సానుభూతి కలిగివుండగలడనే విశ్వాసమని శ్రీ మండల్ అన్నాడు.

బేగమ్ షానవాజ్ అభినందించిన పిమ్మట, మిస్టర్ జిన్నా సమాధానమిస్తూ యిలాఅన్నాడు:—

"నన్ను అభినందించిన మీ అందరికీ నా కృతజ్ఞత. మీ అందరి సహకారంతో పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తును ప్రపంచానికి ఆదర్శప్రాయంగా చెయ్యగలమని ఆశిస్తున్నాను.

పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు నిర్వర్తించవలసిన రెండు ప్రధాన విధులు కలవు. మొదటిది అమిత భారయుతమైన రాజ్యాంగ చట్టాన్ని రూపొందించడం; రెండవది సంపూర్ణ స్వాతంత్ర్యంగల శాసనసభగా వ్యవహరించడం.

పాకిస్థాన్ ఫెడరల్ శాసనసభ యేర్పడే వరకు తాత్కాలికంగా చట్టాన్ని అమలు జరుపుతూ, దానిని వీలైనంత ఉత్తమంగా ఉపయోగించుకోవాలి.

"ఈ తరుణంలో ఇండియాలో రెండు డొమీనియన్‌లు ఇట్టే ఏర్పడినందుకు మనం మాత్రమే కాకుండా ప్రపంచమంతా ఆశ్చర్యపడుతున్నది. ఇందులో మరీ ముఖ్యమైన విషయం ఈ మహత్తర విజయాన్ని శాంతియుతంగా సంపాదించగలగడం."

## అవినీతి తొలగిపోవాలి

ఈ రాజ్యాంగ పరిషత్తు ప్రథమ కర్తవ్యాన్ని గురించి, ఈ సమయంలో నే నేమీ దీర్ఘాలోచిత ప్రకటనను చేయలేకపోయినప్పటికీ, ఒకటి రెండు విషయాలను మాత్రం చెబుతాను. మీ రిప్పుడు సర్వస్వతంత్రమైన శాసనసభలో సభ్యులుగా వున్నారని పునరుద్ఘాటింప కోరుతున్నాను. అందువల్ల నిర్ణయాలుచేసే సందర్భంలో మీమీద గురుతర బాధ్యత వున్నది. శాంతిభద్రతలను కాపాడి ప్రజల ధనమాన ప్రాణవిత్తాలకు, మత విశ్వాసాలకు రక్షణ కలిగేటట్లు, శాంతిభద్రతలను కాపాడడమే ప్రభుత్వానికి ప్రప్రథమ కర్తవ్యం. (హర్షధ్వనులు).

"అన్నిటికంటె ముఖ్యంగా, అవినీతివల్ల, లంచగొండితనంవల్ల భారతదేశం పీడించబడుతున్నది. నిర్దాక్షిణ్యంగా వీటిని మనం తుదముట్టించాలి. సాధ్యమైనంత త్వరలో, ఈ విషయమై తగుచర్యలు తీసుకోబడగలవని ఆశిస్తున్నాను. అవినీతి నిజంగా విషప్రాయం."

బ్లాక్‌మార్కెట్ వ్యాపారాన్ని, సన్నిహితులకు ప్రభుత్వోద్యోగాలు యిచ్చే స్వభావాన్ని తీవ్రంగా ఖండిస్తూ మిస్టర్ జిన్నా యిలా అన్నాడు.

"మన ఈ దైన్యపరిస్థితులలో, జీవితావసరాలే కరువైపోయిన ఈ క్లిష్టతరుణంలో, యిటువంటి సాంఘిక విద్రోహచర్యలను మట్టుపెట్టాలి. ఆహారపదార్థాలు మొదలైనవాటి కంట్రోల్ విధానాన్ని భంగపరుస్తారు కనుక, బ్లాక్ మార్కెట్ వ్యాపారం చేసేవారిని కఠినంగా శిక్షించాలి. దాని తరువాత, లంచగొండితనం వస్తుంది. లంచగొండితనాన్ని కాని, సన్నిహితులకు పుద్యోగాలు యివ్వడం కాని, నేను ఎంతమాత్రం సహించబోనని విస్పష్టం చేయదలచుకొన్నాను.

## ప్రజలపట్ల పాకిస్థాన్ విధానం

భారత రాజ్యాంగ సమస్యకు దేశవిభజనే పరిష్కార మార్గమని చెబుతూ మిస్టర్ జిన్నా యిలా అన్నాడు.

"భారతదేశ విభజనకేకానీ, పంజాబ్, బెంగాల్‌ల విభజనకు కానీ కొంతమంది అంగీకరించారని నాకు తెలుసు. కాని, ఈ విషయమై అందరు అంగీకరించారు కాబట్టి, మనమందరము గౌరవప్రదంగా దానికి కట్టుబడవలసిన బాధ్యత ప్రతివారిమీద వున్నది. ఉభయమతవర్గాల మధ్య ప్రస్తుతం వున్న భావాలను నేను అవగతంచేసుకోగలను. కాని, యిప్పుడు జరుగుతున్నట్లుగా కాక, వేరువిధంగాచేయడం సాధ్యమా? అనేదే ప్రశ్న. దేశవిభజన జరిగితీరవలసివచ్చింది.

ఇరుపక్షాలలోను, హిందూస్థాన్‌లోను, పాకిస్థాన్‌లోను కూడా, దేశవిభజనను అంగీకరించని వారు వుండవచ్చు. కాని, మినహా మనకు వేరే పరిష్కార మార్గంలేదని నా అభిప్రాయం. భారత రాజ్యాంగ సమస్యా పరిష్కారానికి దేశవిభజన తప్ప వేరొక పరిష్కారమార్గం దొరకలేదని చరిత్రకారులు నిరూపించగలరని భావిస్తున్నాను. సమైక్యభారత నిర్మాణానికి ఏ ప్రయత్నం జరిగినా ఫలించేదికాదు. అందువల్ల ఘోరవిపత్తు సంభవించగలదని కూడా నా అభిప్రాయం. కాని, ఈ దేశ విభజనవల్ల, రెండు డొమినియన్‌లలోను కూడా మైనారిటీల విషయమై నిర్లక్ష్యం చేయడానికి అసాధ్యమైపోయింది.

## అందరికీ సమాన హక్కులు

అందరకు సమాన పౌరస్వత్వాలు వుండగలవని వాగ్దానంచేస్తూ, హర్షధ్వానాలమధ్య మిస్టర్ జిన్నా యిలా అన్నాడు.

ఈ పాకిస్థాన్ రాజ్యాన్ని సుఖసంపదలతో తులతూగేటట్లు చేయాలంటే, ప్రజాక్షేమం కొరకు, ముఖ్యంగా నిరుపేదలైన ప్రజాసామాన్యం కొరకు మనం పూర్తిగా కృషిచేయవలసి వుంటుంది. మైనారిటీలను ప్రత్యేకంగా సంబోధిస్తూ, మిస్టర్ జిన్నా యిలా అన్నాడు.

"గతాన్ని విస్మరించి, మీరు సహకారభావంతో కృషిచేసేటట్టయితే, జాతి, మత, కుల, వర్ణ వివక్షతలేకుండా మీలో ప్రతి ఒక్కరికీ ఈ రాజ్యంలోని తక్కినవారితోపాటు సమాన హక్కులు, సమాన సౌకర్యాలు వుండగలవని నేను హామీయిస్తున్నాను.

మీరు ఈ సహకారభావంతో కృషి చేసేటట్టయితే, మెజారిటీ, మైనారిటీల విభేదాలు, రాష్ట్రీయ సంకుచిత తత్వాలు త్వరలోనే అంతరించిపోతాయి. భారత స్వాతంత్ర్యసిద్ధికి ఇవన్నీ నిరోధాలయినాయి. ఈ నిరోధాలు లేకపోయినట్టయితే, మనకు ఏనాడో స్వాతంత్ర్యం లభించేది. వాటివల్లనే నలభైకోట్ల ప్రజలు, అంత దీర్ఘకాలం పారతంత్ర్యంలో మగ్గవలసివచ్చింది.

ఈ పాకిస్థాన్ రాజ్యంలో మీ దేవాలయాలకు, మీ ఆరాధనా స్థలాలకు వెళ్లడానికి మీకు స్వేచ్ఛ వున్నది. మీరు ఏదో ఒకమతానికికాని, జాతికికాని, వర్గానికికాని చెంది వుండవచ్చు. కాని, ప్రభుత్వానికి ఆ విషయంతో సంబంధం లేదు (హర్షధ్వనులు)

"కొంతకాలం కిందట, ఇంగ్లండులో ప్రొటెస్టెంట్‌లకు రోమన్‌కాథలిక్‌లకు మధ్య విద్వేషాలు వుండేవి. ఇప్పటికీ, కొన్ని దేశాలలో ఈ విచక్షణ పాటించబడుతున్నది.

## విచక్షణ లేదు

"ఏవిధమైన విచక్షణ లేకుండా, లేమనం ఈ ప్రభుత్వ నిర్వహణను ప్రారంభిస్తున్నాము. భిన్న మతయుతవర్గాలవారికీ, భిన్నజాతులకు మధ్య తారతమ్యంలేదు. మన మందరం ఒకే దేశంలోని పౌరులం, సమానస్వత్వాలు కలిగిన పౌరులం" "అనే ప్రాథమిక సిద్ధాంతంపై మనం ప్రభుత్వాన్ని నిర్మిస్తున్నాము. (హర్షధ్వనులు) ఇదే మన ఆదర్శం కావాలి. కాలంగడచిన కొద్దీ హిందువు హిందువుగాను, ముస్లిం ముస్లింగాను పరిగణించబడరు. అంటే, వారివారి మతాలకు స్వస్తి చెప్పబడుతుందనికాదు. మతం అనేది వ్యక్తిగత విశ్వాసం. రాజకీయదృష్ట్యా, వారివారి యితర విషయం గణనకు తీసికోబడదన్నమాట.

"దురభిప్రాయాలకు లోనుగాకుండా, కేవలం ధర్మసిద్ధాంతాలను అనుసరించి, నేనెప్పుడు న్యాయంగానే ప్రవర్తిస్తానని మీకు హామీ యిస్తున్నాను. మీ సహకారంవల్ల, పాకిస్థాన్ ప్రపంచంలోమహత్తర దేశంగా మారిపోగలదని నా విశ్వాసం. (హర్షధ్వనులు)"

తర్వాత అమెరికన్ విదేశాంగ మంత్రి మిస్టర్ జార్జి మార్షల్‌వద్దనుంచీ, ఆస్ట్రేలియన్ ప్రభుత్వం వద్దనుంచి వచ్చిన సందేశాలను అధ్యక్షుడు చదివి వినిపించాడు.

## పాకిస్థాన్ పతాక

అధ్యక్షోపన్యాసం ముగిసిన తర్వాత, పాకిస్థాన్ జాతీయపతాకను గురించి మిస్టర్ లియాకత్ అలీఖాన్ తీర్మానాన్ని ప్రతిపాదించాడు. పతాకనుగురించి కింది విధంగా వివరించబడింది.

"పాకిస్థాన్ జాతీయపతాక ముదురు ఆకుపచ్చరంగులో వుంటుంది. దీనిపొడుగు వెడల్పులు 3:2 నిష్పత్తిలోవుంటవి. పతాకానికి ఎడమవైపున నిలువుగా తెల్లని దారవుంటుంది. ఆకుపచ్చ రంగుగల భాగంలో నడిమధ్యగా తెల్లని నెలవంక, పంచకోణాలుగల నక్షత్రము (వేగుచుక్క) చిత్రితమై వుంటవి.

పతాకం ఎడమవైపునవుండే తెలుపురంగు పతాకంలో నాల్గవవంతు స్థలాన్ని ఆక్రమిస్తుంది. తక్కిన మూడు వంతులభాగం ఆకుపచ్చరంగులో వుంటుంది.

అధ్యక్షుని బల్లపై అలంకరించడానికి రెండు పతాకాలను సమర్పిస్తూ మిస్టర్ లియాకత్ అలీఖాన్ పతాకం ఆదర్శాలను గురించి కిందివిధంగా వుపన్యసించాడు.

"ఈ పతాకం, ఏదో ఒక రాజకీయ పక్షానికి కానీ, ఒక మతవర్గానికికానీ చెందిందికాదు. పాకిస్థాన్ జాతికి, ఆగస్టు 15 వ తేదీన పుట్టబోయే పాకిస్థాన్ ప్రభుత్వానికీ ఇది జాతీయపతాకం. మనం లెక్కచేయవలసింది. ఈ గుడ్డ ముక్కను కాదు. ఈ పతాకం ఆదర్శాలలోనే దీనిప్రాముఖ్యం నిబిడితమైవున్నది. పాకిస్థాన్‌లో "శక్తి ప్రవర్తులకల వారందరి స్వాతంత్ర్యానికీ స్వేచ్ఛకు సమత్వానికి ఈ పతాకం చిహ్నమని నేను నొక్కి వక్కాణించగలను.

"ప్రతి పౌరువికిగల న్యాయమైన హక్కులను, పాకిస్థాన్ సంపూర్ణత్వాన్ని ఈ పతాకం పరిరక్షిస్తుంది. ప్రపంచంలోని అన్నిదేశాలనుంచి ఈ పతాకం గౌరవంపొందగలదనడానికి నాకెటువంటిసందేహంలేదు. 7 కోట్ల ప్రజలకు భాగ్యవిధాతలయ్యే అవకాశం కలుగగానే, మనది క్రొత్త ప్రభుత్వమైనప్పటికీ, 7 కోట్ల మంది ప్రజలను, మనం పరిపాలించుకోగలమని, మనం లోకానికి నిరూపిస్తాము. మనం శాంతియుతంగా జీవిస్తాము. ప్రపంచశాంతికి తోడ్పడే దేశం మన నివాసం.

"దోపిడీ విధానంవల్ల ఎటువంటి పరిణామాలు కలుగుతాయో మనకు తెలుసు. గడచిన 200 సంవత్సరాలు మనం దోపిడీ చేయబడ్డాము. ఇతర దేశాలను దోచుకొనే నిమిత్తం మన పతాకను యెన్నడు వినియోగించము. పాకిస్థాన్ ప్రజల స్వాతంత్ర్యానికి చిహ్నమే కాక, ఈపతాకం ప్రపంచ శాంతికి కూడా తోడ్పడుతుంది.

## ప్రత్యేక సౌకర్యాలకు స్వస్తి

"పాకిస్థాన్ రాజ్యంలో ప్రత్యేక వర్గాలకు కాని వ్యక్తులకు కాని ఏవిధమైన సౌకర్యాలు హక్కులు ప్రత్యేకంగా కల్పించబడవని నేను భావిస్తున్నాను. పాకిస్థాన్‌లో ప్రతి పౌరునికి సమానమైనహక్కులు, సమానావకాశాలు, సమాన సౌకర్యాలు వుంటవి ఈ పతాకంచివికిపోయేగుడ్డముక్క కాదు. ఈ పతాకంపై చిత్రించబడిన రంగులోకూడా ప్రాముఖ్యంకాదు. దాని ఆదర్శాలు మాత్రమే ముందువున్నవి. పాకిస్థాన్ డొమినియన్ నిజాయితీకి, పాకిస్థాన్ ప్రజలస్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు ఈ పతాకం చిహ్నంగావుండగలదని మీకు హామీయిస్తున్నాను.

## ఇంగ్లీషులోనే ప్రసంగించాలి

హిందూస్థాన్‌లో ప్రసంగించడానికి లాలా భీమ్‌సేన్ సాచార్ అధ్యక్షుని అనుమతికోరాడు. కాని, పరిషత్తుకార్యక్రమం ఇంగ్లీషులోనే నిర్వహించబడాలనీ, ఇంగ్లీషులో తమ భావాలను వెలిబుచ్చ లేకపోయినప్పుడు [illegible]

[illegible]

(మిగతా 2 వ పేజీలో)




## ఆంగ్లో-ఈజిప్టియన్ వివాదం

భద్రతాసంఘసభలో కదోగన్, నొక్రాషీల పరస్పరారోపణలు

లేక్‌సక్సెస్, ఆగస్టు 11—

ఈజిప్టు సూడాన్‌లలో బ్రిటన్ దళ్ళపై ఈజిప్షియన్ ప్రధాని నొక్రాషీపాషా గత వారంలో చేసిన ఆరోపణలకు నేటి భద్రతా సంఘసభలో బ్రిటిష్‌ప్రధాని సర్ అలెగ్జాండర్ కదోగన్ సమాధానమిచ్చాడు.

ఇంపీరియలిస్టు లక్ష్యాలపైని బ్రిటన్ విధానం ఆధారపడివున్నదన్న ఆరోపణను ఖండిస్తూ బ్రిటిష్ ప్రతినిధి సర్ అలెగ్జాండర్ కదోగన్ ఇలా అన్నాడు.

బ్రిటన్ కృషిమూలంగానే ఈజిప్ట్ స్వాతంత్ర్య అభ్యున్నత రాజ్యంగా అభివృద్ధిలోకివచ్చింది. ఈనాడు 19 వ శతాబ్దపుభావాలు లేవు. కాలమాన పరిస్థితులలోని పరివర్తనానికి బ్రిటన్‌కంటె మరే దేశము అధిక ప్రాధాన్య మివ్వలేదు. కోటానుకోట్ల ప్రజలుగల ఇండియాకు, బర్మాకు బ్రిటన్ స్వాతంత్ర్యమిచ్చింది. నాజీ పదఘట్టనతో నాశనమైకూడా కొన్నివేల మంది బ్రిటిష్‌సైనికుల జీవితాలను బలిఇచ్చి ఈజిప్టును కాపాడింది. తనకు అక్కడవున్న సైనికులందరనుకూడా ఉపసంహరించుకొన నిశ్చయించింది.

"ఈజిప్టులో మా కృషినిగురించి ఎవరు ఏవిధంగా తలపోసినా తలపోయవచ్చు. కాని ప్రధాని నొక్రాషీ పాషా ప్రతిపాదనలుమాత్రం అసంబద్ధంగా, అపసవ్యంగావున్నవనకతీరదు.

సూడాన్‌పై ఈజిప్టు ఆధిపత్యం 1821 లోనే ప్రారంభమయింది. నైల్‌లోయ రాజకీయ సమైక్యత అబద్ధం. సూడానీస్ ప్రజాబాహుళ్యానికి ఈజిప్టు—సూడాన్‌ల సమైక్యతపట్ల సుముఖత్వం లేదు.

"నొక్రాషీ పాషా ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో జర్మనులు ఈజిప్టు సరిహద్దులకు వచ్చిపడ్డప్పుడు యుద్ధంచేసి వారిని తరిమిన బ్రిటిష్ కామన్వెల్తు బలాలను గురించి ఆయన ఒక్కమాటైనా అనలేదు. మా కృషికి ఫలితం చివరకు సింధా నిష్ఠూరమూ అయింది."

బ్రిటిష్ ప్రతినిధికి నొక్రాషీపాషా సమాధానమిస్తూ ఈజిప్టులో తన ఆధికానికి నిత్యం ఏవో సాకులు చెప్పుకోవలసిన పరిస్థితిలోవుండే బ్రిటన్ ఈజిప్టుకు ఏవిధంగా స్వాతంత్ర్య ప్రదానం చేసిందో మాకు బోధపడడంలేదు.

సూడాన్ విషయంలో బ్రిటన్ ఇంపీరియలిస్టు ఎత్తులను ఇంకా వేయడానికి మేము ఆమోదించం. ఈ సమస్యను బ్రిటన్‌ద్వారాగాక, ఈజిప్టు సూడాన్‌లు ముఖాముఖిని పరిష్కరించుకోగలవు.

"ఇంపీరియలిస్టు ఎత్తుల మూలంగా బ్రిటన్, ఈజిప్టులమధ్య విద్వేషాలు ఇక పెరగరాదు."

## ప్రపంచ పరిస్థితి గత సంవత్సరం చక్కబడలేదు

మిత్రరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ నివేదిక వివరాలు

లేకసక్సెస్, ఆగస్టు 11—

మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లికి వార్షిక నివేదికను అందజేస్తూ సెక్రెటరీజనరల్ ముష్యూర్ ట్రిగ్వీలీ ప్రపంచంలోని ఏ దేశపు రాజకీయ కోవిదుడూకూడా మరొక యుద్ధం సంభవించడాన్ని హర్షించబోడని అన్నాడు.

వివాదంపడే దేశాలు తమ తగాయిదాల పరిష్కారానికి సైనికంగా బెదరింపులకు పూనుకోనట్లయితే వాటిని శాంతియుతంగా మిత్రరాజ్యసమితి పరిష్కరించడం శాంతి పరిరక్షణకు మిత్రరాజ్య సమితి అచంచల కృషిచేస్తున్నదనే విశ్వాసం ప్రజలకు కలగడం సంభవించి వుండేదనికూడా ముష్యూర్ ట్రిగ్వీలీ అన్నాడు.

1947 జూన్ 30 వ తేదీతో 1911 సమావేశాలు పూర్తిఅయినవని, ఈ సమావేశాలనుబట్టి సమితిపై ఆధారపడేవాంఛ ప్రపంచ రాజ్యాలలో అధికంగా పొడగట్టుతున్నదనిచెప్పి, ప్రపంచ పరిస్థితి గత సంవత్సరంలో చక్కబడ లేదన్నాడు.

శత్రురాజ్యాలతో శాంతి ఒడంబడికలను పూర్తిచెయ్యడంలో అగ్రరాజ్యాలు వైఫల్యం పొందినవని, ప్రపంచ వ్యవస్థ పునర్నిర్మాణానికి ఆర్థిక, రాజకీయ రంగాలలో ఎంస్థితి చక్కబడడానికి ఈ ఒడంబడికలు పూర్తికావడం ముఖ్యమన్నాడు.

## అమ్మకం పన్ను హెచ్చింపు

మంత్రివర్గ ఉపసంఘంలో చర్చలు

మద్రాసు, ఆగస్టు 11—

అమ్మకం పన్నును హెచ్చించడానికి, నేటి పన్ను ఆదాయం అమలు పరిచటంలో కొన్ని [illegible]

[illegible]

## 1 వ పేజీ తరువాయి

## పటేల్ హెచ్చరిక

పెద్ద సమస్యలెన్నో మనలను ఎదుర్కొన్నాయి ఆర్థికంగా భారతదేశం హీనాతిహీనస్థితిలో వుంది. యుద్ధంవల్ల మనదేశం ఎందరికో అప్పు పెట్టవలసి వచ్చింది. ఇంగ్లాండు మనకెంతో బాకీ పడింది. కాని ప్రస్తుతం చెల్లింపు చెల్లింపులు కనిపించదు. చిన్న దేశాలకు, బీద దేశాలకు లొంగించనట్టు పెద్దదేశాలు తమ ఆర్థిక విధానాన్ని కట్టుదిట్టం చేసుకుంటున్నవి.

## సోషలిస్టులకు సవాల్

దేశప్రజలందరు దేశఆర్థిక పునర్నిర్మాణానికి ఏకదీక్షతో పాటుపడాలంటూ పటేల్ ఇలా అన్నాడు:—

"సోషలిస్టు రిపబ్లిక్ భారతదేశంలో నెలకొనాలని సోషలిస్టులు తెగమాట్లాడుతుంటారు. మాటలవరకు మాత్రమేవుండక ఏ రాష్ట్రీ పరిపాలనన్నా చిక్కుబట్టి యుద్ధంవల్ల పుత్పన్నమైన శతాధిక సమస్యలను పరిష్కరించడానికి పూనుకొమ్మని వారికినా అభ్యర్థన. ఇంగ్లాండులోని సోషలిస్టులు కార్మికులను ప్రభుత్వంతో సహకరించమని కోరుతుండగా, ఇక్కడి సోషలిస్టులు సమ్మెలు చేయవలసిందని, జీతాలు పెంచమని ఆందోళన జరుపవలసిందని కార్మికులను రెచ్చగొడుతున్నారు. బావిలో నీళ్లే లేనప్పుడు బావినుంచి ఎవరుమాత్రం నీళ్లు తోడగలరు. దేశంలోని కొందరు ధనికుల సంపదను పంచిపెట్టినంతమాత్రాన కోట్లకొలది ప్రజలకు ఏపాటి సహాయం జరుగగలదు?

"దేశంలోని సంపత్తిని అభివృద్ధిపరచడమే మనమిప్పుడు చేయవలసినపని, ఇది ఎక్కువ పనివల్ల, అధికోత్పత్తివల్ల సాధ్యం. దీనికోసం దేశంలో శాంతి నెలకొనాలి.

ఒకసంవత్సరంగా దేశంలో అరాజకం ప్రబలింది. పాకిస్థాన్ నెలకొన్నదిగనుక ఇకమీదట హిందుముస్లిం కలహాలు ఉండవు. దురదృష్టవశాత్తు హిందు ముస్లిం కలహాలు మరల జరిగేపట్ల పిరికిగా అమాయకప్రజల హత్యలు జరుపరాదు. రెండు రాజ్యాల సేనలకు పరస్పరయుద్ధం జరగరాదు. పరస్పరకలహాలకు అవకాశం ఇవ్వక, శాంతివాతావరణాన్ని కలిగించి, నూతన భారతనిర్మాణానికి అవసరమైన నిర్మాణాత్మక కార్యకలాపంలో నిమగ్నులు కమ్మని ప్రజలను కోరుతున్నాను."

## సంస్థానాల సహకారం అవసరం

సంస్థానాల పరిస్థితిని వివరిస్తూ పటేల్ ఇలా అన్నాడు:- "ఇండియన్ యూనియన్‌ను బలపరచడానికి సంస్థానాధీశుల సహకారం అవసరం. విదేశప్రభుత్వం తొలగింపబడగానే సంస్థానాధీశులు నూతన ప్రజాస్వామిక పరిపాలన విధానానికి అనుగుణంగా ప్రవర్తించాలి ప్రజావిశ్వాసాన్ని చూరగొనని సంస్థానాధీశులు ఇంకా ఆట్టే ఎంతోకాలం మనలేరు. అధికసంఖ్యాక సంస్థానాలు ఇండియన్ యూనియన్‌లో చేరాయి. ఆగస్టు 15 వ తేదీకి తక్కిన సంస్థానాలుకూడా చేరాలని కోరుతున్నాను. ఇప్పుడుచేరక, తర్వాత చేరగోరే సంస్థానాలు ప్రత్యేక నిబంధనలకు కట్టుబడవలసి వస్తుంది.

ఈ కాలంలో ఏ సంస్థానమూ ఒంటిగా నిలవలేదు.

ఈ క్లిష్టపరిస్థితిలో సంస్థానాధీశుని బాధ్యతను గురించి నిర్ణయించడంలో ప్రజలు జాగ్రత వహించాలని హెచ్చరిస్తున్నాను. సంస్థానాధీశులు ఇంతవరకు స్వతంత్రులుగా వుండలేరు. ఆగస్టు 15 తేదీ సార్వభౌమాధికారం తొలగిపోతున్నట్టు కూడా పలువురు విశ్వసించడంలేదు. పలువురు సంస్థానాధీశులు ప్రాచీన మహోన్నత రాజవంశ సంభూతులు గనుక సక్రిమమైన విధానాన్ని అవలంబించి, ప్రజారంజకులైన పాలకులు కాగలరని చెప్పడానికి నేను సంకోచించను.

## సామ్రాజ్యవాద పరిసమాప్తి

"మనకున్న సమస్యలన్నీ గృహచ్ఛిద్రాలవంటివి. సామ్రాజ్యవాదం, ఒక్క భారతదేశం నుంచి మాత్రమే కాదు, ఆసియానుంచే మటుమాయమై పోనున్నదని నేను చెయిటునుంచివచ్చి నప్పటినుంచి చెబుతున్నాను. బ్రిటిష్‌వారు భారతదేశంనుచి వైదొలగుతున్నారు. ఇండొనేసియాలోని డచ్చి సామ్రాజ్యవాదంకూడా త్వరలో మడియగలదని భావిస్తున్నాను.

## సంయుక్త నియోజక వర్గాలు

"ఇకమీద ప్రత్యేక నియోజకవర్గాలుగాని, ప్రత్యేక స్థానాలుగాని, అభిమానాలుగాని వుండవు. ప్రతి మత వర్గమూ తనకు తగిన స్థానాన్ని పొందగలదు. మొత్తం జనాభాలో నూటికి 15 వంతులున్న ఒక మత వర్గానికి 60 వంతులు ప్రాతినిధ్యంవుంటే పోలీసు శాఖలోనే అనండి—చిక్కులు తప్పవు

## గోరక్షణ

గోరక్షణగురించి జరుగుతున్న ఆందోళన ప్రసక్తికితెచ్చి పటేల్ ఇలా అన్నాడు:

"గోరక్షణోద్యమం నాకు ఇష్టమే కాని ఈ ఉద్యమం ఇదివరకు ఎందుకు జరపలేదనే నాప్రశ్న. చట్ట సమ్మతమైన రక్షణలేని దేశాలలో గోవులు ఎంతో పోషణ పొందుతూ క్షీరవర్షం కురిపిస్తున్నవి. మానవరక్షణ సమస్యను ప్రభుత్వం పరిష్కరించబూనుకున్నప్పుడు గోరక్షణ సమస్య అంత ముఖ్యం కాదు. దేశ సమైక్యతకు పనిచేసే సమయంలో హిందువులలో చీలికలు కలిగించే చర్యలను నేను గిరికిస్తాను. కాంగ్రెస్‌లెప్ప ఏకే [illegible] శాంతి సమ్మతికు పాటుపడాల [illegible]"

[illegible] అవకాశం వుంది [illegible] అభ్యర్థనను సమ్మతం కావడానికి ప్రజలందరు ప్రయత్నించాలని పటేల్ అభ్యర్థించాడు.

## చౌకీ - చేరాజ్యోపకచిహ్నం

సిడ్నీ, ఆగస్టు 9—

[illegible]

1937 లో [illegible] ఆన్యాక్రాంతం చేసిన [illegible] కోరుతూ తీర్మానం చేశారు.

## 4 వ పేజీ తరువాయి

## చెన్నరాష్ట్ర కోశాగారం

అధ్యక్షతను జాయింట్ సెలెక్టు కమిటీ చేసిన సవరణలోకూడా ఇంకంటాక్సు ఆదాయంలో రాష్ట్రాలకు ముప్పాతికవంతు నియవచ్చునని వుంది కాని నిమియర్ అవార్డులో సగంవంతు నియమంపెట్టాడు మనం దాన్ని ముప్పాతిక వంతు చేయవలెనని కోరడానికి హక్కున్నది.

ఈ రాష్ట్రంలో 38 వేల మైళ్ల పొడుగున రోడ్లుండగా రెండువేల మైళ్లు మాత్రం నేషనల్ హైవేస్‌క్రింద తీసుకున్నారు. 34 వేల మైళ్లరోడ్లు రాష్ట్రమే బాగుచేస్తూ పోషించవలసివున్నది. గ్రామాలకు రోడ్లువేయవలసిన బాధ్యత, రాకపోకల వసతులు ఎక్కువచేయవలసిన అవసరం ఎంతో ఉన్నది. భారత ప్రభుత్వం మోటారుకార్ల మీద, వాటి యంత్ర భాగాలమీద, మోటారు పెట్రోలుమీద అపరిమితమైన పన్నులు విధిస్తున్నది. రాష్ట్రాలలోని రోడ్ల మరమ్మతుపోషణ కార్యాలు రాష్ట్ర ప్రభుత్వాలు చేయవలసి ఉండగా ఆ రోడ్లపై నడిచే వెహికిల్సుపై దిగుమతిపన్ను యావత్తు కేంద్ర ప్రభుత్వానికే పోతున్నది. మోటారు పెట్రోలుపై వచ్చే మొత్తంలో యేదోకొద్ది భాగం తప్పితే దిగుమతి సుంకాలలో రాష్ట్రాలకు వచ్చేది ఏమీ లేదు. ఎవరైతే ఒక సంస్థను పోషిస్తారో దానిపైవచ్చే లాభంకూడా వారికేచెందవలెననేది ఆర్థిక ధర్మసూత్రం. రాష్ట్రాలలో మంచిరోడ్లుంటేగాని బస్సులు కార్లు ఎక్కువగా తిరగజాలవన్నమాట అందరకు తెలిసిందే. అందుచేత మోటార్ పెట్రోలు, మోటారుబండ్ల దిగుమతిపై విధించే పన్నులో భాగం కొంత కేంద్రప్రభుత్వం మన కీయవలసిందనడానికి సందేహంలేదు.

నేను యింతవరకు రాష్ట్రస్వాతంత్ర్యం ఉయప్రదంగాజరగడానికి కొన్నిసూచనలుచేశాను. మీరు కూడా కొన్ని చేయగలరనే దానమ్మకం. తుదకు దేశవిభజనవల్ల డొమినియను ప్రభుత్వానికి పంజాబ్, తూర్పు బెంగాల్, సింధు రాష్ట్రాలనుంచి వచ్చే ఆదాయం రాదని శ్రీ గోపాలరెడ్డిగారు సూచించారు.

శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు లేచి పాకిస్థాన్ రాష్ట్రాలమూలంగా కేంద్రానికి ఎక్కువ ఆదాయం రాదని చెప్పారు. ఈ రాష్ట్రాలవల్ల ఇంకంటాక్సు మూలంగా ఏడు కోట్లు, కస్టమ్సు పన్నులవల్ల 12 కోట్లు వస్తున్నవన్నారు.

శ్రీ గోపాలరెడ్డిగారు ప్రత్యుత్తరమిస్తూ పాకిస్థాన్ రాష్ట్రాలనుంచి వచ్చే ఆదాయంకంటే ఎక్కువగా ఆ రాష్ట్రాలలోని ప్రజల ప్రాణాలను ఆస్తులను రక్షించడానికి కేంద్ర ప్రభుత్వం ఎక్కువ ఖర్చు చేయవలసివచ్చెనని చెప్పారు. విభజనముందు ఆర్థిక విషయాలలో రాష్ట్రాలకు సంపూర్ణ స్వాతంత్ర్య మీయవలెననే ఆలోచన ఉండేది. విభజనానంతరం అభిప్రాయాలు పూర్తిగా మారిపోయినవి. ఇప్పుడు ఆర్థిక బలం కలిగిన దృఢ కేంద్రం కావలెనని కోరుతున్నారు. అందుచేత కేంద్రప్రభుత్వం పటిష్టంగా ఉండడానికి, రాష్ట్రాలు స్వతంత్రంగా ఉండడానికి తగిన మార్గాన్ని సమన్వయపరచవలసి ఉంటుంది. ఇప్పుడు చేయబడిన సూచనలను ఆసందర్భంలో కేంద్ర ప్రభుత్వం మనస్సులో ఉంచుకోవలసి ఉంటుందని శ్రీ రెడ్డిగారు చెప్పారు.

ఈ సమావేశానికి రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు, టి. ఎ. రామలింగం చెట్టియార్, సి. ఆర్. శ్రీనివాసన్, యం. తిరుమలరావు, టి. కె. దొరస్వామి అయ్యర్, మహమ్మద్ ఇస్మేల్ సాహెబ్, టి. టి. కృష్ణమాచారి, సి. శేషాచలంచెట్టి, సి. పొందు రంగయ్య, యం. యస్. అబ్దుల్ మజీద్, మిస్టర్ డి. డబ్ల్యు. రాడ్వెల్, (ఆర్థికశాఖ కార్యదర్శి) మిస్టర్ టి. యన్. యస్. రాఘవన్ (అడిషనల్ పైనాన్సు సెక్రటరీ) గారలు హాజరైనారు.

## మంత్రి సూచనల కంగీకారం

మంత్రి గోపాలరెడ్డిగారు యీ సూచనలను చేసిన పిమ్మట కొంత చర్చ జరిగింది. దానిమీద నడచుకున్న వారందరు ఆర్థికశాఖామంత్రి చేసిన సూచనలతో ఏకీభవించినట్లు తెలుస్తుంది. కేంద్ర ప్రభుత్వం విధించే వారసత్వం పన్ను, మరణ సుంకాలు, పొగాకు పన్ను మున్నగువాటిలో రాబడే ఆదాయంలో చాలాభాగం రాష్ట్రాల కీయవలెనని భారత ప్రభుత్వాన్ని కోరడానికి అంగీకరింపబడింది.

రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వానికి మధ్య ఆదాయ విభజన ఉభయులకు లాభకరంగాఉండేవిధంగా విభజన చేసుకోవలెననే సూచనకూడా చేయబడింది. రెంటికీ గల ఆర్థికసంబంధం స్పష్టపరిస్తే ఆ పరిస్థితి ఎటువంటిదో అందరు గ్రహించడానికి సాధ్యమవుతుందనే భావాన్ని వెల్లడించారు.

## ఢిల్లీ సమావేశంలో మంత్రి గోపాలరెడ్డి రాష్ట్రి ప్రతినిధి

కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలమధ్య ఆర్థికసంపదను పునర్విభజన చేసే సందర్భంలో ఢిల్లీలో ఆగస్టు 18 నుంచి జరిగే చర్చలలో మద్రాసు ప్రభుత్వం పక్షాన ఆర్థికశాఖామంత్రి శ్రీ కె. గోపాలరెడ్డిగారు, ఆర్థికశాఖకార్యదర్శి మిస్టర్ రాడ్వెల్ పాల్గొన్నారని తెలుస్తుంది.

## బాంగ్‌కాక్‌లో భారత స్వాతంత్ర్య దినోత్సవం

బాంగ్‌కాక్, ఆగస్టు 11—

సయాం రాజధానీనగరం బాంగ్‌కాక్‌లో భారత రాయబారి శ్రీ భగవద్‌దయాళ్ రాయబారి కార్యాలయ భవనంపై ఆగస్టు 15 న భారతజాతీయ పతాకాన్ని ప్రతిష్ఠిస్తాడని, నగరంలోని 3,000 మంది భారతీయులు పతాకానికి వందనం సమర్పిస్తారనీ తెలుస్తున్నది.

ఈ సందర్భంలో స్వాగతం, శ్రీ భగవద్ దయాళ్ ఒక విందు ఏర్పాటు చేస్తున్నాడు. దీనికి సయాం ప్రభుత్వ ప్రముఖులు, ఇతర దేశాల రాయబారులు, నగరంలోని ప్రముఖులు హాజరౌతారు.


## లస్టర్

రిజిస్టర్డ్

టానిక్ TONIC

వీర్య శక్తి ప్రభావ మెక్కువున్నది. తినిన ఆహార పదార్థములను జీర్ణించుకొనడానికై నరములకు శక్తి అవసరము. అటువంటి చైతన్యము నిచ్చి శరీరమును పోషించుటకు లస్టరు అద్వితీయమైనది. లస్టరును ఉపయోగించుటవల్ల, దాతునష్టము, పుష్టవ్యాధి, మలబద్ధకము, అజీర్ణము, మేహకుష్టము, నిశ్శక్తి, నరముల దౌర్బల్యము, స్త్రీ వ్యాధులు ఇవన్నియూ మాయమై రక్తశుద్ధియై, శరీరమునకు కాంతివచ్చును.

వెల పెద్ద సీసా 4-4-0 మీడియం 2-8-0

దీ లస్టర్ మ్యానుఫాక్చరింగ్ కంపెనీ

చిక్‌పేట, బెంగుళూరు సిటీ.

## దీ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు: "ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్స్" నార్త్ బీచ్ రోడ్డు, మద్రాసు.

స్థానిక ఆఫీసులు

(ఎస్ప్లనేడ్, ఎగ్మోర్, ట్రిప్లికేన్, మౌంట్ రోడ్, మైలాపూర్, త్యాగరాయనగర్, వరకు వాకం.)

(మదరాసురాష్ట్రంలోని ముఖ్యమైన పట్టణాలన్నిటిలోను, బొంబాయిలోను బ్రాంచిలు, పే ఆఫీసులు వున్నవి.)

విదేశాలలో బ్రాంచిలు

: కులాలంపూర్, పెనాంగ్, సింగపూర్

జారీచెయ్యబడిన నసూలు

| | |
|---|---|
| చెయ్యబడిన మూలధన | రు. 72,00,000 |
| కోరిన మూలధనం | రు. 53,00,000 |
| రిజర్వు నిధి | రు. 62,00,000 |

(మేము అన్నిరకాల బ్యాంకింగ్ వ్యాపారం చేస్తాం. వివరాలకు ఏ బ్యాంక్ ఆఫీసుకైనా వ్రాయవచ్చును.)

ఎన్. గోపాల అయ్యర్, సెక్రటరీ.

## రాజ్ సిరాలు

ఫౌన్‌టెన్ కలములకు ప్రశస్తమైనవి

వి. ఎస్. కుమారన్ & బ్రదర్సు, చీరాల

## ఫౌండ్రీ ఉపకరణాలు

"అన్నిరకాల ఫౌండ్రీ ఉపకరణాల శీఘ్ర సంపకానికి— మౌల్డింగ్ యంత్రాలు, కుపోలాలు, కోర్ ఓవనులు, ఇసుక బ్లాస్టింగ్ ఉపకరణాలు, ఇసుక మిశ్రముచేయు యంత్రాలతోసహా— ఈ క్రింది విలాసానికి వ్రాయండి:

థామస్ డబ్ల్యు. వార్డ్ లిమిటెడ్,

99, క్లైవ్ స్ట్రీట్, కలకత్తా

"Break Pills" దిగంబర మునిపుంగవులచే కనిపెట్టబడినది. రస విషాదులు చేర్చక, కస్తూరి, బంగారు, హిమాలయపర్వత మనమూలికలతో మునలితనము లోకములో లేకుండ చేయుటకు వీర్యవటుత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు సీసా రు. 5/-. డాక్టర్ ఎ. కనకరాజు, చికాకోలు.

## 7 నిమిషాలలో తీట క్రిముల సంహారం

మీ చర్మం క్రింద దాదాపు 5 కోట్ల అతిసూక్ష్మమైన రంధ్రాలున్నాయి. వాటిలో సూక్ష్మక్రిములు దాగివుండి విపరీతమైన తీట, చిడుము, చర్మం వాపు, మంటలు, పొరల పూడిపోటం, గోకుడుపుండ్లు, తామర, సొరెయిసిస్, [illegible] మొదలైనవి, పాదాలపగుళ్ళు మున్నగువాని బుడుచేయుటకు కారణం. [illegible] ఇది క్రిములను చంపవు ప్రస్తుతం కొత్తగా కనిపెట్టబడిన నిక్సోడెర్మ్ (NIXODERM) [illegible] క్రిములను సంహరించు [illegible]

Nixoderm నిక్సోడెర్మ్ [illegible]

# ఆంధ్రరాష్ట్రవార్తలు

## అవనిగడ్డ

8 వ తేదీ సాయంత్రం శ్రీ బి. బాలకోటేశ్వరరావుగారి అధ్యక్షతను అవనిగడ్డ బోర్డు హైస్కూలు విద్యార్థులు ఇంకా ఏ నిర్ణయానికి రాని ప్రజాపోరాటాన్ని అణచివెయ్యచూస్తున్న నవాబ్ ప్రభుత్వ చర్యను ఖండిస్తూ తీర్మానం చేశారు. విద్యార్థులపట్లనుంచి 10 నెలలజీతం వసూలు చెయ్యడం అక్రమమనీ, ఉపాధ్యాయుల జీతాలు వృద్ధిచెయ్యాలనీ తీర్మానాలుచేశారు.

## పులివెందుల

8 వ తేదీని పులివెందుల విద్యార్థి కాంగ్రెస్ వారు శ్రీ వెంకటరామిరెడ్డిగారి అధ్యక్షతను సమావేశమైనారు. శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డిగారు సభను ప్రారంభించారు. సంస్థానాధీశ్వరులు ప్రజలపట్ల అవలంబిస్తున్న వైఖరిని ఖండిస్తూ, హైదరాబాద్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరాలని కోరుతూ తీర్మానాలుచేశారు.

## అవనిగడ్డ

7 వ తేదీని స్థానికబోర్డు హైస్కూలు విద్యార్థులు శ్రీ కావూరి వెంకటరామయ్యగారి అధ్యక్షతను సమావేశమై రవీంద్రనాథ టాగూరు వర్ధంత్యుత్సవం జరిపారు.

## చల్లపల్లి

7 వ తేదీ సాయంత్రం చల్లపల్లిస్కూలు ఆవరణలో విద్యార్థి కాంగ్రెస్ యాజమాన్యన రవీంద్రనాథ టాగూరు వర్ధంతి జరిగింది. శ్రీ తుమ్మల వెంకటేశ్వరచౌదరిగారు అధ్యక్షత వహించారు. శ్రీ పొతుమర్తి వెంకటనరసయ్యగారు, మరి కొందరు ఉపన్యసించారు.

## తాడేపల్లిగూడెం

ఇచ్చట తహసీల్‌దారుగా ఉన్న శ్రీ కె. రామయ్యచౌదరిగారు, రామపాదసాగరుకు స్పెషలు తహసీల్దారుగా మార్చబడి ఆయనస్థానే శ్రీ ప్రతివాది భయంకర అనంతాచార్యులుగారు నియమింపబడ్డారు.

స్పెషలు తహసీల్‌దారు శ్రీ సి. చలపతిరావుగారు, స్పెషలు రివెన్యూ ఇన్‌స్పెక్టరు శ్రీ జి. శంకరపిళ్లైగారునూ పడమర విప్రులపద్ద 1,800 బస్తాలధాన్యం యిటీవల జప్తుచేశారు.

## మదనపల్లి

మదనపల్లి కళాశాల ఆంధ్ర సారస్వత పరిషత్తు యాజమాన్యన శ్రీ టి. ఎస్. ఆర్. కృష్ణమూర్తి శాస్త్రిగారి అధ్యక్షతను 10 వ తేదీని జరిగిన బహిరంగసభలో ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్యగారు ఉపన్యసించారు.

స్వతంత్ర భారతావనిలో నాయకులను ఎన్నుకోడంలో ప్రజలు ఆలోచనకలిగి నేర్పుతో ప్రవర్తించాలని ఆయన హెచ్చరించారు.

## తాడేపల్లి

గుంటూరుజిల్లా తాడేపల్లి గాంధీనగర్‌లో 9 వ తేదీన ఆగస్టు విప్లవ దినోత్సవం జరిగింది. బహిరంగసభకు శ్రీ తమ్మా సుబ్బారెడ్డిగారు అధ్యక్షత వహించారు. ఆగస్టు విప్లవంలో ఆసువులు కోల్పోయిన జాతీయవీరులను గురించి శ్రీ వై. వి. శర్మ, మున్నంగి వెంకటరెడ్డి, జంజనం భాస్కరరావు గార్లు ప్రసంగించారు.

## తాడేపల్లిగూడెం

ఇటీవల యిచ్చట "బట్టలు, నూలు" సంఘం వారి సర్వసభ్య సమావేశం జరిగింది. సంఘాధ్యక్షులైన శ్రీ మామిడి వెంకటేశ్వరరావుగారి రాజీనామాను ఆమోదించక వారే తిరిగి సంఘాధ్యక్షులుగా నుండవలయునని, బట్టలపై కంట్రోలు తీసివేయు ఈ సమయంలో క్రొత్తగా పెట్టె బ్యాళ్లలో దుకాణాలు పెట్టేవిషయంలో ప్రభుత్వంవారు ప్రకటించిన క్రొత్తనీతులు వర్తకులకు అనవసరలాయి లానలకు కారణమగునని, దానిని మార్పుచేయమని తీర్మానములు ఆమోదించబడినవి. స్వర్గీయ శ్రీ య. సుబ్బారావుగారి ఆత్మశాంతిని కోరుతూ మరి ఒక తీర్మానము చేశారు. సంఘమువారు 15 ఆగస్టునాడు స్వాతంత్ర్య దినోత్సవము జరుపుటకుగూడా తీర్మానించుకొన్నారు.

## గుంటూరు

గుంటూరు అడిషనల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు ప్రస్తుతం దీటిన్యూగావున్న ప్రజాశక్తి సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారి మీద వేయబడిన మాననష్టం దావా విచారణచేసి వారికి రు 250 లు జరిమానా విధించారు. 1946 జూన్ 8 వ తేదీని ప్రజాశక్తిలో పెదవడ్లపూడి కాపురస్థులైన యల్లా నాగయ్య, మరికొంతమంది రైతులను గురించి మాటలుగా ప్రచురించబడినవనీ, తద్వారా వారికి మాననష్టము కలిగినదని వారిపై నేరం ఆరోపింపబడింది.

---

# గుడ్డల, నూలు లైసెన్సులు

## పునరుద్ధరించవలెనని చీరాల వర్తక సంఘం విజ్ఞప్తి

చీరాల, ఆగస్టు 8—

మొన్న ఈపూరి యారన్ క్లాత్ ఫెడరేషన్ వారి సభలో, స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఇదివరకు రద్దు చేయబడిన క్లాత్, యారన్ లైసెన్సులను పునరుద్ధరించమని ప్రభుత్వం వారిని కోరుతూ ఒక తీర్మానం చేశారు. శ్రీయుత పొట్టి వీరయ్య గుప్తగారు అధ్యక్షత వహించారు. ఫెడరేషన్‌వారు 15 వ తేదీని తమ భవనంమీద స్వాతంత్ర్య పతాకం యెగురవేయుటకు స్వాతంత్ర్యోత్సవము జరుపుటకు అందుకు రు. 100/-లు ఖర్చు చేయుటకు తీర్మానించారు.

## దేశభక్తుని నిర్యాణం

అమ్ములపాలెం వాస్తవ్యులు సుప్రసిద్ధకాంగ్రెసువాది శ్రీయుత యన్. రంగయ్యగారు మొన్న సాయంకాలం చనిపోయినారు. వీరు అనేకమార్లు కారాగృహవాస శిక్షలను అనుభవించారు. వీరి మరణమునకు పలువురు చింతిల్లుచున్నారు.

## కాంగ్రెసు సభ్యత్వం

ఈపూరి కాంగ్రెసు సత్యాగ్రహి శ్రీయుత శల్లా వీరరాఘవ శాస్త్రిగారు కాంగ్రెసులో ప్రాథమికసభ్యులను చేర్పించుచున్నారు. ఇప్పటికి సుమారు 200 మంది సభ్యులను చేర్పించినారు. ఇంకా చేర్పించుటకు కృషిచేస్తున్నారు.

# వెంకటగిరి టవున్‌లో గృహనిర్మాణ సంఘం

వెంకటగిరి, ఆగస్టు 9—

ఈ క్రిందివారు గృహనిర్మాణ సంఘసభ్యులుగా నిర్ణయింపబడ్డారు:

శ్రీ రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు (గూడూరు) డిస్ట్రిక్టు రిజిస్ట్రారు శ్రీ కె. షణ్ముఖం (మెం. యల్. ఏ) శ్రీ డి. తిరుమలాచార్యులు ప్రెసిడెంటు (పంచాయతీబోర్డు) పి. సుబ్బరామయ్య నాయుడు అడ్వకేట్, ఏ. కృష్ణారావు (యక్జిక్యూటివు ఆఫీసరు) గార్లు. ఈ సంఘంవారు కొన్ని కాశీవలములను తనిఖీచేసి సుమారు 17 యకరముల స్థలమును గృహనిర్మాణానికిగాను ప్రస్తుతం నిర్ణయించారు.

# రైతు కాంగ్రెస్ సభ్యత్వప్రచారం

అనంతపురం, ఆగస్టు 9—

ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెసు కార్యదర్శి వేగిరెడ్డి బాలిరెడ్డిగారు, శ్రీ యన్. నరసింహారెడ్డి (రాయలసీమ రైతుకాంగ్రెసు ఆర్గనైజర్) గారితో కలిసి, కడపజిల్లాలో పర్యటన సల్పుటకు ఈదినం బయలుదేరి వెళ్ళారు రైతు కాంగ్రెసులో ప్రాథమిక సభ్యులను చేర్పించు యేర్పాట్లు చేయుటకుగాను, 2, 3 దినాలు వివిధ కిసాన్ కాంగ్రెసు సేవకులతో సంప్రదిస్తారు.


# వెన్నునొప్పి 3 గంటలలో తగ్గిపోతుంది

మీకు వెన్నులో గాని, పక్కలలో గాని, మూత్రపిండాల్లో పోట్లు, బాధగాని వున్నచో, మామూలు లొపధాలు పుచ్చుకోడం మూలంగా ఆ బాధలు నివారణకావు. ఎందుకంటే, మీరు మూత్రపిండాలలోని క్రిములను సంహరించాలి. మూత్రపిండాలు సక్రమంగా పనిచేయడానికి ఇతర చిహ్నాలు ఇవి, మూత్రం స్వల్పంగా, తరుచు, మంటతో రాడం, రాత్రులలో నిద్రలేమి, కాళ్లపీకులు, బట్టనొప్పి, నరబలహీనత, తలనొప్పి, మాంద్యం కళ్లలో ముద్దలు, కీళ్లవాతం, ఆకలిశక్తి మందగించడం లేమందలు ఉబ్బడం, మొదలగునవి.... సిసెక్స్ (CYSTEX) అసలు మూలకారణాన్నే తొలగించి ఆ వ్యాధులను నివారిస్తుంది. దీని గుణం 24 గంటలలో కనిపిస్తుంది. బాధలన్నీ పూర్తిగా 8 రోజులలో పోతాయి వ్యాధినివారణకానిచో సొమ్ము వాపసుపొందే పూచీపై ఏ కెమిస్టునుండి అయినా మీరు సిస్టెక్స్ (CYSTEX) సంపాదించండి. వెంటనే ఈపని చెయ్యండి. 24 గంటలలో మీకు గుణం కనిపిస్తుంది, వారంరోజులలో వ్యాధి పూర్తిగా నివారింపబడుతుంది. ఈ పూచీ మీకు సంరక్షణ వొసగుతుంది. ప్రస్తుతం 3 సైజులలో లభిస్తుంది.

**Cystex**

సిస్‌టెక్స్

మూత్రపిండాలకు, కీళ్ళ నొప్పులకు సంబంధించిన నానా నివారణకు

Ad. No. BD 16/5.


# సింధురాష్ట్రంలో బై-ఎలక్షన్

## కాంగ్రెస్ పార్టీ పోటీ

కరాచి, ఆగస్టు 9—

హిదాయతుల్లాను సింధు గవర్నరుగా నియమించడంవల్ల సింధుల సెంబ్లీకి ఆయనస్థానంలో మరొకరిని ఎన్నుకోవలసి ఉన్నది. అయితే ఈ స్థానానికి జరుగు బై-ఎలక్షను లో కాంగ్రెసు పార్టీ వారు పోటీ చేయాలని నిర్ణయించుకొన్నారు. సింధు అసెంబ్లీ లోని కాంగ్రెస్ పార్టీవారు ఆగస్టు 12 వ తేదీన సమావేశమై ఆ స్థానానికి ఎవరు పోటీచేయవలసిందీ నిర్ణయిస్తారు. అదీకాకుండా, పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తుకు సింధులోని మైనారిటీలతరఫున జయరాందాస్ దౌలత్‌రామ్‌గారికి బదులుగా మరొకరినికూడా ఆనాడే ఎన్నుకుంటారట.

# శ్రీ సూరి సత్యనారాయణగారి మరణం

నిడదవోలు, ఆగస్టు 10—

బళ్లారి డివిజను ఎక్సైజు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ సూరి సత్యనారాయణగారు ఈ నెల 7 వ తేదీ ఉదయం 8 గంటలకు 48 వ ఏట భార్యను, ముగ్గురు కుమారులను, యిద్దరు కుమార్తెలను, బంధుమిత్రులను దుఃఖసముద్రంలో ముంచి నిడదవోలులో స్వర్గస్థులైనారు.

## మెళియాపుట్టి

7 వ తేదీని పాతపట్నంతాలూకా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం మెళియాపుట్టి గ్రామంలో శ్రీ టంకాల సత్యనారాయణగారి అధ్యక్షతను జరిగింది. 1938 సంవత్సరంలో ఒరిస్సాలో కలుపబడ్డ ఆంధ్ర ప్రాంతాలను మరల ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చెయ్యబడింది.

## నిడదవోలు

7 వ తేదీని స్థానిక విజ్ఞాన కళాశాల విద్యార్థులు రవీంద్రనాథ టాగూరు వర్ధంత్యుత్సవం చేశారు.

## కొవ్వూరు

కొవ్వూరు ఉన్నత పాఠశాలా భవనం ప్రస్తుతము మున్నటువంటి అన్నితరగతులకు సరిపోనందున, ఉదయం 7 గంటలు మొదలు 10-50 గంటల వరకు 5, 6 తరగతులతో పాఠశాల నడిపి, మిగతా ఫారములవారికి 11-10 గంటల నుండి 5 గంటలవరకు మధ్యాహ్నం ఒకగంట విశ్రాంతి యిచ్చి పాఠశాల నడుపుతున్నారు. అందుచే ప్రభుత్వం వెంటనే పాఠశాలకు తగు భవనం మరి ఒకటి ఏర్పాటు చేయవలెనని కోరుతున్నారు. విద్యార్థులు చాలా యిబ్బంది పడుతున్నారు.

# చెన్నరాష్ట్ర కోశాగారం

## అభివృద్ధిపరచవలసిన ఆవశ్యకతపై మంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారి ప్రసంగం

మద్రాసు, ఆగస్టు 12—

ఇండియా యూనియన్‌కు, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండగల ఆర్థిక సంబంధాలను గురించి సమస్యలను చర్చించడానికి మద్రాసు ప్రభుత్వ ఆర్థికశాఖామంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారు నిన్న సెక్రటేరియట్‌లో ఒక సమావేశం జరిపి, ఈ రాష్ట్రంలో అభివృద్ధి కార్యాలకు కావలసిన డబ్బు సేకరించి సమకూర్చవచ్చునో కొన్ని సూచనలు చేశారు.

భారత ప్రభుత్వం ఆదాయపుపన్నులో ఎక్కువ భాగం రాష్ట్రాల కీయవలెనని, కార్పొరేషన్ పన్నులు, సెంట్రల్ ఎక్సైజు పన్నులు పూర్తిగా కేంద్రప్రభుత్వం తీసుకోవడం భావ్యంకాదని శ్రీ రెడ్డిగారు సూచించారు. రివెన్యూ ధనమంతా ఖర్చుకాగానే అభివృద్ధి కార్యాలన్నీ జరగడానికి రాష్ట్ర ఆదాయం ఎక్కువైతేగాని సాధ్యంకాదని కూడా ఆయన అన్నారు.

ఆయన ఇంకా యిలా చెప్పారు:

"ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలాఉందో సరిగా గ్రహించడానికి తగినట్లు మీకు తెలిసే విధంగా చెబుతాను."

1946-47 లో ఇంకంటాక్సువల్ల 406 లక్షల 86 వేలు, ల్యాండ్ రెవిన్యూ 842 లక్షల 34 వేలు, ఎక్సైజు 1,421 లక్షల 73 వేలు, అడవులు 171 లక్షల 65 వేలు, స్టాంపులు 427 లక్షల వేలు, రిజిస్ట్రేషను 77 లక్షలు, మోటార్ వెహికిల్సు చట్టం 118 లక్షల 31 వేలు జనరల్ పన్నులు 808 లక్షల 83 వేలు, విద్యుచ్ఛక్తి 126 లక్షల 68 వేలు, ఇతరశాఖలవల్ల 773 లక్షల 17 వేలు ఆదాయం వచ్చింది.

మొత్తం 5171 లక్షల 52 వేలు ఆదాయం. ఇందుకుగాను 1946-47 లో రెవిన్యూ అకౌంటు క్రింద ఖర్చు 5,997 లక్షల 13 వేలు. దాంతో 825 లక్షల 61 వేలు లోటు కనిపిస్తుంది. దాన్ని భర్తీ చేయడానికి రిజర్వుఫండులోనుంచి తీసుకోవలసిఉంటుంది ఈ మొత్తాన్ని ఖర్చుపెడితే రిజర్వు ఫండులో 1947-47 సంవత్సరాంతానికి 2337 లక్షలుంటుంది.

కాంగ్రెస్ 1920 నుంచి సంపూర్ణ మద్యనిషేధాన్ని ప్రోత్సహిస్తున్నట్లు మీకందరకు తెలిసిందే. 1946 అక్టోబరు నుంచి 8 జిల్లాలలో మద్యనిషేధం ప్రవేశపెట్టబడింది ఈ సంవత్సరం అక్టోబరు నుంచి మరి ఎనిమిదిజిల్లాలలో మద్యనిషేధం ప్రవేశపెట్టబోతున్నాము. ఎక్సైజు ఆదాయం లేకుండా రాష్ట్రాదాయం దెబ్బ తింటుందని అందరకు తెలిసిందే. అయినా మద్యనిషేధ కార్యక్రమం అనుసరించి తీరుతప్పదు. రాష్ట్రాదాయం గురించి ఆలోచించేటప్పుడు ఎక్సైజుశాఖ ఆదాయం మరవకూడదు... యుద్ధసమయంలో ఎక్సైజు ఆదాయం పెరిగిపోయింది. 1945-46 సంవత్సరంలో దానిమీద 1679 లక్షల 50 వేలువచ్చింది అంత ఆదాయం ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు ఎక్సైజు ఆదాయం తీసివేస్తే రాష్ట్రాదాయం 35 కోట్ల మాత్రమే కనిపిస్తుంది.

### యుద్ధానంతర పునర్నిర్మాణం

యుద్ధసమయంలో అద్వైజర్ల ఈ రాష్ట్రంలో యుద్ధానంతర పునర్నిర్మాణ పథకాలకై ఎన్నో కమిటీలను నియమించారు వారు చేసిన సూచనలు ఆచరణలో పెట్టడానికి 135 కోట్ల రూపాయలు కావాలి. ఇదైనా కార్యక్రమంలో ప్రధమ పంచవర్ష ప్రణాళిక నాచరణలో పెట్టడానికే. రోడ్ల అభివృద్ధి కార్యక్రమం చూస్తే రాష్ట్రంలో మూడోభాగానికి మాత్రమే సరిపోతుంది; ప్రాథమికవిద్య, వైద్యసహాయం అభివృద్ధి రాష్ట్రంలో నాల్గోభాగానికి మాత్రమే చేయగల్గుతాము.

యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమంలో విద్యాశాఖకు 30 కోట్ల 67 లక్షలు, వైద్యం, ప్రజారోగ్యానికి, 14 కోట్ల 8 లక్షలు, వ్యవసాయానికి 8 కోట్ల ఒకలక్ష. పారిశ్రామికశాఖకు 3 కోట్ల 37 లక్షలు, ఇరిగేషన్‌కు 27 కోట్ల 56 లక్షలు, విద్యుచ్ఛక్తికి 11 కోట్ల 10 లక్షలు, అటవీశాఖకు 1 కోటి 62 లక్షలు, ఎంజినీర్లశాఖకు 1 కోటి 67 లక్షలు, రోడ్లకు 27 కోట్ల 79 లక్షలు, ఇతరశాఖలకు 9 కోట్ల 13 లక్షలు. మొత్తం 135 కోట్లు యిందుకుగాను వ్యయం చేయవలెనని సూచించారు.

### కేంద్రప్రభుత్వం గ్రాంటు

ఇకను యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమానికి కేంద్రప్రభుత్వం 6 కోట్ల 25 లక్షలు మాత్రమే మనకిచ్చింది, ఇది యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమానికి గాక అధికాహారోత్పత్తి కార్యక్రమానికి కూడా ఉద్దేశింపబడింది. ఈ మొత్తం గ్రాంటు 6 కోట్ల 25 లక్షలు మరి అయిదు సంవత్సరాలవరకు యిస్తారేమో తెలియజేయలేదు. అలా యిస్తారనే అనుకుందాము. అప్పటికైనా అధికంగా వచ్చేది 30 కోట్లే అవుతుంది, మరి అయిదు సంవత్సరాలకు యింకో నూరుకోట్లు కావలసిఉంది, ఈ మొత్తం కొత్తగా యేర్పడే ఆదాయంనుంచి అప్పుచేసి సమకూర్చుకోవలసి ఉంటుంది అవిధంగా డబ్బు సమకూరకపోతే అభివృద్ధి కార్యాలన్నీ కూడా తగినంతగా తగ్గించుకోవలసి ఉంటుంది.

1945-46 లో 17 కోట్ల డబ్బు అదనంగా ఉండగా దాన్ని రెవిన్యూ రిజర్వునిధిలో వేశాము. 1946-47 లో 8 కోట్ల లోటురాగా దాన్ని రిజర్వు ఫండులోనుంచి తీసుకొన్నాము ఆహారోత్పత్తికి యిచ్చిన సబ్సిడీలు, మిలిటరీ లారీలపులు కొనడానికే 12 కోట్లు పట్టింది. ఇకను మద్యనిషేధం, పోలీసు కానిస్టేబిల్సు జీతాలపెంపు, ప్రభుత్వశాఖల విస్తరణ, ఋణాలు త్రిప్పుకోడానికి రైతులకిచ్చిన సబ్సిడీలకు ఎంతో ఖర్చైంది. ఈ సంవత్సరంకూడా మద్యనిషేధ కార్యక్రమ విస్తరణ, ఆహార ధాన్యసేకరణకై బోనస్, ఉపాధ్యాయుల వేతనాభివృద్ధి మొదలైన వ్యయాధిక్యంతో రెండు మూడు కోట్లు లోటువచ్చేటట్లు కనిపిస్తుంది,

### ప్రభుత్వం స్వాధీనంచేసుకొనే స్కీములు

ఇకను ప్రభుత్వం కొంతమూలధనాన్ని ఖర్చు చేయవలసివుంది, మోటారు సర్వీస్ నడపడానికి జమీందార్లకు నష్టపరిహార మివ్వడానికి మద్రాసు ఎలెక్ట్రిక్ సప్లయి కార్పొరేషను కొనడానికి గృహనిర్మాణానికి పెట్టబడి పెట్టవలసిఉంది. ఇందుకుగాను ఎన్నికోట్లో ఋణం చేయవలసివుంటుంది.

దీన్నిబట్టి చూస్తే మనం ఏ స్థితిలో ఉంటున్నామని కనిపిస్తుంది. ఇకను మద్యనిషేధం పూర్తిగా ప్రవేశపెడితే మరింత లోటు ఎక్కువవుతుంది అటువంటప్పుడు వ్యయం తగ్గించవలసి ఉంటుంది. అదేమో సాధ్యమయ్యేటట్టు కనిపించదు. అందుచేత మన పన్నుల విధానాన్ని మార్పుచేయడం. కేంద్రంనుంచి ఎక్కువ ఆదాయం వచ్చేటట్టు చేసుకోవడం కర్తవ్యంగా కనిపిస్తుంది.

### యూనియన్ ఆదాయంలో వాటా

ఈసారి భారత రాజ్యాంగ పరిషత్తు సమావేశమైనప్పుడు యూనియన్ అధికారాలను గురించి, రాష్ట్రాల అధికారాలను గురించి చర్చించబోతున్నది. యూనియన్ ప్రభుత్వం తమకు గల ఆదాయంలో కొంత రాష్ట్రాలకివ్వవలసినదో, లేక కొన్ని ఆదాయాలను వసూలుచేసుకొనే హక్కును రాష్ట్రాలకు వదిలివేయడమో అడిగే సందర్భంలో నేనీ సమావేశాన్ని జరిపి మీతో సంప్రదింపవలెననుకున్నాను.

ప్రస్తుతం భారతప్రభుత్వం నిమియర్‌ఆవార్డు ప్రకారం ఇంకంటాక్సు నికరాదాయం సగంలో నూటికి 15 వంతున మనరాష్ట్రానికి ఇస్తున్నారు. ఇందులో కార్పొరేషన్ టాక్సు చేరదు; అది తప్పితే కేంద్రప్రభుత్వంనుంచి రాష్ట్రాలకు వచ్చే వాటా యేమీలేదు. ఇప్పుడు నేను భారతప్రభుత్వ చట్టంలో రాష్ట్రాలకు 1935 చట్టంకిందనే రాగల వాటాను గురించి చెబుతాను

(1) భారత ప్రభుత్వ చట్టం 137, 140 (1) సెక్షనుల ప్రకారం భారతప్రభుత్వం రాష్ట్రాలకు ఆస్తి వారసత్వంమీద, టర్మినల్ టాక్సుపన్ను, ఎక్సైజు, ఎగుమతులవల్ల రాగల ఫెడరల్ సుంకాలవల్ల వచ్చే ఆదాయంలో రాష్ట్రాలకు భాగం ఈయవలెనని ఉంది. కాని ఈ నిబంధనవల్ల రాష్ట్రాలకు ఏమీ లాభం జరగలేదు. 140 (1) సెక్షను గమనిస్తే ఎక్సైజు ఎగుమతిసుంకాల ఆదాయంలో రాష్ట్రాలకు వాటా నివ్వవలెనని, పూర్తిగా నివ్వవచ్చునని కూడా ఉన్నట్లు తెలుస్తుంది. 140 (2) సెక్షను ప్రకారం బెంగాల్ ప్రభుత్వానికి గోగునార యెగుమతిపై వచ్చే సుంకం చాలాభాగం వచ్చి చేరుతున్నది. కాని మన రాష్ట్రానికి కాఫీ, టీ కాటన్ ఎగుమతులపైవచ్చే సుంకాల నుంచి దమ్మిడీఅయినా ముట్టడంలేదు. పొగాకు మీద, ఇతర వస్తువులమీద వేస్తే ఎక్సైజు పన్నులో భాగమైనా రావడంలేదు. ఒక్క పొగాకుమీద మన రాష్ట్రంనుంచి మూడుకోట్ల రూపాయలు ఎక్సైజు పన్ను కేంద్రానికి పోతున్నది. అందుకుగాను మన రాష్ట్రానికి భారతప్రభుత్వం 1940-41 నుంచి 1942-43 వరకు మూడు సంవత్సరాల ఆదాయాన్నిబట్టి లెక్కవేసి 22 లక్షలు మాత్రం యిస్తున్నారు.

మనం 1939 పొగాకు అమ్మకం లైసెన్సింగ్ టాక్సును పునరుద్ధరించడానికి హక్కు గలిగి ఉన్నాము. నూటికి 10 వంతున పన్ను వేసినా మనకు సగటున 150 లక్షల ఆదాయం వస్తుంది. దాన్నిబట్టి భారతప్రభుత్వంతో యిపుడున్న ఏర్పాటును మార్చుకోవచ్చు. ఈవిషయంలో భారతప్రభుత్వానికివ్రాయగా సంవత్సరానికి శాశ్వతంగా యిచ్చే 22 లక్షలకన్న మించి ఏమీ యివ్వబోవడంలేదని తెలియజేశారు. అడ్వైజర్ల పాలన సమయంలో జరిగినట్టే ప్రజారాజ్య పాలనలో జరగజాలదు. ఆ నిర్ణయాలు వీరిని బంధించవు. వాటిని మార్పు చేయవలసి ఉంటుంది. అంతేగాకుండా ఆదివరలో చేసుకున్న ఒప్పందాలు రద్దుచేయవలసి వుంటుంది.

ఇకన ఎక్సైజు కింద మన రాష్ట్రంనుంచి భారత ప్రభుత్వానికి మూడుకోట్ల రూపాయలు పోతున్నవి. అందులో మనకు సగంవంతు వచ్చినా 150 లక్షలు వస్తవి. ఆ వంతు మనకు రావలెనని భారత ప్రభుత్వచట్టం 140 (1) సెక్షను ప్రకారం కోరవచ్చు.

ఎగుమతి సుంకాలక్రిందకూడా వచ్చే ఆదాయం అంతాగాని, సగంగాని కోరడానికి మనకు హక్కు ఉన్నది.

కార్పొరేషన్లపై పన్నులు, యుద్ధసమయంలో విధించిన అధిక లాభాలపన్నులు ఆదాయం అంతా కేంద్రప్రభుత్వందే అన్నారు. ఆ ఆదాయానికి రాష్ట్రాలే తోడ్పడినవి. ఆ కంపెనీలకు కావలసిన విద్యుచ్ఛక్తి వీలునైనవి మాత్రం రాష్ట్రాలు సరఫరాచేయాలి కాని అందుకుగాను వచ్చే లాభమేమీ లేదు, ఇంకంటాక్సు ఆదాయంలో భాగం యిస్తూ కార్పొరేషన్ పన్నులలో భాగం ఎందు కీయరాదో అర్థం కావడంలేదు. అందులో కూడా మనకు భాగం యివ్వవలెనని అడగవలసిందే.

### ఇంకంటాక్సులో ఎక్కువభాగం

రాష్ట్రాలే అభివృద్ధి కార్యాలన్నీ జరపవలసి ఉన్నప్పుడు ఆదివరలోకంటె ఇంకంటాక్సులో ఎక్కువభాగం రాష్ట్రాలకు అందజేయవలెనని కోరడంలో తప్పేమీలేదు. దేశ సరిహద్దులు మారినవి. బెంగాలు, పంజాబులు విభక్తమైనవి. సరిహద్దురాష్ట్రం, సింధురాష్ట్రం వేరైపోయినవి ఈ పరిస్థితిలో నిమియర్ అవార్డుకూడా మారవలసిందే. ఆ మార్పు రాష్ట్రాలకు లాభకరంగా ఉండాలి. ఇప్పుడిస్తున్న సగంవంతు చాలదు. ముప్పాతిక వంతు నీయవలెనని మనం కోరవచ్చు. లార్డ్ లిన్లిత్‌గో

(మిగతా 3 వ పేజీలో)

# విశేష వార్తలు (వాణిజ్యం)

## నవరసు రేటు

మద్రాసు, ఆగస్టు 12—

| | రూ. అ. పై. | |
|---|---|---|
| నవరం చిల్లరధర | 78- 8-0 | |
| పొడ్లా బంగారం | 110- 4-0 | |
| మూసా బంగారం | 108- 8-0 | |
| వెండి వందితులాలు | 178- 0-0 | |
| వెండి తులం | 1-13-0 | |

## వేరుశెనగగింజలు

| (681 పౌనులు) మెసిన్ నరకు కొత్తది | | |
|---|---|---|
| "బజారు ధర" | 145- 0-0 | 150- 0-0 |
| "ఆఫీసు" | 148- 0-0 | 149- 0-0 |
| "నమ్మరు నూనె" | 310- 0-0 | 313- 0-0 |
| వేరుశెనగనూనె | | |
| బజారు ధర (రెడీ) | 308- 0-0 | 310- 0-0 |

## ఆముదం

| | |
|---|---|
| బాకుస | 345- 0-0 |

## పంచదార

| | |
|---|---|
| 2 అందరు "ఉయ్యూరు" | 65- 7-0 |

## కొబ్బరినూనె

| | |
|---|---|
| (33 పౌన్లు) గల డబ్బి 1 కి | 28-12-0 |

## న్యూయార్క్ పత్తి [అక్టోబర్]

ఆగస్టు, 8—

| | |
|---|---|
| నేటి ఓపెనింగు | 34.35 |
| నేటి క్లోజింగు | 33.35 |

1947 సర్వజిత్‌నామ సంవత్సర

అధికశ్రావణ బహుళ ద్వాదశి

బుధవారం ఆగస్టు 13-వ తేదీ

ద్వాదశి రాత్రి 12-19 గంటలవరకు

ఆర్ద్ర నక్షత్రం రాత్రి 11-14 గంటలవరకు

వర్జ్యం. ఉ॥ 8-39 నుంచి 10-9 గంటలవరకు


మద్రాసు గెయిటీలో

**15-8-47** స్వాతంత్ర్య దినోత్సవంనాడు విడుదల

మహాత్మునికి గీతాగ్రంథం, సత్యంపట్లగల విశ్వాసమే మనకు స్వాతంత్ర్యం చేకూర్చింది



గీతా వందేశాన్ని, సత్యధర్మాన్ని ప్రపంచానికి ఒసగిన శ్రీ కృష్ణపరమాత్మను మహాత్మా వారి

"కృష్ణలీల" లో (కన్నడం)

దర్శించండి

తారాగణం: ఉష, కెంపరాజ్, బళ్లారి లలిత, బళ్లారి రత్నమాల

ఈ క్రింది విలాసానికి వ్రాయండి:

మహాత్మా పిక్చర్స్ సర్క్యూట్,

165, గాంధీనగర్, బెంగుళూరు సిటీ.

వైబ్రో — గర్భాశయ రోగ నివారిణి

సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి సత్సంతానమును కలుగజేయుటలో మా వైబ్రో మిక్కిలి ఘనత వహించినది. అన్ని మందుల షాపులలో దొరకును.

వివరములకు:

కృష్ణా లేబరేటరీ - బెజవాడ

కృష్ణాలేబరేటరీ వారిచే తయారుచేయబడినది

ఏ. వి. ఎస్. వారి "లుకోరియా క్యూర్"

స్త్రీల సమస్త గర్భాశయ వ్యాధులకు దివ్యౌషధము.

90 మాత్రల ప్యాకెటు రు. 2-8-0 - ప్యాకింగ్, పోస్టేజి అదనం.

ఆయుర్వేద వైద్య నిలయం

| | | |
|---|---|---|
| రామానాయుడుపేట, | — | మచిలీపట్నం. |
| భవానీ మెడికల్‌స్టోర్సు | — | రాజమండ్రి. |
| శివరాం అండ్ సన్సు | — | మచిలీపట్నం. |
| బెజవాడ మెడికల్‌స్టోర్సు | — | బెజవాడ. |

శ్యామళా స్టార్ వజ్రములు

రిజిస్టర్డ్ నం. 97986



నాగరికములకు అసలైన వజ్రములవలె ప్రకాశించును

వి. పి. పి. ఆర్డర్లు వెంటనే గమనించబడును

తృప్తి దాయకం

శ్యామళా కెమికల్ డైమండ్ వర్క్సు

ప్రొప్రయిటర్: డి. ఆర్. రంగయ్యర్

నం. 1, పెద్ద సౌరాష్ట్ర వీధి - - తిరుచ్చిరాపల్లి

పుష్పం మీ అదృష్టమును చెప్పగలదు

మీరు ఒక్క సంవత్సరములోగా జరిగే ఉత్తమ సమాచారాలను అవి రానున్న సమయమునకంటె ముందే తెలుసుకోవలెనంటే, నేడే ఒక కార్డుమీద మీయొక్క అడ్రసు, ఏదో ఒక పుష్పముయొక్క పేరు వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష్య విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండు నెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, వినవృత్తి ఎప్పుడు దొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతుల సౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, మార్పు ప్రయాణం వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లీ, భూమి లేక ఆస్తివలన సుఖము, ఎవరితోనైనా క్రొత్తస్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అకస్మాత్తంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీ కార్డు చేరినతేదీ లగాయతు ఒక సంవత్సరంలోపల ఘటిల్లేవాటిని వివరంగా అనగా మాసక్రమముగా వర్షఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పావలాకు వి. పి. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయంకూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షవలననే తెలుస్తుంది. మేము జ్యోతిషవిద్యలో ఎంత గట్టివాళ్లమైందీనీ. ఇది తప్పని ఋజువుచేస్తే, యిచ్చిన కిమ్మతు ఇబ్బు వాపసుచేస్తాము 4 (2.60)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P.) HOSHIARPORE.

**Coiffures** OF INDIA

ప్రాచీన భారత శిరోజాలంకారాల వైశిష్ట్యము నేను బెంగాల్‌లో ప్రస్ఫుటమౌతున్నవి. బెంగాల్ వనితలు నేను తమ పూర్వీకులవలె సిగలు ముడుచుకుంటున్నారు. కాని, నేటి స్త్రీలు స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ క్యాస్టర్ ఆయిలును ఉపయోగిస్తున్నారు. నేటి శిరోజాలంకారపద్ధతులు ఎంతెంతో అభివృద్ధియైనా ప్రాచీనమైనవి. ఈ తైలమునేమూలంగా శిరోజాలు, మృదువుగా ఒత్తుగా ఎదుగుతాయి. అవి పరిమళభరితమౌతాయి. స్వస్తిక్‌వారు తయారుచేసిన నాణ్యమైన వస్తువులలో కాంతి సబ్బు, స్వస్తిక్ షేవింగ్ స్టిక్, బట్టలు వుతికే సబ్బులు, గోవర్ధన్ బ్రాండ్ వనస్పతి వగైరాలు కలవు.

SWASTIK PERFUMED CASTOR OIL

UNMATCHED FOR QUALITY

SWASTIK OIL MILLS LTD., WADALA, BOMBAY.

BE INDIAN - BUY INDIAN!

సెల్లింగ్ ఏజంటు డిపో - నం. 14, G. స్ప్రింగర్ స్ట్రీట్ - (లోన్‌స్క్వేయరు) - మద్రాసు

ఆర్కాట్ శ్రీనివాసాచార్ వీధి, బెంగుళూరు సిటీ.


Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express", Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపటి 10 సంచిక 192
4 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు గురువారం
14-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

"ఆంధ్రప్రభ"
స్వాతంత్ర్య సంసిద్ధి దినోత్సవ సంచిక
ఆగస్టు 15 వ తేదీని 36 పుటలతో, స్వదేశ, విదేశ ప్రముఖుల వ్యాసాలతో, అనేక చిత్రాలతో, త్రివర్ణ ముఖపత్రంతో వెలువడుతున్నది. సంచిక వెల అరణా. చందాదారులకు దీన్ని అందజేసి, మూల్యాన్ని వారి చందా నుంచి ముదరా తీసుకోవడం జరుగుతుంది. — మేనేజర్.

## ఇండోర్ సంస్థానం

### యూనియన్‌లో చేరే సూచన

న్యూ ఢిల్లీ, ఆగస్టు 12—

ఇండోర్ మహారాజా నేడు ఇక్కడికి వచ్చారు. యూనియన్ ప్రవేశ నియమావళిలో సంతకం చేస్తాడని తెలుస్తున్నది.

బరోడా మహారాజా నేడు వైస్రాయితో సంభాషించారు.

పాటియాలా, ఉదయపూర్, ధార్ సంస్థానాధీశులు సంతకం చేసిన ప్రవేశనియమావళి ప్రతులు నేడు న్యూ ఢిల్లీలోని స్టేట్ శాఖకు అందాయి.

# సర్వస్వాతంత్ర్య ప్రకటనకై నిజాం ప్రభుత్వ కృతనిశ్చయం

## శ్రీ రామానందతీర్థ విడుదల

### తిరిగి తెలంగాణా పర్యటనకు వెడతానని, నిరంకుశపు ఉత్తరువులను ఉల్లంఘిస్తానని నిజాం స్టేట్ కాంగ్రెసు అధ్యక్షుని శపథం

(మన విలేఖరి)

బెజవాడ, ఆగస్టు 12—

హైదరాబాద్ స్టేట్‌కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రామానందతీర్థను నిజాం పోలీసులు ఖాజీపేటనుంచి హైదరాబాదుకు తీసుకువెళ్ళి, ఆయన తరచుగా బస చేస్తూండే డాక్టర్-మేల్‌కోటే ఇంటిలో వదలారు.

రామానందతీర్థ కారులో తెలంగాణా పర్యటన చేయడానికి నిశ్చయించారు. ఈ నెల 14 వ తేదీని ఆయన ఖమ్మంమెట్టు వస్తారు.

ఖమ్మంమెట్టుకు వెళ్లేముందు (11 వ తేదీన) రామానందతీర్థ ఈ క్రిందివిధంగా ప్రకటనచేశారు: "సంస్థానమంతటా అనేక ప్రదేశాలలో లాఠీ చార్జీలు జరిగినట్టు కాల్పులు జరిగినట్టు వార్తలు వస్తున్నవి. ముఖ్యంగా, [illegible]లోను, ఖమ్మంమెట్టులోను లాఠీ దెబ్బలకు గాయపడ్డారని తెలిసింది. కాంగ్రెస్ కార్యదర్శిన్నమ్ముడు మాణిక్‌చంద్ [illegible] సభలో ప్రసంగిస్తుండగా పోలీసులు తీవ్రంగా కొట్టారు. పోలీసుల దౌర్జన్యాన్ని ప్రజలందరు నిరసించాలి.

[illegible] దీక్షదినాన్ని విజయవంతంగా [illegible] విద్యార్థులకీ, కార్మికులకీ, [illegible] వారైన 12 వేలమంది [illegible] కార్మికులు దీక్షదినంనాడు సమ్మె ప్రకటనచేయడం.

### ద్యమాన్ని బలపరచాలి

[illegible] మనం ప్రారంభించిన ప్రతిఘటనను [illegible] ప్రజలందరూ బలపరచాలి. ఇతోధికం [illegible] సంస్థానమంతటా అత్యధిక సంఖ్యలో [illegible] ఉల్లంఘనం జరిగి ప్రజోద్యమంగా పరిణమిం[illegible]. ఈ ఉద్యమం అహింసాత్మకంగాను, [illegible]యుతంగాను వుండాలని హెచ్చరిస్తు[illegible] ప్రస్తుత ప్రభుత్వానికి ప్రజాబలం ఉన్నం[illegible] దాని జీవితం. ఈ దమనవిధి నశించి [illegible] యూనియన్‌కు అనుబద్ధంగా ప్రజా[illegible] పరిపాలన నెలకొనాలి. ప్రజాస్వామ్య [illegible] సహాయనిరాకరణ శాసనోల్లంఘన విధా[illegible] మార్గం.

### జాగ్రత్తగా ఉండము

ఆగస్టు 15 వ తేదీన భారత స్వాతంత్ర్య [illegible] జరపాలని ప్రజలను అభ్యర్థిస్తు[illegible]. స్వతంత్ర ప్రజాస్వామ్య ప్రభుత్వంలో మన సహోదరుల సంతోషాన్ని మనం [illegible]లేకున్నా, మనమింకా నిరంకుశ పరిపాలన [illegible]తున్నా, భారత స్వాతంత్ర్య [illegible] మన జోహారులు అర్పించితీరాలి. జాతీయపతాకాన్ని మనం ఎగుర[illegible] ఆ పతాకంపట్ల మన గౌరవ ప్రతిపత్తులు [illegible].

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఇప్పుడిలా [illegible]. దానిని స్టేట్ కాంగ్రెస్ ప్రజ[illegible] సావధానంగా వినాలి. దేశభక్తిగల ప్రతి [illegible]. శ్రీ ఈ క్లిష్ట సమయంలో తన శక్తికి [illegible] బాధ్యత నిర్వహించాలి. మనం బావిస [illegible]న్ని ఎంతమాత్రం సహించబోము. ఏలాటి నిరం[illegible]కారానికి తలవొగ్గము. హైదరాబాద్ సంస్థానం ఇండియన్‌యూనియన్‌లో చేరేటట్టు, బాధ్యతాయుత ప్రభుత్వం నెలకొనేటట్టు చేయడం మన కర్తవ్యం.

గార్డు ముందుకు తోసుకువచ్చి రామానందతీర్థకు పూలదండలు వేశారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయానికి వెళ్లాలని ఆయన తెలియజేసిన కోరికను మన్నించి అధికారులు రెండు సాయుధ రిజర్వు పోలీసు దళాలతోకూడా వెళ్లారు.

అర్ధరాత్రివేళ [illegible] రామానందతీర్థతో ఆయన ఉనికే అక్కడ కల్లోలం ప్రజ్వరిల్ల చెయ్యగలదనీ, ఆయనే మదిర నుంచి వెళ్లిపోవడం ఉచితమనీ, అందుకాయన అంగీకరించకపోతే పోలీసువారే ఆయనను బలవంతంగా అక్కడినుంచి పంపించి వెయ్యవలసి వస్తుందనీ చెప్పారు.

రామానందతీర్థ అక్కడినుంచి వెళ్లిపోవడానికి నిరాకరించినందున రాత్రి 1-30 గంటలకు పోలీసువారు ఆయనను అరెస్టుచేసి దగ్గరగా ఖాజీపేటకు తీసుకువెళ్లారు. మదిర కాంగ్రెస్ కార్యాలయంలోఉన్న ముగ్గురు వాలంటీర్లు కూడా ఆయనతోపాటు అరెస్టుచెయ్యబడ్డారు.

స్వామి రామానందతీర్థను తీసుకుపోతున్నప్పుడు ఆయన యిలా అన్నారు:

"నే నింకా [illegible] ఉన్నాను. కాని, విగ్రహానికి కూడా మితం ఉన్నది. రాజకీయ విషయాలలో ప్రభుత్వంవారు చట్టసమ్మతంగా వ్యవహరిస్తారనిఆశిస్తున్నాను. నిషేధపు ఉత్తరువును ఉల్లంఘిస్తే, దానికి చట్టరీత్యా తీసుకోదగ్గ చర్య మాత్రమే తీసుకోవాలి గాని హైదరాబాద్‌లో దౌర్జన్యమే శాసనమైతే నేను దానిని తీవ్రంగా ఖండిస్తున్నాను. సంస్థానంలో జరగగల అంధో[illegible]నలకన్నిటికి ప్రభుత్వంవారే సంపూర్ణ బాధ్యత వహించవలసివస్తుంది. ప్రజల ఆశయాలను మన్నించాలి. మేమీనిరంకుశత్వానికి తలవొగ్గము."

### నిజాం ప్రభుత్వ విధానం

స్వామి రామానందతీర్థ తెలంగాణా వెడుతున్నప్పుడు దారిలో ఆయన జరిపే సభలను నిషేధించాలని నిజాం ప్రభుత్వంవారు నిశ్చయించారు.

స్వామి రామానందతీర్థ ఖాజీపేట స్టేషనులో తనచుట్టు చేరిన ప్రజలను సంబోధించి మాట్లాడుతుండగా, హనుమకొండ పోలీసు సబ్ ఇన్స్‌పెక్టరు వివారించి, నిజాంరాజ్య సరిహద్దులలో ఎక్కడా సభలు జరపకూడదని ప్రభుత్వంవారు ఉత్తరువు జారీచేశారని చెప్పారు. వ్యక్తి స్వాతంత్ర్యాన్ని, వాక్స్వాతంత్ర్యాన్ని నిరోధించే ఉత్తరువులన్నిటిని తాను ఉల్లంఘిస్తానని స్వామి రామానందతీర్థ చెప్పారు.

ప్రజలు సమావేశమైన ప్రతిస్టేషనులో ఆయన ప్రసంగించడానికి ప్రయత్నించారు. కాని, కూడా ఉన్న రిజర్వు పోలీసువారు సబ్ ఇన్స్‌పెక్టరు గుంపును చెదరగొట్టుతూవచ్చారు. వరంగల్లులో ఈ విషయాన్నిగురించి రామానందతీర్థ సుబేదారుతో సంప్రతించడానికి ఏర్పాటు చేస్తానని సబ్ ఇన్స్‌పెక్టరు చెప్పారు. అందుకు ఆయన నిరాకరించారు. ఖమ్మం మెట్టులో రైలు స్టేషనుకు యిరువైపుల పేరుకొంది ప్రజలు నినాదాలుచేశారు.

## తొలివార్త

బెజవాడ, ఆగస్టు 12—

హైదరాబాద్ సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ నిన్నసాయంత్రం మదిరకు వచ్చిన సందర్భంలో పోలీసువారు ఆయనను అర్ధరాత్రి కస్టడీలోకి తీసుకొని, ఖాజీపేటకు తీసుకువెళ్ళారు.

రామానందతీర్థ రైలుదిగగానే అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంటు, తాలూకాదార్, సబ్ కలెక్టరు, అనేకమంది పోలీసువారు చుట్టుముట్టారు.

ఆయనను చూడాలని ఉన్నను సందేశం వినాలని ఆత్రంతో వేచివున్న వేలకొలది ప్రజలను పోలీసువారు లాఠీలను ప్రయోగించి దూరంగా తరిమివేశారు.

జిల్లా అంతా కల్లోలిత ప్రాంతంగా ప్రకటించబడ్డదని, అక్కడ సభలు, ఊరేగింపులు జరగకూడదని సబ్ కలెక్టరు చెప్పారు. స్వామి రామానందతీర్థ జరపబోతున్న సభను నివారించడానికే తాను, తదితర పోలీసు ఉద్యోగులు అక్కడికి వచ్చామని కూడా ఆయన తెలియజేశారు. సభకు ప్రజలను కలుసుకొనే అవకాశం వుంటే నిషేధపు ఉత్తరువులను ఉల్లంఘించి సభ జరుపుతానని రామానందతీర్థ చెప్పారు.

ఇంతలో శ్రీ వి. గోపాలరావు, కానికిరామయ్య

## మౌంట్‌బాటెన్‌కు సంస్థానాధిపతి లేఖ

### ఇండియాతోను, పాకిస్థాన్‌తోను సమాన ప్రతిపత్తిపై సంధులకై ప్రయత్నం జరగగలదట

### దేశరక్షణ, విదేశాంగ వ్యవహారాలు, రహదారుల శాఖలవిషయంలో ఇండియా డొమినియన్‌తో సంధిచేసుకొనగలనని వివరణ

("ఆంధ్రప్రభ ప్రత్యేక విలేఖరి)

హైదరాబాదు ఆగస్టు 13—

యూనియన్ ప్రవేశ నియమావళిపై సంతకంచేసి ఇండియన్ యూనియన్‌లో చేరకూడదని హైదరాబాదు సంస్థానం నిర్ణయించింది.

ఇండియన్, పాకిస్థాన్ డొమినియన్లు రెండింటిలోను సమాన ప్రతిపత్తిపై సంధులు చేసుకొనడానికి హైదరాబాదు సంస్థానం ప్రయత్నించగలదన్నదే తన నిర్ణయమని తెలియజెస్తూ వైస్రాయి లార్డ్ మౌంట్‌బాటెన్‌కు నిజాం సుదీర్ఘమైన ఒక లేఖ వ్రాశారు.

వైస్రాయి లార్డ్ మౌంట్‌బాటెన్‌కు ఆగస్టు 8 వ తేదీన నిజాం వ్రాసిన లేఖను ప్రకటిస్తూ హైదరాబాదు ప్రభుత్వం నేటి ఉదయాన చేసిన ప్రకటన పాఠ మిది.

"1947 ఆగస్టు 8 వ తేదీన వైస్రాయికి నిజాం వ్రాసిన లేఖలో ప్రస్తుతం జరుగుతున్న రాయబారాలు ఎలాంటి స్థితిలో వున్నవో వివరించబడింది.

మొత్తం భారతదేశాభ్యుదయానికి కృషిచేయాలన్నదే హైదరాబాదు సంస్థానం ప్రధానోద్దేశ్యమని ఈ లేఖలో వివరించబడింది.

ఆ లేఖలో ఇలా వుంది.—

"స్వాతంత్ర్యం సిద్ధించినప్పుడు భారతదేశం ఏక స్వతంత్ర యూనియన్‌గా వుండగలదని అనుకొన్నప్పుడు ఈ ఉపఖండం రక్షణలో నావంతుకు రాగల కార్యక్రమాన్ని నెరవేర్చడానికి సంసిద్ధంగా వున్నాను. కాగా, ఇండియా విభజన విధానానికి అనుగుణంగా, హైదరాబాదు విదేశాంగవిధానం వుండడానికి అనువుగా తగు ఏర్పాట్లు చేయవలసిందని ఆదేశించాను. ఇండియా విభజించబడడంవల్ల నా సంస్థానం అతివివాదగ్రస్తసమస్యలను ఎదుర్కొనవలసి వచ్చింది."

హైదరాబాదులో మతకలహాలు తలెత్తినవని, అయితే బ్రిటిష్ ఇండియాలో బయలుదేరినంత దారుణంగా హైదరాబాదు సంస్థానంలో మతకలహాలు విజృంభించలేదని, కల్లోలంలేకుండా ఈ స్వాతంత్ర్యం అందరు అనుభవించగలగడమే తన ప్రధానోద్దేశ్యమని ఈ లేఖలో నిజాం విశదీకరించారు.

ఇండియా, పాకిస్థాన్ డొమినియనులు రెండింటిలోను సుహృద్భావ సంబంధబాంధవ్యాలను నెలకొల్పుకొనవలసిన ఆవశ్యకతను వివరిస్తూ ఈ లేఖలో నిజాం ఇలా పేర్కొన్నారు.

"రెండు డొమినియనులకు సంబంధించిన విషయాలపై ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు ఒండొరులతో ఎలా సంప్రదింపులు సాగించుకొనగలవో, ఎట్టి సహకారంతో వర్తించగలవో లేక అతి ముఖ్యమైన విదేశ వ్యవహారాలు దేశరక్షణ మొదలగు విషయాలపై ఈ రెండు డొమినియలు అవలంబించగల విధానాలు ఎంత సన్నిహితంగా వుండగలవో ఇంతవరకు స్పష్టంగా బయటపడలేదు.

"కాగా, ఇండియాపాకిస్థాన్ డొమినియన్ల మధ్య వుండగల సంబంధ బాంధవ్యాలు సుస్పష్టమయ్యే వరకు ఈ రెంటిలో దేనిలోనైనా చేరడానికి హైదరాబాదు సంస్థానం నిర్ణయించ జాలదు."

ఆ పిదప సంస్థానాలు అంతిమ నిర్ణయాన్ని చేయడానికై చాలకాలం రాయబారాలు జరుపవలసి రాగలదని బ్రిటిష్ పార్లమెంటులో ప్రభుత్వ ప్రతినిధులు చేసినప్రకటనల నుదహరిస్తు బ్రిటిష్‌ప్రధాని అట్లీ అన్నమాటలను ప్రత్యేకంగా ఈ లేఖలో ఇలా నైజాం ఉదహరించారు: "....సంస్థానాలు స్వేచ్ఛగా భాగస్వాములుగా చేరడానికి ఉత్సాహం కలిగేవిధంగా కొత్త డొమినియన్ల రాజ్యాంగ విధానం రూపొందించబడేవరకు డొమినియనులకు సంస్థానాలకు మధ్య వుండగల సంబంధ బాంధవ్యాలు అంత దృఢతరంగా వుండవలసినలవసరం [illegible]..." [illegible]

ఈ [illegible] నిజాం [illegible]

(మిగతా 2 వ పేజీలో)

## మైసూర్ రాజ్యాంగ సంస్కరణలు

### ప్రభుత్వం నియమించిన సంఘంతో సహకారానికి స్టేట్ కాంగ్రెస్ నిరాకరణ

[illegible], ఆగస్టు 11—

మైసూర్ రాజ్యాంగ [illegible]

(మిగతా [illegible] కాలంలో)

# మతోన్మాద నివారణకై మహాత్ముని కఠోర నిర్ణయం

## కలకత్తాలో కల్లోలం చెలరేగుతున్న ప్రాంతంలో నివసించడానికి తీర్మానం

### శాంతిస్థాపనకై గాంధీజీతోపాటు కృషిచేయడానికి లీగ్ ప్రధాని మిస్టర్ సుహ్రావర్దీ నిశ్చయం

సోదేపూర్, ఆగస్టు 12—

కాశ్మీర్‌నుంచి వచ్చిన తర్వాత సోదేపూర్ ఖాదీ ప్రతిష్ఠాన్‌లో వుంటున్న గాంధీజీ, మతసామరస్యాన్ని, శాంతిని స్థాపించడంకోసం, తూర్పుకలకత్తాలోని కల్లోలిత ప్రాంతాలకు రేపు తనబసను మార్చి, కొంతకాలం అక్కడే వుండడానికి నిశ్చయించారు. ప్రస్తుతానికి నవఖాళీ ప్రయాణం మానుకున్నారు.

కల్లోల కారణంగా ఒక ముస్లింఖాళీ చేసిన ఇంటిలో గాంధీజీ బస చేస్తాడని తెలుస్తున్నది.

గాంధీజీ రేపటినుంచి, మాజీ బెంగాల్ ప్రధాని హెచ్. ఎస్. సుహ్రావర్దీతోపాటు శాంతిస్థాపనకు పూనుకుంటారు.

సుహ్రావర్దీ నిన్న ఢిల్లీనుంచి వచ్చిన వెంటనే సోదేపూర్ ఆశ్రమానికి వెళ్ళారు. ఢిల్లీలో 14 గంటలు మాత్రమే వున్నానని, గాంధీజీ నవఖాళీ ప్రయాణం విని వెంటనే విమానంలో గాంధీజీని చూడవచ్చానని సుహ్రావర్దీ అన్నారు.

"నా నవఖాళీ ప్రయాణాన్ని ఆపివేయడానికి వచ్చారా" అని గాంధీజీ ప్రశ్నించగా, "కాదని" సుహ్రావర్దీ జవాబుచెప్పారు. కలకత్తాలో శాంతిస్థాపనకోసం గాంధీజీ సహకరించాలనికూడా సుహ్రావర్దీ అన్నారు.

కలకత్తా కల్లోలిత ప్రాంతాలలో తనతోపాటు వుంటూ, మత సామరస్యంకోసం, శాంతి స్థాపనకోసం పాటుపడమని గాంధీజీ సుహ్రావర్దీని కోరారు.

### సుహ్రావర్దీ లేఖ

సాయంకాలం ప్రార్థనకు కొంచెంముందు, మాజీ కలకత్తా మేయరు ఎస్. ఎం. ఉస్మాన్ సోదేపూర్ ఆశ్రమానికివచ్చి గాంధీజీకి సుహ్రావర్దీ ఉత్తరాన్ని అందజేశారు. గాంధీజీ ప్రతిపాదనను మనఃపూర్వకంగా అంగీకరించినట్టు సుహ్రావర్దీ ఆ లేఖలో తెలిపారు.

కల్లోల కారణంగా అనేక కుటుంబాలు ఖాళీ చేసిన ప్రాంతంలోని ఒక ఇంటిలో బసచేయడానికి ఏర్పాటు జరిగాయి.

గాంధీ, సుహ్రావర్దీలతోపాటు రేపు మధ్యాహ్నం ఈ యింటికి మారుతారు. [illegible] శాంతి స్థాపనకోసం [illegible]

"గాంధీజీతో [illegible]"

ఏలాంటి వుత్సవాలు జరపాలో ఇదివరకే తెలిపానని, అది తన స్వంత అభిప్రాయం మాత్రమని అన్నారు. ఇంకా ఇలా అన్నారు:—

"ఈ స్వాతంత్ర్య సమయంలో దేశంలోని ముస్లింలు దుఃఖంప్రకటించరాదని కోరుతున్నాను. ఇప్పటి విద్వేషభావం చల్లారిపోవాలి. పాకిస్థాన్‌లోని హిందువులు ఏంచేయాలోకూడా తెలుపుతున్నాను. పాకిస్థాన్ పతాక జాతి, మత, వర్ణ వివక్షతలేక స్వాతంత్ర్య సమానత్వాలకు చిహ్నమయే పక్షంలో దానిని అక్కడి హిందువులు తప్పక గౌరవించాలి.

"ఆగస్టు 15 వ తేదీన ఫ్రెంచి, పోర్చుగీసు భారత ప్రాంతాల ప్రజలు స్వాతంత్ర్యం ప్రకటించుకొనదలచారని విన్నాను. అది చాలా అనాలోచితమైనపని. పట్టి దురహంకారపూరితం.

"బ్రిటిష్‌వారు వైదొలగుతున్నారుగాని, ఫ్రెంచి వారు, పోర్చుగీస్‌వారు వైదొలగడంలేదు. ఈ ప్రాంతాలలోని భారతీయులు తగిన సమయాన స్వతంత్ర భారతంలో చేరాలని నా అభిప్రాయం. అక్కడి భారతీయులు స్వతంత్రించి శాసనాన్ని వశపరచుకోకూడదు."

కల్లోలిత ప్రాంతాలలో సుహ్రావర్దీతోపాటు వుండ దలచానని గాంధీజీ తెలిపారు.

సరిహద్దు నిర్ణాయకసంఘాన్ని ప్రస్తావిస్తూ గాంధీజీ ఇలా అన్నారు. "సరిహద్దు నిర్ణాయకసంఘ నిర్ణయం ఒకటి రెండు రోజులలో ప్రకటించబడగలదు. అన్నిపక్షాలు ఆ నిర్ణయానికి కట్టుబడడం సూచితం. ఈ [illegible] సంఘ [illegible] దానిని [illegible] తప్పక గౌరవించి తీరాలి."

### మిస్టర్ జిన్నా ప్రమాణ స్వీకారం

లాహోర్ ఆగస్టు 11—

[illegible]

### ఆగస్టు 15 ఉత్సవాలు

కలకత్తా, ఆగస్టు 12—

[illegible]

## నెహ్రూ, జిన్నాలకు ఇండోనేసియన్ ప్రధాని అభినందనలు

బటేవియా ఆగస్టు 12—

ఆగస్టు 15 వ తేదీని ఇండియా పాకిస్థాన్‌లు స్వతంత్ర డొమినియనులుగా అవతరిస్తున్న సందర్భంలో ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ అమీర్ షరిఫుద్దీన్ పండిట్ నెహ్రూకు, జనాబ్ జిన్నాకు నేటిరాత్రి రేడియో ద్వారా అభినందన సందేశాలను అందజేస్తూ ఇలా అన్నారు

"మీతోపాటు ఈ స్వాతంత్ర్యదినోత్సవంలో మేము కూడా పాల్గొనగోరుతున్నాం. మా ప్రతిప్రతినిధులు మీరు జరుపుతున్న ఉత్సవాలలో పాలొనడం ద్వారా మానవజాతి హక్కులకు, న్యాయానికి, ప్రపంచ శాంతి పరిరక్షణకు జరిగే ఇండొనీసియన్ ప్రభుత్వంప్రజలు సమైక్యమై ఉన్నారని నిరూపణ కాగలదు"

రిపబ్లిక్ సంస్థాపనలో స్వపరిపాలనాధికారానికై మేము పోరాడిన సమయంలో మీరు చేసిన సహాయ సహకారాలకు కృతజ్ఞతను తెలుపుకొంటున్నాం."

## జాతీయపతాకాన్ని తిరువాన్‌కూర్ గుర్తించబోదా?

ఎర్నాకులం, ఆగస్టు 12—

ఆగస్టు 15 వ తేదీన ప్రభుత్వ [illegible] సంస్థానం పతాకనే ప్రతిష్ఠించవలసిందిగా తిరువాన్‌కూర్ ప్రభుత్వం ఉత్తరువు చేసిందని తిరువాన్‌కూర్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ థానుపిళ్లె ఒక ప్రకటన చేశారు.

ఆగస్టు 15 వ తేదీన ఇండియన్ [illegible] కాన్ని ఎందుకు తిరువాన్‌కూర్ ప్రభుత్వం [illegible] నదో అర్థంకావడంలేదని ఇండియన్ [illegible] కాన్ని గౌరవించడానికి తిరువాన్‌కూర్ సంస్థానానికి ఇష్టంలేకపోవడమో లేక ఇండియన్ యూనియన్‌లో చేరకుండా విడిగావుండడానికే ప్రభుత్వం నిర్ణయించడమో దీనికి కారణమై వచ్చునని శ్రీ థానుపిళ్లె ఈ ప్రకటనలో రించారు.

మరొక ప్రకటనలో తిరువాన్‌కూరు సంస్థానంలో ఆగస్టు 15 వ తేదీ భారత స్వాతంత్ర్య దినోత్సవం జరపవలసిందిగా ప్రజానీకాన్ని కోరుతూ శ్రీ థానుపిళ్లె వేరొక ప్రకటనచేశారు.

## కాలట్ సంస్థాన వ్యవహారం: బ్రిటన్ గుప్పిలో పాకిస్థాన్

### కలదనడానికి ఒక నిదర్శనం

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఆగస్టు 13—

కాలట్ సంస్థానం (బలూచిస్థాన్ బ్రిటిష్ ప్రభుత్వంతో ఇదివరకున్నటువంటి ప్రత్యేక సంధి ఒడంబడికలతో స్వతంత్రరాజ్యంగా వుండగలదని వివరిస్తూ నిన్న వైస్రాయి భవనంనుంచీ వెలువడిన ప్రకటన న్యూ ఢిల్లీలోని రాజకీయ వేత్తల తీవ్రవిమర్శకు గురియైంది. బ్రిటిష్ ప్రభుత్వం ఇట్టి నిర్ణయాన్ని ఎందుకు చేయవలసివచ్చిందని రాజకీయవేత్తలు ప్రశ్నిస్తున్నారు.

కాలట్ సంస్థానం నైసర్గిక పరిస్థితులనుబట్టి బ్రిటన్‌కు అత్యంత ముఖ్యమైన పెట్రోలు గనులుగల ఇరాన్ ప్రక్కనే అది వుండడంచేత, బ్రిటిష్ ప్రాబల్యంగల పర్షియన్ అఖాతం ప్రక్కనే అది వుండడంచేత అది బ్రిటిష్ సామ్రాజ్య రక్షణకు అత్యంత ముఖ్యమైనదని, ఈ సంగతి మిస్టర్ జిన్నా గుర్తించివుంటాడని రాజకీయవేత్తలు అంటున్నారు.

కాలట్ సంస్థానం బ్రిటిష్‌ప్రభుత్వంతో చేసుకొన్న సంధి ఒడంబడికల నయితంగా, దాన్ని గుర్తించడానికే పాకిస్థాన్ ప్రభుత్వం నిర్ణయించడంచేత, బ్రిటిష్ సామ్రాజ్య శక్తులకు కావ్ని ఖాతాలను చూపించడం ద్వారా, బ్రిటిష్‌వారి సహాయాన్ని పొందడానికి పాకిస్థాన్ ప్రభుత్వం శావత్రయపడుతున్నదని అభిజ్ఞులు అంటున్నారు.

ప్రత్యేక స్వతంత్రరాజ్యంగా పాకిస్థాన్‌ను బ్రిటిష్‌వారు గుర్తించడంలో ఏదో కుట్ర గలదని అనుమానించిన రాజకీయవేత్తలు పాకిస్థాన్ ప్రభుత్వానికి, బ్రిటిష్ సామ్రాజ్యశక్తులకు మధ్య జరిగిన రహస్య సంధులలో కాలట్ సంస్థానం గురించి వెలువడిన ప్రకటన మొదటిదని, ఇట్టి రహస్య సంధులు ఇంకా చాలావున్నవని, అవన్నీ క్రమేణా బయటపడగలవని అంటున్నారు.

సర్వదా స్వాతంత్ర్యం అనుభవిస్తున్న సరిహద్దు భాగాల విషయమై బ్రిటిష్ ప్రభుత్వం, మిస్టర్ జిన్నాల మధ్య ఎలాంటి నిర్ణయాలు జరిగినవో ఇకముందుగాని బయటపడబోవని, అయితే వాటి విషయమై వీరి మధ్య జరిగిన సంధులకు కాలట్ సంస్థానమే సూచన యని అభిజ్ఞులు అంటున్నారు. మరెన్ని సంస్థానాలు స్వతంత్రంగావడానికి పాకిస్థాన్ ప్రభుత్వం ఆమోదించినదో ఇంకా తెలియవలసి వున్నదని, ఇతర సరిహద్దురాష్ట్రాలలోగల సంస్థానాలుకూడా స్వతంత్రంగా వుండడానికి పాకిస్థాన్ ప్రభుత్వం ఆమోదించి వుండవచ్చునని వీరు అంటున్నారు. భవిష్యత్తును గురించి త్వరలో నిర్ణయం చేయవలసిందని కాశ్మీర్ సంస్థానానికి సలహాయిస్తూ, పాకిస్థాన్‌లో చేరదలచిన సంస్థానాల స్వాతంత్ర్యాన్ని పాకిస్థాన్ గుర్తించగలదని మిస్టర్ జిన్నా చేసిన ప్రకటన ఈ సందర్భంలో గమనించ తగినదని వీరు అంటున్నారు.

### ప్రభుత్వ ప్రకటన

వైస్రాయి అధ్యక్షతక్రింద కాలట్ ప్రతినిధులు, పాకిస్థాన్ సంస్థానాల శాఖాధికారులకు మధ్యను వైస్రాయి కాలట్ ఖాన్, మిస్టర్ జిన్నాలకు మధ్య జరిగిన సమావేశాల ఫలితంగా పరిస్థితి ఈ క్రిందివిధంగా వున్నదని ఒకప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

(1) కాలట్ (బెలూచిస్థాన్)ను, భారత సంస్థానాల ప్రతిపత్తికి భిన్నమైన ప్రత్యేక ప్రతిపత్తి కలిగి, బ్రిటిష్ ప్రభుత్వంతో ప్రత్యేక సంధి ఒడంబడికలు కలిగిన సర్వ స్వతంత్ర రాజ్యంగా పాకిస్థాన్ ప్రభుత్వం గుర్తిస్తున్నది.

(2) కాలట్ (బెలూచిస్థాన్)కు, బ్రిటిష్ ప్రభుత్వానికి మధ్య జరిగిన కౌలు ఒడంబడికలు పాకిస్థాన్ ప్రభుత్వానికి సంక్రమిస్తాయా, లేదా అనే సమస్యవిషయమై న్యాయశాస్త్ర నిపుణుల అభిప్రాయం తీసుకోబడుతుంది. (యు. పి. ఐ.)

## జునాగడ్ సంస్థానం

### పాకిస్థాన్‌లో ప్రవేశం

కరాచీ, ఆగస్టు 12—

జునాగడ్ సంస్థానం పాకిస్థాన్ అధినివేశంలో చేరడానికి అంగీకరించినట్టు నేటిరాత్రి తెలిసింది.

(1 వ కాలం తరువాయి)

దానికి మైసూర్ మహారాజా, దివాన్ ఉత్తమ నిర్ణయం చేసినందుకు అభినందనలు తెలుపుతూ సభలో ఒక తీర్మానం ఆమోదించబడింది.

స్వాతంత్ర్య దినమును టపాసులతో, బాణసంచాతో, మతాబాలతో ఆరంభించండి

50 వస్తువులు 5 రూపాయలు

ఆ వైభవం నిమిత్తం ప్రత్యేకముగా అనేక నూతనమైన బ్రహ్మాండమైన వాటిని ఉత్పత్తిదారులు [illegible]

12-8-47 మొదలు 16-8-47 వరకు

T. S. ABDEALLY & BRS., No. 7, Malayaperumal St., Madras.
Manufactured by:— Standard Fireworks Industries, SIVAKASI

## వైదిక్ సంఘం

రెజిమెంటల్ బజార్,
సికిందరాబాద్ (దక్కన్)

జాతీయ జండాలు. అందమైన సిల్కుతో తయారు చేయబడినది చౌకధరలకు పై విలాసమున లభించును. మావద్ద జాతీయజండాను కొని స్వాతంత్ర్య దినోత్సవమును జరుపుకోండి.

మీరు "మైకాఫీని" రుచి చూచి, అంత ఉత్తమమైనది మరేదీ లేదనకపోతే, మీకు కాఫీసంగతి అసలు తెలియనట్లే.

పాప్లిన్ సిల్కు రిబ్బనులు
మానుఫాక్చరరు :
బి. కె. శ్రీనివాసన్ బ్రదర్స్
[illegible] — బెంగుళూరు సిటీ

DEAFNESS
AMRIT EAR DROPS
An excellent remedy to end all types of ear troubles such as pus, vertigo, tuinitus, itching sudden deafness and longstanding ear diseases. Also a positive remedy for Deafness occured due to long quinine treatment. Price Rs. 4|-. Postage extra. Sole Agents—L. P. CHANDARANA & CO., P. B. 2340, BOMBAY 2.

## నోటీసు

అంతా మూలముగా ది నేషనల్ యింజనీరింగు వర్క్సులో పనిచేయు యావన్మంది పనివాళ్లకు తెలియపర్చునది యేమనగా.

1948 సంవత్సరములోగా ఇనుము సప్లై లేదని ఇండస్ట్రీసు డిపార్టుమెంటువారు తెలియపర్చిరి. అందుచేత వర్కుషాపు పని సాగించుటకు అవకాశములేదు. గావున 23-8-47 తేదీ నుండి అందరు పనివాళ్ళు పనినుండి తొలగింపబడుదురు. యినుము సప్లయి అయ్యేవరకు వర్కుషాపు కట్టివేయబడును.

ది నేషనల్ యింజనీరింగు వర్క్సు,
మేనేజరు.

## మద్రాసు కార్పొరేషన్ నోటీసు

కృష్ణంపేట. 44 వ డివిజన్ హార్బర్సు బ్రిడ్జి శ్మశానభూమికి ప్రహరీగోడ కట్టడానికి సీల్డు టెండర్లను మద్రాసు కార్పొరేషన్ కమీషనరు 21-8-1947 మధ్యాహ్నం 3 గంటలవరకు స్వీకరిస్తారు.

ప్రతిటెండరర్ రు. 525/— ఎర్నెస్టుమనీ కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించి చెలాన్ టెండరర్తో చేర్చి పంపాలి. అంచనావేసిన పని ఖరీదు సుమారు రు. 21,900/—

టెండర్ఫారమ్లు, టెండర్ వివరాలు గల పత్రాలు మద్రాసు కార్పొరేషన్ ఎంజినీర్ వద్ద ముంచి రు. 5/- లకు దొరకగలవు.

రిప్పన్ బిల్డింగ్సు, సి. నరసింహం,
10, ఆగస్టు 1947. కమీషనరు.

## శ్రీ మంగళ్దాస్ పక్వాసా

నాగపూర్, ఆగస్టు 11—

ఆగస్టు 14 అర్ధరాత్రి 12-5 గంటలకు శ్రీ మంగళ్దాస్ పక్వాసా సి. పి. బేరార్ గవర్నర్గా ప్రభుత్వ భవనంలో ప్రమాణం స్వీకరిస్తారు.

## మద్రాసు రెవిన్యూబోర్డు

మద్రాసు, ఆగస్టు 12—

ఆగస్టు 15 నుంచి రివిన్యూ బోర్డులో ఒక్కరు సభ్యులు మాత్రమే ఉంటారని తెలుస్తున్నది. ఆగస్టు 15 నాటికి రివిన్యూబోర్డులోని ఐ. సి. ఎస్. ఉద్యోగులు కొందరు "రిటైర్" కావోతున్నారు. వీరి వారిస్థానంలో మరెవ్వరినీ సభ్యులుగా నియమించరని తెలుస్తున్నది.

ఢిల్లీ, ఆగస్టు 11—

పోస్టు, టెలిగ్రాఫుశాఖల డైరెక్టరు జనరల్ కృష్ణప్రసాద్గారిని వార్తాశాఖ కార్యదర్శిగా నియమించారని తెలుస్తున్నది.

## సర్ షణ్ముగంచెట్టియార్

మద్రాసు, ఆగస్టు 12—

ఇండియన్ డొమినియన్ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ సభ్యునిగా నియమింపబడిన సర్ ఆర్. కె. షణ్ముగం చెట్టియార్గారు నేటి ఉదయం విమానంలో ఢిల్లీకి వెళ్ళారు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1947 ఆగస్టు 14, గురువారం

# స్వాతంత్ర్య భానూదయవేళ - 8

మరి ఒక పగలు ఒక రాత్రి జరిగితే చాలు—కేవలం 24 గంటలు గడిస్తేచాలు గడిస్తేచాలు—స్వాతంత్ర్య భానూదయం జరుగుతుంది.

దాదాపు రెండు శతాబ్దాలపాటు పారతంత్ర్యం గాఢాంధకారంలో గడిపిన పిమ్మట, మరి 24 గంటల లోపల స్వాతంత్ర్య కాంతి పుంజాలను చూడగలమని విశ్వసించడం కష్టమైన పనే!

అయినా, చీకటినుంచి వెలుగులోకి మనం అడుగిడుతున్న మాట నిజం.

చీకటికి అలవాటుపడిన కళ్ళకు వెలుగును చూడ్డం ఆదిలో కష్టమే కావచ్చు. కాని, బానిసత్వపు చీకటి దాదాపు ఒక శతాబ్దంనుంచి మనకు బాధాకరమైనందున, గత అర్ధశతాబ్దంలో అది అనుక్షణం మనకు దుస్సహమైనదిగా పరిణమించినందున స్వాతంత్ర్య భానూదయం మనకు మహాపర్వం కాగలదనడం నిస్సందేహం.

ఈ పర్వదినాన్ని సభలతో, సమావేశాలతో, ఉత్సవాలలో ఊరేగింపులతో, జరుపుకొనడం చాలదు. ఒక విషయాన్ని—ఒక అతి ముఖ్య విషయాన్ని—రేపు మనం మన హృదయాలపై హత్తించుకొనడానికి ప్రయత్నించాలి.

నేటివరకు దేశం మనది; ప్రభుత్వం మరొకరిది. నేటివరకు ప్రజలము మనము; ప్రభువులు మరొకరు. రేపటినుంచి దేశం మనదే; ప్రభుత్వం మనదే. రేపటి నుంచి ప్రజలము మనమే; ప్రభువులము మనమే.

మనకు కూడు తక్కువైనా, గుడ్డకరువైనా, మనం చదువుకు నోచుకొనక పోయినా, మందుకు చిక్కుపడినా— ఒక్క మాటలో —మనకు ఏది లోపమైనా, ఈనాటి వరకు మనం పరప్రభుత్వాన్ని నిందిస్తూ వచ్చాము. మనదేశ పరిపాలనా బాధ్యత పర ప్రభుత్వానిది కనక, జీవితావశ్యకాలకు లోపం లేకుండా చేయడం ఏ ప్రభుత్వానికైనా ప్రథమ బాధ్యత కనక, మన కష్టాలన్నింటికీ, మనక్లేశాలన్నింటికీ నేటివరకు మనం ప్రభుత్వాన్ని నిందించివుండడంలో ఏమీ తప్పు లేదుకూడా.

కాని, రేపటినుంచి ప్రజలమైనా, ప్రభుత్వమైనా అది మనం ఒక్కరిమే గనక, ప్రభుత్వ నింద ఆత్మనిందగానే పరిణమిస్తుంది.

రేపటినుంచి ఏమి తప్పు జరిగినా, అది మన తప్పే కాగలదు గనక, ఎట్టి లోపం లేకుండా అన్నింటిని చక్కబెట్టుకొనడం మనలో ప్రతి ఒక్కరి బాధ్యత.

నేటివరకు ప్రభుత్వమన్నా, దానితో సంబంధమన్నా, అది కేవలం పీడగా తోచింది. ప్రభుత్వోద్యోగి అత దెవడైనాసరే మనకు పీడాకరుడుగానే తోచారు.

ఈ భావనను రేపటినుంచి మనం మన మనోఫలకంపైనుంచి పూర్తిగా చెరిపివేయాలి.

ఇకమీదట ప్రభుత్వోద్యోగులు విజాతీయ ప్రభుత్వపు—నిరంకుశ ప్రభుత్వపు—ఏజెంట్లు కారు. వారు మన భృత్యులు, వారి విధి, మనకు సేవచేయడం; మన కర్తవ్యం—వారిచే సేవ చేయించుకోవడం.

విదేశీయ ప్రభుత్వానికి ఏజెంట్లు అయినందువల్లనే కాక, మన చేతలవల్ల కూడా మన దేశంలో ప్రభుత్వోద్యోగులలో పెక్కుమంది హృదయంలేని అవినీతి పరులైపోయారు. అంచేత స్వలాభాన్నికోరి వారి ప్రాపకాన్ని సంపాదించుకొనడంకోసం ముఖస్తుతిచెయ్యడం, ముడుపులను చెల్లించుకొనడం మొదలైన పాడుపనులను మానివెయ్యాలి. వారిని తృణీకరించడంగాని, ధిక్కరించడం గాని ఎంతమాత్రం తగదుగాని, వారికి లేనిపోని అధికృత నివ్వరాదు. వారు తమకు లేని అధికారాన్ని చెలాయించగోరితే, దాన్ని సహించక, అదే సమయంలో ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణలో వారితో సంపూర్తి సహకారాన్ని చెయ్యాలి.

ఇదివరలోవలె ఇకముందుకూడా భారతీయ ప్రభుత్వోద్యోగులు అసమర్థతకు, అవినీతికి, నిరంకుశత్వానికి ప్రపంచ ప్రఖ్యాతి నందగలవారైతే, అది మనకే కళంకం.

ఈ విషయాన్ని పూర్తిగా గుర్తించి, ఇందుకు అనుగుణంగా మనం వర్తిస్తేనే, మన దేశ పరిపాలన సరిగా సాగడమైనా, మన స్వాతంత్ర్యం సార్థక్యత గాంచడమైనా.

## తాజా వార్తలు

మద్రాసు, ఆగస్టు 13—

ఆనందోత్సవాల సందర్భంలో విడుదలచేసే ఖైదీలను, వారి స్వస్థలాలకు వెంటనే వెళ్ళడానికిగాను ప్రత్యేకంగా రైళ్ళలో ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులకు ప్రభుత్వంవారు తెలియజేశారట.

బటేవియా, ఆగస్టు 13—

ఆగస్టు 15 వ తేదీన ఇండియా, పాకిస్థాన్ డొమినియన్ ప్రభుత్వాల స్థాపన దినోత్సవం జరపాలని ఇండొనీషియన్ రిపబ్లిక్ మంత్రివర్గం నిన్న తీర్మానం చేసింది.

## కాశ్మీర్ భవితవ్యం

### రిఫరెండం అమలు జరగవచ్చు

న్యూఢిల్లీ, ఆగస్టు 11—

కాశ్మీర్ సంస్థానం ఇండియన్ డొమినియన్లో చేరాలా, పాకిస్థాన్ డొమినియన్లో చేరాలా అనే విషయం నిర్ణయించే నిమిత్తం రెఫరెండం అమలు జరపబడాలన్నసూచననుగురించి కాశ్మీర్ మహారాజా శ్రద్ధగా ఆలోచిస్తున్నారని ఇక్కడ అతి విశ్వసనీయవర్గాలద్వారా తెలియవచ్చింది.

తన సంస్థానం పాకిస్థాన్ డొమినియన్లో చేరడం కాశ్మీర్ మహారాజాకు ఎంతమాత్రం ఇష్టంలేదని ఈ వర్గాలవారే అంటున్నారు.

## కాశ్మీర్ ప్రధాని రామచంద్రకాక్

### పదవినుంచి విరమణ

శ్రీ నగర్, ఆగస్టు 11—

కాశ్మీర్ ప్రధాని శ్రీ రామచంద్రకాక్ రిటైరైనారు. సన్నిహిత రాజబంధువైన జనరల్ జనక్ సింగ్ కాశ్మీర్కు తాత్కాలిక ప్రధానిగా నియమించబడి, ప్రమాణం స్వీకరించారు.

నేటి మధ్యాహ్నం జనరల్ జనక్ సింగ్ ప్రధానిగా ప్రమాణం స్వీకరించడానికి కొంచెం ముందుగా శ్రీ రామచంద్రకాక్ రిటైరైనాడని వెల్లడి చెయ్యబడింది.

ఈ సందర్భంలో విపరీతమైన రాజకీయ పరిణామాలు రాగలవని భావించబడుతున్నది. త్వరలోనే రాజకీయ నిర్బంధితులందరు విడుదల చెయ్యబడతారని, ఇండియన్ యూనియన్లో చేరడం విషయమై కాశ్మీర్ సంస్థానం వైఖరిని గురించి ఒక ప్రకటన జరగగలదని రాజకీయవర్గాలలో విశ్వసింపబడుతున్నది.

కాశ్మీర్ నూతన ప్రధాని జనరల్ సింగ్కు పరిపాలనా వ్యవహారాలలోను, సైనికరంగాలలోను కూడా మంచిపేరు వున్నది.

## శ్రీనగర్లో "విమోచన దినోత్సవాలు"

శ్రీ నగర్, ఆగస్టు 11—

కాశ్మీర్ జాతీయమండలివారు, పండిట్ రామచంద్రకాక్ సంస్థాన ప్రధాని పదవినుంచి "తొలగించబడి"నందుకు సంతోష పూర్వకంగా నోడు నాడువారం "విమోచన దినోత్సవాల"ను జరిపారు.

నగరంలోని జాతీయమండలివారందరు, తమ తమ గృహాలను దీపాలతోఅలంకరించి, మతాబాలను బాణసంచాలను వెలిగించుకొన్నారు. నగరంలో అనేక ప్రాంతాలలోజాతీయ నినాదాలతో ఊరేగింపులు బయలుదేర దీయబడ్డాయి.

మద్రాసు, ఆగస్టు 12—

శ్రీ అలగప్పచెట్టియార్గారు "సర్" బిరుద విసర్జనచేస్తూ, వైస్రాయి లార్డ్ మౌంట్బాటెన్కు లేఖవ్రాశారు.

# కాంగ్రెస్ భవితవ్యం

## ఆర్థికసూత్రాలు ప్రాతిపదికగాగల రాజకీయపక్షం కాగలదని పండిట్ జవాహర్లాల్ నెహ్రూ వివరణ

### "సంస్థనే రద్దుచేయడం కల్లోల కారణం కాగలదు"

అలహాబాద్, ఆగస్టు 11—

కొన్ని వర్గాలలో భావించబడుతున్నట్టు కాంగ్రెస్ సంస్థనే రద్దుచేసినట్టయితే దేశంలో అప్పుడే తల యెత్తుతున్న అనేక అభివృద్ధి నిరోధకశక్తులు ప్రబలతరములై పోయి అరాజకం ప్రబలడానికి దారి తియ్యగలవని నేడిక్కడ అఖిలభారత కాంగ్రెస్ సంఘసభ్యుల సమావేశంలో పండిట్ నెహ్రూ స్పష్టం చేశారు.

నేటిమధ్యాహ్నం పండిట్ నెహ్రూ అఖిలభారత కాంగ్రెస్‌సంఘ కార్యాలయసభ్యుల సమావేశంలో 45 నిమిషాలసేపు ఉపన్యసించారు. ఇప్పుడింక స్వాతంత్ర్యం సిద్ధించిందిగనక ఈ మార్పు చెందిన పరిస్థితులలో కాంగ్రెస్‌సంస్థ అవలంబించవలసిన కార్యక్రమాన్ని గురించి ఆయన వారికి సంగ్రహంగా తెలియజేసినట్టు తెలుస్తున్నది.

కాంగ్రెస్ తనగమ్యస్థానమైన స్వాతంత్ర్యాన్ని సాధించిందిగనుక ఇంక కాంగ్రెస్‌సంస్థ రద్దుగావించబడాలని కొన్నివర్గాలలో బయలుదేరిన సూచనలకు పండిట్‌నెహ్రూ ఇలా సమాధానమిచ్చారని:"తెలుస్తున్నది. ఇప్పుడు కాంగ్రెస్‌అనుసరించగినవి. రెండు మార్గాలున్నవి: అది ప్రస్తుతం వున్న విధంగానే సామ్రాజ్యవాద ప్రతిఘటన శక్తుల సమైక్య సంస్థగా వుండనైనా వుండాలి లేదా కొన్ని ఆర్థిక, రాజకీయ సూత్రాలు ప్రాతిపదికగాగల పార్టీగా నైనా వుండాలి. కాలక్రమేణ కాంగ్రెస్ ఇప్పుడు నేను చెప్పిన విధానాలలో రెండవ దానిని అవలంబించవచ్చని వుంటుంది. కాని, కొన్ని వర్గాలవారు భావిస్తున్నట్టు కాంగ్రెస్‌సంస్థనే రద్దు చేసినట్టయితే అప్పుడే తలయెత్తుతున్న అనేక అభివృద్ధి నిరోధకశక్తులు ప్రబలతరములై పోయి దేశంలో అరాజకం ప్రబలడానికి దారితీస్తాయి.

"ఇంక, కార్మిక సమస్య: కార్మికుల శ్రేయస్సుకొరకే కాంగ్రెస్ సర్వదా పాటుపడుతున్నది. పరిస్థితుల అనుకూల్యాన్నిబట్టి వారు కోరే సౌకర్యాలు సమకూర్చబడగలవు."

### సుప్రీంకోర్టు స్థాపనవిషయమై ప్రధాన న్యాయమూర్తితో చర్చ

పండిట్ జవాహర్లాల్ నెహ్రూ నేటి ఉదయం ఢిల్లీ నుంచి విమానంలో ఇక్కడవచ్చి అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మిస్టర్ జస్టిస్ కమలాకాంతవర్మను కలుసుకొని ఆయనతో ఇండియా సుప్రీంకోర్టు స్థాపించబడవలసిన స్థలాన్ని గురించి, సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమించబడవలసిన వారిపేర్లను గురించి చర్చించాడని తెలుస్తున్నది.

పిమ్మట పండిట్ నెహ్రూ సర్ తేజ్ బహదూర్ సప్రూను కలుసుకొని ఆయనతోకూడా ఈ విషయాలనుగురించే చర్చించాడని తెలుస్తున్నది.

(యు. పి. ఐ.)

## ధనరూపంలో నష్టపరిహారం

### పూర్తిగా చెల్లించాలట!

### మంత్రులవద్దకు జమీందారుల రాయబారం

మద్రాసు, ఆగస్టు 12—

జమీందారీల రద్దు బిల్లును పరిశీలించడానికిగాను నియమింపబడిన మంత్రివర్గ ఉపసంఘంవారిని, ఆంధ్రదేశంలోని ఆయిదుగురు ప్రముఖ జమీందారులు కలుసుకొని, తమ అభిప్రాయాలను తెలియజేశారు.

రెండున్నరగంటలసేపు చర్చలు జరిగినవి. జమీందారులు ఇదివరకు ప్రభుత్వంవారికి ఇచ్చిన నివేదికమీదకూడా చర్చలు జరిగినవి.

మంత్రివర్గ ఉపసంఘంలోని ఈ క్రింది సభ్యులు ఆచర్చలలో పాల్గొన్నారు. ప్రధాని రెడ్డియార్, రెవిన్యూమంత్రి వెంకట్రావుగారు, ఆర్థిక శాఖ మంత్రి గోపాలరెడ్డిగారు, మంత్రి భక్తవత్సలం, న్యాయశాఖ మంత్రి డాక్టర్ సుబ్బరాయన్.

జమీందారీ రాయబారవర్గంలో ఈ క్రింది జమీందారులు ఉన్నారు. బొబ్బిలిరాజా, వెంకటగిరిరాజా, మీర్జాపూరురాజా, మునగాల జమీందారు, తెలప్రోలు జమీందారు, పిఠాపురం యువరాజా.

జమీందారులకు చెల్లించవలసిన నష్టపరిహారాన్ని గురించి చాలా సేపు చర్చలు జరిగినవి. మామూలుమీద జమీందారులకు స్వంతిహక్కులు ఉన్నవి గనుక, ప్రస్తుత మార్కెట్టు ధరల ప్రకారం పూర్తి నష్టపరిహారాన్ని చెల్లించవలసిందని పై జమీందారుల రాయబారవర్గంవారు కమిటీ వారికి తెలియజేశారు. అయితే నష్టపరిహారం ధనరూపంలో పుచ్చుకోవాలనే జమీందారీలు ఆశిస్తున్నప్పటికీ, ప్రస్తుతం పరిస్థితులనుబట్టి నష్టపరిహారం మొత్తంలో కొంత ధనరూపంగాను, మిగతది "బాండుల" రూపంతోనూ తీసుకోటానికి సిద్ధంగా ఉన్నామనికూడా పై రాయబారవర్గంవారు తెలియ జేశారట.

ఈ విషయాలను గురించి ఆలోచిస్తామని రివిన్యూమంత్రి సమాధానం చెప్పారని తెలుస్తున్నది.

## పెన్షనుల హెచ్చింపు

మద్రాసు, ఆగస్టు 13—

1921 నుంచి భారత జాతీయ కాంగ్రెసు జరిపిన పోరాటాలలో వారాసదానికిగాను ప్రభుత్వ ఉద్యోగాలకు రాజీనామాచేసిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రస్తుతానికి నెలకురు. 5/- ల లేక రు.6/-ల లేక రు. 8/- ల పెన్షను మాత్రమే ఇస్తున్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది కనక రు. 20/-ల కంటె తక్కువ పెన్షను ఇచ్చేవారికి రు. 20/- ల పెన్షను ఇవ్వాలని ప్రభుత్వంవారు నిర్ణయించారు.

## చంద్రనగరానికి స్వాతంత్ర్యం?

### పరస్పర విరుద్ధ ప్రకటనలు

### రెఫరెండం జరపవచ్చునని ఫ్రెంచి వలసశాఖా మంత్రి

పారిస్, ఆగస్టు 13—

ఫ్రెంచి ఇండియా శాసనసభాసభ్యుడు అరుణ చంద్రదత్తా నిన్నరాత్రి యీ క్రిందివిధంగా ప్రకటించాడని ఫ్రెంచివార్తా సంస్థ తెలుపుతున్నది:

"ఫ్రెంచి ఇండియాలోని చంద్రనగరం ఇండియన్ యూనియన్లో చేరడానికి సంపూర్ణ స్వాతంత్ర్యం యివ్వవలసిందని ఫ్రెంచిప్రభుత్వం వుత్తరువు చేసింది. ఈ మధ్య పారిస్‌నుంచి వెళ్ళిన ఫ్రెంచి ఇండియా గవర్నరు ఈ వుత్తరువు కొనిపోయాడు. చంద్రనగరానికి ఇవ్వబడే స్వాతంత్ర్యాన్ని ఎనమండుగురు ప్రతినిధులుగల సంఘానికి అప్పగించవలసిందని ఈ వుత్తరువులో పేర్కొనబడింది."

ఫ్రెంచి ఇండియాలోని చంద్రనగరానికి స్వాతంత్ర్యం యివ్వబడినదనే ప్రకటనకు ఆధారం లేదని నేడు అధికారవర్గాలవారు అంటున్నారు.

నేడు ఫ్రెంచి వార్తాసంస్థప్రకటనలో యీ క్రిందివిధంగా ప్రకటించబడింది:

"ఫ్రెంచి ఇండియానుంచి చంద్రనగరం విడిపోడానికి ఫ్రెంచి ఇండియాచట్టం సమ్మతించదు కాబట్టి, అరుణ చంద్రదత్తా చేసిన ప్రకటన నమ్మతగినందికాదు. చంద్రనగరానికి స్వాతంత్ర్యం యివ్వాలంటే, ఫ్రెంచి శాసనసభవారు ఆ విధంగా తీర్మానించాలి."

### ఫ్రెంచి వలసరాజ్యాల మంత్రి వివరణ

ఫ్రెంచి వలసరాజ్యాల మంత్రి మారియస్ మౌటెట్ నేడు యీ విధంగా ప్రకటించాడు :

"స్వాతంత్ర్యం కావాలని ఫ్రెంచి ఇండియాలో జరుగుతున్న ఆందోళనను అలక్ష్యం చెయ్యకూడని దైనప్పటికీ, ఈ ఆందోళన చాలా భాగం కమ్యూనిస్టువర్గాలచే జరుపబడుతున్నది.

"ఫ్రెంచి ఇండియా, ఇండియన్ యూనియను మధ్య భావిసంబంధ బాంధవ్యాలను గురించి ఏ ప్రతిపాదనైనా సరే పరిశీలించడానికి ఫ్రెంచి ప్రభుత్వం సమ్మతంగావుంది. ప్రజలు కోరే పక్షములో ఫ్రెంచి ఇండియాలో రెఫరెండం జరపడానికి ఫ్రెంచి ప్రభుత్వం సమ్మతించగలదు."

## మిత్రరాజ్యసమితి సెప్టెంబర్ సమావేశం

### భారత ప్రతినిధులకు మరల విజయలక్ష్మి నాయకత్వం

న్యూయార్క్, ఆగస్టు 12—

మాస్కోలోవున్న భారత రాయబారి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ సెప్టెంబర్లో జరుగగల మిత్రరాజ్యసమితి అసెంబ్లీ సమావేశానికి వెళ్ళనున్న భారత ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించగలదని నేటిరాత్రి అతి విశ్వసనీయంగా తెలియవచ్చింది.

భారత ప్రతినిధివర్గంలో సర్ మహారాజ్ సింగ్ కూడా సభ్యుడుగా వుంటాడు.

విజయలక్ష్మి పండిట్ ఈ సంవత్సరంకూడా మిత్రరాజ్యసమితి అసెంబ్లీలో పాల్గొనడానికి న్యూయార్క్‌కు రావాలని అభిప్రాయం ప్రకటించినట్టు ఇక్కడి భారతీయులు అంటున్నారు.

## ఆంథోనిపిళ్ళై డిటెన్షన్ రద్దు

మద్రాసు, ఆగస్టు 13—

మద్రాసు కార్మిక సంఘ అధ్యక్షులు మిస్టర్ ఆంథోనీ పిళ్ళైపై డిటెన్షన్ ఉత్తరువు రద్దుచేయబడింది. ఆయనపై ఈ మధ్య విధింపబడిన శిక్షపై అప్పీలు పరిష్కారమయ్యేవరకు ఆయనవిడుదల విషయమై ప్రభుత్వం ఆలోచించదు. జామీను దొరుకుతుందైతే ఆయన విడుదలకావచ్చు.

## మద్రాసు అసెంబ్లీ చేంబర్సుపై జాతీయ పతాక

మద్రాసు, ఆగస్టు 13—

నేడు ఉదయం అసెంబ్లీ చేంబర్సుపై భారత జాతీయ త్రివర్ణ పతాక ప్రతిష్ఠించబడింది. ఆ పతాక విప్పబడి రాత్రికి విద్యుద్దీపాలు పెట్టడానికి ఏర్పాటు చేయబడింది.

## బర్మా బియ్యం

మద్రాసు, ఆగస్టు 11—

బర్మానుంచి 7,227 టన్నుల బియ్యాన్ని తెస్తున్న ఎస్. ఎస్. జలజాతా అనే ఓడ ఆగస్టు 8 వ తేదీన కొచ్చిన్ హార్బరుకు వచ్చింది. ఈ బియ్యంలో 4,959 టన్నులు తిరువాన్కూరు సంస్థానానికి, 2,268 టన్నులు కొచ్చిన్ సంస్థానానికి కోటాగా నిర్ణయింపబడినవి.

1 వ పేజీ తరువాయి

## నైజాం నిర్ణయం

స్పష్టంగా ఈ లేఖలో వివరించారు.

ఈ దృష్టితోనే అఖిల భారత ప్రాముఖ్యత దృష్ట్యా భారతదేశానికి విషయంలో ఇండియన్ డొమినియన్‌తో సంధిచేసుకొనడానికి నిజాం ఇష్టపడ్డారు.

ఇరు పక్షాల సమ్మతిపై నిర్ణయించబడగల పైనిక బలాలను ఇండియా డొమినియన్ రక్షణకై ఇవ్వడానికి, ఇండియన్ డొమినియన్ విదేశాంగ విధానానికి అనుగుణంగా హైదరాబాదు విదేశాంగ విధానాన్ని రూపొందించుకొనడానికి నిజాం అమోదించారు. అయితే దురదృష్టవశాత్తు ఇండియా, పాకిస్థాన్ డొమినియనులమధ్య యుద్ధ ప్రారంభం కాగలపక్షంలో హైదరాబాదు తటస్థంగా వుండగలదనే షరతుకూడా ఈ సంధిలో వుండాలని ఈ లేఖలో నిజాం వివరించారు.

అయితే బ్రిటన్‌లోను, తదితర దేశాలలోను రాయబారులను నియమించుకొనే అధికారం హైదరాబాదుకే వుండగలదని కూడా ఈ లేఖలో నిజాం వివరించారు.

బ్రిటిష్ ప్రభుత్వంతో హైదరాబాదుకు సంబంధ బాంధవ్యాలను వివరిస్తూ ఈ రెండింటిలోను ఏదైనా బ్రిటిష్ కామన్‌వెల్తునుంచి విడిపోగల పక్షంలో ఈ సంధిని సవరించే హక్కులు హైదరాబాదు సంస్థానానికి ఉండగలదని ఈలేఖలో వివరిస్తూ నిజాం ఇలా పేర్కొన్నాడు.

"ఇండియా ఇండిపెండెన్సు చట్టం అమలులోనికి వచ్చినప్పటికీ దాదాపు 100 సంవత్సరాలకు పైగా ఎంతో సన్నిహితంగా వ్యవహరించినపిదప బ్రిటిష్ సామ్రాజ్యంనుంచి దాని కిష్టంలేకపోయినా హైదరాబాదు విడిపోవడానికి బ్రిటిష్ ప్రభుత్వం సమ్మతించగలదని నేను విశ్వసించజాలను."

ప్రస్తుతం నడుస్తున్న రాయబారాల సంగతి ముచ్చటిస్తూ, ఈ రాయబారాలలో ఇంతవరకు పురోభివృద్ధి కానరానందుకు అసంతృప్తిని వెల్లడిస్తూ నిజాం ఇలా వివరించారు:—

"దాదాపు 15 రోజులందాకా, ఆగస్టు 5 వ తేదీ దాకా హైదరాబాదు రాయబారవర్గం ఢిల్లీలోనే వున్న, యూనియన్ ప్రవేశ నియమావళిపై ముందు సంతకం పెట్టనిదే ఏ విషయాన్నిగురించియైనా చర్చించడానికి వీలులేదని ఇండియన్ డొమినియన్ ప్రతినిధులు నిష్కర్షగా చెప్పారు."

1946 మే 12 వ తేదీ నాటి మెమోరాండంలోను, 1943 జూన్ 3 వ తేదీ ప్రణాళికలోను వివరించబడి, కాంగ్రెస్, ముస్లింలీగులచేత ఆమోదించబడిన షరతులప్రకారం యూనియన్ ప్రవేశ నియమావళి ద్వారా లేక రాజకీయమైన సంబంధ బాంధవ్యాలను ఏర్పరచుకొనడానికి వీలుగా సంధిని చేసుకొనడానికి హైదరాబాదు సుముఖంగా వున్నదని హైదరాబాదు రాయబారవర్గం స్పష్టించేసింది.

యథాతీతి ఒడంబడికల విషయంలో పరిపాలన వ్యవహారాలు అల్లకల్లోలం కాకుండా వుండడానికై నిజంగా ఈ మార్గాన్ని భారతప్రభుత్వమే ప్రతిపాదించింది.

బేరార్ విషయంలో సర్వాధికారం నైజాందేనని ఆగస్టు 15 వ తేదీన పరిపాలనాధికారంకూడా నైజాంకే సంక్రమించడానికి న్యాయమైన హక్కు కలదని బ్రిటిష్ ప్రభుత్వం, భారత ప్రభుత్వ స్వదేశ సంస్థానాల శాఖ కూడా నిష్కర్షగా ఆమోదించాయి. అయినప్పటికీ, రాయబారాలు జరుపవలసిన అగత్యం లేదని ఇండియా డొమినియన్ భావించింది.

ఇండియన్ డొమినియన్లో హైదరాబాదు చేసుకొనవలసిన సంధిలో మరికొన్ని విషయాలు కూడా వుండాలని, అందులో సుంకాల సమస్య ఒకటని వివరిస్తూ, ప్రస్తుతపు చిక్కులను దాటడానికై ఇరుపక్షాలు శ్రద్ధవహించినట్టయితే విలంబన జరగకుండానే సంధి జరగడానికి అవకాశం లేకపోలేదని ఈ లేఖలో నిజాం వివరించాడు.

తాను అనుసరించదలచిన వైఖరిని, రహస్యంగా వుంచుకొనవలసిన అవసరంలేదని, సంస్థానంలోని ప్రజలు, సంస్థానం వెలుపలివున్నవారు కూడా తన వైఖరి విస్పష్టంగా తెలుసుకోడానికి వీలుగా ఈ లేఖను ప్రకటించడానికి తనకు అధికారం కలదనికూడా ఈ లేఖలో నిజాం వివరించాడు.

ఈ లేఖలో వివరించబడిన ప్రకారం రాయబారాలు సాగుతున్నట్టుకూడా నేడు హైదరాబాదు ప్రభుత్వంనుంచి ఒక ప్రకటనలో విశదీకరించింది.

## స్టేట్ కాంగ్రెస్‌ను అణచడానికి నిజాం సన్నాహం

### శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారి వివరణ

మద్రాసు, ఆగస్టు 13—

"హైదరాబాద్ ప్రజలు రాజీ లేనంగా మేల్కొన్నారు. వారిపై ఎంతనిరంకుశత్వం సాగినా, స్వీయశక్తితోనే తమలక్ష్యాన్ని సంపాదించుకొంటారు" అని హైదరాబాద్ స్టేట్‌కాంగ్రెస్ కార్యనిర్వాహకవర్గ సభ్యులు శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు నిన్న సాయంకాలం పీపుల్స్‌పార్కు స్టేడియంలో మద్రాసు ఆంధ్రజిల్లా కాంగ్రెస్ సంఘంవారు జరిపిన సభా సందర్భంలో ఉపన్యసించారు. శ్రీ ఎం. కె. వి. రెడ్డిగారు అధ్యక్షత వహించారు.

హైదరాబాద్ సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వస్థాపన, హైదరాబాద్ ఇండియన్ యూనియన్‌లో చేరడం స్టేట్ కాంగ్రెస్ ప్రధానలక్ష్యాలని శ్రీ రామకృష్ణరావుగారన్నారు. సంస్థానంలోని సత్యాగ్రహోద్యమం అహింసాత్మకసహాయనిరాకరణాత్మకంగా సాగించగలదని ఆయన అన్నారు.

హైదరాబాద్ పాకిస్తాన్లో చేరడం చేరితే వినాశం తప్పదని అన్నారు.

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌వారు ఆగస్టు 15 వ తేదీనాడు ఇండియా జాతీయపతాకాను స్థాపించ దలచుకొన్నారని ఆ సమయంలో ప్రభుత్వంతో ఘర్షణ సంభవించవచ్చునని అన్నారు.

భౌగోళికంగాను, చారిత్రకంగాను, భాషాపరంగాను హైదరాబాద్ పాకిస్తాన్‌లో చేరడంకాని, స్వతంత్రంగా వుండడంకాని అసంభవమని హైదరాబాద్ ఇండియన్ యూనియన్లో చేరేటట్లు

## డొమినియనుతో సంస్థానాల చేరిక

### సరే ప్రలకు కొత్తగా నష్టమేమీ లేదు

### బరోడా దివాను అభిభాషణ

బరోడా, ఆగస్టు 11—

నేటి సాయంకాలం బరోడా దివాన్ సర్ బి. ఎల్. మిత్తర్ బరోడా రేడియోనుంచి ప్రస్తుత దేశపరిస్థితులు, వాటివలన ముఖ్యంగా భారత సంస్థానాలలో రాగల పరిణామాలను గురించి ప్రసంగించారు.

బరోడా మహారాజు ఇండియన్ రాజ్యాంగపరిషత్తులో చేరడానికి నిశ్చయించిన ప్రథమ నరేంద్రుడని, బరోడా ప్రజలకు ఇండియన్ యూనియన్లో కూడా పౌరస్వత్వంవున్నదనీ చెప్పారు.

పిమ్మట, స్వతంత్ర ఇండియా రాజ్యాంగ చట్టం ప్రసక్తితెచ్చి యిలా అన్నాడు:

"స్వతంత్ర ఇండియా రాజ్యాంగచట్టం బ్రిటిష్ ఇండియాకు మాత్రమే వర్తిస్తుంది. రాజ్యాంగ నిర్మాణరీత్యా ఆగస్టు 15 వ తేదీన సంస్థానాలు స్వాతంత్ర్యాన్ని పొందగలవు. కాని, ఈ రోజులలో ఇండియాలోగల 565 సంస్థానాలు వేర్వేరుగా స్వాతంత్ర్యం కలిగివుండడం దుస్సాధ్యమనేది స్పష్టం."

అందుచేత, ఈ సంస్థానాలు ఇండియన్ డొమినియనులు రెండింటిలో దేనిలోనో ఏదో ఒకదానిలో చేరాలని కోరబడింది.

"సంస్థానాలు డొమినియన్ ప్రభుత్వంతో చేరడానికిగల నిబంధనావళి ప్రకారం, సంస్థానాలకు చెందిన మూడు అంశాలుమాత్రం డొమినియన్ ప్రభుత్వం అధికారంలో వుండగలవు. అవి రక్షణ, విదేశ వ్యవహారాలు, రాకపోకల సాధనాలు.

"బ్రిటిష్ పరిపాలనలో సంస్థానాలకు మూడు శాఖలపై ఎన్నడూ కంట్రోలు లేదు అందుచేత, వీటిని డొమినియన్ ప్రభుత్వం కారంలో వుంచడంవలన ఏ సంస్థానానికీ [illegible] కొత్తగా పోయేదేమీలేదు. పైగా, రెండు డొమినియనులకు దూరమైపోవడంవలన దుర్భర యేర్పడగలదు కూడా."

ప్రస్తుత పొత్తొడంబడికలను ఇప్పట్లో మార్చరాదనే ఒడంబడిక అవసరాన్ని గురించి వివరిస్తూ ఆయన యిలా అన్నారు :

"సంస్థానాలలో ప్రస్తుత ఆర్థిక పరిస్థితి విషమం కాకుండా వుండాలంటే బ్రిటిష్ యాతోగల ఒడంబడికలు ఈ సమయంలో మార్చ చెయ్యరాదు. వీటిని మార్చడం చాలా చిక్కు కూడినపని. ఇండియా విభజన, ప్రదానం ఈ అత్యవసర కార్యకలాప సంస్థానాల ఒడంబడికలను మార్చటోతే గోళం రాగలదు."

బ్రాడ్‌కాస్టు ప్రసంగంముగిస్తూ, డొమినియనుతో ఒక సంస్థానం చేరతంబట్టి రాజ్యాంగ పరిషత్తుచేసిన చట్టానికి కట్టుబడివున్నట్టు కాదన్నారు.

## పండిట్ నెహ్రూకు కనకదండంబహూకరణ

మాయవరం, ఆగస్టు 11—

ఇండియన్ డొమినియన్ ప్రథమ ప్రధాన మంత్రి పండిట్ జవాహర్లాల్ నెహ్రూకు రు. 15,000 లు విలువచేసే నవరత్నఖచిత కనకదండాన్ని శ్రీ అంబాలావన దేశిక స్వామిగళ్ (తంజావూరుజిల్లా) బహూకరింపనున్నట్టు, ఈ బహూకరణ స్వీకరణకు పండిట్ నెహ్రూ అంగీకరించినట్టు నేడు అధికారికంగా ప్రకటించబడింది.

బహూకరణ మహోత్సవం ఆగస్టు 14వ రాత్రి 11-5 గంటలకు న్యూఢిల్లీలో [illegible] పరిషత్తు సభలో జరుగుతుంది. [illegible] లతో ఈ కనకదండాన్ని రాజ్యాంగపరిషత్తీసుకొనిపోతారట.

చేయడం ప్రజల కర్తవ్యమని అన్నారు.

## స్టేట్ కాంగ్రెస్‌పై తిరిగి నిషేధం సంభవం

స్టేట్ కాంగ్రెస్‌పై నిషేధం మరల విధింపబడవచ్చునని ఆయన అన్నారు.

హైదరాబాదు హిందువులు ఇతర ప్రాంతాలకు వలసపోవడం పెరిగితనాన్ని సూచించినప్పటికీ దానికి తగిన కారణాలు లేకపోలేదని, ముఖ్యంగా వ్యాపారస్తులు, స్త్రీలు చాలా భయపడుతున్నారని అన్నారు. హిందువులపై దౌర్జన్యం జరుపడానికి హైదరాబాద్‌లోని ముస్లింలీగ్ పార్టీ, గూండాలను నియమిస్తున్నదని అన్నారు.

హిందువులు ప్రతిహింసకు పూనుకోరాదని దీనివల్ల ప్రభుత్వానికి అలుసుఇచ్చినట్టు కాగలదని ఇకమీద హైదరాబాద్ ప్రభుత్వం అక్కడి వార్తలను అణచివేస్తుంది గనుక, వెలుపలి పత్రికలు కాంగ్రెస్‌వారు సహకరించాలని కోరారు.

నిజాం ప్రభుత్వం ఉన్నతోద్యోగాలలో నూటికి ఐదుమంది హిందువులే నియమింపబడుతున్నారని, ఉర్దూభాషను ప్రోత్సహిస్తూ మాతృభాషలను అణచివేస్తున్నారని అన్నారు. తర్వాత శ్రీ గర్లపాటి లింగయ్యనాయుడుగారు ప్రసంగించారు.

సభ ప్రారంభంలో శ్రీ వి ఎన్ ఘటిరాజంగారు సభ్యులకు స్వాగతమిచ్చారు. శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ప్రసంగిస్తూ, బ్రిటిష్ ప్రాంతీయ పత్రికలు హైదరాబాద్ ప్రజలకు చేసిన సేవను ప్రశంసించారు. ఇకమీదకూడా అలాగే సేవ చేయాలని అభ్యర్థించారు.

శ్రీ వావిలాల రామకృష్ణయ్యగారి అభివందనాలతో సభ ముగిసింది.

## హైదరాబాద్ ప్రజలకు విస్తృతాధికారాలు

### త్వరలో ప్రభుత్వ ప్రకటన

(మన విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 12—

హైదరాబాద్ ప్రభుత్వం నూతనంగా ఉపక్రమించనున్న రాజ్యాంగ సంస్కరణలలో ప్రజలకు విస్తృతాధికారాలు ఇవ్వాలని పర్యాలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయమై ప్రభుత్వం త్వరలో ప్రకటన చేయనున్నదట.

# ప్రధాని అట్లీ విరమిస్తాడా?

## అంతరంగిక కలతల కారణంగా బ్రిటిష్ లేబర్ ప్రభుత్వం పూర్తిగా పునర్నిర్మాణం కాగల సూచనలు

లండన్, ఆగస్టు 12—

బ్రిటన్ ఆర్థికదుస్థితిని తొలగించడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమం మొత్తంమీద పార్లమెంటు సభ్యుల ఆమోదం పొందనిపక్షంలో రేపటితో ప్రారంభంకాగల ఆరువారాల పార్లమెంటు విశ్రాంతికాలంలోను ప్రస్తుతపు మంత్రి వర్గంలో పెక్కు ముఖ్యమైన మార్పులు చెయ్యకతీరని పరిస్థితి ఏర్పడ వచ్చునని రాయిటర్ విలేఖర ఫ్రేజర్ వైటన్ వ్రాస్తున్నాడు.

వచ్చే ఆరువారాలలోను రాజకీయ పరిణామం ఈ విధంగా వుండగల దని జోస్యం చెప్పడానికైనా అవకాశంలేదని గుర్తిస్తానే, అశాంతి వాతావరణంలో పార్లమెంటు విరామం తీసుకొంటున్నది.

లేబర్‌పార్టీ సభ్యుల ఆందోళనఫలితంగా కళవళపడ్డ అట్లీ, బెవిన్ ప్రభృతులు కొత్తగా విషమపరిస్థితి ఏర్పడేపక్షంలో దాని నెదుర్కొనడానికి మంత్రి వర్గం చెయ్యదగు ఎట్టి నిర్ణయాలకైనా సిద్ధంగా వున్నారు.

రెండు సంవత్సరాలక్రితం లేబర్‌పార్టీ అధికారంలోకి వచ్చినపిదప ఒకేసారి మంత్రివర్గం లోను, వెలుపలకూడా పార్టీసభ్యులనుంచి ప్రధాని మిస్టర్ అట్లీ తొలిసారిగా తీవ్రమైన ఒత్తిడి నెదుర్కొన వలసిన పరిస్థితి ఏర్పడింది.

అన్నిటికంటె విపరీతంగా కనిపిస్తున్నది మిస్టర్ అట్లీనాయకత్వం విషయం. సమస్తవిషయంలో ఆశేపించక పోయినప్పటికీ, నాయకునికి వుండవలసిన ఆర్భాటం, హుందా మొదలైనవి లోపించినవని కొంతమంది మిస్టర్ అట్లీని విమర్శిస్తూ వచ్చినప్పటికీ, మొత్తంమీద ఈయనను మరొక పదవికి మార్చాలనిగాని, ఆయనస్థానే మరొకరిని ప్రధానిగా నియమించాలనిగాని ఎవరూ ఆందోళన చేస్తున్న సూచనలు ఏమీ కానరావు.

"అట్లీని తొలగించాలి అంటూ లేబర్‌పార్టీలో సభ్యులు కొందరు ప్రతిపాదించనున్నారనే వదంతులు ఇటీవల జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశాలలో అందించబడ్డాయి.

గత 15 సంవత్సరాలనుంచి లేబర్ పార్టీలో మిస్టర్ అట్లీ అత్యున్నతమైన స్థానాన్ని ఆక్రమించుకొన్నారు. పలుకుబడిగల అనేకమంది లేబర్‌పార్టీ ప్రముఖులలోని అన్నివర్గాలవారికి కూడా నిరాడంబరజీవనులైన మిస్టర్ అట్లీ ప్రధాన మంత్రిత్వం సమ్మతమయ్యింది.

ఈయనలోని యీ విశేషం రాబోయే కొలది రోజులలో అగ్నిపరీక్షకు నిలవగలదో లేదో చూడవలసివుంది.

### బెవిన్ ప్రధాని కాగలడా?

ఒకవేళ మిస్టర్ అట్లీని మరొకపదవికి మార్చవలసి సంభవిస్తే, ఇక ప్రధాన మంత్రిత్వానికి తగినవాడైన వ్యక్తి విదేశాంగమంత్రి మిస్టర్ ఎర్నెస్ట్ బెవిన్ ఒక్కడే కనిపిస్తున్నాడు. లేబర్ పార్టీ ప్రముఖులలో పెక్కుమందికి ఈయనపట్ల ఇష్టంవుంది. ట్రేడ్ యూనియన్ నాయకుల తోడ్పాటుకూడావుంది. అయితే కొన్ని వర్గాలవారికి మాత్రం ఈయన నాయకత్వం అంగీకారం గాకమానదు.

ఇంకా మంత్రివర్గంలోని ప్రముఖులు మిస్టర్ హెర్బర్ట్ మారిసన్, డాక్టర్ హ్యూ డాల్టన్ మొదలైనవారు అట్లీస్థానే బెవిన్ నియామకాన్ని బలపరుస్తారు.

లేబర్‌పార్టీలోను, మంత్రివర్గంలోను పెక్కుమంది ప్రతిభావంతులు కలరవి, అయితే అట్టివారి ప్రతిభ సక్రమంగా వినియోగం కావడంలేదని, కొన్ని సందర్భాలలో అది నిష్ప్రయోజకమై పోతున్నదనీ పార్టీలోని సభ్యులు అనేకులు అభిప్రాయపడుతున్నారు.

పార్టీలోని సమర్థులైన యువకులను మంత్రివర్గంలో ప్రవేశపెట్టి, కొంతమంది మంత్రులను ఇంకా వారికి అధికంగా సముచితంకాగల పదవులలో నియమించనగునని వీరు ఆశపడుతున్నారు.

బెవిన్ తప్పితే, మంత్రివర్గంలో ఇక ముఖ్యంగా ఎన్నదగిన వ్యక్తి సర్ స్టాఫర్డ్ క్రిప్స్. సర్ స్టాఫర్డ్ కు పేషకాపులలో విశిష్టత వున్నప్పటికీ, ప్రజాసామాన్యంలో తన నాయకత్వంపట్ల జాజ్వల్యమానమైన విశ్వాసోత్సాహాలను ప్రదీప్తంచేసే శక్తి లేనందున ఆయన నాయకుడు కాగలడనే నమ్మిక పెక్కుమందికి లేదు. అయితే ఈయన సమర్థుడనే భావం అనేకులకు కద్దు. కాగా యుద్ధకాలంలో ఒకప్పుడు నాయకుడుకాగల అవకాశం కలిగినట్లే ఇప్పుడుకూడా ఏదో ఒక విశేషసంఘటన తిరిగి జరగవచ్చు.

# మిస్టర్ జిన్నాకు ఖాయిదే ఆజాం బిరుదు

## పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తుచే ఆమోదం

కరాచీ, ఆగస్టు 12—

మిస్టర్ జిన్నాను "ఖాయిదే ఆజాం" అని సంబోధించాలని పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తులో జరిగిన చర్చలో, "ఖాయిదే ఆజాం"అని జిన్నాను సంబోధించాలంటూ జోగేంద్రనాథ్ మండల్ చేసిన వాదనను అబ్దుల్ మసూద్ అహమ్మద్, నూర్ అహమ్మద్, మాలిక్ ఫిరోజ్‌ఖాన్ నూన్, మియాన్ ఇఫ్తిఖరుద్దీన్‌లు బలపరచారు.

ఇంమీద పాకిస్థాన్ రేడియో ప్రకటనలలో మిస్టర్ గాంధీని "మహాత్మాగాంధీ" అనాలనీ, హిందూస్థాన్ రేడియో ప్రకటనలలో మిస్టర్ జిన్నాను "ఖాయిదే ఆజాం జిన్నా" అనాలనీ ఇఫ్తిఖరుద్దీన్ అన్నారు.

ఈ ప్రతిపాదన వోటుకు పెట్టగా ఆమోదించబడింది.

### పాకిస్థాన్ రేడియో

న్యూఢిల్లీ, ఆగస్టు 11—

పాకిస్థాన్ రేడియో ఆగస్టు 15 వ తేదీకి పని ప్రారంభించడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

# బ్రిటన్ ఆర్థిక దుస్థితి

## సర్వీసుల సప్లైలబిల్లుకు తిరిగి కామన్స్ ఆమోదం

లండన్, ఆగస్టు 12—

కామన్సుసభ, మొత్తంమీద 18 గంటల 18 నిమిషాలపాటు చర్చించిన పిమ్మట, బ్రిటన్‌కు సన్నిహితమైన ఆర్థికదుస్థితి నెదుర్కొనగలగదగు ప్రత్యేకాధికారాలకోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సప్లయిల, సర్వీసుల బిల్లును మూడవసారి చర్చ జరిగిన సందర్భాన నేడు ఆమోదించింది.

బిల్లులో ఏ క్లాజుకు పత్రికనుగాని, పుస్తకాన్నిగాని, కరపత్రాన్నిగాని ప్రచురణ నిషేధించే అధికారం వుండరాదంటూ లిబరల్ పక్ష నాయకుడు మిస్టర్ క్లెమెంట్ డేవిస్ ప్రతిపాదించిన సవరణను ప్రభుత్వం ఆమోదించింది.

మూడవసారి చర్చలో బిల్లుకు అనుకూలంగా 178 వోట్లు, వ్యతిరేకంగా 73 వోట్లు వచ్చినవి. ప్రభుత్వం తరఫున చర్చకు ప్రతిపాదనచేసిన అటార్నీ జనరల్ సర్ హార్ట్‌లీ షాక్రాస్ 1945 లో యుద్ధకాల పరిస్థితులనుంచి, శాంతికాల పరిస్థితులకు అనుగుణంగా దేశంలో మార్పులు గొనిరావడంకోసం ఈయబడిన అధికారాలు, ప్రస్తుత విషమపరిస్థితి నెదుర్కొనడానికి అనువర్తింపగలవా లేవా అనేవిషయమై ఉత్పన్నమైన సందేహాలను ఈ బిల్లు నివృత్తి చేస్తున్నదని అన్నాడు.

1945 చట్టంలోని విస్తృతాధికారాలు ప్రస్తుత ఆర్థికక్లిష్టపరిస్థితి నెదుర్కొనడానికై గైకొనదగు చర్యల సందర్భాన అవసరమైతే వినియోగించుకొనబడగలవని పార్లమెంటును స్పష్టపరచ గోరుతున్నామన్నాడు.

బిల్లు ప్రజాస్వాతంత్ర్యాన్ని నిరోధించగలదని కన్సర్వేటివ్ ప్రతిపక్షంవారు సూచిస్తున్నారని, ప్రతిపౌరుడు స్త్రీగాని, పురుషుడుగాని పూర్తిగా జీవితంలోని సమగ్రావకాశాల ననుభవించగలగడానికే బిల్లు తోడ్పడగలదనీ ఈయన అన్నాడు.

బిల్లులోని ఒకక్లాజులో ప్రజల సాధన సంపదలు మొత్తం ప్రజానీకపు అభ్యుదయానికి వినియోగపడేటట్లు చెయ్యడమే బిల్లు లక్ష్యం అన్న మాటలను తొలగించవలసినదిగా కన్సర్వేటివులు ప్రతిపాదించిన సవరణపై అయిదుగంటలసేపు తీవ్రచర్చ జరిగింది.

278 వోట్లు వ్యతిరేకంగాను, 136 వోట్లు అనుకూలంగాను రావడంతో ఈ సవరణ వీగిపోయింది.

నిన్నటి చర్చలో చర్చిల్ షాక్రాస్‌ల మధ్య వాగ్యుద్ధం జరిగి చర్చకు జీవం పోసింది. చర్చిల్ రాత్రివేళ నియంతలను, గెస్టాపోనుగురించి భయపడుతూ వుంటాడని సర్ హార్ట్లీ అనగా, చర్చిల్ లేబర్‌పార్టీవారి ఉద్యోగాలే పెక్కుమందిని ఆకర్షిస్తున్నవని సర్ హార్ట్లీ షాక్రాస్‌కు ఉద్యోగమివ్వడం ప్రభుత్వానికి అంత మంచిపనికాదని ఎత్తిపొడిచారు.

యుద్ధకాలపు రక్షణ నిబంధనలను శాంతికాలానికికూడా అనువర్తింపడంకోసం చెయ్యబడిన 1945 చట్టం ఇప్పటికీ ఆచరణలో వున్నదని నిరూపించే వాక్యాలస్థానే మరొక పేరాను చేర్చమని ప్రతిపక్షంతరఫున మిస్టర్ జేమ్సు రీడ్ ప్రతిపాదించిన సవరణ కూడా వీగిపోయింది.

బిల్లులోని సెక్షన్ ఒకటిలో ఉదహరించబడ్డ ప్రజల సాధన సంపదలు అన్ని, వారి యోగక్షేమాలకు అనుగుణంగా ఉపయోగపడేటట్లు చెయ్యడమే బిల్లు లక్ష్యం." అన్న మాటలను తొలగించమని ప్రధాన సవరణను చర్చిల్ ప్రతిపాదించారు. దీనిపైనే అయిదు గంటలసేపు చర్చజరిగింది.

బ్రిటన్‌లో ఏ ప్రభుత్వం ఇట్టి ప్రతిపాదన చెయ్యలేదని, శత్రుసేనలు వచ్చి పైబడిన సమయంలోగాని ఇట్టి చర్యకు అవసరం లేదని మిస్టర్ చర్చిల్ అన్నాడు.

ఇది ప్రభుత్వాన్ని తమ ఇష్టవచ్చినట్లు తెరవెనుక వుండి ఆడిస్తున్న కమ్యూనిస్టులను, తీవ్రవాదులను తృప్తిపరచడంకోసమే నిర్దేశింపబడిందన్నాడు. ఇంతకంటె కోరదగినదైనది మరొకటి లేదని ఏదో దురూహతోనే ఇది ప్రవేశపెట్టబడిందని అన్నాడు.

మిస్టర్ చర్చిల్‌కు సర్ హార్ట్లీషా క్రాస్ సమాధానమిస్తూ వ్యక్తుల ఆస్తులను, భాగ్యాన్ని ప్రభుత్వం వశపరుచుకొంటుం దేమో నని ప్రతిపక్షంవారు భయపడుతున్నారని, ప్రస్తుతం దేశం అనేక విధాల చిక్కుపడుతూ వున్న పరిస్థితిని పురస్కరించుకొని తమ పార్టీ ప్రయోజనాలను సాధించడానికి ప్రతిపక్షానికి ప్రభుత్వం అవకాశ మివ్వదనీ అన్నాడు.

### వచ్చే ఆదివారం చర్చిల్ బ్రాడ్‌కాస్ట్

#### అట్లీకి సమాధానంగా

బ్రిటన్ పరిస్థితిపై ప్రధాని మిస్టర్ అట్లీ గత ఆదివారం రేడియోలో బ్రాడ్‌కాస్ట్ చేసిన ప్రకటనకు వచ్చే ఆదివారం తన సమాధానాన్ని రేడియోలో బ్రాడ్‌కాస్ట్ చేస్తాడని తెలుస్తున్నది.

### ఆదాయపు పన్నుల చట్టంలో మార్పులు

న్యూఢిల్లీ, ఆగస్టు 12—

1947 వ సంవత్సరం భారత స్వాతంత్ర్య చట్టంలోని 9 వ సెక్షన్ వల్ల సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, ఆదాయపుపన్నులకు సంబంధించిన విషయాలను గురించి గవర్నర్ జనరల్ కింది ఉత్తరువును జారీచేశారు.

(1) ఈ ఉత్తరువును 1947 వ సంవత్సరం ఇండియా ఇండిపెండెన్స్ (ఆదాయపు పన్నులకు సంబంధించిన విషయాలు) ఆర్డర్‌గా వ్యవహరించాలి.

(2) ఈ వుత్తరువుని వెంటనే అమలులోనికి వస్తుంది.

### సింధు అసెంబ్లీ ముస్లింలీగు పార్టీ

కరాచీ, ఆగస్టు 10—

సింధు అసెంబ్లీలోని ముస్లింలీగ్‌పార్టీ సభ్యుల సమావేశం ఆగస్టు 15 వ తేదీన జరుగుతుంది. అనాడు పార్టీనాయకుడు ఎమ్. వి. ఖుహ్రూను, తదితర మంత్రులను ఎన్నుకొంటారట.

సింధు మంత్రివర్గంలో మార్పులు జరగాలని, సింధు మంత్రివర్గ సభ్యులను తగ్గించాలని చాలామంది పట్టుపడుతున్నారని తెలుస్తున్నది.

# "మీకు శుభం కలుగుగాక!"

## ఇండియా, పాకిస్థాన్‌లకు ట్రూమన్ సందేశాలు

వాషింగ్టన్, ఆగస్టు 12—

ఇండియా, పాకిస్థాన్ డొమీనియనులు యేర్పడనున్న సందర్భంగా ప్రెసిడెంట్ ట్రూమన్ గవర్నర్స్ జనరలు యిద్దరికీ సందేశాలు పంపుతూ, అమెరికా ఈ రెండు డొమీనియనుల సౌభాగ్యాన్ని కోరుతున్నదనీ, వీటిపట్ల అమెరికా సానుభూతితో సహకారం చూపగలదని వాగ్దాన మిస్తున్నాననీ అన్నాడు.

లార్డ్ మౌంట్‌బాటెన్‌కు ప్రెసిడెంట్ ట్రూమన్ పంపిన సందేశం పాఠమిది:

ఈ చరిత్రాత్మక సమయంలో మీకు, ప్రధానమంత్రి పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు, ఇండియా డొమీనియన్ ప్రజలకు అమెరికన్ ప్రభుత్వ, ప్రజల హృదయపూర్వకాభివందనాలు.

సర్వస్వతంత్ర రాజ్యాల ప్రపంచ సమ్మేళనలోకి మేము ఉన్నత ప్రతిపత్తి పొందిన భారతదేశాన్ని ఆహ్వానిస్తున్నాము. కొత్త డొమీనియన్‌పట్ల మేము సుహృద్భావం, మైత్రి కలిగివుండగలమని హామీయిస్తున్నాను.

"ప్రపంచ శాంతిస్థాపనకేమి, ప్రపంచ ప్రజల అభివృద్ధికేమి ఇండియా సంకల్పించగలదనే మా విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తున్నాను. పరస్పర విశ్వాసం, గౌరవాదరణలు గల ప్రపంచరాజ్య సమ్మేళనను స్థాపించాలనే కృషిలో ఇండియా ప్రపంచ రాజ్యాలలో అగ్రతాంబూలం పొందగలదని కూడా ఆశిస్తున్నాము.

"ఇండియా అనేక విషమ సమస్యలను ఎదుర్కొంటున్నది. కాని, దానికిగల సాధన సంపత్తులు అశేషం. ఇండియన్ ప్రజలు, నాయకులు తమ సమస్యల నెదుర్కోగలవారని నా విశ్వాసం.

"మహత్తర భారతజాతితో అమెరికా నిరంతరం మైత్రిగావుండగలదు. గతంలోవలెనే భావిలో కూడా ఈ మైత్రి అంతర్జాతీయ వ్యవహారాలలో ఫలప్రదమైన సహకారం పొసగించగలదని హృదయపూర్వకంగా ఆశిస్తున్నాను."

### పాకిస్థాన్‌కు సందేశం

మిస్టర్ జిన్నాకు ప్రెసిడెంట్ ట్రూమన్ యీ క్రింది సందేశం పంపించారు:

"కొత్త డొమీనియనుగా పాకిస్థాన్ వెలసిన ఈ శుభసమయంలో అమెరికన్ ప్రజల తరఫున మీకు, మీ ద్వారా ప్రధానమంత్రి లియాకత్ అలీఖాన్‌కు, పాకిస్థాన్ ప్రజలకు హృదయపూర్వకాభివందనలు తెల్పుతున్నాను. ఈ శుభముహూర్తాగమనానికై అచంచల కార్యదీక్షతో పనిచేసిన మీపై, ఇతర పాకిస్థాన్ నాయకులపై, పాకిస్థాన్ ప్రజలపై గురుతర బాధ్యత కలదు.

"పాకిస్థాన్‌పట్ల అమెరికాకు మైత్రి, సుహృద్భావాలు కలవని నేను హామీయిస్తున్నాను. మీతో చిరకాలం సన్నిహితసంబంధబాంధవ్యాలు యేర్పడాలని అమెరికన్ ప్రభుత్వం, ప్రజలు కోరుతున్నారు. పాకిస్థాన్ ప్రజలు సత్వరాభివృద్ధి పొందాలనీ, అది మానవాభ్యున్నతికై ప్రపంచ వ్యవహారాలలో పాల్గొనాలనీ సంతోషపూర్వకంగా కోరుతున్నాము."

# ఇండొనీసియా వాదన వినడానికి భద్రతాసంఘం సముచిత నిర్ణయం: డాక్టర్ షారియర్ ఉపన్యసించగలడట

లేక్‌సక్సెస్, ఆగస్టు 13—

డచ్ ఇండొనీసియన్ వివాదంపై జరుగుతున్న చర్చలలో ఇండొనీసియా వాదం వినడంకోసం రిపబ్లిక్ ప్రతినిధులకు అవకాశమివ్వడానికి భద్రతా సంఘసభ నిన్నరాత్రి నిర్ణయించింది. ఈ నిర్ణయానికి అనుకూలంగా ఎనిమిది రాజ్యాలు, వ్యతిరేకంగా మూడురాజ్యాలు వోటు చేశాయి. వ్యతిరేకంగా వోటు చేసినవి బ్రిటన్, బెల్జియం, ఫ్రాన్సు.

ఇండొనీసియా స్వతంత్రరాజ్యం కానికారణాన భద్రతాసంఘసభలో ఇండొనీసియన్ ప్రతినిధులకు ప్రవేశమివ్వరాదని వాదించిన డచ్ ప్రతినిధి డాక్టర్ ఫాన్‌క్లెఫెన్స్ సభ నిర్ణయాన్ని తుదకు ఆమోదించాడు.

తమ వాదాన్ని వినిపించడానికి వచ్చిన డాక్టర్ షారియర్‌ను "రాయబారి" అని పేర్కొనడానికి తాను ఆక్షేపిస్తాననీ, తూర్పు ఇండొనీసియా, బోర్నియోల వాదం వినవలసిందని సూచించే హక్కును కూడా తాను అట్టిపెట్టుకొంటున్నాననీ ఇతడు అన్నాడు.

ఇండొనీసియా వాదాన్ని తప్పకుండా వినాలని సోవియట్ ప్రతినిధి ముష్యూర్ ఆంద్రీ గ్రోమికో వాదించినతర్వాత ముందుగాజరిగినచర్చసందర్భాన సమాధానమిస్తూ ఇండొనీసియన్ పబ్లిక్ అధికారన్ని ఆచరణకు సంబంధించినంతవరకు తాము గుర్తిస్తామనీ, అయితే న్యాయరీత్యా పూర్తిగా గుర్తించలేదనీ అన్నాడు.

భారతప్రతినిధి మిస్టర్ బి. ఆర్. సేన్ ప్రసంగిస్తూ అంతర్జాతీయ చట్టం దృష్ట్యా ఇండొనీసియా స్వతంత్రరాజ్యమో, కాదో భద్రతాసంఘం నిర్ణయించాలన్నాడు. 'ఇండొనీసియన్ రిపబ్లిక్ తన బాధ్యతలను నిర్వహించలేకపోయిం దన్నమాట డచ్‌వారు పక్షపాతభావంతో అన్నారని కూడా ఇతడు అన్నాడు.

భద్రతాసంఘసభ ఇండొనీసియాపై చర్చను మరునాటికి (గురువారం) వాయిదా వేసింది.

సమావేశానంతరం డాక్టర్ షారియర్‌ను, ఇండొనీసియన్ విదేశాంగమంత్రి హద్జీ ఆగోస్ సలీం చుట్టూ ప్రతినిధులు గుమి గూడారు. కొందరు కరస్పర్శ చేశారు. కరస్పర్శచేసినవారిలో బ్రిటిష్ ప్రతినిధి సర్ అలెగ్జాండర్ కడోగన్ స్థానే ప్రత్యామ్నాయంగా ప్రాతినిధ్యం వహించే మిస్టర్ పేలైంబెన్ లాపోర్ ఒకరు.

సమావేశానంతరం డాక్టర్ షారియర్, రాయిటర్ విలేఖరితో భద్రతాసంఘ సభ నిర్ణయం తనకు సంతృప్తి కలిగించిం దన్నారు.

"డచ్ ఇండొనీసియన్ సమస్యను న్యాయసమ్మతంగా పరిష్కరించడానికే పూనుకొనగలదని మేము విశ్వసిస్తున్నా" మన్నారు.

తూర్పు ఇండొనీసియా, బోర్నియోల ప్రతినిధులు సభకు హాజర్‌కావడానికి మీ కేమైనా అభ్యంతరంవుందా అని ప్రశ్నింపగా డాక్టర్ షారియర్ "ఏమైనా వారు డచ్‌ప్రతినిధులతోనే కలిసి కూర్చొంటారు అన్నాడు.

డాక్టర్ షారియర్ రేపటి సమావేశంలో ప్రసంగిస్తాడని అనుకొంటున్నారు.

### రిపబ్లిక్ విధ్వంసనకు మరొక ఎత్తు

#### రౌండ్‌టేబుల్ సభకు ప్రతిపాదన

హేగ్, ఆగస్టు 12—

ఇటీవలి యుద్ధంలో డచ్ బలాలు ఆక్రమించుకొన్న ప్రాంతాలలో పరిపాలనాధికారం నెరపదగు ఇండొనీసియన్, తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వాన్ని తక్షణమే స్థాపించనగునని నెదర్లెండ్స్ ప్రభుత్వం నేడు ఒక ప్రతిపాదన చేసింది.

తాత్కాలిక ప్రభుత్వం ఇండొనీసియన్ రిపబ్లిక్ తూర్పు ఇండొనీసియా పశ్చిమ బోర్నియోల ప్రతినిధులుకూడా వుంటారని ఇంతవరకు వీటికి సముచిత ప్రాతినిధ్యం లేదని నేటి డచ్ ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

తాత్కాలిక ఇండొనీసియన్ ప్రభుత్వ నిర్మాణం మూలంగా డచ్ ఇండొనీసియన్ వివాద పరిష్కారంలో విలంబన వుండ నేరదని, ఇండొనీసియాలో స్వతంత్ర ప్రజాస్వామిక ఫెడరల్ ప్రభుత్వస్థాపనపట్ల నెదర్లెండ్స్ ప్రభుత్వం విముఖత్వం కలిగివుందనే దురభిప్రాయాన్ని తొలగించడానికై ఈ చర్య నిర్దేశింపబడిందని కూడా ఈ ప్రకటన తెలియజేస్తున్నది

ఇండొనీసియాలో ఏర్పడదగు నూతన వ్యవస్థను గురించి చర్చించడంకోసం త్వరలోనే ఒక రౌండ్‌టేబుల్ సమావేశానికి ఏర్పాటు చేస్తున్నామనికూడా నెదర్లెండ్స్ ప్రభుత్వం ప్రకటించింది

### జావాలో ఇంకా యుద్ధచర్యలు

బటేవియా, ఆగస్టు 12—

యుద్ధాలు విరమించవలసిందని భద్రతాసంఘం ఆదేశించి ఆరు రోజులైన పిమ్మట కూడా డచ్ సైనికులు, రిపబ్లికన్ దళాలుకూడా దాంపింగ్, రాంజుమాన్‌లకు మధ్యగా విస్తృతచర్యలు జరుపుతున్నారనీ, ఆగస్టు ఆరవతేదీకి పిమ్మట అనేక చిన్నపట్టణాలను, పట్టణాలను కూడా ఆక్రమించుకొన్నారనీ, ఇండొనీసియా రేడియో ప్రకటిస్తున్నది.

ప్రియాంగర్ జిల్లాలోని గరుట్, తసిక్ మలయాల దగ్గిర ఉభయపక్ష సైన్యాలమధ్య ఇంకా పోరాటం జరుగుతున్నదని కూడా ఈ ప్రకటన ఆరోపిస్తున్నది.

### పాలస్తీనా ఈజిప్టు రైలుమార్గం పేల్చు

#### యూదు దౌర్జన్యవాదుల చర్య

జెరూసలెం, ఆగస్టు 11—

గాజాకు దక్షిణంగా ఒక మైలుదూరంలో యూదుదౌర్జన్యవాదులు పాలస్తీనా ఈజిప్టు రైలు మార్గాన్ని పేల్చివేశారు.

రైలు పట్టాలను రేపు హైఫా ఎక్స్‌ప్రెస్ కైరోనుంచి పాలస్తీనాకు చేరుకొనేలోపుగా మరామత్తు చెయ్యవచ్చునని అనుకొంటున్నారు

### లండన్‌కు పాకిస్థాన్ హైకమిషనర్ ప్రయాణం

కరాచీ, ఆగస్టు 12—

లండన్‌లో పాకిస్థాన్‌కు ప్రథమ హైకమిషనరుగా నియమించబడిన హబీబ్ రహీంతుల్లా నిన్న సాయంత్రానికి కరాచీవచ్చి, నేడు ఉదయమే లండన్‌కు బయలుదేరారు. కరాచీలో రహీంతుల్లా మిస్టర్ జిన్నాను కలుసుకున్నారు.

కరాచీ, ఆగస్టు 12—

లండన్‌లో పాకిస్థాన్ తరఫున తొలి హైకమిషనర్‌గా నియమించబడిన మిస్టర్ హబీబ్ రహీంతుల్లా నిన్న సాయంకాలం కరాచీవచ్చి నేటి ఉదయం లండన్‌కు ప్రయాణమై వెళ్లారు. మిస్టర్ రహీంతుల్లా మిస్టర్ జిన్నాను ఒకసారి సందర్శించారు.

మిస్టర్ రహీంతుల్లా తనతోకూడా పాకిస్థాన్ పతాకాన్ని తీసుకువెళ్లారు.


పాండ్స్ కోల్డుక్రీమ్ వానిషింగ్ క్రీమ్



దేశములో దినదిన అభ్యుదయ మిక్కిలి పేరెన్నిక చేసిన చమురులనుండి, సుప్రసిద్ధులైన ఒక డాక్టరుగారి తయారీ పద్ధతి ప్రకారం చేయబడింది.

పాండ్స్ కోల్డుక్రీమ్ నిద్రపోవుటకు ముందు ముఖానికి రాసుకుంటే, చర్మము శుభ్రపడుతుంది, ముడతలు పోతాయి, ముఖం యౌవన కళకాంతులతో ప్రకాశిస్తుంది.

పాండ్స్ వానిషింగ్ క్రీమ్ చర్మానికి ఇది మంచి ఆహారంగా ఉపయోగపడడమే కాకుండా, దానికి ఫేస్‌పౌడర్ చక్కగా హత్తుకునేటట్లు చేస్తుంది.

అందముకొరకై, ఈ శౌజా, నిర్మల వస్తువులను ఉత్తమ జనులందరూ బుద్ధి ఒకటికే రూ. 1 అ 8 లకు అన్ని స్టోర్లలోను, కెమిస్టుల షాపులలోను కొనుచున్నారు.

స్మిత్ స్టానిస్ట్రీట్ అండ్ కంపెని లిమిటెడ్, కలకత్తా శాంతి మదరాసు అన్ని అమ్మకపు శాఖలు.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ & స్ప్లీను వ్యాధులను నివారించును.

డాక్టరు పిల్లా పాపయ్యపాత్రుడు & బ్రదర్,

11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణి కోవిల, తూర్పువీధి. | తిరుచినాపల్లి బ్రాంచి: 15, పుగళియపిళ్లై వీధి, తెప్పకుళం. P. O.

ది మెట్రొపాలిటన్

ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్

(హెడ్‌ఆఫీసు : కలకత్తా)

సమకాలిక ఇండియన్ కంపెనీ లన్నిటిలోకీ అభ్యుదయకరమైనది.

1946 వ సంవత్సరంలో అద్భుతమైన అభివృద్ధి

| | |
|---|---|
| ఇప్పుడు జరుగుతున్న మొత్తం వ్యాపారం | 9,01,30,000 పైగా |
| పూర్తిఅయిన నూతన వ్యాపారం | 3,52,85,000 పైగా |
| మొత్తం ఆస్తులు | 94,71,000 పైగా |
| లైఫ్ ఫండు | 85,44,000 పైగా |

అభ్యుదయకరమైన ఈ కంపెనీకి ఏజెంట్లు కావలెను

మద్రాసు బ్రాంచి: 52-53, తంబుచెట్టి స్ట్రీట్, జి. టి. మద్రాసు

బెజవాడ సబ్‌ఆఫీసు: 17/114, డాక్టర్ స్వామి స్ట్రీట్, గాంధీనగర్, బెజవాడ



ట్. సూర్యకుమారి చే



స్వాతంత్ర్య దినోత్సవ కీర్తనలు

కొలంబియా రికార్డు జి. ఇ. 6404

"మ్రోయింపు జయభేరి"

"ఉదయమ్మయాను హో!"

సరస్వతి స్టోర్స్ — — మద్రాసు 2

CIBOL సైబాల్

మొటిమలు, అడుసుపుండ్లు; గజ్జికురుపులు, నెత్తురుగడ్డలు, కాలినపుండ్లు, తామర మొదలయినవాటికి అమోఘమయిన ఔషధం.

ఎల్లచోట్ల లభిస్తుంది

—ఉత్పత్తిదారులు—

THE SOUTH INDIAN MFG. CO., MADURA.

ఏజెంట్లు: రాజన్ డ్రగ్‌స్టోర్స్, నైనియప్పనాయక్ వీధి, మద్రాసు 3
సీతారామ జనరల్ స్టోర్స్, బెజవాడ, సికింద్రాబాదు, ఒరిహం-పురం, మధుర
గిరిజా మెడికల్ స్టోర్స్, బెంగుళూరు సిటీ.

సిలోన్ ఏజెంట్లు:— గనే అండ్ కంపెనీ, 96, వాడమ్‌రోడ్, పోస్టు, కొలంబో.



డిస్పోజల్స్

ఆర్క్ వెల్డింగ్ ప్లాంట్స్

విశాఖపట్టణం ఆర్. ఐ. ఎన్. స్టోర్స్ డిపోవద్ద ఉన్న ఈ దిగువ స్టోరులను కొని, తీసుకుపోవడానికి సీల్డు టెండర్లు స్వీకరించబడుతవి.

రిజర్వు వెల

ఆర్క్ వెల్డింగ్ ప్లాంట్స్, 23 నెంబర్లు ఒక్కొక్కటి రు. 8,600

సూపర్ సైక్లైట్ రెఫరెన్స్ టెండర్ నెంబర్ ఆర్ సి ఎమ్/2082/సి-3

ఆఖరురోజు 10-9-47 సాయంత్రం 4 గంటలవరకు.

10-10-47న వచ్చే టెండర్లుకూడా ఆమోదింపబడుతవి

ఎర్నెస్టుమనీ: టెండర్ సొమ్ములో 10% ఇంపీరియల్ బ్యాంకులోగాని, తిజర్వు బ్యాంకుల్లోగాని, గవర్నమెంటు ట్రెజరీలోగాని మద్రాసు రీజనల్ కమీషనర్ (డిస్పోజల్స్) పేర చెల్లించి, ఆ రసీదును టెండర్‌కు చేర్చాలి.

117 నెంబరుగల ఫారములోని నియమాల ప్రకారం విక్రయం జరుగుతుంది. ఈ ఫారములు న్యూఢిల్లీలోని డైరెక్టర్ జనరల్ ఆఫ్ డిస్పోజల్స్ ఆఫీసులోగాని, మద్రాసు రీజనల్ కమీషనర్ (డిస్పోజల్స్) ఆఫీసులోగాని పొందగలవు.

ఫారీ టెండర్ ఫారములు మద్రాసు రీజనల్ కమీషనర్ (డిస్పోజల్స్) వద్దనుంచి సెట్టు 1 కి రు. 5 చొప్పున పొందవచ్చును. సెటులో రెండు ఫారములు ఉంటవి. రు. 5 స్వయం చెల్లించవచ్చును. లేక మనియార్డరుద్వారా పంపవచ్చును. టెండర్ ఫీజును వాపసు యివ్వబడదు. టెండర్ ఫారమ్ మరొకరు ఉపయోగించకూడదు.

టెండర్లు కెంపుసీల్లుగల కవర్లలో పెట్టి రీజనల్ కమీషనర్ (డిస్పోజల్స్), యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్, ఎస్ప్లనేడ్, మద్రాసు అనివార్యవలెను. ఆయనకు టెండర్లు పూర్తిగాగాని, కొంత భాగంగాని తనకు యిష్టమైనరీతిగా నిర్ణయించే అధికారం వున్నది. ఆయనకే బుధనిర్ణయం.

టెండర్లు 11-9-47 ఉదయం 11 గంటలకు టెండర్ల యెదుటనే తెరువబడుతవి.

రిజర్వు వెలకు మించిన టెండర్లను గురించి మాత్రమే ఆలోచింపబడుతుంది.

విక్రయం జరిగేదోపునే పనులు వినువల చెల్లించుకుందురు. టెండర్లు అంగీకరించబడ్డ ఒక నెలరోజులలో సరుకులను పూర్తిగా తీసుకుపోవలెను.

స్టోర్సును తనిఖీ చెయ్యడానికి మద్రాస్ రీజనల్ కమీషనర్ (డిస్పోజల్స్)కు దరఖాస్తులు పెట్టుకుని పర్మిట్లు పొందవచ్చును.

రీజనల్ కమీషనర్ (డిస్పోజల్స్) సదరన్ సర్కిల్,

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్, ఎస్ప్లనేడ్, మద్రాసు.

## రాత్రి దగ్గ సహసరముతేదు

[illegible] "కార్సోట్ వేపర్ రబ్బు"తో మీ రొమ్మును [illegible] పనిచేయును. [illegible] రొమ్ము బాధను తగ్గించును [illegible] వేపర్స్ మును. గొంతు [illegible] గొంతు [illegible] "కార్సోట్ వేపర్ రబ్బు" పిల్లలకు [illegible]




కారసోట్ వేపర్ రబ్బు దగ్గు, పడిశము, వాపిన్ను, శ్వాసకా శ వ్యాధులను పోగొట్టును. ఒక షిప్పి 9 అణాల చొప్పున ప్రతిచోట దొరుకును.



"ఈ క్రింద కనుపరచిన ఆల్టర్ నేటింగ్ మరియు జనరేటింగ్ సెట్టు శీఘ్రంగానే ఇండియా చేరనున్నవి. అట్టివి మరల రానేరావు: ఒక 93 కే. వి. ఎ ఆల్టర్ నేటింగ్ సెట్టు, 400 వోల్టులు, 3 ఫేస్, 50 సైకిళ్ళు, ఇంచుమించు క్రొత్తది చాలా మంచిస్థితిలో నున్నది. ఒక 400 వోల్టుల కె. డబ్ల్యు బెల్లిస్ అండ్ మార్కం [illegible] జెనరేటింగ్ సెట్టు, 400 వోల్టుల డి. సి [illegible] స్థితిలో నున్నది; తయారుచేసినవారు [illegible] స్థితిలో వుంచివున్నారు.—దానికి సంబంధించిన అన్ని యంత్రోపకరణాలు, సామగ్రి కలదు. పూర్తివివరాలు తెలియగోరువారు ఈ క్రింది విలాసానికి వ్రాయండి:

థామస్ డబ్ల్యు. వార్డ్ లిమిటెడ్,
[illegible] స్ట్రీట్, కలకత్తా.



## సహజ సౌందర్యం

వేలాది స్త్రీల ప్రతిదినం "కామినియా" ఆయిల్ ఉపయోగించి వారి కేశాల సౌందర్యాన్ని పెంపొందించి వేసుకుంటున్నారు. అది కుంతలాలు పొడుగుగా పెరగడానికి తోడ్పడుతుంది [illegible] ఇస్తుంది. [illegible]

### కామినియా ఆయిల్
(రిజిష్టర్డ్)
పౌండ్ సీసాకు ఒకటిన్నర రూపాయలు.

### ఓటో దిల్ బహార్
(రిజిష్టర్డ్)
మనోహరమైన పరిమళ ద్రవ్యం.
[illegible] ఉల్లాసం కలిగించేది. ఈ [illegible] అత్యంతాకర్షణీయమైనది. దీని పరిమళం [illegible] తగ్గకుండా, చాలాకాలం నిలిచివుంటుంది. [illegible] సౌందర్ సీసాకు 4 అణాల స్టాంపు పంపండి.
అందరు పెర్ఫ్యూమరీ వర్తకులవద్దను, కెమిస్టులవద్దను అమ్మబడుతుంది.
పోల్ ఏజెంట్లు:
ఆంగ్లో-ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ., బొంబాయి, 2.



## ఉబ్బసపు కఫం
### మొదటిరోజే కరిగిపోతుంది

దగ్గు, గురక, ఊపిరితిత్తులతో కూడా వున్నట్టి ఉబ్బసం, శ్వాసకాశ మీ శరీరానికి విషప్రాయమై, ఆరోగ్యాన్ని చెడగొట్టి, గుండెను దుర్బలపరుస్తాయి ఒక ప్రసిద్ధవైద్యుడు కనిపెట్టిన మెండాకో (MENDACO) ఔషధం 8 నిమిషాలలో రక్తంద్వారా అంతటా వ్యాపించి, త్వరలో బాధను అణచివేస్తుంది. ఔషధం సేవించిన మొదటిరోజునే శ్వాసనాళాన్ని అణిచివేసే కఫం కరిగిపోతుంది. అందువలన సులభంగా ఊపిరి పీల్చవచ్చును [illegible] నిద్రపట్టుతుంది, [illegible] రుచిరహితమైన, మనోహరమైనటి మెండాకో (MENDACO) బిళ్ళలు సేవిస్తే, ఇదివరలో మీరు ఎన్ని సంవత్సరాలుగా ఉబ్బసం, శ్వాసకాశం [illegible] (MENDACO) 24 గంటలలో [illegible] మెండాకో (MENDACO) సంపాదించండి. ఇది మీకు హామీ ఇస్తుంది ఉబ్బసాన్ని, శ్వాసకాశము, రాన్నివివారిస్తుంది.

**Mendaco**
మెండాకో

Ad. No. B D. 10 1


# ఇండియా, పాకిస్థాన్ల మధ్య ఆస్తి, అప్పుల పంపకం సందర్భంలో పంచాయితీసంఘం నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 12—

దేశ విభజన సందర్భంలోను, బెంగాల్, పంజాబ్, అస్సాం రాష్ట్రాల విభజన సందర్భంలోను ఆస్తి అప్పుల పంపకం చేసేటప్పుడు వుత్పన్నం కాగల విషయాలను గురించి, పంచాయితీ చేయడానికి గవర్నర్—జనరల్ నేడొక పంచాయితీ సంఘాన్ని నియమించారు. దీనికి ఇండియా చీఫ్ జస్టిస్ సర్ పెట్రిక్ స్పెన్స్ అధ్యక్షుడుగాను, ఫెడరల్‌కోర్టు జడ్జి సర్ హరిలాల్ కనియా, ఖాన్‌బహదూర్ మహమ్మద్ ఇస్మాయిల్ (వెనుక అల్లాహాబాద్ హైకోర్టు జడ్జీగా పనిచేశారు) సభ్యులుగాను వుంటారు.

కొత్త పదవిని స్వీకరించే ముందుగా, ఆగస్ట్ 14 వ తేదీ వుదయం సర్ పెట్రిక్ స్పెన్స్, ఇండియా చీఫ్ జస్టిస్ పదవికి రాజీనామా యిస్తారు. సర్ హరిలాల్ కనియా, యిప్పటివలె ఫెడరల్ కోర్టులో తన విధులను నెరవేరుస్తూనే, పంచాయితీ సంఘంలో పనిచేస్తారు. ఖాన్ బహదూర్ మహమ్మద్ ఇస్మాయిల్, వెనుక అలహాబాద్ హైకోర్టు జడ్జీగా పనిచేశారు. ప్రస్తుతం, తూర్పు ఏజన్సీ సంస్థానాల యూనియన్ హైకోర్టుకు (రాయిపూర్) ఈయన చీఫ్ జస్టిస్‌గా పనిచేస్తున్నారు.

"1947 వ సంవత్సరం భారత స్వాతంత్ర్య బిల్లులోని 9 వ సెక్షన్‌ను అనుసరించి, ఈ సందర్భంలో తనకు సంక్రమించిన యితర అధికారాలను అనుసరించి, గవర్నర్-జనరల్ ఈ క్రింది వుత్తరువును జారీచేస్తున్నారు.

i (1) ఈ ఉత్తరువును, 1947 వ సంవత్సరం పంచాయితీ సంఘం వుత్తరువుగా వ్యవహరించాలి. (2) ఈవుత్తరువు వెంటనే అమలులోనికి వస్తుంది.

ii ఈ వుత్తరువును సమన్వయం చేసుకోడానికి 1889 వ సంవత్సరం సమన్వయం చట్టాన్ని (ఇంటర్ ప్రెటేషన్ ఆక్టు) అనువర్తింపజేసుకోవాలి.

III (1) 1947 వ సంవత్సరం ఆగస్టు 14 వ తేదీనుంచి, ఒక పంచాయితీసంఘం నియమించబడుతుంది. ఈ సంఘంలో యిద్దరు సభ్యులు, ఒక అధ్యక్షుడు వుంటారు. అధ్యక్షుని గవర్నర్ జనరల్ నియమిస్తారు. భవిష్యత్తులో యేర్పడబోయే ఇండియా పాకిస్థాన్ డొమినియలకు ప్రాతినిధ్యం వహించేటట్టుగా, తక్కిన యిద్దరు సభ్యులను నియమించడం జరుగుతుంది.

(2) పంచాయితీ సంఘం అధ్యక్షుని స్థానం ఖాళీ అయినట్లయితే, రెండు డొమినియన్ల గవర్నర్-జనరల్స్ యిష్టానుసారం ఆ ఖాళీ భర్తీ చేయబడుతుంది. ఏ సభ్యుని స్థానమైనా ఖాళీ అయినట్లయితే ఆ స్థానానికి సంబంధించిన డొమినియన్ గవర్నర్-జనరల్ ఆ ఖాళీని పూర్తి చేస్తారు.

IV (1) 1947 వ సంవత్సరం డిసెంబరు, 1 వ తేదీ లోపల కానీ, (అధ్యక్షుడు అనుమతి యిచ్చే పక్షంలో 1948 వ సంవత్సరం జనవరి 1 వ తేదీలోపలకానీ) ఈ క్రింది విషయాలలో ఈ పంచాయితీ సంఘానికి అవార్డులు యిచ్చే అధికారం వుంటుంది.

(ఎ) ఇండియా, పాకిస్థాన్ డొమినియన్ల మధ్య ఆస్తి అప్పుల పంపకం. (బి) 1947 వ సంవత్సరపు సంయుక్తరక్షణ సంఘం వుత్తరువును అమలు జరిపే సందర్భంలో సుప్రీం కమాండర్ చే చేయబడే ఖర్చులనుకానీ, సంయుక్తరక్షణ సంఘం అధికారంక్రింద చేయబడే ఖర్చులను కానీ ఇండియా, పాకిస్థాన్ డొమినియన్లమధ్య పంపకం చేయడం. (సి) ఇండియా రిజర్వుబ్యాంకు, పాకిస్థాన్ సెంట్రల్ బ్యాంక్‌గా కానీ, పాకిస్థాన్ బ్యాంక్ ఆఫ్ ఇష్యూగా కానీ వ్యవహరించడం నిలిచిపోగానే, పాకిస్థాన్‌కు ట్రాన్స్‌ఫర్ చేసే ఇండియా, రిజర్వు బ్యాంకు ఆస్తి అప్పుల మొత్తం.

(డి) విదేశపు మారకంవల్ల కలిగిన లాభాలు. మా రకం విషయంలో రెండు డొమినియన్ల తరపునకూడా ఇండియా రిజర్వుబ్యాంకే కంట్రోల్ చేసిన దినాలలో బ్రిటిష్ ప్రభుత్వం విడుదలచేసిన స్టర్లింగ్ నిల్వలను ఇండియా, పాకిస్థాన్ డొమినియన్లమధ్య పంపకం చేయడం. (ఇ) బెంగాల్ విభజన సందర్భంలో, తూర్పు బెంగాల్ పశ్చిమబెంగాల్ల మధ్య ఆస్తిఅప్పుల పంపకం చేయడం (ఎఫ్) అస్సాంరాష్ట్రానికిగల ఆస్తిఅప్పులలోనికొంత భాగాన్ని అయినా తూర్పుబెంగాల్‌కు కేటాయించడం. (జి) పంజాబ్ రాష్ట్ర విభజన సందర్భంలో తూర్పు పంజాబ్, పశ్చిమ పంజాబ్ల మధ్య ఆస్తి అప్పుల పంపకంచేయడం. (హెచ్) విభజన సందర్భంలో వుత్పన్నంకాగల యితరవిషయాలు.

(2) ఈ పంచాయితీ సంఘానికి, పై విషయాలనుగురించి, క్రింద పేర్కొనబడిన సంస్థలు తెలియపరచవచ్చు.

(ఎ) విభజన పరిశీలనసంఘం. (బి) తాత్కాలిక సంయుక్త రక్షణసంఘం (ప్రొవిజనల్ జాయింట్ డిఫెన్స్ కౌన్సిల్). (సి) బెంగాల్ విభజనసంఘం, (డి) పంజాబ్ విభజనసంఘం. (ఇ) అస్సాం విభజనసంఘం ఇండియా, పాకిస్థాన్ డొమినియన్లు స్థాపించినతర్వాత, విభజన సందర్భంలో నియమింపబడినగల యితర సంస్థలు.

### అంగీకారం కుదరనిపక్షంలో....

(3) పై 2 వ పేరాలో పేర్కొనబడిన [illegible] 1 వ పేరాలో (ఎ)నుంచి (జి) వరకుగల ఏ పేరాలో పేర్కొన్న [illegible] గురించి [illegible] 1947 [illegible]

(V) 2 వ పేరాలో పేర్కొనబడిన ఏ సంస్థ అయినా, ఏ విషయాన్నిగురించి కానీ, 3 వ పేరాలో సూచించినరీతిగా పంచాయితీసంఘానికి తెలియపరచాలా, అక్కరలేదా, అనే విషయంపై ఏకాభిప్రాయానికి రాలేకపోయిన పక్షంలో ఆవిషయాన్ని కూడా, పంచాయితీ సంఘానికి తెలియపరచవచ్చు. ఈ సందర్భంలో పంచాయితీ సంఘం అభిప్రాయమే అంతిమ నిర్ణయంగా పరిగణించబడుతుంది.

(2) ఈ నిబంధన ప్రకారం, ఏ విషయాన్ని అయినా పంచాయితీ సంఘానికి తెలియపరచిన సందర్భంలో:—

(ఎ) నిర్ణయించేసే విషయమై సంఘంలోని యిద్దరు సభ్యులు ఏకాభిప్రాయం కలిగివుంటే, వారి అభిప్రాయమే అంతిమ నిర్ణయంగా పరిగణించబడుతుంది. (బి) ఇద్దరు సభ్యులు ఒక అంగీకారానికి రాలేకపోయిన పక్షంలో, అధ్యక్షుని అభిప్రాయమే అంతిమనిర్ణయంగా పరిగణించబడుతుంది.

VI పెర్లవ నిబంధన (1) ప్రకారం, పంచాయితీ సంఘానికి తెలియపరచబడిన ఏవిషయంలో అయినా:

అవార్డ్ యిచ్చే విషయాన్ని గురించి సంఘంలోని సభ్యులు యిద్దరు ఏకాభిప్రాయం కలిగివుంటే. వారి అభిప్రాయానుసారమే అధ్యక్షుడు అవార్డులు యిస్తారు. సభ్యులిద్దరు ఒక అంగీకారానికి రాలేకపోయినట్లయితే, అధ్యక్షుని అంతిమ నిర్ణయం ప్రకారం. పంచాయితీ సంఘానికి సమర్పించబడిన విషయాలను గురించి తెలియపరచిన ఏ సంస్థ అయినా, అని వ్యవహారాన్ని వుపసంహరించుకోదలచినట్టయితే, సంఘానికి అవిరోధంగా వ్రాసి ఉపసంహరించుకోడానికి అవకాశం వున్నది.

VII (1) నాలవ నిబంధనను అనుసరించి యిచ్చబడే ప్రతి అవార్డుకు, ఇండియా, పాకిస్థాన్ డొమినియనులు అన్ని రాష్ట్రాలు, ఈ అవార్డ్‌కు (ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ, సంబంధించిన వారు-బద్ధులై వుండాలి.

(2) పంచాయితీ సంఘం యిచ్చే ప్రతి అవార్డును, రెండు డొమినియనుల ప్రభుత్వాలకు, వివాదాలను తెలియపరచిన సంస్థలకు, (అవసరమైతే) రాష్ట్ర ప్రభుత్వాలకు అధ్యక్షుడు తెలియపరుస్తారు.

VIII (1) పంచాయితీ సంఘానికి క్రింది విషయాలలో అధికారం వుంటుంది.

(ఎ) కొన్ని షరతులను విధించికాని, ఏ షరతులులేకుండా కానీ, అవార్డ్ యివ్వవచ్చు. (బి) ఏదైన పొరపాటువల్ల కలిగే తప్పులనుకాని, గుమాస్తా చేసే తప్పులను కాని సవరించి సరిచేయవచ్చు. (సి) ఈ వుత్తరువులోని నిబంధనలకు లోబడి, తను అనుసరించవలసిన విధానాన్ని నిర్ణయించుకోనవచ్చు. (డి) అవసరమని తోచిన మినిస్టీరియల్ వుద్యోగులను నియమించవచ్చు.

(2) సాక్ష్యం తీసుకోడంలోను, ప్రమాణాలను స్వీకరింపజేయడంలోను, సాక్షులను పిలిపించడానికి తగు చర్యలు తీసికోడంలోను, ఏ దస్తావేజులనయినా, బహిరంగపరచవలసిందిగా ఎవరినైనా ఒత్తిడి చేయడంలో పంచాయితీ సంఘానికి సివిల్‌కోర్టుకు గలఅధికారాలన్ని వుండి, 1898 వ సంవత్సరం క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 480,482 వ సెక్షన్ల అర్థంలో సివిల్ కోర్టుగానే భావించబడుతుంది.

ఈ సంఘం పరిశీలించే వ్యవహారాలకు 1940 వ సంవత్సరం ఆర్బిట్రేషన్ ఆక్టులో పేర్కొనబడిన నిబంధన లేవీ అనువర్తించవు.

# భారతదేశ విభజన
## అంతిమ నిర్ణయాలకై నాలుగుసంఘాల ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 12—

భారత స్వాతంత్ర్యచట్టంలోని 9 వ సెక్షన్‌ను అనుసరించి గవర్నర్-జనరల్ నేటి ఉదయం 1947 వ సంవత్సరపు ఇండియా ఇండిపెండెన్స్ (పార్టిషనల్ కౌన్సిల్స్) ఆర్డర్‌ను జారీచేస్తూ, నాలుగు విభజన సంఘాలను నియమించారు. ఇవి ఆగస్టు 15 వ తేదీనుంచి వాటివాటి కార్యక్రమాలను ప్రారంభిస్తాయట.

గవర్నర్-జనరల్ నేటి వుదయం కిందపేర్కొనబడిన 1947 వ సంవత్సరపు ఇండియా ఇండిపెండెన్స్ (పార్టిషనల్ కౌన్సిల్స్) ఆర్డర్‌ను జారీ చేశారు.

1947 వ సంవత్సరపు భారత స్వాతంత్ర్య చట్టంలోని 9 వ సెక్షన్‌ను అనుసరించి, ఈ సందర్భంలో తనకు సంక్రమించిన యితర అధికారాలను అనుసరించి గవర్నర్-జనరల్ కిందివుత్తరువులను చేస్తున్నారు:

(1) ఈ వుత్తరువును 1947 వ సంవత్సరం ఇండియా ఇండిపెండెన్స్ (పార్టిషనల్ కౌన్సిల్స్) ఆర్డర్‌గా వ్యవహరించాలి.

(2) ఈ వుత్తరువు వెంటనే అమలులోనికి వస్తుంది.

(3) ఈ వుత్తరువును సమన్వయపరచడానికి 1889 వ సంవత్సరం సమన్వయచట్టాన్ని అనువర్తింప జేసుకోవాలి.

(4) 1947 వ సంవత్సరం ఆగస్టు 15 వ తేదీనుంచి కింద వివరింపబడే విధానాన్ని అనుసరించి నాలుగుసంఘాలను నియమించడం జరుగుతుంది.

అవి: (1) ఇండియా, పాకిస్థాన్ల విభజన సంఘం. (2) బెంగాల్ విభజనసంఘం. (3) పంజాబ్ విభజనసంఘం. (4) అస్సాం విభజన సంఘం (అస్సాం సెపరేషన్ కౌన్సిల్).

5 (1) ఇండియా, పాకిస్థాన్ల విభజన సంఘంలో: (ఎ) ఇండియా తరపున యిద్దరు ప్రతినిధులు (వీరు ఇండియా ప్రభుత్వంలో మంత్రులై వుండాలి) (బి) పాకిస్థాన్. తరపున యిద్దరు ప్రతినిధులు (వీరిలో ఒకరు పాకిస్థాన్ ప్రభుత్వంలో మంత్రిగావుండాలి. వేరొక పాకిస్థాన్ ప్రభుత్వమంత్రినో, లేక ఇండియాలోని పాకిస్థాన్ హైకమీషనర్‌నో రెండవ ప్రతినిధిగా నియమించవచ్చు.)

(2) ఈ విభజన సంఘం సమావేశాలకు ఒకసారి ఇండియాప్రతినిధి, ఒకసారి పాకిస్థాన్ ప్రతినిధి అధ్యక్షతవహిస్తూ వుంటారు.

(3) విభజనసంఘం జరిపే ఏ సమావేశానికైనా, ఇండియాలోని పాకిస్థాన్ హైకమీషనర్ పరిశీలకుడుగా హాజరుకావచ్చు.

6 (1) బెంగాల్ విభజనసంఘంలో యిద్దరు తూర్పు బెంగాల్ ప్రతినిధులు, యిద్దరు పశ్చిమ బెంగాల్ ప్రతినిధులు వుంటారు.

(2) పంజాబ్ విభజనసంఘంలో, యిద్దరు పశ్చిమ పంజాబ్ ప్రతినిధులు, యిద్దరు తూర్పు పంజాబ్ ప్రతినిధులు వుంటారు.

(3) అస్సాం విభజనసంఘంలో యిద్దరు తూర్పు బెంగాల్ ప్రతినిధులు, యిద్దరు అస్సాం ప్రతినిధులు వుంటారు.

(4) ఈ ప్రతినిధులందరిని ఆయా రాష్ట్రాల గవర్నర్‌లు నియమిస్తారు. ఈ విభజనసంఘాల వివిధ సమావేశాలకు [illegible] నియమించవచ్చు.

(7) 5 వ నిబంధనలో పేర్కొనబడిన [illegible] (ఎ) [illegible] ఆధ్యక్షుడు [illegible] సమావేశాలకు [illegible]

అయితే, [illegible] సమావేశాలు జరిగితే అవన్నీ ఒకే సమావేశంగానే పరిగణింపబడుతాయి.

(8) 3 వ నిబంధనలో పేర్కొన బడిన సంఘాలు కింద చెప్పిన విధులను నెరవేర్చవలసివుంటుంది. (ఎ) 1947 వ సంవత్సరపు పంచాయితీ సంఘం వుత్తరువులోని నాలుగవ నిబంధనలో పేర్కొనబడిన విషయాలకు సంబంధించిన సమస్యలను పరిశీలించాలి ఈ సమస్యల పరిష్కారం విషయమై ఏకగ్రీవంగా నిర్ణయంచేయడానికి ప్రయత్నించాలి (బి) అటువంటి ఏ సమస్య విషయంలో అయినా ఏకగ్రీవ నిర్ణయానికి రాలేకపోయిన పక్షంలో పైచెప్పిన వుత్తరువును అనుసరించి పంచాయితీ సంఘానికి ఆయా సమస్యల విషయమై తెలియపరచాలి. (సి) ఇండియా, పాకిస్థాన్ డొమినియన్‌లకు కాని, ఆయారాష్ట్రాలకు కాని సంబంధించిన విషయాలను పరిశీలించాలి.

## సర్ ఎచ్. జె. కనియా
### ఇండియా ప్రధాన న్యాయమూర్తిగా నియామకం

లండన్, ఆగస్టు 12—

సర్ పాట్రిక్ స్పెన్స్‌స్థానంలో సర్ హీరాలాల్ జయకిషన్‌దాస్ కనియాను ఇండియా ప్రధాన న్యాయమూర్తిగా నియమించినట్లు నేటి రాత్రి ఇండియా కార్యాలయం ప్రకటించింది. సర్ పాట్రిక్ స్పెన్స్ ప్రస్తుతం పంచాయతీ సంఘం అధ్యక్షుడుగా వున్నారు.

సర్ సయ్యద్ ఫజల్ అలీ ఇండియా ఫెడరల్ కోర్టు జడ్జీగా నియమింపబడ్డారు.

సర్ హరిలాల్ జయకిషన్‌దాస్ 1946 జూన్ నుంచి ఫెడరల్‌కోర్టు న్యాయమూర్తిగా వున్నారు అదివరకు 18 ఏండ్లు బొంబాయిలో న్యాయవాదిగాను, 1946 జూన్ వరకు బొంబాయి హైకోర్టు న్యాయమూర్తిగాను వున్నారు.

## ఇండియా, పాకిస్థాన్ల అవతరణ
### శుక్రవారంనాడు ప్రధాని అట్లీ అభినందన సందేశం

లండన్, ఆగస్టు 11—

బ్రిటిష్ ప్రధాని అట్లీ ఇండియా, పాకిస్థాన్ అధివేశాల అవతరణ సందర్భంలో శుక్రవారం నాడు ఇండియా, పాకిస్థాన్ నాయకులకు బ్రిటిష్ ప్రభుత్వపక్షాన అభినందన సందేశం పంపుతారు.

అధికారం మార్పు సందర్భంలో లండన్‌లో జరిగేగల వుత్సవాలలో ఇండియా కార్యాలయంపై ఇండియన్ యూనియన్ పతాకాన్ని సాగించడం [illegible] ప్రధాని అట్లీ బ్రిటిష్ మంత్రివర్గం [illegible] లండన్‌లోని [illegible] ఈ సమావేశానికి ఇండియా హైకమీషనర్ శ్రీ వి. కె. కృష్ణమీనన్ అధ్యక్షత వహిస్తారు.

[illegible]

## సర్ జార్జి కన్నింగ్‌హాం
### కరాచీ ఆగమనం

కరాచీ, ఆగస్టు 11—

సరిహద్దు రాష్ట్ర గవర్నర్‌గా నియమింపబడిన సర్ జార్జి కన్నింగ్‌హాం పతిసమేతంగా ఈ సాయంత్రం లండన్‌నుంచి కరాచీ వచ్చారు.

రేపు ఆయన పెషావర్ వెయలుదేరి వెళుతారు.

## బెజవాడ మార్కెట్టు

### సవరపు రేటు

మద్రాసు ఆగస్టు 13

| | రూ. అ. పై. |
|---|---|
| సవరం విల్లరధర | 73 8-0 |
| పొట్లా బంగారం | 110 2-0 |
| మూసా బంగారం | 108 14-0 |
| వెండి వందతులాలు | 178 0-0 |
| వెండి తులం | 1-13-0 |

### న్యూయార్క్ ప్రత్తి [అక్టోబర్].

ఆగస్టు 12—

| | |
|---|---|
| నేటి ఓపెనింగు | 32.88 |
| నేటి క్లోజింగు | 32.47 |

1947 సర్వజిత్‌నామ సంవత్సర అధిక శ్రావణ బహుళ త్రయోదశి గురువారం ఆగస్టు 14-వ తేదీ

త్రయోదశి రాత్రి 9-1 గంటలవరకు
పునర్వసు నక్షత్రం రాత్రి 9.38 గంటలవరకు
వర్జ్యం: పగ 10-27 నుండి 11-57 గంటలవరకు

# భారత స్వాతంత్ర్య మహా దినోత్సవం
## మద్రాసు రేడియో ప్రత్యేక కార్యక్రమాలు
### ప్రముఖ భారతనాయకుల ప్రసంగాలు: ఉత్సవంపై వ్యాఖ్యానాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 11—

స్వాతంత్ర్య దినోత్సవాలను ఆలిండియా రేడియో ప్రత్యేక కార్యక్రమంతో ప్రసారం చేస్తుంది. ప్రముఖ భారతనాయకుల ప్రసంగాలు, అధికార స్వీకరణ మహోత్సవ సందర్భంలోను, ఎర్రకోటపై పతాక ప్రతిష్ఠాపనోత్సవ సందర్భంలోను వ్యాఖ్య. గాంధీజీ ప్రార్థనోపన్యాసాలలోని పనిడి తునకలు ఆలిండియా రేడియో అనాడు ప్రసారం చేస్తుంది.

ఆగస్టు 14-15 రాత్రి 11 గంటలనుంచి 12-15 గంటలవరకు, ఆగస్టు 15 వ తేదీ ఉదయం 8-30 నుంచి 10-30 గంటలవరకు రాజ్యాధికార స్వీకరణ మహోత్సవాలను ఆలిండియా రేడియో అన్ని కేంద్రాలనుంచి ఇంగ్లీషు వ్యాఖ్యలతో సహా ప్రసారం చేస్తుంది.

బొంబాయిలోని ఇండియా గేట్ వద్ద ఆగస్టు 15 వ తేదీన సాయంకాలం 6-10 నుంచి 6-46 గంటలవరకు జరిగే పతాకప్రతిష్ఠాపనోత్సవాన్ని ఆలిండియా రేడియో క్షణక్షణానికి వ్యాఖ్యానిస్తూ వుంటుంది.

### ప్రత్యేక ప్రసారం

ఆగస్టు 15 వ ఉదయం 6-30 నుంచి 10-30 వరకు ఆలిండియా రేడియోవారు ప్రత్యేకంగా పని చేస్తారు.

ఉదయం 6-30 గంటలకు వందేమాతరం జాతీయగీతంతో రేడియో కార్యక్రమం ప్రారంభమౌతుంది. 6-50 గంటలకు గాంధీజీ ప్రార్థనసభ ఉపన్యాసాలలోని విశిష్టాంశాలు ప్రసారం చేయబడుతవి. (వీటిని అంతకుపూర్వమే రికార్డుచేసి వుంచుతారు.)

### నాయకుల ప్రసంగాలు

ఈ చరిత్రాత్మకఘట్టం ప్రాముఖ్యాన్ని వివరిస్తూ ప్రముఖ భారతనాయకులు మధ్యాహ్నం, రాత్రి, ఇంగ్లీషులో రేడియోప్రసంగాలు చేస్తారు.

మధ్యాహ్నం 1-40 గంటలకు డాక్టర్ రాజేంద్రప్రసాద్, రాత్రి 8-30 నుంచి 9 గంటలవరకు శ్రీమతి సరోజినీ నాయుడు,పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, 9-40 గంటలకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ రేడియోలో ఉపన్యసిస్తారు. ఆగస్టు 16 వ తేదీన రాత్రి 8-30 గంటలకు హిందూస్థానీలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉపన్యసిస్తారు. ఇండియాలోని అన్ని రేడియో కేంద్రాలు ఈ ప్రసంగాలను ప్రసారంచేస్తవి.

### మహిళల కార్యక్రమం

ఆగస్టు 15 వ తేదీన సాయంత్రం 4-30 నుంచి 5 గంటలవరకు శ్రీమతి విజయలక్ష్మి పండిట్, శ్రీమతి సుచేత కృపలానీ, బేగం ఐజాజ్ రసూల్, శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయ, శ్రీమతి లీలావతి మున్షీ పంపిన సందేశాలు హిందూస్థానీలో ప్రసారం చేయబడుతవి 7-30 గంటలకు గ్రామీణుల కార్యక్రమంలో ఢిల్లీ చీఫ్ కమిషనర్ మిస్టర్ ఖుర్షీద్ అహ్మద్‌ఖాన్ ఉపన్యసిస్తారు.

ప్రముఖ గాయకులుకూడా ఆ రోజు రేడియోలో గానం చేస్తారు.

ఆగస్టు 16 వ తేదీన రాత్రి 8-30 నుంచి 8-30 గంటలవరకు ఎర్రకోటపై జాతీయ పతాక ప్రతిష్ఠాపనోత్సవం జరుగుతుంది. అదే సమయంలో ఆలిండియా రేడియో ఆ ఉత్సవంనుగురించి వ్యాఖ్య చెబుతుంది.

## హిందూస్థానీ పండితుల వేతనాలు
### విద్యాశాఖ డైరెక్టరుగారి వద్దకు రాయబారం

[illegible], ఆగస్టు 12—

11 వ తేది సాయంకాలం [illegible] శ్రీ [illegible] మచిలీపట్నం [illegible] ఆంధ్ర జిల్లాల ఎస్సెస్సెల్సీ హిందూస్థానీ పండితుల వేతనాలను గురించి మద్రాసు విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ డి. యస్. రెడ్డిగారి వద్దకు రాయబారం వెళ్ళారు. హిందూస్థానీ పండితుల వేతనం ఇతర భాషా పండితుల వేతనాలకంటె తక్కువ కాకుండా ఉండేలాగ నిర్ణయింపవలసినదని తెలియజేయగా వారు సానుభూతితో పరిశీలించి తగు సహాయం చేస్తామని మాట యిచ్చారు.

చిరునవ్వుతో రంజింపజేయాలంటే, మెరుస్తుండే పండ్లు ఉండాలి. అందుకోసం నేను తరుచుగా నియామకంగా కాల్గేట్ డెంటల్‌క్రీమ్‌తోనే పండ్లు తోముకుంటాను.

కాల్గేట్ డెంటల్‌క్రీమ్, సున్నితమైన ఎనామిల్‌కు, సుకుమారమైన చిగుళ్లకు హాని కలగకుండా పండ్లను శుభ్రం చేస్తుంది. కాల్గేట్ నురుగు మీ పండ్లసందులలో ప్రవేశించి, దుర్వాసనకు కారణమై కుళ్లిపోతున్న ఆహారాణువులను తొలగిస్తుంది.

నేటినుంచే కాల్గేటును వాడండి. అవి నిజంగా పండ్లను ఎంత శుభ్రంగాను, కాంతిగాను చిగుళ్ల ఆరోగ్యస్థితిలోను, నోరు పరిమళభరితంగాను ఉంచుతుందో చూడండి

Ad. No D.C. 3



క్యాటలాగు ఉచితం! ఒరిజినల్ క్యాటలాగు ఉచితం!

## రంగూన్ వెంగటేశ డైమండ్స్
అండ్
## బేబీ స్పెషల్ డైమండ్స్
(కాంతికి ఖ్యాతి గాంచినవి)

షరాఫ్ వ్యాపారులందరివద్దను లభించును.

ప్రొప్రయిటరు: పి. నంబి నాయుడు
షరాఫ్ మర్చంట్ - బిగ్‌బజార్ - తిరుచినాపల్లి
షరా:— ఉత్తరప్రత్యుత్తరాలన్నీ ఇంగ్లీషులోనే వ్రాయాలి

## T.R. గుర్రాళ్ళ మార్కు నం.1 పట్టణం పొడి.
కారము, వాసన, గుణములలో మిక్కిలి మేలైనది.
T.R. క్రిష్ణా పొడికంపెని
బొక్కల పేట్ట, మదరాసు.



## జయ్ భారత్
తెలుగు వారపత్రిక రాజమండ్రి

సంపాదకుడు:—శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్య
సహాయ సంపాదకుడు:— శ్రీ యర్రమిల్లి నరసింహారావు

ఆగస్టు 15 వ తేదీనుంచి ప్రారంభమగును
సాలుచందా రూ. 6/- విడిప్రతి 2 అణాలు
యేజంట్లుగాను, చందాదార్లుగను ఉండగోరువారు వెంటనే ఈ క్రిందియడ్రసుకు వ్రాయవలెను
మేనేజర్: జయ్ భారత్, రాజమండ్రి



## ఆయుర్వేదౌషధములు
ప్రశస్తమైనవి తయారుచేయుసంస్థ
## వేంకటేశ్వరఆయుర్వేదనిలయం.
చింతలూరు
ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరి జిల్లా
మద్రాసు బ్రాంచి: 21, తిరుమాడా స్ట్రీటు, మైలాపూరు



## కుష్ఠు ★ బొల్లి

అన్నిరకముల కుష్ఠులకు, బొల్లి వాపులకు, ఇతర చర్మ వ్యాధులకు గ్యారంటీగా పనిచేయుచున్నవి

మా ఔషధ రాజములే!!

క్రొత్తగా [illegible] తెలుగు పెద్ద కేటలాగులు. 10 అణాల [illegible] ఉచితము!

రెడ్డి & కో.,
(రిజిష్టర్డ్)
H. O. గోపాలపురం
(వయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా


Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express", Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 193
8 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శుక్రవారం
15-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

**"ఆంధ్రప్రభ"**

**"ఆగస్టు 15" వార్తానుబంధ సంచిక**

స్వాతంత్ర్య దినోత్సవ కారణంగా ఆగస్టు 15 "ఆంధ్రప్రభ" కార్యాలయానికి సెలవు. కాని, భారత జాతియ ప్రభుత్వంచే రాజ్యాధికార స్వీకరణకు సంబంధించిన ముఖ్య వార్తలతో 15 వ తేదీ ఉదయం నాలుగు పేజీల అనుబంధం వెలువడుతుంది. దాన్ని నాటి ఉదయం గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లోను, బొంబాయి ఎక్స్‌ప్రెస్‌లోను అన్ని కేంద్రాలకు పంపిస్తాము.—మేనేజర్.

**డమ్ డమ్ భవనంమీద జాతీయపతాక**

1755 నాటి సంధి పత్రాలమీద సంతకాలు జరిగిన స్థలం

కలకత్తా, ఆగస్టు 14—

1755 లో ఈస్టు ఇండియా కంపెనీవారికి, సురాజుద్దౌలాకు మధ్య జరిగిన సంధిపత్రాలమీద సంతకాలు "డమ్‌డమ్" అనే భవనంలో జరిగినవి. ఈ భవనాన్నే నేడు క్లైవు కాలని అని పిలుస్తున్నారు. ఆ భవనంమీద భారతజాతీయ పతాకను ప్రతిష్ఠాపన చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి.

# స్వతంత్ర భారతజాతికి స్వతంత్ర భారతనాయకుల శంఖారావం

## ఇది భారతదేశ చరిత్రలోనేకాక, ప్రపంచ చరిత్రలోనే మహా సుదినం"-పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ

## "దేశవిభజనకు మనం చింతించ నవసరంలేదు"-రాష్ట్రపతి కృపలానీ

న్యూఢిల్లీ, ఆగస్టు 15—

స్వాతంత్ర్య భానూదయ సమయంలో, స్వాతంత్ర్య సమర సేనానులు స్వాతంత్ర్య సంసిద్ధి మాహాత్మ్యాన్ని వివరిస్తూ, భవిష్యత్తులో భారత ప్రజానీకం ఎదుర్కొనవలసి రాగల గురుతరసమస్యలను వివరిస్తూ సందేశాలు ఇచ్చారు.

ఈ సందర్భంలో పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ కింది సందేశమిచ్చాడు:—

"గడువు రోజు రానేవచ్చింది. విధి నిర్ణయించిన కాలపరిమితివలె గడువు రానే వచ్చింది. అనేక సంవత్సరాలు పడరానిపాట్లు పడినపిదప, అనేక త్యాగాలు చేసినపిదప చైతన్య ప్రదీప్తమైన స్వతంత్ర భారతం అవతరించింది భారత దేశవాసులమైన మనకేగాక, ఆసియా ఖండానికంతటికీ, ప్రపంచానికంతటికీ ఇది మహా పర్వదినం. ఒక క్రొత్త తార ఉదయిస్తున్నది. ప్రాచ్యఖండంలో స్వాతంత్ర్యజ్యోతి వెలిగింది. క్రొత్త ఆశలనురేకెత్తిస్తున్నది. ఇంతకాలంగా మనం కన్న కలలు పండినవి. స్వాతంత్ర్య జ్యోతి చిరకాలం అఖండంగా ప్రజ్వలించుగాత. మన ఆశలు అడియాసలు కాకుండు గాక."

పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ సందేశం పాఠ మిది:

"గడువురోజు విధి నిర్ణయించినగడువు రానే వచ్చింది. పడరాని పాట్లు పడినపిదప, ఎన్నలేని త్యాగాలు చేసినపిదప చైతన్య ప్రభావిలసితమైన స్వతంత్రభారతం అవతరించింది. అయితే ఏదో ఒకరూపంలో గత కష్టాలు ఇంకా మనలను విడనాడనే లేదు. కాగా మనం లోగడచేసిన ప్రమాణాలను నెరవేర్చడానికి మనం చేయవలసిన కార్యక్రమం ఎంతోవుంది. అయినప్పటికీ మన చరిత్రలో నూతన అధ్యాయం ప్రారంభమైంది. ఇకనుంచి మనం చేసేచర్యలే చరిత్రకారునికి కథా వస్తువులు కాగలవు."

"భారతదేశవాసులమైన మనకు నేడు మహా పర్వదినం. మనకే కాదు, ఆసియా ఖండానికి, సర్వప్రపంచానికికూడా నేడు మహా పర్వదినమే. ప్రాచ్యఖండంలో ఒక కొత్తతార ఉదయిస్తున్నది. స్వాతంత్ర్య జ్యోతి వెలుగొందుతున్నది. కొత్త ఆశలు రేకెత్తుతున్నవి. ఇన్నాళ్లనుంచి మనం కన్న కలలు పండినవి. ఈ స్వాతంత్ర్య పంతకం అఖండంగా ప్రజ్వరిల్లుగాత, మన ఆశలు అడియాసలు కాకుండుగాత.

"మనపై క్రమ్మిన కారుమేఘాలు ఇంకా చెదరిపోకపోయినా, మనతో చాలామంది ఇంకా క్షామదేవతకు బలిఅవుతున్నా, ఇంకా అనేక గురుతర సమస్యలు మనలను ఎదుర్కొంటున్నా, స్వాతంత్ర్య సంసిద్ధితో మనం పరమానంద సంభరితులం కావచ్చు.

"అయితే, స్వాతంత్ర్యం అనేక బాధ్యతలను గొనివస్తున్నది. అయితే ఈ బాధ్యతలన్నిటిని క్రమశిక్షణతో, స్వతంత్ర ప్రజలవలె నిర్వహించవలసివుంది.

### మన భాగ్యవిధాత

ఇంతటి మహాపర్వ దినోత్సవంనాడు మన భాగ్యవిధాత, మన స్వాతంత్ర్యోపదేష్ట, మన నాయకుడు, ప్రాచీన భారతావని ప్రేమ సందేశాన్ని ఉద్బోధిస్తూ, స్వాతంత్ర్య జ్యోతిని వెలిగించి, మనలను ఆవరించివున్న గాఢాంధకారాన్ని చీల్చి చెండాడిన మహాత్మునికి మనం జోహారు లర్పించాలి. మనం చాలాసార్లు ఆయన ఎడ్ల వినయవిధేయతలతో ఆయన చూపించిన మార్గాన నడవజాలకపోయాము.

అనేకసార్లు ఆయన సందేశంప్రకారం నడవజాలకపోయాము అయితే మనం మాత్రమేగాక మున్ముందు యుగాల భారతప్రజానీకం కూడా ఆయన సందేశాన్ని సంస్మరిస్తూ, ఆత్మవిశ్వాసంతో, అచంచల ధైర్యస్థైర్యాలతో ఈ మహనీయమూర్తి సాగించిన స్వాతంత్ర్య సమరాన్ని 'అనేకవిధాల మననం చేసుకుంటూ వుంటారు ఆ తేజోమూర్తి చూపించిన వెలుగు బాటపై ఎంతటి తుపాను సమయంలోనైనా కారు

ఆచార్య కృపలానీ



మౌలానా ఆజాద్

మబ్బులు గ్రమ్మడాన్ని మనం సహించము—సహించబోము.

"ఇక, స్వాతంత్ర్య సముపార్జనా యత్నంలో ఒదులకు తెలియకుండానే నేలకొరిగిన స్వచ్ఛంద సైనికులను, స్వాతంత్ర్య పిపాసులను, ప్రతిఫలాపేక్ష లేకుండా మాతృదేశానికి సేవచేసిన త్యాగమూర్తులను మనం సంస్మరించాలి. వారికి జోహారులు అర్పించాలి.

"రాజకీయమైన సరిహద్దుల ద్వారా మనలనుంచి విడిపోయిన మనసోదర సోదరీమణులను, దురదృష్టవశాత్తు ఇంతటి మహదానందాన్ని అనుభవించజాలకపోతున్న మన సోదర ప్రజానీకాన్ని కూడా మనం సంస్మరించుకోవాలి. వారు మనవారే. ఎలాంటి పరిస్థితులు సంభవించినా మున్ముందుకూడా వారు మనవారే. వారి సంతోష దుఃఖాలలో సమంగా మనంకూడా భాగం పంచుకొనవలసిందే.

### భవిష్యత్తు

"కేరెత్తి, ఎలుగెత్తి ఉజ్వల భవిష్యత్తు మనలను ఆహ్వానిస్తుంది. మనం ఎక్కడికి వెళ్లాలి? మనం చేయవలసిన కృషి ఏమిటి? సామాన్య ప్రజానీకానికి, స్వాతంత్ర్యానుభూతిని కలిగించడానికి, పురోభివృద్ధికి ఇతోధికావకాశాలను చేకూర్చడానికి, దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి, నిరక్షరాస్యతను రూపుమాపడానికి, అనారోగ్యాన్ని అంతరింప చేయడానికి, నిత్యపురోభివృద్ధికరమైన ప్రజాస్వామిక రాజ్యాన్ని సృష్టించడానికి, ప్రతి పురుషునికి, స్త్రీకి సమానంగా పూర్ణ జీవితాన్ని అనుభవించడానికి అవకాశ మివ్వగల సాంఘిక, ఆర్థిక వ్యవస్థలను సృష్టించడానికి మనం ఏమి చేయాలి?

"మనం ఎన్నో గురుతర సమస్యలను పరిష్కరించాలి లోగడ మనం పూనిన ప్రతిజ్ఞలను పూర్తిగా పాలించగలిగేవరకు, విధి ఎలా నిర్ణయించినా [illegible] భారత ప్రజానీకానికి [illegible] మనలో ఒక్కరికైనా విశ్రాంతి లేనట్లు. పురోభివృద్ధిని గాంచబోతున్న [illegible] [illegible]

(మిగతా 2 వ పేజీలో)

"సంపూర్ణ స్వాతంత్ర్యంతో ఏక భారతంఅవతరించనందుకు మనం కృంగిపోవలసిన అవసరం లేదు." అంటూ స్వాతంత్ర్యారుణోదయం సందర్భంలో భారత దేశానికి కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్య కృపలానీ ఒక సందేశ మిచ్చారు.

ఆ సందేశం పాఠమిది:—

1947 ఆగస్టు 15 వ తేదీ భారత చరిత్రలో అత్యంత ముఖ్యమైనది నేడు భారతదేశంనుంచి బ్రిటిష్ ఇంపీరియలిజమ్ తొలగి పోవడమే ఇందుకు కారణం. స్వాతంత్ర్య సముపార్జనకై శతాబ్దాల తరబడిగా అనేక తరాలవారు చేసినత్యాగాలు నేడు ఫలించాయి. ఎవరి రక్త ప్రవాహంవల్ల, చేసిన త్యాగాలవల్ల నేటికి మన కలలు పండినవో వారికి జోహారు లర్పించాలి. స్వార్థమెరుగని దేశభక్తులకు మనం పుష్పాంజలి సమర్పించాలి. దైవకృపవల్ల నేటికి మన మధ్యనే వున్న మననాయకులను ఎలాగూ దేశం సమ్మానిస్తుంది. కాని, పడరానిపాట్లుపడి, అజ్ఞాతవాసంలో చేయరాని త్యాగాలకులోనైన స్వార్థరహితంగా కృషిచేసిన వేలాది వీరులకు మనం జోహారు లర్పించాలి.

### అపూర్వమైన విప్లవం

మన మాతృభూమికి దాస్యవిముక్తి కలిగించిన ఈ విప్లవం, మానవచరిత్రలోనే అపూర్వమైంది. ఇన్నికోట్ల స్త్రీ పురుషుల భవితవ్యానికి సంబంధించిన అధికారాన్ని ఇంతటి తక్కువ మూల్యంలో ఏ దేశం ఇంతవరకు పొందనేలేదు. ఇది ఏకబలం మరొక ఏకబలంపై పొందిన విజయం కాదు. సామ్రాజ్య పిపాసతో అంధకారంలో పడి ప్రగ్గుతున్న ఇంపీరియలిజమ్‌పై స్వాతంత్ర్య పిపాస, మానవజాతి పొందిన ఘనతర విజయం. అయితే, మహోపకరమైన మన భాగ్యవిధాత మహాత్మా గాంధీ చేసిన నిరంతరకృషివల్లనే మన ఈ విజయాన్ని [illegible] [illegible]

(మిగతా 2 వ పేజీలో)

### "ఇండో-బ్రిటిష్ సహకారం సమసిపోరాదు"

#### స్టర్ ఆర్. ఏ. బట్లర్ సందేశం

లండన్, ఆగస్టు 15—

పాకిస్థాన్‌లలో భారతీయులకు స్వాతంత్ర్యం ఇచ్చే సందర్భంలో సందేశం ఇచ్చారు ... బ్రిటిష్ పార్లమెంటులో భారతస్వాతంత్ర్య బిల్లుపై చర్చ జరిగినపుడు బ్రిటన్‌లోని వివిధ పక్షాలవారు ఏకవాక్యతతో ప్రసంగించిన విషయాన్ని భారతీయులందరు స్మరిస్తుంటారు. చివరి రోజున నేనుకూడా ఆ సభకు హాజరయాను. ఆ రోజున దానికి సంబంధించిన ప్రశ్నలకు జవాబిచ్చాను. నేను విచారిస్తున్నా భారతమని ఒక సభ్యుడు ప్రశ్నించాడు. 'అమైన భారతదేశ వ్యవహారాలలో శ్రేయస్సు తీసికొని కృషిచేయడానికి ఉన్నందుకు ఎవరైన విచారించడం లేదు. కాని ఏ హోదాతో మనం ఇంత భారతదేశానికి సేవచేశామో ఆ హోదాకు బ్రిటిష్ పరిపాలనాధికారం అంతరించిన తరువాత ప్రతివారు చాలా హర్షిస్తున్నారని సమాధానం చెప్పాను. భవిష్యత్తులో ఎన్నో సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందనే విషయం భారతనాయకు లెవరుకూడా కాదనలేరు. ఈ క్లిష్టసమస్యలను పరిష్కరించడంలో బ్రిటిష్‌ప్రజలు సానుభూతి చూపగలరని భారతీయులు భరోసాగా వుండవచ్చు.

ఈ నూతనంగా స్థాపితమైన రెండురాజ్యాలకు బ్రిటిష్ కామన్‌వెల్త్‌లోని ఇతర దేశాలకు మధ్య వుండవలసిన సంబంధాలనుగురించి చూట. భారతీయులు స్వాతంత్ర్య ప్రియులు. ఈ దేశాలవారు ఏకకుటుంబంగా వ్యవహరించడం ప్రపంచానికి ఒక సజీవతార్కాణం చూపించి కామన్‌వెల్త్ దేశాలకోర్కె, బ్రిటిష్‌వారికి, భారతీయులకు పరస్పరం ఒకరికొకరిగల అనన్యమైన సహకారం కామన్‌వెల్త్ దేశాల అభీష్టానికి అనుగుణంగా ఈ దేశాలమధ్య సంబంధబాంధవ్యాలు నెలకొనగలవనడానికి నా కెటువంటి సందేహం లేదు.

### పర్షియన్‌ప్రధాని హత్యా ప్రయత్నం

#### విఫలంచెయ్యబడిందట

లండన్, ఆగస్టు 15—

పర్షియన్ ప్రధాని ఘవంసుల్తానేను హత్యచెయ్యడానికి కొందరు ఆప్రధానులు జరిపినయత్నం విఫలం చెయ్యబడిందని టెహరాన్ రేడియో నేడు ప్రకటించింది.

హత్యకు కుట్రపన్నినవారు అరెస్టుచెయ్యబడ్డారట.

## ప్రపంచ ప్రముఖుల నీరాజనం

### "మీ భవిష్యత్తు ఉజ్వలం"

### మార్షల్ చాంగ్‌కై-షేక్ అభినందన

న్యూఢిల్లీ, ఆగస్టు 15—

స్వాతంత్ర్యభారతావని ఉజ్జ్వల భవిష్యత్తుతో దిగ్విజయంగా పురోగమించగలదని ఆశిస్తూ చైనా రిపబ్లిక్ అధ్యక్షుడు ఛాంగ్-కై-షేక్, పండిట్ నెహ్రూకు ఒక సందేశం పంపాడు.

ఛాంగ్-కై-షేక్ సందేశం పాఠమిది:

"ఇండియా ప్రధానమంత్రి, పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు, "స్వాతంత్ర్యారుణోదయ సందర్భంలో భారత ప్రజానీకం ఆనందోత్సవాలను జరుపుకొంటున్న ఈ శుభ సమయంలో మీకు, భారత ప్రజానీకానికి నా అభినందన సందేశాన్ని అందజేయ దలచాను. స్వాతంత్ర్య సముపార్జనకై మీరు, మహాత్మాగాంధి చేసినకృషి అపారం. మీరిరువురు చేసిన కృషి, స్వాతంత్ర్య సంసిద్ధికి, అభ్యుదయానికి కృషిచేయగల ప్రతివారికి ఉత్సాహాన్ని కలిగించగలదని నేను విశ్వసిస్తున్నాను. భారతావని ఉజ్జ్వల భవిష్యత్తుతో దిగ్విజయంగా పురోగమించగలదని ఆశిస్తున్నాను."

"చైనాలమధ్య పాతకాలపు సన్నిహితత్వం పరస్పర ప్రయోజనకారిగా వృద్ధిపొందగలదని, తన్మూలంగా ప్రపంచశాంతి ప్రజాస్వామ్యం సర్వ మానవ స్వాతంత్ర్యాల సంస్థాపనకు దోహద మివ్వగలదని విశ్వసిస్తున్నాను."

(సంతకం) జవాహర్‌లాల్‌నెహ్రూ

(సం) ఛాంగ్-కై-షేక్,
చైనా రిపబ్లిక్ అధ్యక్షుడు.

### పండిట్ నెహ్రూ సమాధానం

న్యూఢిల్లీ, ఆగస్టు 15—

చైనా అధ్యక్షుడు ఛాంగ్-కై-షేక్‌కు పండిట్ జవాహర్‌లాల్‌నెహ్రూ ఈ విధంగా సమాధానం పంపాడు:—

"భారత స్వాతంత్ర్య సంసిద్ధి సందర్భంలో మీరు పంపిన సందేశానికి కృతజ్ఞతా పూర్వక నమస్సులు. భారతదేశం, చైనాలు సర్వదా పరస్పర మైత్రితో, ఒక దాని గుణగణాలను మరొకటి నేర్చుకొంటూ వున్నవని ప్రాచీనమైన మన చరిత్ర ఉద్ఘోషిస్తున్నది. కాగా స్వతంత్ర ఇండియా.

(7 వ కాలం తరువాయి)

భారతమాత విషయంలో మన విధిని నిర్వర్తించకపోతే ఆతప్పు ఇంకొకరిది కాబోదు. నిజానికి మనవిధి నిర్వహణలో ఎన్నోచిక్కులు. అనుల్లంఘనీయ అవాంతరాలు కలమాట నిజం ఏమైనప్పటికీ, వాటిని దాటుకొనేబాధ్యత మనదే.

ప్రస్తుత గురుతర బాధ్యతా నిర్వహణలో సహాయపడవలసిందని మనం సోదర ప్రజలను కోరుతున్నాము.

మన విధి అత్యంతపవిత్రమైనది. స్వార్థపరత్వంతో, అంతఃకలహాలతో, సంకుచిత వైషమ్యాలతో మలినపరచబడకూడదు. ప్రతిబంధకాలచేగాని, విధ్వంసక చర్యలచేగాని మన బాధ్యతా నిర్వహణకు లోపం రాకూడదు.

ఈ దేశానికి కలిగిన ఎన్నోగాయాలను మాన్చవలసివుంది. అనేక పీడిత హృదయాలకు ఉపశమనం కలిగించవలసివుంది.

దేశసేవానురక్తితో, జాతీయాశయ సాధనాభిలాషతో జరగవలసిన మన కృషితో ఎవరూ సహకారాన్ని నిరాకరించజాలరు. సద్భావం ప్రదర్శించకుండా వుండజాలరు. ఈ సమష్టి కృషిలో మనమందరం యావచ్ఛక్తినీ వినియోగించాలి.

ఇంతకాలంగా మనవారై, మనతో కలసి మెలసివుండి, ఇప్పుడు వేరుపడుతున్నవారిఎడ్ల మనకు సానుభూతి వుండడం సహజం.

ఇండియా ఐకమత్యాన్ని కాపాడాలనే ఆశయం గలవారికి దేశవిభజన ఎటువంటి సంతాపం కలిగించినదో కొలదిమందిమాత్రమే గుర్తించగలరు. ఏమైనా, తమురిని మనం అలక్ష్యం చేస్తామనిగాని, విస్మరిస్తామనిగాని పాకిస్థాన్‌లోని సోదరులు భావించకుందురుగాక.

వారికేమంకోసం మనం ప్రార్థిస్తుంటాము. వారి భవిష్యత్తు సౌభాగ్యవంతంగా వుండగలదని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము. ఏదోనాటికి మనం తిరిగి ఐకమత్యాన్ని పొందగలమని విశ్వసిస్తున్నాము.

ఈ అభిప్రాయంతోనే, విశ్వాసంతోనే మనం స్వాతంత్ర్యదినోత్సవాన్ని జరపాలి. ఈ ఆశయాలసాధనకై దేశసేవ చేయడానికి [illegible] [illegible] కంకణం చేయవలెనుకోరాలి.

### ఆస్ట్రేలియా ప్రధాని శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, ఆగస్టు 15—

భారతదేశానికి స్వాతంత్ర్య సంసిద్ధి సందర్భంలో ఇండియా ప్రధానికి, ఆస్ట్రేలియా ప్రధాని ఇలా సందేశం పంపారు:

"ఇండియా ప్రభుత్వానికి, ఇండియా ప్రజానీకానికి చరిత్రాత్మకమైన సమయంలో ఆస్ట్రేలియా ప్రభుత్వం తరఫున ఆస్ట్రేలియా ప్రజానీకం తరఫున, నేను సందేశం పంపుతున్నాను.

"స్వతంత్రదేశంగా, కొత్త ప్రతిపత్తిని మీ దేశం పొందగలిగినందుకు ఆస్ట్రేలియన్ ప్రజానీకం సంతసిస్తున్నది. బ్రిటిష్ కామన్‌వెల్త్‌లో తమతోపాటు సమానప్రాతినిధ్యం కలిగివుండడానికి ఆస్ట్రేలియన్ ప్రజలు ఇండియా ప్రజానీకానికి స్వాగత మిస్తున్నారు.

"మీ ప్రాచీన సంస్కృతి, మీ సంప్రదాయాలు. స్వాతంత్ర్యసముపార్జనకై మీరు అవలంబించిన విధానం భవిష్యత్తులో ఇండియా ప్రజానీకం శాంతిభద్రతలతో సౌఖ్యంగా పురోగమించగలరనే విశ్వాసాన్ని కలిగిస్తున్నవి."

### ఫిలిప్పైన్స్ ప్రతినిధి ఆశీస్సు

న్యూఢిల్లీ, ఆగస్టు 15—

మిత్రరాజ్యసమితిలోని ఫిలిప్పైన్స్ శాశ్వత ప్రతినిధి జనరల్ కార్లో పి. రోమాలో ఇలా సందేశం పంపాడు:—

"స్వాతంత్ర్యం సిద్ధించనున్న ఆగస్టు 15 వ తేదీ ఇండియా ప్రజానీకానికి మానవచరిత్రలోకెల్ల మహోత్కృష్టమైన దినం. తాము ఇంతకాలంగా పెట్టుకొన్న ఆశలు నేడు ఫలించడంచేత ఇండియా ప్రజానీకానికి, స్వేచ్ఛగా అధికారాన్ని చేపట్టుకొనడంద్వారా తమ సాంప్రదాయంప్రకారం వ్యవహరించగలిగినందుకు బ్రిటిష్ ప్రజానీకానికి నేడు మహా పర్వదినోత్సవమే. యుద్ధానంతర ప్రపంచంలో భారతదేశానికి స్వాతంత్ర్య సంసిద్ధించే మానవజాతికి సంతోషప్రదమైన సంఘటన మరొకటేదీ లేనే లేదు. నేటి కల్లోలిత ప్రపంచం భవిష్యత్తుపై ఆశలను యెంతగా త్రెంచివేస్తున్నప్ప

(మిగతా 2 వ పేజీలో)



సర్దార్ పటేల్

### భావి విధినిర్వహణను విస్మరించరాదు

#### సర్దార్ వల్లభాయ్ పటేల్

న్యూఢిల్లీ, ఆగస్టు 15—

మన జీవితాశయం సాధింపబడడాన్ని [illegible] కనులార కంటున్నాము. భారతజాతి [illegible] స్వాతంత్ర్యపోరాటం దిగ్విజయం అయినట్టి ఆనందోత్సవాలు జరుపుతున్నాము.

అందుచేత, మన విజయానికి ప్రాణాలర్పించిన వీరులకు కృతజ్ఞతాంజలి ఘటించడం నాడు మన ప్రథమవిధి.

ఈ విజయ దినోత్సవాన్ని కాంచగలిగే అదృష్టవంతులమైన మనకు ఈ శుభదినోత్సవం గర్వపడవలసినట్టిది.

భారతమాతను మన లక్ష్యాన్ని చేర్చగలిగినందుకు, చిరకాలంగా గాంధీజీ అనన్యసామాన్య నాయకత్వాన శాంతియుత సమరం జరిపి ప్రతిభావంత ఫలితాన్ని పొందగలిగినందుకు మనం గర్వపడుతున్నాము.

ఇప్పుడు మనం చేరిన గమ్యస్థానం మన కొరిలక్ష్యం కాకపోయినప్పటికీ, భావిలో ఇండియా స్వరూపాన్ని మన యిష్టానుసారం మార్చుకోడానికి, ఇక ఏదీ అడ్డలేదనేది నిస్సందేహం.

#### సంస్థానాల విధి

ఏమైనా, ఈ శుభసమయంలో, మన ఆనందోత్సాహాలలో, స్వాతంత్ర్య సముపార్జనానంతర గురుతరబాధ్యతలను విస్మరింపరాదు.

స్వాతంత్ర్యానికి మన దేశంలోనేమి, విదేశాల నుంచేమి భంగం రాకుండా కాపాడుకోవడం మన ప్రథమ విధి.

అంతేకాదు. మనదేశంలో అత్యున్నతస్థానంలో గలవారికి కెట్టి ప్రతిపత్తి కలదో అధమస్థితిలో వున్న వారికి కూడా అట్టి ప్రతిపత్తి వుండేటట్లు చెయ్యడం మన విధి. పరిశ్రమలలో కార్మికునకు న్యాయం జరగగలదనీ, లక్షలాదిగ్రామస్థులు తమ కాయకష్టానికి తగిన ప్రతిఫలం పొందగలరనీ, భారతమాత కన్న ప్రతి పుత్రీపుత్రునకు తిండి, బట్ట, వివాహం, విద్యాది సౌకర్యాలు లభించడానికి ప్రభుత్వం తన విధి నిర్వర్తించగలదనీ మనం వాగ్దానం యివ్వాలి.

మనదేశం భావిని మన చిరవాంఛిత ఆశయాదర్శాలకు అనుగుణంగా సరిదిద్దుకోగల అవకాశం భగవత్కృపవల్లనే కలిగింది.

(మిగతా 5 వ కాలంలో)

సయామా సున్నపు రెయిన్‌బో ఏలక్‌ట్రో డిపండప్పు
హెడ్ ఆఫీసు — రంగూన్
మునగా అన్నయ్యశెట్టి మారేపాటి సుబ్బరామశెట్టి
సరాట అంగడి — కడప
సోల్ ఏజెంట్లు:
కడప, కర్నూలు, అనంతపురం, బళ్లారి, నెల్లూరు, చిత్తూరు, అండ్ సెలూరు జిల్లాలకు.

Telegram: "SANTHA", TRICHY. Factory: TRICHY.

Genuine Rangoon Diamonds

ఒరిజినల్ శాంతా వజ్రములు

(రిజిష్టర్డ్)



రాయల్ స్టార్ వజ్రములు

వి. పి. పి. ఆర్డర్లవిషయంలో సత్వరం వ్యవహరిస్తాము

ప్రొప్రయిటర్: వి. పి. నరసింహులునాయుడు
పెద్దబజారు • • • • తిరుచినాపల్లి

స్వరాజ్యలక్ష్మికి పూజాపుష్పం

నేడే వెలువడింది!

ఏకైక తెలుగు వార్తా వారపత్రిక

విడి ప్రతి మూడు అణాలు



మీ కాపీకోసం ఏజెంటును అడగండి

ఈ ప్రత్యేక సంచికలో శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులు, గొల్లపూడి సీతారామశాస్త్రి, ఉన్నవ లక్ష్మీనారాయణ, ఆచార్య రంగా, విశ్వనాథ సత్యనారాయణ ప్రభృతుల అమూల్య వ్యాసా లున్నాయి.

(సంవత్సర చందా 10 రూపాయలు)

వివరాలకు:

ఆంధ్రరిపబ్లిక్

అరండల్ పేట, గుంటూరు


## మద్రాసు కార్పొరేషన్ నోటీసు

విషయం:— మద్రాసు నగరం - లక్ష్మీపురం - అమీంజికరై - భవన నిర్మాణం రెగ్యులేషన్ - మద్రాసు సిటీ మునిసిపల్ చట్టం, సెక్షన్ 281 (1) కింద ప్రకటన.

మద్రాసు కార్పొరేషన్ కౌన్సిల్ 29-7-47 న సమావేశమైనప్పుడు ఈ క్రింది తీర్మానం చేసింది: అమీంజికరై లో ఉత్తరాన అమీంజికరై గ్రామానికి చెందిన ఆర్.ఎస్. నంబర్లు 19/1 బి పార్టు, 19/1. బి 22/9, 38/1. 37, 38/1. 38/5, తూర్పున సివిల్ ఆర్ఫన్ అసైలం, దక్షిణాన పూనమల్లిహైరోడ్, పశ్చిమాన అమీంజికరై గ్రామానికి చెందిన ఆర్. ఎస్. నంబర్లు 61/1, 60/2, 35/4, 58/4, 88/5, 38/4 హద్దులుగాగల, సర్వసామాన్యంగా లక్ష్మీపురం అనే పేరుతో వ్యవహరించబడుతున్న ప్రాంతంలో.

(ఎ) [illegible] నిర్మాణం మాత్రం జరగవచ్చును.

(బి) ఆ ప్రాంతం [illegible] వీధులలో అన్ని భవనాల ముందుభాగాలు నిర్మాణ మైనరీతి ఆ ప్రాంతంలో ఏ విధంగా వుండడం సముచిత మని కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ నిర్ణయిస్తుందో దానికి అనుగుణంగా, వాటి ఎలివేషన్ నిర్మాణం జరగాలి. (సి) ఈ ప్రాంతంలోని వీధులలో, స్టాండింగ్ కమిటీనుంచి ప్రత్యేకానుమతి పొందనిదే, దుకాణాలు, వేర్ హౌసెస్, ఫ్యాక్టరీలు, గుడిసెలు నిర్మించడానికి వీలులేదు.

ఈ ప్రకటన విషయంలో ఎవరైనా తెలియజేసే అభ్యంతరాలను ఈ ప్రకటన చేసిన తేదీ లగాయతు మూడు నెలలవరకు స్వీకరిస్తాను.

రిప్పన్ బిల్డింగ్స్, పి. నరసింహం,
12, ఆగస్టు 1947. కమీషనరు.


చిత్రకోట ఉబ్బసం-బుటి

మిక్కిలి శక్తివంతమైన, జగత్ ప్రసిద్ధమైన ఔషధం. 31-8-47 (పౌర్ణమి) నాడు ఒక్క మోతాదు సేవిస్తే, ఉబ్బసం సంపూర్ణంగా నివారణ కాగలదు. వెంటనే ఇంగ్లీషులో వ్రాయండి.

SHREE MAHATMA MONIBABA,
Ayurvedic Ashram,
CHITRAKOT, Dist. BANDA, U. P.

(గవర్నమెంట్ రిజిస్టర్డ్)

ఉబ్బసంచి కిత్సకు చిత్రకోట గిరిమూలిక

శ్రీ మహాత్మా 108 ఎస్. పి. దాస్‌జీచే తయారు చేయబడిన ఈ మందు ఒక్క మోతాదును పౌర్ణమి నాడు సేవిస్తే ఉబ్బసం శాశ్వతంగా నివారణ కాగలదు. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే.

MASAGER
Shiri Chitarkut Drmanashak Ayurvedic
Sidh Sewa Ashram, (Banda) U P
P.O. Chitrakut,

చిత్రకోట ఉబ్బసం నివారిణి

ఒక్క మోతాదుతో ఉబ్బసం వ్యాధిని అమోఘంగా కుదిర్చే జగద్విఖ్యాతౌషధం. దీనిని 31-8-47 పౌర్ణమినాడు సేవించాలి.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే

Sri Mahatma Gogi Baba,
Ayurvedic Buti Prachar Ashram
P O CHITAKUT U P.


## ఇటలీకి అమెరికా సహాయం

### 54 కోట్ల డాలర్ల ఋణం కొట్టివేత

వాషింగ్టన్, ఆగస్టు 13—

మూడు మాసాలుగా అమెరికా-ఇటలీల మధ్య సాగిన ఆర్థిక సంభాషణలు పూర్తికావడంతో వచ్చే గురువారంనాడు అమెరికా ఇటలీ తనకు ఇవ్వవలసిన బాకీ మొత్తం 54 కోట్ల డాలర్లను కొట్టివేయగలదని తెలుస్తున్నది.

ఇటలీ [illegible] అమెరికాకు అధికారం లేదు.

ఈ బాకీ కొట్టివేయడమేగాక అమెరికాలో [illegible] చెయ్యబడివున్న 4,50,00,000 డాలర్లను విడుదల చేస్తామని, ఇప్పటికీ అప్పుడే కోటియాభైలక్షల డాలర్లను తిరిగి ఇచ్చివేశామని అమెరికన్ విదేశాంగశాఖ ప్రకటించింది.


ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1947 ఆగస్టు 15, శుక్రవారం


# స్వాతంత్ర్య భానూదయం

దాస్యాంధకారం తొలగింది; స్వాతంత్ర్య భానూదయం జరిగింది.

పారతంత్ర్యం శృంఖలాలు ఫట్లుమని తెగిపోయినవి; తిరిగి స్వతంత్ర ప్రజలమైనాము.

ఘోర జాతీయ కళంకం తొలగింది. ఇక, మనం దివ్యప్రభలతో వెలుగొందవచ్చు.

పంజరం తలుపు తెరుచుకున్నది. ఇక, దివ్యాంబరపథాలలోకి ఎగసిపోయి, స్వేచ్ఛావిహారం చెయ్యకపోతే, తప్పు మనదే.

ఎంత శుభదిన మిది! ఎంత సంతోషదిన మిది! ఎంత పుణ్యదిన మిది! ఎంత పర్వదిన మిది! ఎంతటి చారిత్రాత్మకదిన మిది!

మన దేశచరిత్రలోనే కాదు; ప్రపంచ చరిత్రలోనే ఇది చారిత్రాత్మక దినం!

నలభై కోట్ల ప్రజ—మానవజాతిలో అయిదవవంతు—నేడు స్వాతంత్ర్యాన్ని పొందింది! ఇదే ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడగల దినం కాకపోతే, మరి ఏది కాగలదు?

ఈ దినాన్ని చూడగలడం మనమహాదృష్టం. ఇట్టి అదృష్టం అందరికీ పట్టదు!

ఈ పుణ్యదినాన్ని చూడాలని ఎందరు ఆతురత చెందలేదు? ఎందరు ఆవేదన పొందలేదు!!

దాదాభాయ్ నౌరోజీ, ఫెరోజ్‌షా మెహతా, డి. ఇ. వాచా, ఆనందాచార్యులు, గోపాలకృష్ణ గోఖ్లే, జి. సుబ్రహ్మణ్య అయ్యర్, బుదురుద్దీన్ త్యాబ్జీ, కృష్ణనాథ్ త్రింబక్ తిలాంగ్, డబ్లియు. సి. బెనర్జీ, న్యాపతి సుబ్బారావు, మోచర్ల రామచంద్రరావు మొదలైన కాంగ్రెసు పితామహులు నేడు సజీవులై వుంటే ఆనంద భాష్పాలతో వారి కన్ను చెమ్మగిలి వుండేది కాదా?

బాలగంగాధర తిలక్, లజపత్‌రాయ్, చిత్తరంజనదాస్, మోతీలాల్ నెహ్రూ అన్సారీ, శౌకతాలీ, మహమ్మదాలీ, అజ్మల్‌ఖాన్, సేన్ గుప్త, మదనమోహన మాలవ్యా ప్రభృతులు స్వర్గస్థులై వుండకపోతే, నేడు సంతోషాతిరేకంచేత వారు పులకాంకితులై వుండేవారు కాదా?

ఖుదీరామ్‌బోస్, సత్యేంద్ర కుమార్‌దాసు, విష్ణు గణేశపింగళ్, రాంప్రసాద్ బిస్మిల్, శ్రీ వతన్‌సింగ్, భగత్‌సింగ్, జితేంద్రనాథ్‌దాస్ మొదలైన అశేష విప్లవ వర్గనాయకులు ఉరి కంబానికి బలి కాకుండా వుంటే, నేడు ఎంత పొంగిపోయివుండేవారో!

కాశీనాథుని నాగేశ్వరరావుపంతులు, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యం, శ్రీనివాస అయ్యంగార్, సత్యమూర్తి మొదలగువారు పరలోక గతులై వుండకపోతే, ఎంతగా సంతోషోద్విగ్నులై వుండేవారో!

వీరేకాదు; మరి ఎందరో—వారు ప్రాముఖ్యాన్ని పొందివుండవచ్చు, లేదా, అజ్ఞాతంలో అణగిపోయివుండవచ్చు—స్వాతంత్ర్య సమరరంగంలో తమఅసువులను కోల్పోయారు. జీవితకాలంలోవలె మరణసమయంలో కూడా దేశ దాస్య విముక్తి ఒక్కటే వారి హృదయాన్ని సంక్షుభితపరచిన తీవ్రావేశం. వీరందరు ఏ రోజును చూడ్డానికై జీవించారో, దేన్ని చూడలేకుండానే మరణించారో, దాన్ని చూడగలమహద్భాగ్యం మన కబ్బింది, ఇది, మరి, సామాన్యమైన అదృష్టమా?

అదృష్టం అబ్బురంకంటెకూడా, అది అబ్బినట్టు గుర్తించడం ముఖ్యం. అదృష్టం అబ్బినట్టు గుర్తించడమైనా చాలదు; అది ప్రాతిపదికగా కొత్త సీమలకు, కొత్త సరిహద్దులకు విస్తరించాలి; కొత్త శిఖరాలను అందుకోవాలి. అప్పుడే నేటి ఈ స్వాతంత్ర్యానికి తగు పరిణతి. అప్పుడే దీని సాధనలో ప్రాణత్యాగం చేసినవారి కందరికీ ఆత్మశాంతి!

సమస్త ప్రపంచం నేడు మనవంక దృష్టిని సారిస్తున్నది. ముఖ్యంగా ప్రాచ్యజాతి మనపై కొండంత ఆశపెట్టుకున్నది మన స్వాతంత్ర్యం తమ దాస్య విముక్తికి నాంది కాబోతున్నది సింహళం, బర్మా, మలయా, వియత్‌నాం, ఇండొనేసియా, కొరియా మొదలైన ఆసియన్ రాజ్యాలెన్నో ఆశిస్తున్నాయి. వాటి ఆశను నిరాశచేస్తే, వాటితోపాటు మనకు కూడా పురోభివృద్ధికి తీవ్రప్రతిబంధకాలు తప్పవు.

ఈ చారిత్రాత్మక సమయంలో మనం చారిత్రాత్మకంగా వర్తించాలి.

మన చిక్కులనుంచి మనం తీర్చుకోవాలి. మన యిల్లు మనం చక్కబెట్టుకోవాలి. బలిమిని, కలిమిని మనం సంపాదించుకోవాలి. శక్తిని, దీప్తిని మనం సాధించాలి.

ఇదే సమయంలో ప్రతి పరతంత్రజాతికి, ప్రతి స్వాతంత్ర్య వంచిత సంఘానికి మనం తోడునీడగా నిలవాలి.

కేవలం ఆసియాప్రజలే కాదు; ఆఫ్రికాలోని నీగ్రోలు, అమెరికాలోని నీగ్రోలు ప్రపంచంలోని ప్రతి శ్వేతేతరజాతి మన నాయకత్వంకోసం, మన నైతిక సహాయంకోసం ఎదురుచూస్తున్నది. ఈ విషయంలో ఆశాభంగాన్ని కలిగిస్తే అది పీడిత ప్రజాకోటిపట్ల మహాద్రోహం చేయడమే కాగలదు.

నేడు మనకు అబ్బుతున్న భాగ్యం ఎంత అధికమైనదో, అంతకంటె కూడా నేటినుంచి మనపై బడనున్న బాధ్యత అధికమైనది.

అందుచేత ఇదివరలోకంటె ఇక ముందే మనం ఎక్కువదీక్ష చూపాలి; ఎక్కువ త్యాగం చెయ్యాలి; ఎక్కువ ధైర్య సాహసాలు ప్రదర్శించాలి; ఎక్కువ పట్టుదలతో ప్రవర్తించాలి.

ఇతోధిక కృషికేగాని, విశ్రాంతికి ఇది సమయం కాదు.

ద్విగుణీకృత దీక్షకే గాని, విరామానికిది తరుణం కాదు.

ప్రపంచ ప్రధానరాజ్యాల శ్రేణిలో నిలిచినప్పుడే—కాదు, ఆ శ్రేణిని అధిగమించినప్పుడే—మనకు విరామం, విశ్రాంతులు.

"వందే మాతరం"

"జై హింద్"

"ఇన్‌క్విలాబ్ జిందాబాద్"

1 వ పేజీ తరువాయి

## నాయకుల సందేశాలు

మనకెంతటి హృదయ విదారకమైనా ఈ విభజనను మనం ఆమోదించాము. విదేశ పరిపాలనమనుంచి విముక్తి పొందడమే అత్యవసర సమస్యగా పరిగణించడంచేత. స్వాతంత్ర్యం లేని ఏమైక్యత విచ్ఛిన్నంగా పరిణమించడంచేతనే మనమీ విభజనను ఆమోదించాము. స్వాతంత్ర్యాన్ని సాధించాము. ఇక సమైక్యతనుకూడా సాధించగలం. ఇంతదనుక మనం భావిస్తున్నదానికంటె మహత్తరమైన సమైక్యతను మనం సాధించగలం.

"ఏక స్వతంత్ర భారతం అవతరించనందుకు మనం నిరాశ చెందవలసిన అవసరంలేదు. కొన్ని మాసాలుగా సంఘటిల్లుతున్న వివాదపరిస్థితులు, ప్రపంచంలో భారతదేశానికి అపఖ్యాతిని తెచ్చిన భ్రాతృహత్యలు మనహృదయాలను కలచివేశాయి. అయినప్పటికీ నెత్తురుధారలై ప్రవహిస్తున్నపుడు కూడా తన పతాకగౌరవాన్ని రక్షించడానికి తనకు అవకాశంవచ్చినపుడు ఎంతగా సైనికుడు సంతసిస్తాడో, అదేవిధంగా స్వాతంత్ర్యమహోదయ సమయంలో మనం ఆనందతరంగాలలో తేలియాడవలసిందే.

మన భవిష్యత్తును ఉజ్జ్వలంచేసుకొనడానికేమి, విస్పష్టంచేసుకొనడానికేమి నేడు మనకు స్వాతంత్ర్యం సిద్ధించింది. ఇది మహత్తరమైన విషయం. అమిత బాధ్యతకూడా. ఈ హక్కును, ఈ బాధ్యతను ఇండియన్ యూనియన్ పౌరులందరు సమానంగా స్వీకరించి, ఏ మతానికి చెందినవారైనా సమానంగా కృషిచేయాలి. సాంఘిక సమత్వ పరిపూర్ణ పౌరస్వత్వం ప్రాతిపదికలుగా ప్రజాస్వామ్యసంఘాన్ని నిర్మించేందుకై ప్రతి పౌరుడు నేడు దీక్ష కంకణం ధరించాలి. నేడు మనకు బహిర్శత్రువులేరు. అంతశ్శత్రువులే వున్నారు. అవిద్య, దారిద్ర్యం, వ్యాధులు, నిరక్షరాస్యత, పక్షపాతం, వీటన్నింటిని మించి హింస, మత విద్వేషాలు నేడు నిజంగా మనకు శత్రువులు. ఈ శత్రువులను జయించడానికై మన సర్వశక్తిని సమీకరించు కోవాలి. ఈ శత్రువులపై ప్రభుత్వం సాగించగల సమరంలో సహకరించడం ప్రతి పౌరుని పవిత్ర ధర్మం. ఈ కొత్త సమరంలో విజయం పొందడానికి ఇంతకు పూర్వం మనం చేసిన త్యాగాలకంటె అధికంగా త్యాగాలను మనం చేయవలసివస్తుంది. స్వాతంత్ర్య సముపార్జనకు మనం చెల్లించిన మూల్యంకంటె ఎక్కువ చెల్లించవలసివుంది.

ఆర్థిక, రాజకీయ, సాంఘిక రంగాలలో వాస్తవమైన ప్రజాస్వామ్యం వెలయించే ప్రజాస్వామ్యానికిస్వరాజ్యం సిద్ధించినట్లు కాంగ్రెస్ ప్రకటించింది. ధనికవాదులు దోపిడి సాగించడానికి వీలులేని, తారతమ్యాలకు అవకాశం లేని సంఘాన్ని మనం నిర్మించాలి. ఇట్టిసంఘంలోనే వ్యష్టి స్వాతంత్ర్యం సమానావకాశాలకు అవకాశం లభిస్తుంది. ఇట్టి సంఘంలోనే సామాన్య ప్రజానీకానికి సౌఖ్యం లభిస్తుంది. ఇట్టి సంఘాన్ని నిర్మించడానికై ప్రతి రోజు కృషిచేయగలనని ప్రతిపౌరుడు నేడు దీక్షా కంకణం ధరించాలి.

"వందే మాతరం"

కరాచీ, ఆగస్టు 14—

వైస్రాయి లార్డ్ మౌంట్‌బాటెన్ దంపతులు సపరివారంగా ఇవ్వాళ ఉదయం 11-40 గంటలకు తమ విమానంలో న్యూఢిల్లీకి బయలుదేరిపోయినారు.

5 వ పేజీ తరువాయి

## లాహోర్ కల్లోలం

హెచ్చిపోతున్నది. సైనిక సహాయం అర్థిస్తూ లాహోర్‌లోని జనరల్ "రీ" కార్యాలయానికి తంతి వార్తలు విశేషంగా చేరుతున్నవి.

అత్యంతావసరం యేర్పడిన పక్షంలోనే సమీపంలోవున్న పోలీసు మిలిటరీ అధికారుల సహాయం కోరమని ప్రజలకు సలహా యిస్తున్నాం.

లాహోర్ నగరంలోను, పశ్చిమప్రాంతాలలోను రాత్రింబగళ్ళు మిలిటరీ పహరా తీవ్రతరంగా జరుగుతున్నది. మహా ప్రమాదకరమైన ప్రదేశాలుగా భావించి, పోలీసులే భయపడుతున్న ప్రాంతాలకు సైన్యాలు పంపబడుచున్నవి. ఘోరాతిఘోరహింసలకు పాల్పడుతున్న ఇరువర్గాలవారిని మిలిటరీ ధైర్యంతో ఎదుర్కొంటున్నది. ముఖ్యంగా, అమృతసర్ జిల్లాలో ఈ ముఠాలను మిలిటరీ అణచివేయగలిగింది. కొన్నిచోట్ల మిలిటరీ దాటికి ఆగలేక కొందరు పరమయ్యారు. వారు వెంటనే అరెస్టు చేయబడ్డారు.

శాంతిభద్రతల సంరక్షణలో ప్రజల సహకారం సైన్యాలకు ఎంతయినా సాయపడగలదు. పంజాబ్ సరిహద్దు రక్షణసైన్యం అవలంబిస్తున్న నిష్పక్షపాత వైఖరిపట్ల ప్రజలు విశ్వాసం ప్రదర్శించి, స్వరక్షణకై వారు సరిహద్దు రక్షణసైన్యంపై ఆధారపడి వుండడం ప్రశంసనీయం కాగలదు."

## 61 మంది తుపాకి గుండ్లకు బలి

అమృతసర్, ఆగస్టు 13—

మజిత్ ప్రాంతంలో గస్తీతిరుగుతున్న ప్రత్యేక మిలిటరీ దళం, సాయుధులైన గూండాలు 61 మంది వున్న ఒక ముఠాను తుపాకీలతో కాల్చివేసిందని అమృతసర్‌నుంచి చేరిన వార్తలు తెలుపుతున్నవి. గుండాలవద్ద మరతుపాకులు, ఇతర నవీన ఆయుధాలు ఎన్నో వున్నవని తెలుస్తున్నది.

## శిఖ్ఖులకు తారాసింగ్ విజ్ఞప్తి

హింసాచర్యలకు స్వస్తిచెప్పవలసినదిగా మాస్టర్ తారాసింగ్ శిఖ్ఖులకు నేడు విజ్ఞప్తి చేశారు.

ఆయన యిలా అన్నారు: మధ్యపంజాబ్‌లో మతకలహ పరిస్థితి ఘోరరూపం దాల్చుతున్నది. పవిత్రస్థలో అనుసరించవలసిన కార్యక్రమంగురించి పాంథిక్ బోర్డు ఆదేశాలను నిరీక్షిస్తూ అహింసా పద్ధతులను అవలంబించవలసినదిగా శిఖ్ఖులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

క్షమాగుణంతో ప్రవర్తించకపోతే ఎట్టి కష్టమూ [illegible] విగ్రహశక్తి, క్షమాగుణం పాంథిక్ లక్షణాలు.

1 వ పేజీ తరువాయి

## విదేశాలనుంచి సందేశాలు

టికి, భారత దేశానికి నేడు స్వాతంత్ర్యం సిద్ధించడంవల్ల ప్రపంచ పరతంత్రప్రజానీకం స్వాతంత్ర్యాన్ని పొందగల నవశక ప్రాంగణంలో మనం వున్నామని చెప్పుకోడానికి అవకాశం కలిగింది.

"ఫిలిప్పీన్స్ ప్రజానీకానికి స్వాతంత్ర్యం లభించికూడా ఏడాదికాలేదు. కాగా దాదాపు ఒక్క ఏడాదిలోపుననే ఫిలిప్పీన్స్, ఇండియాలు రెండూ స్వాతంత్ర్యం పొందడం, ఇప్పుడు ఆదేశాలు తమ స్వాతంత్ర్యాన్ని ఎలా వినియోగించుకొనగలవో నని సర్వప్రపంచం నిరీక్షిస్తున్నది. ఇది ఆ రెండు దేశాలకేగాక ఆసియా, ఆఫ్రికాలలో ఇంకా స్వాతంత్ర్యం పొందవలసివున్న కోటాను కోట్ల ప్రజానీకానికి అత్యంత ముఖ్యసమస్యకావడం వల్లనే ఇంతగా ప్రపంచం నిరీక్షిస్తున్నది. ఆ దేశాలు మనకంటె వెనకబడకుండా చూడడం మన రెండు దేశాల పవిత్ర ధర్మం."

## ఆరబ్ లీగ్ కార్యదర్శి జోహార్లు

న్యూ ఢిల్లీ, ఆగస్టు 15—

అరబ్‌లీగ్ కార్యదర్శి అబ్దుల్ రహమాన్ అజ్జాం పాషా ఇలా సందేశం పంపారు:—

"ఈ సంతోష సమయంలో ఇండియన్ ప్రజలకు నా హృదయ పూర్వకమైన అభివందనాలను పంపడానికి అవకాశం కలిగినందుకు చాలా సంతసిస్తున్నాను. ఇదేసమయంలో భారత స్వాతంత్ర్య సంసిద్ధి మహదానందాన్ని పొందుతున్న అరబ్ ప్రపంచం ఇండియన్ ప్రజానీకంపట్ల ఎంతటి ప్రేమాభిమానాలను కలిగివున్నదోకూడా నేనువివరించదలచాను. ప్రాచ్యఖండ ప్రజలందరు ఒకేరకపు ఆధ్యాత్మిక అనుబంధాలవల్ల సర్వదా సమైక్యంగానే వున్నారు. కాగా ఈ సోదరప్రజానీకంలక్ష్యం నేటికి సిద్ధించినందుకు వారు చేసుకుంటున్న ఆనందోత్సవాలలో పాల్గొనే అవకాశం కలిగినందుకు మేము చాలా సంతసిస్తున్నాము."

## ఇండియన్ డొమినియన్ ప్రభుత్వం

### పోర్టు ఫోలియోల పంపకం

న్యూఢిల్లీ, ఆగస్టు 13—

రేపురాత్రి యేర్పడబోయే కొత్త ప్రభుత్వంలో పోర్టు ఫోలియోల పంపకం క్రిందివిధంగా వుండగలదని తోస్తున్నది.

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ: ప్రధాన మంత్రి, విదేశాంగ వ్యవహారాలు. సర్దార్ వల్లభాయ్ పటేల్:- సంస్థానాలు, హోంశాఖ, బ్రాడ్‌కాస్టింగ్ సమాచార శాఖలు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్:- ఆహారము, వ్యవసాయము.

సర్దార్ బలదేవ్‌సింగ్:- దేశరక్షణ.

మిస్టర్ ఆర్. కె. షణ్ముగంచెట్టి:- ఆర్థికశాఖ.

డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్:- న్యాయశాఖ.

డాక్టర్ జాన్ మత్తయి:- రైల్వేలు.

డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ:- పరిశ్రమలు. సరఫరాలు.

మిస్టర్ సి. హెచ్. భాభా:- వాణిజ్యశాఖ.

శ్రీ ఎన్. గాడ్గిల్:- వర్క్సు గనులు, విద్యుచ్ఛక్తి

మిస్టర్ రఫీ అహమ్మద్ కిద్వాయ్:- రహదారులు.

రాజ్‌కుమారి అమృతకౌర్:- ఆరోగ్యశాఖ.

మౌలానా అబుల్‌కలాం అజాద్:- విద్య. శ్రీ జగ్జీవనరామ్:- కార్మికశాఖ.

## పత్రికలకు మౌంట్‌బాటెన్ సందేశం

న్యూ ఢిల్లీ ఆగస్టు 15—

చరిత్రలో అత్యంత ముఖ్యమైన ఈ నాడు భారతీయ పత్రికలకు, ఆ పత్రికల పఠితలకు అభినందనాలు పంపడం నాకు ఆనందకరంగా వుంది. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ప్రత్యేక సంచికలు ప్రకటించుకోడానికి అవకాశంగా పత్రికలపైగల నిబంధనలు సడలింపబడడం ముదావహం. సమయానికి తగు ఆనంద సంతోషాలను ప్రకటించడానికి ఇందుమూలంగా అవకాశం కలిగింది" అంటూ మౌంట్‌బాటెన్ నేడు భారతీయ పత్రికలకు సందేశ మిచ్చారు.

"నేను వైస్రాయిగా వున్న ఈ కొద్దికాలంలో నిర్మాణాత్మకమైన సూచనలుచేసి పత్రికలు నాకు చాలా సహాయంచేసినవి. చరిత్రలోకెల్ల అత్యంత క్లిష్టసంఘటితమైన రాజకీయ, ప్రభుత్వ కార్యకలాపాలను ప్రజలకు సువిశదంగా తెలియచేయవలసిన గురుతరబాధ్యత పత్రికలపై గలదు. నిర్మాణాత్మకమైన విమర్శలద్వారాను, సత్యమైన వార్తా ప్రచురణద్వారాను భవిష్యత్తులో పత్రికలు నిర్వహించ దగుకృషి చాలావుంది. స్వతంత్రదేశంలో పత్రికలు సంపూర్ణస్వాతంత్ర్యాన్ని అనుభవించకుంటే, దేశభవిష్యత్తు సురక్షితంగా వుండగలదని చెప్పడానికి తగు ఉదాహరణ వుండబోదు.

లండన్, ఆగస్టు 13—

వేసవి సెలవలకోసం పార్లమెంటు వాయిదా పడడానికి పూర్వం ప్రభువులసభ సమావేశమై బ్రిటిష్ ప్రభుత్వం ఆర్థిక దుస్థితిని నివారించడానికై సాధించిన అధికారాలను దుర్వినియోగం చేయకుండా చూడడంకోసం ముందు అనుకొన్నట్లు అక్టోబర్ 14 న గాక సెప్టెంబర్ తొమ్మిదవ తేదీనే సమావేశం కావాలని ఒక సవరణను మెజారిటీతో ఆమోదించింది.

[illegible] బిల్లును ఎట్టి సవరణలు లేకుండా ప్రభువులసభ ఆమోదించింది. జార్జిరాజు సంతకం పెట్టడంతో చట్టం అయిందికూడా.

# ఇండియా: పాకిస్థాన్

## సమష్టి క్షేమ సంరక్షణ దృష్ట్యా భావిలో సన్నిహిత మైత్రిని నెరపగలవని మౌంట్‌బాటెన్ విశ్వాసం

## పాకిస్థాన్‌కు అధికార ప్రదానం సందర్భంగా రాజ్యాంగ పరిషత్తులో ప్రసంగం

## "అందరితో మైత్రి:" జనాబ్ జిన్నా

కరాచీ, ఆగస్టు 13—

"బ్రిటన్‌తోను, మన పొరుగునవున్న హిందూస్థాన్‌తోను యితరదేశాలతోను కూడా సుహృద్భావ సంబంధబాంధవ్యాలను నెలకొల్పుకొని ప్రపంచ శాంతి వికాసాలకొరకు కృషిచేయడానికే మేము ప్రయత్నిస్తాము" అని వైస్రాయి ఆయన సతీమణి లేడీ మౌంట్‌బాటెన్ కరాచీవచ్చిన సందర్భంలో విందు చేసినపుడు ప్రసంగిస్తూ కాయిదే అజాం జిన్నా వుద్ఘాటించారు.

మిస్టర్ జిన్నా యింకా ఇలా అన్నారు.

"భారతదేశంలోని ప్రజలకు సంపూర్ణంగా అధికారప్రదానం జరగనున్న సందర్భమిది. 1947 వ సంవత్సరం ఆగస్టు 15 వ తేదీన హిందూస్థాన్, పాకిస్థాన్‌లు సర్వస్వతంత్రమైన డొమినియన్‌లుగా వుద్భవిస్తాయి. బ్రిటిష్ సామ్రాజ్యంలోని దేశాలన్నీ స్వయంనిర్ణయాధికారం కలిగి, స్వతంత్రరాజ్యాలుగా వుండాలనే ఆశయంతో బ్రిటిష్ కామన్‌వెల్తు స్థాపితమయింది. బ్రిటిష్ ప్రభుత్వం ప్రస్తుతంచేసిన నిర్ణయంవల్ల ఈఆశయం ప్రాప్తించింది."

భారతదేశంలోని యిటీవలి చారిత్రికాంశాలను వుదహరిస్తూ మిస్టర్ జిన్నా యిలా అన్నారు:

"విక్టోరియా మహారాణి భారత ప్రభుత్వాధికారాన్ని స్వీకరించింది మొదలు, భారతదేశం స్వయం నిర్ణయాధికారంగల స్వతంత్ర రాజ్యం కాగలిగేటట్టు కృషిచేయడమే బ్రిటిష్‌వారి ఆదర్శమని విస్పష్టం చేయబడింది.

"మెకాలే నాటినుంచి అనుసరిస్తున్న ఆ విధానంలో "ఎందుకు?" "ఏ విధంగా?" అనే ప్రశ్నలు ఎన్నడు వుదయించలేదు. నలుగురు చక్రవర్తులు మారిన ఆ మధ్యకాలంలో, స్వాతంత్ర్య ప్రదానానికి వుండదగు వ్యవధిని గురించి అనేక భేదాభిప్రాయాలు, వివాదాలు వుత్పన్నమైనాయి. కాని, శతాబ్దానికిపైగా భారతదేశాన్ని పరిపాలించిన బ్రిటిష్‌వారి ప్రతిభ, వివిధ జీవితరంగాలలోను, ముఖ్యంగా ప్రజల హక్కులకు తగు రక్షణలు కల్పించగలిగేట్టు వారు సృష్టించిన న్యాయశాస్త్రం విధానంలోను శాశ్వతంగా దృగ్గోచర మవుతూవుంటుందనే విషయాన్ని మనం కాదనలేము."

### కామన్‌వెల్త్ ఆదర్శం

ఇచ్ఛాపూర్వకంగా, ఈ మాదిరి అధికార ప్రదానం చేయడం చరిత్రలో కని విని యెరుగని విషయమని చెబుతూ, మిస్టర్ జిన్నా యిలా అన్నారు.

"దాదాపు వంద సంవత్సరాల క్రిందట, తమ ముత్తవతల్లి చేసిన వాగ్దానాన్ని ఈ విప్పుడు నెరవేర్చే అదృష్టం ఆరవ జార్జిరాజుకు పట్టింది. బ్రిటిష్ సామ్రాజ్య కిరీటంలోని అమూల్య రత్నమని పేరుపడసిన ఈ భారత దేశంలో, హిందూస్థాన్, పాకిస్థాన్‌లనే స్వతంత్రమైన డొమినియన్‌లను స్థాపించడం ద్వారా ప్రజలకు యిచ్ఛాపూర్వకంగా అధికారప్రదానం చేస్తున్నందువల్ల ఆరవజార్జి చక్రవర్తి పేరు చరిత్రప్రసిద్ధమౌతుంది, కామన్‌వెల్తు ఆశయాల ప్రకారమే ఈ పరిణామం కలిగింది. అందువల్ల పాకిస్థాన్, హిందూస్థాన్‌లు రెండూకూడా కామన్వెల్తులోనే వుండిపోయాయి. ఇందువల్ల కామన్వెల్తు వుత్తమాదర్శాన్ని మేం ఎంత మెచ్చుకొంటున్నామో తెలుస్తున్నది.

మిస్టర్‌జిన్నా అంతట వైస్రాయి లార్డ్ మౌంట్‌బాటెన్‌ను ప్రశంసిస్తూ ఆయన హిందూస్థాన్, పాకిస్థాన్ ఏర్పడడానికి పడిన శ్రమకు అభినందించారు. అంతేగాకుండా బ్రిటిష్ పార్లమెంటుకు, బ్రిటిష్ ప్రధాని అట్లీకి బ్రిటిష్‌జాతికంతకు కృతజ్ఞత తెలియజేశారు.

భారత సమస్య హిందూస్థాన్, పాకిస్థాన్ నిర్మాణంతో పరిష్కారమైనా, బ్రిటనుతోను చుట్టు ప్రక్కల రాజ్యాలతో, హిందూస్థాన్‌తో యితర రాజ్యాలతో సఖ్యంగా ఉండవలసిన అవసరాన్ని మిస్టర్ జిన్నా సూచించారు. అప్పుడే ప్రపంచ శాంతి అభ్యుదయాలకు తోడ్పడగలమని ఆయన ఉద్ఘాటించారు. జిన్నా ఆ విధంగా తన ఉపన్యాసాన్ని ముగించి [illegible] నమోవాక్కు లర్పించారు.

### వైస్రాయి రాక

వైస్రాయి లార్డ్ మౌంట్‌బాటెన్ సతీ సపరివార సమేతంగా ఢిల్లీనుంచి స్వంత విమానంలో నేడు సాయంత్రం ఇక్కడికి వచ్చారు. విమానాశ్రయంవద్ద సింధుగవర్నర్ హిదయతుల్లా, సింధుమంత్రులు, సివిల్ మిలిటరీ ఉద్యోగులు, కాయిదే అజాం జిన్నా మిలిటరీ సెక్రటరీ వారికి స్వాగత మిచ్చారు.

ఖాయిదే అజాం జిన్నా వైస్రాయికి చేసిన రాజోచిత సన్మానం విందుసందర్భంలో వేయి మందికిపైగా ప్రముఖులు పాల్గొన్నారు.

### మౌంట్ బాటెన్ ఉపన్యాసం

కరాచీ. ఆగస్టు 14—

నేడు పాకిస్థాన్ అసెంబ్లీలో లార్డ్ మౌంట్ బాటెన్ పాకిస్థాన్ ప్రభుత్వానికి అధికార ప్రదానం చేసే సందర్భంగా యిలా అన్నారు:—

"మీకు ఈనాడు అందజేయవలసిన ఒక సందేశం జార్జిరాజునుంచి నాకు పంపబడింది. జార్జిరాజు పంపిన సందేశం యిది:

"బ్రిటిష్ కామన్‌వెల్తు రాజ్యాలలో కొత్త డొమినియన్ పాకిస్థాన్ తన స్థానాన్ని అలంకరించబోయే ఈ శుభసమయంలో మీకు నా హృదయపూర్వకాభి వందనాలు. ఒడంబడిక ద్వారా మీరు స్వాతంత్ర్యాన్ని సంపాదించడమే ప్రపంచంలోని స్వాతంత్ర్య పిపాసగల ప్రజలకందరికీ మార్గదర్శకం అయింది.

ప్రజాస్వామిక సూత్రాల రక్షణలో మిమ్మల్ని బ్రిటన్‌లోని అన్నివర్గాలవారు [illegible] నాకు తెలుసు. మీరు ఆనందోత్సాహాలతో ప్రస్తుతం జరుపుతున్న చారిత్రాత్మక స్వాతంత్ర్యోత్సవానికి కారణమైన మీ రాజకీయ దక్షత, [illegible] మీ భావి సౌఖ్య సౌభాగ్యాలకు [illegible] కాగలవని నా విశ్వాసం.

ముందుముందు మీరు, మీ నాయకులు నిర్వహించవలసినవి గురుతరబాధ్యతలు కలవు. మీ [illegible] నిర్వహణలో భగవంతుడు మీకు తోడ్పడుగాక. మీ సర్వాభ్యుదయానికై [illegible] ఆశిస్తున్నాను. మీపట్ల నాకు [illegible] వుండగలదనీ, మీకు నా [illegible] దనీ విశ్వసించగలరు."

జార్జిరాజు సందేశాన్ని [illegible] మౌంట్‌బాటెన్ యిలా అన్నారు:

"నేను ఈ నాడు మీ వైస్రాయిగా [illegible] న్నాను. రేపటినుంచి కొత్త డొమినియన్ [illegible] పాకిస్థాన్ ప్రభుత్వం మీ హస్తగతం [illegible] రేపటినుంచి నేను మీ పొరుగు [illegible] డొమినియనుకు నామకః [illegible] గలను."

"ఏమైనా, ఉభయ డొమినియన్ల [illegible] నాయకులు నన్ను సంయుక్త రక్షణ సంఘ స్వతంత్రంగల అధ్యక్షుడుగా వుండమని [illegible] ఇది నాకు గౌరవప్రదమైనది. నా విధి నిర్వహణకు తటస్థులుగా పనిచేస్తాను.

"రేపు రెండు స్వతంత్ర రాజ్యాలు [illegible] తమస్థానాన్ని ఆక్రమించగలవు. స్వతంత్రరాజ్యాలు చిన్నవికావు. ఈ ప్రజలు మహోజ్వల ప్రాచీన [illegible] వారు.

"ఈ స్వతంత్రరాజ్యాల నాయకులు దక్షులు. ఇదివరకునుంచి కూడా ప్రపంచంలో [illegible] చెంది, సర్వత్రా గౌరవించబడుతున్నవారు.

"ఈ రాజ్యాల కవిపుంగవులేమి, శాస్త్ర పారంగతులేమి, [illegible] పుంగవులేమి, మానవాభ్యుదయానికై [illegible] మైన సేవచేశారు. ఇవి అప్రాముఖ్యమైన ప్రజలుగాని, దుర్బలమైన ప్రభుత్వాలుగాని కావు. [illegible] శాంత్యభ్యుదయాలకై తమ గురుతరబాధ్యత [illegible] హించగలవు.

పాకిస్థాన్ ఉద్భవం చారిత్రాత్మక [illegible] పాకిస్థాన్‌సాధనలో భాగస్వాముల [illegible] దానిపిగురించి ప్రస్తుతించుకొనడం [illegible] కాగలదు. చరిత్రగమనం ఒక్కొక్కప్పుడు మందంగాను, ఒక్కొక్కప్పుడు [illegible] వుంటుంది.

ప్రస్తుతంలో మనం అటువంటి [illegible] కాని అత్యంతవేగంతో పురోగమిస్తు సంఘటనలను స్మరించడానికి మనకు భావినిగురించి యోచించుకోడానికి వ్యవధికలదు.

అధికార ప్రదానానికై శాంతియుత [illegible] జరగడానికి తోడ్పడిన మీ నాయకులకు వందనలు.

ఈ సందర్భంలో మిస్టర్ జిన్నాకు వందనలు. ఆయనకు నాకు గల సన్నిహిత [illegible] పరస్పర సుహృద్భావంమూలంగా భావి [illegible] బాంధవ్యాలు అత్యుత్తమంగా వుండగలవని అభిప్రాయం. ఆయన మీ కొత్త గవర్నర్ జనరల్‌గా అభినందిస్తున్నాను.

నైతికధైర్యం మహత్తర పురుషులకు నిజమైనలక్షణం. తాము ప్రాణప్రదంగా భావించుకొన్న కోరికలకంటె సమాధానం కుదరడమే అత్యంత ప్రధానంగా తలపోసిన మీ నాయకులు నైతిక ధైర్యాన్ని అత్యుత్తమంగా ప్రదర్శించారు.

ఇతరులు సహాయపడినందుకు కూడా వారికి నా అభినందనలు. వారిలో సంభాషణలు సాగడానికి సలహాలు యిచ్చినవారు, ఎన్నో కష్టాలలో పరిపాలనా కార్యక్రమాన్ని సాగించినవారు, విభజన సందర్భంలోగల అనేక సమస్యల పరిష్కారం కావడానికై రాత్రింబగళ్లు శ్రమపడినవారులలోనైనవారు వున్నారు.

ఇండియాలో రక్తపాతం జరగకుండా వుంటే ఎంతో సంతసించేవాణ్ణి. కాని, దారుణ సంఘటనలు జరిగాయి. ప్రజలలో అధిక సంఖ్యాకులు తమ నాయకుల హితవచనాలను పెడచెవిని పెట్టివుంటే మరింతగా హృదయ విదారక సంఘటనలు జరిగి వుండేవి. లేదా, గాంధీ-జిన్నాల సంయుక్త సందేశాన్నివారు శిరసావహించనప్పటికీ అవి జరిగి వుండేవి. భావి డొమీనియన్ ప్రభుత్వాల నాయకులు చేసిన ప్రకటనను ప్రజలు గౌరవించనప్పటికీ దారుణాతిదారుణ సంఘటనలు జరిగి వుండేవి. ఈ ప్రకటనను విభజనసంఘం పునరుద్ఘాటించిందికూడా.

దీనిలోని షరతులను మీకు జ్ఞాపకం చెయ్యవచ్చు ననుకుంటాను. జాతి, వర్ణ, మత విభేదాలు లేకుండా అందరిపౌరుల హక్కులను కాపాడడం తమ విధ్యుక్త ధర్మం ఈ ప్రభుత్వాలు ప్రకటించాయి.

# గాంధీజీచే ప్రార్థనసమావేశ విరమణ

## శ్రీమతి సరోజినీ నాయుడు
### గవర్నర్ పదవీ స్వీకరణకు లక్నో ప్రయాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 13—

భావి యు. పి. గవర్నర్ శ్రీమతి సరోజినీ నాయుడు, నేటిరాత్రి లక్నో బయలుదేరింది. రైల్వే స్టేషన్‌వద్ద పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ రాజేంద్రప్రసాద్, సర్ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్, సర్ కే. ఎం. పనిక్కర్, సర్ శ్రీరాం, సర్ శంకర్‌లాల్, తక్కిన మిత్రులు ఆమెకు వీడ్కోలు ఇచ్చారు. జనం తండోపతండాలుగా ఆమెచుట్టూమూగి జయజయనినాదాలు చేశారు.

శ్రీమతి సరోజినీ నాయుడు వెంట, ఆమె కుమార్తె శ్రీమతి లీలామణి నాయుడు, అంగరక్షకుడు కాప్టెన్ భట్నాగర్ వెళ్తున్నారు.

## రాజగోపాలాచారిగారికి అంగరక్షకుడు
### హరిజనుని నియామకం

మద్రాసు, ఆగస్టు 13—

ఆర్కాటులో పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంటుగా పనిచేస్తున్న ఎమ్. సింగారవేలు పశ్చిమ బెంగాల్ గవర్నరుగా నియమింపబడిన రాజగోపాలాచారిగారికి అంగరక్షకుడుగా నియమింపబడ్డారు. ఆగస్టు 14 వ తేదీన సింగారవేలు విమానంలో బయలుదేరి కలకత్తా వెళతారు.

ఈ రాష్ట్రంలోని ముగ్గురు హరిజన పోలీసు ఉద్యోగులలో శ్రీ సింగారవేలుగారు ఒకరు ఆయన మద్రాసు యూనివర్సిటీలో విద్యాభ్యాసం చేశారు. [illegible] డిప్యూటీ సూపరింటెండెంటుగా నియమింపబడ్డారు.

ఈసందర్భంలో మద్రాసు అసెంబ్లీ స్పీకరు [illegible]గారు ఆంధ్రప్రభ విలేకరితో ఇలా చెప్పారు:—

రాజాజీకి ఎ. డి. సి. గా హరిజనుని నియామకం జరిగినందుకు నాకు చాలా సంతోషంగా వున్నది. [illegible] హరిజనులంటే రాజాజీకి [illegible] ప్రేమతో ప్రత్యక్షంగా తెలుస్తున్నది.

## రాజాజీ ప్రయాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 14—

పశ్చిమ బెంగాల్ భావిగవర్నర్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు నేటి వుదయం విమానంలో కలకత్తా బయలుదేరారు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్, శ్రీ వి. హెచ్. [illegible], శ్రీ ఎన్. వి. గాడ్గిల్, డాక్టర్ సి. సుబ్బ[illegible], శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్, తక్కిన మిత్రులు, పరిశ్రమశాఖ ఉద్యోగులు రాజాజీకి పాలం విమానాశ్రయంలో వీడ్కోలు [illegible].

మద్రాసు, ఆగస్టు 13—

[illegible] ఎన్. జి. ఓ. ల ఎసోసియేషను వారికి స్వాతంత్ర్య దినోత్సవంనాడు బోనస్‌గా ఇస్తారు.

యూసపడవద్దు బిస్మాగ్ సేవించండి

భోజనానంతర అలసట, గుండెమంట మొదలైన అజీర్ణ వ్యాధులకు మీరు గురికారాదు. దీనికి ఆమ్లత్వమే కారణం—ప్రతి పూట భోజనానంతరం బిస్మాగ్ (BISMAG) సేవిస్తే, అజీర్ణబాధలు త్వరలో నివారణ కాగలవు. బిస్మాగ్ (BISMAG) ("బైసురేటెడ్" మెగ్నీషియా అన్నమాట) టేబిల్లు గాని, పొడరు గాని వాడవచ్చు. ఇవి రెండూ నమ్మకమైనవే.

అంతట కెమిస్టుల వద్ద లభిస్తుంది.

రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కునుగుర్తించండి. అనుకరణలను చూచి మోసపోవద్దు




ఇండియాలో సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
ఆమోస్ మానర్స్ అండ్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి, కలకత్తా, మద్రాసు, లాహోర్.


## కలకత్తా బెలియాఘాట్‌లోని ఆయన బసముందు దుండగీడుల అల్లరి
### పోలీసులు గుంపును చెదరగొట్టవలసి వచ్చిందట

కలకత్తా, ఆగస్టు 14—

బెలియాఘాట్‌లో గాంధీజీ బస చేసున్న యింటివద్ద దాదాపు వేయిమంది దుండగీండ్రు ప్రతికూల ప్రదర్శనలు జరిపినందువల్ల, మామూలుగా నేటి సాయంత్రం జరుగవలసివున్న ప్రార్థనసమావేశాన్ని గాంధీజీ నిలిపివేశారు.

మహాత్ముని దర్శనార్థం వచ్చిన ప్రజాసమూహానికీ, అల్లరిమూకలకు మధ్య గేటువద్ద బాహాటంగా సంఘర్షణలు జరిగాయి. ఎవరినీకూడా లోనికి పోనివ్వలేదు "సుహ్రావర్దీ వైదొలగాలి!" "గాంధీ వైదొలగాలి" అని అల్లరిమూకలు నినాదాలు చేస్తూ, గాంధీజీ తన నివాసాన్ని హిందువులు [illegible]చేసిన ప్రదేశాలలో యేర్పరచుకోవాలని కోరారు.

సోదేపూర్‌నుంచి, గాంధీజీ తన క్రొత్తబసకు చేరిన కొద్దిసేపటి అనంతరం, "సుహ్రావర్దీ వైదొలగాలి" అనే నినాదాలు గేటువద్ద వినబడినాయి. బెంగాల్ ప్రధాని మిస్టర్ హెచ్. యస్. సుహ్రావర్దీ వచ్చిన కారును దుండగీండ్రు ఆటకాయించారు పోలీసుల సహాయంతో కారు ఆవరణలో ప్రవేశించింది. గాంధీజీ గదివద్దకు మిస్టర్ సుహ్రావర్దీ నెమ్మదిగా వెళ్లారు. బూట్లనుబైట విడిచి, గదిలో ప్రవేశించగానే గాంధీజీ మందహాసం చేసి, ఆయనను అభినందించారు. "దేనిని గురించి వారు బయట నినాదాలు చేస్తున్నారు?" అని బెంగాల్ ప్రధాని గాంధీజీని ప్రశ్నించారు.

గాంధీజీ యెదుట మిస్టర్ సుహ్రావర్దీ కూర్చున్న తరువాత గాంధీజీ దర్శనార్థం, స్త్రీలు అంజలిబద్ధులై గుంపులుగుంపులుగా గదిలో ప్రవేశించారు. "మీ సోదరులను శాంతియుతంగా ప్రవర్తించమని చెప్పండి" అని మిస్టర్ సుహ్రావర్దీ వారిని కోరారు.

15, 20 సంవత్సరాలమధ్య వయసుకలిగిన ఈ ప్రదర్శకులు క్షణక్షణం ఎక్కువ కావడం మొదలుపెట్టారు గాంధీజీ కార్యదర్శి ప్రొఫెసర్ నిర్మల్ కుమార్‌బోస్ వచ్చి, శాంతియుతంగా ప్రవర్తిస్తూ, తమ కష్టనిష్ఠురాలను గాంధీజీకి తెలియపరచమని వారిని కోరారు. కాని, ఆయన పలుకులను వారు పెడచెవిని పెట్టారు.

గేటువద్ద పెద్దపెద్ద కేకలనువిని, వారేమి కోరుతున్నారో తెలిసికొనిరావలసిందిగాచెప్పి, గాంధీజీ డాక్టర్ దిన్షా మెహతాను పంపించారు. డాక్టర్ మెహతా, కృష్ణదాస్ గుప్తాలు, ప్రదర్శకులతో కొంతసేపు వాదం జరిపిన తర్వాత, ఒక అరడజను మందిని గాంధీజీవద్దకు తీసికొని వచ్చారు.

ఉద్రేకపూరితులైన ఆ యువకులు గాంధీజీపై ప్రశ్నలవర్షం కురిపించారు. "గత సంవత్సరం ఆగస్టు 16 వ తేదీ తర్వాత హిందువుల గృహాలు దగ్ధపటల మౌతుండగా మీరిక్కడకు రాలేదేమి?" "హిందువుల గృహాలు సర్వనాశనమై, శూన్యంగా పడివున్న పార్కు సర్కస్ ప్రాంతంలోనో, డిల్లాబోలా ప్రాంతంలోనో మీరు యెందుకు నివసించరు?" ఈ విధంగా వారు గాంధీజీని ప్రశ్నించారు.

గాంధీజీ వారికి యిలా సమాధానమిచ్చారు.

"గత సంవత్సరం ఆగస్టు 16 వ తేదీనాటికీ, యిప్పటికీ, భారతదేశ రాజకీయవ్యవస్థ పూర్తిగా మారిపోయింది. నేను నవఖాళీ వెళ్తూ మార్గమధ్యంలో ఇక్కడకు వచ్చాను. కలకత్తా దగ్గ ఐపటల మౌతున్నదనీ, అకల్లోలత్వాలల వుపశమనానికి నేనుకూడా యథాశక్తి కృషి చేయాలని చెప్పడానికి మిస్టర్ సుహ్రావర్దీ ఢిల్లీనుంచి యిక్కడకు వచ్చినందువల్ల నేను నవఖాళీ ప్రయాణాన్ని వాయిదా వేసుకొన్నాను. ఇక్కడనే వుంటూ, నవఖాళీలోని హిందువులకు ఎంతో సేవ చేయగలనని నా అభిప్రాయం. హిందువులకు నేనెన్నడు శత్రువును కాను. కాని, నాదృష్టిలో హిందువులకు, ముస్లిములకు భేదంలేదు. వారు సోదరులు. ముస్లిములకు వలెనే, హిందువులుకూడా తమతమ గృహాలకు తిరిగి పోవాలనే నేను కోరుతున్నాను."

గాంధీజీ పలుకులను, ప్రదర్శకులు సహనంగా విన్నారు. కాని వారి వుద్రేకం చల్లారలేదు. గాంధీజీ యిలా అన్నారు. మీ తల వేడెక్కివున్నది. నేను మిమ్మల్ని శాంతపరుస్తాను."

పోలీసులు ఓర్మితో ప్రవర్తించారు. కొంతమందిని తీసికొని వెళ్లున్న మోటార్‌ట్రక్కును దుండగీండ్రు గేటువద్ద ఆపి, దానిపైవున్న జెండాను తీసివేశారు. ఆ ట్రక్కుడ్రైవరు త్వరత్వరగా యింటిఆవరణలో ప్రవేశించారు. ఈసంఘర్షణలో ప్రొఫెసర్ నిర్మల్ కుమార్ బోసుకు ఎడమచేతిమీద గాయంతగిలింది.

చీకటిపడేవేళకు వర్షం ఆరంభమయింది. అల్లరిమూకలు బలవంతాన గేట్లు తెరచి నినాదాలుచేస్తూ కిటికీలకు ఎగబ్రాకారు. గాంధీజీ మనుమరాలు శ్రీమతి మనూగాంధీ కిటికీవద్దకువచ్చి, శాంతియుతంగా ప్రవర్తించమని ప్రదర్శకులను చేతులు జోడించి ప్రార్థించింది. గాంధీజీ కిటికీవద్దకు రాగానే, గోలచేస్తున్న జనసమూహమంతా సద్దుమణగింది గాంధీజీ సంగ్రహంగా యిలా ప్రసంగించారు.

"ప్రదర్శకులు నాకు అవకాశం కలిగిస్తేనే, నేను ప్రార్థన సమావేశాన్ని జరుపుతాను. బెలియాఘాట్‌లోని ఈ యింటికి నేను వచ్చినందుకు మీరు అసమ్మతి తెల్పుతున్నారు. ఇక్కడకు రావడంలో నేను తప్పుచేసియుండవచ్చు. నేను తప్పు చేశానని మీరు నాకు నచ్చచెప్పినట్లయితే, వెంటనే యిక్కడనుంచి తరలిపోతాను, కాని, మీరు బలప్రయోగం చేసేమాత్రం, ప్రాణాలతో [illegible] ఈ ఆస్థి [illegible] గ్రహించండి."

ఇది జరిగిన కొంతసేపటికి తిరిగి గలభా జరిగింది. ప్రదర్శకులు కిటికీలపైన రాళ్ళువిసరడం మొదలుపెట్టారు దాని ఫలితంగా కిటికీల అద్దాలు [illegible] గాంధీజీ గదికి పక్కనున్న రెండు గదులలో గాజుముక్కలు, యిటుకముక్కలు పడ్డాయి. "ఫ్రంట్‌అంబ్యులెన్స్‌యూనిట్"కుచెందిన మిస్టర్ [illegible]

### కల్లోలితప్రాంతంలో గాంధీజీ మకాం

కలకత్తా, ఆగస్టు 13—

కలకత్తా ఈశాన్యభాగంలో గల బెలియాఘాట్ కల్లోలితప్రాంతంలోని ఒక ముస్లిం గృహంలో గాంధీజీ నేటి మధ్యాహ్నం తన బసను ఏర్పరచుకొన్నారు.

కలకత్తా మాజీమేయర్ మిస్టర్ ఎస్. ఎమ్. ఉస్మాన్, కలకత్తా జిల్లా ముస్లింలీగ్ కార్యదర్శి, పశ్చిమబెంగాల్ ప్రధాని రాజకీయ కార్యదర్శి శ్రీ అనంద్‌లు వెంటరాగా సోదేపూర్ ఆశ్రమంనుంచి గాంధీజీ బెలియాఘాట్‌కు చేరారు.

శ్రీమతి మనుగాంధీ, శ్రీమతి అభాగాంధీలు కూడా ఆదేశభవనంలో వుంటున్నారు.

శాంతిసంస్థాపనలో గాంధీజీతోపాటు కృషిచేయదలచిన మిస్టర్ సుహ్రావర్దీ కొద్దిసేపటితర్వాత యిక్కడకు వచ్చారు. ఆయనకూడా యిక్కడనే వుంటారు.

గాంధీజీ తన క్రొత్తబసకు చేరినతర్వాత స్థానిక ముస్లింపౌరులు కొంతమంది ఆయనతో సమావేశమైనారు.

పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ పి. సి ఘోష్ అసోసియేటెడ్ ప్రెస్ విలేకరితో నేడు మాట్లాడుతూ, మిలిటరీ, పోలీసుల రక్షణలు లేకుండానే కల్లోలిత ప్రాంతాలలో నివసించడానికి గాంధీజీ ఇచ్చగిస్తున్నప్పటికీ, ప్రభుత్వం ఉపేక్ష వహించజాలదని చెప్పారు. "గాంధీజీకి కాకపోయినప్పటికీ, మిస్టర్ సుహ్రావర్దీని గురించి అయినా మేము రక్షణలను యేర్పాటుచేయాలి" అని పక్కనవున్న మిస్టర్ సుహ్రావర్దీని చూపిస్తూ డాక్టర్‌ఘోష్ ఛలోక్తి విసిరారు.

మిస్టర్ సుహ్రావర్దీ మాత్రం "నాకేమీ రక్షణలక్కరలేదని" చెప్పారు.

### ప్రతీకారభావాలకు స్వస్తిచెప్పండి

బెలియాఘాట్ ప్రాంతవాసులు నేటిరాత్రి గాంధీజీవద్దకు రాయబారం వచ్చి, తమ కష్టనిష్ఠురాలను గురించి ఆయనకు చెప్పుకొన్నారు. ఈ సందర్భంలో మిస్టర్ సుహ్రావర్దీ అక్కడనే వున్నారు. ముస్లింలీగ్ మంత్రివర్గంపై చేయబడిన ఆరోపణలకు ఆయన సమాధానం చెప్పారు.

గాంధీజీ యిలా అన్నారు: "ప్రతీకారభావాలకు మీరు స్వస్తి చెప్పాలి. కలకత్తాలో ఏదైనా పొరపాటు జరిగితే, నవఖాళీలోను, తూర్పు బెంగాల్‌లోని యితర ప్రాంతాలలోను ఏమి జరుగుతుందో నేను చెప్పలేకుండా వున్నాను. ప్రజావిశ్వాసాన్ని చూరగొనడానికే నేనిక్కడకు వచ్చాను. నేను, మిస్టర్ సుహ్రావర్దీ చేసే కృషిని పరిశీలించి మా చిత్తశుద్ధిని పరీక్షించండి. హిందువులు, ముస్లిములు ఐక్యం కావాలని నా అభీష్టం. నా జీవితాంతంవరకు ఈ సందేశాన్నే చాటుతాను.

### లీగ్ నాయకుని ప్రాయోపవేశం

కలకత్తా, ఆగస్టు 11—

అలిండియా ముస్లింలీగ్ కౌన్సిల్ సభ్యుడు, అలిండియా కాంగ్రెస్ కమిటీ మాజీ సభ్యుడు ప్రొఫెసర్ అబ్దుర్ రహీం, ఆగస్టు 13 వ తేదీ బుధవారం సాయంత్రం నుంచి ప్రాయోపవేశం చేస్తానని ప్రకటించారు. కలకత్తా మత కల్లోలాల సందర్భంలో ఆయన ఈప్రాయోపవేశం చేస్తున్నారు. కలకత్తా మధ్యభాగంలో గల వెల్లింగ్‌టన్ స్క్వేర్‌లోని మసీదులో ఆయన ప్రాయోపవిష్టుడవుతారు.

ప్రొఫెసర్ అబ్దురహీం యిలా ప్రకటించారు.

"కలకత్తాలో కిందటిసారి మతకల్లోలాలు జరిగినప్పుడు, తిరిగి కల్లోలాలు తీవ్రమైతే ప్రాయోపవేశం చేస్తానని నేను ప్రకటించాను. ఉభయ మతవర్గాల ప్రముఖనాయకులు ఎన్ని విజ్ఞప్తులు చేసినప్పటికీ, శాంతి సంఘాలు ఎంతో కృషిచేసినప్పటికీ కూడా తిరిగి కల్లోలాలు తీవ్రమైనాయి. అందువల్ల, ప్రస్తుతం మనకు లభించిన స్వాతంత్ర్యం వమ్ముకాకుండా ఇండియా, పాకిస్తాన్‌ల పేర్లు బూడిదపాలు కాకుండా రక్షించడానికి తీవ్రమైన చర్య తీసుకోవలసి వున్నది."

### ఇండొనీసియాతో సమైక్యతకు మలయా అభిలాష

సింగపూర్, ఆగస్టు 13—

మలయాప్రజలు సంపూర్ణ స్వాతంత్ర్యం పొందినపుడు బ్రిటిష్ కామన్వెల్తు సభ్యత్వం విరమించుకొని ఇండొనీసియా సమైక్యత నెలకొల్పగల సూచనలు కనిపిస్తున్నవి.

[illegible]

మద్రాసు, ఆగస్టు 13—

మద్రాసు ప్రభుత్వం న్యాయశాఖామంత్రి డాక్టర్ సుబ్బరాయన్‌గారు, తిరుచ్చి (రూరల్) నియోజకవర్గంనుంచి పోటీలేకుండా మద్రాసు అసెంబ్లీకి సభ్యుడుగా ఎన్నుకోబడ్డారు.

## "భారతదేశం ప్రపంచ రాజ్యాల మిత్రత్వాన్ని వాంఛిస్తున్నది"
### శ్రీమతి విజయలక్ష్మీపండిట్ అభిభాషణ

మాస్కో, ఆగస్టు 11—

సోవియెట్ రష్యాలో భారత రాయబారి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడొక విలేఖరుల గోష్ఠిలో ఇలా తెలియజేసింది:

"ఈ మహత్తర దేశ ప్రజలకు నేను భారత ప్రజలదగ్గరనుంచి సహృద్భావపూర్వకమైన అభినందనాలను తీసుకువచ్చాను.

"ఇంతకాలంవరకు జడంగా పడివున్న భారతదేశం నేడు చైతన్య పూరితమై నిలిచింది. నేడు భారతదేశం స్వసంపత్తి సమీకరణ, స్వజాతి సముద్ధరణ మున్నగు మహత్తర కార్యభారాన్ని నిర్వహించి ప్రపంచ స్వతంత్రరాజ్యాలలో తన అభ్యుచితస్థానాన్ని అలంకరించి మానవశాంతి, అభ్యుదయాలకు ప్రతిబంధకాలై నిల్చిన సమస్యల పరిష్కారంలో తోడ్పడవలసి వున్నది.

"మా జాతీయ జీవితాన్ని చక్కదిద్దుకోబూనిన ఈసమయంలో మేము అంతర్జాతీయ మిత్రత్వాన్ని, సహకారాన్ని అభిలషిస్తున్నాము. విదేశాలకు శాంతి, మైత్రి దూతలను పంపడం మా ప్రాచీన సంప్రదాయం. నూతన భారతావని కూడా ఈ ప్రాచీన సంప్రదాయాన్నే అవలంబించి ఇతర రాజ్యాలతో మిత్రత్వం నెరపాలని వాంఛిస్తున్నది. ఈ పరస్పరసహకారభావంతో మానవాభ్యుదయానికి అత్యంత అవసరమైన ఏకప్రయోజకత్వాన్ని సాధించకలుగుతాము.

"రష్యాకు మాదేశానికిమధ్య ఒక ప్రత్యేక అనుబంధంవున్నదని మేము భావిస్తున్నాము: వివిధ జాతులను, సంస్కృతులను సమైక్యం చెయ్యగల శక్తి రెండుదేశాలకు సమానంగావున్నది. ఈ సమానధర్మాన్ని పురస్కరించుకొని ఇతర మిత్రరాజ్యాలతో సహకరిస్తూ ఈ రెండుదేశాలు శాంతి, ధర్మ, స్వాతంత్ర్యయుక్తమైన ఒక నూతన యుగాన్ని స్థాపించగలవని మేము ఆశిస్తున్నాము.

"రష్యా ప్రజలకు భారత ప్రజల సుహృద్భావాభినందనాలను గొనివచ్చేభాగ్యం నాకు లభించినందుకు నేను చాలా గర్విస్తున్నాను. రష్యా ప్రజల ఆశయాలనుగురించి మా భారత ప్రజలకు నివేదిస్తాను. జై హింద్!"

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఆరోగ్యం ఇంకా పూర్తిగా చక్కబడలేదు.

శ్రీమతి విజయలక్ష్మి కుమార్తె మిస్ పండిట్ ప్రస్తుతం రష్యన్ భాషనుఅభ్యసించడంలో నిమగ్నురాలై వున్నది.

## అమెరికన్ రిపబ్లిక్‌ల యత్నం
### మిత్రరాజ్యసమితిని విడద్రొక్కి మరొక సంస్థ నిర్మాణానికి ప్రయత్నం

పెట్రొపోలిస్ (బ్రెజిల్) ఆగస్టు 12—

మిత్రరాజ్య సమితితో నిమిత్తంలేకుండా పశ్చిమార్థగోళంలోని రాజ్యాలన్నీ ఒక సంస్థను ప్రత్యేకంగా ఏర్పాటుచేసుకొని, ఆ సంస్థద్వారానే తమ వివాదాలను పరిష్కరించుకొనడానికి అవకాశమిచ్చే ఒడంబడికపై శుక్రవారంనాడు ఇక్కడ ప్రారంభం కానున్న అఖిల అమెరికన్ రాజ్యాల సమావేశంలో సంతకాలు జరుగవచ్చునని రాజకీయ వర్గాలవారు నిన్న అన్నారు.

ఈ ఒడంబడికకు బ్రెజిల్ సిద్ధంచేసిన ముసాయిదాలో అమెరికన్ రిపబ్లిక్‌లన్నిటిలోను కమ్యూనిజాన్ని రూపుమాపడానికి వీలిచ్చే ఒక క్లాజుకలదని పరిశీలకులు జోస్యం చెబుతున్నారు. ఆ క్లాజు ఆమోదించబడితే అర్జెంటీనా, ఫాక్‌లెండ్ దీవుల విషయంలో బ్రిటన్‌తో తనకు కలిగిన వివాదాన్ని ఈకొత్త సంస్థముందు ప్రవేశపెట్టవచ్చు ననుకొంటున్నారు.

అర్జెంటీనా. చిలీలు. అంటార్కిటిక్‌లోని విస్తృత ప్రాంతాలు తనకు చెందాలనికూడా ఆందోళన చెయ్యడానికి, బ్రిటిష్ హొండురాస్ ప్రతిపత్తిపై ఏర్పడ్డ వివాదాన్నిగురించి హొండురాస్ ఫిర్యాదుచెయ్యడానికికూడా ఈ క్లాజు అవకాశమిస్తుందట.

ఇది వేర్వేరు దేశాల ప్రాంతాల వర్గీకరణ విషయమై మిత్రరాజ్య ప్రణాళిక ఎనిమిదవ అధ్యాయానికి సంబంధించినదని ఒడంబడిక ముసాయిదాలను అందజేసిన పెక్కు రిపబ్లిక్‌లు సూచించినవి.

## ఉక్కు పరిశ్రమను జాతీయంచేసే ప్రణాళిక
### మరికొంతకాలానికి వాయిదా

లండన్, ఆగస్టు 12—

బ్రిటిష్ ఉక్కు పరిశ్రమను జాతీయంచేసే ప్రణాళిక వాయిదావేయబడిందేగాని వదలివేయబడలేదని రాయిటర్ రాజకీయ విలేఖరి వ్రాస్తున్నారు.

పార్లమెంటరీ పార్టీ జరిపిన సమావేశంలో చర్చ జరిగిన సందర్భాన ప్రభుత్వం ఉక్కు, ఇనుము పరిశ్రమలను, ఆతర్వాత వీలువెంబడిని జాతీయంచేసే లోపుగా- పరిశ్రమ ప్రయివేటు యాజమాన్యంలోనే వున్నప్పటికీ తానే పూర్తిగా కంట్రోల్ చేయ్యగలదని ప్రకటించబడింది.

తాత్కాలికంగా పరిశ్రమను జాతీయంచేసే ఏర్పాటును వాయిదావెయ్యడానికి ఒక తీర్మానాన్ని ప్రభుత్వం ప్రతిపాదించి వోటుకు పెట్టగా 100 మంది వోటుచేశారు. 81 మంది అనుకూలంగాను. 77 మంది ప్రతికూలంగా వోటుచేశారని తెలుస్తున్నది.

[illegible]

ఈ రాజీ నిర్ణయం కారణంగా [illegible] మిస్టర్ అనురిన్ బెవాన్, [illegible] మిస్టర్ ఇమ్మాన్యుయల్ షిన్వెల్ రాజీనామా చెయ్యకపోవచ్చునట.

## డచ్‌వారి దురాగతాలు
### ఆగస్టు అయిదవతేదీ మొదలు ఇప్పటికి 252 సందర్భాలలో యుద్ధవిరమణాదేశం ఉల్లంఘన జరిగినట్లు ఇండొనీసియా ప్రకటన

బటేవియా, ఆగస్టు 13—

పశ్చిమ జావాలోని సొకబోమీ ప్రాంతంపై డచ్ బలాలు గత మూడురోజులనుంచి కాల్పులు జరుపుతున్నవని నేటిరాత్రి వెలువడిన ఇండొనీసియన్ సైనిక ప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

తూర్పు జావాలోని బోయెల్‌డెలావాంగ్‌ను ఆదివారంనాడు తీవ్రపోరాటం జరిగినపిదప డచ్ సేనలు ఆక్రమించుకొన్నవనీ, రిపబ్లికన్ బలాలు సోమవారంనాడు తిరిగి తమ ఆధీనం చేసుకొన్నవనీ, మధ్యజావాలో గొంబోంగ్ ప్రాంతంలోని క్లెన్ ఔంగ్‌దగ్గర ఒక గంటన్నరసేపు పోరాటం జరిగిందనికూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

### షారియర్‌కు గని సందేశం

బటేవియా, ఆగస్టు 13—

ప్రియాంగర్‌జిల్లాలో పెద్దఎత్తున జరుగుతున్న పోరాటాన్నిగురించి, డచ్ బలాలు యుద్ధవిరమణ ఒడంబడికను ఉల్లంఘించడాన్ని గురించి వివరిస్తూ లేక్‌సక్సెస్‌లోవున్న ఇండొనీసియన్ రాయబారి డాక్టర్ షారియర్‌కు రిపబ్లిక్ ఉపప్రధాని డాక్టర్ ఏ. కె. గనీ ఒక సందేశం పంపినట్లు తెలుస్తున్నది.

సైనిక పరిస్థితిపై జోగ్జకార్తా రేడియో నేడు ఒక ప్రకటనచేస్తూ నేడు 16 చోట్ల డచ్ బలాలు యుద్ధవిరమణ ఒడంబడికను ఉల్లంఘించడమేగాక సెమరాంగ్, జోగ్జకార్తా రోడ్డుమీది ఔంగరన్‌పై క్రిందుగా ఎగురుతూ కాల్పులు సాగించినవని అన్నది.

### అమెరికాకు సమాధానం

డచ్ ఇండొనీసియన్ వివాదంలో మధ్యవర్తిత్వం నెరపుతానని అమెరికాచేసిన ప్రతిపాదనకు ఇండొనీసియన్ రిపబ్లిక్ నేడు సమాధానమిస్తూ ఇండొనీసియాకు భద్రతాసంఘం అంతర్జాతీయ విచారణసంఘాన్ని పంపాలన్న తమ తొలిప్రతిపాదనకే కట్టుబడ నిర్ణయించుకొన్నదని అన్నట్లు రిపబ్లికన్ న్యూస్ ఏజన్సీ అంటారా ప్రకటించింది.

### డచ్‌ప్రకటన అసత్యం

బటేవియా, ఆగస్టు 13—

"ఇండొనీసియాలోని పోలీస్‌చర్యలు ముగిసిన"వని హేగ్‌నుంచి నెదర్లెండ్స్ ప్రభుత్వం చేసినప్రకటన అక్కడి వాస్తవిక పరిస్థితులకు పూర్తిగా విరుద్ధమైనట్టిది అని జోగ్జకార్తాలోని ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రతినిధి నేడు అన్నారు.

లింగాడ్జటీ ఒడంబడికకు కట్టుబడి ఇండొనీసియనులకు స్వయంనిర్ణయాధికారం ఇవ్వడమే తన అభిమతమని నెదర్లెండ్స్ ప్రభుత్వం చేసిన ప్రకటనకంటె అసంబద్ధమైనది మరొకటిలేదని కూడా ఇతడన్నాడు.

భద్రతా సంఘ సభలో ఇండొనీసియా వాద ప్రాధాన్యం తగ్గించడమే డచ్‌వారు చేస్తున్న ఈ ఎత్తులోని అంతర్యమని, రిపబ్లిక్ రాజధానీనగరంలోని కొన్నివర్గాలవారు అన్నారనికూడా అంటారా ప్రకటించింది.

భద్రతా సంఘసభలో ఇండొనీసియావాదం వినిపించడానికి నియుక్తులైన షారియర్, ఆగోసలీం తోపాటు ఇండొనీసియన్ ముస్లింలీగ్‌నాయకుడు మిస్టర్ షంసుద్దీన్ మూడవసభ్యుడుగా ఎన్నుకొనవచ్చునని జోగ్జకార్తానుంచి రాయటర్ విలేఖరి పంపినవార్త తెలుపుతున్నది.

### డచ్‌వారిచే యుద్ధవిరమణాజ్ఞ ఉల్లంఘన

బటేవియా, ఆగస్టు 13—

ఆగస్టు అయిదవ తేదీనుంచి 11 వ తేదీ లోపుగా డచ్‌వారు 252 సార్లు యుద్ధ విరమణ ఉత్తరువును ఉల్లంఘించారని జోగ్జకార్తా రేడియో నేడు ప్రకటించింది.

విమాన పర్యాలోకనలు, శతఘ్నికాల్పులు, సైనికుల కదలిక మొదలైన చర్యలద్వారా డచ్‌వారు యుద్ధ విరమణ ఉత్తరువును ఉల్లంఘించారని ఈ ప్రకటనలో ఆరోపించబడింది.

### బ్రిటిష్ రాయబార కార్యాలయ సభ్యులపై దాడి

బటేవియా, ఆగస్టు 12—

బటేవియాకు 60 మైళ్ళదూరంలోని బుటెన్‌జోర్గ్‌దగ్గర బొటానికల్ తోటలను చూడడం కోసం వచ్చిన నలుగురు బ్రిటిష్ రాయబార కార్యాలయోద్యోగులు తమ రివాల్వర్లతోను, తుపాకులతోను ఒక ఇండొనీసియన్ [illegible] రెండు గంటలసేపు ప్రతిఘటించారు ఆ తర్వాత కొంతమంది [illegible] సైనికులు వారిని ఒక సైనికస్థానానికి గొనిపోయారనీ, ఆ తర్వాత వారు బటేవియాచేరుకొన్నారని తెలుస్తున్నది.

### హాలెండునుంచి డచ్ ఉద్యోగి రాక

కరాచి, ఆగస్టు 15—

ఇండియామీదుగా డచ్‌విమానాలు ప్రయాణాలు చెయ్యరాదని భారత ప్రభుత్వం చేసిన ఆజ్ఞను రద్దుచేయించే విషయమై ఢిల్లీలోని డచ్ రాయబారి డాక్టర్ టి. లాంపింగ్‌తో చర్చించడంకోసం నెదర్లెండ్స్ ప్రభుత్వం హేగ్‌నుంచి మిస్టర్ బోయెర్ రింగ్స్ అనే ఉద్యోగిని పంపినట్లు తెలుస్తున్నది.

భారత ప్రభుత్వ నిషేధాజ్ఞ ఫలితంగా కలకత్తా, కరాచీలలో నిలిచిపోయిన రెండు డచ్చి విమానాలు హాలెండుకు వెళ్లిపోతున్నవని తెలుస్తున్నది.

### లంకమీదుగా డచ్ విమానాల ప్రయాణం

హేగ్, ఆగస్టు 13—

లంకమీదుగా ప్రయాణంచెయ్యడానికి డచ్ కె. ఎల్. ఎం. విమానాలకు అనుమతించబడిందని డచ్ ప్రభుత్వ విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

లంక ప్రభుత్వం డచ్‌విమానాలు ఇక కొలంబొమీదుగా ప్రయాణాలు సాగించరాదని ఉత్తరువు చేసినట్లు ఇంతకుముందు వెలువడినవార్త తెలుపుతున్నది.

భారత ప్రభుత్వం డచ్ విమానాలపై నిషేధాజ్ఞను ప్రకటించినప్పటినుంచి డచ్ విమానాలు మధ్యస్థంగా కొలంబోలో ఆగి, ప్రయాణాలు కొనసాగిస్తున్నవి.


మీఅందం సమ్మోహనాస్త్రం.




"టెక్నో" టాయిలెట్ సబ్బులోగల వివిధ ద్రవ్యాలు చర్మంలోని సూక్ష్మరంధ్రాలలో ప్రవేశించి వాటిని శుభ్రపరుస్తాయి. అవి చర్మానికి మృదుత్వం, తేజస్సు చేకూర్చుతాయి. దీనిని వాడిన ప్రతిసారీ శరీర లావణ్యం, సౌకుమార్యం వృద్ధిచెందుతుంది.

టెక్నో కెమికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, కాలికట్.

సెంటినల్ అస్యురెన్స్ కంపెనీ, లిమిటెడ్ బొంబాయి
(ఇండియాలో స్థాపితం)
జీవితభీమా, అగ్ని, మోటార్, నౌకా, కార్మిక నష్టపరిహారం, కంట్రాక్ట్ వగైరా భీమా వ్యవహారాలు నిర్వహిస్తారు.
జనరల్ డిపార్టుమెంటు ఆఫీసు: మద్రాసు
281, లింగిచెట్టి వీధి, మద్రాసు 1.
జీవిత భీమాశాఖ: బెంగుళూరు
66/2, 4 వ క్రాస్‌లేన్, గాంధినగర్, బెంగుళూరు
ప్రాతినిధ్యంలేని ప్రాంతాలన్నిటిలో ప్రతినిధులు కావలెను

పరిష్కారమైంది!
మన అహార సమస్య





పరిశోధనలవల్ల తెలుస్తున్న దేమంటే మనశరీర నిర్మాణానికి అవసరమైన ప్రొటీన్లు, పోషక విటమిన్లు, ధాతుపుష్టినిచ్చే క్రొవ్వు పదార్థాలు పిండిపదార్థాలు లోపంలేకుండా వుండాలి.
దినదినాహారంలోని యీలోపాలు తీర్చుటకొరకై పుతంచేసి ముందుగ జీర్ణింపించి తయారుచేసిన ప్రొటీన్లు, ఖనిజలవణాలు, విటమిన్లు మొదలైనవాటి మిశ్రసారము ఆహారముతోపాటు పుచ్చుకొనుట అవసరమని శాస్త్రజ్ఞులు తెలుసుకున్నారు.
హిందూదేశమున పెద్దలు, పిన్నలు ఆరోగ్యముతో అభివృద్ధిపొందడానికై యీశరీరరక్షణాహారాలను తయారు చేయుటలో మెక్‌లెక్‌వారే ప్రథములు. ప్రత్యేకశాస్త్రవేత్తలు వీరితయారువస్తువులనుపరీక్షించి అవి సమపాలనంగా లేనిమనఆహార లోపాలను తీరుస్తాయని ప్రకటించారు.

మెక్‌లెక్‌ప్రొటీనుఆహారము: వయోవంతులకుగాను పుఠముచేసి ముందుగ జీర్ణింపించి తయారు చేసిన ప్రొటీను పదార్థము.
మెక్ లెక్ శిశు ఆహారము: పైవిధంగానే శిశువులకు అవసరమైన పదార్థము.
మైక్లోవిట్సు: వయోవంతులకు అవసరమైన మల్టి విటమిను బిళ్లలు.
సిరప్ కాల్విటాల్: శిశువులకవసరమైన మల్టివిటమిను సిరప్.
టొనిజెన్ మరియు పెప్టొజెన్: బలహీనులకిది ముఖ్యము.
సమపాలనాహార విధానము తెలిపే వాఙ్మయమును వ్రాసిన ఉచితముగా పంపబడును




మెక్‌లెక్ న్యూట్రిమెంట్సు
మీ ఆహార పదార్థాలను సమపాలనంచేయును
ది మెక్‌లెక్ న్యూట్రిమెంట్సు అండ్ ఫార్మస్యూటికల్సు. లిమిటెడ్,
99-A, ఆర్మీనియన్ స్ట్రీటు. జి. టి మద్రాసు
MNP. 42 Telugu.

## ధాన్యం బోనస్

### గత నవంబర్‌లో అమ్మినవారుకూడా అర్హులు కాగలరట

మద్రాసు, ఆగస్టు 11—

రాష్ట్రీయ ఆహార సలహా సంఘ సమావేశం సోమవారం రాత్రితో ముగిసింది. సమావేశం పూర్తి కాగానే ఆహారశాఖ కార్యదర్శి ఎమ్. ఎ. కె. పిళ్ళె గారిని పత్రికా విలేఖరులు కలుసుకోగా, పై సమావేశంలో జరిగిన చర్చలను గురించి ఈ క్రింది వదూదారం తెలియజేశారు.

"ప్రభుత్వంవారు రైతులకు ఇచ్చే బోనస్ 1946 నవంబరు 1 నుంచి 1947 అక్టోబరు 31 వరకు యివ్వాలని సలహా సంఘంవారు సూచించారట. అయితే, ఇదివరకు ప్రభుత్వంవారి ప్రకటన ప్రకారం, ఈ సంవత్సరం జనవరి 1 నుంచి డిసెంబరు 31 వరకు బోనస్ ఇస్తామన్నారు. కాని, గత నవంబరు నెలలో కూడా ధాన్యం అమ్మినవారికి బోనస్ ఇవ్వాలని సలహా సంఘంవారు సూచించారు.

"మిగులు జిల్లాలలో కానసరీక్యా అమలు జరుపుతున్న రేషనింగును, గ్రామాలలో అమలు జరుపుతున్న రేషనింగును రద్దుచేయాలా అనే విషయం మీద తరువాత చర్చలు జరిగినవి."

ఈ విషయంమీద ఏకాభిప్రాయానికి సలహా సంఘ సభ్యులు రాలేదని తెలుస్తున్నది. అలాగే గ్రామ, తాలూకా, తదితర ఆహార సంఘాలను రద్దు చేయాలనే విషయంమీద కూడా ఏకాభిప్రాయానికి సలహాసంఘ సభ్యులు రాలేదని తెలుస్తున్నది.

వచ్చే సంవత్సరం ధాన్యంధరల విషయాన్ని గురించి తరువాత చర్చలు జరిగినవి. రైతుల తరఫున మాట్లాడుతూ చాలామంది ధాన్యం ధరలను హెచ్చించాలని చెప్పారని తెలుస్తున్నది. ధరల విషయంలో ఆలోచనలు జరుపుతుండగాను, సివిల్ సప్లయిస్ కమీషనర్ అధ్యక్షత క్రింద ఒక ఉపసంఘాన్ని నియమించారు. ఆ ఉపసంఘంవారు మంగళవారం ఉదయం 11 గంటలకు సమావేశమౌతారని తెలుస్తున్నది.

## రాష్ట్ర ఆహార పరిస్థితి

### మద్రాసు అసెంబ్లీ సమావేశమైనప్పుడు

### డాక్టర్ రాజన్ ప్రకటన

మద్రాసు, ఆగస్టు 12—

రాష్ట్రంలోని విషమ ఆహారపరిస్థితినిగురించి, ఆగస్టు 16 వ తేదీన జరుగు అసెంబ్లీ సమావేశంలో మద్రాసు ప్రభుత్వం ఆహార శాఖ మంత్రి, డాక్టర్ రాజన్‌గారు ప్రకటనచేస్తారట. తరువాత ఆహార పరిస్థితిని గురించి రెండు రోజులు చర్చజరుగుతుంది.

డాక్టర్ రాజన్ ప్రకటన జరిగినతరువాత ఆహారపరిస్థితికి సంబంధించిన కొన్ని విషయాలమీద చర్చలు జరుగుతవి. ఈలోగా డాక్టర్ రాజన్ ప్రకటనను అసెంబ్లీ సభ్యులంతా బాగాపరిశీలన చేయటానికి వీలౌతుంది. కనుక డాక్టర్ రాజన్ ప్రకటన జరిగిన రోజున రాష్ట్ర ఆహారపరిస్థితిని గురించి అసెంబ్లీలో చర్చలు జరగవని తెలుస్తున్నది.

అసెంబ్లీ సమావేశ కార్యక్రమంలో ప్రథమంగా "డొమినియన్ ప్రభుత్వ శక్తి ప్రమాణ" స్వీకరణ జరుగుతుందని తెలుస్తున్నది. అసెంబ్లీ సభ్యులంతా ప్రమాణం చేస్తారు.

ఆహార సమస్యనుగురించి చర్చలు జరిగిన తర్వాత బడ్జెటుమీద చర్చలు జరుగుతవి. ఆ తరువాత ప్రధాని రెడ్డియార్ మొదలగువారు ఎట్టయాపురంలో జరుగు "భారతి మెమోరియల్" ప్రారంభోత్సవంలో పాల్గొనడానికి వీలుగా అసెంబ్లీ సమావేశాన్ని సెప్టెంబరు 25 కు వాయిదా వేస్తారట.

సెప్టెంబర్ 25 వ తేదీన జరుగు అసెంబ్లీ సమావేశంలో హోంశాఖ మంత్రి డాక్టర్ సుబ్బరాయన్‌గారు రాజ్యాంగ పరిషత్తువారు తయారుచేసిన రాష్ట్రీయ స్వయంనిర్ణయాధికారానికి సంబంధించిన తీర్మానాన్ని ప్రతిపాదిస్తారని తెలుస్తున్నది.

## విదేశాలలో విద్యాభ్యాసం

### ప్రభుత్వ సహాయం చేసే విద్యార్థుల పేర్లు

మద్రాసు, ఆగస్టు 12—

మద్రాసురాష్ట్ర ప్రభుత్వంవారు ఈ క్రింది 25 మందికి, విదేశాలలో చదువుకోడానికిగాను స్కాలర్‌షిప్పు ఈయడానికి నిర్ణయించారు:

ప్రభుత్వ ఉద్యోగులు:— ఎస్. ఎమ్. కృష్ణ, ఎమ్. వి. సూర్యప్రకాశం, జె. డి. వాల్టర్, జి. ఎల్. ఎన్. రెడ్డి.

ఇతరులు:— ఎల్. వెంకటేశన్, టి. వెంకట్రామరెడ్డి, ఎ. మదనగోపాల్‌మీనన్, కె. ఎమ్. ఎ. మహ్మద్ సులైమాన్, జె. సేతుమాధవాచారి, హెచ్. సి. ఆర్థర్, మిస్. సి. డి. కాంతిమతి, సి. గణేశమూర్తి, సి. శ్రీనివాసన్, వై. శ్రీరాములు, హెచ్. ఎస్. ఎస్. లారెన్స్, వి. ఎస్. రామచంద్రన్, ఎమ్. దేవదాస్ మీనన్, కె. వెంకటేశ్వర్లు, సి. వెంకటేశన్, శ్రీనివాసబలాల్, డి. వెంకటేశ్వర్రావు, ఇ. సి. చంద్రశేఖరన్, ఎస్. హెచ్. మహాదేవన్, ఎమ్. వెంకట్రావు, టి. వి. బాలకృష్ణన్.

## మద్రాసులో 15 వ తేదీని హరిజన సమావేశం రద్దు

మద్రాసు, ఆగస్టు 11—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆహ్వానాన్ని అనుసరించి ఆంధ్రరాష్ట్ర హరిజనసేవక సంఘ వ్యవస్థాపకుల శ్రీ ఓ. ఎస్. మూర్తిగారు (ఎమ్. ఎల్. ఎ.) అఖిలభారత కాంగ్రెస్ కమిటీ కార్యాలయం కార్యదర్శి, మిస్టర్ నాయర్ అలీతో కలిసి ఆంధ్ర రాష్ట్ర పర్యటనచేయనున్నారు. ఇందువల్ల మద్రాసులో 15 వ తేదీని జరపడానికి ముదివరకే నిర్ణయింపబడ్డ హరిజన సమావేశం రద్దుచెయ్యబడింది.

## చెన్నరాజధానిలో పంచదార పరిశ్రమ

### తణుకులో ప్రముఖుల ప్రసంగాలు

తణుకు, ఆగస్టు 7—

తణుకులో నిర్మించబడ్డ గోదావరి సుగర్సు అండ్ రిఫైనరీస్ లిమిటెడ్ కంపెనీ శంకుస్థాపనను మద్రాసు ప్రభుత్వం మార్కెట్ వ్యవసాయశాఖ డైరెక్టరు డాక్టరు బి. వి. నాథ్‌గారిచే జరుపబడింది. డిప్యూటీ డైరెక్టర్ యస్. సీతారామ పాత్రుడుగారు అధ్యక్షత వహించారు.

ప్రత్యేకంగా నిర్మింపబడిన సభామంటపం చాల దివ్యంగా అలంకరింపబడింది. బ్యాండు మేళంతో పండితులు వేదాధ్యయనం చేస్తుండగా బంగారపు తాపీపుచ్చుకొని డాక్టరు బి. వి. నాథ్ గారు శంకుస్థాపన చేశారు.

శ్రీ కె. వి. సుబ్బారావుగారు, డైరెక్టర్ల తరఫున షేర్‌హోల్డర్సు తరఫున అతిథులకు వచ్చిన పురప్రముఖులకు స్వాగతం చెప్పారు.

పంచదార పరిశ్రమనుగూర్చి ముచ్చటిస్తూ, మనదేశంలో 132 పంచదార ఫ్యాక్టరీలు వున్నవని, ఒక్క సామర్లకోటలో ఫ్యాక్టరీకంపెనీచే నడుపబడుతున్న ఫ్యాక్టరీతప్ప తక్కినవన్నీ చెరుకుపండుతున్న రెండునెలలతప్ప తక్కిన కాలంలో పనిలేకుండావుంచి, ... వలసి వస్తున్నదని సుబ్బారావుగారు చెప్పారు.

తరువాత డాక్టరు బి. వి. నాథ్‌గారు శంకుస్థాపనచేస్తూ యిలా మాట్లాడారు:

"మనదాస్య శృంఖలాలు తెగిపోయాయి. స్వాతంత్ర్యభానూదయమైంది. కాని, మనవాళ్ళు తగిన ఉత్సాహం చూపలేకపోతున్నారు. ఎందుచేతనంటే 14 వ తేదీని క్రొత్తబట్టలు కట్టుకోవాలంటే బట్టలేదు. 15 వ తారీఖున కడుపునిండా తినాలంటే తినడానికి తిండి లేదు. 15 వ తారీఖున దీపం వెలిగించుకుందామంటే చమురులేదు. తినడానికి తిండి, కట్టుకోడానికి గుడ్డ, పెట్టుకోడానికి దీపం లేని స్వరాజ్యం స్వరాజ్యమా?

"అయితే, స్వరాజ్య సంపాదనలో రెండవ ఘట్టం ఉన్నది.

"గాంధిమహాత్ముడు ఈ స్వరాజ్యం సంపాదించాడు. దీనిలో ఒక ఘట్టం సరి. ఇంక ఉత్సాహం, ఉత్పత్తి. ఉద్యోగాలతో ఈ స్వరాజ్యం నిలుపుకోవాలి. భారతదేశంలో నూటికి 90 మంది పల్లెటూళ్ళలో నివసిస్తున్నారు. కనుక పరిశ్రమలన్నీ పల్లెటూళ్ళలోనే వుండాలి. ఇవి పట్టణాలలో పెడితే, పాశ్చాత్యదేశాలు పొందుతున్న బాధనే మనం కూడా పడవలసివుంటుంది."

తరువాత చిట్టూరి ఇంద్రయ్య, ఉత్తుం సాగరంగారు మాట్లాడారు.

శ్రీ సీతారాం పాత్రుడుగారు తమ అధ్యక్షోపన్యాసంలో ఇలా చెప్పారు.

"17 వ శతాబ్దంలో ఇతరదేశాలకు పంచదార ఎగుమతి చేసిన మనకు ఇప్పుడు పంచదారను దిగుమతి చేసుకోవలసిన గతి పట్టింది. దీనికి కారణం మన ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికై తగు సహాయం చెయ్యకపోవడమే. వెనుక భారత ప్రభుత్వం నియమించిన సంఘంవారు మద్రాసు రాష్ట్రంలో ఎక్కువ పంచదార తయారుకాదని అన్నారు. కాని, కృష్ణాజిల్లాలో నేడు పంచదార ఉత్పత్తి జయప్రదంగా సాగుతున్నది.

"మనకు జాతీయప్రభుత్వం వచ్చింది. మన ప్రజాప్రతినిధులు మన పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడాలి. మన పల్లెటూళ్ళలో ఇంకా తీవ్రశక్తి రాలేదు. తాటిచెట్టు కేవలం కల్పతరువు. మన తాటి, ఈత చెట్లనుంచి బెల్లం సంపాదించవచ్చు. మనకు అన్ని సంపద ఉన్నవి. మనకున్న ముడిపదార్థములు ఏ దేశంలోను లేవు. మనకు తగిన విద్యగలదు. వీటినన్నింటిని సద్వినియోగం చేసుకొంటూ పారిశ్రామిక స్వరాజ్య పరిపాలన చేయాలి."

ఆకెళ్ళ అచ్యుతశాస్త్రిగారు అభినందనను అర్పించారు. ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ కెమికల్ లిమిటెడ్ ఇన్‌స్పెక్టర్ సి. యస్. కృష్ణారావుగారు డాక్టరు బి. వి. నాథ్, యస్. సీతారామపాత్రుడుగార్లకు విందు చేశారు.

## ఊరేగింపుపై లాఠీచార్జి

### ఫ్రెంచి-మిలిటరీ పోలీసుల దుర్మార్గాలు

కారైక్కాల్, ఆగస్టు 12—

విద్యార్థులు, రైతులుకలిసి నిన్నను ఊరేగింపు జరుపుతుండగా, ఫ్రెంచి మిలిటరీ పోలీసులు లాఠీచార్జీచేశారు. అనేకమందికి దెబ్బలు తగిలినవి. నలుగురికి ప్రమాదకరమైన గాయాలు తగిలినవి. జాతీయ నాయకుల చిత్రపటాలు ముక్కలు ముక్కలు చేయబడినవి. మిలిటరీ పోలీసుల దౌర్జన్యాలవల్ల కారైక్కాల్‌లోని ప్రజలంతా చాలా ఉద్రేకంగా ఉన్నారు.

లాఠీచార్జి జరిగిన తరువాత, ఫ్రెంచి-ఇండియాలోని కమ్యూనిస్టు నాయకులు ఒక బహిరంగసభ జరిపారు. మిలిటరీ పోలీసుల దుర్మార్గాలను, తీవ్రంగా విమర్శిస్తూ ఆ సభలో కలీఫేస్, రంగనాధన్, పక్కిరిస్వామిపిళ్ళె, విద్యార్థి కాంగ్రెస్ అధ్యక్షుడు, మొదలైనవారు ఉపన్యసించారు.

ఫ్రెంచి-ఇండియాలోని "ఘోర పరిపాలనను" విమర్శిస్తూ, ఫ్రెంచి ప్రభుత్వం ప్రకటించిన "నిష్ఫల సంస్కరణల"ను తిరస్కరిస్తూ ఫ్రెంచి-ఇండియా వెంటనే ఇండియన్ యూనియన్‌లో చేరాలని తీర్మానం చేశారు.

## ఫ్రెంచి-ఇండియా

### ఆగస్టు పీడల దినోత్సవం

పుదుచ్చేరి, ఆగస్టు 10—

ఫ్రెంచి-ఇండియా [illegible] కాంగ్రెస్, విద్యార్థి కాంగ్రెసుల ఆధ్వర్యం క్రింద [illegible] సమావేశం జరిగింది. ఫ్రెంచి-ఇండియా, ఇండియన్ యూనియనులో కలిసి పోవాలని తీర్మానం చేయబడింది. ఫ్రెంచి-ఇండియాలో "ఆగస్టు పీడల దినోత్సవం" జరపాలనికూడా ఈ సమావేశంలో తీర్మానించబడింది.

# నైజాంతప్ప, తక్కిన సంస్థానాలన్నీ ఏ క్షణమో, మరుక్షణమో ఇండియన్ యూనియన్‌లో చేరిపోవడం తథ్యం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 13—

బరోడా, తిరువాన్కూర్, పాటియాలా, బూంది, ఉదయపూర్, దుంగార్‌పూర్, బన్స్‌వాడా, అజయగఢ్, పుదుక్కోట, ఫరీద్‌కోట్ సంస్థానాధీశులు యూనియన్ ప్రవేశ నియమావళిలో సంతకంచేసి స్టేట్ శాఖకు పంపినట్లు, నేడు ప్రభుత్వం ప్రకటించింది.

జైపూర్, ఝులావర్, కొచ్చిన్, నవనగర్, జైసల్మీర్, ప్రతాప్‌గఢ్, రాజ్‌పిప్ల, కొల్హాపూర్ సంస్థానాధీశులు, సెంట్రల్ ఇండియా, రాజ్‌పుతానా, పంజాబులలోని మరికొన్ని ప్రముఖసంస్థానాల అధీశులు యూనియన్ ప్రవేశనియమావళిలో సంతకాలుపెట్టి స్టేట్‌శాఖకు పంపినట్లు తెలుస్తున్నది.

ప్రవేశనియమావళిలో సంతకంచేయని ముఖ్య సంస్థానాలు ఇండోర్, భోపాల్, జోధ్‌పూర్‌లు మాత్రమే.

## భోపాల్ ముఠా చేసిన కుట్రల వైఫల్యం

### త్వరలో దాదాపు అన్ని సంస్థానాలు ఇండియన్ యూనియన్‌లో చేరే సూచన

(మన విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఆగస్టు 13—

సంస్థానాలు యూనియన్‌లో చేరవలసిన గడువు ఇక రెండురోజులే వున్నందువల్ల యూనియన్‌లో చేరినట్లు తెలిపే వుత్తరాలు ఇండియన్ స్టేట్ శాఖకు విపరీతంగా చేరుతున్నవి. భోపాల్ నవాబ్ రహస్యంగా పన్నుతున్నకుట్ర విఫలమౌతున్నది. పాకిస్థాన్‌సూత్రధారులు భోపాల్‌నవాబ్, ఆయన మిత్రబృందమూ, జోధ్‌పూర్ సంస్థానాధీశునికి కరాచీరేవు [illegible] ఇస్తామని మరికొన్ని సౌకర్యాలు కలిగిస్తామని ఆశపెట్టి, పాకిస్థాన్‌లోకి లాగాలని చూశారు. (జోధ్‌పూర్ సంస్థానం సింధు రాష్ట్రంలోని థార్‌పార్కర్ జిల్లాకు అనుకొనివుంది. హిందువుల జనసంఖ్యే ఎక్కువ.) పాకిస్థాన్‌లో చేరితే స్వతంత్ర ప్రతిపత్తికూడా ఇప్పిస్తామన్నారట. జోధ్‌పూర్ ఎలాగయినా ఇండియన్ యూనియన్‌లో చేరింది.

ఇక కొన్ని రోజులలో భోపాల్, ఇండోర్ సంస్థానాలు కూడా గత్యంతరంలేక ఇండియన్ యూనియన్‌లో చేరగలవని అనుకుంటున్నారు. ఇటీవల భోపాల్ నవాబు వైస్రాయిని చూచినప్పుడు వైస్రాయి ఆయనను చీవాట్లు పెట్టాడని తెలుస్తున్నది. ఈ చీవాట్ల ఫలితం కూడా కనుపిస్తున్నట్లు తెలుస్తున్నది. రేపటిలోగా ఇండియన్ యూనియన్‌లో చేరకపోతే, ఇప్పుడున్న సౌకర్యాలుకూడా లభించవని మొండికేస్తున్న సంస్థానాలకు వ్యక్తపరచబడిందట.

భారత స్వాతంత్ర్య చట్టంప్రకారం సంస్థానాలకు, భారత ప్రభుత్వానికి వున్న యథాతీత ఏర్పాట్లు ఉభయులు రద్దుచేసుకొనేవరకు కొన్ని నిర్దిష్ట విషయాలవరకే చెల్లుతాయి. కాగా, యథాతీత ఏర్పాట్లు ప్రత్యేకంగా సంతకాలు చేయకపోయినా ఉభయులు రద్దుచేసుకొనేవరకు కొనసాగగలవు.

ఈ సందర్భంలో తన సహజసిద్ధమైన చాకచక్యంతోను, సమర్థతతోను అతి సాజాకువిషయాలను నిర్వహిస్తున్న సర్దార్ పటేల్ ఎంతశ్రద్ధ వహించినా [illegible] తెలుస్తున్నది.

## తిరువాన్కూర్‌కు అంతరంగ సర్వాధికారం

తిరువాన్కూరుకు అంతరంగవిషయాలలోగల సర్వాధికారం రక్షింపబడినట్లు తెలుస్తున్నది. రక్షణ, విదేశాంగ వ్యవహారాలు, రహదారులు ఈ మూడు విషయాలలో మాత్రమే తిరువాన్కూరు యూనియన్‌లో చేరింది. వీటిలో కూడా కొత్త ఏర్పాట్లు జరిగేవరకు ఇప్పుడున్న ఏర్పాట్లే కొనసాగగలవు. విదేశాలతో ఆర్థిక వాణిజ్య సంబంధబాంధవ్యాలు జరుపుకోడానికి, విదేశాలలో తన వాణిజ్యాభివృద్ధికోసం ట్రేడ్ కమిషనర్లను నియమించడానికి తిరువాన్కూర్ సంస్థానానికి గలహక్కులకు లోటులేదనికూడా తెలుస్తున్నది.

## ఇదంతా బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కుట్ర

### హైదరాబాద్ స్వాతంత్ర్యప్రకటనపై స్వామి రామానంద తీర్థ విమర్శ

(మన విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 13—

ఇండియన్ యూనియన్‌తో చేసుకోదగు భావి సంబంధంగురించి వివరిస్తూ నిన్న రాత్రి హైదరాబాద్ చేసిన ప్రకటనపై స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ ఈ క్రిందివిధంగా విమర్శించారు:

"ఇప్పుడే ప్రకటింపబడిన ఉత్తరంలోని విషయాలు ఇదివరకు వెల్లడికాని కొన్ని సంగతులను బయటపెట్టాయి. హైదరాబాద్ ప్రభుత్వం ఇండియన్ యూనియన్‌తో అంగాంగిభావసంబంధాన్ని పెట్టుకోదలచలేదనడం సుస్పష్టం. హైదరాబాద్ ప్రభుత్వం తన [illegible] ఇండియన్ యూనియన్‌తో సంప్రతింపులు సాగించినట్లు [illegible]. హైదరాబాద్ ప్రభుత్వం గ్రేట్‌బ్రిటన్ కామన్‌వెల్త్ దేశాలతో సంబంధబాంధవ్యాలు నేరుగా కలిగించుకొనడానికి ప్రయత్నించడం ఆశ్చర్యకరం. ఇండియానుంచి వెళ్ళిపోతున్న బ్రిటిష్ సామ్రాజ్యవాదులు హైదరాబాదులో నిలువ నీడ సంపాదించుకొనడానికే హైదరాబాద్ స్వాతంత్ర్య మనే ఎత్తు ఎత్తుతున్నారు. వెలుపలి రాజ్యాలతో సంబంధబాంధవ్యాలు లేకుండా ఏ భారత సంస్థానమూ స్వతంత్రం కాజాలదని నేను ఎన్నో మార్లు చెప్పాను. భారత స్వాతంత్ర్యాన్ని అతి ప్రియంగా భావిస్తున్నవారి హృదయాలు ఈ ప్రభుత్వ ప్రకటనలో కల్లోలితం కాగలవని పరిశీలించగా స్పష్టమౌతున్నది. బ్రిటిష్ వారి చాణక్యనీతి సామ్రాజ్యవాద విధానంతోనే మరల ప్రత్యక్షమౌతున్నది. ప్రభుత్వ ప్రకటన దేశ భక్తులైన ఏ భారతీయుణ్ణీ సంతృప్తి పెట్టదని నేను భావిస్తున్నాను. ప్రకటనలోని తక్కిన విషయాలను గురించి ఇప్పుడు నే నేమీ అనను. స్టేట్ కాంగ్రెస్ లక్ష్యం న్యాయమైనది. ప్రతిఘటన కార్యక్రమం కొనసాగగలదు."

## కొచ్చిన్ భవిష్యత్తు

### 14 వ తేదీని మహారాజా ప్రకటన

(మన విలేఖరి)

ఎర్నాకుళం, ఆగస్టు 12—

కొచ్చిన్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఆగస్టు 14 వ తేదీ గురువారంనాడు జరుగుతుంది. మహారాజా సందేశం పంపుతారు.

మహారాజా సందేశం వివరాలు రహస్యంగా వుంచబడ్డవి. మహారాజా నియమించే దివాన్ పదవిని రద్దుచేసి మరికొంత బాధ్యతాయుత ప్రభుత్వం ఇవ్వబడినట్లు తెలుస్తున్నది. యూనియన్ ప్రవేశ నియమావళికి మహారాజా అంగీకరించినట్లుకూడా సందేశంలో కలదని అంటున్నారు.

## పాకిస్థాన్‌లో జునాగఢ్ ప్రవేశం

### ప్రజామండల్ నిరసన

బొంబాయి, ఆగస్టు 13—

జునాగఢ్ సంస్థానం పాకిస్థాన్‌లో చేరడానికి నిశ్చయించినందున ఏర్పడిన నూతన పరిస్థితిని ఎదుర్కొనడానికి జునాగఢ్ సంస్థాన ప్రజామండల్ సర్దార్ పటేల్‌ను, అఖిలభారత సంస్థాన ప్రజామండల్ తాత్కాలికాధ్యక్షుడు డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారిని సలహాకోరిందని తెలుస్తున్నది. జునాగఢ్ కాఠియవాడ్ సంస్థానాలలో ఒకటి.

### నవాబుకు తంతి

పాకిస్థాన్ అధినివేశంలో జునాగఢ్ చేరే విషయమై మరొకమారు పర్యాలోచించాలని స్థానిక ప్రజామండల్ కార్యదర్శి శ్రీ ఎం. పరేఖ్ నవాబుకు తంతి పంపారు. జునాగఢ్ పాకిస్థాన్‌లో చేరే నాటినుంచి జునాగఢ్ రేవులను బహిష్కరించాలని బొంబాయిలోని ప్రజామండల్ [illegible] ప్రతిపాదించారు.

జునాగఢ్ సంస్థానం పాకిస్థాన్‌లో చేరడం, దేశ విభజన సూత్రానికి, పంజాబ్, బెంగాల్ విభజన సూత్రానికి ప్రతికూలమన్ని, పరేఖ్ తంతిలో వివరించారు. నవాబు ఇప్పటికైనా తన నిర్ణయాన్ని మార్చుకొని, అనాదిగా వస్తున్న ప్రజల సహకారభావాన్ని పోగొట్టుకొనకుండా ప్రవర్తించాలనికూడా పరేఖ్ కోరారు. నవాబ్ ప్రజల మాటలను మన్నించకపోడం జునాగఢ్ ప్రజలకే కాక కాఠియవాడుకు, ఇండియన్ యూనియనుకూడా వెక్కిరింతవంటిదని పరేఖ్ అన్నారు.

## గుజరాత్, కాఠియవాడ్ సమ్మేళన ప్రణాళిక రద్దు

### ప్రాంతీయ కమిషనర్ నియమించబడినట్లు ప్రభుత్వ ప్రకటన

న్యూ ఢిల్లీ, ఆగస్టు 13—

గుజరాత్, కాఠియవాడ్ ప్రాంతాలలోని 327 తాలూకాల, థాణాల పరిపాలనసందర్భంగా నాటి గండ్లనుంచి అమలులోవున్న కాఠియవాడ్, గుజరాత్ సమ్మేళన ప్రణాళిక నేటితో రద్దయిందని, ఈ ప్రాంతాల పరిపాలనకు కొత్త ఏర్పాట్లు జరుగుతున్నవని, రాజ్‌కోట్ ప్రధాన కార్యాలయంగా, ప్రాంతీయ కమిషనర్ నియమింపబడగలడని భారత ప్రభుత్వం స్టేట్‌శాఖ నేటిరాత్రి ప్రకటించింది.

ఈ ప్రాంతాల పరిపాలన విధానం, సమ్మేళన ప్రణాళిక అమలులో వున్నప్పటిలాగే వుండాలని, ఆయా ప్రాంతాల యూనిట్లు కోరగా, ఆ ప్రకారమే నడపడానికి అంగీకరించబడిందని కూడా ప్రకటన వివరించింది. ముందున్న హక్కులు అధికారాలు ఆ యూనిట్లకు వుంటాయి. [illegible]ధికారాలు ఇండియన్ డొమినియన్ ప్రభుత్వానికి వుంటాయి.

## కాశ్మీర్‌లో ఉపప్రధాని నియామకం

శ్రీనగర్, ఆగస్టు 12—

కాశ్మీర్ మహారాజా అంతరంగ కార్యదర్శి రాయబహాదూర్ రాంలాల్ బాట్రా, జమ్ము కాశ్మీర్ ఉపప్రధానిగా నియమింపబడ్డారు. ఈ ఉపప్రధాని పదవి తాత్కాలికంగా ఒక సంవత్సరం వరకు మాత్రమే. బాట్రా నేటి వుదయం ఉపప్రధానిగా ప్రమాణం స్వీకరించారు. మహారాజా అంతరంగ కార్యదర్శిగాకూడా పనిచేస్తారు.

## స్థానికసంస్థల ఉద్యోగులు

### ఒక నెల జీతం బోనస్

మద్రాసు, ఆగస్టు 13—

మునిసిపాలిటీలలోనూ, లోకల్‌బోర్డులలోనూ పనిచేస్తున్న ఉద్యోగులకు స్వాతంత్ర్యదినోత్సవాల సందర్భంలో ఒక నెల జీతం బోనస్‌గా ఇవ్వడానికి ప్రభుత్వంవారు నిర్ణయించారట.

## పాకిస్థాన్‌లో మైనారిటీ వర్గాలు

### మెజారిటీ వర్గాన్ని విశ్వసించాలని మిస్టర్ జిన్నా విజ్ఞాపన

(మన విలేఖరి)

కరాచీ, ఆగస్టు 10—

"మైనారిటీల రక్షణ తీర్మానాలు చెయ్యడంలో కాక, పాకిస్థాన్‌లోని మెజారిటీ వర్గాన్ని వారు నమ్మి, సోదరులవలె జీవించడంలో కలదు" అని పాకిస్థాన్‌కు కాబోయే గవర్నర్ జనరల్ మిస్టర్ జిన్నా నిన్న మొట్టమొదటిసారిగా బహిరంగసభలో ఉపన్యసిస్తూ అన్నారు. సింధు గవర్నరుకాబోయే గులాం హుస్సేన్ హిదయతుల్లా మిస్టర్ జిన్నాకు విందు చేసిన సందర్భంలో ఈ ఉపన్యాసం జరిగింది.

మిస్టర్ జిన్నా పూర్వస్మృతులను నెమరువేస్తూ తన తొలి జీవితంపై ముచ్చటించారు.

మిస్టర్ జిన్నా ఇంకా యీ విధంగా అన్నారని ఓరియంట్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి తెల్పుతున్నారు:

"మైనారిటీల సంగతేమిటి అని నన్ను అడుగుతున్నారు. మనం పరస్పరం విశ్వాసంకలిగివుండాలని నాన్ ముస్లిం మిత్రులకు చెబుతున్నాను."

మిస్టర్ జిన్నా తన పూర్వజీవితం ప్రసక్తి తెచ్చి యిలా అన్నారు:

"నా జీవితం ఒకపద్ధతిగా గడించింది కాదు. నా జన్మస్థలం కరాచీ. కరాచీలో నేను గోళీకాయలు ఆడుకున్నాను. కరాచీలో బడికివెళ్ళి, ఆ పిమ్మట చదువుకోసం లండన్ వెళ్ళాను. విధివశాత్తు లండన్‌నుంచి బొంబాయి వచ్చాను. అక్కడ లా చదివాను. ఆ తరువాత ఏమిచెయ్యాలో తెలియక చివరకు ఏ నిశ్చయం లేకుండా నా యిష్టం వచ్చిన దారి తొక్కాను. నేను తిరిగి నా జన్మస్థలం చేరుకోవలసిందిగా విధిలిఖితమై వుంది. అందులోకూడా ప్రపంచంలో ఎవరూ కని విని ఎరుగనిరీతిగా నా జన్మస్థలాన్ని చేరుకున్నాను.

"ఇప్పుడు మన జాతి సంపూర్ణస్వాతంత్ర్యాన్ని పొందింది. అయితే, రక్తపాతంతో కాక శాంతియుత పద్ధతుల ద్వారా ఈ స్వాతంత్ర్యాన్ని సంపాదించాం.

"ఈ స్వాతంత్ర్యాన్ని సాధించినది నేనొక్కడ్నే కాదు. నన్ను అనుసరిస్తున్నవారు లక్షలకొలది వున్నారు. వారు ముఖ్యంగా ప్రజాబాహుళ్యం.

నన్ను మొదట అనుసరించినవారు పాఠకపుజనం. ఆ పిమ్మట చదువుతున్నవారు వచ్చారు.

నేను ఒక విదేశ ప్రభుత్వంచే నియమించబడిన గవర్నర్ జనరల్ కాకుండా, ప్రజలచే ఎన్నుకోబడిన గవర్నరు జనరల్ నైనందుకు గర్వపడుతున్నాను.

సింధులోని పెద్దలు ఈ సమావేశంలోవున్నారు. ఒకసంగతిమాత్రం మరువకండి. నేను దాని నెప్పుడూ మరువలేదు. అది పేదప్రజల విషయంలో మనం జరపవలసిన విధి. పేద ప్రజల క్షేమానికై వారికి సేవచెయ్యడం మన పవిత్రవిధి.

"పేదప్రజల విషయంలో మనం నిర్వర్తింపవలసిన పవిత్రవిధిని గురించే వుండకపోతే గత పది సంవత్సరాలనుంచి కూడా నేను ఇన్ని పాట్లు, బాధలు పడేవాణ్ణి కాదు.

"ధనికులను ఇంకా ధనికులుగా చెయ్యడం మన విధానం కారాదు. కాని, దీనివల్లనే పరిస్థితులను పూర్తిగా తారుమారు చెయ్యగలమని అర్థం కాదు. ధనికులుకూడా తమకు న్యాయమైనభాగాన్ని పొందగలరు."

అంతకుముందు హిదయతుల్లా మిస్టర్ జిన్నాను అభినందించుతూ యిలా అన్నారు:

"మైనారిటీలు ఏ విధంగానూ భయపడనవసరం లేదు. మన సౌభాగ్యం వారి సౌభాగ్యమే."

## పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తు

### పౌరసత్వాల సలహాసంఘ నియామకం

కరాచీ, ఆగస్టు 13—

నిన్న పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తు, ప్రాథమిక పౌరసత్వాలను గురించి, మైనారిటీల సమస్యలను గురించి సలహాయిచ్చే నిమిత్తం 16 గురు సభ్యులు గల ఒకసంఘాన్ని నియమించింది. ఈ సంఘంలో పరిషత్తు సభ్యులు కానివారిని ఏడుగురికి ఎక్కువకాకుండా సభ్యులను నామినేట్ చేసుకోడానికి అధ్యక్షుడికి అధికారంయివ్వబడింది. ఈ తీర్మానం మిస్టర్ లియాకత్ అలీఖాన్‌చే ప్రతిపాదించబడింది. ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

ఈ సమావేశంలోనే కొంతసేపు చమత్కారాలతో కూడిన వాదోపవాదాలు జరిగిన పిమ్మట ఆగస్టు 15 వ తేదీనుంచి అన్ని అధికారపత్రాలలోను, శాసనాలలోను, లేఖలలోను మిస్టర్ జిన్నా పేరు వర్యదా "కాయిదే అజాం మహమ్మదాలీ జిన్నా, పాకిస్థాన్ గవర్నర్-జనరల్" అని వ్రాయబడాలని మరొక తీర్మానం ఆమోదించబడింది.

## కాంగ్రెసు సంస్థ అవసరం ఇకమీదటనే అధికం

### రాయలసీమ పర్యటనలో ఆచార్య రంగా వివరణ

గుంతకల్లు, ఆగస్టు 10—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు ఆచార్య రంగాగారు, ఆంధ్ర కిసాన్ కాంగ్రెసు కార్యదర్శి చేగిరెడ్డి బాలిరెడ్డిగారు, రాయలసీమ రైతుకాంగ్రెసు అగ్రనేతలు యస్. నరసింహారెడ్డిగారు ఆంధ్ర విద్యార్థి కాంగ్రెసు ఉపాధ్యక్షులు అశ్వత్థప్ప, ఎ. వెంకటస్వామి, జె. సి. నాగిరెడ్డి గారలతో ఈ నెల 4 వ తేదీ నుంచి 9 వ తేదీ వరకు బళ్ళారి, అనంతపురం జిల్లాలలో పర్యటన చేశారు.

అనంతపురం జిల్లాలో ఛాయాపురం, కొట్టాలపల్లి, ధర్మపురి, రాగులపాడు, రేణుమాకులపల్లి, ఉరవకొండ, రాకట్ల, కొణకొండ్ల, వింజగిన్ను, శిరిపి, కొట్టాల, తగ్గపర్తి, బెళుగుప్ప, అనంతపురం, ధర్మవరం, తాడిపత్రి ప్రాంతాలలో బహిరంగ సభలలో ఉపన్యసించారు. ప్రజలు వేనకువేలుగా వచ్చి, అఖండమైన స్వాగతమిచ్చారు.

ప్రతిగ్రామంలోనూ రైతుకాంగ్రెసు, కాంగ్రెసు సంస్థలు సమర్పించిన స్వాగతపత్రాలలో ప్రజలు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను వివరిస్తూ ప్రస్తుత ప్రభుత్వ ఆహారవిధానం పట్ల తమ తీవ్ర అసమ్మతిని తెలియజేశారు. ఇన్‌ఫార్మల్ రేషనింగ్‌వలన, గ్రామీణ ప్రజలు, [illegible] లోనవుతున్నారని, ఈ విధానంవల్ల బ్లాక్ మార్కెటు, లంచగొండితనం పెరిగిపోతున్నవే కాని, ప్రజలకేలాటి సౌకర్యం కలగడలేదని, ఈలాంటి అసమర్థ విజ్ఞానరహిత చట్టాల మూలాన కాంగ్రెసు సంస్థ అప్రతిష్టపాలు కావలసివస్తుందని వివరించారు.

ఆచార్యరంగాగారు ఇన్‌ఫార్మల్ రేషనింగు వలన ప్రజలకు యేలాంటి లాభం కలుగకపోగా అదనపు యిబ్బందులను తెచ్చిపెట్టుతున్నదని, యీ విధానాన్ని రైతులు యెదుర్కొనడంలో తప్పులేదని అన్నారు. గ్రామాలను స్వయంపోషకంగాచేసికొని హరిజనులను, తదితర బీదజనాన్ని పోషించి, రక్షించుకొనే బాధ్యత రైతులమీద ఉన్నదని గ్రామాలు స్వయంపోషకమై ప్రతి రైతూ పంపుల పట్ల తన బాధ్యతను విధ్యుక్తధర్మాన్ని నిర్వహించినప్పుడే సర్వతోముఖాభివృద్ధి పొందటం సాధ్యమౌతుందని అన్నారు.

ఆహార సంఘాలను రద్దుచేయడానికి మద్రాసు మంత్రివర్గం తలపోస్తున్న ఆలోచనలను గురించి ముచ్చటిస్తూ, ఆహార సంఘాలను రద్దుచేసి, ధాన్య సేకరణ, పంపకం, యావత్తూ ప్రభుత్వోద్యోగులకు అప్పజెప్పటం మూలాన ప్రస్తుత ఆహారపరిస్థితిని మరింత క్లిష్టం చేయటమే తటస్థిస్తుందికాని ఆహార సమస్యపరిష్కారం కానేరదన్నారు.

దేశ రాజకీయ పరిస్థితులను స్వతంత్ర భారతావనిలో కాంగ్రెసు నిర్వహించబోవు పాత్రను సమీక్షచేస్తూ కాంగ్రెసు సంఘాలనేవాదం జాతి వినాశానికి దారితీస్తుందని, యిప్పటివరకు పోరాటంజరిపే సంస్థగా ఉన్న కాంగ్రెసు యిక ముందు దేశ పునర్నిర్మాణంపట్ల తన దృష్టిని కేంద్రీకరింపవలసి ఉంటుందని సూచించారు, 1942 ఆగస్టు తీర్మానంలో సూచించబడినట్లుగా, రైతు కూలీ ప్రజారాజ్యాన్ని స్థాపించినప్పుడే కాంగ్రెసు బాధ్యత తీరుతుందని, అప్పటివరకూ కాంగ్రెసు సంస్థను కాపాడి, పెంపొందించవలసిన అవసరం రైతులకు కూలీలకు తదితర ప్రజానీకానికి కలదని. యిక ముందు కాంగ్రెసు రైతు కూలీ ప్రజల రాజకీయపార్టీగా మారవలసిన అవసరం వుందని ఉద్ఘాటించారు.

నిన్న సాయంత్రం ఆచార్య రంగాగారు బెజవాడ ప్యాసింజరులో పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల పర్యటనార్థమై బయలుదేరి వెళ్ళారు.

## మద్యపాన నిషేధ కార్యక్రమం

### పరిశీలనకు ప్రత్యేక సంఘ నియామకం

మద్రాసు, ఆగస్టు 12—

మద్రాసు ప్రభుత్వంవారు ఈ క్రింది సభ్యులతో కూడిన మద్యపాన నిషేధ కార్యక్రమ పరిశీలన సంఘాన్ని నియమించారు.

కె. వి. నాచియప్ప గౌండర్ ఎమ్. ఎల్. ఏ. (సేలం) పి. గోవింద మీనన్ ఎమ్. ఎల్. ఏ. (మలబార్) ఎన్. శంకరరెడ్డి ఎమ్. ఎల్. ఏ. (కర్నూల్) ఎ. వేదరత్నంపిళ్లె ఎమ్. ఎల్. ఏ. (తంజావూరు) టి. సుబ్రహ్మణ్యం (బళ్ళారి) శ. రంగారెడ్డి (కడప).

నాచియప్పగౌండర్‌గారు ఛైర్మన్‌గాను, శ. రంగారెడ్డిగారు కార్యదర్శిగాను పై కమిటీలో పనిచేస్తారు. సెప్టెంబర్ 15 లోగా పై కమిటీవారి రిపోర్టు ప్రభుత్వానికి అందజేయాలనికూడా నిర్ణయింపబడింది.

మద్రాసు రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాలలో (చిత్తూరు, నార్తార్కాట్, సేలం, కోయంబత్తూరు, కడప, కర్నూలు, బళ్ళారి, అనంతపూరు) 1946 అక్టోబరునుంచి మద్యపాననిషేధ కార్యక్రమాన్ని ప్రభుత్వంవారు అమలు పరుస్తున్నారు. ఇంతవరకు ఆ ఎనిమిది జిల్లాలలోనూ జరిగిన కార్యక్రమాన్ని పరిశీలించడానికిగాను పైకమిటీని ప్రభుత్వంవారు నియామకం చేశారు.

## పశ్చిమ గోదావరిజిల్లాలో రెవిన్యూమంత్రి

### పర్యటన కార్యక్రమం

మద్రాసు, ఆగస్టు 13—

మద్రాసుప్రభుత్వం రెవిన్యూ శాఖామంత్రి కళా వెంకట్రావుగారు ఈ క్రింది కార్యక్రమం ప్రకారం పశ్చిమ గోదావరిజిల్లాలో పర్యటన చేస్తారు.

16 వ తేదీన మద్రాసునుంచి బయలుదేరి 17 కు తాడేపల్లిగూడెం వస్తారు. 18 వ తేదీ ఉదయానికి కాళీపట్నం వస్తారు. 19 వ తేదీనాడు వుండ్రాజవరానికి వస్తారు. 20 వ తేదీన [illegible]పూడికి వస్తారు.

21 వ తేదీన భీమడోలుకు వస్తారు. 22 వ తేదీకి తిరిగి మద్రాసు వస్తారు.

## ఆహారశాఖ కార్యదర్శి

మద్రాసు, ఆగస్టు 12—

మద్రాసు ప్రభుత్వ ఆహార శాఖ కార్యదర్శిగా ఎమ్. ఎ. కుట్టిలింగం పిళ్లెగారు నియమించబడ్డారు.

ఇదివరకు కార్యదర్శిగా ఉన్న పి. వి. సుబ్బారావుగారు, ఇండియా ప్రభుత్వంవారిచే ఏర్పాటు చేయబడు ఆహార సలహాసంఘసభ్యులుగా నియమించబడుతారని తెలుస్తున్నది.

మద్రాసు, ఆగస్టు 12—

మద్యపాన నిషేధ శాఖా మంత్రి డేనియల్ థామస్‌గారు నేటి ఉదయం ఈరోడ్ నుంచి మద్రాసుకు తిరిగివచ్చారు.

విద్యా శాఖా మంత్రి టి. అవినాశలింగం చెట్టియారుగారు నేటి ఉదయం కారైక్కుడి నుంచి మద్రాసుకు తిరిగివచ్చారు.

డాక్టర్ రాజన్ నిన్న రాత్రి సేలం వెళ్ళారు.

మద్రాసు, ఆగస్టు 11—

"తిరునెల్వేలిజిల్లాలో, కొంతమంది వర్తక ప్రముఖులు నిర్మాణంచేస్తున్న సిమెంటు ఫ్యాక్టరీని ప్రభుత్వవశం చేసుకొనే విషయాన్ని గురించి ప్రభుత్వంవారు ఆలోచించాలని సూచించే తీర్మానాన్ని శ్రీ కె. టి. కోసలరామ్‌గారు మద్రాసు అసెంబ్లీలో ప్రతిపాదిస్తారని తెలుస్తున్నది. పేపరు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని గురించి మరో తీర్మానాన్ని కూడా వీరే ప్రతిపాదిస్తారట.

మద్రాసు, ఆగస్టు 13—

పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి శ్రీ భక్తవత్సలంగారు ఆగస్టు 16 వ తేదీ సాయంకాలం మద్రాసునుంచి బయలుదేరి సేలం వెడతారు. 19 వ తేదీకి తిరిగి మద్రాసు వస్తారు.

మద్రాసుప్రధాని శ్రీ రామస్వామిరెడ్డియార్‌గారు ఆగస్టు 18 వ తేదీ ఉదయం మద్రాసునుంచి విమానంలో బయలుదేరి ఢిల్లీ వెడతారు.

# మిత్రరాజ్య సమితిలో పాకిస్థాన్ సభ్యత్వం

## స్వతస్సిద్ధంగా లభించకపోతే, అందుకు పాకిస్థాన్ ప్రభుత్వం దరఖాస్తు పెట్టుకోగలదట

### ఇప్పటివలె ఇకముందుకూడా ఇండియాకు సభ్యత్వం

లేక్‌సక్సెస్, (న్యూయార్క్) ఆగస్టు 12—

మిత్రరాజ్య సమితిలో వచ్చే శుక్రవారంనుంచి తనకు సంపూర్ణ సభ్యత్వం సిద్ధించాలని పాకిస్థాన్ నేడు తన హక్కును మిత్రరాజ్య సమితికి స్పష్టంగా తెలియజేసింది.

అమెరికాలో పాకిస్థాన్ వ్యవహారాలను చూస్తున్న భారత రాయబారి కార్యాలయపు ప్రథమ కార్యదర్శి మిస్టర్ యం. ఎ. డి. బేగ్ పాకిస్థాన్ తరపున మిత్రరాజ్య సమితి సెక్రటరీ-జనరల్‌కు ఒక లేఖతోపాటు ఈ దరఖాస్తును దాఖలించాడని వారు తెలియజేశారు.

మిస్టర్ బేగ్ మిత్రరాజ్యసమితి సెక్రటరీ-జనరల్‌కు వ్రాసిన లేఖలో ఇలా వివరించేశారు:

"ప్రస్తుతం భారతదేశం యావత్తు మిత్రరాజ్య సమితిలో సభ్యత్వం కలిగివున్నది గనుక, పాకిస్థాన్ ప్రస్తుతం ఆ భారతదేశంలో ఒక భాగమే అవడంవల్ల ఆగస్టు 15 వ తేదీని అది ఇండియా, పాకిస్థాన్‌లుగా విభజించబడడంతో పాకిస్థాన్‌కు మిత్రరాజ్య సమితిలో వేరే దరఖాస్తు, ప్రయత్నం అవసరం లేకుండానే సిద్ధించవలసి వున్నదని భావించబడుతున్నది. మిత్రరాజ్యసమితి ప్రణాళికలో వివరించబడిన బాధ్యతల నన్నిటిని పాకిస్థాన్ ఆమోదిస్తున్నది, గనుక, ఆగస్టు 15 వ తేదీని పాకిస్థాన్ స్వతంత్ర రాజ్యం కావడంతో దానికి మిత్రరాజ్య సమితిలో సంపూర్ణ సభ్యత్వం దానంతట అదే సిద్ధిస్తుందని సాధ్యమైనంత శీఘ్రంగా ప్రకటించినట్లయితే నేను కృతజ్ఞుడను. దీనికి మిత్రరాజ్యసమితి ఆమోదించక పోయినట్లయితే ఈ లేఖ ననుసరించి పాకిస్థాన్ సభ్యత్వం కొరకు దరఖాస్తు చెయ్యడానికే వాంఛిస్తున్నది."

మిస్టర్ బేగ్ భారతరాయబారి కార్యాలయంలో ఇంతకుముందు ప్రథమ కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. ఇండియాలో పనిచెయ్యదల్చుకొన్నారా, పాకిస్థాన్‌లో పనిచెయ్యదల్చుకొన్నారా అని లోగడ ప్రభుత్వోద్యోగులను అడిగినప్పుడు మిస్టర్ బేగ్ పాకిస్థాన్‌లో పనిచెయ్యడానికి నిశ్చయించుకున్నారు.

మిస్టర్ బేగ్ మిత్రరాజ్య సమితి సెక్రటరీ-జనరల్‌కు పంపిన లేఖలో పాకిస్థాన్ సభ్యత్వ దరఖాస్తు విషయం ఒకటే కాక, ఇంకా ఇతర విషయాలు కూడా వుండడంవల్ల ఈ లేఖ మిత్రరాజ్యసమితిచే సరియైన దరఖాస్తుగా పరిగణించబడకపోవచ్చునని పాకిస్థాన్ వర్గాలవారు అంటున్నారు. అయితే, ఈసభ్యత్వసమస్యను గురించి వివాదాలలోనికి దిగినట్లయితే దీనిని ముందు భద్రతాసంఘంలోను, పిమ్మట జనరల్ అసెంబ్లీలోను చర్చించి పరిష్కరించవలసి వున్నందున ఈ విధానంవల్ల పాకిస్థాన్‌కు మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం అనతికాలంలో సిద్ధించడానికి వీలు లేదు గనుక పాకిస్థాన్ యీ సమస్య విషయమై వివాదాలలోనికి దిగదని మిత్రరాజ్యసమితి వున్నత వర్గాలవారు అంటున్నారు. పాకిస్థాన్‌కు శీఘ్రంగా సభ్యత్వం సిద్ధించడానికి యేమీ అంతరాయం రాకూడదని వాంఛిస్తున్న బ్రిటిష్, ఇండియా ప్రతినిధివర్గాలవారుకూడా ఈ అభిప్రాయంతోనే ఏకీభవిస్తున్నారు.

మిత్రరాజ్య సమితి మిస్టర్ బేగ్ లేఖను ఒక వేళ పాకిస్థాన్ దరఖాస్తుగా అంగీకరించినా అంగీకరించవచ్చునని, గనుక పాకిస్థాన్ సభ్యత్వానికి దరఖాస్తు పెట్టినట్టే అని, అమెరికా పాకిస్థాన్ దరఖాస్తును గట్టిగా బలపరుస్తుందనికూడా వారు అభిప్రాయపడుతున్నారు.

కొంతకాలంగా పాకిస్థాన్ సభ్యత్వ సమస్యను గురించి వాదోపవాదాలు జరుగుతున్నందున ఇప్పుడు మిత్రరాజ్యసమితి ఈ విధంగా నిర్ణయించినందుకు అభిజ్ఞవర్గాలవారు హర్షిస్తున్నారు.

మిత్రరాజ్యసమితి నిర్ణయం ప్రకారం అమెరికా భారతదేశంతో విమాన రహదార్లవిషయంలోను, అణువు-శౌర్య పద్ధతిని చేసుకొన్న ఒడంబడికలను అమలుజరిపే అధికారం ఇండియన్ డొమినియన్‌కే సంక్రమిస్తుందని అధికారవర్గాలలో వ్యాఖ్యానించబడుతున్నది.

భారతదేశంలోని ప్రధాన విమానాశ్రయమైన కరాచీ పాకిస్థాన్‌లో వుండడంవల్ల తాను ప్రత్యేకంగా ఒక ఒడంబడిక చేసుకొనేవరకు పాకిస్థాన్ ప్రస్తుతపు ఒడంబడికను గౌరవించి అమలు జరుపుతుందని ఇక్కడ సర్వత్రా భావించబడుతున్నది.

మిస్టర్ బేగ్, మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యస్థానం చేసిన నిర్ణయానికి అభ్యంతరం తెలుపవలసిందని తన కింతవరకు ఏమీ వుత్తరువులు రాలేదని, పాకిస్థాన్ ప్రత్యేకరాజ్యంగా పరిగణించబడే పక్షంలో సకాలంలో సభ్యత్వం కొరకు దరఖాస్తు పెట్టడానికి తగిన యేర్పాట్లు చెయ్యబడతాయని రాయిటర్ విలేఖరికి తెలియజేశారు.

ఇండియన్ డొమినియన్‌కు మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం దానంతట అదే సంక్రమిస్తుంది.

మరొక రెండుసూచనలను న్యాయశాస్త్ర నిపుణులు నిరాకరించినట్లు కూడా తెలుస్తున్నది. అవి (1) ఇండియన్ యూనియన్, పాకిస్థాన్ కూడా రెండూ కొత్తరాజ్యాలుగా పరిగణించబడి, అవి రెండూ మిత్రరాజ్య సమితిలో సభ్యత్వానికి వేరే వేరే దరఖాస్తులు పెట్టాలి; (2) బ్రిటిష్ ఇండియాకు సమిష్టిగా వారసత్వం పొందే ఇండియా, పాకిస్థాన్‌లకు రెండింటికి మిత్రరాజ్య సమితి సభ్యత్వం దానంతట అదే సిద్ధించాలి;

వీటిలో రెండవ సూచనపట్ల బ్రిటిష్ ప్రతినిధి వర్గం సుముఖత్వం ప్రదర్శించింది.

ప్రస్తుతం న్యాయశాస్త్ర నిపుణులచే యివ్వబడిన అభిప్రాయం ప్రకారం పాకిస్థాన్ ఇండియన్ డొమినియన్‌లోనుంచి విడిపోయిన ప్రత్యేక రాజ్యంగా పరిగణించబడుతుంది. అంతర్జాతీయ న్యాయశాస్త్రసూత్రాల ననుసరించి పాకిస్థాన్ ప్రతిపత్తి, 19 వ శతాబ్దంలో నెదర్లెండ్స్ నుంచి విడిపోయిన బెల్జియం ప్రతిపత్తివలె వుంటుంది.

మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యస్థానంవారి నిర్ణయం అంగీకరించబడే పక్షంలో మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యాలయాని కెదురుగా ఇప్పుడు వున్న పతాకం స్థానంలో ఆగస్టు 15 వ తేదీని కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులుగల ఇండియా త్రివర్ణపతాకం ప్రతిష్ఠించబడుతుందని తెలుస్తున్నది.

అప్పుడు పాకిస్థాన్‌కు మిత్రరాజ్య సమితి సభ్యత్వానికి ప్రత్యేకంగా దరఖాస్తు పెట్టడానికి స్వేచ్ఛ లభిస్తుంది. అయితే, మిత్రరాజ్య సమితిలోని సభ్యదేశాలు వేటికైనా గాని, పాకిస్థాన్‌కు గాని ఈ విధానానికి అభ్యంతరం తెలపడానికి హక్కువుంటుంది. ఈ విధానానికి మిత్రరాజ్య సమితిలోని సభ్యదేశాలన్నీ అంగీకరించిననాడు పాకిస్థాన్ సభ్యత్వ దరఖాస్తు ఏమీ కష్టంలేకుండానే స్వీకరించబడి సెప్టెంబరులో జరిగే మిత్రరాజ్యసమితి సమావేశం తోవుననే ఆమోదించబడుతుంది. పాకిస్థాన్ ఆ సమావేశంలో మిత్రరాజ్యసమితిలో 56 వ సభ్యదేశంగా తన స్థానం ఆక్రమిస్తుంది.

భారతదేశం రెండు డొమినియన్లుగా విభాగింపబడడంవల్ల మిత్రరాజ్యసమితిలో దాని సభ్యత్వంతో కలిగే సాధకబాధకాలనుగురించి మిత్రరాజ్యసమితి సెక్రటరీ-జనరల్ ఎమ్. ట్రిగ్వీ లీ నేటిరాత్రి ఒక మెమొరాండంలో వివరించారు. ఈ మెమొరాండం మిత్రరాజ్యసమితి న్యాయశాస్త్ర నిపుణుల నిర్ణయంతో ఏకీభవిస్తున్నది.

అయితే ఒక కొత్త సమస్యకూడా బయలుదేర వచ్చునని దీనిలో సూచించబడింది:-

తమను ప్రతినిధులుగా నియమించినట్లు తమ నూతన ప్రభుత్వందగ్గరనుంచి కొత్త అధికార పత్రాలను తెచ్చి చూపవలసిందని మిత్రరాజ్యసమితిలోని భారతీయ ప్రతినిధులు కోరబడవచ్చు. ఇటువంటి పరిస్థితి ఇదివరకెన్నడు తటస్థించకపోయినా సంప్రదాయప్రకారం రాజులచే ఏలబడే రాజ్యాలు రిపబ్లిక్‌లుగా మారినప్పుడు, అటువంటి మరికొన్ని సందర్భాలలోను ఆయా రాజ్యాల ప్రతినిధులను తమ నూతన ప్రభుత్వాలనుంచి తమ నియామకానికి సంబంధించిన కొత్త అధికార పత్రాలను తెచ్చి చూప మనడం రివాజు.

వీటి నన్నిటిని పట్టిచూస్తే ఇండియన్ ఇండిపెండెన్స్ చట్టంవల్ల ఈ క్రిందిఫలితాలు తేలినట్లు స్పష్టమవుతున్నది:

(1) కొత్త ఇండియన్ యూనియన్ ఇప్పటివలెనే మిత్రరాజ్య సమితిలో ప్రతిసభ్య రాజ్యానికి వుండే అధికారాలతోను, బాధ్యతలతోను కూడిన సభ్యత్వం కలిగివుంటుంది.

(2) పాకిస్థాన్ మిత్రరాజ్య సమితిలో కొత్తగా సభ్యత్వం పొందుతుంది.

(3) మిత్రరాజ్యసమితి ఆర్థిక, సాంఘిక సంఘంలో సభ్యులుగావున్న భారతీయ ప్రతినిధులు, ప్రస్తుతం భద్రతాసమితిలో ఇండొనేసియా తరపున వాదిస్తున్న భారతీయ ప్రతినిధులు ఆగస్టు 15 వ తేదీ తరవాత తమ నియామకానికి సంబంధించి తమనూతనప్రభుత్వం దగ్గరనుంచి కొత్త అధికారపత్రాలను ప్రదర్శింపవలసిందని కోరబడవచ్చు.

## మిత్రరాజ్య సమితిలో ఇండియాకు సభ్యత్వం

### మార్పు వుండబోదని -న్యాయశాస్త్ర నిపుణుల అభిప్రాయం

లేక్‌సక్సెస్ (న్యూయార్క్) ఆగస్టు 12—

భారతదేశంనుంచి బ్రిటిష్ పరిపాలన వైదొలగిపోవడంతో బ్రిటిష్ ఇండియా రాజ్యాధికారం యావత్తు చట్టరీత్యా, రాజ్యాంగ సిద్ధాంత దృష్ట్యా కూడా ఇండియన్ డొమినియన్‌కే సంక్రమిస్తుంది [illegible] తెలుస్తున్నది.

మిత్రరాజ్య సమితి న్యాయ [illegible] (లేక్ సక్సెస్) [illegible] చాలారోజులు తీవ్రంగా పరిశీలించి [illegible] దానికి ఈ విధంగా నిశ్చయించింది. దీనిప్రకారం

## భద్రతా సంఘసభ:

# ఈజిప్టులోని బ్రిటిష్ సేన

## సెప్టెంబర్ మొదటితేదీనాటికే ఉపసంహరణ జరగాలని నొక్రాషీపాషా వాదం

### 1936 నాటి ఒడంబడిక ఇప్పటికీ అమలులో కలదని బ్రిటిష్ ప్రతినిధి జవాబు

లేక్‌సక్సెస్ (న్యూయార్క్), ఆగస్టు 14—

ఈజిప్టునుంచి తమ సేనలను సెప్టెంబర్ మొదటితేదీనాటికి ఉపసంహరించుకో వలసినదిగా బ్రిటిష్ ప్రభుత్వానికి ఉత్తరువు చెయ్యవలసినదిగా ఈజిప్షియన్ ప్రధాని నొక్రాషీ పాషా నిన్న భద్రతాసంఘాన్ని కోరాడు.

బ్రిటిష్‌సేనల ఉపసంహరణకు ఈజిప్ట్ ఒక గడువును సూచించడానికి ఇదే తొలిసారి.

బ్రిటన్‌పై చేసిన ఫిర్యాదు సందర్భాన భద్రతా సంఘ సభలో మూడవసారి ప్రసంగిస్తూ నొక్రాషీ పాషా బ్రిటన్ ప్రతినిధి సర్ అలెగ్జాండర్ కడోగన్ వాదాన్ని అప్పుడే విన్నాడు.

"ఈజిప్టు ఫిర్యాదును రద్దుచెయ్యవలసిందని సర్ కడోగన్ భద్రతాసంఘాన్ని కోరాడు.

"అంతర్జాతీయ పరమైన బాధ్యతలను తృణీకరించి శాంతికి ఉపద్రవకరంకాగలపరిస్థితిని ఈజిప్టు సృజించుకోవలెనేగాని, వాస్తవానికి శాంతి భద్రతలకు ప్రమాదం కలిగించదగు వివాదం ఏదీ బ్రిటన్, ఈజిప్టులమధ్య లేనేలేదు" అని సర్ కడోగన్ అన్నాడు.

సర్ కడోగన్ ఇంకా ఇలా అన్నాడు:

"సూడాన్ సమస్య ఈజిప్టు-సూడాన్‌ల అంతరంగికసమస్య అనీ, బయటివారి జోక్యానికి పనిలేదనీ వాదిస్తున్న నొక్రాషీపాషా ఈజిప్షియన్ పార్లమెంటులో ఇష్టంవున్నా, లేకపోయినా సూడాన్ ఈజిప్టుతో కలిసివుండవలసిందే అన్నాడు.

యుద్ధకాలంలో కొంతమంది ఈజిప్షియన్ ప్రముఖులు అక్షరాజ్యాలపట్ల సానుభూతితో మిత్రరాజ్యాల యుద్ధ కృషిని నిరోధించినట్లు ఋజువుచేసే నిదర్శనాలు నాదగ్గిరవున్నాయి. ఆయనకు అభ్యంతరంలేకపోతే ఆ నిదర్శనాలను సభలో ప్రవేశపెట్టగలను. అప్పట్లో అధికారానున్న ప్రభుత్వాన్ని తొలగించడం అభిలషణీయమని మేము ఫరూక్ రాజుకు సూచించాం. మా సూచనను ఆయన ఆమోదించారుకూడా.

"1936 నాటి ఆంగ్లో-ఈజిప్షియన్ ఒడంబడిక [illegible]

[illegible] ఉపద్రవం ఏర్పడినాపున్నదంటే దానికి కారకులు ఈజిప్షియనులే.

"భద్రతాసంఘం ఆంగ్లో-ఈజిప్షియన్ ఒడంబడిక బాధ్యతలను త్రోసివుచ్చి ఏ నిర్ణయం చెయ్య రాదని నా మతం."

"బ్రిటన్‌పై ఫిర్యాదు చెయ్యడానికి ఈజిప్టుకు ఎట్టి అవకాశంలేదు. మిత్రరాజ్యప్రణాళిక సూత్రాలను పురస్కరించుకొని ఫిర్యాదును భద్రతాసంఘం తిరస్కరించడం యుక్తం."

"ఈజిప్టుతో మైత్రికి మేము ఎప్పుడూ సిద్ధంగానే వున్నాం. ఈ ఫిర్యాదును మేము ఏదో తప్పు చేసినట్లుగా ఎజెండాలో వుండడం తగనిపని."

### సైన్యాల ఉపసంహరణకు ఒడంబడిక అనవసరం

ఈజిప్షియన్ ప్రధాని బ్రిటిష్‌ప్రతినిధికి సమాధానమిస్తూ బ్రిటిష్‌సేనలు ఈ సంవత్సరం సెప్టెంబర్ మొదటితేదీనాటికి ఉపసంహరించుకోవాలని ఉత్తరువు చెయ్యమని భద్రతాసంఘానికి సూచించాడు. బ్రిటిష్ సేనలవునికి ప్రభుత్వం తన పరిపాలన కార్యభారాన్ని సక్రమంగా నిర్వహించకుండా అవాంతరాలు కల్పిస్తున్నదన్నాడు.

సైనికాశ్రయాలకు సంబంధించిన 1936 వ సంవత్సరపు ఒడంబడిక మిత్రరాజ్య ప్రణాళిక నుంచి ఈజిప్టుకు లభిస్తున్న స్వతంత్రరాజ్య ప్రతిపత్తికి భంగకరమని, సామూహిక భద్రతకు ప్రణాళిక హామీపడుతున్నందున ఈజిప్టు రక్షణకు గాని, సూయెజ్‌కాలువ రక్షణకుగాని బ్రిటిష్‌సేనల సహాయం అనగత్యమనీ అన్నాడు.

"1936 నాటి ఒడంబడిక [illegible] అన్నాడు.

[illegible]

## 14 వ తేదీ అర్ధరాత్రి దేవాలయాలలో ఘంటానాదం

మద్రాసు, ఆగస్టు 14—

భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో 14 వ తేదీ అర్ధరాత్రి దేవాలయాలన్నిటిలో అయిదు నిమిషాలసేపు ఘంటానాదం చెయ్యాలని హిందూ దేవాదాయ ధర్మాదాయ బోర్డువారు నిర్ణయించారు. మద్రాసు నగరంలోని దేవాలయాలన్నిటిలో ఈ యేర్పాటు జరపాలని వారు ధర్మకర్తలను పరిపాలనాధికారులను కోరుతున్నారు.

## పోర్‌బందర్‌లో జాతీయపతాక

### మహాత్ముని జన్మభూమి

రాజకోట, ఆగస్టు 13—

మహాత్మాగాంధీ జన్మించిన పోర్‌బందర్‌లో స్వాతంత్ర్య దినోత్సవంనాడు జండావందన జరపడానికి తగిన ఏర్పాటులు జరుగుతున్నవి.

## హైదరాబాద్‌లో

### అధికార రీత్యా స్వాతంత్ర్య దినోత్సవం జరగదు

హైదరాబాద్, ఆగస్టు 12—

ఆగస్టు 15 వ తేదీని హైదరాబాద్‌లో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో అధికారులు ఎట్టి ఉత్సవాలు జరపరని తెలుస్తున్నది.

## మైసూర్‌లో

### సంస్థాన పతాకాలకే అత్యధిక ప్రాముఖ్యమా?

(మన ప్రత్యేక విలేఖరి)

బెంగుళూరు, ఆగస్టు 12—

ఆగస్టు 15, 16 తేదీలలో ప్రభుత్వ భవనాలపై సంస్థాన పతాకాలు మాత్రమే ఎగురవేయాలని మైసూర్ ప్రభుత్వం ఆదేశించినట్లు తెలుస్తున్నది. ఇతర భవనాలపై సంస్థాన పతాకాన్నికూడా ఎగురవేస్తే ప్రభుత్వం అభ్యంతర పెట్టదట.

మైసూర్ స్టేట్ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంపైన, సుభాష్ నగరంలోను సంస్థాన పతాకం ఎగరవేయకుండా త్రివర్ణ పతాకంమాత్రమే ఎగరవేయడానికి స్టేట్ కాంగ్రెస్ నిర్ణయించింది.

## కల్లు, సారా దుకాణాల మూసివేత

మద్రాసు, ఆగస్టు 13—

ఆగస్టు 15 వ తేదీన కల్లు, సారా దుకాణాలన్నీ మూసివేసే ఏర్పాటులు చేయవలసిందిగా ప్రభుత్వంవారు జిల్లా కలెక్టర్లకు ఉత్తరువులు జారీచేశారని తెలుస్తున్నది.

## ఆంధ్రా ఇన్సూరెన్సు కంపెనీ

### జాతీయపతాక ప్రతిష్ఠాపన

మద్రాసు, ఆగస్టు 14—

ఆంధ్రా ఇన్సూరెన్సు కంపెనీ భవనంమీద స్వాతంత్ర్య దినోత్సవంనాడు 15 వ తేదీ ఉదయం 8 గంటలకు మద్రాసు ప్రభుత్వ రెవిన్యూశాఖ మంత్రి కళా వెంకట్రావుగారు జాతీయపతాక ప్రతిష్ఠాపన చేస్తారు.

## వి. వి. గిరిగారి రేడియో ఉపన్యాసం

మద్రాసు, ఆగస్టు 13—

స్వాతంత్ర్య దినోత్సవంనాడు కొలంబో రేడియోనుంచి 10-30 గంటలకు సింహళంలో భారతప్రతినిధిగా నియమింపబడిన వి. వి. గిరిగారు ఉపన్యాసం చేస్తారు.

## పశ్చిమ పంజాబ్‌లో మిశ్రమ మంత్రివర్గం?

కరాచీ, ఆగస్టు 12—

పశ్చిమ పంజాబ్‌లో మిశ్రమ మంత్రివర్గం ఏర్పరచే అవకాశాలనుగురించి ఆలోచనలు జరపబడుతున్నవని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియాకు తెలియవస్తున్నది.

కరాచీనుంచి లాహోర్ రాగానే మామ్దూత్ ఖాన్ మైనారిటీ వర్గాల ప్రతినిధులతో ఈ విషయమై సంప్రతిస్తారని తెలుస్తున్నది. పశ్చిమ పంజాబ్ ప్రధాని కావడానికి ఈయనకే ఎక్కువ అవకాశాలు వున్నవట.

పశ్చిమ పంజాబ్ మంత్రివర్గంలో ముమ్తాజ్ దౌల్తానా, సర్దార్ షౌకత్ హయత్‌ఖాన్ తప్పక వుండగలరని లీగ్ అభిజ్ఞవర్గాలలో నిశ్చితి.

## బొంబాయి ప్రధాన న్యాయమూర్తి

### మిస్టర్ మహమ్మదాలీ కరీంచాగ్లా నియామకం

బొంబాయి, ఆగస్టు 13—

మిస్టర్ మహమ్మదాలీ కరీంచాగ్లా ఆగస్టు 15వ తేదీనుంచి సెలవుతీసుకొని వెళ్లుతున్న సర్ లియొనార్డ్ స్టోన్ స్థానే తాత్కాలికంగా బొంబాయిప్రధాన న్యాయమూర్తిగా నియమింపబడ్డారు.

[illegible] దలుకొనేదు. 1936 ఒడంబడిక మిత్రరాజ్య ప్రణాళికలో మేము [illegible] అనికూడా నొక్రాషీపాషా అన్నాడు.

[illegible] ప్రతినిధులు ప్రసంగిస్తారని అన్నాడు.

# లాహోర్‌లో తీవ్ర కల్లోలం

## మతకలహాలలో 60 మంది దుర్మరణం

లాహోర్, ఆగస్టు 13—

నేడు లాహోర్‌లో జరిగిన ఘోర మతకలహ సంఘటనల దుష్ఫలితంగా 50 మంది మరణించారనీ, వందమందికిపైగా క్షతగాత్రులు ఆసుపత్రిలో చేర్పించబడ్డారనీ అంచనా వేయబడింది.

నగరంలోని పెక్కు ప్రదేశాలలో దారుణ దహనచర్యలు జరుగుతున్నవనీ, శీఘ్రాగ్ని యింకా ప్రజ్వరిల్లుతునే వున్నదనీ అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియాకు ఈ రాత్రి అధికారరీత్యా తెలియవచ్చింది. దహనచర్యలు, లూటీలు విరివిగా కొనసాగుతున్న పెక్కు ప్రదేశాలలో మిలిటరీ వారు, పోలీసులు ఎడతెరిపిలేకుండా తుపాకులు పేలుస్తున్నారు.

### దారుణ దహనచర్యలు

గతరాత్రి అల్లరులు కొంతవరకు తగ్గినట్లు కనిపించినా నగరంలోని కొద్ది భాగాలలో మంటలు మిన్నుముట్టుతూనే వున్నవి. కొత్తగా ఆరుచోట్ల గృహదహనకాండ జరిగింది. ఇద్దరు కత్తిపోట్లకు గురయ్యారు.

దబ్బి బజార్‌లో ఒక ప్రేలుడు సంఘటన జరిగింది. అయితే, నష్టమేమీ సంభవించలేదు.

తిబ్బి పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో ఈ ఉదయం విపరీతంగా కల్లోలాలు జరిగాయి. దగ్గరలు పోతున్న ప్రదేశంలో మిలిటరీ కాల్పులుచేయగా ఒకర్ము మరణించాడు. ఈ సందర్భంలో పెక్కు అరెస్టులు జరిగాయి.

బజార్‌హట్టా, హరుద్‌ఖానా ప్రాంతాలలో కొత్తగా దహనచర్యలు జరిగాయి.

భరత్‌నగర్‌లో చెలరేగిన భయంకర అగ్ని జ్వాలలకు వందలకొలది యిండ్లు మసి, బూడిదల పాలైపోయినవి. ఇంతవరకు మంటలను ఎవ్వరూ ఆర్పివేయలేకపోతున్నారు.

నీటి సప్లయి సక్రమంగా లేకపోవడంవల్ల అగ్నిమాపకదళంవారు యిక్కడ పనిచేయలేక పోతున్నారు. దొమ్మిదారులను చెల్లాచెదరు చేయడానికి సైన్యాలు, పోలీసులు లెక్కలేనన్ని బారులు పేల్చారు. బదామిబాగ్, [illegible] కూడా అసంఖ్యాకంగా ఇండ్లు దగ్ధపరచబడినట్లు వార్తలు చేరాయి.

మధ్యాహ్నం ఒంటిగంటవరకు జరిగిన మతకలహాలలో ఆరుగురికి దుర్మరణం వాటిల్లింది. ఇరుగురికి గాయాలు తగిలినవి. మొహల్లా సతన్, మొహల్లా సరిన్, మావిమండీ, భరత్‌నగర్, రంగ్‌మహల్ ప్రదేశాలలో ఒంటిగంటవరకు ఇండ్లు తగులబడుతునే వున్నవి.

లాహోర్ కంటోన్‌మెంట్‌లో దహనచర్యకు పూనుకొనబోతూవుండగా ఒకనిని పోలీసులు అరెస్టుచేశారు.

లాహోర్ శివారులో వున్న సింగ్‌పురాప్రాంతాన్ని ఒకమూక ముట్టడించి [illegible] సింగ్‌పురా నివాసులు మూకపై తుపాకులు పేల్చారు. ఈలోగా సైన్యాలు ఆ ప్రదేశానికి చేరుకొన్నవి. సైన్యాలు కూడా తుపాకులు పేల్చడంవల్ల యిద్దరు మరణించారు.

దబ్బి బజార్‌లో ఒక బ్రహ్మాండమైన భవనం దగ్ధపరచబడింది. పొగలు నగరంలోని మూలమూలలకు కూడా వ్యాపించాయి.

లొహారి పోలీస్ స్టేషన్ సమీపంలో ఈ మధ్యాహ్నం ఇద్దరు కత్తితో పొడవబడ్డారు. లంగిమండీలో ఒకరు బాకుపోట్లకు గురయ్యారు. మాల్, అనార్కలీలోకూడ ఇద్దరు కత్తితో పొడవబడ్డారు.

మాల్‌లో ఈవుదయం పోలీసులు తుపాకులను పేల్చగా ఒకరు అక్కడికక్కడే మరణించారు. నౌలాకా పోలీస్ స్టేషన్ సమీపంలో రక్తప్రవాహంలో తేలుతున్న రెండుశవాలను పోలీసులు కనుక్కొన్నారు.

మోచిగేట్ అవల నలుగురిని దుండగీండ్రు బాకులతో ముట్టడించారు. వీరిలో ఒకరు బాకుపోట్లకు గురై అక్కడికక్కడే మరణించారు. అనార్కలీలో కూడా ఒకరు దారుణంగా కత్తితో పొడవబడ్డారు. భారంపురాలో మరొక దారుణ కత్తిపోటు సంఘటన జరిగింది.

ఈ సందర్భంలో పోలీసులు ఒకరిని అరెస్టు చేశారు.

లాహోరు శివారులోవున్న గోవింద్‌పుర్‌లో గతరాత్రి రెండుమతాలవారు పరస్పరంగా తుపాకులు పేల్చుకోడంవల్ల ఇద్దరు మరణించారు.

ఈ మధ్యాహ్నం కలహపరిస్థితి తీవ్రరూపం దాల్చింది. ఒక రైల్వే వర్క్‌షాప్‌లో కొందరు కార్మికులను గూండాలు ముట్టడించారు. ఈ సందర్భంలో ఏడుగురు అక్కడ కక్కడే అసువులు బాశారు. మిలిటరీవారు ఈ ప్రదేశానికి వెంటనేవచ్చి చాలామందిని అరెస్టుచేశారు. తగు రక్షణతో ప్రజలను తమ యిండ్లకు చేర్చారు. ఇప్పటికీ ఇక్కడ పరిస్థితి విషమంగానేవుంది.

### 11 గంటల కర్ఫ్యూ

లాహోర్‌లో మతకలహపరిస్థితి మరీ క్షీణించడంవల్ల పోలీసు స్టేషన్ల అధికారం క్రిందవున్న అన్ని ప్రాంతాలలోను రాత్రి 7 గంటలనుంచి ఉదయం 6 గంటలవరకు జిల్లామేజిస్ట్రేటు కర్ఫ్యూ విధించారు. అయితే క్విల్లా గుజర్‌సింగ్ మినహా కన్‌టోన్‌మెంట్, సివిల్ లైన్స్ ప్రాంతాలలో కర్ఫ్యూ విధించబడలేదు.

### సైనికశాఖ ప్రకటన

పంజాబ్ సరిహద్దు రక్షణసైన్య ప్రధాన కార్యాలయం క్రింది ప్రకటన చేసింది:

"హింసా, ప్రతిహింసలకారణంగా పంజాబ్ [illegible]

(మిగతా 2 వ పేజీలో)


## ప్రకటన

కృష్ణా, గుంటూరు జిల్లాలలో పొగాకు క్యూరింగ్‌చేసే రైతులు తమకు కావలసిన బొగ్గు సప్లయికి వారి వారి ప్రాంతాలలోని బొగ్గు కంట్రోల్ ఇన్‌స్పెక్టర్లకు 1947 నవంబర్ 30 వ తేదీలోపుగా తమ దరఖాస్తులను ఈ క్రింది వివరాలతోపాటు అందజేయాలి:

1. రైతు పేరు.
2. ఉన్న బారెన్‌ల సంఖ్య, లైసెన్సు నంబరు.
3. ఎంత బొగ్గు కావలసింది వివరాలు.
4. బొగ్గు మీ సొంత పొగాకు క్యూర్ చేసుకొనడానికా, లేక ఇతర రైతులనుంచి తెచ్చిన పొగాకు క్యూరింగ్‌కా. ఇతర రైతులనుంచి తెస్తే వారి పేర్లు.
5. ఏ రైలుస్టేషన్‌నుంచి బొగ్గు సప్లయి అందజేయాలో ఆ స్టేషన్ పేరు.

నిర్ణీతమైన గడువు తేదీకి పిమ్మటవచ్చే దరఖాస్తులు పరిశీలించబడవు. నాలుగవ అయిటంక్రింద చెప్పే వివరాలు తనిఖీ చెయ్యబడవచ్చును. కనక దరఖాస్తుదారులు తప్పువివరాలు ఇవ్వరాదు.

ఎం. కే. రాజు,
ప్రొవిన్షియల్ కోల్ కంట్రోలర్.

"మిల్క్‌మెయిడ్" బ్రాండ్ తీయని పాలడబ్బాలు మీప్రాంతంలో పెద్దపెద్ద డీలర్ల దగ్గిర తగినంత విల్వవున్నవి. [illegible] లభిస్తుంది. స్థానికంగా అమ్మకాల పన్ను [illegible] సహా డబ్బా ఒకటికి [illegible] రు. 1-2-0 కు మించకూడదు. మిమ్ము ఇంతకన్న ఎవరైనా ఎక్కువధర కోరితే, [illegible] నుంచి తప్పని సరిగా క్యాష్‌మెమో పుచ్చుకొని దానిని మాకు పంపండి.

నెసిల్స్, నెసిల్స్‌హౌస్
30, సెకండ్‌లైన్‌బీచ్, మద్రాసు.

## 200 దేశీయ నాయకుల

సినిమా స్టారులు మొదలైన ఫోటోలు [illegible] రు. 4/-లు. [illegible]

## స్త్రీల ఆరోగ్యం

[illegible]

నేడు ఇండియా సంపూర్ణ స్వాతంత్ర్యము పొందుతున్నది



సంస్థాపకులు
వైద్యరత్న
పండిత డి. గోపాలాచార్యులు
ఆయుర్వేదోద్ధారకులు

మీకు సంపూర్ణ
యౌవన వికాసానికి సాధనం
# జీవామృతం

వ్యాధినుంచి కోలుకున్నవారికి, బలహీనులకు నరాల బలం చేకూర్చే ఆదర్శప్రాయమయిన టానిక్. యాభై సంవత్సరాలుగా కీర్తిగాంచినది

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్,
మద్రాసు 17

# మహోత్సవ సందర్భంలో మహౌదార్య ప్రదర్శనం

## బందీలవిడుదలకు, ఉరిశిక్షలరద్దుకు మద్రాసు ప్రభుత్వ నియమావళి

మద్రాసు, ఆగస్టు 13—

స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంలో మద్రాసు ప్రభుత్వంవారు ఖైదీలవిడుదలకు, ఉరిశిక్షలరద్దుకు, ఉత్తరువులు జారీచేశారు. వీరి ఉత్తరువుల ప్రకారం ఉరి శిక్షలు రద్దుచేయబడినవి. 10 సంవత్సరాలనుంచి శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు విడుదలచేయబడతారు.

ప్రభుత్వ ప్రకటనలో ఈ క్రిందివివరంగా ఉన్నది.

ఉరిశిక్షలు:— మరణశిక్ష విధింపబడిన ఖైదీలకు యావజ్జీవకారాగారవాసశిక్ష విధింపబడింది.

దీర్ఘకాల ఖైదీలు:—10 సంవత్సరాలనుంచి శిక్ష అనుభవిస్తున్నవారు. రిమిషనులతోసహా ఆగస్టు 15 నాటికి 10 సంవత్సరాల శిక్ష అనుభవించినవారు విడుదలచేయబడతారు. మద్యపాననిషేధచట్టాన్ని వ్యతిరేకించి శిక్ష అనుభవిస్తున్నవారు:—

విడుదల:— మద్రాసు మద్యపాన నిషేధ చట్టా (1937)న్ని వ్యతిరేకించినందుకు విధింపబడినశిక్షలో నాలుగవవంతు శిక్షను (రిమిషన్‌తో సహా) అనుభవించినవారు విడుదల చేయబడతారు. అయితే ఇకముందు అంటే ఆరునెలలోగా మరల తిరిగి పై చట్టప్రకారం శిక్ష అరెస్టు కాబడితే, ఇదివరకు విధించబడిన శిక్షలో అనుభవించవలసిన కాలంకూడా మళ్ళా తిరిగి అనుభవించవలసి ఉంటుంది. దీన్ని ప్రాతమూలంగా ఖైదీలు వ్రాసి ఇవ్వాలి.

శిక్షాకాలం తగ్గింపు:—మద్రాసు మద్యపాన నిషేధ చట్టాన్ని (1937) వ్యతిరేకించినందుకు శిక్ష విధింపబడినకాలంలో నాలుగవవంతు కూడా శిక్షాకాలాన్ని అనుభవించనివారికి (తగ్గింపబడిన శిక్షాకాలంతో సహా) శిక్షాకాలంలో మరో 15 రోజులు శిక్షల తగ్గిస్తారు.

మద్రాసు మద్యపాన నిషేధ చట్టప్రకారమున్నూ ఐ. పి. సి. ప్రకారమూ, కలిపి శిక్షలు విధింపబడినవారికి పైన (4) (5) పేరాలలోని ఉత్తరువులు వర్తించవు.

ఇతర ఖైదీలు:—(6) విడుదల:—పది సంవత్సరాలు శిక్ష విధింపబడి, ఆ శిక్షాకాలంలో సగంకాలం శిక్షను అనుభవించి (తగ్గింపబడినకాలంతో సహా) మించినవారిని విడుదలచేస్తారు.

10 సంవత్సరాలకంటె దీర్ఘకాల శిక్షను కాని, యావజ్జీవ కారాగారవాస శిక్షనుగాని విధింపబడి, కనీసం 6 సంవత్సరాలైనా శిక్ష అనుభవించినవారిని (తగ్గింపబడిన శిక్షాకాలంతోసహా) విడుదల చేస్తారు.

పైన తెలియజేసిన (6) (7) పేరాలలో ఉత్తరువులు ఈ క్రింది వారికి వర్తించవు.

(1) దొంగలు (2) సి. ఆర్. పి. సి లోని 106, 107, 108, 109, 110 సెక్షనుల ప్రకారం జైళ్లలో డిటెన్ చేయబడినవారు. (3) ఈ క్రింది నేరాలకు శిక్షింపబడినవారు.

(అ) ఐ. పి. సి లోని 9, 10, 11 చాప్టర్లలోని నిబంధనల ప్రకారం శిక్షింపబడినవారు. (ఆ) దొంగతనం, దోపిడీ, స్త్రీల మానభంగంచేసిన (366, 377 సెక్షనుల ప్రకారం) నేరాలుచేసినవారు (ఇ) ఖూనీచేసిన వారు, హత్యచేయ ప్రయత్నించినవారు కాని, ఖూనీ కేసులో ఉన్నవారు.

శిక్షాకాలం తగ్గింపు:—

మూడు నెలలుగాని అంతకు తక్కువగాని శిక్ష విధింపబడి, ఆ శిక్షలో సగంకాలం అనుభవించినవారికి, మిగిలిన సగంశిక్షాకాలాన్ని

(9) మూడు నెలలకంటె హెచ్చుకాని, ఒక సంవత్సరంకంటె తక్కువ కాలం శిక్ష విధింపబడినవారి శిక్షాకాలంలో నాలుగోవంతు శిక్ష తగ్గిస్తారు. అయితే ఎలాంటి పరిస్థితులలోనూ ఈ తగ్గింపు 45 రోజులకంటె ఉండదు.

(10) సంవత్సరంకంటె హెచ్చుకాలం శిక్ష విధింపబడినవారికి సంవత్సరానికి రెండు నెలల చొప్పున శిక్ష కాలాన్ని తగ్గిస్తారు.

(11) పై విషయాలలో (అ) జుల్మానా చెల్లింపనందున శిక్ష పడితే "సబ్ స్టాన్ టివ్" శిక్ష క్రింద పరిగణింపబడుతుంది. (ఆ) నెలలు కాని, అంతకన్నా ఎక్కువ కాలంకాని ఒక సంవత్సరం పరిగణిస్తారు.

(12) ఈ క్రింది తరగతుల ఖైదీలకు పై పేరాలలోని ఉత్తరువులు వర్తించవు:—

(అ) ఐ. పి. సి. 376 ప్రకారం శిక్షింపబడినవారు. (ఆ) ప్రభుత్వ ... ఇంటర్న్ చేయబడినవారు (ఇ) సివిలు ఖైదీలు. సంస్థానాల కోర్టులలోకాని, ఇతర రాష్ట్రాలలోకాని విచారింపబడి శిక్షింపబడిన (ఈ) ఇండియన్ సైన్యాల చట్టంప్రకారం శిక్షింపబడిన మిలిటరీ వారు. (ఉ) ఇండియా ప్రభుత్వంవారిచే ప్రాసిక్యూట్ చేయబడినవారు,

(13) మద్రాసు జైళ్లలో తమ శిక్షాకాలాన్ని పూర్తిగా అనుభవించిన ఖైదీలను వారి రాష్ట్రాలకుకాని, సంస్థానాలకుకాని పంపించాలిసిఉంటే, ప్రస్తుత ఉత్తరువుల ప్రకారం విడుదలచేసి వారి రాష్ట్రాలకుకాని, సంస్థానాలకుకాని పంపిస్తారు. అక్కడ వారిశిక్షాకాలం అనుభవిస్తారు.

(14) నేరాల చేయడానికి అలవాటుపడ్డవారు:—

విశాఖపట్టణం, సేలం జైళ్ళలో నిర్బంధంలోఉన్న పై తరగతి ఖైదీలను విడుదల చేస్తారు. అయితే వారు ఇంకా అనుభవించవలసిన శిక్ష కాలంలో, ప్రతి 15 రోజులకు ఆ ప్రాంతం పోలీసు స్టేషనుకు వచ్చి తమ నడతనుగురించి తెలియపరుచుకోవాలి. ఈ ఏర్పాటు ఆయా వ్యక్తులనుబట్టి నిర్ణయిస్తారు. (15) పై ఉత్తరువులే వర్తింపచేయడానికి గాను, మద్రాసు జైళ్ళ నిబంధనలలోని 312, 323, 327 రూల్సును సడలిస్తారు.

### ఖైదీలుగా ఉన్న బాలురు

16. విడుదల:— మంచిగా ప్రవర్తించే వాగ్దానం చేసింతరువాతనే నెలల శిక్ష అనుభవించవలసిన వారిని విడుదల చేస్తారు.

17. శిక్షాకాలంతగ్గింపు:—విడుదలచేయడానికి వీలులేనివారికి డిటెన్షన్ కాలంలో మూడునెలల శిక్షాకాలం తగ్గిస్తారు.

18. సర్టిఫైడ్‌స్కూల్సు, సర్టిఫైడ్ పాఠశాలలలో రెండుసంవత్సరాల పాటు డిటెన్షన్‌లో ఉన్నవారు విడుదల చేయబడతారు. మిగతావారి విషయంలో విధించబడినశిక్షాకాలంలో సంవత్సరానికి రెండునెలలుచొప్పున తగ్గిస్తారు.

## మద్రాసు రాష్ట్ర ఎలిమెంటరీ స్కూలు టీచర్ల ఫెడరేషన్

మద్రాసు, ఆగస్టు 11—

కొత్తగా ఏర్పాటుచేయబడ్డ మద్రాసు రాష్ట్ర ఎలిమెంటరీ స్కూల్ టీచర్సు ఫెడరేషన్ సర్వసభ్యసమావేశం 10 వ తేదీని శ్రీ సి. కృష్ణమూర్తిరావుగారి అధ్యక్షతన మద్రాసు గోవిందప్పనాయకన్ హైస్కూలులో జరిగింది. శ్రీ యస్. సిదరాజన్‌గారు అధ్యక్షులుగాను శ్రీ వి. రామస్వామిగారు ప్రధాన కార్యదర్శిగాను ఎన్నుకోబడ్డారు.

మద్రాసు రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులందరూ స్వాతంత్ర్యోత్సవంలో గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమంలో పాల్గొనవలెనని తీర్మానం చెయ్యబడింది.

ఉపాధ్యాయుల ... తీర్మానం చెయ్యబడింది.

దేశంలో ఏర్పడిన రాజకీయ పరిణామాలను గురించి ప్రభుత్వం వారికి ... సెప్టెంబరు 1 వ తేదీని ... 1 వ తేదీ ... సెప్టెంబరు హర్తాళ్ జరుపడానికి తీర్మానం చెయ్యబడింది.

పండిట్ నెహ్రూవద్దకు మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్‌వద్దకు ఉపాధ్యాయుల తరఫున ఒక రాయబారం పంపడానికి నిర్ణయింపబడింది.

## మద్రాసు రేడియో స్వాతంత్ర్యోత్సవ కార్యక్రమం

### శుక్రవారం ఆగస్టు 15

### 211 మీటర్లలో మొదటి ప్రసారం

211 మీటర్లలో ఉదయం 6-30 "సుజలాం సుఫలాం" కమలాదేవి, సుందరమ్మ, శ్రీ దేవి, కోమల, పద్మ, మల్లిఖార్జునరావు. సంగీత రచన:— "రీమా" వాద్యగోష్టి:—"చందర్స్ కళా వాహినీ ఆర్కెస్ట్రా." "జయ జయ వందే" డి. కే. పట్టమ్మాళ్ గానము "జయ జయ జయ ప్రియ భారత జనయిత్రీ" బృంద గానము 6.50 ఢిల్లీ కార్యక్రమం రిలే (గాంధీజీ ప్రార్థన సమావేశము మొదలైనవి). 7-5 జాతీయగీతాలు (రికార్డులు). 7.10 శాయినాదు, "భారతి" మాతృదేశ గీతాలు టి. వి. రత్నం (గానం) 7-30 స్వతంత్రభారతం. దేశనాయకుల సందేశాలు: శ్రీమతులు, రుక్మిణి లక్ష్మీపతి, దుర్గాబాయి, శ్రీయుతులు టంగుటూరి ప్రకాశం, భోగరాజు పట్టాభి సీతారామయ్య, బులుసు సాంబమూర్తి, కామరాజనాదార్, బెజవాడ రామచంద్రారెడ్డి, ఓమండూర్ రామస్వామి రెడ్డియార్, ఆర్. కె. షణ్ముగం చెట్టి, కళా వెంకట్రావు, హెచ్. సీతారామరెడ్డి, మాగంటి బాపినీడు, బి. ఎస్. మూర్తి, గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, వి. వి. గిరి. 8-15 తిరుచినాపల్లి నుంచి రిలే. (శుద్ధానంద భారతి కృతులు) 10.30 మాతృ వ్రతము: పండిత ఓంకారనాథ్ ఠాకూర్ 11.0 సమయ సూచన. ముగింపు.

### రెండవ ప్రసారం

మధ్యాహ్నం 2-30 సమయ సూచన. తమిళంలో విద్యార్థుల కార్యక్రమం. 1.0 తమిళంలో స్త్రీల కార్యక్రమం. 1.40 ఢిల్లీ కార్యక్రమం రిలే (హిందూస్థానీలో రాజెన్ బాబు ప్రసంగం) 1-50 టాకీగీతాలు 2.15 ఆంగ్లంలో విద్యార్థుల కార్యక్రమం: కురువిల్లా జేకబ్ నిర్వాహణ 2.45 సందేశములు. 3.0 తమిళంలో నాటకం. 3.30 సమయ ముగింపు.

### మూడవ ప్రసారం

సాయంత్రం 4.0 సమయ సూచన ఆట విడుపు, బదిపిల్లల బాలా కార్యక్రమం: నిర్వహణ: కేసరి హైస్కూల్, మైలాపూర్. ఆట విడుపు పాట, శుభవార్త-రూపకం. "ఇదే ఇదే మా జండా: మా మూడు రంగుల జెండా: బృందగీతి": దాస్య విమోచనం నాటిక; స్వరాజ్యం అంటే; ప్రసంగం; పద్య పఠనం; "జై జై భారత మాతా": బృందగీతి.

5.0 దాశరథి సిద్ధాంతి: నాగస్వరం. 5.0 తమిళంలో బాలా కార్యక్రమం—కృష్ణన్, మధురం. 6.10 ఢిల్లీనుంచి రిలే. పతాకవందనము మున్నగు ఉత్సవాలను గురించి వ్యాఖ్య. 6.45 మద్రాసులో స్వాతంత్ర్యోత్సవాలు. ఆంగ్లములో సమీక్ష. కే. పి. రామస్వామి. 8.0 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి. ఆర్. కె. వెంకట్రామశాస్త్రి—వయొలిన్. కల్పాత రామనాథన్—మృదంగం. విల్వాద్రి అయ్యర్—ఘటం. 8.30 ఢిల్లీనుంచి రిలే. వరో జనీనాయుడు—స్వీయకవితాపఠనం; జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభాయ్ పటేల్ ప్రసంగాలు. 9-15 నగర సందర్శన. మద్రాసులో ఉత్సవ కార్యక్రమాలను గురించి సమీక్ష—ఎన్. గోవింద స్వామినాథన్. 9.45 ఢిల్లీనుంచి రిలే. మౌలానా అబుల్‌కలాం ఆజాద్-హిందూస్థానీలో ప్రసంగం, 9.50 వీలిం సంగీతం (రికార్డులు) 10-0 తిరుచినాపల్లినుంచి రిలే. 10.0 ఢిల్లీనుంచి రిలే. ఆంగ్లంలో రూపకం. 11.0 సమయ సూచన. ముగింపు.

### మద్రాసు 2

#### మొదటి ప్రసారం 41.32 మీటర్లు

ఉదయం 6.30 మద్రాసు 1 లోవలె. 7-20 జాతీయగీతాలు. ఆర్. బాలసరస్వతీదేవి గానం, ఎ. ఐ. ఆర్. వాద్యగోష్టి. రచన:—దేవులపల్లి కృష్ణశాస్త్రి. ఎత్తరే, ఎత్తండి. కొత్త పచ్చని జెండా; స్వతంత్ర భారత భేరీ:, ప్రాంగణము:. 7-30 మద్రాసు 1 లోవలె.

#### రెండవ ప్రసారం 31.3 మీటర్లు

మధ్యాహ్నం 12-30 మద్రాసు 1 లోవలె. 3-30 ముగింపు.

#### మూడవ ప్రసారం 41.3 మీటర్లు

4.0 మద్రాసు 1 లోవలె 6.45 స్వాతంత్ర్య రథము—నాటిక రచన: దేవులపల్లి కృష్ణశాస్త్రి. నటీనటులు: సూర్యకుమారి, అనసూయాదేవి, సీతాదేవి, పద్మావతీదేవి. ఘంటసాల వెంకటేశ్వరరావు, గిడుగు సీతాపతి, ఆకొండి గోపాలకృష్ణ. సంగీత రచన:— ఘంటసాల వెంకటేశ్వరరావు. వాద్యగోష్టి:— చందర్స్ కళావాహినీ ఆర్కెస్ట్రా.

## మృతవీరుల కుటుంబాలు

### ఒరిస్సాప్రభుత్వం పోషిస్తుందట

కటక్, ఆగస్టు 12—

గత పాతిక సంవత్సరాలలో భారతస్వాతంత్ర్య సమరంలో జైళ్ళలో కృశించి, పోలీసు కాల్పులకు బలై మృతిచెందిన వీరుల కుటుంబాలను పోషించడానికి నిర్ణయించినట్లు ఒరిస్సా ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆగస్టు 15 వ తేదీన ప్రకటించనున్నదని అతి విశ్వసనీయంగా తెలియవస్తున్నది.

మృతవీరుల కుటుంబాలగురించి ప్రభుత్వం యిప్పుడు వివరాలు సేకరిస్తున్నదట.

## బిరుదుల విసర్జన

మద్రాసు, ఆగస్టు 13—

జస్టిస్ పార్టీ నాయకుడు పి. టి. రాజన్ సర్ బిరుదువిసర్జన చేశారు.

... "సర్" బిరుదువిసర్జన చేశారు.

ఇండియన్ డొమినియన్ ప్రభుత్వంలో ఆర్థికశాఖామంత్రిగా నియమింపబడిన షణ్ముఖం చెట్టిగారు బిరుదుల విసర్జన చేశారు.

ఏలూరు పురపాలకసంఘం మాజీ అధ్యక్షులు శ్రీ దాయిరాజు వెంకట్రావుగారు తమ రావు సాహేబ్ బిరుదును విసర్జించారు.

బెజవాడ వాస్తవ్యులు గొర్లపూడి నరసింహారావుగారు తమ "రావుబహద్దూర్" బిరుదును విసర్జించారు.

## "గ్రామ ఆర్థిక వ్యవస్థ"

### ప్రాముఖ్యాన్ని గురించి శ్రీ ప్రకాశంగారి ఉపన్యాసం

మద్రాసు, ఆగస్టు 12—

"మన పురాతన చరిత్రను చదివితే గ్రామ ఆర్థిక వ్యవస్థ వల్ల ఎలాంటి లాభాలు కలుగుతవో అర్థమౌతుంది. ఆనాడు ఒక్కొక్క గ్రామం ఒక్కొక్క "రిపబ్లిక్" గా ఉండేది. తమకు కావలసిన సరుకులకొరకు ఇతరులమీద ఆధారపడకుండా, గ్రామీణులంతా తమకు కావలసిన సరుకులను స్వయంగా ఉత్పత్తి చేసుకొనేవారు. ఇది 117 సంవత్సరాల నాటి మనదేశ ఆర్థికవ్యవస్థ. అనేకమంది ఆంగ్లేయులుకూడా గ్రామ ఆర్థిక వ్యవస్థను వేనోళ్ళ పొగడుతూ అనేక పుస్తకాలు వ్రాశారు" అని మద్రాసు మాజీ ప్రధాని ప్రకాశం పంతులుగారు పచ్చయప్ప కాలేజీలోని ఆర్థికసమితి విద్యార్థులకు "గ్రామ ఆర్థిక వ్యవస్థ" అనే విషయంమీద ఉపన్యసిస్తూ చెప్పారు. ఈ సమావేశానికి షణ్ముఖసుందరంగారు అధ్యక్షత వహించారు. ప్రకాశం పంతులుగారు ఇంకా ఇలా అన్నారు:—

"యూరప్‌లోని ఆర్థిక వ్యవస్థ కేంద్రీకరణ కీలకం. ఈ వ్యవస్థలో హక్కులు, అధికారాలు, ఏ కొలదిమంది పరిపాలకులవశంలోనే వుంటవి. వీరంతాకూడా ప్రజలను దోపిడీ చేస్తారు. గ్రామ ఆర్థిక వ్యవస్థలో వికేంద్రీకరణ చాలా ముఖ్యమైనది. భారత జాతి సంస్కృతి అనుగుణ్యంగా ఈ వ్యవస్థను మన పూర్వులు స్థాపించారు.

"గ్రామ ఆర్థిక వ్యవస్థను తిరిగి పునర్నిర్మాణంచేస్తే నే దున్నతిండి, బట్ట, కరువు ఉండేదికాదు "గ్రామ ఆర్థిక వ్యవస్థను అనుసరిస్తేనే ముక్తి ఉంది. ఆగస్టు 15 తరువాత ఈ విషయాన్ని గురించి కాంగ్రెసు నాయకులు తప్పకుండా ఆలోచిస్తారు."

ఆ తరువాత దేశరక్షణకుగాను యువకులంతా జాతీయ సైన్యదళాలలో చేరాలని కూడా ప్రకాశంగారు చెప్పారు.

## ఇండియాలోని యూరపియన్ వ్యాపారులు

### శ్రీ కృష్ణమాచారి హెచ్చరిక

మద్రాసు, ఆగస్టు 11—

"ఇండియాలోని యూరపియన్ వ్యాపార సంస్థలను, ఆస్తులను వెంటనే ప్రభుత్వంవారు వశంచేసుకోవాలి. వీటి మూల్యాన్ని స్టెర్లింగ్ నిలవలో నుంచి తీర్చినా పరవాలేదు. ఈ విధంగా మన దేశంలోని "ఆంగ్లేయ దోపిడీదారుల"ను వెంటనే మనదేశం నుంచి పంపించి వేయాలి. లేకపోతే "ఇండియా - బ్రిటనులను సహకారం" అనే పేరుతో ముందుముందు వీరంతా దేశానికి చాలా ప్రమాదం కలగజేస్తారు" అని టి. టి. కృష్ణమాచారిగారు "స్వాతంత్ర్యం ఆర్థిక ప్రమాదాలు" అనే విషయాన్ని గురించి నిన్న సాయంకాలం రాయపేటలోని సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటిలో మాట్లాడుతూ చెప్పారు.

## "అజ్ఞాత వీరులకు జోహారులు"

### కృపలానీ సందేశం

మద్రాసు, ఆగస్టు 11—

తిరువళిక్కేణిలో స్వాతంత్ర్యదినోత్సవాలు జరపడానికిగాను ఏర్పడిన ప్రత్యేకమిటీవారికి రాష్ట్రపతి ఆచార్య కృపలానీ సందేశాన్ని పంపిస్తూ, ఆ సందేశంలో స్వాతంత్ర్య వీరులను గురించి స్మరణకుతెస్తూ ఇలా అన్నారు:—

"స్వాతంత్ర్య సంగ్రామంలో వేలకువేలమంది స్వార్థత్యాగం చేయడంవల్లను, స్వరాజ్యసంపాదనకు అనేక కష్టనష్టాలు పడడంవల్లను నేడు మనకు స్వాతంత్ర్యం సిద్ధించింది. ప్రప్రథమంగా ఆ అజ్ఞాతవీరులకు జోహారు లర్పించవలసిన కర్తవ్యం మనమీద ఉన్నది. ఆ వీరుల అడుగుజాడలనే అనుసరిస్తామని ప్రతిజ్ఞ తీసికోవలసిన అవసరం కూడా మనమీద ఉన్నది."

## ఇండియన్ సోషలిస్ట్ రిపబ్లిక్

### సోషలిస్టుల ఆశయమని శ్రీ అశోక మెహతా ఉద్ఘాటన

అహమ్మదాబాద్, ఆగస్టు 11—

ధనికవర్గాలకు, భూస్వాములకు తావులేని సోషలిస్టు రిపబ్లిక్‌ను భారతదేశంలో స్థాపించాలని సోషలిస్టుపార్టీ ఆశిస్తున్నట్టు ఈ సాయంత్రం యిక్కడ విద్యార్థిసభలో ఉపన్యసిస్తూ సోషలిస్టు నాయకుడు శ్రీ అశోక మెహతా అన్నారు.

ఆయన యిలా అన్నారు:"సోషలిస్టు ఇండియాలో గ్రామీణుల నవ్యతల నెదుర్కొనడానికి గ్రామ పంచాయితీలు స్థాపించబడతవి. కలెక్టర్లకు జిల్లా సంఘాలు మార్గదర్శకం కాగలవు. మిల్లులు, ఫ్యాక్టరీలు అన్నివర్గాల ప్రజల ప్రాతినిధ్యంతో యేర్పడే బోర్డుల యాజమాన్యంక్రింద వుంటవి. ఇండియన్ సోషలిస్టు రిపబ్లిక్‌లో మానవ సమానత్వం వుండగలదు. సోవియెట్ వ్యాలోపలె నియంతృత్వం వుండజాలదు.

"60 ఏండ్ల కాంగ్రెస్ చరిత్రలో బీదసాదలు, హీనజాతివారు ఉన్నతస్థానాలకి రాలేకపోయారు. ఆంగ్లవిద్య నిరక్షరాస్యులని, విద్యాపారంగతులని ప్రజలలో భేదం కల్పించింది. ప్రజాసామాన్యంలో విశేషంగా విద్యావ్యాప్తి జరపడం వల్లనే ఈ విభేదం జాడ్యం నామరూపం లేకుండా నశింపగలదు."

## "ప్రజారక్షణచట్టాన్ని రద్దుచేయాలి"

### చెన్నపురిలో జరిగిన బహిరంగ సభ తీర్మానం

మద్రాసు, ఆగస్టు 11—

ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్, మద్రాసు లేబర్ యూనియన్, అఖిల భారత విద్యార్థికాంగ్రెస్, విద్యార్థిఫెడరేషన్, సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీవగైరాసంస్థల సంయుక్త యాజమాన్యంక్రింద తిలక్‌ఘాట్‌లో నిన్నసాయంకాలం బహిరంగసభ జరిగింది. వి. చక్కరైచెట్టిగారు ఈ సభకు అధ్యక్షత వహించారు.

భూవరగన్, కృష్ణమూర్తి, టి. వి. రాజగోపాలాచారియార్, శివజ్ఞాన గ్రామణియార్, మోహన్‌కుమారమంగళం, టి. వి. కామత్ మొదలగు ప్రముఖులు ఈ సభలో ఉపన్యసించారు.

ప్రజారక్షణ చట్టాన్ని రద్దుచేయాలని, రాజకీయ ఖైదీలను విడుదలచేయాలని, ట్రేడ్ యూనియన్ కార్మికులమీద పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని మద్రాసు ప్రభుత్వంవారిని కోరుతూ ఈ సభలో తీర్మానాలు చేయబడినవి.

## ధాన్యంధరల నిర్ణాయకసంఘ సమావేశం

మద్రాసు, ఆగస్టు 12—

వచ్చేసంవత్సరానికి బియ్యం, ధాన్యం ధరల నిర్ణయం చేయడానికిగాను, రాష్ట్రీయ ఆహార సలహాసంఘంవారిచే నియమింపబడిన ధరల నిర్ణాయ ఉపసంఘంవారి ప్రాథమిక సమావేశం. సివిల్ సప్లయిస్ కమీషనర్ ఆఫీసులో నేటి ఉదయం జరిగింది.

అనధికార సభ్యులతోపాటు, మిస్టర్ మాస్టర్‌మన్ ఐ. సి. ఎస్., ఎమ్. ఎస్. శివరామన్, రివెన్యూబోర్డు కార్యదర్శి మొదలగు ప్రభుత్వాధికారులుకూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ధరల నిర్ణయాలకు సంబంధించిన కొన్ని వివరాలను కమిటీ సభ్యులకు అందిచేశారు మరి కొన్నివివరాలుకూడా సేకరించినతరువాత పై కమిటీవారు సెప్టెంబరు 15 వ తేదీన తిరిగి సమావేశం అవుతారని తెలుస్తున్నది.

కొన్నంలధరల నిర్ణయాన్నిగురించికూడా ఈ కమిటీవారు చర్చలు జరుపుతారని తెలుస్తున్నది. అయితే, ఈ సంవత్సరానికిమట్టుకు, ధరలలో ఏమీ మార్పు కలగదనికూడా తెలుస్తున్నది.

# స్వాతంత్ర్యోత్సవ సంరంభం

మద్రాసు, ఆగస్టు 12—

స్వాతంత్ర్య దినోత్సవాన్ని వైభవోపేతంగా జరపడానికి మద్రాసు మహాజనసభవారు సర్వసన్నాహాలు చేస్తున్నారు. సభ ఆవరణ పూర్తిగా జాతీయపతాకాలతో అలంకరిస్తారు.

ఆగస్టు 14 అర్ధరాత్రి 12—1 గంటలకు సభ భవనంపై జాతీయ పతాకం ఎగరవేయబడుతుంది

ప్రస్తుతం సభవున్న ఆవరణలో (మౌంట్ రోడ్ న్యూస్లోడ్ (పక్కన) ఆగస్టు 15 వ తేదీని సాయంత్రం 4 గంటలకు శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారు పతాక ప్రతిష్ఠాపనోత్సవం జరుపుతారు. తదనంతరం మహాజనసభ హాలులో సభజరుగుతుంది. ఇండియా డొమినియన్ ప్రథమ ప్రధాని పండిట్ నెహ్రూ చిత్రపటాన్ని శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు ఆవిష్కరిస్తారు. మహాజనసభ ఉద్యోగులకు ఒకనెల జీతం బోనస్‌గా మంజూరి చేయబడింది.

### మైలాపూరులో

మద్రాసుజిల్లా ఆంధ్ర కాంగ్రెస్‌కమిటీ (మైలాపూర్ సెక్షన్) వారు రథోత్సవంతో స్వాతంత్ర్యదినోత్సవం జరుపుతారు.

మైలాపూర్ కేసరి హైస్కూల్‌వద్దనుంచి ఉదయం 6 గంటలకు రథోత్సవంతో ఊరేగింపు జరుగుతుంది. రామకృష్ణాహోమ్ సమీపంలో శ్రీ కె. వి. రెడ్డిగారు పతాక ప్రతిష్ఠాపనోత్సవం జరుపుతారు.

వంటవరకు వ్యాపారుల సంఘంవారు ఆగస్టు 15 వ మైలాపూరులో స్వాతంత్ర్యదినోత్సవం జరుపుతారు. ఉదయం 9 గంటలకు 88, డార్సర్స్ బ్రిడ్జిరోడ్‌వద్ద శ్రీ యన్. యన్. వరదాచారిగారు జాతీయపతాకాన్ని యెగరవేస్తారు.

ఆది-ఆంధ్ర యువజనసంఘంవారు మిస్టర్ జస్టిస్ పి. సత్యనారాయణ రావుగారి అధ్యక్షతను స్వాతంత్ర్యదినోత్సవం జరుపుతారు. శ్రీ యమ్. అప్పారావుగారు పతాకప్రతిష్ఠాపనోత్సవం జరుపుతారు.

### జార్జిటౌన్‌లో

ఆంధ్రవాణిజ్య మండలివారు శ్రీ సి. శేషాచలంగారి అధ్యక్షత క్రింద జార్జిటౌన్‌లో స్వాతంత్ర్య దినోత్సవం జరుపుతారు. ఉదయం 9 గంటలకు, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు.

ఆదియప్ప నాయక్ స్ట్రీట్ వణిక్ ప్రముఖులు కూడా స్వాతంత్ర్యదినోత్సవం జరుపుతారు.

## 15 వ తేదిని వీధులు శుభ్రంగా ఉంచుకోండి

### కమీషనర్ హెచ్చరిక

మద్రాసు, ఆగస్టు 13—

మద్రాసు కార్పొరేషన్ కమీషనర్ ఈ విధంగా ప్రకటన చేస్తున్నారు:

"15 వ తేదీని వీధులు తుడిచే వారందరికి సెలవు యివ్వబడింది. ఆ రోజున వీధులలో చెత్త వదవెయ్యవద్దని ప్రజలందరిని కోరుతున్నాను.

పౌరులందరు 14 వ తేదీ పొద్దుటే తమ యిండ్లలోని తుక్కును డబ్బాలలో వడవేసినట్లయితే ఆ మధ్యాహ్నమే పనివారు తీసుకుపోతారు."

## హోటళ్ళు మూయవద్దు

మద్రాసు, ఆగస్టు 13—

"ఆగస్టు 15 వ తేదీని రాష్ట్రంలోని హోటళ్ళను మూసివేయాలని ప్రయత్నాలు జరుగుతున్నట్లుప్రభుత్వంవారికి తెలిసింది. హోటలులో పనిచేసేవారికి సెలవు ఇవ్వాలని ఆనాడు హోటళ్ళు మూసివేస్తే ప్రజలు నానా ఇబ్బంది పడుతారు. కనుక స్వాతంత్ర్య దినోత్సవంనాడు హోటళ్ళను తెరిచి ఉంచాలని హోటళ్ళ యజమానులను ప్రభుత్వంవారు కోరుతున్నారు. అంతగా కావాలంటే హోటలు కార్మికులకు మరోదినం సెలవు ఇస్తే బాగుంటుంది. ప్రభుత్వంవారి సూచనను హోటలు యజమానులు గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవం నాడు హోటళ్ళను మూసివేయరని ప్రభుత్వంవారు ఆశిస్తున్నారు."

### బెజవాడలో

బెజవాడ, ఆగస్టు 12—

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆగస్టు 15, 16 తేదీలలో తమ పనివారలకు సెలవు ప్రకటించవలసినదిగాను, బోనస్ యివ్వవలసినదిగాను ఆంధ్ర ప్రాంతంలోని ఫిలిం పరిశ్రమ యజమానులను కోరడానికి, ఆంధ్రసినీ ఎంప్లాయీస్ అసోసియేషన్ నిన్న సభ జరిపి ఒక తీర్మానం చేసింది.

ఆగస్టు 15 వ తేదీన బెజవాడలోని అన్ని హోటళ్ళను మూయడానికి హోటళ్ళ యజమానులు నిర్ణయించారు.

### బొంబాయిలో

#### బ్రిటిష్ జాతీయ గీతంపై నిషేధం

బొంబాయి, ఆగస్టు 12—

ఆగస్టు 15 వ తేదీని బ్రిటిష్ జాతీయ గీతాన్ని పాడకూడదని బొంబాయి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వకార్యాలయాలకు తెలియపరిచింది

అయితే, సభలలోగాని, ఉత్సవాలలోగాని వందేమాతరం పాడడానికి ప్రభుత్వం ఎట్టి ఆక్షేపణ తెలుపలేదు.

#### ఖైదీల విడుదల

బొంబాయి ఖైదీలలో నూటికి 40 మందిని విడుదల చేయడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రకటన చేయబడింది. మరణ శిక్షలను తగ్గించడానికి కూడా ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటి నుంచి ఆగస్టు 15 లోపల మరణశిక్ష విధింపబడే వారికి కూడా శిక్ష తగ్గించబడుతుంది.

అయితే, మతకల్లోలాల సందర్భంలో మరణశిక్ష విధించబడినవారికిమాత్రం శిక్ష తగ్గించబడదు.

దిగువ తెలియపరచిన ఖైదీలు విడుదల చేయబడుతారు:

(1) రాజకీయ ఖైదీలు (2) న్యాయరీత్యా ఆగస్టు 15—అక్టోబర్ 14 మధ్యకాలంలో విడుదల చేయబడగల ఖైదీలు (3) ఏడేళ్ళ శిక్ష అనుభవించిన ఖైదీలు (4) శిక్షకాలంలో మూడవభాగం శిక్ష అనుభవించినవారు.

మిలిటరీ ఖైదీల విషయం పూర్తిగా భారత ప్రభుత్వమే తేల్చవలసి వుంటుంది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినరీతిగా బొంబాయిలో కూడా ఆ ఖైదీలకు శిక్ష తగ్గించబడుతుంది.

### సి. పి. లో

నాగపూర్, ఆగస్టు 11—

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా సి. పి. లోని 4800 మంది ఖైదీలలో 1281 మంది ఆగస్టు 15 వ తేదీన విడుదల చేయబడగలరని ప్రభుత్వం ప్రకటించింది. 120 మంది ఖైదీల విషయమై ప్రభుత్వం యింకా ఆలోచన జరుపుతున్నది.

మిగతా ఖైదీలకు శిక్షాకాలం యిదివరకే తగ్గించబడింది. అదికాక అదనంగా శిక్షాకాలంలో ఆరవ వంతు యిప్పుడు తగ్గించబడగలదని కూడా సి. పి. ప్రభుత్వం ప్రకటించింది.

## బెంగాల్ పత్రికల ధరావతులు

### వాపసుచేయడానికి ప్రభుత్వ నిర్ణయం

కలకత్తా, ఆగస్టు 12—

బెంగాల్ రాష్ట్రంలోని పత్రికలపట్ల మహౌదార్యం ప్రదర్శిస్తూ, అవి కోల్పోయిన ధరావతులను ఆగస్టు 14 లోపల తిరిగి ఇచ్చివేయడానికి బెంగాల్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విధంగా, బెంగాల్ ప్రభుత్వం రు 1,24,500 వాపసు చెయ్యవలసివుంటుంది.

ధరావతులు కట్టమని లోగడ జారీచేసిన ఉత్తరువులను కూడా ప్రభుత్వం రద్దుపరచింది.

### లండన్‌లో

లండన్, ఆగస్టు 11—

లండన్ వెస్ట్‌ఎండ్‌లోవున్న భారత విద్యార్థుల స్వరాజ్యభవనంలోను, శాక్లత్‌వాలా హాల్, బ్రండ్లీ హౌస్‌లోను స్వాతంత్ర్యదినోత్సవం జరుపుతారు.

భారత కార్మిక సంఘంకూడా స్వాతంత్ర్యదినోత్సవం జరపడానికి తగిన సన్నాహాలు చేసింది. ఈ సంఘం ఆధ్వర్యాన జరిగే సభలలో లార్డ్ సిన్హా, శ్రీ అచ్యుత్ పట్వర్ధన్‌కూడా ఉపన్యసిస్తారు.

### కేప్ టౌన్‌లో

కేప్ టౌన్, ఆగస్టు 12—

భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆగస్టు 15 వ తేదీని కేప్ టౌన్ భారతీయులు ఇండియా, పాకిస్థాన్ పతాకాలతో నగర వీధులలో ఊరేగింపు జరిపి తదనంతరం బ్రహ్మాండమైన బహిరంగసభ యేర్పాటు చేస్తారు.

సభకు కేప్ టౌన్ మేయర్‌కూడా హాజరౌతారు.

### అమెరికాలో

న్యూయార్క్, ఆగస్టు 13—

భారత స్వాతంత్ర్య సమర నాయకుల రాజ్యాధికార స్వీకరణ సందర్భంగా న్యూయార్క్ భారతీయులు ఒక హోటలులో శుక్రవారం ... వేళమై బ్రిటిష్ పతాకాన్ని క్రిందకు ... దానిస్థానే ఇండియా, పాకిస్థాన్ పతాకాలను ఎగురవేసి, భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని సూక్ష్మంగా నిరాడంబరంగా జరుపుతారు.

ఈ ఉత్సవానికి ఇండియా శ్రేయోభిలాషులైన అమెరికన్లు వందలకొలది హాజరు కాగలరని అమెరికాలోని ఇండియా లీగ్ ప్రకటించింది.

"ఇండియాలో ప్రస్తుతం" రాజకీయవర్గాలు వున్నా మా కవి ఒక్కటే" అని ఒక ఇంటర్వ్యూలో అమెరికాలోని ఇండియాలీగ్ అధ్యక్షుడు శ్రీ జెసింగ్ అన్నారు.

"మేము ఇండియా, పాకిస్థాన్ పతాకాలు రెండింటిని గౌరవిస్తాము" అని కూడా ఆయన అన్నారు.

భారత నృత్య గానకళా ప్రదర్శనాలతోపాటు స్వాతంత్ర్య దినోత్సవం ప్రారంభం కాగలదు. భారత స్వాతంత్ర్య సముపార్జనకై అమెరికాలో తీవ్రకృషిచేసిన అమెరికన్లు, భారతీయులు ఈ సందర్భంలో ఉపన్యసిస్తారు.

అమెరికాలోని ఇతర నగరాలలోకూడా భారతీయులు ఈ విధంగానే భారత స్వాతంత్ర్యదినోత్సవం జరుపుతారు.

మద్రాసు, ఆగస్టు 13—

శ్రీ కమతం షణ్ముఖం (యం. యల్. ఏ)గారి సంపాదకత్వాన మద్రాసునుంచి "వ్యవసాయ కూలీ" అనే వారపత్రిక స్వాతంత్ర్య దినోత్సవం నాటినుంచి వెలువడుతుంది.

THAI NAD
being Released on
14/15 AUG. 1947

14 8-47
మదుర —దేవి టాకీస్
కారైక్కుడి —శ్రీ రామవిలాస్ టాకీస్
పుదుక్కోట —శ్రీ బృహదాంబాళ్ టాకీస్
తంజావూరు —జుపిటర్ టాకీస్

15-8-47
బెంగుళూరు —సూపర్ టాకీస్
కోయంబత్తూరు —ఎడిసన్
తిరుచినాపల్లి —ప్రభాత్ టాకీస్
పుదుచ్చేరి —ఒలింపియా టాకీస్
కాంచీపురం —కణ్ణన్ టాకీస్
తిరువనంతపురం —చిత్రా టాకీస్

వేప్రిన్

చిన్న డాక్టరు - స్వదేశీ వస్తువు

దీనివి దుద్దినయెడల గజ్జి, గాయములు, పుండ్లు, నారిపుండ్లు, కరపాణి, చెప్పుకాట్లు, మొటిమలు (Pimples), బొబ్బలు, కత్తిగాయములు, కాలిన మొదలైనవి మాయమగును. ఇది రక్తస్రావమును నిలిపి నొప్పిని పోగొట్టును. ఇంతేకాక, ఇంద్రజాలమువలె తేలువిషమును పోగొట్టును. ½ డబ్బి రు. 0-14-0, ¼ డబ్బి రు. 0-8-0. అన్ని అంగళ్లలోను దొరకును.

డి లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, చిక్‌పేట - బెంగుళూరు సిటీ.

వ్రాయుటలో శ్రేష్ఠమైనవి రేడియో సిరాలు

సోల్ ఏజంట్లు:

మద్రాసు, ఆంధ్రసర్కారు జిల్లాలకు

శర్మా ట్రేడింగు కంపెనీ,

67, బిగ్‌స్ట్రీట్, ట్రిప్లికేను, మద్రాసు

వర్తకులు పై విలాసమునకు వ్రాయ ప్రార్థితులు

రేడియో సిరాలు తమ శ్రేష్ఠతచే దినదినము ప్రజాపోదమును బడసి ప్రసిద్ధి గాంచుచున్నవి. వర్తకులకు వ్యాపార విరివి, లాభసాటి.

"Break Pills" దిగంబర మునిపుంగవులచే కనిపెట్టబడినవి. రస విషాదులు చేర్పక, కస్తూరి, అంగారు, హిమాలయపర్వత వనమూలికలతో మునిరీతము లోకములో లేకుండ చేయుటకు వీర్యపటుత్వము లేనివారికి వీర్యము కలిగించుటకు సీసా రు. 5/-. డాక్టర్ ఎ. కనకరాజు, చికాకోలు.

ప్రయాణీకులకు ఇష్టం



లోహపుడబ్బీలో ప్యాకుచేయబడినది. కారదు. పగులదు.

స్టాఫ్‌స్టేట్ సాలిడ్ బ్రిల్లియంటైన్ జుట్టు ఉణిగి నిగనిగమని మెరుస్తూ ఉండేటట్లు దువ్వకొనగలుగుటకు గాను, దేశములో దిగుమతి అయ్యే అతి మేలైన నిర్మలమైన పదార్థములను చాలా జాగ్రత్తతో మేళవించి పరిశుభ్రపరచుట మూలముగా తయారు చేయబడినది. ఒక డబ్బీ ఖరీదు అ 10 లు

★

స్మిత్ స్టానిస్ట్రీట్ & కంపెనీ, లిమిటెడ్
కలకత్తా బాంబే మద్రాసు
లక్నో అమృతసర్ కరాచి.

SSK 152

కుష్టు ★ బొల్లి

వగైరా మేహవ్యాధులు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స; క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

మీ దేహాన్ని నవజీవంతో నింపండి

మీరు నీరసంగా ఉన్నారా? శక్తిలేమివల్ల, నరాల బలహీనతవల్ల, రక్తశుద్ధి లేకపోవడంవల్ల, పటుత్వం కోల్పోయినట్లు బాధపడుతున్నారా? మీ వొంట్లో రక్తం తగినంతగా లేదా? అలా అయితే. బ్యురాయిడ్స్ (BUROIDS) మీకు సంతోషం కలిగిస్తుంది. దానిని అమెరికన్ డాక్టర్ కని పెట్టాడు. బ్యురాయిడ్స్‌కు (BUROIDS) ఈ దిగువ నాలుగు లక్షణాలు ఉన్నవి. 1 గ్లాండుకు చురుకుదనం కలిగిస్తుంది 2 రక్తశుద్ధి బాగా కలుగజేస్తుంది 3 నరాలకు క్యాల్షియమ్ సప్లయి చేస్తుంది. 4 మిమ్మల్ని [illegible] జేసి జీవితాన్ని బాగా అనుభవించేట్టు చేస్తుంది మీరు బ్యురాయిడ్స్‌తో (BUROIDS) దేహాన్ని పునర్నిర్మాణం చేసుకోండి. మీరు క్రొత్తవారయి పోతారు. మీ శరీరంలో [illegible] శక్తిని మీరు గమనిస్తారు. జీవితం మళ్ళీ సుఖప్రదంగా, హాయిగా ఉంటుంది

నేనే మీకు [illegible] (BUROIDS) [illegible] కలిగించే గ్యారంటీ [illegible] తిరువాత [illegible]

**Buroids**
బ్యురాయిడ్స్

వాడి చూడండి! [illegible] కొండి.

Ad No B D. 302.

# సోషలిస్టు పార్టీ

## "కాంగ్రెస్‌ను విడవవలసిన పనిలేదు"

### శంకరరావ్ దేవ్, పటేల్‌ల విమర్శలకు జయప్రకాశ్ సమాధానాలు

అహమ్మదాబాదు, ఆగస్టు 11—

సోషలిస్టుపార్టీ నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ నేడిక్కడ జర్నలిస్టుల సమావేశంలో ప్రసంగిస్తూ, బొంబాయి ప్రభుత్వాన్ని సోషలిస్టులు నిర్వహించి, ప్రభుత్వాన్ని ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించవలసిందని సర్దార్ పటేల్ చేసిన సూచనకు యీ క్రిందివిధంగా సమాధానమిచ్చారు:

"రాష్ట్ర శాసనసభలో తమకు మెజారిటీ వుంటే తప్ప ఏ రాష్ట్రంలోనూ కూడా సోషలిస్టుపార్టీవారు మంత్రివర్గాన్ని స్థాపించరు.

"ఏ రాష్ట్రంలో అయినా సరే మంత్రివర్గాన్ని స్థాపించమని అడగడానికి సర్దార్ పటేల్‌కుగాని, మరొకరికిగాని అధికారంలేదు.

"సోషలిస్టుపార్టీ వారికి తమ విధివి తోసి పారవేయాలనే తలంపులేదు. కాని, తమ పార్టీ కార్యక్రమాన్ని అమలుజరపగల పరిస్థితికి వచ్చే వరకు వారు ప్రభుత్వాధికారాన్ని వహించ జాలరు."

జయప్రకాశ్ నారాయణ్ నిన్న శంకరరావ్ దేవ్ చేసిన ప్రకటన ప్రసక్తి తెచ్చి యిలా అన్నారు:

"శంకరరావ్ దేవ్ చెప్పినట్లు సోషలిస్టుపార్టీ వారు అకస్మాత్తుగా తమ విధానం మార్చుకోలేదు. కాంగ్రెస్ పార్టీవారు సోషలిస్టు కార్యక్రమాన్ని అమలుజరిపే యెడల సోషలిస్టుపార్టీవారు కాంగ్రెస్‌తో సహకరించగలరు. సోషలిస్టు విధానాన్ని అనుసరించగలమని కాంగ్రెస్‌వారు తీర్మానాలు చేసినంతమాత్రంచేత ప్రయోజనంలేదు.

ఇప్పుడు నేనుచెప్పినదే సోషలిస్టుపార్టీ విధానం. ఇందులో క్రొత్తగా చెప్పినదేమీలేదు.

మేము కాంగ్రెస్‌ను విడిచిపెట్టి పోవాలని ఆతృతపడడంలేదు. రాబోయే ఎన్నికలను గురించి మేము ఆలోచించడమేలేదు.

"తమ తమ అభిప్రాయాలను ప్రకటించుకోడానికి అందరికీ ఎంత స్వాతంత్ర్యంకలదో మాకు కూడా అంతస్వాతంత్ర్యంకలదు. ప్రతివారికీ స్వేచ్ఛ వున్నట్లే, జాతీయ ప్రభుత్వం అనుసరించగలందులకై మా పార్టీ కార్యక్రమాన్ని ప్రచారం చేసుకోడానికి మాకు కూడా స్వేచ్ఛవుంది."

### సోషలిస్టులు సమ్మెలను ప్రోత్సహించడంలేదు

"మేము బాధ్యత గలవారమని మాకు తెలుసు. అందుచేత మేము సమ్మెలను ప్రోత్సహించడం లేదు. కార్మికులు త్యాగబుద్ధితో ఎక్కువగా కష్టపడి పనిచెయ్యాలని వారినడగడానికి ముందు తమ ప్రతిపత్తిలో వచ్చిన పరిణామాన్ని వారు గుర్తించేటట్లు చెయ్యాలి"

మొదట కార్మికుల ప్రాథమికావసరాలను తీర్చాలనీ, కామన్‌వెల్తులో తమకు భాగంకలదని వారు అభిప్రాయపడేటట్లు చెయ్యాలనీ జయప్రకాశ్ అన్నాడు.

## "బాధ్యతతో సహకరించండి"

### తూర్పు బెంగాల్ అల్ప సంఖ్యాకులకు శరత్‌బోస్ హితవు

కలకత్తా, ఆగస్టు 12—

"తూర్పు బెంగాల్‌లోని అల్పసంఖ్యాకులు నూతన రాష్ట్రపౌరులుగా అధిక సంఖ్యాకులతో గౌరవంగాను, బాధ్యతతోను సహకరించాలి" అని శ్రీ శరచ్చంద్రబోస్ నేడొక ప్రకటన చేశారు.

ఆగస్టు 15 వ తేదీ తర్వాత తూర్పు బెంగాల్‌లోని అల్పసంఖ్యాకులు ఏంచెయ్యాలని ప్రశ్నించినందుకు శరత్‌చంద్రబోస్ జవాబిది:

ఇండియన్ యూనియన్‌లోని అన్ని వర్గాలవారు ఇండియన్ యూనియన్ పతాకను జాతీయ పతాకంగా అంగీకరించినట్టే పాకిస్తాన్‌లోని వారందరూ పాకిస్తాన్ పతాకను తమదిగా భావించాలని కూడా శరత్‌చంద్రబోస్ అన్నారు.

## భారత ప్రభుత్వ ఋణం

### అసలు వడ్డీతోసహా నవంబర్ 15 కు చెల్లింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 12—

భారత ప్రభుత్వం 1947–50 మధ్య చెల్లించగు షరతుతో సాలుకు నూటికి 3½ వడ్డీ చొప్పున తీసుకున్న ఋణాన్ని అసలు వడ్డీతోసహా 1947 నవంబర్ 15 వ తేదీకి చెల్లగలదని నేడు ప్రత్యేక గెజెట్‌లో ప్రకటింపబడింది.

ఋణదాతలు 1947 నవంబర్ 15 లోపుగా తామిచ్చిన ఋణాలను తీసుకోకపోతే, తరువాత ఆ ఋణాలపట్ల వడ్డీ చెల్లదు.

## బొంబాయి గవర్నర్ కాల్విల్లి

### ఈ సంవత్సరాంతంవరకు పదవీ నిర్వహణ

లండన్, ఆగస్టు 12—

బొంబాయి గవర్నర్ సర్ జాన్ కాల్విల్లి [illegible] ఈ సంవత్సరాంతంవరకు [illegible] తెలుస్తున్నది.

కాల్విల్లి ఉద్యోగ పరిమితి అక్టోబర్‌లో ముగియనున్నది. ఆగస్టు 15 వ తేదీన అధికారం మార్పు జరిగినా కూడా బొంబాయి గవర్నర్‌గా పనిచేయడానికి కాల్విల్లి ఇదివరకే అంగీకరించారు.

# గాంధీజీపట్ల మన భక్తిప్రపత్తులు

## ప్రకటించుకొనడం ఆయన స్వప్నజగత్తులోని భారతాన్ని నిర్మించడమే

### రాజేన్‌బాబు వివరణ

బొంబాయి, ఆగస్టు 12—

"విజయోత్సవాల సందర్భంలో స్వాతంత్ర్య సమరంలో మనలను నడిపించిన నాయకుడు గాంధీజీనిగాని, లేక ఆయనకు ఉత్సాహోద్రేకాలను కలిగించిన సిద్ధాంతాలనుగాని మనం విస్మరింపజాలం. మహాత్ముని దృష్టిలో మహత్తరమైన లక్ష్యసాధనానికి స్వాతంత్ర్యం ఒక సాధన మాత్రమే. ఏట్టి భారత నిర్మాణానికి ఇంతకాలంగా గాంధీజీ కృషిచేస్తున్నాడో స్వతంత్ర భారతాన్ని గురించి ఆయన ఎలాంటి కలలు కన్నాడో, అవి యదార్థరూపాన్ని పొందేటట్లు మనం కృషిచేయడమే ఆయన పట్ల మనకు గల భక్తి ప్రపత్తులను వెల్లడించడానికి ఏకైకమార్గం" అంటూ, గాంధీజీ వ్రాసిన "స్వప్నభారతం" అనే గ్రంథానికి పీఠికలో రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ వ్రాశారు. ఈ పుస్తకం స్వాతంత్ర్య దినోత్సవంనాడు వెలువడుతుంది.

మనదేశ భవితవ్యాన్ని రూపొందించుకొనే బాధ్యతను స్వాతంత్ర్యం మనపైనే పెట్టుతున్నది. అనగా మనదేశ భవిష్యత్తును ఉజ్జ్వలం చేసుకొనడమో, విశ్రష్టం చేసుకొనడమో మనం చేసే కృషిమీదనే ఆధారపడివుంటుం దన్నమాట.

గాంధీజీ సాధించిన ఈ మహత్తర విజయం స్వల్పమైనదికాదు. గాంధీజీ ప్రయోగించిన సత్యాహింసల ఆయుధం నేడు ప్రపంచం అనుభవిస్తున్న అనేక కష్టాల నివారణకు సముచితమైన అస్త్రం. గాంధీజీ ప్రయోగించిన అస్త్రాలు ఎంతగా తుప్పుబట్టివున్నవో అందరికీ విదితమే.

అయినప్పటికీ స్వాతంత్ర్య సముపార్జనా యత్నం ఇతర దేశాలు చెల్లించిన మూల్యం కంటె, భారతదేశం చెల్లించిన మూల్యం చాలా తక్కువని చరిత్రకారుడు ఆమోదించక తప్పదు. ఈ సత్యాహింసల ఆయుధం ఎంతటి మహోత్కృష్టమైనదో, స్వాతంత్ర్య సంసిద్ధివల్ల మనకు లభించగల అవకాశాలుకూడా అంతటి ఉత్కృష్టమైనవే.

## భారత ప్రభుత్వంలోని ఇంజనీర్లు

### ఇండియా, పాకిస్థాన్‌లో పనిచేసేవారి వివరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 11—

బ్రిటిష్ ఇండియాలో ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసులో వుద్యోగాలు చేస్తున్న వారిలో 122మంది ఇండియా డొమినియన్ ప్రభుత్వంలోనే పనిచేస్తారని, 19 మంది పాకిస్థాన్ ప్రభుత్వంలో పనిచేస్తారని, మిగతా 81 మంది తమ ఉద్యోగాల నుంచి రిటైరు అవుతారని తెలుస్తున్నది.

మొత్తం 202 మంది ఇంజనీరులలోనూ 72 మంది పంజాబులో వున్నారు; వీరిలో 37 మంది ఇండియా ప్రభుత్వంలోనే ఉంటామన్నారు. 11 మంది పాకిస్థాన్ ప్రభుత్వంలో పనిచేస్తామన్నారు. మిగతా 24 మంది రిటైర్ అవుతారని తెలుస్తున్నది.

బెంగాలులో ఉన్న 15 మందిలోనూ 8 మంది ఇండియా ప్రభుత్వంలోనే ఉంటారు. మిగతా 7 గురు రిటైర్ అవుతారనితెలుస్తున్నది. సింధులోఉన్న 17 మంది లోనూ 9 మంది ఇండియా ప్రభుత్వంలోనూ, ముగ్గురు పాకిస్థాన్ ప్రభుత్వంలోనూ ఉంటారు. మిగతా అయిదుగురు రిటైర్ అవుతారని తెలుస్తున్నది.

వరిహద్దు రాష్ట్రంలో ఒక్కరు మాత్రమే ఉన్నారు. ఆ ఒక్కరుకూడా రిటైర్ అవుతారు.

యు. పి. లో ఉన్న 24 మందిలోనూ 18 మంది ఇండియా ప్రభుత్వంలోనే ఉంటారు. ఒకరు పాకిస్థాన్‌లోకి వెళతారు. మిగతా 5 గురు రిటైర్ అవుతారు.

బీహారు, ఒరిస్సాలలో ఉన్న 13 మందిలోనూ 7 గురు ఇండియా ప్రభుత్వంలోనూ, ఇద్దరు పాకిస్థాన్‌లోనూ ఉంటారు మిగతా నలుగురు రిటైర్ అవుతారు.

సి. పి. బేరార్‌లలో ఉన్న ఆరుగురిలోనూ నలుగురు ఇండియా ప్రభుత్వంలోనూ, ఒకరు పాకిస్థాన్‌లోనూ వుంటారు మిగిలిన ఒక్కరు రిటైర్ అవుతారు.

అస్సాంలో ఉన్న ముగ్గురిలోనూ ఇద్దరు ఇండియా ప్రభుత్వంలో ఉంటారు. మిగతా ఒక్కరు రిటైర్ అవుతారు.

మద్రాసులోఉన్న 21 మందిలో నూ 18 మంది ఇండియా ప్రభుత్వంలో ఉంటారు. ముగ్గురు రిటైర్ అవుతారు.

బొంబాయిలోఉన్న 16 మందిలోనూ 11 మంది ఇండియా ప్రభుత్వంలో వుంటారు. మిగిలిన అయిదుగురు రిటైర్ అవుతారు.

కేంద్రప్రభుత్వం పబ్లిక్‌వర్క్సు శాఖలోని 13 మందిలోనూ 7 గురు ఇండియా ప్రభుత్వంలోనూ, ఒక్కరు పాకిస్థాన్ ప్రభుత్వంలోనూ ఉంటారు. మిగిలిన అయిదుగురు రిటైర్ అవుతారు.

ఆగస్టు 15 తరువాత ఇండియన్ డొమినియన్ ప్రభుత్వంలో 8 మంది యూరోపియన్ ఇంజనీరులు మాత్రమే ఉద్యోగాలలో ఉంటారు.

## కాశ్మీర్‌లో సెలవు

### స్వాతంత్ర్యోత్సవాల కారణంగా

శ్రీనగర్, ఆగస్టు 12—

స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో 15, 16, 17 తేదీలు సెలవు దినాలుగా పరిగణింపబడగలవని కాశ్మీర్ ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ భవనాలను విద్యుద్దీపాలతో అలంకరిస్తారు. మిలిటరీ కోటలనుండి గౌరవసూచకంగా ఫిరంగులు మ్రోగుతాయి.

# జాఫాలో కర్ఫ్యూ ప్రకటన

## యూదు, అరబ్‌ల తీవ్ర సంఘర్షణ

### యూదు దౌర్జన్యాలు నిర్మూలించి తీరుతామని కామన్సుసభలో క్రీచ్‌జోన్స్ ప్రకటన

జెరూసలెం, ఆగస్టు 14—

అరబ్-యూదు సంఘర్షణల ఫలితంగా ఎనమండుగురు అరబ్‌లు మరణించి, ఇద్దరు యూదీయులు గాయపడిన పిమ్మట జాఫాలోని మాన్షీ, కార్టన్ ప్రాంతాలలో నేటి రాత్రినుంచి కర్ఫ్యూ అమలుజరుపబడిందని తెలుస్తున్నది. అయిదువేలమంది అరబ్-యూదుప్రజలు అక్కడ నివసిస్తున్నారు.

చీకటిపడినప్పటినుంచి అరుణోదయమయ్యే వరకు ఈ ఉత్తరువు అమలుజరుగుతుంది.

అరబ్‌లు ప్రధానంగా గల జాఫాకు, ముఖ్యంగా యూదు ప్రజలే నివసించే టెలవీవ్‌కు మధ్య నాలుగు రోజులుగా సంఘర్షణలు రేగుతున్నవనీ, నేటి సంఘర్షణలలో ఉభయపక్షాలకు చెందినవారు మొత్తం మరణించిన వారేమి, గాయపడిన వారేమి ఇరవైమంది వుంటారనీ, సంఘర్షణలు జరగకుండా వారించడానికి సరిహద్దులో పోలీసులు బలపరచబడ్డారనీ తెలుస్తున్నది.

టెలవీవ్‌లో నిన్న ఒక అరబ్‌ను యూదీయులు, జాఫాలో ఒక యూదీయుని అరబ్‌లు పొడిచి గాయపరచారు.

జాఫాకు వెలుపల ముగ్గురుయూదులు చంపబడ్డారన్నవార్త ఇంకా దృఢపడలేదు.

అరబ్ యూదు దౌర్జన్యాలను తక్షణమే అపు చెయ్యవలసినదిగా పాలస్తీనా ప్రభుత్వాన్నికోరుతూ కెయిరోలోని కొందరుప్రముఖులు పాలస్తీనా అరబ్‌లను యూదులపై దౌర్జన్యాలకు పురికొల్పుతున్నారని ఒక యూదు ఏజన్సీ ప్రతినిధి ఆరోపించారు.

ఈ ఆరోపణ జెరూసలెం మఫ్టీని ఉద్దేశించే జరిగివుండవచ్చునని తోస్తున్నది.

## యూదు దౌర్జన్య నిర్మూలన

### బ్రిటన్ నిర్ణయంపై కామన్సుసభలో క్రీచ్ జోన్స్ ప్రకటన

లండన్, ఆగస్టు 12—

పాలస్తీనాలో యూదు దౌర్జన్యచర్యల నణచివేయుడగు చర్యలను తీసుకోవడంలోగాని, దురాగతాలకు కారణభూతులైనవారిని శిక్షింపజేయడంలోగాని పాలస్తీనాలోని బ్రిటిష్‌అధికారులు ఏమాత్రం వెనుదీయరని బ్రిటిష్ వలసశాఖామంత్రి ఆర్థర్ క్రీచ్ జోన్స్ కామన్స్ సభలో నేడు ప్రకటించారు.

వేసవి సెలవులకోసం పార్లమెంటు వాయిదా పడడానికి పూర్వం పాలస్తీనా సమస్యపై కన్సర్వేటివ్ ప్రతిపక్షం ప్రతిపాదనపై జరిగిన చర్చ సందర్భాన ప్రసంగిస్తూ యూదుప్రజలందరు సమష్టిగా తీవ్రచర్యలను తీసుకోవడంవల్లనే ఈ అనర్థం నిర్మూలమై శాంతిభద్రతలు నెలకొనగలవని మిస్టర్ క్రీచ్ జోన్స్ అన్నారు.

పాలస్తీనాను అంతర్జాతీయ బాధ్యతగా పేర్కొంటూ ఆ సమస్యాపరిష్కార బాధ్యతను మిత్రరాజ్యసమితికి వదలిపెట్టడానికి నిర్ణయించినపుడు సమితి నిర్ణయం జరిగేలోపుగా సివిల్ పరిపాలనకు మహోపద్రవం ఘటిల్లగలదనీ, కుదురు పరిపాలననే అసంభవం కావచ్చుననీ బ్రిటిష్ ప్రభుత్వం గ్రహించకపోలేదని ఆయ దన్నారు.

యూదులకు అరబ్‌లకు సమ్మతంకాగల ఒక పరిష్కారమార్గాన్ని అన్వేషించడంకోసం బ్రిటన్ విస్పష్టంగా యత్నం చేసినప్పటికీ, మిత్రరాజ్యసమితినిర్ణయాన్ని విలంబనచెయ్యడానికి కృతనిశ్చయులైనట్లుగా యూదీయులు కొందరు ప్రవర్తించడం దురదృష్టాత్మక మన్నారు.

యూదు శరణార్థుల అక్రమంగా వలసరావడానికి పాలస్తీనాలోని యూదీయులేగాక ప్రపంచంలోని పెక్కురాజ్యాలలోగల యూదీయులు కూడా యత్నిస్తుడడం శోచనీయమన్నారు.

దౌర్జన్యాలను నిర్మూలించడానికి యూదు ఏజన్సీ నిరాకరించిందని, యూదు రక్షణసంఘం హగానా మాత్రం తనకు తోచినవిధంగానే వర్తిస్తూ కొంతవరకు సహకారం నెరపుతున్నదని మిస్టర్ క్రీచ్ జోన్స్ వెల్లడించారు. దౌర్జన్యవాదుల చర్యలు, యూదు ప్రజలంతా ఏకమై నడుంబిగించి తీవ్ర చర్యకు పూనుకొన్నప్పుడే నిర్మూలం కాగలవన్నారు.

ఫ్రాన్సులోను, అమెరికాలోను కొన్ని పత్రికలు సాగిస్తున్న ప్రతికూల ప్రచారం కారణంగా కూడా బ్రిటన్ కార్యభార నిర్వహణ దుస్తరమౌతున్నదన్నారు.

అరబ్‌లు యూదు దౌర్జన్యాల విషయంలో ప్రదర్శిస్తున్న సహనాన్ని ప్రశంసించారు.

వెన్వెంటనే ఆచరణలో పెట్టదగు నిర్ణయం మిత్రరాజ్యసమితి చెయ్యగలదని ఆశించవచ్చునని మాజీ వలసశాఖామంత్రి, కన్సర్వేటివ్ పక్షముఖ్యుడు అయిన కర్నల్ ఆలివర్ స్టాన్లీ అన్నారు.

విభజనకు వీలులేనిపక్షంలో పాలస్తీనానుంచి బ్రిటిష్‌వారు వైదొలగడమే పాలస్తీనా సమస్యాపరిష్కారానికి సముచితమార్గం కాగలదన్నారు.

## అమెరికన్ యూదువర్గాల విరుద్ధ ప్రచారం

### లార్డ్ రీడింగ్ విమర్శ

లండన్, ఆగస్టు 13—

పాలస్తీనా విషయంలో అమెరికాలోని కొన్ని యూదువర్గాలవారు [illegible] బ్రిటన్‌పై [illegible] ప్రచారం సాగిస్తున్నారని [illegible] ప్రముఖుడు అయిన లార్డ్ రీడింగ్ అన్నారు.

## కీన్యాకు యూదు ఓడల పయనం

పారిస్, ఆగస్టు 12—

ఫ్రెంచి మెడిటరేనియన్ కోస్తాను యూదు బ్రిటిష్ ఓడలలోను కోస్తాపైకి పోమంటూ భీష్మించుకు కూర్చున్న 4,400 మంది యూదు శరణార్థులు కీన్యాలోని మొంబాసాకు కొలంబోలలో పంపబడగలరని పారిస్‌లోని అభిజ్ఞవర్గాలవారు నేడు అన్నారు.

## సయాంనుంచి అధికంగా బియ్యం ఎగుమతి

బాంకాక్, ఆగస్టు 9—

సయాంనుంచి ఈ నెలలో అధికంగా బియ్యం ఎగుమతి జరుగుతుందని తెలుస్తున్నది. ఆగస్టు 18 లోగా ధాన్యం నిలవవున్న వారంతా నిర్ణయింపబడిన ధరలకు ధాన్యాన్ని అమ్మివేయవలసిందని కోరుతూ సయాం ప్రభుత్వ ప్రకటన వెలువడింది. ఆగస్టు 18 లోగా అమ్మని ధాన్యాన్ని చాలా తక్కువ ధరలకు అమ్మవలసి వస్తుందని కూడా ప్రభుత్వ ప్రకటనలో తెలియచేశారని తెలుస్తున్నది.

ఆగస్టు 31 లోగా దూరప్రాచ్యంలోని కరువు ప్రాంతాలకు 1200000 టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేయడాని సయాం ప్రభుత్వం 1946 మేనెలలో అంగీకరించింది.

ఆగ్నేయ ఆసియాలోని ప్రత్యేక బ్రిటిష్ కమీషనర్ లార్డ్ కిల్లరన్ క్రిందటి బుధవారం సయాంకువచ్చారు. ఆగస్టు 31 నాటికి అంతమయ్యే అగ్రిమెంటుకాక, మరో క్రొత్త అగ్రిమెంటును అనగా మరికొంత బియ్యాన్ని అధికంగా ఎగుమతి చేయడానికిగాను సయాం ప్రభుత్వంతో సంప్రదింపులు జరపడానికిగాను ప్రస్తుతం సయాంకు వచ్చారని ఈ సందర్భంలో తెలుస్తున్నది.

## ఇండొనేసియన్ రిపబ్లిక్ వార్షికోత్సవం

### ఆగస్టు 17 వ తేదీన జరపమని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 13—

ఇండొనేసియా స్వాతంత్ర్య సమరాన్ని మరింతగా బలపరుస్తామని ప్రతిజ్ఞచేస్తూ, ఆగస్టు 17 వ తేదీని ఇండొనేసియన్ రిపబ్లిక్ వార్షికోత్సవం జరపవలసినదిగా మిస్టర్ బాటాని, మిస్టర్ మహ్మద్ మొయిన్ (ఇండియాలోని ఇండొనేసియా స్వాతంత్ర్య సముపార్జన సంఘం అధ్యక్ష కార్యదర్శులు) నేడుభారతీయులకు విజ్ఞప్తిచేశారు.

## ఉత్పత్తి - కొనుగోలు సంఘాలు

### పరిశీలక సంఘంవారి పర్యటన కార్యక్రమం

మద్రాసు, ఆగస్టు 11—

సర్కారు జిల్లాలలోని ఉత్పత్తి కొనుగోలు సంఘాల కార్యక్రమాన్ని పరిశీలించడానికిగాను ప్రభుత్వంవారిచే ప్రత్యేకంగా నియమింపబడిన పరిశీలక సంఘ సమావేశం టి. ఎ. రామలింగంచెట్టియార్‌గారి అధ్యక్షత క్రింద సెక్రటేరియట్‌లో జరిగింది. కమిటీ సభ్యులు నాలుగు జిల్లాలలోనూ పర్యటనచేసి పైసంఘాల కార్యక్రమానికి సంబంధించిన యధార్థ సత్యాలను స్వయంగా పరిశీలించి తెలుసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయం జరిగింది సెప్టెంబరు 8 వ తేదీన తెనాలి వెళ్ళాలని, అక్కడనుండి తమ పర్యటన ప్రారంభించాలని నిర్ణయించబడింది.

కమిటీవారు తయారుచేసిన ప్రశ్నావళికి చాలామంది సమాధానాలు పంపారని, ఉత్పత్తి కొనుగోలు సంఘాలు పునర్నిర్మాణం చేయాలనే అభిప్రాయం చాలామందికి ఉన్నదని తెలుస్తున్నది.

## విల్లుపురం స్టేషన్‌వద్ద రైలు ప్రమాదం

### 5 పెట్టెలు పట్టాలనుంచి తొలగిపోగా కొందరికి గాయాలు

మద్రాసు, ఆగస్టు 12—

పుదుచ్చేరినుంచి వస్తున్న రైలు నిన్న సాయంత్రం 8-40 గంటలకు, విల్లుపురం రైలుస్టేషన్ ప్రవేశిస్తుండగా పట్టాలనుంచి తొలగి పడిపోవడం వల్ల నలుగురు ప్రయాణీకులు గాయపడ్డారు.

రైలు ఇంజన్, దానివెనుక మూడు పెట్టెలు [illegible] పడిపోయినవి. [illegible] రెండు పెట్టెలు కూడా పట్టాలనుంచి తొలగిపోయినవి. ఇంజన్ డ్రైవర్ [illegible] తప్పించుకొన్నాడు.

గాయపడినవారిని విల్లుపురం రైల్వేఆసుపత్రిలో చేర్చారు.

మద్రాసు, ఆగస్టు 11—

ఇటలీనుంచి "డీసెల్-ఇంజిన్-[illegible]బస్సు" ఒకటి రేపటికి [illegible] మద్రాసు హార్బరుకు వస్తున్నదని తెలుస్తున్నది. రెండు మూడురోజులలో ఆ బస్సును నడిపే డ్రైవరుకూడా మద్రాసు నగరానికి వస్తాడని తెలుస్తున్నది.

## బెంగుళూరు సివిల్, మిలిటరీ స్టేషన్

### మైసూరుసంస్థానం స్వాధీనం చెయ్యబడగలదట

బెంగుళూరు, ఆగస్టు 12—

వైస్రాయి బెంగుళూరులోని సివిల్, మిలిటరీ స్టేషన్‌కు చెందిన మిలిటరీ ప్రాంతాన్ని 1947 వ సంవత్సరం ఆగస్టు 14 వ తేదీని మైసూరు మహారాజుకు తిరిగి స్వాధీనం చేస్తారని నేడు ఇచ్చటి రెసిడెన్సీనుంచి వెలువడిన ప్రకటనసుబట్టి తెలుస్తున్నది.

ఈ స్టేషన్‌కు సంబంధించిన సివిల్ ప్రదేశం గత జులై 26 వ తేదీనే మైసూరుకు స్వాధీనం చెయ్యబడింది. కనుక ఆగస్టు 14 వ తేదీ నుంచి ఇచ్చటి సివిల్, మిలిటరీ స్టేషన్ యావత్తు తిరిగి మైసూరు ప్రభుత్వం ఆధీనంక్రిందకు వస్తుంది.

## సికందరాబాద్ కాంటన్మెంట్ ప్రదేశం

### నిజాంకు స్వాధీనం

ఇంతవరకు వైస్రాయి ఆధీనంలో వుంటున్న ఇండోర్ సంస్థానం, కాంటన్మెంట్ ప్రదేశం హైదరాబాద్ సంస్థానంలోని సికందరాబాద్, ఔరంగాబాద్ కంటన్మెంట్లు గల ప్రదేశాలు, మైసూరు సంస్థానంలోని మిలిటరీ ప్రాంతం 1947 వ సంవత్సరం ఆగస్టు 14 వ తేదీతో ఆయా సంస్థానాధీశులకు తిరిగి స్వాధీనంచేసివేయబడుతున్నవని ఇండియా ఎక్స్‌ట్రార్డినరీ గెజెట్‌లో పొలిటికల్ డిపార్టుమెంటుచే ప్రకటించబడింది.

న్యూఢిల్లీ, ఆగస్టు 12—

ఇండియా డొమినియన్ ప్రభుత్వంలోని వైద్యశాఖకు డాక్టర్ జీవరాజ్ మెహతాగారు డైరెక్టరు జనరలుగా నియమింపబడ్డారు. ఆయన ఆగస్టు 15 వ తేదీన ఉద్యోగస్వీకరణ చేస్తారు.

## పాకిస్తాన్ రేడియో

### ఆగస్టు 15 నుంచి ప్రసారం ప్రారంభం

లాహోర్, ఆగస్టు 12—

పాకిస్తాన్ రేడియో బ్రాడ్‌కాస్టింగ్ స్టేషన్ తాత్కాలికంగా లాహోర్‌లో వుండబడుతుంది. బ్రాడ్‌కాస్టింగ్ కంట్రోలర్‌గా మిస్టర్ జడ్. ఏ. బొఖారీ నియమించబడినారు.

పాకిస్తాన్ బ్రాడ్‌కాస్టింగ్ సర్వీస్‌కు వార్తాసంస్థ కూడా లాహోర్‌లో నియమించబడింది. ఈ సంస్థకే శాఖలోను, పెషావర్‌లోను నియమించబడుతవి.

ఆగస్టు 15 వ తేదీని ఉదయంనుంచి పాకిస్తాన్ రేడియోవార్తలను ప్రసారం చేయడం ప్రారంభిస్తుంది. ఇంగ్లీషు, ఉర్దూ, పుష్టు, బెంగాలీ భాషలలో వార్తలను పాకిస్తాన్ రేడియో ప్రకటిస్తుంది.

వార్తల ప్రకటనకాలం ప్రస్తుతానికి ఆలిండియా రేడియోలో వలెనే వుండగలదట.

## ఇండియా ప్రభుత్వ టెక్స్‌టైల్ కమీషనర్

బొంబాయి, ఆగస్టు 11—

ఇండియా గవర్నమెంటు టెక్స్‌టైల్ కమీషనర్‌గా పనిచేస్తున్న ధర్మవీరగారు పరిశ్రమల సరఫరాశాఖ డైరెక్టరుగా నియమింపబడ్డారు.

వస్త్రోత్పత్తి అభివృద్ధి చేయడానికి గాను ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయడానికి నియమింపబడిన అడ్‌హాక్ కమిటీ సభ్యుడుగా పనిచేసిన టి. విశ్వంకర్‌గారికి టెక్స్‌టైల్ కమీషనర్‌గా నియమింపబడటారని తెలుస్తున్నది.

మద్రాసు, ఆగస్టు 12—

కె. ఎ. నంబియార్ (ఎమ్. ఎల్. ఎ.) [illegible] జామీను మీద విడుదలచేయడానికి మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి పి. వి. రాజమన్నారు అంగీకరించారు.

డిస్ట్రిబ్యూటర్లు: కె. వి. నారాయణరావు అండ్ బ్రదర్స్, బెజవాడ

పసిపిల్లలకు వరప్రసాదిని
పిల్లల లివరు, స్ప్లీను వ్యాధులకు
జమ్మివారి
లివర్ క్యూర్
కెమిస్టులందరివద్దను దొరకును.

2 రకముల ఔషధములు-
(1) వ్యాధి ముదరని సాధారణరుగ్మతలకు
(2) ప్రమాదకరమైన లక్షణములు కలిగిన కఠినమైన వ్యాధులకు

జమ్మి వెంకటరమణయ్య & సన్సు, హెడ్ ఆఫీసు మైలాపూరు, మద్రాసు.

పుష్పం మీ అదృష్టమును చెప్పగలదు

మీరు ఒక్క సంవత్సరములోగా జరిగే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటె ముందే తెలుసుకోవలెనంటే, నేడే ఒక కార్డుమీద మీయొక్క ఇష్టమైన ఏదో ఒక పుష్పముయొక్క పేరు వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండు నెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభముండును? రూపాయలు ఎట్లా దొరకుతవి, దినవృత్తి ఎప్పుడు దొరకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతుల సౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, మార్గప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లి భూమి లేక ఆస్తివలన సుఖము ఎవరితోనైనా క్రొత్త స్నేహము, లేక లాభము వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవశంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీ కార్డు చేరినవెంటనే [illegible] సంవత్సరంలో జరిగేవాటిని వివరంగా [illegible] వ్రాసి [illegible] వి. పి. ద్వారా [illegible] ఇది తప్పని ఋజువుచేస్తే, యిచ్చిన కిమ్మతు తిరుగి వాపసుచేస్తాము. 4 (2-69)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P.) HOSHIARPORE.

## స్వాతంత్ర్య దినోత్సవం

### ఆంధ్ర మహిళలకు శ్రీమతి చుండూరి రత్నమ్మగారి విజ్ఞప్తి

ఏలూరు, ఆగస్టు 9—

ఆంధ్రరాష్ట్ర వైశ్యమహిళా మహాసభాధ్యక్షురాలు, ఆంధ్రమహాసభ కేంద్రసంఘ సభ్యురాలు శ్రీమతి చుండూరి రత్నమ్మగారు (జమీందారిణి, ఏలూరు) దిగువ ప్రకటన చేస్తున్నారు:

"భారతదేశంలో ఈ 15 వ తేదీతో దాస్యయుగం అంతమైపోయి, కాంగ్రెస్ సంస్థ జరుపుతూవచ్చిన జాతీయ సమరం విజయవంతంగా ముగిసింది. సమర యజ్ఞవేదికమీద తమ సర్వస్వమూ బలి దానంచేసిన సోదరీసోదరులకందరికీ ఈ శుభ సందర్భంలో నా అభివందనాలు. తమ త్యాగసాహసాల ఫలితంగా సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని కన్నార చూచి కొని సంతోషించడానికికూడా నోచుకోక, స్వాతంత్ర్య సమరంలో విగతజీవులైన 'యోధాగ్రేసరులకు నా భాష్పనివాళులు. ముఖ్యంగా, ఈ శుభసమయంలో నేతాజీ సుభాష్‌చంద్రబోసు నాకు స్మరణకు వస్తున్నారు. ఆయన పవిత్ర స్మృతికి నా జోహారులు—

"స్వాతంత్ర్యోద్యమా లన్నిటిలోనూ స్త్రీలు కూడా పురుషులతో సమానంగా త్యాగసాహసాలు కనబర్చుతూవచ్చారు. జాతీయ సమరంలో భారత స్త్రీ నిర్వహించిన మహత్తర పాత్రను గుర్తించి, కాంగ్రెసు అగ్రనాయకులు సోదరి విజయలక్ష్మీ పండిట్‌ను రష్యారాయబారిగానూ, సరోజినీదేవిని, యు. పి. గవర్నరుగానూ నియమించి భారత మహిళాజాతినంతనూ గౌరవించినందుకు వారిని నే కభినందిస్తున్నాను.

ఈ 15 వ తేదీ మనకు జాతీయ పర్వదినం. ఆనాటి స్వాతంత్ర్యోత్సవాలలో ఆంధ్ర మహిళలందరూ సమధికోత్సాహంతో పాల్గొని, ఉత్సవాలను దిగ్విజయం చేస్తారని ఆశిస్తున్నాను. ప్రభుత్వం, అయాప్రాంతీయ కాంగ్రెసు సంఘాలు అన్ని పట్టణాలలోనూ స్వాతంత్ర్యోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తున్నాయి. ఆ కార్యక్రమంలో విరివిగాపాల్గొని దానిని విజయవంతం చెయ్యడమే కాకుండా, ఆంధ్రమహిళలు వ్యక్తిగతంగాకూడా ఎవరి ఇంటివద్దవారు ఆనాడు దీపావళివలె పండుగగాజరిపి సంతోషంగా పండుగ జరుపుకోవాలని నేను కోరుతున్నాను. అధివేశ

(మిగతా 8వ కాలంలో)

## నైజాం రాయబారాలు

# ఆగష్టు 15 తర్వాతకూడా సాగవచ్చు

### ప్రధాని నవాబ్ ఛత్తారీ రాజీనామా వదంతి

న్యూ ఢిల్లీ, ఆగస్టు 13—

హైదరాబాద్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరే విషయమై నిజాం చూపుతున్న వైఖరికి, సంస్థానంలోని ముస్లిమేతర ప్రజల వైఖరికి అసమ్మతి సూచకంగా హైదరాబాద్ ప్రధాని ఛత్తారీ తన పదవికి రాజీనామా ఇచ్చినట్టు హైదరాబాద్ వార్తలు తెలుపుతున్నవి.

నిజాం ప్రభుత్వం ఆగస్టు 8 వ తేదీని వ్రాసిన జాబుకు వైస్రాయి జవాబు పంపాడని, ఈ జవాబు సంతృప్తికరంగావున్నట్టు నిజాం ప్రభుత్వం భావిస్తున్నట్టు ఒక ప్రకటన చేయబడ్డది.

ఇండియన్ యూనియన్ ప్రవేశానికి నిర్ణయించిన కడపటి గడువు—ఆగస్టు 14 వ తేదీ అర్ధరాత్రి-వరకు నిజాం ప్రభుత్వం ఎలాటి నిర్ణయమూ చేయబోదని అభిజ్ఞవర్గాలు తెలుపుతున్నవి. నిజాం మొండితనం ఇలాగే కొనసాగితే పరిణమించగల పరిస్థితిని గురించి, స్వాతంత్ర్య చట్టంలో ప్రత్యేకంగా నిర్దేశించబడిన రవాణా, సుంకం, తపాలా మొదలైన విషయాలను గురించి ఇక్కడి అధికార వర్గాలలో ప్రత్యేక పరిశీలన జరుగుతున్నది. యథాతథ ఒడంబడికలుమాత్రం—హైదరాబాద్ ప్రభుత్వం నిరాకరిస్తే తప్ప-మునుపటిలాగే అమలులోకి వస్తుంది.

### బేరార్‌పై నిరాశ

బేరార్‌మాత్రం తన వశం తప్పిపోయిందనే నిజాం భావిస్తున్నట్టు వార్తలు వస్తున్నవి.

సంస్థానంలోని ముస్లిమేతరులలో నానాటికి భీతాహం వ్యాపిస్తున్నదని, వారు పెద్దఎత్తున వలస పోతున్నారని ఇక్కడికి వార్తలు వస్తున్నవి. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నాయకులపట్ల సంస్థాన ప్రభుత్వోద్యోగులు చూపుతున్న వైఖరిని గురించి కూడా ఇక్కడి నాయకులు ఆందోళన చెందుతున్నారు. హైదరాబాద్ ప్రభుత్వం ఇంటా, బయటా ఈ విధంగా ప్రజాశాంతికి భంగకరంగా ప్రవర్తిస్తుంటే ఇండియన్ డొమినియన్ ప్రభుత్వం చూస్తూవూరుకోదనికూడా తెలుస్తున్నది.

నిజాంప్రభుత్వం న్యాయ సలహాదారు సర్ వాల్టర్ మాంక్టన్ కూడా తనపదవికి రాజీనామా ఇచ్చాడు. ఇండియన్ డొమినియన్‌పట్ల నిజాం ప్రభుత్వ వైఖరి మారకపోతే మాంక్టన్ కూడా రాజీనామా ఇవ్వడం ఆశ్చర్యకరంకాదు. కాని ఇంతత్వరగా రాజీనామా ఇస్తాడనిమాత్రం అనుకోలేదు.

హైదరాబాద్, ఆగస్టు 13—

నిజాం ప్రభుత్వం ఆగస్టు 8 వ తేదీని వ్రాసిన ఉత్తరానికి వైస్రాయి జవాబు పంపినట్టు తెలుస్తున్నది. హైదరాబాద్ ప్రత్యేక సమస్యలను గురించి రక్షణ, విదేశాంగ వ్యవహారాలు, రహదారులు వీటి విషయంలో హైదరాబాద్ ప్రభుత్వం ఇండియన్ యూనియన్‌తో సహకరించగలదని తెలిపినదానినిగురించి వైస్రాయి ప్రకటించిన భావాలపట్ల నిజాం ప్రభుత్వం సంతృప్తి ప్రకటించింది. ఈ సందర్భంలో సంప్రతింపులు కొనసాగగలవని కూడా వైస్రాయి హామీ ఇచ్చాడట.

యూనియన్ ప్రవేశ విషయంలో హైదరాబాద్‌ను తొందరపెట్టవలసిన అవసరం లేనట్టు, ఆగస్టు 15 వ తేదీ తర్వాత కూడా సంప్రతింపులు కొనసాగగలవన్నట్టు వైస్రాయి అభిప్రాయపడుతున్నాడట.

యథాతథ ఒడంబడికలుమాత్రం ప్రస్తుతం కొనసాగగలవని నిజాం ప్రభుత్వం ప్రకటించింది

### యూనియన్ పతాకప్తట్టు నిజాం ప్రభుత్వ వైఖరి

ఇండియా స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో పతాక ప్రతిష్ఠాపన గురించి నిజాం ప్రభుత్వం తన వైఖరిని వివరించింది:

"వైస్రాయి హామీ ప్రకారం యథాతథ ఒడంబడికలు రద్దుకావు గనుక సంస్థానంలోని ఇండియన్ పోస్టు, తంతి కార్యాలయాలు అలాగే వుంటాయి. సంస్థాన పతాకతోపాటు ఇండియన్ యూనియన్ పతాకను ఆ కార్యాలయాలపై ఎగురవేయడానికి అభ్యంతరం వుండదు. సంస్థానంలో సర్వాధికారాలు నిజాముకే వుంటాయి గనుక ఏ రాజకీయ పక్షమైతేనేమి, తక్కిన పార్టీలైతేనేమి, నిజాం ప్రభుత్వం పతాకను తప్ప మరే పతాకను ఎగురవేయకూడదు. ఈ సందర్భంలో అవసరమైన ఆజ్ఞలు త్వరలో ప్రకటించబడగలవు.

### స్వతంత్ర బేరార్ అత్యవసర సమావేశం

#### ఆగస్టు తీర్మానాన్ని అమలుపెట్టాలని నిర్ణయం

అకోలా, ఆగస్టు 12—

స్వతంత్ర బేరార్ సంఘం నేడు అత్యవసర సమావేశం జరిపి, ఆగస్టు 4 వ తేదీని అంగీకరించిన తీర్మానాన్ని ఆచరణలో పెట్టాలని తీర్మానించింది.

నిజాం పతాకోత్సవంతో ప్రారంభమయే ప్రభుత్వ కార్యక్రమాన్ని బహిష్కరించాలని, బేరార్ అసెంబ్లీ సభ్యులు నిజాంపట్ల రాజభక్తిని పరిత్యజించాలని, నిజాం సర్వాధికారాన్ని నిరసిస్తూ స్వాతంత్ర్యదినోత్సవంనాడు సభలు, సమావేశాలు జరపాలని ఆగస్టు 4 వ తేదీ తీర్మానం లక్ష్యం.

## "ఒక జాతీయ సమరం ముగిసింది"

### మరొకటి జరగనున్నదని సాదిక్‌అలీ వివరణ

(మన విలేఖరి)

ఏలూరు, ఆగస్టు 10—

అఖిలభారత కాంగ్రెస్ కార్యాలయం కార్యదర్శి జనాబ్ సాదిక్ అలీ సాహెబ్, నిన్నఉదయం శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య, సర్దార్ గౌతు లచ్చన్నగార్లతో ఇక్కడికి వచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు, పట్టణ కాంగ్రెసు ప్రముఖులు వారికి స్వాగత మిచ్చారు.

ఫలహారానంతరం, వారు దెందులూరు ఫిర్కాలోని ముండూరు, కొవ్వలి గ్రామాలలో పర్యటన చేసి, అచ్చట గ్రామ పునర్నిర్మాణానికి చేస్తున్న పనులను పరిశీలించారు.

మధ్యాహ్నం మూడు గంటలకు శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారి అధ్యక్షతను హిందూ యువజన సంఘం హాలులో ఉభయ గోదావరీ జిల్లాల రాజకీయ బాధితులసభ జరిగింది. సభకు ఉభయ గోదావరీ జిల్లాలనుంచి రాజకీయ బాధితులు అనేకులు హాజరైనారు. శ్రీ మోతే నారాయణరావు, అల్లూరి సత్యనారాయణ రాజు, కే. లింగరాజు, బి. యస్. మూర్తి, బి వెంకన్నగార్లు కూడా సభకు హాజరైనారు.

సభకు రాజాలనందుకు చింతిస్తూ, సభ జయప్రదంగా జరగాలని కోరుతూ శ్రీ ప్రకాశం పంతులు, వేముల కూర్మయ్య, బి. తిమ్మప్ప సెట్టి, ఆచార్య రంగాగార్లు టెలిగ్రాము లిచ్చారు.

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు సభ్యులకు స్వాగతమిచ్చి సమావేశకారణాలను చెప్పి జనాబ్ సాదిక్ అలీసాహెబ్‌ను సభకు ప్రారంభోత్సవం చేయువలసిందని కోరారు.

సాదిక్‌అలీ సభను ప్రారంభిస్తూ గత కాంగ్రెసు చరిత్రను ఒకపరిసింహావలోకనం చేసి ఈ విధంగా చెప్పారు.

"నేడు 9 వ ఆగస్టు. ఇది చాలా పవిత్రమైన రోజు. ఈ 9 వ తేదీన రేపు 15 వతేదీన జరుగనున్న స్వాతంత్ర్యదినోత్సవానికి నాందీ ప్రస్తావన" అని చెప్పాలి చారిత్రాత్మకమైన "క్విట్ ఇండియా" తీర్మానం ప్రవేశపెట్టినది గాంధీజీయే.

"ఈ నవీనభారతదేశంలో దేశానికై అనేక త్యాగాలను, ప్రాణాలను, మానాలను బలిదానంచేసిన వీరనారీమణులను, యోధానుయోధులను స్మరించడం మన విధి.

"ఇప్పటికి ఒక యుద్ధం ముగిసింది. కాంగ్రెస్ చరిత్రలో మరియొకయుద్ధం జరుగనున్నది. అది చాలా భయంకరయుద్ధం. ఈ సంగతి మీకు ముందుముందు తెలియగలదు."

"మద్రాసు ప్రభుత్వం రాజకీయబాధితులకు భూములను, ఇవ్వడానికి తీర్మానించుకొన్నట్లు పత్రికలవల్ల తెలిసింది. మద్రాసు మంత్రివర్గం వారిని అభినందిస్తూ నా కీఅవకాశం ఇచ్చినందుకు మీ అందరికి వందనా లర్పిస్తున్నాను."

అధ్యక్షులు శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు కాంగ్రెసు పూర్వచరిత్రను గురించి 1942 వ సంవత్సరం ఉద్యమాన్ని గురించి చెప్పారు.

ఇప్పుడు మనకు వస్తున్నది సంపూర్ణస్వాతంత్ర్యం మాత్రం కాదని, ప్రజాసామాన్యానికి, కర్షక కార్మికులకు బట్ట, తిండి, ఇల్లు లభించిననాడే సంపూర్ణస్వాతంత్ర్యం వచ్చినట్లని, దానికోసం కాంగ్రెసు ఇకముందు, కృషిచెయ్యాలని చెప్పారు.

తరువాత రాజకీయప్రచారకుల సమావేశం జరిగింది. జనాబ్ సాదిక్ అలీసాహెబ్ భావి కార్యక్రమంగురించి ముచ్చటించారు.

సాయంకాలం హిందూయువజనసంఘ ఆవరణలో బహిరంగసభ జరిగింది. సర్దార్ గౌతు లచ్చన్నగారు అధ్యక్షత వహించారు.

### అగస్టు దినోత్సవం

రాజమండ్రి, ఆగస్టు 10—

నిన్న యిచ్చట అగస్టు దినోత్సవం అతి వైభవంగా జరిగింది. స్థానిక సోషలిస్టుపార్టీ కార్యాలయంనుంచి శ్రీ మామిడి అప్పారావు, స్వామి సిద్ధేశ్వర్‌గార్ల నాయకత్వాన సోషలిస్టుపార్టీ వారు, తదితర యువకులు, కార్మికులు బాలబాలికలు జాతీయ పతాకాలతో పెద్ద ఊరేగింపు జరిపారు.

సాయంకాలం శ్రద్ధానందఘాట్‌లో శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. ఆయన అగస్టు ఉద్యమం ప్రాముఖ్యతను గుర్తించి వివరించారు.

శ్రీ మామిడి అప్పారావుగారు అగస్టు వీరులను ప్రశంసించిన తరువాత రేపురానున్న స్వాతంత్ర్యానికి మన మంతిగా తబ్బిబ్బు పడవలసిన అవసరంలేదనీ, ప్రతిమానవుడికీ తిండి, బట్ట యథేచ్ఛగా లభించిననాడే స్వాతంత్ర్యానందం పొందగలమనీ చెప్పారు.

తరువాత ఆంధ్రా పేపరుమిల్లు యూనియన్ అధ్యక్షులు శ్రీ యం. చంద్రశేఖరంగారు కార్మికుల క్లిష్టపరిస్థితులను గురించి ప్రసంగించారు.

విద్యార్థి కాంగ్రెస్‌కు చెందిన సోషలిస్టు యువకులు యస్. నారాయణరావు, పి. సూర్యనారాయణగార్లు, మట్లపాటి రాయపూడి రామకృష్ణరావు, మాక వీరాస్వామిరెడ్డి, వెన్నేటి సత్యనారాయణగార్లు, తదితరులు గూడా ఉపన్యసించారు.

## మద్రాసు గవర్నర్ సందేశం

మద్రాసు, ఆగస్టు 15—

మద్రాసు గవర్నర్ సర్ ఆర్చిబాల్డ్ నై స్వాతంత్ర్యోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు క్రిందివిధంగా ఒక సందేశాన్ని అందజేశారు:

భారతదేశ చరిత్రలో నేడు ఒక మహాపర్వదినం. భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందింది. ఈ స్వాతంత్ర్యం దేశం మంచికి, పెద్దకుకూడా వినియోగపడవచ్చు. అందుచేత ప్రజా సామాన్యానికి మేలు కలుగజేసినపుడే స్వాతంత్ర్యం సార్థకమవుతుంది ఇందు శాంతి సౌశీల్యం చాలా ముఖ్యం. దానితో మనం ఎన్నికష్టాలు వచ్చినా దాటగలము. అందుచేత ఈ రాష్ట్రంలో ప్రజలందరు తమతమ హక్కులనుమాత్రమే కాకుండా బాధ్యతలనుకూడా గుర్తించి ఆత్మవిశ్వాసంతో తమ ధర్మాన్ని నిర్వర్తిస్తారనే నేను ఆశిస్తున్నాను.

రాజకీయపక్షభేదాలతో, మతభేదాలతో నిమిత్తం లేకుండా అందరు మిత్రభ్రాతృ సహకారభావంతో కర్తవ్యాన్ని నిర్వహిస్తే మనం విజయం గాంచగలము.

మద్రాసు, ఆగస్టు 13—

నూతన ప్రభుత్వ శక్తిప్రమాణాన్ని మద్రాసు గవర్నరుకాని, మంత్రులుకాని, తీసుకోవలసిన అవసరంలేదని ఇండియా ప్రభుత్వం వారు మద్రాస్ ప్రభుత్వానికి తెలియజేశారని తెలుస్తున్నది. కనక గవర్నరు మాత్రం నూతన ప్రమాణాన్ని తీసుకోరు. అయితే మంత్రుల విషయం ఇంకా తెలియలేదు.

# స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో చెన్నరాజధానిలోని ఖైదీలలో మొదటిజట్టుగా 647 మంది విడుదల

(మన విలేఖరి)

వెల్లూరు, ఆగస్టు 13—

స్వాతంత్ర్యదినోత్సవాల సందర్భంలో మద్రాసు ప్రభుత్వంవారి ఉత్తరువుల ప్రకారం, వెల్లూరు సెంట్రల్ జైలునుంచి 198 మంది కమ్యూనిస్టు ఖైదీలు, 99 మంది ఆడ ఖైదీలు విడుదల చేయబడ్డారు. తమ శిక్షాకాలం పూర్తి కాకముందే మరి 350 మంది మామూలు ఖైదీలు కూడా నేడు విడుదల చేయబడ్డారు.

అనేకమంది ప్రజలు జైలుగేట్ల దగ్గరకు వెళ్ళి రాజకీయ ఖైదీలకు స్వాగతం చెప్పారు. విడుదల చేయబడిన ఖైదీలందరు వెల్లూరినుంచి నేటి సాయంకాలమే రైళ్లలో జయలుదేరి వెళ్ళారు.

### రాష్ట్రపతి కృపలానీ

కలకత్తా, ఆగస్టు 13—

రాష్ట్రపతి ఆచార్య కృపలానీ నేడు ఢిల్లీనుంచి కలకత్తాకు విమానంలో వచ్చారు.

పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ పి. సి. ఘోష్‌కు అతిథిగా ఆచార్య కృపలానీ రెండు రోజులు కలకత్తాలోవుంటారు.

## సైన్యాల కొరకు నిలవచేసిన సామానులు

### ప్రభుత్వ ప్రకటన

మద్రాసు, ఆగస్టు 11—

కేంద్ర ప్రభుత్వంవారు, సైన్యాలకు కావలసి నిలవచేసిన అనేకసరకులలో చాలాభాగం మిలిటరీ డిపోలలోనూ, తదితర ప్రదేశాలలోనూ మిగిలి ఉన్నవని, ఆ సరకులలో ఇనుము, ఉక్కు సామానులు మొదలైనవి కూడా ఉన్నవని, ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వం వారికి చాలా అవసరంగా కావలసి వస్తవని, వీటన్నింటినీ బహిరంగంగా వేలంపాటవేసి ఇతరులకు అమ్మకుండా, రాష్ట్ర ప్రభుత్వంవారే కేంద్ర ప్రభుత్వంతో రాయబారాలుజరిపి న్యాయమైన ధరలకు తీసుకొంటారని మద్రాసు ప్రభుత్వం వారు నేడు చేసిన ప్రకటననుబట్టి తెలుస్తున్నది.

ఆంధ్ర హరిజనాభివర్ధినీ సమాజం యొక్క వార్షిక 16 వ తేదీ సాయంత్రం 6 గంటలకు న్యాయమూర్తి శ్రీ వింజమూరి గోవింద రాజులుగారి అధ్యక్షతను మద్రాసు కొరుకుపేట వసతి భవనం యెదుట బహిరంగసభ జరుగుతుంది.


## మీ ముఖవర్చస్సును వృద్ధిచేసుకోవచ్చు

మీరు కాశ్మీర్ బూకే వస్తువులు వాడితే మిమ్ము "చుంబించకుండా వుండలే"నని అంతడంటాడు. కాశ్మీర్ బూకే లిప్‌స్టిక్ మీ ముఖవర్చస్సును వృద్ధిచేస్తుంది. దీనిలో ప్రతి శరీరఛాయకు అనువైన వర్ణాలు కలవు. లానోలిన్ మీ పెదవులకు మృదుత్వం సమకూర్చుతుంది. లిప్‌స్టిక్ ఎన్నోగంటలు నిలిచివుంటుంది. మీశరీర ఛాయకు కాశ్మీర్ బూకే రూజ్‌ను వాడితే మీ యౌవనం ఉట్టిపడుతుంది. విలాసపురుషులు కాశ్మీర్ బూకే పరిమళవస్తువులు వాడి మీ ముఖవర్చస్సుకు సమగ్రత చేకూర్చుకొండి



Cashmere Bouquet Products WITH THE FRAGRANCE MEN LOVE

Face Powder · Cold Cream · Perfume · Talc · Brilliantine Solid · Liquid · Vanishing Cream



# డిస్పోజల్స్

## మెరైన్ ఎంజిన్లు, స్పేర్ పార్ట్లు

ఆవడిలో 502 ట్రాన్స్‌పోర్టేషన్ స్టోర్స్ డిపోవద్ద ఈ దిగువ స్టోరులనుకొని, అక్కడనుంచి తీసుకుపోవడానికి సీల్డు టెండర్లు స్వీకరించబడుతున్నవి.

| స్టోర్లు | మొత్తం |
|---|---|
| (1) క్రిస్‌లర్ క్రౌన్ ఎమ్ 7 పూర్తి ఎంజిను ఒక సెట్టు స్పేర్లతోసహా సిలిండర్ 6—బోర్ 3.7/16" స్ట్రోక్ 4½" పిస్టన్ డిస్‌ప్లేస్‌మెంట్ 250.6 ఘన. అం. ఎంజిన్ డెవలప్స్ 115 బి. హెచ్. పి. కి.3,200 ఆర్. పి. ఎమ్. | |
| పెట్రోల్ పొప్పున | 7 నెంబర్లు |
| నిర్మిపంపులు | 8 నెంబర్లు |
| వై షైపు ఎంజిన్‌కు స్పేర్లు | 57 సెట్లు |

మూసిన ప్రైస్ రెఫరెన్స్ టెండర్ నెం. ఆర్. సి. ఎమ్/32.036/సి. 5

ఆఖరురోజు 10-9-47 సాయంత్రం 4 గంటలవరకు.

10-10-1947 వ వచ్చిన టెండర్లుకూడా స్వీకరింపబడుతవి.

ఎర్నెస్ట్‌మనీ టెండర్ విలువలో 10% ఇంపీరియల్ బ్యాంకులోగాని, రిజర్వు బ్యాంకులోగాని, గవర్నమెంటు ట్రెజరీలోగాని, మద్రాసు రీజనల్ కమీషనర్ (డిస్పోజల్స్) పేర చెల్లించి ఆ రసీదును టెండర్‌కు చేర్చాలి.

117 నెంబరు ఫారమ్‌లో ఉన్న నిబంధనలు, షరతుల ప్రకారం విక్రయం జరుగుతుంది. ఈ ఫారమ్‌లు న్యూ ఢిల్లీలోని డిస్పోజల్స్ డైరెక్టర్ జనరల్ ఆఫీసులోగాని, మద్రాసులోని రీజనల్ కమీషనర్ (డిస్పోజల్స్) ఆఫీసులోగాని దొరకగలవు.

ఖాళీ టెండర్ ఫారమ్‌లు మద్రాసులోని రీజనల్ కమీషనర్ (డిస్పోజల్స్) ఆఫీసులో సెట్టు 1 కి రు. 5/- స్వయంగా చెల్లించిగాని, మనియార్డరు పంపిగాని పొందవచ్చును. సెట్టులో రెండు ఫారమ్‌లు ఉంటవి. టెండర్ రుసుము వాపసు యివ్వబడదు. టెండర్ ఫారమ్‌లు ఇతరులు ఉపయోగించరాదు.

టెండర్లు రెండు సీళ్లుగల కవరులో పెట్టి, రీజనల్ కమీషనర్ (డిస్పోజల్స్), యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్, ఎస్‌ప్లనేడ్, మద్రాసు అని వ్రాయాలి. టెండర్లను పూర్తిగాగాని, కొంతగాని తన యిష్టమైనరీతిగా నిర్ణయించడానికి ఆయనకు అధికారం ఉన్నది. ఆయనదే తుది నిర్ణయం.

సరకులు విక్రయింపబడ్డచోటనే విడుదల చెయ్యబడుతవి. టెండర్లు ఆమోదింపబడ్డ ఒక నెల రోజులలో సరకులను అక్కడనుంచి తీసుకుపోవడం పూర్తి కావాలి.

టెండర్లు 11-9-47 వ ఉదయం 11 గంటలకు విజిటింగ్‌రూములో టెండర్ల యెదుట తెరువబడుతవి.

స్టోరులను తనిఖీచెయ్యడానికి మద్రాసు రీజినల్ కమీషనర్ (డిస్పోజల్స్) కు దరఖాస్తులను పెట్టుకొని పర్మిట్లు పొందవచ్చును.

రీజినల్ కమీషనర్ (డిస్పోజల్స్) సదరన్ సర్కిల్,

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్, ఎస్‌ప్లనేడ్, మద్రాసు.



మొటినంచిక నేడే వెలువడింది. మీ ప్రతికి త్వరపడుడు!

# జ్యోతి

పక్షపత్రిక - రాని నిష్పాదకం

రచయితలు:

కొవ్వరపు, భరాంతం, అయిచా, జొన్నాడ, ముదిగొండ, పెద్దావి కృష్ణశర్మ, అప్పరి, మోహన్, పడి కాన్సిటి.

విడిప్రతి 6 అణాలు.

సమానా ప్రతికి 7 అణాలు.

ఏజెంట్లు కావాలి.

## జ్యోతి కార్యాలయం

మారీస్‌పేట, తెనాలి.


(1 వ కాలం తరువాయి)

ప్రతిపత్తేగాని, సంపూర్ణ స్వాతంత్ర్యమింకా రాలేదనీ, ప్రత్యేకాంధ్రరాష్ట్రం సిద్ధించలేదనీ, రాష్ట్రంలో ఆహారపరిస్థితి విషమంగా ఉన్నదనీ, ఇట్టి విషయాలచే నిరుత్సాహపడి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొనకపోవడం అవివేకం. ఐక్య సంకల్పంచేత సాధింప రానిదిలేదు. దానికి నేటి మన స్వాతంత్ర్య సముపార్జనమే ప్రబల నిదర్శనం. మన సంకల్ప బలంచేత అనతికాలంలోనే సంపూర్ణ స్వాతంత్ర్యమున్నూ, ఆంధ్రరాష్ట్రమూ కూడా తప్పకసిద్ధించి తీరుతాయి. కాబట్టి, ఎట్టి సంశయాలకూ తావియ్యక, అందరును ముఖ్యంగా ఆంధ్రమహిళలందరూ స్వాతంత్ర్య దినోత్సవాలలో పాల్గొనాలని నేను కోరుతున్నాను

### హరిజనులకు హెచ్చరిక

మద్రాసు, ఆగస్టు 13—

ఆంధ్రరాష్ట్ర నిమ్నజాతీయ లీగ్ అధ్యక్షుడు రమతం షణ్ముఖం (యం. యల్. ఏ.) గారు ఇలా ప్రకటిస్తున్నారు.

ఆగస్టు 15 వ తేదీనాడు భారతదేశ చరిత్రలో నూతన అధ్యాయం ప్రారంభమౌతున్నది. ఈ తేదీ అన్ని ప్రాంతాలలో ... ప్రయత్నాలు ... ఉత్సవాలలో పాల్గొని, ... రించి, సభలు జరిపి, ... చెయ్యాలి ప్రతి హరిజన గృహంపై నూతన జాతీయ పతాకం యెగరాలి. జాతి శ్రేయస్సునకై కృషి సలుపుటకు ... పాటుపడుతామని ప్రతి హరిజనుడు దీక్ష వహించాలి. తాలూకా, జిల్లా హరిజనసంఘ ప్రచారకులు గ్రామాలకు పోయి ఆగస్టు 15 వ తేదీ ప్రాముఖ్యాన్ని ప్రబోధం చేయాలి.


## ఐశ్వర్య వీధి

న్యూయార్క్ పత్తి [అక్టోబర్]

| | ఆగస్టు 13— |
|---|---|
| నేటి ఓపెనింగు | 32.52 |
| నేటి క్లోజింగు | 32.75 |


1947 సర్వజిత్‌నామ సంవత్సర అధికశ్రావణ బహుళ చతుర్దశి శుక్రవారం ఆగస్టు 15-వ తేదీ

చతుర్దశి రాత్రి 7-25 గంటలవరకు

పుష్యమి నక్షత్రం రాత్రి 7-57 గంటలవరకు

వర్జ్యం: శేషం ఉ॥ 6-34 గంటలవరకు


## ఎయిర్ మెక్ రేడియోలు

నమ్మకమైనవి, విరికోరినవి, స్వరసౌష్ఠవం కలవి




• మోడలు ఎ. టి. యన్ 746 వాట్లు, 7 వాల్వులు, 4 వేవ్ బాండ్లు, ఎ. సి. రిసీవరు 10-545 మీటర్లు. రేడియో ఫ్రీక్వెన్సీ "మాజిక్ ఐ" కంటికి కనబడునట్లు శ్రుతిచూపుటకు సూచనలు గలవు. 4.8 వాట్లు వవరుగల 10" స్పీకరు వేగముగా ట్యూన్ చేయుటకు వీలయినది. ధర రు. 650/-

మార్కెటులో విచారించితే యిప్పుడు వచ్చే రేడియోలన్నీ ఇంచుమించుగా ఒకే ధరలోవున్నట్లు మీకు తెలుస్తుంది. కాని ట్యూన్ చేసిచూస్తే ఎంతో తేడా! యుద్ధానికిపూర్వము వచ్చే రేడియోలయొక్క ధ్వని, రాగము మీకు సంతృప్తికరముగా యుంటే మంచిదేకాని రేడియో పరిశ్రమపొందిన పరిశోధనల మార్పులతో స్వచ్ఛమగు ధ్వని, మంచిరాగము వీటిని మీ యింటిలో వినాలంటే ఎయిర్ మెక్ క్రొత్త మోడలే సరియైనది. వర్తకులు దీనిని మీకు వినిపించుటకుగాని, మీరు ట్యూనుచేసి వినుటకుగాని మిక్కిలి సంతోషకరమైనది.

ఈ క్రింది రకములుగూడా కలవు

• ఎ టి యన్ 536 వాట్లు 5 వాల్వులు, 3 వేవ్ బాండ్లు, ఎ సి రిసీవరు. 13-550 మీటర్లు 4½ వాట్లు, పవరుగల 8" స్పీకరు. వేగముగా ట్యూన్‌చేయుటకు వీలయినది. ధర రు. 430/-.

• ఎ టి యన్ 535 వాట్లు 5 వాల్వులు. 3 వేవ్ బాండ్లు ఎ సి రిసీవరు. 13-550 మీటర్లు. 4½ వాట్లు పవరుగల స్పీకరు. ధర రు. 475/-.

• యు టి యన్ 646 వాట్లు 6 వాల్వులు 4 వేవ్‌బాండ్లు ఎసి/డిసి రిసీవరు. 10-545 మీటర్లు. 3 3 వాట్లు పవరుగల 10" స్పీకరు. వేగముగా ట్యూన్‌చేయుటకు వీలయినది. ధర రు. 650/-.

చెన్నరాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్, హైదరాబాదు సంస్థానాలకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:—

మెసర్స్ మైసూర్ ఏజెన్సీస్ లిమిటెడ్, 13, అంగప్ప నాయకన్ వీధి, జి. టి. మద్రాసు

# మైసూర్ ఎయిర్ మెక్ లిమిటెడ్


Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express", Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 194
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శనివారం
16-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

## ఇండియన్ యూనియన్‌లో ఇండోర్ ప్రవేశం

ఇండోర్, ఆగస్టు 14— ఇండియన్ యూనియన్‌లో చేరడగు నియమావళిపత్రం సవరించబడిన పిదప దానిపైన ఇండియా అధినివేశప్రభుత్వంతో విదేశాంగవ్యవహారాలు, రహదారులు, రక్షణసమస్యలకు సంబంధించిన ఒడంబడికపైన ఇండోర్ మహారాజా సంతకించేశారని ఇండోర్ సంస్థానప్రభుత్వం నేటి సాయంకాలం అసాధారణ గెజట్‌లో ప్రకటన చేసింది.

డాక్టర్ జయకర్‌తో సంప్రతించిన పిమ్మట సార్వభౌమికమైనంత త్వరితంగా సంస్థానంలో ఒక క్రొత్త రాజ్యాంగవిధానాన్ని సిద్ధంచేసే ప్రతిపాదనను తన ప్రభుత్వం చెయ్యగలదనీ పూర్తిగా ప్రజాప్రతినిధి యుక్తమైన ప్రభుత్వాన్ని స్థాపించడమే నూతన రాజ్యాంగవిధాన లక్ష్యమనీ మహారాజా అన్నారు.

ఆహారం, సివిల్ సప్లయిస్, కార్మికశాఖవంటి ముఖ్యమైన శాఖలకు ముగ్గురు అనధికారమంత్రులను వెంటనే నియమించదలచుకొన్నానని కూడా మహారాజా అన్నారు.

## పాకిస్థాన్‌లో ఇండియా హైకమిషనర్

కరాచీ, ఆగస్టు 14— పాకిస్థాన్‌లో ఇండియా ప్రభుత్వం హైకమిషనరుగా నియమింపబడిన శ్రీ శ్రీ ప్రకాశ్ తన ఉద్యోగ లాంఛన చిహ్నాలను పాకిస్థాన్ విదేశాంగశాఖ మంత్రి మిస్టర్ లియాకత్ ఆలీఖాన్‌కు తెలియబరచి ఆ ఉద్యోగాన్ని స్వీకరించారు.

# "జయ జయ జయ ప్రియ భారత జనయిత్రీ! దివ్యధాత్రీ!"

## చిరదాస్యతిమిరాలను చీల్చుకుంటూ భారత జాతీయ స్వాతంత్ర్య దివ్య భానూదయం

### ఢిల్లీలో ఆగస్టు 14వ తేదీరాత్రి 12 గంటలకు విజయ ఘోషలమధ్య పాత శకానికి స్వస్తివాచకం: కొత్త శకానికి స్వాగత వచనం

### రాజ్యాంగ పరిషత్తు సభ్యులచే అచంచల దేశభక్తి ప్రమాణ స్వీకరణ

న్యూ ఢిల్లీ, ఆగస్టు 15—

విజయఘోషల మధ్య, మంగళతూర్యాల మధ్య "మహాత్మా గాంధీకి జై" అనే జయధ్వానాల మధ్య ఆగస్టు 14వ తేదీ రాత్రి గడియారం పన్నెండు కొట్టిన ఉత్తరక్షణంలో స్వతంత్ర భారతం అవతరించింది.

రాత్రి 11 గంటలకే సమావేశమైన ఇండియా రాజ్యాంగపరిషత్తు సభ్యులేమి, సభామందిరానికి వెలుపల చేరిన దాదాపు 50 వేలమంది ప్రజలేమి, స్వతంత్ర భారత అవతరణకు భూమ్యాకాశాలు ప్రతిధ్వనించేటట్టు జయ జయ ధ్వానాలు చేశారు. రాజ్యాంగపరిషత్తు లోపల, వెలుపల కూడా ఆనందాతిరేకం వెల్లివిరిసింది.

నేటిరాత్రి మొత్తంమీద 75 నిమిషాలసేపు ఇండియా రాజ్యాంగ పరిషత్తు సమావేశం జరిగింది. ఈ సమావేశంలోనే పండిట్ నెహ్రూ ప్రతిపాదించిన దేశభక్తి ప్రమాణ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది. తీర్మానంలో వివరించబడినట్లుగా రాజ్యాంగపరిషత్తు సభ్యులు దేశభక్తి ప్రమాణాన్ని స్వీకరించిన పిదప, ఇండియా గవర్నర్ జనరల్ పదవిని స్వీకరించవలసిందని లార్డ్ మౌంట్ బాటెన్‌ను కోరడానికై వైస్రాయి భవనానికి డాక్టర్ రాజేంద్రప్రసాద్, పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ వెళ్లారు. వీరు వైస్రాయి భవనానికి వెళుతుంటే, బయట వేచివున్న దాదాపు 50 వేల మంది ప్రజలు దశదిశలు మారుమ్రోగేటట్టు హర్షనినాదాలు చేశారు.

దేశభక్తి ప్రమాణాన్ని గురించి నేటి సభలో పండిట్ నెహ్రూ ప్రతిపాదించిన తీర్మానాన్ని రాజ్యాంగ పరిషత్తు ముస్లింలీగ్ పార్టీ నాయకుడు చౌధురి ఖలీ కుజ్జామాన్ బలపరిచాడు. ఈ సందర్భంలో ఉపన్యసిస్తూ వివాదాలు సాగించవలసిన అవసరం తీరిపోయిందని, ఇండియాలో శాంతి స్థాపనకు, పురోభివృద్ధికి అందరు కలిసి కృషి చేయవలసిన సమయం వచ్చిందని చౌధురి ఖలీ కుజ్జామాన్ అన్నాడు.

డాక్టర్ రాధాకృష్ణన్ కూడా తీర్మానాన్ని సమర్థిస్తూ ప్రసంగించిన పిదప, హర్షనినాదాల మధ్య పండిట్ నెహ్రూ ప్రతిపాదించిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

ప్రభుత్వాధికారాన్ని స్వీకరించేందుకై నేటి రాత్రి 11 గంటలకు ఇండియా రాజ్యాంగ పరిషత్తు సమావేశం ప్రారంభమైనప్పుడు సభాపురాని కోలాహలం, ఆనంద తరంగాలు వెల్లివిరిసినవి.

రాజ్యాంగ పరిషత్తు సభ్యులు దాదాపు అందరు నేటి సమావేశానికి హాజరైనారు. [illegible]

రాజ్యాంగ పరిషత్తు [illegible]

రాజ్యాంగపరిషత్తు సభ్యులు [illegible]

(మిగతా 4వ పేజీలో)

## "ఏనాడో పట్టిన స్వాతంత్ర్య శపథాన్ని ఈనాడు నిలుపుకున్నాము": పండిట్ నెహ్రూ

### "మోడుపోయిన మన బ్రతుకు తిరిగి చిగిర్చింది: మూగవోయిన మన గొంతు తిరిగి విచ్చుకుంది"

న్యూ ఢిల్లీ, ఆగస్టు 14—

"ఎన్నో ఏళ్ళనాడు స్వాతంత్ర్య సాధన శపథాన్ని చేశాము. ఆ శపథాన్ని చెల్లించుకొనగల సమయం వచ్చింది. పూర్తిగా—సాంతంగా—దాన్ని మనం చెల్లించుకొనకపోయినా, చాలావరకు చెల్లించుకుంటున్నాము", అని స్వతంత్ర భారతవర్షపు ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడు రాజ్యాంగ పరిషత్తులో దాని సభ్యులు తీసుకొనవలసిన దేశభక్తి ప్రమాణాన్ని గురించిన తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఉద్ఘాటించాడు.

"అర్ధరాత్రి అయింది. ప్రపంచం నిద్రిస్తున్నది. కాని, ఈ ఘడియలో ఇండియా మేల్కొంటున్నది. దాస్య నిద్ర నుంచి అది మేల్కొంచుతున్నది. నవజీవన ప్రభాతంలో అది అడుగిడుతున్నది. ఒక శకం గడిచింది. పాతను వెనుక వదలి, క్రొత్తలోకి మనం పాదం పెడుతున్నాము. మోడుపోయిన మన బ్రతుకు తిరిగి చిగుర్చుతున్నది. మూగవోయిన మన గొంతు తిరిగి విచ్చుకుంటున్నది.

"ఎంత మహత్తరమైనది ఈ ముహూర్తం! ఇట్టి ముహూర్తాలు ప్రపంచచరిత్రలో చాలా అరుదు. అంచేత ఈ పవిత్రక్షణంలో భారత దేశానికి, భారత ప్రజకు — ఇంతే కాదు—సమస్త మానవకోటికి సేవే పరమ కర్తవ్యమని మనం ప్రమాణ స్వీకరణ చేయడం ఎంతైనా సముచితం" అని కూడా పండిట్ నెహ్రూ అన్నాడు.

"నిత్య సత్యాల అనంత సంశోధనను నాడే భారతదేశం ప్రారంభించింది. అగమ్య అసంఖ్యాక శతాబ్దాలు దాని ప్రయత్నాలతో, దాని ఘన విజయాలతో, దాని ఘోర పరాజయాలతో నిండివున్నాయి. అదృష్టంవచ్చినా, దురదృష్టం తప్పనిపోయినా, అవిమాత్రం తన సంశోధనను విస్మరించలేదు. తనకు అమర జీవితాన్ని ప్రసాదించిన ఆదర్శాలను ఏనాటికి అది మరచిపోలేదు. తిరిగి ఈ నాడు మనం భారతదేశ చరిత్రలోని ఒక దశకు స్వస్తి చెబుతున్నాము. [illegible]



"స్వాతంత్ర్యం అధికారం ఇతోధికమైన బాధ్యతను గొనివస్తాయి. ఆ బాధ్యత స్వతంత్ర భారత ప్రజలు ప్రాతినిధ్యం వహించదగు సర్వస్వతంత్ర సంస్థయైన ఈ రాజ్యాంగ పరిషత్తుపైనవుంది. స్వాతంత్ర్యోదయానికి పూర్వం మనం అనేక కష్టాలను అనుభవించాం. ఆ కష్టాలను తలచుకొంటే మన హృదయాలు దుఃఖభారాన క్రుంగిపోతాయి. ఇప్పటికీ అవి ఇంకా కొంతవరకు కొనసాగుతూనేవున్నవి. అయితే గతాన్ని గురించి మనం ఇక బాధపడవలసిన పనిలేదు. భావిని గురించే మన యోచన.

[illegible]

అంతకాలం మన కృషి పరిసమాప్తి పొందనేరదు.

"కాగా మనకలలు కల్లలు కాకుండా నిజం కావడానికి అనంతమైన కృషి చెయ్యవలసివున్నాం. మనం ఇంతకాలంనుంచి భారతదేశాన్ని గురించే కలలు కంటూవున్నాం. ఈ కలలు ఒక్క మన దేశపు ప్రజలకోసమే కాక, ప్రపంచంలోని అన్ని రాజ్యాల ప్రజలకోసం కూడా మనం కన్నాం.

"ప్రపంచంలోని అన్ని దేశాలు నేడు అత్యంత సాన్నిహిత్యం కలిగివున్నాయి. ఏ దేశం తాను ప్రత్యేకంగా జీవించ గలనని భావించడానికి వీలులేనంత సాన్నిహిత్యం ఏర్పడివున్నందునే- మన స్వప్నాలు అన్ని రాజ్యాల ప్రజలకు కూడా వర్తించగలవని నేను అన్నాను.

"శాంతి అవిభాజ్యం అని అంటారు. అలాగే స్వాతంత్ర్యంకూడా. అదేవిధంగా అభ్యుదయం కూడా. అదే పద్ధతిని కల్లోలంకూడా అవిభాజ్యమే. కనకనే ఈ ఏక ప్రపంచంలో వీటి నెవరూ వేరు పరచలేరు.

భారత ప్రజలను వారి ప్రతినిధులమైన మనం తలపెట్టిన మహా సాహసకార్యంపట్ల విశ్వాసంతో నమ్మకంతో సహకరించవలసినదిగా మనతో చేతులు కలపవలసినదిగా కోరుతున్నాం. ఇది కలతలకుగాని, కువిమర్శలకుగాని సమయంకాదు. నిందలకుగాని, నిష్ఠూరానికిగాని తగిన అదనుకాదు. భారతమాత బిడ్డలందరు నివసించదగు దివ్య ప్రాసాదంగా స్వతంత్ర భారతదేశాన్ని మనం నిర్మించవలసి వున్నాం.

"అర్ధరాత్రివేళ పన్నెండవగంట కొట్టిన తర్వాత ఈ సమయంలో ఇక్కడ హాజరైన రాజ్యాంగపరిషత్తు సభ్యులందరు ఈ క్రింది ప్రమాణాన్ని స్వీకరించవలెనని నేను ప్రతిపాదిస్తున్నాను.

"భారత ప్రజలు అనేక కష్టనష్టాలు త్యాగం మూలంగా స్వాతంత్ర్యాన్ని సాధించిన ఈ పవిత్ర సమయంలో భారతరాజ్యాంగ పరిషత్తు సభ్యుడనైన నేను (సభ్యుని పేరు) [illegible]

"ఈ సమయంలో హాజరైన సభ్యులు ఆ తరువాత సమావేశాలకు హాజరైనప్పుడు (అక్కడ) ఈ ప్రమాణాన్ని స్వీకరించగలరు."



## గాంధీజీ నిరశనవ్రతం

### స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో

### మిస్టర్ సుహ్రావర్దీకూడా

కలకత్తా ఆగస్టు 14— భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో రేపు 24 గంటలసేపు నిరశనవ్రతం పూనడానికి గాంధీజీ నిర్ణయించాడు. రేపటి రోజల్లా నూలు వడకుతూ, ప్రత్యేక ప్రార్థనలతో గడపాలని కూడా గాంధీజీ నిర్ణయించాడు.

బెంగాల్ ప్రధాని పదవినుంచి వైదొలగుతున్న మిస్టర్ హెచ్. యస్. సుహ్రావర్దీ, కలకత్తా మాజీ మేయర్ యస్. యమ్. ఉస్మాన్ కూడా గాంధీజీతోపాటు నిరశనవ్రతం పూనడానికి నిర్ణయించుకున్నారు.

## పాకిస్థాన్ మంత్రివర్గం

### సభ్యుల జాబితా అందజేయవలసిందని లియాకత్‌కు జిన్నా ఆదేశం

కరాచీ, ఆగస్టు 14— పాకిస్థాన్ గవర్నరు-జనరల్‌గా రేపు ప్రమాణం స్వీకరించనున్న ఖాయిదే ఆజం మహమ్మదాలీ జిన్నా, రేపు ఉదయాన పాకిస్థాన్ మంత్రివర్గసభ్యుల జాబితాను అందచేయవలసిందని మిస్టర్ లియాకత్ ఆలీఖాన్‌ను కోరాడు. ఖాయిదే ఆజం రేపు ప్రమాణం స్వీకరించినపిదప, పాకిస్థాన్ మంత్రులుగా ఎన్నుకోబడినవారు ప్రమాణం స్వీకరిస్తారు.

## మైనారిటీలకు రక్షణలు

### ఇండియాలో సంపూర్ణంగా లభించగలవని రాజెన్‌బాబు హామీ

### ప్రభుత్వాధికార స్వీకరణ సమయంలో గాంధీజీకి భక్తి ప్రపూరిత నమస్సులు

న్యూ ఢిల్లీ ఆగస్టు 14—

ఇండియాలో మైనారిటీలకు న్యాయమైన, ధర్మమైన హక్కులు లభించగలవని, ఏరూపంలోను వారిపట్ల విద్వేషభావం ప్రదర్శింపబడబోదని ప్రభుత్వాధికార స్వీకరణ సందర్భంలో నేటిరాత్రి 11 గంటలకు సమావేశమైన చరిత్మకం కాగల రాజ్యాంగపరిషత్తుసభలో ఉపన్యసిస్తూ అధ్యక్షుడు డా. రాజేంద్రప్రసాద్ ఉద్ఘాటించాడు.

భగవానునికి ధన్యవాదాలు సమర్పిస్తూ, స్వాతంత్ర్య సముపార్జనకై త్యాగాలుచేసిన మహనీయ మూర్తులకు జోహారు లర్పిస్తూ ఈ సందర్భంలో రాజన్ బాబు ఇలా అన్నాడు:—

"గత 30 సంవత్సరాలకు పైగా మనకు ధ్రువతారయై, మనకు మార్గదర్శకుడైన, ఉత్తమ తత్వోపదేష్టయైన మహాత్మా గాంధీజీకి ప్రేమతో, భక్తి ప్రపూరిత నమస్సులను మనం సమర్పించాలి."

నేటి రాత్రి రాజ్యాంగ పరిషత్తుసభకు చాలామంది ప్రేక్షకులు రావడంతో క్రిక్కిరిసి పోయింది.

నేటి రాత్రి సమావేశంలో అధ్యక్షుడు డాక్టర్ రాజెన్‌బాబు ఉపన్యాసం పూర్తిపాఠ మిది:—

"మనచరిత్రలో అత్యంత పవిత్రమైన ఈ క్షణంలో, అనేకసంవత్సరాలుగా మనం సాగించిన స్వాతంత్ర్యసమరంఫలితంగా దేశపరిపాలనా బాధ్యతను మనం స్వీకరించనున్న ఈక్షణంలో సర్వశక్తిసంపన్నుడైన మానవజాతినిష్యత్తును రూపొందించు భగవానునికి భక్తిపురస్సరంగా ప్రణమిల్లుదాము.

"స్వాతంత్ర్య సముపార్జనా యత్నంలో అనేక త్యాగాలుచేసి సోదర, సోదరీమణులకు, దేశంచేత గుర్తించబడినవారికి, గుర్తించబడకుండా వున్నవారికి దరహాసవదనులై ఉరికంబాల నెక్కినవారికి చిరునవ్వులతో తుపాకి తూటాలకు ఛాతీ నెదురొడ్డినవారికి, అండమాన్ నరకకూపంనుంచి ప్రాణావశిష్ఠులై తిరిగివచ్చినవారికి, భారతలోని జైళ్ళలోనే అనేకసంవత్సరాలపాటు జీవితాన్ని అనుభవించినవారికి, స్వేచ్ఛగా [illegible] లలో అజ్ఞాతవాసంగా వుండిపోయినవారికి, దౌర్భాగ్యంవేగక ప్రియ బాంధవులకు దూరులై, మనం కర్పూర చూస్తున్న ఈ లక్ష్యసిద్ధికై జీవితశేషాన్ని ధారపోసినవారికి మనం కృతజ్ఞతాపూర్వక నమస్కృతి సమర్పించాలి.

"గత 30 సంవత్సరాలుగా మన ధ్రువతార, మన మార్గదర్శకుడు, ఉత్తమ తత్వోపదేష్ట అయిన మహాత్మాగాంధీజీకి ప్రేమతో, భక్తితో జోహారు లర్పించాలి.

"అతి ప్రాచీనమైన మన సంస్కృతిలోని అమరతత్వానికి ఆయన ఉజ్జ్వల ప్రతిబింబం. అనాదినుంచి అనేక అవరోధాలను దాటి భారతదేశం జీవించగలగడానికి ఈ అమరతత్వమే కారణం. నిరాశతో, నిర్వీర్యపరిమవై పోయిన భారత జాతిని చైతన్య ప్రభావితం చేసి, ధర్మంకోసం, న్యాయంకోసం, మన జన్మహక్కు అయిన స్వరాజ్యంకోసం పోరాడగల శక్తిసామర్థ్యాలను మనకు సమకూర్చి సత్యాహింసలనే అప్రతిహతాస్త్రద్వయాన్ని మనకు ప్రసాదించాడు ఆయనవాలనే, ముందుసామగ్రి నిమిత్తం లేకుండానే అమూల్యమైన స్వరాజ్యాన్ని మనం సాధించగలగడానికి ఈ అప్రతిహతాస్త్రమే కారణం. కాగా, ఈ నాటి చరిత్రమే ముమ్మందు వ్రాయగల చరిత్రకారుడు. ఇంతటి విశాలమైన దేశం, కోటానుకోట్లకొలది ప్రజావీకంగల ఈ దేశం ఈ విధంగా స్వాతంత్ర్యాన్ని పొందడమే అపూర్వమైన విషయమని వివర్ణించగలడు. మనం ఎంతటి అనుభవశూన్యులమైనా, దూరదృష్టితో, రాజకీయ విజ్ఞతతో, దృఢసంకల్పంతో, భవిష్యత్తుపైన, తన ఆయుధంపైనే విశ్వాసంతోను, వీటన్నింటికి మించి భగవానుడిపై అచంచల విశ్వాసంతో గాంధీజీ శాంతి సమరాన్ని సాగించాడు. కాగా, ఆయన విశ్వాసాలప్రకారం మనం నడవడం అత్యవసరం. ఈ విజయానంతర సంరంభంలో, తనకుత్సాహప్రదేశాలను కలిగించడమే గాక, అప్రతిహతాస్త్రంగా నిరూపింపబడిన ఈ సత్యాహింసాస్త్రాన్ని మనం విడనాడరాదు.

"యుద్ధ ప్రమాదంతో కలవరం చెందుతున్న ప్రపంచ భవితవ్యాన్ని రూపొందించడంతో భారతదేశం అతి ముఖ్యమైన కృషిని నిర్వహించవలసివుంది. రాజకీయపు సేతువుద్వారా కాక, ఇతరదేశాల అధునాతన మారణాస్త్రాల పరిశోధన ద్వారా కాక, యుద్ధానికి, మృత్యువుకు, మారణాస్త్రాలకు, రక్తప్రవాహాలకు మారుగా తన అమూల్యాస్త్రాన్ని ప్రయోగించడంద్వారా తన పాత్రను నిర్వహించేందుకు అవకాశం [illegible] దేశానికి ఇప్పుడు సిద్ధించింది. ఏ శాశ్వతత్వంనుంచి తాను జన్మించానని [illegible]ర్వంగా ప్రపంచం చెప్పుకొంటున్నదో, ఆ శాశ్వతత్వంలోనికే తిరిగి పోదలచుకొనకపోతే, దానికి సత్యాహింసలను అది విధిగా స్వీకరించవలసి వుంటుంది.

"చరిత్ర ప్రసిద్ధమైన మన సాంప్రదాయాల ప్రకారం అన్ని దేశాలతోను సన్నిహితత్వంతో, సుహృద్భావంతో వ్యవహరించగలమని. ఏ దేశం పట్ల మనకు విద్వేషం లేనేలేదని. ఇతరదేశాలు దేనికి మనపై ఎట్టి విరోధంలేదని అన్నిదేశాలకు మనం హామీ నివ్వాలి.

"మన ఆశయం ఒక్కటే: మానవజాతి కంతటికీ స్వాతంత్ర్యం, శాంతి, అభ్యుదయాలే మన ఏకైక ఆశయం.

### భారత విభజన

"విధాన, ప్రకృతికూడా ఏకదేశంగా సృష్టించిన మన మాతృభూమి నేడు విభజింపబడింది. ఆత్మబంధువులనుంచిమాత్రమేకాక క్రొత్తగా విడిపడుమైనవారిలోనూ [illegible] వియోగం సంభవిస్తే అది [illegible] ఎంత

(మిగతా 4వ పేజీలో)

## నవభారత ప్రభుత్వం

### నెహ్రూకు ప్రధానామాత్య పదవి

### కిద్వాయ్, రాజకుమారి అమృతకౌర్, అంబేడ్కర్, షణ్ముఖం చెట్టి, ముఖర్జీ కొత్త మంత్రులు

న్యూ ఢిల్లీ, ఆగస్టు 14—

రేపటినుంచి (ఆగస్టు 15 వ తేదీనుంచి) ఈ క్రింది సభ్యులుగల ఇండియన్ డొమినియన్ మంత్రివర్గం అధికారంలో నుండగలదని నేడు ప్రకటించబడింది:—

జవాహర్‌లాల్ నెహ్రూ:— ప్రధాన మంత్రి; విదేశాంగ, కామన్ వెల్తు, వైజ్ఞానిక పరిశోధనలశాఖలు;
సర్దార్ వల్లభాయ్ పటేల్:— హోమ్, ఇన్ఫర్మేషన్, బ్రాడ్‌కాస్టింగ్, స్వదేశ సంస్థానాల శాఖలు;
డాక్టర్ రాజేంద్రప్రసాద్:— ఆహార, వ్యవసాయశాఖలు;
మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్:— విద్యాశాఖ;
డాక్టర్ జాన్ మత్తయ్:— రైల్వే, ట్రాన్స్‌పోర్ట్ శాఖలు;
సర్దార్ బల్దేవ్‌సింగ్:— దేశరక్షణశాఖ;
శ్రీ జగజీవనరాం:— కార్మికశాఖ;
శ్రీ సి. హెచ్. భాభా:— వాణిజ్య శాఖ;
[illegible] కిద్వాయ్:— రహదారులశాఖ;
రాజకుమారి అమృతకౌర్:— ఆరోగ్యశాఖ;
డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్:— న్యాయశాఖ;
శ్రీ ఆర్. కె. షణ్ముఖం చెట్టి:— ఆర్థికశాఖ;
డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ:— పరిశ్రమలు, సరఫరా శాఖలు;
శ్రీ యన్. వి. గాడ్గిల్:— వర్క్స్, మైన్స్, పవర్ శాఖలు.

## బ్రిటన్ - ఇండియా స్టర్లింగ్ ఒడంబడిక

### సంతకాలు జరిగినట్లు అధికార ప్రకటన

లండన్, ఆగస్టు 14—

ఇండియా, బ్రిటన్‌లమధ్య జరిగిన స్టర్లింగ్ నిల్వల తాత్కాలిక ఒడంబడికపై నేడు (1947, ఆగస్టు 14 వ తేదీ) సంతకాలు జరిగాయని నేడు ప్రకటించబడింది.

ఇండియాతో జరిగిన ఈ ఒడంబడిక జులై 15 వ తేదీనుంచి 6 మాసాలు, అనగా 1947 సంవత్సరాంతంవరకు అమలులో వుంటుంది.

### 6 కోట్ల పౌనులకు మించి ఇండియా స్టర్లింగ్ నిల్వల విడుదల

ఈ ఆంగ్లో - ఇండియన్ ఒడంబడిక ప్రకారం ఇండియా స్టర్లింగ్ నిల్వలు 6 కోట్ల పౌనులకు మించి విడుదల చెయ్యబడతాయి.

ఈ మొత్తంలో ప్రస్తుతావసరాలకు కావలసిన నిల్వలు, యింకా దిగుమతి కావలసిన సరకులకు చెల్లించవలసిన మూల్యం. ఈ సొఱ అవసరాలకు చెల్లించవలసిన పింఛను బసొమ్ము. ఇతర దేశనాణాలలోకి స్వేచ్ఛగా మార్చుకోదగిన నిల్వలుకూడా ఇమిడి వున్నవి.

ఈ ఒడంబడిక పూర్తికావడానికిముందు నడిచిన సంప్రతింపులకు చాలకాలం పట్టినప్పటికీ అవి సరళధోరణిలో జరిగాయని, ఇది రెండు కొత్త డొమినియన్లకు శుభదాయకమని లండన్‌లో భావించబడుతున్నదని తెలుస్తున్నది.

### బ్రిటన్ - ఇరాక్ ఒడంబడిక

బ్రిటన్, ఇరాక్‌లమధ్య జరిగిన స్టర్లింగ్ నిల్వల ఒడంబడికపై నిన్న ఉదయం ఇక్కడ సంతకాలు జరిగాయని రాయిటర్ ఆర్థికవిషయ సంపాదకుడు నికోల్సన్‌గాంబెల్ వ్రాస్తున్నారు.

బ్రిటన్, ఇరాక్‌ల మధ్యజరిగిన స్టర్లింగ్‌నిల్వల ఒడికపై నేటి ఉదయం ఇక్కడ సంతకాలు యి. ఇండియా బ్రిటన్‌ల మధ్య జరిగిన గ్ నిల్వల ఒడంబడికపై సంతకాలు రేపు జరగడానికి యేర్పాటు చెయ్యబడిందని ట్ ఆర్థిక విషయ సంపాదకుడు నికొల్ వ్రాస్తున్నారు.

ఇరాక్‌తో జరిగిన ఒడంబడిక పాఠం, బ్రిటన్, ఇరాక్ దేశాలనుంచి ఏకకాలమందే విడుదలకావాలని వుద్దేశింపబడినందున వచ్చే సోమవారంనాడో, మంగళవారంనాడో గాని ప్రకటించబడదని తెలుస్తున్నది. ఇండియాతో జరిగిన ఒడిక పాఠం రేపు మధ్యాహ్నమో, శుక్రవారమో ప్రకటించబడవచ్చు.

బ్రిటన్, ఇరాక్‌తో చేసుకొన్న ఒడంబడిక ఒక సంవత్సరకాలంవరకు అమలులో వుంటుందని తెలుస్తున్నది. దీని ఫలితంగా సుమారు 66,000 పౌనుల స్టర్లింగ్ నిల్వలు విడుదల చేయబడవచ్చు: రేపు ఏదేశపు నాణాలలోకైనా అవుగా మార్చుకోడానికి వీలైన స్టర్లింగ్ నిల్వ మొత్తం 1,50,00,000 పౌనులను, అదనంగా 2,00,00,000 పౌనులను విడుదల చెయ్యవచ్చునని తెలుస్తున్నది.

## కొరియా భవితవ్యం

### ప్రతిష్టంభనను తొలగించడానికి రష్యాకు అమెరికా గడువు

వాషింగ్టన్, ఆగస్టు 13—

అమెరికా విదేశాంగ మంత్రి మిస్టర్ జార్జి మార్షల్ సోవియెట్ విదేశాంగమంత్రి ఎమ్. మొలటావ్‌కు ఒక లేఖ వ్రాస్తూ, కొరియా విషయంలో సంయుక్త సోవియెట్—అమెరికన్ కమిషన్‌ను స్థాపించే నిమిత్తం జరిగిన సంప్రతింపులలో యేర్పడిన ప్రతిష్టంభనను తొలగించడానికి ఆగస్టు 21 వ తేదీ గడువుగా నిశ్చయించబడిందని, ఈ గడువు గడచిపోగానే తరవాత తీసుకోదగవలసిన చర్యను గురించి రెండు ప్రభుత్వాలు వేరే వేరే వమాలోచించుకోవలసి వుంటుందని స్పష్టంచేశారు.

మిస్టర్ మార్షల్ ఇంకా ఇలా విశదం చేశారు: "మే 20 వ తేదీ నుంచి సియోల్‌లో జరుగుతున్న చర్చలన్నీ వృథా అయిపోయినందుకు అమెరికా చాలా ఆందోళన చెందుతున్నది. కొరియన్ ప్రజల స్వాతంత్ర్యవాంఛ ఇంతవరకు వాయిదా వెయ్యబడుతూవచ్చింది. కాని ఈ విషయంలో ఇంకా కాలవిలంబం జరగడం న్యాయంకాదని అమెరికాప్రభుత్వం విశ్వసిస్తున్నది."

ఈ లేఖ నకళ్లు చైనా, బ్రిటన్‌లకు కూడా పంపబడ్డాయి.

మిస్టర్ మార్షల్ పెట్టిన గడువునుబట్టిచూడగా అమెరికాప్రభుత్వం తన అధీనంలోవున్న కొరియా భాగంలో తాత్కాలిక కొరియన్ ప్రభుత్వాన్ని స్థాపించడానికి తనంతతానే పూనుకుంటుందని తోస్తున్నది.

## "ఆంధ్రులందరు ఐక్యంకావాలి"

### ఆంధ్రకేసరి హెచ్చరిక

మద్రాసు, ఆగస్టు 14—

ప్రెసిడెన్సీ కాలేజీ తెలుగు ఏసోసియేషన్ ప్రారంభోత్సవం చేస్తూ "ఆంధ్రులందరు ఐక్యంకావాలి. ఆంధ్రరాష్ట్రాభివృద్ధికి పనిచేయాలని" ఆంధ్రకేసరి ప్రకాశంపంతులు చెప్పారు.

జలియన్‌వాలాబాగ్ దురంతాల నాటి నుంచి నేటివరకు దేశంలో జరిగిన రాజకీయపోరాటాలను సమీక్షిస్తూ ప్రకాశంగారు ఇలా అన్నారు:—

"ఎవరో కొందరు నాయకులవల్ల స్వరాజ్యం లభించలేదు. ప్రజలత్యాగంవల్లనే మనకు స్వాతంత్ర్యం సిద్ధించింది. ఆ స్వాతంత్ర్యం నిలబెట్టుకోవాలంటే దేశరక్షణభద్రతల విషయంలో ఇప్పటినుండి జాగరూకత వహించాలి."

భారతదేశ రాజ్యాంగాన్నిగురించి ముచ్చటిస్తూ "గవర్నర్లను ప్రజలు ఎన్నుకుంటారు కనక పార్టీల కుతంత్రాలు జరగకుండా చూడవలసిన బాధ్యత మనదని" చెప్పారు.

## "అగ్బర్ అడుగుజాడలలో నడవండి": పాకిస్థాన్ ప్రభుత్వానికి మౌంట్‌బాటెన్ సలహా

### అగ్బర్ పుట్టకముందు నుంచీ ముస్లిములు అన్యమత సహనంగలవారని మిస్టర్ జిన్నా

మద్రాసు, ఆగస్టు 16—

పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తులో లార్డ్ మౌంట్‌బాటెన్ చేసిన ఉపన్యాసంలోని తొలి భాగాలను నిన్నటి "ఆంధ్రప్రభ" లో ప్రకటించాము. ఆ ఉపన్యాసంలో మిగిలిపోయిన భాగాలను, దానికి మిస్టర్ జిన్నా సమాధానాన్ని నేడు ఇక్కడ ముద్రిస్తున్నాము—ఎడిటర్, "ఆంధ్రప్రభ."

"కొన్నిరోజులక్రిందట నేను లాహోరు వెళ్ళాను, నాకుచేరిన సమాచారాలనుబట్టి కని విని యెరుగని దారుణ దృశ్యాలను చూస్తానని అనుకున్నాను కాని, అక్కడ జరిగిన విధ్వంసన నేను అనుకున్నంతగా లేదు. మీలో లాహోరుకు వెళ్లనివారికి ఈ సంగతి కొంత ఉపశమన కలిగించగలదు.

"లాహోరు మునిసిపల్ సరిహద్దులలో వెయ్యికి 18 యిళ్ళకన్నా ఎక్కువ విధ్వంసం జరగలేదు. బుద్ధిపూర్వకంగా ఇంత విధ్వంసం జరిపినవారి ఉద్దేశాన్ని తగ్గించి చెప్పడంకోసం నేను ఇది అనడం లేదు.

"లాహోరు సర్వనాశనం కాకుండా కాపాడిన సైనికులు, అగ్నిమాపకదళాలు, ప్రజాసేవకులు మున్నగువారికి నా అభివందనాలు. మీరు కూడా వారిని అభినందించాలని కోరుతున్నాను.

"లాహోరు పూర్తిగా విధ్వంసంకాకుండా చేసిన స్త్రీ, పురుషుల ప్రజాసేవాశక్తి, మీ నాయకులు ప్రదర్శించిన సహకారేచ్ఛ, సమాధాన వైఖరి: ఇవే ప్రతి మహత్తరజాతికి వుండవలసిన ఉత్తమ లక్షణాలు.

"ఈ ఉత్తమ లక్షణాలను మీరు నిరంతరం ఆచరణలో పెట్టవలసిందని కోరుతున్నాను.

"బ్రిటిష్ ప్రభుత్వం తరపున, నా జన్మభూమి తరపున, పాకిస్థాన్ మహిమాభ్యుదయాన్ని వాంఛిస్తున్న నా భార్య తరపునకూడా మీ వద్దనుంచి చివరిసారి సెలవు పుచ్చుకోవలసిన సమయం వచ్చింది.

"అభిప్రాయభేదాలు వున్నప్పుడు కూడా పరస్పర గౌరవాభిమానాలు కలిగివుండగల మిత్రుల వీడ్కోలు పోలినదే నేను మీవద్ద ఇప్పుడు సెలవు పుచ్చుకొనడం మిత్రులు విడిపోవడం వంటిది.

"ఇది సంపూర్ణంగా విడిపోవడం కాదనీ, మిత్రత్వం సమాప్తికావడం కాదనీ నాకు తెలుసు గనక, అందుకు నేను సంతసిస్తున్నాను.

"గడచిన కొన్ని తరాలలోనే నా దేశస్థులు పెక్కుమంది ఈ దేశంలోనే జన్మించారు:—పెక్కుమంది తమజీవితాలను పూర్తిగా ఇక్కడే గడిపారు: పెక్కుమంది ఇక్కడనే మట్టి కలిసి పోయారు కూడా: ఇకమీదటకూడా వర్తకంకోసం కొందరు ఇక్కడనే వుండిపోగలరు. మరి కొందరు ప్రభుత్వోద్యోగులుగానో, సైనికోద్యోగులుగానో ఇక్కడనే నిలిచిపోగలరు. తమను నమ్మి కొలువులో పెట్టుకొనడం తమను గౌరవించడమేనని వీరు సంభావించుకొంటున్నారు.

"మీతో మాకు సంబంధం ఏర్పడిన శతాబ్దంలో మీ జీవిత విధానం, మీ ఆచారవ్యవహారాలు, మీ వేషభాషలు మాపై వాటి ప్రభావాన్ని ప్రసరింప జేశాయి, అయితే దీన్ని ఎవ్వరు పూర్తిగా గుర్తించినట్టు తోచదు.

"ఇండియాతో వర్తకవ్యాపారాలను జరపడానికి ఈస్ట్ ఇండియా కంపెనీ దాదాపు నాలుగు శతాబ్దాల నాడు ఏర్పడినప్పుడు అక్బర్ పాదుషా మీదేశ పరిపాలన కొనసాగిస్తున్నాడని మీకు జ్ఞప్తికి తీసుకు రాగోరుతున్నాను. ఆయన పరిపాలన కాలంలో అంతకు ముందుగాని, ఆటుపిమ్మట గాని కానరానంతటి మత, రాజకీయసహనం మీ దేశంలో వెల్లివిరిసింది. అక్బర్ పాదుషా తరతరాల రాజకీయవేత్తలకు ఆదర్శప్రాయుడైనాడు. అయితే, బ్రిటిష్‌వారుగాని, భారతీయులుగాని అక్బర్ నడిచిన దారిని సర్వదా తగు శ్రద్ధాభక్తులతో నడవలేదు. ప్రపంచక్షేమాన్ని కోరి భావిలో మనం ఆ మహాపరిపాలకుని అడుగుజాడల వెంటనే పురోగమించవలెనని నేను ప్రార్థిస్తున్నాను

పాకిస్థాన్‌కు సర్వసౌభాగ్య సిద్ధిరస్తు: పాకిస్థాన్ పౌరులకు ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధిరస్తు:

పాకిస్థాన్ శాంతియుతంగా, విజ్ఞాన సంతోషకమై వర్ధిల్లుగాక: తన పొరుగు రాజ్యాలతో, ప్రపంచరాజ్యాలతో అది మైత్రి చలిగి వుండుగాక!"

### కాయిదే ఆజాం ప్రత్యభిభాషణ

మైత్రాయి ఉపన్యాసానంతరం ఖాయిదే ఆజాం జిన్నా యిలా ప్రసంగించారు:..జార్జిరాజు సందేశాన్ని పంపినందుకు ఆయనకు పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు తరపున, నాతరపున అభివందనలను సమర్పిస్తున్నాను. మున్ముందు గురుతర బాధ్యతలను నిర్వహించాలన్న సంగతి నాకు తెలుసు. ఆయన ఎంతటి సుహృద్భావాన్ని ప్రకటించారో అంతటి సుహృద్భావాన్నే నేను కూడా తెలియజేస్తున్నాను. మాపట్ల ఆయన సానుభూతి, సహకారభావాలను ప్రకటించినందుకు మిక్కిలి ఆనందిస్తున్నాము.

ఈ సందర్భంలో బ్రిటిష్ ప్రజలపట్ల, పరిపాలకులపట్ల మాకు గల స్నేహసద్భావాలను జార్జిరాజుకు తెలియజేయవలసిందని మిమ్ము (మైత్రాయిని) కోరుతున్నాను.

"పాకిస్థాన్ భవిష్యత్తును గురించి మీరు (మైత్రాయి) సద్భావపూరితంగా ప్రసంగిస్తూ, దానిని ఆశీర్వదించినందుకు మిమ్ము అభినందిస్తున్నాను. పాకిస్థాన్‌లో అన్ని సంఘాల సంక్షేమానికే మేము నిరంతరం కృషిచేస్తాము. ప్రజలెల్లరు సంఘసేవాపరాయణులై, పరస్పర సహకారభావంతో మెలగుతూ, గొప్పజాతి అనిపించుకోగలుగుతారని ఆశిస్తున్నాను.

"మాకు శుభసందేశాలను ఒసగినందుకు మిమ్ము, మౌంట్‌బాటెన్ సతిని తిరిగి అభినందిస్తున్నాను. మనం మిత్రభావంతోనే విడిపోతున్నాము. మన స్నేహభావం చిరస్థాయిగా వుండగలదనే నమ్ముతున్నాను.

"ప్రస్తుత ప్రభుత్వం సర్వీసులోను, సేనలలోను, ఇతరశాఖలలోను పనిచేస్తున్న వారు స్వేచ్ఛగా, నిస్సంకోచంగా పాకిస్థాన్‌లో సేవచేయడానికి అంగీకారాన్ని తెలియజేసినందుకు వారిసద్భావాన్ని మేము ప్రశంసిస్తున్నాము. మాకు సేవచేసినందుకు వారిని సుఖపెట్టగలము. మా దేశప్రజలతో తుల్యస్థానం ఒసగి వారిని మేము ఆదరిస్తాము. మహమ్మదీయేతరులపట్ల అక్బర్ చక్రవర్తి కనపరిచిన సహన, సద్భావంలో కొత్త ఏమీ లేదు. ఇదివరలో మా ప్రవక్త యూదులను, క్రైస్తవులను జయించినమీదట మాటలద్వారా మాత్రమే కాకుండా, ద్వారాకూడా వారినెంతో ఆదరించివున్నారు. మా ప్రవక్త పరాజితప్రజల మతంపట్ల, విశ్వాసాలపట్ల అత్యంత గౌరవభావం కనపరిచివున్నారు.

ముస్లిములు ఎక్కడెక్కడ రాజ్యాలు ఏలినప్పటికీ, అనుసరించి మహత్తర ధర్మసూత్రాలను, ఉదారంగా ప్రవర్తించారని చరిత్ర చాటుతున్నది. వాటిని మనం అనుసరించి, ఆచరణలో పెట్టాలి.

"పాకిస్థాన్‌ను మీరు ఆశీర్వదించినందుకు మీకు మా కృతజ్ఞతను తెలియజేస్తున్నాము. మేము మా ఇరుగుపొరుగు వారితోను, ప్రపంచ జాతులన్నిటితోను స్నేహభావంతో మెలగగలమని మీకు నిస్సంకోచంగా తెలియజేస్తున్నాను."

ఇంకా మాకు సద్భావ సందేశాలు పంపిన ప్రముఖులను పలువురిని అభినందిస్తున్నాను. అమెరికా తరపున ట్రూమన్ అధ్యక్షుడు సందేశం పంపినారు. ఈజిప్టు, ఫ్రాన్సు, సిరియా, నేపాల్‌లనుంచి కూడా సందేశాలు వచ్చివున్నవి. ఈ దేశాలు ఈరీతిగా సద్భావ సందేశాలు పంపినందుకు మీ అందరి తరపున ఆ దేశాలకు మా హృదయపూర్వకాభివందనాలను అర్పిస్తున్నాను."

అంతటితో కాలనిర్ణయం లేకుండా పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు సమావేశం వాయిదావడింది.

### పాకిస్థాన్ మంత్రివర్గం

#### మిస్టర్ లియాకత్ అలీఖాన్ ప్రధాని

కరాచీ, ఆగస్టు 14—

పాకిస్థాన్ మంత్రివర్గంలో ఆరుగురు మంత్రులుంటారు. వారికి ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్. ప్రధానికూడా విదేశాంగ, దేశరక్షణశాఖల మంత్రిగా వుంటాడని నేడు అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

ఈ క్రింది పాకిస్థాన్ మంత్రులు రేపు ప్రమాణాలు స్వీకరిస్తారు. వారు నిర్వహించేశాఖలు ఇవి:

మిస్టర్ లియాకత్ అలీఖాన్-విదేశాంగ, దేశరక్షణ శాఖలు.

మిస్టర్ గులాం మహమ్మద్-ఆర్థికశాఖ.

మిస్టర్ గజ్నఫర్ అలీఖాన్-హోం, ఆహార, వ్యవసాయ, ప్రజారోగ్యశాఖలు.

సర్దార్ అబ్దుర్‌రబ్ నిష్తార్-రైల్వే, రహదారులు, ప్రచురణ, బ్రాడ్‌కాస్టింగ్ శాఖలు.

మిస్టర్ ఐ. ఐ. చుంద్రిగర్—వాణిజ్య, పారిశ్రామిక, సివిల్ సరఫరా శాఖలు.

శ్రీ జోగేంద్రనాథ్‌మండల్—న్యాయ, విద్య, వర్క్స్, గనులు, విద్యుచ్ఛక్తిశాఖలు.

వీరి నియామకం విషయమై నేటిరాత్రి అధికార ప్రకటన వెలువడవచ్చు.

## 1 వ పేజీ తరువాయి

హృదయవిదారకంగా వున్నదో ఇప్పుడు వివరించక పోతే ఆత్మద్రోహానికి ఒడిగట్టినవాడనౌతాను. అయినప్పటికీ, నిన్నటిదాకా మనతోపాటుకలిగివున్న ప్రజల పురోభివృద్ధికై కృషిచేయనున్న పాకిస్థాన్ ప్రభుత్వానికి మనందరితరపున శుభకాంక్షలను పంపాలని నేను ఆశిస్తున్నాను మన వలెనే భావిస్తున్నప్పటికీ,సరిహద్దుకు ఆవతలవున్న మన సోదరులకు అభినందన సందేశాన్ని పంపుదాము భయవిహ్వలులు కాకుండా ధైర్య స్థైర్యాలతో తమ గృహాలనేమి,మతాన్నేమి, సంస్కృతినేమి విడనాడకుండా తమతో వారు వ్యవహరించాలి. న్యాయమైన, ధర్మమైన హక్కులు తమకు సంక్రమించవేమోనని వారు అనుమానించడానికి తగు కారణ మేదీ లేనేలేదు. కాగా, వారు అనుమానానికి దాసులు కారాదు. బహిరంగంగా తమ కివ్వబడిన హామీలను విశ్వసించి, తమ దేశంపట్ల భక్తివిశ్వాసాలతో, తమ న్యాయమైన హక్కులకోసం ప్రతిపత్తికోసం వారు పోరాడాలి.

### ఇండియాలోని మైనారిటీలకు హామీ

"న్యాయమైన, ధర్మమైన హక్కులు లభించగలవని, ఏ రూపంలోనూ పక్షపాతానికి వారు గురికారని ఇండియాలోని మైనారిటీలకు మనం హామీ నిస్తున్నాము.వారి మతం, వారిసంస్కృతి, వారిభాష సురక్షితంగా వుంటాయి. పౌరసత్వాన్ని అన్నింటిని వారు అనుభవించగలరు. దీనికి ప్రత్యామ్నాయంగా ఏదేశంలో నైతే వారు జీవిస్తున్నారో, ఆ దేశంపట్ల భక్తి విశ్వాసాలతో దాని పురోభివృద్ధికై మైనారిటీలు కృషి చేయడం అత్యావసరం.

"దారిద్ర్యాన్ని, క్షుధార్తిని, అనారోగ్యాన్ని, కుల విభేదాలను, కోటికి పైబడాన్ని సమూలంగా నాశనంచేసి, జీవితాను భూతికి సదవకాశాలను కల్పించగలమని ప్రజలందరికీ హామీనిస్తున్నాము.

"గురుతర కార్యభారాన్ని వహించ బోతున్నాము. ఈ కార్యనిర్వహణలో అన్నివర్గాలకు చెందిన ప్రజలందరు సానుభూతితో సంపూర్ణంగా సహకరించగలరని ఆశిస్తున్నాము.

ఈ సహకారాన్ని పొందడానికి తగువిధంగా మన శక్తివంచన లేకుండా మనం కృషి చేస్తాము.

## తూర్పు బెంగాల్ మంత్రివర్గ నిర్మాణం

### ప్రస్తుతానికి ప్రధానితో సహా ముగ్గురు మంత్రులేనట

ఢాకా, ఆగస్ట్ 14—

తూర్పు బెంగాల్ రాష్ట్రానికి ప్రధాని కాబోయే ఖ్వాజా నజీముద్దీన్ నేడిక్కడకు వచ్చిన సందర్భంలో అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో మాట్లాడుతూ, తాను నిర్మించబోయే మంత్రివర్గంలో తనతోకూడా ముగ్గురు మంత్రులు మాత్రమే వుంటారని చెప్పారు. బెంగాల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ మాజీస్పీకర్ మిస్టర్ నూరుల్ అమీన్, లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు మిస్టర్ హమీదుల్ హక్ చౌదరి, మంత్రులుగా నియమించబడగలరని కూడా ఆయన చెప్పారు.

ఒక పక్షంరోజులలోపల, మంత్రివర్గ విస్తరణ జరుగవచ్చునని తెలుస్తున్నది.

ఖ్వాజానజీముద్దీన్, నేటి వుదయం యిక్కడకు రాగానే, హిందువులు ముస్లిములు కలిసి బ్రహ్మాండమైన స్వాగతం యిచ్చారు.

తర్వాత, ఆయనను వూరేగింపుచేసి, రామ్నాలోని బర్ద్వాన్‌గృహానికి తీసికెళ్ళారు. నారాయణ్‌గంజ్ స్టేషనువద్దకూడా, హిందువులు, ముస్లిములు కలసి, ఖ్వాజానజీముద్దీన్‌కు ఉత్సాహపూర్వకంగా స్వాగతం చెప్పారు.

## బరోడాతో చేరివున్న చిన్న సంస్థానాలు

### ఇండియన్ యూనియన్‌లో చేరడానికి నిశ్చయం

అహమ్మదాబాద్, ఆగస్టు 14—

బరోడాతో చేరివున్న సుమారు 35 సబర్‌కాంత, రేవాకాంత సంస్థానాలు, ఇదార్ మున్నగు సంస్థానాలు ఆగస్టు 15 వ తేదీని సార్వభౌమాధికారం రద్దుకాగానే ఇండియన్ డొమినియన్‌లో చేరడానికి నిశ్చయించుకొన్నవి. ఆగస్టు 15 వ తేదీతోనే ఈ సంస్థానాలు బరోడాతో చేరివుండడానికి చేసుకొన్న ఒడంబడికలుకూడా రద్దయిపోతాయి. ఈ సంస్థానాలన్నీ ఒక యూనియన్‌గా యేర్పడి గుజరాత్ సంస్థానాలవర్గంలో చేరాయి. హిమ్మత్‌నగర్ సంస్థానాధీశుడు శ్రీ భగవత్‌సింగ్‌జీ అధ్యక్షుడుగా ఈ సంస్థానాల వర్గాలకు సమష్టిగా న్యాయ, పోలీసు, విద్యాశాఖలను నిర్వహించేనిమిత్తం తొమ్మండుగురు పరిపాలకులుగల ఒక సంఘం స్థాపించబడింది.

ఈ సంస్థానాల యూనియన్ రాజ్యాంగంలో ప్రజల ప్రాథమిక హక్కులు గుర్తించబడతాయి. దీనిలోని సభ్య సంస్థానాల పరిపాలకులు ఒక నిర్ణీతకాలంలో ఈ హక్కులను ప్రకటించవలసివున్నది.

## "సంస్థానపు స్వయం నిర్ణయాధికారం చెక్కు చెదరదు"

### సంస్థాన ప్రజలకు బికనీర్ మహారాజా సందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 14—

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో బికనీర్ మహారాజా తన సంస్థాన ప్రజలకు ఒకసందేశమిస్తూ యిలా అన్నాడు.

"విదేశ వ్యవహారాలు, రహదారులు, దేశరక్షణల విషయంలో ఒడంబడికలు చేసుకొని, బికనీర్ సంస్థానం స్వేచ్ఛగాను, యిష్టపూర్వకంగాను ఇండియన్ యూనియన్‌లో చేరింది. ఇండియన్ డొమినియన్ ప్రభుత్వంతో యథాతథ ఒడంబడికలను చేసుకోడంవల్ల ప్రస్తుతం సంస్థానాధిపతికి గల ప్రతిపత్తి, సంస్థానానికి గల హక్కులు పరిరక్షించబడినాయి. అందువల్ల సంస్థానానికి గల స్వయంనిర్ణయాధికారం సర్వస్వతంత్రాధికారాలు చెక్కుచెదరవు. పైపెచ్చు సార్వభౌమాధికారం అంతరించిపోతుంది. డొమినియన్‌లో చేరే సంస్థానాలపైన డొమినియన్ ప్రభుత్వం ఆ అధికారాన్ని చలాయించబోదు కూడా."

## భోపాల్ నవాబ్ రాజ్యం త్యజిస్తాడా?

### భోపాల్‌లో తీవ్రమైన వదంతి

భోపాల్, ఆగస్టు 12—

భోపాల్ నవాబ్ రాజ్యపరిత్యాగం చేయదలచినట్లు ఇక్కడ తీవ్రమైన వదంతి వ్యాపించింది. ఈ వదంతికి నగరమంతటా నిరుత్సాహమూ, విచారమూ వ్యాపించాయి.

సింహాసన పరిత్యాగంలాంటి తీవ్రచర్య తీసుకోవద్దని కోరుతూ స్థానిక ప్రముఖ రాజకీయపక్షాలు, అనధికారులు భోపాల్ నవాబుకు, న్యూఢిల్లీకి వందలకొలది తంతులు పంపారు.

## సర్ ఎస్. వి. రామమూర్తి

### ఉదయపూరు దివానుగా నియమింపబడతారా?

మద్రాసు, ఆగస్టు 13—

సర్ ఎస్. వి. రామమూర్తిగారు ఉదయపూరు దివానుగా నియమింపబడతారని తెలుస్తున్నది. ఈ సందర్భంలోనే రామమూర్తిగారు రెండురోజుల క్రితం ఉదయపూరు దివాను కలుసుకొన్నారట.

టోకియో, ఆగస్టు 14—

ప్లాక్‌లోని ఇంపీరియల్ భవనం ప్రాంగణంలో భారత స్వాతంత్ర్య దినోత్సవసందర్భంలో రేపు జరుగనున్న సైనిక విన్యాసంలో పాల్గొనడానికై ఆయుధవ మహారాష్ట్ర దళానికి చెందిన 70 మంది భారతీయ సైనికోద్యోగులు టోకియోకు వేంచేశారు.

## మహాత్మునితో ఆచార్యకృపలానీ సంభాషణ

కలకత్తా, ఆగస్టు 14—

నేటి ఉదయం కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య కృపలానీ బెలియాఘాట్‌లో గాంధీ మహాత్ముని జనలో ఆయనను చూచి రెండుగంటలన్నర సేపు మాట్లాడారు.

తరువాత మునిసిపల్ కార్పొరేషన్ ఆకరయ్యా వీధి వాస్తవ్యులు గాంధీమహాత్ముని చూచారు.

ఆసమయంలో బెంగాల్ ప్రధాని మిస్టర్ హెచ్. యస్. సుహ్రావర్ది, కలకత్తా మండల ముస్లింలీగ్ కార్యదర్శి మిస్టర్ యస్. యమ్. ఉస్మాన్‌కూడా వున్నారు.

### గాంధీజీ బసలో ప్రశాంతత

కలకత్తా, ఆగస్టు 14—

నేడు గాంధీజీబస ప్రశాంతంగా వుంది. నిన్నటి కల్లోలానికి పూర్తిగా విరుద్ధంగా నేడు అత్యంత ప్రశాంత వాతావరణం వున్నది.

## కలకత్తాకు రాజాజీ ఆగమనం

### "గో బ్యాక్" అని కొందరి ప్రతికూల ప్రదర్శనం

కలకత్తా, ఆగస్టు 14—

బెంగాల్ కాబోయే గవర్నరు సి. రాజగోపాలాచారిగారు మధ్యాహ్నం ఢిల్లీనుంచి విమానంలో కలకత్తా చేరగా, విమానాశ్రయంవద్ద కొందరు నల్లజెండాలతో "రాజాజీ వెనక్కిపో" అని అసమ్మతి ప్రదర్శన జరిపారు.

రాజగోపాలాచారిగారు మధ్యాహ్నం 1-20 నిమిషాలకు కలకత్తా చేరారు.

విమానాశ్రయంలో ఆయనకు చాలామంది జయ్ హింద్ నినాదంతో స్వాగత మిచ్చారు.

ఆయనకు పూలమాలలు వేసినవారిలో గవర్నర్ పదవినుంచి విరమించనున్న సర్ ఫ్రెడరిక్ బరోస్ వొకడు.

బెంగాల్ ప్రధాన మంత్రి హెచ్. ఎస్. సుహ్రావర్ది, పశ్చిమ బెంగాల్ ప్రధానమంత్రి డాక్టర్ పి. సి. ఘోష్, కలకత్తా మేయరు ఎస్. సి. రాయ్ చౌదరీ మున్నగువారు రాజగోపాలాచారిగారికి స్వాగతమిచ్చారు.

సర్ ఫ్రెడరిక్ బరోస్ వెంటరాగా రాజగోపాలాచారిగారు విమానాశ్రయం నుంచి ప్రభుత్వ భవనానికి మోటారులో వెళ్ళారు. అక్కడ గవర్నరు క్రింది వుద్యోగులు ఆయనకు పరిచయం చెయ్యబడ్డారు

డమ్ డమ్ నుంచి కారులో కలకత్తాకు వెళుతుండగా దారిలో ప్రజలు జాతీయ పతాకాలతో వాలాచోట్ల స్వాగత వినాదాలు చేశారు.

### రాజాజీ పదవిస్వీకరణ

కలకత్తా, ఆగస్టు 15—

పశ్చిమబెంగాల్ గవర్నర్ శ్రీ సి. రాజగోపాలాచారి, డాక్టర్ పి. సి. ఘోష్ నాయకత్వం కింద మంత్రివర్గ సభ్యులు, నేటి అర్ధరాత్రి ప్రభుత్వ భవనంలో దేశభక్తి ప్రమాణాలు చేసి వుద్యోగాలు స్వీకరించారు.

## యు. పి. గవర్నర్ సరోజినీదేవి

### లక్నోకు ఆగమనం

లక్నో, ఆగస్టు 14—

యు పి. గవర్నరుగా తాత్కాలికంగా నియమింపబడిన శ్రీమతి సరోజినీదేవి కుమార్తె లీలామణినాయుడుతోకూడా నేడు ఉదయం ఢిల్లీనుంచి లక్నో వచ్చారు. రైలుస్టేషన్‌వద్ద ఆమెకు త్రివర్ణపతాకాలతో బ్రహ్మాండమైన స్వాగతమీయబడింది. యు. పి. ప్రధాని పండిట్ పంత్, ఇతరమంత్రులు మిలిటరీ సెక్రటరీ ఆమెకు స్వాగతమిచ్చినవారిలో కలరు. వజీర్‌హుసేన్ సతి ఆమెకు పూలహారం వేసింది

మిలిటరీ పోలీస్ అభివందన గైకొని ఆమె ప్రభుత్వభవనానికి వెళ్లింది. ఆదారి చక్కని తోరణాలతో అలంకరింపబడింది. దారిపొడుగునా ప్రజాపతకం మొనటిగవర్నరు వచ్చినందుకు ప్రజలు హర్షాన్ని వెలిబుచ్చారు.

ఇప్పుడు యు పి. గవర్నరుగాఉన్న సర్ ఫ్రాన్సిస్‌వైలీ నేడు తనఉద్యోగంనుంచి విరమించి, లక్నోనుంచి బొంబాయిపోయి ఇంగ్లండు వెళుతారు.

శ్రీమతి సరోజినీదేవి నేడు అర్ధరాత్రి గవర్నర్ పదవి స్వీకరిస్తుంది.

## డాక్టర్ కైలాసనాథ్ కట్జూ

### ఒరిస్సా గవర్నర్ ఆగమనం

కటక్, ఆగస్టు 14—

ఒరిస్సా గవర్నర్‌గా నియమింపబడిన డాక్టర్ కైలాసనాథ్ కట్జూ నేడు ఉదయం కలకత్తానుంచి రైలులో ఇక్కడ దిగారు. స్టేషన్‌వద్ద ప్రధాని శ్రీ హరికృష్ణ మెహతాబ్, విద్యాశాఖామంత్రి శ్రీ లింగరాజమిశ్ర ఆయనకు స్వాగతమిచ్చారు. ప్రజలు గుంపులుగాచేరి హర్షధ్వానాలు చేశారు. ఇరువది సంఘాలవారు డాక్టర్ కట్జూకు పూలమాలలు వేశారు. ప్రభుత్వోద్యోగ ప్రముఖులు, అనధికారులు గవర్నరుగారికి పరిచయం చేయబడినారు.

### మద్రాస్ గవర్నర్

మద్రాసు, ఆగస్టు 14—

మద్రాసు గవర్నర్ సర్ ఆర్చిబాల్డ్ నై నేటుదయం విమానంలో కోయంబత్తూరు నుంచి మద్రాసు వచ్చారు.

## మిస్టర్ ఎ. వి. పాత్రో

### మద్రాసు సిటీ పోలీస్ కమిషనర్

మద్రాసు, ఆగస్టు 14—

మిస్టర్ ఎ. వి. పాత్రో నేడు మిస్టర్ రైట్‌వద్ద నుంచి మద్రాసు సిటీ పోలీస్ కమిషనరు ఉద్యోగం బాధ్యత పుచ్చుకున్నారు.

## భారతరాయబారి విజయలక్ష్మీ పండిట్

### మాస్కోలో పదవీ స్వీకరణ

మాస్కో, ఆగస్టు 13—

మాస్కోలో ఇండియన్ డొమినియన్ తొలి రాయబారి శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ నేడు సోవియెట్ ప్రభుత్వ కార్యాలయానికి (క్రెమ్లిన్) వెళ్లి అచ్చట సోవియెట్ యూనియన్ అధ్యక్షుడు ఎమ్. నికొలై ష్వెర్నిక్‌కు తన పదవీ నియామకానికి సంబంధించిన అధికారపత్రాలను ప్రదర్శించింది.

సోవియెట్ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లినప్పుడు సలహాదారు మిస్టర్ ఎ. వి. పై, ప్రథమ కార్యదర్శి శ్రీ ప్రేమ్‌కిషన్, కల్చరల్ రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ హెచ్. హొసాల్, ఆమె అంతరంగిక కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరుగావున్న ఆమె కుమార్తె మిస్ చంద్రలేఖ పండిట్ ఆమెతో కూడా వున్నారు.

ఈ కార్యక్రమం పూర్తికావడానికి అరగంటసేపు పట్టింది. ఈ సందర్భంలో రష్యా తరపున సోవియెట్ డిప్యూటీ విదేశాంగమంత్రి ఎమ్. ఆంద్రేవిషిన్‌స్కీ, విదేశాంగ కార్యాలయం ప్రొటోకోల్ శాఖాధికారి ఎమ్. కొచెకాఫ్ ఈ సమావేశానికి హాజరైనారు.

ఆగస్టు 15 వ తేదీని తొలి ఉత్సవంగా భారత రాయబారి కార్యాలయంపై కొత్త ఇండియా పతాకం ప్రతిష్ఠించబడుతుంది. మెట్రోపోల్ హోటేల్‌లో భారత రాయబారి బసచేస్తున్న గది వరండాపై కూడా ఇండియా పతాకం ప్రతిష్ఠింపబడుతుంది. పతాక వందనం పూర్తి అయాక భారత జాతీయగీతం పాడబడుతుంది.

## రంగూన్‌లో సాయుధ సంఘర్షణలు

రంగూన్, ఆగస్టు 13—

గత 24 గంటలలోను రంగూన్‌లో అనేక సాయుధ సంఘర్షణలు జరిగాయని తెలుస్తున్నది. ఇంతవరకు ఎంతమంది గాయపడ్డారో ఇంకా తెలియలేదు.

మొదటి సంఘర్షణ ప్రభుత్వ కార్యాలయపు సింహద్వారంవద్ద జరిగింది: నలుగురు వ్యక్తులు సాయుధులై వచ్చి అక్కడ కాపలా వున్నవారిపై తుపాకులను కాల్చి పారిపోయారు.

కొంతసేపు పోయిన పిమ్మట ప్రభుత్వ కార్యాలయంవద్దనే మరొక పెద్ద సంఘర్షణ జరిగింది. తుపాకులతో కాల్చుకొన్న రెండు పక్షాలవారూ కాకీ సైనిక దుస్తులను ధరించి వున్నారని ఆ సమయంలో అక్కడవుండి చూచినవారు చెప్పారు.

ఇంతకుముందు స్టెన్ తుపాకులను ధరించిన ముగ్గురు వ్యక్తులు గతిమానం హత్యగావించబడిన జనరల్ ఆంగ్‌సాన్ భవనంలోకి చొరబడుకుని ప్రవేశించడానికి ప్రయత్నించారు. వారు భవన ద్వారంవద్ద కాపలావున్నవారిపై తుపాకులను కాల్చారు గాని, కావలావారు తిరిగి తుపాకులను కాల్చగా పారిపోయారు

నగరపు పొలిమేరలోవున్న ప్రజావాలంటీర్ దళ ప్రధాన కార్యాలయంవద్ద సాయుధ సంఘర్షణలు జరుగుతున్నవని బర్మాపత్రికలు ఇందుమించు రోజూ వార్తలను ప్రకటిస్తున్నవి.

## భావి బర్మా రక్షణ

### ఆంగ్లో-బర్మీస్ ప్రతినిధివర్గాల మధ్య సంభాషణలు ప్రారంభం

రంగూన్, ఆగస్టు 13—

బ్రిటిష్‌వారు వైదొలగి పోయినపిమ్మట బర్మా రక్షణ విధానాన్ని గురించి నిశ్చయించే నిమిత్తం నేడు రంగూన్‌లో బ్రిటన్, బర్మాప్రతినిధుల మధ్య చర్చలు ప్రారంభమైనాయి. ఈ చర్చలు అతిరహస్యంగా వుంచబడుతున్నవని ఒక బర్మా ప్రభుత్వాధికారి తెలియజేశారు.

ఈ సమావేశం మూడువారాలపాటు జరుగుతుందని తెలుస్తున్నది.

బ్రిటిష్ ప్రతినిధివర్గంలో బ్రిటిష్ భూ, విమాన నౌకాదళాలకు, యుద్ధ కార్యాలయానికి ప్రాతినిధ్యం వహించే ఎనమండుగురు సైనికాధికారులు సభ్యులుగా వున్నారు.

బర్మా ప్రతినిధివర్గానికి రక్షణశాఖసభ్యుడు కర్నల్ బోలెట్‌యా నాయకత్వం వహిస్తున్నారు. దీనిలో ఆర్థికమంత్రి యు టిన్‌టట్, హోంశాఖ మంత్రి యుక్యా న్యీన్, ఇంకా బర్మారక్షణ, విదేశాంగ శాఖాధికారులు సభ్యులుగా వున్నారు.

## బొంబాయి దినపత్రికల కార్మికుల సమ్మె

బొంబాయి, ఆగస్టు 13—

బొంబాయిలోని "బొంబాయి క్రానికల్", "బొంబాయి సమాచార్" "నేషనల్ స్టాండర్డ్" దిన పత్రికలలోని పనివారు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో బోనస్ అడిగగా ఇవ్వనందున సమ్మె చేశారు. అందువల్ల ఈ మూడు పత్రికలు నేడు వెలువడలేదు.

## ఖైదీల నిరాహారదీక్ష

మద్రాసు, ఆగస్టు 14—

కేసుల విచారణ జరగవలసి ఉన్న ఖైదీలు, మద్రాసు జైలులో నిర్బంధింపబడినవారిలో 180 మంది నేడు నిరాహారదీక్ష పూనారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో వీరినికూడా విడుదల చేయాలని కోరుతున్నారట. వారిని విడుదలచేయడానికి ఉత్తరువులు ఇంకా ప్రభుత్వంవద్దనుంచి రాలేదని జైళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గారు చెబుతున్నారు.

## మద్రాసుకు ఆంథొనీపిళ్ళై ఆగమనం

మద్రాసు, ఆగస్టు 14—

మద్రాసు లేబర్ యూనియన్ అధ్యక్షుడు ఆంథోనీపిళ్ళై నేటుదయం వెల్లూరునుంచి మద్రాసు వచ్చారు.

స్వాతంత్ర్య... ...లో నిరసన కూడా ప్రభుత్వంతో...


## భారతప్రశస్తి

స్త్రీల ఆరోగ్య భాగ్యానికి లోధ్ర

కేసరికుటీరం లిమిటెడ్, మద్రాస్

EASTERNS 394

ఒరిస్సా, నైజాము, ఆంధ్ర జిల్లాలు, తమిళనాడులకు ఏజంట్లు:

సీతారామ జనరల్ స్టోర్సు,

బర్హంపురం - సికింద్రాబాద్ - బెజవాడ - మధుర

NEO-VIT MALTED MILK

తల్లులకు, పిల్లలకు, దుర్బలురకు, వయోవృద్ధులకు, రోగగ్రస్తులకు, మొత్తంమీద ఆరోగ్యం పొందడానికి

ఇదేగాక

గర్భిణీ స్త్రీలకు స్తన్యమిచ్చి బిడ్డలను పోషించే స్త్రీలకు

Nevila's Milk-Food

చంటిపిల్లలకు మాతృస్తన్యంతో సమంగా ఉపకరించగల ఆరోగ్యవర్ధక ఆహారం.

నియో-విట్

లేబొరేటరీస్ లిమిటెడ్

9-బి, సహనగర్ రోడ్, కలకత్తా

నా దగ్గర దుర్గంధమా?



పెద్దవారిలో 76% మందికి దుర్గంధం వున్నది

10 మందిలో 7 గురికి కాల్‌గేట్ టూత్‌పౌడర్ దుర్వాసనను వెంటనే తొలగిస్తుందని శాస్త్ర పరీక్షవల్ల ఋజువైంది.

డబ్బును దాచుకోండి: ప్రఖ్యాతి వహించిన ఇతర మార్కులకంటె కాల్గేట్ పెద్దటిన్ను మరి 30 సార్లకు ఎక్కువవడంతావానికి సరిపోతుంది. మరీ పెద్ద టిన్ను 46 సార్లకు ఎక్కువ సరిపోతుంది. తక్కిన వాటికంటె వెల అధికం కాదు: చుట్టలు కాల్చేవారికి: కాల్గేట్ టూత్ పౌడర్ పొగాకు వాసన, పొగాకు మురికిపోవడానికి సుదలంగా పనిచేస్తుంది:

నేడే కాల్గేటును తెప్పించుకోండి.

COLGATE

CLEANS BREATH AS IT CLEANS TEETH

కాల్‌గేట్ టూత్ పౌడర్

కాల్‌గేటును నేడే తెప్పించుకోండి

# "అజ్ఞానం, దారిద్ర్యం తొలగినప్పుడే వాస్తవిక స్వాతంత్ర్యం"

## స్వతంత్ర భారతానికి విదేశాలలోని భారతీయుల జోహార్లు: అక్బర్ గుజాధర్ ప్రకటన

న్యూ ఢిల్లీ, ఆగస్టు 14—

న్యూ ఢిల్లీలో జరగనున్న స్వాతంత్ర్యోత్సవాలలో పాల్గొనడానికివచ్చిన మారిషస్ భారతీయుడు, మారిషస్ శాసనసభాసభ్యుడు అక్బర్ గుజాధర్ నేడు ఈ విధంగా ఒక ప్రకటన చేశారు:

"నేను జన్మించింది ఒక వలసరాజ్యంలోనే అయినప్పటికీ భారతప్రజానీకం జరుపుకొంటున్న స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంలో సంతోషంతో పాల్గొంటున్నాను.

"నా మాతృభూమికి స్వాతంత్ర్యం సిద్ధించిన మహత్తర సంఘటన ప్రపంచశాంతి సౌభాగ్యాలకే అతి ముఖ్యమైనదని, నేను అభిప్రాయపడుతున్నాను. ఇది నా వ్యక్తిగతమైన అభిప్రాయం. విదేశాలలో నివసిస్తున్న 40 లక్షలమంది [illegible] మనోగతమే కాగలదని నేను విశ్వసిస్తున్నాను.

"ప్రపంచంలోని ఏ ప్రాంతంలోగల ప్రజలకు న్యాయం సమానత్వం నిరాకరించబడినప్పటికీ ఇండియా వాటి తరఫున పూనుకొని ఆందోళన చెయ్యగలదని ఈ మహత్తర రాజకీయ సంఘటన నిరూపిస్తున్నది.

"ఈ నవభారత వర్షోదయంతో అనేక ప్రబల సమస్యలు ఉత్పన్నమైనవి. తాము నివసిస్తున్న దేశాల ప్రయోజనాలకు, బాధ్యతలకు అనుగుణంగా జీవించడం అవసరమైనప్పటికీ రిపబ్లిక్ స్థాపన మూలంగా న్యాయరీత్యా తమ ప్రతిపత్తిలో మార్పు సంభవించగలదు కనక విదేశాలలోని భారతీయులు తమ మాతృదేశ గౌరవ ప్రతిష్ఠల పరిరక్షణకోసం బద్ధ కంకణులై వుండగలరు.

"ప్రస్తుత నాయకుల అధ్వర్యాన ఇండియా, ప్రపంచ పౌరులుగా మేము సంపూర్ణ పురోభివృద్ధినందుకొనడానికి తోడ్పడగలదని నేను విశ్వసిస్తున్నాను. విదేశాలలోని 40 లక్షల మంది భారతీయుల తరఫున ఈ మహోత్సవ తరుణంలో నేనుస్వాతంత్ర్య నివాళుల నర్పిస్తున్నాను."

## "మన బాధ్యత గురుతరం"

### చెన్నరాష్ట్ర ప్రజలకు ప్రధాని స్వాతంత్ర్య దినోత్సవ సందేశం

మద్రాసు, ఆగస్టు 15—

"విదేశ పరిపాలకులను తొలగించి, రాజకీయ స్వాతంత్ర్యంకోసం సమరం సాగించడమే ఇంతవరకు మనం జరిపిన కార్యక్రమం. ఇప్పుడు స్వాతంత్ర్యం సిద్ధించింది గనుక, మనం మన దృక్పథాన్ని సంపూర్తిగా మార్చుకొని, మన ప్రజానీకం సామాజిక, ఆర్థిక, విద్యారంగాలలో సర్వతోముఖ వికాసం పొందడానికి ప్రాతిపదికగా దేశ పరిపాలన కళలో సుశిక్షితులం కావాలి" అని మద్రాసు ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామి రెడ్డియార్ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో చేసిన బ్రాడ్‌కాస్ట్ ప్రసంగంలో ఉద్ఘాటించాడు.

"దారిద్ర్యం, అజ్ఞానం దేశంనుంచి మటుమాయమైన నాడే మనకు నిజమైన స్వాతంత్ర్యం. బలవంతులు బలహీనులను అణచరాదు సరికదా, జీవితంలో సర్వపథాలలోను వారికి అభ్యున్నతి కలిగించాలి" అని అన్నాడు కూడా.

ప్రధాని ఇంకా ఇలా అన్నాడు:— "భారత దేశ పరిపాలనాధికారం భారతీయుల హస్తగతమయ్యే ఈ చరిత్రాత్మక సమయంలో నా రాష్ట్రప్రజలను నేను అభివందిస్తున్నాను. అహింసా రాజమార్గంలో స్వాతంత్ర్య సంసిద్ధి వైపు నడిపించిన మన మహానాయకుడు గాంధీజీని ఈ సందర్భంలో మనం జోహార్లు అర్పించాలి. మాతృదేశ దాస్యవిముక్తికోసం ప్రాణాలు బలియిచ్చిన వీరులకు, దేశస్వాతంత్ర్యంకోసం సర్వస్వం ధారపోసిన లక్షలకొలది త్యాగమూర్తులకు జోహార్లు అర్పిద్దాం.

"భారతదేశం స్వతంత్రంగా వున్నరోజులు, దాస్యశృంఖలాలకు కట్టుబడవలసిన పరిస్థితులు నాకు జ్ఞాపకం వస్తున్నవి. మనలో ఐకమత్యం లేకపోవడం, కొందరి విశ్వాసఘాతుకత మొట్టమొదట విదేశీయుల ముట్టడికి అవకాశం కలిగించాయి. జయచంద్, పృథ్వీరాజుల కథ, మహారాష్ట్ర సామ్రాజ్యపతనగాథ పరిశీలించండి.

#### ప్రథమ భారత స్వాతంత్ర్యసమరం

"1857 లో జరిగిన ప్రథమ భారతస్వాతంత్ర్య సమరం ఎంతో ధైర్యసాహసాలతో కొనసాగింది. అపార జననష్టం కలిగింది. ఆ సమరం దురదృష్టవశాత్తు విఫలమైంది. ప్రజల హృదయాలలో నిరాశ ఆవరించింది. అప్పుడు వెలిగించిన స్వాతంత్ర్య సమర దీపకళిక కొంచెం కొడికట్టిందేకాని ఆరిపోలేదు. ఆ దీపం సురల 28 ఏండ్లక్రింద వెలుగసాగింది. ప్రజలు మేల్కొన్నారు. స్వాతంత్ర్యం గురించి మరల ఆలోచించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పతాకచ్ఛాయలో తమ బలాన్ని కూడగట్టుకొన్నారు. సమరం ప్రారంభించారు. కాంగ్రెస్ మొదట వినయంతో ఉద్యమం మొదలుపెట్టింది. కాని క్రమంగా దాని పట్టుదల హెచ్చింది. ఆ కాంగ్రెసే నేడు స్వాతంత్ర్యం సంపాదించింది.

"గాంధీజీ సహాయనిరాకరణ మహోద్యమాన్ని ప్రారంభించారు. 1930, 32 లలో జరిగిన శాసనోల్లంఘనోద్యమం ప్రజలకు అదివరకు లేనిమహత్తరశక్తిని చేకూర్చింది.

#### "క్విట్టిండియా" నినాదం

"1942 ఆగస్టు నాటికి స్వాతంత్ర్యోద్యమం పరాకాష్ఠకు వచ్చింది. గాంధీజీ "క్విట్టిండియా" నినాదాన్ని ఎలుగెత్తి చాటారు. అదే ఆగస్టుమాసంలోనే ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించడం ఎంతైనా సమంజసం. మన మెన్నో కష్టాలు పొందాము. మనలో ఎందరో సర్వస్వమూ పోగొట్టుకున్నారు. తక్కినదేశాల ఉద్యమాలతో పరిపోలిస్తే మనం సాగించిన ఉద్యమం తక్కువ కావచ్చు. మనకు కలిగిన ధన ప్రాణ నష్టం కొంచమే కావచ్చు. గాంధీజీ అహింసా సిద్ధాంతానికి ధన్యవాదాలు. మనం విద్వేషభావ మేమీలేకుండా స్వతంత్ర సంగ్రామం జరిపాం.

#### మన కర్తవ్యం

"మనం సంపాదించుకొన్న స్వాతంత్ర్యం నిలుపుకోవాలంటే, మన దేశ విషయాలను నిర్వహించడానికి అవసరమైన సమర్థతను చేకూర్చుకోవాలి. మన దేశానికి ఎంతో సాధనసంపత్తి కలదు. కాని, ప్రస్తుతంమాత్రం ఇండియా ప్రపంచంలో దరిద్రాతిదరిద్రదేశం. మన దేశంలో ప్రధాన పరిశ్రమ వ్యవసాయమే. అయినప్పటికీ, తినతిండిలేక కష్టపడుతున్నాము. కట్ట గుడ్డలేదు. దిగుమతులపై ఆధారపడవలసివుంది. దేశంలోని సాధన సంపత్తిని ఉపయోగించుకొని దేశాన్ని స్వయంపోషకంగా చేసినప్పుడే మనం సంపాదించిన స్వాతంత్ర్యం ఫలించగలదు.

#### భావి కార్యక్రమం

"విదేశ పరిపాలకులను తొలగించి, రాజకీయ స్వాతంత్ర్య సంపాదనకోసం సమరం సాగించడమే ఇంతవరకు మనం జరిపిన కార్యక్రమం. విదేశ పరిపాలకులను తొలగించడంతో, మన దేశ పురోభివృద్ధి కంటకాలు తొలగించబడినట్లు మనం గ్రహించాలి. ప్రస్తుతం స్వాతంత్ర్యం సిద్ధించింది గనుక, మన దృక్పథాన్ని మార్చుకొని, దేశంలోని ప్రజలు ఆర్థిక [illegible] విద్యారంగాలలో సర్వతోముఖంగా అభివృద్ధి పొందడానికి అనువుగా దేశరక్షణ కార్యక్రమంలో సుశిక్షితులు కావాలి. సామాన్య ప్రజానీకానికి తినతిండి, కట్ట బట్ట, ఉండడానికి ఇల్లు లభించేవరకూ, రాజకీయ స్వాతంత్ర్యం సిద్ధించినా, దారిద్ర్యము, అజ్ఞానమూ దేశంనుంచి [illegible] నప్పుడే నిజమైనస్వాతంత్ర్యం [illegible]

"[illegible] ఆరాటం వ్యాపించింది. భారతపీడితజనపరిత్రాణం దేశంలోని సాధనసంపత్తిలో ప్రతిఫలిస్తున్నది. కాగా, ప్రతిభారతీయుడు దేశ సేవకు ఆత్మార్పణంచేసి, ప్రపంచదేశాలలో మన దేశం ఉత్తమస్థానం పొందేటట్టు పాటుపడాలి. మద్రాసు ప్రభుత్వోద్యోగులు తమ శక్తిసామర్థ్యాలకు ప్రసిద్ధిపొందినవారే కావచ్చు. కాని, స్వాతంత్ర్య సమయంలో వారి బాధ్యత మరింత హెచ్చింది. వారు తమను ప్రజాసేవకులుగా భావించి ఇతోధిక శ్రద్ధాభక్తులతో తమ కర్తవ్యాన్ని నిర్వహించాలని కోరుతున్నాను. ద్రోహులను తొలగించడంకూడా వారి పని. ప్రజలు అశ్రద్ధవహించక, స్వతంత్ర దేశప్రజలుగా తమ గురుతర బాధ్యతను, కర్తవ్యాన్ని గుర్తించి భారతదేశ సాంఘిక, ఆర్థిక, ఆధ్యాత్మిక పునరుద్ధరణకు పూనుకోవాలని కోరుతున్నాను.

#### ఆహార పరిస్థితి

"ఈ సందర్భంలో రాష్ట్రంలోని ఆహార పరిస్థితిని ప్రస్తావించడం అసమంజసం కాదనుకుంటాను. రాష్ట్రంలో ఆహారపరిస్థితి విపరీతంగా పరిణమించింది. ప్రతి రైతు తనవద్ద అదనంగా వున్న ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభుత్వానికి అప్పగించడానికి ముందంజ వేస్తే తప్ప, కష్టాన్ని గట్టెక్కడం సంభవంకాదు. కాగా, మన రాష్ట్రంలోని ప్రతివారూ స్వాతంత్ర్య సంప్రాప్తి ముహూర్తంలో యజ్ఞంగా భావించి తనవద్ద అదనంగావున్న ఆహారధాన్యాలను అప్పగించాలని కోరుతున్నాను.

"మనం సాధించిన స్వాతంత్ర్యాన్ని మానవ కల్యాణంకోసం ధైర్యంతోను, దూరదృష్టితోను, వివేకంతోను ఉపయోగించుకొనే శక్తిని మనకు ఇవ్వాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.''

## "పాత వ్యవస్థ నశించి, మహోజ్జ్వల తన వ్యవస్థ ఏర్పడాలి": యు.పి. ప్రధాని పండిట్ పంత్ సందేశం

లక్నో, ఆగస్టు 14—

"భారతదేశ కల్లోలిత పరిస్థితిలో భారతదేశం పునర్జీవించినది. నేడు మనం నవశకోదయాన్ని పరిగణిస్తున్నాం. ప్రతివిషయంలోను ఇప్పుడు మార్పు జరగాలి. ఆ మార్పు మేలొనగూర్పగలిగివుండాలి. పాత వ్యవస్థ నశించాలి. తత్స్థానే అంతకంటె మహోజ్జ్వలమైన నూతన వ్యవస్థ ఉదయించాలి." అని సంయుక్తరాష్ట్ర ప్రభుత్వప్రధాని పండిట్ గోవిందవల్లభపంత్ స్వాతంత్ర్యోదయమైన తరుణంలో స్వతంత్రభారత ప్రజానీకానికి ఒక సందేశాన్ని అందజేశారు.

పండిట్ పంత్ ఇంకా ఇలా అన్నారు:—

"స్వాతంత్ర్యం ఇంతకాలం మనకు ఒక స్వప్నం. ఇప్పుడది యదార్థమయింది. స్వతంత్ర ఇండియన్ యూనియన్ రాజ్యానికి మిమ్ము అందరను ఆహ్వానిస్తున్నాను. విదేశ పరిపాలకులపై మనము సాగించిన సమరం ముగిసింది. దేశంలోని ప్రతికోటి ప్రజల జీవితాలు పునరుజ్జీవనం పొంది, మహోత్సాహ సంభరితం కావడానికి వీలుగా దేశంలోని సర్వశక్తి సంపదలను మనం సమీకరించి కృషి చెయ్యవలసివుంది.

"తమ మహత్తరసేవ మూలంగా, తమ వీరోచిత కృత్యాలకారణంగా మనకు ఈ విజయాన్ని ఘటించిన ధీరులకు, వీరాంగనలకు, బాలబాలికలకు మనఃపూర్వకమైన కృతజ్ఞతను వెలిబుచ్చుతున్నాం,

ఏ మహనీయుని పవిత్రచరిత్రుని నాయకత్వాన దేశం విదేశీపారతంత్ర్య శృంఖలాలనుంచి విముక్తి పొందినదో ఆయన భారతజాతి పిత గాంధి మహాత్ముడు ఇంకా మనమధ్యవుండడం బ్రహ్మానందాన్ని కలిగిస్తున్నది. గాంధీజీ స్వతంత్రభారత నిర్మాత. భారత ప్రజలు భావికాలాన తాము నిర్వహించదగు బాధ్యతల నిర్వహణలోకూడా గాంధీజీ సలహాలను స్వీకరించడానికే ఎదురు తెన్నులు చూస్తూవుండగలరు."

సంయుక్త రాష్ట్రాలలోని మెజారిటీ హిందువుల తరఫున మాట్లాడుతూ రాష్ట్రంలోని మైనారిటీలకు సంపూర్ణ రక్షణ ఇవ్వబడగలదని, న్యాయం, జరగగలదని పండిట్ పంత్ హామీ ఇచ్చారు.

"రాష్ట్రంలోని సమస్త ప్రజలకు సమాన హక్కులు, సమానావకాశాలు జాతి మత విచక్షణ లేకుండా లభించగలవు" అని చెప్పి, పండిట్ పంత్ ఇలా అన్నారు:

"సభ్యత పెంపొందిన సాంఘిక వ్యవస్థలో ప్రతి పౌరుడు తన జీవితానికి, స్వాతంత్ర్యానికి, ఆస్తి పాస్తులకు, విజ్ఞాన సంస్కృతికి ప్రభుత్వం పైనే ఆధారపడతాడు. ఆ పౌరుని అభ్యున్నతి ప్రభుత్వ బలంపైన ఆధారపడివుంటుంది.

"పౌరులు అనుభవించదగు హక్కులన్నీ ప్రభుత్వంపట్ల అతడు చూపదగు విశ్వాసంపైనే ముఖ్యంగా ఆధారపడి వుంటాయి.

"ఇదివరలో ప్రభుత్వం కొలువులో వున్నవారు గొప్ప చిక్కులలో పడి వుండేవారు. స్వదేశం, విదేశ పరిపాలకులు—వీరిలో ఎవరిపట్ల విశ్వాసం కలిగి మెలగడమా అనే సందిగ్ధ స్థితిలో వారుండేవారు. ఆ పరిస్థితి ఇప్పుడు తొలగిపోయింది. ప్రజలకు, వారి ప్రతినిధులపట్ల అసంతృప్తులు మానాలకు ఇక అవకాశంలేదు. వీరు ప్రజాహితాన్ని ఆకాంక్షించి, తదనుగుణంగా కృషి చేస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొనడానికేగాక, తాము అభివృద్ధిలోకి రాగల అవకాశంకూడా లభించింది."

## లార్డ్ మౌంట్‌బాటెన్‌కు చాంగ్-కై-షెక్ సందేశం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 14—

ఇండియా గవర్నర్ జనరల్ లార్డ్ మౌంట్‌బాటెన్‌కు చైనా రిపబ్లిక్ అధ్యక్షుడు చాంగ్-కై-షెక్ ఈ విధంగా ఒక సందేశం పంపారు:

"ఈ సమస్యా పరిష్కారానికై మీరు చేసిన [illegible] ఫలించిన ఈ పవిత్ర సమయంలో మీరు [illegible] విజయానికి నా అభినందనలు. [illegible] ఇండియా సర్వతోముఖంగా పురోభివృద్ధి [illegible] సర్వసౌఖ్యప్రదాయిని కాగలదని ఆశిస్తున్నాను."

చైనా రిపబ్లిక్ అధ్యక్షునికి లార్డ్ మౌంట్‌బాటెన్ ఇలా సమాధాన మిచ్చారు.

"మీరు పంపిన అభినందన సందేశానికి, శుభాకాంక్షలకు ధన్యవాదాలు. భారతదేశం చిరకాల వాంఛితమైన స్వాతంత్ర్యాన్ని సముపార్జించుకోవడంలో నేను సహాయం చేయగలిగినందుకు చాలా సంతసిస్తున్నాను. నేటితో భారతదేశంలో ప్రారంభం కానున్న నవశకంలో ప్రాచీనకాలంనుంచి ఇండియా, చైనాల మధ్యవున్న సంబంధ బాంధవ్యాలు వృద్ధిపొంది ఈ రెండు దేశాలమధ్య సమైక్యత ఏర్పడ్డమేగాక ప్రపంచ శాంతికి, పురోభివృద్ధికి ఈ రెండు దేశాలు కృషి చేయగలవని నేను విశ్వసిస్తున్నాను. నా ధన్యవాదాలు అందుకొండి."

## నేటాలులో స్వాతంత్ర్య దినోత్సవాలు

### కాంగ్రెస్‌వారిలో కలతలు?

పీటర్ మరిట్జ్‌బర్గ్, ఆగస్టు 13—

నేటాలులో స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపుకొడానికి కొన్ని వివాదాలు జరిగినట్లు నేటాలు రాష్ట్రప్రభుత్వంవారు చేసిన ప్రకటననుబట్టి తెలుస్తున్నది.

నేటాలులోని హిందువులలో జాతీయ కాంగ్రెసుకు చెందినవారికిన్నీ, స్వాతంత్ర్య దినోత్సవాలు జరపడానికి ఏర్పడిన కమిటీవారికిని మధ్య వివాదాలు సంభవించినవట. అదీ కాక నేటాలు ముస్లిములు ఈ వుత్సవాలు ఆగస్టు 24 వ తేదీన జరపాలని పట్టు బట్టారట.

పరిస్థితి ఇలా ఉండగా నేటాలులోని పాఠశాలలకు 15 వ తేదీన సెలవు ఇవ్వాలని హిందువులు కోరారట. ముస్లింలు సెలవు ఇవ్వటానికి వీలు లేదన్నారట. అప్పుడు పాఠశాలలకు సెలవు ఇవ్వకూడదని అప్పటి పరిపాలకులు నిర్ణయిస్తూ, హిందూబాలురు ఆ నాడు పాఠశాలలకు రాకపోయినా పరవాలేదనికూడా అధికారులు చెప్పారట. అధికారుల నిర్ణయాన్ని విమర్శిస్తూ నేటాల్ జాతీయ కాంగ్రెస్‌వారు కూడా నేడొక ప్రకటన చేశారు.

## ఒరిస్సా ముస్లిములు: స్వాతంత్ర్యోత్సవంపట్ల అమితోత్సాహం

(మన విలేఖరి)

కటక్, ఆగస్టు 13—

ఒరిస్సా ముస్లిములు స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. జాతీయ పతాకాలను అమ్మేవారిలో ఎక్కువగా ముస్లిములే కనిపిస్తున్నారు. [illegible] జాతీయపతాకాలు [illegible] కట్టుకునేవారే వాటిని [illegible] యూనియన్‌జాక్ [illegible] జాతీయపతాక ఎగురుచున్నది. [illegible] పతాకలు గుట్టలు గుట్టలుగా కనిపిస్తున్నవి. వాటిని [illegible] మండల ప్రధాన నగరాలకు పంపుతారట.

## బెలియాఘాట్‌లో హిందూ, ముస్లిం సఖ్యం

### మహాత్ముని స్వయం పరిశీలన

కలకత్తా, ఆగస్టు 14—

[illegible] మిస్టర్ యస్. యం. ఉస్మాన్, డాక్టర్ [illegible] ఉన్నారు.

## "స్వాతంత్ర్యాన్ని సంఘక్షేమంకోసం వినియోగించాలి"

### గవర్నర్ హితోపదేశం

మద్రాసు, ఆగస్టు 15—

స్వాతంత్ర్యదిన సందర్భంలో మద్రాసు గవర్నరు మద్రాసు ప్రజలకు క్రింది విధంగా సందేశం పంపాడు:—

"ఈ చరిత్రాత్మక దినంలో నేను, నా సహధర్మచారిణి రాష్ట్రంలోని యావన్మందికీ అభినందనలను, శుభాకాంక్షలను అందజేస్తున్నాము. నన్నే మరల మద్రాసు గవర్నరుగా నియమించినందుకు అభినందించిన మిత్రులకు కూడా మా ధన్యవాదాలు. నూతనంగా సాధించిన స్వాతంత్ర్యాన్ని సర్వవిధాలా అనుభవయోగ్యం కావడానికి కాయకష్టులా సహకరిస్తానని హామీ యిస్తున్నాను.

"నేడు భారతేతిహాసంలో మహత్తరదినం. ఎన్నో సంవత్సరాలుగా కొనసాగిస్తున్న స్వాతంత్ర్యోద్యమానికి నేడు పరాకాష్ఠ. బ్రిటిష్‌ప్రభుత్వ దర్యకు ప్రపంచ రాజకీయచరిత్రలో అద్వితీయ స్థానం కలిగించినదినంకూడా నేడే. భారతీయులు బ్రిటిష్‌వారు ఇద్దరూకూడా గర్వించదగిన సమయం నేడే. నేడు జరిగిన పరిష్కారం పలువురికి సంతృప్తికరం కాకపోవచ్చు. కాని, ఇంతకంటె సముచిత పరిష్కారం వుండబోదని నా దృఢ విశ్వాసం. కల్లోలం ఏ మాత్రమూ జరగకుండా ఈలాంటి పరిష్కారం జరిగినందుకు భగవంతుని మనం ప్రార్థించాలి.

#### మన భవిష్యత్తు

"ఈ శుభముహూర్తంలో మనం జాగ్రతగా పరిశీలించవలసిన అవసరం కలదు. భారతదేశం స్వాతంత్ర్యం పొందింది. స్వాతంత్ర్యమంటే ఏమిటి? స్వతంత్రంగా మనం చేయవలసిందేమిటి? భారతదేశాన్ని మంచిగానన్నా చెడ్డగానన్నా చేయగలం, అనే వాస్తవాన్ని మనం గుర్తించడం ముఖ్యమనుకుంటాను. అన్యాయ లాభాలు సంపాదించే వారికైతేనేమి, బ్లాక్ మార్కెట్‌దార్లకైతేనేమి, సమస్యలు ఎగవేసేవారికైతేనేమి, ఇండియాను మనం స్వార్థతుల్యంగా చేయవచ్చు. కీర్తిప్రతిష్ఠలను మరింత కష్టాలపాలు చేయవచ్చు. లంచగొండితనాన్ని ఇతోధికంగా హెచ్చుచేయవచ్చు. మన ధనాన్ని వృథాగా ఖర్చుపెట్టి దేశాన్ని దివాలా తీయించవచ్చు. అలా కాకుండా, శాంతిభద్రతలను కాపాడి, సంఘద్రోహులపై [illegible] పరచుకోవచ్చు. స్వాతంత్ర్య మంటే ఇదే. మనం మనదేశాన్ని ఏ విధంగానైనా చేయగలం. కాగా, స్వాతంత్ర్యం కేవలం శుభాశీర్వాద స్వరూప మని మనం భావించరాదు. స్వాతంత్ర్యాన్ని మన సంఘక్షేమం కోసం, హక్కులకోసమూ, సౌకర్యాలకోసం పట్టుదల చూపక, బాధ్యతను కర్తవ్యాన్ని నిర్వహించినప్పుడే స్వాతంత్ర్యం వర్ధిల్లగలదు.

"పరిపాలనలో కష్టాలు తొలగిపోయాయని అనుకోడం పొరపాటు. నాకున్న చిరకాలానుభవాన్నిబట్టి పరిపాలనలో చిక్కులు వుండగలవనే చెప్పగలను. సత్యానికి ఏదీ దూరంలో వుండదు. మనకు నేడు ఎదుర్కొంటున్న సమస్యలు అనేకం, అతి క్లిష్టమైనవికూడా. మన ప్రభుత్వం ఎంత సమర్థత కలిగినదైనాసరే ఆ సమస్యలను సులభంగాను, శీఘ్రంగాను పరిష్కరించడం సాధ్యంకాదు.

మనకు విజయాన్ని సాధించగల వాస్తవాలను గుర్తించడం అతి ముఖ్యం. దేశ శాశ్వతాభివృద్ధియితేనేమి, గౌరవ ప్రతిపత్తులైతేనేమి, అధికార ప్రాభవమైతేనేమి, భౌగోళికస్థితి, జనాభా, శీతోష్ణస్థితి, ఐశ్వర్యం, ప్రకృతి సంపత్తి మొదలైన వాటిపై ఆధారపడి వుండగలవని పలువురు అంటున్నారు. ఈ విషయాలలో ఒకదేశంకంటె మరొకదేశం మేలుగా వుంటుంది కాని, ఒకదేశానికి, మరొక దేశానికి గల భేదాన్ని స్పష్టపరిచే వాస్తవ విషయ మేమిటంటే జాతి స్వభావమేనని నామట్టుకు నేను చెప్పగలను. నేను దీనిని నిర్వచించలేను. భారతదేశం వివేకంతో పరిపాలన సాగించగలదా? లేదా, ప్రపంచ రాజ్యాలలో భారతదేశం ఉత్తమ స్థానాన్ని పొందగలదా? లేదా, అనేదానికి ఈ "జాతి స్వభావమే'' కారణం కాగలదు. దేశాన్ని మహోన్నత పదవిని పొందించగల శక్తి మనలోనే వుంది. మనం మన వ్యక్తిగత [illegible] లను, ఉద్దేశాలను, స్వలాభాలను తొలగదోసేటట్టయితే దేశ క్షేమమే వీటన్నిటికంటే ముఖ్యమని భావించి పనిచేసేటట్టయితే,— నినాదాలు చేయడం కాదు, పనిచేయడం — ఒకదాన్నే కాదు, అన్నిటినీ మనం సాధించగలం. కష్టాలకు భయపడక, మనలోను, మన దేశంలోను సంపూర్ణ విశ్వాసంతో మనం కర్తవ్య నిర్వహణకు పూనుకుంటే మన అభివృద్ధిని ప్రపంచంలో ఎవ్వరూ అడ్డగించలేరు

విద్వేషాలకు, వివాదాలకు కారణమైన పాత సంగతులను మరచిపోదాం. సాహసోత్సాహాలతోను, ఆశతోను మనం ముందంజవేద్దాం. [illegible] సుమా: విజయానికి అర్హులం గనుక విజయం పొందగలం."

జై హింద్!

## తిరుచునాపల్లి జెయిలునుంచి విడుదల

### డిటెన్యూలుసహా 785 మంది

తిరుచునాపల్లి, ఆగస్టు 14—

తిరుచునాపల్లి సెంట్రల్ జెయిలునుంచి ప్రభుత్వం ఉత్తరువుల ప్రకారం స్వాతంత్ర్యోత్సవ సందర్భంగా 785 మంది ఖైదీల విడుదల చేయబడ్డారు. మరికొందరను నేడు సాయంత్రానికి విడుదల చేయవచ్చు.

80 మంది మద్యనిషేధ చట్టాన్ని ఉల్లంఘించిన వారు విడుదల చేయబడినవారిలో ఉన్నారు. ఇద్దరి మరణశిక్ష ద్వీపాంతరవాసంగా మార్చబడింది. విడుదల చేయబడినవారు అప్పుడే స్వస్థలాలకు వెళ్లారు.

#### డిటెన్యూల విడుదల

తిరుచునాపల్లి జెయిలునుంచి విడుదల చేయబడ్డవారిలో ముగ్గురు డిటెన్యూలుకూడా ఉన్నారు. వారు కె. అనందన్ నంబియార్ (యం.యల్.ఏ.) ఏ. భాను, ఇస్మేల్‌ఖాన్ గారలు. విడుదల అయిన వారు తమ ఊళ్ళకు పోవడానికి రైల్వే సౌకర్యాలు చేయబడుతవి.

## మధురకమ్యూనిస్టు కుట్రకేసు

### 29 మంది ముద్దాయిలలో 12 మంది విడుదల

మదుర, ఆగస్టు 14—

మధుర కమ్యూనిస్టు కుట్రకేసులో స్పెషల్ మేజిస్ట్రేటు నేడు తీర్పుచెబుతూ 12 మంది ముద్దాయిలను చార్జి చేయకుండా విడుదల చేశారు. వీరిలో పి. రామమూర్తి, శ్రీ. టి. కే. తంగమణి గారలున్నారు.

## ఐ. యన్. ఏ. ఖైదీల విడుదల

పెషావర్, ఆగస్టు 13—

కొన్ని తరగతుల ఖైదీలను విడుదల చేసే సందర్భంలో ఐ. యన్. ఏ. ఖైదీలు కాప్టెన్ బుర్హనుద్దీన్, కాప్టెన్ అబ్దుల్ రషీద్ గారలను ఆగస్టు 15 వ తేదీ విడుదలచేస్తారని తెలుస్తుంది.

## ఎస్. ఎస్. ఎల్. సి. పేపర్ల అపహరణ కేసు

### ముద్దాయిలు నిర్దోషులని విడుదల

మద్రాసు, ఆగస్టు 14—

ఎస్. ఎస్. ఎల్. సి. ఇంటర్, బి. ఏ. పరీక్షపత్రాలను దొంగిలించి వెల్లడిచేశారనే నేరారోపణపై చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు మిస్టర్ యస్. యం. హసన్ కోర్టులో విచారింపబడిన ముద్దాయిలు కే. రాజగోపాల్ నాయుడు, చెల్లయ్య అనే వారి నిర్దోషులని విడుదలజేస్తూ మేజిస్ట్రేటు నేడు తీర్పు చెప్పారు.

"ఈ నేరాలు ముద్దాయిలు చేసినట్టు ప్రాసిక్యూషన్ నిర్దుష్టంగా రుజువుచేయలేదు. అందుచేత సంశయాస్పదంగా ఉన్నప్పుడు ఆ లాభాన్ని ముద్దాయిలే పొందదగునని వారిని విడుదలచేస్తున్నాను" అని మేజిస్ట్రేటు ఉత్తరువులో తెలియజేశారు.

ఈ కేసులో స్వాధీనంచేసుకొన్న వస్తువులను వారివి వారికీయవలెనని, రెండోముద్దాయి చెల్లయ్య వద్దనుంచి పట్టుకున్న 300/. రూపాయలు ఆయనకు తిరిగి ఈయవలెనని కూడా మేజిస్ట్రేటు ఉత్తరువు చేశారు.





బిటా కేఫిన్
(తలనొప్పి బిళ్లలు)
తలనొప్పి, పంటినొప్పి, కాళ్లనొప్పి, నిద్రలేకుండుట, కీళ్లనొప్పులు, మలేరియా, ఫ్లూ జ్వరము నొప్పులు, అలసట, వగైరా అన్నిటికి గ్యారంటీగా పనిచేయును. వాడుకొను విధము పొట్లములో నుండును.
పొట్లం 8 బిళ్లలు 1 అణా

బిటాలాక్స్
(చాకలెట్ భేది బిళ్లలు)
సుఖవిరేచనము కలిగించి మలబద్ధమును పోగొట్టి మంచి జీర్ణశక్తి ఇచ్చును.
పొట్లం 8 బిళ్లలు 1 అణా
అన్ని మందుల షాపుల్లోను లభ్యమగును.
Stockists: Messrs. DADHA & Co. P. T. Madras
తయారు చేయువారు:
BOMBAY TABLET MFG., CO., P.O. Box 2092, BOMBAY-2.

స్వాతంత్ర్యం! జై హింద్!! స్వాతంత్ర్యం!!
ఈ స్వాతంత్ర్య దినోత్సవంనాడు ఆరాధనయోగ్యమైన
శక్తి మార్క్
కర్పూరంతో సర్వశక్తిసంపన్నుడైన పరమేశ్వరుని ఆరాధించండి
ఉత్పత్తిదారులు:
బొంబాయి ట్రేడింగ్ కంపెనీ, 3/518, హైరోడ్, మద్రాసు-1

స్టానిస్ట్రీయు కోల్డుక్రీమ్ వానిషింగ్ క్రీమ్
దేశములో దిగుమతి అయ్యే మిక్కిలి మేలైన చమురులనుండి, సుప్రసిద్ధులైన ఒక డాక్టరుగారి తయారీ పద్ధతి ప్రకారం చేయబడింది.



స్టానిస్ట్రీయు కోల్డుక్రీమ్ నిద్రపోవుటకు ముందు ముఖానికి రాసుకుంటే, చర్మము శుభ్రపడుతుంది, ముడతలు పోతాయి, ముఖం యౌవన కళకాంతులతో ప్రకాశిస్తుంది.
స్టానిస్ట్రీయు వానిషింగ్ క్రీమ్ చర్మానికి ఇది మంచి ఆహారంగా ఉపయోగపడడమే కాకుండా, దానికి ఫేస్‌పౌడర్ చక్కగా అతుక్కునేటట్లు చేస్తుంది.
అందముకొరకై, ఈ రెండూ, నిర్మల వస్తువులను ఉత్తమ జనులందరూ బుడ్డి ఒకటికి రూ. 1 అ 8 లకు అన్ని స్టోర్లలోను, కెమిస్టుల షాపులలోను కొనుచున్నారు.
[illegible] అండ్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా బాంబే మద్రాసు [illegible]

ఆంధ్రా రహట్
60 అడుగుల లోతువరకు బావులలోనుంచి నీరు తోడును



బలిష్ఠమైన పనిముట్లు
హెచ్చు మన్నిక
తక్కువ పనితనము
ఖర్చులేని నడక
సతతమైన ధర

నారింజ, పసుపు, పొగాకు తోటలకు యెంతలోతు బావులనుంచి అయినను నీరు తోడవచ్చును. రెండెడ్లుగాని, రెండు దున్నపోతులతో నైనను మూడుమోటల నీరు కడుసులభముగా తోడవచ్చును. సామానులు యావత్తు బలిష్ఠమైన స్టీలు యాంగ్లెస్సుతోను, షాఫ్టింగులతోను తయారు అయినవి.
వివరములకు వ్రాయుడు:
డైమండ్ మెషినరీ మాన్యుఫ్యాక్చరింగ్ వర్క్సు
పట్టాదారులు:
ఆంధ్రా యిండస్ట్రియల్ సిండికేట్
ఇంజనీర్సు - - - బెజవాడ

రవిచన్నిరా మార్కు



మీనంపాళయము ముక్క పొగాకు
కారము, వాసన, గుణము
వీటిలో కూడిన పొగాకును ఉపయోగించండి
యేజెంట్లు కావలెను:-
P.R. నటరాజ కవుండర్,
పొగాకు వ్యాపారం . . . . గోబిశెట్టి పాళయం.

## "స్వాతంత్ర్య సమరంలో ప్రథమ ఘట్టం ముగిసింది"

### మౌలానా అబుల్ కలాం అజాద్

"మనజాతీయ సమరంలో ప్రథమఘట్టం జయప్రదంగా ముగిసింది. మనం స్వాతంత్ర్యాన్ని సాధించాము మనజాతి యావత్తు సంపూర్ణ సహకారం, సంఘీభావం, అచంచలదీక్ష ప్రదర్శించి వుండకపోయినట్లయితే ఇది మనకు సాధ్యమై వుండేది కాదు. మన సమరపు ద్వితీయఘట్టమైన జాతియ పునర్నిర్మాణం మొదటిదానికంటె క్లిష్టతరమైనది. దీనిని తరించగలగడానికి ఇట్టి ఉత్తమలక్షణాల అవసరం మనకు ఇతోధికంగా వున్నది. మనమిప్పుడు పొందిన స్వాతంత్ర్యం మన ఆశయాల వాస్తవరూపమే అని నిరూపించే నిమిత్తం దీనిని మనం సక్రమంగా వినియోగించుకోడానికి ప్రయత్నించాలి. ప్రతివ్యక్తి యథాశక్తిని తోడ్పడవలసిన ఈ మహత్తరముహూర్తంలో ప్రతి భారతీయుడు దేశమాత ఆజ్ఞను శిరసావహించి భక్తి పురస్సరంగా తన విద్యుక్తధర్మాన్ని నెరవేర్చవలసి వున్నది."

## ఆగస్టు 15 వ తేదీన నవ శకారంభం

### పాటియాలా మహారాజా సందేశం

మాతృభూమికి స్వతంత్రప్రతిపత్తి సిద్ధిస్తున్న సందర్భంలో పాటియాలా మహారాజా భారతీయులకు ఒక సందేశ మిస్తూ యిలా అన్నారు.

భారతదేశ చరిత్రలో ఆగస్టు 15 వ తేదీ శాశ్వతంగా నిలిచిపోయే మైలురాయి. మన మిప్పుడు నూతన శకంలో ప్రవేశిస్తున్నాము. అనతికాలంలోనే భారతదేశం స్వతంత్రరాజ్యంగా ప్రపంచంలో సముచితస్థానం ఆక్రమించగలదు. విశ్వమానవ సౌభ్రాతృత్వంగురించి, శాంతి మహాదృశ్యాలగురించి భారతదేశం ప్రపంచానికి సందేశం యివ్వవలసి వుంటుందని నా దృఢ విశ్వాసం.

"ఇప్పుడు ఏర్పడుతున్న ఇండియా డొమినియన్‌లో ఏ విధమైన శత్రుత్వాలు వుండకూడదు. అంతేకాక, మన మందరము పరస్పరం సహకరించుకొంటూ, మాతృదేశ అభివృద్ధివికాసాలకు కృషిచేయవలసివుంది.

"మన దేశంలో కొంతభాగం మనమంచి వేరు పడిపోతున్నందుకు నాకు విచారంగా వున్నది. ఏమైనా, కాలక్రమంలో మనసోదరులు తిరిగివచ్చి మనతో భుజం కలపగలరని ఆశిస్తున్నాను.

మనకు గల అంగబలాన్ని, అర్థబలాన్ని వినియోగించుకోడంవల్ల, స్వయంపోషకులమై, ఇతర దేశాల అవసరాలను నెరవేర్చే స్థితికి కూడా రాగలము. ఈ లక్ష్యసిద్ధికొరకు మనం శాయశక్తులా పాటుపడాలి."

## రాజ్యాధికార ప్రదానం

### క్లిష్టపరిస్థితులు తొలగిపోవని ఒక ప్రముఖ నాయకుని వివరణ

న్యూ ఢిల్లీ, ఆగస్టు 15—

ప్రస్తుతం భారతప్రభుత్వంక్రింద పనిచేస్తున్న మొత్తం 1,100 మంది ఐ. సి. ఎస్. (ఇండియన్ సివిల్ సర్వీసు) ఉద్యోగులలోను ఆగస్టు 15 వ తేదీకి పదవులలో మిగిలేవారు 450 మంది కూడా వుండరు. తక్కిన 650 మందిలోను కొంతమంది పాకిస్థాన్‌లో పనిచెయ్యడానికి వెళ్లిపోయారు, మిగిలినవారు తమ ఉద్యోగాలనుంచి విరమిస్తున్నారు.

దేశపరిపాలనా వ్యవహారాలతో సన్నిహిత సంబంధంవున్న ఒక ప్రముఖనాయకుడు ఈ సందర్భంలో ముందు అవలంబించబడవలసిన కార్యక్రమాన్ని గురించి వివరిస్తూ రాజ్యాధికార ప్రదానంతో మనచిక్కులు తొలగిపోవు సరికదా అవి దానితో ప్రారంభం కాగలవని తెలియజేశాడు. ఆతడు ఇంకా ఇలా అన్నాడు:

"గత తొమ్మిది మాసాలలోను మన దేశపు పరిపాలనా వ్యవహారాలు చరిత్రలో ఇదివరకెన్నడు కని విని యెరుగనంతగా కుంటుబడ్డాయి. కేంద్రంలో సమష్టి పరిపాలనావిధానం ప్రారంభించబడిన పిమ్మట కేంద్ర ప్రభుత్వం ఇంత అసమర్థంగా ఎన్నడూ వుండలేదు. మొత్తం పరిపాలనాయంత్రం అంతా పునర్నిర్మాణం చెయ్యవలసిన అవసరం కలిగింది. ఈ సమస్యను పరిశీలించే నిమిత్తం మంత్రివర్గ ఉపసంఘం ఒకటి నియమించబడింది కూడా.

"ప్రభుత్వ కీలకస్థానాలలో పనిచెయ్యడానికి అసలు అవసరమైన సిబ్బందిలో సుమారు సగం మంది మాత్రమే వున్నారు. వీరు విప్లవాత్మకములైన బ్రహ్మాండమైన పరిణామాలను ఎదుర్కోవలసివచ్చింది. బ్రిటిష్ సామ్రాజ్యానికి మూలస్తంభాలవంటి ఈ ఐ. సి. ఎస్. ఉద్యోగులు అక్కడకూ తమ దృక్పథాన్ని కొంత విస్తృతం చేసుకొని పరిస్థితుల కనుగుణంగా మసలడానికి ప్రయత్నించారు. కాని, మునుముందు వీరికి మరీ అగ్నిపరీక్షసమయం సంభవించనున్నది. వీరు ప్రజాప్రభుత్వాశయాలను, పరిపాలనా యంత్రాంగాలను చక్కగా సమన్వయించుకుంటూ పని చెయ్యవలసి వున్నది.

"రాజకీయపక్షపాతమైన కూడా ఈ బాధ్యత లేకపోలేదు. బాధ్యతగల నాయకులు, సామాన్యపౌరులుకూడా పర్సనల్ క్రమశిక్షణతో, ఆత్మసంయమనంతో ప్రవర్తించవలసివున్నది.

"ఇంతవరకు అనేక క్లిష్టపరిస్థితులను ప్రతిఘటించి నిగ్రహించుకుంటూవచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు అంతరంగిక క్లిష్టపరిస్థితులను తటుకోవలసి వున్నది. ఇప్పుడిక రాజకీయాలను విరించి పరిపాలనావ్యవహారాలను చేపట్టవలసివున్నది.

"[illegible] ప్రభుత్వం అధికారం లోనికివచ్చి ఇన్నాళ్ళు నెలలైనప్పటికి దేశంలో నానావిధ పోరులు ఇప్పుడులు ఇసుమంతైనా తొలగలేదు. దేశంలో ముందు ఆర్థికపునర్నిర్మాణం పారిశ్రామికాభివృద్ధి జరగవలసివున్నది. ప్రజాసామాన్యానికి ఉత్తమ జీవన ప్రమాణాలను, శాంతి భద్రతలను లభింపజెయ్యవలసిన బాధ్యత ఇంక మన నూతన జాతీయ ప్రభుత్వంపై వున్నది."

# 14 వ తేదీరాత్రి పదవి స్వీకారంచేసిన కొత్త గవర్నర్లు


డాక్టర్ కట్జూ (ఒరిస్సా)

శ్రీ దౌలత్‌రామ్ (బీహార్)

సర్ హైదరీ (అస్సాం)

శ్రీ త్రివేదీ (తూర్పు పంజాబ్)

శ్రీ పక్వాశా (సి. పి.)


రాజాజీ (పశ్చిమ బెంగాల్)

శ్రీమతి సరోజిని (యు. పి.)

## పాకిస్థాన్‌తో విదేశాల సంబంధాలు

### రాయబారుల నియామకం విషయమై వివిధదేశాల అంగీకృతి

కరాచీ, ఆగస్టు 14—

పాకిస్థాన్ ప్రభుత్వంతో రాయబారులను మార్చుకోడానికి చైనా, ఆఫ్‌గనిస్థాన్ ప్రభుత్వాలు అంగీకరించాయి.

పరిపాలనా దృష్ట్యా వీలుకాగానే, పాకిస్థాన్ ప్రభుత్వంతో హైకమీషనర్‌లను మార్చుకోడానికి బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, ఇండియా బర్మా, ప్రభుత్వాలు అంగీకరించాయి.

సన్నిహిత భావిలో, కెనడా ప్రభుత్వం పాకిస్థాన్‌లోను, పాకిస్థాన్ ప్రభుత్వం కెనడాలోను ట్రేడ్ కమీషనర్‌లను నియమించుకొంటాయని కూడా తెలుస్తున్నది.

## పాకిస్థాన్‌కు చైనీస్ రాయబారి

నాన్కింగ్, ఆగస్టు 14—

చైనా, పాకిస్థాన్ ప్రభుత్వాలు రాయబారి హోదాలో రాజకీయ ప్రతినిధులను నియమించుకుంటాయని చైనీస్ విదేశాంగ కార్యాలయంచే నేడు ఇక్కడ ప్రకటించబడింది. రేపటి దినం ఈ నియామకం జరగగలదు.

భారతదేశంలోని చైనీస్ రాయబారి మిస్టర్ లోచియా లూయెన్, మిస్టర్ సాయిపీపిన్‌గారలు రేపు జరుగగల ఇండియా, పాకిస్థాన్ అధినివేశ ప్రభుత్వ ప్రారంభోత్సవంలో పాల్గొనాలని ఆదేశింపబడ్డారు.

## సర్ జార్జి కన్నింగ్‌హాం

### సరిహద్దురాష్ట్రం గవర్నర్‌గా అధికారస్వీకరణ

కరాచీ, ఆగస్టు 14—

1947 వ సంవత్సరం ఆగస్టు 13 వ తేదీన మధ్యాహ్నం, సర్ జార్జి కన్నింగ్‌హాం సరిహద్దు రాష్ట్ర గవర్నర్‌గా అధికారస్వీకరణ చేశాడని పాకిస్థాన్‌ప్రభుత్వం పబ్లిక్ రిలేషన్స్‌శాఖ జారీ చేసిన పత్రికాప్రకటనవల్ల తెలుస్తున్నది.

## తూర్పు బెంగాల్ గవర్నర్ ఆగమనం

ఢాకా, ఆగస్టు 14—

తూర్పు బెంగాల్ గవర్నర్‌గా నియమింపబడిన సర్ ఫ్రెడరిక్ బరోన్ నేడు మధ్యాహ్నం తన పరివారంతో యిక్కడికి వచ్చారు. అక్కడ ఆయనకు ఉద్యోగులందరు స్వాగతమిచ్చారు.

## పాకిస్థాన్ స్వాతంత్ర్య పతాకం

కరాచీ, ఆగస్టు 14—

పాకిస్థాన్ ప్రభుత్వం పబ్లిక్ రిలేషన్స్ శాఖ క్రిందివిధంగా ఒక పత్రికాప్రకటన చేసింది.

"పాకిస్థాన్ స్వాతంత్ర్య దినోత్సవసమయానంగా ఒక పతాకాన్ని ఎగురవేయాలని పాకిస్థాన్ ప్రభుత్వం బ్రిటిష్‌రాజుకు సిఫారసు చేసింది. దీనిని పాకిస్థాన్ స్వాతంత్ర్య పతాకంగా వ్యవహరిస్తారు. పాకిస్థాన్ జాతీయపతాకం [illegible] యని తెలుస్తున్నది. [illegible] ఇవి తయారు కావడానికి కొంతకాలం పడుతుంది.

మద్రాసు, ఆగస్టు 14—

మద్రాసు ప్రభుత్వం చీఫ్‌సెక్రెటరీ ఉద్యోగాన్ని ఉంచవలెననే నిర్ణయించారు.

నేడు మిస్టర్ రామమీసన్ సెక్రెటరీగా బాధ్యత వహిస్తున్నారు.

## ఢిల్లీప్రజల ఆనందం

### స్వాతంత్ర్య సుముహూర్తంలో రాజేంద్రబాబు భవనంలో నాయకులకు కుంకు మాలంకరణ

న్యూ ఢిల్లీ, ఆగస్టు 14—

స్వాతంత్ర్యం సిద్ధించగల సుముహూర్తం సన్నిహితమైవున్న సమయంలో ఇండియా రాజధాని నగరం సర్వత్రా జాతీయ త్రివర్ణ పతాకాలంకృతమై, అత్యంత మనోజ్ఞంగా, దర్శనీయంగా శోభాయమానంగా కనిపిస్తున్నది.

కార్లు, సైకిళ్లు, ఇళ్లు, మేడలు, మిద్దెలు అన్నీ జాతీయపతాకాలంకృతమై నేత్రోత్సవం చేస్తున్నవి.

రాత్రి 12 గంటలకు భారత స్వాతంత్ర్య ఘంటానాదం వినిపించేవరకు నిద్రపోరాదని శపథం పట్టినట్లుగా ప్రజలు అత్యుత్సాహంతో వున్నారు.

జాతీయ పతాకాలు ఎన్నివేలు విక్రయమైనవో చెప్పలేం.

ఒకప్రక్క నగరం ఈ విధంగా మహాసంరంభ నిమగ్నమైవుండగా మరొకప్రక్క రాత్రివేళ రాజ్యాధికార స్వీకరణకు సంబంధించిన కార్యకలాపాలను గురించి నాయకులు పగలంతా ఒకక్షణం తీరిక అయినా లేకుండా గడిపారు.

తంజావూరు, తిరువాడుత్తురై అధీనం పండరిసన్నిధి ప్రతినిధులు పండిట్ నెహ్రూను ఆయన బసలో కలుసుకొని, ఒక బంగారపు ధ్వజాన్ని బహూకరించారు.

ఈ బహూకరణ సమయాన ప్రసిద్ధదాక్షిణాత్య నాదస్వరగాయకుడు రాజరత్నంపిళ్లె—ఆయన పరివారం "సన్నాయి" వాద్యం వినిపించారు.

ఆ తర్వాత కొత్త ప్రభుత్వసభ్యులు రాజ్యాంగ పరిషత్తుకు బయలుదేరివెళ్లడానికి పూర్వం డాక్టర్ రాజేంద్రప్రసాద్ భవనానికి వచ్చారు. అక్కడకు వచ్చినవారిలో పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, డాక్టర్ జాన్‌మత్తయి, శ్రీ గాడ్గిల్, రాజకుమారి అమృత్ కౌర్, రఫీ అహమ్మద్‌కిద్వాయిలున్నారు.

డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ భవనంలో సాయంకాలం "తిలక్" కార్యక్రమాలోకనాకాంక్షులై వేలాదిగా స్త్రీలు, పురుషులు ప్రొద్దుగ్రుంకకుండానే భవనంముందు గుమిగూడారు.

జాతీయ పతాకాలంకృతమైన ఒక పందిరిలో మండపం ఏర్పాటు చేశారు. మండపంలో ఎనమండుగురు పురోహితులు యజ్ఞహోమాదులనుచేసి రెండుగంటలసేపు వేదాలు పఠించారు.

ముందుగా డాక్టర్ రాజేంద్రప్రసాద్ బయటకు వచ్చి [illegible] నూలు వడికారు.

పండిట్ నెహ్రూ రాగానే మంత్రులందరు హోమగుండం చుట్టూ నిలబడి నమస్కరించారు.

ఆ తర్వాత పురోహితులు వారి ఫాలభాగాల్లో కుంకుమను బొట్లుపెట్టిన పిదప మంత్రులు రాజ్యాంగపరిషత్తుకు బయలుదేరి వెళ్ళారు.

## పిఠాపురం మహారాజా

మద్రాసు, ఆగస్టు 14—

బ్రిటిష్ ప్రభుత్వం తనకు ప్రసాదించిన [illegible] పిఠాపురం మహారాజా ఒక [illegible] వ్రాశారు.

## మద్రాసు మంత్రులచే నూతన ప్రమాణస్వీకారం

మద్రాసు, ఆగస్టు 14—

[illegible]

రేపు పగలు 9 గంటలకు సెక్రెటేరియట్‌లో ప్రమాణస్వీకరణ జరుగుతుంది. అప్పుడు మంత్రులచే గవర్నర్ ప్రమాణాలు చేయిస్తారు.

1 వ పేజీ తరువాయి

## స్వాతంత్ర్య భానూదయం

పలవున్న మైదానంలో, లౌడ్‌స్పీకర్లద్వారా నాయకుల ఉపన్యాసాలను వినడానికి వచ్చి వేచివున్న వేలాది ప్రజలలో కోలాహలం మిన్నుముట్టిపోయింది.

రాజ్యాంగపరిషత్తు సభామందిరానికివెళ్లే మార్గాలన్నింటిలోను నేటిసాయంత్రంనుంచి జనసమ్మర్దం ఎక్కువైంది.

సరిగా రాత్రి 11 గంట లయ్యేసరికి మల్లెపువ్వులాంటి ఖద్దరు దుస్తులతో రాజేన్‌బాబువచ్చి, అధ్యక్షస్థానంలో కూర్చున్నారు.

ప్రేక్షకస్థానాలన్నీ క్రిక్కిరిసిపోయినవి. అధ్యక్షునికి ఇరువైపులా వివిధ దేశాల రాయబారవర్గాలకు చెందిన ప్రముఖులు, వారి సతీమణులు, రేపు ఉదయాన ప్రమాణం స్వీకరించబోతున్న ఇండియా డొమినియన్ మంత్రివర్గ సభ్యులు కూర్చున్నారు.

లాబీలలో ప్రముఖులైన ప్రేక్షకులు క్రిక్కిరిసి వున్నారు. కొద్దిమంది ఫోటోగ్రాఫర్లు, ఫ్లాష్ లైట్లలో హడావిడిగా ఫోటో తీశారు. సభామందిరమంతా, ఆ దృశ్యాల అన్నీ ఫిల్ముతీయబడినవి.

సరిగా రాత్రి 11 గంటల అయిదు నిమిషాలకు శ్రీమతి సుచేతా కృపలానీ, శ్రీమతి నందిత కృపలానీ కలిసి వందేమాతరం గీతంతో ప్రార్థన చేశారు. ఆసమయంలో సభ్యులు, ప్రేక్షకులు అందరూ లేచి నిలవబడ్డారు.

తదనంతరం అధ్యక్షుడు రాజేన్‌బాబు ఉపన్యసిస్తూ (ఇది వేరొకచోట ప్రకటిస్తున్నాము. ఎడిటర్) మహాత్మునికి మనం జోహారు లర్పించాలనగానే సభలో జయజయ నినాదాలు మిన్నుముట్టాయి, ఆదిలో హిందీలో ఉపన్యసించి, తదనంతరం ఇంగ్లీషు ఉపన్యాసాన్ని రాజేన్‌బాబు చదివారు. రాజేన్‌బాబు ఉపన్యాసం పూర్తికాగానే స్వాతంత్ర్య సముపార్జనాయత్నంలో అసువులు బాసినవారి సంస్మరణార్థమై అందరు లేచి నిలబడి రెండు నిమిషాలసేపు మౌనముద్ర దాల్చారు.

తదనంతరం దేశభక్తి ప్రమాణ తీర్మానాన్ని ప్రతిపాదించడానికై మైక్రోఫోనువద్దకు పండిట్ నెహ్రూ రాగా, హర్షధ్వనులు మిన్నుముట్టిపోయినవి.

ఆయన మాట్లాడుతున్నంత కరతాళ ధ్వనులు చెలరేగుతూనే వున్నవి. (పండిట్‌జీ ఉపన్యాసాన్ని విడిగా ప్రకటిస్తున్నాము.)

పండిట్ నెహ్రూ తీర్మానాన్ని సమర్థిస్తూ ముస్లింలీగ్ పార్టీనాయకుడు చౌధురీ ఖలీకుజ్జమాన్, డాక్టర్ రాధాకృష్ణన్ ఉపన్యసించిన పిదప పండిట్‌జీ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది. అంతలోనే కర్ణపేయంగా గడియారం 12 గంటలు కొట్టింది. "వెంటనే ఒక సభ్యుడు స్వాతంత్ర్య భారత అవతరణకు సూచనగా శంఖాన్ని పూరించాడు. ఇంతలోనే మరొకరు "ఆగస్టు 15 వ తేదీ వచ్చింది" అనగానే దిక్కులు పిక్కటిల్లేటట్టుగా హర్షధ్వనులు చెలరేగాయి.

ఆ పిదప దేశభక్తి ప్రమాణాన్ని స్వీకరించవలసిందని రాజేన్ బాబు సూచించాడు. అంతట సభ్యులందరు లేచి నిలబడి ప్రమాణం స్వీకరించారు.

ఆ పిదప భారత ప్రభుత్వంనుంచి ఇండియా రాజ్యాంగ పరిషత్తు అధికారాన్ని స్వీకరించిన సంగతి గవర్నర్ జనరల్‌కు తెలియజేయాలని రాజేన్‌బాబు సూచించారు. అంతట తిరిగి సభలో హర్షధ్వనులు చెలరేగాయి.

తదనంతరం 1947 ఆగస్టు 15 వ తేదీ నుంచి ఇండియా గవర్నర్ జనరల్‌గా లార్డ్ మౌంట్‌బాటెన్ నియామకాన్ని ఆమోదిస్తున్నట్టుగా అధ్యక్షుడు రాజేన్‌బాబు చదువగానే సభలో హర్షధ్వనులు చెలరేగాయి.

ఆ పిదప తాను, పండిట్ నెహ్రూ కలసి రాజ్యాంగ పరిషత్తుసభ నిర్ణయాన్ని లార్డ్ మౌంట్‌బాటెన్‌కు తెలియజేసేటానికి అప్పుడే వెడుతున్నామని రాజేన్‌బాబు అన్నారు.

ఆ పిదప సభ విరమించబడగా, విదేశ రాయబారులంతా పండిట్ నెహ్రూకరస్పర్శ చేశారు.

ఆ పిదప, రాజ్యాంగపరిషత్తు సభా మందిరం [illegible] పండిట్ నెహ్రూ [illegible]

[illegible] అయితే వారు ప్రజల మధ్యకు [illegible] పండిట్ నెహ్రూ [illegible] అక్కడినుంచి రాలేరు.

అంతట ప్రజలు ముందుకు తోసుకొనిరాగా, ఆ వాకిలిగుండా కారు వచ్చి వెళ్ళలేక, రాజేన్‌బాబుతో కలసి మరొక వాకిలిగుండా వైస్రాయి భవనానికి పండిట్ నెహ్రూ వెళ్లారు.

ప్రజలు అక్కడే నిలబడి, దాదాపు అరగంటదాకా ఇంకా పండిట్‌జీ దర్శనంకోసం వున్నారు.

వైస్రాయి భవనంలో దాదాపు 10 నిమిషాలు గడిపి, రాజేన్‌బాబు, పండిట్‌జీ తిరిగి వచ్చారు.

నేటి సాయంత్రం సర్దార్ పటేల్ అధ్యక్షతన రాజ్యాంగపరిషత్తు కాంగ్రెసు పార్టీ సభలో నాయకుని ఎన్నిక జరిగింది. ఇప్పటికే కాంగ్రెసు పార్టీ నాయకుడు పండిట్ జవహర్‌లాల్. తిరిగి ఆయన నెన్ను కొనవలసిన అవసరంలేదని సర్దార్ పటేల్ సూచించాడు. అయినప్పటికీ నాయక పదవికి పండిట్ నెహ్రూ పేరును పండిట్ బాలకృష్ణశర్మ ప్రతిపాదించగా పండిట్‌జీ ఏకగ్రీవంగా కొనబడినారు.

## "నా నవఖాళీ ప్రయాణం వాయిదా"

### ప్రార్థన ప్రసంగంలో గాంధీజీ వివరణ

కలకత్తా, ఆగస్టు 14—

"పరదేశ పరపాలన శృంఖలాలనుంచి విముక్తి పొందుతున్నాము గనుక రేపు మహత్తర శుభదినం. తప్పక ఆనందోత్సవాలు జరుపుకొనవలసిన "రోజు" అని గాంధీజీ నేటి సాయంకాలం ప్రార్థనల సమయంలో ప్రసంగించారు. గాంధీజీ ఇంకా ఇలా అన్నారు:

"ఉభయ అధినివేశ ప్రభుత్వాలు గురుతర రాజ్యభారం నిర్వహించ వలసినదికూడా ఈ రోజే. యావద్భారత దేశ క్షేమంకోసం రేపు 24 గంటలు ఉపవసించి, ప్రార్థనలు జరిపి, సాధ్యమైనంతవరకు సూత్రయజ్ఞం జరుపాలని నేను ప్రజలను అభ్యర్థిస్తున్నాను. సూత్రయజ్ఞమే బీదలకు, ధనవంతులకు మనిష్ఠసంబంధం కలిగించింది. సూత్రయజ్ఞమే అసంఖ్యాకులైన నిరుద్యోగులకు వృత్తికల్పించింది."

క్రిక్కిరిసిపోయిన జనం అతి నిశ్శబ్దతతో గాంధీజీ ప్రసంగాన్ని విన్నారు.

నవఖాళీ ప్రయాణాన్ని రద్దుచేసిన కారణం వివరిస్తూ గాంధీజీ ఇలా అన్నారు. "సహీద్ సాహెబ్ (సుహ్రావర్దీ) నావద్దకువచ్చి, మత విద్వేషంతో మండిపోతున్న కలకత్తాలో శాంతి నెలకొల్పాలని కోరాడు. ఆయన అభ్యర్థన నన్ను లోబరచుకుంది. కల్లోలితప్రాంతంలోని విద్వేషాన్ని చల్లార్చి, ఉభయమతవర్గాలవారికి సుహృద్భావం నెలకొనేవరకు సహీద్ సాహెబ్ నాతోపాటు ఒకే ఇంటిలో వుండేపక్షంలో కలకత్తాలో వుండడానికి నాకు అభ్యంతరంలేదని అన్నాను. కాగా, మేమిద్దరం దాపరికం ఏమీలేక ఒకే మనస్సుతో పనిచేయాలి. సహీద్ సాహెబ్ వృద్ధుడైన తన తండ్రితోను, కుమార్తెతోను ఒకరాత్రంతా ఆలోచించి, మరుసటిరోజు నాకు తన నిర్ణయం అందజేశాడు. నిన్న ఆయన పంపిన జవాబే మా యిద్దరినీ ఇక్కడికి వచ్చేటట్టుచేసింది: నేడు కూడా సహీద్ సాహెబ్‌ను పలువురు బెదరించారు. అయినా ఆయన బెదిరిపోలేదు. నా మాట వినడానికే సమ్మతించాడు.

"హిందువులు ఖాళీచేయగా ముస్లింలు ఆక్రమించుకొన్న ప్రాంతాలపట్ల అశ్రద్ధ వహిస్తామని మీరు సందేహ పడవద్దు. మేము కలకత్తాఅంతటా శాంతిస్థాపించడం మా పని. కలకత్తాలో శాంతి, పరస్పర స్నేహభావం నెలకొంటే, నవఖాళీ, తక్కిన భారత ప్రాంతాలు సురక్షితంగా వుండగలవనినమ్మండి.

"సహీద్ సాహెబ్ ఇక్కడే వున్నాడు. తాను సమావేశంలో వున్నందువల్ల అలజడి కలుగగలదనే భావంతో ఇక్కడికి రాలేదు. కాని, ఇప్పుడు ఇక్కడ సమావేశమైన ప్రజలు చూపుతున్న శాంతినిబట్టి సహీద్ సాహెబ్‌ను ఇక్కడికి పిలిపించ వచ్చుననే ధైర్యం కలుగుతున్నది.

మా కార్యక్రమం ఫలించాలంటే ఎలాగైనా ఇద్దరమూ కలసి పనిచేయవలసివుంది."

## తాజా వార్తలు

లండన్, ఆగస్టు 14—

అధికార ప్రదానం సందర్భంలో ఇండియా, పాకిస్థానులు సుస్థిర శాంతితో, అభ్యుదయ మార్గాల పురోగమించాలని బ్రిటిష్ ప్రభుత్వం ఆశిస్తున్నదని వివరిస్తూ ఇండియా, పాకిస్థాన్ ప్రధాన మంత్రులకు బ్రిటిష్ ప్రధాని అట్లీ ఒక సందేశం పంపారు.

## "స్వాతంత్ర్య దేవికి మా హృదయ కుసుమాలు అంకితం"

### స్వాతంత్ర్య భానూదయ వేళ సరోజినీదేవి సందేశం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 14—

స్వాతంత్ర్య భానూదయ వేళ శ్రీమతి సరోజినీ నాయుడు ఈ క్రింది సందేశం పంపింది:

"అసమాన ప్రతాపశాలి పృథ్వీరాజుచే పరిపాలితమైన రాజధానిలో స్వర్ణారుణ కాంతులతో శోభాయమానంగా ఉదయిస్తున్న మహోజ్జ్వల స్వాతంత్ర్యమా!

"షాజహాన్ చక్రవర్తి "లాల్‌ఖిల్లా"పై ప్రతిష్ఠింపబడనున్న నవోదయ భారతవర్ష దివ్య పతాకమా!

"మా హృదయ కుసుమాలను మీకు అంకితం చేసి సుదీర్ఘ దాస్యాంధకారంలో మేము కాంచిన ఉత్తేజకర స్వప్నాలను ఉత్కృష్ట కార్యరూపం పొందిస్తామని ప్రతిజ్ఞ గైకొంటున్నాము."

## సి. పి. ఆరోగ్యశాఖామంత్రి రాజీనామా

నాగపూర్, ఆగస్టు 14—

సి. పి. ప్రభుత్వం ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ యస్. యం. హసన్ నేడు తన మంత్రిపదవికి రాజీనామా యిచ్చారు. ప్రధాని పండిట్ రవిశంకర శుక్లా డాక్టర్ హసన్ రాజీనామా నంగీకరించారు. రాజీనామా నెందుకిచ్చింది కారణాలను ప్రధాని బైటికి చెప్పడం భావ్యం కాదన్నారు.

## బీహార్ గవర్నర్ ప్రమాణ స్వీకరణ

పాట్నా, ఆగస్టు 15—

నేడు అర్ధరాత్రి బీహార్ గవర్నర్‌గా శ్రీ జయరామ్ దాస్ దౌలత్రాం ప్రమాణాన్ని స్వీకరించారు. ఆయన హిందూస్థానీలో ప్రమాణంపుచ్చుకొని తన పేరు దేవనాగరి అక్షరాలలో వ్రాశారు.

లండన్, ఆగస్టు 14—

ఇండియన్ డొమినియన్ గవర్నర్-జనరల్ కాబోతున్న వైకౌంట్ మౌంట్ బాటెన్‌కు నేడు ఎరల్‌డం ప్రదానం చెయ్యబడింది.


తులము 1కి రు. 6-0-0లు
స్త్రీసుధ
స్త్రీలయొక్కసమస్తవ్యాధులకు తులము 1కి రు. 4-0-0లు
బాలసుధ
బాలురయొక్కసమస్తవ్యాధులకు 50.మాత్రలు రు.1-0-0
డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి & సన్సు.
రాజమండ్రి (M.S.M.RY.)

హాలేదిన
అతిసారానికి, జిగట, రక్తవిరోచనాలకి అద్భుతమైన ఔషధము.

అతిసారం, రక్త విరోచనాలు, [illegible] జ్వరం [illegible] అసాధ్యమైన [illegible] లన్నీ [illegible] సాధ్యమౌతాయి.
6 మాత్రలు గల ప్యాకెట్ 6 అణాలు

క్యాప్సినాల్
దగ్గు, రొంపల్ని అశ్రద్ధగా చూడకండి
[illegible] క్యాప్సినాల్ [illegible]

దగ్గులు, రొంపలు, ఇన్‌ఫ్లుయన్జా [illegible] వ్యాధుల్ని నివారణ చేస్తుంది.
6 మాత్రలు గల ప్యాకెట్ 4 అణాలు.
4 ప్యాకట్లకు తక్కువ వి. పి. లో పంపబడదు
అన్నిషాపులలోనూ దొరకును
ది లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
చిక్ పేట - బెంగుళూరుసిటీ

అత్యధిక ప్రజాదరణాభిమానాలు పొందిన అగరువత్తులు
మైసూరు M.R. జట్టప్పవారి
ప్రేమలీల అగరు వత్తులు
ప్రేమలీల స్పెషల్ అగరు వత్తులు
ప్రేమలీల జవ్వాది వత్తులు
స్టాకిస్టు: యునైటెడ్ కన్సర్న్, 54. బందరు వీధి. మద్రాసు

శ్యామలా స్టార్ వజ్రములు
రిజిష్టర్డ్ నం. 97986

నాగరికులకు అసలైన వజ్రములవలె ప్రకాశించును
వి. పి. పి. ఆర్డర్లు వెంటనే [illegible]
ఉత్పత్తిదారులు
శ్యామలా కెమికల్ డైమండ్ వర్క్స్
ప్రొప్రయిటర్: డి. ఆర్. రంగయ్యార్
నం. 1, పెద్ద సౌరాష్ట్ర వీధి - - తిరుచ్చినాపల్లి


Edited, Printed and Published by NARLAVENKATESWARA RAO at the "Indian Express", Press, 100, Wallajah Road, MountRoad, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపటి 10 సంచిక 195
4 పేజీలు వెల :: ఒక అణా ::
మద్రాసు సోమవారం
18-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

## కాశ్మీరు పోస్టాఫీసుపై పాకిస్థాన్ పతాక ప్రతిష్ఠాపన

శ్రీనగర్, ఆగస్టు 15—

పశ్చిమ పంజాబు పోస్టుమాస్టర్ జనరల్ ఉత్తరువుల ననుసరించి కాశ్మీరు పోస్టాఫీసుపై నేడు పాకిస్థాన్ పతాక ప్రతిష్ఠాపించ బడింది. ఈవిధంగా జరగరాదని కాశ్మీరుప్రభుత్వం ఇదివరకే అసమ్మతి తెల్పింది.

## ఛత్తారీ, మాంక్టన్ రాజీనామా ఇవ్వలేరట

### నిజాం ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 15—

నిజాంప్రభుత్వ ప్రధాని ఛత్తారీ నవాబ్, రాజ్యాంగ సలహాదారు సర్ వాల్టర్ మాంక్టన్ తమ పదవికి రాజీనామా ఇచ్చారని, రాజీనామా ఇవ్వాలనుకుంటున్నారని ప్రకటింపబడిన వార్తలను ఖండిస్తూ నిజాంప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

# లాహోర్ నగరాన్ని పాకిస్థాన్‌కు కట్టబెట్టడానికి నిర్ణయం?

## డార్జిలింగ్ మాత్రం అస్సాం రాష్ట్రంలోనే వుండిపోవాలని సరిహద్దు నిర్ణాయకసంఘం

### గురుదాస్‌పూర్ జిల్లాలో కొంతభాగం తూర్పు పంజాబ్‌లో చేరగలదట

(మన విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఆగస్టు 16—

సరిహద్దు నిర్ణాయక సంఘంవారి తీర్పువల్ల, దాదాపు మూడులక్షల మంది సిక్కులు తూర్పు పంజాబ్‌లో చేరిపోతారని, యింతవరకు ధృవపడిన వార్తలవల్ల తెలుస్తున్నది. లాహోర్ కార్పరేషన్ పరిపాలన క్రింది భాగం తప్ప, లాహోర్‌కు తూర్పుదిశగా, ఎనిమిది మైళ్లదూరంలో వున్న ప్రాంతంకూడా తూర్పు పంజాబులో చేర్చబడుతుందట. ఊహాకల్పిత విభజనలో పశ్చిమ పంజాబ్‌లో కలుపబడిన గుర్‌దాస్‌పూర్ జిల్లాలో నాల్గింట మూడువంతులభాగం కూడా తూర్పు పంజాబ్‌లోనే చేరు తుందట.

[illegible]హద్దు నిర్ణాయక సంఘం నివేదిక రేపు ప్రకటించబడవలసి వున్నది.

[illegible]క రాష్ట్రాల సరిహద్దుల గురించి, సరిహద్దు నిర్ణాయకసంఘం చేసిన నిర్ణయాలు క్రింది [illegible] వుండగలవని తెలుస్తున్నది.

[illegible]బ్

ఊహాకల్పిత విభజనలో లాహోర్ జిల్లా [illegible]లో చేర్చబడింది. సరిహద్దు నిర్ణాయక సంఘ నివేదిక ప్రకారం, లాహోర్ జిల్లాలో భాగం, లాహోర్ నగరం, కంటోన్మెంట్ లతో సహా పాకిస్థాన్‌లో చేరుతాయి. కాని కసూర్ తహశీల్‌లో అర్ధభాగం తూర్పు పంజాబ్‌లో కలిసిపోతుంది. కసూర్ [illegible]మాత్రం పశ్చిమ పంజాబ్‌లోనే వుంటుంది.

(2) ఊహాకల్పిత విభజనలో, గుర్‌దాస్‌పూర్ జిల్లా, పశ్చిమ పంజాబ్‌లో చేర్చబడింది. [illegible] స్టేషన్‌వరకు బియాసనదిని సరిహద్దుగా తీసికొని [illegible] జిల్లాను రెండు భాగాలుగా విభజించారు. పశ్చిమ పంజాబ్‌కు పక్కనవున్న భాగమంతా పశ్చిమ పంజాబ్‌లోను, తక్కిన భాగమంతా తూర్పు పంజాబ్‌లోను కలసిపోతాయి. కాని, గుర్‌శంకర్ తహశీల్ మాత్రం పాకిస్థాన్‌లోనే చేరిపోతుంది.

(1) ఊహాకల్పిత విభజనలో పశ్చిమ బెంగాల్‌లో కలిపిన ఖుల్నా జిల్లాను యిప్పుడు తూర్పు బెంగాల్‌లో చేర్చారు.

(2) అయితే, మొదట తూర్పు బెంగాల్‌లో కలిపిన మూర్షిదాబాద్‌ను యిప్పుడు పశ్చిమ బెంగాల్‌లో చేరుస్తున్నారు.

(3) హిందువులే అధిక సంఖ్యాకులుగా వుండి, భౌగోళికంగా పశ్చిమ బెంగాల్‌నుంచి వేరుచేయబడిన డార్జిలింగ్, జల్పాయ్‌గురి జిల్లాలు యికముందు అస్సాం రాష్ట్రంలో చేరిపోతాయి.

(4) చిట్టగాంగ్ కొండదారులు తూర్పు బెంగాల్‌కే సంక్రమిస్తాయి.

(5) సిల్హెట్ లోయలోని కొన్ని పోలీస్ స్టేషన్‌లు అస్సాంలో చేరుతాయి.

ఈ అవార్డును, దీనికి సంబంధించిన అయిదుగురు గవర్నర్‌లకు యిదివరకే తెలియపరచారట.

## ఇకమీద మతకలహాలు ఉండవట

### ఖాయిదే అజాం విశ్వాసం

కలకత్తా, ఆగస్టు 16—

గాంధిమహాత్ముడు నిన్న ప్రార్థనానంతరం ఉపన్యాసంలో ఇకమీద హిందువులకు ముస్లిములకు పోట్లాట వుండదని, మేజర్, మైనర్ జాతు లుండవని ప్రపంచానికి తెలిసేవిధంగా భారతదేశం నిరూపించగలదని ఖాయిదే అజాం తనకు చెప్పినట్టుగా అమెరికన్ మిత్రుడు అన్నాడని తెలియజేశారు. గవర్నర్ రాజాజీ కూడా ఆ వార్తను ధృవపరిచారు.

## లాహోరుకు 27,000 మంది ఆర్తుల రాక

### వారికి వసతి సౌకర్యాల ఏర్పాటు

లాహోరు, ఆగస్టు 16—

27,000 మంది ఆర్తులు ఇప్పటికి అమృతసర్ జిల్లానుంచి, తూర్పు పంజాబ్‌లోని ఇతర కల్లోలిత ప్రాంతాలనుంచి ఇటీవల కొన్ని రోజులలో లాహోరుకు వచ్చి చేరుకున్నారు. వివిధ ఆర్తరక్షణశిబిరాలలో వారికి వసతిసౌకర్యాలు చేయబడినవి.

ఈ ఆర్తులను పశ్చిమ పంజాబ్‌లో ఇతర జిల్లాలలో ఇంతకన్న ఎక్కువ సౌకర్యాలుగల ఆర్తరక్షణ కేంద్రాలకుపంపి, వారికి పనులు కల్పించి, వారి సేవలను ఉపయోగించుకోడానికి ఏర్పాటుచేయబడుతున్నది. ఈ ఆర్తులను లాహోరునుంచి ఖాళీ చేయించడం సందర్భంలో లాహోరు, అమృతసర్‌ల మధ్య 40 రిక్షాలు తిరుగుతున్నవి.

మాండోత్ నవాబు (పశ్చిమ పంజాబ్ ప్రధాని) నేడు వాల్టన్‌లోని ఆర్తరక్షణశిబిరాన్ని పరిశీలించి ఆర్తులతో సంభాషించారు.

## 'కల్లోలాన్ని రూపుమాపాలి'

### స్వతంత్ర పౌరుని కర్తవ్యంపై పండిట్ నెహ్రూ అభిభాషణ

న్యూ ఢిల్లీ, ఆగస్టు 16

"దేశంలో చెలరేగుతున్న దౌర్జన్యాలను, కల్లోలాన్ని పూర్తిగా తుదముట్టించడమే మన ప్రప్రథమ, తక్షణ లక్ష్యం. మనకు తీరని కళంకాన్ని సంఘటించడమేగాక, మనం సాధించిన స్వాతంత్ర్యానికి నయితం ఇవి ప్రమాదకరంగా పరిణమిస్తున్నవి. భారత ప్రజానీకానికి సంబంధించిన పెక్కు ప్రధాన ఆర్థిక సమస్యలపై అత్యవసరంగా యోచన జరపడానికి వీలులేకుండా 'ఇవి అడ్డువస్తున్నవి కూడా'" అని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఇండియన్ యూనియన్ ప్రధానిగా భారతప్రజల నుద్దేశించి రేడియోలో బ్రాడ్‌కాస్ట్ చేసిన తొలి ప్రసంగాన ఉద్ఘాటించారు.

పండిట్ నెహ్రూ ఇంకా ఈ విధంగా అన్నారు:

"నేటి నుంచి మనం సర్వ స్వతంత్ర ప్రజలమైనాం. గడిచిపోయిన రోజుల బాధ్యతలనుంచి మనం నేడు విముక్తుల మైనాం. ప్రపంచ రాజ్యాల ప్రజలను స్నేహ సౌహార్దాలతోను, భావిని అచంచల ధైర్య విశ్వాసాలతోను గమనిస్తున్నాం.

"పెక్కు సంవత్సరాలుగా భారతదేశానికి సేవచేసే భాగ్యం—భారత స్వాతంత్ర్య సంసిద్ధికై కృషిచేసే అవకాశం నాకు కలిగినవి. ప్రజలసేవకు, అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన ప్రజాసేవకునిగా అధికార పూర్వకంగా మీతో నేను ప్రసంగించడానికి ఇదే మొదలు. మీ రిచ్చిన గుణంగానే నేడు నేను ఈ పదవిని స్వీకరించినాను. నా యెడ మీకు ఎంతకాలం విశ్వాసం వుంటుందో, అంతకాలం నేను ఈ పదవిలో వుండగలను.

"విదేశాధిపత్యభారం తొలగిపోయింది. కాని స్వాతంత్ర్యం అనేక క్రొత్త బాధ్యతలను గొనివస్తున్నది. స్వతంత్ర ప్రజలమనే ధైర్య విశ్వాసాలతో, ఆత్మ నిగ్రహంతో, స్వాతంత్ర్య పరిరక్షణ పట్ల దృఢనిశ్చయంతో మనం ఆబాధ్యతలను నిర్వహించవలసి వుంది.

"మనం ఇప్పటికి సాధించినది స్వల్పంకాదు. కాని, ముందు సాధించవలసింది ఇంకా ఎంతో వున్నది. మహా మహిమాన్వితుడైన మన నాయకుడు ప్రబోధిస్తూ వచ్చిన మహోన్నత లక్ష్యాలకు, మహోత్కృష్ట సిద్ధాంతాలకు కట్టుబడి, కృతనిశ్చయంతో మనపైబడ్డ క్రొత్త బాధ్యతల నెదుర్కొందాం.

"గాంధీజీ ఇంకా మనమధ్య వుంటూ, మన ప్రయత్నాలకు తన అమూల్యమైన ప్రోత్సాహాన్ని ఒసగూర్చి మార్గదర్శకత్వం నెరపడం మన అదృష్టం మనకు తీరదు. ఉన్నత లక్ష్యాలు ఉన్నత మార్గాలవల్లనే సాధించబడగలవని గాంధీజీ మనకు ఏనాడో చెప్పివున్నారు.

"మనం మహోత్కృష్టమైన కార్యాలను సాధించడానికే లక్షించే పక్షంలో—శతాబ్దానుగతికమైన శాంతి స్వాతంత్ర్య సందేశాన్ని ఇతర దేశాలకు అందజేయాలనే మనం ఆశించే పక్షంలో మనం ఉన్నతాదర్శాలలోపల వర్తించి, భారతమాతకు తగిన పుత్రులం అనిపించుకోవాలి.

"ఆసియాలో స్వతంత్ర రాజ్యంగా ఇండియా ప్రభవించడంవల్ల ఎట్టి ఫలితాలు కలగగలవా అని ప్రపంచంలోని రాజ్యాలన్నీ నేడు మహోత్కంఠతతో నిరీక్షిస్తున్నవి.

"మనకు తీరని కళంకాన్ని సంఘటించడమేగాక, మనం సాధించిన స్వాతంత్ర్యానికే నయితం ప్రమాదంగా పరిణమించగల దౌర్జన్యాలను, కల్లోలాలను తుదముట్టించడం మనకు తక్షణ ప్రప్రథమ లక్ష్యంగా కాగలదు.

### నేటి సమస్యలు

"చిరకాల పారతంత్ర్యం—ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామం— తదనంతర పరిస్థితి కారణంగా మనం అనేక ముఖ్య సమస్యలను నేడు ఎదుర్కొనవలసి వస్తున్నది. మన ప్రజలు నేడు తిండికి, గుడ్డకు ఇతర అవసర వస్తుసామగ్రికి ఎంతో అవస్థపడుతున్నారు. [illegible]

(మిగతా 3 వ పేజీలో)

## లాల్‌ఖిల్లాపై జాతీయపతాక

### స్వతంత్ర భారత తొలి ప్రధాని పండిట్ నెహ్రూచే ప్రతిష్ఠాపన

### దారిద్ర్య నిర్మూలనమే పరమలక్ష్యమని వివరణ

న్యూ ఢిల్లీ, ఆగస్టు 16—

ఇండియన్ యూనియన్ ప్రధాని పండిట్ నెహ్రూ నేటి ఉదయం 8-30 నిమిషాలకు 2,50,000 మంది ప్రజల సమక్షంలో షాజహాన్ చక్రవర్తి నిర్మించిన చారిత్రక దుర్గం లాల్‌ఖిల్లాపై భారతజాతీయ త్రివర్ణపతాకాన్ని ఎగురవేస్తూ "భారతస్వాతంత్ర్య చిహ్నమైన ఈ పతాకాన్ని గౌరవించడం కోసమే నేడు వేలకు వేలుగా మీ రిటకు వచ్చారు. ఈ పతాకంపై భారత ప్రజలదృష్టి మాత్రమేగాక, ప్రపంచంలోని వేర్వేరు దేశాల ప్రజలదృష్టి కూడా నిమగ్నమైవున్నది" అని అన్నారు.

దుర్గందగ్గరకు పండిట్ నెహ్రూ సరిగా 8-10 నిమిషాలకు వచ్చారు. ప్రభుత్వరక్షణశాఖామాత్యుడు సర్దార్ బలదేవ్ సింగ్, ఢిల్లీ ప్రాంతపు సేనాని మేజర్ జనరల్ రాజేంద్రసింగ్, మేజర్ జనరల్ కరియప్ప, బ్రిగేడియర్ ప్రొఫ్. శ్రీ దేశబంధు గుప్త స్వాగత మిచ్చారు.

మౌంట్‌బాటెన్ సతి, సర్దార్ పటేల్, డాక్టర్ రాజేంద్రప్రసాద్ కూడా హాజరైనారు. రాయల్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్, సిక్కు పదాతిదళం, రాయల్ ఇండియన్ నౌకాదళంవారు ప్రధాని పండిట్ నెహ్రూ గౌరవార్థం సైనిక వందనం సమర్పించారు.

పండిట్ నెహ్రూ సింహద్వారంవరకు నడచి వెళ్లి, కోటగోడపైకి ఎక్కి అక్కడ ప్రత్యేకంగా అమర్చబడ్డ వేదికవద్దకు వెళ్లారు.

మహాసమూహంనుద్దేశించి పండిట్ నెహ్రూ ఈ విధంగా అన్నారు:

"నిన్నటినుంచి ఢిల్లీకి, భారతదేశానికి, దేశంలోని సమస్త నగరాలకు, పట్టణాలకు, పల్లెలకు ఒక నవశకం ప్రారంభమయింది. ఈ పతాకం కోసం గత 27 సంవత్సరాలలో మేము ఎంత కష్టపడి స్వాతంత్ర్య సమరం సాగించామో, ఎంతటి త్యాగాలను చేశామో అది మీకు తెలుసు. ఆ వివరాలన్నీ ఇప్పుడు చెప్పడం అవసరంకాదు. ఇది మీకుగాని, నాకు గాని లభించిన విజయంకాదు. దేశమంతటికీ లభించిన విజయం."

గాంధీజీని గురించి చెబుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడానికి కారణం అయిన మార్గదర్శకత్వమే ననిచెప్పి, పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:

"కొన్ని సందర్భాలలో మేము తప్పటడుగులు వెయ్యక పోలేదు. కాని, చివరకు మా లక్ష్యాన్ని చేపట్టగలిగాం.

భారత స్వాతంత్ర్య సమరవిధానమే విచిత్రమైనది. శత్రువుతో కూడా మైత్రి నెరపడమే ఆ విధానంలోని మహోత్కృష్టధర్మం. ఈ ధర్మాన్నే మేము పాటించాం. ఈ దేశాన్ని గొప్ప దేశంగా చెయ్యగోరుతున్నాం. మేము అనుసరించినవిధానం ఇదివరలో అనన్యమైన ఫలితాల నిచ్చింది. ఆ విధానానికి నేడు మరీ అధికమైన ప్రాబల్యం సమకూరింది.

మనజాతి రెండేరెండు పనులు చెయ్యగలదు. ఒకటి మహోన్నత కీర్తిశిఖరాలను అందుకోవడం, రెండవది అధఃపాతాళానికి కృంగిపోవడం. [illegible] మనదేశం ఇతరదేశాలకంటె ఇదివరకే మైన కీర్తిని పొందగలదు.

మనదేశం ఇప్పుడు కీర్తిశిఖరాలను ఎగబ్రాకే [illegible] సంభవించింది. ఇతరదేశాలపై [illegible] జరపడం, వాటికి నాయకత్వం వహించడం [illegible] సన్నిహితమయింది.

మనకు స్వాతంత్ర్యం సిద్ధించింది [illegible] ఆసియా రాజ్యాలకు కూడా ఇది స్వాతంత్ర్యం [illegible] భావించవచ్చు.

"ఇది [illegible] ప్రజలందరూ [illegible] సంతోషించవలసిన విషయం.

మీరు లక్షోపలక్షలుగా ఇక్కడ సమావేశమై స్వాతంత్ర్యదినాన్ని జరుపుకున్నారు. ప్రపంచంలోని దేశదేశాలదృష్టి మాపై ప్రసరించివున్నది.

"ఈ లాల్‌ఖిల్లా అనేక చారిత్రక సంఘటనలను చూసినది. వాటిలో కొన్ని సంతోష సంఘటనలు. కొన్ని విషాద సంఘటనలు. అయితే నేడుమనకు దెందవలసినదానిని తెలుసుకొనడానికే మనం ఇక్కడకు వచ్చినాము."

సామాన్య ప్రజలనుగురించి పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:

ఇది దేశానికి నిజంగా గర్వకారణమనిచెప్ప వచ్చు. ఇది మనదేశానికి చెందినదిగాని ఏ విదేశానికి చెందినదికాదు. ప్రజలు, జాతీయపతాక గౌరవాన్ని రక్షించేభారం వారిపైన వున్నది.

మనం ఏదేదైనా [illegible] ప్రజా [illegible] అభ్యుదయాలకోసం [illegible] సాధించాలి.

"[illegible] మనం [illegible] మనం ఇంకా ఎంత [illegible] సాగించవలసివుంది."

"దేశంలో [illegible] [illegible] [illegible]"

పండిట్ నెహ్రూ [illegible] [illegible] ద్వారాన్ని [illegible] వున్న ప్రజలతో కరచాలనం చేశారు.

## ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాల సమైక్యకృషి

### సరిహద్దు నిర్ణాయకసంఘం తీర్పుతో పంజాబ్‌లో కల్లోలం విజృంభించకుండా చేయడానికి యత్నం

### అంబాలాలో సమాలోచనలు జరపడానికి నెహ్రూ, లియాకత్‌ల ప్రయాణం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 16—

లాహోరులో పరిస్థితి విషమించడంచేత ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ, పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ ఆలీఖాన్, ఇండియా దేశరక్షణ శాఖామంత్రి సర్దార్ బలదేవ్‌సింగ్, పాకిస్థాన్ దేశీయ శాఖామంత్రి మిస్టర్ ఫజులుల్ రహమాన్ కలిసి రేపు ఉదయాన అంబాలా వెళ్లి, అక్కడ శిఖ్ఖునాయకుడు మాస్టర్ తారాసింగ్‌తోను, ఉపసర్వసేనానితోను సంభాషించి, సాయంత్రానికి లాహోర్ చేరి, రాత్రికి అక్కడే బసచేయగలరని తెలుస్తున్నది.

సరిహద్దు నిర్ణాయక సంఘ నివేదికను, ఇందు మూలంగా దేశంలో చెలరేగగల పరిస్థితులను దేశరక్షణ సంఘం నేడు పరిశీలించినట్టుకూడా తెలుస్తున్నది.

పంజాబులో నానాటికి విషమిస్తున్న పరిస్థితులను చక్కబరచడానికై ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు సమష్టిగాచేసిన నిర్ణయాలు రేపు అంబాలాలో ఇండియా, పాకిస్థాన్ ప్రధాన మంత్రు లిరువురు కలసి సమాలోచనలు సాగించిన పిమ్మట అమలుజరుపబడగలవని తెలుస్తున్నది.

అంబాలాలో రేపు జరుగనున్న సమావేశానికి ఇండియా, పాకిస్థాన్ రక్షణశాఖామంత్రులు, తూర్పు పశ్చిమ పంజాబ్ గవర్నర్లు, పంజాబ్ సైనికదళసేనాని కూడా హాజరవుతారు. ఈ సమావేశంలో పంజాబు పరిస్థితి సమగ్రంగా చర్చించబడుతుంది. నేటి సాయంత్రం న్యూ ఢిల్లీలోని గవర్నమెంటు హౌస్‌నుంచి చేయబడిన ప్రకటన ప్రకారమే ఈ నిర్ణయం జరిగినట్టు తెలుస్తున్నది.

ఈ సందర్భంలోనే సరిహద్దు నిర్ణాయకసంఘం తీర్పును తన్మూలంగా దేశంలో చెలరేగగల పరిస్థితులను సమగ్రంగా దేశరక్షణసంఘం పరిశీలించిందని తెలుస్తున్నది.

అంబాలాలో నేడు జరగనున్న సమావేశంలో శిఖ్ఖునాయకులుకూడా పాల్గొంటారని, సరిహద్దు నిర్ణాయక సంఘం తీర్పును గురించి, అందుమూలంగా చెలరేగగల కల్లోలాన్ని అణచడానికి అవసరమైన చర్యలను గురించి ఈ సమావేశంలో చర్చలు జరుగగలవని, ప్రత్యేకంగా పంజాబ్‌లో ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా తీసుకొనవలసిన చర్యలను గురించి చర్చలుజరుగగలవని తెలుస్తున్నది.

నేటిరాత్రి ప్రకటింపబడిన సమష్టి దేశరక్షణ కౌన్సిల్ తదితర నిర్ణయాలలో, పంజాబ్ ప్రాంతంలోని సాయుధసైనికదళాలకు మరికొన్ని దళాలు అదనంగా చేర్చబడగలవని, ఇండియానుంచి నేటికి 50 మంది సైనికులు, పాకిస్థాన్‌నుంచి 50

(మిగతా 3 వ పేజీలో)

## నిన్నటివరకు నరకం నేడు స్వర్గధామం

### కలకత్తా నగరంలో "హిందూ ముస్లిం ఏక్ హై"

### గాంధీజీ దర్శనార్థం అసంఖ్యాక తీర్థప్రజ

కలకత్తా, ఆగస్టు 16—

కలకత్తాలో మత సఖ్యత పొసగి, శాంతి యేర్పడినందువల్ల బెలియాఘాట్‌లోని గాంధీజీ బసను వేలకొలది హిందువులు, ముస్లిములు ఆయన దర్శనార్థం చుట్టు ముట్టారు.

ముస్లిములు త్రివర్ణపతాకాలతో లారీలమీదుగా, "జైహింద్" అని "గాంధీజీకి జై" అని "హిందూ ముస్లిం ఏక్‌హో" అని నినాదాలు చేసుకొంటూ వచ్చారు.

అనేకచోట్ల హిందువులు, ముస్లిములు ఒకరి నొకరు ప్రేమానురాగాలతో కౌగలించుకున్నారు.

ఇంతవరకు కల్లోలిత ప్రాంతాలుగా పరిగణింపబడిన పేటలలో హిందువులు, ముస్లిములు స్వేచ్ఛగా తిరుగుతున్నారు.

నేడు గాంధీజీ వద్దకు కొందరు విద్యావేత్తలు రాయబారం వెళ్లగా, మానవ విధ్వంసకరమైన ఆయుధాలను శాస్త్రవేత్తలు కనిపెట్టకుండా, అందుకోసం అవసరమైతే ప్రాణత్యాగమైనాసరే చెయ్యాలని ఆయన ఉద్బోధించారు.

నేడు గాంధీజీని కృషక్‌ప్రజాపార్టీ ప్రధానకులు అబ్దుల్ మాలిక్ మున్నగువారు కలుసుకొని, త్రిపుర, నవఖాలీ పరిస్థితులనుగురించి ఆయనతో సంభాషించారు.

నేడు అరుణ అసఫాలీ కూడా గాంధీజీని కలుసుకున్నది.

నేటిసాయంత్రం గాంధీజీ ప్రార్థన సమావేశానికి సుమారు 50 వేలమంది స్త్రీ పురుషులు హాజరయారు.

బెలియాఘాట్‌లో తాను మూడునాలుగు రోజులు వుండదలచినట్లు గాంధీజీ చెప్పి, ప్రజలు అల్లరిచెయ్యవద్దని హెచ్చరించారు.

## గాంధిమహాత్ముడు

### కలకత్తాలో 20 దాకా ఉండవచ్చు

కలకత్తా, ఆగస్టు 17—

గాంధిమహాత్ముడు కలకత్తాలో ఆగస్టు 20 వరకు ఉండవచ్చునని తెలుస్తున్నది. కలకత్తాలో శాంతి స్థాపన ప్రయత్నం జయప్రదమైనందున ఆయన ఇక్కడనుంచి నవఖాలీకి పోగలరని తెలుస్తుంది.

## పంజాబ్‌లో విషమస్థితి

### అనేకచోట్ల మిలిటరీకాల్పులు, గృహదహనాలు

లాహోర్, ఆగస్టు 16—

లాహోరులో కల్లోల పరిస్థితి నిన్న చాలావరకు అదుపులోకివచ్చినట్లు అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియావారికి అధికారరీత్యా తెలిసింది.

నిన్న పదముగ్గురు కత్తిపోట్లకు గురియైనారు. నగరం పొలిమేరలోనే ఈ సంఘటనలు జరిగినవి.

నగరంలో వివిధప్రాంతాలలో నిన్న మిలిటరీ కాల్పుల సందర్భంలో పదిమంది మరణించారు. మొహనిరోడ్, రావీరోడ్లలో రెండు పర్యాయాలు గృహదహనాలు జరిగాయి. టిబ్బీ, మస్తి ప్రాంతాలలో ఇదివరకు మంటలు ఆరిపోయినఇళ్లలో నుంచి క్రొత్త మంటలు బయలుదేరాయి.

### శనివారం గృహదహనాలు

లాహోర్, ఆగస్టు 15—

లాహోర్‌లో శనివారంనాడు మోడల్ టౌన్‌లోను, రైలు స్టేషన్ వద్దను జరిగిన సంఘటనల సందర్భంలో మిలిటరీ రెండు పర్యాయాలు తుపాకి కాల్పులు సాగించారు. అప్పుడు పలువురు మరణించినట్లు, పలువురు గాయపడినట్లు అధికారయుక్తంగా తెలుస్తున్నది.

నేటిరాత్రి లాహోరులో కల్లోలపరిస్థితి కొంతవరకు చక్కబడినట్లు అధికారులు అభిప్రాయపడుతున్నారు. నేడు గృహదహనాలు విశేషంగా జరిగాయి. గోవాల్‌మండీ, షా ఆల్మి గేట్, లోహారీ గేట్లవద్దనే కల్లోలం తీవ్రంగా చెలరేగింది. గోవాల్ మండీలోను, గ్రాండ్ ట్రంక్ రోడ్డులోను కత్తిపోట్లకు గురియై ఇద్దరు మరణించారు. టిబ్బీ పోలీస్ స్టేషన్ అజమాయిషీ కింద వున్న ప్రాంతంలో ఒక ఇంటిని నిప్పుపెట్టడానికి యత్నం జరిగింది. కాలీ పోలీస్‌స్టేషన్ డివిజన్ అజమాయిషీ కిందగలప్రాంతంలో పరిస్థితి శాంతియుతంగానే వున్నది.

### అమృతసర్‌లో కల్లోలం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 16—

అమృతసర్ స్టేషన్‌వద్దను అమృతసర్‌కు [illegible] పలుప్రదేశాలలోను కల్లోలపరిస్థితి [illegible] లాహోరు, ఢిల్లీల మధ్య రైళ్లు సకాలంలో ప్రయాణంచేయటంలేదు. గడచిన 24 గంటలలో తూర్పు పంజాబ్ రైల్వేలైనుమీద రైళ్లు [illegible] మళ్లింపబడుతున్నవి.

కలకత్తా, ఆగస్టు 16—

24 పరగణాల జిల్లాలో బీజాపూర్ పోలీసు స్టేషన్ అజమాయిషీ కిందవున్న ప్రాంతంలో నిన్న రెండు వర్గాలమధ్య జరిగిన సంఘర్షణలో ముగ్గురు మరణించారు. దాదాపు 12 మంది గాయపడ్డారు.

### డాక్టర్ భార్గవావద్దకు ఆర్తుల రాయబారం

సిమ్లా, ఆగస్టు 16—

పలువురు లాహోరు ఆర్తులు నేడు సిమ్లాలో డాక్టర్ గోపీచంద్ భార్గవా (తూర్పు పంజాబ్ ప్రధాని) వద్దకు రాయబారం వెళ్లారు.

ఆగస్టు 14 వతేదీ లగాయతు లాహోరులోని పరిస్థితినిగురించి రాయబారవర్గ ప్రతినిధి ఒకరు ప్రధానమంత్రికి విశదపరిచారు. ఆర్తులు లాహోరునుంచి సిమ్లా చేరుకోడానికి రెండురోజులు పట్టిందనీ, మార్గంలో వారెన్నో బాధలకు గురియైనారనీ తెలియజేశారు.

ఈ విషయాన్ని తూర్పు పంజాబ్‌ప్రభుత్వంవారు భారతప్రభుత్వంద్వారా పాకిస్థాన్ ప్రభుత్వానికి తెలియజేసివున్నారు.

మద్రాసు రాష్ట్రీయ పండ్ల వర్తకుల, కూరగాయ వర్తకుల కమిషన్ ఏజెంట్ల మహాసభ 1947

పై మహాసభ సెంట్ మేరీస్‌హాల్‌లో సెప్టెంబర్ 5, 6, 7 తేదీలలో మధుర నివాసులు శ్రీ డబ్ల్యు. పి. ఎ. సౌందర్య పాండ్య నాడార్ అధ్యక్షతను జరుగుతుంది. డాక్టర్ పి. సుబ్బరాయన్ (హోంశాఖమంత్రి) మహాసభ ప్రారంభోత్సవంచేస్తారు. డెలిగేట్లుగా ఈ మహాసభకు హాజరుకావలసిన వర్తకులు డెలిగేట్ల రుసుము రు. 10/-ని చెల్లించి, వారిపేర్లను రిజిస్టర్ చేయించుకోవాలి. డెలిగేట్లు పంపేదర్కాస్తులు ఈ క్రింది విలాసానికి ఆగస్టు 25 వ తేదీ లోపున చేరాలి. ఉత్తరప్రత్యుత్తరాలన్నీ ప్రధాన కార్యదర్శి పేరట సాగాలి.

జి. శ్రీరాములునాయుడు, (పి. ఎస్. ఎస్.)
ప్రధాన కార్యదర్శి
12, బందర్‌వీధి, జి. టి., మద్రాసు

ఆరోగ్యసుధ
సకల వెగ సవాయి వ్యాధులకు తులము 1కి రు. 6-0-0లు
స్త్రీసుధ
స్త్రీలయొక్క సమస్త వ్యాధులకు తులము 1కి రు. 4-0-0లు
బాలసుధ
బాలురయొక్క సమస్త వ్యాధులకు 50 మాత్రలు రు. 1-0-0
డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి & సన్సు.
రాజమండ్రి (M.S.M.RY.)

స్త్రీల ఆరోగ్యం
ఋతుబాధానివృత్తికి వైద్యుడు అవసరం "రేజో పిల్స్" మీకు లభిస్తాయి వాటిని ఉపయోగించి బాధానివృత్తి పొందండి సీసా వెల రు. 5-8-0.
GIRI & CO., Bombay 14.

ఫాన్సీ సిల్కు రిబ్బనులు
మాసుపాత్యరు :
బి. కె. శ్రీనివాసన్ బ్రదర్సు
714, చిక్‌పేట — బెంగుళూరు సిటీ

గాలియాత గ్రంధకర్తగారి
రసాయన చూర్ణ
నిత్య యౌవనమునకు
40 రోజులకు 10 తు. ప్యాకెట్టు రు. 10-0-0
20 — 5 — 5-8-0
10 — 2½ — 3-0-0
గాలియాత గ్రంధకర్తగారి
దివ్య చూర్ణాలు
మొండి వ్యాధులను ఖండించును
యోగి, యస్. వి. ఆచార్య
సింగరాయకొండ, నెల్లూరు జిల్లా
ఆంధ్ర దేశమునందు ముఖ్య నగరములలో ఏజంట్లు గలరు

(బహిష్టు) ఏ హేతువువలన ఆగిపోయినను, నిరపాయమైన ఋతు ప్రవర్తిని (గవర్నమెంటు రిజిస్టరు) సేవించినచో పెక రోజులో తిరిగి యధాప్రకారము మొదలు ఒట్టును. రూ. 3. సంతాన నిరోధమునకు పర్పతి తాత్కాలికము రూ. 2.
ఎల్లకాలము రూ. 4-8-0. వి. పి. అణాలు 13
(బుఋబీజము) పిప్పకాయవాపు, బూరకాలు, బుఋబీజము, వాతరోగము, బి. హెచ్. ఆయిల్‌తో వెంటనే నివారింపబడును. మొద్దుబారుట, నొప్పి, వాపు, శీఘ్రమే పోవును. రు. 3.
లోపికి మందు రూ. 2. వి. పి. అణాలు 0-13-0
KAVIRAJ R. N. CHAKRAVARTY (A.P.), Bhowanipore : : CALCUTTA 25.
Stockists: APPAH & CO., 286, China Bazar Road or Esplanade, MADRAS

200 దేశీయ నాయకులు
సినీమా స్టారులు మొదలైన ఫోటోలు ఆర్టుపేపరు పైన ముద్రింపబడినవి. 200 ఫోటోలు 16 పాకెటు సైజు ఆల్బములో వి. పి. పి. ద్వారా రు. 4/-లు. ఏజంట్లు కావలెను.
జీన్‌దాల ఏజెన్సీలు — రాజమండ్రి

## వేలం నోటీసు

ఆర్. ఐ. ఎన్. సైట్ (సి) పోర్ట్, విశాఖపట్టణం ఎస్. ఎ. టి. ఆర్. ఎకమొడేషన్, ఆప్రెంటిస్, ఎస్. టి. డి. ఎకామొడేషన్ పెర్సనల్ ఫైర్ స్టేషన్. ఎలక్ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ, వాటర్ - ఈ ప్రదేశాలలో ఎ. సి. షీట్సు, జి. ఐ. షీట్సు. మంగుళూరు పెంకులు గల భవనాలు. [illegible] ఆగస్టు 27 వ తేదీ [illegible] 10 గంటలు లగాయతు ఆర్. ఐ. ఎన్. సైట్ (సి) పోర్ట్ [illegible] ఎల్. హెచ్. అండ్ కె. [illegible] ప్రకారం వేలం వేయబడుతాయి — సూపర్నె.

## వేలం నోటీసు

[illegible]

# శ్రీ రామానందతీర్థ అరెస్టు

## హైదరాబాద్‌లో ఇండియా జాతీయ పతాక ప్రతిష్ఠాపన సందర్భంలో మరికొన్ని అరెస్టులు

హైదరాబాద్, ఆగస్టు 16—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ డాక్టర్ జి. ఎస్. మేల్కోటే శ్రీ కృష్ణాచారి జోషీగారలు నేటి వుదయం హైదరాబాద్ రక్షణచట్టంక్రింద అరెస్టు చేయబడ్డారు.

ఇండియన్ యూనియన్ పతాక హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలోని ఇండ్లపై నేడు ప్రతిష్ఠింపబడింది.

స్వామి రామానందతీర్థ అరెస్టు జరిగిన వెంటనే స్టేట్ కాంగ్రెస్ పలుకుబడిగల సుల్తాన్‌బజార్ ప్రాంతాన్ని పోలీసులు చుట్టుముట్టారు. సుల్తాన్ బజార్ ప్రాంతంలోని అన్ని రోడ్లలోను సాయుధ పోలీసుదళాలు కాపలా పెట్టబడ్డవి. సుల్తాన్ బజార్‌గుండా పోతున్న జనులు మోజంజాహి మార్కెట్ రోడ్డుగుండా వెళ్ళారు.

### పెక్కుచోట్ల పతాకప్రతిష్ఠ

గోషా మహల్‌కుంట ప్రాంతంలో ఇద్దరు కాంగ్రెసువాదులు విజయవంతంగా ఇండియన్ యూనియన్ పతాకను ప్రతిష్ఠించారని తెలుస్తున్నది. కాని, డ్యూటీలోవున్న ఇద్దరు పోలీసులు వెంటనే పతాకాన్ని తొలగించారు. ఈసందర్భంలో అరెస్టులు జరగలేదు.

రెసిడెన్సీ గంటస్తంభంవద్ద ఇండియన్ యూనియన్ పతాకను ప్రతిష్ఠించడానికి ప్రయత్నించిన మోతీలాల్ అనే కాంగ్రెస్ వాదిని అరెస్టు చేసినట్లు వార్తవచ్చింది. నేటివుదయం సికందరాబాద్‌లోకూడా 5 గురు అరెస్టు చేయబడినట్లు తెలుస్తున్నది.

అనఫియా పీనల్‌కోడ్ 145 నిబంధనను వుల్లంఘించినందుకు పలువురు అరెస్టు చేయబడ్డారు.

### విద్యార్థుల సముత్సాహం

పోలీసుల ముందుజాగ్రతల బందోబస్తు ఏర్పాట్లు విపులంగా జరిగినప్పటికీ, అఖిల హైదరాబాద్ విద్యార్థి యూనియన్, అఖిల హైదరాబాద్ ట్రేడ్ యూనియన్ సంఘాలు ఇండియన్ యూనియన్ పతాకాన్ని విజయవంతంగా ఎగురవేశాయి.

విద్యార్థి యూనియన్ కార్యదర్శి మిస్టర్ రఫీ అహమద్ యూనియన్ ఆవరణంలోని దాబామీద జాతీయపతాకను ప్రతిష్ఠించారు, హైదరాబాదు ఇండియన్ యూనియన్‌లో చేరి, ప్రజాస్వామ్య సూత్రాలపై సంస్థాన రాజ్యతంత్రం వడపాలని ప్రసంగించారు, దాదాపు వందమంది విద్యార్థులు యూనియన్ సభ్యులు సభలో పాల్గొన్నారు. పోలీసులు యూనియన్ ఆవరణను చుట్టుముట్టక ముందే పేరంతా ఆవరణలో ప్రవేశించారు.

ట్రేడ్‌యూనియన్ నాయకుడు శ్రీ ఆచార్య ట్రేడ్‌యూనియన్ భవనం దాబాపై యూనియన్ పతాకాన్ని స్థాపించారు.

హైదరాబాద్ టెలిగ్రాఫ్ ఆఫీసు, ఇంపీరియల్ పోస్టాఫీసుల మీద మాత్రమే హైదరాబాద్ స్టేట్ పతాకతోపాటు ఇండియన్ యూనియన్ పతాక స్థాపించబడింది. అల్లరులను నివారించడానికి ఈ ప్రదేశాలలో పోలీసులు ముందు జాగ్రత తీసుకొన్నారు.

ఇండియన్ స్టేట్‌శాఖ అధీనంలోవున్న హైదరాబాద్ రెసిడెన్సీ భవనంపై ఇండియన్ యూనియన్ పతాకం ఎగురలేదు.

సికిందరాబాద్ ఆర్డినెన్సు డిపోలో ఇండియా స్వాతంత్ర్య దినోత్సవం జరుపబడినట్లు, తాజా వార్తలు తెలుపుతున్నవి. 34 మరాఠా రెజిమెంటు స్వాతంత్ర్యోత్సవం జరిపింది. మిలిటరీ వాహనాలపైన, తంతి, తపాలా కార్యాలయాలపైన ఇండియా పతాకం ఎగురవేయబడింది.

స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుని తక్కిన కాంగ్రెస్ నాయకుల అరెస్టుకు నిరసనగా హైదరాబాద్ సికిందరాబాద్‌లలోని కొన్ని దుకాణాలు మూసివేయబడ్డవి.

పోలీసు ముందుజాగ్రతలు కొనసాగుతునే వున్నవి. పోలీసు కావలాగల ప్రదేశాలలో న్యాయమైన పనిగలవారే వెళ్ళాలని పోలీసులు ఆజ్ఞాపించారు.

### శ్రీ తంగిరాల వెంకటరెడ్డిగారి అరెస్టు

భద్రాచలం ఆగస్టు 14—

హైదరాబాద్ సంస్థాన గ్రామ కాంగ్రెస్ కార్యకర్త శ్రీ తంగిరాల వెంకటరెడ్డిగారిని స్థానిక పోలీసు అధికారులు అరెస్టుచేసి ఎక్కడికో తీసుకువెళ్ళారు. ఎక్కడికి తీసుకు వెళ్ళినది తెలియదు.

### డాక్టర్ పి. టి. వెంకటాచార్యులుగారి అరెస్టు

ఖమ్మంమెట్టు, ఆగస్టు 11—

వరంగల్లుజిల్లా ఖమ్మంమెట్టులో 9 వ తేదీ మధ్యాహ్నం డాక్టర్ పి. టి. వెంకటాచార్యులుగారు అరెస్టు చెయ్యబడి వరంగల్లు తీసుకుపోబడ్డారు.

## ఇండియన్ యూనియన్‌లో చేరినప్పుడే—

### మాకు వాస్తవ సంతోషము
### హైదరాబాద్ ప్రజానాయకుల ప్రకటన

మద్రాసు, ఆగస్టు 16—

హైదరాబాద్ స్టేట్‌కాంగ్రెస్, ఇండియన్ యూనియన్ పతాకాన్ని ప్రతిష్ఠించడంతో స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకున్నప్పటికీ ఆగస్టు 15 వ తేదీ హైదరాబాద్ ప్రజలకు వాస్తవమైన ఆనందాన్ని కలిగించలేదని, హైదరాబాద్ ప్రజలు ఇండియన్ యూనియన్‌లో చేరినంతవరకు సంస్థానాధిపుడు అడ్డుపెడుతున్నాడని స్టేట్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు నేడొక ప్రకటనచేశారు.

ప్రకటనలో శ్రీ రావుగారింకా ఇలా అన్నారు. "నిజాం వైస్రాయికి వ్రాసిన ప్రత్యుత్తరంలో తాను యూనియన్‌లో చేరనని తెలపడం నా కేమీ ఆశ్చర్యం కలిగించలేదు. సంస్థానశ్రేయస్సుతోను, సంస్థాన ప్రజాక్షేమంతోను నిమిత్తంలేని స్వార్థపరుల సలహాలకు నిజాం చెవియొగ్గుతున్నారు. పాకిస్తాన్ రాజకీయపు చదరంగపు బెత్తులో బంటు అవుతున్నారు. అకస్మాత్తుగ జరిగిన భారతవిభజనవల్ల హైదరాబాద్ సంస్థానసమస్య అతిక్లిష్టంగా పరిణమించింది. గనుక, తన పూర్వవైఖరిని మార్చుకోవలసి వచ్చిందని, నిజాం చెప్పేమాటలు విశ్వసించదగినవికావు. ఆయనవైఖరికి అనుగుణంగా భారతదేశంలో మూడవ అధినివేశాన్ని నెలకొల్పడం సహేతుకం కాదు. బ్రిటిష్ ప్రజాశక ఉద్దేశం భారతదేశంలో మూడవ అధినివేశం నెలకొల్పడం కాదు. అధికసంఖ్యాకులైన సంస్థాన ప్రజలు నిజాం వైఖరిని ఎప్పటికీ ఆమోదించరు. నిజాం విపరీతంగా ప్రవర్తించడం అధికసంఖ్యాక ప్రజలక్షేమాన్ని ఇత్తెహాదుల్ ముసల్మీన్‌వారి తీవ్రవాదాలకు బలిపెట్టడమే కాగలదు.

"ఇండియన్ యూనియన్‌నుంచి నిజాము, ఆయన ప్రభుత్వము వేరుపడిపోవడం మత వర్గ సంఘర్షణకు, అరాజకానికి ఏవిధంగా సహాయపడగలదో గ్రహించలేకుండా వున్నాను. ఉన్న మత సామరస్యమంతా అడుగంటి పోతుండడం నాకు స్పష్టంగా తెలిసినప్పుడు ప్రజలలో మత సామరస్యం వుందని నిజాం ప్రభుత్వం చేసే ప్రకటనలను ఎలా నమ్మను? మత సామరస్యం, సంస్థాన శాంతి భద్రతలను గురించి ఇండియన్ యూనియన్ ప్రభుత్వంతో చేసుకొనదగు సంబంధబాంధవ్యాలపట్ల సంస్థాన ప్రభుత్వం చూపుతున్న వైఖరివల్ల కలుగగల దుష్పరిణామాన్ని నిజాము, ఆయన ప్రభుత్వము గుర్తించినట్లు కనిపించదు.

"వైస్రాయికి నిజాం వ్రాసిన వుత్తరంలో ప్రజల ప్రస్తావనగాని ప్రజలఅభిప్రాయాల ప్రసక్తిగాని లేనే లేదు. ఈ సంగతి ప్రజలకు తెలుసు. వైస్రాయికి కూడా తెలుసు ననే నా నమ్మకం. భారత స్వాతంత్ర్య చట్టాన్ని త్రోసి రాజని హైదరాబాద్ ప్రభుత్వం బ్రిటిష్ సామ్రాజ్యంతో అంటిపెట్టుకొనడం సమయోచితం కాదు. ప్రస్తుత పరిస్థితిలో దేశభక్తులైన భారతీయుల సానుభూతిని కూడా తప్పక కోల్పోవడం కాగలదు.

"బ్రిటిష్ సార్వభౌమాధికారం ఎప్పుడూ నిజాముకు సమ్మతంగా వుండలేదని తెలుసుకొన్న హైదరాబాద్‌వాసి యయిన నాకు బ్రిటిష్ బంధనాలనుంచి విముక్తిపొందిన తర్వాతకూడా నిజాం వైస్రాయికి వ్రాసిన వుత్తరంలో అలాటి భావాలు ప్రకటించడం ఎంతో విచారం కలిగించింది. పరిస్థితి ఎలావున్నా, తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకొనగల సంస్థానప్రజలు తమ సిద్ధాంతాలకు బద్ధులై ఇండియన్ యూనియన్‌లో చేరడం, బాధ్యతాయుత ప్రభుత్వాన్ని స్థాపించడం అనే రెండు లక్ష్యాలు సిద్ధించేవరకు ధైర్యంతోను, త్యాగంతోను తమ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని నమ్ముతున్నాను."

## హరిజనులచే జాతీయ పతాక ప్రతిష్ఠ

### ప్రార్థన సమావేశంలో గాంధీజీ ప్రశంస

కలకత్తా, ఆగస్టు 16—

కలకత్తాలోని ఒక ఆస్పత్రిలో అక్కడ పనిచేసే పాకీ ముసలావిడచేత స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో జాతీయపతాకోత్సవం జరిపించినందుకు గాంధీజీ నేడు ప్రార్థన సమావేశంలో సంతోషం ప్రకటించారు.

జిల్లా కాంగ్రెస్‌కమిటీ సమావేశంలో ఒక హరిజన బాలిక పతాకోత్సవం జరిపినందుకు కూడా గాంధీజీ హర్షించారు. ఈ ఉత్సాహం శాశ్వతంగా నెలకొని, హిందూమతంలో అస్పృశ్యత, హెచ్చుతగ్గులు తొలగిపోగలవని గాంధీజీ అన్నారు.

### పంజాబ్ మెయిల్ ఎక్స్‌ప్రెస్‌లకు అవరోధం

కలకత్తా, ఆగస్టు 16—

పంజాబులో అల్లరుల మూలంగా పంజాబ్ మెయిలు, పంజాబ్ ఎక్స్‌ప్రెస్ హౌరానుంచి ఆగస్టు 18 న బయలుదేరవని. సహారన్పూరులో ఆపివేయవలసివచ్చినట్లు కలకత్తా రైల్వేల పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు ప్రకటించారు.

### గాంధీజీతో రాజాజీ సంభాషణ

కలకత్తా, ఆగస్టు 16—

శ్రీ సి. రాజగోపాలాచారిగారు (పశ్చిమబెంగాల్ గవర్నర్) నేడు పగలు 11-45 గంటలకు గాంధీజీ [illegible] ఆయనతో దాదాపు ఒకటిన్నర గంటసేపు సంభాషించారు. వారు సంభాషిస్తున్న సమయంలో బెంగాల్ మాజీ ప్రధాని మిస్టర్ హెచ్. ఎస్. సుహ్రావర్దీకూడా [illegible].

### ఆచార్య కృపలాని

కలకత్తా, ఆగస్టు 16—

కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య కృపలానీ [illegible] విమానంలో [illegible] కాంగ్రెస్ [illegible] మిస్టర్ పి. సి. ఘోష్, గాంధీ [illegible]

[illegible]

పెషావర్, ఆగస్టు 15—

ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ ప్రైవేటు కార్యదర్శి ఖాన్ మహమ్మద్ యూనస్‌ఖాన్ త్వరలోనే ఇండోనేషియాకు వెళ్లనున్నట్లు తెలుస్తున్నది.

## "అసలైన స్వరాజ్యం— క్షుద్బాధ బీదరికం అంతరిస్తేనే"

### బీహార్ గవర్నర్ ఉద్బోధ

పాట్నా, ఆగస్టు 15—

శ్రీ జయరామ్‌దాస్ దౌలత్‌రామ్ (బీహార్ గవర్నర్) బంకిపూర్ మైదానంలో నేటిసాయంకాలం ఒక గొప్పబహిరంగసభలో ఉపన్యసిస్తూ ఇలా అన్నారు : నేను ఇదివరలోని గవర్నర్లవలె వుండబోను. నేను మంత్రులకు శాసనసభ్యులకు ఆప్తమిత్రుడుగాను, ప్రజాసేవకుడుగాను మెలగుతాను.

ఇప్పుడు మనకు స్వరాజ్యం లభించింది. కాని, అది గాంధీజీ కలగంటున్న 'స్వరాజ్యం'కాదు. ప్రస్తుతం లభించిన స్వాతంత్ర్యం మూలంగా బ్రిటిష్ పరిపాలనను అంతమొందించడానికి మాత్రమే సాధ్యపడింది. వాస్తవంగా స్వరాజ్యం లభించాలంటే అందుకు ప్రజలలో ప్రబోధం కలగడం ముఖ్యం.

"ప్రజలు క్షుద్బాధ, బీదరికం, వ్యాధుల నుంచి విముక్తులై నప్పుడు' తప్ప వారికి స్వరాజ్యం లభించినా, ప్రయోజనంవుండదు. ఇండియా విశేష సాధనసంపదలు కలది. వాటిని సంపూర్ణంగా వినియోగించుకోగలిగిననాడు ఇక ఇండియా తన అవసరాలకై ఇతరదేశాలను వేటినీ యాచించ నవసరంలేదు. దేశంలో అత్యధికంగా అన్న వస్త్రాలు, జీవితావసరమైనముఖ్యవస్తువుల ఉత్పత్తి జరగవలసివున్నది. ఇదే నేడు మనదేశం ఎదుర్కొవలసిన ప్రధాన సమస్య, అందువలన నేడు ప్రజలందరు ఆర్థిక, సాంఘికరంగాలలో కూడా స్వాతంత్ర్యసాధనకు సహకారం చేయాలి. ఇలా జరగనప్పుడు "స్వరాజ్యం" అనేది దుఃఖానికి హేతువైన రాజ్యంగా పరిణమిల్లుతుంది."

దేశవిభజనను గురించి శ్రీ జయరామ్‌దాస్ ఇలా అన్నారు :

"ప్రస్తుతం ప్రజల హృదయాలు మారాలని విజ్ఞప్తి చేస్తున్నాను. విభక్తప్రాంతాల సమ్మేళన సాధ్యపడకపోయినా, ఉభయసంఘాల మనస్సులు ఒకటి అవాలని విజ్ఞప్తిచేస్తున్నాను. ప్రజలలో భ్రాతృభావాన్ని పెంపొందించడం, మత విద్వేషాలను అంతరింపజేయడం అత్యవసరమని ఉభయసంఘాల నాయకులు నొక్కిచెబుతున్నారు. శాంతిపరిస్థితిని నెలకొల్పాలని ప్రజలు వాస్తవంగా అభిలాషపడితే తప్పక వారు అట్టి స్థితిని చేకూర్చగలరు. మంత్రులు ఇట్టి విషయాలలో స్వప్రయత్నం మూలంగా ఏమీ చేయలేరు. కాబట్టి ప్రస్తుతం కల్లోల స్థితిని అంతమొందించడానికి దేశక్షేమానికి ప్రజలు యావచ్ఛక్తిని వినియోగించి తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

## "న్యాయశాసనాలకు బద్ధులైవుండాలి"

### ఒరిస్సా ప్రజలకు గవర్నర్ కట్జూ విజ్ఞప్తి

కటక్, ఆగస్టు 16—

డాక్టర్ కైలాసనాథ్‌కట్జూ (ఒరిస్సాగవర్నర్) స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో రోటరీక్లబ్‌లో ఉపన్యసిస్తూ ఇండియన్ డొమినియన్‌లో చట్టరీత్యా రాష్ట్రీయ గవర్నర్ల స్థితిని గురించి వివరించారు, తరువాత ఆయన ఇలా అన్నారు :

"మంత్రులే నాకు శ్రవణేంద్రియం, చక్షురింద్రియం అయివున్నారు. నేనీరాష్ట్రవాసులకు అపరిచితుడను కాను. దాదాపు ఇరవై సంవత్సరాలుగా తరుచు నేను పూరీకి వస్తూనే వున్నాను.

"1940 లో నేను గృహ నిర్మాణానికై స్థలం కోసం దరఖాస్తు చేసుకోగా, పూరీ జిల్లా కలెక్టర్ నన్ను యుద్ధసరిక విరాళం చెల్లించాలని కోరారు. ఈ విషయమై నేను స్థానిక కాంగ్రెస్ నాయకులతో చర్చించి, ఈ సంగతిని గవర్నర్‌కు, గవర్నర్ జనరల్‌కు తెలియజేశాను. 1941 లో నాకు స్థలం లభించింది. తరవాత 1942 లో గృహ నిర్మాణం జరిగింది. కాని, ఆ ఇల్లు ఎలా వుందో నేను చూడనేలేదు. ఇంతలో నేను జైలుకు వెళ్లవలసి వచ్చింది.

"న్యాయ శాసనాలను మనం పాలించడమే ప్రస్తుతం ముఖ్యం ఈ విషయంలో మనం బ్రిటిష్ వారినుంచి ఎంతో నేర్చుకోవాలి. న్యాయ శాసనాలలో లోపాలు కనిపిస్తే, వాటి సవరణకు వారు చట్టబద్ధమైన పద్ధతులను అనుసరిస్తూ, అలోపున వారు స్థానిక శాసనాలకు బద్ధులై మెలగుతారు."

## సింధు మంత్రివర్గ ప్రమాణ స్వీకరణ

కరాచీ, ఆగస్టు 16—

కొత్త సింధు మంత్రివర్గ సభ్యులు నేడు పగలు 10-30 గంటలకు సింధు గవర్నమెంట్ హౌస్‌లో ప్రమాణాలు స్వీకరించారు. మంత్రులు ఈ క్రింది శాఖలను నిర్వహిస్తారు:—

ప్రధాని ఎమ్. ఎ. ఖుహ్రో:— ఆర్థికశాఖ, [illegible] వర్క్సు శాఖలు.

పీర్ ఇలాహి బక్ష్:— [illegible] ఆరోగ్యం, [illegible] శాఖలు.

[illegible] — సివిల్ సప్లయి, [illegible] శాఖలు.

కాజీ ఫజుల్లా:— రెవిన్యూ, [illegible] ఎక్సైజ్ శాఖలు.

## పాకిస్తాన్ రాష్ట్రాలలోని కాంగ్రెస్ ప్రతినిధుల [illegible]

[illegible], ఆగస్టు 16—

[illegible] భారత కాంగ్రెస్ సంస్థ విచారణకుగాను సిద్ధం చేయవలెనని నిర్ణయించారు.

# విభాగిత భారతావని సమైక్యతకు కాయకష్టులా కృషిచేయాలని ప్రజానీకానికి కృపలానీ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 15—

ప్రస్తుతం సిద్ధించిన స్వాతంత్ర్యంతో తృప్తిచెందక, మాతృదేశాన్ని సమైక్యం చేయడానికి యికనుంచి కాయకష్టుల పాటుపడమని రాష్ట్రపతి ఆచార్య కృపలానీ నేడొక బ్రాడ్‌కాస్ట్ ప్రసంగంలో భారతీయులను హెచ్చరించారు.

ఆయన యింకా యిలా అన్నారు.

"చిరకాల నిరీక్షితమైన భారతస్వాతంత్ర్యం నేటికి సిద్ధించింది. శతాబ్దాలతరబడి అనుభవిస్తున్న దాస్యం తొలగిపోయింది. చిట్టచివరకు, ప్రజాప్రతినిధులు గద్దె నెక్కారు. ఇంతవరకు గర్వితులైన వారందరు యిప్పుడు తమతమ సముచిత స్థానాలను ఆక్రమించుకొన్నారు. ఈ వాంఛితం నెరవేరడానికి, గతించిన అనేక దశాబ్దాలలో మన దేశభక్తులు పాటుపడి ఎన్నో క్లేశాలను అనుభవించారు. మనతోపాటు ఆనందించడానికి, వారిలో చాలామంది యిప్పుడు దిక్కడలేరు. ఇతరుల ఆనందంకొరకు వారు కష్టాలు పడ్డారు.

"ఇతరుల స్వాతంత్ర్య గౌరవములకొరకు వారు అసువులు బాశారు, అటువంటి వీరులకు, అజ్ఞాత దేశభక్తులకు, గౌరవంగా ప్రేమపూర్వకంగా మనం జోహారులు అర్పిస్తున్నాము.

"మహాత్ముని నాయకత్వంవల్ల, మనం ఈ లక్ష్యాన్ని సాధించగలిగాము. నేడాయన మనమధ్య వున్నందుకు హర్షిస్తున్నాము. స్వతంత్ర ప్రజలుగా ఆయనకు జోహారులు అర్పిస్తున్నాము. సాధారణంగా హింసాకాండవల్లను, యుద్ధాలవల్లను, సాధించబడే లక్ష్యాన్ని సత్యాహింసలద్వారా సిద్ధింపజేయడానికి కృషిచేసినందువల్ల, ప్రపంచచరిత్రలో ఆయన ఒక నూతనాధ్యాయాన్ని ప్రారంభించారు. భవిష్యత్తులో మనం నిర్వహించవలసిన నిర్మాణాత్మక కార్యక్రమాలలో, మనకు మార్గదర్శకత్వం వహించడానికి, ఆయన చిరాయుష్మంతుడగుగాక!

"ఆయన, ఆయనప్రజలు కన్న స్వప్నాలు పూర్తిగా నెరవేరలేదు. మానవ వ్యవహారాలలో ఇది సహజమే. మనలక్ష్యం పూర్తిగా సిద్ధించలేదు. స్వతంత్ర సమైక్య భారతాన్ని మనం ఆశించాము. స్వతంత్రమైనప్పటికీ, విభక్తభారతమే మనకు లభ్యమయింది. దేశవిభజన జరిగినందుకు అనేకమంది తీవ్ర మనస్తాపానికి లోనయారు. అందువల్ల, సమైక్య భారతం సిద్ధించి వున్నట్లయితే మనం పొందేటంత ఆనందాన్ని యిప్పుడు అనుభవించడంలేదు. మనదేశం స్వాతంత్ర్యం పొందడానికి, సమైక్యంగా నిలవడానికి, మనంచేసిన త్యాగాలు సర్వశక్తులు చాలివుండకపోవచ్చు. ఏమైనా బ్రిటిష్ పరిపాలనవల్ల మనకు సమైక్యత కలిగినా, అది దాస్య సహితమైనదనే విషయాన్ని మనం విస్మరించము. అదంతా హిందు ముస్లిములను పులియులను తమపట్టులో వుంచుకొని విదేశపాలకులు మనపై విధించిన కృత్రిమమైన సమైక్యత అనే విషయాన్ని మనం మరచిపోము. కాని, కావలసింది స్వేచ్ఛతో కూడిన సమైక్యత, అంగాంగి సంబంధంకల సమైక్యత మనకిప్పుడు కావాలి. రాజకీయసంస్థల కలయికమాత్రమే కాక, ప్రజాహృదయాలన్నీ ఏకంకావాలి. ఇదంతా మన ప్రయత్నాలవల్లనే సాధ్యమవుతుంది. విదేశపాలకులచే వేరు చేయబడిన వివిధ మతవర్గాలవారు తిరిగి స్వతంత్రంగా ఆలోచించుకొని ప్రవర్తించినప్పుడే, మన ప్రయత్నాలు సఫల మవుతాయి.

"అందువల్ల మనకిప్పుడు సిద్ధించిన స్వాతంత్ర్యంతో తృప్తిచెందక, మాతృదేశాన్ని సమైక్యం చేయడానికి యికనుంచి మనం కాయకష్టులా పాటుపడాలి. స్వాతంత్ర్య ప్రాప్తికొరకు కృషిచేసిన విధంగానే, ఈ కార్యనిర్వాహణలో కూడా మనం కలసికట్టుగా ప్రయత్నించాలి. సౌఖ్యం, భోగం, స్వార్థం మొదలైన భావాలకు స్వస్తిచెప్పి, తిరిగి మనం త్యాగపథాన్ని అనుసరించాలి. ఇండియన్ యూనియన్ పౌరులమైన మనం, మతవర్గ విభేదాలను విస్మరించి, అద్యంతాలలో కూడా కేవలం ఇండియన్లుగా మాత్రమే భావించుకొనేటట్లయితే మనం గాఢంగా వాంఛిస్తున్న సమైక్యత సాధ్యమవుతుంది. ప్రతీకారభావాలకు కూడా మనం స్వస్తిచెప్పాలి. రెండు మతవర్గాలవారు కూడా దీర్ఘకాలం ప్రతీకార చర్యలను తలపెట్టారు. తత్ఫలితంగానే, నేడు ఇండియాలోని అనేక ప్రాంతాలలో హత్యలు, దోపిడీలు, గృహదహనాలు సాగిపోతున్నాయి.

"సమైక్యతాలక్ష్యానికి యిదివరకు ఎంతదూరంలో వున్నామో యిప్పుడుకూడా అంతేదూరంలో వున్నాము, అందువల్ల, మనం యింతవరకు అవలంబించిన విధానాలను మార్చుకొందాము. స్వాతంత్ర్యాన్ని, వలెనే సమైక్యతనుకూడా గాంధీజీ చెప్పినట్లు సత్యాహింసలద్వారానే సాధించవచ్చు.

"ఇవన్నీకాక ఇండియన్‌యూనియన్‌ను మనం సౌభాగ్యవంతంచేయాలి. సర్వాధికారాలు, సర్వ ప్రయోజనాలు కార్మిక కర్షకులకే సిద్ధించేటట్లు ప్రజాస్వామిక విధానాలపై నూతన సాంఘికవ్యవస్థను మనం ఇండియన్ యూనియన్‌లో నిర్మించేటట్లయితే, మననుంచి వేరుపడిపోయిన్నవారు తిరిగి మనతో ఐక్యంకావడానికి అది అత్యంత ప్రోత్సాహకారికాగలదు. మనసూతన స్వాతంత్ర్య ఫలితములు ఇదియూడా ఒక సాధనం."

### పండిట్ నెహ్రూకు తెజ్ బహదూర్ సప్రూ అభినందనలు

అలహాబాదు, ఆగస్టు 14—

సర్ తేజ్‌బహదూర్ సప్రూ నేడు ఇండియా ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు ఈ క్రింది సందేశం పంపారు: "గాంధీమహాత్ముని నాయకత్వంలో మీరు, మీ సహచరులు సిద్ధింపజేసిన ఇండియా స్వాతంత్ర్యం [illegible] రాజేంద్రప్రసాద్‌ను [illegible] అభినందిస్తున్నాను. డాక్టర్ [illegible] ద్వారా నా అభినందనలను రాజ్యాంగ పరిషత్తుకు అందజేయవలసిందని కోరుతున్నాను. మీరు నేడు ఎగురవేసే జాతీయ పతాకానికి మీ అందరితోపాటు వందనాలు సమర్పిస్తున్నాను."

## పాకిస్తాన్ సంస్థాపన

### ఖాయిదే అజాం జిన్నాకు సందేశాలు

కరాచీ, ఆగస్టు 15—

పాకిస్తాన్ సంస్థాపన సందర్భంలో ఖాయిదే అజాం జిన్నాకు మార్షల్ చాంగ్-కై-షేక్, ఫ్రెంచి రిపబ్లిక్ అధ్యక్షుడు విన్సెంట్ ఆరియోల్ అభినందన సందేశాలు పంపించారు.

మార్షల్ చాంగ్-కై-షేక్ ఈ విధంగా సందేశం పంపించారు.

"పాకిస్తాన్ సంస్థాపన సందర్భంలో, నా ప్రభుత్వం తరఫున, నా తరఫున కూడా, హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను.

పాకిస్తాన్ త్వరలోనే సౌభాగ్యవంతం కాగలదని కాంక్షిస్తున్నాను. మీ ప్రజల హృదయపూర్వక సహకారంతో, స్వాతంత్ర్య వికాసాల నూతనశకారంభానికి మీ ప్రభుత్వం దోహదమివ్వగలదని నా విశ్వాసం. మీతో చెలిమి నెరపి సహకరిస్తామని హామీ యిస్తున్నాను."

తీవిక. ఖాయిదే అజాం ఈ విధంగా సమాధానమిచ్చారు.

"పాకిస్తాన్ డొమినియన్ సంస్థాపన సందర్భంలో అభినందనలు తెలుపుతూ మీరు పంపిన టెలిగ్రాం చేరింది. ఈ చరిత్రాత్మక సమయంలో శుభాకాంక్షలను తెలియ పరచినందుకు, మీకు, మీద్వారా ఇచ్చిన ప్రభుత్వానికి, చైనా ప్రజలకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను."

విన్సెంట్ ఆరియోల్ కిందివిధంగా టెలిగ్రాం పంపించారు.

"స్వతంత్ర రాజ్యాల కూటమిలో పాకిస్తాన్ ప్రవేశిస్తున్న ఈ తరుణంలో, ఫ్రెంచి యూనియన్‌కు చెందిన ప్రజలు, ఫ్రెంచి రిపబ్లిక్, నా ద్వారా పాకిస్తాన్ ప్రజలకు సుహృద్భావ సందేశాన్ని పంపిస్తున్నారు.

మీ విధి నిర్వహణలో విజయం కలగాలని, మీరు సర్వదా క్షేమంగా వుండాలని కాంక్షిస్తున్నాను."

ఖాయిదే అజాం యిలా సమాధాన మిచ్చారు.

"ఫ్రెంచి రిపబ్లిక్ తరఫున, ఫ్రెంచి ప్రజల తరఫున, మీరు పంపిన సుహృద్భావ సందేశం చేరింది. మా దేశానికి ఫ్రాన్సు సహకారం లభ్యమవుతున్నందుకు పాకిస్తాన్ ప్రజలు చాలా మెచ్చుకొన్నారు.

ఫ్రాన్సు, ఫ్రెంచి యూనియన్, మీపట్ల సుహృద్భావంతో ప్రవర్తిస్తాయని నిరూపించినందుకు, మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు."

ఈక్రింద పేర్కొనబడినవారినుంచి కూడా, ఖాయిదే అజాంకు అభినందన సందేశాలు వచ్చినాయి.

ఈజిప్షియన్ సెనేటు అధ్యక్షుడు, కెయిరోనుంచి యిలా సందేశం పంపించారు.

"పాకిస్తాన్ రాజ్యాన్ని స్థాపించడంలోను, పాకిస్తాన్ రాజ్యాంగ పరిషత్తును ప్రారంభించడంలో మీకు సిద్ధించిన విజయానికి మా హృదయపూర్వక అభినందనలు నూతన రాజ్యానికి సంపూర్ణ స్వాతంత్ర్యం ఆనందం చేకూర్చేటట్లు రాజ్యాంగ పరిషత్తు జయప్రదంగా కృషిచేయగలదని కాంక్షిస్తున్నాను."

సిరియన్ మంత్రి, అర్మనాజీ:— పాకిస్తాన్ సంస్థాపన మహోత్సవ సందర్భంలో మా హృదయపూర్వక అభినందనలు.

నేపాల్ ప్రభుత్వ మంత్రి:— "పాకిస్తాన్ డొమినియన్ సంస్థాపన సందర్భంలో నా తరఫున, నా వుద్యోగుల తరఫున అభినందనలు తెల్పుతూ, భవిష్యత్తులో పాకిస్తాన్ ఆనంద సౌభాగ్యాలతో తులతూగగలదని కాంక్షిస్తున్నాను.

### లియాఖత్ అలీఖాన్‌కు విదా సందేశం

పారిస్, ఆగస్టు 15—

ఫ్రెంచి విదేశాంగమంత్రి మిస్యూర్ బిదా పాకిస్తాన్ విదేశాంగ వ్యవహారాల మంత్రి మిస్టర్ లియాఖత్ అలీఖాన్‌కు ఒక తంతిని అందజేస్తు "స్వతంత్ర రాజ్యంగా పాకిస్తాన్ సృష్టి ప్రపంచానికి అత్యంత ముఖ్యమైన సంఘటనగా నేను ఫ్రెంచిప్రభుత్వం కూడా తలపోస్తున్నాం" అన్నారు. అధికారపూర్వకంగా సంబంధ బాంధవ్యాలు ఆ తర్వాత ఏర్పడేలోపుగా ఉభయదేశాల మైత్రి అభివృద్ధిపట్ల తనకు అత్యంతమైన అభిలాష కలదని విశ్వసించవచ్చు నన్నారు.

## మిత్రరాజ్య సమితిలో పాకిస్తాన్‌కు సభ్యత్వం

లేక్‌సక్సెస్, ఆగస్టు 16—

మిత్రరాజ్య సమితిలో సభ్యత్వానికై పాకిస్తాన్ పంపుకొన్న దరఖాస్తు ఇక్కడికిచేరింది.

కరాచీనుంచి పాకిస్తాన్ దరఖాస్తు మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యాలయానికి నేడు చేరింది. ఇందునుగురించి కార్యాచరణ శాఖ కార్యదర్శి డాక్టర్ ఇవాన్ కెర్నో పరిశీలన సాగిస్తున్నారు.

గత వారంలోనే మిత్రరాజ్యసమితి న్యాయవాద సలహాసంఘం సమాలోచనలుసాగించి, ఇండియన్ డొమినియన్‌కు లోగడవున్న సభ్యత్వం అలాగే వుండాలని. పాకిస్తాన్ మాత్రం కొత్తగా సభ్యత్వం కోసమై దరఖాస్తు పెట్టకోవాలని నిర్ణయించింది ఈ న్యాయవాద సలహాసంఘాన్నకిను డాక్టర్ కెర్నోయే.

## కొత్త డొమినియన్లకు ఉజ్జ్వల భవిష్యత్తు

### కడపటి ఇండియా మంత్రి సందేశం

లండన్, ఆగస్టు 15—

కడపటి ఇండియామంత్రి లార్డ్ లిస్టొవెల్ నేడు తన పదవిని వదులుకుంటూ రెండు కొత్త డొమినియన్ల ప్రజలను వుద్దేశించి ఈ క్రింది సందేశం పంపారు:

"ఇండియా మంత్రి పదవిని వదులుకొంటున్న ఈ సమయంలో విచారం, సంతృప్తి కూడా నా మనస్సును ముప్పిరిగొంటున్నది:

భారతదేశ ప్రజలను సేవించడానికి నా కింక అవకాశం వుండదే అని విచారం; భారతీయప్రజలు స్వాతంత్ర్యాన్ని సాధించినందుకు సంతృప్తి. రెండు కొత్త డొమినియన్లకు ఉజ్జ్వల భవిష్యత్తు కలదని, ఆసియా పునరుద్ధరణ విషయంలోను, ప్రపంచ జాతుల మధ్య ఇతోధిక మిత్రత్వసహకారాల నినుమడింపజెయ్యడంలోను తోడ్పడడానికి వీటికి దొడ్డఅవకాశం లభించిందని నేను గట్టిగా నమ్ముతున్నాను. ఈరెండు కొత్త డొమినియన్ల ప్రజలకు నా హృదయపూర్వక అభినందనాలను అందజేస్తున్నాను."

## "మీ సానుభూతే మాకు కొండంత బలం"

### ఇండియా పాకిస్తాన్‌లకు వియత్నాం అధ్యక్షుని శుభసందేశం

సైగాన్, ఆగస్టు

వియత్‌నాం రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ మిన్ ఇండియా, పాకిస్తాన్‌లకు ఒక సందేశం రేడియోలో అందజేస్తూ ఇలా అన్నారు:

"ఇండియా, పాకిస్తాన్, ఆసియా సానుభూతిబలంతో వియత్‌నమీస్ ప్రజలు సమైక్యతా స్వాతంత్ర్యాలకై సమరాన్ని సాగించే కృతనిశ్చయులైనారు."

## ఇండొనీసియా శుభాభినందనలు

బటేవియా, ఆగస్టు

ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రధాని అమీర్ షరిఫుద్దీన్ నేడు ఇండియా పాకిస్తాన్ అభినందిస్తూ ఇలా అన్నారు."

"ఇండియా, పాకిస్తాన్‌లకు వాటి ఈ సందర్భంలో నేను శుభాభినందనలు అందగొడుతున్నాను. ఇండియా స్వతంత్రతే చిరకాలం మనుగాక. ఇండియా, ఇండొనీసియా ప్రజలసమైక్యత చిరకాలం వర్ధిల్లుగాక."

## ఇండొనీసియన్ విద్యార్థుల సందేశం

బటేవియా, ఆగస్టు

పాకిస్తాన్, ఇండియాలకు ఇండొనీసియా తాత్కాలిక పార్లమెంటు వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ అస్సాత్ జోగ్జకార్తా రేడియోలో సందేశాన్ని అందజేస్తూ ఇండియా చిక్కుల పరిష్కారానికి స్వాతంత్ర్య ప్రదానంచేసి బ్రిటన్ అధిక వివేకము ప్రదర్శించిందన్నారు.

ఇండొనీసియా విద్యార్థులు అఖిలిండియా విద్యార్థుల ఫెడరేషన్‌కు, అఖిలిండియా విద్యార్థి కాంగ్రెసుకు ఇండియన్ ముస్లిం ఫెడరేషన్‌కు సందేశాన్ని అందజేస్తూ అఖిల ఆసియా రాజ్యాల స్వాతంత్ర్య సంసిద్ధికై తాము చెయ్యదగు కృషికి ఇండియా పాకిస్తాన్‌ల నిర్మాణం ప్రధాన సాధనం కాగలదని ఆశిస్తున్నా మన్నారు.

## మద్రాసు కార్పొరేషన్

### వాటర్ వర్క్సు, డిపార్టుమెంట్
### కంట్రాక్ట్ ఎం. డబ్ల్యు. ఎస్. నెం. 11
### టెండర్ నోటీసు

ఢిల్లీవాకానికి, కిల్పాక్‌కు మధ్య మేనసిల్లీ డూయిట్ నిర్మాణం సందర్భంలో 20 లక్షల గాని, అందులో కొంతభాగంగాని 3" టేబిల్ మౌల్డెడ్ ఇటుకలను వెంటనే సరఫరా చేయడానికి పంపే టెండర్లను 1947 ఆగస్టు 27 వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3 గంటలవరకు మద్రాసు కార్పొరేషన్ కమిషనర్ స్వీకరిస్తారు.

టెండర్‌ఫారములు, సరఫరాచేయవలసిన సరకులను గురించిన పూర్తి వివరాలతో సహా మద్రాసు కార్పొరేషన్ వాటర్‌వర్క్సు ఇంజనీర్ వద్ద లభిస్తాయి. ఒకనకు సెట్టుఒకటికి రు. 2/- చొప్పున సొమ్ము చెల్లించి, టెండర్‌ఫారములను పొందవచ్చును. అలా నిర్ణీతమైన ఫారముల ద్వారా పంపిన టెండర్లను గురించే ఆలోచించబడుతుంది.

టెండర్ డిపాజిట్టుగా కార్పొరేషన్ ట్రెజరీలో రు. 500/- ను చెల్లించినట్లు ఒక రశీదును ప్రతి టెండర్‌తోను జేర్చవలెను.

రిపన్ బిల్డింగ్సు, 14 ఆగస్టు 1947 — వి. నరసింహం, కమిషనర్.

## వేలంలో అమ్మకం

పోర్ట్ ట్రెజరీట్ మున్నగు అస్సెస్సియలర్ వెహికల్సు అనేకం 3 టన్నుట్లు, 15 హండ్రెడ్ వెయిట్లు, ఎం. టి. కాంపొనెంట్సు, ఇతర స్పెషలిస్టు వెహికల్సు, ఎం. టి. సాల్వేజ్ డిపో ఆవడిలో 1947 ఆగస్టు 25 వ తేది సోమవారం పగలు 10 గంటలప్పుడు ఆర్ వి (డి) నిబంధనల ప్రకారం అమ్మబడతాయి— జాక్ రియాసన్సు, లిమిటెడ్, మద్రాసు.

# ప్రపంచ వాణిజ్య సంఘంలో డచ్ వారికి మరొక ఓటమి

## ఇండొనీసియాను ఆహ్వానించరాదనే ప్రతిపాదనకు నిరాకరణ

### బాలీదీవిపై ఇండొనీసియను విప్లవకారుల ముట్టడి

లేక్ సక్సెస్ (న్యూయార్కు) ఆగస్టు 18—

ఒకసారి జరగబోయే ప్రపంచ వాణిజ్య సమావేశానికి ఇండొనీసియాను ఆహ్వానించడానికి మిత్రరాజ్య సమితి ఆర్థిక, సాంఘిక సమస్యల సంఘం ఈ మధ్య చేసిన నిర్ణయాన్ని రద్దుచేయించడానికై డచ్ ప్రతినిధులు నేడు చేసిన ప్రతిపాదన వోడిపోయింది. "ఇది నీచమైన ప్రతిపాదన" అని ఇండియన్ ప్రతినిధి డచ్ ప్రతిపాదనను విమర్శించారు.

డచ్ ప్రతిపాదనకు వ్యతిరేకంగా పన్నెండుమంది, అనుకూలంగా నలుగురు వోటు చేశారు.

నేటి ఆర్థిక, సాంఘిక సమస్యల సంఘసమావేశం వోటింగులో టర్కీ పాల్గొనలేదు.

ప్రపంచ వాణిజ్య సమావేశానికి ఇండొనీసియాను ఆహ్వానించాలని పదిహేనురోజులక్రింద నిర్ణయించబడినప్పుడు చాలామంది సభ్యులకు ఇండొనీసియా, గురించి నిజానిజాలు తెలియవని డచ్ ప్రతినిధులు వాదించినప్పటికీ, వారి ప్రతిపాదన త్రోసివెయ్యబడింది.

## బాలీ దీవిపైకి జావా విప్లవకారుల ముట్టడి?

హేగ్, ఆగస్టు 18—

పోటుముదురైన ఇండొనీసియన్ విప్లవకారులు బాలీ దీవులమధ్య గల చిన్న జలసంధిని దాటి బాలీదీవిలో ఒక గ్రామంపైబడి దాని నంటించారని డచ్ వార్తాసంస్థ తెల్పుతున్నది.

ఈ గ్రామం బాలీ ముఖ్యపట్టణం సింగరాడ్జకు మైళ్ళ దూరంలో వున్నదట.

ఈ ముట్టడిలో నలుగురు గ్రామస్థులు మరణించారనీ, చాలామంది గాయపడ్డారనీ డచ్ వార్తా తెల్పుతున్నది.

డచ్ ప్రకటనలో ఇంకా యీవిధంగా పేర్కొనబడింది:

"ఇండొనీసియన్ విప్లవకారులు సింగరాడ్జ విమానాశ్రయాన్ని, ఎలక్ట్రిసిటీ స్టేషన్‌ను ధ్వంసం చెయ్యాలని ప్రయత్నించగా, డచ్ గస్తీసైనికులు ప్రతిఘటించారు. ఇద్దరు ఇండొనీసియనులు మరణించారు."

## ఇండొనీసియాకు అమెరికా హెచ్చరిక

వాషింగ్టన్, ఆగస్టు 16—

డచ్-ఇండొనీసియన్ వివాద పరిష్కారానికై అంతర్జాతీయ సంఘాన్ని నియమించాలని ఇండొనీసియన్ రిపబ్లిక్ పట్టుబట్టేయెడల, తను సద్భావంతో అందజేసిన మధ్యవర్తిత్వాన్ని అమెరికా ఉపసంహరించుకోగలదని నేడు అమెరికన్ విదేశాంగ కార్యాలయం ఇండొనీసియన్ రిపబ్లిక్‌ను హెచ్చరించింది.

## ఇండొనీసియా భవితవ్యం

### ఇండియాపై ఆధారపడిందని డాక్టర్ సోకర్నో అభిభాషణ

బటేవియా, ఆగస్టు 16—

"ఇండొనీసియన్ రిపబ్లిక్ తన విషమస్థితిని తొలగించుకొని, వాస్తవ స్వాతంత్ర్యం గలదేశం కావడం భావిలో చాలావరకు ఇండియాపై ఆధారపడివుంది" అని రిపబ్లికన్ అధ్యక్షుడు డాక్టర్ సోకర్నో నిన్నరాత్రి మిస్టర్ జిన్నాకు, పాకిస్తాన్ డొమినియనుకు సందేశాన్ని బ్రాడ్‌కాస్టుచేస్తూ అన్నాడు.

ఇండియా, పాకిస్తానులకు డాక్టర్ సోకర్నో శుభసందేశాలు పంపిస్తూ, ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు అరబ్ రాజ్యాలతో సన్నిహితత్వం ఇదివరకే పొసగిందన్నాడు.

ఈ సన్నిహితత్వం పాకిస్తాన్ ద్వారా మరింత బలపడగలదనీ తాను, ఇండొనీసియన్ ముస్లిములు ఆశిస్తున్నామన్నాడు.

ఇండొనీసియాను ఇండియా గట్టిగా బలపరచగలదని ఎదురుచూస్తున్నామనీ, ఇండియా ప్రయోజనానికేమి, ప్రపంచ ప్రయోజనానికేమి ఇండియా, బ్రిటనుల మధ్య సహకారం ఫలప్రదం కావాలని ఆశిస్తున్నామనీ అన్నాడు.

## ఇండొనీసియన్ స్వాతంత్ర్య దినోత్సవం

బటేవియా, ఆగస్టు 16—

ఆగస్టు 17 వ తేదీన ప్రపంచంలోని ఇండొనీసియన్‌లందరు ద్వితీయ ఇండొనీసియన్ స్వాతంత్ర్యదినోత్సవాన్ని మహోజ్వలంగా, జరపవలసిందని ప్రధానమంత్రి షరిఫుద్దీన్ ఉద్బోధించారు.

## చంద్రనగరంలో సత్యాగ్రహం

### యూనియన్‌లో చేరరాదన్నందుకు అసమ్మతి

చంద్రనగరం, ఆగస్టు 16—

చంద్రనగరం ప్రజలు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంద్వారా ఇండియన్ యూనియన్‌లో చేరవలెనని కోరగా అందుకు ప్రెంచి అధికారులు అంగీకరించనందున నిన్నటినుంచి నలుగురు ఆమరణ నిరశనవ్రతరూపంగా సత్యాగ్రహాన్ని ప్రారంభించారు.

## పాకిస్తాన్ విమానదళ ప్రధాన కార్యాలయం

### పెషావర్‌లో స్థాపిస్తారట

కరాచీ, ఆగస్టు 16—

పాకిస్తాన్ విమానదళం ప్రధాన కార్యాలయం పెషావర్‌లోను, నౌకాదళ ప్రధాన కార్యాలయం కరాచీలోను, సైన్యాల ప్రధాన కార్యాలయం రావల్పిండిలోను స్థాపించబడగలవని తెలుస్తున్నది.

1 వ పేజీ తరువాయి

## పంజాబ్ రక్షణ యత్నం

మంత్రివర్గాలు [illegible] పంజాబును అదనపు దళాలు పంపబడగలవని ప్రకటింపబడింది.

తూర్పు పంజాబుకు అవి ఇండియా సైనిక పటాలాలు వెళ్ళినవని కూడా తెలుస్తున్నది.

ఆగస్టు 15 వ తేదీకి పూర్వం జరిగిన సంఘటనలపట్ల కసితీర్చుకొనడానికి ప్రయత్నించే సమయం గడిచిపోయిందని, ప్రస్తుతం పంజాబులో వున్న కల్లోలిత పరిస్థితులను అణచడానికి అవసరమగు చర్యలు తక్షణమే తీసుకొనబడగలవని కూడా నేడు ప్రకటించబడింది.

సరిహద్దు నిర్ణాయకసంఘ నివేదిక రేపు ప్రకటింపబడుతుంది.

నేడు గవర్నమెంటు హౌసునుంచి వెలువడిన ప్రకటన పాఠమిది :-

ఆగస్టు 16 వ తేదీ మధ్యాహ్నం 11.45 గంటలకు గవర్నమెంటు హౌస్‌లో సమష్టి దేశరక్షణ సంఘసమావేశం జరిగింది.

ఇండియా గవర్నర్ జనరల్ వైకౌంట్ మౌంట్‌బాటెన్ (స్వతంత్ర అధ్యక్షుడు) ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ, పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ లియాఖత్ అలీఖాన్, ఇండియా హోం శాఖామంత్రి సర్దార్ పటేల్, పాకిస్తాన్ దేశీయ శాఖామంత్రి మిస్టర్ రహమాన్, ఇండియా రక్షణ శాఖామంత్రి సర్దార్ బలదేవ్‌సింగ్, సర్వసేనాని ఫీల్డ్‌మార్షల్ ఆకిన్‌లెక్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఇటీవల తాను పంజాబ్ పర్యటన సందర్భంలో చూచిన పరిస్థితులను, ప్రత్యేకంగా పంజాబులో శాంతి రక్షణకై పంజాబు సరిహద్దు సైనికదళాలు సాగిస్తున్న కృషిని సర్వసేనాని ఆకిన్‌లెక్ వివరించాడు. ఈ దళసేనాని మేజర్ జనరల్ రీస్, సర్వసేనానిద్వారా సరాసరి సమష్టి దేశరక్షణ సంఘానికి బాధ్యుడని "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

సమష్టి దేశరక్షణసంఘం ఈక్రింది నిర్ణయాలను చేసింది :—

(1) పంజాబులోని సైనికదళాలకు సహాయం చేయడానికై తక్షణమే అదనపు సైనికదళాలను పంపాలి.

(2) పంజాబులో ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కొనడంలో కల్లోలానికి అసలు కారణమేమిటా అని పరిశోధించడం అనవసరం. ఈ సమావేశంలో పాల్గొన్నవారందరు ఆగస్టు 15 వ తేదీకి పూర్వం జరిగిన సంఘటనలపట్ల ఒకరిపై మరొకరు కసి తీర్చుకొనడానికి ప్రయత్నించడం నిరర్థకమని ఏకగ్రీవంగా విశ్వసించారు. ప్రస్తుతం పంజాబులో చెలరేగుతున్న కల్లోలాన్ని పూర్తిగా అణచడానికై తక్షణమే తగుచర్యలు తీసుకోవాలని అందరు ఏకగ్రీవంగా ఆమోదించారు.

(3) ఆగస్టు 17 వ తేదీన అంబాలాలో జరగనున్న సమష్టిసమావేశానికి ఇండియా, పాకిస్తాన్ ప్రధానమంత్రులు, దేశరక్షణశాఖా మంత్రులు, ఉభయపంజాబ్‌రాష్ట్రాల గవర్నర్లు, మంత్రులు హాజరుకావాలని, ఈ సమావేశంలో పరిస్థితిని ఎదుర్కొనడానికి తగు చర్యలను గురించి చర్చలు జరగవలెనని నిర్ణయించబడింది. అంబాలాలో రేపు జరగనున్న సమావేశంలో పంజాబ్ సరిహద్దు సైనికదళసేనాని మేజర్ జనరల్ రీస్, సర్వసేనాని ప్రతినిధి మేజర్ జనరల్ [illegible] హాజరవుతారు. ఈ సమావేశానికి హాజరుకావలసిందిగా శిక్కు నాయకులు మాస్టర్ తారాసింగ్, జ్ఞాని కర్తార్‌సింగ్‌లు కూడా ఆహ్వానించబడినారు.

ఈ సమావేశానికి ఇండియా, పాకిస్తాన్ మంత్రులు హాజరు కావడంచేత, ఆ అవకాశాన్ని పురస్కరించుకొని, సాయంత్రం గవర్నమెంటు హౌసుకు రావలసిందిగా వారిని గవర్నర్ జనరల్ ఆహ్వానించారు. సాయంత్రం వారికి సరిహద్దు నిర్ణాయకసంఘ నివేదికలు చూపించబడుతవి. ఆగస్టు 17 వ తేదీ సాయంత్రం అసాధారణ గెజెట్‌లో సరిహద్దు నిర్ణాయక సంఘనివేదికలు ప్రచురించ బడగలవు.

## పాకిస్తాన్ ప్రధాని ఆగమన కారణం

(మన విలేకరి)

న్యూ ఢిల్లీ, ఆగస్టు 16—

నేటి సాయంత్రం జరిగిన సమష్టి దేశరక్షణ సంఘ సమావేశంలో పాల్గొనే నిమిత్తమే ప్రత్యేకంగా కరాచీనుంచి పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ నేడు ఢిల్లీ వచ్చాడని అనధికార వర్గాలద్వారా తెలుస్తున్నది. లాహోర్‌లోను తదితర నగరాలలోను కల్లోలాన్ని అణచడానికై సమష్టి మిలిటరీ చర్యలు నేటి సమష్టి రక్షణ సంఘ సమావేశంలో నిర్ణయించబడినవని తెలుస్తున్నది.

పంజాబ్‌లో పెద్దపెట్టున జరుగుతున్న హత్యాకాండ అణచడానికి తగు చర్యలను నిర్ణయించే నిమిత్తమే రేపు అంబాలాలో వీరందరు తిరిగి సమావేశమౌతారు.

నేడు పంజాబ్ పరిస్థితి గురించి చర్చించేందుకై సర్దార్ పటేల్ భవనంలో సమావేశం జరిగింది.

మైనారిటీవర్గాలు ప్రాణాలు రక్షించుకొనడానికై [illegible] వీలులేకుండా పెద్దపెట్టున హత్యలు, కత్తిపోట్లు, గృహదహనాలు సాగుతున్నవని లాహోర్‌నుంచి వార్తలు వస్తున్నాయి. [illegible]

## మిస్టర్ లియాఖత్ ఆలీఖాన్

కరాచీ, ఆగస్టు 16—

[illegible]

## పాకిస్తాన్ రాజ్యాంగ పరిషత్తు

కరాచీ, ఆగస్టు 16—

పాకిస్తాన్ రాజ్యాంగపరిషత్తు [illegible] తిరిగి సమావేశ మవుతుందని తెలుస్తుంది.

# "మానవుల మధ్య వ్యత్యాసంలేని మానవీయమైన వ్యవస్థను నిర్మిస్తేనే మనకృషి ఫలిస్తుంది": రాజేన్‌బాబు

న్యూఢిల్లీ, ఆగస్టు 15—

"స్వదేశ పరిపాలనాధికారాన్ని స్వీకరిస్తున్న ఈ చరిత్రాత్మక ముహూర్తంలో స్వాతంత్ర్యసిద్ధికై ఎన్నో త్యాగాలుచేసి అష్టకష్టాలు పడిన దేశభక్తులను ఒకసారి స్మరిద్దాము. దాస్యంలో మగ్గి పోతున్న జాతికి పుత్తేజం కలిగించి, యింతకాలం మనకు మార్గదర్శకుడై, చివరకు వృద్ధాప్యంలో కూడా, స్వీయవిధానాలను అనుసరించి, కృషి చేస్తున్న నవభారత నిర్మాత గాంధీమహాత్మునికి మన జోహార్లు." అని డాక్టర్ రాజేంద్రప్రసాద్ రాజ్యాంగ పరిషత్తులో ఉపన్యసిస్తూ చెప్పారు. (ఈ ఉపన్యాసాన్ని 'ఆంధ్రప్రభ'లో నిన్న సంగ్రహంగా ప్రకటించాము. నేడిక్కడ పూర్తిగా ప్రచురిస్తున్నాము - ఎడిటర్)

మనం యింతవరకూ చేసిన త్యాగాలవల్లనే మనకు స్వాతంత్ర్యం లభించినప్పటికి, ప్రపంచ శక్తుల పరిణామంవల్లను చరిత్రాత్మక సంప్రదాయాలను, ప్రజాస్వామిక ఆశయాలను నెరవేర్చడంలో బ్రిటిష్‌రాజనీతిజ్ఞులు ప్రదర్శించిన దూరదృష్టివల్లను కూడా మనలక్ష్యం సిద్ధించిందనే విషయాన్ని అంగీకరిద్దాము.

ఈ లక్ష్యసాధనకొరకు అత్యంత కృషిచేసిన లార్డ్ మౌంట్‌బాటెన్, బ్రిటిష్ సామ్రాజ్య నాటకానికి భరతవాక్యంచెప్పే ఈ సమయంలో బ్రిటిష్ ప్రతినిధిగా మన మధ్యవున్నందుకు హర్షిస్తున్నాము. నేటితో, భారతదేశంపైన బ్రిటిష్ పరిపాలనాధికారం అంతరించిపోతుంది. ఇకముందు సమానత్వంపైన, పరస్పర సుహృద్భావంపైన, బ్రిటన్‌తో మన సంబంధబాంధవ్యాలు యేర్పడతాయి.

### కొత్త డొమినియన్‌కు అభినందనలు

"నిశ్చయంగా, నేడు మనమందరం ఆనందించవలసిన పర్వదినం. కాని, ఈ సంతోషాన్ని పూర్తిగా అనుభవించ నివ్వకుండా ఒకవిషాదభావం నేడు మనల్ని ఆవరిస్తున్నది. దైవం ప్రకృతి, సంస్కృతి, సంప్రదాయం యుగయుగాలచరిత్ర ఏకఖండంగా నిర్మించిన భారతదేశం నేడు విభక్తమయింది. మనతోపాటు, మన సరిహద్దులో వుండవలసినవారెందరో అవలివైపున వుండిపోయారు. నిరాశకులోనుగాకుండా, ధైర్యం చిక్కబట్టి, తమ ఆశయాలపట్ల విశ్వాసంతో ప్రవర్తించి, విశ్వాసపాత్రులైన పౌరులుగా తమ విధులను నెరవేరుస్తూ తమ సముచిత స్థానాన్ని ఆక్రమించుకోవలసిందిగా వారికి సందేశం అందజేస్తున్నాము.

"నేడు అక్కడ స్థాపితమవుతున్న కొత్త డొమినియన్‌కు అభినందనలు తెల్పుతున్నాము. ఆ ప్రాంతాన్ని పరిపాలించడంలో, తన పౌరులను ఆనందపరచడంలో పాకిస్తాన్ ప్రభుత్వం విజయం పొందగలదని కాంక్షిస్తున్నాము. ఎటువంటి విచక్షణలు, విభేదాలు లేక, అక్కడి పౌరులందరకు న్యాయం కలుగజేయ బడుతుందని భావిద్దాము.

" ఈ విభజన జరిగితీరాలని పట్టుబట్టిన వారే, భారతదేశ సమైక్యతావశ్యకతను గ్రహించే శుభదినం చేకూరగలదని ఆశిద్దాము. ఏమైనా, బల ప్రయోగం చేయడంవల్ల మనమీ ఐక్యాన్ని సాధించలేము. విశాలహృదయంతో, సహకారభావంతో ప్రవర్తించి, మననుంచి వేరుపడిపోయినవారిని ఆకర్షించే విధంగా యిక్కడ మన వ్యవహారాలను నిర్వహించుకొన్నప్పుడే ఇది సాధ్యం కాగలదు. ఇదంతా స్వప్నమాత్రంగా కనిపించవచ్చు. కాని దేశవిభజనను వాంఛించినవారి స్వప్నంకంటె ఇది అచింత్యమైనదికాదు. నేడు మనం ఆశించిన దానికంటె తక్కువ వ్యవధిలోనే ఈ కల నిజం కావచ్చు కూడా.

"ఆనందోత్సవాలు జరగడమేకాక, మనం యింతకాలం కలలుకన్న సముజ్వల భారత నిర్మాణానికి నేడు మనం కంకణం కట్టుకోవాలి. గతాన్ని విస్మరించి భవిష్యత్తుయందు మన దృష్టిని లగ్నం చేయాలి. ఇతరదేశాలతోకాని, ఇతర దూతలతో కాని మనకు పోట్లాటలులేవు. ఇతరులెవరు కూడా మనతో కయ్యానికి కాలుదువ్వరనే ఆశిద్దాము. చరిత్రవల్లను, సాంప్రదాయంవల్లను మనం శాంతికాములము.

"భారతదేశం తన సరిహద్దులకు వెలుపల విస్తరింపజేసుకొన్న సామ్రాజ్యాలు ఇతర సామ్రాజ్యాల కంటె భిన్నములైనవి. భారతదేశం సాధించినవన్నీ ఆధ్యాత్మిక విజయాలు. ఇందువల్ల యితర దేశాలకు పారతంత్ర్యం కలుగలేదు. కావి, నాగరికత, సంస్కృతి, మతం, విజ్ఞానం మొదలైన పుష్పబంధాలతో యితర దేశాలను, వారి ప్రజలను తనకు సన్నిహితులుగా చేసుకొన్నది. ఈ సాంప్రదాయాన్ని మనం అనుసరిద్దాము. ప్రపంచ శాంతి సంస్థాపనలో [illegible] తప్ప మనకు వేరే ఆశలులేవు. [illegible] అహింసా సాధనవల్ల, స్వాతంత్ర్య సమరంలో మనకీ విజయం లభించిందో ఆ ఆయుధాన్నే ప్రయోగించి ప్రపంచ శాంతికి పాటుపడుతాము. భారతదేశం నిర్వహించవలసిన బాధ్యతలు చాలా [illegible] మన ఆదర్శాలు [illegible] మన ఆశయాలు సిద్ధించి తీరుతాయి.

"మనం ఈ దేశంలో [illegible] ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ వుంటుంది."

[illegible]

నివాసులు యితరవర్గాల వెనుకబడినవారు తక్కిన వారితోపాటు పురోగాములుకావడానికి వీలుగా ప్రత్యేకపు యేర్పాట్లు చేయబడుతాయి. దేశంలోని కోట్లకొలది ప్రజలకు కడుపునిండా తిండిదొరకడమేకాక, తిరిగి దేశంలోని నదులన్నీ క్షీరప్రవాహాలుగా మారిపోతాయి. కార్మికకర్షకులందరు ఆనందంతో ఆడుతూ పాడుతూ పనిపాటలు చేసుకొంటారు. ప్రతి కుటీరంలోను చేతిపరిశ్రమలు నెలకొంటాయి— ఇటువంటి పరిస్థితులను కలుగజేయడానికి మనం కంకణంకట్టుకోవాలి.

ప్రజలుమాత్రమేగాక, నాయకులు సంస్థానాధిపతులుకూడా ప్రజాసేవకు తమ తనువులను సమర్పించాలని హెచ్చరిస్తూ సైనికదళాల ప్రసక్తితెచ్చి వారందరు ఇప్పుడు తాము జాతీయసైనికదళసభ్యులమని గుర్తించి దేశరక్షణకు కృషి చేయాలని రాజేన్‌బాబు అన్నాడు.

ఇండియన్ యూనియన్ ప్రవేశనియమావళిపై సంతకాలుపెట్టి, యూనియన్‌లోచేరిన సంస్థానాధిపతుల నభినందిస్తూ, సంస్థానాధిపతులపై తమకెట్టి ద్వేషభావం లేనేలేదని, భారత సంస్థానాధిపతులు కూడా ఇంగ్లాండు రాజువలె రాజ్యాంగ చట్టబద్ధులై వ్యవహరించగలరని ఆశిస్తున్నానని రాజేన్‌బాబు అన్నాడు.

విదేశాలలోని భారతీయుల ప్రసక్తి తెచ్చి వారికి అభినందనలు పంపుతున్నామని వివరిస్తూ మైనారిటీలకు సముచితమైన హక్కులు లభించగలవని హామీనిచ్చారు. త్వరలో స్వతంత్ర భారత రాజ్యాంగ విధానాన్ని పూర్తిచేయడమే ముఖ్య కార్యక్రమమని వివరిస్తూ. ఈ రాజ్యాంగ విధానాన్ని నిర్మించడంలో ఇతర దేశాలు పొందిన అనుభవాన్ని దృష్టిలో వుంచుకొని, భారతదేశ సంప్రదాయాలకు విరుద్ధంకాకుండా నిర్ణయాలను చేయవలసివుంటుందని, బ్రిటిష్ పరిపాలనక్రింద నిర్ణయించబడిన రాష్ట్రాల సరిహద్దులను మార్చడమేగాక రాష్ట్రీయ ప్రభుత్వాలకు ఇతోధికాధికారాలను ఇవ్వవలసి రాగలదని కూడా రాజేన్‌బాబు అన్నాడు.

ఇంతవరకు స్వాతంత్ర్యసముపార్జనకై ప్రమాణాలుచేశాము. అందుకోసం త్యాగాలుచేశాము. ఇకనుంచి మనం మరొకందుకు ప్రతిజ్ఞ చేయాలి, ఇక ముందు త్యాగాలు చేయవలసిన అవసరం లేదని భావించరాదు. ఇంతకుపూర్వంకంటె ముందే మనం ఎక్కువత్యాగాలుచేయాలి. అందుచేత తిరిగి నేడు మనం దీక్షాకంకణం ధరించాలి. మనపై నేడు పడుతున్న బాధ్యతను నిర్వహించడంలో భగవానుడు మనకు సర్వవిధాలా సహాయం చేయాలని మనం ప్రార్థించాలి."

1 వ పేజీ తరువాయి

## నెహ్రూ హెచ్చరిక

మనం త్వరితంగా మార్చవలసివున్నాం. పెద్ద ఎత్తున పరిశ్రమలను అభివృద్ధిపరచి దేశాన్ని సౌభాగ్య సంపద్విలసితంచేసి, ఆ సంపదలను ప్రజాసామాన్యం సరిసమానంగా అనుభవించదగు అవకాశాలను కల్పించవలసి వున్నాం.

### ఉత్పత్తి ప్రప్రథమ కర్తవ్యం

"మనం నేడు అన్నిటికంటె శ్రద్ధవహించవలసినది ఉత్పత్తి హెచ్చుదల. ఉత్పత్తిని తగ్గించడానికి గాని, విరోధించడానికి గాని జరిగే ప్రతి ప్రయత్నం దేశాభ్యుదయానికి విరోధకరం. కార్మికుల అభ్యున్నతికికూడా అది అవరోధమే. అయితే ఒక్క ఉత్పత్తి హెచ్చింపుతోనే మన పని తీరిపోదు. ఇది ఏకొలదిమందినో మాత్రమే సంపన్నులను చెయ్యడానికి అవకాశమిస్తుంది. సంఘర్షణలకు దారితీస్తుంది. దేశాన్ని దుర్బలం చేస్తుంది. కాగా ఈ పరిశ్రమలు వాటి అభివృద్ధి పర్యవసానంగా లభించదగు సంపదలు సక్రమంగా, సరిసమానంగా ప్రజాసామాన్యానుభవానికి వినియోగమయ్యేటట్లు చూడవలసి వుంది.

### ప్రభుత్వ ప్రణాళికలు

"నదీ లోయల అభివృద్ధికి, నదుల జలప్రవాహాన్ని కంట్రోల్‌చేసి ఆనకట్టలు, రిజర్వాయిలు, నిర్మించి వ్యవసాయపు పనులకు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి మనం ప్రయత్నించాలి. ఇవి ఆహారధాన్యాల ఉత్పత్తికి దోహదమిస్తాయి పరిశ్రమలను బహుముఖంగా వ్యాపింపజేస్తాయి. అన్ని విధాల అభివృద్ధికి అవకాశం లభిస్తుంది. ఇవి దేశపునిర్మాణానికి ప్రధానప్రణాళికలని చెప్పవచ్చు. ప్రజాసామాన్యం యోగక్షేమాలను దృష్టిలోవుంచుకొని, ఈ ప్రణాళికలను సాధ్యమైనంత త్వరలో ఆచరణలో పెట్టడానికే మేము నిశ్చయించుకొన్నాం.

" దేశంలో ప్రశాంతి ఏర్పడి, అందరు సహకరించి, కష్టపడి పనిచేసినప్పుడే ఈ పను లన్నీ సాధ్యపడుతవి. మన విభేదాలను సంఘర్షణలను, విద్వేషాలను ఇక విస్మరింతాం. గురుతరమైన ఈ నూతన బాధ్యతల— ఉత్కృష్ట కార్యాల నిర్వహణపట్ల మన దృష్టిని కేంద్రీకరింతాం, పోరాడడానికై, శాంతియుత సహకారానికి కూడా సమయా సమయాలున్నవి. ఆటపాటలకు, పనిచేసుకొనడానికి కూడా వేరువేరు సమయాలున్నాయి.

ఇవి ఆటపాటలకుగాని, కలతలకుగాని సమయంకాదు. కలతలలోను, ఆటపాటలలోను మాత్రమే మనం నిమగ్నుల మయ్యేపక్షంలో దేశానికి, ప్రజలకు సేవచెయ్యడంలో [illegible] కాగలం. నేడు మనం పరస్పరం సహకరించుకొంటూ సమష్టిగా, [illegible] అవసరం.

"ఈ సందర్భంలో సివిల్, మిలిటరీ శాఖల [illegible] అభినందిస్తున్నాను. [illegible] నేడు మనం స్వతంత్ర భారతప్రజలం. మన దేశ [illegible] ఆనందంగా [illegible] పొందుతున్నాం. ముందు మనం ఎదుర్కొనవలసిన గడ్డురోజులలో మన సివిల్, మిలిటరీ సర్వీసులలోని [illegible] ప్రధానమైనబాధ్యతను నిర్వహించవలసి వున్నారు. ఆ బాధ్యతలను నిర్వహించి దేశానికి [illegible] సేవ చేయవలసిందని వారిని నేను ఆహ్వానిస్తున్నాను.

శిరోజవర్ధని, హెయిర్ టానిక్

ప్రకృతి కనుగుణంగా, శిరోజాలను సంరక్షిస్తుంది.
శిరోజవర్ధనిలోగల దినుసులు ప్రతి వెంట్రుక మొలకెత్తే చోట రంధ్రంలో ప్రవేశించి, అక్కడ పుష్టిని కలిగించగలవు — ప్రకృతి కనుగుణమైన విధంగా. దీనిలో కలిసిన ద్రవ్యాల ప్రభావంవల్ల జుట్టుకు క్రొత్త జీవం వస్తుంది. ఆరోగ్యకరమైన జుట్టుపెరుగుతుంది. సహజమైన కాంతి చేకూరుతుంది. దురద, చుండు లేకుండా చర్మాన్ని శుభ్రంగా వుంచి కాపాడుతుంది.
శిరోజవర్ధని ఉపయోగిస్తే ఈ చెప్పిన గుణాలన్నీ కనబడుతవి.

ఉపయోగించే విధానం
మీ ప్రాంతంలో దొరికే స్వచ్ఛమైన కొబ్బరి నూనెగాని, నువ్వుల నూనెగాని, మరియే యితర వెజిటబుల్‌నూనెగాని తెచ్చి, అయిదు లేక ఏడు ఔన్సుల ఆ నూనెను ఒక శుభ్రమైన ఖాళీ సీసాలో పోయండి. ఆ సీసాలో ఒక్క ఔన్సు శిరోజవర్ధని నూనె కలపండి. సీసా బాగా కుదపండి. అమోఘమైన తలనూనె తయారవుతుంది.

ఏషియన్ కెమికల్ ప్రాడక్ట్

స్వాతంత్ర్యోదయంతో అద్భుతభవిష్యత్తు

భారత్

ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు లిమిటెడ్

హెడ్ ఆఫీస్ ఢిల్లీ

ప్రారంభమైన ఈ నాల్గవ సంవత్సరంలో

చెయిర్మన్ - సేఠ్ రామకృష్ణ డాల్మియా

| | | | |
|---|---|---|---|
| ఆథరైజ్డు కాపిటల్ | .... | రూ. | 5,00,00,000 |
| సబ్‌స్క్రైబ్డ్ కాపిటల్ | .... | రూ. | 2,01,00,000 |
| పెయిడ్ అప్ కాపిటల్ | .... | రూ | 47,52,000 |

1946 డిసెంబర్ 31 నాటికి మూడవ సంవత్సరాంతానికి తేలిన వివరాలు

మొత్తం ఆదాయం 70, 28, 534 లు మించింది

మొత్తం నికరం ప్రీమియములు

| | | | |
|---|---|---|---|
| (రీ ఇన్సూరెన్సులు మినహా) | .... | రూ. | 12,91,663 |
| మొత్తం రిజర్వులు | .... | రూ. | 12,52,186 |
| లాభం | .... | రూ. | 2,37,847 |

భారతదేశమంతటా బ్రాంచెస్, ఏజెన్సీస్ కలవు

పి. పి. గుప్త, జనరల్ మేనేజర్




ఏజెంట్లు: మెసర్స్ [illegible] 2, [illegible] మద్రాసు.

# ప్రపంచంలో భారత పౌరుడున్న ప్రతిచోట భారత స్వాతంత్ర్యోత్సవం

## మద్రాసు గవర్నర్, మంత్రుల దేశభక్తి ప్రమాణస్వీకారం

మద్రాసు, ఆగస్టు 15

మద్రాసు గవర్నర్ సర్ ఆర్చిబాల్డ్ నై, మద్రాసు ప్రభుత్వ మంత్రులూ నేడు ఉదయం సెంటుజార్జికోటలో మంత్రులసభలో సమావేశమై దేశభక్తి ప్రమాణాలు స్వీకరించారు.

ప్రధాన న్యాయమూర్తి సర్ ఎఫ్ డబ్ల్యు. జెంటిల్ ప్రప్రథమం గవర్నర్‌చే ప్రమాణం చేయించారు. మద్రాసు గవర్నర్ మొదట ఆరవ జార్జిపట్ల రాజభక్తిప్రమాణం చేశారు. తరువాత ఆయన దేశభక్తిప్రమాణం చేశారు. తదనంతరం ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామిరెడ్డియార్ చేత, ఇతర మంత్రులచేత మద్రాసు గవర్నర్ దేశభక్తి ప్రమాణం చేయించారు. మంత్రులుచేసిన ప్రమాణంలో రాజునుగురించిన ప్రసక్తి లేనేలేదు.

మంత్రులు స్వీకరించిన దేశభక్తి ప్రమాణం పూర్తిపాఠం ఇది: "నేను మద్రాసు మంత్రిపదవిని నిర్వహించడంలో, చట్టరీత్యా ఏర్పడిన భారత రాజ్యాంగ విధానంపట్ల హృదయపూర్వకంగా భక్తి విశ్వాసాలు ప్రకటిస్తున్నాను. నేను నిర్వహించుంగా, ఎవరిపట్లా అభిమానంగాని, దాక్షిణ్యంగాని, ద్వేషభావాన్నిగాని చూపక ఇండియాలోని చట్టాలకు, సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రజలందరికీ న్యాయంచేస్తాను."

ఈ మంత్రులు ఈ క్రిందివరుసప్రకారం వచ్చి దేశభక్తిప్రమాణం చేశారు: శ్రీ ఓ. పి. రామస్వామిరెడ్డియార్ (ప్రధాని) డాక్టర్ టి. యస్. యస్. రాజన్, ఎ. బి. శెట్టి, మిస్టర్ డేనియల్ థామస్, కల్లూరి చంద్రమౌళి, బెజవాడ గోపాలరెడ్డి, టి. ఎస్. అవినాశిలింగం చెట్టియార్, కె. మాధవమీనన్, కళా వెంకటరావు, వేముల కూర్మయ్య, హెచ్. సీతారామరెడ్డిగార్లు. శ్రీ ఎం. భక్తవత్సలంగారు (పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి) కొంత ఆలస్యంగా వచ్చినందున ఆయన చివరికి ప్రమాణం స్వీకరించారు.

డాక్టర్ పి. సుబ్బరాయన్ (హోంశాఖామంత్రి) ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న రాజ్యాధికార ప్రదానమహోత్సవ సందర్భంలో మద్రాసు ప్రభుత్వం తరఫున పాల్గొంటున్నారు కాబట్టి ఆయన నేడు దేశభక్తి ప్రమాణం స్వీకరించలేదు. చరిత్రాత్మకమైన ఈ ప్రమాణ స్వీకరణోత్సవం నేటి ఉదయం 8 గంటలకు జరగవలసివుండగా, అప్పటికంటె ముందుగానే పలువురు సెక్రటేరియట్ మందిరంవద్ద చేరారు. గవర్నర్ తమ కార్యదర్శి సర్ చిర్లీ ట్రాన్స్‌తో సహా వచ్చారు. ఈ ఉత్సవసందర్భంలో ప్రభుత్వశాఖల కార్యదర్శులందరూ హాజరైనారు. శ్రీ జె. శివషణ్ముఖం పిళ్లై, (స్పీకర్) రామవర్మ (మద్రాసు శాసనసభా కార్యదర్శి) కూడా హాజరైనారు.

ప్రమాణస్వీకరణానంతరం మంత్రులు రికార్డులో సంతకాలు చేశారు.

తరవాత గవర్నర్ మంత్రులను ఉద్దేశించి ఇలా ప్రసంగించారు:

"ఇది ఉపన్యసించవలసిన సమయంకాదు. ఇట్టి చరిత్రాత్మకమైన ఉత్సవంలో పాల్గొనగలిగినందుకు నేనెంతో ఆనందిస్తున్నాను. మీకుకూడా ఇట్టిఆనందభావం కలిగినదనే నా దృఢ విశ్వాసం. ఈ దేశప్రజలకు న్యాయం ఒనగూర్చడానికి మీరు మాకుతోడ్పడుతారని ఆశిస్తున్నాను."

ఈ ఉత్సవానంతరం మంత్రులు బైటికి వస్తుండగా, ప్రజలు "మహాత్మాగాంధీకీ జై", "ఇండియన్ యూనియన్ వర్ధిల్లాగాక" అని నినాదాలు చేశారు.

## జిన్నూరులో కమ్యూనిస్టుల అల్లరులు

పాలకొల్లు, ఆగస్టు 15—

జిన్నూరులో కాంగ్రెస్‌వారు కమ్యూనిస్టులు సంయుక్తంగా స్వాతంత్ర్యదినోత్సవం జరపాలని చేసుకున్న నిర్ణయానికి విరుద్ధంగా కమ్యూనిస్టులు ప్రవర్తించి రౌడీ చర్యలను కూడా అవలంబించారు. వారు ఉత్సవం జరుగుతున్న స్కూల్ భవనంలో ప్రవేశించి పతాకాలు, తినుబండారాలు ఎత్తుకుపోయినారు.

అందరు తమ నినాదాలు చెయ్యాలని కమ్యూనిస్టులు పట్టుపట్టారు. ఈ విషయమై ప్రజాభిప్రాయం తెలుసుకోడానికి ఉభయపార్టీలవారు సమావేశాలు జరిపారు. కాంగ్రెస్ అభిమానులు స్కూలు భవనంలో సభ జరుపుతుండగా భూపతిరాజు లక్ష్మీనారాయణగారు మరికొందరు లోపలికి ప్రవేశించి విద్యార్థులను కొట్టి, తినుబండారాలు, జెండాలు ఎత్తుకుపోయినారు. ప్రజలు వారిని నిరోధించారు. ఇంతలో శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు (ఎమ్. ఎల్. ఏ) శ్రీ ఉద్దరాజు సూర్యరాజుగారు, శ్రీ దోసూరి సుబ్బారాజుగారు తదితరులు కలుగజేసుకుని పరిస్థితులను అదుపులోనికి తీసుకువచ్చారు.

## త్వరలో ప్రత్యేకాంధ్రరాష్ట్రం

### తక్షణమే తగు చర్యలు తీసుకొనగలనని ప్రధాని నెహ్రూ హామీనిచ్చినట్టు శ్రీ ప్రకాశంపంతులుగారి వివరణ

### స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో ప్రజానీకానికి ఉద్బోధ

మద్రాసు, ఆగస్టు 16—

ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణానికై త్వరలోనే తగు చర్యలు తీసుకొనబడగలవని ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ తనకు హామీ నిచ్చినాడని నిన్న సాయంత్రం స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో హైకోర్టు బీచ్‌లో జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ "ఆంధ్రకేసరి" శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు అన్నారు.

మద్రాసుజిల్లా ఆంధ్రకాంగ్రెసు సంఘం యాజమాన్యాన ఈ బహిరంగసభ జరిగింది. శ్రీ కె. వి. రెడ్డిగారు అధ్యక్షత వహించారు.

నిన్ననే మద్రాసుచేరిన అఖిలభారత కాంగ్రెసు సంఘ కార్యాలయ కార్యదర్శి మిస్టర్ సాదిక్ అలీ కూడా ఈ సభలో ఉపన్యసించారు.

భారతదేశం తుదకు విభజించబడినప్పటికీ, గాంధీజీ నాయకత్వంకింద పాకిస్తాన్‌కు కూడా కాంగ్రెసే స్వాతంత్ర్యం సముపార్జించిపెట్టింది కనుక నేడు కాంగ్రెసు తప్పక గర్వించవలసిన రోజని మిస్టర్ సాదిక్ అలీ అన్నారు.

కాంగ్రెస్ భవితవ్యాన్నిగురించి ముచ్చటిస్తూ స్వతంత్ర భారతాన్ని సర్వశక్తివంతమైన రాజ్యంగా నిర్మించే కార్యక్రమం, ఆర్థికంగా భారతదేశాన్ని సౌభాగ్యవిలసితంగాచేసే కార్యక్రమం కూడా నేడే ప్రారంభంకానున్నవని. కాగా, నిజానికి కాంగ్రెస్ చేయవలసిన కృషి నేడే ప్రారంభమైనదని మిస్టర్ సాదిక్ అలీ అన్నారు.

ఎంతకాలమైతే దేశాన్ని దారిద్ర్యం అనారోగ్యం, అవిద్య బాధిస్తూవుంటవో అంతకాలం ప్రజానీకానికి కాంగ్రెస్ సేవచేస్తూనే వుండగలదనికూడా మిస్టర్ సాదిక్ అలీ అన్నారు.

తదనంతరం శ్రీ ప్రకాశంపంతులుగారు ఉపన్యసిస్తూ నిరశనవ్రతాలద్వారా, దండయాత్రలవల్ల గాంధీజీ స్వాతంత్ర్యాన్ని సముపార్జించడం కలలోనివార్త అంటూ పరిహాసం చేసినవారందరు నేడు తలవంచుకొనవలసివచ్చిందని, గాంధీజీయే భారతస్వాతంత్ర్యసౌధ నిర్మాతయని ఒక్క బ్రిటన్ మాత్రమేగాక ప్రపంచమంతా ముక్తకంఠంతో ఆమోదించిందని అన్నారు.

గాంధీజీ నడిపిన మహాశక్తివంతమైన అహింసాయుతసమరం ఆదిలో బ్రిటిష్‌వారికి విస్మయాశ్చర్యాలను కలిగించినా, "క్విట్ ఇండియా" తీర్మానాన్ని ఆమోదించినవెంటనే దేశనాయకులను బ్రిటిష్ ప్రభుత్వం అరెస్టుచేయడంవల్ల దేశంలో ఎక్కడికక్కడే ఉద్భవించిన హింసాయుత విప్లవోద్యమం బ్రిటిష్ ప్రభుత్వాన్ని సమూలంగా కూల్చివేసిందని. కాగా హింసలోనే విశ్వాసం కలవారు కనుక ఆ క్షణంనుంచి ఇక భారతదేశం అవసరమైతే తమపై ఎంతటి హింసాపూర్వక చర్యలకైనా దిగగలదని, అందుచేత ఇక దాన్ని పాలించడం కష్టమని బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించిందని శ్రీ ప్రకాశం పంతులుగారు అన్నారు.

అయితే ఇంతమాత్రంచేతనే బ్రిటిష్ లేబర్ పార్టీ సభ్యులైన అట్లీ ప్రభృతుల విజ్ఞతను తాను అనుమానించడంలేదని, మిస్టర్ చర్చిల్, ఆయన సహచరులైన టోరీలు చేసిన తప్పిదాలన్నింటిని సవరించడవల్ల వారు విజ్ఞతను ప్రదర్శించారని అన్నారు.

ఇంతకాలంనుంచి ఏ స్వరాజ్య సముపార్జనకై ఇంతగా మనం పోరాడామో ఆస్వరాజ్యం సిద్ధించినంతమాత్రంచేత ఉద్యోగాలకు ఎగబడడంతోనే సంతృప్తిచెందక, మన లక్ష్యమైన సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సాధించి, ప్రతి పౌరునికి స్వాతంత్ర్యానుభూతిని కలిగించాలని శ్రీ ప్రకాశం పంతులుగారు అన్నారు.

తదనంతరం ఒకరు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ త్వరలోనే ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణానికై తగు చర్యలు తీసుకొనబడగలవని ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ తనకు హామీ నిచ్చినాడని శ్రీ ప్రకాశంగారు చెప్పారు.

పిదప శ్రీ బులుసు సాంబమూర్తిగారు, సీతారామ నాయుడుగారు ఉపన్యసించారు.

## ఆంధ్రజాతికి ప్రకాశం పంతులు హితబోధ

గతాన్ని విస్మరించి, స్వతంత్ర భారత పతాకచ్ఛాయన ఏకమై, విశాలదృష్టితో ప్రజాసేవకే తనువులను అంకితంచేయండని ఆంధ్ర ప్రజానీకాన్ని హెచ్చరిస్తూ నిన్న చెన్నపురి ఆంధ్ర మహాసభలో జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠాపిస్తూ ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు ఉద్బోధించారు.

స్వాతంత్ర్యం సిద్ధించడంవల్ల సంతృప్తి చెందరాదని, స్వాతంత్ర్యాన్ని చిరకాలం నిలబెట్టుకొనడానికి, రక్షించుకొనడానికి అవసరమైన కార్యక్రమాన్ని సాగించవలెనని, స్వాతంత్ర్య సంసిద్ధితో ప్రజలపట్ల నాయకులకుగల బాధ్యతలు పెరిగిపోయినవని, ఇంతకాలం నుంచి స్వాతంత్ర్య సమరంలో అశేష త్యాగాలొనరించిన ఆంధ్రజాతికూడా తన విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చగలదని తానాశిస్తున్నానని శ్రీ ప్రకాశంగారు అన్నారు.

## పతాక రక్షణ

### శ్రీ ప్రకాశం పంతులుగారి ఉద్బోధ

కార్పొరేషన్ స్టోర్సు స్టేడియమ్‌కు ఎదురుగా వున్న మైదానంలో మద్రాసు ఆంధ్రజిల్లా కాంగ్రెస్ సంఘం యాజమాన్యాన జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ సభలో జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠాపిస్తూ స్వతంత్ర భారతంలో ఆంధ్రరాష్ట్ర పురోభివృద్ధికి తాను ప్రణాళికలను తయారుచేసినానని త్వరలోనే వాటిని ప్రకటించగలనని శ్రీ ప్రకాశం పంతులుగారు అన్నారు.

నాగపూరులోజరిగిన పతాక సత్యాగ్రహోద్యమ ప్రసక్తితెచ్చి, ఆనాటి సత్యాగ్రహంలో ముందునిలచింది ఆంధ్రులేనని, కాగా యూనియన్ జాతీయ పతాకరక్షణలోకూడా ఆంధ్రజాతి వెనకబడబోదని శ్రీ ప్రకాశం పంతులుగారు అన్నారు.

## ఖైదీల విడుదల

వెల్లూరు, ఆగస్టు 14—

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ప్రభుత్వంవారి ఉత్తరువుల ప్రకారం 79 మంది ఆడఖైదీలను నేటి సాయంకాలం వెల్లూరి జైలునుంచి విడుదల చేశారు.

## మాస్కోలో విజయలక్ష్మిచే ఇండియా జాతీయపతాక ప్రతిష్ఠాపన

మాస్కో, ఆగస్టు 15—

ఇండియా డొమినియన్ ప్రథమ ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ సోదరి సోవియెట్ యూనియన్‌లో ఇండియా డొమినియన్ తొలిరాయబారి అయిన శ్రీమతి విజయలక్ష్మి పండిట్ మెట్రోపోల్ హోటెల్‌లో తాను బస చేస్తున్న గదివరండాపై నేడు ఇండియా డొమినియన్ త్రివర్ణపతాకాన్ని ప్రతిష్ఠించింది.

రష్యాలో కొత్తగా వెలిసిన ఇండియా రాయబారి కార్యాలయానికి చెందిన ఈ కొద్దిమంది భారతీయులు నేడు ఇండియా డొమినియన్ పతాకాన్ని ప్రతిష్ఠించి, ఇతర విదేశాల రాయబారులను ఆహ్వానించి మధ్యాహ్నం. రాత్రి విందుచేశారు. ఈ విధంగా రష్యాలో నేడు భారత స్వాతంత్ర్యోదయోత్సవం అతిప్రశాంతంగా జరపబడింది.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ గత బుధవారం నాడు రాయబారి పదవిని స్వీకరించింది.

స్వెర్డ్‌లోవ్స్కి స్క్వేర్‌లో మెట్రోపోల్ హోటెల్‌వరండాపై ఇండియా పతాకం ఎగురుతూ వుండగా శ్రీమతి విజయలక్ష్మి పండిట్, ఇతర ఇండియా రాయబారి కార్యాలయోద్యోగులతో కలసి గ్లాజోవ్‌స్కి పెరులాక్‌లో భారతరాయబారి కార్యాలయం కొరకు కొత్తగా ప్రత్యేకించబడిన భవనానికి వెళ్లి దానిపైకూడా ఒక ఇండియా త్రివర్ణపతాకాన్ని ప్రతిష్ఠించింది. వీరందరు కలిసి జాతీయ గీతాన్ని పాడి ప్రధాని పండిట్ నెహ్రూ పంపిన సందేశం విన్నారు.

పిమ్మట శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ ప్రసంగిస్తూ ఇలా అన్నది:

"ఇది మనకు మహా పర్వదినం. ఒక్క భారతదేశానికే కాక సమస్త ప్రపంచానికి కూడా ఇది మహా సుదినం.

"ఇది, భారతదేశ పరమలక్ష్యమైన మానవసేవకు నేడు మరొకసారి ప్రశాంతంగా మనం అందరం మన జీవితాలను అంకితం చెయ్యవలసిన శుభదినం.

రాజకీయ స్వాతంత్ర్యం సిద్ధించినందుకు. దాని ద్వారా మనకు కలగబోయే మహత్తరావకాశాలను తలచుకొంటూ ఆనందిస్తున్న మనం జాతీయప్రాబల్యానికి అవసరమైన ఆర్థికాది ఇతర స్వాతంత్ర్యాలు లేనిచో వట్టి రాజకీయ స్వాతంత్ర్యంవల్ల ప్రయోజనమేమీ వుండబోదని మనం జ్ఞప్తియందుంచుకోవలసివున్నది.

"కనుక, మన ప్రజల అభ్యుదయానికి అంతరాయమై నిల్చిన అవరోధాలను తొలగించడానికి, సకల పౌరులకు సమానావకాశాలను వాగ్దానం చేసిన మన నూతన రాజ్యాంగాన్ని కార్యరూపం పొందించడానికి మనం కృషిచేసి ప్రపంచ శాంతి అభ్యుదయాల సాధనకు మనం తోడ్పడవలసివున్నది."

"భారత స్వాతంత్ర్యం కొరకు మన సహచరులు అనేకమంది తమప్రాణాల నర్పించారు. వారి పవిత్ర స్మృతితో నేను మన హృదయాలు బరువెక్కి వున్నవి. వారిపేరులు మనకు తెలియక పోయినప్పటికీ ఈ సందర్భంలో వారు చేసిన మహత్యాగాలవల్లనే మన కీస్వాతంత్ర్యం సాధ్యమైందన్న సంగతి మనం విస్మరించకూడదు.

"నేడు మనం మాతృదేశానికి చాలాదూరంలో వున్నాము. అయితే నేమి? భారతదేశానికి పన్నెత్తెచ్చిన ఉత్తమసంప్రదాయాలను, ఆదర్శాలను మనలో గొనివచ్చాము. ఈ ఆదర్శాలను ప్రకాశింపచెయ్యవలసిన గౌరవం, బాధ్యత మనపైవున్నవి."

శ్రీమతి విజయలక్ష్మిపండిట్ ప్రసంగం ముగిసిన వెనుక భారతస్వాతంత్ర్య సమరంలో అసువులను గోల్పోయిన భారతవీరుల గౌరవార్థం రెండు నిమిషాలపాటు అందరు మౌనం వహించారు.

## ఇండో చైనాలో

సైగాన్, ఆగస్టు 15—

ఇండోచైనా రాజధాని నగరం సైగాన్‌లో భారత రాయబారి శ్రీ అశోకమనాలాల్ మెహతా 1,000 మంది భారతీయుల సమక్షాన ఒక పెద్దమసీదులో ఇండియా, పాకిస్థాన్‌ల పతాకాలను ఎగరవేశారు.

పతాకవందనానికై వచ్చిన భారతీయులు శాంతి సమైక్యతలను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి ప్రమాణం స్వీకరించారు.

బ్రిటన్ ప్రతినిధిగా సైగాన్‌లోని బ్రిటిష్ రాయబారి మిస్టర్ గిబ్సు హాజరైనారు.

ఇండియాకు స్వాతంత్ర్యమిచ్చి 40 కోట్ల మంది భారతీయుల సుహృద్భావాన్ని బ్రిటన్ సంపాదించుకొన్నదని చెప్పినమీదట అశోక మెహతా పండిట్ నెహ్రూ సందేశాన్ని చదివారు.

"నేటినుంచి ఇండియా, పాకిస్థాన్ వేరువేరు డొమినియన్‌లుగా ఏర్పడినప్పటికీ, భారతప్రజలు సమైక్యంగానే మెలగగలరు స్వతంత్ర భారతదేశం ఆసియా సమైక్యతకు ప్రపంచ శాంతాభ్యుదయాలకు కృషి చెయ్యగలదు" అని కూడా ఆయన అన్నారు.

ఈ కార్యకలాపంలో వివిధదేశాల రాయబారులు పాల్గొన్నారు.

భారతీయుల దేవాలయాలపై ఇండియా, పాకిస్థాన్ ఫ్రాన్సుల పతాకాలు ఎగురవేయబడ్డాయి. భారతీయవర్తకులు మూడు రోజులను సెలవు దినాలుగా పాటించ నిశ్చయించుకొన్నారు.

ఉత్తర ఇండో చైనాలోని హనోయిలో బ్రిటిష్ రాయబారి మిస్టర్ ట్రెవర్ విల్సన్ అధ్యక్షతను 200 మంది భారతీయులు సమావేశమై భారత జాతీయపతాకాన్ని ప్రతిష్ఠించారు.

## సయాంలో

బాంగ్‌కాక్, ఆగస్టు 15—

సయాం రాజధాని నగరం బాంగ్‌కాక్‌లో భారతీయ రాయబారి శ్రీ భగవత్‌దయాల్ 3,000 మంది భారతీయుల సమక్షాన భారత జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠించారు. పండిట్ నెహ్రూ సందేశాన్ని ఆయన చదివారు.

ఒకవంక వర్షం కురుస్తున్నప్పటికీ ప్రజలు, స్త్రీలు, పురుషులు, బాల బాలికలుకూడా పతాకానికి వందనం చేశారు.

బాంగ్‌కాక్‌లోని ట్రాములపైన ఇండియా, సయాంల పతాకాలు ఎగురవేయబడినవి. బాంగ్‌కాక్ నగరంలోని భారతీయుల దుకాణాలు, ఇళ్ళు కూడా హిందూ ముస్లిం వివక్షతలేకుండా పతాకాలచే అలంకృతమైనవి.

లండన్, ఆగస్టు 15—

భారత మిత్రుడు మిస్టర్ రెజినాల్డ్ సోరెన్సెన్ నేడు ఉదయం ఇండియా హౌస్‌లోను, లంకాస్టర్ హౌస్‌లోను జరిగిన స్వాతంత్ర్యోత్సవాలకు పుత్రశోకంతో ఉన్నా హాజరై అందు పాల్గొన్నాడు. ఆయన కుమారుడు ఆ ఉదయమే జైసీన్ విమానం కూలి చనిపోయినాడన్న సంగతి చాలమందికి తెలియదు.

## ఇండియా జాతీయ పతాక స్వరూపం

### నెహ్రూ సమాధానం

న్యూఢిల్లీ, ఆగస్టు 15—

ఇండియన్ జాతీయపతాక స్వరూపాన్ని గురించి హిందుస్తాన్ టైమ్సు పత్రికలలో ప్రకటించబడ్డ పలువిమర్శలకు జవాబుగా పండిట్ నెహ్రూ ఒకలేఖ వ్రాశారు. దాని వివరాలివి—:

"పతాకానికి ధన్యవాదాలు" అనే శీర్షికక్రింద "హిందూస్థాన్ టైమ్సు" పత్రికలలో ప్రకటితమైన అనేక లేఖలను చదివాను. లేఖలు సూచించిన విమర్శలేమీ నాకు నచ్చలేదు, కళాదృష్టితోను, సాంకేతికంగాను, యూనియన్ పతాక అన్నివిధాలా దాని ఆశయాన్ని ప్రకటిస్తున్నదనే నా భావం.

పతాక అన్నిటికిమించిన ఒక సంకేతం, చిహ్నం. త్రివర్ణాలతో, చక్రంతోవున్న ఈ పతాక స్వాతంత్ర్యానికి, ఐకమత్యానికి, భారతప్రజాకోటికి ఎన్నో సంవత్సరాలుగా సంకేతంగావుంది. ఇదివరకే స్థిరపడిపోయిన పతాకను అణగదొక్కి కొత్త పతాకను సృష్టించడం అసంభవం. మొట్టమొదట ఎంతో ఆలోచించే పతాకస్వరూపం నిర్ణయించబడింది.

రంగులఏర్పాట్లుకూడా ఎంతోఅందంగావుందని నా అభిప్రాయం. చరఖా పతాకానికి మరికొంత అందాన్నిచ్చింది. ప్రస్తుత పతాకంలో చరఖా స్వరూపం పూర్తిగాలేనందున చరఖాను, దాని సిద్ధాంతాన్ని వదలామని భావించరాదు. పతాకమధ్యంలోని చక్రం చరఖాకు సంకేతమని రాజ్యాంగ పరిషత్తు తీర్మానంలో స్పష్టీకృతమైంది. చరఖా సంకేతమైనచక్రం చరఖాసిద్ధాంతానికికూడా సంకేతమే.

"ఏ స్వరూపాన్ని కూడా ఏదో యథాలాపంగా నిర్ణయించలేదు. అశోకుని రాజధానినుంచి గ్రహింపబడింది. ఇది అశోకుడు కనిపెట్టిందేమీకాదు. ఇది అశోకుని కంటే పురాతనం. ఈ చక్రం అశోకుని చిహ్నంగా వుండడంకూడా మరొక సంతోషచిహ్నం.

చక్రం పరిమితి పెద్దదిగావుండి కేసరి రంగు చారను కొంత, ఆకుపచ్చ రంగునుకొంత ఆక్రమించి వుంటే బాగుంటుందని విమర్శించడం కళాదృష్టిలోపమే. చక్రం ఇప్పటికంటే పెద్దదిగా వుంటే పతాక వికారమై పోయేది.

"కాగా, ఇప్పుడుమనం అంగీకరించిన పతాక, మన వాంఛితాలను అన్నిటినీ నెరవేర్చుతున్నది. ఎంతో అందంగావుంది. స్వాతంత్ర్యసమరానికి, విజయానికి ప్రతినిధి. ఇండియా ప్రజా సామాన్యానికి ప్రతినిధి. ప్రాచీన భారతీయ విజ్ఞానానికి ప్రతినిధి.


మేహధ్వంసిని

శరీరము కృశించి మానవుని జీవచ్ఛవముగాచేయు ఫిరంగివుండు. మేహవాయువు, మేహవ్రణము మేహజ్వరము, చర్మ వ్యాధులు, కీళ్లనొప్పులను "మేహధ్వంసిని" నివారించి, రక్తమును శుద్ధిపరచి నరములకు శక్తినిచ్చును సేవించుటకు రుచికరము హెచ్చుగా పథ్యములేదు. ఇంజక్షనుల అవసరము లేకుండా గనోరియా, మేహములకు అద్భుతముగా పనిచేయును.

పెద్ద సీసా 1-8 రు. 4-12-0.
మీడియం ,, 2-10-0.

స్టాకిస్టులు కావలెను. ఎల్లచోట్ల అమ్మబడుతుంది.

ది లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెని
చిక్‌పేట, బెంగుళూరు సిటీ

ఇంద్రియపుష్టి తగ్గినదని వ్యసనపడనేల!
"పంచబాణ రసాయనము"
వెంటనే సేవింపుము
20 రోజులకు 40 మాత్రలు. వెల రు. 10/- మాత్రమే.
నాయొకలోనున్న 300 విధములగు ఆయుర్వేద ఔషధములు దొరకును. కేటలాగు ఉచితం.
ఆయుర్వేదాచార్య శిష్ట్లా సుబ్రహ్మణ్యశాస్త్రి,
ఆంధ్రరత్న ఆయుర్వేదనిలయం, బ్రాడీపేట, గుంటూరు

పుష్పం మీ అదృష్టమును చెప్పగలదు

మీరు ఒక్క సంవత్సరములోగా పుట్టిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే, నేడే ఒక కార్డుమీద మీయొక్క ఇష్టమైన ఏదో ఒక పుష్పముయొక్క పేరు వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిః విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండునెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమున్నది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడు దొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీసతుల సౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లి, భూమి లేక ఆస్తివలన సుఖము, ఎవరితోనైన స్త్రీ స్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అకస్మాత్తుగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీ కార్డు చేరినతేదీ లగాయతు ఒక సంవత్సరంలోపల పుట్టిల్లేవాటి వివరంగా అనగా మాసక్రమముగా వర్షఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పోస్టేజి వి. పి. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయంకూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షవలననే తెలుస్తుంది. మేము జ్యోతిషవిద్యలో ఎంత గట్టివాళ్లమైందీని. ఇది తప్పని ఋజువుచేస్తే, యిచ్చిన కిమ్మతు డబ్బు వాపసుచేస్తాము. 4(2-69)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P.) HOSHIARPORE.

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా
డిస్పోజల్స్ వేలం
వేలం ద్వారా అమ్మకములు

ఇకనుంచి, మంచిస్థితిలో ఉండి ఉపయోగానికి పనికివచ్చే సర్‌ప్లస్ స్టోర్సు రాసులవేలం అమ్మకములు నియతంగా జరుగుతవి, ఈవేలం అమ్మకములను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ డిస్పోజల్సువారు జరుపుతారు.

ఈవేలం అమ్మకములలో రెండు ముఖ్యవిధానాలు అనుసరించ బడుతవి.

ఏ. సరుకు ఉన్న ప్రదేశంలో నియతకాలాలలో వేలం అమ్మకములు:—అదే ప్రదేశంలో ఒక డిపోలోగాని, అనేక డిపోలల్లోగాని ఉన్న మంచి సర్‌ప్లస్ స్టోర్సును చేతిలోఉన్న నిల్వలన్నీ విడుదల అయ్యేవరకు నియతకాలాలలో వేలం అమ్మకములు జరపటం చేతిలోఉన్న సరుకు అమ్మకానికి వీలుగా ఉండేటట్లు రూ 25,000 లు రూ 1,00,000 ల మధ్య, విలువగల లాటులుగా ఏర్పరచబడి అమ్మబడుగవి.

బి. వేలం అమ్మకాలు:—(i) కార్నేజ్ డిపోలలో ఉన్న శిథిలమూ, ఉపయోగార్హములు కాని సరకు వేలం అమ్మకములు, (ii) వాటంతట అవి ప్రోగయి పెరిగిన సర్‌ప్లస్ స్టోర్సు వేలం అమ్మకములు జరుగుతవి.

రెండు రకాలుకును వెంబడి వేలములయొక్క తేదీ, కాలము, ప్రదేశము, సరకుయొక్క వివరములు, స్థూలంగా అమ్మకముల గురించిన వివరాలు, తెలిపే ప్రకటనలు క్రమం తప్పకుండా పత్రికలలో, ముఖ్యంగా స్థానిక పత్రికలలో ప్రకటింపబడుతవి.

అనేమారిరి ప్రకటనలు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ డిస్పోజల్సు, న్యూఢిల్లీవారు ప్రకటించే పక్ష డిస్పోజల్సు బులిటెన్‌లో కూడా ప్రకటింపబడుతవి. అయిదేళ్లకు రూ 5/- లు చందా ముందుగా చెల్లించినయెడల ఆ పక్ష డిస్పోజల్సు బులిటెన్ వస్తుంది.

వేలం అమ్మకములు స్థానికంగా కరపత్రాలు, పోస్టరు మూలంగా తెలిపిడి చేయబడుతవి.

ప్రకటనలకోసం ఎదురు చూడండి. రీజనల్ కమీషనరును కలుసుకొని స్టోర్సు, కార్యక్రమం వివరాలు, అమ్మక పరతులకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకొనండి.

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ డిస్పోజల్సు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీవారి ప్రకటన

AC 292 TO.

BATHING HABITS OF INDIA—1

"SHIKAI" in South India

భారతదేశంలో వివిధరాష్ట్రాలలో శరీరాన్ని శుభ్రపరచుకోడానికి అనేక పద్ధతులు అవలంబింపబడుతున్నవి. ఉదాహరణకు తమిళనాడు (దక్షిణ భారతదేశం)లో ప్రజలు శీకాయ పొడుమును ఉపయోగిస్తారు. దీని వాడుక నేడు క్రమేణా తగ్గిపోతున్నది. నేడు అనేకవేల కుటుంబాలు శీకాయపొడుము మొదలయినవాటికి బదులు స్వస్తిక్ కాంతి సబ్బును వాడుతున్నారు.

స్వస్తిక్‌వారు తయారుచేసిన నాణ్యమైన ఇతర వస్తువులలో పెర్ఫ్యూ, కాస్టర్ ఆయిల్, స్వస్తిక్ షేవింగ్ స్టిక్, బట్టలు ఉతికే సబ్బులు, గోవాలిన్ బ్రాండ్ వనస్పతి వగైరాలు కలవు.



SWASTIK'S KANTI SOAP
UNMATCHED FOR QUALITY
SWASTIK OIL MILLS LIMITED, Wadala, BOMBAY.
SOM 4 SHILPI
BE INDIAN—BUY INDIAN

సేల్సు డిపో: నం. 14, G. స్ట్రింగర్ స్ట్రీట్ (లోన్‌స్క్వేయరు), మద్రాసు.
సేల్సు డిపో, బెంగుళూరు: ఆర్కాట్ శ్రీనివాసాచార్ వీధి, బెంగుళూరు సిటీ.


Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express", Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 196
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు మంగళవారం
19-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

## లాహోర్‌లో తూర్పు పంజాబ్ ప్రభుత్వోద్యోగుల హత్య?

సిమ్లా, ఆగస్టు 17—

ఇటీవల లాహోర్‌లో తూర్పు పంజాబ్‌కు చెందిన కొందరు ప్రభుత్వోద్యోగులు హత్యచేయబడినట్లు సిమ్లాకు వార్తలు చేరినవి.

## ఈద్ సమావేశానికి హిందువులకు ఆహ్వానం

### అక్కడే గాంధీజీ ప్రార్థన సభకూడా

కలకత్తా, ఆగస్టు 18—

గత శుక్రవారం మతకలహాలు జరిగిన బారక్‌పూర్ పోలీసుస్టేషన్ ప్రాంతాన్ని నేడు గాంధీజీ చూచారు. ఈ ప్రదేశం కలకత్తాకు ఉత్తరంగా 14 మైళ్ళదూరంలో వుంది.

గాంధీజీ కార్యదర్శి నిర్మల్ బోస్, సుహ్రావర్దీ ఆయన వెంట వెళ్ళారు.

కలకత్తా మైదానంలో నేడు ఈద్ పండుగ సందర్భంగా ముస్లిములు జరిపే సమావేశానికి హిందువులను ఆహ్వానించారు. గాంధీజీ ఈ సమావేశానికి వెళ్ళగలరు.

గాంధీజీ అక్కడే తన ప్రార్థన సభనుకూడా జరపగలరు.

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

ఢిల్లీ మునిసిపల్ కమిటీ [illegible] ఈ సాయంత్రం పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు స్వాగతమిచ్చారు.

# ఇండియా, పాకిస్థాన్ సైనికుల మధ్య సంఘర్షణ?

## అమృతసర్ సమీపంలోని గ్రామంపై పాకిస్థాన్ సిపాయిల అమానుష దురాగతం

యంగా, ధర్మంగా, ప్రజారంజకంగా దేశపరిపాలన సాగించగలమని వ తేదీ రాత్రి దీక్షాకంకణబద్ధులైన భారతజాతీయ ప్రభుత్వసభ్యులకు డాక్టర్ రాజేంద్రప్రసాద్ భవనంలో కర్పూరనీరాజనాలు

## లాహోర్‌లో వీధులలో కూడా దుండగాలు

### రెండుమూడుచోట్ల రైల్వే ప్రయాణీకులపై అత్యాచారాలు

### లాహోర్ నగరంలో టెలిఫోన్, టెలిగ్రాఫ్ సంబంధం పూర్తిగా విచ్ఛేదం

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 17—

అమృతసర్ సమీప గ్రామంవద్ద పాకిస్థాన్, ఇండియన్ డొమీనియనుల సరిహద్దు రక్షకదళాలు సంఘర్షించాయని నేటి సాయంత్రం "నేషనల్ కాల్" పత్రిక ఒక వార్త ప్రకటించి సంచలనం కలగచేసింది.

మూడు లారీల పూటుగావచ్చి మొదట తుపాకులు కాల్చిన పాకిస్థాన్ సైనికులను లారీలతోసహా ఇండియన్ డొమీనియన్ సైనికులు పట్టుకున్నారని కూడా ఈ పత్రిక ప్రకటించింది.

"నేషనల్ కాల్" పత్రిక ప్రకటించిన వివరాలు యివి:

పాకిస్థాన్ సరిహద్దు రక్షణ దళం సైనికులు మూడు పోలీసు లారీలలోవచ్చి తమ యిష్టంవచ్చినట్లు హిందు, శిఖ్ఖు గ్రామస్థులపై తుపాకులు కాల్చారు. గ్రామస్థులకు ప్రమాదాలు జరిగాయి.

ఇది జరిగిన వెమ్మట ఇండియన్ డొమీనియన్ రక్షణదళం సైనికులువచ్చి వారిపై కాల్పులుచేశారు. కొంతసేపు కాల్పులు జరిగిన వెమ్మట పాకిస్థాన్ సైనికులతో రెండు లారీలు పట్టుబడ్డాయి. మరునాడు మూడవ లారీ పట్టుబడింది.

సరిహద్దు రక్షణసైన్యాల్ని సంయుక్త సైన్యాధ్యక్షతకింద వుంచడం ప్రయోజనకరంగా వుండగలదా అని ఈ సందర్భంగా విజ్ఞులు సందేహిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఏమైనా, సరిహద్దులు నిర్ణయింపబడ్డవి గనుక, సంయుక్తరక్షణ సైనికదళం కాక, అవి తమ తమ రక్షణ దళాల్ని యేర్పాటు చేసుకోవలసి వున్నదని భావించబడుతున్నది.

ఈ విషయమై నేడు అంబాలా సమావేశంలో చర్చించబడగలదని అనుకుంటున్నారు."

"నేషనల్ కాల్" పత్రిక ఇంకా యీ విధంగా ప్రకటించింది:

"లాహోరు, అమృతసర్‌లమధ్య తీగలు త్రెంపివెయ్యబడ్డాయి, కొన్నిచోట్ల రైలుపట్టాలు పీకివెయ్యబడ్డాయి.

"సెయిల్‌కోట్, వజీరాబాద్‌లలో దుండగీడుల ముఠాలు ప్రయాణీకులను హింసిస్తున్నారు."

### లాహోరులో దారుణ పరిస్థితులు

లాహోరు, వజీరాబాద్‌ల మధ్య రైలు మార్గంలో శవాలు కుప్పలుగా పడివున్నాయని "నేషనల్‌కాల్" పత్రికా ప్రకటనల ద్వారా తెలుస్తున్నది.

కొన్ని వర్గాల ద్వారా వచ్చిన ప్రభుత్వనివార్తను ఉదహరిస్తూ, బలూచీ దళం సైనికులు లాహోరు రైల్వే స్టేషను లోపల వెలుపల కూడా ప్రజలపై తుపాకి కాల్పులు జేశారని, ప్రజలకు ప్రమాదాలు జరిగాయని, లాహోరు రోడ్లపై శవాలు కుప్పలుగా పడివున్నాయని, అవి కుళ్ళి పోతున్నాయని ఈ పత్రిక ప్రకటించింది.

### పాకిస్థాన్ సైనికుల పైశాచిక కృత్యం

"అమృతసర్‌కు, ఇతర ప్రదేశాలకు వెళ్ళిపోవడానికై అనేక మంది ప్రయాణీకులు లాహోర్ రైల్వే స్టేషనులోకి వెళ్ళుతూవుండగా, అక్కడ వుంచబడిన బలూచ్‌దళం సైనికులు హెచ్చరిక అయినా చెయ్యకుండా ప్రయాణీకులపై తుపాకులను కాల్చారు. ప్రజలకు ప్రమాదాలు జరిగాయి. రైల్వే స్టేషనుకు బయట రోడ్లలో పోతున్న వారిమీద కూడా కాల్పులు చేశారు. చాలామంది మరణించడం, గాయపడడం జరిగింది.

### హిందువులను, శిఖ్ఖుల్ని చిత్రవధ చేశారు

"సెయిల్‌కోట్‌నుండి వచ్చిన ఒకవార్త యీ విధంగా తెల్పుతున్నది:

ఇరవైవేలమంది జనసమూహం ఒక రైలును ఆపుచేసి, దానిలోని హిందువులను, శిఖ్ఖులను బయటకీడ్చారు. చాలామంది హిందువులు, శిఖ్ఖులు చంపబడడం, గాయపడడం జరిగింది. వారి ఆస్తిని కొల్లగొట్టారు.

"వజీరాబాద్‌లోకూడా ఒకరైలు నిల్పబడింది. ఇదేవిధంగా హిందువులు, శిఖ్ఖులు చిత్రవధ చేయబడ్డారని వార్తలు వచ్చాయి.

"వజీరాబాద్, లాహోరులమధ్య శవాలు కుప్పలుగా పడివున్నాయి."

[illegible], ఆగస్టు 17—

మిగతాదేశంనుండి లాహోరునగరం పూర్తిగా ఛేదించబడ్డదని, ఆగస్టు 15 వ తేదీ నుండి [illegible]

## రాజ్యాంగ పరిషత్తు: రాజాజీ రాజీనామా

మద్రాసు, ఆగస్టు 18—

శ్రీ సి. రాజగోపాలాచారిగారు పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా నియమించబడినందున ఇండియా రాజ్యాంగ పరిషత్తులో తన సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు.

ఆగస్టు 14 వ తేదీ రాత్రి దేశపరిపాలనాబాధ్యత స్వీకరించిన భారతజాతీయ మంత్రులు తిలకధారణ చేస్తున్న దృశ్యం

## సికందరాబాద్‌లో కల్లోలం

### ఇండియన్ యూనియన్ పతాక దహన కారణంగా జరిగిన మతకలహంలో 20 మందికి గాయాలు: అయిదుగురి అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 17—

నిన్నరాత్రి సికిందరాబాద్‌లో జరిగిన మతకలహ కారణంగా 20 మందికి గాయాలు తగిలాయని, వారిలో నలుగురు ప్రమాదస్థితిలో వున్నారని తెలుస్తున్నది.

నిజాం ప్రభుత్వ నిషేధాజ్ఞలను వుల్లంఘిస్తూ ఇండియన్ యూనియన్ పతాకతో వేయిమంది నిన్న రాత్రి ఉత్సవం జరిపిన సందర్భంలో ఈ మతకలహాలు జరిగినట్లు తెలుస్తున్నది. [illegible] ఫలితంగా 18 మందికి గాయాలు తగిలాయని, వారిలో ఇద్దరికి తీవ్రమైన గాయాలు తగిలాయని తెలుస్తున్నది.

### గూండాల దారుణచర్య

పోలీసుల లాఠీచార్జి తర్వాత ప్రజలు చెదిరిపోయి, ప్రక్కసందులలో దూరగా, అక్కడే కాచుకొనివున్న ఇతర మతవర్గంవారు వారిని కొట్టారని, 20 మందికి గాయాలు తగిలాయని, వారిలో నలుగురికి తీవ్రంగా కత్తిపోట్లు తగిలాయని తెలుస్తున్నది. ఈ సందర్భంలో ఊరేగింపు జరిపిన ఐదుగురు కాంగ్రెసువారు అరెస్టు చేయబడ్డారు.

### స్టేట్ కాంగ్రెస్ ప్రకటన

నిన్న సికిందరాబాద్‌లో జరిగిన మతకలహాలను గురించి స్టేట్ కాంగ్రెస్ ఈ విధంగా ప్రకటించింది:—

నిజాంప్రభుత్వపు 145 నిబంధనను వుల్లంఘిస్తూ నలుగురు సత్యాగ్రహులజట్టు వేయిమంది ప్రజలతో నిన్నసాయంకాలం సికిందరాబాద్‌లో వూరేగింపు జరిపిన సందర్భంలో మత విద్వేషం తీవ్రతరంగావుంది.

ఊరేగింపు జరిపినవారు ఇండియన్ యూనియన్ పతాకనుధరించి, కాంగ్రెస్ నినాదాలు జరిపారు. ఈ వూరేగింపులో ముస్లిములు కూడా పాల్గొన్నారు.

పోలీసులు లారీలలోవచ్చి గుంపును చెదరగొట్టడానికి ప్రయత్నించారు. ఈ సందర్భంలో ఇరు మతస్థులవారికి దెబ్బలాట ప్రారంభమైంది. వెంటనే ఎనమండుగురికి గాయాలు తగిలాయి. యూనియన్ పతాకను పోలీసులు తీసుకొనివెళ్లారు. ముస్లింలు మసీదుఎదుట కొన్ని యూనియన్ పతాకలను కాల్చివేశారు. దీనిఫలితంగా [illegible] మరింత రెచ్చిపోయారు."

## అందరితో సహకారమే తన అభిమతమట

### రెసిడెంట్ వీడ్కోలు సందర్భంలో నిజాం ప్రకటన

[illegible]

హైదరాబాద్ [illegible] సి. జె. హెర్బర్ట్‌కు [illegible] సందర్భంలో నిజాం [illegible] ఇండియాను అభినందించారు.

ఒకే ఇండియన్ యూనియన్ నెలకొనకుండా, రెండు అధినివేశాల నెలకొ[illegible]

మించిందని, జాతీయ, అంతర్జాతీయ పునర్నిర్మాణంలో రెండు అధినివేశాల విజయాన్ని కోరుతున్నానని నిజాం అన్నారు.

బ్రిటిషువారు వైదొలగగానే హైదరాబాద్ సర్వస్వతంత్రం కాగలదని, ఇంతమాత్రాన పాతమిత్రులకు, ఇరుగుపొరుగువారికి తాము దూరమైపోతున్నట్లు భావించరాదని నిజాం అన్నారు.

సర్వాధికారం గల స్వతంత్ర సంస్థానాలకు, భారత అధినివేశాలకు, దేశం మొత్తానికి సంబంధించిన విషయాలలో సలహా యివ్వడానికి త్వరలో ఒక స్థాయిసంఘం నెలకొనగలదని నిజాం ఆశించారు.

రెసిడెంట్ జనాబ్ హెబ్రూ, ఇదివరకు నిజాముకు, బ్రిటిష్ ప్రభుత్వానికి వున్న సంబంధ బాంధవ్యాల ప్రసక్తి తెచ్చి, ఇకమీద త్వరలో నూతన సంబంధం నెలకొనగలదని అన్నారు.

మిస్టర్ హెర్బర్ట్, తదితర పొలిటికల్‌శాఖ ఉద్యోగులు నేటిపుదయం ఉదకమండలం బయలుదేరారు.

లార్డ్ మౌంట్ బాటెన్ గవర్నర్ జనరల్ పదవిని గ్రహించిన సందర్భంలో హైదరాబాద్ నిజాం అభినందిస్తూ సందేశం పంపారు.

తాను, తన ప్రభుత్వము గవర్నర్ జనరల్‌తో సానుభూతి సహకారాలతో వర్తించగలమని నిజాం ఆ సందేశంలో తెలిపారు.

పాకిస్థాన్ గవర్నర్-జనరల్ జనాబ్ జిన్నాకు కూడా ఇదేవిధంగా సందేశం పంపినట్లు తెలుస్తున్నది.

## తిరువాన్కూర్ స్టేట్ కాంగ్రెస్ నాయకుని అరెస్టు

### ఇండియన్ డొమినియన్‌కు చెందిన ప్రాంతంలో

తిరువేంద్రం, ఆగస్టు 18—

తిరువాన్కూర్ స్టేట్ కాంగ్రెస్ ప్రముఖ నాయకుడు, మిస్టర్ యన్. కుంజరామన్ నిన్న సాయంత్రం అంజెంగోలో అరెస్టు చేయబడినారు. తిరునల్వేలి కలెక్టర్ ఉత్తరువుపైన ఈ అరెస్టు జరిగింది.

హత్యా ప్రయత్నం గురించిన ఒక కేసుతో ఆయనకు సంబంధం వున్నదని తెలుస్తున్నది.

అంజెంగో ఇండియన్ డొమినియన్‌కు చెందు ప్రాంతం. తిరువాన్కూర్ సంస్థానానికి అది [illegible]

నాగపూర్, ఆగస్టు 17—

[illegible]

# పంజాబ్, బెంగాల్ రాష్ట్రాల విభజన

## సరిహద్దు నిర్ణాయకసంఘం చెప్పిన తీర్పు

### అమృత్‌సర్ తూర్పు పంజాబ్‌లో ఒకభాగం కావలెనని సూచన

### సిల్‌హెట్ జిల్లాలోని నాలుగు థానాలు అస్సాంలో అంతర్భాగాలుగా వుండాలని నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్ అధ్యక్షతకింద నియమించబడిన పంజాబ్, బెంగాల్, సరిహద్దు నిర్ణాయకసంఘాలు విభక్తరాష్ట్రాల సరిహద్దులవిషయమై యిచ్చిన అవార్డ్ నేడు ప్రకటించబడింది.

సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్, గవర్నర్-జనరల్‌కు తన రిపోర్టును పంపిస్తూ, సరిహద్దులసమస్య పరిష్కారంవిషయమై తన సహచరులమధ్య విపరీతమైన భేదాభిప్రాయాలు కలగడంచేత ఏకగ్రీవమైన నిర్ణయానికి రాలేకపోయారనీ, ఈ పరిస్థితులలో చర్చలు ముగిసినతర్వాత తానే అంతిమనిర్ణయం చేయడానికి వారు అంగీకరించారనీ అన్నాడు.

పంజాబ్ సరిహద్దు నిర్ణాయక సంఘం యిచ్చిన అవార్డ్‌వల్ల, ముల్తాన్, రావల్పిండి డివిజన్లు పూర్తిగాను, లాహోర్ డివిజన్‌లోని గుజ్రన్‌వాలా షేక్‌పూరా, సియాల్‌కోట్ జిల్లాలు, పశ్చిమ పంజాబ్ రాష్ట్రంలో చేరుతాయి. జలంధర్ అంబాలా డివిజన్లు పూర్తిగాను, లాహోర్ డివిజన్‌లోని అమృతసర్ జిల్లా, తూర్పు పంజాబ్ రాష్ట్రంలో చేరుతాయి. లాహోర్ డివిజన్‌లోని, లాహోర్, గురుదాస్‌పూర్ జిల్లాలు రెండు రాష్ట్రాల మధ్య విభజింపబడినాయి. గురుదాస్‌పూర్ జిల్లా విషయంలో, రావీ నదికి పశ్చిమాన వున్న షాకర్‌గడ్ తహశీల్ పశ్చిమ పంజాబులో చేరుతుంది, రావీ నదికి తూర్పు వైపున వున్న పఠాన్‌కోట్, గురుదాస్‌పూర్, బటాలా తహశీళ్ళు తూర్పు పంజాబుకు సంక్రమిస్తాయి. లాహోర్‌జిల్లాలోని చునియన్, లాహోర్ తహశీళ్ళు పూర్తిగా పశ్చిమ పంజాబ్‌లో చేరిపోతాయి. కసూర్ తహశీల్ మాత్రం కింది సరిహద్దు ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య విభజింపబడుతుంది. ఈ తహశీల్‌లో బారెరోట్ కాలువ ప్రారంభమైన చోటునుంచి, దక్షిణదిశగానువున్న గ్రామాల సరిహద్దులను అనుసరించి బయలుదేరి ఈ సరిహద్దు ఖామ్ కారన్ రైల్వేస్టేషన్‌వద్దకు వచ్చి, అక్కడనుంచి తూర్పు వైపు తిరిగి, మాస్తేకే గ్రామం సమీపంలోవున్న సట్లేజ్‌నది వద్దకు చేరుతుంది.

బెంగాల్ సరిహద్దు నిర్ణాయకసంఘం యిచ్చిన అవార్డ్‌వల్ల, చిట్టగాంగ్, ఢాకా డివిజన్లు పూర్తిగా తూర్పు బెంగాల్‌కు సంక్రమిస్తాయి. బర్ద్వాన్ డివిజన్ యావత్తు పశ్చిమ బెంగాల్‌లో చేరిపోతుంది. రాజ్‌షాహి డివిజన్‌లోని రంగ్‌పూర్, బోగ్రా, రాజ్‌షాహి, పాబ్నా జిల్లాలు, ప్రెసిడెన్సీ డివిజన్‌లోని [illegible] జిల్లా తూర్పు బెంగాల్‌లో [illegible]. ప్రెసిడెన్సీ డివిజన్‌లోని కలకత్తా, 24 [illegible] జిల్లాలు, [illegible] డివిజన్‌లోని డార్జిలింగ్ జిల్లా, [illegible] నాడియా, [illegible] పూర్, జల్‌పాయిగురి, మాల్దాజిల్లాలు రెండు రాష్ట్రాలమధ్య విభజింపబడినాయి.

నాదియా జిల్లాలోని కింద పేర్కొనబడిన థానాలు తూర్పు బెంగాల్‌లో చేర్చబడినాయి:

భేరా, కుమార్‌ఖాళీ, కుష్టియా, మీర్‌పూర్, ఆలండంగా, ఫెరామ్రా, గంగాని, దమూర్‌హుడా, చువాదంగా, జీబన్‌నగర్, మెహర్‌పూర్, దౌలత్‌పూర్, బాన్‌గామ్, గాయ్‌ఘాటా థానాలు తప్ప, తక్కిన జెస్సోర్ జిల్లా యావత్తు తూర్పు బెంగాల్‌లో చేర్చబడింది.

దినజ్‌పూర్ విషయంలో కింద పేర్కొనబడిన థానాలు పశ్చిమ బెంగాల్‌లో చేర్చబడినాయి:

రాయ్‌గంజ్, ఇటహార్, హేమ్తాబాద్, కోశ్‌మండీ, టాపన్, గంగారాంపూర్, కుమార్‌గంజ్, హిలి, బాలియాగంజ్, నార్త్—సౌత్ రైల్వే మెయిన్ లైనుకు పశ్చిమానవున్న బాలూర్‌ఘాట్ ప్రాంతం. ఈ జిల్లాలోని (దినజ్‌పూర్) తక్కిన భాగం తూర్పు బెంగాలులో కలిసిపోతుంది. టిటూలియా, పచాగర్, బోదా, దేబిగంజ్, పట్‌గ్రామ్, థానాలు కూచ్-బీహార్ సంస్థానానికి దక్షిణనవున్న కొన్ని ప్రాంతాలు తప్ప తక్కిన జల్‌పాయిగురి జిల్లా యావత్తు పశ్చిమ బెంగాల్‌లో చేరిపోతుంది. మాల్దాజిల్లాలోని గోమస్తాపూర్, నాచోల్, నవాబ్‌గంజ్, శిబ్‌గంజ్, భోలాహాట్, థానాలు తూర్పు బెంగాల్‌లోను, తక్కిన భాగమంతా పశ్చిమ బెంగాల్‌లోను చేర్చబడినాయి.

### సిల్హెట్

సిల్హెట్ విషయమై బెంగాల్ సరిహద్దు నిర్ణాయకసంఘం యిచ్చిన అవార్డ్ ప్రకారం పథార్‌కండి, రాతాబరి, కరీంగంజ్, బాదర్‌పూర్ థానాలు తప్ప తక్కిన సిల్హెట్‌జిల్లా యావత్తు అస్సాం రాష్ట్రంనుంచి తూర్పు బెంగాల్‌కు మార్చబడినది. [illegible]

1947 వ సంవత్సరం జూన్ 30 వ తేదీన [illegible]

పంజాబ్ సరిహద్దు నిర్ణాయక సంఘంలో మిస్టర్ జస్టిస్ దిన్ మహమ్మద్, మిస్టర్ జస్టిస్ [illegible] మహాజన్, మిస్టర్ జస్టిస్ తేజసింగ్ సభ్యులుగా పనిచేశారు.

బెంగాల్ సరిహద్దు నిర్ణాయకసంఘంలో మిస్టర్ జస్టిస్ బి. కె. ముకర్జీ, మిస్టర్ జస్టిస్ సి. సి. బిశ్వాస్, మిస్టర్ జస్టిస్ అబుసాలేహ్ మహమ్మద్ అక్రాం, మిస్టర్ జస్టిస్ ఎస్. ఏ. రహమాన్ సభ్యులుగా పనిచేశారు. [illegible]

## సరిహద్దు నిర్ణాయక సంఘం తీర్పు

### అన్యాయమని, అధర్మమని పాకిస్థాన్ మంత్రుల విమర్శ

కరాచీ, ఆగస్టు 17—

సరిహద్దు నిర్ణాయకసంఘం తీర్పును పాకిస్థాన్ ప్రభుత్వమంత్రులు అతితీవ్రంగా విమర్శించారు.

పాకిస్థాన్ రహదారి శాఖామంత్రి సర్దార్ అబ్దుర్ రబ్ నిష్తార్ విమర్శిస్తూ, సరిహద్దు నిర్ణాయకసంఘం తీర్పు పాకిస్థాన్‌కు తీరని అన్యాయం చేసిందని, విభజన ఏ సిద్ధాంతాల ప్రకారమూ జరగలేదని, ఈ తీర్పు బహుశా బ్రిటిష్‌వారు పోతూ పోతూ జరిపిన అన్యాయమని అన్నారు.

"ఈ తీర్పు చాలా రోతపుట్టిస్తున్నది." అని పాకిస్థాన్ వ్యవసాయ శాఖామంత్రి మిస్టర్ గజ్నఫరలీ ఖాన్ తీర్పును విన్నవెంటనే అన్నారు. "బ్రిటిష్ న్యాయమూర్తి చేసిన ఈ తీర్పు చాలా అన్యాయం. ఈ తీర్పు పాకిస్థాన్ అధినివేశాన్ని బ్రిటిష్ కామన్‌వెల్తులో వుండేటట్టు చేయదు. కొన్ని హిందూ సంస్థానాలలో పెద్దఎత్తున జరుగుతున్న హత్యలను బట్టిచూస్తే ఈ విభజన మనకు లాభించదని గ్రహింపవలసివుంది."

"జాతీయ విభజన ప్రాతిపదికపైన పశ్చిమ పంజాబుకు అదనంగా వీసమెత్తుభాగమైనా చేరలేదు సరిగదా గుర్‌దాస్‌పూర్ జిల్లాలోని మూడు ఐశ్వర్యవంతమైన తహసీళ్లు తూర్పుపంజాబుకు ఇవ్వబడ్డవి. ఈ తీర్పు ఏ సిద్ధాంతాన్నీ అనుసరించి జరగలేదు. మీదుమిక్కిలి గుర్‌దాస్‌పూర్ లాహోర్ జిల్లాలలో మెజారిటీ సిద్ధాంతాలకు ప్రతికూలంగా జరిగింది" అని పాకిస్థాన్‌మంత్రులు ఏకగ్రీవంగా అంటున్నారు.

ఎలాగున్నా ఈ తీర్పు అంగీకరింపవలసిందేనని, పంచాయతీ నిర్ణయానికి సూచింపవలసి వుండదని మంత్రులు అభిప్రాయపడుతున్నారు. సరిహద్దు నిర్ణాయక సంఘం నిర్ణయించినమేరకు పాకిస్థాన్, ఇండియా ప్రతినిధి ప్రభుత్వాలు ఆయా ప్రాంతాలపై అధికారం నిర్వహించగలవు.

పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ ఆలీఖాన్, హోం మంత్రి ఫజలుల్ రహమాన్‌లు ఇంకా న్యూఢిల్లీ నుంచి రాలేదు.

"సరిహద్దునిర్ణాయక సంఘం తీర్పు చాలా అన్యాయం, అధర్మం, అని బేగం షానవాజ్ విమర్శించింది. తీర్పు చాలా అసహ్యకరమైందని బెంగాల్ ముస్లింలీగ్ నాయకుడు మిస్టర్ హాసన్ ఇస్ఫహానీ అన్నారు. ఈ తీర్పు చాలా పక్షపాతయుక్తమైంది అని పంజాబు అసెంబ్లీ స్పీకర్ దివాన్ బహదూర్ ఎస్. పి. సిన్హా విమర్శించారు.

## సి. పి. ముస్లిం మంత్రి విశ్వాసద్రోహం

### హైకమాండు వుత్తరువుబట్టి మంత్రివర్గంనుంచి రాజీనామా

(మన విలేఖరి)

వర్ధాగంజ్, ఆగస్టు 18—

సి. పి. ముస్లిం మంత్రిగా ప్రమాణం స్వీకరించిన బి. ఆర్. హసన్, గాంధీజీ, కాంగ్రెస్ హైకమాండుల ఉత్తరువుల ననుసరించి నేడు రాజీనామా చెయ్యవలసివచ్చింది.

ప్రధాని రవిశంకర శుక్లాపై ఆతడు ఫిర్యాదు చెయ్యడంద్వారా డిసిప్లిన్‌ను భగ్నపరచినందున అతడు రాజీనామా చెయ్యాలని గాంధీజీ, హైకమాండు ఉత్తరువు చేశారు.

ఈ సందర్భంగా ఒక సంగతి గుర్తువుంచుకోవాలి. గత నెలలో సర్వీసులలోను, మంత్రివర్గంలోను జనాభా నిష్పత్తిపై హిందువుల భాగం గురించి బ్రిటిష్ మంత్రివర్గం చేసిన నిర్ణయంపై రవిశంకర శుక్లా హాస్యంగా వ్యాఖ్యానంచేస్తూ యిలా అన్నాడు:

"ఈ జనాభా నిష్పత్తి విధానం అనుసరిస్తే నా సహచరుడు హసన్‌కు మంత్రివర్గంలో స్థానం లేదు. ఎందుకంటే. సి. పి., బీరారులలో ముస్లిములు నూటికి నాలుగు వంతులు మాత్రమే."

ప్రధాని ఈ విధంగా అన్నాడని హసన్ కాంగ్రెస్ పార్టీ సమావేశంలోనో, మంత్రివర్గ సమావేశంలోనో ఫిర్యాదు చెయ్యడానికి బదులు, లేదా పార్లమెంటరీ బోర్డుకు ఫిర్యాదు చెయ్యడానికి బదులు, సూటిగా గాంధీజీకి వ్రాశాడు. ప్రధాన మంత్రికంటె తనకే ఎక్కువ న్యాయదృష్టి వున్నట్లు, ప్రధానికంటె తను ఘనుడైనట్లు చెప్పుకోడానికి ఈ విధంగా చేశాడు.

హసన్ డిసిప్లినును భంగపరిచాడనీ, ప్రధానమంత్రికి విశ్వాసద్రోహంచేశాడనీ గాంధీజీ, హైకమాండుకూడా నమ్ముతున్నారు.

అంతే కాకుండా. హసన్ కొన్ని ముఖ్య రహస్యాల్ని ప్రముఖ ముస్లిం లీగర్‌కు తెల్పాడనీ. ఆ ముస్లింలీగర్ వాటిని తన పార్టీ లాభానికి వినియోగించుకొంటూ కాంగ్రెస్ ఆశయాన్ని చెరచేశాడనీ కూడా అతడిపై ఆరోపించబడింది.

ముస్లిం లీగ్‌వారు ఈ సంఘటనను సాకుగా పెట్టుకొని, 1937 లో కాంగ్రెస్‌పార్టీని విమర్శించినట్లు విమర్శిస్తారనడంలో సందేహంలేదు. 1937 లో సంఘటన ఇది: ఖరే మంత్రివర్గంలో షరీఫ్ తన సహచరులతో సంప్రతించకుండా, హిందూస్త్రీని చెరచిన ఒక ముస్లిమును జెయిలునుంచి విడుదల చేశాడు.

## భారతీయ పత్రికలకు వియత్‌నాం పత్రికా రచయితల శుభాకాంక్షలు

సైగాన్, ఆగస్టు 18—

వియత్‌నాం పత్రికా రచయితల యూనియన్ వారు భారతస్వాతంత్ర్యోదయం సందర్భాన భారతీయపత్రికలకు ఒక సుహృద్భావ సందేశాన్ని అందచేశారు.

ఢిల్లీ "హిందూస్థాన్ టైమ్స్" పత్రిక సంపాదకుడు, అఖిలభారత [illegible] అయిన శ్రీ దేవదాస్ గాంధీ ఈ యూనియన్ వారు తమ సందేశాన్ని [illegible] ఇండియా స్వాతంత్ర్యం ఆసియా అంతటా స్వాతంత్ర్యస్థాపనకు [illegible]



డాక్టర్ శ్రీపాద
కృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు
రాజమండ్రి
(మందులను ప్రసిద్ధముగ తయారుచేయువారు)

యౌవన సౌకుమార్యాన్ని
సంరక్షించుకోడానికి
నిత్యం ఉపయోగింపవలసినది
కామినియా స్నో
రిజిష్టర్డ్
అనుకరణలను చూచి మోసపోవద్దు
ఇండియాలో తయారైన స్నోలలో శ్రేష్ఠమైనది.
జాడీ ఒకటికి వెల రు. 1/-
వి. పి. ఖర్చులు ప్రత్యేకం.
ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ
155, జుమ్మా మసీద్, బొంబాయి

"Break Pills" దిగంబర మునిపుంగవులచే తయారుచేయబడినవి. రస సింధూరాలు చేర్పక, కస్తూరి, అంబరు, కుంకుమపువ్వవగైరా పదార్థములతో తయారుచేయబడిన ఈ మాత్రలు లోకములో ప్రఖ్యాతిగాంచినవి. వెల రు. 5/- డాక్టర్ ఎ. కనకరాజు, చికాకోలు.

## ప్రకటన

తెలంపల్లి (ఎస్. ఎస్. రైల్వే) లో మిడిల్ స్కూలుకు ఒక మెట్రిక్యులేషన్ ట్రెయిండ్, లేక ఇంటర్మీడియేట్ ప్యాసైన అసిస్టెంటు కావలెను. ఉద్యోగి తక్షణం డ్యూటీలో చేరడానికి సిద్ధపడి వుండాలి. ఆంధ్రులలో అభిలేఖనవారైతే మంచిది. హెడ్మాస్టరుకు దరఖాస్తు చేసుకోండి. ప్రారంభ జీతము నెలకు రు. 60. అర్హతను బట్టి ఎక్కువ జీతం కొరకర్వం వుంటుంది.

## కలకత్తా జైళ్లలో 1,500 మంది ఖైదీల నిరశనవ్రతం

### జైళ్ల శాఖామంత్రి కృషివల్ల చాలామందిచే వ్రతం ముగింపు

కలకత్తా, ఆగస్టు 17— కలకత్తా జైళ్లలోని సుమారు 1,500 మంది సామాన్య ఖైదీలు తమను తక్షణం విడుదల చెయ్యవలసిందని కోరుతూ ఆగస్టు 15 వ తేదీ మధ్యాహ్నంనుంచి నిరశన వ్రతం ప్రారంభించారు.

జైళ్ల శాఖామంత్రి శ్రీ కె. పి. ముఖర్జీ, జైళ్ల ఇన్స్పెక్టర్-జనరల్ నేడు ఖైదీలను కలుసుకొని వారితో అయిదుగంటలసేపు సంభాషించిన పిమ్మట చాలామందిచేత నిరశన వ్రతం మానిపించారు. కొద్దిమంది మాత్రం ఇంకా నిరశనవ్రతం సాగిస్తున్నారు.

## ముస్లిములకు జిన్నా ఈద్ సందేశం

కరాచీ, ఆగస్టు 18— ఖాయిదే ఆజాం జిన్నా ముస్లిములకు ఈద్ సందేశంచేస్తూ, పాకిస్థాన్ ఏర్పడగానే ఈ పండుగరావడం ముఖ్యంగా గమనించదగినదన్నారు.

పాకిస్థాన్ సాధనకు ముస్లిములు త్యాగాలు చేశారంటూ, వారి త్యాగాలు విస్మరించబడవనీ, వారి క్షేమంకోసం సర్వవిధాలా కృషిచెయ్యబడగలదనీ అన్నారు.

## మద్రాసు ప్రధాని

మద్రాసు, ఆగస్టు 18— మద్రాసు ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామిరెడ్డియార్, ఆర్థిక శాఖామంత్రి, శ్రీ టి. గోపాలరెడ్డిగారు, ప్రజాసాయశాఖామంత్రి, శ్రీ మాధవమేనన్ గారు రాజ్యాంగ పరిషత్తు సమావేశానికి నేటి ఉదయం విమానంలో బయలుదేరి ఢిల్లీకి వెళ్లారు.

## శ్రీ రామనాథ్ గోయింకా

బొంబాయి, ఆగస్టు 18— "ఇండియన్ ఎక్స్ప్రెస్" మేనేజింగ్ ఎడిటర్ శ్రీ రామనాథ్ గోయింకా రాజ్యాంగపరిషత్తు సమావేశానికి నేటి ఉదయం బొంబాయినుంచి విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1947 ఆగస్టు 19, మంగళవారం

# ఆత్మ పరీక్ష

దాస్య శృంఖలా విచ్ఛేదం అనుదినం జరగదు; స్వాతంత్ర్య భానూదయ దర్శన భాగ్యం ప్రతివారికీ అబ్బదు. ఈ మేరకు ఆగస్టు 15 వ తేదీ ప్రాధాన్యాన్ని భారతజాతి పూర్తిగా గుర్తించింది; ఆనందోత్సవాన్ని జరుపుకున్నది.

అయితే, ఈ ఆనందోత్సవంతో పాటు సర్వదా ఆత్మపరీక్ష కూడా జరుగుతున్నది.

"మనకు స్వాతంత్ర్యం సిద్ధించిన మాట నిజమే. కాని, దాని పరిమితు లెవ్వి?"

"కొన్ని ప్రత్యేక పరిస్థితులను బట్టి దేశ విభజన ప్రస్తుతానికి అనివార్యమై వుండవచ్చు. కాని, శాశ్వతంగా ఈ కృత్రిమ విభజనను గుర్తించవలసిందేనా?"

"రాజకీయ స్వాతంత్ర్యం మనకు లభించివుండవచ్చు. కాని, ఆర్థిక, సాంఘిక వ్యవస్థల పునర్నిర్మాణం జరగకపోతే, ఆ రాజకీయ స్వాతంత్ర్యపు విలువ నామమాత్రం కాదా?"

"నేటిది మన ప్రభుత్వమే కావచ్చు. కాని, ప్రజలకు కూడు గుడ్డలకు కరగండ్లు తప్పనంతవరకు ఏ ప్రభుత్వమైనా ఒక్కటే కాదా?"

—ఈ విధమైన ఆత్మపరీక్ష నేడు యావద్భారతంలో జరుగుతున్నది.

అది ప్రధాని పండిట్ నెహ్రూ ప్రసంగం కావచ్చు; పల్లెటూరిలోని ప్రజానాయకుని ప్రసంగం కావచ్చు. ఏదైనా, దానిలో ఇట్టి ప్రశ్నలే వినవస్తున్నాయి.

ఇది మన అభివృద్ధికి, మన అభ్యుదయానికి, మన భవితవ్యానికి మహా శుభసూచన.

నేటి స్వాతంత్ర్యంతో మనం సంతృప్తిచెందడం లేదనడానికి ఇది నిదర్శనం.

స్వాతంత్ర్యం నేడు మనకు లభ్యమైనదానికంటె విస్తృతమైనదని—విశిష్టమైనదని—వినిర్మలమైనదని—మనం గుర్తిస్తున్నామనడానికి ఇది తార్కాణం.

సాధించినదానితో సంతృప్తి చెందక, కొత్తసీమలకు చేరుకోవాలని, కొత్త శిఖరాలను అందుకోవాలని, కొత్తకాలానికి తగు కొత్త జీవితాన్ని ప్రారంభించాలని మనం ఎంతగా తహతహ లాడుతున్నామో తెలపడానికి ఇది సాక్షీభూతం.

ఆనందోత్సవం మధ్య కూడా నేడు విస్పష్టంగా కానవస్తున్న ఈ ఆందోళన—ఈ అసంతృప్తి—ఈ ఆత్మపరీక్ష—ఎంత నిశితమైనవైతే—ఎంత నిశ్చలమైనవైతే—మన భవిష్యత్తు అంత మహోజ్జ్వలం.

అయితే, "ఇదేనా స్వాతంత్ర్యం?" అని పెదవి విరవడం చాలదు. లభించినదాన్ని అధికం—అధికతరం—అధికతమం—చేసుకొనడానికి అనవరత కృషి జరపాలి.

ఈ కృషి జరపవలసిన బాధ్యత మన మంత్రులదే కాదు; మన ఉద్యోగులదే కాదు; మనలో ప్రతి ఒక్కరిదీ!

మనం సాధించ గలిగిన మేరకే మనకు స్వాతంత్ర్యం; మనం నిలువుకున్న మేరకే మనకు స్వేచ్ఛ; మనం కష్టించిన మేరకే మన అనుభూతి; మనం ఐకమత్యం చేసుకున్న మేరకే మనకు శాంతి సౌఖ్యాలు; మన అర్హత మేరకే మనదేశంలో నూతన వ్యవస్థ సంస్థాపన.

ఈ నగ్నసత్యాన్ని మనం గుర్తించకపోతే, పరాయిప్రభుత్వం కింద వలె సొంత ప్రభుత్వంకింద కూడా మనకు కష్టాలు తప్పవు; క్లేశాలు తప్పవు; దారిద్ర్యం తప్పదు; దుఃఖం తప్పదు.

## ఆంధ్రరాష్ట్రం

### సాధారణ ఎన్నికలకుముందే ఏర్పడగలదని డాక్టర్ పట్టాభిగారి ప్రకటన

కాశీ, ఆగస్టు 18— డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు నేటిఉదయం 9 గంటలకు కాశీ విశ్వ విద్యాలయంలోని మోర్వి హాస్టలులో "తెక్నో ఆంధ్రసమితి"ని స్థాపించారు. ఆంధ్రులు, భారతీయులు సమైక్యత కలిగి వుండాలని ఆయన నొక్కిచెప్పారు. భాషాప్రయుక్త రాష్ట్ర విభజన త్వరలో జరిగితీరుతుందని ఆయన నమ్మకంగా చెప్పారు. స్వతంత్ర భారతంలో తొలిసారి సాధారణ ఎన్నికలు జరిగే లోపుగానే రాష్ట్ర విభజన జరగగలదనికూడా ఆయన చెప్పారు.

## బ్రిటిష్ మంత్రుల అత్యవసర సభ

### బహుశా డాలర్ పరిస్థితిపైనే జరిగివుంటుందా?

లండన్, ఆగస్టు 18— విశ్రాంతి తీసుకొంటున్న బ్రిటిష్ మంత్రులనందరను తొందరగా పిలిపించి బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ నిన్నరాత్రి తన భవనంలో రెండు గంటలసేపు సమావేశం జరిపారు.

సమావేశానంతరం వెలువడిన ప్రకటనలో ఏ విషయమై సంభాషణలు జరిగినవో సూచన కాలేదు. కాని డాలర్ కొరవ విషయమై ఏర్పడిన విషమపరిస్థితి గురించి అమెరికాతో సంప్రతింపులు జరగదగు విధానంపైనే సంభాషణలు జరిగివుండాలని అనధికార పరిశీలకులు తలపోస్తున్నారు.

సాధారణంగా సెలవురోజులలో బ్రిటిష్ మంత్రులనందరినీ సమావేశానికి పిలిపించడం జరగని పరిస్థితిలో నిన్నరాత్రి జరిగిన సమావేశం డాలర్ పరిస్థితిపై వాషింగ్టన్లో నేడు సంభాషణలు ప్రారంభిస్తున్న బ్రిటిష్ ప్రతినిధివర్గానికి మరింత నిర్దిష్ట ప్రతిపాదనలను, ఆదేశాలను అందజేసే విషయం యోచించబడివుండవచ్చునని వీరు సూచిస్తున్నారు.

ఈ సందర్భంలో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ గవర్నర్ నిన్నరాత్రి విమానంపై వెళ్లడం ఒక కొత్త విశేషం.

డాలర్ పరిస్థితిపై సంభాషణలకు పూర్వం జర్మనీలోని రూర్ ప్రాంతపు బొగ్గు, ఉక్కు మొదలైనవాటిని గురించి అమెరికా యేదో ఒక నిర్దిష్ట ప్రతిపాదన చేసి వుండవచ్చునని జర్మనీ ఆక్రమణవ్యయభారం తగ్గడంకోసం తాపత్రయపడుతున్న బ్రిటన్ జర్మన్ పరిశ్రమల భావినిగురించి నిర్ణయించడం కోసం కూడా ప్రధాని మిస్టర్ అట్లీ మంత్రివర్గ సమావేశాన్ని జరిపివుండవచ్చునని కొందరుఅంటున్నారు.

సమావేశంలో ఆహారమంత్రి మిస్టర్ జాన్ స్ట్రాచీకూడా పాల్గొనడంవల్ల ఆహారవిషయాలను గురించి మంత్రులు చర్చించి యుండవచ్చునని కొందరుఅంటున్నారు. ఏమైనా సమావేశానంతరం బయటికివచ్చిన మంత్రులముఖాలలో ఆందోళన స్పష్టంగా కనిపిస్తున్నదని ఆప్రాంతాలలో తచ్చాడుతున్న వారు అన్నారు.

## కొరియా పరిస్థితి

### 10,000 మంది దేశభక్తులను అమెరికా నిర్బంధించిందట

### "ఇజ్వెస్తియా" ఆరోపణ

మాస్కో, ఆగస్టు 17— కొరియాలోని అమెరికన్ అధికారులు 10,000 మంది కొరియన్ దేశభక్తులను కారాగృహంలో బంధించడమేగాక అక్కడ ప్రజలు సభలు జరుపుకోకుండా ప్రదర్శనాలు సాగించకుండా అణచివేస్తున్నారని కొరియా విమోచన జరిగిన ద్వితీయ వార్షికదినం సందర్భాన రష్యన్ అధికారపత్రిక "ఇజ్వెస్తియా" అన్నది.

అప్పటికి ఉత్తర కొరియాలో (రష్యా ఆధీనంలో నిది) వలె దక్షిణ కొరియాలోకూడా ప్రజలు ప్రజాస్వామిక ప్రభుత్వం స్థాపించడానికే ప్రయత్నిస్తున్నారని అన్నది.

మాస్కో ఒప్పందాన్ని వ్యతిరేకించిన సంఘాలకుకూడా సమాలోచనలో ప్రాతినిధ్యం ఇవ్వాలని అమెరికా ప్రతిపాదించినందువల్లనే రష్యా-అమెరికన్ సంయుక్త సమాలోచనలు ముందుకునాగడం లేదనికూడా ఈ పత్రిక ప్రకటించింది.

ఇండోర్, ఆగస్టు 18— దేవాస్ మహారాజాగారు (జూనియర్) తమ ఇండోర్ మహారాజా తన ఉద్యోగులతో సహా నేడు ఉదయం ఇండోర్నుంచి ఢిల్లీకి బయలుదేరారు.

# పర్షియా సరిహద్దులో రెడ్ ఆర్మీ?

## పెట్రోల్ గనులు త్రవ్వుకొనే సౌకర్యాలకై పర్షియాను సోవియట్ తిరిగి ఒత్తిడిపెడుతున్న సూచనలు

టెహరాన్, ఆగస్టు 17— సోవియట్-పర్షియా సరిహద్దులలో రెడ్ ఆర్మీ దళాలు అనేకం కేంద్రీకరించబడివున్నవని ప్రభుత్వ సైనిక వర్గాలకు సన్నిహితంగా వుంటూవుండే "ఆతేష్" పత్రిక నేడు ప్రకటించింది.

పెట్రోల్ గనులను త్రవ్వుకొనడానికి రష్యాకు సౌకర్యాలు ఇవ్వవలసినదిగా టెహరాన్ లోని రష్యన్ రాయబారి ఇవాన్ సదిచికోవ్ ఇటీవల పర్షియన్ ప్రభుత్వానికి ఒత్తిడి హెచ్చించాడనీ, ప్రతిరోజూ రష్యన్ కారు ఉల సరిహద్దులుదాటి పర్షియాలో పొరబడడానికి యత్నిస్తున్నారనీ కూడా ఈ పత్రిక వ్రాస్తున్నది.

### పెట్రోల్ ఒడంబడికకు రష్యా ప్రతిపాదన

మాస్కో, ఆగస్టు 18— 1946 ఏప్రిల్ నాలుగవ తేదీని జరిగిన రూసో-పర్షియన్ పెట్రోల్ ఒడంబడికకు అనుగుణంగా ఒక సంయుక్త రూసో-పర్షియన్ పెట్రోల్ కంపెనీ సంస్థాపించే విషయంలో టెహరాన్లోని రష్యన్ రాయబారి ఇవాన్ సదిచికోవ్ నిన్న పర్షియన్ ప్రధాని ఘవాముల్సల్తనేను కలుసుకొని ఒక ఒడంబడిక ముసాయిదాను అందజేశాడని మాస్కో రేడియో నేటి ఉదయం ప్రకటించింది.

1946 ఏప్రిల్ నాలుగవతేదీని ప్రకటించబడిన ఈ ఒడంబడిక ప్రకారం 50 సంవత్సరాలపాటు అమలులో వుండగల ఒక కంపెనీని రష్యన్, పర్షియన్ ప్రభుత్వాలు సంయుక్తంగా స్థాపిస్తాయి.

అవసరమైన యంత్రసామగ్రులను రష్యా సప్లయి చేస్తుంది. గనులు త్రవ్వించడానికి అయ్యే వ్యయాన్ని భరిస్తుంది. గనులు త్రవ్వుకొనడానికి అధికారమివ్వడమే పర్షియావంతు. గనుల ప్రాంతాలపై హక్కుకూడా పర్షియాదే. లాభాలు చెరిసగం.

ఇండోనీసియా:

## మధుర దీవిలో తీవ్ర యుద్ధం

## మధ్య జావా రంగాలలో అనేక సంఘర్షణలు

### ఇండోనీసియనులు పోరాటం మానలేదని డచ్‌వారి ఫిర్యాదు

బటేవియా, ఆగస్టు 18— డచ్ సైనికులు తీవ్రంగా పోరాటంజరుపుతూ మధ్యజావాలో కెబోయెన్ దిశగా పురోగమించారనీ, ఆతరువాత తిరోగమించారనీ నేటి ఇండొనీసియన్ సైనిక కార్యాలయ ప్రకటన తెల్పుతున్నది. ఇండొనీసియనులు జరిపిన ప్రతిఘటనలో అయిదుగురు డచ్ సైనికులు మరణించారు.

మొజొకెర్టో గోంగ్లో ఇండొనీసియన్ స్థావరాలపై డచ్‌వారు ముట్టడి జరపగా పోరాటం తీవ్రంగా జరిగిందని యీ ప్రకటనలో తెల్పబడింది.

ఇండొనీసియనులు ఇప్పటికీ యుద్ధవిరమణ షరతులను పాటించడంలేదని నేడు డచ్ సైనిక ప్రకటనలో ఆరోపించబడింది.

మధురదీవి పామెకాసన్లో, మధ్యజావాలో ఉద్ధృతయుద్ధం జరుగుతున్నదని డచ్ ప్రకటనలో కూడా పేర్కొనబడింది.

ఇండొనీసియా స్వాతంత్ర్యోత్సవదినమైన నిన్న 13 మంది మరణించారు. 22 మంది గాయపడ్డారు.

మధుర దీవిపై ముట్టడిజరిగిన ఇండొనీసియనులు తరిమివెయ్యబడ్డారని డచ్ ప్రకటనలో పేర్కొనబడింది.

## స్టర్లింగ్-డాలర్ మారకం

### బ్రిటన్ విషమ పరిస్థితి

లండన్, ఆగస్టు 18— నిన్న బ్రిటిష్ మంత్రివర్గం అత్యవసర సమావేశం జరిగినపిమ్మట వాషింగ్టన్కు వెళ్లే ప్రతినిధివర్గానికి మళ్లీ ఏమి వుత్తరువు లివ్వబడ్డాయో లండన్లో అధికారరీత్యా ప్రకటించబడలేదుకాని ఈ సందర్భంలో రెండే మార్గాంతరాలు గోచరిస్తున్నవని విశ్వసనీయంగా తెలియవచ్చిందని రాయిటర్ ఆర్థిక విషయ సంపాదకుడు సిడ్నీ గాంబెల్ వ్రాస్తున్నాడు:

ప్రస్తుతం సంభవించిన డాలర్ విషమ పరిస్థితి తక్షణ ఫలితంగా ప్రస్తుత స్టర్లింగ్-డాలర్ మారకపు రేటుప్రకారం బ్రిటన్కు మారకపు విధానాన్ని కొనసాగించడానికి తగిన ఆర్థిక స్తోమత లేదు.

అమెరికా కాంగ్రెస్ అదనంగా సహాయంచేస్తేనే యీ మారకపు విధానం కొనసాగించ జడ దానికి సాధ్యమౌతుందని. ఇంతలో అమెరికా కాంగ్రెస్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేసే వుద్దేశ మేమీ లేదనివాషింగ్టన్‌లోని అన్నివర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

ఈ విధంగా మారకపురేటును తగ్గించకుండానే మారకపు విధానాన్ని మామూలుగా కొనసాగించవలసి వున్నది; లేదా మారకపురేటులో మార్పులేకుండావుంచి మారకాన్ని తగ్గించుకోవలసి వున్నది. ఈ రెండింటిలో ఇప్పుడు ఏదో ఒకటి జరగవలసి వుంటుంది.

## శ్రీ అరవిందయోగి 75 వ జన్మదినోత్సవం

### భక్తులకు దర్శనభాగ్యం

పుదుచ్చేరి, ఆగస్టు 16— శ్రీ అరవిందయోగి 75 వ జన్మదినోత్సవ సందర్భంలో నిన్న శ్రీ అరవిందయోగి, మాతృశ్రీ సుమారు 2,800 మందికి దర్శనమిచ్చారు. వీరిలో 600 మంది ఆశ్రమవాసులు కూడా వున్నారు. శ్రీ అరవిందయోగి జన్మదినోత్సవం, ఇండియా దాస్యవిమోచనోత్సవం ఒక్కనాడే సమకూడినవి.

శ్రీ అరవిందయోగి, మాతృశ్రీ దర్శనాగారం లోకివచ్చి అక్కడ వేచివున్న భక్తులకు దర్శన మిచ్చారు. వాతావరణమంతా నిశ్శబ్దంగా, ప్రశాంతంగా, పవిత్రతావ పూరితమైంది. వారు కృపను, కాంతిని, ప్రేమను ప్రసరించారు. దర్శనోత్సవం పూర్తి అయిన పిమ్మట మాతృశ్రీ డాబాపైకి రాగానే "మాతృశ్రీకి జై" అని క్రిందవున్న భక్తులందరు నినాదాలు చేశారు. ఆమె "జై హింద్!" అని సమాధాన మిచ్చింది.

టోకియో, ఆగస్టు 18— జపాన్లోని మిత్రరాజ్య కింద్రలోని సంపూర్ణ సేనాని మెకార్థర్ సేనాని సలహాదారు మిస్టర్ జార్జి సి. ఆచేసన్ అమెరికాకు తిరిగివెడుతూ హోనోలులు పడమట 70 మైళ్ళ దూరంలో విమానం కూలిపోయిన సందర్భాన మరణించాడు.

ఈ విమానం శుక్రవారంనాడు టోకియోనుంచి బయలుదేరింది. మరణించిన వారి మృతకళేబరాలకై అన్వేషణ జరుగుతున్నది.

# పంజాబ్ ప్రాక్పశ్చిమ భాగాల పరిపాలనను సమన్వయపరచడానికి సంయుక్త సంఘ నియామకం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 17— తూర్పు, పశ్చిమ పంజాబ్ రాష్ట్రాలలోని పరిపాలన సంబంధమైన యేర్పాట్లను సమన్వయపరచడానికి ఇద్దరు పశ్చిమ పంజాబ్ ప్రభుత్వ మంత్రులతోను, ఇద్దరు తూర్పు పంజాబ్ ప్రభుత్వ మంత్రులతోను ఒక సంఘాన్ని నియమించాలని, ఇండియా, పాకిస్థాన్ డొమినియన్ల ప్రధాన మంత్రులు, రెండు డొమినియన్ల దేశరక్షణశాఖ మంత్రులు, తూర్పు, పశ్చిమ పంజాబ్ రాష్ట్రాల గవర్నర్లు, మంత్రులు, లెఫ్టినెంట్ జనరల్ సర్ ఆర్థర్ స్మిత్ (డిప్యూటీ సుప్రీం కమాండర్), పంజాబ్ సరిహద్దు రక్షణదళానికి కమాండర్ మేజర్ జనరల్ రీస్ నేడు అంబాలాలో జరిపిన సమావేశంలో నిర్ణయించబడింది.

అత్తులు ఒక రాష్ట్రంనుంచి రెండవ రాష్ట్రానికి వెళ్లడలచేటట్టయితే, తూర్పు, పశ్చిమ పంజాబ్ ప్రభుత్వాలు పూర్తిగా సహాయపడి, అవసరమైన యేర్పాట్లన్నీ చేస్తాయి.

## ఇండియా ప్రభుత్వ ప్రకటన

న్యూ ఢిల్లీ, ఆగస్టు 17— ఇండియా ప్రభుత్వం నేటిరాత్రి కింది ప్రకటన చేసింది:

"ఆగస్టు 17 వ తేదీన మధ్యాహ్నం 12.30 గంటలకు అంబాలాలోని సర్క్యూట్ హౌస్లో ఒక సమావేశం జరుపబడింది. ఈ సమావేశానికి కింద పేర్కొనబడినవారు హాజరైనారు.

ఇండియా:— పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ (ప్రధానమంత్రి), సర్దార్ బలదేవ్ సింగ్ (దేశరక్షణశాఖామంత్రి), సర్ చందులాల్ త్రివేది (తూర్పు పంజాబ్ గవర్నర్), డాక్టర్ గోపీచంద్ భార్గవ (తూర్పుపంజాబ్ ప్రధాని), సర్దార్ స్వర్ణసింగ్ (తూర్పుపంజాబ్ హోం శాఖ మంత్రి), మిస్టర్ నవాబ్ సింగ్ (తూర్పుపంజాబ్ ప్రభుత్వం హోం శాఖ కార్యదర్శి).

పాకిస్థాన్:— మిస్టర్ లియాకత్ అలీఖాన్ (ప్రధాని, దేశరక్షణ శాఖమంత్రి), సర్ ఫ్రాన్సిస్ మూడీ (పశ్చిమ పంజాబ్ గవర్నర్), మామ్‌దోట్ ఖాన్ (పశ్చిమపంజాబ్ ప్రధాని), మిస్టర్ ముంతాజ్ దౌలతానా (పశ్చిమపంజాబ్ ప్రభుత్వమంత్రి), మిస్టర్ మహమ్మద్ అలీ (పాకిస్థాన్ ప్రభుత్వం సెక్రటరీ—జనరల్), మిస్టర్ అక్తర్ హుస్సేన్ (పశ్చిమపంజాబ్ ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి), మిస్టర్ కుర్బాన్ అలీ (పశ్చిమ పంజాబ్ పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్).

"లెఫ్టినెంట్ జనరల్ సర్ ఆర్థర్ (డిప్యూటీ సుప్రీం కమాండర్ (ఆర్మీ)), మేజర్ జనరల్ రీస్ (పంజాబ్ సరిహద్దు రక్షణదళ కమాండర్) కూడా ఈ సమావేశానికి వచ్చారు."

పంజాబ్‌లోని పరిస్థితిని గురించి ఈ సమావేశంలో పరిశీలించబడింది. శాంతి సంస్థాపనావశ్యకతను గురించి, రాష్ట్రంలో తిరిగి సుహృద్భావ వాతావరణం కల్పించేనిమిత్తం పరిపాలనారీత్యా, మానసిక మర్మశాస్త్ర రీత్యాకూడా తగినచర్యలు తీసుకోవలసిన ఆవశ్యకతనుగురించి ఇరుడొమినియన్ల ప్రధానమంత్రులు నొక్కి చెప్పారు. లాహోర్‌లోని పరిస్థితిగురించి పశ్చిమ పంజాబ్ గవర్నర్ సంగ్రహంగా వివేదించారు. నగరమూడురోజులలోను పరిస్థితిలో స్పష్టంగా అభివృద్ధి కానవస్తున్నదని కూడా ఆయన సూచించారు.

## నిర్ణయాలు

ఈ సమావేశంలో కింది విధంగా నిర్ణయించబడింది:

(1) అత్తులు ఒక రాష్ట్రంనుంచి రాష్ట్రంలోనికి వెళ్లడానికి, రెండురాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా సహాయపడి, అందుకు అవసరమైన యేర్పాట్లన్నీ చేస్తాయి. రైల్వే సౌకర్యాలను, ఇతర ప్రయాణసౌకర్యాలను కలిగించడంలో, రెండు కేంద్ర ప్రభుత్వాలు అన్నివిధాల సహాయపడుతాయి.

(2) ఇద్దరు పశ్చిమ పంజాబ్ ప్రభుత్వ మంత్రులతోను, ఇద్దరు తూర్పు పంజాబ్ ప్రభుత్వ మంత్రులతోను ఒకసంఘం నియమించబడుతుంది. ఈ సంఘం తరచు సమావేశమవుతూ వుంటుంది, రెండు ప్రాంతాలలోని పరిపాలనా సంబంధమైన యేర్పాట్లను సమన్వయ పరచడానికి కృషి చేస్తుంది.

(3) పంజాబ్ సరిహద్దు రక్షణదళంతోను సివిల్ పరిపాలనతోను సంపర్కం కలిగివుండడానికి, రెండు ప్రభుత్వాల తరపున లాహోర్, అమృత్ సర్‌లలో ఇద్దరు వుద్యోగులు నియమించబడుతారు. ప్రతి ప్రభుత్వమూ, కిందటి ప్రభుత్వపు వుద్యోగికి ఆయన కార్యక్రమాలలో సహాయపడడానికి అంగీకరించింది.

(4) తూర్పు, పశ్చిమ పంజాబ్ మంత్రులు నియమించబడిన సంఘం, ఇండియా, పాకిస్థాన్ల సర్వసేనానులు, పంజాబ్ సరిహద్దు రక్షణ దళకమాండర్,— వీరు ఇచ్చే సలహాలను అనుసరించి, పంజాబ్ సరిహద్దు రక్షణ దళం కింద వున్న ప్రాంతాన్ని క్రమశః తగ్గించివేయడం జరుగుతుంది. సరిహద్దు రక్షణదళం పునసంహరింపబడిన జిల్లాలలోని సైనికబాధ్యతలను నేరుగా రెండు డొమినియన్ ప్రభుత్వాలు స్వీకరిస్తాయి.

(5) పంజాబ్‌సరిహద్దు నిర్ణాయకసంఘంయిచ్చే అవార్డును పర్యవసానంగా సైనికదళాలను మార్చవలసివున్న విషయాన్ని గురించి కూడా ఈ సమావేశంలో పరిశీలించారు.

## కల్లోలిత ప్రాంతాలలో అదనపు సైనిక బలాలు

### సంయుక్త రక్షణ సంఘం నిర్ణయం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 17— పంజాబ్‌లో నానాటికి విషమిస్తున్న పరిస్థితిని గురించి, సంయుక్తరక్షణసంఘం నిన్న నిక్కడ జరిపిన సమావేశంలో పరిశీలించి, కల్లోలిత ప్రాంతాలలో అదనపు సైనికబలాలను నియమించాలని నిర్ణయించింది. ఈ సైనిక దళాలలో సగభాగం పాకిస్థాన్‌నుంచి, సగభాగం ఇండియానుంచి రప్పించబడుతాయి.

ఇండియానుంచి, నిన్నరాత్రి ఆరు బెటాలియన్లు పంజాబ్‌కు పంపించబడినాయి.

సరిహద్దు నిర్ణాయక సంఘం యిచ్చిన అవార్డును తీవ్రని అమలుపరచడంలో కలుగగల పరిణామాలను, పంజాబ్‌లోని ప్రస్తుత పరిస్థితిని సంయుక్త రక్షణసంఘం పరిశీలించిందని తెలుస్తున్నది.

ఆగస్టు 15 వ తేదీకి పూర్వం జరిగిన సంఘటనలకు యిప్పుడు ప్రతీకారంచేయడం సాధ్యంకాదని నిర్ణయించబడింది. అరాజక పరిస్థితులను వెంటనే అంతమొందింపచేయడానికి అందరి ప్రయత్నాలు కేంద్రీకృతం కావలెనికూడా నిర్ణయించబడింది.

## డైనమైట్ ప్రేలుడుతో ముగ్గురి మరణం

గుల్బర్గా, ఆగస్టు 17— గుల్బర్గాకు ఐదుమైళ్లలోని వాండీకర్ గ్రామం వద్ద బావులుత్రవ్వే కాలవారి డైనమైట్ పిడుగు పడడంతో ప్రేలినందువల్ల ముగ్గురు మరణించారు. ఐదు పశువులుకూడా మరణించినట్లు తెలుస్తున్నది.

# అరాజకత్వానికి పాకిస్థాన్ ప్రభుత్వం ఎంతమాత్రం సహించబోదని లియాకత్ అలీ హెచ్చరిక

కరాచీ, ఆగస్టు 18— ప్రజాశాంతికి భంగకరమైన దౌర్జన్య కృత్యాలను, అరాజక చర్యలను సర్వశక్తులు వినియోగించి అణచివేయడానికి పాకిస్థాన్ ప్రభుత్వం ఎన్నడు వెనుకాడ బోదని పాకిస్థాన్ ప్రధాన మంత్రి మిస్టర్ లియాకత్ అలీఖాన్ నేడొక పత్రికా ప్రకటన చేశాడు.

అవినీతిపరులను తీవ్రంగా హెచ్చరిస్తూ మిస్టర్ లియాకత్ అలీఖాన్ ఇలా అన్నారు: మొదటగా నీతిప్రజా హక్కులకు, ప్రయోజనాలకు మాత్రమే ప్రాధాన్యం యివ్వబడుతుంది. తక్కినవాటి విషయాలు తరువాత మాత్రమే పరిశీలించబడతాయి. అయితే, దేశాభివృద్ధికిగాను, న్యాయమైన విధానాలలో తమ పెట్టుబడులను వుపయోగించకుండా ధనికవర్గాలవారిని మేము నిరోధించబోము పైపెచ్చువారిని తగిన విధంగా ప్రోత్సహిస్తాముకూడా. బీదసాదలైన ప్రజలను దోపిడిచేయడం మాత్రం మేము సహించము. ఏ రూపంలో వున్నప్పటికీ, అవినీతిని కూడా మేము సహించమని స్పష్టపరుస్తున్నాము. ఎక్కడెక్కడ వున్నప్పటికీ, ఏయే వృత్తి వ్యవహారాలలో పనిచేస్తున్నప్పటికి అవినీతిపరుల ఆటలు యికముందు సాగవు."

ఆయన యింకా యిలా అన్నారు:

"నేటినుంచి మన దేశం సర్వ స్వతంత్రం అంతరంగికంగాను బాహ్యంగాను భద్రతలను రక్షించుకొంటూ, ప్రపంచంలో మాననీయమైన స్థానాన్ని పొందేటట్టుగా పరిపాలనా వ్యవహారాలను నిర్వహించాలనే నేను నాప్రభుత్వం లక్షిస్తున్నాము, అధికారులు, అనధికారులు అనే వివక్షత లేక దేశంలోని ప్రతి పౌరుడు సహకరించినప్పుడే యిది సాధ్యం కాగలదు.

"ఏదేశమైనా అభివృద్ధి చెందడానికి ముందు అంతరంగికంగా శాంతి భద్రతలు నెలకొనడం ఆత్యావశ్యకం. ప్రతిపౌరుడు, తనను ప్రాణ, మాన, విత్తరక్షణ కలదనీ, ఏవిధమైన భయ సందేహాలు లేకుండా, తన పనిపాటలు సాగించుకోవచ్చునని భావించేటట్టుగా కృషిచేయం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం. ఈ లక్ష్య సిద్ధికై మేము శాయశక్తుల పాటుపడతాము. ప్రజాశాంతికి భంగకరమైన దౌర్జన్యకృత్యాలకు అరాజకచర్యలకు ఎవరు కారకులైనప్పటికీ, సర్వశక్తులు వినియోగించి వీటిని మట్టుపెట్టడానికి పాకిస్థాన్ ప్రభుత్వం ఎన్నడూ వెనుకాడబోదని హామీ యిస్తున్నాను.

### సంకుచిత రాష్ట్ర తత్వాలకు స్వస్తి

"మనం నెరవేర్పవలసివున్న కర్తవ్యాలను నిర్వహించడానికి ఎంతో త్యాగం చేయాలి. గతించిన సంవత్సరాలలో స్వార్థరహితంగా మన ప్రజలు ఎన్నో త్యాగాలు చేశారు. తాము సాధించిన స్వాతంత్ర్యాన్ని దృఢతరం చేయడానికి యిప్పుడు వారు వెనుకంజ వేయరని నేను విశ్వసిస్తున్నాను.

"పాకిస్థాన్ రాష్ట్రాలకు నేను ప్రత్యేకంగా ఒక విషయాన్ని చెప్పదలచుకొన్నాను. ఏ ఒకరి రాష్ట్రంపట్ల అభిమానం చూపించమనీ, సార్వభౌమైనంతవరకు అన్ని రాష్ట్రాలను సమానంగానే చూస్తామనీ, అన్నిటికీ సమానావకాశాలు లభించగలవనీ హామీ యిస్తున్నాను.

"భౌగోళికంగా దూరంలో వున్నందువల్ల మన రాజ్యంలో మూడవ వంతు జనాభాను కలిగివున్న తూర్పు బెంగాల్ రాష్ట్రపు ప్రత్యేక ప్రయోజనాలు. సమస్యలవిషయమై మేము విస్మరించము. అంతేకాక, ప్రభుత్వంలోని ఏ శాఖలో ఏ రూపంలో వున్నప్పటికీ, సంకుచిత రాష్ట్ర తత్వాలను అణచివేయడానికి తీవ్రమైన చర్యలను తీసికొంటామని కూడా స్పష్టపరుస్తున్నాను.

"సాయుధ సేనలకు—పాకిస్థాన్‌లోని సైనిక, నావిక, వైమానిక దళాలకు—నా అభినందనలను తెల్పుతున్నాను. నేటినుంచి, తమ జాతీయ ప్రభుత్వ పతాకమే వారికి ఆధ్యాసన మవుతుంది. ఆ పతాక గౌరవాన్ని నిలబెట్టి, వారి ప్రతిష్ఠను ఇనుమడింపజేసే బాధ్యత వారిపైన వున్నది. ఇతర దేశాల రణరంగాలలో వారి వీరోచిత కృత్యాలు గర్వకారణమైనాయి. పాకిస్థాన్ సైనికులుగా, నావికులుగా, వైమానికులుగా వారిప్పుడు వున్నత సంప్రదాయాలను సృష్టించవలసి వున్నది. ఇతర దేశాలతో పోలిస్తే, సంఖ్యాబలంలో మాకు నేడు వెనుకబడి వుండవచ్చు కాని, వారి శక్తి సామర్థ్యాలు యిదివరకే నిరూపితమైనాయి. వీరివల్ల, అంతరంగికంగా శాంతి భద్రతలను రక్షించగలగడమే కాక, మనం ప్రపంచశాంతి రక్షణకు కూడా తోడ్పడగలమని విశ్వసిస్తున్నాను.

### ఇతర దేశాలకు సుహృద్భావ సందేశాలు

ఇతర స్వతంత్ర దేశాల ప్రభుత్వాలకు కూడా నా తరపున, నా ప్రభుత్వం తరపున ఈ సందర్భంలో సుహృద్భావసందేశం అందజేస్తున్నాను. పాకిస్థాన్ శాంతియుతంగాను, సౌభాగ్య వంతంగాను అభివృద్ధి పొందడానికి, ప్రపంచశాంతి ఆత్యావశ్యకం. అందువల్ల, ప్రపంచశాంతి సంస్థాపనలో మిత్రరాజ్య సమితికి అన్ని విధాల మనంతోడ్పడుతాము.

"ఏ విధమైన సంకుచిత తత్వాలు లేక, అంతర్జాతీయ రంగంలో ఏ విధమైన దురభిప్రాయాలు లేక, నిర్మలమైన ఆశయాలతో పాకిస్థాన్ తన కార్యక్రమాలను ప్రారంభిస్తుందని విదేశాల వారికి స్పష్టపరచ దలుస్తున్నాను. లక్ష్యం విషయమై, కొన్ని కొన్ని దేశాల మధ్య ఏవిధమైన సంఘర్షణ వున్నప్పటికి, పాకిస్థాన్కు వాటితో సంబంధంలేదు. ఏ పక్షంవైపున పాకిస్థాన్ చేరదు. అంతర్జాతీయ సంఘర్షణలు కలుగకుండా, పరస్పరవిరుద్ధమైనట్టి విభిన్న సిద్ధాంతాలవారు ఈ ప్రపంచంలోనివసించగలరని మనవిశ్వాసం.

"హిందూస్థాన్‌లోని మన ముస్లిం సోదరులకు కూడా నేను అభినందనలు తెల్పుతున్నాను."

"నా ప్రభుత్వం అనుసరించబోయే సాంఘిక, ఆర్థిక విధానాలను గురించి ఒక మాటచెప్పి, ముగిస్తాను. గత సంవత్సరం అక్టోబర్ నెలలోను తాత్కాలిక ప్రభుత్వంలోచేరి, ఆర్థికశాఖను స్వీకరించినప్పుడు, "ధనికులు మరింత ధనికులుగాను, పేదవారు మరింత పేదలుగాను, కాకుండా చేయడమే నా లక్ష్యం" అని వుద్ఘాటించాను నేనే విషయమై చిత్తశుద్ధితో ప్రవర్తించానని, భారత కేంద్రశాసన సభలో నేను సమర్పించిన బడ్జెట్‌ను పరిశీలిస్తే స్పష్టపడుతుంది. ఇప్పటికీ, ఇదే మా లక్ష్యం."

## ఇండియన్ ఇండిపెండెన్స్ మెడల్

న్యూఢిల్లీ, ఆగస్టు 16— ఇండియా డొమినియన్ సాయుధ దళాలలో చేర్చుకోబడిన వారికంతరకు "ఇండియన్ ఇండిపెండెన్స్ మెడల్" ప్రసాదించబడాలనే ప్రతిపాదనకు జార్జిరాజు ఆమోదించారు.

ఈ మెడల్ రిబ్బను కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగు లుగల మూడు సమానమైన పొడవుగల నిలువుచారలు కలిగి వుంటుందని. లోహంతో చెయ్యబడిన అశోకచక్రం మధ్యవుండే తెలుపుచారపై అతికించబడుతుందని తెలుస్తున్నది. మెడల్ వర్తులాకారంగా వుంటుంది. ప్రక్కవైపున అశోకుని మూడు సింహాల బొమ్మ, వెనుకవైపున "ఇండియన్ ఇండిపెండెన్స్ డే, ఆగస్టు 15, 1947" అనే అక్షరాలు చెక్కబడి వుంటాయి.

# స్వతంత్ర భారతంనుంచి తొలి బ్రిటిష్ సైనికదళం ప్రయాణం

## "ఇది భారతప్రజకు మహదవకాశం"

### ఒరిస్సా గవర్నర్ ప్రసంగం

కటక్, అగస్టు 16—

డాక్టర్ కైలాసనాథ్ కట్జూ (ఒరిస్సాగవర్నర్) నేడు ఒరిస్సా ప్రభుత్వం ఏర్పాటుచేసిన విందు సందర్భంలో ప్రసంగిస్తూ భారత భాగ్య విధాత గాంధీమహాత్మునికి జోహార్లు అర్పించారు. ఆయన ఈ సందర్భంలో ఇలా అన్నారు:" తాను నాటిన విత్తనం ఎదిగి, పుష్పించి, ఫలించటాన్ని స్వయంగా చూచుకొనే భాగ్యం ప్రపంచంలో కొద్దిమందికిమాత్రం లభిస్తుంది. దేశంలో మత విద్వేషాలనే విషం తీవ్రరూపం దాల్చివున్నది. ఈ విషాన్ని మింగగలవారు గాంధీజీ ఒక్కరే అని నిస్సంకోచంగా చెప్పగలను.

"దేశచరిత్రలో ప్రస్తుతం లభించిన ఈ మహావకాశాన్ని మనం ఏ విధంగా సద్వినియోగం చేసుకొనే పద్ధతి మనమీదే ఆధారపడివున్నది. ఇది మనకు అగ్నిపరీక్ష సమయం. ప్రపంచమంతా మన అనుమానాలతోను, భీతితోను భారతంతోను గమనిస్తున్నది. రేపుగాని, ఎల్లుండిగాని, ఏమి జరగనున్నదో ఎవ్వరూ చెప్పలేకున్నారు. ఇట్టి పరిస్థితిలో ప్రపంచంలో వాస్తవంగా మానవ శాంతికి భారతీయులు మహత్తరమైన కృషి గలరు.

"ఇక దురాక్రమణను ప్రతిఘటించి భారత మేలుకొనివున్నది. ఇది కేవలం ప్రారంభం మాత్రమే. భారతదేశానికి క్రమేణా శక్తిసామర్థ్యాలు పెరుగుతాయి. అభివృద్ధి పొందుతుంది. భారతదేశం జాతి ప్రభావం వల్లనే పెంపొందగలదు."

తరువాత ఒరిస్సా సమస్యలనుగురించి గవర్నరు ఇలా అన్నారు:"ఒరిస్సా చాలా వెనుకబడివున్నది. అది ఎంతో అభివృద్ధిచెందవలసి వున్నదని భావిస్తున్నారు. కాని ఈ రాష్ట్ర పరిస్థితి అంత సంతోషకరంగా లేదు. అదృష్టవశాత్తు ఈ రాష్ట్రం సహజసంపదలతో నిండివున్నది. ఈ విధికనుగుణంగా రాష్ట్రంలో ప్రజలు ముందుకు పోవాలని నేను ఆశిస్తున్నాను. ఒరిస్సాలో ప్రతి గృహంలోనూ గృహపరిశ్రమలను ప్రవేశపెట్టాలని నా ఉద్దేశ్యం."

## తంత్ర్య పరమావధి

### ఉత్తమ జీవిత విధాన విజ్ఞానమేనని గాడ్గిల్ ఉద్బోధ

న్యూఢిల్లీ, అగస్టు 16—

కేంద్ర ప్రభుత్వ మంత్రి శ్రీ ఎన్. వి. గాడ్గిల్ నేడు న్యూఢిల్లీలో ఒక సభలో ప్రసంగిస్తూ భారతదేశం నూతన ప్రతిష్ఠ విస్తరణ విషయం

స్వాతంత్ర్యంవల్ల నూతనంగా ఉదయించిన దేశం సరిగా నిర్వహించుకోవలసిన బాధ్యత, స్వాతంత్ర్యానుభూతి సంతరించుకునే ధర్మమని గాడ్గిల్ అన్నారు. అత్మనిగ్రహంతో మనం మన పౌరులను రక్షించినప్పుడే స్వాతంత్ర్యం అనుభవ యోగ్యమవుతుందని కూడా అన్నారు. ఇంకా ఇలా అన్నారు—

"ఇదివరకు మనం ఒక ప్రభుత్వవిధానాన్ని నాశనం చేయడానికి ప్రయత్నించాం. ఇప్పుడు మనం నిర్మాణానికి పూనుకోవాలి. స్వాతంత్ర్యం స్వతః లక్ష్యంకాదు. వ్యక్తి స్వాతంత్ర్యంగల సంఘ క్షేమానికి జాతికి ఉత్తమ జీవితవిధానానికి స్వాతంత్ర్యం సాధనమాత్రమే. అప్పుడే స్వాతంత్ర్యానికి సమగ్రత. మనం పరిష్కరించవలసిన సమస్య ఇంకా ఎన్నో ఉన్నవి. మన మంత్రివర్గం వాటినన్నిటినీ పరిష్కరించగలదని నా విశ్వాసం."

కలకత్తా, అగస్టు 16—

పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ పి.సి. ఘోష్‌ను సన్మానిస్తూ నేటిపుదయం జరిగిన సభలో కలకత్తాలోవున్న అమెరికా, ఫ్రాన్స్, చైనా, స్వీడన్, టర్కీ ప్రతినిధులు ఇండియా స్వాతంత్ర్యం పొందినందుకు హర్షించారు.

ఇండియా ప్రపంచదేశాలలో తగిన స్థానాన్ని సంపాదించగలదని అమెరికా ప్రతినిధి ఆశించారు. కలకత్తాలోని అన్నివర్గాల ప్రజలు ఆనందోత్సాహాలు జరపడం నేడే చూచాననికూడా ఆయన అన్నాడు.

డాక్టర్ ఘోష్ జవాబుచెబుతూ, ఇండియా ప్రపంచంలోని అన్నిదేశాలతోను సౌహార్దంతో మెలగగలదనీ, గాంధీజీ అహింసాసందేశబలంతో ఇండియా నేడు అన్నిదేశాలమధ్య గర్వంతో తలెత్తుకొని తిరుగగలదని అన్నాడు.

## బొంబాయి హార్బరులో మౌంట్‌బాటెన్ వీడ్కోలు

## బ్రిటిష్ సేనల ఉపసంహరణతో ఉభయదేశాల మైత్రి హెచ్చుగలదని పండిట్ నెహ్రూ సుహృద్భావ సందేశం

### కాలపరిణతినిబట్టే వచ్చిన కొత్త నినాదం: "పండిట్ మౌంట్‌బాటెన్‌కు జై"

బొంబాయి, అగస్టు 17—

ఇండియాకు బ్రిటిష్‌వారు రాజ్యాధికారం అప్పగించిన తర్వాత నేటి ఉదయం బ్రిటిష్ సైన్యానికి చెందిన మొదటి పటాలం బొంబాయిరేవునుంచి 'ఎస్. ఎస్. జియోర్జిక్' అనే ఓడపై స్వదేశానికి పయనమై వెళ్ళిపోయింది. ఈ సందర్భంలో అత్యంత సుహృద్భావపూర్వక వాతావరణంలో వీడ్కోలు ఉత్సవం జరిగింది. 'ఈ ఉత్సవం అపూర్వం-చిరస్మరణీయం' అని ఒక ఉన్నత సైనికోద్యోగి అన్నారు.

స్వదేశానికి (బ్రిటన్) ఉపసంహరింపబడు తున్న బ్రిటిష్ సైనికులకు వీడ్కోలివ్వటంకోసం ఇండియన్ యూనియన్ గవర్నర్‌జనరల్ లార్డ్ మౌంట్‌బాటెన్ నేటి ఉదయం ఢిల్లీనుంచి బొంబాయికి విమానంలో వచ్చారు.

బ్రిటిష్ సైనికులను గొనిపోతున్న "ఎస్. ఎస్. జియోర్జిక్" నౌక - వక్కగా అలంకరించబడింది. యూనియన్‌జాక్‌కు ఇరుప్రక్కల పెద్ద పెద్ద డొమినియన్ త్రివర్ణ జాతీయపతాకాలు ఎగుర తున్నవి. ఓడ తెరచాప కొయ్యపైనకూడా యూనియన్ జాక్‌తోపాటు భారత జాతీయపతాకాలు గౌరవసూచకంగా ఎగురుతున్నవి.

రెండవ రాయల్ సైనికదళం, 4 బ్యాండ్ ల కు, రాయల్ ఇండియన్ నౌకాదళం, రాయల్ ఇండియన్ విమానదళాలవారు గవర్నర్‌జనరల్‌కు సైనికవందనం సమర్పించారు. రాయల్ ఇండియన్ నౌకాదళం బ్యాండు వాయించబడింది.

రాయల్ నార్‌ఫోక్ రెజిమెంటుకు చెందిన రెండవ పటాలం గవర్నర్‌జనరల్ ముందు శిక్షణ చేసుకొనకుండా అప్పటికప్పుడు వీడ్కోలు ప్రసంగం చేసినపిదప ఓడలో ప్రవేశించింది.

రేవునుంచి ఓడ సముద్రంలోపలకు గొనిపో బడిన పిదప బార్జ్ పయర్ (తాడు) ఆక్రమించిపై నిలబడి లార్డ్ మౌంట్‌బాటెన్ దంపతులు, భారత సర్వసేనాని సర్ క్లాడ్ అకిన్‌లెక్, సైనిక శాఖ ఉపకార్యదర్శి మేజర్ జనరల్ కరియప్ప, ఎయిర్ కమొడోర్ ఎస్. ముఖర్జీ, సర్ జాన్ కోల్విల్లీ దంపతులు, దక్షిణ ఇండియా రంగపు సేనాని లెఫ్టినెంట్ జనరల్ ఇ. ఎన్. గొడార్డ్, బొంబాయి సబ్-ఏరియా సేనాని బ్రిగేడియర్ ఓ. ఎన్. స్మిత్ చేతులెత్తి వీడ్కోలివ్వగా, భారతీయ సైనికులు హర్షధ్వానాలు చేశారు.

ఓడ నెక్కడానికి పూర్వం, బార్జ్ పైన తన ముట్టూ చేరిన సైనికుల సుద్దేశించి లార్డ్ మౌంట్‌బాటెన్ ప్రసంగిస్తూ బ్రిటిష్, భారతీయ ప్రజల సౌమనస్యాన్ని ఉగ్గడించారు.

"ఇది చారిత్రకదినం. ఇండియాలో బ్రిటిష్ శక్తి పాలకులు సామ్రాజ్యచిహ్నంగా వుంటూవచ్చినది బ్రిటిష్ సైన్యం.అప్పుడా ఆ సైన్యం ఉపసంహరింప బడుతున్నది. ఈ ఉపసంహారంతో ఆ సామ్రాజ్య ప్రక్రియచిహ్నంకూడా అంతరిస్తున్నది. అయితే ఆ స్థానాన్ని మరింత అమూల్యమైనది.బ్రిటిష్ భారత ప్రజల మైత్రి ఆక్రమించుకొన్నది" అని లార్డ్ మౌంట్‌బాటెన్ అన్నారు.

ఇండియా కంతటికీ మాతృ సైన్యాంగా ఇండియాలో సద్భావం పెంపొందించటంలో విపుల బాధ్యత నిర్వర్తించినందుకు ఆయన బ్రిటిష్ సైనికులనందరను ప్రశంసించారు.

దేశంలో తాను ఎక్కడకు వెడితే అక్కడ లభించిన సాదర సన్మానాన్ని గురించి చెబుతూ లార్డ్ మౌంట్‌బాటెన్ యిలా అన్నారు:

"నేను ఎక్కడకు వెళ్ళినా ప్రజలు అమితోత్సాహ సద్భావాలతో చూడ వచ్చేవారు. మహాత్మా గాంధీజీకి జై, పండిట్ నెహ్రూకి జై నినాదాలు అప్పుడప్పుడు పండిట్ మౌంట్‌బాటెన్‌కి జై అనే నినాదాలతో కూడా వినిపించి నాకు ఆనందాతిరేకాన్ని కలిగించింది.

"నేను పండిట్‌నెహ్రూను ఇక్కడికి రమ్మని కోరాను. అయితే పాకిస్థాన్ ప్రధానితో కలిసి ఆయన పంజాబ్ చిక్కుల పరిష్కారానికి అంబాలా వెళ్ళవలసివచ్చింది. ఒకవేళ ఆయన వచ్చి వుంటే మీలో ఎవరో ఒకరు "అడ్మిరల్ నెహ్రూకు ధన్యవాదాలు" అని తప్పక నినాదంచేసివుండేవారనే నేను చెప్పగలను.

"ఇదివరలో మీ సేనాని ఇప్పుడు భారతసర్వసేనాని అయిన ఫీల్డ్‌మార్షల్ అకిన్‌లెక్‌తో నేను ఇక్కడకు వచ్చాను. ఆయన తరఫున, ఇండియా ప్రజలతరఫున మాత్రమేగాక నేను స్వయంగా మీరు ఇక్కడ చేసిన ఘనకార్యాంతట అభినందించ గోరుతున్నాను.మీ స్వదేశప్రయాణం ఆనందదాయకం కాగలదని, స్వదేశం చేరుకొన్న తరవాత సుఖంగా జీవించగలరని నేను ఆశిస్తున్నాను."

### నెహ్రూ సందేశం

ఇంగ్లండుకు తిరిగి బయలుదేరి వెళుతున్న మొదటి బ్రిటిష్‌పటాలానికి ఇండియన్‌యూనియన్ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అంద జేసిన సందేశంలో ఇలా అన్నారు:

"గత కొంతకాలంలోను ఇండియా, ఇంగ్లండుల సంబంధ బాంధవ్యాలలో ప్రకాశమైన మార్పులు సంభవించినవి. భారత ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా ఇండియా, బ్రిటన్‌లను ముడిపెట్టబడిన సంబంధ బాంధవ్య పాశాలు తెంచివేయబడినవి. తత్ఫలితంగా ఉభయ దేశాల మధ్య ఇదివరకెన్నడూ లేనంత అధిక సౌహార్దం సంభవిల్లింది. ఇదివరలో ఏర్పడివున్న కృత్రిమ సంబంధస్థానే నేడు వాస్తవిక సౌహార్దం నెలకొంది. ఉభయదేశాలలోను పరస్పర సహకారానికి రోజొచ్చింది.

"బ్రిటిష్ సేనల ఉపసంహరణకు చెందినంత వరకేగాక ఈ మార్పులు ఇతరత్రాకూడా అనంత ప్రాధాన్యంవుంది. సైన్యాలు విదేశ పరిపాలన చిహ్నాలు. అవి ముఖ్యంగా ఆక్రమణ సైన్యాలే కాగలవు కనక వాటివల్ల ప్రజలలో వైమనస్యం పెరిగింది. యుద్ధం జరగక, శాంతి ఏర్పడక-ఉద్రిక్త వాతావరణాన్ని పెంచే సైనికులు-ప్రజలు వాతావరణంలో జీవించడానికి ఏ విదేశ సైనికుడూ అంగీకరించడు. ఆత్మగౌరవాభిమానులైన బ్రిటిష్ ఉద్యోగులు, సైనికులు కూడా తమ సందిగ్ధ పరిస్థితికి తప్పక బాధపడివుండాలని నా నమ్మిక.

"కాగా బ్రిటిష్ సాయుధబలాలు ఇండియా నుంచి స్వదేశానికి నిర్గమించి, స్వదేశ సేవ చెయ్యటం అందరకు వాంఛనీయమే కాగలదు. మనశక్తింతటిని విషయానికి ప్రత్యేక విధర్మనంగా కనుసిస్తున్న బ్రిటిష్ సైన్యాలను ఉపసంహరించుకోవలసినదని భారత పౌరునిగా నేను చాలాకాలం నుంచి కోరుతున్నాను. అయితే వ్యక్తిగతంగా వారిపై నాకెట్టి ద్వేషంలేదు. నాకు పరిచయం కలిగిన బ్రిటిష్‌ఉద్యోగులను, సైనికులను నేను అనేక విధాల ప్రశంసిస్తాను. దేశంలో విముక్తికాలానికి దోహదమిచ్చిన సైనిక విధానాన్నిమటుకే మనం హర్షించలేకపోయాం.

"బ్రిటిష్ సైనికులు ఉత్తమ లక్షణాలు నాకు తెలుసు. ఆ లక్షణాలనే భారతీయ సైనికులుకూడా పెంపొందించుకోవాలి. నేడు మొదటి బ్రిటిష్ పటాలం దేశంనుంచి నిర్గమిస్తున్న తరుణంలో, ఆ పటాలం సైనికులకు నా అభినందనలు తెలుపుతూ-వారికీ- భారత సైనికులకు, ప్రజలకు మధ్య సమానత్వం ఆధారంగా సుహృద్భావం ఇకపైన పెంపొందగలదని ఆశిస్తున్నాను. భావికాలంలో మనం ఒకరినిగురించి ఒకరు తరచు వలవలసిన పనిలేదు. ఉభయులు సహకరించి నిర్వర్తించవలసిన పనులు అనేకం వున్నాయి.

"ఒక దేశంనుంచి మరొకదేశానికి చెందిన సైనిక నిర్గమనం శాంతియుతంగా—సద్భావపూర్వకంగా సాగటం చరిత్రలో అపూర్వవిషయం. ఇట్టి సంపటన ఇండియాలో జరగటం మన అదృష్టమే అని చెప్పవచ్చు; ఇది భావిఅభ్యుదయానికి శుభ సూచన."

### అకిన్‌లెక్ సందేశం

భారత సర్వసేనాని ఫీల్డ్‌మార్షల్ సర్ క్లాడ్ అకిన్‌లెక్‌కూడా బ్రిటిష్ సైనిక పటాలానికి ఒక సందేశాన్ని అందజేస్తూ ఇలా అన్నారు:

"ఇండియా సామ్రాజ్యం నేడు అంతరించి, ఆ స్థానంలో రెండు కొత్త డొమీనియనులు అవతరించాయి. ముఖ్యమైన ఈ మార్పునుబట్టి రెండు డొమినియనుల సాయుధబలాలలోను బ్రిటిష్ సైన్యాలనుగాని, రాయల్ విమానదళాలనుగాని ఇక నియోగించటం అనవసరమనే బోధపడుతున్నది.

"స్వదేశానికి నేడు మీరు నిర్గమించటంతో ఇండియాలోని బ్రిటిష్ సైన్యాల చిరసుప్రసిద్ధ చరిత్ర ముగుస్తున్నది. భారతీయ సైనికులు రాయల్ ఇండియన్ దళ వైమానికులు మిమ్ము మరచిపోరని,మీరుకూడా వారి మైత్రిని చిరకాలం జ్ఞప్తిలో వుంచుకోగలరనీ నేను నమ్ముతున్నాను."

### ఢిల్లీకి గవర్నర్‌జనరల్ మౌంట్‌బాటెన్ పయనం

బొంబాయి, అగస్టు 18—

నిన్న ఉదయం బ్రిటిష్ సైనిక పటాలానికి వీడ్కోలివ్వడానికి ఇక్కడకు వచ్చిన లార్డ్ మౌంట్‌బాటెన్ నేటిఉదయం ఢిల్లీకి తిరిగి విమానంలో వెళ్ళిపోయారు.

మౌంట్‌బాటెన్ సతీ మాత్రం నేడు బొంబాయిలోనే వుండిపోయింది. ఆసుపత్రులను, ఆరోగ్య కేంద్రాలను, ఇతర సాంఘిక సంస్థలను ఆమె నేడు సందర్శిస్తుంది.

## జనరల్ మెకార్థర్

### జపాన్‌లో సర్వసేనాని పదవినుంచి వచ్చే ఏడాదిలో విరమణ

కాన్‌బెరా, అగస్టు 16—

జపాన్‌లోని మిత్రరాజ్య సర్వసేనాని జనరల్ మెకార్థర్-వచ్చే సంవత్సరం ఉద్యోగంనుంచి విరమించుకొని అమెరికాకు తిరిగి వెడుతూ మార్గమధ్యంలో ఆస్ట్రేలియాను సందర్శిస్తాడని నేడు అధికారపూర్వకంగా తెలుస్తున్నది.

ఆస్ట్రేలియన్ విదేశాంగమంత్రి డాక్టర్ ఇవాట్ ఇటీవల జపానుకువెళ్లిన సందర్భంలో జనరల్ మెకార్థరే స్వయంగా చెప్పాడట.

జనరల్ మెకార్థర్‌కు ఘనంగా స్వాగత సన్మానాలు జరపడానికి ఆస్ట్రేలియా అప్పుడే ఏర్పాట్లు చేసిందట.

## "సాధ్యమైన సర్వవిధాల మీ స్వాతంత్ర్యం రక్షించుకోండి"

## రిపబ్లిక్ ద్వితీయ వార్షికోత్సవనాడు డాక్టర్ సోకర్నో విజ్ఞప్తి

### అమెరికా మధ్యవర్తిత్వం తమకు సమ్మతమేనని రిపబ్లికన్ ప్రభుత్వ ప్రకటన

బటేవియా, అగస్టు 17—

ఇండొనేసియన్ రిపబ్లిక్ ద్వితీయవార్షికోత్సవం సందర్భాన తన భవనంపై రిపబ్లిక్ స్వాతంత్ర్యపతాకాన్ని అధ్యక్షుడు డాక్టర్ సోకర్నో నేటి ఉదయం ఎగురవేస్తూ "మీ స్వాతంత్ర్యాన్ని సాధ్యమైన సర్వవిధాల సంరక్షించుకోవలసిం"దని ఇండొనేసియన్ ప్రజలకు ఉద్బోధించారు.

ఈ సందర్భంలో డాక్టర్ సోకర్నో ప్రజలు అనుసరించవలసిన సూత్రాలను కొన్నిటిని సూచించారు కూడా.

బటేవియా, అగస్టు 17—

ఇండొనేసియన్ రిపబ్లిక్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భాన రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ సోకర్నో ఇండొనేసియన్ ప్రజలకు ఒక విజ్ఞాపన చేస్తూ తమ స్వాతంత్ర్యాన్ని సాధ్యమైనన్ని విధాల సంరక్షించుకోవలసినది అన్నారు.

"ఒకసారి స్వతంత్రులమైనవుడు- ఎల్లప్పుడు స్వతంత్రులంగానే వుండాలన్న మన సిద్ధాంతాన్ని సఫలీకృతం చేసుకోవాలి" అని ఆయన అన్నారు.

తమ స్వాతంత్ర్య సంరక్షణకై ఇండొనేసియన్ ప్రజలు 17 సూత్రాలను మనస్సులో వుంచుకోవలసి వని డాక్టర్ సోకర్నో అన్నారు.

"విజయంపట్ల విశ్వాసం, పరస్పరానుమానం నివృత్తి, విస్తరణ, గ్రామాభ్యుదయం, కరవుపోషణ—ఇవి ఆ 17 సూత్రాలలోను అత్యంత ముఖ్యమైనవి" అనికూడా అన్నారు.

ఇండొనేసియనులు రిపబ్లిక్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నేడు జోగ్జకార్తాలోని డాక్టర్ సోకర్నో భవనంలోనే జరిపినపుడు, డచ్ విమానాలు రెండుసార్లు జోగ్జకార్తాపైకి వచ్చినందున పైరెన్లు మ్రోగి ఉత్సవాలకు అంతరాయం కలిగింది.

### అమెరికా మధ్యవర్తిత్వానికి రిపబ్లిక్ ఆమోదం

బటేవియా, అగస్టు 17—

డచ్-ఇండొనేసియన్ వివాదపరిష్కారం సందర్భాన తాము ప్రమేయం కల్పించుకొనడానికి సిద్ధంగావున్నామనీ—తమ ప్రతిపాదనకు ఇండొనేసియన్ రిపబ్లిక్ సమ్మతించని పక్షంలో దానిని ఉపసంహరించుకొంటామనీ తెలుపుతూ బటేవియా లోని తనరాయబారిద్వారా అమెరికా అందజేసిన రెండవ సందేశానికి రిపబ్లిక్ ప్రభుత్వం సమాధానమిస్తూ సాధ్యమైనంతత్వరలో అంతర్జాతీయ విచారణసంఘాన్ని పంపమని కోరింది.

తాము అమెరికా ప్రతిపాదనను తిరస్కరించ లేదని, అత్యంత సద్భావంతో ఆమోదించామని, భద్రతాసంఘసభ ఈలోపుగా ఏ నిర్ణయంచేసినప్పటికీ అంతిమ పరిష్కారం చేసేశక్తి అమెరికాకు కల్గదనే తాము విశ్వసిస్తున్నామని అన్నది.

భద్రతా సంఘసభ ఉత్తర్వును పాటించటం తనకు విధివిహితమనే ఇండొనేసియన్ రిపబ్లిక్ తలపోసిందనీ, భద్రతా సంఘసభ ఉత్తర్వు చెయ్యదగు నిర్ణయాలకు అర్థం కాకడానికి విశ్వసించుకొన్నదనీ కూడా ఈ సమాధానంలో తెలిపింది.

డచ్, ఇండొనేసియన్ సైన్యాల మధ్య యుద్ధం ప్రారంభమైనది మొదలు జోక్యం కలిగించుకోవలసినదిగా మిత్రరాజ్య సమితిని తాము కోరుతూనే వున్నామని కూడా ఇండొనేసియన్ రిపబ్లిక్ ప్రకటించింది.

డచ్, ఇండొనేసియన్ సైన్యాలమధ్య సంఘర్షణలు జరుగుతున్న సమయంలో చైనీస్‌ప్రజల ఆస్తులను ఎవరైనా దోచుకొంటే వారికి మరణదండన విధించబడగలదని రిపబ్లికన్‌ప్రభుత్వం నేడు ప్రకటించింది. శిబిరాలలో నిర్బంధితులై వున్న చైనీస్‌ను విడిచిపెట్టమని ఉత్తరువు చేసింది.

### జావా, సుమత్రాలలో ఇంకా సంఘర్షణలు

డచ్- ఇండొనేసియన్ సైన్యాల పరిహద్దులలో విధ్వంసన- బెదిరింపులు జోరుగావున్నవని నేటి డచ్ సైనిక ప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

జావా, సుమత్రా, సెలిబెస్ దీవులలో ఉభయ సైన్యాలమధ్య సంఘర్షణలు జరిగినవనీ, నిన్నటి సంఘర్షణలలో ముగ్గురు డచ్ సైనికులు వినాశనమైనారనీ, 12 గురు గాయపడ్డారనీ కూడా ఆ ప్రకటన తెలియజేస్తున్నది.

### చైనీస్ రాయబారికి ఆహ్వానం

ఇండొనేసియన్ రిపబ్లిక్ అధికారంలోని ప్రాంతాల లో చైనీస్‌ప్రజల పరిస్థితిని స్వయంగా చూచి తెలుసుకొనడానికి బటేవియాలోని చైనీస్ రాయబారిని జోగ్జకార్తాకు రావలసినదిగా ఇండొనేసియన్ రిపబ్లిక్ ప్రభుత్వం కబురుపోస్తున్నదని అంటారా నేడు ప్రకటించింది.

జోగ్జకార్తాకువెళ్ళడానికి బటేవియాలోని చైనీస్ రాయబారి తనవరలో అనేకయత్నాలు చేశాడనీ, అవి ఇంతవరకు ఫలించలేదనీ బటేవియాలోని చైనీస్ వర్గాలవారు అన్నారు.

## ఆగ్నేయ ఆసియా మండల సాంఘిక అభ్యుదయ మహాసభ

### ఇండో-చైనానుంచి ప్రతినిధుల పయనం

సైగాన్, అగస్టు 18—

సింగపూర్‌లో ప్రారంభంకానున్న ఆగ్నేయ ఆసియా ప్రాంతపు సాంఘికాభ్యుదయ మహాసభలో పాల్గొనడానికి ముస్యూర్ వింటర్ వెర్డ్ అనే ఫ్రెంచి ఉద్యోగి నాయకత్వాన ఏడుగురు ప్రతినిధులతో ఒక రాయబారం బయలుదేరి వెడుతున్నది.

ఈ ప్రతినిధులలో కొచ్చిన్-చైనా, లావోస్, కాంబోడియా, టోన్‌కిన్‌ల ప్రతినిధులు, ఇద్దరు ఫ్రెంచి సలహాదారులు ఉన్నారు.

## మిత్రరాజ్య సమితిలో పాకిస్థాన్ సభ్యత్వం

### భద్రతా సంఘాధ్యక్షుడు ఫారిస్ ఎల్ ఖౌరీ ప్రకటన

లేక్‌సక్సెస్, (న్యూయార్కు) అగస్టు 17—

భద్రతా సంఘసభలో నిన్నరాత్రి అధ్యక్షుడు ఫారిస్ ఎల్‌ఖౌరీ ప్రసంగిస్తూ మిత్రరాజ్య సమితిలో సభ్యత్వానికి పాకిస్థాన్ పంపిన దరఖాస్తును తాను ప్రత్యేకమైన దరఖాస్తుగా భావిస్తున్నానన్నాడు. మామూలు పద్ధతిని సభ్యత్వదరఖాస్తుల పరిశీలక సంఘానికి పంపవలసినంతటు అవసరంలేదన్నాడు.

భద్రతా సంఘసభ మరునాడు సమావేశమైనపుడు పాకిస్థాన్ సభ్యత్వాన్నిగురించి తాను స్వయంగా మామూలు లాంఛనాలను వదలి త్వరితగతిని వ్యవహరించవలసినదిగా కోరుతూ ఒక ప్రతిపాదన చేస్తానని ఫారిస్ ఎల్‌ఖౌరీ అన్నారు.

భద్రతాసంఘసభ సిఫారసునుబట్టి మిత్రరాజ్య సమితి అసెంబ్లీకూడా మామూలుతంతు అవసరం లేదని నిర్ణయించే పక్షంలో అసెంబ్లీ సెప్టెంబర్ సమావేశంలో పాకిస్థాన్ ప్రతినిధి పాల్గొనగలదని కూడా ఈయన అన్నారు.

## విదేశాలలో పాకిస్థాన్ ప్రజల సమస్యలు

### బ్రిటిష్ రాయబార కార్యాలయాలచే సహాయం

సైగాన్, అగస్టు 15—

విదేశాలలో పాకిస్థాన్ రాయబార కార్యాలయాలు లేనిచోట్ల పాకిస్థాన్ ప్రజల బాధ్యతలను, వ్యవహారాలను తాత్కాలికంగా అక్కడి బ్రిటిష్ రాయబార కార్యాలయాలే చూస్తూ వుంటవని తెలుస్తున్నది.

## సెంటినెంటల్ అస్యూరెన్స్ కంపెనీ,

### సర్వతోముఖాభివృద్ధి

### కంపెనీ మీటింగులో చెయిర్మన్ ప్రసంగం

డైరెక్టర్ల బోర్డు చెయిర్మన్ సేఠ్ చునిలాల్ భుకార్‌దాస్ హాజరుకానందున గురువారం అగస్టు 7 వ తేదీని జరిగిన సాధారణ సమావేశంలో సేఠ్ రతిలాల్ నానాలాల్‌గారు 1946 సంవత్సరానికి డైరెక్టర్ల వార్షికనివేదికను ఆడిట్ చేయబడిన కంపెనీ ఆయవ్యయపట్టికను ఆమోదించవలసిందిగా ప్రతిపాదిస్తూ చెయిర్మన్ ప్రసంగాన్ని చదివారు. ఈ సంవత్సరంలో కంపెనీ ఎన్ని క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొవలసివచ్చినప్పటికీ, కంపెనీ మరొక సంవత్సరం మంచివ్యాపారంచేసి, భీమాలో ప్రతిశాఖలోను అభివృద్ధి కనపరచగలిగిందన్నారు.

శ్రీ సేఠ్ రతిలాల్‌గారు ఇలా అన్నారు.

మహాశయులారా,

1946 డిసెంబర్ 31 వ తేదీతో అంతమొందిన సంవత్సరానికి నివేదికను, ఆడిట్ చేయబడిన ఆయవ్యయ పట్టికను, బ్యాలెన్స్ షీట్‌ను మీకు అత్యానందంగా అందజేస్తున్నాను. ఈ నివేదిక, ఆయవ్యయ పట్టిక మీకు అందజేయబడినందున దానిని చదివినట్లుగానే భావిస్తున్నాను.

మన కంపెనీ వ్యవహారాలను గురించి సూచించే ముందు ఎట్టి పరిస్థితిలో మనం వ్యవహారం సాగించవలసి వచ్చిందో సూచిస్తాను. మహాసంగ్రామం ముగియగానే, ప్రపంచ ప్రజలతో పాటు మనదేశ ప్రజలుకూడా త్వరలో శాంతిభద్రతలస్థాపనకు నిరీక్షించారు. కాని, ఇప్పటివరకు మనఆశలు ఫలించలేదనక తప్పదు. యుద్ధకాలంలో మరుగుపడివున్న అంతఃకలహాలు ఇప్పుడు దేశం అంతటా ప్రళయ తాండవం చేస్తున్నాయి. వీటిమూలంగా దేశంలో యుద్ధానంతర పారిశ్రామిక పునర్నిర్మాణానికి, ఆర్థిక పునర్నిర్మాణానికి విఘాతం కలుగుతున్నది. జీవనవ్యయం విపరీతంగా హెచ్చింది. ఆహార పరిస్థితి మిక్కిలి విషమించింది. కార్మికులలో అశాంతిమూలంగా పరిశ్రమలలో ఉత్పత్తి కనీసపు ప్రమాణానికి తగ్గిపోయింది. 200 సంవత్సరాలు ఇండియాపై అధికారాలు చెలాయించిన మీదట అగస్టు 15 వ తేదీనుంచి తమ రాజ్యాధికారాలను వదులుకోవడానికి బ్రిటిష్‌వారు నిశ్చయించుకున్నారు. ఇంతకాలం ఏకఖండంగావున్న మనదేశం ఇప్పుడు విభజింపబడనున్నది. ఈ సంగతులు మీకు బాగా తెలును గనుక, వాటినిగురించి నేను వివరించనవసరంలేదు. భీమా వ్యాపారాభివృద్ధికి దేశంలోని ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిస్థితులతో సన్నిహిత సంబంధంకలదు. అవి మన వ్యవహారాలను బాధిస్తాయి. మనం అత్యంత క్లిష్టతరమైన పరిస్థితిని ప్రస్తుతం ఎదుర్కొంటున్నాము. ఇదివరలో కన్న ప్రస్తుతం మనం నూతన ఆదర్శాన్ని, నూతన దృక్పథాన్ని అనుసరించటం అతి ముఖ్యం.

### విభక్త భారతదేశం

మన ప్రజలు ఎంతోకాలం దేశ స్వాతంత్ర్యానికై పోరాడిన మీదట తుదకు మనదేశం విభజింపబడటం దురదృష్టమే అనాలి. రాజకీయ స్థితి విషయం ఎలావున్నప్పటికీ, ఇట్టి విభజన మూలంగా, భారతదేశపు ఆర్థిక శక్తి కుంటుబడుతుందన్నది నిర్వివాదాంశం. అందువలన విభక్త భారతదేశంలో పెద్దవారలందరూచేరి విభిన్న శక్తులను త్వరలో తిరిగి కూడదీయడానికి కృషి చేస్తారనే మనం ఆశించాలి.

### పాకిస్థాన్‌లో వ్యాపారం

పాకిస్థానులో సంతాను ఇతర ప్రదేశాలనుంచి భారతీయులు తమ వ్యాపారాలను ఇతర ప్రదేశాలకు మార్చుకుంటున్నందున ముస్ముందు పాకిస్థాన్ ఇండియాలో వ్యాపారం భవిష్యత్తు - ముఖ్యంగా భీమా వ్యాపారం భవిష్యత్తును గురించి మనం అనుమానించవలసి వస్తున్నది. అయినప్పటికీ, విభక్త భారతదేశంలో నైనా, వ్యాపార సదుపాయాలు కల్పించ బడుతాయని, వర్తక సంబంధ బాంధవ్యాలు ఉద్ధరించ బడుతాయని మనం భావించుకోవచ్చు. ప్రస్తుత పరిస్థితిలో భీమాకంపెనీలన్నీ చేసి, వాటికి కలిగే ప్రతిబంధకాలను గురించి వాటిని అధిగమించే ఉపాయాలను ఆలోచించుకొని, తమ యోగక్షేమాలను రక్షించుకోవాలి.

### ప్రభుత్వ కంట్రోల్

1938లో భారత భీమాచట్టం చేయబడినది లగాయతు దానికి ప్రతి సంవత్సరం చేర్చబడే అనేక సవరణలు మనలను వెంటాడుతున్నవి. ఇది ఇప్పటికి ఆగిపోలేదు. 1946 భీమా (రెండవ సవరణ) బిల్లు సెలెక్టు కమిటీకి తెలియపరచబడింది. ప్రస్తుతం ఈ బిల్లు స్వరూపాన్నిబట్టి దానిపై సెలెక్ట్‌కమిటీ నివేదిక ను బట్టి జీవిత భీమావ్యాపారం నిర్వహణ, మేనేజిమెంటు వ్యయం పరిమితి, పెట్టుబడి అధికారాలు, హోల్డింగ్ ఆఫీసర్ల నియామకం మున్నగు విషయాలలో మనపై మరికొన్ని నిర్బంధాలు ప్రవేశ పెట్టబడుతాయి. ఆ బిల్లులోని ఏర్పాట్లు చాలా కఠినంగా వున్నాయి. అవి వ్యాపారాభివృద్ధిని బహుశా నిరోధించేవిగా కనిపిస్తున్నవి. ప్రభుత్వపు చట్టంక్రింద ప్రభుత్వానికి గల కంట్రోల్ అధికారాలే తీవ్రతరంగా వుండగా, ఇట్టి సవరణఫలితంగా ఎల్లయా భీమా వ్యాపారం తలపెట్టడానికే జంకుతారనిపిస్తున్నది.

ప్రభుత్వపు ఫీస్‌మనీ విధానానుసరణమూలంగా, భీమా కంపెనీ విధులపై వడ్డీ నికరయేటు 2½ పర్సెంటుకు తగ్గిపోయిందన్న సంగతిని మీకు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం పెట్టఎత్తున రిఫండింగ్ వ్యవహారాలు సాగించినందుకు ఫలితంగా పైవిషయంలో మనం మరీ విషమస్థితిలో పడ్డాము. దీని ఫలితంగా జీవిత భీమాకంపెనీలలో ప్రమియంరేట్లు పెరిగిపోయాయి. ప్రజానీకానికి సొమ్ము భద్రపరుచుకోవానికి జీవితభీమా విధానమే ఏకైక సాధనమై వుండగా, ప్రస్తుతం ప్రభుత్వ పైఖరి మూలంగా ప్రజానీకానికి జీవితభీమా ప్రమియములు తీసుకోవడం లాభకరంగా తోచడంలేదు. కాబట్టి ఈ సందర్భంలో ప్రభుత్వ భారత భీమాపట్టాదారుల యోగక్షేమం విషయమై బాధ్యత వహించవలసి గనుక అది నాని పైటికిని నడిపిస్తూతుని. జీవిత భీమా విధుల పెట్టుబడికి విశేషంగా అవకాశాలు కల్పించాలి. అంతేకాక ఈ నిధికి ప్రస్తుతం విశేషంగాగల పన్ను భారాన్ని హెచ్చాపరకు తగ్గించాలి.

### అసాధారణ పరిస్థితి

దేశంలో అసాధారణ పరిస్థితి మూలంగా బుద్ధిపూర్వకంగా ప్రాణవిత్తాల విధ్వంసన జరుగుతున్నది.

ఈ ఉద్యమం ఏంతమాత్రం తగ్గడంలేదు. అందువలన జీవిత భీమా, అగ్ని, కలహాలు, ప్రమాద భీమా ప్రపోజల్సును అంగీకరించటం విషయంలో చాలా జాగ్రత్తగా మెలగవలసివస్తున్నది. అయినా, మాశక్తికొద్దీ ఈ సర్వీసులు నిర్వహిస్తున్నాము.

మహాశయులారా, మేము వ్యాపారం సాగిస్తున్న పరిస్థితినిగురించిన వర్ణన అతి నిరుత్సాహకరంగా వుండవచ్చు. కాని, నేను ఈ వ్యాపారం చేస్తున్నవారు ఎదుర్కొంటున్న పరిస్థితిని యథాతథంగా వర్ణించివున్నాను. రాజకీయాల విషయంలో ఇండియాలోని అన్నిపార్టీలకు ఒప్పుదల కుదిరింది కాబట్టి తత్ఫలితంగా దేశం త్వరలో శాంతిభద్రతలు నెలయంకాగలదని. ఆర్థికంగా చాలా వెనుకబడివున్న మనదేశంలో భీమా వ్యాపారం మూలంగా ప్రజలకు సాంఘికభద్రత చేకూరగలదనే మనం ఆశిస్తున్నాము.

ఈ సందర్భంలో అనేక క్లిష్ట దశలను గడ్డెక్కిన మనకంపెనీ, ఇతరభీమా సంస్థలతోపాటు ప్రజాసేవ చేయగలుగుతుందని నేను హామీ పడగలను.

### సర్వతోముఖాభివృద్ధి

మన వద్దులను మీరు పరిశీలిస్తే, దేశపరిస్థితి ఒడుదుడుకులుగా వున్నప్పటికీ, మనకంపెనీ అనేక క్లిష్టదశలను అధిగమించి అన్ని శాఖలలోను సర్వతోముఖాభివృద్ధి కనపరచినట్లు మీరు గుర్తిస్తారు.

### జీవిత భీమాశాఖ

జీవిత భీమాశాఖలో ఈ కంపెనీ పూర్తిచేసిన కొత్తవ్యాపారం రు. 38,88,822. అనగా గత సంవత్సరపు సంఖ్యకన్న రు. 3,32,000అధికం. నివేదిక జరుగుతున్న సంవత్సరంలో ప్రీమియం మూలంపై ఆదాయం రు. 6,39,638-8-2. ఎక్స్‌పెన్స్‌రేషియో 14.5 పర్సెంటును నుంచి 14 పర్సెంటుకు తగ్గింది. మనదేశం ఎట్టి అసాధారణ పరిస్థితిలో వ్యవహారం సాగిస్తున్నామో మీరు గుర్తిస్తే, ఈ కంపెనీ ఫలితాలను మీరు సంతృప్తికరమైనవిగానే పరిగణిస్తారని నా దృఢవిశ్వాసం. తరగతి భీమావిధానం క్రింద పట్టాలు పరిపక్వమైనందున వ్యక్తులమరణం మూలంగాను చెల్లించిన క్లెయిములమొత్తం రు. 1,08,990-15-0. ఈ మొత్తంలో బాలాభాగం చెల్లించబడింది. కొన్ని పట్టాల విషయంలో తగిన్నన్ని ఆధారాలు ఇంకా కనిపించనందున, చెల్లింపు జరగలేదు. మన జీవిత భీమానిధికి రు. 4,48,428-5-2 చేర్చగలిగినాము. ఇప్పుడు ఈనిధి మొత్తం రు. 17,69,171-3-5.

### అగ్నిప్రమాద భీమాశాఖ

అగ్ని ప్రమాద భీమాశాఖ వ్యాపారాన్ని ఈ కంపెనీ ఇండియాలో వివిధ ప్రాంతాలకు వ్యాప్తం చేయగలిగినందున, కంపెనీ ఎంతో వృద్ధిచెందింది. నివేదిక జరుగుతున్న సంవత్సరంలో ఈ కంపెనీ ప్రమియముల మొత్తం ఆదాయం రు. 11,35,976-1-9, ఇది గత సంవత్సరపు సంఖ్యకన్న రు. 3,50,484-1-8 అధికం లేక 48.4 పర్సెంటు అధికం. నికరు ప్రీమియం ఆదాయం రు. 4,91,522-5-8. ఈ సంవత్సరం క్లెయిములక్రింద రు. 65,478-8-2. లేక ప్రమియం ఆదాయంలో 13.3 పర్సెంటును చెల్లించవలసివచ్చింది. ఇది ఎంతోసంతృప్తికరమైన విషయం. ఎక్స్‌పైర్ కాని రిస్కులవిషయంలో రు. 1,96,608-15-0 ను రిజర్వుచేసినమీదట, లాభం రు. 64,581-0-9 ను లాభనష్టాల పట్టికలోనికి ట్రాన్స్‌ఫర్ చేయగలిగినాము.

### మోటార్ వగైరా భీమా వ్యాపారాలు

మోటార్ ప్రమాద భీమా, వగైరా వ్యాపారాల వ్యవహారాలలోకూడా ఈ సంవత్సరం సంతృప్తికరంగా అభివృద్ధి కనిపిస్తుంది. ఈ సంవత్సరం మొత్తం ప్రిమియం ఆదాయం రు. 2,11,117-8-0 అనగా గతసంవత్సరపు ప్రమియంపై రు. 1,69,818-14-7 అధికం. నికరు ప్రమియం ఆదాయం రు. 1,18,452-6-3. ఈ సంవత్సరంలో క్లెయిముల రూపంగా రు. 15,283-8-10 చెల్లించవలసి వచ్చింది. ఇది ప్రిమియం ఆదాయంలో 13.5 పర్సెంటు. ఈ విషయం కూడా చాలా ప్రోత్సాహకరంగా వున్నది. ఎక్స్‌పైర్ కాని రిస్కుల నిమిత్తం రు. 44,960-13-0 ను రిజర్వు చేసినమీదట, ఈ శాఖలో రు. 10,572-9-11 లాభం కనిపించింది. దీనిని లాభనష్టాల పద్దులోకి ట్రాన్స్‌ఫర్ చేశాము.

### నౌకాప్రమాద భీమాశాఖ

ఈ శాఖక్రింద మొత్తం ప్రమియం ఆదాయం రు. 51,487-15-0 నికర ప్రమియం ఆదాయం రు. 16,581-14-2. ఎక్స్‌పైర్‌కాని రిస్కుల నిమిత్తం రు. 6,632-12-0 ను రిజర్వుచేసిన మీదట, కనిపించిన రు. 3,638-8-0 లాభాన్ని లాభనష్టాల పద్దులోకి ట్రాన్స్‌ఫర్ చేశాము.

నా ప్రసంగాన్ని ముగించేముందు, అత్యంత శ్రద్ధావిశ్వాసాలతో తమ విధులను నిర్వహించిన మన జనరల్ మేనేజర్‌ను, ఉద్యోగులను, ఏజెంట్లను అభినందిస్తున్నాను. మన కంపెనీకి శ్రేయోభిలాషులు చేకూర్చడానికి, కంపెనీ అభ్యున్నతికి వారు ఇకముందు కూడా యథాశక్తిని వినియోగించి కృషిచేస్తారని విశ్వసిస్తున్నాను.

మహాశయులారా,

1946 డిసెంబర్ 31 వ తేదీతో అంతమొందిన సంవత్సరానికి డైరెక్టర్ల నివేదికను, బ్యాలెన్స్ షీట్‌ను,ఆడిట్ చేయబడిన కంపెనీ లెక్కలను మీరు ఆమోదించవలసిందని ప్రతిపాదిస్తున్నాను.

ఆంధ్ర ప్రజా నాట్యమండలి రాష్ట్రదళంవారి

తెలంగాణా ప్రజల ఉజ్వల పోరాట గాథ | **మా భూమి** | రచన: సుంకర వాసిరెడ్డి

డైరెక్టర్ : డాక్టర్ రాజారావ్ మ్యూజిక్ : మోహన్‌దాస్

21-8-47 గురువారం పెద్దాపురం మినర్వాహాలులో

23-8-47 శనివారం కాకినాడ క్రౌన్ టాకీసులో

26-8-47 మంగళవారం రాజమహేంద్రవరం సినిమా హాలులో

28-8-47 గురువారం రాజమండ్రి రామా టాకీసులో

రాజమండ్రిలో ఒకేరోజు రెండు ప్రదర్శనములు (సా. గం. 6-30 లకు; రాత్రి గం. 10-30 లకు)

నటులు: మోదుకూరి, మిక్కిలినేని, ఉమామహేశ్వర్, కోగంటి. పున్నయ్య, నాజర్, రాజారావ్, పురుషోత్తం, రామకోటి, వెంపటి, సుబ్బారావు, సత్యనారాయణ, సీత, సూర్యకాంతం.

రేట్లు వన్నుతో: రు. 3-12-0; 2-12-0, 1-9-0; 0-10-0

వరా: వర్షము వచ్చినా నాటకము జరుగును. మొదటి తరగతి సీటులు ముందుగా రిజర్వు చేసుకొనవలెను.

## తూర్పు బెంగాల్ మంత్రివర్గం

ప్రభుత్వశాఖల కేటాయింపు

ఢాకా, ఆగస్టు 16—

తూర్పు బెంగాల్ మంత్రులు క్రింది శాఖలు నిర్వహిస్తారు:

ఖ్వాజానాజిముద్దీన్:—ప్రధాన మంత్రి, హోం, న్యాయ, శాసన శాఖలనుకూడా నిర్వహిస్తారు.

మిస్టర్ నూరుల్ హుసేన్:—వ్యవసాయ, అటవీ, మత్స్యపరిశ్రమ, సివిల్ సంపద, ప్రజారోగ్య, వైద్య, స్థానిక స్వపరిపాలన శాఖలు.

మిస్టర్ హమీదుల్‌హక్ చౌదురి:—వాణిజ్య, పరిశ్రమ, ఎహదారి, గృహనిర్మాణ, సహకార, సహాయ, ఆర్థిక, ఋణమ్యాదాయ శాఖలు.

## సింధు మంత్రివర్గం

అల్పసంఖ్యాకులకోసం రెండు స్థానాల కేటాయింపు

(మన విలేఖరి)

కరాచీ, ఆగస్టు 16—

సింధు నూతన మంత్రివర్గం అందరికి సంప్రదాయాలు కలిగించింది. మునుపటి మంత్రివర్గంలోని ఇద్దరు- పీర్జాదా అబ్దుసత్తార్, మీర్ బందే అలీఖాన్ తాల్పూర్-నూతన మంత్రివర్గంలో లేకపోవడం పలువురికి ఆశాభంగం కలిగించింది. ఈ ఇద్దరిలో పీర్జాదా అబ్దుసత్తార్ ప్రధాన మంత్రి పదవికి పోటీచేసిన ప్రముఖుడు. బందే అలీఖాన్ తాల్పూర్ రాజకీయరంగంలో రోజుకొకవేషం మార్చిన సుప్రసిద్ధుడు.

గౌ త్రమంత్రివర్గంలోని కాజీ ఫజులుల్లా ఇదివరకు ఖుహారోకు పార్లమెంటరీ కార్యదర్శిగా వున్నాడు.

ఈ సందర్భంలో యునైటెడ్ ప్రెస్ విలేఖరి తెలుపుతున్నాడు :-

సింధుశాసనసభలోని అల్పసంఖ్యాకుల ప్రాతినిధ్యంకోసం మంత్రివర్గంలో రెండు స్థానాలు వుంచబడ్డాయి. ఈ సందర్భంలో ప్రధాని ఖుహారో క్రిందివిధంగా ప్రకటనచేశారు :- సంఖ్యాకులు మాకో విశ్వాసం చూపినట్లైతే నేనెంతో సంతోషిస్తాను. అల్పసంఖ్యాకులు రాష్ట్రంలోని ముస్లిమేతర ప్రజల క్షేమంకోసం మాతో సహకరించడానికి వచ్చేపక్షంలో నేను ఆమితంగా సంతోషిస్తాను."

## జునాగఢ్ సంస్థానం

పాకిస్థాన్‌లోచేర నిర్ణయం

జునాగఢ్, ఆగస్టు 15—

జునాగఢ్ సంస్థానం (పశ్చిమ భారత సంస్థానం) పాకిస్థాన్‌లో చేర నిర్ణయించినట్లు నేడు అధికార్యకంగా ప్రకటించబడింది. ఈ ప్రకటన ప్రజలు ఈ నిర్ణయాన్ని హర్షించగలరని సందేహించలేదు. ప్రజల భవిష్యత్తును దృష్టి ఉద్దేశించే ఈ విధంగా చేయబడిందని అన్నారు.

## కలాట్ స్వతంత్ర రాజ్యం

కలాట్, ఆగస్టు 16—

కలాట్ (బెలూచిస్థాన్) సంస్థానాన్ని ఆగస్టు 15 నుంచి స్వతంత్రరాజ్యంగా సంస్థానాధీశుడు ప్రకటించారు. కలాట్ సంస్థాన స్వతంత్ర చిహ్నం సాతంత్ర్యం ఎగరవేయబడింది. ఈ సంద‌ర్భంలో 31 ఫిరంగులు పేల్చబడినవి.

## మద్రాసుకు సాదిక్‌ఆలీ ఆగమనం

మద్రాసు, ఆగస్టు 15—

అఖిల భారత కాంగ్రెసు కమిటీ కార్యాలయం లోని శాశ్వత ప్రధాన కార్యదర్శి సాదిక్‌ఆలీగారు నిన్న ఉదయం కర్నూలు నుంచి మద్రాసుకు వచ్చారు.

వీరు మద్రాసు నుంచి ఆగస్టు 17వ తేదీన బయలుదేరి మాయవరం, తంజావూరు, తిరుచునాపల్లి, మధుర, విరుదునగర్, కోయంబత్తూరు, షెన్‌కోటా, సేలం మొదలగు ప్రాంతాలలో పర్యటన చేయడానికి వెళతారు. ఆగస్టు 23 వ తేదీన సేలం నుంచి బయలుదేరి మలబారు వెళతారు.

మద్రాసు, ఆగస్టు 16—

మద్రాసు నగరానికి "డీ-సెల్ 'ఆమ్నిబస్సు'" అనే కొత్తరకం బస్సు ఒకటి వచ్చింది. ఆ బస్సు ఉదయంపూట త్యాగరాయనగర్ నుంచి, పారిస్ కార్నర్‌వరకు, సాయంకాలపూట మైలాపూరు నుంచి మెరీనా బీచ్‌మీద పారిస్ కార్నర్‌వరకు తిరుగుతుంది. సుఖంగా ప్రయాణం చేయడానికి కావలసిన మార్పులను తెలియజేయవలసిందని ఆ బస్సులో ప్రయాణంచేసే ప్రయాణీకులను ప్రభుత్వంవారు కోరుతున్నారు.

# మైసూర్ లో సత్యాగ్రహం

## సెప్టెంబర్ 1 వ తేదీని ప్రారంభం కావచ్చు

(మన విలేఖరి)

బెంగుళూరు, ఆగస్టు 17—

మైసూరు సంస్థానంలో సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనకోసం మైసూర్ స్టేట్‌కాంగ్రెస్ కార్యవర్గం 1947 సెప్టెంబర్ 1 వ తేదీనుంచి సంస్థానమంతటా సత్యాగ్రహోద్యమం ప్రారంభించనున్నట్లు నాకు విశ్వసనీయంగా తెలిసింది.

స్టేట్-కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. చెంగల్రాయరెడ్డి ఢిల్లీ నుంచి ఈ నెల 19 వ తేదీకి మైసూరురాగానే 20 వ తేదీన కార్యవర్గ అధ్యక్షత సమావేశం జరుపాలని కార్యవర్గం అధికార రీత్యానిర్ణయించింది.

స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు కార్యవర్గ సభ్యులు మూడుజట్లుగా బయలుదేరి సంస్థానంలోని 10 జిల్లాలలోను, ఇటీవల మైసూరు సంస్థానానికి అప్పగించిన కంటోన్మెంటు ప్రాంతంలోను ఆగస్టు 21 నుంచి 30 వరకు పర్యటనచేసి సత్యాగ్రహం విషయమై ప్రజాభిప్రాయాన్ని గ్రహిస్తారు.

పర్యటనానంతరం ఆగస్టు 31 వ తేదీన బెంగుళూరులోను, కంటోన్మెంటులోను సభలు జరుగుతాయి. సెప్టెంబర్ 1 వ తేదీన సత్యాగ్రహం ప్రారంభం కాగలదు. సత్యాగ్రహ విధానం ఏవిధంగా వుండవలసిందీ ఆగస్టు 20 వ తేదీ సమావేశంలో కార్యవర్గం నిర్ణయించగలదు.

## ఇండియన్ యూనియన్‌లో మేము కూడా చేరుతాం

ఫ్రెంచి-ఇండియా నాయకుని ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 15—

ఫ్రెంచి-ఇండియా ప్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులు, ఫ్రెంచి పార్లమెంటు సభ్యులు, అగు వి. సుబ్బయ్యగారు తమ ప్రకటనలో ఇలా తెలియజేశారు:—

"ఇండియన్ యూనియన్‌లో చేరాలని ఫ్రెంచి ఇండియా ప్రజలు కోరుతున్నారు. ఫ్రెంచి సామ్రాజ్యవాదుల పరిపాలనమునుంచి విముక్తిచెందాలనికూడా తహతహ పడుతున్నారు.

"ఫ్రెంచిఇండియాలోని అన్నిరాజకీయపార్టీల వారు ఆగస్టు 23, 24 తేదీలలో పుదుచ్చేరిలో సమావేశమై ఫ్రెంచి-ఇండియాలోని భారతీయులు ఇండియన్ యూనియన్‌లో కలిసేవిషయమై అంతిమనిర్ణయం చేయబోతున్నారు."

"ఇండియన్‌యూనియన్‌లో చేరాలని ఇప్పటికే ఫ్రెంచి ఇండియాలోని అనేక మునిసిపాలిటీలు తీర్మానాలు చేసినవి. అంతేకాకుండా ఆగస్టు 15 వ తేదీనుంచి భారత జాతీయపతాకనే తమ పతాకగా కూడా అంగీకరిస్తూ, తీర్మానాలు చేసినవి. కనక ఫ్రెంచిపాలన ఇక కొనసాగడానికి వీలులేదు."

## 'ఇంటా, బయటా శాంతి'

### పాకిస్థాన్ లక్ష్యంగురించి కాయిదే అజాం జిన్నా వివరణ

కరాచీ, ఆగస్ట్ 15—

పాకిస్థాన్ గవర్నర్ జనరల్ మహమ్మదాలీ జిన్నా నేటి వుదయం పాకిస్థాన్ ప్రజలను ఉద్దేశించి చేసిన బ్రాడ్‌కాస్ట్ ప్రసంగంలో ఇలా అన్నారు:

"గడచిన కొన్ని సంవత్సరాలుగా తమకొక మాతృభూమి కావాలని మహోత్కృష్ట త్యాగాలు చేసిన ముస్లింజాతి సంకల్పసిద్ధికి ఆగస్టు 15 వ తేదీ శుభచిహ్నం. జాతి, మత, వర్ణ విచక్షణలేక సర్వప్రజల హితంకోసం ఒకజాతి ఎలా పాటుపడగలదో ప్రపంచానికి చూపవలసిన తరుణాన్ని నూతనరాజ్యం మనకు కలిగించింది.

"ఇంటా బయటాకూడా శాంతిని స్థాపించడమే మన లక్ష్యం. శాంతితో జీవిస్తూ ఇరుగు పొరుగు వారితోను, ప్రపంచ మంతటితోను స్నేహపూర్వక సంబంధ బాంధవ్యాలు జరుపుకొనడమే మన అభీప్సితం. ఎవరిపట్లకూడా దురాక్రమణచింత మాకు లేదు. మిత్రరాజ్యసమితి ధర్మసూత్రాలకు కట్టుబడి ప్రపంచశాంత్యభివృద్ధులకు సంతోషంతో పాటుపడతాం.

"పాకిస్థాన్‌లోని అల్పసంఖ్యాకులు పాకిస్థాన్ పౌరులుగా తమ కర్తవ్యం నిర్వహిస్తున్నంతవరకు ఏమాత్రము భయపడవలసిన పనిలేదని మనం మనోవాక్కాయకర్మలద్వారా వారికి నమ్మకం కలిగిస్తాం. మన సరిహద్దులలో వున్న స్వాతంత్ర్యాన్ని ప్రేమించే కొంతజాతుల వారికి, మన సరిహద్దులకు అవలవున్న వారికి మా అభివందనాలు. శాంతిస్థాపనలో వారితో మైత్రితో సహకరిస్తామని హామీ ఇస్తున్నాను. మేము మర్యాదగా బ్రతుకుతూ, ఇతరులను కూడా మర్యాదగా బతకనివ్వడంకంటే మరో వాంఛ మాకు ఏమాత్రమూ లేదు."

## "నేటితో వివాదాలన్నీ తీరినవి"

హిందూ-ముస్లిం సఖ్యానికై సుహ్రావర్దీ విజ్ఞప్తి

కలకత్తా, ఆగస్టు 15—

నేను బెంగాల్ ప్రధాని మిస్టర్ సుహ్రావర్దీ ఒక సభలో మాట్లాడుతూ, తాను, గాంధీజీ రేపు పొరుగు పర్యటనకు, ఎల్లుండి బెనియా పుకుర్, పార్క్‌సర్కస్ ప్రాంతాలను పోయి,అక్కడి పరిస్థితులను పరిశీలిస్తామని, ఆ ప్రాంతాలలోని ముస్లిములను, హిందువులను స్వగృహాలకు తిరిగి రప్పించే ప్రయత్నం చేస్తామని అన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

"ఇవ్వాళతో అన్ని వివాదాలు తీరినవి. మన మందరము హిందూదేశ వాస్తవ్యులమే. ముస్లింలు జై హింద్ నినాదం చేయమని అనడంలో అర్థంలేదు. మీరు "జై హింద్" అంటే మేము అనూటలనే ద్విగుణీకృతంగా ఎలుగెత్తి అంటాము. మేము హిందూదేశపు ప్రజలమే." అన్నారు. ప్రేక్షకులలో ఈమాటలు అతి ఉత్సాహాన్ని కలుగజేసినవి.

మిస్టర్ సుహ్రావర్దీ ప్రస్తుతం గాంధీజీతో బస చేస్తున్నారు. ఆయనకూడా హిందూ, ముస్లిముల మధ్య సామరస్యం చేకూర్చడానికి కృషి చేస్తున్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"కలకత్తాలో శాంతి చేకూరడమనేది భారతదేశమంతటా వ్యాపిస్తుందని హెచ్చరిస్తున్నాను.

"నేను ఇటీవల గాంధీజీని కలుసుకుని ఆయనతోకూడా శాంతి స్థాపనోద్యమం సాగించ దలచినట్లు సూచించగా, అందుకు గాంధీజీ నమ్మతించారు. శాంతి ప్రచారం చేసే అప్పుడు నేను గాంధీజీతోనే వుండాలనీ మా ఉభయుల మధ్య రహస్యాలేవీ వుండకూడదనీ గాంధీజీ షరతు పెట్టారు. హిందువులందరు తిరిగి స్వస్థలాలకు మరలి వెళ్లాలి; ముస్లిములు కూడా వారి స్వస్థలాలు చేరుకోవాలి. అప్పటికి గాని మాపని పూర్తికాదు.

"హిందూ-ముస్లిం సామరస్యాన్ని చేకూర్చడం అసాధ్యమని కొందరు అంటున్నారు. ఆగప్పట్కాలం మూలంగాను, గాంధిమహాత్ముని ప్రతిభా విశేషంమూలంగాను, ఇంతకు మూడు గంటలకు పూర్వం అసాధ్యం మనిపించింది ఇప్పుడు వాస్తవంగా సుసాధ్యమైంది. నగరం అంతటా హిందూ ముస్లిములు అత్యంత సుహృద్భావంతో కలిసిమెలిసి తిరుగుతూ "జై హింద్" నినాదాలు చేయడాన్ని నేను ప్రత్యక్షంగా చూశాను."

## సాహిద్ సాహెబ్ సూచన: గాంధీజీ ఆమోదం

కలకత్తా, ఆగస్టు 17—

గాంధీజీ నేటి సాయంకాలం ప్రార్థన సమావేశంలో చేసిన ఉపన్యాసాన్నిగురించి అధికారయుక్తంగా విడుదలచేయబడిన ప్రకటన ఇది:

"సాహిద్ సాహెబ్ శీయటిమాటలు ఎన్నో అన్నారు. అదంతా సముచితమే. ఆయన ప్రసంగంలో అతిశయోక్తి లేదు కాని, దీన్నిబట్టి నేడు ప్రత్యక్షంగా కనిపిస్తున్న కొన్ని ఆందోళనకరమైన అంశాలను విస్మరించకూడదు. కలకత్తాలో కొన్ని ప్రాంతాలు ఇప్పటికీ మనం ఆందోళనచెందడానికి కారణమౌతున్నవి. ఒక ప్రాంతంలోకి ముస్లింనివాసులు మరలిరావడానికి హిందూనివాసులు సమ్మతించడం లేదు. ఇది చాలా తప్పు. ఈ పరిస్థితిని శరీరం అంతా ఆరోగ్యంగా వున్నప్పుడు దానిమీద ఒకచోట పుండు బయలుదేరినప్పటిస్థితికి సరిపోల్చవచ్చు. ఈ పుండు విషయంలో సకాలంలో చికిత్సచేయకపోతే, దాని విషం శరీరం అంతటా వ్యాపిస్తుంది."

తరవాత గాంధీజీ తమకు బెంగాల్ రాష్ట్రీయ ముస్లింలీగ్ కార్యదర్శి మహమద్ హాషింబుల్లా బహార్ వ్రాసిన లేఖను గురించి ఇలా అన్నారు."

"కలకత్తాలో ప్రస్తుతం సాగుతున్న మహత్తరమైన ఉద్యమాన్ని బలపరచడం నిమిత్తం పలుకుబడి గల ప్రతినిధులు గల ఒక సంయుక్త సంఘాన్ని తూర్పు బెంగాల్‌కు పశ్చిమ బెంగాల్‌కు పంపాలని ఆలేఖలో ఆయన సూచించారు. ఈ సూచన వెంటనే అమలుపరచబడుతుందని ఆశిస్తున్నాను.

"తూర్పు బెంగాల్‌లో వరద పీడితుల సహాయంనిమిత్తం హిందువులు, ముస్లిములు సమష్టి కృషిచేయాలనికూడా సూచింపబడినది. అందుకు నేను అంగీకరిస్తున్నాను. ఇందుకై హిందువులు ముస్లిములు కలిసి సామర్థ్యంతో కృషిచేస్తారని ఆశిస్తున్నాను. ఇప్పుడు మనకు సౌమ్ముకన్న ఆహారపదార్థాలు ప్రధానం. వరద పీడితుల సహాయార్థం కలకత్తా మేయర్ నాకు రు. 15,000 ల చెక్కు పంపినారు. అందుకు ఆయనకు కృతజ్ఞుడను. ఈ సొమ్ము సద్వినియోగం జరిగేలాగ నేను చేస్తాను."

గాంధీజీ నేటి సాయంకాలం ప్రార్థన సమావేశం సందర్భంలో ఆరు అంశాలనుగురించి ప్రసంగించారు. ఈ సమావేశంలో మిస్టర్ హెచ్. ఎస్. సుహ్రావర్దీకూడా ఉపన్యసించారు. నేటి సమావేశానికి అనేకమంది హాజరైనారు. వాతావరణం ప్రశాంతంగా వున్నందుకు గాంధీజీ మిక్కిలి ఆనందించారు.

## పాకిస్థాన్ సేనల ప్రధాన కార్యాలయం

కరాచీ, ఆగస్టు 16—

పాకిస్థాన్ సైనిక ప్రధాన కార్యాలయస్థానం రావల్పిండిలో వుంటుందని తెలుస్తున్నది. పాకిస్థాన్ నౌకాబలానికి కరాచీ ప్రధాన కార్యస్థానమై వుంటుంది. పాకిస్థాన్ విమానబలం ప్రధాన కార్యస్థానం పెషావర్‌లో వుంటుందని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

## సర్ గిరిజాశంకర్ బాజపాయ్

బొంబాయి, ఆగస్టు 14—

సర్ గిరిజాశంకర్ బాజపాయ్‌ని ప్రాన్సులో ఇండియా రాయబారిగా నియమిస్తూ త్వరలోనే ప్రకటన వెలువడగలదని తెలుస్తుంది. ఈ కిష్టు లోను, ఇతర మధ్య ప్రాచ్య దేశాలలోనుకూడా త్వరలో భారత రాయబారుల నియామకం జరుగవచ్చు.

## శ్రీ అరవింద ఆశ్రమ వాసులపై అత్యాచారం

ఒకరి మరణం; అయిదుగురికి తీవ్రమైన గాయాలు

పుదుచ్చేరి, ఆగస్టు 15—

అరవిందాశ్రమవాసులు అయిదుగురిపై కొందరు దుర్మార్గులు అత్యాచారం జరిపి, గాయపరచారని. వారిలో ఒకరు మరణించారని ఆశ్రమ కార్యదర్శి శ్రీ శిశిర్‌కుమార్ మిత్ర ప్రకటించారు.

మిత్ర ఇలా అన్నారు:

కొంతకాలంనుంచి ఇక్కడి ప్రజలు కొందరు ఆశ్రమాన్నిగురించి ఎంతో దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారంకారణంగా అప్పుడప్పుడు ఆశ్రమవాసులకు, వారికి చిన్నచిన్న దెబ్బలాటలు జరిగేవి. నేటిసాయంకాలం పరిస్థితి పూర్తిగా విషమించింది. దుర్మార్గులు అయిగురు ఆశ్రమవాసుల తీవ్రంగా గాయపరిచారు. గాయాల మూలంగా ఒకరు మరణించారు."

## 80,000 టన్నుల ఉక్కు

మద్రాసు రాష్ట్రంనుంచి పాకిస్థాన్‌కు రవాణా

మద్రాసు, ఆగస్టు 16—

ఇండియన్ డొమినియన్ ప్రభుత్వానికి, పాకిస్థాన్ ప్రభుత్వానికి మధ్య జరిగిన "విభజన సంప్రదింపుల" ప్రకారం మద్రాసురాష్ట్రంలోని "మిలిటరీ గుదాముల" నుంచి 80,000 టన్నుల ఉక్కును పాకిస్థాన్‌కు ఎగుమతిచేస్తారట.

ఈ విషయం తెలియగానే మద్రాసు మంత్రులు చాలా నిరాశపడ్డారు. సహకార గృహనిర్మాణ ప్రణాళికలను వెంటనే అమలుజరపడానికి ఈ ఉక్కు చాలావరకు ఉపయోగపడుతుందని మంత్రివర్గంవారు ప్రథమంలో తలపోశారు. ఈ విషయాన్నిగురించి కేంద్రప్రభుత్వంవారితో సంప్రదింపులు జరుపుతారని, కొన్నిటన్నులైనా ఈ రాష్ట్రానికి కోటాగా నిర్ణయించవలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతారనికూడా తెలుస్తున్నది.

## ఇండియా పట్ల దక్షిణాఫ్రికా విధానం

ఇండియా డొమినియన్ ముందుగా రాయబారాలు సాగించవలెనట

ప్రిటోరియా, ఆగస్టు 16—

దక్షిణాఫ్రికా యూనియన్ ప్రభుత్వానికి, ఇండియా, పాకిస్థాన్ డొమినియనులకు మధ్య వుండగల సంబంధబాంధవ్యాలను గురించి ఇంతవరకు నిర్దిష్టంగా ఎట్టి ప్రకటన జరగలేదని, భారతదేశంలో ఇండియా, పాకిస్థాన్ అధినివేశాల సంస్థాపనవల్ల అవసరమైన చర్యలను తీసుకోవలసిందిగా ఇంతవరకు దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి ఎట్టి సందేశం రానేలేదని తెలుస్తున్నది.

దక్షిణాఫ్రికా యూనియన్ ప్రభుత్వంలోని మాజీ భారతప్రభుత్వం సంబంధబాంధవ్యాలను పునఃస్థాపించుకొనలేదు; అందుచేత ఇండియా, పాకిస్థాన్ కామినియనులు ఈ విషయమై దక్షిణాఫ్రికా యూనియన్‌తో సంప్రతించేవరకు వీటిమధ్య ఏవిధమైన సంబంధబాంధవ్యాలు ప్రారంభం కాబోవని తెలుస్తున్నది.

## ఎరవాడ జెయిలులో ఖైదీల నిరశన వ్రతం

పూనా, ఆగస్టు 16—

బొంబాయి ప్రభుత్వంవారు స్వాతంత్ర్య దినోత్సవసందర్భంలో ఖైదీలను కొందరిని విడుదల చేయడానికి నిశ్చయించినారు. ఆ సందర్భంలో విడుదలకానందుకు అసంతృప్తి సూచకంగా ఎరవాడ సెంట్రల్ జెయిలులో ఖైదీలు పెద్దమందినిరాహారదీక్ష ప్రారంభించారు. ఈ విషయమై ఖైదీలు జైలు అధికారులద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకున్నారట.

కరాచీ, ఆగస్టు 16—

ఇటీవల ఒక్రాలో జరిగిన విమాన ప్రమాదంలో గాయపడిన శ్రీ ఎస్. లాల్ (భారత ప్రభుత్వ కామర్షియల్ కార్యదర్శి) నేడు కరాచీ వచ్చారు. వెంటనే విమానంలో న్యూఢిల్లీ బయలుదేరారు.

## లాహోర్‌లో మతకలహాలు

తీవ్రత తగ్గిపోయిన సూచనలు

లాహోర్, ఆగస్టు 17—

హిందూ, ముస్లిం నాయకుల శాంతివిజ్ఞప్తుల సత్ఫలితంగా లాహోర్, అమృత్‌సర్ నగరాలలోని మతకలహ పరిస్థితిలో అభివృద్ధి స్పష్టంగా కానవస్తున్నదని పంజాబ్ సరిహద్దు రక్షణదళం ఒక ప్రకటన చేసింది. ఈ రెండు నగరాలలోను నేడు మతకలహ సంఘటనలు చాలా తక్కువగా జరిగినవి.

గ్రామ ప్రాంతాలలో ఆస్తి, ప్రాణనష్టాలు కలిగించే సంఘటనలు యింకా జరుగుతున్నా,అక్కడి మతకలహ పరిస్థితిలో అభివృద్ధి లేకపోలేదట. గ్రామప్రాంతాలకు కూడా నాయకులువెళ్ళి శాంతి సంస్థాపనకు కృషిచేయవచ్చునని తెలుస్తున్నది. లాహోర్ రైల్వేస్టేషన్‌వద్ద, మోడల్ టౌన్‌లోను కొన్ని మతకలహ సంఘటనలు జరగడంవల్ల శనివారం సైనికదళాలు రెండుసార్లు తుపాకులు పేల్చాయి. ఈ సందర్భంలో పెక్కుమందికి గాయాలు తగిలినవని తెలుస్తున్నది.

ఆదివారం లాహోరులో నలుగురు కత్తిపోట్లకు గురయ్యారు. నాలుగిండ్లు దగ్గపరచబడినవి.

జీపులో వెడుతూ కొందరు దుండగీండ్రు తుపాకులు పేల్చడంవల్ల ఒకడు మరణించాడు; ఇద్దరు గాయపడ్డారు. సైనికదళాలు జీపును వెంబడించారు గాని దుండగీండ్రు పట్టుబడకుండా తప్పించుకు పారిపోయారు.

కాన్‌టన్‌మెంట్ ప్రాంతంలో మిలిటరీ కాల్పులకు గురియై ఒకరు మరణించారు.

టాంగాలలో వెళుతుండగా గర్ల్సి సాహెబ్జి కొందరిని దుండగీండ్రు అడ్డగించారు. పోలీసులు ఈ సందర్భంలో 8 మందిని అరెస్టు చేశారు.

అమృత్‌సర్ జిల్లానుంచి లాహోర్‌కు 50 వేల మంది కాందిశీకులు వచ్చినట్లు అధికారరీత్యా తెలుస్తున్నది. లాహోర్‌నుంచి ప్రజలను పంపివేయడానికి జిల్లా మేజిస్ట్రేటు విపుల సన్నాహాలు చేశారు.

### నాయకుల సమావేశం

ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాల ప్రతినిధులు, తూర్పు, పశ్చిమ పంజాబ్ ప్రతినిధులు నేడు అంబాలాలో రెండుగంటలసేపు సమావేశం జరిపారు. సమావేశం పరిసమాప్తికాగానే పశ్చిమ పంజాబ్ గవర్నర్ సర్ ఫ్రాన్సిస్ మూడీ, ప్రధాన మంత్రి మమ్దూత్ ఖాన్, ఆర్థిక శాఖామంత్రి మిస్టర్ ముంతాజ్ దౌలతానా సాయంత్రం లాహోర్‌కు తిరిగి వెళ్ళారు.

మిస్టర్ లియాకత్ ఆలీఖాన్, పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ బల్దేవ్‌సింగ్, తూర్పు పంజాబ్ గవర్నర్ సర్ చందులాల్ త్రివేదీ, ప్రధానమంత్రి డాక్టర్ గోపీచంద్ భార్గవ, హోం శాఖామంత్రి సర్దార్ స్వర్ణసింగ్‌కూడా లాహోర్‌కు తిరిగి వెళ్ళారు.

నాయకులు తిరిగి లాహోర్‌లో ప్రభుత్వ భవనంలో సమావేశం జరిపారు. రాత్రి 8 గంటలకు ఈ సమావేశం ముగిసింది. సమావేశానంతరం పశ్చిమ పంజాబ్ గవర్నర్ సర్ ఫ్రాన్సిస్ మూడీ నాయకులకు విందుచేశారు.

సరిహద్దు నిర్ణాయక సంఘం అవార్డ్ శాంతియుతంగా అమలుపరచే విషయమై ఈ రెండు సమావేశాలలోను చర్చింపబడిందని తెలుస్తున్నది.

తూర్పు, పశ్చిమ పంజాబ్ ప్రభుత్వాల ప్రతినిధులు రేపు ఉదయం అమృత్‌సర్ సందర్శించగలరని తెలుస్తున్నది.

### కల్లోలిత ప్రాంతంలో పండిట్ నెహ్రూ పర్యటన

లాహోర్‌లోని ప్రభుత్వ భవనంలో నాయకుల సమావేశం పూర్తికాగానే పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ మొజంగ్ ప్రాంతానికి వెళ్ళి అక్కడి పరిస్థితిని స్వయంగా సందర్శించారు. లాలాభీమసేన్‌సాచార్, పశ్చిమ పంజాబ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్, ఇతర పోలీసు ఉద్యోగులు కూడా పండిట్ నెహ్రూవెంట వెళ్ళారు.

మొజంగ్ ప్రాంతంలో రెండురోజులక్రితం దారుణమైన గృహదహన చర్యలు జరిగాయి.

### బహిరంగసభలపై నిషేధం

లాహోర్‌లో పరిస్థితులు యింకా చక్కబడకపోవడంవల్ల జిల్లాఅంతటిలోను బహిరంగసభలు, ప్రదర్శనలు, ఊరేగింపులు జరపరాదనీ, ఆయుధాలు వెంటగొనిపోరాదనీ జిల్లా మేజిస్ట్రేటు ఉత్తరువు జారీచేశారు. ఈ వుత్తరువు నెలవరకు అమలులోవుంటుంది. నిషేధాజ్ఞ అమలులో వున్నంతకాలం మిలిటరీ పద్ధతిలో కవాతుగాని, విన్యాసంగాని జరపబడకూడదు.

లాహోర్‌లోని కొన్ని ప్రాంతాలలో సెప్టెంబర్ 14 వరకు కర్ఫ్యూ తిరిగి విధించబడింది. ఈ ప్రాంతాలలో రాత్రి 11 నుంచి తెల్లవారుజాము 3 గంటలవరకు కర్ఫ్యూ అమలులో వుంటుంది.

### రావల్పిండిలో

రావల్పిండి, ఆగస్టు 16—

గత 36 గంటలనుంచి బైటి ప్రపంచంతో సంబంధం లేకుండా రావల్పిండి పూర్తిగా వేరైపోయింది.

లాహోర్‌నుంచి రావలసిన రైళ్ళు గురువారం నుంచి యిప్పటివరకు రావల్పిండి చేరుకోలేదు.

అయితే, రావల్పిండి, లాలమూస, రావల్పిండి పెషావర్ మధ్య రైళ్ళ రాకపోకలు సక్రమంగానే వున్నవి.

నిన్న, మొన్న టపాలు గాని, పత్రికలు గాని రావల్పిండి చేరలేదు.

## సర్ సిరిల్‌రాడ్‌క్లిఫ్

కరాచీ, ఆగస్టు 16—

పంజాబ్, బెంగాల్ సరిహద్దు నిర్ణాయక సంఘాల అధ్యక్షుడు సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్ నేడు న్యూఢిల్లీ నుంచి కరాచీ వచ్చారు. రేపు లండన్ బయలుదేరుతారు.

# చంద్రనగర్ లో సత్యాగ్రహం: దురాగ్రహంతో కూడినదని గాంధిమహాత్ముని నిరసన

కలకత్తా, ఆగస్టు 17—

గాంధీజీ నేటి సాయంకాలం ప్రార్థన సమావేశంలో ఉపన్యసిస్తూ చందనగరంలో ప్రారంభింపబడిన సత్యాగ్రహోద్యమాన్ని ఖండించారు. ఇప్పుడు గాంధీజీ ఇలా అన్నారు:

"సత్యాగ్రహులమని చెప్పుకొంటున్న కొందరు వ్యక్తులు చంద్రనగరంలో అడ్మినిస్ట్రేటర్ బంగళాను చుట్టుముట్టినట్లు నాకు వార్త చేరింది. నాకు చేరినవార్త నిజమైనచో వారు సత్యాగ్రహులు కారు. వారిని దురాగ్రహులనే అనాలి.

"సత్యాగ్రహం ప్రారంభించడానికి నేను అనుమతి ఇచ్చినమాట పూర్తిగా అసత్యం. కొంతమంది నావద్దకు వచ్చారు, ఇది సత్యాగ్రహం జరపడానికి అనువైన సమయంకాదని వారికినేను సూచించాను. అటువంటి వ్యవహారాలను చూచుకోడానికి పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఉన్నారు కాదా? ఫ్రెంచివారు కూడా మహనీయులే. వారు కూడా స్వాతంత్ర్యప్రియులే స్వాతంత్ర్యం పొందిన భారతదేశం ఫ్రెంచివారిపై ఏవిధంగాను ఒత్తిడి చేయకూడదు.

"భారతదేశంలోని ఫ్రెంచి ప్రాంతాలకు భారతీయుల ద్వారా ఎట్టి ఇక్కట్లు వాటిల్లకుండా వాటిని కాపాడవలసిన భాధ్యత భారతదేశంపై కలదు "

"ఈ సందర్భంలో విషాన్ని తెలుసుకొనడానికై ప్రధానమంత్రి చందనగరానికి వెళ్లి, అక్కడి పరిస్థితిని బట్టి తగినచర్య తీసుకోవలసిందుకు నేను ఆనందిస్తున్నాను."

తరవాత గాంధీజీ తన సంరక్షణకు సాహిబ్ సాహెబ్ రక్షణకు నియమింపబడిన పోలీసులపట్ల ప్రజల ప్రవర్తనను గురించి ఇలా అన్నారు:—

"పోలీసుల విబంధనలను నిర్లక్ష్యం చేయడం మిక్కిలి అనుచితం. పోలీసులు చాలా కష్టసాధ్యమైన బాధ్యతను ఎంతో మర్యాదగా, ఎంతోసహనభావంతో నిర్వహిస్తున్నారు అట్టిపరిస్థితిలో ప్రజలు పోలీసుల ఉత్తరువులను ధిక్కరించి వారి ఇష్టప్రకారం ప్రవర్తించడం చాలా తప్పు. అట్టి చర్య బానిసత్వానికే గాని, స్వాతంత్ర్యానికి చారిత్రయదు.

ఈ పోలీసులుచేస్తున్నది ప్రజాసేవ ఇలాప్రజాసేవ చేయుటలో వారు అవమానానికి పాల్పడరం నా కెంతమాత్రం సమ్మతంకాదు. అందువలన వారిని ఉపసంహరించవలసినదిగా అధికారులను నేను కోరదలచినట్లు ప్రజలను హెచ్చరిస్తున్నాను. పోలీసులు, మిలిటరీ నేను ప్రజాసేవకులైవున్నారే గాని, వారు ప్రజలకు యజమానులుకారు. ప్రజలందరు సక్రమంగా మెలగుతారనీ, అందువలన పోలీసులను ఉపసంహరించవలసిన అవసరం వుండదనీ ఆశిస్తున్నాను."

పురకు ఈద్ ఉత్సవాలనుగురించి గాంధీజీ ఇలా అన్నారు: ఏకకాప్రకాలో నేను ఇరవైసంవత్సరాలపాటు మసీదులలో ముస్లింమిత్రులతో పాటు ఈ ఉత్సవంలో పాల్గొనివున్నాను.

ప్రస్తుతం కలకత్తా నగరపౌరులలో వచ్చినట్టి ఉత్సాహం పొంగి పొర్లుతున్నందున, అట్టి సుహృద్భావాన్ని శాశ్వతమొనర్చడానికి ఎల్లరూ కృషి చేయాలని ఆశిస్తున్నాను.

"ఇలా భావాలు పొంగివచ్చేటప్పుడు అందులో పాల్గొనడం చాలా తేలికేకావి, ఆభావాలను స్థిరపరచడానికి నిర్మాణకార్యక్రమం సాగించగల ప్రచారకులను అన్వేషించడం చాలా కష్టతరమైన విషయం. అట్టి కృషి కలకత్తాలో జరగాలనే నా అభిలాష. అలా జరిగినప్పుడు ఇక్కడి కృషి ఫలితం యావద్భారతదేశానికి వర్తింపగలదు. ఈ పనిని గనుక మనం సాధించలేకపోతే మనదేశంలో నేటి స్వాతంత్ర్యం మూన్నాళ్ళముచ్చటగా పరిణమిల్లగలదని హెచ్చరిస్తున్నాను."

## ఇండియా, పాకిస్థాన్ హైకమిషనర్ల ఇష్టాగోష్ఠి

లండన్, ఆగస్టు 16—

లండనులోని ఇండియా హైకమిషనర్ మిస్టర్ వి. కె. కృష్ణమీనన్ నేడు ఉదయం పాకిస్థాన్ హైకమిషనర్ మిస్టర్ హబీబ్ ఇబ్రహీం రహింతుల్లాను అధికారరీత్యా కలిసి ఇష్టాగోష్ఠి జరిపారు.


శ్యామళా స్టార్ వజ్రములు

రిజిష్టర్డ్ నం. 97986



నాగరికములకు అసలైన వజ్రములవలె ప్రకాశించును

వి. పి. పి. ఆర్డర్లు వెంటనే గవనించబడును

ఉత్పత్తిదారులు:

శ్యామళా కెమికల్ డైమండ్ వర్క్సు

ప్రొప్రయిటర్: డి. ఆర్. రంగయ్యర్

నం. 1, పెద్ద సౌరాష్ట్ర వీధి - - తిరుచ్చినాపల్లి






మీకు అత్యంత క్షేమకరమైనది—

అదే BOVRIL!

వేడిగా ఒక కోపు బొవ్రిల్‌ను మీరు తయారుచేసుకుని సేవిస్తే, దాని గుణం మీకే తెలుస్తుంది. అది అలసటను పోగొట్టి శక్తిసామర్థ్యాలను ఒసగుతుంది. బొవ్రిల్ బహు రుచ్యమైనది. దానిలో ఎన్నో సుగుణా లున్నాయి.

అలసినవారికి ఆదర్శ శక్తిప్రదాయిని



అమ్మకం



మావద్ద వివిధ సైజులలో ఫిల్టరు ప్రెస్సులు రెడీగా నున్నవి.

వెలయువారు దిగువ ఎడ్రసుకు వ్రాయకోరెదము:—

ది నేషనల్ యింజనీరింగు వర్క్సు - కాకినాడ

చర్మవ్యాధులచే బాధపడువారు నిరాశచెందవలసిలేదు.

స్టానెక్సీమా చర్మములలోని పొరలలోనికి చొచ్చుకొనిపోయి, బాధను వెంటనే తగ్గిస్తుంది. మచ్చలన్నీ పోతాయి. చర్మసంబంధమైన గాయములను, దద్దురులను, మొటిమలను, బాధలను, ఒరిపిడులను, తామర లేక ఎక్జిమాను మాన్పుటలో స్టానెక్సీమాకు సాటియైన లేపనము లేదు. స్టానెక్సీమా డబ్బి వెల రూ. 1 అ 4 లు.




స్టానెక్సీమా

అత్యుత్తమమైన చర్మలేపనము

స్మిత్‌స్టానిస్ట్రీట్ అండ్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా. శాఖలు అన్ని ముఖ్య పట్టణములలో.

# ఊరూర, వాడవాడ, ఇంటింట స్వాతంత్ర్యోత్సవం

మద్రాసు, ఆగస్టు 15—
చెన్నపురిలోని ఆంధ్రా కాంగ్రెసు కమిటీవారు స్వాతంత్ర్యోత్సవాలను బ్రహ్మాండంగా జరిపారు.

ఆంధ్రా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు కె. వి. రెడ్డిగారు భారత జాతీయ పతాకను మైలాపూర్‌లో ప్రతిష్ఠించారు.

సాయంకాలం ఆంధ్రా కాంగ్రెసు కమిటీవారి ఆధ్వర్యంక్రింద పెద్ద ఊరేగింపు జరిగింది. ఈ ఊరేగింపు వెంబడి రెండు ఏనుగులు, రెండు ఒంటెలను బాగా అలంకరించి ఊరేగించారు. నెహ్రూ, గాంధీజీ, బోసు మొదలగు నాయకుల చిత్రపటాలలో అలంకరింపబడిన బండికి 32 జతల ఎడ్లనుకట్టి వైభవంగా ఊరేగించారు. ఈ ఊరేగింపు కార్పొరేషను స్టేడియంనుంచి బయలుదేరి హైకోర్టు బీచ్ లోని నాగేశ్వరపార్క్ వరకు సాగింది. అచ్చట బహిరంగసభ జరిగింది.

శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు, శ్రీ బులుసు సాంబమూర్తిగారు, శ్రీ కె. వి. రెడ్డిగారు మొదలగు ప్రముఖులు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. రెండు వేల మంది వాలంటీర్లతో, వేలూరునుంచి వచ్చిన 25 మంది ఆంధ్ర కాంగ్రెస్ సేవాదళ ఉద్యోగులు గుఱ్ఱాలమీద ఎక్కి ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. కాలేజీలలోని ఆంధ్రవిద్యార్థులు, లేబర్ యూనియన్ వారు కూడా ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.

ఉదోదయ పబ్లికేషన్సు భవనం మీద సర్ ఎస్. వి. రామమూర్తిగారు జాతీయ జండాను ప్రతిష్ఠిస్తూ ఇలా అన్నారు.

"జాతీయ పతాకమీద ముద్రితమైన చక్రం [illegible] లోకపరిపాలనకు, అశోకుని ధర్మపాలనకు, మహాత్మాగాంధీ సత్య అహింసలకు [illegible]."

## కలకత్తాలో

కలకత్తా, ఆగస్టు 15—
ఈ ఉదయం కలకత్తాలో, ప్రభుత్వభవనం వద్ద (దక్షిణదిశ) పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీ సి. రాజగోపాలాచారి జాతీయపతాక ప్రతిష్ఠాపనోత్సవం జరిపారు. ప్రభుత్వ భవనంపై [illegible]నుంచే జాతీయపతాకం ఎగురుతున్నది.

సైనిక విన్యాసాన్ని పశ్చిమ బెంగాల్ గవర్నర్ [illegible] సందర్శించిన సమ్మతి పతాక ప్రతిష్ఠాపనోత్సవం జరిగింది. ఆ సందర్భంలో 17 తుపాకులు పేల్చబడ్డవి.

వెలుపలి ప్రజలు ఈ ఉత్సవంలో పాల్గొని విజయనాదాలు చేశారు. రాజాజీ ప్రభుత్వ [illegible] మొదటి అంతస్తులో వుండి ప్రజలకు [illegible] సందర్శనమిచ్చారు.

నేడు నగరంలోని వీధులు, బస్సులు, లారీలు, సాధారణంగా ప్రజలతో క్రిక్కిరిసివున్నవి. [illegible]నుంచి ప్రజలు జాతీయ నినాదాలు చేశారు.

ట్రాములు, లారీలు, బస్సులు, ఇండ్లు పతాకాలతో అలంకరింపబడినవి.

కలకత్తా ప్రజానీకంలో అసాధారణంగా నేడు [illegible] పరస్పర మిత్రభావం కన్పడ్డది. హిందూ ముస్లిం సోదరులు కలిసి లారీలలోను బస్సులలోను చేరి జాతీయ నినాదాలు చేస్తూ, హిందూ- ముస్లిం సఖ్యతను అర్థిస్తూ నగర వీధులలో తిరిగారు. బస్సులకు నేడు టిక్కెట్లు లేవు. ట్రాములలోనూ, [illegible] మధ్యాహ్నం 2 గంటలవరకు ట్రాములవల్ల వసూలైన డబ్బు ప్రజోపయోగానికి విరాళంగా యివ్వబడింది.

ప్రభుత్వ భవనాలు, ఇతర భవనాలు విద్యుద్దీపాలతో కన్నుల పండువగా అలంకరించబడినవి. కలకత్తా కార్పొరేషన్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని బ్రహ్మాండమైన కార్యక్రమంతో వైభవోపేతంగా జరిపింది.

నేతాజీ సుభాస్ చంద్రబోస్ గౌరవార్థం "సుభాస్ అర్చన" ఈ ఉత్సవాలలో ఒక విశిష్ట కార్యక్రమంగా జరిగింది.

హేర్ స్ట్రీట్‌నుంచి హరిజన్ రోడ్ వరకువున్న రోడ్డుకు (ప్రస్తుతం డల్‌హౌసీ స్క్వేర్‌వెస్ట్ అని పిలువబడుతున్నది.) నేతాజీ సుభాస్ రోడ్ అని కలకత్తా మేయర్ నేడు క్రొత్తగా నామకరణం చేశారు.

పదవీ స్వీకరణానంతరం సంప్రదాయంగా అసెంబ్లీ చేంబర్‌లో పశ్చిమ బెంగాల్ గవర్నర్ నేడు ఉపన్యసించారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ సభ్యులు, ఇతరులు కూడా విశేషంగా ఈ సభకు హాజరయ్యారు. గ్యాలరీలన్నీ ప్రేక్షకులతో క్రిక్కిరిసిపోయివున్నాయి. రాజాజీ 10 నిమిషాలు ప్రసంగించారు కాని "వందేమాతరం, మహాత్మాకీజై" అనే నినాదాలు మరీ ఎక్కువయి పోవడంవల్ల వుపన్యాసం అంతగా వినిపించలేదు.

ధర్మపరిపాలన సమర్థతతో నిర్వహించడం ప్రభుత్వ లక్ష్యం కావాలనీ, ఒకే వర్గంవారికి లాభించే విధానాలను అవలంబించడం తగదనీ రాజాజీ తన ఉపన్యాసంలో అన్నారు. అయితే దీనికి పూర్వమే ఎంత కష్టనష్టాలకు లోనయినా రాష్ట్రంలో శాంతి, భద్రతలు సమకూర్చడం అత్యవసరమని అన్నారు.

పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా తన నియామకం గురించి రాజాజీ యిలా అన్నారు:

"పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా నేను నియమించబడినాను. అది నాకు కొంత ప్రమాదకరమే కాగలదని భావించినా గీతాప్రబోధం అనుసరించి పశ్చిమ బెంగాల్ ప్రజలకు సేవచేయడానికే ఈ పదవిని అంగీకరించాను."

నేడు జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాలలో విపరీతమైన త్రొక్కిసలాటవల్ల కనీసం 12 మందికి కొద్దిగా గాయాలు తగిలినవి.

## లక్నోలో

లక్నో, ఆగస్టు 15—
ఈ ఉదయం లక్నోలో కౌన్సిల్ హౌస్‌పై జాతీయ పతాకాన్ని యు. పి. ప్రధాని పండిట్ గోవింద వల్లభపంత్ ఎగరవేశారు.

స్వాతంత్ర్యోదయ సందర్భంగా, యు. పి. లో 5 వేలమంది ఖైదీలు విడుదల చేయబడుతున్నారనీ, అలహాబాద్ హైకోర్టువేసినా, [illegible] చీఫ్ కోర్టువేసినా మరణశిక్ష విధింపబడినవారు [illegible] శిక్షనుండి తప్పించబడుతారనీ ఈ సందర్భంలో శ్రీ పంత్ వివరించారు. హిందూ మహాసభ నాయకులు స్వాతంత్ర్యదినోత్సవ ప్రాముఖ్యాన్ని గుర్తించగలరని తాననుకుంటున్నట్లు శ్రీ పంత్ వివరించారు.

పండిట్ పంత్ మహాత్మాగాంధీకి జోహారు అర్పించి జాతీయోద్యమాన్ని [illegible] నడిపినవారు నేడు జాతీయపతాకకు జోహారు అర్పించడం గమనించమని ప్రజలను కోరారు.

## జలంధర్‌లో

జలంధర్, ఆగస్టు 15—
జిల్లాకోర్టుల ఆవరణలో ఈ ఉదయం జలంధర్ డివిజన్ కమీషనర్ పతాక ప్రతిష్ఠాపనోత్సవం జరిపారు.

స్థానిక కాంగ్రెస్ సంఘకార్యాలయంపై అధ్యక్షుడు శ్రీ దర్బారాసింగ్ జాతీయ పతాకను ఎగరవేశారు.

## కాన్పూర్‌లో

కాన్పూర్, ఆగస్టు 15—
ఆగస్టు 14 వ తేదీ అర్ధరాత్రి స్వాతంత్ర్యోదయ సందర్భంగా కాన్పూర్‌లో బాణసంచా కాల్చగా 20 మందికి గాయాలు తగిలినవి. వీరిలో 12 మంది తీవ్రంగా గాయపడినారట.

## తూర్పు బెంగాల్‌లో స్వాతంత్ర్యదినోత్సవం

### శాంతియుతంగా సాగిందని నజీముద్దీన్ ప్రకటన

ఢాకా, ఆగస్టు 16—
ఖ్వాజా నజీముద్దీన్ (తూర్పు బెంగాల్ ప్రధాని) నేడు అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరితో సంభాషిస్తూ, స్వాతంత్ర్య దినోత్సవం తూర్పు బెంగాల్‌లో వివిధప్రదేశాలలో శాంతియుతంగా సాగిందనీ, ఈ సందర్భంలో ఎక్కడా సంఘర్షణలు జరిగినట్లు తనకు వార్త చేరలేదని తెలిపినారు.

## తూర్పు పంజాబ్‌లో ఖైదీల, డిటెన్యూల విడుదల

సిమ్లా, ఆగస్టు 15—
డాక్టర్ గోపీచంద్ భార్గవ (తూర్పు పంజాబ్ ప్రధాని) పంజాబ్ సివిల్ సెక్రెటేరియట్‌లో జాతీయపతాకాన్ని ఎగరవేసిన సందర్భంలో ఉపన్యసిస్తూ మతకల్లోలాల సందర్భంలో బంధింపబడినవారుతప్ప తూర్పుపంజాబ్‌లోని రాజకీయఖైదీలు డిటెన్యూలు అందరూ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో విడుదల చేయబడుతారన్నారు.

న్యాయశాఖామంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ ప్రసంగిస్తూ ప్రజలు విద్వేష ప్రతీకార భావాలను అంతరించుకోవాలని విజ్ఞప్తిచేశారు.

గవర్నర్ చందూలాల్ త్రివేదిగారు గవర్నమెంట్‌హౌస్‌లో జాతీయపతాకాన్ని ఎగరవేశారు.

## మద్రాసులో 6,700 ఖైదీల విడుదల

### స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో

మద్రాసు, ఆగస్టు 17—
మద్రాసు ప్రభుత్వం స్వాతంత్ర్యోత్సవ సందర్భంగా ఇంతవరకు 6,700 ఖైదీలను విడుదల చేసింది. వీరిలో మద్రాసు ప్రజారక్షణచట్టం క్రింద నిర్బంధింపబడిన 209 డెటిన్యూలు కూడా ఉన్నారు.

## కాన్పూర్‌లో 500 మంది డెటిన్యూల విడుదల

కాన్పూరు, ఆగస్టు 16—
యు. పి. ప్రభుత్వం ఆజ్ఞలప్రకారం స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో కాన్పూరు జిల్లా జెయిలునుంచి 500 మంది డెటిన్యూలు విడుదల చేయబడారు.

## అస్సాంలో 702 మంది ఖైదీల విడుదల

షిల్లాంగ్, ఆగస్టు 15—
అస్సాం ప్రభుత్వం ఇంతవరకు 702 ఖైదీలను విడుదల చేసింది. కొందరు ఖైదీల శిక్షను తగ్గించడానికి కూడా ఉత్తర్వులు ఇవ్వబడ్డవి.

## సి. పి. లో ఖైదీల విడుదల

నాగపూర్, ఆగస్టు 16—
స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో సి. పి. లోని అనేక జెయిళ్ళనుంచి దాదాపు 18,000 మంది ఖైదీలు విడుదలచేయబడినారు. నాగపూర్ సెంట్రల్‌జెయిల్‌నుండి విడుదలచేయబడిన 475 మంది ఖైదీలుకూడా పై సంఖ్యలో చేరివున్నారు.

## బొజల్‌గేట్ హత్యకేసు ఖైదీలు

### విడుదల చేయడానికి రణ్‌పూర్‌రాజా నిర్ణయం

కటక్, ఆగస్టు 16—
స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా నిన్న రణ్‌పూర్‌లో జరిగిన బహిరంగ సభలో రణ్‌పూర్ రాజా ప్రసంగిస్తూ బొజల్‌గేట్ హత్యకేసు ఖైదీలను విడుదల చేయడానికి నిర్ణయించినట్లు తెలియజేశారు.

## అలీపూర్‌లో

అలీపూర్, ఆగస్టు 15—
నగర కాంగ్రెస్ సంఘ కార్యాలయంనుంచి తెల్లవారుజామున జాతీయ నినాదాలు చేస్తూ ఊరేగింపు బయలుదేరాయి. [illegible] పాల్గొన్నారు. [illegible] పతాక ప్రతిష్ఠాపనోత్సవం జరిగింది.

## పూనాలో

పూనా, ఆగస్టు 15—
పూనా కోర్టు హెడ్ క్వార్టర్స్ గ్రౌండ్‌లో

(మిగతా 6 వ పేజీలో)

(స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో మద్రాసులో రిప్పన్ బిల్డింగ్స్ దీపాలంకారం త్రివర్ణపతాకచ్ఛాయలను స్ఫురింపజేస్తూ, అనేక లక్షలమంది పౌరులను ఆకర్షించింది. విద్యుద్దీపాలతో అమర్చబడిన అశోకచక్రాన్ని చిత్రం కిందిభాగంలో గుర్తించవచ్చు.)

# ప్రపంచానికే పర్వదినం

## జాతీయ స్వాతంత్ర్యాన్ని పొందిన భారతదేశానికి షారియర్, డీవెలరాల అభినందన సందేశాలు

న్యూయార్క్, ఆగస్టు 16—
"అంతర్జాతీయాభ్యుదయానికి తోడ్పడుతూ, ఆసియాప్రజల దాస్య విమోచనలో ఇండియా మహోజ్వల పాత్రను నిర్వహించగలదు." అని మాజీ ఇండొనేసియన్ రిపబ్లిక్ ప్రధానమంత్రి డాక్టర్ షారియర్ ఇండియా స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఉపన్యసిస్తూ అన్నారు.

"ఇండియా స్వాతంత్ర్యం సంపాదించిన ఈ తరుణం భారతీయులు మాత్రమేకాక ప్రపంచమంతా ఆనందించవలసిన సమయం" అనికూడా ఆయన అన్నారు.

## పండిట్ నెహ్రూకు మిస్టర్ డీవెలరా సందేశం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 13—
భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఐర్లండ్ ప్రధాని మిస్టర్ డీవెలరా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు కింది విధంగా సందేశం పంపించారు:

"ఈ మహత్తర ముహూర్తంలో మీకు, మీ సహచరులకు ఐరిష్ ప్రభుత్వం తరపున హృదయపూర్వక అభినందనలు తెల్పుతున్నాను. స్వతంత్ర భారతాన్ని ఐర్లెండ్ అభినందిస్తున్నది. భారతదేశంతోపాటు తనుకూడా ఈ శుభసమయంలో ఆనందిస్తున్నది. తాము పొందిన స్వాతంత్ర్యంతో, తమ ఆశయాలన్నిటినీ నెరవేర్చుకొని, ప్రపంచంలో తమ సముచిత పాత్రను వహించగలరని ఆశిస్తున్నది. భారతదేశ పురాతన సంస్కృతివల్ల నేమి, చిరకాలంనుంచి మీరు పడిన కష్టాలవల్లనేమి మానవజాతికి భాగ్యవిధాతలు కావడానికి మీరు తగిపోయారు. భారత ప్రజలను భగవానుడు, మేరీ కన్య ఆశీర్వదించుగాక."

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, మిస్టర్ డీవెలరాకు కింది విధంగా సమాధాన మిచ్చారు:

"స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో మాకు అభినందనాలు తెల్పినందుకు, మీకు, మీ ప్రభుత్వానికి నా సహచరుల తరపున, నా తరపున ధన్యవాదాలు అర్పిస్తున్నాను. మాకు సిద్ధించిన స్వాతంత్ర్యంవల్ల, ఆర్థిక, సాంఘిక లక్ష్యాలవైపుకు యిప్పుడే మా ప్రయాణం ఆరంభమైంది. అంతరంగికంగా దేశాన్ని సౌభాగ్యవంతం చేయడానికి, ప్రపంచంలో శాంతి సంస్థాపన జరపడానికి మేము శాయశక్తులా కృషిచేస్తాము. సహనంద్వారా, సౌభ్రాతృత్వంద్వారా మానవజాతి పురోభివృద్ధి చెందేటట్లు చేయడానికి, గతంలోవలెనే భవిష్యత్తులో కూడా మేము పాటుపడుతాము."

## మిస్టర్ అసఫాలీ సందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 17—
స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో అమెరికాలోని ఇండియా రాయబారి మిస్టర్ అసఫాలీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు కింది విధంగా సందేశం పంపించారు:

"అనేక సంవత్సరాలుగా అష్టకష్టాలుపడి, ఎన్నో పోరాటాలు సాగించిన తర్వాత, తమ మాతృభూమి తిరిగి స్వాతంత్ర్యం పొందిన ఈ చారిత్రాత్మక శుభ ముహూర్తంలో అమెరికాలోని భారతీయులందరు అమందానందం చెందుతున్నారు.

[illegible]

[illegible] పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ [illegible] వేల [illegible] విరాళంగా యిచ్చారు.

# ఇండియాకు స్వాతంత్ర్య ప్రదానం

## బ్రిటన్ రాజకీయ విజ్ఞతకు అపూర్వతార్కాణం

### స్వతంత్ర భారత పతాక ప్రతిష్ఠిస్తూ మిస్టర్ అసఫాలీ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 15—
"భారత స్వాతంత్ర్య ప్రకటన గ్రేట్ బ్రిటన్ చరిత్రలో అత్యంత ప్రధానమైన సంఘటనగా పరిగణించబడవచ్చు"నని నేడు భారత రాయబార కార్యాలయ భవనంపై భారత జాతీయపతాకాన్ని ఎగురవేస్తూ భారత రాయబారి అసఫాలీ అన్నారు.

ఫిలిప్పీన్స్ స్వాతంత్ర్యాన్ని గుర్తించడం ద్వారా అమెరికా ముందు దారితీసినప్పటికీ, ఇంపీరియలిస్టు రాజ్యంగా పేరుపొందిన బ్రిటన్ తన సామ్రాజ్యంలో నాలుగింట మూడువంతులున్న ఇండియాకు స్వాతంత్ర్య మివ్వడం రాజకీయ విజ్ఞతకు అపూర్వ తార్కాణమని మిస్టర్ అసఫాలీ అన్నారు.

ఇండియాలో ప్రదీపించిన నవ్యస్వాతంత్ర్య జ్యోతికి తగినట్లే ఆదర్శప్రాయుడైన గాంధీజీ నాయకత్వం లభించిందని ఆయన ఆధ్యాత్మిక శక్తి సంపద కోటానుకోట్ల ప్రజల హృదయాలలో ఆత్మవిశ్వాసం రేకెత్తిందని, ఆ ఆధ్యాత్మిక శక్తి నిరాయుధులైన భారత ప్రజలను మహాశక్తివంతమైన విప్లవసైన్యంగా మార్చిందనీ కూడా మిస్టర్ అసఫాలీ అన్నారు.

# "రాష్ట్రం పురోభివృద్ధే పరమలక్ష్యం"

## పశ్చిమ బెంగాల్ గవర్నర్ రాజాజీ అభిభాషణ

కలకత్తా, ఆగస్టు 17—
"కలకత్తాలో స్వాతంత్ర్య దినోత్సవంనాడు హిందూ ముస్లిం మైత్రి పునరుద్ధరింపబడడం గొప్ప విశేష"మన్ని పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు నేడు ఉదయం కలకత్తా ప్రభుత్వభవనంవద్ద జరిగిన సభలో మాట్లాడుతూ అన్నారు. ఆయన యింకా ఇలా అన్నారు:

"ఇలాంటిరోజు ఎప్పుడు వస్తుందా అని నేను ఆతురపడుతుంటిని. భగవంతుడు తన సంతతిని కూడగట్టగలిగినందుకు ఆయనకు కృతజ్ఞత తెలుపుతున్నాను.

"ఇప్పుడు స్వాతంత్ర్యం వచ్చినందున, మనం మన శక్తిని అనవసర విభేదాలతో వృధాచేసుకొనకుండా ఉంచవలెనని కోరుతున్నాను. ఇక మీద శక్తినంతను నిర్మాణ కార్యక్రమానుసరణకు వినియోగించాలి. అవిధంగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పరచాలి.

"మీరు [illegible] మహాత్మాజీమాటలు విని వుంటారు. ఆయన [illegible] అనుసరించాలి. [illegible]

[illegible]

ప్రధానమంత్రి [illegible]

[illegible] ఆగస్టు [illegible]—
[illegible] ఇండియా, పాకిస్తాన్ [illegible] [illegible], సింగపూర్‌లలో కూడా స్వాతంత్ర్యోత్సవాలు జరిగినవి.

# ఇండియా దినదినాభివృద్ధి

## చూడ్డానికి ఇంకా తానిక్కడ వుండడం తన భాగ్యమని లార్డ్ మౌంట్‌బాటెన్

బొంబాయి, ఆగస్టు 17—
"దైవ నిశ్చయానికి తలవొగ్గి భారతదేశ విభజనకు అంగీకరించక తప్పిందికాదు. కడకు ఇదే దేశసమైక్యతకు దారితీయగల"దని బొంబాయి ప్రధాని మిస్టర్ బి. జి. ఖేర్ ఆదివారంనాడు రాత్రి తాజ్‌మహల్ హోటల్‌లో ప్రసంగిస్తూ వివరించాడు. బొంబాయి ప్రధాని, ఆయనభార్య ఆదివారంనాడు రాత్రి తాజ్‌మహల్ హోటల్‌లో గవర్నర్-జనరల్ మౌంట్‌బాటెన్‌కు లేడీ మౌంట్‌బాటెన్‌కు విందు చేశారు. ఈ విందుకు 500 మంది అతిథులు హాజరయారు. అతిథుల కోరికపై ఆయన ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నారు:

"ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాలు పరస్పరం పరిస్థితులను చక్కగా అర్థంచేసుకుంటూ అన్యోన్యంగా వుంటాయనీ, ప్రస్తుతం ఈ రెండు భాగాలు విడిపోయివున్నప్పటికీ ఇవి అనతికాలంలోనే కలసిపోయి ఏకరాజ్యం కాగలవనీ విశ్వసిస్తున్నాను. మన గవర్నర్ - జనరల్ తోడ్పాటుతో స్వతంత్ర ఇండియా తన ఉజ్జ్వల భవిష్యత్తును కరతలామలకం చేసుకుని తీరుతుంది."

ప్రధానికి సమాధానమిస్తూ గవర్నర్- జనరల్ ఇలా అన్నారు:

"మీ భవితవ్యం ఇప్పుడు మీ హస్తగతం చెయ్యబడింది; మీకు ముందు మహోజ్జ్వల భవిష్యత్తువున్నది. 30 కోట్లమంది కార్యోత్సాహులైన ప్రజలు మీకు అండగా నిలిచివున్నారు. వారి కృషితో మీజాతి ఉత్కృష్టస్థితిని పొంది తీరుతుంది. మీ నూతన రాజ్యవ్యవస్థ దినదినాభివృద్ధి పొందే యీ సమయంలో నేను మరికొంతకాలం ఇక్కడే వుండడం నా భాగ్యమని భావిస్తున్నాను."

# హిందూ ముస్లిం సఖ్యం

## భోపాల్‌నవాబ్ ఆశయం

భోపాల్, ఆగస్టు 16—
భోపాల్‌నవాబ్ రాజ్యపరిత్యాగం చేస్తారనే వార్త వ్యాపించినందువల్లఆయన తన అభిప్రాయం మార్చుకోవలసిందిగాకోరుతూ ఈవారం భోపాల్‌లో ఎన్నో సభలు జరిపి విజ్ఞప్తులు చేశారు. నేడు విమానంలో ఆయన ఢిల్లీనుంచి రాగానే ప్రజలు చుట్టుముట్టి అభివందన నినాదాలు చేశారు.

ఆయన తన సౌధంవద్ద గుమిగూడిన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ, ఈ యుగసంధి సమయంలో తాను తన ప్రజలను వీడిపోననీ, తనకు హిందూ, ముస్లిం పౌరులందరు సమానులేననీ, తన సంస్థానంలో మతసఖ్యం ప్రవర్ధం చేయడమే తన ఆశయమని చెప్పారు.

కరాచీ, ఆగస్టు 16—
ఈజిప్షియన్ ప్రభుత్వం పాకిస్తాన్ ప్రభుత్వాన్ని గుర్తించి, కరాచీలో తన ప్రతినిధిని నియమించడానికి అంగీకరించిందని నేడు పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది.

(7 వ కాలం తరువాయి)

లక్ష్యాన్ని చేరుకోగలం. అనేక చిక్కులతో నిండిన మార్గంమీదుగా గమ్యస్థానానికి మనలను గొనివచ్చిన నాయకులు మనకోసే [illegible] మన [illegible] అహింస [illegible] మార్గాన్నే, [illegible] నిజమైన [illegible]

[illegible]

"[illegible] పొందడం [illegible] పరాక్రమంలో [illegible] అయినను భావించి పూజింతాం."

# "గురుతర భావి కర్తవ్యాలు"

## నేటి స్వాతంత్ర్య జ్యోతులు రేపు నిరుపేదల కుటీరాలలో ఆశాజ్యోతులు, ఆనందజ్యోతులు కావాలని రాజకుమారి అమృత్‌కౌర్ ఉద్బోధ

న్యూ ఢిల్లీ, ఆగస్టు 18—
"రాజ్యాధికారం అప్పగింత" అనే మాటలలో గర్భితమైవున్న అర్థం ఆ అధికారాన్ని వాస్తవంగా స్వీకరించినవారికేగాక దేశంలోని ప్రతివ్యక్తికీ కూడా వర్తిస్తుంది. నేటినుంచి మనపాలకులు ప్రజలచే ఎన్నుకోబడి, వారి ఆదేశానుసారంగా వ్యవహరించి, వారి అభ్యున్నతికోసమే జీవితాలనంకితం చేయదగు స్త్రీ పురుషులే కాగలరు" అని కేంద్ర ప్రభుత్వంలో క్రొత్తగా ఆరోగ్యశాఖా సభ్యురాలుగా నియమించబడిన శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ నేడు ఆలిండియా రేడియోలో ఒక ప్రసంగాన్ని బ్రాడ్‌కాస్ట్ చేస్తూ అన్నది.

భావికాలంలో ఎదుర్కొనవలసివున్న గురుతర బాధ్యతలనుగురించి చర్చిస్తూ ఆమె ఇలాఅన్నది:

"ఏ రంగంలోనైనా పురోభివృద్ధికి ఒక క్రమబద్ధ కార్యక్రమాన్ని నిర్ణయించి, అనుసరింత దానికి వీలులేకుండా అభ్యంతరం కలిగిస్తున్న ఆంతరంగిక కల్లోలాలను, దౌర్జన్యాన్ని రూపుమాపడం మన ప్రప్రథమ కర్తవ్యమని నిశ్చయంగా చెప్పవచ్చు.

"మన కార్యసాధనకు విస్తృతావకాశాలుగల దేశమిది. దీనికినైసర్గికమైనసరిహద్దులుఅడ్డురావు. ఇండియన్ యూనియన్‌లో వున్నా, పాకిస్థాన్‌లో వున్నా, ఒకరు బెంగాలీయైనా, మరొకరు పంజాబీ అయినా ఒకే ఒక భాష మాట్లాడుకోగలరు.

"మన అవసరాలు విభిన్నమైనవి కావు, హృదయాలు సౌహార్దంతోనిండి, ద్వేషమాత్సర్య విరహితమైనపుడు ప్రపంచంలోని ప్రజలకు భాషాభేదంతో నిమిత్తం వుండబోదు.

"మన కొత్త రాజ్యాంగ విధానంలో జాతి మత వర్గ విచక్షణలు, ధనిక పేద వర్గాల విభేదం పూర్తిగా తొలగించబడ్డవి. సంఘవ్యవస్థనే కలుషితంచేసిన ఈ అనర్థాలు పేరుమట్టుకేగాక ఆచరణలోకూడా పూర్తిగా నిర్మూలించబడగలవు.

"ఉభయ డొమినియనులు కవలలవలె అవిభాజ్యంగా, సమష్టిగా అత్యంతమైన సౌహార్దంతో కృషిచేసి, నైసర్గిక సమైక్యతకుకూడా దోహదమివ్వగలవు.

### ఆర్థికవ్యవస్థ పునర్నిర్మాణం

"ఇక ఉత్పత్తికి, చెందిన సమస్యలను, ప్రజల జీవిత ప్రమాణాన్ని హెచ్చించి, క్రమంగా ఆర్థిక వ్యవస్థకు విశిష్టతను,సుస్థిరతను సమకూర్చవలసిన సమస్యలనుకూడా మనం ఎదుర్కొనవలసి వుంది. ఉత్పత్తికి, ఆర్థిక స్వాస్థ్యానికి అవినాభావ సంబంధం కద్దు.

"ఆ పైన ఆరోగ్యం, విద్య సమస్య లున్నవి. ఇవి కూడా ఒకదానిపై ఒకటి ఆధారపడేవే జాతీయ పునరుజ్జీవనకు ఇవికూడా ముఖ్యమైనవే.

"ఇటువంటి విశాల భూఖండంలో తినతిండి, కట్టగుడ్డ కరువు కావడంకంటె విచారకరమైన విషయం మరొకటి లేదు.

### గ్రామసీమలపట్ల అలక్ష్యం

"నగరాల, పట్టణాల సౌభాగ్యం పట్లనేగాని దేశానికి ప్రాణాధార మనదగిన గ్రామాలపట్ల అలక్ష్యం వహించబడుతున్నది. మారుమూల గ్రామాలలోకూడా మన స్వాతంత్ర్య శంఖారావం వినిపించని పక్షంలో అది కేవల నిష్ప్రయోజకమే కాగలదు.

"దేశంలోని దారిద్ర్య వైశాల్యాజ్ఞానతిమిరాలను మనం నేడు వెలిగించిన రాజకీయ స్వాతంత్ర్య దివ్యజ్యోతి చీల్చి, ప్రజానీకంలో ఆనందోత్సాహాలను ఆశాభ్యుదయాలను రేకెత్తించలేని పక్షంలో—మనకృషి యావత్తు విఫలమే కాగలదు.

"రాజ్యాధికార స్వీకరణ ఇండియన్ యూనియన్‌లోని నగరప్రజలలో గ్రామీణులపట్ల సేవాసక్తిని ప్రోద్బలంచేయలేకపోయినపక్షంలో గ్రామప్రజలకు స్వాతంత్ర్య సంసిద్ధిలోని అంతర్యమే బోధపడదు.

"కాగా మనం నేడు నూతనంగా అవతరించిన ఇండియన్ యూనియన్ సంసేవనకే మన జీవితాలను ఈ చారిత్రక దినాన అంకితంచెయ్యడం సముచితం. సాంఘిక ప్రతికూలశక్తులను తొలగించడం సమంజసం. నైతికంగా ఒక ఉన్నత ప్రమాణాన్ని నిర్ణయించుకొని, విశుద్ధజీవితాలను ఇక గడపుదాం.

దేశం విభాజ్యమైపోయిందనేచింతగాని, సంపూర్ణ స్వరాజ్యం చేకూరలేదు అన్నచింతగాని భావిపట్ల మనకుగల అచంచలవిశ్వాసాన్ని తగ్గింతకుండా ధైర్యం వహిద్దాం. పూర్ణస్వరాజ్య ప్రాప్తి కాలేదనే విషయాన్ని మనం పరాజయంగా భావించరాదు.

### సమైక్యతకై అమోఘ కృషి

"దేశ సమైక్యతకోసం మనం అతివినయంతో మొక్కవోని ధైర్య విశ్వాసాలతో కృషి చేద్దాం. మన ప్రాచీనవిజ్ఞాన సంస్కృతులకు కట్టుబడే పక్షంలో ప్రపంచశాంతి స్థాపనకు తప్పక కృషిచెయ్యగలం.

"సేవా ధర్మంలోనే విశిష్ట స్వాతంత్ర్యం కలదని గుర్తించినపుడే మనం చిరంతనాభిలషిత

(మిగతా 6 వ కాలంలో)






1 వ పేజీ తరువాయి

# భారత స్వాతంత్ర్యోత్సవం

మిలిటరీ విన్యాసం జరిగింది. భారత సైనికులు, నావికాదళం, విమానదళంవారు, పోలీసులు ఈ విన్యాసంలో పాల్గొన్నారు. ఐ ఎ సి. రిపేర్ సర్వీసెస్‌కు చెందిన భవనంపై మిస్టర్ ఎ. ఖాన్ (బొంబాయి లెజిస్లేటివ్ అసెంబ్లీ ముస్లింలీగ్ పార్టీ నాయకుడు) జాతీయపతాకను ఎగరవేశారు.

### జబల్‌పూర్‌లో

జబల్‌పూర్, ఆగస్టు 15—

జబల్‌పూర్ ప్రజలు అత్యధిక ఆనందోత్సాహంలతో స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరిపారు. ఈ వుదయం జబల్‌పూర్ సెంట్రల్ జెయిలునుంచి దాదాపు 8 వేలమంది ఖైదీలు విడుదల చేయబడినారు.

### ఝాన్సీలో

ఝాన్సీ, ఆగస్టు 16—

ఆగస్టు 15-16 అర్ధరాత్రి దేవాలయాలు, మసీదులు, చర్చీలలో దైవ ప్రార్థనలు జరిపి ఝాన్సీ ప్రజలు స్వాతంత్ర్యదినోత్సవాలను ప్రారంభించారు.

ఫోర్టులో మిలిటరీవారు జాతీయ పతాకను ప్రతిష్ఠించారు.

అంగళ్ళు, భవనాలు, షాపులు, మార్కెట్టులు త్రివర్ణ పతాకాలతోటి, తోరణాలతోటి చిత్రవిచిత్రంగా అలంకరించబడినవి.

### హిందూ-ముస్లిం సఖ్యతకు మిస్టర్ డాల్మియా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 16—

కశ్మీరుగేట్‌వద్ద నిన్న జాతీయ పతాకను ఎగరవేస్తూ ఆ పతాక భారతీయుల ఆశయసంసిద్ధి చిహ్నమని సేట్ రామకృష్ణ డాల్మియా అన్నారు. మహాత్మాగాంధీకి జోహారులర్పించి, మానవజాతి పునరుద్ధరణ కర్మాగ కాంచడానికి ఆయన చిరకాలం జీవించాలని అన్నారు.

హిందువులు ముస్లిములు త్యాగశీలురు కావాలని మతసైక్య సిద్ధాన్ని పొరపాట్లెంచడానికి వారు విశేషంగా కృషిచేయాలని సేట్ డాల్మియా విజ్ఞప్తి చేశారు.

### సి. పి. గవర్నర్‌చే పతాకప్రతిష్ఠ

నాగపూర్, ఆగస్టు 16—

సి. పి. బేరార్ గవర్నర్ శ్రీ మంగళ్‌దాస్ పక్వాసా నేడు స్వతంత్రభారతావతరణాన్ని సూచించే త్రివర్ణపతాకాన్ని ప్రతిష్ఠించారు. ఆ సందర్భంలో సైనిక, పోలీసుల విన్యాసాలు జరిగాయి. శ్రీ పక్వాసా సైనికవందనం స్వీకరించారు.

### ఎల్లిచ్‌పూర్‌లో

ఎల్లిచ్‌పూర్ (బేరార్) స్వాతంత్ర్యదినోత్సవం నాడు జాతీయపతాకలతోను, తక్కిన అలంకారాలతోను ఎంతో ముచ్చటగా కనిపించింది.

### గౌహతిలో

అస్సాం రాష్ట్రీకాంగ్రెస్ సంఘాధ్యక్షుడు [illegible] స్వాతంత్ర్యదినోత్సవంలో పతాకాన్ని ఎగురవేశారు. సాయుధ పోలీసుల విన్యాసాలు జరిగాయి. డెప్యూటీకమిషనర్ పోలీస్ వందనాన్ని గ్రహించారు.

## ఆంధ్రదేశంలో స్వాతంత్ర్యోత్సవాలు

### జయపురంలో సిస్తు రివిషన్లు

జయపురం, ఆగస్టు 16—

నిన్న జయపురం (ఒరిస్సా) మహారాజాగారి అధ్యక్షాన స్వాతంత్ర్యోత్సవం జయప్రదంగా అత్యుత్సాహంతో జరుపబడింది. జయపురం యువరాజాగారు పతాకప్రతిష్ఠ చేశారు. రఘునాథ దేవాలయంలో ప్రార్థనలు జరిగినవి. మహారాజా గారు 50 వేలు శిస్తు రిమిషన్ యిచ్చారు.

ఆంధ్రకాంగ్రెస్ సంఘంవారు ఉత్సవాలు. పతాక స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో జరిపారు. ఇందు ఆస్తికులు, ఓద్రులు, ముస్లిములు పాల్గొన్నారు.

నౌపాడా ఉప్పు ఫ్యాక్టరీలోను, విజయనగరం, పాలకొండ, పేరూరు, అమలాపురం గ్రామాల

1947 సర్వజిత్‌నామ సంవత్సర
నిజశ్రావణ శుద్ధ తదియ
మంగళవారం ఆగస్టు 19-వ తేదీ
తదియ రాత్రి 11-28 గంటలవరకు
ఉత్తర నక్షత్రం పగలు 2-51 గంటలవరకు
వర్జ్యం: రాత్రి 11-0 నుంచి 12-34 గంటలవరకు

లోను 15 వ తేదీ స్వాతంత్ర్యోత్సవాలు, పతాకారోహణ జరిగినట్లు తంతివార్తలు వచ్చినవి.

### బంగినిపల్లిలో ఊరేగింపుపై అధికారుల నిషేధం

బంగినిపల్లి, ఆగస్టు 16—

15 వ తేదీని బంగినిపల్లి సంస్థాన కాంగ్రెస్ వారు గాంధీజీ, తదితర కాంగ్రెస్ నాయకుల పటాలతో జాతీయపతాకాలతో ఊరేగింపుజరిపారు. మేజిస్ట్రేటు ఊరేగింపు జరగకూడదని ఉత్తరువు చేసి, ఎక్కడివారిని అక్కడికి పోవలసిందని చెప్పారు.

కాని, వారు వెళ్ళిపోవడానికి నిరాకరించి రోడ్డు మీదనే కూర్చున్నారు. శ్రీ వెంకట సుబ్బయ్య, నారాయణరావు, జె. సత్యనారాయణ, రామసుబ్బారెడ్డిగార్లు, 70 మంది వాలంటీర్లు ఈ వూరేగింపులో పాల్గొన్నారు. సబ్ ఇన్స్‌పెక్టరు, పోలీసు కాన్‌స్టేబిల్స్ వారికి చుట్టుముట్టారు.

### నౌపాడలో

టెక్కలితాలూకా రైతుకూలీలు నౌపాడా రైతుకూలీలు సుమారు 5,000 మంది సర్దార్ బి. ఎమ్. రెడ్డిగారి నాయకత్వాన నౌపాడలో సమావేశమైనారు. ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ పి. ఎన్. రెడ్డిగారు వారికి ఘనస్వాగతమిచ్చారు. నౌపాడలోని వివిధసంఘాలవారు ఊరేగింపు జరిపారు. సర్దార్ బి. ఎమ్. రెడ్డిగారు పతాకోత్సవం జరిపారు.

ఇప్పుడు భారతీయులకుసిద్ధించినది స్వాతంత్ర్యం కాక స్వరాజ్యమేనని కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్య స్థాపనకై ప్రతిరైతు, కూలీ కృషిచెయ్యాలని ఆర్థిక స్వాతంత్ర్యం లేని రాజ్యాధికారం నేతిబీరకాయవంటిదని సర్దార్ బి. ఎమ్. రెడ్డిగారు చెప్పారు.

### మదనపల్లిలో

మదనపల్లి, ఆగస్టు 16—

మదనపల్లిలో స్వాతంత్ర్య దినోత్సవం అద్భుతంగా జరిగింది. సనాతనమైన శ్రీ వేంకటరమణ స్వామివారి ఆలయంలో నేడు హరిజనులు ప్రవేశించడానికి ధర్మకర్తలు అనుమతించారు.

సుమారు 50 సంవత్సరాలు 14 తేదీ రాత్రినుంచి యెడతెగని కార్యకలాపాలతోను, వేడుకలతోను పాల్గొన్నారు. జాతి, మత, వివక్షత లేకుండా అందరూ సభలలో పతాకవందనోత్సవాలలోనూ పాల్గొని ఆనందించారు.

విద్యార్థులు, ఉపాధ్యాయులు అత్యధికోత్సాహంలో స్వాతంత్ర్య సందేశాన్ని ప్రకాశనానికి అందజేశారు.

మదనపల్లి గ్రామసీమలలోనివారు గాంధి రాజ్యం వచ్చిందని, ఇకముందు రామరాజ్యం వస్తుందని కలలుగంటున్నారని వార్తలు వస్తున్నవి.

సాయంకాలం శ్రీ టి. జి. గుప్తాగారి అధ్యక్షతను పెద్ద బహిరంగసభ జరిగింది. స్వాతంత్ర్య సమపార్జనకు పాటుబడ్డ వీరులను గురించి స్వాతంత్ర్య పోరాటాన్ని గురించి వక్తలు ఉపన్యసించారు.

శ్రీ టి. కన్నయ్యగారి యాజమాన్యాన హిందీ ప్రేమి మండలి నేడు స్థాపింపబడింది.

"స్వతంత్ర పార్కు" ఒకటి ప్రజోపయోగానికి యీవేళ ప్రారంభింపబడింది.

### నర్సరావుపేటలో మునిసిపల్ ఎన్నికలు

నర్సరావుపేట, ఆగస్టు 12—

నర్సరావుపేట మునిసిపల్ కౌన్సిల్ ఎన్నికలు (18 స్థానాలు) దిగువ కార్యక్రమం ప్రకారం జరుగుతవి:

నామినేషన్లు ఈనెల 25, 26, 27 తేదీలలో స్వీకరింపబడుతవి. 28 వ తేదీలో వాటి పరిశీలన జరుగుతుంది. అప్పీలు లేనిపక్షంలో నామినేషన్ల జాబితా సెప్టెంబరు 8 వ తేదీని, అప్పీలుజరిగే పక్షంలో 9 వ తేదీని ప్రచురింపబడుతుంది. పోలింగు సెప్టెంబరు 29 వ తేదీని జరుగుతుంది. సెప్టెంబర్ 30వ తేదీని వోట్లు లెక్కపెట్టబడుతవి.

### జెనీవా ఆహార వ్యావసాయిక మహాసభ ప్రతినిధి

కంభం, ఆగస్టు 16—

అఖిలభారత గ్రామీణ ప్రజల సమాఖ్యకార్య వర్గసభ్యుడు, ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగారు, ఇండియా ప్రభుత్వంవారు జెనీవాలో జరగనున్న అంతర్జాతీయ ఆహార, వ్యావసాయికమహాసభకు ప్రతినిధిగా నామినేటు చెయ్యబడ్డారు.

శ్రీ బాలిరెడ్డిగారు ఈ నెల 30 వ తేదీని బొంబాయినుంచి విమానంలో జెనీవాకు బయలుదేరి వెళుతారు.



(ఆర్కాట్‌లో స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో తీసిన ఛాయా చిత్రం. క్లయివ్ ప్రభువు 1751 లో ఆర్కాట్‌ను ముట్టడించాడు. ఆతడు ఆ నగరంలో ప్రవేశించిన ఢిల్లీగేట్‌పటంలో కనిపించేదే. ఈ ఢిల్లీగేట్ మీదనే ఆగస్టు 15 వతేదీని మిస్టర్ ఎస్. కాదర్ షెరీఫ్ సాహిబ్ జాతీయపతాకాన్ని ఎగరవేశారు.)

# "జై హింద్": స్వతంత్ర భారతజాతికి విదేశ రాయబారుల జోహారులు

న్యూఢిల్లీ, ఆగస్టు 17—

మన దేశంలో అమెరికారాయబారి డాక్టర్ హెన్రీ గ్రాడీ నేటిరాత్రి ఆల్ ఇండియా రేడియోలో ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"ఒక మహనీయజాతిచరిత్రలో ఇది ఒక మహత్తర ఘట్టం: మీ దేశాన్ని, మీ సంస్కృతిని, మీ జీవిత విధానాన్ని మీరే తీర్చిదిద్దుకోవాలని ఇంతకాలం మీరు కన్నకలలు, మీ మనస్సులలోని ఆశయాలు నేడు ఫలించాయి. మీరు నేడు పొందిన ఈ స్వాతంత్ర్యాన్ని మీరు హృదయపూర్వకంగా కాంక్షించి వుండకపోయినట్లయితే దీనికి మీరు అర్హులు కారు.

"మీ భవిష్యాన్ని మీరే నిర్ణయించుకోవాలని మీరు సాగించిన స్వాతంత్ర్యోద్యమాన్ని అమెరికా ప్రజలు ఆదినుంచి సానుభూతితో అర్థంచేసుకుంటూ అత్యంత అనురక్తితో గమనిస్తూనేవున్నారు. అందుచేతనే నేడు మేము మీతో సమానంగా మీ ఆనందోత్సవాలలో హృదయపూర్వకంగా పాల్గొంటున్నాము. వెనక మీరు కష్టాలు అనుభవించినప్పుడు నేడు మీరు ఆనందోత్సవాలను చేసుకుంటున్నప్పుడు కూడా మేము మీకు సర్వదా మిత్రులమే. మేము 171 సంవత్సరాలక్రిందట స్వాతంత్ర్యం సంపాదించుకొన్నప్పటికీ మా మిత్రులను మేమెన్నడూ విస్మరించలేదు. నేటికీ వారు మాకు మిత్రులే. మనుష్యులమధ్య, జాతులమధ్య స్నేహమంటే అలావుంటుంది. అనేకశతాబ్దాలవరకు మీరు ప్రతి సంవత్సరం ఈ మహత్తర సంఘటన జ్ఞాపకార్థం ఆగస్టు 15 వ తేదీని ఉత్సవాలుచేసుకుంటారని, ప్రతిసంవత్సరంకూడా యీ వార్షికోత్సవాలనుమీరు ఇంతటి ఆనందోత్సాహాలతోను జరుపుకొంటారని ఆశిస్తున్నాము. మీరు ఆనందోత్సవాలను జరుపుకొనే సమయంలో మేము కూడా వాటిలో మీతో సమానంగా అమితోత్సాహంతో పాల్గొంటామని స్పష్టం చేస్తున్నాను. ఇండియాను భగవంతుడు ఆశీర్వదించు గాక."

### ప్రపంచ రాజ్యాలమధ్య ఇతోధిక సౌహిత్యం

#### ఇండియా తీసుకురాగలదని నెదర్లండ్స్ రాయబారివిశ్వాసం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 17—

ఇండియాలో నెదర్లండ్స్ రాయబారి ఎమ్. ఆల్బార్డ్ లాంపింగ్ నేటిరాత్రి ఆల్ ఇండియా రేడియోలో ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"నెదర్లెండ్స్, ఇండియాలమధ్య ఇతోధిక సుహృద్భావ పూర్వ సంబంధబాంధవ్యాలను సాధించడానికి నేను శక్తివంచన లేకుండా పాటుపడదల్చుకొన్నాను. ఇదే నా విధ్యుక్తధర్మం."

"అంతర్జాతీయ వ్యవహారాలలో అపూర్వ సామరస్యాన్ని తీసుకువచ్చి, ప్రపంచ శాంతిని కాపాడడానికి ఇండియా కృషిచెయ్యవలసివున్నది. ఇంత పెద్ద జనసంఖ్య గల దేశమే అట్టి గురుతర బాధ్యతను నిర్వహించ గలుగుతుందనడానికేమీ సందేహంలేదు.

"ప్రపంచంలోని వివిధభాగాలమధ్య ఇతోధిక సౌహిత్యాన్ని ఇండియాయే ఏర్పరచగలదు. ప్రపంచయుద్ధానికి దారితీసే రాజ్యతూహాలు ఏర్పడకుండా నివారించడానికి ఇండియా కృషిచెయ్యగలదని ఆశిస్తున్నాను."

### ఇండియా స్వాతంత్ర్యం చైనాకు ఆనందదాయకం

#### చైనీస్ రాయబారి రేడియో ప్రసంగం

న్యూఢిల్లీ, ఆగస్టు 16—

ఇండియాలో చైనీస్ రాయబారి డాక్టర్ [illegible] చై-శ్యాన్‌లో నేటి రాత్రి ఆలిండియా రేడియోనుంచి బ్రాడ్‌కాస్టుచేస్తూ యిలా అన్నారు:

"కొత్త ఇండియా డొమినియన్ ఉద్భవించిన ఈ శుభసమయంలో, ఇండియా ప్రజలతో సమానంగా చైనీస్‌ప్రజలు ఆనందిస్తున్నారు. ఇండియా స్వాతంత్ర్య సాధనావిజయం తమదే అన్నంతగా చైనా ప్రజలు సంతసిస్తున్నారు.

నేను చైనా ప్రజల ప్రతినిధిగా వారి ఆనందాన్ని వెలిబుచ్చగలను. ఇండియాకు మహోజ్వల భవిష్యత్తుకలదనీ, తమ జాతీయౌన్నత్యానికేకాక, అంతర్జాతీయ సౌభాగ్యం నిమిత్తం కూడా ఇండియన్ ప్రజలకు అవకాశాలు, వాటితోపాటు బాధ్యతలు కలవని చైనా ప్రజలు భావిస్తున్నారు.

"ఇండియా స్వాతంత్ర్యాన్ని సాధించింది గనుక అది ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ప్రపంచప్రజలు ఆతృతగా చూస్తున్నారు."

### ఇండియా బ్రిటనులకు శాశ్వత మైత్రి

#### ఏర్పడగలదని బ్రిటిష్ హైకమిషనర్ ఆశ

న్యూఢిల్లీ, ఆగస్టు 16—

ఇండియాలో బ్రిటిష్ హై కమిషనర్ సర్ టెరెన్స్ షోన్, ఇండియాకు అధికార ప్రదానం సందర్భంగా నేటిరాత్రి ఆలిండియా రేడియోనుంచి ప్రసంగిస్తూ యిలా అన్నారు:

"ఇండియా స్వాతంత్ర్య భానూదయ ఫలితంగా ఇండియన్ ప్రజలకు సౌభాగ్యదాయక శకారంభం కాగలదు. ప్రపంచ క్షేమం నిమిత్తం ఇదివరకే ఘనంగా కృషిచేసిన ఇండియా బ్రిటన్‌లకు శాశ్వత మైత్రి యేర్పడగలదని ఆశిస్తున్నాను."

### ఇండియా, కెనడాల మైత్రి

#### ఆదర్శప్రాయంగా వుండాలని కెనడా హైకమీషనర్ అభిభాషణ

న్యూఢిల్లీ, ఆగస్టు 16—

ఇండియాలో కెనడా హైకమీషనర్ జాన్‌కీర్న్ ఇండియా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇలా అన్నారు:

"ఇండియాకు గ్రేట్ బ్రిటన్ తో నేడు వుండబోతున్నట్లే ఒకప్పుడు కెనడాపై సర్వాధిపత్యం కలిగివుంది.

"మనం గతానుభవాలలో భాగస్వాములము. ఇప్పుడు, ఇకముందుకూడా ఇండియా, కెనడాలు మైత్రి సహకారాలు కలిగి ప్రపంచానికి ఆదర్శప్రాయంగా వుండాలనీ, మీ స్వాతంత్ర్యదినోత్సవం కల్గించినంత ఆనందోత్సాహాలను ఆ మైత్రి కలిగించాలని నా ప్రగాఢవాంఛ."

### "ప్రపంచానికి విజ్ఞానభిక్షపెట్టిన దేశం"

#### ఇండియావట్ల ఇరాన్ ప్రతినిధి ప్రశంస

న్యూఢిల్లీ, ఆగస్టు 16—

ఇరాన్ కన్సల్ జనరల్ ఆలీమోతామేది యీ విధంగా ఇండియా స్వాతంత్ర్య దినోత్సవ సందేశం చేశారు:

"ఇండియా ప్రజలు తమ ఆశయాన్ని సాధించినందుకు ఇరాన్ ప్రజలు అత్యంత సంతోషం పొందుతున్నారు. ఎందుకంటే ఇండియా, ప్రపంచానికి విజ్ఞాన భిక్ష పెట్టడం మాత్రమేకాక ఇరాన్‌తో దాదాపు [illegible]

### ఇండొనీసియన్ రాయబారులు

#### ఇండియా, పాకిస్థాన్‌లలో నియామకానికి రిపబ్లిక్ ఆలోచన

బటేవియా, ఆగస్టు 17—

ఇండియా, పాకిస్థాన్‌లలో ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రభుత్వం రాయబారులను నియమించుకొనడానికి యోచిస్తున్నదని జోగ్జకార్తానుంచి తెలియవచ్చిందని ఒక రిపబ్లికన్ ప్రభుత్వ ప్రతినిధి నేడు ఇక్కడ వెల్లడించారు.

రిపబ్లికన్ గుర్తించిన అరబ్ రాజ్యాలకు కూడా ఇండొనీసియారాయబారులను పంపిస్తుందట.

# నిజాంలో ప్రజాసమరం

## పెక్కుచోట్ల స్టేట్ కాంగ్రెస్ వర్కర్ల అరెస్టులు

హైదరాబాదు, ఆగస్టు 16—

బ్రజ్‌రాం, శంకరరావ్ అనే ఇద్దరు స్టేట్ కాంగ్రెస్ ప్రచారకులు నేటి వుదయం బేగం బజారులో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తుండగా అరెస్టుచేయబడ్డారు. పోలీసులు మరి నలుగురినికూడా అరెస్టుచేశారు. కాని తర్వాత విడుదల చేశారు.

శాసనాన్ని ఉల్లంఘిస్తామని మొదట్లోనే పోలీసులకు తెలియజేసే సాంప్రదాయాన్ని నేడు స్టేట్ కాంగ్రెస్ సత్యాగ్రహులు మానివేయడంతో పోలీసు అధికారులు విస్మితులైపోయారు. బహిరంగసభజరిగే స్థలానికి పోలీసులు వచ్చేవేళకు సత్యాగ్రహులు హైదరాబాద్ ఇండియన్ యూనియన్‌లో చేరాలని, బాధ్యతాయుత ప్రభుత్వం నెలకొల్పాలని ఉపన్యసిస్తున్నారు. సత్యాగ్రహులను అరెస్టుచేసిన తర్వాత పోలీసులు సమావేశమై ప్రజలను చెదరగొట్టారు.

సుల్తాన్ బజార్ చుట్టూ పెట్టిన పోలీసుకాపలా తొలగింపబడింది. నిన్న సాయంకాలమూ, రాత్రి కూడా హైదరాబాద్‌లో సైతేనేమి, సికిందరాబాద్‌లో సైతేనేమి ఏలాటి సంఘటనా జరుగలేదు.

పోలీసు ముందుజాగ్రతలుమాత్రం కొనసాగుతునే వునవి.

### హైదరాబాద్ స్వాతంత్ర్య దినోత్సవం

(మన విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 15—

హైదరాబాద్ సర్వస్వతంత్రమైనందుకు సంతోషంగా నేడు హైదరాబాద్‌లో ఆనందోత్సవాలు జరిగాయి. ప్రభుత్వ భవనాలు దుకాణాలు విద్యుద్దీపాలతో అలంకరించబడ్డాయి.

సైయద్ కాసిం రజ్వీ అధ్యక్షతన జరిగిన ఇత్తెహాదుల్ముసల్మిన్ బహిరంగసభలో అసఫ్ జాహీ (నిజాం) పతాక ఎగురవేయబడింది. కాసిం రజ్వీ ప్రసంగిస్తూ ఇది అపూర్వచరిత్రాత్మక దినమని, అసఫ్‌జాహీపతాక నిజాం సంస్థానంలోని ముస్లింల సర్వస్వతంత్రాధికారానికి చిహ్నమని అన్నారు.

ఇండియా ప్రభుత్వాధికారంలోవున్న భవనాలపై ఇండియన్ యూనియన్ పతాకతోపాటు నిజాం పతాకకూడా ప్రతిష్ఠింపబడింది.

నిన్న అర్ధరాత్రి తర్వాత హైదరాబాద్‌లోని తంతి, తపాలా కార్యాలయ భవనంపైకూడా ఇండియన్ యూనియన్ పతాక ఎగురవేయబడింది.

### హైదరాబాద్‌లో నిజాం పర్యటన

హైదరాబాద్ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో దీపమాలాలంకృతమైన ప్రధాన వీధులలో నిజాం కారులో పర్యటనచేశారు.

"హిస్ మెజెస్టీ" అనే బిరుదంతోవున్న నిజాం చిత్రాలు, అసఫ్‌జాహీ పతాకాలు అమ్మబడ్డవి. నిజామును "హిస్ మెజెస్టీ" "సర్వ స్వతంత్రుడు" అనే బిరుదాలతో నిజామును వర్ణిస్తూ పత్రికలు ప్రత్యేక సంచికలు ప్రకటించాయి.

నిజాం మరల సర్వస్వతంత్రాధికారం పొందినందుకు మహాసభ అభినందించింది.

### నిజాం ప్రభుత్వానికి శిఖ్ఖుల మెమోరాండం

#### రక్షణలవిషయమై

హైదరాబాద్, ఆగస్టు 17—

హైదరాబాద్ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో సంస్థానంలోని శిఖ్ఖుసంఘం పక్షాన ఖాల్సా సేవాదళ్ కార్యదర్శి అనేక వాంఛలుగల ఒక మెమొరాండాన్ని నిజాం ప్రభుత్వానికి అందజేశారు.

నాందేడ్ గురుద్వారా నిర్వహణాధికారాన్ని శిఖ్ఖులకు అప్పగించాలని, శిఖ్ఖు సంఘానికి వున్న కృపాణధారణ హక్కుకు ప్రతికూలంగా వుండిగనుక ఆయుధాలతో ఊరేగింపు జరపరాదనే 145 వ నిబంధనను తొలగించాలని మెమోరాండంలో కోరబడింది.

మంత్రివర్గంలో ఒక శిఖ్ఖు ప్రతినిధిని నియమించాలని, శిఖ్ఖుల మత రాజకీయ, ఆర్థిక స్వత్వాల రక్షణకు హామీ ఇవ్వాలని మెమోరాండంలో కోరారు.

### పర్భనిలో కాంగ్రెస్‌వాదుల అరెస్టు

#### పోస్టాఫీసుపై నిజాం పతాకస్థాపన

హైదరాబాద్, ఆగస్టు 17—

పర్భనిలో భారత స్వాతంత్ర్యదినోత్సవం నాడు ఇండియన్ యూనియన్ పతాకోత్సవం, శపథ స్వీకారం జరిపిన మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పండిట్ ముకుంద్‌రావ్ పొద్గాంకర్ మరి యిద్దరు అరెస్టు చేయబడ్డారు.

### ఇండియన్ యూనియన్ పతాకకు అవమానం

పర్బనీ ఇండియన్ పోస్టాఫీసుపై ప్రతిష్ఠించిన ఇండియన్ యూనియన్ పతాకను గూండాలు దించివేసినట్లు తెలుస్తున్నది.

రాత్రి పొద్దుపోయినతర్వాత ఇత్తెహాదుల్ ముస్లిమీన్ వ్యవస్థాపకుడు 1000 మంది ముస్లింల గుంపుతో పోస్టాఫీసుపైపు నడిచి "అసఫ్‌జాహీ" పతాకాన్ని నాటాడు. ఆజాద్ హైదరాబాద్ అనే నినాదాలు చేయబడ్డవి.

బొంబాయి—మద్రాసు ఎక్స్‌ప్రెస్ యూనియన్ పతాకతో రాత్రి రెండు గుల్బర్గా వచ్చింది. వెంటనే పోలీసులు తొలగించారు.

బొంబాయి, ఆగస్టు—

సర్ యమ్ వాడియా నిన్న బొంబాయి స్వగృహంలో మరణించారు.

ఈయన బొంబాయి హైకోర్టు జడ్జి, బొంబాయి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు వరలో పనిచేశారు.



అన్నియు సమృద్ధిగా దొరికిన పూర్వపురోజులలో దుబారాఖర్చుచేసినను [illegible]
హమాం & 250 సబ్బుల
చిన్నముక్కలను కూడా భద్రపరచుట ఆవశ్యకము.
టి తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్



క్షౌరానికి మీకెంత ఖర్చు?

ఇతనికి వలె ఖర్చు అధికమా?
● ఇతడు వారానికి మూడు క్షౌరాలకు 6 అణాలవరకు ఖర్చుచేస్తున్నాడు. కాబట్టి వారంలోని మిగతా రోజులలో నాలుగు రోజులు ఇతడీ విధంగా కనిపిస్తుంటాడు. ఇతని గడ్డం కూడా చాలా బిరుసెక్కివుంటుంది. క్షౌరానికని వారానికి 6 అణాలు ఖర్చు చాలా అధికమే అనాలి.
ఇతనికి వలె ఖర్చు తక్కువా?
● ఇతడు నిత్యం "7 ఓ'క్లాక్" బ్లేడ్సుతో క్షౌరం చేసుకుంటాడు. ఐదు బ్లేడ్ల ప్యాకెట్ ఆరణికి 6 అణాలకు లభిస్తుంది. ప్రతీ బ్లేడు ఎన్నోరోజులు ఉపయోగిస్తుంది. కాబట్టి అవతలివానికి మూడు క్షౌరాలకు అయ్యే ఖర్చుతో, ఇతడు అనేకసార్లు క్షౌరం చేసుకోగలుగుతున్నాడు; శుభ్రంగా స్వయంగా క్షౌరం చేసుకోడమే మేలు. చౌక కూడా.
రోజూ 7 ఓ'క్లాక్ బ్లేడ్స్‌తో క్షౌరం చేసుకుంటే ఎంతో లాభం
7 o'clock
SLOTTED BLADES
7 ఓ'క్లాక్ స్లాటెడ్ బ్లేడ్స్


అ. 6
5 బ్లేడ్ల ప్యాకెట్
ఈ బ్లేడ్స్ వాడితే తక్కువ ఖర్చుతో అనేకసార్లు మీరు క్షౌరం చేసుకోవచ్చు


Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press, 109, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 197
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం
20-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

## నంబర్ 17, యార్క్ రోడ్డు

న్యూఢిల్లీ, ఆగస్టు 18—
పృథ్వీరాజ్ రోడ్డులోని 7 వ నంబర్ భవంతి విశాలమైనదని చెప్పి, అక్కడికి బస మార్చుకునుగా పండిట్ నెహ్రూ నిరాకరించారు. అందుచేత నంబర్ 17, యార్క్ రోడ్డు ఇండియా నంబర్ 10 డౌనింగ్ స్ట్రీట్‌గా వుండగలదు. (లండన్‌లో 10, డౌనింగ్ స్ట్రీట్ బ్రిటిష్ ప్రధాని బస)

ఈ తొలి పుటలో 3 వ కాలంలోని చిత్ర వివరణ:
11 వ తేదీ రాత్రి రాజ్యాంగపరిషత్తుకు వస్తున్న శ్రీ [illegible] మిస్టర్ [illegible]

# తిరువాన్కూర్ దివాన్ పదవికి సర్ సి. పి. రాజీనామా

## వేదాంత, సాహిత్యగోష్ఠిలతో కాలక్షేపంచేయడానికి అనువుగానట

## చాలా రోజులక్రితమే రాజీనామాచేసికూడా రాజ్యాంగ రాయబారాలవల్ల అప్పుడే పంపించలేదని ప్రకటన

తిరువేంద్రం, ఆగస్టు 19—
తిరువాన్కూర్ దివాన్ పదవికి సర్ సి. పి. రామస్వామి అయ్యర్ రాజీనామా చేయగా, ఈ రాజీనామాను తిరువాన్కూర్ మహారాజు ఆమోదించినట్టుగా నేడు ప్రకటించబడింది.

తిరువాన్కూర్ దివాన్‌గిరికి తన రాజీనామాను తిరువాన్కూర్ మహారాజా ఆమోదించినారని వివరిస్తూ సర్ సి. పి. రామస్వామి అయ్యర్ ఇలా ఒక ప్రకటన చేశారు:—

"16 ఏండ్ల క్రితం తిరువాన్కూర్ మహారాజు రాజ్యాంగ సలహాదారుపదవిని నేను ఆమోదించాను. ఆ పిదప అయిదేండ్లకు తిరువాన్కూర్ దివాన్‌గిరిని స్వీకరించాను.

ఈ రెండు లక్ష్యాల సాధనకై ముఖ్యంగా నా ఉద్యోగకాలంలో నేను కృషిచేశాను.

(1) తిరువాన్కూర్ సంస్థానంలో వెనుకబడివున్న వర్గాలవారికి సాంఘిక, ఆర్థిక రంగాలలో పురోభివృద్ధి కల్పించడం. ఈ లక్ష్యసాధనలో తిరువాన్కూర్ సంస్థానమంతటా దేవాలయాలలో హరిజన ప్రవేశాన్ని మహారాజా ఆదేశించడం మొదటిది. ఈ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉచితవేతనాలివ్వడానికి, బాలబాలికలకు మధ్యాహ్నంపూట పాఠశాలలలో ఉచితంగా భోజనం పెట్టడానికి ప్రతియేటా ఆదాయంనుంచి చాలామొత్తం కేటాయించడం రెండవది. లోగడ నిమ్నజాతులుగా ఎంచబడినవారి పురోభివృద్ధికై సహకార పద్ధతులపై కాలనీల నిర్మాణానికి కృషి చేయడం మూడవది.

(2) భిక్షాటనవృత్తిని నిర్మూలించేందుకై కృషి చేయడం రెండవ లక్ష్యం. భిక్షకుల సహాయ కేంద్రాలను స్థాపించడం, వయస్సు మళ్లినవారికి, పిల్లలకు వసతి సౌకర్యాలను ఏర్పరచడం, శరీర పాటవం కలిగినవారికి పని కల్పించడానికై కేంద్రాలను నిర్మించడం మొదలగునవి ఈ లక్ష్య సాధనకై సాగించబడినవి.

(మిగతా 2 వ పేజీలో)

11 వ తేదీ రాత్రి భారత రాజ్యాంగ పరిషత్తుకు వస్తున్న సర్దార్ పటేల్, రాజకుమారి అమృతకౌర్

## ఇండొనీసియా సమస్యపై రష్యన్ ప్రభుత్వం పట్టుదల

### భద్రతాసంఘం త్వరలో చర్చించాలని ప్రతిపాదన

### బ్రిటిష్ ప్రభుత్వంచే అదిచేసిన మధ్యవర్తిత్వ ప్రతిపాదన ఉపసంహరణ

హేగ్, ఆగస్టు 14—
డచ్-ఇండొనీసియన్ వివాదంలో తాను మధ్యవర్తిత్వం వహించగలనని తను చేసిన ప్రతిపాదనను బ్రిటన్ ఉపసంహరించుకున్నదని నేటిరాత్రి ఒక అధికారవర్గం ద్వారా తెలిసింది.

యుద్ధవిరమణ వుత్తరువు ఇండొనీసియాలో అతిక్రమించబడడంచేతనేమి, మధ్యవర్తిత్వాన్ని ఆమోదించాలని ఇండొనీసియనులపై వొత్తిడి కలగడంచేతనేమి సాధ్యమైనంత త్వరలో ఇండొనీసియా సమస్యను భద్రతా సంఘం చర్చించాలని నేడు లేక్‌సక్సెస్‌లోని భద్రతాసంఘ సమావేశంలో రష్యా గట్టిగా కోరింది.

ఇండొనీసియన్ వివాదంలో మధ్య వహించడానికై బ్రిటన్ చర్యలు [illegible] లేదని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం వర్తమానం పంపిందని ఈ వర్గం తెలిపింది.

ఇండొనీసియన్ ప్రభుత్వాలు రెండున్నూ కోరితే బ్రిటన్ తను మధ్యవర్తిత్వం విషయం గురించి పునరాలోచించగలదు.

### భద్రతా సంఘంలో ఇండొనీసియా సమస్య

లేక్‌సక్సెస్ (న్యూయార్క్.) ఆగస్టు 18—
నేడు భద్రతా సంఘ సమావేశంలో రష్యా ఈ క్రింది విధంగా గట్టిగా కోరింది:

"మిత్రరాజ్యసమితిచే చెయ్యబడిన యుద్ధవిరమణ వుత్తరువు ఇండొనీసియాలో అతిక్రమించబడడంచేతనేమి, మధ్యవర్తిత్వం జరపడానికి ఆమోదించవలసిందని ఇండొనీసియనులపై వొత్తిడి తేబడడంచేతనేమి భద్రతాసంఘంవారు సాధ్యమైనంత త్వరలో ఇండొనీసియన్ సమస్యను విచారణచెయ్యాలి."

మిత్రరాజ్యసమితిలో సభ్యత్వాలు యివ్వబడడం గురించి చర్చ ప్రారంభమైనప్పుడు, ఇండొనీసియన్ సమస్యగురించి త్వరలో—ఈ రాత్రో, రేపుపుదయమో అయితేమంచిది—చర్చ జరపాలంటూ ఆస్ట్రేలియాచేసిన ప్రతిపాదనను ఆంద్రీ గ్రోమికో బలపరస్తూ పైవిధంగా అన్నారు.

ఇండొనీసియన్ సమస్యగురించి రేపు చర్చ జరపడానికి నిర్ణయించబడింది.

## ఆంగ్లో-అమెరికన్ కుతంత్రం

### ఇండొనీసియాలో విద్రోహులను ఏర్పరచడానికని మాస్కో రేడియో

మాస్కో, ఆగస్టు 18—
నేడు మాస్కో రేడియో యీ క్రింది విధంగా బ్రాడ్‌కాస్ట్ చేసింది.

"ఇండొనీసియాలో బ్రిటన్ 1946 లో మధ్యవర్తిత్వం వహించడం, ఇప్పుడు అమెరికా "సద్భావ పూర్వక మధ్యవర్తిత్వం" వహిస్తాననడంకూడా ఇండొనీసియన్ ప్రజల ఐకమత్యాన్ని చెడగొట్టి, వారిలో విభేదాలు కల్పించడానికి మాత్రమే.

"కాని, ఆంగ్లో—అమెరికన్ ప్రయత్నాలు విఫలమైనాయి. ఎందుకంటే, ఇండొనీసియాలో శక్తివంతమైన భూకామందుల వర్గంగాని, చెప్పదగిన బూర్జువా తరగతిగాని లేదు. అందుచేత, ఇతర కాలనీల విషయంలో ఆంగ్లో—అమెరికనుల ఆటలు సాగినట్లు ఇండొనీసియాలో సాగలేదు.

"ఇండొనీసియా సమస్యా పరిష్కారానికి ఆంగ్లో—అమెరికన్ రాజ్యాలు [illegible] మధ్యవర్తిత్వానికి నిర్బంధించుటవల్ల డచ్‌వారికి ఒరిగిన లాభమేమీలేదు.

"ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రాంతంలో [illegible] సృష్టించాలని చెయ్యబడిన ప్రయత్నాలన్నీ విఫలమయాయి.

"డచ్ ఇంపీరియలిస్టులు, వారి అమెరికన్ మిత్రులు చేసే రాజకీయ కుతంత్రాల్ని రిపబ్లికన్ ప్రభుత్వం కనిపెట్టే వుంటున్నది."

## ఇండోర్ ప్రజా సమరం

### 25 వ తేదీనుంచి

(మన విలేఖరి)

ఇండోర్, ఆగస్టు 18—
ఇండోర్ సంస్థానమంతటా రాబోయే సోమవారం నుంచి "పోరాటం" ప్రారంభించడానికి ఇండోర్ ప్రజామండలి కార్యవర్గం నిర్ణయించింది. సంస్థానంలో సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనకై ఈ పోరాటం ప్రారంభించబడగలదనీ, ఆగస్టు 25 వ తేదీన పూర్తిగా హర్తాళం జరపడంతో ఈ పోరాటం ప్రారంభం కాగలదనీ ప్రకటించబడింది.

ప్రజామండలి కార్యవర్గంవారు చాలాసేపు చర్చలు జరిపారు.

ఆగస్టు 14 వ తేదీన ప్రకటించబడిన రాజ్యాంగ సంస్కరణలు అభివృద్ధినిరోధకమైనవనీ, నేటిపరిస్థితులకు సరిపడనివనీ కార్యవర్గం వారు వాటిని నిరాకరించారు.

సంస్థాన మంత్రులు ఎనమండుగురిలో ముగ్గురు అధికారులు కానివారై వుంటారని ఇండోర్ ప్రభుత్వం ఈ సంస్కరణలలో ప్రకటించబడింది. ఈ మంత్రివర్గంలో, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన యూరపియన్ మంత్రులు కూడా వుండగలరట.

సంస్థానంలో ప్రస్తుతం చెలరేగిన అసంతృప్తి కంతకు ఈ యూరపియన్ మంత్రులే కారకులు.

సంస్కరణలలో గల పెద్దలోపాలు కార్యవర్గ తీర్మానంలో ఉదహరించబడ్డాయి.

తను ఢిల్లీనుంచి తిరిగివచ్చిన పిమ్మట ప్రజామండలి రాయబారం వర్గంతో సంభాషించడానికి ఇండోర్ మహారాజా సమ్మతించినట్లు తెలుస్తున్నది.

ఇండోర్ మహారాజా సంస్కరణలలో లోపాల్ని వెంటనే సవరించేటట్లు ప్రజామండలివారు అన్నివిధాలా ప్రయత్నించగలరు, ఆప్రయత్నం విఫలమైతే పోరాటం తథ్యమట.

సంస్థానాల శాఖా మంత్రి సర్దార్ పటేల్ నుంచి కబురురాగా ఇండోర్ మహారాజా, దేవాస్ జూనియర్ నరేంద్రుని వెంటపెట్టుకొని ఢిల్లీకి వెళ్ళినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఇండోర్ మహారాజా తనతో తన ఇంగ్లీషు ప్రధాన మంత్రి హార్టన్‌ను వెంటపెట్టుకొని వెళ్ళకపోవడం ఒక ముఖ్యవిశేషం.

ఇండోర్ సంస్థానం ఇండియా యూనియన్‌లో చేరిపోయినట్లే అని అధికారవర్గాలవారు భావిస్తున్నప్పటికీ, ఇండోర్ ఇండియాలో చేరడానికి ఇండియా ప్రభుత్వం ఇంకా సమ్మతించలేదని, ఇండోర్‌కు కొన్ని షరతులు పెట్టిందని ఢిల్లీనుంచి వచ్చిన ప్రయివేటు వర్తమానాలద్వారా తెలుస్తున్నది.

---

మద్రాసు, ఆగస్టు 19—
ఆదివారంనాడు జరిగిన మద్రాసు లేబర్ యూనియన్ సర్వసభ్య సమావేశంలో దాని అధ్యక్షుడు మిస్టర్ ఎస్. సి. సి. ఆంథోనీ పిళ్లై, [illegible] ఆర్. సి. [illegible] కార్మికులకు [illegible] సంఘంలో ప్రాతినిధ్యం వహించడానికి [illegible] ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

# మిత్రరాజ్యసమితి: మార్షల్ స్మట్స్ ధిక్కారణ

## శ్వేతేతరజాతులకు విరుద్ధంగా శాసనాలను ఒక్క దక్షిణాఫ్రికామాత్రమే చేసివుండలేదట

### ఇట్టి శాసనాలపై ముందుగా విచారణ జరగాలట

లండన్, ఆగస్టు 18—
"భూవసతుల విషయంలో జాతి విభేద చట్టాల్ని దక్షిణాఫ్రికా మాత్రమే చెయ్యలేదు. మిత్రరాజ్య సమితిలోని ఇతర రాజ్యాలుకూడా ఇట్టి చట్టాల్ని చేసివున్నాయి. దక్షిణాఫ్రికా విషయంలో మిత్రరాజ్య సమితి జోక్యం కలిగించుకోవలసివుంటే, ప్రథమంగా మిత్రరాజ్యసమితిలో సభ్యత్వంగల ఇతర రాజ్యాలలోగల ఈ చట్టాల్నిగురించి విచారణ జరపాలి" అని దక్షిణాఫ్రికా ప్రధానమంత్రి జనరల్ స్మట్స్ జవహర్‌లాల్ నెహ్రూ లేఖకు సమాధానంగా జులై 28 వ తేదీన లేఖ వ్రాశాడు. ఈ లేఖ నేడే బయట పెట్టబడింది.

ఇండియా-దక్షిణాఫ్రికా వివాదంపై మిత్రరాజ్యసమితి చేసిన తీర్మానాన్ని అమలుజరపడానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం నిరాకరిస్తున్నదని జనరల్ స్మట్స్ ఈ లేఖలో తెలియజేశాడు.

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు జనరల్ స్మట్స్ వ్రాసినలేఖ సారం యిది:

"మీరు జూన్ 24 వ తేదీన వ్రాసిన లేఖ చేరింది. మన ఉభయ ప్రభుత్వాలమధ్య సంభాషణలు జరగడానికి ప్రాతిపదికగా మిత్రరాజ్య సమితి తీర్మానాన్ని అమలుజరపడానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం అంగీకరించాలని మీరు పట్టుదలగా వున్నారని గమనించాను.

"దీనినిబట్టి, మన ఉభయప్రభుత్వాలమధ్య ఒడంబడికలను, ప్రపంచ ప్రణాళికను దక్షిణాఫ్రికా ప్రభుత్వం భంగపరచినట్లు ఒప్పుకోవాలని మీరు తలపోస్తున్నారనుకుంటున్నాను.

"మీ లేఖలో మీరే "ఇవన్నీ అతి వివాదగ్రస్త సమస్యలు" అని పేర్కొన్నారు. ఈ సమస్యల విషయంలో తనది తప్పని దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఏవిధంగానూ అంగీకరించజాలదు.

"దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఎట్టి ఒడంబడికలను భగ్నపరచలేదు. ప్రపంచప్రణాళిక సూత్రాలలో వేటినీ అతిక్రమించలేదు. మన ప్రభుత్వాల వివాదం అంతర్జాతీయ న్యాయస్థానంలో విచారణ చెయ్యబడాలనే దక్షిణాఫ్రికా కోరిక నిరాకరించబడడంచేత, ఈ వివాదం సందర్భంగా ఏ ఒడంబడికలను, సూత్రాలను మేము అతిక్రమించినట్లు ఉదహరిస్తున్నారో మాకు సరిగా తెలియనైనా తెలియదు.

"తెలియడం ఇంత అనిర్దిష్టంగా, అయోమయంగా వున్నకారణంచేత, [illegible] దక్షిణాఫ్రికా [illegible] సూచించింది. కాని, ఈ [illegible] మీరు [illegible].

దక్షిణాఫ్రికాలో భారతీయులకు అన్యాయం జరుగుతున్నదనడంలో మీరు ఉదహరిస్తున్నవి "ఆసియా వాసుల భూమి శిస్తు విధానం గురించిన చట్టము." "1946 ఇండియన్ ప్రాతినిధ్య చట్టము" అయినట్లయితే, దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఈ క్రింది వాస్తవ విషయాలను ఉదహరిస్తున్నది:

ఒకటి—దక్షిణాఫ్రికా దేశీయ శాఖామంత్రి పార్లమెంటులో కేప్‌టౌన్ ఒడంబడికను ఆమోదించాలన్నప్పుడు. ఈ ఒడంబడిక తిరుగులేనిదనుకోరాదనీ, దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఈ ఒడంబడికకు విధిగా కట్టుబడివుండ నవసరంలేదనీ అన్నారు. దక్షిణాఫ్రికా అంతరంగిక వ్యవహారాలలో ఇతరులు జోక్యం కలిగించుకొనేయెడల వారిని ప్రతిఘటించడానికి దక్షిణాఫ్రికాకుగల హక్కు ఈ ఒడంబడికవలన పోవడం లేదన్నారు. ఎప్పుడవసరమైతే అప్పుడు, న్యాయమని తోచినరీతిగా దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఇండియనుల సమస్యను ఎట్టిదారినైనా వ్యవహరించే అధికారాన్ని ఆపేక్షిస్తున్నదనికూడా అతడన్నారు. ఈ ప్రకటనకు ఇండియా ప్రభుత్వం ఎట్టి అభ్యంతరం తెల్పలేదు.

రెండు—ఇతర మిత్రరాజ్యాలు తమ దేశాలలో వివిధ వర్గాల ప్రజలలో శాంతిని నెలకొల్పడానికి అనుసరిస్తున్న విధానాలకు, దక్షిణాఫ్రికాలో ఇండియనుల సంబంధంగా చెయ్యబడిన చట్టాలకు పెద్ద వ్యత్యాసం లేదు.

"ఈ సందర్భంగా ఒక ఉదాహరణ, పాలస్తీనాలో యూదులు, అరబ్బులు భూముల క్రయ విక్రయాల స్థితి. అంతరంగిక శాంతి [illegible] జరిగేదని ఇట్టి విధానాలను ఏల నిర్మూలించాలో కారణం లేదు. అంతేకాదు. ఒక్క దక్షిణాఫ్రికా మాత్రమే ఎల విమర్శించాలో కారణం లేదు.

"మిత్రరాజ్యసమితి జోక్యంకలిగించుకోవలసివుంటే, మిత్రరాజ్యాలలో ఇటువంటి చట్టాల్ని చెయ్యడంగురించి మొట్టమొదట విచారణ జరపాలి. ముఖ్యంగా జాతి విభేదాల్ని, ఆర్థిక విభేదాల్ని పాటించే సమస్యలగురించి జరపాలి. ఆ విధంగా మాత్రమే అందరికీ వర్తింపదగు విధానాన్ని నిర్ణయించాలి.

"ఈ సందర్భంగా ప్రపంచ ప్రణాళిక సూత్రాలను, ముఖ్యంగా ఒక ప్రభుత్వానికి అంతరంగిక విషయాలలో గల అధికారం గురించి ప్రపంచ ప్రణాళికలోని 2 వ సూత్రం 7 వ పేరాను పాటించాలి.

"ప్రపంచ ప్రణాళిక సూత్రాలను దక్షిణాఫ్రికా యూనియన్ ప్రభుత్వం హృదయపూర్వకంగా అనుసరించాలని కుతూహలపడుతున్నది.

"ఏమైనా, మిత్రరాజ్య సమితి ప్రయోజనం దృష్ట్యానే దాని సిఫారసులు సర్వత్రా అనుసరించదగు సూత్రాలపై ఆధారపడి వుండాలి. అంతేకాదు. ఆ సూత్రాలు న్యాయస్థానంలో యథార్థ విషయాలని ఇదమిత్థంగా తేలిన అంశాలను పురస్కరించుకొని ఆ సిఫారసులు చెయ్యబడాలిగాని అనవసర ప్రాధాన్యం యిచ్చే ప్రజాభిప్రాయం ఉద్రేకాలనుబట్టి ఆ అస్పష్ట ఆరోపణలను చెయ్యరాదు.

"దక్షిణాఫ్రికా ప్రభుత్వంపై చెయ్యబడిన ఆరోపణలు అనిర్దిష్టంగా, అస్పష్టంగా చెయ్యబడడం చేతనేమి, ఈ ఆరోపణలు మిత్రరాజ్యసమితిలో అతి ఉద్రిక్తవాతావరణంలో చర్చించబడడంచేతనేమి దక్షిణాఫ్రికా ప్రభుత్వం మీ కోరిక ప్రకారం చెయ్యడంలో ముఖ్యంగా జాగ్రత్త పడవలసివుంది. మీరు లేఖలో ఉదహరించినట్లు మిత్రరాజ్యసమితి తీర్మానాన్ని ఆమోదించడంవల్ల రాగల పరిణామాల విషయంలో దక్షిణాఫ్రికా మెలకువగా వుండవలసి వుంది.

"దక్షిణాఫ్రికాలోని ఇండియన్ హైకమిషనర్‌ను ఇండియా ప్రభుత్వం ఉపసంహరించడానికి నిరాకరించడం, దక్షిణాఫ్రికాపై ఇండియా మిత్రరాజ్య సమితి [illegible] వాణిజ్యపు ఆంక్షలను విధించడం, ఇవి మైత్రికి భంగకరమైన పనులు. ఈ పరిస్థితులలో మన ఉభయప్రభుత్వాల మధ్య సంభాషణలు జరిగినందువలన ప్రయోజనం వుండదు.

"కాని, ఇండియా ప్రభుత్వం ఈ సంగతులను దృష్టిలో పెట్టుకొని మార్చుకోగలిగితే ఉభయ ప్రభుత్వాల మధ్య సంభాషణలు విజయవంతంగా జరగడానికి మార్గం యేర్పడగలదు."

## వియత్‌నామ్ విప్లవ వార్షికోత్సవాలు

### సైగాన్ చుట్టూ వున్న ఫ్రెంచి రక్షణ స్థావరాల బందోబస్తు హెచ్చింపు

లండన్, ఆగస్టు 18—
ఇండో-చైనాలో వచ్చే రెండు వారాలలో వియత్‌నామ్ "ఆగస్టు విప్లవం" జ్ఞాపకార్థం జరగబోయే వార్షికోత్సవాల సందర్భంలో గొరిల్లా దాడులు జరగవచ్చుననే భయంతో సైగాన్ చుట్టూ వున్న ఫ్రెంచి మిలిటరీ రక్షణస్థావరాలు ప్రబలతరం చెయ్యబడ్డాయి.

సరిగా రెండు సంవత్సరాలక్రిందట ఆగస్టు 19 వ తేదీన వియత్‌నామ్ "విప్లవం" ప్రారంభమైంది. తత్ఫలితంగా అన్నాం చక్రవర్తి బావోడై రాజ్యపరిత్యాగం చేశాడు; డాక్టర్ హో చి మిన్ చే వియత్‌నామ్ రిపబ్లిక్ స్థాపించబడినట్లు ప్రకటించబడింది.

వియత్‌నామ్ వార్తా పత్రికలన్నీ ఉత్కృష్టమైన విప్లవ వర్ణనలతోను, "స్వాతంత్ర్యమో, మరణమో" [illegible] నినాదాలతో పెద్ద పెద్ద శీర్షికలతోను ప్రత్యేక సంచికలను ప్రకటించాయి.

ఈలోగా, లియాన్స్‌లో జరిగిన సోషలిస్టు పార్టీ సమావేశంనుంచి నేడు పారిస్‌కు తిరిగివచ్చిన ఫ్రెంచి ప్రధాని ఎమ్. పాల్ రమదీర్ వెంటనే మంత్రివర్గ సమావేశం జరిపారు. ఈ సమావేశంలో, ఇండో-చైనాలో ఫ్రెంచి సేనలకు, వియత్‌నామ్ జాతీయ సేనలకు మధ్య కొన్ని మాసాలనుంచి జరుగుతున్న సాయుధ సంఘర్షణను అంతమొందించే నిమిత్తం ప్రభుత్వంచే సూచించబడిన విధానం చర్చించబడింది.

మంత్రివర్గ సమావేశం మధ్యాహ్నం రెండు గంటలకు ముగిసింది. [illegible] రేపు జరగడానికి ఏర్పాటుచెయ్యబడిన మంత్రివర్గ సమావేశం [illegible] చెయ్యబడినట్లు ప్రకటించబడింది.

ఇండో చైనాలో ఫ్రెంచి హైకమిషనర్ ఎమ్. ఎమిలీ బొల్లార్ట్ [illegible] ఫ్రెంచి మంత్రివర్గ సమావేశాలలో [illegible] సమర్పించగలరని తెలుస్తున్నది.

బుధవారంనాడు జరిగే ఫ్రెంచి మంత్రివర్గ [illegible] సమావేశంలో ఇండో-చైనా సమస్య [illegible] ఫ్రెంచి [illegible] తెలుస్తున్నది.

## "చర్చిల్‌తో జిన్నా సమానమైనవాడు"

### లండన్‌లోని పాకిస్థాన్ హైకమీషనర్ వింతపోలిక

లండన్, ఆగస్టు 19—
గతరాత్రి తన గౌరవార్థం స్థానిక ముస్లింలీగ్ ఏర్పాటుచేసిన విందులో లండన్‌లోని పాకిస్థాన్ హైకమీషనర్ మిస్టర్ హబీబ్ ఇబ్రహీమ్ రహింతుల్లా ఉపన్యసిస్తూ, నేటి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పాకిస్థాన్ కూడా ఒక ప్రధానమైన రాజ్యమైందని, రాగా పరస్పర సహకారం ద్వారా అది సమస్త ప్రపంచానికి అమూల్యమైన సేవ చేయగలదని అన్నారు.

పాకిస్థాన్ స్వాతంత్ర్యం లభించడం ఏదో ఒక పార్టీకి విజయం మాత్రమే కాదని దానిపట్లు [illegible] అవి శ్రేయోదాయకమని మిస్టర్ రహింతుల్లా అన్నారు.

పాకిస్థాన్ స్వతంత్ర రాజ్యసంస్థాపనను ఆమోదించడంలో బ్రిటిష్ నాయకులు, హిందూస్థాన్ నాయకులు ఎంతటి విజ్ఞతను ప్రదర్శించారో అదే విధంగా ఇకముందుకూడా పాకిస్థాన్‌పట్ల సుహృద్భావంతో వ్యవహరించగలరని, అన్నిరాజ్యాలతోను సమాన హోదాగల వ్యవహరిస్తూ విదేశరాజ్యాలకు పాకిస్థాన్ అమూల్యమైన సేవచేయగలదని తానాశిస్తున్నానని కూడా మిస్టర్ రహింతుల్లా అన్నారు.

ఖాయిదే ఆజం మహమ్మదాలీ జిన్నాకు [illegible] చర్చిల్‌వంటి [illegible] మిస్టర్ రహింతుల్లా అన్నారు.

---

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారు
రాజమండ్రి (M.S.M.R.Y)
మా 250 రకముల శాస్త్రీయ ఔషధములను
మా అనుభూతమందులను మా గ్రంధములను మా వద్దను
మా ఏజంట్లు అందరివద్దను ఎల్లప్పుడు సిద్ధముగనుండును
B: మాకు ఆంధ్రదేశమందు సుమారు 100 ఏజన్సీలు కలవు

పోటో మీద దాగియున్న అందాన్ని

## మూర్తి అండ్ కో వారి

## రెడీమేడ్ దుస్తులు

... (పోర్ట్ రేట్ - డిజైను)

ఓనెంయ రోడ్డు - బెజవాడ


## నోటీసు

ఈ దిగువ భూమిని మా పినతండ్రి ... రాఘవమ్మగారికి మా తండ్రి ... ఆమె జీవితకాల మనో వర్తికగాను అనుభవించి తదనంతరం నాకు, రాఘవమ్మగారి ... లక్ష్మీకాంతమునకు చెందవలసినట్లు నిర్ణయించిరి. యిప్పుడు సదరు రాఘవమ్మగారు సదరు భూమిని యితరులకు అన్యాక్రాంతముగాని లేక దీర్ఘకాల కౌలుకుగాని యివ్వవలయునని ప్రయత్నము చేయుచున్నది. ఎవరైనను విక్రయము, తాకట్టు, కౌలు మొదలగు అన్యాక్రాంతము చేసుకొనకూడదు. అలా అన్యాక్రాంతములు చేసుకొన్న యెడల మేము తెమ్ము సివిల్, క్రిమినల్ వ్యవహారములకు బాధ్యులు అగుదురు.

షెడ్యూలు:

చీరాల సబురిజిస్ట్రారు యిలాకా నాగ్పోల్ గ్రామము లోని డి॥ నెం॥ 227కు య 13.85 సెంట్లు మెట్టలో తూర్పుదరి య 6.92½ సెంట్లు భూమిలో 4వ వంతులో పుత్రిక పొనర్పు ప్రకారం రాఘవమ్మ ఆదినారాయణగారి భాగం య 1-86 సెంట్లకు హద్దులు.

తూర్పు: శివుని మాన్యం.

దక్షిణం: రాయని రత్తయ్య భూమి.

పడమర: ఒంగోలు సుబ్రహ్మణ్య భూమి.

ఉత్తరం: ఈ నంబరులోని గోరంట్ల రాఘవుల భూమి.

తెనాలి. } (సంతకం) రాఘవమ్మ
ది 11-8-47. } సూర్యనారాయణ శర్మ.

### మద్రాసు కార్పొరేషన్

టౌన్‌ప్లానింగ్-మద్రాసుసిటీ. టి విజయనగర్ టౌన్‌ప్లానింగ్ స్కీమ్.

#### డ్రాఫ్ట్ స్కీము ప్రకటన నోటీసు

(మద్రాసు టౌన్‌ప్లానింగ్ రూల్సులో 43 వ రూలు ప్రకారం)

ఈ క్రింది షెడ్యూల్‌లో వర్ణించబడిన ప్రాంతానికి మద్రాసు కార్పొరేషన్ తయారుచేసిన డ్రాఫ్ట్ స్కీము, 1947 ఆగస్టు 12 వ తేదీని రిపన్ బిల్డింగ్సులో కార్పొరేషన్ ఆఫీసు నోటీసు బోర్డులో ప్రకటించడం పుంచబడినట్లు ఇందు మూలంగా తెలియపరుస్తున్నాము.

2. రిపన్ బిల్డింగ్సులో కార్పొరేషన్ ఆఫీసులో ఆఫీసుపని చేసే వేళలలో ఈ పూర్తి స్కీమును, అన్ని ఎన్‌క్లోజర్లతోసహా, మ్యాపులను ఎట్టిచార్జీ లేకుండా ఉచితంగా పరిశీలించవచ్చును. స్కీము కాపీలను, మ్యాపుల కాపీలనుకూడ కార్పొరేషన్ ఆఫీసులో కొనవచ్చును. వాటి ధరలు ఈ క్రింద చూపించబడినవి.

| | రూ. అ. పై. |
|---|---|
| స్కీము | 7- 8- 0 |
| మ్యాపు 1, 2 | 3- 0- 0 |
| బిల్డింగ్సు షెడ్యూలు<br>"ఏ"నుంచి "ఇ"వరకు | 2- 8- 0 |

3. ఈ డ్రాఫ్ట్ స్కీమ్ మూలంగా ఎవరికైనా ఇబ్బంది కలిగితే, వారు తమ అభ్యంతరాలనుగాని, ఇతర సూచనలనుగాని లిఖిత పూర్వకంగా కమిషనరుకు 15-10-1947 లోపున అందజేసుకోవచ్చును.

షెడ్యూల్

అమింజకరై పంచాయత్ హద్దులనుంచి మినహాయింపబడిన ప్రభుత్వంచే జి. ఓ. నెం. 1722 ఎల్. ఎ. ఆర్డర్ ప్రకారం మద్రాసు సిటీలో చేర్చబడిన ప్రాంతం. ఈ ఆర్డర్ 1945 ఆగస్టు 15 వ తేదీని జారీచేయబడి, 18-9-1945 తేదీన ఫోర్ట్ సెంట్ జార్జిగెజెట్ పార్ట్ 1 ఎ. లో 125, మరియు 226 పేజీలలో నోటిఫికేషన్ నెం. 147 గా ప్రకటించబడినది. ఈ ప్రాంతం ఈ క్రింద సూచించబడిన సర్వే నెంబర్లుగల పొలాల మూలంగా ఏర్పడినది:—

ఆర్. ఎస్. నంబర్లు 6 నుంచి, 13, 12/1 సి, 9/18, లో కొంత భాగం, 20 లో కొంతభాగం, 1, 36/1, 37, 38/1 నుంచి 37/3, 39నుంచి 48, 59/2, 60/1, 64, కొంతభాగం 67/4 ఎ, 64/2 నుంచి 4, 65/1, 65/2 67/1, 67/2, 67/3 ఏ. 67/5, 88 ఇవి అమింజకరై లోపలి. మరియు ఆర్. ఎస్. నంబర్లు 5/3 లో కొంత భాగం, 3/4 లో కొంతభాగం, 5/5, 10 నుంచి 30, 32 నుంచి 39, 40/5, 40/3 లో కొంత భాగం, 40/4 లో కొంతభాగం. ఇవి, ... విలేజ్ గ్రామం లోపలి.

రిపన్ బిల్డింగ్సు, మద్రాసు. } పి. నరసింహమ్,
4 ఆగస్టు 1947 } కమిషనర్.

## టెండరు నోటీసు

ప్రొద్దుటూరు మునిసిపాలిటీ ప్రాథమిక పాఠశాలకు, ... సప్లయి చేయుటకు ... మునిసిపల్ కమీషనరువారిచే ...-8-47 తేదీ సాయంత్రం 4 గం॥ వరకు ... టెండర్లు ఆహ్వానింపబడును. ... తెలిసికొనగోరువారు రు. 1 చెల్లించి ... తెలిసికొనవచ్చును.

కె. నాగిరత్నం.
కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు,
ప్రొద్దుటూరు మునిసిపాలిటీ.


# ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1947 ఆగస్టు 20, బుధవారం


# సర్ సి. పి. పతనం

"బలవంతుడ నాకేమని పలువురతో నిగ్రహించి పలుకుట మేలా?" అని సుమతీ శతకకారుడు ఏనాడో ప్రశ్నించి వున్నాడు.

ఈ హెచ్చరిక నిష్ఫలం కాగల దేమోననే శంక పొడమి కాబోలు, ప్రకృతినుంచి ఒక సామ్యాన్ని తెచ్చి, "బలవంతమైన సర్పము చలిచీమల చేత జిక్కి చావదె!" అని ఉద్బోధించాడు కూడా.

తిరువాన్కూరు దివాన్ పదవికి సర్ సి. పి. రాజీనామా వార్త వినగానే ఎవరికైనా ఈ సుమతీ శతక పద్యం జ్ఞప్తికి రావడం సహజం.

ఇది ప్రజాస్వామిక యుగం. నిజానికి ఈ యుగంలో భారత సంస్థానాలకుగాని, భారత సంస్థానాధిపతులకుగాని స్థానం లేదు. అయినా, కొన్ని ప్రత్యేక పరిస్థితుల ప్రాబల్యాన్ని గుర్తించి, సంస్థానాలు, సంస్థానాధీశులు, కొన్ని పరిమితులకు లోబడి, మరి కొంతకాలంపాటు మన దానికి భారతప్రజ అంగీకరించింది.

ఇక్కడికి ఇదే మహౌదార్య ప్రకటన అని గుర్తించగల విజ్ఞత లేక సర్ సి. పి. రామస్వామిఅయ్యర్ తిరువాన్కూర్ సంస్థానాన్ని సర్వ స్వతంత్ర రాజ్యంగా ప్రకటించాలని ఎంతో పట్టుదల చూపించాడు.

తిరువాన్కూర్ జానెడు, బెత్తెడు రాజ్యం. "ఉఫ్" మంటే ఎగిరిపో గలిగినట్టిది దాని సైన్యం. ప్రపంచ రాజధాని నగరాలన్నింటిలో రాయబారుల కార్యాలయాలను పెట్టడానికైనా సరిగా సరిపోనంతటిది దాని కోశాగారం. అయినా, ఇండియా, పాకిస్థాన్‌లతోనే కాకుండా, బ్రిటన్, ఫ్రాన్సు, రష్యా, అమెరికా, చైనాలతో సరిసమాన ప్రతిపత్తి అప్పుడే తిరువాన్కూర్‌కు అబ్బినట్టుగానే సర్ సి. పి. ప్రకటనలు చేశాడు.

అధికారదర్పంవల్ల సర్ సి. పి. వాస్తవికతను గుర్తించ లేకపోతే, తిరువాన్కూర్ ప్రజలకు తమ స్థితిగతులనుగురించి లేనిపోని భ్రమలు ఏవీ లేవు. అందువల్ల ఇండియన్ యూనియన్‌లో తమసంస్థానం చేరక తప్పదని వారు పదేపదే హెచ్చరించారు.

ఇంతే కాదు.

ఇరుగుపొరుగునగల తమ సోదర ప్రజలు సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తుండగా, బాధ్యతాయుత పరిపాలనైనా లభించకపోతే, తాము మిన్నకుండబోమని వారు పదేపదే హెచ్చరిక చేశారు కూడా.

"దొరా! నా అభిప్రాయాలను ఖండించదమా? నా అభిమతాలను ధిక్కరించదమా! నా విధానాలను విమర్శించదమా?" అని ఆగ్రహపరవశుడై సర్ సి. పి. సంస్థాన ప్రజలపై క్రూర దమననీతిని ప్రారంభించాడు; వారి గొంతును నులిమి వేయడానికి ప్రయత్నించాడు.

అయితే, ఏ ప్రజోద్యమంపైనైనా పశుబలవిజయం తాత్కాలికంగానే. దమననీతి తీవ్రతకు అప్పుడప్పుడు అణగిపోయినట్టు కనబడినా, అంతిమ విజయం సర్వదా ప్రజోద్యమానిదే!

తిరువాన్కూర్‌లో కూడా సరిగా ఇంతే జరిగింది. సర్వస్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నట్టు తెలిపిన నోటితోనే ఇండియన్ యూనియన్‌లో చేరనున్నామని అది తెలపవలసి వచ్చింది.

అయితే, ఇంత మాత్రానికే సంస్థానప్రజలకు సంతృప్తి కలగ లేదు. సర్ సి. పి. పేరు వారి అనుభూతిలో నిరంకుశ పరిపాలనకు పర్యాయపదమై పోయింది. అందేత సర్ సి. పి. దివాన్ పదవికి ఉద్వాసన జరగాలనే తమ ఆందోళనను వారు విరమించలేదు. నేటితో వారి ఈ కోర్కెకూడా సఫలమైంది.

రాజ్యాంగ విషయాలలో సర్ సి. పి. పలుకుబడి ఇప్పటికీ వున్నప్పటికీ, తిరువాన్కూర్‌లో బాధ్యతాయుత పరిపాలన ఏర్పడ్డంలో ఇక అంతగా విలంబన జరగబోదని ఆశిస్తున్నాము. కొచ్చిన్, తిరువాన్కూర్ సంస్థానాలలోని కేరళ ప్రజలు, మద్రాసు రాజధానిలోని కేరళ ప్రజలతో చేరుటు కలపడం ద్వారా సంయుక్త కేరళ రాష్ట్ర నిర్మాణం జరగనిదే కేరళ జాతికి భవితవ్యం లేదని కొచ్చిన్ మహారాజు విజ్ఞతాపూర్వకంగా చేసిన సూచన ఫలసిద్ధి నందగలదని కూడా ఆశిస్తున్నాము.

## రాజ్యాంగపరిషత్తు కాంగ్రెస్‌పార్టీ సమావేశం

### మైనారిటీల సమస్యపై చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

నేటి సాయంకాలం ఇక్కడ జరిగిన, ఇండియా రాజ్యాంగపరిషత్తు కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మైనారిటీల సమస్యగురించిన సలహాసంఘ నివేదికను ఆగస్టు 20 వ తేదీని ప్రారంభమయే పరిషత్తు సమావేశంలో చర్చకు ప్రతిపాదించడాన్ని గురించి సమాలోచించబడిందని తెలుస్తున్నది.

మైనారిటీల ప్రాతినిధ్యం మొదలైన ముఖ్యాంశముల విషయంలో చేసుకోబడే నిశ్చయాలు సడియా, పాకిస్థాన్‌లలోని ఉన్నతాధికారుల ఆమోదం పొందే విధంగా వుండాలి. గనుక దీనికి అనుగుణమైన విధానాన్ని సూచించేనిమిత్తం కాంగ్రెస్, ముస్లింలీగ్ అగ్రనాయకుల సమష్టి సమావేశం ఒకటి జరపబడాలని కాంగ్రెస్ పార్టీ సభ్యులు అభిప్రాయపడుతున్నట్టు కూడా తెలుస్తున్నది. దీనినిబట్టి చూడగా సలహాసంఘ నివేదిక రేపటి రాజ్యాంగ పరిషత్తు సమావేశం నాటికి సిద్ధం కాకపోవడంకూడా సంభవమే.

ఇండియా రాజ్యాంగ పరిషత్తుచే అతివేగంగా తయారుచేయబడుతున్న ఇండియన్ రిపబ్లిక్ రాజ్యాంగవిధానపు ముసాయిదాను పరిశీలించే నిమిత్తం కాంగ్రెస్, ముస్లింలీగ్, ఇతర సంస్థానాల ప్రతినిధులతో కూడిన ఒక ప్రత్యేక సంఘాన్ని నియమిస్తుందని లాబీ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

## ఆంగ్లో - అమెరికన్ ఆర్థిక విషయక సమావేశం

### ప్రాథమిక చర్చల ప్రారంభం

వాషింగ్టన్, ఆగస్టు 19—

బ్రిటన్ ఆర్థిక క్లిష్టపరిస్థితిని గురించి సమాలోచించే నిమిత్తం నిన్న రాత్రి ఇక్కడ బ్రిటిష్, అమెరికన్ ప్రతినిధుల తొలి సమావేశం ప్రారంభమైంది. 90 నిమిషాలసేపు చర్చలు జరిగిన పిమ్మట సమావేశం పూర్తికాగానే ఈ క్రింది సంయుక్త ప్రకటన చెయ్యబడింది:

ఆంగ్లో - అమెరికన్ అప్పు ఒడంబడికపై సంతకాలు జరిగినప్పటినుంచి బ్రిటన్‌లో వచ్చిన ఆర్థిక పరిణామాలను గురించి బ్రిటిష్ ప్రతినిధులు వివరించారు.

"ఆంగ్లో - అమెరికన్ ఆర్థిక విషయక సమావేశాలు నేడు మళ్లీ జరుగుతాయి. రాత్రి జరిగిన ప్రథమ సమావేశంలో ముందు కార్యక్రమానికి సంబంధించిన వివరాలు నిర్ణయించబడ్డాయి. ప్రధాన ఆర్థిక సమస్యలపై చర్చలు, ఈనాడు మొదలు జరుగుతాయి.

## స్టెర్లింగ్ నిల్వలు

### బ్రిటన్ స్తంభింపచేసే అవకాశం కలదట

కాన్‌బెర్రా, ఆగస్టు 19—

ఆస్ట్రేలియన్ రాష్ట్రాల ప్రధానమంత్రులతో జరిగిన సమావేశంలో ఆస్ట్రేలియా ప్రధాని ... ఇలా అన్నారు.

"వాషింగ్టన్‌లో బ్రిటన్ అమెరికాలకు జరుగు తున్న ... సంప్రదింపులు విఫలమైతే, ఆస్ట్రేలియన్ స్టెర్లింగ్ నిల్వలనేమి, ఇతర డొమినియన్ల స్టెర్లింగ్ నిల్వలనేమి బ్రిటన్ స్తంభింపచెయ్యవచ్చు."

ఈ సమాచారం ఆది విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

(మన విలేఖరి)

త్రివేండ్రం, ఆగస్టు 19—

తిరువాన్కూర్ రాజ్యాంగసంఘం ప్రతినిధులను, ఇతర సంస్థల ప్రతినిధులను సమావేశపరచి వారితో రాజకీయపరిస్థితులను గురించి చర్చించి, ఒడంబడిక చేసుకొనడానికి తిరువాన్కూర్ సంస్థాన ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

4 వ పేజీ తరువాయి

## రాడ్‌క్లిఫ్ తీర్పు నిరసన

కొండజాతిప్రజల ఉపసంఘంలో సభ్యుడు,— ఆదివాసీనాయకుడు శ్రీ జయపాల్‌సింగ్, సరిహద్దు నిర్ణాయకసంఘం యిచ్చిన అవార్డును గురించి విమర్శిస్తూ యునైటెడ్‌ప్రెస్ విలేఖరితో ఇంటర్వ్యూలో మాట్లాడుతూ యిలా అన్నారు.

"సరిహద్దు నిర్ణాయకసంఘం యిచ్చిన అవార్డ్ ఘోరమైన అన్యాయాన్ని ఎత్తిచూపుతున్నది. ఒక సిద్ధాంతం ప్రకారం ఈ నిర్ణయాలు జరగలేదని తోస్తున్నది. ప్రజాభిప్రాయాన్ని ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యంచేయడం జరిగింది.

"చిట్టగాంగ్ కొండదారులు తూర్పు బెంగాల్‌లో కలిపివేయబడినాయి. ఈ కొండదారులు పూర్తిగా మినహాయింపబడిన ప్రాంతాలు. ఇవి ఎన్నడు బెంగాల్ పరిపాలనకిందలేవు. ఈ ప్రాంతాలు తూర్పు బెంగాల్‌లో చేరడానికి, యిక్కడ నివసిస్తున్న 25 లక్షల మంది ప్రజలు యిద్ద గించడంలేదు. తాము ప్రత్యేకంగా పరిపాలించబడాలనీ, కానిపక్షంలో ఈ కొండ ప్రాంతాలను అస్సాంలో అంతర్భాగంగా చేర్చాలనీ వీరు కోరుతున్నారు. అసలు ఈ ప్రాంతాలలోని జనాభాలో నూటికి 94 వంతులు కొండజాతులవారనే విషయాన్ని సరిహద్దు నిర్ణాయకసంఘం నిర్లక్ష్యం చేసింది. కొండజాతులవారిపట్ల పాకిస్థాన్ దృక్పథం కాంగ్రెస్ వాదులకంటె తీవ్రంగా మారితేనే తప్ప, ముందుముందు చాలా కష్టాలు కలుగ వచ్చునని భావిస్తున్నాను. ఒక విషయంమాత్రం నిశ్చయం. కొండజాతి ప్రజలు, తటితులను యిక ఎంతమాత్రం విశ్వసించబోరు.

### "అమితమైన ఆశాభంగం"

పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు సభ్యుడు సర్దార్ ఉజ్జ్వల్‌సింగ్, పంజాబ్ సరిహద్దు నిర్ణాయక సంఘం యిచ్చిన అవార్డునుగురించి విమర్శిస్తూ, అది అమితమైన ఆశాభంగాన్ని కలిగిస్తున్నదనీ, సిక్ఖులుకోరిన ప్రాంతాలేవీ వారికి సంక్రమించలేదనీ చెప్పారు. అయినప్పటికీ పరిస్థితులను సావధానంగా పరిశీలించి, ధైర్యంగా యెదుర్కోవాలనీ, వ్యక్తిగతంగా చర్యలకు దిగితే హానికరంగా పరిణమిస్తుందనికూడా ఆయన చెప్పారు.

### బెంగాల్ సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ ఆగస్టు 18—

సరిహద్దు నిర్ణాయకసంఘం యిచ్చిన అవార్డ్‌ను రాజ్యాంగ పరిషత్తులోని బెంగాల్‌సభ్యులు నేడు పరిశీలించారు.

ఏ యే సిద్ధాంతాలను అనుసరించి తన విధులను నిర్వర్తించాలని నిర్ణయించబడిందో, ఆ సిద్ధాంతాలను సరిహద్దు నిర్ణాయకసంఘం పూర్తిగా వుల్లంఘించిందని వారు అభిప్రాయపడ్డారు. వారింకా యిలా అన్నారు.

"నాన్—ముస్లిములు మెజారిటీగా వుండి, ఊహాకల్పిత విభజనలో పశ్చిమ బెంగాల్ చేర్చబడిన ఖుల్నా జిల్లాను పూర్తిగా తూర్పు బెంగాల్‌లో చేర్చడం అమితమైన ఆశాభంగాన్ని కలిగిస్తున్నది. ఈ అవార్డ్‌వల్ల, బెంగాల్‌రాష్ట్రం మూడుభాగాలుగా చీలిపోతుంది. ఉత్తరాన వున్న డార్జిలింగ్, జల్‌పాయ్ గురి జిల్లాలు, పశ్చిమ బెంగాల్‌కు మధ్యగా నాన్-ముస్లిములు అధిక సంఖ్యాకులుగా వున్న ప్రాంతాలు వున్నప్పటికీ ఈ జిల్లాలను పశ్చిమ బెంగాల్‌నుంచి వేరుచేసి వేశారు. హిందువులు అధిక సంఖ్యాకులుగా గల జల్‌పాయ్ గురి జిల్లాను అకారణంగా ఛిన్నాభిన్నం చేశారు. మొదటినుంచి మినహాయించబడి నూటికి 98 వంతులు నాన్-ముస్లిములను కలిగి వున్న చిట్టగాంగ్ కొండదారులను పాకిస్థాన్‌లో కలిపివేయడం హృదయవిదారకంగా వున్నది. ఈ ప్రాంతము అంతా నిన్న మొన్నటివరకు స్వతంత్రంగా వున్నది. ఈ నిర్ణయాలవల్ల దేశంలో కసి పెరిగి యెడతెగని ప్రతిఘటన బయలుదేరుతుంది.

### "డాన్" పత్రిక విమర్శ

కరాచీ, ఆగస్టు 18—

సరిహద్దు నిర్ణాయకసంఘం యిచ్చిన తీర్పును ముస్లిములు, సిక్ఖులుకూడా యిక్కడ తీవ్రంగా విమర్శించారు. ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు అవార్డ్‌ను అంగీకరించినప్పటికీ ప్రజలు దీనికి సమ్మతించవలెననీ, పంజాబ్‌లో అంతర్యుద్ధం మరింత తీవ్రంగా కొనసాగవచ్చునని యిక్కడ భావించబడుతున్నది. "సరిహద్దుల స్వభావ నాశనం" (ఫెంటోరియల్ మర్డర్) అనే శీర్షికింద "డాన్" పత్రిక అవార్డ్‌ను తీవ్రంగా విమర్శిస్తూ యిలా వ్రాసింది:

తమ హక్కు భుక్తములనుండి లాగివేయబడిన ప్రాంతాలవిషయమై, ముస్లింజాతి తీవ్ర ప్రతిఘటన జరుపుతుంది. తమ హక్కులను వారు కోల్పోజాలరు. "ఈద్" రోజున ముస్లిములు పండుగ జరుపుకోకుండా, లాగోళికంగా పాకిస్థాన్ సంపూర్ణస్వరూపాన్ని సాధించేవరకు తమ విధానాలను అనుసరించి కృషిచేస్తామని కార్యదీక్ష వహించాలి"

సరిహద్దు నిర్ణాయకసంఘం పునఃకార్యక్రమం ఆరంభించవలసిందిగా, ముస్లిములు ఎల్లుబడుతారని సింధ్ ప్రధాని మిస్టర్ కుహ్రో చెప్పారు.

### ఇండియా ప్రభుత్వవర్గాల ఆందోళన

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

చిట్టగాంగ్ కొండదారులను తూర్పుబెంగాల్‌లో కలిపివేయడానికి సంబంధించినంతవరకు బెంగాల్ సరిహద్దు నిర్ణాయకసంఘం యిచ్చిన అవార్డ్ ఇండియా ప్రభుత్వంలోని వున్నతవర్గాలలో ఆందోళన కలిగిస్తున్నదని తెలుస్తున్నది.

సరిహద్దు నిర్ణాయకసంఘం అందజేసిన నివేదికలో పేర్కొనబడిన నిర్ణయాలన్నిటికీ అధ్యక్షుడు సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్ బాధ్యత వహించారు. జూన్ 30 వ తేదీన సరిహద్దు నిర్ణాయక సంఘాలను నియమిస్తూ, గవర్నర్-జనరల్ చేసిన ప్రకటనలో పేర్కొనబడిన నియమ నిబంధనలను, విధులను, ఈ యన అతిక్రమించాడని, ఇండియా ప్రభుత్వం సంప్రదించిన రాజ్యాంగ ప్రవీణులు అభిప్రాయ పడుతున్నట్టుగా యునైటెడ్ ప్రెస్ విలేఖరి తెలుపుతున్నారు.

బెంగాల్ సరిహద్దు నిర్ణాయక సంఘానికి సంబంధించిన నియమ నిబంధనల ప్రకారం, చిట్టగాంగ్ కొండదారుల విషయమై ఈ సంఘం విచారించడానికి హక్కు లేదనీ, అవిషయం, ఈ సంఘం జూరీస్ డిక్షన్‌కిందకు రాదనీ రాజ్యాంగ ప్రవీణులు అభిప్రాయ పడుతున్నారని తెలుస్తున్నది. ఈ కొండదారులు యింత వరకు మినహాయించబడిన ప్రాంతాలుగా పరిగణించబడినాయనీ, ఇవి ఎన్నడు బెంగాల్ పరిపాలన క్రింద వుండలేదనీ వీరు చెబుతున్నారు. అందువల్ల, ఈ ప్రాంతాలన్నిటినీ, తూర్పు బెంగాల్‌కు కేటాయిస్తూ సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్ చేసిన నిర్ణయం దీనికి భిన్నంగా వున్నదని రాజ్యాంగ ప్రవీణులు అభిప్రాయ పడుతున్నారు.

ఇండియా ప్రభుత్వం వీరి అభిప్రాయాలను పాటలంగా పరిశీలిస్తున్నదనీ, ఈ విషయమై త్వరలోనే ఒక ప్రకటన వెలువడవచ్చుననీ తెలుస్తున్నది.

### బ్రిటన్‌లోని లీగ్‌నాయకుని నిశితవిమర్శ

లండన్, ఆగస్టు 19—

హిందూస్థాన్, పాకిస్థాన్‌లు పరస్పరం యుద్ధం ప్రకటించుకోడానికి, సరిహద్దు నిర్ణాయకసంఘం యిచ్చిన అవార్డ్ బహిరంగంగా ప్రేరేపిస్తున్నదని బ్రిటన్‌లోని ముస్లింలీగ్ అధ్యక్షుడు మిస్టర్ అలీ మహమ్మద్‌ఖాన్ నిన్నరాత్రి ఒకవిందుసందర్భంలో మాట్లాడుతూ చెప్పారు. ఈ అవార్డ్, తెలివితక్కువగాను, లజ్జాకరంగాను, అన్యాయంగాను వున్నదని కూడా ఆయన చెప్పారు.

# ఇండియా ప్రధాని నెహ్రూకు విదేశ ప్రధానుల అభినందన

న్యూఢిల్లీ, ఆగస్టు 17—

ఆగస్టు 15 వ తేదీన ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకు, పోర్చుగల్ ప్రధాని డాక్టర్ ఆంటోనియో సలాజార్ ఈ విధంగా ఒక సందేశం పంపారు.

"శాంతియుతమైన అన్ని లక్ష్యాలను మీరు విజయవంతంగా సాధించగలరని, ఇండియా ప్రజలకు మీరు పురోభివృద్ధి చేకూర్చగలరని ప్రభుత్వం ఆశిస్తూ మీకు శుభాకాంక్షలను పంపుతున్నది."

ఇందుకు పండిట్ నెహ్రూ ఇలా సమాధానమిచ్చారు:

"స్వాతంత్ర్యసంసిద్ధివల్ల ఇంతకాలంనుంచి భారతదేశం కంటున్న కలలు పండిన ఈ సమయంలో మీరుపంపిన సందేశానికి ధన్యవాదులు."

### సర్ డాన్ సందేశం

పండిట్ నెహ్రూకు స్వీడిష్ ప్రధాని ఇలా సందేశం పంపారు:-

"భారత ప్రభుత్వం సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని పొందుతున్న ఈ తరుణంలో మీదేశం పురోభివృద్ధి గాంచాలని ఆకాంక్షలతో శుభసందేశాన్ని పంపడానికి స్వీడిష్ ప్రభుత్వం సంతసిస్తున్నది."

### ఇరాన్ సందేశం

"అతిప్రాచీనమైన భారతదేశం స్వాతంత్ర్యోత్సవాన్ని జరుపుకొంటున్న ఈ సమయంలో ఇరాన్ ప్రభుత్వం తరఫున హృదయ పూర్వకాభివందనాలను నేను పంపుతున్నాను. అనేక కారణాలవల్ల తనకు అత్యంత సన్నిహితమైన ఇండియా ప్రజలు పురోభివృద్ధిగాంచుతు తనతో సన్నిహితమైన సంబంధ బాంధవ్యాలు కలిగివుండాలని ఇరాన్ ఆశిస్తున్నది."

### పర్షియా సందేశం

లండన్, ఆగస్టు 18—

ఇండియా, పాకిస్థాన్ డొమినియన్ల సంస్థాపనను హర్షిస్తూ పర్షియా ప్రభుత్వం నేడు చేసిన ప్రకటనను టెహరాన్ రేడియో ప్రసారం చేసింది ఇండియా, పాకిస్థాన్ డొమినియన్లు రెండింటితోను రాజకీయ సంబంధ బాంధవ్యాలను నెలకొల్పుకొనడానికి తను నిశ్చయించినదనీ, రాయబారులను పరస్పరం పంపవలసిందని కూడా ఈ ప్రకటనలో ఇండియా, పాకిస్థాన్‌లను పర్షియా ప్రభుత్వం ఆహ్వానించింది.

### లార్డ్ పెథిక్ లారెన్స్ శుభ సందేశం

లండన్, ఆగస్టు 18—

ఇండియా "మాజీమంత్రి" లార్డ్ పెథిక్ లారెన్స్ ఇండియా, పాకిస్థాన్‌లకు అధికారప్రదానోత్సవ సమయంలో పంపిన సందేశాలను నేడు బి. బి. సి. ప్రసారం చేసింది.

ఈ సందేశంలో లార్డ్ పెథిక్‌లారెన్స్ ఇలా అన్నారు:—

"మేము నేడు వదులుకొంటున్నది. మీరు స్వీకరిస్తున్నది గురుతరమైన బాధ్యత. దృఢ సంకల్పంతో, ప్రగాఢ విశ్వాసంతో, అమితధైర్యంతో ఈ బాధ్యతను మీరు స్వీకరిస్తున్నారని నాకు తెలుస్తున్నది. ప్రపంచ చరిత్రలో అపూర్వమైన కర్తవ్యాన్ని మీరు. మీ నాయకులు కలిసి నెరవేర్చవలసివుంది. మీ చిత్తశుద్ధిని, మీదృఢసంకల్పాన్ని అన్ని పరీక్షకు గురిచేయగల గురుతర సమస్యలను మీరు పరిష్కరించవలసివుంది.

"సాంఘికంగా అన్నివర్గాలకు న్యాయం. ఆర్థికంగా అన్నివర్గాలమధ్యసమత్వం సాధించి, మీకేకాక మీకు ఇరుగుపొరుగులలోవున్న దేశాల పురోభివృద్ధికి దోహదమివ్వగల స్వతంత్ర ప్రజాస్వామిక వ్యవస్థనే ప్రాతిపదికగా మీ నూతన జీవితాన్ని ప్రారంభించ తలపెట్టినందున నేను చాలా సంతసిస్తున్నాను. స్వపరిపాలనా విధానాన్ని అమలుజరుపుకొనడంలో విజ్ఞతతో, ధైర్యంగా వ్యవహరించగల నాయకులు ప్రజానీకానికి అత్యవసరం. నాయకులను నిర్మాణాత్మక దృష్టితో విమర్శించడంకూడా అత్యవసరం. అయితే ప్రజాస్వామిక సూత్రాలను గురించి కూలంకషపరిజ్ఞానంగల దీయుడురే యిట్టి విమర్శలు చేయడానికి అర్హులు."

## 90 ఏళ్ళవరుడు 19 ఏళ్ళ వధువు

### తన జన్మదినోత్సవంతోపాటు మరొక భార్యను కట్టుకున్న ధనికుడు

డుండీ, ఆగస్టు 18—

నేటాల్ నీగ్రోజాతి నాయకుడు మాదుబాబా నేడే తన తొంభైయవ జన్మదినోత్సవం జరుపుకొని, మరొక భార్యను కట్టుకున్నాడు. ఆమె వయస్సు 19 సంవత్సరాలు మాత్రం.

దక్షిణాఫ్రికా ఆదిమజాతినాయకులలో ఇతనే అందరిని మించిన ధనికుడు. అతడుల వ్యాపారంలో బాగా డబ్బుసంపాదించాడు. పశువులను అమ్మినప్పుడు రొఖ్ఖంయిస్తేనే పుచ్చుకుంటాడుగాని, చెక్కుల్ని, నోట్లను పుచ్చుకోడు. ఈ విధంగా సంపాదించిన నాణెములను గోతిలో పాతేసాడు. యుద్ధానికి పూర్వం సంపాదించి పాతిపెట్టినవి 20,000 కాసులు వుంటాయనుకుంటున్నారు.

## రాంపూర్‌లో ప్రశాంత పరిస్థితి

రాంపూర్, ఆగస్టు 18—

గడచిన నాలుగు రోజులుగా రాంపూర్ పరిస్థితి ప్రశాంతంగా వుండనీ, ఏ దుర్ఘటనా జరుగలేదని రాంపూర్ సంస్థాన ప్రభుత్వం సమాచార శాఖ నేడు ప్రకటించింది.

"ప్రజలు తమ నిత్యవ్యవహారాలను మామూలుగా జరుపుతున్నారు. రేపటినుంచి ఉదయం 7.0 గంటలనుండి సాయంకాలం ఏడు గంటలవరకు కర్ఫ్యూ సడలింపబడుతుంది. కార్ఖానాలు మామూలుగా పనిచేస్తున్నవి. కార్మికులు పని మానివేయక వాల్గొంటున్నారు.

## ప్రభుత్వోద్యోగులచే దేశభక్తి ప్రమాణాలు

### జాతీయ ప్రభుత్వ నిర్ణయం

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 19—

దేశంపట్ల, రాజ్యాంగంపట్ల భక్తి విశ్వాసాలను వెల్లడించే ప్రమాణాలను, దేశసేవకై తనువులు అర్పిస్తున్నామన్న ప్రమాణాన్ని ఇండియన్ డొమినియన్ ఉద్యోగులందరు స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తున్నది. నేటి ఉదయం జరిగిన జాతీయ మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రమాణపత్రం పూర్తిగా నిర్ణయించబడిందని తెలుస్తున్నది. అధికారాన్ని స్వీకరించక పూర్వమే జాతీయమంత్రివర్గం సమాలోచనలు జరుపడం ఇది రెండవతూరి.

## పోలీసుశాఖచే దేశభక్తి ప్రమాణస్వీకరణ

మద్రాసు, ఆగస్టు 19—

మద్రాసునగర పోలీసు శాఖాసభ్యులు నేటి ఉదయం ఇండియన్ యూనియన్‌ను భక్తివిశ్వాసాలతో సేవిస్తామని దేశభక్తి ప్రమాణం స్వీకరించారు.

పోలీసుఇన్‌స్పెక్టర్లు సబ్-ఇన్‌స్పెక్టర్లచే దేశభక్తిప్రమాణం చేయించారు. పిమ్మట సబ్-ఇన్‌స్పెక్టర్లు హెడ్‌కానిస్టేబుల్స్‌చేత, కానిస్టేబుల్స్‌చేత ఇంగ్లీషు, తెలుగు, తమిళ భాషలలో దేశభక్తి ప్రమాణం చేయించారు.

దేశభక్తి ప్రమాణం పాఠం: "ఇండియాకు, రాజ్యాంగాన్ని పొందిన ఇండియన్ యూనియన్ రాజ్యాంగానికి భక్తివిశ్వాసాలతో సేవచేస్తాననీ, నా ఉద్యోగపువిధులను భక్తితో పాలిస్తానని నేను ప్రమాణం చేస్తున్నాను"

## కేడిజ్ నౌకాశ్రయంలో పెద్ద ప్రేలుడు ప్రమాదం

మాడ్రిడ్, ఆగస్టు 18—

నిన్న రాత్రి కేడిజ్ నౌకాశ్రయంలో ఒక భయంకరమైన ప్రేలుడు ప్రమాదం సంభవించింది.

నేటి ఉదయానికి కేడిజ్‌లోని ఆస్పత్రులు, గాయపడినవారితో నిండిపోయాయి. మిగిలినవారిని ... సమీపంలో వున్న శాన్ ఫెర్నాండో నగరంలోని ఆస్పత్రులకు పంపించారు.

ఈ ప్రేలుడు ప్రమాదంలో ఎందరు మరణించారో, ఎందరు గాయపడ్డారో ఇంకా సరిగా తెలియదు.

ఈ ప్రేలుడు నౌకాశ్రయానికి చెందిన రివాడు ... గోడౌన్‌లో బయలుదేరింది. దీని ఫలితంగా పక్కనే వున్న మందుగుండు సామాను అనేకమైన ... సప్‌మెరీన్ డిపోకు చెందిన టార్పిడోలు, మందు గిడ్డంగులకు వ్యాపించాయి.

కేడిజ్‌నుంచి పైప్రదేశాలకు పోయే రోడ్లన్నీ నేటిపుదయం భయ ప్రాంతుడై నారిపోతున్న ప్రజలతో కిటకిటలాడి పోతున్నాయి.

కేడిజ్ నగరంలో మరికొన్ని అగ్ని ప్రమాదాలుకూడా సంభవించవచ్చని ... అగ్నిమాపక దళాలకు చెందినవారు తప్ప ఇతరులెవరూ నగరంలో ప్రవేశించకూడదని అధికారులు ఒక నిషేధాజ్ఞను ప్రకటించారు.

నిన్నరాత్రి ప్రారంభమైన స్పానిష్ మంత్రివర్గ సమావేశం కేడిజ్ ప్రేలుడు ప్రమాదాన్నిగురించి చర్చించేనిమిత్తం నేడుకూడా కొనసాగించబడుతున్నది.

1 వ పేజీ తరువాయి

## సర్ సి. పి. రాజీనామా

(3) సంస్థానమంతటా కొన్ని సంవత్సరాలలో క్రమేపి ఉచిత నిర్బంధ విద్యావిధానాన్ని అమలు జరపడం. ఇందువల్లనే భారత సంస్కృతి పునరుజ్జీవన కార్యక్రమంలో, ఈ కృషియే తిరువాన్కూర్‌కు అగ్రతాంబూలం తెచ్చిపెట్టింది. తిరువాన్కూర్ విశ్వవిద్యాలయాన్ని, శాస్త్ర పరిశోధనకై ఇతర సంస్థలను స్థాపించడం, ప్రస్తుత బొంబాయి గరాన్ని, ... విద్యాలయాలను స్థాపించడం కూడా ఇందులో ఒక భాగమే.

(4) నైసర్గిక పరిస్థితులవల్ల, జనసమ్మర్దంవల్ల ఆహార పదార్థాల విషయంలో తిరువాన్కూరుకు స్వయం పోషకత్వ స్థితి లభించడం దుర్లభం కనుక పారిశ్రామిక పురోభివృద్ధి ద్వారా ఆర్థికంగా పాటవం కలిగించి, తనకు కావలసిన ఆహార పదార్థాలను తిరువాన్కూర్ ఖరీదు చేయగల స్తోమతు కలిగించడం నాల్గవది.

సంస్థాన ప్రభుత్వమే చేపల పరిశ్రమను సాగించడం ద్వారా చేపనూనె ఉత్పత్తిచేసి వాణిజ్యం చేయడం, సంస్థాన ప్రజలకు అవసరమైన కొన్ని పదార్థాన్ని అందుబాటులో వుంచడం ఇందులో ఒక భాగమే.

(5) వ్యవసాయ పురోభివృద్ధి ఐదవది ఎరువుల ఫ్యాక్టరీలో ప్రారంభమై ప్రవేశపెట్టబడిన ఇరిగేషన్, పంపింగ్ సౌకర్యాలు సమకూర్చడం ఇందులో ఒకభాగం.

(6) రసాయనపదార్థాలు, ఉప్పు, పీడీకి సంబంధించిన తదితరవస్తువులు, రబ్బరు, అల్యూమినియం, పోర్సిలిన్, కాగితం, ... కలప, రేయాన్ మొదలగు పరిశ్రమలు వృద్ధిచేయడం ఆరవది.

(7) తిరువాన్కూర్ ఆర్థిక స్వాతంత్ర్యను వృద్ధి చేయడం ఏడవది. ఈ సంవత్సరం తిరువాన్కూర్ సంస్థానానికి దాదాపు 10 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. ఇంతటి చిన్న సంస్థానానికి ఇంత పెద్దగా ఆదాయం రావడంతో ఇండియాలో అన్ని యూనిట్లకంటె అత్యంత భాగ్యవంతమైనదిగా పరిణమించింది.

ఈ విధంగా, ఈ లక్ష్యాల సాధనకై నేను కృషిచేశాను. నేను తలపెట్టిన కార్యక్రమాన్ని నిర్వహించడంలో మహారాజా ... ప్రదర్శించిన సహకార భావానికి ఆయనకు కృతజ్ఞుడను. ఈ లక్ష్యాల సాధనయత్నంలో కొంతవరకు విజయం సాధించగలిగాను.

వయోజనులకు ఓటింగ్ అధికారంపై ఆధారపడిన, అన్నివర్గాలకు జనసంఖ్యనిష్పత్తిపై ప్రాతినిధ్యం లభించేటట్లుగా కౌన్సిల్‌ను స్థాపించడం ఈ రెండు సభలలోను ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రతినిధులే వుండడానికి దోహదం రాజ్యాంగచట్టం అమలులోనికి తేబడింది.

నాకు ఒకహృతికరమైన వేదసాహిత్యగోష్ఠిని నిరాటంకంగా సాగించే అవకాశం కల్పించుకొనడానికి గానూ క్రితం దివాన్‌గిరికి రాజీనామా ఇచ్చాను. అప్పుడు జరుగుతున్న రాజకీయ పరిస్థితులు అత్యంతముఖ్యమైనవని కావడంచేత నేను గిరిని అప్పుడు వదలివేయరాదని మహారాజా నన్ను కోరారు. అందుచేత రాజీనామాను ఉపసంహరించుకోవలసి వచ్చింది.

నూతనశకం ప్రారంభమైంది. రాజ్యాంగపరిధిలో మహారాజాకు సహాయం చేయడానికి నేను కృషిచేశాను.

ఆగస్టు 15 వ తేదీన సార్వభౌమత్వం, రద్దు కావడంవల్ల తిరువాన్కూర్ సంస్థానం సర్వస్వతంత్రమైంది. అయితే ఇండియన్ డొమినియన్‌తో తనకు సంబంధించిన కొన్ని విషయాలలో డొమినియన్ ప్రభుత్వంతో సంస్థానం ఒడంబడిక చేసుకున్నది.

ఇక నా కర్తవ్యం తీరిపోయింది కనుక ఇప్పుడు దివాన్‌గిరిని వదలివేయడానికి మహారాజా అనుమతిని నేను పొందాను.

తిరువాన్కూర్ మహారాజా, ఆయన సంతతి చిరకాలం వర్ధిల్లాలని అన్ని రంగాలలోను తిరువాన్కూర్ పురోభివృద్ధి గాంచాలని ఆశిస్తున్నాను.

## పంజాబులో కల్లోలం

### అణచడానికై రాష్ట్రప్రభుత్వం నిర్ణయం

అమృతసర్, ఆగస్టు 18—

ఇండియా, పాకిస్థాన్ ప్రధాన మంత్రులు, రక్షణశాఖామంత్రులు జరిపిన సమావేశంలో కొన్ని నిర్ణయాలు జరిగినవనీ, వాటిని తక్షణమే అమలు జరపాలని నిర్ణయిస్తూ తూర్పు, పశ్చిమ పంజాబురాష్ట్రాల ప్రధాన మంత్రులు సర్దార్ స్వర్ణ సింగ్, మిస్టర్ ... అలీ కలిసి సంయుక్త ప్రకటన చేశారు.

తూర్పు, పంజాబురాష్ట్రాల సరిహద్దులలో కల్లోలాన్ని అణచివేయడానికి రెండు రాష్ట్రీయప్రభుత్వాలు నిర్ణయించినవనీ, రాంతభద్రతల రక్షణకై అధికారులతో ప్రజలు సహకరించాలని కూడా ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేయబడింది.


ఏడెండు రావిడొ

మా శ్రేష్ఠమైన హెయిర్

కటింగ్ సెలూను ... తలకిందులుగా ...
(కటింగ్ కార్పొరేషన్, వి. వి. సం 267, ... (హెడ్ ఆ)

చిత్రకోట్ గిరిపంపాదిన

ఒక మోతాదు 31 8 47 ... (పౌర్ణమి) నేవిస్తే, ... సంపూర్ణంగా నివారణ కాగలదు ఇంగ్లీషులో కాని హిందీలోగాని వ్రాయండి

Manager,
SRI SEWA MANDAL,
P O CHITRAKOT (U.P.)

# "పంజాబ్‌లో అరాజకత్వాన్ని సహించబోము"

## దుండగీండ్రను నిర్దాక్షిణ్యంగా అణచివేయ దృఢ సంకల్పం

## ఇండియా, పాకిస్థాన్ ప్రధానులు సంయుక్తంగా చేసిన ప్రకటన

### శాంతియుతంగా, చట్టబద్ధంగా ప్రవర్తించవలసిందిగా ప్రజలకు విజ్ఞాపన

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

"అరాజక చర్యలను, దౌర్జన్య కృత్యాలను ఏ ప్రభుత్వం సహింపజాలదు. కల్లోల కారకులను వెంటనే హతమార్చడానికి మేము తగినచర్యలు తీసికొన్నాము" అని ఇండియా, పాకిస్థాన్‌ల ప్రధానులు పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, మిస్టర్ లియాకత్ ఆలీఖాన్‌లు పంజాబ్ పరిస్థితినిగురించి ఒక సంయుక్త ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో యింకా యిలా వున్నది:

"మూడు రోజుల కిందట ఇండియా పాకిస్థాన్‌లలో అధికారప్రదానం జరిగి కొత్త ప్రభుత్వాలు నెలకొన్నాయి. పంజాబ్‌లో మాత్రం తప్ప తక్కిన ప్రాంతాలన్నిటిలోను ఈ చరిత్రాత్మక సంఘటనను గురించి మహోత్సవాలు జరిగినాయి. తూర్పు, పశ్చిమ పంజాబ్‌లలో మాత్రం ఆనందించడానికి బదులు ప్రజలు విపరీతమైన కష్టనష్టాలకు లోనయాయి. కల్లోలాలు యింకా సాగుతూనే వున్నవి.

"పంజాబ్‌లోని ఈ విషమపరిస్థితిని గురించి పరిశీలించడమే మా ప్రభుత్వాలు తీసికొన్న మొదటి చర్య. ఈ హింసాకాండకు ఇదివరకు ... విజ్ఞప్తులు, ప్రకటనలు చేశాము. 17 వ తేదీ వుదయం మేము అంబాలాకు వెళ్ళి అక్కడ ఒక సమావేశం జరిపాము. తూర్పు, పశ్చిమ పంజాబ్ రాష్ట్రాల గవర్నర్లు, మంత్రులు, సీనియర్ వుద్యోగులు, ఇండియా రక్షణ శాఖ మంత్రి సర్దార్ బలదేవ్‌సింగ్, డిప్యూటీ సుప్రీం కమాండర్, పంజాబ్ సరిహద్దు రక్షణదళం కమాండర్ కూడా ఈ సమావేశానికి హాజరయారు. మాస్టర్ తారాసింగ్, జ్ఞాని కర్తార్‌సింగ్ మొదలైన సిక్కు నాయకులతో సంభాషించే అవకాశంకూడా మాకు కలిగింది.

"తూర్పు, పశ్చిమ పంజాబ్ రాష్ట్రాలలో జరుగుతున్న ఈ హింసాకాండను, గృహదహనాలను, దౌర్జన్యకృత్యాలను వెంటనే ఆపివేయడానికి అవసరమైన చర్య తీసికోవాలని ఈ సమావేశంలో నిర్ణయించబడింది. ఈ కల్లోలాలను తుదముట్టించడానికి మిలిటరీ యేర్పాట్లు పరిపాలనా సంబంధమైన యేర్పాట్లుచేయడమేగాక ప్రజానాయకులు కూడా కృషిచేస్తూ శాంతి సంస్థాపనకు విజ్ఞాపన చేస్తారు. ఇటువంటి అరాజక చర్యలను, దౌర్జన్య కృత్యాలను ఏ ప్రభుత్వం సహింపజాలదు. కేంద్రంలోను, పంజాబ్‌లోను ప్రస్తుతం వున్న ప్రభుత్వాలు అధికారాన్ని స్వీకరించి మూడు రోజులే అయింది. పాత విధానాలకు స్వస్తిచెప్పడమే వీటి అభీష్టం. నేడు ఏ సంఘటన జరిగినప్పటికీ ఈ ప్రభుత్వాలే పూర్తిగా బాధ్యతవహిస్తాయి. పంజాబ్‌లో శాంతిభద్రతలను పునరుద్ధరించడానికి వీరు కృతనిశ్చయులైనారు. ఈ కల్లోలాలవల్ల ప్రతి మతవర్గంవారు ఎంతో నష్టపడ్డారనీ ఇప్పటికైనా వీటిని తుదముట్టించకపోతే ప్రజలు మరింతగా నష్టాలపాలుకా వలసివస్తుందనీ సుస్పష్టంగా తెలుస్తున్న విషయమే. అందువల్ల తూర్పు, పశ్చిమ పంజాబ్ ప్రభుత్వాలు ఈ విషయంలో సంయుక్తంగా చర్య తీసికోడానికి యేర్పాట్లు చేయబడినాయి. వాటికి కేంద్రప్రభుత్వాల సహాయం, వివిధ మతవర్గ నాయకుల సహకారం లభిస్తవి.

### ఉద్యోగులకు ఆదేశం

"ఏ మతవర్గంలో పనిచేస్తున్న వుద్యోగులైనప్పటికీ, ఈ విధానాన్ని అనుసరించి ప్రవర్తించాలని ఆదేశిస్తున్నాము. సక్రమ విధానాలద్వారా వారు తీసికొనేచర్యలన్నీ సమర్థించబడుతాయి. ఏ ప్రాంతంలో అయినా కల్లోలాలు యింకా కొనసాగితే, ఆ ప్రాంతంలోని ఉద్యోగి తనవిధులను సరిగా నిర్వర్తించలేదని పరిగణించబడుతుంది. ఏ తరగతిలో పనిచేస్తున్నప్పటికీ, ఉద్యోగులందరు ఈ విషమతరుణంలో నిష్పక్షపాతబుద్ధితో ప్రవర్తించి తన విధులను నెరవేర్చవలెనని తూర్పు, పశ్చిమ పంజాబ్ ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వాలు కోరుతున్నవి.

"ప్రభుత్వాలు ఏ విధమైన చర్యలు తీసికొన్నప్పటికీ, ప్రజల సహకారంపైనే వాటి విజయం ఆధారపడుతుంది. అందువల్ల ...తాన్ని విస్మరించి, మేము అనుసరిస్తున్న విధానాన్ని బలపరచి, అన్ని మతాలవారికీ ప్రమాదకారకులైన సంఘ విద్రోహులను అణచివేయడంలో సహాయపడమని తూర్పు, పశ్చిమ పంజాబ్‌ల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము.

"ఆర్తులకు, శరణార్థులకు అన్నివిధాల సహాయం చేయడానికి తూర్పు, పశ్చిమ పంజాబ్ ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాలు కృషి చేస్తాయి.

"ఇప్పుడు తలపెట్టిన ఈ చర్యలన్నీ జయప్రదం కాగలవనే మా విశ్వాసం. నిజానికి పరిస్థితులు కొంతవరకు మారి ...గా స్పష్టమైన తార్కాణాలు కనబడుతున్నవి. కేంద్ర ప్రభుత్వాలు, పంజాబ్ పరిస్థితినిగురించే ప్రప్రథమంగా పరిశీలిస్తున్నవి. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలకు పూర్తిగా తోడ్పడుతాయి. ఏ విధంగానైనా శాంతి సంస్థాపన జరిగి తీరుతుంది.

### అమృతసర్‌కు నాయకుల ఆగమనం

అమృతసర్, ఆగస్టు 18—

పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, మిస్టర్ లియాకత్ అలీఖాన్, సర్దార్ బలదేవ్‌సింగ్, సర్ చందులాల్ త్రివేది (తూర్పు పంజాబ్ గవర్నర్) పశ్చిమ పంజాబ్ ప్రధాని మామ్‌దోత్‌ఖాన్, తూర్పు పంజాబ్ ప్రధాని డాక్టర్ గోపీచంద్ భార్గవ, సర్దార్ స్వర్ణసింగ్, షేక్ కరామత్‌అలీ, సరిహద్దు రక్షణదళం కమాండర్ మేజర్ జనరల్ రీస్ మొదలైనవారు నేటి వుదయం ఇక్కడికి చేరారు.

### పండిట్ నెహ్రూ బ్రాడ్‌కాస్ట్ ప్రసంగం

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేటి సాయంకాలం పంజాబ్‌నుంచి తిరిగి వచ్చాడు. రేపు రాత్రి ఆయన రేడియోలో ప్రసంగించవచ్చునని తెలుస్తున్నది. త్వరలోనే ఆయన తిరిగి పంజాబ్‌కు వెళ్లగలడనికూడా తెలుస్తున్నది.

లాహోర్‌లోను, అమృతసర్‌లోను కూడా ఇండియా, పాకిస్థాన్‌ల ప్రధానులు, తూర్పు, పశ్చిమ పంజాబ్‌రాష్ట్రాల మంత్రులు అనేక ఆర్తరక్షణ శిబిరాలను సందర్శించారు.

అమృతసర్‌లో నిన్న జరిగిన అధికారపూర్వక సమావేశంలో, ఆర్తులకు సహాయపడడానికి, ఇళ్లు వాకిళ్ళు కోల్పోయినవారికి పునర్నిర్మాణ కార్యక్రమంలో తోడ్పడడానికి అనుసరించవలసిన విధానంలో తూర్పు, పశ్చిమ ప్రభుత్వాలు ఏకాభిప్రాయానికి వచ్చినాయి. కల్లోలిత ప్రాంతాలలో శాంతిభద్రతలను పునరుద్ధరించడం అత్యావశ్యకం. అరాజకాన్ని అణచివేయడంలో పరస్పరం సహకరించుకోడానికి రెండు ప్రభుత్వాలు అంగీకరించాయి.

(2 వ కాలం తరువాయి)

... గురుముఖీ విందు చేశారు. ... సాయంత్రం 5.30 గంటలకు కాలనివాసులు తమ తమ ... కు వెళ్లారు. సర్దార్ స్వర్ణసింగ్ మాత్రం అమృతసర్‌లోనే వుండిపోయారు.

# లాహోర్‌లో మతకలహాలు

## చెదురుగా దురాగతాలు

లాహోర్, ఆగస్టు 18—

లాహోర్ నగరంలో సోమవారంనాడు మతకలహాలు తగ్గి ప్రశాంతపరిస్థితి యేర్పడిందని జిల్లా మేజిస్ట్రేటు అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియాకు ఈ రాత్రి తెలియపరిచాడు. కత్తిపోటు సంఘటనలుగాని, కొత్తగా దహనచర్యలుగాని నేడు జరుగలేదు.

నేటి వేకువజామున లాహోర్‌లో ఆరుగురు జీప్‌లో వెళుతూ ఒకరిని తుపాకితో పేల్చి చంపారు (ఇటువంటి దారుణసంఘటనే నిన్న సాయంత్రం కూడా ఇదే ప్రదేశంలో జరిగింది.) అక్కడ కాపలా కాస్తున్న సైనికులు, పోలీసులు జీప్‌ను పట్టుకొని దుండగీండ్రులను అరెస్టుచేశారు. ఈ ఘోరసంఘటన జరిగిన పిమ్మట ఇదే ప్రాంతంలో ఆరుగురు తీవ్రంగా కత్తితో పొడవబడ్డారు.

గ్రామ ప్రాంతంలో కలహాలు లేకుండా ప్రశాంతంగానేవుంది.

అమృతసర్‌లో మతకలహాల తీవ్రత తగ్గిందనీ, పల్లె ప్రాంతాలలో మాత్రం యిప్పటికీ పైశాచిక కృత్యాలు జరుగుతున్నవనీ పంజాబ్ సరిహద్దు రక్షణదళం సోమవారం రాత్రి ఒక ప్రకటన చేసింది. అనేక సందర్భాలలో పరిస్థితిని అదుపులోకి పెట్టడానికి సైనికులు ... కలుగజేసుకొనవలసివచ్చినదట.

తూర్పు పంజాబ్‌నుంచి వచ్చే కాందిశీకులకు తక్షణసహాయం చేసేనిమిత్తం లాహోర్ మేయర్ నిధిని ప్రోగుచేస్తున్నారు.

లాహోర్‌లో నేడు ఈద్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగాయి.

## మతకలహాలు గురించి నాయకుల చర్చలు

అమృతసర్, ఆగస్టు 18—

అమృతసర్‌లో ప్రముఖ భారతనాయకులు ప్రాంతీయోద్యోగులతోటీ, తూర్పు పంజాబ్‌కి చెందిన అధికారులతోటీ మూడు గంటలు సమావేశం జరిపి లాహోర్, అమృతసర్ నగరాలలోని మతకలహ పరిస్థితి చర్చించారు. ఈ చర్చలలో పండిట్ ..., మిస్టర్ లియాకత్ ఆలీఖాన్, సర్దార్ ...సింగ్, సర్ చందూలాల్ త్రివేది, సర్దార్ ...సింగ్, షేక్ కరమత్ అలీ, జనరల్ రీస్ ప్రభృతులు ... మతవర్గ సమస్యలు, కాందిశీకుల ... గురించి కాంగ్రెస్, లీగ్, శిక్కు నాయకులతో వీరు చర్చలు జరిపారు. ఈ చర్చలలో మాస్టర్ తారాసింగ్, షేక్ సదిక్ హసన్ ప్రభృతులు పాల్గొన్నారు.

... కాంతారామ్ పేట్ (యం. యల్. ఏ), ... అమరనాథ్ విద్యాలంకార్, శ్రీ ... (హిందూ మహాసభ నాయకుడు) ... కాంగ్రెస్ నాయకులు నేడు ..., తూర్పు పంజాబ్ మంత్రులను కలుసుకొని వారితో ...

... నస్రుల్లా ఖాన్ (అమృతసర్‌లోని లీగ్ నాయకుడు) నేడు లీగ్ మంత్రులతో ... సంభాషణానంతరం వారందరు అమృతసర్ కాన్‌టెన్మెంట్‌లో వున్న కాందిశీకుల శిబిరాన్ని స్వయంగా సందర్శించారు.

తూర్పు పంజాబ్‌మంత్రులను శ్రీ ... (అమృతసర్ డిప్యూటీ కమీషనర్) కలుసుకొని కాందిశీకుల సమస్యలను తక్షణం పరిష్కరించడం అత్యవసరమని తెలియపరిచారు.

అమృతసర్ సందర్శించిన భారత నాయకులకు

(మిగతా 5 వ కాలంలో)

# అమరచింత, ఆత్మకూరు సంస్థాన కార్యకర్తల అరెస్టు

కర్నూలు, ఆగస్టు 15—

హైదరాబాద్ సంస్థాన కాంగ్రెసు ఆదేశానుసారం ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్య దినోత్సవం అత్యంత వైభవంగా జరుపడానికి నిశ్చయించి ప్రభాతభేరి, జాతీయపతాక వందనం, దీక్షాస్వీకరణ, కార్యకర్తల సమావేశం, ఊరేగింపు, బహిరంగ సభ మున్నగునవి కార్యక్రమంలో నిర్దేశించబడ్డవి. అమరచింత ఆత్మకూరు తాలూకా కాంగ్రెసు సమితి కార్యదర్శి ఇద్దరు లక్ష్మారెడ్డిగారు మిక్కిలి ఉత్సాహంతో కార్యక్రమ నిర్వహణకై ప్రయత్నాలు చేశారు.

నేటికుదయం నినాదాలతో, జాతీయగీతాలతో ప్రభాతభేరీ జరిగింది. తదుపరి పతాకవందనం జరిగింది. వేలకొలది ప్రజలు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

తరువాత పోలీసువారు ముఖ్యకార్యకర్తలను పట్టుకొని, (పంచనామ) విచారణచేసి ఇద్దరు లక్ష్మారెడ్డిగారిని, శ్రీ భీమరాజుగారిని, శ్రీ ...ధర రెడ్డిగారిని అరెస్టుచేసి తాలూకా తీసుకువెళ్ళారు. తండోపతండాలుగా నినాదాలతో వెంబడిస్తున్న ప్రజానీకాన్ని పోలీసువారు తమ ... ఆపివేశారు.

### కె. గోపాలరావుగారి అరెస్టు

కొల్లాపురం, ఆగస్టు 18—

నిజాంరాష్ట్ర ఆంధ్ర మహాసభ ఆఫీసు కార్యదర్శి శ్రీ కె. గోపాలరావుగారిని కొల్లాపురం సబ్ ఇన్‌స్పెక్టరు చలపతిరావుగారు అయ్యవారిపల్లి గ్రామంలో అరెస్టుచేసి 18 వ తేదీ ఉదయం మహబూబ్ నగర్ సబ్‌జైలుకు ... శ్రీ రావుగారిపై అరెస్టు వారంటు జారీ చెయ్యబడి ఆరు నెలలయింది. అప్పటినుంచి గోపాలరావుగారు అజ్ఞాతవాసంలో వున్నారు. ఆయన ఆస్తి కూడా జప్తు చెయ్యవలసిందిగా నిజాం ప్రభుత్వమువారు ఉత్తరువు చేశారు.

### నిజాం మల్లపల్లి ప్రజలు

ఇండియన్ యూనియన్‌లో చేరాలని వాంఛ

(మా విలేఖరి)

బెజవాడ, ఆగస్టు 17—

కృష్ణాజిల్లా మధిరలో వున్న మల్లపల్లిలో (ఇది నిజాం సంస్థానానికిచెందిన ఒక ముస్లిం జాగీర్‌దార్ గ్రామం) నేడు జరిగిన బహిరంగసభలో గ్రామ ప్రజలు తమ గ్రామం ఇండియన్ యూనియన్‌లోనే చేర్చాలని తీర్మానించారు. ఈ సభలో ముస్లింలు కూడా పాల్గొన్నారు.

మల్లపల్లి హైదరాబాదులోవున్న ఒక ముస్లిం జాగీర్‌దారుకు చెందినది. ఈ గ్రామప్రజలు ... తక్కినవాటికి ... ఇండియన్ యూనియన్ గ్రామంపై ఆధారపడవలసి వుంది.

హైదరాబాద్ సంస్థాన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ మాడపాటి రామచంద్రరావు, తెలంగాణా స్టేట్ కాంగ్రెస్ డిక్టేటర్ శ్రీ టి. హయగ్రీవాచారి, శ్రీ కోటంరాజు రామారావుగారలు ప్రసంగించారు. ఇండియన్ యూనియన్ జాతీయ పతాకం ఎగురవేయబడింది.

# సికింద్రాబాద్‌లో పోలీసు కాల్పులు

## ఒకని మరణం: మరొకనికి తీవ్రంగా గాయాలు

## దుండగీండ్రులచే ఒక హోటల్, మాంసపుషాపులు దగ్ధపటలం

(మా విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 18—

సికిందరాబాదులో నేటి మధ్యాహ్నం సంఘ... చెదరగొట్టడానికి పోలీసులు జరిపిన కాల్పులవల్ల వెంటనే ఒకడు మరణించాడు. మరొకనికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

మతకలహాలవల్ల ఇంతవరకు ఎనమండుగురు మరణించారు; 40 మంది గాయపడ్డారు ఈ సందర్భంలో 50 మంది అరెస్టుచేయబడ్డారు

పోలీసులు, సైనికులు కల్లోల ప్రాంతాలలో గస్తీచర్యలు జరుపుతున్నారు

### 20 వ తేదీ వరకు కర్ఫ్యూ

సికిందరాబాద్ పట్టణప్రాంతంలో సాయంకాలం ఆరు గంటలనుంచి ఉదయం ఆరు గంటలదాకా ఆగస్టు 20 వ తేదీవరకు కర్ఫ్యూ విధించబడ్డది.

ఆగస్టు 15 వ తేదీనుంచి లోలోపల రాజుతున్న మతవైషమ్యం నేటివుదయం బహిరంగంగా ప్రజ్వరిల్లింది, నలుగురు కత్తిపోటుకు గురి అయారు.

ఒక మతవర్గంవారు జట్లుజట్లుగా కల్లోల ప్రాంతానికి వెళ్ళారని, ప్రతికూల మతవర్గంవారు ఈ జట్లపై రాళ్లు విసిరారని తెలుస్తున్నది. ఈ వార్త విని వెంటనే పోలీసులు వచ్చారు. పోలీసులు రాగానే మొదటి మతవర్గాలవారు కల్లోల ప్రాంతంనుంచి తొలిగారు. గుమిగూడివున్న అక్కడి మతవర్గాలవారిని చెదరిపోవలసిందిగా పోలీసులు కోరారని తెలుస్తున్నది. గుంపు చెదరిపోనందున పోలీసులు తప్పనిసరిగా తుపాకులు కాల్పవలసివచ్చిందట. కాల్పుల పరిణామంగా ఒకడు వెంటనే మరణించాడు. మరొకడు తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడినవానిని ఆస్పత్రిలో చేర్చారు.

### హోటల్ దగ్ధపటలం

ఆ తర్వాత ఒక మతవర్గానికి చెందినవారు గుంపులు గుంపులుగావచ్చి మార్కెట్ సమీపంలో వున్న హోటలును, మూడు దుకాణాలను దగ్ధపరిచారు. కూరగాయలమ్మేవారిని ముట్టడించి గాయపరిచారు.

వెంటనే కర్ఫ్యూ విధింపబడింది. పోలీసుల ముందు జాగ్రత్త మరింత కట్టుదిట్టం చేయబడ్డవి. హైదరాబాదు, సికిందరాబాదుల మధ్య తిరిగే బస్సులు ఆపివేయబడ్డవి. కల్లోల ప్రాంతాలనుంచి ప్రజలను సురక్షిత ప్రదేశాలకు చేర్చారు శాంతిసంఘాల స్వయంసేవకులు శాంతి స్థాపనలో పోలీసులతో సహకరిస్తున్నారు. పరిస్థితి చాలవరకు అదుపులోకివచ్చింది.

### ప్రభుత్వ ప్రకటన

నేటి మతకలహాలను గురించి నిజాం ప్రభుత్వం ఇలా ప్రకటించింది:

"ఆగస్టు 7 వ తేదీన ప్రారంభమైన స్టేట్ కాంగ్రెస్ సత్యాగ్రహోద్యమం ఈ దినాన (నేడు) విపరీతంగా పరిణమించింది. నేటి వుదయం తొమ్మిది గంటలకు సికిందరాబాద్ రెజిమెంటల్ బజారులోని ఒక మసీదునుంచి కొందరు వస్తుండగా ఇతరమతవర్గంవారు రాళ్ళు, నాటుబాంబులతోను ముట్టడించి నలుగురిని గాయపరిచారు. ఈ వార్త వ్యాపించగానే బోయిగూడా రోడ్, జెయిల్‌వీధి, ఘాస్‌మండి, రాణిగంజ్, ...వీధి, ... మార్కెట్‌వీధి మొదలైన ప్రాంతాలలో మతకలహం చెలరేగింది. పోలీసులు ... ఎంతో ప్రయత్నంతో కల్లోలాన్ని అదుపులోకి తెచ్చారు.

"పాత జెయిలువీధిలో ఆయుధాలతోవున్న గుంపు పోలీసులపైన రాళ్ళు, నాటుబాంబులు విసరినందున ఒక పోలీసు జవాను, ఇన్స్‌పెక్టరు గాయపడ్డారు. పోలీసులు రెండు బారులు కాల్చారు. ఒకనికి గాయాలు తగిలాయి గుంపు చెదరిపోయింది.

"సత్యాగ్రహోద్యమాన్ని బలపరుస్తున్నవారు పలుచోట్ల విచ్చలవిడిగా బాంబులు ఉపయోగించడం స్పష్టపడింది. దాదాపు 25 బాంబులు ప్రేలాయి ఈ ప్రేలుడువల్ల ఒక దుకాణానికి, ప్రైవేటు పెట్టెకు నిప్పంటుకుంది. కొందరికి చిన్న చిన్న గాయాలు తగిలాయి. అగ్నిమాపకదళం వెంటనే పిలిపించబడి, నిప్పు ఆర్పబడింది. ఈ నాటుబాంబులన్నీ వెదురు ముక్కలు, సిగరెట్టు డబ్బాలు, టెంకాయచిప్పలు మొదలైనవాటితో చేయబడ్డవి కొన్ని బాంబులు ప్రేలుడు వస్తువులతో చేయబడి వెలుపల కాగితాలతోను, గుడ్డతోను చుట్టబడ్డవి.

పోలీసులు కల్లోల ప్రాంతంలోని కొన్ని ఇండ్లను సోదాచేసి, రాళ్లను, కత్తులను, గుండ్లను, బల్లేలను పట్టుకున్నారు.

### అరెస్టయినవారిపట్ల పోలీసుల దౌర్జన్యం

స్టేట్ కాంగ్రెస్ ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 18—

సత్యాగ్రహులపట్ల పోలీసుల ప్రవర్తన గురించి స్టేట్ కాంగ్రెస్ క్రింది విధంగా ప్రకటించింది:

"అరెస్టయిన కాంగ్రెస్‌వారిపట్ల పోలీసులు చాలా అమర్యాదగా ప్రవర్తిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. వారిని కొట్టడం, తిండిలేకుండా రోజుల్లా పస్తుపెట్టడం, కోర్టు సదుపాయాలు కలిగించకపోవడం జరుగుతున్నదని తెలుస్తున్నది.

"ఇటీవల హోంశాఖా కార్యదర్శి, జెయిలు శాఖ మంత్రి ఒక జెయిలును పరిశీలించినప్పుడు, వారు తమకు కోర్టు సదుపాయాలు కలిగించాలని కోరగా అధికారులిద్దరూ నిరాకరించారట. జెయిలు సభ్యుని వద్దకు పోవడానికి కూడా వారికి అవకాశం ఇవ్వడంలేదని తెలుస్తున్నది."

### శ్రీమతి యశోదాబాయి అరెస్టు

పోలీసులు ముందుజాగ్రత్తకోసం నేడుకూడా సుల్తాన్ బజార్ ప్రాంతాన్ని చుట్టుముట్టారు.

శ్రీమతి యశోదాబాయి, మరిద్దరు కమ్యూనిస్టులు హైదరాబాద్ రక్షణచట్టంక్రింద అరెస్టుచేయబడ్డారు.

### మరికొన్ని అరెస్టులు

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో జరిగిన మరికొన్ని అరెస్టులను గురించి స్టేట్ కాంగ్రెస్ ఈ క్రింది విధంగా ప్రకటించింది

రాయచూరులో ఆగస్టు 15 వ తేదీనాడు 500 మంది సమావేశమై ... యూనియన్ పతాకవందనంచేసిన శ్రీ మధురావు (అడ్వకేట్) ... అరెస్టు చేయబడ్డారు. ఇండియన్ యూనియన్ పతాకను ... హోటల్‌పై ఎగురవేశాడనే నేరంపై ఒక హోటల్ యజమాని అరెస్టు చేయబడ్డాడు.

### గుల్బర్గాలో

మాజీ నిజాం కర్ణాటక పరిషత్ అధ్యక్షుడు శ్రీ ... హనుమంతరావు బహిరంగసభలో ... స్వాతంత్ర్య దినోత్సవం ... సమావేశం జరిపారు. సమావేశం సమయానికి ముందే పోలీసులు ఆ ప్రదేశాన్ని చుట్టుముట్టారు. అయినా ఎంతో జనం సభలో పాల్గొన్నారు. యూనియన్ పతాకాన్ని శ్రీ నారాయణరావు ఫోటో తీయబోతుండగా సబ్‌ఇన్స్‌పెక్టర్ కెమెరాను పట్టుకున్నాడు. గుల్బర్గాపట్టణంలో పలుచోట్ల స్థాపింపబడిన యూనియన్ పతాకను పోలీసులు లాగివేశారు.

మషాల్‌వద్ద స్థానిక కాంగ్రెస్ కార్యాలయంపైన ఇండ్లపైన స్థాపింపబడిన పతాకాలను పోలీసులు లాగివేశారు. శ్రీ మోగప్ప అనే కాంగ్రెస్ ప్రచారకుణ్ణి అరెస్టుచేశారు

### బీదర్‌లో

ఆగస్టు 7 వ తేదీన ప్రారంభమైన స్టేట్ కాంగ్రెస్ సత్యాగ్రహ సందర్భంలో బడి మానివేసిన స్థానిక విద్యార్థుల పేర్లుకొట్టి వేయబడ్డవి. విద్యార్థి వేతనాలుకూడా తీసివేయబడ్డవి. 15 వ తేదీనాడు శాసనాన్ని వుల్లంఘిస్తూ సభలు జరిపిన శ్రీ జనార్దనరావు శ్రీ రామకృష్ణ వైద్యగారలు అరెస్టు చేయబడ్డారు.

అల్లా దుర్గ్‌లో శ్రీ సదానందన్‌తోపాటు మరిద్దరు కాంగ్రెసువాదు అరెస్టు చేయబడ్డారు

### ఆయుధాలతో ముస్లింల ఊరేగింపు

ధర్మాబాద్‌లో ముగ్గురు అరెస్టు చేయబడ్డారు. 14 వ తేదీ అర్ధరాత్రి ముస్లింలు గ్రామవీధులలో సాయుధులై వూరేగింపు జరిపారు. బట్నాలీ, బాలాపూర్ ముస్లింలుకూడా ఆయుధాలతో ఊరేగింపు జరిపారు. ఎల్లి గ్రామంలో శ్రీ హెంగ్రి రామారావు పటేల్ మరిద్దరు కాంగ్రెసువాదులు అరెస్టు చేయబడ్డారు.

### యూనియన్ పతాక అవమానింపబడలేదట

నిజాం ప్రభుత్వం సంజాయిషీ

హైదరాబాద్, ఆగస్టు 18—

హైదరాబాద్, సికిందరాబాద్‌లలోని రాజకీయపక్షాలకు చెందినవారు ఆగస్టు 15 వ తేదీన ఇండియన్‌యూనియన్ పతాకను ప్రతిష్ఠించినందుకు అరెస్టుచేయబడ్డారని, ఇండియన్‌యూనియన్ పతాక పెక్కుచోట్ల లాగివేయబడిందని ప్రచురించబడిన వార్తలు సత్యదూరమైనవని హైదరాబాద్ ప్రభుత్వం నేడు ప్రకటించింది

### కొలంబోలో వరదలు

కెలానీనది పొంగిపొరలిన కారణంగా

కొలంబో, ఆగస్టు 17—

కెలానీ నది పొంగిన కారణంగా నేటి రాత్రి దాదాపు 20,000 మంది కొలంబోను వదిలిపెట్టారు. కెలానీ నది గట్లు తెంపుకొని కొలంబో నగరాన్ని దాదాపు 3½ అడుగులవరకు ముంచివేసింది.

పల్లె ప్రాంతాలకూ, రాజధానికీ రేడియో తప్ప మరే వార్తా సౌకర్యమూ లేదు. ప్రతి అరగంటకు రేడియోవారు వరదపరిస్థితిని తెలుపుతున్నారు.

ప్రభుత్వ ప్రకటన

250 మంది సైనికులతోపాటు 1000 మంది ... రాత్రిపనిచేస్తూ ... నేటిరాత్రి ప్రభుత్వాధికారులు ప్రకటించారు. ... అవసరమేమీ లేదని వారు అన్నారు.

వరదలవల్ల పేదైన లంక ప్రాంతాలలో 14 రోజుల ఆహారం మాత్రమే వుంటుంది. లంక గవర్నర్ సర్ హెన్రీ మాంక్ మాసన్ మూర్ రేపు వరదప్రదేశాలను పరిశీలిస్తారు. ... ప్రజలకోసం ...

కాండి, కోటాటే, ఉత్తరసిదిర్, కెలానీలోయలు వరదలవల్ల చాలా నష్టపడినట్లు తెలుస్తున్నది.

### మిస్టర్ ఇస్పహానీ

కాన్‌బెర్రా కామన్‌వెల్త్ సమావేశానికి పాకిస్థాన్ ప్రతినిధి

కరాచీ, ఆగస్టు 18—

కాన్‌బెర్రాలో ఆగస్టు 26 వ తేదీన జరుగనున్న బ్రిటిష్ కామన్‌వెల్త్ దేశాల సమావేశంలో పాకిస్థాన్ ప్రతినిధిగా ... పాల్గొనగలరని తెలుస్తున్నది. మిస్టర్ ఇస్పహానీ పాకిస్థాన్ ప్రతినిధిగా కాన్‌బెర్రా సమావేశానికి వెళ్లుతారు. ... షేక్ అలీ ... మిస్టర్ ఎం. ఎ. ... కార్యదర్శిగాను వెళ్తారు.

కృష్ణాజిల్లా యువజనకాంగ్రెసు కార్యవర్గ సమావేశం 21 వ తేదీ సాయంత్రం 3 గంటలకు బెజవాడ పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు ఆఫీసులో జరుగుతుంది.


# డిస్పోజల్స్

## రీజినల్ కమిషనర్ (డిస్పోజల్స్) సదర్న్ సర్కిల్

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్, ఎస్ప్లనేడ్, మద్రాసు

1947 ఆగస్టునెలలో ఈ క్రింది ఆక్షనులు అదనంగా జరుగుతాయి ఎస్. ఎస్. డి. కొచ్చిన్ ఆక్షన్ పగలు 11 గంటలకు ప్రారంభిస్తుంది. తక్కిన ఆక్షనులు అన్నీ మరొకరీతిగా నిర్ణయించబడనిపక్షంలో పగలు 10 గంటలకు ప్రారంభమౌతాయి.

| వరస నంబరు | తేదీ | స్థలం | స్టోర్స్ పేరు | ఆక్షనీర్ పేరు |
|---|---|---|---|---|
| 1. | 26.8.47 | ఎం. టి. సాల్వేజ్ డిపో, బెంగుళూరు | మామూలు సాల్వేజ్ వస్తువులు మరియు అన్ సర్వీసబుల్ వెహికిల్స్ | మెసర్స్ ముర్రే అండ్ కో., మద్రాసు. |
| 2. | 28.8.47 మరియు అవసరమైతే 29.8.47 | ఎస్. ఎస్. డి., కొచ్చిన్. | మామూలు సాల్వేజ్ వస్తువులు మరియు అన్ సర్వీసబుల్ వెహికిల్స్ | మెసర్స్ ముర్రే అండ్ కో., మద్రాసు. |
| 3. | *28.8.47 29.8.47 | ఎస్. ఎల్. జి. పెంటూనే డిపో., తూత్తుకుడి. | సర్‌ప్లస్: లింక్స్, వాషర్స్, పెడెస్, హైరాడ్స్, మోక్స్, క్రేన్స్, ఆంకర్స్, స్నాచ్ బ్లాక్స్, చెయిన్స్, ఫెండర్స్, పంప్స్, వైరింగ్, అనేక సైజులలో ... కేబిల్స్, ప్యాంటెస్, జాయింట్ బాక్సెస్, వెల్డింగ్ సెట్స్ అండ్ ఎక్విప్‌మెంట్, కంప్రెసర్స్, షేపింగ్ మెషినరీ, ట్రాన్స్‌ఫార్మర్స్, వగైరా. | మెసర్స్ చాక్ అండ్ కో., మద్రాసు. |

* 11.8.1947న అసలు జరగవలసిన ఆక్షన్ రద్దు చేయబడినందున ఇది జరుగుతున్నది.

నోట్:— 1. ఆక్షనులు జరిగే తేదీకి రెండురోజులు ముందుగా సరకు వున్నచోటికి వెళ్లి, సరకును పరిశీలించవచ్చును.
2. పూర్తి వివరాలు పైన వుదహరించిన ఆక్షనర్లకు వ్రాయండి.



## ది ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు: "ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్స్" నార్త్ బీచ్ రోడ్డు, మద్రాసు.

శాఖా ఆఫీసులు

(ఎస్ప్లనేడ్, ఎగ్మోర్, ట్రిప్లికేన్, మౌంట్ రోడ్, మైలాపూర్, త్యాగరాయనగర్, పురశవాకం.)

(మద్రాసు రాష్ట్రంలోని ముఖ్యమైన పట్టణాలన్నిటిలోను, కొలంబోలోను బ్రాంచీలు, పే ఆఫీసులు వున్నవి)

విదేశాలలో బ్రాంచీలు

కౌలాలంపూర్, పెనాంగ్, సింగపూర్

కాపిటల్ వివరాలు

| | |
|---|---|
| విక్రయించబడిన మూలధనం | రూ. 72,00,000 |
| చెల్లించిన మూలధనం | రూ. 53,00,000 |
| రిజర్వు నిధి | రూ. 62,00,000 |

(మేము అన్నిరకాల బ్యాంకింగ్ వ్యాపారం చేస్తాం. వివరాలకు ఏ బ్యాంక్ ఆఫీసుకైనా వ్రాయవచ్చును)

ఎస్. గోపాల అయ్యర్, సెక్రటరీ.



## గాంధి

మన దేశ స్వాతంత్ర్యము గాంధి, నెహ్రూ, బోస్ మొదలగు అనేక మహాపురుషుల త్యాగఫలం లభించింది. వారి అందరి ఫోటోలు అతిచక్కగా ... "స్వాతంత్ర్య ..." అచ్చువేశాం. వెల ... "... కాలెండర్లు", ... మద్రాసు 4 ... . మీరు నిజమైన భారతీయులైతే దేశాభిమానం వుంటూ ఎందుకు ఇవి లేకుండా వుండటానికి మీరే చెప్పండి

ఈ అమెరికన్ రివాల్వర్లు 9'' పొడుగు. ... ఇవి అసలైన అమెరికన్ రివాల్వర్లు ... 6 షాట్స్ ఆటోమాటిక్ రివాల్వింగ్ ... దొంగలు, ... అత్యవసరమైన పరికరము అయివుండం. నెం. 777 వెల రు. 7, నెం. 888 (స్పెషల్) రు. 8, (ప్రతి ... సహా) నెం. 999 (స్పెషల్ స్పెషల్) రు. 9. ... ఒక్కొక్కటి రు. 1 (ప్రతి రివాల్వరుకు ప్యాకింగ్, పోస్టేజీ ప్రత్యేకం.)

A. C. CORPORATION, SOUTERGANJ CAWNPORE.



## ఆమ్లజనిదాలను మూత్రపిండాలు తొలగించాలి

శరీరంలో రక్తంలో అదనంగావున్న ఆమ్లాలను విషపదార్థాలు మూత్రపిండాలలో గల సూక్ష్మమైన 9 లక్షల గొట్టాలద్వారా ... తొలగింపబడుతున్నది. మూత్రపిండాలలోగాని, మూత్రకోశంలోగాని దోషం ... విషపదార్థాలమూలంగా మీకు రాత్రులు నిద్రపట్టకపోవడం, నరాల దౌర్బల్యం, కాళ్లనొప్పులు, ... నొప్పులు, ... మొదలయినవి సంప్రాప్తించినచో, ... సిస్టెక్స్ (CYSTEX) తోనే శరీరం ... సిస్టెక్స్ (CYSTEX) ... గంటలలో ... అది మీకు ... వస్తుంది. అది మిక్కిలి వంత్ర ప్రకారంగా ... సిస్టెక్స్ (CYSTEX) కోసం నేడే మీ కెమిస్టును అడగండి. ... ప్రస్తుతం ... మూత్రపిండ ... నిస్టెక్స్ దింపిన బాధ నివారణకు

Ad No ED 16/1.



**MISSED MENSES**

Restored at any stage by use of KUMARI (Tabs) & prevents future troubles ! speedy and harmless !! Rs. 3-, Special Rs. 5/- & Extra-Special Rs. 8/-. (V.P As 12)

Mrs P. DEVEE, F.D.S. (M.A.), Tollygunge, CALCUTTA

Stockist:—HARRY & SON, 93, China Bazar Rd., MADRAS.



## వేలం నోటీసు

ఆర్ ఐ ఎస్. నైట్ (సి) వార్ఫ్, విశాఖపట్నం ... ఎస్ ... ఎకమొడేషన్, ... ఆగస్టు 27 ... 10 ... ...

# బర్మాలో కొత్తమంత్రులనుకూడా హత్యచేయడానికి యత్నం

# పంజాబులో పాకిస్థాన్ సరిహద్దుల విస్తరణ

## అక్కడక్కడ సాయుధ సంఘర్షణలు

### దేశంలో ఉద్రిక్త వాతావరణం

రంగూన్, ఆగస్టు 18—

ఏడుగురు బర్మా మంత్రులు హత్యగావించబడి నేటికొక మాసం గడిచినప్పటికీ రంగూన్‌లో తరచు సాయుధ సంఘర్షణలు జరుగుతూ, కొత్తమంత్రులపైకూడా హత్యా ప్రయత్నాలు జరుగుతున్నట్లు వార్తలు ప్రకటించబడడంతో అసలే భయభ్రాంతులైవున్న ప్రజలలో కలవరం అధికమైంది.

రంగూన్‌లో ఇటీవల జరిగిన సాయుధ సంఘర్షణలు ప్రధాని థాకిన్ నూ నివాసానికి సమీపాన వున్న ప్రజావాలంటీర్‌దళం ప్రధాన కార్యాలయం వద్ద సంభవించాయి.

ఇతరమంత్రుల గృహాలదగ్గరకూడా సాయుధ సంఘర్షణలు జరిగాయి. ఈ సంఘటనలు బహుశా కొత్త మంత్రులను హత్యగావించడానికి జరిగిన ప్రయత్నాలై వుంటాయని నేరాల పోలీసు శాఖాధికారి తెలియజేశారు.

**జూబిలీ హాలువద్ద సంఘర్షణ**

జులై 19 వ తేదీని హత్యగావించబడిన బర్మా మంత్రుల అస్థికలు ప్రభుత్వోచితగౌరవాలతో భద్రపరచబడిన రంగూన్ జూబిలీ హాలువద్ద కొందరు వ్యక్తులు అచ్చటి కావలివాళ్లపై తుపాకులను కాల్చారు. భటవర్గీయులు తిరిగి తుపాకులను కాల్చారు. ఈ ఉభయపక్షాల మధ్య జరిపిన సమీపంలోనే తుపాకుల ప్రయోగం జరిగింది.

అర్ధరాత్రివేళవచ్చి యీ వ్యక్తులు జూబిలీహాలు ఆవరణలో ప్రవేశించడానికి ప్రయత్నించగా వీరికి, కావలి భటులకు మధ్య ఈ సాయుధ సంఘర్షణ జరిగింది.

ఈ ప్రయత్నం వ్యర్థం కావడంతో అగంతకులు తాము వచ్చిన జీపు కారులోనే ఎక్కి పారిపోయారు.

కొత్తసేనైన విమ్మట, అధికారులు జూబిలీ హాలు ఎదుట వున్న రోడ్లపై చీకటి పడినతరువాత తిరగరాదని ఉత్తరువు చేశారు. ఈ ఆజ్ఞను తిక్కరించి తిరిగేవారు తమ ప్రాణాలపై ఆశ వదులుకోవలసివుంటుందని ప్రకటించారు.

ఈ సాయుధ సంఘర్షణలో వున్న దుండగులలో ఒక్కడుకూడా పట్టుబడలేదని తెలుస్తున్నది.

కోపంగా బర్మా పోలీసులు అనుమానం వాళ్లపై పెట్టుకుంటున్నారు: రంగూన్‌లోను, జిల్లాలలోనుకూడా గుప్తంగా దాచబడిన ఆయుధాలకు సోదాలను జరుపుతున్నారు.

ఈ జిల్లాలలోని పట్టణాలలో కూడా పోలీసు వారికి, గుర్తు తెలియని మిలిటరీ దుస్తులు వేసుకున్న వ్యక్తులకూ మధ్య సాయుధ సంఘర్షణలు జరుగుతున్నవి.

ప్రభుత్వ ప్రతికూలనాయకులలో చాలామంది అరెస్టు చెయ్యబడినప్పటికీ ఇంకా సాయుధ దళాలు, ముఖ్యంగా జూబిలీ హాలులో [illegible] ప్రయత్నాలు జరుగుతున్నాయని అధికారులు భావిస్తున్నారు. ఈ కాల్పులను సాగిస్తున్న వ్యక్తులందరు [illegible] వున్నారని, వీరు బహుశా జపానువారిచే శిక్షణ చెయ్యబడిన బర్మారక్షక సైన్యంలో పనిచేసిన అసంతృప్తులైన సైనికులై వుంటారని కూడా అభిప్రాయపడుతున్నారు.

**బామా నిర్దోషి?**

జపాన్‌వారి ఆక్రమణ కాలంలో బర్మా ప్రధానిగా వున్న డాక్టర్ బామాకు అంగ్‌సాన్ ప్రభృతుల హత్యతో ఏట్టిసంబంధం వున్నట్లు అనుమానించబడడంలేదని, కాని ప్రభుత్వ ప్రతికూలపక్షాలకు ఆతను నాయకత్వం వహిస్తున్నందున ప్రభుత్వ పతనంకోరకు జరిగిన కుట్రతో అతనికి సంబంధం వుండి వుండవచ్చునని మాత్రమే భావించబడుతున్నదని కూడా పోలీసువారు తెలుపుతున్నారు.

మాజీ బర్మా సైనిక సంఘ ప్రధాన కార్యాలయంపై నేడు పోలీసులు, మిలిటరీవారు సమిష్టిగా జరిపిన దాడి ఫలితంగా 72 మంది అరెస్టు చెయ్యబడ్డారని అధికారికంగా తెలుస్తున్నది.

అరెస్టు చెయ్యబడినవారిలో ఈ సంఘాధ్యక్షుడు బో యే కిన్, కార్యదర్శి బో టిన్ మ్యింట్ కూడా వున్నారు.

కొద్ది మాసాలక్రిందట ప్రభుత్వంచే నిషేధించబడిన "ఎర్ర జెండా" కమ్యూనిస్టులకు అంగ్‌సాన్ ప్రభృతుల హత్యతో సంబంధంవున్నదని "బర్మీస్ రివ్యూ" అనే ప్రముఖ వారపత్రిక నేడు తన సంపాదకీయంలో సూచించింది.

## బర్మా యూనియన్

**రాజ్యాంగవిధానపు ముసాయిదాకు రాజ్యాంగపరిషత్తు ఆమోదం**

రంగూన్, ఆగస్టు 17—

నిన్నరాత్రి బర్మా రాజ్యాంగ పరిషత్తు భావి సర్వస్వతంత్ర బర్మా యూనియన్ రాజ్యాంగ విధానపు ముసాయిదాను ఆమోదించింది. అంతట రాజ్యాంగ పరిషత్తు సమావేశం వాయిదా వెయ్యబడింది.

ఈ కొత్త రాజ్యాంగవిధానం ఒక బిల్లు రూపంలో తయారుచెయ్యబడింది. ఈ సెప్టెంబర్ 15 వ తేదీని పరిషత్తు తిరిగి సమావేశమైనప్పుడు దీన్నిక ప్రతిపాదించబడుతుందని, సెప్టెంబర్ మాసాంతంలోపుగా ఇది పూర్తిగా ఆమోదించబడుతుందని తెలుస్తున్నది.

ఈ రాజ్యాంగ విధానపు ముసాయిదాలో షాన్, కాచిన్, కారెన్ సరిహద్దు సంస్థానాలు మూడింటికి స్వపరిపాలనాధికారం ఇవ్వబడాలని సూచించబడింది.

**మాండలేలో సాయుధ సంఘర్షణలు**

రంగూన్‌లో ప్రస్తుతం అమలులో వున్న కర్ఫ్యూనిషేధం మరి రెండుగంటలు పొడిగించబడింది.

తుపాకులతో కాల్చి పారిపోతున్న దుండగీండ్రను పట్టి బంధించడానికి పోలీసులు విశ్వప్రయత్నం చేస్తున్నారు.

మాండలేలో అనేకచోట్ల సాయుధ సంఘర్షణలు జరిగాయని, గ్రెనేడ్లు విసరబడ్డాయని బర్మా పత్రికలు ప్రకటిస్తున్నవి.

## "అన్ని త్యాగాలకూ సిద్ధపడండి"

### ముస్లింలకు జనాబ్ జిన్నా ఈద్ సందేశం

కరాచీ, ఆగస్టు 18—

ప్రపంచంలోని ముస్లింలకంతా ఆనందం కలిగించే ఈద్ పండుగ పాకిస్థాన్ స్థాపించిన వెంటనే సంభవించడంలో ప్రత్యేక విశిష్టత కలదని పాకిస్థాన్ గవర్నర్ జనరల్ కాయిదే అజాం మహమ్మదాలీ జిన్నా నేడు ముస్లింలకు పంపిన ఈద్ సందేశంలో తెలిపారు.

పాకిస్థాన్ సంస్థాపనకోసం త్యాగాలుచేసిన ముస్లింలను మనం ఎప్పటికీ మరువరాదని, ఉపేక్షించరాదని, వారిని సుఖవంతుల చేయడానికి ఎంతైనా ప్రయత్నించాలని జిన్నా అన్నారు.

హిందూస్థాన్‌లో అల్పసంఖ్యాకులుగా వున్న వారికికూడా మేము మరువమని, ఉపేక్షించమని జిన్నా హామీ ఇచ్చారు.

ఈద్ ప్రార్థనల తర్వాత జరిగిన సమావేశంలో జిన్నా ఉర్దూలో ఇలా ప్రసంగించారు: "ముస్లిం లందరికీ నేను "ఈద్‌ముబారిక్" అందజేస్తున్నాను. భావికార్య నిర్వహణకోసం ముస్లింలంతా ఐకమత్యంగా వుండాలని కోరుతున్నాను. పాకిస్థాన్ సంపాదించాం కాని ఎన్నో గురుతరబాధ్యతలు మనపైపడ్డవి. ఈ బాధ్యతలను సరిగా నిర్వహించడంకోసం మనం సర్వత్యాగాలకు సిద్ధం కావాలి. ఈద్‌ముబారక్."

జిన్నా ప్రసంగం తర్వాత పాకిస్థాన్ సంస్థాపన సమయంలో ప్రాణాలు కోల్పోయినవారి ఆత్మ శాంతికోసం ప్రార్థన జరుపబడింది.

## కరాచి చర్చిలలో పాకిస్థాన్ డొమినియన్ ప్రార్థనలు

కరాచీ, ఆగస్టు 17—

కాయిదే అజాం మహమ్మదాలీ జిన్నా, ఆయన సోదరి మిస్ ఫాతిమా జిన్నాగారలు కరాచీలోని "పారిష్ చర్చి ఆఫ్ హోలీట్రినిటీ" చర్చిలో పాకిస్థాన్ డొమినియన్ ఆవిర్భావ సూచనగా జరిగిన ప్రార్థనలో పాల్గొన్నారు.

పాకిస్థాన్ బ్రిటిష్ హైకమీషనర్ సర్ లారెన్స్ గ్రాఫ్టీస్మిత్, సింధు గవర్నర్ గులాం హుసేన్ హిదాయతుల్లాకూడా ప్రార్థనకు వచ్చారు.


ఎక్కువగావున్న కొవ్వును తగ్గించుకునేసరికి—

**అతను పది సంవత్సరాలు చిన్నగా కనిపించాడు**

మీ సహజమగు వయస్సుకు మునుపటి తినంగా కనిపించుచున్నారా? మీ జీవితమంతా అలసిపోవుచూ బొజ్జుచూనే గడుపుచున్నారా? అయితే క్రుషెన్‌సాల్ట్సు వాడి నయముచేసుకొనిన ఇతని జీవిత గాథ తెలుసుకోండి.

"నా వయస్సు 33 సంవత్సరములు. బరువు 208 పౌనులు. ఎత్తున్నాతిమి 5 అ॥ 6 అం. అసలు వయస్సుకంటే మునుపటి తినంగా కనుపించువాడిని. అందుచేతను ప్రతిదినము నియమము క్రుషెన్ వాడిన తరువాత మంచి గుణము కనుపించినది. నేను యీ మందును వాడుచున్నట్లు తెలియని నా స్నేహితులు నాలో కలిగిన మార్పును గమనించినారు. 15 రాతలు బరువు తగ్గి శరీరములోని కొవ్వు తేలికగా పోయినందుకు ఆశ్చర్యపడుచున్నాను. నా హృదయము, దేహాభివృద్ధి నిప్పుడు పది సంవత్సరములు చిన్నవానివలె చేసినవి. నేను ఆహారనియమములు గమనించలేదు. దేహ పరిశ్రమ కూడా చేయలేదు." —ఎ. ఎ. డి.

క్రుషెన్ మీ శక్తిని వృద్ధిజేసి, రక్తప్రసారముద్వారా బహిర్గతమగు విసర్జనస్థానములను, లోపలి అవయవములలో ఏర్పడు మాలిన్యములను పూర్తిగా వెడలించుటచే కొవ్వు ఏర్పడకుండా చేయును. ఇట్టి మాలిన్యములు, విసర్జితద్రవ్యములు దేహములోనే నిలిచియున్నచో, కొవ్వు రూపముగా మార్పుచెందును. కొంతకాలము విరామం క్రుషెన్ వాడినచో అనారోగ్యకర మగు కొవ్వు తగ్గి మీ శరీరము సహజ స్థితిలోయుండును. నేడే సీసా కొనుడు. అందరు కెమిస్టులు, వ్యాపారుల వద్ద దీని ధర రు 1-10-0


## మిత్రరాజ్యసమితిలో పాకిస్థాన్‌కు సభ్యత్వం

### భద్రతాసంఘం ఏకగ్రీవామోదం

లేక్ సక్సెస్, ఆగస్టు 18—

మిత్రరాజ్యసమితిలో సభ్యత్వానికై పాకిస్థాన్ పెట్టుకొన్న దరఖాస్తును గత రాత్రి ఏకగ్రీవంగా భద్రతాసంఘం ఆమోదించింది. ఈ నిర్ణయంవల్ల సెప్టెంబరు నెలలో జరుగనున్న మిత్రరాజ్యసమితి సర్వసభ సమావేశంలో పాకిస్థాన్ పాల్గొనడానికి అవకాశం లభించింది.

గత రాత్రి భద్రతా సంఘ సమావేశం పూర్తి కాగానే ఇండియా ప్రతినిధి డాక్టర్ పి. పి. పిళ్లే రాయిటర్ విలేఖరితో యిలా అన్నారు:

"పాకిస్థాన్ ఏర్పాటైనట్టు మాకుగల ఆసక్తిని వేరే నిరూపించనక్కరలేదు. పాకిస్థాన్ సభ్యత్వం విషయంలో ఏవిధమైన అభ్యంతరం లేకుండా ఆమోదించబడినందుకు మేము హర్షిస్తున్నాము.

"శాంతిదేశంలోని ముస్లిములు రాజకీయ స్వాతంత్ర్యాశయం అప్పుడు పూర్తిగా నెరవేరినందున భవిష్యత్తులో పాకిస్థాన్ ఐశ్వర్యవంతం కాగలదని కాంక్షిస్తున్నాము. ఏమైనా, వచ్చేసారి మిత్రరాజ్యసమితి సమావేశమైనపుడు పాకిస్థాన్ పాల్గొనడానికి వీలుగా, లాంఛనప్రాయంగా జరిగే కార్యక్రమాలను పూర్తిచేయవలెనని కూడా నేను కోరుతున్నాను."

వోటింగ్ తీసుకొన్నప్పుడు సభ్యులందరు చేతులెత్తి పాకిస్థాన్ సభ్యత్వానికి ఏకగ్రీవంగా ఆమోదించారని అధ్యక్షుడు ప్రకటించారు.

సభ్యత్వానికి సంబంధించిన యితరవిషయాలపై చర్చను భద్రతాసంఘం గురువారం వరకు వాయిదా వేసింది. రేపు వుదయం ఇండొనేసియా సమస్యను గురించి రేపు సాయంకాలం గ్రీసును గురించి చర్చించబడుతుంది.

## నవ ఆసియా నిర్మాణం

### యూరప్, అమెరికాఖండాల యోగక్షేమాలకే అత్యవసరమని డాక్టర్ పిళ్లే హెచ్చరిక

### ఆసియా పునరుజ్జీవనానికి సహాయంచేయని దేశాలకు వాణిజ్య సౌకర్యాలు లభించవని వివరణ

న్యూయార్క్, ఆగస్టు 18—

"స్వతంత్ర ఆసియా—దాస్య విముక్తి పొందిన ప్రాచ్య జాతి—ప్రపంచశాంతికి పట్టుకొమ్మ కాగలదు" అంటూ మిత్రరాజ్యసమితిలోని ఇండియా శాశ్వత ప్రతినిధి డాక్టర్ పి. పి. పిళ్లే రేడియో ఇంటర్వ్యూలో నేడు ఉద్ఘాటించారు.

నేటి ప్రపంచంలో-నవ్యప్రపంచంలో ఆసియా పాత్రను, ప్రతిపత్తిని వర్ణిస్తూ డాక్టర్ పిళ్లే ఇంకా ఇలా అన్నారు:-

"ఆసియా స్వాతంత్ర్యోద్యమం యూరోపుజాతులకు వ్యతిరేకమైనదనిగాని లేదా ఏజాతికి వ్యతిరేకమైనదనిగాని అనుకోవడం పూర్తిగా తప్పిదం. స్వాభివృద్ధి ఈ ఉద్యమానికి ప్రధాన లక్ష్యం. కాగా అభ్యుదయకరమైన మార్గాలద్వారా ఆసియాజాతి పురోగమించడానికి తగు అవకాశాలను ఏర్పరుచుకోడానికి మేము కృషిచేస్తున్నాము.

"రాజకీయంగా, ఆర్థికంగా స్వాతంత్ర్యాన్ని ఆకాంక్షించడం ప్రకృతికి విరుద్ధంకాదు. అందుచేత అట్టి స్వాతంత్ర్యాన్ని ఎవ్వరూ నిరాకరించలేరు. అక్రమాచితమైన ఇంపీరియలిస్టు విధానం అణగారిపోతున్నదనడానికి తగు సూచనలు అశేషంగా కానవస్తున్నవి. పరిస్థితులు ఎదురు తిరగడంవల్ల ఇంపీరియలిస్టు రాజ్యాలు కొన్ని ఆసియాదేశాలపై తమ రాజకీయాధికారాన్ని వదులుకొనవలసి రావచ్చు. అయినప్పటికీ ఆదేశాలలో ఆర్థికదోపిడీని వదులుకొనడానికి ఆ రాజ్యాలు సుముఖంగా లేవు.

"విప్లవయుగంలో పురోభివృద్ధి, పారిశ్రామికాభ్యున్నతులే విప్లవచిహ్నాలుగా వున్నవి. విదేశాల సహకారం లేనిదే పారిశ్రామికాభ్యున్నతినేమి, పురోభివృద్ధినేమి, ఆసియాదేశాలు సాధించలేవు. అయితే, ఆసియా దేశాలకు తాను చేయగల సహాయాన్ని ఆపివేయడం ద్వారా ప్రాచ్యఖండ పారిశ్రామికాభివృద్ధిని నిరోధించగలనని ఏ విదేశరాజ్యమైనా అనుకొంటే ఆ రాజ్యం ఆత్మవినాశనానికి దారితీయగల ఘోరాతి ఘోరమైన తప్పిదాన్ని చేస్తున్నదన్నమాట. అయితే, ఆ రాజ్యం తాను అవలంబించిన పైపద్ధతిద్వారా, ఆసియాదేశాలకు సహాయం చేయక పోవడం ద్వారా ప్రాచ్యఖండం పారిశ్రామికాభివృద్ధిని కొంచెం విలంబనచేయగలదేమో కాని, దానిని నిరోధించడం మాత్రం అసంభవం.

"అభివృద్ధికరమైన మార్గాలద్వారా ఆసియాఖండం ఆర్థికంగా పురోభివృద్ధి గాంచడం తథ్యం. కాగా ఈ కృషిలో సహాయించజాలని విదేశరాజ్యం, అందుకు ప్రతిఫలంగా ప్రాచ్యఖండంలో తన వర్తకాన్ని పూర్తిగా కట్టిపేసుకోవలసివస్తుంది. ఈ కృషిలో సహాయించే విదేశరాజ్యాలకు, ఆసియాలో విపరీతమైన వాణిజ్యం సాగించుకోడానికి తగు అవకాశాలు లభించగలవు. యూరోప్, అమెరికా ఖండాలు ఉత్పత్తి చేయగల అనేక వస్తువులను అమ్ముకొనడానికి తగు అవకాశాలు ఆసియాలో వున్నవి. ఆ అవకాశాలను వినియోగించుకొని, తమ వస్తువులను అమ్ముకొనడానికియత్నించడం ఆర్థికంగా పురోభివృద్ధి గాంచిన ప్రతిదేశానికి విధ్యుక్తధర్మం.

"అందుచేత విజ్ఞానాలు, పురోభివృద్ధిని ఆకాంక్షిస్తున్న, పారిశ్రామికాభివృద్ధి పొందిన ప్రతిదేశం ఆసియా పునరుజ్జీవనానికి అన్నిదేశాలు సహృదయంతో సహకరించేటట్లు చూడగలదని మేము విశ్వసిస్తున్నాము. యూరప్, అమెరికా ఖండాలు హృదయపూర్వకంగా, చిత్తశుద్ధితో ఆసియాతో సహకరించగలవని, ఈ విధంగా యుద్ధానంతరం తమతమ దేశాలలో సంభవించిన ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించుకోగలవని మేము విశ్వసిస్తున్నాము.

"ప్రపంచంలో దారిద్ర్యాన్ని రూపుమాపి, మానవజాతికి పురోభివృద్ధి కల్పించడానికై సాగించవలసిన ఈ సమిష్టి కృషిలో మనం (ఆసియా, యూరప్, అమెరికా ఖండాలు) ఏకస్వర సహృద్భావంతో, ఒండొరులమధ్య స్నేహ బాంధవ్యాలు పెంపొందడం ద్వారా సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని సాధించ[illegible]ం"

"మిత్రరాజ్యసమితిని గురించి ఇండియా అభిప్రాయమేమిటి?" అనే ప్రశ్నకు డాక్టర్ పిళ్లే ఇలా సమాధానమిచ్చారు:

"మిత్రరాజ్యసమితి అనే సౌధానికి ఒక స్తంభంగా నిలవడానికి—అనగా మిత్రరాజ్యసమితికి పూర్తిగా సహకరించడానికి—ఇండియా నిర్ణయించింది. మిత్రరాజ్యసమితి ప్రణాళికలో వివరించబడిన సూత్రాలను అమలుజరపడంలో పూర్తిగా సహకరించగలదని ఇండియా దీక్షను గైకొన్నది. ప్రపంచ శాంతిస్థాపనా యత్నంలో పూర్తిగా మేము సహకరిస్తాము. ఇదేవిధంగా అన్ని రాజ్యాలు మాతో సహకరించాలని మేము భావిస్తున్నాము. మానవజాతి లక్ష్యాన్ని సాధించడానికే మిత్రరాజ్యసమితి ప్రయత్నిస్తున్నదని మేము విశ్వసిస్తున్నాము.

## సరిహద్దులో పాకిస్థాన్ పతాకోత్సవాలు

### హిందువులు, శిఖ్ఖులుకూడా పాల్గొన్నారట

పెషావర్, ఆగస్టు 18—

ఖైబర్‌లోయకు ఎగువగా ఇండో-ఆఫ్ఘన్ సరిహద్దు గుట్టగా తోర్ఖాన్ దగ్గరవున్న స్తంభానికి, అది (పాకిస్థాన్ సరిహద్దు గుర్తుగా) రంగుపూయబడింది.

పాకిస్థాన్ పతాక వందనోత్సవాలలో పాల్గొనడానికి లాండీ కోటల్, జమ్రూద్‌లలో ఏడువేల మందికిపైగా కొండజాతివారు సమావేశమయారు. 800 తుపాకి తూటాలు పాకిస్థాన్ పతాక గౌరవ సూచకంగా కాల్చబడ్డాయి.

ఎల్లప్పుడు కొండజాతివారి కక్షసాధనలలో భాగం పంచుకుంటూ సరిహద్దు ప్రాంతాలలో వుంటున్న హిందువులు, శిఖ్ఖులు ఈ పతాకవందనోత్సవాలలో పాల్గొన్నారు.

## అస్సాం మంత్రివర్గంలో ఖాళీ స్థానాలు

### ప్రస్తుతానికి కొత్త మంత్రుల నియామకం జరగదట

గౌహతి, ఆగస్టు 17—

అస్సాం మంత్రివర్గంలోని సిల్హట్‌కు చెందిన ముస్లిం మంత్రులు రాజీనామా పెట్టినప్పటికీ ప్రస్తుతానికి కొత్త మంత్రుల నెవర్నీ నియమించడం జరగదని ఇక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది. మంత్రి అధికారాలుగల పార్లమెంటరీ సెక్రటరీలు మాత్రం ఇద్దరు నియమించబడతారు.

ప్రస్తుతానికి అస్సాం ప్రధాని శ్రీ గోపీనాథ్ బార్డోలాయ్, హోం శాఖకు, ఎడ్యుకేషన్ మంత్రి రెవరెండ్ జె. జె. ఎం. నికొల్స్‌రాయ్ వ్యవసాయశాఖను అదనంగా నిర్వహిస్తారు.

ప్రధాని శ్రీ బార్డోలాయ్, రెవరెండ్ నికొల్స్ రాయ్ రాజ్యాంగ పరిషత్తు సమావేశాలకు హాజరగుటనిమిత్తం నేడు ఇక్కడినుంచి న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

## సర్ రాడ్‌క్లిఫ్ తీర్పు విషయమై శిఖ్ఖు, హిందూ సంఘాల అసంతృప్తి

### ముస్లింవర్గాలలోకూడా విమర్శ

(మన విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఆగస్టు 17—

సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్ యిచ్చిన మధ్యవర్తి తీర్పు ఇక్కడి హిందూ, శిఖ్ఖుల వర్గాలకు చాలా అసంతృప్తి కలిగించినట్లు కానవస్తున్నది. పాకిస్థాన్ విస్తీర్ణాన్ని ఎక్కువ చేయడానికి సర్ రాడ్‌క్లిఫ్ తన బాధ్యతలను అతిక్రమించినట్లుగా ఇక్కడ భావిస్తున్నారు.

జనాభా లెక్కలకు, సరసనున్న ముస్లిం ప్రాంతాలను విడదీయరాదనే విషయానికి సర్ రాడ్‌క్లిఫ్ అత్యధిక ప్రాధాన్యమిచ్చాడని ఇక్కడ విమర్శిస్తున్నారు. ఉదాహరణకు, లాహోర్ నగరంలోనేమి, లాహోర్ జిల్లాలోనేమి కలకాలంగా శిఖ్ఖు, హిందూ సంఘాలకుగల ప్రాముఖ్యతను ఆయనను లవలేశంగానైనా పాటించలేదని అంటున్నారు.

బెంగాల్‌విషయంలో సరిహద్దులనిర్ణయం కొంతవరకు మెరుగుగానే వున్నది. రహదారులకు భంగం కలుగకుండా యిక్కడ సరిహద్దునిర్ణయం జరిగింది. ఏమైనా హిందువులు, శిఖ్ఖులు, ముస్లిములు కూడా ఈ అవార్డును అంగీకరించి, నానాటికి అధికమవుతున్న అరాజకాన్ని తుదముట్టిస్తారని ఆశించబడుతున్నది. లాహోర్ జిల్లాలో, ఇదివరలో టూకీగా జరిగిన విభజనకు విరుద్ధంగా, సట్లెజ్ నదికి చేరువనవున్న ఒక చిన్న ప్రాంతం, (గురుదాస్‌పూర్ ప్రాంతం) ఇండియన్ యూనియన్‌లో చేర్చబడింది. ఇది చాలా సముచితం.

గురుదాస్‌పూర్‌కు సంబంధించిన అవార్డును తాను ప్రతిఘటిస్తానని మిస్టర్ జిన్నా లార్డ్ మౌంట్‌బాటెన్‌కు తెలియపరచినట్లు కొన్ని వార్తలవల్ల తెలుస్తున్నది. అవార్డుకు బద్ధులు కావడానికి కాంగ్రెస్, శిఖ్ఖునాయకులతోపాటు మిస్టర్ జిన్నా కూడా అంగీకరించారు కనుక తిరిగి ఏవిధమైన మార్పు కలగదనే భావించబడుతున్నది.

### "శిఖ్ఖుల సమైక్యత భగ్నమైంది"

**బక్షీ సర్ టేక్‌చంద్ విమర్శ**

సిమ్లా, ఆగస్టు 18—

సరిహద్దు నిర్ణాయకసంఘం యిచ్చిన అవార్డు చాలా అన్యాయంగా వున్నదని వెనుక లాహోర్ హైకోర్టు జడ్జీగా పనిచేసిన బక్షీ సర్ టేక్‌చంద్ విమర్శించారు. ఆయన యింకా యిలా అన్నారు:

"23 లక్షలమంది శిఖ్ఖులు తూర్పు పంజాబ్‌లోను, నాటికి 14 లక్షలమంది శిఖ్ఖులు పశ్చిమ పంజాబ్‌లోను వుండేటట్లుగా రాష్ట్ర విభజనచేసి శిఖ్ఖుల సమైక్యతను భగ్నం చేశారు. హిందువుల సాంస్కృతిక, సాంఘిక, రాజకీయ రంగాలకు, వ్యాపారవాణిజ్యాలకు నిలయమైన లాహోర్ నగరాన్ని పాకిస్థాన్‌లో కలిపివేశారు. అంతేకాదు. యాభై సంవత్సరాలుగా శిఖ్ఖులు చెమటోడ్చి వృద్ధిపరచుకొన్న షైక్‌పూర్, లయల్‌పూర్, మాంట్‌గోమరీ ప్రాంతాలు, శిఖ్ఖుల మాతృభూమి అని పేరుపడిన మాఝాలో అర్థభాగం పాకిస్థాన్‌లో చేర్చబడినాయి."

జనాభా మార్పిడి జరగాలనే దృక్పథంనుంచి ఈ విషయాలను పరిశీలిస్తూ సర్ టేక్‌చంద్ యిలా అన్నారు:

"పదిహేను మొదలు యిరవై లక్షలవరకు ముస్లిములకు స్థిరనివాసం యేర్పరచడానికి పశ్చిమ పంజాబ్‌లో సౌకర్యాలు వున్నవి కాని, తూర్పు పంజాబ్‌లోని లూధియానా, జలంధర్, హోషియార్‌పూర్, అమృతసర్ జిల్లాలలో యిదివరకే జనసమ్మర్దం ఎక్కువగా వున్నది. అంతేకాక, అంబాలా డివిజన్‌లోని కొన్ని ప్రాంతాలు తరచుగా కరవు కాటకాలకు లోనవుతూ వుంటవి. హిస్సార్ జిల్లాలో ఆహారపదార్థాలకు, పశువుల మేతకు, చివరకు తాగే మంచినీటికి కూడా కొరత యేర్పడింది. బంక్రా ఆనకట్టను అభివృద్ధిచేసి దానికి సంబంధించిన యితర స్కీములను అమలుజరిపితేకాని అంబాలా డివిజన్‌లోని ఎడారి ప్రాంతాలు సేద్యానికి రావు. తూర్పు పంజాబ్ కొరతవాప్పంగా యేర్పడింది కనుక కేంద్రప్రభుత్వం సహాయంచేస్తే కాని ఈ ప్రణాళికలు అమలుజరగవు."

### బెంగాల్‌లో శాంతిస్థాపనకై విజ్ఞప్తి

కలకత్తా, ఆగస్టు 18—

సరిహద్దు నిర్ణాయకసంఘం యిచ్చిన అవార్డును సంతృప్తితో అంగీకరించి, స్వాతంత్ర్యదినోత్సవంతో నెలకొన్న సుహృద్భావ సద్భావాలను పరిరక్షించుకోవలసి తూర్పు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ప్రధానులు ఖ్వాజానజీముద్దీన్, డాక్టర్ పి. సి. ఘోష్‌లు నేడొక సంయుక్త ప్రకటన చేస్తూ, బెంగాల్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఆ ప్రకటనలో వారింకా యిలా అన్నారు:

"అవార్డులో కొంతభాగం అసంతృప్తికరంగా వున్నదని మాకు తెలుసు. కాని, పునర్నిర్మాణ కార్యక్రమం సుహృద్భావ వాతావరణంలో ప్రారంభంకావాలనే వుద్దేశంతో ఏ విధంగా వున్నప్పటికీ అవార్డును అంగీకరిస్తామని అన్నివర్గాల నాయకులు ప్రకటించారు.

ఉభయుల అభిప్రాయానికి అనుగుణంగా ఈ అవార్డులో ఏదైనా మార్పులు చెయ్యడానికి సాధ్యమయే పక్షంలో, భవిష్యత్తులో భారతనాయకులు ఈ విషయాన్ని గురించి పరిశీలించడానికి అవకాశం వుంటుంది. కాని ప్రస్తుతానికి ఆ ఇరువర్గాల విషయాలలో ఘర్షణ కలిగించే విధంగా అందరో శనచేయరాదు. మైనారిటీల న్యాయమైన హక్కులవిషయమై రెండు ప్రభుత్వాలు కూడా హామీనిచ్చినాయి. బెంగాల్ ప్రజలు యావన్మంది కూడా ఈ సందర్భంలో అత్యంత సముచితంగా ప్రవర్తించి ప్రభుత్వాల వాగ్దానాలను విశ్వసించాలి."

## పాకిస్థాన్‌లో జూనాగఢ్ చేరిక

### నిరసనగా ఉద్యమం ప్రారంభించడానికి హిందూమహాసభ ఆలోచన

బరోడా, ఆగస్టు 18—

పాకిస్థాన్ డొమినియన్‌లో చేరిన జునాగఢ్ సంస్థానంలోని అధిక సంఖ్యాక హిందువుల పౌరస్వాతంత్ర్య, మతస్వాతంత్ర్యాల రక్షణకు అఖిలభారత సంస్థాన హిందూమహాసభ ద్వారా ఉద్యమం ప్రారంభించనున్నదని అఖిలభారత సంస్థాన హిందూమహాసభాధ్యక్షుడు పండిట్ ఆనంద ప్రియాజీ నేడు ప్రకటించారు.

అఖిలభారత సంస్థాన హిందూమహాసభ కార్యవర్గం సెప్టెంబర్ 7 వ తేదీన సమావేశమై ఉద్యమ సంపూర్ణ కార్యక్రమాన్ని సిద్ధపరచడం గురించి ప్రత్యక్షచర్యసంఘాన్ని నెలకొల్పడం గురించి చర్చలు జరుపుతుందని కూడా ఆనంద ప్రియాజీ అన్నారు.

"జూనాగఢ్ సంస్థానం పాకిస్థాన్‌లో చేరడంతో కథియవాడ్, గుజరాత్‌లలో పెద్దరాజకీయ సమస్య వుదయించింది. కాఠియావాడ్‌లో పాకిస్థాన్ స్థాపనకు జూనాగఢ్ సంస్థానం కొత్త ప్రాతిపదికగా కావడాన్ని మనం ఉపేక్షించరాదు." అని ఆనంద ప్రియాజీ అన్నారు.

### శిఖ్ఖులపట్ల పూర్తిగా నిర్లక్ష్యం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 18—

కేంద్ర అకాలీదళం అధ్యక్షుడు బాబా ఖరక్‌సింగ్ నేడొక ప్రకటనచేస్తూ యిలా అన్నారు:

"బ్రిటిష్ రాజనీతిజ్ఞుల రాజకీయ నాటకంలో శిఖ్ఖులను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది. బ్రిటిష్ సామ్రాజ్య రక్షణకొరకు రక్తం చిందించిన శిఖ్ఖులపట్ల బ్రిటిషువారు యింత కృతఘ్నతాపూర్వకంగా ప్రవర్తించిన సంఘటన చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుంది. శిఖ్ఖులు తమ గౌరవప్రదమైన స్థానాన్ని రక్షించుకోవలసివుంటుంది. ప్రస్తుతమున్న నాయకులను తొలగించివేయాలి. వీరి తెలివితక్కువవల్లనే శిఖ్ఖు గౌరవ ప్రతిష్ట మంటగలిశాయి."

ఇండియా రాజ్యాంగపరిషత్తు నియమించిన

(మిగతా 2 వ పేజీలో)


ప్రకటన

AIL AIRWAYS (INDIA) Limited

ప్యాసింజర్ — ఫ్రైట్

రాయల్ ఎయిర్ మెయిల్ సర్వీసులు

కలకత్తా :: విశాఖపట్టణం :: మద్రాసు :: బెంగుళూరు

ఎంక్వైరీ ఆఫీసు బుకింగ్ ఆఫీసు

**1947** ఆగస్టు **10** వ తేదీ లగాయతు

ఈ క్రింది విలాసాలవద్ద రాత్రింబవళ్లు తెరువబడివుంటుంది

నం **9**, మౌంట్‌రోడ్ మద్రాసు

టెలిఫోన్ : 84344 టెలిగ్రాములు : "A' AID

థామస్ కుక్స్ సబ్-ఆఫీసు

హోటలు కాన్నిమారా

ఉ 8 నుంచి మ 3 గం. వరకు టెలిఫోన్ : 86191

# బారక్‌పూర్‌లో హిందూ-ముస్లిం సామరస్యం

## గాంధీజీ కృషి ఫలితం

కలకత్తా, ఆగస్టు 18—

కలకత్తాకు ఉత్తరాన వున్న 14 మైళ్లలో బారక్‌పూర్ పారిశ్రామిక ప్రాంతంలో ఇటీవల కొన్ని ప్రాంతాలలో గత కొద్ది దినాలుగా సంఘర్షణలు జరిగాయి.

ఆ ప్రాంతాలను నేడు గాంధీజీ దర్శించారు. అప్పుడు గాంధీజీతో ఆయన కార్యదర్శి, శ్రీ నిర్మల్ బోస్, బెంగాల్ మాజీ ప్రధాని మిస్టర్ హెచ్. ఎస్. సుహ్రావర్దీ కూడా వున్నారు.

ఈద్ పండుగ సందర్భంలో కలకత్తా మైదానంలో జరిగే సమావేశంలో గాంధీజీ పాల్గొన్నారు. ఆ సమావేశంలో పాల్గొనడానికి హిందువులను పిలువటానికి ముస్లిములు ఆహ్వానించి వున్నారు. గాంధీజీ అప్పుడే ప్రార్థనసమావేశాన్ని జరిపారు.

### నాయకులతో చర్చ

బారక్‌పూర్‌లో ఆగస్టు 15 వ తేదీని జరిగిన ఉత్సవాల ఫలితంగా ఏర్పడిన పరిస్థితి సందర్భంలో గాంధీజీ బారక్‌పూర్‌ను దర్శించారు. స్థానిక హిందూ-ముస్లిం నాయకులతో నేడు గాంధీజీ చర్చించినందుకు ఫలితంగా ఉభయులకు ఒడంబడిక కుదిరింది.

గాంధీజీ నేడు మాట్లాడి [illegible] కాబట్టి ఆయన [illegible] ఆశ్వాసాలను [illegible] గాంధీజీ. సుహ్రావర్దీ [illegible] ఆ ప్రాంతంలో ఊరేగింపు సాగింది.

### గాంధీజీ ప్రసంగం

గాంధీజీ నేటి సాయంకాలం మౌనవ్రతం ధరించి ఒక సమావేశంలో ఉపన్యసిస్తూ ఇలా అన్నారు: "ఈద్ పండుగ" సందర్భంలో ఇక్కడ సమావేశమైనవారిని అభినందిస్తున్నాను. ప్రార్థన నిమిత్తం హిందూ-ముస్లిములు అధిక సంఖ్యలుగా ఇక్కడ కలిసినందుకు నేను ఆనందంగావున్నది. నేటి సాయంకాలం నేను బారక్‌పూర్‌కు వెళ్ళి అక్కడి హిందూ-ముస్లిములను కలుసుకున్నాను. వారు వివాదాలను తములలోనే అంతమొందించుకోవలసినట్లు నాకు వాగ్దానమొసగినారు.

పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ పి. సి. ఘోష్ ప్రసంగిస్తూ సమావేశంలో పాల్గొన్న వారందరికీ ఈద్ అభినందనలు తెలిపారు. గడచిన మూడు రోజులుగా కలకత్తాలో హిందువులు, ముస్లిములు చూపుతున్న సౌహార్ద్రభావం ఎంతో ఉత్సాహకరంగా వుందని, ఈ సౌహార్ద్రభావాన్ని శాశ్వతంగా నెలకొనేట్లు చేయాలని కోరారు.

ఈ సమావేశం మహమడన్ స్పోర్టింగ్ క్లబ్ మైదానంలో జరిగింది. మిస్టర్ హెచ్. ఎస్. సుహ్రావర్దీ (బెంగాల్ మాజీ ప్రధాని) ప్రార్థనకు స్వాగతం ఈ సమావేశంలో ఉపన్యసించారు.

అప్పుడు మైక్రోఫోను చెడిపోయింది. ఉపన్యాసం వినిపించడంలేదని సభ్యులు పలువురు ఫిర్యాదుచేశారు. అందుకు మిస్టర్ సుహ్రావర్దీ జవాబిస్తూ, ఉపన్యాసం వినిపించకపోతే వచ్చిన ప్రమాదమేమీలేదనీ, ఇక్కడ ఇంతమంది హిందూ-ముస్లిములు సమావేశమైనారంటే, అది భగవదిచ్ఛఅనీ, గాంధిమహాత్ముని కృషి ఫలితమని ప్రజలు గుర్తిస్తారనీ అన్నారు.

# రాష్ట్రకాంగ్రెస్ సంఘంచే పిల్లలకు మిఠాయి పంపకం

కలకత్తా, ఆగస్టు 18—

బెంగాల్ రాష్ట్రకాంగ్రెస్ సంఘంవారు సుహృద్భావ సూచకంగా ఈద్‌నాడు వివిధ మసీదులలో పిల్లలకు మిఠాయీలు పంచిపెట్టారు.

బెంగాల్ రాష్ట్ర ముస్లింలీగ్ కార్యదర్శి మిస్టర్ హబీబుల్లా బహార్ కూడా ఈద్ సందర్భంలో రాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి "అత్తర్" "సేమియా" తక్కిన మిఠాయీలు, పూలు పంపారు. రాష్ట్ర కాంగ్రెస్ సంఘం ఆహ్వానంపై, కాంగ్రెస్‌సంఘ కార్యాలయానికి వెళ్ళి రాష్ట్ర సంఘాధ్యక్షుడు శ్రీ సురేంద్రమోహన్ ఘోష్‌కు తదితర ప్రముఖ కాంగ్రెస్ నాయకులకు ఈద్ అభినందనలు అందజేశారు.

కాంగ్రెస్, లీగ్ సంయుక్త సద్భావ రాయబార్ని తూర్పు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు పంపడం గురించి. వరదలపాలైన చిట్టగాంగ్, నవఖాలీ.

## ద్రావకం బదులు అత్తరు

కలకత్తా, ఆగస్టు 18—

ఏడాది కిందట కలకత్తాలో హిందూముస్లిములు మాత్సర్యభావంతో వీధులలో ద్రావకం సీసాలు పుచ్చుకుని తిరిగేవారు. వారే నేడు సుహృద్భావంతో అత్తరు, పన్నీరు సీసాలు పుచ్చుకొని తిరుగుతున్నారు. నేడు ముస్లిములు హిందూముస్లిం సామరస్య సూచకంగా ముస్లిములు వీధులలో వెళుతున్న హిందువుల మీద అత్తరు పన్నీరు జల్లుతున్నారు. తత్ఫలితంగా నేడు కలకత్తాలో అత్తరు పన్నీరుకు గిరాకీ హెచ్చిపోయింది.

# కలకత్తాలో హిందూ-ముస్లిం సామరస్యం

## రెండు ప్రజా ప్రదర్శనలు

కలకత్తా, ఆగస్టు 18—

కలకత్తాలో ఏడాదికిందట [illegible] హిందూ-ముస్లిములు [illegible] హిందూ-ముస్లిములు [illegible] ఇందుకు ఈ క్రింది రెండు సంఘటనలే నిదర్శనం.

ఆగస్టు 16 వ తేదీని ముస్లిములు ఊరేగుతుండగా వారిపై ఒక హిందువు బురదనీరు జల్లాడు. అంతట హిందువులందరూ చేరి, ఆ మనిషిని పట్టుకుని, దండించి ఆతనిని పోలీసులకు అప్పగించారు. తరువాత వారు ఆ అసభ్య విషయమై ముస్లిములకు క్షమాపణ చెప్పుకున్నారు. ఇలా హిందువులు సద్భావం కనపరిచినందుకు ముస్లిములు చాలా ఆనందించారు.

ఆరోజునే బెలియఘాటావద్ద ఒక హిందువును ఒక ముస్లిం బాకుతో పొడవగా, ముస్లిములు ఆ మనిషిని పట్టుకుని, అతనిని శిక్షించి పోలీసులకు అప్పగించి, ఆ విధంగా హిందువుల పట్ల వారి సద్భావాన్ని నిరూపించారు.

---

త్రిపుర ప్రాంతాలకు సంయుక్త సహాయక సంఘాలను పంపడంగురించి చర్చలు జరిగాయి.

మార్వాడీ సహాయక సంఘం కలకత్తాలోని తొమ్మిది మసీదులకు మిఠాయీలు పూలు పంపింది. నఖోదా మసీద్ ఇమాం (పురోహితుడు) మరికొందరు ముస్లిం మతగురువులు ఈ స్నేహభావాన్ని ప్రశంసించారు.

# ముస్లింలచే గాంధీజీకి 'ఈద్' అభినందనలు

కలకత్తా, ఆగస్టు 18—

నేటి తెల్లవారిజామునుంచి ముస్లింలు గాంధీజీ బసవద్ద గుంపులుగుంపులుగా గుమిగూడి "ఈద్ ముబారక్" నినాదాలుచేస్తూ గాంధీజీకి ఈద్ అభినందనలు అందజేశారు. నేడు మౌనదినం గనుక గాంధీజీ "నా ముస్లింసోదరులందరికి ఈద్ శుభాకాంక్షలు." అని హిందుస్థానీలో ఒక కాగితంపైన వ్రాసి ఇచ్చారు.

పలువురు గాంధీజీ కరస్పర్శచేసి, నమస్కరించి అభినందించారు. తన్ను అభినందించడానికి వచ్చిన ముస్లింలకు గాంధీజీ పండ్లు పంచిపెట్టారు. మాజీ బెంగాల్ ప్రధాని హెచ్. ఎస్. సుహ్రావర్దీని, మాజీమేయర్ ఉస్మాన్‌ను తదితర ప్రముఖముస్లిం నాయకులను గాంధీజీ ఆదేశంపై గాంధీజీ పరివారంవారు పుష్పమాలలతో సత్కరించారు.

## లండన్‌లో ఈద్ ప్రార్థనలు

లండన్, ఆగస్టు 18—

పాకిస్థాన్ పురోభివృద్ధిని పాకిస్థాన్ గవర్నర్ జనరల్ కాయిదే అజాం జిన్నా ఆయురారోగ్యాలను ఆకాంక్షిస్తూ ఈస్ట్ లండన్ మసీదులో నేడు ప్రార్థనలు జరిగాయి. 800 మంది ముస్లింలు పాల్గొన్నారు.

ప్రార్థనలలో పాల్గొన్నవారిలో ఇండియా, ఈజిప్ట్, అరేబియా, ఇరాన్, టర్కీ, ముస్లింలను పెండ్లాడిన పలువురు ఇంగ్లీషు వనితలు వున్నారు. లండన్‌లోని పాకిస్థాన్ హైకమిషనర్ మిస్టర్ హబీబ్ ఇబ్రహీం రహమతుల్లా కూడా వున్నారు.


# శ్యామళా స్టార్ వజ్రములు

రిజిస్టర్డ్ నం. 97986



నాగరికములకు అసలైన వజ్రములవలె ప్రకాశించును

వి. పి. పి. ఆర్డర్లు వెంటనే గమనించబడును

ఉత్పత్తిదారులు:

శ్యామళా కెమికల్ డైమండ్ వర్క్సు

ప్రొప్రయిటర్: డి. ఎల్. రంగయ్యర్

నం. 1, పెద్ద సౌరాష్ట్ర వీధి - - తిరుచ్చినాపల్లి


# పాకిస్థాన్‌లో భారత పతాక

## ఇండియా హైకమిషనర్ శ్రీ ప్రకాశ్ మోటారుకారుపైనుంచి తొలగించడానికి యత్నం

కరాచీ, ఆగస్టు 18—

శ్రీ ప్రకాశ్ (పాకిస్థాన్‌లో ఇండియన్ హైకమిషనర్) నేడు కరాచీ నుంచి కాశీకివెళ్లారు. ఆయన వచ్చే నెలలో కరాచీకి మరలివస్తారు.

శ్రీ ప్రకాశ్ మోటార్ మీద వున్న ఇండియన్ యూనియన్ జాతీయ పతాకాన్ని కొందరు తొలగించడానికి యత్నించారట. ఈ విషయమై ఆయన నిన్నటిదినం పాకిస్థాన్‌లో విలేఖరులకు ఒక లేఖ వ్రాశారు.

పాకిస్థాన్‌లో అధికారయుక్తంగా నియమించబడిన వివిధదేశాల ప్రతినిధులు వారివారి దేశాల పతాకాలను ఉపయోగిస్తుంటున్నప్పుడు, వాటిని గౌరవించాలన్న సంగతి ప్రజలకు కొందరికి తెలియకపోవచ్చు కాబట్టి, అట్టి ప్రజలను విద్యావంతులొనర్చడానికి పాకిస్థాన్ అధికారులు వెంటనే చర్యతీసుకోవాలని లేఖలో శ్రీ ప్రకాశ్ సూచించారు.

## మెజారిటీ సంఘంపట్ల ద్వేషభావం కూడదు

### హిందువులకు శ్రీ ప్రకాశ్‌గారి విజ్ఞప్తి

కరాచీ, ఆగస్టు 17—

శ్రీ ప్రకాశ్ (ఇండియన్ హైకమిషనర్) నేడు కరాచీలో ప్రముఖవ్యవహారస్థుల సమావేశంలో ఉపన్యసిస్తూ పాకిస్థాన్‌లో మెజారిటీ సంఘంపట్ల హిందువులు, ఇతర మైనారిటీలు ఎట్టి విద్వేషభావం కలిగి వుండరాదనీ, వారు మెజారిటీ సంఘాన్ని సుహృద్భావంతో వశపరచుకోవాలనీ విజ్ఞప్తి చేశారు.

నేడు శ్రీ ప్రకాశ్‌కు లాలా విరంజన్ ప్రసాద్ (ప్రముఖ వ్యాపారస్థుడు) విందుచేశారు. ఈ సందర్భంలో భారతీయవర్తకుల తరపున సేఠ్ శివరత్తన్ మహోత్తా, స్వాగతపత్రం సమర్పించారు. దానికి సమాధానమిస్తూ శ్రీ ప్రకాశ్ ఇంకా ఇలా అన్నారు:

వేలకాలం లగాయతు అశోకుడు, అక్బర్ పరిపాలించిన కాలంలోను, ఇప్పటివరకు మనం కంటున్న ఏకత ఇంతవరకు సఫలం కాలేదు. ఇది భారతదేశానికి కొంత విచారకారణ మౌతున్నది దేశ విభజన తప్పనిసరియైనది. కాబట్టి పౌరులు వారివారి ప్రభుత్వాలపట్ల భక్తి శ్రద్ధలు కలిగి వుండాలి. వర్తకులవలన ఎంతో ప్రయోజనం వున్నదనీ దేశంలో వాణిజ్యాభివృద్ధి, ఐశ్వర్యాభివృద్ధి వారి మూలంగానే సాధ్యపడుతున్నదని ప్రభుత్వానికి నమ్మకం కలిగేలాగ వ్యాపారస్థులు మెలగాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

"నేను మీకు సేవచేయడానికే ఇక్కడికి వచ్చాను. ఏదైనా చిక్కులున్నచో మీరు ఎప్పుడైనా వచ్చి నన్ను కలుసుకోవచ్చును."

## నాభాలో జాతీయ పతాకానికి అగౌరవం

### పతాక స్తంభాన్ని దుండగీండ్రు విరిచివేశారు

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

నాభాలో మండీపూల్‌వద్ద స్వాతంత్ర్య దినోత్సవంనాడు కొందరు దుండగీండ్రు జాతీయ పతాకాన్ని లాగివేసి, పతాక స్తంభాన్ని విరిచివేశారు.

నాభా ప్రజామండలికిచెందిన ప్రముఖ ప్రచారకులు కొందరు అఖిలభారత సంస్థాన ప్రజామండలి అధ్యక్షులగు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారిని కలుసుకుని, ఈ సంగతి ఆయనకు తెలియజేశారు. అంతట డాక్టర్ పట్టాభి ఈ విషయాన్ని సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు తెలియపరచవలసిందని రాయబారులకు సూచించారట.

శ్రీ రామనాథ్ (నాభా సంస్థాన ప్రజామండలి అధ్యక్షుడు) మరి ఇద్దరు, స్వాతంత్ర్య దినోత్సవం నాడు నాభాలో అరెస్టు చేయబడినట్లు తెలుస్తున్నది.

## రేవాలో మహారాజాచే పతాక ప్రతిష్ఠ

రేవా, ఆగస్టు 15—

వేలకొలది ప్రజలు హాజరైన ఒక సభలో నేటి ఉదయం రేవా మహారాజా జాతీయ పతాకను ప్రతిష్ఠించారు.

మహారాజా ఉపన్యసించిన పిమ్మట స్వాతంత్ర్య దినోత్సవాలకు రూ. 20,000 విరాళం యివ్వబడినట్లు ప్రకటించబడింది.

## షిల్లాంగ్‌లో

షిల్లాంగ్, ఆగస్టు 15—

షిల్లాంగ్‌లో జరిగిన ఒక బ్రహ్మాండమైన బహిరంగసభలో ఈ వుదయం అస్సాంప్రధాని శ్రీ గోపీనాథ్ బర్డోలాయి జాతీయ పతాకను ఎగరవేశారు.

సైనికదళాలు విన్యాసాలు చేయగా అస్సాం గవర్నర్, అస్సాం ప్రధాని స్వయంగా వందనం స్వీకరించారు.

## తూర్పు బెంగాల్‌లో స్వాతంత్ర్యోత్సవాలు

### శాంతియుతంగా జరిగినవట

ఢాకా, ఆగస్టు 15—

స్వాతంత్ర్యదినోత్సవాల సందర్భంలో తూర్పు బెంగాల్‌లో ఎట్టి సంఘటన జరిగినట్లు తనకు వార్త చేరలేదని ఒక పత్రికా ప్రతినిధుల సమావేశంలో నేడు తూర్పు బెంగాల్ ప్రధాని ఖ్వాజా నజీముద్దీన్ తెలియజేశారు.

పెక్కు ప్రదేశాలలో స్వాతంత్ర్యోత్సవాలు శాంతియుతంగా జరిగినవని తనకు సమాచారం చేరినట్లుగా కూడా మిస్టర్ నజీముద్దీన్ తెలియపరిచారు.

## పాకిస్థాన్‌కు సీనియర్ ట్రేడ్ కమిషనర్

### కొత్త ఉద్యోగాన్ని ఏర్పరచడానికి బ్రిటిష్ వాణిజ్యశాఖ నిశ్చయం

కరాచీ, ఆగస్టు 18—

బ్రిటిష్ ప్రభుత్వ వాణిజ్యశాఖ పాకిస్థాన్‌లో సీనియర్ బ్రిటిష్ ట్రేడ్ కమిషనర్ అనే ఒక కొత్త ఉద్యోగిని నియమించి, అతనికొక స్వతంత్రమైన కొత్త కార్యాలయాన్ని స్థాపించడానికి నిశ్చయించింది.

ఈ కొత్త పదవిలో ఖాయంగా ఎవరినైనా నియమించేవరకు మొన్నటివరకు ఢిల్లీలో బ్రిటిష్ ట్రేడ్ కమిషనర్‌గా పనిచేసిన మిస్టర్ జి. టి. డొ.స్మిత్ కరాచీలో తాత్కాలికంగా సీనియర్ ట్రేడ్ కమిషనర్‌గా పనిచేస్తారు. ఇదివరకే పాకిస్థాన్‌లో ఒక బ్రిటిష్ ట్రేడ్ కమిషనర్‌గా నియమితుడైన మిస్టర్ జె. ఎన్. మెక్కెల్వీ, అసిస్టెంట్ బ్రిటిష్ ట్రేడ్ కమిషనర్‌గా నియమింపబడి, మిస్ ఓ. డెలార్బే సహాయకురాలుగా పనిచేస్తారు.

## కార్మిక ప్రభుత్వంపై చర్చిల్ విమర్శ

### కార్మికపక్ష విధానంవలన బ్రిటన్‌కు ఉపద్రవం రాగలదట

లండన్, ఆగస్టు 16—

కన్సర్వేటివ్ పార్టీనాయకుడు విన్‌స్టన్ చర్చిల్ నేటిరాత్రి బ్రిటిష్ ప్రజలను హెచ్చరిస్తూ, బ్రిటిష్ ప్రభుత్వ నిరంకుశత్వానికి వారు తలవొగ్గినట్లయితే మున్ముందు అతి అనర్థదాయక పరిస్థితు లేర్పడగలవన్నారు.

కెంట్‌లోని తన భవనంనుంచి మిస్టర్ చర్చిల్ బ్రాడ్‌కాస్టుచేశారు. యుద్ధకాలంలో చర్చిల్ తన ఉపన్యాసాలన్నింటినీ ఈ కెంట్ భవనంలోనే వ్రాసుకున్నారు.

మిస్టర్ చర్చిల్ బ్రాడ్‌కాస్టుచేస్తూ కార్మికపక్ష ప్రభుత్వం సరిగా పరిపాలించ లేకపోతున్నదనీ, అమెరికా యిచ్చిన డాలర్ ఋణాన్ని అనాలోచితంగా దుర్వ్యయం చేస్తున్నదనీ, బ్రిటిష్ జాతి ముఖ్యావసరాలను తీర్చడం ప్రధానంగా భావించక పార్టీ విభేదాలను ముఖ్యంగా పాటిస్తున్నదనీ, బ్రిటన్ ఆర్థిక దుంవస్థను తొలగించడానికి చాలని చర్యలు జరుపుతున్నదనీ ఆరోపించారు.

ప్రతివారు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకొనడంలో కొన్ని ప్రమాదాలు వున్నప్పటికీ, అందువల్ల సాటిలేని లాభాలుకూడా అనేకం కలవనీ, ఇవాళ్టి బ్రిటిష్ ప్రజల రక్షణకు మార్గమని చర్చిల్ అన్నారు.

బ్రిటిష్ డొమీనియనులకు, అమెరికా రాజ్యాలకు వలసపోదామని అంటున్న సుమారు ఆయిదులక్షల మంది ప్రజలు ధైర్యంగా బ్రిటనులోనే వుండి పరిస్థితులను ఎదుర్కోవాలని చర్చిల్ విజ్ఞాపన చేశారు.

## ఔటర్ మంగోలియా

### భద్రతాసంఘంలో సభ్యత్వం నిరాకరణ

లేక్‌సక్సెస్, ఆగస్టు 18—

మిత్రరాజ్యసమితి భద్రతాసంఘంలో సభ్యత్వానికై ఔటర్ మంగోలియా దాఖలుచేసిన దరఖాస్తును నేడు భద్రతాసంఘం త్రోసివుచ్చింది. ఈ సందర్భంలో జరిగిన ఓటింగ్‌లో ఔటర్ మంగోలియా దరఖాస్తును త్రోసివుచ్చడానికి అనుకూలంగా మూడు ఓట్లు ఎక్కువగా వచ్చినవి ఆయిదుగురు ఓటింగ్‌లో పాల్గొనలేదు. రష్యా, పోలెండ్, సిరియాలు ఔటర్ మంగోలియాకు అనుకూలంగాను అమెరికా, చైనా, బ్రిటన్‌లు ప్రతికూలంగాను ఓటు చేసినవి.

## మధురాంతకం ఆలయాలలో హరిజన ప్రవేశం

మద్రాసు, ఆగస్టు 18—

మధురాంతకంలోని శ్రీ కోదండరామస్వామి వైష్ణవాలయంలో నిన్న హరిజనప్రవేశం జరిగింది. ఈ ఆలయంలోనే శ్రీ రామానుజదీక్షను స్వీకరించారు. ఇప్పటనే శ్రీ రామానుజ హరిజనులకు కూడా దీక్ష యిప్పించారు.

మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ జె. శివషణ్ముగం పిళ్ళె హరిజనబృందంతో నిన్న ఈ ఆలయంలో ప్రవేశించారు.

శ్రీ శివషణ్ముగం పిళ్ళె అధ్వర్యాన మధురాంతకంలోని వెంకటేశ్వర ఆలయంలోకూడా నిన్న హరిజన ప్రవేశం జరిగింది.

## కాశీలోని ముస్లిములపై కర్ఫ్యూ విధింపు

కాశీ, ఆగస్టు 15—

ప్రార్థనలు, పతాకాలు [illegible] సంఘటన జరిగినందున, కాశీలో కొన్ని ప్రాంతాలలో 48 గంటల కర్ఫ్యూ ఈ నాయ్యం విధించబడింది.

అయితే, స్వాతంత్ర్యోత్సవాలలో పాల్గొనని ముస్లిములపట్ల మాత్రమే ఈ కర్ఫ్యూ అమలు పరచబడింది.

# మనం కోరేది కొద్దిమంది స్వాతంత్ర్యం కాదు

## ఆచార్య రంగాగారి హెచ్చరిక

(మన విలేఖరి)

బందరు, ఆగస్టు 12—

ఆచార్య రంగాగారితోకలిసి ఆంధ్రదేశ సంచారం చేస్తున్న అఖిల భారత కాంగ్రెస్ కార్యాలయం కార్యదర్శి జనాబ్ సాదిక్ అలీ నిన్న సాయంకాలం బందరు వచ్చారు. పాటుపేటలో జరిగిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. ఆయన ఉపన్యాసాన్ని శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు తెనిగించారు.

జనాబ్ సాదిక్ అలీ తమ ఉపన్యాసంలో గత 62 సంవత్సరాలుగా కాంగ్రెస్‌సంస్థ చేసిన కృషిని ముఖ్యంగా గాంధీమహాత్ముని అధ్వర్యాన జరిగిన సత్యాగ్రహ సమరాలను వివరించారు. ఆయన యింకా యిలా చెప్పారు:

"కాంగ్రెస్‌వారు మాత్రం ఇంతటితో తమ పని అయిపోయిందని ప్రమత్తులు కారాదు. విశ్రాంతి మన నొసటను వ్రాసిపెట్టలేదు. ముందు చెయ్యవలసినపని ఎంతైనా వున్నది. మనం సంపాదించింది రాజకీయ స్వాతంత్ర్యం మాత్రమే. ఇంకా ఆర్థిక, సాంఘిక స్వాతంత్ర్యాలు సాధించవలసివున్నది. సామాన్య ప్రజలు దైనందిన వ్యవహారాలలో అష్టకష్టాలు పడుతున్నారు. వారి నోటికి చేర్చడం మన విధి. దేశాన్ని పూర్తిగా పునర్నిర్మాణం చేయాలి."

అనంతరం శ్రీ పి. యస్. మూర్తిగారు మాట్లాడుతూ నేడు మనకు సంప్రాప్తమైన స్వాతంత్ర్యం కేవలమేమిపండు వంటిదనీ, దేశంలో కూడు, గుడ్డ, యిల్లు ప్రతివారికి లభించిననాడే మనకు స్వాతంత్ర్యం వచ్చినట్లనీ, ప్రజాసామాన్యానికి, ముఖ్యంగా హరిజనులకు మానవస్వత్వం సమకూరాలనీ, అప్పుడే మనకు పూర్ణ స్వాతంత్ర్యం వచ్చినట్లని చెప్పారు.

ఆచార్య రంగాగారు నేటి వుదయం పురమందిరంలో ఈ విధంగా ఉపన్యసించారు.

"కాంగ్రెసుఅధ్వర్యానమనకుస్వరాజ్యసిద్ధినిశ్చితమైనా ఎప్పుడు వచ్చేదీఎవరూ చెప్పలేకపోయినారు. మన మీనాడు పొందినది కేవలంస్వాతంత్ర్య ఛాయమాత్రమే ఆర్థిక,వైజ్ఞానిక స్వాతంత్ర్యంవచ్చిననాడే పూర్తిస్వాతంత్ర్యం వచ్చినట్లు. మనం కోరేది ఏ కొద్దిమందికో స్వాతంత్ర్యంకాదు. సకలమానవులకు ఆనందం చేకూరాలి. ఉత్పత్తి సహకార పద్ధతులపై జరగాలిగాని, బూర్జువా పద్ధతి యికపనికిరాదు."

రంగాగారికి జిల్లా కాంగ్రెస్ సంఘం పట్టణ విద్యార్థి సంఘం సన్మానపత్రాలు సమర్పించారు.

## ఇండియా భవిష్యత్తు

### ఇండియా, పాకిస్థానుల మైత్రిపై ఆధారపడివున్నదని ఒరిస్సా ప్రధాని ఉద్ఘాటన

కటక్, ఆగస్టు 18—

ఇండియా భవిష్యత్తు ఇండియా, పాకిస్థానుల మధ్య వుండగల స్నేహపూర్వక సంబంధ బాంధవ్యాలపై ఆధారపడి వున్నదనీ, దేశవిభజన జరిగిపోయిందని పదేపదే అనుకుంటూ కూర్చోవడంవల్ల ప్రయోజనమేమీలేదనీ నేడు జరిగిన ఒక విందులో ఒరిస్సాప్రధాని శ్రీ హరికృష్ణ మెహతాబ్ స్పష్టం చేశారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"కనుక నేడు వేరుపడిపోయిన భారతదేశపు రెండు ఖండాల మధ్య సుహృద్భావ పూర్వక సంబంధ బాంధవ్యాలు ఏర్పడడానికి మనం హృదయపూర్వకంగా కృషిచెయ్యాలి. రెండు కొత్త డొమినియనుల మధ్య స్నేహ పూర్వక సంబంధ బాంధవ్యాలు ఏర్పడాలని లోగడ కాయిదే-అజాం జిన్నా విజ్ఞప్తి చేశారు. ఆయన భావాలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ప్రస్తుతం బెంగాల్‌లో గాంధిమహాత్ముడు కూడా ఇందుకొరకే కృషిచేస్తున్నారు."

## బ్రిటిష్ కామన్‌వెల్త్ రాజ్యాల సమావేశం

### పాకిస్థాన్ కూడా పాల్గొనగలదట

కరాచీ, ఆగస్టు 18—

జపాన్ సంధిపరిష్కారాన్ని గురించి ప్రారంభ చర్చలు కొనసాగించడానికి ఆగస్టు 26 వ తేదీన కాన్బెర్రాలో జరుగబోయే కామన్‌వెల్త్ రాజ్యాల సమావేశంలో పాకిస్థాన్ కూడా పాల్గొంటుంది. ఈ సమావేశానికి పాకిస్థాన్ తరపున హాజరయే రాయబారవర్గంలో, మిస్టర్ మహమ్మద్ రఫీ ఇన్చార్జి, (వెనుక రంగూన్‌లో రెసిడెంట్‌గా పనిచేశాడు) బ్రిగేడియర్ షేర్ అలీ, ఆస్ట్రేలియాలో వెనుక ట్రేడ్ కమిషనరుగా పనిచేసిన మిస్టర్ ఎమ్. ఎ. అక్తర్‌లు సభ్యులుగా వుంటారు.

## చంద్రనగర్ కాంగ్రెస్‌వాదుల నిరశనవ్రతం సమాప్తి

### పశ్చిమ బెంగాల్ ప్రధాని హామీపై

చంద్రనగర్, ఆగస్టు 18—

ఇండియన్ యూనియన్‌లో చేరాలనే చంద్రనగర్ ప్రజల వాంఛను [illegible] నిరశనవ్రతం [illegible] కాంగ్రెస్ [illegible]

[illegible] పశ్చిమ బెంగాల్ ప్రధాని హామీ యిచ్చారు.

---

బరోడా, ఆగస్టు 18—

[illegible] శ్రీ [illegible] సింగ్ గయక్వాడ్ జాతీయపతాకాన్ని ఎగరవేశా[illegible]

# జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సంస్థను బలపరచండి

## గౌతు లచ్చన్నగారి ఉద్బోధ

పటమట, ఆగస్టు 13—

ఆంధ్రరాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సేవకుల సమావేశం నిన్న వుదయం 9 గంటలకు పటమటలో హైదరాబాద్ రాజకీయ ఖైదీల ఆవరణలో మద్రాసురాష్ట్ర జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారి అధ్యక్షతన జరిగింది. రాష్ట్రంలోని వివిధ జాతీయ కార్మిక సంస్థల ప్రతినిధులు సుమారు 70 మంది హాజరైనారు. అఖిలభారత కాంగ్రెస్ కార్యాలయం కార్యదర్శి జనాబ్ సాదిక్ అలీ ప్రత్యేకాహ్వానంపై హాజరైనారు. సమావేశ కర్త సర్దార్ గౌతు లచ్చన్నగారు సభ ప్రారంభిస్తూ యిలా అన్నారు.

"కాంగ్రెస్ ఏ ఆశయంకొరకు 62 సంవత్సరాలనుంచి పోరాటం సాగించిందో ఆ ఆశయం సిద్ధించింది. ఇకనుంచి కాంగ్రెస్ సంస్థ కార్మికుల శ్రేయోభివృద్ధికై పాటుబడుతుంది. ఈ ఆశయంతోనే అఖిలభారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ స్థాపనకు దోహదం చేసింది. జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లో కార్మికులందరు విరివిగాచేరి పెట్టుబడిదారుల బారినుంచి రక్షించుకోవాలి. తమ జీవిత ప్రమాణం అభివృద్ధి చేసుకుంటూ రైతుకూలీ ప్రజా రాజ్యాంగ వ్యవస్థలో భాగస్వాములుగా కావాలి."

---

మగ్గిరాల, ఆగస్టు 18—

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో కారంచేడు పౌరులు భావోద్రేకగాయకశిఖామణి శ్రీ పర్వతనేని వీరయ్యచౌదరిగారిచే పాటకచేరి జరిపించి ఆయనకు రు. 725/- పారితోషికం యిచ్చారు.

# బిజినెస్ [illegible]

సవరను రేటు

మద్రాసు, ఆగస్టు 19—

| | రూ. అ. పై. |
|---|---|
| సవరం బిళ్లల ధర | 73. 8.0 |
| పాత్లా బంగారం | 109 14.0 |
| మూసా బంగారం | 108 0.0 |
| వెండి వందతులాలు | 176 8.0 |
| వెండి తులం | 1.13.0 |

**ఆముదం**

| | |
|---|---|
| జాడవ | 345-0.0 |

**పంచదార**

| | |
|---|---|
| 2 అందాల "హోస్‌పూర్" | 85.14.0 |

**వేరుశెనగగింజలు**

| | |
|---|---|
| (58½ పౌనులు) మెసిన్ సరకు కొత్తది | |
| "బజారు ధర" | 148-0.0 |
| "ఆఫీసు" | 150-0.0 |

**వేరుశెనగనూనె**

| | |
|---|---|
| బజారు ధర (రెడి) | 315-0.0 |

**న్యూయార్క్ ప్రత్తి [అక్టోబర్]**

ఆగష్టు 18—

| | |
|---|---|
| నేటి ఓపెనింగు | 32.80 |
| నేటి క్లోజింగు | 32.41 |

1947 సర్వజిత్‌నామ సంవత్సర

నిజశ్రావణ శుద్ధ చవితి

బుధవారం ఆగస్టు 20-వ తేదీ

చవితి పగలు 8.59 గంటలవరకు

హస్త నక్షత్రం పగలు 2.23 గంటలవరకు

వర్జ్యం: రాత్రి 2.24 నుంచి 4.0 గంటలవరకు


గవర్నమెంట్ ఆఫ్ ఇండియా

# డిస్పోజల్స్

## అట్రాక్టివ్ సెలెక్షన్స్

బహిరంగంగా టెండర్లను తెరిచి అత్యధిక మొత్తం చెల్లించ దలచిన వారికి తక్షణం సరకు అమ్మబడుతుంది.

(టెండర్ షరతులకు లోబడి అమ్మకం జరుగుతుంది)

1. 8223 నంబర్లు. బాక్ పుషన్ బాబిన్స్. గవర్నమెంట్ ఆరోమార్కులతో సహా. గవర్నమెంట్ సిల్క్ వీవింగ్ ఫ్యాక్టరీ, మైసూరులో వున్నవి. ఈ సరకు మొత్తానికి రిజర్వుధర రు. 200/- సరకును ఏకమొత్తంగా కొనాలి.
2. (ఎ) 4978 పౌనులు, గన్‌మెటల్ రాడ్. 7/8" వ్యాసం, (బి). 9697 పౌనులు గన్ మెటల్‌రాడ్ 1¼" వ్యాసం. (సి) 178 పౌనులు బ్రాస్‌రాడ్స్. 7/8" వ్యాసం (డి) 7324 పౌనులు బ్రాస్‌రాడ్స్. 1¼" వ్యాసం ఇవన్నీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్స్ వర్క్‌షాప్స్, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, పెరంబూర్‌లో వున్నవి. ఈ సరకు అంతటికి రిజర్వుధర రు. 13845/- సరకు మొత్తాన్ని కొనాలి.
3. 7500 నంబర్లు, పోర్సలేన్ టేబిల్ మీడియం, ఆర్. ఐ. ఎన్. స్టోర్ డిపార్టుమెంట్, విశాఖపట్టణంలోవున్నవి. రిజర్వుధర రు. 937-8-0. ఈ సరకునంతా మొత్తంగా కొనాలి.
4. 21 నంబర్లు, జాలీ అండ్ ట్రాలీ, హిందుస్థాన్ ఎయిర్ క్రాఫ్ట్ లిమిటెడ్, బెంగుళూరులో వున్నవి. రిజర్వుధర రు. 4400/- సరకును మొత్తంగా కొనాలి.
5. (ఎ) 100 నంబర్లు. వేస్టసింక్‌ప్లాటెడ్, ప్లగ్, చెయిన్‌కలదు; 357 నంబర్లు. వేస్ట్‌లెవెటరీ ప్లాటెడ్ 1¼" ప్లగ్, చెయిన్‌తోసహా; 35 నంబర్లు వాల్వ్స్ ఓవర్ హెడ్‌షవర్ బాక్ ½" (కన్‌కసివ్ సెల్ఫ్‌క్లోజింగ్ వాల్వ్స్. సింగిల్ చెయిన్‌పుల్, అండ్ ఎటోమైజర్ స్ప్రే అడ్జస్టబుల్ ⅝"); (బి) 365 నంబర్లు. బెసిన్స్‌కు సపోర్టింగ్‌స్టాండ్, లెవేటరీప్లాట్. 22" × 16" 2 కాళ్లు, 2 బ్రాకెట్లు, ఒక కనెక్టింగ్ రెయిల్ కలదు; ఇవి ఆవడిలో ఇంజనీర్‌స్టోర్ డిపోవద్దవున్నవి. సరకు మొత్తానికి రిజర్వుధర రు. 2300/- ఈ సరకునంతా మొత్తంగా కొనాలి.

43 నంబర్లు, హోస్ ఫ్లెక్సిబుల్, పెట్రోల్ రెసిస్టింగ్ 3" నామినల్ బోర్స్. 20" పొడుగు. ఎండ్ ఫిట్టింగ్స్ లేకుండా ఇవి ఆవడిలో ఎర్ స్టోర్ డిపోలోవున్నాయి. రిజర్వుధర 1440/- సరకునంతా మొత్తంగా కొనాలి.

7. 9 స్టైలు స్లో కంబర్షన్, ఆవడిలో, ఇంజనీర్ స్టోర్ డిపోలోవున్నవి. రిజర్వుధర రు. 225 సరకును మొత్తంగా కొనాలి.
8. ఎ. 55 గ్యాలనులు బటర్ కలర్స్; 3 గ్యాలనులు బటర్ ప్రింట్స్; బి. 4 నంబర్లు పర్చ్‌బోర్డ్ వైట్‌టిమ్; డి. 180,000 నంబర్లు హోర్స్ బాటిల్; ఇ. 316,000 నంబర్లు డిస్క్స్ బాటిల్; ఎఫ్. 14,000 నంబర్లు క్రీమ్ కార్టన్స్; జి. 7,000 పౌనులు, ఫ్రై బటర్; హెచ్. 35,000 నంబర్లు, బాటిల్ రింగ్స్; ఐ. 4 నంబర్లు, క్రీమ్ సెపరేటర్ 9 జె. 1 నం. లెడ్ సీల్ పిన్ బార్—ఇవన్నీ మిలిటరీ ఫారమ్, విల్లింగ్టన్‌వద్ద కలవు. సరకు మొత్తానికి రిజర్వు ధర. రు. 1500/- సరకును మొత్తంగా కొనాలి.
9. 16 నంబర్లు ఎ. సి. సీలింగ్‌ఫాన్స్ 56" స్వీప్. జి. ఇ. సి. మేక్. 220/230 వోల్ట్స్. 50 సైకిల్స్. సింగ్‌ఫేజ్, రెగ్యులేటర్ డౌన్ రాడ్ వగైరాలతో సంపూర్ణంగా; (క్రాఫ్ట్‌బాటిక్) డిస్పోజల్స్‌షోరూమ్, యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్, ఎస్ప్లనేడ్, మద్రాసువద్ద ఇవి వున్నవి. సరకు మొత్తానికి రిజర్వుధర రు. 1200/- సరకును అంతా మొత్తంగా కొనాలి.
10. 8 ట్రస్సెస్ పురెన్ పెన్‌క్లాత్. మద్రాసు లైట్ హౌస్ గొడౌన్‌వద్ద వున్నది. సరకు మొత్తానికి రిజర్వుధర రు. 3000/- సరకునంతా మొత్తంగా కొనాలి.
11. 48 10 పౌనులు పెంటర్‌ప్లేట్‌గ్రీన్; 620 గ్యాలన్లు ఇంజన్‌ఆయిల్; 120 గ్యాలన్లు మినరల్‌ఆయిల్. ఇవన్నీ 502 టి. ఎన్. స్టోర్స్ డిపో. ఆవడిలో వున్నాయి. మొత్తం సరకు రిజర్వు ధర రు. 1230/- ఈ సరకునంతా మొత్తంగా కొనాలి.

1947 సెప్టెంబర్ 1 వ తేదీనాటికి రీజనల్ కమిషనర్ (డిస్పోజల్స్) మద్రాసుకు చేరిన టెండర్లలో రిజర్వు ధరకన్న అత్యధిక మొత్తం ఇవ్వదలచినవారి టెండర్ ఆమోదించబడుతుంది. రిజర్వు ధరకన్న తక్కువ మొత్తానికి టెండర్లు పంపవద్దు. టెండర్ ఆమోదించబడినప్పుడు ఆ సంగతి టెండర్ పంపినవారికి తెలియపరచబడుతుంది. టెండర్లు ఆమోదించబడనివారి డిపాజిట్లు 1947 సెప్టెంబర్ 8 వ తేదీని వాపసు చేయబడుతాయి. మద్రాసు, రీజనల్ కమిషనర్ (డిస్పోజల్స్) కార్యాలయంలో 1947 సెప్టెంబర్ 2 వ తేదీని 11 గంటలకు బహిరంగంగా టెండర్లు తెరవబడుతాయి. 1947 సెప్టెంబర్ 28 వ తేదీనాటికి స్టోర్స్‌ను తీసుకుపోవాలి. ఈ సరకు ఎక్కడవుంటే అక్కడ, అది ఉన్నస్థితిలో అమ్మబడుతుంది.

సీల్డ్ టెండర్లను రెండు కవర్లలోవుంచి, వాటి కెంటింటి మీదా "అట్రాక్టివ్ సెలెక్షన్స్" అని వ్రాయాలి. ఇందుకు ప్రత్యేక టెండర్ ఫారములను ఉపయోగించనవసరంలేదు. తెల్లకాగితం మీదనే టెండర్లను వ్రాయవచ్చును ప్రతి అంశం [illegible] టెండర్ మొత్తంలో 10 % రీజనల్ కమిషనర్ (డిస్పోజల్స్) [illegible] రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, ఇంపీరియల్ బ్యాంక్ [illegible] గాని, గవర్నమెంటు ట్రెజరీలోగాని డిపాజిట్ చేసినట్లు ఒక [illegible] పంపాలి. లేనిచో ఆ టెండర్‌ను గురించి ఆలోచించబడదు చెక్కులు స్వీకరించబడవు. సరకును పరిశీలించడానికి పెర్మిట్లను యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్ ఎస్ప్లనేడ్, మద్రాసులోని డిస్పోజల్స్ ఆఫీసు నుంచి పొందవచ్చును.

ఈ ఆఫీసులో ఈ స్టోర్సును గురించిన ఇతర వివరాలేవీ తెలియవు

# ఆగస్టు 15: భారత జాతీయ స్వాతంత్ర్య దినోత్సవ దృశ్యాలు



భారత రాజ్యాంగపరిషత్తుపై జాతీయపతాకం ఎగురుతున్న దృశ్యం



స్వాతంత్ర్య దినోత్సవంనాడు ఇండియా ప్రధానమంత్రి పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూచే గవర్నర్-జనరల్ లార్డ్ మౌంట్ బాటెన్ దేశభక్తి ప్రమాణం చేయిస్తున్న దృశ్యం

పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు ఒక ముత్తయిదువ తిలకధారణం చేస్తున్న దృశ్యం



లార్డ్ మౌంట్ బాటెన్ ఆగస్టు 15 వ తేదీని రాజ్యాంగపరిషత్తులో గవర్నర్-జనరల్ హోదాలో ప్రథమోపన్యాసం ఉపన్యసిస్తున్న దృశ్యం

భారత రాజ్యాంగపరిషత్తువద్ద ప్రజలకు గవర్నర్-జనరల్ లార్డ్ మౌంట్‌బాటెన్ ప్రతివందనం చేస్తున్న దృశ్యం

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో మద్రాసు ఐలెండ్‌గ్రౌండ్స్‌లో మన్రో శిలాప్రతిమవద్ద మద్రాసు గవర్నర్, సైనికవందనాన్ని స్వీకరిస్తున్న దృశ్యం. పటంలో గవర్నర్ ప్రక్కన ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామి రెడ్డియార్ కూడా వున్నారు



మద్రాసు హార్బర్‌లోనున్న "కృష్ణా" అనే భారత యుద్ధనౌకపై జాతీయపతాకాలు ఎగురుతున్న దృశ్యం

మద్రాసులో మహిళాసంఘంవారి యాజమాన్యాన స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో ఒంటెలతోను, ఏనుగులతోను ఏర్పాటుచేయబడిన ఊరేగింపు దృశ్యం

THE PRIDE OF INDIA

కాశ్మీర్ స్నో

స్త్రీ పురుషుల కెల్లరకు అత్యవసరమైనట్టి అమృత విలాసవస్తువు

**Kashmir SNOW**

A PRODUCT OF THE NATIONAL TRADING CO., BOMBAY 2.

డిస్ట్రిబ్యూటర్లు: కె. వి. నారాయణరావు అండ్ బ్రదర్స్, బెజవాడ

ఈ పచ్చ ప్యాకెట్ మీకు నచ్చుతుంది!




రూబీ సిగరెట్లు

**10** గల ప్యాకెట్ వెల అ. 2 1/2

శ్రీ సాందార్ టొబాకో కంపెనీ, లిమిటెడ్

యశ్వంత్‌నగర్ - - - - - ఎం. ఎస్. ఎం. రైల్వే

## వైబ్రో — గర్భాశయ రోగ నివారిణి

సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి సత్సంతానమును కలుగజేయుటలో మా వైబ్రో మిక్కిలి ఘనత వహించినది. అన్ని మందుల షాపులలో దొరకును.

వివరములకు:

కృష్ణా లేబరేటరీ - బెజవాడ




**కృష్ణాలేబరేటరీ వారిచే తయారుచేయబడినది**

## పుష్పం మీ అదృష్టమును చెప్పగలదు

మీరు ఒక్క సంవత్సరములోగా పటిష్ఠ శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే, నేటే ఒక కార్డుమీద మీయొక్క అడ్రసు ఏగోటా పుష్పముయొక్క పేరు వ్రాసి పంపండి అంతే. ఇక మేము జ్యోతి విద్యాగణితాను సారం మీరు రానున్న పన్నెండునెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమువుతుంది: రూపాయలు ఎట్లా రాబడుతవి దినవృత్తి ఎప్పుడు రాయబడుతుంది. నౌకరీలో అభివృద్ధి, సతీపుత్రుల సౌఖ్యము, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యము పెండ్లిగిండ్లి, భూమి లేక ఆస్తివలన సుఖము ఎవరితోనైనా క్రొత్త స్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అకస్మాత్తుగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీకు గోచరించే లగాయితు ఒక సంవత్సరంలోపల జరిగేవాటిని వివరంగా అనగా మాసికముగ ఫలితములను వ్రాసి కేవలం ఒక్క రూపాయి వాపలాను వి. పి. ద్వారా పంపుతాము పోస్టుఖర్చు వేరు దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకొనుటకు ఉపాయంకూడా వ్రాసి పంపుతాము అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. పాటి పరీక్షవలననే తెలుస్తుంది. మేము జ్యోతిషవిద్యలో ఎంత గట్టివాళ్లమో. తప్పని ఋజువుచేస్తే, యిచ్చిన కిమ్మతు రెట్టింపు వాపసుచేస్తాము 4 (2.69)

**SAT NARAIN JOTISH ASHRAM, (A. P.) HOSHIARPORE.**

ఎ. వి. ఎస్. వారి "లుకోరియా క్యూర్"

[illegible]

30 [illegible]

ఆయుర్వేద వైద్యనిలయం

| | | |
|---|---|---|
| రామానాయుడు కం. | — | మచిలీపట్నం. |
| ధవాని మెడికల్ స్టోర్సు | — | రాజమండ్రి |
| శివరాం అండ్ సన్సు | — | మచిలీపట్నం. |
| బెజవాడ మెడికల్ స్టోర్సు | — | బెజవాడ. |


Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express". Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 198
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు గురువారం
21-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు. 86361

## ఆయుధ శాసనం రద్దు?

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఆగస్టు 19—

తుపాకులపైన, ఇతర ఆయుధాలపైన అనేక సంవత్సరాలుగా ఇండియాలో అమలులోవున్న విధి నిషేధాలను రద్దుచేయడానికి జాతీయ ప్రభుత్వం తీర్మానించిందని, ఇందుమూలంగా 12 రూపాయలు లైసెన్సు రుసుము చెల్లించే ప్రతిపౌరుడు ఆయుధాలను అట్టే పెట్టుకొనడానికి అవకాశం లభించగలదని, ఈ నిర్ణయం తూర్పు పంజాబుకుకూడా వర్తించవచ్చునని తెలుస్తున్నది.

## 133 మంది డచ్ సైనికుల మరణం

ఒకనెల పోరాటంలో

బటేవియా, ఆగస్టు 20—

ఇండొనేసియాలో ఒకనెల పోరాటంలో 132 మంది డచ్ సైనికులు మరణించారని, 336 మంది గాయపడ్డారని నేడు డచ్ సైనిక కార్యాలయం ప్రకటించింది. 17 మంది డచ్ సైనికులజాడ తెలియడంలేదట.

ఆగస్టు 4 వ తేదీన యుద్ధవిరమణ వుత్తరువు జరిగిన పిమ్మట డచ్ సైనికులలో 56 మంది మరణించారు. 158 మంది గాయపడ్డారు ఒకరు కానరావడంలేదు. ఈ అంకెలు కూడా పై సంఖ్యలలో చేర్చబడ్డాయి.

పశ్చిమ, మధ్య, తూర్పు జావాలోను, దక్షిణ సుమత్రాలోను, బాలీదీవిలోను ఇంకా పోరాటం జరుగుతున్నదని ఈ ప్రకటన తెల్పుతున్నది.

# రాజ్యాంగ పరిషత్తుచే శాసన నిర్మాణాధికార స్వీకరణ

## ఏవిధంగా జరగదగునో సూచించడానికి ఉపసంఘ నియామకం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 20—

నేడు ప్రారంభమైన రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో రాజ్యాంగ పరిషత్తు శాసన నిర్మాణాధికారాలను స్వీకరించి డొమినియన్ పార్లమెంటుగా మారడానికి అవసరమైన ఏర్పాట్లను గురించి సూచనలు చేసే నిమిత్తం ఒక నిపుణుల సంఘాన్ని నియమించడానికి నిశ్చయించబడింది.

ఈ సంఘంలో సభ్యులుగా వుండేవారి పేర్లను అధ్యక్షుడు తరువాత ప్రకటిస్తారు. ఈ సంఘం సాధ్యమైనంత శీఘ్రంగా తన నివేదికను రాజ్యాంగ పరిషత్తుకు సమర్పించవలసి వున్నది.

నేడు రాజ్యాంగపరిషత్తు సమావేశం ప్రారంభం కాగానే కొద్దిమంది కొత్త సభ్యులు ప్రమాణం స్వీకరించినపిమ్మట శ్రీ ఆర్. కె. సిధ్వా, పండిట్ బాలకృష్ణశర్మ, సేఠ్ గోవిందదాస్ ప్రభృతులు హైదరాబాద్, ఆగ్రాకోట, జబ్బల్‌పూర్ మున్నగు చోట్ల స్వాతంత్ర్యోత్సవంనాడు జాతీయ పతాకానికి జరిగిన అవమానం ప్రసక్తి తెచ్చి ఇది అత్యంత ముఖ్యమైన విషయం కొబట్టి రాజ్యాంగ పరిషత్తు దీనిపై చర్చజరిపి, దీనికి ప్రభుత్వ సభ్యులేమి సమాధాన మిస్తారో వినాలని కోరారు.

దీనిలో రాజ్యాంగ పరిషత్తు రాజ్యాంగ విధానాన్ని రూపొందించే సంస్థ మాత్రమేనా, లేక అది డొమినియన్ పార్లమెంటుగా కూడా పనిచేస్తున్నదా అని, రాజ్యాంగ విధాన నిర్మాణం మాత్రమే దాని పని అయితే అది శాసన నిర్మాణసభగా పనిచెయ్యడానికి ఎప్పుడు ఉపక్రమిస్తుందనే ప్రశ్నలు ఉత్పన్నమై ఈ సమస్యపై చర్చ ప్రారంభమైంది.

చర్చ జరుగుతూ వుండగా పండిట్ నెహ్రూ లేచి ఇలా అన్నాడు:

"రాజ్యాంగపరిషత్తు సర్వస్వతంత్ర స్వతంత్ర సంస్థ. ఇష్టంవచ్చినట్టు వ్యవహరించడానికి దానికి అధికారం వున్నది. అయితే, అది ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని, నిబంధనావళిని అనుసరించి పని చెయ్యవలసివున్నది.

ఈ పరిషత్తు శాసనసభగా మారడానికి ముందు దీని కవసరమైన నిబంధనావళి, ఒక నిర్దిష్ట కార్యక్రమం రూపొందించబడవలసివున్నది. కనుక. ఈ విషయాలనన్నిటిని గురించి సమగ్రంగా సమాలోచించి రెండు, మూడురోజులలో ఒక నివేదికను తయారుచేసి సమర్పించే నిమిత్తం ఒకసంఘాన్ని నియమించవలసిందని నేను అధ్యక్షుని కోరుతున్నాను."

## ప్రపంచ వాణిజ్య సంఘ కార్యవర్గం

### తనకు శాశ్వత సభ్యత్వం కావాలని ఇండియా వాంఛ

వాషింగ్టన్, ఆగస్టు 19—

అంతర్జాతీయ వాణిజ్య సంఘ కార్యవర్గంలో తనకు శాశ్వతసభ్యత్వంవుండాలని కోరుతున్న ఇండియా డొమినియన్ కోరికను బలపరచడానికి అమెరికా అంగీకరించిందని జినీవా నుంచివచ్చిన వార్తలను ఇక్కడి వాణిజ్యశాఖాధికార్లు ఖండించడం లేదు; ధ్రువపరచడమూ లేదు.

అంతర్జాతీయ వాణిజ్యసంఘ ప్రణాళికను తయారుచేసే నిమిత్తం జినీవాలో జరిగిన ప్రాథమిక పరిశీలన సంఘం జనాంతికంగా జరిపిన సమావేశంలో ఇండియా కోరికను బలపరుస్తామని అమెరికా ప్రతినిధులు హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

లండన్, ఆగస్టు 19—

వాషింగ్టన్‌లోని బ్రిటిష్ రాయబారి లార్డ్ ఇన్వర్‌చాపెల్ ఎకెంబరులో నేడు ఇదివరలో పెళ్లిచేసుకొని విడాకులు పుచ్చుకొన్న మేరియా తెరిసా డియాజ్ సలాస్‌ను తిరిగి వివాహం చేసుకొన్నాడు.

## భారత పతాకకు అవమానం

### ఆగ్రా సైనికాధికారుల వర్తనపై ప్రభుత్వ విచారణ

### హైదరాబాదులో అవమానకర సంఘటనలు జరగనేలేదని నిజాం ప్రభుత్వం సమాధానమిచ్చిందని రాజ్యాంగ పరిషత్తు సభలో పండిట్ నెహ్రూ ప్రకటన

న్యూ ఢిల్లీ, ఆగస్టు 20—

నేడు రాజ్యాంగ పరిషత్తు సభలో నిజాం సంస్థానంలోను, ఆగ్రాఫోర్టులోను డొమినియన్ పతాకానికి జరిగిన అవమానాన్ని గురించి అనేక మంది సభ్యులు చర్చించబూనగా, వారికి సమాధానమిస్తూ ఆగ్రా సంఘటనను గురించి జాతీయ ప్రభుత్వం విచారణ జరుపుతున్నదని, నిజాం సంస్థానంలో అట్టి సంఘటన జరుగనేలేదని నిజాం ప్రభుత్వం తెలియజేసిందని ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ వివరించాడు.

నేటి ఉదయాన డాక్టర్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన రాజ్యాంగపరిషత్తు సమావేశం ప్రారంభం కాగా, నేటి ఎజెండాకు సంబంధించని రెండు, మూడు విషయాలను చర్చించడానికి అవకాశ మివ్వవలసిందని చాలామంది సభ్యులు అధ్యక్షుణ్ణి కోరారు.

హైదరాబాదు సంస్థానంలో జాతీయ పతాక ప్రతిష్ఠాపనకు అవరోధం కలిగించబడిందని, కొన్నిచోట్ల నిజాం సంస్థానంలో జాతీయ పతాక అవమానింపబడిందని పత్రికలలో ప్రచురింపబడిన వార్తలను గురించి, ఆగ్రా కోటలోని మిలటరీ అధికారులు కోటపై జాతీయ పతాక ప్రతిష్ఠాపనను నిరోధించినారన్న వార్తను గురించి తాము చర్చించదలిచామని వీరు చెప్పారు.

రాజ్యాంగ పరిషత్తు ఇంకా శాసన సభాధికారా

(మిగతా 1 వ కాలంలో)

## చెన్న రాష్ట్ర విభజన

### తక్షణం జరగాలని ఢిల్లీలో శ్రీ ప్రకాశంగారి ఉద్ఘాటన

### ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని గురించి రాజ్యాంగ పరిషత్తులో తాము తీర్మానం ప్రతిపాదిస్తున్నట్టు వివరణ

న్యూ ఢిల్లీ, ఆగస్టు 20—

"ఆంధ్రజాతికి ప్రత్యేక వ్యక్తిత్వం ఏర్పడ్డానికి అనువుగా తక్షణమే మద్రాసురాష్ట్రాన్ని విభజించాలి" అంటూ ఇండియా రాజ్యాంగ పరిషత్సభ్యుడు, మద్రాసు మాజీప్రధాని అయిన "ఆంధ్ర కేసరి" శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు ఉద్ఘాటించారు.

స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో వారం రోజుల పాటు సభలను ఢిల్లీ ఆంధ్రమహాసభ ఏర్పాటు చేసింది ఈ సందర్భంలోనే నిన్న సాయంత్రం ఏర్పాటు చేయబడిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ శ్రీ ప్రకాశంపంతులుగారు పై విధంగా అన్నారు.

ఆంధ్రజాతికి ప్రత్యేకరాష్ట్ర సమస్యనుగురించి రాజ్యాంగపరిషత్తిలోని, ఆంధ్రసభ్యులు అప్పుడప్పుడు ఆందోళన సాగిస్తున్నారని, అయితే భాషా ప్రయుక్త రాష్ట్రాలుగా మొత్తం రాష్ట్రాలన్నింటిని పునర్విభజించాలనే సమస్యతో దీన్ని ముడిపెట్టడంచేత ప్రత్యేకాంధ్ర రాష్ట్ర నిర్మాణానికి విలంబన జరుగుతున్నదని వివరిస్తూ శ్రీ ప్రకాశం పంతులుగారు ఇంకా ఇలా అన్నారు:-

"భాషా ప్రయుక్త రాష్ట్ర విభజన సూత్రాన్ని ఎన్నడో ప్రాథమికసిద్ధాంతంగా కాంగ్రెసు ఆమోదించింది. ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్యను ఇంకా ఎంతకాలమో విలంబన జేయడానికి వీలు లేదనడానికి ఇటీవల జరిగిన సంఘటనలే తార్కాణం."

ఆంధ్రజాతికి ప్రత్యేకవ్యక్తిత్వం సిద్ధించేందుకు అనువుగా తక్షణమే మద్రాసురాష్ట్రాన్ని విభజించాలని రాజ్యాంగ పరిషత్తులో తానొక తీర్మానాన్ని ప్రతిపాదించ బోతున్నానని ఈ సందర్భంలో శ్రీ ప్రకాశం పంతులుగారు వెల్లడించారు.

ఉపన్యాసాన్ని ప్రారంభిస్తూ స్వతంత్ర భారతంలో ఆంధ్రులు నిర్వహించదగు పాత్రను వివరిస్తూ, ప్రాచీనకాలంనుంచి అశేషఖ్యాతి నార్జించుకొన్న ఆంధ్రజాతి, స్వాతంత్ర్య సమరంలో ముందుపడిన ఆంధ్రజాతి తిరిగి భారతాభ్యుదయానికై అశేషంగా కృషి చేయగలదని, సామాన్య ప్రజల పురోభివృద్ధికై ఎట్టి ప్రణాళికలు తయారు చేయబడినా, వాటి నిర్వాహణలో ఆంధ్రులు హృదయపూర్వకంగా సహకరించగలరని కూడా శ్రీ ప్రకాశం పంతులుగారు అన్నారు.

తిరువనంతపురం శ్రీమతి గుమ్మిడిదల దుర్గాబాయిగారు (రాజ్యాంగ పరిషత్తు సభ్యురాలు) ఉపన్యసిస్తూ ఆంధ్రులు క్రమశిక్షణతో వ్యవహరించాలని, త్వరలోనే రాజ్యాంగ పరిషత్తుచే నియమింపబడనున్న సరిహద్దు నిర్ణాయక సంఘానికి సమర్పించడానికి అవసరమైన సాక్ష్యాన్ని స్వీకరించాలని అన్నది.

డాక్టర్ లంక సుందరంగారు ఉపన్యసిస్తూ ఆంధ్రరాష్ట్ర ఆదాయ వ్యయాలకు సంబంధించిన లెక్కలను వివరించి, ఆంధ్రరాష్ట్రం స్వయం సమృద్ధతను నిరూపించారు.

పిమ్మట రాజ్యాంగ పరిషత్తు హరిజన సభ్యుడు శ్రీ నాగప్పగారు ఉపన్యసిస్తూ మద్రాసు రాష్ట్రంలోని తమిళ, ఆంధ్ర ప్రాంతాలను విడగొట్టినంత మాత్రాన చాలదని, సక్రమంగా, న్యాయంగా ప్రత్యేకాంధ్రరాష్ట్రం నిర్మించబడవలెననియే ఇంతకాలం నుండి ఆంధ్రులు ముక్తకంఠంతో కోరుతున్నారని అన్నాడు.

## విద్వేష విషం మ్రింగి పరస్పరామృతాన్ని సాధించి శివుడు గాంధీజీ

### ఒరిస్సా గవర్నర్ కట్జూ జోహార్లు

కటక్, ఆగస్టు 19—

[illegible]కాలం కటక్ ముస్లిములు ఈద్ సందర్భంలో తన గౌరవార్థం చేసిన [illegible] ఉపన్యసిస్తూ ఒరిస్సా గవర్నర్ డాక్టర్ కట్జూ ఇలా అన్నారు.

"[illegible] విద్వేష విషాన్ని మ్రింగి అమృతాన్ని లోకానికి [illegible] బెంగాల్‌లో గాంధీమహాత్ముడు సామరస్యాన్ని సాధించాడు. ఇప్పుడు భారతదేశంనుంచి బ్రిటిష్‌వారు పూర్తిగా పోతున్నారు గనుక ఇంతవరకు విభేదాలన్నీ దీనితో సమసిపోవాలి."

[illegible] నేతాజీ సుభాస్ చంద్రబోస్‌ను [illegible] గవర్నర్ కట్జూ ఇలా అన్నాడు:

"ఆజాద్ హింద్‌ఫౌజ్ ఢిల్లీ లాల్‌ఖిల్లాపై జాతీయ పతాకాన్ని ఎగురవెయ్యలేకపోయిందని [illegible] పొరపాటు ఆజాద్ హింద్ ఫౌజ్ [illegible] వారిని కడసారి బయటకు గెంటింది. అది పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జాతీయపతాకాన్ని [illegible] విలువ కలుగజేసింది."

మైనారిటీల సమస్యను గురించి ముచ్చటిస్తూ ఆయన ఇలా అన్నాడు:

"[illegible] వ్యక్తుల అంతరంగిక విషయం. దానికి ప్రభుత్వవ్యవహారాలతోను, రాజకీయాలతోను ఎటి సంబంధం వుండకూడదు. మేము మైనారిటీవర్గానికి చెందిన వారిమే అని ఎవరూ బాధపడకూడదు వారు దేశానికి కలిగి సంపాదించినవారు మైనారిటీ సమస్య అనేదే వుండదు."

## అమెరికాతో చైనాబేరం

### ఫార్మోజాదీవిని విక్రయిస్తానని

మాస్కో, ఆగస్టు 19—

చైనాలోని కోమింగ్‌టాంగ్ ప్రభుత్వం ఫార్మోజాదీవిని అమెరికాకు విక్రయించడానికి 1946 లో [illegible] "క్వాంగ్‌వావో" అనే హాంగ్‌కాంగ్ పత్రికను ఉదహరిస్తూ మాస్కో రేడియో నేడు ఒక ప్రకటనచేసింది.

జనరలిస్మో చాంగ్-కై-షేక్ అప్పుడో ఫార్మోజాదీవికి వెళ్లి ఒక ఉన్నత అమెరికన్ సైనికోద్యోగిని కలుసుకున్నాడనీ ఆ ఉద్యోగి మెనార్డ్ సేనాని అయి వుండవచ్చుననీ, ఫార్మోజాలో అమెరికనులప్పుడే పెద్ద ఎత్తున సైనిక సౌకర్యాలను నిర్మిస్తున్నారనీ కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

(7 వ కాలం తరువాయి)

లను స్వీకరించక పోయినప్పటికీ, ఇట్టి సంఘటనలనుగురించి చర్చించడానికి ఎడ్జర్న్‌మెంట్ తీర్మానాలను ప్రతిపాదించే ఆచారాన్ని అమలులో పెట్టుకోవచ్చునని [illegible] సూచించారు.

[illegible]

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ సమాధానమిస్తూ ఈ విషయమై డొమినియన్ ప్రభుత్వం తగు చర్యలను తీసికొన్నదని ఆగ్రా సంఘటనను [illegible] యు. పి. ప్రభుత్వంద్వారా డొమినియన్ [illegible] జరుపుతున్నదని, హైదరా[illegible]

resuces [illegible]
Price Rs. [illegible]
Sole
L.P.CHAN[illegible]
PC[illegible]
BO[illegible]

## దొంగ వ్యాపారులకు తీవ్ర శిక్షలు

### విధింపబడగలవని రాజేంద్రప్రసాద్ హెచ్చరిక

జయపూర్, ఆగస్టు 19—

కొత్త ఇండియన్ డొమినియన్ ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సమస్యలను పరిష్కరించడానికై ప్రజలు వాటిని సంపూర్ణంగా బలపరచాలని ఇండియా ప్రభుత్వం ఆహారశాఖామంత్రి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నిన్న పులేరాలో బహిరంగ సభలో ఉద్బోధించాడు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్ అజ్మీర్‌నుంచి ఢిల్లీకి తిరిగివెడుతూ దారిలో పులేరాలో ఉపన్యసించాడు. మాజీ జయపూర్ ప్రజామండలి అధ్యక్షుడు లాదూరామ్ జోషి అధ్యక్షత వహించాడు.

డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఉపన్యసిస్తూ ఇంకా యిలా అన్నాడు:

"దేశ పరిపాలనా వ్యవహారాల్ని తమ ప్రభుత్వమే చూస్తున్నదని ప్రజలు భావించాలి. ప్రభుత్వ దైనందిన కార్యకలాపాలలో ప్రజలు జోక్యం కలిగించుకొన జాలరు గాని, ఎట్టి అవాంఛిత పరిపాలన నైనాసరే, వారు పడగొట్టగలరు. ప్రజలు వద్దంటే పండిట్ నెహ్రూ సయితం పదవినుంచి తొలగించబడగలడు."

ఆహార పరిస్థితి ప్రసక్తి తెచ్చి, ఆహార ధాన్యాలను చాటుగా నిల్వ చెయ్యరాదని, బ్లాక్ మార్కెట్‌లో అమ్మరాదని తీవ్రంగా విమర్శించాడు. ఈ విషయాలలో దోషులను ప్రభుత్వం తీవ్రంగా శిక్షించగల దన్నాడు.

## ఫ్రెంచి ఇండియాలో రాజకీయ ప్రాబల్యం

### ఫ్రెంచివారు కలిగివుండడం నెహ్రూ సహించబోడట

మద్రాసు, ఆగస్టు 19—

ఫ్రెంచి ఇండియా సెనేటర్ వి. సుబ్బయ్య గారు ఢిల్లీనుంచి నేడు మద్రాసుకు తిరిగి వచ్చారు. ఇండియా ప్రధానమంత్రి పండిట్ నెహ్రూతో తను జరిపిన ఇంటర్వ్యూ గురించి ఆయన యీ క్రిందివిధంగా ప్రకటిస్తున్నారు:

"ఫ్రాన్సు ఇండియాలమధ్య విజ్ఞాన సంబంధ బాంధవ్యాల నిమిత్తమై ఇండియాలో ఫ్రెంచి ప్రభుత్వం వుండడానికి మీరు సమ్మతిస్తున్నట్లు ఫ్రెంచి ఇండియా గవర్నర్ జనరల్‌తో చెప్పారా అని పండిట్ నెహ్రూను అడిగాను.

"ఫ్రాన్సుతో విజ్ఞాన సంబంధ బాంధవ్యాలు వుండాలని మాత్రమే వివరించానని నెహ్రూ అన్నాడు. ఇండియనులలో ఏ వర్గంవారికైనా కూడా ఫ్రాన్సు రాజకీయప్రాబల్యాన్ని కలిగి వుండడాన్ని నిరాకరించాను.

"ఫ్రెంచి ఇండియాను ఇండియన్ యూనియన్‌లో చేరాలని జరుగుతున్న వుద్యమం పట్ల సానుభూతి కలిగి వున్నానని నెహ్రూ అన్నాడు."

[illegible], ఆగస్టు 19—

కరాచీనుంచి చిట్టగాంగ్‌కు ఆగస్టు 11 వ తేదీన బయలు 15,000 టన్నుల బియ్యంతో బయలుదేరింది. 22 వ తేదీకి చిట్టగాంగ్ చేరగలదు.

## మద్రాసురాష్ట్రానికి సింధు నుంచి నూకలు

### త్వరలో ఎగుమతి కాగలవని సింధు ప్రతినిధి వివరణ

కరాచీ, ఆగస్టు 20—

పోగత భారత ప్రభుత్వానికి సింధుప్రభుత్వం చేసిన వాగ్దానం ప్రకారం ఇంకా ఆరువేల టన్నులను సింధుప్రభుత్వం ఎగుమతి చేయవలసి వున్నదట. ఈ ఆరువేల టన్నుల నూకలను [illegible] సింధుప్రభుత్వం ఎగుమతి చేయగలదట. వీనిలో 4 వేల టన్నులు తిరువాన్‌కూరుకు, 1800 టన్నులు బొంబాయి రాష్ట్రానికి. మిగతా మద్రాసు రాష్ట్రానికి కేటాయించబడినవని సింధు సివిల్ సప్లయిశాఖా డైరెక్టర్ నేడొక ప్రకటన చేశారు.

మద్రాసు, ఆగస్టు 20—

[illegible]

# పంజాబ్‌లో ఘోర అరాచకత్వం

## అణచివేయడానికి ఇండియా, పాకిస్థాన్‌ల కృతనిశ్చయం

### విస్తృత ప్రజాసహకారానికి ప్రధాని జవహర్‌లాల్ విజ్ఞాపన

### నిరాధారులైనవారికి సమస్త సహాయ వాగ్దానం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 20—

"పంజాబ్ సమస్య మా దృష్టిలో అత్యంతప్రాముఖ్యత వహిస్తున్నది. అక్కడ జరుగుతున్న హింసాకాండను అంతరింపజేయడానికి ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు కృతనిశ్చయమైనాయి. శాంతిసంస్థాపన కృషితో సహకరించమని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను" అని ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ గత రాత్రి ఆల్ఇండియా రేడియోనుంచి బ్రాడ్‌కాస్ట్ చేస్తూ చెప్పాడు.

పంజాబ్ పరిస్థితిని గురించి, అంబాలా సమావేశంలో జరిగిన నిర్ణయాలనుగురించి ఆయన యింకా యిలా చెప్పాడు:

"అమృతసర్‌లోను, లాహోర్‌లోను కూడా హృదయవిదారకమైన గాథలు మా చెవినపడ్డాయి. వేలకొద్ది అస్త్రలను-హిందువులను, ముస్లిములను, శిఖ్ఖులను-మేము చూచాము. నగరంలో కొన్ని చోట్ల యింకా మంటలు చల్లారలేదు ఇటీవల జరిగిన అత్యాచారాలను గురించికూడా మాకు తెలియపరచబడింది. ఏ విధంగానైనా ఈ అరాజక కృత్యాలను అణచివేయడం చాలా అవసరమని, గతాన్ని గురించి తీవ్ర వాదోపవాదాలకు దిగకుండా పరిస్థితులను అదుపులోనికి తీసుకరావడానికి తీవ్రమైన చర్యలు తీసికోవాలని మేమందరము ఏకాగ్రీవంగా అభిప్రాయపడ్డాము.

"ప్రస్తుతం మేము, ఇండియా, పాకిస్థాన్ కేంద్రప్రభుత్వాలకు చెందినా, తూర్పు, పశ్చిమ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వాలకు చెందినా, వివిధ మతవర్గాల నాయకులమైనా, ఈ హింసాకాండను అంతరింపజేయడానికి కంకణం కట్టుకొన్నాము. ఈ లక్ష్యసిద్ధికొరకు మేము తీవ్రమైన చర్యలు తీసికొన్నాము. పరిపాలనా దృక్పథంలోను, సైనిక వ్యవహారాల దృక్పథంతోను మాత్రమే కాక, [illegible] ష్టానికి అనుగుణంగా ప్రజాసమస్యలను పరిష్కరించే దృష్టితోకూడా మేము తీవ్రంగా కృషిచేశాము. తూర్పు పంజాబ్ [illegible] ప్రభుత్వం అన్నివిధాల సహాయం చేస్తుంది. [illegible]

"పంజాబ్ సమస్య మా దృష్టిలో అత్యంత ప్రాముఖ్యం వహిస్తున్నది. నేను తిరిగి [illegible] —అవసరమైనరోజున [illegible]—పంజాబ్ వెళ్లడానికి నిశ్చయించుకొన్నాను."

బ్రాడ్‌కాస్ట్ ప్రసంగం పూర్తిపాఠం క్రింది విధంగావున్నది:

"ఆగస్టు 15, 16 తేదీలలో భారతదేశం స్వాతంత్ర్యదినోత్సవాలు జరుపుకొన్నది. భారతదేశం మాత్రమేకాక, ఈ విశాలప్రపంచంలో ఏ మూలమూలల వున్నప్పటికీ భారతీయులందరు ఈ మహోత్సవాన్ని జరిపారు విదేశాలనుంచి నాకు వేలకొద్దీ అభినందన సందేశాలు చేరాయి. అనేక మహత్తర దేశాల ప్రతినిధులనుంచి, విఖ్యాతులైన ప్రముఖులనుంచి, ఈ ప్రపంచంలోని మారుమూలలోవున్న భారతీయులనుంచి నాకు సందేశాలు వచ్చాయి. స్వతంత్రదేశాలతో చేతులుకలపమని భారతదేశానికి స్వాగతంచెబుతూ ఇతరదేశాల నాయకులు పంపిన సందేశాలు నాకు ఉత్తేజం కలిగించాయి. అయినా, ఇతర సందేశాలన్నిటికంటె కూడా విదేశాలలోని భారతీయులు పంపిన సందేశాలు నన్ను ఎక్కువగా చలింపచేసినాయి. మాతృదేశంనుంచి దూరం చేయబడి, వారు భారతస్వాతంత్ర్యం కొరకు— మనసారా ఎదురుచూసేవారు— [illegible] ఘోషించారు చివరకు ఈ స్వాతంత్ర్యం సిద్ధించడం వారి జీవితాలలో అద్భుత సంఘటనగా మారిపోయింది విదేశాలలోవుంటు తనవైపు చూస్తూ గర్వంతో చూచే ఆనదస్థితులకు [illegible] చేయూతనిస్తూ సహాయం చేయాలి.

### దురదృష్ట రాష్ట్రం

"[illegible]

(మిగతా 2 వ పేజీలో)

## తిరువాన్కూరు ప్రజా నాయకుల సమావేశం

### ప్రభుత్వం త్వరలో జరుపనున్నదట

తిరువేంద్రం, ఆగస్టు 19—

తిరువాన్కూరు ప్రభుత్వం తిరువాన్కూరు రాజకీయ పరిస్థితిని చర్చించి, తగు పరిష్కారానికి రావడంకోసం సంస్థానంలోని రాజకీయపక్షాల ప్రతినిధులను, తక్కిన సంస్థల ప్రతినిధులను త్వరలో సమావేశపరచనున్నట్లు తెలుస్తున్నది.

## ఇండియాలో ప్లానింగ్ సంఘం

### నెహ్రూ అధ్యక్షతను స్థాపన కాగలదు

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ ఆగస్టు 19—

ప్లానింగ్ సలహాసంఘం సిఫారసు ననుసరించి ఇండియన్ ప్లానింగ్ సంఘం స్థాపించబడగలదని తెలుస్తున్నది.

ప్రస్తుతం శాస్త్రపరిశోధనశాఖకు యాజమాన్యం వహిస్తున్న పండిట్ నెహ్రూ ఈ సంఘానికి అధ్యక్షుడుగాను, ప్రముఖశాస్త్రవేత్త సర్ శాంతిస్వరూప్ భట్నాగర్ బహుశా కార్యదర్శిగాను వుంటారు.

బొంబాయి, ఆగస్టు 20—

ఇండియా గవర్నర్ జనరల్ లార్డ్ మౌంట్ బాటెన్ సతి నేటి మధ్యాహ్నం విమానంలో ఇక్కడినుంచి ఢిల్లీ వెళ్లింది.

## తూర్పు పంజాబ్ హైకోర్టు

### సిమ్లాలో అక్టోబర్‌లో ప్రారంభం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 19—

తూర్పు పంజాబ్ హైకోర్టు సిమ్లాలో నెలకొల్పబడగలదని, అక్టోబరు మధ్యనుంచి కార్యక్రమం ప్రారంభించనున్నదని యునైటెడ్‌ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి తెలుపుతున్నాడు.

జస్టిస్ రాంలాల్ జస్టిస్ మహాజన్, జస్టిస్ తేజాసింగ్‌గారలు న్యాయమూర్తులుగా నియమింపబడవచ్చునని తెలుస్తున్నది.

## ఇండియా మంత్రివర్గ సమావేశం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 19—

నేడు ఇండియా ప్రభుత్వ మంత్రివర్గ సమావేశం గవర్నమెంటు హౌస్‌లో ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతకింద జరిగింది.

కలకత్తా, ఆగస్టు 20—

బెంగాల్ గవర్నర్ శ్రీ సి. రాజగోపాలాచారి నేటి మధ్యాహ్నం గాంధీజీని చూచి దాదాపు గంట సేపు సంభాషించారు.

ఈ సంభాషణ సమయంలో ఎచ్. ఎస్. సుహ్రావర్ది కూడా ఉన్నారు.

ది మద్రాసు కో-ఆపరేటివ్ సెంట్రల్ ల్యాండ్ మార్టగేజ్ బ్యాంక్ లిమిటెడ్

పోస్ట్‌బాక్స్ నెం. 609 — — — మైలాపూరు, మద్రాసు 4

చెల్లించిన మూలధనం రు. 11 లక్షలకుపైగా
రిజర్వులు రు. 20 లక్షలకుపైగా

ప్రెసిడెంటు:
శ్రీ సి. ఎస్. రత్నసభాపతి మొదలియార్

3 పర్సెంటు 20 సంవత్సరాల 1957-67 డిబెంచర్లు
రు. 50 లక్షలకు జారీ పరిమితం

మద్రాసు ప్రభుత్వంచే డిబెంచర్లు పూర్తిగా గ్యారంటీ చేయబడినవి
194[illegible] సెప్టెంబరు 1వ తేదీన [illegible]
దరఖాస్తులు పూర్తి మొత్తాన్ని [illegible]
హెడ్ఆఫీసులోను, ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అన్ని శాఖలలోనుకూడా దరఖాస్తులను స్వీకరిస్తారు

ఎం. దత్తాత్రేయులు, బి. ఏ., సి. ఏ. [illegible]
ఆనరరీ సెక్రెటరీ.

గాలి గుండా? ఎవరు తోసేలా?

మీకు నచ్చినవాటిని పేరుకోవండి. మరి ఇతర రకములను కూడా చూడండి. మా సరకు అతి శుభ్రమైనదని, శ్రేష్ఠమైనదని మీ రుచియే చెప్పగలదు.




సావరిన్ స్వీట్సు
కె. సి. పి. తయారీ

ఫాన్సీ సిల్కు రిబ్బనులు
మానుఫాక్చరరు:
టి. కె. శ్రీనివాసన్ బ్రదర్స్
714, చిక్ పేట — బెంగుళూరు సిటీ

చమేలి
[illegible] ధూపము



మనోహరమైన సువాసన వ్యాపించును ఇప్పుడు 4 తులముల టిన్ డబ్బాలో దొరుకును
[illegible] కంపెనీ

## వేలం నోటీసు

అనేక నెమ్మీ పక్కా, సినిమా బిల్డింగ్సు, సి. సి. జింక్, మంగళూరు పెంకు కప్పులు గలవి, ఫ్యాక్టరీ, వర్కుషాపు, కార్యాలయం, సినీమాలకు అనువైనవి. బాషా కన్‌స్ట్రక్షన్సు, పైపులైన్సు, ఎలెక్ట్రిక్ సామగ్రి, బార్బ్డ్ వైర్ ఫెన్సింగ్, ఇతర భవన నిర్మాణ పరికరాలు, సి. టి. సి. టి. అండ్ ఎం మ్యాక్సెట్, అసాల్ట్ బ్రిగేజ్, కాకినాడలో ఇతర ప్రాంతాలలోను వున్నవి. ఇవి పిఠాపురం రోడ్‌లో స్విమ్మింగ్ పూల్ వద్ద సెప్టెంబర్ 3 వ తేదీని, ఆ తరువాతి రోజులలోను పగలు 10 గంటలకు ఎల్. హెచ్. అండ్ డి. సర్వీసు ఉత్తరువుల ప్రకారం వేలం వేయబడుతాయి. — ముద్దేస్

## ఇండియాపట్ల అమెరికన్ల కుతూహలం

న్యూయార్కు, ఆగస్టు 19— భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సిద్ధించడం, అది రెండు డొమినియన్లుగా విభజించబడడంతో అమెరికన్ ప్రజలలో ఈ కొత్త రాజ్యాలకు సంబంధించిన వివరాలను తెలుసుకోవాలనే కుతూహలం విపరీతంగా హెచ్చిపోయింది. న్యూయార్కులో వున్న ఇండియా లీగ్ ప్రధాన కార్యాలయం భారత దేశానికి సంబంధించిన యావత్తు సమాచారాన్ని తెలియజేసే నిమిత్తం ఒక ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసింది. కొత్త ఇండియాను గురించి అన్ని వివరాలను తెలుసుకోవడానికి వారంరోజుల నుంచి అమెరికా [illegible] టెలిఫోన్ ద్వారాను, ఉత్తరాల ద్వారాను అమెరికా ప్రజలు అనేక విధములైన ప్రశ్నలు అడుగుతున్నారు. వీటికి సమాధానాలు పంపడంలో ఈ కార్యాలయం [illegible] "మిస్టర్ జిన్నా ఎటువంటి వాడు?" "నెహ్రూ ఏమిటి?" [illegible] "ఇండియాలో [illegible]" [illegible]

ఈ ప్రశ్నలలో అత్యధికభాగం పాకిస్తాన్‌ను గురించిన వివరాలు కావాలని కోరుతున్నారని, తక్కినవి ముఖ్యంగా ఇండియాలోని [illegible] సంస్థలు, వ్యాపారాలు [illegible] ఇండియాలోని [illegible] తెలుసుకోవాలని [illegible]

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్ర దిన పత్రిక
1947 ఆగస్టు 21, గురువారం

# స్మట్స్ ధిక్కరణ

రెండు తప్పులు ఒక ఒప్పు కావు అయినా, ఇద్దరు, ముగ్గురు ఒకే తప్పును చేస్తే, అది ఒప్పుకాక తప్పదన్నట్టు ఫీల్డ్ మార్షల్ స్మట్స్ వాదిస్తున్నాడు.

భూవసతుల సందర్భంలో భారతీయులకు—భారతీయులకే కాదు; మొత్తం ప్రాచ్య జాతికి—వ్యతిరేకంగా దక్షిణాఫ్రికా ప్రభుత్వం చేసిన శాసనాలు మిత్రరాజ్య సమితి ప్రణాళికకు వ్యతిరేకంగా నున్నవని అసమితి తీర్మానం చెయ్యగా, పాలస్తీనాలో మాత్రం ఇట్టి శాసనాలు లేవా అని ఫీల్డ్ మార్షల్ స్మట్స్ ప్రశ్నిస్తున్నాడు.

పాలస్తీనాలో భూముల క్రయవిక్రయాలపై ఏవో విధి నిషేధాలు కలవని, లేదా, అమెరికాలో నీగ్రోలను హీనజాతివారినిగా చూస్తున్నారని దక్షిణాఫ్రికా జరుపుతున్న దుష్కృత్యాలు సత్కృత్యాలై పోగలవా?

"మా చర్యలనుగురించి విచారించడానికి ముందు, మావలెనే మిత్రరాజ్య సమితికి చెందిన అన్యదేశాలలో జరుగుతున్న ఇట్టి చర్యలను గురించికూడా అంతర్జాతీయ న్యాయస్థానం తగు విచారణను జరపడం అత్యవసరం" అని ఈ సందర్భంలో మార్షల్ స్మట్స్ చేసిన సూచన కాలహరణం చేయడానికేమి, అన్యప్రాంతాలపైకి కూడా కొంతవరకు మరలించడంద్వారా తమపై కేంద్రీకృత మౌతున్న లోకనింద తీవ్రతను తగ్గించుకొనడానికేమి కేవలం ఒక సాకుమాత్రమే.

ఈ కుంటిసాకుకు మిత్రరాజ్య సమితి ప్రాధాన్య మిస్తుందా? ఇదే జరిగితే, దానికి నానాజాతి సమితికి పట్టిన దుర్గతే తప్పదు.

మిత్రరాజ్య సమితిని పోలిన సంస్థలు ప్రపంచ శాంతిని రక్షించడమైనా, మానవాభ్యుదయానికి దోహద మివ్వడమైనా, న్యాయమార్గావలంబనంద్వారా అశేష నైతికబలాన్ని అవి సమకూర్చుకొనగలిగినప్పుడే.

న్యాయమార్గంనుంచి ఒక అడుగు ఇటో, అటో అవి వేసినప్పటికీ అవి శుష్కసంస్థలై పోతాయి.

చిన్న విషయమని మంచూరియా విషయంలో న్యాయం తప్పిన క్షణంలోనే నానా జాతిసమితి తన సమాధికి తానే పునాదులను త్రవ్వుకొన్నదని ఈ సందర్భంలో విస్మరించరాదు.

తన మనుగడకే మార్షల్ స్మట్స్ ప్రదర్శిస్తున్న ధిక్కరణ వైఖరి ప్రమాదకరమైనదని మిత్రరాజ్య సమితి గుర్తించి, తగు చర్యను జరపగలదా?

మిత్రరాజ్య సమితి ఈరీతిని తన ధర్మాన్ని తాను నిర్వర్తించకపోతే, తన దేశీయుల ఆత్మగౌరవాన్ని, వారి యోగక్షేమాలను, తనకు తానుగా రక్షించలేని నిస్సహాయ స్థితిలో నిన్నటివలె ఇండియా నేడు లేదు.

స్వతంత్ర భారతావనిని, జాగృత భారతప్రజను అవమానించడంలోని ప్రమాదాలను గుర్తించగల విజ్ఞత ఈ వృద్ధాప్యంలోనైనా మార్షల్ స్మట్స్‌కు కొరవడలేదనే ఆశిస్తున్నాము.

# నవభారత ప్రధాని నెహ్రూకు దేశదేశాల జోహార్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 20— ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు ఇథియోపియా చక్రవర్తి ఈ కింది విధంగా భారత స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో సందేశాన్ని పంపారు:—

"యువర్ ఎక్సెలెన్సీకి, ఇండియా ప్రజానీకానికి ఇండియా స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో, ప్రపంచరాజ్యాలలో సముచిత స్థానాన్ని ఇండియా పొందిన ఈ శుభ తరుణంలో అభివందన సందేశం పంపడానికి ఆనందిస్తున్నాను."

ఇథియోపియా చక్రవర్తికి పండిట్ నెహ్రూ ఇలా సమాధానం పంపారు:—

"మేము స్వాతంత్ర్యం పొందిన సమయంలో నాకు, ఇండియా ప్రజానీకానికి మీరు పంపిన సందేశం నన్ను పరమానందభరితుణ్ణి చేసింది. కృతజ్ఞతాభివందనలు. మీ నాయకత్వంకింద తమ స్వాతంత్ర్య రక్షణకై, తమ మాతృభూమి పరిరక్షణకై అబిసీనియా ప్రజానీకం సాగించిన వీరపోరాటాన్ని ఇండియా ప్రజానీకం సర్వదా సంతోషంతో జ్ఞాపకం వుంచుకొంటున్నది. మీ నాయకత్వంకింద అబిసీనియా సర్వతోముఖాభివృద్ధిని పొందగలదని మేము ఆశిస్తున్నాము."

## న్యూజిలాండ్ శుభ సందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 19— న్యూజిలాండ్ పార్లమెంటు ఆమోదించిన ఈ దిగువ తీర్మానాన్ని ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకు న్యూజిలాండ్ ప్రధాని పంపారు:—

"పార్లమెంటులోని ప్రతినిధులసభ సభ్యులు సమావేశమై ఇండియా, పాకిస్తాన్‌ల స్వాతంత్ర్య ప్రదాన సందర్భంలో సుహృద్భావ సందేశాన్ని, రెండు కొత్త డొమినియన్లకు అభినందన సందేశాన్ని పంపడానికి నిశ్చయించారు. బ్రిటిష్ కామన్‌వెల్తులో తమతోపాటు ఇండియా పాకిస్తానులు [illegible] ఆ రెండు డొమినియన్లలోని [illegible] ప్రతిష్ఠాకరమని [illegible] ఉభయ ప్రపంచప్రజ [illegible] శ్రేయోదాయకం కాగలదని మేము ఆశిస్తున్నాము."

న్యూజిలాండ్ ప్రధానికి పండిట్ నెహ్రూ ఇలా సమాధానం పంపారు:—

"న్యూజిలాండ్ ప్రతినిధుల సభల తరఫున మీరు నాకు పంపిన శుభసందేశానికి ధన్యవాదాలు. ప్రపంచమంతటా శాంతి సంస్థాపనకు, అభ్యుదయానికి స్నేహపూర్వకంగావున్న ప్రతిదేశంతోను సహకరించడమే ఇండియా ఆశయం. సామాన్య ప్రజానీకానికి లక్ష్యమైన ఈ లక్ష్య సాధనలో న్యూజిలాండ్ ప్రభుత్వానికి, న్యూజిలాండ్ ప్రజానీకానికి ఇండియా ప్రభుత్వం, ఇండియా ప్రజానీకం సర్వదా తోడునీడగా వుండగలవని విశ్వసించండి."

## ఫిలిప్పీన్సు ఉపాధ్యక్షుని సందేశం

ఫిలిప్పీన్సు ఉపాధ్యక్షుడు మనీలానుంచి పండిట్ నెహ్రూకు ఇలా తంతి పంపారు:

"చరిత్రాత్మకమైన ఈ శుభ సమయంలో మీకు ఇండియా ప్రజానీకానికి హృదయపూర్వక అభివాదాలు. ఇండియా ప్రజానీకం విజయలక్ష్మితో పురోగమించగలదని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను."

ఇందుకు పండిట్ నెహ్రూ ఇలా సమాధానమిచ్చారు:

"నా సహచరుల తరఫున ఇండియా ప్రజానీకంతరఫున మీరుపంపిన శుభసందేశానికి ధన్యవాదాలు సమర్పిస్తున్నాను."

## సయామ్ చక్రవర్తి సందేశం

"సయాం చక్రవర్తి తరఫున ఇండియా డొమినియన్ సంస్థాపన సందర్భంలో ఆయన శుభకాంక్షలను నేను మీకు అందజేస్తున్నాను. మన రెండు దేశాలమధ్యగల సంబంధబాంధవ్యాలు దినదిన ప్రవర్ధమానమై శాంతిస్థాపనకు, మన రెండు దేశాల ప్రజల పురోభివృద్ధికి ప్రాతిపదిక కాగలవని ఆయన ఆశిస్తున్నారు."

ఇందుకు పండిట్ నెహ్రూ ఇలా సమాధానం పంపారు:

"సయాం చక్రవర్తి తరఫున మీరు పంపిన శుభసందేశానికి ధన్యవాదాలు. ఇండియా, సయాం ఉభయదేశాలమధ్యగల సన్నిహిత సంబంధబాంధవ్యాలు దినదిన ప్రవర్ధమానమై మానవజాతి సౌభాగ్యానికి మన రెండు దేశాలు పరస్పర సహకారంతో కృషి చేయాలని మీరు భావిస్తున్నట్లే, నా సహచరులు, నేనుకూడా భావిస్తున్నాము."

మదరాస్, ఆగస్టు 20— మదరాస్ రాయపేట ఉపయోగాను బాలసంఘం వారు భారతస్వాతంత్ర్యోత్సవాల సందర్భాన ఈ నెల 21 వ తేదీ సాయంకాలం ఆరుగంటలకు ఆంధ్రమహిళా సభాభవనంలో శ్రీమతి దోడ్డి అమ్మన్నరాజాగారి అధ్యక్షతను బహిరంగసభ, వినోదాలు ఏర్పాటుచేశారు.

## ఇండో-చైనా పరిస్థితి

### ఫ్రెంచి హైకమిషనర్ ఆశాభావం

### కొత్త ప్రభుత్వస్థాపనకు వియత్‌నాం యునైటెడ్ నేషనల్‌పార్టీ యత్నాలు

పారిస్, ఆగస్టు 19— ఇండో-చైనాలోని ఫ్రెంచి హైకమిషనర్ మొన్స్యూర్ ఎమిలీబోలార్ట్ ఈ వారాంతంలో ఇండో చైనాకు తాను తిరిగి రాగలనని ఆశిస్తున్నట్లు ఫ్రెంచి ప్రధాని మొన్స్యూర్ పాల్‌రమడీర్‌తో రెండు గంటలపాటు సమావేశం జరిపిన పిమ్మట అన్నారు.

ఇండో-చైనా పరిస్థితిపై ఏ ప్రకటననైనా చెయ్యడానికి నిరాకరించినప్పటికీ ఫ్రాన్సు, ఇండో-చైనాల పట్ల సుహృద్భావ సంబంధ బాంధవ్యాలు నెలకొనడంపట్ల ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

రేపు మొత్తం ఫ్రెంచి మంత్రులందరు సమావేశం జరిపినతర్వాత గురువారంనాటి ఉదయం ఇండో చైనాపట్ల అనక్తిగల ప్రధాన మంత్రులు కూడా ఒక సమావేశంజరిపి అంతిమ నిర్ణయాలను చేస్తారని తెలుస్తున్నది.

### బావోదాయ్‌కి వియత్‌నాం నేషనలిస్టు పార్టీ విజ్ఞాపన

సైగాన్, ఆగస్టు 19— డాక్టర్ హో చిమిన్ ప్రభుత్వానికి వ్యతిరేకమైన ఇతరపక్షాలవారితో కలసి వియత్‌నాం యునైటెడ్ నేషనలిస్టుపార్టీ నేడు ఒక సమావేశంజరిపి, అన్ని పార్టీల సహకారంలోను వియత్‌నాం సమైక్యతా స్వాతంత్ర్యాలను సాధించదగు ఒక తాత్కాలిక జాతీయ కేంద్ర ప్రభుత్వాన్ని స్థాపించవలసినదిగా మాజీ అన్నాం చక్రవర్తి బావోదాయ్‌ని కోరడానికి తీర్మానించింది.

హాంగ్‌కాంగ్‌నుంచి త్వరలో సైగాన్‌కువచ్చి వియత్‌నాంకు ఫ్రాన్సు నిర్దేశించిన ప్రణాళికపై ఫ్రెంచి హైకమిషనర్‌తో సంభాషణలు జరపవలసిందని కోరింది.

## గ్రీక్ గొరిల్లాల యత్నం

### మాసిడోనియన్ పట్టణాన్ని వశపరుచుకోవాలని

ఏథెన్సు, ఆగస్టు 19— మాసిడోనియాలోని ప్రధాన పట్టణం నడోస్సాన్ వశపరచుకొనడానికి సాయుధులైన గ్రీక్ గొరిల్లాలు చేసిన యత్నాన్ని గ్రీక్ ప్రభుత్వబలాలు విఫలంచేసినట్లు మాసిడోనియానుంచి ఇక్కడకు చేరిన అధికారవార్తలు తెలుపుతున్నవి.

పట్టణంనుంచీ, శివార్లనుంచీ కూడా ప్రభుత్వ పక్ష సైనికులు గొరిల్లాలను తరిమివేశారని తెలుస్తున్నది.

సాలోనికా ప్రాంతంలోని గ్రీక్ ప్రభుత్వ సేనలు అక్కడకు పంపబడినవట.

## ఆస్ట్రియా శాంతి సంధి

### అగ్రరాజ్య ప్రతినిధుల వివాదం

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

వియన్నా, ఆగస్టు 18— ఆస్ట్రియా శాంతి ఒడంబడికపై సమాలోచనలు సాగిస్తున్న అగ్రరాజ్య ప్రతినిధులలో సోవియట్, అమెరికన్ ప్రతినిధులు తీవ్రంగా వివాదపడ్డారని తెలుస్తున్నది.

సంఘ కార్యక్రమానికి రష్యా అనేకవిధాల అడ్డుపడుతున్నదని అమెరికన్ ప్రతినిధి ఆరోపించగా అబద్ధమని రష్యన్ ప్రతినిధి అన్నాడు. సమావేశం మొత్తానికి కోపోద్రిక్త వాతావరణంలోనే ముగిసింది.

## టబ్రిజ్‌లో తిరిగి సైనిక శాసనం

మాస్కో, ఆగస్టు 19— ఉత్తర పర్షియాలోని అజర్‌బైజాన్ రాజధాని నగరం టబ్రిజ్‌లో అక్కడి మిలిటరీ గవర్నర్ సైనిక శాసనం ప్రకటించినట్లు సోవియట్ అధికార వార్తాసంస్థ టాస్ నేడు ప్రకటించింది.

ఎన్నికలు జరిగినపుడు గత మార్చి నెలలో ఈ శాసనం రద్దుచెయ్యబడింది. అప్పట్లో పర్షియన్ ప్రభుత్వ సైన్యాలకు, అజర్‌బైజాన్ స్వపరిపాలనోద్యమ స్థాపకులకు మధ్య తీవ్ర పోరాటం జరిగింది కూడా.

## యూదు శరణార్థుల నిరశన వ్రతం

### ఫ్రెంచి మెడిటరేనియన్ కోస్తారేవు డిపోలో

పారిస్, ఆగస్టు 19— పాలస్తీనాకు తాము వలసపోవడానికి బ్రిటన్ అంగీకరించనందుకు ఆక్షేపణగా ఫ్రెంచి మెడిటరేనియన్ కోస్తాలోని డిపోరేవులో యూదు బ్రిటిష్ ఓడలలోనున్న 4,500 మంది యూదుశరణార్థులలో కొందరు నిన్న నిరశనవ్రతం ప్రారంభించారని తెలుస్తున్నది.

ఈ వార్తలో ఎంత అభ్యుక్తి కలదని మార్సెయిల్సులోని బ్రిటిష్ రాయబార కార్యాలయ ప్రతినిధి అన్నారు.

సైప్రెస్‌నుంచి 600 మంది యూదు శరణార్థి బాలబాలికలు పాలస్తీనాకు పంపబడ్డారని ఫామగోస్తానుంచి రాయిటర్ విలేఖరి తెలుపుతున్నాడు.

మద్రాసు, ఆగస్టు 19— శ్రీ కోసూరి కన్నయ్యగారు బి.ఏ., బి.ఎల్. నేడు మద్రాసు హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి మిస్టర్. బెల్, న్యాయమూర్తి శ్రీ గోవిందరాజాచారిగార్ల సముఖంలో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయారు.

## కాటక ప్రమాదం తప్పిపోగల సూచనలు

### ధాన్యసేకరణ విరివిగా సాగుతున్నట్లు ప్రభుత్వ ప్రతినిధి వివరణ

మద్రాసు, ఆగస్టు 20— "ఇటీవలి వారాలలో కంటె ఇప్పుడు ధాన్య సేకరణ విరివిగా సాగుతున్నదనడానికి తగు చిహ్నాలు గోచరిస్తున్నవని, ఆగస్టు 14 వ తేదీతో అంతమైన వారంలో 30 వేల టన్నుల ధాన్యం అధికంగా సేకరించబడిందని మద్రాసు ప్రభుత్వ ఆహారశాఖా కార్యదర్శి మిస్టర్ యం ఏ కిట్టాల లింగంపిళ్లై నేటి ఉదయాన "ఆంధ్రప్రభ" ప్రతినిధితో అన్నారు.

ఇదేవిధంగా ఇకముందు కూడా ధాన్యసేకరణ సాగితే భయపడవలసిన అవసరం లేదని ఆహారశాఖా కార్యదర్శి అన్నారు.

ధాన్యానికి బోనస్ ఇవ్వగలమని ప్రభుత్వం ప్రకటించడంచేస్తూ మంత్రులు రాష్ట్రంలో పర్యటన సాగిస్తూవుండడంచేత, ధాన్యసేకరణ అధికమై గడ్డురోజులు దాటిపోగలవని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

### జిల్లాలలో మంత్రుల పర్యటన

మద్రాసు, ఆగస్టు 19— చెన్నరాజధానిలో ధాన్యసేకరణ తీవ్రతరంగా సాగడానికి చర్య తీసుకోడం నిమిత్తం ప్రధాన మంత్రి, ఇతర మంత్రులు సాధ్యమైనంత త్వరలో వివిధజిల్లాలలో పర్యటనసాగించి, రైతులను, మిరాశీదార్లను, మిల్లు యజమానులను వర్తకులను, కమిషన్ ఏజెంట్లను స్వయంగా కలుసుకుని, వారివద్ద అదనంగావున్న ధాన్యాన్ని ప్రభుత్వానికి అందజేసే ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తిచేస్తారట.

ప్రస్తుతపు ఏర్పాట్ల ప్రకారం మంత్రులు ఈ క్రింది ప్రాంతాలలో పర్యటన సాగిస్తారు:

ప్రధాని:-తంజావూరుజిల్లా; శ్రీ టి ఎస్ అవినాశలింగం చెట్టియార్-మధుర; శ్రీ కె. మాధవ మీనన్-కోయంబుత్తూరు; శ్రీ హెచ్. సీతారామ రెడ్డి-రాయలసీమ; శ్రీ వేముల కూర్మయ్య, కల్లూరి చంద్రమౌళిగార్లు-కృష్ణ, గుంటూరు జిల్లాలు; శ్రీ కళా వెంకటరావు-తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి; శ్రీ ఎం. భక్తవత్సలం-చెంగల్పట్టు, దక్షిణఆర్కాట్; శ్రీ బెజవాడ గోపాలరెడ్డి-నెల్లూరు, కర్నూలు, కడప. ఆహారశాఖామంత్రి డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్. ఇతర మంత్రులు కూడా ఈ సందర్భంలో పర్యటన సాగిస్తారు.

## యావద్భారతానికి ధాన్యాగారం

కరాచీ, ఆగస్టు 19— సింధు గవర్నర్ మిస్టర్ గులాం హుస్సేన్ హిదయతుల్లా నేడిక్కడ అఖిలభారత పారిశ్రామిక వస్తు ప్రదర్శనశాలకు ప్రారంభోత్సవం జరుపుతూ, దేశవిభజన పూర్తికాగానే సింధు రాష్ట్రం యావత్ భారతదేశానికి ధాన్యాగారం కాగలదనే ఆశయాన్ని ప్రకటించారు.

ఆయన ఇంకా యిలా అన్నారు: అయితే ఇంతమాత్రంలో చాలదు. సర్వవిధాలా మేము స్వయం సమృద్ధులము కావాలి. వ్యవసాయానికి తోడుగా పరిశ్రమలనుకూడా స్థాపించడం అత్యవసరం. అందుచేతనే రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి పరచాలని ఆదినుంచి వాదిస్తున్నాను. టెక్స్‌టైల్ మిల్లులు, పంచదార ఫ్యాక్టరీలు మేము కొన్ని తక్షణమే స్థాపిస్తున్నాము."

## గాంధీజీ, నెహ్రూలకు భారత కార్మికుల జోహార్లు

లండన్, ఆగస్టు 19— లండన్‌లోని భారతకార్మిక సమాఖ్య నేడు గాంధీజీకి, పండిట్ నెహ్రూకు చెరివొక కేబుల్ పంపింది.

గాంధీజీకి కలకత్తాకు పంపిన కేబుల్‌లో ఇలా వుంది:

"ఇండియా సర్వస్వతంత్రమైన ఈ చరిత్రాత్మక సమయంలో, మతసామరస్య సాధనకై పాకిస్తాన్‌లోనే నివసించడానికి మీరు నిశ్చయించుకొన్నందుకు మీకు జోహారు లర్పిస్తూ, మీరు చిరంజీవులై వర్ధిల్లాలని లండన్‌లోని భారతీయ కార్మికసమాఖ్య ప్రార్థిస్తున్నది."

పండిట్ నెహ్రూకు పంపిన కేబుల్‌లో ఇలా వుంది:—

"మీకు, ప్రజలకు వాస్తవ ప్రతినిధులైన మీ ప్రభుత్వానికి హృదయపూర్వక [illegible] సమర్పిస్తున్నాము. మీ ప్రభుత్వంలోని ప్రతి మంత్రికి మా శుభాశీస్సులను అందజేయుండి."

(7 వ కాలం తరువాయి)

గృహదహనాలు, దోపిడీలు అనేకం జరిగినాయి. లాహోర్‌లోను, అమృతసర్‌లోను, యితర ప్రాంతాలలోను కూడా కల్లోల పరిస్థితులు యేర్పడినాయి. ఇండియా, పాకిస్తాన్ ప్రధానులతో కలిసి మేము జరిపిన సమావేశాలలో కొన్ని నిర్ణయాలు చేసికొన్నాము. ఆ నిర్ణయాలను వెంటనే అమలు జరుపుతున్నాము.

అరాజకాన్ని అణచివేయడానికి రెండు ప్రభుత్వాలు కృతనిశ్చయములైనాయి. ఈ లక్ష్య ప్రాప్తి కొరకు అన్నివిధాల చర్యతీసికొంటాము. దౌర్జన్య కృత్యాలు యింకా కొనసాగితే-ఎంతమాత్రం సహించము. మా రెండు ప్రభుత్వాలు మిలిటరీ అధికారులు పరస్పరం సహకరించుకొంటూ, సమష్టిగా పనిచేయడానికి అవసరమైన యేర్పాట్లు చేశాము.

తూర్పు, పశ్చిమ పంజాబ్ ప్రభుత్వాల మంత్రులు తరచు సంయుక్తంగా సమావేశమవుతూవున్నప్పటికీ ప్రతిప్రభుత్వం తరఫున యిద్దరు వుద్యోగులను నియమించాలనికూడా ఆలోచిస్తున్నాము. వీరు లాహోర్, అమృతసర్‌లలో నియమించబడుతారు. ఆస్తుల సమస్య పరిష్కరించే సందర్భంలోకూడా మేము సంయుక్తంగా చర్యతీసుకొంటాము."

1 వ పేజీ తరువాయి

# ప్రధాని నెహ్రూ హెచ్చరిక

[illegible] రక్షణ శాఖామంత్రి సర్దార్ బలదేవ్ సింగ్, పాకిస్తాన్ ప్రధానమంత్రి మిస్టర్ లియాఖత్ ఆలీఖాన్, ఆయన సహచరులు కూడా నావెంట వున్నారు. అక్కడ మేము చూసిన దృశ్యాలనుగురించి, జరిపిన కార్యక్రమాలను గురించి మీకు తెలియజేయదలుచుకున్నాను. పంజాబ్ పరిస్థితులనుగురించి విపరీతమైనవదంతులు వ్యాపించినాయి. తూర్పుప్రాంతంలో వున్నా పశ్చిమ ప్రాంతంలోవున్నా పంజాబ్ ప్రజలందరు మనకు ఆప్తులు. వారికి సంభవించిన యిక్కట్లు మనకుకూడా సంభవించినట్లే. అందువల్ల పంజాబ్ పరిస్థితినిగురించి వ్యాపించిన వదంతులవల్ల దేశమంతటా ప్రజలు చాలా ఆందోళన చెందారు.

"ఆగస్ట్ 15 వ తేదీవరకు పంజాబ్ యావత్తు 93 వ సెక్షన్‌కింద పరిపాలించబడిందనే విషయాన్ని మీరు విస్మరించరాదు. ఆగస్ట్ 15 వ తేదీనాడు మాత్రమే ప్రభుత్వం మారిపోయింది. కొత్తప్రభుత్వం అధికారం స్వీకరించి నాలుగురోజులే అయింది. కేంద్ర ప్రభుత్వాల విషయంలోకూడా ఇదేవిధంగా జరిగింది.

"ఈ కేంద్రప్రభుత్వాలు గాని, రాష్ట్ర ప్రభుత్వాలు గాని ఆగస్ట్ 15 వ తేదీనుంచి మాత్రమే ఏ విషయంలో అయినా సరాసరిగా బాధ్యత వహిస్తాయి. తూర్పు, పశ్చిమపంజాబ్ రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా సరిగా ఏర్పడకముందే పరిపాలనా కార్యక్రమాన్ని యింకా ప్రారంభించక పూర్వమే అత్యంత విషమపరిస్థితులను యెదుర్కోవలసి వచ్చింది.

"ప్రస్తుతం పంజాబ్‌లో జరుగుతున్న సంఘటనల చరిత్ర కొన్ని నెలలకిందట, ఈ సంవత్సరం మార్చి నెలలో ప్రారంభమయింది. ఒక సంఘటన తరువాత మరొక సంఘటన జరగడం మొదలుపెట్టింది. వీటికి ప్రతీకారంగా, యితర ప్రాంతాలలో మరికొన్ని సంఘటనలు జరిగినాయి, పంజాబ్‌లోని అన్నిప్రాంతాలలోను హత్యలు, గృహదహనాలు, అత్యాచారాలు జరిగినాయి. అత్యంతంగా అభివృద్ధి చెందగలదనిపించిన ఈ రాష్ట్రం గడచిననెలలలో విపరీతంగా కష్టనష్టాలకులోనయింది. ఏమయినా, ఈ దీర్ఘచరిత్రనంతా తవ్వ దలచుకోలేదు.

### అంబాలా సమావేశం

"మిస్టర్ లియాఖత్ ఆలీఖాన్, సర్దార్ బలదేవ్ సింగ్, నేను అంబాలావెళ్లి, తూర్పు, పశ్చిమ పంజాబ్ మంత్రులతోను, సివిల్, మిలిటరీ వుద్యోగులతోను అక్కడ సమావేశం జరిపాము. వివిధ మతవర్గాల నాయకులను-ముఖ్యంగా అకాలీ శిఖు నాయకులైన మాస్టర్ తారాసింగ్ జ్ఞానీకర్తార్ సింగ్‌లను—మేము కలసికొన్నాము. తర్వాత లాహోర్ వెళ్లి అక్కడి పరిస్థితిని గురించి తాజా సమాచారం తెలిసికొని, అమృతసర్ వెళ్లాము.

అమృతసర్‌లోను, లాహోర్‌లోను కూడా హృదయ విదారకమైన గాథలు మా చెవినపడ్డాయి. అనేకవేలమంది అస్తులను-హిందువులను, ముస్లిములను, శిఖులను-మేము చూశాము. నగరంలో కొన్నిచోట్ల యింకా మంటలు చల్లారలేదు. ఇటీవలి అత్యాచారాలను గురించి, మాకు తెలియపరచారు. ఏ విధంగానైనా అరాజక చర్యలను అణచివేయడం చాలా అవసరమనీ, గతాన్ని గురించి వాదోపవాదాలకు దిగకుండా పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి అన్నివిధాల తీవ్రమైన చర్యలు తీసికోవాలనీ మేము ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డాము. కాని పక్షంలో, దేశానికి ప్రతి మతవర్గానికి కూడా సర్వనాశనం తప్పదు. అధికారులను ధిక్కరిస్తూ, సాంఘికవ్యవస్థనే భగ్నంచేస్తూ, సంఘవిద్రోహులు నేడు దేశమంతటా వ్యాపించి వున్నారు. ఏమతవర్గానికి చెందినప్పటికీ, ఈ విద్రోహులను హతమార్చితేనే తప్ప, ఏ ఒక వ్యక్తికి స్వాతంత్ర్యం కాని, భద్రత కాని చేకూరదు. అందువల్ల, కేంద్ర ప్రభుత్వాలకు చెందినా, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందినా, వివిధమతవర్గాలకు నాయకులమైనా, మేమందరము ఈ హింసాకాండను అంతరింపజేయడానికి కంకణం కట్టుకొన్నాము.

ఈ లక్ష్య సిద్ధికొరకు తీవ్రమైన చర్యలు తీసికొన్నాము. పరిపాలనా దృక్పథంతోను, సైనిక వ్యవహారాల దృక్పథంతోను మాత్రమేకాక, ముఖ్యంగా ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ప్రజా సమస్యలను పరిష్కరించే దృష్టితో ఈ చర్యలు తీసికొన్నాము. తూర్పు, పశ్చిమ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వాలలోని వున్నతోద్యోగులతో కమిటీలను స్థాపించాము.

రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు, సైనిక దళాలకు మధ్య పూర్తిగా సహకారం వుండేటట్లు సివిల్, మిలిటరీ అధికారులకు సాన్నిహిత్యం యేర్పరచడానికి లయసాన్ ఆఫీసర్‌లను నియమించాము. కేంద్రప్రభుత్వాలు ఈ కృషిలో తోడ్పడాలని మేము కృతనిశ్చయులమైనాము. మాతో తాము పూర్తిగా సహకరిస్తామని ప్రజా నాయకులు హామీ యిచ్చారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురాగలిగేటట్టు [illegible] కృషి చేయగలమనీ, అచిరకాలంలోనే పంజాబ్‌కు శాంతి భద్రతలు చేకూర గలవనీ నేను విశ్వసిస్తాను కాని, ప్రభుత్వోద్యోగులైనా, యితరులైనా, అందరుకూడా శాయశక్తులా పాటుపడితేనే ఇది సాధ్యమవుతుంది. [illegible] శాంతిసంస్థాపనకు సహాయపడాలి.

"దురదృష్టవశాత్తు, లోగడ పెద్ద యెత్తున మతకలహాలు జరిగినాయి భవిష్యత్తులో వీటిని ఎంత మాత్రం సహించబోము. ఇండియా ప్రభుత్వానికి సంబంధించినంతవరకు, ఏమాత్రం సంకోచం [illegible] ప్రయోగించి మేము అంతరింపచేస్తాము. ఇండియాలోని [illegible] సమానమైన అవకాశాలనే పొందుతారు. అందరికి సమాన హక్కులు చేకూర్చడానికి కృషి జరుగుతుంది. మనది మత సంబంధమైన రాజ్యంకాదు. ప్రతి పౌరుడు సమానహక్కులు అనుభవించే ప్రజాస్వామికరాజ్యం ఈ హక్కులను రక్షించడానికి, ప్రభుత్వం కంకణం కట్టుకొన్నది. పాకిస్తాన్ ప్రభుత్వం కూడా ఈ విధానాన్నే అనుసరిస్తుందని మిస్టర్ లియాఖత్ ఆలీఖాన్ నాకు హామీ యిచ్చారు.

అమృతసర్‌నుంచి లాహోర్‌కు, లాహోర్ నుంచి అమృతసర్‌కు ఆస్తులు వెళ్లడానికి రవాణా సౌకర్యాలను కల్పించినాము. రైలుబళ్ల ద్వారాను మోటార్ లారీల ద్వారాను ఆస్తులను, వారి వస్తువులను చేర్చుతాము. వారికి వసతిసౌకర్యాలు కల్పించడానికి, భోజన సదుపాయాలు చేయడానికికూడా మేము యేర్పాట్లు చేస్తున్నాము. ఆస్తులకు సౌకర్యాలు కలిగించే నిమిత్తం ఇండియా ప్రభుత్వం తూర్పు పంజాబ్ ప్రభుత్వానికి నేడు అయిదు లక్షల రూపాయలు మంజూరు చేసింది, ఢిల్లీకి, యితర ప్రదేశాలకు చేరిన ఆస్తులకు సౌకర్యాలు కలిగించే నిమిత్తం మరొక అయిదు లక్షల రూపాయలు మంజూరు చేయబడినాయి. ఆస్తుల విషయమై పరిశీలనకు ఇండియా ప్రభుత్వం నియమించిన సర్ శ్రీచంద్ర వెంటనే అమృతసర్‌కు బయలుదేరుతున్నారు.

లాహోర్‌లోని మన ప్రయోజనాలను పరిరక్షించడానికి, ముఖ్యంగా తూర్పు పంజాబ్‌కు బయలుదేరిన ఆస్తులకు సహాయంచేయడానికి లాహోర్‌లో మనం ఒక డిప్యూటీ హైకమిషనర్‌ను నియమిస్తున్నాము. ఆస్తులకు వసతి సౌకర్యాలు కలిగించడానికి, తూర్పు పంజాబ్ ప్రభుత్వానికి చాలా గుడారాలను పంపించాలని ఆశిస్తున్నాము. దురదృష్టవంతులైన పంజాబ్ [illegible] అన్నివిధాల మనం సహాయపడాలి. తూర్పు పంజాబ్‌కు సంబంధించినంతవరకు మనమే నేడు బాధ్యతవహిస్తాము. మనబాధ్యతలకు తగినట్టుగా ప్రవర్తిస్తాము తూర్పు పంజాబ్‌కు రాదలచుకొన్నవారికి అన్నివిధాలసహాయం చేస్తాము. కాని ప్రజలు అసంఖ్యాకంగా వలసరావడం అందరికి విషాదకరంగా పరిణమిస్తుంది. కనుక, అటువంటి ప్రయత్నాలను మనం ప్రోత్సహించజాలము. త్వరలోనే శాంతిస్థాపన జరగగలదనీ, ప్రజలు తమ తమ పనిపాటలను చేసుకొంటూ కాలం వెళ్లబుచ్చడానికి వీలుగా భద్రత చేకూరగలదనీ ఆశిస్తున్నాము.

"మేము యింతచేసినప్పటికీ కూడా చివరకు ప్రజల సహకారంమీదనే భవిష్యత్తు ఆధారపడి వుంటుంది. ఈ సహకారం లభ్యమవుతుందనే నమ్మకంతోనే పంజాబ్ సమస్యను త్వరలోనే పరిష్కరించగలమనే నమ్మకంతో ముందుకు పోతున్నాము. ఈ కల్లోలాలు యింకా కొనసాగినట్లయితే పంజాబ్ రాష్ట్రంలో గాని, ఇండియాలోని ఇతర ప్రాంతాలలోగాని మనం ఏవిధమైన అభివృద్ధిని సాధించలేము. అందువల్ల ధైర్యంతో, దీక్షతోను ఈ బాధ్యతలను యెదుర్కొని, పరిస్థితులను స్వతంత్ర భారతం ఏ విధంగా పరిష్కరింపగలదో లోకానికి ప్రదర్శించవలెనని విజ్ఞప్తిచేస్తున్నాను.

"పంజాబ్ సమస్య మా దృష్టిలో ప్రాముఖ్యం వహిస్తున్నది. తిరిగి త్వరలో పంజాబ్‌కు వెళ్ళ గోరుతున్నాను. ప్రజల సహకారాన్ని అపేక్షిస్తున్నాము గనుక ప్రజాభిప్రాయాన్ని [illegible] వున్నది. అందువల్లనే నేనిప్పుడు మీతో ప్రసంగించాను. ఇక ముందు అవసరంపడితే అప్పుడు ఈ విధంగా ప్రసంగిస్తునే వుంటాను. ఈలోపల బహుళ వ్యాప్తమయ్యే వదంతులను ప్రజలు విశ్వసించరని ఆశిస్తున్నాను జరుగుతున్న సంఘటనలు [illegible] గానే వున్నవి కాని వదంతులవల్ల పరిస్థితి మోరతరంగా మారుతున్నాయి.

ఈ దుర్దినాలలో కష్టనష్టాలకు లోనయిన అభాగ్యులకు హృదయపూర్వకంగా సానుభూతి తెల్పుతున్నాము. [illegible] మంది అసువులు బాశారు. అనేకమంది తమ [illegible] గల సర్వస్వం కోల్పోయారు. [illegible] తిరిగిప్రాణంపోయలేము. కాని, యీ కల్లోలాల బారినుండి బయటపడ్డవారికి మాత్రం ప్రభుత్వం సహాయం చేసితీరాలి. పునర్నిర్మాణ కార్యక్రమంలో కూడా వారికి తోడ్పడాలి."

ఇంగ్లీషులో బ్రాడ్‌కాస్టు అయిన తర్వాత పండిట్ నెహ్రూ ఈ ప్రసంగాన్ని హిందూస్థానీలో బ్రాడ్‌కాస్టుచేశారు.

## "అరాజకాన్ని సహించజాలము"

### సర్ చందులాల్ త్రివేది హెచ్చరిక

అమృతసర్, ఆగస్టు 18— పంజాబ్ పరిస్థితిని పరిశీలించే సందర్భంలో తూర్పు పంజాబ్ గవర్నర్ సర్ చందులాల్ త్రివేది వివిధ ప్రముఖులతో నేడిక్కడకు చేరారు. ఇక్కడనుంచి లాహోర్ వెళ్లబోయేముందు ఆయన ప్రెస్ విలేఖరితో మాట్లాడుతూ ఆయన యిలా అన్నారు:

"అరాజకాన్ని అణచివేయడమే మా ప్రథమ కర్తవ్యం. అతి త్వరితంగా శాంతిభద్రతలు చేకూర్చడానికి సర్వశక్తులు ధారపోసి కృషి చేస్తాము. ముందు పరిష్కరించవలసిన సమస్యలను ముందుగానే పరిష్కరించాలి. ప్రజల [illegible] పునరుద్ధరించడమే నా ప్రథమ కర్తవ్యం."

## పంజాబ్‌లో శాంతిసంస్థాపన

### పంజాబ్ మంత్రుల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 18— పంజాబ్‌లో అచిరకాలంలో శాంతిస్థాపన [illegible] తూర్పు, పశ్చిమపంజాబ్ ప్రభుత్వాలు కృతనిశ్చయులైనాయని తూర్పు పశ్చిమ పంజాబ్ మంత్రివర్గాలవారు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

మియా ఇఫ్తికార్, మాస్టర్ గోపీచంద్ భార్గవ, సర్దార్ స్వరణ్‌సింగ్‌లు [illegible] ప్రకటనపై సంతకం చేశారు. ఈ ప్రకటనలో వున్నది:

"సరిగా మూడువారాల [illegible] కారం స్వీకరించగానే, [illegible] భాగాలలో రెండింటిలో విషమపరిస్థితి వచ్చింది. గతవారం

(మిగతా 5 వ పే

# ఇండొనీసియా వివాదం

## పరిష్కారానికి డచ్‌వారుచేసే ప్రతిపాదనలు తమకు సమ్మతంకాదని రిపబ్లిక్ స్పష్టీకరణ

## త్వరలో అంతర్జాతీయ విచారణ సంఘాన్ని పంపమని భద్రతా సంఘసభకు విజ్ఞప్తి

## మధ్యవర్తిత్వానికి తాను చేసిన ప్రతిపాదనను ఉపసంహరించుకొన్నానని అమెరికా ప్రకటన

జకేవియా, ఆగస్టు 20—

ఇండొనీసియా వివాదపరిష్కారానికై డచ్‌వారు చేసిన ప్రతిపాదనలను తాము ఆమోదించజాలమని ఇండొనీసియన్ రిపబ్లిక్ నిన్నరాత్రి భద్రతా సంఘానికి అందజేసిన ఒక సందేశంలో తెలిపింది.

డచ్ బలాలు భద్రతాసంఘం చేసిన యుద్ధ విరమణ ఉత్తరువును అతిక్రమించి రిపబ్లికన్ భూభాగాల నన్నిటినీ వశపరచుకొనడానికి పెద్ద ఎత్తు సైనికచర్యలను ప్రారంభించవచ్చునని సూచించే వార్తలు పెక్కు వెలువడి తమ ఆందోళనను హెచ్చిస్తున్నందున, భద్రతా సంఘ నిర్ణయానికి విరుద్ధం కాని ఏ ప్రతిపాదనకు సమ్మతింపజాలమని కూడా రిపబ్లిక్ తెలియ చేసింది.

డచ్ ఇండొనీసియన్ వివాదపరిష్కారానికై తాను చేసిన మధ్య వర్తిత్వ ప్రతిపాదనను అమెరికా ఉపసంహరించుకొంది.

నెదర్లాండ్సు... డచ్ బలాలు యుద్ధవిరమణ ఉత్తరువు నుల్లంఘించి డచ్ వారు పెద్దఎత్తున సైనిక చర్యలను సాగించుచున్నారనీ ఆ నిర్ణయానికి విరుద్ధంగా వర్తిస్తున్నారని ఇండొనీసియన్ రిపబ్లిక్ భద్రతాసంఘానికి అందజేసిన సందేశంలో ఉన్నది.

[illegible]

ఇండొనీసియా అంతటా త్వరిత విచారణ జరిపి ... ఉత్తరువును ... పాలించుచున్నదీ ... ఉపసంహరించి ... పరిష్కారానికి ... ఇండొనీసియన్ రిపబ్లిక్ భద్రతా సంఘానికి సూచించింది.

### అమెరికన్ ప్రతిపాదన

వాషింగ్టన్, ఆగస్టు 19—

మధ్యవర్తిత్వ ప్రతిపాదనను డచ్ వారు తిరస్కరించినందువల్ల ... డచ్ వారు ఆమోదించడానికి ఇండొనీసియన్ రిపబ్లిక్ తిరస్కరించినందున డచ్ ఇండొనీసియన్ పరిష్కారానికై తాను చేసిన మధ్యవర్తిత్వ ప్రతిపాదనను అమెరికన్ ప్రభుత్వం నేటిరాత్రి ఉపసంహరించుకొంది.

ఈ సంబంధంలో ఒకేషియాలోని తన రాయబారి మిస్టర్ వాల్టర్ ఫ్రూటే మూడవసారికూడా మధ్యవర్తిత్వానికి ప్రతిపాదనచేసినట్లు వెల్లడించింది.

ఎదుటివారి అంగీకారంతో నిమిత్తం లేకుండా ఈ వివాద పరిష్కారానికి ఒక ప్రత్యేక విధానాన్నే అనుసరించాలని ఇండొనీసియన్ రిపబ్లిక్ ఎంచుకున్నందున తమ ప్రతిపాదనను రిపబ్లిక్ తిరస్కరించినట్లు నెదర్లాండ్స్ ప్రభుత్వానికీ, భద్రతాసంఘానికీ తెలియజేయడం వినా అమెరికాకు మార్గాంతరం లేకపోయిందని కూడా విదేశాంగ శాఖ ప్రకటించింది.

తమ ప్రతిపాదనను ఉపసంహరించుకొన్నంత మాత్రాన ఇండొనీసియా విషయంలో అమెరికా తన ఆసక్తి కోల్పోయినట్లుగా భావించరాదనీ, ఆగస్టు ఎనిమిదవ తేదీన సూచించినటుగా ఇండొనీసియా వివాదం శాంతియుత పరిష్కారానికి అమెరికా తోడ్పడుతూనే వుంటుందనీ కూడా విదేశాంగ శాఖ ప్రకటించింది.

### భద్రతా సంఘసభకు షాకియర్ వినతి

లేక్‌సక్సెస్, ఆగస్టు 19—

ఇండొనీసియా వివాదంలో మధ్యవర్తిత్వానికి అమెరికా యత్నించినందుకు మిత్రరాజ్యసమితి సంతృప్తి వ్యక్తంచేస్తున్నదని భద్రతా సంఘంలో నేడు డచ్ ఇండొనీసియన్ వివాదంపై చర్చ ప్రారంభమైన సమయంలో సోవియట్ ప్రతినిధి మిస్టర్ ఆంద్రే గ్రోమికో అన్నారు.

ముందుగా అక్కడి పరిస్థితిని పరిశీలించడానికి భద్రతాసంఘంలోని ఒక ఉపసంఘాన్ని పంపవలెననీ, ఆసంఘం పంచాయతీ చేయుటకు అవసరమైన ఏర్పాట్లు చెయ్యవలెననీ మిస్టర్ గ్రోమికో అన్నారు.

మిత్రరాజ్యసమితి పరిష్కారం అమెరికాకు ఇష్టంలేనట్టు కనిపిస్తున్నది. ఇండొనీసియాలో ఆర్థిక ప్రయోజనాలు వుండడంవల్లనే భద్రతాసంఘసభను పరిష్కారానికి ఆహ్వానించడానికి అమెరికా నిర్లక్ష్యం చేస్తున్నట్లు కనిపిస్తున్నదనీ కూడా గ్రోమికో అన్నారు.

అమెరికన్ ప్రతినిధి మిస్టర్ హెర్షెల్ జాన్సన్ సమాధానమిస్తూ అమెరికా ఎట్టిమధ్యదేశంలోను మధ్యవర్తిత్వానికి ప్రతిపాదించలేదన్నారు.

ఇండొనీసియన్ రిపబ్లిక్ రాయబారి డాక్టర్ పాలియర్ ప్రసంగిస్తూ, డచ్ సైనికులు ఇండొనీసియాలోని పెక్కు రంగాలలో దారుణ దురాగతాలు జరుపుతున్నారని ఆరోపించారు.

భద్రతాసంఘసభ ఉత్తరువును అతిక్రమించి యుద్ధం విరమించడం డచ్‌వారికి ఇష్టంలేనట్లు ఇప్పుడు స్పష్టపడిందనీ, రిపబ్లిక్ విధ్వంసన నుద్దేశించే డచ్ బలాలు పెద్దఎత్తున సైనికచర్యలు సాగిస్తున్నవనీ—అటువంటి రాయబారాలకై చేస్తున్న ప్రతిపాదనలు తమకు విశ్వసనీయంగా లేవనీ అన్నారు.

డచ్‌వారు చేసే అన్ని యత్నాలు రిపబ్లిక్ వినాశనానికే ఉద్దేశింపబడినట్లు కనిపిస్తున్నందున ఇండొనీసియానుంచి డచ్ బలాలు ఉపసంహరింపబడితేనే గాని తమకు భద్రతలేనట్లుగా భావిస్తున్నామనీ, డచ్ సైనికచర్యల ప్రమాదాన్ని తొలగించవలసిందని భద్రతాసంఘాన్ని కోరారు.

షాకియర్ ప్రసంగానంతరం ఇండొనీసియాపై చర్చ తిరిగి వారంనాటికి వాయిదా వేయబడింది.

అనాడు మొగ్గను మూడు తీర్మానాలు గాక సమిష్టిగా ఒక తీర్మానాన్ని ప్రతిపాదించడానికి యత్నించవలసిందని అధ్యక్షుడు ఆస్ట్రేలియన్, పోలిష్, చైనీస్ ప్రతినిధులకు సూచించారు.

### ప్రజా సౌందర్యం

వేంకటలక్ష్మీ ప్రతిదినం కామినియా ఆయిల్ ఉపయోగించి వారి శిరోజ సౌందర్యాన్ని పెంపొందింప జేసుకుంటున్నారు. అది కురులను పొడుగా పెరగజేసి కేశ్యను దుతుంది. జనరాలకు బలవనిస్తుంది ఇంకా నైర్మల్యం కలిగిస్తుంది.

## కామినియా ఆయిల్

(రిజిస్టర్డ్)

ఒకేక నాంపిల్‌సీసాకు ఒకఅణా సాంప్లు పంపండి

## ఆటో దిల్ బహార్

(రిజిస్టర్డ్)

మనోహరమైన పరిమళ ద్రవ్యం.

ప్రపంచదేశీయులకు ఉల్లాసం కలిగించేది. ఈ పరిమళం అత్యంతాకర్షణీయమైనది. దీని పరిమళం ఎంతకూ తగ్గదు. చాలాకాలం నిలిచివుంటుంది

ఒకేక సాంపిల్‌సీసాకు 4 అణాల స్టాంపు పంపండి

అంతట పెర్‌ఫ్యూమరీ షాపులలో లభిస్తుంది.

[illegible]

తయారీదారులు:

**ఆంగ్లో-ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ, బొంబాయి, 2.**

**ASTANG LAPE For HYDROCELE**

Ashtang Lap cures all types of Hydrocele diseases However deep-rooted and acute the disease may be, it is the permanent cure for Hydrocele, Rheumatism, Lumbago, Muscular Pain, Swelling, Paralysis-Pnemmis, weakness of the lungs, pain in the waist and—congestions, as it reduces the waste through urines.

Price Rs. 10/- Postage extra.

Sole Distributors

**L. P. CHANDARANA & CO.**

POST BAG 2342,

BOMBAY 2.

# 1937 లోనే నెహ్రూ జోస్యం

## 1947 లో ఇండియా స్వతంత్రం కాగలదని

### ఒక బ్రిటిష్ జర్నలిస్టు బయటపెట్టిన ఇంటర్‌వ్యూ

(మన ప్రత్యేక విలేఖరి)

లండన్, ఆగస్టు 18—

"అహింసద్వారా స్వరాజ్యసాధనకు పది సంవత్సరాలవరకు భారతీయులు వేచివుండాలి. బలప్రయోగంతో రాజ్యాధికారాన్ని సంపాదించడానికి భారతీయులు నిశ్చయించుకుంటే పదిరోజులు చాలు."—ఇది పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ 1937 లో చెప్పిన జోస్యం.

ఫ్రెడ్ ముల్లీ 1937 లో అడిగిన ఒకప్రశ్నకు పండిట్ నెహ్రూ పైవిధంగా సమాధాన మిచ్చాడని అతడు "సండే పిక్టోరియల్" లో వ్రాశాడు. ఇప్పుడు ఇండియా సర్వస్వతంత్రం పొందింది గనుక, 1937 లో పండిట్ నెహ్రూ చెప్పినఆశ్చర్యకరజోస్యం తనకు జ్ఞాపకం వస్తున్నదనీ, ఇండియా స్వాతంత్ర్యం పొందడానికి ఎంతకాలం పట్టగలదని తాను 1937 లో పండిట్ నెహ్రూను ప్రశ్నించివున్నాననీ అతడు ఉదహరించాడు.

# శ్రీ భరత్‌సింగ్

## 14 ఏండ్ల అజ్ఞాతవాసం తర్వాత మరల ప్రత్యక్షం

న్యూఢిల్లీ, ఆగస్టు 19—

ఇండోర్, ధార్ సంస్థానాల కుట్రకేసు సందర్భంలో తప్పించుకొని 14 ఏండ్లు ప్రచ్ఛన్నజీవి తంగడిపిన రాజాగఢ్‌రాజా సోదరుడు శ్రీ భరత్ సింగ్ నేడు ఢిల్లీలో ప్రత్యక్షమయ్యాడు.

భరత్‌సింగ్ అఖిలభారత సంస్థాన ప్రజామండల్ తాత్కాలిక అధ్యక్షుడు డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారిని చూచి సంభాషించాడు. ఢిల్లీలో ఏదోవ్యాపారం ప్రారంభించాలని భరత్‌సింగ్ అనుకుంటున్నాడట.

# సరిహద్దురాష్ట్రం అసెంబ్లీ స్పీకర్

## ముస్లింలీగ్‌లో ప్రవేశం

పెషావర్, ఆగస్టు 19—

సరిహద్దురాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ నవాబ్‌జాదా అల్లా నవాజ్‌ఖాన్ ముస్లింలీగ్‌లో చేరినట్టుగా డేరాఇస్మాయిల్‌ఖాన్‌నుంచి టెలిఫోన్ వార్త వచ్చింది.

పాకిస్తాన్ గవర్నర్-జనరల్ మిస్టర్ జిన్నాకు నవాజ్‌ఖాన్ ఒక తంతి పంపుతూ, మతమే ప్రాతిపదికగా భారతదేశం విభజింపబడినందువల్ల జాతీయ స్వతంత్ర ముస్లిములు ఇక ముస్లింలీగ్‌లో చేరవలసినదేనని వివరించాడు.

నవాజ్‌ఖాన్ తమ్ముడు నవాబ్జాదా క్వయూమ్ నవాజ్‌ఖాన్ కూడా ముస్లింలీగ్‌లో చేరాడు.

# కేడిజ్ నౌకాశ్రయంలో ఘోరమైన ప్రేలుడు ప్రమాదం

## కనీసం 1,000 మంది మరణం; 5,000 మందికి గాయాలు

మాడ్రిడ్, ఆగస్టు 20—

సోమవారంరాత్రి కేడిజ్ నౌకాశ్రయంలో సంభవించిన ఘోరమైన ప్రేలుడు ప్రమాద ఫలితంగా మరణించిన వారి సంఖ్య 1,000 వరకు వుండవచ్చునని అనధికారులచే అంచనావెయ్యబడింది.

ఈ ప్రమాదంవల్ల గాయపడినవారు 5,000 మందివరకు వున్నారు. దీనివల్ల నగరంలోని ప్రతిగృహం ఇంతో, అంతో దగ్ధమైంది. పెద్ద పెద్ద ప్రదేశాలు శిథిలపటలమై పోయినవి.

# అమెరికాకు బ్రిటన్ దాసోహం అనగలదా?

## పరిశ్రమలను జాతీయం చెయ్యరాదనీ, మిశ్రమ మంత్రివర్గం యుక్తమనీ అమెరికా సూచనలు.

### త్వరలో బ్రిటిష్ ప్రభుత్వంలో పెద్దమార్పులు సంభవం

లండన్, ఆగస్టు 19—

బ్రిటన్ ఆర్థిక పరిస్థితిపై వాషింగ్టన్‌లో ఆంగ్లో అమెరికన్ సమాలోచనలు ప్రారంభం కావడానికి పూర్వం తన పరిశ్రమలను జాతీయంచేసే కార్యక్రమాన్ని వదలివేయని పక్షంలో ఇక ముందెట్టి సహాయాన్ని తాము చెయ్యలేమని అమెరికన్ ప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వానికి సూచించినట్లు అనేకులు విశ్వసిస్తున్నారు.

దీనినిబట్టి బ్రిటిష్ ప్రభుత్వం భావికి చెందిన అతిముఖ్యమైన పరిణామాలు త్వరలోనే సంభవం కావచ్చునని-మామూలుగా అతి ప్రధానమైన రహస్య సమాచారాలను తెలుపుతూ వుండే కొన్ని వర్గాలవారు అన్నారు.

మిశ్రమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినపుడే బ్రిటన్‌లో ప్రయివేటు వాణిజ్యానికి పోటీ వుండబోదనే ధైర్యం తమకు కలగగలదనీకూడా అమెరికన్ ప్రభుత్వం అనధికారపూర్వకంగా సూచించినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుత ఆర్థిక దుస్థితి నివారణకు తాను తలపెట్టిన చర్యలను సవివరంగా తెలుపవలసిందని కూడా అమెరికన్ ప్రభుత్వం బ్రిటిష్‌ప్రభుత్వాన్ని కోరిందట.

ఆర్థిక దుస్థితి నివారణవిషయంలో పరిస్థితులు బ్రిటిష్‌ప్రభుత్వ యత్నాల సంపూర్ణ వైఫల్యానికి ఇంచుమించుగా త్రోవతీసినట్లు ఇప్పుడు కనిపిస్తున్నదని నిన్నమధ్యాహ్నం అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

అమెరికా ఆజ్ఞల నొదలదాల్చడమా లేక తమ పోషలిస్టు విధానానికే కట్టుబడి జాతీయ స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకోవడమా అనే సమస్యపై బ్రిటిష్ మంత్రివర్గంలో విభిన్నాభిప్రాయాలు కలిగి, చీలికలు ఏర్పడినట్లుగా తాము నమ్ముతున్నామని ఈ వర్గాలవారు అంటున్నారు.

### వాషింగ్టన్‌లో సంభాషణలు

ఆంగ్లో అమెరికన్ ఆర్థిక సంభాషణలు నిన్నరాత్రి గోప్యంగా ప్రారంభమైనపుడు బ్రిటిష్ ప్రతినిధివర్గ నాయకుడు సర్ విల్ఫ్రెడ్ ఈడె బ్రిటన్ ఆర్థిక దుస్థితిని వివరిస్తూ ప్రసంగించాడు. ఈ ప్రసంగం నిన్నరాత్రి పూర్తికాలేదనీ, నేడుకూడా జరగవచ్చునని అనుకుంటున్నారు.

అమెరికన్ విదేశాంగమంత్రి ప్రతినిధిగా సమావేశంలో ఉప విదేశాంగమంత్రి మిస్టర్ రాబర్ట్ లోవెట్ పాల్గొన్నారు. అమెరికన్ కోశాంగ మంత్రి మిస్టర్ జాన్ డబ్లుయు. స్నైడర్ అధ్యక్షత వహించారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి డైరెక్టర్ సర్ గార్డన్ మన్రో (బ్రిటిష్ ప్రతినిధివర్గం నాయకుడు సర్ విల్ఫ్రెడ్ ఈడే, సర్ ఎడ్మండ్ హాల్-పాచ్‌లతో కలిసి కూర్చున్నారు.

### లండన్‌లో ఆదుర్దా

బ్రిటన్‌లో డాలర్ల కొరవ అతోజటాటోప ఎంత తీవ్రంగా హెచ్చుతున్నదో వివరిస్తూ లండన్‌లో అనేకులు ఈ పరిస్థితిపై ఆందోళన పడుతున్నట్లుగా బ్రిటిష్ మంత్రివర్గం వాషింగ్టన్‌లో ఆర్థిక సంభాషణలు సాగిస్తున్న తమ ప్రతినిధి సర్ విల్ఫ్రెడ్ ఈడేకు తెలియజేసిందని వాషింగ్టన్‌లోని బ్రిటిష్‌వర్గాలవారు అన్నారు.

జూలై 15 వ తేదీనుంచి స్టర్లింగ్‌మార్పు అమలు జరిగినపిదప బ్రిటన్ డాలర్ పరిస్థితి మరీ ఎక్కువగా విషమించిందని వీరు తెలుపుతున్నారు.

లండన్‌నుంచి వాంషింగ్టన్‌కు రేపు తిరిగి వస్తున్న లార్డ్ ఇన్వర్‌చాపెల్ (వాషింగ్టన్‌లోని బ్రిటిష్ రాయబారి) తన ప్రయాణానికి ముందు బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ బెవిన్‌తో దీర్ఘ సంభాషణలు జరిపాడనీ, డాలర్ల విషయంలో బ్రిటన్ చిక్కులో పడిపోతే రాజకీయంగా ఉభయదేశ సంబంధ బాంధవ్యాలలోను ఏర్పడదగు దుష్పరిణామాలనుగురించి అమెరికన్ విదేశాంగ శాఖ ఉద్యోగులకు నొక్కిచెబుతాడని అనేకులు అనుకొంటున్నారు.

అమెరికన్ ఆర్థిక ఉపమంత్రి మిస్టర్ విలియం క్లేటన్‌గురువారంనాడు లండన్ వచ్చిన సందర్భంలో బ్రిటిష్, అమెరికన్ దృక్పథాలు సమన్వయం కాని పక్షంలో జనీవాలో జరుగుతున్న అంతర్జాతీయ వాణిజ్య సంభాషణలు విఫలం కావచ్చునని తెలుస్తున్నది.

సుంకాలవిషయమై ఇంపీరియల్ ప్రిఫరెన్సుకు సౌకర్యం కలిగించడానికి బ్రిటన్‌గాని, ఇతర అధినివేశ రాజ్యాలుకాని సమ్మతించడంలేదని అమెరికన్ ప్రతినిధులనగా, ప్రస్తుతపరిస్థితిలో తమ శాహతుకు మించిన సౌకర్యాలనే బ్రిటన్ ఇదివరలో ఇచ్చివుందని బ్రిటిష్ ప్రతినిధులు అన్నారు.

### అమెరికా తీవ్రవైఖరి

బ్రిటన్ అడిగినంతనే డాలర్లవర్షం కురిపించిందనే అపవాదు కాంగ్రెస్‌నుంచి రాకుండా వుండడం కోసమే ప్రస్తుతంలో అమెరికా తీవ్రవైఖరిని అనుసరిస్తున్నదని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

తన డాలర్ పరిస్థితి చక్కబరచటంకోసం బ్రిటన్‌నుంచి దిగుమతులను తగ్గించుకోవలసినదిగా బ్రిటిష్ ప్రభుత్వం ఆస్ట్రేలియన్, న్యూజీలెండ్ ప్రభుత్వాలను కోరినట్లు తెలుస్తున్నది.

బ్రిటన్, అమెరికాలమధ్య సాగుతున్న ఆర్థిక సంభాషణలు విఫలమైపోయే పక్షంలో ఆస్ట్రేలియాలోని స్టర్లింగ్ నిల్వలను బ్రిటన్ స్తంభింపజేయక తప్పనిపరిస్థితి ఏర్పడవచ్చుననీ, ఆ పరిస్థితిలో ఆస్ట్రేలియా తన మనుగడకు ఎగుమతులపైనే ఆధారపడవలసి వసుందనీ ఆస్ట్రేలియన్ ప్రధాని మిస్టర్ జోసెఫ్ బి. చీప్లీ నేడు అన్నారు.

తమ దిగుమతులను తగ్గించుకొనడంలో సహకరించ వలసినదిగా వేర్వేరు రాష్ట్రాల ప్రధానులకు మిస్టర్ చీప్లీ విజ్ఞాపన చేశారు.

ఇదే విధంగా న్యూజీలెండ్ ప్రధాని మిస్టర్ పీటర్ ఫ్రేజర్ కూడా ఒక వినతిని ప్రకటించారు.

# "మన ఆర్థిక సంపదను శత్రువుకు చిక్కనీయవద్దు": ఇండొనీసియన్ సర్వసేనాని జనరల్ సుదిర్మన్ ఆదేశం

జకేవియా, ఆగస్టు 18—

జూలై 19 వ తేదీని డచ్‌వారు ఇండొనీసియాలో ప్రారంభించిన "పోలీస్‌చర్యల"ను రిపబ్లికన్ సైన్యం ప్రతిఘటించ నారంభించి ఒకనెలగడచినసందర్భాన ఇండొనీసియన్ రిపబ్లికన్ సేనాని జనరల్ సుదిర్మన్ నేడు ఒక ఉత్తరువు చేస్తూ రిపబ్లిక్ ఆర్థికసంపదలు శత్రువుకైవశం కాకుండా చాంమట్టుకు వారించగలిగామనీ, ఇకముందుకూడా శత్రు ప్రయత్నాలను విఫలంచేస్తునే వుండగలమనీ అన్నాడు.

నెలరోజుల ప్రతిఘటనలోను అపూర్వ ధైర్యసాహసాలను ప్రదర్శించిన రిపబ్లికన్ సైనికులను ప్రశంసించాడు. కొంతమందికి పతకాలు బహూకరించాడు.

డచ్ సైనికులేమి, విమానాలేమి నేడు 24 సంవత్సరాలలో యుద్ధవిరమణ ఒడంబడికను ఉల్లంఘించారని నేటిరాత్రి వెలువడిన రిపబ్లికన్ సైనిక ప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

మధ్యజావాలోని రోడ్డుమార్గాలపై నేడు అధికంగా సైనిక సంచలనం జరిగిందనీ, ఇక్కడనే ఇండొనీసియనులు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారనీ నేటి డచ్ సైనిక ప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

యుద్ధవిరమణ ఆదేశానంతరం నెదర్లెండ్స్ సైనికులు ఇప్పటికి 52 మంది సహతులైనారనీ, 142 మంది గాయపడ్డారనీ, ఒకని జాడ కనిపించడం లేదనీ ఈ ప్రకటన తెలుపుతున్నది.

మధ్య జావాలోని సాలాటిగా దగ్గర, బోజన్‌జోర్‌కు పశ్చిమంగా డచ్ స్థానాలపై ఇండొనీసియన్ సైనికులు ముట్టడులు జరిపారని కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

### అంతర్జాతీయ సైనికదళానికి వినతి

ఇండొనీసియన్ ట్రేడ్ యూనియనుల కేంద్ర సంస్థ ప్రపంచ ట్రేడ్‌యూనియన్‌ల ఫెడరేషన్‌కు ఒక విజ్ఞప్తి పంపిస్తూ ఇండొనీసియాలో యుద్ధవిరమణ పర్యవేక్షణకు ఒక అంతర్జాతీయ సైనిక దళాన్ని పంపవలసిందని కోరింది.

ఇండొనీసియన్ రెడ్‌క్రాస్ సంఘం అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘానికి విజ్ఞప్తిచేస్తూ మందులు, ప్రాథమిక సింగపూర్‌నుంచి ఎప్పుడు అందజేయబడగలవో తెలుపమని కోరింది.

కరాచీలో పదిరోజులుగా దిగబడిపోయిన డచ్ విమానం 34 గురు ప్రయాణీకులతో నేడు తిరిగి హేగ్‌కు వెళ్లిపోయింది.

### అంతర్జాతీయ పంచాయతీకి 'న్యూయార్క్ టైమ్సు' సూచన

న్యూయార్క్, ఆగస్టు 19—

డచ్ ఇండొనీసియా వివాద పరిష్కారానికి భద్రతా సంఘసభ ఒక అంతర్జాతీయ పంచాయతీ లేక మధ్యవర్తి సంఘాన్ని త్వరలో పంపవలెనని నేడు సూచించింది.

ఒకయేడు వివాదం ఉభయపక్షాలమధ్య రాయబారాలు పునఃప్రారంభమయ్యే అవకాశం కూడా లేదన్నది.

# మాస్కో నగరంలో విజయలక్ష్మీ పండిట్

## మహానుకొల్లాంతాయ్‌తో ఇష్టాగోష్ఠి

మాస్కో, ఆగస్టు 20—

చాలాసంవత్సరాలు స్వీడన్‌లో రష్యా రాయబారిణిగా పనిచేసి, ప్రస్తుతం ఉద్యోగంనుంచి విరమించి మాస్కోలో నివసిస్తున్న మదామ్ కొల్లాంతాయ్‌తో మాస్కోలోని ఇండియా రాయబారిణి శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ నేడు సంభాషించింది.

నేడు మాస్కోలోని స్వీడిష్‌రాయబారి జనరల్ కార్యాలయంలో శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ గౌరవార్థం చేసిన విందులో వీరిద్దరి ఇష్టాగోష్ఠి సమావేశం జరిగింది. వీరిద్దరు తమ మాతృదేశాలలో మహిళా ఉద్యమాలలో ప్రముఖ పాత్రవహించి, అసమానకీర్తి గడించినవారే. వీరిద్దరు విదేశాలలో తమ ప్రాతినిధ్యం వహించినవారే. అందుచేత ఇష్టాగోష్ఠి జరిపారు.

శ్రీమతి విజయలక్ష్మీ రచించిన పుస్తకాలలోంచి మదామ్ కొల్లాంతాయ్ చదివింది. ఆమెను గురించిన ఏ చిన్న వ్యాసమైనా వదలిపెట్టదు.

# క్లేటన్-క్రిప్స్ సమావేశం

## జెనీవా సంభాషణల పరిణామంపై చర్చకోసం

లండన్, ఆగస్టు 19—

జెనీవా, పారిస్‌లలో అతిముఖ్యమైన ఆర్థిక సంభాషణలు సాగిస్తున్న అమెరికన్ ఆర్థిక ఉపమంత్రి మిస్టర్ విలియంక్లేటన్ రేపు లండన్ వచ్చి బ్రిటిష్‌వాణిజ్య మంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌తో విందు ఆరగిస్తాడని ఒక అధికారవర్గంద్వారా తెలుస్తున్నది.

మిస్టర్ క్లేటన్ పారిస్‌నుంచి లండన్‌కు రేపు ఉదయం విమానంలో బయలుదేరి వెళుతున్నాడు.

మిస్టర్ క్లేటన్ బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీని కలుసుకొనేదీ లేనిదీ ఇంకా నిశ్చయం కాలేదు. బ్రిటిష్ కోశాంగమంత్రి మిస్టర్ డాల్టన్‌ను కలుసుకొనే ఏర్పాట్లుకూడా ఏమీ జరగలేదట.

ఈ విషయాన్ని బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ బెవిన్ నేటి మధ్యాహ్నం ప్రకటించి లండన్ నుంచి సెలవుమీద వెళ్లిపోయాడు.

జెనీవాలో జరుగుతున్న అంతర్జాతీయ వాణిజ్య సంభాషణలలో ఏర్పడిన విషమపరిస్థితిని గురించి క్రిప్స్, క్లేటన్‌లు సంభాషింపవచ్చుననీ, సంభాషణలు ఇతర సమస్యలపైన కూడా సాగవచ్చుననీ అనుకుంటున్నారు.

జెనీవా సంభాషణలలో కూడా ప్రతిష్టంభన డాలర్ కొరవ, అమెరికా ఋణం ఒడంబడికలోని స్టర్లింగ్ మార్పు మొదలైన సమస్యలనుంచే ఏర్పడుతున్నదట.

# ఆసఫాలీ దంపతులు

## లండన్‌లో స్వాగతసన్నాహాలు

లండన్, ఆగస్టు 20—

అమెరికాలోని ఇండియా రాయబారి మిస్టర్ ఆసఫాలీ లండన్‌కు వస్తున్నారని, ఆయన సతీమణి శ్రీమతి అరుణాఆసఫాలీ ... లండన్ రాగలరని ఇక్కడి ఇండియా హైకమిషనర్ కార్యాలయంలో తెలిసింది.

లండన్‌లోని భారతీయులు ఆసఫాలీ దంపతులకు స్వాగత మివ్వడానికై సన్నాహాలు చేస్తున్నారు.

అందుచేత ఇండియా రాయబారిణికి ... మదామ్ కొల్లాంతాయ్ ఆతురత చూపుతున్నది.

ఈ విందు చాలాసేపు జరిగింది.

# బర్మా మంత్రివర్గంలో మార్పులు సంభవం

## ఆంగ్‌శాన్ సతి ఆరోగ్యశాఖామంత్రిగా నియమించబడవచ్చునట

రంగూన్, ఆగస్టు 19—

కీర్తిశేషులైన జనరల్ ఆంగ్‌శాన్ భార్య డాకిన్ క్యీ ప్రస్తుత బర్మా మంత్రివర్గంలో ప్రజారోగ్య శాఖామంత్రిగా నియమించ బడవచ్చునని నేడు ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఆంగ్‌శాన్ సతి బర్మారాజ్యాంగ పరిషత్తు సభ్యురాలుగా ఆగస్టు 9 వ తేదీని ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది.

థాకిన్ నూ మంత్రి వర్గంలో మరికొన్ని మార్పులు జరగవచ్చునని కూడా తెలుస్తున్నది. మంత్రివర్గ సభ్యులమధ్య తీవ్రమైన అభిప్రాయ భేదాలు కలిగాయని, ఇప్పుడో ఇకముందో ప్రతిష్టంభన ఏర్పడడానికి సిద్ధంగా వున్నదని ప్రకటించబడుతున్న వార్తలు కార్యస్థానంలో బయలుదేరుతున్న ప్రచారం తప్ప వాటిలో సత్యమేమీ లేదని ఈ వర్గాలవారు ఖండిస్తున్నారు.

ప్రస్తుతం థాకిన్‌నూ ప్రధానిగా పనిచేస్తున్న బర్మా మంత్రివర్గంలో మొత్తం 14 మంది మంత్రులున్నారు. ఈ నూతన మంత్రివర్గం ఆగస్టు 1 వ తేదీని అధికారంలోనికి వచ్చింది.

### ఆర్థికమంత్రిపై హత్యాప్రయత్నం

నేడు కార్యాలయసమయంలో బర్మా ఆర్థిక మంత్రి యు టిన్ టట్ నివాసంపై ఒకవ్యక్తి సాయుధుడై వచ్చి తుపాకితో దాడిచేశాడు కాని, ఆర్థిక మంత్రి దైవికంగా మృత్యుముఖంనుంచి తప్పించుకొన్నాడు.

సాయుధ రక్షకభటులు వచ్చేలోపుగా ఆగంతుకవ్యక్తి పారిపోయాడు. ఇది బహుశా ఆర్థికమంత్రిని హత్యగావించడానికి జరిగిన ప్రయత్నమే అని నేడు అధికారరీత్యా ప్రకటించబడింది. ప్రస్తుతం, ఆర్థికమంత్రిగా వున్న యు టిన్‌టట్ మొన్నమొన్నటివరకు లండన్‌లో బర్మా తరఫున హైకమిషనర్‌గా పనిచేశాడు.

గతమాసంలో బర్మా మంత్రులు హత్యగావింపబడినపిమ్మట రంగూన్‌లో తరచు సాయుధ సంఘర్షణలు జరుగుతూనేవున్నవి. ఈ నూతనహత్యాప్రయత్నం వాటిలో ఒకటి.

ఇట్టి సంఘర్షణలే ప్రఖ్యాతమైన స్వర్ణదేవాలయం ష్వే డాగన్ చుట్టుపట్లనున్న ప్రభుత్వపక్షమైన ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి ప్రధాన కార్యాలయంవద్ద, బర్మా మంత్రుల గృహాలవద్ద కూడా జరిగాయి.

ఈ విధంగా కొట్టి పారిపోతున్నవారెవరో ఇంతవరకు ఎట్టి ఆచోకి తెలియటంలేదని. అయితే ఈ సంఘర్షణలలో ఎవరూ మరణించడంగాని, గాయపడడంగాని జరగలేదని పోలీసువారు చెబుతున్నారు.

మంత్రులందరు ఒక "అజ్ఞాతస్థానాని"కి వెళ్ళి నివసించాలని ప్రయత్నిస్తున్నారని పత్రికలలో ప్రకటింపబడుతున్న వార్తలపై అధికారరీత్యా ఎట్టివ్యాఖ్యానం చెయ్యబడలేదు.

నిన్నరాత్రి బర్మాపోలీసు, మిలిటరీ అధికారులు కీర్తిశేషుడైన యు ఆంగ్ శాన్ నాయకత్వం క్రింద యుద్ధకాలంలో పనిచేసిన జపానీస్ ప్రతిఘటన సైన్యానికి చెందిన సుమారు 200 మంది సభ్యులను అరెస్టు చేశారు.

ఇతర జిల్లాలలోను, రంగూన్ పరిసర ప్రాంతాలలోనుకూడా పోలీసులు సోదాలు చేసి, ... గావించారని బర్మాపత్రికలు ప్రకటించాయి.

### ఆరకాన్‌లో తిరిగి కల్లోలాలు

ఇండియా సరిహద్దు వైపునవున్న బర్మాలోని ఆరకాన్ డివిజన్‌లో తిరిగి కల్లోలాలు ప్రారంభమైనాయని నేడు బర్మా పత్రికలు ప్రకటించాయి.

ఆరకాన్ ప్రత్యేక స్వతంత్ర రాజ్యమేర్పడడానికి అక్కడ కొన్ని మాసాలుగా ఉద్యమం జరుగుతున్నది.

### క్రిప్స్ బర్మా ప్రయాణం విరమణ

లండన్, ...

బ్రిటిష్ వాణిజ్యశాఖామంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్స్ తమ బర్మా ప్రయాణం మానుకొన్నారనీ, ... వచ్చిందని నేటి రాత్రి ఇక్కడ అధికారపూర్వకంగా ప్రకటించబడింది.

సర్ స్టాఫర్డ్ క్రిప్స్ బర్మాకు రావలసివుండగా ఆయనకు బదులుగా బర్మామంత్రి ... వెళ్లను బర్మాకు రావలసిందని ఇప్పుడు బర్మా ప్రభుత్వం ఆహ్వానించింది. లార్డ్ ... ఆగస్టు మాసాంతంలో రంగూన్‌కు రానున్నారు.

# "సమైక్యతను అలవరుచుకోండి"

## స్వాతంత్ర్య దినోత్సవంలో పాటియాలా మహారాజా ఉద్బోధ

పాటియాలా, ఆగస్టు 18—

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ ఇకనుంచి స్వతంత్రపౌరులుగా భారతీయులు సగర్వంగా వ్యవహరించగలరని పాటియాలా మహారాజు అన్నారు.

ఈ రోజు కోసమై చిరకాలంగా మనం కలలు కంటున్నామని, ఇక స్వాతంత్ర్యం సిద్ధించినదికనుక సమైక్యతతో తమ భావిని లభింపజేయడాన్ని ప్రజలు అలవరుచుకోవాలని కూడా పాటియాలా మహారాజు అన్నారు.

ఇండియన్‌యూనియన్‌తో పాటియాలా సమైక్యతకు చిహ్నంగా పాటియాలా సంస్థానపతాకకూడా జాతీయపతాకతోచేరి వుండగలదని ఈ సందర్భంలో పాటియాలా మహారాజా ప్రకటించారు.

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో సంస్థానంలోని రాజకీయఖైదీలు, విచారణలోనున్న ఖైదీలు విడుదలచేయబడినారు.

# "డాన్" పత్రిక

కరాచీ, ఆగస్టు 18—

"సింధు అబ్జర్వర్" దినపత్రికను, "డాన్" పత్రికను సింధు అబ్జర్వర్ ముద్రాశాలలో ఉదయమే ప్రకటించడానికి సౌకర్యం లేనందున, సొంత ముద్రణాలయ సౌకర్యం కలిగేవరకూ "డాన్" పత్రిక తాత్కాలికంగా సాయంకాలం పత్రికగా మార్చబడినట్లు నేడు ఆ పత్రిక నిర్వాహకులు ప్రకటించారు.

కళ్లద్దాల వ్యాపారస్థులకు అపూర్వావకాశం



[illegible]

గాంధీ అప్టికల్స్, 301, ... బొంబాయి 2

## లంకలో వరదల బీభత్సం

ప్రజల హృదయవిదారక గాథలు

కొలంబో, ఆగస్టు 18—

లంకలోని కెలానీనది విస్తారమైన వరదలకు ఆకస్మాత్తుగా వేలకొలది ప్రజలు గుడిసెలు ఇళ్లు గ్రామసీమలనుంచి హృదయవిదారకమైన వార్తలు వస్తున్నవి. మూడురోజులనుంచి తంతి, తపాలా వార్తా సౌకర్యాలు, రహదారులు ఆగిపోయాయి.

3 రోజులుగా విచ్ఛేదితమైన తంతి సౌకర్యం నేడు కొన్నిచోట్ల మరల నెలకొల్పబడటంతో గ్రామాలలోని కొలంబో వార్తాపత్రికల విలేకరులు వరదల వార్తలను పంపడానికి ప్రయత్నిస్తున్నారు. వరదలవల్ల దెబ్బతిన్న ప్రదేశాలనుంచి గ్రామంనుంచి వచ్చేదంతా ఒకేగాథ:— "పరుగెత్తే వరదలకు భయపడి ... పిల్లలు అదృశ్యమైపోయారు. ప్రాణాలు దక్కించుకోవడానికి కొందరు ఇంటి కప్పులు ఎక్కారు. కొందరు చెట్లెక్కారు. కొందరు పశువులతో పాటు కొట్టుకొనిపోయారు" అనే.

ఒక గ్రామంలో 60 మంది తలదాచుకొన్న ఇల్లు వరదలపాలై కూలిపోవడంతో 21 మంది మరణించారు. తక్కినవారు నదీప్రవాహంలో కొట్టుకొని పోయి, అతి ప్రయాసతో చెట్లెక్కి ప్రాణాలు దక్కించుకొన్నారు.

ప్రాణనష్టం, ఆస్తినష్టం విశేషంగా వుండగలదని అనుకొంటున్నారు. కాని, ప్రస్తుతం నిశ్చితంగా అంచనా వేయలేకున్నారు. రెండు మూడు వారాల తర్వాత సరైన అంచనా వేయటం సాధ్యపడును.

కెలానీనది వరదలు గంటకు ఒక అంగుళం ప్రకారం ఇంతవరకు 10 అడుగుల 8½ అంగుళాలు తగ్గినందున కొలంబోకు అపాయంలేదని కొలంబో ప్రకటింపబడింది.

కెలానీనది వరదలమూలంగా కొలంబోకు ... రైలుమార్గం తెగిపోయినందున ... విమానాలు రైలు ... చేరుస్తున్నవి.

కొలంబోనుంచి వెళ్లే అన్ని రైలుమార్గాలు, జలమయం అయినవి. కొలంబో శివార్ల ప్రదేశాలనుంచి దాదాపు 20 వేలమంది ... సురక్షిత ప్రదేశాలకు చేరుకున్నారు.

## తిరువాన్కూరులో కుంభవృష్టి

విపరీతంగా పంటల నష్టం

త్రివేండ్రం, ఆగస్టు 18—

తిరువాన్కూరు సంస్థాన మంతటా ఆకాలంగా ... కుంభవృష్టి కురుస్తున్నది. తీవ్రమైన వరదల మూలంగా తిరువాన్కూరు ... ఆపారమైన నష్టం కలిగింది.

... విపరీతమైన నష్టం కలగడంవల్ల ... ఆహారపదార్థాల ... 

## బర్మాలో ఐరావతి వరదలు

వేలకొలది ప్రజల సంక్షోభ

రంగూన్, ఆగస్టు 20—

బర్మాలోని ఐరావతీనది పొంగి ... ప్రవహించడంవల్ల వేలకొలది ప్రజలు నిరాశ్రయులైనారు.

## శ్రీ హరికృష్ణ మెహతాకు ... ముస్లిముల జోహారులు

..., ఆగస్టు 19—

... శ్రీ హరికృష్ణ మెహతా ... 

శ్రీ మెహతా ... 

... శ్రీ మెహతాకు ... 

## బీహారులో 2,500 ఖైదీల విడుదల

పాట్నా, ఆగస్టు 19—

స్వాతంత్ర్య దినోత్సవం నాడు బీహారులో 2,500 మంది ఖైదీల విడుదల జరిగినట్లు తెలుస్తున్నది.

మొత్తం రాష్ట్రంలో 15,000 మంది ఖైదీలు వున్నారట.

## కరాచీకి అమెరికా గోధుమ

కరాచీ, ఆగస్టు 18—

3000 టన్నుల అమెరికా గోధుమ నేడు కరాచీ చేరింది. కాశ్మీర్ మొదలైన ప్రదేశాలకు పంపబడుతుంది.

కలకత్తా, ఆగస్టు 18—

కలకత్తా పరిస్థితి కొంత ... ఆగస్టు 20-21 రాత్రినుంచి కర్ఫ్యూ తొలగించాలని బెంగాల్ ప్రభుత్వం ఆజ్ఞాపించింది.

# బెంగాల్, పంజాబ్ రాష్ట్రాల విభజన

## అన్నివైపులనుంచు, అన్నివర్గాలచే రాడ్‌క్లిఫ్ తీర్పుపై తీవ్రవిమర్శలు

సిమ్లా, ఆగస్టు 19—

సిమ్లాలోని శిక్కులు నిన్నసాయంకాలం సమావేశమై సరిహద్దు నిర్ణాయకసంఘం తీర్పుపట్ల తమ అసమ్మతిని సూచిస్తూ ఒక తీర్మానం చేశారు. ఆ తీర్మానంలో ఇలా వున్నది: "ఈ తీర్పుమూలంగా శిక్కులు అతిపవిత్రమైన దేవాలయాలను, కొన్ని నివాసస్థలాలను, కోల్పోతున్నారు. వారి ఐక్యతకే భంగపాటు వాటిల్లింది. ఈ సరిహద్దు చీనాబ్‌వరకు విస్తరింపజేసి, శిక్కుల మాతృభూమి పాకిస్థాన్‌నుంచి సముద్ధరించేవరకు శిక్కులు విశ్రాంతిగా వుండరు."

తూర్పు పంజాబ్‌లోని ముస్లిము పోలీసుల స్థానే త్వరలో మహమ్మదీయేతరులను నియమించవలసిందని తూర్పు పంజాబ్ ప్రభుత్వాన్ని కోరుతూ సభవారు మరొక తీర్మానంచేశారు.

### "పంజాబ్‌కు ఘాత"

సింధు ప్రధాని విమర్శ

కరాచీ, ఆగస్టు 19—

సింధు ప్రధాని మిస్టర్ ఎం. ఎ. ఖుహ్రో సరిహద్దుల నిర్ణాయకసంఘంవారి తీర్పును విమర్శిస్తూ ఇలా అన్నారు: "ఈ తీర్పుమూలంగా పంజాబ్‌లో పరిస్థితి అల్లకల్లోలంగానే వుండిపోగలదు. ఈ పరిస్థితిని నివారించడానికి కాంగ్రెస్, ముస్లింలీగ్ ఏదో ఒక మార్గాన్ని అన్వేషించక తప్పదు. వారిలా చేయకపోతే, ఈ సమస్యా పరిష్కారానికై మిత్రరాజ్యసమితికి విజ్ఞప్తిచేయవలసి వుంటుంది."

పీర్ ఇలాహీబక్ష్ (విద్యామంత్రి) ఈ తీర్పును విమర్శిస్తూ, పాకిస్థాన్ ప్రజలను బ్రిటిష్‌వారు మోసగించారని అన్నారు.

### చిటగాంగ్‌కొండ ప్రాంతాల విషయంలో రాడ్‌క్లిఫ్ తీర్పు

క్రమవిరుద్ధమని రాజ్యాంగ నిపుణుల అభిప్రాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 19—

బెంగాల్ సరిహద్దుల నిర్ణాయకసంఘంవారు చిటగాంగ్ కొండప్రాంతాన్ని అంతటినీ తూర్పు బెంగాల్‌లో చేర్చాలని తీర్పుచెప్పినందున, ఇక్కడి భారతప్రభుత్వానికి చెందిన ఉన్నతాధికారి వర్గాలలో అలజడి బయలుదేరినట్లు తెలుస్తున్నది.

ఈ విషయమై భారతప్రభుత్వంవారు రాజ్యాంగ నిపుణులతో సంప్రదించారు. సరిహద్దు నిర్ణాయక సంఘసభ్యులలో ... సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్ సంపూర్ణంగా ... జూన్ 30 వ తేదీన సరిహద్దు నిర్ణాయక సంఘాల రెండింటి నియామకాన్ని గురించి గవర్నర్-జనరల్ ఒక ప్రకటనచేస్తూ నిర్ణాయకసంఘం నిర్ణయించవలసిన అంశాలను అందులో పొందుపరిచారు. ఇప్పుడు సిరిల్ రాడ్‌క్లిఫ్ ఆ అంశాలకు పైగాపోయినట్లు ... రాజ్యాంగనిపుణుల అభిప్రాయం.

బెంగాల్ సరిహద్దు నిర్ణాయకసంఘం వారికి నిర్ణయం ... చిటగాంగ్ కొండప్రాంతాలను ... అధికారం లేదని రాజ్యాంగనిపుణులు ... ఈ చిటగాంగ్ కొండప్రాంతాలు ... బెంగాల్ ... రాష్ట్రం ... తూర్పు బెంగాల్‌లో చేర్చాలని సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్ నిర్ణయించడం క్రమవిరుద్ధమని రాజ్యాంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భారత ప్రభుత్వం ఈ విషయంలో రాజ్యాంగ నిపుణులు తెలియజేసిన అభిప్రాయాలనుగురించి ... ఆలోచించిన తర్వాత ఒక ప్రకటన చేస్తారని తెలుస్తున్నది.

### పశ్చిమ పంజాబ్ మంత్రి అసంతృప్తి

లాహోర్, ఆగస్టు 19—

సర్దార్ షౌకత్ హయత్ ఖాన్ (పశ్చిమ పంజాబ్ రెవిన్యూశాఖామంత్రి) సరిహద్దు నిర్ణాయకసంఘం తీర్పును గురించి విమర్శిస్తూ ఇలా అన్నారు. "... న్యాయవిరుద్ధంగా ... వున్నది. ... పశ్చిమ పంజాబ్ ... మాకు ... పరిస్థితి ఏర్పడగలదు."

### అమృతసర్‌లో శిక్కు ప్రతినిధిసంఘ సభ

అమృతసర్, ఆగస్టు 19—

శిక్కు ప్రతినిధి సంఘసభ ఆగస్టు 21 వ తేదీన అమృతసర్‌లో జరుగుతుందని, అప్పుడు సభవారు సరిహద్దు నిర్ణయసంఘం తీర్పుఫలితంగా ఏర్పడిన పరిస్థితినిగురించి, ప్రస్తుత రాజకీయపరిస్థితినిగురించి చర్చిస్తారని మాస్టర్ తారాసింగ్ ప్రకటించారు.

సరిహద్దు నిర్ణాయకసంఘంవారి తీర్పు చాలా నిరాశజనకంగా వున్నదని, దానివల్ల శిక్కులకు ఎంతో హానికలుగుతున్నదని మాస్టర్ తారాసింగ్ అన్నారు.

### బెంగాల్ రాష్ట్రాలలో మిశ్రమ మంత్రివర్గాలు

నిర్మాణం అత్యావశ్యకమని తూర్పు పాకిస్థాన్ మంత్రి ప్రకటన

ఢాకా, ఆగస్టు 18—

తూర్పు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో కాంగ్రెసు-లీగ్ మిశ్రమ మంత్రివర్గాలు సంఘటింపబడడం అత్యావశ్యకమని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి ఇంటర్వ్యూ చేయగా తూర్పు బెంగాల్‌మంత్రి మిస్టర్ నూరుల్ అమీన్ అన్నారు.

తూర్పు, పశ్చిమ బెంగాల్‌రాష్ట్రాలలో మిశ్రమ మంత్రివర్గాల నిర్మాణం విషయమై అప్పుడే పశ్చిమ బెంగాల్‌ప్రధాని డాక్టర్ ప్రఫుల్లఘోష్‌తోను, తూర్పు బెంగాల్ కాంగ్రెసు లెజిస్లేటివ్ పార్టీ నాయకుడు శ్రీ కిరణశంకరరాయ్‌తోను సమాలోచనలు ప్రారంభమైనవని, అయితే ఈ సమాలోచనలు ఇంకా ప్రారంభదశలోనేవున్నవని కూడా మిస్టర్ అమీన్ అన్నారు.

"ఇండియన్ యూనియన్‌లోను, పాకిస్థాన్‌లోను గల అన్నిరాష్ట్రాలలోను ఇదేవిధంగా కాంగ్రెసు-లీగ్ మిశ్రమ మంత్రివర్గాలు ఏర్పడవలెనని మీ అభిప్రాయమా?" అని ప్రశ్నించగా మిస్టర్ అమీన్ ఇలా సమాధానమిచ్చారు:—

ఇతర రాష్ట్రాల విషయం మాకేమీ పట్టలేదు. మాకు ముఖ్యమల్లా తూర్పు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల విషయమే. ఈ రెంటిలోను ఏరాష్ట్రంలో ఏమాత్రమూల ఏమిజరిగినా దానికి ప్రతిగా రెండవ రాష్ట్రంలో సంఘటనలు జరిగి తీరగలవు. అందుచేత మేము ఇంతగా మిశ్రమ మంత్రివర్గాల నిర్మాణం విషయమై ఆలోచిస్తున్నాము."

### ఇండియా, పాకిస్థాన్ వార్తాచిత్రాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 20—

"మార్చ్ ఆఫ్ టైమ్" చలనచిత్ర సంస్థవారు త్వరలో ఇండియాకు ప్రత్యేకంగా ఒక ఫోటోగ్రాఫర్‌ను పంపిస్తారు. రెండు డొమినియనులను గురించిన వార్తాచిత్రాల్ని తీయిస్తారు.

ఈ ఫోటోగ్రాఫర్ పేరు పీటర్ హాప్కిన్సన్. యుద్ధకాలంలో ప్రపంచమంతటా సంచరించినవాడు.

సోవియట్ యూనియన్‌లో ... ఈ చిత్రాలు ... "ఎవరికి ..."

... ఇండియాకు ...

### మద్రాసు ప్రభుత్వోద్యోగులలో అవినీతి

1946 నివేదికలోని అంశాలు

మద్రాసు, ఆగస్టు 18—

మద్రాసు ప్రభుత్వం ఈ క్రింది ప్రకటన చేసింది. 1946 లో మద్రాసురాష్ట్రంలో వివిధ శాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వోద్యోగులు 70 మంది అవినీతి వ్యాపారాలుచేసి, వారిపై కేసులు పెట్టబడినవి. ఆ సంవత్సరాంతానికి వారిలో 17 మంది విషయంలో కేసులు ... ఆ 17 మందిలో ... 53 మంది ...

ఇలా శిక్షింపబడినవారిలో 34 మంది పోలీసుశాఖవారు ...

### మద్రాసు అసెంబ్లీ

సెప్టెంబరు 15 వ తేదీన సమావేశం కాగలదని ప్రకటన

మద్రాసు, ఆగస్టు 20—

సెప్టెంబరు 15 వ తేదీ మధ్యాహ్నం 11 గంటలకు మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశం ప్రారంభం కాగలదని మద్రాసు గవర్నరు ప్రకటించినట్లుగా నేడు అధికారప్రకటన వెలువడింది.

సెప్టెంబరు 16 వ తేదీన సాయంత్రం 3 గంటలకు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశం ప్రారంభం కాగలదనికూడా యీ ప్రకటనలో వివరించబడింది.

### పాట్నాలోని ప్రభుత్వోద్యోగులచే దేశభక్తిప్రమాణ స్వీకరణ

పాట్నా, ఆగస్టు 19—

పాట్నాలోని అందరు ప్రభుత్వోద్యోగులు నేడు కొత్తగా దేశభక్తి ప్రమాణ స్వీకారం చేశారు.

### పాకిస్థాన్‌కు శుభసందేశాలు

కరాచీ, ఆగస్టు 18—

పాకిస్థాన్ ప్రభుత్వానికి ఆఫ్ఘనిస్థాన్, ఈజిప్టు, ఇరాక్, ఇరాన్, బర్మా, సయామ్ ప్రభుత్వాలు శుభసందేశాలు పంపించాయి.

ఆసిఫియా ప్రభువు ... హైదరాబాదు నిజాం పంపిన శుభసందేశానికి జిన్నా యీ క్రిందివిధంగా సమాధానమిచ్చారు:

"ప్రతి ముసల్మానుకు ఆసిఫియాపై అనురాగమున్నది. అతి పురాతనరాజ్యమైన మీ ఆసిఫియా శుభసందేశాన్ని స్వీకరించడానికి పాకిస్థాన్ గర్వపడుతున్నది."

శుభసందేశాలు అందినట్లు లియాకత్ ఆలీఖాన్ సమాధానమిస్తున్నారు. సందేశాలకు అభినందనలను జిన్నా పంపుతున్నారు.

జాంజిబార్ సుల్తాన్‌కూడా పాకిస్థాన్‌కు సందేశం పంపగా, జిన్నా అభినందనలు పంపారు.

కాలట్‌ఖాన్ పంపిన సందేశానికి జిన్నా యీ విధంగా సమాధానం పంపించారు:

"మీరు పంపిన శుభసందేశం పాకిస్థాన్‌తో మైత్రి కలిగివుండగలమనే మీవాగ్దానం నన్ను ఆనంద పరవశుణ్ణిచేశాయి. మీవాగ్దానం నాకు అమూల్యమైనది."

కాశ్మీరు మహారాజా, భావల్‌పూర్ నవాబులు పంపిన శుభసందేశాలకుకూడా ఖాయిదే ఆజామ్ జిన్నా తన అభినందనలు పంపించారు."

### పాకిస్థాన్‌కు ఆగాఖాన్ ఆశీస్సులు

లండన్, ఆగస్టు 19—

ఎనిమిదికోట్లమంది ఇస్మైలీ ముస్లిములకు మతగురువు ఆగాఖాన్ నేడు మొట్టమొదటిసారి పాకిస్థాన్‌కు ఆశీర్వాదాలు పంపించారు.

లండన్‌లోని ముస్లింలీగ్ గౌరవ కార్యదర్శికి తను బసచేసిన స్విస్ హోటలునుంచి ఆగాఖాన్ ఈ క్రిందివిధంగా ఆశీస్సులు పంపించారు:

"ప్రపంచంలోకెల్లా అమోఘ ముస్లింరాజ్యాన్ని తను వాక్చాతుర్యంచే సాధించిన గవర్నర్ జనరల్ జిన్నా, ఆయన 'అత్యున్నత కృషికి నా అభినందనలు. పాకిస్థాన్ స్థాపన జరిగింది. కాని, మనం నిర్వహించవలసిన విధి ఇప్పుడే ప్రారంభమైంది.

"ప్రపంచంలో తిమురు గిరి రెండు శతాబ్దాలలో జరిగిన దుర్ఘటనలకు ముస్లిములు ... ఈ నాటికి అదృష్టం పట్టింది. ఇప్పుడు ముస్లిములు అసంతృప్తిగా వుండరాదు, నిరాశతో వుండడంలోగాని న్యాయం లేదు.

"మనం త్రికరణశుద్ధిగా, ఇస్లాం మతంలోను, భగవంతునిలోను విశ్వాసం కలిగి పాకిస్థాన్ అభివృద్ధికి సౌభాగ్యానికి కృషిచెయ్యాలి. ఇప్పటికి హిందూస్థాన్‌లో దురదృష్టవంతులై వున్న ముస్లిములకు సహాయపడాలి.

"గత వైభవాలను స్మరించుకొని ఆవేశాలకు లోనుకాకుండా, ఈ మధ్యనే జరిగిన అనర్థాలను తలచుకొని విచారపడకుండా, 'ఉత్తమ ప్రపంచ సృష్టికై కృషిచేయాలి"

### జిన్నాతో లియాకత్ ఆలీ సమాలోచన

కరాచీ, ఆగస్టు 19—

పాకిస్థాన్ డొమినియన్ ప్రధానమంత్రి లియాకత్ ఆలీఖాన్ గవర్నర్ జనరల్ జిన్నాతో నేడు గవర్నమెంటు హౌస్‌లో 80 నిమిషాలసేపు సమాలోచించారు.

పంజాబులో మతకలహాల పరిస్థితిని గురించి, ఈ మధ్య ఇండియా ప్రధానమంత్రి పండిట్ నెహ్రూతో సంభాషించిన విషయాలను గురించి లియాకత్ ఆలీఖాన్ జిన్నాతో సంభాషించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

### స్విస్ ప్రజలకు జిన్నా అభినందన

లండన్, ఆగస్టు 20—

గవర్నర్ జనరల్ జిన్నా స్విట్జర్లాండు ప్రజలు పాకిస్థాన్‌కు పంపిన శుభసందేశానికి తన అభినందనలు పంపించారు.

### కరాచీకి విశేషంగా ప్రజల ఆగమనం

కరాచీ, ఆగస్టు 19—

... లక్షల జనాభా గల కరాచీ నగరానికి గత కొలదివారాలలో ఇంచుమించు 20,000 మంది ప్రజలు అదనంగా వచ్చారు.

... కరాచీలోనివున్న 70 ఏళ్ల ముసలాయన యిలా అన్నారు:

"ఇంతకన్నా కాలంలో ఇండియాలో ఎటునుంచి ఇంతమంది కరాచీకి ఎన్నడూ రాలేదు."

సింధుకు, ఇప్పుడు పాకిస్థాన్‌కు రాజధాని నగరం కరాచీ. వాతావరణంలో ఇంతకుముందు కంటే ఎక్కువ ... ప్రారంభమైంది.

... ఈ అవకాశం వుపయోగించి, ... మొదలు ... సంపాదిస్తున్నారు. ధరలు సుమారు 50 వంతులు పెరిగిపోయాయి.

... జరగటం పెద్ద సమస్యగా వుంది.

### పాకిస్థానులో కెనడా ప్రతినిధి నియామకం

ఒట్టావా, ఆగస్టు 19—

బొంబాయిలో కెనడా ప్రభుత్వ ట్రేడ్ కమిషనరుగా పనిచేస్తున్న జార్జి ఆల్లెన్ గ్రాంట్ పాకిస్థాన్‌లో ... ట్రేడ్ కమిషనర్‌గా నియమించబడ్డారు. కరాచీలో ఇతని కార్యాలయం వెంటనే స్థాపించబడగలదని కెనడియన్ వాణిజ్యశాఖామంత్రి మాకినన్ నేడు ఈ విషయం ప్రకటించారు.

పాకిస్థాన్, కెనడాలు పరస్పరం హైకమిషనర్లను ఇకమీద నియమించుకోగలవనికూడా అన్నారు.

### పాకిస్థాన్‌లో ప్రతి శుక్రవారం మధ్యాహ్నం సెలవు

కరాచీ, ఆగస్టు 18—

పాకిస్థాన్ ప్రభుత్వం మొట్టమొదటి ఉత్తరువు పాకిస్థాన్ ముస్లిములు జుమ్మా ప్రార్థనలు జరుపుకొనడానికి వీలుగా ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 12.30 నుంచి 2.30 నుంచి సెలవుగా ప్రకటించటం కాగలదని తెలుస్తున్నది. ఇకమీద ప్రతిశనివారం సెలవుదినంగా వుండక అదే ఆఫీసులన్నీ పనిచెయ్యాలి. ఆదివారాలలో యథాప్రకారం సెలవు వుంటుంది.

### జిన్నాకు పాకిస్థాన్ చిత్రబహూకరణ

... పాకిస్థాన్‌ను ... మొదట ... అది ఏర్పడినవరకు దాని వివిధపరిణామాలను చూపుతూ సయ్యద్ అక్బర్ హుస్సేన్ తయారుచేసిన చిత్రపటం జిన్నాకు బహూకరించబడింది.

### ఉర్దులో సైన్‌బోర్డులు

పాకిస్థాన్ ప్రభుత్వ కార్యాలయాలకు ఉర్దు భాషలో వ్రాయబడిన సైన్ బోర్డులు పెట్టబోతారు. పాకిస్థాన్‌లో ఉర్దూను రాజభాషగా చెయ్యడానికి ఇది నాంది.

### గవర్నర్ ప్రత్యేక అధికారాలు రద్దు

ప్రధాని హోదా పెంపు

మద్రాస్, ఆగస్టు 19—

ఆగస్టు 15 వ తేదీన రాజ్యాధికార ప్రదానం జరగడంతో మద్రాసు ప్రభుత్వ కార్యవిధానంలో కొన్ని మార్పులు జరిగినవని తెలుస్తున్నది.

ఇంతవరకు మంత్రులు వ్యవహరించిన విడివిడిగా గవర్నరుకు పంపుతూవుండే స్పెషల్ ఫైల్స్, ఇకనుంచి ప్రధానమంత్రికే పంపుతున్నారు. ఈ ఫైల్స్ సంగతి ప్రధానికి తెలియచెప్పాలంటూ వుంటారని, అతిముఖ్యమైన విషయాలన్నీ ప్రధానికిచెప్పి ఆయన సలహా తీసుకొనటం జరుగుతూవుంటుందని, ఈ విధంగా ప్రధానియే ప్రభుత్వానికి కార్యనిర్వాహణాధికారి అయినాడని కూడా తెలుస్తున్నది.

### వేతన నిర్ణయసంఘం నివేదిక

నాలుగు అంశాలలో రైల్వేమెన్ ఫెడరేషన్ పట్టుదల

మద్రాసు, ఆగస్టు 20—

"కేంద్రవేతన నిర్ణయసంఘం నివేదికలోని మంచి భాగాలన్నిటినీ అమలుపెట్టేటట్లు మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతున్నాము" అని అఖిలభారత రైల్వేమెన్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ ఎస్. గురుస్వామి నిన్న సాయంకాలం మెమోరియల్ హాలులో సమావేశమైన ఎం. ఎస్. ఎం. రైల్వే యూనియన్ నాన్‌గజెటెడ్ ఉద్యోగుల సభలో ప్రసంగించారు.

కొన్ని ప్రశ్నలకు సమాధానంగా శ్రీ గురుస్వామి ఇలా అన్నారు: "ఇంతవరకు ప్రభుత్వం దేశవిభజనలో నిమగ్నమైనందున వేతన నిర్ణయసంఘం సూచనలు అమలుపెట్టటంలో ఆలస్యం జరిగింది. కేంద్రప్రభుత్వం విభజనకు సంబంధించిన సమస్యలకు ప్రాధాన్యమిస్తూ, తక్కిన వాటిని వెనకబెడుతున్నది. పాకిస్థాన్‌లోని హిందువులు ఇండియాకు, ఇండియాలోని ముస్లింలు పాకిస్థాన్‌కు వెళ్లాలని కోరడంతో మరికొన్ని సమస్యలు ఉదయించాయి రైల్వే యూనియన్లు వేతన నిర్ణయసంఘానికి ఎన్నో సూచనలు చేసినవి. వేతన నిర్ణయసంఘం సూచనలు 1931 ముందు పనిలో ప్రవేశించినవారికి ఎంతో నష్టం కలిగించాయి. ఉదాహరణకు: నెలకు రు 360 లు జీతం తెచ్చుకుంటున్న సర్జన్ ఇకమీద రు 500 ల గరిష్ఠ వేతనం పొందాలంటే ప్రస్తుతం రు. 260 తీసుకోడానికి ఒప్పుకోవాలి ఇలాగే వివిధ రైల్వేలలోని జీతపు స్కేళ్లలోకూడా ఎంతో భేదం వుంది."

అకస్మాత్తుగా సమ్మెలకు పూనుకోటం ఫెడరేషన్ ఉద్దేశమేకాదని శ్రీ గురుస్వామి మరొక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

ఫెడరేషన్ వాంఛలు

ఫెడరేషన్ నాలుగు విషయాలపై చాల పట్టుదలగా వుందని గురుస్వామి ఇలా వివరించారు:— "(1) జీతపుకత్తిరింపు తగ్గించకూడదు. (2) నిపుణులైన కార్మికులకు కార్యాలయ సిబ్బందికి ఉద్యోగులతో సమానమైన జీతాలు వుండాలి. (3) 1931 కి ముందుచేరిన ఉద్యోగులకు కొత్త జీతం స్కేళ్లవల్ల నష్టం కలుగరాదు. (4) మధ్యవర్తి పరిష్కారాన్ని మన్నించాలి. అదనపు సిబ్బందిని తగ్గించే విషయంలో ముందుగా రైల్వేమెన్ ఫెడరేషన్‌తో సంప్రదించాలి.

"సెప్టెంబర్ 15 వ తేదీలోగా ఏ నిర్ణయమూ ప్రకటించడానికి ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాము. ఆ తర్వాత రైల్వే యూనియనులు స్వతంత్రంగా సమ్మెనాలెటు తీసుకోవచ్చు ఇంతలోగా ప్రభుత్వం కేంద్రవేతన నిర్ణయసమితిలోని మంచి సూచనలను అమలుపరుస్తుందని ఆశిస్తున్నాను."

జాతీయ ప్రభుత్వం నెలకొన్నందుకు సంతోషం ప్రకటిస్తూ సమావేశం తీర్మానించింది. జమీందారీలను రద్దుచేయాలని, ప్రధాన పరిశ్రమలను జాతీయం చేయాలని ప్రభుత్వాన్నికోరుతూ తీర్మానించడింది. స్వాతంత్ర్య శుభసమయంలో శ్రీ కె. ఎల్. నరసింహం, తదితర రాజకీయ బందీలను విడుదల చేయడానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయించినందుకు ప్రశంసిస్తూ తీర్మానింపబడింది. రైల్వేమెన్ ఫెడరేషన్ సూచించిన ప్రకారం కేంద్ర వేతన నిర్ణయసంఘం సిఫారసులను అమలుపరచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

### "ప్రజాశక్తి" నుంచి ధరావతు రు 2,000

బెజవాడ, ఆగస్టు 17—

"ప్రజాశక్తి" (కమ్యూనిస్టు తెలుగు దినపత్రిక) ప్రచురణకర్త శ్రీ కె. రాజగోపాలరావుగారు రు. 2,000 ధరావత్తు చెల్లించాలని మద్రాసు ప్రభుత్వంవారు 1931 ప్రెస్ ఎమర్జెన్సీ చట్టం క్రింద ఉత్తరువు జారీచేశారు.

మునగాలలో పోలీసు కాల్పులు, అరెస్టులు, స్త్రీలపై లాఠీచార్జీలను గురించి ఈ పత్రికలో ప్రచురించిన వార్తల సందర్భంగా ఈ వుత్తరువు జారీచెయ్యబడింది.

### ధాన్యం బోనస్

సెప్టెంబర్ 30 వ తేదీవరకు గడువు పొడిగింపు

మద్రాసు, ఆగస్టు 19—

రైతులు తమ మిగులు ధాన్యాన్ని ప్రభుత్వానికి స్వాధీనం చెయ్యడానికి నిర్ణయించబడిన గడువు (ఆగస్టు 15 వ తేదీ)ను మద్రాసు ప్రభుత్వం ... సెప్టెంబర్ 30 వ తేదీవరకు పొడిగించారు. ఈ గడువులోగా తమ మిగులు ధాన్యాన్ని, మిగులు బియ్యాన్ని స్వాధీనం చేసిన రైతులకు వారికి రావలసిన రొక్కానికి అదనంగా బోనస్ రూపంలో చెల్లించబడుతుంది.

### ఫిర్కా అభివృద్ధి కార్యక్రమం

సలహాసంఘ నియామకానికి ప్రభుత్వం ఆలోచన

మద్రాసు, ఆగస్టు 20—

ఫిర్కా అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించిన ప్రణాళికలను సిద్ధపరచి అమలు జరపడంలో మద్రాసు ప్రభుత్వానికి సహాయపడడంకోసం ఒక సలహా సంఘాన్ని నియమించడం గురించి ప్రభుత్వం శ్రద్ధగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ సలహా సంఘానికి బహుశా ప్రధాని అధ్యక్షుడుగా వుండగలరు. 25 మంది సభ్యులుంటారు వీరిలో అధిక సంఖ్యాకులు అధికారేతరులు—

### ఇండియా, పాకిస్థాన్‌ల హైకమిషనర్లు

ఇండియన్ జర్నలిస్టులచే సెప్టెంబర్ 5 న సన్మానం

లండన్, ఆగస్టు 20—

ఇండియన్ హైకమిషనర్ వి. కె. కృష్ణమీనన్, పాకిస్థాన్ హైకమిషనర్ ఇబ్రహీం రహీంతుల్లాల గౌరవార్థం ఇండియన్ జర్నలిస్టులు సెప్టెంబరు 5 వ తేదీన సమావేశం జరుపుతున్నారు.

ఈ సన్మాన సభకు బ్రిటిష్, విదేశ జర్నలిస్టులు సుమారు 300 మంది ఆహ్వానింపబడ్డారు.

ఇండియన్ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఇతరసభ్యులు నిన్న మిస్టర్ మీనన్‌ను కలుసుకుని ఇండియాకు అధికార పూర్వకంగాను, అనధికారపూర్వకంగాను పంపబడు వార్తలగురించి చర్చించారు.

### "బొంబాయి సెంటినల్" పత్రిక ఎడిటర్ మరణం

బొంబాయి, ఆగస్టు 20—

"బొంబాయి సెంటినల్" పత్రిక ఎడిటర్ వి. వి. కుమ్తేకర్ జుహూలో ప్రమాదం జరిగిన కారణాన నేటి వుదయం మరణించారు.

ఆయన నేటి ప్రాతఃకాలం జుహూలో షికారు వెళ్తుండగా మోటారు సైకిలు గుద్దినదనీ, ఆయన వెంటనే మరణించాడనీ తెలుస్తున్నది.


క్యాటలాగు ఉచితం! ఒరిజినల్ క్యాటలాగు ఉచితం!

రంగూన్ వెంగడేశ డైమండ్స్ అండ్ బేబీ స్పెషల్ డైమండ్స్

(కాంతికి ఖ్యాతి గాంచినవి)

సరాఫ్ వ్యాపారులందరివద్దను లభించును.

ప్రొప్రయిటరు: పి. నంబినాయుడు

సరాఫ్ మర్చంట్ - బిగ్‌బజార్ - తిరుచినాపల్లి

షరా:— ఉత్తరప్రత్యుత్తరాలన్నీ ఇంగ్లీషులోనే వ్రాయాలి

ఆయుర్వేదౌషధములు

ప్రశస్తమైనవి తయారుచేయుసంస్థ

వేంకటేశ్వరఆయుర్వేదనిలయం.

చింతలూరు

ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరిజిల్లా

మద్రాసు బ్రాంచి: 21, ఈస్టు మాడా స్ట్రీటు, మైలాపూరు

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ & ప్లీహము వ్యాధులను నివారించును.

డాక్టరు పిల్లా పాపయ్యపాత్రుడు & బ్రదర్,

11, దక్షిణ మాడవీధి, మైలాపూరు మద్రాసు.

కుంభకోణము బ్రాంచి: 7, ... కోవిల ... వీధి | తిరుచినాపల్లి బ్రాంచి: 15, ... తెప్పకుళం. P. O.

స్టానిస్ట్రీటు కోల్డుక్రీమ్ వానిషింగ్ క్రీమ్

దేశములో తిరుగులేని ఆరోగ్య ... మైన దినుసులనుండి, సుప్రసిద్ధులైన ఒక డాక్టరుగారి తయారీ పద్ధతి ప్రకారం చేయబడింది.



స్టానిస్ట్రీటు కోల్డు క్రీమ్ నిద్రపోవుటకు ముందు ముఖానికి రాసుకుంటే, చర్మము శుభ్రపడుతుంది, ముడతలు పోతాయి, ముఖం ... కళకాంతులతో ప్రకాశిస్తుంది.

స్టానిస్ట్రీటు వానిషింగ్ క్రీమ్ చర్మానికి ఇది మంచి ఆహారంగా ఉపయోగపడుటమే కాకుండా, దానికి ఫేస్‌పౌడర్ చక్కగా పట్టు కునేటట్లు చేస్తుంది.

అందముకొరకై, ఆరోగ్యా, నిర్మల వస్త్రములను ఉత్తమ జనులందరూ బుడ్డి ఒకటికి రూ. 1 అ 8 లకు అన్ని స్టోర్లలోను, కెమిస్టుల షాపులలోను కొనుచున్నారు.

స్మిత్ స్టానిస్ట్రీట్ అండ్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా ... 

# సికిందరాబాద్‌లో తిరిగి పోలీసు కాల్పులు

## మైనారిటీ సంఘాలపట్ల మెజారిటీవర్గం కర్తవ్యం

### ప్రతీకారేచ్ఛ వర్జించాలని గాంధీజీ ఉద్బోధ

కలకత్తా, ఆగస్టు 19—

గాంధీజీ నేడు పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ పి. సి. ఘోష్, మాజీ బెంగాల్ ప్రధాని హెచ్. ఎస్. సుహ్రావర్దీ వెంటరాగా కలకత్తాకు 28 మైళ్ళలో వున్న కంచరపారాను చూచారు.

మధ్యాహ్నం గాంధీజీ కంచరపారాకు మోటారులో వెళ్లారు. గాంధీజీ కార్యదర్శి ఆచార్య నిర్మల్‌బోస్, శ్రీమతి మనూగాంధీ, శ్రీమతి అవా గాంధీ, మాజీ కలకత్తా మేయరు ఎస్. ఎం. ఉస్మాన్ గారలు గాంధీజీ వెంట వెళ్లారు.

కంచరపారా రైల్వే కార్ఖానాకు చేరిన వెంటనే గాంధీజీ స్థానిక నాయకులను కలుసుకొని మత విద్వేషానికి సంబంధించిన వాస్తవ విషయాలను విన్నారు.

అక్కడ గుమిగూడిన ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ముస్లింలు లీగ్ పతాకాన్ని ఎగురవేయడాన్ని హిందువులు ఆక్షేపించరాదని గాంధీజీ ఉద్బోధించారు.

పరస్పర ప్రతికూలవర్గాల అభిప్రాయాలను గాంధీజీ అడిగారు. లీగ్ పతాకను, త్రివర్ణ పతాకాన్ని పక్కనపక్కననే ఎగురవేయడానికి ప్రతికూలపక్షంవారు అంగీకరించారు. సుహ్రావర్దీ కూడా బహిరంగ సమావేశంలో ప్రసంగించారు.

గాంధీజీ మాటకు కట్టుబడి వుండాలని డాక్టర్ పి. సి. ఘోష్ ప్రజలను కోరారు.

కంచరపారానుంచి మరలి వెళ్లే టప్పుడు గాంధీజీ ప్రజల అభ్యర్థనపైన బారానగర్‌కు వెళ్లారు. జనసమ్మర్దం ఎక్కువగా వుండటం వల్ల బారానగర్‌లో గాంధీజీ కారునుంచి దిగలేకపోయారు. గాంధీజీ అక్కడనుంచి బెలియాఘాట్‌లోని తన బసకు వెళ్లారు. ప్రార్థనయానికి ఒకగంట ఆలస్యమైంది.

ప్రార్థనానంతర ప్రసంగంలో గాంధీజీ ఇలా అన్నారు:

"ఒకగంట ఆలస్యమైనందుకు క్షమాపణకోరుతున్నాను. దీనికి నా తప్పుగాని, నా పరివారం తప్పుగాని ఏమీలేదు. కంచరపారాలోని హిందూ అధికసంఖ్యాకులు చేసిన దుష్కృత్యాల కారణంగా నేను, ప్రధానమంత్రి, సహీద్ సాహెబ్, తదితరులు కంచరపారాకు పోవలసివచ్చింది. తిరిగి విద్వేషానికి పూనుకొను ఒక పంఘంవారు తమ శక్తిశ్రద్ధలు ప్రకటించుకొనడానికి అపారు. ఇలాటి శక్తిశ్రద్ధలను మనం నిగ్రహించకపోతే ప్రజానాయకులు ఇబ్బందిపాలౌతారు. తమకు చిక్కులు పెట్టే శక్తిశ్రద్ధలపట్ల క్రమంగా ఏవగింపు పుట్టగలదు. కంచరపారా, బారక్‌పూర్ తక్కిన ప్రదేశాలలో కల్లోలం జరుగుతుండగా మతసామరస్యం కలిగింది. పొంగిపోరాదని నేను హెచ్చరిస్తున్నాను. ఈ సందర్భంలో పాకిస్థాన్, హిందూస్థాన్‌లోని అధికసంఖ్యాకులు ఏమేమో చేస్తున్నారని, పాకులు చెప్పేదే వినను. హిందూ అధికసంఖ్యాకులు తమ మతాన్ని గొప్పగా భావించి, తమ కర్తవ్యాన్ని గుర్తించేటట్టయితే, అల్పసంఖ్యాకుల తప్పులకు పున్నించి, వారిహక్కులను రక్షించగలరు.

నా ముస్లిం మిత్రుడొకడు ఏటూరుస్తూ, నాతో ఇలా అన్నాడు:—"ప్రార్థన సమయంలో మీ ఎదుట ముందు దస్తులు మొదలైనవి కొలుంచడంవల్ల మా మనస్సులు లోలోపలనే కుమిలిపోయాయి. అధిక సంఖ్యాకులకు ఆతిగి పోవడంకంటె గత్యంతరంలేదు."

కాని, ముస్లింలు ఇంత నిరాశపడవలసిన పని లేదని నేను అనుకుంటున్నాను. పాకిస్థాన్‌లోని ముస్లిం అధిక సంఖ్యాకులు హిందూ అల్పసంఖ్యాకులపై పసిగట్టుకుంటారని నా మనవి. తన మాటలలో తనకు తెలీకుండానే సూచించినట్టు గృహం దహనం లేదు. హిందూస్థాన్‌లోగాని, పాకిస్థాన్‌లోగాని ప్రతిహింసా చర్యలు జరిగినట్టు అనుకున్నాను. ఇతర రాజ్యంలోని అల్పసంఖ్యాకులు ఏమిచేస్తున్నారనే విచక్షణలేకుండా అయా రాజ్యాలలోని అధిక సంఖ్యాకులు తమ అల్పసంఖ్యాకులపట్ల ఏమి చెయ్యాలన్న, వాళ్ళతను గుర్తింపు ప్రవర్తించడమే ఉచితం.

కాగా, పాకిస్థాన్ ఇండియన్ యూనియన్ ప్రధానులు మతకలహ నివారణకు కొత్తపేర్పాట్లు జరుపునేవరకు బ్రిటిష్ అంగరాజ్యంలో వున్నప్పటి నిర్బంధాలు పూర్తిగా అమలుపరచాలని నా కోరిక. అల్పసంఖ్యాకులపై తమ అభిప్రాయాలను బలవంతంగా అమలుపరచగలమని భావించడం పొరపాటు. తెలివితక్కువ. అల్పసంఖ్యాకుల సద్భావాన్ని కాపాడుకోవాలంటె అన్ని పరిస్థితులలోను అధిక సంఖ్యాకులు ఉచితంగా ప్రవర్తించాలి."

బెంగాల్ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ సురేంద్ర మోహన్ ఘోష్, ఫ్రెండ్స్ అంబ్యులెన్స్ యూనిట్‌కు చెందిన మిస్టర్ హోరేస్ అలెగ్జాండర్, కలకత్తా విశ్వవిద్యాలయానికి డాక్టర్ అమియ చక్రవర్తి మొదలైనవారు నేడు గాంధీజీని చూచారు.

గాంధీజీ 20 వ తేదీన కలకత్తా పత్రికా సంపాదకులను, ప్రముఖులను సందర్శిస్తారు. [illegible]

## గాంధీజీ కార్యక్రమం

కలకత్తా, ఆగస్టు 20—

గాంధీజీ ఈ వారం తన ప్రార్థన సమావేశాలు కలకత్తాలో వివిధ ప్రదేశాలలో జరుపుతారు. సోమవారంనాటి ప్రార్థనసభ చౌరంగి రేసు [illegible] మహమ్మడన్ స్పోర్టింగ్ క్లబ్‌లో ఉత్సవసందర్భంలో హిందూ ముస్లిం [illegible] సూచకంగా జరుపబడింది. నిన్నటి సభ బెలియాఘాట్‌లో జరిగింది. గాంధీజీ ఆగస్టు 16 వ తేదీనుంచి ఇక్కడనే బసచేసివున్నారు. నేడు హిందూ, ముస్లిం వర్తకుల అభ్యర్థనపై కానింగ్ వీధి వెల్లాక్‌వీధి గూడలిలో జరుగుతుంది. గురువారంనాడు పార్క్‌సర్కస్ ముస్లిం ప్రాంతంలోను శుక్రవారంనాడు హిందువులు ఎక్కువగావున్న దేశబంధుపార్కు—లోను జరుగగలదు. శనివారం నాటి ప్రార్థనసభ వుంటదు ఆదివారంనాటి ప్రార్థనసభ చౌరంగి ఎదుటవుండే మైదానంలో జరుగగలదు.

రేపు కలకత్తా విశ్వవిద్యాలయంలో జరుగగల మహిళాసభలో హిందు ముస్లిం ఐకమత్యాన్ని గురించి, స్వాతంత్ర్య సంపాదన గురించి గాంధీజీ ప్రసంగిస్తారు. ఈ సభను కలకత్తాలోని సుప్రసిద్ధ హిందూ ముస్లిం మహిళల సమావేశ పరిచారు.

## కలకత్తాలో మరింత మతసామరస్యం

### తూర్పు బెంగాల్‌కు లీగ్—కాంగ్రెస్ సద్భావ రాయబారవర్గం

కలకత్తా, ఆగస్టు 20—

కలకత్తా కాంగ్రెస్, ముస్లింలీగ్ నాయకులు సుహృద్భావ పూర్వకంగా నిన్న పరస్పర సందర్శనాలు జరిపారు.

రాష్ట్రీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ సురేంద్రమోహన్ ఘోష్ నిన్న ముస్లింలీగ్ అధ్యక్షుడు మౌలానా అక్రంఖాన్ ఇంటికివెళ్ళి ఆయనతో తూర్పు పశ్చిమ బెంగాల్ సమస్యలను చర్చించారు. ముస్లింలీగ్ కార్యదర్శి మిస్టర్ హబీబుల్లా బహార్ సోమవారంనాడు బెంగాల్ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయానికి వెళ్ళడంతో కాంగ్రెస్ కార్యదర్శి కాళీపాద ముఖర్జీ నిన్న రాత్రి లీగ్ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. బహార్‌ను ఆయన ఇంటివద్ద కలుసుకున్నారు.

సద్భావాన్ని, సమరసభావాన్ని ప్రజలు ఇతోధికంగా ప్రదర్శించాలని కాంగ్రెస్, లీగ్ కార్యదర్శులు సంయుక్త ప్రకటన చేశారు.

బెంగాల్ ముస్లిం లీగ్ కార్యదర్శి మిస్టర్ బహార్, రాష్ట్రీయ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ భూపతి మజుందారు రేపు ఢాకాకు సంయుక్త సద్భావ రాయబారులుగా బయలుదేరుతారు. ఢాకానుంచి చిట్టగాంగ్, ఫేని, తిప్పెరాలలో పర్యటనచేసి వరదలవల్ల నష్టపడినవారి సహాయంకోసం సంయుక్త సహాయ కార్యక్రమంకోసం ఏర్పాట్లు చేస్తారు.

## ప్రొఫెసర్ అబ్దుర్ రహమాన్

### నిరశనవ్రతం విరమణ

కలకత్తా, ఆగస్టు 20—

కలకత్తా మతకలహాలపట్ల నిరసనగా ఆగస్టు 13 వ తేదీ సాయంకాలంనుంచి ఆమరణ నిరశన వ్రతం ప్రారంభించిన ప్రొఫెసర్ అబ్దుర్ రహమాన్ కలకత్తాలో హిందూ-ముస్లిం సామరస్యం నెలకొన్నందువల్ల, జకరైయావీధిలో మతకలహాలవల్ల నష్టపడిన హిందూదేవాలయాన్ని, వెల్లింగ్టన్ స్క్వేర్‌లో భగ్నమైన మసీదును మరల చక్కబరచడానికి ఏర్పాట్లు జరిగినందున 15 వ తేదీన నిరశనవ్రతం మానివేశారు.

ప్రొఫెసర్ అబ్దుర్ రహమాన్ వయస్సు 58. ఈయన అఖిలభారత ముస్లింలీగ్ కౌన్సిల్ సభ్యుడు. మాజీ అఖిలభారత కాంగ్రెస్ కమిటీ, బెంగాల్ రాష్ట్రీయ కాంగ్రెస్ కమిటీల సభ్యుడు అబ్దుర్ రహమాన్ వెల్లింగ్టన్ స్క్వేర్ మసీదులో రెండు రోజుల ఉపవాసం జరిపారు.

## సర్ బి. ఎల్. మిత్తర్

### సెప్టెంబర్‌లో బరోడా ప్రధానిపదవికి రాజీనామా

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

బరోడా ప్రధాని సర్ బి. ఎల్. మిత్తర్ 1947 సెప్టెంబర్ మధ్యలో తన పదవి నుంచి విరమిస్తారని తెలుస్తున్నది.

సర్ మిత్తర్ ఆగస్టు చివరివరకు జరుగనున్న రాజ్యాంగ పరిషత్ సమావేశంలో పాల్గొంటారు. రాజ్యాంగ పరిషత్ సమావేశం తర్వాత బరోడా వెళ్ళి తన వ్యవహారాలు ముగించుకుంటారు.

## తూర్పు పంజాబ్ రాజధాని నగరం

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 19—

కొన్ని ఏండ్లదాకా సిమ్లాయే తూర్పు పంజాబ్ రాజధానిగా వుండాలని నిర్ణయించడమైనది. మరొక నగరమైతే భవనాలను నిర్మించవలసివుంటుందనుకునే ఇలా నిర్ణయించబడిందని తెలుస్తున్నది.

## పిఠాపురం యువరాజా

మద్రాసు, ఆగస్టు 20—

పిఠాపురం యువరాజా "కైజరేహింద్" పతకాన్ని వాపసు చేశారు.

## నేటికి మొత్తం పదుగురి మరణం: 42 మందికి గాయాలు

### కల్లోల తీవ్రత కొంత తగ్గిపోయిన సూచనలు

హైదరాబాద్, ఆగస్టు 19—

**సికిందరాబాద్ మతకలహాలకు నేడు మరి యిద్దరు బలి అయినారు. వీరితో పాటు మొత్తం మరణించినవారి సంఖ్య 10. ఒక సందర్భంలో పోలీసులు తుపాకులు కాల్చి, పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.**

సికిందరాబాద్ పరిస్థితిని గురించి ప్రభుత్వం క్రిందివిధంగా ప్రకటించింది:—

"18 వ తేదీ రాత్రి సికిందరాబాద్‌లో ఏ దుర్ఘటనా జరుగకుండా ప్రశాంతంగా గడచింది. 19 వ తేదీ ఉదయం 9-0 కి నిసార్ అహమద్ అనే 27 ఏండ్లవాడు రెజిమెంటల్ బజార్‌లో పొడువబడ్డాడు. నిసార్ అహమద్ పెద్దదాపుకేక వేసి ఒక హిందుహోటల్ ఎదుట పడిపోయాడు. కేక విని మూగినజనం హోటల్ వారే నిసార్‌ను పొడిచారనే సందేహంతో హోటల్‌లోకి దూరి కర్రసామగ్రిని పాడుచేశారు.

"ఇంతలోగా ఇతర మతవర్గంవారు ఆయుధాలతో గుమిగూడి రాళ్లు విసరడం ప్రారంభించారు. గుంపును చెదరగొట్టడానికి పోలీసులు ప్రయత్నిస్తుండగా, మరొక సాయుధ జనసమూహం హోటల్ వెనుకభాగంనుంచి ముస్లింల ప్రాంతాన్ని చేరడానికి ప్రయత్నించసాగింది. పోలీసులు ఎంతో ప్రయత్నించారు కాని, గుంపురెచ్చిపోయి చెదరిపొమ్మనే పోలీసుల ఆజ్ఞను ధిక్కరిస్తూ రాళ్లువిసరుతూ ముందుకు చొచ్చుకొని రాసాగింది. పోలీసులు కట్టకడపట హెచ్చరించి, రెండుబారులు కాల్చారు. ఒకనికి గాయాలు తగిలాయి. రెండు గుంపులు వెంటనే చెదిరిపోయాయి.

"అక్కడక్కడ చెదురుగా ఒకటిరెండు దెబ్బలాటలుతప్ప, పరిస్థితి ప్రశాంతమైంది. నేడు గాయపడిన ఇద్దరితోపాటు కలహాల ప్రారంభమైనప్పటినుంచి గాయపడ్డవారి సంఖ్య 42. నేడు మరణించిన ఇద్దరితోపాటు ఇదివరకు మరణించినవారి సంఖ్య 10.

"కల్లోలప్రాంతంలోని దుకాణాలు భయకారణంగా మూసివేయబడ్డవి రేషన్ దుకాణాలన్నీ తెరువనందున పోలీసులు, రేషన్ అధికారులు ధాన్యం సరఫరాకు ప్రత్యేక సదుపాయాలుచేశారు. త్వరలో ప్రశాంత వాతావరణం నెలకొనగల సూచనలు ఉన్నవి."

## భాషాప్రయుక్తరాష్ట్ర పునర్విభజన జరగకపోతే పశ్చిమ బెంగాల్‌కు మనుగడలేదని శరత్‌బాబు హెచ్చరిక

కలకత్తా, ఆగస్టు 19—

శ్రీ శరత్‌చంద్రబోస్ నేడు ఈ క్రింది ప్రకటన చేశారు: "పశ్చిమ బెంగాల్ మనుగడకు ఇండియన్ యూనియన్‌లోని రాష్ట్రాలను భాషాప్రయుక్త సూత్రం ప్రాతిపదికపై సత్వరం పునర్నిర్మాణం చేయడం అత్యవసరం. ఈవిధంగా రాష్ట్రాల పునర్నిర్మాణం జరిగేటప్పుడు ప్రస్తుతం బీహార్‌లో ఒక భాగంగా వున్న మన్‌భూమ్, సింగ్‌భూమ్, సంతాల్ పరగణాలను బెంగాలీ వాడుక భాషగాగల భాగల్‌పూర్, పూర్ణియా ప్రాంతాలను కూడా పశ్చిమ బెంగాల్‌లో చేర్చవలసి వుంటుంది.

"బెంగాల్ రెండు మండలాలుగా విభజించబడింది. రాడ్‌క్లిఫ్ తీర్పు మూలంగా వాస్తవంగా బెంగాల్‌లో మూడవవంతు భాగం మాత్రమే పశ్చిమ బెంగాల్‌కు లభించింది. విభక్త బెంగాల్ చిత్రపటాన్ని పరిశీలిస్తే, సాధన సంపత్తి, ఐశ్వర్యాల విషయంలో పశ్చిమ బెంగాల్ చాలా వెనుకబడి, దీనదశ అనుభవిస్తున్నట్లు తెలుస్తుంది.

"విభజన సందర్భంలో మూడు ముఖ్యసూత్రాలను పాటించాలి. మొదటిదిభాషాప్రయుక్తసూత్రం. బ్రిటిష్ ఇండియా, భారత సంస్థానాల మధ్య ప్రస్తుతం వున్న సరిహద్దులు, నుస్పష్ట సూత్రాల ప్రాతిపదికపై ఏర్పడినవి కావని అందరికీతెలుసు. ఏవో పరిపాలన సంబంధమైన సౌకర్యాలకోసం ప్రమాదవశాత్తు, హద్దులు ఆరీతిగా నిర్ణయించబడివున్నవి. తత్ఫలితంగా వివిధ ప్రాంతాల వర్గీకరణ సక్రమంగా సాగలేదు. అందుమూలంగా ఆయా ప్రాంతాలలో రాజకీయ వైజ్ఞానికరంగాలలో అభ్యున్నతి చెందడానికి ప్రజలకు అంతరాయాలు ఏర్పడుతున్నవి. ఈ మహా నర్థాన్ని నివారించాలంటే, ఒకేభాష, సంస్కృతిగల ప్రజలంతా ఒకే ప్రాంతంలోవుండాలనే సూత్రాన్ని అధికారులు ఆమోదించి, దానిని వెంటనే అమలుజరపాలి.

"రెండవ సూత్రం: ఒక ప్రత్యేక ప్రాంతంలో నివసించే ప్రజల అభీష్టాన్ని తెలుసుకుని, తదనుగుణంగా దాని సరిహద్దులను నిర్ణయించాలి. ఇక్కడ సిల్హెట్ సంగతిని ముఖ్యంగా పరిశీలించాలి. సిల్హెట్‌లో ప్రజలు హెచ్చుమంది బెంగాలీ వాడుకభాషగా కలవారు కాబట్టి అది తూర్పు బెంగాల్‌లో చేర్చబడింది. ఈ అస్సాం జిల్లాను తూర్పు బెంగాల్‌లో చేరనిచ్చినప్పుడు, అప్పుడు సింగ్‌భూమ్, సంతాల్ పరగణాలను, బెంగాలీ వాడుకభాషగాగల భాగల్‌పూర్, పూర్ణియా ప్రాంతాలను పశ్చిమ బెంగాల్‌లో చేరనివ్వవలసివుంటుంది.

"ఇక మూడవసూత్రం ఆర్థిక సంబంధమైనది. ప్రతిరాష్ట్రమూ ఆర్థిక స్థితిగతులు చాలావరకు స్థిరపడివుండాలి. ఆర్థికంగా ప్రతిరాష్ట్రానికి స్వయం సమృద్ధి స్థితికూడా చేకూరాలి. ఇక పశ్చిమ బెంగాల్‌కు ఖనిజసంపద సౌకర్యం తప్పిపోయింది. కాబట్టి దానికి నష్టపరిహార రూపంగా అన్నిసౌకర్యాలుండాలి.

"మన్‌భూమ్ ఖనిజ సంపదకు ప్రఖ్యాతి గాంచినది. కాబట్టి, పశ్చిమ బెంగాల్ దాని ఆర్థికస్థితిని పటిష్ఠపరచుకోడం మన్‌భూమ్ ప్రాంతాన్ని కోరడం సహజమే. సంతాల్ పరగణాలకూడా పశ్చిమ బెంగాల్‌కు లభిస్తే, అందలి అభ్రకం గనులు పశ్చిమ బెంగాల్ ఆర్థిక సంపదను పెంపొందించడానికి తోడ్పడతాయి.

"భారత రాజ్యాంగపరిషత్తు భాషా ప్రయుక్త సూత్రం ప్రాతిపదికపై సత్వరం రాష్ట్రాల పునర్నిర్మాణానికి పూనుకోవాలని ఆశిస్తున్నాను. అట్టి ప్రక్రియమూలంగా ముస్ముందు వివిధ ప్రాంతాల మధ్య ఘర్షణ తప్పిపోతుంది. అప్పుడు దేశం అంతా సుఖశాంతులతో వుండగలదు. పశ్చిమ బెంగాల్ పైన సూచించిన ప్రాంతాలను కోరడం సముచితమే. ప్రస్తుతం పశ్చిమబెంగాల్‌లోని ప్రజావర్గాలన్నీ కలిసి ఏకగ్రీవంగా తమ వాంఛలను ప్రకటించి, అవిసత్వరం సాఫల్యం చెందడానికి తీవ్రంగా కృషిచేయాలని కోరుతున్నాను."

## పశ్చిమ బెంగాల్ మంత్రివర్గం

### ఈ నెలలోగా మార్పుజరగగలదట

కలకత్తా, ఆగస్టు 18—

పశ్చిమ బెంగాల్ మంత్రివర్గంలో త్వరలో మార్పులు జరుగగలవని ఈ నెలాఖరులోగా మంత్రుల నియామకం గురించి అంతిమ నిర్ణయం జరుగగలదని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరికి విశ్వసనీయంగా తెలిసింది.

ఆర్థిక మంత్రిగా శ్రీ జీ ఎల్. మెహతా నియామకం దాదాపు నిశ్చయమేనట. శ్రీ ప్రఫుల సేన్, ఆనందచౌదరిగారల పేర్లు కూడా మంత్రివర్గంలో వున్నవనిఅంటున్నారు. ఇప్పటి మంత్రులు ముగ్గురు శ్రీ జాదవేంద్రనాథ్ పంజా, కుమార్ బిమల్‌సిన్హా కాళీపాదముఖర్జీలు నూతన మంత్రివర్గంలో వుండరనడం తథ్యమట.

## పశ్చిమ బెంగాల్‌లో చేరిన కొత్తప్రాంతాలు

కలకత్తా, ఆగస్టు 19—

సరిహద్దు విభజన సంఘం తీర్పు ప్రకటించబడినమీదట పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తాత్కాలికంగా ఈ క్రింది ఏర్పాటుచేసింది. దినాజ్‌పూర్ జిల్లాలో పది పోలీసుస్టేషన్ల ఆజ్మాయిషీ క్రిందవున్న ప్రాంతాలు పశ్చిమ బెంగాల్‌లో చేర్చబడినవి కాబట్టి, ఈ ప్రాంతాలు పశ్చిమ దినాజ్‌పూర్ అనే ఒక కొత్తజిల్లాగా ఏర్పడుతాయి. దీని కార్యస్థానం బలూర్‌ఘాట్. నాడియా జిల్లాలో పదమూడు పోలీసు స్టేషన్ల ఆజ్మాయిషీ కింద వున్న ప్రాంతాలు పశ్చిమ బెంగాల్‌లో నవద్వీప్ జిల్లాగా ఏర్పడుతాయి. ఈ జిల్లా ప్రధాన కార్యస్థానం కృష్ణనగర్.

జెస్సూర్‌లో రెండు పోలీసు స్టేషన్ల ఆజ్మాయిషీ కిందవున్న ప్రాంతాలు పశ్చిమ బెంగాల్‌కు ఒసగబడినవి. వీటిని 24 పరగణాల జిల్లాలో చేర్చివేస్తారు. మాల్దాలోనుంచి పది పోలీసుస్టేషన్ల ఆజ్మాయిషీ కింద వుండేప్రాంతాలు పశ్చిమ బెంగాల్‌లో చేరుతున్నవి. వాటిని ఇకముందుకూడా మాల్దా అనే జిల్లా పేరేవుంటుంది. వాటిప్రధాన కార్యస్థానం ఇంగ్లీష్‌బజార్.

ఈ ఏర్పాట్లప్రకారం పశ్చిమబెంగాల్‌లో ఈ క్రిందిజిల్లాలు ఉంటాయి:

డార్జిలింగ్, జల్‌పైగురి, పశ్చిమ దినాజ్‌పూర్, మాల్దా, మూర్షిదాబాదు, నవద్వీప్, 24పర్, మిద్నాపూర్, హౌరా, హుగ్లీ, బంకూరా, బర్ద్వాన్, బీర్‌భూమ్, కలకత్తా.

## తూర్పు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల జనాభా

కలకత్తా, ఆగస్టు 19—

సరిహద్దు నిర్ణాయకసంఘంవారి తీర్పుప్రకారం పశ్చిమ బెంగాల్ జనాభా 2,11,94,613 తూర్పు బెంగాల్ జనాభా 3,91,11,912 బెంగాల్ కాంగ్రెస్ సరిహద్దు నిర్ణయ కేంద్ర సమాలోచనసంఘ కార్యదర్శి ఈ లెక్కలను తెలుపుతున్నారు.

పశ్చిమబెంగాల్ మొత్తంజనాభాలో ముస్లిములు నూటికి 25 మంది చొప్పున వున్నారు. తూర్పు బెంగాల్‌లో మహమ్మదీయేతరుల మొత్తంజన సంఖ్యలో నూటికి 29 మంది చొప్పున వున్నారు.

పశ్చిమబెంగాల్ వైశాల్యం 28,033 చదరపుమైళ్ళు. తూర్పుబెంగాల్ వైశాల్యం 49,409 చదరపుమైళ్లు. పశ్చిమబెంగాల్‌లో ఒక చదరపుమైలులో 766 మంది చొప్పున, తూర్పుబెంగాల్‌లో ఒక చదరపు మైలులో 782 మంది చొప్పున ప్రజలు వుంటారు.

### తూర్పుబీహార్‌ను, పశ్చిమ బెంగాల్‌ను కలిపివేయడానికి యత్నం

తూర్పు బీహార్‌ను, పశ్చిమబెంగాల్‌ను కలిపివేయాలన్న విషయం సందర్భంలో తూర్పుబీహార్ ప్రజల అభిప్రాయాన్ని తెలిసికొనడానికి బెంగాల్ అసోసియేషన్‌వారు శ్రీ వై. లేం [illegible] ఘోష్‌ను నియమించారు. శ్రీ ఘోష్‌గారు ఈ బెంగాల్ అసోసియేషన్ వార్తాశాఖ కార్యదర్శి కూడను. శ్రీ కాలింద్రనాథ్ చటర్జీగారి సహా ఈ సందర్భంలో త్వరలో బీహార్ రాష్ట్రపర్యటన సాగించనున్నారు.

వీరు బీహార్‌లోని ప్రముఖ బెంగాలీలను కలుసుకోవడమే కాకుండా ప్రముఖ బీహార్‌నాయకులనుకూడా కలుసుకుని, వారితో సుహృద్భావంతో రాయబారాలు సాగించనున్నారు.

## లాహోర్‌లో గూండాల రాజ్యం

### నగరంనుంచి వేలకొలది హిందువుల, శిఖ్ఖుల పలాయనం

న్యూఢిల్లీ, ఆగస్టు 19—

లాహోర్‌నుంచి ఎరావైన న్యూఢిల్లీచేరుకొన్న అర్థులు లాహోర్‌నగరంలో దుండగీండ్ర దౌర్జన్యకృత్యాలు, ఘోరాతిఘోర గృహదహనదర్శాలు యింకా విరివిగా సాగుతానేవున్నవని తెలుపుతున్నారు. ఆర్తహృదయ విదారక గాథలట్టి నగరం యింకా గూండాల రాజ్యం క్రిందనే వున్నదని ద్యోతకమౌతున్నది.

ఆసుపత్రులలో పరిస్థితి చాలా అగమ్యగోచరంగా వుంది. క్షతగాత్రులు దిక్కూ మొక్కూ లేకుండా ఆసుపత్రి నేలలపై పడి దొర్లుతున్నారట.

వార్తా పత్రికలేమి, వార్తా సంస్థల కార్యాలయాలేమి చాలాభాగం లాహోర్‌లో పనిచేయడంలేదు.

### హిందువుల, శిఖ్ఖుల దైన్యస్థితి

లాహోర్, ఆగస్టు 19—

హిందువులు, శిఖ్ఖులు లాహోర్‌ను వీడి వెళ్ళిపోవడం యింకా జరుగుతునేవున్నది. గతనాలుగు నెలలలో నూటికి 75 మంది హిందువులు, శిఖ్ఖులు లాహోర్‌నుంచి పరారైనట్టు అంచనావేయబడింది. అయితే ఒకవార్త 3 లక్షల మంది జనాభాలో దాదాపు 10 వేలమంది మాత్రమే పలాయనం చెందినట్టు తెలుపుతున్నది.

లాహోర్ కార్పొరేషన్ ప్రాంతంలో మంగళవారం మతకలహ సంఘటన యొట్టిదీ జరగలేదని ఈ రాత్రి అతివిశ్వసనీయంగా తెలియవచ్చింది. అయితే మొగల్‌పురా ప్రాంతంలో మాత్రం నలుగురు కత్తితో పొడవబడ్డారు. వీరిలో ఇద్దరికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

అమృతసర్, లాహోర్ నగరాలలో పరిస్థితి క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నదనీ, ముఖ్యంగా లాహోర్ పరిస్థితిలో అభివృద్ధి స్పష్టంగా కానవస్తున్నదనీ పంజాబ్ సరిహద్దు రక్షణ సైనికశాఖ ఒక ప్రకటన చేసింది.

ఆ ప్రకటనలో యింకా యిలా వుంది.

జలంధర్, హోషియార్‌పూర్ నగరాలలో మతకలహ పరిస్థితి క్షీణించింది. సియల్‌కోట్ లోను, గుజరన్‌వాలాలోను కొన్ని అల్లరులు జరిగాయి గాని అవి వెంటనే అణచివేయ బడినవి.

అమృతసర్ జిల్లాలోని పల్లె ప్రాంతాలలో యింకా ఆస్తి, ప్రాణనష్టం జరుగుతూనే వుంది. అయితే అవి కూడా తగ్గిపోతున్నవి. జలంధర్, హోషియార్‌పూర్‌లకు చెందిన పల్లెప్రాంతాలలో దహన చర్యలు, హత్యలు హెచ్చు పెరుగుతున్నవి.

అర్థుల సమస్యా పరిష్కారభారం నానాటికీ హెచ్చుతున్నది. అయితే, ఈ సందర్భంలో తగు ఏర్పాట్లు చేయబడుతున్నవి. బస్సులలోను రైళ్లలోను అర్థులను సురక్షిత ప్రదేశాలకు చేరుస్తున్నారు.

ఉత్తరభారతం ఢిల్లీమధ్య, యింకా ఆ పైప్రదేశాలకు రైళ్ళ రాకపోకలు తిరిగి ప్రారంభించబడినవి."

### అమృతసర్ నుంచి ముస్లిముల పలాయనం

అమృతసర్ జిల్లా నుంచి యిప్పటివరకు దాదాపు 70 వేలమంది ముస్లిము అర్థులు లాహోర్ చేరుకొన్నారు. వీరిలో 40 వేలమందికి పశ్చిమ పంజాబ్ ప్రభుత్వానికి చెందిన శిబిరాలలో రక్షణ చూపబడింది. మిగతావారు తమతమ బంధువుల యిండ్లలో తలదాచుకొన్నారు.

అర్థులకు ప్రభుత్వం భోజన సౌకర్యాలను కల్పించింది రాష్ట్రంలోని వివిధప్రాంతాలలో వారికి పునరుజ్జీవన పునర్నిర్మాణ సౌకర్యాలు కలుగజేయడానికి కూడా ప్రణాళికలు తయారు చేయబడుతున్నవి. అర్థుల ప్రతినిధులతో యేర్పడ్డ ఒక సంఘం వారికి తగు సహాయం చేసే నిమిత్తమై నియమించబడిన కమీషనర్‌తో, అర్థుల సమస్యా పరిష్కారం గురించి దీర్ఘాలోచనలు జరుపుతున్నది.

అమృతసర్‌నుంచి 2 వేలమంది అర్థులతో ఒక ప్రత్యేక రైలు నేడు లాహోర్‌మీదుగా మాంట్‌గోమరీ వెళ్ళింది ఈ విధంగానే ఇతర జిల్లాలకు కూడా అర్థులను పంపవలసిందిగా ఈ సందర్భంలో సూచించబడింది.

ప్రజలు నగరాన్ని విడిచివెళ్ళడం క్రమపద్ధతిలో ప్రభుత్వం ఆధ్వర్యాన జరుగుతున్నది.

## ఆంధ్ర నేషనలిస్టుపార్టీ స్థాపన

(మన విలేఖరి)

బాపట్ల, ఆగస్టు 18—

శ్రీ ఎం. సుబ్బరాజుగారి అధ్యక్షతను బాపట్ల యువకుల సమావేశమై, ఆంధ్రరాష్ట్ర సారథ్య సమితి ఆంధ్ర నేషనలిస్టుపార్టీగా ఏర్పడినారు. శ్రీ ఎం. సుబ్బారావు, ఎం. రామారావుగార్లు అధ్యక్షులుగా ఎన్నుకోబడినారు.

నంజనగూడు పండిత పాడివారి
Koolex TRADE MARK
కూలెక్స్
స్నాన తైలము · వేసవిలో వరప్రసాదము
కుటుంబ ఔషధాలు
కాసమస్ కస్తూరి మాత్రలు
కర్‌జన్ గోరోజనమాత్రలు
బాలక్స్ బేధి మాత్రలు
UC COPYRIGHT
ఏజంట్లు: యునైటెడ్ కన్సరన్, 54, బందరువీధి, మద్రాసు.

CIBOL సైబాల్
మొటిమలు, అడుసుపుండ్లు, గజ్జికురుపులు, నెత్తురుగడ్డలు, కాలినపుండ్లు, తామర మొదలయినవాటికి అమోఘమయిన ఔషధం.
ఎల్లచోట్ల లభిస్తుంది
ఉత్పత్తిదారులు
THE SOUTH INDIAN MFG. CO., MADURA.
ఏజెంట్లు: రాజన్ డ్రగ్‌స్టోర్స్, నైనియప్పనాయక్ వీధి, మద్రాసు 3. సీతారామ జనరల్ స్టోర్స్, బెజవాడ, సికింద్రాబాదు, బరహంపురం, మధుర గిరిజా మెడికల్ స్టోర్స్, బెంగుళూరు సిటీ.
సిలోన్ ఏజెంట్లు:— గనే అండ్ కంపెనీ, 98, వాడమ్‌రోడ్, పోర్టు, కొలంబో.

పద్దు పెద్దదైనా, లేక చిన్నదైనా, లాయిడ్స్ బ్యాంక్ లిమిటెడ్‌వారు క్లయింటుల అందరి యోగక్షేమాన్ని సమాన శ్రద్ధతో కనిపెడతారు. మద్రాసులో స్థాపించబడిన కొత్త శాఖ ఇదే రీతిగా ప్రజాసేవ చేయగలదు. అనేక సంవత్సరాల అనుభవంపై ఈ సేవా లక్ష్యం ఆధారపడివున్నది.

LLOYDS BANK
LIMITED
(ఇంగ్లండులో స్థాపితం)
202, మౌంట్‌రోడ్, మద్రాసు.

| | | |
|---|---|---|
| చందావేసిన మూలధనం | — | పౌ. 73,302,078 |
| చెల్లించిన మూలధనం | — | పౌ. 15,810,252 |
| రిజర్వ్ ఫండ్ | — | పౌ. 11,500,000 |

కుష్ఠు ★ బొల్లి
అన్నిరకముల కుష్ఠులకు, బొల్లి వ్యాధులకు, ఇతర చర్మ వ్యాధులకు గ్యారంటీగా పనిచేయుచున్న మా ఔషధరాజములే!!
క్రొత్తగా అచ్చువేయబడిన మా తెలుగు పెద్ద కేటలాగులు. 10 భాషలలో ముద్రించియున్న కేటలాగులు, యోగ్యతాపత్రములు ఉచితము.
REDDY
రెడ్డి & కో.,
(రిజిష్టర్డ్)
H. O. గోపాలపురం
(వయా) తణుకు, తూర్పు గోదావరి జిల్లా

ఒకసారి రుద్దిన దగ్గులు నివారించును
రెండు విధములు

రాత్రివేళ సీమొక్కు దగ్గును పడిశమును నివారించుకోగలవు. ఏ నిద్రని, రొమ్మును కారనోట్ వేపర్ రబ్బుతో రుద్దుము. ఈ త్వరితా ఔషధము వేడిచేసిన ఆవిరిగా, [illegible] రొమ్ముకాను నివారించును. [illegible] చీము పట్టుకుండా, ఆవిరి నోటిద్వారా, ముక్కు ద్వారా ఊపిరితిత్తులలో కొళాయిలలోకి పోవును. నొప్పి తగ్గును ఎన్నను అనుపేయును. శ్వాస సులువగును. ఈ కారనోట్ వేపర్ రబ్బు చిన్న పిల్లలకుకూడ చాల సురక్షితమైనది.

కారనోట్ వేపర్ రబ్బు దగ్గు, పడిశము, పొడిదగ్గు, శ్వాసకాస దగ్గులనుపోగొట్టును. ఒకడబ్బి 9 అణాలకు ప్రతిచోట దొరకును

# ఆంధ్రదేశంలో స్వాతంత్ర్యోత్సవం

**ఆగస్టు 15 వ తేదీని ఆంధ్రదేశంలో స్వాతంత్ర్యోత్సవం వైభవోపేతంగా జరిగినట్టు గ్రామగ్రామంనుంచీ "ఆంధ్ర ప్రభ" కార్యాలయానికి వార్తలు చేరుతున్నాయి. ఈ గ్రామాల పేర్లను ప్రకటించగోరినా, అది ఆంధ్రదేశంలోని అన్ని పల్లెలపేర్ల పట్టికగా పరిణమించగలదు గనక ఆ ప్రయత్నాన్ని సయితం చేయక, స్వాతంత్ర్యోత్సవ వార్తల ప్రకటనను నేటితో విరమిస్తున్నాము—ఎడిటర్.**

## భారత స్వాతంత్ర్య మహాదినోత్సవం

### కేంబ్రిడ్జిలో

కేంబ్రిడ్జి, ఆగస్టు 18—

కేంబ్రిడ్జి యూనివర్శిటీ మజ్లీసు ప్రత్యేకంగా విందుచేసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని వైభవంగా జరిపారు.

బ్రిటన్‌లోని ఇండియా హైకమీషనర్ తరపున శ్రీ ఎ. ఫీ. హెచ్ హాల్ (పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్) విందుకు హాజరయ్యారు. మజ్లీసు హైకమీషనర్ పంపిన అభినందనలను శ్రీ సుధీర్ ఘోష్ అందజేసి ఆయన తరపున మజ్లీసు త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు.

కేంబ్రిడ్జిలో ఇండియన్ రెస్టారెంట్ ఒక్కటి మాత్రమే వుంది. ఆ రెస్టారెంట్‌లోనే స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. మజ్లీసు అధ్యక్షుడు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ముస్లింవిద్యార్థులు కూడా భారత స్వాతంత్ర్య దినోత్సవంలోనే పాల్గొన్నారు.

మజ్లీసు పాకిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరపడం లేదు

### బర్మాలో

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

బర్మా జాతీయనాయకుల దుర్మరణంవల్ల బర్మా దేశమంతటా విషాదవాతావరణం యేర్పడివుండడం వల్ల బర్మాలో భారత స్వాతంత్ర్య దినోత్సవం జరపబడలేదు.

అక్కడక్కడ కొన్ని సభలు జరిగాయి కాని, ఏవైనా ఉత్సాహంగా జరగలేదు.

స్వాతంత్ర్య దినోత్సవంలో ప్రథమఘట్టంగా ఇండియన్ హైకమిషనర్ కార్యాలయంపై అధికారరీత్యా త్రివర్ణపతాకం ఎగరవేయబడింది. ఈ ఉత్సవానికి బర్మా గవర్నర్, మంత్రులు, రాయబారులు, మరికొందరు హాజరైనారు.

భారతీయ పాఠశాలలు ఆగస్టు 15 వ తేదీని మూసివేయబడినవి. స్కూలు పిల్లలకు జాతీయ పతాకాల్ను మిఠాయిలు పంచిపెట్టబడినవి.

ఆగస్టు 15 వ తేదీని, బర్మా పత్రికలు నాయకుల సందేశాలతో నిండిపోయాయి. పత్రికలు సంపాదకీయాలలో ఇండియా, పాకిస్తాన్‌లను అభినందిస్తూ ఉభయ అధినివేశ రాజ్యాలపట్ల సౌహార్దాన్ని ప్రదర్శించాయి. గాంధీజీ, పండిట్ నెహ్రూ, మిస్టర్ జిన్నా, లార్డ్ మౌంట్‌బాటెన్ ఫోటోలుకూడా పత్రికలు ప్రకటించాయి. భారతీయ భాషలలో వెలువడే పత్రికలు, ముఖ్యంగా తమిళ పత్రికలు, ప్రత్యేక సంచికలు వేశాయి.

బర్మా ప్రభుత్వానికి చెందిన భారతీయ ఉద్యోగులకు ఆగస్టు 15 వ తేదీన సెలవు ఇవ్వబడింది.

## బందరుతాలూకా కంచడంలో దొమ్మీ

### నలుగురి మరణం

(మన విలేఖరి)

బందరు, ఆగస్టు 19—

బందరు తాలూకా కంచడంగ్రామంలో జరిగిన దొమ్మీసందర్భంలో ఒకరు తక్షణం చచ్చారు. గాయపడినవారిని ఇద్దరిని బందరు తీసుకువస్తుండగా మార్గమధ్యంలో వారు చనిపోయారు. గవర్నమెంటు ఆసుపత్రికి తీసుకువస్తున్న దారిలో మరొకరు మరణించారు. గాయపడినవారిని ఇద్దరిని ఆసుపత్రిలో చేర్చారు

వెంటనే పోలీసు సూపరింటెండెంటు పోలీసులతో అక్కడికివెళ్లి 19 మందిని అరెస్టుచేశారు.

## "దేశాభిమాని" కేసులో

### ధరావతు వాపసు

మద్రాసు, ఆగస్టు 19—

"దేశాభిమాని" ప్రెస్‌నుంచి 1946 ఆగస్టు 10 వ తేదీని "ప్రీచింగ్స్ అండ్ వార్నింగ్స్ ఆఫ్ 1921" అనే కరపత్రం ప్రకటించబడిన సందర్భంలో ఆ ముద్రాశాలాధిపతి రు. 3,000 ధరావతు చెల్లించవలసి వచ్చింది. నేడు మద్రాసు హైకోర్టులో చీఫ్ జస్టిస్ మిస్టర్ బెల్, న్యాయమూర్తి గోవిందరాజాచారిగార్లు "దేశాభిమాని" కేసు సందర్భంలో ప్రెస్ ఎమర్జెన్సీ చట్టంకింద ధర్మబద్ధంగా ఆ ధరావతు సొమ్మును వాపస్ యివ్వవలసిందని ఉత్తరువు జారీచేశారు.

### తిరుపతిలో

ఎన్నడు కని విని యెరుగని ఉత్సాహం స్వాతంత్ర్య దినోత్సవసమయంలో ప్రజలు ప్రదర్శించారు. దేవస్థానపాఠశాలల విద్యార్థులు ప్రాతఃకాలం ప్రజలను మేల్కొల్పుతూ వీధులలో ఊరేగారు. సూర్యోదయసమయంలో ప్రజలందరు కలిసి శ్రీ గోవిందరాజస్వామివారి పుష్కరిణీ ఆవరణలో సమావేశమైనారు. అప్పట శ్రీ టి. కె. నరసింహాచారిగారు జాతీయపతాకను ప్రతిష్ఠించారు. రాత్రి శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి యింట ప్రత్యేక పూజలు జరిగినవి. శ్రీ వేంకటేశ్వరస్వాముల వారి సన్నిధిలో విశేషపూజలు జరిగినవి. దేవునికి "ఖద్దరువస్త్రాలు" తొడిగి గరుడోత్సవం చేశారు సాయంత్రం గొప్ప ఊరేగింపు జరిగింది. గాంధీవీధిలో శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు గాంధీజీ విగ్రహం ఆవిష్కరించారు. పిమ్మట గొప్ప బహిరంగసభ జరిగింది. దేవస్థాన కమిషనర్ శ్రీ ఎ. కయరాం నాయుడుగారు అధ్యక్షత వహించారు.

### నిడదవోలులో

ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్య దినోత్సవం వివిధ స్థానిక సంస్థలచే బ్రహ్మాండంగా జరుపబడింది ఊరేగింపులు, సభలు జరిగినవి. ప్రభాతభేరీ, జాతీయపతాక ప్రతిష్ఠాపనలు జరిగినవి. మధ్యాహ్నం బ్యాండువాయిద్యాలతో ఊరేగింపు జరిగిన పిమ్మట శ్రీ కాశీపట్టపు కొండయ్యగారి అధ్యక్షతను పెద్దబహిరంగసభ జరిగిం. శ్రీ తల్లాప్రగడ నరసింహ శర్మగారు సభను ప్రారంభించారు.

16 వతేదీని రాట్నపు పోటీలు. బీదలకు అన్నదానం, భరతనాట్యాలు ఏర్పాటుచెయ్యబడినవి. నిడదవోలు పంచాయితీబోర్డు స్థలంలో శ్రీ కుమ్మల పల్లి కోటయ్యగారిచే స్వాతంత్ర్య భవన నిర్మాణానికి పునాది వెయ్యబడింది.

### యల్లంపేటలో

ఆగస్టు 15 వ తేదీ ఉదయం 7 గంటలకు శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో దేశనాయకులపేర అభిషేకాలు జరిపి తర్వాత జాతీయ పతాకోత్సవం సుమారు వేయిమంది ప్రజలు వెంటరాగా అతివైభవంగా జరిగింది. 9 గంటలకు పతాక వందనోత్సవం జరిపి గ్రామంలో పతాకాన్ని ప్రతిష్ఠించారు. బాలబాలికలకు మిఠాయిలు పంచిపెట్టబడినవి. బడిపిల్లలు వినోద నాటకాలు ప్రదర్శించారు. వారికి బహుమానాలివ్వబడినవి. సాయంత్రం 72 జతల యెద్దులు కట్టిన బండిని జాతీయ పతాకాలతో అలంకరించి ఊరేగింపు జరిపారు. కొందరు ప్రముఖులు బీదలకు అన్నదానం చేశారు. బహిరంగ సభలో స్వాతంత్ర్య దినోత్సవం సందేశాన్ని గురించి ప్రసంగాలు చెయ్యబడినవి. సభలో సుమారు రెండు వేలమంది ప్రేక్షకులు పాల్గొన్నారు.

### వెంకటగిరిలో

14 వతేదీ రాత్రి 1 గంటకు శ్రీ చీర్ల గురునాథం గారు "జండాచౌక్" వద్ద జాతీయపతాకం ప్రతిష్ఠించారు. 15 వ తేదీని కాంగ్రెసు కార్యాలయం మీద శ్రీమతి పి రుక్మిణమ్మగారు జాతీయపతాక ప్రతిష్ఠించారు. శ్రీ వేంకటగిరి రాజాగారి హుజూర్ గేటువద్ద జాతీయపతాకను శ్రీ సంస్థాన హుజూర్ ఆఫీసర్ స్థాపించి, 31 ఫిరంగులు పేల్చారు అన్ని ప్రభుత్వభవనాలపైన జాతీయపతాకలు ఎగురవెయ్యబడినవి. ఉదయం హైస్కూలు విద్యార్థులు ఊరేగింపుగా బయలుదేరి నగర సంకీర్తనం చేశారు. విద్యార్థులందరికి మిఠాయి పంచిపెట్టబడింది.

### తిరుత్తణిలో

భవనాలు, దేవాలయాలు జాతీయపతాకాలతో అలంకరింపబడినవి. గాంధీజీ, నేతాజీ, పండిట్ నెహ్రూల చిత్రపటాలతో అలంకరింపబడి, 62 జతలఎద్దులుకట్టినరథంతోగొప్ప ఊరేగింపుజరిగింది. స్థానికేశ్వరుడైన శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకం, విశేషదీపారాధన, అర్చనలును, రాత్రి నెమలివాహన మహోత్సవం జరిగినవి. శ్రీ హనుమాన్ జ్యోతిష ఆశ్రమంలో విశేషపూజ, జప, హోమాలు, దైవ ప్రార్థన జరిగినవి. సాయంత్రం గాంధిమైదానంలో గొప్పబహిరంగ సభ శ్రీ డి. మునిరత్నంనాయుడు గారి అధ్యక్షతను జరిగింది.

### మునిపురంలో

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో 15 వ తేదీ ఉదయం 4-30 గంటలకు బ్రాహ్మణులు, ఇతరులు కలిసి మేలుకొలుపుపాటలలో, జాతీయ గీతాలతో హరిజనవాడకు వెళ్లి, అక్కడివారిని పతాకోత్సవానికి ఆహ్వానించారు. ఉదయం 8 గంటలకు గాంధీజీపటం ఊరేగించబడింది. 9 గంటలకు పతాకోత్సవం జరిగింది. తరువాత ప్రాథమిక పాఠశాలవద్ద బహిరంగసభ శ్రీ కుమారస్వామి పిళ్లెగారి అధ్యక్షతను జరిగింది. 500 మంది హరిజనులకు గ్రామస్థులు అన్నదానం చేశారు.

### ముసల్‌రెడ్డిపల్లెలో

స్వాతంత్ర్యదినోత్సవం యువకులవారిచే సంయుక్తంగా జరుపబడింది. ఆగస్టు 15 వ తేదీ తెల్లవారుజామున 5-30 గంటలకు ప్రభాత్‌ఫేరీ జరుపబడింది ఉదయం 9 గంటలవేళ శ్రీ రాచమర్ల పెద్దవీరారెడ్డిగారు పతాకప్రతిష్ఠాపన చేశారు. సాయంత్రం 4 గంటలనుంచి 7 గంటలవరకు దేశనాయకుల పటాలు ఊరేగింపబడినవి. ఇంటింట పూజ జరిగింది. గ్రామంలో రెండు వందలమంది బీదప్రజలకు అన్నదానం జరిగింది.

### భద్రాచలంలో

భారత స్వాతంత్ర్య దిన మహోత్సవ సందర్భంలో 14 వ తేదీ రాత్రి 12-5 గంటలకు శ్రీ రామాలయంలో పూజలు, అభిషేకాలు జరిగినవి. ప్రభాతఫేరీలు, ఊరేగింపులు పట్టణమంతటా జరిగినవి. జాతీయ పతాకాలు అన్ని ప్రభుత్వ భవనాలపైన, స్వంత యిండ్లపైన ఎగురవేయబడ్డవి బాలబాలికలకు మిఠాయిలు, బీదసాదలకు అన్నదానం జరిగినవి.

### తిమ్మానాయుడుపాలెంలో

ఆగస్టు 15 వ తేదీ ఉదయం 8 గంటలకు పతాకోత్సవం జరిగింది. మధ్యాహ్నం 2-30 గంటలకు బహిరంగసభ జరిగింది. ఎక్కా రంగ నాయకమ్మగారు సభకు అధ్యక్షత వహించారు. తరువాత ఎనిమిదిజతల ఎడ్లబండిపైన నాయకుల పటాలను అలంకరించి ఊరేగింపు చేశారు.

### పెనమనాడులో

శ్రీ చెన్నమల్లేశ్వరస్వామివారి దేవాలయంలో 14 వ తేదీ రాత్రి 12 గంటల ఒకనిమిషానికి పతాకప్రతిష్ఠాపన, అభిషేకం దేవాలయ ధర్మకర్త శ్రీ కనకమేడల శివరామయ్యగారిచే జరుపబడినది. ఫలహారాలు పంచిపెట్టబడినవి.

### ప్రొద్దుటూరులో

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో ప్రతివీధి జాతీయపతాకాలతో, విద్యుద్దీపాలతో అలంకరించబడింది, మహాత్మాగాంధి- జవహర్‌లాల్ నెహ్రూ- సుభాష్‌బోసు మున్నగు నాయకులకు, జై, జై, నినాదాలుచేస్తూ, లారీలలో, మోటార్లలో గొప్ప వూరేగింపులు జరిగినవి. అన్నిమతాలవారు ఆనందోత్సవాలలో పాల్గొన్నారు.

14 వ తేదీ రాత్రి 12 గంటలకు తాలూకాఫీసు భవనంపై 11 బొట్లను కాల్చారు. విద్వాన్ శ్రీ పుట్టపర్తి నారాయణాచార్లుగారు "స్వదేశీగీతము" వినిపించారు - రాత్రి అంతా ప్రొద్దుటూరు పట్టణం వైభవాలలోను, ఆనందంలోను, అలంకారాలలోను మునిగిపోయింది.

15 వ తేదీ తెల్లవారుజామున కాంగ్రెసు సేవాదళం ప్రభాతఫేరీతో వుత్సవం జరిగింది. మునసబు కోర్టు, తాలూకాఫీసు భవనాలపై జిల్లా మునసబు జనాబ్ అబ్దుల్ జబ్బారు సాహెబ్ త్రివర్ణపతాక ప్రతిష్ఠాపనోత్సవం జరిపారు.

వ్యాపారస్థుల సంఘంవారు బీదలకందరికి అన్నదానం, వస్త్రదానం చేశారు. రథంమీద జాతీయ నాయకుల చిత్రపటాలు, ఏనుగుపై జాతీయపతాకలు, తెల్లని గుఱ్ఱంపై నేతాజీపటం ఊరేగింపబడినవి. రాత్రి 7 గంటలకు జనాబ్ అబ్దుల్ జబ్బారుసాహెబ్ బహదూర్, అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

ప్రొద్దుటూరు తాలూకాలోని కొర్రపాడు, గోపవరం, బొల్లవరం మున్నగు గ్రామాలలో స్వాతంత్ర్యోత్సవాలు మిక్కిలి వైభవంగా జరిగినవి.

### మద్రాసులో

చెన్నపురిజిల్లా ఆంధ్ర కాంగ్రెస్ కమిటీ యాజమాన్యాన మైలాపూర్ డివిజన్ కాంగ్రెస్ సంఘంవారు 15 వ తేదీ ఉదయం 5 గంటలకు కేసరీ హైస్కూలునుంచి ప్రభాత్ ఫేరీ జరిపారు. వారు జాతీయ పతాకలతో, అనేక పుష్ప వస్త్రాలతో అలంకరించిన రథంలో భారతమాత, గాంధీజీ, నెహ్రూ, బోస్ చిత్రపటాల నమర్చి, ఒకవరుస గుర్రాలు, యింకొక వరుస కేసరీ హైస్కూలువారి స్కౌట్లు, వాలంటీర్లు, మహిళా వాలంటీర్లు, బాండు, సన్నాయి వాయిద్యాలతో కైమైలు పొడవున జయ జయ ధ్వనులుచేస్తూ, జాతీయగీతాలు పాడుతూ బయలుదేరి లజ్ రోడ్డు మీదుగా కపాలేశ్వర దేవాలయం ప్రదక్షిణంచేసి వెంకటాచల మొదలి వీధిలోవున్న మైదానంలో సమావేశమైనారు. నాటి సభకు శ్రీ యం. కె. వి. రెడ్డి (చెన్నపురి ఆంధ్రజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు) గారు అధ్యక్షత వహించారు. శ్రీ యం. కె. వి. రెడ్డిగారు జాతీయ పతాక జయ జయ ధ్వనులమధ్య ప్రతిష్ఠించారు.

### అంగలకుదురులో

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో 15 వ తేదీ ఉదయం 8 గంటలకు శ్రీ శరణు రామస్వామిగారిచే జాతీయ పతాక ప్రతిష్ఠాపన జరిగింది. సాయంత్రం 3 గంటలకు శ్రీ రంగాగారిచే నేతాజీ విగ్రహప్రతిష్ఠాపన, బీదలకు వస్త్రదానం చెయ్యబడింది. పిల్లలకు మిఠాయి వగైరా పంచిపెట్టబడింది. రాత్రి "ఢిల్లీ కోట" అను నాటకం నెహ్రూ సమాజం వారిచే ప్రదర్శింపబడింది.

### సోమవరంలో

రైతు సంఘంవారు 15 వ తేదీ ఉదయం 9-30 గంటలకు జాతీయ పతాక ప్రతిష్ఠాపన, మధ్యాహ్నం 12 గంటలకు బీదవారికి సంతర్పణ, 3-30 గంటలకు భారతమాత ఊరేగింపు చేశారు.

### రాంపురంలో

స్వాతంత్ర్య దినోత్సవం అతివైభవంగా జరిగింది 15వ తేదీ ఉదయం శ్రీ చెన్నప్పచే పతాక వందనం చేయించబడింది. స్వాతంత్ర్య దిన ప్రాముఖ్యాన్ని గురించి ప్రసంగం చెయ్యబడింది. బాలబాలికలకు తినుబండారాలు పంచాయితీబోర్డు అధ్యక్షునిచే పంచిపెట్ట బడినవి.

### తాడేపల్లి గూడెంలో

[illegible]

...గింపులు, బహిరంగసభలు జరిపారు. సాయంకాలం మహాసభ కొవ్వలి గోపాలరావుగారి అధ్యక్షతను జరిగింది. బాల బాలికలు, వివిధసంస్థల ప్రతినిధులు, ప్రత్యేకోపన్యాసకులు పాల్గొన్నారు. రాత్రి "ఢిల్లీకోట" అనే నాటకం ప్రదర్శింపబడింది.

### మార్కాపురంలో

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో ఇండ్లు, దుకాణాలు, ప్రభుత్వభవనాలు, వీధులు, జాతీయ పతాకలతో, తోరణాలతో అలంకరింపబడినవి. హిందువులు, ముస్లింలు జాతీయనినాదాలతో, బ్యాండుమేళంతో ఊరేగింపుచేశారు. పంచాయితీ బోర్డు అధ్యక్షుడు శ్రీ పి. విశ్వనాథరావుగారు పతాక ప్రాముఖ్యాన్ని గురించి ప్రసంగించారు. జిల్లామునసబు, రివెన్యూ డివిజనల్ ఆఫీసర్లు, యితర ప్రభుత్వోద్యోగులు పతాకవందనంచేశారు.

సాటుగైదువేలమందికి తినుబండారాలతో సమృద్ధిగా విందుజరిగింది. నిరుపేదలకు వస్త్రదానం చెయ్యబడింది. సాయంత్రం పెద్ద బహిరంగసభ జరిగింది.

### నంద్యాలలో

స్వాతంత్ర్యోత్సవం 15 వ తేదీని స్థానిక కాంగ్రెసు సంఘ యాజమాన్యాన వైభవంగా జరిగింది. ప్రజలందరు యిండ్లను అలంకరించి ఉత్సాహంతో ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెసు నాయకులు, సేవాదళ సైనికులు, ప్రజలు, బాలురు, బాలికలు బారులు తీరి నాయకుల పటాలతో ఊరేగింపు చేశారు. గాంధీచౌకులో శ్రీ వివర్తి వెంకటసుబ్బయ్య (యం. ఎల్. ఎ.) గారు పతాక ప్రతిష్ఠాపన చేశారు. సాయంత్రం బహిరంగసభ జరిగింది. రాత్రి 10 గంటలకు శ్రీ నేతాజీ సుభాష్ నాట్యమండలివారు "ఎర్రకోట" అనే నాటకం ప్రదర్శించారు.

### కర్నూలులో

15 వ తేదీని స్వాతంత్ర్యోత్సవం కర్నూలు కాంగ్రెసువారి చేతను, వ్యాపార మండలివారి చేతను, కర్నూలు పట్టణ కాంగ్రెసు సేవాదళ సైనికులచేతను జరుపబడింది. ప్రతి దుకాణం, ప్రతి గృహం పచ్చని తోరణాలతో అలంకరింపబడింది. జాతీయ ధ్వజస్థాపన జరుపబడింది. కర్నూలు పట్టణం కిలకిలలాడింది. ఊరేగింపులో స్థానిక కాంగ్రెసువారు కమ్యూనిస్టు వారు, ముస్లింలీగ్‌వారు పాల్గొన్నారు.

సాయంత్రం శ్రీ ఎమ్. శంకరరెడ్డిగారి అధ్యక్షతను పోలీసు మైదానంలో బహిరంగ సభ జరిగింది

### నిడుబ్రోలులో

15 తేదీ వుదయం అదాలగోపాలం పతాకోత్సవంలో పాల్గొని పతాకవందనం చేశారు "జై హింద్" ముద్రతో పతాకముద్రతో ఆచార్య రంగాగారు రాములవారి యెద్దును ఆబోతుగా వదిలారు. పంచాయితీ బోర్డు భవనంపై పతాకం ప్రతిష్ఠింపబడింది. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టబడినవి. బాణసంచా కాల్చబడింది. విద్యాలయంవద్ద వివిధ రాజకీయరంగాలలో పాల్గొన్న వారిని ఆచార్య రంగాగారు పతాకముద్రించిన ఖద్దరు చేరుమాళ్లతో సత్కరించారు.

### బరంపురంలో

స్వాతంత్ర్య దినోత్సవ సమయంలో వివిధ సంఘాలవారు అత్యుత్సాహంగా కృషిచేశారు. విద్యుద్దీపాలతో అలంకరింపబడ్డ జాతీయపతాకలు ప్రతిష్ఠింపబడ్డవి. ప్రభాతభేరీలు జరిగినవి. ఫిరంగులు ప్రేల్చబడినవి. ఊరేగింపులు చెయ్యబడినవి. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టబడినవి. బీదవారికి అన్న, వస్త్రదానాలు చెయ్యబడినవి. నాటకప్రదర్శనాలు జరిగినవి. 62 ఎడ్లతో రథోత్సవం జరిగింది. జాతీయ పతాక ఎగరని గృహంలేదు.

### సత్తెనపల్లిలో

ఆగస్టు 15 వ తేదీ ఉదయం ప్రతిగృహం, ప్రతివీధి జాతీయజండాలతో, పచ్చతోరణాలతో అలంకరింపబడింది. గాంధిచౌకువద్ద పందిరిలో ఉదయం పతాకప్రతిష్ఠాపన మొదలు అర్ధరాత్రి వరకు వివిధ వినోదప్రదర్శనాలు జరిగినవి. అలంకరింపబడిన రథంపై జాతీయనాయకుల చిత్రపటాలు అమర్చబడినవి. పెద్ద ఊరేగింపుజరిగింది. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, జత్తుల రామదాసుగార్లు మున్నగువారు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యాన్ని గురించి గంభీరోపన్యాసాలు చేశారు. బీదలకు అన్నదానం జరిగింది.

### ఏలూరులో

14 వ తేదీ రాత్రికే పట్టణంలో అనేకచోట్ల విద్యుద్దీపములతో అలంకారాలు చెయ్యబడినవి, కార్మికులవీధులు ముగ్గులతోను, తోరణాలతోను అలంకరింపబడినవి.

15 వ తేదీ ఉదయం జిల్లా ఆఫీసులమీద జాతీయజండాలు ఎగురవేయబడినవి. విద్యార్థులు బారులుతీర్చి ఊరేగింపుచేశారు. ఉదయం జిల్లా కాంగ్రెసు ఆఫీసువద్ద శ్రీమాన్ ఆత్మకూరు గోవిందాచార్యులుగారు జాతీయజండాను ప్రతిష్ఠించారు. సి. ఆర్. రెడ్డి కళాశాలలో శ్రీ మోతే నారాయణరావుగారు, హైస్కూలులో శ్రీ సోమంచి లింగయ్యగారు, సాహిత్యమండలిస్థలంలో శ్రీ బుద్దిరాజు రాజభూషణరావుగారు, ఇంకనూ పట్టణంలో పలుచోట్ల పలువురు ప్రముఖులు జాతీయ పతాకములను ఎగురవేసి జాతీయ జండానుగురించి ముచ్చటించారు.

[illegible] లతో, బస్సులతో, లారీలతో పెద్ద ఊరేగింపు జరిగింది.

సాయంకాలం శ్రీ మోతే నారాయణరావుగారి అధ్యక్షతను గొప్ప బహిరంగసభ జరిగింది. సభకు ముప్పదివేల ప్రజలకుపైగా వచ్చారు. బొమ్మ బాణసంచా కాల్చబడినవి.

### కోయిలకుంట్లలో

15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం మహావైభవంగా జరిగింది. పట్టణమంతా తోరణాలతో, జాతీయపతాకాలతో అలంకరింపబడింది. 14 వ తేదీరాత్రి 12 గంటలకు మందుసామాను పేల్చబడింది. తెల్లవారుజామున ప్రభాతఫేరీ జరిగింది. ఉదయం చౌకులో శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు జాతీయపతాకం యెగురవేశారు.

మధ్యాహ్నం బీదలకు అన్నదానం జరిగింది. బీదలకు వస్త్రాలు, మిఠాయి పంచిపెట్టబడినవి.

సాయంత్రం 4 గంటలనుంచి 6 గంటల వరకు జాతీయ నాయకుల పటాలను బండిలో అలంకరించి మేళతాళాలతో జాతీయగీతాలతో మహావైభవంగా ఉత్సవం జరిపారు.

ఉత్సవానంతరం బోర్డు హైస్కూలు ఆవరణలో శ్రీ డి. ఎ. సుబ్బారెడ్డిగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది.

### వినుకొండలో

15 వ తేదీని వీధులు జాతీయ పతాక తోరణాలతో చక్కగా అలంకరింపబడ్డవి. తాలూకా కచ్చేరి భవనంపై స్వతంత్ర భారత పతాక స్థాపన జరిగినమీదట శ్రీ తురిమెళ్ల పట్టాభిరామయ్యగారిచే గాంధీజీ విగ్రహం ప్రతిష్ఠింపబడింది. తరువాత మేళతాళాలతో, జయజయ ధ్వానాలతో ఊరేగింపు జరిగింది. టి. సాంబయ్యగారు బస్సుస్టాండువద్ద శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ శిలావిగ్రహం స్థాపించారు. చౌకుబజారులో శ్రీ నేతాజీ శిలావిగ్రహం 12 అడుగుల ఎత్తున ప్రతిష్ఠింపబడింది. పి. హనుమంతరావుగారు తమ సత్రంవద్ద గాంధీజీ విగ్రహం స్థాపించారు. హైస్కూలు సమీపమున పార్కులో గాంధీజీ విగ్రహం ప్రతిష్ఠింపబడింది. అన్ని భవనాలపై, దుకాణాలపై, గృహాలపై పతాకాలు ఎగురవెయ్యబడినవి. అన్ని పాఠశాలలలో బాలబాలికలచే నాటక ప్రదర్శనాలు జరుపబడినవి. సాయంకాలం గొప్పబహిరంగసభ జరిగింది

### రాజమహేంద్రవరంలో

భారత జాతీయ స్వాతంత్ర్య మహోత్సవం అత్యంత ఆకర్షణీయంగా జరిగింది జాతీయ పతాకాలతో, మామిడి తోరణాలతో పట్టణం కిలకిలలాడింది పౌరులందరు విజయ ఘోషలతో, దశదిశలు మారుమ్రోగే హర్షధ్వనాలతో సందడి చేశారు. చుట్టుప్రక్కల గ్రామాలనుంచి వేలాది ప్రజలు ఈ మహోత్సవంలో పాల్గొనడానికి కాలినడకన ప్రయాణంచేసి వచ్చారు ప్రతియిల్లు జాతీయపతాకంతో అలంకరింపబడి, ఎన్నడు కని విని యెరుగని ఆనందం వెలివిరిసింది 14 వ తేదీ అర్ధరాత్రి ఫిరంగులు, బాణసంచాలు ప్రేల్చబడినవి. పట్టణమంతా విద్యుద్దీపాలతో అలంకరింపబడింది. ప్రతి భవనంపైన జాతీయపతాక తాండవమాడింది.

ఇచ్చట సెంట్రల్ జైలునుంచి ఈ ఆనందసమయంలో ప్రభుత్వంవారు 440 మంది ఖైదీలను వదలిపెట్టారు రాత్రి 12 గంటలకు ఫిరంగి మోతలతో బాణసంచా వేడుకతో ఉత్సవం ప్రారంభమైంది. అప్పుడే గాంధీగారి శిలా విగ్రహం శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారిచే ప్రతిష్ఠింపబడింది. అప్పటినుంచి ఆ వీధికి 'అన్నపూర్ణయ్య వీధి" అని నామకరణం చెయ్యబడింది. ఉదయం వివిధ సంస్థలవారు విజయ సంకీర్తనం చేస్తుంటూ సాము, గరడీ ప్రదర్శనంతో పట్టణమంతా వూరేగారు. స్కూలు పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టబడినవి. ఉదయం సుమారు 8 గంటలకు శ్రద్ధానందఘాటులో శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారిచే నేతాజీ సుభాస్‌చంద్రబోసు విగ్రహాన్ని స్టీము లాంచీల కంపెనీవారు ప్రతిష్ఠింపజేయించారు. ఆవెంటనే స్టీమర్లపై గోదావరినదిలో నేత్రపర్వంగా ఊరేగింపు జరిగింది. తర్వాత సుమారు 9½ గంటలకు శ్రీ కెర్నల్ రాజు (నేతాజీ అంతరంగిక వైద్యుడు) గారి అధ్యక్షతను పోలీసు మైదానంలో జరిగిన మహాసభలో వివిధ ప్రదర్శనాలు చేశారు. అచ్చట సమావేశమైన 30 వేల మంది ప్రజలు అమిత భక్తిశ్రద్ధలతో పతాక వందనం చేశారు.

సాయంకాలం 4 గంటలనుంచి గొప్ప ఊరేగింపు జరిగింది. సాయంకాలం పెద్ద సభ జరిగింది.

రాత్రంతా, స్వాతంత్ర్య చరిత్రను వర్ణించే బుర్ర కథలూ, హరికథలూ చెప్పబడినవి. వివిధ నాటకాలు ప్రదర్శింపబడినవి.

## విపణి వీథి

### నవరసు రేటు

మద్రాసు, ఆగస్టు 20 —

| | రు. అ. పై. |
|---|---|
| నవరం చిల్లరధర | 73-12-0 |
| పాల్గా బంగారం | 110- 8-0 |
| మూసా బంగారం | 108- 0-0 |
| వెండి వందతులాలు | 176- 8-0 |
| వెండి తులం | 1-12-0 |

### ఆముదం

| | |
|---|---|
| జాతన | 345- 0-0 |

### పంచదార

| | |
|---|---|
| 2 అందరు "హాస్‌పూర్" | 65-14-6 |

### వేరుశెనగగింజలు

(581 పౌనులు) మెసిన్ సరకు కొత్తది

| | |
|---|---|
| "బజారు ధర" | 148- 0-0 |
| "ఆఫీసు" | 150- 0-0 |

వేరుశెనగనూనె

| | |
|---|---|
| బజారు ధర (రెడి) | 315- 0-0 |

### కొబ్బరినూనె

| | |
|---|---|
| (38 తౌన్లు) గల డబ్బి 1 కి | 29- 0-0 |

### న్యూయార్క్ ప్రత్తి [అక్టోబర్]

ఆగస్టు. 19—

| | |
|---|---|
| నేటి ఓపెనింగు | 32.87 |
| నేటి క్లోజింగు | 32.84 |

1947 సర్వజిత్‌నామ సంవత్సర

నిజశ్రావణ శుద్ధ పంచమి

గురువారం ఆగస్టు 21-వ తేదీ

పంచమి పగలు 8-29 గంటలవరకు

చిత్త నక్షత్రం పగలు 2-19 గంటలవరకు

వర్జ్యం: రాత్రి 7-58 నుంచి 9-36 గంటలవరకు

## కారుమూరు ఆహారసంఘం

### పాతది రద్దు: కొత్తదాని ఎన్నిక

రేపల్లె, ఆగస్టు 16—

మునుపటి కారుమూరు ఆహారసంఘం రద్దు ఆయినందున కొత్తసంఘానికి అధ్యక్షులుగా శ్రీ యడం చన్నయ్యగారు, కార్యదర్శిగా శ్రీ పల్లా శివయ్యగారు ఏకగ్రీవంగా ఎన్నుకొనబడ్డారు. అధ్యక్షుల గౌరవార్థం తేనీటివిందు జరిగింది.

## రేపల్లె ఆహార సంఘం రద్దు

రేపల్లె ఆహార సంఘం రద్దుచేసినట్లు అధికార్లు ఆహారసంఘంఅధ్యక్షులు శ్రీ చావలి శ్రీకృష్ణయ్యగారికి నోటీసు యిచ్చారు. అందువల్ల ఈ సంఘం పనిచెయ్యడంలేదు. క్రొత్త సంఘం యింకా నియమింపబడనందున ప్రజలు పంచదార మొదలైన వస్తువులకు కొంత యిబ్బందిగా వున్నది.

## కుప్పంలో ప్లేగు

కుప్పం, ఆగస్టు 15—

కుప్పం రాబర్ట్‌సన్ పేటలో యిటీవల ప్లేగు వ్యాధి పుట్టింది. ముగ్గురు మరణించారు పౌరులు యిండ్లు విడిచిపెట్టి యితర ప్రాంతాలకు పోవాలని ప్రయత్నాలు చేసుకుంటున్నారు సానిక ఆరోగ్య శాఖాధికారులు వ్యాధి నివారణకై తీవ్రంగా కృషి చేస్తున్నారు.


మన్నిక ఎక్కువ వెల తక్కువ

దానిని పరిశీలించండి...... దానితో వ్రాయండి. ఎటువంటి పాళీ వ్రాతకైతే మన్నుతుంది. పటువరి మెత్తగా ఉన్నది. ఎందుకంటే, పాళీ 14 క కారెట్ అసలు బంగారం. శాశ్వతమైన ఓస్మి ఇరిడియమ్‌తో దాని మొనచేయబడింది. మెంట్‌మోర్ ఫ్లవర్ లివర్, బ్రాప్‌లో దొరుకుతుంది.

ఇంగ్లండులో చేయబడినది

MENTMORE Auto-Flow

మెంట్‌మోర్ ఆటో

వ్యాపార వివరాలకు సోల్ ఏజెంట్లు: ముల్లర్ అండ్ ఫిప్స్ (ఇండియా) లిమిటెడ్, క్వీన్స్ మాన్షన్స్, బాస్టన్ రోడ్, బొంబాయి



## ఉబ్బసం క్రిమి సంహారం 24 గంటలలో

ఒక అమెరికన్ వైద్యుని సృష్టిఫలితంగా, దగ్గు ఊపిరినొప్పి, వగర్పు, గురకతో కూడుకున్న ఉబ్బసానికి మూలకారణమైన రక్తంలోని క్రిములను సంహరించడానికి వీలుపడుతున్నది. పొడుములను కాల్చి పొగ పీల్చడంగాని, చర్మంలోకి ఇంజక్షనులుగాని అవసరంలేదు. ఈ దివ్యౌషధం మెండాకో (MENDACO) గుణం 8 నిముషాలలో కనిపిస్తుంది. అది ఉబ్బసం క్రిములను సంహరించి రక్తాన్ని శుభ్రపరిచి, శరీరానికి శక్తి చేకూర్చును కాబట్టి మీకు రాత్రులు హాయిగా నిద్రపట్టును ఇష్టంవచ్చిందితిని జీర్ణించుకోవచ్చును; జీవితానందం అనుభవింపవచ్చును. మెండాకో (MENDACO) 24 గంటలలో మీరు సులభంగా ఊపిరి పీల్చడాని వీలుపడేలాగ చేస్తుంది; జయప్రదంగా 8 రోజులలో ఉబ్బసాన్ని సంపూర్ణంగా పోగొట్టుతుంది. గుణం కనిపించనిచో ఖాళీ ప్యాకేజిని పంపితే సొమ్ము వాపసు చేయబడుతుంది. నేడే మీ కెమిస్టునుండి మెండాకో (MENDACO) సంపాదించండి. ఇది మీకు హామీ నిస్తుంది.

**Mendaco** మెండాకో ఉబ్బసాన్ని, శ్వాసకాసను, జ్వరా[illegible] నివారిస్తుంది.



"జన్మనిగ్రహం" మహిళాద్య నివారణకు, జన్మనిగ్రహానికి అమెరికాలో, కనిపెట్టిన సాధనాలు అమ్మకానికి కలవు. అంతా వాడుచున్నారు. ఫ్రెంచితొడుగు 1-కి రు. 2-8-0, పురుషులకు 6 గల పెట్టె రు. 3-0-0. వ్రాయవలెను, ఏజంటు: డాక్టర్ ఎ. కనకరాజు, చికాకోలు.



అష్టవర్గ మందుల పేటిక విద్యుత్కృత, అణుకృతాది ప్రక్రియలచే తయారు చేసిన మూలికాలోహ సమ్మేళన అష్టనివారకవర్గము. ఇవి విడిగాను, పరస్పరం కలిపిన్నీ, వాడిన తరుచువచ్చు వ్యాధులన్నింటికి పని చేయును. గ్రామవైద్యముకొరకు, గవర్నమెంటువారిచేతను, సంస్థలచేతను, కుటుంబములచేతను హిందూదేశమునం దంతట వాడబడుచున్నవి. వెల రు. 2-8-0. పెద్ద సైజులలోకూడ లభించును. కావలసినవారికి కరపత్రములు పంపబడును.






## చుంబనం ప్రేమప్రభావానికి చిహ్నంగా వుండాలి

తొలిసారి ముద్దులో మీ పెదవులు తడబడుతూ ఆతని మోవిని కలుసుకున్నప్పుడు, ........మీ నోటి దుర్గంధంవల్ల రెండవసారి రసాస్వాదనకు భంగం కలిగించకండి. 10 మందిలో 7 గురికి నోటి దుర్వాసనవుంటుంది. అది వారికి తెలియదు.

కనుక, ఈ విషయమై శ్రద్ధవహించండి. కాల్గేట్ డెంటల్ క్రీమును ఉపయోగించండి దాని నురుగు పండ్ల సందులలో ప్రవేశించి సూక్ష్మక్రిములను, దుర్వాసనకు, పండ్లమాలిన్యానికి, చిగుళ్ల మెత్తదనానికి, పుప్పి పండ్లకు కారణమైన ఆహారాణువులను తరిమివేస్తుంది. కాల్గేట్ నుపయోగిస్తే పండ్లు పరిశుభ్రంగా, అందంగా వుంటవి చిగుళ్లు ఆరోగ్యస్థితిలో వుంటవి. నోరు పరిమళభరితంగా వుంటుంది.





కాల్ గేట్ పండ్లను శుభ్రపరుస్తుంది. అందంగా వుంచుతుంది. ఊపిరిని పరిమళభరితంగా వుంచుతుంది





Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express", Press, 180, Wallajah Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 199
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శుక్రవారం
22-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 806362

## శపథం నెగ్గించుకున్న ఆంధ్రమహిళ

(మన విలేఖరి)

రేపల్లె, ఆగస్టు 18—

పద్దెనిమిది సంవత్సరాల తరువాత శ్రీమతి పల్లిపాటి సీతమ్మగారు స్వాతంత్ర్యదినోత్సవంనాడు జుట్టుముడి వేసుకుని శపథం నెగ్గించుకున్నారు. ఇండియాకు స్వాతంత్ర్యం లభించినప్పుడు మాత్రమే జుట్టుముడి వేసుకొనదలమని ఆమె 1929 లో శపథం పట్టింది.

## సరిహద్దు నిర్ణాయక సంఘం తీర్పు

### ఇండియాతో ఆలోచించి పాకిస్థాన్ ఆమోదిస్తుందట

కరాచీ, ఆగస్టు 20—

ఇండియా ప్రభుత్వంతో సమాలోచించిన మీదట సరిహద్దు నిర్ణాయక సంఘం తీర్పును, పాకిస్థాన్ ప్రభుత్వం ఆమోదించగలదని తెలుస్తున్నది.

సరిహద్దు నిర్ణాయక సంఘం తీర్పువల్ల, పాకిస్థాన్ ప్రభుత్వం అసమ్మతి తెల్పగలదనే వార్తలకు ఆధారంలేదని ఇక్కడ మంత్రుల సన్నిహితులైన వర్గాలలో భావించబడుతున్నది.

ఒక ఉన్నత లీగ్ నాయకుడు ఈ వార్తలను చూచి నవ్వి యిలా అన్నాడు: "తీర్పువల్ల మా అసమ్మతిని ఎవరికి తెల్పగలము?"

# ఇండియన్ యూనియన్ గుండెలో అపర పాకిస్థాన్

## నిజాం సైనికులచే "పాకిస్థాన్ జిందాబాద్" అని బాహాటంగా నినాదాలు

### సర్దార్ పటేల్‌కు సంస్థాన కాంగ్రెసు నాయకుని నివేదన

### జాతీయ పతాకాన్ని హైదరాబాదు పోలీసులు అవమానపరిచినట్టుగా వెలువడిన వార్తలు సత్యమైనవని కాంగ్రెసు కార్యదర్శి విస్పష్ట ప్రకటన

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 20—

నిజాం సైన్యానికి పాకిస్థాన్‌పట్ల అశేష ప్రేమాభిమానాలున్నట్టు నేడు స్పష్టమైంది. నిజాం సైనికులలో ఇట్టి పక్షపాతం పనికిరాదని వివరిస్తూ స్వదేశ సంస్థానాలశాఖ మంత్రి సర్దార్ పటేల్‌కు సంస్థాన కాంగ్రెస్ నాయకుడు శ్రీ హెచ్. సి. హెడ్డా నేడు తంతి పంపాడు.

హైదరాబాదు, సికిందరాబాదులలో పరిస్థితి నేడు ప్రశాంతంగానే వున్నదిగాని, పతాక సత్యాగ్రహోద్యమం సందర్భంలో ఇంకా అరెస్టులు జరుగుతూనే వున్నట్టు వార్తలు వస్తున్నవి.

నేడు ఉదయాన సుల్తాన్ బజార్‌లో నైజాం సైనికులు— మొదటి బెటాలియన్— లారీలలో వెడుతూ "పాకిస్థాన్ జిందాబాద్", "కాయిదే ఆజాం జిందాబాద్", "కాంగ్రెసు ముర్దాబాద్" అంటూ నినాదాలు చేసినారని వివరిస్తూ హైదరాబాదు సంస్థాన కాంగ్రెస్ నాయకుడు శ్రీ హెచ్. సి. హెడ్డా స్వదేశ సంస్థానాలశాఖ మంత్రి సర్దార్ పటేల్‌కు టెలిగ్రామ్ ఇచ్చాడు.

నైజాం సైనికులలో ఇట్టి పక్షపాతం అన్యాయమని, అనుచితమని, ఇందుమూలంగా ఇతరులకు ద్వేషభావం పెరుగవచ్చుననికూడా ఈ టెలిగ్రాంలో హెడ్డా వివరించాడు.

సరిగ్గా ఇదేవిధంగా మరొక తంతిని, నిజాంకు కూడా హెడ్డా పంపించాడు.

ఆ సమయంలో సుల్తాన్‌బజార్‌కు వచ్చిన ఒక మిలిటరీ అధికారి ఈ సంఘటనను గురించి విచారించగలనని చెప్పాడట.

ఆగస్టు 17 వ తేదీన నిజామాబాద్‌లోని ఖద్దరు భాండాగారంనుంచి ఇండియన్ యూనియన్ పతాకాలను, కాంగ్రెస్ పతాకాలను పోలీసులు పట్టుకొనిపోయినట్టుగా వచ్చిన వార్తలనుగురించి తమ నిరసన తెలుపుతూ ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకు, స్వదేశ సంస్థానాల శాఖామంత్రి సర్దార్ పటేల్‌కు, నిజాం ప్రధాని ఛత్తారీనవాబ్‌కు హైదరాబాదు సంస్థాన చరఖాసంఘం టెలిగ్రాములు పంపింది.

### సికింద్రాబాదులో మత విద్వేషం

సికింద్రాబాదులో మతవైషమ్యాలు తగ్గిపోక పోయినా, గత రాత్రినుంచీ పరిస్థితి అదుపులోనికి వచ్చినట్టుగా ప్రకటించబడింది.

కల్లోలిత ప్రాంతాలలో గస్తీ తిరుగుతున్న పోలీసులు, సైనికులు తప్ప వీధులలో పౌరులెవ్వరూ కనపడడంలేదు. ఒకవేళ ఎవరైనా అవసరంగా వెడుతూంటే, చాలా భయపడుతునే వారు వెళ్లడం జరుగుతున్నదిగాని నిర్భీకంగా వెడుతున్నవా రెవరూ లేరు.

కల్లోలిత ప్రాంతాలనుంచి ప్రజలు సురక్షిత ప్రాంతాలకు లేచిపోతున్నారు. ఈ విధంగా చాలా మంది ఖాళీచేసినట్టుగా తెలుస్తున్నది.

బాంకులుమాత్రం నగంవరకు తలుపులు తెరిచిపెట్టుకొని పనిచేస్తున్నవి అంతకు మినహా ఒక్క దుకాణంకూడా నగరం మొత్తంమీద లేనేలేదు. విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ మూసివేయబడినవి.

హైదరాబాదు నుంచి సికిందరాబాదుకు వెళ్ళే బస్సులు ఇంకా నడవడమే లేదు.

హైదరాబాదు, సికింద్రాబాదులలో సారాయి దుకాణాలన్నింటిని మూసివేయవలసిందిగా పోలీస్ కమీషనర్ ఉత్తరువు చేశారు.

### జాతీయపతాకకు జరిగిన అవమానం

హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ కార్యాలయ కార్యదర్శి ఇలా నేడొక ప్రకటన చేశారు:

"ఇండియన్ యూనియన్ పతాకాన్ని లాగివేసిన సంఘటనపై నిజాం ప్రభుత్వం ప్రకటన కొన్ని పత్రికలలో ప్రచురించబడింది. ఆ ప్రకటన సత్యదూరమని మాత్రమేగాక కొంతవరకు వాస్తవ విషయాలను మరుగుపరుస్తున్నదని కూడా నేను చెప్పడానికి చింతిస్తున్నాను. కాంగ్రెస్ వర్కర్ల ఇంటిపై గల జాతీయపతాకాలను పోలీసులు లాగివేయడం ఎక్కడో కదాచిత్తుగా జరిగిన సంఘటనకాదని, ముందుగానే కార్యక్రమం నిర్ణయించుకొని, దానిప్రకారమే అన్నిచోట్ల యూనియన్ పతాకాన్ని పోలీసులు తీసివేసినారని బాధ్యత గల కాంగ్రెసు నాయకులు మా కార్యాలయానికి పంపుతున్న ప్రకటనలనుబట్టి విశదమౌతున్నది.

"తక్షణమే తన ఇంటిపై ఎగురుతున్న జాతీయ పతాకాన్ని లాగివేయవలసిందని స్థానిక కాంగ్రెస్ నాయకుడు శ్రీ నానారావుకు జిల్లా పోలీస్ సూపరింటెండెంటు మిస్టర్ బిదార్ వ్రాతపూర్వకంగా నోటీసు ఇచ్చాడు. ఆ ఉత్తరువు నకలు ఇప్పుడు మా కార్యాలయంలో వుంది.

"పోలీసు అధికారి [illegible] వుండగానే, పర్భణిలోని ఇండియా పోస్టాఫీసుపై ఎగురుతున్న జాతీయపతాకం ఎలా లాగివేయబడిందో పత్రికలలో ఇదివరకే ప్రకటించబడింది. గుల్బర్గా రైల్వేస్టేషన్‌లోను పోలీసులే జాతీయపతాకాన్ని లాగివేయడం మూలంగా రైలు 15 నిమిషాలు ఆలస్యంగా అక్కడనుంచి బయలుదేరినట్లుగా ప్రకటించబడినవార్త మాకు వచ్చిన నివేదికలవల్ల ధృవపరచబడింది. రాప్పూర్, రాయచూర్, జోగిపేట, జాల్ల్రవేల్పూర్ ఫులినంది మొదలగు ప్రాంతాలనుంచి కూడా ఇలాటి నివేదికలే వచ్చినవి. సత్యమైన వార్తలు ఇన్నివుండే, ఇవన్నీ అభూతకల్పనలని నైజాం ప్రభుత్వం ఎలా చెప్పగలిగిందో నాకు చాలా ఆశ్చర్యకరంగా వుంది."

### పతాకసత్యాగ్రహోద్యమంలో వివిధప్రాంతాలలో అరెస్టులు

హైదరాబాదు స్టేట్ కాంగ్రెసు కార్యాలయ కార్యదర్శి చేసిన ప్రకటనవల్ల పతాక సత్యాగ్రహోద్యమం విరివిగా సాగుతున్నట్టు తెలుస్తున్నది.

#### జాక్రాత్‌లో

ఆగస్టు 15 వ తేదీ ఉదయాన డాక్టర్ శివరామసింగ్ జాతీయపతాక ప్రతిష్ఠాపనోత్సవాన్ని జరిపి, దాదాపు వెయ్యి మంది ప్రేక్షకులు హాజరైన సభలో జాతీయపతాక విశిష్టతను వివరించి, స్వతంత్ర హైదరాబాదులో గూండాలే రాజ్యం చేయగలరని అన్నాడు. తదనంతరం డాక్టర్ శివరామసింగ్‌ను, ఆయన సహచరుడు శ్రీ నరసప్ప గారిని కరపత్రాలు పంచిపెట్టినందుకుగాను పోలీసులు అరెస్టు చేశారు.

#### డామానిడాలో

స్థానిక కాంగ్రెసు అధ్యక్షుడు పండిట్ సత్యకుమారాచారాను, కార్యదర్శిని, మరొక ఇద్దరు కాంగ్రెసు సభ్యులను అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంటు అరెస్టుచేసి, లారీలో యాద్రిగిరి వారిని పంపాడు. మొత్తంమీద 25 మంది స్థానిక కాంగ్రెసు వాదులపై ప్రాసిక్యూషన్ కేసులు దాఖలైనవి.

స్థానిక షావుకార్లను కూడా పోలీసులు అరెస్టు చేస్తున్నారు. ఈ సందర్భంలో వారిని బెదిరించి లంచాలు రాబట్టడానికి కూడా పోలీసులు ప్రయత్నిస్తున్నారు. [illegible] బలవంతంగా పోలీసులు తీసుకొని వెళ్లారు. పోలీసులు అదుపులేకుండా ప్రవర్తిస్తూ వున్నందున ప్రజలు చాలా భయపడుతున్నారు.

ఇవిగాక జహీరాపూర్, రాయచూర్, జోగిపేట

(మిగతా 2 వ పేజీలో)

## తూర్పు పంజాబ్ మంత్రివర్గం, గవర్నర్ పదవి

### కాంగ్రెస్—శిఖునాయకుల మధ్య సమాధానం

లాహోరు, ఆగస్టు 20—

పంజాబ్ గవర్నరుపదవి, ప్రధాని పదవి ఒకసారి హిందూ, శిఖులకు సంక్రమించాలని అనగా ఒకసారి హిందువు ప్రధానిగా నియమించబడితే ప్రధాని పదవి శిఖుకు, రెండవసారి గవర్నర్ పదవి ప్రధానిపదవి హిందువుకు సంక్రమించాలని హైకమాండ్, శిఖ్కు నాయకులమధ్య అంగీకరించినట్టు తెలుస్తున్నది.

తూర్పు పంజాబ్ మంత్రివర్గ నిర్మాణమును గురించి కాంగ్రెస్ హైకమాండుతో చర్చించడానికి శిఖ్కునాయకులు ఢిల్లీ వెళ్ళినపుడు ఇది జరిగింది.

## ఇండొనీసియా సమస్య

### అమెరికాపై రష్యా ఆరోపణ

### భద్రతాసంఘంలో వారం తిరిగి చర్చ

లేక్‌సక్సెస్, ఆగస్టు 20—

డచ్చివారికి, ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు మధ్య యుద్ధాకు సంబంధించిన చర్చ భద్రతాసంఘంలో శుక్రవారంనాడు తిరిగి ప్రారంభమౌతుంది. ఈ సందర్భంలో నిన్న రష్యా, జావా, సుమాత్రా అమెరికా వాణిజ్య వ్యాపారాలను తన ప్రబలంచేసుకోవాలనే ఉద్దేశంతో డచ్చివారిపై భద్రతాసంఘం తీసుకోదల్చు చర్యను త్రోసిరాజనడానికి ప్రయత్నిస్తున్నదని అమెరికాపై ఆరోపణచేసింది.

రష్యా ప్రతినిధి ఎమ్. ఆండ్రీ గ్రోమికో ఇండొనీసియా సమస్యను గురించి విచారించే నిమిత్తం భద్రతాసంఘం ఒక పరిశీలక సంఘాన్ని నియమించాలని తటస్థత్వం నెరవేరడానికి తగిన ఏర్పాట్లను చెయ్యాలని కోరాడు.

అమెరికా ప్రతినిధి మిస్టర్ హెచ్. జాన్సన్ దీనికి, ఇండొనీసియన్లకు మధ్య సామరస్యం కుదర్చడానికి ముందుకు రావడంలో అమెరికాకేమీ దురుద్దేశం లేదని, ఉభయపక్షాలు అంగీకరిస్తే తప్ప భద్రతాసంఘం మధ్యవర్తిత్వం బలవంతంగా ఏర్పాటు చెయ్యబూనడం తప్పేమే కాగలదని తెలియజేశాడు.

డచ్చి-ఇండొనీసియన్ సమస్యా పరిష్కారంలో సహాయం చెయ్యడానికి సిద్ధంగా వున్నామని అమెరికా చేసినవాగ్దానాన్ని ఉపసంహరించుకుంటూ అమెరికా విదేశాంగ కార్యాలయంనుంచి ప్రకటనవెలువడడానికి కొద్దిగంటలముందు భద్రతాసంఘంలో మిస్టర్ జాన్సన్ ఈ ప్రకటన చేశారు.

## 'ఎంతయత్నించినా రాయబారాలకు సమష్టి ప్రాతిపదిక కుదరలేదు'

### తప్పు మీదేనని ఇండియా-దక్షిణాఫ్రికాల వివాదంపై మార్షల్ స్మట్స్‌కు పండిట్ నెహ్రూ జవాబు

న్యూ ఢిల్లీ, ఆగస్టు 20—

"ఉభయప్రభుత్వాల మధ్య ఏర్పడిన ప్రతిష్టంభన తొలగించడానికి నేను శాయశక్తుల ప్రయత్నించినప్పటికీ మనం రాయబారాలు సాగించదగు సమష్టి ప్రాతిపదిక ఏదీ కుదరకపోవడం విచారకరమనక తప్పదు. ఇందుకు మా తప్పు ఏదీ లేదు కూడా" అని దక్షిణాఫ్రికా ప్రధాని ఫీల్డ్ మార్షల్ స్మట్స్‌కు ఇండియా-దక్షిణాఫ్రికాల వివాదంపై ఆగస్టు 7 వ తేదీని తాను వ్రాసిన తుది లేఖలో పండిట్ నెహ్రూ ఉద్ఘాటించాడు.

స్థలాభావంచేత ఈ ఉత్తర ప్రత్యుత్తరాల పాఠాన్ని నేడు ప్రకటించలేక పోతున్నాము. రేపటి సంచికలో వాటి పూర్తిపాఠం వెలువడగలదు.

ఎడిటర్, "ఆంధ్ర ప్రభ"

## భోపాల్ వారికి వచ్చిందా?

### ఇండోర్ ఇంకా కాళ్లా, వేళ్లా పడుతుండగా, ఇండియన్ యూనియన్‌లో ఆగస్టు 14 వ తేదీ లోపలనే ఆదిరహస్యంగా చేరిందట

(మన విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఆగస్టు 20—

సంస్థానాధిపతుల సమావేశంలో చేసిన ఉపన్యాసంలో కొంతమంది సంస్థానాధీశులు ఇండియన్ యూనియన్‌లో చేరకుండా వుండేనే మంచిదని, అప్పుడుగాని సర్వ స్వాతంత్ర్య ప్రకటనవల్ల ఎటి దుర్గతి ఏర్పడేదీ ఆయా సంస్థానాధిపతులకు తెలిసిరాబోదని లార్డ్ మౌంట్‌బాటెన్ అన్నాడని తెలుస్తున్నది.

లార్డ్ మౌంట్‌బాటెన్ కోరికను తీర్చాలని ఇండోర్ మహారాజా ముచ్చటపడ్డాడు, కాని, ఆయన ముచ్చట మూడునాళ్ళదే అయింది. అదరాబాదరాగా లండన్ వెళ్లి, భోపాల్ రాజ్యాంగ సలహాదారు సర్ మహమ్మద్ జఫరుల్లాఖాన్‌తో ఏవో సమాలోచనలు జరిపి తిరిగివచ్చి, యూనియన్ ప్రవేశ నియమావళిపై సంతకం పెట్టడానికి ఇండోర్ మహారాజా తాత్సారంచేశాడు. కాని, విచిత్రమేమంటే నేడు యూనియన్‌లో చేరాలని ఇండోర్ మహారాజా ఆరాటపడుతూ వుంటే, యూనియన్ ప్రవేశ నియమావళిలో సవరణలు అవసరంలేదని చెబుతున్నా, స్వదేశ సంస్థానాలశాఖ ఎదురు తిరిగినట్టుగా తోస్తున్నది. నేడు ఇండోర్ మహారాజా, స్వదేశ సంస్థానాలశాఖమంత్రి సర్దార్ పటేల్‌ను కలుసుకొని ఆలస్యాన్ని మన్నించి యూనియన్ ప్రవేశ నియమావళిపై సంతకం పెట్టడానికి అనుమతించవలసిందని కోరాడట.

ఇండియన్ యూనియన్‌లో ప్రవేశించాలని ఇండోర్ మహారాజా నిర్ణయించుకొని చాలాకాలమైనప్పటికీ, తామిద్దరు కలసి యూనియన్‌లో చేరాలని, లేదా కనీసం ఒకేసారి తామిద్దరు యూనియన్‌లో చేరాలని భోపాల్‌నవాబ్‌తో ఇండోర్ మహారాజా ఒడంబడిక చేసుకొనడం వల్ల, ఆగస్టు 14 వ తేదీ రాత్రిపూటనే యూనియన్ ప్రవేశనియమావళిపై ఇండోర్ మహారాజా సంతకం పెట్టలేదు.

గడువుకాగానే, అనగా ఆగస్టు 15 వ తేదీకి పూర్వమే యూనియన్ ప్రవేశప్రణాళికపై భోపాలునవాబు సంతకం పెట్టినాడని వదంతిగా వుంది. అయితే, ఈసంగతి బయటపడకుండా స్వదేశ సంస్థానాలశాఖ కడు శ్రద్ధవహించింది.

ప్రస్తుతానికి ఇండియన్ యూనియన్ సరిహద్దులలోవున్న సంస్థానాలన్నీ— ఒక్క హైదరాబాద్ వినా— యూనియన్‌లో చేర్మగలవని తెలుస్తున్నది. అయితే, కతియవార్‌లోని జునాగాదాసంస్థానం మాత్రం పాకిస్థాన్‌లో చేరడానికి నిర్ణయించింది. త్వరలోనే ఈ సంస్థానం తన తప్పిదాన్ని గుర్తించి తిరగలదని అభిజ్ఞులు అంటున్నారు.

హైదరాబాద్ కూడా తాను స్వతంత్రంగా వుండాలని వాంఛిస్తున్నా, దేశరక్షణ, విదేశాంగ రహదారులశాఖలతో ఇండియన్ డొమినియన్ ప్రభుత్వంతో సంధి ఒడంబడికలు చేసుకొనడానికి సంసిద్ధంగానే వుంది. అయితే, నిజాం కోరికను సర్దార్ పటేల్ పూర్తిగా త్రోసిపుచ్చాడు. ఈ పోటీలో తుదకు ఎవరు గెలుస్తారో చూడవలసి వుంది.

ఇండియన్ యూనియన్‌లో చేరవలసిందని కాశ్మీర్ సంస్థానాన్ని, స్వదేశసంస్థానాల శాఖ కోరినదలేదని తెలుస్తున్నది కాని, [illegible] లోనే సముచిత నిర్ణయాన్ని చేయగలదు.

నియమావళి అన్ని సంస్థానాలకు ఒక్కటే నని విశ్వసనీయంగా తెలుస్తున్నది. సంస్థానాల వైశాల్యం, ఆదాయంతో నిమిత్తంలేదు.

ప్రవేశ నియమావళిలోని షరతులకంటె ఉత్తమమైన వాటికోసం ఇండోర్ సంస్థానం ఇండియా ప్రభుత్వంతో బేరమాడుతున్నదని అప్పుడప్పుడు పత్రికలలో వచ్చే వార్తలకు ఆధారం లేదంటున్నారు ఇండోర్ నరేంద్రుడు కూడా ఈ నియమావళిమీదనే సంతకం పెట్టాడు.

ఇతర సంస్థానాలు సంతకాలు పెట్టినటువంటి ప్రవేశ నియమావళిమీదనే తిరువాన్కూరు సంస్థానం కూడా పెట్టినది. అందుచేత, రక్షణ, రాకపోకలు, విదేశ వ్యవహారాల విషయంలో తిరువాన్కూరు సంస్థానం ఇండియన్ యూనియన్‌లో ఒకభాగమైంది.

## కాంబే సంస్థానంలో జాతీయపతాక

### అగౌరవపరచబడలేదని నరేంద్రుని వివరణ

న్యూ ఢిల్లీ, ఆగస్టు 20—

గుజరాత్‌లోని సంస్థానం కాంబే నవాబునుంచి ఇండియా ప్రభుత్వసంస్థానాలశాఖ కార్యాలయానికి ఒక లేఖ చేరినట్లు తెలుస్తున్నది.

ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భాన ఇండియా జాతీయపతాకం కాంబే సంస్థానంలో అగౌరవపరచబడినట్లుగా వెలువడిన వార్త అబద్ధమని ఈ లేఖలో తెల్పబడినదట.

## యూనియన్‌లో సంస్థానాల ప్రవేశ నియమావళి

### అన్ని సంస్థానాలకు ఒకటే

ఇండియన్ యూనియన్‌లో సంస్థానాల ప్రవేశ

## ప్రధాని అట్లీ రాజీనామా?

### బెవిన్‌ను ప్రధాన మంత్రినిచేసి, తాను వచ్చేనెలలో వైదొలగవచ్చునని లండన్‌లో పెక్కు వదంతులు

లండన్, ఆగస్టు 20—

బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ తన పదవికి రాజీనామా చెయ్యడానికి, తనస్థానే ప్రధానిగా విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్‌ను నామినేట్ చెయ్యడానికి నిశ్చయించాడని తలవనితలంపుగా వదంతులు తిరిగి చెలరేగడంతో రాజకీయ వర్గాలలో ఊహాగానం ప్రబలిందని రాయిటర్ విలేఖరి జాన్ టోన్ హాం వ్రాస్తున్నాడు.

అనారోగ్యంకారణంగా తాను అద్యతనభావిలో రాజీనామా చెయ్యదలచుకొన్నానని మిస్టర్ అట్లీ తన సహచరవర్గంలోని సన్నిహితులతో చెప్పాడని, వచ్చే నెలలోనే ప్రధాని రాజీనామా చెయ్యవచ్చుననీ, లండన్ "డెయిలీ మెయిల్" నిన్న రాత్రి ప్రకటించింది.

మిస్టర్ అట్లీ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ పేరును ప్రధాని పదవికి సూచిస్తాడని అభిజ్ఞవర్గాలవారు సోమవారంరాత్రి తెలిపినట్లు "డెయిలీ మెయిల్" రాజకీయ విలేఖరి విల్సన్ బ్రాడ్‌బెంట్ అన్నాడు.

"గతనెలలో కూడా ఇదేపద్ధతిని వదంతులు రేగినవనీ-నేటి పరిస్థితినిబట్టే ఇవి వ్యాప్తిలోకి తిరిగివచ్చినవనీ" "డెయిలీ మెయిల్" వ్యాఖ్యానించిందని తెలుపుతూ రాయిటర్ విలేఖరి ఇంకా ఈ విధంగా అన్నారు:

అమెరికానుంచి అప్పుగాతీసుకొన్న 375 కోట్ల డాలర్ల ఖర్చును గురించి బ్రిటిష్ లేబర్ ప్రభుత్వం అమెరికాకు నివేదిస్తూ, తన ఆర్థిక దుస్థితి నివారణకై తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న సమయంలో రేగిన ఈ వదంతులు లేబర్‌పార్టీ సభ్యులలో కొందరు అభిలషిస్తున్నట్లు మంత్రివర్గంలో మార్పులకు దోహద మీయవచ్చు.

"ఇటీవల పార్టీ పార్లమెంటరీ సమావేశాలలో మిస్టర్ అట్లీని పదవి ప్రత్యక్షంగా సవాల్ చెయ్యకపోయినప్పటికీ, మంత్రివర్గ నిర్ణయానికి అనుకూలంగా నాలుగు వోట్ల మెజారిటీ మాత్రమే లభించినందున పార్టీ నాయకత్వం ఎడల పెక్కుమందికి అసంతృప్తి కలిగినట్లుగా వ్యక్తమౌతున్నది."

ప్రభుత్వప్రధాన కార్యాలయంలోని (10, డౌనింగ్ వీధి) ఉద్యోగులు "డెయిలీ మెయిల్" వార్తపై వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

ఇది నిజమనిగాని కాదనిగాని ప్రకటించవలసిన పనిలేదనీ— అధికార వ్యాఖ్యానానికి ఈ వార్త అవశ్యకతను కల్పించడంలేదని వీరు అన్నారు.

మంత్రివర్గంలో మార్పులు ఏవో జరగవచ్చునని నేడు పెక్కుమంది విశ్వసిస్తున్నారు. బ్రిటన్ ఆర్థిక దుస్థితినిగురించి తాను ఇటీవల [illegible] మిస్టర్ అట్లీ [illegible] అనేకులు [illegible].

### మారిసన్ వ్యాఖ్య

మిస్టర్ అట్లీ రాజీనామా వార్త ఎంతవరకు నిజమని ప్రశ్నించగా తానుకూడా ఒక పత్రికలో చూశాననీ— ఆ కథ ఎంతవరకు నిజమో తనకు తెలియదని మిస్టర్ హెర్బర్ట్ మోరిసన్ అన్నారు.

## అనిర్దిష్టాధికారాలు ఫెడ్రల్ ప్రభుత్వానికే సంక్రమించదగునని నెహ్రూ కమిటీ నివేదిక సూచన

న్యూ ఢిల్లీ, ఆగస్టు 20—

నేడు రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో, పరిషత్తుకు గల శాసన నిర్మాణాధికారాలనుగురించిన చర్చ ముగిసినతర్వాత, యూనియన్ అధికారాల పరిశీలన సంఘం తయారుచేసిన రెండవ నివేదిక పరిశీలించబడింది. అనిర్దిష్టాధికారాలు కలిగిన బలసంపన్నమైన కేంద్రం యేర్పడాలని ఈ నివేదిక సూచిస్తున్నది. ఏమైనా, తమకుగల అనిర్దిష్టాధికారాలను కేంద్ర ప్రభుత్వానికి అప్పగించడానికి యూనియన్‌లో అంగీకరిస్తేనే తప్ప, అనిర్దిష్టాధికారాలు ఆయా సంస్థానాలకే వుండాలని ఈ నివేదిక సిఫారసు చేస్తున్నది.

యూనియన్ అధికారాల పరిశీలక సంఘం అధ్యక్షుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ నివేదికలో యిలా చెప్పారు.

"దేశ విభజన యిప్పుడిక నిర్ణయమై పోయింది. కనుక, శాంతి భద్రతలను రక్షించలేని బలహీనమైన కేంద్ర ప్రభుత్వాన్ని యేర్పాటుచేస్తే, అది ప్రజాప్రయోజనాలకు భంగకరం కాగలదనే మనం ఏకగ్రీవంగా అభిప్రాయపడుతున్నాము. అందరికి సంబంధించిన ముఖ్యమైన విషయాలను బలహీనమైన ప్రభుత్వం సమన్వయ పరచలేదు. అయితే, అనేక విషయాలలో అధికారాలన్నీ యూనిట్లకే వుండాలనీ, కేంద్ర ప్రభుత్వానికే సర్వాధికారాలు వుండేరీతిగా (యూనిటరీస్టేట్) రాజ్యాంగ నిర్మాణం చేయడం శాఖీయంగాను పరిపాలన రీత్యాకూడా అభివృద్ధి విరోధకమే కాగలదని మనకు విస్పష్టంగా తెలిసిన విషయమే. అందువల్ల మనరాజ్యాంగానికి బలసంపన్నమైన కేంద్రంతో ఫెడరేషన్‌ను యేర్పరచుకోవడమే సముచితమని యూనియన్‌రాజ్యాంగ విధాన నిర్ణాయకసంఘం నిశ్చయించింది. ఇక పరిపాలనాధికారాలను, కేంద్రానికి, యూనిట్లకు విభజించడానికి, 1935 వ సంవత్సరపు చట్టంలో పేర్కొనబడిన విధానాన్ని అనుసరించి (ఫెడరల్ అధికారాలు, రాష్ట్రాధికారాలు, కేంద్ర, రాష్ట్రాలకు గల అధికారాలు) మూడు లిస్టులను తయారుచేయాలని ఆలోచిస్తున్నాము.

"సంస్థానాలు, (అవసరమని తోస్తే రాష్ట్రాలు కూడా) కేంద్రానికి యితర అధికారాలను కూడా అప్పగించడానికి వీలుగా, ఒకటిగాని, అంతకు మించిగాని యూనిట్లు తెలియపరచిన విషయాలలో ఫెడరేషన్‌లో (అంతరంగికంగా) అధికారం చెలాయించడానికి ఫెడరల్ ప్రభుత్వానికి అధికారమిస్తు, రాజ్యాంగంలో నిబంధనలను యేర్పరచాలని ఈ నివేదిక సూచిస్తున్నది.

"సంస్థానాలలో నియమించబడిన సైనిక దళాలను కంట్రోల్ చేయడం అనే విషయం కూడా, ఫెడరల్ లిస్ట్‌లో చేర్చబడింది. సంస్థాన సైనిక బలాలపైన ప్రస్తుతంవున్న అధికారాలను పరిరక్షించడానికే ఈ విషయం ఫెడరల్‌లిస్ట్‌లో చేర్చబడింది.

### త్రివిధములైన అధికారాలు

ఈ నివేదికలో అధికారాలు మూడు తరగతుల క్రింద విభజింపబడ్డాయి. అవి: ఫెడరల్ అధికారాలు, రాష్ట్రాధికారాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ చెలాయించే అధికారాలు. దేశరక్షణ, విదేశాంగ వ్యవహారాలు, రహదారులు, కరెన్సీ, విదేశ మారకం, నాణాలు, ఆర్థిక విషయ సమస్యలను పరిష్కరించే అధికారం, ఇన్కంటాక్సు, కార్పొరేషన్స్, బ్యాంకింగ్, ప్రజాప్రయోజనాలను అపేక్షించి, ఫెడరల్ చట్టంద్వారా ఫెడరల్ కంట్రోల్ క్రిందకు తీసుకరాబడిన ప్రాంతాలలోని పరిశ్రమాభివృద్ధి, గనులు, నూనెగనులు, ఖనిజాభివృద్ధి, కస్టమ్స్, వ్యవసాయాదాయంకాక, తక్కిన ఆదాయాలపై పన్నులు, యూనిట్లకూ యూనిట్లకు మధ్య జరిగే వ్యాపారం, వాణిజ్యం, ఉప్పు తయారు

(మిగతా 2 వ పేజీలో)

## స్టర్లింగ్‌ను డాలర్లుగా మార్చే ప్రస్తుతపు ఏర్పాట్లకు స్వస్తి: ఆర్థికదుస్థితి నివారణకు బ్రిటిష్ ప్రభుత్వ చర్య

లండన్, ఆగస్టు 20—

స్టర్లింగును డాలర్లుగా మార్చడం సంబంధాన ప్రస్తుతం ఆచరణలోవున్న ఏర్పాటులలో పెక్కింటిని నేటి అర్ధరాత్రినుంచి తాత్కాలికంగా రద్దు చేశామని బ్రిటిష్ కోశాంగశాఖ నేటిరాత్రి ప్రకటించింది.

స్టర్లింగ్ విషయంలో చేసుకొన్న ఈ నిర్ణయాన్నిగురించి బ్రిటిష్ ప్రజలకు నేటిరాత్రి బ్రిటిష్ కోశాంగమంత్రి మిస్టర్ హ్యూ డాల్టన్ రేడియోలో ఒక సందేశాన్ని బ్రాడ్‌కాస్ట్‌చేస్తూ ఇలా అన్నారు:

"ప్రభుత్వంచేసిన ఒక ప్రధాన నిర్ణయాన్ని గురించి మీకు తెలియజేస్తున్నాను."

"నేటి అర్ధరాత్రినుంచీ స్టర్లింగ్‌ను డాలర్లుగా మార్చడం సంబంధంలో ఇప్పు డాచరణలోగల ఏర్పాట్లు చాలమట్టుకు రద్దు చెయ్యబడుతవి. ఈ నిర్ణయానికి సంబంధించిన వివరాలు బ్యాంకులకు-ప్రజలకు కూడా రేపు లభించగలవు."

"ఇతరదేశాల డాలర్ కొరతభారాన్ని బ్రిటన్ భరించడం ఇక అసాధ్యమైనందువల్లనే ఈ నిర్ణయం తప్పనిసరి అయింది.

"ఇతర కరెన్సీలలోనికి స్టర్లింగ్‌ను నిర్నిబంధంగా మార్చుకొనే అవకాశాలు ఇప్పటికి అనేకం వుంటాయి. మేము చేస్తున్న కొత్త ఏర్పాట్లనుబట్టి అంతర్జాతీయ మారకంలో కొన్నినెలలకు పూర్వంకంటె ఇటుపైన విస్తృతావకాశాలు వుంటాయి.

"వాషింగ్టన్‌లో అమెరికన్ ప్రభుత్వంతో సంప్రతించిన మీదటనే ప్రభుత్వం ఈ నిర్ణయం చేసింది. అమెరికా బ్రిటన్లమధ్య ఈ సందర్భంలో సాగిన ఉత్తర ప్రత్యుత్తరాలు రేపు ప్రచురించబడుతవి. ఈ విషయంలో అమెరికా చూపిన సహకారానికి కృతజ్ఞత వెలిబుచ్చుకుంటున్నాము. దీనిని గురించి కెనడియన్ ప్రభుత్వంతోకూడా మేము సంప్రతించాం.

"బ్రిటన్ ఈ నాడు రోజుకు 3 కోట్ల డాలర్ల వంతున నష్టపడుతున్నది జూలైలోకంటె ఆగస్టులో అమెరికా ఋణధనవినియోగం తక్కువగా వుండగలదనే మేము ఆశిస్తున్నాం.

"ఆగస్టు 15 తో అంతమైన వారంలో 17 కోట్ల 60 లక్షల డాలర్లు ఖర్చయినవి. సోమ, మంగళవారాలలో 6,60,00,000 డాలర్లు చెల్లింపవలసి వచ్చింది. ఈ పరిస్థితి ఇక కొనసాగితేవల్ల ఎంతటి అనర్థం సంభవిలోగలదో వివరించనక్కరలేదు.

"ఇది అమెరికా, కెనడాలలోని పెక్కుమందికి మాకు కూడా నిజానికి ఆశాభంగానే కలిగిస్తున్నది. సర్వతోముఖ వాణిజ్యానికై మేము చేస్తూవచ్చిన కృషి-డాలర్లపరిస్థితిని చక్కబరుచుకొనిన పక్షంలో సంపూర్ణ వైఫల్యాన్నే పొందగలదు."

## "బ్రిటన్ అమెరికాను కొత్తఋణం కోరలేదు"

### అమెరికన్ కోశాంగమంత్రి ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 20—

ఆంగ్లో అమెరికన్ ఆర్థిక సంభాషణలలో పాల్గొంటున్న బ్రిటిష్ ప్రతినిధివర్గం అమెరికానుంచి కొత్త ఋణాన్ని కోరలేదని అమెరికన్ కోశాంగ శాఖామంత్రి మిస్టర్ జాన్ డబ్ల్యు స్నైడర్ నేటిరాత్రి అన్నాడు.

"బ్రిటన్ ఆర్థిక పరిస్థితిని అత్యంత సానుభూతి భావంతో పరిశీలిస్తున్నాం" అని మిస్టర్ స్నైడర్ నేటిరాత్రి జరిపిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో అన్నారు.

అమెరికా ఇచ్చిన ఋణ ద్రవ్యం పూర్తి

(మిగతా 2 వ పేజీలో)

స్వరాజ్యం సిద్ధించి అప్పుడే వారమైంది

నేడే రెండవ సంచిక వెలువడింది

పత్రిక తెలుగు వార్తా వారపత్రిక

ఆంధ్రరిపబ్లిక్

గంగావద్ది, తిమ్మతెమ్మెలు, హాంసతూలికయు మొదలైనవెన్నో కొత్తశీర్షికలు, వార్తలు, వ్యాసాలు




విడి కాపీ మూడు అణాలు — సం॥ చందా 10 రూపాయలు

గుంటూరు, బెజవాడ, ఏలూరు, నర్సాపురం, పాలకొల్లు నగరాలకు హోల్ ఏజెంట్సు మెస్సర్సు వి. ఎస్. శాస్త్రి అండ్ కంపెనీ, గుంటూరు

మిగతా చోట్ల ఏజెంట్లు కావాలి

మూడు అణాల పోస్టుబిళ్లలు పంపినవారికి శాంపిల్ కాపీ పంపబడుతుంది

వివరాలకు: ఆంధ్ర రిపబ్లిక్, గుంటూరు



లైసెన్సు అనవసరం



అమెరికన్ మోడల్ పిస్టల్

జల్లలో, విందులలో వున్నప్పుడు లేక ప్రయాణం చేసేటప్పుడు బందిపోట్ల క్రూరమృగాల బారి నుండి ఆత్మరక్షణకు ఆటోమాటిక్ ఆరు చెంబర్ల రివాల్వింగ్ సిస్టంగల ఈ దృఢమైన పిస్టోలు అనువైనది. దీని భీకర మైన ప్రేలుడుధ్వని, కన్నులు మిరిమిట్లు గొల్పే అగ్నిజ్వాలలు, ఎంతటి క్రిక్కిరిసినా భయకంపితుని చేస్తాయి.

నెం. 222 రు. 6/8. నెం. 333 రు. 7/8. నెం. 444 రు. 8/8 షాట్సుతో సహా.

అదనంగా 4 డజనుల షాట్సు రు 4/8. లెదర్ బెల్టు 1½ రు. 5 లూబ్రికేటింగ్ఆయిల్ సీసా 1½ రు. 1.

WILSON TRADING CORPORATION,
P. B. No. 247, CAWNPORE.



# ఆరోగ్య మందిరము

సత్యన్ను మైదానం — గవర్నర్ పేట, బెజవాడ

ఇచ్చట రోగుల వసతించుటకు చక్కని వసతి గలదు. శ్రీ భిషగ్రత్న ఆదంట లక్ష్మీపతి, బి. ఏ., ఎం. బి. బి. యం గారు మదరాసు నుండి వచ్చి ఈ నెల 26 వ తేదీ మంగళవారం మొదలు 31 వ తేదీ ఆదివారముపరకు బెజవాడలో నుండి రోగులను పరీక్షించి సలహా ఇచ్చెదరు.

బెజవాడ, 17-8-47 } మేనేజరు, ఆరోగ్యమందిరము



# స్వతంత్ర భారతమాత కేలెండర్లు

18"×12" సైజులో మూడు రంగులలో క్రొత్త మంత్రులతోను, క్రొత్త గవర్నర్లతోను తయారైనవి భారతమాత కేలెండరు ప్రేమ పెట్టుకొనుటకు, పూజకు వుపయోగపడును. 100 కేలెండర్లు రు. 25. ఒక కేలెండరు 0-6-0. పెండ్లికార్డులు 5"×4" సైజు ఒకప్రక్క పెండ్లి, దేవాలయము మొదలైన డిజైనులతో 100 కార్డులు రు. 3. నాయకులు, సినిమా స్టారులు 200 ఫోటోలు, 16 పాకెటుసైజు ఆల్బములలో రు 4 ముందుగా డబ్బు పంపిస్తే త్వరగా పరకు పంపుటకు వీలుండును.

జిన్‌బాల ఏజెన్సీలు — రాజమండ్రి



# ప్రకటన

ఈ క్రింది ప్రదేశాలలో మా దినపత్రికల అమ్మకం నిమిత్తం ఏజెంట్లు కావలెను

సాలూరు, మూసి, గుణుపురం, పిఠాపురం, పెనాసా, నరసన్నపేట (విశాఖపట్టణం జిల్లా)

మేనేజర్, "ఆంధ్రప్రభ"

ఈ క్రింది ప్రదేశాలలో మా దినపత్రికల అమ్మకానికి ఏజెంట్లు కావలెను.

వెస్టు, కంప్లి (బళ్ళారి జిల్లా)

మేనేజర్, "ఆంధ్రప్రభ"

ఈ క్రింది ప్రదేశాలలో మా దినపత్రికల అమ్మకానికి ఏజెంట్లు కావలెను.

కోడూరు, కమలాపురం (కడప జిల్లా)

మేనేజర్, "ఆంధ్రప్రభ"



ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1947 ఆగస్టు 22, శుక్రవారం


# అభ్యుదయ మార్గం

"ఆంధ్ర, తమిళ సంస్కృతుల మధ్య భేదం లేదు" అని సర్ లక్ష్మణస్వామి మొదలియార్ చేస్తున్న ప్రతిపాదనను అంగీకరిస్తే, "ప్రత్యేక ఆంధ్ర, తమిళ రాష్ట్రాల నిర్మాణం దేనికి?" అని ఆయన వేస్తున్న ప్రశ్నకు "నిజమే!" అని నిస్సంకోచంగా ప్రత్యుత్తర మివ్వవచ్చు.

కాని, ఆంధ్ర, తమిళ సంస్కృతులకు భేదం లేదనడాన్ని ఎవ్వరామోదించగలరు?

ఈ రెండు సంస్కృతులకు అనేక సామ్యా లుండవచ్చు. అయినా, ఇవి రెండు ఒక్కటే ననడం సత్య విదూరం.

ఆంధ్ర, తమిళ వేషభాషలు వేరు; ఆచార వ్యవహారాలు వేరు; ప్రవృత్తులు కూడా వేరే.

తక్కిన భేదాలకంటె కూడా ఈ ఉభయజాతుల ప్రవృత్తులలో కానవచ్చే భేదం ప్రత్యేకంగా ఎన్నదగినట్టి దనడం నిస్సందేహం.

ఆంధ్రులలో ఉద్రేకం అధికమైతే, తమిళులలో ఆలోచన అధికం. మొదటివారు మాట పట్టింపులకు పోయి, పనులు చెడగొట్టుకొని దానికి వెనకాడరు; రెండవవారు కార్యసాధకత్వానికి తప్ప మరొక దానికి ప్రాధాన్య మివ్వరు. మొదటి వారికి ఇల్లు అలుకుకోకుండా కూడా తిండగే; రెండవ వారికి ఇల్లు అలుకుకున్నా పండగ కాదు.

ఈ విభిన్న ప్రవత్తుల కారణంగానే ఈ ఉభయుల సాహచర్యంలో పదవులు, దాన్ని అనుసరించి వుండే ఆడంబరం సర్వసాధారణంగా మొదటి వారికే ఎక్కుతున్నా, ఫలితాలు మాత్రం రెండవ వారికి చెందుతున్నాయి.

ఆది రోజుల్లో రైళ్ళు, కాల్వలు మొదలైనవాటి విడివి కావచ్చు; పోస్ట్, టెలిగ్రాఫ్ ఆఫీసుల సంఖ్య కావచ్చు; బస్సు సర్వీసులు, పవర్ స్టేషనులు మొదలైన వాటి బాహుళ్యం కావచ్చు; విద్యాలయాలు, వైద్యశాలలు, పరిశ్రమాగారాలు మొదలైన సౌకర్యాల విస్తృతి కావచ్చు: వీటిలోని ప్రతి ఒక్కింటిలో తమిళప్రాంతానిదే పై చెయ్యి.

అయితే, ప్రత్యేకాంధ్ర రాష్ట్ర నిర్మాణాన్ని కోరడానికి ఇది ఒక్కటే కారణం కాదు. వారి సంస్కృతులకు ఎక్కు సామ్యాలున్నా, విభిన్న ప్రవృత్తులుగల ఆంధ్ర, తమిళ జాతుల అసహజ సాహచర్యంవల్ల, ఉత్తరాదితో పోల్చినప్పుడు ఉభయులు కూడా దెబ్బతింటున్నారు.

అంచేత ఆంధ్రుల కేమి, తమిళుల కేమి సర్వతోముఖాభివృద్ధి ఆంధ్ర, తమిళ రాష్ట్రాలు ఏర్పడినప్పుడే! నేటి అసహజ సాహచర్యం అంతరించి, దాని స్థానంలో స్వచ్ఛందమైన, సౌహార్ద్రపూర్వకమైన సహకారం నెలకొన్నప్పుడే!

పైగా, భాషాప్రయుక్త రాష్ట్ర విభజన జరిగనంతవరకు మనకు సిద్ధించిన జాతీయ స్వాతంత్ర్యం వాస్తవికమైనది కానేరదు.

ప్రజానీకం నూతనశక్తి విలసితం కావాలి; ప్రజాసామాన్యం నుంచి నూతన నాయకులు తలయెత్తాలి. అప్పుడుగాని మనం లక్ష్యిస్తున్న సిద్ధించిన భారతి ప్రజాస్వామికం కాబోదు.

కేవలం ఆంధ్ర చరిత్రనుంచే పోలికలు తీసుకున్నప్పటికీ, యుగంధరుని మించగల రాజనీతి దురంధరులు, అక్కన్న మాదన్నలను పోలగల కార్యకుశలులు, రుద్రమదేవి, బాలచంద్రులకు ఈడుగాగల శౌర్యధనులు మన ప్రజా సామాన్యంలో పలువురు పేరెందరో రాణించు పీరివ్వారా మొత్తంజాతికి రాణింపు— మన దేశపరిపాలన మనదేశ వాసులలో జరిగినప్పుడే

ఈ అన్ని కారణాలవల్ల ఆంధ్ర, తమిళరాష్ట్రాల నిర్మాణం అత్యవసరం; అనుల్లంఘనీయం. ఈ విషయంలో సర్ లక్ష్మణస్వామి మొదలియార్ కోరుతున్నట్టు విలంబన నయితం జరిగరాదు.

సర్ లక్ష్మణస్వామి నిన్న చేసిన ప్రసంగంలో హర్షించదగిన భాగం,— ఆంధ్ర, తమిళ విభాగంలో విద్వేషాలు తగవనే హెచ్చరిక ఒక్కటి మాత్రమే.

## బర్మాలో ఇండియన్ హైకమిషనర్ నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 20—

ఇండియా, బర్మా ప్రభుత్వాలు తమ తమ హైకమీషనర్లను ఉభయదేశాలలోను నియమించడానికి నిశ్చయించుకున్నట్లు భారత ప్రభుత్వం ప్రకటించింది ప్రస్తుతం బర్మాలో భారతప్రభుత్వ ప్రతినిధిగావున్న డాక్టర్ ఎం. ఎ. రవూఫ్‌ను 1947 ఆగస్టు 15 వ తేదీ లగాయతు బర్మాలో మొదటి ఇండియన్ హైకమీషనర్‌గా భారత ప్రభుత్వం నియమించింది.

## పాకిస్థాన్ ప్రభుత్వ వార్తలు

కరాచీ, ఆగస్టు 20—

కరాచీలో పాకిస్థాన్ డొమినియనుకు ప్రత్యేకంగా బొగ్గు కమిషనర్ కార్యాలయం నెలకొల్పబడింది.

పాకిస్థాన్ ప్రభుత్వం రాకపోకల శాఖామంత్రి సర్దార్ అబ్దుర్ రాబ్‌నిష్తార్ నేడు పోస్ట్ అండ్ టెలిగ్రాఫ్‌శాఖ డైరెక్టర్ జనరల్‌తో, డిప్యూటీ ఎంజినీర్‌తో, ఇతర ఉద్యోగులతో రెండు గంటలసేపు సమావేశం జరిపారు. ప్రస్తుతం పోస్టల్ శాఖను ఎదుర్కొంటున్న చిక్కులను తొలగించుకోడానికి కొన్ని తాత్కాలిక నిర్ణయాలు చెయ్యబడ్డాయి.

నేటి ఉదయం పాకిస్థాన్ గవర్నర్-జనరల్ జిన్నా పాకిస్థాన్‌లోని బ్రిటిష్ సైన్యాధ్యక్షుడు మేజర్ జనరల్ ఫిష్టర్‌కు దర్శన మిచ్చారు.

### పాకిస్థాన్‌లో పోస్టు ఓళ్ళులు

పాకిస్థాన్ పోస్టుబిళ్ళల సైజు ఇండియా పోస్టు ఓళ్ళలతో సమానంగా వుంటుందని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

పాకిస్థాన్ పోస్టుబిళ్ళలపై ఏ మనిషిబొమ్మ వుండదు. చంద్రవంక, నక్షత్రం వుండి, వాటి అడుగున "పాకిస్థాన్" అని అచ్చువెయ్యబడుతుంది.

ఈ స్టాంపులు 1948 జనవరినాటికి విడుదల కాగలవని భావించబడుతున్నది.

పాకిస్థాన్ ప్రభుత్వంలో ఇనుము, ఉక్కు కంట్రోలరుల కార్యాలయం కరాచీలో నెలకొల్పబడింది.

పాకిస్థాన్ నౌకాదళం ప్రధాన కార్యాలయాన్ని కరాచీలో స్థాపించడానికి పనులు చురుకుగా జరుగుతున్నాయని తెలుస్తున్నది.

### లాహోరులో పాకిస్థాన్ టంకసాల

కరాచీ, ఆగస్టు 20—

పాకిస్థాన్ టంకసాల లాహోరులో వుంటుందని నమ్మకంగా తెలుస్తున్నది.

లాహోరులో ఒక టంకసాల గత నాలుగు సంవత్సరాలుగా పనిచేస్తున్నది. 1948 ఏప్రెల్ 1 వ తేదీ లగాయతు కరెన్సీనోట్లపై "పాకిస్థాన్" అని అచ్చువేస్తారట.

లాహోరులో కొత్తరకం నాణెములను ముద్రవేసేవరకు ప్రస్తుతం వున్న నాణెములే చెలామణిలో వుంటాయి.

పాకిస్థాన్‌లో నాణెములు, కరెన్సీ నోట్లు ఏవిధంగా వుండాలనే విషయమై అధికారులు ప్రస్తుతం ఆలోచిస్తున్నారు

### చిటగాంగ్ నిధికి కాయిదె అజాం జిన్నా విరాళం

కరాచీ, ఆగస్టు 20—

చిటగాంగ్ వరద పీడితుల సహాయార్థం వసూలుచేయబడుతున్న నిధికి కాయిదె అజాం జిన్నా (పాకిస్థాన్ గవర్నర్ జనరల్) రు.1,000 విరాళ మిచ్చారు.

ఈ నిధికి విరాళాలు పంపవలసినది సింధు గవర్నరు కు ... జిల్లా ... ...

### సర్ యస్. వి. రామమూర్తి

మద్రాసు, ఆగస్టు 20—

సర్ సొంత రామమూర్తిగారికి ఆగస్టు 31 వ తేదీనుండి మూడు నెలలువరకు రిటైరు కావడానికి పూర్వం సెలవు తిరిగి యివ్వబడింది. ఈ సెలవు కాలంలో శ్రీ రామమూర్తిగారు ఏ ఇతర ఉద్యో...

1 వ పేజీ తరువాయి

## బ్రిటన్ దుస్థితి

కాగానే బ్రిటన్ ఏంచేస్తుందని ప్రశ్నించగా "బ్రిటన్ ప్రయివేట్ బ్యాంకులనుంచి యునైటెడ్ స్టేట్స్ ఎక్స్‌పోర్ట్-ఇంపోర్ట్ బ్యాంకునుంచి, వరల్డ్ బ్యాంకునుంచి, లేక అంతర్జాతీయ ద్రవ్యనిధినుంచి అప్పు తీసుకోవచ్చు" నని మిస్టర్ స్నైడర్ అన్నారు.

సహాయం బ్రిటన్ అమెరికా నుంచి అర్థించాయం పొందనేరదనే ఈ మాటలు సూచిస్తున్నవని పరిశీలకులు అంటున్నారు.

పరిశ్రమలను జాతీయం చేసుకోవడం, బొగ్గు ఉత్పత్తి మొదలుగాగల బ్రిటన్ అంతరంగిక సమస్యలలో తాను స్వయంగా జోక్యం కలిగించుకో దలచుకోలేదని ఇతడు చెప్ప నిరాకరించాడు.

బ్రిటన్ ఆర్థిక దుస్థితిపైనకూడా వ్యాఖ్యానించ నిరాకరిస్తూ మిస్టర్ స్నైడర్ ఇలా అన్నాడు:

"ఇంతవరకు నేను స్వయంగా ఒక నిర్ణయానికి రాగలపద్ధతిని పరిస్థితులను సావల్యంగా పరిశీలించలేదు ఇప్పుడు అలా ఒక నిర్ణయానికి రాగలగడానికే యత్నిస్తున్నాం"

### లండన్‌లో క్లేటన్

లండన్, ఆగస్టు 20—

అమెరికన్ ఆర్థిక ఉపమంత్రి మిస్టర్ విలియం క్లేటన్ నేడు పారిస్‌నుంచి లండన్‌కు విమానంలో బయలుదేరి రావడంతో ఆంగ్లో అమెరికన్ డాలర్ సంభాషణలు మరింత ప్రాధాన్యం వహించినవని తెలుస్తున్నది.

బ్రిటన్ ఆర్థికపరిస్థితిపై—డాలర్ కొరత మూలంగా ఏర్పడ్డ విషమపరిస్థితికి బ్రిటన్ ఇంపీరియల్ ప్రిఫరెన్సుకు సంబంధించిన ముఖ్య సంభాషణలకు బ్రిటిష్ వాణిజ్యమంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్సుతో జరపడంకోసమే మిస్టర్ క్లేటన్ లండన్ వచ్చారు.

బ్రిటిష్‌మంత్రులు నేటి సాయంకాలం ప్రధాని మిస్టర్ అట్లీ కార్యాలయం (10, డౌనింగ్ వీధిలో), సమావేశమై డాలర్ పరిస్థితిపై ఒక ప్రధాన నిర్ణయం చేసుకొన్న సూచనలు కనిపిస్తున్నవి.

మిస్టర్ అట్లీ స్థానే తాత్కాలిక ప్రధానిగా వ్యవహరిస్తున్న మిస్టర్ హెర్బర్ట్ మారిసన్ నేటి మధ్యాహ్నం పత్రికా ప్రతినిధుల సమావేశంలో గత నెలలో బ్రిటన్ ఆర్థికంగా సాధించిన విజయాలను వివరించాడు. ఆలా ఆర్థిక విజయాలను సాధించిన తరుణంలోనే రెండు కొత్త అధినివేశ రాజ్యాలు—ఇండియా, పాకిస్థాన్‌ల అవతరణకు మిస్టర్ అట్లీ చేసిన కృషి కూడా ఫలించిందన్నాడు.

బ్రిటన్ ఎక్కడో మూడుమూల కూవస్థమందుకంటా వుండిపోయిందనే విమర్శలకు సమాధానంగానే తాను ఈ విషయం చెబుతున్నానన్నాడు.

జూలైలో బ్రిటన్ ఎగుమతులు గరిష్ఠ ప్రమాణాన్ని అందుకున్నవని, బొగ్గు నిల్వలు నిర్దిష్టమైన పరిమితికి మించి వున్నవని, నిరుద్యోగ సమస్య ఇంచుమించుగా లేనేలేదని కూడా మిస్టర్ మారిసన్ అన్నాడు.

## తూర్పు పాకిస్థాన్‌లో క్షామ పిశాచి

### అయిదు లక్షలమంది అన్నార్తులై వాపోతున్నారట

కలకత్తా, ఆగస్టు 20—

తూర్పు పాకిస్థాన్‌లో మారు మూలల్లోవున్న అయిదు లక్షలమంది ప్రజలు భీకర క్షామానికి గురియైనారని ఇక్కడికివచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

చిటగాంగ్ జిల్లాలోని మారుమూలల 500 ఫర్లాంగుల పరిధి పర్వతప్రాంతాలుగల ప్రదేశంలో వారు వున్నారు. ఇటీవల వరదలవల్ల ఈ ప్రాంతం చాలా నష్టపడింది. ఇప్పుడు కోతకు రావలసిన పంటలన్నీ పూర్తిగా వాడిపోయినవి.

వరదల సమయంలో ఈ ప్రాంతంలో గల ఇళ్లలో నూటికి 98 కూలిపోయినవి. ఇవన్నీ పూరిగుడిసెలు కావడమే ప్రధాన కారణం. ఇందుమూలంగా దాదాపు లక్షమందికి నిలవ నీడలేకుండా పోయింది.

క్షామపీడితులైన ఈ ప్రాంత ప్రజలకు, రాయల్ వైమానికదళానికి చెందిన విమానాలు ఆహార పదార్థాలను జారవిడుస్తున్నవి.

## పశ్చిమ బెంగాల్ హైకోర్టు ప్రారంభోత్సవం

కలకత్తా, ఆగస్టు 21—

బెంగాల్ విభజనానంతరం పశ్చిమ బెంగాల్ హైకోర్టు నేటినుంచి పనిచేయడం ప్రారంభించింది. నిన్న హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తి, పన్నెండుగురు ప్యూనీ జడ్జీలు వచ్చినప్పుడు ప్రజలు "జై హింద్," "వందేమాతరం," "మహాత్మాగాంధీకీ జై" ... ... ప్రధాన న్యాయమూర్తి సర్ ట్రెవర్ హేరిస్ ... ... ... ... పున్న కారణంచేతనే కాకుండా, న్యాయానికి ... అన్నిటికంటె, పేదలకు సిద్ధముగా ... న్యాయం ... అన్నారు.

అడ్వకేట్ జనరల్ సర్ ఎస్. ఎం. బోస్ ... ... ... దేశంలో శాంతిస్థాపన సంపాదించిన గాంధీమహాత్ముని కృషిని ప్రశంసిస్తూ ఆయనకు జోహార్లు సమర్పించారు.

గముఖైనా అంగీకరించవచ్చునని ప్రభుత్వం తెలియపరిచింది.

ఉదయపూర్ సంస్థానానికి దివాన్‌గా శ్రీ రామమూర్తిగారు నియమించబడినట్టు "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

1 వ పేజీ తరువాయి

## రాజ్యాంగ పరిషత్తు

చేయడం, సంపకం చేయడం, ఇతర పద్ధతుల ద్వారా జరిగే ఉప్పు ఉత్పత్తిని కంట్రోల్ చేయడం, ఇరిగేషన్ మొదలైన వాటితో సహా 87 విషయాలు ఫెడరల్ లిస్టులో చేర్చబడినాయి.

శాంతి భద్రతలు, పోలీసు, జెయిళ్ళు, ప్రజారోగ్యం, వారసత్వం, విద్య, నీటి సరఫరా, ఇరిగేషన్, కాలువలు, వ్యవసాయం అనువులు మొదలైన విషయాలు రాష్ట్రాధికారాల కిందకు (ప్రావిన్షియల్ లిస్టు) వచ్చేవి.

ఇక క్రిమినల్-లా, వివాహాలు, విడాకులు, ఫ్యాక్టరీలు, కార్మికుల శ్రేయస్సు, ప్రావిడెంటు ఫండ్సు, యజమానుల బాధ్యతలు, కార్మికులకు నష్టపరిహారం, హెల్త్ ఇన్సూరెన్సు, వృద్ధాప్యంలో యిచ్చే పెన్షనులు, నిరుద్యోగసమస్య, సోషల్‌ఇన్సూరెన్సు సాంఘిక ఆర్థిక ప్రణాళికలు వీటి విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు అధికారం కలిగివుంటవి.

### సంతత సమస్యలు

ఈ నివేదికను పరిశీలించవలసిందని ప్రతిపాదిస్తూ శ్రీ ఎన్. గోపాలస్వామిఅయ్యంగార్ యిలా అన్నాడు.

"చరిత్రలో ఇంతవరకు యితర ఫెడరేషన్ కూడా ఎదుర్కొనని సమస్యలను మనదేశంలో ఎదుర్కోవలసివస్తున్నది. ఆగస్టు 15 వ తేదీ వరకు బ్రిటిష్ వారి ప్రభుత్వాధికారం కిందవున్న ప్రాంతాలను, సిద్ధాంతరీత్యా స్వతంత్రంగా వున్న ఆచరణలో బ్రిటిష్ చక్రవర్తి పరిపాలనాధికారం కింద వున్న ప్రాంతాలనుకూడా ఫెడరేషన్‌లో చేర్చాలని మేము నిశ్చయించాము.

రాజరికం వున్నప్పటికీ, రిపబ్లిక్ విధానంలో వలెనే బాధ్యతాయుత ప్రభుత్వాన్ని సాధించవచ్చునని నా అభిప్రాయం. అందువల్ల, పై రెండు విధానాలు వుండడంచేత వుత్పన్నమవుతున్న సమస్యను సులభంగానే పరిష్కరించి, ఈ రెండు విధానాలు అమలులోవున్న ప్రాంతాలలోను (అనగా సంస్థానాలు, రాష్ట్రాలు) పరిపాలనను సమన్వయపరచగలిగేటట్టు ఫెడరల్ రాజ్యాంగాన్ని నిర్మించుకోవచ్చు.

### పటేల్, మౌంట్‌బాటన్‌లకు జోహార్లు

"ఇండియా ప్రభుత్వానికి, భారత సంస్థానాలకు గల రాజకీయ సంబంధబాంధవ్యాలను చెదించివేయడానికి భారత స్వాతంత్ర్యచట్టం వుపకరించింది. ఇండియా ప్రభుత్వం ఎదుర్కోవలసివచ్చిన విషమ సమస్యలలో ఇదొకటి."

"అసలు, మొదట తయారుచేసిన విధంగానే ఈ బిల్లు ఆమోదించబడినట్టయితే, సంస్థానలతో ఇండియాప్రభుత్వానికిగల సంబంధాలు పూర్తిగా తెగిపోయేవి. కాని, అంతప్రమాదం జరుగకుండా ధర్మతీసుకొని, ఈ బిల్లులో కొన్ని కొన్ని నిబంధనలను యేర్పాటుచేశారు. కాని, అప్పుడయినా, లార్డ్ మౌంట్‌బాటెన్ ద్వారా ఘనంకోరిన వాటిలో కూడా ఈ బిల్లులో చేర్చబడలేదు. "భౌగోళికంగా ఇండియన్ డొమినియన్ సరిహద్దులలోవున్న సంస్థానాలలో చాలాభాగం డొమినియన్‌లో చేరడం ముదావహం. ఇందువల్ల గడచిన 150 సంవత్సరాలలోకంటె, కేంద్రానికి, సంస్థానాలకుమధ్య రాజకీయంగాను, రాజ్యాంగరీత్యా కూడా సన్నిహిత సంబంధాలు యేర్పడుతాయి"

రాజకీయంగాను, రాజ్యాంగరీత్యాను కూడా అంగాంగి సంబంధంకల వ్యవస్థను మనం నిర్మించాము ఈ వ్యవస్థ ఆగస్టు 15 వ తేదీనుంచి తన కార్యక్రమం ఆరంభించింది. ఈ గౌరవం మొదట జాగరుకులైన సంస్థాన ప్రజలకు చెందుతుంది తర్వాత సంస్థానాలు యూనియన్‌లో చేరడానికి ప్రవేశ విధానపత్రిని యేర్పాటుచేసిన సర్దార్ పటేల్‌కు, అల్పవరమున్నిండి అద్భుతమైన రాజనీతి చతురతను ప్రదర్శించిన లార్డ్ మౌంట్‌బాటెన్‌కు ఈ గౌరవం దక్కుతుంది.

"ఈ పరిషత్తులో నిర్వర్తించ వలసివున్న వ్యవహారాల విషయంలో (రాజ్యాంగ నిర్మాణ రీత్యాకానీ శాసననిర్మాణ రీత్యాకానీ) సంస్థాన ప్రజలకు చాలా ఆసక్తి వున్నది. ఈ విషయం పట్ల ఆత్యంత వుత్సాహం చూపుతున్నారు. ఈ పరిషత్తులో వున్న యితర ప్రతినిధులకు తమకు ఏవిధమైన భేదం లేదని సంస్థాన ప్రతినిధులు భావించాలని కోరుతున్నాను.

అవశిష్టాధికారాలను ఎవరికి అప్పగించాలనే విషయాన్ని గురించే సభ్యులందరు ప్రస్తుతం ఆలోచిస్తున్నారు. ఈ విషయాన్ని పరిష్కరించడానికి రెండు మార్గాలు వున్నవి. ఏయే విషయాలలో అవశిష్టాధికారాలు రాష్ట్రాలకు వుంటవో, ఏయే విషయాలలో సంస్థానాలకు వుంటాయో వివరిస్తూ వెనుక అమాత్య రాయబారవర్గం మూడు లిస్టులను తయారుచేసింది. వాటి ప్రకారమే నడచుకోవడం మొదటి పద్ధతి. ఇక, రెండవ ప్రతిపాదనను సంస్థానాలు పరిశీలించవలసివున్నది బలవంతమైన కేంద్రప్రభుత్వం యేర్పడడమే తమ అభీష్టమనీ, అలా జరిగిననాడు రాజ్యాంగ పరిషత్తులో పాల్గొనడానికి సంస్థానాలకు అభ్యంతరం వుండదనీ, సంస్థానాల పరిపాలనలో సంబంధంకలిగిన ప్రముఖ రాజకీయ పక్షాలు ఇదివరకు అభిప్రాయపడుతూ వచ్చారు ఇతర సంస్థాన పరివాలకులు. సంస్థానాల ప్రతినిధులు కూడా ఈ సూచనలో ఏకీభవించినట్లయితే, యూనియన్ అధికారాలకు సంబంధించిన ఈ నివేదికను కొంతవరకు మార్చుకొని, అవశిష్టాధికారాలను కొంతవరకుగాని, పూర్తిగాకాని కేంద్రానికే అప్పగింతపెట్టవచ్చు ఈ విషయాన్ని గురించి పరిషత్తు తీవ్రంగా పరిశీలించవలసి వుంటుంది"

యూనియన్ రాజ్యాంగపు తుది ముసాయిదాను కొన్ని ... ... తీర్మానాన్ని పరిశీలించేవరకు ఈ నివేదికను గురించి చర్చను వాయిదా వేయాలని మౌలానా హస్రత్ మోహానీ ఒక సవరణ ప్రతిపాదించాడు. కాని ఈ సవరణ వీగిపోయింది."

### సంస్థానాల సమస్య

మిస్టర్ హుస్సేన్ ఇమామ్ యూనియన్ అధికారాలకు సంబంధించిన నివేదికపై మాట్లాడుతూ యిలా అన్నాడు.

"ఇండియన్ ఫెడరేషన్ కంటె సంస్థానాలకు ఎక్కువ అధికారాలు వుండకూడదు. సంస్థానాల సమస్యను పరిష్కరించే వైఖరి పూర్తిగా మారిపోవాలి. సంస్థానాధిపతులు ఏవిధమైన యేర్పాట్లు చేస్తున్నారో సంస్థాన ప్రజలకు తెలియదు.

దేశం పారతంత్ర్యంలో వున్నప్పటికంటె నిక్కపరిస్థితులకు వాసి లోనుకాకూడదు. సంస్థానాలు యిదివరకుంగా కేంద్రానికి అప్పగిస్తేచాలు, అవశిష్టాధికారాలన్నీ సంస్థానాలకే చెందుతాయని ఈ నివేదికలోని మూడవ పేరాలో చేర్కొనబడింది. రాష్ట్రాలలో వలె, సంస్థానాలలో శాసనసభలుకానీ, ఇతర ప్రజాస్వామిక సంస్థలు కానీ లేవు. సంస్థానాలకు సంక్రమింపజేసే హక్కులుకానీ, సౌకర్యాలుగాని దేశంలోవున్న 500 సంస్థానాలకు కలుగజేయకూడదు. అన్ని విధాల అభివృద్ధిపొందుతున్న కొద్ది సంస్థానాలకు మాత్రమే అటువంటి సౌకర్యాలు కలుగజేయాలని కోరుతున్నాను. కాని, చిన్నచిన్న సంస్థానాలన్నీ యితర సంస్థానాలలోకలిసి యూనిట్‌లుగా యేర్పడ్డమో, ఇండియన్ యూనియన్‌లో చేరడమో జరిగిపోతుంది.

"ప్రజలచే ఎన్నుకోబడిన మంత్రివర్గానికి, రాష్ట్రంలో వుండే అధికారాలకన్న నిరంకుశులైన సంస్థానాధిపతులకు ఎక్కువ అధికారాలు యివ్వకూడదు. ఫెడరల్ పన్నులను విధించడానికి సంస్థానాలకుగల హక్కును రద్దు పరచాలి, ఫెడరల్ అధికారులకు తప్ప, ఈ హక్కు వేరెవరికీ వుండకూడదు, కొన్ని విషయాలలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు రెండూ అధికారం కలిగివున్నట్టుగానే సంస్థానాల విషయంలో, సంస్థానాలు కేంద్రప్రభుత్వంకూడా అధికారాలు కలిగివుండాలి ఏసంస్థానాలైనా ఇండియన్ యూనియన్‌లో చేరక పోయిన పక్షంలో ఆర్థికంగా ఒత్తిడి కలుగజేయడంవల్ల నేమి ఇతర విధాల చర్య తీసికోడంవల్ల నేమి వాటిని యూనియన్‌లో చేర్పించవచ్చు సంస్థానాల అధికారాలను సంకుచితపరచడం నా వుద్దేశంకాదు. ఫెడరేషన్‌లోని యూనిట్‌లుగా వాటిని మార్చడమే మన ఆశయం."

శ్రీ కె. సంతానం మాట్లాడుతూ యిలా అన్నాడు.

"కేంద్రానికి సర్వాధికారాలను కట్టబెట్టాలని ఈ నివేదిక సూచిస్తున్నది. రాష్ట్రాలకు సంబంధించిన విషయాలలో ఆయినా కేంద్రం బాధ్యతవహించకూడదు. కేంద్రం బలసంపన్నంగా వుండాలనే నా అభీష్టంకూడా. కాని, ఈసమస్యను సరైన విధంగా పరిష్కరించడానికి ప్రయత్నించలేదు. రాష్ట్ర శ్రేయస్సుకు సంబంధించిన విషయాలలో రాష్ట్రాలకే బాధ్యత వుండాలి యావద్దేశానికి సంబంధించిన విషయాలలోనే కేంద్రానికి అధికారాలు వుండాలి.

"ఉదాహరణకు ఆర్థిక ప్రణాళికలు తయారుచేయడం కేంద్రప్రభుత్వాధికారం కిందకు ఎలా వస్తుందో తెలియదు. రాష్ట్రప్రభుత్వాలకు హక్కుగల విషయాలలో కేంద్రం జోక్యం కలిగించుకోవడం నా కిష్టంలేదు. మూడు సంవత్సరాలలోపల, ఈ యేర్పాట్లు మార్చకపోతే ప్రతి విషయంలోను, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వం దయాధర్మ బిచ్చంపైన ఆధారపడి వుండవలసివస్తుంది.

సమావేశం వాయిదాపడేవరకు, సర్ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ ప్రతిపాదనపై చర్చ యింకా ముగియలేదు.

### రాజ్యాంగపరిషత్తులో గురువారునాటి చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 21—

నేడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన రాజ్యాంగ పరిషత్తు సమావేశం ప్రారంభంకాగా, నిన్నటి సమావేశంలో యూనియన్ అధికారాల పరిశీలకసంఘం నివేదికలో వివరించబడిన ప్రతిపాదనలను త్రోసిపుచ్చాలని శ్రీ సంతానం చేసిన విమర్శకు సమాధానమిస్తూ శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ ఉపన్యసించాడు.

ఇండియాలో పారిశ్రామిక ఆర్థికవ్యవస్థ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ ఒకదానినుంచి రెండవది విడదీయడానికి వీలులేనంత సంబంధం కలిగివున్నవనీ, అందుచేత ఒకదానిపై పన్నువిధించినప్పుడు దానివల్ల రెండవదానికి దెబ్బ తగలడం తథ్యమనీ అల్లాడి కృష్ణస్వామయ్యర్‌గారన్నారు

1 వ పేజీ తరువాయి

## నేడు నిజాములో

మొదలగు గ్రామాలలోకూడా పతాక ప్రతిష్ఠాపనోత్సవాలు జరిపినట్లుగా వార్తలు వచ్చినవి.

### మొమినాబాద్‌లో

పోస్టాఫీసుపై ఆగస్టు 15 వ తేదీన జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠాపించినట్టయితే, తుపాకిగుండ్లకు ఎరకాగలవని ఆగస్టు 14 వ తేదీన స్థానిక పోస్టుమాస్టర్‌ను ఒకగూండా బెదరించాడు. శాంతికాముకులైన ప్రజల ఇండ్లపై రాత్రిపూట రాళ్ళు వేయడం గూండాల నిత్య కృత్యంగా వుంది.

### పార్టూడ్‌లో

తాలూకా సంఘాధ్యక్షుడు శ్రీ ... పతాకోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంలో బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగింది.

### రాయచూరులో

ఆఫీసు ... 14 వ తేదీ ... బ్రహ్మాండమైన సభ జరిగి, జాతీయ పతాక ప్రతిష్ఠాపనోత్సవాన్ని జరిపినందుకు ముగ్గురు కాంగ్రెసు వాదులను పోలీసులు అరెస్టు చేశారు.

### బిదర్‌లో

కాంగ్రెసు కార్యాలయంమీద నున్న జాతీయ పతాకాన్ని పోలీసులు లాగివేశారు.

జోగిపేటలో ఆగస్టు 15 వ తేదీన ... వందనోత్సవం ... కాంగ్రెస్ వాదులను ఆగస్టు 14 వ తేదీనే పోలీసులు అరెస్టుచేయగా, హర్తాళ్ జరిగింది

ఔరంగాబాద్, కరుణం మొదలగు ప్రాంతాలలో జాతీయపతాక ప్రతిష్ఠాపనోత్సవాలు జరిగినవి

### గుల్బర్గాలో

కర్నాటక కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ కెక్కరి హనుమంతరావుగారు నిజాం నిషేధపు ఉత్తరువులను ధిక్కరించి బహిరంగ సభను జరిపారు.

## శిఖ్ఖులకు మాస్టర్ తారాసింగ్ విజ్ఞాపన

### ఇకమీదట పోరాటం విరమించమని

లాహోర్, ఆగస్టు 20—

పంజాబు సరిహద్దు రక్షణ సైన్యాధ్యక్షుడు జనరల్ రీస్ కోరికపై శిఖ్ఖునాయకుడు మాస్టర్ తారాసింగ్ శిఖ్ఖులను పోరాటం జరపవలదని ఉద్బోధించడానికి పర్యటన ప్రారంభించాడు. పంజాబులో శాంతి స్థాపనకు జరగగల ప్రయత్నాలతో సహకరించవలసిందని ఆయన శిఖ్ఖుజాతినికోరుతున్నాడు.

మాస్టర్ తారాసింగ్ నేడు ఉదయం అమృతసర్ నుంచి బయలుదేరాడు. నేడు జలంధర్, ఫిరోజ్‌పూర్‌లలో తిరిగి, 22 వ తేదీన లూధియానా, అంబాలా నగరాలలో పర్యటన జరుపుతాడు ఈ ప్రదేశాలలో పెద్దలను, పోలీసు, మిలిటరీ అధికారులను, స్థానిక శిఖ్ఖు నాయకులను కలుసుకొని శాంతిస్థాపనకై స్వయంగా విజ్ఞాపన చేస్తాడు.

ఇక పశ్చిమ పంజాబులోకూడా ముస్లిములు శాంతి స్థాపనయత్నాలతో సహకరించాలని ముస్లిమ్ నాయకులు కూడా తమ అనుచరులను ఉద్బోధిస్తున్నారు.

పంజాబ్‌లో శాంతిని నెలకొల్పడానికై ప్రజ సహకరించాలని సరిహద్దురక్షణ సైన్యాధ్యక్షుడు విజ్ఞాపన చేశాడు,

### తూర్పు పంజాబ్ గ్రామాలలో పరిస్థితి

తూర్పు పంజాబులోని ఫిరోజ్‌పూర్, గురుదాస్‌పూర్, జలంధర్ మున్నగు ప్రాంతాలనుంచి చాలామంది దళాలుగావెళ్ళి పంజాబుసివిల్ సెక్రటేరియట్‌లో పశ్చిమ పంజాబు మంత్రులను, అధికారులను కలుసుకున్నారు.

వీరు తూర్పు పంజాబులో చాలా మీద ప్రాంతాలలో అరాజకంగావున్నదనీ, ముఠాలు గుంపులుగా తిరుగుతూ గ్రామాలపై దాడులు జరుపుతున్నారనీ విన్నవించారు. తమకు రక్షణ కావాలని పశ్చిమ పంజాబు మంత్రులను కోరారు.

వారితో పశ్చిమ పంజాబు మంత్రులు యీ విధంగా చెప్పారు:

"ఇండియన్ యూనియన్ అధికారులు తూర్పు పంజాబు ప్రభుత్వానికి అత్యవసర వర్తమానాలు పంపించాము. దుండగీడులను అణచడానికి అన్నివిధాలా ప్రయత్నాలు జరుగుతున్నాయి."

### తూర్పు పంజాబ్ గవర్నర్, ప్రధానుల సమావేశం

సిమ్లా, ఆగస్టు—

తూర్పు పంజాబు గవర్నర్ సర్ చందూలాల్ త్రివేది, ప్రధాని డాక్టర్ గోపీచంద్ భార్గవ సమావేశమై, పంజాబులో శాంతి భద్రతలు కాపాడడానికి అంబాలాలో జరిగిన చర్చలు అమలు జరపడం విషయమై చర్చించారని తెలుస్తున్నది.

అంబాలా నిర్ణయాలను అమలు జరిపేందుకు ప్రధాని, గవర్నరు, హోంశాఖామంత్రి తాత్కాలికంగా తమ కార్యాలయాలను ... మార్చుకున్నారని తెలుస్తున్నది.

### లాహోర్‌లో ప్రశాంతం

లాహోర్, ఆగస్టు—

లాహోర్‌లో ప్రశాంతంగానే వుంది. సాయంత్రం 6 గంటలవరకు ఎట్టిఘటన జరగలేదు.

### రాంపూర్‌లో ప్రశాంతం

రాంపూర్, 21—

గత పదిరోజులలోను రాంపూర్ యెట్టి సంఘటన జరగలేదనీ, అక్కడి ఏకే యధాపరిస్థితికి వస్తున్నవనీ సమాచారఉద్యోగి ప్రకటించాడు.

రాంపూర్‌లో అల్లరులు ప్రారంభమైనప్పటినుంచి మిలిటరీ, పోలీసు కాల్పులవల్ల 23 మంది మరణించారనీ, గూండాల చర్యలవల్ల నలుగురు పోలీసు ఉద్యోగులు అసువులు బాశారనీ కూడా ఆయన ప్రకటించాడు.

రాంపూర్‌లో ఇప్పుడు రాత్రి 10 గంటలనుంచి ఉదయం 6 వరకు కర్ఫ్యూ అమలులో వుంది.


### ప్రకటన

బెజవాడ, కృష్ణా డైరీఫారంలోని ప్రసిద్ధమైన ఒంగోలు ఆబోతు, సింధు ఆబోతు, ముర్ర దున్నపోతు, ఇంగ్లీషు ఆవులు, ముర్ర గేదెలు, కోడెదూడలు అమ్మబడును పలయువారు ఆంధ్ర సిమెంటు కంపెనీ ఫ్యాక్టరీవద్దయున్న మా ఫారంలోనికి వచ్చిగాని,- యీ క్రిందివారికి వ్రాసిగాని వివరములు తెలుసుకొనవచ్చును.

ప్రొప్రయిటరు,
కృష్ణా డైరీఫారం



### నోటీసు

రేపల్లెతాలూకా ఒల్లిప్రోలు కాపరస్థుడు బోడపరపు రాఘవయ్య తెలియజేయునదేమనగా, మా అన్నగారయిన శేషయ్యగారున్నూ, మా రెండవ అన్నగారి కుమారుడైన కృష్ణమూర్తిన్నీ, బ్రాగుడు వ్యసనాలకు ... ... మా ... ... వప్పరు.

ఇట్లు,
బోడపరపు రాఘవయ్య వ్రాలు,



### వేలం నోటీసు

ఆస్. ... మరియు 15 ... ... జీన్స్, ఎం. టి కాంపౌనెంట్స్, ఇంజన్లు, వగైరా ఆవడిలో, ఎం. టి. నార్వే డిపోవద్ద 1947 ఆగస్టు 25 వ తేదీ సోమవారంనాడు పగలు 10 గంటలకు ఆర్ ని (డి) ఉత్తరువుల ప్రకారం వేలంలో అమ్మబడుతాయి.

అడ్రసు:
జెకరియా సన్స్ లిమిటెడ్

# పాకిస్థాన్ డొమినియన్ మంత్రివర్గ సమావేశం

సరిహద్దురాష్ట్ర మంత్రివర్గ సమస్యపై చర్చ

కరాచి, ఆగస్టు 20—

నేటి సాయంకాలం ఇక్కడ గవర్నమెంట్ హౌస్‌లో పాకిస్థాన్ డొమినియన్ మంత్రివర్గ సమావేశం జరిగింది.

సాయంకాలం 6 గంటలనుంచి రాత్రి 9 గంటలవరకు జరిగిన ఈ సమావేశంలో అనేక ఇతర విషయాలతోపాటు, రాజ్యాంగ పరిస్థితి, సరిహద్దురాష్ట్ర మంత్రివర్గం … విషయం గురించి ముఖ్యంగా సమాలోచించారని తెలుస్తున్నది.

… సమస్యలను గురించి … వుంటారు. … నామినేట్ చెయ్యడానికి పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తు అధ్యక్షునికి అధికారమివ్వబడింది.

… సంఘంలో ఈ క్రిందివారు సభ్యులుగా వుంటారని తెలుస్తున్నది:—

సర్దార్ అబ్దుర్ రబ్ నిష్తార్, డాక్టర్ మహమ్మద్ హుసేన్, శ్రీ భీమసేన్ సాచార్, మిస్టర్ ఎమ్. ఎ. ఖుహ్రో, మిస్టర్ షేక్ కరమత్ అలీ, శ్రీ రాజకుమార్ చక్రవర్తి, మిస్టర్ ఘజ్నఫర్ అలీఖాన్, శ్రీ ప్రేమహరి వర్మ, బేగమ్ షానవాజ్, శ్రీ శరత్‌చంద్ర మండల్, డాక్టర్ ఇష్తియాక్ హుసేన్ ఖురేషీ, మిస్టర్ ఫజ్లుర్ రహ్మాన్, మిస్టర్ అబుల్ కాశింఖాన్, శ్రీ జె. ఎన్. మండల్, మిస్టర్ లియాకత్ అలీఖాన్.

మరొక ఏడుగురు సభ్యులను అధ్యక్షుడు నామినేట్ చెయ్యవలసి వున్నది.

## పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు సభ్యుల జీతాలు

పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు సమావేశం జరిగే సమయంలో సభ్యులకు రోజుకు రూ. 45 చొప్పున భత్యం, వారు తమ స్వగ్రామంనుంచి సమావేశానికి వచ్చేటప్పుడు, తిరిగి వెళ్లేటప్పుడు ప్రయాణానికి 1 3/5 మొదటి తరగతి రైల్వే టిక్కెట్లు ఇవ్వబడతాయని కూడా తెలుస్తున్నది.

ఈ అలవెన్సులు ఇండియన్ యూనియన్ రాజ్యాంగ పరిషత్తుసభ్యుల కిచ్చే అలవెన్సులకంటె … గా వున్నది.

## గవర్నర్‌తో పాకిస్థాన్ ప్రభుత్వ సమాలోచన

కరాచి, ఆగస్టు 20—

సరిహద్దురాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిని … ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయంలో సరిహద్దురాష్ట్ర గవర్నరు ఆయన అభిప్రాయం తెలియపర్చవలసిందని పాకిస్థాన్ ప్రభుత్వం కోరినదట.

డాక్టర్ సాహిబ్ మంత్రివర్గ భవిష్యత్తు విషయంలో పాకిస్థాన్ ప్రభుత్వం ఇంకా నిశ్చయించలేదు, రాష్ట్రీయ గవర్నర్ అభిప్రాయాన్ని తెలుసుకున్న మీదట, ఈ విషయమై పాకిస్థాన్ ప్రభుత్వం ఒక నిశ్చయానికి రాగలదట.

## డర్బన్‌లో ఇండియా స్వాతంత్ర్యోత్సవం

మణిలాల్ గాంధిచే జాతీయపతాక ప్రతిష్ఠాపన

డర్బన్, ఆగస్టు 20—

గాంధిమహాత్ముని పుత్రుడు, శ్రీ మణిలాల్ గాంధి డర్బన్‌లో ఆగస్టు 15 వ తేదీని జరిగిన ఇండియా స్వాతంత్ర్యోత్సవం సందర్భంలో ఇండియన్ యూనియన్ పతాకాన్ని ప్రతిష్ఠించారు.

ఈ నెల 22 వ తేదీ రాత్రి 8 గంటలకు ఎగువ అట్లపురం గ్రామంలో జిల్లా రైతు కాంగ్రెసు సహాయకార్యదర్శి శ్రీ పెల్లాల కృష్ణమూర్తిగారి అధ్యక్షతను రైతుకూలీ వేతనప్రజల బహిరంగసభ జరుగుతుంది.

# "మీ వైఖరి మారకపోతే...."

## ఇండొనేసియన్ రిపబ్లిక్ ప్రభుత్వానికి డచ్ గవర్నర్ జనరల్ వాన్‌మూక్ బెదిరింపు

బటేవియా, ఆగస్టు 20—

నెదర్లెండ్ ఈస్టిండీస్ లెఫ్టినెంట్ గవర్నర్ జనరల్ డాక్టర్ వాన్‌మూక్ నేటి రాత్రి బటేవియానుంచి జోగ్జకార్తాలోని ఇండొనేసియన్ రిపబ్లికనుల నుద్దేశించి రేడియోలో ఒక ప్రకటనను బ్రాడ్‌కాస్ట్‌చేస్తూ తమ వైఖరిని, చర్యలను మార్చుకొనదగు అవకాశం ఇప్పటికీ ఇండొనేసియనులకు కలదనీ, అయితే ఆ అవకాశం చిరకాలం మిగలబోదనీ హెచ్చరించారు.

డచ్ బలాలు శాంతిని నెలకొల్పుతున్న ప్రాంతాలు క్రమంగా విస్తరిస్తున్నవనీ, ఆ ప్రాంతాలలో రిపబ్లికనుల అధికారం ఇక గుర్తించబడదనీ కూడా డాక్టర్ వాన్‌మూక్ అన్నారు.

భద్రతాసంఘ సభలో ఇండొనేసియాపై జరుగుతున్న చర్చనుగురించి యోచించడానికి నిన్నరాత్రి హేగ్‌లో నెదర్లెండ్స్ ప్రభుత్వం సమావేశం జరిగింది కాని, ఏ నిర్ణయం చెయ్యలేకపోయిందనీ, తిరిగి నేటిరాత్రి సమావేశం కాబోతున్నదనీ తెలుస్తున్నది.

డచ్ మంత్రివర్గ సమావేశాపూర్వం రేడియోలో ప్రకటన చేసిన సందర్భాన డాక్టర్ వాన్‌మూక్ ఇంకా ఇలా అన్నారు:

"ఇతరజాతుల ప్రజలలో … అధికారాన్ని స్వీకరించడంపట్ల తమ సంసిద్ధతను ఇండొనేసియనులు తెలియజేసేవరకు శాంతి, భద్రతల పరిరక్షణ దాయిత్వమును మేమే వహిస్తాం.

"ఒక విశిష్ట ప్రభుత్వ సంస్థాపనకై ఏర్పాట్లు జరుగుతున్నవి. ఈ ఏర్పాట్లకు నెదర్లెండ్స్ ప్రభుత్వం పూర్తిగా తోడ్పడుతుంది. జపానీస్ ప్రోత్సాహంతో ప్రారంభమైన ప్రభుత్వాధికారం మటుమాయమై పోతున్నది అది తిరిగి ఎన్నడు తలెత్తబోదు.

"హత్యలు, విధ్వంసన, హింస ప్రాతిపదికగా కొనసాగించు ప్రభుత్వాన్ని ఇండొనేసియనులుగాని, డచ్‌వారు, ప్రపంచంలోని ఏ ఇతర రాజ్యం గాని సహించలేరు."

ఇండొనేసియాలో తిరిగి యుద్ధచర్యలను ప్రారంభించడానికి డచ్ ప్రభుత్వం తలపోస్తున్నదంటూ భద్రతాసంఘానికి రిపబ్లిక్ తెలిపిన సందేశాన్ని గురించి డాక్టర్ వాన్‌మూక్ ఏమీ వ్యాఖ్యానించలేదు.

### రిపబ్లిక్‌కు మరొక అవకాశం

డాక్టర్ వాన్‌మూక్ ఇంకా ఈ విధంగా అన్నారు:

"సైనిక ప్రయోగావశ్యకతను సాధ్యమైనంతవరకు తగ్గించడమే మా అభిమతమని మరొకసారి సూచించదలచుకొన్నామనే మేము యుద్ధాన్ని ఆపివేశాం. తన దురాక్రమణ వైఖరిని, తన దౌర్జన్యవిధానాలను మార్చుకొనడానికి ప్రస్తుతపు రిపబ్లికన్ ప్రభుత్వానికి మరొక అవకాశం కల్పించాం. ఇంతవరకు అట్టి మార్పు జరిగిన సూచన ఏదీ కనరాదు. పైగా ప్రతిచోట దౌర్జన్య చర్యలను, విధ్వంసనను ఇప్పటికీ ప్రోత్సహిస్తున్నది."

ఇదివరలో జోగ్జకార్తా రేడియోలో డచ్ ఇండొనేసియన్ వివాదపరిస్థితిపై ఒక సందేశాన్ని బ్రాడ్‌కాస్ట్ చేసిన పీటర్ రాడ్ క్లిఫ్ ఆగ్నేయ ఆసియాలోని బ్రిటిష్ కమీషనర్ లార్డ్ కిలార్న్ ఉద్యోగులలో ఒకరని ఇండొనేసియన్ వార్తాసంస్థ అంటారా ప్రకటించింది.

### బ్రిటన్ మధ్యవర్తిత్వ ప్రతిపాదన

లండన్, ఆగస్టు 20—

బ్రిటన్ తన మధ్యవర్తిత్వ ప్రతిపాదన నుపసంహరించుకొన్నదని హేగ్‌నుంచి వెలువడిన వార్త నిజంకాదని, అంతర్జాతీయంగా సాగుతున్న చర్చల సందడిలో అది మరుగున పడిపోయినా నిజానికి ఇప్పటికీ ఆచరణలో కలదని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి నేడు అన్నాడు.

అమెరికా తన మధ్యవర్తిత్వ ప్రతిపాదనను ఉపసంహరించుకొన్నందున ఇండొనేసియాలో యుద్ధం పునఃప్రజ్వలించవచ్చునని లండన్‌లోని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

భద్రతా సంఘ సమావేశం:

# "క్విట్ ఈజిప్టు"పై చర్చ

## నొక్రాషీపాషాకు రష్యా మద్దతు

### సూడాన్ విషయమై చైనా సూచన

లేక్‌సక్సెస్, ఆగస్టు 21—

నిన్నటి భద్రతాసంఘ సమావేశంలో రష్యా, ఈజిప్టునుంచి తక్షణం బ్రిటిష్‌సైన్యాలు ఉపసంహరించబడాలన్న ఈజిప్టువాదాన్ని బలపరిచింది.

ఈ విషయాన్ని గురించి చర్చించడానికి భద్రతాసంఘానికి అధికారంలేదన్న బ్రిటిష్‌వారి వాదంలో సోవియెట్ ప్రతినిధివర్గం ఎంతమాత్రం ఏకీభవించజాలదని భద్రతాసంఘంలో సోవియెట్ ప్రతినిధి ఎమ్. ఆంద్రీ గ్రోమికో స్పష్టంచేశారు.

బ్రిటిష్, ఈజిప్టు ప్రతినిధివర్గాలమధ్య ముఖాముఖి సంప్రతింపులు తిరిగి ప్రారంభించబడాలని ఇంతకుముందు బ్రెజిలియన్ ప్రతినిధిచేసిన తీర్మానాన్ని చైనా, ఫ్రాన్స్, బెల్జియం, అమెరికాలు సమర్థించాయి.

చైనా ప్రతినిధి మిస్టర్ టి. ట్సియాంగ్, "బ్రిటిష్‌ప్రభుత్వం ఇదివరకే తమ సైన్యంలో కొంతభాగాన్ని ఈజిప్టునుంచి ఉపసంహరించుకొన్నది. ఈ ఉపసంహరణ కార్యక్రమాన్ని పూర్తిగావించే నిమిత్తం వారు సంప్రతింపులు జరపడానికి సంసిద్ధంగా వున్నా"రనే వాక్యాలు బ్రెజిలియన్ తీర్మానంలో చేర్చబడాలని ప్రతిపాదించాడు.

చైనా ప్రతినిధి ఇంకా ఇలా అన్నాడు:

"బ్రిటిష్‌సేనల ఉపసంహరణ విషయమై బ్రిటన్, ఈజిప్టులమధ్య అంతపెద్ద అభిప్రాయభేదాలేమీలేవుగనక, ఈజిప్టు ఫిర్యాదులోని ఈ మొదటి భాగాన్ని బ్రిటన్, ఈజిప్టులు సంప్రతింపుల ద్వారా సులువుగా పరిష్కరించుకోవచ్చునని తోస్తున్నది.

"నైలులోయ సమైక్యం కావాలన్న ఈజిప్టు ఆశయం త్వరలోనే సిద్ధించగలదని ఆశిస్తున్నాను. అయితే, కొంతమంది బ్రిటిష్ ఉద్యోగులు సూడాన్ ప్రజలను ఈజిప్టుతో చేరకుండా వుండడానికి ప్రేరేపిస్తున్నారని తెలుస్తున్నది. కనుక, ఈ విషయమై ఫిర్యాదు చెయ్యడానికి ఈజిప్టుకు సంపూర్ణమైన హక్కు వున్నది. ఈ సందర్భంలో సూడాన్‌లోని తన ఉద్యోగులను పక్షపాతం పూనకుండా తటస్థంగా సంచరించాలని గట్టిగా వుత్తరువు చెయ్యవలసిందని భద్రతా సంఘం బ్రిటన్‌ను కోరవలసి వున్నది.

"సూడాన్, ఈజిప్టుల మధ్యగల అత్యంత సన్నిహిత సంబంధాన్ని గురించి భద్రతా సంఘం మిక్కిలి జాగ్రత్తగా ఆలోచించవలసివున్నది. సూడాన్ భవితవ్యాన్ని నిశ్చయించే టప్పుడు సూడానీస్ ప్రజలకు సంపూర్ణమైన స్వయం నిర్ణయాధికారం యివ్వబడాలి."

అంతట భద్రతాసంఘ సమావేశం శుక్రవారానికి వాయిదా వెయ్యబడింది. శుక్రవారం నాడు ఈజిప్టుప్రధాని నొక్రాషీపాషా ప్రసంగిస్తాడని తెలుస్తున్నది.

# రాజ్యాంగ పరిషత్తుకు శాసన నిర్మాణాధికారాలు

## నిన్న పరిషత్తులో జరిగిన చర్చ వివరాలు

న్యూ ఢిల్లీ, ఆగస్టు 20—

ఇండియా రాజ్యాంగ పరిషత్తు, శాసన నిర్మాణాధికారాలను స్వీకరించి డొమినియన్ పార్లమెంటుగా మారడానికి అవసరమైన ఏర్పాట్లను గురించి యోచనలు చేసే నిమిత్తం ఒక నిపుణుల సంఘాన్ని నియమించాలని నేడు ప్రారంభమైన పరిషత్తు సమావేశంలో నిర్ణయించబడింది.

(ఈ వార్తను, డొమినియన్ పతాకానికి అవమానం జరిగిందన్న విషయంపై సభ్యులు చేసిన విమర్శలను అందినంతవరకు "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది. చర్చ వివరాలను ఇప్పుడిక్కడ ప్రకటిస్తున్నాము—ఎడిటర్)

నేటి సమావేశంలో సభ్యులు చేసిన ప్రసంగాలు ఎవరికీ సరిగా వినపడలేదు. పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఈ విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ, మీరు నెమ్మదిగా మాట్లాడినా, ఎలుగెత్తి అరచినా, నాకుమాత్రం ఏకారణంచేతనో వినపడడంలేదు" అని చెప్పారు.

చర్చ ప్రారంభంకాగానే శ్రీ ఆర్. కె. సిధ్వా లేచి హైదరాబాద్‌లో జాతీయపతాకానికి అవమానం జరిగిందన్న వార్తలను గురించి ప్రస్తావించారు. ఈ విషయాన్ని గురించి దర్యాప్తు చేయాలనికూడా ఆయన కోరారు.

ఆగ్రా కోటలోకూడా జాతీయపతాకాన్ని ఎగురవేయడానికి మిలిటరీ అధికారులు అనుమతినివ్వలేదని పండిట్ బాలకృష్ణశర్మ చెప్పారు.

సేఠ్ గోవిందదాస్ యిలా అన్నారు.

"మధ్య భారతంలోని పెద్దసైనిక కేంద్రమైన జబ్బల్‌పూర్‌లో, స్వాతంత్ర్య దినోత్సవంనాడు సైనిక విన్యాసాలు జరిపినప్పటికీ, ఏ సైనికభవనం మీద కూడా జాతీయ పతాకాన్ని ఉత్సవ పూర్వకంగా ప్రతిష్ఠించలేదు. నేను ఈ విషయాన్ని గురించి దర్యాప్తుచేయగా యూనియన్‌జాక్ జెండాలను తీసివేసి, పాకిస్థానే జాతీయపతాకాలను నిరాడంబరంగా ప్రతిష్ఠించవలసిందని తమకు ఇండియా ప్రభుత్వంనుంచి వుత్తరువులు వచ్చినట్లు మిలిటరీ అధికారులు నాకు తెలియపరచారు. జాతీయ పతాకాన్ని వుత్సవపూర్వకంగా ప్రతిష్ఠించవలసిందని సివిలియన్ అధికారులకు, ఉత్సవాలులేకుండా నిరాడంబరంగా ప్రతిష్ఠించవలసిందని మిలిటరీ అధికారులకు విడివిడిగా వుత్తరువులు యిచ్చారేమో ప్రభుత్వ సభ్యులు తెలియపరచాలి. అంతేకాక, కొంతమంది సైనికోద్యోగులు జాతీయ పతాకాలను ఎగురవేయదలచినప్పటికీ, వారికి అనుమతి నివ్వలేదు."

డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, ఈ విషయం అతి ముఖ్యమైనదనడానికి సందేహం లేదనీ, కాని ఈ ఘట్టంలో రాజ్యాంగనిర్మాణ కార్యక్రమం మాత్రమేకాక, ప్రభుత్వ కార్యకలాపాలను కూడా పరిషత్తు నిర్వహించాలా? అన్నదే ఆలోచనీయమనీ చెప్పారు.

### ముఖ్య విషయాల చర్చ అత్యావశ్యకం

మిస్టర్ హుస్సేన్ ఇమామ్ యిలా అన్నారు.

"ఈ సభ కేవలం రాజ్యాంగపరిషత్తుగా మాత్రమే వ్యవహరించాలా, లేక శాసనసభగా కూడా వ్యవహరించాలా? అన్నదే ప్రధానాంశం. ఆగస్టు 14 వ తేదీ అర్ధరాత్రితో ఇండియా పరిపాలనాధికారాలు ఈ పరిషత్తుకు సంక్రమించినాయి కనుక, ఇది అన్నిటినీ నిర్వహించవచ్చు. అడ్జర్న్‌మెంట్ ఈ ప్రతిపాదనలు చేయడానికి కానీ, అతిముఖ్యమైన విషయాలను గురించి చర్చించడానికి కానీ ఈ పరిషత్తుకు అవకాశం కలుగజేయడమే సముచితం. శాసనసభ విధులను పూర్తిగా నిర్వర్తిస్తూ ఆ పేరుమీదనే ఈ పరిషత్తు వ్యవహరించబడాలని, నేను సూచించను గాని, రాజ్యాంగనిర్మాణంలో కాలవిలంబన జరుగకుండానే, అత్యంతముఖ్యమైన విషయాలను గురించి చర్చించడానికి సభ్యులకు అవకాశం కలుగజేయాలని కోరుతున్నాను."

డొమినియన్ పతాకానికి అవమానం జరగడం అనేది అతిముఖ్యమైన విషయం."

శ్రీ ఎల్. కె. మైత్ర యిలా అన్నారు:

"ఈ పరిషత్తు ఏ సమయంలో శాసన నిర్మాణాధికారాలను స్వీకరించి, శాసన సభగా మారిపోయిందో స్పష్టంగా తెలియనంతవరకు, అత్యంత ముఖ్యవిషయాలనుగురించి ప్రస్తావించడానికి వారిని అనుమతించాలి. జాతీయ పతాకానికి సంబంధించిన … ప్రభుత్వం ఆమోదించిందన్న విషయాన్ని నేను జ్ఞాపకం చేస్తున్నాను. జాతీయ ప్రభుత్వపు వుత్తరువులు ధిక్కరిస్తూ పతాకానికి అవమానకరంగా ఎవరు ప్రవర్తించినప్పటికీ, వెంటనే తగుచర్యలు తీసికోవాలి. జరిగిన సంఘటనలను గురించి సభ్యులకు వివరిస్తూ, పండిట్ నెహ్రూ ఈ సమావేశంలో ఒక ప్రకటన చేయాలని సూచిస్తున్నాను.

శ్రీ మహావీర్ త్యాగి ఒక ఆక్షేపణ తెల్పుతూ యిలా అన్నారు:

"రాజ్యాంగ పరిషత్తుగాను, డొమినియన్ పార్లమెంటుగాను కూడా ఈ సభ వ్యవహరించబడాలంటే అది క్రమవిరుద్ధం. ఉదాహరణకు, ప్రభుత్వ విధానానికి సంబంధించిన ఒక విషయం చర్చకు వచ్చిందనుకొందాం. ఆ సమయంలో పార్లమెంటు స్పీకరు తటస్థుడుగావుండాలి. కాని ఈ పరిషత్తు అధ్యక్షుడు స్వయంగా ప్రభుత్వ సభ్యుడు. అంతేకాక, శాసనసభలో అయితే, సభ్యుల స్థానాలనుకూడా మరొకవిధంగా అమర్చవలసి వస్తుంది. ఒకేరోజున, ఒకేస్థలంలో రెండు కార్యక్రమాలను ఈ పరిషత్తు నిర్వహించలేదని నేను అభిప్రాయపడుతున్నాను.

"అయితే, ఫలానా తేదీన పరిషత్తు శాసనసభగా సమావేశం కావాలని ముందుగా ప్రకటించి, ప్రత్యేక సమావేశాలు జరుపుకోవచ్చు."

శ్రీ కె. సంతానం యిలా అన్నారు:

"నిజానికి, ఈ పరిషత్తుకు ఒకే ఒక ప్రతిపత్తి వున్నది. అది అవిచ్ఛిన్నం. తనకు అవసరమని తోచిన సమయాలలో ఈ పరిషత్తు శాసనసభగా వ్యవహరించగలదు.

"రాజ్యాంగ నిర్మాణాధికారాలన్నీ, శాసన నిర్మాణాధికారాలనీ, పరిషత్తు ప్రతిపత్తిని విభజించడంలో ప్రమాదంవున్నది. ఏమైనా, శాసనసభగా వ్యవహరించడానికి, రాజ్యాంగ పరిషత్తుగా వ్యవహరించడానికి వేరువేరుగా కార్యక్రమ నిబంధనలను యేర్పరచాలి. ఈ విషయాన్ని గురించి పరిశీలించడానికి ఒక సంఘాన్ని నియమించాలి."

కొంత మంది ప్రభుత్వ సభ్యులకు రాజ్యాంగ పరిషత్తులో సభ్యత్వం లేదనీ, అందువల్ల వారి శాఖలకు సంబంధించిన విషయాలను గురించి ఏ విధంగా ప్రశ్నలు వేయగలమనీ మిస్టర్ అజ్మల్ హుస్సేన్ ప్రశ్నించారు.

### ప్రకాశం పంతులుగారి అభిప్రాయం

శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు యిలా అన్నారు:—

"పరిషత్తుకు గల ప్రతిపత్తి అవిచ్ఛిన్నమని చెప్పడం పొరబాటు. రాజ్యాంగ నిర్మాణంలో మాత్రమేకాక, శాసన నిర్మాణంలోకూడా ఈ పరిషత్తు ఆగస్టు 15 వ తేదీ నుంచి సర్వస్వతంత్రమయింది. సర్వస్వతంత్రాధికారాలు కలిగిన శాసనసభలో రాజ్యాంగ నిర్మాణానికి సంబంధించిన కొన్ని విషయాలను నేను ప్రతిపాదింప తలచుకున్నాను. ముందుగా వీటిని ఆమోదిస్తేనే తప్ప, రాజ్యాంగ నిర్మాణం సాగిపోవడానికి సాధ్యపడదు. అందువల్ల అవసరమైనప్పుడు పరిషత్తు సర్వస్వతంత్రమైన శాసనసభగా మారుతూ వుండాలి."

డాక్టర్ రాజేంద్రప్రసాద్ యిలా అన్నారు:

"ఈ చర్చలో రెండు ప్రశ్నలు వుత్పన్నమైనాయి. పరిషత్తు ప్రతిపత్తికి సంబంధించింది మొదటి ప్రశ్న. జాతీయ పతాకానికి అవమానకరంగా వివిధ ప్రాంతాలలో జరిగిన సంఘటనలకు సంబంధించింది రెండవ ప్రశ్న. పరిషత్తు నాయకుడు పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఈ సందర్భంలో ప్రసంగించాలని కోరుతున్నాను."

అప్పుడు పండిట్ నెహ్రూ యిలా చెప్పారు.

"ఈ పరిషత్తుకు సర్వస్వతంత్రాధికారాలు వున్నవనేది విస్పష్టమైన విషయమే. తన ఇష్టప్రకారం అది తన కార్యక్రమాలను నిర్వహించుకోవచ్చు. ఒకసారి చేసిన నిర్ణయాలను కానీ, యేర్పరచుకొన్న నిబంధనలను కానీ ఈపరిషత్తు మార్చుకోవచ్చు. ఏక్షణంలోనయినా శాసనసభగా వ్యవహరించడానికి ఈ పరిషత్తుకు హక్కు వున్నది. కాని, ఆవిధంగా శాసనసభగా వ్యవహరించేముందు దానికి సంబంధించిన కార్యక్రమ నిబంధనావళిని యేర్పరచుకోవలసివున్నది. శాసనసభగా … పరిషత్తు … కోవాలో, … వ్యవహరించాలో రెండు మూడు రోజులలోగా … ఒక సంఘం … నియమించాలని యోచిస్తున్నాను."

శ్రీ విశ్వనాథ్ దాస్ యిలా చెప్పారు.

"డొమినియన్ శాసనసభలోని సంస్థాన ప్రతినిధుల ప్రతిపత్తిని గురించి … ఇండియన్ యూనియన్ అధికారానికి, … మూడు విషయాలకు సంబంధించిన … బడ్జెట్ చర్చలో పాల్గొనడానికి వారికి హక్కు వుండవలసిందే కాని, శాసనసభ యితర విషయాలను చర్చిస్తున్నప్పుడు వారిప్రతిపత్తి ఏవిధంగా వుంటుంది?"

ఈ సూచనను పరిషత్తు ఆమోదించింది.

… క్రింది … సభ్యులుగా వుంటారని డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రకటించారు. శ్రీ జి. వి. మవలంకర్, మిస్టర్ హుస్సేన్ ఇమామ్, శ్రీ పురుషోత్తమదాస్ టాండన్, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్, శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ (ఈయన కానిపక్షంలో సర్ బి. ఎల్. మిత్తర్ నియమించబడతారు.)

## బాల్కన్ల సమస్యపై రష్యా వీటో ప్రయోగం

మిత్రరాజ్యసమితి ప్రతిష్ఠకే భంగకరమని సెక్రటరీ-జనరల్ ఉద్ఘాటన

లేక్‌సక్సెస్, ఆగస్టు 20—

బాల్కన్ రాజ్యాల సమస్య విషయంలో భద్రతా సంఘం తగిన చర్యతీసుకోడానికి వీలులేకుండా నిన్న రష్యా వీటో అధికారాన్ని ప్రయోగించడం మిత్రరాజ్యసమితి ప్రతిష్ఠకే భంగం ఆపాదిస్తున్నదని నేడు మిత్రరాజ్యసమితి సెక్రటరీ-జనరల్ ఎమ్. ట్రిగ్వేలీ తెలియజేశారు.

అతడు ఇంకా ఇలా అన్నాడు:

"అయినా, ప్రస్తుతపరిస్థితి ఇదివరకంత పాడుగా లేదు.

"బాల్కన్ రాజ్యాల విచారణసంఘం ఇప్పుడు అమలులో లేదన్న రష్యన్లవాదంతో నేను ఏకీభవించజాలను. భద్రతాసంఘం దానిని రద్దుచేసేవరకు ఆసంఘం పనిచేస్తూనే వుంటుంది.

అయితే, అమెరికా బాల్కన్ల సమస్యను జనరల్ అసెంబ్లీలో చర్చకు తీసుకురాదల్చుకొన్నట్టయితే ఆదిముందు భద్రతాసమితి కార్యక్రమంలోనుంచి ఈ విషయాన్ని ఉపసంహరించుకోవలసి వుంటుంది. అప్పుడు భద్రతా సంఘంచే నియమించబడిన విచారణసంఘం దానంతట అదే రద్దయి పోతుంది.

## ఇండో-చైనాలో శాంతి స్థాపన

సమాలోచించే నిమిత్తం ఫ్రెంచి మంత్రివర్గ సమావేశం

పారిస్, ఆగస్టు 20—

ఇండో-చైనాలోని వియెత్‌నామీస్‌తో … శాంతి సంధిషరతులను గురించి చర్చించే నిమిత్తం ప్రధాని ఎమ్. పాల్ రమడీర్ అధ్యక్షతను రేపు ఫ్రెంచిమంత్రివర్గ సమావేశం జరుగుతుంది.

ఎమ్. రమడీర్ నేడు ఇండో-చైనాలో ఫ్రెంచి హైకమిషనర్‌గా వుంటున్న ఎమ్. ఎమిలీబొల్లార్టెతో సంప్రతించారు.


కళ్లద్దాల వ్యాపారస్థులకు అపూర్వావకాశం



అన్నిరకాల ఇంగ్లీషు, అమెరికన్ గ్లాసులు, కేసులు, విడిభాగాలు వగైరా మాకు విశేషంగా చేరినవి. ఆలస్యం చేయక వెంటనే మీకు కావలసిన సరుకు తెప్పించుకొండి.

గాంకో ఆప్టిషిన్స్, 384, కల్బాదేవి రోడ్, బొంబాయి 2



పుష్పం మీ అదృష్టమును చెప్పగలదు

మీరు ఒక్క సంవత్సరములోగా పుటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటె ముందే తెలుసుకోవలెనంటె, నేడే ఒక కార్డుమీద మీయొక్క ఇష్టమగు ఏదో ఒక పువ్వుయొక్క పేరు వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతి విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండునెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభము వుండి? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడు దొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతుల నాఖ్యమూ ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లి భూమి లేక ఆస్తివలన సుఖము, ఎవరితోనైనా క్రొత్త స్నేహము లేక లాభము వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవికంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీ కొరకు చేరినదేదీ లగాయతు ఒక సంవత్సరంలోపల పుటిల్లేవాటిని వివరంగా అంగా మాసాలవారీ ఫలితములను వ్రాసి కేవలం ఒక్కరూపాయి వాపలాకువి. పి ద్వారా పంపుతాము. జోస్యులను వేరు దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకొనాదానికి ఉపాయంకూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షవలననే తెలుస్తుంది. మేము జ్యోతిషవిద్యలో ఎంత గట్టివాళ్లమైందీసీ. ఇది తప్పని ఋజువుచేస్తే, యిచ్చిన కిమ్మతు డబ్బు వాపసుచేస్తాము. 4 (2-68)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P.) HOSHIARPORE.






ప్రొప్రైటర్సు: సేట్. N.P.&.Co., కాలికట్, బొంబే, మదరాస్...



సెంటినెల్ అస్యూరెన్సు కంపెని, లిమిటెడ్ బొంబాయి

(ఇండియాలో స్థాపితం)

జీవితభీమా, అగ్ని, మోటార్, నౌకా, కార్మిక నష్టపరిహారం, కంట్రాక్టు వగైరా భీమా వ్యవహారాలు నిర్వహిస్తారు.

జనరల్ డిపార్ట్‌మెంటు ఆఫీసు: మద్రాసు

231, లింగిచెట్టి వీధి, మద్రాసు 1.

జీవిత భీమాశాఖ: బెంగుళూరు

66/2, 4 వ క్రాస్‌లేన్, గాంధినగర్, బెంగుళూరు

ప్రాతినిధ్యంలేని ప్రాంతా లన్నిటిలో ప్రతినిధులు కావలెను






మన ఆహారంలో శరీరదార్ఢ్యతకై ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజలవణాలు ఇంతింత ఉండాలన్నమాట తెలిసేకూడా లోపాలను గమనించకుండా మనకలవాటు అయిన ఆహారమును మాత్రమే తీసుకుంటాము.

మన ఆహారములో సాధారణంగా విటమిన్లు ఒకటి రెండు ఖనిజలవణాలూ మొదలైన శరీర రక్షకు కావలసినవి లోపిస్తున్నాయి. ఈ లోపం తీర్చడానికే అనేక విటమిన్ల సారమిశ్రమముతో మెక్లెక్ వారి "మల్టివిటమిన్" అనే బిళ్లలు తయారయాయి. ఇదిగాక ప్రొటీన్లు మొదలైన యితర మూలవస్తువులు లోపించినచోట కావలసిన ఇతర పోషక ఆహారాలున్నాయి. అందుచే మీరు అలవాటు వర్తియే ఆహారమే తీసుకున్నా లోపాలను సవరించుటకు మెక్లెక్ వారి పోషకఆహారములు తీసుకొనుట ఆరోగ్యానికి అత్యావశ్యకమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

మెక్లెక్ న్యూట్రిమెంటుసు — మీ ఆహార పదార్థాలను సమపాలనంచేయును

నవివరాలను ఈ క్రింది వారినడగండి.

మెక్లెక్ న్యూట్రిమెంట్సు అండ్ ఫార్మాస్యూటికల్సు, లిమిటెడ్.

99, ఎ. అర్మీనియన్ స్ట్రీట్ జి. టి. మద్రాసు.

MNP.44 Telugu






వాసలైన్ బ్లూ సీల్ పోమేడునే వాడుము.

Copyright

# భాషాప్రయుక్తరాష్ట్రాల విభజన సమస్య

## సర్ ఎ. లక్ష్మణస్వామిమొదలియార్ అభిప్రాయం

మద్రాసు, ఆగస్టు 21—

సర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ నిన్న సాయంకాలం చూలపేటలో సర్ టి. సి. స్కూలులో క్రొత్త హాల్ ప్రారంభోత్సవంచేస్తూ ఇలా అన్నారు:

"చెన్నరాజధానిని భాషాప్రయుక్త సూత్రం ప్రాతిపదికపై విభజించాలన్న ఆందోళనను కనీసం అయిదు సంవత్సరాలవరకు నిలిపి వుంచాలని విజ్ఞప్తి చేస్తున్నాను ఆంధ్రులు, తమిళులు తమకు ప్రత్యేక రాష్ట్రాలు కావాలని కోరుతూ ఎందుకు ఆందోళన సాగిస్తున్నారో నాకు అర్థమవడంలేదు. అట్టి ఉద్యమాన్ని నేను హర్షింపజాలకున్నాను. పలువురు ఆంధ్రులతోను, తమిళులతోను నాకు సన్నిహిత పరిచయం కలదు. ఆంధ్ర దేశం, తమిళనాడుల సంస్కృతిలో నాకు ఎట్టి భేదం కనిపించదు. ఈ రెండు ప్రాంతాలలోను ప్రజల వృత్తులు, ఆచార వ్యవహారాలు ఇంచుమించుగా ఒకేవిధంగా వున్నాయి.

ఇదివరలో ఆంధ్ర పరిపాలకులు దక్షిణ దేశాన్ని పాలించారు. అప్పుడప్పుడు తమిళ రాజులు ఉత్తరదేశాన్నికూడాపాలించారు. ప్రస్తుతం భాషాప్రయుక్త రాష్ట్రాలకై ఉద్యమ సాగించేవారు దేశానికి ఎంతో ద్రోహంచేస్తున్నారని నిష్కర్షగా చెప్పగలను. ప్రస్తుత పరిస్థితిలో దేశప్రజల ఐక్యతను భగ్నపరచడానికి ఇంతకన్న హానికరమైన పద్ధతి-మరొకటి వుండబోదు.

"కొన్ని పట్టణాలు తమకు రావాలంటే తమకు కావాలని వివిధవర్గాలు వాదించుకోడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. మద్రాసు నగరం మద్రాసు పౌరులదే. అది ప్రత్యేకంగా ఏప్రాంతానికీ చెందదు. ఇక్కడ నివసించదలచినవారికందరికీ స్వాగతమొసగుతాము.

"అత్యంత సహకారభావంతో రాష్ట్రపరిపాలన వ్యవహారాలను సాగించవలసివుంటుంది. యథార్థంగా ఆంధ్రమంత్రులు తమ ఆంధ్ర సంఘేమాన్ని, తమిళ మంత్రులు తమ తమిళుల సంఘేమాన్ని చూచుకుంటున్నా రగదా అనేదే నా అభిప్రాయం.

"ఇక విభజన జరగవలసివస్తే అయిదుసంవత్సరాల అనంతరమే ఆపని జరగాలి. అప్పటికి దేశాన్ని ఎదుర్కొంటున్న క్లిష్టసమస్యలు చాలా వరకు పరిష్కారం కాగలవు. ఒకవేళ ఇట్టి విభజన జరగవలసి వచ్చినా, అవి విదేశీయుల మధ్యవర్తిత్వం అవసరంలేకుండా, అత్యంత సుహృద్భావంతో సాఫీగా జరగడమే వాంఛనీయం."

# పల్లవరాజ్య వర్ధంతి

## చేబ్రోలులో అక్టోబర్ 17, 18, 19 తేదీలలో

(మన విలేఖరి)

బాపట్ల, ఆగస్టు 16—

బహుకాలం పల్లవులకు రాజధానియై మత, వాఙ్మయ, రాజకీయాదులకు అత్యుత్కృష్ట స్థితి నధిష్ఠించిన చేబ్రోలులో అక్టోబరు 17, 18, 19 తేదీలలో పల్లవరాజ్యవర్ధంతి శ్రీ వాసిరెడ్డి చంద్రశేఖరం, దేసిరాజు కామేశ్వరరావు, నరసింహరావు, చిల్లర హనుమంతరావు గార్లు, తదితరుల ప్రోత్సాహంతో ఏర్పాట్లు చెయ్యబడుతున్నవి. వర్ధంతి సమయంలో ఆంధ్ర సారస్వత పరిషత్తు, సంగీత పరిషత్తులుకూడా ఏర్పాటు చెయ్యడానికి నిశ్చయింపబడ్డట్లు పరిషత్కార్యదర్శులు డాక్టర్ మారేమండ రామారావు, కోన వేంకటరాయ శర్మ గార్లు తెలుపుతున్నారు.

# అనంతపురంలో వెటర్నరీ కాలేజి

మద్రాసు, ఆగస్టు 20—

అనంతపురంలో ఒక వెటర్నరీ కాలేజిని, హిందూపురంలో ఒక వ్యవసాయ పాఠశాల (హైస్కూలు)ను, ప్రారంభించడం విషయమై మద్రాసు ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

కొవ్వూరు, ఆగస్టు 17—

ఈ పట్టణంలో చిరకాలంనుంచి వకీలు గుమాస్తాగా పనిచేసిన శ్రీ చెరుకుమిల్లి సీతారామయ్యగారి మరణానికి సానుభూతి ప్రకటిస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలుగుగాక అని కోరుతూ కొవ్వూరు వకీలు గుమాస్తా సంఘంవారు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

# సత్యాగ్రహ సమర నిర్వహణకు మైసూర్ సంస్థాన కాంగ్రెస్ నాయకుల దశసూత్రబద్ధ ప్రణాళిక

(మన విలేఖరి)

బెంగుళూరు, ఆగస్టు 20—

మైసూర్ సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వ సంస్థాపనకై ఆందోళన జరపడానికి సెప్టెంబర్ 1 వ తేదీనుంచి సంస్థానమంతటా సత్యాగ్రహోద్యమం ప్రారంభించాలని మైసూర్ స్టేట్‌కాంగ్రెస్ కార్యవర్గం నేడిక్కడ జరిపిన అత్యవసరసమావేశంలో తీర్మానించింది. సత్యాగ్రహసమరానికి స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం దశసూత్ర ప్రణాళికను కూడా తయారుచేసింది.

(ఈ వార్తను సంగ్రహంగా "ఆంధ్ర ప్రభ" ఇదివరలోనే ప్రకటించింది.)

మైసూర్ స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ఈ ఉదయం ప్రారంభమయి రాత్రి 10 గంటలకు సమాప్తమయింది. కార్యవర్గ తీర్మానం అధికార రీత్యా రేపు (గురువారం) ప్రకటించబడగలదు.

స్టేట్ కాంగ్రెస్ నియమ నిబంధనావళి రద్దు పరచబడుతుంది. ఈ నియమ నిబంధనావళికింద నేడు జరిగిన కార్యవర్గసమావేశమే బహుళః తుది సమావేశం కాగలదు.

సత్యాగ్రహ సమరం కొనసాగించడానికి నియంతలు నియమించబడుతారు. స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. చెంగల్రాయరెడ్డిగారు ప్రథమ నియంతగా వుంటారు.

వీరు మొదటి జట్టు సత్యాగ్రహులను తీసికొని చితల్‌దుర్గ్, టుంకూర్, కోలార్‌జిల్లాలో పర్యటించడానికి రేపు బయలుదేరి వెడతారు.

రెండవజట్టు సత్యాగ్రహులకు శ్రీ కె. టి. భాష్యం నాయకత్వం వహిస్తారు. వీరు హస్సన్, కాడూర్, షిమోగా జిల్లాలలో పర్యటన చేస్తారు.

శ్రీ టి. సిద్దలింగయ్య నాయకత్వాన మూడవ జట్టువారు బెంగుళూరు, మైసూర్ జిల్లాలలో పర్యటిస్తారు.

లెజిస్లేటివ్ అసెంబ్లీలోవున్న 130 మంది కాంగ్రెస్‌సభ్యులు, లెజిస్లేటివ్ కౌన్సిల్‌లోవున్న 19 మంది కూడా అసెంబ్లీలో సభ్యులుగానేవుండి సత్యాగ్రహంలో పాల్గొనమని ఆదేశించబడుతారు.

మైసూర ప్రదేశాలవారుకూడా-కర్ణాటకులు, మార్వాడులు, ఆంధ్రులు, కొన్ని సంస్థానాల ప్రజలు- ఈ సత్యాగ్రహ సమరానికి సాయపడగలరని ఆశించబడుతున్నది. ఉద్యమంలో భాగంగా సత్యాగ్రహ సమరానికి సానుభూతి తెలుపుతూ కొన్ని స్కూళ్ళ కాలేజీల విద్యార్థులు, కొన్ని వర్గాల కార్మికులు సమ్మెలు చేసారు. ఇదే సమయంలో-సెప్టెంబర్ 1 వ తేదీని-మైసూర్ స్టేట్ రైల్వే పనివారలుకూడా సమ్మె చేయాలని నిర్ణయించుకొన్నారు.

## పండిట్ నెహ్రూ అభయహస్తం

మైసూర్ సంస్థాన పరిస్థితుల దృష్ట్యా తమ కార్యక్రమాన్ని నిర్ణయించుకోమని స్టేట్ కాంగ్రెసుకు పండిట్ నెహ్రూ, సర్దార్ వల్లభాయి పటేల్, ఆచార్య కృపలానీలు సలహా యిచ్చారని తెలుస్తున్నది. అయితే, సత్యాగ్రహ సమరాన్ని వారు నైతికంగా బలపరుస్తామని వాగ్దానమిచ్చారట.

మే 1 వ తేదీ నుంచే స్టేట్ కాంగ్రెసు ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమాన్ని ప్రారంభించదలచుకొన్నది గాని దివాన్‌కు కాంగ్రెస్‌కు రాయబారాలు జరగడంవల్ల అవుద్యమం వాయిదా వేయబడిందని "ఆంధ్ర ప్రభ" పాఠకులకు సువిదితమే.

అయితే, ఆ రాయబారాలు ఫలించక పోవడంవల్ల ఆల్-మైసూర్ కాంగ్రెస్ కమిటీ మైసూర్‌లో ఆగస్టు 9 వ తేదీన సమావేశం జరిపి సత్యాగ్రహ కార్యక్రమం తయారుచేయమని స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గానికి అధికార మిచ్చింది.

## ఉద్యమ వివరాలు

ఆ మాదిరించదగు కార్యక్రమంగురించి చర్చలు జరపడానికి మైసూర్ స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం నేడు సమావేశమయింది. సత్యాగ్రహ సమరం సందర్భంగా తయారుచేయబడిన దశసూత్రకార్యక్రమం కూడా ఈ సమావేశంలో చర్చకువచ్చింది.

స్టేట్‌కాంగ్రెస్ నియమ నిబంధనావళిని రద్దు పరచి నియంతను నియమించడం - అసెంబ్లీలను స్థానికసంస్థలను బహిష్కరించడం—నిషేధాజ్ఞలను, ఎక్సైజ్ నిబంధనలను ధిక్కరించడం. సమ్మెలు, హర్తాళం, టిక్కెట్లు లేకుండా ప్రయాణాలు మైసూర్ మహారాజా దివ్యభవనం సమీపంలో సత్యాగ్రహం, కల్లుదుకాణాలవద్ద పికెటింగ్ చేయడం-ప్రభుత్వ యాజమాన్యంకిందవున్న చెట్లను లాంఛన ప్రాయంగా నరకడం మొదలుగాగల అంశాలు ఈ కార్యక్రమంలో వున్నాయి.

# గాంధీజీకి పౌర సన్మానం

## కలకత్తా కార్పొరేషన్ నిశ్చయం

కలకత్తా, ఆగస్టు 20—

గాంధీజీకి పౌర సన్మానం చేయడానికి కలకత్తా కార్పొరేషన్‌వారు నిశ్చయించుకున్నారు. ఆగస్టు 24 వ తేదీని గాంధీజీ అక్టర్‌లోని స్మారక చిహ్నంవద్ద సాయంకాల ప్రార్థన జరుపనున్నారు. ఆ రోజున ఆయనకు కలకత్తా కార్పొరేషన్‌వారు పౌరసన్మానం చేస్తారట. ఇందుకై కలకత్తా కార్పొరేషన్ రు. 2,000 మంజూరు చేసింది.

శ్రీ ఎస్. సి. రాయ్‌చౌదరి (మేయర్) ఈ కింది తీర్మానాన్ని ప్రతిపాదించారు: "కలకత్తా నగరానికి గాంధీజీ మహోత్కృష్ట సేవచేసినందున, ఆయన ప్రస్తుతం కలకత్తాలో వున్నప్పుడు ఆయనకు కలకత్తా పౌరులతరఫున సన్మానంచేయడం మిక్కిలి సముచితం."

"వందేమాతరం" గీతాపఠనంతో నేడు కలకత్తా కార్పొరేషన్ సమావేశం ప్రారంభించింది. ఇకమీద ప్రతిసారీ కార్పొరేషన్ సమావేశం "వందేమాతరం" గీతాపఠనంతో ప్రారంభించాలని కాంగ్రెస్‌సభ్యుడు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

కార్పొరేషన్ వ్యవహారాల నిర్వహణసందర్భంలో బెంగాలీ భాషనుగాని, హిందుస్థానీ భాషనుగాని ఉపయోగించాలని ఒక కాంగ్రెస్ కౌన్సిలర్ ప్రతిపాదించారు. ఇట్టి భాషలను అవలంబించడంలో సాంకేతిక సంబంధమైన కొన్ని చిక్కులున్నాయని మేయర్‌అన్నారు.

# ఆంధ్రరాష్ట్ర రాజకీయ మహాసభ

మద్రాసు, ఆగస్టు 20—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ ప్రధాన కార్యదర్శి ఈవిధంగా ప్రకటన చేస్తున్నారు:

"19 వ ఆంధ్రరాష్ట్ర రాజకీయ మహాసభ సెప్టెంబరు, 7, 8 తేదీలలో మద్రాసులో జరుగనున్నది. మహాసభ ఏర్పాట్లు పూర్తికావచ్చినవి.

"రాష్ట్ర మహాసభకు యింతవరకు ప్రతినిధుల జాబితాను పంపని సంఘాలకు మరొక అవకాశం యివ్వడం ఉచితమని భావించబడినది. అందుచేత యింతవరకు ప్రతినిధుల జాబితాలు పంపని సంఘాలు తమ ప్రతినిధుల జాబితాను యీనెల 27 వ తేదీలోగా చేరేటట్లు, ఆహ్వానసంఘంవారికి (కార్పొరేషన్ స్టేడియం, పెరియమెట్టు, మద్రాసు.) పంపగోరుతున్నాను.

"మహాసభలో చర్చించడానికి తీర్మానాలను పంపదలచుకున్నవారు వాటిని రాష్ట్ర కాంగ్రెసు కార్యాలయానికి (84 సైడెన్ హామ్స్‌రోడ్డు, వేపేరి, మద్రాసు.) ఈ నెల 30 వ తేదీలోగా అందేటట్లు పంపగోరుతున్నాను."

ఆంధ్రనాటకకళాపరిషత్తు సర్వసభ్యసమావేశం ఈ నెల 31 వ తేదీ సాయంకాలం 3-30 గంటలకు గుడివాడ శ్రీనివాస షష్ఠిపూర్తిహాలులో జరుగుతుంది.

# కడప మునిసిపల్ కౌన్సిల్ ఎన్నికలు

## నామినేషన్, పోలింగ్ జరిగే తేదీల ప్రకటన

కడప, ఆగస్టు 21—

కడప మునిసిపల్ కౌన్సిల్ ఎన్నికల సందర్భంలో నామినేషన్ పత్రాలను 1947 ఆగస్టు 25, 26 తేదీలలో మధ్యాహ్నం 2 గంటలనుంచి 4 గంటలవరకు, 27 వ తేదీని పగలు 11 గంటలనుంచి సాయంకాలం 5 గంటల వరకు కడప మునిసిపల్ ఆఫీసులో స్వీకరిస్తారు. అక్కడే 28 వ తేదీ పగలు 11 గంటలకు నామినేషన్ పత్రాల పరిశీలన జరుగుతుంది.

చెల్లిన నామినేషన్ల పట్టిక ప్రకటన - అపీల్ దాఖలుకు 3-9-1947 న; అపీల్ జరిగినచో 8-9-1947 న, పోలింగ్ 29-9-1947 న. ఓట్ల లెక్కింపు కడపమునిసిపల్ ఆఫీసులో 30-9-47 న పగలు 11 గంటల లగాయతు.

గుంటూరుజిల్లా విద్యార్థి కాంగ్రెస్ కార్యాలయం చీరాలకు మార్చబడింది. ఉత్తరప్రత్యుత్తరాలు "గుంటూరుజిల్లా విద్యార్థి కాంగ్రెస్, తాలూకా కిసాన్ కాంగ్రెస్ కార్యాలయం, చీరాల." అని వ్రాయాలని సహాయకార్యదర్శి శ్రీ అన్నం ఆదినారాయణగారు కోరుతున్నారు.

# విపణి వీధి

## సవరను రేటు

మద్రాసు, ఆగస్టు 21—

| | రు. అ. పై. |
|---|---|
| సవరం చిల్లరధర | 74- 8-0 |
| పాట్లా బంగారం | 111- 8-0 |
| మూసా బంగారం | 100- 0-0 |
| వెండి వందతులాలు | 177- 0-0 |
| వెండి తులం | 1-12-6 |

## న్యూయార్క్ ప్రత్తి [అక్టోబర్]

ఆగస్టు 20—

| | |
|---|---|
| నేటి ఓపెనింగు | 33.89 |
| నేటి క్లోజింగు | 32.36 |

1947 సర్వజిత్‌నామ సంవత్సర నిజశ్రావణ శుద్ధ షష్ఠి

శుక్రవారం ఆగస్టు 22-వ తేదీ

షష్ఠి పగలు 8-38 గంటలవరకు
స్వాతి నక్షత్రం పగలు 2-45 గంటలవరకు
వర్జ్యం: రాత్రి 8-29 నుంచి 10-9 గంటలవరకు

# "ఇండియా, పాకిస్థాన్‌లు మిత్రరాజ్యాలైనందున, ఆ రెండింటి పతాకాలను ఎగరవేయవచ్చు": గాంధీజీ

కలకత్తా, ఆగస్టు 20—

గాంధీజీ నేటి సాయంకాలం పోలక్‌స్ట్రీట్ మైదానంలో ప్రార్థన సమావేశాన్ని జరిపినారు.

ఈ పోలక్‌స్ట్రీట్ వ్యవహారసంస్థల కేంద్రస్థలం. ఈ ప్రాంతంలో లోకు వ్యాపారస్థుల సంస్థలు అనేకం వున్నాయి ఇక్కడ పలువురు హిందూ ముస్లిం వ్యాపారులు వ్యాపారం సాగిస్తుంటారు. కాని, గత సంవత్సరం ఆగస్టులో కల్లోలం ప్రారంభమైనప్పుడు ఆ ప్రాంతంలో ఒక సంఘానికి చెందినవారి దుకాణాలలో దోపిడి జరిగింది. అందువలన వారు అక్కడ వ్యాపార సంస్థలను మూసివేయవలసివచ్చింది.

ప్రార్థనస్థలంవద్ద బ్రహ్మాండమైన సమావేశం జరిగినందున ఆ ప్రాంతంలో రాకపోకలు కొంతసేపు నిలిచిపోయినవి వీధులు వేలకొలది హిందూ ముస్లిములతో నిండిపోయినవి.

గాంధీజీ ప్రార్థనస్థలం చేరుకోగానే ఆయనకు పలువురు హిందువులు, ముస్లిములు పుష్పహారాలు సమర్పించారు.

గాంధీజీ ప్రార్థన సమావేశంలో ఉపన్యసిస్తూ ఇలా అన్నారు: "కొన్ని వారాలుగా హిందూ ముస్లిముల మధ్య సద్భావసంబంధాలు పెంపొందుతున్నవి. వాటిని స్థిరపరచడం నిమిత్తం ఈ రీతిగా హిందూ ముస్లిములు సహకరిస్తే అది కలకత్తాకు సుదినమే ఈ బ్రహ్మాండ ప్రయత్నం సందర్భంలో అన్ని పార్టీలకు చెందినవారూ సహకారంచేయాలి. ఇండియాను రెండు అధినివేశాలుగా విభజించడం విషయంలో అన్ని పార్టీలకు ప్రస్తుతం ఒడంబడిక కుదిరింది కాబట్టి, ఇక్కడ ప్రజలు కలహించుకోవలసిన అవసరం ఎంతమాత్రంలేదు కాబట్టి శాంతి పరిస్థితిని నెలకొల్పడానికి అన్ని పార్టీలకు చెందినవారు ఏకమై కృషిచేయాలి."

## జాతీయ పతాకాలు

తరవాత గాంధీజీ జాతీయ పతాకాలను ఎగరవేయడాన్నిగురించి ఇలా అన్నారు: "ప్రస్తుతం ఇండియాలోని అధినివేశాలు రెండూ పరస్పర మిత్ర భావమే కలిగివున్నవి గనుక ఒక అధినివేశనంలోని జాతీయపతాకాలను రెండవ అధినివేశనంలో ఎగరవేయకూడదనడానికి నామట్టుకు నాకు ఏ కారణమూ కనిపించడంలేదు ఇంగ్లండు అమెరికాలలో ఒకదేశపు పతాకాలు మరొకదేశంలో ఎగరవేయబడుతూనే వున్నవి. అవిధంగానే ఇండియాలోనూ జరగవచ్చు.

## గోహత్య

"ఇండియన్ యూనియన్‌లో గోహత్యను నిషేధించడానికి ఒక శాసనాన్ని చేయాలని కొందరు సూచిస్తున్నారు. కాని, మన శాసనరీత్యా గోహత్యను నివారించడం చాలా తప్పు. అనేక సంవత్సరాలుగా నేను గోవుపట్ల ఆదరాభిమానాలు కలిగి వున్నాను. భారతదేశ గ్రామీణ ఆర్థికవ్యవస్థలో గోవుకు శాశ్వతమైన ప్రముఖస్థానం కలదు. గోహత్యను నివారించాలంటే మనం ముస్లిములకు ఆవిషయాన్ని నచ్చచెప్పి, వారు మన భావాలను గౌరవించి, స్వేచ్ఛగా స్వంతబాధ్యతమీద గోహత్య నివారణ విషయమై మనకు వాగ్దానమొసగేలాగ చేయడమే సముచితం. ఈవిధంగా జరిగినదనడానికి ఖిలాఫత్ ఉద్యమంనాటి పరిస్థితే ప్రబల నిదర్శనం. నేడు భారతదేశానికి స్వాతంత్ర్యం లభించింది. కాబట్టి మనం ఇండియన్ యూనియన్‌లో ప్రతిపౌరుని గౌరవించవలసినరీతిగా గౌరవిస్తూ అన్యోన్యంగా మెలగినపక్షంలో తిరిగి వెనుకటి రోజులలోవలె పరస్పరసహకారసద్భావ సంబంధబాంధవ్యాలను నెలకొల్పవచ్చు.

"ఏహిందువైనా, హిందూమత సముద్ధరణ నిమిత్తం ఇతరమతస్థులపై, ప్రత్యక్షంగాగాని, యుక్తితో పరోక్షంగాగాని ఎట్టి నిర్బంధాలను ప్రవేశపెట్టినా, అతడు తన మతానికి అజ్ఞానంకొద్ది మహాపచారంచేసినవాడౌతాడు. ఒకవ్యక్తి ఏ మతానికి చెందినప్పటికీ నిష్కల్మష హృదయంతో అతనికి న్యాయాన్ని ఒసగూర్చినప్పుడే హిందూ మతాన్ని సముద్ధరించడానికి వీలుపడుతుంది."

తరవాత గాంధీజీ చిటగాంగ్‌ను గురించి ఉదాహరిస్తూ ఇలాఅన్నారు: "చిటగాంగ్‌లో వరద పీడితుల సహాయార్థం విరాళాలు సేకరించడం, వారికి అన్నవస్త్రాలను పంచడం వైద్యసౌకర్యాలు చేయడం ప్రజల ముఖ్యవిధి. చిటగాంగ్ ప్రజల సహాయార్థం వాలంటీర్లను కూడా పంపాలి. మార్వాడీ ఆర్తరక్షణ సంఘంవారు ఇదివరకే అక్కడికి వాలంటీర్లను పంపినందుకు ఆనందిస్తున్నాను."

గాంధీజీ తరవాత పంజాబ్ పరిస్థితిని గురించి ఇలా అన్నారు:

"ప్రస్తుతం కలకత్తాలో శాంతిపరిస్థితి ఏర్పడింది కాబట్టి, నేను ఇక పంజాబ్‌కు రావలసిందని కోరుతూ అనేకమంది నాకు లేఖలు వ్రాసివున్నారు. నేను పంజాబ్‌కు వెళ్లడం భగవదిచ్ఛ అయితే తప్పక ఆ విధంగా చేస్తాను. కాని, రెండు అధినివేశాల ప్రధానమంత్రులూ తాము ప్రప్రథమం పంజాబ్‌లో శాంతిస్థాపనకే కృషి చేయదలచినట్లు ప్రకటించేవున్నారు శాంతిస్థాపనకు వారు సర్వశక్తులూ వినియోగించి కృషిచేయాలి. అంతేగాక, వారు ప్రజలను విద్యావంతులొనర్చి, తిరిగి బలప్రయోగం అసాధ్యమయేలాగ చేయాలి. వారు ఈ విధంగా చేసినప్పుడు పంజాబ్‌లోకూడా పరిస్థితి కలకత్తాలోవలె ప్రశాంతంగా వుండగలదని ప్రధానమంత్రులు సంతృప్తిచెందవచ్చు. పంజాబ్‌లోని ప్రధానమంత్రులిద్దరూ, మాస్టర్ తారాసింగ్, జ్ఞాని కర్తార్‌సింగ్ కూడా ఇదే అభిప్రాయాన్ని ప్రకటించివున్నారు."

ఇక్కడ నేడు సమావేశమైన లక్షలకొలది స్త్రీ పురుషులు కలకత్తాలో శాశ్వత శాంతిపరిస్థితి ఏర్పడడానికి తీవ్రంగా కృషిచేస్తే, ఇక దేశం అంతటాకూడా పరిస్థితి చక్కబడుతుంది.

కేంద్రశాంతిస్థాపన సంఘంవారు ఇప్పటివరకు సాధించిన ఫలితాలను స్థిరపరచడానికి పూనుకోవాలి. బీద హిందూ ముస్లిములు ఇదివరకు ఖాళీ చేసిన ప్రదేశాలను తిరిగి చేరుకుని, అక్కడ నివాసా లేర్పరుచుకోడానికి, వారికి శాంతిస్థాపన సంఘంవారు తోడ్పడాలి. ప్రతిపేటలోను స్థానిక శాంతిరక్షణ సంఘాలుకూడా ఏర్పడాలి. వాటిలో నిష్కల్మషహృదయంతో పనిచేసేవారు ఒక ముస్లిం, ఒక హిందువువుండేటట్లు చూడాలి. ఈ స్థానిక శాంతిరక్షణ సంఘాలు వాటి అజ్మాయిషీ కిందవున్న ప్రాంతాలలో పర్యటనసాగించి, ఆ ప్రాంతాల పునర్నిర్మాణానికి తోడ్పడాలి. తిరిగి స్వస్థలాలు చేరుకొనే ఆర్తులకు అన్నవస్త్రవసతి సౌకర్యాలు చేకూర్చాలి. అంతేగాక, జీవనోపాధికి తిరిగి పనులుకూడా లభించేలాగచేయాలి."

## సుహ్రావర్ది ప్రసంగం

గాంధీజీ ఉపన్యసించినమీదట మిస్టర్ హెచ్. ఎస్. సుహ్రావర్దీకూడా ప్రార్థన సమావేశంలో ఉపన్యసించారు. ఇంగ్లండు అమెరికా దేశాల పతాకాలు ఆ రెండుదేశాలలోను ఉపయోగించబడుతున్నట్లే ఇండియన్ యూనియన్‌లోని పతాకాన్ని పాకిస్థాన్‌లోగాని, పాకిస్థాన్‌పతాకాన్ని ఇండియన్ యూనియన్‌లోగాని వాడకూడదనడానికి కారణాలు కనిపించడంలేదని గాంధీజీ ప్రకటించిన అభిప్రాయాన్ని మిస్టర్ సుహ్రావర్ది ఉదహరిస్తూ ఇలా అన్నారు: "ఎక్కడా అపోహలకు అవకాశం కలగనివ్వకూడదు కాబట్టి, ముస్లిములు పాకిస్థాన్ పతాకాన్ని ఎగరవేయకూడదనే కోరుతున్నాను. కావలిస్తే, వారు ముస్లింలీగ్ పతాకాన్ని ఎగరవేయవచ్చును. ఈ పతాకాలలోని అంతరార్థాన్ని మీరు గుర్తించిన పక్షంలో, అపోహలకు కారణభూతమయే ఎట్టిచర్యను మీరు తలపెట్టరు."

తరవాత మిస్టర్ సుహ్రావర్దీ కలకత్తాప్రాంతాల పునర్నిర్మాణావశ్యకతనుగురించి నొక్కిచెప్పారు. ఖుద్రాబజార్ వివాదులు ఆర్తరక్షణార్థం కోటి రూపాయలు విరాళాన్ని సేకరించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

## గాంధీజీ దర్శించిన ప్రముఖులు

నేడు గాంధీజీతో సర్ బి. పి. సింగ్‌రాయ్ (బెంగాల్ కౌన్సిల్ పూర్వ అధ్యక్షు) మిస్ అంజలి బెనర్జీ సంభాషించారు.

కలకత్తాలో ముస్లిములు ప్రజాధికులుగావున్న పార్క్‌సర్కస్ ప్రాంతంలో గాంధీజీ రేపు ప్రార్థన సమావేశం జరుపుతారు.

శ్రీ ఆనందప్రసాద్ చౌదరి పశ్చిమబెంగాల్ (ప్రధానికి రాజకీయ కార్యదర్శి) నేటి రాత్రి గాంధీజీతో సంభాషించారు.

## పత్రికా సంపాదకులతో గాంధిజీ చర్చ

కలకత్తా, ఆగస్టు 20—

కలకత్తాలోని పత్రికాసంపాదకులు బెలియాఘాటాలో నేటి మధ్యాహ్నం గాంధీజీ బసలో సమావేశమైనారు. అప్పుడు కలకత్తాలో ప్రస్తుతం హిందూ ముస్లిముల మధ్య ఏర్పడిన సామరస్యభావాన్ని పురస్కరించుకుని, నగరంలో ప్రజల సద్భావ సామరస్య సంబంధాలను శాశ్వతము నెఱపే పద్ధతులనుగురించి గాంధీజీ పత్రికాసంపాదకులతో చర్చించారు. అప్పుడు మిస్టర్ హెచ్. ఎస్. సుహ్రావర్దీకూడా హాజరైనారు.





టార్చి బ్రాండ్ డి డి టి ని వాడినచోట నల్లులు బ్రతుకలేవు

మీ యింటిలో టార్చి బ్రాండ్ డి డి టి ని మీరు ఏల వాడవలెను

టార్చి బ్రాండ్ డి డి టి గృహసామాన్య కీటకములను నాశనము చేయుటకు అప్రతిహతమగు శక్తిగల ద్రవము. నల్లి, ఈగ, దోమ, బొద్దింక, చీమ, దోమ, పేను మొదలగు వీటిలో ఏదైన ఈ పిచికారి చేయబడిన ద్రవమునకు తగిలినగాని, లేక దీనివలన ఏర్పడిన కంటికగుపడని పొరను తాకినగాని తప్పక చనిపోవును. మీ యింటిలోని చీకటి మూలలు, గోడలు, నేలలు, సొరుగులు, సరంజామాలు, పరుపులు, చాపల్యామొదలగు వాటిపై టార్చి బ్రాండ్ డి డి టి ని పిచికారి చేయుము. దీని మారక ఫలితము చాల కాలమువరకు నుండును. పిమ్మట కరములగు కీటకములు మాయమైపోవును. త్వరలో మీ యింటియందు వీటి బాధ తొలగును.

టార్చి బ్రాండ్ డి డి టి ని వాడిన గాఢమగు సుఖనిద్ర కలుగుటకు వీలగును

టార్చి బ్రాండ్ డి డి టి అన్నిచోట్ల దొరకును. వెలుగుచున్న "టార్చి" గల నిషాని, వుంచుకొన్న సెవలనే కోరుము.

టార్చి బ్రాండ్ డిడిటి

తయారుచేయువారు: ది ప్రోగ్రెసివ్ కెమికల్ కార్పొరేషన్ లిమిటెడ్.
సోల్ అమ్మకపు ఏజెంట్లు: ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.

మహిళలు పురుషులను ఆకర్షించే సాధనాలు

పురుషుల ప్రవృత్తి చాలా వింతయైనది. చిరునవ్వు, పరిమళం మున్నగు స్వల్ప విషయాలు వారిని ఆకర్షిస్తాయి. కాశ్మీర్ బొకే టాల్క్ పరిమళభరితమైనది. స్నానం చేసి శరీర మంతటా ఈ పౌడర్ జల్లుకొండి. దీని చల్లదనం ఎంతోసేపు మీకు నవనవోత్సాహం కలిగిస్తుంది. అప్పుడు మీ సౌందర్యం పురుషులను ఆకర్షిస్తుందని మీరు తప్పక విశ్వసించవచ్చు.

ఆయాసపడవద్దు . . .

బిస్‌మాగ్ BISMAG సేవించండి

"కడుపునిండా భుజించినమీదట", ఇంకనూ చేయవలసిన పనివుంటే; బిస్‌మాగ్ BISMAG (అనగా "బైసురేటెడ్ మెగ్నీషియా") సేవించండి. అది అజీర్ణం, ఆయాసం మొదలైన బాధలకు సులభంగాను, చక్కగాను పనిచేస్తుంది.

పనికిమాలిన అనుకరణలను చూచి మోసపోకండి. బాగా జీర్ణం కావాలంటే...... పుచ్చుకోండి.




బిళ్లలుగాను, చూర్ణంగాను, అన్ని మందుల షాపులలో దొరుకుతుంది.

Sole Distributors in India: Geoffrey Manners & Co., Limited BOMBAY, CALCUTTA, MADRAS and LAHORE

ఇండియాలో సోల్ డిస్ట్రిబ్యూటర్లు: జ్యాఫ్రే మానెర్సు అండ్ కో, లిమిటెడ్ బొంబాయి, కలకత్తా, మద్రాసు, లాహోరు

కుష్ఠు ★ బొల్లి

ఎగ్జిమా మేహమచ్చలు తెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స; క్యాటలాగు ఉచితం. బి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు. బి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

స్త్రీల ఆరోగ్యం

ఋతుబాధానివృత్తికి వైద్యుడు అవసరం "దేశా పిల్స్" మీకు అభిప్రాయి వాటిని ఉపయోగించి బాధానివృత్తి పొందండి. సీసా వెల రు. 5-8-0. GIRI & CO, Bombay 14.

గ్రంధులకు, నరాలకు రక్తాన్ని ఉజ్జీవింపజేసే కాయకల్ప సాధనం

దేహపటుత్వం కోల్పోవుట, రక్తశుద్ధి, రక్తవృద్ధి లేక నీరసంతో, నరాల బలహీనంతో బాధపడుతున్నవారికి నూతన శక్తిని, పుష్టిని ప్రసాదించగల క్రొత్త ఔషధాన్నిగురించి అమెరికానుంచి వార్తలు వస్తున్నవి.

బ్యురాయిడ్స్ (BUROIDS) అనే యీ క్రొత్త మందును అమెరికా డాక్టర్ 25 ఏండ్ల అనుభవంచే కనిపెట్టారు. దానికి ఈ నాలుగు లక్షణాలున్నవి 1. అది గ్లాండ్‌పై మరుకుగా పని చేయుస్తుంది 2. శుద్ధమైన రక్తవృద్ధిని కలిగిస్తుంది 3. నరాలకు కాల్షియమ్‌ను అందజేస్తుంది. 4. యౌవనం, పుష్టికలిగి జీవిత మాధుర్యాన్ని సంపూర్ణంగా అనుభవించగలుగుతారు.

బ్యురాయిడ్స్ (BUROIDS) యిప్పుడీ దేశంలో కెమిస్టు లందరివద్ద దొరుకుతుంది. కనుక యింక ఒక్కరోజయినా నీరసంతో, కుశించిన దేహంతో బాధపడ నక్కరలేదు. గొప్పశక్తి ప్రసాదింపగల ఈ అద్భుతమైన ఔషధ ప్రయోజనం పొందవచ్చును. నేడే బ్యురాయిడ్స్ (BUROIDS)ను మీ కెమిస్టువద్దనుంచి తెప్పించండి. మీ శరీరం నవజీవనంతో ఏ విధంగా చకచక లాడుతుందో, సేవించి చూడండి. బ్యురాయిడ్స్ (BUROIDS) పుచ్చుకుని, గుణం కనపడకపోతే, ఖాళీపాకెజి యివ్వండి. మీ సొమ్ము వాపస్ చేయబడుతుంది. కనుక, బ్యురాయిడ్స్‌వల్ల మీకు లాభమేగాని, ఏ విధంగాను నష్టం కలుగదు.




Ad No. B. D 303.

కొనువారికి సువకాశం

అత్యుత్తమమైన "హైహింద్" బ్రాండ్ కొవ్వువత్తులు. రంగు కొవ్వువత్తులకు వ్రాయండి. అనేక సైజులలో సరిపైన తూనిక కలవి లభిస్తాయి. సమర్థులగు ఏజెంట్లు కావలెను.

HINDUSTHAN CANDLES MFG. COMPANY. KHATAU TERRACE PAREL, BOMBAY 12.


Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express", Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 200
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శనివారం
23-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు. 806363

## ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య స్టర్లింగ్ నిల్వల పంపిణీ

కరాచీ, ఆగస్టు 21—

భారతదేశానికి బ్రిటన్ ఇవ్వవలసిన అప్పును (స్టర్లింగ్ నిల్వలను) ఇండియా, పాకిస్థాన్ డొమినియనుల మధ్య పంపిణీ చేయడానికిగాను దేశవిభజన సమస్యల సందర్భంలో ఇటీవల నియమింపబడిన పరిష్కార సంఘం కోరబడినట్టు తెలుస్తున్నది. (యు. పి. ఐ.)

# "నిజాం సంస్థానం సర్వస్వతంత్రం": నవాబ్ ప్రకటన

## స్వాతంత్ర్య ప్రకటన ఫలితాలు ఏమికానున్నా ఇండియాపట్ల తనవైఖరి మారదని వివరణ

### ఢిల్లీ రాయబారాలలో నిజాం ప్రధాని విద్రోహకరంగా ప్రవర్తించాడని ఇత్తెహాదుల్ కార్యవర్గం తీర్మానం

హైదరాబాదు (దక్కన్) ఆగస్టు 21—

ఆగస్టు 15 వ తేదీనే తాను సర్వ స్వతంత్రుడైనట్టు వివరిస్తూ నిజాం నేడొక ఫర్మానా జారీచేశాడు.

జూన్ 11 వ తేదీన తాను ప్రకటించిన ఫర్మానాలోను, ఆగస్టు 14 వ తేదీన తానిచ్చిన ఉపన్యాసంలోను ఇండియా స్వతంత్రం రావడంవల్ల తా నెదుర్కొనవలసివచ్చిన సమస్యలపట్ల తానెట్టి వైఖరి అవలంబించ దలచిందీ తాను వివరించినానని, ఆ ప్రకటనల ప్రకారమే ఆగస్టు 15 వ తేదీన తాను సర్వ స్వతంత్రుడు కావడం జరిగిందని ఈ ఫర్మానాలో నిజాం వివరించాడు.

రాజ్యాంగ సంస్కరణలను అక్టోబరులో అమలుజరుపబోతున్నట్టుగా వివరిస్తూ ఈ ఫర్మానాలో నిజాం ఇలా వివరించాడు.

"నా ప్రభుత్వంతో నా ప్రజలలోని అన్నివర్గాల వారు, అన్ని మతాలవారు సహకరించడానికి వీలుగా రాజ్యాంగ సంస్కరణలు ఈ సంవత్సరం అక్టోబరు నెలలో అమలులోనికివస్తాయి. ఈ రాజ్యాంగ సంస్కరణల మూలంగా నాకార్య వర్గంలో వుండగల అనధికార సభ్యుల సంఖ్య పెరుగుతుంది. లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఇప్పటికంటె ఎక్కువ అధికారాలు సంక్రమిస్తాయి."

ఈ ఫర్మానాను పూర్తిచేస్తూ నిజాం ఇలా వివరించాడు:—

"లోగడ నేను చేసిన నిర్ణయం ప్రకారమే నేనిప్పుడు వ్యవహరిస్తున్నాను. ఇండియన్ డొమినియన్‌పట్ల నేను అవలంబింపదలచిన విధానాన్ని లోగడ ప్రకటించను. ఈ ఫర్మానా ఫలితంగా సంభవించగల పరిస్థితులవల్ల ఇండియన్ డొమినియన్‌పట్ల నేను అవలంబింపదలచిన విధానంమారిపోదు."

## నిజాం విధానానికి ముస్లింసంస్థ మద్దతు

నిజాం రాయబారవర్గంలో విశ్వాసంలేదని ప్రకటన

హైదరాబాదు (దక్కన్), ఆగస్టు 21—

హైదరాబాదు సంస్థానంలోని ముఖ్యమైన ముస్లింసంస్థ ఇత్తెహాదుల్-ముస్లిమీన్ కార్యవర్గం నేడు సమావేశమై ఢిల్లీలో ఇండియా ప్రభుత్వంతో నిజాం తరఫున రాయబారాలు సాగించిన నిజాం కార్యవర్గ సభ్యులను పూర్తిగా విమర్శిస్తూ ఒక తీర్మానం చేసింది.

హైదరాబాదు ప్రధాని, రాజ్యాంగ వ్యవహారాల మంత్రి, నిజాంకు రాజ్యాంగ సలహాదారు రాయబారాలలో అవలంబించిన వైఖరి హైదరాబాదు సంస్థానానికి నష్టదాయకంగా వున్నందున, ఈ రాయబారాలలో భారత ప్రభుత్వానికి వీరు లొంగిపోవడమే దీనికి కారణమని ఈ తీర్మానంలో వివరించబడింది.

హైదరాబాదు రాయబారవర్గంలో పాల్గొన్నవారైన ముగ్గురు సభ్యులలోను తమకు విశ్వాసంలేదని, ఈ ముగ్గురు ప్రస్తుతం నిర్వహిస్తున్న శాఖలను మరొకరికి ఒప్పజెప్పవలసిందని ఈ తీర్మానంలో ఇత్తెహాదుల్ కార్యవర్గం వివరించింది.

## నిజాంపై నెహ్రూకు నివేదిక

హైదరాబాదు (దక్కన్), ఆగస్టు 21—

ఇండియన్ యూనియన్ పతాక అవమానించ...

## నిజాంలో శాంతి సమరానికి కొత్త సర్వసైన్యాధ్యక్షుడు

### అరెస్టు చేయబడిన స్వామి రామానందతీర్థ స్థానంలో స్టేట్‌కాంగ్రెస్ కార్యాచరణ సంఘం అధ్యక్షుడుగా శ్రీ దిగంబరరావ్‌బిందు నియామకం

(మన విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 21—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కార్యాచరణ సంఘాధ్యక్షుడు స్వామి రామానందతీర్థ అరెస్టు చేయబడినందున, ఆయనస్థానే శ్రీ దిగంబర రావు బిందు అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు. శ్రీ ప్రాణేశాచారి, శ్రీ గోవిందదాస్ ష్రాఫ్, శ్రీ మాడపాటి రామచంద్రరావుగారలు ఈ కార్యాచరణ సంఘ సభ్యులు.

## "వెంటనే తాత్కాలిక ప్రభుత్వం నెలకొల్పాలి"

హైదరాబాద్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తీర్మానం

(మన విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 21—

హైదరాబాద్ సంస్థానంలో వెంటనే తాత్కాలిక ప్రభుత్వం నెలకొల్పి, ప్రజాస్వామిక సూత్రాలపై రాజ్యాంగం నిర్మించడానికి తక్షణం రాజ్యాంగ పరిషత్తును కూడా నెలకొల్పాలని శ్రీ దురంధర్ సంఘ అధ్యక్షతన నేడు సమావేశమైన అఖిల హైదరాబాద్ ట్రేడ్ యూనియన్ మహాసభ తీర్మానించింది.

ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మహాసభకు ఔరంగబాద్, నాందేడ్, గుల్బర్గా, షహాబాద్, వరంగల్, ఖమ్మంమెట్టలనుంచి ప్రతినిధులు వచ్చారు. హైదరాబాద్, సికిందరాబాదులలోని కార్మిక సంఘాలుకూడా పాల్గొన్నవి.

కార్మికుల పొంఫలకు "ఆజాద్ హైదరాబాద్" ప్రతికూలమని మహాసభ ఖండించింది. కార్మికులందరు సంఘ ప్రతికూల శక్తులను ఎదిరించడం కోసం ఒక్కటవాలని, జయప్రకాశ్ నారాయణ్‌పై ఉన్న నిషేధాజ్ఞలను తొలగించాలని, ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీలపై విధించబడిన ఆంక్షను కూడా తొలగించాలని మహాసభ తీర్మానించింది.

కార్మికులకు కనిష్ఠవేతనం రు 35 లు, కరువు భత్యం రు 20 లు వుండాలని, గృహవసతి, నిర్బంధ ప్రావిడెంట్ ఫండ్ విధానం ఏర్పాటు చేయాలని, ప్రసూతి సెలవు, ప్రసవానికి ఆరు వారాలముందు ప్రసవానంతరం ఆరు వారాలు ఇవ్వాలని తీర్మానించారు.

## సికిందరాబాద్‌లో కర్ఫ్యూ పొడిగింపు

శాంతి పరిస్థితి ఏర్పడినట్టు ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 20—

నిన్న మధ్యాహ్నం 11 గంటలనుంచి సికిందరాబాద్‌లో ఏలాటి దుర్ఘటన జరుగలేదని నిజాం ప్రభుత్వ సమాచారశాఖ నిన్నరాత్రి ప్రకటించింది.

ప్రకటనలో ఇంకా ఇలా వుంది: "నేడు కొన్ని దుకాణాలు తెరువబడ్డవి. త్వరలో ప్రశాంత పరిస్థితి ఏర్పడే సూచనలున్నవి. ముందు జాగ్రత్తకోసం ఆగస్టు 24 వరకు కర్ఫ్యూ ఉత్తర్వు పొడిగింపబడింది.

"సైనిక దళాలు, పోలీసువారు వీధులలో గస్తీ చర్యలు జరుపుతున్నారు. చెడు ప్రవర్తనగలవారు, ఒక్కిన నింపెతులు అరెస్టు చేయబడుతున్నారు. ఈ చర్యలు పరిస్థితి చక్కబడడానికి అనుకూలిస్తున్నవి."

## సికింద్రాబాదులో ప్రశాంత పరిస్థితి

హైదరాబాదు, ఆగస్టు 21—

గత 24 గంటలనుంచి సికింద్రాబాదు మత కలహాలు పూర్తిగా ఆగిపోయినవని ఆయితే మతవిద్వేషాలు ఇంకా పూర్తిగా మాసిపోలేదని ... దాండులు, బోసాపీసులు మామూలుగా పని చేస్తున్నవని, పోలీసులు, సైనికులు గస్తీ తిరుగుతున్నారని నేడు ప్రకటించబడింది.

## రాజ్యాంగ పరిషత్తు కర్తవ్యం

వేగంగా సాధించాలని రాజేంద్రబాబు హితవు

న్యూఢిల్లీ, ఆగస్టు 21—

నేడు రాజ్యాంగ పరిషత్తు సమావేశం ఆరంభించి, వేగంగా సభ్యులు పరిషత్తు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, యూనియన్ అధికారాల పరిశీలక సంఘ నివేదికలో మొత్తం 181 అంశాలుండగా నాలుగు అంశాలపై మాత్రమే నిర్ణయం జరిగినది. ఈ విధంగా నడిస్తే చాలా ఆలస్యమవుతుంది, అయినా త్వరపడి ఎక్కువ వ్యవహరించాలని తన భావమని, సాధ్యమైనంత త్వరితంగా కార్యక్రమం నడిచేట్టు చూడాలని రాజేంద్రబాబు అన్నారు.

...ఒక లేదని వివరిస్తూ వెలువడిన నిజాం ప్రకటనను ఖండిస్తూ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు, సర్దార్ పటేల్‌కు, మరికొందరు రాజ్యాంగ పరిషత్తు సభ్యులకు స్థానిక కాంగ్రెసువాదులు ఒక ఉత్తరం పంపారు. దీనిపై సంతకాలుచేసినవారిలో శ్రీ హరిశ్చంద్ర హెడా కూడా వున్నారు.

మెదక్, రాయచూర్, గుల్బర్గా, నల్లగొండ మొదలగు నగరాలలోని కాంగ్రెసు కార్యాలయాల పైన, కొని ఠాణాలపైన వున్న యూనియన్ జాతీయ పతాకాలను పోలీసులు లాగివేసినారని, జాహీరాబాద్, ఉమర్‌పేటలలో జాతీయ పతాకాన్ని దింపివేయడానికి నిరాకరించినందుకుగాను అరెస్టు చేయబడిన 22 మంది ఇంకా నిర్బంధంలో వున్నారనికూడా ఈలేఖలో వివరించబడింది.

లండన్‌లోని ఇండియా హౌస్‌పై ఇండియా పతాక, యూనియన్ జాక్ ఒకదానిసరస ఒకటి ఎగురుతున్న దృశ్యం. (యూనియన్ జాక్ ముడుచుకొని పోయివుండడం కాకతాళీయమా? లేక, ఒర్ధవంతమా?)

## ఇండొనేసియాకు వైద్యదళం

### ఇండియానుంచి పంపడానికి ఏర్పాట్లు

త్వరలో విరాళాలకై నాయకులచే విజ్ఞాపన

న్యూఢిల్లీ, ఆగస్టు 22—

ఇండొనేసియనుల సహాయానికి వైద్యదళాన్ని పంపేనిమిత్తం విరాళాలు ఇవ్వవలసిందని త్వరలో ప్రముఖనాయకులనంతకాలతో ఒక విజ్ఞాపన చెయ్యబడగలదు.

డాక్టర్ సయ్యద్‌హుస్సేన్ అధ్యక్షతకింద నిన్న "ఇండొనేసియా సహాయసంఘం" సమావేశమై ఈ నిర్ణయంచేసింది.

ఈ సంఘం సంపూర్ణ సహకారంతో ఢిల్లీ రాష్ట్ర కాంగ్రెస్ సంఘం, ముస్లింలీగ్, సోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టు పార్టీలు ఇద్దరేసి ప్రతినిధులను పంపవలసిందని కోరడానికి తీర్మానించబడింది.

## లాల్‌ఖిల్లాలోనే ఇండియా సైనికదళ కార్యాలయం

న్యూఢిల్లీ, ఆగస్టు 21—

ఆగస్టు 18 వ తేదీనుంచి "ఆర్మీ హెడ్ క్వార్టర్స్, ఇండియా" అనే పేరులో ఢిల్లీలోని లాల్‌ఖిల్లాలో భారత సైనిక ప్రధాన కార్యాలయం ప్రారంభించబడిందని నేడు అధికార ప్రకటన వెలువడింది.

# గవర్నర్ల వేతనాలు

## మద్రాసు, బొంబాయిలలో మినహా మిగిలిన రాష్ట్రాలలో సాలుకు రు 66,000 లు

న్యూ ఢిల్లీ, ఆగస్టు 21—

ఇండియా (తాత్కాలిక) రాజ్యాంగపు ఉత్తరువును అనుసరించి గవర్నర్ల జీతాలు తగ్గించబడ్డవి.

ఈ ఉత్తరువు ప్రకారం అందరి గవర్నర్ల సాలీనా జీతాలను రు 66,000 లకు తగ్గించారు. కాని, ఈ ఉత్తరువు ప్రస్తుత మద్రాసు, బొంబాయి గవర్నర్లకు మాత్రం వర్తించదు.

ఆగస్టు 15 వ తేదీ వరకు మద్రాసు, బొంబాయి, యు. పి., బెంగాల్ రాష్ట్రాల గవర్నర్ల జీతాలు నాలుకు రు 1,20,000 లు, పంజాబ్, బీహార్ గవర్నర్ల జీతాలు రు 1,00,000 లు, సి. పి. ... ఒరిస్సా గవర్నర్ల జీతాలు రు 66,000 లు వుండినవి.

గవర్నర్ల జీతాలపై ఆదాయపు పన్నుకూడా వుండగలదు కాబట్టి, ఆగస్టు 15 వ తేదీ తర్వాత వారి నికరమైన జీతం నెలకు రు 3000 లు ...

మాజీ ఇండియా మంత్రి లార్డ్ పెథిక్ లారెన్స్, మిస్టర్ హెర్బర్ట్ మారిసన్ మొదలైనవారు లండన్‌లోని ఇండియా హౌస్‌పై భారత జాతీయ పతాక ప్రతిష్ఠాపనను శ్రద్ధాసక్తులతో పరికిస్తున్న దృశ్యం.

# బ్రిటన్ విశ్వాసద్రోహం

## బ్రిటిష్ కోశాంగమంత్రి హ్యూ డాల్టన్ చేసిన ప్రకటన స్టర్లింగ్‌నిల్వల ఒడంబడికకు విరుద్ధం

### విడుదల కావలసిన స్టర్లింగ్ మొత్తాన్ని మరింత తగ్గించడానికి బ్రిటన్ యత్నిస్తున్నందుకు భారతప్రభుత్వం విస్మయాశ్చర్యాలు

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 21—

స్టర్లింగ్ - డాలర్ మారకపు విధానానికి స్వస్తి చెప్పబడినట్టు బ్రిటిష్ కోశాంగమంత్రి చేసిన ప్రకటన భారత ప్రభుత్వానికి విస్మయాశ్చర్యాలను కలిగించిందని తెలుస్తున్నది. మిస్టర్ డాల్టన్ ప్రకటన ఫలితంగా యేర్పడిన పరిస్థితిని గురించి చర్చించే నిమిత్తం నేటి ఉదయం ఇండియా మంత్రివర్గ ప్రత్యేక సమావేశం జరిగిందనికూడా తెలుస్తున్నది. ఈ సందర్భంలో ఇండియా ప్రభుత్వం ఎట్టి చర్య తీసుకోదల్చుకొన్నదో ఇంకా తెలియలేదుగాని, బ్రిటిషు ప్రభుత్వం స్టర్లింగ్ నిల్వల విషయమై ఇండియాతో ఒక ఒడంబడికను చేసుకొని దానిపై సంతకాలుపెట్టిన మరునాడే ఆ ఒడంబడిక అమలుజరుగుతుండగా ... ఇది కేవలం అన్యాయమని ఇక్కడ అభిప్రాయంగా వున్నది. బ్రిటిష్‌వారి ఆర్థిక స్థితిని ఆధారం చేసుకొనే భారత ప్రభుత్వం స్టర్లింగ్ నిల్వలవిషయంలో తాత్కాలికంగా ఒడంబడికకు ఒడబడింది. డిసెంబర్ మాసాంతంవరకు భారతదేశానికి తప్పనిసరిగా అవసరమయ్యే కొన్ని మొత్తాలు మాత్రమే ఈ ఒడంబడికలో చేర్చబడ్డాయి. ...

అమెరికాకు ఈ విధానం ద్వారా విశదం చెయ్యదల్చుకొనివుండవచ్చునని మరికొందరు అభిప్రాయ పడుతున్నారు. భారతదేశపు వైఖరి బ్రిటిష్ ప్రభుత్వానికి అప్పుడే స్పష్టం చెయ్యబడిందని కూడా తెలుస్తున్నది.

## ఇండియా ప్రభుత్వానికి బ్రిటిష్ ప్రభుత్వ లేఖ

న్యూ ఢిల్లీ, ఆగస్టు 21—

ఇండియాలో బ్రిటిష్ హైకమిషనర్ సర్ టెరెన్స్ షోన్ నేడు ఇండియా ఆర్థికమంత్రి శ్రీ ఆర్. కె. షణ్ముఖం చెట్టిని కలుసుకొని ఆయనకు స్టర్లింగ్-డాలర్ విషమపరిస్థితికి సంబంధించి బ్రిటిష్‌ప్రభుత్వం పంపినలేఖను అందజేశాడని తెలుస్తున్నది.

ఆర్థిక మంత్రి స్టర్లింగ్ నిల్వలకు సంబంధించిన యేర్పాట్లను గురించి విశదపరచే నిమిత్తం రేపు మధ్యాహ్నం ఒక పత్రికావిలేఖరుల గోష్ఠిని జరుపుతున్నాడు.

## ఇండియా, పాకిస్థాన్‌లపై డాల్టన్ ప్రకటన ప్రభావం

లండన్, ఆగస్టు 21—

ఇండియా, పాకిస్థాన్‌లు నేడు కామన్వెల్తులోని ఇతర డొమినియన్లతోను, ... బ్రిటిష్ ... ఈ సమస్య ఇతర దేశాలలో లేదు. ...

స్టర్లింగ్ మారకానికి స్వస్తి చెప్పినట్టు నిన్నరాత్రి ...

(మిగతా 2 వ పేజీలో)

## సరిహద్దులో 93 వ సెక్షన్?

### అమలుజరగవచ్చునని గజ్నఫర్ ఆలీ సూచన

కరాచీ, ఆగస్టు 21—

నేడు జర్నలిస్టులు ఇంటర్వ్యూ చెయ్యగా పాకిస్థాన్ మంత్రి రాజా గజ్నఫర్ ఆలీఖాన్, "సరిహద్దు రాష్ట్రంలో డాక్టర్ ఖాన్ సాహెబ్ మంత్రివర్గం పోవాలని నా అభిప్రాయం" అని అన్నాడు.

ఇంకా యిలా అన్నాడు:

"ప్రభుత్వంపట్ల విశ్వాసపాత్రుడు కానివాడు అధికారంలో వుండడానికి పనికిరాడు. తన మంత్రివర్గానికి వ్యతిరేకంగా జరిగిన రెఫరెండం గురించి మాట్లాడడానికి అతడికి అధికారంలేదు."

సరిహద్దు రాష్ట్రంలో ఇండియా చట్టం 93 వ సెక్షన్‌ను అమలుజరపడం గురించి ఇప్పుడు పాకిస్థాన్ ప్రభుత్వం యోచిస్తున్నదని తెలుస్తున్నది.

ఇండియన్ యూనియన్, పాకిస్థాన్‌లు అనువర్తింప చెయ్యడగు 1935 ఇండియా చట్టం ప్రతిని వంపవలసిందని పాకిస్థాన్ ప్రభుత్వం ఢిల్లీకి కబురుచేసిందని గజ్నఫర్ ఆలీఖాన్ అన్నాడు.

## "పరిస్థితులను సావధానంగా పరిశీలిస్తున్నాను"

### గఫర్‌ఖాన్ అభిభాషణ

పెషావర్, ఆగస్టు 20—

"ఇండియాలో జరుగుతున్న కొత్త సంఘటనల వల్ల మన రాష్ట్రంలో పరిస్థితులు సుముఖంగా మారగలవేమోనని నేను పరిశీలిస్తున్నాను" అంటూ నేడు రెడ్‌షర్ట్ వాలంటీర్స్ శిక్షణ కేంద్రమైన సార్దర్యాబ్‌కు వచ్చిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో "సరిహద్దుగాంధీ" ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ ఉద్ఘాటించాడు.

కల్లోలాన్ని, లంచగొండితనాన్ని ఎంతవరకు కొత్త ప్రభుత్వం రూపుమాపుతున్నదో తాను పరిశీలిస్తున్నానని కూడా గఫర్‌ఖాన్ అన్నాడు.

సరిహద్దు రాష్ట్రంలోగల రెడ్‌షర్ట్ వాలంటీరులందరికి సార్దర్యాబ్‌లో ఒక వారంరోజులపాటు శిక్షణకేంద్రాన్ని నడపడానికి ఆలోచిస్తున్నానని, ఈసందర్భంలో సరిహద్దు రాష్ట్రంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పడానికి తగు మార్గాలను అన్వేషించడమేగాక ఖుదై ఖిద్మత్‌గర్ సంస్థలో నేరువున్నలోపాలను సవరించడానికి అవకాశం చేకూరగలదనికూడా గఫర్‌ఖాన్ అన్నాడు.

## పాకిస్థాన్ మంత్రివర్గం సమావేశం

### పంజాబు పరిస్థితిపై, సరిహద్దు మంత్రివర్గ సమస్యపై దీర్ఘసమాలోచనలు

కరాచీ, ఆగస్టు 21—

నేటిసాయంత్రం పాకిస్థాన్ సెక్రటేరియట్‌లో పాకిస్థాన్ మంత్రివర్గం సమావేశమై, రెండున్నర గంటలసేపు సమాలోచనలు జరిపింది.

పంజాబ్ పరిస్థితినిగురించి, శాంతి భద్రతల రక్షణకై తీసుకొనబడిన చర్యలనుగురించి ఈ సమావేశంలో చర్చ జరిగినట్టు తెలుస్తున్నది.

సరిహద్దురాష్ట్ర మంత్రివర్గం సంగతికూడా నేటి సమావేశంలో తిరిగి చర్చించబడినట్టు తెలుస్తున్నది.

## యూనియన్‌లో ఇండోర్ ప్రవేశం

### ఎన్నడో జరిగిందని, నిరాకరణప్రసక్తి లేనేలేదని సంస్థానం ప్రకటన

ఇండోర్, ఆగస్టు 21—

"ఇండియన్ యూనియన్ ప్రవేశ ప్రణాళికపై ఇండోర్ సంస్థానం సంతకంచేసి, యూనియన్‌లో చేరదలచుకొంచే దాన్ని తిరస్కరించడమనే ప్రసక్తి లేనేలేదు" అంటూ నేటిరాత్రి ఢిల్లీనుంచి ఇండోర్ మహారాజా ఇండోర్‌కు చేరినసమ్మట సంస్థాన ప్రభుత్వం ఒక ప్రకటనచేసింది.

ఈ ప్రకటనలో ఇంకా ఇలా వుంది.

"ఇటీవల ఇండోర్‌మహారాజా ఢిల్లీ వెళ్ళడంలో ప్రవేశాన్ని గురించి పూర్తిగా నిరాధారమైనవి, అసత్యములైనవి అనేకవార్తలు పత్రికలలో ప్రచురించబడినవి. ఇండియన్‌యూనియన్‌లో ఇండోర్ చేరదలచుకోనా, దాన్ని తిరస్కరించడమంటూ లేనేలేదు.

ఇండియన్ యూనియన్‌లో సంస్థానాలు ప్రవేశించడానికై అంగీకృతంగా తయారుచేయబడిన ప్రణాళికలోని షరతులను తాను ఆమోదిస్తున్నట్టు నాగపూరులోనే ఇండోర్ మహారాజా భారతప్రభుత్వానికి తెలియజేశాడు. ఇండియన్ డొమినియన్‌లో ఇండోర్ సంస్థానం చేరడంవిషయంలో ... ప్రత్యేకమైన షరతులు ... అందరికి తెలియజెప్పదలచుకొన్నాము.

"ఇండియన్ డొమినియన్‌లో ఇండోర్ ప్రవేశాన్ని హామీగా అమోదించడం పూర్తి కాగానే, స్వతంత్ర ఇండియాకు, ఇండోర్ సంస్థానానికి మధ్య పరస్పర సహకారబాంధవ్యాలతో కొత్తశకం ప్రారంభమౌతుంది."

ఇండోర్ మహారాజా ఢిల్లీలో వుండగా, ఆగస్టు 19, 20 తేదీలలో ... సంస్థానాల శాఖ మంత్రి సర్దార్ పటేల్‌తో ఇండోర్ మహారాజా సంప్రదించాడని, ... ప్రకటనలో వివరించబడింది.

వాయువులో శ్రేష్ఠమైనవి
# రేడియో సిరాలు

సోల్ ఏజంట్లు:
మద్రాసు, ఆంధ్ర రాష్ట జిల్లాలకు
**శర్మా ట్రేడింగు కంపెనీ,**
బిగ్‌స్ట్రీట్, ట్రిప్లికేను, మద్రాసు

స్వర్ణపుకు పై విలాసమునకు వ్రాయ ప్రార్థితులు

"రేడియో" సిరాలు తమ శ్రేష్ఠతచే దినదినము ప్రజామోదమును బడసి ప్రసిద్ధి గాంచుచున్నవి. వర్తకులకు వ్యాపార విధివి. లాభసాటి.

## సరకు ఇప్పుడే దిగింది

**విముఖ్యమైన సూనెలు, ఆరోమాటిక్ కెమికల్స్, తదితర విఖ్యాతిగన్న పరిమళ ద్రవ్యాలు. పాని స్సుకు వేశ్వతలకు ఒట్టు, ఉడుకుపత్తులను తయారు చేవారికి, ఇదితర పరిమళ ద్రవ్య వ్యాపారులకు శ్వేక రేట్లు.**
అసలు ప్యాకింగ్‌తోనే విక్రయమైన సరకు సప్లై చేస్తాము.
**చంద్రశేఖర అండ్ కంపెనీ**
**మణిశేట్టి‌వీధి - (కొచ్చిన్)**

## ప్రకటన

**సంతోషకరమైన వార్త. ఇకముందు**
పసిబిడ్డల పోషణార్థంకొరకై కష్టపడవద్దు. ప్రకారముగా "గొల్లభామ" (మిల్క్‌మైడ్) డబ్బాలు విరివిగా దిగుమతి యగుచున్నవి. ప్రతి ముఖ్యమైన వర్తకులవద్ద దొరకును. ధర పేర్చుటాక్కులకోటే రూ. 1-2-0 మించ కూడదు.
**వర్తకులు ఇంతకన్న యెక్కువ అడిగినచో మాకు తెలియజేయవలెను. తక్షణమే మాకు తెలియ పరచవలెను. ఎక్కువ ధర పుచ్చినందులకు తీసికొనబడునటులైతే. తగుమయిన చర్య గొనబడును.**

## ప్రకటన

ఈ క్రింది ప్రదేశాలలో మా దినపత్రికల ప్రకటనకు ఏజెంట్లు కావలెను.
శాస్త్రీ, కాంట్లే (బళ్ళారి జిల్లా)
ప్రొద్దుటూరు, కమలాపురం (కడప జిల్లా)
షోలాపూర్
పాలూరు, దూసి, గుణుపురం, భీమిలిపట్టం, నరసన్నపేట (విశాఖపట్టణంజిల్లా)
మేనేజర్,
"ఆంధ్రప్రభ"


# ఇండియా సర్వస్వతంత్ర ప్రతిపత్తి

## బ్రిటిష్ కామన్ వెల్తులో సభ్యత్వానికి విరుద్ధం కాదు

### గోపాలస్వామి అయ్యంగార్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 21—
బ్రిటిష్ కామన్‌వెల్తులోగాని, మరొకకామన్ వెల్తులోగాని వుండడం రాజ్యాంగ నిర్మాణ మూత్రంరీత్యా ఇండియా సర్వస్వతంత్ర ప్రతిపత్తికి విరుద్ధంకాజాలదని నేడు రోటరీక్లబ్బులో ఎన్. జి. గోపాలస్వామిఅయ్యంగార్ ఉపన్యసిస్తూ అన్నాడు.

ఆయన ఇంకా యిలా అన్నాడు:
"కామన్‌వెల్తులో వుండడంవల్ల ఎట్టిప్రయోజనాలు చేకూరగలవో, ఇండియా బ్రిటనులు పరస్పర సంబంధ బాంధవ్యాలులేని దేశాలుగా ఒడంబడికలు చేసుకుంటే అట్టిప్రయోజనాలుమాత్రమే చేకూరగలవు."

# పన్నులు, సుంకాలు పిబ్రవరిదాకా మారబోవటు

## దేశ విభజన మూలంగా మార్చిలోగా కొత్త బడ్జెట్ రాదట

న్యూఢిల్లీ, ఆగస్టు 21—
భారతదేశం విభజింపబడినందువల్ల ఈ ఆర్థిక సంవత్సరంలో అనగా 1948 మార్చిలోగా ప్రస్తుతం అమలులోవున్న పన్నులు, సుంకాలు మొదలైనవాటిలో మార్పులు జరుగబోవవని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

కొన్నివర్గాలు అనుకొంటున్నగా మార్చిలోగా మరొక బడ్జెటు ప్రకటించబడదోవని కూడా తెలుస్తున్నది.

1948 ఫిబ్రవరి నెలాఖరువరకు ప్రస్తుతం అమలులోవున్న పన్నులు, సుంకాలు మొదలైనవి ఇలాగే అమలులో వుంటాయి. ఇవి మార్పుచేయబడరాదని విభజన కౌన్సిల్‌లోని ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధులు ఆమోదించినారట.


# ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1947 ఆగస్టు 23, శనివారం


# శాంతిస్థాపన

మత విద్వేషోన్మాద నివారణ మేమి, శాంతి సామరస్యాల పునరుద్ధరణ కేమి బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలలో నేడు అవిరళ కృషి సాగుతున్నది.

ఈ కృషి లక్ష్యాలలో భేదం లేదు. కాని, పద్ధతులు మాత్రం భిన్నం.

బెంగాల్‌లో అనుసరించ బడుతున్న పద్ధతి,—ప్రధానంగా సదుపదేశం.

కాగా, పంజాబ్‌లో అనుసరించ బడుతున్నది,—ప్రధానంగా సైనిక బలప్రయోగం.

ఈ రెండు పద్ధతులలో ఇంత వ్యత్యాసానికి కారణం,—మన కున్నది ఒకే మహాత్ముడు కావడమే. ఆయన ఒకే సమయంలో బెంగాల్, పంజాబ్‌లలో కృషి చేయలేడు గదా?

సత్యం, న్యాయం, ప్రేమ, కారుణ్యం, అహింస—ఇవే సర్వదా మహాత్ముని సాధనాలు. అది పారతంత్ర్యంపై యుద్ధం కావచ్చు; మతోన్మాదంపై సమరం కావచ్చు; ఆర్థిక, సాంఘిక సమస్యల పరిష్కార యత్నం కావచ్చు; కేవలం ఒక వ్యక్తిలో హృదయ పరివర్తనకై కృషి కావచ్చు; ఏదైనా ఆయన ఈ సాధనాలనే వినియోగిస్తాడు.

మహాత్మునివలె ఆయన అనుచరులుకూడా ఈ సాధనాలను చిత్తశుద్ధితో ప్రయోగించినప్పుడు అవి ఎంత సత్వరంగా ఎంతటి సత్ఫలితాల నివ్వగలవో తెలపడానికి కలకత్తాలో కానవస్తున్న ఇంద్రజాలమే ప్రత్యక్ష తార్కాణం.

ఒకరిపై ఒకరు కత్తులు దూసుకున్నవారు నేడు ఒకరి మెడలో మరొకరు పూలమాలలు వేసుకుంటున్నారు. ఒకరిపై ఒకరు ద్రావకం చల్లుకున్నవారు నేడు ఒకరిపై నొకరు అత్తరు, పన్నీరులను చిలుకుకొంటున్నారు. పరస్పర విధ్వంసానికి శపథాలను పట్టిన గళాలనుంచే నేడు "హిందువులకు, ముస్లిములకు జై" అనే నినాదం వెలువడుతున్నది.

తన జీవితకాలంలో గాంధీజీ మహిమాన్విత విజయాలను పెక్కింటిని సాధించివుండవచ్చు. కాని, మొన్నను రాజాజీ ఒక ప్రసంగంలో చెప్పినట్లు, కలకత్తాలో ఆయన సాధించిన విజయం అపూర్వమైనదనడం నిర్వివాదం.

శాంతిస్థాపన కేమి, సామరస్య సాధన కేమి పంజాబ్‌లో అనుసరించబడుతున్న పద్ధతులు బెంగాల్‌లోని వాటికి భిన్నమైనవే కావచ్చుగాని, అంతమాత్రంచేత వాటిని నిరసించడం అనుచితమే కాగలదు.

మహాత్ముని పద్ధతులు ఎంత విశిష్టమైనవైనా, వాటిని అందరు అనుసరించలేరు; అన్ని ప్రాంతాలలో, అన్ని సందర్భాలలో వాటిని అనుసరించడం కూడా అసాధ్య విషయమే.

పద్ధతులు ఎట్టివైనా, హత్యాకాండను అరికట్టడం, సంఘ విద్రోహులను చెండాడడం—ఇదే అతి ముఖ్యం.

ప్రాణ, మాన, విత్తాలకు సంరక్షణ లేకపోవడం ఏ సభ్యప్రభుత్వం సహించలేనట్టి దారుణ పరిస్థితి.

ఈ దారుణ పరిస్థితిని అంతమొందించడానికి ఇండియా ప్రభుత్వంవలె పాకిస్తాన్ సర్కారీ కూడా పూనిక చూపడం అభినందనీయం.

ఏమైనా ఒక్కటిమాత్రం నిస్సందేహం. మన దేశానికి వాస్తవికమైన శాంతి, సౌఖ్యాలు లభించడం,—మతానికి, రాజకీయాలకు ఏ విధమైన సంబంధం లేదని ప్రతి పౌరుడు గుర్తించినప్పుడే.

ఆకలి, దప్పులేమి, దారిద్ర్య దైన్యాలేమి ఎవరి మతం ఏదైనా అందరికీ సమాన బాధలని తెలుసుకొని, వాటి నివారణకు తగు సమష్టి కృషిని ప్రారంభించినప్పుడే!!

# రష్యాచే వీటో ప్రయోగం

## భద్రతాసంఘంలో నిన్నటితో కలిపి మొత్తం 18 సార్లు

### ఇటలీ, ఆస్ట్రియాదేశాలకు సభ్యత్వాల నిరాకరణ

లేక్‌సక్సెస్, ఆగస్టు 23—
నిన్న మిత్రరాజ్యసమితి భద్రతా సంఘంలో ఇటలీ, ఆస్ట్రియాలకు సభ్యత్వం యివ్వడంత విషయంలో రష్యా రెండు పర్యాయాలు వీటో ప్రయోగం చేసింది.

మిత్రరాజ్యసమితిలో సభ్యత్వాలకై హంగరీ, రుమేనియా, బల్గేరియాలు పంపిన దరఖాస్తులను కూడా భద్రతా సంఘం నిరాకరించింది.

నిన్నటితోకలిపి రష్యన్ ప్రతినిధి గ్రోమికో మొత్తం 18 సార్లు వీటో అధికారప్రయోగంచేశాడు. వీటిలో నాలుగుసార్లు గత రెండు రోజులలో జరిపాడు.

గ్రీక్ సరిహద్దు సమస్యల సందర్భంగా జరిగిన ప్రతిపాదనలను త్రోసిపుచ్చడానికి గ్రోమికో రెండుసార్లు వీటోవుపయోగించాడు.

ఇటలీకి మిత్రరాజ్య సమితిలో సభ్యత్వం యివ్వడానికి వీలగు సమయంలో ఆది ఏర్పడిన లేర్పడినప్పుడు దానిని యివ్వాలని ఆస్ట్రేలియా ప్రతిపాదించడం, బ్రిటన్ న్యూజీలెండ్‌లు బలపరచడం జరుగగా, రష్యన్ ప్రతినిధి నిరాకరించాడు.

ఆస్ట్రియాకు సభ్యత్వం యివ్వడమా, మానడమా అనే సమస్యను జనరల్ అసెంబ్లీకి వదలవలసిందని ఆ పిమ్మట ఆస్ట్రేలియా ప్రతిపాదించగా రష్యా నిరాకరించింది.

వోటింగులు జరిగినప్పుడు ఇటలీకి అనుకూలంగా తొమ్మండుగురు, ఆస్ట్రియాకు అనుకూలంగా ఎనమండుగురు వోటుచేశారు. రెండు వోటింగులలో కూడా రష్యా, పోలెండులు వ్యతిరేకంగా వోటు చేశాయి.

### ఆర్జెంటీనాచే ఆశ్చర్యకర ప్రతిపాదన

ఇటాలియన్ శాంతి వొడంబడికలో సవరణ చెయ్యవలసివున్నదని మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ఆర్జెంటీనా, డొమినియన్ రిపబ్లిక్ ప్రతిపాదించగలదని నేడు ఇక్కడ తెలుస్తున్నది. ఈ వార్త తెలియగానే మిత్రరాజ్యసమితివర్గాలలో ఆశ్చర్యం బయలుదేరింది.

# తిరువాన్కూర్ కొత్త దివాన్

## బాధ్యతాయుత ప్రభుత్వం కోసమై ప్రయత్నించాలని స్టేట్ కాంగ్రెసు నిర్ణయం

(మన విలేఖరి)
తిరువేంద్రం, ఆగస్టు 21—
తిరువాన్‌కూర్ తాత్కాలిక దివాన్‌గా రాజసేవా ప్రవీణ పి. జి నారాయణ ఉన్నితాన్ నియమింపబడి, నేడు దివాన్ గిరిని స్వీకరించాడు.

నేడు తిరువాన్‌కూర్ స్టేట్ కాంగ్రెసు కార్యవర్గం సమావేశమై సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరినందుకు, దివాన్‌గిరినుంచి సర్ రామస్వామి అయ్యర్ తప్పుకొన్నందుకు సంతృప్తిని వెల్లడిస్తూ, అయినప్పటికీ బాధ్యతాయుత ప్రభుత్వం సంస్థాపించబడే వరకు తమ వాంఛలు తీరిపోవని, అందుకై కృషిచేయాలని తీర్మానించింది.

# పంజాబ్‌లో కల్లోలం

## ఉభయరాష్ట్రీయ ప్రభుత్వాలమధ్య సమాలోచనలు

లాహోర్, ఆగస్టు 21—
పశ్చిమ పంజాబ్ ప్రధాని ఖాన్ ఇఫ్తికార్ హుస్సేన్‌ఖాన్, ఆర్థికమంత్రి మియాన్ ముంతాజ్ దౌల్తానా కలిసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వెంటరాగా రేపు ఉభయ సైనిక జలంధర్ వెళుతున్నారు. రేపు తూర్పు పంజాబ్ గవర్నర్‌తోను, మంత్రులతోను పంజాబ్ రాష్ట్రపరిస్థితిని గురించి వారు చర్చిస్తారు.

కరాచీ, ఆగస్టు 22—
1947 నవంబరు నెలాఖరుకు పన్ను లేకుండా స్వేచ్ఛగా మిడిపంటని ఎగుమతి చేసుకొనడానికి అవకాశం కల్పిస్తూ పాకిస్తాన్ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

# యూనియన్‌లో భోపాల్ ప్రవేశం

బొంబాయి, ఆగస్టు 21—
ప్రస్తుతం ఢిల్లీలోవున్న భోపాల్ నవాబు యూనియన్ ప్రవేశ నియమావళిపైన, యథాతథ ఒడంబడికలపైన సంతకాయి పెట్టి, ఇండియన్ యూనియన్‌లో చేరినట్టుగా తెలుస్తున్నది. (ఏ. పి. ఐ.)

3 వ పేజి తరువాయి

# భారత రాజ్యాంగ పరిషత్తు

భద్రత చేకూర్చడమే, ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం. దేశరక్షణ అత్యావశ్యకమైనా, దేశపరిస్థితులకు అనుగుణంగా అది నిర్వహించబడాలి. ఏమైనా, ప్రభుత్వానికి అతి విస్తృతాధికారాలను కట్టబెట్టడాన్ని నేను తీవ్రంగా విమర్శిస్తున్నాను"

బలసంపన్నమైన కేంద్రప్రభుత్వం వుండాలని శ్రీ హీరాలాల్‌శాస్త్రి ప్రసంగించాడు.

సర్ రామస్వామి మొదలియార్ చేసిన విమర్శలను ఖండిస్తూ, మిస్టర్ డి. పి. ఖయిటాన్ యిలా అన్నాడు.

"దేశరక్షణ విషయమై సర్ రామస్వామి మొదలియార్ విస్మరించినట్టు కనబడుతున్నది. ప్రస్తుత ప్రపంచసంఘటనలలో యిది ఎంత ఆవశ్యకమో గ్రహించమని పరిషత్తును కోరుతున్నాను. విద్య, పారిశ్రామికాభివృద్ధి మొదలైన విషయాలలో దేశానికి ఒకేవిధానం వుండడం అవసరం. అయినా, పన్నులువేసే అధికారాలను రాష్ట్రాలకు అప్పగిస్తే, పరిపాలనరీత్యా. వీటిని కేంద్రం వసూలుచేసుకోడం సులభ సాధ్యంకాదు. అంతేకాక, ఆదాయపు పన్నులు, కార్పొరేషన్ మొదలైన వాటిని విధించే అధికారం. యూనిట్లకే అప్పగిస్తే—వెనుక యునైటెడ్ స్టేట్సులో జరిగినట్టు, వ్యాపార ప్రముఖులను ఆకర్షించడానికి, రాష్ట్రాలకు, రాష్ట్రాలకు మధ్య పెద్ద పోటీ పడుతుంది.

"కేంద్రంలో అయినా, రాష్ట్రాలలో అయినా ప్రస్తుతం ప్రజాప్రతినిధులే అధికారంలో వున్నారు. ప్రజాక్షేమం లక్షించి, దేశ శ్రేయస్సును అభిలషించి వారు ప్రవర్తించగలరనడానికి సందేహంలేదు.

ఓమియో కుమార్‌దాస్ మాట్లాడుతూ, నివేదికను తాను బలపరుస్తున్నాననీ, ఆయనకేంద్రాన్ని బలపరచే ఆదుర్దాతో రాష్ట్రాలను బలహీనపరచకూడదనీ, వలసరావడం, వలసపోవడం మొదలైన విషయాలు యూనియన్ అధికారానికి వదిలిపెట్టకుండడం తనకు సమ్మతం కాదనీ, ప్రస్తుతం అస్సాంలో వున్న పరిస్థితుల దృష్ట్యా, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు రెండు ఈ విషయంలో అధికారాలు కలిగి వుండాలనీ చెప్పాడు.

సర్ బి. ఎల్. మిత్తర్ ప్రసంగిస్తూ, విషయాలను సరిగా పరిశీలించకుండా ఈ నివేదికను తయారుచేశారన్న విమర్శలను ఆక్షేపించాడు. ఆయన యింకా యిలా అన్నాడు.

దేశానికంతకు సంబంధించిన విషయాలను రాష్ట్రాలకు అప్పగించడానికే మేము ప్రయత్నించాము. సంస్థానాలన్నీ ఇండియన్ యూనియన్‌లో చేరాలనే నెహ్రూ కమిటీ ఆపేక్షించింది. ఒకసారి, సంస్థానాలు యూనియన్‌లో చేరడం, ఇక అవి రాష్ట్రాలతోకలసి, సన్నిహితత్వం పొందడానికి అవకాశం కలుగుతుంది. సంస్థానాలు కొంతవరకు వెనుకబడి వుండడంచేత, వాటిని సంతృప్తిపరచవలసివున్నది అందువల్ల సంస్థానాల విషయంలో, ప్రత్యేకంగా వ్యవహరించవలసి వచ్చింది.

## గోపాలస్వామి అయ్యంగార్ సమాధానం

శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ చర్చకు బదులు చెబుతూ ఇలా అన్నాడు.

"రాష్ట్రాలు, సంస్థానాలు మరింత సన్నిహితత్వం పొంది, అన్ని విభక్షణలు పరస్పరాంగీకారం వల్ల సమసిపోవాలనే ఆశయంతోనే ఈ నివేదికను తయారుచేశాము. ప్రస్తుతం వుద్భవించిన రాజకీయ వ్యవస్థను బలపరచడంలో మేము చాలా ఆసక్తి ప్రదర్శించాము. ఈ సందర్భంలో కొన్ని కొన్ని యూనిట్ల విషయంలో పక్షపాతముద్దితో విభక్షణ చేయవలసివచ్చింది కూడా.

"రాష్ట్రాలకు అధికారం వుండదగు విషయాలను కేంద్రాధికారానికి వదిలివేశారని కొంతమంది అభిప్రాయపడుతున్నారు. ఇది చాలా పొరపాటు ఏ యే పన్నులు వేయడానికి ప్రస్తుతం రాష్ట్రాలకు అధికారం వున్నదో, అయా పన్నులు విధించే అధికారాలు రాష్ట్రాలకే వదలివేయడం జరిగింది. ప్రస్తుత పరిస్థితులనుబట్టి, కేంద్రానికి లభించే ఆదాయం అవసరమైన దానికంటె అధికం కావచ్చుననే విషయాన్ని కమిటీ గ్రహించింది. అందువల్ల నే, ఆ ఆదాయంలో కొంతభాగాన్ని రాష్ట్రాలకు దత్తంచేయాలని సూచించడం జరిగింది."

1935 వ సంవత్సరపు చట్టం త్వరత్వరగా ప్రవేశపెట్టారనీ, దీనిపై తమ అభిప్రాయాలను తెలుపడానికి ప్రజలకు అవకాశం యివ్వలేదనీ, అందువల్ల ఆ తాత్కాలికాన్ని మనం అనుసరించనక్కరలేదనీ శ్రీ టంగుటూరి ప్రకాశం చెప్పాడు.

శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ తిరిగి యిలా అన్నాడు.

"ఎనిమిది సంవత్సరాలు సృష్టి చేసిన తర్వాత, అనేక సంఘాలు, ఉపసంఘాలు తీవ్రంగా ఆలోచించిన మీదట 1935 వ సంవత్సరపు చట్టం తయారైంది. దానిని త్వరత్వర ప్రవేశపెట్టలేదు. ఏమైనా, సభ్యులందరు నిర్మాణాత్మకంగా విమర్శించాలి. ఫెడరల్‌లిస్ట్‌లో వేటిని కలపాలో, వేటిని తీసివేయాలో సభ్యులు సూచించాలి.

ఈ నివేదిక పరిశీలనకై ప్రతిపాదించబడిన తీర్మానాన్ని అత్యధికులు ఆమోదించారు. అర్థ గురు మాత్రం వ్యతిరేకంగా వోటుచేశారు. తర్వాత సమావేశం రేపటికి వాయిదావేయబడింది.

# క్వెట్టాలో తీవ్ర కల్లోలం

## మైనారిటీసంఘంపై ఘోరదౌర్జన్యం

### పెక్కుమంది దుర్మరణం చెందినట్టు వార్తలు

కరాచీ, ఆగస్టు 21—
గతరాత్రి క్వెట్టాలో భయంకరమైన దొమ్మీ జరిగిందనీ, మారణ ఆయుధాలతో మెజారిటీ వర్గం వారు మైనారిటీవారిని ముట్టడించి తీవ్రంగా గాయపరచారనీ సుక్కూర్‌నుంచి చేరిన వార్తవల్ల తెలుస్తున్నది. ఈ సందర్భంలో ఆస్తి నష్టంకూడా జరిగినటు తెలుస్తున్నది.

కల్లోలం జరిగిన నాలుగు గంటలకు ఆ ప్రాంతానికి సైనిక బలాలు ఎక్కువగా వచ్చినవి.

క్వెట్టాలో ప్రధాన వాణిజ్యకేంద్రమైన బ్రూస్ రోడ్‌లోను, హిందువుల నివాసప్రాంతమైన రాజదాన్‌లోను కల్లోలాలు విపరీతంగా జరిగాయి.

యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా వార్తాసంస్థ యిలా తెలుపుతున్నది.

క్వెట్టాలో నిన్నటినుంచి ఘోరకల్లోలాలుజరుగుతున్నట్లు తెలుస్తున్నది. మైనారిటీల దుకాణాలను, ఇండ్లను మెజారిటీవర్గంవారు ముట్టడించి చాలామంది ప్రాణాలను బలిగొన్నారని తెలుస్తున్నది. చాలా యిండ్లు, దుకాణాలు దగ్ధపరచబడినాయి.

అయితే, వివరాలు యింకా తెలియడంలేదు.

## నగరంలో కర్ఫ్యూ

క్వెట్టా పరిస్థితి గురించి కరాచీకి అధికారరీత్యా ఎట్టివార్త చేరలేదుగాని ఈ వుదయం సుక్కూర్ నుంచి చేరినవార్తలను బట్టిచూడగా అక్కడ పరిస్థితి అదుపులో పెట్టబడినట్టే కనబడుతున్నది.

నిన్న సాయంత్రం నాలుగు గంటలకు నగరంలో కర్ఫ్యూ అమలు పరచబడింది. నగరవీధులలో మిలిటరీ గస్తీ తిరుగుతున్నది.

## పతాక ప్రతిష్ఠాపన: కలహానికి పునాది

బుధవారం రాత్రి దర్గాలో దొమ్మి ప్రారంభమైనట్టు తెలుస్తున్నది. ఒక మసీదుమీద జండాను ప్రతిష్ఠించడం గురించి అసలు వివాదం ప్రారంభమైంది. పఠానులు జాతీయపతాకాన్ని ఎగురవేస్తున్నారు. ముస్లిములదానికి అభ్యంతరపెట్టగా కలహం ప్రారంభమైంది. ఈకలహమే దొమ్మీగా పరిణమించి ఘోరాపాయస్థితిని కలుగజేసింది. యూనిట్లకు దారితీసింది.

బ్రూస్, మసీదు, రిటన్ రోడ్‌లలోను, రామ్‌గారా, బాబుమొహల్లా ప్రాంతాలలోను కల్లోలాలు విపరీతంగా జరిగాయి.

మూడు సినిమా భవనాలు దగ్ధపరచబడినాయి.

## 50 మంది దుర్మరణం

మత కలహాలలో యిప్పటివరకు 50 మంది మరణించారనీ చాలామంది గాయపడ్డారనీ తెలుస్తున్నది.

మైనారిటీవర్గంవారిని సురక్షిత ప్రదేశాలను చేర్చడానికి కరాచీనుంచి క్వెట్టాకు రెండు విమానాలు పంపబడినవి.

శాంతిభద్రతలకు యెట్టి ప్రమాదం జరగకుండా కాపాడడానికి సుక్కూర్ పట్టణంలో తగు కీలక జాగ్రత్తలు తీసుకోబడినవట.

## అమృతసర్‌లో ప్రశాంత పరిస్థితి

అమృతసర్, ఆగస్టు 21—
నేడు అమృతసర్‌లో యెట్టి మతకలహ సంఘటన జరగలేదు.

పల్లె ప్రాంతంలోకూడా పరిస్థితి క్రమేపీ చక్కబడుతున్నది.

జలాలాబాద్‌లోను, రాజాసాన్సిలోను కొన్ని సంఘటనలు జరిగాయిగాని ఆపట్టణాలకు మిలిటరీ అదనంగావెళ్ళి తిరిగి కల్లోలాలు జరగకుండా పరిస్థితిని అదుపులోపెట్టింది.

1 వ పెజి తరువాయి

# డాలర్ల స్తంభన

చెయ్యబడిన బ్రిటిష్ ప్రకటనను బట్టి బ్రిటన్ తన డాలర్లు, బంగారం నిల్వలను వినియోగపరచుకొనిస్టర్లింగ్ ప్రమాణాన్ని నిలబెట్టుకోడానికి కృతనిశ్చయమై వున్నదని స్పష్టమౌతున్నది.

ఇండియా, పాకిస్తాన్‌లు మారకపు సదుపాయం లేని దేశాలనుంచి తాము తెప్పించుకో దల్చుకొన్న సరకును తగ్గించుకొని, తమ ఎగుమతులను అధికం చేసుకున్నట్టయితే బ్రిటన్ తప్పక ఇండియన్ రిజర్వ్‌బ్యాంక్‌కు (ఇదే ప్రస్తుతం ఇండియా, పాకిస్తాన్ డొమినియన్లు రెండింటికీకూడా ప్రభుత్వబ్యాంక్‌గా పనిచేస్తున్నది) డాలర్లను సప్లయిచేసి, డాలర్, స్టర్లింగ్‌ప్రాంతాలు రెండింటిలోనూకూడా భారతదేశపు వాణిజ్యసంస్థలను,దాని స్టర్లింగ్‌నిల్వల విషయమై ఇటీవల జరిగిన ఒడంబడిక మేరకు భర్తీచేస్తుంది.

## మాస్కో రేడియో వ్యాఖ్య

మాస్కో, ఆగస్టు 22—
స్టర్లింగ్ - డాలర్ మారక విధానాన్ని తాత్కాలికంగా రద్దుచేస్తున్నామని బ్రిటిషు ప్రభుత్వం చేసిన ప్రకటనపై మాస్కోలో తొలిసారిగా నిన్న రాత్రి ఒక వ్యాఖ్యానం వెలువడింది.

రష్యన్ చరిత్రకారుడు డాక్టర్ ఇవాన్ మాస్కో రేడియోలో ఈ విషయమై ప్రస్తావిస్తూ ఇలా అన్నాడు:

"ఆంగ్లో-అమెరికన్ అప్పు ఒడంబడికలో బ్రిటన్‌ను క్రుంగదియ్యడానికి అనేక క్లిష్టమ షరతులు విధించబడ్డాయి. వాటి ఫలితంగా బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ దారుణ దెబ్బతిన్నది."

"తనకు అవసరమైన ఋణంకొరకు బ్రిటన్ ఒక్క అమెరికాపైనమాత్రమే ఆధారపడడం వల్ల, అమెరికాలో సరకులధరలు విపరీతంగా పెరిగిపోవడంవల్ల అప్పు ఒడంబడిక ద్వారా బ్రిటన్‌కు లభించిన మొత్తం ఇంచుమించు యావత్తు ఖర్చయిపోయింది.

"ఈ ఆంగ్లో-అమెరికన్ పరస్పర ఆర్థిక సహకారవిధానం డబ్బులోలు డాలర్లపై మోజు చూపుతున్నా పశ్చిమ యూరోపియన్ దేశాలకన్నిటికీ సింహస్వప్నం కాగలదు"

## ఈజిప్టుకు అశుభసూచకం

కైరో, ఆగస్టు 21—
బ్రిటన్ స్టర్లింగ్ - డాలర్ మారక విధానాన్ని తాత్కాలికంగా రద్దుచేస్తున్నామని ప్రకటించడం ఈజిప్టుకు అశుభసూచకమనీ, దీనివల్ల ప్రపంచంలో బంగారం ధర విశేషంగా వృద్ధిగావచ్చునని గనుక ఈజిప్టు పొదుపు విధానాన్ని అవలంబించవలసి వుంటుందని ఇక్కడి ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతూ నేడిక్కడ స్పష్టంచేశారు.

బ్రిటన్ ద్వారా తప్ప ఈజిప్టు స్వయంగా డాలర్లను సంపాదించుకోలేదు గనుక ఈ ప్రకటన వల్ల ఇంక ఈజిప్టుకు అమెరికానుంచి అవసరమైన సరకును దిగుమతి చేసుకోడానికి గల అవకాశం పూర్తిగా నశిస్తుందనికూడా అతడు తెలియచేశాడు.

## డాలర్ విషమపరిస్థితి

### వెంటనే తగినచర్య తీసుకోవాలని ఆస్ట్రేలియా ప్రధాని హెచ్చరిక

కాన్‌బెర్రా, ఆగస్టు 20—
నేడు ఆస్ట్రేలియా ప్రధాని మిస్టర్ జోసెఫ్ బి చిఫ్లీ వివిధ రాష్ట్ర ప్రధానమంత్రులు సమావేశంలో ఉపన్యసిస్తూ ఇలా హెచ్చరించాడు.

"గత కొద్దిరోజులలోను విపరీతంగా విషమించిన డాలర్ పరిస్థితివిషయమై తగిన సత్వరచర్య తీసుకోబడవలసివున్నది. ప్రస్తుతం బ్రిటన్‌కు తటస్థించిన ఆర్థిక దుస్థితి ఫలితాలనుంచి మనం తప్పించుకోగలమని భావించడం కేవలం భ్రమ.

# ఆర్జెంటీనాచే దిగుమతుల మారకపు పర్మిట్ల నిలుపుదల

## బ్రిటన్ స్టర్లింగ్-డాలర్ల మారకాన్ని రద్దుచేసినందుకు ఫలితంగా

### స్వీడన్‌చే స్టర్లింగ్ స్తంభన

లండన్ ఆగస్టు 22—
బ్రిటన్ స్టర్లింగ్ - డాలర్ మారకాన్ని తాత్కాలికంగా రద్దుచేయ్యడానికి నిశ్చయించినట్లు చెయ్యబడిన ప్రకటనఫలితంగా వెంటనే ఆర్జెంటీనా విదేశాలనుంచి వచ్చే దిగుమతులకు మారకపు పర్మిట్లను యివ్వడం తాత్కాలికంగా నిలిపి వెయ్యడానికి నిశ్చయించినట్టు ప్రకటించింది. స్వీడన్ స్టర్లింగ్‌ను వినియోగించవలసిన కౌలుబడులను తాత్కాలికంగా ఆపు చేసింది.

ఆర్జెంటీనా స్వీడన్‌ల కంటె కొంచెం ఉధృతమైన చర్యను తీసుకున్నప్పటికీ ఈ నిశ్చయం బ్రిటన్‌కు ఎంపించే మాంసం ఎగుమతులకు ఇంతలో అభ్యంతరకరంగా పరిణమించదని బ్యూనాస్‌ఎయిర్స్‌లోని అభిజ్ఞవర్గాలవారు అభిప్రాయపడుతున్నారని రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు.

ఆర్జెంటీనా అంతర్జాతీయ ఆర్థికవ్యవహారాలలో ఈ నిశ్చయంవల్ల ఎట్టిమార్పులు రాగలవో ఇంకా యిదిగా చెప్పడానికి వీలులేదు. ఆర్జెంటీనాతో ఆర్థిక వాణిజ్యపు ఒడంబడికలను చేసుకొనే నిమిత్తం బ్రిటిషు ప్రతినిధులు సంప్రదింపులు జరుపుతారో లేదా ఇంకా సరిగా తెలియదు.

ఆర్జెంటీనా సెంట్రల్ బ్యాంక్ యిలా ఒక ప్రకటన చేసింది.

"బ్రిటన్ స్టర్లింగ్-డాలర్ మారకాన్ని నిలిపివేసినందున దీనివల్ల మునివేదన వాణిజ్యంలో కలిగే మార్పులనుగురించి, వాటిని ఎదుర్కొనే నిమిత్తం తగిన పద్ధతిని అవలంబించేవరకు విదేశాలనుంచి వచ్చే దిగుమతులకు అవసరమైన మారకపు పర్మిట్లను యివ్వడం తాత్కాలికంగా నిలిపి వెయ్యడానికి సెంట్రల్‌బ్యాంక్ నిశ్చయించింది."

## స్వీడన్ నిశ్చయం

స్వీడన్ నిన్నరాత్రి స్టర్లింగ్‌ను స్తంభింపజేసినట్టు ప్రకటించిన [illegible]

[illegible]

## కెనడాకు హెచ్చరిక

[illegible]

బ్రిటన్ మరికొంతఅప్పుచెయ్యడానికి ప్రయత్నిస్తుందాఅని ప్రశ్నించగా అవిషయం తానిప్పుడేమీ చెప్పజాలనని, ఒకవేళ అప్పుచేసినా దానివల్ల బ్రిటన్ కేగాని తమకేమి లాభంవుండబోదని ఒక కెనడా ప్రభుత్వాధికారి తెలియజేశాడు.

# బెంగాల్ రాష్ట్రాలలో మిశ్రమ మంత్రివర్గాలు

## కాంగ్రెసు హైకమాండ్ సుముఖంగా వున్నదట

న్యూఢిల్లీ, ఆగస్టు 21—
తూర్పుపశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు కాంగ్రెసు లీగ్ మిశ్రమ మంత్రివర్గాలను నిర్మించవలసిందిగా ముస్లింలీగ్ ప్రతినిధులుచేసిన ప్రతిపాదన కాంగ్రెస్ హైకమాండు ఆమోదాన్నిపొందినట్లే తెలుస్తున్నది.

పాకిస్తాన్ రాజ్యాంగపరిషత్తు సమావేశంలో పాల్గొన్నవిదప కలకత్తా చేరుతూ తూర్పుబెంగాల్ అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ కిరణ శంకరరాయ్ ఢిల్లీలో దిగి సర్దార్‌పటేల్, పండిట్ నెహ్రూ, మౌలానా ఆజాద్‌లతో సంభాషించాడని, ఆ సమయంలో బెంగాల్‌రాష్ట్రాలలో మిశ్రమ మంత్రివర్గాల నిర్మాణ ప్రసక్తి వచ్చిందని, ముస్లింలీగ్ ప్రతినిధులు అధికారపూర్వకంగా సక్రమ పద్ధతిగా ఈ ప్రతిపాదన చేసినట్టయితే, వారితో రాయబారాలు సాగించవలసిందిగా శ్రీ కిరణ శంకర్‌రాయ్‌కి కాంగ్రెసు అగ్రనాయకులు అధికారమిచ్చినారని తెలుస్తున్నది.

అయితే తూర్పు బెంగాల్ మంత్రివర్గంలో ఇద్దరు కాంగ్రెసు మంత్రులు, పశ్చిమ బెంగాల్ మంత్రివర్గంలో ఇద్దరు లీగ్‌మంత్రులు నియమించబడడానికి ముస్లింలీగ్ ఒప్పుకుంటేనే మిశ్రమ మంత్రివర్గాల నిర్మాణానికి కాంగ్రెసు ఆమోదించగలదట. (యు. పి. ఐ.)

# పశ్చిమ బెంగాల్ మంత్రివర్గం

## కాంగ్రెసు హైకమాండుతో ప్రధాని ఘోష్ సమాలోచన

కలకత్తా, ఆగస్టు 21—
పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ పి. సి. ఘోష్ వచ్చే శనివారంనాడు కాంగ్రెసు హైకమాండుతో సంప్రదింపుల నిమిత్తమై ఢిల్లీకి వెళ్లగలడని, ఈ సందర్భంలో పశ్చిమ బెంగాల్ మంత్రివర్గ సంఖ్యను తగ్గించేవిషయమై కూడా సమాలోచనలు జరుగగలవని తెలుస్తున్నది.

# పాకిస్థాన్‌లో భావల్పూర్ ప్రవేశం

కరాచీ, ఆగస్టు 21—
పాకిస్తాన్ రాజ్యాంగపరిషత్తులోనే చేరడానికి భావల్పూర్ సంస్థానం నిర్ణయించిందని అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది.

పాకిస్తాన్, డొమినియన్ ప్రభుత్వానికి, భావల్పూర్ సంస్థానప్రభుత్వానికి మధ్య యథాతథ ఒడంబడిక జరిగిందనికూడా తెలుస్తున్నది.

పాకిస్తాన్ రాజ్యాంగ పరిషత్తులో భావల్పూర్ సంస్థానానికి ఏవిధంగా ప్రాతినిధ్య మివ్వాలనే విషయమై ప్రస్తుతం కరాచీలో ఇష్టాగోష్ఠి సమాలోచనలు సాగుతున్నవి. అక్టోబర్ మొదటి వారంలో పాకిస్తాన్ రాజ్యాంగ పరిషత్తు తిరిగి సమావేశమైనపుడు ఆ సమావేశంలో భావల్పూర్ ప్రతినిధులు తప్పక పాల్గొనగలరని కూడా తెలుస్తున్నది.

త్వరలోనే పాకిస్తాన్ డొమినియన్ ప్రభుత్వ ప్రతినిధులు, భావల్పూర్ సంస్థాన ప్రతినిధులు గల ఒక రాయబార సంఘంకూడా నిర్మించబడగలదు.

నేటిసాయంత్రం పాకిస్తాన్ గవర్నర్-జనరల్ మిస్టర్ జిన్నాతో భావల్పూర్ ప్రధాని నవాబ్ ముష్తాక్ అహమ్మద్‌గుర్మానీ దాదాపు 90 నిమిషాల సేపు సంభాషించాడు.

భావల్పూర్‌లో మొత్తం జనసంఖ్య దాదాపు 15 లక్షలు. వీరిలో నూటికి 82 మంది ముస్లిములు. సంవత్సరానికి 3 కోట్ల 85 లక్షల రూపాయల ఆదాయం వస్తుంది.

## ఇండియన్ యూనియన్‌లో మరికొన్ని సంస్థానాల ప్రవేశం

నాగపూర్, ఆగస్టు 22—
తూర్పు సంస్థానాల యూనియన్‌లోని బస్తర్, పాట్నా, సంభాల్ సంస్థానాలు ఇండియన్ యూనియన్‌లో చేరడానికి నిశ్చయించినవి

# కేంద్ర ప్రభుత్వోద్యోగులు

## వివిధ దళాలకు ప్రత్యేకింపు విధానం రద్దు

న్యూఢిల్లీ, ఆగస్టు 21—
కేంద్ర ప్రభుత్వోద్యోగాలలో వివిధ దళాలవారికి [illegible] ప్రత్యేకించే విషయమై తన విధానాన్ని [illegible] ప్రభుత్వం [illegible] ప్రకటన నేడు వెలువడింది.

[illegible] కేంద్ర ప్రభుత్వోద్యోగాలలో ప్రవేశించే [illegible] నియమించడమే అని విధానమని. అయితే [illegible] ఇండియన్ డొమినియన్ కేంద్రప్రభుత్వోద్యోగాలకు ఈ కింది తరగతులవారికి [illegible] ప్రభుత్వం నిశ్చయించింది.

(1) [illegible] లేదా ఈ [illegible] (2) [illegible] సంస్థానాలవారు [illegible] ఇండియా [illegible] కేంద్ర [illegible]

[illegible] ఇతర [illegible] కూడా ప్రభుత్వం నిశ్చయించింది.

కరాచీ, ఆగస్టు 21—
అమెరికానుంచి 8 వేల టన్నుల గోధుమలను గొనివస్తున్న "పంటెల్ పర్క్" నౌక నేడు కరాచీకి చేరింది. ఈ గోధుమ ఇండియన్ యూనియన్‌లోని కొంతప్రదేశాలకు వెంటనే రవాణా చేయబడుతున్నది.

# తీవ్రయుద్ధం జరపాలని డచ్ ప్రభుత్వ సంకల్పం

## ఏమైనాసరే డచ్‌వారికి లొంగరాదని ఇండొనీసియా ప్రధాని ఆదేశం

### జోగ్‌జగర్తాపై పట్టుడికి డచ్‌వారి సన్నాహం

లండన్, ఆగస్టు 21—

ఇండొనీసియాలో ముఖ్యమైన కేంద్రాలపై పెద్దపెట్టున ముట్టడి జరపవలసిందని డచ్ ప్రభుత్వం తన సైనిక, నౌకాదళాలకు ఉత్తరువు లివ్వగలదని డచ్ వార్తాపత్రికల ప్రకటనలద్వారా తెలుస్తున్నదని ఒక హేగ్ వార్త నుదహరిస్తూ మాస్కో రేడియో బ్రాడ్‌కాస్టు చేసింది.

మాస్కో రేడియో ఇంకా యీ క్రింది విధంగా బ్రాడ్‌కాస్టు చేసింది:

"జావా, సుమత్రా, మధుర దీవులలో ఇండొనీసియన్ ప్రజలు డచ్ సైన్యాలకు వెనుక భాగంలో జరుపుతున్న విధ్వంసక చర్యల మూలంగా డచ్ సైన్యాలు విషమ పరిస్థితిలో పడుతూవుండడమే యీ ఉత్తరువుకు ముఖ్య కారణమని డచ్ పత్రికల ద్వారా తెలుస్తున్నది.

ప్రతిచోట ఇండొనీసియనులు డచ్ సైన్యాల వెనుక భాగాలలో రోడ్లను తెగగొట్టుతూ, వెనుక దగ్గరవున్న డచ్ దళాలను చుట్టుముట్టుతున్నారు. వారికి తీవ్రతరంగా నష్టాలు సంభవిస్తున్నవట."

## ఇండొనీసియనులకు ప్రధాని ఆదేశం

### పోరాటం సాగించమని

బటేవియా, ఆగస్టు 21—

ఇండొనీసియనులు డచ్‌వారిపై పోరాటాన్ని సాగించవలసిందని ప్రధాని షరీఫుద్దీన్ నేటి ఆదేశించాడు.

రిపబ్లిక్ రేడియోలో బ్రాడ్‌కాస్టుచేస్తూ, ఇండొనీసియనులు డచ్‌వారికి లొంగరాదనీ, బెదరదనీ అన్నాడు.

తాత్కాలిక డచ్ ఈస్టిండీస్ గవర్నర్ జనరల్ వాన్‌మూక్ చేసిన బ్రాడ్‌కాస్టు ప్రసంగానికి సమాధానంగా షరీఫుద్దీన్ ఈమాట చెప్పాడు.

కాల్పుల విరమణ ఉత్తరువులు ఆగస్టు 4వ తేదీన వెలువడిన తరువాత నుండి డచ్ సైన్యాల పురోగమనం గురించి షరీఫుద్దీన్ యిట్లా తెల్పాడు:

"తూర్పు జావాలో 88 మైళ్ళు, మధ్యజావాలో 44 మైళ్ళు, పశ్చిమ జావాలో, సుమత్రాలో సుమారు 88 మైళ్ళు పురోగమనం జరిపారు."

ఇండొనీసియన్ రాజధానీనగరం జోగ్‌జకర్తాపై ముట్టడికి ఏర్పాట్లుగా డచ్‌వారు మధ్యజావాలో గోంబోంగ్, పోపర్‌వరో విమానాశ్రయాలను ముట్టడించాలని ప్రయత్నాలు చేస్తున్నారని ఇండొనీసియన్ రేడియో బ్రాడ్‌కాస్టు చేసింది.

కొన్ని గ్రామాలలో డైనిక నాయకుల చిత్రవధ చేసిన వారు ఇండొనీసియనులచేత తప్పించుకు రాగలిగిన ఒక చైనీయుడు చెప్పినట్లు నేటి డచ్ ప్రకటన తెల్పుతున్నది.

### అమెరికా అధికారులతో షారియర్ చర్చలు

వాషింగ్టన్, ఆగస్టు 20—

డచ్-ఇండొనీసియన్ వివాదాన్ని త్వరలో పరిష్కారం చెయ్యాలనే ఆశతో నేను ఇండొనీసియన్ ప్రతినిధులు నూటిగా అమెరికన్ అధికారులతో చర్చించాను.

ట్రూమన్‌కు దూరప్రాచ్యకార్యాలయం తాత్కాలిక డైరెక్టరు జేమ్స్‌పెన్‌ఫీల్డ్‌తో డాక్టర్ షారియర్, ఇండొనీసియన్ విదేశాంగమంత్రి సలీమ్ తలవని తలంపుగా రెండుగంటలసేపు చర్చించారు.

అనంతరం బయటకువస్తూ సలీం, "పరస్పరం అభిప్రాయాలుమాత్రం తెల్పుకున్నాము" అని మాత్రం అన్నాడు.

## ఇండొనీసియనులకు డచ్ షరతులు

### విలేఖరుల ప్రతులలో వదిలివెయ్యబడిన భాగాలు

బటేవియా ఆగస్టు 21—

డచ్ ఈస్టిండీస్ గవర్నర్ జనరల్ డాక్టర్ హ్యూబర్టస్ వాన్‌మూక్ తన బ్రాడ్‌కాస్టు ప్రసంగంలో ఇండొనీసియనులను హెచ్చరిస్తూ చేసిన షరతులలో నాలుగు షరతులు విలేఖరులకు ఇయ్యబడిన ఇంగ్లీషు ప్రతులలో ఉదహరించబడలేదని ఇండొనీసియన్ వర్గాలవారు అంటున్నారు. ఈ క్రింది నాలుగు షరతులు వదిలివెయ్యబడ్డవట:

ఒకటి—ఇండొనీసియన్ రిపబ్లిక్ దళాలు పోరాటం మానివెయ్యాలి.

రెండు—ఇండొనీసియనులు డచ్‌వారి సీమనే [illegible] కాకుండా, డచ్ ఆక్రమణలోగల భాగంలోని శాంతికాముకులైన ప్రజలమీదకూడా ఎట్టి చర్యలు జరపరాదు.

మూడు—రహస్యంగా విధ్వంసక చర్యలు జరపాలని యివ్వబడిన ఉత్తరువులు ఇండొనీసియన్ అధికారులు రద్దుచేసి, వాటిని మానివెయ్యాలని ఉత్తరువులు వెయ్యాలి.

నాలుగు—డచ్‌వారితో సహకరించారనే ఆరోపణలతో హెచ్చరికలు చెయ్యబడినవారినుంచి వాటిని ఉపసంహరించుకోవాలి.

రిపబ్లికన్ సైన్యాల చర్యలమూలంగా యేర్పడగల పరిస్థితులకు డచ్‌ప్రభుత్వం ఎల్లప్పుడు బాధ్యతవహిస్తూ వుండజాలదనేది స్పష్టమని డాక్టర్ వాన్ మూక్ అన్నాడు.

ఇండొనీసియాలో సాధ్యమైనంత త్వరలో తాత్కాలిక ప్రభుత్వం యేర్పడగలదంటూ వాన్ మూక్ తన రేడియో శ్రోతలకు వాగ్దానమిచ్చాడు.

ప్రజలు నిర్మాణాత్మకంగా స్థాపించుకున్న రాజకీయ పక్షాలకు డచ్‌వారి సహకారం వుంటుగలదనీ, డచ్ వారి రక్షణక్రిందకు తేబడిన సుమత్రా, జావాలలో సరిహద్దులు నిర్ణయింపబడగలవనీకూడా వాన్ మూక్ అన్నాడు.

డాక్టర్ వాన్‌మూక్ బ్రాడ్‌కాస్టు గురించి యివ్వబడిన ఇంగ్లీషు ప్రతిలో "నిజంగా గౌరవప్రద ప్రభుత్వం త్వరితగతిన స్థాపింపబడగలదు" అనికూడా వున్నది.

## పన్నులు విధించే హక్కు—

### కేంద్ర, రాష్ట్రీయ ప్రభుత్వాల మధ్య విభజన

### యూనియన్ అధికారాల ఉపసంఘపు సూచనలపై చర్చ జరపడానికి రాజ్యాంగ పరిషత్తు తీర్మానం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 21—

నేటి రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో యూనియన్ అధికారాల పరిశీలక సంఘం అందజేసిన నివేదిక పరిశీలనకై చేయబడిన ప్రతిపాదనను అత్యధికులు ఆమోదించారు. ఆయుగురుమాత్రం ప్రతిపాదనను ప్రతిఘటించారు.

యూనిట్లకు యింకా విస్తృతాధికారాలు వుండవలెనని సర్ ఎ. రామస్వామి మొదలియార్ ఈ సమావేశంలో వాదించాడు. శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్, సర్ బి. ఎల్. మిత్తర్‌లు నెహ్రూ కమిటీ నివేదికను బలపరచారు.

శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ సమాధానం చెబుతూ యిలా అన్నాడు.

"సభ్యులందరు నిర్మాణాత్మకంగా విమర్శలు చేయాలని కోరుతున్నాను. నూతన రాజ్యాంగంలో నెలకొనగల ఆర్థిక వ్యవస్థ పూర్ణస్వరూపం ప్రస్తుతం అందజేసిన నివేదికలో చిత్రితంకాలేదు. ఆర్థిక సంపత్తికి సంబంధించిన విషయాలను గురించి, కేంద్రానికి, రాష్ట్రాలకు ఆర్థికవాయాలను పంపకం చేయడం గురించి ఒక ప్రవీణుల సంఘం పరిశీలిస్తుంది. ఆ సంఘం అందజేసే నివేదిక రాజ్యాంగంలో చేర్చబడుతుంది. ఈ విషయాన్ని గురించి చర్చించడానికి పరిషత్తుకు అప్పుడు అవకాశం కలుగుతుంది."

నెహ్రూ కమిటీ నివేదికవల్ల సర్వాధికారాలు కేంద్రప్రభుత్వానికే కట్టబెట్టడం జరుగుతున్నదని శ్రీ కె. సంతానం నిన్నటి సమావేశంలో చేసిన విమర్శలకు శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ సమాధానం చెబుతూ యిలా అన్నాడు:

"శ్రీ సంతానం రెండు విషయాలను గురించి విమర్శించాడు. కేంద్రానికి వుండే ఆర్థిక సౌకర్యాలకు, పన్నులువేసే అధికారాన్ని ఫెడరేషన్‌కు, యూనిట్లకు మధ్య పంపకం చేయడానికి సంబంధించింది మొదటివిషయం. కొన్ని కొన్ని విషయాలలో శాసననిర్మాణాధికారాలను కేంద్రానికే కట్టబెట్టి, రాష్ట్రాలకుగల శాసననిర్మాణాధికారాలను సంకుచితపరచడం జరిగిందనేది రెండవవిషయం.

పన్నులువేసే అధికారాలను పంపకంచేయడం, కేంద్రానికి వుండవలసిన సౌకర్యాలను నిర్ణయించడం మొదలైనవి ఏ ఫెడరల్ ప్రణాళికలో అయినా జటిలసమస్యలే. అత్యంత జాగరూకతతో వీటిని పరిష్కరించాలి. ఈ విషయాన్ని ఎవరూ కాదనరు. పన్నులు ఎవరువేసినా చెల్లించేది వ్యక్తులు, సంస్థలేనని, అయిన పరిమితిలేకుండా పన్నులువేయడానికి అవకాశంలేదని సభ్యులు గ్రహించాలి. ఇక రెండవ విషయం: దేశంలో గల పారిశ్రామిక వాణిజ్య వ్యవసాయ సంపదలు పరస్పర సన్నిహిత సంబంధం కలిగివుండడంచేత ఒక శాఖకు సంబంధించిన విషయాలలో వేసిన పన్నులవల్ల వేరొకశాఖకు సంబంధించిన విషయాలలో వేసిన పన్నులలో విధిగా మార్పులు కలుగుతున్నాయి.

"ఈ విషయాలను దృష్టిలో వుంచుకోవడంవల్ల ఇతరదేశాలలోని విధానాల కంటె అభివృద్ధికరంగా వుంది. ఈ నివేదిక మనదేశంలోని వింత పరిస్థితులకు అనుగుణమైన విధానాన్ని సూచిస్తున్నదని నేను అభిప్రాయపడుతున్నాను

### ఆస్ట్రేలియాలో . . .

"ఆస్ట్రేలియాలో పన్నులువేసే ప్రాథమికాధికారాలు కామన్‌వెల్త్‌కే వున్నవి. రాష్ట్రాలనిగాని, రాష్ట్రాంతర్భాగాలనిగాని వివక్షత లేకుండా పన్నులు వేయ వీలుగావుండడమే కామన్‌వెల్త్‌కు రక్షణ. ఎక్సైజులకు సంబంధించినవిషయాలలో పన్నులు వేసే అధికారం కామన్‌వెల్త్‌కుమాత్రమే వుంటుంది కాని తక్కిన విషయాలలో మాత్రం రాష్ట్రాలు, కామన్‌వెల్త్‌కూడా అధికారం చెలాయిస్తాయి. కెనడాలోని రాష్ట్రాలకు సరాసరిగా పన్నులు వేయడానికి, లైసెన్సులు యివ్వడానికి మాత్రమే అధికారం వుంటుంది.

"సరాసరిగా పన్నులు వేయడంద్వారానే, కెనడాలోని రాష్ట్రాలు ఆదాయపు పన్నులు, కార్పొరేషన్ పన్నులు వసూలుచేస్తున్నాయి. డొమినియన్‌కు సంబంధించినంతవరకు దానికి నిర్నిరోధకమైన అధికారాలు వున్నవి.

"డొమినియన్‌కు రాష్ట్రాలకు వుండవలసిన సంబంధాలను గురించి విచారించడానికి నియమించబడిన రాయల్ కమీషన్ ఈ విషయమై సిఫారసు చేస్తూ, పన్నులువేసే అధికారం డొమినియన్‌కే వుండాలనీ, విధరాష్ట్రాలకు డొమినియన్ ప్రభుత్వం "గ్రాంట్లు" యివ్వవచ్చుననీ సూచించింది.

### అమెరికాలో . . .

"అమెరికాలో పన్నులువేసే అధికారం కాంగ్రెస్‌కే కట్టబెట్టారు. అయితే, ఎక్సైజులతోసహా అన్ని పన్నులు, సుంకాలు కూడా అమెరికాలో అంతా ఒకేవిధంగా వుండాలనీ, ఏరాష్ట్రంనుంచి ఎగుమతి అయ్యే సరకుల పన్నులపైన, సుంకాలు విధించకూడదనీ ఒక నిరోధం వున్నది. ఈ నిరోధానికి లోబడి మాత్రమే కాంగ్రెస్ ఈ అధికారాన్ని చెలాయిస్తుంది.

### ఇండియా ప్రణాళిక

"పౌరులమీద పన్నులభారం రెండు వైపులనుంచి పడకుండా వుండేటట్టు ఇండియా ప్రభుత్వపు చట్టంలో ఆర్థికపు యేర్పాట్లు జరిగినాయి. అందువల్లనే కొన్ని పన్నులను వేసే అధికారం కేంద్రానికి, కొన్ని పన్నులువేసే అధికారం రాష్ట్రాలకూ అప్పగించబడింది. సౌకర్యంగా వుండడం కొరకు కొన్ని కొన్ని పనులను కేంద్రప్రభుత్వమే వసూలుచేసినప్పటికీ రాష్ట్రాలకుకూడా వాటిని పంపకం చేయడానికి యేర్పాట్లు చేయబడినాయి.

"అందువల్ల కార్పొరేషన్‌పన్నులు, కస్టమ్సు మొదలైనవాటిని కేంద్రం వసూలుచేయడమేగాక జమ కావలసిన మొత్తాలుకూడా కేంద్రానికే లభిస్తాయి. ఎస్టేట్‌డ్యూటీ, సక్సెషన్ డ్యూటీ, మొదలైన పన్నులను కేంద్రమే వసూలు చేస్తుంది కాని, జమవేయబడిన మొత్తం రాష్ట్రాల మధ్య పంపకం జరుగుతుంది. ఆదాయపుపన్నులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం మధ్య పంపకం చేయబడుతాయి. కొన్ని కొన్ని పన్నులను వసూలుచేయడానికి రాష్ట్రాలకు పూర్తిగా అధికారంవున్నది.

"రెండు, మూడు విషయాలకు సంబంధించిన పన్నులలో అవసరమైన మార్పులు చేసికోవచ్చు. ఏమయినా, ఈ నివేదికలో సూచింపబడిన విధానం, ఇతర దేశాలలోని పద్ధతుల కంటె అభివృద్ధికరంగా వుండి మన దేశపరిస్థితులకు అనుగుణంగా వున్నది."

### అధికారాల పంపకం

శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ యింకా యిలా అన్నాడు:

"కేంద్రానికి, యూనిట్లకూ అధికారాలను పంపకంచేసిన విధానంలో అభ్యంతర పెట్టతగింది ఏదీలేదు. కాని ప్రభుత్వాధికారానికి వదలివేయబడిన విషయాలలో చాలాభాగం దేశరక్షణ, విదేశాంగ వ్యవహారాలు, రవాణా మొదలైన ముఖ్యశాఖల కిందకే వస్తాయి. ఇక, బ్యాంకింగ్, కార్పొరేషన్‌లా, యూనిట్లమధ్య జరిగే వ్యాపారం, మొదలైన విషయాలు దేశశ్రేయస్సుకు సంబంధించినవి కనుక కేంద్ర ప్రభుత్వానికి వదలివేయబడినాయి. ఏమయినా, రాష్ట్రాధికారంకింద వుండవలసిన కొన్ని విషయాలు మాత్రమే కేంద్రప్రభుత్వాధికారానికి వదలివేయబడినాయి. దేశానికంతకు ఒకేవిధానం వుండగలందుకుగాను హిందూచట్టం మొదలైనవాటికి సంబంధించిన విషయాలను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలరెండింటి అధికారానికి వదలివేయడం జరిగింది. పరిషత్తు ఈ నివేదికను అత్యంత జాగరూకతతో పరిశీలించాలని కోరుతున్నాను.

మిస్టర్ మహమ్మద్ షరీఫ్ యిలా అన్నాడు:

"కేంద్రానికి, రాష్ట్రాలకు అధికారాలను పంపకం చేసే విషయంలో పరిషత్తు జాగరూకతతో ప్రవర్తించాలి. ఫెడరేషన్‌లోని యూనిట్ల అధికారాలను, సౌకర్యాలను, బలసంపన్నమైన కేంద్రప్రభుత్వం పరిరక్షింపగా అణగతొక్కకూడదు. ఈ విషయాన్ని గురించి పరిషత్తు శ్రద్ధతీసికోవాలి ప్రజాతంత్రవిధానానికి సముచితమైన రాజ్యాంగాన్ని నిర్మించడానికి ఇది చాలా అవసరం."

[illegible] యిలా అన్నాడు:

"కేంద్రప్రభుత్వం బలసంపన్నంగా వుండడంచేత యూనిట్ల అధికారాలను వివిధంగాను నంతుచేశా పరచదు. కేంద్రాధికారానికి వదలివేయబడిన విషయాలను జాగ్రతగా పరికిస్తే, రాష్ట్ర స్వయం నిర్ణయాధికారాన్ని గురించి వాదించేవారికి సయితం అభ్యంతరం పెట్టతగింది కనిపించదు."

మౌలానా హస్రత్ మొహానీ యిలా అన్నాడు:

"సోషలిస్ట్ రిపబ్లిక్‌లు యేర్పడాలని నా ఆశయం. పరస్పరం నమ్మకంకలవులై కేంద్రాధికారానికి లోబడినప్పుడు. కాని, సోషలిస్ట్ రిపబ్లిక్‌లు మనజాలవు. పరిశ్రమలను జాతీయం చేయడానికి, కేంద్రాధికారం చాలా అవసరం. అందువల్ల, పరిశ్రమలను వికేంద్రీకరణ చేయడం. సోషలిస్ట్ వ్యవస్థను స్థాపించడం ఏకకాలంలో జరుగనేరవు."

శ్రీ గగన్ విహారి మెహతా యిలా అన్నాడు.

"ప్రత్యర్థులు తమ బలాబలాలను చూచుకోవడానికి ఒక్కో కుస్తీపట్టునువలె శ్రీ కె సంతానం ఈ సమస్యను పరిశీలించినట్లు కనబడుతున్నది. కాని, ఇది అటువంటి సమస్యకాదు. సర్వాధికారాలు కలిగిన ఒక్క కేంద్ర ప్రభుత్వం మాత్రమే ఈ విశాల దేశాన్ని పరిపాలించాలని ఎవరు వాదించరు. దేశం అంతా ఒకే విధంగా వుండేట్టు చేయాలని మనం అపేక్షించడంలేదు. కాని సమైక్యతమాత్రం చాలా అవసరం.

సమగ్రమైన ఆర్థిక విధానాన్ని అనుసరించడం మనం పురోభివృద్ధి చెందడానికి మాత్రమేకాక, మన మనుగడకే అత్యావశ్యకం. ఇంకా, అనేక విషయాలలో-వుదాహరణకు, వాణిజ్యం, నావికాశిక్షణ, విమానయానం మొదలైన విషయాలలో-దేశానికంతకు ఒకేవిధానం యేర్పడాలి అందువల్ల, బలహీనమైన కేంద్రమా, బలసంపన్నమైన కేంద్రమా? అనే విషయాన్ని సామాన్యదృష్టితో చర్చించకూడదు"

### మైసూర్ దివాన్ ప్రసంగం

యూనిట్లకు యింకా విస్తృతాధికారాలు వుండాలని విజ్ఞప్తిచేస్తూ, మైసూర్ దివాన్ సర్. ఎ రామస్వామి మొదలియార్ యిలా చెప్పాడు:

"కేంద్రం బలసంపన్నంగా వుండకూడదని ఎవరూ తలపోయడంలేదు. కేంద్రానికీ, రాష్ట్రాలకూ మధ్య ఇదేమీ ముష్టియుద్ధంకాదు. బలసంపన్నమైన కేంద్రానికి వుండతగు అవసరాలను గుర్తించకపోవడంకూడాకాదు. సంస్థానాలు, మనస్ఫూర్తిగానే డొమినియన్‌లో ప్రవేశించాయి (హర్షం)

"ఈ ఫెడరేషన్‌ను జయప్రదంచేయాలని. ప్రపంచంలో ఈ ఫెడరేషన్‌కు అత్యంతమైన గౌరవస్థానం లభించాలని, ఈ ఫెడరేషన్ ప్రతినిధులు పరిపూర్ణమానవ వికాసంచెందాలని అపేక్షించి, మేము డొమినియన్‌లో చేరాము. (హర్షం)

"కేంద్రప్రభుత్వానికి గల అధికారాలను ఏ విధంగానైనా తగ్గించాలని. సంస్థాన ప్రతినిధులుకాని, యూనిట్ ప్రతినిధులుకానీ ఎంతమాత్రం వాంఛించలేదనడం నిస్సందేహం.

అయినప్పటికీ, రాష్ట్రీయ స్వయంనిర్ణయాధికారం గురించి ఎవరైనా వాదించారంటే. అది ఈ సమస్యకు సంబంధించిన మరొక విషయమన్నమాట. దీనిని గురించి కూడా పరిషత్తు పరిశీలించవలసివున్నది.

"యూనిట్లలోని పరిపాలకులను ఏ విషమైన కష్టసమస్యలు యెదుర్కొంటూ వుంటవో, కేంద్రంలోని పరిపాలకులనుకూడా అంత క్లిష్టసమస్యలు యెదుర్కొంటాయి. వ్యక్తికి సుఖసాధనాలు కలిగించే అవకాశం యూనిట్లకు ఎక్కువగా వున్నదిగాని, కేంద్ర పరిపాలనాధికారులకు లేదు. (వినుడు, వినుడు) ఉచితంగాను, నిర్బంధంగాను విద్యాబోధ చేయడం. వైద్యసహాయం. పారిశుద్ధ్యం, ఆరోగ్యాభివృద్ధి, ప్రజల ఆయుస్సు పరిమాణాన్ని వృద్ధిచేయడం. మొదలైన విషయాలలో రాష్ట్ర పరిపాలనాధికారులే బాధ్యత వహించాలి.

"దేశరక్షణను కొనసాగించడానికి అవసరమైన సాధన సంపత్తి కేంద్రానికి తప్పకుండా వుండితీరాలి. కాని, నెహ్రూకమిటీలో సిఫారసు చేయబడినంతవరకుమాత్రమే పన్నులు వేయడానికి అధికారం వుండేట్టయితే, దేశ పునర్నిర్మాణం చేయడానికి రాష్ట్రాలకు సాధ్యమవుతుందా? అని అడుగుతున్నాను.

ఈ అధికారాలను నేను ఈవిధంగా విభజిస్తున్నాను. భూమిశిస్తు: సెటిల్‌మెంటు రేట్లను పునర్నిర్ణయించవలసిందనీ, భూమిశిస్తును రద్దు చేయాలనీ, యేళ్లతరబడిగా ఆందోళన జరుగుతున్నది. ప్రజలచేత ఎన్నుకొనబడిన యే మంత్రులు, భూమి శిస్తును ఎక్కువచేయజాలరు. భవిష్యత్తులో భూమి శిస్తువల్ల వచ్చే ఆదాయం నానాటికీ తగ్గిపోతుంది.

ఎక్సైజు పన్నులు:—సారాయి, నల్లమందు, మొదలైనవాటికి సంబంధించిన పన్నులివి వీటిని త్వరలోనే నిషేధించడం జరుగుతుంది కనుక, వాటిమీద ఎక్కువగా ఆదాయం వుండబోదు పైన, నల్లమందు విషయంలో అనేకమైన అంతర్జాతీయ నిబంధనలు వున్నవి. అందువల్ల దానిపైనకూడా ఎక్కువ ఆదాయం రాదు,

వ్యవసాయాదాయంపై పన్ను:—త్వరలోనే జమీందారీలరద్దు జరుగనున్నందువల్లనేమి. విశాల భూఖండాలు రైతులమధ్య పంపకాల మూలంగా చిన్న చిన్న భాగాలుగా మారిపోవడంవల్లనేమి వాటిపైన ఎక్కువ ఆదాయం గిట్టుబాటు కాదు.

భూములమీద, భవనాలపైన పన్నులు:—ఏ రాష్ట్రమంత్రి అయినా, తనరాష్ట్రంలోని యిండ్లపైన, కిటికీలపైనకూడా పన్నులు వేయ సాహసించడు, చాలా ఆదాయం వస్తుంది. (హర్షం)

అసలు ఈ పన్నులను కొంత ప్రాంతాలలోని నాగరిక సౌకర్యాల కొరకు విధించడం మొదలుపెట్టారు. దీనివల్ల రాష్ట్రాదాయం వృద్ధిచెందుతుందని భావించడం పొరపాటు.

కాపిటేషన్ పన్నులు (ప్రతి వ్యక్తిపైన విధించబడే పన్నులు) ఏ రాష్ట్రంలోని మంత్రి అయినా, తిరిగి జీజియా పన్నును ప్రవేశపెట్టడానికి సాహసించగలుగుతాడా? (హర్షం)

వృత్తులు, వ్యాపారాలు, మొదలైనవాటిపైన పన్ను:—ఇందువల్ల అధికమైన ఆదాయం లభించదు.

అంతఃపురాలపైన, రోడ్లపైన పన్ను:—నూతనశాసనసభలు గ్రామ ప్రాంతాలనుంచి అనేమంది ప్రతినిధులు రాగలరు కనుక, ఈ పన్నులు ఎక్కువగా వేయడం సాధ్యంకాదు.

అమ్మకపు పన్నులు:—ఈ పన్నులు ప్రస్తుతం బాధితరంగానే వున్నవిగాని. వాటికైనా కొంత పరిమితివున్నది. [illegible] సంబంధించిన పన్నులు:—విద్యుచ్ఛక్తిని అభివృద్ధిచేసి, పరిశ్రమలను వ్యాప్తిచేయాలని మనం తలపోస్తున్నాము కనుక, ఈ పన్నులవల్ల ఆదాయం రాబట్టు చూడడం విచిత్రమైన ఆశగా కనిపించక మానదు.

స్థానికంగా సరకులను అమ్మడానికి కానీ, వుపయోగించడానికి కానీ విధించే పన్నులు:—ఇవన్నీ, స్వయం పరిపాలనాధికారంగల స్థానిక సంస్థలలో వుద్దిష్టమైనాయి.

విలాస వస్తుసామగ్రిపై పన్నులు:— విలాసాలు, ప్రదర్శనాలు, జూదం, మొదలైన వాటిమీద పన్నులను రద్దుచేయడానికి అనేక మంత్రివర్గాలు తలపోశాయి.

అయితే నివేదికలో ఈ విధంగా పేర్కొనబడింది.

"ఈ నివేదికలో పేర్కొనబడిన ఆదాయాలన్నిటినీ ఫెడరేషన్ భుక్తపరచుకొంటే, కొన్నికొన్ని సందర్భాలలో యూనిట్ల ఆర్థిక వ్యవస్థలు తలకిందులుకాక తప్పదు. అందువల్ల, ఈ ఆదాయాలలో కొంతభాగాన్ని యూనిట్లకు దత్తం చేయడానికి యేర్పాట్లు జరగాలని సూచిస్తున్నాము. ఏప్రాతిపదికపైన ఈ యేర్పాట్లు జరగాలనేది ఫెడరేషన్ నిర్ణయిస్తూవుంటుంది." నివేదికలో పైవిధంగా తెలియజేయబడింది. ఇన్ని "అయితే, గియితేలు" వుండడంచేత, రాష్ట్రాలకు వొరిగేదేమీ కనబడడంలేదు.

"నాసిక్‌లోని సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ ద్వారా కేంద్రానికి అమితంగా ఆదాయం వస్తుంది. రాష్ట్రాలకు ఈ సౌకర్యంలేదు. రాష్ట్రాలకు వున్నదనే స్వయంనిర్ణయాధికారం బహు స్వల్పమైనది."

శ్రీ విశ్వనాథ్‌దాస్ (ఒరిస్సా) యిలా అన్నాడు:

"విదేశీయులు దేశం నుండి వైదొలగిపోయినా వారి విధానాలను మనం అనుసరించితీరవలసిందేనా? ప్రస్తుతం ప్రజా ప్రతినిధులు పరిపాలనను నిర్వహిస్తున్నారు. అందువల్ల హృదయపరివర్తనం కలగాలి. ప్రజలందరికి

(మిగతా 2 వ పేజీలో)



డాక్టర్ శ్రీపాద
కృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు
రాజమండ్రి
(మందులను ప్రసిద్ధముగ తయారుచేయువారు)

శ్యామళా స్టార్ వజ్రములు
రిజిస్టర్డ్ నం. 97986

నాగరికములకు అసలైన వజ్రములవలె ప్రకాశించును
వి. పి. పి. ఆర్డర్లు వెంటనే గమనించబడును
ఉత్పత్తిదారులు:
శ్యామళా కెమికల్ డైమండ్ వర్క్సు
ప్రొప్రయిటర్: డి. ఆర్. రంగయ్యర్
నం. 1, పెద్ద సౌరాష్ట్ర వీధి - - తిరుచ్చినాపల్లి


డబ్బు జాగ్రత్త
నీవు పొదుపైన మనిషి వవవచ్చు; అంచేత, నీ డబ్బును జాగ్రత్తగా ఖర్చుపెట్టుకోవచ్చును. లేదా నీకు మంచివని తోచిన సరుకులకోసం డబ్బు ఖర్చుచేయడం నీకు సరదాగాఉండవచ్చును. నీవు దూబరగొండివైనా, కాకపోయినా, ధరలిలా అధికంగా ఉండాలని కోరవుగదా ఎంత డబ్బు పెట్టినా, వచ్చే సరుకు తక్కువే. ధరల్ని తగ్గించడానికి తోడ్పడకూడదూ? అది చాలా సులభం. జీవితానికి ముఖ్యంగా అక్కరలేనివాటిని కొనకు.
నీకు సాధ్యమైనంత మిగిల్చి, మిగిలినదాని నీ క్రిందివాటిల్లో దేనిలోనైనా విల్వచేసుకో:—
ఇన్సూరెన్సు, సహకార సంఘాలు, పోస్టాఫీసు సేవింగ్సు బాంకి ఎక్కౌంట్లూ, సేవింగ్సు బాంకి ఎక్కౌంట్లూ, నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లూ, ప్రభుత్వ ఋణాలూను. నీ డబ్బు సురక్షితంగా ఉండడమే కాకుండా, మంచి లాభంకూడా వస్తుంది.
భూములూ, ఇళ్లూ, నగలూ, వెండి బంగారాలూ, ఆహారపదార్థాలూ, వుత్పత్తి సరుకులూ కొనకు. ఈ ధరల్లో వాటిని కొనడం చాలా నష్టకరం.
ధరల్ని అరికట్టు
అనవసరంగా ఖర్చుపెట్టకు
భారత ప్రభుత్వం, న్యూ ఢిల్లీ, ఫైనాన్సు డిపార్టుమెంటువారిచే ప్రకటింపబడినది.
AC-231 T6

no more drudgery

కేరళా వాష్‌వెల్ బార్ సోప్ వున్నమా అని. ఇప్పుడు రాతిమీద కొట్టి కొట్టి బట్టలు ఉతకవలసిన శ్రమ ఎంతో తగ్గిపోయింది. కేరళా వాష్ వెల్ సోపును ఉపయోగిస్తే, శ్రమ ఎంతమాత్రం లేకుండా అన్నివిధాలుగా ఈ సబ్బు [illegible] నెరవేర్చును.
Kerala WASHWELL SOAP Manufacturers
FAS-KS-3
Kerala Soap Institute, Calicut

Coiffures OF INDIA
నేను ఆధునికపద్ధతులు వెనుకబడి, తిరిగి ప్రాచీనపద్ధతులకు తావిస్తున్నవి. పూర్వకాలం ఉత్తర హిందూదేశంలోని శిరోజాలంకార పద్ధతులు తిరిగి ఆచారంలోకి వస్తున్నవి. అలంకారంపైగాని సంగతి అలావుంచగా, నేను ఎల్లప్పుడు స్త్రీలు తమ శిరోజాలను పరిమళభరితమొనర్చుకొనడానికై స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కాస్టర్ ఆయిల్‌ను ఉపయోగిస్తున్నారు. దీనిమూలంగా శిరోజాలు మృదువుగా, నిగనిగలాడుతూ పొడవుగా ఎదుగుతాయి. శ్రేష్ఠమైన స్వస్తిక్ ప్రొడక్టులలో కాంతిసబ్బు, ఇతర సబ్బులు, స్వస్తిక్ షేవింగ్ స్టిక్, బట్టల సబ్బులు, గోవాలిన్ బ్రాండ్ వనస్పతి మొదలైనవి కలవు.

ఉత్తర హిందుస్థానం శిరోజాలంకార రీతి
SWASTIK PERFUMED CASTOR OIL
UNMATCHED FOR QUALITY
SWASTIK OIL MILLS LTD., WADALA, BOMBAY.
BE INDIAN - BUY INDIAN

# నీగ్రోలపై దుండగాలు

## దక్షిణ అమెరికాలో మరొక దుస్సంఘటన

### ఉదారులైన అమెరికన్ విద్యార్థులపై కూడా ఉత్పాతారం

(మన ప్రత్యేక విలేకరి)

న్యూయార్క్, ఆగస్టు 20—

అమెరికన్ నీగ్రోలకు జరుగుతున్న అన్యాయాలను సహించ లేక, వారి ఆర్థిక, సాంఘికాభివృద్ధికై కృషిచెయ్య పూనుకట్టిన అయిదుగురు అమెరికన్ విద్యార్థులను, ఒక యువతిని 300 మంది అమెరికన్లు చిత్రవధ చెయ్యబోయారు.

ప్రతికిరేక్షిష్టమైన "ప్రకాలీ" అనే సూక్తిలో విశ్వాసంగల అయిదుగురు అమెరికన్ విద్యార్థులు, ఒక యువతి నార్త్ కెరోలినా రాష్ట్రం కొలంబియాలో ఒక నీగ్రో యింటిలో బసచేశారు.

నీగ్రోలు స్వల్పంగా భూములు కొనుక్కోవడానికి సహాయపడే నిమిత్తం వీరు 8000 సౌనులు యిచ్చి [illegible] చేసుకున్నారు.

కాని, నీగ్రోలను అంటరాని జాత్యహంకారం గల దక్షిణ అమెరికా వాసులు వీరి ప్లాను సాగనివ్వలేదు. 300 మంది అమెరికన్లు [illegible] చుట్టుముట్టి, అయింటినుంచి వారు [illegible] చిత్రవధ చేస్తామన్నారు.

అందుచేత, [illegible] అమెరికన్లు ఇంటిని చుట్టు ముట్టిన సమయంలో స్థానిక పోలీసు అధికారి [illegible] వీరిని ఆ గుంపునుంచి తప్పించారు.

విద్యార్థులు యువతి తరువాత ఆ నీగ్రోను [illegible].

మొదటిసారి [illegible] ఒక [illegible] 12,500 [illegible]

---

## ఉభయ అమెరికాల రక్షణ విషయికసభ

### జార్జి మార్షల్ ప్రసంగం

పెట్రోపోలిస్ (బ్రెజిల్), ఆగస్టు 20—

[illegible] ఉభయ అమెరికాల [illegible] సమావేశంలో [illegible]

యూరప్ [illegible] ఉభయ అమెరికా దేశాలపై [illegible]

"మన సమస్యలన్నీ [illegible] సంబంధం [illegible]"

ఈ సమావేశానికి 20 లాటిన్ అమెరికా రిపబ్లిక్ల ప్రతినిధులు హాజరైనారు.

---

వాషింగ్టన్, ఆగస్టు 19—

[illegible] అమెరికన్ ప్రభుత్వం క్రిమినల్ కేసులు పెట్టింది [illegible]

[illegible] 1935 నుంచి [illegible] నేరం మోపబడింది.

# "తప్పుచేసింది మీరే; దాన్ని సవరించుకోను నిరాకరిస్తున్నదికూడా మీరే"

## దక్షిణాఫ్రికా భారతీయ సమస్య విషయంలో స్మట్స్పై నెహ్రూ ఆరోపణ

మద్రాసు, ఆగస్టు 22—

[దక్షిణాఫ్రికా భారతీయ సమస్యపై దక్షిణాఫ్రికా ప్రధాని మార్షల్ స్మట్స్కు, ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకు మధ్య నడిచిన లేఖల సారాంశాన్ని నిన్ననే "ఆంధ్ర పత్రిక" ప్రకటించింది. ఆ లేఖలను పూర్తిగా ఇప్పుడు ప్రచురిస్తున్నాము.—ఎడిటర్]

1947 జులై 28 వ తేదీన ఫీల్డ్ మార్షల్ స్మట్స్ పండిట్ నెహ్రూకు వ్రాసిన ఒక లేఖ లండన్లో ఆగస్టు 18 వ తేదీనాటి పత్రికలలో ప్రకటించబడింది. ఆ లేఖను ఇండియాలోని పత్రికలు మరునాటి ఉదయం ప్రకటించినవి.

ఈ సందర్భంలోనే ఫీల్డ్ మార్షల్ స్మట్స్—పండిట్ నెహ్రూలమధ్య లోగడ నాగిన ఉత్తర ప్రత్యుత్తరాలు కొన్ని దక్షిణాఫ్రికా యూనియన్ ప్రభుత్వాంగీకారంతో మే నెల 30 వ తేదీని ప్రకటించబడినవి.

ఆ తర్వాత ఉభయులమధ్య అంతరంగికంగా నడిచిన ఉత్తర ప్రత్యుత్తరాలను ప్రచురించడం భావ్యంకాదని ఇండియా ప్రభుత్వం తలపోసింది. అయితే వీటిలో ఒక లేఖ తమ అనుమతిలేకుండానే లండన్లో ఆగస్టు 18 వ తేదీన ప్రచురించబడడంతో, ఇక ఆ ఉత్తరప్రత్యుత్తరాలన్నిటినీ ప్రకటించివేయడమే సముచితంకాగలదని ఇండియా ప్రభుత్వం తలపోసింది.

1947 మే నెల ఆఖరుతేదీకి పిమ్మట ఫీల్డ్ మార్షల్ స్మట్స్ పండిట్ నెహ్రూలమధ్య నాగిన ఉత్తరప్రత్యుత్తరాలు ఇప్పుడు ప్రచురించబడుతున్నవి.

### నెహ్రూకు స్మట్స్ లేఖ

1947 జూన్ 18 వ తేదీన పండిట్ నెహ్రూకు ఫీల్డ్ మార్షల్ స్మట్స్ వ్రాసినలేఖ:

"ప్రియమైన పండిట్ నెహ్రూ! మేనెల ఏడవ తేదీన మీరు వ్రాసిన లేఖకు నేను సమాధానమివ్వడంలో కొంత ఆలస్యం జరిగింది. దక్షిణాఫ్రికాలోని భారతీయవర్తకుల ప్రయోజనానికి మధ్య [illegible] ఈ విలంబనకు కారణం నేటాల్ భారతీయ కాంగ్రెస్ భారతీయుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చెయ్యడం ఈ పద్ధతుకు ఎంతమాత్రం ఇష్టంలేదు [illegible]

దక్షిణాఫ్రికా భారతీయుల సమస్యల పరిశీలనకు ప్రభుత్వం [illegible] సంప్రదింపులు జరిపినది. అనేక సమస్యలు పరిష్కారమైనవి. 1946 సంవత్సరపు మూలపల్లె చట్టాన్ని అనుసరించి భారతీయులకు భూముల కొనుగోలు [illegible] విద్య, ఆరోగ్యం [illegible] భారతీయులకు సౌకర్యాలు, వాణిజ్యం [illegible]

యూనియన్, ఇండియా ప్రభుత్వాల సంబంధ బాంధవ్యాలుకూడా [illegible]

దక్షిణాఫ్రికాకు తమ హైకమీషనర్ను తిరిగి పంపడానికి ఇండియా ప్రభుత్వం నిరాకరించడం [illegible] యూనియన్కు హైకమీషనర్ను తిరిగి పంపించాలనీ దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెస్ ఇండియా ప్రభుత్వాన్ని కోరింది. ఇండియాప్రభుత్వం హైకమీషనర్ను తిరిగి పంపనున్నందుకు [illegible] కోరవలసిందని [illegible] దీనికి యూనియన్ ప్రభుత్వం అంగీకరించింది. [illegible]

దక్షిణాఫ్రికాలోని ఇండియన్ హైకమీషనర్ [illegible]

[illegible] ఉభయ ప్రభుత్వాల సంబంధబాంధవ్యాల విచ్ఛిత్తిని సూచించవు. ఆయన కార్యాలయం ఉద్యోగులు యథాప్రకారం వుండనే వున్నారు. ఆయన తిరిగి పనపడవని యుధ ప్రకారం [illegible] న్యాయసమ్మతమైనదే. హైకమీషనర్ రాకతో ఉభయ దేశాలమధ్య వివాదగ్రస్తమై వున్న సమస్యలు అనేకం పరిష్కరించడానికి వీలుంటుంది దీనికి ఇండియా ప్రభుత్వం సమ్మతించకపోతే అది విచారకరమైన విషయమే కాగలదు. అలా సమ్మతించనిచో చర్చకు ఇతర మార్గాలను అన్వేషించడం [illegible] దక్షిణాఫ్రికా మిత్రరాజ్యాల ప్రతిపత్తిలో వుంది ఇండియా ప్రభుత్వానికి కూడా అదే ప్రతిపత్తి కలదని యూనియన్ ప్రభుత్వం భావిస్తూవుంది.

ఈ విషయంలోను, ఇంకా మరికొన్ని విషయాలలోను, ఇండియా ప్రభుత్వం వహిస్తున్న ధోరణి దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి ఆగ్రహాన్ని కలిగించ [illegible] ఇండియా ప్రభుత్వం యూనియన్ ప్రభుత్వంతో వాణిజ్యసంబంధ బాంధవ్యాలను త్రెంచివేసుకొన్నది. [illegible]

[illegible] ఇంకా [illegible] రాజ్యాంగ [illegible]

ఈ పరిస్థితులలో ఉభయరాజ్యాల సంబంధ బాంధవ్యాలు చక్కబడడం సముచితమని సూచిస్తూ ఇక్కడి భారతీయులలో [illegible] హైకమీషనర్ను తిరిగి యూనియన్కు పంపవలసినదిగా కోరుతున్నాను. నా ప్రతిపాదనను మీరు శ్రద్ధగా గమనించగలరని నేను నమ్ముతున్నాను.

"ఇంతకుముందు మన మధ్య సాగిన ఉత్తర ప్రత్యుత్తరాల నకళ్ళు మిత్రరాజ్యసమితి సెక్రెటరీ జనరల్కు మీరు పంపించినందున నేను కూడా అలాగే చేస్తున్నానని నమ్మండి"

ఇట్లు,
జె. సి. స్మట్స్.

### నెహ్రూ పట్టుదల

పండిట్ నెహ్రూ 1947 జూన్ 24 వ తేదీన ఫీల్డ్ మార్షల్ స్మట్స్కు వ్రాసిన లేఖ:

"ప్రియమైన ఫీల్డ్ మార్షల్ స్మట్స్! మే నెల ఏడవతేదీనాటి నా లేఖకు జూన్ 18 వ తేదీన మీరు వ్రాసిన సమాధానానికి కృతజ్ఞుణ్ణి.

ఉభయదేశాల సమస్యలను పరిష్కరించుకొనుటలో [illegible] 1946 డిసెంబర్ 8 వ తేదీన మిత్రరాజ్యసమితి అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని యూనియన్ ప్రభుత్వం అమలులో పెట్టవలసినదిగా క్రిందటిలేఖలో నేను మిమ్ము కోరియున్నాను

మీరు ఇప్పుడు వ్రాసినలేఖలో హైకమీషనర్ను తిరిగి పంపవలసినదిగా [illegible] కాని ఆ తీర్మానాన్ని యూనియన్ ప్రభుత్వం [illegible] హైకమీషనర్ను పంపి [illegible]

ఇటువంటి ఉభయ ప్రభుత్వాలమధ్య మిత్రరాజ్యసమితి తీర్మానం [illegible] ఇండియా ప్రభుత్వం [illegible] హైకమీషనర్ [illegible]

"మీ ఆ స్వంతంలోని [illegible]

"ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించిన సందర్భంలో మీరు వెలిబుచ్చిన అభినందనలకు [illegible] నేను తెలుపుకుంటున్నాను.

ఇట్లు, భవదీయుడు,
జవాహర్లాల్ నెహ్రూ.

### 'మిత్రరాజ్య ప్రణాళికను త్రోసిపుచ్చుతేదని స్మట్స్

పండిట్ నెహ్రూకు 1947 జులై 28 వ తేదీని ఫీల్డ్మార్షల్ స్మట్స్ వ్రాసినలేఖ. ఆగస్టు 18 వ తేదీని లండన్లో ప్రకటించబడినది ఇదే.

"ప్రియమైన పండిట్ నెహ్రూ!

జూన్ 24 వ తేదీనాటి మీలేఖ అందినది. ఉభయరాజ్యాల మధ్య చర్చలకు ప్రాతిపదికగా మిత్రరాజ్య సమితి అసెంబ్లీ తీర్మానాన్ని యూనియన్ ప్రభుత్వం అంగీకరించాలని మీలేఖసూచిస్తున్నది. [illegible]

వివాదగ్రస్తమైనవని మీరు పేర్కొంటున్న సమస్యల విషయంలో అట్టి ప్రకటన చెయ్యడానికి యూనియన్ ప్రభుత్వం సిద్ధపడివుండలేదు. మిత్రరాజ్య ప్రణాళిక సూత్రాలను యూనియన్ ప్రభుత్వం అతిక్రమించలేదు. [illegible] అంతర్జాతీయ న్యాయస్థానం సలహాను మేము కోరాం. అది నిరాకరించబడింది. [illegible]

ఈ అగమ్యపరిస్థితిని తొలగించడానికే మేము హైకమీషనర్ను తిరిగి పంపించవలసినదిగా కోరాం. ఒకవేళ మిత్రరాజ్యసమితి తీర్మానంలో [illegible] ఈ క్రింది అంశాలను తెలుపగోరుతున్నాను.

మొదటిది: కేప్టౌన్ ఒడంబడికను పార్లమెంట్లో యూనియన్ సేకియమంత్రి ప్రవేశపెట్టినప్పుడు దక్షిణాఫ్రికా అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకొనే హక్కు ను యూనియన్ ప్రభుత్వం [illegible] స్పష్టంగా చెప్పివున్నారు. అప్పట్లో ఇండియా ప్రభుత్వం ఎట్టి ఆక్షేపణచెయ్యలేదు.

రెండవది: మూలపల్లె చట్టం పార్లమెంటులో ప్రాతినిధ్యానికి సంబంధించిన [illegible] భారతీయులకు [illegible]

మిత్రరాజ్యసమితి జోక్యం అవసరమైతే ముందు తన సభ్యరాజ్యాలలో ఏవి అట్టి విధానాలను అనుసరిస్తున్నవో దర్యాప్తుచేసి తెలుసుకోవడం ముఖ్యం. [illegible]

మిత్రరాజ్య ప్రణాళిక సూత్రాలను యూనియన్ ప్రభుత్వం అన్నిందాల గౌరవించి పాటించడానికే [illegible] మిత్రరాజ్యసమితి పెంపొందుకూడా [illegible]

"యూనియన్ ప్రభుత్వంపై ఉద్రిక్త వాతావరణంలో సందిగ్ధమైన ఆరోపణలు జరగడం [illegible] మిత్రరాజ్య సమితి అసెంబ్లీ తీర్మానాన్ని అవనిలో పెట్టే సందర్భాన [illegible]

హైకమీషనర్ను తిరిగి పంప నిరాకరించడం వాణిజ్య విషయకమైన ఆంక్షలను విధించడం, మొదలైన సద్భావ విరుద్ధ కార్యాలను ఇండియా ప్రభుత్వం చేసి [illegible] కావనే నా నమ్మకం.

ఇట్లు,
జె. సి. స్మట్స్.

### ప్రతిష్టంభనకు మేము బాధ్యులం కామని నెహ్రూ

1947 ఆగస్టు 7 వ తేదీని పండిట్ నెహ్రూ ఫీల్డ్ మార్షల్ స్మట్స్కు వ్రాసినలేఖ:

"ప్రియమైన ఫీల్డ్ మార్షల్ స్మట్స్!

జులై 28 వ తేదీనాటి మీ లేఖను చూచాను. మిత్రరాజ్య సమితి అసెంబ్లీ తీర్మానాన్ని [illegible] మిత్రరాజ్య ప్రణాళికను త్రోసిపుచ్చినట్లు [illegible] యూనియన్ ప్రభుత్వం అంగీకరించవలసి వుంటుంది [illegible]

[illegible] మిత్రరాజ్య సమితి అసెంబ్లీకి సంబంధించిన [illegible] ఉపసంఘాలలో జరిగిన చర్చలు, తీర్మాన [illegible] నేను విశ్వసించాను. మీరు అలాగాక ఉద్రిక్త వాతావరణంలో జరిగిన చర్చల ఫలితంగా జరిగిన మిత్రరాజ్యసమితి అసెంబ్లీ తీర్మానం సందిగ్ధంగా వుందని మీరు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితిలో మిత్రరాజ్య సమితి అసెంబ్లీ — ఇతర ఉపసంఘాలు సాధించలేని మన వివాదాన్ని హైకమీషనర్ వచ్చి సాధించగలడంటే నేను నమ్మలేకుండా వున్నాను. ఉభయ ప్రభుత్వాల మధ్య ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించడానికి నేను శాయశక్తుల యత్నించినప్పటికీ, మనం నాయకులారాలు సాగించడగు సమష్టి ప్రాతిపదిక ఏదీ ఇందుకపోవడం విచారకరం."

ఇట్లు, భవదీయుడు,
జవాహర్లాల్ నెహ్రూ.

# ఇండో-చైనా శాంతి సమస్య

## సంభాషణలకై ఫ్రాన్సు అంగీకారం

### ప్రభుత్వ ప్రతిపాదనలకు ఫ్రెంచి మంత్రివర్గం ఆమోదం

పారిస్, ఆగస్టు 21—

ఇండో-చైనాలో శాంతి స్థాపనకై చెయ్యబడిన ప్రతిపాదనల విషయంలో ఫ్రెంచి ప్రభుత్వం ఒడంబడిక కుదుర్చుకున్నదనీ, ఈ ఒడంబడికలో షరతులు ఈ రాత్రి రేపు పొద్దున జరుగు ప్రత్యేక సమావేశంలో ఆమోదించ బడగలవనీ నేటిరాత్రి అధికార పూర్వకంగా తెలుస్తున్నది.

నేడు రహస్యంగా జరిగిన మంత్రివర్గ సమావేశం ముగిసిన పిమ్మట ఇండో-చైనా హైకమీషనర్ ఎమిలీ బోలార్ యిలా అన్నారు:

షరతులపై పూర్తిగా అంగీకారం కుదిరింది. మంత్రులందరు సమావేశం జరిపి, మరికొన్ని వివరాలను తేల్చుకొని, మొత్తంపై ప్రభుత్వ ప్రతిపాదనలను ఆమోదించడంమాత్రం మిగిలివుంది."

కొత్త ప్రతిపాదనలు ఇంకా బహిరంగం కాలేదు. వియట్నామ్ జాతీయ నాయకుడు డాక్టర్ హోచిమిన్తోను, ఇతర నాయకులతోను సంభాషణలు జరపడానికి ఫ్రెంచి ప్రభుత్వం అంగీకరిస్తున్నదని ఒక విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది

దీనినిబట్టి ఫ్రెంచి ప్రభుత్వ వైఖరి పూర్తిగా మారినదన్నమాట. ఇండో—చైనాలో యుద్ధం ప్రారంభమైనప్పటినుంచీన్నీ ఇండో - చైనా కు డాక్టర్ హోచిమిన్ నాయకుడిగా వున్నంతకాలం సంభాషణలకు సమ్మతించమని ఫ్రెంచి ప్రభుత్వం అంటువున్నది.

హైనాన్కు ఆగస్టు 26 వ తేదీకి రావడానికై బోలార్ట్ పారిస్నుంచి శనివారంనాడు విమానంలో బయలుదేరుతారు. ఆ తరువాత హనోయ్కు వెళ్ళి ఫ్రెంచి శాంతి ప్రతిపాదనలను బ్రాడ్కాస్టుచేస్తారు.

---

## నక్కపాలబడ్డ శిశువు

కాలికట్, ఆగస్టు 18—

కాలికట్కు 20 మైళ్ల దూరంలో క్విలాండిలో మొహిదీన్ కుట్టి అనువారు మూడునెలలబిడ్డతో సహా ఆరుబయట నిద్రిస్తుండగా, ఒక పెద్ద నక్క వచ్చి, పక్కలోవున్న బిడ్డను ఎత్తుకుపోయి తినివేసింది. ఉయ్యాలలో పడుకున్న మరొక బిడ్డను ఎత్తుకుపోవడానికి ఆ నక్క తిరిగిరాగా, అప్పుడు తల్లి మేల్కొని కేకవేసింది. అంతట ఆ నక్క పారిపోయింది.

పసిబిడ్డను నక్క తినివేయగా మిగిలిన ఎముకలు, మాంసపుముద్దలు మొదలైనవి ఈ ఇంటిసమీపంలో ఒక పొదవద్ద కనిపించినవట.

# మార్కెట్ స్థితి

## సవరను రేటు

మద్రాసు, ఆగస్టు 22—

| | రు. అ. పై. |
|---|---|
| సవరం దిల్లీధర | 74 8.0 |
| పాత్ర బంగారం | 112 10.0 |
| మూనా బంగారం | 110 10.0 |
| వెండి వందతులాలు | 175 8.0 |
| వెండి తులం | 1.12.6 |

### ఆముదం

| | |
|---|---|
| బారువ | 345. 0.0 |

### పంచదార

| | |
|---|---|
| 2 అందరు "హోస్పూర్" | 65.14.6 |

### వేరుశెనగగింజలు

53, సౌనులు, వెనిన్ సరకు కొత్తది

| | | |
|---|---|---|
| "ఒబారు ధర" | 148.8.0 | 149.0.0 |
| "అప్పు" | | 150.0.0 |

వేరుశెనగనూనె

| | |
|---|---|
| బజారు ధర రెడీ) | 825.0.0 |

### కొబ్బరిగూనె

| | |
|---|---|
| (88 సౌన్లు) గల ఒక్కి 1 కి | 29. 8.0 |

### న్యూయార్క్ ప్రత్తి [అక్టోబర్]

ఆగస్టు 21—

| | |
|---|---|
| నేటి ఓపెనింగు | 32.30 |
| నేటి క్లోజింగు | 32.38 |

---

1947 సర్వజిత్నామ సంవత్సర

నిజశ్రావణ శుద్ధ సప్తమి

శనివారం ఆగస్టు 23-వ తేదీ

సప్తమి పగలు 8-41 గంటలవరకు

విశాఖ నక్షత్రం పగలు 3-37 గంటలవరకు

వర్జ్యం: రాత్రి 7-48 నుంచి 9-30 గంటలవరకు

---

## విద్యాశాఖా మంత్రివద్దకు హిందూస్థానీ ఉపాధ్యాయుల రాయబారం

మద్రాసు, ఆగస్టు 20—

దక్షిణభారత హిందూస్థానీ ప్రచారసభలో శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు యిటీవల విద్యాశాఖా మంత్రిని కలుసుకున్నారు. 1946 వ సంవత్సరం నవంబరు 2 వ తేదీని ప్రకటించబడ్డ 2008/- నెంబరు జి. ఓ. ప్రకారం ఏఒక యోగ్యత కలిగి వున్నా, సీనియారిటీనిబట్టి యితర భాషా పండితులతో సమానంగా హిందూస్థానీ పండితులకు వేతనాలు యిప్పించాలని వారు కోరారు.

హిందూస్థానీ ఉపాధ్యాయుల వేతనాలలో విశేషాలు ఉండబోవనీ, భారత ప్రభుత్వంవారి సలహాలను అనుసరించి వారి వేతనాలు పెంచబడుతవనీ మంత్రి సమాధానం చెప్పారు.


నా దగ్గర దుర్గంధమా?

పెద్దవారిలో 76% మందికి దుర్గంధం వున్నది

10 మందిలో 7 గురికి కాల్గేట్ టూత్ పౌడర్ దుర్వాసనను వెంటనే తొలగిస్తుందని శాస్త్ర పరీక్షవల్ల ఋజువైంది.

డబ్బును దాచుకోండి! ప్రఖ్యాతి వహించిన ఇతర మార్కులకంటె కాల్గేట్ పెద్దటిన్ను మరి 80 సార్లకు ఎక్కువదంతధావనానికి సరిపోతుంది. మరీ పెద్ద టిన్ను 46 ఎక్కువ సార్లకు సరిపోతుంది. తక్కిన వాటికంటె వెల అధికం కాదు! దుర్గంధంవల్ల సంఘంలో మీకు గౌరవముండదు. ఇతరులు మిమ్మూ వించరు: మీకు సుఖం వుండదు! పంతఖరీదైన దంతచూర్ణమైనా కాల్గేటువలె త్వరగా, మీ దంతాలను శుభ్రం చేయలేదు నేడే కాల్గేట్ను కొనండి

CLEANS BREATH AS IT CLEANS TEETH

కాల్గేట్ టూత్ పౌడర్

కాల్గేటును నేడే తెప్పించుకోండి

T. P. 3


## వేలం నోటీసు

ఆర్. ఐ. ఎన్. నైట్ (సి) పోర్ట్, విశాఖపట్టణం ఎన్. ఎ. ఓ. ఆర్. ఎకామొడేషన్, ఆఫ్లెండ్స్, ఎస్. టి. ఓ. ఎకామొడేషన్ పెర్సనల్ ఫైర్ స్టేషన్, బల్క్ ట్రాన్స్పోర్ట్ కంపెనీ వార్డెర్. ఈ ప్రదేశాలలో ఎ. సి. షీట్స్, జి. ఐ. షీట్స్, మంగుళూరు పెంకులుగల భవనాలు. విశేషంగా పైప్లైన్, బార్బ్డ్వైర్ ఫెన్సింగ్. ఆగస్టు 27 వ తేదీ పగలు 10 గంటలు అగాయితు ఆర్. ఐ. ఎన్. నైట్ (సి) పోర్ట్వద్ద ఎల్. హెచ్. అండ్ డి. సర్వీస్-ఉత్తరువుల ప్రకారం వేలం వేయబడుతాయి—మద్రాస్.


శాంతి... సంపూర్ణ ఉపశాంతి!



గ్రైప్ వాటర్ పిల్లలజీర్ణకోశ వ్యాధులకు

[illegible]

SSK 187 T





వేరువేరుగా వున్న కవలపిల్లలు



ప్రకాశరావు యువకుడు. అతడు మూర్తిగారి అందమైన కవల పిల్లలలో ఒక అమ్మాయిని వివాహమాడెను.



శాంత భర్తతో ఒకటిరెండు వారములు పుట్టింటికి వెళ్ళెదనని చెప్పెను.

ప్రకాశరావు సరే అనెను. కాని ఆమె లేకుండా ఒంటరిగా వుండలేక వెంటనే బయలుదేరి రావలసినదని ఒక పెద్ద ఉత్తరము వ్రాసెను.



శాంత తల్లి అక్కడకు వచ్చి కొద్ది రోజులు వుండమని జవాబు వ్రాసెను. ఉత్తరము చేరినది తడవుగా బయలుదేరి వెళ్ళెను.

శాంత చిన్న చెల్లెలు బావగారిని హాస్యము చేయ దలచి కవలలకు ఒకే రకము దుస్తులతో తయారు చేసి తన భార్యను తెలుసుకొనుమనెను.

ప్రకాశరావు భార్యకు కాలినస్ టూత్ పేస్టు వాడుట నేర్పెను. దాని మీగడవంటి నురుగు ఆమె దంతములను తెల్లగా మెరియునట్లు చేసెను. అతడు వారి నిద్దరిని చూచునప్పుడు వారు నవ్విరి. వెంటనే తేలికగా తెల్లని దంతములను బట్టి తెలిసికొనెను.

KOLYNOS



KOLYNOS DENTAL CREAM

కాలినస్—ఖర్చు తక్కువ—మీ టూత్ బ్రష్నకు సగము మాత్రను అవసరము.

KI TEL I

## కృష్ణమీనన్‌కు నెహ్రూ, మౌంట్‌బాటెన్‌ల సందేశాలు

స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో

లండన్, ఆగస్టు 20—

లండన్‌లో ఇండియా హైకమీషనర్‌గావున్న శ్రీ కృష్ణమీనన్, ఇండియా గవర్నర్ - జనరల్ లార్డ్ మౌంట్ బాటెన్, ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూలు వారికి స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో పంపిన సందేశాలను ఇండియా లండన్ ప్రకటించింది.

శ్రీ కృష్ణమీనన్ లార్డ్ మౌంట్‌బాటెన్‌కు పంపించిన అభినందన సందేశం:

"స్వతంత్రభారతానికి తొలి గవర్నర్ - జనరల్‌గా నియమించబడి భారత ప్రజల అభిమానాలను చూరగొన్న మీకు బ్రిటన్‌లో నివసిస్తున్న భారతీయుల తరఫున, ఇండియా కార్యాలయోద్యోగుల తరఫున అభినందనాలు అందజేస్తే భాగ్యం నాకు లభించింది. రాజ్యాంగ పదానం లాంఛనప్రాయంగా జరగడానికి మీరు చేసిన కృషిలో మీరు వహించిన పాత్ర చిరస్మరణీయమైనది. భారత నాయకుల, ప్రజల మైత్రిలో అమోఘ విశ్వాసాన్ని పొందారు. భారత దేశపు తక్షణ సమస్యలను జయప్రదంగా పరిష్కరించ జరగలదని మేము ఆశతో ఎదురు చూస్తున్నాము. లేడీ మౌంట్‌బాటెన్‌కు మా హృదయపూర్వకాభినందనల నందజేయ్యండి"

లార్డ్ మౌంట్‌బాటెన్ సమాధానం:

"మీరు దయతో పంపిన సందేశానికి నేను మా ఆర్య మీ అంపిన ధన్యవాదాలర్పిస్తున్నాను. ఇరుదేశాల తక్షణ వ్యవహారాలను జయప్రదంగా నిర్వహించడానికి నేను శక్తివంచన లేకుండా హృదయపూర్వకంగా పాటుపడతాను.

మీరు అత్యంత ప్రధానమైన ఇండియా హైకమీషనర్ పదవిని స్వీకరించినందుకు నా అభినందనాలు."

శ్రీ కృష్ణమీనన్ పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు పంపిన సందేశం:

భారతజాతి పిత గాంధిమహాత్ముని ఉత్తేజకరమైన నాయకత్వం క్రింద భారతప్రజలు అసమాన త్యాగాలు, అమోఘశక్తి వల్ల దాస్య విముక్తమైన మాతృదేశానికి ఇప్పుడు నివసిస్తున్న భారతీయుల తరఫున, ఇండియా కార్యాలయోద్యోగుల తరఫున నేను హృదయపూర్వకంగా జోహారు లర్పిస్తున్నాను

"ఇండియా తొలి జాతీయ ప్రభుత్వానికి, మా పేర్లని లయిన మీకు మా అభినందనాల నున్నాను. మీరు దయతో మాకు పంపిన ఆశీర్వాదాల కనుగుణంగా జీవిస్తూ, కృషి గించడానికి మేము కృతనిశ్చయులమైవున్నాము. భారత ప్రతినిధిని, సేవకుడను అయిన నా నూతనపదవిని స్వీకరించగానే మన ప్రజలకు నాయకత్వం వహిస్తున్న మన ప్రజలకు ఇప్పటి రాజకీయుల తరఫున, భారతదేశ సేవకుల తరఫున అభినందనాలను పంపే భాగ్యం చేకూరినందుకు గర్విస్తున్నాను."

పండిట్ నెహ్రూ సమాధానం:

"బ్రిటన్‌లో నివసిస్తున్న భారతీయుల తరఫున, ఇండియా కార్యాలయోద్యోగుల తరఫున మీరు అభినందన సందేశం పంపినందుకు నేను, నా సహచరులు కూడా మీకు అత్యంత కృతజ్ఞులం. ఇది పరశక్తులు కనివిని యెరుగనంతటి మహోజ్వల పతాకంతో మనకు స్వాతంత్ర్యం సిద్ధించినందుకు ఉత్సవాలను జరుపుతున్నాము.

"స్వాతంత్ర్య సముపార్జనకై మనం జరిపిన సుదీర్ఘమైన కృషి ఎంత మహత్తరమైనదో

## జిన్నాకు సయ్యద్ హెచ్చరిక

### ప్రజాభ్యుదయానికై కృషిచేయవలసిందిగా

కరాచీ, ఆగస్టు 20—

ప్రజాభ్యుదయానికై ఇకనుంచి ముస్లింలీగ్ సాగించగల కార్యక్రమంలో తాను సంపూర్ణంగా సహకరించగలనని వివరిస్తూ మిస్టర్ జి. యం. సయ్యద్ నేడొక ప్రకటన చేశారు

పాకిస్తాన్ సిద్ధించడంవల్ల ఇప్పుడు ముస్లింలీగ్ నాయకుల దృక్పథంలో సమూలమైన మార్పు వచ్చిందని, ఇది శుభసూచకమని ఈ ప్రకటనలో మిస్టర్ సయ్యద్ వివరించారు.

పాకిస్తాన్ రాజ్యాంగపరిషత్తులో కాయిదే ఆజాం జిన్నా చేసిన ఉపన్యాసాన్ని ఉపహరిస్తూ ఆయన ప్రసంగం సమంజసమైనదని, ఆయన కోరినట్లుగా గతాన్ని విస్మరించడం అత్యవసరమని కూడా మిస్టర్ సయ్యద్ అన్నారు.

మిస్టర్ జిన్నా ఉపన్యాసంలోని విషయాలను గురించి విమర్శిస్తూ మిస్టర్ సయ్యద్ ఇలా అన్నారు.

"నేను సోషలిస్టును గనుక ముస్లింలీగ్ వైఖరిలో కలిగిన ఈ మార్పును హర్షిస్తున్నాను.

"ప్రస్తుత పరిస్థితులలో ఆవైఖరిలో కలిగిన ఈ పరివర్తనంతో, సముచితమైన ఈ విధానాన్నే మిస్టర్ జిన్నా అవలంబించగలిగినని, పంచగోండి తనంతో, సంకుచిత దృక్పథంతో వ్యవహరిస్తూ తనమధ్య వున్న ఉపగ్రహాలను — ముస్లింలీగ్ నాయకులు ఈ విధానాన్నే సమూలంగా నాశనంచేసిన ఈ ఉపగ్రహాలను — ఆయన పరిశీలించుకోగలరని ఆశిస్తున్నాను.

"స్వాతంత్ర్య దినోత్సవసందర్భంలో కరాచీలోని సింధీలకు సంతోషం అపరిమితం కావడంవల్లనేమి, పాకిస్తాన్ ఉద్యోగుల ప్రత్యేక రైళ్లలో ప్రయాణం చేసే ఎవ్వరూ సంతసించకపోవడంవల్లనేమి ప్రజాసేవంలో ముస్లింలీగ్ నాయకులు ఉత్సాహం కలిగించలేకపోయారని ఘంటాపథంగా చెప్పవచ్చు.

"ప్రస్తుతం ప్రజానీకంలోవున్న నిరాశ, నిరుత్సాహం ఇదేవిధంగా మరికొంతకాలంకూడా వుండి పోవడం తటస్థిస్తే, తక్షణ భవిష్యత్తులో ఆర్థికంగా పాకిస్తాన్ ప్రభుత్వం అనేక సమస్యలను ఎదుర్కొనవలసివస్తుంది. అప్పుడు ప్రజల సహకారాన్ని అది పొందడం దుర్లభం. త్వరలో పాకిస్తాన్ ఎదుర్కొనవలసివచ్చే ఆర్థిక సంక్షోభాన్ని ఒక్కపార్టీ ప్రభుత్వమే — పైగా ప్రస్తుతం సామ్యాంగవహిస్తున్న ముస్లింలీగ్ నాయకుల నాయకత్వంక్రింద నడిచే ముస్లింలీగ్‌పార్టీ ప్రభుత్వం ఎదుర్కొనడం దుర్లభం.

"స్వార్థరహితంగా, ప్రస్తుత వాస్తవిక పరిస్థితులనుబట్టి ప్రజాభ్యుదయానికై ముస్లింలీగ్ నిర్వహించనున్న కార్యక్రమంలో ముస్లిములలోని అన్నివర్గాలవారు సహకరించనున్నారు. అయితే తాను నేడు ఎదుర్కొనుచున్న దోవాన్ని గ్రహించిమీ చెబుతున్నానని, చెప్పినదంతా చేస్తానని ఋజువు చేసుకోవలసిన బాధ్యత మిస్టర్ జిన్నాపైనే వుంది."

మద్రాసు, ఆగస్టు 20—

మద్రాసులోవున్న గోవా ప్రజలు ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్యదినోత్సవం జరిపి పండిట్ నెహ్రూను అభినందిస్తూ ఒక తంతివార్తను పంపారు.

ఇప్పుడు స్వాతంత్ర్యంతోపాటు అంతటి గురుతరమైన బాధ్యతలు మనపైన పడ్డవి. ఈ కార్యభార నిర్వహణంలో మేము ఇతోధిక శక్తిసామర్థ్యాలను ప్రదర్శించ దల్చుకొన్నాము. మీరు అతి ముఖ్యమైన పదవిని స్వీకరించారు. మీకు ప్రత్యేకంగా నా అభినందనాల నందజేస్తున్నాను"

# ప్రభుత్వోద్యోగులలో అవినీతి నిర్మూలన

## మద్రాసు ప్రభుత్వం నియమించిన ఉపసంఘంవారి ప్రశ్నావళి

మద్రాసు, ఆగస్టు 21—

"ప్రభుత్వోద్యోగులలో అవినీతిని తొలగించడం ఎలా? చిత్తశుద్ధితో పని చేసే ఉద్యోగులపై అక్రమంగా ఆరోపణలు జరగకుండా వారికి సంరక్షణ నొసగడం ఎలా? అవినీతి నిర్మూలనకు ప్రస్తుతం సాగుతున్న ఉద్యమం మూలంగా ఇప్పుడు చిత్తశుద్ధితో పనిచేసే ఉద్యోగులకు కూడా ప్రలోభం కలుగుతుందా? అయితే ఈ అనర్థాన్ని నివారించడం ఎలా?"

ప్రభుత్వోద్యోగులలో ప్రబలంగా వున్న అవినీతినిగురించి విచారణ నిమిత్తం ప్రభుత్వం నియమించిన విచారణ సంఘంవారు ఇట్టి ముఖ్యప్రశ్నలు గల ఒక ప్రశ్నావళిని తయారుచేశారు. ఇట్టి ప్రశ్నలకు సమాధానాలు రాబట్టడానికై ఈ ప్రశ్నావళిని విచారణ సంఘంవారు వివిధ ప్రజాసంస్థలకు, అనధికారోద్యోగులకు తెలియజేశారు.

ఈ విచారణసంఘంవారు ఆగస్టు కడపటి వారంలోనో, లేక సెప్టెంబర్‌లోనో మద్రాసులో ఒక రహస్య సమావేశంలో అధికారోద్యోగులను ముఖాముఖిగా ప్రశ్నించి, వారి అభిప్రాయాలు తెలుసుకుంటారు.

ఈ విచారణసంఘ సభ్యులపేర్లు: జస్టిస్ పి.వి. రాజమన్నార్ (అధ్యక్షుడు), వి. ఎల్. ఎతిరాజ్, దివాన్‌బహదూర్ టి. అనంతాచార్యులుగార్లు పి. ఎస్. విశ్వనాథన్, ఐ. సి. ఎస్., (ప్రభుత్వ విద్యా శాఖ ప్రజారోగ్య శాఖల కార్యదర్శి) ఈ విచారణ సంఘానికి కార్యదర్శిగా వుంటారు.

ఈ క్రింది అంశాలను గురించి విచారణ చేయవలసిందని విచారణ సంఘాన్ని ప్రభుత్వం కోరినట్లు తెలుస్తున్నది: "వివిధ ప్రభుత్వ శాఖలలో ప్రభుత్వోద్యోగులలో అవినీతి ఎంతవరకు వ్యాపించివున్నదో తెలుసుకోడం; ప్రస్తుతం జరుగుతున్న అవినీతి చర్యలను, దురభ్యాసాలనుగురించి పరిశీలించడం, వాటికి దోహదమొసగే పరిస్థితిని కనిపెట్టడం అవినీతి నిర్మూలనకు ప్రస్తుతంవున్న క్రిమినల్ చట్ట నిబంధనలు, సర్వీసు నిబంధనలు, కార్యనిర్వాహకాధికారుల ఉత్తరువులు సరిపోతాయో సరిపోవో పరిశీలించడం. అవినీతిని శక్తివంతంగా నివారించడానికి ఈ ఉత్తరువులను నిబంధనలను సవరించవలసిన పద్ధతులను గురించి సిఫారసు చేయడం.

చిత్తశుద్ధితో పనిచేసే ప్రభుత్వోద్యోగులపై అక్రమంగా ఆరోపణలు జరగకుండా వారికి తగు రక్షణ నొసగడం విషయంలో ఈ విచారణ సంఘంవారు అనధికారోద్యోగుల సూచనలను తెలుసుకోనున్నారు.

ఈ సందర్భంలో ఇండియన్ పీనల్‌కోడ్లులో 182, 211 సెక్షన్లు ఒసగే సంరక్షణ చాలదని విచారణ సంఘంవారు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిస్థితిలో ఒక ప్రభుత్వోద్యోగిపై అక్రమంగా ఆరోపణ చేయబడినప్పుడు, అలా అన్యాయంగా నేరం మోపిన వ్యక్తిపై వ్యవహారం దావా చేయవచ్చునా? అట్టి కేసులను ప్రభుత్వం వ్యయం మీద నడపడం ఎంతవరకు సాధ్యమనే విషయానికి కూడ విచారణ సంఘంవారు సమాధానాన్ని రాబట్ట దలచినారు.

ఈ విచారణ సంఘంవారి ప్రశ్నావళిలో ఇంకా ఈ క్రింది ప్రశ్నలున్నాయి:

ప్రస్తుతం అవినీతి నిర్మూలనకు ఇలా ఉద్యమాన్ని సాగించడం మూలంగా, చిత్తశుద్ధితో పని చేసే ప్రభుత్వోద్యోగులకు ప్రలోభం కలుగుతుందా? దీనికి కారణమేమిటి? ఇలా ప్రభుత్వోద్యోగులకు ప్రలోభం కలుగుతున్నదంటే, దానికి మీరు తెలిపిన కారణాలు కాక రాజకీయకారణాలు ఉండకూడదా? లేక అన్యులజోక్యం దీనికి కారణం కాకూడదా? వీటిలో మొదటి ప్రశ్నకు జౌనని మీరు జవాబిచ్చేపక్షంలో వెంటనే అవినీతిని నిర్మూలించడానికి ప్రభుత్వం ఎట్టిచర్య తీసుకోవాలని మీరు సూచిస్తారు. రెండవప్రశ్నకు మీరు జౌనని జవాబిచ్చినచో, ప్రభుత్వోద్యోగులను ప్రలోభపరిచే అన్యులజోక్యాన్ని తొలగించడం ఎలాగ?"

## మాహేలో స్వాతంత్ర్య దినోత్సవం

### ఫ్రెంచి పతాకాలను విద్యార్థులు చించివేశారట

మాహే, ఆగస్టు 20—

మహాజనసభ ఆదేశానుసారం ఈ పట్టణంలో ఆగస్టు 15 వ తేదీని ఇండిపెండెన్సు డేగా ప్రదర్శన జరుపబడింది. మునిసిపల్ ఆఫీసుపై ఎగురుతూన్న ఫ్రెంచిపతాకం తీసివేయబడి, మేనుండు సి. సి. కుమారన్‌చే ఇండియా జాతీయపతాక ప్రతిష్ఠ చేయబడింది. పాఠశాలలపైనుండి విద్యార్థులు ఫ్రెంచి పతాకాలను చీకివేశారు. ఇవన్నీ విద్యార్థులచేతనే ఫ్రెంచి అధికార సిబ్బందికి ఎవరికీ మనస్సు తట్టేటు.

సాయంకాలం ఒక మారెస్ అద్యక్షతకింద ఒక సభ జరుపబడింది. ఫరింగ్, పద్మనాభన్, ఉదయిపారి, రాఘవన్ ప్రసంగించారు. ఫ్రెంచిగవర్నర్ జనరల్ చేస్తున్న ఇంపీరియలిస్టు తంత్రాల్ని ఖండించారు.

కాలికట్, ఆగస్టు 19—

మలబార్ కలెక్టర్, డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ నిన్న దేశభక్తి ప్రమాణస్వీకరణ చేశారు. మలబార్‌లోని ఇతర ప్రభుత్వోద్యోగులు, తంతి, తపాలా శాఖ ఉద్యోగులు కూడా నిన్ననే దేశభక్తి ప్రమాణ స్వీకరణ చేశారు.

## జనాభా మార్పిడికి కాంగ్రెసు, లీగ్‌ల ఆమోదం

### పరిమితంగా జరగడానికి నెహ్రూ, లియాకత్‌లు సమ్మతించారని శిఖ్కునాయకుని వివరణ

లాహోర్, ఆగస్టు 21—

శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు జ్ఞాని కర్తార్‌సింగ్ నేడు సరిహద్దు నిర్ణాయక సంఘం తీర్పుపై ఒక ప్రకటనచేస్తూ అది పూర్తిగా అసంతృప్తికరంగావున్నదని అన్నాడు.

పాకిస్తాన్ సంస్థాపించబడినప్పటికి స్వాతంత్ర్యాన్ని సముపార్జించుకొనడానికై శిఖ్కులు ప్రయత్నించగలరని, పాకిస్తాన్‌లో మొత్తం 1½ లక్షల మంది శిఖ్కులు చేర్చబడినారని, వారందరికి స్వపరిపాలనాధికారం కొరకు పోరాడగలదని కూడా ఈ ప్రకటనలో కర్తార్‌సింగ్ అన్నాడు.

#### జనాభా మార్పిడి ప్రతిపాదన

శిఖ్కులను ఒకచోట చేర్చడమే ఏకైక విధానం ఒక్కటే వున్నదని వివరిస్తూ జనాభా మార్పిడిని ఆమోదించడమే అదియును. మొన్న అమృతసర్‌లో తాను పండిట్ నెహ్రూ, మిస్టర్ లియాకత్ ఆలీఖాన్‌లను కలుసుకొన్నప్పుడు ఈ సంగతి వారితోనే తాను చెప్పినానని కూడా శ్రీ జ్ఞాని కర్తార్‌సింగ్ అన్నాడు.

అయితే, పరిమితంగా జనాభా మార్పిడికి ఇండియా, పాకిస్తాన్ ప్రధానులు యిద్దరు ఆమోదించినారనికూడా ఈ ప్రకటనలో కర్తార్‌సింగ్ అన్నాడు.

శిఖ్కులకు పవిత్ర స్థలమైన నాన్‌కానా సాహిబ్ పరిపాలన విషయమై తాను మరొక ప్రతిపాదనకూడా చేసినానని, శిఖ్కుల పవిత్రస్థలాన్ని గురించి, శిఖ్కులకు అనుమానం లేకుండా చేయడానికి తగు మార్గాన్ని సావధానంగా ఆలోచించగలనని మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ తనకు హామీ నిచ్చినాడని కూడా కర్తార్‌సింగ్ అన్నాడు.

"ప్రస్తుతం తూర్పు పంజాబ్ ప్రభుత్వ కేంద్రస్థానమైన జలంధర్‌నుంచి అరాజకాలను, దౌర్జన్య కృత్యాలను అణచివేయడానికి సర్వశక్తులు వినియోగించబడుతవి. కల్లోలాలు పూర్తిగా సమసిపోయేవరకు ప్రభుత్వం తీవ్రమైన చర్యలను తీసుకొంటుంది. అవసరమయేపక్షంలో మిలిటరీ సంఖ్యనుకూడా వృద్ధిచేస్తుంది. హృదయపూర్వకంగా పనిచెయ్యమని ప్రభుత్వోద్యోగులను ప్రేరేపిస్తాను.

"జలంధర్‌కు తంతి, టెలిఫోను లైనులు, రైల్వే రాకపోకలు సత్వరం చేకూర్చమని పండిట్ నెహ్రూను కోరాను. జలంధర్ పరిస్థితిగురించి చర్చించడానికి ఒక అధికారినికూడా పంపమని ఆయన్ను కోరాను.

"అమృతసర్ పరిస్థితిలో నేడు అభివృద్ధి కానవస్తున్నది. ప్రజలలో తిరిగి విశ్వాసం చేకూర్చాలని, ప్రజలు తమతమ పనులకు హాజరుకావాలని అభిలషిస్తున్నాను. తూర్పు పంజాబ్ ప్రభుత్వం కూడా ఈ విధంగానే అభిలషిస్తున్నది. కల్లోలకారకులను అణచివేయడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిలో ప్రజలందరు మత, వర్గ, వర్ణ విచక్షణ లేకుండా తగినరీతిని సహకరించమని కోరుతున్నాను."

హోషియార్‌పూర్, అమృతసర్, గురుదాస్‌పూర్, జలంధర్, లూధియానా, ఫిరోజ్‌పూర్ జిల్లాలలో సర్ త్రివేది పర్యటించి అచ్చటి కాందిశీకుల శిబిరాలను స్వయంగా సందర్శిస్తాడు.

## "సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని సాధించండి"

### జిన్నాకు యు. పి. గవర్నర్ శ్రీమతి సరోజినీ సందేశం

కరాచి, ఆగస్టు 20—

పాకిస్తాన్ గవర్నర్ జనరల్ కాయిదే ఆజాం జిన్నాకు పాకిస్తాన్ డొమినియన్ అవతరణసందర్భంలో అభినందిస్తూ పాకిస్తాన్ ప్రభుత్వభవనానికి ప్రతిరోజూ వందలాదిగా సందేశాలు ప్రపంచంలోని అన్నిప్రాంతాలనుంచి వస్తున్నవి.

యు. పి. తాత్కాలిక గవర్నర్ శ్రీమతి సరోజినీదేవి ఇలా సందేశం పంపింది:—

"విజ్ఞతాపూర్వకమైన మీ సారథ్యంలో పాకిస్తాన్ డొమినియన్ ఇస్లాంమతసూత్రమైన సర్వమానవసౌభ్రాతృత్వాన్ని, సర్వమానవ స్వాతంత్ర్యాన్ని, సర్వమానవ సమత్వాన్ని సాధించగలదని ఆశిస్తున్నాను."

### రాజాజీ శుభసందేశం

పశ్చిమబెంగాల్ గవర్నర్ సి. రాజగోపాలాచారిగారు క్రిందివిధంగా సందేశం పంపారు. "కలకత్తావీధులలో జరుపబడిన ఈ ఉత్సవాలు నాకు అపారసంతోషం కలిగించింది. పవిత్రసందర్భంలో మీకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు."

లార్డ్ కిల్లర్న్, సర్ చమన్‌లాల్ సెతల్వాడ్, సర్ మానిక్‌జీ దాదాభాయి, దివాన్ చమన్‌లాల్, వియత్నాం రిపబ్లిక్ అధ్యక్షుడు హోచిమిన్, భోపాల్, కూచ్‌బిహార్, బికనీర్, జయపూర్, మైసూర్, గ్వాలియర్ మహారాజులు, త్రిపుర రీజెంట్ మహారాణి జిన్నాకు సందేశం పంపారు.

మైసూరు ప్రధాని సర్ ఎ. రామస్వామి మొదలియార్ జనాబ్ జిన్నాను సగౌరవంగా అభినందించారు. మాజీ పంజాబ్‌ప్రధాని సర్ ఖిజర్ హయత్‌ఖాన్ తివానాకూడా కాయిదే ఆజాంను అభినందించారు.

పాకిస్తాన్ అభినివేశం అభివృద్ధిపొంది, విజయవంతం కావాలని అసెంబ్లీ మాజీ యూరోపియన్ సభ్యులు సందేశాలు పంపారు.

ఉద్వాదాలోని పార్సీ ప్రధాన మతగురువు దస్తూర్ ఫిరోజ్‌గాంనుంచి, అడయార్ దివ్యజ్ఞాన సమాజంనుంచి కూడా శుభసందేశాలు అందాయి.

స్వాల్‌వల్ (మహమ్మదీయ మతగురువు) బూటాన్, ముస్లిం వాణిజ్య సమితి, ప్రపంచంలోని అనధికార సంస్థలు పాకిస్తాన్‌పట్ల శుభాకాంక్షలను పంపాయి.

గవర్నర్ జనరల్ సోదరి మిస్ ఫాతిమా జిన్నాను సుప్రసిద్ధ మహిళలు, మహిళా సంస్థలు అభినందించాయి.

## ఫార్వర్డ్‌బ్లాక్ ప్రధాన కార్యదర్శి విడుదల

పాట్నా, ఆగస్టు 19—

భారత నౌకాదళ విప్లవ దినోత్సవంనాడు, బొంబాయి ప్రభుత్వ నిషేధాజ్ఞను ధిక్కరించినందుకు ఆగస్టు 13 వ తేదీని నాలుగు నెలల కఠినశిక్ష విధించబడిన అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ ప్రధానకార్యదర్శి పండిట్ శీలభద్రయాజీ, స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో బొంబాయి ప్రభుత్వం ప్రకటించిన ఖైదీల విడుదల ఉత్తరువు ననుసరించి, విడుదల చెయ్యబడ్డాడు.

పండిట్ యాజీ బొంబాయినుంచి నేడిక్కడికి వచ్చాడు.

# పంజాబ్‌లో క్రమంగా ప్రశాంతి

## అమృతసర్, జలంధర్‌లకు ఇండియా సైనిక శాఖామంత్రి బలదేవ్‌సింగ్ పయనం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 21—

పంజాబ్ కల్లోల పరిస్థితి కొన్ని ప్రాంతాలలో ఇంకా విషమరూపంలో వున్నప్పటికీ, క్రమంగా కుదుటబడుతున్నదనీ, అదుపులోకి వస్తున్నదనీ తెలుస్తున్నది.

ఇండియా ప్రభుత్వం రక్షణశాఖామంత్రి సర్దార్ బలదేవ్‌సింగ్ జలంధర్, అమృతసర్‌ల పరిశీలనకు వెడుతున్నాడు.

తూర్పు పంజాబ్ గవర్నర్ సర్ చందూలాల్ త్రివేదీ జలంధర్‌లో తన ప్రధాన కార్యాలయం నెలకొల్పాడు.

ఇండియా ప్రభుత్వ మంత్రివర్గం నేడు అత్యవసర సమావేశం జరిపి పంజాబ్ పరిస్థితిని చర్చించింది. మంత్రివర్గ సమావేశం తర్వాత రక్షణసంఘ సమావేశంకూడా జరిగింది.

ఇండియాప్రభుత్వం తూర్పు పంజాబ్ ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రతింపులు జరుపుతూ తూర్పుపంజాబ్‌లోని అరాజకాన్ని, కల్లోలాన్ని అణచివేయడానికి తీసుకొనదగు చర్యలన్నిటినీ ఆచరణలో పెట్టడానికి కాందిశీకులకు సహాయం చేయడానికి సంకల్పించింది.

ఇండియాప్రభుత్వం రక్షణశాఖామంత్రి సర్దార్ బల్‌దేవ్‌సింగ్ బ్రిగేడియర్ తిమ్మయ్యతోపాటు జలంధర్ అమృతసర్‌లకు వెళ్లుతున్నాడు. బ్రిగేడియర్ తిమ్మయ్య పంజాబ్ సరిహద్దు రక్షణదళ సేనాని మేజర్ జనరల్ రీస్‌తోపాటు తాత్కాలికంగా పనిచేస్తాడు.

తూర్పు పంజాబ్‌లో కల్లోలం కారణంగా విచ్ఛిన్నమైన రైల్వేమార్గాన్ని, టెలిఫోన్ సౌకర్యాలను మరల చక్కబరచడంకోసం తూర్పు పంజాబ్ రైల్వేశాఖ జనరల్ మేనేజర్, ఇండియాప్రభుత్వం రహదారిశాఖ కార్యదర్శికూడా తూర్పు పంజాబ్‌కు వెళ్లుతున్నారు. ఢిల్లీ, జలంధర్, అమృతసర్‌ల మధ్య సక్రమ విమాన ప్రయాణ సౌకర్యంకూడా ఏర్పాటు చేయబడింది. వారానికి మూడుసార్లు విమానాలు ప్రయాణం చేస్తాయి. అవసరంవస్తే ఎక్కువసార్లుకూడా ఏర్పాటు చేస్తారు.

కల్లోల ప్రాంతానికి అదనపు సేనలకూడా వచ్చాయి. మాస్టర్ తారాసింగ్, జ్ఞాని కర్తార్‌సింగ్ మొదలైన ప్రధాననాయకులు శాంతి నెలకొల్పడం కోసం గ్రామసీమలలో పర్యటన చేస్తున్నారు.

ఇండియా రణశాఖ 10 వేలమంది కాందిశీకులు తలదాచుకొనదగు పెద్ద గుడారాలను పంపడానికి ఏర్పాట్లు చేస్తున్నది. వైద్యులను, తక్కిన వస్తు సామగ్రిని సరఫరా చేస్తున్నది. అమృత్‌సర్‌లో పెట్రోల్ కొరవడినందున పెట్రోల్ సరఫరాకుకూడా ఏర్పాట్లు జరుగుతున్నవి.

### తూర్పు పంజాబ్ ప్రధాన కార్యాలయం

తూర్పు పంజాబ్ గవర్నర్ సర్ చందూలాల్ త్రివేది జలంధర్‌ను తన ప్రధాన కార్యాలయంగా చేసుకున్నాడు. పరిసర ప్రాంతాలను అప్పుడప్పుడు పరిశీలించాలని చందూలాల్ అభిలషిస్తున్నాడు. తూర్పు పంజాబ్ మంత్రులుకూడా కల్లోల ప్రాంతాలలో పర్యటనచేస్తున్నారు.

లాహోరునుంచి అమృతసర్‌కు, అమృతసర్ నుంచి లాహోరుకు కాందిశీకుల మార్పు జరుగుతున్నది. రెండు నగరాలకు రోజూ దాదాపు 5000 మంది కాందిశీకులు మార్చబడుతున్నారు

### నెహ్రూతో గవర్నర్ టెలిఫోన్ సంభాషణ

సిమ్లా, ఆగస్టు 20—

కల్లోల పరిస్థితి పరిశీలనకోసం సిమ్లాను తిరిగి రానని తూర్పు పంజాబ్ గవర్నర్ సర్ చందూలాల్ త్రివేదీ నేడు తూర్పు పంజాబ్‌కు బయలుదేరుతూ అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా ప్రతినిధితో అన్నాడు. తాను కొంతమంది పరివారంతో మాత్రమే తాత్కాలికంగా తన ప్రధాన కార్యాలయాన్ని జలంధరుకు మార్చుతున్నానని కూడా చందూలాల్ అన్నాడు.

పరిపాలన విధానం సక్రమంగా జరిపి, కాందిశీకుల సమస్యలను సవ్యంగా పరిష్కరించడానికి రైల్వేలు, తక్కిన రహదారి సౌకర్యాలు అత్యవసరం గనుక వాటిని వెంటనే చక్కబరచడం విషయమై డొమినియన్ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూతో టెలిఫోన్‌లో సంభాషించానని, కల్లోల పరిస్థితిని చర్చించడానికి ఒక ప్రధానోద్యోగిని పంపమని నెహ్రూను కోరానని కూడా చందూలాల్ అన్నాడు.

గవర్నర్ హోషియార్‌పూర్, అమృత్‌సర్, గుర్దాస్‌పూర్, జలంధర్, లూధియానా, ఫిరోజ్‌పూర్ జిల్లాలలో పర్యటనచేసి, ఉన్న కాందిశీక శిబిరాలనుకూడా పరిశీలిస్తాడు.

### గజ్నఫరాలీ ప్రశంస

కరాచీ, ఆగస్టు 21—

పాకిస్తాన్ ప్రభుత్వ మంత్రి రాజా గజ్నఫరాలీఖాన్ నేడు పత్రికా రచయితలతో ప్రసంగిస్తూ, కల్లోలపరిస్థితి క్రమంగా శాంతిస్తున్నదనిఅన్నాడు. గజ్నఫరాలీ కల్లోల పరిస్థితిని గురించి లాహోర్‌తో, ఎప్పటికప్పుడు టెలిఫోన్ సంభాషణలు జరుపుతున్నారు. అమృతసర్ పరిస్థితి శాంతించిందనికూడా అన్నాడు.

ఫిరోజ్‌పూర్, జలంధర్, హోషియార్‌పూర్ పరిస్థితి మాత్రం ఆందోళనకరంగా వుందని గజ్నఫరాలీ అన్నాడు.

కల్లోలపరిస్థితి శాంతించేవరకు జలంధర్‌ను గవర్నర్ తన ప్రధాన కార్యాలయంగా చేసుకొనడంగురించి గజ్నఫరాలీ ప్రశంసించాడు.

గజ్నఫరాలీ ఖాన్ ఇంకా ఇలా అన్నాడు:— "జెంకిన్స్‌ను నేను క్షమించలేను. ఆయన పంజాబును మహావినాశకర పరిస్థితిలో మాకు అప్పగించాడు. అతనిని బహిరంగంగా విచారణ జరపాలని నా అభిప్రాయం."

### 'సిమ్లాకు మరలిరాను': సర్ త్రివేది ప్రతిన

#### జలంధర్ కల్లోలాన్ని అణచడానికి దృఢ సంకల్పం

సిమ్లా, ఆగస్టు 20—

జలంధర్‌లో ప్రశాంత పరిస్థితులు యేర్పడేవరకు అక్కడనుంచి సిమ్లాకు తిరిగిరానని తూర్పు పంజాబ్ గవర్నర్ సర్ చందూలాల్ త్రివేది నేడు ఒక ఇంటర్వ్యూలో అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరికి తెలియజేశాడు.

కొద్దిమంది ఉద్యోగులతో జలంధర్‌కు తన శిబిరం మార్చుతున్నట్లుకూడా ఆయన తెలియపరిచాడు.

సర్ త్రివేది జలంధర్‌కు రేపు ఉదయం బయలుదేరి వెడతాడు. సాయంత్రం జలంధర్ చేరుకొన్నాక అక్కడ తూర్పు పంజాబ్ ప్రధాని హోంశాఖామంత్రి, హోంశాఖ కార్యదర్శి, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్, శ్రీ చందాగారలతో ఆయన సమావేశం జరుపుతాడు. జలంధర్‌లో తనను కలుసుకోమని మేజర్‌జనరల్ రీస్‌కు ఆయన కబురు పంపాడు.

సర్ త్రివేది అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరితో ఇలా అన్నాడు:

## ప్రముజ్జిన్నలో చుట్టబడిన మమ్మీలు

ప్రపంచంలోకల్లా అందమైన సున్నితమైన ప్రత్తి నూళ్లు భారతదేశంలో ప్రాచీన దక్కా లోయతో ఉత్పత్తి అయినవి—ఇది 3,000 ల సంవత్సరాల పూర్వం: వీటిలోకొన్ని నమ్మశక్యంగానంత సున్నితమైనవి - శేలికగా ఉండేవి. ఒక పౌను బరువుగల నూలు ఉండలో 258 మైళ్ల పొడుగుగల దారం ఉండేవి. ఎన్నడోకాదు, 200 ల ఏళ్లకు పూర్వమే ఢిల్లీ మొగలాయీ దర్బార్లలో అద్భుతమైన ఈ మాదిరి నూలు పౌను 1 కి. దాదాపు రూ. 500/- లకు అమ్మింది.

నేతకూడా! నేతపనికూడా ప్రాచీన భారత దేశంలో ఎంత ఉన్నత స్థితిలో ఉండేదంటే ఈజిప్టు దేశపు ఫెరోహాలు (రాజులు) తమ మమ్మీల (చని పోయిన పెద్దల శరీరములు భద్రపరచినవి) ను భారతదేశపు మజ్లిసుతో చుట్టిపెట్టేవారు.

1886 వ సంవత్సరమున స్థాపించిన కాలికో మిల్లు లు భారత దేశంలో ఏ ఇతర బట్టల మిల్లులకన్నా కూడా పెద్దవి. ఇవి జాదిదీ మిల్లులలో కలిసి దినమునకు 1,75,000 ల గజాల కన్న ఎక్కువ గుడ్డలు ఉత్పత్తి చేస్తవి. నేడు బట్టల కొరతను ఎదుర్కొనేందుకు దేశంలో జరుగుతున్న యత్నాలన్నిటికీ ఈ మిల్లులు తమ సమస్తావకాశాలనూ వినియోగించి అపూర్వంగా తోడ్పడుతున్నది.

చీరలు - ధోవతులు
మిల్లులు - అద్దకపు గుడ్డలు
పోలెడర గుడ్డలు
అల్లిక బనీనులు - అలంకరణపు గుడ్డలు

# కాలికో మిల్లులు

జాతి అభివృద్ధికై నేత నేస్తున్నవి

SHILPI CA 2. 741



EVERY WORKING HOUR

# LAKSHMI

PAID IN 1946 TO ITS POLICYHOLDERS & BENEFICIARIES

OVER Rs. 1000

LAKSHMI POLICIES

MEAN PROMPT SETTLEMENT OF CLAIMS

LAKSHMI INSURANCE COMPANY LTD.

HEAD OFFICE : LAHORE — BRANCHES ALL OVER INDIA

| మద్రాసు: | కోయంబుత్తూరు: | హైదరాబాదు |
| --- | --- | --- |
| 4/105, ఆర్మీనియన్ | 5/11-బి, ఇంపీరియల్ | [దక్కన్] |
| స్ట్రీట్, జి. ట. | బ్యాంక్ రోడ్డు, | ఆబిద్ రోడ్డు |



దేశ స్వాతంత్ర్యమును పొందిన ఇప్పటినుండి ఐనా—

ఇతర దేశములకు పొయ్యే ధనప్రవాహమును అరికట్టండి — స్వదేశ వస్తువులనే కొనండి — అందువే మన పరిశ్రమలను పోషించినవారౌతారు—

## వర్తకప్పు ఫౌంటెన్ సిరా

ఈ పరిశ్రమ మీ పోషణకు ఎదురుచూస్తూవుంది. స్వదేశాభిమానముతో ఈ సిరాను కొనండి. ఆంధ్రులే మీ ఆంధ్రదేశమందలి ఈ పరిశ్రమను పోషించకుంటే, ఇంక ఇతరు లెవరు పోషిస్తారు? ఈ సిరా విదేశీ సిరాలతో సమానముగానుండి, గడ్డకట్టక, మంచి రంగుతో కలయుసుంది వారాళముగా ప్రవహిస్తుంది. డీలర్లు మీ ఆర్డర్లను మాకు నేరుగా పంపండి.

### నేషనల్ ప్రాడక్ట్సు ఎంపోరియం

గూడూరు - - - నెల్లూరు జిల్లా

ఆనందోత్సాహాల పునఃప్రాప్తి

పండిత డి. గోపాలాచార్యులవారి
అయణా
గర్భాశయ రోగనివారిణి

తాలకాలంగా గర్భాశయరోగములతో పీడింపబడుచు, మూలబడి మూల్గుతున్న ఆమె నేడు ఆరుగ్మతల నుండి విముక్తి నొంది, సంపూర్ణారోగ్యమై, వెనుకటివలెనే విందులు, విలాసములలో పాల్గొంటూ ఉత్సాహపూరిత జీవితమును గడుపుచున్నది.

ఆయుర్వేదాశ్రమము లిమిటెడ్
మదరాసు 17


## లేఖలు

### స్వాతంత్ర్యోత్సవాలలో భోగం మేళాలు

అయ్యా!

తూర్పు గోదావరి జిల్లాలోని కొన్ని గ్రామాలలో భోగం మేళాలతో స్వాతంత్ర్యోత్సవాలు జరుపబడినవి. స్వాతంత్ర్యోత్సవంవంటి పవిత్ర సమయంలో ఏదుపువృత్తి అవలంబించేవారి ప్రదర్శనాలకు అవకాశం యివ్వడం సమంజసమా? స్వతంత్ర భారతంలో సంఘదురాచారం వృద్ధిపొందడానికి యిది నాంది కాదుగదా! భోగంమేళాలు అవమానకరమైన పని అయితే, ఆ అవమానం ఎవరికి? ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘానికా? అఖిలభారత జాతీయ కాంగ్రెస్ సంస్థకా? మహిళా సంఘానికా? ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన ప్రభుత్వ ప్రతినిధులకా?

అమలాపురం, 18-8-1947 — ఇట్లు, వై. వెంకటరావు, (కళావంతుల సంఘం తరపున)

### రేపల్లె తాలూకాలో ఎన్నికలు

రేపల్లె, ఆగస్టు 18— శ్రీ వెనిగళ్ల సుబ్బయ్యగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"రేపల్లె తాలూకాలోని 5 వ నియోజకవర్గంలో శ్రీ ఘంటా కోటయ్యగారు గుంటూరు జిల్లా కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా యిచ్చినందున ఏర్పడ్డ ఖాళీలో ఎన్నికలు జరపడానికి దిగువ కార్యక్రమం నిర్ణయింపబడింది.

నామినేషనులు ఈ నెల 24 వ తేదీ, ఆక్షేపణలు 25 వ తేదీ, స్క్రూటినీ 25 వ తేదీ, నికర జాపితా 26 వ తేదీ, ఎన్నికలు సెప్టెంబరు 2 వ తేదీ ఓట్లులెక్కింపు సెప్టెంబరు 3 వ తేదీని జరుగుతవి. 24 వ తేదీన రేపల్లెతాలూకా కాంగ్రెసుకమిటీవారు రేపల్లెలో ఉదయం 8 గంటలనుంచి సాయంత్రం 5 గంటలవరకు నామినేషనులు స్వీకరిస్తారు."

### పుంగనూరులో 144 వ సెక్షను

మదనపల్లి, ఆగస్టు 20— మదనపల్లికి 15 మైళ్ళదూరంలో ఉన్న పుంగనూరు గ్రామంలో ఊరేగింపులను నిషేధిస్తూ నిన్న సాయంకాలం సబ్ మేజిస్ట్రేటు 144 వ సెక్షను కింద ఉత్తరువు జారీచేశారు.

ముస్లింలు తమ జీప్ పైన ముందు భాగంలో పాకిస్థాన్ పతాకను, వెనుకవైపున ఇండియన్ యూనియన్ పతాకను అమర్చారు. దీనివల్ల ఎట్టి అల్లరులు జరగకుండా ఉండడంకోసం ఈ ఉత్తరువు జారీచెయ్యబడింది.

### గూడూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షపదవి

గూడూరు, ఆగస్టు 18— గూడూరు పట్టణ కాంగ్రెస్ సభ్యులు శ్రీ నెల్లబల్లి సుబ్బారెడ్డిగారి అధ్యక్షతను 17 వ తేదీని సమావేశమై స్థానిక కాంగ్రెస్ అధ్యక్షపదవినుంచి శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డిగారిని తొలగించి ఆయనస్థానే శ్రీ పసుపులేటి సిద్ధయ్యగారిని ఎన్నుకున్నారని గూడూరు పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ వేపకొమ్మ అరుణాచలంగారు ప్రకటన చేస్తున్నారు.

### అఖిలభారత ఇండస్ట్రియల్ ఖాదీ ప్రదర్శనం

#### సెప్టెంబరు 7 వ తేదీని

మద్రాసు, ఆగస్టు 20— నిన్న సాయంత్రం శ్రీ ఎమ్. కె. వి. రెడ్డిగారి అధ్యక్షతను జరిగిన ఎగ్జిబిషన్ కమిటీ సమావేశంలో మద్రాసులో అఖిలభారత ఇండస్ట్రియల్. ఖాదీ ప్రదర్శన ప్రారంభోత్సవం ఇదివరలో ప్రకటించినట్లు ఈ నెల 31 వ తేదీనిగాక సెప్టెంబరునెల 7 వ తేదీని జరపడానికి నిర్ణయింపబడ్డది.

### ప్రభుత్వోద్యోగులచే దేశభక్తి ప్రమాణ స్వీకరణ

రాజంపేట, ఆగస్టు 16— రాజంపేటతాలూకా ప్రభుత్వోద్యోగులందరు దేశంపట్ల, రాజ్యాంగంపట్ల భక్తి విశ్వాసాలు కలిగివుంటామని, నిన్న ప్రమాణంచేశారు. డిప్యూటీ కలెక్టరు ఆఫీసులో ప్రమాణాలు స్వీకరించినట్లు రూఢిగా తెలుస్తున్నది.

### ఆంధ్రదేశానికి మరొక వారపత్రిక

#### గుంటూరులో ప్రారంభోత్సవం

(మన విలేఖరి)

గుంటూరు, ఆగస్టు 15— "ఆంధ్ర రిపబ్లిక్" అనే కొత్త వారపత్రికకు స్వాతంత్ర్య దినోత్సవనాడు ఉదయం 11 గంటలకు దండయ్య పంతులుహాలులో శ్రీ ఆదవి బాపిరాజుగారి అధ్యక్షతను ప్రారంభోత్సవం జరిగింది.

శ్రీ ఆర్. కె. శాస్త్రిగారి వేదప్రవచనంతో సభ ప్రారంభమైంది.

కొత్త పత్రిక సంపాదకులు శ్రీ జంధ్యాల సీతారామశాస్త్రిగారు తమకు ఆచార్య జె. బి. కృపలానీ, ఆచార్య యన్. జి. రంగా, దేశభక్త వెంకటప్పయ్య పంతులు, శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ, శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగార్లు మున్నగు ప్రముఖులు పంపిన ఆశీస్సులు చదివారు.

శ్రీ ఆదివి బాపిరాజుగారు స్వాతంత్ర్య సమరాన్ని ఆంధ్రు లెలా సాగించారో వివరిస్తూ, పత్రిక పేరును అభినందించారు.

సాహితీసమితి సభాపతి శ్రీ తల్లావఝ్ఝుల శివశంకరశాస్త్రిగారు ప్రారంభోత్సవంచేస్తూ, "ఆంధ్ర రిపబ్లిక్" పత్రికా నిర్వాహకవర్గంవారిని అభినందించారు.

### మద్రాసు రాష్ట్రానికి అదనంగా మిల్లు గుడ్డ

#### మద్రాసుప్రభుత్వం చేస్తున్న కృషి

మద్రాసు, ఆగస్టు 21— మద్రాసురాష్ట్రానికి అదనంగా మిల్లు గుడ్డ కోటా లభించడానికి, మద్రాసు రాష్ట్రంలో ఉత్పత్తిఅవుతున్న చేనేత గుడ్డను ఇప్పటికంటె అదనంగా బొంబాయి బెంగాలు, సి. పి. మొదలైన రాష్ట్రాలు ఖరీదుచేయడానికి వీలుగా మద్రాసు ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి కొన్ని ప్రతిపాదనలు పంపించని, వీటిపై ఈసారి ఢిల్లీలో రాష్ట్రీయ మంత్రుల సమావేశంజరిగినప్పుడే నిర్ణయం జరిగేటట్లు చూడవలసిందని కోరిందని తెలుస్తున్నది.

దాదాపు ప్రతినెలా మద్రాసు రాష్ట్రంనుంచి దక్షిణాఫ్రికాకు ఎగుమతి చేయబడుతున్న 25 లక్షలగజాల లుంగీగుడ్డ గత జూన్ మాసం నుంచి నిలిపివేయబడినట్లు కూడా తెలుస్తున్నది.

### రాజాజీస్థానే రాజ్యాంగ పరిషత్తుకు ఎన్నిక

#### బహుశా సెప్టెంబరు 15 పిమ్మట

మద్రాసు, ఆగస్టు 20— రాజ్యాంగ పరిషత్తు సభ్యత్వానికి రాజీనామా చేసిన సి. రాజగోపాలాచారిగారి స్థానే మరొకరిని ఎన్నుకోవడానికి మద్రాస్ అసెంబ్లీ సమావేశం జరపడం గురించి స్పీకర్ శివషణ్ముగంపిళ్ళె గారు యోచిస్తున్నారు.

ఇందుకోసమై ప్రత్యేక సమావేశం జరిపినట్లయితే ప్రభుత్వానికి 20,000 రూపాయల వ్యయం కాగలదు. అందుచేత, అసెంబ్లీ సమావేశం సెప్టెంబరు 15 వ తేదీన జరిగినపిమ్మటనే బహుశా ఈ ఎన్నిక జరగవచ్చు.

### ఆంధ్రప్రాంత హిందీ ప్రచారకుల సభ

గుడివాడ, ఆగస్టు 18— నిన్న ఆంధ్రప్రాంత హిందీ ప్రచార సభ ఆధ్వర్యాన హిందీ ప్రచారకుల సమావేశం శ్రీ వారణాసి గురుమూర్తి దీక్షితులుగారి అధ్యక్షతను జరిగింది

శ్రీ ఎస్. టి. వి. శ్రీనివాసదీక్షితయ్యంగారు (బ్రాహ్మణకోడూరు.) ఎల్లెల వెంకటేశ్వర్లు (గుడివాడ.) వారణాసి గురుమూర్తిదీక్షితులు (బెజవాడ.) భాగవతుల సత్యనారాయణ (గుడివాడ.) మల్లాది వెంకటేశ్వర్లు (గుడివాడ) వి. వి. రత్నం (గుడివాడ.) రాళ్ళబండి దుర్గానాగేశ్వరరావు (బందరు) గార్లు సలహాసంఘానికి సభ్యులుగా యెన్నుకోబడ్డారు.

అవసరమైతే యింకా, సభ్యులను కో ఆప్ చేసుకోడానికి ప్రాంతీయమంత్రికి అధికారమివ్వబడింది.

హైదరాబాద్ హిందీ ప్రచార సభ తరపున వెలువడుతున్న "హిందీ అమృత్" పత్రికకు స్వాగతమిస్తూ, వారు ఆంధ్ర సాహిత్యానికికూడా ప్రాధాన్యమివ్వాలని సూచించారు

### ప్రకాశంగారి జన్మదినోత్సవం

(మన విలేఖరి)

బాపట్ల, ఆగస్టు 18— శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"ఈ నెల 23 వ తేదీ ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరు ప్రకాశం పంతులుగారి 76 వ జన్మదినం. ప్రతి గ్రామంలో ఉచితరీతిని ఆయన జన్మదినోత్సవం జరపాలని, సభల నేర్పాటుచేసి శ్రీ ప్రకాశం పంతులుగారి జీవిత విశేషాలను గురించి ముచ్చటించి, ఆయన ఆయుర్వృద్ధికి ప్రార్థనలు చెయ్యవలసిందని కోరుతున్నాను."

### ధాన్యాదులను దొంగనిల్వ చేయకూడదు

మధుర, ఆగస్టు 18— శ్రీ ఎం. భక్తవత్సలంగారు (పబ్లిక్ వర్క్స్ శాఖామంత్రి) అంబట్టురైవద్ద ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తూ ధాన్యాదులను దొంగనిల్వ చేయడం, బ్లాక్ మార్కెట్ వ్యాపారం సాగించడం సంఘవిద్రోహకరమైన చర్యలన్నారు. ఇట్టి చర్యలను ప్రజలు ఎంతమాత్రం ప్రోత్సహించకూడదని ఆయన విజ్ఞప్తిచేశారు. మంత్రి ఈ సందర్భంలో యింకా ఇలా అన్నారు: "మనకు స్వాతంత్ర్యం లభించింది కాబట్టి మనం గ్రామాల అభ్యున్నతికి ప్రజల జీవనపరిస్థితి అభివృద్ధిపరచడానికి కృషి చేయవలసి వుంటుంది సంఘంలో ఇట్టి మార్పులు తీసుకురావలసిన బాధ్యత ప్రస్తుతం పూర్తిగా భారతీయులపైబడింది.

"భారతప్రజలు ఇందుకు అనుగుణమైన విధానాలను తమ ప్రభుత్వాలద్వారా ఏర్పరచుకోవాలి. ఇందులో ఏదైనా లోపంవస్తే, ఇక మనం విదేశ రాజ్యాలపై నేరంమోపడానికి వీలులేదు.

"నేడు ఆహారసమస్యయే మనకు అతి ప్రధానమైనది. ఉత్పత్తిదారులు తమవద్ద అదనంగావున్న ధాన్యాన్ని, అంతటినీ ప్రజల సౌకర్యం నిమిత్తం ప్రభుత్వానికి అందజేయాలి. ధాన్య సేకరణ చురుకుగా సాగడానికై ప్రభుత్వానికి ప్రజాపీకం తోడ్పడాలి. బయటిప్రాంతాలనుంచి ధాన్యాదులు తెప్పించడానికి ఎట్టి యత్నాలు జరుగుతున్నప్పటికీ, మన రాజధానిలో అదనంగావున్న ధాన్యాదుల సేకరణకు తీవ్రతరంగా కృషిచేయడం చాలా ముఖ్యం. ఈ సందర్భంలో ప్రజలు అధికారులంతు తోడ్పడాలి."

ప్రస్తుత మంత్రివర్గంలో విశ్వాసం ప్రకటించడంకోసం పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెస్ సభ్యుల ప్రత్యేక సమావేశం ఈ నెల 24 వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఏలూరులోని జిల్లా కాంగ్రెసు ఆఫీసులో జరుగుతుంది.

## ఆంధ్రరాష్ట్రవార్తలు

### బెజవాడ

14 వ తేదీ రాత్రి 12 గంటలకు సరిగా సైరను కూతతో, 31 ఫిరంగుల మ్రోతతో స్వాతంత్ర్య విజయోత్సవ కార్యక్రమం ప్రారంభమైంది. రైలు స్టేషన్‌లోవున్న ఎంజనులన్నీ శ్రావ్యంగా ఒక్కసారిగా కూతపెట్టాయి. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు, పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు, హైదరాబాద్ ఆంధ్ర సంస్థాన కాంగ్రెసు. సిటీటౌను కాంగ్రెసు కార్యాలయాలపై జాతీయ పతాకాలు ప్రతిష్ఠింపబడ్డవి, రోడ్లు, చౌకలు, గృహాలు అన్నీ జాతీయ పతాకాలతో అలంకరించబడ్డాయి. రైల్వే స్టేషను, కనకదుర్గకొండ, ప్రతి దేవాలయం విద్యుద్దీపాలతో అలంకరింపబడినవి. సుమారు 300 చౌకులలో జాతీయ పతాకలు ప్రతిష్ఠింపబడినవి. హరికథలు, బుర్రకథలు పట్టణం అంతటా ఏర్పాటు చేశారు. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టబడినవి. జ్యూయలర్సు అండ్ బులియన్ మర్చంట్సువారు పేదలకు అన్నదానం చేశారు.

### కైకలూరు

12 వ తేదీ ఆచార్యరంగాగారు యిచ్చటికి వచ్చారు. ఆయనకు తాలూకా కాంగ్రెస్ సంఘంవారు, గ్రామస్థులు స్వాగత మిచ్చారు. ఆయనతో శ్రీ మాగంటి అంకినీడుగారు, తదితర కాంగ్రెస్ ప్రచారకులు వచ్చారు. గోవవరంలో వారికి విందు ఏర్పాటుచెయ్యబడింది. సాయంత్రం 4 గంటలకు బహిరంగసభలో కాంగ్రెస్ భావి కార్యక్రమాన్ని ఆచార్య రంగాగారు వివరించారు.

### నూజివీడు

హైదరాబాద్ సంస్థానం కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కొమరగిరి నారాయణరావుగారు యిటీవల యిక్కడికివచ్చి, పట్టణకాంగ్రెసు సంఘ ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో నైజాం సంస్థానంవారు చేస్తున్న దురాగతాలను గురించి ప్రసంగించారు.

### గుంటూరు

12 వ తేదీని గుంటూరు పట్టణ విద్యార్థి సంఘ సర్వసభ్య సమావేశం పురమందిరంలో జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ యన్. ఆర్. దాసరిగారు విద్యార్థి ఫెడరేషన్ ఐక్య విద్యార్థి ఉద్యమాన్నిగురించి ప్రసంగించారు. తరువాత 10 వ గుంటూరుజిల్లా మహాసభ (విద్యార్థి ఫెడరేషన్) ఆగస్టు 30,31 లలో జరుపడానికి ఆహ్వాన సంఘం ఎన్నుకోబడింది.

### పెందుర్తి

పెందుర్తి దెవలప్‌మెంటు, ఫిర్కా ప్రధాన కేంద్రం పెందుర్తి గ్రామంలో శ్రీ అప్పలనాయుడు సోదరులచే నిర్మించబడ్డ "ఆశీర్వ కేసరి భవనం" స్వాతంత్ర్యోత్సవం రోజున కాంగ్రెసుకు ఉచితంగా ఇవ్వబడింది ఈ నెల, 15 తేదీ ఉదయం 10-30 గంటలకు పతాకపూజ, పతాకవందనం జరిగినపిదప దక్షిణ విశాఖజిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ జి. వి. అప్పారావుగారు సదరు భవనం తెరచారు. చిన్న పెద్దలందరికి ప్రసాదాలు పంచిపెట్టబడ్డవి జిల్లా సంఘాధ్యక్షులు. ఫిర్కా దెవలప్‌మెంటు ఆఫీసరు ఉపన్యసించరు.

### బాపట్ల

ఒంగోలు తాలూకా గోసుగుంట్ల గ్రామంలో దొంగసారాయి తయారు చెయ్యబడుతున్నదనే సమాచారంపై అసిస్టెంటు ఎక్సైజు ఇన్‌స్పెక్టరు శ్రీ వి. అచ్యుత రామయ్యగారు, సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ నరసింహం, గురుస్వామి గార్లు ఆ గ్రామంపై దాడిచేసి 650 గాలన్ల "వాష్", 30 గాలన్ల దొంగసారాయి పట్టుకున్నారని, 20 మందిని అరెస్టు చేశారని తెలుస్తున్నది.

### పొన్నూరు

పొన్నూరు డిప్యూటీ తహశీల్‌దారు చీరాల కామేశ్వరరావుగారు యిచ్చట ఒక హరిజనుడు ముండూరు కోటయ్యవద్ద మరణ వాఙ్మూలం పుచ్చుకున్నారు. 15 వ తేదీన పగలు దారిని వెళుతుండగా ఏడుగురు మనుష్యులు తనను చావు దెబ్బలుకొట్టినట్లు ఆతడు స్టేటుమెంటులో చెప్పారు. అతనిని ఇక్కడి ఆసుపత్రిలో చేర్చారు.

### సర్వసిద్ది

సర్వసిద్ధిలో భారత స్వాతంత్ర్యదినోత్సవం బ్రహ్మాండంగా జరిగింది. ప్రభాత్‌ఫేరీ అయిన తర్వాత, ప్రముఖ నాయకుల చిత్రపటాలు రెండెడ్ల బండిపై ఊరేగింపబడినవి. బాలబాలికలకు మిఠాయి పంచిపెట్టబడింది. శ్రీ రుద్రావఝ్ఝుల సోమశేఖరంగారి అధ్యక్షతను పెద్దసభ జరిగింది.

### నిడుబ్రోలు

పొన్నూరు నిడుబ్రోలులలోని కొంతమంది వర్తకులు యిచ్చట శ్రీ నాగార్జున ముద్రాలయం నెలకొల్పి ప్రారంభోత్సవం చేశారు. మద్రాసు చేనేత కాంగ్రెస్‌వారి ఆధ్వర్యాన "చేనేత" అనే తెలుగు వారపత్రికను నడపడానికి పూనుకున్నారు. పనులన్నీ పూర్తికావచ్చినవని తెలుస్తున్నది.

### పిఠాపురం

15 వ తేదీని స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో పిఠాపురగ్రామం జాతీయపతాకాలతో, తోరణాలతో అలంకరింపబడింది, తెల్లవారుజామున ప్రభాత్‌ఫేరీ జరిగింది. తరువాత నూట అయిదు అడుగుల పొడవుగల స్తంభంపై త్రివర్ణ పతాక ప్రతిష్ఠింపబడింది. పెద్ద ఊరేగింపులు జరిగినవి శ్రీ చిల్లరిగె భీమసేనరావుగారు, శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రిగారు, తదితర ప్రముఖులు ప్రసంగాలు చేశారు. జాతీయ వ్యాయామ పోటీలలో గెలిచిన 45 మంది యువకులకు బహుమానాలివ్వబడినవి.

### ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం స్థానిక కాంగ్రెస్ పంచాయతీబోర్డు, హైస్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, హరిజన సేవక సంఘాలు 15 వ తేదీని స్వాతంత్ర్యోత్సవం మహావైభవంగా జరిపారు. పేదలకు అన్నదానం జరిగింది. మేళతాళాలతో ఊరేగింపులు జరిగినవి. బాణసంచా కాల్చబడింది. జాతీయపతాకలు ప్రతిష్ఠింపబడినవి.

### సొన్నాపురం

14 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు సొన్నాపురంలో అగ్నిప్రమాదం సంభవించి 400 పూరిండ్లు కాలిపోయినవి. గృహనష్టం జరిగినవారందకు [illegible]

### ఆత్మకూరు

ఆత్మకూరులో ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్యోత్సవం అతి వైభవంగా జరిగింది. 14 వ తేదీ తెల్లవారుజామున వివిధ వాయిద్యాలతో ప్రభాత ఫేరీలు జరిగినవి. ప్రభుత్వోద్యోగులు, ప్రజలు కలిసి వినాదాలు చేస్తూ జాతీయ పతాక ప్రతిష్ఠాపన జరిపారు. మధ్యాహ్నం 5,000 ప్రజలు అత్యుత్సాహంతో ఊరేగింపు చేశారు. బీదలకు అన్నదానం చెయ్యబడింది. సాయంత్రం సత్రంవద్ద బహిరంగసభ జరిగింది.

### సామర్లకోట

15 వ తేదీని స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో ప్రభుత్వభవనాలపైన, పంచాయితీ కార్యాలయంపైన సొంతఇండ్లపైన జాతీయపతాకలు ప్రతిష్ఠింపబడినవి. హిందువులు, ముస్లిములు కలిసి జాతీయ గీతాలుపాడుతూ, నినాదాలుచేస్తూ ఊరేగింపులు చేశారు.

### తిరుపతి

తిరుపతి పట్టణం గాంధి వీధిలోఉన్న శ్రీ అప్పారావుగారి బట్టల దుకాణంలో 17-వ తేదీ రాత్రి దొంగలుపడి రు. 2,000/— విలువగల బట్టలు యెత్తుకొని పోయినారు. పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

### దూదేకుల సంఘం ఉద్ధరణ

#### ప్రభుత్వానికి విజ్ఞప్తి

మానసేట, ఆగస్టు 18— ఇటీవల దూదేకుల (నూర్‌బాష్) సంఘంవారు ప్రధానివద్దకు, విద్యాశాఖ డైరెక్టర్‌వద్దకు, ముస్లిమ్ లీగ్ అసెంబ్లీ పార్టీ నాయకుడు జనాబ్ మహమ్మద్ ఇస్మాయిల్ సాహెబ్ వద్దకు రాయబారం వెళ్లారు. వారు ప్రధానికి తమ కష్టాలనుగురించి నివేదించిన మెమొరాండంలోని ముఖ్యవిషయా లివి:

"దూదేకులు (నూర్‌బాష్ సంఘంవారు) మద్రాసు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోను ఉన్నారు 1881 వ సంవత్సరం జనాభా లెక్కలనుబట్టి వారి సంఖ్య 5,00,000 అని. వారు తెలుగు దేశంలోను, రాయలసీమ జిల్లాలలోను విశేషంగా ఉన్నారని తెలియగలదు. ఈ సంఘంవారు దూది ఏకే వృత్తి నవలంబించడంచేత వీరికి "దూదేకులు" అనే పేరు వచ్చింది. వీరందరు "ఇస్లాం" మతస్థులే అయినప్పటికీ "ఇస్లాం" మత స్వీకారం చెయ్యకముందు వీరు అవలంబించిన ఆచార వ్యవహారాలను యింకా పూర్తిగా వదలిపెట్టలేదు. ఈ సంగతి "కాస్ట్స్ అండ్ ట్రైబ్స్ ఆఫ్ సదరన్ ఇండియా" అనే పుస్తకంలో రచింపబడ్డ విషయాలనుబట్టి తెలియగలదు.

"ఈ సంఘం హిందువులకు, ముస్లిములకుకూడా అభిమాన విషయమైన సంగతి సువిదితమే. అందుచేత వీరి విద్య, ఆర్థికస్థితిగతులు యిదివరకుకంటె కూడా హీనంగా ఉన్నవి. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంవారు నిమ్నజాతుల స్థితిని బాగుచేస్తామని అనేకసార్లు వాగ్దానంచేశారు కనుక, ఈ సంఘంవారి స్థితిగతులను, వారి అవసరాలను తెలియజెయ్యడానికై మీ వద్దకు వచ్చాము. నూర్‌బాష్ సంఘంవారు నిమ్నజాతులలో చేర్చబడి, ఈ సంఘానికి చెందిన స్కూల్ పిల్లలకు జీతంవిషయంలో స్వల్పసహాయం చెయ్యబడుతున్నప్పటికీ, ఈ సంఘంవారు ఆర్థికంగా చాలా దుస్థితిలో ఉండడంచేత ప్రభుత్వంవారు చేసే ఈ స్వల్ప సహాయాన్ని ఉపయోగించుకోలేకపోయినారు.

"సెకండరీ తరగతులవారికంటె కూడా ఈ నూర్‌బాష్ సంఘంవారు అన్నివిధాలా బాగా వెనుకబడి వున్నమాట ముమ్మాటికీ నిజం. కనుక, విద్యావిషయంలో వీరికి సెకండరీతరగతివారితో సమాన సౌకర్యాలు కల్పించడం అత్యవసరం. స్కూల్ ఫైనల్‌వరకు కూడా చదువుకున్నవారు ఈ సంఘంలో లేనేలేరని చెప్పవచ్చు.

"ఉద్యోగాల విషయమై ఈ సంఘానికి చెందినవారిని ముస్లింలలో ప్రత్యేకతరగతిగా నిర్ణయించి సెకండరీ తరగతివారితోగాని, యాదవులతోగాని సమానమైన సౌకర్యాలు కల్పించాలి. బ్రాహ్మణేతర హిందువులలో వెనుకబడ్డ తరగతులవారికి ప్రత్యేకప్రాతినిధ్యంఏర్పాటుచేయబడ్డది. దూదేకులసంఘం "ఇస్లాం" మతస్థులలో వెనుకబడ్డ తరగతి, కాబట్టి వీరిని ముస్లింలలో ఒక తరగతిగా భావించి, ఉద్యోగాలలో ప్రత్యేక ప్రాతినిధ్యం యివ్వవలసిందని కోరుతున్నాము.

"స్థానికసంస్థలు, శాసనసభల ఎన్నికల సందర్భంలో మేము ముస్లింలుగా పరిగణింపబడుతున్నాము. మేము ముస్లిం అభ్యర్థులకే వోటు చేస్తున్నాము. కాని, యింతవరకు వారెవ్వరూ మా సంఘాన్ని ఉద్ధరించడానికి ఎట్టి కృషి చెయ్యలేదు.

"6 వ మద్రాస్ రాష్ట్ర నూర్‌బాష్ సంఘ వార్షిక సమావేశం గత జనవరి 11 వ తేదీని జరిగింది. ఆ మహాసభలో ఆమోదింపబడ్డ తీర్మానాలు కడప జిల్లా కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడిద్వారా జనవరి 12 వ తేదీని మీకు పంపబడ్డవి. ప్రత్యేక ప్రాతినిధ్యాన్నిగురించి, హక్కులనుగురించి మా మొర ఆలకింపబడుతుందని ఆశిస్తున్నాము.

### బళ్లారి వాణిజ్యమండలి సర్వసభ్య సమావేశం

#### అధ్యక్షుని తొలగింపు

(మన విలేఖరి)

బళ్లారి, ఆగస్టు 19— బళ్లారి వాణిజ్యమండలి సర్వసభ్య సమావేశం నిన్నజరిగింది. ఈ సంస్థ స్థాపింపబడినప్పటినుంచి దీనికి అధ్యక్షుడుగావున్న శ్రీ జి. తిమ్మప్పగారు, తన అనుచరులతో సభనుంచి వెడలిపోయినతర్వాత, శ్రీ డి. హెచ్. వెంకోబరావుగారు తాత్కాలికాధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. కొత్తగా 15 మంది కార్యనిర్వహకసభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.


ది ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు: "ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్స్" నార్త్ బీచ్ రోడ్డు, మద్రాసు.

స్థానిక ఆఫీసులు

(ఎస్ప్లనేడ్, ఎగ్మోర్, ట్రిప్లికేన్, మౌంట్ రోడ్, మైలాపూర్, త్యాగరాయనగర్, పరశువాకం.)

(మదరాసురాష్ట్రంలోని ముఖ్యమైన పట్టణములన్నిటిలోను, బొంబాయిలోను బ్రాంచిలు, సబ్ ఆఫీసులు వున్నవి.)

విదేశాలలో బ్రాంచిలు.

కులాలంపూర్, పెనాంగ్, సింగపూర్

జారీచెయ్యబడి వసూలు
చెయ్యబడిన మూలధన రు. 72,00,000
కోరిన మూలధనం రు. 53,00,000
రిజర్వు నిధి రు. 62,00,000

(మేము అన్నిరకాల బ్యాంకింగ్ వ్యాపారం చేస్తాం. వివరాలకు ఏ బ్యాంక్ ఆఫీసుకైనా వ్రాయవచ్చును.)

ఎన్. గోపాల అయ్యర్, సెక్రటరి.



భారతప్రశస్తి




స్త్రీల ఆరోగ్య భాగ్యానికి
లోధ్ర
కేసరికుటీరం లిమిటెడ్, మద్రాస్
EASTERNS.384

ఒరిస్సా, నైజామ్స్, ఆంధ్ర జిల్లాలు, తమిళనాడులకు ఏజంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు,
బర్హంపురం - సికింద్రాబాద్ - బెజవాడ - మధుర



"Break Pills" దిగంబర మునిపుంగవులచే కనిపెట్టబడినది. రస ఏషాదులు చేర్చక, కస్తూరి, బంగారు, హిమాలయపర్వత వనమూలికలతో మునలితనము లోకములో లేకుండ చేయుటకు వీర్యపటుత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు సీసా రు. 5/- డాక్టర్ ఎ. కనకరాజు, చికాకోల్.

"గమ్ డిప్ట్ టయర్లలో కార్డ్సు ఎప్పుడూ రబ్బరు రసాయనంతో పురెక్కివుంటవి కనక అవి మిక్కిలి గట్టిదనంతో పెక్కుమైళ్ల ప్రయాణానికి నాకు అదనపు ఖర్చులేకుండానే ఉపయోగిస్తాయి."

Firestone

నేడు ఉత్తమమైనది: రేపు అత్యుత్తమం కాగలదు



ఆంధ్రా రహాట్

60 అడుగుల లోతువరకు బావులలోనుంచి నీరు తోడును

బలిష్ఠమైన పనిముట్లు ★ హెచ్చు మన్నిక



చక్కని పనితనము ★ ఖర్చులేని నడక ★ సరసమైన ధర

నారింజ, పసుపు, పొగాకు తోటలకు యెంతలోతు బావులనుంచి అయినను నీరు తోడవచ్చును. రెండెడ్లుగాని, రెండు దున్నపోతులతో నైనను మూడుమోటల నీరు కడుసులభముగా తోడవచ్చును. సామానులు యావత్తు బలిష్ఠమైన స్టీలు యాంగ్లెర్సుతోను, షాఫ్టింగులతోను తయారు అయినవి.

వివరములకు వ్రాయుడు:
డైమండ్ మెషినరీ మాన్యుఫ్యాక్చరింగ్ వర్క్సు
పట్టాదారులు:
ఆంధ్రా యిండస్ట్రియల్ సిండికేట్
ఇంజనీర్లు - - - బెజవాడ



SUNSHINE Glaxo

సన్‌షైన్ గ్లాక్సో పిల్లలకు పుష్టి నొసగుతుంది

ఇండియాలో డిస్ట్రిబ్యూటర్లు: హెచ్. జె. ఫాస్టర్ అండ్ కో., లిమిటెడ్
బొంబాయి — కలకత్తా — మద్రాసు — లాహోరు

శిశుపోషణ విషయమై అమూల్యమైన సలహాలిచ్చే పుస్తకం 4 అణాల తపాలా బిళ్ళలు పంపి లభిస్తుంది. ఈక్రింది విలాసానికి మీ పేరును, విలాసాన్ని స్పష్టంగా ఇంగ్లీషులో విడివిడి అక్షరాలతో వ్రాసిపంపండి. హెచ్. జె. ఫాస్టర్ అండ్ కో., లిమిటెడ్, పి. ఓ. నెం. 202, బొంబాయి.


Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press, 160, Wallajah Road, Mount Road, Madras.

ఆదివారం

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 4475.

సంపుటి 9 సంచిక 34

8 పేజీలు వెల :: రెండణాలు

మద్రాసు ఆదివారం

24-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

806364

## భారతీయ సాంప్రదాయం

కలకత్తా, ఆగస్టు 22—

కలకత్తాలోని సెక్రటేరియట్ చరిత్రలో ప్రథమంగా నేడు ప్రభుత్వోద్యోగులు కొందరు భారతీయ సాంప్రదాయాన్ని అనుసరించి తివాచీపై కూర్చుని ఆఫీసు పనిచేయడం సంభవించింది. ఆస్తిపాస్తుల పంపకంలో కుర్చీలు, మేజాబల్లలు ఢాకాకు కొన్ని వెళ్ళి, వాటి కొరత ఏర్పడినందువల్ల ఈ పద్ధతి అనుసరించబడింది.

ఢాకాలో ఫర్నిచర్ కొరతవల్ల పెద్ద పెద్ద ఆఫీసర్లుకూడా నేలపై పడుకోవలసి వస్తున్నదట.

## "క్విట్ ఇండియా"

### బొంబాయినుంచి 200 మంది బ్రిటిష్ ఉద్యోగుల నిర్గమనం

బొంబాయి, ఆగస్టు 22—

భారత ప్రభుత్వంలో ఇదివరకు పనిచేసిన 200 మంది బ్రిటిష్ ఉద్యోగులు నిన్న "స్ట్రాత్ మోర్" నౌకలో బొంబాయినుంచి ఇంగ్లాండుకు బయలుదేరి వెళ్లారు.

వీరిలో ముగ్గురు మాజీ గవర్నర్లు, 62 మంది ఐ. సి. యస్. ఉద్యోగులు, భారత సంస్థానాలలో పనిచేసినవారు కొందరు వున్నారు.

# హైదరాబాద్ సంస్థాన ప్రధాని ఛతారీ నవాబ్ రాజీనామా

## రాజ్యాంగ వ్యవహారశాఖామంత్రి, రాజ్యాంగ సలహాదారు సర్ వాల్టర్ మాంక్టన్‌లుకూడా రాజీనామా చేశారట

హైదరాబాద్ ఆగస్టు 12—

హైదరాబాద్ సంస్థాన ప్రధానమంత్రి ఛతారీ నవాబ్ తన పదవికి రాజీనామానిచ్చాడని విశ్వసనీయంగా తెలుస్తున్నది. అయితే ఈ వార్త ఇంకా అధికారరీత్యా ధ్రువపడలేదు.

సంస్థానం రాజ్యాంగ సలహాదారు సర్ వాల్టర్ మాంక్టన్, రాజ్యాంగ వ్యవహార శాఖామంత్రి నవాబ్ ఆలీ యావర్ జంగ్ బహదూర్‌లుకూడా తమ పదవులకు రాజీనామానిచ్చినట్లు తెలియవస్తున్నది.

హైదరాబాదు సంస్థానరాయబారాల సంఘంలో నవాబ్ ఆలీ యావర్ జంగ్ బహదూర్ ఒక సభ్యుడు. ఇటీవల ఢిల్లీలో వైస్రాయి, ఇండియా ప్రభుత్వాలకూ నిజాంసంస్థానానికీ మధ్య జరిగిన రాజ్యాంగ సంభాషణలలో ఈయన పాల్గొన్నాడు. మిత్రరాజ్యసమితి సభలో పాల్గొన్న భారత సంస్థాన ప్రతినిధివర్గంలో కూడా నవాబ్ ఆలీ యావర్ జంగ్ బహదూర్ కూడా ఒక సభ్యుడు.

### బ్రిటిష్ ప్రధానికి స్టేట్ కాంగ్రెస్ నాయకుని తంతి

హైదరాబాద్, ఆగస్టు 21—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నాయకులలో ఒకరైన శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీకి, లార్డ్ లిస్టోవెల్, లార్డ్ పెథిక్‌లారెన్స్‌లకు, మరి కొందరు బ్రిటిష్ ప్రముఖులకు ఈ విధంగా ఒక తంతి నిచ్చారు:

"ఇండియన్ యూనియన్‌లో చేరకుండా సర్వ స్వతంత్రంగా వుండడానికే నిజాం నిశ్చయించుకొనడానికి సంస్థాన ప్రజలలో అనేకులు ప్రతికూలురు. సంస్థాన ప్రజలలో నూటికి 88 వంతున వున్న ముస్లిమేతర ప్రజలు, పెక్కుమంది ముస్లిములు కూడా నిజాం సంస్థానం ఇండియా, పాకిస్థాన్ అధినివేశాలలో దేనిలోనో ఒకదానిలో—నైసర్గికంగా సంస్థానానికి అనువైన పరిస్థితుల దృష్ట్యా చేరవలెనని అభిలషిస్తున్నారు."

### ఇండియన్ యూనియన్ పతాకకు అవమానం

అఖిల హైదరాబాద్ కాంగ్రెసు కమిటీ సభ్యులు శ్రీ హరిశ్చంద్ర హెడా, శ్రీమతి జ్ఞానకుమారి హెడాగారలు పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, ఆర్. కె. సిధ్వా, పండిట్ బాలకృష్ణశర్మ, రాజ్యాంగ పరిషత్తులోని ఇతర సభ్యులకు ఒకలేఖ వ్రాస్తూ ఇండియన్ యూనియన్ పతాక అవమానింపబడలేదని నిజాం ప్రభుత్వం చేసిన ప్రకటనను ఖండించారు.

సూర్యాపేటలో ప్రభుత్వానికి చెందిన ఒక అరబ్ ఉద్యోగి మునసబు తహసిల్‌దార్, మరి కొందరి సమక్షంలో కాంగ్రెస్ కార్యాలయంపై ఎగురుతున్న ఇండియన్ యూనియన్ పతాకంలోని చక్రానికి తుపాకి గురిపెట్టాడని, ఆతర్వాత పోలీసులువచ్చి పతాకాలను తొలగించి వేశారని వీరు తెలియజేశారు.

### ఎం. రామచంద్రరావుగారి వివరణ

బెజవాడ, ఆగస్టు 22—

హైదరాబాద్ స్టేట్‌కాంగ్రెస్ కార్యాచరణ సంఘసభ్యుడు శ్రీ మాడపాటి రామచంద్రరావుగారు పండిట్ నెహ్రూకు, సర్దార్ పటేల్, డాక్టర్ పట్టాభి సీతారామయ్యగార్లకు నిజాం సంస్థానంలో ఎక్కడెక్కడ ఇండియన్ యూనియన్ పతాకం అవమానించబడినదో వివరిస్తూ ఒక తంతివార్తను అందజేశారు.

ఇండియాప్రభుత్వానికి చెందిన కార్యాలయాల

(మిగతా 2 వ పేజీలో)

## స్టర్లింగ్ నిల్వల ఒడంబడిక

### బ్రిటన్ త్రోసిపుచ్చలేదని, పరిస్థితి ఆందోళనకరమైనదికాదని ఇండియా ఆర్థికమంత్రి శ్రీ ఆర్. కె. షణ్ముఖంచెట్టిగారి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 22—

బ్రిటిష్ ప్రభుత్వం స్టర్లింగ్-డాలర్ మారకపు విధానాన్ని రద్దుచెయ్యడంవల్ల బ్రిటన్ భారతదేశంతో చేసుకొన్న స్టర్లింగ్ నిల్వలకు సంబంధించిన తాత్కాలికపు ఒడంబడికకు ఏ విధమైన భంగం కలగడంగాని, అది రద్దు కావడంగాని జరగలేదని ఆర్థికమంత్రి శ్రీ ఆర్ కె. షణ్ముఖంచెట్టి నేటి మధ్యాహ్నం తాను పత్రికా విలేఖరులతో జరిపిన గోష్ఠిలో ప్రకటించాడు.

స్టర్లింగ్- డాలర్ మారకపు విధానం తాత్కాలికంగా మాత్రమే నిలుపు చెయ్యబడిందిగాని అది పూర్తిగా రద్దుచెయ్యబడలేదని, పరిస్థితులు అనుకూలించగానే ఈ విధానాన్ని తిరిగి యథాప్రకారం అమలుపరచగలమని బ్రిటిష్ ప్రభుత్వం హామీయిచ్చిందనికూడా ఆయన విశదంచేశాడు.

శ్రీ షణ్ముఖంచెట్టి ఇంకా ఇలా అన్నాడు: బ్రిటిష్ కోశాంగ శాఖ ప్రకటనను మొదటి పూటంగా పరిశీలించినచో పరిస్థితి క్లిష్టంగానే తోచవచ్చును కాని, భారతదేశానికి ఆర్థిక క్లిష్టపరిస్థితి ఏమీ లేదు. ఇంతేకాక, ఇటీవల మనం చేసుకొన్న తాత్కాలికపు ఒడంబడిక యొక్క ఒకటవ అధ్యాయంలోని మొత్తాల గురించి వివరించే క్లాజు యథాతథంగా అమలు జరపబడుతుందని కూడా బ్రిటిష్ ప్రభుత్వం మనకు హామీ యిచ్చింది.

"బ్రిటిష్ ప్రభుత్వం స్టర్లింగ్ ప్రాంతాలలోని ఆ దేశాలను కోరినట్లుగానే మనలనుకూడా ఇప్పటినుంచివరకు డాలర్ కొరతలు యేర్పడకుండా చూడవలసిందని కోరింది. భారతదేశానికి స్టర్లింగ్ నిల్వలు ఇతరదేశాలకంటె అత్యధికంగా గనక అది స్టర్లింగ్ ప్రమాణాన్ని భంగపరచడానికి కృషిచెయ్యడం సహజం.

ప్రస్తుత క్లిష్ట పరిస్థితిని తట్టుకోవాలంటే భారత తన ఉత్పత్తులను అధికంచెయ్యడంతో బాటు వాటిని ఇతరదేశాలకు విశేషంగా ఎగుమతిచెయ్యడానికికూడా సరిపోయేటంతగా వృద్ధి చెయ్యవలసివున్నది. అంతేకాదు. తన ఆర్థిక వ్యవస్థకు అత్యంత ముఖ్యములని తోచిన సరకును మాత్రమే భారతదేశం ఇతర దేశాలనుంచి దిగుమతి చేసుకోవాలి. ఈ విషయంలో మన పరిస్థితి, బ్రిటన్ పరిస్థితి ఒక్కవిధంగానే వున్నవి.

### దిగుమతుల పరిస్థితి పరిశీలన

"ఈపరిస్థితిని తట్టుకొనే నిమిత్తం భారత ప్రభుత్వం కనీసం పదిహేనురోజులకొకసారి అయినా తన దిగుమతుల పరిస్థితిని తనిఖీ చెయ్యదల్చుకున్నది. ఈ తనిఖీ సమయంలో అవసరాన్ని బట్టి కొన్ని కంట్రోల్స్‌ను సడలించడంగాని, కట్టుదిట్టంగా అమలుజరపడంగాని జరుగుతుంది. దిగుమతులు అవసరమా, అనవసరమా అనేవిషయం ప్రభుత్వంచే నిర్ణయించబడుతుంది. మన ఆర్థికవ్యవస్థకు ఎట్టి వస్తువులు అవసరమో నిర్ణయించే అధికారం బ్రిటన్‌కు ఎంతమాత్రం ఇవ్వబడదు.

"స్టర్లింగ్ ప్రాంతాలనుంచి వేరుపడిపోవడమే మన ఆర్థిక వ్యవస్థకు లాభదాయకమని తోచిన మరుక్షణంలో ఆ విధంగా ఆచరించడానికి మనం ఎంతమాత్రం వెనుదియ్యము. ఒకరి మెప్పుకొరకు మనం అనవసరంగా స్టర్లింగ్ ప్రాంతాలలోనే ముడిపెట్టుకొని కూర్చోడానికి అంగీకరించదల్చుకోలేదు.

### పాకిస్థాన్‌తో ఒడంబడిక

"పాకిస్థాన్ దిగుమతులను పరిశీలించి వాటికొక పరిమితిని యేర్పరుస్తూ, మన మిత్ర డొమినియన్‌తో ఒక ఒడంబడిక చేసుకోవలసి వచ్చింది. దిగుమతుల లైసెన్సులను జారీచెయ్యు పాకిస్థాన్‌కు సంపూర్ణమైన స్వేచ్ఛవున్నది. లైసెన్సుల ననుసరించి రిజర్వ్ బ్యాంక్ దానికి డాలర్లను పంపనే మంజూరుచేస్తుంది. ఈ విషయంలో పాకిస్థాన్‌తో కొంచెం అంగీకారం కుదిరిందికూడా."

ప్రశ్న:—ఆ అంగీకారం ఏమిటి?

సమాధానం:—దానిని ఇప్పుడు వివరించడం అపోహలకు దారితియ్యవచ్చు.

తాత్కాలికపు ఒడంబడికలో తమ స్టర్లింగ్ నిల్వలలో 6 కోట్ల 50 లక్షల పౌనులు మాత్రమే ఖర్చుల చెయ్యబడడానికి భారతీయ ప్రతినిధివర్గం అంగీకరించడానికిగల కారణాలను వివరిస్తూ ఆర్థికమంత్రి ఇలా అన్నాడు:

"ఈ ఆయిదు మాసాలలోను (1947 జనవరి నుంచి జూన్ మాసాంతంవరకు) మన దేశానికి కేంత కొరత ఏర్పడుతుందో చక్కగా ఆలోచించిన పిమ్మటనే మన ప్రతినిధివర్గంవారు ఈ మొత్తానికి అంగీకరించారు. మనం మిక్కిలి పొదుపుగా ఖర్చుచెయ్యవలసిన అవసరాన్ని గుర్తించి తప్పనిసరి అయిన మొత్తాను మాత్రమే విడుదల చెయ్యాలని కోరారు. మనకు అత్యంత అవసరమైన ఆహార ధాన్యాల దిగుమతులు దీనిలో ఇమడ్చబడ్డాయి.

"మనకు అసలే తక్కువగా వున్న డాలర్లను, ఇతరదేశ నాణాలను మిక్కిలి పొదుపుగా ఖర్చుపెట్టుకోవలసివున్న మాట నిజమే అయితే, హఠాత్తుగా ఇట్టి కొత్త క్లిష్టపరిస్థితి సంభవించినప్పటికీ దీనివల్ల మన ఆహారపదార్థాల దిగుమతుల కేమీ భంగం కలగబోదు."

ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ నరహరిరావుగారు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ "అమెరికా నుంచి మనకువచ్చే దిగుమతులు మొత్తం బొత్తిగా తగ్గిపోతుందనుకోనని" తెలియజేశారు. ఈ పత్రికా విలేఖరుల గోష్ఠికి రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శ్రీ చింతామణి దేశ్‌ముఖ్ కూడా హాజరయాడు.

### స్టర్లింగ్ నిల్వల పుట్టుపూర్వోత్తరాలు

ఆర్థికమంత్రి శ్రీ షణ్ముఖంచెట్టి ఇంకా ఇలా అన్నాడు:

"స్టర్లింగ్‌నిల్వల సమస్యపట్ల మన పత్రికలు, ప్రజలు కూడా విశేషమైన కుతూహలం ప్రదర్శిస్తున్నారు. ఇది చాలా శుభసూచకం. తమ సమస్యలను గురించి అర్థం చేసుకోడానికి ప్రజలు కుతూహలం చూపడం మిక్కిలి వాంఛనీయము కనుక, ఈ అవకాశాన్ని పురస్కరించుకొని మీకు స్టర్లింగ్‌నిల్వల సమస్య పుట్టుపూర్వోత్తరాలను గురించి విశదం చెయ్యదల్చుకొన్నాను. ఈ సంవత్సరం ఆగస్టు 14 వ తేదీని ఈ సమస్యపై బ్రిటిష్, భారతప్రభుత్వాలమధ్య తాత్కాలికపు ఒడంబడిక జరగడంతో దీనికి మరింత ప్రాధాన్యం కలిగింది.

"మన కరెన్సీ రిజర్వ్‌లో కొంతభాగంగా బ్రిటన్‌లో మనం ఎప్పుడూ స్టర్లింగ్‌ను నిలవ వుంచుతున్నాము. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం ప్రకారం బ్యాంక్ మొత్తం ఆస్తులలో అయిదింట రెండు వాళ్లకు తప్పకుండా [illegible] బంగారు నాణాలు, బులియన్, స్టర్లింగ్ సెక్యూరిటీలు వుండవలసివున్నది. ఈ నిబంధ ననుసరించి రిజర్వ్ బ్యాంక్ యుద్ధానికిపూర్వంనుంచి కూడా స్టర్లింగ్‌నిల్వల మొత్తాలను బ్రిటన్‌లో వుంచుతున్నది. యుద్ధం ప్రారంభమయే సమయానికి ఈ విధంగా మనం నిలవ వుంచిన మొత్తం 4 లక్షల 80 వేల పౌనులు వున్నది. ఈమొత్తం 1947 ఆగస్టు 14 వ తేదీనాటికి 113 కోట్ల 70 లక్షల పౌనులయింది. ఈ మొత్తం ఇంతగా పెరగడానికి మనదేశంనుంచి బ్రిటన్ విశేషంగా స్టోర్స్ [illegible] సులను కొనుక్కోవడం, మిత్రరాజ్యాల కొరకు మనం చేసిన వ్యయం మున్నగునవి ప్రధాన కారణాలు.

### బ్రిటనుచే రిజర్వ్‌బ్యాంక్ సెక్షన్ దుర్వినియోగం

"రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టంలోని ఒక సెక్షన్ ప్రకారం బ్యాంక్ ఇంతలని మితిలేకుండా ఎంత ఇష్టం వచ్చినంత స్టర్లింగ్‌ను కొనుక్కోవచ్చును. ఈ సెక్షన్‌ను ఉపయోగించుకొని బ్రిటన్- ఈ సప్లయిలు నన్నింటినికొన్నది. ఈ విధంగా పెరుగుబడి పెరగడానికి ఆ సెక్షన్ ఉద్దేశించబడలేదు [illegible] ఆ సెక్షను దుర్వినియోగం చేసిందని చెప్పవలసివున్నది.

(మిగతా 2 వ పేజీలో)

## తిరువాన్కూరు సంస్థాన కాంగ్రెస్ ఉద్యమం

### ప్రభుత్వ వ్యవహారాలను స్తంభింపజేయడానికి రహస్య కార్యక్రమం

(మన విలేఖరి)

[illegible], ఆగస్టు 22—

తిరువాన్కూరు ప్రభుత్వ వ్యవహారాలను స్తంభింపజేయడానికి ఒక కార్యక్రమం [illegible] తిరువాన్కూరు సంస్థాన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ [illegible] తెలుస్తున్నది. [illegible] ఈ కార్యక్రమాన్ని రహస్యంగా వుంచారు. [illegible]

[illegible] సంస్థాన కాంగ్రెస్ [illegible] అంగీకరించారు.

# సరిహద్దు రాష్ట్రంలోని కాంగ్రెస్ మంత్రివర్గం బర్తరఫ్

## ఇండియాలో క్షామ ప్రమాదం

### రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక

అవసరమైతే రేషన్‌లను ఇంకా తగ్గించుకోవాలట

న్యూఢిల్లీ, ఆగస్టు 22—

ఈసారి పంటలు బహుశా నూటికి 83 వంతుల కంటె రావని, రాష్ట్రాలనుంచి, సంస్థానాలనుంచి నేడిక్కడ జరిగిన సమావేశానికి వచ్చిన ఆహారశాఖ వుద్యోగులు నేడు అన్నారు.

సెప్టెంబరులో దేశంలో యేర్పడగల ఆహార పరిస్థితి గురించి ఆహారశాఖోద్యోగుల సమావేశంలో యోచించబడింది.

ముందు నెలలు కేంద్రప్రభుత్వం ఆధీనంలో అన్నిరకముల ధాన్యాదులు కలిసి 2,38,000 టన్నులు వుండగలవు. ఇవన్నీ తరుగు ప్రాంతాలకు కేటాయించబడ్డాయి.

తరుగుప్రాంతాలకు ఈ ధాన్యాదులు చాలా తక్కువగనుక ధాన్యం సేకరించడం, అవసరమైతే రేషనులను తగ్గించడం మున్నగు చర్యలను తీవ్రంగా జరపవలసిందని అన్ని ఆహారశాఖలు హెచ్చరించబడ్డాయి.

గుజరాత్, కథియవార్‌లలో గత రెండు రోజులలో వర్షాలు కురిపించడంచేత, క్షామంరాగలదను కొన్న భయం కొంతవరకు తగ్గినట్లు కేంద్ర [illegible]

### విదేశాలనుంచి [illegible] దిగుమతి

బొంబాయి, ఆగస్టు 22—

[illegible] 8500 టన్నుల [illegible] బొంబాయిలో [illegible]

[illegible] బొంబాయి [illegible]

[illegible] 8650 టన్నుల [illegible]

### జనీవాలో ఆహార, వ్యవసాయ [illegible] మహాసభ

బొంబాయి, ఆగస్టు 20—

జనీవాలో ఆగస్టు 25 వ తేదీని జరిగే మిత్ర [illegible] భారత రాయబారివర్గంలో నేడు [illegible] బొంబాయినుంచి ఆయన బయలుదేరివెళ్ళారు.

## మిత్రరాజ్యసమితిలో పాకిస్థాన్ సభ్యత్వం

### ఆర్జెంటీనా చేసిన ఆశ్చర్యకర ప్రతిపాదన

లేక్‌సక్సెస్, ఆగస్టు 22—

మిత్రరాజ్యసమితిలో పాకిస్థాన్‌కు ఒకరి ప్రమేయం లేకుండా సభ్యత్వం యివ్వాలని పట్టుదలగావున్న ఆర్జెంటీనా ప్రతినిధి నేడొక ప్రతిపాదనచేస్తూ, ఇండియావలెనే దానినికూడా మిత్రరాజ్యసమితిని స్థాపించిన దేశాలలో ఒక దానివలె భావించాలన్నాడు.

జనరల్ అసెంబ్లీలో చర్చించడానికై ఆర్జెంటీనా ప్రతినిధులు ఈ క్రింది తీర్మానం ప్రతిపాదించారు:

"మిత్రరాజ్యసమితిని స్థాపించడానికై 1942 జనవరి 1 వ తేదీన జరిగిన ప్రకటనలో సంతకం పెట్టిన దేశాలలో ఇండియా ఒకటి. మిత్రరాజ్యసమితిస్థాపనకు శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన సమావేశంలో ఇండియాకూడా పాల్గొన్నది. ఇండియావిభజనకు సమాధానంకుదిరిన ఫలితంగా పాకిస్థాన్, హిందూ ఇండియాలు యేర్పడ్డాయి. అందుచేత, ఇవిరెండుకూడా మిత్రరాజ్యసమితిలో చేరుతున్న కొత్త రాజ్యాలవలె దరఖాస్తు పెట్టవసరం లేదు. మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం కలిగివుండడానికి వీటికి అధికారం కలదు. అందుచేత, పాకిస్థాన్, హిందూ ఇండియా మిత్రరాజ్యసమితిలో సభ్యత్వంకలవనిజనరల్ అసెంబ్లీ ప్రకటిస్తున్నది."

తన ప్రతినిధివర్గం ప్రతిపాదిస్తున్న తీర్మానం గురించి ఆర్జెంటీనా రాయబారి డాక్టర్ జోస్ ఆర్స్ వివరిస్తూ రాయిటర్ విలేఖరితో యిలా అన్నాడు:

"మిత్రరాజ్యసమితిలో ఇండియన్ పతాకాన్ని మాత్రమే స్థాపించుతూ జరిపిన ఉత్సవం నాకు సమ్మతంగాలేదు."

పాకిస్థాన్‌కు సభ్యత్వం యివ్వాలని భద్రతా సంఘం సిఫారసు రాజకీయ సమస్యల సంఘంలోకి వచ్చినప్పుడు, దీనిని పక్కనపెట్టి తమ ప్రతిపాదనానుసారంగా నిర్ణయం జరగడానికి డాక్టర్ ఆర్స్ ప్రయత్నిస్తాడు.

ఆర్జెంటీనా ప్రతిపాదించిన తీర్మానం, అందులో తెల్పబడిన కారణం ఇండియా ప్రతినిధి వర్గానికి ఆశ్చర్యం కలగచేసింది.

డాక్టర్ పి. పి. పిళ్ళే రాయిటర్ విలేఖరితో యిలా అన్నాడు:

"నేను తీర్మానం పాఠాన్ని మాత్రమే చూశాను. దీనిని గురించి నాకు ఇంతకుమించేమీ తెలియదు. నేను ప్రయివేటుగా ఆర్జెంటీనా ప్రతినిధిని కలుసుకొని ఈ తీర్మానం గురించిన విశేషాలను కనుక్కుంటాను."

కరాచి, ఆగస్టు 22—

పాకిస్థాన్ డొమినియన్‌లో చేరదలచిన సంస్థానాలు సంతకం పెట్టడానికై ప్రవేశ నియమావళిని తయారుచేసే నిమిత్తం త్వరలో రాయబారాల సంఘం నియమించబడగలదు.

ఈ సంఘం అధ్యక్షుని బహుశా మిస్టర్ జిన్నా నామినేటు చేస్తారు. ఈ సంఘం సెప్టెంబరు మూడవ వారంలోగా సమావేశంకావచ్చు.

## ఇండియా, దక్షిణాఫ్రికా వివాద సమస్య

### మిత్రరాజ్యసమితి తగిన యోచన చెయ్యగలదని స్మట్స్ ఆశ

ప్రిటోరియా, ఆగస్టు 22—

ఇండియా, దక్షిణాఫ్రికా సమస్య సందర్భంగా ఇండియా ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ ఆగస్టు 8 వ తేదీన వుత్తరం వ్రాసిన అనంతరం ఉత్తర ప్రత్యుత్తరాలేమీ జరగలేదు.

ఈ వివాదం విషయమై మిత్రరాజ్యసమితి ఇంకా యోచన చెయ్యగలదని, లేదా ఇండియా డొమినియన్ మరొక చర్యతీసుకోగలదని దక్షిణాఫ్రికా ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

పండిట్ నెహ్రూ వ్రాసిన చివరిలేఖకుగాను అధికారరీత్యా ఎట్టిచర్య తీసుకొనక పోయినప్పటికీ, మిత్రరాజ్యసమితి తీర్మానాన్ని ప్రాతిపదికగా తీసుకొని ఏ క్షణంలో ఇండియాతో దక్షిణాఫ్రికా ప్రభుత్వం సంతోషంగా సంభాషణలు జరపగలదట.

లైల్‌పూర్, ఆగస్టు 22—

సర్దార్ షౌకత్ హయత్ ఖాన్ నేటిపుదయం సమావేశమైన హిందూ, ముస్లిం, సిఖ్ఖు సభలో ప్రసంగిస్తూ, అరాజకాన్ని అణచివేసి, శాంతి భద్రతలు నెలకొల్పాలని అందరిని అభ్యర్థించాడు.

"నేడు పాకిస్థాన్ సిద్ధించింది పశ్చిమపంజాబ్ అభ్యున్నతికి ఏకైకమార్గమైన శాంతి స్థాపనకు ప్రతివారు, ముఖ్యంగా, ప్రతి ముస్లిము పాటుపడడం విధ్యుక్తధర్మం," అని ఆయన అన్నాడు.

## ఈజిప్టులో తీవ్ర కల్లోలం

### కెయిరో, అలెగ్జాండ్రియా నగరాలలో బ్రిటిష్‌వారిపట్ల ప్రతికూల ప్రదర్శనాలు

అలెగ్జాండ్రియా, ఆగస్టు 22—

అలెగ్జాండ్రియా, కెయిరోలలో నేడు బ్రిటిష్‌వారిపట్ల జరిగిన ప్రతికూల ప్రదర్శనలలో 40 మంది గాయపడ్డారని తెలుస్తున్నది. వీరిలో పదిమంది అశ్వారోహకులైన పోలీసులు.

లేక్‌సక్సెస్‌లో భద్రతాసంఘ సభలో బ్రిటన్‌పై స్వయంగా ఫిర్యాదుచేస్తున్న ఈజిప్షియన్ ప్రధాని నొక్రాషీపాషా అలెగ్జాండ్రియా, కెయిరోలలో బ్రిటిష్‌వారికి వ్యతిరేకంగా జరపబడిన ప్రదర్శనలను నిరసిస్తూ ఒక తంతిని తనప్రతినిధి అహ్మద్ కాసాబా పాషాకు పంపాడు.

ఈ ప్రతికూల ప్రదర్శనలు ఈజిప్టుకు ఎక్కువగా చెరుపునే కలిగించగలవని నొక్రాషీపాషా తన తంతిలో తెలియజేస్తూ, ప్రజలలో సహనం పాటించవలసినదిగా కోరమని అహమ్మద్ కాసాబాపాషాకు ఆదేశించాడు.

నేటిమధ్యాహ్నం ప్రార్థనలఅనంతరం అలెగ్జాండ్రియా, కెయిరోలలో ఒకేసారి ఈ ప్రతికూల ప్రదర్శనలు జరిగినవి.

కెయిరోలో ప్రదర్శనలకు కారణభూతుడైన ముస్లిం సోదరసంఘాధ్యక్షుడు షేక్ హస్సాన్ ఎల్‌బానా పోలీసులచే సంజాయిషీకోసం నిర్బంధించబడ్డాడు.

అలెగ్జాండ్రియా స్టాక్ ఎక్స్‌ఛేంజిలో ఈజిప్షియన్ ప్రభుత్వప్రతినిధి హుస్సేన్ బేకమూర్ వచ్చే మంగళవారం ఈజిప్టు "స్వాతంత్ర్యదినం" అనీ, ఆనాడు (1936 వ సంవత్సరపు ఆంగ్లో-ఈజిప్షియన్ ఒడంబడిక వార్షికదినం) జాతీయవిలాప దినంగా పరిగణింపబడదని అన్నాడు.

ఆంగ్లో ఈజిప్షియన్ ఒడంబడికను రద్దుచేసి, బ్రిటిష్ సేనలను ఈజిప్టు, సూడాన్‌లనుండి ఉపసంహరించి, నైల్ లోయ సమైక్యతకు అవకాశం ఈయవలసినదనే ఈజిప్టు కోరుతున్నదన్నాడు.

గత సంవత్సరం నవంబర్‌లో కూడా బ్రిటిష్‌వారిపట్ల కెయిరో, అలెగ్జాండ్రియాలో సిద్కీ బెవిన్ పాషా ఒడంబడికకు ఆక్షేపణగా ప్రదర్శనలు జరిగిన సందర్భంలో ఈజిప్షియనులు హాండ్ గ్రెనేడ్లను విసిరారు.

పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు మూసివేయబడినవి. ఆంగ్లో-ఈజిప్షియన్ ఒడంబడికపై పార్లమెంటు రహస్యసమావేశం జరుపుతూవుండగా ప్రతిపక్షానికి చెందిన 63 గురు సభ్యులు సభలో నుంచి వెళ్లిపోయారుకూడా.

## కొత్తప్రభుత్వాన్ని ఏర్పరచమని కయ్యూంఖాన్‌కు గవర్నర్ ఆహ్వానం

పెషావర్, ఆగస్టు 22—

సరిహద్దురాష్ట్రం గవర్నర్ నేడు సరిహద్దురాష్ట్రం కాంగ్రెస్ మంత్రివర్గాన్ని బర్తరఫ్‌చేశాడు. నూతన మంత్రివర్గాన్ని నిర్మించమని అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు ఖాన్ అబ్దుల్ కయ్యూం ఖాన్‌ను ఆహ్వానించాడు. గవర్నర్ ఆహ్వానాన్ని అబ్దుల్ కయ్యూం ఖాన్ అంగీకరించాడు.

నేటిసాయంకాలం సరిహద్దు రాష్ట్ర ప్రభుత్వ భవనం క్రింది విధంగా ప్రకటించింది:—

"డాక్టర్ ఖాన్‌సాహిబ్ మంత్రివర్గాన్ని గవర్నర్ నేడు బర్తరఫ్ చేశాడు. నూతన మంత్రివర్గం నిర్మించడానికి సరిహద్దురాష్ట్రం అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు ఖాన్ అబ్దుల్ కయ్యూం ఖాన్‌ను ఆహ్వానించాడు."

ఖాన్‌సాహిబ్ మంత్రివర్గం తొలగింపబడిన తర్వాత ప్రతిపక్షనాయకుడు ఖాన్ అబ్దుల్ కయ్యూంఖాన్ గవర్నర్ సర్ జార్జ్ కన్నింగ్‌హాంను గవర్నమెంట్‌హౌస్‌లో కలుసుకున్నాడు.

గవర్నర్ ఆహ్వానాన్ని కయ్యూంఖాన్ అంగీకరించినట్లు అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా వారికి విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ప్రస్తుతం తొలగింపబడ్డ కాంగ్రెస్ మంత్రివర్గం సాధారణఎన్నికల తర్వాత 1946 మార్చితో అధికారంలోకివచ్చి, దాదాపు 17 నెలలు పదవిని నిర్వహించింది. కాంగ్రెస్ మంత్రివర్గాన్ని తొలగించడానికి ముస్లింలీగువారు 1947 ఫిబ్రవరిలో రాష్ట్రమంతటా ఉద్యమంసాగించారు. ఈ వుద్యమం రాష్ట్ర ఆర్థికస్థితికి కొంత విఘాతం కలిగిస్తూ 105 రోజులు కొనసాగింది. జరుగగల రాజకీయ పరిణామాలదృష్ట్యా జనాబ్ జిన్నా సలహాపై ఈ ఉద్యమం ఆగిపోయింది. సరిహద్దు రాష్ట్రం ఇండియాలో ఉండాలా, పాకిస్థాన్‌లో వుండాలా అనే సమస్యపై జరిగిన రెఫరెండంలో పాకిస్థాన్‌లో చేరడానికే ప్రజలు నిర్ణయించారు.

### 'ఈ పని వారం క్రితమే జరుగవలసింది'

కరాచీ, ఆగస్టు 22—

డాక్టర్ ఖాన్‌సాహిబ్ మంత్రివర్గాన్ని తొలగించడం గురించి ఇక్కడి రాజకీయ వర్గాలలో ఏలాటి సంచలనం కలుగలేదు "ఈ పని వారం క్రితమే జరగవలసింది" అని మాత్రమే రాజకీయ వర్గాలలో అభిప్రాయం ప్రకటింపబడిందట.

సియోల్, ఆగస్టు 22—

కొరియాలో అమెరికన్ అధికారులు సాగిస్తున్న అరెస్టుల మూలంగా తాత్కాలిక ప్రభుత్వ సంస్థాపన యత్నాలు సఫలం కావడంలేదని రష్యన్ ప్రతినిధులు—దక్షిణ కొరియా ప్రభుత్వంతో రష్యనులు ద్వేషం కలిగించుకొంటున్నారని అమెరికన్ ప్రతినిధులు నేడు పరస్పరం ఆరోపణలు చేసుకొన్నారు.

జాబ్కో ఫౌంటింక్‌తో




వ్రాయడంలో ప్రత్యేకానందం కలదు

ఇది దీనిని ఉపయోగించే ప్రతివ్యక్తి వెల్లడిస్తున్న హృదయపూర్వకాభిప్రాయం.

జయభారతమ్ కంపెనీ, మద్రాసు, బెంగుళూరు, ఎర్నాకుళం

# కాలక్షేపం

(తెలుగు మాస పత్రిక)

త్వరలో వస్తుంది

ఏజెంట్లు కావలెను

## మా శ్రేష్ఠమైన హెయిర్

కటింగ్ మెషీనులను ప్రతి నగరంలోను, పట్టణంలోను అమ్మడానికి ఏజెంట్లు కావలెను. సాపేక్షు. ఏజెన్సీ షరతులకు వ్రాయండి విల్సన్ ట్రేడింగ్ కార్పొరేషన్, పి. బి. నం. 247, కాన్పూర్, (హెచ్. ఎం)

# ఆరోగ్య మందిరము

సర్కారు మైదానం – గవర్నర్‌పేట, బెజవాడ

ఇచ్చట రోగులు నివసించుటకు చక్కని వసతి గలదు. శ్రీ భిషగ్రత్న అచంట లక్ష్మీపతి, బి. ఏ. ఎం. బి. సి. యం గారు మదరాసు నుండి వచ్చి ఈ నెల 26 వ తేదీ మంగళవారం మొదలు 31 వ తేదీ ఆదివారమువరకు బెజవాడలో నుండి రోగులను పరీక్షించి సలహా ఇచ్చెదరు.

బెజవాడ, 17-8-47. మేనేజరు, ఆరోగ్యమందిరము.

మద్రాసు కార్పొరేషన్

# నోటీసు

జనరల్ హోల్డ్ ఇన్‌సినిరేటర్‌నుంచి ఇన్‌సినిరేటర్ మట్టిని బండ్లలో తీసుకువెళ్లి, రిప్పన్ బిల్డింగ్స్ వెనుకవైపుగల పల్లపు ప్రాంతాలవద్దకు తీసుకువెళ్లి, అక్కడ దానిని పరిచి, నేలను సదును చేయడమనే పనికి పంపే టెండర్లను మద్రాసు కార్పొరేషన్ కమిషనర్ 1-9-1947 వ మధ్యాహ్నం 3 గంటలవరకు స్వీకరిస్తారు.

ఇందుకై ముద్రితమైన టెండర్ ఫారములు, పట్టిక, ఇతరాలు పెట్టె ఒకటికి రు. 5 చొప్పున ఈ ప్రాంతపు కార్పొరేషన్ ఇంజనీరుకు చెల్లించి పొందవచ్చును.

డిపాజిట్‌మనీగా వందరూపాయలను (రు. 100) ట్రెజర్ ప్రై ఆఫీసులో చెల్లించినట్టు ఒక రశీదును టెండరులోను చేర్చవలెను. ఈ షరతులమేరకు లేని టెండర్లను, ఎప్పుడైనా, ఏకారణం లేకున్నాగాని, సూచించకుండా తిరస్కరిస్తారు.

ఈ పని మొత్తం విలువ దాదాపు రు. 4,000 ఉంటుంది.

రిప్పన్ బిల్డింగ్స్, సి. నరసింహం, 22 ఆగస్టు 1947. కమీషనరు.

మద్రాసు కార్పొరేషన్

# నోటీసు

పీటర్స్‌పార్కు ప్రాంతంలో క్రొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీ చుట్టూ ఆర్నమెంటల్ కాంపౌండ్ వాల్ కట్టడం నిమిత్తం పంపే టెండర్లను 1-9- వ తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు మద్రాసు కార్పొరేషన్ కమిషనర్ స్వీకరిస్తారు.

ముద్రితమైన టెండర్ ఫారములు, పట్టిక పుస్తకం ను పెట్టె ఒకటికి రు. 5 చొప్పున మద్రాసు కార్పొరేషన్ ఇంజనీరుకు చెల్లించి పొందవచ్చును.

ఎర్నెస్ట్‌మనీగా మూడువందల ఇరవై అయిదు రూపాయలను (రు. 325) కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించినట్లు ఒక చెలాన్‌నుకూడా ప్రతి టెండర్‌తోను చేర్చి పంపాలి. టెండర్లను తెరిచేసమయంలో రొక్కంగానీ, చెక్కులనుగాని స్వీకరించరు. ఇతర పద్ధతుల స్లిప్పీ చేయబడవు.

ఈ పని మొత్తం విలువ దాదాపు రు. 14,000.

రిప్పన్ బిల్డింగ్స్, మద్రాసు, 22-8-1947. సి. నరసింహం, కమిషనర్.

# వేలం నోటీసు

అనేక ఫోర్డ్, షెవ్రొలెట్ 3 టన్నర్లు, మరియు 15 హండ్రెడ్ వెయిట్ వెహికిల్స్, జీప్స్, ఎం. టి. కాంపొనెంట్స్, ఇంజన్లు వగైరా ఆవడిలో ఎం. టి. సాల్వేజ్ డిపోవద్ద 1947 ఆగస్టు 25 వ తేదీ సోమవారంనాడు పగలు 10 గంటలకు ఆర్. సి (డి) ఉత్తరువుల ప్రకారం వేలంలో అమ్మబడుతాయి.

అక్షనర్లు :

జెకేరియా సన్స్ లిమిటెడ్

# ప్రకటన

ఈ క్రింది ప్రదేశాలలో మా దినపత్రికల అమ్మకానికి ఏజెంట్లు కావలెను.

కాస్లీ, కంప్లీ (బళ్ళారి జిల్లా)

కోయూరు, కమలాపురం (కడప జిల్లా)

షోలాపూర్

సాలూరు, మాసి, గుణుపురం, బీమిలిపట్టం, నరసన్నపేట (విశాఖపట్టణంజిల్లా)

మేనేజర్, "ఆంధ్రప్రభ"


అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1947 ఆగస్టు 24, ఆదివారం

# నిజాంలో ప్రజాసమరం

ప్రహ్లాదుని భగవద్భక్తిని పితృవాక్య ధిక్కారంగా హిరణ్యకశ్యపుడు నిరసించాడు.

విభీషణుని ధర్మమార్గానురక్తిని భాతృవిద్రోహంగా రావణాసురుడు నిందించాడు.

ఇట్టి చర్యలకు రాజకీయరంగంలో కానవచ్చే సామ్యాలు అశేషం.

మన దేశచరిత్రనే చూస్తే, 1857 నాటి ప్రథమ భారత స్వాతంత్ర్య సమరం సిపాయి పితూరీగా పేర్కొనబడినట్టు కానవస్తుంది. గాంధీజీ నాయకత్వంకింద నడిచిన సత్యాగ్రహ సమరాలు అరాజకత్వ ప్రేరేపణగా వర్ణించబడినట్టుకూడా కానవస్తుంది.

1857 నాటి స్వాతంత్ర్య సమరంలో ప్రధానపాత్ర వహించినవారు నాటి సిపాయిలు. అంచేత వారి లక్ష్యాలకు వక్రత్వాన్ని ఆపాదించి, నాటి స్వాతంత్ర్య యుద్ధాన్ని "సిపాయి పితూరీ" అనడం తేలికపని అయింది.

గాంధీజీ నడిపిన సత్యాగ్రహ సమరాలకు ప్రాతిపదిక పరప్రభుత్వం చేసిన శాసనాల ఉల్లంఘన. ఆ కారణాన దాన్ని అరాజకత్వ ప్రేరేపణ అని పేర్కొనడం సులభకార్యమైపోయింది

దాదాపు ఇంతే నేడు నిజాంలో జరుగుతున్నది.

ఈ సంస్థాన ప్రజలలో నూటికి 87 వంతులకుపైగా హిందువులు, కాని, దీని పరిపాలకుడు ముస్లిం.

పరిపాలకుడు ఏ మతానికి చెందినవాడైనా, ఆయన మత విభేదాలకు అతీతుడై పరిపాలన కొనసాగిస్తే, విమర్శనీయాంశమే వుండదు కాని, నిజాం పరిపాలనకు ప్రధాన ప్రాతిపదిక— కాదు, ఏకైక ప్రాతిపదిక — మత విభేదాలే.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు నేటి "ఆంధ్రప్రభ"లో వేరొక పుటలో ముద్రించబడుతున్న వ్యాసంలో వివరించినట్టు, నిజాం లోని పోలీసు, మిలిటరీ శాఖలలో నూటికి 95 మంది ముస్లిములు దాని నలుగురు గవర్నర్లు కూడా ముస్లిములే. 16 మంది జిల్లా కలెక్టర్లలో 14 మంది ముస్లిములు. పన్నెండుగురు ప్రభుత్వ కార్యదర్శులలో పది మంది ముస్లిములు. ఈ విధంగా నిజాం సంస్థానం ముస్లింప్రభువుచే ముస్లిం ఉద్యోగస్థులద్వారా ముస్లిం రాజ్యంగా పరిపాలించబడుతున్నది.

ఈ పరిస్థితిలో నిజాం నిరంకుశ పరిపాలనపై నిరసన ప్రదర్శించడం మొదలు, బాధ్యతాయుత పరిపాలనకై ప్రజాందోళనను జరపడం వరకు ప్రతిచర్యను కూడా మత కలహంకింద జమకట్టడం కంటె సులభమైనకార్యం మరి లేదుగదా ?

మతకలహం అంటే ఏహ్యభావం ప్రతి దేశభక్తునికీ, ప్రతి జాతీయవాదికీ కలదు. దీన్ని పురస్కరించుకొనే నిజాం ప్రజల నిరంకుశ పరిపాలనకు స్వస్తి చెప్పించడానికి చేస్తున్న ప్రతి ప్రయత్నం మత కలహమని నిజాం ప్రభుత్వం లోకానికి చాటుతున్నది.

నిజాంలోని స్టేట్ కాంగ్రెస్ మత సంస్థ కాదు. అన్ని మతాలవారు— ముస్లిములుకూడా — దాని లక్ష్యాలను ఆమోదించే పక్షంలో, దానిలో నిరభ్యంతరంగా సభ్యులు కావచ్చు. అది జరుపుతున్న పోరాటం ఒక మతవిశ్వాసంపై కాదు; ఒక రాజకీయ వ్యవస్థపై. అయినప్పటికీ స్టేట్ కాంగ్రెసు ఉద్యమానికి మత కలహ స్వరూపాన్ని నిజాం ప్రభుత్వం ఆపాదిస్తే, ఈ వైదం ఎంత అర్థరహితమైనదో గుర్తించలేక పోవడానికి లోకం అంత గుడ్డిది కాదు.

సంస్థానంలోని కొద్దిమంది ముస్లిముల సహాయ సహకారాలపై ఆధారపడి— వారికి చెందిన ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అసరాతో — తన ప్రస్తుత పరిపాలనా వ్యవస్థను కాపాడుకొనగలనని, తాను చేసిన సర్వస్వాతంత్ర్య ప్రకటనను సమర్థించు కొనగలనని — నిజాం ప్రభువు ఆశిస్తున్నాడు ఇది సంస్థాన ప్రజలకే కాకుండా, మొత్తం ఇండియాకే ఒక సవాల్ అనడంలో అత్యుక్తిలేదు. అంచేత భారతజాతి — ముఖ్యంగా ఆంధ్రజాతి — మిన్నకుండగలదని మేము అనుకోము.

## తూర్పు బెంగాల్‌లో మిశ్రమ మంత్రివర్గం

### స్థాపించడానికి నాయకులకృషి

### పశ్చిమ బెంగాల్ మంత్రివర్గం పోర్టుఫోలియోల పునర్విభజన

కలకత్తా, ఆగస్టు 23—

బెంగాల్ విభజనసంఘ సమావేశంలో పాల్గొనడానికి తూర్పు బెంగాల్ ప్రధాని ఖ్వాజా నజీముద్దీన్ నేడు కలకత్తా రాగలరని భావించబడుతున్నది.

మిస్టర్ నజీముద్దీన్, మిస్టర్ సుహ్రావర్దీ బెంగాల్ విభజనసంఘంలో ముస్లింలీగ్ తరఫున ప్రతినిధులుగా వుంటారు; అయితే యిప్పుడు విభజనసంఘంలో మిస్టర్ సుహ్రావర్దీ స్థానంలో మిస్టర్ హమీదుల్‌హక్ (తూర్పు బెంగాల్ ప్రభుత్వంలో మంత్రి) వుండగలడని తెలుస్తున్నది.

మిస్టర్ నజీముద్దీన్, శ్రీ కిరణ్ శంకర్‌రాయ్ (తూర్పు బెంగాల్ కాంగ్రెస్ అసెంబ్లీ పార్టీ నాయకుడు) యిప్పుడు కలకత్తాలో వుండగలరు కాబట్టి తూర్పు బెంగాల్‌లో మిశ్రమ ప్రభుత్వం స్థాపించే విషయమై యింకా చర్చలు జరపడానికి అవకాశం లభించ గలదనికూడా తెలుస్తున్నది.

శ్రీ కిరణ్ శంకర్ రాయ్ నిన్ననే ఢాకానుంచి కలకత్తాకు వచ్చారు.

బెంగాల్ ఉభయరాష్ట్రాలలోను మిశ్రమప్రభుత్వ స్థాపన విషయమై కాంగ్రెస్‌నాయకులతో చర్చలు జరిగినవని, అయితే ఇవి ప్రారంభదశలో వున్నవని మిస్టర్ నూరుల్ అమీన్ (తూర్పు బెంగాల్ ప్రభుత్వంలోమంత్రి) యిటీవల ఒక ఇంటర్వ్యూలో బహిరంగపరిచారు.

కాంగ్రెస్ హైకమాండ్‌తో సంప్రతించడానికి డాక్టర్ ఘోష్ (పశ్చిమ బెంగాల్ ప్రధాని) రేపు ఢిల్లీకి వెళుతున్నారు. పశ్చిమ బెంగాల్ మంత్రివర్గ పునర్నిర్మాణం గురించి కూడా డాక్టర్ ఘోష్ హైకమాండ్‌తో సంప్రదిస్తారు. ఈ మంత్రివర్గంలో 9 మంది సభ్యులు వుండాలనీ, వారిలో ఇద్దరు మంత్రులు ముస్లిములై వుండాలని, ఈ సందర్భంలో ఒక సూచనచేయబడింది.

ఈ లోపుగా పోర్టుఫోలియోల పునర్విభజన మాత్రం జరిగింది. ప్రధాని డాక్టర్ ఘోష్ హోం శాఖను, విద్యాశాఖను నిర్వహిస్తారు. మిగత మంత్రులు కింది పోర్టుఫోలియోలను నిర్వహిస్తారు

డాక్టర్ యస్. సి బెనర్జీ— వాణిజ్యం, పరిశ్రమలు, కార్మిక శాఖ.

శ్రీ జె. యన్. పన్‌జా— ఆర్థిక శాఖ.

శ్రీ హెచ్. సి. నస్కర్— వ్యవసాయం. అడవులు, చేపల పరిశ్రమలు.

శ్రీ యన్. బి. మైతీ— ఇరిగేషన్, వర్క్సు మొదలైనవి.

శ్రీ కె యస్. రాయ్ —పరపతి శాఖ.

శ్రీ ఆర్. యస్. దాస్—సివిల్‌సప్లయిశాఖ.

శ్రీ కె. పి ముఖర్జీ— రెవిన్యూ.

శ్రీ యం. యం. బర్మన్ — న్యాయశాఖ, లెజిస్లేటివ్‌శాఖ.

శ్రీ బి. సి సిన్హా — ఆరోగ్యశాఖ. స్థానిక స్వపరిపాలనశాఖ.

## నెహ్రూ, పటేల్‌లతో శ్రీప్రకాశ్ చర్చ

### పాకిస్థాన్‌తో సంబంధబాంధవ్యాలను గురించి

న్యూఢిల్లీ, ఆగస్టు 22—

కొద్దిరోజుల సెలవుమీద న్యూఢిల్లీ వచ్చిన పాకిస్థానులో ఇండియా హైకమిషనర్ శ్రీప్రకాశ్, ఇండియను డొమినియన్ మంత్రులు పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్ మున్నగువారిని కలుసుకున్నారు.

కరాచీలో తను వున్న వారం రోజులలో హైకమిషనర్‌గా తెలుసుకొన్న సంగతి సందర్భాలను గురించి శ్రీప్రకాశ్ వారికి తెలియబరచాడట ఇతర ముఖ్య సమస్యలైన ఆహారం, శాంతిభద్రతలు మున్నగు వాటిని గురించి కూడా వారితో చర్చించాడని తెలుస్తున్నది

1వ పేజీ తరువాయి

## స్టర్లింగ్ నిల్వల సమస్య

భారతదేశం బ్రిటన్‌పై ఆధారపడివున్న పరతంత్రదేశం కావడంవల్ల ఈ విధానాన్ని ప్రతిఘటించడానికి సాధ్యపడింపలేదు. ఈ విధానంవల్లనే మన స్టర్లింగ్‌నిల్వలు విపరీతంగా పెరిగిపోయాయి.

"మనదేశంచేసిన సప్లయిల మూల్యాన్ని బ్రిటిష్ ప్రభుత్వం దఫదఫాల చెల్లిస్తూవచ్చింది. ఈ విధంగా లభించిన మొత్తాన్ని భారత ప్రభుత్వం రిజర్వ్‌బ్యాంక్‌కు అప్పగిస్తున్నది ఈ మూల్యానికి సరిపోయిన కరెన్సీ నోట్లను రిజర్వ్‌బ్యాంక్ జారీ చేస్తూ ఈ అకౌంట్లను హ్రస్వకాలపు సెక్యూరిటీలుగా బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌లో నిలవవుంచుతున్నది.

"దీనినిబట్టి మన స్టర్లింగ్‌నిల్వలు బ్రిటిష్ భారతప్రభుత్వాలకు సంబంధించిన యుద్ధకాల ఋణముకాదని స్పష్టమౌతుంది. కనుక, మన స్టర్లింగ్‌నిల్వలు యుద్ధకాలపు ఋణమని, అకారణంగా వీటిలో అధికభాగం కొట్టివెయ్యాలనే వారివాదం ఎంతమాత్రం సమర్థనీయంకాదని తేలిపోతుంది.

"ఈ స్టర్లింగ్ నిల్వలు కేవలం రిజర్వ్‌బ్యాంక్‌కు చెందిన ఆస్తి. కనుక, వీటిలో కొంత భాగం కొట్టివెయ్యాలనే వాదానికి నైతికంగా గాని, లెక్కలరీత్యాగాని ఎట్టి బలమూలేదు.

### నిల్వల పెరుగుదలకు కారణం

"మన స్టర్లింగ్ నిల్వలు ఇంత విపరీతంగా పెరిగిపోవడానికి మరొక విషయంకూడా దోహదం చేసింది:

స్టర్లింగ్ అమలులోవున్న ప్రాంతాలలోని దేశాలు చేసుకొన్న యేర్పాటుప్రకారం, దిగుమతులను తగ్గించుకొని ఎగుమతులను అధికం చేసుకోవడంద్వారా మనం సంపాదించుకొన్న ఇతరదేశ నాణాలు (స్టర్లింగ్ కానివి) స్టర్లింగ్‌లోకి మార్చబడ్డాయి యుద్ధ సమయంలో స్టర్లింగ్‌ను డాలర్లు మున్నగు ఇతరదేశ నాణాలలోనికి మార్చుకోడానికి వీలులేకపోవడంవల్ల బ్రిటిష్ సామ్రాజ్యంలోని దేశాలన్నీ తమకు వున్న డాలర్లను యుద్ధాన్ని జయప్రదంగా కొనసాగించడానికి, తమకు అత్యవసరమైన సరకును కొనుక్కోడానికి మాత్రమే వినియోగించుకుంటూ మిక్కిలి పొదుపుగా కాలక్షేపం చెయ్యవలసివచ్చింది. ఇంక స్టర్లింగు విషయంలో భారతదేశానికి, తనకు కావలసినవన్నీ యథేచ్ఛగా స్టర్లింగునువినియోగించి కొనుక్కోడానికి సంపూర్ణమైన స్వేచ్ఛ వున్నది.

"యుద్ధం పరిసమాప్తి కావడంతో సప్లయి పరిస్థితి చక్కబడి, దిగుమతులకు అవసరమైన నౌకల సంఖ్య అధికంకావడంవల్ల ముఖ్యంగా స్టర్లింగ్ ప్రాంతాలలో మన దిగుమతులపై కంట్రోలును, నిషేధాలను కొంతవరకు సడలించడానికి అవకాశమేర్పడింది. దీని ఫలితంగా మన స్టర్లింగ్ నిల్వలలో చాలా భాగం ఖర్చుయిపోయింది. గత కొద్ది సంవత్సరాలనుంచి మన దేశంలో ఆహారం కొరత అత్యధికం కావడంవల్ల విపరీతమైన ధరలను చెల్లించి విదేశాలనుంచి మనం ఆహార పదార్థాలను విశేషంగా దిగుమతి చేసుకోవలసి వచ్చింది. ఇది కూడా మన స్టర్లింగ్ నిల్వలు తరిగిపోవడానికి అధికంగా దోహదం చేసింది.

"ఒక్క భారతదేశమేకాక ఈజిప్ట్, ఆస్ట్రేలియా, ఇరాక్, అర్జెంటీనా మున్నగు ఇతర దేశాలుకూడా స్టర్లింగ్ నిల్వలను కలిగివున్నవి. ఈ అన్నిదేశాల స్టర్లింగ్ నిల్వలు కలిపి సుమారు 350 కోట్ల పౌనులు వుంటాయని తెలుస్తున్నది. స్టర్లింగ్ నిల్వలుగల దేశాలు ఈ నిల్వలను వినియోగించుకోడానికి రెండేపద్ధతులువున్నవి. ఒకటి, బ్రిటన్‌నుంచి అత్యధికంగా సరకును దిగుమతి చేసుకోవడం; రెండు, తమ స్టర్లింగ్ నిల్వలను ఇతరదేశాలలో ఖర్చుచేసుకొని ఆదేశాలనుంచి సరకును తెప్పించుకోడానికి అనువుగా స్టర్లింగ్ మారకపు విధానాన్ని అమలుజరపవలసిందని బ్రిటన్‌ను కోరడం. ఈ క్లిష్టపరిస్థితిని ఎదుర్కొనే నిమిత్తం బ్రిటన్ అమెరికా నుంచి 375 కోట్ల డాలర్లను అప్పు తెచ్చుకోవలసి వచ్చింది. ఈ డాలర్లు బ్రిటన్ అవసరాలకు 1951 డిసెంబర్ వరకు సరిపోతాయని అంచనా వెయ్యబడింది. ఈ విధంగానే బ్రిటన్ కెనడా నుంచి మరొక 125 కోట్ల డాలర్లను అప్పుతెచ్చుకొన్నది. ఈ అప్పు ద్వారా బ్రిటన్ అమెరికా, కెనడాల నుంచి తన అవసరమైన సరకును తెప్పించుకోడానికి, ఆ దేశాల వారి సర్వీసులను వినియోగించుకోడానికి ఉద్దేశించింది. దీనివల్ల తన డాలర్, బంగారపు నిల్వలు చెక్కుచెదరకుండా వుంటాయని బ్రిటన్ ఆశించింది. అయితే, ఈ అప్పు మొత్తాలు అనుకొన్నదానికంటె విపరీతమైన వేగంతో ఖర్చయిపోవడమే కాకుండా బ్రిటన్ ఆర్థిక వ్యవస్థకూడా ఏమీ చక్కబడలేదు. ఇప్పుడు బ్రిటన్ దుర్భరమైన ఆర్థిక దుస్థితికి గురిఅయింది.

"బ్రిటన్ ఆర్థిక దుస్థితి భయంకర స్వరూపం దాలుస్తున్న సమయంలో మన ప్రభుత్వ ప్రతినిధివర్గం బ్రిటిష్ ప్రభుత్వంలో తాత్కాలికపు ఒడంబడికి సమీపం రాయబారాలకు వెళ్లింది... చేసింది ఇటీవల ఒకదేశంలో ... రాజ్యాంగ పరిణామాలు రావడంవల్ల ఈవిషయమై ప్రభుత్వ మంత్రులు సంప్రదించుపు జరప దానికి అవకాశం లేకపోయింది. అందు చేతనే ప్రభుత్వ ప్రతినిధులను పంపి ఒక తాత్కాలికపు ఒడంబడిక చేసుకోడానికి నిశ్చయించబడింది ఈ తాత్కాలికపు ఒడంబడికపైనే ఆగస్టు 14 వ తేదీన సంతకాలు జరిగాయి. ఈ ఒడంబడిక ఒక్క డిసెంబర్ మాసాంతం వరకు అమలులో వుంటుంది

"ఈ ఒడంబడికలోని ప్రధానాంశాలు ఇవి:

(1) ఇది 1947, డిసెంబర్ మాసాంతంవరకు అమలులో వుండే తాత్కాలికపు ఒడంబడిక మాత్రమే మునుముందు ఉభయప్రభుత్వాలమధ్యే శాశ్వతమైన ఒడంబడికి కుదిరినా దీని ఎంత మాత్రం ఆక్షేపణతరం కాజాలదు.

(2) ఈ ఒడంబడిక రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియాకుచెందిన స్టర్లింగ్‌నిల్వల విషయంలోమాత్రమే వర్తిస్తుంది. ప్రత్యేకవ్యక్తుల, వ్యాపారసంస్థల నిల్వలలో దీనికి నిమిత్తం లేదు.

(3) దీని ఫలితంగా మనస్టర్లింగ్ నిల్వలనుండి మొత్తం 6 కోట్ల 50 లక్షల పౌనులు విడుదల చెయ్యబడతాయి.

"ప్రస్తుతం విడుదలఅయ్యే ఈ మొత్తంనుండే సివిల్ సర్వీసు ఉద్యోగుల పెన్షన్లు మున్నగు వాటికి సుమారు 25 లక్షల పౌనులు, మనం స్వీకరించిన శత్రురాజ్యాల ఆస్తులకొరకు సుమారు 10 లక్షల పౌనులు, బ్రిటిష్ ప్రభుత్వం వద్దనుంచి మనం కొనుక్కొన్న అదనపు స్టోర్సు సామాను కివ్వవలసిన మొత్తం, మనప్రభుత్వపు స్టర్లింగ్ ఋణాలను తీర్చడానికి కావలసిన మొత్తం మున్నగు మొత్తాలన్నీ మినహాయించబడతాయి.

ఈ ఒడంబడికద్వారా ఇప్పుడు విడుదల అయే ఈ 6 కోట్ల 50 లక్షల పౌనులు కాక మనకు విదేశమారకపు సదుపాయాలు పరపతి కూడా మనకువున్నవి. అయితే వీటిని మన కత్యంత ముఖ్యమైన ఆహార పదార్థాలను కొనుక్కోడానికే మనంవాటిని వినియోగించుకుంటూ అతిపొదుపుగా కాలక్షేపం చెయ్యవలసివున్నది.

### తాత్కాలికపు నిలుపుదలమాత్రమే

"బ్రిటన్ భారతదేశంతో తాత్కాలికపు ఒడంబడికను చేసుకొన్నప్పుడు బ్రిటిష్ ప్రభుత్వం చేసుకున్న స్టర్లింగ్—డాలర్ మారకపు ఏర్పాట్ల ఫలితంగా బ్రిటన్‌కువున్న డాలర్ నిల్వలు విపరీతంగా తరిగిపోయి ఇప్పు డత్యంత విషమ పరిస్థితి యేర్పడింది. ఈ డాలర్ల వ్యయాన్ని తగ్గించుకోడానికి బ్రిటన్ ఇప్పుడు గట్టిచర్య తీసుకోవలసివచ్చింది. ఈ ఉద్దేశంతోనే బ్రిటిష్ ప్రభుత్వం నిన్న ఒక ప్రకటన చేసింది.

దీనిలో డాలర్లు చలామణిలోవున్న దేశాలలో తమ స్టర్లింగ్‌ను స్వేచ్ఛగా ఖర్చు పెట్టుకోడానికి ఇతర దేశాలకు వున్న హక్కు తాత్కాలికంగా రద్దు చెయ్యబడింది. ఇందు మూలంగా స్టర్లింగ్ మారకపు విధానం పూర్తిగా రద్దు చెయ్యబడడం లేదని, అది తాత్కాలికంగా మాత్రమే నిలిపివెయ్యబడిందని బ్రిటిష్ ప్రభుత్వం మనకు హామీయిచ్చింది. పరిస్థితులు అనుకూలంగా మారగానే ఈ విధానం యథాపూర్వకంగా అమలుజరపబడుతుందనికూడా బ్రిటిష్ ప్రభుత్వం స్పష్టపరిచింది. బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటనవల్ల మనంచేసుకొన్న తాత్కాలికపు ఒడంబడికకు ఎట్టిభంగం కలగడంగాని, అది రద్దు కావడంగాని జరగలేదు. స్టర్లింగ్ ప్రమాణాన్ని సుస్థిరంచెయ్యడం కోసమే బ్రిటిష్ ప్రభుత్వం ఇట్టి చర్యను తీసుకోవలసివచ్చింది.

"బ్రిటిష్ ప్రభుత్వం కోరినట్టు మనం మిక్కిలి పొదుపుగా వుండడానికే ప్రయత్నించ దల్చుకొన్నాము. దీనివల్ల మన అవసరాలను కావలసిన డాలర్లుకూడా లభ్యమౌతాయి.

"మన ప్రభుత్వం దిగుమతులపై ఇదివరకే కఠినమైన నిషేధాలను విధించింది అయితే, మనం విదేశాలనుంచి ఆహార పదార్థాలను దిగుమతి చేసుకోక తప్పదు.

### ఉత్పత్తి అభివృద్ధి కావాలి

"మన స్టర్లింగ్ నిల్వలను జాగ్రత్తగా వినియోగించుకుంటూ, మన దిగుమతులకయే వ్యయాన్ని మన ఎగుమతులపై వచ్చే ఆదాయంతో చెల్లించుకోడానికి ప్రయత్నించవలసివున్నది. కనుక వీటి అన్నిటిదృష్ట్యా, మనం మన అవసరాల నిమిత్తమేకాక ఇతరదేశాలకు ఎగుమతి చెయ్యడానికి కూడా చాలినంతగా ఉత్పత్తులను అధికం చేసుకోవలసివున్నది."

## ఆంగ్లో-అమెరికన్ ఆర్థిక సంభాషణలు పరిసమాప్తి

వాషింగ్టన్, ఆగస్టు 23—

బ్రిటన్ డాలర్ విషమ పరిస్థితి విషయమై వాషింగ్టన్‌లో ఐదురోజులుగా జరుగుతున్న ఆంగ్లో—అమెరికన్ సంభాషణలు నిన్నరాత్రిలో ముగిశాయి బ్రిటిష్ ప్రతినిధివర్గ నాయకుడు సర్ విల్‌ఫ్రెడ్ ఈడీ, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండు డిప్యూటీ గవర్నర్ మిస్టర్ యిరాన్ కొబ్బాల్డ్ ఈ వారాంతంలో లండన్ తిరిగి వెళుతున్నారు. వీరు నాయు వాషింగ్టన్‌లో జరిపిన సంభాషణలను గురించి తమ ప్రభుత్వాని కెరింగించి. వారి ... తీసుకోవలసిన చర్యను గురించి చర్చిస్తారు

బ్రిటిష్ ప్రతినిధి వర్గానికి చెందిన తక్కిన సభ్యులు ముఖ్యమైన వాణిజ్యసభ ... గురించి వచ్చేవారంలో ... లోనే వుండిపోయారు. ... సంభాషణలు తిరిగి కొద్ది వారాలలో ప్రారంభమౌతాయి.

[illegible]

### శ్రీ రామచంద్రయ్య

బెజవాడ, ఆగస్టు 22 —

రాజ్యాంగ పరిషత్తు బ్రాహ్మణ సభ్యుడుగా ఎన్నికైన ... శ్రీ రామచంద్రయ్య సత్యాగ్రహిగారు తన అసమ్మతి తెలుపుతూ నేటికి ఏడునాళ్లగ్గరోజులనుంచి నిరశనవ్రతం అవలంబిస్తున్నారు ఆయన స్థితి యిప్పుడు ప్రమాదకరంగా వున్నది.

## మెడగాస్కర్ జాతీయోద్యమం

### కొన్ని ప్రాంతాలలో విప్లవకారుల పైచెయ్యి

లసమచ్చు విలుయుతుసు ఫ్రెంచి ప్రకటన

పారిస్, ఆగస్టు 22—

ఫ్రెంచి సైనికులు మెడగాస్కర్‌లోని రాజధాని, పరిసర ప్రాంతాలలో మెడగాస్కర్ జాతీయవిప్లవకారులను అణచివేసారని ఫ్రెంచివార్తాసంస్థ తెలుపుతున్నది.

మెడగాస్కర్ దీవిలో ఫ్రెంచి సైనికులు, మెడగాస్కర్ విప్లవకారులకు మార్చి 29 వ తేదీనుండి జరుగుతున్న పోరాటం గురించి తెల్పుతూ, చాలామంది విప్లవకారులు పట్టుబడ్డారని, జాతినుంచి పరిస్థితి అభివృద్ధి అవుతున్నదని పేర్కొన్నది.

ఇంకా ఈ క్రిందివిధంగా తెలియచెయ్యబడింది:

"మాద్రాసి విధానాన్ని అవలంబించి ఫ్రెంచి సైనికులు, విప్లవకారులకు ఆహారపదార్థాలు అందకుండాచేశారు. దాని ఫలితంగా విప్లవకారులు ధైర్యం లేకపోయింది.

"విప్లవకారులు జూన్ నెలలో దుర్భేద్యమైన పరిస్థితిలోవుంటిగా, ఆ విమ్మట వారికి ఆశ్రయం పోయినట్టు కానవస్తున్నది.

"ఈ మధ్య మెడగాస్కర్‌దు అదనంగా ఫ్రెంచిసైన్యాలు వెళ్ళడంవల్ల ఇప్పుడు ఫలితం కానవస్తున్నది. ముఖ్యంగా తీరప్రాంతాలలో పరిస్థితి అభివృద్ధి అయింది.

"ఇప్పటికీ ఫ్రెంచి సైనికుల వశంకాకుండా వున్న ప్రాంతాలలోకూడా విప్లవకారులు త్వరలో అణచి వెయ్యబడగలరు."

## రాజ్యాంగ పరిషత్తు యూనియన్ శాసనసభ

### వాటి నిర్వహణ గురించి నిపుణుల సంఘం సిఫారసులు

న్యూఢిల్లీ, ఆగస్టు 23—

రాజ్యాంగ పరిషత్తు రాజ్యాంగ నిర్మాణ బాధ్యతను, శాసనసభా కార్యకలాపాలను సంయుక్తంగా నిర్వహించడం గురించి రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షునిచే నియమించబడిన ప్రత్యేకసంఘం తనపని ముగించినదని తెలుస్తున్నది.

ఈ ప్రత్యేక సంఘం ఈక్రింది విధంగా సిఫారసు చేస్తున్నది:

"వెంటనే శాసనసభా కార్యక్రమం ప్రారంభించ దలచినట్లయితే, అందునిమిత్తమై ప్రత్యేకం శాసనసభగా రాజ్యాంగ పరిషత్తును సమావేశపరచవచ్చు.

"డాక్టర్ రాజేంద్రప్రసాదు ప్రభుత్వమంత్రి గనుక ఈ సమావేశానికి మరొకరిని అధ్యక్షుడుగా ఎన్నుకోవాలి.

"రాజ్యాంగ పరిషత్తులో సభ్యులు కాని మంత్రులుకూడా శాసనసభలో హాజరుకాగలరు. ఈ యేర్పాటు 1935 చట్టంలో నేటిలదు. నిజానికి ఆ చట్టమే అనుసరించబడుతున్నది.

"కాని, శాసనసభాకార్యక్రమం ఒకటి రెండు గంటలు మాత్రమే జరపదలచినట్లయితే, రాజ్యాంగపరిషత్తు సమావేశం జరుగుతూవున్నప్పుడే ఒకటి, రెండు గంటలు అందు నిమిత్తం వినియోగించవచ్చు. ఈ విధమైన శాసనసభా సమావేశాలలో ముఖ్యవిషయాలను గురించి చర్చించగలరు."

శాసనసభవారు వివేక, రాజకీయ రక్షణ సమస్యలను గురించి చర్చించేటప్పుడు సంస్థాన ప్రతినిధులు శాసనసభలో పాల్గొనడానికి హక్కు కలదనీ, ఇతర సమస్యలపై చర్చలలో పాల్గొనడానికి వీరి కధికారంలేక పోయినప్పటికీ, వారిని పాల్గొన నియ్యడం మంచిదని ఈ నిపుణుల సంఘం సూచించింది.

## తాజావార్తలు

కలకత్తా ఆగస్టు 23—

ఇండియన్ రెడ్‌క్రాస్ సంఘంవారి విమానం మొంబాయిలో ఇండియానుంచి ఇండోనీషియాకు బయలుదేరింది రేపు మరోవిమానం వెళ్ళగలదు. గాయాలకు మందులు, కట్టుకట్టే గుడ్డలు మున్నగునవి మొత్తం 7000 పౌనుల బరువుగలవి నేటి విమానంలో వెళ్ళాయి ఇండోనీషియన్ రెడ్‌క్రాస్ సంఘంవారి విజ్ఞాపనను అనుసరించి ఇవి పంపబడ్డాయి.

1వ పేజి తరువాయి

... ఇండియన్ యూనియన్ పతాకాన్ని ఎగురవేసినందుకు... ప్రతిఘటన ఇత్తెహాదుల్ ముస్లిమీన్ ... పతాకాన్ని ... ముస్లిములు ఎదిరించారు ... సికింద్రాబాద్, ... కాంగ్రెస్ కేంద్రాలలో ... ఇండియన్ యూనియన్ పతాకాన్ని ... తెలియచేశారు.

సికింద్రాబాద్‌లో ఒక మసీదుమీద ఎగురుతున్న యూనియను జాతీయ పతాకాన్ని దించివేశారట

ఆగస్టు 15 వ తేదీన ఎగురవేయబడిన ఎన్నో చోట్ల ఎగురుతున్న జాతీయ పతాకాన్నికూడా సంస్థాన పోలీసులు తొలగించివేశారని, ప్రభుత్వోద్యోగులు కాంగ్రెస్ వాదులను నోటికివచ్చిన దుర్భాషలాడుతూ ఇత్తెహాద్-ఉల్-ముస్లిమీన్ సంస్థను సర్వవిధాల మద్దతు నిస్తున్నారనికూడా రామచంద్రరావుగారు ఆరోపించారు.

## విశేషాంశ పట్టిక

మనుచు రేటు

బొంబాయి, ఆగస్టు 23 —

| | రు. అ. పై. |
|---|---|
| సవరం పిల్లరకరా | 74. 3.0 |
| వాట్ల బంగారం | 112 10.0 |
| మూనా బంగారం | 111 10.0 |
| వెండి పంటు కట్లు | 177 8.0 |
| వెండి తులం | 1.72.6 |

న్యూయార్కు పత్తి [అక్టోబర్]

ఆగస్టు 22—

| | |
|---|---|
| నేటి ఓపెనింగు | 32 50 |
| నేటి క్లోజింగు | 32 06 |

1947 సర్వజిత్‌నామ సంవత్సర నిజ శ్రావణ బహుళ అష్టమి ఆదివారం ఆగస్టు 24-వ తేదీ

అష్టమి పగలు 9-17 గంటలవరకు

అనూరాధ నక్షత్రం పగలు 5-0 గంటలవరకు

వర్జ్యం: రాత్రి 10-58 నుంచి 12.41 గం

## ఆగ్రా కోటపై జాతీయ పతాక

### ప్రతిష్ఠాపించబడిందని యు. పి. ప్రభుత్వ ప్రకటన

### పతాకకు అవమానం జరిగిన దన్నవార్త అసత్యమైనదట

లక్నో, ఆగస్టు 21—

ఆగ్రా కోటలో సైనికులు స్వాతంత్ర్య దినోత్సవంనాడు జాతీయపతాకాన్ని అవమానించినారని కొన్ని పత్రికలలో ప్రచురించబడిన వార్తను ఖండిస్తూ నేడు యు. పి. ప్రభుత్వం ఒకప్రకటన చేసింది.

ఆగ్రాకోటలో జాతీయ పతాకానికి అవమానం జరిగిందనేవార్త కేవలం దురుద్దేశంతో ప్రకటించబడిందని, స్వాతంత్ర్య దినోత్సవంనాడు కోటమీద జాతీయపతాకం ప్రతిష్ఠాపించబడడమే కాక కార్యక్రమం ప్రకారం ఉత్సవం అతివైభవంగా జరిగిందని, ఈ పతాకోత్సవానికి వేలాదిప్రజలు హాజరైనారని కూడా ఈ ప్రకటనలో యు. పి. ప్రభుత్వం వివరించింది.

## బెజవాడలో దారుణ వర్షపాతం

బెజవాడ, ఆగస్టు

బెజవాడలో మూడురోజులనుంచి ప్రబలంగా వర్షాలు కురుస్తున్నవి. నిన్నటినుంచి నేటిపుదయం 8 గంటలవరకు దాదాపు తొమ్మిది దుక్కులవర్షం కురిసింది. మరిరెండు రోజులవరకు వర్షాలు అధికంగానే కురియవచ్చునని అనుకుంటున్నారు.

ఈ వర్షాలు పంటలకు మంచివేనట.

ఆంధ్రదేశం, రాయలసీమ, మైసూర్, కూర్గ్ దక్షిణ కనరా, ఉత్తరకేరళ ప్రాంతాలలో వర్షాలు ప్రబలంగా కురియగలవని శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.


# నోటీసు

బొంబాయి మ్యూచువల్ ఎస్యూరెన్సుసొసైటీ లిమిటెడ్‌వారు విశాఖపట్నంజిల్లా విజయనగరంలో 15-8-1946 తేదిని చనిపోయిన లేటు యడ్ల కామేశ్వరరావుగారి పేరున నిమిత్తం యిచ్చిన పోలసీ నెం॥ 79384 రు పోయినట్లు లేక అమ్మకించినట్లు లేక దొరికినట్లు తెలియవచ్చినది. పదరు పోలసీలో ఎవరికైనా హక్కు వున్నయడల సొసైటీ హెడ్డు ఆఫీసుకు వెంటనే తెలియచేయవలయును. ఈ తేదీ లగాయితూ 1 నెలరోజుల లోగా యీ దిగువ సంతకందారుయెదుట యుక్తమయిన హక్కుగల అధికారపత్రములు దాఖలు చేయనియెడల Mrs. యం ... ఉరఫ్ ... అని నియమితమయిన పోలసీ హక్కుదారు యొక్క హక్కు ఆమోదించ నిర్ణయింపబడును

తేదీ 22-8-47 బొంబాయి మ్యూచువల్ బిల్డింగు, హార్న్‌బి రోడ్డు, బొంబాయి.

బొంబాయి మ్యూచువల్ లయిఫ్ ఎస్యూరెన్స్ సొసయిటీ. లిమిటెడ్ టి. పి. ... మేనేజరు

# వేలం నోటీసు

అనేక ... సినిమా బిల్డింగ్స్, ... ఫర్నిచరు, ... సినిమాలకు అవసరమైన ... టెంపరరీ ... ఎలక్ట్రిక్ ఫిట్టింగ్స్, ... డి. అండ్ ఎం ... లనాల్ ... ఇవి ... లో ... ప్రాంతాలలోను వున్నవి ఇవి ... బొంబాయి ... పబ్లిక్ ఆక్షన్ సెప్టెంబర్ 3 వ తేదీని, అనేక రోజులవరకు పగలు 10 గంటలకు ఏర్ హౌస్. అండ్ ... ఉత్తరువుల ప్రకారం వేలం వేయబడతాయి. —మేనేజర్.

# ప్రకటన

నూతన పద్ధతిలో సరసమైన ధరలకు అందముగా అంతా టేకు కర్రతో తయారైన పెట్టె రాట్నములు, కదుర్లు, మేలైన ఏకులు, ఎలెక్ట్రిక్ స్విచ్చిబోర్డులు దొరకును. మహాత్మ చరఖా నర్సరీలు)

బెజవాడ. (కృష్ణాజిల్లా.

## శృంగార దేవత

యశు మనసును వశంతంయటువు గిఢవిన వెను యువజనుల తలపెన్ట్రుకలలో చిరస్థాయి నుగు నని మహాకవి కాళిదాసు పలికెను. దేవతలను సహితము ముగ్ధులనుచేసి యార్థించు నా కేశ సంపదను కేశవర్ధని నుపయోగించి సర్వకాలముల యందు మనోజ్ఞముగ వృద్ధిచేసికొనరాదా!

కేశవర్ధని మీ శిరోజములకు ప్రకాశమును, ప్రకాశమునకు తగిన అందము, అందమునకు తగిన యౌవనము నిచ్చును విశేషించి బాల్యమునుండియే కురుళ్ళను గిటకరవి రాలనీయక కాపాడును కేశ వర్ధని తులలేని చక్కని పెన్నెరులను ఆపెని కురులు మీ కద్వితీయ సౌందర్యమునిచ్చును.

# కేశవర్ధని

నేడే మీ కురులకు కేశవర్ధని వాడుడు

వినా తలనొప్పులను

అందముగా పెంచి బలపరచును.

కేశవర్ధని ఆ 12. కేశవర్ధని షాంపూ ఆ 12.

పోస్టేజి ప్యాకింగు వేరు

వర్తకులందరి యొద్ద దొరకును

లేక

సౌత్ ఇండియా కెమికల్స్

కోయంబత్తూరు.



# బహిష్టు

ఏ కారణంవలన, ఎంత కాలంగా నిలిచి పోయినా, ...

... ఇవయోగిస్తే. 24 గంటలలో నిరపాయంగా సుల భంగా బహిష్టు అవవచ్చు అమోఘంగా పని చేస్తుంది. కాంట్రాక్టు వ్రాసి ఇస్తాము. గవర్న మెంటు రిజిష్టర్డు, గ్యారంటీడ్ రు. 4-4-0.

దంపతి "సఖ" మీ ఇష్టానుసారం సంతాన నిరోధం అమోఘంగా పనిచేస్తుంది. నిరపాయ శాశ్వత గుణమిచ్చేది రు. 4-4-0. తాత్కాలిక గుణమిచ్చేది రు. 2-0-0.

శ్రీ వి. పి. ఖర్చు 12 అణాలు ప్రత్యేకం

"మదన విలాస్ ఎసెన్సు" సర్వోత్కృష్టము. నవాల ప్రాశస్త్యం, శక్తిహీనత, మంద ...తనం మున్నగువాటిని అద్భుతంగా పార ద్రోలుతుంది 7 రోజులు ఉపయోగిస్తే చాలు. దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి.

వెల రు. 2-8-0

Kaviraj M. Kabyatirtha,

70, Cornwallis Street, Calcutta.



## టాన్సో-క్యూర్

ఆపరేషన్ లేకయే

గొంతులోనికండలనుహరించును

నెలకు మందుసీసా రు. 4/.

మావద్ద అనేకరకములఆయుర్వేద

ఔషధములుదొరకును.

శ్రీచెన్నకేశవఫార్మశీ,మచిలిపట్నం.



## వధువు కావలెను

"రు 50,000 ల భూస్థితి 32 వయస్సు చదువరి. ఆంధ్ర బ్రాహ్మణుని నెల 1 కి రు 150 ఆర్జితముగలవార్కి చదువరియై, సంగీతము తెలిసి గౌరవకుటుంబములకు చెందిన బ్రాహ్మణ వధువు కావలెను ఏ శాఖ అయినను సరే"

పోస్టు బాక్సు నెం. 300. C/o ఆంధ్రప్రభ.


# "ఇది జాప్యానికి సమయం కాదు": ఇండొనీసియాపై చర్చ సందర్భాన సోవియెట్ రష్యా ప్రతినిధి హెచ్చరిక

## తూర్పు ఇండొనీసియా, బోర్నియోల వాదం విన భద్రతా సంఘం తిరస్కృతి

### ఉభయ సమ్మతమైన పరిష్కార మార్గాన్వేషణ ప్రయత్నాలన్నీ విఫలమైపోయిన సూచన

లేక్‌సక్సెస్, ఆగస్టు 22—

డచ్-ఇండొనీసియన్ వివాదంపై చర్చజరిగే సందర్భాన తూర్పు ఇండొ నీసియా, బోర్నియోల వాదాలను వినాలన్న ప్రతిపాదనను భద్రతాసంఘ సభ నేటి సమావేశంలో తిరిగి తిరస్కరించింది.

డచ్-ఇండొనీసియన్ వివాదం విషయంలో ఒక రాజీ పరిష్కార మార్గాన్ని అన్వేషించడం కోసం జరిగిన యత్నాలన్నీ విఫలమైనట్లు అభిజ్ఞ వర్గాలవారు నేడు అన్నారు.

పరిష్కారం విషయమై అతిశీఘ్రంగా వ్యవహరించడం అవసరమని భద్రతాసంఘ సభలో రష్యన్ ప్రతినిధి గ్రోమికో నేడు హెచ్చరించారు.

నెదర్లెండ్స్ ప్రతినిధి డాక్టర్ వాన్‌క్లెఫెన్స్ భద్రతాసంఘసభకు నేడు ఒక విజ్ఞప్తిచేస్తూ, డచ్ ఇండొనీసియన్ సమస్యపై చర్చను విరమించ వలసిందని కోరారు. అలా విరమించే పక్షంలో తామే (డచ్-ఇండొనీసియనులు) సమాలోచనల ద్వారా వివాదాన్ని పరిష్కరించుకోగల మన్నారు.

ఉభయుల వివాదపరిష్కారంలోను భద్రతా సంఘం ప్రమేయం కలిగించుకోవి లోవృతగలదని సూచించే ఒక తీర్మానాన్ని అమెరికన్ ప్రతినిధి మిస్టర్ హెర్షల్ జాన్సన్ ప్రతిపాదించారు.

ఉభయపక్షాలు కోరితే ముగ్గురు సభ్యులుగల ఒక కౌన్సిల్ ఉపసంఘంద్వారా పరిష్కారానికి తోడ్పడవచ్చునని తన తీర్మానంలో ఇతడు సూచించాడు.

ఉభయపక్షాలు భద్రతాసంఘంలోని ఇద్దరు సభ్యులను ఎన్నుకోవలెనని, ఆ ఇద్దరూ మరొక సభ్యుని నామినేట్ చెయ్యవచ్చునని కూడా మిస్టర్ జాన్సన్ అన్నారు.

### గ్రోమికో విమర్శ

ఈ తీర్మానాన్ని సోవియెట్ ప్రతినిధి మస్యూర్ ఆండ్రీ గ్రోమికో తీవ్రంగా వ్యతిరేకిస్తూ అది మిత్రరాజ్యసమితిని విస్మరించి అలక్ష్యం చెయ్యడమే కాగలదన్నారు.

ఒకేవియాలోని అగ్రరాజ్య సంచకం రాయబారులకు ఇండొనీసియా పరిస్థితిని తెలియజేయవలసినదిగా ఆదేశించవలెనంటూ ఆస్ట్రేలియా, చైనాలు చేసి ప్రతిపాదనను కూడా మస్యూర్ గ్రోమికో విమర్శించారు.

ఒకేవియాలోని అగ్రరాజ్య రాయబారులలో బ్రిటిష్, ఫ్రెంచి, అమెరికన్ రాయబారులకు నెదర్లెండ్స్ ఎడల ఎక్కువ అభిమానమనీ, ఆస్ట్రేలియా, చైనాల ప్రతిపాదనను అంగీకరించడంకూడా మిత్రరాజ్యసమితిని విస్మరించడమే కాగలదని చెప్పి మస్యూర్ గ్రోమికో ఇలా అన్నారు:

"ఈ ప్రతిపాదనల అంతర్యం వివాదంలో మధ్యాయి నిర్ణయాన్ని అంగీకరించడం వినాతదన్యం కాజాలదు. ఈ విషయంలో వాస్తవికమైన చర్యనే కనక భద్రతాసంఘసభ తీసుకోదలచినట్లయితే రెండు సంఘాలను అది నియమించాలి. ఒక సంఘాన్ని యుద్ధవిరమణ ఉత్తరువు సక్రమంగా పాలించబడినదీ లేనిదీ పర్యవేక్షించడానికి మరొక సంఘం పంచాయతీజరపడానికి ఈ రెండు పనులకు ఒకసంఘ మొన్నే నియమించవచ్చును కూడా.

"భద్రతాసంఘసభ ఈ సందర్భంలో శీఘ్రంగా వ్యవహరించాలి. ఏ సంఘాన్ని నియమించినా దానిలో 11 గురు భద్రతా సంఘ సభ్యులుగాని, అంతకు తక్కువగాగాని వుండాలి ఇది అతిప్రధానమైన సమస్య కనక దీనిని అలక్ష్యంచెయ్యడానికి రష్యన్ ప్రతినిధులు సమ్మతించరు."

(6 వ కాలం తరువాయి)

భాషలో వ్రాయబడిన ఒక స్వాతంత్ర్య గీతాన్ని అతను సభ్యులకు చూపించాడు.

రెండవసారి జోక్యం కలిగించుకొన్నది ఈజిప్షియన్ సోషలిస్టు ఫెల్లా పార్టీ అధ్యక్షుడు కెమెల్‌కోత్.

బ్రిటన్, ఈజిప్టులు తిరిగి ముఖాముఖీ రాయబారాలు ప్రారంభించాలన్న బ్రెజిల్ తీర్మానాన్ని భద్రతా సంఘసభ ఆమోదిస్తే, తాము తిరిగి భద్రతా సంఘసభకు ఫిర్యాదు చెయ్యవలసి వుంటుందని మాటీ పాషా అనగానే ఇతడు కోపంతో అతని పైకి లంఘించాడు.

## వీటో అధికారాన్ని సవరించాలని మిత్రరాజ్య సమితికి ఆస్ట్రేలియన్ ప్రభుత్వ ప్రతినిధి ప్రతిపాదన

లేక్‌సక్సెస్, ఆగస్టు 22—

వీటో అధికారప్రయోగం విషయమై తాను ఇది వరలోచేసిన తీర్మానాన్ని సవరించవలసిందని కోరుతూ ఆస్ట్రేలియా మిత్రరాజ్యసమితి అసెంబ్లీకి నేడు ఒక ప్రతిపాదన చేసింది.

తన ప్రతిపాదనను సెప్టెంబర్ 16 వ తేదీని ఫ్లషింగ్ మెడోస్‌లో ప్రారంభం కానున్న మిత్రరాజ్యసమితి అసెంబ్లీ ఎజెండాలో చేర్పించవలసిందని కోరుతూ ఆస్ట్రేలియా ఈ ప్రతిపాదనను నేడు భద్రతాసంఘ సభలో చేసింది.

వీటో ప్రయోగాన్ని ఆదినుంచి ప్రతిఘటిస్తూ వచ్చిన రాజ్యాలలో ఆస్ట్రేలియాదే అగ్రస్థానం. సెప్టెంబర్ 16 వ తేదీని సమావేశమైనపుడు వీటో అధికారం విషయంలో తాను ఆమోదించిన తీర్మానం ఎంతవరకు సక్రమంగా అమలులో పెట్టబడినది సమీక్షచెయ్యవలసినదని ఆస్ట్రేలియా తన ప్రతిపాదనలో అసెంబ్లీని కోరింది.

గతసంవత్సరం న్యూయార్కులో మిత్రరాజ్య సమితి అసెంబ్లీ సమావేశమైనపుడు వీటో అధికారప్రయోగంపై చిన్నరాజ్యాలు జరిపిన విమర్శ తీవ్రస్వరూపం వహించినందున ఈసారికూడా ఒక వంక రష్యా పదేపదేగా వీటోను ప్రయోగిస్తూ వుండడం దృష్ట్యా తీవ్రచర్చ జరుగగలదని చెప్పవచ్చు.

గతసంవత్సరం డిసెంబర్ 13 వ తేదీని మిత్రరాజ్యసమితిఅసెంబ్లీ ఫ్లషింగ్ మెడోస్‌లో సమావేశమైనపుడు ఒక తీర్మానం చేస్తూ అగ్రరాజ్యాలు భద్రతాసంఘ కార్యనిర్వాహణకు అంతరాయం కలిగే విధాన ఈ వీటోను ప్రయోగించకుండా వుండడంలో కడు జాగ్రత వహించవలెనని సూచించింది.

ఈ తీర్మానాన్ని అసెంబ్లీ 36 వోట్లు అనుకూలంగాను, ఆరువోట్లు ప్రతికూలంగాను రావడంతో అంగీకరించిన పిదప ఈ సంవత్సరం మార్చినెల వరకూ వీటో హక్కు తిరిగి ప్రయోగించబడలేదు.

కార్ఫూ అఖాతంలో తన ఓడలు మునిగిపోయిన సందర్భాన బ్రిటన్ అల్బేనియాపై ఫిర్యాదుచేసిన సందర్భంలో భద్రతాసంఘ సభచేసిన నిర్ణయాన్ని ఈ ఏడాది మార్చినెలలోనే రష్యా వీటోచేసింది.

రష్యా ప్రయోగిస్తూవచ్చిన వీటో మూలంగా గ్రీస్ పరిస్థితిపై భద్రతాసంఘసభ ఎట్టి చర్యతీసుకొనడానికి అవకాశం లేకపోయింది.

రష్యా వీటో ప్రయోగం మూలంగానే మిత్రరాజ్యసమితిలో ఆస్ట్రియా, ఇటలీ, ఐర్లెండ్, పోర్చుగల్, ట్రాన్స్‌జోర్డాన్‌ల సభ్యత్వానికి అవకాశం లేకపోయింది.

భద్రతా సంఘసభలో వీటో ప్రయోగం కూడదని వాదించే అర్జెంటీనా మిత్రరాజ్యసమితి అసెంబ్లీ సర్వసభ్య సమావేశం జరిపి మిత్రరాజ్య ప్రణాళికనుంచి వీటోను సంబంధించిన నిబంధనలనే తొలగించివేయాలని ఇదివరకే సూచించింది.

## 1939 నవంబర్ నెలలో హిట్లర్ అంచనాలు

నదుక్కుపోవడంవల్లనే జర్మనీ విజయం పొందగలదనీ, విజయం లభ్యమైననాడు ఇతరుగుపొడుగు రాజ్యాల తాటస్థ్యానికి భంగం కలిగించినా, అది తృణప్రాయవిషయమే కాగలదని 1939 లో హిట్లర్ తన ప్రధాన సేనాధిపతులకు చెప్పినట్లు బ్రిటిష్ నౌకాశాఖవారు కొత్తగా ప్రకటించిన కొన్ని రహస్యపత్రాల ద్వారా తెలియవస్తున్నది.

1939 నవంబర్ 23 వ తేదీని నాటి పరిస్థితులను సమీక్షచేస్తూ తన ప్రధాన సేనాధిపతులకు హిట్లర్ ఒక నివేదికను పంపించాడు. ఆ నివేదికలో అతడు పోలెండ్ పతనం తర్వాత దాదాపు అన్ని యూరోపియన్ రాజ్యాల బలాబలాలను, వాటి ఉద్దేశాలను తనకు తోచినట్లు వివరించడానికి యత్నించాడు.

యూరోపియన్ దేశాలను ఒక్కటొక్కటిగా పేర్కొని, హిట్లర్ కిందివిధంగా వ్రాశాడు:

### సోవియెట్ రష్యా

యుద్ధరంగంలో నిలవగల దార్ఢ్యం ప్రస్తుతం రష్యాకు లేదు. రష్యా మనతోచేసుకొన్న ఒడంబడికకు స్టాలిన్ అధికారంలో నున్నంతవరకు భిన్నం జరగబోదు. బ్రిటన్, టర్కీ మొదలైన వాటికి విరుద్ధంగా రష్యా చర్య తీసుకోగలదని ఆశించడానికి వీలులేదు. అయితే, వర్షాలలో తన పలుకుబడిని హెచ్చుచేసుకోడానికి అది ప్రయత్నించవచ్చు. మెక్కువలపాటు జాతీయ పునర్నిర్మాణం కొనసాగితే, ముఖ్యంగా స్టాలిన్ పదవీభ్రష్టుడైతే, రాజకీయంగా రష్యా వైఖరిలో మార్పు రావచ్చు.

### ఇటలీ

విస్తృత రోమన్ సామ్రాజ్య నిర్మాణాన్ని లక్షిస్తున్న డూచే (ముసోలినీ) తన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాడు. యుద్ధపరిణామాలు జర్మనీకి మరికొంత అనుకూలంగా నున్నట్లు కానవచ్చినంతనే ఇటలీ బాహాటంగా జర్మనీ పక్షాన చేరగలదని ఆశించవచ్చు. అయితే, ఈ విధానాన్ని అనుసరిస్తున్నవాడు డూచే. అతని ఫాసిస్టు అనుచరులు మాత్రమే. డూచే పతనం చెందితే, ఇటలీ విధానం మారుచెందవచ్చు. అప్పు డది జర్మనీపట్ల ప్రతికూలవైఖరిని అనుసరించవచ్చు.

### గ్రేట్ బ్రిటన్

జర్మనీ సర్వవిధ్వంసనానికి బ్రిటన్ కృతనిశ్చయంతో వున్నది. ప్రస్తుతం దానికి తగిన ఆయుధబలం, ఇతర సాధన సంపత్తి లేదు.

### ఫ్రాన్స్

దీనికి పెద్ద సుశిక్షితసైన్యం లేకపోలేదు. (తొమ్మిది నెలల శిక్షణమాత్రమే). అయితే, ఆధునిక యుద్ధానికి తగు సాధనసంపత్తి లేదు. ఫిరంగులు, మందుగుండు మొదలైనవి పాతవరకు గత యుద్ధంలో మిగిలిపోయిన సరుకే.

### స్కాండినేవియన్ రాజ్యాలు

జర్మనీ, రష్యాల ఒత్తిడివల్ల స్కాండినేవియన్ రాజ్యాలు (నార్వే, స్వీడన్) ప్రస్తుతం తటస్థంగా వున్నాయి. ఈ రాజ్యాలలోని సోషలిస్టు పార్లమెంటరీ ప్రభుత్వాలు మన నాజీతత్వం ఎడల సహజంగా వైరుధ్యభావం కలిగినట్టివి. జర్మనీ దెబ్బతింటే, వాటి ప్రస్తుత వైఖరి పరివర్తనం చెందడం సహజం.

### హాలెండ్-బెల్జియం

వీటి ప్రజానీకంలో ఫ్లెమిష్ విభాగానికి చెందినవారు వినా, మిగిలిన వారందరు బ్రిటన్, ఫ్రాన్సుల ఎడల అత్యధిక సానుభూతిగలవారే. మన ఒత్తిడి కారణంగా ప్రస్తుతం వారు పూర్తిగా తాటస్థ్య వైఖరిని అవలంబిస్తున్నారు. బ్రిటన్, ఫ్రాన్సులు ఇతోధిక సైనిక బలాన్ని ప్రదర్శిస్తే, మనం యుద్ధంలో దెబ్బతింటే ఈ దేశాలు జర్మనీకి ఎదురుతిరగవచ్చు.

### ఆగ్నేయ యూరప్

యూరప్ ఆగ్నేయ దిశలోని రాజ్యాలు (రుమేనియా, హంగరీ, గ్రీసు మొదలైనవి) రష్యా ఒత్తిడి వల్ల తాటస్థ్యాన్ని వహిస్తున్నవి. ఇవి మనతో ఆర్థికంగా సహకారం నెరపడానికి సుముఖత ప్రదర్శిస్తున్నాయి కూడా. యూగోస్లావియా తాటస్థ్యం, వహించడానికి ఇటలీ చాలావరకు కారణం.

### సారాంశం

ప్రస్తుతం సైనికబల సంపత్తి జర్మనీకే అత్యధికం. తూర్పునుంచి (రష్యానుంచి) పోటు వస్తుందనే భయం ఎంతమాత్రం లేదు. గడిచిన అర్ధశతాబ్దిలో ఇంతటి అనుకూలపరిస్థితి జర్మనీకి లభ్యం కాలేదు.

దెబ్బ కాచుకుందామనే ధోరణిలో జర్మనీ పడిపోతే, సైనిక బలాధిక్యత వ్యర్థమే కాకుండా, విదేశాంగ విధానపు దృష్ట్యాకూడా జర్మనీకి కష్టనష్టాలు తప్పవు విజయం మనకు లభ్యంకావడం ఎదా పెదా మనం నడుచుకుపోయినప్పుడే.

### నిర్ణయం

పడమటికి ప్రాసుకు పెళ్లి, బ్రిటన్‌కు ఎదురుగా నున్న ఫ్రెంచి కోస్తాను ఆక్రమించుకొని, సబ్‌మెరీనులతో, మందుగుండు గనులతో, విమానాలతో బ్రిటిష్‌వారిపై మనం పెద్దముట్టడి జరపాలి.

## జావా పరిస్థితి

### వాన్‌మూక్ ప్రకటన

రిపబ్లిక్ ప్రధాని ప్రకటన తనకు విస్మయం కలిగించలేదట

బటేవియా, ఆగస్టు 22—

డచ్ లెఫ్టినెంట్ గవర్నర్ జనరల్ డాక్టర్ హ్యూబర్టస్ వాన్‌మూక్ నేడు ఒక ప్రకటన చేస్తూ ఇండొనీసియనులను పోరాటం సాగించవలసినదిగా రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ షరీఫుద్దీన్ చేసిన ఆదేశం తనకు ఆశ్చర్యం కలిగించలేదని అన్నారు.

ఇండొనీసియాలో డచ్ సైనికులు తిరిగి పోలీస్ చర్యను ప్రారంభించగలరని—రిపబ్లిక్ రాజధాని నగరం జోగ్జకార్తాను వశపరుచుకొనడానికికూడా యత్నిస్తారని హేగ్‌నుంచి వెలువడిన వార్తలపై వ్యాఖ్యానించడానికి వాన్‌మూక్ నిరాకరించారు.

"ఇవి అధికార పూర్వకమైన పదంకులు మాత్రమే" అని ఇతడు అన్నాడు.

తమ వైఖరిని మార్చుకోవలసినదిగా జోగ్జకార్తాలోని రిపబ్లికనులకు తాను రేడియో లో సూచనచేసిన తర్వాతకూడా డచ్ సైనికుల సంఘర్షణలను, డచ్చివారికి వ్యతిరేకంగా ప్రచారాన్ని మానడం లేదన్నారు.

డచ్చి ఆక్రమిత ప్రాంతాలలో డచ్ సైనికులలో వ్యతిరేకంగా చర్యలు జరిపిన ఇండొనీసియనులను రిపబ్లికు అధీనంలోగల ప్రాంతాలకు పంపివేస్తున్నారు.

తమదేశ నిర్బంధంలో గల ఇండొనీసియనులను కూడా తిరిగి పంపివేయవచ్చునని ఇతడు అన్నాడు.

సాధ్యమైనంత త్వరలో తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వాన్ని నెలకొల్పనున్నాము. ఈ సందర్భంలో బటేవియా, తూర్పుజావా, సుమత్రా తూర్పుకోస్తా లలోగల వేర్వేరు పక్షాలను సంప్రదిస్తాము. ఒప్పిన జావాలోని పాసోయండన్ పార్టీని కూడా సంప్రతించవచ్చునని డాక్టర్ వాన్‌మూక్ అన్నారు.

డాక్టర్ వాన్‌మూక్ ప్రకటనకు పిమ్మట డచ్ సైనిక ప్రధాన కార్యాలయం ఒక ప్రకటన చేస్తూ జోగ్జకార్తా రేడియో ఆదేశానుసారంగా డచ్ ఏలుబడిలోగల గ్రామాలను ... ఇండొనీసియన్ మూకలపై డచ్ సైన్యాలు కొత్తగా చర్యలు తీసుకొన్నాయని అన్నది.

ఇండొనీసియన్ రిపబ్లిక్‌పై తిరిగి యుద్ధం ప్రారంభించవలసి హేగ్‌నుంచి ఇంతవరకు ఎట్టి ఆదేశం అందలేదని సిపకెౢ డప్ జన్రెండీన్ ప్రతినిధి అన్నారు.

## పశ్చిమ జావా కోస్తాపై దండయాత్ర

ఇప్పుడో ఇంకో జరుగవచ్చునట

జోగ్జకార్తా, ఆగస్టు 22—

...

## ఈజిప్టుపై చర్చ పునః ప్రారంభం

భద్రతాసంఘసభలో ఉద్రిక్త వాతావరణం

లండన్, ఆగస్టు 22—

...

(మిగతా 1 వ కాలంలో)





With

# KRISHNA FABRICS

ఆధునిక వస్త్రాలంకార విధానం సందర్భంలో కుట్టుపని వైశిష్ట్యం మాత్రమే కాక, వస్త్రాల మేలిమికూడా అతిప్రధానం. భోగలాలసులలో అగ్రగణ్యులకు కూడా సంతృప్తికలిగించే రీతిగా విశేషానుభవంతో రకరకాలుగా, అత్యంత ఆకర్షణీయంగా కృష్ణా ఫాబ్రిక్స్ ఉత్పత్తి చేయబడినవి. వస్త్రాల మేలిమికి, దృఢత్వానికి, పక్కా రంగులకు, మన్నికకు ఇవి ప్రఖ్యాతిగాంచినవి.

SRI KRISHNA WEAVING MILLS, BANGALORE CITY

KRISHNA Suitings & Shirtings

manufactured by

SRI KRISHNA WEAVING MILLS, SUBRAMANYAPURA, BANGALORE CITY.

SOLE DEALERS: YADALAM BROTHERS, LTD., BANGALORE CITY.

FAS. SK-8



10,000 టాన్సిల్సు కేసులు నయము చేయబడినవి

# టాన్సినాల్

గొంతుకలో పెరుగు మాంసకండలను ఆపరేషన్ లేకయే గ్యారంటీగా కుదుర్చును. "టాన్సినాల్" అన్ని మందుల షాపులలోను అమ్మబడును. 40 రోజులకు రు. 8/- 20 రోజులకు రు. 5/- టాన్సినాల్ లేబరేటరీ, 53, గోవిందప్ప నాయకన్ వీధి, మద్రాసు-1.



## జ్ఞాపకముంచుకోవలసిన విషయాలు

మదరాసు రాష్ట్రము ఆహారకొరతవలోను రానున్నది. నిల్వలపరిస్థితి అభివృద్ధి చెందనిచో, రేషనింగుపద్ధతికి భంగము కలుగవచ్చును. ఈ ఆహారకొరతతీరునందుచేయవలెననిన రెండే పద్ధతులు.

(1) ప్రజలు తమకు విజముగా రావలసిన రేషనులను మాత్రమే తీసికొనవలెను.

(2) ఉత్పత్తిదారు తనకు అదనముగా నుండిన వడ్లను, ఇతర ఆహారధాన్యములను ప్రభుత్వ పరముచేయవలెను.

మదరాసు గవర్నమెంటువారిచే ప్రకటింపబడినది.

DJK 7274

నేను అమెరికన్నట్టులు వెనుకబడి, తిరిగి ప్రాచీనపద్ధతులకు తాపిస్తున్నవి ... ఉత్తర హిందూదేశంలోని శిరోజాలంకార పద్ధతులు తిరిగి ఆచరణలోకి వస్తున్నవి. అలంకారంపైకిరి సంగతి అలా వుండగా, నేను ఎల్లప్పుడు స్త్రీలు తమ శిరోజాలను పరిపుష్టితకు మొదల్చునాసికై స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కాస్టర్ ఆయిల్‌ను ఉపయోగిస్తున్నారు. దీనిమూలంగా శిరోజాలు మృదువుగా, నిగనిగలాడుతూ పొడవుగా ఎదుగుతాయి. శ్రేష్ఠమైన స్వస్తిక్ ప్రొడక్టులలో కాంతిసబ్బు, ... స్వస్తిక్ షేవింగ్ స్టిక్, బట్టల సబ్బులు, గోవాలిన్ ...

# SWASTIK PERFUMED CASTOR OIL

UNMATCHED FOR QUALITY

SWASTIK OIL MILLS LTD., WADALA, BOMBAY.

BE INDIAN BUY INDIAN

సేల్సు ఆఫీసు - నం. 14, G. స్ట్రింగర్ స్ట్రీటు - (లోవర్సుప్రయను) - మద్రాసు

ఆర్కాట్ శ్రీనివాసాచార్ వీధి, బెంగుళూరు సిటి.



## శాంతి... సంపూర్ణ ఉపశాంతి!

# గ్రైపిజ్

పిల్లల జీర్ణకోశ వ్యాధులకు

SSK 147 T G

Ends Ringworm in 24 hours, Itches in 2 days only

సెగ కాలిపోటు, అడుగుపుళ్లు, గోఁకి ఇక్, అథ్లెట్స్ ఫుట్, వాపులు, మొటిమలు, రాష్, ఎగ్జిమా, గాయాలు, బొబ్బలు, పిల్లలకు, స్త్రీలకు తలమీది కురుపులు, దుర్వాసనవేసే చర్మం, ఇతర చర్మవ్యాధులను నివారిస్తుంది. అవసరమైతే కురుపులు, బొబ్బలవిషయంలో ఈ మలామును ఏ దుంప మానెలోనైనా పలచన చేయవచ్చును.

B-TEX WHITE OINTMENT



B-TEX OINTMENT MFG. CO BOMBAY

# లండన్ లో భారత స్వాతంత్ర్యోత్సవం

ఇండియా కార్యాలయ భవనంపై ఆగస్టు 15 వ తేదీన ఇండియన్ యూనియన్ పతాకం ప్రతిష్ఠించబడినప్పుడు ఆ మహోత్సవంలో పాల్గొన్న అనేక వేలమంది ముక్తకంఠాలతో చేసిన జయజయధ్వానాలు మిన్నుముట్టాయి. తమ సుదీర్ఘ మైన స్వాతంత్ర్య సమరం ఎట్టకేలకు ఫలించినందుకు భారతదేశంలో భారత ప్రజానీకం చేసుకొంటున్న ఆనందోత్సవాలకిది ప్రతిధ్వనిగా అనిపించింది.

భారతదేశాన్ని ప్రపంచ చరిత్ర ప్రవాహంలో ఇంతకాలం అడ్డేసింగా, ఇక పదవేసిపుంచే నిమిత్తం కుతంత్రాలను పన్నుతూవచ్చిన సామ్రాజ్యవాదుల పుట్టినిల్లైన ఈ సామ్రాజ్యరాజధాని నగరంలో, మన మాతృదేశంపై తమ అధివ్యాప్తిని సుస్థాపితం చేసుకొనే నిమిత్తం పర్తకులను రాయబారులను, రాజనీతిజ్ఞులను పంపుతూవచ్చిన ఈ ప్రపంచ వాణిజ్య కేంద్రస్థానంలోనే, ఎన్ని ఆవాంతరాలు వచ్చినా లక్ష్యంచెయ్యక మనం ఇన్ని సంవత్సరాలుగా సాగించిన స్వాతంత్ర్య సమర సత్ఫలితాన్ని కళ్లారా తిలకిస్తున్నాము; ఉత్సవం చేసుకొంటున్నాము. సత్యవిజయాన్ని చాటుతున్నాము. నేటితో లండన్‌కు నిర్భేద్య సామ్రాజ్యతత్వం కరిదిగా కొంతవరకు తీరిపోయాయి.

... ప్రాముఖ్యమైన పునస్సన్నాను పొందాము. ఈ ఖచ్చితమయంలో మనల నిర్వహించించడానికి అవ్వల ... భారతదేశ మిత్రులమవ్వ విస్తుట్రిక్ లేబర్ ... స్వాతంత్ర్య బానుకుయుంటం ... ప్రవాసిరంగం ఇదే అనందోత్సవంలో ... ప్రత్యేకక్ స్థానం ... ఈ సంగతిని గ్రహించి ... ఈ ఆనంద కాల పరిస్థితిలో ... ఆదాలంగా ఫుండిపోవలసి ...

పతాక ప్రతిష్ఠా, నోత్సవ ఎప్పుడు ... ప్రజానీకమూ హాలంతో అర్జిపిన్ ... వాటు

రెండు కొత్త కామన్సు హైకమిషనర్ల ... మిత్రులు ఏర్పాటు చేసిన స్ర్టీక హోటల్లో

ఉపన్యాసవేదికకు పైన విలువెత్తుకున్న గాంధి మహాత్ముని చిత్రపటం నిలపబడింది. ఇట్టి ఉత్తేజకర వాతావరణంలో ఆ ఉపన్యాసవేదికపై నుంచి అనేకమంది ప్రముఖులు ఈ సుముహూర్తం మహత్తర ప్రాధాన్యాన్ని గురించి, అంతరార్థాన్ని గురించి గంభీరోపన్యాసాలు చేశారు.

ఈ సుప్రభాత సన్నాయి కాంతులలో భారత జాతీయ పతాక ఉన్నత ధ్వజంపై ఆకాశ ముఖ్యంలో నిర్మలాలి తరగలలో నాట్యమాడుతున్నప్పుడు అప్పటి భారతీయులు, ఆంగ్లేయుల హృదయాలలో ఒక నూతన ఉషస్వావం ఉదయించింది. ఆ మహిమ క్షణంలో చరిత్ర విస్మరించరాని పునీతత్వాన్ని ఆవాహించుకొన్నది. లండన్ నగరంలో ఇదివరకెన్నడు భారతీయులు, ఆంగ్లేయులు ఇంతటి ఆనందోత్సాహాలతో కలిసి మెలిసి మసలలేదు. భారతీయులందరు జాతీయమైన దోపటులను, టొకాల్ని ... గాంధి టోపీలను ధరించారు. భారతీయ మహిళలు ఆకర్షణీయమైన రంగురంగుల అందమైన చీరలను ధరించారు. నాలుగు శతాబ్దాల ఈ మధ్య ఇంతటి ... ఇదివైన సమీపాల) ఇట్టి మహత్తర పరివర్తనం కలిగివుండదేమో.

### లంకాస్టర్ భవనంవద్ద

ఆల్డ్‌విచ్‌నుండి స్ట్రాండ్, ట్రఫాల్గర్ స్క్వేర్, సెయింట్ జేమ్స్ పార్క్, మాల్‌లగుండా అనంతరాశితో భారతీయులు ఊరేగింపుగా నడిచి లంకాస్టర్ భవనాన్ని చేరారు. ఇక్కడనే రెండవ ఉత్సవం జరిగింది.

లండన్లో హైకమిషనర్‌గా నియమించబడిన ... శ్రీ కృష్ణమీనన్ బహిరంగ సభలో ... ఆయన ... భారతీయులను ఉద్దేశించి ఇండియా ప్రథమ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పంపిన సందేశాన్ని చదివి వినిపించారు ... దేశం ఇండియా లీగ్ ... కాక్‌టైల్ పార్టీ ఏర్పాటుచెయ్యబడింది. గాంధీకి ... భారతజాతికి ... శ్రీ కృష్ణమీనన్ ... భారతీయులందరు మాతృదేశం కొరకు తమ జీవిత సర్వస్వాన్ని అంకితం చేశారు.

శ్రీ కృష్ణమీనన్ ఇలా అన్నారు.

"ప్రజలందరకు సమాన స్వాతంత్ర్యం దేశానికనాను వారి సమైక్యత ... సిద్ధించింది.

"వాణిజ్య వ్యాపారాల విషయంలో నేమి, ఇతర వ్యవహారాలలో నేమి ఇంతవరకు ఏదో ఒకే ... పరిపాటి ఇప్పుడు అంతరించింది. ఇంక భారతదేశం యూరోపియన్ దేశాలన్నింటితోను ఇతోధిక సంబంధ బాంధవ్యాలను పెంపొందించుకొని ... వ్యాప్తి చెందుకొన్నది."

ఇటీవల భారతదేశం ఎదుర్కొవలసివచ్చిన క్లిష్ట పరిస్థితులలో భారతదేశ శ్రేయస్సును కోరిన మిత్రులలో ఒకరైన రెజినాల్డ్ సోరెన్సన్ వంటి ఉత్తములను ఉద్దేశించి ... "నన్ను మీ అతిథిగా ఆదరించం"డని ఆయన కోరారు. ఆయనకు భారతీయులు ఘనమైన స్వాగతమిచ్చారు.

గాంధిమహాత్ముని వినయపూర్వకంగా అభినందిస్తూ సోరెన్సన్ ఇలా అన్నారు:

"గాంధిమహాత్ముడు ఒక్క భారతదేశానికి చెందినవాడు మాత్రమే కాదు; ఆయన సమస్త మానవజాతికి అత్యంత ఆప్తుడు. గాంధీజీ ప్రపంచంలోని దౌర్జన్యాన్ని మాపుమాపడానికి ఆవతరించాడు. ఈ సత్యాన్ని మానవజాతి ఎంత శీఘ్రంగా గ్రహించగలిగితే అంతవేగంగా ఉజ్జ్వలప్రజాతంత్ర్యంతో పురోగమించగలుగుతుంది."

లండన్ విశ్వవిద్యాలయానికి చెందినపున్న హిందూ, ముస్లిం విద్యార్థులు ఈ సందర్భంలో సమష్టిగా ఒక ప్రత్యేకోత్సవం జరిపారు.

## జనరల్ మెకార్థర్‌కు అమెరికా అధ్యక్షపదవి?

లండన్, ఆగస్టు 21—

అనేక సంవత్సరాలలో ఎరిగా ... దెబ్బతిన్న ... ప్రతిష్ఠ పొందిన ... (వయస్సు 78 సంవత్సరాలు) జనరల్ మెకార్థర్ 1948లో అమెరికన్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడ గలడని జోస్యం చెప్పారు.

## ఆంగ్‌సాన్ ప్రభృతులకు అంత్యక్రియలు

1948 ఫిబ్రవరిలో జరగవచ్చునట

రంగూన్, ఆగస్టు 21—

గత మాసంలో దారుణహత్యకు పాల్పైన జనరల్ ఆంగ్‌సాన్ ప్రభృతుల అంత్యక్రియలు వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో జరపవచ్చునని అంత్యక్రియల సంఘం నేడు ప్రకటించింది.

హతులైన ఈ బర్మామంత్రుల మృతకళేబరాలు ఆరు మాసాల వరకు ప్రభుత్వోచిత గౌరవాలతో భద్రపరచబడతాయి. జనవరి మొదటి తేదీ బర్మాకు స్వాతంత్ర్యం ప్రసాదించబడేవరకు వీరికి అంత్యక్రియలు జరుపబడవని తెలియుచెయ్యబడింది.

ఇప్పటికి గడచిన నెల్లాళ్లలోను 23,50,000 మంది ప్రజలు జాతీయ హాలుకువచ్చి మృతులైన మంత్రుల కళేబరాలను దర్శించి తమ భక్తి గౌరవాలను ప్రదర్శించారు.

## బర్మా హైకోర్టుకు బావమాసతి పిటీషన్

తన భర్త కేసును త్వరగా విచారణ చెయ్యమని వినతి.

రంగూన్, ఆగస్టు 21—

బర్మా మాజీ ప్రధాని డాక్టర్ బామా భార్య ఆగస్టు 1 వ తేదీని తన భర్త అక్రమంగా అరెస్టు చెయ్యబడ్డాడని రంగూన్ హైకోర్టుకు పిటీషన్ పెట్టుకొన్నదని నే డిక్కడ తెలియవచ్చింది.

డాక్టర్ బామా సోదరుడు, ప్రఖ్యాత బర్మీస్ లాయర్ అయిన డాక్టర్ హాన్‌చే బామాసతి తరఫున పిటీషన్ అందజెయ్యబడిందని, దీనిపై సెప్టెంబర్ 1 వ తేదీని విచారణ జరుపబడుతుందని తెలుస్తున్నది.

ఆంగ్‌సాన్ ప్రభృతుల హత్య సందర్భంలో జరిగిన సోదాల ఫలితంగా డాక్టర్ బామా పోలీసువారిచే అరెస్టు చెయ్యబడ్డారు.

ఒక నిర్దిష్టమైన నేరం మోపకుండా, విచారణ లేకుండా అరెస్టుచేసి నిర్బంధంలో వుంచటం యుద్ధసమయంలో దేశరక్షణ నిబంధనలు అమలులో వున్నప్పుడు తప్ప ప్రస్తుతం శాంతిసమయంలో చట్టవిరుద్ధమని నేరమేమైనావుంటే తన భర్తపై కేసును త్వరగా విచారణ చెయ్యవలసిందని బామాసతి కోర్టువారిని తన పిటీషన్‌లో కోరింది.

డాక్టర్ అప్పారావుగారి "గనోసైడ్"

నేరియాప్యాది ప్రాకంతములోనూ శిస్త్ర ... ములనుండి యున్నాదిగాని స్త్రీ పురుషులకు ... మిధి రోజులలో నివారణ కాగలదు. అనేకమంది వాడియున్నారు. వెల ఒక్కాయి 5/- (అయిదు రూపాయలు) అన్నిచోట్ల ఏజంట్లు కావలయును.

హోల్ ఏజంట్లు.—

మీ. సేతురాం అండ్ కో

శివపురం బెజవాడ

కృష్ణా గుంటూరు నెల్లూరు అండ్ సిడెడ్ జిల్లాలకు ఏజంట్లు

ప్రొప్రయిటర్స్, గాంధినగరం, బెజవాడ

మీ ఆహారము రుచికరముగా ఆకలి అగునట్లు సులభముగ జీర్ణమగునట్లు చేయుటకు

వి పెచ్ ఆర్ ఇంగువ

హనుమంతవాయి మేనేజ్ అండ్ కో. ... మద్రాస్

వైట్ ... తెల్లబట్టలు, ... ఫామ్‌సి ... ముఖ్యమైన ప్రకటన నెం. 1.

మీకు ... వైట్ హోర్స్ ... పికింగ్ ... అంతటికి ఈ క్రింది ... ఇవ్వబడును.

... 46/49 ... 

డక్కన్

ఆరు ఏడీలనే వాడుడు

మూత్ర ప్రవ్యాకులనిసి మైలారు, సగ్ది, సందరాపూడు, అంబాపూడు, ... మురయొక్క ... అదినవి. ... అన్నిచోట్ల ... చూచిన మీకే తెలుసును.

హోల్ ఏజంటు:

కండె సూర్యనారాయణ,

తిమ్మంపేట్లు — ... 

అహా నకాలనికి కాకపోతే ఆందోళన పడకండి. "హిస్టోరిన్" ఉళ్లలవల్ల ఒక్కరోజులో నిరపాయంగా పని జరుగుతుంది. వెల రు 2/- మాత్రమే. పోస్టేజి ప్రత్యేకం. ఉత్తరాలు యింగ్లీషులోనే వ్రాయాలి

Kaviraj B K CHAKRABORTY,
Bidhgabhushan, Vishag Patna
115/8 Cornwallis Street, Calcutta.

ASTANG LAPE For HYDROCELE

Ashtang Lap cures all types of Hydrocele diseases However deep-rooted and acute the disease may be it is the permanent cure for Hydrocele Rheumatism, Lumbago, Muscular Pain Swelling Paralysis-Pnemmis weakness of the lungs pain in the waist and congestions as it resuces the waste through urines

Price Rs 10- Postage extra

Sole Distributors
L.P. CHANDARANA & CO.
POST BAG 2342,
BOMBAY 2.

## తారాబలం - చంద్రబలం

[ఆగస్టు 24 వ తేదీ ఆదివారంనుంచి, ఆగస్టు 30 వ తేదీ శనివారంవరకు]

**గ్రహస్థితి:**

వృశ్చికంలో రాహువు, మిథునంలో కుజుడు, కర్కాటకంలో శని, సింహంలో సూర్యుడు, బుధ శుక్రులు, తులలో గురుడు, వృశ్చికంలో కేతువు, వృశ్చిక ... మీనమేషరాశులలో చంద్రుడు

ఈ వారం సంగ్రహంగా చూస్తే ... ఉంటుంది. ... ఒకే ... ఉంటుంది.

... మూడే ... ప్రస్తుత తేదీలోనే ... ఉంటుంది.

**మేషం** [అశ్వని, భరణి, కృత్తిక 1పా.]

ఈ వారం మొదట్లో ... వెటువుట ... ఉద్యోగులు ... పరిస్థితులు ... ఆరోగ్య ... వ్యాపారాలలో ... కొత్త పనులకోసం ప్రయత్నించటం మంచిది కాదు. విద్యార్థులకు విద్యా పరిశ్రమ నిరాటంకంగా సాగుతుంది. స్పెక్యులేషన్ వ్యాపారంలో లాభం ఉంటుంది.

**వృషభం** [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

శ్రమించటం ఒకరివంతు ఫలితం అనుభవించటం మరొకరివంతు అనే విషయం ఈ వారం మీ అనుభవంలో మీకు తెలుస్తుంది. వృత్తి వ్యాపారాలలో మీరు ... అనుకోని ... మంచి అవకాశాలు మీ యింటికి నడిచి వస్తవి. ... మీ సమస్యల ... ప్రయోజనం ... ఆదాయం ... మీ కార్యక్రమాలకు ... విద్యార్థులు ... విద్యాభివృద్ధినే ప్రధానలక్ష్యంగా పెట్టుకొని యత్నించటం అవసరం. విటా వ్యాపారంలో సాహసం వద్దు.

**మిథునం** [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

ప్రస్తుతం నడుస్తున్న గ్రహ పరిస్థితులలో మీరు చాలా మెలకువ కలిగి ఉండటం అవసరం. కొందరు మీకు సంబంధంలేని వ్యవహారాలలోకి మిమ్మల్ని లాగుతారు. ఇద్దరు ప్రత్యర్థులమధ్య మీరు నలిగిపోతారు. అంతేకాకుండా ధనవిషయంలో కూడా కొంత ఇబ్బంది కలిగేటట్లు సూచిస్తుంది. అయితే భగవంతుని అనుగ్రహంవల్ల మీరు ... చాలా విద్వాంసులు ... హాని. మీరు అనుకున్నంతగా ధనాదాయం

**కర్కాటకం** [పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష]

గ్రహాలు ప్రస్తుతం అన్యంత అనుకూలంగా ... ఈ సమయంలో మీరు ... ఆకస్మిక ... మంచి అవకాశాలు ... కుటుంబంలో ... వ్యాపార రంగంలో ... వ్యాపార ... ఆరోగ్యం ... జాగ్రత్తగా ... ఈ సమయంలోనే కుటుంబంలోనివారి ఆరోగ్యం కూడా సామాన్యంగా ఉంటుంది. మీరు ఎదురుచూచిన వార్తలు ... వ్యాపారం మొదలయిన పనులు ఆరంభించటానికి అనుకూలంగా ఉంది.

**సింహం** [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.]

మీరు ఈ వారంలో ఆయనవారి మూలంగా కొంతవరకు ధనవ్యయం, శ్రమ ... మీ వృత్తివ్యాపారాలు అనుకూలంగానే ... మీ మనస్సుకు తీరని ఆలోచనలు ... ఆరోగ్యంకూడా సరిగా ఉండదు. స్నేహితులు ... మొదలయినవారు ... ఈ వారంలో ... గ్రహబలంవల్ల ... ప్రయోజనాలు ... కార్యసిద్ధికూడా ఉంటుంది. అయితే మీరు అనుకున్నదానికంటె శ్రమ, ధనవ్యయం ... అవకాశాలు ఉన్నవి ... కార్యాలు ... నెరవేరుతవి. దేశ సౌఖ్యం.

**కన్య** [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్ర 1, 2 పా.]

... మీ రాశి ఉచ్ఛయోగంలో ఉన్నావ అనేది ఆలోచించటం అవసరం. ఈ సమయంలో ... వ్యవహారాలలో ... గాని, ఎక్కువ బాధ్యతతో కూడిన పనులు ఆరంభించటానికి గాని అనుకూలంగాలేదు. ఆకారణంగా ... అపాయాలు ... ఉండటం అన్నివిధాల మంచిది. ఈ వారంలో మీకు ఉన్న ... సత్కార ... ఏకకారణముల అనే వాటివల్ల పదిమందిలో గౌరవం, తృప్తికరమయిన

**తుల** [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

మీరు ఎప్పుడూ సందేహించవచ్చు ... మీరు అనుకున్న ... వృత్తి వ్యాపారం ... హాయిం చెయ్యవలసిన ... అయితే ప్రస్తుతం ... ముఖ్యమంత్రం నాహాసం చెయ్యటం ప్రస్తుతం మంచిదికాదు.

**వృశ్చికం** [విశాఖ 4 పా. అనూరాధ, జ్యేష్ఠ]

ఈ వారంలో కొన్ని ముఖ్య విషయాలు అనుభవంలోకి వస్తవి. "విత్తనం వేసేది ఒకరు, ఫలితం అనుభవించేది మరొకరు" అనే సంగతి మీకు ఈ వారంలో అనుభవపూర్వకంగా తెలుస్తుంది. బాల్యాలనుంచి ఎదురుచూచిన ఒక ఫలితం ... జనం ... ఆయినప్పటికీ గ్రహాలు ... మీకు అనుకూలంగా ఉంటారు ... ప్రయోజనాలు ... వేరుతవి ... మిత్రులవలెపైకినటిస్తూ మిమ్మలను కొన్ని నష్ట

**ధనుస్సు** [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

... కాపాడు ... ఈ వారంలో ... ప్రయత్నాలు అనుకూలం ... అవకాశాలు ఉన్నవి. మీ ఆహార ... అవసరం. కుటుంబంలో ... ప్రయోజనాలు ... ఈ సమయంలో కొందరు

... ఆరోగ్యం ... జీర్ణకోశం ... అప్పుడప్పుడు ... స్త్రీలలో కలహాలు ... అపుడు ... అవకాశం ...

**మకరం** [ఉత్తరాషాఢ 2, 3, 4 పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

... ఈ వారం మేలుగా ... అధికారులయినవారితో స్నేహం లభిస్తుంది. కుటుంబ విషయాలను ... వ్యవహార విషయాలలోనూ సందేహాలు. ఆలోచనలూ అధికము ... కలహాలను ... అవకాశాలున్నవి ... కలహ ప్రసంగాలలో ... అవసరం ... సాధ్యమయినంతవరకు ... యత్నం చెయ్యండి. ... కుటుంబంలోనివారి ఆరోగ్యం సరిగావుండకపోవటంవల్ల మనస్సుకు చికాకు ఎక్కువుతుంది. వృత్తి వ్యాపారాలలో విశేషమయిన ప్రోత్సాహం ... నమ్మవచ్చు ... గౌరవం పొందగలుగుతారు. ... శ్రమ ... అధ్వాన్న.

**కుంభం** [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఈ వారంలో మీ రాశికి దేహశ్రమమాత్రమే కాకుండా మానసికంగా కూడా చికాకు ఏర్పడే అవకాశాలున్నవి. కొన్ని సమయాలలో నిరుత్సాహం, నైరాశ్యంకూడా కలుగవచ్చు. ... మీ ప్రయత్నాలు ... కుటుంబంలో అప్పుడప్పుడు ... వృత్తి వ్యాపారాలలో ... ఈ సమయంలో స్నేహితులు మీకు ... ప్రయోజనాలు ... అధికం స్నేహితులు మీ సహాయంకోసం ... వార్తలు ... కలహాలు ... ఆరంభం చెయ్యటం ... అనుకూలంగా ...

**మీనం** [పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర, రేవతి.]

ఈ వారంలో మీ గౌరవాన్ని నిలబెట్టుకోవటానికి శ్రమపడవలసివస్తుంది. ముఖ్యంగా మీకు పనులు ... ఉద్యోగంలో ... మీరు కాలు ... మీరు ... ఉండటం ... ఈ సమయంలో నూతనంగా కొన్ని పనులు ఆరంభించెయ్యటం ... విలువగల వస్తువులు, వస్త్రాభరణాలు ... విద్యార్థులు ... మీ ఆరోగ్యం సరిగా వుండదు. ... సంపాదన అధికంగా ఉంటుంది. వ్యాపార వ్యవహారాలలో ... ఒక పెద్దమనుష్యుని సహాయసంపత్తితో ముందుముందు అభివృద్ధికి ... అవకాశాలు ... లాభం ... 

—పాతూరి సుబ్బరాయ శాస్త్రి

ఆయుర్వేద కేసరి రెడ్డి బొల్లి చికిత్స

కుష్ఠం ★ బొల్లి

గ్యారంటీ చికిత్స

వాడబడుచున్నవి మా ఔషధరాజములే!

మేజిస్ట్రేటుగారు, తాడేపల్లిగూడెం
ది 29 జూలై 1945

శ్రీ రెడ్డిగారి కంపెనీలో నా స్నేహితుడు బొల్లి వ్యాధికై చికిత్స పొందినాడు. అతని అభివృద్ధిగురించి నేను పొందిన ఆనందమును ఈ క్రింద నుదహరించుచున్నాను. చికిత్స ప్రారంభించిన ఒక నెలలోనే శరీరముపై యున్న తెల్లని రంగుగల బొల్లిమచ్చలపై నల్లని చుక్కలుగా ఏర్పడినవి. బొల్లి మచ్చగల ప్రదేశములోని నిగారింపు తగ్గిపోయిందిను. రెండవమాసములో పైన పుదహరించిన నల్లమచ్చలు ఆ ప్రదేశమంతటను ఎక్కువగా వ్యాపించెను. మూడవమాసములో ఈ నల్లమచ్చలు ఒకదానితో నొకటి కలియుట గాంచినాను. పీరి చికిత్సలో పైన పుదహరించిన ప్రకారముగా ఒకదానివెంబడి మరియొకటి సుగుణములు గనిపించి చివరకు ఆ ప్రదేశము అతని దేహచ్ఛాయలోనికి మారెను. అందుచే ఈ రోగముచే పీడింపబడు వారెల్లరును యితర ఔషధములను వాడుటకు పూర్వమే శ్రీ రెడ్డి అండ్ కో వారి ఔషధము సేవించి రోగ విముక్తులము గావింపు కొందురని నా ఆశయము.

ఇట్లు
వై. కే. మూర్తి. B. A.

క్రొత్తగా అచ్చువేయబడిన మా పెద్ద తెలుగు కేటలాగులు, 10 భాషలలో కేటలాగులు, యోగ్యతాపత్రములు ఉచితము!

ఇతర మందులు వాడుటకు పూర్వమే కార్డు వ్రాయుడు, వేడేశ పోస్టుబిళ్లలు పంపనక్కరలేదు

రెడ్డి & కో

(రిజిష్టర్డ్)

గోపాలపురము, తణుకు, తూర్పుగోదావరిజిల్లా

● బ్రాంచి ఆఫీసులు ●

| బెజవాడ | వాల్తేరు | సికింద్రాబాద్ | కటక్ |
|---|---|---|---|
| గాంధినగరం | ఆర్. ఎస్. పోస్టు | 3560, కింగ్స్ వే | బక్సీబజార్ |
| నెల్లూరు ★ | | ★ ఫజిల్ నగర్ | |
| కాపువీధి | | గోరక్‌పూర్ | |

ఎ. వి. ఎస్. వారి "లుకోరియా క్యూర్"

స్త్రీల సమస్త గర్భాశయ వ్యాధులకు దివ్యౌషధము.

90 మాత్రల ప్యాకెటు రు. 2-8-0 - ప్యాకింగ్, పోస్టేజి అదనం.

ఆయుర్వేద వైద్య నిలయం

| | | |
|---|---|---|
| రామానాయుడుపేట. | — | మచిలీపట్నం. |
| ఉమా మెడికల్‌స్టోర్సు | — | రాజమండ్రి. |
| శివరాం అండ్ సన్సు | — | మచిలీపట్నం. |
| బెజవాడ మెడికల్‌స్టోర్సు | — | బెజవాడ. |





కమ్మదనము, ఘాటుసువాసనలకు ప్రఖ్యాతి వహించిన

వాసు మదరాసునస్యం

3 తులముల డబ్బాలలో కూడ దొరకును.

VASU BHUPENDRANATH & CO.
KODAMBAKKAM, MADRAS. BEZWADA.

ఆహారము బలము ఆనందము

మానవుని జీవితావశ్యకములో ఈ మూడు గుణములు నిచ్చునది

ముప్పర్తి క్యాషు ఇండస్ట్రీస్ (మోరి) వారి

2 అణాలు :- పేపుడు జీడిపప్పు గుండ్లు :- 4 అణాలు

ప్యాకెట్లు మూతలలో అమ్మబడుచున్నవి

M. C. I బ్రాండుమాత్రి కొనండి

తినుటకు రుచి శక్తినిచ్చునది శక్తి వెల చవక

... ఆధునికములైన ... యంత్రములతో మా స్వంత ... జీడిపప్పులో ... పేపుడు, ... వేయించి, ... అమ్ముటకు సంపాదించుచున్నాము. ... 

హోల్ సేల్ వ్యాపారులు:— ముప్పర్తి మహాలక్ష్మి బ్రదర్సు

చిల్లర హోల్ వ్యాపారులు:— మోరి అండ్ బెజవాడ

N.B.— మా ప్యాకింగు మాదిరిగా ... M. C. I బ్రాండుమాత్రి కొనండి.

..PRABHAT OIL Specific Remedy for COLD, COUGH FEVER, ACHS ..& PAINS..

Our other products
TOILET POWDER, HAIR OIL, POMADE, BRILLIANTINE, SNOW EUCALYPTUS OIL MAKE-UP ARTICLES, & ETC.

హోల్‌సేలు ... ప్రాడక్ట్సు కంపెనీ, ... మద్రాసు

# నిజాంలోని నేటి నిరంకుశత్వంకంటె నవఖాళీ నరకమే మెరుగు

ఇండియన్ యూనియన్‌లో నిజాం చేరగల అవకాశం అగస్టు 15 వ తేదీనాటి వేసి [illegible] ఉన్నాయి. సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని సంస్థాపించే విషయమైనాలేమి సరేగదా, సర్వస్వతంత్రంగా వుండడానికే నిజాం నిశ్చయించాడు. ఈ రెండు విషయాలలోను స్టేట్ కాంగ్రెసు ద్వారా ప్రజలు వెల్లడించిన అభిప్రాయానికి విరుద్ధంగానే నిజాం నిర్ణయించాడు.

మితోన్మాదగ్రస్తమైన ఇత్తెహాదుల్ ముసల్మీన్ సంస్థను గుడ్డిగా అనుసరిస్తూ, దాని ఇష్టప్రకారం నిజాం వ్యవహరిస్తున్నాడు. ఈ ముస్లింసంస్థ [illegible]

రచన:
**అయ్యదేవర కాళేశ్వరరావుగారు**
(యం. యల్. ఏ.)

యాలతో పూర్తిగా ఏకీభవించకపోవాలని దివానులు సర్ మీర్జా ఇస్మాయిల్, ఛత్తారీనవాబ్ వంటివారు తమ పదవులకు రాజీనామాలు ఇవ్వవలసివచ్చింది. మరేమీ చేయజాలక పోతున్నారు.

అగస్టు 15 వ తేదీన హైదరాబాదు సంస్థానం స్వాతంత్ర్యోత్సవాన్ని జరపడానికి ఇత్తెహాదుల్ ముసల్మీన్ నిర్ణయించింది. ఆ ప్రకారమే స్వతంత్ర హైదరాబాదు ఉత్సవంలో సంస్థానంలోని ముస్లిములందరు పాల్గొన్నారు. ఆ రోజునే స్టేట్ కాంగ్రెసు భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరిపింది. సంస్థానంలోని ప్రతిపల్లె, ప్రతి గ్రామంలోనూ జాతీయపతాకాలు [illegible] ఎగిరింది. అనేక గ్రామాలలో ముస్లిం గూండాలు, ముస్లిం పోలీసులు జాతీయ పతాకాలను ఊడ పెరికారు. జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠించిన నేరానికే చాలామంది కాంగ్రెసువాదులు అరెస్టు చేయబడినారు. నిజాం సంస్థానం గుండా జాతీయపతాకాలలో ఎగురుతున్న ఒకటైయను ముస్లిం గూండాలు, పోలీసులు నిరోధించి, జాతీయ పతాకాలను లాగివేశారు.

తెలంగాణాలో అగస్టు 7 వ తేదీన స్టేట్ కాంగ్రెసు ప్రారంభించిన శాంతిసమరం అవిరళంగా సాగిపోతున్నది. ఇండియన్ యూనియన్‌లో చేరవలసిందని, సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయవలసిందని నిజాముపై ఒత్తిడిపెట్టడమే ఈ సత్యాగ్రహోద్యమం పరమలక్ష్యం. ఉద్యమం నిస్పృహింపజేయుచున్న ప్రతిరోజూ నాయకులు అరెస్టుకావడానికి ముందుకు వస్తున్నారు. అది చూచి ప్రజలలో ఉత్సాహోద్రేకాలు ప్రబలుతున్నవి. హైదరాబాదు స్టేట్ కాంగ్రెసు అధ్యక్షులు స్వామి రామానందతీర్థ, తెలంగాణా కాంగ్రెసు అధ్యక్షులు జమలాపురం కేశవరావుగారు, మరి కొంతమంది నాయకులు నేడు నిజాం జెయిళ్ళలో [illegible].

అయితే సత్యాగ్రహులపట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న దమననీతి అతి ఘోరంగా వుంది. తెలంగాణకు ఆరాధ్య దైవమైన శ్రీ కేశవరావుగారి చేతులకు బేడీలు తగిలించి, మండుటెండలో ఒరంగల్ నడివీధులలో పోలీసులు నడిపించారు. జైళ్లలో సత్యాగ్రహ నిర్బంధితులు పడుతున్న బాధలు ఇన్నిన్ని కావు. వారికి పెట్టె భోజనం అతి నాసిరకం. వారిచేత చేయిస్తున్న పనులు, వారిని పెడుతున్న బాధలుగాని మానవమాత్రులు సహించగలిగేవి కావు.

సత్యాగ్రహోద్యమం సమయంలో పోగవుతున్న ప్రజలను నిర్దాక్షిణ్యంగా, అమానుషంగా పోలీసులు కొడుతున్నారు. పోలీసుల దెబ్బలవల్ల ప్రజలు నెత్తురు [illegible] విశ్వసనీయమైన వార్తలు వచ్చాయి. ఇందులో [illegible] చింతించవలసిన అవసరం లేనేలేదు. ఇత్తెహాదుల్ ముస్లిమీన్ వారు హిందువులను [illegible] స్టేట్ కాంగ్రెసు ఉద్యమాన్ని సమూలంగా నాశనం చేయాలన్న ఉద్దేశంతో గూండాలను రాజకీయ [illegible] జరిపిస్తున్నారు. నిజాం సైన్యంలో నేమి, పోలీసులలో నేమి నూటికి 90 మంది ముస్లిములే కావడంచేత, వారి గూండాలను ఎదుర్కొనటమేకాక, వారితో కలసి వీరుకూడా కిరాతకృత్యాలకు ఒడిగట్టుతున్నారు.

## హిందూమహిళల మానభంగం

హిందువులను హత్యచేయుచున్నారు. దోచుకొంటున్నారు. హిందూ గృహాలను తగులబెడుతున్నారు. హిందువుల తలలు బ్రద్దలు కొడుతున్నారు. [illegible] గూండాలు, ముస్లిం పోలీసులు హిందూ స్త్రీలను చెరుస్తున్న సంఘటనలు తఱచుగా జరుగుతున్నాయి. అమానుషమైన ఇట్టి కృత్యాలను గురించిన వార్తలు ప్రచురించిన పత్రికలు [illegible] చేయబడుతున్నాయి.

జులై 29 వ తేదీన ఒరంగల్ జిల్లాలోని [illegible] పల్లి, సోమదేవరపల్లి మొదలగు గ్రామాలలో 15 మంది హిందూస్త్రీలను చెరచినారని [illegible] ఆ అభాగినులంతపల్లెలో సహా మాకు వార్తలు వచ్చాయి. నవఖాళీ నరకంకంటే నిజాం సంస్థానం మారిపోయింది.

## ముస్లిములకు ఆయువుపట్టు సభఫలా

నిజాం సంస్థానం మొత్తం జనాభాలో హిందువులు నూటికి 87 వంతులు. ముస్లిములు 12 వంతులున్నంతే. పోలీసు, మిలిటరీ శాఖలలో నూటికి 95 ఉద్యోగాలు ముస్లిములకే ఇవ్వబడ[illegible] సంస్థానంలోని 16 జిల్లాల [illegible] 14 మంది ముస్లిములైతే [illegible] హిందువులు. నిజాం ప్రభుత్వ కార్యదర్శులు 12 మందిఉంటే, వారిలో 10 మంది ముస్లిములు. [illegible]

నిజాం పరిపాలన [illegible]

[illegible] లలో తలలు దాచుకొంటున్నారు. క్రిందటినెలలో ప్రతి రైలులోను వందలాది శరణార్థులు రావడం జరిగితే, ఈ నెలలో ఆ సంఖ్య వేల్లో పడింది. విజయవాడ, [illegible] మొదలైన నిజాం సరిహద్దు నగరాలలో నిజాం రజాకార్ల పోలీసుల [illegible] వెంటవచ్చినవారు మందలాది వున్నారు. ఈవిధంగా క్రమక్రమంగా సర్కార్ నగరాలలో కూడా ముస్లిం గూండాలు వ్యాపిస్తున్నారు.

అయితే ఇంతమాత్రంచేతనే హైదరాబాదు ప్రజానీకం బెగహాందిపోలేదు. స్టేట్ కాంగ్రెసు నాయకత్వాన [illegible] ప్రజానీకం దీక్షాంకణాన్ని ధరించింది. హైదరాబాదు సంస్థానంలో గల మొత్తం 16 జిల్లాలలోను 8 జిల్లాలు ఆంధ్రులవే. అదే తెలంగాణా నిజాం సంస్థానంలో గల మొత్తం 170 లక్షల జనాభాలో 85 లక్షలమంది ఆంధ్రులు.

## నిజాం సరిహద్దు ప్రజల బాధ్యత

హైదరాబాదులో నేడు నడుస్తున్న పోరాటం నిరంకుశత్వానికి ప్రజాస్వామ్యానికి, మత విద్వేషానికి జాతీయతత్వానికి, అధర్మానికి ధర్మానికి మధ్య జరుగుతున్న పోరాటమే. దీని ఫలితం ఎలావుంటుందో వివరించవలసిన అవసరంలేదు. త్వరలోనే ప్రజాభిప్రాయానికి నిజాం తలవొగ్గకపోతే, అసఫ్‌జా కుటుంబానికి (నిజాం) పతనం ఆసన్నమైనదనే సిద్ధాంతంగా చెప్పవచ్చు.

స్వతంత్ర భారతప్రజానీకం, అందులో ప్రత్యేకంగా నిజాం సరిహద్దు ప్రాంతాలలో వున్న ఆంధ్రులు, మహారాష్ట్రులు, కర్ణాటకులు తమ సహోదరులైన నిజాం సంస్థాన ప్రజానీకానికి సర్వవిధాలా సహాయంచేయడం వారి విద్యుక్త ధర్మం. [illegible] ప్రజానీకానికి విజయంచేకూర్చే బాధ్యత స్వతంత్ర భారత ప్రజానీకంపై అశేషంగా వుంది. స్వాతంత్ర్య సముపార్జనకై హైదరాబాదు ప్రజానీకం సాగిస్తున్న పోరాటంలో మనం చేయదగు సహాయాన్ని గురించి పరిశీలించడానికై సెప్టెంబరు 3 వ తేదీన విజయవాడలో హైదరాబాదు సంస్థాన ప్రజా స్వాతంత్ర్య పోరాట సహాయక ఆంధ్రసంఘం సమావేశం కాగలదు.

# నేటి మన స్వాతంత్ర్యం మహాత్ముని భిక్ష

**ఎన్. గోపాలస్వామి అయ్యంగారి**

బ్రిటిష్ కామన్‌వెల్తులోగాని, మరొక కామన్‌వెల్తులోగాని ఇండియా చేరి వుండడం రాజ్యాంగరీత్యా ఇండియా సర్వస్వతంత్ర ప్రతిపత్తికి విరుద్ధం కాజాలదు.

ఈ సమస్య గురించి రాజ్యాంగ పరిషత్తు విస్పష్టం చెయ్యవలసివుంది. అయితే రాజ్యాంగ పరిషత్తు తుదినిర్ణయం ఏదికాగలదో చెప్పడం నా తరము కాదు.

ఇండియా, డొమినియన్ ప్రతిపత్తిని ఆమోదించడంచేత, సర్వస్వతంత్ర రిపబ్లిక్‌ను స్థాపించాలనే ఇండియా ఆశయాల తీర్మానానికి గండిపడ దాటిపోయినట్లు అర్థం కాజాలదు.

అగస్టు 15 వ తేదీ మొదలు నూతన రాజ్యాంగ చట్టం అమలులోకి వచ్చేవరకు గల వ్యవధిలో అధినివేశ ప్రతిపత్తిని ఆమోదించిన కారణంచేత, ఆశయాల ఆ భాగం అనాదరణీయమైపోయిందని గాని, అర్థరహితమై పోయిందనిగాని అనుకోను.

పోగా, ఆశయాల తీర్మానంలోని ఆ భాగాన్నిబట్టి ఈ దేశం బ్రిటిష్ కామన్‌వెల్తునుంచి విడిపోగలదని అర్థమా అని అడిగితే, ఆ విషయమై లాంఛనంగా ఇంతవరకు ఏ నిర్ణయం జరగలేదని నా సమాధానం.

ఆశయాల తీర్మానాన్ని యథాతథంగా అమలు జరిపినట్లయితే బ్రిటిష్ కామన్‌వెల్తునుంచి ఇండియా వేరుపడిపోవడమే కాగలదు. కాని, భావిలో ఎట్టి నిర్ణయం జరిగినప్పటికీ దానికి భంగం రాజాలని రీతిగా నా సమాధానం ఇది — బ్రిటిష్ కామన్‌వెల్తులో నేమి, మరొక కామన్‌వెల్తులోనేమి ఇండియా వున్నంతమాత్రంచేత, అది రాజ్యాంగసూత్రరీత్యా ఇండియా సర్వస్వతంత్ర రిపబ్లిక్ ప్రతిపత్తికి విరుద్ధం కాజాలదు.

బ్రిటిష్ కామన్‌వెల్తులో రిపబ్లిక్‌కు స్థానం వుండజాలని పక్షంలో, బ్రిటిష్ కామన్‌వెల్తు శాశ్వతంగా మనగలదా అని సందేహాలు జనించగలవని కీర్తిశేషుడైన సర్ ఆర్థర్ కీత్ అన్నది నాకు గుర్తువుంది.

నేను ఈ విధంగా చెబుతూవుండటంబట్టి భావిలో ఇండియా బ్రిటిష్ కామన్‌వెల్తులో వుండడం మూలంగా ఇండియాకు ఎట్టి ప్రయోజనాలు చేకూరగలవో, ఇండియా బ్రిటనులు వేరుపడిపోయి, కొత్త ఒడంబడికలు చేసుకొన్నట్లయితే ఆ ప్రయోజనాలు మాత్రమే చేకూరగలవు.

ఇండియా తన రాజ్యాంగచట్టాన్ని తయారుచేసుకున్నమీదట బ్రిటిష్ కామన్‌వెల్తులో వుండడమా లేదా అనే సమస్య గురించి రాజ్యాంగపరిషత్తులో ఆశయాల తీర్మానం గురించి జరిగినంతగా ప్రస్తావన జరగలేదు.

ఇండియా సర్వస్వతంత్ర ప్రజాస్వామిక రాజ్యం — రిపబ్లిక్ గానుండే — కాకతప్పదని ఆ తీర్మానం ఒట్టిపెడుతున్నది. అందువలన, అధినివేశ ప్రతిపత్తిద్వారా ఇండియా, బ్రిటనులకు నామకార్థం గల సంబంధం దానంతట అదే తెగిపోగలదని మనం గుర్తించవలసివుంది.

సంబంధం తెగిపోగలదనే దానినిబట్టి మనం కామన్‌వెల్తునుంచి విడిపోవాలనో, లేదా కామన్‌వెల్తులో ప్రవేశించాలనో అర్థం కానక్కరలేదు.

అసెంబ్లీ ఈ సమస్యను, దాని పరిణామాలను గురించి చర్చించి నిర్ణయించవలసివుంది.

అధినివేశ ప్రతిపత్తి కింద స్వాతంత్ర్య ప్రతిపత్తిని స్వీకరించరాదనడానికి తగు కారణాలు వున్నప్పటికీ, అధినివేశ ప్రతిపత్తిద్వారా రాగల స్వాతంత్ర్యాన్ని మరొక ప్రతిపత్తి ద్వారా రాగల స్వాతంత్ర్యంతో సమానమైనదానినిగా చేసుకోగలమని గ్రహించవలసివుంది.

మనదేశంలో మనకుగల ప్రతిపత్తిలోనే ఒడుదుడుకులు లేకుండా విప్లవకరమైన మార్పులు వచ్చాయి. మనకెంత శక్తిలేదో గ్రహించడానికి చాలా వ్యవధి పట్టగలదు.

మనం స్వాతంత్ర్యం పొందాము. [illegible] దీనిని పొందలేదు. ఈ దేశంలో తన అధికారాన్ని వదులుకున్న బ్రిటనుకు మనం [illegible] తెల్పవలసివుంది.

[illegible] అధికారాన్ని వదలుకో[illegible] పరిణామాలను అది తెలిపితేటలలో గ్రహించి ఆ నిర్ణయానికి వచ్చివుంటుంది.

ఈనాడు మన ప్రతిపత్తి కలిగినదంటే, అందుకు కారణం ప్రపంచానికంతకు మహాపురుషుడైన గాంధీజీ పాతిక సంవత్సరాలుగా కాంగ్రెస్ రాజకీయాలకు సారథ్యం వహించడమే. ఆయన కృషి ఫలితమే కాకపోతే మనకు స్వాతంత్ర్య ప్రతిపత్తి లభించివుండేది కాదు.

ఇండియాలో అధికారాన్ని వదులుకోడానికి బ్రిటన్ తీర్మానం చేసుకొనడం సందర్భంగా అట్లీ, మౌంట్‌బాటెన్‌లను ముఖ్యంగా అభినందించవలసివుంది.

మౌంట్‌బాటెన్‌వంటి వ్యక్తి మనకు 1938 లోనే వైస్రాయిగా వచ్చివుంటే, ఆనాటినుంది ఈనాటివరకు ఇండియాలో జరిగిన దుస్సంఘటనలకు అవకాశమే తప్పివుండేదని నాకు అనిపిస్తున్నది.

[గురు]వారం 20వ తేదీన ఢిల్లీ రోటరీ క్లబ్బులో శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ చేసిన ప్రసంగం.

## శ్రీ అరవింద ఆశ్రమంవద్ద అల్లరులు

### మరికొన్ని వివరాలు

పుదుచ్చేరి, ఆగస్టు 18— శ్రీ అరవింద ఆశ్రమ కార్యదర్శి ఆగస్టు 15 వ తేదీన తమ ఆశ్రమంముందు జరిగిన అల్లరులను గురించి యిలా ప్రకటించారు.

"శ్రీ అరవింద ఆశ్రమవాసుల జాతీయగీతాల గానాన్ని వినడానికి రాత్రి 9 గంటలకు కొందరు ఆశ్రమంలో సమావేశమై వున్నారు. ఆశ్రమం ముందువున్న రోడ్డునుంచి ఈ సభికులపై యెవరో రాళ్లవర్షం కురిపించారు. సభికులలో కొందరికి గాయాలు తగిలాయి. కొందరిని రాళ్ళురువ్వినవారు ముట్టడించారు. ఒక ఆశ్రమవాసి కుత్తుకలో ఎవ్వరో కత్తితో పొడవగా అతడు మరణించాడు. ఆశ్రమవాసులు లేనిసమయంలో ఆశ్రమాలపై రాళ్లవర్షం కురిపించి కిటికీలను, తలుపులను ధ్వంసం చేశారు. మిలిటరీవారువచ్చి గస్తీ తిరగడం ప్రారంభించాక అల్లరి సద్దుమణిగింది. ఈ సందర్భంలో కొన్ని అరెస్టులుకూడా జరిగాయి."

### సత్యాగ్రహం జరగలేదట

పుదుచ్చేరి, ఆగస్టు 21— శ్రీ అరవింద ఆశ్రమంముందు సత్యాగ్రహం జరిగిందని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు అసత్యమైనవని ఆశ్రమ కార్యదర్శి నేడొక ప్రకటన చేశారు.

## దేవాలయాల నిర్వహణ

### ప్రత్యేక ప్రభుత్వశాఖ నియామకం

మద్రాసు, ఆగస్టు 21— ఇప్పుడు మద్రాసు సెక్రెటేరియట్‌లో ముసాయిదా తయారుచెయ్యబడుతున్న హిందూ దేవాదాయ ధర్మాదాయ చట్టం సవరణ బిల్లులో రాష్ట్రంలోని దేవాలయాల నిర్వహణకు ప్రభుత్వశాఖను ఏర్పాటుచెయ్యడానికి ఆలోచన జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

ఇందువల్ల, యిప్పుడు హిందూ దేవాదాయ ధర్మాదాయ సంఘం క్రిందవున్న [illegible] రాష్ట్ర ప్రభుత్వాధీనం చెయ్యబడుతవి. హిందూ దేవాలయాల సక్రమ నిర్వహణకోసం ప్రత్యేక జిల్లా అధికారుల నియామకంకూడా జరుగుతుంది.

## మిస్టర్ చుండ్రిగర్

కరాచి, ఆగస్టు 22— పాకిస్థాన్ ప్రభుత్వ వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి మిస్టర్ ఐ. ఐ. చుండ్రిగర్ [illegible] తూర్పు పాకిస్థాన్ ప్రాంతాలను (తూర్పు బెంగాల్) అధికారరీత్యా సందర్శించగలరని తెలుస్తున్నది.

మద్రాసు, ఆగస్టు 21— మధురజిల్లా, సెషన్సుజడ్జి శ్రీ సి. పి. బాలకృష్ణ అయ్యర్, న్యాయ కార్యనిర్వాహక శాఖల విభజన పరిశీలక సంఘం కార్యదర్శిగాను, స్పెషల్ ఆఫీసర్‌గాను నియమించబడినారు.

లక్నో, ఆగస్టు 22— స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో యు. పి. లో 7,400 మంది ఖైదీల విడుదల జరిగినట్లు తెలుస్తున్నది.

**అతి శీఘ్రంగా బాధ నివారణకు**

బాధపడేవారు ఇప్పుడు ఈ కొత్తరకపు శుద్ధిచేసిన ఆస్పిరిన్ వాడుతున్నారు!

శుద్ధిచేసిన [illegible] "ఆలసిల్" [illegible] నీరసాలు, తలనొప్పి, పంటినొప్పి, నరాలపోటు, [illegible] నివారించేందుకు "ఆలసిల్" సేవించండి.

కెమిస్టులందరివద్దను, అన్ని స్టోర్లలోను దొరుకుతుంది.

**Alasil**



డిస్ట్రిబ్యూటర్లు.
గ్రహామ్స్ ట్రేడింగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.,
పో. బా. నెం 1205. మద్రాసు బొంబాయి, కరాచి, కలకత్తాలకును
మరి. మలబార్ కోస్టుకు ది ఇంగ్లీషు అండ్ స్కాటిష్ జాయింట్
కో. ఆపరేటివ్ హోల్‌సేల్ సొసైటీ లిమిటెడ్., కాలికట్.
(10)



**ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్**
("ఇండియాలో ఇండియన్ జాయింట్ స్టాక్ బ్యాంకులలో అన్నిటికన్న పెద్దది")
స్థాపన—డిసెంబర్, 1911

| | | | |
|---|---|---|---|
| అథరైజ్డ్ కాపిటల్ | రు. 5,25,00,000 | రిజర్వు. ఇతర నిధులు | రు. 3 70 89 700 |
| ఇష్యూడ్ కాపిటల్ | రు. 5,25,00,000 | డిపాజిట్లు 31/12/46 నాటికి | రు. 1,13 52,23,000 |
| పెయిడ్ అప్ కాపిటల్ | రు. 2,61 73 725 | | |

హెడ్ ఆఫీసు—మహాత్మాగాంధీ రోడ్డు, ఫోర్ట్, బొంబాయి.
ఇండియా అంతటా [illegible] బ్రాంచీలు కలవు.
మేనేజింగ్ డైరెక్టర్—మిస్టర్ హెచ్. సి. కాప్టెన్ జె. పి.
లండన్ ఏజెంట్లు—మెస్సర్సు. బార్‌క్లేస్ బ్యాంక్ లిమిటెడ్ అండ్ మెస్సర్సు. మిడ్‌ల్యాండ్ బ్యాంక్ లిమిటెడ్. న్యూయార్క్ ఏజెంట్లు—ది గ్యారంటీ ట్రస్ట్ కంపెనీ ఆఫ్ న్యూయార్క్.
అన్నిరకాల బ్యాంకింగ్ వ్యవహారాలు నిర్వహిస్తారు. దరఖాస్తు చేసుకుని వరకుండు తెలుసుకోవచ్చును. దక్షిణ ఇండియాలో బ్రాంచీలు—ఆకోలి, ఆలెప్పీ, ఆర్కాడు, అనంతపురం, బెంగుళూరు, బెజవాడ, కాలికట్, కన్ననూరు, చిదంబరం, చిత్తూరు (మద్రాసు), కొచ్చిన్, కోయంబత్తూరు, కూనూరు, కడప, ధారాపురం, [illegible], దిండిగల్లు, ఏలూరు, ఎర్నాకుళం, ఈరోడు, గుంతకల్లు, గుంటూరు, కరూరు, కొట్టాయం, కోవిల్‌పట్టి, కుంభకోణం, కర్నూలు, మద్రాసు, మధుర, నంద్యాల, పొల్లాచి, [illegible], రాజమండ్రి, రామనాథపురం (రామనాడ్ జిల్లా), సేలం, తాడేపల్లిగూడెం, తెనాలి, తంజావూరు, తేని, [illegible], తిరుప్పూర్, తిరువారూర్, తిరుచినాపల్లి, తిరునెల్వేలి, టూటికారిన్, ఉడుమలపేట, విరుదునగర్, [illegible], వేలూరు, మంగళూరు, మౌంట్‌రోడ్డు (మద్రాసు), కాకినాడ, పొద్దూరు, కొట్టూరు.
ఈ బ్యాంకువారి నష్టరిడర్ కంపెనీ, ఎగ్జిక్యూటర్, ట్రస్టీ వ్యవహారాలు నిర్వహిస్తుంది.



**జెనిత్‌వారి లక్ష్యం ప్రజాసేవయే**
కాబట్టి వారివద్దనే భీమా చేయించుకొండి
**ది జెనిత్ అస్యూరెన్స్ కంపెనీ, లిమిటెడ్**
స్థాపితం 1916 లో — హెడ్ ఆఫీసు: బొంబాయి
జీవితభీమా, అగ్ని, ప్రమాద, నౌకా భీమా, కార్మికుల నష్టపరిహార భీమా.
మున్నగు అన్నిరకాల భీమా వ్యాపారాలు నిర్వహిస్తారు
వివరాలకు ఈ క్రింది విలాసానికి వ్రాయండి:
ఎస్. నారాయణాచార్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, గాంధీనగర్, బెజవాడ
లేక, ఈ క్రింది బ్రాంచి ఆఫీసుకు వ్రాయండి:
**ది జెనిత్ అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్**
113, ఆర్మీనియన్ వీధి
పోస్టుబాక్సు నం. 224 - - - మద్రాసు.1



**జండు - హెపోపెరమ్**
రక్తమును వృద్ధిపరచుటలో మిక్కిలి శ్రేష్ఠమైనది
ఇందు
లివర్ యకృత్సార్ం, అయము,
కాల్షియం గ్లిసరోఫాస్ఫేట్సువాల్టు కలవు
ఆంధ్రదేశమునందు ఈ క్రింద జండు ఏజంట్లవద్దను
యితర మందుల షాపులలోను దొరుకును
(1) ధన్వంతరి మెడికల్ స్టోర్సు - తాడేపల్లిగూడెం
(2) ఆంజనేయ మెడికల్ స్టోర్సు - నూజవీడు
(3) దుర్గా మెడికల్ స్టోర్సు - కావలి
(4) సాంబశివ మెడికల్ స్టోర్సు - ఏలూరు
సోల్ ఏజెంట్లు:
**దామోదర్ అండ్ కంపెనీ**
113, సైనియప్ప నాయక్ వీధి, మద్రాసు.

# తూర్పు, పశ్చిమ పంజాబ్ రాష్ట్రాల మంత్రి [illegible]

## అరాచకత్వాన్ని అణచివేయ ఉభయ ప్రభుత్వాల దృఢసంకల్పం

### • ఒక ప్రాంతంనుంచి మరొక ప్రాంతానికి వలస వెళ్లగోరేవారికి సమస్త సహాయ సహకారాలు

జలంధర్, ఆగస్టు 22—

తూర్పు, పశ్చిమ పంజాబ్ ప్రభుత్వ ప్రతినిధులమధ్య నేడు జరిగిన సమావేశంలో తూర్పు పంజాబ్ గవర్నర్ సర్ చందూలాల్ త్రివేదీ, ప్రధాని డాక్టర్ గోపీచంద్ భార్గవ, హోంశాఖామంత్రి సర్దార్ స్వర్ణసింగ్, పశ్చిమ పంజాబ్ ప్రధాని [illegible] ఖాన్, ఆర్థికశాఖామంత్రి మియా ముమ్‌తాజ్ ఆలీ దౌలతానా పాల్గొన్నారు.

అరాచకాన్ని అణచివేసి శాంతిభద్రతలు నెలకొల్పడానికి అన్ని విధాల సౌకర్యాలు కలిగించాలని, ఉభయ ప్రభుత్వ ప్రతినిధులు దృఢనిశ్చయాన్ని ప్రకటించారు. ఒకరాష్ట్రంనుంచి మరొక రాష్ట్రానికి వెళ్లిపోవడానికి అభిలషించే కాందిశీకులకు సమస్త సౌకర్యాలు కలిగించడానికి అంగీకరించారు.

### ప్రశాంత పరిస్థితి

పంజాబు జిల్లాల పరిస్థితి మునుపటికన్న ఎంతో కుదుటపడినట్లు తూర్పు పంజాబ్ ప్రభుత్వం నేడు ప్రకటించింది. అమృతసర్, హోషియార్‌పూర్ నగరాలు ప్రశాంతంగా వున్నవి. గురుదాస్‌పూర్ గ్రామ ప్రాంతాలలో — ముఖ్యంగా బటాలా ప్రాంతంలో మాత్రం ఉభయ వర్గాలవారు ప్రతి [illegible] దాడి జరుపుతున్నారు.

ఫిరోజ్‌పూర్ నగరంలో శాంతిపరిస్థితులు వున్నవి. ఫిరోజ్‌పూర్ జిల్లాలోని మోగా, జీరా ఉపజిల్లాల్లో మాత్రం ఉభయమతస్థులవారు ఆయుధాలతో జట్లుజట్లుగా తిరుగుతున్నారు.

### కురుక్షేత్రంలో కాందిశీక శిబిరం

పశ్చిమ పంజాబ్‌నుంచి వచ్చే ముస్లిమేతర కాందిశీకులకోసం తూర్పు పంజాబ్ ప్రభుత్వం కర్నాల్ జిల్లా కురుక్షేత్రంలో 10 వేల మందికి వసతి కలిగించడగు కాందిశీక శిబిరాన్ని నెలకొల్పడానికి నిశ్చయించింది. ఇండియా ప్రభుత్వం 10 వేల మందికి వైద్య సౌకర్యం కలిగించడానికి, వారికోసం గుడారాలు పంపడానికి ఏర్పాట్లు జరుపుతున్నది.

యులు లోగడ సంయుక్త ప్రకటనచేశారు. ఈ చర్యల ఫలితంగా పరిస్థితులలో కుదుట పడగలదని ఆశింపబడింది. కాని దురదృష్టవశాత్తు ఆ ఆశలు ఫలించలేదు. పరిస్థితి ముఖ్యంగా గురుదాస్‌పూర్, జలంధర్, హోషియార్‌పూర్, ఫిరోజ్‌పూర్, లూధియానా జిల్లాలలో అధిక సంఖ్యాకులు, అల్పసంఖ్యాకులపై సాయుధులైన దుండగీండ్ల దౌర్జన్యం ఎట్టి ఆటంకం లేకుండా కొనసాగుతున్నది. తూర్పు పంజాబ్ జిల్లాల ఫలితంగా పశ్చిమ పంజాబులోకూడా కొన్ని ప్రాంతాలలో అల్లర్లు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

"తూర్పు పంజాబ్ [illegible] పాకిస్థాన్ ప్రభుత్వం [illegible] గ్రహించింది. [illegible] నివారించడానికి తీసుకొనదగు చర్యలన్నిటిని ప్రభుత్వం తీసుకొంటున్నది. [illegible] తూర్పు పంజాబ్ పరిస్థితులవల్ల పశ్చిమ పంజాబ్‌లో [illegible] ఏ రాష్ట్రపు వచ్చిందని [illegible] ఈ చర్యలవల్ల ఉభయ రాష్ట్రాలలోను మరింత కష్టనష్టాలు సంభవించకుండా [illegible] జరుగును.

పాకిస్థాన్ ప్రభుత్వం తమ ప్రాంతంలో శాంతిని స్థాపించడానికి నిశ్చయించింది.

ఈ లక్ష్యసిద్ధికోసం మానవ సాధ్యమైన ప్రయత్నాలన్నీ చేయగలదు. పాకిస్థాన్ మంత్రి మిస్టర్ గజ్నఫరాలీఖాన్ ఇదివరకే లాహోర్ బయలుదేరారు. ఆయన జిల్లాల పరిస్థితిని పరిశీలించి దాని చర్యలనుగురించి సలహా ఇవ్వగలరు.

## పశ్చిమ పంజాబ్‌లో శాంతి స్థాపన

### తాము తీసుకొంటున్న చర్యల విషయమై పాకిస్థాన్ వివరణ

కరాచీ, ఆగస్టు 22—

పాకిస్థాన్ అధినివేశంలో శాంతి నెలకొల్పడంకోసం మానవ ప్రయత్నాలన్నీ చేయడానికి పాకిస్థాన్ ప్రభుత్వం దృఢంగా సంకల్పించుకొన్నదని పాకిస్థాన్ మంత్రివర్గం సెక్రటేరియట్ పశ్చిమ పంజాబ్ పరిస్థితిని గురించి నేడొక ప్రకటన చేసింది.

ప్రకటన వివరాలివి —

"పాకిస్థాన్ మంత్రివర్గంలో ఒకరైన మిస్టర్ గజ్నఫరాలీఖాన్ జిల్లాల పరిస్థితి పరిశీలనకోసం లాహోర్ వెళ్ళారు. పరిశీలనానంతరం రాజధానికి [illegible]. పరిస్థితి అదుపులోకి తేవడానికి తీసుకోవలసిన చర్యల విషయమై పాకిస్థాన్ మంత్రివర్గానికి సలహా ఇవ్వగలరు.

"పాకిస్థాన్ అధినివేశం 1947 ఆగస్టు 15 వ తేదీన అవతరించింది. పాకిస్థాన్ అధికారం స్వీకరించగానే పంజాబులో ముఖ్యంగా అల్పసంఖ్యాకుల హత్యలు, గృహదహనాలు జరుగుతున్న తూర్పు పంజాబులో శాంతిభద్రతల స్థాపన సమస్యను ఎదుర్కొనవలసి వచ్చింది:

"పాకిస్థాన్ ప్రధాని, పాకిస్థాన్ దేశీయశాఖ మంత్రి, ఆగస్టు 16 వ తేదీన ఢిల్లీ వెళ్ళి, ఇండియన్ ప్రభుత్వంతో సంప్రతించి అరాజకాన్ని అణచడానికి తగు చర్యలు తీసుకొనడంగురించి చర్చించారు. సంయుక్త రక్షణాంగం ప్రత్యేక సమావేశంలోకూడా జిల్లాల పరిస్థితి చర్చించబడింది. ఆ తర్వాత ఆగస్టు 17 వ తేదీన అంబాలాలో జరిగిన ప్రభుత్వ ప్రతినిధుల సమావేశంలో ఉభయ అధినివేశప్రభుత్వాల ప్రధానులు, ఇండియా రక్షణ శాఖామంత్రి, తూర్పు, పశ్చిమ పంజాబ్ గవర్నర్లు, ప్రధాన మంత్రులు, మంత్రులు, పంజాబ్ సరిహద్దు రక్షణసేన సేనాని, ఉప సర్వసేనాని పాల్గొన్నారు. ఈ సమావేశం నిర్ణయాలు ఇదివరకే ప్రకటించబడ్డవి. శిక్కు నాయకులతోను సంప్రదింపులు జరిగాయి.

"పంజాబ్ సరిహద్దుసేనను వెంటనే [illegible] ఉభయ ప్రాంతాలలోను జిల్లాల పరిస్థితిని అణచడానికి తీసుకొనదగు చర్యలకు సహకరించడంకోసం ఒక సమితి నియమించబడింది. దీనిలో ఉభయ పంజాబ్‌రాష్ట్రాలనుంచి చెరి యిద్దరు మంత్రులు వుంటారు. లాహోర్, [illegible]

"కాందిశీకులకు [illegible] సౌకర్యాలు కలిగించడానికి తూర్పు, పశ్చిమ పంజాబ్ ప్రభుత్వాలు అంగీకరించాయి.

ఉభయ ప్రభుత్వాలు ఆగస్టు 17, 18 తేదీలలో లాహోర్, అమృతసర్ నగరాలలో ఏర్పడిన పరిస్థితి పరిశీలించారు. జిల్లాలన్నిటా అణచడానికి తీవ్ర చర్యలు తీసుకొనడానికి దృఢంగా సంకల్పించామని ఉభయ [illegible]

### తూర్పు పంజాబ్ కాందిశీకులకు సహాయం

పశ్చిమ పంజాబ్ ప్రభుత్వం ఏర్పాటు

లాహోర్, ఆగస్టు 20—

తూర్పు పంజాబ్ నుంచి వస్తున్న కాందిశీకుల సహాయం కోసం జరుగుతున్న ఏర్పాటును కొంత పెంచడానికి పశ్చిమ పంజాబ్ ప్రభుత్వం నిశ్చయించింది. ఖ్వాజా అబ్దుల్ రహీం ఐ. సి. యస్. కాందిశీక సహాయ సంఘం కమిషనర్‌గా నియమింపబడ్డారు. [illegible] పశ్చిమ పంజాబ్‌లో రెండు కాందిశీక శిబిరాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

పాకిస్థాన్ ప్రభుత్వం సహాయశాఖ కాందిశీక శిబిరంలో తపాలాఫీసు నెలకొల్పింది. టెలిఫోన్ ఏర్పాట్లు చేసింది.

అమృతసర్‌నుంచి కాందిశీకులను తీసుకొని వచ్చిన రెండు స్పెషల్ రైళ్ళు మాంట్‌గోమరి జిల్లాకు వెళ్ళాయి. నేటికూడా రెండు రైళ్ళు వెళ్ళాయి. మాంట్‌గోమరి కాందిశీక శిబిరంలో 10 వేలమందికి వసతి కల్పించబడింది.

గురుదాస్‌పూర్ జిల్లాలోని గురుదాస్‌పూర్, బటాలా తాలూకాలనుండి [illegible] ప్రభుత్వం ప్రకటించింది. ఇంతేకాక తూర్పు పంజాబ్ జిల్లాలోని [illegible] ప్రాంతంలోని అరాజకాన్ని సరిహద్దు రక్షణ సైన్యం అణచివేసి, ముస్లింలకు తగు రక్షణ కల్పించగలదనే విశ్వాసాన్ని కలిగిస్తున్నాడట.

### తూర్పు పంజాబ్‌లో కాందిశీక శిబిరాలు

పశ్చిమ పంజాబ్ మంత్రులు, పంజాబ్ సరిహద్దు రక్షణసేనాని జనరల్ రీస్‌కు జరిగిన సంప్రదింపుల ఫలితంగా జలంధర్, లూధియానా, ఫిరోజ్‌పూర్, లాహోర్ నగరాలలో కాందిశీక శిబిరాలు స్థాపించడానికి నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

[illegible]

### పశ్చిమ పంజాబ్ మంత్రివర్గ సమావేశం

తూర్పు పంజాబ్ కల్లోలంపై చర్చ

లాహోర్, ఆగస్టు 21—

పాకిస్థాన్ సర్వసేనాని జనరల్ సర్ ఫ్రాంక్ మెస్సెర్వీ నేడు లాహోర్ గవర్నమెంట్ [illegible]

## స్వతంత్ర భారతి [illegible]

### రాజ్యాంగ పరిషత్తుకు గాంధీజీ [illegible] బహూకరణ

[illegible], ఆగస్టు 22—

గాంధీజీ 17 సంవత్సరాల కిందట [illegible] లండన్‌కు వెళ్ళినప్పుడు, [illegible] చిత్రకారుడు ఆస్వాల్డ్ బిర్లీ, చిత్రించాడు. [illegible] ఆ చిత్రపటాన్ని వచ్చేవారం భారత రాజ్యాంగ పరిషత్తు [illegible]

తరువాత ఆ చిత్రపటాన్ని స్వతంత్ర [illegible] (ప్రజా సభలో) వుంచుతారని తెలుస్తున్నది. [illegible] ఇది తప్ప మరెవ్వరి చిత్రాలు వుండబోవు.

కీర్తిశేషుడు సర్ ప్రభాశంకర్ పట్టాని ఇది వరలో గాంధీమహాత్ముని ఈ స్వరూప చిత్రాన్ని కొని, దానిని భావనగర్‌లో తమ ఇంటిలో ప్రతిష్ఠించినారు. ఆయన కుమారుడు శ్రీ ఎ. పి. పట్టాని (భావనగర్ దివాన్) రాజ్యాంగ పరిషత్తు సభ్యుడు కాబట్టి, ఆయన ఈ చిత్రపటాన్ని రాజ్యాంగ పరిషత్తుకు బహూకరించారు.

సర్ ప్రభాశంకర్ పట్టాని గాంధీమహాత్మునిపై అమిత శ్రద్ధా భక్తులు గలిగి వుండేవారు. ఆయన చాలా కాలం ఈ చిత్రపటాన్ని ఏమి చేయ దలచుకున్నారో, తన కుటుంబీకులకు కూడా తెలియపరచలేదు. భారత దేశానికి స్వాతంత్ర్యం లభించినప్పుడు ఈ చిత్రపటాన్ని భారత జాతికి అర్పించడమే తన సంకల్పమని ఆయన మరణ సమయంలో కుమారునికి తెలియజేశారట.

"మానవవ్యవహారాల కన్నిటికీ ఏకైక సముచిత సాధనమైన అహింసాసిద్ధాంతాన్ని జగత్తుకు ఉద్బోధించిన మహర్షి చిత్రపటం ఇది" అని ఈ చిత్రపటాన్నిగురించి సర్ ప్రభాశంకర్ అన్నారట.

శ్రీ ఎ. పి. పట్టానిగారు నేడు ఈ చిత్రపటాన్ని రాజ్యాంగ పరిషత్తుకు బహూకరించారు. [illegible] ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, ప్రభృతి నాయకులు హాజరైనారు.

### బరోడాలో గాంధీజీ నిలువెత్తు కంచువిగ్రహం

బరోడా, ఆగస్టు 21—

భారతదేశానికి స్వాతంత్ర్య సంప్రాప్తి సందర్భంలో గాంధీమహాత్మునకు [illegible] బహిరంగంగా బరోడాలో గాంధిమహాత్ముని నిలువెత్తు కంచు విగ్రహాన్ని స్థాపించనున్నారు. ఈ విగ్రహాన్ని తయారుచేయడానికి 50 వేల రూపాయలు వ్యయపరచవలసి వుంటుందట.

ఇందుకై ఒక నిధిని వసూలుచేస్తారు. ఈ నిధికి విరాళాలకై బరోడా సంస్థాన ప్రజామండలి వారు ప్రజలకు విజ్ఞప్తి చేసివున్నారు.

ఈ సందర్భంలో జరిగే ఏర్పాట్లు పరిశీలనకు ఒక సంఘం ఏర్పడింది. [illegible]

### బొంబాయిలో మహోన్నతమైన గాంధీజీ కంచు విగ్రహం

బొంబాయి, ఆగస్టు 22—

బొంబాయి రాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. కె. పాటిల్‌గారి సూచనను బొంబాయి కార్పొరేషన్ ఆమోదించు పక్షంలో బొంబాయి [illegible] మహోన్నతమైన గాంధీజీ [illegible] 101 అడుగులు ఎత్తుగల [illegible] స్తంభంపై వుంచబడుతుంది.

ఈ విషయమై శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు బొంబాయిరాష్ట్ర కాంగ్రెస్‌సంఘ [illegible] ఒక ప్రతిపాదనచేస్తూ ఇలా అన్నారు:

ఇందుకు పదిలక్షల రూపాయలను వ్యయపరచవలసివుంటుంది. స్వాతంత్ర్య సమర సంగ్రామంలో అగ్రగామిగా నిలిచిన బొంబాయి రాష్ట్రం [illegible] స్వాతంత్ర్యం చేకూర్చి [illegible] గౌరవార్థం తప్పక [illegible]

"భారతదేశానికి గాంధీజీ ఒసగ్గిన సేవలను [illegible]

[illegible]

### అల్పసంఖ్యాకుల పరిస్థితి

[illegible]

లాహోర్, ఆగస్టు 21—

పశ్చిమ పంజాబ్ గవర్నర్ [illegible] ముస్లిం [illegible]

## క్వెట్టా అల్లరులు

### పాకిస్థాన్ ప్రభుత్వ ప్రకటన

కరాచీ, ఆగస్టు 22—

పాకిస్థాన్ ప్రభుత్వం నేడు క్వెట్టా అల్లరులను గురించి కింది ప్రకటన చేసింది:

క్వెట్టా అల్లరులనుగురించి ఈ పాకిస్థాన్ ప్రభుత్వం [illegible] వార్తలనుబట్టి చూడగా అక్కడ పరిస్థితి అదుపులో వున్నట్లు తెలుస్తున్నది.

క్వెట్టాలో శాంతి స్థాపనకు తగిన చర్యలను తీసికొంటున్నారని, ఇకముందుకూడా తీవ్రమైన చర్యలు తీసికొనగలరని పాకిస్థాన్ ప్రభుత్వం స్పష్టంగా చెప్పుచున్నది.

[illegible]

### కరాచీ, క్వెట్టాల మధ్య రైళ్ల రాకపోకల రద్దు

కరాచీ— క్వెట్టాల మధ్య రైళ్ళ రాకపోకలు [illegible]

[illegible]

### కరాచీకి [illegible] ఆగమనం

కరాచీ, ఆగస్టు 22—

[illegible] 41 [illegible]

### శ్రీ [illegible] వివరణ

[illegible]


రాజా బ్రాండ్ ఆభరణములు
10 సం॥ గ్యారంటీ
[illegible]

18" జుంకీ 1 కి 5-0-0
[illegible]
గోల్డు కవరింగ్ కంపెనీ,
[illegible]

ఉబ్బులకు వాడండి
నెం. 290
[illegible]
లాల్ & కో., బొంబాయి. 2.

[illegible]
KAVIRAJ—M. BHATTACHARYA (A.M.), KAVYA VYAKARANTIRTHA VISHAGACHARYA,
141, Upper Circular Road, CALCUTTA-19.

ఏజంటు:— [illegible], బెజవాడ

కోరింత దగ్గు చాలా భీకరమైన వ్యాధి

[illegible]

అమృతాంజనము
కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాలకు హోల్ ఏజంటు
విజయా కాంటినెంటల్ ఏజన్సీ, బెజవాడ.

BATHING DIVERSITIES NO. 2

ప్రిఫెక్ట్ టాయిలెట్ సబ్బు
ఆత్మశాంతి. స్నానానందానుభూతికి మౌనం తోడ్పడుతుందని జపాన్ దేశస్థుల అభిప్రాయమై వుండవచ్చు. కాని, వాస్తవంగా స్నానానందానుభూతికి మోడీవారి ప్రిఫెక్ట్ టాయిలెట్ సబ్బు సులభ సాధనం.
మోడీ సోప్ వర్క్సు
మోడీనగర్, యు. పి.
Essential as FOOD & DRINK
MODI SOAP WORKS MODINAGAR, U.P.
MP 509
ఏజంట్లు: మెసర్స్ రావ్ అండ్ కో., 2, తంబుచెట్టి వీధి, జి. టి. మద్రాసు.

వైబ్రో గర్భాశయ రోగ నివారిణి
సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి సత్సంతానమును కలుగజేయుటలో మా వైబ్రో మిక్కిలి ఘనత వహించినది. అన్ని మందుల షాపులలో దొరకును.
వివరములకు:
కృష్ణా లేబరేటరీ - బెజవాడ


కృష్ణా లేబరేటరీ వారిచే తయారుచేయబడినది

ఆయుర్వేదౌషధములు
ప్రశస్తమైనవి తయారుచేయు సంస్థ
వేంకటేశ్వర ఆయుర్వేద నిలయం.
చింతలూరు
ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరి జిల్లా
మద్రాసు బ్రాంచి: 21, ఈస్టు మాడా స్ట్రీటు, మైలాపూరు

అతను పదిసంవత్సరాలు
చిన్నగా కనుపించాడు
ఎక్కువగా వున్న కొవ్వును
తగ్గించుకునేసరికి_

[illegible]
— ఏ. ఏ. డి.
క్రుషన్ మీ శక్తిని వృద్ధిచేసి, రక్త ప్రవాహంద్వారా [illegible]


[illegible] ధర రు. 1-10-0

తెలుగు పత్రికా లోకాని కొక నూత్నారావం! వస్తోంది!

దేశాయిగారి వనితాజీవన్

సచిత్ర మాసపత్రిక

విడి ప్రతి రు 0-4-0 సం॥ చందా రూ. 3-8-0

ఉన్నతాశయాలలో, నూత్నభావాలలో, చక్కటి కథలూ, గేయాలు, సినిమా వ్యాసాలు, విమర్శనలూ, వ్యంగ్య చిత్రాలలో పత్రికొత్త తీరులలో సర్వాంగసుందరంగా త్వరలో వస్తుంది.

సంపాదకులు : బి. విశ్వేశ్వరరావు

రచయితలు :— తమ చక్కటి రచనలను పంపమనవి

ఏజంట్లు :- ప్రతిటోటా ఏజంట్లు కావాలి. వెంటనే దరఖాస్తులు పంపుకోగోరుతున్నాము.

మేనేజరు కంఠీరవ

19, అయ్యామొదలివీధి, సాకారుపేట, మద్రాసు

మూలవ్యాధి నివారిణి

వ్యామిసీ పైల్సుక్యూర్ ఆపరేషను లేకుండా తిరిగి రాకుండా నివారించును అత్యద్భుతమైన లేపనము. మీ బాధ ఎంత మున్నర్పమైన దీర్ఘకాలముగానున్నా కొలదిరోజులలో నివారణ. వాడినచాని తొలగును. గుణమునకు గ్యారంటీ — లేనిచో డబ్బు వాపసుచేయుదును. ఒకసీసా రు 3-8-0

Dr B. A SWAMI H M B,
P O. Jeypore Dt, Koraput, ORISSA

కంఠీరవ

[illegible] ముత్తుకూల మొదలగు స్త్రీ గర్భాశయరోగములను నుణపరచును బుడ్డి 1కి రు 1-12-0

దేశాయిగారి బ్రహ్మీ ఆరా

వెంట్రుకలు వృద్ధిపరచును, మెదడునకు చల్లదనమిచ్చును బుడ్డి 1 కి 1-0-0

దొరుకుచోట్లు.—
బెజవాడ:— శ్రీ చంద్రమౌళీశ్వర కంపెనీ
రాజమండ్రి ఈశ్వరదాస్ కంపెనీ
గుడివాడ:— జి. సత్యనారాయణరావు
ఏలూరు:— సాంబశివ మెడికల్ స్టోర్సు
మండపేట:— కె. కనకయ్య బ్రదర్సు.

దామోదర్ అండ్ కో
ఆఫీస్ పాపు బిల్డింగ్స్ — బెజవాడ

స్వతంత్ర భారతమాత కేలెండర్లు

18" × 12" సైజులో మూడు రంగులలో క్రొత్త మంత్రులతోను, క్రొత్త గవర్నర్లతోను తయారైనవి భారతమాత కేలెండరు (పేరు పట్టుకొనుటకు. పూజకు ఉపయోగపడును. 100 కేలెండర్లు రు 25. ఒక కేలెండరు 0-6-0 పోస్టుకార్డు 5" × 4" సైజు ఒకప్రక్క పెండ్లి, దేవాలయము మొదలైన డిజైనులలో 100 కార్డులు రు. 3. నాయకులు, సినిమా తారలు 200 ఫోటోలు, 16 పాకెట్లసైజు ఆల్బములలో రు 4 ముందుగా డబ్బు పంపిస్తే త్వరగా సరకు పంపుటకు వీలుండును.

[illegible]బాల ఏజెన్సీలు - రాజమండ్రి



కేశకుసుమమ్

ప్రశస్తమైన తలనూనె వెంట్రుకలు రాలిపోవు. చుండ్రు వుండదు. శిరోజ వృద్ధికి, మృదుత్వానికి, సౌందర్యానికి అత్యద్భుత సాధనం.

RATHOD TRADING COMPANY
21, THOLASINGAM ST, SOWCARPET, MADRAS

ఏటా - అశోక

శీఘ్రఫలితి వరప్రసాదిని. శ్వేతర క్తప్రదరములు, ముతుకూల ముతుబద్ధము, నడుమునొప్పి, నిద్ర లేకుండుట, బలహీనము మొదలగు గర్భాశయ వ్యాధులను పోగొట్టి, టానిక్కుగా పనిచేయును. గర్భిణీస్త్రీల వ్యాధులకు అమోఘమైనది.

మద్రాసు రాష్ట్రమునకు ఏజెంట్లు :
దాదా అండ్ కో., పి. టి. మద్రాసు
అన్ని ఊళ్లలోను స్టాకిస్టులు కావాలి.



గాంధీ జోస్యులు

భవిష్యత్తు గురించి 5 ప్రశ్నలకు బదులు రు. 2-0-0 వి. పి. ఖర్చు 0-5-0. జయవశీకరణి అదృష్ట యంత్రం. రు 3. జాతక [illegible] తేదీ జాబు వ్రాయుకాలం వృత్తి తెలుపవలెను.
హనుమాన్ ఆశ్రమం, తిరుత్తణి, ఎం. ఎస్. ఎం.

MISSED MENSES

Restored at any stage by use of KUMARI (Tabs) & prevents future troubles ! speedy and harmless !! Rs. 3-, Special Rs. 5|- & Extra-Special Rs. 8|-. V.P As 12)

Mrs. P. DEVEE, F.D.S. (M.A.),
Tollygunge, CALCUTTA
Stockist:—HARRY & SON,
93, China Bazar Rd., MADRAS.

# “మతానికి రాజకీయాలతో ముడిపెట్టవద్దు”: మహాత్ముని హితోపదేశం

కలకత్తా, ఆగస్టు 22—

“మతం అనేది వ్యక్తిత్వానికి సంబంధించిన విషయం. దీనిని జయప్రదంగా మనం వ్యక్తిగతంగానే వుంచగలిగినచో మనరాజకీయజీవితానికి ఎంతో సంక్షేమం ఒనగూడుతుంది” అని గాంధీజీ నేటి ప్రార్థన సమావేశంలో అన్నారు. నేటి ప్రార్థన సమావేశం దేశబంధు పార్కులో జరిగింది.

అప్పుడు గాంధీజీ ఇంకా ఇలా అన్నారు: “కలకత్తాలో హిందూ ముస్లిములలో సుహృద్భావం మిక్కుటంగా గోచరిస్తున్నది రాజకీయ, సాంఘిక రంగాలలోకూడా ప్రజలలో ఇట్టి సుహృద్భావం ఏర్పడేలాగ మనం చేయలేకపోతే, నేను ప్రజలు వ్యక్తపరిచే సుహృద్భావమంతా మూన్నాళ్ల ముచ్చటే కాగలదు.

“ప్రభుత్వోద్యోగులు, ప్రజలు అందరూ కలిసి, మతంతో సంబంధం లేనట్టి రాజ్యస్థాపనకు హృదయపూర్వకంగా కృషిచేసినప్పుడే, ప్రపంచానికంతటికీ శిరోరత్నంకాగల నవభారతదేశాన్ని మనం నిర్మింపగలుగుతాము.”

దేశబంధు పార్కులో జరిగిన ప్రార్థన సమావేశంలో పలువురు స్త్రీపురుషులు పాల్గొన్నారు. నేటి ప్రార్థన సమావేశంలో [illegible] ప్రజలు [illegible] చేస్తూనే వున్నారు. సాయంకాలం గాంధీజీ వచ్చేటప్పటికి పార్కు అంతా జనసమూహంతో నిండిపోయింది. పార్కుకు నాలుగువైపులా వీధులలో జనం ఇసుకరాలనంతగా వున్నారు. ఆ చుట్టుప్రక్కల మేడలు, మిద్దెలు కూడా ప్రేక్షకులతో నిండిపోయాయి.

ఈ దేశబంధు పార్కు హిందూ నివాసాలుగల ప్రాంతంలోనే వున్నప్పటికీ, పలువురు ముస్లిములు (స్త్రీలు సహితం) ప్రార్థన సమావేశానికి హాజరైనారు.

ప్రార్థనస్థలంవద్ద గాంధీజీ నిమిత్తం ఒక మండపం నిర్మించబడింది. గాంధీజీతో సహా మిస్టర్ హెచ్. ఎస్. సుహ్రావర్దీ, ప్రొఫెసర్ నిర్మల్ కుమార్ బోస్, డాక్టర్ దీన్షా మెహతా, (పూనా ప్రకృతి చికిత్సాలయానికి చెందినవారు) మిస్ మనుగాంధి నేటి ప్రార్థన సమావేశానికి హాజరైనారు.

శ్రీ ఎస్. సి రాయ్ చౌదరి (కలకత్తా కార్పొరేషన్ మేయర్) గాంధీమహాత్మునికి స్వాగతమొసగుతూ, కలకత్తా ఉత్తరప్రాంత నివాసుల తరఫున ఆయనకు ధన్యవాదాలు సమర్పించారు ఇటీవల కలకత్తా కల్లోలం సందర్భంలో ఇళ్లువాకిళ్లు వదలి పారిపోయిన కుటుంబాలు తిరిగి స్థిరనివాసాలు ఏర్పరచుకోడం సందర్భంలో, వాటి సహాయార్థం ప్రజలు విరాళాలు వసూలుచేయాలని కలకత్తా మేయర్ విజ్ఞప్తిచేశారు.

ప్రార్థన సమావేశం ప్రవర్తకం శ్రీ పంకజ్ మల్లిక్ గీతాపఠనంతో ప్రారంభమైనది ప్రార్థన సందర్భంలో గాయకుడు శ్రీ కె. సి. డే ఒక భజనగీతాన్ని పాడినారు.

## అధికారయుక్త ప్రకటన

నేటి సాయంకాల ప్రార్థన సందర్భంలో అధికారయుక్తంగా చేయబడిన ప్రకటన ఇది:

“నేటి ప్రార్థన సమావేశానికి అనేక లక్షల మంది ప్రజలు హాజరైనప్పటికీ వారు చాలా నిశ్శబ్దంగావున్నారు. గాంధీజీ ఉపన్యాసం ప్రారంభించేసరికి ప్రజలలో సందడి బయలుదేరింది కొంతమంది సభాస్థలాన్ని వదిలిపెట్టడం ప్రారంభించారు. అందువలన గాంధీజీ తన ప్రసంగాన్ని త్వరలో ముగించవలసివచ్చింది.

గాంధీజీ ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:- “రామనామ సంకీర్తన జరిగేటప్పుడు పురుషులలో కొందరు లయచెడకుండా తాళంవేస్తూ పాడడాన్ని గుర్తించాను, కాని, స్త్రీ లెవ్వరూ అలా చేయడం లేదు ఇదివరలో కొంత అనుభవం కలవారికి రామనామ సంకీర్తనలోనిమహిమ తెలిసివుంటుంది. రామనామ సంకీర్తన అంటే ఈశ్వరనామాన్ని మనసారా ఉచ్చరించడ మన్నమాట. లక్షలకొలది సైనికులు బ్యాండు వాద్యానికి లయతప్పకుండా అడుగులు వేసుకుంటూ నడవడంలో కలిగే శక్తి సంగతి నాకు తెలుసు.

“యుద్ధం సమాప్తిచెందినప్పటికీ దాని అనంతర పరిస్థితి, అసలు యుద్ధకాలంలోకన్న చాలా భీకరంగా ఉంటుంది. మిలిటరీశక్తిలోని గొప్పలోటు అదే. ఈ మిలిటరీ శక్తికన్న రామనామ సంకీర్తన వలన కలిగేబలం ఎన్నో రెట్లు ఉత్కృష్టమైనది. హృదయపూర్వకంగా రామనామసంకీర్తనచేయడం మూలంగా ప్రస్తుతం దేశంలో కనిపిస్తున్న విరాళ నిస్పృహలస్థానే శాశ్వతశాంతి, ఆనందాన్ని నెలకొల్పడానికి వీలుపడుతుంది.

అంతట గాంధీజీ పంజాబ్‌లోని పరిస్థితిని గురించి ప్రసంగిస్తూ ఇలా అన్నారు: కలకత్తాలో గనక శాశ్వత శాంతిపరిస్థితి ఏర్పడిందంటే. దాని ఫలితం పంజాబ్‌లో కూడా కనిపించి తీరుతుంది ఇప్పటికి ఇంకా అలా జరగడంలేదు ఇప్పటికీ హిందువులు లాహోరునుంచి, ముస్లిములు అమృతసర్ నుంచి వెళ్లిపోతున్నారన్న విషయం నాకెంతో విచారం కలిగిస్తున్నది. అందుకు నేను సిగ్గుపడుతున్నాను హిందువులు. శిక్కులు ముస్లిములను విశ్వసించలేకపోవడం, ముస్లిములు హిందూ, శిక్కులను విశ్వసించలేకపోవడం మిక్కిలి శోచనీయం. హిందూ, శిక్కు, ముస్లింనాయకులందరూ చేరి. లాహోర్, అమృతసర్‌ల నుంచి ప్రజల నిర్గమనాన్ని నిలిపివేయగలుగుతారని ఆశిస్తున్నాను.”

## ఉద్యోగులకు హితవు

“ఖరగ్‌పూర్ నుంచి కొంత మంది ముస్లిములు నాచెంతకు వచ్చారు. అక్కడి పరిస్థితి ఇదివరలో కన్న కొంత ప్రశాంతంగానే వున్నప్పటికీ, అక్కడి ప్రశాంతి శాశ్వతమైన దనలేము అక్కడి హిందూ ఉద్యోగులు పక్షపాతభావం కనబరుస్తున్నట్లు ఆ ముస్లిములు నాకు ఫిర్యాదు చేశారు. ఉద్యోగవిధులు నిర్వహించే టప్పుడు ఉద్యోగులు, పోలీసుశాఖలోని వారు తాము హిందువులమనీ, శిక్కులమనీ, ముస్లిములమనీ భావించకూడదని హెచ్చరిస్తున్నాను. వారందరూ భారతీయులే. వారు చేసిన దేశభక్తి ప్రమాణాలను అనుసరించి వారు మత విభేదాలను పాటించకుండా అందరికీ సంరక్షణ నొసగాలి. అలా చేసినంత మాత్రాన వారు హిందువులు, శిక్కులు, ముస్లిములు కాకపోరు. అంతేకాక, వారు తమ మతాలకు ఎన్నె తెచ్చిన వారౌతారు.”

## సుహ్రావర్దీ ప్రసంగం

మిస్టర్ హెచ్. ఎస్. సుహ్రావర్దీ (బెంగాల్ మాజీ ప్రధాని) కూడా నేటి ప్రార్థన సమావేశంలో ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:

“పాకిస్థాన్, ఇండియన్ యూనియన్ వేర్వేరుగా ఏర్పడడంతో వివాదాలన్నీ అంతరించి పోయాయి కాబట్టి, ఇక హిందూ ముస్లిములు త్రివర్ణపతాకంకింద, పాకిస్థాన్ పతాకంకింద సోదరభావంతో జీవిస్తుండాలి. గాంధీజీ విజ్ఞప్తి పరంగా స్వస్థలాలకు మరలివస్తున్న అర్థులు తిరిగి స్థిరనివాసాలేర్పరచుకోడానికై, వారికి ధనసహాయ్యం విరాళాలివ్వాలని ప్రజలను హెచ్చరిస్తున్నాను. ఇందుకై స్థానికసంఘాలు ఏర్పడేవరకు ప్రజలు తమ విరాళాలను గాంధీజీకే అర్పించాలని కోరుతున్నాను”

“గాంధీజీ నేటిసాయంకాలం మానిక్‌తోలాలో వివేకానందరోడ్, అమ్హరెస్టువీధి కలిసేచోట గల ఒక ప్రదేశాన్ని దర్శించారు. ఇదివరకు 1946 ఆగస్టు 16 వ తేదీని ఆ ప్రాంతంలో కల్లోలం బయలుదేరినది. అప్పుడు గాంధీజీ దర్శనార్థం వేలకొలది ప్రజలు వీధులలో బారులుతీరి నిలిచినారు. ప్రజలు ఇళ్లకప్పులు కూడా ఎక్కారు. ఒక ఇంటికప్పు కూలిన సందర్భంలో కొందరు గాయపడ్డారు.

గాంధీజీ, సుహ్రావర్దీ మోటారునుంచి దిగగానే స్థానిక నాయకులు విరాళాలను గాంధీజీకి అందజేశారు. కలకత్తా పునరుజ్జీవన నిమిత్తం ఈ విరాళాలు వసూలుచేయబడినవి.

## గాంధీజీతో నేపాల్ కాంగ్రెస్ నాయకుల చర్చ

శ్రీ కె. పి. ఉపాధ్యాయగారు నేపాల్ జాతీయ కాంగ్రెస్‌నాయకులు, మరి ముగ్గురు నేటిసాయంకాలం గాంధీజీని దర్శించారు. నేపాల్‌లోని సత్యాగ్రహవైఖరిల స్థితిగతులనుగురించి వారు గాంధీజీతో చర్చించినట్లు తెలుస్తున్నది.

## గాంధీజీతో సర్ బి. ఎన్. రావు సంభాషణ

కలకత్తా, ఆగస్టు 23—

సర్ బి. ఎన్. రావు (భారతప్రభుత్వం రాజ్యాంగ సలహాదారు) నేటి వుదయం బెలియఘాటాలో గాంధీజీతో సంభాషించారు.

బర్మా రాజ్యాంగవిధానం సందర్భంలో బర్మా ప్రభుత్వానికి సలహా యివ్వడంనిమిత్తం సర్ బి. ఎన్ రావు రేపు బర్మాకు వెడుతున్నారు.

శ్రీ ఎస్. ఎన్. ఛటర్జీ (కలకత్తా పోలీసు కమిషనర్) కూడా నేటి వుదయం గాంధీజీతో సంభాషించారు.

## ఆయుధబలంపై విశ్వాసం ఏ సమస్యా పరిష్కారానికి తగదని గాంధి మహాత్ముని హితవు

కలకత్తా, ఆగస్టు 21—

జేనియాపుకుర్ హిందూ ముస్లిం శాంతి స్థాపన సంఘం అభ్యర్థనపై గాంధీజీ నేటి సాయంకాలం ప్రార్థన సమావేశం పార్కు సర్కస్ మైదానంలో జరిపారు.

కొన్ని వేలమంది స్త్రీలు పురుషులు-ముఖ్యంగా ముస్లింలు ప్రార్థన సమావేశంలో పాల్గొన్నారు గాంధీజీ సమావేశ స్థలానికి రాగానే ముస్లిం నేషనల్ గార్డ్సువారు ఆయనకు సైనికవందనం చేశారు

పార్కు సర్కస్ మైదానంలో పాకిస్థాన్, ఇండియన్ యూనియన్ పతాకాలు రెండూ ప్రక్కప్రక్కనే ఎగురవేయబడ్డవి. గాంధీజీ రెండు పతాకాలు ఒకటిగా ఎగురడం ప్రజలకు ప్రస్తావించి ఈ పద్ధతి భారతదేశమంతటా కనుల పండుగా ఆచరణలోకి రావాలని ఆశించారు. ఖిలాఫత్ ఉద్యమంనాటి “హిందు ముస్లింకీ జై” అనే నినాదాన్ని షహీద్ సాహెబ్ తనకు మరల సూచించినందుకు గాంధీజీ ప్రశంసించారు.

“సారే జహాఁసే అచ్ఛా” అనే మహాకవి మహమ్మద్ ఇక్బాల్‌గీతాన్ని తన తోటి ముస్లిం ఖైదీలు పాడుతుండే పాతరోజుల ప్రసక్తి తెచ్చి గాంధీజీ ఇలా అన్నారు. “గీతంలోని శబ్దాలు గీతంలోని గణిలాగా ఎంతోమధురంగా వున్నవి. అందులోను “మతం పరస్పరద్వేషాన్ని నేర్పదు” అనే మాటలు మధురాతిమధురాలు ఈ విధంగా శుభప్రదంగా ప్రారంభమైన సుహృద్భావమే శాశ్వతంగా నెలకొనగలదని నా ఆశ. తమ సమస్యల పరిష్కారంకోసం ఎప్పటికీ ఆయుధాలపై ఆధారపడకూడదనికూడా అప్పటి నా సహచరులు ప్రజలను అభ్యర్థించారు.”

అవసరమైన ప్రాంతాలలో సహాయపడడం కోసం శక్తివంతమైన పునరుద్ధరణ సంఘం నిధిని సేకరిస్తుందని గాంధీజీ తెలిపారు. కాందిశీకులందరినీ తమ స్వస్థానాలకు చేర్చడానికి నిష్పక్షపాతబుద్ధితో పనిచేయాలని కూడా గాంధీజీ అన్నారు. ఇంకా ఇలా అన్నారు:

“మనం అన్నివిధాలా ధర్మంగా న్యాయంగా ప్రవర్తిస్తూ పరస్పరం బుజాన బుజాలనుపై. ప్రవర్తిస్తే, ఈ హృదయ సమ్మేళనమే పంజాబుపట్ల ఫలించగలదని, ఉభయ అధినివేశ ప్రభుత్వాల మంత్రుల సత్కార్యాలకు తోడ్పడగలదని నా దృఢ విశ్వాసం.”

## సరిహద్దు సంఘం తీర్పు

గాంధీజీ సరిహద్దు నిర్ణాయక సంఘం తీర్పును ప్రస్తావిస్తూ ఇలా అన్నారు:—“పరిష్కారం చేయమని మనమే సరిహద్దు నిర్ణాయక సంఘాన్ని కోరాము మధ్యవర్తిపై లేనిపోని ఆరోపణలు చేయడం అన్యాయం, అనుచితం మధ్యవర్తిని మన రాజకీయపక్షాలే ఆహ్వానించాయి. ఏ తీర్పూ అన్నిపక్షాలకు తృప్తికరంగావుండదు. తీర్పును ఆమోదించడమే ఉత్తమవిధానం. విభేదాలను పరస్పరం సద్దుకోవాలి.

“ఇక పతాకాలను గురించి: ఉభయపార్టీల వారు ఉభయ అధినివేశాల పతాకాలను ఎగురవేయవచ్చు. లేదా అప్పట్లోవున్న పతాకపట్ల సమాన గౌరవభావమున్నా వుండాలి.”

## సుహ్రావర్దీ ప్రసంగం

ప్రార్థనసభలో పాల్గొన్న సుహ్రావర్దీ ప్రసంగిస్తూ, పార్కు సర్కస్ ప్రాంతపు ప్రజలు శాంతి నెలకొల్పడానికి ప్రయత్నించాలని అభ్యర్థించారు.

ముస్లిం నేషనల్‌గార్డ్సు, కాంగ్రెస్ స్వయంసేవకులు కలిసి కృషిచేస్తూ గతించిన ఆగస్టునాడు వదలిన తమ ఇండ్లకు మరలివస్తున్న హిందువుల మనస్సులలో నమ్మకంకుదిరేటట్లు చేయాలని కోరారు. గాంధీజీ కార్యక్రమానికి ముస్లింలు సహకరించాలని, హిందువులను స్వస్థానాలకు ఆహ్వానించడంలో ముందంజవేయాలని కోరారు.

## స్త్రీల బాధ్యతపై గాంధీజీ ఉద్బోధ

కలకత్తా, ఆగస్టు 21—

గాంధీజీ నిన్న మధ్యాహ్నం యూనివర్సిటీ ఇన్‌స్టిట్యూషన్‌హాల్‌లో జరిగిన మహిళల సభారంగ సభలో ప్రసంగిస్తూ, మహిళలు సాంఘిక సేవకు పూనుకోవాలని, ముఖ్యంగా అస్పృశ్యతను తొలగించడానికి పాటుపడాలని ఉద్బోధించారు.

సాంఘికంగా పురుషులు తెచ్చే పూర్వులను కుటుంబాలలో ఇమిడించుకొనే బాధ్యత స్త్రీలదేనని, సంఘంనుంచి అస్పృశ్యతను తొలగించనట్లయితే, హిందూమతం మనజాలదని గాంధీజీ హెచ్చరించారు. ఈసందర్భంలో స్త్రీలు దృఢదీక్షయంతో పూనుకోవాలని గాంధీజీ సలహా ఇచ్చారు. ముస్లిం సహోదరీమణులతో సౌభ్రాతృత్వంతో మెలగమని కూడా గాంధీజీ బోధించారు.

ఎస్. ఎస్. సుహ్రావర్దీ ప్రసంగిస్తూ, కాంగ్రెస్ ముస్లింలీగ్ నాయకులు తలపెట్టిన శాంతి రాయబారాన్ని బెంగాల్ స్త్రీలు సఫలంచేయాలని అభ్యర్థించారు.

## బర్మింగ్‌హాంలో భారతీయుల ఉత్సవం

### ఇండియానుంచి ప్రత్యేకంగా జాతీయపతాక పంపబడిందట

బర్మింగ్‌హాం, ఆగస్టు 22—

బర్మింగ్‌హాంలో భారతీయులు వచ్చే బుధవారం నాడు బ్రహ్మాండమైన ఉత్సవం జరుపుతున్నారు. బ్రిటన్ నడిగడ్డలో యింతటి బ్రహ్మాండమైన ఉత్సవం యిదివరలో యేర్పాటు చేయబడలేదట.

ఈ ఉత్సవం భారత జాతీయ పతాక ప్రతిష్ఠాపనతో ప్రారంభమౌతుంది బర్మింగ్‌హాం మేయర్ పతాకను ప్రతిష్ఠిస్తారు. ఇండియానుండి ప్రత్యేకంగా దీనికొరకు జాతీయపతాకం విమానంలో పంపబడింది.

బర్మింగ్ హాం ఇండియన్ క్లబ్ ఆధ్వర్యాన జరుగుతున్న ఈ ఉత్సవానికి బర్మింగ్‌హాం బిషప్, పార్లమెంటరీ సభ్యులు 13 మంది ఆహ్వానింపబడుతారు.

భారతీయుల పోరాటాన్ని పూర్వంనుంచి బలపరుస్తున్న ప్రొఫెసర్ జాన్ హాలాండ్‌కూడా ఈ ఉత్సవానికి హాజరౌతారు.

## దొంగవ్యాపారాల నిర్మూలనం

### శ్రీ యస్. కె. పటేల్ సూచన

బొంబాయి, ఆగస్టు 22—

బొంబాయి రాష్ట్రీ కాంగ్రెస్ సంఘం ఈ సాయంత్రం జరిపిన సమావేశంలో అధ్యక్షుడు శ్రీ యస్. కె. పటేల్ బొంబాయిలో బ్లాక్‌మార్కెట్‌ను అంతమొందింపజేయడానికి అనధికారరీత్యా ఒక ప్రణాళికను సూచించారు.

లంచగొండితనం, దొంగ వ్యాపారాలు మొదలైన దురాచారాలను రూపుమాపేవారిని పట్టుకొని తీవ్రంగా శిక్షించే విషయంలో ప్రభుత్వానికి తోడ్పడే నిమిత్తం ప్రజలే వాలంటీర్లుగా గల లంచగొండి నిర్మూలనదళాలు ప్రత్యేకంగా యేర్పాటు చెయ్యాలని ఈ ప్రణాళికలో మిస్టర్ పటేల్ సూచించారు.

ఈ సాంఘిక దురాచార నిర్మూలనకై తీసికొనదగు చర్యలనుగురించి చర్చించడానికి బొంబాయి.లోని వాణిజ్య సంస్థల ప్రతినిధులతో ఒక సమావేశం జరపాలని కూడా అయన సూచించారు.

## పశ్చిమ బెంగాల్ మంత్రివర్గం

కలకత్తా, ఆగస్టు 21—

సెప్టెంబరు 1 వ తేదీనుంచి పశ్చిమ బెంగాల్ మంత్రివర్గం పునర్నిర్మించబడ గలదనీ, క్రొత్త పోర్టుఫోలియోలు పూర్వబడగలవనీ తెలుస్తున్నది.

ప్రస్తుత మంత్రులలో ముగ్గురు సెప్టెంబరు 1 వ తేదీలోగా రాజీనామా యివ్వగలరని, వారి స్థానే కొత్తవారు నియమింపబడగలరనీ తెలుస్తున్నది.

## భారత రాజ్యాంగ పరిషత్తు

### ప్రత్యేక పరిస్థితులలో వ్యక్తుల డిటెన్షన్‌కు అనుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 22—

దేశ శ్రేయస్సుకొరకు అవసరమైన పక్షంలో ఫెడరేషన్ ప్రాంతాలలో ఏ వ్యక్తినైనా డిటెన్షన్‌లో వుంచడానికి అధికారమిచ్చే నిబంధనను డాక్టర్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతకింద నేడు సమావేశమైన రాజ్యాంగపరిషత్తు ఆమోదించింది.

విదేశాంగ వ్యవహారాలు, దేశరక్షణ శాఖలకు సంబంధించిన విషయాలలో దేశక్షేమం అభిలషించి, వ్యక్తులను డిటెన్షన్‌లో వుంచడానికి అధికారమిచ్చే ఈ నిబంధన రాష్ట్రాలకు మాత్రమే అనువర్తించేటట్టుగా శ్రీ కె. మాహేశ్వరి ఒక సవరణ ప్రతిపాదించారు. అసలు నిబంధనప్రకారం సంస్థానాల పరిస్థితి క్లిష్టమవుతుందనీ, దైనందిన పరిపాలనా వ్యవహారాలలో అనవసరంగా జోక్యం కల్పించుకోవడం కాగలదనీ శ్రీ మాహేశ్వరి చెప్పారు.

సర్ బి. ఎల్. మిత్తర్ ఈ సవరణను ప్రతిఘటిస్తూ, యావత్తు డొమినియన్ ప్రయోజనాలను అపేక్షించి తప్ప, అనవసరంగా ఈ అధికారాన్ని వినియోగించడం జరగబోదనీ, అందువల్ల సంస్థానాలకు, తక్కిన డొమినియన్ ప్రాంతాలకు విచక్షణ ఎందుకు వుండాలో తనకు తెలియడంలేదనీ అన్నారు.

మిస్టర్ నజీరుద్దీన్ మాట్లాడుతూ, సంస్థానాలు ఇండియన్ యూనియన్‌లో పూర్తిగా ప్రవేశించాలనీ, సంస్థానాలు కూడా రాష్ట్రాలవలె పరిగణించబడడమే తన అభీష్టమనీ, అయినా న్యాయశాస్త్రరీత్యాను, రాజ్యాంగరీత్యాను ఈ వ్యవహారాలను నిర్వహించాలనీ చెప్పారు. యూనియన్ అధికారానికి సంస్థానాలు అప్పగించిన విషయాల కిందకు ఈ నిబంధన వస్తుందా? అని కూడా ఆయన ప్రశ్నించారు.

మిస్టర్ హుస్సేన్ ఇమాం మాట్లాడుతూ యిలా అన్నారు:

“సవరణ సూచించినరీతిగా సంస్థానాలకు, రాష్ట్రాలకు ఏవిధమైన విచక్షణ పాటించబడడానికి నేను అంగీకరించను కాని, ఈ నిబంధన వల్ల మన ప్రాథమిక హక్కులకే భంగం కలుగుతుందేమోనని నేను భయపడుతున్నాను 1818 వ సంవత్సరంనాటి 3 వ రెగ్యులేషన్‌ను మనం తిరిగి అమలుజరుపుతున్నటుగా వున్నది ఈ నిబంధనవల్ల సంక్రమించే అధికారాలను దుర్వినియోగం చేయకుండా తగు జాగ్రత్త వహించాలి.”

పండిట్ లక్ష్మీకాంత్ మైత్ర సవరణను ప్రతిఘటిస్తూ యిలా అన్నారు:

“ఏ రూపంలోఅయినా వ్యక్తులను డిటెన్షన్‌లో వుంచే విధానాన్ని ప్రతిఘటించే వారిలో నేనొక్కణ్ణి. కాని, స్వాతంత్ర్యం సిద్ధించడంతో పరిస్థితులు మారిపోయినాయి. కేంద్రప్రభుత్వం ప్రజల పౌరస్వత్వాలను అణచివేస్తుందనే ప్రమాదం యిప్పుడు లేదు. అంతేకాక, మనకుగల ప్రాథమిక హక్కులలో ‘హెబియస్ కార్పస్ పిటీషన్’ పెట్టుకొనే హక్కుకూడా వున్నది.”

మిస్టర్ తాజ్‌ముల్ హుస్సేన్ సవరణను ప్రతిఘటిస్తూ, దేశశ్రేయస్సుకొరకు ఏఒక వ్యక్తిని గాని, వ్యక్తుల ముఠాలనుగాని డిటెన్షన్‌లో వుంచడానికి కేంద్రశాసనసభకు సర్వాధికారాలు వుండాలని చెప్పారు.

మిస్టర్ మహబూబ్ అలీబేగ్ మాట్లాడుతూ మిస్టర్ హుస్సేన్ ఇమామ్ వెలిబుచ్చిన అభిప్రాయాన్ని బలపరచారు.

శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ సవరణను ప్రతిఘటిస్తూ యిలా అన్నారు:

“సంస్థానాలుకూడా ఫెడరేషన్‌లోని అంతర్భాగాలే కనుక దేశ శ్రేయస్సుకొరకు వ్యక్తులను డిటెన్షన్‌లోవుంచడం అవసరమైనప్పుడు. ఫెడరేషన్‌లోని ఏ ప్రాంతంలోనయినా వ్యక్తులను డిటెయిన్ చేయగలిగివుండాలి.

“విదేశాంగ వ్యవహారాలు, దేశరక్షణ శాఖలకు సంబంధించిన విషయాలలో దేశ శ్రేయస్సుకొరకు డిటెయిన్‌చేసే అధికారాలను కలిగి వుండడం అత్యావశ్యకం; ఇటువంటి అధికారాలు అవసరమైన యితర విషయాలుకూడా చాలా వున్నవి.

“అయినా, సంస్థానాలు ఫెడరేషన్‌లో చేరిన తర్వాత, ఏయే విషయాలలో యధేచ్ఛగా వ్యవహరించుకోడానికి వాటికి అనుమతి యివ్వబడుతుందో ఆయా విషయాలలో వాటికి వుండగల అధికారాలను ఈ నిబంధన సంకుచితపరచకుండా వుండేటట్లు జాగ్రత్తతీసుకోవలసివుంటుందనే నావిశ్వాసం. ఈ నిబంధనవల్ల మన ప్రాథమిక హక్కులకే భంగం కలుగుతుందని మిస్టర్ హుస్సేన్ ఇమామ్ సూచించారు. మన ప్రాథమికహక్కులు నూతన రాజ్యాంగంలో పేర్కొనబడుతాయి నూతన రాజ్యాంగంలో మనం ఆమోదించగల ప్రాథమిక హక్కులకు, డిటెయిన్‌చేసే అధికారంగాని, ఆ విషయానికి సంబంధించి మనం చేయబోయే యితరశాసనాలు గాని విరుద్ధంగా వుండకూడదు.

సవరణ వీగిపోయింది. మొదట ప్రతిపాదింపబడిన తీర్మానమే ఆమోదింపబడింది. అంతకు పూర్వం దేశరక్షణకు, కేంద్ర ప్రభుత్వ రహస్య పరిశోధనాశాఖల సౌకర్యాలకొరకు, భూములను స్వాధీనపరచుకోడానికి అధికారాలిచ్చే నిబంధన కూడా పరిషత్తు ఆమోదించింది

యూనియన్ అధికార నిర్ణాయక సంఘ నివేదికలో ఫెడరేషన్‌కు సంబంధించిన అనేక అంశాలపై చర్చ జరిగి వాటిని పరిష్కరించింది. నౌకా, సైన్యాలు, వైమానిక దళాల ఏర్పాటు తరిఫీదు, రక్షణలకుగాని, యుద్ధ నిర్వహణకుగాని, సైనిక, నౌకా, వైమానికదళాల వదలింపుకుగాని అవసరమైన పరిశ్రమలను ఫెడరల్ చట్టంలో ప్రకటించడం. వీటిని ఫెడరేషన్‌కు సంబంధించిన వ్యవహారాల పట్టికలో చేర్చడానికి నిశ్చయించింది.

రోగి జబ్బునుండి తేరినప్పుడు, అతనికి త్వరగా ఆరోగ్యబలాలను చేకూర్చడంలో “ఓవల్‌టిన్” కుగల ప్రశాంతాన్ని వైద్యులు, నర్సులు గుర్తించి వున్నారు.

ఈ రుచ్యమైన “ఓవల్‌టిన్” రోగ కోటికి శీఘ్ర శక్తిగా వుంటుంది. శక్తివంతమైన పుష్టికరమైన ఈ ఆహారం సులభంగా అరిగి, శరీరంలో ఇముడుతుంది కాబట్టి, జబ్బుపడి తేరినవారికి మిక్కిలి అనుకూలమైనది.

“ఓవల్‌టిన్” మంచి బార్లీ మాల్టుతోను, మీగడ తీరిన ఆవుపాలతోను, ప్రకృతిసిద్ధమైన పిల్ల మిన్నతోను, శరీరానికి, మెదడుకు నరాలకు పుష్టి నిచ్చే వస్తువులతోను తయారైనది. దీనికి తప్ప ఇతర పానీయాలను ఉపయోగించవద్దు.

డిస్ట్రిబ్యూటర్లు : గ్రాహమ్స్ ట్రేడింగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్, పోస్ట్ బాక్స్ నం. 1205, మద్రాసు, ఇంకా బొంబాయి, కరాచీ, కలకత్తాలలోకూడా. మరియు ది ఇంగ్లీష్ అండ్ స్కాటిష్ జాయింట్ కో ఆపరేటివ్ హోల్‌సేల్ సొసైటీ లిమిటెడ్, కాలికట్ (మలబార్ కోస్తాకు).

‘ఓవల్‌టిన్’
'OVALTINE బలము నొసగు ఆహార పానీయము'

OV/103

డి. ఎమ్. ఎమ్. స్పెషల్ జవ్వాజి బత్తి
డి. ఎమ్. ఎమ్. పారిజాతక్ బత్తి 28
డి. ఎమ్. ఎమ్. ప్రభూస్ అగర్‌బత్తి
రిజిష్టర్డ్ ట్రేడ్ మార్క్

పై ట్రేడ్‌మార్కు గల వస్తువులనే కొనవలెనని [illegible]. మీరు పెట్టినధరకు సంపూర్ణమైన సంతృప్తిని ఇవ్వగలవు. ఈ ట్రేడ్‌మార్కు గల విశేషానుభవం గలిగి, వస్తు ప్రాశస్త్యానికి ఖ్యాతివహించినవి.

ఎం. ముద్దన్న అండ్ సన్స్
హైక్లాస్ పెర్‌ఫ్యూమర్స్ 158, అవెన్యూ రోడ్, బెంగుళూరు సిటీ
బ్రాంచీలు:
15-బి, గోవిందప్ప నాయకన్ స్ట్రీట్, జార్జిటౌన్, మద్రాసు.
“నెహ్రూ టౌన్” 7 వ క్రాస్ రోడ్డు, రాబర్ట్‌సన్ పేట, కె. జి. ఎఫ్.

న్యూ ఏజెన్సీస్
స్టేషన్ రోడ్డు — గుంటూరు

పొగాకు ద్యారన్ వర్మెన్సులు, స్పేర్‌పార్టులు, ఎక్స్‌పెల్లర్లు, ఎక్స్‌పెల్లర్ స్పేర్‌పార్టులు, టిన్నులు (4 గాలన్లవి) పొగాకు ప్రెస్సులు, సిమెంటు రాళ్ళు తయారుచేయు యంత్రములు, టార్పాలిన్లు (17'×17', 12 ఔ. గుండ్రనివి యితర సైజులలోను) యితర యిండస్ట్రియల్ స్పేర్ పార్టులు వగయిరాలు సరసమైన రేట్లకు దొరుకుతాయి. బస్సు&లారీ బాడీలు సరసమైన రేట్లతో సకాలములో కట్టియివ్వబడును.

1884 వ సంవత్సరం నుంచి
40 కోట్ల ప్రజలకు విత్తనాలు ఎంచిపెట్టినవారు
63
63 సంవత్సరాలుగా దేశసేవలో కీర్తిగాంచినారు
వ్యవసాయానికి, ఉద్యానాలకు శ్రేష్ఠమయిన విత్తనాలు సరఫరా చేస్తారు
కోరువారికి కేటలాగ్ ఉచితం
PESTONJEE P. POCHA & SONS LTD.
ESTD 1884
8 NAPIER ROAD, POONA
Pocha's Seeds Satisfy!

ఫోన్: 2481 గ్రామ్స్: Peco a

ఆయిల్ ఎక్స్‌పెల్లర్స్
(పెకోలా మార్కు)



స్టాండర్డ్ బెల్ట్ డ్రైవ్ అండ్ గేర్ డ్రైవ్ ఆయిల్ ఎక్స్‌పెల్లర్ మరియు ఆండర్సన్ గేర్ ఎక్స్‌పెల్లర్స్ సరసమయిన ధర, ప్రశస్తమైయన రకం. అన్నిరకాల ఎక్స్‌పెల్లర్ల విడిభాగాలు మా వద్ద దొరుకును.

THE PUNJAB ENGINEER'S CORPORATION LTD.,
Pink House, Royal Park, McLeod Road, LAHORE.




లోహముమీద బంగారు రేకు అంటించి తయారుచేసిన ఆభరణములు కాదని రుజువుచేసిన రు. 500/- లు యినాం. వలయువారికి కేటలాగు వుచితము. 10 సంవత్సరాలు గ్యారంటీ

స్వదేశీ గోల్డు కవరింగు వర్క్సు (రిజిష్టర్డు)

చిలకలపూడి P O - మచిలీపట్టణం - 'TEL.' SWADESHI



**IODISAL అయోడిసాల్**

(రక్తశుద్ధి ఔషధం)

రక్తశుద్ధిచేస్తుంది. విరేచనసాధనగా పనిచేసి, నరాలను సక్రమ స్థితిలో వుంచుతుంది. గనేరియా, కీళ్ళవాతం, తుంటినొప్పి, తామర, కురుపులు, చిడుము మున్నగువాటిమూలంగా కలుగు చర్మవ్యాధులను నివారిస్తుంది. వెల సీసా ఒకటికి రు. 2.

ఎల్లచోట్ల లభిస్తుంది

ఉత్పత్తిదారులు

**THE SOUTH INDIAN MFG. CO., MADURA.**

ఏజెంట్లు: రాజన్ డ్రగ్ స్టోర్స్, నైనియప్పనాయక్ వీధి, మద్రాసు 3
సీతారామ జనరల్ స్టోర్స్, బెజవాడ, శికింద్రాబాదు, బరహంపురం, మధుర
గిరిజా మెడికల్ స్టోర్స్, బెంగుళూరు సిటీ.

సిలోన్ ఏజెంట్లు:— గనే అండ్ కంపెనీ,
96. డాంబరోడ్, పోస్టు, కొలంబో.



HIGHLY MEDICATED TOILET

కురులకు మనోహర సువాసన

లీలా జాస్మిన్ హెయిర్ ఆయిల్

మెదడునకు చలువ బలము

BEAUTIFUL HAIR GROWER

లీలా టాయిలెట్ వర్క్సు తెనాలి

మా అమ్మ చాలా మంచిది

శిశువుకు అవసరాలు ఎన్నో లేకపోవచ్చు. అవి స్వల్పమైనవే కావచ్చు. అన్నం పెట్టడం, స్నానం చేయించడం, దుస్తులు మార్చడంతో సరిపోవు. నిజంగా హాయి కలగాలంటే, ప్రతిసారి స్నానం చేయగానే సుఖప్రదమైన కుషన్స్ వైట్‌క్రాస్‌ను నా దేహంమీద పూర్తిగా చల్లాలి. ఆ తరువాత చెమట, చర్మం ఒరుసుకోడం మొదలయినవాటి బాధలు నా కేమీ కలగవు; నా శరీరం పటువలె మృదువుగా వుంటుంది

ఇంగ్లాండు కుషన్స్‌వారి సుప్రసిద్ధ టాయిలెట్లు ఇండియా అంతటా బొంబాయి, ముల్లర్ అండ్ ఫిప్స్ లిమిటెడ్ వారి బ్రాంచీలద్వారా సరఫరా అగుచున్నవి.

Cussons
WHITE CROSS
BABY POWDER






రాజా స్నో హేర్‌ఆయిల్ కస్తూరిసోపు

కేశవృద్ధికి
మొటిమల నివారణకు
చర్మసౌందర్యానికి
ఉత్తమసాధనం

MANYAM & Co., MADRAS & BANGALORE.


# రూపవాణి

## కొత్త తారలకు అవకాశాలు

"ది హాల్టం సెయింట్" చిత్రంలో ఎస్టర్ విలియమ్స్

"డెడ్ రెకనింగ్" చిత్రంలో హాలీవుడ్ నటి లిజబెత్ స్కాట్

"చలనచిత్రపరిశ్రమలో ఇటీవల ఏర్పడిన మాంద్యం విద్యాధికులైన కొత్త నటీనటులకు సదవకాశమిచ్చింది" అని ఒక ఫిలింపత్రికా రచయితతో జరిపిన ఇంటర్వ్యూలో ఇప్పుడిప్పుడే పైకివస్తున్న తార, విద్యావతి కామినీ కౌశల్ అన్నది. ఆ ఇంటర్వ్యూ వివరమే ఈ వ్యాసం.

ప్ర: చలనచిత్రరంగంలో ఈ మధ్య ఏర్పడిన మాంద్యానికి బాధ్యులు నిర్మాతలా, నటీనటులా?

స: ఉభయులూకూడా బాధ్యులుకారనే నా మతం. దేశంలోని అనేక నగరాలలో సాగిన, ఇంకా సాగుతూవున్న దౌర్జన్యాలు ఈ మాంద్యానికి ప్రధానకారణం. ఆ తర్వాత యుద్ధకాలంలో మాదిరిగా డబ్బు రెండుచేతులా పుష్కలంగా రాం తిరగకపోవడం కొంతవరకు కారణం.

"పరిశ్రమాభివృద్ధికి నటీనటులు పూర్తిగా కష్టపడ్డారన్నా, పరిశ్రమాభ్యున్నతికి వారే బాధ్యులన్నా నేను అంగీకరించను. పరిశ్రమాభివృద్ధికి దోహదమిచ్చే అంశాలు చాలావున్నాయి. పెట్టుబడి సక్రమంగా చెయ్యడంలో నిర్మాత కౌశలం, స్తోమత, దర్శకుని ప్రతిభ, చిత్రానికి కావలసిన ఇతర హంగుల అమరిక, సాంకేతిక నిపుణత్వం—వీటన్నిటిపైన చలనచిత్రం విజయం—వలనచిత్రం ఆర్థికంగా పొందే విజయంపై పరిశ్రమాభ్యుదయం ఆధారపడి వుంటాయి. నటీనటులు—వారి అభినయ ప్రతిభ—పరిశ్రమసౌభాగ్యంలో ఒక మెట్టుమాత్రమే.

"అల్లరులు ఒకవంక చెలరేగుతున్నా ఏ ఇంగ్లీష్ జర్మన్ చిత్రమో—ఏ చార్లెస్ బోయర్ చిత్రమో వచ్చిందంటే—ఆ తర్వాత ఏం జరిగినా సరే అనే తెగువతో కొందరు చిత్రం చూడ్డానికని బయలుదేరి వెడతారంటే నమ్మవచ్చు. మన తారలలో ఎవరో ఒకరిద్దరు మాత్రమే ప్రజలలో అలాంటి వ్యామోహాన్ని కలిగించి వుంటారని నా అభిప్రాయం.

ప్ర: మాంద్యంవల్ల కొత్తనటీనటులకు చాలా సదుపాయం కలిగిందంటారు. నిజమేనా?

స: సదుపాయం అనేది ఏమైనా కలిగివుంటే పాత నటీనటులకే కలిగివుండాలి. అట్లాతే పాతనటీనటులు బాగా సంపాదించుకొని వుండవచ్చు. ఏమైనా మాంద్యానికి పూర్వం చిత్రానికి 30 వేల 40 వేలవరకు తీసుకొనేవారు—ఇప్పుడు అంతకు తక్కువ రావడం కూడా లేకపోవడంవల్ల నిర్మాతలకు కొత్తతారలకోసం వెదకవలసిన పరిస్థితి విధిగా ఏర్పడింది. విద్యావంతులైన కొత్తతారలకు మాంద్యం మూలంగా సదవకాశం లభించిందనే చెప్పవచ్చు నామట్టుకు నాకు—నాలాగే కొత్తగా చలనచిత్రరంగంలో ప్రవేశించినవారికి ఇది మేలే ఒనగూర్చింది.

ప్ర: పరిశ్రమ ఇప్పుడు స్తంభించిపోయిందిగదా, దీనినివృత్తికి సముచితమైన మార్గం ఏదో—మీకు తోచినది చెప్పగలరా?

స: నివృత్తికి ఒకరు ఏ మార్గం సూచించనక్కరలేదు. దానికి అవసరమైన యత్నాలు జరుగుతునే వున్నవి ఎవరో ముగ్గురు నలుగురు స్టుడియోలు మూసివేసినంతమాత్రాన పరిశ్రమ పూర్తిగా స్తంభించిపోదు. పరిశ్రమ కొనసాగుతూనే వుంటుంది. వాతావరణం మాంద్యం స్వస్తి చెప్పింది. తక్కువ చిత్రాలకుకూడా భవితవ్యం పొడసింది. ఇప్పుడు నిర్మాత—దర్శకుడుకూడా చిత్రం క్వాలిటీ కోసం తాపత్రయ పడవలసిన స్థితులు ఏర్పడ్డాయి. కొత్త నటీనటుల ఎక్కువతో—నిర్మాణవ్యయం చాలామట్టుకు తగ్గిపోతుంది దేశంలో కల్లోలంకూడా త్వరలో సమసిపోయి ప్రశాంతి ఏర్పడితే పరిశ్రమకు పూర్వపు ఔన్నత్యం తప్పక కలుగుతుంది. ఈ ఆశతో—ఈ విశ్వాసంతో నిరాశలు ముందుకురాని పక్షంలో సహకార విధానంపైనే చలనచిత్ర నిర్మాణం జరగడానికి అవకాశం వుంది. ఏ విధానమైనా చిత్రనిర్మాణం సాగినపుడే మనకు మన దేశానికి, మన జాతికీ కూడా ముక్తి."

### బొమ్మ, కుట్ర కేసుల ఉపసంహరణ

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో మద్రాసు ప్రభుత్వం చొరవ

మద్రాసు, ఆగస్టు 21—

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో మద్రాసు ప్రభుత్వం ఈ క్రింది కేసులను ఉపసంహరించు కొన్నట్లు అధికారికంగా ప్రకటించబడింది:

(1) గోల్డెన్‌రాక్ బొమ్మకేసు (ఈ కేసులో ముద్దాయిలు 27 మంది)

(2) మధుర కుట్రకేసు (ముద్దాయిలు 34 మంది)

(3) విశాఖపట్నం బొమ్మకేసు (ముద్దాయిలు 55 మంది.)

(4) కోయంబత్తూరు బొమ్మకేసు.

107 వ సెక్షన్ క్రింద విచారింపబడుతున్న కమ్యూనిస్టుల విషయంలో విచారణ ప్రస్తుతానికి ఆపబడింది. ఈ విచారణను ఉపసంహరించుకొనే విషయమై ప్రభుత్వం కొద్దిరోజులలో ఆలోచించి నిర్ణయిస్తుంది.

హింసాత్మక చర్యలు మొదలైనా అక్కున నేరాలకు శిక్ష విధించబడిన కమ్యూనిస్టుల విషయంలో శిక్ష తగ్గించబడింది అంతేకాకుండా వారి విషయంలో కూడా జరిగింది.

రాజద్రోహనేరం, ఇతర నేరాలుచేసి శిక్ష అనుభవిస్తున్న వారి విషయమై ప్రభుత్వం ఇప్పుడు పరిశీలన జరుపుతున్నది.

### ముస్లిం స్త్రీల కళాశాల

బి. ఏ. తరగతులు

ఎత్తివేయబడలేదట

మద్రాసు, ఆగస్టు 21—

ముస్లింస్త్రీల కళాశాలలో బి. ఏ. తరగతులు పూర్తిగా ఎత్తివేయనున్నదని కొందరు యిటీవల ఆరోపించారు. ఈ విషయమై ప్రభుత్వవర్గాలలో విచారించగా అట్టిది జరగలేదని, తగినంతమంది విద్యార్థినులు ప్రస్తుతం బి. ఏ. తరగతులలో లేరని వారు తగినంతగా చేరే పక్షంలో ప్రభుత్వం బి. ఏ. తరగతులను తిరిగి ప్రారంభించగలదనీ తెలియవచ్చింది.

### కాలికట్ జైలునుంచి కమ్యూనిస్టుల పరారి

ఇద్దరు జైలువార్డర్లకు శిక్ష

కాలికట్, ఆగస్టు 20—

కాలికట్ స్పెషల్ జైలునుంచి నలుగురు కమ్యూనిస్టు ఖైదీలు యిటీవల పారిపోయిన కారణంగా మద్రాసు ప్రభుత్వం ఒక జైలువార్డరును బర్తరఫ్‌చేసి, మరొకనికి రు. 5 లు జీతం తగ్గించింది.

బొంబాయి, ఆగస్టు 22—

మందుగుండు సామగ్రివున్న రెండు రైలుపెట్టెలకు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోవడంవల్ల గతరాత్రి కళ్యాణ్ రైల్వేస్టేషన్‌లో పెద్ద ప్రేలుడు ప్రమాదం జరిగింది.

### ఎరువులపై కంట్రోల్ రద్దు

వేరుశనగపిండి మినహా

మద్రాసు, ఆగస్టు 21—

మద్రాసు ప్రభుత్వం ఈ క్రింది ప్రకటన చేసింది:

రాష్ట్రంలో వేరుశనగపిండి సప్లయి చాలా కొద్దిగా వున్నది. వరి పంటను పండించే మొత్తం భూమిలో పదివవంతుకైనా ఈ ఎరువు చాలదు. ఈ యేడాది ఉత్పత్తి సరిగా లేకపోవడంచేత వేరుశనగపిండికి కొరత తీవ్రంగా యేర్పడింది.

ఈ కొరత మూలంగా, రైతులు ఆముదపుపిండి, ఇతర ఎరువులను ఉపయోగించుటయే ఉత్తమమని ప్రభుత్వం భావిస్తున్నది.

రైతులకు ఈ ఎరువులు సులభంగా లభించే నిమిత్తమై ఈ ఎరువులపై వున్న కంట్రోలును తొలగించమనీ, ఒకజిల్లానుంచి మరొకజిల్లాకు వీటిని తీసికొని పోవడానికి అనుమతి యివ్వవలసిందనీ వ్యవసాయ డైరెక్టరును ప్రభుత్వం ఆదేశించింది.

మిశ్రమఎరువులను తయారుచేసే సంస్థలు ఈ ఎరువులను తెచ్చుకొని తమ ఉత్పత్తిలో వీటిని ఉపయోగించవలసినదిగానూ ఈ సందర్భంలో సలహా యివ్వబడింది. అవసరమయ్యే పక్షంలో వీటిని వారు వైదేశ రాష్ట్రాలనుంచికూడా దిగుమతి చేసుకోవచ్చు.

కంట్రోలు ఎత్తివేసినంత రైతులకు చాలావరకు లాభదాయకమని ప్రభుత్వం భావిస్తున్నది. అయితే కంట్రోలు ఎత్తివేసినందువల్ల బ్లాక్‌మార్కెట్ వంటి లాభాలు ఎక్కువైతే ప్రభుత్వం తిరిగి వీటిపై కంట్రోలు విధించగలదని హెచ్చరిస్తున్నది.

### అఖిలభారత పారిశ్రామిక ఖాదీ ప్రదర్శనం

శ్రీ శరత్ చంద్రబోసుచే ప్రారంభోత్సవం

మద్రాసు, ఆగస్టు 21—

సెప్టెంబరు 7 వ తేదీనుంచి మైలాపూరులో నిర్వహింపబడనున్న అఖిలభారత పారిశ్రామిక, ఖాదీ ప్రదర్శన ప్రారంభోత్సవం జరపడానికి శ్రీ శరత్‌చంద్రబోసు అంగీకరించారని ఎగ్జిబిషన్ కమిటీ తాత్కాలికాధ్యక్షులు శ్రీ యం. కె. వి. రెడ్డిగారు ప్రకటన చేస్తున్నారు.

### ఆంధ్రరాష్ట్రయువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

మద్రాసు, ఆగస్టు 21—

ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం 29 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్రకార్యాలయంలో జరుగుతుంది. ఎక్కువమంది కాంగ్రెస్ కార్యాలయానికి వస్తే, ఆయా జిల్లావారు యువజనకాంగ్రెస్ కార్యాలయానికి దారి చూపుతారని అధ్యక్షులు శ్రీ రామసేషగిరిరావుగారు ప్రకటన చేస్తున్నారు.

### చిత్రజగతి

శ్రీ శోభనాచల పిక్చర్స్‌వారు "తెలుగురం" చిత్రం తయారుచెయ్యడానికి సన్నాహాలు జరుపుతున్నారు.

శ్రీ శారదా ప్రొడక్షన్స్‌వారి "పల్నాటియుద్ధం" చిత్రం విడుదలకు సిద్ధంకానుంది.


గనోక్యూర్

అన్నిసెగలనుఅద్భుత ముగ తగ్గించును

ఇతర ఔషధములకంటెమంచిది

(అన్ని మందుల షాపులలో)

ఈశ్వరఫార్మసీ, మద్రాసు

వివరములకు:— ఈశ్వర ఫార్మసీ, దానవాయిపేట, రాజమండ్రి.

రోజు ఒక గ్లాసుడు ప్రకాశవంతమైన ఆండ్రూస్‌ను సేవించడం అనే నియమాన్ని అనుసరించడం చాలా తెలివైన పని. దీనిమూలంగానే శరీరారోగ్యానికి ప్రధానమైన అంతఃపరిశుభ్రత చేకూరుతుందనే యథార్థతత్వాన్ని క్రమేణా ప్రజలందరూ స్వానుభవంమీద గ్రహించుకొన గలుగుతున్నారు ఆండ్రూస్‌ద్వారా అంతఃపరిశుభ్రత అనే సూత్రావలంబన ఆనందకరమైనది ఎందుకంటే, అది ఆరోగ్యప్రదమైన శక్తిప్రదాయకమైన పానీయం గనకనే. అది శరీరానికి చలవచేసి, ఉత్సాహం, చురుకుతనం ఉద్భవింపజేస్తుంది. శరీరానికి బాధలేకుండా సమగ్రంగా పనిచేస్తుంది. కొబట్టి, ఆండ్రూస్ పిన్నపెద్దలకందరికి ఆదర్శప్రాయమైన విరేచనసాధనగా పనిచేస్తుంది. అది ఎవిధంగా పనిచేసి మీ ముఖవర్చస్సుకు తోడ్పడుతుందో పరిశీలించండి.

మొదట .. ఆండ్రూస్ నోటిని, నాలుకను శుభ్రపరిచి, ఉల్లాసం కలిగిస్తుంది.

తరవాత . అది ఉదరకోశంలో ప్రవేశించి, ఆమ్లాన్ని పోగొట్టుతుంది.

తదనంతరం .. ఆండ్రూస్ యకృత్తును సక్రమస్థితిలో వుంచి, పైత్యాన్ని నివారిస్తుంది.

కట్టకడకు . అంతఃపరిశుభ్రత పూర్తి అవడానికి ఆండ్రూస్ ప్రేగులను శుభ్రపరుస్తుంది. అది బాధాకరమైన విషపదార్థాలను పారదోలి, మలబద్ధాన్ని పోగొట్టి, రక్తంలోని వేడిని తగ్గించి, దానిని శుభ్రపరుస్తుంది.




టిన్నులలోను, పొట్లాలుగాను ప్యాక్ చేయబడినవి.

ఎల్లచోట్ల సరికొత్త సరుకు లభిస్తుంది

**ANDREWS**

ఆండ్రూస్ లివర్‌సాల్ట్

చలవచేసి-ఉల్లాసం-చురుకుతనం కలిగిస్తుంది



హైదరాబాదు స్టేట్ బ్యాంక్

(1350 ఫసలీలోని XIX చట్టం ప్రకారం స్థాపితం — సభ్యుల లిమిటెడ్ లయబిలిటీతో)

హెడ్ ఆఫీసు — హైదరాబాదు దక్కన్

| | రూపాయలు (ఓ. ఎస్.) |
|---|---|
| ఆమోదింపబడిన మూలధనం | 1,50,00,000 |
| జారీచేయబడిన, చందా వేయబడిన మూలధనం | 75,00,000 |
| రిజర్వు నిధి | 12,75,000 |

మద్రాసు ఆఫీసు: ప్యారీస్ ఓల్డ్ బిల్డింగ్






ఈ లాంపులు, స్టవ్‌లు దిగుమతియైన సరుకులకంటె శ్రేష్ఠమైనవని స్పష్టంగా యివ్వబడి నిరూపితమైనది. గారంటీ చీటీ యివ్వబడును. శ్రేష్ఠత్వమునకు హామీ

DAZZLE PRODUCTS LIMITED
42/1, CHETLA ROAD, ALIPORE, CALCUTTA.

మద్రాసు రాజధానిలో (సంస్థానాలతో సహా) సోల్ రిప్రజెంటేటివ్స్:—
M/S కే. రాంసన్ అండు కో (1916) 226, పూనమల్లి హైరోడ్డు, మద్రాస్.



మేహధ్వంసిని



శరీరము కృశించి మానవుని జీవచ్ఛవముచేయు ఫిరంగిపుండు, మేహవాయువు, మేహవ్రణము, మేహజ్వరము, చర్మ వ్యాధులు, కీళ్లనొప్పులను "మేహధ్వంసిని" నివారించి, రక్తమును శుద్ధిపరచి నరములకు శక్తినిచ్చును. సేవించుటకు రుచికరము. హెచ్చుగా పథ్యములేదు ఇంజక్షనులు అవసరము లేకుండా గనోరియా, మేహములకు అద్భుతముగా పనిచేయును.

పెద్ద సీసా 1-3 రు. 4-12-0.
మీడియం ,, 2-10-0.

స్టాకిస్టులు కావలెను. ఎల్లచోట్లా అమ్మబడుతుంది.

ది లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెని

చిక్‌పేట్, బెంగుళూరు సిటీ


Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express", Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 201
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు సోమవారం
25-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

## నాలుగైదు నెలలలోపల బర్మాకు స్వాతంత్ర్యం

రంగూన్, ఆగస్టు 23—

1947 డిసెంబర్ తోనా, తప్పితే, 1948 జనవరిలోగా బర్మాకు రాజ్యాధికారం పూర్తిగా లభించగలదని బ్రిటిష్ ప్రభుత్వం స్పష్టపరిచింది. ఈ సంవత్సరంలో బ్రిటన్‌తో బర్మా చేసుకొనదగు సంధి ముసాయిదాను బర్మీస్ పార్లమెంట్ [illegible] పరిశీలిస్తున్నది.

# ఇండోర్‌లో ప్రజాస్వామిక శక్తుల అఖండ విజయం

## ప్రధాని మొదలైన యూరోపియన్ ఉద్యోగుల రాజీనామా

## సాధ్యమైనంత త్వరలో సంస్థానంలో బాధ్యతాయుత పరిపాలన స్థాపిస్తానని మహారాజా ప్రకటన

### ప్రజామండలిచే సత్యాగ్రహ సమర ప్రారంభ నిర్ణయోపసంహరణ

### స్టేట్ డిపార్ట్‌మెంటుకు, దాని అధిపతి సర్దార్ పటేల్‌కు ఘనవిజయం

(మన ప్రత్యేక విలేఖరి)

ఇండోర్, ఆగస్టు 23—

సాధ్యమైనంత త్వరలో తన సంస్థానంలో సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వాన్ని స్థాపించగలనని ఇండోర్ నరేంద్రుడు ప్రజామండలి రాయబారవర్గానికి వాగ్దానమిచ్చినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఇండోర్ రాజకీయ పరిస్థితి సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఇది మరొక విజయం.

ఇండోర్ నరేంద్రుని వాగ్దానాన్ని పురస్కరించుకొని, ఆగస్టు 26 వ తేదీ నుంచి జరపదలచిన ప్రత్యక్ష పోరాటాన్ని ఇండోర్ ప్రజామండలి కార్యవర్గంవారు విరమించుకున్నారు.

బాధ్యతాయుత ప్రభుత్వ రాజ్యాంగ చట్టాన్ని సాధ్యమైనంత త్వరలో తయారుచేసే నిమిత్తం ప్రస్తుత సంస్థాన శాసనసభవారు ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించడానికి నరేంద్రుడు అధికారమివ్వ సమ్మతించినట్లు కూడా తెలుస్తున్నది.

ప్రస్తుత శాసనసభలో ప్రజామండలి పార్టీకి తగుపాటి మెజారిటీవున్న సంగతి ఈ సందర్భంగా గుర్తువుంచుకోవాలి.

రాజ్యాంగ చట్టాన్ని రెండు నెలలలో తయారు చేయించగలమని ప్రజామండలిపార్టీవారు భావిస్తున్నారు.

అయితే, నిన్న ప్రకటించబడిన తాత్కాలిక ఏర్పాట్లలో మార్పువుంటుంది.

తాత్కాలిక మంత్రివర్గంలో కొత్త ప్రధానమంత్రి, నలుగురు నరేంద్రునిమంత్రులు, ముగ్గురు ఎన్నుకోబడిన మంత్రులు వుండగలరు. వీరిలో ఇద్దరు ప్రజామండలిచే ఎన్నుకోబడి. వీరు త్వరలోనే నియమించబడగలరు.

తాత్కాలిక మంత్రివర్గంలో ప్రధాన మంత్రిగా ఇండియా ప్రభుత్వానికి ఇష్టమైన వ్యక్తి ఎస్. సి. మెహతా (ఐ. సి. ఎస్) నియమించబడగలడని ఇప్పుడు అందరికీ తెలిసిందే. రెండు రోజులలో ఆయన పదవిని స్వీకరించగలడని భావించబడుతున్నది.

ఈ విషయమై ప్రజామండలితీర్మానం మహారాజా నేటిరాత్రి ప్రకటించబడగలదు.

ప్రముఖులతో అతిరహస్యంగా జరిగిన సమావేశంలో ప్రకటించారు.

ప్రధానమంత్రి హిందువే నియమింపబడగలడని, విద్య, ఆరోగ్యం మొదలైన శాఖలకుకూడా ముగ్గురు అనధికారులనే మంత్రులుగా నియమించడానికి మహారాజా ఆలోచిస్తున్నాడని మొత్తం ఎనమండుగురుమంత్రులు వుండగలరని మిస్టర్ హార్టన్ అన్నాడు.

అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా ఇలా అంటున్నది:—

"ఇండోర్ ప్రధాని మిస్టర్ ఆర్. ఎ హార్టన్, నిన్న సాయంకాలం ప్రధాన రాజకీయశక్తి ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ మంత్రివర్గంలోని యూరోపియనులు తమ పదవులకు రాజీనామా యిస్తున్నారని, త్వరలో దేశీయ మంత్రివర్గం నెలకొల్పబడగలదని, ప్రధాని భారతీయుడే వుంటాడని అన్నాడు. హార్టన్ ఇంకా ఇలా అన్నాడు:—

"ప్రస్తుత రాజకీయ పరిణామాన్నిబట్టి యూరోపియన్ మంత్రులందరూ ఇదివరకే రాజీనామాలు అందజేశారు. భావి రాజ్యాంగవిధానం స్పష్టపడే వరకు ఉద్యోగాలు నిర్వహించాలని మహారాజా కోరడం వల్ల వుంటున్నారు. సంస్థానంలో సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వం నెలకొల్పబడేవరకు ఆహార, కార్మిక, స్థానిక స్వపరిపాలన, సివిల్ సరఫరా శాఖలతోపాటు విద్యా, వ్యవసాయ శాఖలను కూడా అనధికారులైన ముగ్గురుమంత్రులకు అప్పగించాలని మహారాజా అభిలషిస్తున్నాడు."

### ప్రజామండల్ ప్రశంస

ఇండోర్ ప్రజామండల్ వాంఛలలో రెండు: ఇండోర్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరాలని, మంత్రివర్గంనుంచి యూరోపియనులను తొలగించాలని తీరిసందున ఇండోర్ ప్రజామండల్ నాయకులు పలువురు ప్రధాని ప్రకటనను ప్రశంసించారు. ఈనెల 25 వ తేదీన సత్యాగ్రహం ప్రారంభించడానికి ముందుగనే మహారాజాతో ముఖాముఖి సంప్రదించాలని ప్రజామండల్ ప్రముఖులు పట్టువలగావున్నారు తమ రాయబారులతో సంప్రదించాలని మహారాజాను కోరారు.

మహారాజా తమ రాయబారులతో సంప్రదించే టట్లయితే మహారాజా వాంఛలకు సంతోషంతో కట్టుబడివుంటామని ఇండోర్ సంస్థాన ప్రజామండల్ అధ్యక్షుడు శ్రీ ఎం. ఎస్. ఎ. రేకర్ నేడు ప్రకటించాడు.

### ఇండోర్ బ్రిటిష్ మంత్రుల రాజీనామా

#### త్వరలో హిందు ప్రధాని నియామకం

#### మంత్రులుగా మరి ముగ్గురు ప్రజా ప్రతినిధుల నియామకం ?

(మన విలేఖరి)

ఇండోర్, ఆగస్టు 23—

ఇండోర్ సంస్థాన మంత్రివర్గంలోని ముగ్గురు యూరోపియన్ మంత్రులు రాజీనామా యిచ్చినట్లు నేడు అధికారరీత్యా ప్రకటింపబడింది.

"రాజీనామా యిచ్చిన మంత్రులు వీరు: మిస్టర్ ఆర్ ఎ. హార్టన్ ప్రధాని, జనరల్ విల్లియమ్స్ సైనిక శాఖామంత్రి, మిస్టర్ రిచర్డ్సన్ విద్యా శాఖామంత్రి. విద్యామంత్రి పదవికి మిస్టర్ రిచర్డ్సన్ రాజీనామా యిచ్చినా, ఇండోర్ సంస్థాన సేనల సర్వసేనానిగా వుంటాడు" అని ప్రధాని హార్టన్ నేటిసాయంకాలం 30 మంది పుర

### ఇండోర్‌లో సత్యాగ్రహ విరమణ

#### బాధ్యతాయుత ప్రభుత్వం విషయమై సంస్థానాధిపతి వాగ్దానం

ఇండోర్, ఆగస్టు 23—

ఇండోర్ ప్రజామండలి సభ్యుల రాయబార వర్గంతో ఇండోర్ మహారాజా నేడు సంభాషించాడు. స్వేచ్ఛగా పరస్పరాభిప్రాయాలు తెలిసికొన్నతర్వాత, సంస్థానంలో సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వాన్ని స్థాపించడమే తన ఆశయమని, సంస్థాన రాజ్యాంగనిర్మాణానికై ముసాయిదా తయారుచేయడానికి తానొక సంఘాన్ని నియమించనున్నాననీ మహారాజా హామీ యిచ్చాడు. మహారాజా ఈ విధంగా హామీ యివ్వడంచేత, ఆగస్టు 25 వ తేదీనుంచి సంస్థానంలో ప్రారంభింపదలచిన సత్యాగ్రహాన్ని నిలిపివేయడానికి ప్రజామండలి నిశ్చయించింది.

### రుమేనియా శాంతి ఒడంబడిక

బుఖారెస్టు, ఆగస్టు 23—

మిత్రరాజ్యాలతో రుమేనియా చేసుకొన్న శాంతి ఒడంబడికను నేడు రుమేనియా పార్లమెంటు ఏకగ్రీవంగా ధ్రువపరిచింది.

### సర్దార్ పటేల్

#### ఇండియా ఉప ప్రధాని

న్యూ ఢిల్లీ, ఆగస్టు 23—

సర్దార్ పటేల్ ఇండియా ప్రభుత్వం ఉపప్రధానిగా వుండగలడని ప్రభుత్వ ప్రకటన వెలువడింది.

### ఆనరబుల్

#### పాకిస్తాన్ మంత్రుల పేర్లకు ముందు వుండదు

"మంత్రులు ప్రజలకంటె ఎక్కువ గౌరవనీయులు కారు"

కరాచి, ఆగస్టు 23—

పాకిస్తాన్ డొమినియన్ మంత్రులు తమ పేర్లకు ముందు "ఆనరబుల్" (గౌరవనీయమైన) అను తగిలించడం తీసివేశారు వారి ఆఫీసులకు, తగిలించిన సైన్ బోర్డులపై ఈ పదాన్ని తుడిచివేశారు.

మేము ప్రజాప్రతినిధులము. మా ప్రజలకంటె మేము ఎక్కువ గౌరవనీయులంకాము" అని ఒక మంత్రి అన్నాడు.

ఇండియా డొమినియన్ ప్రభుత్వంనుంచి పాకిస్తాన్ ప్రభుత్వం 500 కోట్ల రూపాయల అప్పు అడిగిందనేవార్తకు ఆధారంలేదంటూ ఒక పాకిస్తాన్ ప్రభుత్వ ప్రతినిధి యిలాఅన్నాడు:

పాకిస్తాన్ ప్రభుత్వానికి వాణిజ్యం అనుకూలంగా వుంది."

### రాంపూర్ కల్లోలం

#### మంది హత్య, 400 మంది అరెస్టు

రాంపూర్ ఆగస్టు 24—

రాంపూర్ సంస్థానంలో మూడువారాలక్రితం జరిగిన కల్లోలంలో దాదాపు 35 మంది మరణించారని, 100 కి పైగా గాయపడ్డారని తెలుస్తున్నది.

ఇండియా ప్రభుత్వం తగిన తరుణంలో ఆదుకొని రాంపూరును రక్షించింది. ఇండియా సేనలు కల్లోలాన్ని అణచివేశాయి. తిరుగుబాటుదారులు ఈటెలు, బాణాలు, కత్తులు, తుపాకులు ఉపయోగించారు. కొన్ని లక్షల ఆస్తిని దగ్ధపటలం చేశారు. కొందరు ముస్లిం పోలీసులుకూడా తిరుగుబాటుదారులతో చేరినట్లు తెలుస్తున్నది. కొందరు షియాలపైకూడా దౌర్జన్యం జరిగింది. ఈ సందర్భంలో దాదాపు 400 మంది అరెస్టు చేయబడ్డారు.

కాని, హిందువులలో ఇంకా విశ్వాసం కుదురుకోలేదు. సంస్థానంనుంచి ప్రజలు వెళ్ళిపోతూనే వున్నారు. తంతి, తపాలా ఏర్పాట్లు సక్రమంగా జరుగుతున్నది.

తిరుగుబాటుదారుల నాయకుడు దాక్కొని వున్నాడు. ఇటీవల తిరుగుబాటుదార్లకు పోలీసులకు జరిగిన సంఘర్షణలో పోలీస్ సబ్‌ఇన్స్‌పెక్టర్ కాల్చబడ్డాడు. కొందరుపోలీసులు గాయపడ్డారు.

కల్లోల కారణాలను విచారించడానికి ఒక సంఘాన్ని నియమించడానికి. సంస్థాన పోలీస్ శాఖలో మార్పులు చేయడానికి నవాబ్ పర్యాలోచిస్తున్నాడని తెలుస్తున్నది.

### తూర్పు బెంగాల్ మంత్రివర్గ విస్తరణ

#### ముగ్గురు మైనారిటీ మంత్రులతో వారం రోజులలో జరగగలదట

కలకత్తా, ఆగస్టు 23—

తూర్పు బెంగాల్ మంత్రివర్గం వారం రోజులలో విస్తృతం చెయ్యబడగలదని తెలుస్తున్నది.

మంత్రివర్గంలో తొమ్మండుగురు వుంటారు. వీరిలో ముగ్గురు మైనారిటీవర్గంనుంచి నియమింపబడగలరు. ఈ ముగ్గురిలో ఇద్దరు సవర్ణ హిందువులు, ఒకరు షెడ్యూల్డు తరగతికి చెందినవారు అయివుంటారు.

### తూర్పు బెంగాల్‌లో జిన్నా పర్యటన

#### త్వరలో జరగగలదట

కలకత్తా, ఆగస్టు 23—

ఇక్కడికి వచ్చిన సమాచారాన్నిబట్టి, పాకిస్తాన్ డొమినియన్ గవర్నర్ జనరల్ మిస్టర్ జిన్నా త్వరలో తూర్పుబెంగాల్‌లో పర్యటన చెయ్యగలడని తెలుస్తున్నది. గవర్నర్ జనరల్ ప్రత్యేక విమానంలో పర్యటన చేస్తాడు.

### బర్మా రాజ్యాంగ పరిషత్తు

#### సెప్టెంబర్ సమావేశానికి హాజరుకమ్మని పండిట్ నెహ్రూకు ఆహ్వానం ?

రంగూన్, ఆగస్టు 23—

ఇండియన్ యూనియన్ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను సెప్టెంబర్‌లో జరుగబోయే బర్మా రాజ్యాంగ పరిషత్తు సమావేశానికి బర్మా ప్రభుత్వం ఆహ్వానించిందని అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి విశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తున్నది. సెప్టెంబర్ సమావేశంలో బర్మా రాజ్యాంగపు బిల్లు ఆమోదించబడవచ్చునని తెలుస్తున్నది.

ఈ విషయాన్ని గురించి విచారించగా, పండిట్ నెహ్రూకు అటువంటి ఆహ్వానం పంపినట్లు తమకేమీ తెలియదని, బర్మా ప్రభుత్వం విదేశాంగ వ్యవహారాలశాఖవారు చెప్పారు.

### ఆల్జీరియా భావి

#### ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీలో చర్చ

పారిస్ ఆగస్టు 23—

"ఆల్జీరియన్ అసెంబ్లీలో యూరోపియన్ మైనారిటీకి ఎన్నిస్థానాలు [illegible] ... ముస్లింలు లభించాలి ఆల్జీరియన్ ప్రజల సమైక్యం, [illegible]" అని ... ముస్లిం ప్రతినిధులు ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీలో ఆల్జీరియా భావిపై ఫ్రెంచి ప్రభుత్వం ప్రతిపాదించిన శాసనాన్నిగురించి చర్చిస్తున్న సందర్భాన తెలియజేశారు.

ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ [illegible] ... [illegible] అంగీకరించింది.

న్యూ ఢిల్లీ, ఆగస్టు 24—

ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ నేటిపూటయం విమానంలో జలంధర్‌కు బయలుదేరారు. రేపు తిరిగి రాగలడని భావించబడుతున్నది.

శ్రీ వి. కె. రావుగారు చిత్రించిన గాంధీజీ చిత్రం. ఇది ఆగస్టు 15 వ తేదీని లండన్‌లోని ఇండియా హౌస్‌కు బహూకరించబడింది

## గ్రీస్‌లో విషమపరిస్థితి

### కమ్యూనిస్టుపార్టీని బహిష్కరించడం విషయంలో భేదాభిప్రాయాల కారణంగా ముగ్గురు ముఖ్యమంత్రుల రాజీనామా

ఏథెన్స్, ఆగస్టు 23—

గ్రీక్ ప్రభుత్వంలోని ముగ్గురు ముఖ్యమంత్రులు నేడు ప్రధాని ముష్యూర్ డిమిత్రియోస్‌కు రాజీనామాల నందజేయడంతో మంత్రివర్గంలో విషమ పరిస్థితి ఏర్పడింది.

రాజీనామా చేసినవారు వీరు: ఉపప్రధాని, జాతీయార్థికమంత్రి ముష్యూర్ సోఫోక్లిస్ వెనెజిలోస్, (లిబరల్ పక్షం); దేశీయమంత్రి ముష్యూర్ జార్జి పాపండ్రూ సోషల్ డెమొక్రాట్); వైమానికమంత్రి ముష్యూర్ పనయోటిస్ కానెల్లోపోలోస్ (నేషనల్ యూనియన్‌పార్టీ)

కొత్త మంత్రివర్గం నిర్మించవలసినదిగా పాల్‌రాజు ముష్యూర్ సాల్డిరాస్‌కు ఆదేశించాడు.

స్వదేశ వ్యవహారాలపట్ల అనుసరించవలసిన విధానంపై తలెత్తిన వివాదాలే ఈ రాజీనామాలకు కారణమని, వీటిలో కమ్యూనిస్టుల ఆరాచకత్వం, సరిహద్దులలో గొరిల్లాలపై తీసుకోవలసిన చర్యలు కూడా కలవని తెలుస్తున్నది. మూడు కేంద్ర పక్షాలకు ప్రతినిధులుగావున్న ముగ్గురు మంత్రులు నేడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో ప్రధానికి తమ రాజీనామాలను ఇచ్చి వెళ్ళిపోయారు.

తరువాత ప్రధాని పాల్‌రాజును సంప్రదించాడు. తన మంత్రివర్గం రాజీనామాలు అందజేయగా ప్రస్తుత కల్లోలం తగ్గేవరకు అధికారంలో వుండవలసినదిగా ప్రధానికి ఆదేశించాడు.

ఆ తర్వాత ప్రభుత్వంలో ఎక్కువ మెజారిటీ గల పాప్యులిస్టుపార్టీ నాయకుడు ముష్యూర్ కాన్‌స్టాంటిన్ సాల్డిరాస్‌కు కబురుచేసి సంప్రదించాడు. ఇతడు సరిహద్దుగొరిల్లా సంఘర్షణలను గురించి మిత్రరాజ్యసమితికి ఫిర్యాదు చెయ్యడం కోసం అమెరికావెళ్ళి గత మంగళవారంనాడే తిరిగివచ్చాడు.

కొత్త మంత్రివర్గం ఏర్పాటు చెయ్యవలసిందిగా పాల్‌రాజు ముష్యూర్ సాల్డిరాస్‌ను కోరారు. [illegible] సాల్డిరాస్ [illegible] పేర్లను రాజుకు అందజేసినట్లు అనుకుంటున్నారు. [illegible] ... [illegible]

రాజభవనంనుంచి [illegible] ... [illegible]

[illegible] ... [illegible]

ఇక్కడి పశ్చిమ అమెరికన్ వర్గాలవారు మంత్రివర్గ విషయమై [illegible] ముఖావంగావున్నారు. ఒకవేళ ప్రాప్యులిస్టుపార్టీయే అధికారంలోకివస్తే, ఆపార్టీ "తీవ్ర విధానం" కారణంగా దేశానికి గల స్వల్ప సాధన సంపత్తికి విపరీతమైన ఒత్తిడి కలగవచ్చునని అమెరికన్ సహాయక సంఘనాయకుడు మిస్టర్ డ్వీట్ గ్రిస్వోల్డ్ అన్నాడు.

## ఇండియా రాజ్యాంగ పరిషత్తు

### డొమినియన్ శాసనసభగా వచ్చేవారం మారగలదట

(మన విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఆగస్టు 23—

ఇండియా రాజ్యాంగ పరిషత్తు వచ్చే వారాంతానికి డొమినియన్ శాసనసభగా మారగలదని తెలుస్తున్నది. ఈ విషయమై విచారించడానికి నియమించబడిన ప్రత్యేక సంఘం చేసిన సిఫారసులను ఆమోదిస్తున్నారనీ, ఈ సిఫారసుల నివేదిక అందిన వెంటనే వీటిని అమలు జరుపగలరనీ విశ్వసించబడుతున్నది.

వెనుకటి ఢిల్లీ అసెంబ్లీకి స్పీకరుగానున్న శ్రీ జి. వి. మావలంకర్‌నే డొమినియన్ శాసనసభకు అధ్యక్షునిగా ఎన్నుకొంటారు. ఈ విషయంలో సందేహం లేదు.

దేశంలోని పరిస్థితుల వల్ల— ముఖ్యంగా పంజాబ్‌లోని విపరీత పరిస్థితులవల్ల— కాంగ్రెస్ నాయకులు, మంత్రివర్గ సభ్యులు కల్లోలిత ప్రాంతాలకు వెళ్ళి శాంతి సంస్థాపనకు పూనుకోవాలనే అభిప్రాయం ఎక్కువగా ప్రచారమవుతున్నది. తూర్పు, పశ్చిమ పంజాబ్ రాష్ట్రాలలో రెండింటిలోను. పరిపాలన పూర్తిగా స్తంభించిపోయింది. పల్లెలు, పట్టణాలు కూడా గూండాల వశమైనాయి. అరాజకం ప్రబలిపోయింది. తూర్పు పంజాబ్‌లో ఘోరమయిన హత్యాకాండ జరుగుతున్నదనీ, పశ్చిమ పంజాబ్‌లో నిర్బంధంగా మతం మార్చడం, హత్యలు, స్త్రీలపైన అత్యాచారాలు పెద్ద యెత్తున జరుగుతున్నాయని తాజా వార్తలవల్ల తెలుస్తున్నది.

తూర్పు, పశ్చిమ పంజాబ్ రాష్ట్రాలలో రెండింటిలోను అనేకచోట్ల రవాణా సౌకర్యాలకు భంగం వాటిల్లింది.

కల్లోలిత ప్రాంతాలకు విమానంలో వెళ్లుతున్న పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, అవసరమైతే మరికొంతకాలం అక్కడనే వుండవచ్చు.

## గ్రీసు, బల్గేరియా సరిహద్దులో సంఘర్షణ

సోఫియా, ఆగస్టు 24

గ్రీస్ బల్గేరియా సరిహద్దులలో ఇద్దరు యనులపై సాయుధులైన గ్రీక్ ప్రజలు కాల్పులు జరిపారని, గ్రీక్ సేనలు ఒక బల్గేరియన్ విమానంపై కాల్పులు సాగించిందనీ బల్గేరియన్ ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది.

ఈసంఘటనను మిత్రరాజ్య కంట్రోల్ కమిషనుకు భద్రతాసంఘానికికూడా తెలియజేస్తున్నామని కూడా బల్గేరియన్ ప్రభుత్వం ప్రకటించింది.

గ్రీస్ ప్రభుత్వానికి తీవ్రమైన ఆక్షేపణ తెలియజేయవలసిందని మిత్రరాజ్య కంట్రోల్ సంఘాన్ని కోరింది.

## గ్రీస్ సరిహద్దు పరిస్థితి

### త్వరలో అమెరికాచే వైట్‌పేపర్ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 23—

గ్రీస్ ఉత్తర సరిహద్దుల పరిస్థితిపై అమెరికా విదేశాంగశాఖ త్వరలోనే ఒక వైట్‌పేపర్ వెల్లడించగలదని నేటిరాత్రి అధికార పూర్వకంగా ప్రకటించబడింది. గ్రీస్ సరిహద్దులో జరుగుతున్న దురాక్రమణ చర్యలను— నలుగురు ... [illegible] గురించి రెండు వార్తలు ... అమెరికన్ విదేశాంగశాఖ,కార్యాలయం నేటిరాత్రి ప్రకటిస్తూ మిత్రరాజ్యసమితికి చెందిన బాల్కన్ సమస్యల విచారణసంఘం నిర్ణయాలు సక్రమంగా కలవనీ. ఈ ఉపసంఘ కార్యక్రమంలో సహకరించడానికి గ్రీస్ ఉత్తర సరిహద్దులోని అల్బేనియా, యూగోస్లావియా, బల్గేరియాలు బాహాటంగా నిరాకరించినవనీ అన్నది.

## కెప్టెన్ రషీద్ విడుదల

లాహోరు, ఆగస్టు 23—

హరిపూర్ జెయిలులో ఆరు సంవత్సరాల కఠినశిక్ష అనుభవిస్తున్న కెప్టెన్ అబ్దుల్ రషీద్ (ఆజాద్ హింద్ ఫౌజ్‌కు చెందిన సేనాని)ను పాకిస్తాన్ ప్రభుత్వం ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవంనాడు విడుదల చేసింది. ఆయన నేడు లాహోరుచేరుకున్నారు.

## ఒరిస్సాలో ఆంధ్రజాతికి జరిగిన ఘోరాన్యాయం

### కోర్టులలో తెలుగు వాడరాదని ఉత్తరువు

జయపూర్, ఆగస్టు 23—

జయపూర్ ఆంధ్ర సంఘాధ్యక్షులు శ్రీ [illegible] గారు ఇలా ప్రకటించారు:—

"ఒరిస్సా ప్రభుత్వం కోరాపుట్టి జిల్లాలోని కోరాపుట్టి, జయపూర్, నౌరంగపూర్ తాలూకాలలో ఇదివరకు ఒరియాతోపాటు కోర్టు భాషగా వున్న తెలుగును ఆగస్టు 15 వ తేదీనుంచి అకస్మాత్తుగా రద్దుచేసి ఒరియామాత్రమే కోర్టు భాషగా నిర్ణయించింది.

ఈ ప్రాంతాలలో తెలుగు, ఒరియాలు రెండు కూడా కోర్టు భాషలుగావుండాలని చాలాకాలంక్రితం మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్నే ఇంతవరకు ఒరిస్సా ప్రభుత్వం అనుసరించింది. కోరాపుట్టి జిల్లాలోని ఈ తాలూకాలు భాషాప్రయుక్త ప్రాంతాలు. వ్యాపారం మొదలైన వాటికి ప్రజానీకాన్నుకం వాడే భాష తెలుగే. తెలుగును తొలగించడంవల్ల ప్రజలు ఎంతోఇబ్బంది పడవలసివుంటుంది.

"తెలుగును మరల ప్రవేశపెట్టాలని ప్రజలు ఒరిస్సా ప్రభుత్వాన్ని కోరారు."

## "ఇది అనుచిత కార్యం"

### సరిహద్దురాష్ట్ర మంత్రివర్గం బర్తరఫ్ విషయమై ఢిల్లీ రాజకీయవర్గాల అభిప్రాయం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 23—

ఇటీవల సవరింపబడిన భారత కేంద్రప్రభుత్వం 1935 చట్టంనుంచి 93 వ నిబంధన ఎత్తివేయబడి వుండగా, సరిహద్దురాష్ట్రం అసెంబ్లీలో అధిక బలంతో వుండగా డాక్టర్ ఖాన్‌సాహెబ్ మంత్రివర్గాన్ని బర్తరఫ్‌చేయడం అనుచిత కార్యమని ఇక్కడి రాజ్యాంగ నిపుణులు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది.

అలాకాకుండా పాకిస్తాన్ గవర్నర్ జనరల్ సరిహద్దురాష్ట్రం అసెంబ్లీని రద్దుచేసి, కొత్త ఎన్నికలు జరపాలని సరిహద్దు రాష్ట్రం గవర్నరును ఆదేశించవలసింది. [illegible] గవర్నర్ జనరల్ మాత్రమే [illegible] ... గవర్నర్ [illegible] ... [illegible] భారత కేంద్ర ప్రభుత్వం చట్టం [illegible] చేస్తున్నది. "మంత్రుల ఎన్నిక నియామకం బర్తరఫ్ మొదలైన వాటి విషయంలో రాష్ట్ర గవర్నర్లు ఎవిధ సందర్భాలలో గవర్నర్ జనరల్ ఆజ్ఞలకు కట్టుబడివుండాలి". అనే భారత ప్రభుత్వ చట్టం 51 వ నిబంధన లోని 5 వ ఉపనిబంధనను ప్రజాస్వామ్యాన్ని గురించి ధర్మపన్నాలు చెప్పే జనాబ్ జిన్నా అనువర్తింపజేయడం న్యాయం కాదని, ఇది రాష్ట్ర వ్యవహారాలలో కూడా ఆయన నిరంకుశ కోరికను సూచిస్తున్నదని రాజ్యాంగ నిపుణులు భావిస్తున్నారు.

ఇది ఎలావున్నా, దీనివల్ల సరిహద్దురాష్ట్రంలో జరుగగల పరిణామం కోసం వేచివుండాలని వారి అభిప్రాయం. పాకిస్తాన్ స్థాపన తర్వాత ఎలాగా ఖాన్ సాహెబ్ మంత్రివర్గం తొలగింపబడుతుందని ఇదివరకు అనుకున్నదే కాబట్టి, ఈ వార్త ఇక్కడివారికి అంతేమీ ఆశ్చర్యం కలిగించలేదు.

పెషావరునుంచి యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా వార్తలు ఇలా తెలుపుతున్నవి:-

కేంద్ర భారత ప్రభుత్వ చట్టంలో 93 వ నిబంధనను తొలగించడాన్ని పాకిస్తాన్ ప్రభుత్వాలు రెండూ [illegible] తెలుస్తున్నది కాగా, రాష్ట్రగవర్నరుకు [illegible] చేయడానికి చట్టంలో తగిన [illegible] తెలుస్తున్నది.

మద్రాసు కార్పొరేషన్

వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్

కాంట్రాక్ట్ ఎం. డబ్ల్యు. ఎస్. నం 10

## టెండర్ నోటీసు

4"×12" సైజులుగల కాస్ట్‌ఐరన్ పైప్స్ (దాదాపు అన్నీ మొత్తం 720 టన్నులు బరువు గలవి) ను అవి వచ్చినప్పుడల్లా, సాల్ట్‌కొటార్స్ నుంచి, బండ్లలో తీసుకువచ్చి, వాటిని వాటర్ వర్క్స్ స్టోర్స్, లాంగ్స్ గార్డెన్, పుదుపేట, మద్రాసువద్ద అందజేయడానికి పంపే టెండర్లను మద్రాసు కార్పొరేషన్ కమిషనర్, 1947 సెప్టెంబర్ 5 వ తేదీ, శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలవరకు స్వీకరిస్తారు.

టెండర్ ఫారములను, చేయవలసిన పనిని గురించిన స్పెసిఫికేషన్ వివరాలతో సహా సెట్టు ఒకటికి రు. 2/- చొప్పున మద్రాసు కార్పొరేషన్ వాటర్‌వర్క్స్ ఇంజనీర్‌కు చెల్లించి పొందవచ్చును. ఈ సొమ్ము వాపస్ చేయబడదు. ఇట్టి ఫారము లలో పంపిన టెండర్లనుగురించి మాత్రమే ఆలోచించబడుతుంది.

ఎర్నెస్ట్ మనీగా రు. 250/- ని కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించినట్లు ఒక చెలాన్‌నుకూడా ప్రతి టెండర్‌తోను చేర్చి పంపాలి. లేనిచో, ఆ టెండర్‌ను గురించి ఆలోచించబడదు.

రిప్పన్ బిల్డింగ్స్, మద్రాసు, 21, ఆగస్టు 1947. — పి. నరసింహం, కమీషనరు.



## నోటీసు

మద్రాసు కార్పొరేషన్

కాంట్రాక్టు ఎం. అండ్ ఎం. నం. 133 'బి' క్లాస్ కాస్ట్ ఐరన్ పైప్స్ సరఫరా

1,750 అడుగులు కాస్ట్ ఐరన్ పైప్స్ అంగుళాల వ్యాసం, 9 అడుగుల పొడుగు గలవి సరఫరాచేయడం నిమిత్తం పంపే సీల్డ్ టెండర్లను కమిషనరు రిపన్‌బిల్డింగ్స్‌లో 1947 సెప్టెంబర్ 6 వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గంటలవరకు స్వీకరిస్తారు. టెండర్లకు నిర్ణీతమైన ఫారములనే ఉపయోగించాలి. వాటిని ఫారము ఒకటికి రు. 1/- చొప్పున స్పెషల్ ఆఫీసరుకు చెల్లించి పొందవచ్చును. టెండర్ డిపాజిట్‌గా రు. 100/- ను కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించినట్లు ఒక రశీదును కూడా ప్రతి టెండర్‌తోను చేర్చిపంపాలి. చెక్కులు స్వీకరించబడవు.

మద్రాసు, ఆగస్టు 1947. — పి. నరసింహం, కమిషనర్.



## ప్రకటన

ఈ క్రింది ప్రదేశాలలో మా దినపత్రికల అమ్మకానికి ఏజెంట్లు కావలెను.

షోలాపూర్

గూడూరు, చిట్రగుంట, కందుకూరు, కనిగిరి (నెల్లూరుజిల్లాలోనివి).

కంభం, కర్నూలు, నందికొట్కూరు, ఆత్మకూర్ (కర్నూల్‌జిల్లాలోనివి).

మేనేజర్, "ఆంధ్రప్రభ.



## గ్రంథస్వీకరణ

### అభిజ్ఞాన శాకుంతలము

శ్రీ పింగనామముల రామచంద్రరావుగారిచే రచించబడిన నాటకము.

వర్తిషరు: దేశి కవితామండలి, బెజవాడ, వెల రు. 1-12-0. పేజీలు 116.

### దీవార్

శ్రీ ఆయలావిజ్ఞుల సూర్యప్రకాశ శర్మగారిచే రచించబడిన దీవార్ (రాతిగోడ) అనే చారిత్రిక నాటకము.

వర్తిషరు: కాళహస్తి తమ్మారావు అండ్‌సన్స్, సంస్కృతాంధ్ర బుక్‌డిపో, రాజమండ్రి. వెల రు. 1-8-0. పేజీలు 96.


## ఆలిండియా కొండ జాతుల సమావేశం

నెహ్రూ అధ్యక్షతకింద అక్టోబరులో జరగవచ్చు

న్యూఢిల్లీ, ఆగస్టు 23— అక్టోబరులో రాజ్యాంగ పరిషత్తు సమావేశానికి పూర్వం ఆలిండియా కొండజాతుల సమావేశం జరుగుతుంది. కొండజాతుల రాజకీయ భవిష్యత్తు, రాజ్యాంగ ప్రతిపత్తి గురించి ఈ సమావేశంలో చర్చించబడగలవు.

ఇండియా ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూను అధ్యక్షతవహించవలసిందని కోరగలరు.

(3 వ కాలం తరువాయి)

కాదు" అని సర్దార్ పటేల్, "జాతి ప్రజలరక్షణ మన ధ[ర్మం]" అని పండిట్ నెహ్రూ ప్రకటించారు. ... (7)న ఉద్ఘాటించారు. ఈ ప్రజలు తమ ర[క్షణకై]... సేవాపరాయణులై సాగించే పోరాటాలను బల పరచడ[ం] ... ధ్యేయంగా చేస్తున్నట్టుగా గ్రహించాలి.

# కొండ, మన్యపు ప్రాంతాల సమస్య

## స్వతంత్ర భారత ప్రభుత్వం సత్వరంగా, సంతృప్తికరంగా పరిష్కరించవలసిన ఆవశ్యకత

"మన్యపు కొండ ప్రాంతాల వెనుకబడ్డ జాతుల ప్రజలు వేలకొలది అనేక కష్టాలకు గురిఅవుతున్నారు. వీరు చదువులేక, వైద్య సహాయంలేక, అనేక రోగపీడితులై తిండి, బట్ట లేక హీనస్థితిలో వున్నారు. వీరిచే ఏజన్సీ కొండ ప్రాంతాలలో ఫారెస్టు డిపార్టుమెంటువారు టేకు తోటలు వేయించి, తోటలకు మరమత్తు పనులు పూటకూలిగాని పూటభత్యంగాని యివ్వకుండా చేయిస్తున్నారు. ఇందువల్ల వారు స్వంత వ్యవసాయపనులు చేసుకోడానికి వ్యవధిలేక, అన్నం లేక మాడిపోతున్నారు. అడవిజంతువులనుంచి రక్షించుకునే నిమిత్తం తుపాకులు పెట్టుకోగా 1943 వ సంవత్సరంనుంచీ లైసెన్సులు వుండాలని నిర్బంధించారు. కేసులుపెట్టి జరిమానాలు విధిస్తున్నారు. ఈ దిక్కులేని ప్రజలను ఒకకంట చూడాలని ఏజన్సీ శాసనసభ్యుడు వీరన్నపడాల్ 1946 వ సంవత్సరం ఆగస్టు 5 తేదీని అసెంబ్లీలో ప్రతిపాదించారు. "ఇరవై సంవత్సరాలనుంచి సాగుచేస్తూ అనుభవిస్తూ జీవిస్తున్న రైతును ఆ భూమి నుంచి మొఖాసాదార్లు తొలగించి దిక్కున్నచోట ఫిర్యాదు చేసుకోమన్నారు." అని మాజీ సభ్యుడు చెప్పారు.

వీరిజీవిత పరిస్థితులను విచారించి అభివృద్ధికి మార్గాలు "చూపించడానికి మద్రాసు ప్రభుత్వం భవిష్యద్రాజ్యాంగంలో వీరికి ఎట్టి అర్హత ఉంటుందో" విచారించడానికి, ప్రజాపరిషత్తు ఉపసంఘాలను నియమించినవి. వీరు భారతీయులే, నలభై కోట్లలోనివారే.

బ్రిటిషు ఇండియాలో దాదాపు అన్ని రాష్ట్రాలలోను కొండజాతి ప్రదేశాలని, ప్రత్యేక ప్రదేశాలని, కొంత మినహాయించిన ప్రదేశాలని అంతా మినహాయించిన ప్రదేశాలని అనేక విధాలుగా విభజించి గవర్నరు స్వంతపాలన క్రింద ఆదిమవాసులను, కొండజాతులను ఉంచి సామాన్య ప్రజలకు ఆదివాసులకు తగాదాలు పెంచడానికి ఎత్తులువేసి వుంచారు.

ఈ ప్రాంతాల క్రింద ఆయా రాష్ట్రాలలో ఆదివాసు లీవిధంగా నివసిస్తున్నారు :

| రాష్ట్రం (1941) | జనసంఖ్య |
|---|---|
| ఒరిస్సా | 17,21,009 |
| కూర్గ్ | 19,723 |
| బెలుచిస్తాన్ (?) | 29,456 |
| అస్సాం | 24,84,996 |
| బీహార్ | 50,51,847 |
| సంయుక్త | 2,89,422 |
| సింధు | 36,813 |
| బెంగాల్ | 18,89,389 |
| బొంబాయి | 16,14 298 |
| మధ్యరాష్ట్రాలు | 29,37,364 |
| మద్రాసు | 5,62,029 |
| (ఆంధ్ర | 4,93,006) |
| సంస్థానాలు | మిగతా |
| ఇండియా | 2,54,41,000 |

ఇవి మద్రాసు రాజధానిలోనూ కలవు. మలబారు తీరానికి 200 మైళ్ళ దూరంలో అరేబియా సముద్రంలో ఉన్న లక్కదీవులు, మొమిదీవులు, వీటినిఅంతా మినహాయించిన ప్రాంతాలుగా నిర్ణయించారు. మిగిలిన ప్రాంతం అంతా మా ఆంధ్రదేశంలోనే ఉన్నది. ఇది విశాఖ, గోదావరిజిల్లాలలోని ఏజన్సీభాగం కొంత మినహాయించిన ప్రాంతంగా విభజించి గవర్నరు స్వంత పాలన క్రింద ఉంచారు.

"గంజాం విశాఖజిల్లాలలోని సివిల్‌పాలన, రివిన్యూ వసూళ్ళకు సంబంధించిన నిబంధనలు రద్దు కాగలవంటూ 1839 సంవత్సరంలో చేసిన గంజాం విశాఖజిల్లాల చట్టంతో" సివిల్ క్రిమినల్ పాలన పోలీసు రివిన్యూ ఆజమాయిషీ పోవు సెంటుజార్జి గవర్నరు ఏజంటూ అయాజిల్లాల కలెక్టర్లు వ్యవహరించాలని అనడంతో (ఏజంటు పాలన క్రింద) ఈ ఏజన్సీ పుట్టింది.

1874 వ సంవత్సరం షెడ్యూల్డ్ జాతుల చట్టం ప్రకారం గోదావరిజిల్లాలోని కొండప్రాంతమంతా 1879 వ సంవత్సరంలో గోదావరి యేజన్సీగా యేర్పడింది. అంతకుముందే మధ్యరాష్ట్రాలకు చెందిన భద్రాచలం రేకపల్లి తాలూకాలు 1879 లో గోదావరిజిల్లా ఏజన్సీలో కలిపారు. విశాఖజిల్లాలో ఏజన్సీలోనున్న దారకొండ గుడతేపు ముఠాలను 1881 లోనూ; యెర్రగూడెం తాలూకాలోని కొన్ని, జద్దంగి మునసబ్‌కు చెందిన కొన్ని మొత్తం 11 గ్రామాలనూ 1883 లోనున్నూ, యెర్నగూడెం, రాజమహేంద్రవరం, పెద్దాపురం తాలూకా సమకలాలల్లోనున్న 62 గ్రామాలను 1891 లోనూ, మధ్యరాష్ట్రాలలోనున్న నూగూరు, అల్‌బాకా, చర్లతాలూకాలను 1909 లోనూ, గోదావరి ఏజన్సీలో కలిపారు. గోదావరి నదికి ఇవతల ఉండటంచేతను పోలవరం ఏజన్సీని పశ్చిమ గోదావరిజిల్లాలో విర్మాణంతో పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు ఆధీనంలోకి చేర్చారు. ఈ ఏజన్సీని "మన్యం" అని సాధారణంగా వ్యవహరిస్తారు.

ఒరిస్సా నిర్మాణంతో గంజాంజిల్లాతోబాటు దానిలోని ఏజన్సీ ప్రాంతమున్నూ, విశాఖపట్టణం జిల్లాలోని కొంత ఏజన్సీయును ఒరిస్సాలో కలిసిపోయింది.

ఒరిస్సాలోకిపోగా నేను మిగిలిన ఆంధ్ర ఏజన్సీ లేక, మన్యం వివరాలు ఈ వ్యాసం శీర్షిక కిందగల పట్టికలో చూపబడినవి.

ఈ ప్రాంతం పాలన ఇతర ప్రజలతో సంబంధంలేకుండా గవర్నరు స్వంతబాధ్యత క్రింద సాగింపారు. మాంట్‌ఫర్డు సంస్కరణలలో వీటిని "వెనుకబడిన ప్రాంతాలు"గా నిర్ణయించి "స్వపరిపాలన యివ్వడమే" మా అవశ్యమన్న 1919 ఇండియా చట్టంవల్ల కలిగిన స్వపరిపాలనతో సంబంధంలేకుండా చేశారు. ఈ ప్రదేశాలలోని ప్రజలు తమ ప్రతినిధుల నెన్నుకోడానికిగాని, శాసనసభలు ఈ ప్రదేశాల ప్రజల విషయమై జోక్యం కలిగించుకోడానికిగాని, ఈ ప్రజల ప్రసక్తి తలంచడానికిగాని హక్కులేదు. ఈ సభలు చేసిన శాసనాలు ఈ ప్రాంతాలకు అన్వయించవు. గవర్నరు తన చిత్తంవచ్చినట్లు మార్పులు చేసి ఈ ప్రాంతాలకుకూడా అన్వయిస్తవని ప్రకటిస్తేనే అవి సార్థకమవుతవి. ఈ ప్రాంతపు ఆదాయవ్యయాలు శాసనసభల ముందు పెట్ట నవసరంలేదు. గవర్నరు అనుమతించనిదే ఈ శాసనసభలు ఈ ప్రాంతపు ప్రసక్తి అయినా కలిగించుకో కూడదు.

రచన: **వావిలాల గోపాలకృష్ణయ్యగారు**

ఈ కొంత మినహాయింపు ప్రాంతాల ఖర్చులు శాసనసభలు యేర్పాటుచేసినా గవర్నరుగాని, గవర్నరు జనరల్‌గాని అభ్యంతర పెట్టవచ్చు.

ఈ దుర్భర నిరంకుశప్రభుత్వాన్ని భరింపలేకనే 1923, 1925 లలో ఆంధ్రవీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు మన ప్రజలను సమీకరించి సాయుధవిప్లవం సాగించారు.

భారతదేశమంతటా ఏకకంఠంగా బహిష్కరించిన సైమన్ కమిషన్ 1931 లో తమ నివేదికలో ఈ ప్రాంతాలను వెనుకబడినవని అనడానికి బదులు మినహాయించిన ప్రదేశాలని పేరుపెట్టింది. ఈ ప్రాంతాలను పూర్తిగా రాష్ట్ర పాలననుంచి తొలగించి ఇండియాప్రభుత్వం క్రిందికి మార్చాలన్నది. 1934 లో వైట్ పేపరు వీటిని సైమన్ కమిషన్ సూచించినట్లు మినహాయించిన ప్రాంతాలుగా నిర్ణయించి రాష్ట్రగవర్నరులవరం చెయ్యాలని, "రాష్ట్రస్వాతంత్ర్యం" అనుభవింపనున్న మంత్రులకు వీరి విషయంలో జోక్యం కలిగించుకొనే హక్కు వుండకూడదని సూచించింది.

అటుపైన యేర్పడిన సంయుక్త పార్లమెంటరీ కమిటీకి ఈ ప్రాంతాలపై శాసనసభల కధికారం ఉండకూడదనీ, ప్రత్యేకించిన (మినహాయించిన) ప్రదేశాలలో గవర్నరుకే "నిర్ణయాధికారం" ఉండాలనీ, ఈ ప్రాంతాలలో గవర్నర్ జనరల్ అనుమతితో రెగ్యులేషనులద్వారా గవర్నరుల పరిపాలన జరగాలని, ఈ ప్రదేశాలను భారత ప్రభుత్వం కాకుండా పార్లమెంటు నిర్ణయించి ప్రకటించవలెనని సూచించింది.

"రాష్ట్రస్వాతంత్ర్యం ప్రసాదించిన" 1935 ఇండియాచట్టంలో 19 వ సెక్షను క్రింద ఈ ప్రదేశాలను నిర్ణయించడానికి, మార్చడానికి, రద్దుచెయ్యడానికి, సరిహద్దులు మార్చడానికి "ఆర్డర్ ఇన్ కౌన్సిల్" ద్వారా సార్వభౌముడే నిర్ణయించాలి. 92 సెక్షను ప్రకారం రాష్ట్రంలో ఏ ప్రాంతమైనా మినహాయింపబడినా, లేక కొంత మినహాయింపబడిన ప్రదేశాల శాంతి, స్వత్వాలనలను, రాష్ట్రలేక ఫెడరల్ శాసనాలనైనా మార్పులు చేర్పులు రద్దులతో రెగ్యులేషనులను ఈ ప్రాంతాలకై గవర్నరులు చేయవలెనని. దీనిని గవర్నరు తన స్వంత నిర్ణయం ప్రకారం అమలు జరపాలని. అప్పుడే అవి అమలు జరుగుతవని నిర్ణయం జరిగింది.

ఈ శాసన ఫలితంగా 1936 జనవరిలో భారతదేశంలోని మొత్తం మినహాయించిన ప్రదేశాలను ఎనిమిదింటికి కొంత మినహాయించిన ప్రదేశాలను 28 కి పెంచారు. మద్రాసు రాజధానిలోని లక్కదీవులు, అమీనదీవులను మొత్తం మినహాయించిన ప్రాంతాలుగాను, విశాఖ, గోదావరి ఏజన్సీలను కొంత మినహాయించిన ప్రదేశాలుగాను, ఆర్డర్ ఇన్ కౌన్సిల్‌ద్వారా నిర్ణయించారు రెండు కోట్లలో 150 లక్షల మంది ఆదివాసులను ఈ ప్రాంతాల క్రిందికిచేర్చి గవర్నరుల నిరంకుశ పరిపాలనకు అప్పజెప్పారు.

ఈ ఆదివాసులలో హిందువులు 16 లక్షలు, క్రైస్తవులు 10 లక్షలు, ... మతాలకు చెందిన 80 లక్షలు. ఏ మతం క్రింద చేర్చకుండా మిగతవారిని ఉంచివేశారు. అంతే కాకుండా ఒకరి కన్నా మాట్లాడేవారు లేని భాషలు నుడికారాలను ప్రత్యేక భాషలుగా పరిగణించి దేశంలో 250 భాషలున్నవని ప్రపంచ ప్రచారానికి వాడుకొన్నారు. 1930 లో 76,30,000 జనాభా ఉన్నవారిని 1941 లో 2 కోట్ల 54 లక్షలుగా గణించారు.

ఈ ప్రాంతాలలోని ప్రజలు నాగరికత, ఇతర ప్రదేశాల ప్రజల నాగరికతలు సంబంధం లేదని వీరిని అందరితో కలిసితే ఆచార వ్యవహారములు, అలవాటులు భేదించడంచేత వారి వ్యక్తిత్వం జీవితం విచ్ఛిన్నమైపోతుందని ... పరస్పర ద్వేషాలు ... అందువల్ల వారి సంస్కృతి, ... అలవాట్లు భద్రంగా వుండడానికి ఏర్పాటు చేసినట్టుగా చెప్పుకుంటున్నారు.

అఖిలభారత మినహాయింపు ప్రదేశాల సంఘ వ్యవస్థాపకులు శ్రీ పులిపాటి కోదండరామయ్యగారన్నట్లు 'ఈ ప్రాంతపు ప్రజలునూ ఇండియాలోని ఇతర ప్రాంతాల ప్రజలలో రాజకీయ హక్కులకు సమానార్హత గలిగివున్నారు. 1935 వ ఇండియా చట్టంద్వారా ఈ ప్రాంతాలకు ఈ ప్రజలకు చేసిన అన్యాయాలను రుడిచి వేయాల' నే కాంగ్రెస్ నిర్ణయించినట్లు "ఎట్టి తేడాలు లేకుండా ప్రజాస్వామిక, స్వపరిపాలన సంస్థలకు వారిని కలిపివేసి అప్పుడు యివ్వాలి. వెనుకబడివున్నవారి సమస్యలు, కొండజాతిప్రజల సమస్యలు ఇకపైన ప్రభుత్వం ప్రజలలో ఈ స్థాయీభేదాలను త్రవ్వితో పుంచుతూ వచ్చింది. ఈ ప్రజలను నేటి స్థితిలో ఇక ముందు పుంచడం మన వుద్దేశంకాదు. మన ఆశయం

(మిగతా 1 వ కాలంలో)

| తాలూకా | వైశాల్యం (చదరపు మైళ్లు.) | గ్రామాలు | జమీగ్రామాలు | (1941) జనసంఖ్య |
|---|---|---|---|---|
| | **విశాఖపట్టణం జిల్లా** | | | |
| గొలుకొండ | 120 | 29 | .. | 22,812 |
| గూడెం | 1,868 | 115 | .. | 1 02,098 |
| పాలకొండ | 146 | 4 | .. | 16,105 |
| పార్వతీపురం | 294 | 242 | 236 | 35,524 |
| సాలూరు | 69 | 66 | 66 | 5 325 |
| శృంగవరపుకోట | 257 | 9 | 9 | 32,231 |
| | **తూర్పుగోదావరి జిల్లా** | | | |
| భద్రాచలం | 911 | 332 | 182 | 69,634 |
| చోడవరం | 710 | 238 | 55 | 36,235 |
| నూగూరు | 593 | 135 | 83 | 30,463 |
| యెల్లవరం | 919 | 293 | 178 | 50 214 |
| | **పశ్చిమగోదావరి జిల్లా** | | | |
| పోలవరం | 543 | 156 | 50 | 85,024 |
| ఆంధ్రఏజన్సీ (మన్యం) | (1941) 6791 | 1604 | 875 | 4,93,006 |
| | (1931) 5517 | 1604 | .... | 3,58,386 |

## ఫ్రెంచి ఇండియా గవర్నరు బెదిరింపు

### ఆందోళనలను సహించబోరట

"అహింసాయుతంగా వుండనిచో కఠినచర్యలు తీసుకోబడగలవు"

పుదుచ్చేరి, ఆగస్టు 23— ఫ్రెంచి ఇండియా గవర్నరు బారన్ ఫ్రాంకోస్ బారన్ నేడు యీక్రింది ప్రకటన చేశారు:

"ప్రస్తుతం ఇండియా విషమస్థితిలో వున్నందున, ఇంతవరకు పుదుచ్చేరిలో గల శాంతిభద్రతలను కాపాడడానికి ఫ్రెంచి ఇండియా ప్రభుత్వం నిశ్చయించుకున్నది.

దుండగీడుతనంగా గాని హింసాయుతంగాగాని, ఏపార్టీవారు ప్రవర్తించినప్పటికే, లేదా ఒక వ్యక్తి ప్రవర్తించినప్పటికే సహించబడదు.

"కొలదిమంది వ్యక్తులు ఆందోళన జరపడమే పనిగా పెట్టుకొని, కార్మికులు మున్నగువారిని రెచ్చగొట్టడానికి సహించము.

"అల్లరులను ప్రోత్సాహ మిచ్చేవారిని, ఆయుధాలు కలిగివున్నవారిని వెంటనే అరెస్టు చెయ్యవలసిందని పోలీసులకు గట్టిగా వుత్తరువులు ఇవ్వబడ్డాయి.

"ఏవ్యక్తి అయినా తన స్వేచ్ఛాభిప్రాయాన్ని తెల్పుకొనవచ్చుననే ఫ్రెంచి ప్రజాస్వామిక సాంప్రదాయాన్నేమి, అమోఘ భారత సాంప్రదాయమైన అహింసా సూత్రాన్నేమి కాపాడడానికి నిశ్చయించుకున్నాము"

ఫ్రెంచి ఇండియా ప్రజలు శాంతియుతంగా వుండాలనీ, ఫ్రెంచి ఇండియా సమస్య ఫ్రెంచి ఇండియా ప్రజలకు ఉత్తమమైన రీతిగా ప్రజలతో, ఇండియాతో, ఫ్రాన్సుతో సంప్రతించి పరిష్కరించబడగలదని గవర్నరు ప్రకటించారు.

## బ్రిటిష్ ఆర్థిక విషమ పరిస్థితి

### తొలగించడానికి ప్రభుత్వంతో కార్మికుల సహకారం

లండన్, ఆగస్టు 23— వారంలో ఆరురోజులు ... చెయ్యడానికి కార్మికులు సమ్మతించినట్లు నేటి రాత్రి ప్రకటించబడింది ఇది (...) విషమ పరిస్థితిని తొలగించడానికి తీసుకోబడిన అత్యంత ప్రధాన చర్యలలో వొకటి.

## డాలర్ల స్తంభన

### బ్రిటిష్ పత్రికల వ్యాఖ్యలు

లండన్, ఆగస్టు 21— [illegible]

"టెయిలీ ఎక్స్‌ప్రెస్" ... దాస్యంనుంచి విముక్తి కలిగిందని సంతసించింది.

"మాంచెస్టర్ గార్డియన్" ఇలా వ్రాసింది: "ఒప్పందాలతో బ్రిటన్ 25 దేశాలకు తాను చేసిన వాగ్దానాలను భంగంచేసింది."

## నెలాఖరున సిమ్లాకు మౌంట్‌బాటెన్ రాక

సిమ్లా, ఆగస్టు 23— ఇండియన్ డొమినియన్ గవర్నర్ జనరల్ లార్డ్ మౌంట్‌బాటెన్ ఈ నెలాఖరున సిమ్లాకు వచ్చి కొన్నిరోజులు వుంటారని తెలుస్తున్నది.

## సిమ్లాలో ఇండియా ప్రభుత్వం ఆఫీసులు

### క్రమంగా ఢిల్లీకి రాగలవు

సిమ్లా, ఆగస్టు 23— తూర్పు పంజాబు ప్రభుత్వం సిమ్లాలో తన ఆఫీసులకై అనేక యిళ్ళను స్వాధీనం చేసుకున్నప్పటికీ దానికి చోటు చాలడంలేదు.

అందుచేత, ఇండియా ప్రభుత్వం సిమ్లాలో తన అధీనంకింద గల భవనాలను ఖాళీ చేయ్యవలసిందని తూర్పుబెంగాల్ ప్రభుత్వంకోరగా, ఇండియా ప్రభుత్వం సానుభూతితో అంగీకరించింది. సిమ్లాలోని ఇండియా ప్రభుత్వ కార్యాలయాలు ఒక్కొక్కటే ఢిల్లీకిమార్చబడగలవు.

## పాకిస్థాన్‌లో రాజభాష

### నిర్ణయానికి ప్రత్యేక సంఘ నియామకం

కలకత్తా, ఆగస్టు 23— ఈసారి పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తు సమావేశమైనప్పుడు పాకిస్థాన్ రాజభాషను నిర్ణయించడానికి ఒక సంఘం నియమించ బడగలదని తెలుస్తున్నది.

పాకిస్థాన్ డొమినియన్‌లో మాట్లాడే అన్ని భాషల ప్రాంతాల ప్రతినిధులు ఈ సంఘంలో వుండగలరని అంటున్నారు.

## బీహార్ గవర్నర్

### సపరివారంగా రాంచీ ఆగమనం

రాంచీ, ఆగస్టు 23— బీహార్ గవర్నర్ శ్రీ జైరాందాస్ దౌలత్‌రామ్ నేడిక్కడకు చేరారు. ఆయనవెంట, ఆయన భార్య, కుమార్తె సొంతసిబ్బంది కూడా వచ్చారు. జాతీయపతాకలు చేతధరించి, ప్రభుత్వ భవనం వరకు దారిపొడుగున ప్రజలు బారులుతీర్చి గవర్నర్‌కు స్వాగతమిచ్చారు.

ప్రభుత్వ భవనద్వారం వద్ద ప్రసంగిస్తూ శ్రీ దౌలత్‌రామ్ యీలా అన్నారు:

"వారంరోజుల వెనుకటి వరకు నేను సింధు దేశస్థుడను. కాని, యిప్పుడునన్ను "బీహారీ"గా భావించుకోంటున్నాను బీహార్‌కు సేవ చేయడానికి నా శాయశక్తుల నాటుపడతాను. దేశం కీర్తిప్రతిష్ఠలను పునరుద్ధరించవలసిందని ప్రజలకు నా విజ్ఞప్తి. మీ రందరు సుశిక్షణను అలవరచుకోవాలి."

రాంచీ వచ్చేటప్పుడు, మార్గమధ్యంలో అనేక చోట్ల ఆదివాసీలు గవర్నర్‌కి స్వాగతమిచ్చారు. ... గవర్నర్‌కు, ఆయన సిబ్బందికి పుష్పమాలాలంకృతులను చేశారు.

## తూర్పు సంస్థానాల యూనియను ప్రధాని

### శ్రీ పి. ఎస్. కృష్ణారావ్ నియామకం

కటక్, ఆగస్టు 23— ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్ 36 సంస్థానాల యూనియన్‌కు శ్రీ పి. ఎస్. కృష్ణారావు ప్రధాన మంత్రిగా నియమింపబడినట్లు తూర్పు సంస్థానాల యూనియన్ కార్యాలయం నేడు ప్రకటించింది.

గత జూలై 11 వ తేదీన తూర్పు సంస్థానాధీశులు ఆమోదించిన యూనియన్ రాజ్యాంగ విధానం ప్రకారం ఈ తూర్పుసంస్థానాల యూనియన్ నెలకొల్పబడింది.

## జనాబ్ జిన్నాతో భోపాల్ నవాబ్ చర్చలు

కరాచీ, ఆగస్టు 23— భోపాల్ నవాబ్, సర్ జఫరుల్లాఖాన్ వెంట రాగా నిన్న ఇక్కడికి వచ్చారు. పాకిస్థాన్ గవర్నర్ జనరల్‌తోను, ప్రధానితోను చర్చలు జరిపి నేటిఉదయం కరాచీని వదిలారు.

## పాకిస్థాన్ హైకోర్టుల అప్పీళ్ళు

### మరికొంతకాలంవరకు ప్రీవీకౌన్సిల్‌కే

కరాచీ, ఆగస్టు 23— పాకిస్థాన్ ఫెడరల్‌కోర్టును స్థాపించేవరకు, పాకిస్థాన్ డొమినియన్ కోర్టుల అప్పీళ్ళను ప్రీవీకౌన్సిల్ విచారణచేస్తూ వుండాలని తాత్కాలికంగా నిర్ణయించబడినట్లు తెలుస్తున్నది.

## సింధుప్రభుత్వ నిశ్చయం

### మతకలహాలు చెలరేగకుండా శ్రద్ధవహిస్తున్నదని ప్రధానకార్యదర్శి వివరణ

కరాచి, ఆగస్టు 23— సింధు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేడు జర్నలిస్టుల సభలో ప్రసంగిస్తూ, మత కలహాలు లేవని సింధు రాష్ట్రం గడించుకున్న ప్రతిష్ఠను కాపాడడానికి శాయశక్తులా ప్రయత్నాలు జరుపబడుతున్నవని, జిల్లా అధికారుల నుంచి ఎప్పటి కప్పుడు వర్తమానాలు పంపబడుతున్నాయనీ అన్నారు.

ఏమైనా, వార్తలను, అభిప్రాయాలను ప్రకటించడంలో విలేఖరులు కొంచెం శ్రద్ధగావుండవలసిందని కోరారు.

### కరాచీ నగరంలో ఎక్కువగా నేరాలు

ప్రత్యేకంగా కరాచీ నగరానికి ఒకపోలీసు కమీషనర్‌ను నియమించడానికి నిశ్చయించబడిందనీ, పాకిస్థాన్ రాజధాని నగరంకూడా కరాచీయే, కావడంచేత ఈ మధ్య నేరాలు ఎక్కువయాయనీ అన్నారు.

## షాహపురా సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వం

(మన విలేఖరి)

ఇండోర్, ఆగస్టు 23— రాజ్‌పుటానాలోని షాహపురా సంస్థానాధీశుడు తన ప్రజలకు సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వం ఇచ్చినట్లు నేడు అధికారరీత్యా ప్రకటించారు. షాహపురా వైశాల్యం 405 చదరపు మైళ్లు జనసంఖ్య 70 వేలు.

ఇండియా ప్రభుత్వం సంస్థానాల శాఖామంత్రి సర్దార్ వల్లభాయిపటేల్ రాజా సాహెబ్‌ను అభినందిస్తూ సందేశం పంపారు. ఈ సందర్భంలో షాహపురా సంస్థాన ప్రజానాయకుడు ఆచార్య గోకుల్‌లాల్ అసవాకుకు అసంఖ్యాకంగా అభినందన సందేశాలు అందినవి.

## చింతలపూడి తాలూకా జమీన్‌రైతు మహాసభ

### రెవిన్యూ మంత్రి ఆగమనం

ఏలూరు, ఆగస్టు 21— మద్రాసు రెవిన్యూమంత్రి గౌ శ్రీ కళా వెంకటరావుగారు పశ్చిమగోదావరిజిల్లా సంచారంలో శ్రీ మాగంటి బాపినీడు, శ్రీ అల్లూరి సత్యనారాయణ గార్లుతో కలిసి 20 వ తేదీ సాయంత్రం చింతలపూడి తాలూకా కామవరపుకోట వచ్చారు. అచట తాలూకా కాంగ్రెసు, గ్రామకాంగ్రెసువారు సన్మానించారు. బహిరంగసభానంతరం తడికలపూడిలో ఉపన్యసించారు.

రాత్రి కళ్లచెర్వులో శ్రీ అల్లూరి సత్యనారాయణగారి అధ్యక్షతన జరిగిన తాలూకా జమీన్ రైతు మహాసభకు రివెన్యూ మంత్రిగారు వచ్చారు.

తాలూకా జమీన్‌రైతుల నుద్దేశించి శ్రీ గద్దే విష్ణుమూర్తిగారు తాలూకాలో మొఖాసా రైతుల కష్టనష్టములను విపులంగా ఉపన్యసించారు.

మంత్రిగారు తాముప్రవేశ పెట్టనున్న జమీందారీ బిల్లును గురించి వివరంగా చెప్పారు.

మంత్రివర్గంలో సంపూర్ణ విశ్వాసముప్రకటిస్తూ జాగుచేయక సత్వరం జమీందారీబిల్లును అమలు జరుపుతున్న మదరాసు మంత్రివర్గాన్ని అభినందిస్తూ తీర్మానించారు.

అధ్యక్షోపన్యాసానంతరం ఐదుగురు సభ్యులు గల జమీన్ రైతు కాంగ్రెసును ఏర్పరిచారు.

## తాజా వార్తలు

నాన్‌కింగ్, ఆగస్టు 23— [illegible]

## విపణి వీథి

### నవరసు రేటు

మద్రాసు, ఆగస్టు 23—

| | రు. అ. పై. |
|---|---|
| నవరం చిల్లరధర | 74. 8.0 |
| పొల్లా బంగారం | 112.10-0 |
| మూసా బంగారం | 111.10-0 |
| వెండి వందతులాలు | 177. 8.0 |
| వెండి తులం | 1.72.0 |

### ఆముదం

| | |
|---|---|
| బారువ | 345. 0-0 |

### పంచదార

| | |
|---|---|
| 2 అందరు "హోస్పూర్" | 65.14-0 |

### వేరుశెనగగింజలు

(531 పౌనులు) మెషిన్ వరకు కొత్తది

| | |
|---|---|
| "బజారు ధర" | 146- 0.0 |
| "ఆఫీసు" | 149- 0.0 |

వేరుశెనగనూనె

| | | |
|---|---|---|
| బజారు ధర (రేడి)31 | 5- 0.0 | 320- 0.0 |

### కొబ్బరి నూనె

| | |
|---|---|
| (38 పౌన్లు) గల డబ్బి 1 కి | 28- 8.0 |

### న్యూయార్క్ ప్రత్తి [అక్టోబర్]

ఆగస్టు, 22—

| | |
|---|---|
| నేటి ఓపెనింగ్ | 32.50 |
| నేటి క్లోజింగ్ | 32.08 |

1947 సర్వజిత్‌నామ సంవత్సర నిజశ్రావణ శుద్ధ నవమి

సోమవారం ఆగస్టు 25-వ తేదీ

నవమి పగలు 10-15 గంటలవరకు

జ్యేష్ఠ నక్షత్రం సా. 6-52 గంటలవరకు

వర్జ్యం: తె. 3-33 నుంచి 5-18 గంటలవరకు

## లేఖలు

### పండితుల వేతనాలు

అయ్యా!

ప్రభుత్వమువారు జిల్లాబోర్డులలో, మునిసిపాలిటీలలో పనిచేయుచున్న ఉపాధ్యాయుల వేతనములను సవరించుచు ఇటీవల ఉత్తరువు చేసిరి. కాని, అందు పండితుల విషయము విడిచి ముమ్ముందు దానిని పరిష్కరింతుమనిరి. అది యింతవరకు కాలేదు. ఇటీవల (జులై 20) విద్యాశాఖ డైరెక్టరుగారు మద్రాసు పట్లిలో మాటాడుచు 15 రోజులలో పండితుల సంగతి తేల్తు మనిరి. మహాపర్వమగు స్వాతంత్ర్య దినమునాటికైనను పండితులు, భాగ్యరేఖ జయల్పరుదనని తలంచితిమి. కాని వారి సమస్య అట్లే యున్నది.

ప్రభుత్వమువారిటీవల బోనసు, అడ్వాన్సు ఇంక్రిమెంట్లు విషయమునగూడ నొకపరిష్కారము చేసిరి. ఆ సందర్భమునసైనను పండితులగొకతు పరిష్కారము కాలేదు. ఇకనైనను ప్రభుత్వమువారు ఈ విషయమును పాటించి సముచిత నిర్ణయముగావించి పండితుల అలజడిని తగ్గింతురుగాక!

ఒక పండితుడు.

## శ్రీ అక్కిరాజు చంద్రమౌళిశర్మగారు

### బందరులో సన్మానం

బందరు, ఆగస్టు 21— గుంటూరుజిల్లా గుత్తికొండ వాస్తవ్యులు శ్రీ అక్కిరాజు చంద్రమౌళి శర్మగారికి వారు రచించిన "స్వయం ప్రకాశ ప్రబోధము" అను గ్రంథ పఠన సందర్భంలో నిన్న బందరు నాగేశ్వరస్వామి ఆలయములో జరిగిన పౌరసభలో సన్మానం జరిగింది.

సభకు శ్రీ హరినాగభూషణంగారు అగ్రాసనాధిపత్యం వహించారు. కవిగారి ప్రజ్ఞావిశేషములను పలువురు సభికులు ప్రస్తుతించారు.

కవిగారికి పౌరుల పక్షాన మువ్వన్నెలుముఖమునూ రు 256/- రూపాయల రొక్కమును సమర్పించారు. శ్రీ చంద్రమౌళిగారు తగు విధంగా సమాధానమిచ్చి, తమ గ్రంథం లోని కొన్ని ఘట్టాలు చదివి వినిపించారు.

## తాడేపల్లిగూడెం సినిమా మేనేజరుకు కత్తిపోటు

తాడేపల్లిగూడెం, ఆగస్టు 20— ఇచ్చటి ప్రభాత్ టాకీసు మేనేజరు పుల్లారావు అనే ప్రముఖుడునుషోత్తమరావుగారిని సినిమాహాలు వద్దనుండి తీసుకొనివచ్చారు పోలీసువారు ఈ సందర్భంలో శ్రీ ధనరాజు సత్యనారాయణ అను నతనిని అరెస్టుచేశారు. శ్రీ పుల్లారావుగారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## తాకీఎత్తి

రంకూన్‌లోని తాకిఎత్తిలో అతివైభవంగా జరిగింది. కొందరు ముస్లింలు పాకిస్థాన్ జెండాలతో వీధులలో "పాకిస్థాన్ జిందాబాద్" మున్నగు నినాదాలు చేస్తూ ఊరేగింపుచేసి ప్రార్థన మందిరం వద్ద సమావేశమైనారు. స్థానిక సబ్‌మేజిస్ట్రేటు ముస్లిం పెద్దలను రాపించి వారు చేసినపని తప్పు అని తెలియజెప్పి, యికముందు ఆ విధంగా చేస్తే శిక్షకు లోనవ బడుతారని చెప్పి, పంపివేసినట్లు తెలుస్తున్నది.

అనకాపల్లిలో శ్రీ ముసునూరి సూర్యనారాయణమూర్తి సుమారు 15 దినములనుండి శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో మహా ... ము హరికథాగానము గానం చేస్తున్నారు.

# జావా సమస్య

## ఇండియాలోని హిందూ, ముస్లిం విభేదాలతో డచ్ ప్రతినిధి పోలిక

### ఇంతకంటె అసంబద్ధం మరి లేదని భారత ప్రతినిధి జవాబు

లేక్ సక్సెస్, ఆగస్టు 22—

"మీరంతా చెయ్యగలిగింది, ఇంతవరకు చేసింది, తీవ్రవాదుల వలలో పడడానికే దోహదమిస్తున్నది" అని డచ్ ప్రతినిధి వాన్ క్లీఫెన్స్ నేడు భద్రతాసంఘసభను హెచ్చరించాడు.

తన ప్రభుత్వం అంతర్జాతీయ శాంతికి ప్రమాదకరంకాని అంతరంగిక సమస్యగా భావిస్తున్న దానిని విచారణ చెయ్యడానికి హక్కు భద్రతా సంఘానికి లేదన్నాడు.

అక్కడి పరిస్థితులు ఏవిధంగా వున్నవో గ్రహించవలసినదని, వాటినిగురించి అపోహలతో వ్యవహరించరాదని అన్నాడు.

యుద్ధవిరమణ ఉత్తరువు చేసి, ఆ చర్యలో భద్రతాసంఘసభ వైఫల్యం పొందిందని, దీనికి రిపబ్లికన్ ప్రభుత్వతత్త్వం ఎటువంటిదో గ్రహించలేక పోవడమే కారణమని డాక్టర్ క్లీఫెన్స్ అన్నాడు.

కుత్సితుల నాయకత్వాన ఒకవర్గం సాగించే కుట్రలకు లోబడవలదని హెచ్చరిస్తూ, ఇండొనేసీయనులు, డచ్‌వారు ఒకజాతివారు కానంతమాత్రాన భద్రతా సంఘసభకు తమ వివాదాన్ని విచారణచేసే హక్కు కలగనేరదనిచెప్పి ఇంకా ఇలాఅన్నాడు:

"అలా ఉభయులం ఒకజాతికి చెందలేదనే కారణాన్నే మా వివాదాన్ని మీరు విచారణ చెయ్యవలసిన అవసరం ఏర్పడితే ఇండియాలో కూడా కీక నగరాలలో అల్లరులు రేగుతున్నందుకు కల్పించుకువచ్చి సమాధానం చెప్పవలసి వుంది. నిజానికి మా చిన్న పోలీసుచర్య ఆరంభంకాకంటె ఇండియాలో కల్లోలాలవలన హతం చెందినవారి సంఖ్యే ఎక్కువ. తనకు అన్ని … విచారించే హక్కు కలదని భద్రతాసంఘం … వచ్చేనెలలో హిందూస్థాన్, పాకిస్థాన్‌ల … భద్రతాసంఘసభ చర్చించవలసివుంటుంది. నిజంగా మీరు యుద్ధాన్ని ఆపాలంటే అక్కడికు మీరైనా సేనలను పంపి, లేదా లక్షలాదిజనులు కోరుతున్న … స్థాపనకు మాత్రమైనా అవకాశ మున్నది."

భారత ప్రతినిధి సమాధానం

… ప్రతినిధి డాక్టర్ పి. పి. పిళ్లె … జావా పరిస్థితికి క్లీఫెన్స్ సామ్యం గోసరావడం అసంబద్ధం అన్నాడు.

… ఇంపీరియలిజం … ఆసియా … అన్నాడు.

… సైన్యాలను వుంచడానికి ఏ రాజ్యానికి అధికారం లేదనీ, … మిత్రరాజ్య సమితే … అన్నాడు.

ఇండియా, ఆస్ట్రేలియన్ తీర్మానాన్ని ఒప్పుకుంటే భద్రతా సంఘం అక్కడి పరిస్థితులను … ఒక సంఘాన్ని నియమించడమేగాక, … పూర్వపు స్థానాల ఉపసంహరణకు … డాక్టర్ పిళ్లె అన్నాడు.

యూరోపులో మ్రోగిన ప్రజాస్వామిక నినాదాలనుబట్టి ప్రజాస్వామిక యుద్ధంలో … అనియ్యాంజలు స్వాతంత్ర్యాన్ని కాంక్షించినప్పటికీ ఇప్పుడు మాత్రం వాటివిలువ తెలుసుకోగలిగారని కూడా డాక్టర్ పిళ్లె అన్నాడు.

## బ్రిటన్‌కు హేగ్ ప్రతిపాదన

### జావా పరిస్థితినిగురించి భద్రతా సంఘసభకు నివేదించడంపై

లండన్, ఆగస్టు 23—

యుద్ధవిరమణాదేశానికి పిమ్మట ఇండొనీసియాలో సంభవించిన సంఘటనలనుగురించి ఒక నివేదికను తయారుచెయ్యడానికి-వీలైతే ఆ నివేదికను భద్రతాసంఘానికి అందజేయడానికి జకార్తాలోని బ్రిటిష్ రాయబారికి అనుమతి నివ్వమని కోరుతూ హాలెండ్ బ్రిటన్‌కు ఒక ప్రతిపాదన చేసినట్లు రాయిటర్ రాజకీయ-విలేకరి నేడు తెలుపుతున్నాడు.

బ్రిటిష్‌రాయబారి మిస్టర్ మికెనన్ తన రాయబారిపదవిని వదులుకొని, ఆయనస్థానే ఫిన్లాండ్‌లో బ్రిటిష్ ప్రతినిధిగా వుంటూవచ్చిన మిస్టర్ ఎఫ్. ఎన్. షెపర్డ్ సెప్టెంబర్ మొదటివారంలో రాయబారి పదవిని స్వీకరించనున్నతరి బ్రిటన్, నెదర్లాండ్స్ ప్రభుత్వం సూచనకుసమ్మతించడం సందేహాస్పదమని ఇతరులు తెలుపుతున్నారు.

యుద్ధవిరమణ జరిగిన పిదపకూడా పోరాటం పూర్తిగా నిలిచిపోనందున ఏ క్షణంలోనైనా యుద్ధం ప్రజ్వరిల్లగల అవకాశాలనుగురించికూడా బ్రిటిష్ ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నదట.

## మోరిస్ గనిలో మందు ప్రేలుడు

### పదిమంది మరణం

లండన్, ఆగస్టు 23—

నేటిఉదయం … మోరిసన్ గనిలో పనిచేస్తున్న పదిమంది మందుసామాను ప్రేలుడువల్ల మరణించారు. అయినగురించి … ప్రమాదానికి … కారణం తెలియలేదు. … వారి సంగతి యింకా తెలియలేదు.

… సేవావిభాగాలు … సహాయం చేస్తున్నవి.

# ఇండొనేసియాకు అట్లీ హామీ

## శాంతిస్థాపనకై ఏ ప్రయత్నం జరిగినా దాన్ని బ్రిటిష్ ప్రభుత్వం తప్పక బలపరచగలదట

### "పోలీసుచర్యల" పునఃప్రారంభం విషయమై డచ్ మంత్రివర్గంలో తీవ్ర విభేదాలు

హేగ్, ఆగస్టు 23—

"ఇండొనేసియాలో శాంతిస్థాపనకై జరగదగు యత్నాలను బ్రిటిష్ ప్రభుత్వం ప్రోత్సహిస్తూనే వుండగల"దని బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ నేడు ఇండొనేసియన్ రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ అమీర్ షరీఫుద్దీన్‌కు తాను పంపించిన సందేశంలో అన్నాడు.

ఇండొనేసియాలో 'పోలీస్ చర్యల' పునః ప్రారంభంపై డచ్ మంత్రివర్గంలో విభేదాలు పొడమినవని డచ్ వార్తాపత్రికలు ప్రకటిస్తున్నవి.

ఇండొనేసియా వివాదంపై చర్చ జరుగుతున్న సందర్భంలో భద్రతా సంఘాన ఏ ప్రతిపాదనపై ఓటింగ్ జరిగినప్పటికీ, దానికి ఇండొనేసియాకు అనుకూలంగా వోటువేసి తమ చిక్కులు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం కావడానికి తోడ్పడమని కోరుతూ రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ షరీఫుద్దీన్ గత వారంలో పంపిన సందేశానికే మిస్టర్ అట్లీ ఇప్పుడు సమాధాన మిచ్చాడు.

వచ్చే మంగళవారంనాడు ఇండొనేసియాపై ఒక ప్రకటన చెయ్యడానికి జరిగిన నిర్ణయాన్ని డచ్ మంత్రివర్గం నేడు రద్దుచేయడాన్నిబట్టి, భద్రతా సంఘసభ నిర్ణయం ఏదో ఒకటి తేలేవరకు డచ్ ప్రభుత్వం ఏ ప్రకటనకూడా చెయ్యబోదని వే అధికార వర్గాలవారు వ్యాఖ్యానించారు.

ఇంతకుముందు డచ్ వార్తాపత్రికలు ప్రకటించినవార్తలనుబట్టి ఇండొనేసియాలో డచ్ సైన్యాలు "పోలీసు చర్యలను" పునః ప్రారంభించడంపై డచ్ మంత్రివర్గంలో విభేదాలు కలిగినవనీ, భద్రతా సంఘసభలో నిన్న సాగిన చర్చలపై సమాలోచనలు జరపడానికి నేడు సమావేశ మౌతున్నదనీ తెలుస్తున్నది.

కేథలిక్ పార్టీకిచెందిన ప్రధాని డాక్టర్ లూయీ బీల్ ఇండొనేసియాలో డచ్ బలాలు యుద్ధాన్ని పునరారంభించడంపట్ల సుముఖాభిప్రాయం కలిగివున్నాడనీ ఎట్టి యుద్ధ చర్యలను ప్రారంభించడం యుక్తాయుక్తం కానేరదని హాలెండ్‌లోని అమెరికన్ రాయబారి మిస్టర్ హెర్మన్ బి బరూచ్ హెచ్చరించాడని వ్యక్తమౌతున్నది.

రిపబ్లిక్ రాజధానీనగరం జోగ్జకార్తాను డచ్ బలాలు వశపరచుకొనడానికి ముందే పక్షంలో డచ్ మిత్రమండలిలోని నలుగురు లేబర్ పార్టీ సభ్యులు తమ పదవులకు రాజీనామా ఇస్తామని బెదిరించారట.

ఒకవేళ లేబర్‌పార్టీ సభ్యులు రాజీనామానిచ్చే పక్షంలో పార్లమెంటులో కొత్త మంత్రులను నామినేట్ చెయ్యడానికి సిద్ధంగావున్నామని ప్రధాని … ప్రకటించాడట కూడా.

### 'గొంతుమీదుపై రోకటిపోటు'

#### డచ్‌వారి పరిస్థితిపై గనీ వివరణ

"ఇండొనేసియాలో పోలీస్ చర్య ద్వారా" డచ్‌వారికి "గొంతుమీదుపై రోకలిపోటు" వచ్చినట్టయినది. ఆర్థికంగా వారిస్థితి మరీ క్షీణించినది" అని రిపబ్లిక్ ఉపప్రధాని డాక్టర్ ఏ. కె. గనీ నేడు ప్రకటించాడు.

డచ్‌బలాలు పురోగమిస్తున్నప్పటికంటె డచ్ ఆక్రమితప్రాంతాలలో ఇప్పుడు ప్రతిఘటన మరింత హెచ్చినదని కూడా డాక్టర్ గనీ అన్నాడు:

ఇండొనేసియాలో డచ్‌వారి పరిస్థితి కల్లోలం కావడానికి ఇతడు మూడు కారణాలనుచెప్పాడు.

మొదటిది: డచ్ బలాలు ఏవో కొన్ని పట్టణాలను మాత్రమే వశపరచుకొని, యజమానులకు తిరిగి అప్పగించడానికి కొన్ని రబ్బరుతోటలను మాత్రమే సురక్షితం చేసినవి.

రెండవది: డచ్ ఆక్రమితప్రాంతాలలోగల తోటలను- ఇతర సంపదలను రిపబ్లికనులు తమ భూదగ్ధవిధానంద్వారా చాలమట్టుకు ధ్వంసం చేయడంవల్ల సైన్యపోషణకు, పునఃప్రతిష్ఠాపనకార్యకలాపాలకు అవసరమైన విదేశ ద్రవ్యాన్ని డచ్‌వారు నిలువచేసుకో లేకపోవడం చిక్కు ఏర్పడింది.

మూడవది: తమ ఇచ్ఛానుగుణంగా కీలుబొమ్మ ప్రభుత్వం స్థాపనకు విద్రోహులు అయిన ప్రముఖులు రాక కేవలం అప్రధానులైనవారేముందుకు రావడం.

ఈ మూడు కారణాలనుంచి డచ్ సైన్యం జోగ్జకార్తాపై విరుచుకుపడగలదనే వదంతులు వ్యాపించడానికి అవకాశం కలిగిందని డాక్టర్ గనీ అన్నాడు:

చైనీస్, ఫిలిప్పినోస్ ముఖ్యమైన వారితో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ సైనిక దళాన్ని డచ్‌వారితో జరగదగు యుద్ధంలో ప్రవేశపెట్టడాన్ని గురించి రిపబ్లిక్ మంత్రివర్గం నేడు చర్చించిందని ఇండొనేసియన్ న్యూస్ ఏజన్సీ 'అంటారా' ప్రకటించింది.

### లండన్ 'టైమ్స్' హెచ్చరిక

లండన్, ఆగస్టు 23—

"తమ వాదం న్యాయమైనదని-సమ్యమైనదని డచ్‌వారు ఏవిధంగా విశ్వసిస్తున్నారో ఆవిశ్వాసంతో భద్రతాసంఘం జావా యుద్ధాల పరిస్థితిపై జరిపే నిష్పాక్షిక విచారణను అంగీకరించవలె" నని లండన్ "టైమ్స్" పత్రిక నేడు ప్రకటించింది.

డచ్ బలాలకు స్వాగతమిచ్చిన చైనీస్ పట్ల, ఇండొనేసియనుల పట్ల పట్టి ప్రతీకార చర్యలు జరిగినందువల్ల బయటివారు జోక్యం కలిగించుకోవలెనని కూడా "టైమ్స్" వాదించింది.

### ఇండొనేసియాకు వైద్య రాయబారం

… ఆగస్టు 23—

… [illegible] … తున్న వైద్యవర్గంలో పనిచెయ్యడానికి 75 మంది వైద్యులు, 200 మంది ఇతరులు తమ సంసిద్ధతను వెలిబుచ్చారనీ, మొదటి జట్టు అక్కడి పరిస్థితినిగురించి తెలుపగానే రెండవజట్టుకు వాలంటీర్లు ఎన్నుకోబడుతారనీ తెలుస్తున్నది.

### మందులతో రెడ్‌క్రాస్ విమానాల పయనం

సింగపూర్, ఆగస్టు 23—

ఇండొనేసియన్ శిబిరాల సేవకు రెండు రెడ్‌క్రాస్ విమానాలు డాక్టరులతోను, మందులతోను వచ్చేవారం సింగపూర్‌నుంచి జోగ్జకార్తాకు బయలుదేరి వెళతాయని తెలుస్తున్నది.

### జావాలో సంఘర్షణలు

బటేవియా, ఆగస్టు 23—

మధ్యజావాలోని కొన్ని పట్టణాలను ఇండొనేసియనులు పునర్వశపరచుకొన్నారని నేటివార్త వెలువడిన ఇండొనేసియన్ సైనిక ప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

… పట్ల డచ్ గస్తీదళాలతో సంఘర్షణలు జరిగినవట.

టాగెన్‌రాగ్ వద్దగల రిపబ్లికన్ బలాలు ప్రతిఘటించినవని నేటి డచ్ సైనిక ప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

## ఇండో-బ్రిటిష్ సుహృద్భావసంఘం

### లండన్‌నుంచి ప్రయాణం

లండన్, ఆగస్టు 21—

ఇండో-బ్రిటిష్ సుహృద్భావ, వైజ్ఞానికసంఘం నేడు ఇండియాకు బయలుదేరింది.

ఈ సంఘం నాయకుడు స్వామి అవ్యక్తానంద యిలా అన్నాడు:

"ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలలో సంప్రతింపులు జరిపిన మీదట సంయుక్త ఇండో పాకిస్థాన్ సమావేశం జరుపడం మా సంఘం ప్రధానాశయం"

ఈ సంఘంవారు పెద్ద ఇండియన్ యూనివర్శిటీలను, మసీదులను చూచి, గాంధీ, జిన్నా, నెహ్రూ, సరోజినీనాయుడు, ఆజాద్ మున్నగు వారితో ఇంటర్‌వ్యూలు జరపగలరు.

## జపాన్ శాంతి సంభాషణలు

### అక్టోబరువరకు జరగవట

వాషింగ్టన్, ఆగస్టు 21—

ఈ సంవత్సరం న్యూయార్కులో మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశం జరిగేవరకు జపాను శాంతి సంభాషణల సందర్భంగా పదకొండు రాజ్యాల సమావేశం బహుశా జరగదని నేడు అమెరికన్ అధికారవర్గాలద్వారా తెలిసింది.

ఈ సమావేశం ఆగస్టు 19 వ తేదీన జరగాలని మొదట నిర్ణయించబడి, అతరువాత సెప్టెంబరులో జరపడానికి వాయిదావెయ్యబడింది.

ప్రస్తుతం తెలుస్తున్నదానినిబట్టి ఈసమావేశం అక్టోబరు, నవంబరునెలలలో జరగగలదు.

## పర్షియన్ అఖాతంవద్ద విమాన ప్రమాదం

బ్రాహెయిన్, ఆగస్టు 23—

సముద్రమార్గం మీదుగా హాంగ్‌కాంగ్‌నుంచి బ్రిటన్‌కు వెళ్లుతున్న ఒక బ్రిటిష్ విమానం నేటి ఉదయం బ్రాహెయిన్ వద్ద దిగబోతుండగా సముద్రంలో కూలి మునిగిపోయింది.

ఈ సందర్భంలో … ప్రయాణీకులు, ముగ్గురు సైమానికులు చనిపోయినట్లు నేటివార్త తెలియవచ్చింది.

… బయటపడినవారిలో పదకొండు మందికి ఏ విధమైన గాయాలు తగలలేదు. అయిదుగురు మాత్రం హాస్పిటల్ చేర్చబడ్డారు. వారిలో ఒకనికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

చైనావారు, బర్మావారు, భారతీయులు, బ్రిటిష్‌వారు మొత్తం 18 మంది ప్రయాణీకులు ఈ విమానంలో వున్నారు. ఇంతవరకు తెలిసిన వివరాలనుబట్టి, విమానంలో ముగ్గురు భారతప్రయాణీకులు క్షేమంగానే వున్నారని కరాచీనుండివచ్చిన వార్త తెలుపుతున్నది.

## జంజిబార్ సంస్థానాధిపతి మరణం

బొంబాయి, ఆగస్టు 23—

జంజిబార్ సంస్థానాధిపతి శ్రీ … [illegible]

# ఫ్రాన్సుకు బ్రిటన్ సూచన

## తాము జర్మనీకి గొనిపోతున్న 4,300 మంది యూదు శరణార్థులను తిరిగి ఆదరించుమని వినతి

### తమ కంఠాన ప్రాణాలుండగా హాంబర్గ్‌లో దిగబోమని యూదీయ నిరాశ్రితుల ప్రతిన

లండన్, ఆగస్టు 23—

ఫ్రెంచి మెడిటరేనియన్ కోస్తాలోని పోర్ట్ డి బౌక్ నుంచి రనిమెడో పార్క్, ఓషన్ విగర్, ఎంపైర్ రైవల్ అనే మూడు ఓడలలో జర్మనీకి … వేయబడుతున్న 4,300 మంది యూదు శరణార్థులను హాంబర్గ్‌లో కోస్తాపై దింపనిదివ్వాలని … ద్వారా ఫ్రాన్సుకు పంపివేస్తామనీ—అలా పంపినపుడు వారిని స్వీకరించి ఆశ్రయ మివ్వవలసిందని కోరుతూ బ్రిటన్ ఫ్రెంచి ప్రభుత్వానికి నేడు పారిస్‌లోని తనరాయబారి మిస్టర్ ఆల్ఫ్రెడ్ డఫ్ కూపర్ ద్వారా ఒకసందేశాన్ని అందజేసిందని రాయిటర్ రాజకీయ విలేకరి తెలుపుతున్నాడు.

ఓపెక్‌రేవులో ఓడలనుంచి శరణార్థులు దిగ నిరాకరించడానికి యూదు నాయకుల ప్రచారమే కారణమనీ, తమ దుష్ప్రచారం సహేతుకమో కాదో యోచించవలసినదిగా బ్రిటన్ యూదునాయకులను కోరుతున్నదనీ లండన్‌లో బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి అన్నాడు.

హాంబర్గ్‌లో కోస్తాపైకి దిగి తిరిగి ఫ్రాన్సుకు వెళ్లడం—లేదా జర్మనీలోని బ్రిటిష్ ఆక్రాంత మండలాన వుండడం వినా శరణార్థులకు గత్యంతరం లేదనికూడా ఇతడన్నాడు.

### బ్రిటన్ బలం ప్రయోగించనున్నదా?

హాంబర్గ్‌దగ్గర ఓడలలో శరణార్థులు వుండడం … అనవసరంవల్ల అవసరమైతే బ్రిటిష్ ఉద్యోగులు యూదు శరణార్థులను కోస్తాపై చేర్చడంలో బలం ప్రయోగించగలరని వ్యక్తమౌతున్నది.

ఈ శరణార్థులకు ఆశ్రయమివ్వడానికి ఫ్రాన్సు ఇదివరకే అంగీకరించినప్పటికీ, జర్మనీకి తీసుకెళ్ళిన కారణాన తమ వైఖరి మార్చుకోవలెనని కోరడమే బ్రిటన్‌పంపిన సందేశంలోని అంతర్యమట.

### "మా కంఠంలో ప్రాణంవుండగా ఒడ్డుపైకి పోము"

"ఎంపైర్‌రైవల్" ఓడలోగల 1,500 మంది యూదు శరణార్థుల ప్రతినిధి రాయిటర్ విలేకరితో నేటివార్త తాము పాలస్తీనాకేపోతామనీ, మరెక్కడా దిగబోమనీ అన్నాడు.

"హాంబర్గ్‌నుంచి తిరిగి ఫ్రాన్సుకు రైలుపైనగాని, ఓడపైనగాని మేము పోము. నిర్బంధంపైన విమ్మటనే మమ్ము అక్కడికు పంపడం సంభవిస్తుంది. ఫ్రాన్సునుంచి తిరిగి పాలస్తీనాకు చట్టబద్ధంగా వెళ్ళేంతవరకు … " అని కూడా ఇతడన్నాడు.

### బెవిన్, క్రీచ్‌జోన్స్‌లకు హెబియస్‌కార్పస్ దరఖాస్తు

ప్రెసిడెంట్ వార్‌ఫీల్డ్‌నుంచి రనిమెడోపార్క్, ఓషన్‌విగర్, ఎంపైర్ రైవల్ ఓడలకు యూదు శరణార్థులు మార్చబడడానికిపూర్వం వాటిపైగల ఆయుగురికి హెబియస్ కార్పస్‌ద్వారా ఒక వర్తమానంఅందజేయడానికి అనుమతి ఇవ్వబడిందని, ఆ ఆయుగురిని విచారణచెయ్యాలనికోరుతూ యూదు ఏజన్సీ ఒక దరఖాస్తును బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్‌కు, వలస శాఖామంత్రి ఆర్థర్ క్రీచ్ జోన్స్‌కు పంపింది. ఈ దరఖాస్తు బుధవారం నాడు వాయిదా వెయ్యబడుతుంది.

### జర్మనీకి 4,300 మంది యూదుల పయనం

పారిస్, ఆగస్టు 23—

ఫ్రాన్సులో దిగడానికి తిరస్కరించిన 4,300 మంది యూదు శరణార్థులతో బ్రిటిష్ ఓడలు నేడు జర్మనీకి బయలుదేరినవి.

ఓడలు బయలుదేరినా కి 20 నిముషాలకు ముందు తాము జర్మనీలోకూడా బలవంతాన దింపివేస్తే తప్ప … కోస్తాపై దిగబోమని శరణార్థులు రాయిటర్ విలేకరితో అన్నారు.

దీనినిబట్టి 10 రోజులకు పిమ్మట ఈ ఓడలు హాంబర్గ్ చేరుకున్నప్పుడుకూడా చిక్కు తప్పదని సూచన అవుతున్నది. ఓడలు బయలుదేరినపుడు శరణార్థులు బ్రిటన్‌కు ప్రతికూలమైన నినాదాలు చేశారు.

తమ్ము ఈ విపత్తునుండి కాపాడవలసి ప్రెసిడెంట్ ట్రూమన్‌ను … ఒక విజ్ఞాపనచేశారు.

జర్మనీలో వీరికి కూడా శరణార్థులకిచ్చే రేషన్లు ఇవ్వబడుతవనీ, జర్మన్ పోలీసులు వీరిపై కాపలికి నియుక్తులవుతారనీ, పారిస్‌లోని బ్రిటిష్ రాయబారి కార్యాలయ ప్రతినిధి అన్నాడు.

యూదు ఏజన్సీ రాజకీయ శాఖ … నేటివార్త … ప్రసంగిస్తూ యూదులు … యుద్ధంలో … బెవిన్ ఎప్పటికీ గెలువజాలడని అన్నాడు.

జర్మనీకి యూదు శరణార్థులను … చేయడంలో జోక్యం కలిగించుకోవలసి యూదు ఏజన్సీ … ఒక విజ్ఞప్తి చేసింది.

### బ్రిటిష్ సార్జెంటు హత్య

#### అనుమానించి అరెస్టు

జెరూసలెం, ఆగస్టు 23—

క్లిఫర్ మార్టిన్, మెక్ఫాన్ అనే ఇద్దరు బ్రిటిష్ సార్జెంట్లను … ప్రేలిపేసిన … నేడు అరెస్టు … అధికారపూర్వకంగా ప్రకటించబడింది.

… 21,000 మంది … [illegible]

# అమెరికన్ వాణిజ్య వేత్తల ఆతురత

### ఇండియా, పాకిస్థాన్ వాణిజ్య సంబంధాలు స్పష్టం కావాలని

వాషింగ్టన్, ఆగస్టు 24—

ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య వాణిజ్య సంబంధాలు ఏ విధంగా వుండగలవో స్పష్టంకానందున, వారితో వ్యాపారం చెయ్యడానికి అమెరికన్ వాణిజ్యవేత్తలు కొంతకాలంవరకు వేచివుండవలసి వస్తుందని రాయిటర్ విలేకరి హెలెన్ రాండెన్ వ్రాస్తున్నారు.

ఏమైనా, దీర్ఘకాలం దృష్ట్యా, పూర్వం బ్రిటన్ ఇండియాలమధ్య, ఇండియా అమెరికా జరుగుతూవచ్చిన వ్యాపారమంతా ఇకమీద ఇండియా అమెరికాలమధ్య జరగగలదని వారు ఎక్కువగా ఆశలు పెట్టుకున్నారు.

బంగారు, వాణిజ్యవిధానాలు, ఎగుమతి దిగుమతులు, వీటివిషయంలో ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య ఎటువంటి సంబంధం యేర్పడగలదో తెలుసుకోవాలని అమెరికన్ వాణిజ్యవేత్తల ఆతురత.

## ఇండియా, పాకిస్థాన్‌ల స్వాతంత్ర్యం

### వాస్తవంగా ఆర్థిక సమస్యలను పరిష్కరించుకోవడంలో కలదని అమెరికా అభిప్రాయం

న్యూయార్కు, ఆగస్టు 21—

అనధికారసంస్థ అయినప్పటికీ అమెరికాలో చాలా ప్రతిష్ఠగల "విదేశ విధాన సంఘం" వారు ఇండియా, పాకిస్థాన్‌లను గురించి ఈ క్రింది విధంగా ప్రకటిస్తున్నారు:

"అనేక దేశాలు నామమాత్రంగా పరిమిత స్వాతంత్ర్యాన్నిమాత్రం అనుభవిస్తున్నాయి. ఇండియా, పాకిస్థాన్‌లు ఆ విధంగా కాకుండా వాస్తవ స్వాతంత్ర్యాన్ని అనుభవించాలంటే అవి అంతరంగిక సమస్యలను విజయవంతంగా పరిష్కరించుకొనడంపై ఆధారపడివుంది."

కొత్త ఇండియన్ డొమినియన్ తీవ్రతర ఆర్థిక పరిస్థితులను ఎదుర్కోవలసివున్నదని కూడా ఈ సంఘంవారు తమ పత్రికలో ప్రకటించారు.

## పాకిస్థాన్‌లో కీలకపరిశ్రమలు

### అనతికాలంలోనే జాతీయం చేస్తారట

కరాచీ, ఆగస్టు 23—

కీలకపరిశ్రమలను జాతీయంచేయడానికి, పాకిస్థాన్ ప్రభుత్వ కార్యక్రమంలో అత్యంత ప్రాధాన్యత యివ్వబడుతుందని "డాన్" పత్రిక ప్రకటించింది. ఈ పత్రిక యింకా యిలా వ్రాసింది.

"నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్‌లను అమ్మివేసి యింకొక కావలసిన ధనం సమకూర్చబడుతుందని ఒక ప్రభుత్వప్రతినిధి చెప్పాడు. ఈ సర్టిఫికెట్లు కలిగివున్నవారికి వారిపెట్టుబడులపైన వడ్డీ యివ్వబడుతుందని హామీ వుండదు. కాని, తాము పెట్టుబడిపెట్టిన పరిశ్రమలలో కలుగగల లాభాలలో వాటాకూడా వారు సంపాదించవచ్చు. ఈ సర్టిఫికెట్లపై వడ్డీ యివ్వబడదని పూర్తిగా ఎరుకపరచడం జరుగుతుంది.

"కీలక పరిశ్రమలను జాతీయం చేయడమేకాక, ప్రస్తుతం హిందూస్థాన్‌లో వేరే యితర ముఖ్య పరిశ్రమలన్నిటినీ పాకిస్థాన్‌లో ప్రారంభించడానికి, దీనిని ఆర్థికంగా అభివృద్ధిపరచడానికి కూడా పాకిస్థాన్ ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

"పాకిస్థాన్ ప్రాంతాలలోని … [illegible]

"… [illegible]"

## ఇండియాకు అసామీ ప్రయాణం

లండన్, ఆగస్టు 23—

[illegible]

# డిస్పోజల్స్

## రీజనల్ కమిషనర్ (డిస్పోజల్స్)

## సదర్న్ సర్కిల్

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్, ఎస్ప్లనేడ్, మద్రాసు

1947 సెప్టెంబర్ మొదటి పదహారు రోజులలో ఈ క్రింది ఆక్షనులు జరుగుతాయి. మరొక రీతిగా ప్రకటించని పక్షంలో, ఆక్షనులు అన్నీ పగలు 10 గంటలనుంచి ప్రారంభిస్తాయి.

| వరుస సంఖ్య | తేదీ | స్థలం | స్టోర్ పేరు | ఆక్షనర్ పేరు |
|---|---|---|---|---|
| 1. | 1-9-47 | డిస్పోజల్స్ షోరూమ్, యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్, ఎస్ప్లనేడ్, మద్రాసు. | సర్‌ప్లస్— మెడికల్ సెంటర్, సిస్లెన్ సెంటర్ వగైరా. | మెసర్స్ ముత్తు అండ్ కో మద్రాసు. |
| 2. | 3-9-47 4-9-47 | మెసర్స్ విలియమ్ జాక్స్ అండ్ కో., నం. 37 సెకండ్ లైన్ బీచ్, మద్రాసు. | సర్‌ప్లస్— ఇండియన్ అండ్ ఇంపోర్టెడ్ ఇంజనియామ్ అండ్ డెక్ స్టోర్స్ మిస్సింగ్ మెషీనులు, వైర్ ట్రక్స్, ట్రాన్స్ హాంకెన్స్, కాపర్‌టాక్స్, సెక్స్ ఇనర్స్, ఐరన్ ప్లాన్, డ్రిల్స్, కేబిల్స్, స్టాండియార్స్, గేజ్ గ్లాసెస్, చిసెల్స్, హాక్‌సా బ్లేడ్స్, ఆస్ బెస్టాస్ జాయింటింగ్ షీట్స్, స్పానర్స్ వగైరా. | మెసర్స్ గాడ్ అండ్ కో., మద్రాసు. |
| 3. | 6-9-47 | మెసర్స్ సింప్సన్ అండ్ కో., లిమిటెడ్, మౌంట్ రోడ్, మద్రాసు. | సర్‌ప్లస్— ఐరన్ హింజెస్, హాస్ప్స్ అండ్ స్టేపిల్స్, సి. ఎస్. కె. స్క్రూలు. | మెసర్స్ … లిమి. మద్రాసు. |
| 4. | 9-9-47 | ఆర్డినెన్స్ డిపో, ఆవడి. | మిసలేనియస్ సర్‌ప్లస్ స్టోర్స్— నెట్స్, బుష్ అవరైట్ డాంబా, నెట్స్ కామఫ్లేజ్ ఫైర్, గ్రెన్, గ్లోవ్స్ 1891 ఓవర్ మిట్టర్స్, మ్యాట్ షర్ట్స్, … స్పోర్ట్స్, షర్ట్స్ వైట్, ఓవర్ బూట్స్, అంకిలెట్స్, ట్రౌజర్స్ వులెన్ లాంగ్, … స్టాండింగ్, డ్రిల్ వైట్ ట్రౌజర్స్ వగయిరా వంటివి. | మెసర్స్ … అండ్ … మద్రాసు. |
| 5. | 10-9-47 | పాటులోరోడ్ గారేజ్, మౌంట్‌రోడ్, మద్రాసు. | సర్‌ప్లస్— హేలింగ్ బెల్టింగ్ అండ్ హోస్ కాన్వాస్, హ్యాండ్ పైప్ పిక్ గ్రాయిడల్ ఆరెంజ్ మెట్స్ ఎలెక్ట్రిక్ హోల్డర్స్ వగైరా. | మెసర్స్ … సన్స్ లిమి. మద్రాసు. |
| 6. | 11-9-47 | 206, ఐ. బి. ఓ. డి. ఆవడి. | సర్‌ప్లస్ ఆటోమొబైల్ పార్ట్స్, లూజ్ బోల్ట్స్ అండ్ నట్స్. | మెసర్స్ … అండ్ కో., మద్రాసు. |
| 7. | 12-9-47 13-9-47 | వెహికల్ డిపో, అల్మండి, ఆవడి. | సర్‌ప్లస్ వెహికిల్స్ | మెసర్స్. గాడ్ అండ్ కో., మద్రాసు. |
| 8. | 12-9-47 | మిలిటరీ ఫారమ్, వెల్లింగ్టన్. | సర్‌ప్లస్ సిర్క్ డోర్ ఫాక్చరైజర్, గ్రీన్ ఎలెక్ట్రికల్ ఇంకుబేటర్స్, కోయర్‌బాగ్స్, కోయర్ రోప్స్, ఇతర మిలిటరీ ఫారమ్ సామగ్రి. | మెసర్స్. ఫ్రాంక్ అబ్రహాం, బెంగుళూరు. |
| 9. | 13-9-47 | సప్లయి సబ్-డిపో, వెల్లింగ్టన్. | సర్‌ప్లస్ 40/45 ఐ. జి. బారెల్స్, 4/8 ఐ. జి. డ్రమ్స్, 4 ఐ. జి. డ్రమ్స్, గోనెసంచులు. | మెసర్స్ ఫ్రాంక్ అబ్రహాం, బెంగుళూరు. |
| 10. | 12-9-47 13-9-47 | ఎం. ఇ. నాల్బ్స్ డిపో, బెంగుళూరు. | మామూలు సాల్వేజ్ ఐటమ్స్ అక్కర్లేనటువంటి వెహికల్స్ | మెసర్స్ ఫ్రాంక్ అబ్రహాం, బెంగుళూరు. |
| 11. | 15-9-47 | 502, టి. ఎస్. స్టోర్స్ డిపో, ఆవడి. | సర్‌ప్లస్ ప్యాకింగ్‌కేసెస్. | మెసర్స్ ముత్తు అండ్ కో., మద్రాసు. |
| 12. | 15-9-47 16-9-47 | 812 ఎం. యు. కొచ్చిన్. | సర్‌ప్లస్:— గ్రీస్ లిటో ఉంపరేచర్, పేస్ట్ గాస్కెట్, రెడ్ సీల్స్, వాల్వ్స్. స్లా. ఎలెక్ట్రిక్ 230/250 వోల్ట్స్, ఐ. జి. స్మాల్ టూల్స్, డ్రిల్స్, వైర్స్ డ్యాగ్గర్ వగైరా వంటివి ఎలెక్ట్రీషియన్ అండ్ డబ్ల్యు/టి మెకానిక్స్ టూల్స్, లిఫ్టింగ్ అండ్ హాలేజ్ టాకిల్, జనరల్ టూల్స్ వగైరా. | మెసర్స్ ఫ్రాంక్ అబ్రహాం, బెంగుళూరు. |

గమనిక:— 1. ఆక్షన్ జరిగే తేదీకి రెండు రోజులు ముందుగా సరకువున్న ప్రదేశానికి వెళ్లి సరకును పరిశీలించవచ్చును.

2. ఇతర వివరాలకు పైన సూచించిన ఆక్షనీర్లకు వ్రాయండి.

# "గ్రాఫ్ స్పీ" ఆత్మవిధ్వంసన

## జర్మన్ రహస్యపత్రాలు తెలుపుతున్న గాథ

లండన్, ఆగస్టు 23—

జర్మన్ యుద్ధనౌక "గ్రాఫ్‌స్పీ" 1939 డిసెంబరులో ఆత్మ విధ్వంసన చేసుకోడానికిపూర్వం, నాటి అధికారులమధ్య దీర్ఘంగా చర్చ జరిగినట్లు పట్టుబడిన జర్మన్ నౌకాకార్యాలయ పత్రాలద్వారా తెలుస్తున్నది.

మూడు బ్రిటిష్ క్రూయిజర్ నౌకలు 1939 డిసెంబరు 13వ తేదీన చేసిన కాల్పుల మూలంగా గ్రాఫ్‌స్పీ దెబ్బతిని, తటస్థరాజ్యం పోర్టుమాంట్ వీడియోలో దాక్కుంది.

జర్మన్ నౌక తమ హార్బరులో 84 గంటలు మాత్రం వుండడానికి యురుగ్వే ప్రభుత్వం అనుమతి యిచ్చిందని జర్మన్ నౌకాధికార్యాలు. అడ్మిరల్ రేడర్ డిసెంబర్ 16వ తేదీన హిట్లరుకు తెలియజేశారు. రేడర్ ఇంకా యీ విధంగా తెల్పారు:

మాంట్‌వీడియోలో గ్రాఫ్‌స్పీ మరికొన్నిదినాలు వుండడానికి అనుమతించవలసిందని యురుగ్వే ప్రభుత్వాన్ని కోరాము. కాని, అది ఫలించకపోవచ్చు ఏమంటే, దానిపై బ్రిటన్, ఫ్రాన్సులు ఎక్కువ ఒత్తిడి తెస్తున్నాయి. యురుగ్వే వారి కోరిక ప్రకారం చేయవచ్చు.

"యురుగ్వే తటస్థ దేశంనుంచి అది ఏమీ చెయ్యగలదో నమ్మలేము అది తన తటస్థ్యాన్ని కాపాడుకోలేదు కూడా. అందుచేత మాంట్‌వీడియోలో గ్రాఫ్‌స్పీ వుండలేము.

యురుగ్వేకంటె బలవత్తర రాజ్యమైన అర్జెంటీనా సముద్రంలోకి గ్రాఫ్‌స్పీ వారిపో గలదేమో చూడదలుచుకున్నాము."

హిట్లరుకు ఈ వర్తమానం పంపబడినరోజునే గ్రాఫ్‌స్పీనాయకుడు అడ్మిరల్ రేడర్‌కు ఈ క్రింది టెలిగ్రాము పంపాడు.

"మాంట్‌వీడియోనుంచి జర్మనీకి పారిపోయి దుస్సాధ్యం. వీలైతే మాగ్గర ఇంకా మందుగుండుతో బ్యూనోస్ ఎర్స్‌కు లేదా) పారిపోవడానికి ప్రయత్నిస్తాము."

వీలుపడితే బ్యూనోస్ ఎర్స్‌కు పారిపోవడం లేదా. అదీకూడా సాధ్యపడకపోతే నౌకను ముంచివేయవలసిందని హిట్లర్ అనుమతితో అడ్మిరల్ రేడర్ గ్రాఫ్‌స్పీ నాయకుడికి ఉత్తరువు ఇచ్చాడు.

యురుగ్వే ప్రభుత్వంయిచ్చిన గడువు అయిపోయేసరికి, గ్రాఫ్‌స్పీని పొడిగించడానికి అది నిరాకరించినప్పుడు మాంట్‌వీడియోలోని జర్మన్ ప్రతినిధులు 16 వ తేదీన తిర్పారు.

"నిజానికి గ్రాఫ్‌స్పీని ముంచడానికి అనేక కోరుతున్నాయి. బ్రిటిష్ క్రూయిజర్లు దాని కోసము వేచివుండి ఎదురుచూస్తున్నాయి. అందుచేత గ్రాఫ్‌స్పీ ఆత్మవిధ్వంసం చేసుకున్నదని పత్రాలలో కనిపిస్తున్నది. కాలక్రమంలో వర్తమానం తెచ్చాయి.

తరిగిన మూసలో జాలంపడివారి ఆ నౌక ఆత్మహత్య చేసుకున్నారు.

# సిల్హెట్ జిల్లానుంచి షిల్లాంగ కు ఎగుమతులు

జరగరాదని నిషేధాజ్ఞ

షిల్లాంగు, ఆగస్టు 21—

షిల్లాంగు జిల్లాకు నేటి పుదయంనుండి "పాకిస్థాన్ బెంగాల్"లో కలిసిన సిల్హెట్ జిల్లానుంచి చేపలు, కోళ్ళు, కోడిగుడ్లు, ఇళ్ళ పరికరాలు మున్నగునవేవీ ఎగుమతి కారాదని సిల్హెట్ జిల్లా కమిషనర్ విశేషాజ్ఞ జారీ చేసినట్లు వేరు యిక్కడకు వర్తమానం చేరింది.

నేను పి. ఎస్. గుహాలక్ష్మీశ అధ్యక్షతక్రింద షిల్లాంగు జిల్లా కాంగ్రెస్‌సంఘ సమావేశం జరిగింది. ఈ నిషేధాజ్ఞనుగురించి చర్చించి. ఇందుమూలంగా షిల్లాంగు ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకోవలసిందని అస్సాం ప్రభుత్వాన్ని కోరారు.

# సిల్హెట్ గ్రామాలలో మతకలహ ప్రజ్వలన

## అగ్నిజ్వాలలకు 150 అవుల ఆహుతి

సిల్హెట్, ఆగస్టు 21—

సిల్హెట్‌జిల్లాలోని ఒక ప్రాంతంలో శీనగర్ల్లో జాలు, హోరాహోర గృహదహనచర్యలు జరిగినందువల్ల రెండు గ్రామాలు సామానులతో సహా దగ్ధమైపోయినవని ఇక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది. ఈ గ్రామాలలోని యిండ్లన్నీ బూడిదపాలై పోయినవి. అంతేకాక విపరీతంగా ధనధాన్య పశునష్టంకూడా జరిగింది. 150 ఆవులు అగ్నికి ఆహుతియైనవట.

మరొకగ్రామంలో లూటీలు జరిగినట్లుకూడా కార్తలు చేరాయి.

కల్లోలాలు జరిగిన గ్రామంలో ప్రశాంత పరిస్థితి చేకూర్చడానికి కాంగ్రెస్ లీగ్‌నాయకులు శాయశక్తులా కృషిచేస్తున్నారు. హబిగంజ్‌లో శాంతి శకటదళం, ఆత్మరక్షదళం యేర్పాటుచేయబడినవి.

బొంబాయి, ఆగస్టు 20—

నేడు మధ్యాహ్నం బొంబాయి ప్రభుత్వం ప్రచురణశాఖ సైక్లోస్టైలు క్రింది విధంగా ప్రకటిస్తున్నారు:

"నిన్నరాత్రి డోంగ్రీ ప్రదేశంలో ఒక ప్రేలుడు సంభవించిన ఫలితంగా 32 మంది గాయపడ్డారు. వీరిలో ఎనమండుగురు ఆస్పత్రిలో చేర్చబడ్డారు మిగిలినవారికి తగిలిన గాయాలు స్వల్పమైనవి.

# "రామ్, రహీం ఒక్కడే"

## "వందేమాతరం", "అల్లాహో అక్బర్" హిందూ, మహమ్మదీయులు సమానంగా ఆదరించదగు నినాదాలని గాంధీజీ ఉద్బోధ

కలకత్తా, ఆగస్టు 23—

గాంధిమహాత్ముడు నేటి సాయంకాలం ప్రార్థన సమావేశంలో "వందేమాతరం" గీతాన్ని గురించి ఇలా అన్నారు:

"ఇటీవల హిందూ-ముస్లిముల మధ్య సామరస్య సంబంధం అనుదినప్రవర్ధమాన మౌతుండగా, వందేమాతరం గీతంలోని కొన్ని పదాల పఠనానికి ముస్లింలీగ్ హైకమాండ్ అభ్యంతరం చెబుతున్నదంటే నాకు చాలా ఆశ్చర్యంగావుంది. "వందేమాతరం" అనేది జాతీయగీతం. అదే బెంగాల్‌లో జాతీయనినాదమైనది. మిగతా భారతదేశమంతా నిద్రాణపస్థలో వుండగా, ఈ గీతం మూలంగానే బెంగాల్ యావత్తు జాగ్రుతమై వుండగలిగింది. బెంగాల్‌లోని హిందూ-ముస్లిములు ఉభయులూ దీనిని తమ జాతీయగీతంగా పరిగణిస్తున్న సంగతి నాకు తెలుసు. ఉత్సవ సమయాలలో ఎల్లరూచేరి ఆ గీతాన్ని పాడాలని విజ్ఞప్తిచేస్తున్నాను.

### "అల్లాహో అక్బర్" నినాదం

"అల్లాహో అక్బర్" అనే మత వినాదం చాలా శక్తివంతమైనది. అది హృదయాన్ని ఉద్రూతలూగిస్తుంది. దేవుడొక్కడే సర్వశక్తిమంతుడనే దాని అర్థం. హిందూ ముస్లిములమధ్య శాశ్వత సుహృద్భావసంబంధం నెలకొంటే, హిందువులు ముస్లిం మిత్రులతోచేరి నిస్సంకోచంగా "అల్లాహో అక్బర్" అనే నినాదాన్ని ఉచ్చరించవచ్చు.

### జాతీయ ముస్లిముల ఫిర్యాదు

"నేను ముస్లింలీగ్‌కే అధిక ప్రాముఖ్యం ఇస్తున్నాననీ, జాతీయ ముస్లిములను నిర్లక్ష్యం చేస్తున్నాననీ జాతీయ ముస్లిములు ఫిర్యాదు చేస్తున్నారు. జాతీయ ముస్లిములను నిర్లక్ష్యం చేయడమనే సమస్యే అసలు ఉత్పన్నంకాదు ఒక ముస్లిం జాతీయాభిమానం కలిగివుండడం చాలా మంచిదే. దానిని ఒకరు ఆమోదించవలసిన అవసరంలేదు. మీరు జాతీయులను విడనాడకూడదనే నా సలహా. కావలిస్తే, మీరు ముస్లింలీగ్‌లో చేరి, అది అభివృద్ధి సరిదారిలో నడుస్తున్నదో, దానిని మీరు లోనుండే ఎరుగవచ్చు."

గాంధీజీ నేటి సాయంకాలం బలియాఘాట్ ప్రాంతంలో ప్రార్థన సమావేశం జరిపినారు. ఇది బెలియాఘాటాలోని మహాత్ముని బసకు దాదాపు ఒయిదు మైళ్ళదూరాన వున్నది. నేటిప్రార్థన సమావేశంలో అనేకవేలమంది హిందూ ముస్లిములు (శ్రీ షుమారు) హాజరైనారు. గాంధీజీతోకూడా మిస్టర్ హెచ్. ఎస్. సుహ్రావర్దీ, (బెంగాల్ మాజీ ప్రధాని), ప్రొఫెసర్ నిర్మల్ కుమార్ బోస్, మిస్ మనుగాంధీ ప్రభృతులు ప్రార్థన సమావేశానికి హాజరైనారు.

కాబ్‌బహార్ మహారాజాగారి రాజభవనం "ఫుట్‌బాల్"లోని మైదానంలో ప్రార్థన సమావేశం ఏర్పాటు చేయబడింది. గాంధీజీ అక్కడకు వచ్చేసరికి, కొంతమంది ముస్లిములు ఆయనకు పుష్పహారాలు సమర్పించారు. ప్రార్థన ప్రారంభించేసరికి జనసమూహం ఇసుక రాలకుండా వుంది. కాంగ్రెస్, ముస్లిం వాలంటీర్లు జనసమూహాన్ని ప్రార్థన స్థలంలో నిశ్శబ్దంగా కూర్చోబెట్టారు.

### గాంధీజీ ప్రసంగం: ఆధికారయుతమైన పాఠం

ప్రార్థన సమావేశంలో గాంధీజీ ప్రసంగాన్ని గురించిన అధికారయుతమైన పాఠం ఇది:

గాంధీజీ ప్రసంగం "అల్లాహో అక్బర్" అనే నినాదాన్ని గురించి ఇలా అన్నారు:

"కొందరు హిందువులు ఈ నినాదానికి అభ్యంతరం చెబుతున్నారు. ప్రపంచంలో ఇంతకన్న శక్తివంతమైన నినాదం మరేదీ వుండదనే నా అభిప్రాయం. అది హృదయాన్ని ఉర్రూతలూగించే మత నినాదం. దేవుడొక్కడే సర్వశక్తిమంతుడనే దాని అర్థం. ఈ నినాదంలోని భావాన్ని ఆక్షేపించదగినది అది ఎటాక్‌భాషలో వున్నంత మాత్రాన దానిని ఏవగించడమా? ఇండియాలో ఈ నినాద ప్రయోగం అపోహలకు దారితీసిందని ఒప్పుకుంటాను ఒకొక్కప్పుడు ముస్లిములు క్రోధోద్రిక్తులై మసీదులలోనుంచి వెలికివచ్చి ఈ నినాదాన్ని ఉచ్చరిస్తూ హిందువులపై బడినప్పుడు ఆ నినాదం హిందువులను భయాందోళనలకు గురిచేసింది. కాని, అసలు నినాదంలో అక్కడి భయోత్పాతం దాగివుండలేదని ఒప్పుకుంటాను. నాకు తెలిసినంతవరకు ప్రపంచంలో ఎక్కడా ఈ విధంగా ఈ నినాదం ఉపయోగించబడివుండలేదు. కాబట్టి, భారతదేశంలో హిందూ ముస్లిముల మధ్య సుహృద్భావ సంబంధాలు శాశ్వతంగా ఏర్పడివుండాలంటే, హిందువులు ముస్లిం మిత్రులతో చేరి, నిస్సంకోచంగా ఈ నినాదాన్ని ఉచ్చరించవచ్చును భగవంతునికి అనేకపేర్లు వాడుకలోవున్నాయి. అవన్నీ ఆతని గుణ విశేషాలను వర్ణిస్తాయి రామ్ రహీమ్. కృష్ణుడు అనేవన్నీ ఒకే సర్వేశ్వరుని పేర్లే. "సత్ శ్రీ అకాల్" అనేదికూడా మిక్కిలి శక్తివంతమైన నినాదమే. హిందువులకూ, ముస్లింలకూ ఈ నినాదాన్ని ఉచ్చరించడానికి సంకోచమెందుకు? భగవంతుడొక్కడే నిత్యుడు తక్కినదేదీ నిత్యం కాదనే దాని అర్థం. రామనామ సంకీర్తనలోని మహిమ కూడా అదే."

### వందేమాతరం

తరవాత గాంధీజీ "వందేమాతరం" గీతాన్ని గురించి ఇలా అన్నారు: "ఇది మత సంబంధమైన నినాదంకాదు. అదికేవలం రాజకీయనినాదమే. ఈ విషయమై ఇదివరకు సురేంద్రనాథ్‌కు తెలియజేశామైనది. ఈ గీతం ప్రారంభించినా లేవి అభ్యంతరకరమైనవి కావని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలోని హిందూ సభ్యులు, ముస్లిం సభ్యులు కూడా నిర్ణయించారు. ఉత్సవ సమయాలలో హిందూ ముస్లిములు ఈ గీతాన్ని కలిసి పాడాలని కోరుతున్నాను. ముస్లిములను అవమానించడానికి గాని, నిందించడానికిగాని ఈ నినాదాన్ని ప్రయోగించకూడదు. ఈ నినాదమే బెంగాల్‌రాష్ట్ర ప్రజలలో రాజకీయ ప్రబోధానికి కారణమైనదన్న సంగతిని మరువరాదు.

అనేకమంది బెంగాలీలు రాజకీయ స్వాతంత్ర్య సమరంలో ఈ నినాదాన్ని ఉచ్చరిస్తూ అసువులు బాసివున్నారు. "వందేమాతరం" గీతం ద్వారా భారతమాతకు మనం జోహార్లు అర్పిస్తున్నాము. ఈ విషయాన్నిగురించి ముస్లింలీగ్ మిత్రులు లీగ్ హైకమాండ్‌తో సలహాచేయడం మంచిది.

"ఇటీవల హిందూ-ముస్లిముల మధ్య సామరస్య సంబంధం అనుదిన ప్రవర్ధమాన మౌతుండగా, వందేమాతరం గీతంలోని కొన్నిపదాల పఠనానికి లీగ్ హైకమాండ్ అభ్యంతర పెడుతున్నదంటే నాకు చాలా ఆశ్చర్యంగావుంది. వందేమాతరం అనేది జాతీయగీతం మిగతా భారతదేశమంతా నిద్రావస్థలో వుండగా ఈ జాతీయగీతంమూలంగానే బెంగాల్ యావత్తు జాగ్రుతమై వుండగలిగింది. దీనిని తమ జాతీయగీతంగా బెంగాల్‌లోని పలువురు హిందువులు, ముస్లిములు పరిగణిస్తున్న సంగతి నాకు తెలుసు.

"నిన్నసాయంకాలం నేను సూచించినట్లు ఉభయపక్షాలు ఏపనిచేసినా, స్వేచ్ఛగా హృదయపూర్వకంగానే చేయాలి. వాస్తవమైన సుహృద్భావం కనపరిచేటప్పుడు ఎవ్వరిపైనా దేనినీ నిర్బంధించడం సమంజసం కాదు."

### సహీద్ సాహెబ్‌ను గురించి ఫిర్యాదులు

తరవాత గాంధీజీ సహీద్ సాహెబ్‌తో తన చెలిమిని గురించి ఇలా అన్నారు: "సహీద్ సాహెబ్‌ను విశ్వసించకూడదని ఆయన మంత్రివర్గం పనిచేస్తున్న రోజులలో హిందువులు పడిన ఇక్కట్లవాటైనారని నాకు పలువురు లేఖల ద్వారా సూచించివున్నారు. కొందరు స్వయంగా నాకు ఈ విషయమై ఫిర్యాదుచేశారు. ఈ ఫిర్యాదు ఇప్పుడేమీ క్రొత్తదికాదు. వీము అనుకోనంత శీఘ్రంగా సత్ఫలితాలను కనపరుస్తున్న ఈ శాంతిస్థాపన కార్యక్రమంలోకి మేము ఉభయులమూ ప్రవేశించ దలచినప్పుడే ఆ సంగతి నాకు తెలుసు. ఈ విషయంలో నన్ను హెచ్చరిస్తున్నవారే దానినిగురించి ఆలోచించాలి. ఈ విషయమై నామిత్రునితో చర్చించడానికి కూడా నాకు వ్యవధి లేకున్నది. నేను అందరినీ నమ్మే స్వభావం కలవాడను. ప్రపంచంలో ఒకరిని విశ్వసించినందువల్ల నాకు కలిగే నష్టమేమీలేదు నా మాటలు విశ్వసించవద్దని ఎవరైనా చెప్పడం తప్పు. సత్యవాక్యరూపంగా నా మాటలను అందరూ విశ్వసిస్తారనే నేనిలా భావిస్తాను. అదేరీతిగా నేను యితరుల మాటలనుకూడా విశ్వసిస్తాను. మానవులు కలిసిమెలిసి మెలగేటప్పుడు ఇదే గౌరవప్రదమైన సముచితవైఖరి అని నా అభిప్రాయం. ఒకరిని విశ్వసించడంవలన ఎవ్వరూ నష్టపోరు మోసగించినవాడే నష్టపడతాడని నా ఉద్దేశం. ఎందుకంటే వంచకుడు తాను చేసిన నేరానికి భగవంతునికి జవాబు చెప్పుకోవలసి వుంటుంది. మేము కలిసివున్న ఈ కొద్దికాలంలో మా మిత్రత్వం విషయమై విచారపడవలసిన అవసరం నాకు కలుగలేదు. ఆయన సహవాసం చేసినందువల్ల నేనేమీ చెడిపోలేదనే ప్రకటిస్తున్నాను."

### పంజాబ్ పరిస్థితి

తరవాత గాంధీజీ తనవద్దకు వచ్చిన పంజాబీ మిత్రుల రాయబారాన్ని గురించి ఇలా అన్నారు: "పంజాబ్‌లో పరిస్థితి చాలా దారుణంగా వున్నట్లు వారు వర్ణిస్తూ, నన్ను వెంటనే పంజాబ్ వెళ్లవలసిందని కోరారు. పంజాబ్‌లో జరిగిన గృహదహనాలు, హత్యాకాండ, బెంగాల్‌లోని పీడాపనులను మరిపిస్తున్నవని వారన్నారు. లాహోర్‌నుంచి హిందువులు, సిక్కులు, అమృతసర్‌నుంచి ముస్లిములు పూర్తిగా ఖాళీచేసినట్లు వారు నాకు తెలిపినారు.

"నాయీకేవసరంలో కొంత అతిశయోక్తి కలదని తలుచుకుంటాను. పంజాబ్‌లోని నిజస్థితి ఇప్పటికి కలకత్తాలోని పంజాబీలకు తెలిసివుండాలి. పంజాబ్‌లో నిజ ఎలావున్నప్పటికీ, కలకత్తాలోని హిందువులు, సిక్కులు, ముస్లిములు వాస్తవంగా అన్యోన్యసుహృద్భావంకలిగివున్నప్పుడు, వారు పంజాబ్‌లోని తమ మిత్రులకు ఈ ఘోరహత్యాకాండను నిలిపివేయవలసిందని విజ్ఞప్తిచేస్తూ లేఖలు వ్రాయాలి. ఉభయ అధినివేశాల ప్రధానమంత్రులు, ఉభయ పంజాబ్ ప్రధానమంత్రులు చేసిన ప్రకటనలు సత్ఫలితాలు. పంజాబ్‌లో పాకిస్తాన్ భాగంలో ముస్లిములతోపాటు హిందువులు వుండడానికేగాని, రెండవ భాగంలో హిందువులు, సిక్కులతోపాటు ముస్లిములు వుండడానికేగాని వీలు లేదంటే, ఇలాగైతే ఆత్మహత్యాసదృశం. తూర్పు పంజాబ్‌లో సురక్షితంగా, పశ్చిమ పంజాబ్‌లో ముస్లిములు సురక్షితంగా వుండలేరని వారు అనుకోవడం పొరపాటు."

### బొంబాయిలో కర్ఫ్యూ ధరావత్తు వాపసు

బొంబాయి, ఆగస్టు 21—

11 ... 12 వార్తాపత్రికలు కోర్టు ... బొంబాయి ప్రభుత్వం [illegible]

[illegible] ... బొంబాయి ప్రభుత్వం ఈ ఉత్తర్వు తీసికొన్నది.

మతకలహాలను గురించి ప్రచురించవద్దని లోగడ నాలుగు పత్రికలకు జారీచేసిన నిర్బంధపు ఉత్తర్వులుకూడా ఈ సందర్భంలో రద్దుపరచబడినవి.

కరాచీ, ఆగస్టు 23—

సింధు గవర్నర్ ప్రారంభించిన చిట్టగాంగ్ బాధితుల సహాయనిధికి ఆగాఖాన్ రు 25,000 లు విరాళం పంపారు.

# ప్రభుత్వోద్యోగాలలో ఆంగ్లో - ఇండియన్లకు ప్రత్యేక స్థానాలు

## రాజ్యాంగ పరిషత్తు సలహాసంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 23—

ప్రభుత్వోద్యోగాలలో ఆంగ్లో-ఇండియన్లకు ప్రత్యేక స్థానాలను మరి కొంతకాలం వుంచే విషయమై మైనారిటీల ఉపసంఘం చేసిన సిఫారసులను ఇండియా రాజ్యాంగ పరిషత్తు సలహాసంఘం నేడు ఆమోదించిందని తెలుస్తున్నది.

పోస్టు, టెలిగ్రాఫ్, రైల్వే శాఖలకు చెందిన పుద్యోగాలలో ఆంగ్లో-ఇండియన్లను చేర్చుకొనే విధానాన్ని ఆకస్మాత్తుగా మార్చేటట్లయితే ఆర్థికంగా వారు కూలిపోగలరనీ, వారి విషయంలో కొన్ని వింత పరిస్థితులు కలవనీ మైనారిటీల ఉపసంఘం గమనించి, వచ్చే పది సంవత్సరాల వరకు వారికి ఏదో విధంగా రక్షణవుండాలని తీర్మానించింది. ఈ పది సంవత్సరాలు పూర్తియయిన తర్వాత వీటికూడా యితర సంఘాలతో పాటుగానే పరిగణింపబడతారు.

ఈ సందర్భంలో కించివిదాసం ఆమోదించబడింది. నూతనరాజ్యాంగం ఆమోదించబడిన మొదటి రెండు సంవత్సరాలవరకు, రైల్వే, పోస్టు టెలిగ్రాఫ్ శాఖలకుచెందిన ఉద్యోగాలలో ఆంగ్లో-ఇండియన్లకు యిప్పటిమాదిరిగానే ప్రత్యేక స్థానాలు వుంటవి. తర్వాత, ఈ ప్రత్యేకస్థానాలను నూటికి పదివంతులచొప్పున తగ్గించడం జరుగుతుంది. మరిరెండు సంవత్సరాలు గడచినతర్వాత, తిరిగి పదివంతులచొప్పున తగ్గిస్తారు. ఈ విధంగా మరి ఎనిమిది సంవత్సరాలు గడిచేసరికి, ప్రత్యేక స్థానాలు పూర్తిగా అంతరించిపోతవి.

అయితే, ఈ పదిసంవత్సరాలకాలంలోను ఈ సర్వీసులలోను, యితర సర్వీసులలోను వీరికి ప్రత్యేకించబడిన స్థానాలలో మాత్రమేకాక, యితర పుద్యోగాలకు కూడా తక్కిన సంఘాలతో సమానంగా పోటీచేయడానికి ఏ విధమైన నిరోధం వుండబోదు.

# అత్యధికోత్పత్తి ఆవశ్యకత

## అచ్యుత పట్వర్ధన్ వివరణ

పూనా, ఆగస్టు 21—

ఇండియా సోషలిస్టుపార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ అచ్యుతపట్వర్ధన్ నేడిక్కడ జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ సాధ్యమైనంత విరివిగా ప్రతి వస్తువును ఉత్పత్తి చేయాలని, ఇందు మూలంగా వ్యక్తిగత ఆదాయాన్ని అభివృద్ధి చేయడమేగాక, దేశసౌభాగ్యాన్నే ఇనుమడింపజేయడానికి అవకాశం చేకూరగలదని, ఈ లక్ష్యంతోనే సాధ్యమైనంత ఎక్కువగా ఉత్పత్తి చేయాలని అన్నారు. అయితే, ప్రస్తుతం ఆస్తిపాస్తులపై గల హక్కులు పూర్తిగా సవరించబడవలసినదే అత్యధికోత్పత్తి అవసరమని కూడా శ్రీ పట్వర్ధన్ అన్నారు.

నవభారతానికి శక్తివంతమైన కేంద్రప్రభుత్వం నిర్మించబడడం విరివిగా అవసరమని వివరిస్తూ అయితే, అట్టి ప్రభుత్వాన్ని ప్రస్తుతం పెద్దపెద్దపరిశ్రమలను నిర్వహిస్తున్న వారి చేతుల్లోనికి పోనివ్వరాదని, అలా జరిగినట్లయితే ఆర్థికంగా ప్రజలకు సమిత్వం సిద్ధించబోదని అన్నారు.

ధనికవర్గాలను, జమీందారులను తొలగించి, వారి ఆస్తిపాస్తులను ప్రజానీకానికి పంచిపెట్టడం వల్ల దేశానికి ఏమో జరుగుతుందని తాను విశ్వసించజాలనని, ఇందుమూలంగా పాశ్చాత్య దేశాలలోని ప్రజల జీవన వ్యయ ప్రమాణంకంటే, భారతీయుల జీవన వ్యయ ప్రమాణం చాలాతక్కువ కాగలదనికూడా అన్నారు. అయితే, అధికోత్పత్తికి అవరోధంగా వున్న ఆస్తిపాస్తులపై హక్కులను వెంటనే రద్దుచేసినట్లయితే కొంతవరకు దాన్ని సాధించవచ్చునని కూడా అన్నారు.

సాధ్యమైనంతవరకు ఎక్కువ వుత్పత్తి చేయడంద్వారా, సాధ్యమైనంత ఎక్కువగా ఆదాయాన్ని రాబట్టడంద్వారా, ఆ ఆదాయం కేంద్రీకృతం కాకుండా అందరిమధ్య పంపిణీ జరిగేటట్లు చూడడమొక్కటే భారత ఆర్థిక సమస్యా పరిష్కారానికి ఏకైకమార్గమని పట్వర్ధన్ అన్నారు.

ఇక భారత రాజకీయరంగంలో నిర్మాణయుతమైన ఆందోళన జరగాలని, ఇండియా ప్రభుత్వంలో సముచితమైన నాయకులు చేరేటట్లు చూడడమేగాక, అత్యధికోత్పత్తికైకూడా ప్రజలలో ఆందోళన జరగాలనికూడా పట్వర్ధన్ అన్నారు.

# అభినందనలకు శ్రీమతి సరోజినీదేవి సమాధానం

లక్నో, ఆగస్టు 20—

రాష్ట్ర గవర్నరుగా నియమింపబడినందుకు అభినందిస్తూ అసంఖ్యాకంగా వచ్చిన సందేశాలకు యు. పి. గవర్నర్ శ్రీమతి సరోజినీనాయుడు క్రిందివిధంగా జవాబు పంపించారు:—

"భారతదేశంలోని వివిధ ప్రాంతాలనుండి, విదేశాలనుంచికూడా నాకు పంపిన అభినందన సందేశాలకు అపారంగా సంతోషిస్తున్నాను. కాని, అభినందించినవారికి తంతిసందేశాలుగాని, జాబులుగాని వ్రాయడానికి సాధ్యంకానందుకు. నన్ను ఉదారహృదయంలో అభినందించినవారికి, యు. పి. ప్రజాసేవకురాలుగా నా మహిమాన్వితమైన సర్వీసు ప్రజలకు సేవచేయడానికి నన్ను ప్రశంసించిన వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. నేను ప్రజలలో సామరస్యాన్ని, విజ్ఞానాన్ని కలిగించడానికి ధైర్యంతోను, ఓరిమితోను రేయింబగళ్ళు ప్రయత్నిస్తాను."

న్యూఢిల్లీ, ఆగస్టు 22—

ఆర్థికమంత్రి శ్రీ ఆర్. కె. షణ్ముఖంచెట్టి దేవు విమానంలో బయలుదేరి మద్రాసుమీదుగా కోయంబత్తూరు వెళుతున్నారు. ఆయన ఆగస్టు 31 వ తేదీకి ఢిల్లీకి తిరిగివస్తారని తెలుస్తున్నది.

# సరిహద్దు నిర్ణాయక సంఘం తీర్పు

## శిరసావహించ వలసిందేనని మౌలానా అక్రంఖాన్

కలకత్తా, ఆగస్టు 23—

బెంగాల్, సిల్హెట్ల విభజన సందర్భంలో సరిహద్దు నిర్ణాయకసంఘం యిచ్చినఅవార్డువిషయమై బెంగాల్ రాష్ట్ర కాంగ్రెస్ అధికారులు కాంగ్రెస్ హైకమాండ్‌కు విజ్ఞప్తిచేసినట్లు తెలుస్తున్నది.

బెంగాల్‌రాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ సురేంద్రమోహన్ ఘోష్ ఈ విషయమై సంప్రతించడానికి ప్రస్తుతం ఢిల్లీలోవున్నారు. ఈ విషయానికి సంబంధించిన కాగితాలను రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ఆయనకు అందజేశారట

సరిహద్దు నిర్ణాయకసంఘం యిచ్చినఅవార్డును పునః పరిశీలించాలని సంఘసభ్యుల ఏకగ్రీవాభిప్రాయంతోకాక, ఇది అధ్యక్షుని వ్యక్తిగతంగా యిచ్చిన అక్రమనిర్ణయమనీ, ఈ తీర్పును సవరించడానికై ఇండియన్ డొమినియన్ ప్రభుత్వం అవసరమైన చర్యలను తీసికోవాలనీ, రాష్ట్ర హిందూ మహాసభ అధ్యక్షుడు నిన్న జరిగిన ఒక బహిరంగ సభావేశంలో తీర్మానించబడింది.

బెంగాల్ రాష్ట్ర ముస్లింలీగ్ అధ్యక్షుడు మౌలానా అక్రంఖాన్ ఒక ప్రకటనచేస్తూ యిలా అన్నారు.

"సరిహద్దు నిర్ణాయకసంఘం అందజేసిన నివేదిక, బెంగాల్ ముస్లిములలో—ముఖ్యంగా కిల్లోలి ప్రాంతాలలోని ముస్లిములలో తీవ్రమైన అసంతృప్తిని కలిగించిందని ఏమైనప్పటికీ, ముస్లిం లీగ్ హైకమాండ్ నిర్ణయానికి నేను తలవొగ్గి తీరాలి. మనము లక్ష్యమైనదానితోనే సరిపుచ్చుకోవాలి ఇప్పుడు ఆందోళన సాగించడంవల్ల, వివాదమైన ఫలితం కలుగబోదని నా అభిప్రాయం.

భవిష్యత్తులో ఇండియా, పాకిస్తాన్ల నాయకులు న్యాయసమ్మతమైన పరిష్కారం చేసుకొంటారని ఆశిద్దాము. జరిగినదానికి హిందువులు బాధ్యులు కారని ముస్లిములు గ్రహించాలి స్వాతంత్ర్య దినోత్సవంనాడు కలిగిన సుహృద్భావానికి భంగకరంగా ప్రవర్తించవద్దని హిందువులకు, ముస్లిములకు కూడా నా విజ్ఞప్తి."

తూర్పు, పశ్చిమ పంజాబ్ రాష్ట్రాలలోని ప్రజలందరు పరస్పరం సుహృద్భావం కలిగివుండాలని బెంగాల్, ప్రాక్పశ్చిమ రాష్ట్రాల ప్రధానులు యిద్దరూ ఒక విజ్ఞప్తిచేశారు. ఏవిధంగా వున్నప్పటికి సరిహద్దు నిర్ణాయక సంఘం యిచ్చే తీర్పును శిరసావహిస్తామని ఆన్నివర్గాల నాయకులు అంగీకరించారని వారు తమ ప్రకటనలో పునరుద్ఘాటించారు.

# ఇండియా, పాకిస్థాన్లు మైత్రిగా వుంటాయి

## పాకిస్థాన్ మంత్రి అభిభాషణ

ఢాకా, ఆగస్టు 21—

ఇండియా, పాకిస్తాన్లు పరస్పర మైత్రిగల పొరుగురాజ్యాలుగావుండి, సంయుక్తంగా ప్రపంచ శాంతికి తోడ్పడగలవని తను ఆశిస్తున్నట్లు పాకిస్తాన్ డొమినియన్ మంత్రి ఫజ్లుర్ రహమాన్ అన్నారు.

మిత్రరాజ్యసమితిలో పాకిస్తాన్‌కు సభ్యత్వమివ్వాలని ఇండియా బలపరచడం సంతోషంగా వున్నదన్నారు.

# బెంగాల్ విభజన కౌన్సిలులో మార్పులు

## సుహ్రావర్దీ, నజీముద్దీన్లు రాజీనామా యివ్వగలరట

కలకత్తా, ఆగస్టు 21—

త్వరలో బెంగాల్ విభజన కౌన్సిల్‌లో మార్పు రాగలదని తెలుస్తున్నది.

ఈ కౌన్సిలులో ప్రస్తుతం సభ్యుడైన సుహ్రావర్దీ తన సభ్యత్వానికి రాజీనామా యివ్వదలచినట్లు చెప్పారట. తూర్పు బెంగాల్ ప్రధాని ఖ్వాజా నజీముద్దీన్ ప్రధానిగా తనకు పనులు ఎక్కువగా వున్న కారణంచేత రాజీనామా యివ్వగలరట.

ఈ కౌన్సిలుకు తూర్పు బెంగాల్‌నుంచి ఇద్దరు మంత్రులను పశ్చిమ బెంగాల్‌నుంచి ఇద్దరుమంత్రులను నామినేటు చెయ్యాలని ఒక ప్రతిపాదన చెయ్యబడినట్లు తెలుస్తున్నది.

# ముస్లిములకు పాకిస్థాన్ వినతి

కరాచీ, మే 21—

భారతదేశం మొత్తంలోగల ముస్లిములు ప్రశాంతంగా వుండాలని, పవిత్రులు వినీ మోసపోక, మత విద్వేషానికిలోనై కల్లోలాలకు దిగక ప్రశాంతంగా వుండాలని హెచ్చరిస్తూ పాకిస్తాన్ డొమినియన్ ప్రభుత్వం ఒకటి, రెండు రోజులలో ఒక ప్రకటనచేయగలదని తెలుస్తున్నది (యు పి. ఐ.)

# తూర్పు పంజాబ్ హైకోర్టు చీఫ్ జస్టిస్

## దివాన్ రాంలాల్ నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 23—

లాహోర్ హైకోర్టులో ప్రస్తుతం న్యాయమూర్తిగా పనిచేస్తున్న దివాన్ రాంలాల్ తూర్పు పంజాబ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమించబడినారు

ఆగస్టు 13 వ తేదీనుంచి యేడాదివరకు ఇండియా ఆడిట్ జనరల్‌గా సర్ హెర్బర్ట్ స్టేగ్ నియమింపబడినారు.

సర్‌హార్బర్ట్ ఏడిట్ స్థానంలో ఇండియా గవర్నర్ జనరల్‌కు అంతరంగిక కార్యదర్శిగా కెప్టెన్ ఆర్. వి. బ్రాక్‌మన్ నియామకం. అంతరంగిక ఉపకార్యదర్శిగా కమాండర్ జె. హెచ్. నికాల్స్ నియామకంకూడా జరిగింది

# బెంగాల్‌లో ప్రస్తుతపు సామరస్య కారణం ప్రజలలో కొన్ని సంఘటనలు తెచ్చిన చైతన్యమేనని గాంధీజీ

అహమ్మదాబాద్, ఆగస్టు 24—

"అద్భుతమూ, ఆకస్మికమూ" అనే శీర్షికకింద నేటి హరిజన్‌లో గాంధీజీ యీ క్రింది విధంగా వ్రాశారు:

"సాహెబ్ సుహ్రావర్దీ, నేను కలిసి, ముస్లిములచే ఎక్కువగా హింసించబడ్డారంటున్న బెలియాఘాట్‌లో వుంటున్నాము.

"మేము ఈ యింటికి 13 వ తేదీ బుధవారం నాడు వచ్చాము. ఆ మరునాటికే హిందూ-ముస్లిం కొట్లాటలు జరగనేలేదన్నంతగా, రక్తపాతం లేనే లేదన్నంతగా శాంతి యేర్పడింది.

"హిందువులు, ముస్లిములు ఒకరినొకరు ఆదరించుకొంటూ, ఏదోవొక వర్గంవారి మూలంగా ప్రమాదకర ప్రాంతమని భావించబడిన తావులలో యథేచ్ఛగా తిరగ నారంభించారు.

"నిజానికి ముస్లిములు తమ హిందూ సోదరులను మసీదులలోనికి కొనిపోయారు. ముస్లిము సోదరులను హిందువులు తమ పూజామందిరాలకు కొనిపోయారు.

"హిందువులు, ముస్లిములు కలిసి ముక్తకంఠంతో "జై హింద్" అనీ, "హిందూ-ముస్లిం ఏక్‌హో" అనీ నినాదాలు చేశారు.

నేను ఇంతకుముందే వ్రాసినట్లు మేము ఒక ముస్లిముయింట్లో వుంటున్నాము. మా సౌకర్యాలను ముస్లిము వాలంటీర్లు చూస్తున్నారు

ముస్లిం వాలంటీర్లే మాకు వంటచేసిపెడుతున్నారు. ఖాదీ ప్రతిష్ఠాన్‌నుంచి వచ్చి నూ సౌకర్యాలను చూస్తామంటున్నారు. మేము వద్దంటున్నాము

"ముస్లిం సోదర సోదరీమణులు చెయ్యగల సౌకర్యాలలో సంపూర్ణ సంతృప్తి చెందడానికి నిశ్చయించుకున్నాను నా నిశ్చయం సత్ఫలితం కలిగించినదని చెప్పక తప్పదు

"మా బసకున్న ప్రహరీగోడ ఆవరణలోకి అసంఖ్యాకంగా హిందువులు, ముస్లిములు వచ్చి నచ్చినంతతో నినాదాలు చేస్తున్నారు. హిందూ ముస్లిం సోదరభావం గంటగంటకు ఇనోతిక మౌతున్నదని ఎవరికైనా తెలియగలదు.

"ఈ సోదరభావం కలగడం అద్భుతం అనవలెనా, తలవని తలంపుగా జరిగిందని అనవలెనా,

"ఈ సోదరభావాన్ని ఏ విధంగా వర్ణించినప్పటికీ, అన్ని వర్గాలవారు చేస్తున్న ప్రశంసలకు నేను అర్హుడను కాననేదిమాత్రం స్పష్టం.

"అంతేకాదు. దీనికంతకు సుహ్రావర్దీసాహెబ్‌ను కూడా ప్రశంసించవలసింది లేదు. అకస్మాత్తుగా వచ్చిన ఈ అద్భుతమైన మార్పు ఒక రిద్దరి వలన జరిగినదికాదు.

"మనం భగవంతునికి ఆటబొమ్మలము. ఆయన తోచినట్లు మనల్ని ఆడిస్తాడు. అందుచేత, మానవుడు చెయ్యగలది ఆయన విలాసానికి అడ్డురాక, ఆయన ఆజ్ఞానువర్తిగా వుండగలగడం మాత్రమే.

"ఈ విధంగా చూచినట్లయితే, హిందూ ముస్లిం ఐకమత్యం పొసగడంలో ఆయన మా యిద్దరినీ తన పరికరాలుగా వుపయోగించుకున్నాడని మాత్రమే చెప్పాలి.

"నామటుకు నేను ప్రశ్నించుకోవలసిన విషయం మాత్రం ఇది—నేను యౌవనంలో కనిన కల నా వృద్ధాప్యంలో సాధించబడవలసి వున్నదా?

"భగవంతునిలో సంపూర్ణ విశ్వాసంకలవారికి, హిందూ ముస్లిం సోదరభావం పొసగడం అద్భుతమూ కాదు, ఆకస్మికమూ కాదు.

"హిందువులు, ముస్లిములు కూడా సోదరభావం పొసగేటట్లు, వారికి తెలియకుండా వారిలోనే మార్పుతెచ్చిన కొన్ని సంఘటనలు ఒకదాని వెనుక ఇంకొకటి జరిగినవని స్పష్టంగా గ్రహించగలము. అందుచేత, ఈ తరుణంలో మేము ఇక్కడికి రావడంచేత, హిందూ ముస్లిం ఐకమత్యానికి కారకులమనే గౌరవం మాకు దక్కింది.

"ఇదెలావున్నప్పటికీ, మానసిక చైతన్యజనిత హిందూ ముస్లిం ఐకమత్యం పొసగడంవల్ల ఖిలాఫత్ వుద్యమం తొలి రోజులు నాకు జ్ఞప్తి వస్తున్నాయి.

"ఆరోజులలో హిందూ ముస్లిం సోదర భావం నిమిత్తమై బయలుదేరిన వుద్యమం ప్రజలకుకొత్త, అదిగాక, ఆ రోజులలో మనకు ఖిలాఫత్, స్వరాజ్యాలు రెండున్నూ రెండులక్ష్యాలు. ఈనాడు మన కట్టిడేమీ లేదు. మనలో పరస్పర విద్వేషం ప్రబలినది. అందుచేత, ఈ సోదరభావం మరింత మధురంగా వుండగలదు. ఈ మధురానుభవం తరిగిపోరాదు.

హిందువులు, ముస్లిములు కూడా గతంలో సంయుక్తంగా "హిందూ, పాకిస్తాన్లకు జై" అని నినాదాలు చెయ్యడం పయితం ఎవరైనా విని వుంటారు. అది సమంజసమే అనుకుంటాను.

కారణం ఏదైనప్పటికీ మూడువర్గాలవారు పాకిస్తాన్‌ను ఆమోదించారు. అందుచేత, ఉభయ డొమినియనులకు విరోధం లేకపోతే, గాకో నిస్సందేహంగా లేదు— పైవినా దంతో తప్పేమీలేదు.

నిజానికి, ఉభయడొమినియనులు మైత్రితో వున్నట్లయితే, ఆ రెండుకూడా చిరాయువుతో వర్ధిల్లాలని కోరక పోవడం అసహజం."

# మహమ్మండ్ తెగవా పాకిస్థాన్ వుత్సవం

పెషావర్, ఆగస్టు 21

పెషావర్‌కు ఈశాన్యంగా 40 మైళ్ల దూరగల స్వతంత్ర మహమ్మండ్ తెగవారి జన్మభూమి గందబ్ లోయలో పాకిస్తాన్ పతాక ప్రతిష్ఠ జరిగింది. పతాక వందనోత్సవానికి అయిదువందల సాయుధులు హాజరయారు, పాకిస్థాన్ పతాక గౌరవచిహ్నంగా 31 సార్లు గాలిలోకి తుపాకులు కాల్చబడ్డాయి. మహమ్మండ్ తెగ సంతోషచిహ్నంగా వెయ్యిసార్లు గాలిలోకి తుపాకులు కాల్చబడ్డాయి.

"జన్మనిగ్రహం" సుఖసాధ్య నివారణకు, నిగ్రహానికి అమోఘమైన విశిష్టమైన సాధనాలు అమ్మకానికి కలవు. ఉత్పత్తిదారులు. స్త్రీలతోడుగు 1-8 రు. 2-8-0 పురుషులకు ... రు. 1-0-0. అడ్రస్సు: [illegible] దాక్టర్ ఎ. కనకరాజు, [illegible]

## ప్రకటన

### సంతోషకరమైన వార్త. ఇకముందు

తమ పసిబిడ్డల పోషణార్థంకొరకై కష్టపడవలసిన యుద్ధప్రకారముగా "గొల్లభామ" (మిల్క్‌మెయిడ్) పాలడబ్బాలు విరివిగా దిగుమతి యగుచున్నవి. ఇవి ప్రతి ముఖ్యమైన వర్తకులవద్ద దొరకును. దీని ధర సేల్సుటాక్సుతోటి రూ. 1-2-0 మించకూడదు.

వర్తకులు ఇంతకన్న యెక్కువ అడిగినచో యేమియు ఇవ్వవద్దు. తక్షణమే మాకు తెలియపరచవలయును. ఎక్కువ ధర ఇచ్చినందుకు రసీదు తీసికొనినట్లయితే, తగుమయిన చర్య తీసికోగలవారలము.

## సైకిళ్లు, సైకిల్ ఆక్సెసరీస్

మీకు సైకిళ్లుగాని, సైకిల్ ఆక్సెసరీస్‌గాని కావలసివస్తే, మీరు బెంగుళూరుకు వెళ్ళేటప్పుడు నరసింహరాజ రోడ్ ఎదుటగల నం. 43, సిల్వర్ జూబిలీ పార్కు రోడ్డులోని మా నూతన భవనానికి మీరు తప్పక దయచేయాలి. మా యావచ్ఛక్తిని వినియోగించి మీకు సేవచేస్తాము.

ఈ క్రింది విలాసానికి వ్రాయండి:

### ది మైసూర్ సైకిల్ ఇంపోర్టింగ్ కంపెనీ,

పి. బి. 126. — నం. 43, సిల్వర్‌జూబిలీ పార్కురోడ్డు — బెంగుళూరు సిటీ.

షరా:— (మీరు సైకిల్ డీలర్ కానిచో, ఈ వ్యాపారం సాగించే డీలర్‌కు ఈ విలాసాన్ని తెలియజేయండి)

## పుష్పం మీ అదృష్టమును చెప్పగలదు

మీరు ఒక్క సంవత్సరములోగా పుటిల్లే ఖచ్చితమైన సమాచారాలను అవి రానున్న సమయమునకంటె ముందే తెలుసుకోవలెనంటే, నేడే ఒక కార్డుమీద మీయొక్క ఇష్టమైన ఏదోఒక పుష్పంయొక్క పేరు వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితాను సారం మీకు రానున్న పన్నెండునెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమువుతుంది, రూపాయలు ఎట్లు దొరుకుతవి. దినవృత్తి ఎప్పుడు దొరుకుతుంది నౌకరిలో అభివృద్ధి, పత్నిపుత్ర సౌఖ్యము. ఆరోగ్యం వ్యాధి, దూరప్రయాణం వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యము. పెండ్లిగండ్లి, భూమి లేక ఆస్తివలన సుఖము ఎవరితోనైనా క్రొత్త స్నేహము, లేక శాత్రవము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతపక్షంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీ కార్డు చేరినతేదీ లగాయతు ఒక సంవత్సరంలోపల పుటిల్లేవాటిని వివరంగా అనగా మాసక్రమముగా వర్ణపలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పావలాకు వి. పి. ద్వారా పంపుతాము పోస్టుఖర్చు వేరు దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోదలచిన ఉపాయంకూడా వ్రాసి పంపుతాము అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును ఒక్కసారి పరీక్షవలననే తెలుస్తుంది మేము జ్యోతిషవిద్యలో ఎంత గట్టివాళ్లమైందీని. ఇది తప్పని ఋజువుచేస్తే, యిచ్చిన కిమ్మతు పట్టు వాపసుచేస్తాము 4 (2.69)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P.) HOSHIARPORE.

## న్యాయమూర్తి శ్రీ వింజమూరి గోవిందరాజాచారిగారు

# నూతన శకానికి కావలసింది నవీన దృక్పథం

“ఆంధ్రప్రభ” స్వాతంత్ర్యోత్సవ సంచికకు మా వేడికోలుపై న్యాయమూర్తి శ్రీ వింజమూరి గోవిందరాజాచారిగారు పంపించిన సందేశమేమి, శ్రీ గోపరాజు రామచంద్రరావుగారు పంపించిన వ్యాసమేమి, మొదటిది ప్రమాదవశాన, రెండవది ఆలస్యంగా చేరినందువల్ల, ఆగస్టు 15 వ తేదీనాటి ప్రత్యేక సంచికలోనే ప్రకటితంకానందుకు చింతిస్తున్నాము — ఎడిటర్, “ఆంధ్రప్రభ”.

ఒక శకం అంతరించి మరొక నూతన శకం ఉదయించింది.

ఇది నిజంగా ఆనందోత్సవాలకు అర్హమైన సమయం. హృదయపూర్వకంగా విటిలో పాల్గొనక గతించిపోయినవాటికోసం చింతిస్తూ కూర్చొనేవారిలో నేను ఏకీభవించజాలను. అనేక త్యాగాలనుచేసి మనం సాధించిన-ఉత్కృష్టమైన ఈ స్వాతంత్ర్యంతోపాటు అనేక గురుతరబాధ్యతలు కూడా మనకు సక్రమించాయని గుర్తించవలసి వున్నది. కని వీటినుండి సమస్యలను మన మిప్పుడు ఎదుర్కోవలసివుంటుంది.

మన నూతన రాజ్యాంగం, దాని విదేశాంగ విధానం, మన ఆర్థిక సాంఘికాభివృద్ధి మున్నగు సమస్యలన్నీ మనభావనాపటిమకు పరీక్షిస్తాయి. అయితే, ఈ సమస్యల నన్నింటిని చక్కగా పరిష్కరించుకోగల యుక్తి కుశలత, సామర్థ్యం మనకు వున్నవి వాస్తవ పరిస్థితులను దృష్టిలోవుంచుకొని రాజ్యానికి [illegible] మన అలవరచుకోవలసినది దేశ భావాలను, పక్షపాతాలను, దురభిమానాలను, మూఢ విశ్వాసాలను పరిత్యజించి. దేశంలోని కుశాగ్ర బుద్ధులందరు సర్వతోముఖాభ్యుదయంకొరకు కృషి చెయ్యాలి బుద్ధిలో ఒకటి అటు [illegible] రాజకీయ అల్లోలరో. వాస్తవిక దృష్టిపథ విచిత్రసమ్మేళనం ఒకటి నేటి మన జీవితంలో స్పష్టంగా గోచరిస్తున్నది. దీనిని మనం జాగ్రత్తగా గమనించి మన నూతన ప్రజాస్వామిక రాజ్యమైన "ఇండియా"కు సమైక్యతా ప్రాబల్యాలను సాధించి తక్కిన మన ఆశయాలు ఈ ఉత్తమ లక్ష్యసిద్ధికి అభ్యంతరకారాలు కాకుండా అవిరళకృషి సాగించడానికి దృఢసంకల్పులం కావాలి

"సమానో మంత్రస్సమితిస్సమానీ సమానం మనస్సహచిత్తమేషాం"॥

(ఋగ్వేదం)

# ప్రజాస్వామికత్వం: దానితో అవినాభావ సంబంధంగల వివిధ సమస్యలు

శ్రీ గోపరాజు రామచంద్రరావుగారు

స్వాతంత్ర్యంరాగానే ఎన్నో సౌఖ్యాలుకూడా ఏర్పడతాయని, ఆగస్టు 15వ తేదీకోసం ప్రజానీకం ఎదురుచూచింది. 1937 లోను, 1946 లోను కాంగ్రెస్ ప్రభుత్వంరాగానే ప్రజలు ఈ విధంగానే సంతోషపడ్డారు. కాని, ఆ రోజులలో ఆశాభంగం కలిగింది. మరి ఈనా దేమవుతుందో?

ఒకటిమాత్రం నిశ్చయం. రాజకీయాధికారం ప్రజలకు రావడానికి. ఇప్పుడు రావడానికి కొన్ని ముఖ్యమైన భేదాలున్నాయి. ఆనాటి శాసనసభ్యులు కూడా ప్రజా ప్రతినిధులే; కాని ఆస్తివున్నవారికి, విద్యవున్నవారికే ఓటుచేసే హక్కు వుండేది. గవర్నరుకు వీటో అధికారం వున్నది. వైస్రాయి వంటి రాజప్రతినిధి భారతదేశంలో వున్నాడు. భారతదేశంపై అధికారం చెలాయించడానికి బ్రిటిష్ పార్లమెంటుకు హక్కువుండేది. స్వదేశ సంస్థానాధీశుల నిరంకుశత్వం నిలపడంలో సహాయపడడానికి బ్రిటిష్‌సేనలు వుండేవి. ఇవన్నీ మునుపటి మాట.

ఆగస్టు 15 వ తేదీన వచ్చిన రాజకీయాధికారంలో ప్రజాప్రభుత్వమే కాక, అధివేళ ప్రతిపత్తి కూడా వున్నది. మానవులందరికి ఓటింగు హక్కు వచ్చింది వైస్రాయి పదవి రద్దు అయింది; గవర్నర్లను మనమే ఎన్నుకుంటాం. భారత శాసనసభలకు బ్రిటిష్ పార్లమెంటు సలహా లివ్వడం వసకేగాని, శాసనం చేసే అధికారంలేదు స్వదేశ సంస్థానాలను బ్రిటిషు ప్రభుత్వం వదులివేసింది. రాజకీయంగా చూస్తే, ఆగస్టు 15 వ తేదీన భారతదేశానికి లభించిన హక్కులు చాలా పెద్దవి, ముఖ్యమైనవికూడా.

ఏ హక్కులు వచ్చినా శాసనసభలకు, మంత్రులకు, గవర్నర్లకే. హక్కులు సక్రమంగా వినియోగించుకుంటే, తగిన శాసనాలద్వారా ప్రజానీకానికి కూడు, గుడ్డ, జీవిత సౌకర్యాలు, విద్యా, వృత్తి మొదలైన లాభాలు అధికం చెయ్యవచ్చు. బ్రిటిష్‌వారికలలో ప్రజానీకంపై చూపిన అభిమానం కన్నా కొంచెమెక్కువగా తరువాత మునుపటి శాసనసభ్యులలో కనపడలేదు. అందుచేత వెనుకటి రోజులలో కొద్దిమందో ప్రజాస్వామ్యంవల్ల బాగుపడ్డారు. సామాన్య ప్రజలకు ఆశాభంగాలు కలిగినవి. అధినివేశ ప్రతిపత్తి వచ్చిన తర్వాతకూడా ప్రజాప్రతినిధులు వెనుకటి రీతిగానే ఉంటే స్వరాజ్యమైనా, ఏ రాజ్యమైనా ప్రజల కష్టాలు తొలగవు.

అయితే, శాసన సభ్యులను సరియైన వారినిగా దిద్దడం ఎలాగ అనేదే నేటి ముఖ్య సమస్య. ఈన దేశంలోనేగాదు ప్రజాస్వామ్య విధానంవున్న ఇంగ్లండు, అమెరికా, ఫ్రాన్సు మొదలైన దేశాలలో ఈ సమస్యఉన్నది. ప్రజాప్రతినిధులు తమ తమ విధులను సక్రమంగా నెరవేర్చకపోవడం ఆయా దేశాలు తగినంత ముందుకు పోవడం లేదు. అందుచేత ప్రజాస్వామికాన్ని ఖండిస్తూ రష్యాలో, ఇటలీలలో వ్యక్తినియంతృత్వాలు, రష్యాలో పార్టీ నియంతృత్వం ప్రబలినవి. ఇంతవరకు భారతదేశంలో జరిగిన ప్రజాస్వామికంలో కూడా లోపం వుండడంవల్లనే బ్లాక్ మార్కెట్, లంచగొండితనం, ముఠా, గూడుపుఠానీ మొదలైనవి తలయెత్తి బెంగాల్‌క్షామం, మతకలహాలు మొదలైన కష్టాలకు ప్రజలు గురి అయినారు.

దీర్ఘానుభవంతో పరిశీలిస్తే ఇన్ని లోపాలు వున్నప్పటికీ ప్రజాస్వామికపు విధానమే ముందుకు తోసుకువస్తున్నది జర్మనీ ఇటలీలలో వ్యక్తినియంతృత్వం ఓడిపోయింది రష్యాలోని పార్టీ నియంతృత్వం ప్రజాస్వామ్యంవైపునకు మొగ్గుతున్నది. అందువల్ల లోపాలను దిద్దుకూ ప్రజాస్వామికవిధానాన్ని ముందుకుసాగించే బాధ్యత యావత్ప్రపంచ ప్రజలపైనున్నది. ఆగస్టు 15 వ తేదీనుంచి మనం నూతనంగా ప్రజాస్వామికపు సౌధం నిర్మించుకుంటున్నాము. ఇదివరల పొరపాట్లను అనుభవానాలను గ్రహించి అందరికన్నా ముందుకుపోయే అవకాశం మనకు ఉన్నది.

బహుళంగా చూస్తే ప్రజాప్రభుత్వంలో రెండు లోపాలు ఉన్నవి. సామాన్య ప్రజలు తామే ప్రభువులమని గ్రహించలేకపోవడం మొదటిలోపం. ఇక మంత్రులు తమ అధికారాలని భావించి వారికి లొంగివుంటున్నారు. కాని, నిజంగా చూస్తే మంత్రులు ప్రజల ప్రతినిధులేగాని, అధికారులు కారు. మంత్రులను శాసనసభ్యులు నియమించినట్లయితే, ఆ శాసనసభ్యులను ఎన్నుకొనునది ప్రజలే ఈ విధంగా రాజ్యాధికారం చివరికి ప్రజల చేతిలోనే ఉన్నది ఈ రహస్యం ప్రజలు గ్రహించగలిగినప్పుడు తమకు అనుకూలమైన శాసనాలను, తమ ప్రతినిధుల ద్వారా తామే చేయించుకోగలరు అట్టి రాజకీయ చైతన్యం ప్రజాసామాన్యంలో ఏర్పడక లేకపోవడంవల్లనే నేటి ప్రజాస్వామిక విధానాలు ముష్టిలోనున్నవి.

ప్రజలలో సాంఘిక చైతన్యం లేకపోవడం రెండవలోపం. తాను ఎన్నుకొంటున్న అభ్యర్థికి ప్రజాప్రాతినిధ్యపు అర్హత వున్నదోలేదో ఓటర్లు ఆలోచించుకోలేరు కులం, మతం, ఆర్థిక అవసరం, వ్యక్తిగత మొగమాటం మొదలైన దురభిమానాల ననుసరించి ఓటును దుర్వినియోగం చేస్తున్నారు.

ప్రజాస్వామికానికి ప్రజల ఓటు మూలాధారం. ఓటు సక్రమంగా వినియోగపడకపోతే ప్రజాస్వామిక విధానమంతా లోపభూయిష్టమై పోతుంది అంధుచేత ఓటును దుర్వినియోగపరిచే ఈ రెండు లోపాలను తీర్చే విధానాలు తెలుసుకోవలసి వున్నది. లోపాలను సవరించి ప్రజాస్వామికాన్ని ముందుకు సాగించడానికి నాస్తిక దృక్పథం శక్తివంతమైనదిగా కనబడుతున్నది. నాస్తికుడు దైవం, కర్మ అనే భ్రాంతిని త్రోసిపుచ్చి తన పనులకు తానే కర్తృత్వం బాధ్యతవహిస్తున్నాడు. ఇటువంటి స్వాతంత్ర్య చైతన్యం ప్రజలకు కలిగిననాడే వారు తామే ప్రభువులమని వ్యవహరించగలరు ప్రజాస్వామికం సక్రమంగా సాగడానికి ఇట్టి స్వాతంత్ర్యచైతన్యం ప్రజలకు కావాలి కనుక, ప్రజాస్వామికానికి నాస్తికదృక్పథం అవసరం.

ఇక రెండవలోపంకూడా నాస్తిక దృక్పథం చక్కపెట్టగలదు. కుల, మత, జాతి అభిమానాలే ప్రజలలో సంకుచితవృత్తిని ప్రవేశపెట్టుతున్నవి. హిందువులు, ముస్లింలు, శిఖ్ఖులు, అరబ్బులు, యూదులు, నీగ్రోలు, తెల్లవారు, మంగోలియనులు అనే రకరకాల భేదాలను గుర్తించడంచేతనే ప్రపంచంలో వివిధ సమస్యలు బయలుదేరి అందరి సౌఖ్యంకొరకు ఓటును వినియోగపరచడం లేదు. ప్రజానీకంలోని ఈ భేదభావాలు ఈశ్వర విశ్వాసం మీదనే ఆధారపడి వున్నవి. నాస్తిక దృక్పథం మూఢ విశ్వాసాలను లేనివేసి విశ్వమానవ సృష్టిని నెలకొల్పుతుంది. హింసను- హింసచేత ఎదుర్కొనడం ఏవిధంగా నిష్ఫలమో, ఒక మతతత్వాన్ని మరియొక మతతత్వంతోకూడా ఎదుర్కొనడం నిష్ప్రయోజనం. హింసను అహింసతో నెదుర్కొనగలిగినట్లు మతతత్వాన్ని, మానవ తత్వంతో ఎదుర్కొనగలము. మానవతత్వం ప్రబలిననాడే వివిధ సమస్యలు తొలగిపోయి ప్రజాస్వామికం నెరవేరగలదు. ప్రజలలో మానవతత్వం రేకెత్తించడానికి నాస్తికదృష్టి అవసరం.

కాని, ఈ రోజులలో కూడా నాస్తికదృష్టి కొంత నిరసనగా చూడబడుతున్నది. దీనిలో ఆశ్చర్యంలేదు. ఏ ప్రజాస్వామికాన్ని నేడు మనం పొగుడుతున్నామో అది రెండువేల సంవత్సరాల క్రితం రోమ్, గ్రీస్, పెత్తందారీ ప్రభుత్వాలచే మూకప్రభుత్వంగా నిందింపబడింది. ఆనాడు నిందింపబడ్డ మూక ప్రభుత్వమే నేడు ప్రపంచానికి శరణ్యమైంది. ఆ విధంగానే ప్రజలలోగల దురభిప్రాయాలవల్ల, సంకుచిత భావాలవల్ల కొన్ని కొన్ని విషయాలు కొంతకాలం మరుగుబడి వుండవచ్చు కాని, ఆయా భావాలలో ప్రజోపయుక్తమైన శక్తి వుంటే వాని ననుసరించడం ఉత్తమ ధర్మం గదా?

ఇంతకాలం నాస్తికత్వాన్ని వెనుకబెట్టివుంచడంచేతనే అజ్ఞానం, మతావేశం, క్రోధం, దురహంకారం, బానిసత్వం మొదలైనవి ప్రజలలో ప్రబలివున్నవి. అధిక సంఖ్యాకులు ఏ కొద్దిమందికో బానిసలైవున్నారు. ఇట్టి స్థితిని సక్రమ ప్రజాస్వామికంవైపు మార్చడానికి నాస్తిక దృక్పథావలంబనం అవసరం.

కొత్తగా ప్రజాస్వామికాన్ని నిర్మిస్తున్న భారతదేశం నాస్తిక దృక్పథావశ్యకతను గుర్తించి, ప్రజాస్వామికాన్ని సక్రమ పద్ధతులపై నిర్మించి, ప్రపంచానికి మార్గదర్శి కాగలదని నమ్ముతున్నాను.

## భద్రతా సంఘంలో ఆంగ్లో-ఈజిప్షియన్ వివాదం

### ముఖాముఖి చర్చ యుక్తమనే బ్రెజిల్ సూచనకు ఈజిప్టు విముఖత

లేక్‌సక్సెస్, ఆగస్టు 23— ఈజిప్షియన్ ప్రధాని నొక్రాషీపాషా నేడు భద్రతా సంఘ సభలో ప్రసంగిస్తూ బ్రిటన్, ఈజిప్టులు ముఖాముఖి సంప్రదింపులు తిరిగి ప్రారంభించాలని సూచించే బ్రెజిల్ తీర్మానం భద్రతా సంఘంవద్ద ఆమోదించబడినట్లో "శాంతి సన్నిహితమై వున్నమహోపద్రవం" తొలగిపోదనీ, తిరిగి తాము భద్రతా సంఘానికి ఫిర్యాదు చెయ్యవలసి వస్తుందనీ అన్నాడు.

బ్రిటన్, ఈజిప్టుల వివాదం అంతర్జాతీయ శాంతిభద్రతల పరిరక్షణకు భంగకరమైనట్టిదని అన్నాడు.

బ్రెజిల్ తీర్మానంలో సూడాన్‌లో బ్రిటిష్ సైన్యాలను గురించి ఏమీ ఉదాహరించబడకపోవడం విచారకరమన్నాడు.

బ్రిటిష్ ప్రతినిధి సర్ అలెగ్జాండర్ కెడోగన్ ఈ ఆరోపణలకు సమాధానమిస్తూ ఈజిప్టులో శాంతికి ఉపద్రవం కలిగించదగు పరిస్థితి ఏర్పడి లేదన్నాడు.

శాంతికి ప్రమాదకరమైన పరిస్థితిని ఈజిప్టువారే కల్పించుకోవాలని సర్ కెడోగన్ అన్నాడు.

సూడాన్ విషయంలో సూడానీస్ ప్రజల స్వయం నిర్ణయాధికారంకోసమే బ్రిటిష్‌వారు పోరాడుతున్నారని కూడా సర్ కెడోగన్ అన్నాడు.

బెల్జియం ప్రతిపాదించిన సవరణతో బ్రెజిల్ తీర్మానం ఆమోదించబడితే ఒకటి 1936 నాటి ఒడంబడిక ఇంకా అమలులో [illegible] అన్నాడు.

[illegible]

## ఇండో-చెక్ సంబంధ బాంధవ్యాలు

### త్వరలోనే ఏర్పాటు కాగలవు

ప్రాగ్, ఆగస్టు 23— [illegible] ఇండియా, [illegible] ప్రభుత్వాలమధ్య [illegible] ప్రతినిధికి ఒక ఇంటర్వ్యూలో తెలియజేశాడు.

గన్నవరం తాలూకా రైతుసంఘం సర్వసభ్య సమావేశం గన్నవరం కార్యాలయంలో 29 వ తేదీని జరుగుతుంది.

## పాకిస్థాన్ లక్ష్యం

### ప్రప్రథమంగా పంజాబ్‌లో శాంతిని చేకూర్చడమేనని

### మిస్టర్ యఫ్ రహ్మాన్ వివరణ

ఢక్కా, ఆగస్టు 22— స్వదేశ వ్యవహారాలకు సంబంధించినంతవరకు, పంజాబ్‌లో శాంతిని చేకూర్చడమే పాకిస్థాన్ ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని మిస్టర్ యఫ్. రహ్మాన్ (పాకిస్థాన్ ప్రభుత్వంలో సేద్యశాఖ మంత్రి) నేడు ఒక ఇంటర్వ్యూలో విశదపరిచాడు. ఈ లక్ష్యసిద్ధికి పాకిస్థాన్ ప్రభుత్వం సర్వశక్తులు సమీకరించి కృషి చేయగలదని కూడా ఆయన అన్నాడు

పాకిస్థాన్ రేడియో స్టేషన్ నాలుగు నెలలలో తయారుకాగలవనీ, [illegible] నుండి అవి పనిచేస్తుం[illegible] మిస్టర్ రహ్మాన్ ఈ సందర్భంలోనే తెలియజేశాడు.

ఆయన ఇంకా యిలా అన్నాడు: "పాకిస్థాన్‌లో ప్రభుత్వ ఉద్యోగులు పనిచేసే కాలం ఒకగంట పెంచబడింది. ఇప్పుడవి ఉదయం 10-30 నుండి సాయంత్రం 5-30 గంటలవరకు పనిచేస్తవి. అయితే, మధ్య ఒక అరగంట విశ్రాంతి వుంటుంది.

శుక్రవారం ఉదయం 9-30 నుంచి మధ్యాహ్నం 12-30 వరకు పనిచేస్తవి. శనివారం అర్ధరోజు సెలవుగా నిర్ణయించబడింది. ప్రతి ఆదివారము సెలవుదినంగా పరిగణించబడుతుంది."

మిస్టర్ రహ్మాన్ ఆగస్టు 25 వ తేదీని ఢక్కా నుంచి కరాచీవెళతాడు.

## శిఖ్ఖు సేవాదళం

### తమ పార్టీ లక్ష్యం వివరిస్తూ మిస్టర్ డుగ్గల్ ప్రసంగం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 22— సర్దార్ ఉత్తం సింగ్ డుగ్గల్ నేడిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ "ఇండియాలోని మైనారిటీలకు తగు రక్షణ యివ్వబడగలదని హామీ యిస్తూ పాకిస్థాన్‌లో కూడా మైనారిటీలకు అటువంటి రక్షణే చూపబడగలదని అభయ మివ్వడం కాంగ్రెస్ విధి" అని అన్నాడు.

మిస్టర్ డుగ్గల్ శిఖు సేవాదళం నాయకుడు. పశ్చిమ పంజాబ్ శిఖ్ఖుల యోగక్షేమాల రక్షణే ప్రధానలక్ష్యంగా ఈ పార్టీ యిటీవల యేర్పడింది.

ఆయన ఇంకా యిలా అన్నాడు:

"పాకిస్థాన్‌నుంచి ఇండియాకు ప్రజా సమూహాలను వలసపంపివేయక మనేవి [illegible] పడదు. పాకిస్థాన్‌నుంచి వచ్చే కాందిశీకులకు ఇండియాలో తమ భవిష్యత్తు అగమ్యగోచరంగా వుంటుంది. ప్రజలను తండోపతండాలుగా వలస పంపివేయడంవల్ల చిక్కు సమస్యలు ఉత్పన్నం కాగలవు. భారతదేశం ఆర్థికవ్యవస్థకే తీరని ముప్పు వాటిల్లగలదు."

తన పార్టీ లక్ష్యం గురించి ఆయన యిలా అన్నాడు.

"ప్రభుత్వం కోరేపక్షంలో ప్రభుత్వంతో సహకరించి పనిచెయ్యాలనే మా పార్టీ ఉద్దేశిస్తున్నది. యానద్వారా శిఖ్ఖుల శక్తులను సమీకరించి మారిపోయిన ఈ పరిస్థితులలో శిఖ్ఖులకు వెలుగుబాటను చూపడమే మా పార్టీ లక్ష్యం.

"శిఖ్ఖు అజాత శత్రువు అందరికీ ఆప్తమిత్రుడు. మైత్రి, మానవసేవ, ప్రేమ, సౌభ్రాతృత్వ సిద్ధాంతాలు మా గురువులు మా కుపదేశించారు."

శిఖ్ఖు సేవాదళ ప్రధాన కార్యాలయం ఢిల్లీలో వుంటుంది ఈ పార్టీ ఆశయాలలో ఏకీభవించే శిఖ్ఖు నాయకులలో హైకమాండ్ ఎన్నుకోబడుతుంది. హైకమాండ్ ఆదేశానుసారం ఈ పార్టీ పనిచేస్తుంది.

## అరాజకాన్ని అణచండి

### పంజాబీలకు అకాలీదళ్ అధ్యక్షుని హితవు

లాహోర్, ఆగస్టు 21— శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు జ్ఞాని కర్తార్ సింగ్ తూర్పు, పశ్చిమపంజాబ్ రాష్ట్రాలలోని అరాజకాన్ని అణచడానికి పంజాబీయులు—ముఖ్యంగా శిఖ్ఖులు కాయశక్తులా ప్రయత్నించాలని అభ్యర్థిస్తూ నేడొక ప్రకటన చేశాడు.

జ్ఞాని కర్తార్‌సింగ్ నిన్న కసూర్, లాహోర్ సబ్ డివిజనులలో పర్యటనచేసి శాంతిని నెలకొల్పాలని ప్రజలను కోరాడు పశ్చిమపంజాబ్ ప్రధాని మమ్‌దోత్‌ఖాన్. పోలీసు ఇన్స్‌పెక్టర్ జనరలును కూడా [illegible] పశ్చిమ పంజాబులో జరుగుతున్న రక్తపాతాన్ని ఆపవలసిందిగా అభ్యర్థించాడు. కర్తార్‌సింగ్ [illegible], హోషియార్‌పూర్ జిల్లాలలో కూడా పర్యటన జరుపుతున్నాడు.

నేడు చేసిన ప్రకటనలో కర్తార్‌సింగ్ ఇలా అన్నాడు.- "శిఖ్ఖులు ఈ క్లిష్టపరిస్థితిలో తూర్పు పంజాబ్ [illegible] పరిపాలన [illegible] శిఖ్ఖులు [illegible] ఆగస్టు 23 వ తేదీన [illegible] శిఖ్ఖుల సమస్య [illegible] ఇండియన్ యూనియన్ [illegible]

"ఇండియన్ యూనియన్ రాజ్యాంగంలో శిఖ్ఖుల విషయంలో ప్రత్యేక [illegible] కల్పించాలని"

## శ్రీ సి. ఎమ్. కొఠారి

మద్రాసు, ఆగస్టు 23— శ్రీ సి. ఎమ్. కొఠారి [illegible] అధికారరీత్యా ప్రకటన చెయ్యబడ్డది.

## చెన్నరాజధానిలో ధాన్య సేకరణ

### డాక్టర్ రాజన్ విజ్ఞప్తి

మద్రాసు, ఆగస్టు 24— డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ మద్రాసు ఆహారశాఖామంత్రి నిన్నసాయంకాలం [illegible] భవనంలో ఒక సమావేశంలో ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:

గతివారం ధాన్యసేకరణలో కొంత అభివృద్ధి కనిపించింది. గతవారంలో లీకీనా ప్రతివారం 32,000 టన్నులు చొప్పున రానున్న ఎనిమిది వారాలలో ధాన్యసేకరణ జరిగినదో, ప్రస్తుతం మనవద్ద వున్న నిల్వలతో మనం కాలక్షేపంచేసి, విషమస్థితినుండి మనం బయటపడవచ్చును"

తరువాత మంత్రి రాష్ట్రంలోని ఆహార పరిస్థితిని సమీక్షిస్తూ ఇలా అన్నారు: "అక్టోబర్ 1 వ తేదీ నాటికి తగినంతధాన్యం నిల్వచేయబడనిచో, ధాన్యాదుల నిల్వలన్నీ అప్పటికి ఖర్చు అయిపోగలవు. అప్పుడు రేషన్ దుకాణాలు బియ్యం సరఫరా చేయలేవు తత్ఫలితంగా పెయిళ్లు, వసతిగృహాలు మున్నగువాటికి ధాన్యాదులు అసలు లభించక పోవచ్చు.

రైతులకు ప్రభుత్వం ఇచ్చే బోనస్ సొమ్ము కేవలం ప్రభుత్వ విరాళం కాబట్టి, ఆ భారం ప్రజలపై పడదు.

### బంగాళాదుంపల సరఫరా

ప్రభుత్వంవారు ఉపకమండలంలోని ధర ప్రకారం బంగాళాదుంపల సరఫరాకు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంలో బంగాళాదుంపల సేకరణ, రవాణా మున్నగువాటికయే వ్యయాన్ని ప్రభుత్వమే భరిస్తుంది. దీనికై ప్రభుత్వం [illegible] లక్షలకుపైగా వ్యయానికి పాల్పడుతుంది."

ధాన్యాదుల సేకరణనుగురించి మంత్రి ఇలా అన్నారు. "రాబోయే నెలలు వర్షాకాలం కాబట్టి సరకు రవాణాకు కొంత అంతరాయం ఏర్పడుతుంది.

"నేను ఇటీవల మధుర, రామనాడ్, తిరునెల్వేలి, తిరుచినాపల్లి జిల్లాలలో పర్యటనసాగించాను. అక్కడ ధాన్యంనిల్వలు ప్రతిచోటా కనిపిస్తున్నవి. కాని, సేకరణ విషయంలోనే చిక్కువస్తున్నది.

ప్రస్తుతం ఉత్తరసర్కారు జిల్లాలలోకూడా ధాన్యసేకరణ సంతృప్తికరంగా లేదు. సివిల్ సరఫరాలకమిషనరును అక్కడికి వెంటనే వెళ్ళమన్నాను. ఆ ప్రాంతాలలో ధాన్యసేకరణ యత్నాలను పరిశీలించడానికి నేనుకూడా త్వరలో అక్కడికి వెళ్లనున్నాను.

విదేశాలనుంచి ధాన్యాదులు లభించినప్పుడు, భారతప్రభుత్వం సహాయంచేయలేనప్పుడు మనం స్వశక్తిపై ఆధారపడక తప్పదు.

క్లిష్ట సమయంలో ధాన్యసేకరణ విషయంలో శాసనసభ్యులు చేయవలసినరీతిగా సహాయం చేయడంలేదు. కొందరు సేకరణకు అవాంతరాలు కూడా కల్పిస్తున్నారు. శాసనసభ్యులు వారివారి జిల్లాలలో పర్యటన సాగించి, వారి పలుకుబడిని ప్రయోగించిన పక్షంలో చాలావరకు ధాన్యసేకరణ సంతృప్తికరంగా సాగగలదు."

ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఇలా అన్నారు: సేకరణ విషయంలో రైతులు, రైతు ప్రచారకుల సహాయాన్ని కోరడానికి ప్రభుత్వం ఎంతమాత్రం సంకోచించదు.

ఉత్పత్తిదారు తనవద్ద అవసరంగావున్న ధాన్యాన్ని అధికారులకు తప్పనిసరిగా అందజేయడానికి తీవ్రంగా చర్యతీసుకుంటున్నాము అయినా, ఉత్పత్తిదారుకు ధాన్యం పంటవిషయంలో నిరుత్సాహం కలిగేలాగ చేయకూడదు. ఈ ఆహార సమస్య అయిదు సంవత్సరాలవరకు ఈ విధంగా వుండబోతుంది. కాబట్టి వ్యవసాయంమీద ఉత్పత్తిదారులకు విసుగుపుట్టేలాగ చేయకూడదు.

## పేరాల కాంగ్రెసు నూతన అధ్యక్షుని ఎన్నిక రద్దు

చీరాల, ఆగస్టు 21— పేరాల పట్టణ కాంగ్రెసు కార్యదర్శి, దామర్ల శ్రీరాములుగారు ఈ విధంగా ప్రకటన చేస్తున్నారు

"ఈనెల 7 వ తేదీ పేరాల పట్టణకాంగ్రెసు కమిటీ సభ్యులు శ్రీ శింగిరేసు లక్ష్మీనారాయణ గారు మరి నలుగురుకలిసి పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు నందం వెంకటేశ్వర్లుగారిపై విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదించి కొత్త అధ్యక్షుని, కొత్త కార్యదర్శిని, మరి కొందరు కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నట్లు జిల్లా కాంగ్రెసు సంఘం వారికి తెలియజేయగా. కాంగ్రెస్ నిబంధనల ప్రకారం వారి ఎన్నిక చెల్లనేరదని సదరు ఎన్నికను రద్దు చేశామని జిల్లా కాంగ్రెసు కమిటీవారు 12 వ తేదీన సమాధానం పంపివున్నారు. కనుక శ్రీ నందం వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతను వున్న కమిటీ చేసే కార్యాలలో ఎల్లరు సహకరించాలని కోరుతున్నాను."

## చిటగాంగ్ వరదలు

ఢక్కా, ఆగస్టు 22— తూర్పు బెంగాల్ ప్రధాని క్వాజా నజీముద్దీన్, ఆర్థికశాఖ మంత్రి మిస్టర్ హమీదుల్‌హక్ నిన్న విమానంలో వెళ్ళి చిట్టగాంగ్, ఫేని వరద ప్రాంతాలను సందర్శించారు.

వీరు ప్రయాణించేసిన విమానం చాలా కొద్ది ఎత్తులో వెళ్లడంవల్ల వరద ప్రదేశాలన్నీ స్పష్టంగా చూడగల్గారు. [illegible]

మొత్తం 53 [illegible] 12 గంటలసేపు [illegible]

[illegible] ప్రజాఆరోగ్యశాఖకు చెందిన డైరక్టర్ తెలియజేశారు.

## ఢాకా, కరాచీలలో పెద్ద రేడియో స్టేషన్లు

### వర్తమానాలు పంపుకోడానికి

కరాచీ, ఆగస్టు 23— ఢాకా, కరాచీలలో శక్తివంతమైన రేడియో స్టేషనులను స్థాపించడానికై రెండు పెద్ద వైర్‌లెస్ సెట్టులను కొనడానికి పాకిస్థాన్ ప్రభుత్వం రహదారులశాఖ నిశ్చయించింది.

ఢాకా, కరాచీల మధ్య టెలిగ్రాఫ్, టెలిఫోన్ లైనులు వెయ్యాలంటే అవి ఇండియన్ డొమీనియన్ మీదుగా వెళ్లవలసి వుంటుంది గనుక, అవి లాభంలేదని భావించబడింది.

## క్వెట్టాలో కర్ఫ్యూ

### మతకలహాలలో మొత్తం 60 మంది దుర్మరణం: 98 మందికి గాయాలు

కరాచీ, ఆగస్టు 23— క్వెట్టాలో ఆగస్టు 20 వ తేదీని ప్రారంభమైన అల్లరులలో ఆగస్టు 22 సాయంత్రంవరకు 60 మంది మరణించారనీ 98 మందికి గాయాలు తగిలాయని అంచనా వేయబడినట్టు క్వెట్టానుంచి చేరిన ఒకవార్త తెలుపుతున్నది.

ఈ రాత్రి కొత్తగా మూడుయిండ్లు తగులబెట్టబడినవని, మంటలు తిరిగి రగుల్కొన్న సంఘటనలు అత్యధికంగా జరిగాయని కూడా తెలుస్తున్నది.

క్వెట్టాకు 5 మైళ్ల సమీపంలోవున్న ఒక ప్రదేశంలో దుండగీండ్రు రైలు పట్టాలను తొలగించడంవల్ల రైళ్ల రాకపోకలకు కొంత అవరోధంకలిగిందని అధికారరీత్యా తెలియవచ్చింది క్వెట్టా-సిబిరోడ్ లైన్‌లో ఈ సంఘటన జరిగింది. ఈ ప్రదేశానికి సమీపంలోవున్న కొన్ని ప్రాంతాలలో లూటీలు, హత్యలు జరిగినట్లుకూడా వార్తలు చేరుతున్నవిగాని అవి అధికారరీత్యా ధ్రువపడలేదు.

అరాజకాలు వ్యాపించకుండా మిలిటరీ తగిన బందోబస్తు చేస్తున్నది. అధికంగా మిలిటరీ సాయం కూడా కోరబడింది.

క్వెట్టా పట్టణంలో సాయంత్రం 3 గంటలనుంచి ఉదయం ఆరు గంటలవరకు కర్ఫ్యూ విధించబడింది.

శాంతి పరిస్థితులు తిరిగి చేకూర్చడానికి ప్రభుత్వోద్యోగులకు ముస్లింలీగ్‌వారు తోడ్పడుతున్నారు. తగినరీతిని తాముకూడా సాయపడగలమని లీగ్ నేషనల్‌గార్డ్స్ తెలియపరిచింది.

పాకిస్తాన్ రహదారి శాఖామంత్రి సర్దార్ అబ్దుల్ రాబ్ నిష్తార్ రేపు విమానంలో క్వెట్టాకు బయలుదేరుతారని తెలుస్తున్నది.

## హెన్రీ గ్రాడీ బొంబాయి ఆగమనం

### ఆగస్టు 24 వ తేదీని

బొంబాయి, ఆగస్టు 23— ఇండియాలో అమెరికారాయబారిగా నియమించబడ్డ డాక్టర్ హెన్రీగ్రాడీ ఆగస్టు 24 వ తేదీని బొంబాయి వస్తాడు. ఈసారి ఆయన ఈదేశంలో ఆరులోజులుమాత్రమే వుంటాడు.

ఆయన అనేకమంది ప్రభుత్వాధికారులను, ప్రముఖవ్యాపారస్థులను కలుసుకుంటాడు.

ఆయన 26 వ తేదీని బొంబాయి రోటరీ క్లబ్‌లో ఉపన్యసిస్తాడు.

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు
రాజమంద్రి
(మందులను ప్రసిద్ధముగ తయారుచేయువారు)

(బహిష్టు) ఏ హేతువువలన ఆగిపోయినను, విరసాయమైన బుతుప్రవర్తిని (గవర్నమెంటు రిజిస్టరు) సేవించినచో మూడు రోజులలో తిరిగి యథాప్రకారము మొదలు పెట్టును. రూ. 3. సంతాన నిరోధమునకు వర్పతి తాత్కాలికము రూ. 2.
ఎల్లకాలము రూ. 4-8-0. వి. పి. అణాలు 13
(ఒటుంబిజము) ఒప్పుకాయవాపు, బూరకాలు, ఒటుబీజము, వాతరోగము, వి. హెచ్. ఆయిల్‌తో వెంటనే నివారింపబడును. మొప్పవాపుట, నొప్పి, వాపు, శీఘ్రమే పోవును. రు. 3.
లోపలికి మందు రూ. 2. వి. పి. అణాలు 0-13-0
KAVIRAJ R. N. CHAKRAVARTY (A.P.), Bhowanipore : : CALCUTTA 25.
Stockists: APPAH & CO., 286, China Bazar Road or Esplanade, MADRAS.

కుష్టు ★ బొల్లి
నగిరా మహమద్దులు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స; క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

దేశాయిగారి వనితాజీవన్
అకాల బహిష్టు, శ్వేతరక్త ప్రదరములు, బుతుశూల మొదలగు స్త్రీల గర్భాశయరోగములను గుణపరచును. బుడ్డి 1కి రు. 1-12-0
దేశాయిగారి బ్రహ్మీ ఆమ్లా
వెంట్రుకలు వృద్ధిపరచుటకును, మెదడునకు చల్లదనమునకును బుడ్డి 1కి 1-0-0
దొరకుచోట్లు:—
బెజవాడ:—శ్రీ చంద్రమౌళీశ్వర కంపెనీ.
రాజమండ్రి:—ఈశ్వరదాస్ కంపెనీ.
గుడివాడ:—జి. సత్యనారాయణరావు.
ఏలూరు:—సాంబశివ మెడికల్ స్టోర్సు.
మండపేట:—కె. కనకయ్య బ్రదర్సు.
దామోదర్ అండ్ కో
ఆఫీసర్ షాపు బిల్డింగ్సు — బెజవాడ




శిరోజవర్ధిని, హెయిర్ టానిక్
ప్రకృతి కనుగుణంగా, శిరోజాలను సంరక్షిస్తుంది.
శిరోజవర్ధినిలోగల దినుసులు ప్రతి వెండ్రుక మొలకెత్తే చోట రంధ్రంలో ప్రవేశించి, అక్కడ పుష్టిని కలిగించగలవు — ప్రకృతి కనుగుణమైన విధంగా. దీనిలో కలిసిన ద్రవ్యాల ప్రభావంవల్ల జుట్టుకు క్రొత్త జీవం వస్తుంది. ఆరోగ్యకరమైన జుట్టుపెరుగుతుంది నల్లబడుతుంది [illegible]
శిరోజవర్ధిని ఉపయోగిస్తే ఈ చెప్పిన గుణాలన్నీ కనబడతవి.
ఉపయోగించే విధానం
మీ ప్రాంతంలో దొరికే స్వచ్ఛమైన కొబ్బరినూనెగాని, నువ్వుల నూనెగాని, మరి యే యితర వెజిటబుల్‌నూనెగాని తెచ్చి, [illegible] శిరోజవర్ధిని నూనె [illegible] ఆమోఘమైన తలనూనె తయారౌతుంది.
ఏషియన్ కెమికల్ ప్రాడక్ట్

ఇంద్రియపుష్టి తగ్గినవని వ్యసనపడనేల!
“పంచబాణ రసాయనము”
వెంటనే సేవింపుము
20 రోజులకు 40 మాత్రలు వెల రు. 10/- మాత్రమే
వాడుకలోనున్న 100 విధములగు ఆయుర్వేద ఔషధములు [illegible] కేటలాగు ఉచితం
ఆయుర్వేదాచార్య శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి,
ఆంధ్రరత్న ఆయుర్వేదనిలయం, బ్రాడీపేట, గుంటూరు

# నిజాం ప్రజాసమరంలో నూతన పరిణామం

## శాసనసభ బహిష్కరణకు ప్రాగ్రెసివ్‌పార్టీ తీర్మానం

హైదరాబాద్, ఆగస్టు 24—

హైదరాబాద్ అసెంబ్లీలోని ఇండిపెండెంట్ ప్రొగ్రెసివ్‌పార్టీ నేటినుంచి ప్రారంభమవుతున్న అసెంబ్లీ కార్యక్రమాన్ని బహిష్కరించాలని నిశ్చయించింది.

మొత్తం అసెంబ్లీ సభ్యులసంఖ్య 132 లో ప్రొగ్రెసివ్ పార్టీ సభ్యుల సంఖ్య 33.

### పోస్టల్ కమిషనర్ విచారణ

వర్ధునిలోని ఇండియన్ యూనియన్ తపాలా పీసుపై ప్రతిష్ఠించిన ఇండియన్ యూనియన్ పతాకకు జరిగిన అవమానం గురించి విచారణ జరపడానికి ఇండియన్ పోస్టల్ కమిషనర్ పర్భని వెళ్ళినట్లు హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కార్యాలయం వారివలనట్టి తెలుస్తున్నది.

### సంస్థానంలో అనేకంగా అరెస్టులు

హైదరాబాద్‌లో అరెస్టులు కొనసాగుతూనే ఉన్నవి. నిన్న సాయంకాలం సుల్తాన్‌బజార్ ప్రాంతంలో బహిరంగసభల నిషేధాజ్ఞను ఉల్లంఘించడానికి ప్రయత్నించిన నలుగురు కాంగ్రెస్ ప్రచారకులను పోలీసులు అరెస్టు చేశారు. కాంగ్రెసువాదులు పక్కనఉన్న రెండు సినిమా హాళ్ళనుంచి వస్తున్న జనానికి స్టేట్ కాంగ్రెస్ వాంఛలను తెలిపే కరపత్రాలు పంచిపెట్టారు. అరెస్టయిన వారిలో ఒకరు సినిమాగేటులో నిలబడి బహిరంగంగా ప్రసంగించారు. రెండు సినిమాలున్న ప్రదేశాన్ని పోలీసులు కొంతసేపటివరకు కాపలాకాచారు.

ఓరంగల్ నగర కాంగ్రెస్ కార్యదర్శి, మరి యిద్దరు కాంగ్రెస్‌వాదులు ఆగస్టు 17 వ తేదీన ఇండియన్ యూనియన్ పతాకాలతో ఓరంగల్ నగరవీధులలో వెళుతుండగా అరెస్టుచేయబడ్డారని స్టేట్‌కాంగ్రెస్ కార్యాలయం ప్రకటించింది. సిర్పూరు గ్రామంపై పోలీసులు దాడిచేసి అత్యాచారాలు జరిపారని, నల్లగొండ, జనగాంపట్టణాలలో కాంగ్రెస్‌వాదులు అరెస్టుచేయబడ్డారని స్టేట్ కాంగ్రెస్ ప్రకటించింది. పానింబర్‌బండి గంగినేనికి వచ్చినప్పుడు పోలీసులు బండిపైవున్న ఇండియా జాతీయపతాకాన్ని తీసివేశారనికూడా స్టేట్‌కాంగ్రెస్ ప్రకటించింది.

### సుజాత్ నగర్‌లో

ఇల్లెందుతాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ చరుగుండ్ల రంగారావు, శ్రీ వీరం వెంకటనరసయ్య, శ్రీ దేసరి వెంకటరావుగారలు సుజాత్ నగర్‌లో (ఒరంగల్ జిల్లా) అరెస్టుచేయబడి ఒరంగల్‌కు తీసుకు పోబడ్డారు.

### ఖమ్మంమెట్టులో

ఆగస్టు 7 వ తేదీన అరెస్టుచేయబడిన శ్రీ పైడిపల్లి రామయ్య, ఆగస్టు 9 వ తేదీన అరెస్టు చేయబడిన శ్రీ పలిసెల కృష్ణమూర్తి, డాక్టర్ ప్రతివాది భయంకరాచార్యగారలు ఒరంగల్‌కు తీసుకొనిపోబడ్డారు.

కరీం నగర్‌జిల్లా అంతటా హైదరాబాద్ దీక్షదినం జరుపబడింది. నిషేధాజ్ఞలను వుల్లంఘిస్తూ బహిరంగసభలు ఉత్సవాలు జరుపబడ్డాయి.

### పోలీస్ పటేల్ రాజీనామా

స్టేట్ కాంగ్రెస్‌పట్ల సద్భావ సూచకంగాను, ప్రభుత్వ దమననీతిపట్ల నిరసనగాను వల్లభి (ఖమ్మంమెట్టు తాలూకా) పోలీస్ పటేల్ శ్రీ ఐతా వెంకటకృష్ణరావు, మాలీ పటేల్ శ్రీ గోపాలరావుగారు తమ పదవులకు రాజీనామా యిచ్చారు.

మధిరలో శ్రీ చింతపల్లి రామారావు అరెస్టు చేయబడ్డారు.

### పర్భని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని అరెస్టు

పర్భనిజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ వాసుదేవరావ్ బసోలేను, శ్రీ కేశవరావ్ దేవుల్ గావ్‌ంకర్‌ను పోలీసులు హింగోలీలో అరెస్టు చేశారు. వీరి అరెస్టుకు నిరసనగా హింగోలీలో పూర్తిగా హరతాళం జరిగింది.

కురుందాలో ఆగస్టు 15 వ తేదీన శ్రీ కానేవర్ బన్సీలాల్‌జీ, శ్రీ వెంకటస్వామి, మరి యిద్దరు కాంగ్రెస్‌వారు అరెస్టు చేయబడ్డారు.

### బోమన్‌పహాడ్‌లో

బోమన్ పహాడ్ గ్రామంలో త్రివర్ణపతాకం స్థాపించినందుకు శ్రీ రాజన్న, శ్రీ అబ్బయ్య గారలు అరెస్టు చేయబడ్డారు. త్రివర్ణపతాకాన్ని పోలీసులు జప్తుచేశారు.

అవ్సల్, మానుకోట, విరా (బీదర్ జిల్లా) గ్రామాలలో నిషేధాజ్ఞలకు వ్యతిరేకంగా సభలు జరిగాయి. ఆగస్టు 15 వ తేదీన నాందేడ్‌జిల్లాలోని ప్రముఖ కాంగ్రెస్‌వాదులు శ్రీ విఠల్‌రావ్, శ్రీ పి. వి. జంగంగారలు అరెస్టు చేయబడ్డారు.

### అబ్కారీచట్టం ఉల్లంఘన

నాందేడ్‌జిల్లాలోని దెగ్లూరుగ్రామం ప్రజలు అబ్కారీ చట్టాన్ని వుల్లంఘించి ఈతచెట్లను నరికివేశారని స్టేట్‌కాంగ్రెస్ కార్యాలయానికి వార్తలు వచ్చాయి.

# మైసూర్‌లో సత్యాగ్రహోద్యమం

## ప్రజలు తోడ్పడాలని స్టేట్‌కాంగ్రెస్ కార్యవర్గం ప్రకటన

(మన విలేఖరి)

బెంగుళూరు, ఆగస్టు 23—

మైసూర్ స్టేట్ కాంగ్రెస్ తలపెట్టిన సత్యాగ్రహ సమరంలో ప్రజలుకూడా తోడ్పడాలని వివరిస్తూ స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం నేడొక ప్రకటన చేసింది. ఆ ప్రకటనలో ఇలా వున్నది:

"మైసూర్ కాంగ్రెస్‌కమిటీ ఆదేశానుసారం మైసూరు నియమ నిబంధనావళిని రద్దుపరచి సెప్టెంబర్ 1 వ తేదీనుంచి సత్యాగ్రహ సమరానికి ప్రథమ నియంతగా స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుని నియమించడానికి కార్యవర్గం తీర్మానించింది.

"సెప్టెంబర్ 1 వ తేదీన సంస్థాన మంతటా ప్రజలను హర్తాళం జరపమని కోరుతున్నాము. ప్రభాత భేరీలు, ఊరేగింపులు జరిపి జాతీయపతాకం ప్రతిష్ఠించవలసిందిగాను, సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వ సంస్థాపనకై బహిరంగ సభలలో తీర్మానాలు చేసి తగురీతిని సత్యాగ్రహ ప్రతిజ్ఞలను తీసుకొనవలసిందిగాను కోరుతున్నాము.

"భారత స్వాతంత్ర్య సమరంలోవలెనే యిక్కడ కూడా అహింసా సిద్ధాంతాలకు కట్టుబడి సత్యాగ్రహోద్యమం చెయ్యవలసినదిగా కార్యవర్గం కోరుతున్నది. అయితే, ఈ సందర్భంలో సూచనలను సవివరంగా కార్యవర్గం కొద్ది రోజులలోనే తెలుపుతుంది.

"సత్యాగ్రహోద్యమం శక్తివంతమైనదిగా చెయ్యడానికి సత్యాగ్రహ సమరంలో తోడ్పడవలసిందిగా ప్రజలను ముఖ్యంగా, కాంగ్రెస్ వాదులను కోరుతున్నాము.

కాంగ్రెస్ ఆశయాలు సంపూర్తిగా సిద్ధించే వరకు సత్యాగ్రహం కొనసాగగలదని కార్యవర్గం స్పష్టీకరిస్తున్నది. సత్యాగ్రహాన్ని విరమించమని ఆదేశించే అధికారం ఉద్యమ సారథియైన నియంతకు కార్యవర్గ సభ్యులకు మాత్రమే వుండగలదని కార్యవర్గం తీర్మానించింది.

ప్రస్తుత పరిస్థితిని తెలియపరుస్తూ మైసూర్ మహారాజాకు ఒకలేఖను కూడా పంపాలని కార్యవర్గం తీర్మానించింది.

### నాయకుల సంసిద్ధత

స్టేట్ కాంగ్రెస్ కార్యక్రమానుసారం కాస్పర్ జిల్లాలో పర్యటించడానికి శ్రీ కె. టి. భాష్యం కాంగ్రెస్ వాదుల మొదటి జట్టుతో ఈ ప్రాతఃకాలం బెంగుళూరునుంచి బయలుదేరి వెళ్ళారు. ఆనెకల్‌లో పర్యటించడానికి రెండవ జట్టు వెంటబెట్టుకొని ఈ సాయంత్రమే శ్రీ టి. సిద్ధలింగయ్య వెళ్ళారు.

స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు, సత్యాగ్రహ ప్రథమనియంత శ్రీ కె. సి. రెడ్డిగారు రేపు యింకొక జట్టుతో కోలార్‌కు వెళుతారు.

### ప్రభుత్వం ఆలోచనలు

ప్రస్తుతం మైసూర్ దివాన్‌గా పనిచేస్తున్న సర్ ఎ. వి. యం. రామస్వామి అధ్యక్షతను మైసూర్ ప్రభుత్వ కార్య నిర్వాహకవర్గం ఈ ప్రాతఃకాలం అత్యవసర సమావేశం జరిపింది.

స్టేట్ కాంగ్రెస్ సత్యాగ్రహంవల్ల ఉత్పన్నం కాబోయే రాజకీయ పరిస్థితినిగురించి, ఆ పరిస్థితిని ఎదుర్కొనడానికి తీసికొనదగు చర్యలు గురించి ఈ సమావేశంలో చర్చించబడిందని తెలుస్తున్నది.

## మైసూర్ కాంగ్రెస్ సత్యాగ్రహోద్యమాన్ని బలపరచాలి

### సంస్థానంలోని తమిళ సోదరులకు శ్రీ కామరాజనాడార్ విజ్ఞప్తి

మద్రాసు, ఆగస్టు 22—

బాధ్యతాయుత ప్రభుత్వ సాధన నిమిత్తం ప్రస్తుతం మైసూరు సంస్థాన కాంగ్రెసు తలపెట్టిన ఉద్యమాన్ని బలపరచవలసిందిగా మైసూర్ సంస్థానంలోని తమిళ సోదరులకు శ్రీ కె. కామరాజనాడార్ (తమిళనాడు కాంగ్రెసు సంఘాధ్యక్షుడు) విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో శ్రీ కామరాజనాడార్ ఈ క్రింది ప్రకటన చేశారు: "బాధ్యతాయుత ప్రభుత్వ సాధన నిమిత్తం మైసూరు సంస్థాన కాంగ్రెస్ సెప్టెంబర్ 1 వ తేదీ నుంచి సత్యాగ్రహోద్యమాన్ని సాగించనున్నది. స్వాతంత్ర్య ప్రియులందరూ ఈ ఉద్యమాన్ని బలపరచాలి. ధైర్యసాహసోపేతులైన మైసూరు ప్రజలకు ఈ ఉద్యమంలో విజయం నిశ్చయమనే నాదృఢవిశ్వాసం. ఈ ఉద్యమానికి సంస్థానంలోని తమిళ సోదరులందరూ తోడ్పడాలి. మైసూరు సంస్థాన కాంగ్రెసుకు నేను చేయగల సహాయమంతా చేస్తానని అభయ మొసగుతున్నాను."

### మైసూరు కార్మికులకు శ్రీ భాష్యంగారి విజ్ఞప్తి

బెంగుళూరు, ఆగస్టు 21—

శ్రీ కె. టి. భాష్యంగారు (మైసూరు సంస్థాన కార్మిక ఫెడరేషన్ అధ్యక్షుడు) సంస్థానమంతటా గల కార్మికులకు సంస్థాన కాంగ్రెస్ సత్యాగ్రహోద్యమాన్ని బలపరచవలసిందని విజ్ఞప్తిచేశారు. ఈసందర్భంలో ఆయన ఈక్రిందిప్రకటనచేశారు:- "సెప్టెంబర్ 1 వ తేదీని మైసూరుసంస్థానకాంగ్రెస్ సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభిస్తుంది. దానిని ఆమోదిస్తున్నట్లు సూచకంగా ఆరోజున కార్మికులందరు పనులకు వెళ్లడంమానివేసి సంపూర్ణంగా హర్తాళం జరపాలి. కార్మికులు సత్యాగ్రహోద్యమంలో చేరదలచినచో వారికి, స్వాగతమొసగుతాము. ఈ ఉద్యమంలో వారెంతమంది చేరితే అంతజయప్రదంగా సత్వరంగా మైసూరు మహారాజు యాజమాన్యంకింద బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనాశయం సిద్ధిస్తుంది."

గుంటూరు జిల్లా రాజకీయ బాధితుల మహాసభ సెప్టెంబరు 5 వ తేదీని మధ్యాహ్నం 1 గంటకు తెనాలి రత్నహాలులో శ్రీ విజయకామరాజుగారి అధ్యక్షతను జరుగుతుంది. శ్రీ కళా వెంకటరావుగారు సభను ప్రారంభం చేస్తారు.

# ఇండియన్ యూనియన్‌లో భోపాల్ చేరిక

## ఇంకా ధ్రువపడలేదట

భోపాల్, ఆగస్టు 23—

భోపాల్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో ప్రవేశించినట్లు అధికారరీత్యా ఇక్కడ ధ్రువపడలేదని ప్రకటింపబడింది. 24 వ తేదీన జరుగగల భోపాల్ సంస్థాన సర్వపక్ష ప్రజానాయకుల సమావేశం తర్వాతగాని, ఏలాటి అధికార ప్రకటన జరుగబోదని ఇక్కడ అనుకుంటున్నారు.

# పాకిస్థాన్‌లో జునాగఢ్ సంస్థాన ప్రవేశం

## 25 వ తేదీన నవాబ్‌తో స్టేట్‌శాఖ ప్రతినిధి చర్చలు

బొంబాయి, ఆగస్టు 23—

జునాగఢ్ సంస్థానం పాకిస్థాన్ డొమినియన్‌లో చేరడం గురించి, తత్పరిణామంగా సంస్థానప్రజలలో వుదయించిన ఆందోళనగురించి నవాబుతోను ప్రజాప్రతినిధులతోను చర్చించడానికి ఇండియా ప్రభుత్వం స్టేట్‌శాఖకు చెందిన సివియర్ వుద్యోగి ఆగస్టు 25 వ తేదీన జునాగఢ్ రానున్నాడని తెలుస్తున్నది.

కథియవాడ్ సంస్థానాల ప్రజామండలి ప్రతినిధులు ఆ ఉద్యోగిని చూచి జునాగఢ్ సంస్థానం పాకిస్థాన్ డొమినియన్‌లో చేరడంగురించి తమ అభిప్రాయాన్ని వివరిస్తారు.

### నవాబ్ నిర్ణయానికి నిరసన

జునాగఢ్ నవాబ్ నిర్ణయానికి నిరసనగా కథియవాడ్ అంతటా, ప్రజామండలి ఆధ్వర్యాన బహిరంగసభలు జరుగుతున్నవి. బొంబాయిలోని జునాగఢ్ పౌరులు జునాగఢ్ రేవులను బహిష్కరించాలని, సంస్థాన ప్రభుత్వానికి ప్రతికూలంగా ప్రత్యక్షచర్య జరుపాలని నిర్ణయించారు.

స్టేట్‌శాఖ ఉద్యోగి జునాగఢ్ ప్రకటనలో స్థానిక "గిరాసియాలను" 400 చిన్న హిందూ జాగీర్దార్లను చూచి వారి అభిప్రాయాలను సేకరిస్తారు. బ్రిటిష్ సార్వభౌమాధికారం పైబడలగానే తాముకూడా సర్వ స్వతంత్రులైనామని ఈ గిరాసియాలు అనుకుంటున్నారు.

25 వ తేదీన జరుగగల చర్చలలో పాల్గొనడానికి బొంబాయిలోని కథియవార్, జునాగఢ్ ప్రముఖులు రాజ్‌కోట్ బయలుదేరారు.

# పాకిస్థాన్ ప్రవేశ నియమావళి

## సిద్ధపరచడంకోసం త్వరలో రాయబార సంఘం నియామకం

కరాచీ, ఆగస్టు 22—

పాకిస్థాన్ ప్రభుత్వం పాకిస్థాన్ డొమినియన్‌లో చేరదలచిన సంస్థానాలకు ప్రవేశ నియమావళిని సిద్ధపరచడంకోసం రాయబారాల సంఘాన్ని ఆరుగురు రాజ్యాంగ పరిషత్ సభ్యులతో నెలకొల్పనున్నట్లు నేడు తెలిసింది.

రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడు జనాబ్ ఎం. ఎ. జిన్నా ఈ సభ్యులను నియమిస్తారు. రాయబారాల సంఘం సెప్టెంబర్ మూడవ వారం నుంచి పని ప్రారంభించగలదు.

పరిహద్దులోని దీర్, స్వాత్, చిత్రాల్ సంస్థానాలు కథియవాడ్‌లోని జోనాగఢ్ సంస్థానం, భావల్‌పూర్, ఖైర్‌పూర్ సంస్థానాలు పాకిస్థాన్‌లో చేరడానికి అంగీకరించాయని నేడు ధ్రువపరచబడింది. పరిహద్దులోని మూడు సంస్థానాల (దీర్, స్వాత్, చిత్రాల్) ప్రతినిధులు ఇటీవల పాకిస్థాన్ గవర్నర్ జనరల్‌తోను, పాకిస్థాన్ ప్రధానితోను సంప్రతించారు.

# పాకిస్థాన్‌తో కలాత్ సంస్థానం సంప్రతింపులు

కరాచీ, ఆగస్టు 23—

ఇటీవల స్వాతంత్ర్యం ప్రకటించిన కలాత్ స్టేట్ పాకిస్థాన్ ప్రభుత్వంతో రక్షణ, విదేశాంగ వ్యవహారాలు, రహదార్లు - ఈ మూడింటి విషయమై సంప్రతింపులు జరుపగలదు. కలాత్ స్వాతంత్ర్యాన్ని పాకిస్థాన్ ఇదివరకే అంగీకరించింది.

పాకిస్థాన్‌లో చేరదలచిన సంస్థానాలకు మరునటి పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్ సమావేశంలో ప్రాతినిధ్యం ఉండగలదని తెలుస్తున్నది.

# వినయాశ్రమం

ఆగస్టు 15 వ తేదీవుదయం వినయాశ్రమంలో విశ్వసందేశంవల్ల స్వరాజ్య విజయస్తూపం (శిలాస్తంభం) స్థాపింపబడింది. ఆచార్య రంగాగారు జాతీయపతాకం ప్రతిష్ఠించారు. ఆయన యాజమాన్యాన రామలింగేశ్వర దేవాలయంలో హరిజన ప్రవేశంజరిగింది. భారతమాతపటం మేళతాళాలతో ఊరేగించబడింది. రెండున్నర గంటలసేపు పిన్నలు, పెద్దలు 59 మంది నూలువడికారు. 700 మంది హరిజనులకు అన్న ప్రదానం జరిగింది. ఉదయం, సాయంత్రం బహిరంగసభలు జరిగినవి.

జయపూర్, ఆగస్టు 22—

జయపూర్ సంస్థాన లెజిస్లేటివ్ కౌన్సిల్ బడ్జెట్ సమావేశం జయపూర్ ప్రధాని సర్ వి. టి. కృష్ణమాచారి అధ్యక్షతను ఆగస్టు 27 వ తేదీనుంచి ప్రారంభం కాగలదు.

### తాడేపల్లిగూడెం "బట్టలు, నూలు" వర్తకుల సంఘంలో చీలికలు

తాడేపల్లిగూడెం, ఆగస్టు 20—

ఇచ్చటి "బట్టలు, నూలు" వర్తకుల సంఘం లోనివారు కొందరు సభ్యులు సంఘంనుంచి విడిపోయి వేరేసంఘం స్థాపించుకున్నారు. దానికి శ్రీ పనిమెట్టి సత్యనారాయణగారు అధ్యక్షుడు, శ్రీ అలపాటి వెంకటరత్నంగారు కార్యదర్శి.

# పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు

## రాజ్యాంగ సలహాదారు నియామకం జరగదట

కరాచీ, ఆగస్టు 23—

పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తుకు అధికారపూర్వకంగా వేరె ఒక రాజ్యాంగ సలహాదారు నియమించబడబోడని తెలుస్తున్నది. పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు, రాజ్యాంగ శాస్త్ర ప్రవీణుడు అయిన కాయిదే ఆజాం జిన్నాయే, రాజ్యాంగ నిర్మాణంలో పరిషత్తుకు మార్గదర్శకుడుగా వుంటగలడనీ, ఈ పరిషత్తు కార్యదర్శి మిస్టర్ అహీర్ అహమ్మద్, కాయిదే ఆజాంకు ఈ విషయంలో సహాయపడతాడనీ తెలుస్తున్నది.

### ఇండియా, పాకిస్థాన్‌ల వ్యాపార సంబంధాలు

1948 వ సంవత్సరం, ఫిబ్రవరినెల మాసాంతం వరకు, పాకిస్థాన్‌లో టెక్స్‌టయిల్స్ మొదలైన వస్తువులను కంట్రోల్ చేయడం, పంపకంచేయడం యిప్పటిమాదిరిగానే కొనసాగుతుందని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

1947 వ సంవత్సరం ఆగస్ట్ 14 వ తేదీన కంట్రోల్‌లో వున్నవస్తువులను, టెక్స్‌టయిల్స్ సరఫరాకు సంబంధించిన విషయాలలో ఇండియా పాకిస్థాన్ డొమినియన్‌లు సాధారణమైన ఒడంబడికలు చేసుకోడమేకాక, 1948 వ సంవత్సరం మార్చి అనంతరం, వ్యాపారసంబంధమైన ఒడంబడికలు కూడా చేసుకోగలరని తెలుస్తున్నది.

### పాకిస్థాన్ ఉద్యోగులకు గృహవసతులు

పాకిస్థాన్ డొమినియన్ ప్రభుత్వంకొరకు నిర్మితమవుతున్న 55 భవనాలలోను, 25 భవనాలు పూర్తయినాయి. వచ్చే మాసాంతానికి తక్కిన 30 భవనాలు పూర్తికాగలవని భావించబడుతున్నది.

నూపరింటిండెంటులు నివసించడానికి 200 గృహాలువుంటవి: పాకిస్థాన్ ప్రభుత్వోద్యోగులు వీటిలో నలభై యిండ్లను ఆక్రమించారు. ఎనభై యిండ్లు ఆక్రమణకు సిద్ధంగావున్నవి. మరి ఎనభై యిండ్లు యింకా నిర్మాణంలో వున్నవి.

మినిస్టీరియల్ వుద్యోగుల కుటుంబాలకొరకు కడుతున్న 1200 యిండ్లలోను 200 పూర్తయినవి మరి 200 యిండ్లు ఆక్రమణకు సిద్ధంగా వున్నవి. 300 యిండ్ల నిర్మాణం చురుకుగా సాగుతున్నది. తక్కినవి అక్టోబర్‌లో పూర్తికాగలవు.

### ఖుత్‌బా లో జిన్నా నామధేయం

పాకిస్థాన్ కాలనీ మసీదులో శుక్రవారంనాడు "ఖుత్‌బా"లో (ఇస్లాం రాజవంశావళి) కాయిదే ఆజాం జిన్నా నామధేయాన్ని చదివారు. సింధు ప్రభుత్వం విద్యాశాఖమంత్రి మాలిక్‌పీర్ ఇల్లాహీబక్ష్ ప్రార్థనను నిర్వహించారు. ఆయన ఒక ప్రకటన చేస్తూ యిలా అన్నారు.

"ఈద్", "జుమ్మా" ప్రార్థనలు ముగిసిన తర్వాత, "ఖుత్‌బా"లో ముస్లిందేశపు రాజుపేరును పఠించడం ముస్లిముల సంప్రదాయం. పాకిస్థాన్ యిప్పుడు స్వతంత్ర దేశం కనుక, ముస్లిం దేశానికి నాయకుడైన కాయిదే ఆజాం పేరును, పాకిస్థాన్ అంతటా "ఖుత్‌బా"లో చేర్చడం అత్యంత సముచితం. స్వతంత్రమైన ముస్లిం రాజ్యాన్ని సూచించే ఈ విధానాన్ని పాకిస్థాన్‌లోని ముస్లిములందరు వెంటనే అనుసరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. స్వతంత్ర ముస్లిం రాజ్యమైన పాకిస్థాన్‌కు కాయిదే ఆజాం నిజమైన అధినేత."

"అమీరుల్ మిల్లత్ కాయిదే ఆజాం మహమ్మద్ అలీ జిన్నా" అని ఆయనపేరు చదవబడింది.

### సింధ్‌లో మద్య నిషేధం

సింధ్ ప్రభుత్వం, తన మద్యపాన నిషేధ విధానాన్ని అనుసరించి, టోకుగాను, చిల్లరగాను సారాలను అమ్మడానికి ముస్లిముల కిచ్చిన లైసెన్సు లన్నిటిని త్వరలోనే రద్దుపరచగలదని సింధ్ ప్రభుత్వం ఎక్సయిజుమంత్రి కాజీఫజులుల్లా నే డొక ఇంటర్వ్యూలో చెప్పారు.

సింధ్‌లో మద్యపాన నిషేధాన్ని పూర్తిగా అమలుజరిపేనిమిత్తం అన్నివిధాల చర్యతీసికోడానికి తాను ఆతృత పడుతున్నాననీ, ప్రతి శుక్రవారంనాడు సారాదుకాణాలన్నింటినీ మూసివేయవలసిందిగా పుత్తరువులు యివ్వదలచాననీ, 25 సంవత్సరాలకంటె తక్కువ వయస్సుగలవారు సారాదుకాణాలకు ప్రవేశించడాన్ని, నిరోధించే చట్టాన్ని కఠినంగా అమలు జరపదలుస్తున్నాననీ కూడా ఆయన చెప్పారు.

# ఇండియన్ యూనియన్‌కు పాకిస్థాన్ ప్రభుత్వం ధాన్య సహాయం

కరాచి, ఆగస్టు 21—

పాకిస్థాన్ ప్రభుత్వం ఇండియన్ యూనియన్ ప్రభుత్వంతో చేసుకున్న ఒడంబడికను మన్నించి కరువు ప్రాంతాలకు ఆహారధాన్యాలను పూర్తిగా పంపుతుందని పాకిస్థాన్ ఆహార, వ్యవసాయ, ఆరోగ్యశాఖ మంత్రి మిస్టర్ ఘజ్నఫర్ అలీఖాన్ విలేఖరుల ఇంటర్వ్యూలో చెప్పారు.

పాకిస్థాన్‌లోని వివిధ రాష్ట్రాలకు చెందిన ఆహార, వ్యవసాయశాఖ ప్రతినిధుల సమావేశం కరాచీలో వచ్చేనెలలో జరుగుతుందనీ అప్పుడు పాకిస్థాన్‌లోని ఆహార పరిస్థితిని గురించి చర్చించి నూతన విధానం నిర్ణయించబడుతుందనీ, ఆయన చెప్పారు. అది నవంబరు నెలనుంచి అమలులోకి రాగలదట.

అధికాహారోత్పత్తి ప్రచారం నిమిత్తమై మిస్టర్ ఘజ్నఫర్ అలీఖాన్ త్వరలో వివిధ రాష్ట్రాలలో పర్యటన చేస్తారు.

మద్రాసు, ఆగస్టు 23—

దక్షిణభారత రైల్వేసలహాసంఘ సభ్యునిగా శ్రీ పి. యస్. సుబ్రహ్మణ్యం నియమించబడినారు. మిస్టర్ ఆర్. అన్వర్ రాజీనామాచేయగా ఈ నియామకం జరిగింది.

# ఆంధ్రరాష్ట్రవార్తలు

### ఉమ్మాయూరు

స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో పురమంతా తోరణాలతో, జాతీయ పతాకాలతో అలంకరింపబడింది అన్ని భవనాలపైన జాతీయ ధ్వజాలు ప్రతిష్ఠింపబడినవి. [illegible] మంది పెద్దలు [illegible] మందికి అన్నదానం చేశారు. సినిమా కంపెనీ యజమానులు శ్రీ రామినేని [illegible] 500 మందికి తేనెటి విందుచేశారు. [illegible] మిల్స్ వారు తమ 1 000 మంది పనివారికి [illegible] పంచిపెట్టారు 15 వ తేదీ సాయంకాలం పేరు కొలది ప్రజలు [illegible] 125 జతల ఎద్దులగల రథంతో, ఏది రాళీలతో, [illegible] బళ్ళలతో, గుర్రపుబండ్లతో గొప్ప ఊరేగింపు చేశారు. తరువాత పెద్ద సభ జరిగింది.

### రామచంద్రపురం

15 వ తేదీ నుండి 17 వ తేదీ వరకు [illegible] నేషనల్ హైస్కూలు భవనంలో స్వాతంత్ర్య మహోత్సవాలు ఎంతో వైభవంగా ఉత్సాహవంతంగాను జరిగినవి. పెద్ద ఊరేగింపు జరిగింది. జాతీయపతాకం ప్రతిష్ఠింపబడింది. దేశనాయకుల చిత్రపటప్రదర్శనం, బహిరంగసభ జరిగినవి.

### నరసరావుపేట

స్వాతంత్ర్య దినోత్సవాలు నరసరావుపేటలో గొప్పగా జరిగినవి. ప్రతిగృహం [illegible] పతాకాలతో అలంకరింపబడింది 14 వ తేదీ రాత్రి 12 గంటలకు [illegible] పట్టణంలో [illegible] యిచ్చారు [illegible] వచ్చినవారి [illegible] చేశారు మోటారు [illegible] చేసి పూలేగింపు జరిపారు [illegible] సభలు జరిపారు.

### అనకాపల్లి

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో 15 వ తేదీని అనకాపల్లిలోని ఐర్నా కాంపౌండులు, చేనేత సహకారసంఘం [illegible] ఉత్సవం జరిపారు. శ్రీ గుర్జాల నారాయణమూర్తిగారు సభకు అధ్యక్షతవహించారు. ప్రభాత భేరీ, జాతీయపతాక ప్రతిష్ఠాపన జరిగినవి. శ్రీ దొప్పలగడ్డ సత్యనారాయణగారు "భారత స్వాతంత్ర్యం సహకారోద్యమం" అనే విషయాన్నిగురించి ఉపన్యసించారు.

# బాపట్ల, ఒంగోలు తాలూకాలలో ప్రజల దారుణ క్షుద్బాధ

## శ్రీ అక్కల కోటయ్యగారి ప్రకటన

చీరాల, ఆగస్టు 21—

గుంటూరుజిల్లా కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు శ్రీ అక్కల కోటయ్యగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:—

"బాపట్ల, ఒంగోలు తాలూకాలలో యిన్‌స్పెక్టర్ రేషనింగు ఉన్నచోట్ల బియ్యం సరఫరా బొత్తిగా జరగడంలేదు. కొన్నిచోట్ల నెలలో వారం రెండువారాలకు మాత్రమే రేషను యిస్తున్నారు ఒంగోలునుంచి చీరాలవరకుగల గ్రామాలవారు ఆకలిబాధ భరించలేక బియ్యంకొంటు అప్పికట్లనుంచి తెనాలివరకు గల పంట గ్రామాలకు వందలు, వేలుగా వెళ్లి బియ్యం తీసుకు పోతున్నారు. వీరందరు కాయకష్టంవల్ల జీవిస్తున్న నిరుపేదలు. ఒంగోలునుంచి ఉదయం బయలుదేరే కోచీలో, మధ్యాహ్నం రైలుబండ్లలో ముప్పాతికవంతు ఆకలియాత్రీకులే ప్రయాణీకులు. ఈ అభాగ్యులు తెచ్చుకునే బియ్యం రెండునుంచి పదిమానికలవరకు మాత్రమే. వీరిలో చాలామంది స్వంతఉపయోగంకొరకు. ఏకొద్దిమంది మాత్రమో పోలీసు వారికి భయపడి బియ్యంతెచ్చుకోలేని మధ్యతరగతి ప్రజలకు అమ్మడానికి తెస్తున్నారు. అంతేగాని వీరు గిడ్డంగులలో దాచి బ్లాకుమార్కెటు చేసేవారుకాదు.

వీరు ఈ విధంగా బియ్యం తీసుకు రాకపోతే ఆయా గ్రామాలవారు నిత్యం పస్తు ఉండవలసిందే. ప్రభుత్వం డిపోలలో బియ్యం యివ్వనపుడు వీరందరును మట్టితిని, మంచినీరు త్రాగి బ్రతకగలరా? లేక ఆకలిమంటలకు మండి మసిఅయి పోవలెనా? రేషనింగు, పోలీసు అధికారులు వీరిపెట్టే బాధలు వర్ణనాతీతం-లాఠీలతో మోదడం లాగి క్రిందపడవెయ్యడం. స్త్రీలను సహితం చెంగులుపట్టి లాగివెయ్యడం వీలైతే లంచాలు గుంజడం, అక్రమ కేసులను పెట్టడం యింకా అమానుషమైన పనులు ఎన్నో జరుపుతున్నారు. ఈ అక్రమాలను అరికట్టి ప్రజల ఆకలిమంటలను చల్లార్చడానికి ప్రభుత్వంవారు వెంటనే దిగువ విధానాలను అవలంబించాలి:

(1) స్వంత ఉపయోగంకొరకు ధాన్యం దొరికే చోట్లనుంచి పరిమితంగా తెచ్చుకునేవారికి ఏలాటి ఆటంకాలు లేకుండా చెయ్యాలి.

(2) ఇంతవరకు యిటువారిపై పెట్టబడిన కేసు లన్నింటిని రద్దు చెయ్యాలి.

"ఈ విధానాలు అవలంబించకపోతే ప్రభుత్వం వారు అవినీతిని ప్రోత్సాహపరచినవారు కాగలరు. అంతేకాక, అనేక విషాద సంఘటనలు కూడా జరిగి, పరిస్థితులు విషమించగలవని తోస్తున్నది."

# మద్యపాన నిషేధ ప్రచారం

## తీవ్రతరం చేయడానికి జిల్లాలలో సలహా సంఘాల స్థాపన

మద్రాసు, ఆగస్టు 21—

రాష్ట్రంలో మద్యపాననిషేధం విజయవంతంగా కొనసాగాలనే వుద్దేశంతో జిల్లాలలో "సలహా సంఘాల"ను నియమించడానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది. మొట్టమొదటగా ఈ సంఘాలు ఉత్తర ఆర్కాట్, సేలం, కోయంబుత్తూర్ జిల్లాలలో స్థాపించబడుతవి.

ఈ సంఘాలు చేయదగు పనినిగురించి, మిగతా జిల్లాలలోకూడా వీటిని స్థాపించేవిషయమై ఒక నివేదికను డిసెంబర్ 1 వ తేదీలోగా పంపవలసిందని ప్రభుత్వం రెవిన్యూబోర్డును కోరింది.

మద్యపాన నిషేధం గురించి ఈ సంఘాలు తీవ్రంగా ప్రచారం చేయాలని ప్రభుత్వం అభిలషిస్తున్నది. నెలకు ఒకమారు సలహాసంఘం సమావేశం జరుపుతుంది. ఈ సంఘానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షుడుగా వుంటారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్, స్పెషల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, జిల్లాలోని అసెంబ్లి సభ్యులు, లీగ్, కాంగ్రెస్ జిల్లా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, రోమన్ కాథలిక్ మత గురువులు ఈ సంఘంలో సభ్యులుగా వుంటారు.

# సిమెంటు పంపిణీ

## కేంద్ర ప్రభుత్వంతో మద్రాసు ప్రభుత్వం సమాలోచన

మద్రాసు, ఆగస్టు 22—

మద్రాసురాష్ట్రంలో సిమెంటు సేకరణ విషయమై, దాని పంపిణీవిషయమై తనకే సర్వాధికారాలు లభించేటట్లు చేసుకొనడానికి కేంద్ర ప్రభుత్వంతో మద్రాసుప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలు నడుపుతున్నది. ఈ సందర్భంలోనే మంత్రి భక్తవత్సలం రేపు ఢిల్లీ వెళుతున్నారు.

# హైదరాబాద్ హిందీ ప్రచారసభ పరీక్షలు

## సెప్టెంబరు 12 వ తేదీ

మద్రాసు, ఆగస్టు 22—

హైదరాబాద్‌లోని ప్రస్తుత పరిస్థితుల వల్ల ఆగస్టు 29 వ తేదీని జరగవలసిన హిందీ పరీక్షలు సెప్టెంబరు 12 వ తేదీకి వాయిదావెయ్యబడ్డవని శ్రీ ముల్లెల వెంకటేశ్వర్లుగారు (ప్రాంతీయమండలి) ప్రకటన చేస్తున్నారు.

# వావిళ్ల వెంకటేశ్వర శాస్త్రిగారి షష్టిపూర్తి ఉత్సవం

శ్రీకాకుళం, ఆగస్టు 18—

శ్రీ వావిళ్ల వెంకటేశ్వరశాస్త్రిగారి షష్టిపూర్తి ఉత్సవ కార్యక్రమనిర్వాహకు శ్రీ ఒరటం రమణయ్యశ్రేష్ఠిగారి అధ్యక్షతను ఒక ఉపసంఘం నియమింపబడింది.


తెలుగు పత్రికా లోకాని కొక నూత్నారామం వచ్చింది!

**కంఠీరవ**

సచిత్ర మాసపత్రిక

విడి ప్రతి 0-4-0 సంవత్సర చందా రూ. 3-8-0

ఉన్నతాశయాలతో, [illegible] పట్టుదలతో [illegible] కథలు, గేయాలు, సినిమా [illegible] విమర్శ [illegible] తీర్చదిద్దబడింది.

సంపాదకుడు: [illegible]

రచయితలు.—తమ చిన్నటి రచనలను పంపవచ్చు.

ఏజంట్లు.—ప్రతిచోటా ఏజంట్లు కావాలి. వెంటనే దరఖాస్తులు పంపుకోవలసినదిగా కోరుతున్నాము.

మేనేజరు, కంఠీరవ

10, అయ్యాముదలివీధి, సాకాయపేట, మద్రాసు

స్త్రీల ఆరోగ్యం

ఋతుబాధనివృత్తికి వైద్యులు అవసరం "రేజో పిల్స్" మీకు లభిస్తాయి వాటిని ఉపయోగించి బాధానివృత్తి పొందండి. సీసా వెల రు. 5-8-0.

GIRI & CO, Bombay 14.

ఫాన్సి సిల్కు రిబ్బనులు

మానుఫాక్చరర్లు:

వి. కె. శ్రీనివాసన్ బ్రదర్స్

714 చిక్‌పేట బెంగుళూరు సిటీ

లైసెన్సు అనవసరం



అమెరికన్ మోడల్ పిస్టల్

ఇళ్లలో, విందులలో వున్నప్పుడు లేక ప్రయాణం చేసేటప్పుడు బందిపోట్లు క్రూరమృగాలనుంచి ఆత్మరక్షణకు ఆటోమాటిక్ ఆరు రివాల్వింగ్ డిస్కుగల ఈ దృఢమైన పిస్టలు అనువైనది. దీని భీకరమైన ధ్వని, కన్నులు మిరిమిట్లుగొల్పే అగ్నిజ్వాలలు ధైర్యశాలినైనా భయకంపితుని చేస్తాయి. వెల నం. 222 రు. 6/8. నం. 333 [illegible] నం. 444 రు. 8/8 షాట్స్‌తో [illegible] అదనంగా 4 డజనుల షాట్స్ రు. 4/8. [illegible] 18 రు. 5 ల్యూబ్రికేటింగ్ ఆయిల్ సీసా [illegible]

WILSON TRADING CORPORAT[ION]
P. B. No. 247, CAWNPORE.

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా

డిస్పోజల్స్ వేలం

పేలం ద్వారా అమ్మకములు

ఇకనుంచి, మంచిస్థితిలో ఉండే ఉపయోగానికి పనికివచ్చే సర్‌ప్లస్ స్టోర్సు రాసులవేలం అమ్మకములు నియతంగా జరుగుతవి, ఈవేలం అమ్మకములను డైరెక్టరేట్ జెనరల్ ఆఫ్ డిస్పోజల్స్ వారు జరుపుతారు.

ఈవేలం అమ్మకములలో రెండు ముఖ్యవిధానాలు అనుసరించ బడుతవి.

ఏ. సరుకు ఉన్న ప్రదేశంలో నియతకాలాలలో వేలం అమ్మకములు:—అదే ప్రదేశంలో ఒక డిపోలోగాని, అనేక డిపోలలోగాని ఉన్న మంచి సర్‌ప్లస్ స్టోర్సును చేతిలోఉన్న నిల్వలన్నీ విడుదల అయ్యేవరకు నియతకాలాలలో వేలం అమ్మకములు జరపటం చేతిలోఉన్న సరుకు అమ్మకానికి వీలుగా ఉండేటట్లు రూ 25,000 లు రూ 1,00,000 ల మధ్య, విలువగల లాట్లుగా ఏర్పరచబడి అమ్మబడుతవి.

బి. వేలం అమ్మకాలు:—(i) రాల్వేజ్ డిపోలలో ఉన్న శిథిలమైనా, ఉపయోగార్హములు కాని సరకు వేలం అమ్మకములు, (ii) వాటంతట అవి ప్రోగయి పెరిగిన సర్‌ప్లస్ స్టోర్సు వేలం అమ్మకములు జరుగుతవి.

రెండు తరగతులకు చెందిన వేలములయొక్క తేది, కాలము, ప్రదేశము, సరకుయొక్క వివరములు, స్థూలంగా అమ్మకముల గురించిన వివరాలు, తెలిపే ప్రకటనలు క్రమం తప్పకుండా పత్రికలలో, ముఖ్యంగా స్థానిక పత్రికలలో ప్రకటింపబడుతవి.

అదేమాదిరి ప్రకటనలు డైరెక్టరేట్ జెనరల్ ఆఫ్ డిస్పోజల్స్, న్యూఢిల్లీవారు ప్రకటించే పక్ష డిస్పోజల్స్ బులిటెన్‌లో కూడా ప్రకటించబడుతవి. ఆరునెలలకు రూ 6/- లు చందా ముందుగా చెల్లించినయెడల ఆ పక్ష డిస్పోజల్స్ బులిటెన్ వస్తుంది.

వేలం అమ్మకములు స్థానికంగా కరపత్రాలు, పోస్టర్లు మూలంగా తెలిపిడి చేయబడుతవి.

ప్రకటనలకోసం ఎదురు చూడండి. రీజనల్ కమిషనరును కలుసుకొని స్టోర్సు, కార్యక్రమం వివరాలు, అమ్మక పరతులకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోండి.

డైరెక్టరేట్ జెనరల్ ఆఫ్ డిస్పోజల్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీవారి ప్రకటన

AC 292 TO.


Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "I[ndian] Express". Press. 100. Wallajah Road. Mount Road. Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 202
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు మంగళవారం
26-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

## ఆదర్శప్రాయమైన గవర్నరు

(మన ప్రత్యేక విలేఖరి) లక్నో, ఆగస్టు 24—

ప్రజల ధనాన్ని దుబారాగా ఖర్చు చెయ్యరాదనే సంకల్పంతో యు. పి. గవర్నరు శ్రీమతి సరోజినీనాయుడు గవర్నరు కార్యాలయం ఉద్యోగులను సాధ్యమైనంతవరకు తగ్గించాలని సంకల్పించింది. అందు చేత యు. పి. గవర్నరుకు ఇకపై మిలిటరీ కార్యదర్శి వుండడని నమ్మకంగా తెలుస్తున్నది. గవర్నమెంటు హౌసులో కొత్తసామగ్రి పెట్టాలనే ప్లానులనుకూడా ఆమె త్రోసివుచ్చిందట.

## ప్రొగ్రెసివ్ పార్టీచే నిజాం అసెంబ్లీ బహిష్కరణ

హైదరాబాద్, ఆగస్టు 24—

హైదరాబాద్ అసెంబ్లీ ద్వితీయ సమావేశం నేటిపుదయం ప్రారంభమైంది. అసెంబ్లీభవనం చుట్టు, లోపలకూడా పోలీసు కాపలా పెట్టబడింది. ప్యాసులు ఉన్నవారిని మాత్రమే అసెంబ్లీభవనం లోకి పోనిచ్చారు. తమవాంఛలు తీర్చేవరకు అసెంబ్లీ సమావేశంలో పాల్గొనరాదనే నిన్నటి తీర్మానం ప్రకారం ఇండిపెండెంట్ ప్రొగ్రెసివ్ పార్టీసభ్యులు అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొనలేదు.

### పదేండ్లలో ఆర్థిక దురవస్థ

"ఇప్పటి నుండే మనం జాగ్రత పడకపోతే ఇక 10 ఏండ్లలో హైదరాబాద్ సంస్థానంలో ఆర్థిక దురవస్థ తప్పదు." అని హైదరాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు నవాబ్ ఫజల్ నవాబ్ జంగ్ బహదూర్, తనను అసెంబ్లీ అధ్యక్షునిగా నియమించినందుకు సభ్యులు అభినందించగా జవాబు చెబుతూ వివరించారు.

ప్రశ్న సమయంలో అధ్యక్షుడు ఫజల్ నవాబ్ జంగ్ బహదూర్ జవాబు చెబుతూ, హైదరాబాద్ సర్వస్వతంత్ర ప్రతిపత్తిని పొందిన దానినిబట్టి "హిజ్ ఎగ్జాల్టెడ్ హైనెస్" బిరుదానికి మారుగా "హిజ్ మెజెస్టీ" అనే బిరుదును ప్రయోగించడం గురించి ప్రభుత్వానికి నిజాంనుంచి ఎలాటి ఆజ్ఞలు రాలేదని అన్నారు.

# గోరుచుట్టుపై రోకలిపోటు: ఆంధ్రదేశంలో కుంభవృష్టి

## ఇండియా ప్రభుత్వ దుస్థితి

### విదేశాలకు రాయబార వర్గాలను పంపడంలో

అవి జరగకుండా చెయ్యడానికి గ్రిడ్ అనుసరించిన కొత్త మార్గం

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 24—

...డియా ఖర్చులతో విదేశాలలో రాయబార ...నికి ఇష్టపడలేదు. ఇండియా మంత్రి ...ధమం ఒక్కటైనా వున్నాడు.

...మారు పన్నెండు నెలలకు పూర్వం తాత్కా...ప్రభుత్వం యేర్పడిన పిమ్మట అనేక అంత...సమావేశాలకు ఇండియానుంచి తగిన ...ప్రతినిధివర్గాలు పంపబడాయి ఈ అంతర్జాతీ...కాలలో ముఖ్యమైనవి వున్నాయి అమ...వున్నాయి వీటికి ఇండియా ప్రతినిధి... పంపడానికి తగినంతగా ధనం ఖర్చు...కుండింది.

...ండియా ప్రభుత్వంలో సాన్నిహిత్యం ...పై పలుకుబడిగల అధికారులేమి. ఇండియా ...తరదేశాలలో పోన్నప్పట్లవుండి విరాంతి ...కాలనుతున్న అధికారులేమి ఇండియా ...ప్రతినిధివర్గాల సభ్యులు కాగలిగారు. కొందరు ...వారుగా వెళ్ళారు.

...వివంగా పీలించరు, డాలర్లు లేవు, స్టెర్లింగ్ సమస్యలో కొట్టుకుంటున్న ఇండియాకు ఖర్చు తగిలించడు

...డియా ప్రభుత్వం ఎప్పుడు శాఖకు కొత్త ఎన్. వి. గాడ్గిల్ మాత్రం ఈ విషయంలో ...సను నలిపెట్టి రాచిపెని... తెలుస్తున్నది ఒక అంతర్జాతీయ ఎంజి...నీరింగు సమావేశానికి ఇండియానుంచి ప్రతినిధి వర్గాన్ని పంపాలని ప్రతిపాదించబడగా వర్క్సు ...న్నారు.

విశ్వసనీయమైన వార్తలు ఈ క్రిందివిధంగా ...ర్కొన్నవి:

"అంతర్జాతీయ ఎంజినీరింగు సమావేశం ...ర్సర్ళ్ని ఇండియాప్రభుత్వానికి తెల్పడానికి ఒక ...ప్రతినిధికుణ్ణి పంపిస్తే సరిపోతుందని గాడ్గిల్ ...దు అక్కడ గ్రహించిన సమాచారాలను రాబడానికి ఒకడు చాలును."

...ండియా ప్రభుత్వం ఇదివరకునుంచి అనుసరి...న్న ఆచారానికి గాడ్గిల్ విరుద్ధంగా ప్రవర్తిం...న్యూఢిల్లీలో అశ్చర్య సంచలనాన్ని కలిగిం...ఒక ప్రతినిధివర్గాన్ని పంపడానికి ఇదివరలో ...కాలలే దానికి అనుకూలంగా బోర్డు కాగి...మంత్రుల ముందు పెట్టేవారు. ఆ ప్రకారం ...పోయేవి.

...తనకు పంపబడిన కాగితాలను గాడ్గిల్ చూడి ...లేదట అవసరమైతే ఒక ప్రతినిధినిమాత్ర...పంపిస్తే చాలునని ఒప్పితంగా చెప్పాడట.

గాడ్గిల్ తన కార్యాలయంలోని ఎంజినీర్లతో ...హావేశంజరిపి, న్యూఢిల్లీలో రాజధాని కట్టడి...ంటా వుండడానికి ఆరు నెలలలో సుమారు ...000 చిన్నయిళ్ళు కట్టాలని ఆశించాడు. ...వి సరిగా ఎంతకాలంలో ముగియగలవో ...చమని గాడ్గిల్ వారిని అడిగాడట.

దామోదర్, కోసి, మహానంది ప్రోజెక్టుల పని ప్రారంభించడానికై ఆయన బీహార్, బెంగాల్ శాసనసభలలో తీర్మానాలు జరగడంకోసం ఎదురు చూస్తున్నాడు.

## చెన్నరాజధానికి 5,000 టన్నుల బియ్యం

### సెప్టెంబర్‌లో సరఫరాకు కేంద్రప్రభుత్వ వాగ్దానం

మద్రాసు, ఆగస్టు 25—

కేంద్రప్రభుత్వంవారు విదేశాలనుంచి దిగుమతి చేస్తున్న ధాన్యంనుంచి 5,000 టన్నుల బియ్యాన్ని సెప్టెంబర్ నెలలో చెన్నరాజధానికి ఇవ్వడానికి వాగ్దానం చేశారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన ఆహారశాఖ ప్రతినిధుల సమావేశంలో పాల్గొని మద్రాసుకు మరలివచ్చిన శ్రీ ఎం. ఎ. పిట్టాల లింగం పిళ్లైగారు మద్రాసు ప్రభుత్వ ఆహారశాఖ కార్యదర్శి ఈ విషయాన్ని ప్రకటించారు

ఆయన ఢిల్లీలో హైదరాబాదు ప్రభుత్వం, యు. పి. ప్రభుత్వాధికారులతోకూడా చర్చలు జరిపి ...తో సంప్రదించినందువల్ల ఫలితంగా, చెన్నరాజధానికి ...పదిహేను రోజులలో ఎప్పటివలెనే సరఫరా ...చేయించగలవట.

జెనీవా, ఆగస్టు 25—

మిత్రరాజ్యసమితికి చెందిన ఆహారవ్యవసాయక సంఘసభలో పాకిస్థాన్‌కు సభ్యత్వం విషయం నేడు నిర్ణయం కాగలదని తెలుస్తున్నది.

## పెక్కుచోట్ల పరిపంటలకు అధికనష్టం

## పంటపొలాలలో 10 అడుగుల ఎత్తున నీరు

### బందరు, బెజవాడల మధ్య రైళ్లు, పలు చోట్ల బస్సులు రాకపోకల బంద్

### అనేకచోట్ల ఇళ్లు కూలిపోగా నిలువనీడలేక వేలకొలది ప్రజల దుస్థితి

మద్రాసు, ఆగస్టు 25—

క్రొత్త పరిస్థితిలో దేశం కొట్టుమిట్టాడుతున్న ఈ సమయంలో ఆంధ్రదేశ మంతటా దారుణంగా వర్షాలు కురుస్తున్నవి. వరదలమూలంగా అనేక ప్రాంతాలు నీటిలో మునిగిపోయాయి. కొన్నిచోట్ల కని విని యెరుగని వర్షాలు కురిసిన కారణంగా, ప్రజలు, ముఖ్యంగా పాటకజనం, నిలువ నీడలేక అల్లాడుతున్నారు. వరిపంటకుకు అధికంగా నష్టం జరిగింది. ఇంత కుంభవృష్టి ఇటీవల ఎన్నడూ కురవలేదని పలుతావులనుంచి వార్తలు చేరుతున్నవి.

...సంప్పపాతంవల్ల సిమహాదూరు, ఉప్పు...లూరు మధ్య, చిరిగుప్పల ఇందుపల్లిమధ్య రైలు మార్గాలకు గండ్లుపడ్డవనీ, ఆ ప్రాంతంపై రైళ్ల రాకపోకలు ప్రమాదకరమాయెననీ బెజవాడ నుంచి యం. అండ్. యస్. యం. రైల్వే డిస్ట్రిక్ట్ ట్రాఫిక్ సూపరింటెండెంట్ తంతివార్త ద్వారా తెలియపరిచినారు. ప్రయాణీకులను ఏడవమేమి అవతలవ్యాపు చేర్చడం కూడా సాధ్యపడకుండా వున్నదట. మొన్నరాత్రి 10 గంటల నుంచి రైళ్ళ రాకపోకలకు అవరోధం కలిగిందని తెలియ వచ్చింది.

మద్రాసు, ఆగస్టు 25—

మద్రాసు సెంట్రల్ స్టేషనులో నేటి ప్రొద్దున విచారించగా చిరివాడ్ల, ఉప్పలూరు మధ్య రైలు మార్గంలో గండ్లు పడిలేవని తెలియవచ్చింది.

### బుడమేరు పొంగులు

ఉప్పలూరు రైల్వేస్టేషన్ వద్ద బుడమేరు పొంగి రైల్వేకట్టమీదుగా తీవ్రవేగంతో పారుతున్నదని బందరునుంచి చేరిన ఒక తంతివార్త తెలుపుతున్నది. బెజవాడ-బందరు మధ్య రైళ్ళు నడవడం లేదు. బందరు-గుడివాడమధ్య మాత్రం రైళ్ళ రాకపోకలు సక్రమంగానే వున్నవి.

### నిలువనీడలేక వేలకొలది ప్రజల దురవస్థలు

గుడివాడ, ఆగస్టు 24—

దారుణ వరదలమూలంగా బుడమేరు పొంగి పోవడంచేత వేలకొలది ప్రజలు నిలువనీడలేక అల్లాడిపోతున్నారు పశువులు కూడా యిట్టి దుస్థితే పట్టింది. వేలకొలది ఎకరాలు జలమయమై పోయాయి.

5 వేల ఎకరాల భూమిలో 10 అడుగుల ఎత్తున నీరువుందట.

...రెవిన్యూ, అసిస్టెంట్ ఇంజనీర్, సర్కిల్ ఇన్స్పెక్టర్, తదితర ఉద్యోగులు గ్రామస్థులతోను, హరిజనులతోను కలసి వరదలమూలంగా నష్టం సంభవించకుండా తగినరీతి కృషిచేస్తు...న్నారు. పట్టిసంట, మోపర్రు, చెరుకుపూడి, వెంకటాపురం గ్రామాలు విపరీతమైన వరదలకు గురియైనవి.

### బస్సుల బంద్

ఆదిగోపాల. కొన్నిపాటు మధ్యవున్న 9 మైళ్ళ తాలరోడ్డు జలమయమై పోయింది. ఏలూరు, గుడివాడ బెజవాడ మధ్య బస్సులు నడవడం లేదు బెజవాడ, గుడివాడ మధ్య రైలుమార్గంలో విపరీతంగా గండ్లు పడ్డవి పట్టాలమీదుగా అరంగుళాల మెట్టున నీరు పారుతూవుండడంవల్ల యిటు వైపు రైళ్లరాకపోకలే లేవు.

పట్టణ కాంగ్రెసువారు, గ్రామ సంఘాలవారు సహాయ కార్యక్రమాలకు పూనుకొంటున్నారు.

రైల్లరాకపోకలు ... ప్రాంతాలలో మంగళవారం సాయంత్రం 6 గంటలనుంచి తిరిగి రైళ్ళునడువగలవని బెజవాడనుంచి యం. అండ్. యస్. యం. రైల్వేవారు మరొక తంతివార్తను పంపారు.

### ఏలూరులో కని విని యెరుగని వరదలు

ఏలూరు, ఆగస్టు 24—

ఏలూరు చుట్టూవున్న కొండవాగు నిన్న సాయంత్రం వరదల మూలంగా పొంగి పారరి పెక్కుమంది పేద ప్రజానీకానికి తలదాచుకొనే ఆధారం లేకుండా చేసింది రామచంద్రరావుపేట, కొత్తపేట, గానుగులపేటలలోను, తంగెళ్ల మూడి లోను మొత్తం 400 ఇండ్లు వరదలలో మునిగిపోయాయి. ఈ ప్రదేశాలలో ప్రజలు నీళలో తేలుతున్న తమ ఇండ్లనువదిలి వెళ్లవలసి వచ్చింది ఇతర చోట్లకూడా వరదలు విపరీతంగా వున్నాయి ఏలూరులో ఇటువంటివరదలు ఎన్నడూ రాలేదట.

మునిసిపల్ కమీషనర్ శ్రీ వెంకటారావునాయుడు గురియైన ప్రాంతాలను స్వయంగా సందర్శించారు. కాలువకుగుండా నీరు బైటికి పోవడానికి తగినఏర్పాట్లు చేశారు.

వేలకొలది ఎకరాలలో పరిపంటకు నష్టం కలిగింది

### రాజపండిలో కుంభవృష్టి

రాజమహేంద్రవరం, ఆగస్టు 22—

మొన్నరాత్రి, నిన్న మధ్యాహ్నం యిక్కడ కుంభవృష్టి కురియడం మూలాన చాలా యిండ్లు అమాంతంగ కూలిపోయినవి పెద్దపెద్ద చెట్లు ప్రేళ్లతోసహా నేలకు ఒరిగాయి ఇంతటివృష్టి యిటీవల ఇక్కడ ఎన్నడూ కురియలేదని ప్రజలు అనుకొంటున్నారు. ఈ అమితవర్షంవల్ల కంబాల చెరువు గట్టుతెగి ఆ నీరు తుమ్మలావలనే నార్కెట్ పేటలోనికి ప్రవహించడంవల్ల అక్కడి ప్రజలు చాలా కష్టనష్టాలకు లోనైనారు. ప్రతిసంవత్సరం వర్షాకాలంలో తుమ్మలావలోని ఈ నీరద ప్రజలు యిట్టిబాధలకు గురికావడం తప్పటంలేదు. ప్రభుత్వం ఈ సందర్భంలో శ్రద్ధ వహించి అవ్వటి ప్రజలకు తగు యేర్పాట్లు చెయ్యాలని, జిల్లా కలెక్టరువద్దకు ఒక రాయబారం వెళ్లబోతున్నారు.

## నిజాంలో గూండాల రాజ్యం

### ప్రభుత్వోద్యోగులు యిస్తున్న మద్దతు గురించి బెజవాడవచ్చిన కాందిశీకుల వివరణ

(మన విలేఖరి)

బెజవాడ, ఆగస్టు 21—

ఇటీవల నిజాంలో వ్యాపిస్తున్న అశాంతి కారణంగా ఖమ్మంమెట్టునుండి వచ్చిన కాందిశీకులలో ఒకరైన శ్రీ ... సుబ్బారావుగారు "నిజాంలో ముస్లిం గూండాలతో అధికారులు కుమ్మక్కై" ఏ విధంగా అత్యాచారాలను చేస్తున్నదీ తెలియచేస్తూ క్రింది విషయాలను ప్రకటించారు:

ఖమ్మంమెట్టు సబ్ డివిజను (రెండవ తాలూకా) ఆగస్టు 15 వ తేదీన అంజుమన్ యిత్తెహాదుల్ ముస్లిమీన్‌వారి ఆదేశానుసారం జరుపుతున్న ఆజాద్ హైదరాబాదు దినంలో స్వయంగా పాల్గొన్నారని, వ్యక్తిగతంగా ఆయనవిద్యలు ప్రజలకు అభ్యంతరకరములయినవి కాకపోయినా, ఆ నాడు స్వాతంత్ర్యోత్సవకారణంగా అక్కడ శ్రీ కేశవరావు ప్రభృతులచే ఎగురవేయబడిన జాతీయపతాకాన్ని చీల్చివేసి, చించి అగౌరవపరచడం వల్ల సబ్ డివిజను ముస్లింలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఏటువంటి ప్రోత్సాహమిస్తున్నదీ తెలుస్తున్నారు.

### అధికారుల లాలూచీ

ముస్లిం గూండాలతో అధికారులు లాలూచీపడి ప్రజాసంఘ సేవకులను ఏ విధంగా బాధిస్తున్నదీ ఆయన చాలా ఉదాహరణలను చూపారు. ... కల్లూరు మొదలయినవాట స్టేట్ కాంగ్రెస్, ఆంధ్ర సభ్యులను నిరోధించిన కార్యకర్తలను అరెస్టుచేయటంలో చూపుతున్న ఉత్సాహానికి కారణం ఆయనలోగల ఏకపాతబుద్ధేనని స్పష్టపరచారు.

పోలీసులు ఈ పరిస్థితులను స్వప్రయోజనాలకుపయోగించడానికి ఏవిధంగా అక్రమాలు చేస్తున్నారో వివరిస్తూ, మేడేపల్లి అనే గ్రామానికి ఒక ... పోలీసులతోసహా వెళ్ళి ఆగ్రామంలో ఇంటికి ఒక ... హింసించి, నానాబాధలు పెట్టించి, ... బెదిరించారని, ఇంతటూ ఆ గ్రామస్థులు చేసిన ఘోరాపరాధం ... కాన్ని ... అన్నారు.

### అధికారుల తమాషా

ప్రభుత్వాధికారాలు ఆజాద్ హైదరాబాదు ఉద్యమానికి ప్రజల తోడ్పాటు ... ... గురించి ... ... ... అన్నారు.

... వుంగనాకి ... ... ... అన్నారు. ఈ ... నైజాం ప్రభుత్వం ... ప్రభుత్వోద్యోగులకు, పండిట్ నెహ్రూ మొదలయిన భారత నాయకులకు, ... తెలియచేయవలసి వున్నా అన్నారు.

## లాహోర్‌లో తిరిగి కల్లోలం

### శాంతిస్థాపనకు సహకరించమని తూర్పు పంజాబుకు నెహ్రూ విజ్ఞప్తి

లాహోర్, ఆగస్టు 24—

లాహోర్‌లో మరల నేడు దుష్టచర్యలు జరగడంతో శాంతికి మరల భంగం కలిగింది. పరిస్థితి అదుపులో వుస్తుటు ఆనోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా వారికి అధికారంలేన్యా తెలుపబడింది.

నేటి పుదయం తిబ్బి పోలీసుస్టేషన్‌వద్ద ఇద్దరు కత్తిపోట్లవల్ల మరణించారు. బాదామిబాగ్ రైల్వే స్టేషన్‌లో రైలుకోసం కాచుకొనివున్న ముగ్గురు ప్రయాణీకులు హత్యచేయబడ్డారు. సర్దార్ బజార్ ప్రాంతంలో నేటి మధ్యాహ్నం మరొకడు హత్య చేయబడ్డాడు.

ఒక అల్లరిమూక లాహోర్ బాదామిబాగ్ స్టేషనుల వద్ద ... ప్రయాణీకులపై దాడి జరిపి ముగ్గురిని హత్య చేసింది.

లాహోర్ ... దర్వాజా ప్రాంతాలలో ... పలువురిని పోలీసులు అరెస్టు చేశారు.

### నెహ్రూ విజ్ఞప్తి

అమృతసర్, ఆగస్టు 24—

ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రెండు రోజుల ... సంబంధించిన ... ఇస్లాగ్ ... ప్రసంగిస్తూ ... శాంతి వాతావరణం నెలకొల్పాలని ప్రజలను కోరారు ... కాపాడటంలో ప్రభుత్వంతో ... కూడా అర్థించారు

నెహ్రూ ఇలా అన్నారు—

... ... ... ... పంజాబ్‌లోని అల్పసంఖ్యాకుల రక్షణకు ఇదే సత్రమమార్గం. శాంతిస్థాపనకు ప్రతిపాదించు బాధ్యత వహించాలి ఈ సందర్భంలో ప్రభుత్వాధికారుల బాధ్యత మరింత గురుతరం వారు ఎంతో జాగరూకతతో నిష్పక్షపాతంగా తమ కర్తవ్యం నిర్వహించాలి."

పండిట్ నెహ్రూ ప్రజల వలసప్రవ కృతెచ్చి ఇండ్లువాకిండ్లు కోల్పోయి, తమసర్వస్వంగాను నష్టపడినవారికి వలసపోవడానికి తగిన సౌకర్యాలు కలిగిస్తామని హామీ యిచ్చారు. జనాభామార్పిడి తనకు ఏవిధంగాను ఇష్టంలేదని నెహ్రూ నొక్కి చెప్పారు

### గవర్నర్ త్రివేదీతో భేటీ

పండిట్ నెహ్రూ ఆదివారం ఉదయం 6-30 కి విమానంలో న్యూఢిల్లీని వదలి 1½ గంటల తర్వాత ఆదంపూరి విమానాశ్రయంలో దిగారు. వర్షాలవల్ల విమానాశ్రయం నీటితో నిండిపోయింది. నెహ్రూ పరివారం రోడ్డుకు రావడానికి మోకాలు బంటి నీటిలో దాదాపు ఒకమైలుదూరం నడవవలసి వచ్చింది.

పండిట్ నెహ్రూ జలంధర్‌లో తూర్పుపంజాబ్ గవర్నర్ సర్ చందులాల్ త్రివేదీని ప్రధాని గోపీచంద్ భార్గవ, హోంశాఖామంత్రి సర్దార్ స్వర్ణసింగ్‌లను చూచి సంభాషించారు.

మధ్యాహ్నం నెహ్రూ విమానంలో అమృతసర్ వెళ్ళారు పండిట్ నెహ్రూతోను అక్కడకే అమృతసర్‌లో రక్షణశాఖామంత్రి సర్దార్ బలదేవ్ సింగ్‌తోను ఆంధ్యా ... ప్రజలు ... ... చేప్పుకున్నారు.

... ... ... కర్తార్‌సింగ్ ... ... ... ... పంజాబ్ ... ... అభివృద్ధిపై విధ్యా ... కల్లోలాన్ని అణచడానికి ... ... ... ... ... ... తెలుస్తున్నది.

### సర్ నజీముద్దీన్ కరాచీ ప్రయాణం

ఢక్కా, ఆగస్టు 25—

తూర్పు బెంగాల్ పరిపాలనకు సంబంధించిన వివిధ సమస్యలనుగురించి కేంద్ర పాకిస్తాన్ మంత్రివర్గంతో చర్చించడం నిమిత్తం ఖ్వాజా నజీముద్దీన్ (తూర్పు బెంగాల్ ప్రధాని) నేడు విమానంలో కరాచీకి వెళ్ళారు.

### హైందవుల కర్తవ్యం

"శాంతి వాతావరణాన్ని కలిగించడానికి సహాయపడటం ప్రతిపౌరుని కర్తవ్యం. ఎలాటివారు తప్పు చేసినా సహించరాదు. ఇతర రాష్ట్రాలలో ఏమిజరిగిందనే వివక్షమాని, ఇక్కడి అల్పసంఖ్యాకుల రక్షణకు పూనుకోవడం తూర్పు పంజాబ్ హిందువుల, శిఖ్ఖుల కర్తవ్యం. పశ్చిమ...

## ఇండియాలో గవర్నర్ పదవి

### అస్పృశ్యత లేక, నిరాడంబరుడై, ప్రపంచ పౌరుడైనవాడే అర్హుడని గాంధీజీ నిర్వచనం

అహమ్మదాబాద్, ఆగస్టు 24—

"ఇండియన్ గవర్నర్ అస్పృశ్యతను ఏరూపంలోనూ పాటించకూడదు. అన్ని మతాలలోనుగల వుత్తమమైన సిద్ధాంతాలను అనుసరించి అందరికి అతడు ఆదర్శప్రాయుడు కావాలి. భారత పౌరుడుగా జీవిస్తూ, ప్రపంచ పౌరుడుకూడా కావాలి. నిరాడంబర జీవనం, ఉన్నత భావనాపటిమ—ఇవే అతని లక్ష్యాలు." అని 'ఇండియన్ గవర్నర్' అనే శీర్షికక్రింద గాంధీజీ నేటి హరిజన్ పత్రికలో వ్రాశారు.

"ఇండియా" అనేపదానికి అర్థాన్ని చేసేటప్పుడు, యిక్కడి హిందూస్థాన్, పాకిస్థాన్‌లు రెండూ సరి భావించుకోవాలి నిర్దిష్టంగా చెప్పేటట్లయితే, "హిందూస్థాన్" హిందువుల దేశము. "పాకిస్థాన్" ముస్లిముల దేశము కావచ్చు. కాని, ఈ రెండు ప్రయోగాలు క్రమవిరుద్ధమేనని నా అభిప్రాయం అందువల్లనే, "హిందూస్థాన్" అనే పదాన్ని ఉద్దేశపూర్వకంగా ప్రయోగిస్తున్నాను

కలకత్తాలో 1920 లో జరిగిన కాంగ్రెస్ ప్రత్యేక సమావేశంలో ఖిలాఫత్ సహాయనిరాకరణోద్యమ తీర్మానంవల్ల హిందువులకు, ముస్లిములకుకూడా స్వాతంత్ర్యం లభ్యమయింది.

అందువల్ల (1) ఇండియన్ గవర్నర్ స్వయంగా మద్యపానాన్ని వర్జించాలి. తన పరిసరాలనుకూడా తదనుగుణంగా మార్చుకోవాలి లేనిపక్షంలో, మద్యనిషేధం అమలు జరగడం అచింత్యమైన విషయం కాగలదు.

(2) సత్యస్వరూపులైన అమాయిక భారతప్రజానీకంతో అవినాభావ సంబంధం కలిగివున్నందుకు తార్కాణంగా గవర్నర్, అతని అనుచర బృందం నూలు వడుకుతూ వుండాలి.

(3) అందరికి సులభ ప్రాప్యుడయేటట్టుగా అతడు దొకమటీరంలో తన నివాసం యేర్పరచుకోవాలి బ్రిటిష్‌వారి బలసంపదలకు బ్రిటిష్ గవర్నర్ ప్రాతినిధ్యం వహించడం సహజం అందువల్ల, ఆయనకొరకు సువిశాలమైన భవనాలు కట్టబడేవి. కాని, ఇండియన్ గవర్నర్ రాయబారులు, సంస్థానాల మొదలైనవారికి అతిథి సౌకర్యాలు కలిగించడానికి మాత్రం తగుపాటి భవనాలను యేర్పరచుకోవచ్చు. గవర్నర్‌కు అతిథులుగా వచ్చే వీరందరికి అతని ప్రవర్తన సర్వమానవ సమానత్వాన్ని నిదర్శన పూర్వకంగా బోధించేటట్టుగా వుండాలి. ఇండియన్ గవర్నర్‌కు ఖరీదైన గృహాలంకరణ సామగ్రి అవసరంలేదు. నిరాడంబర జీవనం, ఉన్నత భావనాపటిమ — ఇవే అతని లక్ష్యాలు కావాలి. ఈ ఆదర్శాలే అతని నిత్య జీవితంలో ప్రతిఫలించితం కావాలి.

(4) అస్పృశ్యతను కాని జాతి, మత, వర్ణ వివక్షతను కానీ ఇండియన్ గవర్నర్ ఏరూపంలోను పాటించకూడదు. ప్రపంచంలోని అన్ని మతాల ఉత్తమ సిద్ధాంతాలను అతడు అనుసరించి, అందరికి ఆదర్శప్రాయుడు కావాలి.

భారతీయ పౌరుడుగా జీవితం గడుపుతూ, అతడు ప్రపంచపౌరుడుకూడా కావాలి. ఈ విధంగానే, కోటీశ్వరుడైన ఖలీఫ్ ఉమర్ జీవించాడని చెబుతారు. ప్రాచీనకాలంలో జనకమహర్షికూడా ఇదేవిధంగా జీవించాడు. బ్రిటన్‌లోని ధనవంతుల మధ్య, నవాబులమధ్య, ఈటన్ ప్రభువుకూడా ఇలాగే జీవించాడు. అంటికో అటమటిస్తున్న భారతీయులకు గవర్నర్లుగా నియమించబడినవారు పైజెప్పిన వారికి తీసిపోతారా?

(5) తాను ఏ రాష్ట్రానికి గవర్నర్‌గా పని చేస్తున్నాడో ఆ రాష్ట్రభాషను, హిందీ, ఉర్దూ లిపులలో వ్రాయబడే హిందూస్థానిని అతడు వుపయోగిస్తాడు. సంస్కృతపదభూయిష్టమైన హిందీ కానీ, పర్షియన్ పదసమ్మిళితమైన ఉర్దూ భాషకానీ కాకుండా వింధ్యాద్రికి ఉత్తరానవున్న దేశమంతటా కోట్లకొలది ప్రజలచే వాడబడుతున్న భాషే హిందూస్థాని.

ఇండియన్ గవర్నరు పాటించవలసిన నియమాలన్నీ ఇవేనని నేను చెప్పడంలేదు ఇవి కేవలం సూచీప్రాయం మాత్రమే.

భారతీయ ప్రతినిధులచే ఎన్నుకోబడి, ఇండియాను, ఇండియా ప్రజాకోటికి సేవచేయుటానికి ప్రమాణం స్వీకరించిన బ్రిటిష్ గవర్నర్‌లుకూడా సాధ్యమైనంతవరకు ఇండియన్ గవర్నర్‌లవలెనే జీవించడానికి ప్రయత్నించగలరనే ఎవరైనా ఆశిస్తారు.

## బలదేవ్ సింగ్‌కు మరణగండం

### స్వల్పంలో తప్పింది

అమృతసర్, ఆగస్టు 25—

ఇండియా రక్షణశాఖ మంత్రి సర్దార్ బలదేవ్ సింగ్ నిన్న స్వల్పంలో మరణంతప్పింది అమృతసర్ జిల్లా కల్లోలిత ప్రాంతాలలో మిలిటరీ వుద్యోగులతో పర్యటన చేస్తుండగా, వీరందరు గూండాలనుకొని పంజాబు పోలీసుదళంవారు కాల్పులు చేశారు. బలదేవ్‌సింగ్ ప్రభృతులు నేలపై కొరిగి దెబ్బ తప్పించుకున్నారు.

నేడు బలదేవ్‌సింగ్ ఢిల్లీకి వెళ్ళారు.

## రాజ్యాంగపరిషత్తు

న్యూఢిల్లీ, ఆగస్టు 25—

నేటి రాజ్యాంగపరిషత్తు సమావేశంలో అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రస్తుత సమావేశంలో చర్చించబడవలసిన కార్యక్రమాన్ని గురించి వివరిస్తూ ఈ సమావేశానికి నిర్ణయించబడిన కార్యక్రమం యావత్తు ఆగస్టు 31 వ తేదీకి పూర్తికాగలదని ఆశిస్తున్నానని, వచ్చే శనివారంనాడు, ఆదివారంనాడు సమావేశం కావడమే కాకుండా అవసరమైతే పరిషత్తు ఒక రాత్రి సమావేశంకూడా జరపవలసి వుంటుందని తెలియజేశారు.

## కాశ్మీర్‌సంస్థానంలో అరెస్టులు

శ్రీనగర్ ఆగస్టు 24—

జమ్మూ, కాశ్మీర్ సంస్థానంలోని పూంచి అణమాయీలోని జాగీరు ప్రాంతంలోని అనేకముస్లిం సంస్థల ప్రచారకులు కాశ్మీర్ ప్రజారక్షిణ చట్టం క్రింద అరెస్టు చేయబడ్డారని తెలుస్తున్నది. బహిరంగ సభలపై విధించిన కొన్ని ఉత్తరువులను వీరు ధిక్కరించారని చెప్పి అరెస్టులు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. అరెస్టుచేయబడినవారిలో పదముగ్గురును శ్రీనగర్ సెంట్రల్ జైలుకు నిన్నను తీసుకువచ్చారు.

## "నిగ్రహంతో వర్తించండి"

### ఆవేశాలకు లోబడవద్దని తూర్పు పంజాబ్ ముస్లిములకు మిస్టర్ జిన్నా హెచ్చరిక

కరాచీ, ఆగస్టు 24—

కాయిదే ఆజాం మహమ్మదాలీ జిన్నా క్రింది ప్రకటన చేశారు:

"తూర్పుపంజాబ్‌లో అనేకమంది ముస్లిముల ప్రాణాలు బలికొని, వేలాది ముస్లిములను ఘోరవిపత్తుల పాల్పడేసిన హింసాకాండను పాశ్చాత్యకృత్యాలను నేను చదివినానే వున్నాను. ఈ విషయమై నేను చాలా విచారిస్తున్నాను వారి ... ... ... ... ... ... ... ... తెలుసు తూర్పుపంజాబులోని ఈ పరిస్థితులవల్ల పాకిస్థాన్‌లోని ముస్లిములు ఎటువంటి ఆశాంతి పొందుతున్నారో నాకు నాకు తెలుసు. ఇదంతా గ్రహించడంవల్లనే, ఏమైనచేత ఆవేశాలను నిగ్రహించుకోమని, కాని పక్షంలో తాము నూతనంగా సాధించినరాజ్యం ప్రమాదగ్రస్తం కాగలదని ముస్లిములను హెచ్చరిస్తున్నాను.

"కాని, తూర్పు పంజాబ్‌లో జరుగుతున్న దౌర్జన్యాలను గుర్తించి అప్పగించి పూరుకోబోమనియుద్ధం స్పష్టం చేస్తున్నాను. ... ... ... ... తమ ప్రథమ కర్తవ్యంగా, తూర్పు పంజాబ్ ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయి.

'ఇండియన్ డొమినియన్ ప్రభుత్వంతోకూడా మనం తరచు సంప్రదిస్తున్నాము. రక్తపాతాన్ని, హింసాకాండను త్వరితంగా అరికట్టే వుద్దేశంతో, తూర్పు పంజాబ్ ప్రభుత్వంతో కలసి, పశ్చిమ పంజాబ్ ప్రభుత్వం కృషిచేస్తున్నది.

"పాకిస్థాన్‌లో అరాచకత్వానికి ఏమాత్రం తావుండకూడదు ఈ ప్రారంభదశలోనే. అరాచకం ప్రబలితే, పాకిస్థాన్ పునాదులు కదలబారి. భవిష్యత్తులో తీరనినష్టం వాటిల్లగలదు పాకిస్థాన్ శ్రేయోభిలాషులుకాని తమ శత్రువుల విషయమై జాగ్రత్త వహించాలని, ముస్లిములను హెచ్చరిస్తున్నాను నిజానికి, పాకిస్థాన్‌ను మొగ్గలోనే తుంచెయ్యాలని వారి అభీష్టం. పాకిస్థాన్‌లో అరాజకం ప్రబలడంకంటె వారికి కావలసింది లేదు. ప్రతీకారేచ్ఛతో మనప్రజలు వారిచేతులలో పడిపోకూడదని హెచ్చరిస్తున్నాను. ప్రతీకారంవల్ల ఏ సమస్యకూడా పరిష్కారం కాదు. అందువల్ల మరికొంతమంది అమాయకుల ప్రాణాలు కోల్పోవడమే జరుగుతుంది

"పాకిస్థాన్‌ను నిర్మూలింప తలచేవారు చాలా పొరబడుతున్నారని చెప్పదలచుకొన్నాను. సువ్యవస్థితమైన పాకిస్థాన్‌రాజ్యంపై చేయివేయడం ఎవరికీ సాధ్యంకాదు.

"పాకిస్థాన్‌కొరకు ముస్లిం స్త్రీ పురుషులందరు అనేక త్యాగాలు చేశారు ఇప్పుడు తమ రాజ్యాన్ని సుస్థిరం చేసుకోవడానికి వారందరు సంఘటితం కావాలని హెచ్చరిస్తున్నాను అత్యంత విశాలమైన ఇస్లాం రాజ్యంగా పాకిస్థాన్ ప్రపంచంలో అత్యున్నతస్థానాన్ని పొందగలిగేటట్లు వారిప్పుడు కృషి చేయాలి.

ఆయుర్వేదము: దగ్గు

"ధాత్రీ ప్రభ"

పనిమిస్లు అర్థించండి. ముఖ్యముగా క్షయ దగ్గు, ఉబ్బసం, బాలింత, వృద్ధుల దగ్గులకు... 21 దినములకు ... 6 కొట్టు 12 ల వెల

చరణాశ్రమం: ... (40) బెజవాడ

(రాజమండ్రి, గుంటూరు, నరసరావుపేట, ...)


## ప్రకటన

నేను సుమారు 8 సంవత్సరములకు పూర్వము, మా కుటుంబమునుంచి విడిపోయి వున్నాను. తనువారి అప్పులు నేనే స్వయముగా అనుభవించుచున్నాను. ... ఇట్లు, పుష్పగుంటూరి వెంకటేశ్వరరావు. తెనాలి నెల్లూరు జిల్లా.

## ప్రకటన

ఈ క్రింది ప్రదేశాలలో మా దినపత్రిక అమ్మకానికి ఏజెంట్లు కావలెను

శోలాపూర్

గూడూరు, చిట్టగుంట, వింజమూరు, కనిగిరి (నెల్లూరుజిల్లాలోనివి).

కంభం, కర్నూలు, నందికొట్కూరు, ఆత్మకూర్ (కర్నూల్‌జిల్లాలోనివి).

మేనేజర్,
"ఆంధ్రప్రభ"

# సరిహద్దురాష్ట్రంలో నూతన మంత్రివర్గం

## పోర్టుపోలియోల విభజన

పెషావర్, ఆగస్టు 24—

**సరిహద్దురాష్ట్రంలో కొత్త మంత్రివర్గ సభ్యుల పోర్టు పోలియోల కేటాయింపు విషయంలో ఇంకా అంతిమనిర్ణయాలు జరిగలేదు. ఈలోపున మంత్రులు తాత్కాలికంగా ఈ క్రిందిరీతిగా ప్రభుత్వ శాఖలను నిర్వహిస్తారు:**

ఖాన్ అబ్దుల్ కయూమ్‌ఖాన్ (ప్రధానమంత్రి) **శాంతిభద్రతల రక్షణశాఖ, ఆరోగ్యశాఖ; ఖాన్ మహమద్ అబ్బాస్‌ఖాన్ (రెవిన్యూమంత్రి) స్థానిక స్వపరిపాలన మున్నగు శాఖలు.**

### కయూంఖాన్ వివరణ

పెషావర్, ఆగస్టు 23.

ఖాన్ అబ్దుల్ కయూంఖాన్ (సరిహద్దురాష్ట్ర ప్రధాని) పదవిలో ప్రవేశించిన అనంతరం విలేఖరితో ప్రసంగిస్తూ, అల్పసంఖ్యాకప్రజలకు అత్యధిక క్షేమము ఒనగూర్చుటయే తమ ప్రభుత్వ లక్ష్యంగా ప్రకటించారు.

రాష్ట్రంలో తిరిగి శాంతిభద్రతల రక్షణకు ప్రజలలో విభిన్నసంఘాలమధ్యన తిరిగి విశ్వాసభావాన్ని చేకూర్చడానికి ప్రజా సంక్షేమాభివృద్ధి ప్రథమంగా మేము కృషిచేస్తాము. ఈ రాష్ట్రానికి చెందిన మైనారిటీసంఘాలు త్వరలో ఈ రాష్ట్రానికి మిత్రులుకావాలనే మేము ఆశిస్తున్నాము.

"వారిని తిరిగి ఈ రాష్ట్రంలో స్వగృహాలకు ఆహ్వానించడానికి మా ప్రజలనే ప్రతినిధులనాము. మా మైనారిటీల ప్రాణవిత్తాలను, న్యాయహక్కులను సంరక్షించడానికి మేము సర్వదా కృషి చేస్తాము.

"సరిహద్దురాష్ట్రంలో పరిశ్రమలను వృద్ధిచేసి ప్రజల నిరుద్యోగసమస్యను తీవ్రతనుంతవరకు తగ్గించడానికి పాటుపడతాము. న్యాయవర్గం వారి స్వతంత్ర స్థితిని మేము నిలుపుదలచేస్తాము. ఈ రాష్ట్రంలో అవినీతి, లంచగొండితనాన్ని, బ్లాక్ మార్కెట్ వ్యాపారాన్ని మేము మూలోచ్ఛేదనం చేస్తాము.

"మా పక్షానికి రాష్ట్రంలో ప్రజాభిమానమెంతో బలంగా ఉంది. ఇందుకు ఇటీవల జరిగిన రెఫరెండమే నిదర్శనం. ప్రస్తుతపు అసెంబ్లీ ప్రజల వాస్తవాభిప్రాయాలను ప్రతిబింబింప జేయటంలేదు. ఈ రాష్ట్రంలో మైనారిటీలకు ఆధిక్యతను ఉపసంహరించుకుంటాము. వాస్తవంగా ప్రజల అభిప్రాయం రెఫరెండం ద్వారా నిరూపించబడింది.

"మేముసాధారణఎన్నికలకు జంకేవారముకాము. నూతనరాజ్యాంగ విధానంక్రింద నాయకత్వంలో త్వరలో మేము ఈరాష్ట్ర లో ఎన్నికలు ఏర్పాటు చేయదలచినాము."

ప్రస్తుతం సరిహద్దురాష్ట్రంలో బర్తరఫ్ చేయబడిన కాంగ్రెస్ మంత్రులు పెషావర్‌లో ప్రభుత్వ భవనాలను ఖాళీచేసి, స్వస్థలాలకు మరలి వెళుతున్నారు.

డాక్టర్ ఖాన్ సాహెబ్ (మాజీ ప్రధాని) స్వగ్రామానికి నేడే తరలి వెళ్ళారు. ఆయన పత్రికా విలేఖరులతో ఇలా అన్నారు. "ఇప్పటిలో పరిస్థితి గురించి నేను ఎట్టి వ్యాఖ్యానం చేయలేను. ఇంతకాలం ప్రజాసేవ చేయడంలో నిమగ్నుడను నేను కొంతకాలం విశ్రాంతి గైకొనదలచినాను."

"మీరు తిరిగి పెషావర్‌లో వైద్యవృత్తి సాగిస్తారా" అని విలేఖరి ప్రశ్నించగా, ఆయన అందుకు "ఇంకా నాకు వయసు మళ్లిపోలేదు" అన్నారు. శ్రీ మెహర్‌చంద్‌ఖన్నా (మాజీ ఆర్థికశాఖ మంత్రి) పత్రికా విలేఖరికి ఏ అభిప్రాయమూ తెలియజేయడానికి నిరాకరించారు.


# ఆంధ్రప్రభ

అనన్య ప్రచారంగల ఆంధ్రదినపత్రిక

1947 ఆగస్టు 26 మంగళవారం


# కాలప్రభావం

కాలప్రభావానికి ఎంతటి శక్తి సంపన్నులైనా తలవొగ్గక తప్పదు.

మన సంస్థానాధిపతులు శక్తి సంపన్నులైనారు. నిజానికి ఇంతకాలంగా వారి మనుగడకు సయితం బ్రిటిష్ సామ్రాజ్య సహాయ సహకారాలే ప్రధానాధారం.

తమ మనుగడకు ఆధారమైన బ్రిటిష్ సామ్రాజ్యం సయితం కాలప్రభావాన్ని గుర్తించడం అనివార్యమైపోయిన పిమ్మట కూడా మన సంస్థానాధిపతులలో కొందరు కాలానికి ఎదురీదడానికి యత్నిస్తున్నారు.

ఇట్టి యత్నం చేసినవారిలో ఒక సంస్థానాధిపతి,—ఇండోర్ మహారాజా.

మిగిలిన దేశంలో ప్రజాస్వామిక ప్రభుత్వం ఏర్పడినప్పటికీ తన నిరంకుశ పరిపాలనను నిలబెట్టుకోగలనని ఈయన పిచ్చిభ్రమలకు పోయాడు.

బ్రిటిష్‌వారు వైదొలగిపోయిన తర్వాత తాను తన కాళ్ళపైనే నిలవగలనని పగటి కలలుకని, సర్వస్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొనకోరాడు కూడా.

ఇందు నిమిత్తం ఈయన భోపాల్‌నవాబ్‌తో చేతులు కలిపాడు. లండన్‌కు హుటాహుటిగా ప్రయాణం చేసివచ్చాడు.

కాయిదే ఆజాం గుమ్మంవద్ద పడి కాపు కాచాడు మరి ఏమేమో కూడా చేశాడు.

కాని, ఒక నెలైనా తిరిగి ముందే కాలప్రవాహం అనుల్లంఘనీయమైనదని ఈయన గుర్తించక తప్పింది కాదు.

అందువల్ల తన బింకాన్ని చంపుకుని, తన గర్వాన్ని దిగమ్రింగి, ఇండియన్ యూనియన్‌లో చేరవలసివచ్చింది.

ఇంతే కాదు.

స్వజాతీయులైన తన పౌరులను నిరంకుశంగా పరిపాలించడానికి తాను చేస్తుకున్న విదేశీయోద్యోగులను—ప్రధాని సమేతంగా—వారి పదవులనుంచి తప్పించి, సాధ్యమైనంత త్వరలో బాధ్యతాయుత ప్రజాపాలనా విధానాన్ని ప్రవేశపెట్టగలనని వాగ్దానం చేయవలసి వచ్చింది.

కొంచెం ముందుగానో, వెనకగానో సరిగా ఇంతే నిజాం సంస్థానంలో కూడా జరగకపోదు.

# నిరంకుశ చర్య

అధర్మచర్య—అన్యాయకృత్యం—శక్తి విహీనుడు జరిపినప్పుడు కొంతవరకైనా సహ్యమేమోగాని, శక్తివంతుడైనవాడు దానికి ఒడిగట్టినప్పుడు అది కేవలం దుస్సహం.

పాకిస్థాన్ సంస్థాపనద్వారా ముస్లింలీగ్ నాయకులు నేడు తమ సరిహద్దులలోపల మహాశక్తివంతులైనారు.

అయినా, వారిలో న్యాయదృష్టి గాని, ధర్మదీక్షగాని ప్రదీప్తం కాలేదనడానికి సరిహద్దు రాష్ట్రంలోని కాంగ్రెస్ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయడం ఒక తార్కాణం కాదా?

త్వరలో పాకిస్థాన్‌కు ఒక రాజ్యాంగ విధానాన్ని తామే నిర్ణయించుకొననున్నారు ఆ రాజ్యాంగ విధానం ప్రకారం తామే ఎన్నికలను జరపనున్నారు. ఆ ఎన్నికలద్వారా సరిహద్దు రాష్ట్రంలో తమకు ఎంత పలుకుబడికలదో, కాంగ్రెసుకు (లేదా, ఖాన్ సోదరులకు) ఎంత పలుకుబడికలదో స్పష్టపడగలదు.

ఆనతికాలంలో—బహుశా అయిదారు నెలల లోపలనే—జరగనున్న ఈ ప్రజాభిప్రాయ పరీక్షకు వేచి వుండక, ప్రజలు ఎన్నుకున్న మంత్రివర్గాన్ని—ప్రజా విశ్వాసంగల ప్రభుత్వాన్ని—బర్తరఫ్ చేయడం తగునా?

ఈ చర్య అతి అనుచితమైతే, గవర్నర్ ప్రత్యేకాధికారాల వినియోగంద్వారా, దీన్ని జరపడం దేనిలం మోరాన్యాయం.

1935 నాటి భారత రాజ్యాంగ చట్టాన్ని ఇటీవల సవరించడంతో దానిలోని 93 వ సెక్షన్‌ద్వారా గవర్నర్‌కు సంక్రమించే ప్రత్యేకాధికారాలు విలుప్తమైపోయాయి అయినప్పుడు, సరిహద్దు గవర్నర్ ఏ అధికారంతో సరిహద్దు మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేశాడో మిమాహ్యాం.

కాగా, సవరించబడిన ఇండియా చట్టంలోని 51 వ సెక్షన్, 5 వ సబ్ సెక్షన్ ప్రకారం పాకిస్థాన్ గవర్నర్-జనరల్ ఆదేశంపై సరిహద్దు గవర్నర్ ఈ చర్య జరిపినాడని అనుకుంటే, పాకిస్థాన్ ప్రజాస్వామిక రాజ్యమని, తాను ప్రజాస్వామిక పరిపాలకుడనని చెప్పుకునే కాయిదే ఆజాం ఈ సెక్షన్‌వల్ల తనకు సంక్రమించే నిరంకుశాధికారాన్ని వినియోగించడం భావ్యమా?

కొత్త ఎన్నికలు జరిగేవరకు సరిహద్దురాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వాన్ని కొనసాగనివ్వడం తమకు సమ్మతం కానిపక్షంలో, ఇప్పటి శాసనసభను రద్దుచేసి, వెంటనే కొత్త ఎన్నికలను జరపడం యుక్తంగావుండేది కాదా?

శాసనసభలో బలంలేని వర్గం మంత్రివర్గాన్ని ఏర్పరిస్తే, అది పతనంచెందకుండా వుండాలంటే, శాసనసభా సమావేశం జరపకుండానే పరిపాలన కొనసాగించవలెనా? ఇది ప్రజాస్వామిక పద్ధతి కాగలదా?

ఇటీవల రెఫరెండంలో తమకు జరిగిన అన్యాయానికే పఠాన్‌జాతి ఉద్రిక్తమై వున్నది. అందుచేత ఈ రెండవ అన్యాయచర్య తీవ్ర పరిణామాలకు దారితీయడం ఆశ్చర్యకరం కానేరదు.

# సిల్హెట్ జిల్లాలో తీవ్రపరిస్థితులు

## తూర్పు బెంగాల్ ప్రధానితో కిరణశంకర్‌రాయ్ సంప్రదింపులు

కలకత్తా, ఆగస్టు 24—

పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తులోని కాంగ్రెసు పార్టీనాయకుడు, తూర్పు బెంగాల్ అసెంబ్లీలోని కాంగ్రెసు పార్టీనాయకుడు కిరణశంకర్‌రాయ్‌గారు నేడు ఢాకాలో ఖాజా నజీముద్దీన్‌ను కలుసుకొని తూర్పు పాకిస్థాన్ ప్రాంతంలోని హబీగంజ్, సిల్హెట్‌జిల్లా, ఖుల్నాజిల్లాలోని పరిస్థితులగురించి చర్చలు జరిపారు.

ఈ మధ్యన హబీగంజ్, ఖుల్నా జిల్లాలలో కొట్లాటలను గురించి, నానాటికి విషమిస్తున్న మతకలహాల పరిస్థితులగురించి అనేకమంది కిరణశంకర్‌రాయ్ గారికి తెలిగ్రాములు పంపారు. శాంతిభద్రతలు నెలకొల్పడానికి అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవలసిందని మిస్టర్ నజీముద్దీన్, కె. ఎస్. రాయ్‌గారికి వాగ్దానం చేశారని తెలుస్తున్నది.

## డాక్టర్ ఎస్. పి. ముఖర్జీ

న్యూఢిల్లీ, ఆగస్టు 24—

డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ (ఇండియన్ డొమినియన్ మంత్రివర్గంలో పారిశ్రామిక సరఫరాశాఖ మంత్రి) ఈ పదవీ స్వీకరణానంతరం ప్రథమపర్యాయం అధికారరీత్యా ఈనెల 29 వ తేదీకి కలకత్తాకు వెళుతున్నారు. ఆయన మూడు, నాలుగు రోజులు కలకత్తాలో వుంటారు.

# మద్రాసురాష్ట్రం ఆహారపరిస్థితి

## "పరిష్కరించలేకపోతే రాజీనామా యిస్తాను"

### మంత్రి రాజన్ ఉద్ఘాటన

తిరునెల్వేలి, ఆగస్టు 22—

"రాష్ట్రంలోని ఆహారపరిస్థితిలో ఏర్పడిన విషమస్థితినుంచి బయటపడాలంటే అధికంగా ధాన్యసేకరణ జరగాలి. ఎవరైనా ధాన్యసేకరణ జరగాలంటే ప్రజలంతా ప్రభుత్వంతో సహకరించవలె. ఆహారసమస్యా పరిష్కారానికి నా శక్తికొలది ప్రయత్నిస్తున్నాను. వెంటనే సహాయం చేయవలసిందిగా కేంద్రప్రభుత్వానికి తెలియజేశాను.

రాష్ట్రం ఆహార సమస్యాపరిష్కారానికి వివిధ పరిస్థితుల నేను చేస్తున్న ప్రయత్నాలు విఫలమైతే ఆహార సమస్యను పరిష్కరించగలిగిన మరొకరు **ఆహారశాఖ మంత్రిపదవిని తీసుకోడానికి వీలుగా నా మంత్రిపదవికి నేను రాజీనామా చేస్తాను" అని** మద్రాసు ప్రభుత్వం **ఆహారశాఖామంత్రి డాక్టర్** రాజన్ చెప్పారు.

డాక్టర్ రాజన్ నిన్నసాయంకాలం ఇక్కడికి వచ్చారు. జిల్లా కలెక్టరు గులాంమహ్మద్, వి. ఎస్. శంకర సుబ్రహ్మణ్య మొదలియార్ (ఎమ్. ఎల్. ఏ.) మొదలగు పలువురు ప్రముఖులు డాక్టర్ రాజన్‌కు స్టేషనులో స్వాగతం చెప్పారు. తిరునెల్వేలి జిల్లా ఆహారసంఘంవారు మంత్రి రాజన్‌కు ఒక విజ్ఞాపనను సమర్పించారు. ఆంధ్ర జిల్లాలలోని మిగులు ప్రాంతాలలో ధాన్యసేకరణ జరిపి వెంటనే తిరునెల్వేలిజిల్లాకు అధికంగా బియ్యం సరఫరా చేయాలని ఆ నివేదనలో తెలియజేయబడింది. నివేదనకు సమాధానంగా మంత్రి రాజన్ ఇలా అన్నాడు:—

"ఎక్కువగా బియ్యం నిలువలోలేవు. అధిక ధాన్యసేకరణ జరపడానికి ప్రజలు తోడ్పడాలని కోరుతున్నాను. ఆహారసమస్యా పరిష్కారానికి నేను చేయగలిగినదంతా చేస్తున్నాను. వెంటనే సహాయం చేయవలసిందని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశాను. అయినా ఆహారసమస్యలో నేను ఏర్పడిన విషమపరిస్థితిని పరిష్కరించలేనినాడు నా మంత్రిపదవికి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నాను."

## తనపై విమర్శలకు రాజన్ సమాధానం

### ధాన్యసేకరణ సందర్భంగా తను ఇవ్వవలసినదానికంటె ఎక్కువ యిచ్చారట

(మన విలేఖరి)

విజయనగర్, ఆగస్టు 23—

ధాన్యసేకరణ సందర్భంగా తను ధాన్యసేకరణోద్యోగులకు అందచెయ్యవలసినదాన్నిన్ని ఆహారశాఖామంత్రి టి. ఎస్. ఎస్. రాజన్ అందచెయ్యలేదనే ఆరోపణకు ఆధారంలేదని, తను యివ్వవలసిన దానికంటె ఎక్కువ యిచ్చాననీ ఆయన అన్నారు.

మరొక ప్రశ్నకు ఆయన యిలా అన్నారు:

"జిల్లా ఆహారసంఘాలద్వారానే ధాన్యసేకరణ జరిగించాలని కొందరి అభిప్రాయం. నగర, తాలూకా ధాన్యసేకరణ సంఘాలను వుంచాలని మరికొందరి అభిప్రాయం. వీరు గ్రామసంఘాలను రద్దు చెయ్యాలంటున్నారు.

"మొందు నెలలో లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశం జరిగినప్పుడు ఈ విషయం యోచించబడును."

# ఖహీన్‌పద్ద విమాన ప్రమాదం

## ప్రమాదానికి గురైన వారిలో ముగ్గురు భారతీయులు

లండన్, ఆగస్టు 24.

పర్షియన్ సింధుశాఖలో ఖహీన్ సముద్రంలో కూలిపోయిన విమానప్రమాదం కారణంగా మరణించిన వారిలో బొంబాయి, రంగూన్, బ్యాంకాక్, నాన్‌కింగ్‌లనుంచి బయలుదేరిన ప్రయాణీకులు వున్నారని నేటివార్తి వెలువడిన ప్రకటనలో తెల్పబడింది.

ఇండియానుంచి బయలుదేరిన ప్రయాణీకులలో బొంబాయినుంచి బయలుదేరిన జే కేసు, ఎల్. కె నర్మానసు గాయపడ్డారు. రావల్పిండినుంచి బయలుదేరిన మిస్సెస్ డి. ఖన్నామ్ మరణించినది.

# కెనడా ప్రభుత్వం ఉదారచర్య

## ఇండియనులకు పౌర హక్కులు

ఒట్టావా, ఆగస్టు 23—

కెనడాలోని బ్రిటిష్ కొలంబియాను చట్టప్రకారంగా వచ్చిన 210 మంది ఇండియనులకు కెనడా ప్రభుత్వం పౌర హక్కులను ఇవ్వడం ద్వారా, జాతి విభేదాలను నాటిస్తున్న రాజ్యాలకు బుద్ధిచెప్పినట్లుయింది. ప్రపంచరాజ్యాలకు ఆదర్శప్రాయమయినదని డాక్టర్ డి. పి. పాండియా అన్నారు. ఆయన ఒక్కిమ్మార్గోకు మంతటా ఇండియనులకు ఉత్తమ ప్రతిపత్తికై కృషిచేస్తున్నవాడు.

బొంబాయి, ఆగస్టు 24—

**కాంగ్రెసువారి మునిసిపల్ భవనంలో, రెండు రివాల్వర్లు, 50 రౌండ్ల మందుగుండును బొంబాయి పోలీసులు పట్టుకొన్నారు. ఈ సందర్భంలో ఇంతవరకు ఎవరినీ అరెస్టుచేయలేదు.**

# లోకోత్తర పురుషుడు గాంధీజీకి కలకత్తా కార్పొరేషన్ పౌరసన్మానం

## ప్రభుత్వోద్యోగులలో మతపక్షపాతంగురించి ప్రార్థన సమావేశంలో గాంధీజీ నిశిత విమర్శ

కలకత్తా, ఆగస్టు 24—

గాంధీమహాత్మునికి కలకత్తా కార్పొరేషన్‌వారు నేటి సాయంత్రం పౌర సన్మానం చేశారు.

ఈ సందర్భంలో కలకత్తా మేయర్ ప్రసంగిస్తూ, గాంధీజీకి ఇలా జోహార్లు అర్పించారు: "మీరు నాకెన్నడు సత్యం, అహింసల ప్రభావం. మీరు భారతమాత దాస్యశృంఖలాలను విచ్ఛేదించారు. మీరు ద్వేషాన్ని జయించి, శాంతిని నెలకొల్పుతున్నారు."

పౌరసన్మానానంతరం గాంధీజీ ప్రార్థన సమావేశంలో ఉపన్యసిస్తూ, ఇలా అన్నారు: "ప్రభుత్వోద్యోగులలో మత పక్షపాతాలు ప్రబలి వున్నందుకు మిక్కిలి విచారిస్తున్నాను. ఇండియాలో హిందూ ఉద్యోగులను ముస్లింలు, ముస్లిం ఉద్యోగులను హిందువులు విశ్వసించలేక పోతున్నారంటే, ఈ పరిస్థితి మిక్కిలి శోచనీయం. ఈ విషయంలో ఉభయ ప్రధానమంత్రులు సమాలోచించుకోవాలని సలహా చెబుతున్నాను. అవసరమైతే, ప్రభుత్వోద్యోగులకు ఇండియా, పాకిస్థాన్‌లలో తాము ఉద్యోగం చేయవలసిన స్థలాన్ని గురించి ఇదివరకు చేసుకున్న నిశ్చయాన్ని పునరాలోచించుకోడానికి అవకాశమివ్వాలి."

నేటి ప్రార్థన సమావేశం, పౌరసన్మానం రెండూ చౌరంఘీ ఎదుట ఆక్టర్‌లోనీ మైదానంలో జరిగినవి. వాతావరణపరిస్థితి అనుకూలంగా లేకపోయినప్పటికీ, ప్రజలు చాలామంది ప్రార్థన సమావేశానికి హాజరైనారు. పౌరసన్మానానంతరం గాంధీజీ ప్రార్థన జరిపినారు.

కలకత్తా మేయర్ గాంధీజీకి జోహార్లు అర్పిస్తూ ఇంకా ఇలా అన్నారు:— మహాత్మా, మీరు దేశకాలాలకు అతీతులై ఇప్పుడు విశ్వమానవుడని పించుకున్నారు. మీ అహింసా మంత్రాన్ని విని, యావద్భారత దేశమేకాక, యావత్ ప్రపంచం ముగ్ధమైపోయిన నాటిసంగతి మాకు ఇప్పటికి జ్ఞాపకంవుంది. రక్తపాతం లేకుండా దేశానికి స్వాతంత్ర్యం లభిస్తుందంటే అప్పటిలో అనేకులు సందేహించారు. కాని, కాలక్రమం సంశయాలన్నీ తీరిపోయాయి. మీరు హింసను అరికట్టారు. నేడు మీ అహింసా సిద్ధాంతం జయప్రదమైనది.

పౌరసమ్మానం సందర్భంలో కలకత్తా కార్పొరేషన్‌వారిని అభినందిస్తూ గాంధీజీ ఇలా అన్నాడు:

"ఈ సందర్భంలో నాకు డాక్టర్ పి. సి. రాయ్ జ్ఞాపకం వస్తున్నాడు. 1901 లో నేను ఆయనతో నెలరోజులు గడిపాను.

"కీర్తిశేషుడైన దేశబంధువుతో నేనున్నప్పుడు నేను అప్పుడప్పుడు డాక్టర్ రాయ్‌ని కలుసుకునేవాడను. అప్పుడు డాక్టర్ రాయ్ విజ్ఞానశాస్త్రజ్ఞులతో కేవలం శాస్త్రవిషయాలను గురించి చర్చజరుపుతుండేవాడు. అదే వారికి వినోదం. "మాకు కూడా కొంత ఆహారం లభించగలదా" అని నేను ప్రశ్నించాను. అటువంటిదేదీ లభించదని ఆయన అన్నాడు. వారికి విజ్ఞానశాస్త్రవిషయాలను గురించిన చర్చయే అన్నపానాముల వంటివి."

"నాకు పౌరసమ్మానం జరగడానికి ఇది మూడవపర్యాయం. దేశబంధు మేయర్‌గావున్నప్పుడు నాకు మొదటిసారి పౌరసమ్మానం జరిగింది. నేతాజీ సుభాష్ మేయర్‌గా వున్నప్పుడు నాకు రెండవసారి పౌరసమ్మానం జరిగింది. అప్పుడు నాకు సమ్మానపత్రంతో సమర్పించబడిన పేటికలు హరిజనుల సహాయార్థం వేలంవేయబడిన సంగతి కూడా నాకు జ్ఞాపకం వున్నది. ఈ సారికూడా సమ్మానపత్రంతో సమర్పిస్తున్న పేటికను హరిజనుల సహాయార్థమే మేయర్ వేలం వేయాలని కోరుతున్నాను. పరిశుభ్రత విషయంలో కలకత్తా ప్రపంచంలో అన్ని నగరాలలోను శోభాయమానమైన పట్టణమని నాకు సంతృప్తి కలిగదని, ప్రథమ పర్యాయం నాకు కలకత్తాలో సమ్మానపత్రం సమర్పించబడినప్పుడు నేను జవాబిచ్చి వున్నాను. ఆ వాక్యాలనే తిరిగి ఇప్పుడు ఉపహరిస్తున్నాను. కలకత్తా నగరవీధులు నేడు పరిశుభ్రంగాలేవు కాబట్టి నేను చెప్పినవాక్యం కలకత్తా విషయంకూడా వర్తిస్తుంది. కలకత్తా పౌరులు ఆరోగ్యవంతులైనప్పుడే, వారి మనోభావాలుకూడా నిర్మలంగా వుండగలవు. వారికి పుష్కలంగా ఇండ్లులేకపోయినా, బందిపోట్లగాని, ప్రాణభయంగాని వుండదు. కలకత్తాలో మధుపానం తగ్గాలంటే నగరానికి పరిశుభ్రమైన పాలు పుష్కలంగా లభించాలి. నేను కలకత్తాలో ఎంతోకష్టంమీదగాని పాలు దొరకడంలేదు. సహీద్‌సాహెబ్ సూచించినరీతిగా కలకత్తాలో హిందూ-ముస్లిముల మధ్య ఉద్భవించిన సుహృద్భావాన్ని చిరస్థాయిగా చేయడానికి కార్పొరేషన్ కౌన్సిల్ సభ్యులు కృషిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

"పర్మానుంచి బియ్యంతో వస్తున్న ఓడలోనుండి కనీసం 500 టన్నుల బియ్యాన్ని లభింపజేయడానికి నేను తోడ్పడాలని కోరుతూ ఖ్వాజా నజీముద్దీన్ నాకు సందేశం పంపిస్తున్నారు. ఇప్పుడు అత్యవసరం పరిస్థితి ఏర్పడింది కాబట్టి ఓ ప్రయాణంలో ఉన్న ఓడను దిగుమతి చేసి 500 టన్నుల బియ్యాన్ని అందచేయవలసివుంటుంది. ఈ విజ్ఞప్తితో నేను ... డాక్టర్ రాజేంద్రప్రసాద్ చేయగలరని ఆశిస్తున్నాను.

"ఈ సందర్భంలో ఒక విద్యార్థిని గురించి ఇక్కడ ఉదాహరించక తప్పదు. వరదపీడితుల సహాయార్థం పనిచేస్తున్న చిన్న చిన్న ఉద్యోగులు బెంగాలులో ముస్లిములకే ఎక్కువ అన్యాయం చేస్తున్నారని ... ఒకవేళ సత్యమైన పక్షంలో, ఈ దోషాన్ని సరిదిద్దడానికి మంత్రులు, ఉన్నతోద్యోగులు అందరూ కృషిచేయాలి. రెండు ఆధినివేశాలూ మిత్రభావంతో, కీర్తి ప్రతిష్ఠలతో జీవించాలంటే, మత విద్వేష భావాలను పూర్తిగా **నిర్మూలించవలసి వుంటుంది. హిందూ-ముస్లిములు కలహించు కుంటున్నప్పుడు వెదజల్లబడిన మత విద్వేషాలనేవిషబీజాలను తొలగించడానికి హిందూ ముస్లింనాయకులు కృషిచేయాలి.**

"ప్రభుత్వోద్యోగాలలోని ఉద్యోగులను ఏ ఆధినివేశంలో పనిచేయడానికి ఇష్టపడతారో నిర్ణయించుకోవలసిందని కోరగా ముస్లిములందరూ పాకిస్థాన్‌లోను, హిందువులందరూ ఇండియన్ యూనియన్‌లోను పనిచేయడానికి నిశ్చయించుకున్నారు. అందుకు నేను మిక్కిలి విచారిస్తున్నాను వారు త్వరపడి ఆ విధంగా నిర్ణయించుకున్నారని నేనను. ప్రభుత్వోద్యోగులలో మతపక్షపాత భావాలు ప్రబలంగా వుండడం, విచారిస్తున్నారు. ఈ విషయంలో ప్రధాన మంత్రులు ఉభయులు సమాలోచించుకోవాలనే సలహా చెబుతున్నాను. విలువడిన పక్షంలో ప్రభుత్వోద్యోగులకు ఇదివరలో వారు ఇండియా, పాకిస్థాన్‌లలో ఉద్యోగం చేయడానికి నిర్ణయించుకున్న స్థలాన్ని గురించి పునరాలోచన చేయడానికి అవకాశమివ్వాలి. ఇండియాలో హిందూ ఉద్యోగులను ముస్లిములు, ముస్లిం ఉద్యోగులను హిందువులు విశ్వసించజాలకపోవడం మిక్కిలి శోచనీయం. ఈ పరిస్థితిని చక్కబరిచే బాధ్యత నాయకులపై కలదు.

"ఖుల్నా పాకిస్థాన్‌లో చేరుతున్నందుకు అక్కడ ఉత్సవాలు జరగనున్నట్లు విన్నాను. తీర్పు జరిగినమీదట అట్టి ఉత్సవాలు జరగడం శోచనీయం. కాని, అక్కడ జరిగే ఉత్సవాలలో హిందువులు కూడా చేరుతున్నారని చెప్పి సహీద్ సాహెబ్ నన్ను సమాధాన పరిచాడు. అయినా, ఇందుకు నేను ఆనందించలేను. నష్టపడినవారు ఎంతో ప్రశాంతంగా ఎలాగ ఈ తీర్పును ఆమోదించారో, అదే రీతిగా ప్రస్తుతం ఆనందోత్సవాలు జరపదలచిన వారు కూడా వారి ఉత్సాహాన్ని అణచుకోవాలి"

ప్రార్థనానంతరం గాంధీజీ మౌనవ్రతం ప్రారంభించారు.

### సుహ్రావర్ది ప్రసంగం

మిస్టర్ హెచ్. ఎస్. సుహ్రావర్దీ ఈ సమావేశంలో ప్రసంగిస్తూ ఇలా అన్నాడు: స్వతంత్ర భానుడు ఉదయించగానే, దేశప్రజలలో పరస్పర విశ్వాస, సహకార భావాలు పొడమినవి. నేను కలకత్తాలోని హిందూ ముస్లిములు కలిసి మెలిసి ఆనందాబ్ధిలో ఓలలాడుతున్నారు. ఇంత శీఘ్రంగా, ఇంతశక్తివంతంగా ప్రజలలో ఏకీభావ సుహృద్భావం శాశ్వతమౌనర్పలుతుందనే ఆశిస్తున్నాను గాంధిమహాత్ముని ప్రతిభావిశేషం, వ్యక్తిప్రభావం, తోడ్పాటుమూలంగాగాని, అన్యథా ప్రజలలో ఇట్టి సద్భావసామరస్యసంఘటన సాధ్యపడేదికాదు ఇందుకు గాంధీజీకి హృదయపూర్వకంగా జోహార్లు అర్పిస్తున్నాను.

"ప్రజలందరూ కలకత్తాలో తిరిగి శాంతి ప్రబలకుండా చేయాలి. కలకత్తా పరిస్థితి యావద్భారత దేశానికి క్షేమకరంగా పరిణమిస్తుంది."

# పాట్నాలో దగా రేషనింగు ఆఫీసు

## ఆరునెలలనుండి నడుపుతున్న ముగ్గురి అరెస్టు

పాట్నా, ఆగస్టు 23—

ఒక దగా రేషనింగుఆఫీసును నడుపుతున్నారనే నేరంకింద ముగ్గురు అరెస్టు చేయబడ్డారు. వీరు ఈ రేషనింగు ఆఫీసు పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు. గత ఆరునెలలనుండి ఇది పనిచేస్తున్నది. నిజమైన రేషనింగు ఆఫీసువలెనే ఇక్కడ ముగ్గురువారు కూడా ఈ ఆఫీసులో పని చేస్తున్నారు.

# నయాగడ్ సంస్థానంలో నూతనరాజ్యాంగసంస్కరణలు

## ఇద్దరు ప్రజామంత్రుల నియామకం

కటక్, ఆగస్టు 23—

నయాగడ్ సంస్థానాధీశుడు నూతన రాజ్యాంగ సంస్కరణలు ప్రవేశపెడుతున్నట్లు నేడు ప్రకటించారు. నయాగడ్ తూర్పు సంస్థానాల వర్గంలోనిది.

నూతన రాజ్యాంగ సంస్కరణల ప్రకారం ముగ్గురు సభ్యుల మంత్రివర్గంలో ఇద్దరు ప్రజాప్రతినిధులుంటారు. ఒక మంత్రిని సంస్థానాధీశుడు నియమిస్తారు. విదేశాంగ, రక్షణ, న్యాయ, ధర్మాదాయశాఖలు తప్ప తక్కినశాఖలు ప్రజామంత్రులు నిర్వహిస్తారు.

**ఆంధ్రరాష్ట్ర జాతీయ ముస్లిం మహాజనసభ సెప్టెంబరు నెల 8, 9 తేదీలలో మద్రాసులో జరుగుతుంది.**


కాస్మెటిక్స్

బ్రిటిష్ పరిమాణ ప్రమాణములకు తయారుచేయబడి, ప్రభుత్వ టెస్ట్ హౌస్‌వారిచే పరీక్షించబడి, తప్పక పాడపడ్డవని భారతప్రభుత్వపు పారిశ్రామిక సివిల్ సప్లై శాఖవారు అనుమతించిన కాన్సెల్స్ పంథాలు, ఈనాడు మీరు కొనగలిగినవాటిలో అత్యుత్తమమైనవి. రెండు సంవత్సరాలవరకు నిర్దుష్టంగా పనిచేయగలవని హామీ నివ్వగలము.

ట్రేడ్‌మార్కులు: "కాన్సెల్స్" "లక్కీ" "ఆజాద్"

కాన్సెల్స్ లిమిటెడ్ వర్చీమండ్

K 2 TG

హాత్రేరిన

అతిసారానికి, జిగట, రక్తపరేకానికి అమృతమైన ఔషధం



అతిసారం, రక్తవిరోచనాలు, తుదు బుద్ధున్నప్పుడు జ్వరం వీటిని ... అసాధ్యమైన ... అన్నీ ఈ మందు సాధ్యమౌతాయి.

6 మాత్రలు గల ప్యాకెట్ 6 అణాలు

క్యాప్సినాల్

దగ్గు, రొంపల్ని అశ్రద్ధగా చూడకండి

ఎందుకంటే ఋతువిరోధ్యుంలో రకరకాల వ్యాధుల్ని తీసుకొస్తుంది. అలా రాకుండ "క్యాప్సినాల్" సహాయ పడుతుంది.

దగ్గును, రొంపను, ఇన్‌ఫ్లుయన్జా మొదలైన వ్యాధుల్ని నివారణ చేస్తుంది.

6 మాత్రలు గల ప్యాకెట్ 4 అణాలు.

1 ప్యాకెట్లకు తక్కువ వి. పి. లో పంపబడదు

అన్నిషాపులలోనూ దొరకును

ది లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ

చిక్‌పేట - బెంగుళూరు సిటీ




KALAPI INDUSTRIES, BOMBAY, 2.

Sole Agents, KALAPI STORES, BOMBAY, 2.


## టెండర్ నోటీసు

సెప్టెంబరు 7 మొదలు అక్టోబరు 7 వరకు వీపిమ్మ పాలిటెక్నిక్‌లోని కాన్ఫరెన్సు నేషనల్ గ్రౌండ్సులో జరుగనున్న అఖిలభారత ఖాదీ గ్రామోద్యోగ ప్రదర్శనము సందర్భమున ఏర్పాటును ఆవరణములో ఒక కాఫీ హోటలు, భోజనహోటలు నిర్వహించుటకు టెండర్లు కావలెను. ఈ హోటళ్లకు కావలయు అవసరమగు కాంట్రాక్టు షరతులు వగైరా అధికారులు వద్ద వున్నాయి. సీలువేసిన కవర్లలో టెండర్లు పంపవలెను. ఎట్టికారణము తెలుపకయే తమకు ఇష్టములేని టెండర్లను విరమించు అధికారము ఎగ్జిబిషను అధికారులకున్నది. ఇతర వివరములకు ఈ క్రింది చిరునామాకు వ్రాయుడు.—శ్రీ జలగం సుబ్రహ్మణ్యంనాయుడు, రెస్టారెంటుకమిటీ కన్వీనరు: 222, చైనాబజారు రోడ్డు, మద్రాసు.

# యూరప్ ఆర్థికస్థితి

## 16 రాజ్యాల ఉపసంఘం నివేదిక సిద్ధం

### కస్టమ్సు యూనియన్ ఏర్పాటుకు ఇటలీ సూచన

పారిస్, ఆగస్టు 24—

యూరప్ ఆర్థిక స్వావలంబనకోసం అమెరికన్ విదేశాంగ మంత్రి మిస్టర్ మార్షల్ ప్రతిపాదించిన ప్రణాళికపై పర్యాలోచిస్తుండగా ఏర్పడిన 16 రాజ్యాల ఆర్థిక సహకారసంఘం తన నివేదికను ఇంచుమించుగా పూర్తిచేసింది. యూరప్ ఆర్థిక భవిష్యత్తును గూర్చి చాలాగా విచారించవలసి ఉన్నదని ఆ నివేదిక తెలుపుతున్నది.

వీటిలో మొదటిది, అత్యంత క్లిష్టమైనది అయినట్టిది వచ్చే శీతకాలం. మార్షల్ ప్రణాళిక ప్రకారం ఎంత చేసినంగా చూచినా వచ్చే వసంతఋతువునాటికిగాని, తాల్లుగాని, తాము కొనుక్కొనగల వస్తు సామగ్రిగాని చేరే అవకాశం లేనందున ఆలోపుగా కొన్ని వస్తునాణ్యముల విషయంలో కొరవ అనివార్యం కావచ్చును. అలా అనివార్యం కాకుండా వుండాలంటే ఏవో ఏహోమ్యతాలు జరగాలి అయితే ఇప్పుడు జరుగుతున్న కృషి ఫలితంగా అమెరికానుంచి సహాయం అందేపోయినప్పటికీ స్వయంసహాయం పొందంగా కొంత వరకు ఉపశమనం కలగవచ్చు.

రెండవ ఘట్టం పునర్నిర్మాణం. ఇది 1948 వసంతఋతువునుంచి 1951 సంవత్సరాంతం వరకు జరగవచ్చు. ఈ పునర్నిర్మాణంపైనే ఉపసంఘం తన యావద్దృష్టినీ కేంద్రీకరిస్తున్నది.

మూడవ ఘట్టం 1952 నుంచే ప్రారంభమౌతుంది అప్పటినుంచే నిజంగా యూరప్ ఆర్థిక విచ్చిత్తికి మొదలు.

అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ జార్జి మార్షల్‌కు అందజేయబడగల నివేదికలో యూరోపియన్ రాజ్యాల అవసరాలనుగురించి ఈ ఉపసంఘంవారు క్రింది వివరించిన అంశాలనుకూడా చేర్చివుండాలని అనుకుంటున్నారు.

**మొదటిది:** ఉన్న సహజసంపదల వినియోగం విషయంలో హృదయపూర్వక సహకారం.

**రెండవది:** వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తి హెచ్చుదలకు దారితీయగల విధానాల అవలంబన.

**మూడవది:** పరిశ్రమాభివృద్ధికి అనుగుణంగా హైడ్రో-ఎలెక్ట్రిక్ శక్తిని విద్యుచ్ఛక్తిని సమన్వయించడం.

**నాలుగవది:** పెట్రోల్ దిగుమతులను తగ్గించుకోవడంద్వారా డాలర్ కొరతను తట్టుకొనడానికి కొన్ని పెట్రోల్‌గనులలో ఉత్పత్తిని అభివృద్ధి చెయ్యడం.

**అయిదవది:** ఏ రాజ్యానికైనా స్వయంగా నిర్మించుకోగలశక్తి ప్రాప్తించేటంత వరకు రవాణాకోసం రైల్వే ట్రక్కులను ఒక అంతర్జాతీయ సంపిణీ విధానాన్ని అనుసరించి వినియోగించడం.

**ఆరవది:** వ్యవసాయ పారిశ్రామికోత్పత్తుల హెచ్చుదలతో యూరోపియన్ దేశాల పరస్పర వాణిజ్యం చేసుకొనే విషయమై ఏర్పడివున్న అవాంతరాలు. దిగుమతుల సందర్భంలో గల నిర్బంధాలు తొలగించవలసిన ఏర్పాట్లు చెయ్యడం.

**ఏడవది:** ఇదేవిధంగా స్వదేశ, విదేశ కరెన్సీలను సెటల్ చెయ్యడగు ప్రణాళికలను సిద్ధంయుంచడం.

ఈ సంవత్సరంలో ఇటలీ సూచించినట్లు ఒక కస్టమ్స్ యూనియన్ ఏర్పాటుకుగల అవకాశాలపై ఇంక కొన్ని నెలలపాటు తిరిగి పరిశీలించడగు ఉపసంఘాన్ని నియమించవచ్చునే సంభవం కాగలదని తోస్తున్నది.

కస్టమ్స్ యూనియన్‌లో మార్షల్ ప్రణాళికలో పాల్గొనే రాజ్యాలకేగాక, ఇతర రాజ్యాలకుకూడా చేరే అవకాశం వుండాలని కొందరు సూచించారు.

అటువంటి యూనియన్ ఏర్పాటైతే అందులో బ్రిటిష్ కామన్వెల్తు రాజ్యాలకు, మిగిలిన యూరోపియన్ రాజ్యాలకుకూడా అవకాశం వుండాలని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

ఒకే ఒక కస్టమ్స్ యూనియన్ సంస్థాపన యూరప్ ఆర్థిక విచ్చిత్తికి త్వరగా దారితీయగలదని కొందరు అన్నారు.

కస్టమ్స్ యూనియన్ స్థాపనకు అయిదు సంవత్సరాల వ్యవధి చాలునని కొందరు అభిప్రాయపడగా, 15 సంవత్సరాలకు తక్కువ పట్టదని కొందరు వాదులన్నారు.

## చైనా - హాంగ్‌కాంగ్ ఆర్థిక ఒడంబడిక

షాంగై, ఆగస్టు 24—

చైనా-హాంకాంగ్ ఆర్థిక ఒడంబడికను అమలుపరచడాన్ని మరికొన్ని రోజులు వాయిదా వేయమని హాంకాంగ్ అధికారులు చైనీస్ ప్రభుత్వాన్ని నేడు కోరినట్లు చైనీస్ ప్రభుత్వ సమాచారశాఖ నేడు ప్రకటించింది.

స్టర్లింగ్ డాలర్ మార్పు విషయమై బ్రిటిష్ ప్రభుత్వం చేసిన నిర్ణయం కారణంగా సాంకేతికమైన కొన్ని కొత్త చిక్కులు ఏర్పడినవని, ఈ చిక్కులు తొలగడానికి ఉభయ పక్షాల అధికారులు ఒక మార్గం అన్వేషిస్తున్నారని తెలియవస్తున్నది.

## డాక్టర్ దాదూ ఎన్నిక

### ట్రాన్స్‌వాల్ భారతీయ కాంగ్రెస్ అధ్యక్షుడుగా

జొహాన్స్‌బర్గ్, ఆగస్టు 24—

ట్రాన్స్‌వాల్ భారతీయ కాంగ్రెస్ నేడు జరిపిన వార్షికోత్సవసభలో తిరిగి డాక్టర్ దాదూ అధ్యక్షుడుగా ఎన్నుకొనబడ్డారు.

# ఇండియా స్టర్లింగ్ దేశాలతో సంబంధం త్రెంచుకోవాలి

## డాలర్లకొరత రాకుండా వుండడానికి ఉత్తమమార్గం

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

లండన్, ఆగస్టు 23—

స్వాతంత్ర్యం సిద్ధించడంతో ఇండియా, పాకిస్థాన్‌లు తమ నాణాల విధానం విషయమై ఒక నిర్దిష్టమైన నిశ్చయం చేసుకోవలసిన అగత్యం యేర్పడింది. ఈ కొత్త డొమినియన్లు రెండూ తమ స్వాతంత్ర్యాన్ని బ్రిటిష్ కరెన్సీ విధానంనుంచి పూర్తి విముక్తి లభించే విధంగా వినియోగించుకోగలిగినట్లయితే అవి తమ స్వాతంత్ర్యం వాస్తవమైనదే అని నిరూపించుకోవడమే కాకుండా తమ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సుస్థిరంగా స్థాపించుకొన్నవి కూడా కాగలవు. నేడు తమకు లభించిన ఈ సువవకాశాన్ని వృథాచేసుకొన్నట్టయితే ఆర్థికంగా అవి బ్రిటన్‌పైనే ఆధారపడుతూ సర్వదా నిస్సహాయస్థితిలో వుండిపోవలసివస్తుంది.

ఆర్థిక మంత్రి శ్రీ షణ్ముఖంచెట్టి, ఇండియా ప్రభుత్వంకూడా స్టర్లింగ్ నిల్వలకు సంబంధించిన తాత్కాలికపు ఒడంబడిక విషయమై అపోహలు బయలుదేరకుండా వెంటనే పరిస్థితిని స్పష్టపరచడం ప్రశంసార్హంగా వున్నది.

స్టర్లింగ్-డాలర్ మారకపు యేర్పాట్లు తాత్కాలికంగా రద్దుచెయ్యబడుతున్నవని చాన్సలర్ డాల్టన్ ప్రకటించగానే బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశానికి ఒకచేతితో 6 కోట్ల 50 లక్షల పౌనులను విడుదలచేసి రెండవ చేతితో మళ్లీ ఆమొత్తాన్ని తీసివేసుకుంటున్నదా అని అనుమానించి బ్రిటిష్, భారతీయ పత్రికలు అపోహపడ్డాయి. అయితే శ్రీ షణ్ముఖంచెట్టి పరిస్థితిని విశదీకరిస్తూ పత్రికా విలేఖరులగోష్ఠిలో ప్రకటన చెయ్యడంతో వారందరు సంతృప్తి పొందారు.

స్టర్లింగ్ అమలులోవున్న ప్రాంతాలనుంచి తన యిష్టం వచ్చినప్పుడు వేరుపడిపోవడానికి ఇండియాకు సంపూర్ణమైన హక్కువున్నదని ఇండియా ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించినందుకు హర్షిస్తూ ఒక భారతీయపత్రికాప్రముఖుడు ఇలా అన్నాడు.

"బ్రిటన్ ఎగుమతులకు భంగం లేకుండా నిరంతరాయంగా సాగేనిమిత్తం స్టర్లింగ్ ప్రాంతాలను సుస్థిరంగా వుంచుకోవాలని బ్రిటిష్ రాజకీయ పక్షాలవారు చూస్తున్నారు. ఈ విధంగా వారు తమ ఉత్పత్తుల ధరలను యధేచ్ఛగా పెంచుకోడానికి వీలు వుంటుంది. కాని, స్టర్లింగ్-డాలర్ మారకపు యేర్పాట్లు రద్దు కావడంతో ఈ విధానం కుంటుపడుతుంది ఈ విషయాన్నిగురించి ఇండియా వెంటనే తగిన చర్య తీసుకోవలసివున్నది. బ్రిటిష్ వస్తువుల అమ్మకానికి వున్నవాటిలో ఇండియాయే మిక్కిలి పెద్ద మార్కెట్టు. కనుక, ఇండియా స్టర్లింగ్ ప్రాంతంలో కలిసివున్నంత కాలం బ్రిటిష్ రాజకీయ పక్షాలవారు 1931 వ సంవత్సరపు నాణాల మారకపు విధానాన్నే అమలు జరిపిస్తారు. అట్లుకాక ఇండియా స్టర్లింగ్ ప్రాంతంనుంచి వేరుపడిపోయినట్టయితే బ్రిటన్ ఈ విధానాన్ని వదలుకోవలసి వుంటుంది. బ్రిటన్ ఈ విధానాన్ని వదలుకుంటేనేగాని అమెరికా తిరిగి బ్రిటన్‌కు ఆర్థిక సహాయం చెయ్యబోదు.

"ఈవిధంగా నేడు ఇండియా ప్రముఖ కీలక స్థానాన్ని ఆక్రమిస్తున్నది. ఇండియా డాలర్ కొరతను తప్పించుకోవాలంటే అది తక్షణం తగు చర్యను తీసుకోవలసి వున్నది. దీనిలో ఏమాత్రం ఆలస్యం జరిగినా లండన్, వాషింగ్టన్‌లలో జరుగుతున్న సంప్రతింపులు ఇండియా డాలర్లనుకూడా పూర్తిగా ఖర్చయిపోయేవరకు తెమలవు."

ఈ అభిప్రాయాన్నే బొంబాయి "ఇండియన్ డెయిలీ మెయిల్" సంపాదకులుగా పనిచేసిన ఆర్థిక శాస్త్రవేత్త మిస్టర్ హోల్సింగర్ కూడా బలపరుస్తున్నారు.

అతడు ఇలా అన్నాడు:

"బ్రిటన్‌లో డాలర్ల విషయంలో విషమ పరిస్థితి యేర్పడడానికి రెండు ప్రధాన కారణాలున్నవి మొదటిది: అమెరికన్ డాలర్ ఋణం లభించడంతో బ్రిటిష్ ప్రభుత్వం తన స్టర్లింగ్ విలువను తగ్గించుకొన్నది. బ్రిటిష్ ప్రభుత్వం అమెరికా నుంచి బ్రిటిష్ ప్రజల ఆహారాదికాల కొరకు, బ్రిటన్ ఆర్థిక వ్యవస్థాపునరుద్ధరణకొరకు అప్పుతెచ్చుకొన్నది. కాని, ఆమొత్తం పూర్తిగా వాటికొరకు వినియోగించక నిరుద్యోగ సమస్యను నిర్మూలించడానికి అధికంగా వినియోగించింది. బ్రిటన్ తన ఎగుమతులలో నూటికి 90 పాళ్లు కాగితపు కరెన్సీనోట్లు అమలులో వున్న దేశాలకు పంపుతున్నది. ఈ దేశాలకు డాలర్ మారకపు సౌలభ్యంలేదు. పైగా, ఈ దేశాలు బ్రిటన్‌కు కావలసినంతవరకు సప్లయి చెయ్యగలిగినవి కావు. ఈ విధంగా కనీసం 50 కోట్ల పౌనులు నిరుద్యోగసమస్య లేకుండా చెయ్యడానికే కేవలం వినియోగించబడ్డాయి. ఇదే ప్రస్తుత డాలర్ విషమపరిస్థితికి ప్రధాన కారణం. ఇదికాక, స్టర్లింగ్ విలువ తగ్గిపోవడంవల్ల ఎగుమతి దిగుమతుల మొత్తాల మధ్య విపరీతమైన వ్యత్యాసం యేర్పడింది.

"స్టర్లింగ్ నాణెంలోని బంగారం విలువ అరవరకుంటే కూడా తగ్గించబడడంతో బ్రిటన్ తన దిగుమతులకు ఇప్పుడు రెట్టింపు స్టర్లింగ్ పౌనులను చెల్లించవలసి వస్తున్నది. అందుకనే, బ్రిటన్ ప్రస్తుతపు దిగుమతులు 1930 వ సంవత్సరపు దిగుమతులలో అయిదింట నాలుగువంతులు మాత్రమే వున్నప్పటికి వాటికి చెల్లించవలసిన మొత్తం మాత్రం రెట్టింపుకంటె కూడా అధికంగా వున్నది అయినా, ఎగుమతులద్వారా బ్రిటన్ వచ్చేమొత్తంమాత్రం వృద్ధికాలేదు.

"బ్రిటన్ 1931 లో స్టర్లింగ్ నాణెం విలువను తగ్గించి ఇండియాను, ఇతర డొమినియన్లను బంగారపు ప్రమాణంవల్ల కలిగే లాభాలు పొందకుండా చేసింది. ఇండియావల్ల ఈ దేశాలు [illegible] ఆధారపడివుండవలసి వచ్చింది. ప్రస్తుతం ఈ విధానం విచ్ఛిన్నమైపోయింది గనుక ఈ విధానాన్నే కొనసాగించేపక్షంలో బ్రిటన్‌కు అమెరికా మరొకసారి అప్పు యివ్వడానికి సమ్మతించవచ్చు. కనుక స్టర్లింగ్ విధానంతో సంబంధం వున్న దేశాలన్నీ 1931 వ సంవత్సరానికి పూర్వం వున్న పరిస్థితిని తిరిగి పొందడానికి ఏమి చెయ్యాలో ఇప్పుడు ఆలోచించుకోవలసి వున్నది. ఈ పరిస్థితులలో ఇండియా స్టర్లింగు ప్రాంతం నుంచి వేరుపడిపోయి తన ఆర్థిక వ్యవస్థకు డాలర్ ప్రాంతంతో సంబంధం ఏర్పరచుకొని తద్వారా తన నాణాయికి వున్న బంగారపు విలువను క్రమంగా 1930 వ సంవత్సరంలో వున్న విలువకు హెచ్చించడం ఇండియాకు, బ్రిటన్‌కు కూడా మంచిదని నా దృఢవిశ్వాసం. ఈ విధానం అవలంబించడంవల్ల ఇండియా డాలర్ల నిమిత్తం ఇంక బ్రిటన్‌పై ఆధారపడవలసిన అగత్యం తప్పిపోతుంది అయితే, దీనివల్ల ఇండియాలో వస్తువుల ధరలను తగ్గించుకోవలసి వుంటుంది."

ప్రస్తుతం చేకూరిన ఈ నవవకాశాన్ని పురస్కరించుకొని ఇండియా స్టర్లింగ్ ప్రాంతంనుంచి వేరుపడిపోక పోయినట్టయితే అది ఆర్థికంగా సర్వదా బ్రిటన్‌పై ఆధారపడుతూ నిస్సహాయస్థితిలో వుండక తప్పదు.

## ఇండియా, పాకిస్తాన్‌లమధ్య స్టర్లింగ్ నిల్వల విభజన

కరాచీ, ఆగస్టు 23—

తాత్కాలికపు ఒడంబడిక మూలంగా విడుదలైన స్టర్లింగ్ నిల్వల పంపకం విషయం, వాటి మారకం విషయం చర్చించే నిమిత్తం పాకిస్థాన్ డొమినియన్ ప్రభుత్వపు ఆర్థికశాఖకు చెందిన ఇద్దరు అధికార్లు త్వరలోనే ఢిల్లీ వెళుతున్నారు.

# రష్యాపట్ల జర్మనీలో విరుద్ధ ప్రచారం

### బ్రిటన్ అమెరికాలపై "రెడ్ స్టార్" ఆరోపణ

మాస్కో, ఆగస్టు 24—

సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా వ్యవహరించడంవల్ల తమకు మేలొనగూడగలదనే విశ్వాసాన్ని, దురాక్రమణ వైఖరులను జర్మన్ ప్రజలలో బ్రిటన్ అమెరికాలు పెంపొందిస్తున్నవని ఆరోపిస్తూ సోవియట్ ఆర్మీ పత్రిక "రెడ్ స్టార్" నేడు ఒక వ్యాసాన్ని ప్రచురించింది.

జర్మనీలోని బ్రిటిష్, అమెరికన్ ఆక్రమిత మండలాలలో బ్రిటన్, అమెరికాలు విరుద్ధ ప్రచారం సాగిస్తున్నవనీ-జర్మనీని పూర్వపు సైనిక సంప్రదాయాలపైనే బ్రిటన్, అమెరికాలు పునర్నిర్మించనున్నవనే భావాన్ని వ్యాప్తం చెయ్యడానికి కృషిచేస్తున్నవనీ "రెడ్‌స్టార్" ఆరోపించింది.

ఇట్టి చర్యలు తుదకు జర్మనీ పశ్చిమ భాగంలో అశాంతికి, ఆందోళనకు దారితీయగలవని కూడా ఆ పత్రిక హెచ్చరించింది.

## చైనాలో సంస్కరణలు

### తక్షణమే జరగాలని వెడిమెయర్ సూచన

నాన్‌కింగ్, ఆగస్టు 24—

చైనాలో తక్షణమే రాజకీయ, ఆర్థిక రంగాలలో ముఖ్య సంస్కరణలను ప్రవేశపెట్టవలెనని చైనీస్ ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ లెఫ్టినెంట్ జనరల్ ఏ. సి. వెడిమెయర్ (ప్రెసిడెంట్ ట్రూమన్ అంతరంగిక ప్రతినిధి) నేడు ఒక ప్రకటన చేశారు.

చైనాలో ప్రతిచోట మందకొడితనం వ్యాపించి వుందన్నారు. చైనీస్ ప్రజలకు నిజంగా సహాయం చెయ్యడమే తమ తలంపైతే కమ్యూనిస్టులు తమ దౌర్జన్య విధానాలను విరమించి శాంతియుత విధానాల నవలంబించడం సముచితమన్నాడు.

చైనీస్ ప్రభుత్వం కేవలం మాటలతోను,వాగ్దానాలతోను సరిపుచ్చక- వాటిని కార్యరూపేణ చేసి చూపాలనీ, ప్రభుత్వోద్యోగులలో,రాష్ట్రీయ మునిసిపాలిటీ ఉద్యోగులలో కూడా లంచగొండితనం రూపుమాపి అసమర్థులైన వారిని తొలగించివేయాలని జనరల్ వెడిమెయర్ అన్నాడు

అమెరికా త్వరలో చైనాకు ఆర్థిక సహాయం చెయ్యగలదనే ఆశను జనరల్ వెడిమెయర్ ప్రకటన తగ్గించి వేసిందని పరిశీలకులు అన్నారు ఈ ప్రకటనపట్ల చైనీస్ ప్రభుత్వం తన అభిప్రాయాన్ని ఇంకా అధికార పూర్వకంగా వెలిబుచ్చలేదు.

# బ్రిటన్‌పై సమగ్రయుద్ధం

## జరపాలని పాలస్తీనా విప్లవకారుల హెచ్చరిక

జెరూసలెం, ఆగస్టు 25—

ఫ్రెంచి మెడిటరేనియన్ కోస్తాకేపు బిడేవునుంచి జర్మనీకి గొనిపోబడుతున్న 4,400 మంది యూదు శరణార్థులు నేడునుంచి నిరశనవ్రతం పూనినున్న తరుణంలో యూదు దౌర్జన్యోద్యమం ఇర్గున్ జ్వైలూమీ తన రహస్య రేడియోలో ఒక సందేశాన్ని ప్రసారంచేస్తూ ఇలా అన్నది:

"నిరశనవ్రతం చెయ్యవద్దు. సమ్మె చెయ్యవద్దు, యుద్ధం చెయ్యండి."

హాంబర్గ్ చేరగానే బ్రిటిష్ అధికారులతో పోరాడడానికి ఈ యూదు శరణార్థులు సన్నద్ధమౌతున్నారని తెలుస్తున్నది.

పాలస్తీనాలో బ్రిటిష్‌వారిపై సమగ్రయుద్ధాన్ని ప్రకటించమనీ, బ్రిటిష్ వస్తుసామగ్రిని ప్రపంచంలోని ప్రతి దేశంలోని యూదులు బహిష్కరించవలెననీ, బ్రిటిష్ దళాలను ధిక్కరించవలసినదిగా ఆదేశిస్తూ యూదు దౌర్జన్యవాదులు నిన్న రాత్రి హెచ్చరించారు.

ఇదే సమయంలో మరొక యూదు దౌర్జన్యవాదుల ఉద్యమం స్టెర్న్‌గాంగ్, టెల్‌అవీవులో పోస్టర్లు అంటిస్తూ పాలస్తీనాలోని 6,50,000 మంది యూదులను బ్రిటిష్‌వారిపై వెంటనే యుద్ధం ప్రకటించమని కోరింది.

పాలస్తీనాలోని బ్రిటిష్ హై కమీషనర్ సర్ ఆలన్ కన్నింగ్‌హాం సంప్రదింపులకోసమని ఈవారంలో బ్రిటన్‌కు బయలుదేరి వెడతాడని నిన్న రాత్రి అధికారపూర్వకంగా తెలియవచ్చింది. ఎప్పుడు బయలుదేరేదీ భద్రతకోసమని రహస్యంగా వుంచబడింది.

## భాషాప్రయుక్త రాష్ట్రవిభజన జరగాలి

### శ్రీ శరత్‌చంద్రబోస్ ప్రకటన

కలకత్తా, ఆగస్టు 25—

హౌరాలో జరిగిన బహిరంగ సమావేశంలో అధ్యక్షోపన్యాసం చేస్తూ శ్రీ శరశ్చంద్ర బోస్ ఈ క్రింది విషయాలను గురించి ఉపన్యసించారు.

భాషా ప్రయుక్త ప్రాంతాలను రాష్ట్రాల పునర్నిర్మాణం జరగాలని, [illegible]

బెంగాల్ విభజనను గురించి ఆయన ఇలా అన్నారు.

"బెంగాల్ విభజనను, [illegible] ఇంతవరకే భాషాప్రయుక్తంగా విభజన జరిగితే సింగభూమ్, మాన్‌భూమ్, సంతాల్ పరగణా, పూర్ణియా, గోల్‌పారాలోని కొన్ని ప్రదేశాలు, పశ్చిమ బెంగాల్‌లో కలవాలి."

## కొరియా భవితవ్యం

### పార్టీనాయకులపై అమెరికన్ అధికారుల దౌష్ట్యం

లండన్, ఆగస్టు 24—

దక్షిణకొరియాలోని కొన్ని రాజకీయ పక్షాలను అక్కడి అమెరికన్ సైనికాధికారులు ప్రజాస్వామికసిద్ధాంతాలకు విరుద్ధంగా బాధపెడుతున్నారని ఆరోపిస్తూ, సోవియట్ విదేశాంగమంత్రి ముష్యూర్ మొలటావ్ అమెరికన్ విదేశాంగ మంత్రి మిస్టర్ జార్జిమార్షల్‌కు వ్రాసిన ఒక లేఖను మాస్కో-రేడియో నేడు బ్రాడ్‌కాస్ట్ చేసింది.

కొరియాలో తాత్కాలిక ప్రభుత్వస్థాపన విషయమై ఇప్పటికి ప్రతిష్టంభన కొనసాగుతూనే వున్నదని ఆరోపిస్తూ అమెరికన్ విదేశాంగ మంత్రి ఆగస్టు 12 వ తేదీని ముష్యూర్ మొలటావ్‌కు అందజేసిన సందేశానికే మొలటావ్ ఇప్పుడు సమాధానమిస్తున్నారు.

కొరియాలోని రూసో అమెరికన్ ప్రతినిధులను తమ కార్యకలాపాల పరిస్థితిపై ఆగస్టు 21 వ తేదీనాటికి నివేదించవలసినదని కూడా అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ మార్షల్ ఆదేశించారు.

దక్షిణ కొరియాలోని రాజకీయపక్షాల కార్యాలయాలను అమెరికన్ మిలిటరీపోలీసులు సోదా చేసి, ఆ పార్టీల నాయకులను అరెస్టుచేశారని ఆరోపిస్తూ మొలటావ్ తన లేఖలో ఇలా అన్నాడు:

"ఈ పరిస్థితి మాస్కో నిర్ణయానికి విరుద్ధమైనది. దుస్సహమైనదని సోవియట్ ప్రభుత్వం విశ్వసిస్తున్నది.

"దక్షిణ కొరియాలోని ప్రజాస్వామిక రాజకీయ, [illegible] అమెరికన్ ప్రభుత్వం [illegible]."

[illegible] కొన్ని పక్షాలకు [illegible] 10,000 మంది [illegible] మొలటావ్ అన్నారు.


యౌవన సౌకుమార్యాన్ని సంరక్షించుకోడానికి నిత్యం ఉపయోగింపవలసినది

కామినియా స్నో

రిజిస్టర్డ్

అనుకరణలను చూచి మోసపోవద్దు

ఇండియాలో తయారైన స్నోలలో శ్రేష్ఠమైనది.

బుడ్డి ఒకటికి వెల రు. 1/-

వి. పి. ఖర్చులు ప్రత్యేకం.

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ

285, జుమ్మా మసీద్, బొంబాయి



ది ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు: "ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్స్" నార్త్ బీచ్ రోడ్డు, మద్రాసు.

స్థానిక ఆఫీసులు

(ఎస్ప్లనేడ్, ఎగ్మోర్, ట్రిప్లికేన్, మౌంట్ రోడ్, మైలాపూర్, త్యాగరాయనగర్, పరశువాకం.)

(మదరాసురాష్ట్రంలోని ముఖ్యమైన పట్టణలన్నిటిలోను, బొంబాయిలోను బ్రాంచిలు, సబ్ ఆఫీసులు వున్నవి.)

విదేశాలలో బ్రాంచిలు

కులాలంపూర్, పెనాంగ్, సింగపూర్

జారీచెయ్యబడిన వసూలు

| | |
|---|---|
| చెయ్యబడిన మూలధన | రు. 72,00,000 |
| కోరిన మూలధనం | రు. 53,00,000 |
| రిజర్వు నిధి | రు. 62,00,000 |

(మేము అన్నిరకాల బ్యాంకింగ్ వ్యాపారం చేస్తాం. వివరాలకు ఏ బ్యాంక్ ఆఫీసుకైనా వ్రాయవచ్చును.)

ఎన్. గోపాల అయ్యర్, సెక్రటరీ.



అమ్మకము

మావద్ద 22", 24", 25" సైజుల ఫిల్టరు (పెన్సులు, షెల్లర్లు, కాటాసుల్లు) తయారుగాయున్నవి. కావలసినవారు అడ్రస్సుకుయీ క్రింది వ్రాయకోరెదము:

ది నేషనల్ యింజనీరింగ్ వర్క్సు, హోదే అప్పారావు (పార్ట్‌నర్), కాకినాడ

చర్మవ్యాధులచే బాధపడువారు నిరాశచెందవలదు.

స్టానెక్సిమా చర్మవ్యాధులలోనికి పోయి [illegible] బాధను వెంటనే తగ్గిస్తుంది. [illegible] చర్మసంబంధమైన గాయములకు, దద్దురులకు, [illegible] స్టానెక్సిమాకు సమమైన దేదీలేదు. స్టానెక్సిమా డబ్బి వెల రూ. 1 ఉ 4 అ.

స్టానెక్సిమా అత్యుత్తమమైన చర్మలేపనము

స్మిత్ స్టానిస్ట్రీట్ అండ్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా [illegible]



నేడే దీనిని కొనుడు!

డిడిటి న్యూసిడ్

గాయగి ఇన్‌సెక్టిసైడ్స్ లిమిటెడ్ బొంబాయి

ఇంటిని కీటకముల బారినుండి తప్పించును



శ్రేష్ఠమయిన ఆరుగుళ్ల సేఫ్టీ పిస్టల్

లైసెన్సు లేదు 1948 న్యూ మోడల్






ఈ పిస్తోళ్లను గురించి విశేషించి పొగడటోతే సూర్యునికి దీపంచూపించినట్లౌతుంది. అయినా ఈ పిస్తోళ్ళు అమెరికాలో తయారై ఇటీవలే చేరినట్లు తెలియపరచవచ్చు దీని విశేష మేమనగా, దీనిలో ఒక్కసారి ఆరు షాట్లుపట్టే ఒక ఛేంబరు వున్నది. పేల్చినప్పుడు ఈ ఛేంబరు గిరగిర తిరుగుతుంది, అందువలన 12 షాట్లను త్వరగా ఒకదానివెనుక ఒకటి పేల్చవచ్చును, పిస్తోలను పేల్చే వ్యక్తికూడా ఆశ్చర్యపడే, భయపడేటంత పెద్దధ్వని వినిపిస్తుంది. మీ ప్రాణ విత్తరక్షణకు ఇంతకన్న మంచి పిస్తోలు లభించదు. దీనిని చూచినంతమాత్రాన, పెద్ద ధ్వని వినిపించినంతమాత్రాన క్రూరమృగాలు భయపడి పారిపోతాయి. నిజమైన రివాల్వర్‌వలె వుంటుంది. సైజు 7¼"×4", దాదాపు 1" షాట్లు (అలారమ్ డిస్క్స్) ఈ పిస్తోల్‌ను ఉపయోగించాలి. మేము మాత్రమే ఇట్టి పిస్తోళ్ళు సరఫరాచేస్తున్నాము. 7777 నంబరు 55 షాట్లతో వెల రు. 4-8-0; 8888 నంబరు శ్రేష్ఠమయిన రకం. 55 షాట్లతో వెల రు. 5-13-0; 9999 నంబర్ 85 షాట్లతో వెల రు. 6-12-0; ఎక్స్ట్రా స్పెషల్ క్వాలిటీ 100 షాట్లతో రు. 8-12-0. పిస్తోల్ ఆయిల్ సీసా1-కి 0-8-0. ఎక్స్ట్రా షాట్లుడజన్1-కి రు. 1-8-0.

AMERICAN TRADING CO. (A.P.M.) JULLUNDUR CITY.



క్షౌరానికి మీకెంత ఖర్చు?

ఇతనికి వెల ఖర్చు అధికమా?

• ఇతడు వారానికి మూడు క్షౌరాలకు 6 అణాలవరకు ఖర్చుచేస్తున్నాడు. కాబట్టి వారంలోని మిగతా రోజులలో నాలుగు రోజులు ఇతడీ విధంగా కనిపిస్తుంటాడు. ఇతని గడ్డం కూడా చాలా బిరుసెక్కివుంటుంది. క్షౌరానికని వారానికి 6 అణాలు ఖర్చు చాలా అధికమే అనాలి.

ఇతనికి వెల ఖర్చు తక్కువా?

• ఇతడు నిత్యం "7 ఓ'క్లాక్" బ్లేడ్స్‌తో క్షౌరం చేసుకుంటాడు. ఐదు బ్లేడ్ల ప్యాకెట్ అతనికి 6 అణాలకు లభిస్తుంది. ప్రతిబ్లేడు ఎన్నోరోజులు ఉపయోగిస్తుంది. కాబట్టి అవతలివానికి మూడు క్షౌరాలకు అయ్యే ఖర్చుతో, ఇతడు అనేకసార్లు క్షౌరం చేసుకోగలుగుతున్నాడు: శుభ్రంగా స్వయంగా క్షౌరం చేసుకోడమే మేలు, చౌక కూడా!

రోజూ 7 ఓ' క్లాక్ బ్లేడ్స్‌తో క్షౌరం చేసుకుంటే మీ కెంతో లాభం

7 o'clock

SLOTTED BLADES

7 ఓ' క్లాక్ స్లాటెడ్ బ్లేడ్స్






అ. 6

• బ్లేడ్ల ప్యాకెట్

ఈ బ్లేడ్స్ వాడితే తక్కువ ఖర్చుతో అనేకసార్లు మీరు క్షౌరం చేసుకోవచ్చు

# బాపట్ల కోర్టు మునసబ్‌చే దేశభక్తి ప్రమాణాస్వీకరణ

(మన విలేఖరి)

రేపల్లె, ఆగస్టు 20—

రేపల్లె మునసబ్ కోర్టుకు 15 వ తేదీనుంచి సెలవులుగాని ఓన్ని కోర్టుకు మునసబ్ వచ్చిన వెంటనే కోర్టులో దేశభక్తి ప్రమాణం స్వీకరించి, మిగతా పరివారిచేత కూడా ప్రమాణం చేయించినారు.

ఇదివరకు చక్రవర్తిగారి పటం వుంచేస్థానంలో పండిట్ నెహ్రూ పటం పెట్టారు.

## నెహ్రూ విగ్రహం

శ్రీ వెలిగళ్ల సుబ్బయ్యచౌదరిగారు భవనం శ్రీ నేతి వెంకటరమణగారిచే జవాహర్‌లాల్ విగ్రహ స్థాపనను కొల్లూరు నాంచమ్మ త్రిగారిచే ప్రతిష్ఠను చేయించి హరిజన బాల బాలికలకు గౌనులు, చొక్కాలు బహూకరించారు.

## రంగా విగ్రహం

వేజళ్ళవారి లంకలో శ్రీ ఆచార్య రంగాగారి విగ్రహాన్ని గొప్పఊరేగింపుతో ఉత్సవంజరిపి ప్రతిష్ఠించారు.

## రంజాన్

ఇచ్చటి ముస్లింలంతా రంజాన్ పండుగను శాంతియుతంగా జరిపారు.

మద్రాసు, ఆగస్టు 25—

హరిజనోద్ధరణ ఉపసంఘంవారు ఈ క్రింది తేదీలలో ఆంధ్రదేశంలో సంచారం చేస్తారు. సెప్టెంబరు 2 నుంచి 8 వరకు ఉభయ గోదావరులు, కృష్ణా, గుంటూరు జిల్లాలలో పర్యటన చేస్తారు.

సెప్టెంబరు 2 వ తేదీన మద్రాసునుంచి బయలుదేరి 3 వ తేదీన కాకినాడ, రామచంద్రపురం; 4 వ తేదీన కొత్తపల్లి, అమలాపురం, బోడసకుర్రు, రాజోలు, నర్సాపురం. 5 వ తేదీన భీమవరం, తణుకు, నిడదవోలు, ఏలూరు 6 వ తేదీన గుంటూరు, నిడుముక్కల, బెజవాడ, 7 వ తేదీన రాయడపాడు, బందరు, గండిగుంట గుడివాడలలో పర్యటనచేసి 8 వ తేదీకి మద్రాసు వస్తారు.

# ఆంధ్రకేసరి 76 వ జన్మదినోత్సవం

## ఆయన అకలంక దేశభక్తుడని ఆంధ్రుల జోహార్లు

మద్రాసు, ఆగస్టు 24—

ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి 76 వ జన్మదినోత్సవ సందర్భంగా ఆంధ్ర కళామండలివారు నిన్న సాయంత్రం వై. యం. సి. ఏ. భవనాలలో (ఎస్ప్లనేడ్) సభ జరిపారు. సభలో "ఆంధ్రకేసరి"కి జోహారు లర్పిస్తూ పలువురు వుపన్యసించారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం తక్షణం జరగాలని, ఆంధ్రులు సమైక్యంగా వుండాలనికూడా వారు ఉద్ఘాటించారు.

దేశసేవలో శ్రీ ప్రకాశం పంతులుగారు చేసిన త్యాగాలను క్లిష్టపరిస్థితులను ఎదుర్కొనడంలో వారు ప్రదర్శించే సాహసాన్ని సభాధ్యక్షుడు శ్రీ జి. రంగయ్య నాయుడుగారు కొనియాడారు. శ్రీ ప్రకాశంగారు కార్యదీక్షవహించినికూడా ఆయన ప్రశంసించారు.

శ్రీ ప్రకాశం పంతులుగారు దేశస్వాతంత్ర్యం కన్నా వ్యక్తి స్వాతంత్ర్యానికే ప్రాధాన్య మిచ్చారని శ్రీ వైద్యుల రమణారావుగారు అన్నారు. ప్రకాశం ప్రణాళికలను ప్రస్తుత మంత్రివర్గం ఉపసంహరించుకొంటున్నందుకు శ్రీ రమణారావుగారు ఖండించారు.

ఆంధ్ర కేసరి జీవితమే ఆంధ్ర చరిత్ర అని ఆంధ్ర ప్రజల స్వరూపమే శ్రీ ప్రకాశం పంతులుగారని నీలంరాజు వెంకట శేషయ్యగారు ప్రశంసించారు.

హైదరాబాద్ ఆంధ్రుల దుర్భరస్థితిని వివరించి వారు విశాలాంధ్ర నిర్మాణానికై రక్తం చిందించి పోరాటం జరుపుతున్నారనీ శ్రీ ప్రకాశం పంతులుగారు విశాలాంధ్రకు మకుటం లేని రాజు కాగలడని శ్రీ శేషయ్యగారన్నారు.

ప్రకాశమే ఆంధ్రులసొమ్ము. ఆంధ్రులసొమ్మే ప్రకాశంగారు అని శ్రీ యస్. సూర్యప్రకాశరావుగారు అన్నారు.

మద్రాసు జిల్లా ఆంధ్రకాంగ్రెస్ కమిటీవారి వి. పి. హాల్ ఆవరణలో శ్రీ కె వి. రెడ్డిగారి అధ్యక్షతను నిన్న సమావేశమై శ్రీ ప్రకాశం పంతులుగారు దీర్ఘాయుష్మంతులు కావాలని ప్రార్థిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

### కాళహస్తిలో

కాళహస్తి, ఆగస్టు 24—

శ్రీ ప్రకాశంగారి జన్మదినోత్సవ సందర్భంలో నిన్న సాయంత్రం 6 గంటలకు కల్యాణమండపం వద్ద స్థానిక కాంగ్రెస్‌వారు సభ నేర్పాటుచేశారు. సభకు తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎమ్. నారాయణస్వామిగారు అధ్యక్షత వహించారు.

సర్దార్ పి. సుబ్బరామదాస్ (తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు), డాక్టర్ టంగుటూరు ప్రకాశం పంతులుగారి జీవితాన్నిగురించి విపులంగా ప్రసంగించారు.

చిత్తూరుజిల్లా యువజనకాంగ్రెస్ ఆర్గనైజరు శ్రీ ఎస్. ఎమ్. కందసామిరెడ్డిగారు, చేబ్రోలు వెంకటసుబ్బారావుగారు, శ్రీ హరి చౌదరిగార్లు, పంతులుగారు చేసినఘనకార్యాలను గురించి చెప్పారు.

### తాడేపల్లిగూడెంలో

తాడేపల్లిగూడెం, ఆగస్టు 23—

నేటిసాయంకాలం స్వాతంత్ర్య నగరంలోని చలువపందిళ్లలో శ్రీ ప్రకాశం పంతులుగారి జన్మదినోత్సవ సందర్భంలో శ్రీ క్రొవ్విడి కేశవరావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. బాలికల జాతీయ గీతపఠనానంతరం శ్రీ వారణాసి సుబ్రహ్మణ్యంగారు దక్షిణదేశ ఏకైకనాయకుడు శ్రీ ప్రకాశం పంతులుగారని చెప్పారు. తరువాత పలువురు ఆంధ్రకేసరి జీవితంలోని విశేషాలను ప్రశంసించారు. నేటి సాయంకాలం సతీహితసమితివారు శ్రీ ప్రకాశంగారి పటం పుష్పమాలతో అలంకరించి మంగళహారతులతో గౌరవించారు. శ్రీమతి డి. లక్ష్మీ నరసమ్మగారు మహిళా సమావేశం ఏర్పాటుచేసి వారికి ఆంధ్రకేసరి జీవితాన్నిగురించి వివరించారు.

### పొన్నూరులో

పొన్నూరు, ఆగస్టు 23—

నేడు ఇక్కడ శ్రీ పాతూరి పెద అప్పయ్య శాస్త్రిగారి అధ్యక్షతన ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి 76 వ జన్మదినోత్సవం జరిగింది. శ్రీ పంతులుగారి దేశ సేవను కొనియాడుతూ పలువురు ఉపన్యసించారు.

## సభలు : సమావేశాలు

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం 30, 31 తేదీలలో నంద్యాల కార్యాలయంలో జరుగుతుంది.

గుంటూరుజిల్లా విద్యార్థి కాంగ్రెసు కార్యవర్గ సమావేశం 31 వ తేదీ పగలు 10 గంటలకు తెనాలిలో జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో జరుగుతుంది.

# జమీందారీ బిల్లు ఎప్పుడు?

## మరి అయిదునెలలు ఓపిక పట్టాలట

రెవిన్యూమంత్రి వివరణ

(మన విలేఖరి)

నిడదవోలు, ఆగస్టు 20—

మద్రాసుప్రభుత్వ రెవిన్యూశాఖామంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు తమ పర్యటన కార్యక్రమ సందర్భంలో నిన్న మధ్యాహ్నం యిక్కడికి వచ్చారు. శ్రీ మాగంటి బాపినీడు అల్లూరి సత్యనారాయణ రాజుగార్లు ఆయనతో కూడా వచ్చారు. పట్టణ కాంగ్రెసుసంఘం, కమ్యూనిస్టుపార్టీ, దివ్యజ్ఞాన సమాజం, పత్రికావిలేఖరులు, కానూరు లంక రైతులు తమతమ మెమొరాండంలను మంత్రికి అందజేశారు.

మంత్రి సన్మాన పత్రాలకు, మెమొరాండంలకు సమాధానం చెబుతూ యిలా అన్నారు:

"జమీందారీరైతులు సుమారు 140 సంవత్సరాలనుంచి అనేక బాధలు పడుతున్నారు. ఇంక 140 రోజులు ఓపికపడితే, మీ కష్టాలు తొలగగలవు. జమీందారీల రద్దునుగురించి త్వరలోనే ఒకబిల్లు పెట్టబోతున్నాము. నేను జమీందారీరైతు బిడ్డను. మీ కష్టాలన్నీ నాకు తెలుసు. మూడు క్లాజులతో అద్దెలను గురించి ఒకబిల్లు పెడుతున్నాము. నేను జమీందారీవిధానాన్ని బలపరిచేవాణ్ణిమాత్రం కాదు.

"ఆంధ్రరాష్ట్రంకొరకు మేము తీవ్రంగా కృషి చేస్తున్నాము. తమిళులు నెల్లూరువరకు అని మేము తుంగభద్రవరకు అని సరిహద్దులనుగురించి వాగ్వాదాలు చేస్తున్నాము. ఈ విషయం సరిహద్దు సంఘం నిర్ణయిస్తుంది.

"రామపాదసాగర్ ప్రాజెక్టు త్వరలో పూర్తి చెయ్యడానికి మే మనేకప్రయత్నాలు చేస్తున్నాము. ఇప్పటికి విచారణకొరకు 31 లక్షల రూపాయలు ఖర్చుపెట్టాము. రైల్వేలైను, సిమెంటు ఫ్యాక్టరీ కట్టడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మధ్యనే ఈ ప్రాజెక్టును గురించి ప్రపంచంలోని ప్రముఖ ఎంజనీర్లు లండనులో సమావేశమై చర్చించి, త్వరలోనే నిర్మించడానికి నిశ్చయించారు."

కోఆపరేటివు సొసైటీలను కొత్తపంథాలో నడపడానికి ఆలోచనలు జరుగుతున్నవని మంత్రి చెప్పారు.

### నిడదవోలు ఫిర్కా రైతుమహాసభ

నిడదవోలు ఫిర్కారైతుమహాసభ నిన్న సాయంత్రం శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు (ఎం. ఎల్. ఏ.) గారి అధ్యక్షతను జరిగింది. శ్రీ మాగంటి బాపినీడుగారు సభను ప్రారంభిస్తూ మద్రాసుప్రభుత్వ కాంగ్రెసుపాలనన్నీ సింహావలోకనం చేశారు.

# పెరిశెపోలి పేషీ

## నవరసు రేటు

మద్రాసు, ఆగస్టు 25—

| | రు. అ. పై. |
|---|---|
| నవరం దిల్లదర | 74-12-0 |
| పాట్లా బంగారం | 112- 4-0 |
| మూసా బంగారం | 110- 0-0 |
| వెండి పందతులాలు | 176- 8-0 |
| వెండి తులం | 1-12-6 |

## వేరుశెనగగింజలు

| | | |
|---|---|---|
| (531 పౌనులు) మెసిన్ సరకు కొత్తది | | |
| "బజారు ధర" | 146- 0-0 | |
| "ఆఫీసు" | వ్యాపారంలేదు | |
| వేరుశెనగనూనె | | |
| బజారు ధర (రెడీ) | 315- 0-0 | 320- 0-0 |
| కొబ్బరి నూనె | | |
| (38 పౌన్లు) గల డబ్బి 1 కి | 29- 8-0 | |

1947 సర్వజిత్‌నామ సంవత్సర నిజశ్రావణ శుద్ధ దశమి మంగళవారం ఆగస్టు 26-వ తేదీ

దశమి పగలు 11-47 గంటలవరకు

మూల నక్షత్రం ఉ. 8-58 గంటలవరకు

వర్జ్యం: రా. 7-13 నుంచి 8-58 గంటలవరకు

# 1948 అక్టోబరునాటికి రాష్ట్రం అంతటా మద్యనిషేధం

## మంత్రి డేనియల్ థామస్ ప్రకటన

మద్రాసు, ఆగస్టు 25—

"మద్రాసురాష్ట్రం అంతటా 1948 అక్టోబరు నాటికి మద్యపాననిషేధం అమలుపరచాలని ప్రభుత్వంవారు ప్రయత్నం చేస్తున్నారు. కార్మికులంతా త్రాగుడు దుర్వ్యసనం మానుకోవాలని కోరుతున్నా"నని మంత్రి మిస్టర్ డేనియల్ థామస్ మెమోరియల్‌హాలులో నిన్న సాయంకాలం జరిగిన ఇంజనీరింగు కార్మికసంఘ సమావేశంలో ప్రారంభోపన్యాసంచేస్తూ చెప్పారు.

ఈ సమావేశానికి చక్కరై చెట్టియార్ అధ్యక్షత వహించారు. మంత్రి మిస్టర్ డేనియల్‌థామస్ ఇంకా ఇలా అన్నారు:—

"రాజకీయంగా స్వాతంత్ర్యం సిద్ధించింది. ఇనక జాతీయ పునరభివృద్ధికి మన శక్తికొలదీ పాటుపడదాం. తిండికి, బట్టకు, గృహాలకు నేడు ఏర్పడిన కొరతను తొలగించడానికిగాను అత్యధికంగా కృషి జరపవలసిన అవసరం ఉంది. కనక రాజకీయ స్వాతంత్ర్యంతో తృప్తి పడడంవల్ల ప్రయోజనంలేదు. అంతేకాదు. నిపుణుల మేధస్సు కార్మికుల శక్తి రైతులకృషి, ఏకోన్ముఖంగా పరస్పర సహకారంతో పనిచేసిననాడే నేడు మనకు లభించిన స్వాతంత్ర్య ఫలితాన్ని అనుభవించగలం."

"మన రాష్ట్రంలోని విద్యుచ్ఛక్తిని, పునర్నిర్మాణ కార్యక్రమాలలో విరివిగా వుపయోగించాలి. దేశంలోని కీలక పరిశ్రమ లన్నింటినీ వెంటనే జాతీయంచేస్తేనే కార్మికుల స్థితిగతులలో మార్పు కలగడానికి వీలుంది."

"మద్రాసు రాష్ట్రం అంతటాకూడా 1948 అక్టోబరునాటికి మద్యపాన నిషేధం అమలుపరచాలని ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు. ఈ సందర్భంలోనే కార్మికులకు ఒక మనవి చేస్తున్నాను. త్రాగుడు దురభ్యాసాన్ని వెంటనే కార్మికులు మానుకోవాలి. లేకపోతే ఈ దురభ్యాసానికి అలవాటుపడినవారు ముందుముందు అనేక కష్టాలు పొందవలసివస్తుందని గుర్తుంచుకోండి."

"రాత్రి పాఠశాలలద్వారా వయోజన విద్యా ప్రచారం కొనసాగించండి. భారత జాతీయ కాంగ్రెసులో చేరండి."

ఈ సందర్భంలో నేడు శ్రీ రాజమన్నార్ చెట్టిగారు సుభాష్‌చంద్రబోసు చిత్రపట ఆవిష్కరణ జరిపారు. శ్రీమతి సరస్వతి పాండురంగంగారు గాంధీజీ చిత్రపట ఆవిష్కరణ జరిపారు పండిట్ నెహ్రూ చిత్రపట ఆవిష్కరణను శ్రీ నారాయణస్వామి నాయుడుగారు జరిపారు.

# ఎవరు లక్ష్య పెడతా రంటా రా?




పంపే ప్రశంసా పత్రాలను అత్యానందంగా స్వీకరిస్తాము. ఇండియాలో మా సంస్థ స్థాపితమైనది లగాయతు మాకు అనేక వందల ప్రశంసా లేఖలు అనుదినం చేరుతున్నవి. అదే మా భాగ్యం. కేవలం సరకు అమ్మడమే కాక, వ్యాపారంతోపాటు ప్రజలను చెలిమి చేసుకోడమే మా లక్ష్యం.

మేము విమర్శలు, ప్రశంసల విషయంలో ముఖావం వహించము. గడియారాల ఉత్పత్తికి పేరుగాంచిన స్విట్జర్లెండ్‌నుంచి సర్వోత్తమమైన గడియారాలను సరఫరా చేయడానికి మేము ప్రతిజ్ఞ గైకొన్నాము గనుక, మా ఖాతాదారులు

ఫేవర్ లూబా అండ్ కో., లిమిటెడ్ — బొంబాయి, కలకత్తా

FAVRE-LEUBA


## డిస్పోజల్స్

### ఆక్షన్ అమ్మకం - రద్దు

1947 ఆగస్టు 28, 29 తేదీలలో ఎస్. ఎల్. జి. పాంటూన్ డిపో, యాత్రికూడిపట్ట పగలు 10 గంటలకు జరగవలసిన వేలం రద్దు అయినట్లు తెలియపరచడమైనది.

రీజినల్ కమిషనర్ (డిస్పోజల్స్) సదర్న్ సర్కిల్, యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్స్, ఎస్ప్లనేడ్ — మద్రాసు


# మలయాలో మూడున్నర లక్షల భారత కార్మికుల దుర్భరస్థితి

## చాలీచాలని వేతనాలను రెట్టింపు చెయ్యాలని త్వరలో తీవ్రఆందోళన

### మాజి ఇండియా ప్రతినిధి చెట్టియార్ వివరణ

మద్రాస్, ఆగస్టు 25—

మలయా రబ్బరు తోటలలో పనిచేస్తూ, జీవనభత్యం కొరకు సమైక్యంగా పోరాటం సాగిస్తున్న భారత కార్మికుల దుర్భరపరిస్థితులను గురించి ఇంత వరకు మలయాలో భారతప్రభుత్వ ప్రతినిధిగా పనిచేసిన శ్రీ ఎస్. కె చెట్టియార్ ఐ. సి. యస్ 'ఆంధ్రప్రభ' విలేఖరితో ఒక ఇంటర్వ్యూలో వివరించారు.

తమ కనీసవేతనాలను రెట్టింపుచేయవలసిందని మలయాలోని భారత కార్మికులంతా అనేకకాలంలోనే మలయా తోటల యజమానులను కోరగలరని, 2,00,000 మంది చైనాకార్మికులు ఈ విషయంలో భారత కార్మికులను బలపరచగలరని శ్రీ చెట్టియార్ చెప్పారు. ఆయన యింకా యిలా అన్నారు.

"భారత కార్మికుల కనీస వేతనాలను సముచితంగా అధికం చేసేవరకు మలయాకు భారతీయ కార్మికుల వలసను నిరోధిస్తూ జారీచేసిన వుత్తరువులను వుపసంహరించకూడదని ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది.

గతించిన ఆరుమాసాలలోను భారత కార్మికుల పరిస్థితులు మరింత అధ్వాన్నంగా మారినాయి. అధిక వేతనాలు కావాలని, తమ తమ యూనియన్ల మధ్య వీరు ఆందోళన చేస్తూనే వున్నారు. 1947 వ సంవత్సరం ఏప్రిల్ 1 వ తేదీన బ్రిటిష్ మిలిటరీ పరిపాలన వుపసంహరించబడింది. తిరిగి మామూలు కంపెనీలు పనిచేయడం మొదలు పెట్టాయి. మగవారికి 70 సెంట్లు (ముమారు రు 1-2-0) యివ్వాలనీ, ఆడవారికి 55 సెంట్లు యివ్వాలనీ, పిల్లలకు 40 సెంట్లు యివ్వాలనీ మలయా రబ్బరుయజమానులసంఘం యూరోపియన్ కంపెనీలకు వుత్తరువుల్చింది. ఈ కూలీలకు, కంపెనీలవారు జీవనప్రమాణ భత్యాన్ని కూడా చెల్లించవచ్చు.

"ఫిబ్రవరి, మార్చినెలలో నేను మలయా తోటలలో కార్మికుల పరిస్థితులను పరిశీలించడానికి పర్యటన చేసినపుడు క్రింది విషయాలు తెలుసుకున్నాను. మామూలుగా కంట్రాక్టుప్రకారం పనిచేసే చైనా కార్మికులు రోజుకు 2 డాలర్ల 50 సెంట్లు మొదలు, 3 డాలర్ల 50 సెంట్లవరకు ఆర్జిస్తున్నారు. చైనా, భారతకార్మికుల కూలీలలో ఇంతవ్యత్యాసం ఎందుకు వుందోనని నేను పరిశీలించాను. భారత కార్మికుడు, నిపుణత్వంలో కొంత వెనుకపడ్డాడని తెలిసింది. తిండిపుష్టి ఎక్కువగా వుండడంచేత, చైనా కార్మికుడు మరింత కష్టపడి పనిచేయగలుగుతున్నాడు. ఏమైనా, నిపుణత్వంలో ఈ వ్యత్యాసం వున్నదని అంగీకరించినప్పటికీ, భారతకార్మికుల వేతనాలు యింకా ఎక్కువ కావలసివున్నది. ఉచితంగా వసతి సౌకర్యాలు, వైద్యసౌకర్యాలు కల్పించేయడం వల్లను, యితర విధాలకూడా సహాయం చేస్తూ వుండడంవల్లను భారతకార్మికులకు గడ్డురూపంగా ఎక్కువ కూలీలు యివ్వలేమని కంపెనీ యజమానులు వాదిస్తున్నారు. అలెక్క ప్రకారమయినా, వారికి రోజుకు 2 డాలర్లచొప్పున కూలీ యిచ్చి తీరాలి. తమ కనీసపు వేతనాలను రెట్టింపు చేయాలని వారు కోరడం సముచితమేనని నాకు తృప్తికలిగింది.

సెలంగోర్, పేరాక్‌లలోని కార్మికులు ఈరీతిగా జీతాలు హెచ్చించాలని మలయాలో యునైటెడ్ ప్లాంటర్స్ అసోసియేషనుకు విజ్ఞప్తిచేసుకున్నారు. ఈసందర్భంలో కోలాలంపూర్‌లోని లేబర్ కమిషనర్ మధ్యవర్తిత్వం క్రింద లేబర్ యూనియన్ నాయకులతో రాయబారాలు సాగినవి కుసుకు రాయబారాలు విఫలమైనవి. తోటల యజమానులు భారతకార్మికుల వాంఛను తీర్చలేము. పైగా వారు చైనా కార్మికుల వేతనాలను అయిదోవంతు తగ్గించారు. కార్మికులలో చైనా వారికి భారతీయులను చీలికలు తేయడానికి ఇష్టపర్చి తలపెట్టబడిందని మలయాలో కొందరు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంలో సెనెట్ ప్రకటనచేస్తూ, చైనా కార్మికుల జీతాలను తగ్గించవలేనే ఉద్దేశం భారతీయ కార్మికులకు లేదనీ, తమ వేతనాలు హెచ్చాలనే ఉద్దేశమే భారత కార్మికులకు కలదనీ స్పష్టీకరించివున్నాను.

మలయా లేబర్ యూనియన్ నాయకులు ఇతర తోటలలోని కార్మికులనుకూడా జీతాలు హెచ్చింపు విషయమై ఆందోళన చేయవలసిందని కోరుతున్నారు. తత్ఫలితంగా మలయా అంతటా భారత కార్మికులు వేతనాలను రెట్టింపు చేయాలని కోరుతారు.

"భారత కార్మికు లందరూ సంఘీభావం కలిగివున్నారు. భారతీయులు, చీనావారు తోటలలో చేసే పని ఒకటే అయినా, రమకన్న చైనా కార్మికులకు వేతనాలు అధికంగా లభిస్తున్నట్లు భారత కార్మికులు గుర్తించుకున్నారు."

"ఇటీవల కోలాలంపూర్‌లో మలయా లేబర్ వర్కర్స్ కౌన్సిల్ ఏర్పడింది మలయా అంతటా రబ్బరు తోటలలో పనిచేసే కార్మిక యూనియనుల చర్యలను ఈ కౌన్సిల్ సమన్వయపరుస్తుంది. భారతీయ కార్మికులకు సరసమైన వేతనం లభింపజేయడానికి ఈ కౌన్సిల్ ప్రస్తుతం దీక్ష వహించింది.

"మలయాలో యూరోపియన్ రబ్బరు తోటల యజమానులకు 3,50,000 మంది భారతీయుల మూలంగానే ఐశ్వర్యస్థితి చేకూరిందిగనక, ఈ కార్మికులపట్ల మలయాలోని తోటయజమానులు తమ వైఖరిని మార్చుకోవలసి వుంటుందని గుర్తించుకున్నారు. తోటల యజమానులు కార్మికులకు సరసమైన వేతనం ఇవ్వడమేకాక, తమ లాభాలనుకూడా కార్మికులపై పంచాలని సూచిస్తున్నాను.

1946 లో అత్యంత జయప్రదంగా 20 000 మంది భారతకార్మికులు ఇండియాకు పంపివేయబడినారు. వారిని పంపడం చాలా ఆలస్యమౌతున్నట్లు పలువురు తీవ్రంగా విమర్శించివున్నారు. కాని, ఈ చర్య మలయాలోని యుద్ధానంతర సమస్యలను చక్కబరచడానికి చాలావరకు తోడ్పడింది. సయాం రైల్వేలో జపానీస్ బానిసలనుమూలంగా మరిచేంచినవారికుటుంబాలను, రోగులను, భారతదేశానికి పంపడంసందర్భంలో భారతప్రభుత్వం సమకూర్చిన సౌకర్యాలు పూర్తిగా వినియోగించుకోబడినవి ఇందుకు దాదాపు రెండులక్షలరూపాయలు వ్యయమైనది. ఆ ప్రజలు మలయాలో వుండగానే వారికి భారతప్రభుత్వం ధనసహాయం చేసినందుకు చాలామంది మెచ్చుకున్నారు. నేను భారత ప్రభుత్వప్రతినిధి హోదాలో ఈ విధానం సందర్భంలో ఆరుగురు వెల్‌ఫేర్ ఉద్యోగులను నియమించివున్నాను."

# చర్మ సంబంధమయిన బాధ వెంటనే తగ్గిపోతుంది

"నేను నర్సింగ్‌సిస్టర్‌ను. చాలాకాలంగా చర్మవ్యాధితో బాధపడుతున్న ఒక పిల్లవాడిని రోగికి ఇటీవల నేను సేవ చేశాను. అతనికి చర్మం మంట తగ్గడం ఎలాగో నాకు తోచలేదు. నేను వాల్డెర్మా ప్రకటనను చూచినవెంటనే ఒక బుడ్డీని కొనిచూచాను. అది అద్భుతఫలితాన్ని కనపరచింది. వెంటనే మంట తగ్గింది. రెండురోజుల్లో వాడే సరికి, చర్మం మామూలైనది. దెబ్బతిన్న చర్మానికి మామూలురంగు వచ్చింది. —సిస్టర్ ఎఫ్. ఇ: లండన్.

రెండు విధాలుగా క్రిమినాశనం

ఎగ్జిమా, డెర్మాటైటిస్, గజ్జి కురుపులు, దద్దురులు, మొటిమలు అన్ని రెండువిధాలుగా క్రిములను సంహరించే ఈ వాల్డెర్మా పట్లోబడిపోతున్న వనదానికి మాకు చేరే వేలకొలది అభినందన లేఖలే ప్రబల నిదర్శనం. చర్మవ్యాధి నివారణౌషధాలలో వాల్డెర్మా అపూర్వమైనది ఇందులోని శక్తివంతమైన రెండు క్రిమివినాశనౌషధాలు అనేక చర్మవ్యాధులకు మూలకారణమైన బాక్టీరియా క్రిములను సంహరిస్తాయి.

వాల్డెర్మా ఆయిల్-ఇన్-వాటర్ ఎమల్షన్ విధానం చర్మమూ అని వెంటనే మంట తగ్గుతుంది. ఎందుకంటే అది విషపదార్థాలను పారదోలుతుంది. అందువలన, తిరిగి క్రిములు సోకవు. నరుకులు, గాయాలు త్వరగా మానిపోతాయి. జిడ్డులేని తెల్లని వాల్డెర్మా ఎక్కడైనా ఎప్పుడైనా వాడవచ్చు. దీనిని వాడినట్లే కనిపించదు. అందరు మంచి కెమిస్టులవద్ద, డీలర్లవద్ద లభిస్తుంది.

సోల్ ఏజెంట్లు:
థామస్ కుక్ అండ్ సన్ లిమిటెడ్
డిస్ట్రిబ్యూటర్లు, పోస్టుబాక్స్ 291
హార్నబీ రోడ్, బొంబాయి




DOUBLE-ANTISEPTIC
**Valderma**
THE *Non-Greasy* BALM

# $2\frac{1}{2}$ - 3 టన్ జి. ఎం. సి.

## సివిలియన్ టైప్ ఛాసీస్, కార్గో కారియర్



ఇండియాలో స్టాక్‌నుంచి లభిస్తుంది

6-వీలర్, 2 ఆక్సిల్ ఛాసీస్ ప్రయాణీకులనుగాని, సరకును గాని తీసుకువెళ్లడానికి మిక్కిలి అనువైనవి. వుడ్, లేక స్టీల్ బాడీలతో వాటిని మేము సరఫరా చేస్తాము.

గ్యాలన్ పెట్రోల్‌లో దాదాపు 11 మైళ్ల ప్రయాణం.

వీల్ బేస్ 168"

టయర్ సైజు : 750×20 హెవీ డ్యూటీ.

మా స్టాక్సులో జి. ఎం. సి. డంప్ ట్రక్స్, 10-వీలర్ 3-ఆక్సిల్-3 టన్నులు ఇసుక, కంకర, లేక బొగ్గు వగైరా రవాణా చేయగలవి వున్నాయి.

కొత్త టయరు, ట్యూబులు, విడిభాగాలు మామూల కంట్రోల్ ధరలకు లభించగలవు. ఎన్నో సంవత్సరాలవరకు సరిపడే స్టాక్ మావద్ద విశేషంగా వున్నవి.

**Allen Berry**
& COMPANY LIMITED
62, HAZRA ROAD, CALCUTTA

డాల్మియా - జెయిన్ ఎంటర్‌ప్రయిజ్

| | |
|---|---|
| కలకత్తా - 24 ఎ. పార్కు స్ట్రీట్. | లక్నో - 32. స్టేషన్ రోడ్డు. |
| బొంబాయి-17 బి. ఎల్ఫిన్‌స్టన్ సర్కిల్. | పాట్నా - స్టేషన్ రోడ్డు, బీహార్. |
| న్యూఢిల్లీ - 13-17ఇ. కన్నాట్ సర్కస్. | హజారీబాగ్ -1. బిహారీ రోడ్, బీహార్. |
| మద్రాసు -1-0 111, ఆర్మీనియన్ స్ట్రీట్. | నాగపూర్ - వె క్ బిల్డింగ్, కింగ్స్‌వే. |
| లాహోరు - 59, ది మాల్. | డిబ్రూగఢ్ - అస్సాం. |

A.B.1

మీ చర్మ సౌందర్యాన్ని, సౌకుమార్యాన్ని రక్షించే మహత్తర శక్తిగల టాల్కమ్ పౌడర్ మీ వద్ద వున్నదా?

**National's BORATALC**
Medicinal & toilet TALCUM POWDER
A PRODUCT OF THE NATIONAL TRADING CO., BOMBAY 2.

డిస్ట్రిబ్యూటర్లు: కె. వి. నారాయణరావు అండ్ బ్రదర్స్, బెజవాడ

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO, at the "Indian Express", Press, 109, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938.

సంపటి 10 సంచిక 203
6 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు బుధవారం
27-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

806367

## ఇండియా, అమెరికాలు

బొంబాయి, ఆగస్టు 26—

"పక్షద్వయం కోరితేనే మైత్రి ఏర్పడుతుంది. మీ మైత్రిని మేము కోరుతున్నట్టే, మా మైత్రిని మీరు కోరండి; మా ప్రతిపత్యను మీ దేశంలో కొందరు విమర్శిస్తున్నా, మన మధ్య స్నేహసహకారాలు ఏర్పడగలవనే నేను విశ్వసిస్తున్నాను" అని ఇక్కడ రోటరీక్లబ్‌లో అమెరికా రాయబారి హెన్రీ గ్రాడీ నేడు ఉపన్యసించారు.

## పాకిస్థాన్‌నుంచి ఆహార ధాన్యాలు

1948 ఏప్రిల్‌వరకు ఎగుమతి కాజాలవు.

కరాచీ, ఆగస్టు 26—

పాకిస్థాన్ డొమీనియన్ ముందు సంవత్సరం ఏప్రెల్ నెలవరకు ఇండియన్ యూనియన్‌కుగాని, మరొక చోటుకిగాని ఆహారధాన్యాలను ఎగుమతి చెయ్యలేదని నమ్మకంగా తెలుస్తున్నది.

# "బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడేవరకు తీవ్ర ప్రజాసమరం"

## నిజాం ప్రకటించిన రాజ్యాంగ సంస్కరణల నిరాకరణకు స్టేట్ కాంగ్రెస్ తీర్మానం

### "సర్వస్వాతంత్ర్య ప్రకటన తాత్పర్యం ప్రజోద్యమాన్ని అణచివేయడానికి సర్వస్వాతంత్ర్యం మాత్రమే"

హైదరాబాదు, ఆగస్టు 25—

హైదరాబాదు సంస్థాన కాంగ్రెస్ కార్యవర్గంవారు సమావేశమై, సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరి, బాధ్యతాయుత ప్రభుత్వస్థాపన జరిగేవరకు పోరాటాన్ని సాగించడానికి తీర్మానించారు. సంస్థానప్రజల స్వాతంత్ర్యసమరాన్ని అణచివేయడానికి నిజాం సంకల్పించుకున్నాడనీ, నిజాం స్వాతంత్ర్య ప్రకటన తాత్పర్యం ఇదే ననీ తీర్మానంలో వివరించబడింది.

హైదరాబాదు సంస్థాన కాంగ్రెస్ కార్యవర్గం వారు తమ అధికారాలన్నిటినీ కార్యాచరణ సంఘానికి అప్పగిస్తూ తీర్మానం చేశారు.

నిజాం తన స్వాతంత్ర్యాన్ని ప్రకటించు కొనడాన్ని ప్రజలు బలపరచడం లేదని ఈ తీర్మానంలో విమర్శించబడింది.

తీర్మానంలో ఇంకా యీ క్రింది విధంగా తెల్పబడింది:

"ఇండియన్ యూనియన్‌నుంచి నిజాం వేరు పడిపోతూ అనుసరిస్తున్న విధానంపట్ల హైదరాబాదు సంస్థాన ప్రజలు అసమ్మతితో ఎదురు తిరిగారు.

"నిజాం ప్రకటించుకున్నానంటున్న స్వాతంత్ర్యానికిగల తాత్పర్యం ఒక్కటే హైదరాబాదు సంస్థానప్రజలు సాగిస్తున్న స్వాతంత్ర్య సమరాన్ని అణచడానికి నిజాం స్వతంత్రం కలిగివుండ గలడన్నమాత్రమే అతాత్పర్యం.

"అందుచేత హైదరాబాదు సంస్థానప్రభుత్వం అనుసరిస్తున్న విధానం పూర్తిగా అసందర్భమైన దనీ, ఉపద్రవకరమైనదనీ కార్యవర్గంవారు భావిస్తున్నారు.

"హైదరాబాదు సంస్థానం ఇండియన్ డొమీనియన్‌లో చేరి, తద్వారా హైదరాబాదు ప్రజలకు అత్యధిక స్వాతంత్ర్యం యివ్వాలనే తమకోరికను ఈ సంఘంవారు పునరుద్ఘాటిస్తున్నారు."

హైదరాబాదు ప్రభుత్వం ప్రకటించిన సంస్కరణలు ఎంతమాత్రం వంటివని విమర్శించి యీ విధంగా తెల్పబడింది:

"సంస్కరణలను ఈ సంఘంవారు నిరాకరిస్తున్నారు స్వప్రయోజనపరులుగాని, నిజాం ప్రయోజనాలను ఆకాంక్షించేవారుగాని ఈ విషయమై సంభాషణలు జరపడానికి ఏ ప్రయత్నం చేసినప్పటికీ ప్రజల ప్రయోజనాలకేమి, ప్రజాస్వామిక స్వాతంత్ర్యాలకేమి ఉపద్రవం జరగగలదు.

"హైదరాబాదు సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరి, బాధ్యతాయుత ప్రభుత్వాన్ని స్థాపించడం మినహా మరిదేనికి హైదరాబాదు ప్రజలు సమ్మతించరు.

"తమ ఆశయసిద్ధికి సంస్థాన కాంగ్రెసువారు పోరాటం ప్రారంభించారు. తమ ఆశయం సిద్ధించే వరకు పోరాటాన్ని సాగించడానికి నిశ్చయించుకున్నారు."

ఇండియా జాతీయపతాకంపట్ల హైదరాబాదు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని విమర్శిస్తూ, ఇండియా జాతీయపతాకాన్ని ఉత్సవంగా నేమి, మరొకరీతిగా నేమి ప్రతిష్ఠాపించడానికి సంస్థాన కాంగ్రెస్‌కు హక్కు కలదని నొక్కి వక్కాణించారు.

"అందుచేత సెప్టెంబరు 2 వ తేదీ మంగళవారం ఇండియా జాతీయ పతాక ప్రతిష్ఠాపనోత్సవదినంగా ఈ సంఘంవారు నిర్ణయిస్తూ, ఆనాడు సంస్థాన ప్రజలందరు జాతీయ పతాకోత్సవం జరపాలని కోరుతున్నారు."

### తిరిగి ఔటర్ మంగోలియా దాడి

చైనా వాయవ్యదిశలోని సింకియాంగ్‌పై

నాన్‌కింగ్, ఆగస్టు 25—

చైనా వాయవ్య సరిహద్దురాష్ట్రం సింకియాంగ్‌పై ఇటీవల ఔటర్ మంగోలియా దళాలు ముట్టడి జరిపినపిదప ఏర్పడిన ప్రశాంతి ఆగస్టు 23 వ తేదీరాత్రి ఒక చిన్న అశ్వికదళం పీటాషాన్‌పై ముట్టడిజరపడంతో తిరిగి భంగపడిందని చైనీస్ పత్రికలు నేడు తెలుపుతున్నవి.

పీటాషాన్‌లోని చైనీస్ సైనికులు ఈ ముట్టడిని చెదరగొట్టారట అయితే చైనీస్ ప్రభుత్వ రక్షణ శాఖామంత్రి తవాన్ని సింకా ధ్రువపరచలేదు.

#### షెన్సీరాష్ట్రంలో తీవ్రపోరాటం

షెన్సీరాష్ట్రం తూర్పు భాగంలో చైనీస్ ప్రభుత్వ, కమ్యూనిస్టు సైనికుల మధ్య తీవ్ర పోరాటం జరుగుతున్నదని, కమ్యూనిస్టు బలాలు అప్రతిహతంగా ప్రతిఘటిస్తున్నవనీ తెలుస్తున్నది.

వచ్చే ఆకురాలు కాలంలో పెద్దఎత్తున ముట్టడి జరపడానికి అనువుగా సైన్యాన్ని పునర్వ్యవస్థీకరణచేసే యోచనలను కేంద్రప్రభుత్వం కొనసాగిస్తున్నదట."

### ఢిల్లీకి పండిట్ నెహ్రూ పునరాగమనం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 25—

ప్రధాని పండిట్ నెహ్రూ తూర్పు పంజాబ్‌లోని కల్లోలిత ప్రాంతాలలో పర్యటన సాగించిన మీదట నేడు ఢిల్లీకి మరలివచ్చారు.

### భారత జాతీయపతాకను పట్టుకోడట!

నాగపూర్ రేషనింగ్ ఇన్స్‌పెక్టరు రాజీనామా

నాగపూర్, ఆగస్టు 25—

నాగపూర్‌లోని రేషనింగు ఇన్స్‌పెక్టరు మిస్టర్ ఎల్. బి. దాస్లా తన ఉద్యోగానికి రాజీనామా నిచ్చారు.

భారత జాతీయపతాకాన్ని చేతబట్టుకొని ఇండియన్ యూనియన్‌కు భక్తికలిగి వుంటాననే ప్రమాణస్వీకారం చేయవలసిఉన్న సందర్భంలో మిస్టర్ దాస్లా వ్యతిరేకించడంవల్లనే రాజీనామా చేయడం జరిగిందట. ఈ ఉద్యోగి శ్రీ శివాజీయొక్క "భగవజెండా" ను మాత్రమే పట్టుకొంటానటకాని, భారతజాతీయపతాకను పట్టుకొనడట అదీగాక ఇండియన్ యూనియన్ ప్రభుత్వ భక్తి ప్రమాణంకూడా చేస్తానట, కాని భారత జాతీయ పతాకను పట్టుకొనిమాత్రం ఆ ప్రమాణం చేయడట.

### ఇండియా, పాకిస్థాన్ సంయుక్త రక్షణ సంఘ సభలో పంజాబ్ పరిస్థితిపై చర్చ

నూ ఢిల్లీ, ఆగస్టు 25—

ప్రభుత్వ భవనంలో లార్డ్ మౌంట్‌బాటెన్ అధ్యక్షతక్రింద సంయుక్త రక్షణసంఘం నేడు సమావేశమై, పంజాబ్ పరిస్థితిని పరిశీలించింది.

అంతకు ముందుగానే, పంజాబ్‌నుంచి తిరిగి వచ్చిన పండిట్ నెహ్రూ, సర్దార్ బలదేవ్‌సింగ్‌లు ఇండియా ప్రభుత్వ ప్రతినిధులుగా ఈ సమావేశానికి హాజరయారు. మిస్టర్ చుండ్రిగర్, మిస్టర్ జహీద్ హుస్సేన్‌లు పాకిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధులుగా ఈ సమావేశానికి హాజరయారు.

ఫీల్డ్ మార్షల్ ఆకిన్‌లెక్, పంజాబ్ సరిహద్దు రక్షణదళం కమాండర్ మేజర్-జనరల్ రీస్ కూడా ఈ సమావేశానికి హాజరయారు.

పండిట్ నెహ్రూ, సర్దార్ బలదేవ్‌సింగ్‌లు తమ పర్యటనలోని విశేషాలను గురించి నివేదించారనీ మిలిటరీ వ్యవహారాల దృక్పథంతో మేజర్-జనరల్ రీస్ పరిస్థితిని వివరించాడనీ ఒక పత్రికా ప్రకటన తెల్పుతున్నది లాహోర్, అమృతసర్‌లలో, పరిస్థితులు యిటీవల కుదట పడినప్పటికీ ఇతర జిల్లాలలోని స్థితిగతులు యథాతథంగానే వున్నాయని అంగీకరించారు.

సివిల్ పరిపాలనకు సంబంధించిన విషయాలలో పంజాబ్ సరిహద్దు రక్షణదళం ఏ విధమైన బాధ్యతను వహించదని విస్పష్టం చేయబడింది. (ఈ విషయమై సరిహద్దు రక్షణదళం అనేక

(మిగతా 2 వ పేజీలో)

### బెంగాల్, పంజాబులలో మిశ్రమ మంత్రివర్గాలు

కాంగ్రెసు-ముస్లింలీగు నాయకుల సంయుక్త సమావేశం జరుగుతుందా?

కరాచీ, ఆగస్టు 25—

విభజింపబడిన బెంగాల్, పంజాబు రాష్ట్రాలలో కాంగ్రెస్-ముస్లింలీగుల మిశ్రమ మంత్రివర్గాల నిర్మాణాన్ని గురించి ముస్లింలీగు హైకమాండు వారు దీర్ఘంగా ఆలోచిస్తున్నారని తెలుస్తున్నది. మిస్టర్ ఖ్వాజా నజీముద్దీన్ ఇక్కడికి వచ్చిన తరువాతనే ఈ విషయాన్నిగురించిన అంతిమ నిర్ణయం జరుగుతుందని కూడా తెలుస్తున్నది.

ఈ సందర్భంలోనే కాంగ్రెసు-ముస్లిం లీగ్ నాయకుల సంయుక్త సమావేశం జరిపే విషయాన్నిగురించి కూడా ముస్లిం లీగ్ నాయకులలో కొంతమంది ఆలోచనలు జరుపుతున్నారని తెలుస్తున్నది.

సిమ్లా, ఆగస్టు 25—

జలంధర్ జిల్లాలో కంగారాతప్ప తక్కిన ప్రాంతాలను కల్లోలిత ప్రాంతాలుగా తూర్పు పంజాబ్ గవర్నర్ ప్రకటించారు.

# భద్రతాసంఘంలో దొంగకు తోడుదొంగ మద్దతు

## ఇండొనీసియా సమస్య సందర్భంలో డచ్‌వారికి అనుకూలంగా ఫ్రెంచివారిచే వీటో అధికార ప్రయోగం

### చైనా, ఆస్ట్రేలియాలు కలిసి తెచ్చిన కొత్తప్రతిపాదనకు సమ్మతి

### తక్షణమే డచ్ సేనల ఉపసంహరణకు ఉత్తరువిమ్మని అర్థిస్తూ షారియర్ వినతి

న్యూయార్క్, ఆగస్టు 25—

ఇండొనీసియాలో యుద్ధ విరమణ ఉత్తరువును డచ్ ఇండొనీసియన్ బలాలచే సక్రమంగా పరిపాలింపజేయడానికి ఒక పర్యవేక్షణ సంఘాన్ని భద్రతాసంఘం నియమించాలన్న సోవియెట్ ప్రతిపాదనపై ఫ్రాన్సు తొలిసారిగా తన వీటో అధికారాన్ని ప్రయోగించి, దానిని విఫలం చేసింది.

భద్రతాసంఘసభలో రష్యా మినహా అగ్రరాజ్య పంచకంలోని ఇతర రాజ్యాలు వీటో ప్రయోగించడానికి ఇదే తొలిసారి.

సోవియట్ ప్రతిపాదనకు అనుకూలంగా ఏడు రాజ్యాలు, వ్యతిరేకంగా రెండురాజ్యాలు వోటు వేసినవి బ్రిటన్, చైనాలు ఓటు వేయలేదు. వ్యతిరేకంగా వోటువేసినవి బెల్జియం ఫ్రాన్సులు.

ఇండొనీసియాలో ప్రస్తుతం వున్న అగ్రరాజ్యాల రాయబారులే యుద్ధవిరమణ ఉత్తరువు సక్రమంగా పాలించబడినదీ, లేనిదీ పర్యవేక్షించాలని ఆస్ట్రేలియా, చైనాలు సంయుక్తంగా ప్రతిపాదించిన తీర్మానం ఏడు వోట్లు అనుకూలంగా రావడంతో ఆమోదించబడింది.

ఈ తీర్మానానికి ఏ రాజ్యం వ్యతిరేకంగా ఓటు చెయ్యలేదు బ్రిటన్, పోలెండ్, రష్యా, కొలంబియాలుమాత్రం అసలే ఓటుచెయ్యలేదు.

భద్రతాసంఘ సభ హాలెండ్, ఇండొనీసియాల వివాదంలో పంచాయితీని ఏ రాజ్యాలు జరపవలెనను ప్రశ్నపై చర్చ ప్రారంభించగానే, వివాదపడుతున్న పక్షంలో ఒకటి ఒక దేశాన్ని, మరొకటి ఇంకొకదేశాన్ని- ఆ రెండు దేశాలుచేరి మూడవదేశాన్ని ఎన్నుకొని మధ్యవర్తిత్వం నెరపవలెనన్న అమెరికన్ ప్రతిపాదనను సెక్యూరిటీ కౌన్సిల్ సభ అధ్యక్షుడు అండ్రీ గ్రోమికో తీవ్రంగా విమర్శిస్తూ ఇది 'మిత్రరాజ్య సమితి విశ్వప్రాక్పతిని చేయుటమే. ఇంతకంటె అసంబద్ధమైన ప్రతిపాదన మరొకటి వుండబోదు" అని అన్నారు.

ఈ ప్రతిపాదనను భద్రతా సంఘ సభ ఆమోదించడం మిత్రరాజ్య సమితికి చెంపపెట్టు వంటిదని హెచ్చరించారు.

ఆటువంటి పద్ధతిని సోవియట్ యూనియన్ బలపరచబోదని గ్రోమికో అనగా, అమెరికన్ ప్రతినిధి మిస్టర్ హెర్షెల్ జాన్సన్ రెండు రోజుల క్రితంకూడా భద్రతా సంఘ సభలోనూ ఇలాగే ప్రచార సాధనంగా వినియోగిస్తున్నారన్నారు.

ఈ సభ్యరాజ్యం మరొకరి రాజ్యం అభ్యంతరం చెప్పినా అమెరికాను లెక్క చేయకూడ దన్నారు.

అమెరికన్ ప్రతిపాదనను ఎనిమిది రాజ్యాలు అనుకూలంగా వోటు చేసినవి. వ్యతిరేకంగా ఏ రాజ్యం చెయ్యలేదు. మూడు రాజ్యాలు వోటింగ్‌లో పాల్గొనలేదు. ఆ అమెరికన్ ప్రతిపాదనపై వోటు వేయని వాటిలో రష్యా ఒకటి.

ఇండొనీసియన్ రిపబ్లిక్ రాయబారి డాక్టర్ షారియర్ భద్రతాసంఘసభకు నేటిరాత్రి విజ్ఞాపన చేస్తూ డచ్ దురాక్రమణను సభ గుర్తించి ఇండొనీసియానుంచి తమ సైన్యాలను ఉపసంహరించుకోవలసినదిగా డచ్ ప్రభుత్వానికి ఉత్తరువు చెయ్యవలసిందని కోరారు.

ఇండొనీసియాలోని విదేశరాయబారుల పరిస్థితిని డచ్‌వారి దృక్పథంలోనే గమనిస్తారని ఇండొనీసియనులు భయపడుతున్నారన్నారు.

భద్రతాసంఘసభ నిర్ణయాన్ని విశ్వప్రాక్పతిని పక్షంలో పంచాయితీ సంఘ పరిశీలనకు ఇండొనీసియా అంగీకరించ గలదన్నారు.

ఈ విషయంలో ఏదో ఒక నిర్ణయాన్ని నేడే చెయ్యమని కోరుతూ "ఒక్కొక్క క్షణం విలంబన కావడంతో రిపబ్లిక్ స్వాతంత్ర్యానికై తమ ప్రాణాలను బలియిస్తున్న రిపబ్లికనుల సంఖ్య హెచ్చిపోతున్న" దన్నారు.

డాక్టర్ షారియర్ ఇంకా ఈవిధంగా అన్నారు

"ఆరోజు కారోజు రిపబ్లిక్‌కు సైనికంగా ప్రమాదం హెచ్చుతున్నది భద్రతాసంఘం యుద్ధవిరమణ ఉత్తరువు చేసినప్పటికీ పోరాటం నిలిచిపోలేదు. డచ్చి దురాక్రమణను నిరసించడానికి భద్రతాసంఘంవారు వెనుదీయరాదు 1946 ఒడంబడికకు పూర్వం ఏ స్థానాలలో సైతే డచ్‌బలాలున్నవో అక్కడకు తమ సేనలను ఉపసంహరించుకోవలసినదిగా డచ్‌వారికి ఉత్తరువు చెయ్యవలెనన్న డచ్ సైన్యాలు ఇండొనీసియాలో సున్నంతకాలం సుస్థిరశాంతికి అవకాశం లేనేలేదు అమెరికన్ ప్రతిపాదనపట్ల రిపబ్లిక్‌కు సందేహమే కలుగుతుంది ఇండొనీసియా పరిస్థితిలో ఎట్టిమార్పు సంభవించ నేరదు."

### ఉభయ పక్షాలకు అసంతృప్తి

డచ్-ఇండొనీసియన్ వివాద సమస్యా పరిష్కారానికి భద్రతా సంఘం చేసిన యేర్పాటు ఉభయపక్షాలకు ఉత్సాహజనకంగాలేదని భావింపబడుతున్నది.

డచ్ ప్రతినిధి డాక్టర్ వాన్ క్లెఫెన్స్ యిలా అన్నారు:

"భద్రతాసంఘంవారు చేసిన తీర్మానంలోని మాటలుమాత్రం తీపిగా వున్నాయి. ఇది దాన్ని ఎవిధంగా మార్చం చెప్పుగాని. దాని నామా

(మిగతా 3 వ పేజీలో)

### నేపాల్‌లో ఇండియా రాయబారి

సర్దార్ సుర్జిత్‌సింగ్ నియామకం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 25—

నేపాల్‌లో ఇండియా రాయబారిగా సర్దార్ సుర్జిత్‌సింగ్ మజీథియా నియమింపబడినట్లు పత్రికా ప్రకటన చెయ్యబడింది.

ఈ పుద్యోగాన్ని స్వీకరించడానికి శ్రీ సుర్జిత్‌సింగ్ కొద్ది రోజులలో కఠ్‌మండు వెళతారు.

### సర్ ఫ్రాన్సిస్ మూడీ

మాంట్‌గోమరీ సందర్శనం

లాహోర్, ఆగస్టు 25—

పశ్చిమ పంజాబ్ గవర్నర్ సర్ ఫ్రాన్సిస్ మూడీ ఆగస్టు 23 వ తేదీని మాంట్‌గోమరీ వెళ్ళి, అక్కడి మతకలహ పరిస్థితిని స్వయంగా సందర్శించారు.

మాంట్‌గోమరీలో ఆయన ఒక్కరోజుమాత్రమే వున్నారు.

### ఈజిప్ట్‌పై కుట్ర

ట్రాన్స్‌జోర్డాన్ వైఖరిపై సిరియన్ పత్రిక విమర్శ

మాస్కో, ఆగస్టు 25—

"సిరియా ధ్వనితో విశాల సిరియా వ్యవస్థాపనకు ట్రాన్స్‌జోర్డాన్‌రాజు అబ్దుల్లా యత్నించడం ఈ శక్తు ప్రయోజనాలకు పూర్తిగా విరుద్ధం" అని సిరియన్ పత్రిక "అల్ ఇన్షా" నేడు విమర్శించినట్లు సిరియాలో నుంచి వెలువడిన ఒక టాస్‌న్యూస్ ఏజన్సీ వార్త తెలుపుతున్నది.

ఒక వైపున బ్రిటన్‌తో భద్రతా సంఘంలో ఈజిప్ట్ వాదోపవాదాలతో పెనగులాడుతున్న సమయంలో-నైల్‌లోయనుంచి తమ సేనలను ఉపసంహరింప నిరాకరించిన బ్రిటిష్ వారికి ఆరబ్‌లంతా పోరాడుతున్న తరుణంలో ట్రాన్స్‌జోర్డాన్ రాజు ప్రపంచం దృష్టిని భద్రతా సంఘ సభ నిర్ణయంనుంచి మళ్ళించడంకోసమే కుట్ర పన్నాడని, బ్రిటన్‌తో మంతనాలు జరిపే అబ్దుల్లా రాజు తన ఇంపీరియలిస్టు లక్ష్యాలను అమలు జరపజూస్తున్నాడనికూడా ఈ పత్రిక వ్రాసింది.

### మిస్టర్ జిన్నా

పంజాబ్ సందర్శించ వచ్చునట

కరాచీ, ఆగస్టు 25—

మిస్టర్ ఎం. ఏ. జిన్నా పంజాబ్‌ను త్వరలో సందర్శించగలరని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

పాకిస్థాన్ ప్రభుత్వ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ రెండు మూడు రోజులలో లాహోర్ సందర్శించ బోతున్నారు.

# జోగ్జకార్తాకు 35 మైళ్లలో డచ్ సైన్యాలు

## జావా, సుమత్రా, మధుర దీవులలో ఉభయసేనల మధ్య తీవ్రయుద్ధం

బటేవియా, ఆగస్టు 25—

జావాలో ముట్టడులు కొనసాగిస్తున్న డచ్ బలాలు ఇండొనీసియన్ రాజధానీ నగరం జోగ్జకార్తాకు ఉత్తరదిశగా 35 మైళ్ళలోను, రిపబ్లికనుల రెండవ కేంద్రం సురకార్తాకు వాయవ్యంగా 25 మైళ్ళలోను వున్నవని ఇండొనీసియన్ రిపబ్లికన్ వర్గాలవారు నేటి రాత్రి అన్నారు.

మధ్య జావాలోని కరాంగ్, బోలాంగ్‌లను రిపబ్లికనులు పునరాక్రమించుకోగా, డచ్‌బలాలు చెరిబాన్‌కు తూర్పున లోసారి, టాంజోంగ్‌లను వశపరచుకొన్నవట.

సుమత్రాలోని మెడాన్ ప్రాంతాన రబంతాపెరాప్లెను ఇండొనీసియన్ సైనికులు తమ ఆధీనంలోనికి గొనివచ్చారనికూడా నేడు ప్రకటించబడింది.

బెంగెరాన్ ప్రాంతంనుండి పడిన దిశగా డచ్ బలాలు జోగ్జకార్తావైపు పశ్చిమంగా 8 మైళ్ళలోను, 20 మైళ్ళలోను మార్గంలో పట్టణాన్ని ముట్టడిస్తున్నవని రిపబ్లికన్‌వర్గాలవారు నేడు అన్నారు.

పామెకాసాన్‌కు ఉత్తరం, వాయవ్య దిశలలోని రెండు స్థానాలపై ముట్టడి జరిపారని డచ్ సైన్యాధికారులు చెప్పారనికూడా పంపిచారని వీరు అన్నారు.

తూర్పు జావాలోను, ప్రక్కనే వున్న మధుర దీవిలోనుకూడా డచ్ ఇండొనీసియన్ సైన్యాల మధ్య సంఘర్షణలు జరిగినవట.

ఇంతకు ముందు వెలువడిన డచ్ సైనిక ప్రధాన కార్యాలయ ప్రకటనలో రిపబ్లికన్ బలాలు కరెఫ్ని, మోజార్ కాల్పుల మధురున తిరోగమిస్తున్నవని తెలుపబడింది.

సుమత్రాలోని జూనా ప్రాంతంలో డచ్ ఇండొనీసియన్ దళాలు తిరుగుతున్నవని కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

మూడువారాలక్రితం యుద్ధవిరమణ జరిగిన నాటినుండి 77 గురు డచ్ సైనికులు నిహతులైనారని 212 మంది గాయపడ్డారని ఇప్పటికి తెలియవచ్చిందని నెదర్లాండ్స్ సైనిక ప్రధానకార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

ఇండొనీసియన్ సైనిక సిబ్బంది ఒకచోట నుంచి మరొకచోటుకు రవాణా డచ్ సైన్యం, గస్తీదారులపై కాల్పులు సాగిస్తున్నారని.

(మిగతా 2 వ పేజీలో)

### లార్డ్ లిస్టోవెల్ రంగూన్ ప్రయాణం

ఆదివారంనాటికి రంగూన్ చేరతాడు

లండన్, ఆగస్టు 25—

బర్మా ప్రభుత్వం పంపిన ఆహ్వానాన్ని అంగీకరించి బర్మా మంత్రి లార్డ్ లిస్టోవెల్ ఇక్కడనుంచి బుధవారంనాడు విమానంలో రంగూన్ వెళుతున్నాడు, ఈయన ఆదివారంనాడు రంగూన్ చేరతాడు.

లార్డ్ లిస్టోవెల్‌తో కూడా ఆయన అంతరంగిక కార్యదర్శి మిస్టర్ ఆర్. యం. జె. హారిస్ బర్మాకార్యాలయం డిప్యూటీ ఉపమంత్రి సర్ గిల్బర్ట్ లైత్‌వైట్ రంగూన్ వెళుతున్నారు.

మార్గంలో లార్డ్ లిస్టోవెల్ శనివారంనాడు సాయంకాలం కరాచీలో కొన్ని గంటలసేపు, ఆదివారం మధ్యాహ్నం కలకత్తాలో ఒక గంటసేపు విమానం పెట్రోల్ పోసుకొనే సమయంలో ఆగుతాడని తెలుస్తున్నది. ఆదివారం రాత్రికి ఆయన రంగూన్ చేరతాడు.

బ్రిటన్‌లో ఆర్థిక విషమపరిస్థితి ఒత్తిడి అత్యధికంగావున్న కారణంచే బ్రిటిష్ వాణిజ్యశాఖామంత్రి బర్మాకు రాజాలనందున ఆయనస్థానే లార్డ్ లిస్టోవెల్ వస్తున్నారు.

#### సర్ బి. ఎన్. రావుచే బర్మా రాజ్యాంగపు ముసాయిదా పరిశీలన

బర్మా ప్రభుత్వం ఆహ్వానంమైనప్పుడు ప్రస్తుతం రంగూన్‌లో వుంటూవున్న ఇండియా ప్రభుత్వపు రాజ్యాంగవిషయ సలహాదారు సర్ బి. ఎన్. రావు సెప్టెంబర్ 15 వ తేదీన బర్మా రాజ్యాంగ పరిషత్తులో పర్చను ప్రతిపాదింపబడనున్న నూతన బర్మా రాజ్యాంగ విధానపు ముసాయిదాను పరిశీలిస్తున్నాడని నేడు తెలియవచ్చింది.

అకాలమృత్యువు వాతపడిన యు ఆంగ్‌సాన్ ప్రభృతుల మృతదేహాలను మిస్టర్ రావుగారు, నేడు గౌరవపురస్సరంగా దర్శించినట్లు.

ఈయన రంగూన్‌లో పదిహేను రోజులపాటు వుంటారని తెలుస్తున్నది.

జపాన్ శాంతిసంధి విషయమై కాన్‌బెర్రాలో జరుగుతున్న కామన్‌వెల్తు దేశాల సమావేశంలో పాల్గొనేనిమిత్తం బర్మా ప్రభుత్వ విదేశ వ్యవహారాల సలహాదారు నేడు విమానంలో కాన్‌బెర్రాకు బయలుదేరి వెళ్లారు.

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి&సన్సు
రాజమండ్రి (M.S.M.RY)
మా250 రకముల శాస్త్రీయౌషధములును
మాఅనుభూతమందులనుమాగ్రంథములునుమావద్దను
మాఏజంట్లుఅందరివద్దనుఎల్లప్పుడు సిద్ధముగనుండును
B:మాకుఆంధ్రదేశమందు సుమారు100ఏజన్సీలుకలవు

ప్రథమ మద్రాసు రాష్ట్రీయ పండ్ల, కూరగాయల వ్యాపారస్థుల కమీషన్ ఏజెంట్ల మహాసభ
సెప్టెంబరు 5, 6, 7 తేదీలలో
మద్రాసు సెంట్ మేరీస్ హాలులో
శ్రీయుత డబ్ల్యు. పి. ఎ. సౌందర్య పాండ్యనాడార్ అధ్యక్షతక్రింద జరుపబడును.
శ్రీయుత డాక్టర్ పి. సుబ్బరాయన్ సభ ప్రారంభింతురు.
వ్యాపారస్థులు సెప్టెంబరు 2 వ తేదీలోగా డెలిగేటు ఫీజు 10 రూపాయలు చెల్లించి తమ అడ్రసు రిజిస్టరు చేసికొనగోరెదము.
తీర్మానములు
సెప్టెంబరు 2 వ తేదీలోపుగా కార్యాలయమునకు చేరవలయును.
డెలిగేట్లకు భోజనవసతులు యివ్వబడును.
ఎస్. నటేశం మొదలియార్ — జి. శ్రీరాములు నాయుడు
అధ్యక్షుడు, ఆహ్వానసంఘము. — ప్రధాన కార్యదర్శి.
12, బందరు వీధి — జి. టి. మద్రాసు

## నోటీసు

కృష్ణాజిల్లాబోర్డు ఏరియాలో కొన్ని ప్రాథమిక పాఠశాలలకు 1947-48 వ సంవత్సరములో కావలసిన సుమారు రు 7000/-ల విలువగల కొయ్యసామానులు సప్లయి చేయుటకు 10-9-47 తారీఖు సాయంత్రం 4 గంటలవరకు కృష్ణాజిల్లా బోర్డు ఆఫీసులో సీల్డు టెండర్లు తీసుకొనబడును.

సి. అప్పిరెడ్డి.
స్పెషల్ ఆఫీసరుగారి పర్సనల్ అసిస్టెంటు

కొప్పెర, కొబ్బరినూనె, మిరియాలు, సొంఠి, ఏలకులు, కాయర్‌మాట్స్, మాటింగ్స్, తేయాకు, మేలురకం టాపియోకాస్టార్చ్, వైనాన్లే వగైరా లోకు కొనదలచినవారు ఈ క్రింది విలాసానికి వ్రాయవచ్చును:

వి. శంకరన్ బి. ఏ.
జనరల్ మర్చెంట్
వెల్లప్పడవు, త్రివేండ్రమ్

## మద్రాసు కార్పొరేషన్
## నోటీసు

కృష్ణాంపేటలో ముత్తయ్య మొదలివీధిలోని స్పెషల్ హోమ్ మరమ్మతు నిమిత్తం ఎంపే సీల్డ్ టెండర్లను మద్రాసు కార్పొరేషన్ కమిషనర్ 3-9-1947 న మధ్యాహ్నం 3 గంటలవరకు స్వీకరిస్తారు.

టెండర్లు పంపేవారు కార్పొరేషన్ ట్రెజరీలో ఏర్నెస్ట్ మనీగా రు. 165/-ను చెల్లించినట్లు ఒక చెలాన్‌ను ప్రతి టెండర్‌తోను చేర్చిపంపాలి. టెండర్లను తెరిచేసమయంలో రొక్కాన్నిగాని, చెక్కులనుగాని స్వీకరించరు.

ఇతర షరతులు చేయబడవు. ఈ పనిమొత్తం విలువ దాదాపు రు. 7000/- అని అంచనా వేయబడింది.

టెండర్ పారమ్ కాపీలు, స్పెసిఫికేషన్లను పెట్టి ఒకటికి రు 5/- చొప్పున మద్రాసు కార్పొరేషన్ ఇంజనీరుకు చెల్లించి పొందవచ్చును.

రిప్పన్ బిల్డింగ్స్, మద్రాసు, 22 ఆగస్టు 1947. — సి. నరసింహమ్, కమిషనర్.

## ప్రకటన

ఈ క్రింది ప్రదేశాలలో మా దినపత్రికల అమ్మకానికి ఏజెంట్లు కావలెను.

షో లా పూ ర్

గూడూరు, చిట్టగుంట, కందుకూరు, కనిగిరి (నెల్లూరుజిల్లాలోనివి).

కంభం, కర్నూలు, నందికొట్కూరు, ఆత్మకూర్ (కర్నూల్‌జిల్లాలోనివి).

తిరుత్తణికి మా దినపత్రికల అమ్మకానికి ఒక ఏజెంటు కావలెను.

మేనేజర్,
"ఆంధ్రప్రభ"

## టిక్కట్టు లేకుండా రైళ్ళలో ప్రయాణం

మద్రాసు, ఆగస్టు 26—

టిక్కట్టులులేకుండా రైళ్ళలో అనేకమంది ప్రయాణాలు చేస్తున్నారని సెంట్రల్‌స్టేషను రైల్వే పోలీసు ఇన్స్పెక్టరు ఎమ్. బి. బాలకృష్ణరెడ్డిగారు చెంగల్పట్టు రిజర్వుపోలీసుల సహాయంతో స్టేషను ఆవరణలో తగిన బందోబస్తు చేసి దాదాపు 250 మందిని పట్టుకొన్నారు. వీరందరూ కూడా టిక్కట్టు లేకుండా ప్రయాణం చేశారట. వీరిలో చాలామంది "ఎక్సెస్ ఛార్జి" చెల్లించారట. ఇంక పోతే మిగిలిన వారిలో 35 మందికి మాత్రం 10 రూపాయల చొప్పున జుల్మానా విధింపబడింది. ఈ విచారణ స్టేషను ప్లాట్‌ఫారం మీదే జరపడానికి స్పెషల్ రైల్వే మేజస్ట్రేటు టి. కృష్ణస్వామి మొదలియార్‌గారు ప్రత్యేకంగా "కోర్టు"ను ఏర్పాటుచేశారు.

క్రిందటివారంలో కూడా ఇదేమాదిరిగా అవడి స్టేషనులో దాదాపు 350 మంది టిక్కట్టులేకుండా ప్రయాణం చేస్తుండగా రైల్వే పోలీసులు పట్టుకొన్నారు.

## ఈ వారం ధాన్యసేకరణ
### అతి తక్కువ

మద్రాసు, ఆగస్టు 26—

ఆగస్టు 21 నాటికి ఆఖరగు వారంలో జిల్లాలలో 13,000 టన్నుల బియ్యం సేకరించబడినవని ప్రకటింపబడింది. క్రిందటివారం 33,000 టన్నుల బియ్యం సేకరించబడినవి. ఈ వారంలో అధిక వర్షాలు కురవడంవల్లను, స్వాతంత్ర్యదినోత్సవాల సందర్భంలో సెలవులు ఇవ్వడంవల్లను తక్కువగా బియ్యం సేకరణ జరిగిందని తెలుస్తున్నది. తిరుచ్చి జిల్లాలలో ఇంకా తక్కువగానే సేకరణ జరుగుతున్నదని తెలుస్తున్నది.

న్యూయార్క్, ఆగస్టు 25—

కెనడాలో ఇండియా హైకమీషనర్‌గా నియమింపబడిన శ్రీ హర్దిత్‌సింగ్ మలిక్ నేడు బ్రిటన్‌నుంచి న్యూయార్క్ వచ్చారు.

హైకమీషనర్ పదవిని స్వీకరించేనిమిత్తమై ఒటావాకు వెళ్ళేపూర్వం శ్రీ మలిక్ కొన్నాళ్లు న్యూయార్క్‌లో వుంటారు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక
1947 ఆగస్టు 27, బుధవారం

# దొంగలు: తోడుదొంగలు

"ఏకప్రపంచం—దాని ఏక భవితవ్యం" అని ఎన్ని ధర్మోపన్యాసాలైనా జరగవచ్చు. కాని, ఏకప్రపంచ లక్ష్యానికి మనం శత సహస్ర యోజనాలలోనైనా లేము.

కొన్ని సామ్రాజ్య దేశాలైతే, మరికొన్ని వలసరాజ్యాలు; కొన్ని పరిపాలక జాతులైతే, మరికొన్ని పరిపాలితజాతులు; కొందరు దోచుకునేవారైతే, మరి కొందరు దోచుకొనబడేవారు — ఇదే నేటికీ ప్రపంచ పరిస్థితి.

ఈ పరిస్థితిని తొలగించగల మేరకే ప్రపంచ శాంతి నెలకొనడమైనా, మిత్రరాజ్యసమితి సార్థక్యం గాంచడమైనా.

కాని, మిత్రరాజ్య సమితిలో నేమి, దాని ప్రధానశాఖ, భద్రతా సంఘంలోనేమి ప్రస్తుతపు ప్రపంచ వ్యవస్థకు మూలకారణమైన రాజ్యాలదే పూర్తి ప్రాబల్యం.

తమ ప్రాబల్యాన్ని ఈ రాజ్యాలు ప్రస్తుతపు ప్రపంచ వ్యవస్థరక్షణకే — దీన్నే మరొక విధంగా పేర్కొనవలెనంటే — పరస్పర స్వార్థాల రక్షణకే వినియోగిస్తున్నా యనడానికి తార్కాణం — ఇండొనీసియా సమస్యా పరిష్కారానికి రష్యా ప్రతిపాదనపై భద్రతాసంఘం చేసిన తీర్మానాన్ని ఫ్రాన్సు నిన్న వీటో చెయ్యడమే.

ఇండొనీసియాలో వెంటనే యుద్ధాన్ని విరమించవలసిందిగా భద్రతా సంఘం ఆదేశించింది. ఈ ఆదేశాన్ని మన్నిస్తున్నామని ప్రకటించికూడా, డచ్‌వారు పెద్దపెట్టున యుద్ధాన్ని సాగిస్తున్నారు.

ఈ పరిస్థితిలో తన యుద్ధ విరమణ ఆదేశాన్ని ఎవరు ఎంతవరకు పాలిస్తున్నారో — లేదా, ఎవరు ఎంతవరకు ఉల్లంఘిస్తున్నారో — తెలుసుకొనడం భద్రతాసంఘం విధి.

ఈ విధిని పరిపాలించడం నిమిత్తమే, భద్రతాసంఘం ఏకైన ఇండొనీసియాకు ఒక పర్యవేక్షణ సంఘాన్ని పంపించమని రష్యా ప్రతిపాదించింది.

ఈ ప్రతిపాదన నెగ్గడం ఫ్రాన్సుకు ఆందోళనకారణమైంది.

ఇంకను ఇండొనీసియా డచ్‌వారి సామ్రాజ్యంలో భాగంగా వుండగా, డచ్—ఇండొనీసియా వ్యవహారంలో భద్రతాసంఘం జోక్యం కలిగించుకొనడానికి ఆదిలో అనుమతించడం పెద్ద పొరపాటు అయిపోయిందని ఫ్రాన్సు ప్రస్తుతం విచారిస్తున్నది. నేడు ఇండొనీసియాలోవలెనే రేపు ఇండోచైనాలో భద్రతాసంఘం జోక్యం కలిగించుకుంటే తన పని ఏమి కావాలి? అందువల్ల ఆదిలో ఏమి పొరపాటు జరిగినా, ఇకమీదటనైనా ఇండొనీసియా వ్యవహారంలో భద్రతాసంఘానికి ప్రత్యక్ష సంబంధాన్ని ఎంత తగ్గించి వేస్తే, అంత మంచిది కాదా?

అంచేతనే రష్యా ప్రతిపాదనను ఫ్రాన్సు వీటో చేసింది.

ఈ ప్రతిపాదన స్థానంలో ఆస్ట్రేలియా, చైనాలు సంయుక్తంగా చేసిన మరొక ప్రతిపాదన — ఇండొనీసియాలోని అగ్రరాజ్యాల రాయబారులే యుద్ధవిరమణ పర్యవేక్షకులుగా వర్తించవలెనన్న ప్రతిపాదన — భద్రతా సంఘంచే ఆమోదించబడింది.

దీని తాత్పర్యం, — ఇండొనీసియా వ్యవహారంలో భద్రతా సంఘానికి ప్రత్యక్షసంబంధం లేదనే; భద్రతాసంఘాన్ని, దానికి మాతృసంస్థ అయిన మిత్రరాజ్య సమితిని — శుష్కమైన నకోటివిగా చేయడమే అగ్రరాజ్యాల ఉద్దేశమైతే, ఇందుకు వాటి ప్రస్తుత చర్య ఎంతైనా ఉపకరించగల దనడంలో సందేహం లేదు.

ఈ వ్యవహారంలో బ్రిటన్, ఫ్రాన్సు, హాలెండ్, బెల్జియం, అమెరికాల వైఖరి ఎంతమాత్రం ఆశ్చర్యకరం కాదు. ఈ విషయంలో హాలెండ్ దొంగ అయితే తక్కినవి తోడుదొంగలు. కాగా, చైనా వీటితో ఎందుకు చేరుతున్నదో దురూహ్యం. చాంగ్‌కై-షేక్ ప్రభుత్వం నేడు ఎంతగా యునైటెడ్ స్టేట్సు కనుసన్నలలో మెలగుతున్నదో తెలపడానికి ఇది నిదర్శనమా?

## కామన్వెల్తు దేశాల సమావేశ ప్రారంభం
### దూరప్రాచ్య వ్యవహారాలలో బ్రిటన్‌కుగల ఆసక్తి
### లార్డ్ అడిసన్ ప్రసంగం

కాన్‌బెరా, ఆగస్టు 26—

జపాన్ శాంతిసంధికి సంబంధించిన విషయాలను గురించి చర్చించేనిమిత్తం కామన్వెల్తు దేశాల ప్రతినిధుల సమావేశం నేడిక్కడ ఆస్ట్రేలియా పార్లమెంటు భవనంలో ప్రారంభమైంది. ఈ సమావేశం జనాంతికంగా, అతిరహస్యంగా జరుగుతున్నది. సమావేశానికి సంబంధించని వ్యక్తులు లోపల ప్రవేశించడానికి వీలులేకుండా భవనంచుట్టు కీలకస్థానాలలో రక్షకోద్యోగులు నిలపబడ్డారు.

ఆస్ట్రేలియా ప్రధాని మిస్టర్ జోసెఫ్ బి. ఛిప్లీ సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో జరిగే చర్చలవల్ల ఒక్క కామన్వెల్తు దేశాలకే కాక ప్రపంచాని కంతటికీ కూడా విశేష ప్రయోజనం చేకూరగలదని ఆశిస్తున్నానని తెలియజేశారు. అంతట సమావేశం జరుగుతున్న హాలు తలుపులు పరులెవరూ లోపల ప్రవేశించకుండా పదిలంగా మూసివెయ్యబడ్డాయి.

ఒక్క బర్మా ప్రతినిధులతప్ప తక్కిన అన్ని కామన్వెల్తు దేశాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయారు. బర్మా ప్రతినిధివర్గం ఈ రాత్రికి ఇక్కడ చేరుకుందని తెలుస్తున్నది.

బ్రిటిష్ కామన్వెల్తు వ్యవహారాలశాఖామంత్రి లార్డ్ అడిసన్, కెనడా రక్షణశాఖామంత్రి మిస్టర్ బ్రూక్ క్లాక్స్టన్ ప్రతిపాదించిన మీదట ఆస్ట్రేలియా విదేశ వ్యవహారాలశాఖ మంత్రి డాక్టర్ హెర్బర్ట్ ఇవాట్ ఏకగ్రీవంగా ఈ సమావేశ అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు.

ఇండియా ప్రతినిధి సర్ బి. రామారావు లేచి, "ఇండియాకు రాజ్యాధికార ప్రదానం చెయ్యడం ద్వారా బ్రిటన్ ప్రదర్శించిన మహదౌదార్యం ఫలితంగా నేడు ఇండియాలో జాతిమత విచక్షణ పూర్తిగా అంతరించిందని గట్టిగా చెప్పగల"నని ప్రకటించగానే సభ్యులహర్షధ్వనులు చెలరేగాయి.

సర్ బి. రామారావు ఇంకా ఇలా అన్నారు:

"సమస్త వ్యవహారాలలోను ఒక సంపూర్ణమైన సుహృద్భావం ప్రదర్శించబడగలదని ఆశిస్తున్నాము.

"ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పరిస్థితుల ఒత్తిడివల్ల ఈ సమావేశానికి హాజరు కాలేక పోయినందుకు చింతిస్తున్నాను."

పాకిస్తాన్ ప్రతినిధి మిస్టర్ మీర్జాబప్పీ, బ్రిటిష్ కామన్వెల్తులో కొత్తగా సభ్యత్వంపొందిన పాకిస్తాన్‌కు ప్రాతినిధ్యంవహించేభాగ్యం తనకు కలిగినందుకు గర్విస్తున్నానని తెలియజేశారు.

పిమ్మట లార్డ్ అడిసన్ ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:

"ఈ సమావేశం చారిత్రక ప్రాముఖ్యం పొందితీరుతుంది. ఈవిధమైన కామన్వెల్తు దేశాల సమావేశం ఒక సభ్యదేశపు రాజధానిలో జరగడానికి ఇదే ప్రథమం.

ఈ ఉత్తమ పద్ధతే ముందు కూడా అవలంబించబడగలదని ఆశిస్తున్నాను. ఈ సమావేశానికి ఇండియా, పాకిస్తాన్‌ల ప్రతినిధులు హాజరుకావడం గమనింపతగ్గవిషయం.

"దూరప్రాచ్య వ్యవహారాలలో బ్రిటన్‌కు అత్యంత ఆసక్తి. జోక్యం వుండటంవల్లనే బ్రిటిష్ ప్రతినిధులుకూడా ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. కామన్వెల్తు దేశాలన్నింటికి సమానంగా సంబంధించిన అనేక సమష్టి సమస్యలు వున్నవనడానికి ఇదే తార్కాణం.

"దూర ప్రాచ్యంలో బ్రిటన్‌కువున్న సంబంధ బాంధవ్యాలు, వ్యవహారాలు చిరకాలం నాటివి. ఈ సంబంధాలను నిలబెట్టుకొని వాటిని పోషించుకోడానికే మేము సర్వదా వాంఛిస్తున్నాము."

కొంచెంసేపు వాయిదా వెయ్యబడిన పిమ్మట రహస్య సమావేశం తిరిగి ప్రారంభమైంది.

(కొలివాక్యాలు 3 వ పేజీలో)

బరిహోర్, ఆగస్టు 24—

బరికార్బోరు మండలం ప్రాంతాలలో మత కలహాలు ప్రజ్వరిల్లినవని అనేకమంది స్త్రీలు, బాలురు నేడు ఇక్కడికి వచ్చారు. స్థానిక ధర్మశాలలో స్త్రీలకు, బాలురకు ఆసరా ఇవ్వబడింది. వీరికి భోజన సౌకర్యాలుకూడా స్థానిక వ్యాపారస్థులు చేశారు.

1 వ పేజీ తరువాయి

## పంజాబ్ రాష్ట్ర పరిస్థితి

మంది వినుస్సులు ధ్వంసమయింది) అంతేకాక అనేక విషయాలలో పంజాబ్ సరిహద్దు రక్షణదళం సివిల్ అధికారులకు తోడ్పడుతున్నదని కూడా సభ్యులు గుర్తించారు.

పంజాబ్ సరిహద్దు రక్షణదళం ఆక్రమించుకొని వున్న ప్రాంతాలను సాధ్యమైనంతత్వరలో, సివిల్ పరిపాలనకింద తీసుకురావాలని సభ్యులందరు అంగీకరించారు. ఆగస్టు 17 వ తేదీన అంబాలాలో జరిగిన ప్రధానమంత్రుల సమావేశానికి ఫలితంగా కావించబడిన ప్రకటనలో పేర్కొనబడిన విధాన్ని అనుసరించి ఈ ప్రాంతాలను తిరిగి సివిల్ పరిపాలనకిందకు చేర్చడం జరుగుతుంది. తూర్పు పశ్చిమ పంజాబులలోని రక్షణ శిబిరాలలో అన్ని మతాలకు చెందిన శరణార్థులకు తిండి సౌకర్యాలు, రక్షణ సౌకర్యాలు కలిగించబడుతున్నాయని, మిస్టర్ చంద్రీగర్ పండిట్ నెహ్రూకు వివరించారు. ఈ సమస్యను పరిష్కరించడానికి తీసుకోవలసిన యితర చర్యలను గురించి కూడా ఈ సమావేశంలో నిర్ణయాలు జరిగాయి. కాందిశీకుల ఆస్తిపాస్తులను అక్రమంగా వశపరచుకొని, వారిని ఆయాఆస్తుల యజమానులుగా ఏ ప్రభుత్వం అంగీకరించకూడదని కూడా ఈ సమావేశంలో నిర్ణయించారు.

తూర్పు, పశ్చిమ పంజాబ్‌రాష్ట్రాల ప్రతినిధులు రెండు రాష్ట్రాలలోను పర్యటించడానికి ఏర్పాట్లు చేయాలని కూడా నిర్ణయించారు.

## తూర్పు పంజాబ్‌లో ముస్లిములకు రక్షణలు
### పాకిస్తాన్ రేడియో వార్తను ఖండిస్తూ తూర్పు పంజాబ్ ప్రభుత్వ ప్రకటన

జలంధర్, ఆగస్టు 26—

తూర్పు పంజాబ్ ప్రభుత్వం కింది ప్రకటన చేసింది:

"24 వ తేదీ సాయంత్రం, తూర్పు పంజాబ్‌లో చెదురుగా మతకలహ సంఘటన జరిగితే, దానిని ముస్లిములపై జరిగిన హత్యాకాండగా పాకిస్తాన్ రేడియో వర్ణించింది. రాష్ట్రంలో ముస్లిములపై హత్యాకాండ జరిగిందనే వార్తను ప్రభుత్వం ఖండిస్తున్నది. నిజానికి, మైనారిటీ వర్గాల ప్రాణ విత్తరక్షణ కొరకు ప్రభుత్వం అన్నివిధాల చర్య తీసికొంటున్నది. ముస్లిం శరణార్థుల కొరకు గుడారాలు యేర్పాటు చెయ్యబడుతున్నాయి. ఆర్తరక్షణ శిబిరాలనుంచి వెళ్ళిపోదలచినవారికి రవాణా సౌకర్యాలుకూడా కల్పించబడుతున్నాయి."

## లాహోరులో ఘోర పరిస్థితి
### హత్యలు; లూటీలు

లాహోర్, ఆగస్టు 25—

లాహోర్ పరిస్థితి మరింతవిషమించింది. నేడు ఎనమండుగురు కత్తిపోట్లకుగురిఅయినారు. వీరిలో నలుగురు మరణించారు. ప్రధాన నగర భాగాలలో లూటీలు జరిగాయి.

నౌలఖా పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ఇద్దరుహత్య చేయబడ్డారు. అయిద్దరి వెంట వెళ్లుతున్న ఒక అమ్మాయికి తీవ్రమైన గాయాలు తగిలాయి. ఆమె ఆస్పత్రిలో చేర్చబడింది. అక్బర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ఇద్దరు కత్తిపోట్లవల్ల మరణించారు. బాదామీబాగ్‌వద్ద ముగ్గురికి కత్తిపోట్లు తగిలాయి.

లాహోర్ అంతటా లూటీలు చెలరేగుతున్నవి. కంటోన్మెంటు బజాజామొహల్లాలోను, గ్వాల్‌మండీ, మెక్లెగన్‌రోడ్లలోను లెక్కలేనన్ని దోపిడీలు జరిగాయి.

లాహోర్ జిల్లా పోలీసు డిప్యూటీ కమిషనర్ మిస్టర్ ఇఫ్తిఖారుల్లా అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో ప్రసంగిస్తూ, దోపిడీదారులను చిక్కినచోట కాల్చివేయడానికి సంకల్పించామని అన్నారు.

పోలీసులు పలువురు దోపిడీదార్లను అరెస్టు చేశారు.

## షాహిమహల్ ప్రాంతంలో పరిస్థితి

లాహోర్, ఆగస్టు 25—

షాహిమహల్ ప్రాంతంలో పరిస్థితి శాంతంగానే ఉన్నది. ఈ ప్రాంతంలో నిన్న మధ్యాహ్నం రెండు చిన్న సంఘటనలు జరిగినవి. పరిస్థితులు విషమించకుండా ఉండటానికిగాను తిబ్బి పోలీసు స్టేషనువారు క్రిందటి రాత్రి పది గంటలనుంచి నేడు తొమ్మిది గంటలవరకు కర్ఫ్యూ ఉత్తరువులు అమలు జరిపారు.

నిన్నటి రాత్రి అప్పియున్ అనే గ్రామంలో వివిధ వర్గాల సభ్యుల మధ్య సంఘర్షణలు జరిగినవని ఓహాంగ్ పోలీసు స్టేషనుకు తెలియజేయబడింది. ఆ గ్రామానికి పోలీసులు మిలిటరీని పంపించారు.

## తూర్పు పంజాబ్‌లో ప్రశాంత పరిస్థితి
### అరాచకాన్ని అణచడానికి ప్రభుత్వం తీవ్రచర్యలు

అమృతసర్, ఆగస్టు 24—

తూర్పు పంజాబ్ పరిస్థితి బాగా కుదుటపడింది. నేటి మధ్యాహ్నంవరకు దుష్టటనలు జరుగలేదు.

తూర్పు పంజాబ్ ప్రభుత్వం కల్లోలాన్ని అణచడానికి మరికొన్ని తీవ్ర చర్యలను తీసుకుంది. సాధ్యమైనంత త్వరలో రాష్ట్రంలోని అరాచకాన్ని అణచి శాంతిని సాధించడమే తూర్పు పంజాబ్ ప్రభుత్వ విధానమని జిల్లా ప్రభుత్వోద్యోగులకు గవర్నర్,

## పశ్చిమ పంజాబ్‌లో స్త్రీలపై అత్యాచారం
### డాక్టర్ భార్గవకు హిందూసభ తంతి

సిమ్లా, ఆగస్టు 26—

జలంధర్‌లో శాంతి సంస్థాపనా కార్యక్రమాలలో తూర్పు పంజాబ్ గవర్నర్‌కు, మంత్రులకు తోడ్పడడానికి శ్రీ యస్ ఆర్ సబ్‌దివ (తూర్పు పంజాబ్ ప్రభుత్వం (ప్రధాన కార్యదర్శి)) నేడు సిమ్లానుంచి జలంధర్‌కు బయలుదేరి వెళుతున్నారు.

పశ్చిమ పంజాబ్‌లో అరాచకాలను అణచివేయడానికి తక్షణం తీవ్రమైన చర్యలను తీసుకోవాలని కోరుతూ స్థానిక హిందూమహాసభవారు (ప్రస్తుతంవున్న) డాక్టర్ గోపీచంద్ భార్గవ (తూర్పు పంజాబ్ ప్రధాని) కు తంతివార్తను పంపారు.

ఈ తంతివార్త నకలులను ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకు, తూర్పు పంజాబ్ గవర్నర్, హోంశాఖామంత్రి, ప్రధానకార్యదర్శికి పంపబడ్డవి.

పశ్చిమపంజాబ్‌లో నైరాశ్యత్వాలు, బలవంతంగా మతంమార్పులు, స్త్రీలపై అత్యాచారాలు జరుగుతున్నట్లు తమకు వార్తలు చేరుతున్నవని కేవలం కాగితాలపైన నిర్ణయాలు చెయ్యకుండా పశ్చిమపంజాబ్ అంతటా కల్లోలిత ప్రాంతాలలో హిందూ శిఖు ఉన్నతోద్యోగులను నియమించడం అత్యవసరమైయున్నదని హిందూసభవారు ఆ తంతివార్తలో తెలియజేశారు.

## తూర్పు పంజాబు గ్రామాలపై ముట్టడులకు పాకిస్తాన్ దోహదం
### పశ్చిమ పంజాబులో అంతులేని హత్యలు, దోపిడీలు

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 25—

తూర్పు, పశ్చిమ పంజాబ్ సరిహద్దు ప్రాంతాలలో అనేక సంఘర్షణలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

ముఖ్యంగా ఇవి లాహోర్—అమృతసర్‌ల మధ్య వాఘా సమీపంగా జరుగుతున్నవి.

ఈ కలహాలలో పాకిస్తాన్ పంజాబులోనివారు తూర్పు పంజాబు గ్రామాలపై ముట్టడి జరుపుతున్నారు.

పశ్చిమపంజాబు ప్రజలు ఆయుధాలను యథేచ్ఛగా వాడడానికి పాకిస్తాన్ ప్రభుత్వం అనుమతించడమే ఇవి జరగడానికి ముఖ్యకారణం.

తూర్పుపంజాబు గ్రామస్థులు నిరాయుధులై వుండడంచేత వారు దెబ్బతింటున్నారు. తత్కారణంగా గ్రామాలను విడిచిపెట్టి పోతున్నారు.

రక్షణ శాఖ మంత్రి సర్దార్ బలదేవ్ సింగ్ తూర్పు పంజాబ్ గ్రామాలలో పర్యటన చేస్తుండగా, సరిహద్దుదాటి పశ్చిమ పంజాబునుంచి వచ్చిన ఒక గూండా గుంపును పారదోలడానికి బలదేవ్‌సింగ్‌తోగల సైనికులు కాల్పులుజరిపారని కూడా విశ్వసనీయంగా తెలుస్తున్నది.

తూర్పు పంజాబులో కలహాలు తగ్గిపోతున్నవనడంలో సందేహం లేదు కాని, పశ్చిమ పంజాబులో హత్యలు, గృహదహనాలు, దోపిడీలు విచ్చలవిడిగా జరుగుతున్నట్లు అతి విశ్వసనీయ వార్తలద్వారా తెలుస్తున్నది.

## పంజాబ్ సంస్థానాల సమాఖ్యా స్థాపన
### సంస్థాన ప్రజామండలి ఖండన

సిమ్లా, ఆగస్టు 25—

అఖిలభారత సంస్థాన ప్రజామండలి అధ్యక్షుని నేతృత్వాన జరిగిన బహిరంగసభలో పంజాబ్ సంస్థానాల సమాఖ్య స్థాపనను ఖండిస్తూ ఒక తీర్మానం చెయ్యబడింది.

సంస్థాన ప్రజాప్రతినిధులతో సంప్రదించకుండా నరేంద్రులు ఈ సమాఖ్య స్థాపనకు పూనుకొంటున్నారని తీర్మానంలో వివరించబడింది.

పంజాబ్ సంస్థానాల నరేంద్రులు ప్రజాభీష్టాన్ని అనుసరించి నూతనవ్యవస్థానిర్మాణానికే పూనుకోవలసిందని కూడా తీర్మానంలో హెచ్చరిక చేయబడింది.

బిలాస్‌పూర్‌రాజా ఆగస్టు 15 వ తేదీన జాతీయ పతాకను అగౌరవపరిచారని ఆయన అక్రమ చర్యను ఖండిస్తు సభవారు మరొక తీర్మానం చేశారు.

తక్కిన మంత్రులు ఉత్తరం పంపారు. శాంతి భద్రతల స్థాపనలో వారు ఉద్యోగులందరు సమష్టితను, దృఢ సంకల్పంతోను, నిష్పక్షపాతంతోను ప్రవర్తించవలసి అత్యవసరమని కూడా ఆ ఉత్తరంలో వివరించబడింది.

## ఢిల్లీలో కొన్ని ప్రాంతాలలో కర్ఫ్యూ

న్యూఢిల్లీ, ఆగస్టు 25—

ఢిల్లీలో నిన్న అశాంతి ప్రబలిన కొన్ని ప్రాంతాలలో నేడు ముందు జాగ్రత్తకొరకై సాయంకాలం 4.30 గంటలనుంచి తిరిగి ఉదయం 5.30 గంటలవరకు కర్ఫ్యూ ప్రవేశపెట్టబడింది.

## ఢిల్లీలో గృహదహనం

పాత ఢిల్లీలో సబ్జిమండి ప్రాంతంలో నిన్న సాయంకాలం దుండగులు ఒక ఇంటిని దగ్ధపరిచారు. ఆస్తులను దోచుకున్నారు. ఆ ప్రాంతంలో నాలుగు ఇళ్లను స్వాధీనపరచుకోడానికి కూడా వారు ప్రయత్నించినట్లు ఢిల్లీ డిప్యూటీ కమిషనర్ తెలుపుకున్నారు. ఈ సందర్భంలో ముగ్గురు అరెస్టుచేయబడినారు. దోచుకోబడిన ఆస్తికూడా స్వాధీనపడింది.

## పశ్చిమ పంజాబ్‌లో దారుణ పరిస్థితులు
### వార్తలు పైకి పొక్కకుండా పాకిస్తాన్ మంత్రుల ప్రయత్నాలు

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 25—

పండిట్ నెహ్రూ, సర్దార్ బలదేవ్‌సింగ్‌ల ఆగమన కారణంగా పంజాబ్ సంఘటనలపై దేశం దృష్టి కేంద్రీకృతమైన కరాచీ, లాహోర్‌లలో పాకిస్తాన్ మంత్రులు పశ్చిమ పంజాబ్ వార్తలేమి బయటకు పొక్కకుండా పూర్తిగా మరుగుపరుస్తున్నారు.

లాహోర్ నుండి ఇతర ఇండియా ప్రాంతాలతో టెలిగ్రాఫ్, టెలిఫోన్ సౌకర్యాలు పూర్తిగా భేదించబడ్డాయి. వీటిని తిరిగి స్థాపించడానికి ఇంతవరకు ఎట్టి ప్రయత్నం జరగలేదు.

పండిట్ నెహ్రూ ఈమధ్య జలంధర్ అమృతసర్‌లకు వెళ్ళి రావడంవల్ల పంజాబులో ఎంతటి విపరీతమైన దారుణ కృత్యాలు జరిగిపోయాయో స్పష్టంగా తెలియవచ్చింది. లాహోర్, సియాల్‌కోట్, షేకూపురా, గుజరాత్ మున్నగు నగరాలనుంచి పారిపోయి వచ్చిన బాధ్యతగల గౌరవనీయులైన పౌరులు హృదయవిదారకములైన తమ దుఃఖగాథలను చెబుతున్నారు. పశ్చిమపంజాబ్‌లోని ఈ భయంకర పరిస్థితి స్వభావాన్ని ఇండియా అధికారులు గ్రహించేవుంటారు అంచుకనే డిప్యూటీ హైకమిషనర్ సర్దార్ సంపూర్ణసింగ్‌నేడు లాహోర్ వచ్చారు. ఆయన పరివారం ఒక ప్రత్యేక విమానంలో రేపు లాహోర్ చేరుతున్నారు.

రాజ్యాంగ పరిషత్తులో పంజాబ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నా బి. ఎల్. సోంధీ, గురుముఖ్ సింగ్, ముసాఫిర్ రణవీర్‌సింగ్, దివాన్ చమన్‌లాల్ మున్నగు సభ్యులనేకమంది, తూర్పు, పశ్చిమ పంజాబ్‌లకొకసారివచ్చి తమ పలుకుబడినంతను వినియోగించి అచ్చటి ఘోరహత్యాకాండను, గృహదహనాలను అంతమొందించవలసిందని ఆహ్వానించబడుతున్నారు.

పంజాబ్‌లోని పోలీసు దళాలలో అత్యధిక సంఖ్యాకులు ముస్లిములే కావడంవల్ల తూర్పు పంజాబ్ అధికార్లు తగినంత పోలీసు సిబ్బంది లేక ఏమీ చెయ్యలేక పోతున్నారు. తూర్పు పంజాబ్‌లో పరిపాలనా వ్యవహారాలకు అవసరమైన సిబ్బంది కూడా కావలసినంతగా లేదు.

సంయుక్తరక్షణ సంఘ సమావేశం ఒకటి నేటి ఉదయం జరపబడింది. పాకిస్తాన్ మంత్రులు కూడా వచ్చినపిమ్మట బుధవారంనాడు ఈ సంఘ సర్వసభ్య సమావేశం జరుగుతుందని తెలుస్తున్నది. ఆ సమావేశంలో కాందిశీకుల మార్పిడి, వారికి మార్గంలో రక్షణ యేర్పాట్లు, సరిహద్దు రక్షణ బలాలకు సంబంధించిన కట్టుదిట్టాలు మున్నగు విషయాలు ఆ సమావేశంలో నిశ్చయించబడగలవని తెలుస్తున్నది.

## తూర్పు పంజాబ్ మంత్రులు
### అమృతసర్ ఆగమనం

అమృతసర్, ఆగస్టు 25—

తూర్పు పంజాబ్ గవర్నర్ సర్ చందూలాల్ త్రివేది, ప్రధాని డాక్టర్ గోపీచంద్ భార్గవ, హోంశాఖామంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేటి మధ్యాహ్నం విమానంలో యిక్కడకు వచ్చారు.

సర్ త్రివేది మేజిస్ట్రేటులు, పోలీసు ఉద్యోగులతో సభజరిపి జలంధర్‌కు ఈ సాయంత్రం విమానంలో బయలుదేరి వెళ్ళారు.

డాక్టర్ భార్గవ, సర్దార్ స్వరణ్‌సింగ్ గుర్దాస్‌పూర్, ఫిరోజ్‌పూర్ జిల్లాలలో పర్యటిస్తారు.

## ఇండియాలోని మైనారిటీలకు ప్రత్యేక నియోజకవర్గాలు
### అవసరంలేదని ముస్లింలీగు సభ్యుల నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 25—

ఇండియా రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో మైనారిటీల ఉపసంఘంవారి నివేదికపై చర్చలు జరిగే సందర్భంలో మైనారిటీలకు ప్రత్యేక నియోజక వర్గాలు కావాలనే వాదన చేయకూడదని రాజ్యాంగ పరిషత్తులోని ముస్లిం లీగ్ సభ్యులు నిర్ణయించుకొన్నారని నమ్మకంగా తెలుస్తున్నది. ఆ కారణంగా ప్రజా జనాభాప్రాతిపదికమీద మైనారిటీలకు కొన్ని సీట్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి సంయుక్త నియోజకవర్గాలు ఉండాలని మైనారిటీల ఉపసంఘంవారి సూచనలను అంగీకరించాలని కూడా నిర్ణయించుకొన్నారట. అయితే రాజ్యాంగ పరిషత్తు ఒక్క సూచనను మాత్రం చేస్తారట. ఏ ముస్లిం ప్రతినిధి ముస్లిం జనాభాలో నూటికి 30 మంది ఓట్లనుకూడా పొందలేరో ఆ ముస్లిం ప్రతినిధి ఎన్నిక కాబడినట్లుమాత్రం ప్రకటించకుండా వుంచే నిబంధన చేయాలని వారు చేయదలచుకొన్న సూచన సారాంశమని కూడా తెలుస్తున్నది.

## పశ్చిమ బెంగాల్ మంత్రివర్గ పునర్నిర్మాణం

కలకత్తా, ఆగస్టు 25—

పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ పి. సి. ఘోష్ ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనాయకులతో సమాలోచనలు జరిపి నిన్నమీదట కలకత్తాకు తిరిగివచ్చారు. ఇక పశ్చిమ బెంగాల్ మంత్రివర్గ పునర్నిర్మాణం జరగవచ్చునని ఇక్కడి రాజకీయవర్గాలు ఊహిస్తున్నవి.

బహుశా ఇట్టి మార్పు త్వరలో జరగవచ్చునట. ప్రస్తుతం వున్న మంత్రులు ముగ్గురు రాజీనామా చేస్తారనీ, ఇద్దరు కొత్తమంత్రులు నియమించబడుతారనీ, మంత్రివర్గంలో మొత్తం తొమ్మిదిమంది మంత్రులుండేలాగ పునర్నిర్మాణం జరగవచ్చునని తెలుస్తున్నది.

1 వ పేజీ తరువాయి

## జావా యుద్ధం

పెక్కచోట్ల డచ్ సైనికులు చుట్టివేతచర్యలు జరుపుతున్నారని కూడా డచ్ సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

మధ్య జావాలోని సలాటిగానగర, మధుర దీవికోని కమాల్‌దగ్గర, పశ్చిమ జావాలోని చెరిబాన్‌కు దక్షిణాన, సుకబూమిదగ్గర భీషణంగా పోరాటం జరుగుతున్నట్లు తెలియవస్తున్నది.

## డచ్ బలాలచే బ్యాగిస్ విమానాశ్రయం ఆక్రమణ

బటేవియా, ఆగస్టు 24—

తూర్పుజావాలోని మలాంగ్ దగ్గరవున్న బ్యాగిస్ విమానాశ్రయాన్ని డచ్‌బలాలు టాంకులు, వైమానికదళం సహాయంతో ఆక్రమించుకొన్నవని ఇండొనీసియన్ రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

బ్యాగిస్‌కు ఉత్తరంగా నాలుగుమైళ్లదూరంలోని పెంగ్‌కోల్ విమానాశ్రయంకోసం నిన్నటినుంచి పోరాటం జరుగుతున్నదని కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

## యుద్ధ విరమణకు పిదప డచ్ సైనికుల నష్టాలు

ఇండొనీసియన్ రిపబ్లికనులపై జరిపిన పోలీస్ చర్యలలోను యుద్ధవిరమణకు పిమ్మట నిహతులైన డచ్ సైనికుల సంఖ్యే ఎక్కువని నేటి డచ్ సైనిక ప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

పోలీస్ చర్యలలో డచ్ సైనికులు 252 మంది నిహతులుకాగా యుద్ధవిరమణకు పిమ్మట 259 మంది నిహతులైనారని ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

బటేవియాకు తూర్పున 20 మైళ్ళ దూరంలో లిజిటూరం దెల్టాలో డచ్‌సైనికులు చుట్టివేతచర్యలు జరుపుతున్నారని, మధ్య జావాలోని సలాటిగా దగ్గర, తూర్పు జావాలో పెక్కచోట్ల సైనిక సంచలనం అధికంగానే వున్నదనికూడా డచ్ సైనిక ప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

## చైనీస్ రాయబారికి ఆహ్వానం

సింగపూర్‌నుంచి ఈ వారం బయలుదేరి జోగ్జకార్తాకువస్తున్న రెండు రెడ్‌క్రాస్ విమానాలలో ఏదో ఒకదానిలో వచ్చి, రిపబ్లికన్ ప్రాంతాలలోని చైనీస్ ప్రజల పరిస్థితిని స్వయంగా గమనించవలసిందని ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రభుత్వం నేటి రాత్రి రేడియోలో బటేవియాలోని చైనీస్ రాయబారి మిస్టర్ టిసియాంగ్ చియా సుంగ్‌ను ఆహ్వానించింది.

జోగ్జకార్తాకు రెడ్‌క్రాస్ విమానంలో వెళ్లరావడానికి టిసియాంగ్ డచ్ అధికారుల అనుమతి కోరుతున్నారట.

## ఇండియానుంచి మందుల సహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 24—

ఇండొనీసియన్ రెడ్ క్రాస్ సంస్థ విజ్ఞప్తి ఫలితంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ 1,000 పౌనుల మందులు, శస్త్రచికిత్సకు అవసరమైన వస్తుసామగ్రి మొన్న శనివారంనాడు కలకత్తానుంచి విమానంలో పంపింది.

ఈ సరపాలతో ముగ్గురు డాక్టర్లు ఢిల్లీనుంచి డాక్టర్ నియాజ్, కలకత్తానుంచి డాక్టర్ సేన్, డాక్టర్ రాయ్ బయలుదేరి వెళ్ళారు.

## సెమరిండాకు వాన్‌మూక్ పయనం

డచ్చి లెఫ్టినెంట్ గవర్నర్ జనరల్ డాక్టర్ వాన్‌మూక్ నేటిఉదయం తూర్పు బోర్నియో కోస్తాలోని సెమరిండాకు విమానంపై బయలుదేరి వెళ్ళారని బటేవియా రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

రేపు జరగనున్న తూర్పు బోర్నియో ఫెడరల్ కౌన్సిల్ సంస్థాపనోత్సవంలో పాల్గొని, రేపు రాత్రిగాని, బుధవారంగాని బటేవియాకు తిరిగి వస్తారు.

తూర్పు బోర్నియోలోని అయిదు స్వపరిపాలనాధికారయుత సంస్థానాలు మే 1 వ తేదీని సెమరిండాలో సమావేశమై సాంఘిక, ఆర్థికరంగాలలో పరస్పర సహకారం నెరపుకోవడానికి అంగీకరించడం ఫలితంగానే ఈ ఫెడరేషన్ ఏర్పడినట్లు కూడా బటేవియా రేడియో చెప్పింది.

## శ్రీ భట్టిప్రోలు సూర్యప్రకాశరావుగారి నిరశనవ్రతం
### తమ విజ్ఞప్తికి ప్రధాని సమాధానం ఇవ్వని కారణంగా

(మన విలేఖరి)

బాపట్ల, ఆగస్టు 23—

1930 నుండి కాంగ్రెసులో పనిచేస్తున్న శ్రీ భట్టిప్రోలు సూర్యప్రకాశరావుగారు నిన్నటినుండి నిరశనవ్రతం ప్రారంభించారు. ఆయన స్థానిక సబ్ మేజస్ట్రేటుకు నోటీసు యిచ్చి, తాలూకా ఆఫీసు వరండాలో ఉపవాసం చేస్తున్నారు.

సుమారు 10 రోజుల క్రిందట ఆయన మద్రాసు ప్రధానమంత్రికి పోలీసువారు తమ రికార్డులలో తన విషయమై అన్యాయంగా వ్రాసిన సంగతులను గురించి తెలియజేస్తూ వ్రాశారు. ఆవిషయమై తగు విచారణ జరపాలని ఆయన మంత్రిని కోరారు. దానికి ప్రధానమంత్రి సమాధాన మియ్యనందున ఆయన నిరశనవ్రతం పూనినట్లు తెలుస్తున్నది.

## గుంటూరుజిల్లా రాజకీయ బాధితుల మహాసభ

తెనాలి, ఆగస్టు 21—

గుంటూరుజిల్లా రాజకీయ బాధితుల మహాసభ సెప్టెంబరు 6 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు శ్రీ కాగి విశ్వనాధానుగారి అధ్యక్షతను తెనాలి రత్నాటాకీస్ హాలులో జరుగుతుందని శ్రీ అగురు సుబ్బారెడ్డిగారు ప్రకటన చేస్తున్నారు. శ్రీ తాడి వెంకటప్పయ్యగారు సభను ప్రారంభిస్తారు.

# "జపాన్ నుంచి దాని సామ్రాజ్యాన్ని ఊడబెరకాలి"

## "పసిఫిక్ ప్రాంతంలో మా ప్రస్తుత ప్రతిపత్తికి భంగం వాటిల్లరాదు"

### జపానుతో జరగదగు సంధి విషయమై ప్రారంభంకానున్న కామన్‌వెల్తురాజ్యాల సభ సందర్భంలో బ్రిటిష్ ప్రభుత్వవైఖరి వివరణ

కాన్‌బెరా, ఆగస్టు 25—

జపాన్ శాంతి ఒడంబడికపై బ్రిటిష్ కామన్వెల్తు రాజ్యాల సమాలోచనలు రేపు ప్రారంభమౌతాయి. కొత్త డొమినియన్ రాజ్యాలైన ఇండియా, పాకిస్థాన్‌ల ప్రతినిధులు ఈ సమాలోచనలలో పాల్గొంటున్నారు. ఇండియా తరఫున సర్ బి. రామారావు (జపాన్‌లో భారత ప్రతినిధి) కె. ఎల్. పంజాబీలు, పాకిస్థాన్ తరఫున మిస్టర్ ఎం. ఆర్. ఇస్ఫహానీ, బ్రిగేడియర్ షెర్ అలీఖాన్‌లు ప్రతినిధులుగా నియమించబడ్డారు.

జపాన్ శాంతి సంధి సమాలోచనలపట్ల బ్రిటన్ దృక్పథాన్ని బ్రిటిష్ కామన్వెల్తు రిలేషన్స్ మంత్రి లార్డ్ అడిసన్ వివరిస్తూ, జపాన్‌కు సామ్రాజ్యం ఏమీ లేకుండాచేసి, జాపనీస్ దీవులపై మాత్రమే దానికి ఆధిపత్యాన్ని యివ్వాలన్నాడు. అయితే, ఆర్థికంగా అది స్వయంపోషకంగా వుండాలని ఇతర రాజ్యాలపై ఆధారపడవలసిన పాటిగా జపాన్‌ను దివాలా తీయించరాదని కూడా ఈయన అన్నాడు.

జపాన్ శాంతిఒడంబడిక ముసాయిదాను కేవలం అగ్రరాజ్య చతుష్టయం మాత్రమేగాక జాపనీస్ యుద్ధంతో ప్రత్యక్ష సంబంధంగల అన్ని రాజ్యాలు సిద్ధంచెయ్యాలన్న ఆస్ట్రేలియా ప్రతిపాదనను లార్డ్ అడిసన్ బలపరిచాడు.

ఈ సందర్భంలో ఓంప్రథమంగా అమెరికా ఒక ప్రతిపాదనచేస్తూ 11 రాజ్యాలుకూడా ఒడంబడికపై సమాలోచనలు జరపాలనగా, రష్యా అగ్రరాజ్య పంచకంమాత్రమే ఒడంబడికను సిద్ధం చెయ్యాలని ఏకరువు ప్రతిపాదన చేసింది.

లార్డ్ అడిసన్ సూచించిన ఇతర విషయాలు ఇవి

"అట్లాంటిక్ సముద్రంలో గల తన బాధ్యతల పట్లనే శ్రద్ధాసక్తులను కేంద్రీకరించగలగడానికై పసిఫిక్ సముద్రంలోని బాధ్యతలను వేటినీ బ్రిటన్ వదులుకొన దలచుకోలేదు.

"ఎసిఫిక్‌లో-మలయా ద్వీపకల్పంలో, సింగపూర్, హాంగ్‌కాంగ్‌లలో అనేకబాధ్యతలు-నౌకా బలానికి సంబంధించినవికూడా బ్రిటన్‌కు వున్నవి.

"యాల్టాలో జరిగిన రహస్యపు ఒడంబడిక ప్రకారం మెరైల్ దీవులను రష్యాకు వదిలివేస్తే అవి బ్రిటన్ వ్యాఖ్యానంచేసివుంటే అవి ఆ వాగ్దానాన్ని నెరవేర్చుకోగలము.

"వాషింగ్టన్ సమావేశంలో వీటో ప్రయోగం జరపరాదని బ్రిటన్, ఆస్ట్రేలియాలు రెండు అంగీకరించినవి."

జపాన్ శాంతిసంధి సమాలోచనలలో ఆస్ట్రేలియా ముఖ్యంగా జపాన్ సామ్రాజ్య విభజన జరగాలనీ, మధ్య పసిఫిక్ దీవులలో అమెరికా ఆధిపత్యం ఏర్పడాలనీ, జపాన్‌లో ఆర్థిక సుస్థిరతకు దోహదమీయగల విధానం నిర్ణయించబడాలనీ ప్రతిపాదించ వచ్చునని కాన్‌బెరాలోని అధికారవర్గాలవారు విశ్వసిస్తున్నారు.

బ్రిటిష్ కామన్వెల్తు దేశాల ప్రతినిధులు రేపు ప్రారంభం కానున్న తొలిసమావేశానికి తుది ఏర్పాట్లు జరుపుతున్నారు.

బ్రిటిష్ ప్రతినిధివర్గ నాయకుడు లార్డ్ అడిసన్‌తోపాటు బ్రిటిష్ దేశీయమంత్రి మిస్టర్ హెక్టర్ మెక్‌నీల్, ఆస్ట్రేలియాలోని బ్రిటిష్ హైకమిషనర్ మిస్టర్ ఇ. జె. విలియమ్స్, జపానులోని బ్రిటిష్ కామన్వెల్తు దేశాల ఆక్రమణ సైన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్ హోరేస్ సి. రాబర్ట్సన్-ఈ సంభాషణలలో పాల్గొంటారు.

కెనడా ప్రతినిధివర్గానికి కెనెడియన్ ప్రభుత్వం రక్షణ మంత్రి మిస్టర్ బ్రూక్ క్లాక్స్‌టన్, న్యూజీలెండ్ ప్రతినిధిగా ప్రధాని మిస్టర్ పీటర్‌ఫ్రేజర్, దక్షిణాఫ్రికా తరఫున న్యాయశాఖామంత్రి మిస్టర్ హెచ్. జి. లారెన్స్ ఈ సమాలోచనలలో పాల్గొంటారు.

జపాన్ భవిష్యత్తు సమష్టి నిర్ణయం జరగడం కోసమే ఆస్ట్రేలియా ఈ సమావేశాన్ని తలపెట్టింది. రెండు వారాలపాటు ఈ సమావేశానికి ఎక్కువ వ్యవధి పట్టదనీ, వాషింగ్టన్‌లో ఈ ఏడాదిలోనే ఆ తర్వాత జరగనున్న 11 రాజ్యాల సమాలోచనలకు ఇది వాందిగా గలదని తెలుస్తున్నది.

### చిత్తు ఒడంబడిక సిద్ధం కావచ్చు

లండన్, ఆగస్టు 25—

బ్రిటిష్ కామన్వెల్తు రాజ్యాలు జరుపుతున్న ఈ సమావేశంలో జపాన్ భవిష్యత్తుకు సంబంధించిన ఒక చిత్తు ఒడంబడిక సిద్ధం కావచ్చునని తెలియవస్తున్నది.

యూరోపియన్ శాంతిఒడంబడికలపై ఏర్పడిన ప్రతిష్టంభనలో పడే గాక జపాన్‌కు సంబంధించిన పెద్ద సమస్యలను కాన్‌బెరా సమావేశం సులభంగా పరిష్కరించవచ్చునని అనుకుంటున్నారు.

. జపాన్ ఆక్రమణ జనరల్ మెకార్థర్ నాయకత్వంలోనే ఆక్రమించబడి వుండవలసివుండగా ఆర్థిక సమస్యలను సంఘటించడంలో కష్టమేమీ వుండబోదనికూడా పెద్దలుకొంత సూచిస్తున్నారు.

కొరియా సమస్యను, కాన్‌బెరా సభలో సంబంధం లేదనీ, కొరియా సమస్యపై రష్యా, అమెరికాలమధ్య సంభాషణ ఉపసంహరించి వచ్చే నవంబరులో విదేశాంగమంత్రుల సమావేశమైనప్పుడు చర్చింపవచ్చు ననీ అంటున్నారు.

కాన్‌బెరా సమావేశంలో కామన్వెల్తు దేశాల ప్రతినిధులు చర్చించే ప్రధాన సమస్యలు ఇవి.

మొదటిది: జపాన్ యుద్ధ పరిహారాలు. రెండవది: పారిశ్రామికోత్పత్తులు. మూడవది: జపాన్ వాణిజ్యం. ఈ సందర్భంలో అమెరికన్ వాణిజ్య సంస్థలకే జనరల్ మెకార్థర్ అధిక ప్రాధాన్యం ఒసగుతున్నాడన్న విమర్శ రేగుతున్నదని కొందరు భావిస్తున్నారు.

### సోవియెట్ రష్యాకు అమెరికా హెచ్చరిక

#### కొరియా రాజకీయాలలో కలుగజేసుకోవలదని

సియోల్, ఆగస్టు 24—

కొరియా రాజకీయ సమస్యలలో జోక్యం కలిగించుకోవలదనీ, ముఖ్యంగా అమెరికన్ వ్యతిరేక రాజకీయపక్షాలను బలపరచవలదనీ నేడు అమెరికన్ ప్రభుత్వం రష్యాను హెచ్చరించింది.

సియోల్‌లోని అమెరికన్ ప్రతినిధి మేజర్ జనరల్ ఆల్బర్ట్ బ్రౌన్ రష్యన్ ప్రతినిధివర్గానికి ఈ హెచ్చరికను అందజేశాడు.

#### అమెరికాపై రష్యా ఆరోపణ

మాస్కో, ఆగస్టు 23—

భద్రతాసంఘసభ కార్యక్రమానికి అడ్డు కలిగిస్తున్నది రష్యా మిత్రకాదనీ, భద్రతాసంఘసభలోని అమెరికన్ ప్రతినిధియే అని మాస్కో రేడియో నేడు వ్యాఖ్యానించింది.

ముఖ్యం గ్రీస్, ఆతర్వాత గ్రీస్ పరిసర రాజ్యాల విషయంలోను—ఇప్పుడు ఇండొనేసియా విషయంలోను విపరీతప్రతిపాదనలు చెయ్యడం ద్వారా అమెరికన్ ప్రతినిధే భద్రతాసంఘసభ కార్యక్రమాన్ని నిరోధిస్తున్నాడని కూడా మాస్కో రేడియో వ్యాఖ్యాత అన్నాడు.

### గ్రీస్‌లో సాల్డిరాస్ సమాలోచనలు

#### కొత్తమంత్రివర్గ నిర్మాణం సందర్భంలో

ఏథెన్స్, ఆగస్టు 24—

కొత్తమంత్రివర్గం నిర్మించవలసినదిగా పాల్ రాజుచే ఆదేశించబడిన పాపులిస్టు నాయకుడు ముస్యూర్ కాన్‌స్టాంటిన్ సాల్డిరాస్ కొత్త మంత్రివర్గనిర్మాణాన్నిగురించి రాజకీయ పక్షనాయకులందరితోను సంప్రతింప నారంభించాడు.

ఒకప్పుడు ప్రధానిగా వున్న లిబరల్ పక్షనాయకుడు ముస్యూర్ థెమిస్టోక్లిస్ సోఫోలిస్‌నుకూడా కలుసుకొన్నాడు.

స్వదేశ వ్యవహారాలపట్ల అనుసరింపదగు విధానంపై ఏర్పడిన అభిప్రాయభేదాల కారణంగా డిమిట్రియోస్ మాక్సిమోస్ ప్రభుత్వం నిన్న రాజీనామా ఇచ్చినప్పటినుంచి ఏథెన్స్‌లో ప్రభుత్వ విషయిక పరిణామాలను ఇక్కడి అమెరికన్ రాజకీయవర్గాలవారు శ్రద్ధగా గమనిస్తున్నారు.

ఏథెన్స్‌లోని అమెరికన్ రాయబారి మిస్టర్ లింకన్ మెక్వీగ్ నిన్న రాత్రి పాల్ రాజును కలుసుకున్నాడు. సమావేశానంతరం "మేము మరింత మితవాద వైఖరి ప్రాతినిధ్యంగల ప్రభుత్వం ఏర్పడాలనే ఆశిస్తున్నాం. ఈ సందర్భంలో అవసరమైన తోడ్పాటునివ్వడానికి, సలహాల నివ్వడానికి అమెరికనులు ఇక్కడవున్నారు. మాకు ఏ పార్టీలతోగాని, వ్యక్తులతోగాని నిమిత్తం లేదు.

### "మా కుటుంబాలకు రక్షణ కల్పించాలి"

#### పాకిస్థాన్ ప్రభుత్వపు ఉద్యోగుల తీర్మానం

కరాచీ, ఆగస్టు 25—

పాకిస్థాన్ ప్రభుత్వంలో పనిచేస్తున్న అనేకమంది ఉద్యోగులు నేటి ఉదయం తమ ఆఫీసుల నుంచి బయటికివచ్చి, సెక్రటేరియట్ ఆవరణలో ఒక బహిరంగసభ జరిపారు. పంజాబ్‌లోని జిల్లాలలోని ప్రాంతాలలో నివసిస్తున్న తమ కుటుంబాలకు ప్రభుత్వంవారు రక్షణకల్పించాలనీ, ఈ విషయంలో వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని పాకిస్థాన్ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. ఈ విషయాన్నిగురించి పాకిస్థాన్ గవర్నర్ జనరల్‌కు, ప్రధానికి తెలియజేయడానికిగాను ఒక రాయబారవర్గాన్నికూడా ఈ సమావేశంలో నియమించారు.

88 ఏళ్ళ ప్రాయం గల లిబరల్‌పక్షనాయకుడు సమావేశ ఫలితాన్ని కొత్త మంత్రివర్గంతో సహకరించవలసిందన్న సాల్డిరాస్ కోరికను తిరస్కరించారు.

#### నిగ్రియాపై గోరిల్లాల దాడి

ఏథెన్స్, ఆగస్టు 24—

ఉత్తర మాసిడోనియాలోని నిగ్రియాపట్టణంపై జరిపిన రెండవ ముట్టడిలో గ్రీకు గోరిల్లాలు ఆ పట్టణాన్ని అగ్నిదగ్ధంచేశారని తెలుస్తున్నది.

రాత్రంతా పట్టణం దగ్గర తీవ్రపోరాటం జరిగిందని సెలోనికానుండి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి

### యు. పి. మంత్రివర్గ పునర్నిర్మాణం

#### సోషలిస్టులు మంత్రులుగా నియమించబడతారా?

లక్నో, ఆగస్టు 24—

డాక్టర్ కట్జూను, ఒరిస్సా గవర్నరుగానూ, మిసర్ కిద్వాయిని, డొమినియన్ ప్రభుత్వ సభ్యుడుగానూ నియామకంచేయడంవల్ల యు. పి. మంత్రివర్గంలో ఏర్పడిన ఖాళీలలో ప్రధాని పంత్ ఇంకా ఎవరినీ నియమించలేదు.

పై ఇద్దరిమంత్రులకు బదులుగా ఏర్పాటుచేయవలసినవారిని గురించి రాష్ట్రకాంగ్రెసుకమిటీలోని వివిధవర్గాలవారు అప్పుడే ప్రచారం సాగించారు. మంత్రివర్గంలో కిసాన్ కాంగ్రెసువారినికూడా తీసుకోవాలని కొంతమంది సలహా ఇస్తున్నారట. పరిపాలనా బాధ్యత భారతీయులవశం చేయబడింది గనక, రాష్ట్రపరిపాలనా వ్యవహారాలలో ఇతోధికంగా తోడ్పడగలిగిన మేధావంతులైన కొందరువ్యక్తులు రాష్ట్రంలో వున్నారు కనుక, వారిని మంత్రులుగా నియమించడంవల్ల రాష్ట్రపరిపాలన చక్కగాజరగడానికి అవకాశాలు ఉన్నవని ఈ వర్గంవారు చెబుతున్నారు. అదీకాక డొమినియన్ మంత్రివర్గాన్ని ఉదాహరణ కూడా వీరు చూపిస్తున్నారట.

యు. పి. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలో అధిక సంఖ్యాకులు సోషలిస్టులు ఉన్నారని రాష్ట్రమంత్రివర్గానికి, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీకి మధ్య పరస్పర సహకారమును బ్బాధ్యము ఏర్పడాలంటే ఒకరిద్దరినైనా లేక ఇద్దరినైనా సోషలిస్టులను మంత్రులుగా తీసుకోవాలని కొందరు సూచిస్తున్నారు. అయితే, మంత్రుల సంఖ్యను 12 వరకు పెంచవలసివస్తే, ఇలాచేస్తే మంత్రులు తమ శాఖలను సమర్థతతో వ్యవహరించడానికి వీలుగా ఉంటుందని కొందరు సూచిస్తున్నారట. ఇలా జరిగితే ప్రధాని పంత్‌కు కొంతకాలవ్యవధి చేకూరుతుందని, రాష్ట్రానికంతటికీ సంబంధించిన వ్యవహారాలను గురించి శ్రద్ధవహించడానికి వీలుంటుందని కూడా వీరు చెబుతున్నారట.

### తల్చేర్ సంస్థానంలో దౌర్జన్యం

#### స్వాతంత్ర్యదినోత్సవంలో అరెస్టులు, సస్పెన్షన్లు

కటక్, ఆగస్టు 24—

స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో తల్చేర్ సంస్థానంలో కొన్ని అరెస్టులు జరిగాయని, అరెస్టు చేయబడిన వారిలో ఒక ఒరిస్సా ప్రభుత్వోద్యోగికూడా వున్నాడని తెలుస్తున్నది.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో జరిగిన సమావేశాలలో పాల్గొన్నందుకు కొందరుసంస్థానోద్యోగులు సస్పెండు చేయబడ్డారు.

తల్చేర్ సంస్థానం తూర్పు సంస్థానవర్గంలో కలదు.

### గ్వాలియర్ హిందూసభ నాయకుల అరెస్టు

గ్వాలియర్, ఆగస్టు 25—

చట్టవిరుద్ధ చర్యలకుదిగి శాంతిభద్రతలకు భంగంగా ప్రవర్తించారని గ్వాలియర్ ప్రజాశాంతి, రక్షణ చట్టం క్రింద సంస్థాన హిందూసభ నాయకులు కొందరు నేటిఉదయం అరెస్టుచేయబడ్డారని సంస్థాన ప్రభుత్వం ప్రకటించింది.

### బీహారులో కలకత్తా విజయ ప్రభావమ్యాతులు

#### గాంధీజీకి మేజర్ జనరల్ షానవాజ్ వివరణ

కలకత్తా, ఆగస్టు 25—

మేజర్ జనరల్ షానవాజ్‌ఖాన్ నేటిమధ్యాహ్నం గాంధీజీతో సంభాషించారు.

షానవాజ్ ప్రస్తుతం బీహారులో పునరుద్ధరణ కార్యక్రమం జరుపుతున్నారు. కలకత్తాలో గాంధీజీ సాధించిన హిందూముస్లిం సామరస్యం బీహారులో సత్ఫలితాలు కలిగిస్తున్నదని, హిందువులు ముస్లిములు చేయెత్తి ఆహ్వానిస్తున్నారని షానవాజ్ గాంధీజీకి తెలిపారు.

బీహార్ పునరుద్ధరణ కార్యక్రమంలో సహకరించవలసిందని ముస్లింలీగును బీహార్ ప్రభుత్వం ఆహ్వానించాలని షానవాజ్ గాంధీజీకి సూచించారు. తన సూచనలను గాంధీజీ అంగీకరించారని షానవాజ్ అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో అన్నాడు.

#### పంజాబీల రాయబారం

సర్దార్ నిరంజన్‌సింగ్ తాలిబ్ నాయకత్వంలో కొంత పంజాబీలు నేడు మహాత్మాను గాంధీజీ వద్దకు రాయబారం వెళ్లారు. నవఖాళీ పర్యటన తర్వాత పంజాబులో పర్యటించాలని గాంధీజీని వారు కోరారు.

శ్రీమతి ఎన్మారిలెర్నా (ఎం. ఎల్. ఎ) శ్రీమతి రాబర్ట్‌సన్, మిస్టర్ పెంటీస్, మిస్టర్ ఫ్రాంక్ ఆంటోనీ మొదలైనవారు కల ఆంగ్లో ఇండియన్ రాయబారవర్గం నేడు గాంధీజీని చూచింది.

### డాక్టర్ ఘోష్

#### చిట్టగాంగ్ వరదప్రాంతాలలో విమాన పర్యటనచేస్తాడట

కలకత్తా, ఆగస్టు 25—

పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ పి. సి. ఘోష్ త్వరలో చిట్టగాంగ్, నవఖాళీలోని వరదప్రాంతాలలో విమాన పర్యటన చెయ్యగలడని తెలుస్తున్నది.

తూర్పు బెంగాల్ మంత్రులు మిస్టర్ హమీదుల్‌హక్ చౌదరి, మిస్టర్ నూరుల్ అమీన్ నేడు ఢక్కానుంచి చిట్టగాంగ్‌కు విమానంలో బయలుదేరి వెళ్లారు. వరదప్రాంతాలలో వీరు పర్యటిస్తారట.

### ఇండియన్ రాజ్యాంగ పరిషత్తు

#### డొమినియన్ శాసనసభగా వ్యవహరించే అవకాశంలేదట

న్యూఢిల్లీ, ఆగస్టు 25—

ఇండియా రాజ్యాంగ పరిషత్తు ప్రస్తుతం డొమినియన్ శాసనసభగా వ్యవహరించే మార్గమేదీ లేదని రాజ్యాంగసభ కాంగ్రెస్ పార్టీ చీఫ్‌విప్ శ్రీ సత్యనారాయణసిన్హా యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా ప్రతినిధితో అన్నారు.

ఇప్పుడు ప్రధాన శాసనసభ కార్యక్రమం ఏమీ లేదనికూడా అన్నారు.

# పాలస్తీనాకు యూదీయుల అక్రమవలస ఆగకపోతే....

## ప్రతి యూదీయునకి పదిమంది అరబ్బులను అక్కడికి చేరుస్తామని జమాల్ హుస్సేన్ హెచ్చరిక

జెరూసలెం, ఆగస్టు 24—

"పాలస్తీనా సమస్యపై మిత్రరాజ్యసమితి అసెంబ్లీ చర్చ జరిపిన పిమ్మట కూడా యూదు శరణార్థులు అక్రమంగా వలస రావడం కొనసాగేపక్షంలో దానికి ప్రతిచర్యగా పరిసర అరబ్ రాజ్యాలనుంచి 20,000 మంది అరబ్‌లను పాలస్తీనాకు చేర్చుతా"మని పాలస్తీనా అరబ్ అగ్రనాయకుల సంఘ ఉపాధ్యక్షుడు జమాల్ హుస్సేనీ నేడు అన్నాడు.

"పరిసర అరబ్ రాజ్యాలనుంచి సోదర అరబ్ ప్రజలను గొనివచ్చి మాతోపాటు నగరాలలో-పట్టణాలలో-గ్రామాలలో నివసింపజేయడాని ఒక ప్రణాళికను పూర్తిగా సిద్ధంచేసి వుంచాం. మొదటి సంవత్సరంలో కనీసం 20,000 మంది అరబ్‌లను గొనివస్తాం. ఒక్కొ యూదు శరణార్థికి పదిమంది అరబ్‌ల వంతున అక్రమంగా పాలస్తీనాకు వలస వస్తూవుండగలరు"అని కూడా ఇతడు అమెరికా యునైటెడ్‌ప్రెస్ విలేకరి జరిపిన ఇంటర్వ్యూలో అన్నాడు.

పాలస్తీనా విచారణసంఘాన్ని గురించి మీ అభిప్రాయమేమని ప్రశ్నించగా జమాల్ హుస్సేనీ అన్నదిది:

"విచారణ సంఘం మిత్రరాజ్య ప్రణాళిక సూత్రాలను దృష్టిలో వుంచుకొనే వ్యవహరిస్తే అరబ్‌లకు అధికంగా మేలు ఒనగూడ గలదు. ఒకవేళ దానిని అలక్ష్యంచేసి, వారి ఇచ్ఛానుసారం వర్తిస్తే—ఎవరికీ ప్రయోజనం వుండదు.

"ఒకవేళ ఈ సమస్యను భద్రతాసంఘ సభలో విచారణకు పెడితే మేము సమ్మతిస్తాం. కాని మా అభిమతాలకు విరుద్ధమైన ఏ నిర్ణయాన్ని ఆమోదించం."

విశాల సిరియా నిర్మాణానికై ట్రాన్స్‌జోర్డాన్ రాజు అబ్దుల్లా చేస్తున్న యత్నాలనుగురించి ఇతడు అన్నదిది:

"ఈ ప్రయత్నం మీకు ఇష్టంలేదు. ఏమైనా అరబ్‌లీగ్ వ్యవహరించవలసిన సమస్య ఇది. అంతిమనిర్ణేతలు ప్రజలుకాని మేము కాదుగదా.

"యూదీయులపై మాకు పగలేదు. వారితో మేము పోరాడబోము. పెద్దపక్షాన ఒక విప్లవాన్ని మాత్రం లేవతీయగలం. ఎమెన్, అరేబియా, ఇరాక్, ఈజిప్టు, లెబనాన్, సిరియాలలోని అరబ్‌లు పాలస్తీనాలోని తమ సోదర అరబ్‌ల సహాయానికివస్తారు 1918 కి పూర్వం పాలస్తీనాలోవున్న యూదీయులకు సమానహక్కులు, అవకాశాలు ఇవ్వాలని మేము పూర్వపదవులు కోరాం. ఆ తర్వాత వచ్చినవారు మాత్రం విదేశీయులుగానే పరిగణించబడాలి. వారికోసం ప్రత్యేకంగా ఒకచట్టం అమలు జరపాలి."

### పెక్కుచోట్ల యూదుల నిరశన దీక్ష

లండన్, ఆగస్టు 25—

ఫ్రెంచి మెడిటరేనియన్ కోస్తానుంచి జర్మనీకి పంపివేయబడుతున్న 4,400 మంది యూదు శరణార్థులపట్ల సానుభూతిగా ఉదయంనుంచి సాయంకాలంవరకు నిరశనదీక్ష వహించవలసిందన్న పాలస్తీనా యూదీయుల విజ్ఞప్తిని అనుసరించి ప్రపంచంలోని పెక్కుదేశాలలో యూదు ప్రజలు నిరశనవ్రతం చేస్తున్నారు.

లండన్‌లోని యూదు యువజన సంఘం స్వామినాథనం జెతడస్ పెద్ద సమావేశం జరిపి బ్రిటిష్ కామన్వెల్తు దేశాలలోను సామ్రాజ్యంలోని ఇతర దేశాలలోనుగల యూదీయులు నిరశనవ్రతంచేసి సానుభూతి చూపాలని నిర్ణయించింది. వివిధ ప్రాంతాలలోని యూదు ప్రజలు ఈ నిర్ణయం తెలుపగలగడానికే జెక్‌పిన్ వారం రోజుల గడువుపెట్టింది.

జెరూ, బెంగ్లో, డెట్రాయిట్, జర్మనీలోని, అమెరికా అశాంత ప్రాంతాలలోని యూదు ప్రజలు నిరశనవ్రతం చేశారు. ...

### పెరాషూట్‌లతో తండోపతండాలుగా పాలస్తీనాలో దిగడానికి యూదుల యత్నం

న్యూయార్క్, ఆగస్టు 26—

పాలస్తీనాకు వెళ్లడానికి ఫ్రెంచి ప్రభుత్వం రఫ్ఫేల్‌కాఫ్ వ్యాసపోర్టును నిరాకరిస్తున్నందున, అతడు పెరాషూట్‌లో పాలస్తీనాలో దిగగలడని తెలుస్తున్నది.

అమెరికాలోని "పాలస్తీనా యూదు రాజకీయ సంఘం" వారు పైవిషయాన్ని సూచించారు. రఫ్ఫేల్ కాఫ్ ఈ సంఘం నాయకుడు.

ఈ సంఘంవారికి వచ్చిన తంతిలో ఈ క్రింది విధంగా తెల్పబడింది:

"పాలస్తీనాకు వెళ్లడానికి వ్యాసపోర్టు మళ్లీ నిరాకరించబడింది. అందుచేత పెరాషూట్‌లో పాలస్తీనాలో దిగదలచాను. పాలస్తీనాలో యూదులు తండోపతండాలుగా దిగవలసిన రోజు నాటికి అందరూ తయారుగా వుండవలసింది."

పాలస్తీనాలో యూదులు అశేషంగా ఒక్కరోజున దిగాలని సంకల్పింపబడింది. ఆరోజును "యూదు విజయదినం" అంటున్నారు.

ఆ విజయదినం సందర్భంగా యేర్పాటుచెయ్యడానికి రఫ్ఫేల్‌కాఫ్ వెళ్లదున్నాడని న్యూయార్క్ ప్రధాన కార్యాలయంవారు అంటున్నారు.

కైరో, ఆగస్టు 25—

తిరువాన్సూర్ సంస్థానంలోని పరిపాలకులకు తగురీతిని సహాయముచేసే నిమిత్తం రెండు సంఘాలు కొత్తగా ఏర్పాటుచేయబడ్డవి. ఈ సంఘాలవారు విరాళాలను ప్రోగుచేసి, పరపీడితులకు తాత్కాలికంగా వసతి సౌకర్యాలు కలుగజేస్తారు.

### 1 వ పేజీ తరువాయి

1 వ పేజీ తరువాయి

దింపవలెనా, వొసగవలెనా నిర్ణయించవలసినట్టిది డచ్ ప్రభుత్వం."

ఇండొనేసియన్ ప్రతినిధి డాక్టర్ షారియర్ రాయిటర్ విలేకరితో యిలా అన్నాడు:

"డచ్-ఇండొనేసియన్ వివాద పరిష్కారానికి మా అభిప్రాయంలో ఉత్తమ మార్గాన్ని తెలియచేశాము. మా అభిప్రాయాలను మార్చుకోము."

ఇండొనేసియనులకు భద్రతాసంఘంవారు డచ్‌వారితో సమాన ప్రతిపత్తి యివ్వలేదంటే, అది ఒకవిధంగా ఇండొనేసియాకు విజయమేనని షారియర్ అన్నాడు.

భద్రతాసంఘ సమావేశం తరువాత ఇండియన్ ప్రతినిధి డాక్టర్ పిళ్ళె యిలా అన్నాడు:

"ఇది ఇండొనేసియా సమస్యకు ఉత్తమ పరిష్కారం కాదు. ... ..."

### వలస రాజ్యాల స్వాతంత్ర్యసాధన

#### ఇకపై అమెరికాలోని ఇండియా లీగ్ ఆశయం

##### సర్దార్ జె. జె. సింగ్ వివరణ

న్యూయార్క్, ఆగస్టు 26—

ఇండియాలో జరిగిన ప్రజాస్వామిక పరిణామాలను గురించి అమెరికనులకు సంపూర్ణంగా, యథార్థంగా తెలియజేయడం అతి ముఖ్యమని అమెరికాలోని ఇండియా లీగ్ అధ్యక్షుడు సర్దార్ జె. జె. సింగ్ నేడన్నాడు.

ఆయన ఇంకా యిలా అన్నాడు:

"ఇండియా స్వాతంత్ర్య సమస్య మనుగడ పడకుండాచేసి, ఇండియాలో బ్రిటిష్ పరిపాలన సమాప్తికై భారత ప్రజలకు అమెరికనుల తోడ్పడేటట్లు చెయ్యడం ఇండియా లీగ్ ప్రధమ ఆశయం. ఇది నెరవేరింది.

"కాని ఇండియా లీగ్ అన్ని వలస రాజ్యాల ప్రజల స్వాతంత్ర్యాన్ని, ఇండియా, అమెరికాల మధ్య సన్నిహిత మైత్రికి, ఆర్థిక సంబంధ బాంధవ్యాలను కోరుతున్నది.

"ఇండియాలో పరిస్థితులు స్థిరత్వానికి రావడానికి కొంతకాలం పట్టగలదు. ఈ మధ్యకాలంలో ఇండియా వాదిస్వరూపాన్ని మార్చగల సంఘటనలు చాలా జరగగలవు.

"అమెరికాలోని ఇండియన్ రాయబారి, ఇకమీదట నియమించబడవలసివున్న పాకిస్థాన్ రాయబారి, తమ డొమినియనులలో జరుగగల పరిణామాలను అమెరికనులకు తెలియజెప్పగలరనేది స్పష్టం.

"రాజకీయ సంబంధాల నిమిత్తమేకాక ఇండియా రాయబారులు తమ పరిమితులలో వుండే వలసివున్నది. వీరు జరపగల ప్రచారం కొన్ని నియమిత సంబంధాలను సమర్థించి జరగాలి. అందుచేత వీరు జరపవలసిన ప్రచారంపై కొన్ని నిర్బంధాలు వుండగలవు

"ఏ ప్రభుత్వంతోనూ, పార్టీలతోగాని సంబంధంలేని స్వతంత్రంగల ఇండియా లీగ్‌వంటి సంస్థకు ఎక్కువ స్వేచ్ఛ వుండగలదు.

"ఇండియా పాకిస్థాన్‌లమధ్య సన్నిహిత మైత్రిపూర్వక సంబంధ బాంధవ్యాలు నెలకొల్పడానికి ప్రయత్నించవలసివున్నదని ఇండియా లీగ్ సభ్యుల అభిప్రాయం."

"ఇండియా లీగ్‌లోని పూర్వోద్యోగులు కార్యవర్గ సభ్యులు ఇంతవరకూ పూర్వంవలెనే పని చెయ్యడానికి అంగీకరిస్తున్నారు."

"కాలనీలరాజ్యాల స్వాతంత్ర్య సమస్యపట్ల ఇండియా లీగ్‌కు శ్రద్ధాసక్తులు వుండడంచేతనే, అమెరికానుంచి తమకు అంతగా సహకారం లభించకుండా వున్న ఇండొనేసియనులు, వియత్నామ్ జాతీయవాదులు ఇండియా లీగ్‌ను ఆశ్రయించారు."

### శ్రీ మంగళ్‌దాస్ పక్వాసా

#### బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షపదవికి రాజీనామా

పూనా, ఆగస్టు 25—

సి. పి. బేరార్‌గవర్నర్‌గా పనిచేయ్యాలుండడం వల్ల బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షపదవికి, కౌన్సిల్‌లో సభ్యత్వానికి శ్రీ మంగళ్‌దాస్ పక్వాసా రాజీనామా యిచ్చినట్టు తెలుస్తున్నది.

శ్రీ పక్వాసా రాజీనామా కారణంగా కౌన్సిల్‌లో ఖాళీ ఏర్పడ్డ స్థానానికి ... ...

### శాస్త్రపారిశ్రామిక సంఘ కార్యవర్గ సమావేశం

#### వివిధశాస్త్ర విషయాలపై పరిశోధనలు జరిపించడానికి నిశ్చయం

##### బెంగుళూరు భారత విజ్ఞానపరిషత్తుకు 3 లక్షల విరాళం

న్యూఢిల్లీ, ఆగస్టు 25—

శాస్త్ర, పారిశ్రామిక పరిశోధనా సంఘ కార్యవర్గ సమావేశం నేడిక్కడ జరిగింది. దీనికి ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్‌నెహ్రూ అధ్యక్షత వహించారు.

కార్యవర్గ సమావేశంలో ఉపన్యసిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:

"అనతికాలంలోనే మన దేశానికి అవసరమైన వివిధప్రణాళికలను గురించి సమాలోచించబోతున్నాము. అప్పుడు మీ అమూల్యమైన సలహాలు స్వీకరించబడగలవు మన కార్యప్రణాళికలన్నింటినీ అతివేగంగా అమలుజరపవలసి వున్నది. ఒక మహత్తర పరిణామం వచ్చినప్పుడు దానితోపాటు అనేక గురుతర సమస్యలుకూడా మనలను ఎదుర్కోవడం సహజం."

ప్రాసంగికంగా పంజాబ్‌లోను, ఇతరచోట్ల ఇంకా జరుగుతున్న మతకలహాలను గురించి, కాందిశీకుల సమస్యను గురించి ముచ్చటిస్తూ ఈ సమస్యలన్నిటిని గురించి తొందరపడకుండా సావధానంగా చర్చించి శాస్త్రీయ పద్ధతులపై తగిన చర్య తీసుకోవాలని పండిట్ నెహ్రూ వివరించేశారు.

పండిట్ నెహ్రూ సంయుక్త రక్షణసంఘ సమావేశానికికూడా హాజరు కావలసివచ్చినందున ఈ సమావేశం పూర్తి అయ్యేవరకు వుండడానికి వీలులేకపోయింది. ఆయన వెళ్ళిపోయిన పిమ్మట ఈ సమావేశానికి పరిశ్రమ శాఖామంత్రి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో ఈ క్రింది విషయాలపై నాటికి ఏర్పాటు యిన్వబడిన శాస్త్రజ్ఞులచే పరిశోధనలు జరిపాలని తీర్మానించబడింది. ఇందునిమిత్తం ఆ మేరకు రూ. 83,700 కూడా మంజూరు చెయ్యబడింది.

సౌరవాతావరణంలో యుకిగుండాలు: శ్రీ ఎస్. కె. మిత్రా.

నేలమాస్కునందు ఎక్స్‌-రే పరీక్ష: ప్రొఫెసర్ కె. బెన్జి.

కొత్త మలేరియా నివారణౌషధాలు: డాక్టర్ పి. సి. గుహ.

వాయువర్ణాలలో శబ్దతరంగాల ప్రసారవేగ పరీక్షలు: డాక్టర్ ఎస్. కె. కె. జాతర్.

పరిశ్రమలకు ఉపయుక్తములైన కేటలిస్టుల తయారు:

డాక్టర్ జె. సి. ఘోష్

పొటాషియం పర్మాంగనేట్ తయారు: శ్రీ జి. సి. మిత్తర్.

యూరీ ఐసోటోప్స్: డాక్టర్ ఎస్. ఎస్ భట్నాగర్.

ఓషధులను, అనోమియా: డాక్టర్ ఆర్. ఎన్. చోప్రా.

మందులు, ప్లాస్టిక్, రసాయన పరిశ్రమల ... పరిశ్రమలు ఉన్నవాటికి సంబంధించి జరిగిన పరిశోధనలను గురించి చర్చించడానికి కూడా ఈ సంఘంవారు నిశ్చయించారు.

భారతదేశంలో లభించే ఖనిజాలపై సర్ సి. వి. రామన్ ఆధ్వర్యంక్రింద పరిశోధనలు జరపడానికి నిమిత్తం ఈ సంఘంవారు బెంగుళూరు భారత శాస్త్ర విజ్ఞాన పరిషత్తుకు 3 లక్షల రూపాయలు విరాళం ప్రకటించారు.

ఈ ... ...

అత్యధిక ప్రజాదరణాభిమానాలు పొందిన అగరువత్తులు

మైసూరు M.R. జట్టీప్పవారి

ప్రేమలీల అగరు వత్తులు

ప్రేమలీల స్పెషల్ అగరు వత్తులు

ప్రేమలీల జవ్వాది వత్తులు

స్టాకిస్టు: యునైటెడ్ కన్సర్న, 54. బందరు వీధి. మద్రాసు

ఈ కంపెనీ త్వరలో పైకివచ్చు సూచనలు

1. అందరికు పనికివచ్చు సామానులు తెప్పించుటవలన
2. షేర్లదారులకు ప్రత్యేక ధరలు
3. ఏజెన్సీ వ్యాపారమువలన
4. కంపెనీని తక్కువ ఖర్చులతో నడుపుటవలన

ప్రాస్‌పెక్టస్ చూడండి

విక్టరీ స్టోర్స్ (గుంటూరు) లిమిటెడ్

పోస్టుబాక్స్ నెం. 59 - - - గుంటూరు



# ఆంగ్లో-అమెరికన్ ఆర్థిక సంభాషణల ఫలితాలు సంతృప్తికరమని బ్రిటిష్ ప్రతినిధి ప్రకటన

లండన్, ఆగస్టు 25—

ఆంగ్లో-అమెరికన్ అప్పు ఒడంబడికలోని వినిమయ విధానం పనికిరాదని సూచించే క్లాజు తాత్కాలికంగా రద్దుచెయ్యబడాలన్న ప్రతిపాదనకు అమెరికా ప్రభుత్వమిచ్చిన సమాధానం నేటికి కూడా అత్యంతరహస్యంగా వుంచబడింది. ఈ సమాధానం ప్రపంచ ఆర్థిక చరిత్రలో తీసుకోబడిన మహత్తర నిశ్చయాలలో ఒకటి కాగలదు.

అమెరికాలో జరిగిన ఆర్థిక విషయిక రాయబారాలలో బ్రిటిష్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన బ్రిటిష్ కోశాగార కార్యదర్శి సర్ విల్ఫ్రెడ్ ఈడీ విమానంపై నేడిక్కడకు వచ్చారు. ప్రపంచ అగ్రరాజ్యాలలో బ్రిటన్ కు స్థానం వున్నదా, లేదా అనే విషయం నిర్ణయించగల ఈ మహత్తర నిశ్చయాన్ని గురించి అతను సూచనప్రాయంగా ఇలా అన్నారు:

"నేను అమెరికా వెళ్లిన కార్యం సఫలమైంది.

"వినిమయ విధానం పనికిరాదనే క్లాజుపై మిక్కిలి ఉపయోగకరమైన చర్చ జరిగింది. అన్ని సమస్యలమీద చర్చలు అత్యంత సుహృద్భావంతో కొనసాగాయి."

బ్రిటిష్ పార్లమెంటుకు వేసవి సెలవులిచ్చి రెండు వారాలైంది. నేటిరాత్రి బ్రిటిష్ మంత్రివర్గ అత్యవసర సమావేశం ఒకటి జరుపబడింది. ఈ పదిహేను రోజులలోను జరిగిన మంత్రివర్గ అత్యవసర సమావేశాలలో ఇది రెండవది. అయితే సర్ విల్ఫ్రెడ్ సమర్పించనున్న అత్యంత ముఖ్యమైన నివేదిక రేపుగాని మంత్రివర్గానికి అందజెయ్యబడదని, అతను రేపటివరకు విశ్రాంతి తీసుకుంటాడని తెలుస్తున్నది.

బ్రిటిష్ మంత్రివర్గం వాషింగ్టన్‌లో జరిగిన సంభాషణలను గురించి పరిశీలించిన పిమ్మట బ్రిటన్, పైన ఉదహరించబడిన క్లాజు అనుమతించే దేశాలనుంచే కాక ఇతర దేశాలనుంచి కూడా తనకు అవసరమైన సరుకును కొనుక్కోవచ్చునన్నదా. దీనికి అమెరికా నుంచి వచ్చే దిగుమతులతో ఎట్టి విప్పత్తి వుండాలనే విషయాలు ప్రస్తావిస్తాయి.

ఈ క్లాజును అనుసరించవలసివస్తే తప్పక పోయినందువల్ల బ్రిటన్ తనకు అత్యవసరమైన ఆహారపదార్థాలు, ముడిపదార్థాల కొనుగోళ్ళను గణనీయంగా తగ్గించివేసుకోవలసి వుంటుంది. అమెరికానుంచి తెచ్చుకొన్న అప్పులో చాలాభాగం ఖర్చయిపోవడంవల్ల, మిగిలినది స్తంభింపజెయ్యడంవల్ల ఇప్పుడు బ్రిటన్ తన దిగుమతులు ఎగుమతులతో సరిసమానంగా వుండేటట్లు జాగ్రత్త వహించవలసి వున్నది.

### అమెరికా అప్పునుంచి బ్రిటన్‌చే మరికొంతమొత్తం స్వీకరణ

స్టర్లింగ్-డాలర్ మారకపు ఏర్పాట్లను తాత్కాలికంగా రద్దుచెయ్యడానికి నిశ్చయించిన ఫలితంగా అమెరికానుంచి బ్రిటన్ కు ఇంకారావలసిన అప్పు మొత్తం స్తంభించబడేలోపున బ్రిటన్ తనకు అమెరికా ఇచ్చిన అప్పు మొత్తంనుంచి మరొక 15 కోట్ల డాలర్లను తెచ్చుకొన్నదని, వచ్చే శుక్రవారంనాడు మరొక 15 కోట్ల డాలర్లు తెచ్చుకుంటుందని వాషింగ్టన్‌లో వెల్లడించబడింది.

## బ్రిటన్ ఇండియాకు ఇవ్వదేలిన స్టర్లింగ్ బాకీ

లండన్, ఆగస్టు 25—

బ్రిటన్ ఇండియాకు చెల్లించవలసిన స్టర్లింగ్ ఋణం మొత్తం 120 కోట్ల పౌనులనీ, ఇది బ్రిటన్ వివిధ దేశాలకు బాకీపడిన స్టర్లింగ్ ఋణాలన్నింటిలోనికి మిక్కిలి పెద్ద మొత్తమని నేటిరాత్రి ఇక్కడ వెలువడిన అధికార ప్రకటనను బట్టి తెలుస్తున్నది. ఈ ప్రకటనలో బ్రిటన్ వివిధ దేశాలకు ఇవ్వదేలిన స్టర్లింగ్ బాకీల మొత్తాలు వివరింపబడ్డాయి.

బ్రిటన్ బాకీపడిన దేశాలలో ఈజిప్టు రెండవస్థానం ఆక్రమిస్తున్నది. బ్రిటన్ ఈజిప్టుకు 40 కోట్ల పౌనుల స్టర్లింగ్ బాకీవున్నది. ఈ విధంగా బ్రిటన్‌నుంచి 20 కోట్ల పౌనులు రావలసిన ఐర్లెండ్ ఈ లిస్టులో మూడవస్థానం, 14 కోట్ల పౌనులు రావలసిన ఆస్ట్రేలియా నాలుగవ స్థానం ఆక్రమిస్తున్నవి.

యుద్ధసమయంలో జర్మనీచే ఆక్రమించబడిన దేశాలలో ఒకటైన నార్వేకు బ్రిటన్ 4 కోట్లపౌనులు బాకీ యివ్వదేలింది.

ఇలాగే దక్షిణ అమెరికా దేశాలైన బ్రెజిల్‌కు 6 కోట్ల 50 లక్షల పౌనులు, ఉరుగ్వేకు 2 కోట్ల పౌనులు బ్రిటన్ చెల్లించవలసివున్నది.

ఈ స్టర్లింగ్ నిల్వలన్నీ ముఖ్యంగా యుద్ధసమయంలో ఆయాదేశాలు చేసిన సహాయానికి ప్రతిఫలంగా బ్రిటన్ వాటికి యివ్వదేలిన అప్పులు.

## బొంబాయిలో డాక్టర్ గ్రాడి

### వాణిజ్య ప్రముఖులతో సమావేశం

బొంబాయి, ఆగస్టు 24—

ఇండియాలోని అమెరికన్ రాయబారి డాక్టర్ హెన్రీ ఎఫ్ గ్రాడి నౌకాదళోద్యోగి కెప్టెన్ జేమ్సు, జి. ఆటిన్స్, వాణిజ్య శాఖోద్యోగి మిస్టర్ జె. డి. వాల్‌క్రిటంలతో నేటి సాయంకాలం ఢిల్లీనుంచి విమానంలో ఇక్కడకు వచ్చారు.

విమానాశ్రయం దగ్గర బొంబాయిలోని అమెరికన్ కాన్సల్ జనరల్ మిస్టర్ జె. జె. మాకోనాల్డ్ ఇతర కాన్సలేట్ ఉద్యోగులు ఆయనను కలుసుకొన్నారు.

బొంబాయిలో డాక్టర్ గ్రాడీ ఆరు రోజులు వుంటారని, నగరంలోని పెక్కుమంది వాణిజ్య ప్రముఖులను, ప్రభుత్వోద్యోగులను కలుసుకొంటారని తెలుస్తున్నది.

ఆగస్టు 27 వ తేదీని బొంబాయి మేయర్, షరీఫ్‌లు మిస్టర్ గ్రాడీకి సన్మానంచేస్తారు. ఇండో అమెరికన్ వాణిజ్యంపై ఆయన రోటరీక్లబ్బులో ఉపన్యసిస్తాడటకూడా.

## విదేశాలకు వేరుశనగనూనె ఎగుమతి

### ఇండియా ప్రభుత్వ నిర్ణయం

మద్రాసు, ఆగస్టు 26—

భారతదేశంనుంచి వేరుశనగ పప్పును, వేరుశెనగ నూనెను, బ్రిటన్, కెనడా, హాంకాంగ్, మలయా మొదలగు దేశాలకు ఎగుమతి చేయడానికి గాను ఇండియా ప్రభుత్వంవారు కొంతమందికి పర్మిట్లు ఇచ్చారని తెలుస్తున్నది. ఈపర్మిటు 42,204 టన్నుల వేరుశనగపప్పును, 11,260 వేరుశనగనూనెను మాత్రం ఎగుమతిచేయడానికి పర్మిట్లు ఇచ్చారట. ఐర్లాండ్ దేశానికి ఎగుమతిచేయడానికి వీలుగా పర్మిట్లు ఇచ్చేవిషయంలో ఇంకా ఆలోచనలు జరుగుతున్నవని తెలుస్తున్నది.

## ఇండియాకు 8,000 టన్నుల కొబ్బరినూనె దిగుమతి

మద్రాసు, ఆగస్టు 26—

ఫిలిప్పైన్ దీవులనుంచి ఇతరదేశాలకు ఎగుమతి చేసే కొబ్బరినూనెలో ఇండియా వంతుకు 8000 మెట్రిక్ టన్నుల కొబ్బరినూనె నిర్ణయింపబడిందని తెలుస్తున్నది. దాదాపు 551,400 మెట్రిక్ టన్నుల నూనెను ఈ క్రింది కోటాల ప్రకారం ఫిలిప్పైన్ దీవులనుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి నిర్ణయింపబడింది.

అమెరికా, 205,000; ఫ్రాన్సు, 6000; ఇటలీ, 30,000; బ్రిటన్, 22,100; కెనడా, 20,000; పోలెండ్, 19,000; చెకోస్లొవేకియా 18,000; డెన్మార్కు, 15,000; జపాన్, 15,000; ఆస్ట్రియా, 14,000; సౌత్ ఆఫ్రికా, 12,000; స్విట్జర్లాండు, 11,000; నార్వే, 11000; ఇండియా 8,000; పాలస్తీనా 8,000; బెల్జియం 6,000; జర్మనీ (ఒక్కొక్క భాగానికి) 6,000; ఫిన్లాండు 5,000; యుగోస్లావియా 5,000; స్వీడన్ 4,800; ఐర్లెండు 4,000; టర్కీ 3,000.

## మైసూర్ స్టేట్ రైల్వేపనివారల హెచ్చరిక

### తమ కోర్కెలు నెరవేర్చని పక్షంలో సమ్మె చేస్తామని

బెంగుళూరు, ఆగస్టు 24—

మైసూర్ స్టేట్ రైల్వే పనివారలు, తమ న్యాయమైన కోర్కెలను సెప్టెంబరు మొదటివారంలోపల ప్రభుత్వం నెరవేర్చనిపక్షంలో సమ్మె చెయ్యడానికని తీర్మానించారు.

## న్యూఢిల్లీకి శ్రీప్రకాశ్ ప్రయాణం

కాశీ, ఆగస్టు 24—

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆదేశంపై శ్రీప్రకాశ్‌గారు (పాకిస్తాన్‌లో ఇండియన్ హైకమీషనర్) నేటి రాత్రి న్యూఢిల్లీకి వెళుతున్నారు. ఆయన అక్కడి నుంచి కరాచీకి వెళతారు.

# ఇండియన్ యూనియన్

## సరాసరి పరిపాలించదగు శాఖల విషయమై భారత రాజ్యాంగపరిషత్తు నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 25—

ఇండియా రాజ్యాంగ పరిషత్తు నేడు జరిపిన సమావేశంలో, యూనియన్ అధికారాల పరిశీలక సంఘం నివేదికపై తిరిగి చర్చ ప్రారంభించింది. విదేశాంగ వ్యవహారాలు, మిత్రరాజ్యసమితి వ్యవహారాలు, పరమాణుశక్తి పరిశోధనలు మొదలైన విషయాలలో కేంద్రప్రభుత్వానికే అధికారం వుండవలెనని పరిషత్తు తీర్మానించింది.

కంటోన్మెంట్‌లలో నివసించే మిలిటరీవారికి, సివిలియన్లకు పరిపాలనాధికారులు సమానమైన సౌకర్యాలు కలిగించకుండా, అక్రమమైన భేదభావం చూపుతున్నారనీ, మిలిటరీవారు అనుభవించిన సౌకర్యాలు సివిలియన్‌లకు లభింపడంలేదని శ్రీ ఆర్. కె. సిధ్వా సూచించారు.

ఆయుధాలు, ఉవాసులు, మందుగుండు సామానులు, ప్రేలుడుపదార్థాలు మొదలైనవాటికి సంబంధించిన క్లాజుపైన సంగ్రహంగా చర్చ జరిగింది.

ఈ విషయాన్ని రాష్ట్రాధికారానికి వదిలి వేయాలని మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ ఒక సవరణ ప్రతిపాదించారు.

కాని, కేంద్రప్రభుత్వానికే ఈ అధికారాలు వుండడం అవసరమనీ, యూనియన్‌లో చేరిన సంస్థానాలుకూడా దీనికి అంగీకరించాయని శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ చెప్పిన మీదట, మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ ప్రతిపాదించిన సవరణను రోసిపుచ్చారు.

అంతర్జాతీయ సమావేశాలలోను, మహాసభలలోను పాల్గొనే విషయానికి సంబంధించిన క్లాజుపై కొంతసేపు చర్చజరిగింది. అనేకమంది సంస్థాన ప్రతినిధులు ఈ చర్చలో పాల్గొన్నారు. అంతర్జాతీయ సమావేశాలలో గాని, మహాసభలలోగాని జరిగిన నిర్ణయాలను అమలుజరపడానికికూడా ఈ నిబంధన వల్ల కేంద్రప్రభుత్వానికి అధికారం కలుగుతున్నది.

సర్ వి. టి. కృష్ణమాచారి, మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్‌లు రెండుసవరణలు ప్రతిపాదించారు. పైన చెప్పిన సమావేశాలలో జరిగిన నిర్ణయాలను అమలుజరిపేముందు, రాష్ట్రప్రభుత్వాల ఆమోదాన్ని కేంద్రప్రభుత్వం పొందితీరాలన్నదే ఈ సవరణల సారాంశం.

రాష్ట్రాలకు సంబంధించిన విషయాలలో ఏవైనా నిర్ణయాలు జరిగినప్పుడు, అటువంటి నిర్ణయాలను అమలుజరిపేముందు, ఆయా రాష్ట్రాల ఆమోదాన్ని పొందితీరాలని సర్ వి. టి. కృష్ణమాచారి చెప్పారు.

ఈ సవరణను ప్రతిఘటిస్తూ శ్రీ కె ఎమ్ మున్షీ యిలా అన్నారు:

"అంతర్జాతీయ సమావేశాలలో జరిగిన నిర్ణయాలు నిశ్చయంగా అమలుపరచబడతాయని ఆయా సమావేశాలలో పాల్గొనే ప్రతినిధులు విశ్వసం లేనపోవడం వారి ప్రతిష్ఠకే భంగకరం. సమావేశం ముగిసిన తర్వాత, "మేము ఇంటికి వెళ్లి, ఈ నిర్ణయాలను మా రాష్ట్రాలు అమలుజరుపుతాయో లేదో కనుగొనివస్తాము" అని చెప్పడం హాస్యాస్పదం. ఏ ఒక యూనిట్ అయినా అంగీకరించకపోయినట్టయితే, ఇక ఆ నిర్ణయాలు అమలుపరచబడవు. ఈ క్లాజును పరిషత్తు ఆమోదించేటట్టయితే, విదేశాలకు వెళ్లే భారత ప్రతినిధులకు గౌరవ ప్రతిపత్తులు లభించవు"

పండిట్ హృదయనాథ్ కుంజ్రూ, శ్రీ బి. ఎల్. మిత్తర్, శ్రీ ఎమ్. ఎస్. అనే సవరణలను ప్రతిఘటించారు. సర్దార్ కె. ఎమ్. పణిక్కర్ సవరణలను బలపరిచారు.

పండిట్ కుంజ్రూ యిలా అన్నారు:

"అంతర్జాతీయమైన ఒడంబడికలు చేసుకోవడానికి కేంద్రప్రభుత్వానికి విస్తృతాధికారాలు వుండాలి. అసలు ఫెడరేషన్‌లో ఎన్ని యూనిట్లు వుంటాయో ప్రస్తుతం ఎవరికీ తెలియదు. ఆవిషయం తెలిస్తే, కొన్నికొన్ని సరిస్థితుల ప్రత్యేక విషయాలలో యూనిట్‌లకు కొంతవరకు అధికారం యివ్వవచ్చు. కాని, ఏ పరిస్థితులలోను కూడా విస్తీర్ణంలో ఒక పెద్ద జమీందారీ వలె వుండే యూనిట్‌లకు అంతర్జాతీయ నిర్ణయాలను అమలు జరుపకుండా దేశాన్ని యావత్తు నిరోధించే అధికారం యివ్వరాదు."

### అసలు విషయం

సర్దార్ పణిక్కర్ యిలా అన్నారు:

"అసలు విషయాన్ని గురించి సభ్యులు కొంతవరకు అపార్థం చేసుకొన్నట్లు కనబడుతున్నది. అంతర్జాతీయమైన ఒడంబడికలను కేంద్ర శాసనసభ ఆమోదించి, అమలు జరపాలని కాదు, ప్రస్తుతం మనం నిర్ణయించవలసిన విషయం. ఆ విషయాన్ని ప్రతివారు ఆమోదించారు. కాని, అంతర్జాతీయ సమావేశాలలో జరిగిన నిర్ణయాలు ఫెడరల్‌లిస్టులో గాని, (కేంద్ర ప్రభుత్వాధికారం కిందవుంచే విషయాలు) ఏకకాలిక లిస్టులో గాని (కేంద్ర, రాష్ట్ర) ప్రభుత్వాలు రెండు అధికారం చెలాయించే విషయాలు) పేర్కొనబడిన విషయాలకు సంబంధించినవైతే తప్ప వాటిని అమలుజరపడానికి సాధ్యంకాదనేదే ప్రస్తుత సమస్య. అంతర్జాతీయ [illegible] జరిగించుకొంటాము ఆ సభలో జరిగిన నిర్ణయాలను కేంద్ర శాసనసభ [illegible]

[illegible] ఫెడరల్‌లిస్టు గాని, ఏకకాలిక లిస్టు గాని, సంబంధించినవిషయాలలో కేంద్రానికి అధికారం వుండాలనే నాఉద్దేశం. కాని, సర్ వి. టి. కృష్ణమాచారి ప్రతిపాదించిన సవరణ లేకపోతే, అనిర్వచనీయమైన అధికారాలు కేంద్రానికి సంక్రమించడం, పర్యవసానంగా యూనిట్లకుగల అధికారాలు నేతిబీరకాయవంటివి కావడం జరుగుతుంది."

శ్రీ బి. ఎల్. మిత్తర్ యిలా అన్నారు:

"కేంద్రశాసనసభ ఆమోదించడమనేది, ఏదిన్నయమైనా అడ్డుజరగదు. అందువల్ల ప్రతి విషయాన్ని విచారించడానికి శాసనసభకు అవకాశం వుండి తీరుతుంది. అసలు అంతర్జాతీయ నిర్ణయాలు ఏవి జరిగినా, వాటికి సంబంధించిన దేశాల శ్రేయస్సు కొరకే అవి పుట్టినవిగా వుండవి. ఇండియా ఇప్పుడు అంగాంగీ సంబంధంగల అఖండ దేశంగా మారిపోయింది. రాష్ట్రాలను దానికి సంబంధించినంతవరకు, రాష్ట్రానికి, రాష్ట్రానికి మధ్య భేదంలేదు. అసలు క్లాజులో పేర్కొనబడిన అధికారాలను కేంద్రశాసనసభకు కట్టబెట్టడంలో నాకేమీ ప్రమాదం గోచరించడం లేదు.

చర్చను ముగిస్తూ శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ ఇలా అన్నారు:

"ఫెడరల్ లిస్టుకు గాని, కన్‌కరెంట్ లిస్టుకు గాని సంబంధించిన విషయాలలో మాత్రమే అంతర్జాతీయ నిర్ణయాలను అమలుపరచడానికి కేంద్ర శాసనసభకు అధికారం వుండాలని సర్దార్ పణిక్కర్ వెలిబుచ్చిన అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. కాని, అంతర్జాతీయ సమావేశాలలో పాల్గొనే ప్రతినిధులు ఒక్క ఫెడరేషన్ తరఫునమాత్రమేగాక, ఇండియాకంతను ప్రతినిధులుగా పాల్గొంటారు. అటువంటి ప్రతినిధులను ఆ సమావేశాలలో జరిగిన చర్చలలో పాల్గొనడానికి అధికారంవున్నప్పుడు ఆయా సమావేశాలలో జరిగిన నిర్ణయాలను అమలుపరచడానికి వారికి అధికారంవుండడం అత్యంతసముచితం"

సర్ వి టి. కృష్ణమాచారి, మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్‌లు ప్రతిపాదించిన సవరణలను రోసివేశారు. అసలు క్లాజు ఆమోదించబడింది.

విదేశాలలో ఋణంచేసే విషయంలో ఫెడరేషన్ అధికారాలను పరిమితపరుస్తూ, శ్రీ హిమ్మత్‌సింగ్ మాహేశ్వరి ప్రతిపాదించిన సవరణను కూడా పరిషత్తు పరిశీలించింది.

విదేశాలలో ఫెడరేషన్‌చేసే ఋణాల విషయమై మాత్రమే అసలు క్లాజు ఉద్దేశింపబడిందో లేక విదేశాలలో ఋణాలు చేయడానికి వ్యక్తులకు గాని, ప్రైవేటుసంస్థలకుగాని ఏ విధమైన హక్కులేదని నిర్ణయించడానికి గాను ఉద్దేశింపబడిందో సుస్పష్టంగా తెలియడంలేదని శ్రీ మాహేశ్వరి చెప్పారు.

సవరణను ప్రతిఘటిస్తూ శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ యిలా అన్నారు:

"ఏ యూనిట్ అయినా కేంద్రానికి తెలియపరచకుండా, సరాసరి విదేశాలలో ఋణం చేయడానికి పూనుకొంటే కేంద్రప్రభుత్వం ఆమోదించగలదని నేను విశ్వసించను. ఒకవేళ యూనిట్ కనుక, విదేశాలలో ఋణం చేయవలసివస్తే, ఆ విషయమై ముందుగా కేంద్రప్రభుత్వంనుంచి ఆమోదం పొందాలి. దాని విషయమై యితర విధాల అభ్యంతరాలు లేకపోతే, కేంద్రప్రభుత్వంద్వారానే యూనిట్ ఆ ప్రయత్నం చేయవలసి వుంటుంది.

"విదేశాలలో ఋణం చేసే విషయమై సర్వాధికారాలు ఈ నిబంధన వల్ల ఫెడరేషన్‌కే సంక్రమిస్తున్నాయి.

"ఇక, విదేశాలలో వ్యక్తులు ఋణాలు చేసే విషయంలో కూడా కొన్ని నిరోధాలు అమలుపరపడం చాలా అవసరం కావచ్చు. అయితే, ఈ అధికారాన్ని ఫెడరేషన్‌కు కట్టబెట్టడం మాత్రమే యిప్పుడు జరుగుతున్నది. వాటిని పూర్తిగా వినియోగించవచ్చునూ లేక కొన్ని పరిస్థితులలో మాత్రమే చెలాయించవచ్చునూ అనేది ఫెడరల్ శాసనసభ నిర్ణయించవలసిన విషయం."

సవరణ రోసివేయబడింది. అసలు క్లాజును ఆమోదించారు.

ఆ సభ్యుడే ప్రతిపాదించిన మరొక సవరణను గురించి మాట్లాడుతూ శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ యిలా అన్నారు:

"స్టాంపులు, ఇన్సూరెన్సు మొదలైన విషయంలో ఫెడరేషన్‌కుగల అధికారాలవల్ల ఏ యూనిట్‌లోనైనా ఆర్థిక వ్యవస్థ అయినా తగ్గిపోయే పరిస్థితి వచ్చినప్పుడు, ఫెడరేషన్ తన బాధ్యతలను నిర్వర్తించి, ఆ యూనిట్ ఆర్థికసమృద్ధి కలిగేటట్లు చేయగలదని సంస్థాన ప్రతినిధులకు హామీ యిస్తున్నాను. ఆర్థిక సాధనసంపత్తిని పంపిణీ చేసేటప్పుడు, ఈ విషయాన్ని గురించి వివరిస్తాను"

సవరణ ఉపసంహరించుకోబడింది.

### విదేశాలతో ఒడంబడికలు

యుద్ధం చేయడం, సంధిచేసుకోవడం, విదేశాలతో ఒడంబడికలు చేసుకోవడం, వాటిని అమలుపరచడం, విదేశాలతో వాణిజ్య వ్యాపారాలు చేయడం, [illegible] ఫెడరేషన్ ప్రాంతాల నుంచి [illegible] ఫెడరేషన్‌లోనికి [illegible] ఇండియాకు [illegible] మొదలైన [illegible] సంబంధించిన నిబంధనలు అన్నీ చర్చ [illegible] ఆమోదించబడింది.

### ఇంటర్ ఇండియా కౌన్సిల్ సమావేశం!

రాష్ట్రాధికారానికి వదిలివేయబడిన విషయాలపై అంతర్జాతీయ సమావేశాలలో చర్చించవలసివస్తే, వాటిని గురించి విచారించడానికి ఇంటర్ ఇండియా కౌన్సిలును నియమించాలని, క్లాజుపై చర్చ జరుగుతుండగా శ్రీ అనంతశయనం అయ్యంగార్ సూచించారు.

అంతర్జాతీయ సమావేశాలలో పాల్గొనే ప్రతినిధులను నిర్ణయించడంలోను, వారికి సూచనలివ్వడంలోను, నిర్ణయాలు జరిగినతర్వాత వాటిని అమలుపరచడంలోను ఈ కౌన్సిల్‌కు అధికారం వుండాలని ఆయన చెప్పారు.

పంజాబ్ పరిస్థితినిగురించి చర్చించడానికి అవకాశం ఇవ్వవలసిందిగా యిద్దరు సభ్యులు కోరా[illegible]

## రాజ్యాంగపరిషత్తులో గాంధిజీ చిత్రపటం

### శుక్రవారంనాడు ప్రతిష్ఠాపన

న్యూఢిల్లీ, ఆగస్టు 25—

ప్రఖ్యాత ఆంగ్ల చిత్రకారుడు మిస్టర్ [illegible] చిత్రించిన గాంధి మహాత్ముని చిత్రపటం [illegible] సర్ ప్రభాశంకర్ పట్టానిచే రాజ్యాంగ పరిషత్తుకు బహూకరింపబడినదని పరిషత్తు సమావేశంలో అధ్యక్షుడు ప్రకటించడంతో సభ్యులు హర్షధ్వానాలు చేశారు. ఈ పటం ప్రస్తుతం రాజ్యాంగపరిషత్తు సభ్యులగావున్న సర్ ప్రభాశంకర్ కుమారుడి ద్వారా పరిషత్తు అధ్యక్షుడికి అందజెయ్యబడింది.

గాంధీజీ పటాన్నిగురించి అధ్యక్షుడైన డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఇలా అన్నారు.

"ఈ చిత్రపటాన్ని పరిషత్తు హాలులో తగిన చోటుచూసి ప్రతిష్ఠాపించ వలసివున్నది. దీనికి కొంత వ్యవధి అవసరం. వచ్చే శుక్రవారం మధ్యాహ్నం ఈ చిత్రపటంతో పరిషత్తు హాలు అలంకరింపబడాలని తాత్కాలికంగా నిర్ణయించబడింది."

## ఢిల్లీ సమీపంలో బాంబుల ఫ్యాక్టరీ

### పోలీసులు కనుగొన్నారట

న్యూఢిల్లీ, ఆగస్టు 24—

ఢిల్లీ పరిసర ప్రాంతంలోవున్న ఒక గ్రామంలో బాంబులు తయారుచేసే ఫ్యాక్టరీ వున్నట్టు ఢిల్లీ పోలీసులు కనుగొన్నారని తెలుస్తున్నది. ఆ ఫ్యాక్టరీ వున్న ప్రదేశంలో పోలీసులు తీవ్రంగా సోదాలు జరిపి ప్రేలుడు సామగ్రిని, తుపాకీ భాగాలను, మరికొన్ని పరికరాలను పట్టుకొన్నారు. బాంబు ఫ్యాక్టరీ ఒక యింటిలో వున్నదట

ఈ సందర్భంలో అలీఘర్ విశ్వవిద్యాలయానికి చెందిన ఒక విద్యార్థి అరెస్టు చేయబడ్డాడు. అతనివద్ద బాంబులను తయారుచేసే విధానం గురించి ఒక కాగితంకూడా వున్నదట.

## అఖిలభారత ఫార్వర్డ్‌బ్లాక్ కార్యవర్గ సమావేశం

కలకత్తా, ఆగస్టు 24—

అఖిలభారత ఫార్వర్డ్‌బ్లాక్ కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమైంది. అధ్యక్షుడు సర్దార్ శార్దూల్‌సింగ్ కవీషర్ హాజరుకానందున ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్. ఎస్ రూయికర్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ప్రస్తుత దేశ పరిస్థితినిగురించి చర్చలు జరిగిన తర్వాత శ్రీ శరత్‌చంద్రబోస్‌తోను, ఆజాద్ హింద్ ఫౌజ్‌తోను ఫార్వర్డ్‌బ్లాక్‌వారు సహకరించే విషయమై నియమింపబడిన రాయబార సంఘ నివేదికను కార్యదర్శి శ్రీ శీల్‌భద్రయాజి కార్యవర్గానికి అందజేశారు.

బోస్ పార్టీతో సహకరించడం గురించి సమావేశం మూడుగంటలసేపు చర్చించింది.

[illegible]రని అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ పరిషత్తుకు తెలియపరచారు.

పరిషత్తుకుగల రాజ్యాంగ నిర్మాణాధికారాలను, శాసననిర్మాణాధికారాలను విచారించడానికి నియమించబడిన ప్రత్యేక సంఘం యింకా నివేదికను అందజేయలేదు. కనుక, ఆనివేదికపై చర్చజరిగిన తర్వాత ఈ విషయాన్ని పరిశీలించవచ్చునని కూడా అధ్యక్షుడు చెప్పారు.

సమావేశం రేపటివరకు వాయిదా పడింది.

### మాతృభాషలో ప్రసంగం

యూనియన్ అధికారాల పరిశీలకసంఘం నివేదికపై చర్చజరుగుతుండగా, మైసూర్ ప్రతినిధి శ్రీ టి. చెన్నయ్య కన్నడభాషలో ప్రసంగించారు.

"ఈ సభ్యుడు, పరిషత్తులో చేయబడిన ప్రతిపాదనను బలపరుస్తున్నాడా, లేక ప్రతిఘటిస్తున్నాడా?"

"సభ్యుడు ప్రసంగించే విషయం చర్చకు సంబంధించినదేనా? ఇంతకూ, ఆయనప్రసంగించే భాషయేమిటి?" అని అనేకమంది సభ్యులు ప్రశ్నల వర్షాన్ని కురిపించారు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్ యిలా అన్నారు:

"ఆయన కన్నడంలో మాట్లాడుతున్నాడని నాకు చెప్పారు (హర్షధ్వానాలు). ఇంతకుముందు జరిగిన సమావేశాలలో మాతృభాషలో ప్రసంగించడానికి యితర సభ్యులకు అవకాశం యివ్వబడింది కనుక యిప్పుడు ఈ సభ్యుని ప్రసంగించకుండా నిరోధించజాలను. కాని, ఆయన చెప్పేదంతా అనేకమందికి వృథా ప్రసంగమని నాకు తెలుసు"

"ఆయన ప్రసంగాన్ని అనువాదంచేయడానికి తగిన సౌకర్యాలు లేవు. సభ్యులకు తెలియకపోవడంవల్ల, సభ్యుడు చేసే ప్రసంగం వృథా అవుతుందేమో అనే ఉచితమే నాకే తెలియకుండా వున్నది." (నవ్వు)

[illegible] ఒక ఆక్షేపణ తెలుపుతూ, యిలా అన్నారు:

"హిందీ, ఉర్దూ, హిందూస్తానీ, ఇంగ్లీషులలో మాత్రమే ప్రసంగించాలని రాజ్యాంగపు నిబంధనావళిలో పేర్కొనబడి వున్నది. భాషలు తెలియనివారికి మాత్రమే మాతృభాషలో ప్రసంగించేందుకు అనుమతియివ్వడానికి అధ్యక్షునికి అధికారం వున్నది. శ్రీ చెన్నయ్య ఇంగ్లీషులో మాట్లాడగలరు. ఆయన ఇంగ్లీషులో మాట్లాడిన సందర్భాలు కూడా వున్నవి"

అధ్యక్షుడు యిలా అన్నారు:

"తమ తమ మాతృభాషలలో ప్రసంగించడానికి సభ్యులకు అనుమతి నివ్వడం పరిపాటి. అందువల్ల శ్రీ చెన్నయ్య ఇంగ్లీషులో మాట్లాడగలిగినప్పటికీ, మాతృభాషలో ప్రసంగించడానికి ఆయనకు గల స్వేచ్ఛను భంగపరచడం నాకిష్టం లేదు. అయినా, కాలం వృథా వుచ్చకుండా, సభ్యుడు తన ప్రసంగాన్ని ముగిస్తాడని ఆశిస్తున్నాను.


నారసింహ లేహ్యము
(బంగారు చేరినది)




మేహములు, నిర్కాక్య, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, పాటువాతిక మొదలగువాని నివారించి మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, ధాతుపుష్టిని కలిగించుటలో అత్యుత్తమమైనది. 2 డబ్బీలు వాడుడు. 20 తులముల డబ్బీ రు. 3-4-0. వి. పి. ఖర్చు ప్రత్యేకం. పి. వి. పి. అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా, మద్రాసు బ్రాంచి. 7, సినుమొదలి వీధి, జి. టి.



ప్రకటన

సంతోషకరమైన వార్త. ఇకముందు తమ పసిబిడ్డల పోషణార్థంకొరకై కష్టపడవక్కరలేదు. యథాప్రకారముగా "గొల్లభామ" (మిల్క్‌మెయిడ్) పాలడబ్బాలు విరివిగా దిగుమతి యగుచున్నవి. ఇవి ప్రతి ముఖ్యమైన వర్తకులవద్ద దొరకును. దీని ధర పెద్దటాక్కుకోటి రూ. 1-2-0 మించకూడదు.

వర్తకులు ఇంతకన్న యెక్కువ అడిగినచో యేమియు ఇవ్వవద్దు. తక్షణమే మాకు తెలియపరచవలయును. ఎక్కువ ధర ఇచ్చినందుకు రసీదు తీసిపంపినట్లయితే, తగుమయిన చర్య తీసికొనగలవారలము.



వేలం నోటీసు

ఆర్. ఐ. ఎన్. నైట్ (సి) పోర్ట్, విశాఖపట్టణం ఎన్. ఎ. ఓ. ఆర్. ఎకామొడేషన్, అప్‌లెండ్స్, ఎస్. టి. డి. ఎకామొడేషన్ ఫెర్సనల్ షైర్‌స్టేషన్, బులక్‌ట్రాన్స్‌పోర్ట్ కడపెటి, వాటర్. ఈ ప్రదేశాలలో ఎ. సి. షీట్స్, జి. ఐ. షీట్స్, మంగుళూరు పెంకులుగల భవనాలు విశేషంగా పైప్‌లైన్. వార్ఫ్‌డిపైర్ ఫెన్సు ఆగస్టు 27 వ తేదీ పగలు 10 గంటలకు ఆర్. ఐ. ఎన్. నైట్ (సి) బి. ఎల్. హెచ్. అండ్ డి. సర్వీస్-ఉక్త ప్రకారం వేలం వేయబడుతాయి—ముద్రేశ్.






ఈ చక్కని రివాల్వర్లు 9" పొడుగు, బొమ్మలు బరువులవి. ఇవి అసలైన అమెరికన్ రివాల్వర్లకు తులతూగుతుంటాయని అందరికి తెలుసు. 6" పొడుగల 6 షాట్స్ ఇది ఆటోమాటిక్ రివాల్వింగ్ డిస్కకలది. ఎంత ధైర్యంగల బందిపోట్లు, దొంగలు, క్రూరమృగములుకూడా దీని శీకరధ్వని విని, హడలిపోతారు. ఆత్మరక్షణ కుసాటిలేని ఆయుధం.

నం. 777 వెల రు. 7, నం. 888 (మోడల్) రు. 8, ప్రతిది షాట్లతో నపనం. 999 (స్పెషల్ న్యూ మేక్) రు. అదనంగా షాట్లు 4 డజనుల వెల రు. రివాల్వర్ లెదర్ బెల్ట్ ఒక్కొక్కటి రు. రివాల్వర్ ఆయిల్ సీసా ఒకటికి రు. (ప్రతి రివాల్వరుకు ప్యాకింగ్, పోస్టు వ్యయం ప్రత్యేకం.)

A. C. CORPORATION, SOUTERGANJ CAWNPORE.



నడుము నొప్పి

నరాలబాధ, కీళ్లవాతం?

అనారోగ్యకరమైన అన్నపానాలు, చింత, అతిశ్రమ, చలువ జలుబు మూలంగా మూత్రపిండాలకు పని అధికమౌతుంది. మూత్రపిండాలు, మూత్రకోశం సరిగ్గా పనిచేయనప్పుడే పైత్య ప్రకోపం, రాత్రులలో నిద్రలేకపోవడం, మూత్రవిసర్జనలో మంట, కాళ్ళు పీకడం, నరాలబాధ, మాంద్యం, మోకాళ్ళవాపడం, కీళ్ళవాతం, కన్నుల చుట్టూ ఉబ్బు, చిన్నతనంలో వార్ధక్యం వచ్చినట్టుగా వుండడం మొదలైన బాధలు కలుగుతాయి. [illegible] సిస్టెక్స్ (CYSTEX) అనే [illegible] మూత్రపిండాలకు [illegible] మీ మూత్రపిండాలలో [illegible] కొద్దికాలంలోనే [illegible] (CYSTEX) [illegible] నేడే మీ కెమిస్టు నుండి సిస్టెక్స్ (CYSTEX) కొనండి. [illegible]

Cystex
సిస్టెక్స్
మూత్రపిండాల, కీళ్ళవాతముల నివారణకు ఔషధం.

Ad No BD 16/2



MISSED MENSES
Restored at any stage by use of KUMARI (Tabs) & prevents future troubles! speedy and harmless!! Rs. 3-. Special Rs. 5|- & Extra-Special Rs. 5|-. (V.P As 12)
Mrs. P. DEVEE, F.D.S. (M.A.),
Tollygunge, CALCUTTA
Stockist:—HARRY & SON,
93, China Bazar Rd., MADRAS.



ప్రకటన

AIL AIRWAYS (INDIA) Limited

ప్యాసింజర్ — ఫ్రైట్

రాయల్ ఎయిర్ మెయిల్ సర్వీసులు

కలకత్తా :: విశాఖపట్టణం :: మద్రాసు :: బెంగుళూరు

ఎంక్వైరీ ఆఫీసు బుకింగ్ ఆఫీసు

1947 ఆగస్టు 10 వ తేదీ లగాయతు

ఈ క్రింది విలాసాలవద్ద రాత్రింబవళ్లు తెరువబడివుంటుంది

నం 9, మౌంట్‌రోడ్ మద్రాసు

టెలిఫోన్ : 84344 టెలిగ్రాము : "AI AID"

థామస్ కుక్స్ సబ్-ఆఫీసు

హోటలు కాన్నిమారా

ఉ 8 నుంచి మ. 3 గం. వరకు టెలిఫోన్ : 86194

# మద్రాసు వార్తలు

మద్రాసు, ఆగస్టు 25—

దాదాపు రు. 2000/ల విలువచేసే వెండినగ లను అమ్మడానికి ప్రయత్నించేస్తున్న రామసింగ్ (బెంగుళూరు) అనే వాడిని పోలీసులు సాహుకార్ పేటలో అరెస్టు చేశారు. ఇతని దగ్గరే ఇంకా రు. 1000/ల విలువగల నగలుకూడా పట్టుకొన్నారు.

సెంట్రల్ రైల్వేలోని బంగారానో శనివారం నాడు దొంగతనం జరిగింది నేను పట్టుబడిన నగలు అనాను దొంగిలించినవేనట.

• • •

ఆజాన్లో కేకలువేస్తూ నరుకులు అమ్మేవారిని, వీధులలో కూర్చుని జ్యోతిష్యం చెప్పేవారిని పట్టుకోవలసిందిగా చింతాద్రిపేట పోలీసు ఇన్స్పెక్టరు ఉత్తరువులు జారీచేశారు. ఈ ఉత్తరువుల ప్రకారం, పోలీసు సబ్-ఇన్స్పెక్టర్లు దాదాపు 57 మందిని అరెస్టు చేశారు.

• • •

వర్షాభావంవల్ల మద్రాసు నగరానికి ఎలాంటి మాదంటలగకుండా ఉంచటానికిగాను కొన్ని ప్లానులు చేయడానికి ప్రభుత్వంవారు కొంత ద్రవ్యము మంజూరుచేశారు. చీఫ్ ఇంజనీర్ ప్రకారం బకింగ్‌హామ్ కాలువ పశ్చిమ కాలువలను చేయడానికి 5 లక్షల 15 వేల రూపాయలను, తిరివరంబులకు సుమారు పది లక్షల రూపాయలను మంజూరుచేస్తారని తెలుస్తున్నది.

• • •

ఆరంగంబాకంలో విరివిగా దొంగతనాలు జరుగుతున్నవని తెలిసి పోలీసులు జాగ్రత్తగా కాపలా కొంతమంది దొంగలను, వెండి బంగారు వస్తువు పట్టుకొన్నారు.

• • •

మద్రాసు నగరంలోని మోటారు రవాణాను జాతీయం చేయడానికి ఇదివరకు అనుకున్న దానికంటె అధికంగా మరో పదిహేను లక్షలు అవుతుందని తెలుస్తున్నది.

• • •

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షులు ఆర్. రామకృష్ణరాజుగారు నేటిసాయంకాలం కారులో బయలుదేరి క్రిశ్చియన్ నగర్‌కు బయలుదేరివెళ్ళారు.

## డాక్టర్ బి. వి. నాథ్

మద్రాసు, ఆగస్టు 25—

డాక్టర్ బి. వి. నాథ్‌గారు కాశీ విశ్వవిద్యాలయ ప్రసాయశాస్త్రాధికారిగా నియమింపబడ్డ సందర్భంలో ఆచార్య వి. వి. శర్మగారు బి. వి. నాథ్‌గారి గౌరవార్థం సేహోక ఏర్పాటు చేశారు.

బి. వి. నాథ్ నేటి సాయంకాలం రైలులో బయలుదేరి కాశీకి ప్రయాణమై

## ఆదిద్రావిడుల కార్యక్రమం

మద్రాసు, ఆగస్టు 25—

శ్రీ రెక్స్‌టైలు కమీషనర్ వి. ఏస్. హక్ తిరుప్పూర్, అవనాశి, విల్లకోయల్ మొదలగు ప్రాంతాలలో పర్యటనచేసి నేడు మద్రాసు వచ్చారు. పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఉత్పత్తి, ఉద్దర బట్టల ఉత్పత్తి తృప్తికరంగా జరుగుతున్నదని, ప్రభుత్వపు ఉద్దేశ్యం సంతృప్తికరంగా అమలు జరుగుతున్నదని చెప్పారు.

## శివిన్సాశాఖ సహాయ కార్యదర్శి

మద్రాసు, ఆగస్టు 25—

శివిన్సా శాఖలో ప్రభుత్వపు సహాయకార్యదర్శిగా ఒక ఉద్యోగిని నియమించాలని మద్రాసు ప్రభుత్వంవారు నిర్ణయించారు. విద్యాశాఖలో పని చేస్తున్న వి. ఎస్. విశ్వనాథ అయ్యర్‌గారిని ఒక వరకు పై పదవికి నియమిస్తూ ప్రభుత్వంవారు ఉత్తరువు జారీచేశారు.

## శిశుపోషణ: ప్రభుత్వ ఔదార్యం

మద్రాసు, ఆగస్టు 25—

మద్రాసునగరంలోని ఎలిమెంటరీ స్కూళ్లకు శిశుసంరక్షణ కేంద్రాలకు ఉచితంగా పాలు సప్లయి చేయడానికిగాను కార్పొరేషన్‌వారికి 55 వేల లక్షల పాలపొడిని సరఫరాచేయుటకు ఏర్పాటులు చేయవలసిందిగా మద్రాసు ప్రభుత్వంవారు శివిన్సా ఫోర్స్ (సివిల్‌సప్లయిస్) వారికి ఉత్తరువులు జారీ చేశారట.

## న్యాయమూర్తి షహబుద్దీన్

మద్రాసు, ఆగస్టు 25—

మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి షహబుద్దీన్ గారు నేడు తిరిగి పనిలో ప్రవేశించారు. ఇదివరకు ఆయన పెట్టిన సెలవు గడువు నేటితో పూర్తి అయింది. ఇంకా కొంతకాలంపాటు వీరు మద్రాసు హైకోర్టులోనే వుంటారని తెలుస్తున్నది.

## శ్రీ ఆర్. కె. ఎస్. చెట్టి

మద్రాసు, ఆగస్టు 25—

ఇండియన్ డొమీనియన్ ప్రభుత్వంలో ఆర్థిక శాఖామాత్యులుగా నియమింపబడిన శ్రీ ఆర్. కె. షణ్ముఖంచెట్టిగారు 28 వ తేదీన వాణిజ్యమండలి వారి ఆధ్వర్యంక్రింద జరుగుసభలో ఉపన్యసిస్తారు.

## పండిట్ నెహ్రూతో శ్రీ సుబ్బయ్య చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 22—

ఫ్రెంచి ఇండియా ప్రజా నాయకుడు, శ్రీ సుబ్బయ్యతో ఆగస్టు 20 వ తేదీన ఇండియన్ యూనియన్ ప్రధాని సంప్రదించిన విషయాలను గురించి, పత్రికలలో వచ్చిన వార్తలను ఇండియా నేడు, ఇండియా ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది: కొన్నిరోజుల క్రితం పండిట్ నెహ్రూ శ్రీ సుబ్బయ్యను కలుసుకుని సంభాషించడం మాత్రం నిజమేకాని పండిట్‌నెహ్రూ అన్నట్లుగా ప్రచురింపబడిన భావాలుమాత్రం సరియైనవికావని ఈ ప్రకటనలో వివరింపబడింది.

# బెంగాల్‌లో శాంతిరక్షణ

## తూర్పు, పశ్చిమప్రాంతాల ప్రధాన మంత్రులు కలిసి కృషిచేయాలని గాంధీమహాత్ముని సూచన

కలకత్తా, ఆగస్టు 25—

గాంధీజీ నేటి సాయంకాలం హౌరా మైదానంలో ప్రార్థనసమావేశం జరిపినారు. నేడు గాంధీజీ మౌనవ్రతం పాటించే దినం గనక, మహాత్ముని ఉపన్యాసం సభలో చదవబడింది. సిల్హెట్‌లో కల్లోలపరిస్థితిని ప్రసక్తికితెచ్చి, తన ప్రసంగంలో గాంధీజీ ఇలా అన్నారు:

"తూర్పు పశ్చిమ బెంగాల్ ప్రధాన మంత్రులు పరస్పరం కలుసుకుంటూ వుండి, రెండు మండలాలలో శాంతిరక్షణ మార్గాలను గురించి సమాలోచించుకోవాలి. అంతేకాక, వారు తమ ప్రజలకు పుష్కలంగా అన్నవస్త్రాలు లభింపజేసే సాధనాలను అన్వేషించాలి. ప్రజానీకానికి ఉద్యోగాలు లభించేలాగ చేయాలి ఈ విధంగా తమ రాష్ట్రాలు కలిసి మెలిసి, చిత్తశుద్ధితో, ధైర్యసాహసాలతో పని చేయాలి. అంతేకాక నేనిప్పుడున్నాను చూచి, ప్రజలుకూడా నాయకుల అడుగుజాడలను అనుసరిస్తారు."

గాంధీజీ ఆ సందేశంలో ఇంకా ఇలా అన్నారు: "సిల్‌హెట్‌లో తీవ్రంగా కల్లోల పరిస్థితి ఏర్పడినట్లు నాకు అనేక తంతివార్తలు వచ్చినవి.

తూర్పు బెంగాల్‌లో ముఖ్యంగా సిల్‌హెట్‌లోని అధికారులు యావచ్ఛక్తిని వినియోగించి బాధితులకు సహాయం చేయాలని, కల్లోలానికి దారితీసేవారిపై తీవ్రంగా చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

### గాంధీజీ ఉపన్యాసం అధికారయుక్తమైన పాఠం

ప్రార్థన సమావేశంలో నేడు చదవబడిన మహాత్ముని ప్రసంగం (అధికారయుక్తమైన పాఠం) ఇది:

"నేను నేడు మౌనవ్రతం పాటించే రోజు కాబట్టి, సమావేశంలో ఉపన్యసించలేక పోయినందుకు చింతిస్తున్నాను. అందువలన నేను మీకు చెప్పవలసిన విషయాలను తప్పనిసరిగా లిఖిత రూపంగా పొందుపరచవలసివచ్చింది.

"పశ్చిమ బెంగాల్‌లో హిందువుల ప్రభావము గనుక వారు తమ ముస్లిం సోదరుల విషయంలో ఒనర్చవలసిన విధ్యుక్త ధర్మాలను గురించి రోజూ ప్రసంగిస్తూనేవున్నాను హిందువులుగానున్నవిన్నరించి నప్పుడే తమ విధ్యుక్తధర్మాన్ని సక్రమంగా నిర్వహించగలుగుతారు. ప్రపంచమంతటా కృషివుల త్వరలో మైత్రి కుదుర్చుకుంటున్న సంగతి మనకు తెలుసు. లోయ్య, బ్రిటిష్ వారు ఒకప్పుడు తీవ్రంగా పోరాడుకున్నా, ప్రస్తుతం వారు మిత్రులైనసంగతి మనకుతెలుసు. కాబట్టి హిందు ముస్లిముల మధ్య మైత్రి కుదరడానికి అంతకన్న ప్రబలతర కారణాలు వున్నాయి. విశ్వేషాలు, పగలను అంతరించుకోనిదే మనలో ఇట్టి మైత్రి సాధ్యపడదు.

"నేటి సాయంకాలం సిల్‌హెట్‌ను గురించి ముఖ్యంగా చెప్పదలచినాను సిల్‌హెట్‌లో తీవ్రంగా కల్లోలం చెలరేగినందుకు ఆందోళనచెందుతూ పలువురు నాకు తంతివార్తలు పంపినారు అక్కడ కల్లోల ప్రజ్వలనకు కారణం తెలియజేసి ప్రస్తుతం నేను అక్కడికి వెళ్లలేకపోతున్నందుకు విచారిస్తున్నాను. నేను అక్కడికి వెళ్లినంతమాత్రాన ఒక్కసారిగా ప్రజల ఆగ్రహావేశాలన్నీ అణగిపోతాయని గొప్ప చెప్పుకోలేను. ప్రస్తుతం మరం ఒక పనిచేస్తున్నప్పుడు, మరొక పని అంతకన్న ఉత్కృష్టమైనదని తోచినా, తగినంత ప్రబల కారణం లేనిదే మొదటి పనిని పరిత్యజించకూడదు. జీవనోద్దేశమనసంపం (హెర్బెర్ట్ ఆర్డ్) పరిభాషలో చెప్పాలంటే మనమంతా కేవలం సత్యం, అహింసా పద్ధతులలో ధర్మయుద్ధం సాగించవలసిన ఈశ్వరభటులమే. కర్తవ్యాన్ని నెరవేర్చడం, లేక ప్రాణపరిత్యాగం—ఇదే మన విధి, మనకు ఈ విషయంలో హేతువాదంతో నిమిత్తం లేదు.

"సిల్‌హెట్ బాధితుల విజ్ఞప్తిని అనుసరించి వెంటనే నేను అక్కడికి వెళ్లలేక పోయినప్పటికీ, తూర్పు బెంగాల్‌లో ముఖ్యంగా సిల్‌హెట్‌లోని అధికారులు పీడితులకు సహాయం చేయాలనీ, కల్లోలానికి దారితీసేవారిపై తీవ్రంగా చర్య తీసుకోవాలనీ విజ్ఞప్తి చేస్తున్నాను ప్రస్తుతం హిందూ-ముస్లింలు ప్రశాంతజీవనం సాగిస్తున్నారు. కానటి, అక్కడ అశాంతి పరిస్థితి అధికారులు సహించలేరనే నా అభిప్రాయం. ఇది ఎవరో గూండాలు చేసినపని అని సర్దిపోతం చాలాకష్టం. ఒకరాష్ట్రంలోని మైనారిటీలు తమకుకూడా సౌసత్వం విషయంలో మెజారిటీవర్గాల రీత్యా ప్రాముఖ్యం వున్నదని గుర్తించుకోవాలి.

"తూర్పుబెంగాల్, పశ్చిమబెంగాల్ ప్రధాన మంత్రులు తరుచు కలుసుకుంటూవుండి. రెండు మండలాలలోను శాంతిరక్షణ మార్గాలను గురించి ఆలోచించుకోవాలి. అంతేకాక వారు ప్రజలకు పుష్కలంగా అన్నవస్త్రాలు, ఉద్యోగాలు లభింపజేసే మార్గాలనుకూడా అన్వేషించాలి. అప్పుడు హిందువులు, ముస్లిములు తమ నాయకులు చిత్తశుద్ధితో, ధైర్య సాహసాలతో కలిసి మెలిసి పనిచేయడాన్ని చూస్తే వారికికూడా నాయకుల అడుగుజాడలను అనుసరించాలన్న బుద్ధి పుట్టుతుంది.

"బాధితులు బాధలన్నీ ధైర్యసాహసాలతో ఎదుర్కోవలసిందేగాని, భయవిహ్వలులు కారాదని సలహా చెబుతున్నాను. ప్రజల జీవితకాలంలో ఇట్టి విషమఘట్టాలు వస్తుంటాయి. వాటిని ఎదుర్కొనడం సందర్భంలో దౌర్బల్యాన్ని కనపరచక పోవడమే పౌరుషలక్షణం. దౌర్బల్యం మూలంగా అల్లరులు పెచ్చుపెరుగుతాయి. ధైర్యసాహసాల మూలంగా అల్లరులు అణిగిపోతాయి."

### మౌనవ్రతం విరమణ

హౌరా మైదానమందా నేను బసచేస్తున్న ప్పటికే, చినుకులు పడుతున్నప్పటికి, దాదాపు మూడు లక్షల మంది ప్రజలు ఆ సభా సమావేశమై గాంధీజీ దర్శనాన్ని ఎంతో వేచి నిరీక్షించారు వారు నిశ్శబ్దంగావుండి, రామనామ సంకీర్తన జరిగేటప్పుడు లయబద్ధంగా కరతాళ ధ్వనులు చేశారు. నేడు మాత్రం రామనామ సంకీర్తన జరిగేటప్పుడు గాంధీజీ లేచి నిలుచుకొనిరి.

సాయంకాలం గాంధీజీ సాయంకాలం 6 గంటలకు ప్రార్థన స్థలం చేరినారు. ప్రార్థన అయిన గంటలకే ప్రారంభం కావలసింది. అప్పుడు గాంధీజీ మొదట మౌనవ్రతాన్ని విరమించుకున్నారు.

నేటితో మౌనవ్రతం ముగిసినందున సమావేశంలో ఉపన్యసించాలని అభిమానులు కోరగా గాంధీజీ వెంటనే ఇలా ప్రసంగించారు: గాంధీజీప్రసంగం అధికారయుక్తపాఠం ఇది:

నేను నెలరోజులపైగా ఇక్కడ సమావేశమై వున్నాను. నాకు దేశంలో మాట్లాడినప్పటి నుండి, అందుకే నాకు నమ్మకం వచ్చింది మీకు ఇవాళ చెప్పదలచాను.

"మహాత్ముని గారు సమావేశంలో అక్బర్ జనరల్ షానవాజ్ ఖాన్ సమావేశంలో కొన్నాళ్ళ క్రితం ... అనుభవాన్ని గురించి విచారించాను. ఉద్యమాలు అని నా పాపంకాదు అనుకొన్నారు."

తరవాత గాంధీజీ ఇలా అన్నారు:

"నాయొక్క విశ్వాసం, ఒక మనిషి తనయొక్క స్వేచ్ఛకు నిమిత్తం మీరు ఉందని కాదు. ... తనకు ఇష్టమైన మతాన్ని అవలంబించే హక్కు ఉంది. హిందూ, ముస్లిం, పారసీక, క్రైస్తవ మతాలవారందరూ సమానులే. ... మేము ఇక్కడ మానవులకు సేవ చేయడానికి వచ్చాము.

"పంజాబ్ మంత్రులు గౌరవ ఖాన్ కబురు పంపారు. ... పంజాబ్ విషయాలు ... నేను ఎప్పుడూ అక్కడ ప్రజలతో మాట్లాడతాను. ... ప్రభుత్వాల రక్షణకు వెళ్ళవలసిన నేను అక్కడకు వెళ్లి ... శాంతిస్థాపనకు పనిచేస్తాను.

"అవసరమైతే సర్దార్ పటేల్‌తో పంజాబ్‌కు వెళతాను. మిస్టర్ జిన్నా, ముస్లింలీగ్ ప్రతినిధులతో మాట్లాడతాను. ... ప్రతినిధులను అడిగి ... హిందువులు, ముస్లిములు అందరూ ఒక్కటి కావలసినదే. ... ఈ ఆశయ సాధనకు ధర్మయుద్ధం, మతం, మానవత్వం, మిత్రులు, అభిమానులు పని చేస్తున్నారు.

"ఇక్కడ జరుగుతున్న కార్యక్రమం సాగినంతవరకు, నా అభిప్రాయం ప్రకారం నేను ఇక్కడ ఉండటం మంచిది. ... కానీ తప్పనిసరి అయితే వెళ్ళవలసిందే. ... నా ఉద్దేశం ఇప్పుడేమీ లేదు."

### ఒక సవాలుకి గాంధీజీ జవాబు

తరవాత గాంధీజీ ఒక ముఖ్య ప్రశ్నకు జవాబు చెప్పారు. ఆ ముస్లిం కౌన్సిలర్ చెప్పినట్టు, ఆ లేఖ సహీద్ సుహ్రవర్దీ గాంధీజీకి అందజేశారు. ఈ సందర్భంలో గాంధీజీ ఇలా అన్నారు: "హిందూమతం, ఇస్లాం మతం రెండూ గొప్పవే. అందువలన అవి ఎప్పటికీ ఒకదానితో ఒకటి పోరాడవు. అవి తమ ప్రాతిపదికలపై నిలుస్తాయి. హిందువులు అనేకమంది దేవతలను ఆరాధిస్తారని, భగవంతుడు ఒక్కడే అనే నమ్మకం వారికి లేదని అంటారు. నేను మాత్రం హిందువును. నా అభిప్రాయం ప్రకారం ఇస్లాం మతం అన్ని కాలాలకు సమానంగా వర్తించదు. అందుకే విశ్వమానవ సౌభ్రాతృత్వమే నా ఆదర్శం. ముస్లిములు 'అల్లా' తప్ప ఇతర దైవం లేదనే విశ్వాసంతో అతను అల్లాను కొలిచారు. ఇందులో హిందూమతాన్ని గురించి అవహేళన చేసినట్టు లేదు. హిందువుల దేవతలు అనేకమైనా, మూలం ఒక్కటే. ఆయా వ్యక్తుల సంస్కారం ప్రకారం ఒక్కొక్క దేవతను పూజిస్తారు. ... అదే భగవంతుని ఆరాధన. ... హిందూమతంలో ఇటువంటి సహనభావం ఉంది. ... అన్ని మతాల సారం ఒక్కటే. ... ఈ విషయాలను తెలుసుకొని నేను హిందువుగా ఇంతవరకూ జీవిస్తున్నాను. ... నా ప్రవర్తన మారదు."

మిస్టర్ హెచ్. ఎస్. సుహ్రవర్దీ కూడా ప్రసంగించారు.

# కలకత్తాలో శాంతి స్థాపనకు గాంధీజీ కృషి

## ఇండియా రాజ్యాంగ పరిషత్తులోని ముస్లింలీగ్ పక్షీయుల ప్రశంస

న్యూఢిల్లీ, ఆగస్టు 24—

ఇండియా రాజ్యాంగ పరిషత్తులోని ముస్లింలీగ్ పార్టీ సభ్యులు నేడు ఈ క్రిందితీర్మానం చేశారు.

"కలకత్తా నగరంలో వివిధ సంఘాలమధ్య శాంతి సామరస్యాలు నెలకొల్పడంలోను, వందలకొలది అమాయకుల ప్రాణాలు రక్షించడంలోను గాంధీమహాత్ముడు ఒనర్చిన కృషిని మేము మిక్కిలి ప్రశంసిస్తున్నాము.

"గాంధీజీ శాంతిరక్షణ సందర్భంలో నిరంతర కృషిలో ఆయన దూరదృష్టి విశాలహృదయం గోచరిస్తున్నది. గాంధీజీ సాగిస్తున్న ఇట్టి మహత్తరమైన కృషిని ప్రశంసిస్తూ ఆయనకు మిస్టర్ సహీద్ సుహ్రవర్దీ ప్రభృతముస్లిములు ఇకముందు కూడా సహకారం చేస్తుండాలని కోరుతున్నాము."

## పశ్చిమ బెంగాల్‌లో విస్తృత మంత్రివర్గ స్థాపన సమస్య

### ప్రధాని డాక్టర్ ఘోష్ విముఖత

న్యూఢిల్లీ, ఆగస్టు 24—

డాక్టర్ పి. సి. ఘోష్ (పశ్చిమ బెంగాల్ ప్రధాని) పశ్చిమ బెంగాల్ పరిపాలనకు సంబంధించిన వివిధ ముఖ్యసమస్యలను గురించి కాంగ్రెస్ అగ్రనాయకులతో చర్చించడం నిమిత్తం నిన్న సాయంకాలం ఢిల్లీకి వచ్చారు. ఆయన పండిట్ నెహ్రూ, రాజేంద్రబాబు, ఆచార్యకృపలానీ, సర్దార్ పటేల్, డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ లను కలుసుకున్నారు.

తూర్పు బెంగాల్‌లోను, పశ్చిమ బెంగాల్‌లోను మిశ్రమమంత్రివర్గాలను స్థాపించాలని బెంగాల్‌లోని ముస్లిం లీగ్‌వారు ప్రతిపాదించినవి. ఈ విషయాన్ని గురించే డాక్టర్ ఘోష్ కాంగ్రెస్ నాయకులతో చర్చించారు.

ప్రస్తుతానికి పశ్చిమబెంగాల్‌లో మిశ్రమమంత్రివర్గ నిర్మాణానికి డాక్టర్ ఘోష్ తీవ్రప్రతికూల భావాన్ని తెలియజేశారట. పశ్చిమబెంగాల్ మంత్రులను మిశ్రమ మంత్రివర్గనిర్మాణ ప్రతిపాదన మనస్కరించనప్పుడు, అవిషయమై వారిని ఒత్తిడి చేయరాదనే కాంగ్రెసు అగ్రనాయకుల భావిస్తున్నారు.

కాంగ్రెస్‌నాయకులతో చర్చఫలితంగా పశ్చిమ బెంగాల్ మంత్రివర్గంలో పదిమంది మంత్రులు మాత్రం వుండడానికే నిశ్చయించబడింది. మంత్రివర్గ పునర్నిర్మాణాన్ని గురించి సెప్టెంబర్ మొదటి వారంలో తలపెడతారట.

## మంత్రుల వేతనాలు

పశ్చిమబెంగాల్ ప్రధానికి రు. 1000 నెలజీతం, ఇంటి అద్దె, మోటారుకు మొత్తం రు 500 అలవెన్సు వుంటుందట ఇతర మంత్రులకు రు. 750 చొప్పున నెలజీతం రు. 250 మోటార్ అలవెన్సు వుంటుందట.

## జబల్‌పూర్ ఆయుధ కర్మాగార ఉద్యోగులు

### ఆయుధాలు, మందుగుండు దొంగలిస్తున్నారట?

జబల్‌పూర్, ఆగస్టు 24—

జబల్‌పూర్ ఆయుధ కార్మాగారంలోని అనేక ఆయుధాలు, మందుగుండు సామానులు దొంగిలింపబడినవని తెలుస్తున్నది. ఈ సందర్భంలో పోలీసులు ఆచోకీ తీయగా ఆయుధ కర్మాగారంలోనికి స్థానాలలో ఉద్యోగులుగా ఉన్న వారే ఆయుధాలను దొంగతనంగా ఎత్తుకు పోతున్నారని తెలిసిందట.

జబల్‌పూర్‌లోని కేంద్ర ఆయుధాగారంలో ఉద్యోగిగా ఉన్న ఫిరోజ్‌ఖాన్ పఠాన్ అనేవానిని పోలీసులు అరెస్టుచేశారు. వంటసామాను పెట్టెగా నే దస్త్రాలలో కొన్ని చిన్న తుపాకులు, కొంత మందుగుండు సామగ్రి పట్టుకు పోతున్నాడని అనుమానం కలిగిందట. పోలీసులు ఆతనిని నిర్బంధంలో ఉంచారు. పోలీసులు ఇంకా సోదా చేస్తున్నారు.

నాగపూర్, ఆగస్టు 25—

ఛత్తీస్‌గఢ్‌లోని సరనగడ్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరినట్టు యూనైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి తెలుపుతున్నారు.

సమావేశంలో ఇలా ఉపన్యసించారు: "ఒక సంవత్సరంగా ఒకరిపై నొకరు కత్తులు దూసుకుంటున్న హిందూముస్లిములు నేడు గాంధీజీ కృషిఫలితంగా భారతస్వాతంత్ర్య పతాకంక్రింద ఐకమత్యంగా జీవించగాలుగుతున్నారు గనక ఇది గొప్ప సుదినం.

"పాకిస్తాన్ కేవలం ముస్లిములకే అని భావించరాదు. అది హిందువులకు కూడా చెందుతుంది. అదేవిధంగా ఇండియన్ యూనియన్‌లో హిందువులకు, ముస్లిములకు సమానంగా పౌరసత్వం కలదు."

## గాంధీజీతో ప్రముఖుల సంప్రతింపులు

కలకత్తా, ఆగస్టు 25—

డాక్టర్ రాధాకుముద్‌ముకర్జీ, మింట్ హౌస్ అధ్యక్షుడు (వెంక్స్ సర్వీస్ యూనియన్) నేడు గాంధీజీతో సంభాషించారు.

మిస్టర్ ఎం. ఎం. సర్కారు నాయకత్వంకింద పంజాబ్‌నుండి అహ్మదీయ ముస్లిముల గాంధీజీ వద్దకు రాయబారంవచ్చి, సరిహద్దు ఏర్పాటు మూలంగా అహ్మదీయ సంఘం వారికి ఏర్పడిన స్థితిని గురించి వివరించారు.

పాటియాలా మహారాజా నిన్న గాంధీజీని కలుసుకొని పాటియాలా సంస్థానానికి చెందిన కొన్ని సమస్యలను గురించి చర్చించింది.

# స్వాతంత్ర్య, సౌభ్రాతృత్వ, సమానత్వాల పరిరక్షణ

## పాకిస్థాన్ లక్ష్యమని కరాచీ పౌర సన్మానంలో జనాబ్ జిన్నా ఉద్ఘాటన

కరాచీ, ఆగస్టు 25—

పాకిస్తాన్ రాజధాని, జనాబ్ జిన్నా జన్మస్థానమైన కరాచీలో పాకిస్తాన్ మొదటి గవర్నర్ జనరల్ కాయిదే ఆజాం మహమ్మదాలీ జిన్నాకు నేటి సాయంకాలం పౌరసన్మానం జరిగింది.

500 మంది ప్రముఖపౌరులు, అధికారులు, విదేశ ప్రతినిధుల సమావేశంలో కరాచీ మేయర్ మిస్టర్ హకీం మహమ్మద్ అహ్సాన్ జనాబ్ జిన్నాకు కరాచీ పౌరులపక్షాన సన్మానపత్రం సమర్పించారు సన్మానపత్ర పఠనానంతరం మేయరు తనపక్షాన, కార్పొరేషన్ సభ్యులపక్షాన జనాబ్ జిన్నాకు సన్మానపత్రంతోపాటు రజతపేటికను బహూకరించారు:

సాయంకాలం, మహాత్మాగాంధీ గార్డెన్స్‌లో జరిగిన బహిరంగసభలో కాయిదే ఆజాం జిన్నా, ఆయనసోదరి ఫాతిమా జిన్నాగారలకు మేయర్ సన్మానపత్రం అందజేశారు. జనాబ్ జిన్నా సమాధానంగా ఇలా ప్రసంగించారు.

### జనాబ్ జిన్నా ప్రసంగం

"దేశంలోని అన్నివిధాల భయాలను, దారిద్ర్యాన్ని తొలగించడమేగాక, ఇస్లాంమతం మనకు నిర్దేశించిన స్వాతంత్ర్య సౌభ్రాతృత్వ సర్వ సమత్వాలను రక్షించడం కూడా మన కర్తవ్యం.

"దేశమంతటా మతకల్లోలంతో ఈ భీతవాతున్న ఈ సమయంలో నిష్పక్షపాతంగా మెలగుతుండడం కరాచీ విశిష్టత. కరాచీపౌరులు ఉద్రిక్తులుకాక, శాంతంతో జీవయాత్ర గడుపుతున్నారు. ఇకమీదటా గడపగలరని ఆశిస్తున్నాను

"మిమ్ములను, కరాచీ పౌరులను సందర్శించ ఏగు అవకాశం నాకు లభించినందుకు ఎంతో సంతోషిస్తున్నాను. నాకు కరాచీపై గల ప్రత్యేకాభిమానానికి నా ప్రాచీన సంబంధం, నా జన్మస్థలంకావడం మాత్రమేకాక, సర్వస్వతంత్ర పాకిస్తాన్‌కు జన్మస్థలం కావడంకూడా ప్రధానకారణం. (హర్షధ్వానాలు) కాగా, ఈ కరాచీ నగరం స్వాతంత్ర్యాన్ని ప్రేమించే ప్రజలందరి దృష్టిలో విశిష్టతను పొందడమేకాక, చరిత్రలోను అద్వితీయస్థానం పొందగలదు. (హర్షధ్వానాలు) ఈ పౌరసన్మానం మొట్టమొదట పొందే భాగ్యంలభించినందుకు ఎంతో సంతోషిస్తున్నాను.

"కరాచీ ప్రపంచ మహానగరాలలో ఒకటయే సమయం ఆట్టే దూరంలో లేదు. కరాచీ విమానాశ్రయం మాత్రమే కాక, రేవు ప్రధాన నగరం కూడా అవుతుందనం. కరాచీలో తక్కిన నగరాలలో లేని విశిష్టత ఏమిటంటే పెద్దపెద్ద మేడలతో ఇరుకుగా కనిపించక పర్వతనగరంలాగా విశాలంగా కనిపించడం. కరాచీకి మహోన్నతిని నేను అభిలషిస్తున్నాను. అలాంటి మహోన్నతి పొందగల సామర్థ్యశక్తి కరాచీకిఉంది. నేడు ఈ నగరం పాకిస్తాన్ రాజధాని కావడం ఫలితంగా, కలిగిన ప్రభుత్వోద్యోగుల ఆగమనంవల్ల, వాణిజ్య, పారిశ్రామికాది అవకాశాలు పెరిగాయి. కాగా, మనముందరమూ ఈ నగరాన్ని వాణిజ్య, వ్యాపార, పారిశ్రామిక, సాంస్కృతిక మహాకేంద్రంగా నిర్మిద్దాం.

"పాకిస్తాన్ నుంచి హిందుస్తాన్ నుంచి ఇక్కడికి వచ్చిన పాకిస్తాన్ సిబ్బంది వాస్తవమైన పౌరులుగా ప్రవర్తిస్తూ లభించిన అవకాశాలను ఉపయోగించుకొని పాకిస్తాన్ తక్కిన మహోన్నత దేశాల గౌరవాన్ని, ప్రపంచదేశాలలో సముచిత సమాన ప్రతిపత్తిని పొందేలాగా కృషిచేయాలి.

అన్ని విధాల వెరికిని, భయాన్ని తొలగించడం మాత్రమేకాక, ఇస్లాం మతం మనకు విధించిన ప్రకారం స్వాతంత్ర్య, సౌభ్రాతృత్వ, సమత్వాలను రక్షించడంకూడా మన లక్ష్యం."

## తిరువాన్కూర్ దివాన్‌తో శ్రీ థానుపిళ్లై సమావేశం

### ప్రస్తుత రాజకీయపరిస్థితిపై చర్చ

(మన విలేఖరి)

త్రివేండ్రం, ఆగస్టు 25—

తిరువాన్కూర్ స్టేట్ కాంగ్రెసు అధ్యక్షుడు మిస్టర్ పట్టమ్ థానుపిళ్లై తిరువాన్కూర్ దివాన్‌గా ప్రస్తుతం పనిచేస్తున్న శ్రీ సి. పి. రామస్వామి అయ్యర్‌తో నేడు సంభాషణలు జరిపినట్లు తెలుస్తున్నది.

ఈ సమావేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితిని గురించి సంభాషణలు జరిగినట్లు తెలుస్తున్నది. అంతకే వివరాలేమీ తెలియలేదు.

స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గ అత్యవసర సమావేశం తిరువేండ్రంలో ఆగస్టు 27 వ తేదీన జరుగగలదని మున్ నోటీసు ప్రకటించారు

ప్రజాప్రతినిధులకు వెంటనే అధికార ప్రదానం జరిగే ... స్టేట్ కాంగ్రెస్ అంగీకరించదని రాజకీయ పక్షాలవారు విశ్వసిస్తున్నారు.

## గులాం మహమ్మద్‌పై అరెస్టు వారంటు రద్దు

### కాశ్మీర్ జాతీయ మహాసభ తాత్కాలికాధ్యక్షుడు

శ్రీనగర్, ఆగస్టు 24—

కాశ్మీర్ జాతీయ మహాసభ తాత్కాలిక అధ్యక్షుడు బక్షి గులాం మహమ్మద్‌పై నున్న అరెస్టు వారంటును కాశ్మీర్ ప్రభుత్వం రద్దుచేసింది.

బక్షి గులాం మహమ్మద్ "క్విట్ కాశ్మీర్" ఉద్యమం తర్వాత 15 నెలలుగా సంస్థానం బయట ప్రచ్ఛన్నంగా కాలక్షేపం చేస్తున్నారు.

అరెస్టు వారంటు రద్దుచేసినందున ఇక ఒకటి రెండు రోజులలో ఆయన కాశ్మీర్ రాగలరు.

# నేతాజీ కుడిభుజం నంబియార్‌ను బ్రిటిష్‌వారు పెట్టిన దురవస్థలు

(మన విలేఖరి)

లండన్, ఆగస్టు 25—

నేతాజీ సుభాస్ చంద్రబోస్‌కు పరిపూర్ణ విశ్వాసపాత్రుడై మెలగిన వ్యక్తి శ్రీ కె. ఎస్. నంబియార్ ప్రస్తుతం యూరప్‌లో బ్రిటిష్‌వారి మూలంగా క్రుంగి కృశించి పోతున్నారు.

జర్మనీలోని బ్రిటిష్ మండలంలో గత రెండు సంవత్సరాల నుంచి ఇతడు చావు బ్రతుకుల మధ్య నున్నాడు అరెస్టు చేసినప్పుడు ఇతని సర్వస్వాన్ని బ్రిటిష్ అధికారులు వశపరచుకొని, కేవలం కట్టుగుడ్డలతో మాత్రం విడిచి పెట్టారు.

నంబియార్ గత రెండు దశాబ్దాలలో సంపాదించిన పెద్ద గ్రంథాలయాన్ని, ఆతడి ఆస్తిపాస్తులను బ్రిటిష్‌వారు వశపరచుకొని, ఆతడిని కాన్సెంట్రేషన్ క్యాంపులో పడవేశారు

నంబియార్‌ను సుమారు ఒక సంవత్సరం క్రిందట విచారణ చేశారు అతడు గోబెల్స్‌తో జర్మన్ దేశములపై బ్రతికవలసి వచ్చింది. నంబియార్‌ను ఒకవారంరోజుల క్రితం కలుసుకున్న ఇండియన్ మిత్రులొకరు ఇంకా యీ క్రింది సమాచారాలు తెల్పారు:

నంబియార్‌కు తలపోటు పట్టుకోగా గోటిన్జెన్ విడిచిపెట్టి స్విట్జర్లెండ్‌లో చికిత్స పొందమని మిత్రులు సలహా యిచ్చారు.

జర్మనీలో నామకార్థం ఇండియన్ మిలిటరీ సంఘం వున్నప్పటికీ, దీనిలో అధిక సంఖ్యాకులు పూర్తిగా బ్రిటిష్‌వారే. ఈ సంఘంవారు నంబియార్‌కు స్విట్జర్లెండులోని బాసిల్‌కి రైలుటిక్కెట్లు మాత్రం కొనియిచ్చారు.

ఆతడికి ఈ సంఘంవారు రైలుటిక్కెట్లు కొనియివ్వడంతప్ప, బట్టలుగాని, వైద్యులకు డబ్బుగాని యివ్వలేదు.

అందుచేత, స్విట్జర్లెండులోని మిత్రులు నంబియార్‌ను బాసిల్‌లో కలుసుకొని, ఆతడికి జూరిక్‌లో బస ఏర్పాటు చేశారు జూరిక్‌లో ఆతడు ప్రస్తుతం మంచి చికిత్స పొందుతున్నాడు.

నంబియార్‌కు చికిత్సచేస్తున్న డాక్టర్ ఆతడిని ఆప్తమిత్రుడుగా భావిస్తున్నారు. ఇండియా స్వాతంత్ర్య సాధనకు నంబియార్ తన సర్వస్వాన్ని ధారపోయడంచేత ఆతడిపై ఆ డాక్టర్‌కు అమిత ప్రేమానురాగాలు కలిగాయి.

జర్మనీనుంచి బయలుదేరినప్పుడు నంబియార్‌కు చిరిగి చిమికి పోయిన కట్టుబట్టలు మాత్రం వున్నాయి.

నంబియార్‌కు జీవితంలో ఇక ఒక కోరిక మాత్రం వుంది. అది సాధ్యపడితే, అతడు ఆరోగ్యం పొందిన తరువాత ఇండియాకు తిరిగి వచ్చి, ఖులజాపులో తను విద్యాభ్యాసంచేసిన పెంచేరి కాలేజీలో విద్యాబోధ గరపడం."

నామిత్రుడు వారంరోజుల క్రితమే జూరిక్‌లో నంబియార్‌ను కలుసుకొని వచ్చాడు.

## తన సంస్థానానికి రీవా మహారాజా పునరాగమనం

### పొలిటికల్‌శాఖ నిషేధాజ్ఞ ఉల్లంఘన

అలహాబాద్, ఆగస్టు 23—

కేంద్ర భారత ప్రభుత్వం పొలిటికల్ శాఖచే 1946 ఫిబ్రవరి నెలలో సింహాసనంనుంచి తొలగింపబడి దేశంనుంచి బహిష్కృతుడైన రీవా మహారాజా సర్ గులాబ్‌సింగ్ నిన్న 30 మంది అనుయాయులతో అలహాబాద్‌నుంచి రీవా సంస్థానంలోని సత్నా పట్టణానికి వచ్చారు. స్టేషన్ వద్ద ఆయనకు ప్రజలు స్వాగత మిచ్చారు.

"గులాబ్ సింగ్ జిందాబాద్" అనే నినాదాలతో ప్రజాసమూహం వెంటరాగా మహారాజా గులాబ్‌సింగ్ స్టేషన్‌నుంచి పట్టణంలోకి నడిచి వెళ్లి ఒకరియింట కొంతసేపు బస చేసి కాసేపు విశ్రాంతి తీసుకున్నారు.

నిషేధాన్ని ఉల్లంఘిస్తూ తాను సంస్థానంలో ప్రవేశించడాన్ని సమర్థించుకుంటూ గులాబ్‌సింగ్ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వం స్థాపించి, ప్రధానోద్యోగా ఉపయోగపడుతున్న అనకాశ నాయకులను తొలగించాలని ప్రజలు తమ్ము అభ్యర్థించినందునే మరలి వచ్చానని ఆయన అన్నారు.

ఆగస్టు 15 వ తేదీన ఇండియన్ డొమినియన్ నెలకొనగానే పొలిటికల్ శాఖ రద్దయింది గనుక తనకు మరల సంస్థాన ప్రవేశానికి అనుమతి ఇవ్వాలని సెక్రటరీ సర్దార్ పటేల్‌కు గులాబ్‌సింగ్ కోరినట్లు తెలిసిందట. కాని ఇండియా ప్రభుత్వం నిర్ణయానికి ముందే గులాబ్‌సింగ్ సంస్థానంలో ప్రవేశించారు.

ఇండియన్ యూనియన్ ప్రవేశనియమావళిలో సంతకం పెట్టిన ప్రస్తుత రీవామహారాజా రీవాసంస్థానంలో సంభవించిన ఈ నూతనపరిణామాన్ని స్టేట్ శాఖకు తెలిపి, దానినిర్ణయంకోసం ప్రతీక్షిస్తున్నారని తెలుస్తున్నది.

వస్తు పెద్దదైనా, లేక చిన్నదైనా, లాయిడ్స్ బ్యాంక్ లిమిటెడ్‌వారు క్లయింటుల అందరి యోగక్షేమాన్ని సమాన శ్రద్ధతో కనిపెడతారు. మద్రాసులో స్థాపించబడిన క్రొత్త శాఖ ఇదే రీతిగా ప్రజాసేవ చేయగలదు. అనేక సంవత్సరాల అనుభవంపై ఈ సేవా లక్ష్యం ఆధారపడివున్నది.

LLOYDS BANK
LIMITED

(ఇంగ్లండులో స్థాపితం)

202, మౌంట్‌రోడ్, మద్రాసు.

| | | | |
|---|---|---|---|
| చందావేసిన మూలధనం | — | పౌ | 73,302,076 |
| చెల్లించిన మూలధనం | — | పౌ | 15,810,252 |
| రిజర్వు ఫండ్ | — | పౌ. | 11,500,000 |

ఎ. వి. ఎస్. వారి "లుకోరియా క్యూర్"

స్త్రీల సమస్త గర్భాశయ వ్యాధులు నివారణము.

80 మాత్రల ప్యాకెటు రు. 2-8-0 - ప్యాకింగ్, పోస్టేజి అదనం.

ఆయుర్వేద వైద్యనిలయం

| | | |
|---|---|---|
| రామారాయుడుపేట, | — | మచిలీపట్నం. |
| భవాని మెడికల్‌స్టోర్సు | — | రాజమండ్రి. |
| శివరాం అండ్ సన్సు | — | మచిలీపట్నం. |
| బెజవాడ మెడికల్‌స్టోర్సు | — | బెజవాడ. |

# "సెప్టెంబర్, అక్టోబర్ లే చెన్నరాష్ట్రానికి గడ్డునెలలు"

## నిజాంలో ప్రజాసమరం

### బహుముఖ సత్యాగ్రహం: బహుళంగా సంస్థానం అధికారులచే దమననీతి ప్రయోగం

హైదరాబాద్, ఆగస్టు 23—

ఆగస్టు 22 వ తేదీన సుల్తాన్‌బజార్‌లో సత్యాగ్రహంచేసిన స్వయం సేవకులను పోలీస్‌అధికారులు కొట్టారని స్టేట్ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

నైలు (వొరంగాబాద్ జిల్లా)లో నైలుతాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శ్రీరాంజీ లింగడియా 19 వ తేదీనాడు అరెస్టుచేయబడ్డారు. వొరంగాబాద్‌లో ఆగస్టు 20 వ తేదీన కల్యాణమల్‌జీ వకీల్ అరెస్టు చేయబడ్డారు. యూనియన్ పతాక ప్రతిష్ఠా సమయంలో శ్రీ నాగోరి దిగంబరరావ్, రాజభావ్ గారలు అరెస్టుచేయబడ్డారు.

**ఖమ్మంమెట్టులో**

మునగాల పరగణాలోని బొగ్గుగూడెంవాసి శ్రీ కొల్లా నందయ్య ఖమ్మంమెట్టులో యూనియన్ పతాకను తీసుకొనిపోతుండగా అరెస్టు చేయబడ్డారు. తాను నిజాం పరగణాకు చెందినవాడు కానని అంటున్నా నందయ్యను పోలీసులు లాక్కుపోయారు.

శ్రీ కోడుమూరి వేంకటాద్రి శ్రీ అమృతపువాను గారలు తమ ఇండ్లపై యూనియన్ పతాకను ప్రతిష్ఠించినందులకు పోలీసులు వారిని కొట్టారు. పోలీసులు వారియిండ్లపైకి ఎక్కి పతాకలను లాగివేశారు.

పర్కాలలో శ్రీ ఆచార్య, శ్రీ రామానుజులు 18 వ తేదీని బహిరంగసభలో ప్రసంగిస్తుండగా అరెస్టుచేయబడ్డారు. తాలూకా కాంగ్రెస్ ఆర్గనైజరు శ్రీ రామారావు ఎడ్లబండిలో వెళ్లుతుండగా గూండాలు కొట్టి గాయపరిచారు. బండిలోని మరొకరికికూడా గాయాలు తగిలాయి.

**హుజూరాబాద్‌లో**

హుజూరాబాద్ తాలూకాలోని కమలాపురం, దండేపల్లి, ఉప్పల గ్రామాలలో 145 వ నిబంధన విధింపబడింది. బహిరంగసభలో ప్రసంగించిన ఇద్దరు కాంగ్రెస్ వాదులు అరెస్టు చేయబడ్డారు.

**జాతీయ పతాక దహనం**

ఖాందేష్ జిల్లా కాంగ్రెసు కార్యాలయంపై ఎగురుతున్న జాతీయపతాక కాల్చివేయబడింది.

శ్రీ రోశయ్య అధ్యక్షతను ఆగస్టు 18 వ తేదీన లేబర్తి గ్రామంలో జరిగిన బహిరంగసభలో రోశయ్య, సి. జగన్నాథరావుగారలు అరెస్టు చేయబడ్డారు. మరుసటి రోజు శ్రీ పల్లపాటి రంగారావు అరెస్టు చేయబడ్డారు.

హనుమకొండలో ఒకచోట స్థాపించబడిన జాతీయపతాకాన్ని 22వ తేదీ రాత్రిగూండాలు కాల్చివేశారు. దాని స్థానంలో మరొక పతాకను ప్రతిష్ఠించడానికి ప్రయత్నించిన శ్రీ కొణతం వెంకటరామ నరసయ్యను అరెస్టు చేశారు.

వెల్లోను ప్రజలు పతాకోత్సవం తర్వాత ఊరేగింపుగా నడిచిల గ్రామానికిపెళ్లుతుండగా పోలీసులు అరెస్టు చేశారు. ఇదివరకు విడుదల చేయలేదు.

జాల్లాలో జరిగిన పతాక ప్రతిష్ఠాపన సమయంలో శ్రీ రాధాకృష్ణ కలాల్ అరెస్టు చేయబడ్డారు. ప్రభాత పేరీ జరిగినపుడు సభ్యులందరూ 12 గంటల సేపు అరెస్టు చేయబడ్డారు.

పిడిపల్లిలో ఆగస్టు 17 వ తేదీన శ్రీ రామానుజం, శ్రీ వెంకటరామ నరసయ్యా గారలు అరెస్టయినారు.

మొట్టపల్లిలో జరిగిన పతాకోత్సవంలో శ్రీ కోకిల సీతారామరావు, శ్రీ ప్రకాశం, శ్రీ సహదేవ్, శ్రీ చల్లా పాపిరెడ్డి శ్రీ పీరన్న, శ్రీ ముత్తయ్యగారలు అరెస్టు అయ్యారు.

**కర్నాటక కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన**

నిజాం కర్నాటక ప్రాంత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జనార్దన్‌రావు దేశాయి క్రింది ప్రకటన చేశారు:—

"నేను ఆగస్టు 14 వ తేదీ రాత్రి బీజాపూరు నుంచి పూనా రాయచూర్ రైలులో గుల్బర్గాకు ప్రయాణం చేస్తున్నాను దాదాపు రాత్రి 3-30 కు రైలుబండి నిజాం ప్రాంతంలోని గంగాపూర్ స్టేషన్ చేరింది. రైలు ఒక గంటసేపు అక్కడ ఆపివేయబడింది. నిజాం

(మిగతా 5 వ కాలంలో)

## "శత విధాల పనం కృషిచేస్తేనే క్షామ ప్రమాదం తప్పిపోవడం"

### మద్రాస్ కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ సభ్యులకు ప్రధాని రామస్వామి రెడ్డియార్ విజ్ఞాపన

మద్రాసు, ఆగస్టు 25—

"చెన్నరాజధానిలో ఆహారపరిస్థితి క్లిష్టంగావున్న సంగతి మీకు తెలుసు. రానున్న రెండునెలలు చాలా గడ్డు కాలం" అని చెన్నరాజధానిలో ఆహారపరిసితి సందర్భంలో ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామి రెడ్డియార్ మద్రాసు లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీసభ్యులకు ఒక విజ్ఞప్తి పంపించారు.

ఈ విజ్ఞప్తిలో ఇలా ఉంది: "ఈ గండం గడవాలంటే మనమందరం యావచ్ఛక్తిని వినియోగించి కృషిచేయాలి. మనం పరిస్థితి తీవ్రతను గురించి ప్రజలకు విశదపరచి, ధాన్యాదులను నిల్వచేసుకున్నవారిని వారి వద్దవున్న సరుకును అధికారులకు అప్పగించేలాగ ప్రోత్సహించాలి. ఈ విధంగా ధాన్యసేకరణ అత్యధికంగా జరగడమే మన లక్ష్యమై వుండాలి. ఈ సందర్భంలో ప్రజల సహకారాన్ని కోరడానికై మంత్రులను, బోర్డు సభ్యులను జిల్లాలలో వారివారి నియోజక వర్గాలలో పర్యటన సాగించవలసిందని నేను కోరివున్నాను. ఈ అగ్నిపరీక్ష సమయంలోడి మానవులకు సహాయం చేయవలసిందని గ్రామస్థులను హెచ్చరించాలి. ఈ యజ్ఞం సందర్భంలో మన మందరం త్యాగాలు చేయాలి.

"మంత్రులు పర్యటనచేసే తేదులు ముందు ప్రకటించబడుతాయి. మనం కాలాన్ని వ్యర్థపరచక, ప్రస్తుత క్లిష్టస్థితి నివారణకు తీవ్రంగా కృషిచేయాలి.

## నిజాంచే సర్వస్వాతంత్ర్య ప్రకటన

### చత్తారి నవాబు ప్రతిఘటించలేదట

సంస్థాన ప్రభుత్వ ప్రకటన

(మన విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 24—

నిజాం ప్రభుత్వం క్రిందివిధంగా ప్రకటించింది: "నిజాం స్వాతంత్ర్య ప్రకటన ప్రధాని ఛత్తారీ నవాబు, రాజ్యాంగ వ్యవహారమంత్రి నవాబ్ అలీయావర్ జంగ్ బహదూర్, రాజ్యాంగ సలహాదారు సర్ వాల్టర్ మాంక్టన్ గారల సలహాపై జరుగలేదని స్థానిక ఇంగ్లీషు పత్రికలలో ప్రకటించబడిన వార్త సంపూర్తిగా సత్యదూరం. మంత్రివర్గం, రాయకారసంఘం, ప్రధాని, రాజ్యాంగ వ్యవహారమంత్రి సర్ వాల్టర్ మాంక్టనుల సంపూర్ణాంగీకారం తర్వాతనే స్వాతంత్ర్య ప్రకటన ఫర్మాన్ ప్రకటించబడింది.

## హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కార్యాచరణ సంఘం

### షోలాపూర్ తీర్మానం ప్రకారం సంపూర్ణాధికారాలు

హైదరాబాద్, ఆగస్టు 25—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కార్యాచరణ సంఘం శ్రీ దిగంబర్‌రావ్ బిందుగారి అధ్యక్షతన నిన్న, మొన్న సమావేశం జరిపి శ్రీ స్వామీ రామానందతీర్థ అరెస్టు అయ్యేపక్షంలో కార్యాచరణ సంఘాన్ని నియమించాలని గత జూన్ నెలలో స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గవర్గ షోలాపూర్‌లో చేసిన తీర్మానాన్ని మరల ఆమోదించింది

ఆ తీర్మానం ప్రకారం హైదరాబాద్ సత్యాగ్రహ నిర్వహణావి సర్వాధికారాలు కార్యాచరణ సంఘానికి సంక్రమించాయి.

## హైదరాబాద్ బస్సుల సమ్మె

### కండక్టర్‌ను పోలీసు కొట్టినందుకు నిరసనగా

(మన విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 24—

ఒక కండక్టర్‌ను ఒక పోలీసుకొట్టినందుకు నిరసనగా నిన్న హైదరాబాద్ గవర్నమెంట్ బస్సుడ్రైవర్లు, కండక్టర్లు సమ్మెచేయడంవల్ల హైదరాబాద్,సికందరాబాద్ రాకపోకలు స్తంభించిపోయాయి.

బస్సు కండక్టరుకు, ప్రయాణీకునికి బస్సు చార్జీ విషయమై వివాదం జరుగగా పోలీసు జోక్యం కలిగించుకొని కండక్టరును కొట్టాడట. డ్రైవరు బస్సును వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషనుకు నడిపించారు. అధికారరీత్యా ఈ సంగతి పోలీసులకు తెలియజేసినప్పటికి పోలీస్ అధికారులు విచారణ జరుపలేదు. ఎలాటి చర్యా తీసుకోలేదు. దీనితో కండక్టర్లు, డ్రైవర్లు రెచ్చిపోయి సమ్మె ప్రారంభించారు.

జిల్లాలలోని బస్సులుమాత్రం నడుస్తున్నవి.

## సికిందరాబాద్‌లో బాంబు ప్రేలుడు

### నలుగురికి గాయాలు

(మన విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 24—

కొన్నిరోజులుగా శాంతి నెలకొన్న సికిందరాబాదులో నిన్నరాత్రి మార్కెట్‌వద్ద ఒక నాటు బాంబు ప్రేలి నలుగురికి చిన్న గాయాలు తగులడంతో మరల కొంత ఆందోళన బయలుదేరింది. ఈ సందర్భంలో పోలీసులు కొన్ని ఇండ్లను సోదాచేశారు. కాని, అనుమానించదగిందేదీ దొరకలేదు. నిన్నరాత్రిగాని, నేడుగాని హైదరాబాద్, సికిందరాబాద్‌లలో మరే దుర్ఘటనా జరుగలేదు. పోలీసుల ముందు జాగ్రత్తలు, ఏర్పాట్లు మరింత కట్టుదిట్టం చేయబడ్డవి.

## హిందు-ముస్లింలకు సమాన ప్రతిపత్తి

### హైదరాబాద్ ప్రాగ్రెసివ్‌పార్టీ వాంఛలు

హైదరాబాద్, ఆగస్టు 25—

హైదరాబాద్ అసెంబ్లీ నిన్నటి సమావేశానికి ఇండిపెండెంట్ ప్రోగ్రెసివ్ పార్టీవారు 33 మంది హాజరు కాలేదు. తమకు ఇదివరకు చేసిన వాగ్దానాలను నెరవేర్చేవరకు అసెంబ్లీ సమావేశాలలో పాల్గొనమని ప్రాగ్రెసివ్ పార్టీ మొన్నటిదినం తీర్మానించింది. పార్టీ వాంఛలివి:—"హిందువులకు, ముస్లిములకు ప్రభుత్వ కార్యనిర్వాహకవర్గంలోను, ప్రభుత్వోద్యోగాలలోను-ముఖ్యంగా పోలీసు, మైనికశాఖలలోను సమాన ప్రాతినిధ్యం వుండాలి. అసెంబ్లీ అధికారాలను మరికొంత విస్తరించాలి. బాధ్యతాయుత ప్రభుత్వ సిద్ధాంతాన్ని అంగీకరించాలి.

**నిన్నటి సమావేశం వివరాలు**

హైదరాబాద్, ఆగస్టు 24—

అసెంబ్లీ సమావేశప్రారంభంలో అసెంబ్లీ కార్యదర్శి నవాబ్ ఫజల్ నవాబ్ జంగ్‌ను అధ్యక్షుడుగా నియమిస్తూ నిజాం పంపిన ఫర్మానాను చదివారు అసెంబ్లీనాయకుడుగా నవాబ్ జంగ్‌యార్ జంగ్ బహదూర్ నూతన అధ్యక్షుని అభినందించారు.

మిస్టర్ అబ్దుల్‌రవూఫ్, డి. డి. ఇటాలియా శ్రీ బి. ఎస్. వెంకటరావు (హరిజనసభ్యుడు) అబ్దుల్ హాఫీజ్ మొదలైనవారుకూడా నూతన అధ్యక్షుని ప్రశంసించారు.

నవాబ్ జయిన్‌యార్‌జంగ్ నిజాం ఫర్మాన్‌ను వివరించారు. ఏదేశపు రాజ్యాంగమూ సమగ్రంగా లేదని, అవసరమైన సంస్కరణలు జరుపబడగలవని ఇప్పుడు అసెంబ్లీకి లేని విస్తృతాధికారాలు ప్రస్తుత ఫర్మాన్ ప్రకారం త్వరలో లభించగలదని అన్నాడు.

హైదరాబాద్ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నదని, శాంతి భద్రతల మంత్రిగా తను శాంతి స్థాపనకు శాయశక్తులా పాటుపడగలననీ అన్నాడు.

నూతనాధ్యక్షుడు ఫజల్‌నవాజ్‌జంగ్ ప్రసంగిస్తూ తన్ను అభినందించినవారికి ధన్యవాదాలు సమర్పించారు హైదరాబాద్ ప్రజల సంప్రదాయం మహోన్నతమైందని, హైదరాబాద్‌లో హిందువులకు ముస్లింలకుగల సంబంధం ప్రశంసాపాత్రమని అన్నాడు, ఆర్థిక దురవస్థ రానున్నదికనుక మనం జాగ్రత్తతో మెలగవలసి వుందన్నాడు.

సామాన్య ప్రజానీక సముద్ధరణ దృష్టితో సంస్థాన ఆర్థిక పునర్నిర్మాణం జరుపాలని, ప్రభుత్వోద్యోగాల కోసం వేటాడక ప్రజలు తక్కిన వృత్తులకోసం ప్రయత్నించాలని అన్నాడు. ప్రజలు సద్భావం నెరపితే సంస్థాన భవిష్యత్తు ఉజ్వలం కాగలదని అన్నాడు.

**ప్రశ్నోత్తరాలు**

నూతన సభ్యుల శపథ స్వీకరణానంతరం అధికలాభాల పన్నును గురించి, ఆహారపరిస్థితిని గురించి అసెంబ్లీలో ప్రశ్నలు బయలుదేరాయి.

ఆర్థిక శాఖామంత్రి జవాబుచెబుతూ అధిక లాభాల పన్నువల్ల రెండుకోట్ల 38 లక్షలు ప్రభుత్వానికి ఆదాయమని నిజాంఫర్మానా ప్రకారం ఈ మొత్తాన్ని ఆహారధాన్యాలకు, గుడ్డలకు, కుటీర పరిశ్రమలకు ప్రత్యేకించామని అన్నాడు.

అధికలాభాల పన్నులోని రు 1,61,45,000 లను మహిళా, శిశు ఆరోగ్యసంఘంవంటి ప్రజాసంస్థలకు, నిమ్నజాతి సంఘాలకు ఉపయోగింపబడతాయని ఆర్థికమంత్రి నవాబ్ లియాకత్‌జంగ్ అన్నాడు.

సరఫరామంత్రి శ్రీ పింగళి వెంకటరామారెడ్డి మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ ప్రతి తాలూకా నగరంలోను ఆహారధాన్యం నిలవచేయబడిందని, ఆహార ధాన్యాలు సరఫరా జరుగుతున్నదనికు ఇదివరకు ఎలాటి ఫిర్యాదూ రాలేదని తెలిపారు.

ఉస్మానాబాద్ జిల్లా పర్యటన సందర్భంలో అక్కడి పంటల అంచనాగురించి అధికారులు తెలిపిన వివరాలు తనకు జ్ఞాపకం లేవని అన్నాడు.

నిజాం సాగర్ పరిస్థితినిగురించి పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి సమాధానమిస్తూ నిజాం సాగర్ కాలువ తూము తెగినందున ఇబ్బంది పడవలసి వచ్చిందని, కాలువల మరమ్మత్తువల్ల ఇకోధికంగా శ్రద్ధతీసుకొనడం అవసరమేనని అన్నాడు. తూము ఎలా తెగిందనే ప్రశ్నకు సమాధానంగా, అది శాస్త్రీయవిషయం గనుక వివరణ ఎవరికీ అర్థం కాదన్నాడు.

అధ్యక్షుడు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ "హిస్ ఎగ్జాల్టెడ్ హైనెస్" అనే బిరుదాన్ని "హిజ్ మెజెస్టీ" అని మార్చడం గురించి తనకు నిజాంనుండి ఆజ్ఞలు రాలేదన్నాడు.

మధ్యాహ్న సమావేశంలో రైల్వేచట్టానికి పనుల బాధ నివారణ చట్టానికి సవరణలు అంగీకరించబడ్డాయి.

**ఆదాయపు పన్ను బిల్లుపై చర్చ**

హైదరాబాద్, ఆగస్టు 25—

హైదరాబాద్ అసెంబ్లీ నేటి సమావేశంలో కార్మిక శాఖ మంత్రి మిస్టర్ అబ్దుర్ రహీం ప్రతిపాదించిన ప్రావిడెంట్ ఫండ్ బిల్లు సెలెక్ట్ కమిటీ పరిశీలనకు పంపబడింది.

ఈ బిల్లును స్వతంత్రభారత రాష్ట్రాలలోని చట్టాల ప్రాతిపదికపై సిద్ధపరుపబడింది.

నిజాం సంస్థానంలో దాదాపు 800 చిన్న, పెద్ద కార్ఖానాలున్నవని, కార్మికుల జీతాలవిషయమై ఒక పద్ధతి, విధానంలేదని బిల్లును ప్రతిపాదిస్తూ అబ్దుర్ రహీం అన్నాడు. ఈ బిల్లును అసెంబ్లీ ఎవ్వరూ ప్రతిఘటించరని ఆశించారు.

తర్వాత ఆర్థిక శాఖామంత్రి నవాబ్ లియాకత్ జంగ్ బహదూర్ ఆదాయపు పన్ను బిల్లును ప్రతిపాదించారు. స్వతంత్ర భారత రాష్ట్రాల ఆదాయపు పన్ను చట్టం విధానాలమీదే ఈ బిల్లు సిద్ధపరుపబడింది.

ఈ బిల్లు ప్రకారం సాలీనా రు 2,400 కనిష్ఠ ఆదాయంపైన, రు 10,000 ల భూమ్యాదాయంపైన పన్ను విధింపబడగలదు.

ఈ బిల్లుపై లియాకత్ జంగ్ ప్రసంగిస్తూ ప్రభుత్వవ్యయం పెరిగిపోయినందున ప్రస్తుతాదాయం రు. 22 కోట్లను రు 35 కోట్లకు పెంచాలని ప్రభుత్వం నిశ్చయించిందన్నాడు. బిల్లుపై చర్చలు కొనసాగుతుండగనే నేటిసభ సమాప్తమైంది

## తెలంగాణా ప్రజల పోరాటం

### ఆంధ్ర హిందూమహాసభ ప్రోత్సాహం

బెజవాడ, ఆగస్టు 17—

ఆంధ్రరాష్ట్రీయ హిందూమహాసభ సర్వసభ్య సమావేశం నేడు బెజవాడలో జరిగింది. సభాధ్యక్షులు శ్రీ పంద్రంగి కేశవరావుగారు అధ్యక్షత వహించారు.

ప్రార్థనానంతరం సభను ప్రారంభిస్తూ కార్యదర్శులు శ్రీ చల్లపల్లి సూర్యనారాయణరావు, మిన్నికంటి వెంకటేశ్వరావుగార్లు, హిందూ మహాసభవారు పండిట్ మాలవ్యా, లాలా లజపతిరాయ్, మూంజే, సావర్కార్‌ల నాయకత్వాన, దేశస్వాతంత్ర్యానికై పోరాడిన చరిత్రను వివరించి, స్వాతంత్ర్య పోరాటము ముగియలేదని, యిప్పుడు మనకు వచ్చిందనుకుంటున్న స్వాతంత్ర్యం నిజమైన స్వాతంత్ర్యంకాదని చెప్పారు.

తరువాత సభా కార్యక్రమం తీవ్రంగా విరతరం కొనసాగించడానికి కొన్ని ఉపసంఘాలను ఏర్పరచి క్రిందితీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. హైదరాబాద్‌లో జరుగుతున్న ప్రజాపోరాటాన్నిగురించి చర్చలు విశేషంగా జరిగినవి.

ఈ సభవారు దేశవిభజనను గుర్తించరని, విడదీసిన భాగాలను తిరిగి కలపడానికి కృషి చేస్తారని తెలియజేస్తూ ఈ ఉద్యమం నిర్విఘ్నంగా కొనసాగడానికి ఆంధ్ర హిందువులందరు ఈ సభలో చేరవలసిందని కోరుతున్నారు.

విడదీసిన భాగాలలోని హిందువుల హక్కులకు ఏవిధమైన భంగం కలిగినా ఈ సభవారు యుక్తమైన ప్రతీకారం చేస్తారని ఆయా భాగాలలోని ముస్లింలను హెచ్చరిస్తున్నారు.

హైదరాబాద్‌లో జరుగుతున్న దారుణ హత్యాకాండను ఈ సభవారు తీవ్రంగా ఖండిస్తూ, అచ్చటి ప్రజాపోరాటాన్ని ఈ సభవారు బలపరుస్తున్నారు.

భాగ్యనగర సంస్థానంలోని తెలుగు, మహారాష్ట్ర, కన్నడ ప్రజలు వారివారి ప్రాంతాలలో ప్రజాప్రభుత్వాలను ఏర్పరచుకొని వారివారి మాతృరాష్ట్రాలతో కలియడం. సర్వశ్రేయస్కరమని ఈ సభవారు సలహాయిస్తూ, ప్రత్యేకంగా తెలంగాణాలోని ప్రజలు ఈ సభవారు బెజవాడలో ప్రజాప్రభుత్వమేర్పరచుకొని స్వతంత్రంగా ప్రజాయుద్ధం నడపవలసిందని కోరుతున్నారు.

ఈ విషయమై ప్రచారం చెయ్యడానికి ఈ సభవారు శ్రీ కేశవరావుగారి అధ్యక్షతను ఒక ఉపసంఘం నియమించారు.

## విపణివీధి

**సవరను రేటు**

మద్రాసు ఆగస్టు 26 —

| | రు. అ. పై. | |
|---|---|---|
| సవరం చిల్లరదర | 74-12-0 | |
| పాట్లు బంగారం | 112-2-[illegible] | |
| మూసా బంగారం | 110 0-0 | |
| వెండి వందతులాలు | 176 0-0 | |
| వెండి తులం | 1-12-6 | |
| **వేరుశెనగగింజలు** | | |
| (531 పౌనులు) మెసిన్ సంచి కొత్తది | | |
| "బజారు ధర" | 144-0-0 | |
| "ఆఫీసు" | 148-0-0 | |
| **వేరుశెనగనూనె** | | |
| బజారు ధర (కేడి) | 315-0-0 | 320-0-0 |
| **పంచదార** | | |
| 2 అందరు "హాస్‌పూర్" | 65-14-6 | |

**న్యూయార్కు ప్రత్తి [అక్టోబర్]**

ఆగస్టు 25—

| | |
|---|---|
| నేటి ఓపెనింగు | 32.01 |
| నేటి క్లోజింగు | 31.64 |

1947 సర్వజిత్‌నామ సంవత్సర.
నిజశ్రావణ శుద్ధ ఏకాదశి
బుధవారం ఆగస్టు 27-వ తేదీ
ఏకాదశి పగలు 1-31 గంటలవరకు
పూర్వాషాఢ నక్షత్రం రాత్రి 11-33 గంటలవరకు
వర్జ్యం: ఉ॥ 7-39 నుంచి 9-25 గం॥వరకు

## గుంటూరుజిల్లా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం

### రిక్విజిషన్‌దార్లచే

తెనాలి, ఆగస్టు 21—

గుంటూరుజిల్లా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం ఈ నెల 31 వ తేదీని జరపడానికి శ్రీ నన్నపనేని వెంకటరావుగారు మున్నగువారు పూనుకొని జిల్లా కాంగ్రెస్ సభ్యులందరికి నోటీసులు పంపుతున్నారు.

ఈ నెల 9 వ తేదీని కార్యవర్గంవారు రిక్విజిషన్ సమావేశం జరపడానికి నిరాకరించడం అశాస్త్రీయమని, అందువల్ల రిక్విజిషన్‌దార్లచే సమావేశం ఏర్పాటుచెయ్యబడుతున్నదని నోటీసులో తెలియజెయ్యబడింది.

**క్రమవిరుద్ధమని**

**శ్రీ బాచిన సుబ్బారావుగారి హెచ్చరిక**

తెనాలి, ఆగస్టు 25—

గుంటూరుజిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ బాచిన సుబ్బారావుగారు ఈ విధంగా ప్రకటన చేస్తున్నారు:

"ఈ నెల 31 వ తేదీని తెనాలి నేషనల్ క్లబ్బులో శ్రీ నన్నపనేని వెంకటరావుగారు ఏర్పాటు చెయ్యబోతున్న గుంటూరుజిల్లా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం అధికారయుక్తమైనదికాదని, అది చట్టవిరుద్ధమైనదని నిన్న బెజవాడలో 23 వ తేదీని జరిగిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో తీర్మానం చెయ్యబడింది. క్రమవిరుద్ధమైన ఈ సమావేశానికి గుంటూరు జిల్లా కాంగ్రెస్ సభ్యులు ఎవ్వరు హాజరు కాగూడదని హెచ్చరిస్తున్నాను"

## రాజమండ్రిలో నీటిముంపువల్ల యిండ్లకు నష్టం

రాజమండ్రి, ఆగస్టు 22—

నిన్న యిక్కడ విపరీతమైన వర్షంకురిసినందున ఎన్నో ఇండ్లు కూలిపోయినవి. కోర్లమ్మపేట, రామచంద్రపేట, లింగంపేట, సుందరయ్యనగర్, తుమ్మలావ పేటలలో నీరు ప్రవేశించింది.

గత ఏప్రిల్‌నెలలో అగ్నిప్రమాదంవల్ల అనేక యిండ్లు భస్మీపటలమయ్యాయి. కొత్తగా కట్టుకొంటున్న కార్మికులయిండ్లు కూలిపోయినవి.

జాతీయప్రభుత్వం విరివిగా ధనసహాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పట్టణ యువజనసంఘం ప్రతినిధులతో, పురపెద్దలతో ఏర్పడ్డ పీపుల్సు రిలీఫ్ కమిటీ ధనం సేకరిస్తున్నది.

ఈ విధమైన నీటిముంపు ప్రతిసంవత్సరం సంభవిస్తున్నది. ఏరియా కమ్యూనిస్టు కమిటీ ముంపు యిటుముందు రాకుండా ఒక ప్రణాళిను తయారుచేసింది.

మద్రాసు ప్రభుత్వంవద్దకు రాయబారం పంపి ఈ స్కీము అమలుజరిపించడానికి, నష్టపడ్డ ప్రజలకు ధనసహాయం కోరడానికి రిలీఫ్‌కమిటీ వారు నిర్ణయించారు.

(2 వ కాలం తరువాయి)

పోలీసులు, గూండాలు ప్లాట్‌ఫారం ప్రవేశించి బండి పెట్టెలకు అతికించిన ఇండియన్ యూనియన్ పతాకలను లాగివేశారు. దానా ఆగకుండా పోయిన వాటిని తీసివేయడంకోసం నీటిని ఇత్తడి బ్రష్షలను, తడిగుడ్డలనుకూడా ఉపయోగించారు.

"నేను మద్రాసు మెయిలులో ఆగస్టు 16 వ తేదీన ప్రయాణం చేసినప్పుడు గుల్బర్గాలోను, షహాబాదులోను ఇలాటి సంఘటనలే జరిగాయి."

**ఖైదీల నిరశనవ్రతం**

ఆగస్టు 15 వ తేదీన జనగాంలో అరెస్టుచేయబడిన శ్రీ జగన్నాథరెడ్డి, శ్రీ ఎం. మధుసూదనరావు, శ్రీ నరసయ్యగారలు తమపట్ల జైలు అధికారుల ప్రవర్తనకు నిరసనగా నిరశనవ్రతం జరుపుతున్నారని తెలుస్తున్నది.


## మొటిమల నివారణ

3 రోజులలో క్రిమి వినాశనం

నిక్సోడర్మ్‌ను (NIXODERM) మొదటిసారి ఉపయోగించేసరికే, మొటిమలన్నీ అద్భుతంగా మాయమైపోతాయి. నేటిరాత్రి నిక్సోడర్మ్‌ను (NIXODERM) ఉపయోగించండి. మీ చర్మం తిరిగి మృదువుగా, పరిశుభ్రంగా తయారౌతుంది. కొత్తగా సృష్టించబడిన ఈ నిక్సోడర్మ్ (NIXODERM) చర్మంమీద నివసించి, మొటిమలు, కురుపులు, పుండ్లు, తీట, తామర, వాపు మున్నగువాటికి కారణభూతమైన క్రిములను సంహరిస్తుంది. మీ చర్మంలో సూక్ష్మరంధ్రాలలో నివసించే సూక్ష్మ క్రిములను మీరు పారదోలినప్పుడే మీకు చర్మవ్యాధులనుంచి విముక్తి కలుగుతుంది. కాబట్టి, నేడే మీ కెమిస్టునుండి నిక్సోడర్మ్ (NIXODERM) ను సంపాదించండి. నిక్సోడర్మ్ (NIXODERM) మొటిమలను పోగొట్టి, మీ చర్మాన్ని మృదువుగా, పరిశుభ్రంగా చేయగలదన్న హామీపై అమ్మబడుతుంది. గుణం కనిపించనిచో, ఖాళీ ప్యాకేజీని తిప్పిపంపితే, సొమ్ము వాపసు చేయబడుతుంది.

**Nixoderm** నిక్సోడెర్మ్ — చర్మ వ్యాధులకు

## వరబీజములు

ఆపరేషను లేకుండా సవరింపబడును

తిరిగి ఎన్నటికినీ రావు. గుణమునకు పూచి నివ్వబడును. పోస్టుద్వారా పంపే మందుకాదు.

ముఖ్యమైన ఎలెక్ట్రిక్ వైద్యము.

వివరములకు స్వంత విలాసకు వ్రాయుడు:

డాక్టర్ పి. సూర్యనారాయణరావు,

186, రాయపేట హైరోడ్డు - - చెన్నపురి.


Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press, 100, Wallajah Road, Mount Road, Madras.


అగ్ని! అగ్ని!! అగ్ని!!

అగ్ని ప్రమాదాలనుంచి మీ ఇళ్లు, ఆఫీసులు, వర్క్‌షాపులు, మోటార్లు, గారేజిలు, గిడ్డంగులను కాపాడుకోండి. ప్రపంచంలో వివిధ దేశాలలో అగ్ని ప్రమాద రక్షణకు శాసనరీత్యా నిర్బంధ పద్ధతులను అనుసరిస్తున్నారు. త్వరలో ఇండియాలోకూడా అలాగే జరగవచ్చు కాబట్టి ముందు జాగ్రత్తకు మీరు కనీసం విదేశాలలో కనిపెట్టబడిన "ట్రై కెమికల్" "ఫైర్ కిల్లర్"ను తక్షణం సంపాదించాలి. దీని అద్భుత శక్తివిషయమై "బొంబాయి ఫైర్ బ్రిగేడ్" సర్టిఫై చేసివున్నారు.

బెంగాల్‌కు తప్ప ఇండియాకు సోల్ ఏజెంట్లు:

**మార్టిన్ అండ్ కెంట్**

నోబిల్ ఛేంబర్స్ — పార్సీబజార్ స్ట్రీట్ — ఫోర్ట్ — బొంబాయి

నెల్లూరు, గుంటూరు, కృష్ణ, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, విశాఖపట్టణం, బళ్ళారి, అనంతపురం, కర్నూల్, కడప జిల్లాలుగల ఆంధ్ర ప్రాంతానికి సోల్ సబ్-ఏజెంట్లు

**ఎవరాత్రేయ,** పోస్ట్‌బాక్స్ నం. 27, గుంటూరు (సౌత్ ఇండియా) ఏజెన్సీలకు దరఖాస్తులు పంపవచ్చును

అఖిల భారత పారిశ్రామిక, ఖాదీ, లలితకళా ప్రదర్శన

(కార్పొరేషన్ స్టేడియం)

పీపిల్స్‌పార్కు — మద్రాసు

సెప్టెంబర్ 7 వ తేదీనుంచి 1947 అక్టోబర్ 7 వ తేదీవరకు

**శ్రీ శరత్ చంద్ర బోస్**

ప్రారంభోత్సవం జరుపుతారు

వెంటనే స్టాల్సును బుక్ చేసుకోండి

రేట్లకు, ఇతర వివరాలకు ఈ క్రింది విలాసానికి వ్రాయండి:

**పి. వెంకటసుబ్బారావు, బి. ఏ., బి. ఎల్**

కన్వీనర్, స్టాల్స్ కమిటీ

**శ్యామళా స్టార్ వజ్రములు**

రిజిస్టర్డ్ నం. 97986



నాగరికములకు అసలైన వజ్రములవలె ప్రకాశించును

వి. పి. పి. ఆర్డర్లు వెంటనే గమనించబడును

ఉత్పత్తిదారులు:

**శ్యామళా కెమికల్ డైమండ్ వర్క్సు**

ప్రొప్రయిటర్: డి. ఆర్. రంగయ్యర్

నం. 1, పెద్ద సౌరాష్ట్ర వీధి - - తిరుచ్చినాపల్లి

**పుష్పం మీ అదృష్టమును చెప్పగలదు**

మీరు ఒక్క సంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే, నేడే ఒక కార్డుమీద మీయొక్క అడ్రసు, ఏదోఒక పుష్పముయొక్క పేరు వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితాను సారం మీకు రానున్న పన్నెండునెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడు దొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతుల సౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లి, భూమి లేక ఆస్తివలన సుఖము, ఎవరితోనైనా క్రొత్త స్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవశంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీ కార్డు చేరినతేదీ లగాయతు ఒక సంవత్సరంలోపల ఘటిల్లేవాటిని వివరంగా అనగా మాసక్రమముగా వర్షఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పావలాకు వి. పి. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయంకూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షవలననే తెలుస్తుంది. మేము జ్యోతిషవిద్యలో ఎంత గట్టివాళ్లమైందీవి. ఇది తప్పని ఋజువుచేస్తే, యిచ్చిన కిమ్మతు డబ్బు వాపసుచేస్తాము. 4 (2-69)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P.) HOSHIARPORE.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 204
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు గురువారం
28-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

806368

## పంజాబు శరణార్థులకు మద్రాసు సహాయం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 27—
పంజాబు శరణార్థులకు పదివేలమందికి చెన్నరాష్ట్రంలో ఆశ్రయం కల్పించి తగిన సహాయం చేస్తామని మద్రాసు ప్రధాని ఓ. పి. రామస్వామి రెడ్డియార్ వాగ్దానం చేశారు. నిన్న కాంగ్రెస్ పార్టీ సమావేశంలోచేసిన ఈ వాగ్దానానికి పండిట్ నెహ్రూ సంతోషం తెలుపుతూ తూర్పు పంజాబ్ ప్రభుత్వంతో సంప్రతించి తెలియజేస్తామన్నారు.

## పాకిస్థాన్‌తో కాశ్మీర్ యథారీతి ఒడంబడికలు

కరాచీ, ఆగస్టు 26—
కాశ్మీర్, బహవల్పూర్ సంస్థానాలు పరిపాలనకు సంబంధించిన అన్ని విషయాలలోను ప్రస్తుతం అమలులోవున్న విధానాలనే కొనసాగించడానికి వీలుగా యథారీతి ఒడంబడికలపై సంతకాలుపెట్టి, పాకిస్థాన్ ప్రభుత్వంతో సంధిచేసుకున్నవని పాకిస్థాన్ విదేశాంగ శాఖామంత్రి కార్యాలయం నేడొక ప్రకటన చేసింది.

# తూర్పుపంజాబ్ గ్రామాలపై పాకిస్థాన్‌నుంచి విమానదాడులు

## సరిహద్దులోని గ్రామీణులకు రెండేసి తుపాకులను జిన్నా ప్రభుత్వం సరఫరా చేసిందట

("ఆంధ్రప్రభ ప్రత్యేక విలేఖరి")

న్యూ ఢిల్లీ, ఆగస్టు 26—
పశ్చిమ పంజాబ్ సరిహద్దులోగల తూర్పు పంజాబ్ గ్రామమైన క్వాదియన్‌పై రెండు ప్రయివేటువిమానాలు దాడి చేసినవని, ఆయుధ సామగ్రి, మందుగుండు సామగ్రి అశేషంగా వున్న గిడ్డంగులు బయటపడినవని, ఇండియన్ డొమినియన్ గ్రామాలపై జరుపబడుతున్న దాడులలో ముస్లిం సేనానులు స్వయంగా పాల్గొంటున్నట్టు కూడా బయట పడిందని నేడు తెలుస్తున్నది.

ఇండో-పాకిస్థాన్ సరిహద్దులలో (పశ్చిమ పంజాబ్‌లో) గల పాకిస్థాన్ గ్రామాలలో ప్రతిపౌరునికి రెండేసి తుపాకులను పాకిస్థాన్ ప్రభుత్వం సరఫరా చేసిందని, ఈ ఆయుధాలతో పశ్చిమ పంజాబ్ గ్రామవాసులు తూర్పు పంజాబ్ గ్రామాలపై విపరీతంగా దాడులు చేస్తున్నారని, ఎందరో ఇండియన్ పౌరులు మరణించారని కూడా తెలుస్తున్నది.

పశ్చిమ పంజాబ్‌నుంచి వస్తున్న వార్తలు చాలా ఆందోళనకరంగా వుంటున్నవి. విని విని ఎరగనంతగా పశ్చిమ పంజాబ్‌లో మైనారిటీల చిత్రవధలు సాగిపోతున్నవని అశేషంగా వార్తలు వస్తున్నాయి.

షేక్‌పురజిల్లాలోని, నరోవాల్‌లోను, లాహోర్ జిల్లాలోని పట్టుకిలోను ఒక్కొక్క ప్రాంతంలో సుమారు 5 వేలమంది మైనారిటీప్రజలు హత్య గావింపబడినట్లుగా తెలుస్తున్నది. గుజరన్‌వాలా జిల్లా, వజీరాబాద్‌లనుంచికూడా ఇదేవిధంగా అతి దారుణమైన హత్యాకాండలు జరుగుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. అంతే కాక పశ్చిమ పంజాబ్‌లోని అనేక నగరాలలో దోపిడీలను గురించి, కల్లోలాన్ని గురించివస్తున్న వార్తలకు అంతులేదు.

పశ్చిమ పంజాబ్‌నుంచి రాదలచుకొన్న మైనారిటీవర్గాలవారిని చేరవేయడానికై విమానాలు ఉపయోగించబడుతున్నాయి. లాహోర్, ముల్తాన్, రావల్పిండి మొదలగు నగరాలనుంచి విమానాలు శరణార్థులను గొనివస్తున్నవి.

పశ్చిమ పంజాబ్‌లోని కల్లోలిత ప్రాంతాలలో పర్యటన చేయడానికి తూర్పు పంజాబ్ అధికారులకు అవకాశాలు కల్పించబడుతున్నవట. శరణార్థులను గొనిరావడానికి తగుమార్గాలను పరిశోధించడానికి తూర్పు పంజాబ్ అధికారులు పశ్చిమ పంజాబ్‌లోని కల్లోలితప్రాంతాలకు వెళతారు.

[illegible] శరణార్థులను ఖాళీచేయించడానికి సన్నాహాలు జరుగుతున్నవి.

మొత్తంమీద పంజాబులో ఎంతమంది హత్య చేయబడడం జరిగినా, పశ్చిమ పంజాబ్‌లో మైనారిటీవర్గం అశేష నష్టాన్ని పొందినదనడంలో సందేహం లేదు. తూర్పు పంజాబ్ రాష్ట్రమంతటా టెలిఫోన్, టెలిగ్రాఫ్ మార్గాలు త్వరితగతిని పునరుద్ధరింపబడుతున్నవి. అయితే పశ్చిమ పంజాబ్ ప్రాంతంనుంచి మాత్రం ఒక్కవార్తయినా రావడంలేదు.

పశ్చిమపంజాబ్‌లోని భృతగాత్రులు, ముఖ్యంగా మాజీ సైనికులు ఈ హోంగార్డుదళాలలో చేరాలని రాష్ట్రీయ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. సాధ్యమైనంత త్వరలో ఈ హోంగార్డుదళాలు పని ప్రారంభిస్తాయట.

### పశ్చిమ పంజాబ్‌లో శరణార్థులు

### పాకిస్థాన్ ప్రభుత్వంతో ఇండియా ప్రభుత్వం సమాలోచన

### విమానాలద్వారా ఖాళీ చేయించడానికి సన్నాహాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 26—
పశ్చిమ పంజాబ్‌లో చిక్కుపడిపోయిన మైనారిటీలను విమానాలద్వారాను సివిల్, మిలిటరీ లారీలద్వారాను ఖాళీచేసే విషయమై ముఖ్యంగా ఇప్పుడు ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ, ఉపప్రధాని సర్దార్ పటేల్ సమాలోచనలు సాగిస్తున్నారు.

ఏయే గ్రామాలలో, నగరాలలో అత్యంత ప్రమాదకర పరిస్థితులలో పశ్చిమ పంజాబ్‌లోని మైనారిటీలున్నారనే వార్తలు వస్తున్నవో ఆప్రదేశాలనుంచి వారిని ఖాళీ చేయించే విషయమై తన రాయబారిద్వారా పాకిస్థాన్ ప్రభుత్వంతో ఇండియా ప్రభుత్వం సమాలోచనలు జరుపుతున్నట్లు తెలిసింది. శరణార్థులను ఖాళీ చేయించడంలో అవసరమైతే తానే వసతులు కల్పించగలనని పాకిస్థాన్ ప్రభుత్వానికి ఇండియా ప్రభుత్వం తెలియజేసిందని, ఇదేవిధంగా పశ్చిమ పంజాబ్ ప్రభుత్వానికి కూడా వసతులు కల్పించగలనని వివరించిందని తెలుస్తున్నది.

లాహోర్‌లో ఇండియా డిప్యూటీ హైకమీషనరుగా నియమించబడిన సర్దార్ సంపూర్ణసింగ్ నిన్ననే పదవిని స్వీకరించారు.

పశ్చిమ పంజాబ్‌నుంచి ఏదో విధంగా బయట పడ్డ శరణార్థులు చెప్పేసంగతులు తప్ప, ఆ రాష్ట్రపరిస్థితులను గురించి చిన్న వార్తయినా బయటికి రాకపోవడంచేత ఇండియా ప్రభుత్వం మరింత ఆందోళనపడుతున్నది.

తూర్పుపంజాబ్‌నుంచి ముస్లిం శరణార్థులు ఖాళీచేసి వెళ్లడానికై తూర్పు పంజాబ్ ప్రభుత్వమేమి, ఇండియా ప్రభుత్వమేమి తమ సర్వశక్తిని వినియోగించి కృషిచేస్తూవుండే. పశ్చిమ పంజాబ్ నుంచి హిందూ, శిఖ్ఖుల శరణార్థులు ఖాళీచేయడానికి తగువసతులు కల్పింపబడడంలేదని అధికారవర్గాలవారు అంటున్నారు.

### పశ్చిమ పంజాబ్ ప్రధానితో శ్రీ ప్రకాశ్ సంభాషణ

లాహోర్, ఆగస్టు 26—
పాకిస్థాన్‌లోని ఇండియా హైకమీషనర్ శ్రీప్రకాశ్ నేడు విమానంలో లాహోరువచ్చి, పశ్చిమ

(మిగతా 2 వ పేజీలో)

## "ముస్లిముల హత్య జరుగుతున్నదనడం అసత్యం"

### పాకిస్థాన్ ప్రభుత్వానికి తూర్పు పంజాబ్ ప్రభుత్వం సమాధానం

జలంధర్, ఆగస్టు 26—
తూర్పు పంజాబ్ ప్రభుత్వం నేడీవిధంగా ఒక ప్రకటన చేసింది:—

"ఈ నెల 24 వ తేదీ సాయంత్రం పాకిస్థాన్ రేడియో బ్రాడ్‌కాస్టులో తూర్పు పంజాబ్‌లో ఒక్క చోటమాత్రమే జరిగిన ఒకేఒక సంఘటనను తీసుకొని, ఆ విధంగా తూర్పు పంజాబులో అంతటా ముస్లిములు హత్య గావించబడుతున్నారన్న ధోరణిలో ప్రచారం చేయబడిన వార్త తూర్పు పంజాబ్ దృష్టికి తేబడింది. నిజానికి రాష్ట్రంలోని మైనారిటీ వర్గాన్ని, వారి ఆస్తిపాస్తులను రక్షించడానికి ప్రభుత్వం సర్వవిధాలా కృషిచేస్తున్నది.

ముస్లిం శరణార్థుల కేంద్రాలు స్థాపించబడినవి. ఈ రాష్ట్రంనుంచి వెళ్లదలచుకొన్న వారికి స్పెషల్ ట్రెయిన్స్, బస్సులు మొదలగు వానిలో వసతులు కల్పించబడుతున్నవి కూడా."

### అమృతసర్‌లో ప్రశాంతపరిస్థితి

అమృతసర్, హోషియార్‌పూర్, ఫిరోజ్‌పూర్ లూధియానాలలో పరిస్థితి ప్రశాంతంగా వుంది. అయితే అమృతసర్, గురుదాస్‌పూర్, హోషియార్‌పూర్, జలంధర్, లూధియానా జిల్లాలలోని గ్రామాలనుండి ఇంకా ఆందోళనకరమైన వార్తలు వస్తూనేవున్నాయి. పెద్దపెట్టున ముస్లిములు ఖాళీచేసి వెళ్ళిపోతున్నారు. శరణార్థులకు, ముస్లిమేతరులకు ప్రత్యేకంగా శిబిరాలను ప్రారంభించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది.

పశ్చిమ పంజాబ్‌నుంచి సైనికాధికారుల సహాయంతో శరణార్థులను ఖాళీచేయించే కార్యక్రమం సాగుతున్నది.

ముస్లిమేతరులకోసమై ఫిరోజ్‌పూర్, అమృతసర్, గురుదాస్‌పూర్, జలంధర్, లూధియానాలలో శరణార్థుల కేంద్రాలు స్థాపించబడుతున్నవి. ఈ సందర్భంలో జలంధర్ డివిజన్ కమీషనర్‌కు 3 లక్షలరూపాయలు మంజూరు చేయబడినవి.

## ప్రత్యేక నియోజకవర్గాల రద్దు

### మొత్తం జనసంఖ్యలో వారి నిష్పత్తిప్రకారం మైనారిటీలకు పదేండ్లవరకు శాసనసభలలో ప్రత్యేకస్థానాలివ్వాలని పటేల్ కమిటీ సూచన

న్యూ ఢిల్లీ, ఆగస్టు 27—
స్వతంత్ర భారతంలో కేంద్రశాసన సభలకేమి, రాష్ట్రీయ శాసనసభలకేమి, సంయుక్త నియోజకవర్గ విధానంపై ఎన్నికలు జరగాలని, ప్రత్యేక నియోజకవర్గ విధానాన్ని రద్దుచేయాలని మైనారిటీల హక్కులపై నివేదిక తయారు చేయడానికి రాజ్యాంగ పరిషత్తుచే నియమించబడిన పటేల్‌సంఘం శిఫారసు చేసింది.

అయితే, ఇంతవరకు అమలులో వున్న ప్రత్యేక నియోజకవర్గవిధానం రద్దుకావడంవల్ల మైనారిటీ వర్గాలవారికి తగిన అసంతృప్తి జనించకుండా చేయడానికై పదేండ్లవరకు అన్ని శాసనసభలలోను జనసంఖ్యనుబట్టి మైనారిటీల ప్రతినిధుల స్థానాలను ప్రత్యేకించవలెనని, ఆ పిదప ఈ సమస్యను తిరిగి పరిశీలించవలెనని కూడా పటేల్‌సంఘం సలహా ఇచ్చింది.

శాసనసభలలో ప్రత్యేక స్థానాలున్నప్పటికీ ప్రత్యేకించబడని స్థానాలకు పోటీచేయడానికి మైనారిటీ వర్గాలవారికి అవకాశంవుండాలనీ, ఏ మైనారిటీవర్గానికైనా అత్యధిక ప్రాతినిధ్యమివ్వరాదని కూడా ఈ నివేదికలో పటేల్‌సంఘం వివరించింది.

నేడు రాజ్యాంగపరిషత్తుసభలో మైనారిటీల హక్కుల పరిశీలనసంఘ నివేదికను అధ్యక్షుడు సర్దార్ పటేల్ ప్రతిపాదించారు.

ఇందులో మొదటిభాగంలో మైనారిటీలకు రాజకీయ రక్షణలను గురించి, రెండవభాగంలో ప్రభుత్వోద్యోగాలలో ఆంగ్లో-ఇండియనుల పరిస్థితిని గురించి, మూడవభాగంలో ప్రాథమిక హక్కులనుగురించి వివరించబడింది.

ఏప్రిల్ 23 వ తేదీన ఈ ఉపసంఘం రాజ్యాంగపరిషత్తుచేత నియమించబడింది. తదనంతరం మరి కొంతమందిసభ్యులను ఈ ఉపసంఘానికి రాజ్యాంగపరిషత్తు అధ్యక్షుడు నామినేట్ చేశారు.

ఈనివేదికను రాజ్యాంగపరిషత్తులో నేడు ప్రతిపాదిస్తూ ఆదినుంచి సంపూర్ణంగా చర్చించిన పిదప ప్రతి స్వల్ప విషయాన్ని నిర్ణయించడం జరిగిందని ప్రతి సమస్య అటు మైనారిటీ వర్గాలకు, ఇటు దేశ రాజకీయ జీవితానికి అత్యంత ప్రధానమైనదని కనుకనే ఇంతకాలం పట్టిందని సర్దార్ పటేల్ అన్నారు.

## "డచ్ రాక్షసత్వం"

బటేవియా, ఆగస్టు 26—
ఇండొనీసియన్ రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఏ. కే. గని నేడు లేక్‌సక్సెస్‌లోని డాక్టర్ షారియర్‌కు యీక్రింది తంతి యిచ్చారు:

"ఇండొనీసియన్ రిపబ్లిక్ వుద్యోగులు తమతో సహకరించాలనే తలంపుతో డచ్‌వారు అతి దారుణ కృత్యాలను జరుపుతున్నారు. ప్రజాస్వామికసూత్రాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు."

బటేవియా, ఆగస్టు 26—
డచ్-ఇండొనీసియా వివాద పరిష్కారానికై భద్రతాసంఘంచే నియమించబడగల త్రైరాజ్య సంఘంలో ఇండొనీసియన్ ప్రతినిధిగా ఆస్ట్రేలియన్ ప్రతినిధి ఎన్నుకోబడగలడని [illegible] తెలుస్తున్నది.

నేడు జోగ్జకార్తా నుంచి వస్తున్న సమాచారాలనుబట్టి పైసంగతి తెలుస్తున్నది.

### చైనీస్ కన్సల్ రాజీనామా

భద్రతా సంఘంలో ఇండొనీసియా సమస్యపట్ల చైనా ప్రభుత్వం అవలంబించిన వైఖరిపట్ల అసమ్మతిగా మెడాన్ (సుమత్రా) లోని చైనీస్ కన్సల్ లూ-చున్-చెన్ తనపదవికి రాజీనామా యిచ్చారని బటేవియా వార్తాపత్రిక "హెట్ డాగ్ బ్లాడ్" ప్రకటించింది.

డచ్ సైన్యాలు తాజాగా 17 చోట్ల యుద్ధ విరమణ వుత్తరువును అతిక్రమించాయని ఇండొనీసియన్ సైనిక కార్యాలయ ప్రకటన తెల్పుతున్నది.

## వీటో సమస్యపై చర్చకు ప్రత్యేక సమావేశం

### గురువారంనాడు జరపడానికి భద్రతా సంఘ నిర్ణయం

లేక్‌సక్సెస్, ఆగస్టు 26—
అగ్రరాజ్యాల వీటో అధికార వినియోగాన్ని గురించి కూలంకషంగా చర్చించే నిమిత్తం మిత్రరాజ్యసమితి భద్రతా సంఘం గురువారం నాడొక ప్రత్యేక సమావేశం జరుపబోతున్నదని తెలుస్తున్నది.

మిత్రరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వంగల దేశాలు ప్రత్యేక వోటింగు హక్కు భద్రతా సంఘం సత్వర నిర్ణయాలను తీసుకోడానికి అభ్యంతరకరం కాకుండా శ్రద్ధ తీసుకోవలసిందని అగ్రరాజ్య పంచకాన్ని కోరుతూ గత జనరల్ అసెంబ్లీ సమావేశంలో ఆమోదించబడిన తీర్మానంపై భద్రతాసంఘం తన చర్చను కేంద్రీకరిస్తుందని తెలుస్తున్నది.

భద్రతాసంఘపు కార్యక్రమం సక్రమంగాను, సత్వరంగాను కొనసాగడానికి అనువైన విధానాలనే అవలంబించవలసిందనికూడా జనరల్ అసెంబ్లీ భద్రతా సంఘానికి సిఫార్సు చేసింది.

ఇండొనీసియాలో యుద్ధ విరమణ వుత్తరువు ఎంతవరకు అమలుజరపబడ్డాయో తనిఖీ చేసే నిమిత్తం అక్కడకొక పరిశీలక సంఘాన్ని పంపాలన్న రష్యా ప్రతిపాదనను విన్న ఫ్రాన్సు వీటో చెయ్యడంతో ఈ నిశ్చయం చెయ్యబడింది.

### "వీటో రద్దుకావాలి"

### బెల్జియం ప్రధాని స్పాక్ ఉద్ఘాటన

పారిస్, ఆగస్టు 26—
వీటో అధికారం రద్దుచెయ్యబడకపోయినట్లయితే మిత్రరాజ్యసమితి తన విధ్యుక్తధర్మాన్ని ఎన్నటికీ నెరవేర్చలేదని స్పష్టపరుస్తూ బెల్జియం ప్రధాని ఎమ్. పాల్‌హెన్రీ స్పాక్ వ్రాసిన వ్యాసాన్ని నేడు "న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్" పత్రిక ప్రకటించింది.

ఎమ్. స్పాక్ లండన్‌లో జరిగిన మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తొలిసమావేశానికి అధ్యక్షుడుగా వున్నారు.

## ఒడంబడికలకు విరుద్ధంగా పాకిస్థాన్ వ్యవహరిస్తున్నదా?

### పంజాబ్‌లో శరణార్థుల విషయంలో వాగ్దానాల అతిక్రమణ

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఆగస్టు 25—
పంజాబులోని శరణార్థుల విషయమై జరిగిన ఒడంబడికలను, ఒప్పందాలను పాకిస్థాన్ ప్రభుత్వం పాటించడంలేదని ఇండియా ప్రభుత్వాధినేతలకు తెలియపరచబడింది. ఇరువైపుల నుంచి శరణార్థుల మార్పిడివిషయమై తగు పరిశీలన సాగించగల ఉద్యోగులను ఇంకా ఇండియా ప్రభుత్వం నియమించక పోవడమే ఇందుకు కారణం కావచ్చు కాగా, దీనికి బాధ్యత కొంతవరకు ఇండియా ప్రభుత్వానిదే. ఇరువైపులనుండి శరణార్థులను ఒకే రైలు తీసికొని వెళ్లాలని, అనగా ఒక రైలులో కొంతమంది శరణార్థులు తూర్పు పంజాబ్‌నుంచి పశ్చిమపంజాబుకు కొనిపోబడితే, సరిగా అంతమంది హిందువులను, శిఖ్ఖులను పశ్చిమపంజాబ్‌నుంచి తూర్పు పంజాబుకు ఆ రైలే కొనిరావాలని ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాల ప్రతినిధుల సమాలోచనలలో నిర్ణయించబడింది. కాని, తూర్పుపంజాబ్‌నుంచి రావలసిన హిందూ, శిఖ్ఖు శరణార్థులు రావడానికి వసతులు కల్పించబడడం లేదని తెలుస్తున్నది.

శరణార్థులను గొనివస్తున్న రైళ్లపై గూండాలు దాడులు జరుపుతున్నారని, వారి ఆస్తిపాస్తులను గూండాలు దోచుకొంటున్నారని కూడా ఢిల్లీకి వస్తున్న వార్తలవల్ల తెలుస్తున్నది.

తూర్పు పంజాబ్‌లో పరిస్థితులు [illegible] పశ్చిమ పంజాబులో హత్యలు, దోపిడీలు జరుగుతుండగానే సాగిపోతున్నవని [illegible] తెలుస్తున్నది.

### పశ్చిమ పంజాబ్‌లో హోంగార్డ్‌దళాల స్థాపన

లాహోర్, ఆగస్టు 26—
పశ్చిమ పంజాబ్‌లో [illegible] ఇన్‌స్పెక్టర్ జనరల్ హోంగార్డుదళాలకు [illegible]

## రాజ్యాంగ పరిషత్తుకు శాసన నిర్మాణాధికారం

### సంస్థానాల ప్రతినిధులు-కూడా డొమినియన్ శాసనసభ చర్చలలో పాల్గొనదగునని ఉపసంఘం సలహా

న్యూ ఢిల్లీ, ఆగస్టు 26—
స్వతంత్ర భారత రాజ్యాంగవిధానాన్ని రూపొందించడానికి, శాసనాలను నిర్మించడానికి వేరువేరుగా రాజ్యాంగపరిషత్తు సమావేశమవుతూ వుండడం అత్యవసరమని, ఇలా వేరువేరుగా సమావేశమవుతూ వుండడానికి అవకాశంకలదని శాసననిర్మాణాధికార స్వీకరణసమస్యపై నివేదిక తయారు చేయవలసిందిగా రాజ్యాంగపరిషత్తుచే నియమించబడిన మవలంకర్ సంఘం శిఫారసుచేసింది.

శాసననిర్మాణానికై రాజ్యాంగపరిషత్తు సమావేశమైనపుడు, ఆ సమావేశాలలో సంస్థానాల ప్రతినిధులు పాల్గొనవచ్చునని కూడా ఈ ఉపసంఘం నివేదికలో సూచించింది.

ఢిల్లీ అసెంబ్లీ మాజీ అధ్యక్షుడు మవలంకర్ అధ్యక్షతన దాదాపు వారంరోజులక్రితం రాజ్యాంగ పరిషత్తుచేత శాసననిర్మాణాధికార స్వీకరణ సమస్యను గురించి నివేదిక తయారుచేయవలసిందిగా నియమించబడిన ఉపసంఘం నివేదికను తయారుచేసింది. నివేదికను అధ్యక్షుడు మవలంకర్ నేడురాజ్యాంగపరిషత్తుకు ప్రతిపాదించారు.

ఇండియన్ ఇండిపెండెన్స్ యాక్టుద్వారా రాజ్యాంగపరిషత్తుకు సంక్రమించిన అధికారాలను వివరిస్తూ ఈ చట్టంద్వారా రాజ్యాంగవిధాన నిర్మాణాధికారం, శాసననిర్మాణాధికారం రాజ్యాంగ పరిషత్తుకు సంక్రమించినవని, ఇందులో రాజ్యాంగ విధాన నిర్మాణ కార్యక్రమం 1946 డిసెంబరు 9 వ తేదీన ప్రారంభమైందని వివరించినవని, శాసననిర్మాణ సమయంలో రాజ్యాంగపరిషత్తు సభ్యులైన సంస్థానాల ప్రతినిధుల [illegible] ఇలా వివరింపబడింది.

"రాజ్యాంగ పరిషత్తు సభ్యులైన సంస్థానాల ప్రతినిధులు రాజ్యాంగ విధాన నిర్మాణానికై రాజ్యాంగపరిషత్తు జరుపగల అన్ని సమావేశాలలోను పాల్గొనవచ్చు. ఇక డొమినియన్ శాసననిర్మాణ నిమిత్తం రాజ్యాంగపరిషత్తు జరుపగల సమావేశాలలో సంస్థానాలప్రతినిధులు [illegible] లలో అధికారాన్ని డొమినియన్‌కు దత్తంచేసినవో ఆ శాఖలకు సంబంధించిన విషయాలపై చర్చ జరిగే సమావేశాలలోకూడా సంస్థానాల ప్రతినిధులు పాల్గొనవచ్చు. ఇక ఆ సంస్థానాలు డొమినియన్‌కు అధికారాన్ని దత్తం చేయని విషయాలలో చర్చ జరిగేటప్పుడు ఆ సమావేశాలలో పాల్గొనే విషయమై సంస్థానాల ప్రతినిధులపై ఆంక్షలు విధించడానికి రాజ్యాంగ పరిషత్తుకు అధికారంవున్నా ఇట్టి నిషేధాలను రాజ్యాంగ పరిషత్తు విధించరాదని మా సలహా."

[illegible] రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడుగా [illegible] డొమినియన్ శాసనసభ [illegible] ఈ నివేదికలో [illegible]

(యు. పి. ఐ.)

## ఇండియన్ యూనియన్‌లో భోపాల్ ప్రవేశం

### అన్ని లాంఛనాలను నవాబ్ పూర్తిచేసినట్టుగా ప్రకటన

### శాంతి, సామరస్యాలకు భంగంలేకుండా వర్తించవలసిందిగా ప్రజలకు సంస్థానాధిపతి విజ్ఞప్తి

న్యూ ఢిల్లీ, ఆగస్టు 26—
ఇండియన్ యూనియన్‌లో చేరడానికి భోపాల్ నవాబ్ అంగీకరించారు. ఆయన సంతకంచేసిన యూనియన్ ప్రవేశనియమావళి, యథారీతి ఒడంబడికలు, ఇండియా ప్రభుత్వపు సంస్థానాలశాఖకు అందజేయబడినాయి.

ఈ విషయాన్ని గురించి వివరిస్తూ భోపాల్ సంస్థానం ప్రధానమంత్రి ఈ క్రింది విధంగా ఒక ప్రకటన చేశారు:

"1947 వ సంవత్సరం ఆగస్టు 15 వ తేదీనా సార్వభౌమాధికారం అంతరించగానే, భోపాల్ సంస్థానం సర్వస్వతంత్రమైంది. అయినా, భారతదేశంలోని ఆర్థిక, రాజకీయ స్థితిగతులవల్లనేమి, భౌగోళిక పరిస్థితులవల్లనేమి, ఏ సంస్థానమైనా చిన్నది కానివ్వండి, పెద్దది కానివ్వండి భారతదేశంతో తెగతెంపులు చేసికొని వేరుపడి వుండజాలదు. అందువల్ల, ఉభయులకు సంబంధించిన విషయాలను గురించి, భోపాల్ సంస్థానం ఇండియన్ యూనియన్‌తో యథారీతి ఒడంబడికలు చేసికొన్నది. [illegible] ఈ ఏర్పాట్లు [illegible] ఇండియన్ యూనియన్‌లో చేరడానికి కూడా భోపాల్ సంస్థానం అంగీకరించింది.

[illegible] మూలంగా సార్వభౌమాధికారం ఏ విధంగాను చెలాయించబడదు. సంస్థానపాలకునిపట్ల సంస్థాన ప్రజలకుగల భక్తి విశ్వాసాలకు ఈ ఏర్పాటువల్ల భంగం కలుగబోదు. సంస్థాన ప్రజల ప్రతిపత్తి యథాతథంగానే వుంటుంది. సంస్థాన పాలకునిపట్ల వారు పూర్తి భక్తి విశ్వాసాలతో వుంటారు.

"నూతన రాజ్యాంగ నిర్మాణం జరిగినతర్వాత, దానిని అంగీకరించడానికి కాని, తిరస్కరించడానికి కాని సంస్థానానికి స్వేచ్ఛ వున్నది. [illegible] ఇండియన్ యూనియన్‌తో యితర [illegible] చేసుకోడానికి కూడా సంస్థానానికి స్వేచ్ఛ వుంటుంది.

"[illegible] సంస్థానానికి స్వేచ్ఛ వున్నది. [illegible] సంస్థానాధిపతి [illegible]

"సంస్థానపు అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించుకోడానికి యూనియన్ ప్రభుత్వానికి హక్కులేదు. [illegible] భోపాల్ సంస్థానం [illegible] సంస్థాన ప్రజలు [illegible] అల్లారే[illegible]టట్టు కృషి చేయడంలో భోపాల్ సంస్థానం తన యితర పొరుగువారితో సహకరిస్తుంది."

### సంస్థానాధిపతి విజ్ఞప్తి

ఇండియన్ యూనియన్‌లో ప్రవేశించిన సందర్భంలో భోపాల్ నవాబ్ తన సంస్థాన ప్రజలకు ఒక సందేశం అందజేస్తూ, శాంతి, మత సామరస్యాలను కాపాడవలసిందని విజ్ఞప్తిచేశారు.

ప్రజాసేవకే తన జీవితం అంకితంచేశానని పునరుద్ఘాటిస్తూ ఆయన యింకా యిలా అన్నారు:

"ఈ సమయంలో, సంస్థానంలోని ముస్లిం పౌరులపై ప్రత్యేక బాధ్యతలు వున్నవి. సంప్రదాయ సిద్ధమైన సహనభావాన్ని, విశ్వాసాన్ని ప్రదర్శిస్తూ వారీ విషమపరీక్షనుంచి బయటపడగలరనే నా నమ్మకం. సంస్థానంలోని హిందూపౌరులు అన్నివేళల నాపట్ల విశ్వాసంతోనే ప్రవర్తించారు. ఈ సమయంలోకూడా, వారి హృదయ పూర్వక సహకారం నాకు లభ్యం కాగలదనే విశ్వసిస్తున్నాను."

ఉన్నవారో లేనివారో తెనుగు పిల్లలందరికీ ఆనందం

బాలబంధు

ప్రతి సంచిక బొమ్మల మయం
కథలు, పాటలు, పద్యాలు, వింతలు, విశేషాలు
బాల బాలికలను ఆకర్షించేవన్నీ ప్రతి సంచికలో వుంటాయి
సంచిక వెల: 2 అణాలు మాత్రమే!
తొలి సంచిక విడుదల 10-9-47
ఇంటింటా బాలబంధు : ఊరూరా బాలబంధు
అన్ని నగరములలో ఏజెంట్లు కావాలి
వెంటనే వ్రాయండి:
బాలబంధు
33, ఆం[illegible] పేట — మద్రాసు 1

**చివుకుల లక్ష్మీదేవమ్మ, బందరు**

ఈమె చింతగుంటపాలెంలో చాలా జబ్బుగా వున్నది. మనుమలైన కల్లూరి వెంకటసుబ్బారావు వగైరాలు వచ్చి చూడవలెనని కోరుచున్నది. వారు అర్జంటుగా వచ్చి చూడవలెను.

చివుకుల బాలసుందర శాస్త్రి

**పాన్సి సిల్కు రిబ్బనులు**
మానుఫాక్చరరు:
టి. కె. శ్రీనివాసన్ బ్రదర్స్
714. చిక్ పేట — బెంగుళూరు సిటీ

**స్వతంత్ర భారతమాత కేలెండర్లు**

18"×12" సైజులో మూడు రంగులతో క్రొత్త మంత్రులతోను, క్రొత్త గవర్నర్లతోను తయారైనవి. భారతమాత కేలెండరు ప్రేము కట్టు కొనుటకు, పూజకు వుపయోగపడును. 100 కేలెండర్లు రు. 25. ఒక కేలెండరు 0-6-0. పెండ్లికార్డులు 5"×4" సైజు ఒకప్రక్క పెండ్లి, దేవాలయము మొదలైన డిజైనులతో 100 కార్డులు రు. 3. నాయకులు. సినిమా స్టారులు 200 ఫోటోలు, 16 పాకెటుసైజు అల్బములలో రు 4 ముందుగా డబ్బు పంపిస్తే త్వరగా వరకు పంపుటకు వీలగును.

జీన్‌బాల ఏజెన్సీలు - రాజమండ్రి

**బహిష్టు ఆగినదా! కలవరము వద్దు!!**
**దేవి పిల్స్**

అతి శీఘ్రములో యే కారణమువల్లనైనను యెన్ని నెలలుగానైనను ఆగిపోయిన బహిష్టును. నమ్మకముగా బాగుచేయును. స్త్రీల ఋతుదోషములకు సాటిలేని దివ్యామృతము.
ధర రూ. 7-0-0. రూ. 9-0-0 స్పెషల్ (VPP. EXTRA)
SEENU & CO,
306/1. మింట్ స్ట్రీట్, మద్రాసు
ఏజంట్లు కావలెను

మద్రాసు—ముర్రేస్, ఎల్. హెచ్. అండ్ డి. సర్వీసువారి ఉత్తరువుల ప్రకారం సెప్టెంబరు 3 వ తేదీనుంచి కాకినాడలో జరుగనున్న విక్రయంలో విమానాశ్రయంవద్ద వున్న ఫిల్లుడుపోడిచిన ఉక్కురేకులు (ఏడు లక్షల రూపాయల విలువకుపైగా) కూడా అమ్మబడుతవి.

**ప్రకటన**

తిరుత్తణిలో మా దినపత్రికల అమ్మకానికి ఒక ఏజెంటు కావలెను.

అత్తిలి (పశ్చిమగోదావరిజిల్లా)లో మా దినపత్రికల అమ్మకానికి ఒక ఏజెంటు కావలెను.

ఈ క్రింది ప్రదేశాలలో మా దినపత్రికల అమ్మకానికి ఏజెంట్లు కావలెను.
వినుకొండ. అంగలూరు. వుయ్యూరు. పామర్రు. వీరంకిలాకు, పెంజెండ్ల, వేటపాలెం.

ఈ క్రింది ప్రదేశాలలో మా పత్రికల అమ్మకానికి ఏజెంట్లు కావలెను.
నిజామాబాదు; హుజూర్‌నగర్, నిర్మల్ (హైదరాబాదు సంస్థానం)

ఈ క్రింది ప్రదేశాలలో మా దినపత్రికల అమ్మకానికి ఏజెంట్లు కావలెను.
గుత్తి, ఉరవకొండ (అనంతపురం జిల్లా)
మేనేజర్, "ఆంధ్ర ప్రభ"

## బాల్టిక్ సముద్రంలో ముంచబడ్డ విషవాయువు

### బెస్తవాండ్రకు ప్రమాదాలు

హాంబర్గ్, ఆగస్టు 25—

యుద్ధానంతరం జర్మనీలో పట్టుబడిన ప్రేలుడు పదార్థాలను, విషవాయువును బాల్టిక్ సముద్రంలో ముంచివేసిన ఫలితంగా ఒక బెస్తవాడు మరణించాడని, కొందరకు కాళ్లు, చేతులు పోయాయని, మరికొందరకు దెబ్బలుపాయాయని నేడు కీల్, ఫెన్స్‌బర్గ్ రేవులలోని చేపలను పట్టేవారు తెలియజేశారు.

కీల్ రేవులో చేపల పడవలచే నేడు ఆఖరిసారి పట్టబడ్డ చేపలను విషం వుంటుందనే భయంతో ధ్వంసం చెయ్యవలసివచ్చిందని కూడా ప్రకటించబడింది. బాల్టిక్ సముద్రంలోని డేనిష్ దీవి బోర్న్‌హోమ్ సమీపంలో జర్మన్ ప్రేలుడు ద్రవ్యాలను, విషవాయువును రష్యన్ నౌకలు ముంచివెయ్యడంవల్ల అచ్చటి చేపలు విరివిగా దొరుకేస్థలాలన్నీ నిరుపయోగమైనవని కూడా ఆ ప్రకటనలో వున్నది. ఈ దీవి తీరానికి ప్రేలుడు పదార్థాలువున్న పెట్టెలు కొట్టుకు వస్తున్నవనికూడా తెలుస్తున్నది.

బాల్టిక్ సముద్రంలో చేపలు విస్తారం లభించే ప్రదేశంలో విషవాయువును, ప్రేలుడు ద్రవ్యాలను ముంచినందుకు డెన్మార్క్, స్వీడన్ దేశాలు అప్పుడే రష్యాకు తమ ఆక్షేపణను తెలియపరచాయికూడా.

**ఆంధ్రప్రభ**
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1947 ఆగస్టు 28, గురువారం

# పశ్చిమ పంజాబ్‌లో...

పశ్చిమ పంజాబ్‌నుంచి వస్తున్న వార్తలన్నీ కంటిని ఎరుపెక్కించేవే! కడుపును తరిగివేసేవే! గుండెలను జలదరింపజేసేవే!

అక్కడినుంచి పూర్తిగా గాని, ధారాళంగాగాని వార్తలు రావడం లేదు. కాని, నెత్తురును ఉడుకెత్తించ దానికి ఆ వస్తున్న కొద్దిపాటి సమాచారాలే చాలు!

నడిబజార్లలో ఖూనీలు సాగుతున్నవి; పట్టపగలే లూటీలు జరుగుతున్నవి; పచ్చని సంసారాలు బుగ్గిపాలై పోతున్నవి; ప్రాణనష్టం కంటె ఘోరమైన మాననష్టానికి మానవజాతులు పాల్పడవలసి వస్తున్నది.

ఇంతే కాదు.

బ్రతికితే బలుసాకు ఏరుకు తినవచ్చునని, తమ కొంపలను విడిచి, తమ ఇతర ఆస్తిపాస్తులను విడిచి, పారిపోతున్న వారినైనా కాస్త కనికరంతో చూడం లోకంలో రివాజు. ఇందుకు సయితం భిన్నంగా పశ్చిమ పంజాబ్‌లో పలాయితుల దారుణ హత్య కొనసాగుతున్నది.

"ఆంధ్ర ప్రభ" ఢిల్లీ విలేఖరి కథనంప్రకారం పశ్చిమ పంజాబ్‌లో ఇప్పటికి హత్య చేయబడినవారు పదివేలమందికి పైగా.

ఈ హత్యాకాండకు అనువుగా ఆయుధాలనే కాకుండా విమానాలను సయితం పాకిస్థాన్ ప్రభుత్వం సరఫరా చేస్తున్నదట కూడా!

ఇన్ని అమానుషకృత్యాలు జరుగుతుండగా వీటినిగురించిన వార్తలను బయటికి పొక్కకుండా చేసే యత్నంలో సగంపాటినైనా వీటిని నివారించడానికి పాకిస్థాన్ ప్రభుత్వం చేస్తున్నట్టు కానరాదు.

పైపెచ్చు, ప్రస్తుతపు ఉద్రేకాలను — ప్రస్తుతపు ఉన్మాదాన్ని — పెంపొందించగల విధంగా దాని నాయకులు ప్రకటనలు చేస్తున్నారు.

తూర్పు పంజాబ్‌లోని ముస్లిం మైనారిటీవర్గం చిత్రవధ చేయబడుతున్నట్టు లేనిపోని ఆరోపణలను చేయడం, ఇది తక్షణమే నిలిచిపోని పక్షంలో తాము మిన్నకుండలేమని చెప్పడం — ఈ ధోరణిలో కాయిదే అజాం మహమ్మదాలీ జిన్నా మొదలు, గజ్నఫర్ ఆలీఖాన్ వరకు ఉద్రిక్త పూరిత ప్రసంగాలు చేస్తున్నారు.

పగ తీర్చుకొనడం, ప్రతీకారం జరపడం కేవలం పాకిస్థాన్‌కు మాత్రమే చేతనైన పనికాదు; కోరితే ఇండియాకు కూడా అది సుసాధ్యమే.

కాని, కొందరి నీచస్వార్థాలకై ఉభయరాజ్యాలలోని మైనారిటీ వర్గాలు బలి కానలసిందేనా? ఇదే జరిగితే, ఈ రెండు రాజ్యాలుకూడా అనాగరిక రాజ్యాలుగా పరిగణించబడవా?

అందువల్లనే పంజాబ్ పశ్చిమ భాగంలో ఏమి జరుగుతున్నా తూర్పు భాగంలో ఇండియా ప్రభుత్వం కల్లోలాన్ని అణచివేయడానికి ప్రయత్నం చేస్తున్నది. ఈ ప్రయత్నంలో అది చాలావరకు కృతకృత్యమైంది కూడా.

అయితే, తూర్పు పంజాబ్‌లో శాంతిని నెలకొల్పడం మాత్రమే చాలదు. పశ్చిమ పంజాబ్‌లోని మైనారిటీవర్గాల సంరక్షణకు తగు యత్నాన్ని శతవిధాల సాగించడం కూడా అవసరం.

ఈ విషయంలో క్షణక్షణ విలంబన ఫలితం మరికొన్ని నిండు ప్రాణాలు పోవడమే కాగలదు. అందుచేత తక్షణ చర్యకు పూనుకోవాలి ఇందుకు పాకిస్థాన్ ప్రభుత్వం ఆటంకాలను కల్పిస్తే, వాటిని త్రోసిపుచ్చడానికి సంకోచించరాదుకూడా.

## సికిందరాబాద్ కాందిశీకులు

### వేలసంఖ్యలో కర్నూలు మొదలైన పట్టణాలకు ఆగమనం

బెజవాడ, ఆగస్టు 25—

తెలంగాణా కాంగ్రెస్ కార్యదర్శి క్రిందివిధంగా ప్రకటించారు.

మా కార్యాలయానికి, సికింద్రాబాదులో ముస్లిం గూండాలదురంతాలనుగురించి, పలుతావులనుంచి వార్తలు చేరుతున్నవి. నేడే కర్నూలులోని మా శాఖా కార్యాలయంనుంచి వచ్చిన ఒకవార్తనుబట్టి, అక్కడికి వేలసంఖ్యలో సికింద్రాబాదు కాందిశీకులు వస్తున్నట్టు తెలుస్తున్నది.

ముస్లిం గూండాలు, పోలీసులు క్రూరంగా అమానుషంగా వర్తిస్తున్నారని, గృహదహనాలు చేస్తున్నారనీ, హత్యాకాండ విపరీతంగా చెలరేగుతున్నదనీ కాందిశీకులు తెలుపుతున్నారు.

వరంగల్లునుంచి వచ్చినట్టే సికింద్రాబాదునుంచి కూడా వేలసంఖ్యలో బెజవాడకు, యితర ఆంధ్ర పట్టణాలకు కాందిశీకులు ఆందోళనతో వస్తున్నారు. వారి బాధలు వర్ణించడానికి వీలులేదు.

## నాందేడ్‌లో గూండాలదౌర్జన్యం

నాందేడుజిల్లా కాంగ్రెస్ కార్యాలయం కార్యదర్శి జిల్లాలో వుద్యోగులు గూండాలను కాంగ్రెస్ మైకి పురికొల్పుతున్న వివరాలను ఒక ప్రకటనలో క్రిందివిధంగా తెలుపుతున్నారు.

"నాందేడులో ఈదునాడు ముస్లిం గూండాలలో మతోద్రేకాన్ని ప్రభుత్వోద్యోగులు రెచ్చగొట్టారు. అంతటితో స్థానికకాంగ్రెస్ కార్యాలయం పైని జాతీయపతాకాన్నిగురించి ఒక పరిష్కారానికి వచ్చిన లీగు అధ్యక్షుడు అక్బాల్ హుసేన్ జుబేరీ ఆజ్ఞలనుకూడా ఈ గూండాలు పాటించలేదు. చివరకు వీరు కాంగ్రెస్ కార్యాలయంపైనకూడా దాడి చేశారు. లీగ్ అధ్యక్షుని కాంగ్రెస్‌వారితో సౌమ్యంగా వున్నందుకు తిట్టారు. ఇంత జరుగుతున్నా పోలీసులు మొహతమీం. తాలుక్దారుచూస్తూ వూరుకున్నారు. 144 వ సెక్షన్ అయినా అమలు పరచలేదు."

## యూనియన్ పతాకపై పోలీసు కాల్పులు

సూర్యాపేట, ఆగస్టు, 20—

సూర్యాపేటలో మహమ్మదీయులు తమపండుగ సందర్భంగా పెద్ద ఊరేగింపు తీశారు ఊరేగింపు తాలూకా కాంగ్రెస్ కార్యాలయం ముందుకు రాగానే, ఊరేగింపు వెంటనున్న తహశీలారు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్లు ఒక అరబువానిని పిలిపించి, కార్యాలయంపై వున్న యూనియన్ పతాకను తుపాకితో కాల్పించారు. పది పన్నెండు చిల్లులు పడినవి ఊరేగింపు తిరిగివచ్చునప్పుడుకూడ యుండాను కాల్పించారు. యుండా మధ్యన పెద్దరంధ్రం పడింది.

## ప్రయాణీకులపై ముస్లిం గూండాల దౌర్జన్యాలు

మధిర, ఆగస్టు 20—

ఆగస్టు 18 వ తేదీ సాయంత్రం కొందరు వర్తకులు బెజవాడ వెళ్లడానికి మధిరస్టేషకు వస్తుండగా ఖాజీపురం గ్రామంవద్ద ప్రభుత్వం వారిచే నియమింతబడ్డ ముస్లింగూండాలు ప్రయాణీకులను బెదరించి, ప్రయాణీకులు ఒక్కొక్కరు నాలుగైదు రూపాయలు యివ్వాలన్నారు. ఇవ్వ నిరాకరించిన వారిపై దౌర్జన్యాలు జరిపారు.

మధిర గోదాంవద్ద కాపలావున్న అరబ్బులు, నీటికై యేటికి వెళుతున్న స్త్రీలను పిలిచి ఆపమానిస్తున్నారు.

ఇచ్చట సబ్-జైలులో వున్న సిరిపురం రాజకీయ ఖైదీలను ఆజాద్ హైదరాబాద్ దినోత్సవంలో దీపాలు వెలిగించమని పోలీసువారు కోరారు. నిరాకరించినవారిని కొట్టారని తెలుస్తున్నది.

## తాజా వార్తలు

కాన్‌బెరా, ఆగస్టు 27—

జపాన్ శాంతి సంధికి సంబంధించిన యేర్పాట్లను గురించి చర్చించే నిమిత్తం ప్రస్తుతం కాన్‌బెరాలో జరుగుతున్న కామన్వెల్తు దేశాల సమావేశంలో శాంతిసంధివిషయంలో ఆస్ట్రేలియా వలనే తామూకూడా అమెరికా మార్గదర్శకత్వానికి అంగీకరించ దల్చుకొన్నామని అన్ని సభ్యదేశాల ప్రతినిధులు ప్రకటించారని నేడిక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

1 వ పేజీ తరువాయి

## పంజాబ్ రాష్ట్ర కల్లోలం

పంజాబు ప్రధాని ఖాన్ ఇఫ్తికార్ హుసేన్‌ఖాన్‌తో సంభాషించారు. శ్రీ ప్రకాశ్ వెంట ఇండియా డిప్యూటీ హైకమీషనర్ సర్దార్ సంపూర్ణ సింగ్, ఇండియా రాజ్యాంగ పరిషత్తు సభ్యుడు దివాన్ చమన్‌లాల్‌కూడా వున్నారు. ఈ సమావేశంలో పశ్చిమ, తూర్పు పంజాబ్‌రాష్ట్రాలలోని మతకలహాలను గురించియే వీరుసంభాషించినారని తెలుస్తున్నది. ఈ సమావేశంలో పాకిస్థాన్ ఆహార శాఖామంత్రి గజ్నఫర్ ఆలీఖాన్ కూడా పాల్గొన్నారు.

నేడు లాహోరులో జరిగిన పశ్చిమ పంజాబ్ మంత్రివర్గ సమావేశంలో పాకిస్థాన్ సేనానిజనరల్ మెస్సర్వే పాల్గొన్నారు. ఈ సమావేశంలో శరణార్థులను ఖాళీచేయించే విషయమై చర్చ జరిగినట్లు తెలుస్తున్నది.

### రవాణా విమానాల పెంపు

న్యూ ఢిల్లీ, ఆగస్టు 26—

పంజాబు రాష్ట్రాలలో జరుగుతున్న కల్లోలం కారణంగా ప్రస్తుతం విమానాలలో ప్రయాణంచేసే వారిసంఖ్య పెరగడంచేత, ఢిల్లీ లాహోరుల మధ్య విమానాలను రెట్టింపు వేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

### అమృతసర్ గ్రామాలలో ప్రశాంత పరిస్థితి

అమృతసర్, ఆగస్టు 26—

అమృతసర్ జిల్లా గ్రామాలలో నేడు ఎక్కడా సంఘర్షణలు జరగలేదు. గురుదాస్‌పూర్ పరిసర ప్రాంతాలలో కూడా పరిస్థితి ప్రశాంతంగా వున్నది డల్‌హౌసీ ప్రాంతంలో నిన్నటి సంఘర్షణల ఫలితంగా అక్కడ 24 గంటలు కర్ఫ్యూ ప్రవేశపెట్టబడింది.

### అమృతసర్‌కు మౌంట్‌బాటెన్ సతి రాక

అమృతసర్, ఆగస్టు 26—

మౌంట్‌బాటెన్ సతి నేటి సాయంకాలం రాజకుమారి అమృతకౌర్ (ప్రజారోగ్యశాఖమంత్రి), సర్ చందూలాల్ త్రివేది (తూర్పు పంజాబ్ గవర్నర్) పి. ఎన్. థాపర్. (జలంధర్ డివిజన్ కమిషనర్‌లతో సహా జలంధర్‌నుంచి అమృతసర్‌కువచ్చింది. వారందరు ఆ రక్షణ కేంద్రాన్ని దర్శించినమీదట ఇండియా సరిహద్దును చూడడానికి వెళ్లారు.

### పశ్చిమ పంజాబ్ మంత్రివర్గసభ

లాహోరు, ఆగస్టు 26—

జనరల్ మెస్సెర్వీ (పాకిస్థాన్ సైన్యం సర్వసేనాని) లాహోరులో నేడు గవర్నమెంట్ హౌస్‌లో జరిగిన పశ్చిమ పంజాబ్ మంత్రివర్గ సభలో పాల్గొన్నారు. అప్పుడు కొన్ని ప్రాంతాలనుంచి ప్రజలను ఖాళీచేయించడం, అర్థరక్షణ యత్నాలు గురించికూడా సభ్యులు చర్చించారట ఈ సభకు మిస్టర్ గజ్నఫర్ అలీఖాన్‌కూడా హాజరయారు.

### తూర్పు పంజాబ్ నగరాలకు ఢిల్లీతో సరాసరి సంబంధం

#### టెలిగ్రాఫ్, టెలిఫోన్ మార్గాలద్వారా

న్యూఢిల్లీ, ఆగస్టు 26—

తూర్పు పంజాబ్‌లోని ముఖ్యమైన నగరాలన్నింటికి ఇప్పుడు న్యూఢిల్లీ టెలిఫోను, టెలిగ్రాఫ్ మార్గాలు స్థాపించబడినవి. లోగడ ప్రాంతంలోని నగరాల నుంచి లాహోర్ ద్వారా ఢిల్లీకి టెలిఫోను టెలిగ్రాఫ్ సమాచారాలు చేరేవి పంజాబ్ రాష్ట్రం విభజించబడడంవల్ల లాహోర్ ద్వారా ఈ నగరాలతో టెలిఫోన్, టెలిగ్రాఫ్ మార్గాలద్వారా వర్తమానాలు తెలుసుకొనడం అసాధ్యమైపోయింది. అందుచేత ఆ ప్రాంతాల నుంచి సరాసరి ఢిల్లీకి ఇప్పుడు మార్గాలు ఏర్పాటు చేయబడినవి.

### తూర్పు పంజాబ్‌లో మతకలహ పరిస్థితి

జలంధర్, ఆగస్టు 26—

అమృతసర్, హోషియార్‌పూర్, ఫిరోజ్‌పూర్, లూధియానా పట్టణాలలో మామూలు పరిస్థితులు యేర్పడినవనే చెప్పవచ్చు. అయితే అమృతసర్, గుర్దాస్‌పూర్, హోషియార్‌పూర్, జలంధర్, లూధియానాలకు చెందిన పల్లెప్రాంతాలలో పరిస్థితులు కొంత ఆందోళనకరంగానే వున్నవని తెలుస్తున్నది. తండోపతండాలుగా ముస్లిములు ఆప్రదేశాలను ఖాళీచేసి సురక్షిత ప్రదేశాలకు చేరుకొంటున్నారు. కొన్నిప్రదేశాలలో మహమ్మదీయులకు, మహమ్మదీయేతరులకు గుడారాలలో రక్షణ చూపడానికి ప్రభుత్వం వెంటనే చర్యలను తీసుకొంటున్నది.

మిలిటరీ అధికారుల సాయంతో పశ్చిమ పంజాబ్ నుంచి మహమ్మదీయేతర కాందిశీకులు సురక్షిత ప్రదేశాలకు పంపివేయబడుతున్నారు. ఫిరోజ్‌పూర్, అమృతసర్, గుర్దాస్‌పూర్, జలంధర్, లూధియానాలలో మహమ్మదీయేతర కాందిశీకులకు గూడారాలు కట్టబడుతున్నవి. ఈ నిర్మాణానికయ్యే ఖర్చు క్రింద రూ 3,000 00 జలంధర్ డివిజన్ కమీషనర్‌కు ముందుగానే యివ్వబడింది.

## ఆఫ్ఘన్ యూదుల పాలస్తీనా ప్రవేశార్హత

### హై కమిషనర్‌తో యూదునాయకుల చర్చ

జెరూసలెం, ఆగస్టు 26—

చీఫ్ రబ్బీలెన్ ఉజ్జీయెల్, ఇద్దరు సెఫార్డిక్ యూదుప్రతినిధులులిని నేడుపాలస్తీనా హైకమిషనర్ సర్ అలన్‌కన్నింగ్‌హాంతో జరిపిన ఇంటర్వ్యూలో ప్రస్తుతం బొంబాయిలోవున్న 280 మంది ఆఫ్ఘన్‌యూదులు పాలస్తీనాకు తిరిగి రావడానికి గల అవకాశాలను గురించి చర్చించావని అధికారరీత్యా తెలుస్తున్నది.

## ఇండియన్ యూనియన్ తాత్కాలికాధ్యక్షుడు

### రాజ్యాంగ పరిషత్తు ఎన్నుకోవలెనని ప్రతిపాదన

(మన విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఆగస్టు 26—

నూతన రాజ్యాంగం అమలులోకి వచ్చి, ప్రభుత్వాధి నేత ఎన్నుకోబడే వరకు ఇండియన్ యూనియన్ తాత్కాలికాధ్యక్షుని రాజ్యాంగపరిషత్తు ఎన్నుకొనవలెనన్న ప్రతిపాదనను అగ్రజాతీయ నాయకులు పరిశీలిస్తున్నారని లాబీవర్గాలద్వారా తెలుస్తున్నది.

రాజ్యాంగ పరిషత్తుకుగల శాసన నిర్మాణాధికారాలను రాజ్యాంగ నిర్మాణాధికారాలను గురించి పరిశీలించిన ప్రత్యేకసంఘం ఆ విషయమై నివేదికను అందజేస్తూ, శాసనసభ సమావేశపరచడం కాని, శాసనసభా సమావేశాలను ముగించడం కాని, గవర్నర్-జనరల్ చేయాలనే నిబంధనలను సవరించి పరిషత్తు అధ్యక్షునికే డొమినియన్ శాసనసభను సమావేశపరచే అధికారం వుండేటట్టు మార్చవలసిందని సూచించింది.

రాజ్యాంగ పరిషత్తును డొమినియన్ శాసనసభగా మార్చడానికి ప్రస్తుతం కొన్ని నిరోధాలు వున్నవి. వచ్చే సమావేశంలో ఇండియన్ యూనియన్‌కు తాత్కాలికాధ్యక్షుని ఎన్నుకొనేట్లయితే శాసనసభను సమావేశపరచే అధికారాన్ని గవర్నరు జనరల్‌నుంచి వుపసంహరించవచ్చు.

### ఇండియన్ యూనియన్ పట్ల షియాల విశ్వాస ప్రకటన

లక్నో, ఆగస్టు 26—

అఖిల పక్ష షియా మహాసభ నేడు మిస్టర్ హుస్సేన్‌భాయ్ లాల్జీ అధ్యక్షతను లక్నోలో సమావేశమైనది. అప్పుడు సభవారు ఇండియన్ యూనియన్‌పట్ల షియాల భక్తివిశ్వాసాలను ప్రకటించారు. యూనియన్ అభివృద్ధికి షియాలు అన్ని విధాలా సహకారం చేస్తారనికూడా సభవారు తీర్మానించారు.

## ఆంగ్లో-ఈజిప్షియన్ సమస్యపై చర్చ

### భద్రతా సంఘంలో వాదోపవాదాలు

#### ఈజిప్ట్ కోరిక న్యాయమైనదని సిరియన్ ప్రతినిధి వాదన

లేక్‌సక్సెస్, ఆగస్టు 27—

ఈజిప్టులో బ్రిటిష్ సైన్యాలు వుండడం మన శాంతికి భంగం రాగలదని అది భావించడంలో న్యాయం కలదని, నిన్న రాత్రి భద్రతాసంఘ సమావేశంలో ఆంగ్లో-ఈజిప్షియన్ వివాదం సమస్య చర్చకువచ్చినప్పుడు సిరియన్ ప్రతినిధి ఫరీస్ ఎల్ ఖోరీ అన్నాడు.

ప్రపంచ ప్రణాళికలోని 51 వ షరతు ప్రకారం ఆత్మరక్షణ విషయమై ఈజిప్టుకు హక్కు కలదనికూడా అన్నాడు.

భద్రతాసంఘం అధ్యక్షుడు ఫరీస్ ఎల్‌ఖోరీ, ఈజిప్టును పూర్తిగా బలపరుస్తూ, ఈజిప్ట్‌నుంచి బ్రిటిష్‌సైన్యాలు వైదొలగాలనే సమస్య సందర్భంగా భద్రతాసంఘంవారు సరియైన పరిష్కారమార్గం చూడకపోతే "ఈజిప్ట్‌లో అతి దారుణ కల్లోలం జరగగలదు." అని హెచ్చరించాడు.

ఖోరీ ఈవిధంగా హెచ్చరించడం బ్రిటిష్ ప్రతినిధి సర్ అలెగ్జాండర్ కడోగన్ ఆశ్చర్య సంచలితుడయారు.

ఈజిప్షియనులు దౌర్జన్యానికి పూనుకుంటే తప్ప శాంతికి భంగం లేదని సర్ కడోగన్ అన్నాడు.

"ఈజిప్టు కోరిన ప్రకారం ఈ సమస్యను భద్రతాసంఘం ఈజిప్టుకు సంతృప్తికరంగా పరిశీలించనూలేదు. నిర్ణయించనూలేదు" అని బ్రెజీలియన్ ప్రతినిధి అన్నారు.

తిరిగి ఆంగ్లో - ఈజిప్షియన్ సంభాషణలు జరపాలనే బ్రెజీలియన్ ప్రతిపాదనను ఈజిప్ట్ ప్రధాని నౌక్రాషీపాషా ప్రతిఘటించారు.

ప్రతినిధుల స్థానాలలో కూర్చున్న ఈజిప్టు సోషలిస్టు కర్షక పక్ష నాయకుడు హమీద్ కమాల్‌కోటన్‌ను, ముస్లిం సోదర సమితి సభ్యుడు ముస్తఫా మోమెన్‌ను ఆ స్థానాలనుంచి పంపివేశారు. వారు విలేఖరుల గ్యాలరీలో కూర్చుండగా, కాపలాసైనికులు వచ్చి అక్కడినుంచి కూడా గెంటివేశారు.

విలేఖరుల ప్రదేశంనుంచి వారు పంపివెయ్యబడడానికి నిరాకరించి తమవద్దకువచ్చిన యుద్ధసైనికులను, ఒక వుద్యోగిని గెంటగా, వారు ముగ్గురుకూడా మెట్లమీదనుంచి దొర్లి కిందపడ్డారు.

ఆంగ్లో-ఈజిప్షియన్ వివాద సమస్యపై చర్చలు గురువారం మధ్యాహ్నం 2-30 గంటలకు వాయిదా వెయ్యబడింది. గురువారంనాడు దీనిపై రష్యా, కొలంబియాలు మాట్లాడగలవు.

## ఆంధ్ర దేశంలో వర్షసూచన

మద్రాసు, ఆగస్టు 27—

ఉత్తర బంగాళాఖాతంలో పూరీప్రాంతంలో తుపానుపట్టింది. 28 వ తేదీ సాయంత్రం వరకు సూచన ఏమంటే, ఆంధ్రదేశమంతటా వర్షం కురుస్తుంది. విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కర్నూలు, కడప, గుంటూరు, కృష్ణా, అనంతపురం జిల్లాలలో వర్షం దట్టంగానే పడుతుంది.

రెండు రోజులైన తరువాత ఆంధ్రదేశంలో వర్షం తగ్గుతుందట.

## సరిహద్దుల నిర్ణయం అక్రమం

### పాకిస్థాన్ ప్రభుత్వానికి పశ్చిమ బెంగాల్ లీగర్ల రాయబారం

కరాచీ, ఆగస్టు 26—

సరిహద్దు నిర్ణాయకసంఘం యిచ్చిన తీర్పు వల్ల తమకు కలిగిన కష్టనష్టాలను గురించి పాకిస్థాన్ డొమినియన్ గవర్నర్-జనరల్‌కు, పాకిస్థాన్ మంత్రివర్గానికి తెలియపరచడానికి పశ్చిమబెంగాల్‌నుంచి, సిల్హెట్‌జిల్లానుంచి ఆరుగురు ముస్లిం లీగర్లు కరాచీకి రాయబారం వచ్చారు.

వారందరు నేడు పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ ఆలీఖాన్‌ను కలిసికొన్నారు. ఈ సమావేశానికి యితర మంత్రులుకూడా హాజరయారు. సర్ సిరిల్ రాడిక్లిఫ్ యిచ్చిన తీర్పు చట్టవిరుద్ధంగాను అన్యాయంగాను వున్నదనీ, మెజారిటీనిబట్టి, సరసనవున్న ప్రాంతాలనుబట్టి సరిహద్దుల నిర్ణయం జరగాలనే సిద్ధాంతాలను ఆయన వుల్లంఘించాడనీ దాదాపు 40 లక్షలమంది ముస్లిములు పాకిస్థాన్‌నుంచి వేరుచేయబడి, పశ్చిమబెంగాల్‌లో కలిపివేయబడినారనీ వీరు చెప్పారు.

సిల్హెట్ జిల్లాకు కీలకస్థానమయిన బాదర్‌పూర్ ప్రాంతాన్ని ఇండియన్ యూనియన్‌లో కలిపివేశారని సిల్హెట్ ప్రతినిధులు చెప్పారు.

పాకిస్థాన్ ప్రభుత్వం తమ కష్టనష్టాలను తీర్చగలదనే వీరు ఆశిస్తున్నారట.

## స్వరాష్ట్రాభిమానం

### గాంధీజీ నిశిత విమర్శ

#### ఆంగ్లో-ఇండియనులను గౌరవించాలని హితబోధ

కలకత్తా, ఆగస్టు 26—

నేటి సాయంత్రం ప్రార్థనసభలో దేశంలో క్రమేపీ పెచ్చుపెరుగుతున్న స్వరాష్ట్రీయ అభిమానాన్ని గురించి ముచ్చటిస్తూ ఏ రాష్ట్రవాసులైనా అందరు ఇండియా సేవకులేనని ప్రజాసేవయే ప్రధానంగాయెంచి అందుకోసం కృషిచేయాలని గాంధీజీ అన్నారు.

ఉపన్యాస ప్రారంభంలో ఇండియాలో ఆంగ్లో-ఇండియనుల భవిష్యత్తును గురించి ముచ్చటిస్తూ గాంధీజీ ఇలా అన్నారు:—

"ఇండియాలోని ఇతరవర్గాలు ఎలాంటివారో, ఆంగ్లో-ఇండియనులు కూడా అట్టివారే. ప్రతి పౌరునికి ఎలాంటి హక్కులు లభించగలవో, అట్టి హక్కులు వారికి కూడా సంక్రమించ దానికి అధికారంవుంది. తమ సోదర సోదరీమణులవలె ఆంగ్లో-ఇండియనులను హిందువులు, ముస్లిములు గౌరవించడం విధి. అయితే, విదేశ ప్రభుత్వం పరిపాలన సాగిస్తున్న సమయంలో తాము పొందిన ప్రత్యేక సౌకర్యాలను ఇకముందు ఆంగ్లో-ఇండియనులు పొందజాలరు."

తదనంతరం ఇండియాలో పెచ్చుపెరుగుతున్న స్వరాష్ట్రీయాభిమానం ప్రసక్తికతెచ్చి గాంధీజీ ఇలా అన్నారు:—

"ఇదేవిధంగా ప్రతిరాష్ట్రంలోను స్వరాష్ట్రీయాభిమానం పెచ్చిపెరిగిపోతే ఇండియాసంగతి ఏమవుతుంది? అప్పుడు ఇండియా ఎవరికి చెందుతుంది? అన్నిరాష్ట్రాల ప్రజలు ఇండియా ప్రజలే. అన్ని రాష్ట్రాల ప్రజలకు ఇండియా చెందినదే. ఉన్న సమస్య అల్లా ఒక్కటే. ఇంకొక రాష్ట్రానికి వెళ్లి, దాని లాభాలకు ప్రతిబంధకంగా, దాని ప్రజలను దోచుకొనడానికి ఒక రాష్ట్రవాసులు ప్రయత్నించరాదు ఇదిఎవ్వరూ ఆమోదించలేరుకూడా. అందరూ ఇండియా సేవకులే. ప్రజాసేవయే ప్రధానంగా ఎంచి కృషిచేయాలి మానవసేవ ద్వారానే మనం తరించగలం."

## బుడమేరు వరదలు తగ్గలేదు

### 30 గ్రామాలు నీటిమయం

#### ఆర్తులకు సహాయం ఏర్పాటు

గుడివాడ, ఆగస్టు 27—

బుడమేరు వరదలు ఇంకా తగ్గలేదు. 20 వేల ఎకరాలు నీటిలో మునిగిపోయినవి. గుడివాడ, కైకలూరు తాలూకాలలోని 30 గ్రామాలు ఎనిమిదడుగుల నీటితో నిండి ఉన్నవి. మంత్రి కూర్మయ్యగారు, సీతామహాలక్ష్మమ్మగారు (యం. యల్. ఏ.) వీరరాఘవయ్యగారు (యం. యల్. ఏ.) జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, డెప్యూటీ కలెక్టరు వరదప్రాంతాలు చూచివచ్చారు. పంటలుపోయి రైతులు తమ కష్టాలను వారికి చెప్పుకున్నారు.

సహాయసంఘం నిర్మింపబడింది.

ఇండ్లుపోయి నానా తిప్పలుపడుతున్న గ్రామీణులను రైస్‌మిల్లులవారు ఇతరులు నూరుబస్తాల బియ్యం ఇతరసామానులు సరఫరాచేశారు.

### బెజవాడ—గుడివాడ రైలుమార్గం

మద్రాసు, ఆగస్టు 27—

ఆగస్టు 24 వ తేదీన అధికంగా వర్షంకురవడంవల్ల గుడివాడ—బెజవాడలమధ్య రైళ్ళ రాకపోకలు ఆగిపోయినవి. ఇందుపల్లి—నిడమానూరులమధ్య వరదలవల్ల రైలుమార్గం మునిగిపోయింది. అయితే నేటిరాత్రినుంచి మామూలుగానే బెజవాడ—గుడివాడల మధ్య రైళ్ళ రాకపోకలు జరుగుతున్నవి.

### రెండు తలలుగల శిశువు

బ్రాటిస్లావా ఆగస్టు 27—

స్లొవేకియాలోని కాన్నుం ఆసుపత్రిలో పూర్ణంగా ఎదిగిన రెండుతలలు గల ఒకశిశువు జన్మించినట్టు ఒక వార్తాపత్రిక ప్రచురించింది.

పుట్టకముందే ప్రాణంపోయిన ఆ బిడ్డకు రెండు రొమ్ములు. నాలుగు చేతులు, రెండు కాళ్లు వున్నవట. తల్లి ప్రాణం రక్షింపబడ్డది.

బొంబాయి, ఆగస్టు 26—

నేడు బొంబాయి రేవుకు 10 467 టన్నుల గోధుమలతో రెండు ఓడలు చేరాయి. ఇవి న్యూ అర్లియన్స్‌నుంచి ఆఫ్రికామీది పంపబడ్డవి.

## యూరోప్‌లో భీకర క్షామం

### అనతికాలంలో రాగలదని సర్ జాన్ హెచ్చరిక

లండన్, ఆగస్టు 26—

ప్రపంచ మహా సంగ్రామం సమాప్తమయిన పిమ్మట నేటివరకు కని విని యెరుగని ఆహార కాటకం ఈశీతకాలంలో యూరోపియన్ దేశాలలో రాగలదనీ, ఆసియాలో ఆహారపరిస్థితి తగినంతగా కుదుటబడగలదనే ఆశ లేశమైనా లేదనీ అంతర్జాతీయ ఆహార విషయక ప్రావీణ్యులు భావిస్తున్నారు.

జినీవాలో జరుగుతున్న ప్రపంచ ఆహార, వ్యవసాయ విషయక సంఘ సమావేశంలో సర్ జాన్ బాయిడ్ ఆర్ (ప్రపంచ ఆహార, వ్యవసాయవిషయక మహాసభ డైరెక్టర్ జనరల్) ప్రపంచ ఆహారపరిస్థితి గురించి యిలా ప్రసంగించారు. (ఈ ప్రసంగపాఠం జినీవానుంచి కేబిల్ ద్వారా యిక్కడకు పంపబడింది.)

"యుద్ధసమయంలోనైనా యెరుగని ఆహార కాటకాన్ని వచ్చే శీతకాలంలోను, వసంతకాలంలోను లక్షలాది యూరోపియన్లు ఎదుర్కొనవలసి వుంటుంది. ఆసియా ఆహారపరిస్థితి తగినంతగా చక్కబడే అవకాశం కూడా ఎంతమాత్రం లేదు."

మహాసభకు వార్షిక నివేదికను అందజేస్తూ సర్ జాన్ యిలా అన్నారు:

ఆహార సమస్యలను ఎదుర్కొనడంలో అన్ని రాజ్యాలవారు కలసి కృషిచేయడానికి అవకాశమిస్తూ ప్రతియేటా జరిగే ఈ సమావేశమే ప్రపంచ ఆహార, వ్యవసాయ విషయక సంస్థగా ఏర్పడగలదని విశ్వసిస్తున్నాను.

ప్రపంచాన్ని యిప్పుడు రెండు సమస్యలు యెదుర్కొన్నవి (1) అనతికాలంలో రానున్న భీకరక్షామం, (2) మిగులువుండికూడా అమ్మకానికి రాని ఆహారధాన్యాలు. ఈ మిగులు ధాన్యాలు కొరతదేశాలకు ఎగుమతి చెయ్యబడందే 1929 నాటి భీకరక్షామం తిరిగి రాగలదు.

కొనుగోలు శక్తిలేకపోవడంవల్లనే నష్టయింటో మిగులు కనపడుతుంది. అంతేకాని ప్రపంచ ప్రజల అవసరాలను మించి ఎన్నడూ నష్టయలు లేవు."

వాషింగ్టన్‌లోని ఆహార వ్యవసాయవిషయక ప్రావీణ్యులుకూడా ఆహారపరిస్థితిని పరిశీలించి యూరోప్‌లో రానున్న ఆహారకాటకం నివారింపబడగలదనే ఆశ లేశమైన లేదనే భావిస్తున్నారని వాషింగ్టన్‌నుంచి చేరినవార్తలు తెలుపుతున్నాయి.

అయితే, పంటల వివరాలు సంపూర్ణంగా తెలియక పూర్వమే తామానిరంగా ఊహిస్తున్నామని ప్రావీణ్యులు అన్నారు. జనవరినెల యేర్పడిన గడచిపోయినా ఫిబ్రవరి మార్చి నెలలో మాత్రం యూరోప్‌లో తీవ్రతరవు విషమరూపత దాల్చగలదని వారు అభిప్రాయపడుతున్నారు.

ప్రతియేటికన్నా ఈ యేడు మొక్కజొన్న పంటలో 10 కోట్ల బుషెల్సు తరుగువుండగలదని పశువులమేతకుకూడా తీరనిలోటు ఏర్పడగలదని వారు తెలియపరుస్తున్నారు.

మాంసందర రోజురోజుకు పెరిగిపోతూవుండడంవల్ల, మొక్కజొన్నదరలు గోధుమలతో సమానంగానే వుండడంచేత యూరోపియన్లు చివరకు గోధుమలే భక్ష్యపదార్థాలుగా మిగిలివుంటవట. సాధారణంగా ఈ గోధుమలు అమెరికాకు ఎగుమతి చేయబడుతూవుండేవి. అమెరికాలో ఆవులకు, పందులకు గోధుమలను మేతక్రింద వేస్తారట. అమెరికానుంచి యూరోప్‌కు ఆహార ధాన్యాలను పంపడం ఈ శీతకాలంలో పూర్తిగా తగ్గగలదని తెలుస్తున్నది.

ఇతరదేశాలు ఈ కొరతను తీర్చే అవకాశంకూడా కనపడ్డంలేదు. కెనడాలో ఈ యేడు పంట నియటికన్నా చాలా తక్కువగావుంది. అర్జెంటీనాలో క్రిందటియేడు ధాన్యం పండించిన భూమిలో నూటికి 90 వంతులు మాత్రమే ఈ యేడు సేద్యం చెయ్యబడిందని తెలుస్తున్నది.

## విడుదలైన స్టర్లింగ్ నిల్వల విభజన

### 6 కోట్ల 50 లక్షల పౌనులలోన 2 కోట్లు తనకు రావాలని పాకిస్థాన్ వాదం

న్యూఢిల్లీ, ఆగస్టు 26—

భారతదేశపు స్టర్లింగ్ నిల్వలలో వచ్చే ఆయిదు మాసాలకు బ్రిటిష్‌ప్రభుత్వంచే విడుదలచెయ్యబడిన 6 కోట్ల 50 లక్షల పౌనులను పాకిస్థాన్, ఇండియన్ డొమినియన్ల మధ్య విభజించవలసిన విధానాన్నిగురించి ప్రస్తుతం ఈ రెండు డొమినియన్ల ప్రతినిధులమధ్య చర్చలు సాగుతున్నవి.

ఈ 6 కోట్ల 50 లక్షల పౌనులలోను తనకు రెండు కోట్ల పౌనులు రావాలని పాకిస్థాన్ కోరుతున్నదని తెలుస్తున్నది. ఈ చర్చలలో సర్ విక్టర్ టర్నర్, మిస్టర్ ఎస్. ఎ. హస్సి పాకిస్థాన్ తరఫున పాల్గొంటున్నారు.

(యు. పి. ఐ.)

## "వియత్‌నామ్‌నుంచి ఫ్రెంచివారు వైదొలగాలి"

సైగాన్, ఆగస్టు 26—

స్వాతంత్ర్యప్రియమైన ఫ్రాన్సు ఇండో-చైనాలోని వియత్‌నామ్ విషయంలో, ఫిలిప్పీన్స్ విషయంలో అమెరికా భారతదేశం విషయంలో బ్రిటన్ అవలంబించిన విధానాన్నే అవలంబించవలసివున్నదని స్పష్టంచేస్తూ కొచ్చిన్-చైనాలోని విజ్ఞుల సంఘంవారు నేడు ఫ్రెంచి హైకమిషనర్ ఎమ్. విన్సెంట్ ఆరియోల్‌కు ఒక … అర్జీ పంపించారు.

రాజకీయాలతో సంబంధంలేని ఈ విజ్ఞుల సంఘంవారు వియత్‌నామ్ అధ్యక్షుడు డాక్టర్ హోచిమిన్‌తో … తక్షణం తిరిగి శాంతి సంప్రదింపులు ప్రారంభించవలెనని, కొచ్చిన్-చైనాలోని తాత్కాలిక ప్రభుత్వాన్ని రద్దుచెయ్యాలని కూడా ఫ్రెంచిప్రభుత్వాన్ని కోరారు.

# ఇండొనీసియాలో మధ్యవర్తిత్వానికి భద్రతాసంఘంచే ఉపసంఘ నియామకం

## అమెరికా ప్రతిపాదనకు ఆమోదం

### నిర్ణయంపట్ల భారత ప్రతినిధి అసంతృప్తి

ఫ్రాన్సు మొన్న ప్రయోగించిన వీటో జాతివిద్వేషాలు పెచ్చు పెరగడానికి దోహదమివ్వగలదని శ్రీ పి. పి. పిళ్లె నిశిత విమర్శ

న్యూయార్క్, ఆగస్టు 26— డచ్, ఇండొనీసియన్ పక్షాలు రెండింటికీ వివాదపరిష్కారానికి సద్భావంతో సహాయపడగల ఒక ఉపసంఘాన్ని భద్రతాసంఘంవారు నియమించి, ఆ సంఘం పంచాయితీని అంగీకరించడమో, మానడమో డచ్, ఇండొనీసియన్ పక్షాలకు వదలిపెట్టాలని నిన్న భద్రతాసంఘ సమావేశంలో అమెరికా చేసిన ప్రతిపాదన ఆమోదించబడింది.

భద్రతాసంఘం నిర్ణయాలను ఇండొనీసియా ఆమోదిస్తున్నదనీ, భద్రతాసంఘంతో అది సంపూర్ణ సహకారం నెరపగలదనీ నేటి రాత్రి ఇండొనీసియా ప్రతినిధి డాక్టర్ షాహియర్ అధికారరీత్యా ప్రకటించాడు.

ఇండొనీసియాలో యుద్ధ విరమణ జరగాలని ఆగస్టు 4 వ తేదీన చెయ్యబడిన వుత్తరువును డచ్ ఇండొనీసియన్ సైన్యాలు శిరసావహించాలని భద్రతా సంఘం ఆదేశించాలంటూ, పోలిష్ ప్రతినిధి ప్రతిపాదించగా భద్రతా సంఘంవారు ఆమోదించారు.

దీని పిమ్మట, నేటి సాయంత్రంతో డచ్-ఇండొనీసియన్ వివాదంపై చర్చ ముగిసింది. అయితే, ఈ సమస్య ఎజెండాలోనే వుండగలదు. ఏ సభ్యుడైనా దీనిని చర్చకు తీసుకురావడానికి స్వేచ్ఛ కలదు.

**పంచాయితీ జరపడానికి చెయ్యబడిన ప్రతిపాదనలు**

డచ్-ఇండొనీసియా వివాదంగురించి పంచాయితీ జరపడానికై చెయ్యబడిన మూడు ప్రతిపాదనలు యివి:

ఆస్ట్రేలియన్ ప్రతిపాదన: ఇండొనీసియాచే ఒకరు, డచ్‌వారిచే ఒకరు, భద్రతాసంఘంచే ఒకరు ఎన్నుకోబడినసంఘాన్ని నియమించడం.

పోలిష్ ప్రతిపాదన: పదకొండుగురు భద్రతా సంఘ సభ్యులతో సంఘాన్ని నియమించడం.

అమెరికన్ ప్రతిపాదన: డచ్, ఇండొనీసియన్ పక్షాలు రెండింటికీ వివాదపరిష్కారానికి సద్భావంతో సహాయపడగల ఒక ఉపసంఘాన్ని భద్రతాసంఘంవారు నియమించి, ఆ సంఘం పంచాయితీని అంగీకరించడమో మానడమో డచ్, ఇండొనీసియన్ పక్షాలకు వదలిపెట్టడం.

**అమెరికన్ ప్రతిపాదన అంతర్యం**

డచ్-ఇండొనీసియా వివాదాన్ని గురించి పంచాయితీ జరపడానికి భద్రతాసంఘానికి అధికారం లేదని హాలెండ్ లేవదీసిన విషమప్రశ్నను విడదొక్కడమే అమెరికన్ ప్రతిపాదనలోని అంతర్యం.

పోలిష్ ప్రతిపాదన వీగిపోయింది. దీనికి అనుకూలంగా ముగ్గురు, ప్రతికూలంగా నలుగురు వోటు చేశారు. వోటు చెయ్యనివారు నలుగురు.

ఆస్ట్రేలియన్ ప్రతిపాదనకు అనుకూలంగా ముగ్గురు వోటుచేశారు. ఎనమండుగురు వోటు చెయ్యలేదు.

అమెరికన్ ప్రతిపాదనపై వోటు చెయ్యని రాజ్యాలలో రష్యా వొకటి.

భద్రతాసంఘంవారి యుద్ధవిరమణ వుత్తరువును డచ్చి, ఇండొనీసియనులు శిరసావహించాలన్న పోలిష్ ప్రతిపాదనపై వోటింగులో అనుకూలంగా పదిమంది వోటుచేశారు. బ్రిటిష్ ప్రతినిధి మాత్రం వోటు చెయ్యలేదు.

**ఇండొనీసియనులపై డచ్‌వారి ఆరోపణ**

ఈ వోటింగులకు పూర్వం డచ్ ప్రతినిధి వాన్ క్లిఫెన్స్ ఇండొనీసియన్ రిపబ్లిక్‌పై ఆరోపణ చేస్తూ యిలా అన్నాడు.

“ఇండొనీసియాలోని ఒకభాగంలో 4000 మంది చైనావారు నిర్బంధించబడి వున్నారు. వీరికి ఆహారం, మంచినీరు యివ్వక ఆరుబైట వుంచారు.

“భద్రతాసంఘంవారు యుద్ధవిరమణ వుత్తరువును చేసినప్పటికీ, ఈ నిర్బంధితులను రక్షించడం తమ విధియని డచ్‌వారు తలపోస్తున్నారు.”

చైనా ప్రతినిధి టి. ఎస్. సియాంగ్ యిలా అన్నాడు:

“నిజానికి, 3000 మంది చైనాపౌరులు తమ యిళ్ళను కాళీచేసి వెళ్ళిపోయేటట్లు ఇండొనీసియన్ సైనికులు వొత్తిడి చేశారు. చైనావారు తమతో వచ్చివేయాలని ఈ సైనికులు నిర్బంధ పెట్టారు. ఇండొనీసియాలో చైనా పౌరులు పొందిన నష్టానికి చైనా ప్రభుత్వం ఇండొనీసియానుంచి పరిహారం కోరగలదు.

భద్రతా సంఘాధ్యక్షుడు ఫరీస్ ఎల్ ఖౌరి (సిరియా), ఇండొనీసియా సమస్యపై ప్రథమదశ చర్చలు ముగిసినవనీ, ఈ సమస్య ఇంకా ఎజెండాలోనే వున్నది గనుక, మళ్ళీ ఎప్పుడైనా ఏ సభ్యుడైనా దానినిగురించి ప్రస్తావించడానికి అవకాశం కలదనీ, ఈ నిర్ణయాలు అమలు జరుగునట్లు అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి ట్రిగ్వేలీ పరిశీలిస్తూ వుండగలరనీ అన్నాడు.

**ఇండొనీసియా ఆమోదం**

మిత్రరాజ్యసమితిలో ఇండొనీసియన్ ప్రతినిధి డాక్టర్ షాహియర్ నేడు యీ విధంగా ప్రకటించాడు:

“బటేవియాలోని అగ్రరాజ్యాల ప్రతినిధుల ద్వారా యుద్ధ విరమణ వుత్తరువును డచ్, ఇండొనీసియన్ సైనికులు పాలిస్తున్నదీ లేనిదీ పర్యవేక్షించడానికి ఇండొనీసియన్ ప్రభుత్వం ఆమోదిస్తున్నది.”

ఇవి యిలా వుండగా, డచ్, ఇండొనీసియన్ సైనికులు క్రొత్తగా వన్నెంటుచోట్ల సంఘర్షిస్తున్నట్లు, ఇండొనీసియన్ సైనికులు వంతెనలను ధ్వంసంచేస్తూ, రక్షణ స్థానాలను నిర్మించుకొంటున్నట్లు వార్తలు వస్తున్నవి.

భద్రతా సంఘం అధ్యక్షుని వుద్దేశించి డాక్టర్ షాహియర్ ఈక్రింది ప్రకటన చేశాడు:

“భద్రతా సంఘంచే నియమించబడగల పర్యవేక్షణ సంఘంవారికి ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రభుత్వం అవసరమైన అన్ని సౌకర్యాలు చెయ్యగలదని మా ప్రతినిధి వర్గంవారు హామీ యిస్తున్నారు.

“భద్రతా సంఘంవారు సద్భావంతో చెయ్యదలచిన పంచాయితీ నిర్ణయాన్ని మా ప్రతినిధివర్గం ఆమోదిస్తున్నది. డచ్, ఇండొనీసియన్ వివాద పరిష్కారానికై భద్రతా సంఘం సహాయపడవలసిందని కోరుతున్నాము.

“రిపబ్లికన్ ప్రభుత్వంతో మా సంప్రతింపులు కాగానే పంచాయితీ సంఘంలో వుండవలసిన మా ప్రతినిధి పేరును తెల్పగలము.”

**ఇండియన్ ప్రతినిధి విమర్శ**

మిత్రరాజ్య సమితిలో ఇండియన్ ప్రతినిధి పి. పి. పిళ్లె, నేడు భద్రతా సంఘంలో యిలా అన్నాడు:

“ఇండొనీసియా సమస్యా పరిష్కారానికై అనుసరించబడనున్న మార్గం పూర్తిగా అసంతృప్తి కలిగించగలదు.

“ఇండొనీసియాలో యుద్ధ విరమణ జరగాలని భద్రతాసంఘంవారు ఇదివరకుముందు చేసిన నిర్ణయాన్ని ప్రపంచం హర్షించింది.

“అయితే, ప్రపంచ హర్షధ్వానాలు త్వరపడి జరిగినట్లు కానవస్తున్నది. ఇప్పుడు డచ్చి ప్రభుత్వం భద్రతాసంఘంచే తన వాదనను అంగీకరింపచేసినట్లు కూడా కానవస్తున్నది. ఆ విధంగా భద్రతా సంఘం తీసుకోవలసిన చర్యకు భంగం కలిగించింది.

“డచ్ ప్రతినిధి తాను ముద్దాయి నంటున్నాడు. చివరికి ఫలితం ఏమి తేలినదంటే, విచారణను ఏవిధంగా జరపవలెనో ముద్దాయి అభిప్రాయాన్ని ఆమోదించడమైంది.”

“ఆధునిక ప్రపంచంలో ప్రధాన సమస్యలు జాతి విభేదాలు, అంతర్జాతీయ వివాదాలున్నూ. అందుచేత, వీటిని పరిష్కరించడానికి న్యాయశాస్త్రరీత్యా ప్రతి అల్ప విషయాన్ని పరిగణించడానికి వీలులేదు.

“అంతర్జాతీయ న్యాయస్థానంచే విచారణ జరిపించవలసివుంటే, కాల్పులు, దోపిడీలు, గృహదహనాలు సహించబడవలసినవేమో దాని అభిప్రాయాన్ని తీసుకోవలదా? ఒకే దేశాన్ని నిరంతర దాస్యశృంఖలాబద్ధం చెయ్యడమేమి, రాజకీయంగా అణచివుంచడమేమి న్యాయమైనదా అని దాని అభిప్రాయం తీసుకోవలదా? ఒక బలవత్తర రాజ్యం ఒక దుర్బల రాజ్య ప్రజలపై, నిరాయుధులపై ముట్టడి జరపడం న్యాయమేమో దాని నడగవలదా?”

**ఫ్రాన్సు అంతర్యాలు**

ఇండియన్ ప్రతినిధి ఇంకా యిలా అన్నాడు:

“భద్రతాసంఘ నిర్ణయం మూలంగా ఒక జాతికి మరొక జాతికి మధ్య, ఒక ఖండానికి మరొక ఖండానికి మధ్య ఇంకా వివాదాలుకలిగించడానికే ఈ నిర్ణయఫలితం కాగలదేమోనని భయపడవలసివుంది.

“నిన్నటి చర్చలలో సంతసించతగినది సోవియెట్ ప్రతిపాదనకు అనుకూలంగా ఏడు వోట్లు రావడం. దీనినిబట్టి భద్రతాసంఘ సభ్యులలో అధిక సంఖ్యాకులు నిర్మాణాత్మకంగా చర్యతీసుకోవాలని కోరుతున్నట్లు స్పష్టపడుతున్నది.

“కాని, ఫ్రెంచి ప్రతినిధి వీటో ప్రయోగించడంచేత, అధిక సంఖ్యాకుల కోరిక భగ్నపరచబడింది. దీనినిబట్టి ఫ్రాన్సుఅంతర్యాలను గ్రహించగలము. డచ్ ప్రభుత్వాన్ని కాపాడడంబట్టి, తన కాలనీల రాజ్యాలలో కూడా ఈ విధంగానే వివాదాలు రాగలవని ఫ్రాన్సుకు దృష్టిలో వున్నదనడంలో సందేహంలేదు.

“మానవ స్వాతంత్ర్య సముపార్జనకై ఉన్నతాశయాలతో మహత్కృషి చేసినట్టిదేశమే ఆగ్నేయ ఆసియాలో ఈ స్వాతంత్ర్యానికి అవరోధం కలిగించే ప్రయత్నానికి సహాయపడడం శోచనీయం.”

భద్రతాసంఘానికి ఏమి అధికారంకలదో అంతర్జాతీయ న్యాయస్థానం అభిప్రాయాన్ని తీసుకోవాలని బెల్జియన్ ప్రతినిధి ప్రతిపాదించగా, ఇండియన్ ప్రతినిధి దానిని ప్రతిఘటిస్తూ, భద్రతా సంఘం అధికారాన్ని సందేహించడానికి వీలుకాదన్నాడు.

మిస్టర్ పిళ్లె ఇంకా యిలా అన్నాడు:

“గత నానాజాతి సమితి సభ్యులు హ్రస్వదృష్టితో, చైనాపై జపాను యుద్ధం జరపడం ద్వారా రాగల ప్రమాదాన్ని గుర్తించ లేకపోయారు. ఇందువల్ల ప్రపంచానికి ఎంత ఉపద్రవం కలిగిందో మనకందరికీ తెలుసు. అందుచేత, ఆదేవిధంగా భద్రతాసంఘం సంకోచంతో, ఆటూయిటూ ఊగిసలాడరాదని మనం కోరుకోవాలి.”

బెల్జియన్ ప్రతిపాదన వోటింగుకు పెట్టగా వీగిపోయింది.

# ఇండియా ప్రభుత్వంపై స్మట్స్ ఆగ్రహావేశాలు

## “ఆంక్షల ప్రకటన అక్రమం”

### దక్షిణాఫ్రికాలో శ్వేతజాతీయులు సాగిస్తున్న భారతీయుల బహిష్కరణ ఖండన

బ్లోమ్‌ఫాంటెన్, ఆగస్టు 26— “ఆరెంజ్ ఫ్రీస్టేట్‌లో భారతీయులు నివసించడానికి వీలులేదు. అందుకు ఎంతమాత్రం సమ్మతించబోము” అని ఫ్రీస్టేట్ వ్యవసాయ యూనియన్ కాంగ్రెసు వార్షిక సమావేశంలో ఉపన్యసిస్తూ దక్షిణాఫ్రికా ప్రధాని ఫీల్డ్ మార్షల్ స్మట్స్ అన్నాడు.

ఈ సందర్భంలోనే మార్షల్ స్మట్స్ ఇంకా ఇలా అన్నాడు:—

“ఆర్థికంగా ఆర్థిక ఆంక్షలను విధించడం ద్వారా ఇండియా ప్రభుత్వం మనలను దెబ్బ కొట్టింది. న్యాయశాస్త్రరీత్యా ఆంక్షలను విధించడానికి అధికారంవున్నది. ఒకమిత్రరాజ్యసమితికి మాత్రమే కాని తన ఇష్టంవచ్చినట్టుగా ఇండియా ప్రభుత్వం వ్యవహరిస్తున్నది”

దక్షిణాఫ్రికాలో భారతీయులను బహిష్కరించడాన్ని విమర్శిస్తూ, అట్టి చర్యల పర్యవసానమేమిటో యెవ్వరికి తెలియదని, కాగా ఈ విధానం అత్యంత ప్రమాదకరమైనదని స్మట్స్ అన్నాడు.

“ఇండియా, దక్షిణాఫ్రికాలమధ్య ప్రారంభమైన వివాదం ఇక్కడా (దక్షిణాఫ్రికాలో) మిత్రరాజ్యసమితిలోను పరిష్కరింపబడుతుంది” అని కూడా దక్షిణాఫ్రికా ప్రధాని అన్నాడు.

భారతీయులను బహిష్కరించడంవల్ల పరిస్థితి మరింత విషమించగలదని, ఇట్టి బహిష్కరణోద్యమాలను ఆపివేసి, ఈ సమస్యను పరిష్కరించడానికి మిత్రరాజ్యసమితికి వదలివెయ్యడం అవసరమని కూడా అన్నాడు.

దాదాపు 70 ఏండ్లక్రితం నేటాల్‌లో నివసించడానికి భారతీయులకు అవకాశమివ్వడమే తొలి తప్పిదంగా భావించబడుతున్నదని, ట్రాన్స్‌వాల్‌లో ప్రవేశించకుండా భారతీయులను విరోధించే యత్నాలు విఫలమైపోయినవని, కాగా అక్కడ భారతీయుల జనాభా పెరిగియుంటుందని వివరిస్తూ స్మట్స్ ఇలా అన్నాడు :—

“ఇండియా తీసుకున్న చర్య పూర్తిగా అపవ్యక్తమైంది. ఈచర్యను ఇండియా ఉపసంహరించుకోవాలి. అయితే బహిష్కరణోద్యమం ఉపసంహారణకు ప్రతిబంధకంగా వుంటుంది.”

## దక్షిణాఫ్రికా సమస్య: నెహ్రూ విధానం

### దాదూ, నాయకర సమర్థన

జోహాన్స్‌బర్గ్, ఆగస్టు 24— నేటాల్, ట్రాన్స్‌వాల్ భారతీయ కాంగ్రెస్‌ల అధ్యక్షులు డాక్టర్ జి. ఎం. నాయకర్, డాక్టర్ వై. ఎం. దాదూలు స్మట్స్—నెహ్రూల ఉత్తర ప్రత్యుత్తరాలపై నేడు ఒక సంయుక్త ప్రకటన చేస్తూ, దక్షిణాఫ్రికా భారతీయసమస్యపట్ల పండిట్ నెహ్రూ వహించినవైఖరిని సమర్థించారు.

ఆ ప్రకటనలో వీరు ఇలా అన్నారు:

“నేటాల్, ట్రాన్స్‌వాల్ భారతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఇక్కడి భారతీయులకు ప్రాతినిధ్యం వహిస్తున్న మేము ఈ సందర్భంలో ఇండియా తరఫున పండిట్ నెహ్రూ అనుసరించినవైఖరికి జోహారు అర్పిస్తున్నాము. మిత్రరాజ్య ప్రణాళిక సూత్రాలకు అనుగుణంగా దక్షిణాఫ్రికా భారతీయులకు న్యాయం లభించడంకోసం ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు రెండూ కూడా తీవ్ర చర్యలు తీసుకోగలవని మేము సంపూర్ణంగా విశ్వసిస్తున్నాము.”

నేటాల్ భారతీయ కాంగ్రెస్‌పట్ల ఫీల్డ్‌మార్షల్ స్మట్స్ అవలంబించిన వైఖరిపై వీరు ఇలా అన్నారు:

“నేటాల్ భారతీయ కాంగ్రెస్ ఇక్కడి భారతీయుల సమస్యలలో జోక్యంకలిగించుకొని వ్యవహరించడం అనేకవర్గాల ప్రజలకు సమ్మతం కాదని జనరల్ స్మట్స్ అనడం విరుద్ధమనక తప్పదు. ఇక్కడి వాస్తవిక పరిస్థితి తెలిసినవ్యక్తి అలా అనటం మిక్కిలి శోచనీయం.”

“దక్షిణాఫ్రికా పౌరులైన భారతీయులకు పౌరస్వత్వం, వసతి మార్పు, భూమి క్రయవిక్రయాధికారం, ఆర్థిక విద్యారంగాలలో సమానావకాశాలు ఇవ్వ నిరాకరించిన ప్రభుత్వంతో మేము జాతి విభేద పద్ధతులనకే పోరాడుతున్నాము.”

“మాచర్యలు సమ్మతంకాని వర్గాలు లేవు. ఎవరో బహు కొలదిమంది వ్యక్తులుమాత్రమే నేటాల్ భారతీయోద్యమం అని పేరుపెట్టుకొని జనరల్ స్మట్స్ పాటకు తాళం వేస్తున్నారు. కొన్ని మాసాల క్రితం సి. ఐ. డి. పోలీసులరక్షణలో జరిగిన ఒక సమావేశంలోనే ఈ సంఘం ఏర్పడింది. పార్లమెంటులో ప్రశ్నించినపుడు ఈ వర్గాలు ఎంతమంది భారతీయులకు ప్రాతినిధ్యం వహిస్తవో తనకు తెలియదని జనరల్ స్మట్స్ స్పష్టంగా అన్నాడు.”

## ట్రాన్స్‌వాల్ ఇండియన్ కాంగ్రెస్

### అధ్యక్షుడుగా తిరిగి డాక్టర్ దాదూ ఎన్నిక

జోహాన్స్‌బర్గ్, ఆగస్టు 24— ట్రాన్స్‌వాల్ ఇండియన్ కాంగ్రెసు వార్షిక సమావేశంలో డాక్టర్ యూసఫ్ దాదూను అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సమావేశానికి వేలకొలది ప్రజలు హాజరైనారు.

మిస్టర్ యూసఫ్ కచలియా, డి. యు. మిస్త్రీ గార్లను కార్యదర్శులుగాను, గులాంసహద్, జె. జి. పండిసూర్ గార్లను కోశాధికారులుగాను ఎన్నుకొన్నారు.

ఉపాధ్యక్షులుగా ఈ క్రింది వారిని ఎన్నుకొన్నారు:— ట్రాన్స్‌వాల్ ముస్లిం అసోసియేషన్ అధ్యక్షుడు ఎమ్. ఎ. దీనార్, జె. వి. గోకుల్, పి. కె. నాయుడు, మార్వీ. ఐ. పాలోజీ, సోంచోజీ రుస్తుంజీ.

స్మట్స్-నెహ్రూ ఉత్తర ప్రత్యుత్తరాలను బట్టి ఇండియన్ డొమీనియన్ ప్రధాని నెహ్రూ అవలంబించిన విధానాన్ని అంగీకరిస్తూ ఈ సమావేశంలో తీర్మానం చేశారు.

ఈ సమావేశంలో ఉపన్యసిస్తూ మిస్టర్ దాదూ ఇలా చెప్పారు:—

“దక్షిణ ఆఫ్రికా భారతీయులందరికి ఇండియన్ కాంగ్రెసు ప్రాతినిధ్యం వహిస్తుంది. దక్షిణ ఆఫ్రికా వాసులందరికి సంబంధించిన ప్రజాస్వామిక ప్రణాళికనుతయారు చేయడానికిగాను, దక్షిణ ఆఫ్రికాలోని అత్యుత్సాహకరమైన అన్ని సంస్థలవారితో కూడిన ఒక సమావేశాన్ని జరపాలని మేము నిర్ణయించాము. రంగుభేదంకాని, వర్ణభేదంకాని లేకుండా దక్షిణ ఆఫ్రికావాసులకు సంబంధించిన జాతీయమహాసభ ప్రారంభానికి ఈ ప్రయత్నం నాందీప్రస్తావన కాగలదు.”

## ఇండియాలో మందుల పరిశోధనశాల నిర్మాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 26— ఇండియాలో మందుల పరిశోధనాలయాన్ని స్థాపించడానికిగాను సంప్రదింపులు జరపడానికి సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసర్చి బోర్డు సమావేశం నిన్నను జరిగింది. బోర్డు ఛైర్మన్ ఈ సమావేశానికి రాలేకపోవడంవల్ల డొమినియన్ ప్రభుత్వంలోని పారిశ్రామిక, సరఫరాశాఖల సభ్యుడగు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో శ్రీ సి. వి. రామన్, జె. సి. ఘోష్, డాక్టర్ ఎమ్. ఎన్. సాహా, డాక్టర్ యు. జె. భాభా, డాక్టర్ కె. ఎస్. కృష్ణన్, డాక్టర్ శ్వరేషి, డాక్టర్ జీవరాజ్ మెహతా మొదలగు ప్రముఖులు పాల్గొన్నారు.

యుద్ధకాలంలో విదేశాలనుంచి మందులు, తదితర రసాయన పదార్థాలు భారతదేశానికి దిగుమతి కాకపోవడంవల్ల భారత ప్రజలు ఎలాంటి యిబ్బందులు పడ్డారో ఈ సమావేశంలో చర్చించారని తెలుస్తున్నది. ఆ తరువాత ఇండియాలో మందుల పరిశోధనాలయాన్ని తప్పకుండా వెంటనే స్థాపించాలని ఈ సమావేశంలో నిర్ణయించారని కూడా తెలుస్తున్నది.

## ప్రపంచం బ్యాంక్‌నుంచి టర్కీ ఋణం కోరవచ్చు

ఇస్తాంబుల్ ఆగస్టు 25— టర్కీ వ్యవసాయక, పారిశ్రామిక పునరుద్ధరణ నిమిత్తం టర్కీ ప్రభుత్వం మిత్రరాజ్యసమితి ప్రపంచ బ్యాంక్‌ను 50 కోట్ల డాలర్లు (12 కోట్ల 50 లక్షల పౌనులు) అప్పుగా కోరనున్నదని నేడు తెలుస్తున్నది.

టర్కీ ప్రభుత్వ వ్యవసాయశాఖ 30 లక్షల డాలర్ల విలువగల వ్యవసాయపు పనిముట్లను సప్లయి చెయ్యవలసిందని ఇదివరకే ఒక కెనడా కంపెనీని కోరింది.

## పాండిచేరికి క్రొత్త ఫ్రెంచి కమిషనర్ పదవి

పారిస్, ఆగస్టు 26— భారతదేశంలో ప్రస్తుతం పనిచేస్తున్న ఫ్రెంచి రిపబ్లికన్ కమిషనర్‌ను నియమించినట్లు నేడు ఫ్రెంచి ప్రభుత్వం అధికారరీత్యా ప్రకటించింది.

ఫ్రెంచి వలసదేశ శాఖామంత్రి ఎమ్. మేరియస్ మౌటెట్ ప్రతిపాదించినమీదట ఫ్రెంచి రిపబ్లిక్ అధ్యక్షుడు ఎమ్. విన్సెంట్ ఆరియోల్ ఈ క్రొత్త పదవీ నియామకం చేశారు.

క్రొత్తగా నియమించబడిన ఫ్రెంచి రిపబ్లికన్ కమిషనర్ పాండిచేరిలో వుంటారు. ఇతడు వలసదేశ శాఖామంత్రికి ప్రత్యక్ష బాధ్యత వహిస్తారు. భారతదేశంలోని సమస్త సివిల్ సర్వీసులపైన ఇతనికి సర్వాధికారాలు వుంటాయి. 1947 వ సంవత్సరం ఆగస్టు 12 వ తేదీన వెలువడిన ఫ్రెంచి ప్రభుత్వ డిక్రీలో వివరించబడిన ప్రకారం గవర్నమెంటు కౌన్సిల్‌కు ఇతడు అధ్యక్షత వహిస్తారు.

## ఇండియన్ వైద్యదళం

### జోగ్జకార్తా నగరాన్ని క్షేమంగా చేరింది

ఇండొనీసియాకు 1000 మంచాల ఆస్పత్రిని ఇండియా పంపగలదు

బటేవియా, ఆగస్టు 26— ఇండొనీసియనుల సహాయార్థం ఇండియా నుంచి మార్ఫైన్, పెన్సిలిన్ మొదలైన 3000 పౌనుల మందులతో వచ్చిన ఇండియన్ రెడ్‌క్రాస్ విమానం నేటి ఉదయం ఇండొనీసియన్ రాజధాని జోగ్జకార్తాకు వెళ్ళడానికై ఇక్కడి నుంచి బయలుదేరి, క్షేమంగా తిరిగి వచ్చింది.

బటేవియా విమానాశ్రయం నుంచి బయలుదేరడానికి పూర్వం ఈ విమానాన్ని డచ్‌వారు తణిఖీ చేశారు. దీనిలో ముగ్గురు ఇండియన్ డాక్టర్లు, ఒక అంతర్జాతీయ రెడ్‌క్రాస్ వుద్యోగి, బటేవియాలోని చైనీస్ కన్సల్ జనరల్ వెళ్లారు.

ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రాంతంలో చైనా పౌరుల పరిస్థితిని పరిశీలించడానికై చైనీస్ కన్సల్ జనరల్ వెళుతున్నాడు.

రెడ్ క్రాస్ డాక్టర్ల నాయకుడు డాక్టర్ పి. సీరులా నేడు యిలా అన్నాడు.

“జోగ్జకార్తాకు ఇండియన్ రెడ్ క్రాస్ సంఘంవారు సమస్తసాధన పరికరాలతో సహా 1000 మంచాలు గల ఆస్పత్రినే జోగ్జకార్తాకు పంపడానికి సిద్ధంగా వున్నారు.

“ఇండొనీసియన్ల అవసరాలనుబట్టి మేము పంపదగు వైద్యసహాయం ఆధారపడివుంటుంది. మేము పంపగల ఆస్పత్రికి డాక్టర్లకొరతవుండదు. ఎందుకంటే, అప్పుడే 200 మంది డాక్టర్లు ఇండొనీసియనులకు సేవచెయ్యగలమని అంటున్నారు. మేము నర్సులనుకూడా తీసుకురాగలము.”

ఇండియా ప్రభుత్వం ప్రత్యేకంగా పంపిన ఈ విమానం, తిరిగి సింగపూరుకువెళ్ళి, ఇండియన్ రెడ్‌క్రాస్‌వారు పంపుతున్న మిగతా 7000 పౌనుల మందులను తీసుకురాగలదు.

## ఆస్ట్రేలియానుంచి బ్రిటన్‌కు ఆహార పదార్థాలు

కాన్బెర్రా, ఆగస్టు 25— ఆస్ట్రేలియా సప్లయి చేయగల ఆహారపదార్థాలను చేరవేయడానికి తగినన్ని ఓడలను బ్రిటన్ పంపినట్లుదని కామన్‌వెల్త్ రిలేషన్సు మంత్రి లార్డ్ ఆడిసన్ నేడు చెప్పారు.

“మీరు ఓడలు పంపిస్తే మేం సరకులను పంపిస్తాము”అని ఆస్ట్రేలియా వాణిజ్యశాఖా మంత్రి లార్డ్ ఆడిసన్‌కు చెప్పారు. మాంసం, ధాన్యాలు, కోడిగుడ్లు, పందిమాంసం మొదలైన ఆహార పదార్థాలను అదనంగా పంపగలమని కూడా ఆస్ట్రేలియా మంత్రి వాగ్దానం చేశాడట.

## ఫ్రెంచి ప్రజలకు డిగోల్ విజ్ఞప్తి

### వచ్చే ఎన్నికలలో తనపక్షానికి వోటు చెయ్యమని

పారిస్, ఆగస్టు 25— జనరల్ ఛార్లెస్ డిగోల్ రాజకీయ విభేదాలన్నిటిని విడనాడి వచ్చే అక్టోబర్ మాసంలో జరుగనున్న మునిసిపల్ ఎన్నికలలో తన క్రొత్త ప్రజాపక్షానికి అఖండ విజయం పొందేటట్లు సహాయం చెయ్యవలసిందని నేడు ఫ్రెంచి ప్రజలకు విజ్ఞప్తి చేశాడు. జనరల్ డిగోల్ శత్రు విమోచనం పొందిన పారిస్‌లో కాలుపెట్టి నేటికి సరిగా మూడుసంవత్సరాలైంది.

రాబోయే ఎన్నికలను గురించి ఉపన్యసిస్తూ జనరల్ డిగోల్ ఇలా అన్నాడు:

వివిధ నియోజకవర్గాలలో సక్రమ పరిపాలన ఈ ఎన్నికలపైనే ప్రధానంగా ఆధారపడివుంటుంది. నా క్రొత్త ఫ్రెంచి ప్రజాపక్షం ఎన్నికలకు ఫ్రాన్సు దేశమంతటా అభ్యర్థులను నిలుపుతుంది. ఫ్రెంచి ప్రజలు తమ ఆశయాలను, అభిప్రాయాలను నిర్మొగమాటంగా తెలుపడానికి ఇది మంచితరుణం.

“ఈ ప్రజాపక్షం సంకుచిత లక్ష్యాలు గల ఒక పక్షంవంటిది కాదు. దీనిలో అన్ని వివిధ జీవిత రంగాలకు సంబంధించిన ఫ్రెంచి ప్రజలు సభ్యులుగా వున్నారు.”

## డచ్ యుద్ధనౌకలపై తీవ్రంగా కాల్పులు

### ఇండొనీసియన్ కోస్తా ఫిరంగులు చేశాయట

బటేవియా, ఆగస్టు 26— సింగపూరుకు నైరుతిగా 65 మైళ్లదూరంలో గల మెంటోక్ దీవినుంచి డచ్ యుద్ధ నౌక “టివోర్”పై తీవ్రంగా కాల్పులు చెయ్యబడ్డాయని నేటి డచ్ నౌకా కార్యాలయ ప్రకటన తెల్పుతున్నది.

డచ్ నౌక యెదురు కాల్పులు చేసి, అనేక ఇండొనీసియన్ భవనాలకు ప్రమాదం కలిగించినదట.

సుమత్రా తూర్పుకోస్తానుంచి మరొక ఇండొనీసియన్ యుద్ధనౌకపై కాల్పులు చెయ్యబడ్డవని కూడా తెల్పబడింది.

# చైనాను చాంగ్‌కై-షేక్ అమెరికాకు అమ్మివేస్తున్నాడా?

మాస్కో, ఆగస్టు 26— చైనా అధ్యక్షుడు జనరలిజ్మో ఛాంగ్-కై-షేక్ చైనాలోని యుద్ధతంత్రరీత్యా కీలకమైన స్థావరాలను అమెరికాకు కౌలుకిచ్చే పద్ధతిని చైనా వాణిజ్యాభివృద్ధికొరకు అమెరికాను 200 కోట్ల డాలర్ల ఋణాన్ని, ఇతోధిక సైనిక సహాయాన్ని కోరాడని చైనా వార్తాపత్రికలను ఉదహరిస్తూ నేడు మాస్కో రేడియో ప్రకటించింది.

చైనా అధ్యక్షుడు పైవిధంగా ప్రెసిడెంట్ ట్రూమన్‌చే చైనా, కొరియాలలోని పరిస్థితుల పరిశీలనార్థం పంపబడిన రాయబారి లెఫ్టినెంట్-జనరల్ ఆల్బర్ట్ వెడిమెయర్‌ను కోరాడని ఆ వార్తలు తెలుపుతున్నవి.

చైనాకు ప్రస్తుతం 12 పదాతిదళాలు, 60 మోటారు బ్రిగేడ్లు, 12 ఆర్టిలరీ డివిజన్లు, 300 బాంబర్ విమానాలు, 300 ఫైటర్ విమానాలు అదనంగా కావలసి వున్నవని తెలుస్తున్నది.

ఈ సైనిక సహాయానికి ప్రతిఫలంగా అమెరికాకు యుద్ధకీలక స్థావరాలను కౌలుకివ్వడానికి, చైనాలో వున్న అమెరికన్ పౌరుల కందరకు చైనా పౌరులతో సమాన పౌరస్వత్వాలను ఇవ్వడానికి జనరలిజ్మో ఛాంగ్‌కై షేక్ సంసిద్ధంగా వున్నాడు.

## చైనానుంచి అమెరికన్ నౌకాదళ సైనికుల ఉపసంహరణ

### ఈ నెలాఖరులోగా

టీన్‌ట్సీన్, ఆగస్టు 25— చైనాలోని అమెరికన్ నౌకాదళాధిపతి లెఫ్టినెంట్-కర్నల్ ఎఫ్. ఎల్. వీక్మన్ తన ఆధిపత్యం క్రిందవున్న నౌకాదళ సైనికులందరు ఈ నెలాఖరులోగా చైనానుంచి ఉపసంహరించుకోబడతారని నేడు ప్రకటించాడు. ఈ అమెరికా నౌకాదళానికి చెందిన సైనికులు సుమారు రెండు సంవత్సరాలనుంచి ఉత్తర చైనాలో పనిచేస్తున్నారు. వీరిలో అత్యధిక సంఖ్యాకులు గత జూన్ మాసంలో ఉపసంహరించుకోబడ్డారు. ఇప్పుడు ఉపసంహరించుకోబడుతున్నవారు ఇతర పసిఫిక్ స్థావరాలకుగాని, కాలిఫోర్నియాలోని అమెరికా ప్రధాన నౌకాదళ కేంద్రానికిగాని పంపబడతారు.

## మలయాలో భారతీయ కార్మికులు

### వేతనాల హెచ్చింపుకు యజమానుల అసమ్మతి

సింగపూర్, ఆగస్టు 26— మలయాలోని భారతీయ కార్మికుల వేతనాలు హెచ్చింపబడనిష్కర్షంతో మలయాకు ఇంకా భారతీయ కార్మికులను వలసరానీయ్యమని అప్పటి కార్మికులు హెచ్చరించినప్పటికి మలయా రబ్బరు తోట యజమానులవారి కిదిచీమకుట్టినట్టయినాలేదని కౌలాలంపూర్‌నుంచి రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు.

ప్రస్తుతం భారతీయుల వేతనాలు హెచ్చించబడడానికి అత్యంతరకరంగా రబ్బరు పరిశ్రమకు సంప్రాప్తమైన ఆర్థిక విషమపరిస్థితికి అమెరికా సింథెటిక్ రబ్బర్ విరాళవిధానమే కారణమని ఈ యజమానులు ఆరోపిస్తున్నారు.

భారతీయ కార్మికుల వేతనాలను హెచ్చించకపోవడమేకాకుండా కంట్రాక్టురేట్లు నూటికి 20 వంతుల చొప్పున తగ్గించబడతాయని సూచించబడడంవల్ల నిన్న మలయా యునైటెడ్ ప్లాంటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంక్రింద పనిచేస్తున్న సుమారు 1,00 000 మంది మలే, చైనీస్, భారతీయ కార్మికులు ఒక రోజు సమ్మె జరిపారు.

## బల్గేరియన్ నాయకుని మరణ శిక్ష

### అగ్రరాజ్యత్రయ చర్చకు రష్యా అసమ్మతి

లండన్, ఆగస్టు 26— సోఫియాలో బల్గేరియన్ ప్రతికూలపక్షనాయకుడు నికోలా పెట్కావ్‌పై విధించబడిన మరణ దండనను గురించి మూడు రాజ్యాలవారు కలిసి చర్చించాలన్న ఆంగ్లో-అమెరికన్ ప్రతిపాదనను రష్యా ప్రభుత్వం త్రోసిపుచ్చిందని నేడిక్కడ ఒక విదేశాంగ కార్యాలయాధికారి తెలియజేశాడు.

డిప్యూటీ సోవియెట్ విదేశాంగమంత్రి ఎమ్. ఆండ్రీ విషిన్‌స్కీ మాస్కోలోని బ్రిటిష్ రాయబారి మిస్టర్ ఫ్రాంక్ రాబర్ట్స్ తనకు పంపినలేఖకు సమాధానమిస్తూ బల్గేరియాపై ఆధ్వర్యం వహిస్తున్న మిత్రరాజ్య కంట్రోల్ కమిషన్‌కు చెందిన మూడు రాజ్యాలవారు కలిసి యీ మరణశిక్షను గురించి విచారించడానికి సోవియెట్ ప్రభుత్వం అంగీకరించజాలదని స్పష్టంగా తెలియజేశాడని కూడా ఈ విదేశాంగ కార్యాలయాధికారి వివరం చేశాడు.

ఎమ్. పెట్కావ్‌పై కేసు విచారణ, శిక్షణ కేవలం బల్గేరియా అంతరంగిక వ్యవహారమని కూడా ఎమ్. విషిన్‌స్కీ పునరుద్ఘాటించాడు.

పెట్కావ్ మరొక రాజ్యంతో కుట్రచేశాడు గనుక అతనికి విధించబడిన మరణశిక్ష కేవలం బల్గేరియాకు సంబంధించిన అంతరంగికవ్యవహారమని బ్రిటన్ అంగీకరించ జాలదనికూడా ఆ అధికారి తెలియజేశాడు.

## పారిస్‌లో ఇండియా రాయబారి

### సర్ బాజ్‌పాయ్ నియామకం తథ్యమట

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 26— పారిస్‌లో ఇండియా రాయబారిగా సర్ గిరిజా శంకరబాజ్‌పాయ్ నియమింపబడగలరన్న వార్త అధికారవర్గాలలో ధృవపడింది. [illegible]

హోంశాఖ సెక్రటరీ పదవిని [illegible] జరగలదనికూడా తెలుస్తున్నది.

ప్రస్తుతం పారిస్‌లో ఇండియన్ ట్రేడ్ కమిషనర్‌గా సర్ బాజ్‌పాయ్ తమ్ముడు యస్. యస్. బాజ్‌పాయ్ పనిచేస్తున్నాడు.

## జర్మనీలో పారిశ్రామిక విధానం

### బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలమధ్య అంగీకారం

లండన్, ఆగస్టు 26— జర్మనీలోని ఆంగ్లో-అమెరికన్ మండలాలలో అవలంబించబడవలసిన పారిశ్రామిక విధానానికి సంబంధించిన ప్రాథమిక సూత్రాలపై అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులమధ్య అంగీకారం కుదిరిందని తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, ఆగస్టు 26— లండన్‌లో హైకమీషనర్‌గా పనిచేసిన మిస్టర్ ఎమ్. కె. వెల్లోడి, ఇండియా ప్రభుత్వ విదేశాంగ శాఖా కార్యదర్శిగా నియమించబడ్డాడు.



## పాకిస్తానునుంచి ధాన్యాదుల ఎగుమతి

### 1948 ఏప్రిల్ వరకు జరిగిపోదట

కరాచీ, ఆగస్టు 26—

పాకిస్తాన్ డొమినియన్ వచ్చే సంవత్సరం ఏప్రిల్ నెలవరకు ఆహార ధాన్యాలను ఇండియన్ యూనియన్‌కుగాని, ఏ యితర దేశానికిగాని ఎగుమతి చెయ్యలేదని విశ్వసనీయంగా తెలియవస్తున్నది. (ఈ వార్తను "ఆంధ్రప్రభ" నిన్ననే సంగ్రహంగా ప్రకటించింది.)

తూర్పు బెంగాల్‌లోను, పశ్చిమ పాకిస్తాన్ (సింధు, పశ్చిమ పంజాబ్)లోను పంటలు సరిగా పండక పోవడమే దీనికి కారణమని తెలుస్తున్నది. తూర్పు బెంగాల్‌లో దాదాపు వరదల వాతావరణం ... పంట హాని ... పోవడమేగాక కొన్నిపంటలకు కూడా తీవ్రంగా నష్టం కలిగింది. పశ్చిమ పంజాబ్, సింధు రాష్ట్రంలో అసలే వర్షాలు లేకపోవడంవల్ల సెప్టెంబర్‌లో వచ్చే పంటలు (వరి, జొన్న మొదలైనవి) చాలా తక్కువగా వుండగలవని తెలుస్తున్నది. తక్కువ పండుటకు ... కనిపిస్తున్నాయి.

గోధుమ, బార్లీ మొదలైన పంటలు కూడా (ఏప్రిల్ నెలలో వచ్చేవి) ప్రతి యేటాది పంటల కన్నా ఈ యేడు తక్కువగా వుండగలవని తెలుస్తున్నది.

ఇంత తక్కువ పంటలో పాకిస్తాన్ డొమినియన్‌కు పరిపోగా మిగులుటయేమీ వుండబోదనీ. అందుచేత ఇండియన్ డొమినియన్‌కుగాని, ఏ యితర దేశానికిగాని పాకిస్తాన్ డొమినియన్ ఆహార ధాన్యాలనుపంపే అవకాశంకూడా వుండబోదనీ తెలుస్తున్నది.

పశ్చిమ పాకిస్తాన్ పంటలో ఏ మయినా మిగులు కనపడే పక్షంలో ఆ మిగులు యావత్తూ కొరతప్రదేశాలే అయిన తూర్పు పాకిస్తాన్ (తూర్పు బెంగాల్)కు పశ్చిమ పాకిస్తాన్ లోని కొన్ని భాగాలకు (బెలూచిస్తాన్, సరిహద్దు రాష్ట్రం) పంపబడుతుంది. అంతేకాని పాకిస్తాన్ డొమినియన్ దాటి ఒక్క గింజయినా పోదు. పశ్చిమ పాకిస్తాన్ పంటలలో కనపడే మిగులయినా ఎమంత అధికంగా వుండబోదని తెలుస్తున్నది.

మామూలు పరిస్థితులలో ప్రతి యేడాది సింధు రాష్ట్రం పంటలలో 2 లక్షల టన్నుల ధాన్యం, పశ్చిమ పంజాబ్ పంటలలో 1 లక్ష 50 వేల టన్నుల ధాన్యం మిగులు కనపడుతూ వుంటుంది.

గోధుమపంటలలో సింధురాష్ట్రంలో 80 వేల టన్నులు, పశ్చిమ పంజాబ్ రాష్ట్రంలో లక్ష టన్నులు ప్రతియేడాదీ మిగులు కనపడుతున్నది. ఈ విధంగానే భావల్‌పూర్, ఖైర్‌పూర్ సంస్థానాల గోధుమపంటలలో 50 వేల టన్నులు 10 వేల టన్నులు మిగులు కనపడుతున్నది.

ఈ లెక్కల ప్రకారం చూసినట్లయితే, మొత్తం పశ్చిమ పాకిస్తాన్‌లో—భవల్పూర్, ఖైర్‌పూర్ సంస్థానాలు కలుపుకొని—యేడాదికి 2 లక్షల 50 వేల టన్నుల గోధుమలు మిగులుగా వుంటాయి.

సరిహద్దురాష్ట్రంలోను, బెలూచి...

8 వేల టన్నులు కొరత యేర్పడివుంటుంది. ఏ ప్రదేశంలో ... కూడా కొరత ...

తూర్పు బెంగాల్ యిప్పుడా కొరత ప్రదేశమే. అందులో ఈ యేడాది ... వల్ల, వరదల మూలంగాను పంటలు ... పోయాయి. ... ఈ యేడాది ఎంత కొరత వుండగలదో యింకా తెలియలేదు.

ఏప్రిల్, నవంబర్ పంటలు రానానే మిగులుగా వున్న ఆహారధాన్యాలు పాకిస్తాన్ డొమినియన్‌లో కొరత ప్రదేశాలకు మాత్రమే ఎగుమతి చేయబడతవని తెలుస్తున్నది.

సింధు, పశ్చిమ పంజాబ్ రాష్ట్రాలలో మిగులు జొన్నలు, తూర్పు బెంగాల్‌కు, మిగులు గోధుమలు సరిహద్దు రాష్ట్రం, బెలూచిస్తాన్‌లకు ఎగుమతి చేయబడగలవని తెలుస్తున్నది.

ఈ పరిస్థితులలో, పాకిస్తాన్ డొమినియన్ తమ డొమినియన్‌లోని కొరత ప్రదేశాలకు మాత్రమే ఆహారధాన్యాలను ఎగుమతి చెయ్యగలదనుకుంటుంది. పంట పరిస్థితులలో అభివృద్ధి కనపడిందే వాకిస్తాన్ డొమినియన్ ఇండియన్ యూనియన్‌కు గాని, ఏ యితర దేశానికిగాని ఆహారధాన్యాలను ఎగుమతిచెయ్యటం సాధ్యపడదు.

## తూర్పు పాకిస్తాన్‌లో ఆకలి మంటలు

### పాకిస్తాన్ ప్రభుత్వంతో నజీముద్దీన్ సమాలోచనలు

కరాచీ, ఆగస్టు 26—

తూర్పు బెంగాల్‌లో ఆహార ప్రమాదం ఏర్పడ్డందున, ఒక నియతి ప్రకారం తూర్పు బెంగాల్‌కు ఆహారపదార్థాలు సరఫరా చేయడానికి తగు సన్నాహాలు చేసుకోవడానికే తాను ముఖ్యంగా కరాచీకి వచ్చినానని తూర్పు పాకిస్తాన్ ప్రధాని నజీముద్దీన్‌ను, అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి ఇంటర్వ్యూచేయగా అన్నారు. చిటగాంగ్ డివిజన్‌లో కొంతభాగం, నవఖాలీలోని ఫెన్నీ సబ్ డివిజన్‌లో కొంతభాగం మొత్తం 300 చదరపు మైళ్ళ విస్తీర్ణంగల ప్రదేశం వరదలవల్ల నష్టపడిపోయిందని, ఇందుమూలంగా పంటలన్నీ నాశనమైపోయినవని నజీముద్దీన్ అన్నారు.

ఈ సంవత్సరాంతంవరకు తమ ప్రభుత్వం నుంచి తూర్పు బెంగాల్ పంపబడవలెనంటే దాదాపు ఒక లక్ష టన్నుల ఆహారపదార్థాలైనా అవసరమవును. మునుపు వరదలవల్ల నష్టపడిన ప్రాంతాలకు ఒకలక్ష మణుగుల బియ్యం అవసరమని ప్రధాని నజీముద్దీన్ అన్నారు.

ఇదివరకు మణుగు 1కి రూపాయలనుంచి 20 రూపాయలకు తగ్గిపోవడాన్ని గురించి కూడా పాకిస్తాన్ ప్రభుత్వంతో సమాలోచించగలవని చెప్పారు. (గ్రామాలలో ... వారికి తప్పును పంపడానికి వ్యాపారులు భయపడుతూ వుండడమే నారధర తగ్గిపోవడానికి కారణమని. పైగా ఈ సంవత్సరం నార విపరీతంగా పండిందని. మిల్లులకు ఎగుమతులకు పోగా ఇంకా 25 లక్షలబేళ్లు నార మిగులివుస్తుందని నజీముద్దీన్ అన్నారు.

పశ్చిమ, తూర్పు పాకిస్తాన్‌ల మధ్య రహదారుల సమస్యను గురించి కూడా పాకిస్తాన్ ప్రభుత్వంతో తాను సమాలోచనలు జరుపగలనని ... అన్నారు. 15 వ తేదీ సిమ్లాట దాదాపు ఆయిదురోజులు తూర్పు పాకిస్తాన్‌కు ప్రపంచంతోనే సంబంధాలు లేకుండా పోయినవని. ఆయిదు రోజుల్లోను ఢాకానుంచి కరాచీ రావడానికి వీలే లేకపోయిందని కూడా నజీముద్దీన్ అన్నారు.

ఢాకానుంచి కలకత్తామీదుగా కరాచీ వచ్చేటప్పుడు తాను పశ్చిమ బెంగాల్ మంత్రివర్గంతో బీహార్ శరణార్థుల సమస్యను గురించి సంప్రదించినానని కూడా ఆయన అన్నారు.

## రైల్వే కార్మికుల వేతనాలు

### డొమినియన్ మంత్రివర్గంతో జయప్రకాశ్ సంప్రదింపులు

తిరుచనాపల్లి, ఆగస్టు 26—

రైల్వే కార్మికులకు సంబంధించి వంతవరకు కేంద్రవేతన నిర్ణయ సంఘంవారి సలహాలను గురించి డొమినియన్ మంత్రివర్గంవారితో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సంప్రదింపులు జరుపుతారు ... మొదటివారంలో జరగవచ్చునని తెలుస్తున్నది. ఈ సంప్రదింపుల సమయంలో జయప్రకాశ్ నారాయణ్‌గారితోకూడా ... గురుస్వామిగారు కూడా పాల్గొంటారని తెలుస్తున్నది.

కరాచీ, ఆగస్టు 26—

రియర్ అడ్మిరల్ జె. డబ్ల్యు. జెఫర్డ్ (రాయల్ పాకిస్తాన్ నౌకా దళాధ్యక్షుడు) ఢిల్లీ నుంచి విమానంలో బయలుదేరి నేటి సాయంకాలానికి మారిపూర్ చేరుకున్నారు.

# భారత రాజ్యాంగ విధానం

## ప్రధాన ప్రతిపదికలను నిర్ణయించడం దాదాపు ముగిసినందున ఒక బిల్లుగా వాటికి తగు రూపమివ్వడానికి ఉపసంఘ నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 26—

ఇండియా రాజ్యాంగపరిషత్తు ప్రస్తుతం జరుపుతున్న సమావేశాలు పూర్తయేసరికి, భావికాలపు రాజ్యాంగ వ్యవస్థా నిర్మాణం చాలావరకు పూర్తి అయింది. ఇంతవరకు జరిగిన నిర్ణయాలను అనుసరించి, రాజ్యాంగపు బిల్లు ముసాయిదాను తయారుచేయడానికి ఒక సంఘాన్ని నియమిస్తున్నారని తెలుస్తున్నది. ఈ సంఘంలో శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్, డా. కె. యం. మున్షీ, సర్ మహమ్మద్ సాదుల్లా (అస్సాం), బి. ఎల్. మిట్టర్, డాక్టర్ అంబేద్కర్, మిస్టర్ డి. పి. ఖైతాన్ లు సభ్యులుగా నియమించబడగలరట.

ఈ సంఘం నియామకానికి ప్రతిపాదనను ... జరుగుతుంది. ఆహారమంత్రి శ్రీ ... గాంధీజీ చిత్రపటాన్ని పరిషత్తులో ఆవిష్కరిస్తారు.

రాజ్యాంగనిర్మాణానికి సంబంధించిన కార్యక్రమం సెప్టెంబరు రెండవవారంలోగా వచ్చే నవంబర్ నెలలో రాజ్యాంగపరిషత్తు సమావేశమవుతుందని తెలుస్తున్నది. డొమినియన్ శాసనసభగా మాత్రం పరిషత్తు అక్టోబర్‌లో సమావేశమవుతుంది.

మూడురోజుల తర్వాత పండిట్ నెహ్రూ పంజాబ్‌లోని ఉద్రిక్త ప్రాంతాలకు వెళుతారు. ఆయన నాలుగురోజులు అక్కడ గడపవచ్చునని తెలుస్తున్నది. రాజ్యాంగపరిషత్తులోని కాంగ్రెస్ సభ్యుల సమావేశంలో పంజాబ్ పరిస్థితిని గురించి పండిట్ నెహ్రూ మాట్లాడుతూ, పశ్చిమ పంజాబ్ లోని స్థితిగతులవిషయమై తెలిసికోడానికి ఏ విధమైన యేర్పాట్లు చేయబడ్డయో వివరించారు.

అమృతసర్, ఢిల్లీల మధ్య బటిండా, ఢిల్లీల మధ్య రైళ్ళ రాకపోకలు మూడురోజులలోగా తిరిగి ప్రారంభం కాగలవని తెలుస్తున్నది. రైల్వే వుద్యోగులకు, ప్రయాణీకులకు రక్షకులుగా మిలిటరీ గార్డులను నియమిస్తున్నారు. తూర్పు పంజాబ్‌లో పరిస్థితులు తీవ్రంగా కుదుటబడినప్పు, పశ్చిమ పంజాబ్‌లోని పరిస్థితులయినా శాంతపరచడానికి కృషి జరుగుతుంది.

శరణార్థులను ఒక ప్రాంతంనుంచి రెండవ ప్రాంతానికి మార్చడానికి వారికి సౌకర్యాలకు ప్రత్యేకపు యేర్పాట్లు చేయబడుతున్నాయి. శరణార్థుల సమస్యను కేంద్రప్రభుత్వమే స్వయంగా పరిష్కరించ పూనుకొన్నది. గనుక, తూర్పు పంజాబ్ ప్రభుత్వానికి ఈ బాధ్యత తప్పిపోయింది. తగిన అంగబలంలేక, తూర్పు పంజాబ్ ప్రభుత్వం శరణార్థుల విషయమై తనబాధ్యతను నిర్వర్తించలేకపోయింది.

## "వందేమాతరం" పఠన సమయంలో లీగర్ల గైర్ హాజర్

న్యూఢిల్లీ, ఆగస్టు 26—

ఇండియా రాజ్యాంగపరిషత్తులో అధికార ప్రదానోత్సవం జరిగిన సందర్భంలో "వందేమాతరం" గీతం పాడబడినప్పుడు పరిషత్ లోని లీగ్ సభ్యులు గైర్ హాజరయిన విషయాన్ని గురించి, నేటి సమావేశంలో శ్రీ హెచ్. వి. కామత్ ప్రస్తావించారు. ఆయన యిలా అన్నారు.

"వందేమాతరం" గీతం పూర్తయిన తర్వాత మాత్రమే అనేకమంది సభ్యులు హాలులో ప్రవేశించారు. వారంతాను ఒకేసారి హాలులో ప్రవేశించడంవల్ల, "వందేమాతరం" పఠనసమయంలో ... తెలుస్తున్నది. "వందేమాతరం" గీతాన్ని ఆలపించేటప్పుడు ఆ గీతం పట్ల ఆమోదయోగ్యమయినప్పటికి, వేలకొద్ది ప్రజలు ఎన్నో త్యాగాలవల్ల, అనుభవించిన కష్టాలవల్ల, ఈ గీతం పవిత్రమయింది. ఈ గీతం గానం చేయబడినసమయంలో కొందరు సభ్యులు హాజరుకాకపోవడం కాకతాళీయం మాత్రమే అయి వుండాలని ఆశిస్తున్నాను.

శ్రీ కామత్‌ను బలపరుస్తూ, శ్రీ బాలకృష్ణ శర్మ ప్రసంగించ మొదలుపెట్టారు. "ఎజెండాలో లేని విషయాలనుగురించి చర్చ చేయవచ్చునా" అని ఈ రోజుల ఒక సభ్యుడు ప్రశ్నించారు. ఈ విషయాలపై చర్చను ముగిస్తారని తెలుస్తూ అని అధ్యక్షుడు అన్నారు.

## యూనియన్ అధికారాలు

### తిరిగి ఉపసంఘ నివేదికపై చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 26—

యూనియన్ అధికారాల పరిశీలకసంఘం నివేదికపై రాజ్యాంగ పరిషత్తు తిరిగి నేడు చర్చ ప్రారంభించింది.

శ్రీ హిమ్మత్‌సింగ్ మహేశ్వరి ప్రతిపాదించిన ఒక సవరణను ఉదహరిస్తూ శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ యిలా అన్నారు.

"విమాన యానాన్ని (ఎయిర్ వేస్), ఫెడరల్ లిస్ట్‌లో చేర్చడంవల్ల, ఈ విషయంలో సంస్థానాలకు బొత్తిగా ప్రసక్తి వుండదని సభ్యులు భావించకూడదు. ఫెడరల్ చట్టాన్ని తయారు చేసేటప్పుడు జరిగే విషయాలపైనే అంతా ఆధారపడి వుంటుంది. సంస్థానాల ప్రయోజనాల కొరకు ఫెడరల్ చట్టంలో అవసరమైన నిబంధనలు యేర్పరచబడతాయనే నా విశ్వాసం."

సవరణ తోసివేయబడింది.

పోస్ట్, టెలిగ్రాఫ్, వైర్లెస్, బ్రాడ్‌కాస్టింగ్, పోస్ట్ ఆఫీస్, సేవింగ్స్ బ్యాంకు మొదలైన విషయాలకు సంబంధించిన నిబంధనలపై దీర్ఘంగా చర్చజరిగింది.

శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ చర్చకు బదులిస్తూ, సంస్థానాల తరఫున శ్రీ ఏ. పి. పట్టాణీ ప్రతిపాదించిన సవరణను అంగీకరించారు.

"ఫెడరేషన్‌కు చెందినా, చెందకపోయినా, టెలిఫోన్‌లు, వైర్లెస్, బ్రాడ్‌కాస్టింగ్ యింకా యిటువంటి వార్తా సౌకర్యసాధనాలు" అనే పదాలకు బదులు ఫెడరేషన్‌కు చెందిన టెలిఫోన్‌లు, వైర్లెస్, బ్రాడ్‌కాస్టింగ్, యింకా యిటువంటి వార్తా సౌకర్య సాధనాలు, ఇతర టెలిఫోన్లను, వైర్లెస్‌ను, బ్రాడ్‌కాస్టింగ్‌ను, యితర వార్తాసౌకర్య సాధనాలను కంట్రోల్ చేయడం, క్రమ విధానాలలో నిర్వహించడం...." అనే పదాలు వుండేటట్లుగా శ్రీ పట్టాణీ ప్రతిపాదించిన సవరణవల్ల అసలు నిబంధనమార్పు బడుతున్నది.

శ్రీ మాధవరావుగారు మాట్లాడుతూ పోస్ట్ ఆఫీసు, టెలిఫోన్లు, పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ బ్యాంకు మొదలైనవాటికి సంబంధించిన విషయాలలో లోగడ వున్న కొన్ని హామీలను గురించి ప్రస్తావించారు. దానికి సమాధానంగా శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ యిలా అన్నారు.

"సార్వభౌమాధికారం అంతరించింది. (బ్రిటిష్ ప్రభుత్వం కాని, వైస్రాయ్ కాని లోగడ చేసిన ప్రకటనలను గురించి నేను ప్రస్తావించవలసినవాలేదు ... హామీలు ఎల్లకాలం ... నమ్ముతున్నాను.

"... ఈ దేశంలో (బ్రిటిష్ ప్రభుత్వానికి ... కొన్ని సౌకర్యాలున్నట్లయితే, సంస్థానాలకు బ్రిటిష్ ప్రభుత్వానికి మధ్య కొన్ని ఒడంబడికలు జరిగివుంటేని ఆ విధానాన్ని మనం యిప్పుడైన ఆచరించవచ్చు.

పోస్ట్, టెలిగ్రాఫ్, టెలిఫోన్లు, వైర్లెస్, బ్రాడ్‌కాస్టింగ్, యింకా యిటువంటి సదుపాయమైన వార్తా సౌకర్య సాధనాలు మొదలైనవాని విషయంలో, ... ఫెడరేషన్ ... ఏర్పాట్లు యున్నాయి జరిగేవరకు, ... సాగిపోతూ వుంటవి.

### పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ బ్యాంకు

పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్‌బ్యాంకు నిర్వహణకు సంబంధించిన అధికారాలు రాష్ట్రాలకే వదిలివేయాలని కోరుతూ, శ్రీ హిమ్మత్‌సింగ్ మహేశ్వరి ఒక సవరణను ప్రతిపాదించారు.

దీనికి శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ యిలా చెప్పారు.

ఈ సవరణవల్ల కలిగే ప్రయోజనాల మాట ఎలా వున్నప్పటికి, ప్రస్తుతం వున్నపరిస్థితులను తారుమారుచేసి ... దేశంలో వందలకొద్ది సంస్థానాలున్నవి. ఈ సంస్థానాలలో వేలకొద్ది పోస్ట్ ఆఫీసులు పనిచేస్తున్నాయి. సంస్థానాలలోగల పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ బ్యాంకులతో ఫెడరేషన్‌కు ఏ విషయమైన సంబంధంవుంటేకూడా దనా, సభ్యులు కోరేది మనం గమనించవలసిన విషయం ఒక్కటే వున్నది. పోస్ట్ ఆఫీసుతో సంబంధం లేకుండా, ఏ సంస్థానమైనా స్వతంత్రంగా సేవింగ్స్ బ్యాంకులను నిర్వహించుకోగలిగినట్లయితే, ఆ విషయంలో ఇండియా ప్రభుత్వంతో సంప్రతింపవచ్చు. ఏ సంస్థానమైనా, ఇటువంటి ప్రతిపాదన చేసేటట్లయితే, డొమినియన్ ప్రభుత్వం ఆవిషయాన్ని గురించి తప్పకుండా పరిశీలించగలదని చెప్పగలను.

శ్రీ పట్టాణీ ప్రతిపాదించిన సవరణ తప్ప తక్కిన సవరణలన్నీ తోసివేయబడటమో, ఉపసంహరింపబడటమో జరిగింది.

కాశీ హిందూ విశ్వవిద్యాలయం, ఆలీఘర్ ముస్లిం యూనివర్సిటీ, జాతీయ రహదారులు, నౌకాయానం, జాతీయ ప్రాముఖ్యం కలిగిన సంస్థలు మొదలైన వాటికి సంబంధించిన నిబంధనలను కూడా పరిషత్తు ఆమోదించింది.

ఫెడరల్ లిస్ట్‌లోని క్రింది విషయాలకు సంబంధించిన నిబంధనలను కూడా పరిషత్తు ఆమోదించింది.

ఫెడరల్ రైల్వేలు, మైనర్ రైల్వేల విషయంలో తప్ప, తక్కిన రైల్వేల విషయంలో రక్షణకోసం తగిన ... చేయటం, రైల్వే రేట్లు, రైల్వే పరిపాలన బాధ్యతలు, నౌకాయానం, అడ్మిరాల్టీ జురిస్‌డిక్షన్, ఫెడరల్ చట్టంక్రింద పెద్దపెద్ద రేవులుగా ప్రకటితమయిన ఓడరేవులు, విమానయానం, విమానాశ్రయ నిర్మాణం, విమానయానాన్ని వ్యవస్థపరచటం.

సమావేశం రేపు వుదయం 10 గంటలవరకు వాయిదా పడింది.

## సింధులో మిశ్రమ మంత్రివర్గ స్థాపన సమస్య

### ప్రధాని ఖుహ్రో ప్రకటన

కరాచీ, ఆగస్టు 26—

సింధు ప్రధాని మిస్టర్ ఎం. ఎ. ఖుహ్రో నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ బెంగాల్‌లో ఉభయమండలాలలోను, పంజాబ్‌లో ఉభయమండలాలలోను మిశ్రమ మంత్రివర్గాలు ఏర్పడినట్లయితేనే, సింధులో కూడా మిశ్రమ మంత్రివర్గం ఏర్పడగలదన్నారు.

మిస్టర్ ఖుహ్రో ఇంకా ఇలా అన్నారు.

"సింధు పరిణామాల సందర్భంలో సహకారం చేయవలసిందని మైనారిటీలకు నేను విజ్ఞప్తి చేసివున్నాను. మంత్రివర్గంలోవారికి ప్రాతినిధ్యం ఇస్తాను.

మంత్రివర్గంలో నిష్పక్షపాతంతోనూ మైనారిటీలకు ప్రాతినిధ్యం ఇవ్వడంమూలంగా పరిపాలన సాఫీగా సాగిపోతుంది. అటువంటి రాష్ట్రంలో శాంతిభద్రతల రక్షణకు కూడా తోడ్పడగలదు.

"నేను మిశ్రమ మంత్రివర్గ నిర్మాణం సందర్భంలో విషయాలను గురించి కాంగ్రెస్‌తో రాయబారాలు సాగించి వుండలేదు. నేను సింధుమంత్రివర్గంలో మంత్రుల సంఖ్యను నాలుగునుంచి ఆరుకు హెచ్చించదలచుకోలేదు.

## పాకిస్తాన్‌లో చేరడానికి ఖారాన్ సంస్థానం నిర్ణయం

కరాచీ ఆగస్టు 26—

బెలూచిస్తాన్‌లోని ఖారాన్ అనే స్వతంత్ర సంస్థానం పాకిస్తాన్ అధినివేశంలో చేరడానికి నిశ్చయించుకుంది.

ఖారాన్‌లో ఆగస్టు 19 వ తేదీని పెద్దలనందరిని ఖారాన్ నవాబు సమావేశపరిచారు. అప్పుడు సభవారు ఖారాన్ పాకిస్తాన్‌లో చేరాలని, నిశ్చయించుకున్నారు. ఈ విషయమై పాకిస్తాన్ ప్రభుత్వంతో రాయబారాలు సాగించడానికి నవాబుకు సభవారు అధికారమిచ్చినారు. ఈ నిశ్చయాన్ని పాకిస్తాన్ గవర్నర్-జనరల్ కాయిదే ఆజాం జిన్నాకు ఖారాన్ నవాబ్ తెలియజేశారట.

## పాకిస్తాన్ ఉద్యోగులు

### ఢిల్లీనుంచి విమానాలలో కరాచీ చేర్చడానికి ఏర్పాటు

కరాచీ, ఆగస్టు 26—

పాకిస్తాన్ ప్రభుత్వంవారు న్యూఢిల్లీలోవున్న తమ ఉద్యోగులను తక్కినవారిని విమానాలద్వారా కరాచీకి చేర్చడానికి నిశ్చయించుకున్నారు. ఇందుకై రెండు విమానాలు ప్రత్యేకించబడినవట. 150 మంది పాకిస్తాన్ ఉద్యోగులను మార్వార్ మీదుగా రైళ్లలో తీసుకురావడానికి కూడా నిశ్చయించబడినది.

ఢిల్లీ-కరాచీ రైలుమార్గం వున్నప్రాంతాలలో పరిస్థితి సంక్షుభితంగా వున్నందున అధికారులు ఈ విధంగా నిశ్చయించుకున్నారు.

## రి ముగ్గురు ఆజాద్ హింద్ ఫౌజ్ ఖైదీల విడుదల

### పాకిస్తాన్ ప్రభుత్వం ఉత్తరువు ఫలితం

కరాచీ, ఆగస్టు 26—

హరిపూర్ జెయిలునుంచి ఆగస్టు 20 వ తేదీన విడుదల చేయబడిన కెప్టెన్ అబ్దుల్ రషీద్ (ఆజాద్ హింద్ ఫౌజ్ సేనాని) లాహోరునుంచి నిన్న కరాచీ వచ్చిచేరుకున్నారు. తనతోపాటు కెప్టెన్ బుర్హానుద్దీన్‌ను, సుబేదార్ సింఘారా సింగ్, జమేదార్ ఫతేఖాన్‌లు కూడా పాకిస్తాన్ ప్రభుత్వ ఉత్తరువులపై విడుదల చేయబడినట్లు కెప్టెన్ అబ్దుల్ రషీద్ తెలిపినారు.

## ప్రభుత్వోద్యోగులకు సరిహద్దు ప్రధాని హెచ్చరిక

పెషావర్, ఆగస్టు 26—

ఖాన్ అబ్దుల్ కయూంఖాన్ (సరిహద్దురాష్ట్ర ప్రధాని) ప్రభుత్వోద్యోగుల కందరికి ఒక సందేశాన్ని పంపుతూ, పాకిస్తాన్ నిర్మాణం సందర్భంలో వారిపైగల బాధ్యతను గురించి నొక్కి చెప్పారు. ఉద్యోగులు పాకిస్తాన్‌పట్ల భక్తి విశ్వాసాలు కలిగివుండాలనీ, తమ విధుల నిర్వహణ సందర్భంలో సకల రాజకీయాలకు స్థానం ఇవ్వరాదనీ, ... విషయంలో నిష్పక్షపాతంగా న్యాయంగా ప్రవర్తించాలనీ ఆయన ప్రభుత్వోద్యోగులను హెచ్చరించారు.

లండన్, ఆగస్టు 26—

సర్ ఆర్చిబాల్డ్ రోలెండ్స్ (... మంత్రివర్గ శాశ్వత కార్యదర్శి) పాకిస్తాన్ గవర్నర్ జనరల్ కాయిదే ఆజాం జిన్నాకు మూడు నెలలపాటు ప్రత్యేక సలహాదారుగా నియమించబడినారు. ఆయన కాయిదే ఆజాం జిన్నాకు పాకిస్తాన్ ఆర్థిక సమస్యల విషయమై సలహా నిస్తారట. ఆయన ఈ కొత్త ఉద్యోగాన్ని స్వీకరించడానికి ... బయలుదేరుతున్నారు.

## సింధులో మతకలహాల నివారణ

### ప్రభుత్వ విధానాన్ని గురించి సింధు ప్రధాని వివరణ

కరాచీ, ఆగస్టు 26—

మిస్టర్ ఎం. ఎ. ఖుహ్రో (సింధుప్రధాని) సింధు రాష్ట్రంలో మతకలహాల నివారణకై నిర్ణయించబడిన పద్ధతులనుగురించి కరాచీ పత్రికా విలేఖరుల సమావేశంలో ఇలా వివరించారు:— సింధులో హర్ తెగవారితో వ్యవహరించడానికై ప్రత్యేకంగా ఏర్పడిన పోలీసుదళంలో పోలీసుల సంఖ్యను 1,600 నుండి 2,500 కు పెంచివేసినాము. జిల్లాలలోని పరిస్థితిని గురించి చర్చించడం నిమిత్తం ప్రతివారం పోలీసు ఉద్యోగులు, జిల్లా ఉద్యోగులు, రాజకీయ పక్షనాయకులు ప్రభుత్వ ప్రతినిధులు సమావేశ పరచబడుతారు.

విపరీత విపత్కర పరిస్థితి ఏర్పడినప్పుడు వెంటనే చర్యతీసుకోడానికి ప్రభుత్వానికి విశేషాధికారాలు సంప్రాప్తించడం నిమిత్తం ఒక ఆర్డినెన్సును ముసాయిదా వ్రాసివుంచారు. ఎప్పుడైనా 24 గంటలు ముందుగా నోటీసుయిచ్చి ఈ ఆర్డినెన్సును ప్రభుత్వం ప్రవేశ పెట్టవచ్చునట.

## పాకిస్తాన్ స్పెషల్ ట్రెయిన్ దహనం

న్యూఢిల్లీ, ఆగస్టు 26—

భటిండా డివిజన్‌లో మానూర్ స్టేషన్‌వద్ద, జాఖవద్ద రెండు గూడ్స్ ట్రెయినులు దగ్ధపరచబడినవి. రెండవ ట్రెయినులోని సరకు పాకిస్తాన్ ప్రభుత్వంకోసం ప్రత్యేకంగా కొనిపోబడుతున్నదట.

గత ఆదివారం సాయంకాలం లగాయతు ఇప్పటివరకు ప్యాసింజర్ ట్రెయినులను దుండగీండ్రు ఆపలేదనే తెలుస్తున్నది. ఆదివారం లగాయతు భటిండా ఢిల్లీలైనులో రైళ్ల రాకపోకలు నిలిపివేయబడినవి. ఇతర లైనులమీదుగా మిలిటరీ సహాయంతో కొన్ని ట్రెయినులు మాత్రం నడపబడుతున్నవి.

## పశ్చిమ పంజాబ్‌లో ఆర్తరక్షణ సమస్య

### పాకిస్తాన్ ప్రభుత్వంచే లాహోరులో ఒకసంస్థ నిర్మాణం

కరాచీ, ఆగస్టు 26—

ఆర్తరక్షణ సమస్య సందర్భంలో పాకిస్తాన్ ప్రభుత్వంవారు లాహోరులో ఒక సంస్థను నెలకొల్పనున్నారు. తూర్పు పంజాబ్‌నుంచి వచ్చే ఆర్తుల సంరక్షణ, పశ్చిమ పంజాబ్, తూర్పు పంజాబ్‌ల మధ్య ఆర్తులను ఇచ్చిపుచ్చుకోడం మున్నగు వ్యవహారాలు ఈ సంస్థద్వారా జరుగుతాయి. ఈ సందర్భంలో పాకిస్తాన్ ప్రభుత్వానికి చెందిన ఒక ఉన్నతోద్యోగి లాహోరుకు వెళ్లారు.

## పాకిస్తాన్‌కు రేడియో సౌకర్యాలు

కరాచీ, ఆగస్టు 26—

పాకిస్తాన్ రేడియో శాఖాధికారులు కరాచీలో 100 కిలోవాట్, 20 కిలోవాట్, అయిదు కిలోవాట్ ట్రాన్స్‌మిటింగ్ స్టేషన్‌ను స్థాపించడానికి యత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

100 కిలోవాట్ ట్రాన్స్‌మిటర్ ద్వారా తూర్పు పాకిస్తాన్‌తోసహా పాకిస్తాన్‌కు అంతటికీ, వార్తా ప్రసారం చేయడానికి వీలుపడుతుంది. ఇక 20; 5 కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్లు పశ్చిమ పాకిస్తాన్‌కు కరాచీకి వార్తా ప్రసారం నిమిత్తం ఉపయోగిస్తాయట.

మిస్టర్ ఎ. ఎస్. బొఖారీ (పాకిస్తాన్ రేడియో కంట్రోలర్) కరాచీలో "రేడియో సిటీ" భవన నిర్మాణం విషయమై పాకిస్తాన్ ప్రభుత్వంతో చర్చించడానికై ఇటీవల కరాచీ చేరుకున్నారు. ఆరు నెలల లోపున పాకిస్తాన్ రేడియో 100 కిలోవాట్ ట్రాన్స్‌మిటర్ వార్తా ప్రసారం ప్రారంభిస్తుందట.

## క్వెట్టాలో ప్రశాంతి

### స్వగృహాలకు కాందిశీకుల పునరాగమనం

కరాచీ, ఆగస్టు 24—

సర్దార్ అబ్దుల్ రాబ్‌నిష్తార్‌తో నిన్న ఉదయం క్వెట్టాకువెళ్లి తిరిగి మధ్యాహ్నం ఆయనతోపాటు కరాచీకి మరలివచ్చిన మేజర్ జనరల్ మహ్మద్ అక్బర్ ఖాన్ ఒక ఇంటర్వ్యూలో ప్రసంగిస్తూ క్వెట్టా నేడు ప్రశాంతంగా వుందనీ, మామూలు పరిస్థితులు యేర్పడినవనీ అన్నారు. క్వెట్టా అల్లరులలో 100 మంది మరణించారనీ, 50 లేక 60 మంది గాయపడ్డారనీ కూడా అన్నారు. ఈ అల్లరులలో స్త్రీలపైగాని, చిన్న పిల్లలపైగాని అత్యాచారాలు జరగలేదట.

ఆయన ఇంకా ఇలా అన్నారు:—

"కాందిశీకుల శిబిరాలలో కాందిశీకులను తప్పకుండా ... రేషన్లు యివ్వబడుతున్నవి. కాందిశీకులలో చాలామంది తిరిగి స్వగృహాలకు వెళ్ళిపోయే వుంటారు."

### సర్దార్ రాబ్‌నిష్తార్ ప్రసంగం

సర్దార్ నిష్తార్ ఒక ఇంటర్వ్యూలో ఇలా అన్నారు:

"బెలూచిస్తాన్ ముస్లింలీగ్ నాయకులు, ప్రజలు పట్ల మైనారిటీలు సంపూర్ణ విశ్వాసం ప్రకటించినందుకు నేనెంతయినా సంతోషిస్తున్నాను. వారు చాలా సహాయం చేస్తున్నారని కూడా మైనారిటీ వర్గంవారు నాకు తెలియజేశారు.

"పాకిస్తాన్‌లో సంపూర్ణంగా శాంతిని నెలకొల్పి ప్రజలందరికీ పూర్తిగా రక్షణనివ్వడమే పాకిస్తాన్ ప్రభుత్వ ఆశయం. కల్లోలకారకులు, ఏ మతానికి చెందినవారైనాసరే, పాకిస్తాన్ రాజ్యానికి శత్రువులుగా పరిగణింపబడుతారనీ, అట్టివారు తీవ్రంగా దండించబడగలరనీ బెలూచిస్తాన్ ప్రజలను హెచ్చరించారు. కల్లోలాలు ప్రజ్వరిల్లకుండా ముందు జాగ్రత్తలు తీసుకోబడినవి.

రక్తవృద్ధికి పటుత్వమునకు నరముల బ్లడ్-టోన్ దివ్యరసాయనము




ఈ దివ్యరసాయనం. మీకు వినూత్నారోగ్యం, శక్తితోత్సాహ శక్తులు ఒనగుతుంది. రక్తశుద్ధి, రక్తవృద్ధి సాధనం. నరాలకు పటుత్వం చేకూర్చుతుంది.

మోడల్ ఫార్మశి బెజవాడ

హోల్ డిస్ట్రిబ్యూటర్లు: రాజా ... అండ్ కో., 520, ట్రిప్లికేన్ హైరోడ్, మద్రాసు 5.

ఫోను నెం. 86360.

నియో గ్రైప్

మీ పిల్లలను ఉల్లాసముగను, ఆరోగ్యవంతులుగాను ఉంచును

నియో సెడాన్

స్త్రీల మనోగ్యమునకు, గర్భాశయ సంబంధమైన టానిక్కు.

తయారుచేసినవారు

నియో రెమెడీస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ.

12, ద్వారకాకాలనీ, మైలాపూర్, మద్రాసు

ఉబ్బసం-శ్వాసకాస కఫం కరిగిపోతుంది.

దగ్గు, ఊపిరినొప్పి పోతుంది

దగ్గు, గురక, ఊపిరినొప్పితో కూడుకున్నట్టి ఉబ్బసం, శ్వాసకాస మీ శరీరానికి విషప్రాయమై, ఆరోగ్యాన్ని చెడగొట్టి, గుండెను సర్వులపరుస్తాయి. ఒక ప్రసిద్ధవైద్యుడు కనిపెట్టిన మెండాకో (MENDACO) ఔషధం 3 నిమిషాలలో రక్తంద్వారా అంతటా వ్యాపించి, త్వరలో బాధను అణచివేస్తుంది. ఔషధం సేవించిన మొదటిరోజునే శ్వాసనాళాన్ని అణచివేసే కఫం కరిగిపోతుంది. అందువలన సులభంగా ఊపిరి పీల్చవచ్చును. రాత్రులు హాయిగా నిద్రపట్టుతుంది. రోజులుకు పొగపీల్చడంగాని, ఇంజక్షనుగాని అవసరంలేదు. రుచికరమైనట్టి, మనోహరమైనట్టి మెండాకో (MENDACO) బిళ్లలు సేవిస్తే, ఇదివరకు మీరు ఎన్ని సంవత్సరాలుగా ఉబ్బసం, శ్వాసకాసతో బాధపడుతున్నప్పటికీ, తక్షణం ఆ బాధ నివారణ కాగలదు. మెండాకో (MENDACO) 24 గంటలలో మీరు సులభంగా శ్వాసపీల్చడానికి వీలు పడేలాగ చేస్తుంది. మీ ఉబ్బసాన్ని 8 రోజులలో సంపూర్ణంగా పోగొట్టబడుతుందని హామీ. గుణం కనిపించనిచో, ఖాళీప్యాకేజిని పంపితే, సొమ్ము వాపసు చేయబడుతుంది. మీ కెమిస్టునుండి నేడే మెండాకో (MENDACO) సంపాదించండి. ఇది మీకు హామీ ఇస్తుంది. ఉబ్బసాన్ని, శ్వాసకాసను, రాన్నివ్వదు. రక్షిస్తుంది.

Mendaco

మెండాకో

Ad No B. D. 10/2

సహజ సౌందర్యం



వేలకొలది స్త్రీలు ప్రతిదినం 'కామినియా ఆయిల్' ఉపయోగించి వారి శిరోజ సౌందర్యాన్ని పెంపొందించుకొనుచున్నారు. అది కుంతలాలు పొడుగుగా పెరగడానికి తోడ్పడుతుంది. మెదడుకు చలవనిస్తుంది ఇంద్రియ నైర్మల్యం ఇస్తుంది.

కామినియా ఆయిల్

(రిజిస్టర్డ్)

ఉచిత సాంపిల్ సీసాకు ఒకఅణా స్టాంపు పంపండి.

ఆటో దిల్ బహార్

(రిజిస్టర్డ్)

మనోహరమైన పరిమళ ద్రవ్యం.

ప్రాచ్యదేశీయులకు ఉల్లాసం కలిగించేది. ఈ పరిమళం అత్యంతాకర్షణీయమైనది. దీని పరిమళం ఎంతకూ తగ్గదు, చాలాకాలం నిలిచివుంటుంది. ఉచిత సాంపిల్ సీసాకు 4 అణాల స్టాంపు పంపండి.

అందరు పెర్‌ఫ్యూమరీ వర్తకులవద్దను, కెమిస్టులవద్దను అమ్మబడుతుంది.

హోల్ ఏజెంట్లు:

ఆంగ్లో-ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ., బొంబాయి, 2.

# కడుపుపై కొట్టడానికికూడా నిజాంప్రభుత్వం సంకోచించదా?

## స్టేట్ కాంగ్రెస్‌పట్ల భక్తిగల గ్రామాలకు రేషన్ నిలుపుదల

(మన విలేఖరి)

హైదరాబాదు, ఆగస్టు 25—

ఓరంగల్ జిల్లా హసన్‌పర్తి గ్రామానికి రేషన్‌శాఖ అధికారులు ఆగస్టు 20 వ తేదీనుంచి ఆహారధాన్యాల సరఫరా ఆపివేయడం కారణంగా, ఆ గ్రామవాసులు 12,000 మంది దుర్భర క్షామబాధను ఎదుర్కొనవలసివచ్చిందని, పలువురు కార్మికులు గ్రామాన్ని వదలి వెళ్లుతున్నారని హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కార్యాలయ కార్యదర్శి ప్రకటనవల్ల తెలుస్తున్నది. హసన్‌పర్తి మొదలైన గ్రామాలు కాంగ్రెస్ ఉద్యమానికి కేంద్రాలుగా వుండడమే, అధికారులు రేషన్ ఆపివేయడంలాంటి తీవ్రతరచర్యలు తీసుకొనడానికి కారణమట. ఇక్కడ పరిస్థితి అతి ఆందోళనకరం.

"పోలీసులు పెద్దపదవివారితో సంబంధ బాంధవ్యాలు పూర్తిగా తెగతెంపులు చేసుకోవలసిందని గ్రామవాసులను బలవంతపెడుతూ మూలంగా హైదరాబాద్ ఆగ్నేయ సరిహద్దులోని 24 గ్రామాలుగల బృంగగిరి పరగణాకూడా ఇలాటి క్షామ పరిస్థితినే ఎదుర్కొంటున్నది.

ఈ పరగణా మద్రాసు ప్రభుత్వ పరిపాలనలో వుంది. కాని, చుట్టూ నిజాంప్రాంతం ఈ గ్రామలకు జగ్గయ్యపేటే దగ్గరి బజారు. గ్రామస్థులు జగ్గయ్యపేటకు పోవడానికి పోలీసులు అనుమతించడంలేదు. బృంగగిరి కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు శ్రీ కొట్టు పుల్లయ్యగారు వెంటనే సహాయపడవలసిందిగా మద్రాసు ప్రభుత్వానికి తంతి పంపారు. కాని, ఇంతవరకు ప్రభుత్వంనుంచి జవాబురాలేదు. ఈప్రాంతంలో గూండాలుకూడా చెలరేగుతున్నారు. వివరా లింకా తేలలేదు."

### ముస్లింల వద్ద ఆయుధాలు

కాంగ్రెస్ ప్రకటనలో ఇంకా ఇలా వుంది:—"జోగిపేటలో 145 వ నిబంధన అమలులో వున్నప్పటికీకూడా ముస్లింలు కర్రలు, కత్తులు మొదలైన ఆయుధాలు ధరిస్తూ ముస్లిమేతరులను అనవసరంగా పీడిస్తున్నారు. పైగా ముస్లిమేతరులు ఆయుధాలు పెట్టుకొనడాన్ని పోలీసులు నిషేధిస్తున్నారు."

### సుప్రసిద్ధ కాంగ్రెస్‌వాదుల అరెస్టు

స్టేట్ కాంగ్రెసు ప్రకటన ఇంకా ఇలా అంటున్నది:—"నేటి వుదయం 10 గంటలకు సుప్రసిద్ధ నగర కాంగ్రెస్‌వాది శ్రీసంగనాథ్ జోషి ఆయన ఇంటనే అరెస్టు చేయబడ్డారు. నేవాసా వ్యవస్థాపకుడు శ్రీ సీతారాం పోయిస్కర్ నిన్న సుల్తాన్ బజారులో వెళ్లుతుండగా అరెస్టు చేయబడ్డారు.

"నిన్నసాయంకాలం 6 గంటలకు లోకవాణి మరాఠీ జాతీయ వారపత్రిక మేనేజర్ ఇంటిని, గౌలిగూడా శర్మాబిల్డింగ్స్‌లోని మరి కొందరి యిండ్లను పోలీసులు సోదాచేశారు. కొన్ని కరపత్రాలు తప్ప అనుమానించదగిన దేదీ దొరకలేదు."

### జాతీయపతాక పునః ప్రతిష్ఠాపన

బీదర్‌జిల్లా పోలీసు సూపరింటెండెంట్ వ్రాతమూలకమైన ఆజ్ఞప్రకారం జిల్లాకాంగ్రెస్ కార్యాలయంపై ప్రతిష్ఠించిన యూనియన్ పతాకను ఆగస్టు 15 వ తేదీన తొలగించిన పోలీస్ ఇన్స్‌పెక్టర్ యూనియన్ పతాకను మరల ప్రతిష్ఠించుకొనవచ్చునని కాంగ్రెస్‌వాదులకు తెలియజేసినట్లు స్టేట్ కాంగ్రెస్ కార్యాలయం ప్రకటించింది. ఉద్గీర్, భాల్కి, నారాయణ్‌ఖేడ్ తాలూకా కాంగ్రెస్ కార్యాలయాలకు కూడా ఇలాటి సూచనలే అందజేయబడినట్లుకూడా ప్రకటింపబడింది.

### హిందూ మహాసభ నిరసన

హైదరాబాద్ స్టేట్ హిందూ మహాసభ సమాచార ప్రచార సంఘాధ్యక్షుడు నేడొక ప్రకటనలో హైదరాబాద్ సంస్థానం స్వాతంత్ర్య ప్రకటనను ఖండించారు. హైదరాబాద్ ఇండియన్ యూనియన్‌లో చేరి, బాధ్యతాయుత ప్రభుత్వం స్థాపించాలనే ప్రజల వాంఛలను బలపరిచారు.

## సికిందరాబాద్‌లో మరల తీవ్రపరిస్థితి

### 27 వ తేదీవరకు కర్ఫ్యూ పొడిగింపు

(మన విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 26—

సికిందరాబాద్ మతకల్లోలం మరల విషమించింది. శనివారంనాటిరాత్రి శాంతిభవన్ హోటల్ వెనుకవైపు నాటుబాంబులు ప్రేలడంతో ప్రజల విశ్వాసం సన్నగిల్లింది. పోలీసులు మహాదేవసింగ్ ఇంటిని, శాంతిభవన్ హోటల్‌ను సోదాచేశారు. అనుమానించదగిందేదీ దొరకలేదు.

ఆదివారంనాడు రద్దు చేయబడిన కర్ఫ్యూ ఉత్తరువు మరల 27 వ తేదీవరకు అమలుపరుపబడింది. పోలీసుల గస్తీచర్యలు సాగుతున్నవి. సాయంకాలం ఐదు ఐదున్నర గంటలసమయానికు ఊరంతా ఎంతో శోకగ్రస్తంగా కనుపిస్తుంది.

పాత ఇండ్లలో వసించేవారు, సికిందరాబాద్ కొత్త ప్రాంతంలో తలదాచుకున్న కాందిశీకులు చాలా ఆందోళనపడుతున్నారు. కుంభవృష్టివల్ల వారి ఆందోళన మరింత హెచ్చింది.

### ప్రభుత్వోద్యోగుల ఉపేక్ష

శాంతిసంఘసభ్యులు అప్పుడప్పుడు కల్లోల ప్రాంతాలలో పర్యటన జరుపుతున్నారు. ప్రభుత్వాధికారులు వారితో అంతగా సహకరించడం లేదు.

కొన్ని ప్రాంతాలలో నిన్న కొన్ని దుకాణాలు మాత్రమే తెరవబడ్డవి. 10 రోజులుగా వ్యాపారమంతా స్తంభించిపోయింది. 145 వ నిబంధనకు భయపడి పత్రికలమ్మే పిల్లవాళ్ళు అక్కడక్కడ ఒకరు, అరా కనిపిస్తున్నారు. పత్రిక పాఠకులు పత్రికలకోసం ఎంతో ఉబలాట పడుతున్నారు. ప్రసిద్ధపత్రికల అమ్మకంలో బ్లాక్‌మార్కెట్‌కూడా కొనసాగుతున్నది.

హైదరాబాద్ ప్రశాంతంగానేవుంది. పోలీసులు అక్కడక్కడ సత్యాగ్రహాన్ని నివారించడానికి రోడ్లను చుట్టుముట్టడం తప్ప మరేసంఘటనయూ లేదు.

## సికిందరాబాద్ కల్లోలం

### అసెంబ్లీలో ప్రశ్నకు ఆక్షేపణ

(మన విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 25—

హైదరాబాద్ అసెంబ్లీ నేటి సమావేశం ప్రశ్నసమయంలో అసెంబ్లీ సభ్యుడు మిస్టర్ పాట్నీ తన ప్రశ్నను అడుగవలసిందిగా అధ్యక్షుడు కోరారు. ఈ ప్రశ్న సికిందరాబాద్ కల్లోలంలో మరణించినవారి వివరాలకు సంబంధించినది. ఇలాటి ప్రశ్న ప్రజలశాంతికి భంగకరమని మిస్టర్ గులాం అహ్మద్ ఖాన్ ఆక్షేపించారు.

ప్రశ్నించినవారు హాజరుకాలేదు కనుక ప్రశ్నోత్తర ప్రసక్తేలేదని అసెంబ్లీ అధ్యక్షుడు సమాధానం చెప్పారు. ఇలాటి ప్రశ్నలే మరి రెండు మూడు కలవని, వాటన్నిటిపైన మొత్తంగా తన రూలింగును ఇవ్వగలనని ఆయన అన్నాడు.

ఏ ప్రశ్నకైనా అసెంబ్లీలో అవకాశం ఇచ్చిన తర్వాత దానికి జవాబు ఇవ్వకపోవడం అనేది వుండరాదని అబ్దుల్ రహిమాన్ రయీస్ ఆక్షేపించారు. ఒకప్రశ్నను అనుమతించిన తర్వాత, జవాబు చెప్పకుండా తోసివేయడానికి అసెంబ్లీ నియమాలలో అవకాశం లేదనికూడా రహమాన్ రయీస్ అన్నారు.

అధ్యక్షుడు తన నిర్ణయాన్ని వాయిదా వేశారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం డిగ్రీలను మద్రాసు, బొంబాయి అల్లాహాబాద్, పంజాబు మరికొన్ని విశ్వవిద్యాలయాలు తప్ప తక్కిన విశ్వవిద్యాలయాలు అంగీకరించాయని, ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, ఎడిన్‌బర్గ్‌వంటి విదేశ విశ్వవిద్యాలయాలుకూడా గుర్తించాయని విద్యాశాఖ కార్యదర్శి ఒక ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

## కొండపల్లి ఫిర్కాలో తీవ్ర వరదలు

కొండపల్లి, ఆగస్టు 24—

ఆరురోజులనుంచి ఈ ప్రాంతంలో వర్షాలు ఎడతెరిపిలేకుండా కురుస్తున్నవి. అందువల్ల, పునాస పైరులు నాశనమైనవి. పరిటాల వరదల ముంపుచే నష్టపడింది. కొన్ని సకాలంలో భూమిలోపడేటట్లు లేదు.

ఈ ఫిర్కా గుంటూరు జిల్లాకు చెందిన తుళ్ళూరు, దొండపాడు, రాగిపాడు, ముంచెపూడి గ్రామాల వ్యవసాయ కూలీలు వచ్చి రూపాయకు 2½ శేర్ల చొప్పున జొన్నలు కొనుక్కొని నెత్తిమీద మూటలు పెట్టుకుని పోతున్నారు.

## లార్డ్ మౌంట్‌బాటెన్

ఉదకమండలం, ఆగస్టు 26—

లార్డ్ మౌంట్‌బాటెన్ (ఇండియా గవర్నర్ జనరల్) సెప్టెంబర్ 17 వ తేదీన ఉదకమండలానికి రానున్నారు. ఆయన నీలగిరిలోని ముఖ్య ప్రదేశాలను, లారెన్స్ మెమోరియల్ రాయల్ మిలిటరీ స్కూలును దర్శిస్తారు. సెప్టెంబర్ 30 వ తేదీని ఆయన ఉదకమండలంనుంచి మరలి వెళతారు.

## గజ్నఫర్ అలీఖాన్

లాహోరు, ఆగస్టు 26—

మిస్టర్ గజ్నఫర్ అలీఖాన్ (పాకిస్థాన్ ప్రభుత్వం ఆహారశాఖ సభ్యుడు) తూర్పుపంజాబ్ రాష్ట్రంలో పరిస్థితి ప్రశాంతించేవరకు లాహోరులోనే వుంటాడని తెలుస్తున్నది.

(మన విలేఖరి)

బందరు, ఆగస్టు 21—

స్వాతంత్ర్య దినోత్సవ జ్ఞాపకార్థం 15 వ తేదీన బందరు పౌరులపక్షాన కొందరు పెద్దలు జైహింద్ ఉన్నతపాఠశాల అనే పేరుతో వృత్తి విద్యలకు ప్రాధాన్యమిచ్చే ఉన్నతపాఠశాలను స్థాపించారు. దానికి శ్రీ సి. వి. నరసింహరాజుగారు ప్రారంభోత్సవం జరిపారు. ప్రస్తుతం ఈ పాఠశాల చింతగుంటపాలెంలో ఏర్పాటుచెయ్యబడ్డది. దానికి శ్రీ పిల్లారిసెట్టి జానకిరామయ్య నాయుడు గారిని కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు తెలుస్తున్నది.

(7 వ కాలం తరువాయి)

తాజా వార్తనుబట్టి తెలుస్తున్నది. బాబూర్ ఘాట్ రోడు, నవద్వీపలోని పరిస్థితి మొదటనుంచి ప్రశాంతంగానే వున్నది.

"ఆగస్టు 15 వ తేదీ అనంతరం కాంచ్రపారాలో కొన్ని సంఘటనలు జరిగాయి. కాని, ప్రస్తుతం అక్కడ పరిస్థితి ప్రశాంతంగానే వున్నది. పర్యాగారాలకు, ఫ్యాక్టరీలకు కార్మికులు తగినంతమంది హాజరైనారు. అక్కడ ఇప్పటికీ పోలీసు బందోబస్తు ఏర్పాట్లు సాగుతున్నవి.

"ఈ ప్రాంతాలలో ఉభయ సంఘాల నాయకులు శాంతి సమావేశాలను ఏర్పాటుచేస్తూ, శాంతిరక్షణ సందర్భంలోను, ప్రజలలో సద్భావ సామరస్యాలను పెంపొందించడం సందర్భంలోను అధికారులకు తోడ్పడుతున్నారు."

# మైసూరు సంస్థాన ఆహార పరిస్థితి

## అతి విషమం

బెంగుళూరు, ఆగస్టు 25—

"మైసూరు సంస్థానంలో ఆహార పరిస్థితి విషమంగా ఉన్నది. ఈ సందర్భంలో ఎలాంటి రాజకీయ కల్లోలం, అలజడి జరిగినప్పటికీ, సంస్థాన ఆహార పరిస్థితి మరీ విషమ రూపం దాలుస్తుంది." అని మైసూరు సంస్థాన ఆహార శాఖా మంత్రి టి. ఎస్. ఎస్. షెరీఫ్ నేడు పత్రికా విలేఖరులతో సంభాషిస్తూ చెప్పారు.

అక్టోబరు, నవంబరు నెలలలో ఆహారపరిస్థితి మరీ గడ్డుగా ఉంటుందని, ఈ విషమపరిస్థితి నుంచి తప్పించుకోవాలంటే ప్రజలంతా శాంతంగా వుండి ప్రభుత్వంతో సహకరించాలని కూడా ఆయన ఈ సందర్భంలో చెప్పారు.

తుముకూరులోని స్వరాజ్యభవన్‌లో జరిగిన బహిరంగసభలో మైసూరు సంస్థాన ప్రజామండలి అధ్యక్షుడు కె. సి. రెడ్డిగారు ఉపన్యసిస్తూ, సంస్థానంలో సంపూర్ణబాధ్యతాయుత ప్రభుత్వ స్థాపన జరిగే వరకు సత్యాగ్రహోద్యమం సాగించవలసిందేనని చెప్పారు.

ఈ సమావేశంలోనే సంస్థాన ప్రజా మండలి కార్యనిర్వాహకవర్గ సభ్యుడు మహమ్మద్ జనాబ్ హుస్సేన్ గారుకూడా ఉపన్యసిస్తూ, సంస్థానంలోని ముస్లింలంతా సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొనాలని చెప్పారు.

సమావేశానంతరం దాదాపు 50 మంది యువకులు సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొంటామని పేర్లు ఇచ్చారు.

తుముకూరు వర్తకులంతా సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొంటామని, సెప్టెంబరు 1 వ తేదీన హర్తాళ్ జరుపుతామని చెప్పారు. ఆరోజున విద్యార్థులుకూడా సమ్మె చేయడానికి నిర్ణయించుకున్నారు.

మైసూరు సంస్థాన హిందూ మహాసభవారు మాత్రం, సంస్థాన ప్రజామండలివారు జరుపు సత్యాగ్రహ ఉద్యమానికి వ్యతిరేకంగా ప్రదర్శనలు జరపాలని నిర్ణయించుకొన్నారు.

# పశ్చిమ బెంగాల్‌లో మిశ్రమ మంత్రివర్గ స్థాపనావకాశాలు

## లీగ్ అభిప్రాయాలు తెలుసుకొనవలసి వున్నదని డాక్టర్ ఘోష్ ప్రకటన

కలకత్తా, ఆగస్టు 26—

డాక్టర్ పి. సి. ఘోష్ (పశ్చిమబెంగాల్ ప్రధాని) పశ్చిమ బెంగాల్‌లో మిశ్రమ మంత్రివర్గ స్థాపనావకాశాన్ని గురించి విలేఖరి అడిగిన ప్రశ్నకు ఇలా జవాబిచ్చారు:

"ఈ విషయాన్ని కదిపేముందు దీనిగురించి ముస్లింలీగ్‌వారి అభిప్రాయాలు నాకు తెలియాలి. ఇది అధికారిక సమస్య. ఈ విషయంలో కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డువారి అభిప్రాయాలు నాకు తెలుసు."

పశ్చిమ బెంగాల్ మంత్రివర్గ పునర్నిర్మాణం విషయమై విలేఖరి ప్రశ్నించగా, "మూడు నాలుగు రోజులలో అన్ని విషయాలు మీకే తెలుస్తా"యని డాక్టర్ ఘోష్ అన్నారు.

డాక్టర్ ఘోష్ ఇంకా ఇలా అన్నారు: "భారత ప్రభుత్వంనుంచి ఉత్తరువు చేరగానే పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ సమావేశ పరచబడుతుంది. సరిహద్దు నిర్ణాయకసంఘంవారి తీర్పు మూలంగా కొన్ని జిల్లాలు విభజించబడినందున, ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ అసెంబ్లీసభ్యు లెవరెవరు వుంటారో తెలియడంలేదు. వచ్చే నెల మధ్యలో అసెంబ్లీని సమావేశ పరచడానికి సాధ్యపడుతుందనుకుంటాను. అప్పుడు స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నికలు జరుగుతాయి. అప్పుడు మరి కొన్ని ముఖ్య వ్యవహారాలనుకూడా నిర్వర్తించవచ్చు. దామోదర్ లోయప్రాజెక్టు సందర్భంలో ఒక అడ్మినిస్ట్రేటర్‌ను నియమించడానికి కేంద్రప్రభుత్వానికి అధికార మొసగుతూ మేము ఒక తీర్మానాన్ని చేయవలసి వుంటుంది.

"తూర్పు బెంగాల్, పశ్చిమ బెంగాల్ ప్రధానమంత్రులు తరుచు కలుసుకుంటూ వుండాలనీ, ఉభయమండలాలలోను శాంతిస్థాపనకు సమష్టి యత్నం సాగించాలనీ గాంధీజీ సూచించి వున్నారు. ఈ సందర్భంలో మేము ఉభయమండలాలలోను వ్యవహారాలు సౌమనస్యంతో సాగడానికి యావచ్ఛక్తిని వినియోగించి కృషి చేస్తున్నాము."

## గాంధీజీతో డాక్టర్ ఘోష్, కె. సి. రాయ్ సంభాషణ

కలకత్తా, ఆగస్టు 26—

డాక్టర్ ప్రఫుల్లచంద్రఘోష్, (పశ్చిమ బెంగాల్ ప్రధాని) నేటి సాయంకాలం గాంధీజీని కలుసుకొని ఆయనతో దాదాపు ఒకగంటసేపు సంభాషించారు. డాక్టర్ ఘోష్ తాము గాంధీజీతో అనేక ముఖ్యాంశాలను గురించి చర్చించినట్లు విలేఖరికి తెలిపినారు. ఆయన సంప్రదింపు ముగిసినవెంటనే శ్రీ కిరణశంకర్‌రాయ్, (తూర్పు బెంగాల్‌లో కాంగ్రెస్ అసెంబ్లీపార్టీ నాయకుడు) కూడా గాంధీజీతో అరగంటకుపైగా సంభాషించారు.

తూర్పుబెంగాల్‌లో మిశ్రమ మంత్రివర్గస్థాపన సమస్యను గురించి గాంధీజీతో తాము చర్చించినట్లు శ్రీ కిరణశంకర్‌రాయ్ విలేఖరికి తెలియజేశారు.

## పాకిస్తాన్‌లో మూలధనం జారీ కంట్రోల్ చట్టం

కరాచీ, ఆగస్టు 26—

పాకిస్తాన్ ప్రభుత్వ ఆర్థికశాఖ ఈ క్రింది ప్రకటన చేసింది: "1947 మూలధన జారీ (కంట్రోల్) చట్టంలోని షరతులు పాకిస్తాన్‌కుకూడా వర్తిస్తాయి. మిస్టర్ అబ్దుల్‌కాదిర్ (ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి) పాకిస్తాన్‌లో మూలధనం జారీ కంట్రోలర్‌గా నియమించబడినారు."

# కొచ్చిన్‌లో దివాన్ పదవి రద్దుకై ఆలోచన

## బాధ్యతాయుత పరిపాలన సంస్థాపన యత్నం

ఎర్నాకులం, ఆగస్టు 26—

కొచ్చిన్ సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వ నిర్మాణం చేయాలనే ఉద్దేశంతో కొచ్చిన్ మహారాజా "కొచ్చిన్ ప్రభుత్వ చట్టం"లో త్వరలోనే కొన్నిమార్పులు చేస్తారని, వీటినిగురించి రాజ ప్రకటన త్వరలోనే జరుగుతుందని నమ్మకంగా తెలుస్తున్నది.

కొచ్చిన్ మహారాజు చట్టంలో చేయదలచుకొన్న మార్పులనుబట్టి దివాన్ పదవి రద్దు చేయబడుతుందట.

సంస్థానంలోని రాజకీయ పరిస్థితులలో ప్రతిష్టంభన ఏర్పడితే, ప్రత్యేకంగా దివానును నియమించకుండానే, సంస్థాన వ్యవహారాలు కొనసాగించుటకుగాను "సలహాదారుల కౌన్సిలును" ఏర్పాటు చేసి, వారిసహాయంతో పరిపాలన సాగిస్తారు. ప్రస్తుతం దివానుగా ఉన్న దివాన్ బహదూర్ కరుణాకరమీనన్ త్వరలోనే దివాను పదవిని వదలివేస్తారు. కొచ్చిన్ ప్రభుత్వచట్టంలో మార్పులు చేయడం పూర్తికాగానే ఎన్నికల ప్రకారం మంత్రుల నియామకం జరుగుతుందని తెలుస్తున్నది.

# "పారిశ్రామికాభివృద్ధికి మేము చేసే సహాయంద్వారా రాజకీయ ప్రాబల్యం సాధించగోరము": డాక్టర్ గ్రాడీ

బొంబాయి, ఆగస్టు 26—

"మేము ఇండియాపట్ల మైత్రితోను, సహకారంతోను ప్రవర్తించడం మాత్రమే కాదు. ఇండియా మైత్రిని, సహకారాన్ని కోరుతున్నాము. మా ద్వయు ప్రతిదాన్ని మీ దేశంలోని కొందరు విమర్శిస్తున్నారు. మీ మహోన్నత దేశము, మాదేశము స్నేహ సహకారాలతో నూతన ప్రపంచ నిర్మాణానికి హృదయపూర్వకంగా పాటుపడగలవని విశ్వసిస్తున్నాను." అని అమెరికా రాయబారి హెన్రీ గ్రాడీ ఇక్కడ రోటరీ క్లబ్బులో నేడు ఉపన్యసించారు.

ఇప్పటి ప్రభుత్వ విధానాల మూలతత్వంలో మార్పువచ్చేవరకు ప్రపంచంలో శాంతి నెలకొనదని గ్రాడీ అన్నాడు. నియంతృత్వ సిద్ధాంతంలేని సోషలిస్టు ప్రభుత్వ విధానాల్ని గురించి తనేమీ ఆక్షేపించడంలేదని డాక్టర్ గ్రాడీ ఇలా అన్నారు:-

"బ్రిటిష్ కార్మికపక్షం సోషలిస్టుపక్షం. ఈ పక్షంలో నియంతృత్వం ఏ మాత్రమూలేదు. నేను సోషలిస్టును కాను ధనికవాదంవల్ల జరుగగలమానవ కల్యాణం సోషలిజంవల్ల జరుగదని కూడా నావిశ్వాసం. ధనికవాదం విమర్శకులు తరుచుగా విమర్శిస్తున్నట్లు—పూర్తిగా సంఘ వ్యతిరేకంకాదు. ధనికవాద విధానం సర్వదోషభూయిష్టం కాదు. కాని దీనిలో ప్రజాస్వామిక పద్ధతులున్నాయని, మానవజాతి పురోభివృద్ధికి ఉత్తమసాధనమని నా పూర్ణవిశ్వాసం. ప్రజాసామ్య ధనికవాదానికి ప్రత్యామ్నాయంగా అవలంబించిన విధానాలన్నీ నిష్ఫలమయ్యాయని ఇటీవల చరిత్రే నిరూపించింది.

"అవసరమైన ప్రభుత్వపు కంట్రోల్సుతో స్వయంశిక్షణతో కూడిన స్వాతంత్ర్య విధానమే ధనికవాదమని నా సిద్ధాంతం. నానాటికి క్లిష్టరూపం దాల్చే ఆర్థిక పరిస్థితిని కంట్రోల్స్ కొంచం సడలిస్తాయి. కంట్రోల్ విధానం సక్రమంగా కొనసాగితే అభివృద్ధికి ఆటంకం వుండదు. కంట్రోల్స్ విధానంవల్ల వ్యక్తిగత వ్యాపారాలకు హాని వుండదు. కాని, 19 వ శతాబ్దపు వ్యక్తిగత వ్యాపార విధానానికి, సామ్యవాద నియంతృత్వానికి సామరస్యం కుదర్చకపోతే ఆర్థిక కల్లోలం తప్పదు"

### వ్యాపారంపై ప్రభుత్వం కంట్రోల్

ధనికవాదంలోని లోపాలను ప్రస్తావిస్తూ గ్రాడీ ఇలా అన్నాడు:- "వ్యాపార పరిశ్రమల స్థాయి, ఉద్యోగ విధానం ఉత్పత్తి మొదలైనవాటిలో హెచ్చుతగ్గులు కలగడంతో ఆర్థిక దుస్థితి కలగడమే ధనికవాదంలోని లోపం. వ్యాపారసంస్థలోని హెచ్చుతగ్గులను కొన్ని ఏండ్లుగా ఆర్థిక నిపుణులు పరిశీలిస్తున్నారు. స్వేచ్ఛావ్యాపార విధానం మూలంగా సాంఘిక దుష్పరిణామాలను సాధ్యమైనంత తక్కువగా అరికట్టవచ్చునని కొందరు సూచించారు. బాంకు, కరెన్సీలపైన ప్రభుత్వ నియంత్రణ, గుత్తావ్యాపారంపై కంట్రోలు, వ్యక్తిగతంగా గృహనిర్మాణావశ్యకత హెచ్చినప్పుడు కంట్రోలు మొదలైన వాటివల్ల ధనికవాదంలోని లోపాలను సవరించవచ్చునని వారు సూచించారు. ఈ విధానాలన్నీ జాతీయ, అంతర్జాతీయ ప్రణాళికకు సంబంధించినవి. ఆర్థిక విధానంపై ప్రభుత్వపు కంట్రోలుతో వీటికి సంబంధం వుండవలసిన పనిలేదు.

"ఈలాటి విధానాలను అమలుపరచడానికి అంతర్జాతీయ సహకారం అవసరం. ఈ సందర్భంలో ఆయాదేశాల వాణిజ్య నాయకులైతేనేమి, ప్రపంచ వాణిజ్య నాయకులైతేనేమి ఆర్థిక పరిస్థితిని, ఇన్‌ఫ్లేషనును, జాగ్రత్తగా పరిశీలించాలి. తెలుసుకొనడం మాత్రంతో సరిగాదు జాతియోగక్షేమాల కోసం తమ వెంటనే కలిగేలాభాలను త్యాగం చేయవలసివుంటుంది."

### అమెరికా ఉదాహరణ

అమెరికాలో పెద్ద వ్యాపారసంస్థలు ప్రతిపాదించిన విధానాలు ఏవిధంగా అమలుపరుపబడుతున్నాయో వివరిస్తూ గ్రాడీ ఇలా అన్నాడు.

"ఇటీవల అమెరికా కాంగ్రెసు అధ్యక్షునికి ఆర్థిక విషయక సలహాలు ఇవ్వడానికి [illegible] సలహా సంఘాన్ని [illegible]. ఈ సలహా సంఘానికి ప్రభుత్వంతో సంబంధం వుండదు. దేశంలోని ఆర్థిక పరిస్థితిని పరిశీలించి ఈ సంఘం అధ్యక్షునికి సలహా ఇస్తుంది. అధ్యక్షుడు దేశానికి జాతీయ ఆర్థిక విధానాలను సూచిస్తాడు. ఈ సలహాసంఘం క్రమంగా దేశంలోని వాణిజ్యసంస్థల సహకారంతో పనిచేయబడి, ప్రతిష్ట సంపాదించుకొంటున్నది. ఆర్థిక సలహాసంఘంద్వారా వ్యక్తిగత వాణిజ్యసంస్థల విధానాన్ని జాతీయ, అంతర్జాతీయ విధానంగా పరిణమింపజేసి, అందరికీ ఉద్యోగాన్ని సమకూర్చడం, ధరలను స్థిరపరచి అభివృద్ధిని సక్రమంగా కలిగించడం సాధ్యం కాగలదు. సలహా సంఘానికి వ్యాపారస్థుల సహకారం ఐచ్ఛికం. అమెరికా పరిశ్రమను కంట్రోల్ చేయడం ఈ సలహా సంఘం వుద్దేశంకాదు. మీరు మిక్కిలి ఈ సంఘం మొత్తం పరిశ్రమనే ఇకతోధికంగా అభివృద్ధి పరచడానికి సమావేశమైన మహామేధావుల సంఘం వంటిది.

### పరిశ్రమల అభివృద్ధి

"భారతదేశంలో కూడా అమెరికాలోని ధోరణులే వున్నందుకు నాకు ఎంతో సంతృప్తి కలిగింది వివిధ ప్రధాన పరిశ్రమల అభివృద్ధికోసం మీరు పరిశోధన సంస్థలను నెలకొల్పుతున్నారు జాతీయాభ్యుదయంకోసం మీరు అనేక వృత్తమ ప్రణాళికలను ప్రకటించారు. బొంబాయి ప్రణాళిక, ప్రభుత్వ ప్లానింగ్ సలహా సంఘంవారి నివేదిక ఈ సందర్భంలో ప్రశంసించదగినవి. ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులను నిర్మించడానికికూడా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

"ఈ విధానాలవల్ల ఉభయ అధినివేశాలలోను అభివృద్ధి అవకాశం ఎంతో కలదు. గడచిన 100 లేక 50 ఏండ్లుగా మరేదేశమూ పొందని శాస్త్ర రహస్యాలను భారతదేశం విదేశాలనుంచి పొంది మహోన్నతికి రాగల తరుణం అతిసమీపంలో వుంది. ఇతరదేశాలనుంచి వచ్చే సహాయ సౌకర్యాలను భారతదేశం పూర్తిగా వినియోగించుకొనగలదని విశ్వసిస్తున్నాను. మీరు విదేశీయుల పెట్టుబడిలేకనే మీ పరిశ్రమలను అభివృద్ధి పరచుకొనవచ్చు. కాని అది ఆలస్య సాధ్యం."

### అమెరికా పెట్టుబడిదారుల వైఖరి

తనదేశంలోని పెట్టుబడిదారుల పక్షంగా గ్రాడీ ఇలా అన్నాడు:—

"భారతదేశానికి ఇతరదేశాలకు పెట్టుబడి పెట్టాలని అమెరికా ధనికులు అభిలషిస్తున్నప్పటికీ, వారు తమ పెట్టుబడి తీసుకోవాలని యోచించడంలేదు. అమెరికా తన పెట్టుబడి మూలంగా ఇతరదేశాలపై తన పంజా కొట్టదలచిందనే విమర్శలకు వైఖరికి ఆధారం కనిపించదు. యునైటెడ్ స్టేట్స్‌కూ, కెనడా, మెక్సికో, దక్షిణ అమెరికా దేశాలకూగల సామరస్యం, లావాదేవీలే ఈ విమర్శకులకు సమాధానం. ముఖ్యంగా ఇటీవల కెనడా పరిశ్రమలు యునైటెడ్ స్టేట్స్ పెట్టుబడితో ఎంతో వర్ధిల్లినవి. కెనడా రాజకీయాలలోగాని, పారిశ్రామికాభివృద్ధిలోగాని యునైటెడ్‌స్టేట్స్ పెత్తనం కలిగించుకొన్న ఒక్క నిదర్శనం చూపమని విమర్శకులకు సవాల్ చేస్తున్నాను. మెక్సికోలోకూడా మాదేశం ఎంతో పెట్టుబడి పెట్టింది కాని ఇంతవరకు తన ప్రాబల్యంకోసం పాటుపడినట్లు నిదర్శనా లేమీ లేవు."

బ్రిటన్‌పట్ల అమెరికా వైఖరిని వివరిస్తూ గ్రాడీ ఇలా అన్నాడు:—"యుద్ధానంతరం ఆర్థిక సంక్షోభంనుంచి బైటపడడానికి బ్రిటన్‌కు అమెరికా 400 కోట్ల డాలర్లు అప్పుపెట్టినప్పటికీ, బ్రిటన్ ఆర్థిక సంక్షోభానికి అమెరికాయే కారణమని నిందిస్తున్నారు విదేశాలలో ప్రాబల్యం పెరిగి రాదనే సిద్ధాంతాన్ని అందరికాగే మేము గ్రహించాము. ఏదేశంలోను ప్రాబల్యంకోసం మేము ప్రాకులాడటం లేదు."

### ఇతర దేశాలకు సహాయం

ఇతర దేశాలకు అమెరికా సహాయం ప్రస్తావిస్తూ గ్రాడీ ఇలా అన్నారు:—"మీరు చాలా న్యాయబుద్ధి కలవారు. సహనవంతులు. భారతదేశానికి, అమెరికాకు న్యాయంగావుండె పద్ధతిమీదే మీరు అమెరికా సహాయాన్ని ఆపేక్షించగలరని [illegible] యుద్ధంమూలంగా [illegible] యూరోప్ దేశాలు [illegible] స్వార్థ మేమి లేదు. [illegible] ఇప్పటివరకు మా ప్రజలు విదేశాలకు దాదాపు 1,500 కోట్ల డాలర్ల సహాయం చేశారు.

### మార్షల్ ప్రణాళిక

"మార్షల్ ప్రణాళిక యూరోప్‌కు ఏ విధంగా హానికరమో దురూహ్యం. యుద్ధసమయంలో మా నుంచి ఎంతో సహాయం పొందిన ఒక ప్రభుత్వమే మా ప్రణాళికను ప్రతిఘటిస్తుందని మేము ఎప్పుడూ భావించలేదు. యుద్ధసమయంలో మాత్రం ఈ ప్రభుత్వం తనపైబడిన శత్రువునుంచి తప్పించుకొనడం కోసం అమెరికా [illegible] అసంఖ్యాకంగా సహాయం పొందడం మాత్రం ప్రతిఘటించలేదు"

తన ప్రసంగం ముగిస్తూ గ్రాడీ ఇలాఅన్నాడు: "భారతదేశం పట్ల అమెరికా మైత్రి సహకారాలు నెరపాలని మాత్రమే కాదు. భారతదేశం కూడా మాపట్ల మైత్రిని, సహకారాన్ని ప్రదర్శించాలని కూడా మా వాంఛ. మన పరస్పర స్నేహం వర్ధిల్లగల దనడంలో సందేహమేమీలేదు. ఎందరు విమర్శించినా మన రెండుదేశాలు నూతన ప్రపంచ నిర్మాణంలో భాగస్వాములుగా మైత్రితో మెలగగలవని ఆశిస్తున్నాను.

# కలకత్తాలో శాంతి ప్రచారోద్యమం

## మూడు మైళ్లపొడుగు ఊరేగింపు

కలకత్తా, ఆగస్టు 26—

కలకత్తాలో శాంతి ప్రచారోద్యమం సందర్భంలో మూడుమైళ్లపొడుగున ఒక బ్రహ్మాండమైన ఊరేగింపు మేజర్ జనరల్ షానవాజ్ నాయకత్వంక్రింద ఏర్పాటు చేయబడింది. బెలియఘాట్ మీదుగా ఈ ఊరేగింపు సాగినప్పుడు దీన్ని గాంధీజీ దర్శించారు అప్పుడు షానవాజ్ గాంధీజీ వద్దకురాగా, ఆయనను గాంధీజీ ప్రేమపూర్వకముగా అభినందించారు.

## పోలీసులకు, ప్రజలకు సౌమనస్యం కుదర్చడానికి కలకత్తాలో ఉద్యమం

కలకత్తా, ఆగస్టు 26—

కలకత్తాలో పోలీసులకు, పౌరులకు సద్భావ సౌమనస్యాలు కుదర్చడం నిమిత్తం కలకత్తా పోలీసులు ఒక ఉద్యమాన్ని తలపెట్టారు.

పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్. ఎన్. ఛటర్జీ నగరంలోను పరిసర ప్రాంతాలలోనుగల పోలీస్ స్టేషన్లకు వెళ్లి, ప్రజాసేవయే ముఖ్యలక్ష్యంగా వుంచుకుని పనిచేయవలసిందని పోలీసు ఉద్యోగులకు నిబంధనలు అందజేశారట. నేరస్థులను శిక్షించడం సందర్భంలో పోలీసులకు పౌరులు సహకారం చేయాలనికూడా శ్రీ ఛటర్జీ విజ్ఞప్తి చేశారట.

పోలీసులకు తోడ్పాటు నిమిత్తం వాలంటీర్ దళాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ దళాలు కూడా పోలీసులకు, పౌరులకు సద్భావ సంబంధాలు చేకూర్చడానికి కృషిచేస్తాయి. అపరాధ పరిశోధన సందర్భంలో కూడా పోలీసులకు ఈ దళాలు తోడ్పడుతాయి. ఈ సందర్భంలో త్వరలో నగరంలోని పోలీసు ఉద్యోగుల మహాసభ జరగనున్నదట.

# పశ్చిమ బెంగాల్‌లో ప్రశాంత పరిస్థితి

## సౌమనస్యంగా కొత్త సరిహద్దుల ఏర్పాట్లు సాగినట్లు ప్రభుత్వ ప్రకటన

కలకత్తా, ఆగస్టు 26—

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నేడు ఈ క్రింది ప్రకటన చేసింది: "రాజ్యాధికారాల ప్రదానం సందర్భంలోను, సరిహద్దు నిర్ణాయకసంఘంవారి తీర్పును అమలుజరపడంసందర్భంలోను సంక్షోభం జరగవచ్చునని మొదట కలిగిన అనుమానాలన్నీ కల్లలు అయినవి. ఈ వ్యవహారాలు సక్రమంగా ప్రశాంతంగా జరిగినవి."

"ఉభయ సంఘాల వారి నాయకుల సలహాలను పాటించి ప్రశాంతంగా వున్నాయి. ఉభయ సంఘాలమధ్య స్నేహ సౌమనస్యభావాలు వృద్ధిచెందుతున్నవి.

"రాజ్యాధికారాల ప్రదానానంతరం, సరిహద్దు నిర్ణాయకసంఘంవారి తీర్పు ప్రకారం ఒక అధినివేశంనుంచి మరొకదానికి మారిపోయిన ప్రాంతాలలో మాత్రం పరిస్థితి కొంత సంక్షోభితంగా వుండగలదు. రాష్ట్రం మొత్తంమీద ఒక్క ప్రాంతంలో మాత్రమే శాంతికి భంగకరమైన ఒక సంఘటన జరిగినది. ఆ పరిస్థితి చాలా ఆశాజనకంగా వున్నది."

"మాల్డా జిల్లాలో ఆగస్టు 22 వ తేదీనిమండి గింద్రు ఆయుధాలతో బయలుదేరి షామ్సీ భాయాకా రోడ్, కుమార్ గంజ్ రైలు స్టేషనులపై బడ్డారు. భాయాకావద్ద వారు పోలీసు స్టేషన్‌ను దోపిడి చేయాలన్న ఉద్దేశంతో పోలీసులను లొంగదీసుకోవడానికి యత్నించారు. అప్పటి సంఘర్షణ సందర్భంలో ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. వారివద్దగల తుపాకులను దుండగీండ్రు స్వాధీన పరుచుకున్నారు. గాయపడిన ఇద్దరు పోలీసులలో ఒకడు ప్రాణాపాయస్థితిలో వున్నాడు. అప్పుడు పోలీసులు తుపాకులను ప్రేల్చవలసి వచ్చింది. తత్ఫలితంగా ఎనమండుగురు మరణించారు మరి ఇద్దరు గాయపడ్డారు. స్టేషన్ భవనానికు కూడా కొంతనష్టం సంభవించింది.

"ఆ ప్రాంతాలలో కర్ఫ్యూ ప్రవేశపెట్టబడింది. పోలీసులను కూడా కాపలా వుంచారు. పోలీసులు మోటార్లలో ఆ ప్రాంతాలలో గస్తీ తిరుగుతున్నారు. ఆగస్టు 22 వ తేదీ అనంతరం మాల్డాలో మరే అల్లరులు జరిగినట్లు వార్త చేరలేదు. అక్కడి పరిస్థితిని అధికారులు అదుపులోకి తీసుకవచ్చినట్లు, పరిస్థితి ప్రశాంతంగానే వున్నట్లు తాజా వార్తలనుబట్టి తెలుస్తున్నది.

"ముర్షిదాబాదు జిల్లాలో బెర్‌హాంపూర్ పట్టణంలో సరిహద్దు నిర్ణాయక సంఘం తీర్పు ఫలితంగా సంక్షోభం బయలుదేరింది. ఆ సంక్షోభం క్రమేణా చల్లారిపోతున్నది. అక్కడి పోలీసు అధికారులు సంక్షోభ నివారణకు తగు చర్య తీసుకున్నారు. అక్కడి పరిస్థితి ప్రశాంతంగా వున్నట్లు

(మిగతా 3 వ కాలంలో)


స్టానిస్ట్రీటు కోల్డుక్రీమ్ వానిషింగ్‌క్రీమ్

దేశములో దినమతి అత్యంత మిక్కిలి మేలైన చమురులనుండి, సుప్రసిద్ధులైన ఒక డాక్టరుగారి తయారీ పద్ధతి ప్రకారం చేయబడింది.

స్టానిస్ట్రీటు కోల్డుక్రీమ్ నిద్రపోవుటకు ముందు ముఖానికి రాసుకుంటే, చర్మము శుభ్రపడుతుంది, ముడతలు పోతాయి, ముఖం యౌవన కళకాంతులతో ప్రకాశిస్తుంది.

స్టానిస్ట్రీటు వానిషింగ్ క్రీమ్ చర్మానికి ఇది మంచి ఆహారంగా ఉపయోగపడడమే కాకుండా, దానికి ఫేస్‌పౌడర్ చక్కగా హత్తుకునేటట్లు చేస్తుంది.

అందముకొరకై, ఈతాజా, నిర్మల వస్తువులను ఉత్తమ జనులందరూ బుద్ధి ఒకటికి రూ. 1 అరిలకు అన్ని స్టోర్లలోను, కెమిస్టుల షాపులలోను కొనుచున్నారు.

స్మిత్ స్టానిస్ట్రీట్ అండ్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా బొంబాయి మదరాసు లక్నో అమృతసర్ కరాచీ

తైలము తయారు చేయువారికిని అత్యావశ్యకము



కేశవృద్ధికి

కాష్మీర్-కుసుం

అనుపుష్పమూలికను వేసి ఎండలో పెట్టి

మీరు వాడుకొను నూనెలోనాన వాడుకొనవలయును

ఏజంట్లు: యునైటెడ్ కన్సర్న్స్ 54, బందరువీధి, మద్రాస్.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ & స్ప్లీను వ్యాధులను నివారించును.

డాక్టరు పిల్లా పాపయ్యపాత్రుడు & బ్రదర్,

11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణి కోవిల, దొమ్మవీధి. | తిరుచినాపల్లి బ్రాంచి: 15, పుగళియపిళ్లై వీధి, తెప్పకుళం. P. O.

T.R. గూళి మార్క్ నం. 1 పట్నం పొడి.

కారము, వాసన, గుణములలో మిక్కిలి మేలైనది.

T.R. క్రిష్ణా పొడికంపెని బాకలపేట, మదరాసు.

## లేఖలు

### రైళ్ల ద్వారా దొంగ బియ్యం రవాణా

అయ్యా,

... సోమవారంనాటి బెజవాడలోబయలుదేరిన ఇంటర్ ప్యాసెంజరులో మద్రాసుకు ప్రయాణం చేయడం తటస్థించింది. బెజవాడనుంచి మద్రాసు చేరేవరకు ఎన్నెన్ని స్టేషన్లలోనో బియ్యం మూటలు ఎక్కినవి; దిగినవి. అవి మూడు నాలుగు శేర్లనుంచి. పావు బస్తావరకు వుంటవి. ఆ మూటలు పెదపల్లిపూడి, చిలుకూరు, దుండూరు, స్టూవర్టుపురం, అమ్మనబ్రోలు స్టేషన్లలో దిగడం చూచాను. మీంజూరులో మూటలతో ఎక్కినజనం తండియార్పేటలో దిగిపోయినారు. అడిగినవారు లేరు. నేను మధ్యలో రైలు చాలా సేపు ఆగిన చోట్ల గూడూరులో, సూళూరుపేటలో వేరేపెట్టెలలోకి మారడం తటస్థించింది. బండ్లనిండా బియ్యం గింజలే కనిపించినవి. ఒక అమ్మి అరమూట కందిపప్పుతో మీంజూరులో దిగింది. పోలీసు జవాను డబ్బు అడిగాడని ఎవరో వచ్చి అడిగితే పావలా యిచ్చింది.

"ఈ బియ్యం మూటలవారిలో ఒకరిని నేను ఎందు కిలా మూటలు తెచ్చుకుంటున్నారు. మీ ఊర్లో బియ్యం లేవా, ఎవరు పట్టుకోరా?" అని అడిగితే తమకు యిచ్చే నాలుగు ఔన్సులు బియ్యం చాలవని, మిగతా నాలుగు ఔన్సులు జొన్నలు యిస్తే అవి తినలేమని, ఆ నాలుగు ఔన్సులబియ్యం కూడా దొరకవని, తిండిలేక వస్తుంటే పట్టుకుంటారా అంటే వదలిపెడుతున్నారని చెప్పారు. రూపాయికి శేరున్నర కొన్నామని తడ స్టేషను వరకు చెప్పారు. మీంజూరుదగ్గర ఎక్కినవాళ్లు వడి 0-14-0 చొప్పున కొన్నట్లు చెప్పారు. ఒకరు వడ్లమూటతో కూడా గుమ్మడిపూండిలో కాబోలు దిగారు.

దీన్ని బట్టిచూస్తే అనేకగ్రామాలలో ధాన్యం, బియ్యం సేకరణ పూర్తిగా జరగడంలేదని, ఎంతో వరకు దొంగతనంగా అమ్ముడుపోతున్నదని, గ్రామాలలోని ప్రజలకు తిండి గింజలు దొరకడం లేదని అర్థమౌతుంది. అంతేగాకుండా రైళ్లలో అడుపులేకుండా ఏ విధంగా బియ్యం రవాణా అవుతుందో కూడా బోధపడుతుంది. దొంగతనంగా ఎంత ధరకు అమ్మినా కరువు కక్కుర్తికోసం ఆ ధర యిచ్చి తెచ్చుకున్నారే అవి దయతో ఆ మూటలవాళ్ళను వదలివేసి ఉండవచ్చు. కాని ధాన్యం పండే గ్రామాలలో ఎంత పండింది, ఎంత వసూలైంది, అనే జమాఖర్చు చూచి మిగతాది యేమైందో స్థానికాధికారులు కోరితే సరకు బైటపడేది కాదా? దొంగతనంగా అమ్మేవారు అలా అమ్మకుండా ప్రభుత్వం నిర్ణయించినవరకు వరకు స్వాధీనం చేసేటట్లు చేయలేరా? నాకు ఇవంతా చూస్తే కంట్రోల్స్ పరిపాలన ధాన్య సేకరణ అతి అసమర్థతతో జరుగుతున్నట్లు స్పష్టమైంది. ఆలా కాకుండా ప్రభుత్వంవారు తగిన కట్టుదిట్టాలు చేయలేరా?

మద్రాసు, 27-8-47. — ఇట్లు, చల్లా జగన్నాథం.

## సభలు: సమావేశాలు

గుంటూరు జిల్లా హోమియోపతి వైద్యుల సమావేశం సెప్టెంబరు 5 వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు తెనాలిలో శ్రీ ఘంట్రెడ్డి పొండయ్యగారి యింట్లో జరుగుతుంది.





సరకు ఇప్పుడే దిగింది

అతిముఖ్యమైన నూనెలు, ఆరోమాటిక్ కెమికల్స్, ప్రపంచ విఖ్యాతిగన్న పరిమళ ద్రవ్యాలు. పారిశ్రామికవేత్తలకు సబ్బు, ఊదువత్తులను తయారుచేసేవారికి, తదితర పరిమళ ద్రవ్య వ్యాపారులకు ప్రత్యేక రేట్లు.

అసలు ప్యాకింగ్‌లోనే స్థిరమైన సరకు సప్లయి చేస్తాము.

చంద్రహాసిని అండ్ కంపెనీ

మదనపల్లి పోస్టు - (రాయల్స్)

పడిశము వచ్చెనా!

గొంతుకను, రొమ్మును రుద్దుము

"కారసోట్ వేపర్ రబ్బు"కో గొంతుకను, రొమ్మును రుద్దినయెడల వెంటనే బాధ తగ్గును. ఇది ... ఉపశమనము కలిగించి దీనినుండి వెలువడు ఆవిరి నోటిద్వారా, ముక్కుద్వారా లోనికి ప్రవేశించి రొమ్ము బాధను తగ్గించును. దగ్గు నిలుచును గాలి సులువుగా పీల్చగలవు. "కారసోట్ వేపర్ రబ్బు" బాధ రేపని పిల్లలకు సురక్షితమైనది.

కారసోట్ వేపర్ రబ్బు





## ధాన్యాదులధర పెంపకం ఆహార సమస్యకు పరిష్కారమార్గమని డాక్టర్ బి. వి. నాథ్ సూచన

మద్రాసు, ఆగస్టు 26—

మద్రాసు ప్రభుత్వ వ్యవసాయశాఖ మాజీ డైరెక్టరు డాక్టరు బి. వి. నాథ్‌గారిని రాష్ట్రంలోని ఆహార పరిస్థితినిగురించి ఆంధ్రప్రభ విలేఖరి ఇంటర్వ్యూ చేయగా ధాన్యంధరలను హెచ్చిస్తూ వెంటనే ప్రకటన జరగాలని, రైతులవద్దనుంచి అధిక ధరలకు ధాన్యాన్ని ప్రభుత్వం కొని, తక్కువ ధరలకు ప్రజలకు అమ్మాలని, పెద్దపట్టణాలలో తప్ప, మిగతా ప్రాంతాలలో రేషనింగ్‌ను రద్దు చేయాలని, ఇలా చేస్తే ఆహారసమస్య తేలికగా పరిష్కరింప బడుతుందని చెప్పారు.

బెంగాలురాష్ట్రంలో కరువు రావడానికిముందు ఎలాంటి లక్షణాలు కన్పించినవో అలాంటిలక్షణాలే మద్రాసు రాష్ట్రంలోకూడా కనిపిస్తున్నవని కూడా ఆయన చెప్పారు.

రాష్ట్రంలోని ఆహార పరిస్థితిని గురించి ఆయన ఇలా అన్నారు:—

"1945-46 నాటికంటె హెచ్చుగానే ఉత్పత్తి జరిగింది. కాని, కనీసంగా జరగదగు మేరకైనా ధాన్య సేకరణ జరగలేదు. దీనికి కొన్ని ప్రబల కారణాలు లేకపోలేదు. సాగుకు లాకీ అయిన భూమిలో నూటికి 80 వంతులనే ఆహార ధాన్యాలు పండించడానికి రైతు ఉపయోగిస్తున్నాడు. రైతు పండించే ఆహార ధాన్యాలకు హెచ్చు ధరలు రాకపోవడంవల్ల, వాటిని పండించాలనే ఉత్సాహం రైతుకు లేకుండా పోతున్నది. దీనికి తోడుగా వాణిజ్యపు పంటలకు (చెరుకు, పొగాకు, వేరుశనగ) అధిక ధరలు రావడం కూడా రైతు చూస్తున్నాడు. పంట ఖర్చులు, పంటపై ఆదాయం ప్రస్తుత సమస్య కాదు వాణిజ్యపు పంటలు పండించే రైతులకు హెచ్చు ధరలు, ఆహారధాన్యాలు పండించే రైతుకు తక్కువ ధరలు, వస్తుంటే ప్రభుత్వంవారు ఎలా చూస్తూ ఊరుకుంటున్నారు? అనేదే ముఖ్య సమస్య. ఈ కారణంవల్లనే ఉత్పత్తికూడా తగ్గిపోయింది. ధరలు పెరిగితేనే ఆహారధాన్యాల ఉత్పత్తి పెరుగుతుంది."

"పొగాకు పంట పండించరాదనే నిషేధంతీసివేయడంవల్ల, వేరుశనగ పప్పును విదేశాలకు ఎగుమతి చేయడానికి ప్రోత్సహించడంవల్ల ముందుముందు ఇంకా విషమస్థితి ఏర్పడుతుంది."

ప్రస్తుతం ఏమి చేయాలనే విషయాన్ని గురించి మువ్వటేస్తూ, వెంటనే ధాన్యానికి ధర పెంచాలని చెబుతూ ఇలా అన్నారు:

"ప్రభుత్వంవారు అధిక ధరలకు రైతులవద్ద ధాన్యం కొనాలి. ఈ ధాన్యాన్ని మరపట్టించి, తరుగు ప్రాంతాలలోని మద్రాస్, కోయంబత్తూరు మొదలగు ముఖ్యనగరాలలోని ప్రభుత్వపు ఏజన్సీల ద్వారా తమకు గిట్టినదానికంటె తక్కువ ధరలకు అమ్మించాలి. తక్కువ ధరలకు అమ్మడంవల్ల వచ్చే లోటును రేషనింగు అమలుజరవడానికి అనవసరంగా జరుగుతున్న ఖర్చు తగ్గింపు ద్వారా భర్తీ చేయవచ్చును."

పెద్దనగరాలలోతప్ప మిగతా ప్రాంతాలలో అమలుజరుపుతున్న రేషనింగ్‌ను రద్దుచేయాలంటూ ఆయన ఇలా అన్నారు:-

"రేషనింగువల్ల ధనవంతుడికి, బీదవాడికికూడా కోటా ప్రకారం బియ్యం సరఫరా కావచ్చు. అయితే, ప్రజలలో కొంతమంది జొన్నల ఆహారం తీసుకొంటారనే విషయం గుర్తుంచుకోవాలి. అయితే, వీరుకూడా బియ్యం కావాలని అడుగుతున్నారు; తీసుకొంటున్నారు. ఇందువల్ల జొన్నల ఉత్పత్తిని కుంటుపరచడానికి అవకాశంకలగడమే కాకుండా, అసలే తక్కువగా సరఫరా అవుతున్న బియ్యం ఎక్కువ మంది కావాలనడం జరుగుతున్నది."

అయిదు ఎకరాలకంటె హెచ్చుగా భూమిగల రైతులతో, కంట్రోల్ ధరలకు కొంత ధాన్యాన్ని సరఫరా చేస్తామనే కంట్రాక్టును ప్రభుత్వంవారు చేసుకోవలసిన అవసరం ఎంతో ఉన్నది."

## బాపట్లలోని పురాతన ఆలయంలో హరిజనుల ప్రవేశం

బాపట్ల, ఆగస్టు 24—

(మన విలేఖరి)

క్రీస్తుశకం ఏడవ శతాబ్దంలో చోళరాజులచే ప్రతిష్ఠచెయ్యబడ్డ శ్రీ బాపట్ల భావనారాయణస్వామి ఆలయంలో నిన్నరాత్రి 8 గంటలవేళ మేళతాళాలతో హరిజన ప్రవేశం జరిగింది. శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రి, మాదవపెద్ది కాశీనాథు, వేదాంతం వాసుదేవరావు (పట్టణకాంగ్రెసు అధ్యక్షులు), శ్రీ అంకిరెడ్డి వెంకటపతిరావు (తాలూకా కాంగ్రెసు కార్యదర్శి), తోట వీరాస్వామి (పట్టణ కాంగ్రెసు కార్యదర్శి) మున్నగువారు హరిజనులలో ముఖ్యులు శ్రీ ఆదే అంకయ్య, పోతురాజు, ధారా రామస్వామి, గాంధీ హరిజన హాస్టల్ విద్యార్థులు, ఇతర హరిజనులు మొత్తం మూడు వందల మంది ఆలయంలో దేవదర్శనం చేశారు. దేవాలయ అర్చకులు ధర్మకర్తలు వారికి స్వాగత మిచ్చారు. విష్ణుపాదాలు తీర్థం ప్రతి ఒక్కరికి అందజేయ్యబడ్డవి.

స్వామి అర్చన తర్వాత శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగారు మాట్లాడుతూ దేవాలయాలు ఆర్తవిజ్ఞానానికి ఆలయాలని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేవాలయాలలోని విగ్రహాలకుకూడా స్వాతంత్ర్యం లభించిందని ఇంతకాలం ఘోషాలోవున్న దేవుళ్లకు నేడు ఆ ఘోషా తొలగిపోయిందని భగవద్దర్శనానికి హైందవులలో అస్పృశ్యులెక్కడు ఉండరాదని అన్నారు. శుచిగా, శుభ్రంగా అందరు సాంప్రదాయసిద్ధంగా దేవాలయాలలోకి వెళ్లి భగవద్దర్శనం చేసుకోవాలన్నారు. భారతదేశానికి మాస శివరాత్రినాడు స్వాతంత్ర్యం చేకూరినదని, నిత్యం రాలేకపోయినా మాస శివరాత్రినాడు హరిజనులు ఆలయానికి శుచిగా, శుభ్రంగా వచ్చి దేవదర్శనం చేసుకుపోవాలని ఆయన చెప్పారు.

## టెక్కలి ప్రభుత్వోద్యోగుల దేశభక్తి ప్రమాణం

(మన విలేఖరి)

టెక్కలి, ఆగస్టు 20—

టెక్కలి తాలూకా మేజిస్ట్రేటు శ్రీ గోనెల నరసింగరావుగారి సమక్షంలో డాక్టరు మేజరు టి. జోగారావు, తహశీల్దారు జి. యల్. స్వామి మున్నగు ప్రభుత్వోద్యోగులు దేశభక్తి ప్రమాణం చేశారు. తక్కిన ప్రభుత్వోద్యోగులు కూడా వారివారి కార్యాలయాలలో ఈ విధంగానే ప్రమాణం చేశారు.

## టెక్కలి పంచాయితీబోర్డు ఉపాధ్యక్షుని ఎన్నిక

(మన విలేఖరి)

టెక్కలి, ఆగస్టు 22—

టెక్కలి పంచాయితీబోర్డు ఉపాధ్యక్షులుగా డాక్టర్ బాసుసాహు (యల్. యం. పి.) 20 వ తేదీని జరిగిన పంచాయితీబోర్డు ప్రత్యేక సమావేశంలో ఎన్నుకోబడ్డారు.

సభకు బోర్డు అధ్యక్షులు శ్రీ గజరాజు నీలకంఠం పట్నాయక్ అధ్యక్షత వహించారు.

శ్రీకాకుళం, ఆగస్టు 25—

గత నాలుగురోజులనుంచి శ్రీకాకుళంలో ఎలెక్ట్రిసిటీ సప్లయి జరిగడంలేదు. యంత్రం చెడిపోవడమే దీనికి కారణం. రేపటినుంచి సక్రమంగా ఎలెక్ట్రిసిటీ సప్లయి అవుతుందని తెలుస్తున్నది.

## విశాఖజిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సమావేశం

డాక్టర్ సీతారామరాజుగారి అధ్యక్షతను

విశాఖపట్టణం, ఆగస్టు 24—

విశాఖజిల్లా బ్రాంచి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సమావేశం నిన్న డాక్టరు సీతారామరాజుగారి అధ్యక్షతను జరిగింది. సర్జన్ జనరల్ కర్నల్ షాహన్‌లాల్ బాటియా సమావేశానికి అతిథిగా వచ్చారు వారిని ఆహ్వానిస్తూ, డాక్టరు యం. వి కృష్ణారావుగారు, ఆంధ్రా మెడికల్ కాలేజీనుంచి 20 సంవత్సరాలుగా డాక్టరు కృతార్థులవుతున్నప్పటికి, రాష్ట్రంలో వైద్యశాఖలో పీఠవమూ ఉద్యోగంలో లేకపోవడాన్నిగురించి సర్జను జనరల్‌కు తెలియజేశారు. ఇప్పటి మిలిటరీ భవనాలను, టి. బి శానిటోరియమ్, అంటురోగ చికిత్సాలయం, మొదలైన వాటికి వినియోగించడం వుచితమని సూచించారు.

సర్జన్ జనరల్‌కు వినతిపత్రం సమర్పింపబడింది అంధ పోస్టు గ్రాడ్యుయేటు, పరిశోధన శాఖలు ఆవశ్యంగా తెరువబడాలని సూచించబడింది. కర్నల్ బాటియా సమాధానం ఒబుతూ పోస్టు గ్రాడ్యుయేటు పరిశోధనలు విశ్వవిద్యాలయంవారు నడపడం బావుంటుంది. ఈ పూరిలో తాను చూచిన, విన్న విషయాలను గురించి తగు శ్రద్ధ వహిస్తానని అన్నారు

తరువాత అసోసియేషను ఎన్నికలు జరిగినవి. వచ్చే సంవత్సరానికి డాక్టర్ యం. వి కృష్ణారావుగారు అధ్యక్షులుగను, డాక్టర్లు ఏ. యస్. చలపతిరావు, శేషాద్రిరెడ్డి, యన్. అంజనసింగరి గార్లు ఉపాధ్యక్షులుగను ఎన్నుకోబడ్డారు.

క్రిందటి నెల సర్జన్ జనరల్ కర్నల్ బాటియా కలకత్తా మెయిలులో ప్రయాణం చేస్తూ పోగొట్టుకొన్న వస్తువులు, స్పెషలు డ్యూటీలో వున్న పోలీసు ఇన్స్పెక్టరు డబ్ల్యు సుబ్బారావు, కుప్పుస్వామి నాయుడుగారు స్టూవర్టుపురం ఎరుకల వారిని అరెస్టుచెయ్యగా దొరికినవి. ఆ వస్తువులలో కొన్ని బట్టలు, పార్కర్ పెన్, వెండి కుంకుమభరిణె మొదలైనవి దొరికినవి.

## శ్రీ అక్కపంతుల వీరరాఘవయ్యగారి మరణం

(మన విలేఖరి)

రేపల్లె, ఆగస్టు 21—

కావూరు గ్రామస్థులు అక్కపంతుల వీరరాఘవయ్యగారు స్వాతంత్ర్యోత్సవం నాడు వీరస్వర్గమలంకరించారు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య రంగాగారు 15 వ తేదీ ఉదయం ఆయన యింటికి వెళ్ళి, "స్వాతంత్ర్యం వచ్చింది. నీవుధన్యుడవైనావు" అని చెవిలో చెప్పి రాఘవయ్యగారికి నూలుదండలువేసి, జాతీయజెండాను రొమ్ముమీదవుంచి నమస్కరించగా ఆయన ఆనందించి రంగాగారికి ప్రతినమస్కారంచేసి సంతృప్తిపొందారు. సర్దార్ గొల్లపూడి సీతారామశాస్త్రిగారుకూడా ఆయనను ఆదరించారు. స్పృహ క్రమేణ తప్పిపోయి స్వర్గస్థులైనారు.

ఈయన 1930 లో, 1942 లో కఠినశిక్షలు అనుభవించారు. ఈయన ప్రజాసేవకులు, మన వైద్యులు, ఆరితేరిన నటకులు. ఈయన వయస్సు 70 ఏండ్లు.

గుంటూరు, ఆగస్టు 23—

ఆంధ్రరాష్ట్ర ఎలిమెంటరీ టీచర్స్ ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్ 31 వ తేదీ పుదయం 8 గంటలకు బెజవాడ రామమోహన్ గ్రంథాలయంలో సమావేశమవుతుందని ప్రధాన కార్యదర్శి, ప్రకటన చేస్తున్నారు.

## రాయలసీమకు ప్రత్యేక రాష్ట్రం

నంద్యాల సభలో తీర్మానం

(మన విలేఖరి)

నంద్యాల, ఆగస్టు 23—

ఆంధ్రమహాసభ ఉపాధ్యక్షులు శ్రీ రాజా పెద్ది సుబ్బరాయుడు శ్రేష్ఠిగారి అధ్యక్షతను శుక్రవారం నాడు పీపుల్సు అసోసియేషన్ యాజమాన్యాన జరిగిన బహిరంగసభలో, ప్రస్తుతం ప్రత్యేకాంధ్రరాష్ట్ర తీర్మానంపై, పలువురు ప్రముఖులు ప్రసంగించారు. పశ్చిమాంధ్రజిల్లాలు, కోస్తా ఆంధ్రజిల్లాలతో చేరక ప్రత్యేకరాష్ట్రంగా ఏర్పడాలన్న విషయం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. ఈ తీర్మానం తంతిమూలంగా భారత రాజ్యాంగ పరిషద్ధక్షులు శ్రీ బాబు రాజేంద్రప్రసాద్‌గారికి సర్దార్ వల్లభాయిపటేల్, శ్రీ యం. అనంతశయనం (గుం. యల్. ఏ.) గార్లకు పంపబడింది.

## ఆంధ్ర నేషనలిస్ట్ పార్టీ సమావేశం

బాపట్ల, ఆగస్టు 23—

నిన్న శ్రీ నారాయణరావుగారి అధ్యక్షతను జరిగిన ఆంధ్రనేషనలిస్ట్ పార్టీ సమావేశంలో ఉపసంఘంవారు నివేదించిన నియమ నిబంధనలే ముసాయిదా కొన్ని సవరణలతో ఆమోదింపబడింది.

శ్రీ మునిపల్లి రామారావుగారు ప్రధాన కార్యదర్శిగాను, శ్రీ కర్లపూడి వెంకటేశ్వర్లుగారు కోశాధికారిగాను ఎన్నుకోబడ్డారు శ్రీ బి. నారాయణరావు, ఎమ్. సుబ్బరాజుగార్లు పార్టీ ఆర్గనైజర్లుగాను నియమింపబడ్డారు.

సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణంకోసం రాజ్యాంగ పరిషత్తువారికి ఒక మెమొరాండంను పంపడానికి పార్టీవారు నిశ్చయించారు.

## తిరుత్తణిలో 11 మంది అరెస్టు

చిత్తూరు, ఆగస్టు 23—

తిరుత్తణి తాలూకా ప్రొహిబిషను పేటలో చిత్తూరు పోలీసు ఇన్స్పెక్టరు ఇద్దరు ఇన్స్పెక్టర్ల సహాయంతో ఆగస్టు 21 వ తేదీని దాడి జరిపి, 500 గాలనుల వాష్‌ను, అయిదు గాలనుల సారాయిని స్వాధీనం చేసుకున్నారు.

ఆ సందర్భంలో 11 మంది అరెస్టుచెయ్యబడ్డారు. తరువాత వారు జామీనుమీద విడుదల చెయ్యబడ్డారు.

చిత్తూరు సబ్ మేజిస్ట్రేటు యిటీవల చెక్కలి చిన్నవారు అనేవారికి మద్యపానీషేధచట్టం క్రింద మూడునెలల శిక్ష విధించారు.

## చీరాలలో నల్గురి అరెస్టు

ప్రభుత్వోద్యోగిని కొట్టినారని

చీరాల, ఆగస్టు 22—

ప్రభుత్వోద్యోగి తన ధర్మం నిర్వహిస్తుండగా అతనిని పట్టుకొని కొట్టినారని ముగ్గురు పురుషులను, ఒక స్త్రీని స్థానిక పోలీసు సబ్ ఇన్స్పెక్టరు ముస్తఫ్ జాడ్డి నిన్న అరెస్టు చేశారు.

రెంటపాళ్ళ జాలుకతం ఒకరు తనవద్ద సారాయి దాచివుంచుకున్నందుకు ఆ రెవిన్యూ ఉద్యోగి అతనిని పోలీసుస్టేషనుకు తీసుకువస్తుంటగా నలుగురు పురుషులు ఒక స్త్రీ పోలీసు వారిపైబడి కొట్టి ఎంటీని విడిపించారు. వారిలో నలుగురు నిన్న అరెస్టుచెయ్యబడ్డారు.

పోలీసు దర్యాప్తు జరుగుతున్నది.

## అనకాపల్లికి వేములకూర్మయ్యగారి రాక

అనకాపల్లి, ఆగస్టు 22—

22 వ తేదీ ఉదయం 7-30 గంటలకు మంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారు అనకాపల్లికి వచ్చారు ప్రభుత్వోద్యోగులు రహదారి బంగాళాలో స్వాగతమిచ్చారు. శ్రీ కూర్మయ్యగారిని ఆది ఆంధ్ర యువక వాలంటీరుదళం వారు జయ జయ ధ్వనులతో సత్కరించారు. మరిప్పా, ఆది ఆంధ్రపల్లె, బొమ్మిరాములుగారి హరిజనవసతి గృహం భీముసగుమ్మం, ఆది ఆంధ్రపేట, గవర్లపేట, లక్ష్మీదేవిపేట, మున్నగు ఆది ఆంధ్రపేటలను శ్రీ కూర్మయ్యగారు జూచి అక్కడివారు సమర్పించిన స్వాగతాల నందుకున్నారు. బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది. సుమారు 3,000 మంది ప్రజలు, జిల్లా ఆది ఆంధ్ర నాయక ప్రముఖులతో 12 గంటలకు గౌరీశంకర్ సినిమాహాలులో బహిరంగసభ జరిపారు, శ్రీ దిగుమర్తి రామస్వామిగారు (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షతవహించారు.

శ్రీ గిడిక కృపాలినిగారి స్వాగతపద్యరత్నగేయాలతో సభ ప్రారంభమైంది. అనేక గ్రామాలనుండి స్వాగత సన్మానపత్రాలు సమర్పింపబడినవి. సవర్ణ హిందూసోదరులు పలువురు సభకు దయచేశారు. పట్టణకాంగ్రెసు సంఘం వారు జిల్లా ఆది ఆంధ్రప్రముఖులకు, నాయకులకు అల్పాహారవిందులు, భోజనసదుపాయాలు చేశారు.

టెక్కలి ఆగస్టు 27—

20 వ తేదీ సాయంత్రం జరిగిన పౌర సభలో స్థానిక ప్రభుత్వ వైద్యులు మేజరు టి. జోగారావుగారి బదిలీ రద్దుచెయ్యాలని, వారి నిచ్చటనే ఉంచవలసిందని మద్రాసు ప్రభుత్వం సర్జను జనరలును అర్థిస్తూ తీర్మానం చెయ్యబడింది.

ఈ సందర్భంలో అధికారులకు దిగువ సంఘాల వారిచే టెలిగ్రాములుకూడా పంపబడినవి పట్టణ కాంగ్రెసు ఛేంబర్ ఆఫ్ కామర్సు, రైతుసంఘం, ఒరియా యువజనసంఘం, జమీందారులు, హరిజనులు, తెలివంద్రులు సంఘం.

మద్రాసు, ఆగస్టు 26—

చెంగల్పట్టు జిల్లాబోర్డులోని 32 కేంద్రాలలో నిర్బంధ విద్యావిధాన ప్రణాళిక ఆగస్టు 25 నుంచి ప్రవేశ పెట్టబడింది. ఈ ప్రణాళికను ప్రభుత్వం వారు ఆమోదించారు. ఈ సందర్భంలో నిర్బంధ విద్యావిధానంమీద కొన్ని పాటలను వ్రాయించి, కరపత్రాలుగా ఎలిమెంటరీ స్కూళ్ళలో పంచిపెట్టబడినవి.

## మార్కెటు రేట్లు

సవరను రేటు

మద్రాసు, ఆగస్టు 27—

| | రు. అ. పై. |
|---|---|
| సవరం చిల్లరధర | 74-12-0 |
| పాట్లు బంగారం | 112- 2-0 |
| మూసా బంగారం | 110- 0-0 |
| పెంకి వందతులాలు | 176- 0-0 |
| వెండి తులం | 1-12-6 |

వెరుశెనగగింజలు

| | | |
|---|---|---|
| (531 పౌనులు) వెనిని ఎరువు కొత్తది | | |
| "బజారు ధర" | | 143 0-0 |
| "ఆఫీసు" | | 147-10-0 |
| వేరుశెనగనూనె | | |
| బజారు ధర (రెడి) | 312 0-0 | 318- 0-0 |

పంచదార

| | |
|---|---|
| 2 అందరు "హాస్‌పూర్" | 65-14-6 |

కొబ్బరినూనె

| | |
|---|---|
| (88 తూన్లు) గల డబ్బి 1 కి | 29- 8-0 |

ఆముదం

| | |
|---|---|
| బారువ | 340- 0-0 |

న్యూయార్క్ ప్రత్తి [అక్టోబర్]

ఆగస్టు 26—

| | |
|---|---|
| నేటి ఓపెనింగు | 31.47 |
| నేటి క్లోజింగు | 31.84 |

1947 సర్వజిత్‌నామ సంవత్సర నిజశ్రావణ శుద్ధ ద్వాదశి

గురువారం ఆగస్టు 28-వ తేదీ

ద్వాదశి పగలు 3-37 గంటలవరకు

ఉత్తరాషాఢ నక్షత్రం రాత్రి 2-11 గంటలవరకు

వర్జ్యం: పగలు 8-26 నుంచి 10-12 గంటలవరకు

## మధుర సమీపగ్రామంలో కాంగ్రెస్‌వాది హత్య

బాకుపోటు మూలంగా మరొక చెట్టియార్ మరణం

మధుర, ఆగస్టు 26—

శ్రీ ఎస్. ఎస్. మణి అనే కాంగ్రెస్‌వాది (తిరుపరంకుండ్రం నివాసి) బాకుపోట్లమూలంగా మరణించాడు. తిరుపరంకుండ్రంలో టూరింగ్ టాకీస్‌వద్ద ఆదివారం రాత్రి అతడు బాకుపోట్లతో రోడ్డువారిగా పడివున్నాడు.

అతడు ఇంటిలో మంచంమీద పడుకుని వుండగా, దుండగీండ్రు మంచంతో సహా అతనిని రోడ్డుమీదికి తీసుకువచ్చి బాకులతో పొడిచారట. తుదకు అతడు ఆ గాయాలమూలంగా మరణించాడు.

ఈ సందర్భంలో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. ఆతని విరోధులెవరో పగసాధించడానికి ఈ పనిచేసివుంటారని తెలుస్తున్నది.

మధుర సమీపంలో పారావైగామంలో ఆదివారం రాత్రి మధుర నివాసి యగు పరమశివమ్ చెట్టియార్‌ను, మరికొంతమంది కార్మికులను గ్రామప్రజలు ఆయుధాలతో ఎదుర్కొని గాయపరిచారు తత్ఫలితంగా చెట్టియార్ మరణించాడు. తక్కినవారు గాయపడ్డారు.

ఈ చెట్టియార్ ఇటీవల తాను హక్కు సంపాదించిన ఒక భూమిని స్వాధీనపరచుకోడానికై ఆ గ్రామానికి వెళ్లాడట.

## జమీందారీ బిల్లు

తమిళనాడు జమీందారుల ప్రతిఘటన

మద్రాసు ఆగస్టు 24—

ప్రస్తుతంవున్న లెజిస్లేటివ్ అసెంబ్లీ జమీందారీ బిల్లును అమలుపరచకుండా చేయుమని తమిళనాడులోని అన్నిపార్టీల నాయకులను కోరడానికి తమిళనాడు జమీందారీలసంఘం నేడిక్కడ శ్రీ యన్. హెచ్. యం పాండియన్ అధ్యక్షతను సమావేశమై తీర్మానించింది జమీందారుల వాంఛితాలను బలపరచవలసిందిగా వారిని కోరడానికి కూడా సభ తీర్మానించింది.

అత్యధిక ప్రాముఖ్యంగల ఈ బిల్లును సరిగా పరిశీలించి అమలుపరచే సామర్థ్యం ప్రస్తుతం వున్న అసెంబ్లీకిలేదనీ, భాషా ప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం, కొత్తగా ఎన్నికలు జరిగే వరకు ఈ బిల్లును ప్రవేశపెట్టకూడదని కూడా తీర్మానంలో వివరించబడింది.

ప్రభుత్వంతో పీరు రాయబారాలుకూడా జరుపుతారట.

## మద్రాసు అసెంబ్లీ బై-ఎలక్షను

బెజవాడ, ఆగస్టు 25—

విశాఖపట్టణం జిల్లాలోని సర్వసిద్ధి—నరసపట్నం నియోజక వర్గం నుంచి మద్రాసు అసెంబ్లీ సభ్యులుగా ఎన్నుకోబడిన వి. వి గిరిగారు, తమ అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయడంవల్ల, ఆ నియోజకవర్గంలో జరుగు బై-ఎలక్షనుకు కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేయడానికిగాను శ్రీ సన్యాసిరావు, ఎస్ సత్యనారాయణరాజుగార్ల పేర్లను ఆంధ్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డువారు కేంద్ర పార్లమెంటరీబోర్డుకు సూచించారని తెలుస్తున్నది

మద్రాసు, ఆగస్టు 25—

ఆహారశాఖా మంత్రి డాక్టర్ రాజన్ నేటి ఉదయం విమానంలో బయలుదేరి విశాఖపట్టణం వెళ్ళారు. ధాన్యసేకరణ విరివిగా జరగడానికి కావలసిన ఏర్పాటులు చేయడానికిగాను విశాఖపట్టణం, సామర్లకోట, కాకినాడ, కొవ్వూరు ప్రాంతాలలో పర్యటనచేయడానికిగాను బయలుదేరి వెళ్ళారు 28 వ తేదీకి మద్రాసు తిరిగివస్తారని తెలుస్తున్నది.





కంపునోటివానికి పుట్టగతు లుండవు అందుచేత, నేను కాల్గేట్ డెంటల్ క్రీముతో పండ్లను కనీసం రోజుకు రెండు సార్లయినా తోముకుంటాను.

కాల్గేట్ డెంటల్ క్రీమ్ సున్నితమైన ఏనామిల్‌కు, సుకుమారమైన చిగుళ్లకు హాని కలిగించకుండా, పండ్లను శుభ్రం చేస్తుంది. కాల్గేట్ క్రీమ్ నురుగు పండ్లసందులలో ప్రవేశించి దుర్గంధకారణమైన మురిగిపోతున్న ఆహారాణువులను తీసివేస్తుంది.

నేటినుండే కాల్గేట్ డెంటల్ క్రీమును తరచుగాను, నియమకంగాను వాడండి. దానివల్ల పండ్లు ఏవిధంగా నిజంగా శుభ్రంగా, కాంతిగా, చిగుళ్లు ఆరోగ్యంగా, ఊపిరి పరిమళభరితంగా వుండగలవో గమనించండి.

Ad No DC 4.

క్యాటలాగు ఉచితం! ఒరిజినల్ క్యాటలాగు ఉచితం!

రంగూన్ వెంగళేశ డైమండ్స్ అండ్ బేబీ స్పెషల్ డైమండ్స్

(కాంతికి ఖ్యాతి గాంచినవి)

షరాఫ్ వ్యాపారులందరివద్దను లభించును.

ప్రొప్రయిటరు: పి. నంబి నాయుడు

షరాఫ్ మర్చంట్ - బిగ్‌బజార్ - తిరుచినాపల్లి

షరా:— ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఇంగ్లీషులోనే వ్రాయాలి

ఆయుర్వేదౌషధములు

ప్రశస్తమైనవి తయారుచేయుసంస్థ

వేంకటేశ్వరఆయుర్వేదనిలయం.

చిరపలూరు

ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరి జిల్లా

మద్రాసు బ్రాంచి: 21, ఈస్టు మాడా స్ట్రీటు, మైలాపూరు

కుష్ఠు ★ బొల్లి

అన్నిరకముల కుష్ఠులకు, బొల్లి వ్యాధులకు, ఇతర చర్మ వ్యాధులకు గ్యారంటీగా పనిచేయుచున్నవి

మా ఔషధరాజములే!!

క్రొత్తగా అచ్చువేయించిన మా తెలుగు పెద్ద కేటలాగులు 10 భాషలలో ముద్రించియున్న కేటలాగులు, యోగ్యతాపత్రములు ఉచితము!

రెడ్డి & కో.,

(రిజిష్టర్డ్)

H. O. గోపాలపురం

(రేపు) తపాలు, తూర్పుగోదావరి జిల్లా

CIBOL సైబాల్

మొటిమలు అడుసుపుండ్లు, గజ్జికురుపులు, సెత్తుపగద్దలు, కాలినపుండ్లు, తామర మొదలయినవాటికి అమోఘమయిన ఔషధం.

ఎల్లచోట్ల లభిస్తుంది

—ఉత్పత్తిదారులు—

THE SOUTH INDIAN MFG. CO., MADURA.

ఏజెంట్లు: రాజన్ డ్రగ్‌స్టోర్స్, నైనియప్పనాయక్ వీధి, మద్రాసు 3. సీతారామ జనరల్ స్టోర్స్, బెజవాడ, సికింద్రాబాదు, బరహంపురం, విశాఖపట్టణం గిరిజా మెడికల్ స్టోర్స్, బెంగుళూరు సిటీ.

సిలోన్ ఏజెంట్లు:— గనే అండ్ కంపెనీ, 96, చాదమ్‌రోడ్, పోస్టు, కొలంబో.


Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express", Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 205
6 పేజీలు వెల :: ఒక అణా ::
మద్రాసు శుక్రవారం
29-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

## ఎ. ఐ. సి. సి. సమావేశం
### సెప్టెంబరు 27 వ తేదీన బొంబాయిలో ప్రారంభం కాగలదని అధికార ప్రకటన

న్యూ ఢిల్లీ, ఆగస్టు 27—

సెప్టెంబరు 27, 28 తేదీలలో బొంబాయిలో అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశం జరుగగలదని అధికారపూర్వకంగా తెలుపబడింది. 25, 26 తేదీలలో కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశాలు జరుగగలవు. 24 వ తేదీన రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షకార్యదర్శుల సమావేశం జరుగగలదని, ఈ సభలో [illegible] ప్రధానమంత్రులు ఆహ్వానింపబడినారని కూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

## రైట్ ఆనరబుల్ జయకర్
### బరోడా దివాన్‌గిరి మాట అబద్ధమట

బొంబాయి, ఆగస్టు 28—

రైట్ ఆనరబుల్ యం. ఆర్. జయకర్ బరోడా దివాన్ గిరిని ఒప్పుకున్నారని కొన్ని పత్రికలలో ప్రకటింపబడిన వార్త కేవలం నిరాధారమైనదని, అందులో సత్యమేమీ లేదని ఆయన అసోసియేటెడ్ ప్రెస్‌కు తెలియజేశారు.

# పశ్చిమ పంజాబ్ హత్యాకాండకు తూర్పు పంజాబ్ ప్రతీకారం

## మహమ్మదీయేతర శరణార్థుల చిత్రవధ జరుగగా, ముస్లిం శరణార్థులను తూర్పు పంజాబ్ ప్రభుత్వం నిలిపివేసిందట

### తూర్పు పంజాబ్ ప్రాంతాలలో సంపూర్ణ ప్రశాంత పరిస్థితి

లాహోరు, ఆగస్టు 28—

పశ్చిమ పంజాబ్‌నుంచి తూర్పు పంజాబ్‌కు వెళుతున్న మహమ్మదీయేతర శరణార్థులపై ముస్లిములు జరుపుతున్న అత్యాచారాలకు ప్రతిగా పశ్చిమ పంజాబ్‌కు వెళ్ళవలసివున్న తూర్పు పంజాబ్‌లోని ముస్లిం శరణార్థులను తూర్పు పంజాబు ప్రభుత్వం నిలిపివేసిందని తెలుస్తున్నది.

వేరు పత్రికా ప్రకటనకై పశ్చిమపంజాబు ఆమోదించిన వార్తలో యిలా వుంది:—

"వఘాదారానుంచి లాహోరుకు వస్తున్న మహమ్మదీయేతర శరణార్థులపై నిన్న ఒక గుంపుమూర్ఖ మత్యంలో దాడిచేసి దాదాపు ఆరుగురిని హత్య చేసింది. దాదాపు 15 మందికి గాయాలు తగిలాయి

ఈ సంఘటనను ఖండిస్తూ పశ్చిమపంజాబు ఆర్థికమంత్రి మీన్ ముంతాజ్ అదల్‌తానా నేడొక ప్రకటన చేశారు. ఈ ప్రకటనలో పశ్చిమపంజాబ్ ఆర్థికమంత్రి ఇలా వివరించారు:—

"ఈ సంఘటన ఫలితంగా తూర్పు పంజాబ్ నుండి శరణార్థులను గొనివస్తున్న స్పెషల్ రైళ్ళను నిన్న అమృతసర్ నుంచి ఖాళీచేసి వెనక్కు త్రిప్పివేయబడినవి. ఈ సంఘటనకు ప్రతిగా ఇలా తూర్పు పంజాబ్ ప్రభుత్వంచేసినట్టు నాకు తెలుస్తున్నది. దురదృష్టకరమైన ఇట్టి సంఘటనవల్ల, తూర్పు, పశ్చిమ పంజాబ్ ప్రభుత్వాల మధ్య శరణార్థుల మార్పిడి విషయమై జరిగిన ఒడంబడిక విఫలం కావచ్చునని, ఇది దురదృష్ట [illegible] గ్రహించాలేని నేను చెప్తున్నాను."

### లియాల్‌పూర్‌లో అర్థుల శోచనీయ స్థితి

లియాల్‌పూర్, ఆగస్టు 27—

లియాల్‌పూర్‌లో జిల్లా అధికారులు తీసుకొన్న కఠిన చర్య ఫలితంగా మతకలహాలు అణచివేయబడినవి. ఝూంగ్, చినియట్‌లలో పరిస్థితి ఆందోళనకరంగా వున్నట్లు వార్తలు చేరుతున్నవిగాని అక్కడ కలహాలేవీ జరుగలేదు.

శ్రీ దేవరాజ్ సేఠీ (ఎం. ఎల్. ఏ.) ఝూంగ్, చినియట్‌లకు వెళ్ళివచ్చినమీదట విలేఖరులతో ప్రసంగిస్తూ, అక్కడ అయిదువేలమంది అర్థులు ఒక పాఠశాల భవనంలో తలదాచుకున్నారనీ, వారిని ఆ ప్రాంతంనుండి ఖాళీచేయడానికి ఏర్పాట్లేవీ లేవనీ అన్నారు.

పండిట్ నెహ్రూ, శ్రీప్రకాశ్, సర్దార్ సంపూరణ్ సింగ్, ఎం. ఆర్. భిడే, మాంకోట్ నవాబ్ ప్రభృతులను లియాల్పూర్‌కు రావలసిందని కోరుతూ లియాల్‌పూర్ కాంగ్రెస్ సంఘంవారు తంతివార్తలు పంపారు.

మౌంట్‌బాటెన్ సతికి, శ్రీమతి రాజకుమారి అమృతకౌర్‌కుకూడా లియాల్పూర్‌కు రావలసిందని కోరుతూ స్థానిక కాంగ్రెస్ సంఘంవారు తంతి వార్త పంపినారు.

### పశ్చిమ పంజాబ్‌లో ఆర్తరక్షణ సమస్య
#### ప్రధానితో శ్రీ శ్రీప్రకాశగారి చర్చ

లాహోరు, ఆగస్టు 27—

ఆర్తరక్షణ, అర్థులను సురక్షిత ప్రదేశాలకు చేర్చే ఏర్పాట్లు గురించి చర్చించడం నిమిత్తం నేడు లాహోర్‌లో గవర్నమెంట్‌హౌస్‌లో జరిగిన సమావేశంలో శ్రీ శ్రీప్రకాశ, సర్దార్ సంపూరణ్ సింగ్ (పాకిస్తాన్‌లో ఇండియన్ హైకమిషనర్, డిప్యూటీ హైకమిషనర్లు) పాల్గొన్నారు. ఆ సమావేశానికి మౌంట్‌బాటెన్ సతి, శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ (ఇండియా ఆరోగ్యశాఖామంత్రి). గజ్నఫర్ అలీఖాన్ (పాకిస్తాన్ ఆహారశాఖామంత్రి). పశ్చిమ పంజాబ్ మంత్రులు, ప్రభుత్వ ప్రముఖులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీప్రకాశ, సర్దార్ సంపూరణ్ సింగ్ తిరిగి రేపు పశ్చిమ పంజాబ్ ప్రధానమంత్రితో సమావేశం కానున్నారు. నేటి సాయంకాలం వారు తిరిగి పశ్చిమపంజాబ్ ప్రధానితో [illegible] మైనారు. ఈ సమావేశంలో మిస్టర్ గజ్నఫర్ అలీఖాన్ కూడా పాల్గొన్నారు.

### ఢిల్లీ-లాహోర్లమధ్య రైళ్ల రాకపోకలు

లాహోరు, ఆగస్టు 27—

కల్లోలితప్రాంతాలలో పరిస్థితి కొంతవరకు చక్కబడినందున ఢిల్లీ, లాహోర్లమధ్య రైళ్లు నడుస్తున్నవి.

ఆగస్టు 26 వ తేదీని అర్థులను సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి అయిదు స్పెషల్ రైళ్లు నడుపబడినవి. రైళ్ళ భద్రతకు తగిన ఏర్పాట్లు చేయబడింది.

తూర్పుపంజాబ్ రైల్వేలైనులో రైళ్ళ రద్దీ అధికంగా వున్నందున, గూడ్సు రైళ్ళను కొన్ని కొంతకాలంవరకు నడపరు.

### లియాల్‌పూర్ గ్రామంలో మత కలహాలు
#### పదిమంది మరణం

లియాల్‌పూర్, ఆగస్టు 26—

లియాల్‌పూర్‌కు దాదాపు 26 మైళ్ళ దూరంలో వున్న [illegible] గ్రామంలో రెండుసంఘాల మధ్య జరిగిన సంఘర్షణ సందర్భంలో పదిమంది మరణించినట్లు తెలుస్తున్నది. అప్పుడు గ్రామస్థులు కొందరు ఆ గ్రామంమీదపడి అర్థులను దోచుకు [illegible] మూలంగా ఇద్దరు మరణించారు. [illegible] సంఘర్షణంలో మరిముగ్గురు మరణించారట. అక్కడికి అవసరంగా సేనలు పంపబడినవి. ప్రస్తుతం అక్కడి పరిస్థితి అదుపులోకి వచ్చింది. లియాల్‌పూర్ డిప్యూటీ కమిషనరు నిన్న పోలీసు సూపరింటెండెంటుతో కల్లోలిత ప్రాంతంలో పర్యటన సాగించి, దోచుకోబడిన అర్థులను తిరిగి స్వాధీన పరచుకోగలిగారు.

### పశ్చిమ పంజాబ్‌లో ఆర్తరక్షణ ఏర్పాట్లు
#### పాకిస్తాన్ సైన్యంచే బాధ్యతా స్వీకరణ

లాహోరు, ఆగస్టు 27—

పశ్చిమ పంజాబ్ ప్రభుత్వంవారి విజ్ఞప్తిపై పాకిస్తాన్ సైనికులే తూర్పు పంజాబ్‌నుంచి ముస్లిం అర్థులను ఖాళీచేయించే బాధ్యత స్వీకరించారు. వారే పశ్చిమబెంగాల్‌లో ఆర్తరక్షణ కేంద్రాలను నడుపుతారని పశ్చిమ పంజాబ్ ప్రభుత్వం ప్రకటించింది. పశ్చిమ పంజాబ్ మంత్రులు పాకిస్తాన్ సర్వసేనాని జనరల్ మెస్సెర్వీతోను, పంజాబ్ సరిహద్దు రక్షణదళం సేనాని జనరల్ రీస్‌తోను సమావేశమైనప్పుడు, వారు ఆర్తరక్షణ సందర్భంలో పై ఏర్పాటు విషయమై నిశ్చయించుకున్నారు.

పంజాబ్ సరిహద్దుల రక్షణదళంలోనివారు తూర్పు పంజాబ్‌నుంచి రోజుకు కనీసం 75,000 మంది ముస్లిం అర్థులను ఖాళీచేయించడానికి త్వరలో పూనుకుంటారు. ఆర్తరక్షణ కేంద్రాలకు ఆహారపదార్థాలు సమకూర్చడం విషయంలో కూడా ఈ దళంవారు సివిల్ అధికారులకు తోడ్పడుతారు.

పాకిస్తాన్ సైన్యంలో జనరల్ హోదాగల ఒక సీనియర్ ఉద్యోగి లాహోరులో వుండి ఈ ఏర్పాట్లపై పర్యవేక్షణ సాగిస్తుంటారు.

ఈ [illegible] పంజాబ్ ప్రభుత్వం ప్రకటించింది.

### బాకుపోట్లు మూలంగా లాహోరులో ఏడుగురి మరణం

లాహోరు, ఆగస్టు 27—

[illegible]

(మిగతా 5 వ పేజీలో)

## "పంజాబ్ రాష్ట్రంలో మనం కలిసి పర్యటనచేయడం అవసరం": లియాకత్‌కు నెహ్రూ లేఖ

న్యూ ఢిల్లీ, ఆగస్టు 27—

"ఇతర పనులు ఎన్నివున్నా, వాటిని వదలిపెట్టి, మనం ఉభయులము శుక్రవారం (ఆగస్టు 29 వ తేదీన) లాహోరులో కలుసుకొని, ఉభయులము కలిసి పశ్చిమ పంజాబ్‌లో పర్యటన సాగించి, అక్కడి హత్యాకాండను, కోపోద్రేకాలను, గృహదహనాలను అంతమొందించాలి" అనే ధోరణిలో పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్‌కు ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తంతివార్త పంపినట్లు లాహోరు వర్గాలద్వారా వినికిడి.

ఇండియన్ యూనియన్ దేశరక్షణ శాఖామంత్రి సర్దార్ బలదేవ్ సింగ్ మరొక పాకిస్తాన్ మంత్రితో సహా తూర్పు పంజాబ్‌లో పర్యటన సాగించాలనికూడా పండిట్ నెహ్రూ సూచించారట.

పశ్చిమ పంజాబ్‌లో ప్రస్తుతం నగరాలలోను, పట్టణాలలోను, గ్రామాలలోను, బజార్లలోను, రైలు స్టేషనులలోను విచ్చలవిడిగా సంచరిస్తున్న వేలకు వేలు హంతకుల బారినుండి ఎలాగో తప్పించుకొని వస్తున్న అర్థులు చెప్పే వార్తలను బట్టిచూడగా, పశ్చిమ పంజాబ్‌లో ఇప్పటికీ [illegible] తూనేవున్నవనీ, దుండగీండ్రు బుద్ధిపూర్వకంగా అర్థులను దోపిడీచేస్తున్నారనీ, ధ్వంసంచేస్తున్నారనీ తెలుస్తున్నది.

తంతితీగలు తెంపివేయబడినవి. వాటి మరమ్మతు ఇంకాపూర్తికానందున ఢిల్లీకి తంతిద్వారా అయినా లాహోరువార్తలు తెలుసుకోడానికి వీలులేకుండాపోయింది. లాహోరు-భటిండా రైల్వేలైనులో ఫిరోజ్‌పూర్‌వరకు మాత్రమే రైళ్లు వెళుతున్నవి.

తూర్పు పంజాబ్‌లో పండిట్ నెహ్రూ, సర్దార్ బలదేవ్‌సింగ్ ప్రభృతులు పర్యటన సాగించడం, అక్కడి ప్రజలను హత్యాకాండ విసర్జించవలసిందనీ, ప్రశాంతంగా వుండవలసిందనీ విజ్ఞప్తిచేయడం జరుగుతున్నది. కాని, పశ్చిమ పంజాబ్‌లో ప్రస్తుతంవున్న గాంధా, శిఖ్ఖుల ప్రాణవిత్తాల సంరక్షణకై లీగ్ నాయకులెవరూ సముష్టి కృషి సాగిస్తున్నట్లు వినికిడిలేదు.

పశ్చిమ పంజాబ్ అర్థుల విషయంలో భారత ప్రభుత్వం ముఖావంగా వుటున్నదన్న భావంతో ప్రజలలో హిందువులు కొందరు చాలా ఆగ్రహపడుతున్నారు. పండిట్ నెహ్రూ ప్రభృత నాయకుల వద్దకు రోజూ పశ్చిమ పంజాబ్‌నుంచి రాయబార వర్గాలువచ్చి, అక్కడి మైనారిటీల రక్షణకు, సహాయానికి భారత ప్రభుత్వం తక్షణం చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నవి.

పండిట్ నెహ్రూ, మిస్టర్ లియాకత్ అలీ [illegible] భారతదేశ చరిత్రలో కనీవిని ఎరుగని ఇట్టి ఘోర హత్యాకాండను నిరోధించడానికి, శాంతిస్థాపనకు తీసుకోవలసిన చర్యల గురించి చర్చించుకుంటారని విషయజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.

## లాహోరుకు జిన్నా రాక
### శుక్రవారంనాడు లార్డ్ మౌంట్‌బాటెన్, పండిట్ నెహ్రూలతో పంజాబ్ పరిస్థితిపై చర్చ

లాహోరు, ఆగస్టు 28—

కాయిదే ఆజాం జిన్నా నేటి ఉదయం 8 గంటలకు కరాచీనుంచి విమానంలో బయలుదేరి మధ్యాహ్నానికి లాహోరుకు చేరుకున్నారు. పాకిస్తాన్ గవర్నర్ జనరల్ అయినమీదట ఆయన లాహోరు రావడం ఇదే ప్రథమ పర్యాయం.

పాకిస్తాన్ గవర్నర్ జనరల్ కాయిదే ఆజాం జిన్నా, పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్, ఇండియన్ యూనియన్ గవర్నర్ జనరల్ లార్డ్ మౌంట్‌బాటెన్, యూనియన్ ప్రధాని పండిట్ జవాహర్ లాల్ నెహ్రూ,—వీరు నలుగురు రేపు లాహోరులో సమావేశమై, పంజాబ్ కల్లోల పరిస్థితిని గురించి చర్చిస్తారని తెలుస్తున్నది.

ఈ సందర్భంలో మిస్టర్ లియాకత్ అలీఖాన్, సర్దార్ అబ్దుర్ రాబ్ నిష్తార్ (పాకిస్తాన్ రవాణాల శాఖామంత్రి), మిస్టర్ మహమద్ అలీ (పాకిస్తాన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి) రేపు విమానంలో లాహోరు వస్తున్నారు.

లార్డ్ మౌంట్‌బాటెన్, పండిట్ నెహ్రూ కూడా రేపటికి విమానంలో లాహోరు చేరుకుంటారు.

విమానం ఎక్కడానికి ముందు [illegible] దర్శనం చేశారు.

పాకిస్తాన్ గవర్నర్-జనరల్‌ను లాహోరుకు తీసుకువెళ్లడానికై విమానాన్ని ప్రత్యేకంగా [illegible]

(మిగతా 5 వ పేజీలో)

### కాయిదే ఆజాం జిన్నా లాహోరు ప్రయాణ హేతువు

కరాచీ, ఆగస్టు 28—

[illegible]

## రాజ్యాంగపరిషత్తుకు రాజెన్‌బాబు రాజీనామా?
### ఆహార సంక్షోభం కారణంగా సంభవమట

(మన విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఆగస్టు 27—

సైనికదళాలకు సరఫరాలను పరిశీలిస్తున్న భారత ప్రభుత్వ ఆహారశాఖలోని మూడవ డివిజన్ రద్దుచేయబడుతున్నట్టు తెలిసింది. ఇదే విధంగా వ్యవసాయ పరిశోధక కౌన్సిల్ ఉపాధ్యక్ష పదవికూడా ఎత్తివేయబడింది. ఈ కౌన్సిల్‌కు ఇద్దరు ఉపాధ్యక్షులు వున్నారు. ఇందులో ఒకరు అనధికారి, మరొకరు ఐ. సి. యస్ ఉద్యోగి. రెండవ ఉపాధ్యక్షుని పదవి రద్దుచేయబడింది. ఆహార, వ్యవసాయశాఖలు రెండింటికీ సంబంధించినవిషయాలలో వ్యవహరించడానికై ఒక కొత్త శాఖ నిర్మించబడుతున్నది.

తూర్పు పంజాబ్‌కూడా ఇండియన్ డొమినియన్‌లో చేరిపోవడంవల్ల, ఆ ప్రాంతానికి కూడా ఇండియన్ ప్రభుత్వమే ఆహారపదార్థాలను సరఫరా చేయవలసి వుండడంచేత ఆహార పరిస్థితి మరింత విషమించింది.

క్షామ నివారణ కార్యక్రమంలో పాకిస్తాన్ సహకరించకపోవడంచేత, ఉభయ పంజాబ్ రాష్ట్రాలలోను పరిస్థితులు సౌమ్యంగా లేకపోవడంవల్ల ఆహారపదార్థాల కొరత మరింత విషమించింది. అందుచేత ఇండియన్ ప్రభుత్వానికి ఆహారసమస్య మరింత ఆందోళనకరంగా పరిణమించింది. ఇది కారణంగా రాజ్యాంగపరిషత్తు డొమినియన్ శాసనసభగా మారినప్పుడు, అధ్యక్ష పదవికి డాక్టర్ రాజేంద్రప్రసాద్ రాజీనామాచేసి, ఆహారసమస్యా పరిష్కారానికే పూర్తిగా శ్రద్ధ వహించవచ్చు.

## రాష్ట్రేతర ప్రాంత పాలనాధికారం
### ఇండియా ప్రభుత్వంచే ఆర్డినెన్సు ప్రకటన

న్యూ ఢిల్లీ, ఆగస్టు 28—

నేడు ఇండియా ప్రభుత్వం "1947 ఎక్‌స్ట్రా ప్రావిన్షియల్ జ్యూరిస్‌డిక్షన్ ఆర్డినెన్సు"ను ప్రకటించింది.

రాష్ట్రాల సరిహద్దులలోచేరని కొన్ని భాగాలపై కేంద్రప్రభుత్వం అధికారాన్ని కలిగివుండడానికి ఈ ఆర్డినెన్సు ఉద్దేశింపబడింది.

ఇది వెంటనే ఆచరణలోకి వస్తుంది.

"ఎక్‌స్ట్రా ప్రావిన్షియల్ జ్యూరిస్‌డిక్షన్" అంటే యేమిటో ఈ ఆర్డినెన్సులో నిర్వచింపబడింది.

రాష్ట్రాల కావల ఏ ప్రాంతంపైనైనా కేంద్ర ప్రభుత్వానికి సంధిద్వారాగాని కబేలాద్వారాగాని, ఆచారంవల్లగాని, మరి ఇతర న్యాయపద్ధతులవల్లగాని ఇంతవరకు ఇప్పుడు కలిగివుంటున్న జ్యూరిస్ డిక్షన్ అని నిర్వచించారు.

జ్యూరిస్ డిక్షన్‌లో హక్కులు, అధికారం చేరివున్నవి ఈ ఆర్డినెన్సు ప్రకారం కేంద్రప్రభుత్వం ఉచితమని తోచినరీతిని ఈ అధికారాన్ని వినియోగించవచ్చు. కేంద్రప్రభుత్వం ఈ తన అధికారాన్ని తనకు ఉచితమని తోచినవిధంగా ఎవరికైనా ఒక ఆఫీసరుకు, సంక్రమింపజేయవచ్చు.

కేంద్రప్రభుత్వం ఈ తన రాష్ట్రేతరాధికారాన్ని ఎటుతరంగా వినియోగించడానికి అవసరమైతే గెజెటులో ప్రకటించి ఉత్తరువులు చేయవచ్చు.

ఈ ఆర్డినెన్సు భారతరాష్ట్రాల కావల ఉండే ఇండియన్ డొమినియన్‌లోని అన్ని ప్రాంతాలకు వర్తిస్తుందని తెలుస్తుంది.

## ఫ్రెంచి ఇండియా భావి
### ఇండియా, ఫ్రాన్సుల మధ్య అతిత్వరలో రాయబారాలు ప్రారంభం కాగలవని ఉభయ ప్రభుత్వాల ప్రకటన

న్యూ ఢిల్లీ, ఆగస్టు 27—

భారతదేశంలో ఫ్రెంచి భూభాగాలలో [illegible] ప్రజల ఆకాంక్ష భంగం లేకుండా ప్రశ్నను సత్వరంగా పరిష్కరించడానికి తగిన మార్గాలను అన్వేషించే నిమిత్తం ఇండియా, ఫ్రాన్సు ప్రభుత్వాలు పరస్పరసహృదయంతో సమష్టిగా కృషి చెయ్యడానికి నిశ్చయించాయని ఒక ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

ఫ్రాన్సు, ఇండియా ప్రభుత్వాలు కలిసి ఈ [illegible] ప్రకటన తెలుపుతున్నది:

"ఫ్రాన్సు, ఇండియా ప్రభుత్వాలు రెండూ [illegible] సంబంధించిన [illegible] పరిష్కరించడానికి తమ [illegible] నిశ్చయించుకొన్నవి."

## ఇండో-చైనా భవిష్యత్తు
### త్వరలోనే బహుశా ఫ్రెంచి హైకమిషనర్‌చే ప్రకటన
### హోచిమిన్‌తో సంప్రతించడానికి ఫ్రెంచివారి అసమ్మతి

పారిస్, ఆగస్టు 27—

వియత్‌నామ్ అధ్యక్షుడు డాక్టర్ హోచిమిన్‌తో సంప్రతింపులు సాగించడానికి ఫ్రెంచి ప్రభుత్వం నిరాకరించిన విషయం త్వరలోనే సైగాన్‌లో ఫ్రెంచి హైకమిషనర్‌గావున్న ఎమ్. ఎమిలీ బొల్లార్ట్ చెయ్యబోయే రేడియో ప్రసంగంద్వారా బాహాటంగా ప్రకటించబడ గలదని ఇప్పటి ప్రభుత్వ సన్నిహిత వర్గాలలో నేడు విశ్వసించబడుతున్నది.

ఎమ్. బొల్లార్ట్ వచ్చే శనివారంనాడు పారిస్ నుంచి విమానంలో ఇండో-చైనాకు బయలుదేరుతున్నారు. అతడు సైగాన్ చేరగానే 1946, డిసెంబర్ 19 నుంచి ఇండో-చైనాలో ఫ్రెంచి సేనలకు వ్యతిరేకంగా యుద్ధం సాగిస్తున్న వియత్‌నామ్ ఉద్యమం విషయంలో ఫ్రెంచి ప్రభుత్వం అవలంబించదల్చుకొన్నవిధానంలోని ప్రధానాంశాలను వివరిస్తూ ఒక రేడియో ప్రసంగం చేస్తాడని తెలుస్తున్నది.

ఈ ప్రసంగంలోని ప్రధాన విషయాలు నేడు ఫ్రెంచి ప్రధాని పాల్ రమదీర్‌తో సహా ఫ్రెంచి మంత్రివర్గ సభ్యులచే ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయనికూడా ఈ సన్నిహితవర్గాలవారు తెలుపుతున్నారు

ఫ్రెంచి ప్రభుత్వం డాక్టర్ హోచిమిన్‌తో ఏదో ఒక రాజీ పద్ధతిని అవలంబిస్తుందని ఎదురుచూస్తున్న అభిజ్ఞవర్గాలకు చెందిన అనేకమంది పరిశీలకులకు ఈ విధానం మిక్కిలి ఆశ్చర్యం కలిగించింది.

సైగాన్‌కు తిరిగిరాగానే ఎమ్. బొల్లార్ట్ చెయ్యనున్న రేడియోప్రసంగంలో ఇండో-చైనాలో ఫ్రెంచిప్రభుత్వం ఇంతవరకు అవలంబించిన విధానాన్ని సింహావలోకనంచేస్తూ, ఫ్రెంచి యూనియన్‌లో ఒకభాగంగా వుండేపద్ధతిని ఇండో-చైనీస్ ఫెడరేషన్‌కు లోబడివుండేమాట వుంటే వియత్‌నామ్ స్వాతంత్ర్యాన్ని గుర్తించడానికి ఫ్రెంచి ప్రభుత్వం సంసిద్ధంగావున్నదని స్పష్టంచెయ్యబడవచ్చునని ఈ వర్గాలవారు ఊహిస్తున్నారు.

ఫ్రెంచిప్రభుత్వ దృష్టిలో వియత్‌మిన్‌పక్షం వియత్‌నామ్ ప్రజలలో ఇప్పుడు అత్యధిక సంఖ్యాకులకు ప్రాతినిధ్యం వహించడంలేదు గనక ఒక్క వియత్‌మిన్ పక్షంతోనే సంప్రతింపులు సాగించడానికి ఫ్రెంచి ప్రభుత్వం నిరాకరిస్తున్నదని ఎమ్. బొల్లార్ట్ ప్రకటించవచ్చునని ప్రభుత్వ సన్నిహిత వర్గాలద్వారా లభించిన ఈ ప్రసంగ సారాంశాన్నిబట్టి తెల్లమౌతున్నది.

వియత్‌నామ్‌వారు ఈ సందర్భంలో తమ అభిప్రాయాలను సువ్యక్తం చెయ్యడానికి వారికి వ్యవధినిస్తూ ఈలోగా ఫ్రెంచి అధికారులు ఇండో-చైనాలో జరుగుతున్న యుద్ధాన్ని అంతమొందించడానికి, ఆ యా భాగాల పరిపాలనావ్యవహారాలను తాత్కాలిక పరిపాలక సంఘాలకు అప్పగించడం ద్వారా రాజకీయంగా ప్రశాంత పరిస్థితిని స్థాపించడానికి, యథాప్రకారం కృషి సాగించవచ్చునని ఈ వర్గాలవారు సూచిస్తున్నారు.

ఆర్థిక, రాజకీయ, సైనిక వ్యవహారాలలోనిష్పక్షపాతదృష్టితో ఇండో-చైనా, ఫ్రాన్సులమధ్య అత్యంత సన్నిహిత అనుబంధాలు యేర్పడివుండడానికి అనువుగా శ్రద్ధ వహించే నిమిత్తం ఇండో-చైనీస్ ఫెడరేషనుకు ఫ్రెంచి హైకమిషనరే అధ్యక్షుడుగా వుండాలనికూడా ఎమ్. బొల్లార్ట్ ప్రకటించవచ్చునట.

### ఫ్రెంచి వలసదేశ శాఖామంత్రి ప్రకటన

పారిస్, ఆగస్టు 27—

ఫ్రెంచి వలసదేశ శాఖామంత్రి ఎమ్. మేరియస్ మౌటెట్ త్వరలోనే ఇండో-చైనాలో ఫ్రెంచి హైకమిషనర్ ఎమ్. ఎమిలీ బొల్లార్ట్ చెయ్యనున్న రేడియో ప్రసంగంలో ఇండో-చైనాలో శాంతిస్థాపనకు ఒక ముఖ్యమైన ప్రతిపాదన [illegible] నేడిక్కడ [illegible] తెలియజేశారు.

ఆయనింకా ఇలా అన్నారు:

"ఫ్రెంచి హైకమిషనర్ చెయ్యబోయే ప్రకటనలో ఇండో-చైనా విషయంలో ఫ్రెంచిప్రభుత్వం అవలంబిస్తున్న [illegible] శాంతి. స్వేచ్ఛలతో కూడిన కొన్ని ఉత్తమ విధానం వివరించ బడుతుంది.

"ఇండో-చైనాలో వెనుక ఏమి జరిగిందో దానితో మన కిప్పుడు నిమిత్తంలేదు. గతాన్ని విస్మరించి మేము ఇండో-చైనాలో నిజమైన శాంతిని సంస్థాపించాలని వాంఛిస్తున్నాము."

## వియత్‌నామ్ సమైక్యత
### జాతీయ యూనియన్ ప్రతినిధి సూచన

సైగాన్, ఆగస్టు 27—

వియత్ నమీస్ ప్రజల సంపూర్ణ సమైక్యత సాధించబడాలంటే ఇండో-చైనాలోని జాతీయ యూనియన్ పక్షం, డాక్టర్ హోచిమిన్ నాయకత్వంక్రింద పనిచేస్తున్న వియత్‌నామ్ ప్రభుత్వం ఏకం కావలసి వున్నదని నిన్న జాతీయ యూనియన్ రాజకీయ పక్ష ప్రతినిధి గూయెన్‌వాన్ శామ్ వియత్‌నామ్‌ప్రతిఘటన సంఘంవారికిసూచించారు.

గూయెన్ వాన్ శామ్ వియత్‌నామ్ ప్రతిఘటన సంఘానికి పంపిన లేఖలో జాతీయ ప్రతిఘటనోద్యమం ప్రధానాంగమైన వియత్‌మిన్ ప్రతినిధులు, మాజీ చక్రవర్తి బావోడై పునరాగమనాన్ని సమర్థించే జాతీయయూనియన్ పక్ష ప్రతినిధులు ప్రస్తుతం బావోడై చక్రవర్తి నివసిస్తున్న హాంగ్‌కాంగ్‌లో త్వరలోనే కలుసుకొని దీనిని గురించి ఇంకా సమగ్రంగా చర్చించడం మంచిదని కూడా సూచించాడు.

## పాకిస్తాన్ మంత్రులకు 2500 జీతం

(మన విలేఖరి)

కరాచీ, ఆగస్టు 27—

ఆదాయం పన్ను, ఇంటికింద ఇచ్చే అలవెన్సుపోను నెలకు 2500 రూపాయలు జీతంగా ఒక్కొక్క పాకిస్తాన్ మంత్రికి రాగలవని తెలుస్తున్నది. ఇంతవరకు మంత్రులందరికి కారులు ఇవ్వబడలేదు. అయితే అందరికి పాకిస్తాన్ ప్రభుత్వం కారులు ఇవ్వబోతున్నది. ఇందుకు పేటుకోసం కొంత వారివద్దనుంచి తీసుకొంటుంది.

## పర్షియా ప్రధాని రాజీనామా

టెహరాన్, ఆగస్టు 27—

పర్షియా పార్లమెంటు ఎన్నికల పిమ్మట ప్రధాని రాజీనామా యివ్వాలని చట్టంలోగల నిబంధన ప్రకారం, ప్రధాని ఖవమ్ సుల్తానే నేడు రాజీనామా చేశారు.

కొత్త మంత్రివర్గం త్వరలో యేర్పాటుగలదని భావింపబడుతున్నది.

## ఇండోర్ కొత్త ప్రధాని

ఇండోర్, ఆగస్టు 27—

మూడేండ్లవరకు ఇండోర్ సంస్థాన ప్రధానిగా శ్రీ యస్. సి. మెహతా నియమించబడినట్టుగా నేడు అధికార ప్రకటన వెలువడింది. శ్రీ మెహతా లోగడ బరోడారాష్ట్రంలో ఉద్యోగంచేశారు.

## అలహాబాద్ హిందూమహాసభ నాయకుల విడుదల

అలహాబాద్, ఆగస్టు 27—

జిల్లా మేజస్ట్రేటు ఉత్తరువుల ప్రకారం అలహాబాద్ హిందూమహాసభానాయకులు తొమ్మిదిమంది నేడు విడుదల చేయబడ్డారు. వీరిలో పండిట్ గోపీనాథ్ కుంజ్రూ కూడా వున్నారు.

అలహాబాద్ హిందూమహాసభ ఉపాధ్యక్షుడు శ్రీ బిందేశ్వరీ ప్రసాద్, శ్రీ ఖిసాం తివారీలు విడుదల చేయబడలేదు. వీరిపై యింకా విచారణ జరుగుతున్నవి.

పర్లెక్సు ఫౌంటెన్ సిరా
విదేశ సిరాలలో అన్నిటికి లలోనూ పోటీ చేయగల నాణ్యమైన సిరా

మిక్కిలి నాణ్యమైన సిరా అనుటకు సందేహమేమి?
ఈ వ్యాపారం [illegible]
నేడే ఒకసారి సిరా కొని
నాణ్యమును పరీక్షించండి
అన్నిచోట్లా లభిస్తుంది.
నేషనల్ ప్రొడక్ట్సు ఎంపోరియం,
గూడూరు :: నెల్లూరుజిల్లా.

నేడే మూడవ సంచిక వెలువడింది

ఆంధ్రరిపబ్లిక్

విడి ప్రతి మూడు అణాలు
సం॥ చందా 10 రూపాయలు

వివరాలకు: ఆంధ్ర రిపబ్లిక్, గుంటూరు

విందు విడిగా

అడయారు మర్రిచెట్లు, లైట్‌హౌస్, జెమినీ స్టూడియోం, హైకోర్టు వగయిరా అన్నీ చూచి తీరాలి. మద్రాసు చిత్రాలబుక్కులో అలాంటివెన్నో చూడగలరు. వెల రు. 1 పుస్తకాలం, మైలాపూర్ మద్రాసు అని వ్రాయండి.

## మద్రాసు స్మాల్‌కాజ్ కోర్టు

స్యూట్ నం. 2209 ఆఫ్ 1947

టి. కె. శివన్నయ్య—వాది

టి. కె. మునిస్వామి చెట్టి, వెంకటప్పచెట్టి కుమారుడు — ప్రతివాది

ప్రతివాదినుంచి రు. 268-1-3 ను, ఖర్చులను రాబట్టటం నిమిత్తం తీసుకువాబడిన ఈ దావా అంతిమ పరిష్కారం నిమిత్తం 29-8-1947 వ తేదీ పగలు 10-45 గంటలకు గౌరవనీయులైన ప్యూనీ జడ్జి ఎదుట పోస్ట్ చేయబడింది.

ఎ. పి. మందరాచారి,
వాదితరపు అడ్వొకేటు.
12, వెంకటరాయర్ స్ట్రీట్, పి. టి. మద్రాసు.

## నోటీసు

31-3-1948తో అంతమొందే సంవత్సరానికి కార్పొరేషన్ పనివారికి యూనిఫారమ్ దుస్తులు కుట్టి సప్లయిచేయడానికి పంపే టెండర్లను మద్రాసు కార్పొరేషన్ కమిషనర్ 1947 సెప్టెంబర్ 6 వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరిస్తారు.

ఈ కాంట్రాక్టు సందర్భంలో టెండర్ ఫారాలు, షెడ్యూల్ వగైరాలను రు. 1 చొప్పున మద్రాసు కార్పొరేషన్ డిప్యూటీ కమిషనరుకు చెల్లించి పొందవచ్చును.

మద్రాసు కార్పొరేషన్, 27-8-47. — పి. నరసింహమ్, కమిషనర్.

## టెండర్ నోటీసు

### నంద్యాల మునిసిపాలిటీ

నంద్యాల మునిసిపాలిటీలోని వివిధములైన రోడ్ల మరమ్మతులు, ఇతర పనులకుగాను టెండర్లు 8-9-47 తేదీ సాయంత్రం 4 గంటలకు లోగా కమిషనరు, మరియు స్పెషలు ఆఫీసరువారిచే తీసుకోబడును. టెండరు షరతులు, యితర వివరములు వలయువారికి వుచితముగా పంపించబడును.

నంద్యాల, 28-8-47. (సం) ఎస్. వి. జగ్గారావు, కమిషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు

## మద్రాసు కార్పొరేషన్

### వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్

కాంట్రాక్ట్ ఎం. డబ్ల్యు. ఎస్. నం. 12

## టెండర్ నోటీసు

విల్లివాకం, కిల్‌పాక్‌ల మధ్య మేసనరీ కాన్‌డూయిట్‌లో ఒక భాగం నిర్మాణం సందర్భంలో 50,000 ఘనపుటడుగులు ఏటి ఇసుకను వెంటనే సరఫరా చేయడానికి పంపే టెండర్లను మద్రాసు కార్పొరేషన్ కమిషనర్ 1947 సెప్టెంబర్ 5 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలవరకు స్వీకరిస్తారు.

టెండర్ ఫారములను, అవసరమైన సరకు స్పెసిఫికేషన్ వివరాలను పెట్టు ఒకటికి రు. 2/- చొప్పున మద్రాసు కార్పొరేషన్ వాటర్ వర్క్స్ ఇంజనీర్‌కు చెల్లించి పొందవచ్చును. ఇట్టి ఫారములలో పంపిన టెండర్లనుగురించే ఆలోచించబడుతుంది.

ప్రతి టెండర్‌తోను టెండర్ డిపోజిట్‌గా రు. 300/-ను కార్పొరేషన్ ట్రెజరీలో జమకట్టి వట్లు ఒక చెలాన్ రశీదునుకూడా చేర్చి పంపాలి.

రిప్పన్ బిల్డింగ్స్, మద్రాసు, 26, ఆగస్టు 1947. — పి. నరసింహం, కమీషనరు.

## ప్రకటన

ఈ క్రింది ప్రదేశాలలో మా దినపత్రికల అమ్మకానికి ఏజెంట్లు కావలెను.

నిడుమోలు, అంగలూరు, పుయ్యూరు, పామర్రు, వీరంకిలాక్, పెంటపల్లి, పేటపాలెం.

నిజామాబాదు, హుజూర్‌నగర్, నిర్మల్ (హైదరాబాదు సంస్థానం)

గుత్తి, ఉరవకొండ (అనంతపురం జిల్లా)

అత్తిలి (పశ్చిమగోదావరిజిల్లా)లో మా దినపత్రికల అమ్మకానికి ఒక ఏజెంటు కావలెను.

మేనేజర్,
"ఆంధ్రప్రభ"

ఆంధ్రప్రభ
అధిక ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1947 ఆగస్టు 29, శుక్రవారం

# బ్రిటన్‌కు బహూకరణ

బ్రిటిష్‌వారైన ఇండియన్ సివిల్ సర్వెంట్‌తో మనం సర్వసాధారణంగా ఏకీభవించలేము. అతడు పింఛను తింటున్నవాడైతే మరీని.

రిటైరైన ఈ ఇండియన్ సివిలియనుల బుద్ధి వక్రమైనా, కాకపోయినా, దృష్టి మాత్రం పూర్తిగా వక్రం. పింఛను పుచ్చుకోగల లోపల ఏ ముప్పై, నలభై సంవత్సరాలు మన దేశంలో నివసించినా, మానవునితో, మానవునిగానే మనతో వీరికి సంబంధం మృగ్యం. తాము అధికులమని అనుకొనడం, తాము ఊహించుకున్న ఆధిక్యానికి తగినట్టు తమ చుట్టూ గోడలు కట్టుకోవడం, తమ తాబేదారులనుబట్టి, తమ ఆశ్రితులనుబట్టి మన మొత్తం జాతికి విలువ కట్టడం—ఇది వీరికి పరిపాటి.

నక్క వినయంతోను, కుక్క విశ్వాసంతోను కూడి—తమకు సుపరిచితమైన ప్రపంచమే భారతదేశమని వారి భావన. ఈ భావనకు అనుగుణమైన ధోరణిలోనే స్వదేశానికి చేరిన పిమ్మట భారత సమస్యలనుగురించి, "లండన్ టైమ్సు"కు వీరు లేఖలు వ్రాస్తూ వుంటారు; ఈస్టిండియా అసోసియేషన్ మొదలైన సంస్థల వేదికలపైనుంచి ఉపన్యాసాలు చేస్తుంటారు.

ఇండియాలో తాము చూచింది—తమకు తెలిసింది—తమ ఆఫీసు రూముకు, తమ అధికార విధులకు—సంబంధించిన మేరకే ఆయినప్పటికీ, మొత్తం దేశాన్ని గురించి మాట్లాడ్డానికి వారు ఉద్యుక్తులౌతారు. పైగా, తాము పింఛను "భోంచెయ్యడాన్ని" ప్రారంభించి ఏ పాతికేళ్ళో అయినా, తమకు తెలిసిన ఇండియాలో ఈ పాతికేళ్ళలో ఎంతో కొంత మార్పు వచ్చిందని వీరు ఒప్పుకోరు; లేదా, ఒప్పుకోలేరు.

అయినప్పుడు ఈ పింఛనుదార్ల అవాకులతో చవాకులతో మనం ఎలా ఏకీభవించగలము? కాని, లండన్ "డెయిలీ టెలిగ్రాఫ్" పత్రికకు లేఖ వ్రాస్తూ, ఇండియాలో గల బ్రిటిష్‌వారి లోహ, శిలా విగ్రహాలను ఇంగ్లండుకు చేర్పించుకొనదగునని చెప్పిన ఇండియన్ సివిలియన్ పింఛనుదారుతో మనం ఏకీభవించకుండా వుండలేము.

ఇది దన్నట్టు, ఈ విగ్రహాలు మన పారతంత్ర్య చిహ్నాలు. అంచేత ఇవి మనకు కేవలం లజ్జాకరాలు.

క్లైవ్, వారన్ హేస్టింగ్స్, ఎలింబరో, లారెన్స్, వెల్లింగ్డన్, కానింగ్, నీల్, రాబర్ట్స్, ఛెమ్స్‌ఫర్డ్, రీడింగ్, ఇర్విన్, వెల్లింగ్టన్, వేవెల్ మొదలైనవారు ఇండియాలో బ్రిటిష్ సామ్రాజ్య సంస్థాపకులో, సంరక్షకులో, పరిపాలకులో అయినందువల్ల బ్రిటిష్‌వారికి గౌరవనీయులేమోగాని, మనకు వీరు పూర్తిగా కంటకప్రాయులు. అంచేత వీరి చిత్రాలనేమి, వీరి విగ్రహాలనేమి, మన పబ్లిక్ బిల్డింగులనుంచి, పబ్లిక్ రోడ్లపైనుంచి తొలగించివెయ్యడమే కాకుండా, మన దేశ చరిత్రనుంచి కూడా వీరి పేర్లను వాటి ప్రస్తుతపు గౌరవనీయ స్థానంనుంచి తొలగించడం మన విధి.

1857 నాటి ప్రథమ భారత స్వాతంత్ర్య సమర సందర్భంలో అమానుషంగా వర్తించిన కర్నల్ నీల్ విగ్రహాన్ని మద్రాసులోని మౌంట్‌రోడ్డునుంచి మ్యూజియంలోకి మార్పినట్టుగా, వీటిని ప్రజాదృష్టినుంచి కొంత మరుగుపరచడమైనా చాలదు వీటిని తుత్తునియలు చేసివెయ్యవలసిందే!

ఈ పని జరపవలదని, వీటిని తమకు బహూకరించమని "డెయిలీ టెలిగ్రాఫ్"లో కోరబడినట్టు బ్రిటిష్‌వారు కోరితే, ఈ "తుక్కు" నంతటినీ నెత్తిని వేసుకుపొమ్మని వారికి అనుమతి నివ్వడానికి మన కెట్టి అభ్యంతరం వుండగూడదు.

4 వ పేజీ తరువాయి

# ఇండియా రాజ్యాంగపరిషత్తు

వందుకు శ్రీ కె. యం. మున్షీని, సర్దార్ పటేలును ప్రశంసిస్తున్నానని చెప్పారు.

ప్రత్యేక నియోజకవర్గాలు కావాలని పార్సీలు ఎన్నడు వాంఛించనందుకు చాలా సంతోషిస్తున్నానని శ్రీ ఆర్. కె. సిధ్వ చెప్పారు.

శ్రీ జయపాల్‌సింగ్ ఆదిమనివాసుల తరఫున ఇలా అన్నారు.

"1935 వ సంవత్సర చట్టం క్రింద, వివిధ రాష్ట్ర శాసనసభలలో 24 మంది ఆదిమనివాసుల ప్రతినిధులు వుండేవారు. కేంద్ర శాసన సభలో ఒక్క ప్రతినిధికూడా వుండేవారు కారు. ప్రస్తుతం ప్రతిపాదించబడిన పద్ధతి ప్రకారం ఇంతకు పదిరెట్ల మంది శాసనసభలలో ప్రతినిధులుగా ఎన్నుకోబడగలరు.

సంస్థానాలలో ఆదిమనివాసుల ప్రతినిధులు లేనందుకు నేను చాలా విచారిస్తున్నాను. కేంద్ర ప్రభుత్వోద్యోగాలలో, షెడ్యూల్ తరగతుల వారికి కొన్ని స్థానాలను ప్రత్యేకించి, ప్రత్యేక స్థానాలు అవసరమైన ఆదిమనివాసులను పూర్తిగా వదలివేసినందుకు కూడా విచారిస్తున్నాను."

## సలహాసంఘం సిఫారసులు

సలహాసంఘం చేసిన సిఫారసులను పరిషత్తు క్లాజులవారీగా పరిశీలించింది.

కేంద్ర, రాష్ట్ర శాసనసభలకు జరిగే అన్ని ఎన్నికలలోని, ముస్లిములకు ప్రత్యేక నియోజకవర్గాలను యేర్పాటుచేయాలని మిస్టర్ బి. పోకర్ సాహెబ్ బహదూర్, ఒక సవరణను ప్రతిపాదించారు.

## "గతాన్ని విస్మరించండి"

మిస్టర్ పోకర్ సాహెబ్ యిలా అన్నారు.

"ప్రత్యేక నియోజకవర్గాలు వాంఛనీయంకాదనీ, అసలు వీటివల్లనే, యింతవరకు దేశం అనేక కష్టాలపాలు కావలసి వచ్చిందని అనేకమంది దృఢంగా విశ్వసిస్తున్నారని నాకు తెలుసు. కాని, గతాన్ని విస్మరించి, అన్ని వర్గాలవారికి సంతృప్తికరంగా, రాజ్యాంగనిర్మాణం చేయడమే మన కర్తవ్యంగా గుర్తించమని పరిషత్తుకు నా విజ్ఞాపన. దేశపరిపాలనలో తమకు అధికారం లేదని, ఏముఖ్యమైన వర్గము భావించేటట్టుగా ప్రవర్తించకూడదు. కొన్నికొన్ని హక్కులను కోరడంలో మైనారిటీవర్గం సముచితంగా ప్రవర్తించడం లేదని మెజారిటీ భావించినప్పటికీ, యిచ్చి పుచ్చుకొనే పద్ధతిని అనుసరించి, ఉదారంతో ప్రవర్తించాలి. అలా చేసినందువల్ల మెజారిటీవారికి తరిగేదేమీవుండదు. ఎప్పటికైనా మెజారిటీ మెజారిటీగానే వుంటుంది. మైనారటీ మైనారటీగానే వుంటుంది. అందువల్ల, ముస్లిముల యధార్థప్రతినిధులే ముస్లిముల తరఫున శాసనసభలలో పాల్గొనేటట్టుగా ముస్లిములకు ప్రత్యేక నియోజకవర్గాలను యేర్పరచాలని కోరుతున్నాను. లోగడ కాంగ్రెస్‌కు, ముస్లింలీగ్‌కు ఏ విధమయిన విభేదాలు వున్నప్పటికీ అవన్నీ సమసిపోయినాయి ముస్లిములకు ప్రత్యేకనియోజకవర్గాలను యేర్పాటుచేయడమే అన్నివిధాల శ్రేయోదాయకం."

శ్రీ అనంతశయనం అయ్యంగారు ఇలా అన్నారు:

"మిస్టర్ పోకర్‌సాహెబ్ ప్రసంగం నాకు ఆశ్చర్యం కలిగించింది. మైనారటీలకు సలహాసంఘం కల్పిస్తున్న రక్షణలు, యితర దేశాలలోని మైనారటీలు అనుభవిస్తున్నారా? అని ప్రశ్నిస్తున్నాను. వారిని బుజ్జగించడానికే మనం అన్ని విధాల ప్రయత్నిస్తున్నాము. 1857 వ సంవత్సరంలో స్వాతంత్ర్యం కొరకు సమైక్యంగా పోరాడిన హిందూ, ముస్లిముల మధ్య ఈప్రత్యేక నియోజకవర్గాల వల్లనే విభేదాలు పుట్టాయి. ప్రత్యేక నియోజక వర్గాలకు అనుమతిస్తే ప్రతి గ్రామంలోను "పాకిస్థాన్"లను స్థాపించినట్టవుతుంది. ఇతర వర్గాలతో చేతులు కలిపి, నవీన పద్ధతులపై ప్రభుత్వాన్ని నిర్మించాలని ముస్లిములకు నా విజ్ఞప్తి."

శ్రీ మహవీర్ త్యాగి మాటాడుతూ, పాకిస్థాన్ కూడా భూతల స్వర్గంగా మారిపోయిందనీ మత విభేదాలు పాటించబడవని మిస్టర్ జిన్నా కూడా వివరించాడని చెప్పారు. కొన్ని కొన్ని యితర వర్గాలకు కొన్ని ప్రత్యేక స్థానాలు కొంతకాలం పంకైనా కల్పించడం తన కిష్టంలేదనీ, అయినా వెనుకపడివున్న వారికి అటువంటి సౌకర్యాలు చేయిస్తే తనకు అభ్యంతరంలేదనీకూడా ఆయన చెప్పారు.

ప్రత్యేక నియోజకవర్గాలను రద్దు చేసినందుకు, సలహాసంఘాన్ని, సర్దార్ పటేల్‌ను శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు అభినందిస్తూ, విభజనకు దారితీసిన దుష్పరిణామాలన్నీ ప్రత్యేక నియోజకవర్గాలవల్లనే సంప్రాప్తించాయనీ, ప్రత్యేక తత్వాలను ఎన్నడు ప్రోత్సహించకూడదని, చివరకు యివి తొలగించబడినందుకు తాను చాలా సంతోషిస్తున్నాననీ చెప్పారు.

## ప్రత్యేక నియోజకవర్గాలవల్ల ప్రమాదమేమీ లేదు

చౌదరి ఖ్యాలీకుజ్జమాన్ యిలా అన్నారు:

"ప్రత్యేక నియోజకవర్గాలనుంచి, అనేక సంవత్సరాలుగా వాదోపవాదాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం కొత్తగా చెప్పవలసిందేమీలేదు. మూడవ పక్షం (బ్రిటిష్‌వారు) లేనందే ప్రస్తుతం గమనించవలసిన విషయం. ఈ విషయాన్ని మనసులో వుంచుకొని సరైన దృక్పథంతో సమస్యను పరిశీలించేటట్టయితే, ప్రత్యేక నియోజక వర్గాలవల్ల ఏ విధమైన హానీ వుండబోదని విస్పష్టమవుతుంది. మూడవపక్షం దేశంనుంచి వైదొలగిపోయింది కనుక, ఇకముందు ఏ అవాంతరం వచ్చినా, ముస్లింలీగిస్టు సర్దార్ పటేల్‌వద్దకే వెళ్తాము.

మీరే యిప్పుడు మైనారిటీలకు భాగ్యవిధాతలయారు. తమ ప్రతినిధులను ఎన్నుకోడానికి ముస్లిములకు పూర్తిగా అధికారం యివ్వడంవల్ల మాకు ఏ విధమైన హాని కలుగుతుంది? చివరకు ఏమి జరిగినా, తమ కిష్టానిష్టాల తీర్పుమని పాకిస్థాన్‌కుకూడా వాడు వెళ్లబోరు ఈ విషయాన్ని పరిశీలించేటప్పుడు ప్రస్తుత పరిస్థితిని గమనించవలసిందని నా ప్రార్థన.

"దేశంలో అనేకమంది ప్రజలు ఈ ప్రత్యేక నియోజకవర్గాలకు ప్రతికూలంగా వున్నారని నాకు తెలుసు. మైనారిటీగానే మేము యిక్కడ నివసించవలసివున్నది కాని, అంతమాత్రంచేత, మా అభిప్రాయాలను గురించి చెప్పడానికి మాకు హక్కులేదు పోలేదు."

పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ యిలా అన్నారు.

మైనారిటీలపట్ల నేను యిలా సానుభూతితో వుంటాను. దేశపరిస్థితులలో కలిగిన పరిణామాలను గ్రహించమని ముస్లిములకు విజ్ఞప్తి చేస్తున్నాను.

మైనారిటీల విశ్వాసాన్ని కూడా చూరగొన్నప్పుడే ప్రజాస్వామ్యం! ఆశయాలు సిద్ధిస్తాయి. ప్రతివ్యక్తికీ భౌతిక ప్రయోజనాలు మాత్రమేకాక ఆధ్యాత్మికమైన ఆత్మగౌరవం కూడా కలిగేటట్టు దేశంలోని ప్రజలందరు ఆదరించాలి. న్యాయబుద్ధితో మాత్రమే కాక, మైనారిటీల పట్ల సద్భావంతో కూడా మెజారిటీ ఈ విషయమై నిర్ణయాలు చేయాలి.

"వెనుకటిరోజులలో విదేశపాలకుల పరిపాలన కిందవుండడంచేత, ప్రత్యేక నియోజక వర్గము కోరడం ఎంత సముచితమైనప్పటికీ ముస్లిములు ప్రస్తుతం ప్రత్యేక నియోజక వర్గాలను కోరడం ఆత్మహత్యా సదృశం. విదేశీయులు అధికారంలో వున్నపుడు, వివిధవర్గాలకు చెందిన ప్రతినిధులు, తామే ఆయా వర్గాల నిజమైన ప్రతినిధులమని వ్యవహరించేవారు. "కాని ప్రస్తుత పరిస్థితిలో, ప్రతివ్యక్తి పురోభివృద్ధి చెందడానికి అవకాశాలు వుండాలని ఆతురత పడుతున్నాను అందువల్లనే ప్రత్యేక నియోజక వర్గాలు ముస్లిములకు ఆత్మహత్యా సదృశంఅని చెప్పాను ఇంకా వేరుపడివున్నట్టయితే యిప్పటినుంచే ఘర్షణలు బయలుదేరుతాయి. మైనారిటీలు యింకా మైనారిటీలుగానే వుండటంతో తక్కిన దేశంతో వేరుపడిపోవడం ఒక మహాప్రమాదం.

"ప్రత్యేక నియోజకవర్గాలద్వారా ఎన్నుకోబడేటట్టయితే, దేశవ్యవహారాల స్వభావంలో ముస్లిములకు స్థానమేవుండదు. ప్రత్యేక నియోజకవర్గాల ద్వారా, మైనారిటీలహక్కులు ఎన్నడు రక్షణ యేర్పడజాలదని మిస్టర్ అయ్యే అనేకసార్లు చెప్పారు. అందువల్లనే పాకిస్థాన్ సృష్టించబడింది.

"తక్కినదేశంనుంచి మీ వేరుపడేటట్టయితే మంత్రివర్గంలో మీకు గౌరవప్రదమైనస్థానం లభించదు. సమష్టి బాధ్యతపైనే మంత్రివర్గం పనిచేస్తుంది. మంత్రివర్గంలోని సభ్యుడు సమానమైన నియోజకవర్గాలకు ప్రతినిధ్యం వహిస్తే తప్ప, మంత్రివర్గం దృఢంతన కార్యకలాపాలను నిర్వహించజాలదు. (వినుడు, వినుడు) మీ మీ మత వర్గాలకు ప్రాధాన్యం మా ప్రభుత్వంలో ప్రతినిధ్యం వహించే హక్కును కోల్పోతారా? క్రైస్తవులకు, నవీన సిద్ధాంతాలపై నిర్మితమైనప్రభుత్వం కావాలా, లేక మత సంబంధమైన రాజ్యం కావాలా? మత సంబంధమైన రాజ్యాన్ని ప్రజలు అపేక్షించేటట్టయితే, ఇండియన్ యూనియన్‌లో అది హిందూరాజ్యమే కాగలదు గాని ముస్లిములకు ఇంతకంటె ప్రమాదకరమైనదేమున్నది?

"ఇంకో విషయాన్ని కూడా ముస్లిములు గమనించాలి. ప్రత్యేక నియోజకవర్గాలద్వారా, మెజారిటీవర్గం, మైనారిటీల నుంచి వేరుపడిపోతుంది. అప్పుడు, మెజారిటీ హక్కుల కొరకు ఆందోళన చేసేవారిమూలంగా, ఇంతవరకు మైనారిటీలపట్ల సానుభూతి చూపిన వారుకూడా మెజారిటీ ప్రయోజనాలకోసం తిరిగి రావచ్చు.

"అంతే కాక, ప్రత్యేక నియోజక వర్గాల పద్ధతి అతి పురాతనమైనది. దీనికి కాలదోషం పట్టింది. ఏ ప్రజాస్వామ్యదేశంలోనూ ఈ విధానం అనుసరించబడటం లేదు.

"వెనుకటి అనుభవాన్ని మిస్టర్ పోకర్ సాహెబ్ విస్మరించమని కోరుతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న హింసాకాండ ప్రభావాలు మిస్టర్ తలవంచుకోవలసి వున్నది."

ఇండియన్ యూనియన్ మైనారిటీలను గౌరవప్రదమైన స్థానంలో వుంచవలసివున్నాము మనమందరం ఏకగ్రీవంగా పోరాడినప్పటి జీవిత, సమానత్వ, సౌభ్రాత్ర సిద్ధాంతాలను పాటిస్తూ, అనేక మంది త్యాగాల మూలంగా ప్రాప్తించిన స్వాతంత్ర్యం వలన ఆస్వాదించే దినాలు వచ్చేవరకు మనమందరం సమైక్యంగా కావాలి (హర్షధ్వానాలు).

ఈ సమయంలో, సభలో చర్చ ముగిసింది.

## సర్దార్ పటేల్ సమాధానం

చర్చకు సమాధానమిస్తూ సర్దార్ పటేల్ యిలా అన్నారు.

"ఈ విషయమై ఇంత చర్చ జరగడం నాకు ఆశ్చర్యం కలిగించింది. ఏదో లాంఛనప్రాయంగా, తమకు ప్రత్యేకనియోజకవర్గాలు కావాలని ముస్లిములు ప్రసంగిస్తారని భావించాను. కాని, పరిషత్తు ఈ విషయమై తీవ్రంగా చర్చిస్తున్నదని తలపోయలేదు.

"ప్రత్యేక నియోజకవర్గాలను గురించి మొట్టమొదటగా చర్చలు జరిగిన రోజులు నాకు జ్ఞాపకం వస్తున్నాయి. రాజకీయవ్యవస్థలో, మతాలవారీగా నియోజకవర్గాలు యేర్పడటం మహాప్రమాదమని ఎంతోమంది ముస్లిములు అభిప్రాయపడ్డారు. అసలు ఈ ప్రత్యేక నియోజక వర్గాల వల్లనే, నేడు దేశవిభజన జరిగిందని అనేకమంది ఇంగ్లీష్‌వారుకూడా అంగీకరించారు.

పాకిస్థాన్ నిర్మాణం జరిగిన తర్వాత, ఇక, తక్కిన దేశంలో ఒకజాతి మాత్రమే నివసిస్తుంది. రెండు జాతుల సిద్ధాంతానికి యిక్కడ ఆస్కారం లేదు. ఎటువంటి రక్షణనైనా కలిగిస్తామన్నప్పటికీ "మాకు ప్రత్యేక రాజ్యం" కావాలని ముస్లిములు శఠించారు. సరే; అలాగే కానివ్వండి. కాని తక్కిన దేశంలో ఒక జాతి మాత్రమే వుంటుంది" అని మేము నిశ్చయపరచాము.

పాకిస్థాన్ అన్ని విధాల సౌభాగ్యవంతం కావాలనే నా అభీష్టం దేశాన్ని ఐశ్వర్యవంతం చేయడంలో వారితో మనం పోటీపడదాం. ముస్లిములు సమైక్యంగాను శక్తివంతంగాను వున్నారని మిస్టర్ పోకర్‌సాహెబ్ చెప్పారు ఇది వినడానికి నాకు చాలా సంతోషమయింది. ఇక ప్రత్యేకమైన రక్షణలు కల్పించమని మీకు అడుగనక్కరలేదు. (హర్షధ్వానులు) క్రమపద్ధతులలో సంఘటితం కాని, యితర వర్గాలవారికిమాత్రం రక్షణలు కల్పించవలసివున్నది. అందువల్ల వారిపట్ల ఉదారంగా ప్రవర్తించాలని మా అభీష్టం. ఈరక్షణలను సౌకర్యాలను మీరు చాలాకాలం అనుభవించారు.

బ్రిటిష్‌వారు వైదొలగిపోయారు కనుక.గతాన్ని విస్మరించాలని ఒక సభ్యుడు కోరారు. వారు వైదొలగినా, వారి దుష్ప్రవృత్తులను యిక్కడే వదిలివెళ్లారు. వాటిని మనం నిర్మూలనంచేయాలి.

'ఇప్పటికైనా, తన సవరణను వుపసంహరించుకోమని సభ్యునికి నా విజ్ఞప్తి గతాన్ని మనం విస్మరించామని, అపుడు లోకం భావిస్తుంది (హర్షధ్వానులు.)"

మిస్టర్ పోకర్ సాహెబ్ సవరణను పరిషత్తు తోసివేసింది.

కేంద్ర, రాష్ట్ర శాసనసభలలోని ఎన్నికలన్నీ సంయుక్త నియోజకవర్గాలద్వారా జరగాలనే అసలు ప్రతిపాదనను పరిషత్తు ఆమోదించింది.

సమావేశం మధ్యాహ్నం 3 గంటలవరకు వాయిదాపడింది.

## షెడ్యూల్ తరగతులు

షెడ్యూల్‌లో పేర్కొనబడిన షెడ్యూల్ తరగతులను హిందూసంఘంలోనిభాగంగా పరిగణిస్తూ, శ్రీ కె. ఎం. మున్షీ ప్రతిపాదించిన ఒక సవరణను పరిషత్తు ఆమోదించింది. జాతి, మత, భాషా విభేదాల ప్రసక్తి లేకుండా మైనారిటీలు వుంటూవుంటారనీ, కాని షెడ్యూల్ తరగతులకు ఆర్థికాది కారణాల వల్ల ప్రత్యేక రక్షణలు కల్పించవలసివుంటుందని శ్రీ మున్షీ చెప్పారు. పదిసంవత్సరాల తర్వాత ఈ విషయమై పునర్విచారించవలసిన అవసరం వుంటుందనే నిబంధనను కూడా పరిషత్తు ఆమోదించింది.

సివిల్ షెడ్యూల్‌లోని అనేక విషయాలను చర్చ లేకుండానే పరిషత్తు ఆమోదించింది.

ఉద్యోగాలను తమకు ప్రత్యేకించబడిన స్థానాలలోనేకాక, ఇతర స్థానాలలో కూడా మైనారిటీలు వుద్యోగాలకొరకు ప్రయత్నించవచ్చునని పేర్కొనబడిన నిబంధనపై చర్చను వాయిదా వేయాలని సేఠ్ గోవిందదాస్ పట్టుబట్టారు. కాని, సర్దార్ పటేల్ దీనికిఅంగీకరించలేదు. వీ మధ్య యిలా వాదోపవాదాలు చేస్తుండగా, గడియారం నాలుగున్నర కొట్టింది. ఇక ఎలాగైనా ఈ విషయంపై చర్చ జరగవలసిందేనని చెబుతూ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ సమావేశాన్ని వాయిదావేశారు.

# సింధులో మతవిద్వేషాల పెంపుదల

## కరాచీనుంచి శిక్కుల ఖాళీ

(మన విలేఖరి)

కరాచీ, ఆగస్టు 27—

కరాచీలోవున్న శిఖ్ఖులలో చాలామంది త్వరలోనే నౌకలలో బొంబాయి వెళుతున్నారు. కరాచీనుంచి, బొంబాయికి విమానంలో ప్రయాణంచేయాలంటే వారం రోజుల దాకా ఒక్క టిక్కెట్టు అయినా దొరకనంతగా, ముందుగానే టిక్కెట్లు అన్నీ కొనివేస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వస్తున్నవార్తలు అంతో ఆందోళనకరంగా వున్నాయి. పాత విద్వేషాలు పెరిగిపోతున్నట్టు ఆ వార్తలవల్ల తెలుస్తున్నది. అయితే ఇంతవరకు ఏలాంటి సంఘటనలు జరుగలేదు.

# జపానుపై మిత్రరాజ్య కంట్రోలు సంఘం

## పాకిస్థాన్‌కు సభ్యత్వం యివ్వబడగలదట

వాషింగ్టన్, ఆగస్టు 27—

దూరప్రాచ్య మిత్రరాజ్యాల సంఘం ఈసారి సెప్టెంబరు 4 వ తేదీన సమావేశమైనప్పుడు, జపాను విషయమై అనుసరించదగు విధాన నిర్ణయసంఘంలో పాకిస్థాన్‌కు సభ్యత్వం యివ్వడం సమస్య గురించి చర్చించబడగలదని రాజకీయ వర్గాలవారంటున్నారు.

పాకిస్థాన్ లాంఛనంగా దరఖాస్తు పెట్టినప్పటికీ, పెట్టకపోయినప్పటికీ ఈ సంఘం దానికి సభ్యత్వం యివ్వడం గురించి చర్చించగలదని రాజకీయవర్గాలవారు తలపోస్తున్నారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 27—

ఇండియా మంత్రివర్గసభ నేటి సాయంకాలం 5 గంటలకు గవర్నమెంట్ హౌస్‌లో పండిట్ నెహ్రూ అధ్యక్షతను జరిగింది.

# భోపాల్ నవాబు ముఖాన్నే పొడుపొడవలేదు: ఆయన అందరితో పాటేనని ప్రకటన

## భోపాల్ సర్వస్వాతంత్ర్యం హాస్యాస్పదమని విమర్శ

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 27—

యూనియన్ ప్రవేశ నియమావళిపై సంతకం పెట్టి, ఇండియన్ యూనియన్‌లో తాను చేరిన విషయమై వివరిస్తూ భోపాల్‌నవాబు చేసిన ప్రకటన రాజ్యాంగ పరిషత్తు లాబీలలో నవ్వు పుట్టించింది. (భోపాల్‌నవాబు ప్రకటనను నిన్ననే "ఆంధ్రప్రభ" ప్రచురించింది) ఆగస్టు 14 వ తేదీనే యూనియన్ ప్రవేశ నియమావళిపై భోపాల్ నవాబు సంతకంపెట్టారు ప్రకటనలో తాను సర్వస్వతంత్రుడననీ అప్రతిమ ధీరోనే సంతకం చేసినానని భోపాలునవాబు వివరించారు. ఆగస్టు 14 వ తేదీ నాటికి ఇంకా బ్రిటిష్ ప్రభుత్వం సార్వభౌమాధికారం రద్దుకానేలేదు అనాడు రాజప్రతినిధిగా లార్డ్ మౌంట్‌బాటెన్ వుండనేవున్నాడు. కాగా, ఆ రోజున తాను సర్వస్వతంత్రుడనని భోపాల్‌నవాబు ప్రకటించడంతో అందరు పక్కున నవ్వారు.

తనను నమ్ముకొన్న ఇండోర్ మహారాజాను, భోపాల్ నవాబు అన్యాయం చేశారు. అందుచేత తనకు ఇండోర్ మహారాజా కిమ్మనకుండా అనేక షరతులను ఆమోదించి యూనియన్‌లో చేరవలసి వచ్చింది.

భోపాల్ నవాబు కూడా అందరు సంస్థానాధిపతులు సంతకాలు చేసిన యూనియన్ ప్రవేశ నియమావళిపైన, యథారీతి ఒడంబడికలపైన సంతకం పెట్టినాడని, ప్రత్యేకమైన వాటిమీద ఆయన సంతకం పెట్టినాడన్నవదంతి అసత్యమని కూడా తెలుస్తున్నది.

### ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 27—

ఇండియన్ డొమినియన్‌లో భోపాల్ సంస్థానం ప్రవేశం విషయమై భోపాల్ సంస్థాన ప్రభుత్వం చేసిన ప్రకటనలోని భాష కారణంగా కొన్ని వదంతులు బయలుదేరినవని, అవి అన్నీ నిరాధారములని వివరిస్తూ ఇండియా ప్రభుత్వ స్టేట్సు సంస్థానాలశాఖ నేడిలా ఒక ప్రకటన చేసింది

"1947 ఆగస్టు 14 వ తేదీనే యూనియన్ ప్రవేశనియమావళిపైన, యథారీతి ఒడంబడికలపైన భోపాల్ నవాబు సంతకంపెట్టారు. అయితే భోపాల్ సంస్థానం వైసర్రాయి ఒడంబడికలవల్ల ఈ విషయమై అధికార ప్రకటనను కొంత విలంబన చేయవలెనని ఆయనకోరారు. ఇది ఆమోదించబడింది."

"తదితర సంస్థానాధిపతులందరు ఎలాంటి యూనియన్ ప్రవేశనియమావళులపైన, యథారీతి ఒడంబడికలపైన సంతకాలుచేశారో సరిగా అట్టివానిమీదనే భోపాలు నవాబు కూడా సంతకం చేశారు. కాబట్టి ఈ ఒడంబడికలమూలంగా తదితరసంస్థానాలతో యూనియన్‌కు ఎలాంటి సంబంధం వుండగలదో, సరిగా అలాటి సంబంధమే భోపాల్ సంస్థానంతో కూడా యూనియన్‌కు వుండగలదు."

### భోపాల్‌కు జిన్నా సలహా ఇవ్వలేదట

కరాచీ, ఆగస్టు 27—

పాకిస్థాన్ ప్రభుత్వ సమాచారశాఖ ఇలా ఒక ప్రకటన చేసింది:—

"హిందూస్థాన్ యూనియన్‌లో చేరవలసిందిగా భోపాలు నవాబుకు మిస్టర్ జిన్నా సలహాఇచ్చినట్టుగా పత్రికలలో ప్రచురించబడింది. ఇది కేవలం అసత్య ప్రకటన నిజానికి ఈ వార్తలోనే ఆ వదంతి నిరాధారమని తెలగల సూచనలున్నవి. ఆగను 14 వ తేదీనే యూనియన్ ప్రవేశ నియమావళిపై భోపాల్‌నవాబు సంతకం పెట్టినాడని వివరించబడింది. ఆగస్టు 22 వ తేదీన మిస్టర్ జిన్నాను చూడడానికి భోపాల్‌నవాబు వచ్చారు. కేవలం చుట్టం చూపుగానే భోపాల్ నవాబు ఇక్కడికి వచ్చారు.

1 వ పేజీ తరువాయి

# పంజాబ్ రాష్ట్ర పరిస్థితి

టించారు. జిల్లా గ్రామాలలో పరిస్థితి ప్రశాంతంగానే వున్నట్లు అధికారులు తెలుపుతున్నారు.

అమృతసర్ గ్రామాల సరిహద్దులవద్ద ముస్లిం నేషనల్ గార్డ్ దళాల కృషికూడా ప్రమాదకారణమే ఔతున్నది. ముస్లిం ప్రాంతాలమీదుగా వెళ్లే ఆర్తులు హింసింపబడుతున్నారు.

ముస్లిం ఆర్తులకు, మహమ్మదీయేతరఆర్తులకు సహాయార్థం తూర్పు పంజాబ్ ప్రభుత్వం రాష్ట్రం అంతటా ఆర్తరక్షణ కేంద్రాలను స్థాపిస్తున్నారు. ప్రభుత్వం రైళ్లలోను, రోడ్లమీదుగాను ఆర్తులను సురక్షిత ప్రాంతాలకు చేర్చుతున్నారు.

తూర్పు పంజాబ్ గవర్నర్ నేడు ప్రధాన మంత్రితోసహా హోషియార్‌పూర్ జిల్లాకు వెళ్లారు.

## వాలంటీర్లుగా చేరాలని ముస్లిం యువకులకు విజ్ఞప్తి

లాహోరు, ఆగస్టు 27—

పశ్చిమ పంజాబ్‌లోని విద్యావంతులగు ముస్లిం యువకులు రాష్ట్రంలో ఆర్తరక్షణ యత్నాల సందర్భంలో వాలంటీర్లుగా పనిచేయాలని మిస్టర్ హమీద్ నైజామీ విజ్ఞప్తిచేశారు. ఆర్తరక్షణ సమస్యల సందర్భంలో పంజాబ్ ప్రభుత్వం నియమించిన అనధికార సలహాసంఘానికి మిస్టర్ నైజామీ కార్యదర్శి.

## ఇండియా పాకిస్థాన్ల మధ్య సరకుల రవాణాకు అంతరాయం

### పంజాబ్‌లో కల్లోల కారణంగా

న్యూఢిల్లీ, ఆగస్టు 27—

పంజాబ్‌లో కల్లోలిత ప్రాంతాలమీదుగా రైళ్ళు ప్రయాణం చేయడానికి అవాంతరాలు ఏర్పడినందున, వాటికి రెండు వైపులా దాదాపు 13,000 గుడ్సు వేగన్లు నిలిచిపోయినవి తత్ఫలితంగా ఇండియా, పాకిస్థాన్‌లమధ్య ఆహారధాన్యాలు మున్నగు ప్రధాన వస్తువుల రవాణాకు కూడా విఘాతంకలిగింది. సర్వసాధారణంగా ఢిల్లీకి యు. పి., రాజపుత్ర స్థానాలలో కొన్ని ప్రాంతాలకు గోధుమలు, ఉప్పు, పెట్రోల్ మున్నగునవి పాకిస్థాన్‌నుంచే లభిస్తున్నవి. ప్రస్తుతం రైళ్ళు మామూలుగా నడిచేవరకు ఈ సరకులు ఢిల్లీకి ఇక లభించవు పాకిస్థాన్‌కు కావలసిన వస్త్రాలు, నేలబొగ్గు, ఇండియన్ యూనియన్ నుంచి సరఫరా కావలసిందే. ఈ సరకు వేగన్లలోకి ఎక్కించబడివున్నది. కాని, ప్రస్తుత పరిస్థితి ఫలితంగా సరకు రవాణా కాకుండా నిలిచిపోయివున్నది.

ప్రస్తుత పరిస్థితిలో పంజాబ్‌లో కల్లోలిత ప్రాంతానికి ఇవతల వైపున, అవతల వైపున వున్న గూడ్సు రైళ్లను నడపడానికి రైల్వే పనివారు సిద్ధంగా వున్నారట పాకిస్థాన్ ప్రభుత్వం యూనియన్ ప్రభుత్వం ప్రస్తుతం ఆర్తులను సురక్షిత ప్రదేశాలకు చేర్చడానికే శీఘ్రంగా కృషి చేస్తున్నవి గనుక గూడ్సు రైళ్లను నడపడానికి తప్పనిసరి ఇంజనులు లభించవు. గూడ్సు రైళ్లు త్వరలో నడిచే ఏర్పాటుచేయడానికికూడా వారికి సావకాశము

## తూర్పు పంజాబ్ నగరాలలో ప్రశాంతి

జలంధర్, ఆగస్టు 27—

అమృతసర్, జలంధర్, హోషియార్‌పూర్, ఫిరోజ్‌పూర్ నగరాలలో ప్రశాంత పరిస్థితి ఏర్పడినట్లు తూర్పుపంజాబ్ ప్రభుత్వం నేడిరాత్రి ప్రకటించింది.

గ్రామాలలోకూడా క్రమక్రమంగా పరిస్థితి చక్కబడుతున్నది. పశ్చిమ పంజాబ్ నుంచి వస్తున్న ఆర్తులు అక్కడి స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలను గురించిన వార్తలను ఇక్కడ వ్యాపింపజేయడం ప్రమాదకరంగానే వున్నది.

## తూర్పు పంజాబ్‌లో పఠానుల రక్షణసమస్య

### శ్రీ శ్రీప్రకాశగారివద్దకు సరిహద్దు రాష్ట్ర ముస్లిముల రాయబారం

లాహోరు, ఆగస్టు 27—

సరిహద్దు ప్రభుత్వ ప్రతినిధులు, రాష్ట్రీయ ముస్లింలీగ్ ప్రతినిధులు నేడు మిస్టర్ జి. హెచ్. కయానీ నాయకత్వంకింద నిన్న లాహోరుకు వచ్చారు వారు పాకిస్థాన్‌లోని ఇండియన్ హైకమీషనర్ శ్రీ శ్రీప్రకాశ, సర్దార్ సంపూరణ్ సింగ్ (డిప్యూటీ హైకమీషనర్)ల వద్దకు రాయబారం వెళ్ళి, తూర్పు పంజాబ్‌లోని పఠానులను ఖాళీచేయించవలసిన సమస్యను గురించి వారితో చర్చించారు ఇందుకు వీలైనంత త్వరలో తగు ఏర్పాటుచేస్తున్నట్లు శ్రీ శ్రీప్రకాశగారు రాయబారులకు వాగ్దాన మొసగినారు.

## తూర్పు పంజాబ్‌లో పోలీసు కాల్పులు జరగలేదు

సిమ్లా, ఆగస్టు 27—

తూర్పు పంజాబ్‌లో జలంధర్‌లోగాని, మరే ఇతర కల్లోలిత ప్రాంతంలోగాని మహమ్మదీయులపై పోలీసు కాల్పులు జరిగినట్లు ప్రకటించబడిన వార్త సంపూర్ణంగా అసత్యమని, అలా మహమ్మదీయులు పేర్కొనదగినంతటి తీవ్ర పరిస్థితి రాష్ట్రంలో ఎక్కడా ఎన్నడు లేదనీ ప్రకటించడానికి తూర్పు పంజాబ్ హోంశాఖామంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ యునైటెడ్‌ప్రెస్ వారికి అధికారమొసగినారు

## తాజా వార్తలు

న్యూఢిల్లీ, ఆగస్టు 28—

నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో పంజాబ్ రాష్ట్రాలలో జరుగుతున్న కల్లోలాలను గురించి మాట్లాడుతూ ప్రజలు ప్రతీకారానికి దిగరాదని ఇండియా ప్రధాని నెహ్రూ గట్టిగా హెచ్చరించారు.

వ్యక్తులు ప్రతీకారానికి పూనితే రక్షింపవలసినవారిని రక్షించడం అసంభవం కాగలదని, అవసరమైతే ప్రభుత్వమే ప్రతీకార చర్యలను జరుపగలదని అంతే ఆదియుద్ధమే కాగలదనికూడా పండిట్ నెహ్రూ అన్నారు.

# సోవియెట్ రష్యా హెచ్చరిక

## వీటో అధికారానికి భంగం జరిగితే, మిత్రరాజ్యసమితి విచ్ఛిన్నం తథ్యం

### ఈజిప్టునుంచి బ్రిటిష్ సైన్యాలు బేషరతుగా వైదొలగాలని పోలిష్ ప్రతినిధి ప్రతిపాదన

లేక్ సక్సెస్, ఆగస్టు 27—

అగ్రరాజ్య పంచకం వీటో అధికారానికి భంగం కలిగించాలని ఏ ప్రయత్నం జరిగినప్పటికీ మిత్రరాజ్యసమితి విచ్ఛిన్నం కాగలదని నేడు భద్రతా సంఘంలో రష్యా తిరిగి హెచ్చరించింది.

వీటో సమస్యపై భద్రతాసంఘం చర్చ ప్రారంభించగా, భద్రతా సంఘంలో వోటింగు విధానంగురించి అమెరికన్ ప్రతినిధి తమ ప్రతిపాదనల ముసాయిదాను అందిజేశాడు.

ఈ ప్రతిపాదనలు 13 విషయాలనుగురించి చేయబడ్డాయి. కొద్ది స్వల్ప సందర్భాలలో తప్ప, ప్రపంచశాంతికి భంగం కలగగల సమస్యల పరిష్కారం సందర్భాలలో అగ్రరాజ్యాల అధికారాలను వమ్ము చెయ్యడానికి వీటోను ప్రయోగించరాదని చెప్పి, ఈ ప్రతిపాదనలు వీటో ప్రయోగాన్ని పరిమితం చేస్తున్నాయి.

వీటో అధికారం దుర్వినియోగ పరచబడకుండా భద్రతాసంఘం చర్యలు తీసుకోవాలని గత సంవత్సరం జనరల్ అసెంబ్లీ సిఫారసు చెయ్యడంచేత నేడు ఆ సమస్యపై చర్చ జరగడం అవసరమైంది.

అమెరికన్ ప్రతిపాదనలను పరిశీలించే నిమిత్తం వాటిని నిపుణుల సంఘానికి పంపడానికి భద్రతాసంఘం తీర్మానించింది.

## బెవిన్ నాయకత్వం

సెప్టెంబరు 16 వ తేదీన న్యూయార్క్‌లో జరుగనున్న జనరల్ అసెంబ్లీ సమావేశంలో బ్రిటిష్ ప్రతినిధివర్గానికి విదేశాంగమంత్రి బెవిన్ నాయకత్వం వహించగలడని ప్రధాన కార్యదర్శి ట్రిగ్విలీ నేడు ప్రకటించాడు.

## ఈజిప్టు నాయకుని గెంటివేత

### భద్రతాసంఘంనుంచి మూడుసార్లు

ఈజిప్షియన్ సోషలిస్టు ఫెల్లాపార్టీ నాయకుడు అహమ్మద్ కమెల్ కోటబ్ నిన్న భద్రతాసంఘ సమావేశంనుంచి మూడుసార్లు గెంటి వెయ్యబడ్డాడు.

భద్రతా సంఘంలో చర్చలు జరుగుతూ వుండగా ఇతడు భద్రతా సంఘాన్నీ, ఈజిప్షియన్ నాయకుని తూలనాడుతూ అరవడంచేత గెంటి వెయ్యడం జరిగింది. [illegible]

గతవారం భద్రతా సంఘంలో ఈజిప్షియన్ ప్రధాని నొక్రాషీ పాషాపట్ల అసమ్మతి చూపుతూ కేకలువేసిన ఇద్దరు ఈజిప్షియనులు నేటిరాత్రి అతడి బసలో కలుసుకొని అరబిక్ భాషలో తూలనాడడం ప్రారంభించారు. వెంటనే ఒక సైనికుడు వచ్చి కోటబ్‌ను అతడితో వున్నవానిని పట్టుకొని బయటికి గెంటివేశాడు.

కోటబ్‌తో వున్నవాడు ముస్లిం సోదరసమితి సభ్యుడు ముస్తఫా మొమెన్. ఇతడు ఆ సైనికుడితో వాదులాడాడు.

పిమ్మట, వీరిద్దరుకూడా టాక్సీలో వెళ్ళిపోయారు. తిరిగి భద్రతాసంఘ సమావేశం హాలులోకి వచ్చి విలేఖరుల ప్రదేశంలో కూర్చున్నారు. అక్కడినుంచి వెళ్ళిపోవాలని చెప్పగా, "ఇంపీరియలిజం నశించుగాక; మాదేశ స్వాతంత్ర్యం సాధించడానికి ఇక్కడకున్నాము" అంటూ కేకలు వేశారు.

ఈ యిద్దరినీ కూడా సైనికులు బలాత్కారంగా గెంటివేశారు. ఆ తరువాత మళ్ళీ, చల్లగా భద్రతా సంఘం హాలులోకి వెళ్లాలో దూరలిగారు. ఈజిప్షియన్ సమస్యపై బ్రెజిల్ ప్రతినిధి మాట్లాడుతూ వుండగా వీరు లోపలికి వచ్చారు.

కావలా సైనికులు వీరిని గుమ్మంవద్ద ఆపుటకు వెళ్ళి పొమ్మనగా, అరవడంతో మెల్లగా వాదన ప్రారంభించారు. ఇంతలో ఇద్దరు సైనికులు వాళ్ళను కుర్చీలలోనుంచి పైకిలాగగా, వారిద్దరు మళ్ళీ కేకలు వెయ్యడం, ఒకరినొకరు గెంటుకొనడం జరిగింది. ఈ దెబ్బలాటలో కోటబ్, ఇద్దరు సైనికులు, వారితో గల అసిస్టెంటు సెక్యూరిటీ అధికారి మెట్లమీదనుంచి క్రిందపడ్డారు.

ఒకరినొకరు కొట్టుకున్నారు కూడా. కోటబ్ దెబ్బకోర్చుకోలేక చచ్చానురో అన్నట్లు అరిచాడు.

## ప్రధాన కార్యదర్శి హెచ్చరిక

ఈ సమస్యను బట్టి తిరిగి మిత్రరాజ్య సమితి [illegible] ప్రధాన కార్యదర్శి [illegible] హెచ్చరించాడు.

మిత్రరాజ్య సమితి కార్యాలయంలోని కావలా సైనికులు [illegible] అధికారం [illegible] ఈ కార్యాలయంలోకి రాకుండా నిషేధింపబడగలరనీ అన్నాడు.

ఈజిప్టు సమస్యపై ప్రస్తుత భద్రతాసంఘ సమావేశం అత్యంత ప్రధానమైనదనీ, అందుచేత తాను చర్చలను వినడానికి వెళ్ళ దల్చుకున్నాననీ వీరు అన్నారు.

## ఆస్ట్రేలియన్ ప్రతిపాదనకు ఈజిప్టు ప్రధాని అసమ్మతి

[illegible]

...ను ప్రతిపాదించగా, ఈజిప్టు ప్రధాని నొక్రాషీ పాషా యిలా అన్నాడు:

"బ్రిటిష్ వారితో కాక, వారిదాస్యంనుంచి విముక్తి పొందిన పిమ్మట సూడాన్ ప్రజలతో వారి భావి గురించి సంభాషణలు జరపాలని మా కోరికగా నేను విస్పష్టపరచ దలుచుకుంటున్నాను.

"సూడాన్ సమస్యతో బ్రిటనుకు సంబంధంలేదు. మేము వారితో సూడాన్ సమస్యనుగురించి చర్చించదల్చుకోలేదు. సూడాన్ ప్రజలు తమకోరికను వెలిబుచ్చుకోడానికి తగిన స్వేచ్ఛను కలిగిన పిమ్మట, వారికీ, ఈజిప్షియనులకు ప్రపంచ ప్రణాళిక ననుసరించి పొత్తుకుదర గలదని నాకు విశ్వాసం కలదు.

"నేను బ్రెజీలియన్ ప్రతినిధి సవరణను అంగీకరించను. ఆస్ట్రేలియన్ సవరణ అంగీకరించబడితే, బ్రెజీలియన్ సవరణ మరింత అధ్వాన్నం కాగలదు."

### బ్రిటిష్ సైన్యాలు నిర్గమించాలి

ఈజిప్టునుంచి బ్రిటిష్ సైన్యాలు బేషరతుగా నిర్గమించాలని పోలిష్ ప్రతినిధి అన్నాడు.

బ్రిటిష్ ప్రతినిధి బ్రెజీలియన్, ఆస్ట్రేలియన్ సవరణలను బలపరచాడు.

## ప్రపంచ ఆహార వ్యవసాయ విషయక సంఘ సమావేశం

### పాకిస్థాన్‌కు సభ్యత్వం

జెనీవా, ఆగస్టు 27—

ప్రపంచ ఆహార వ్యవసాయ విషయక సంఘం నిన్న సమావేశం జరిపి ఆస్ట్రేలియా, సియాం, దేశాలను తన సంఘంలో సభ్యులుగా చేర్చుకొన్నది.

పాకిస్థాన్‌కు సభ్యత్వం యివ్వటానికి నేడు ఏకగ్రీవంగా ఆమోదించారు. పాకిస్థాన్ సభ్యత్వంతో ఈ సంఘంలో సభ్యత్వం గల దేశాల సంఖ్య 53 అయింది.

బర్మాకు సభ్యత్వం యివ్వడం గురించి సెప్టెంబరు 2 వ తేదీ సమావేశంలో యోచించడానికి వాయిదా వేశారు.

### స్పెయిన్‌ను చేర్చుకోడానికి అసమ్మతి

స్పెయిన్‌ను తమసంఘంలో చేర్చుకొనడానికి వీలులేదని సభ నిర్ణయించింది. స్పెయిన్ పట్ల ప్రపంచ ఆహార వ్యవసాయ విషయక సంఘం అవలంబిస్తున్న వైఖరిని పోర్చుగల్ ప్రతినిధి ఖండించి రాజకీయాలలో ఈ సంఘం వ్యవహారాలను ముడిపెట్టవలదని హెచ్చరించారు.

పోర్చుగల్ ప్రతినిధి వాదనను చెకోస్లోవేకియా ప్రతినిధి ఖండించి గత యుద్ధంలో స్పెయిన్ జర్మనీకి కుడిభుజమై తోడ్పడిందనీ, ఈ సంఘంలో స్పెయిన్‌ను చేర్చుకోడానికి వీలులేదనీ అన్నాడు.

ఆస్ట్రియా ప్రతినిధి మిస్టర్ ఎర్విన్ స్టిపెన్‌డం నతకో ప్రసంగిస్తూ ఆహార సమస్యల నెదుర్కొనడంలో ఆస్ట్రియా సంపూర్ణంగా సహకరించగలదని హామీ యిచ్చాడు.

సయాం ప్రతినిధి మిస్టర్ ప్రకాశ్ సాకారన్ ప్రసంగిస్తూ అధికాహారోత్పత్తికి సర్వవిధాలా కృషిచెయ్యాలని, ముఖ్యంగా ఆసియాలో అధికాహారోత్పత్తికి శ్రద్ధవహించాలనీ అన్నాడు. ఆసియాలో ఉత్పత్తికి సయాం కేంద్రస్థానంగా వుండటంచేత ఆ ఖండంలో అధికాహారోత్పత్తికి సయాం చెంతభయని తోడ్పడగలదని కూడా అన్నాడు.

## ఫ్రెంచివారి రాక్షసత్వం

### స్పృహ తప్పిపోయేటట్లు దేశభక్తునికి దెబ్బలు

### ఇండియానుంచి వైదొలగమన్న మహాపరాధానికి!

పుదుచ్చేరి, ఆగస్టు 27—

పుదుచ్చేరినుంచి బహిష్కరింపబడిన ఎస్. రంగనాథన్‌గారు (కమ్యూనిస్టు నాయకుడు) ఫ్రెంచి పోలీసులు చేస్తున్న దౌర్జన్యాలను గురించి ఇలా ప్రకటిస్తున్నారు:—

"నన్ను ఆగస్టు 21 వ తేదీన పుదుచ్చేరిలో [illegible] పోలీసులు నన్ను [illegible] వేయగా, ఫ్రెంచివారు ఇండియానుంచి వెంటనే వెళ్ళిపోవాలని నినాదం చేస్తూ నన్ను విపరీతంగా లాఠీ చార్జీచేశారు. ఆ తరువాత నన్ను ఒక గదిలో బంధించారు. మరునాటి ఉదయం కాలకృత్యాలు తీర్చుకోడానికి పోతుండగా ఇండియన్ పోలీసులకు [illegible]. ఆసమయంలో నేను స్పృహ తప్పి పడిపోయాను. నాకు స్పృహ తెలిసేసరికి, ఒక గదిలో బంధింపబడి ఉన్నాను. అప్పటికి మధ్యాహ్నం 3 గంటలు అయినప్పటికీ అన్నం గాని, మంచినీళ్లుగాని నాకు ఇవ్వలేదు. మరునాడు సాయంకాలం పోలీసులు నన్ను కడలూరు వరకు తీసుకొనివెళ్లి ఫ్రెంచి-ఇండియా సరిహద్దులలో వదలివేశారు."

## దక్కన్ సంస్థానాలు

### సంయుక్త రాజ్యాంగ నిర్మాణానికి నిర్ణయం

సాంగ్లీ, ఆగస్టు 26—

దక్కన్ సంస్థానాలలోని పెద్ద సంస్థానాల పరిపాలకులు కలిసి సంయుక్త "స్టేట్"ను ఏర్పాటు చేసుకోడానికి నిర్ణయించుకొన్నారని తెలుస్తున్నది. సాంగ్లీ, [illegible], మిరాజ్ (జూనియర్) రామదుర్గ్, భోర్, జంబంఖండి (సీనియర్) దొడ్, సంస్థానాలకు ప్రత్యేకంగా ఉన్న సరిహద్దులను రద్దుచేసి, వీటన్నిటినీ కలిపి, ఒకే కాన్స్టిట్యూషన్, న్యాయ, శాసన శాఖలను ఏర్పాటు చేసుకోవాలనికూడా ఈ సంస్థానాధిపతులు నిర్ణయించుకొన్నారని తెలుస్తున్నది.

భారతదేశానికంతటికీ సంబంధించే విధంగా పై సంస్థానాలు అవలంబించే విధానంకూడా ఒకే విధంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ సంస్థానాధిపతులు తమ ప్రజలకు సంపూర్ణ పరిపాలనాధికారాలు ఇవ్వాలని నిర్ణయించుకొన్నారని, పార్లమెంటరీ విధానంతో కూడిన ప్రభుత్వ స్థాపనగాను ఈ సంస్థానాలన్నింటికీ కలిసి ఒక రాజ్యాంగ నిర్మాణ సంఘాన్ని కూడా ఏర్పాటు చేయాలనే ప్రయత్నంకూడా చేస్తున్నారని తెలుస్తున్నది.

## అన్నామలై విశ్వవిద్యాలయం

### ప్రభుత్వం వశపరచుకోవాలని విద్యార్థుల కోరిక

చిదంబరం, ఆగస్టు 25—

మద్రాసుప్రభుత్వం విద్యాశాఖామంత్రి టి. ఎస్. అవినాశిలింగం చెట్టియార్‌గారు అన్నామలై యూనివర్సిటీని చూడడానికి వచ్చిన సందర్భంలో చిదంబరం విద్యార్థి సంఘం ప్రతినిధులు విద్యాశాఖా మంత్రిని కలుసుకొని ఒక నివేదికను సమర్పించారు. విద్యార్థులకు కావలసిన ఇతర విషయాలతోపాటు, అన్నామలై యూనివర్సిటీని [illegible] ప్రభుత్వంవారే [illegible] తెలియజేశారు.

## కామన్‌వెల్తు రాజ్యాల సమావేశం

### జపానును నిరాయుధం చెయ్యడంగురించి చర్చలు

కాన్‌బెర్రా, ఆగస్టు 27—

జపానువారికి స్వదేశం తప్ప కాలనీలు లేకుండా చెయ్యడంవలన కలిగే సైనిక, ఆర్థిక పరిణామాలను బ్రిటిష్ కామన్‌వెల్తు సమావేశంలో చర్చించిన పిదప, నేడు జపానును నిరాయుధం చెయ్యడం గురించి, సైనికంగా దానిని దుర్బలం చెయ్యడం గురించి చర్చించారని ఇక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది.

కెయిరో, యాల్టా, పోట్స్‌డాం సమావేశాలలో అగ్రరాజ్యత్రయం చేసిన ప్రకటనలనుబట్టి జపాను శాంతిప్రతిపాదనలలో ప్రాదేశికమైన షరతులపై చర్చ సులభసాధ్యమైనట్లుకూడా ప్రకటించబడింది.

ఈ ప్రకటనలో ఇంకా యీ క్రిందివిధంగా తెల్పబడింది.

"జపానుకు గల కీలకస్థానాలు దానికి లేకుండా చేస్తే, అది తిరిగి దురాక్రమణ జరపడానికి సాధ్యపడదని చర్చలలో నొక్కి వక్కాణించబడింది."

## ఇరాక్కు సిరియా అధ్యక్షుని రాక

బీరూట్, ఆగస్టు 27—

సిరియా అధ్యక్షుడు షుక్రీకువాట్లీ ఇరాకును గురించి [illegible] తెలియజేస్తుంటాడని నేడు ఇక్కడకువచ్చిన లెబనాన్ అధ్యక్షుడు ఎమ్. బెచారా ఎల్ ఖోరీకి ఆశ్చర్యం కలుగజేశాడు.

ఈ వారాంతంలోగా ఒక పెట్రోల్ ఒడంబడికపై సంతకాలు జరగగలవని తెలుస్తున్నది.

విశాల సిరియాస్థాపన ప్రణాళికను గురించి ట్రాన్స్ జోర్డాన్ రాజు అబ్దుల్లా చేసిన ప్రకటనకు ఈ రెండు ప్రభుత్వాలు తమ సమాధానాన్ని తయారుచేస్తున్నట్లు కూడా తెలుస్తున్నది.

## 1 వ పేజీ తరువాయి

1 వ పేజీ తరువాయి

...పంపలేనందున ఢిల్లీకి వార్త పంపలేకపోయింది కాని, వాతావరణ పరిస్థితి అనుకూలంగా లేనందున నిర్ణీతకాలంలో ప్రత్యేక విమానం రాలేదు.

[illegible]

[illegible]

పంజాబ్‌లోని పరిస్థితి [illegible] ఆందోళన కలిగించినట్లు ఎల్లరూ భావిస్తున్నారు. అయితే పంజాబ్‌లో శాంతిస్థాపన నిమిత్తం, లాహోరులో ఆర్థిక సమస్యను గురించి స్వయంగా వివరాలు తెలుసుకోడం నిమిత్తం లాహోరుకు వెళ్ళడానికే విజ్ఞుల అభిప్రాయం.

## లాహోరులో జిన్నా

లాహోర్, ఆగస్టు 28—

పాకిస్థాన్ గవర్నర్ జనరల్ కాయిదే ఆజామ్ మహమ్మదాలీ జిన్నాను [illegible] నేటి ఉదయం 12.45 గంటలకు ఇక్కడ సురక్షితంగా దిగింది.

## ఇండియాలోని బ్రిటిష్‌వారి శిలాప్రతిమలు

### వెంటనే ఇంగ్లండుకు తీసుకొని రావాలని సూచన

లండన్, ఆగస్టు 27—

ఇండియాలోని వివిధ నగరాలలో వున్న ఇంగ్లీషు రాజకీయవేత్తల, సైనికుల శిలాప్రతిమలను వెంటనే అక్కడినుంచి ఇంగ్లండుకు తీసుకొనివచ్చి, ఇక్కడ తిరిగి వాటిని ప్రతిష్ఠాపించాలని నేడు "డెయిలీ టెలిగ్రాఫ్" పత్రికలో ఒక మాజీ ఇండియన్ సివిల్ సర్వీసు ఉద్యోగి ఒక లేఖ వ్రాశాడు. ఈ లేఖకుని పేరు రహస్యంగా వుంచబడింది.

ఈ లేఖలో రచయిత ఇంకా ఇలా వ్రాశాడు:—

"ఇండియా పారతంత్ర్యానికి చిహ్నమైన ఈ శిలాప్రతిమలను కొత్త డొమినియన్లు రెండూ ఏమాత్రం సహించకపోవచ్చు. కాగా, ఆ డొమినియన్ ప్రభుత్వాల నిర్లక్ష్యంవల్ల ఆశిలాప్రతిమలు శిథిలమై పోవచ్చు."

ఈ శిలాప్రతిమలు ఎవరివో, వారి జన్మస్థలాలలో వాటిని ప్రతిష్ఠాపించడం సమంజసమని కూడా ఈ లేఖలో రచయిత వివరించాడు.

## శ్రీమతి విజయలక్ష్మి

### మిత్రరాజ్యసమితి అసెంబ్లీసభకు ఇండియా ప్రతినిధివర్గనాయకురాలుగా నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 27—

1947 సెప్టెంబరు 16 వ తేదీన ప్రారంభం కానున్న మిత్రరాజ్యసమితి సర్వసభ్య సమావేశానికి ఈ క్రింది ప్రతినిధివర్గాన్ని పంపడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రకటించబడింది:

ప్రతినిధులు:—శ్రీమతి విజయలక్ష్మి పండిట్ (ప్రతినిధివర్గ నాయకురాలు), రాజా సర్ మహారాజ్ సింగ్, జస్టిస్ ఫాజ్లి అలీ, సర్దార్ కె. యం. పణిక్కర్, మిస్టర్ యం. సి. సెతల్వాడ్.

మారు ప్రతినిధులు:—మిస్టర్ యం. కె. వెల్లోడి, మిస్టర్ బి. శివరావు, మిస్టర్ శ్రీ నరసన్ మహతా, డాక్టర్ పి. పి. పిళ్లే.

సలహాదారులు:—మిస్టర్ యస్. సుదర్శన్ సేన్, మిస్టర్ షావాక్స్, మిస్టర్ సి. యస్ ఝా, డాక్టర్ కె యస్. షెల్వంకర్.

మిస్టర్ టి. యస్. కౌల్, యస్. గోపాలమీనన్ కార్యదర్శులుగాను, మిస్టర్ బి. యస్. సింహా సహాయకార్యదర్శిగాను వ్యవహరిస్తారు.

## ఇండియన్ యూనియన్‌తో నిజాం రాయబారాలు

### సర్ వాల్టర్ మాంక్‌టన్ ప్రయాణం

హైదరాబాదు, ఆగస్టు 28—

ఇండియా ప్రభుత్వంతో రాయబారాలు సాగించడానికై ఢిల్లీ వెళ్ళగలరని ప్రకటించబడిన హైదరాబాదు ప్రతినిధివర్గంలో ఒక్క సర్ వాల్టర్ మాంక్టన్ తప్ప మిగతా సభ్యులందరు ఇక్కడనే దిగబడి పోయారు.

హైదరాబాదు రాయబారవర్గంలో పాల్గొన్న అధికారసభ్యులు ప్రధాని ఛత్తారీ నవాబ్, రాజ్యాంగ వ్యవహారాలశాఖామంత్రి నవాబ్ అలీయావర్‌జంగ్ రాజీనామాలు చేసినట్లుగా ఇటీవల ప్రకటింపబడిన సంగతి "ఆంధ్ర ప్రభ" పాఠకులకు విదితమే. వారితోపాటుగానే సర్ వాల్టర్ మాంక్టన్‌కూడా రాజీనామాచేసినట్లు ప్రకటింపబడింది. అయితే, యూనియన్ ప్రవేశ నియమావళిపై సంతకం పెట్టనవసరం లేని షరతుపై ఇండియా హైదరాబాదులు రెండింటికీ సంబంధించిన విషయాలలో సంధిచేసుకొనేందుకుగాను ఇండియా ప్రభుత్వంతో రాయబారాలు సాగించడానికి సర్ వాల్టర్ మాంక్టన్‌కు అధికారమివ్వవలసిందని తెలుస్తున్నది.

అయితే రాయబారవర్గంలోని మిగతా ఇద్దరు సభ్యులు కార్మికమంత్రి మిస్టర్ అబ్దుల్ రహమాన్, సప్లయి శాఖామంత్రి వెంకట్రామారెడ్డి కూడా రాయబారాలలో పాల్గొంటారో లేదో ఇంకా తెలియలేదు.

## సర్దార్ పటేల్‌వద్దకు బేరార్‌పౌరుల రాయబారం

న్యూఢిల్లీ, ఆగస్టు 27—

శ్రీ బ్రిజలాల్ బియానీతో సహా స్వతంత్ర బేరార్ సంఘ నాయకులు నిన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ వద్దకు రాయబారం వెళ్లారు.

నైజామ్ సార్వభౌమాధికారాలను గురించిన ప్రసక్తిని పురస్కరించుకొని 1935 ఇండియా ప్రభుత్వ చట్టం 47 వ సెక్షన్ మార్పుచేయబడినందుకు రాయబారులు సర్దార్ పటేల్‌ను అభినందించారు. బేరార్ ప్రజలు [illegible]

## అంతర్జాతీయ మహిళా సమావేశం

బొంబాయి, ఆగస్టు 28—

ఫిలడెల్ఫియాలో జరుగనున్న అంతర్జాతీయ మహిళాసమావేశంలో పాల్గొనడానికిగాను భారత దేశంనుంచి నలుగురు ప్రతినిధులు, శ్రీమతి కిదవాయ్ నాయకత్వంక్రింద నేడు విమానంలో బయలుదేరి అమెరికా వెళ్ళారు. ఈ సమావేశంలో పాల్గొనే నలుగురు ఇతర ప్రతినిధులు ఇదివరకే అమెరికా చేరారు.

ప్రతినిధివర్గంలో శ్రీమతి [illegible]

## బర్మాలో వరదలు

### వరిపంటకు నష్టం

రంగూన్, ఆగస్టు 27—

మధ్యబర్మా మైదానంలోను, ఐరావతి డెల్టాలోను విపరీతంగా వరదలు వస్తున్నవి. ప్రస్తుతం వరదలవల్ల నష్టపడుతున్న ప్రాంతమే బర్మాలో ఎల్లా వరిపంటకు ప్రఖ్యాతిగాంచిన ప్రాంతమని, ఇందుమూలంగా దుర్భిక్షంలో అమితంగా బియ్యాన్ని ఎగుమతిచేయగల బర్మాలోనే వరిపంటకు నష్టం వచ్చిందనీ, వరదలవల్ల నష్టపడిన ప్రాంతాలకు సంబంధించి వచ్చిన ఉద్యోగులు అంటున్నారు.

## బర్మాకు లిస్టావెల్ ప్రయాణం

### ఇండియాలో కొంతసేపు ఆగడానికి నిర్ణయం

[illegible], ఆగస్టు 27—

బర్మామంత్రి లార్డ్ లిస్టావెల్ నేడు విమానంలో రంగూన్‌కు బయలుదేరారు.

బర్మా ప్రజలకు అధికారప్రదానం విషయమై చర్చించడానికి రంగూన్‌కు రావలసిందిగా లార్డ్ లిస్టావెల్‌ను బర్మా ప్రభుత్వం ఆహ్వానించింది.

ఆదిలో ఈ వేసంగిలో రంగూన్‌కు సర్ క్రిప్స్ వెళ్లాలని అనుకొన్నారు. ఇప్పుడు సర్ క్రిప్స్‌కు బదులుగా లిస్టావెల్ వెళుతున్నాడు.

లార్డ్ లిస్టావెల్ వెంట బర్మా కార్యాలయం డిప్యూటీ కార్యదర్శి, లిస్టావెల్ అంతరంగిక కార్యదర్శి వున్నారు.

శనివారం సాయంత్రానికి ఈయన కరాచీ చేరుతారు. మరునాడు సాయంత్రానికి కలకత్తా చేరుతారు. కరాచీలో కొన్నిగంటలు, కలకత్తాలో ఒక గంటసేపు లార్డ్ లిస్టావెల్ ఆగుతారు.

## వియత్‌నామ్ అధ్యక్షుని దుర్మరణం?

### ఫ్రెంచి ప్రెస్ ఏజన్సీ పరస్పర విరుద్ధ వార్తలు

పారిస్, ఆగస్టు 27—

ఇండో-చైనాలోని వియత్‌నామ్ అధ్యక్షుడు డాక్టర్ హోచిమిన్‌ను గురించి పరస్పర విరుద్ధములైన అనేక రకాల వదంతులు నేడు బయలుదేరినవని సైగాన్‌నుంచి ఇక్కడికువచ్చిన ఫ్రెంచి ప్రెస్ ఏజన్సీ వార్తలనుబట్టి తెలుస్తున్నది.

ఒక వదంతి ప్రకారం డాక్టర్ హోచిమిన్ ఒక టాంగ్-కో (కమ్యూనిస్టు) పార్టీ సభ్యునిచే హత్య గావించబడ్డాడని, మరొక అనధికార వార్తను బట్టి డాక్టర్ మిన్ వియత్‌నామ్ ప్రభుత్వంనుంచి తొలగించబడి అతనిస్థానం మరొకరి కివ్వబడుతుందని తెలియవచ్చిందని ఈ ఫ్రెంచి ఏజన్సీ వార్తలు తెలుపుతున్నవి. అయితే రెండవ వదంతి ధ్రువపరచబడలేదని, ఇండో-చైనాలోని ఫ్రెంచి అధికారులు ఈ వదంతులను గురించి తమఅభిప్రాయ మేమీ తెలియచెయ్యకుండా కడుశ్రద్ధగా ఆలోచిస్తున్నారని కూడా ఈ ఏజన్సీ వివరిస్తున్నది.

## గౌహతిలో బెంగాలీల పట్ల ప్రతికూల ప్రదర్శనాలు

గౌహతి, ఆగస్టు 26—

గౌహతిలో నిన్న సాయంకాలం ప్రదర్శకులు కొందరు రోడ్డుపై సమకూడి, నగరంలోని రాష్ట్రేతర నివాసులపట్ల అసమ్మతి ప్రదర్శనం జరిపారు. ఈ సంఘటన నగరంలో అశాంతికి కారణమైనది. [illegible] అస్సామేతరుల యాజమాన్యక్రింద వున్న దుకాణాలమీద, వారి ఇళ్లమీద, రాళ్లు విసిరారు. అప్పుడు ఆ ఇళ్లలో కిటికీల అద్దాలు పగిలిపోయినవి. వెంటనే అక్కడికి పోలీసులు వచ్చి, ప్రశాంత పరిస్థితి ఏర్పరిచారు.

నేడు నగరంలో పరిస్థితి ప్రశాంతంగానే వున్నది. కాని, నగరంలో ముఖ్య ప్రాంతాలలో పోలీసులను కాపలావుంచారు.

అస్సాం రాష్ట్ర కాంగ్రెస్ సంఘ ప్రధానకార్యదర్శి, మరి కొందరు కాంగ్రెస్ నాయకులు చేరి, ప్రదర్శకుల చర్యలను ఖండిస్తూ, ప్రజలను ప్రశాంతంగా వుండవలసిందని విజ్ఞప్తిచేశారు. అస్సాంలోని బెంగాలీలు ఇట్టి ప్రదర్శనాల మూలంగా ఉద్రిక్తులు కారాదని కూడా నాయకులు విజ్ఞప్తి చేశారు.

## తూర్పు బెంగాల్‌లో బియ్యం రేషన్ తగ్గింపు

ఢాకా, ఆగస్టు 27—

[illegible]

న్యూఢిల్లీ, ఆగస్టు 28—

న్యాయశాఖామంత్రి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ అధ్యక్షతను పునర్నిర్మాణ కార్యాలయం మొదటి సమావేశం జరిగిందని తెలుస్తుంది. మిస్టర్ కే. సి. నియోగి [illegible]

## డచ్ ఆక్రమితప్రాంతాలలో ఇండొనేసియన్ పౌరులచే అతి తీవ్ర ప్రతిఘటన

బటేవియా, ఆగస్టు 27—

మిత్రరాజ్యసమితి భద్రతాసంఘం నిర్ణయాన్ని అనుసరించి, ఇండొనేసియాలో యుద్ధవిరమణ ఉత్తరువు అమలుజరుపబడే నిమిత్తం పరిశీలన జరపడానికి ప్లానులు తయారుచేసుకొనేందుకు రేపు విదేశకాన్సలులందరు బటేవియాలో సమావేశం కాగలరు.

డచ్ ఆక్రమిత భాగాలలో ఇండొనేసియనులు తీవ్రంగా ప్రతిఘటిస్తున్న విషయాన్ని నేడు డచ్ అధికారులే అంగీకరిస్తున్నారు.

ఇండొనేసియనులు తీవ్ర ప్రతిఘటన జరుపుతున్నట్లు బటేవియాలో డచ్ అధికారుల ప్రకటనలో పేర్కొనబడింది.

### రిపబ్లిక్ ప్రభుత్వంపై డచ్ సైనాధ్యక్షుని విమర్శ

హేగ్, ఆగస్టు 27—

ఇండొనేసియాలో డచ్ సైన్యాల్ని తగ్గించడానికి అప్పుడే చర్యలు తీసుకోబడినట్లు ఇండొనేసియాలోని డచ్ సర్వసైన్యాధ్యక్షుడు వాన్ స్పూర్ బటేవియాలో ప్రకటించాడని నేడు "ట్రౌవ్" అనే వార్తాపత్రిక ప్రకటించింది.

ఒక ఇంటర్వ్యూలో వాన్ స్పూర్ ఇంకా యిలా అన్నాడు:

"ఇండొనేసియన్ రాజధానీనగరం జోగ్‌జకార్తా పడగొట్టబడిన పిమ్మట, సాధ్యమైనంత త్వరలో డచ్ సైన్యాలను తగ్గించడం సాధ్యపడగలదు.

"జోగ్‌జకార్తాలోని ఇండొనేసియనుల ఆయువుపట్టు నులిమివెయ్యబడిన పిమ్మట, యావత్తు జావాను, సుమత్రాలో చాలా భాగాన్ని ఆక్రమించడానికి తగినన్ని డచ్ బలాలు కలవు కాని, ఇండొనేసియా సమస్యా పరిష్కారానికి ఏకైక మార్గం జోగ్‌జకార్తాలో ఇప్పుడున్న ప్రభుత్వం కాక మరొక ప్రభుత్వం యేర్పడడం మాత్రమేనని నాకు నమ్మకం కలిగింది."

### చైనా పౌరులు హింసల పాలవుతున్నట్లు డచ్ ఆరోపణ

ఇండొనేసియన్ రిపబ్లికన్ సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ సోదిర్‌మన్ ఇండొనేసియన్ సైనికులకు పంపిన ఒక వుత్తరువు తమచేత చిక్కినట్లు, చైనావారు హింసించబడుతున్నారని విదేశాలలో గొడవగా వున్నందున చైనా పౌరులను హింసించమని హామీ యివ్వాలని సైనికులకు ఆదేశించబడినట్లు డచ్ వార్తాసంస్థ ప్రకటించింది.

చైనావారు హింసించబడిన సందర్భాలలో ఆ వార్తలు బయటికి పొక్కకుండా చూడవలసిందని ఈ వుత్తరువులో తెల్పబడిందట.

ఇంతకుముందే, చైనావారి ఆస్తిని దొంగిలించే వారికి ఉరిశిక్ష విధించబడగలదని ఇండొనేసియన్ ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

## చెకోస్లోవేకియా సరిహద్దులో సంఘర్షణ

### 22 మంది మరణం

లండన్, ఆగస్టు 26—

సుశిక్షితులైన, రష్యా వ్యతిరేకులైన పోలెండ్ దేశస్థులు, నిర్బంధంనుంచి తప్పించుకొన్న జర్మన్ యుద్ధఖైదీలు కలిసి ఏర్పరచిన "బెండెరోవికి" అనే సంస్థకు చెందిన 22 మంది సభ్యులను చెకోస్లోవేకియా ప్రభుత్వ సైనికులు వెంటాడి తుపాకులతో కాల్చి చంపివేశారని నేడు ప్రాగ్ రేడియో ప్రకటించింది. బెండెరోవికి సంస్థకు చెందిన సభ్యులు సుమారు 20,000 మంది వరకు వున్నారు. వీరు పోలెండ్, చెకోస్లోవేకియాల సరిహద్దుల మధ్యప్రదేశంలో అత్యాచారాలను జరిపి అచ్చటి ప్రజలను హింసిస్తున్నారు.

సరిహద్దునుదాటి పోలెండ్‌లో ప్రవేశించిన ఒక బెండెరోవికి జట్టును ఎదిరించవలసిందని చెకోస్లోవేకియా ప్రభుత్వం తన సేనల నాజ్ఞాపించిందని కూడా ప్రాగ్ రేడియో ప్రకటించింది.

బెండెరోవికి సంస్థలో అత్యధిక సంఖ్యాకులు ఉక్రేనియన్ జాతీయవాదులు. సోవియెట్ రిపబ్లిక్‌ను ప్రతిఘటించడమే వీరి ప్రధానలక్ష్యం: వీరు చెకోస్లోవేకియాకు కొత్తవారు. అయితే, గత మేనెలలో పోలిష్ ప్రభుత్వంచే ఓడించబడినందువల్ల వీరు మిత్రరాజ్యాల ఆధిపత్యంక్రిందవున్న ఆస్ట్రియా, జర్మనీ మండలాలకు పారిపోవడానికి ప్రయత్నిస్తున్నారని, అక్కడకు పోవాలంటే వారికి చెకోస్లోవేకియా గుండా తప్ప వేరేమార్గం లేనందున ఇక్కడకు వచ్చారని ప్రాగ్ రేడియో వివరించింది.

## అర్బి సంస్థానం

ఢిల్లీ, ఆగస్టు 27

అర్బి సంస్థానాధీశుడు యూనియన్ ప్రవేశ నియమావళిపై సంతకం చేశాడని తెలుస్తున్నది.


**భవిష్యం మీ అదృష్టమును చెప్పగలదు**

మీరు ఒక్క సంవత్సరములోగా ఘటిల్లే ఉత్సాహ సమాచారాలను అవి రానున్న సమయమునకంటె ముందే తెలుసుకోవలెనంటే, నేడే ఒక కార్డుమీద మీయొక్క ఇష్టమైన ఏదోఒక పువ్వుయొక్క పేరు వ్రాసి పంపండి. అంతే. ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండునెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభముంటుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడు దొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతుల సౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లీ, భూమి లేక ఆస్తివలన సుఖము, ఎవరితోనైనా క్రొత్త స్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ ఆకస్మికంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీ కార్డు చేరినతేదీ లగాయతు ఒక సంవత్సరంలోపల ఘటిల్లేవాటిని వివరంగా అనగా మాసక్రమముగా వర్షఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పావలాకు వి. పి. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోవడానికి ఉపాయంకూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షిపలననే తెలుస్తుంది. మేము జ్యోతిషవిద్యలో ఎంత గట్టివాళ్లమైందీనీ. ఇది తప్పని ఋజువుచేస్తే, యిచ్చిన కిమ్మతు దబ్బు వాపసుచేస్తాము. 4 (2.68)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P.) HOSHIARPORE.




సేల్సు డిపో: నం. 11, G. [illegible] స్ట్రీట్ ([illegible]), మద్రాసు
సేల్సు డిపో: [illegible] బెంగుళూరు సిటీ.

# "ప్రత్యేక నియోజకవర్గాలను రద్దుచేయడం నిజానికి మైనారిటీ వర్గాలవారికే సంక్షేమం"

## రాజ్యాంగ పరిషత్తులో సర్దార్ పటేల్ ఉద్ఘాటన

### సంయుక్త నియోజకవర్గాలు తగవని లీగ్ సభ్యుడు తెచ్చిన సవరణ త్రోసివేత

న్యూఢిల్లీ, ఆగస్టు 27—

నేడు జరిగిన రాజ్యాంగపరిషత్తు సమావేశంలో మైనారిటీల సమస్య సందర్భంలో సర్దార్ పటేల్ అధ్యక్షతను నియమించబడిన సలహా సంఘం అందజేసిన నివేదికపై చర్చ జరిగింది. తీవ్రమైన చర్చ జరిగిన తర్వాత ప్రత్యేక నియోజకవర్గాలను రద్దు చేయాలని సలహాసంఘం చేసిన సిఫార్సును పరిషత్తు ఆమోదించింది. ముస్లిములకు ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పరించాలని కోరుతూ, మిస్టర్ పోకర్ సాహెబ్ ప్రతిపాదించిన సవరణ త్రోసివేయబడింది.

మైనారిటీల సలహాసంఘం తయారుచేసిన నివేదికను సర్దార్ వల్లభాయ్‌పటేల్ అందజేస్తూ సమస్యలను సరైన దృక్పథంతో అవలోకించేకొని ఆయా విషయాలలో ఏకగ్రీవంగా నిర్ణయాలు చేయడానికి తోడ్పడిన మైనారిటీవర్గాలవారిని అభినందించాడు. ఆయన యింకా యిలా అన్నాడు:

"అనేకవిద్వేషాలకు మూలమైన కొన్నికొన్ని పద్ధతులు అత్యధికుల ఆమోదంతో పరిష్కారమైనాయి. ఈ నివేదికలను చర్చించేసమయంలో ఉద్రేకాలకు, విద్వేషాలకు లోనుకావలదని సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను ఇప్పుడు మనం చేసే వాగ్వివాదాలవల్ల యితరప్రాంతాలలో విషఫలితాలు కలగవచ్చు. వీటిని నివారించడానికి సభ్యులు నేచేసిన విజ్ఞప్తిని పాటించాలి.

"రక్షణలనుగురించి, వాటికి సంబంధించిన ఇతరవిషయాలనుగురించి వివిధసంఘాలు ఇదివరకే వాదోపవాదాలు చేసివున్నవి. నిజానికి వీటిలో ఈ విషయమే మీ లేదుకూడా ఈసమస్యనుగురించి సమగ్రంగాను సర్వం కషంగాను లోగడ చర్చించినప్పుడు తరుచుగా తీవ్రమైన వివాదాలు చెలరేగేవి. కాని, నేను అందజేస్తున్న ఈ నివేదికల విషయంలో, మైనారిటీలు తమలో తాము ఏకీభవించడమే కాక, మెజారిటీ మైనారిటీల మధ్యకూడా ఏకాభిప్రాయం కుదిరిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను అంతటి సంక్లిష్టసమస్య పరిష్కరించడం అసాధ్యమైన విషయం. సంఖ్యాబలం వున్నా, లేకపోయినా—మైనారిటీవర్గాలవారందరి దృక్పథాలను, వివాదాలను పరిశీలించి, వారి తృప్తికరమైనవిధంగా వుండడానికి మైనారిటీల సలహా సంఘం కృషిచేసింది. మైనారిటీలలో, మెజారిటీలలో ఎంతవరకు విరుద్ధమైన ప్రయోజనాలున్నవి ఒక్కొక్క మైనారిటీలోపల వేర్వేరు ప్రయోజనాలు ఆంతర్యంగా వున్నవి. అయితే, అటువంటప్పుడు ఈ విభేదాలను అవకాశంగా తీసుకొని, వాదోపవాదాలకు తావివ్వకుండా ప్రయత్నించాము. మైనారిటీలు సమైక్యంగా సలహాలివ్వడం చేయ వారికి ప్రయత్నించింది. ఈ నివేదికలను పరిషత్తు సుహృద్భావ వాతావరణంలో చర్చిస్తుందని ఆశిస్తున్నాను.

"మన పరిసరాలలో నేడు అనేక సంఘటనలు జరుగుతున్నాయి. అందువల్ల, మన కార్యక్రమాలను సాధ్యమైనంత త్వరగా ముగించవలసి వున్నది.

"పరిషత్తులో మనం చేసే ప్రసంగాలవల్ల, మన కష్టాలు కానీ, మన యిరుగుపొరుగు వారి కష్టాలు కానీ ఇతోధికం కారాదు. ప్రస్తుత వాతావరణం విద్వేషపూరితమై వున్నది. అత్యుత్తమ రాష్ట్రమైన పంజాబ్ అనుభవిస్తున్న దురవస్థవల్ల, మన హృదయాలు శోకతప్తమైనాయి ఈ నివేదికలను పరిశీలించేటప్పుడు, యితర ప్రాంతాలలో విషఫలితాలు కలిగేవిధంగా తీవ్రచర్చ జరుప కూడదు.

### అనేక విషయాలలో ఏకాభిప్రాయం

"ప్రాథమిక హక్కుల గురించి లోగడ అందజేసిన నివేదికలో మైనారిటీలకుసంబంధించిన అనేక విషయాలు పేర్కొనబడినాయి. వారి రక్షణలకొరకు అనేక నిబంధనలు యేర్పాటు చేయబడినాయి అయినప్పటికీ, మైనారిటీలకు రాజకీయంగా వుండవలసిన రక్షణలను గురించి ప్రత్యేకంగా పేర్కొనవలసి వచ్చింది. ప్రత్యేక నియోజకవర్గాలు, సంయుక్త నియోజకవర్గాలు, శాసనసభలలో ప్రత్యేక ప్రాతినిధ్యం మొదలైన రక్షణలను గురించి పేర్కొనడానికి ప్రయత్నం జరిగింది. ఈ విషయాలను గురించి ఏడు సంవత్సరాలకుపైగా తర్జన భర్జనలు జరుగుతున్నాయి. దీనివల్ల అనేక వివాదాలు పుట్టుకొచ్చి మైనారిటీలవల్లనే మనం ఎంతో నష్టపడ్డాము కూడా కాని, అదృష్టవశాత్తు ఈ విషయాలను సుహృద్భావవాతావరణంలో పరిశీలించడానికి నేడు అవకాశం లభించింది.

ఇక ముందు ప్రత్యేక నియోజక వర్గాలను రద్దు చేయాలని. సంయుక్త నియోజకవర్గాలద్వారానే ఎన్నికలు జరగాలని సలహాసంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు

"శాసనసభలలో మైనారిటీలకు ఎక్కువ స్థానాలు లభ్యమయ్యేటట్లు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంకాని, వారి జనాభా నిష్పత్తినిబట్టి మాత్రమే ప్రాతినిధ్యం లభించజేయడానికి సభ్యులు ఆమోదించారు. జనాభా నిష్పత్తిననుసరించి, మైనారిటీలకు కొన్ని స్థానాలను ప్రత్యేకించడం మాత్రం సముచితమని నిర్ణయించబడింది. కొన్నికొన్ని మైనారిటీలవారు, తమకుగల హక్కు సంకోచం పూర్వకంగా వదులుకొన్నారు. ప్రత్యేక నియోజకవర్గాలనుకాని, ప్రత్యేకస్థానాలను కాని వాంఛించకుండా, జాతిలో కలిసిపోయి తమకున్న పైనే నిలవాలని వారి అభీష్టం. వీరిని నేను అభినందిస్తున్నాను సహాయం అపేక్షించినవారిపట్ల సానుభూతి చూపుతున్నాను ప్రభుత్వోద్యోగాలలో ప్రాతినిధ్యం విషయమై కూడా సుహృద్భావ పూర్వకంగా పరిష్కారం కుదిరింది.

"మైనారిటీలకు కల్పించబడిన రక్షణలు సరిగా అమలుజరుపబడుతున్నవో, లేవో పరిశీలిస్తూ వుండడానికి కొంతమంది పరిపాలనాధికారులను నియమించాలని ప్రతిపాదించబడింది. మైనారిటీలకు కలిగే కష్టనష్టాలను గురించి, ప్రభుత్వానికీ, శాసనసభకు వీరు తెలియజేస్తూ వుంటారు."

### ఆంగ్లో ఇండియనుల పరిస్థితి

సర్దార్ పటేల్ తర్వాత, ఆంగ్లో-ఇండియన్‌ల పరిస్థితిగురించి ప్రస్తావించారు. ఆయన యిలా అన్నారు.

"రైల్వేలు, టెలిగ్రాఫ్, పోస్ట్ మొదలైన శాఖలకు చెందిన వుద్యోగాల విషయంలో, ప్రస్తుతం ఆంగ్లో-ఇండియన్‌లు కొన్ని సౌకర్యాలు అనుభవిస్తున్నారు ఆ సౌకర్యాలన్నిటినీ యిప్పుడే తీసివేసినట్లయితే, వారి పరిస్థితి దారుణమౌతుంది. అందువల్ల, వారికి కొంత వ్యవధి యివ్వవలసి వున్నది విద్యావిషయంలో వారికి కొన్ని గ్రాంటు యివ్వబడినాయి. తమ కాళ్లమీద తాము నిలబడే స్థితి వచ్చేవరకు వారికిగ్రాంటు యివ్వబడుతాయి. సంఖ్యాబలం అతిస్వల్పమైనదవటంచేత, శాసనసభలలో కొన్ని స్థానాలను వీరికి ప్రత్యేకించడానికి సాధ్యంకాలేదు అందువల్ల, మామూలుగా జరిగే ఎన్నికలద్వారా, శాసనసభ్యత్వం వారికి లభ్యంకానికంటో, గవర్నర్-జనరల్ కానీ, అధ్యక్షులుగాని వీరి ప్రతినిధులను నామినేటుచేయడానికి వీలుగా ఒక నిబంధన యేర్పరచబడింది.

### పార్శీలు

"ప్రత్యేక సౌకర్యాలను, ప్రత్యేకమైన హక్కులను, పార్శీలు యిచ్ఛాపూర్వకంగా వదులుకొన్నారు. సంఖ్యాబలం చాలా తక్కువైనప్పటికీ పార్శీలు చాలా క్షేమంగాను. తెలివితేటలలో వారికే మైనెయ్యి. ప్రత్యేకసౌకర్యాలు వుండటంవల్ల ప్రయోజనంకంటె ఎక్కువగా హాని జరుగుతుందనే విషయం వారికి తెలుసు. ప్రత్యేక స్థానాలు ప్రత్యేక సౌకర్యాలు లేకపోతే, అన్ని రంగాలలోను, సక్రమరీతిగా పైకెగబాకవచ్చు. ఈ నిర్ణయానికి వచ్చినందుకు పార్శీలను అభినందిస్తున్నాను.

"జనాభా నిష్పత్తిని బట్టి, ప్రత్యేక స్థానాలు వుండాలని, అయితే ప్రత్యేక నియోజకవర్గాలు మాత్రం అక్కరలేదని క్రైస్తవులు చెప్పారు."

### ఉద్యోగాలలో ప్రాతినిధ్యం

"ఉద్యోగాలలో వివిధ మత వర్గాలవారికి ప్రాతినిధ్యం కల్పించే విషయమై చెబుతూ సర్దార్ పటేల్ యిలా అన్నాడు.

"సామర్థ్యం కలవారినే ఉద్యోగాలలో నియమించాలి ఈ సూత్రాన్ని పాటించకపోతే, పరిపాలన యావత్తు కుంటుపడుతుంది. ప్రత్యేక స్థానాలవల్ల, మన పరిపాలన యిదివరకు ఎంతో దెబ్బతినివున్నది. ఇప్పుడు మనం నూతనంగా కార్యకలాపాలను ప్రారంభించాము. ఇకముందు, సమర్థులైన వారికే వుద్యోగాలు లభించేటట్లుగా మనం జాగ్రత్త వహించాలి. అయినా, కొన్నివర్గాలవారికి మాత్రం కొన్ని సౌకర్యాలు కలిగిస్తున్నాము. తమకు ప్రత్యేకింపబడిన స్థానాలలోనే కాక, అవి సాధారణ స్థానాలలోకూడా మైనారిటీలు పోటీ చేయడానికి అవకాశమిస్తూ నిబంధనలు యేర్పరచబడినాయి.

"ఇక ముస్లింలీగ్‌కు షెడ్యూల్ తరగతులవారికి సంబంధించిన ఒక విషయంలో వివాదం బయలుదేరింది. ఆయావర్గాలకు చెందినవట్లలో నిర్దిష్టమైన భాగాన్ని పొందితేనే తప్ప, అభ్యర్థులు ఎన్నుకోబడినట్లు భావించకూడదని కొంత మంది సూచించారు. ఈవిషయాన్ని సలహాసంఘం చర్చించి, అభ్యర్థులు ఈ ప్రతిపాదనను 'త్రోసివేశారు'" సర్దార్ పటేల్ తర్వాత నివేదికలను సమర్థించారు.

ప్రత్యేక నియోజకవర్గాలను, మైనారిటీలకు అధికస్థానాలను, రద్దుపరచినందుకు. ఈ నివేదికను తయారుచేసినవారిని అభినందిస్తూ, శ్రీ పంజాబ్ రావ్ దేశ్‌ముఖ్ యిలా అన్నారు.

"వీటివల్లనే ఇంతవరకు మన అభివృద్ధి నిలిచి పోయింది. 'మైనారిటీ' లన్న పదమే, బ్రిటిష్‌వారి సృష్టి. దేశాన్ని విభజించడానికి ఇది అత్యంతంగా వుపకరించింది. ఈ నిర్ణయానికి విచారించనక్కరలేదని హిందూ హామీ యిస్తున్నాను. భారతీయులు చాలా ఉదారస్వభావులు. ఇకముందు, మైనారిటీలకు ప్రమాదం వాటిల్లిందనే నినాదాలవల్ల, దేశపు కోలిఅభివృద్ధి నిరోధింపబడజాలదనే నా విశ్వాసం.

శ్రీ మునిస్వామిపిళ్లై యిలా అన్నాడు:

"ఇండియా పౌరులకు, ఈ నివేదిక 'మాగ్నకార్టా' వంటిది డాక్టర్ అంబేద్కర్‌ను కేంద్ర మంత్రివర్గంలో నియమించడంవల్ల, సవర్ణ హిందువులలో ఎటువంటి హృదయపరివర్తన కలిగిందో స్పష్టమవుతున్నది మద్రాసులో వెనుకబడిన ప్రకాశం మంత్రివర్గం హరిజనుల పురోభివృద్ధికొరకు కోటి రూపాయలను ప్రత్యేకించింది. హరిజనుల పరిస్థితి బాగుపరచడానికి పంచవర్ష ప్రణాళికను తయారుచేసే నిమిత్తం, ప్రస్తుతం శ్రీ ఓ. పి. రెడ్డియార్ ఒక సంఘాన్ని నియమించాడు. ఇకముందు, హరిజనులు, సవర్ణహిందువులు కలిసి, జాతిక్షేమానికి సంయుక్తంగా కృషిచేయగలరని దానికి ఇది నిదర్శనం."

మిస్టర్ ఫ్రాంక్ ఆంథోనీ యిలా అన్నారు

"వాస్తవిక దృక్పథంతో సమస్యను పరిశీలించి పరిషత్తువిషయంలో ఏకగ్రీవనిర్ణయాన్ని సాధించిన సర్దార్ పటేల్ దూరదృష్టిని, రాజనీతిజ్ఞతను ప్రశంసిస్తున్నాను.

"ఆంగ్లో-ఇండియన్‌లకు సంబంధించినంతవరకు సలహాసంఘ సభ్యులు? ముఖ్యంగా సర్దార్ పటేల్ సమస్యను వాస్తవిక దృక్పథంతో పరిశీలించారు. ఈ నివేదికలలోని ప్రతిపాదనలు భవిష్యత్తువిషయమై శుభసూచకంగా వున్నవి మెజారిటీ వర్గాలవారు అత్యంత ఉదారంగా ప్రవర్తించి మైనారిటీల విశ్వాసాన్ని చూరగొన్నారు జాతిమత వర్గాలకతీతంగా, ప్రతిమైనారిటీవారు, జాతిలో అంతర్భాగంగానే ఉండవలెనని అంచెలు పరిశీలించాలి. (హర్షధ్వానాలు)

శ్రీ రోహిణీకుమార్‌చౌదరి యిలా అన్నాడు.

"ప్రస్తుతం. రెండురకాల మైనారిటీలున్నారు. పాకిస్తాన్ ప్రాంతంలో ఒకరకం మైనారిటీ వున్నది. దైవమే వారిని కాపాడుతున్నాడు. రెండవ రకం మైనారిటీ ఇండియాలో వున్నది. పరిషత్తు, వారి రక్షణకు తగిన ఏర్పాట్లు చేసినందుకు హర్షిస్తున్నాను.

"[illegible]

"[illegible] మైనారిటీలు [illegible]"

శ్రీ ఎస్ నాగప్ప, ఈ నివేదికను [illegible] జనాభానిష్పత్తినిబట్టి తను ప్రాతినిధ్యం వుండాలని చెప్పారు.

డాక్టర్ హెచ్. సి. ముఖర్జీ మాట్లాడుతూ, వర్గప్రయోజనాలకంటె, జాతి క్షేమానికే ప్రాముఖ్యమివ్వాలని తాను మొదటినుంచి ప్రచారంచేస్తూ వచ్చానని, అయినా, మైనారిటీల ఉపసంఘం అధ్యక్షుడుగా తానుపొందిన అనుభవాన్ని బట్టి, దేశ భవిష్యత్తు దృష్ట్యా మైనారిటీల వాంఛితాలను నెరవేర్చడానికి ప్రయత్నించడమే వుత్తమమని తనకు తోచిందని, ఈసందర్భంలో అత్యంతసముచితంగా ప్రవర్తించి

( మిగతా 2 వ పేజీలో )

## దిగుమతి విధానంలో ముఖ్యమైన మార్పులు

### కొద్ది రోజులలోనే ప్రకటన

### విదేశ విలాస వస్తువులకు స్వస్తి చెప్పబడగలదట

న్యూఢిల్లీ, ఆగస్టు 27— ఇండియా దిగుమతి, ఎగుమతి విధానాలు త్వరలో మార్పులతో సంస్కరించబడనున్నవి. ఈ సంవత్సరం అక్టోబరులో ఒక ప్రకటనకూడా వెలువడగలదని తెలుస్తున్నది.

ఇండియాను అభివృద్ధిపరచడానికి ఏ విధమైన ఆర్థిక విధానం అనుసరించాలో అన్న విషయం వాణిజ్యశాఖనూ, వాణిజ్యశాఖ అధినేత మిస్టర్ భాభాకు ఒక క్లిష్టసమస్యగా పరిణమించినట్టు విశ్వసనీయమైన ఒకవర్గంద్వారా తెలుస్తున్నది. విదేశాలలోని కరెన్సీ పద్ధతివల్ల ఏర్పడ్డ క్లిష్టపరిస్థితిని దాటి గట్టెక్కడానికి మనదిగుమతివిధానాన్ని తరచుగా సమీక్షిస్తూ వుండాలని, దిగుమతులను సాధ్యమైనంతగా తగ్గించవలసి దిగుమతివిధానంలో మార్పులు చెయ్యాలని సూచించబడింది. విదేశాలలో మనం యివ్వవలసిన మొత్తాలకు సరిపోయేటట్టుగా, ఎన్ని కష్టనష్టాలకులోనైనా, మన ఎగుమతులను విశేషంగా పెంచివేయడానికికూడా యిప్పుడు ప్రణాళికలు తయారుచేయబడుతున్నవి.

క్రొత్త దిగుమతి విధానంవల్ల దిగుమతిదారులు లోనైన కష్టాలను వివరిస్తూ దిగుమతులపైన ఇదివరలో లేని నిరోధాలు క్రొత్తగా ప్రవేశపెట్టడంవల్లను, వ్యవధిలేకుండా శీఘ్రగతిని క్రొత్త దిగుమతి విధానం అమలుపరచబడడంవల్లను వారు కొన్ని కష్టనష్టాలకు గురైనారని తెలియపరచబడింది. గత సంవత్సరం చివరిభాగంలోను, ఈయేడాది ప్రారంభంలోను దిగుమతులు అత్యధికంగా జరిగాయని ఈ సందర్భంలో తెలుపబడింది. బ్రిటన్ నుంచి, స్టెర్లింగ్ నిల్వలు గల ఇతరదేశాలనుంచి దాదాపు 400 రకాల వస్తువులను దిగుమతిచేసుకోడానికి లైసెన్సులు యివ్వబడినాయి. అయితే, ఇండియా ఆర్థికపరిస్థితులు మారిపోవడంవల్లను, జులై 15 కు తర్వాత స్టెర్లింగుల మారకం స్వేచ్ఛగా జరిగే అవకాశాలు అంతగా కనపడకపోవడంవల్లను దిగుమతులను నిరోధించక తప్పింది కాదట.

విరివిగా లైసన్సులు యివ్వబడుతున్న సమయంలో వ్యాపారులు పెద్దపెద్ద మొత్తాలలో సరకులకు దిగుమతిచేసికోడానికిగాను లైసెన్సులకు దరఖాస్తులు పెట్టుకొని, విదేశాలనుంచి సరకులను సప్లయిచేసేవారితో పూర్వం సంబంధంవున్నా లేకపోయినా లైసెన్సులనుమాత్రం సంపాదించుకొని దగ్గర పెట్టుకొనివున్నారని, విదేశాలనుంచి సరకు రాగలదనే ఉద్దేశంతో కొందరువ్యాపారులు ముందుగానే లైసెన్సులను సంపాదించుకొనివుంచుకొన్నారని, ఈ కారణాలవల్ల కూడా ప్రస్తుత క్లిష్ట పరిస్థితి యేర్పడిందని తెలియ పరచబడింది. వాణిజ్య వ్యాపారాలలో దేశం పురోభివృద్ధి చెందడానికి ఆ వ్యాపారులు విదేశాలనుంచి సరకులు దిగుమతి చేసుకోనీయకుండా ఆపివేయడం అత్యవసరమని భావించబడుతున్నది.

విలాసవస్తు సామగ్రిని దిగుమతిచేసుకొనేవారికి తప్ప మిగతావారికి తమ తమ లైసెన్సులు సెప్టెంబర్ 30, 1947 తర్వాతకూడా క్రమబద్ధమైవుండేటట్టుగా (వేలిడ్) చెయ్యడానికి ప్రభుత్వం పరిశీలన జరుపుతున్నదట.

### క్రొత్తవిధానం

క్రొత్త విధానంలో ఏ సరకులకు దిగుమతి లైసెన్సులు నిర్నిరోధంగా యివ్వబడుతాయో, ఏ సరకులకు లైసెన్సులు యివ్వబడవో విశదం చేయబడింది. ఈ రెండు తరగతులకు చెందని సరకులకు కొన్ని షరతులపై లైసెన్సులు యివ్వబడతవి వ్యాపారులు ఈ మూడు తరగతుల వస్తువులను తెలుసుకొనడం ఉత్తమమని ఈ సందర్భంలో సూచించబడింది.

ఉత్పత్తిని అధికం చేయడంలో ఉపకరించే అత్యవసరవస్తువులను, ఇతర యంత్రసామగ్రిని దిగుమతి చేసుకోడానికే ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుంది. మనం విలాసవస్తు సామగ్రికి, కనీసం కొంతకాలమైనా, స్వస్తి చెప్పాలని ప్రభుత్వం భావిస్తున్నది.

విదేశాలనుంచి వస్తువులను దిగుమతి చేసుకోవడం పూర్తిగా తగ్గించుకొనంతే మనం క్లిష్టపరిస్థితిని యెదుర్కొనవలసి వుంటుంది.

అందువల్ల అత్యవసర వస్తువులను కూడా కంట్రోలుచేసి సక్రమ పంపకం అవసరం కాగలదు

## షిలాంగ్ జిల్లాలో మతకలహ ప్రజ్వలన

షిల్లాంగ్, ఆగస్టు 26— పాకిస్తానులో యిప్పుడు చేరియున్న [illegible] (సిల్హెట్ జిల్లా) [illegible] షిల్లాంగుకు చేరిన [illegible]

[illegible]

బదర్‌పూర్, పాథర్‌కండి, రతబరి, బదర్‌పూర్ పోలీస్ స్టేషన్ల అధికారపరిధిలోని ప్రాంతాలు. కరీంగంజ్ పోలీస్ స్టేషన్ అధికారపరిధి కింద వున్న కొంతభాగం వీటిని కల్లోలిత ప్రాంతాలుగా అస్సాం గవర్నర్ ప్రకటించారు.

కాలేజీ, హైస్కూలు, తరగతులకు కావలసిన పుస్తకాలు అచ్చువేయడానికి కావలసిన కాగితం ఎక్కువగా దొరకకపోవడంవల్ల, ఆ పుస్తకాలు అచ్చువేయడానికిగాను (ఆగస్టు-డిసెంబరు 1947) "మ్యాన్‌ప్రింట్" కోటాలోనుంచి కొంత కాగితాన్ని పుస్తకాల ప్రచురణకర్తలకు ఇవ్వడానికి ఇండియా ప్రభుత్వంవారు నిర్ణయించారు.

## మద్రాసు వార్తలు

మద్రాసు, ఆగస్టు 27— మద్రాసులో అమెరికన్ వైస్-కాన్సల్‌గా మిస్టర్ మెరిట్ ఎమ్. గ్రాంటు నియమింపబడ్డారు

* * *

మద్రాసు, ఆగస్టు 27— మద్రాసు నగరంలోని సెంట్‌థామస్‌మౌంట్‌లో మిస్టర్ హిగ్గిన్సును హత్యచేసిన సిసిల్ వాల్టన్‌ను రేపటూరు సెంట్రల్ జైలులో ఉరితీయవలసిందిగా ఉత్తరువులు జారీచేయబడినవి.

* * *

వై. ఎమ్. సి. ఏ. వైజ్ఞానిక వ్యాయామ కళాశాలలో "జానపదనృత్యాలు-గీతాల ప్రాముఖ్యం" గురించి ఉపన్యసిస్తూ భారత జాతీయ పునర్నిర్మాణానికి జానపద గీతాలు, నృత్యాలు, చాలా తోడ్పడునని విద్యాశాఖామంత్రి అవినాశిలింగం చెట్టియార్ గారు చెప్పారు.

* * *

మద్రాసులోని మోటారు రవాణాను జాతీయం చేసేసందర్భంలో అత్యవసరంగా కావలసిన ఉద్యోగుల నియామకాన్ని మంత్రివర్గ ఉపసంఘంవారు చేస్తారని, ఈ ఉపసంఘానికి మద్రాసు ప్రధాని చేర్మన్‌గా ఉంటారని తెలుస్తున్నది. సెప్టెంబరు రెండోవారంలో ఈ ఉద్యోగాల నియామకం జరుగుతుందట.

* * *

లయోలా కాలేజీలో శ్రీమతి రాధాబాయ్ సుబ్బరాయన్‌గారు ఉపన్యసిస్తూ, భారతదేశపు ఆర్థిక ప్రతిపత్తి, పారిశ్రామిక అభివృద్ధి జరగనిదే, బ్రిటిష్‌వారినుండి లభించిన రాజకీయ స్వాతంత్ర్యం వల్ల ప్రజలకు ఏ మాత్రం లాభం కలగదని చెప్పారు.

* * *

బర్మానుంచి సుమారు రు. 60 000 ల విలువగల రంగూను-వజ్రాలను పెట్టెలోని దొంగసంచులలో గుప్తపరచి మదరాసుకు తీసుకువచ్చిన పటేల్ అనేవానిని పోలీసులు అరెస్టు చేశారు.

* * *

ముస్లిం స్త్రీలలో వయోజనవిద్య ప్రచారం చేయడానికిగాను బేగం అమీరుద్దీన్ (ఎమ్. ఎల్. ఏ) గారు సెహర్ సాహెబ్ బజారులోని కార్పొరేషను బాలికా పాఠశాలలో ముస్లింస్త్రీల వయోజన విద్యా ప్రచార కేంద్రాన్ని స్థాపించారు.

* * *

బర్మా విషపు చిక్కుళ్ళలో విష పదార్థం ఉన్నదని మద్రాసు ప్రభుత్వంవారు ఆ చిక్కుడు గింజల అమ్మకాన్ని నిషేధించారు. మద్రాసు రాష్ట్రంలో బర్మా చిక్కుళ్ళు అధికంగా నిలవలో ఉన్నవి ఈ చిక్కుడు గింజల పిండి కొన్ని పరిశ్రమలకు పనికివస్తుందనే నమ్మకంతో యు. వి లోని రసాయన శాస్త్రజ్ఞుడు ఎస్. వి. శ్రీవాత్సవ గారు కొన్ని పరిశోధనలు జరుపుతున్నారు.

## తేనె పట్టుకోసం చెట్టుకు నిప్పు

మద్రాసు, ఆగస్టు 27— తేనెపట్టిని దులుపుకొని ఎవరికివారు ఎక్కువ తేనె తీసుకోవాలనే ఆతృతా పడుతూ ఒక చిన్న అగ్ని ప్రమాదం కలగజేయబడింది వెంటనే అగ్నిమాపక దళాలవారు రాకపోయినట్టయితే తప్పకుండా పెద్ద అగ్ని ప్రమాదం జరిగేదని తెలుస్తున్నది.

తండియార్ పేటలోని ఒక పారిశ్రామికసంస్థ ఆవరణలోని చెట్టుకు పెద్ద తేనెపట్టు పట్టింది ఈ తేనెపట్టుని ఆ దోవనే పోతున్న నలుగురు చూడటం తటస్థించింది. వెంటనే ఆ నలుగురు తేనె పట్టి దగ్గరకు పరుగెత్తుకు వెళ్ళి, పట్టిమీదనుంచి ఈగల దెగొట్టడానికిగాను పెద్దదనం కలగచేయాలని మంటలు పెట్టారు. అయితే తేనెటీగలు తమను కుట్టకుండా ఉండాలని, త్వరగా తేనె లాగలనేఆతుర్దాతో ఆ చెట్టంతకీ నిప్పుపెట్టారు. అప్పుడే గాలి బాగా వీచడం ప్రారంభించింది.

అగ్ని ప్రమాదం జరుగుతుందేమో నని భయంతో, ఈ సంగతి దగ్గరలో ఉన్న అగ్నిమాపకదళంవారికి తెలియజేయబడింది. వారు వెంటనేవచ్చి ప్రమాదంజరగకుండా కాపాడారు.

## పశ్చిమ బెంగాల్‌లో క్షామభయం

### లేదని డాక్టర్ ఘోష్ వివరణ

కలకత్తా, ఆగస్టు 27— పశ్చిమ బెంగాల్‌లో క్షామభయంలేదని ప్రధాని డాక్టర్ పి సి ఘోష్ నేడు ఒక ఇంటర్వ్యూలో అన్నారు

ఆయన యింకా యిలా అన్నారు:

పశ్చిమ బెంగాల్‌రాష్ట్రం కొరతప్రదేశమే రాష్ట్రంలోని ప్రతివ్యక్తికి ఆహారం అందజెయ్య గలిగితే మేమెంతయినా ఆనందిస్తాము. కనీసం మేము ఏవ్యక్తినీకానివ్వకైనా ఆహారం అందజేయగలమని ఆశిస్తున్నాము."

## హిందూ - ముస్లిం విభేదాలు: విశ్వవిద్యాలయాల ధర్మం

### సాధు వాస్వాని వివరణ

కరాచీ, ఆగస్టు 26— సింధు విశ్వవిద్యాలయంలో హిందూ ముస్లిం భేదాలు సద్భావంగా ఉండవలెనని సాధు టి. యల్. వాస్వాని తెలియజేశారు.

ఆయన విశ్వవిద్యాలయాధికారులకు ఇలా వ్రాశారు:

"హిందువులు ముస్లిములు ఏకమయ్యేటట్టు చేయడం విశ్వవిద్యాలయం ధర్మం. మనలో గల్గిన విభేదాలను విశ్వవిద్యాలయం తొలగించుగాక, రాజకీయాలలో మనం భిన్నంగావుండవచ్చు. సంస్కృతిమాత్రం మనలను ఏకం చేయగలదు.

పండిత మదనమోహన మాలవ్యా ప్రథమ వర్ధంత్యుత్సవం భారతదేశం అంతటా జరపవలసినదని కాశీలోని అనేకమంది ప్రముఖులు ప్రత్యేక ప్రకటనలు చేశారు. మాలవ్యా మెమోరియల్ నిధికి విరివిగా విరాళాలు పంపవలసిందనికూడా కోరుతూ వారు తమ ప్రకటనలలో తెలియజేశారు.





• మోడలు ఎ. టి. యస్ 740 వాట్లు, 7 వాల్వులు, 4 వేవ్ బాండ్లు, ఎ. సి. రిసీవరు 10.545 మీటర్లు. రేడియో ప్రిన్సిపల్ "మాజిక్ ఐ" కంటికి కనబడునట్లు ట్యూనింగు సూచించును. 4.8 వాట్లు పవరుగల 10" స్పీకరు వేగముగా ట్యూన్ చేయుటకు వీలగునది. ధర రు. 650/-

మార్కెటులో విచారించితే యిప్పుడు వచ్చే రేడియోలన్నీ ఇంచుమించుగా ఒకే ధరలోవున్నట్లు మీకు తెలుస్తుంది. కాని ట్యూన్ చేసిచూస్తే ఎంతో భేదం: యుద్ధానికిపూర్వము వచ్చే రేడియోలయొక్క ధ్వని, రాగము మీకు సంపూర్ణతృప్తికరముగా యుండేది మంచిదేకాని రేడియో పరిశ్రమలోవచ్చిన పరిశోధ నల మూమ్మూలతో స్పష్టమైన ధ్వని, సుందరరాగము మీకిప్పుడు మీ యింటిలో వినాలంటే ఎయిర్‌మెక్ క్రొత్త మోడలే సరియైనది. పత్రికలు దీనిని మీకు వినిపించుటకుగాని మీరు ట్యూనుచేసి వినుటకుగాని మిక్కిలి సంతోషకరమైనది.

[illegible]

• ఎ. టి. యస్ 536 వాట్లు 5 వాల్వులు, 3 వేవ్ బాండ్లు. ఎ. సి. రిసీవరు. 13.550 మీటర్లు 4½ వాట్లు, పవరుగల 8" స్పీకరు. వేగముగా ట్యూన్‌చేయుటకు వీలగునది. ధర రు. 495/-

• ఎ. టి. యస్ 535 వాట్లు 5 వాల్వులు, 3 వేవ్ బాండ్లు ఎ. సి. రిసీవరు. 13.550 మీటర్లు. 4½ వాట్లు పవరుగల స్పీకరు. ధర రు. 475/-

• యు. టి. యస్ 646 వాట్లు 6 వాల్వులు 4 వేవ్ బాండ్లు ఎ.సి/డి.సి రిసీవరు. 10.545 మీటర్లు. 8.3 వాట్లు పవరుగల 10" స్పీకరు. వేగముగా ట్యూన్‌చేయుటకు వీలగునది. ధర రు. 650/-

చెన్నరాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్, హైదరాబాదు సంస్థానాలకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:—
మెసర్స్ మైసూర్ ఏజెన్సీస్ లిమిటెడ్, 13, అంగప్ప నాయకన్ వీధి, జి. టి. మద్రాసు

మైసూర్ ఎయిర్ మెక్ లిమిటెడ్






10 సం॥ లు గ్యారంటీ
బంగారు కవరింగు నగల క్యాటలాగు
ఉచితం
ఉమా గోల్డు కవరింగు వర్క్సు
మచిలీపట్టణం



ఆయాస పడవద్దు....

బిస్‌మాగ్ సేవించండి

మీకు, "పిలిచిన వెంటనే" పలికే ఓపిక లేకపోతే, నవ్వడానికి కావలసిన హుషారుకూడా లేకపోతే, "బైసురేటెడ్ మెగ్నీషియా" అనే BISMAG "బిస్‌మాగ్"ను పుచ్చుకోండి. అది అజీర్ణానికి, గ్యాస్ట్రిటిస్‌కు, ఆహారం పులిసి కడుపునొప్పి మొదలైన బాధలకు కారణమైన ఆపులుపును వెంటనే, పూర్తిగా విరిచివేస్తుంది.

పనికిమాలిన అనుకరణాలను చూచి మోసపోకండి. బాగా జీర్ణం కావాలంటే, ......పుచ్చుకోండి




బిళ్లలుగాను, చూర్ణంగాను, అన్ని మందుల షాపులలో దొరుకుతుంది.

Sole Distributors in India
Geoffrey Manners & Co., Limited
BOMBAY, CALCUTTA, MADRAS and LAHORE

ఇండియాలో సోల్ డిస్ట్రిబ్యూటర్సు:
జ్యాఫ్రే మానెర్సు అండ్ కో., లిమిటెడ్
బొంబాయి, కలకత్తా, మద్రాసు, లాహోరు



"జన్మనిగ్రహం" సులభమార్గ నివారణకు, జన్మనిగ్రహానికి అమెరికాలో, [illegible] అమ్ముకానికి కలవు. అంతా [illegible] 1.8 రు. 2-4-0. తపాలుఖర్చు [illegible] రు. 1-0-0 అదనం. డాక్టర్ ఎ. వెంకటరావు, చికాకోలు.



కరపు ★ బొల్లి

[illegible] నివారణ [illegible] గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితం జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు బి రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.



వరబీజములు

ఆపరేషను లేకుండా [illegible]

[illegible] పూర్తి నివ్వబడును. పోస్టుద్వారా పంపే మందుకాదు.
సుఖమైన ఎలెక్ట్రిక్ వైద్యము.
[illegible]

డాక్టర్ పి. సూర్యనారాయణరావు,
186, రాయపేట హైరోడ్డు . . చెన్నపురి

# ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం

## సర్ కొంతి వెంకట రామమూర్తి పంతులుగారిచే తక్షణ నిర్మాణావశ్యకత విశదీకరణ

మద్రాసు, ఆగస్టు 28— "ఆర్థికంగా మద్రాసు రాష్ట్రం ఎంతో అభివృద్ధికివచ్చింది రాజకీయరంగంలో కూడా పురోభివృద్ధి చాలా హెచ్చుగావుంది. పరిపాలనా బాధ్యతలు కూడా నానాటికి పెరిగిపోతున్నవి. ప్రస్తుత పరిస్థితులనుబట్టి పరిపాలనా వ్యవహారాలు సౌష్ఠవంగా జరపడానికి వీలులేకుండా ఉన్న ఈ రాష్ట్రాన్ని తప్పకుండా విభజింపవలసిన సమయం ఆసన్నమైంది" అని సర్ ఎస్ వి రామమూర్తిగారు నిన్న సాయంకాలం "ఆంధ్రా హెరాల్డ్" పత్రికా సంపాదకులు వి రమణరావుగారు ఏర్పాటు చేసిన "తేనేటివిందు సమావేశం" లో మాట్లాడుతూ చెప్పారు:

"ఆంధ్ర హెరాల్డ్" పత్రికా సంపాదకులు రమణరావుగారు ఏర్పాటుచేసిన ఈ తేనీటివిందులో పెక్కుమంది పత్రికా రచయితలు పాల్గొన్నారు. శ్రీ రామమూర్తిగారు ఉదయపూరు దివానుగా నియమింపబడిన సందర్భాన్నిగురించి ముచ్చటిస్తూ రమణారావుగారు ఇలా అన్నారు:—

"మన రాష్ట్రానికి ముప్పదిసంవత్సరాలపాటు సేవచేసిన రామమూర్తిగారు ప్రస్తుతం ఉదయపూరు దివానుగా నియమింపబడడం ముదావహం. అయితే శ్రీ రామమూర్తిగారివంటి మేధావంతుల వ్యవహారదీక్షతను కాంగ్రెసు మంత్రివర్గంవారు ఉపయోగించుకొనలేకపోవడం చాలా విచారకరం. ఇది ఒకవిధంగా ఆంధ్రుల దురదృష్టమనే చెప్పాలి. అయితే ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం జరగగానే శ్రీ రామమూర్తిగారు ఆంధ్ర ప్రజలకు సేవచేయడానికిగాను వెంటనే రాగలరనే నమ్మకం మనకు ఉన్నది."

ఆ తరువాత సర్ రామమూర్తిగారు మాట్లాడుతూ ఇలా అన్నారు:—

"భారతదేశంలో సామ్రాజ్యవాదానికి, జాతీయవాదానికీ పోరాటం జరుగుతున్న రోజుల్లో నేను ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేశాను. ఆనాడు ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నవారిపరిస్థితి సంకటస్థితిలో పడింది. ఉద్యోగిగా ప్రభుత్వ ఉత్తరువులను పాటించాలి భారతీయుడుగా ప్రజాసంరంభాలను ప్రోత్సహించాలి ఈ పరిస్థితులను సమన్వయపరచాలని "న్యాయమని నమ్మినదాన్ని చేద్దాం" అనే పట్టుదలతో పనిచేశాను."

"మద్రాసురాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికిగాను షుమారు 50 ఫ్యాక్టరీల నిర్మాణానికి సహాయం చేశాము. ఇవిగాక ఎక్కువభూమిని సాగు చేయించడానికి, హైడ్రో ఎలక్ట్రిక్ పవర్‌ను తయారుచేయడానికి మూడు పెద్దప్రణాళికలను తయారుచేశాము వీటిలో తుంగభద్ర, మాచఖండ ప్రాజెక్టుల నిర్మాణానికి పని ప్రారంభింపబడింది. రామపాదసాగర నిర్మాణం 1948 లో ప్రారంభించవచ్చును. 1955 నాటికి దీనినిర్మాణం పూర్తిఅవుతుందని అమెరికన్ ఇంజనీయర్లు నాతో చెప్పారు."

మద్రాసు రాష్ట్ర విభజననుగురించి ముచ్చటిస్తూ సర్ రామమూర్తిగారు ఇలా అన్నారు:—

"మద్రాసు రాష్ట్ర జనాభా, బొంబాయి రాష్ట్ర జనాభాకు రెండు రెట్లు అధికం. యుద్ధానికి పూర్వం మద్రాసు రాష్ట్ర వాయం చాలా తక్కువ ప్రస్తుతం ఆంధ్ర, తమిళ ప్రాంతాల ఆదాయాలను విడివిడిగా తీసుకొంటే, ఇదివరకు మద్రాసు రాష్ట్ర మొత్తం ఆదాయంకంటె హెచ్చుగా ఉన్నది కనుక ఏ విధంగా చూచినా భాషా ప్రయుక్తంగా మద్రాసు రాష్ట్రాన్ని విభజింపక తప్పదు."

"ఆంధ్రదేశంలో అన్నిరకాల సహజసంపదలు ఉన్నవి. తెలుగు జిల్లాల అభివృద్ధికి తయారు చేసిన ప్రణాళికలన్నీ వెంటనే అమలుజరిపితే, తమిళ జిల్లాలలో మెట్టూరు, పైకారా ప్రాజెక్టులవల్ల జరిగిన అభివృద్ధికంటె హెచ్చుగా మన జిల్లాలు కూడా అభివృద్ధి చెందుతవి.

ఆంధ్రులు, తమిళులు కలిసిమెలసి సుహృద్భావంతో పని చేసుకోవాలనికూడా రామమూర్తిగారు ఈసందర్భంలో చెప్పారు.

ఈ సమావేశంలో శ్రీ వెంకట్రావు, రామకృష్ణరావు, కె వి సుబ్బారావు, ఎస్. వి. శేషయ్య గార్లుకూడా మాట్లాడారు

## కర్నూలులో ఇల్లుకూలి ముగ్గురి మరణం

### ఎడతెరిపిలేని వాన

(మన విలేఖరి)

కర్నూలు, ఆగస్టు 27— పది రోజులనుండి ఎడతెరపిలేకుండా వర్షాలు కురవడంవల్ల కర్నూలులో చాల ఇండ్లు కూలిపోయినవి.

నిన్నటి రోజున అబ్బాస్‌మియ్యా అనే ఒక చిన్న దుకాణదారుని గృహము కూలి దానిక్రింద అతనితో సహా అతని కుటుంబం మొత్తం పదకొండుమంది పడిపోయినారు. ఈ సమాచారం తెలిసి పోలీసు జిల్లా సూపరింటెండెంటు రిజర్వు పోలీసుతోవచ్చి వారిపైబడిన కప్పునంతను తీయించగా ఎనిమిదిమంది మాత్రం గాయాలతగిలి జీవించివున్నారు. వారిని వెంటనే ఆసుపత్రికి చేర్పించారు. గాయపడినవారిలో 40 రోజుల ఆడపసిపాపకూడా కలదు. ఆసుపత్రికి పంపినవారు ఆరోగ్యము కోలుకొంటున్నారని తెలుస్తున్నది.

## లాహోరు పత్రికా సంపాదకుని అరెస్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 27— శ్రీ లాలా కుశల్‌చంద్ "డెయిలీ మిలాప్" (లాహోరు దినపత్రిక) సంపాదకుడు, శ్రీ వి. పి. జోషీ (హిందూ సాహిత్య సమితి కార్యదర్శి) నిన్న సాయంకాలం హిందూ సాహిత్యసమితి యాజమాన్యం కింద జరిగిన బహిరంగ సభలో అభ్యంతరకరంగా ఉపన్యసించిన నేరానికి అరెస్టు చేయబడినారు. తరువాత వారిని అధికారులు జామీనుపై విడుదలచేశారు.

# నిజాంనుంచి వేలకువేలుగా సి. పి. కి కూడా పలాయనం

## హిందూ సంఘంపై ప్రత్యేకంగా అత్యాచారాలు

(మన విలేఖరి)

వర్ధాగంజ్, ఆగస్టు 25— హైదరాబాదు సంస్థానంలోని వరంగల్లు, ఔరంగాబాదు, నిజామాబాద్, నల్లగొండ, మెదక జిల్లాలలో ఘోరమైన దుండగాలు జరుగుతున్నట్టు భయానక వార్తలు వస్తున్నవి ప్రాణవిత్తాలకు ఎంత మాత్రం భద్రతలేదు వేలకొద్దీ హిందువులు (స్త్రీలు, పురుషులు, పిల్లలు) మద్రాసుకు, సి.పి.కి, బొంబాయికి లేచిపోతున్నారు. చాలమంది వైశ్యులు, భాగ్యవంతులైన కుటుంబాలవారు భయపడి చాందా, వర్ధాజిల్లాలకు లేచి వచ్చారు.

"హైదరాబాదు సంస్థానంలో సాయంత్రం 6 గంటలైన తరువాత వ్యాపారం చేయడం అతి ప్రమాదకరం. చాలమంది హిందువులు తమ దుకాణాలను సూర్యాస్తమయానికి ముందే మూసివేసి ఇండ్లకు పోతున్నారు" అని ఒక వర్తకుడు నాతో అన్నాడు. "ముస్లిం గూండాలకు ఆయుధాలున్నవి తమ దుష్టచర్యలను సాగించడానికి ఎక్కడికి పోవలెనన్నా బస్సులు, కారులు ఉన్నవి ఇవన్నీకూడా పోలీసువారు, మిలిటరీ వారు ప్రోత్సహిస్తున్నారు. లేదా చూచీ చూడకుండా ఉంటున్నారు" అని మరియొక శరణార్థి అన్నాడు "ఇప్పటి రెసిడెన్సీనుంచో పోలీసు మిలిటరీశాఖలలోకి ముస్లిములనే చేర్చుకోవలసిందిగా రహస్యపు ఉత్తరువులు కలవని మరొకరు చెప్పారు

## ఇద్దరు సత్యాగ్రహుల అరెస్టు

ఔరంగాబాద్, ఆగస్టు 27— నిన్నసాయంత్రం ఔరంగాబాద్ సిటీలో గుల్మండీవద్ద హైదరాబాద్ సంస్థానం కాంగ్రెస్ వాలంటీర్లు సత్యాగ్రహం చేస్తుండగా పోలీసువారు అరెస్టుచేశారు. బహిరంగ సభలపై నిషేధం ఉన్నా రెండువేలమంది జనం ఈప్రచారాన్ని చూడడానికి వచ్చారు

"ఇండియా యూనియన్ జిందాబాద్" "వెంటనే హైదరాబాద్ ఇండియన్ యూనియన్‌లో చేరాలి", "బాధ్యతాయుత ప్రభుత్వాన్ని స్థాపించాలి" అనే నినాదాలను సత్యాగ్రహులు చేశారు. సత్యాగ్రహులను అరెస్టుచేయగానే ఆ గుంపును పోలీసువారు చెదరగొట్టారు.

## పోలీసులకు ప్రజలకు కలహం

వరంగల్, ఆగస్టు 27— ఇక్కడికి 20 మైళ్ళదూరంలోఉన్న హుజూరాబాద్‌లో నిన్న ఒక పోలీసు ఇన్‌స్పెక్టరును చావమోదినట్లు వార్తవచ్చింది.

హుజూరాబాద్ మునసబ్‌కోర్టు జెయిలులో ఇద్దరు కాంగ్రెస్ ప్రచారకులను బంధించగా వారిని విడిపించవలెనని ఒక పెద్దగుంపు కత్తులతో, కర్రలతో పోలీసులమీద తిరగబడ్డారట అప్పుడు డ్యూటీలో ఉన్న పోలీసు ఇన్‌స్పెక్టరుకు చావుదెబ్బలు తగిలి పడిపోయినారు.

ఈ వార్త తెలియగానే హుజూరాబాద్‌కు మిలిటరీపటాలం రప్పించబడింది. వివరాలింకా తెలియలేదు. వరంగల్, హైదరాబాద్‌ల మధ్య కాజీపేటనాటి [illegible] నిన్న అవాంతరం [illegible]

## హైదరాబాద్ అసెంబ్లీ

### [illegible] విచారణకై ఉపసంఘ నియామకం

హైదరాబాద్, ఆగస్టు 27— [illegible] హైదరాబాద్ అసెంబ్లీ [illegible] అధ్యక్షత [illegible] ఉపసంఘాన్ని నియమించవలెనని [illegible] అసెంబ్లీ సభ్యులే ఉంటారని [illegible] ప్రకటించారు.

[illegible] తీర్మానం ముగిసిన పిదప ఆగస్టు 25 వ తేదీ ప్రవేశపెట్టబడిన [illegible] జరిగింది. సభ అది అంగీకరించింది [illegible]

"గోహత్యను రాజ్యాంగం నిషేధించాలి" "గోమాతను రక్షించాలి" అని [illegible] అనేకమంది వ్యక్తులు, సంస్థలు, పంపిన టెలిగ్రాములు ఇండియా రాజ్యాంగ పరిషత్తుకు [illegible] ప్రకటించారు.

# పారిశ్రామికవేత్తలకు, కార్మికులకు మధ్య సమాన ప్రతిపత్తిపై సహకారం అత్యవసరమని గాంధీజీ ఉద్బోధ

కలకత్తా, ఆగస్టు 27— నేటి సాయంత్రం ప్రార్థనసభలో ఉపన్యసిస్తూ కార్మికులు, పారిశ్రామికవేత్తలు పరస్పర సహకారంతో వర్తించాలని, పరస్పర సుహృద్భావంతో వర్తిస్తూ, పారిశ్రామికవేత్తలలో సమాన ప్రతిపత్తిపై గౌరవంగా సహకరించ దలచినప్పుడేగాని ఇది సాధ్యంకాదని గాంధీజీ అన్నాడు

బెలియాఘాట్‌లో గాంధీజీ నివసిస్తున్న ప్రదేశానికి అయిదుమైళ్లదూరంలోనున్న క్లయివ్ జనపనార ఫ్యాక్టరీ ఆవరణయైన మాటియాబ్రూజ్‌లో నేడు ప్రార్థన సమావేశం జరిగింది. అనేకవేలమంది కార్మికులు ఈ సమావేశానికి హాజరైనారు. ఈ ప్రాంతంలో నివసించేవారిలో అత్యధిక సంఖ్యాకులు ముస్లిములే కనుక, ప్రార్థనసభకు వచ్చినవారిలో ఎక్కువమంది ముస్లిములే.

క్లైవ్ జనపనార మిల్లు కార్మికులు, ఉద్యోగులు కలసి, యథేచ్ఛగా ఖర్చుచేయవలసిందిగా కోరుతూ గాంధీజీకి 442-80 రూపాయలు సమర్పించారు.

ఉపన్యాసాన్ని ప్రారంభిస్తూ నేను కార్మికుల నివాసప్రదేశంలో ప్రార్థనసభ జరుగుతున్నది. కనుక, కార్మికులకు కొన్ని సలహాలివ్వదలచినానని వివరిస్తూ కార్మికులలో హిందూ, ముస్లిం విభేదాలు లేవని తాను విశ్వసిస్తున్నానని గాంధీజీ అన్నాడు.

కార్మికులలో మతవిద్వేషాలు ప్రవేశించినట్టయితే, అందుమూలంగా కార్మికులకే తీరని నష్టం వాటిల్లగలదని, అన్ని వ్యత్యాసాలకు అతీతులైన వర్గం కార్మికవర్గమని, ఈ సత్యాన్ని కార్మికులు గుర్తించినట్టయితే, వారు పురోగమించగలరని గాంధీజీ అన్నాడు.

తాను భంగీనని భావిస్తూవుండడంచేత, తాను కూడా కార్మికుడనే నని, అంచేతనే కార్మికుల శ్రేయస్సునే తాను కోరుతున్నానని వివరిస్తూ, హింసాయుత మార్గాలను అనుసరిస్తే కార్మికవర్గం కూడా పతనంకావడం తథ్యమని అన్నాడు. హింసాయుత మార్గాలను అనుసరించడంచేత రోజు కొక బంగారుగుడ్డును పెట్టేకోడిని ఒక రోజున చంపడమే కాగలదని, ధనంకంటె, పెట్టుబడికంటే కార్మికులు ఉత్కృష్టమైనవారని తాను ఎల్లప్పుడూ చెబుతునేవున్నానని, కార్మికులే లేకపోతే బంగారం, వెండి, రాగి మొదలైనవన్నీ నిరర్థకమైన ఖనిజాలు కాగలవని భూగర్భమైన ఛిత్రవిచిత్రమైన వస్తువులను తయారుచేయగలవాడు కార్మికుడేనని, కార్మికులే అమూల్యమైనవారు కాని, బంగారం అమూల్యమైనదికాదని గాంధీజీ అన్నాడు.

కార్మికులకు పెట్టుబడికి (పారిశ్రామికవేత్తలకు) మధ్య సహకారం పెంపొందాలని, అట్టి సహకారం ఏర్పడిననాడు ప్రపంచానికి వారిరువురు విస్మయం కలిగించగలరని, అయితే కార్మికుల మధ్య సహకారం పెంపొందడానికి తగు విజ్ఞానం కార్మికులకు కలిగినప్పుడుగాని గౌరవప్రదంగా, సమాన ప్రతిపత్తిపైని పారిశ్రామికవేత్తతో కార్మికుడు సహకరించడం సాధ్యం కాదని గాంధీజీ అన్నాడు

కార్మికులు సత్యాహింసలను త్రికరణ శుద్ధిగా అవలంబించిననాడు, అయస్కాంతం ఏ విధంగా ఇనుమును ఆకర్షించగలదో ఆదేవిధంగా పెట్టుబడిని కార్మికులు ఆకర్షించగలరని, అప్పుడే పెట్టుబడిదారులు ధర్మకర్తలవలె వ్యవహరించగలరని అట్టి [illegible] జరిగిననాడు పారిశ్రామిక వేత్తలకు, కార్మికులమధ్య ఎట్టి వ్యత్యాసాలు వుండబోవని గాంధీజీ అన్నాడు.

### జాతీయ ముస్లిములు

తదనంతరం తనకు జాతీయ ముస్లిములు పంపిన ఒకచీటీ ప్రస్తావన తెచ్చి, జాతీయ ముస్లిముల భవితవ్యాన్ని గురించి గాంధీజీ ప్రసంగించాడు.

గాంధీజీకి జాతీయ ముస్లిములు పంపిన చీటి ఇలావుంది:-

"జాతీయ ముస్లిములు ముస్లింలీగ్‌లో చేరవలసిందని మీరు అన్నారు అయితే ఇప్పుడు కాంగ్రెసు ఒక మతసంస్థగా మారిందని మీ అభిప్రాయమా?"

ఈ చీటీకి సమాధానమిస్తూ కాంగ్రెసు మతోక హిందూ మహాసభగా మారిపోవాలని గాని, ముస్లిములు జాతీయతత్వాని విడనాడవలెనని గాని తాను అనలేదని, మతసంస్థగామారి కాంగ్రెసు ఎన్నడో ఆత్మహత్యకు ఒడికట్టబోదని తా నాశిస్తున్నానని గాంధీజీ అన్నాడు.

అతడు రాజాధిరాజయైనా, పూటకు గతిలేని గర్భదరిద్రుడైనా అతడు హిందువుడైనా, ముస్లిం అయినా, మరొకరైనా భారతీయుడు ననుకొనే ప్రతివానికి ప్రాతినిధ్యం వహించలేని స్థితికి ఏనాడు కాంగ్రెసువచ్చిందో, ఆనాడు అది ఆత్మహత్యచేసుకొన్నట్టేనని, కాంగ్రెసులో తన సభ్యత్వాన్ని వదులుకొని ముస్లింలీగ్‌లో చేరవలసిందని తాను కాంగ్రెసు ముస్లిములకు ఎన్నడూ సలహా ఇవ్వలేదని గాంధీజీ ఇంకా ఇలా అన్నాడు.

### జిన్నాకు జోహారులు

"[illegible] నాడు లీగ్‌ [illegible] ముస్లింలీగ్ [illegible] కాంగ్రెసు అవలంబించిన [illegible] ఖాయిదే ఆజామ్ [illegible] ధనంగాని [illegible] మోహపెట్టకాలపోయింది. [illegible] అమిత ధాగ్యవంతుడు కూడా [illegible] కావడంచేత న్యాయవాద [illegible] సంపాదించడం [illegible] గ్రహించగలిగాడు."

అయితే, ఇంతమాత్రంచేత తనకు ఖాయిదే ఆజామ్‌తో విభేదాలు లేవనుగాని, ముస్లింలీగ్‌కి నాయకత్వం వహించి వారిని పురోభివృద్ధి కలిగించినాడని కాదని, ఖాయిదే ఆజామ్‌తోను, ముస్లింలీగ్‌తోను తనకు కొన్ని విభేదాలు లేక పోలేదని, అయినప్పటికీ ఉన్న గుణగణాలను తాను వప్పుకుంటూనని కాగా ఎలాంటి పరిస్థితులలో లీగ్‌లో చేరవలసిందిగా తాను సలహా ఇచ్చానో జాతీయ ముస్లిములు గ్రహించగలరని తాను ఆశిస్తున్నానని గాంధీజీ అన్నాడు.

## గాంధీమహాత్ముని నవఖాలీ ప్రయాణం

కలకత్తా, ఆగస్టు 27— గాంధీమహాత్ముడు సెప్టెంబరు 1 వ తేదీ బయలుదేరి నవఖాలీ పోయేటట్టు తెలుస్తుంది.

కలకత్తా విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ మిస్టర్ పి. యన్. బానర్జీ నేడు గాంధీజీని కలుసుకొని పశ్చిమ బెంగాల్‌లో విద్యా విధాన సంస్కరణలను గురించి చర్చించారట.

## ఒరిస్సా అసెంబ్లీ సమావేశం

### స్వాతంత్ర్యావ్యాప్తికి సంతోష ప్రకటన

కటక్, ఆగస్టు 27— భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొదటిసారిగా నేడు ఒరిస్సా లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశమైంది.

ప్రధాని హరికృష్ణ మెహతాబ్ ఆగస్టు 15 వ తేదీని భారతదేశానికి, రాష్ట్రాలకు స్వాతంత్ర్యం సంప్రాప్తమైనందుకు అత్యంతానందాన్ని ప్రకటిస్తూ ఒక తీర్మానం ప్రతిపాదింపగా అది అంగీకరింపబడింది.

భారత మహాజాతీయ నాయకులగు గాంధీజీ, ఒరిస్సాలో జాతీయోద్యమ పితామహులగు పండిట్ గోపబంధుదాస్, గత పాతికేళ్ళకాలంలోను స్వాతంత్ర్య సంరంభంలో ప్రాణాలర్పించినవారిపట్ల కృతజ్ఞత ఆ తీర్మానంలో వెల్లడించబడింది. ప్రజలు, ప్రభుత్వముకూడా ఆగస్టు 15 వ తేదీ సంస్మరణంగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో తగినచోట్ల నాయకులు, దేశానికి ప్రాణత్యాగం చేసినవారి చిహ్నాలను నెలకొల్పగలరనికూడా అసెంబ్లీ ఆశించింది.

నేడు గవర్నర్ అసెంబ్లీలో ప్రసంగించారు.

ప్రధాని శ్రీ హరికృష్ణమెహతాబ్ ప్రతిపాదించిన తీర్మానాన్ని ప్రతిపక్ష నాయకుడు మిస్టర్ యు యన్. భంజ్‌దేవ్, ముస్లింలీగ్ పార్టీ నాయకుడు మిస్టర్ మహమ్మద్ యూసఫ్ బలపరిచారు.

మిస్టర్ యూసఫ్ గాంధీమహాత్ముడే భారతదేశానికి నాయకుడని ప్రశంసిస్తూ, ఆయన కృషి వల్లనే భారతదేశానికి స్వాతంత్ర్యం సమకూడిందనే సరికి సభలో హర్షం వెల్లడైంది. భారతదేశ పరిపాలన ఆధిభౌతిక దృష్టితో జరిగినపుడే దేశం అభివృద్ధి కాగలదని ఆయన అన్నాడు.

సభారంభంలో స్పీకర్ మిస్టర్ లాల్ మోహన్ పట్నాయక్ గాంధిమహాత్ముని ప్రస్తుతిస్తూ క్లుప్తంగా మాట్లాడారు. జాతీయగానంతో సభ ప్రారంభమైంది.

## చెన్నరాష్ట్రం తపాలా పనివారు

### శ్రీ కృష్ణప్రసాద్‌వద్దకు రాయబారం

మద్రాసు, ఆగస్టు 24— మద్రాసురాష్ట్ర తపాలా పనివారి తరఫున కొద్ది జీతాల ఉద్యోగుల యూనియన్ రాయబారవర్గ సభ్యులు ఢిల్లీకివెళ్ళి పోస్టలశాఖా కార్యదర్శి కృష్ణప్రసాద్‌గారిని ఆగస్టు 13, 14 తేదీలలో కలుసుకొన్నారని యూనియన్ అధ్యక్షుడు నేడు ప్రకటించారు.

ఈ రాయబారాల సందర్భంలో ఈ క్రింది విషయాలకు మిస్టర్ కృష్ణప్రసాద్ సుముఖంగా ఉన్నారని, కన్‌సెషనులు కూడా ఇచ్చారని ప్రకటింపబడినది.

పోస్టు, టెలిగ్రాఫ్ ఉద్యోగులను మెడికల్ ఎగ్జామినేషన్ చేయించడం, ఉత్తరాల బగ్గీలు మోయడం, కట్టలుకట్టడం వగైరాలు, టెలిగ్రాములలోని "టిప్" పద్ధతి. ఈ విషయాలకు కన్‌సెషన్ ఇచ్చారని ప్రకటింపబడింది.

## రాష్ట్రీయ సహకార సమావేశం

మద్రాసు, ఆగస్టు 25— మద్రాసు రాష్ట్రంలోని కో-ఆపరేటివ్ ఉద్యమాన్ని అన్నివిధాలా అభివృద్ధిచేయడానికి వీలుగా ఒక ప్రణాళికను తయారుచేయాలనే ఉద్దేశంతో సెప్టెంబరు 12, 13, తేదీలలో రాష్ట్ర సహకార సమావేశం జరుపుతారని తెలుస్తున్నది ఈ సమావేశానికి కో-ఆపరేటివ్ సంఘాల రిజిస్ట్రార్ కార్యదర్శిగా ఉంటారు ఈ సమావేశంలో రాష్ట్రంలోని అనేకమంది ప్రముఖులు పాల్గొంటారని తెలుస్తున్నది.

## సత్తెనపల్లి తాలూకాలో పునాసపంటలకు నష్టం

సత్తెనపల్లి, ఆగస్టు 26— ఇప్పటికి పది రోజులనుండి ఈ ప్రాంతంలో విపరీతంగా వర్షాలు కురుస్తున్నవి అందువల్ల ఈ ప్రాంతానికి ముఖ్యాధారమైన జొన్న, వేరుశనగ, సజ్జ మొదలగు పంటలకు కొంతనష్టము కలిగినట్లు తెలుస్తున్నది జొన్న పంటపై ఆధారపడియున్న ప్రజలు చాల నిరాశచెంది ఉన్నారు

[illegible] పల్లెటూళ్లలో కొన్నింటికి రేషన్ డిపోలు లేవు ఉన్న గ్రామాలలో డిపోలు ఏనాడో మూతబడిపోయినవి. తాలూకాకు ముఖ్యమైన సత్తెనపల్లి, అచ్చంపేట వగైరా గ్రామాలలో వారానికి నాలుగు రోజులకంటె ధాన్యం ఇవ్వడం లేదు.

రూపాయకు సేరు బియ్యం [illegible] అమ్ముతున్నారు.

# లేఖలు

## ఆంధ్రరాష్ట్ర తీర్మానం: ప్రకాశంగారి సవరణలు

అయ్యా!

ఆంధ్ర కర్ణాటకాది, రాష్ట్రములస్థాపనగురించి విచారణసంఘము ఏర్పరచవలసినదిగా శ్రీ పట్టాభి ఉపసంఘమువారు రాజ్యాంగపరిషత్తుకు సిఫారసు చేశారు ఆ విషయమే యీ నెలలోనో అక్టోబరులోనో పరిషత్తులో చర్చనీయాంశమై యున్నది. ఈ యోచనకు సవరణగా శ్రీ ప్రకాశంపంతులుగారు మద్రాసును రెండుగా విభజించవలెనని ఒక ప్రతిపాదన చేసినట్లు పత్రికలవల్ల తెలుస్తున్నది. ఈ ప్రతిపాదన కేవలం క్రొత్తదికాదు. దాదాపు ఇట్టి సారాంశముతోనే యిదివరలో శ్రీయుతులు బొబ్బిలిరాజా, అనంతశయనం, కళాగారలు కొన్ని సవరణలను పంపించేరు. శ్రీ ప్రకాశం పంతులుగారి సవరణకూడా ఒకటి యిదివరకే ఉండియుండాలి. కాని అన్నిటిలోనూ విపులముగనున్న సవరణ యిప్పటి ప్రకాశంగారి సవరణ.

ఈ సవరణను బలపరచి సత్వరంగా పరిషత్తువారు అంగీకరించి కార్యాచరణకు వచ్చునట్లు తగు యత్నములను గావించవలసినదిగా మొన్న గుంటూరులో కూడిన భాషారాష్ట్రసమితి ఆంధ్రశాఖా కార్యవర్గమువారు ఆంధ్ర పరిషత్సభ్యులకు తాకీదు చేసిరి. సూత్రము సర్వసాధారణముగా సర్వజన సమ్మతమైనప్పటికీ, శ్రీ పంతులుగారి సవరణలలో యింకను గావించవలసిన ముఖ్యమార్పులు కొన్ని యున్నవి. వీనిగూర్చి మహాజనులును, పరిషత్సభ్యులును యోచించి సక్రమముగురీతిని యీ మార్గమును పరిష్కరింప బూనుకొనెదరు గాక.

### కావలసిన మార్పులు

(1) "యూనియన్ అధ్యక్షుడు నిర్ణయించిన నాటనుండి" అని శ్రీ పంతులుగారి సూచన. ఈ సూచన అంగీకరించబడేయెడల ఆంధ్రరాష్ట్ర స్థాపనకు చాల కాలవిలంబనకావచ్చును. కనీసము 1-4-49 లోగా యూనియన్ అధ్యక్షుడే ఏర్పడకపోవచ్చును. అప్పుడాతడు తేదీ నిర్ణయించినచో ఆంధ్రరాష్ట్ర స్థాపన 1-7-49 తేదీలోగా జరుగుటకు సావకాశముండదు అనగా నూతనవెన్నపూరి శాసన సభలకు ఎన్నికలు ఉమ్మడి రాజధానీ భక్తిలోనే జరుగునని మనము భావించవలెను. విభజన సూత్ర మంగీకరించుచో యింతకాలవిలంబన యేల జరగవలెనో నాకు బోధపడదు. 1-10-47 తేదీ నుంచియే ఈ రాష్ట్ర విభజన ఏల జరుపరాదో?

ఇండియా విభజన పంజాబ్, బెంగాల్, అస్సాముల విభజన. రెండు మాసములలో పూర్తి చేయించిన సందర్భములలో కేవల ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకై రెండు మూడేండ్లాలస్యము కావలయునా? ఇది వ్యవహారహేతువా? లేక సంకల్పదోషమా? మహాజనులే యోచించుకొనగలరు.

(2) అందుచే ఈ తేదీవిషయము ప్రస్తుత నిర్ణయాంశముగ నుండవలెను. నా అభిప్రాయములో ఇది 1-10-47 కావలెను. ఆ నాటికి క్రొత్త గవర్నరు నియామకము కావలసియున్నది. చెన్నరాష్ట్ర నిర్వాహకులైన తిరిగి ఒకే గవర్నరుకు ఏకముంచేయెడల ఆంధ్రులు సహింపరని రేపు 31-8-47న జరుగు రాష్ట్రదీక్షాసభలలో మహాజనులు తమ దృఢసంకల్పమును ప్రకటించుట అవసరము

(3) అవసరమగుచో, యీ భాగమందు "యూనియన్ అధ్యక్షుడను పదమునకు మారుగా" గవర్నర్ జనరల్ అని మార్చవచ్చును.

(4) శ్రీ పంతులుగారు సంకల్పించే నూతన రాష్ట్రములను "మద్రాసు ఆంధ్ర"మనీ, 'మద్రాసు తమిళ'మనీ యేలపిలువవలెనో నా కగ్రాహ్యముగనున్నది. "మద్రాసు ఆంధ్రము, తమిళము" అను పదములు "మద్రాసు" పదమునే సంస్కరించవలెనని ప్రభుత్వము నిశ్చయించెనని వినుచున్నాము. అటిరి యీ నూతన రాష్ట్రములను "ఆంధ్రరాష్ట్రము, తమిళనాడు" అని పిలుచుటయే ఉచితము.

(5) హైకోర్టు విషయము. తాత్కాలికమేర్పాట్ల విషయమెట్లున్నను, 1943 లో అప్పటి గవర్నర్ సర్ ఆర్థర్ హోప్ 5 గురు జడ్జీలతో ప్రత్యేకముగ అనంతపురంలో ఆంధ్రాహైకోర్టుకై ఉత్తరువులను జారీచేసి రికార్డులనుకూడ పంపివేసిరి తరి నేను శ్రీపంతులుగారైనను ప్రత్యేకహైకోర్టు కావలెనని కోరకుండుట శోచనీయము. ఇందు గూర్చి లోగడ మోచర్ల రామచంద్రరావు, వేమవరపు రామదాసు పంతులుగార్లు ఆంధ్రులకు ప్రత్యేక హైకోర్టు అవసరమని యెన్నోసారాదించియుండిరి. గత మాసమందు శ్రీమతి దుర్గాబాయి, శ్రీమాన్ అనంతశయనంగార్లు పరిషత్తులలో నూతన రాష్ట్రములకు ప్రత్యేకహైకోర్టు అవసరమని సూచించగా, ఆసూచనను మన్నించుటయే రాజ్యాంగనిర్మాత లక్ష్యమిచ్చిరి. అందుచే యీ విషయమై మనము తిరిగి ఉమ్మడి గొడ్డుకొంటకే ప్రాకులాడుట అనవసరమని నా యభిప్రాయము

బెజవాడ 26-8-47 } ఇట్లు, గుమ్మిడిదల వెంకటసుబ్బారావు

## ఎస్. ఎస్. ఎల్. సి. పాఠ్య పుస్తకం

అయ్యా!

పాఠశాలలు తెరచి మూడు మాసములు దాటుచున్నను నేటివరకు కొన్ని పాఠశాలలకు పాఠ్యగ్రంథాలు లభించకపోవడంచేత ఉపాధ్యాయులు వారాలతో కాలం గడుపుతున్నారు ఇందుచేత కొంత పాఠ్యభాగం తగ్గించి విద్యార్థుల శ్రేయస్సును అపేక్షించుట పండితుల కనీసధర్మం. [illegible] గద్యపద్య భాగాలలో [illegible] తగ్గించాలి. అధికారులదృష్టి [illegible] మిక్కిలి [illegible] విద్యార్థులకు [illegible] ప్రతిభను కీర్తించే భాగ్యము [illegible] అవి యువజనులకు [illegible]

మద్రాసు 25-8-1947 } ఇట్లు విద్వాన్ బి. భానునారాయణ


## ప్రయాణీకులకు ఇష్టం

లోహపుడబ్బీలో ప్యాకుచేయబడినది. కారదు, పగులదు.

స్టానిస్ట్రీట్ సాలిడ్ బ్రిల్లియంటైన్ జుట్టును నిగనిగమని మెరుస్తూ ఉంచేటట్లు దువ్వుకొనగలుగుటకుగాను, దేశములో దినుసుతి ఆయ్యే అతి మేలైన నిర్మలమైన చమురులను చాలా జాగ్రత్తతో మేళవించి పరిమళపరచుట మూలముగా తయారు చేయబడినది. ఒక డబ్బీ వెల అ 10 లు

★

స్మిత్ స్టానిస్ట్రీట్ & కంపెని, లిమిటెడ్ కలకత్తా బ్రాంచి మద్రాసు లక్నో అమృత్‌సర్ కరాచి.

SSK 153

అఖిలభారత పారిశ్రామిక, ఖాదీ, లలిత కళాప్రదర్శనం

## స్టేడియం గ్రౌండ్స్
పార్క్‌టౌన్, మద్రాసు

## లలిత కళా ప్రదర్శనం

1947 సెప్టెంబరు 7 లగాయతు
1947 అక్టోబరు 7 వ తేదీవరకు

ఇండియా అంతటాగల చిత్రకారులు, కళాప్రియులు తమ చిత్రపటాలను, కళావస్తువులను సాధ్యమైనంత త్వరలో పంపాలని కోరుతున్నాము. ప్రాస్పెక్టస్‌కై ఈ క్రింది విలాసానికి వ్రాయండి.

కన్వీనర్, ఆర్ట్ ఎగ్జిబిషన్,
పార్క్‌టౌన్, మద్రాసు.

టెలిగ్రాము: "ప్రదర్శన్" టెలిఫోన్: 3800

## అమ్మకానికి

3 టన్నుల చెవర్‌లెట్ ఇంజన్లు (కండిషన్, నాన్ కండిషన్)—010, 020, 040 ఇంకా పై సైజులలోవున్న స్టాండర్డు సీల్డులతో సహా—చిల్లరగాను, టోకుగాను అమ్మబడును. చెవర్‌లెట్ గేర్ బాక్సులుకూడా దొరకును.

డబ్ల్యు. కె. దేవరాజన్,
182, గోవిందప్పనాయకన్‌వీధి,
ఫోను నెం. 3676. జి. టి. మద్రాసు.

## మద్రాసు—మున్రేస్, ఎల్. హెచ్.

అండ్ డి. సర్వీసువారి ఉత్తరువుల ప్రకారం సెప్టెంబరు 3 వ తేదీనుంచి కాకినాడలో జరుగనున్న విక్రయంలో విమానాశ్రయంవద్ద వున్న చిల్లులుపొడిచిన ఉక్కురేకులు (ఏడు లక్షల చదరపు గజాల విలువకుపైగా) కూడా అమ్మబడుతవి

## స్త్రీల ఆరోగ్యం

ఋతుబాధానివృత్తికి వైద్యుడు అవసరం "రేజో పిల్స్" మీకు లభిస్తాయి వాటిని ఉపయోగించి బాధానివృత్తి పొందండి. సీసా వెల రు. 5-8-0, GIRI & CO., Bombay 14.

## శీఘ్రం శక్త్యుత్సాహాలు కలిగించునట్టి నూతన ఔషధం

దేహదౌర్బల్యం కోల్పోయి, రక్తశుద్ధి, రక్తవృద్ధి లేక నీరసంతో, నరాల బలహీనంతో బాధపడుతున్నవారికి నూతన శక్తిని, పుష్టిని ప్రసాదించగల క్రొత్త ఔషధాన్నిగురించి అమెరికానుండి వార్తలు వస్తున్నవి.

బ్యురాయిడ్స్ (BUROIDS) అనే యీ క్రొత్త మందును అమెరికా డాక్టర్ 25 ఏండ్ల పరిశోధనచే కనిపెట్టాడు. దానికి ఈ నాలుగు లక్షణాలున్నవి 1. అది గ్లాండ్సు చురుకుగా పని చేయిస్తుంది 2. ఐశ్వర్యమైన రక్తవృద్ధిని కలిగిస్తుంది 3. నరాలకు కాల్షియమ్‌ను అందజేస్తుంది. 4. యౌవనం, పుష్టికలిగి జీవిత మాధుర్యాన్ని సంపూర్ణంగా అనుభవింపగలుగుతారు.

బ్యురాయిడ్స్ (BUROIDS) యిప్పుడు మీ దేశంలో కెమిస్టు లందరివద్ద దొరుకుతుంది. ఇదివరకు ఎంత ఖర్చు చేసినా నీరసంతో, [illegible] దేహంతో [illegible] ఈ అమృతమైన ఔషధ ప్రయోజనం పొందవచ్చును. నేడే బ్యురాయిడ్స్ (BUROIDS)ను మీ కెమిస్టువద్దనుంచి తెప్పించండి మీ శక్తిని నవజీవనంతో ఏ విధంగా [illegible] సేవించి చూడండి. బ్యురాయిడ్స్ (BUROIDS) [illegible] మీ [illegible] చేస్తుంది. కనుక, బ్యురాయిడ్స్‌వల్ల

**Buroids** బ్యురాయిడ్స్ మీకు లాభమేగాని ఏ విధంగాను నష్టం కలుగదు

Ad No B D 30,4.



మరుచటి పోటీపందెములో

అమృతి
రక్త శుద్ధి ద్రావకము.



అలసి, తన ప్రావీణ్యాన్నంతా కనపరచవలసి వచ్చినప్పుడు, శ్రమలేకుండా, విర్విరామంగా వుండడానికి తోడ్పడుతుంది. మీ నరాలను వ్యక్తమస్థితిలో వుంచుతుంది.

355.A.S.

కేసరికుటీరం లిమిటెడ్, రాయపేట, మద్రాస్.

ఒరిస్సా, నైజామ్సు, ఆంధ్ర జిల్లాలు, తమిళనాడులకు ఏజంట్లు:

సీతారామ జనరల్ స్టోర్సు,

విద్యానగరం - సికింద్రాబాద్ - బెజవాడ - మధుర


## నోటీసు

కృష్ణాజిల్లాబోర్డు ఏరియాలో కొన్ని ప్రాథమిక పాఠశాలలకు 1947-48 వ సంవత్సరములో కావలసిన సుమారు రు 7000/-ల విలువగల కొయ్యసామానులు సప్లయి చేయుటకు 10-9-47, తారీఖు సాయంత్రం 4 గంటలవరకు కృష్ణాజిల్లా బోర్డు ఆఫీసులో సీల్డు టెండరు తీసుకొనబడును

వి. అప్పిరెడ్డి,

స్పెషల్ ఆఫీసరుగారి పర్సనల్ అసిస్టెంటు


లస్టర్

బిడ్ బిల్డర్

టానిక్ TONIC

వీర్య శక్తి ప్రభావ, మెక్కడున్నది? తీసిన ఆహార పదార్థములను జీర్ణించుకొనడానికై నరములకు శక్తి అవసరము. అటువంటి చైతన్యము నిచ్చి శరీరమును పోషించుటకు లస్టరు అద్వితీయమైనది. లస్టరును ఉపయోగించుటవల్ల, ధాతు నష్టము, వృద్ధాప్యారి, మలబద్ధకము, అజీర్ణము మేహశరుపులు, నిశ్శక్తి నరముల దౌర్బల్యము, పైత్యవ్యాధులు ఇవన్నియూ మాయమై రక్తశుద్ధియై, శరీరమునకు కాంతివచ్చును.

వెల పెద్ద సీసా 4-4-0 మీడియం 2-6-0

ది లస్టర్ మ్యానుఫాక్చరింగ్ కంపెనీ

చిక్‌పేట, బెంగుళూరు సిటీ.


# ఆంధ్రరాష్ట్రవార్తలు

### గుడివాడ

15 వ తేదీని గుడివాడలో స్వాతంత్ర్య దినోత్సవాలు అపూర్వ ఉత్సాహంతో జరుపబడినవి. ప్రతి యిల్లు తోరణాలతో, జాతీయపతాకాలతో, పూలతో అలంకరింపబడింది. పట్టణమంతటా విద్యుద్దీపాలు వెలిగింపబడినవి. జాతీయ నాయకులకు అధికారప్రదానం జరుగుతున్న సమయంలో పట్టణమంతటా బాణసంచా కాల్చారు. హైస్కూలులో, దేవాలయాలలో, చర్చిలలో, మునిసిపల్ ఆఫీసులో గంటలు మ్రోగినవి. మంగళతూర్యాదులు వినిపించినవి. తెల్లవారు జామున ప్రభాత్ ఫేరీ జరిగింది. డిప్యూటీ కలెక్టర్ ఆవరణలో కలెక్టర్ సూర్యారావుగారు జెండా ప్రతిష్ఠాపనచేశారు ఉత్సవాలు, ఊరేగింపులు జాతీయగీతాల ప్రతిష్ఠాపనలు జరిగినవి. 5,000 మందికి అన్నదానం జరిగింది. శ్రీ కాజ వెంకటరామయ్యగారు తమ సినిమాలో అనాథ అంధులకి ఉచితంగా ప్రవేశమిచ్చారు శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారి అధ్యక్షతను గొప్పసభ జరిగింది

* * *

గుడివాడ జాతీయ్రైన్ వర్కర్ల యూనియన్ వారు 18 వ తేదీనుంచి సమ్మె చేస్తున్నారు.

### రాజమహేంద్రవరం

ఈనెల 17 వ తేదీన శ్రీ ఫసిరాజుగారి యింటి వద్ద శ్రీరామబాలభక్తి పుస్తక భాండాగారం శ్రీలక్ష్మి స్థాపింపబడింది శ్రీ వెల్లా సుబ్రహ్మణ్యంగారు భాండాగారం అభివృద్ధిని కోరుతూ ఒక బీరువా, రు. 500, వెలగల వాణిజ్య గ్రంథాలు, స్త్రీలకు వేరే ఒక ఓరువా వాగ్దానం చేశారు. సాయంకాలం ప్రత్యేకంగా ఏర్పాటుచేయబడ్డ స్త్రీలసభలో శ్రీ మూదిరెడ్డి సుగంధమ్మ, మండపల్లి సుబ్బరాజు, కాటమూరి ప్రేమావతిగార్లు స్త్రీలకు చదువు అవసరాన్ని గురించి, భాండాగారాభివృద్ధినిగురించి ముచ్చటించారు.

* * *

సారాయి కంట్రాక్టర్ శ్రీ ఇసుకపల్లి గంగరాజుగారి గుమాస్తా శ్రీ నాసిరాజుగారి యింటిలో 18 వ తేదీని డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్, సబ్‌యిన్‌స్పెక్టర్లు శ్రీ ని. చలపతిరావు, యస్. యస్. పతిగార్ల సహాయంతో 50 గాలనుల సారాయి పట్టుకున్నారు.

### బందరు

బందరు రాబర్ట్సన్ పేట కోనేటిస్తంభంపై 15 వ తేదీ ఉదయం శ్రీ తోట నరసయ్యనాయుడుగారు పతాకప్రతిష్ఠాపన చేశారు. పార్కులో శ్రీ తత్వానందస్వామి జెండా ఎగుర వేశారు. పార్కులో గాంధీజీ విగ్రహాన్ని శ్రీ రాళ్లపల్లి అచ్యుతరామయ్య గారు, అజ్ఞాయోధుల స్మృతి చిహ్నాన్ని శ్రీ దామరాజు పట్టాభి. రామారావుగారు బహిరంగ పరిచారు. ఊరిలో ఎనిమిది బోట్ల వేలాది పేదలకు అన్నదానం జరిగింది. బడి పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు ఏనుగు అంబారిలో గాంధీజీ విగ్రహం ఊరేగింపబడింది సాయంత్రం కాలేజీ హాలులో దర్బారు జరిగింది. కాలేజి ఆవరణలో 80 యేండ్ల వృద్ధు శ్రీ సెకింది హనుమంతరావు పంతులుగారి అధ్యక్షతను పెద్దసభ జరిగింది. 16 వ తేదీన వినోద కాలక్షేపాలు బృందావన హాలులో జరిగాయి.

### సత్తెనపల్లి

పంచాయతీబోర్డువారి యాజమాన్యాన 9 వ వార్డులో 21 వ తేదీ సాయంకాలం పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ అన్నం వెంకటనారాయణగారిచే గాంధిపార్కుకు ప్రారంభోత్సవం చెయ్యబడింది పార్కువల్ల ప్రజలకుకలిగే ఉపయోగాలనుగురించి పలువురు మాట్లాడారు. పౌరుల సహాయంతో కొద్దిరోజులలోనే దీనిలో పంచాయతీ బోర్డువారు గ్రంథాలయంన్యర్పించి. రేడియో ఏర్పాటు చెయ్యడానికి ప్రయత్నిస్తామని అధ్యక్షుడు వాగ్దానం చేశారు పార్కు మంచిపెద్దలను చూడ్డానికి అయిదుగురు సభ్యులుగల ఒక కమిటీ నియమించబడింది.

### మదనపల్లి

"డాక్టర్ బిసెంటు సామ్యవాది" అనే విషయాన్ని గురించి ప్రొఫెసర్ పి. యన్ చారిగారు 24 తేదీన థియసాఫికల్ లాడ్జిలో ఉపన్యసించారు ప్రొఫెసర్ బి. రాజగోపాలన్‌గార్లు అధ్యక్షత వహించారు. శ్రీమతి హేమావతి, రాజేశ్వరి, సరస్వతి జంత్రగాత్ర సంగీతం వినిపించారు. చిరంజీవి బి. ఆర్. రేవతి భరతనాట్య ప్రదర్శనం జరిగింది.

### రేపల్లె

రేపల్లె పంచాయితీబోర్డు అధ్యక్షుడుగా శ్రీ బొలిసెట్టి వెంకట సుబ్బారావుగారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షుని గౌరవార్థం అల్పాహార విందు జరిగింది.

### నెల్లూరు

నెల్లూరు జిల్లా కాలివాహన సంఘ సాధారణ సమావేశం 24 వ తేదీ సాయంత్రం శ్రీ కసుపతి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతన జరిగింది. జిల్లాలోని కాలివాహనులందరు కలిసి నెల్లూరు టౌనులో ఒక సహకారసంఘాన్ని నెలకొల్పవలెనని, ఆయన పెట్టుబడిమీద మ్యున్మయ ప్రాంతాలను యీ సహకార సంఘం తరపున ఉత్పత్తి చేయవలెనని కవయిత్రి మొల్లపేర ఒక గ్రంథాలయాన్ని కాలివాహనసంఘం తరఫున నెలకొల్పవలెనని తీర్మానించారు.

## చేనేత సహకార బ్యాంకుల నిర్మాణావశ్యకత

### శ్రీ ప్రగడ కోటయ్యగారి విజ్ఞప్తి

నిడుబ్రోలు, ఆగస్టు 25—

చేనేత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారు కింది ప్రకటన చేస్తున్నారు:

చేనేత కాంగ్రెసు కృషిఫలితంగా యీ సంవత్సరం ప్రత్యేకం ఆంధ్రజిల్లాలలో వందలకొలది చేనేత సహకారసంఘాలు క్రొత్తగా యేర్పడినాయి. ఈ సంఘాలకు అప్పులను యిచ్చుటకు కొన్ని జిల్లా సహకార బ్యాంకులు నిరాకరిస్తున్నట్లు ప్రాథమిక చేనేత సహకార సంఘాలవారు మాకు తెలియజేస్తున్నారు.

"గత 5, 6 సంవత్సరాలక్రితమే యేర్పడి పనిచేస్తున్న ప్రాథమిక చేనేత సహకారసంఘాలవద్ద నిల్వవున్న లక్షలాది ధనం డిపాజిట్లరూపాన చాలతక్కువ వడ్డీలకు జిల్లా సహకార బ్యాంకులలో దాచిపెట్టబడివుంది ఒకే తాలూకు చెందిన కొన్ని సంఘాలు తమవద్ద నిల్వవున్న లక్షలాది ధనాన్ని జిల్లా సహకార బ్యాంకులలో దాచిపెట్టుకోవడం ఒక వైపు. అదే తాలూకు చెందిన మరి కొన్ని సంఘాలు వ్యాపారానికి పెట్టుబడిలేక ఆ బ్యాంకులకేసి చూచి చూచి నిరాశచెందటం మరొకవైపు జరుగుట హాస్యాస్పదంగా వుంది.

ఈ సందర్భాలలో ప్రభుత్వంవారు రాష్ట్రానికి గాని, లేక జిల్లాకు ప్రత్యేకంగా గాని చేనేత సహకార బ్యాంకులను నిర్మించుటకు వెంటనే పూనుకోవాలి. పాత సంఘాలవద్ద వున్న లక్షలాది ధనం యీ బ్యాంకులలో వేయ వీలగును. క్రొత్త సంఘాలకు అవసరమైన పెట్టుబడి యీ బ్యాంకుల ద్వారా లభించగలదు. ఈ విధానాన్ని అమలు పరచుటకు ప్రభుత్వం వ్యయపరచవలసిన దేమీ లేదు కూడాను. ప్రభుత్వం వెంటనే ఈ పనికి పూనుకొంటుందని ఆశిస్తున్నాము.

## ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెసు వర్కర్సు సమావేశం

బెజవాడ, ఆగస్టు 26—

ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెసు వర్కర్సు సమావేశం మద్రాసులో పీపుల్సుపార్కులో సెప్టెంబరు 6 వ తేదీ ఉదయం 8 గంటలకు జరుగుతుంది. రైతాంగ సమస్యలనుగురించి చర్చిస్తారు. కాబట్టి ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ వర్కర్లు యెల్లరు ఆరోజు ఉదయమునకు తప్పక రావలెనని శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు (అధ్యక్షుడు) ప్రకటిస్తున్నారు.

### కిసాన్ కాంగ్రెసు సంఘ సభ్యత్వం గడువు

ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెసు ఆగస్టు నెలాఖరువరకు సభ్యులను చేర్చవలసినదిగా తీర్మానము చేసియున్నది. వివిధ తాలూకా, జిల్లాల నుండి సభ్యులను చేర్చ గడువు చాలదని వ్రాశారు. సెప్టెంబరు నెలాఖరువరకు సభ్యుల చేర్చ గడువు పొడిగించబడింది. జిల్లా తాలూకా సంఘాలవారు విరివిగా సభ్యులను చేర్చవలెనని అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకట సుబ్బయ్యగారు కోరుతున్నారు.

నిడుబ్రోలు, ఆగస్టు 26—

పొన్నూరు, నిడుబ్రోలు గ్రామాల దారు, లోహ శిల్ప వార్కికులు శ్రీ పాతకమూరు సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతన సమావేశమై ఒక సంఘాన్ని స్థాపించుకున్నారు శ్రీ జెల్లంకొండ సుబ్బయ్యగారిని అధ్యక్షులుగాను, శ్రీ కందేపు బ్రహ్మయ్యగారిని కార్యదర్శిగాను మరి పదముగ్గురు సభ్యులను ఎన్నుకున్నారు.

## ఆంధ్రదేశంలో మునిసిపల్ ఎన్నికలు

### కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం

(మన విలేఖరులనుంచి)

బందరు, ఆగస్టు 25—

ఈ క్రింద పేర్కొనబడినవారు ఆయా వార్డులకు మునిసిపల్ కౌన్సిల్ ఎన్నికలకై అభ్యర్థులుగా నియమింపబడినట్లు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం వారి తుదినిర్ణయాన్ని పట్టణసంయుక్త కాంగ్రెసు సంఘంవారు ఈ ఉదయం ప్రకటించారు.

వార్డు నెం. 1. శ్రీ విన్నకోట వెంకటస్వామి నాయుడుగారు, శ్రీమతి వై. సుబ్బరామమ్మగారు. (స్త్రీ రిజర్వ్డ్ స్థానం) 3 శ్రీ ఉన్నవ కృష్ణయ్యగారు, 4 శ్రీ కోళ్లపర్తి నరసింహారావుగారు. 5. శ్రీ వంగలసెట్టి కృష్ణారావుగారు, శ్రీ గజ్జల పన్నాళంగారు, శ్రీ గుంజా వీరాస్వామిగారు (హరిజన్ రిజర్వుడు). 6. శ్రీ మోటమర్రి వెంకటసుబ్బారావుగారు, 7. శ్రీ అయ్యగారి నరసింహారావుగారు, 8. శ్రీ చలమలసెట్టి సుబ్రహ్మణ్యేశ్వరావుగారు, శ్రీ చిలంకుర్తి వీరరాఘవరావుగారు, శ్రీ కుంటం శ్రీనివాసరావుగారు (క్రైస్తవ రిజర్వుడు), 9. శ్రీ విన్నకోట రామలింగంగారు, 10 శ్రీ గారా విశ్వేశ్వరావుగారు, 11. శ్రీ కూనపరెడ్డి ప్రసాదరావుగారు, 12. శ్రీ మోటమర్రి లక్ష్మీనారాయణగారు, 13. శ్రీ తాడేపల్లి హయగ్రీవరావుగారు, 14. పోతరాజు శోభనాచలపతిరావుగారు, శ్రీ తాడేపల్లి కృష్ణమూర్తిగారు, శ్రీమతి దుల్లా వెంకటరమణమ్మగారు. (స్త్రీరిజర్వుడు). 15. శ్రీ కోకా నరసింహారావునాయుడుగారు, 16. శ్రీ యల్లంరాజు వెంకట్రావుగారు. 17. శ్రీ కాశీనాథుని పూర్ణ మల్లికార్జునుడుగారు, జనాబ్ ఖాదర్ మొహిద్దీన్ సాహెబుగారు, (ముస్లిమ్ రిజర్వుడు). 18. శ్రీ విన్నకోట ఉదయభీమరాజుగారు, 19. శ్రీ రాళ్లపల్లి అచ్యుతరామయ్యగారు. 21. శ్రీ మంగళంపల్లి రాజేశ్వరరావుగారు. శ్రీ ముక్కొల్లు నరసయ్యగారు (హరిజన్ రిజర్వుడు). 22 శ్రీ తిరుమలసెట్టి పరమేశ్వరుడుగారు.

వీరుగాక 2 జనరల్ స్థానములకును, 1. రిజర్వు స్థానమునకును షియా కాన్ఫరెన్సుపక్షాన అభ్యర్థులను పెట్టుటకును, వారికి కాంగ్రెసువారు మద్దతు ఇచ్చుటకును ఏర్పాటు జరిగింది.

వార్డు 2. జనరల్ మీర్ మహబూబ్ అలీఖాన్ గారు, 20. జనరల్ మీర్ నజీముద్దౌలాగారు, 16. రిజర్వుడు నిర్ధారణ కాలేదు.

### నెల్లూరులో

నెల్లూరు, ఆగస్టు 25—

ఈ దిగువవారిని కాంగ్రెసు తరఫున నెల్లూరు మునిసిపాలిటీకి అభ్యర్థులుగా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘంవారు నియమించారు:—

శ్రీ చుండి రామానుజంశెట్టి, (1 వ వార్డు) దిద్దు దామోదరం (2 వ వార్డు) తిరువీదుల రామకృష్ణయ్య (3 వ వార్డు) వి. టి. గోపాలాచారి (4 వ వార్డు) దొంతంశెట్టి కన్నయ్య (5 వ వార్డు) యల్లపల్లి వెంకటేశ్వర్లు (6 వ వార్డు) వేగూరు వెంకటప్పయ్య (8 వ వార్డు) బండికొర్రి (9 వ వార్డు) ముత్తరాజు గోపాలరావు (13 వ వార్డు) ఎ. పి. సుబ్బారెడ్డి (14 వ వార్డు) యం. హనుమంతరావు (15 వ వార్డు) కే. యల్. నారాయణరావు (16 వ వార్డు) పి. వి. సుబ్బారెడ్డి (17 వ వార్డు) సుంకు చంగ్లాలయశెట్టి (18 వ వార్డు) అక్కిన వెంకయ్య (20 వ వార్డు) గాదం చిన్నయ్య (22 వ వార్డు) కోడే కృష్ణయ్య (24 వ వార్డు) స్త్రీస్థానాలకు:— శ్రీమతి పాటూరు బాలసరస్వతమ్మ (16 వ వార్డు) జనకాంబ (20 వ వార్డు) గార్లు.

స్థానిక హిందూ మహాసభవారు కూడా మున్సిపాలిటీకి అభ్యర్థులను నిలుపుతున్నారు. ఒకటి రెండింటిలో తప్ప మిగతా అన్ని స్థానాలకు అభ్యర్థులను నియమించినట్లు రూఢిగా తెలుస్తున్నది.

### ప్రొద్దుటూరులో

ప్రొద్దుటూరు ఆగస్టు 25—

స్థానిక మునిసిపల్ కౌన్సిలు యెన్నికల సందర్భంలో కడపజిల్లా కాంగ్రెసు సంఘంవారు యీ క్రింద తెలుపబడిన అభ్యర్థులు పోటీ చేయుటకు అనుమతి నిచ్చారు

శ్రీ వి. కొండారెడ్డి (1 వ వార్డు): చొడూరు జాషువ (1 వ వార్డు-క్రిస్టియన్): పాత్యెం ఎర్రమునిరెడ్డి (2 వ వార్డు); బండెల పెద్దబాలయ్య (2 వ వార్డు-హరిజన్.); సానా వెంకటసుబ్బయ్య (3 వ వార్డు); తల్లం పుల్లన్నగుప్త (4 వ వార్డు); మిద్దెనాగయ్య (5 వ వార్డు-హరిజన్); బి. వెంకటరెడ్డి (6 వ వార్డు); ఆర్. నాగరాజశర్మ (7 వ వార్డు); బుక్కెట్టి చిన్న సుబ్రాయుడు (8 వ వార్డు); వల్లంకొండు ఆదినారాయణ (9 వ వార్డు); కె బాలనారాయణరెడ్డి (11 వ వార్డు); మూర్తాలకొండారెడ్డి (12 వ వార్డు); యస్. పంపాపతిశాస్త్రి (13 వ వార్డు); సోమిశెట్టి కృష్ణమూర్తి (14 వ వార్డు); శ్రీమతి లీలావతమ్మ (14 వ వార్డు-స్త్రీ); కొప్పరపు సుబ్బారావు (15 వ వార్డు) గార్లు

ఈ కౌన్సిలులో 22 సీట్లు కలవు. ఇందులో 3 ముస్లిములకు రిజర్వు చేయబడినది. ఈ రోజు నామినేషన్లు దాఖలు చేయబడినవి.

### తాడిపత్రిలో

తాడిపత్రి, ఆగస్టు 27—

ఈ దినము తాడిపత్రి మునిసిపాలిటీ ఎన్నికలకు నామినేషన్ పత్రములు దాఖలుచేశారు మొత్తము ఈ మునిసిపాలిటీకి 12 వార్డులు జనరల్ సీట్లు 12 రిజర్వుసీట్లు 5. ఇందుకుగాను దాదాపు 49 నామినేషన్ పత్రాలు దాఖలుచేసినట్లు తెలుస్తున్నది నామినేషన్ పత్రముల పరిశీలనకు 28 వ తేదీ, ఉపసంహరణకు 30 వ తేదీ నిర్ణయింపబడినవి

### తిరుపతి పురపాలక సంఘం యెన్నికల జాబితా

తిరుపతి, ఆగస్టు 27—

తిరుపతి పురపాలక సంఘం యెన్నికల జాబితాను తిరిగి తయారు చేయవలసిందిగా ప్రభుత్వం వారు ఆజ్ఞాపించారు.

### మద్రాసు ప్రధాని

మద్రాసు, ఆగస్టు 27—

మద్రాసు ప్రధాని ఒ. పి. రామస్వామిరెడ్డియార్‌గారు ఆగస్టు31నాటికి ఢిల్లీనుంచి మద్రాసుకు వస్తారని తెలుస్తున్నది.

## మార్కెట్ రేట్లు

### సవరసు రేటు

మద్రాసు, ఆగస్టు 28—

| | రు. అ. పై. |
|---|---|
| సవరం దిల్లరదర | 74-12-0 |
| పాల్లా బంగారం | 111- 8-1 |
| మూసా బంగారం | 109- 8-0 |
| వెండి వంపితులాలు | 176- 8-0 |
| వెండి తులం | 1-12-0 |

### వేరుశెనగగింజలు

| | | |
|---|---|---|
| (531 పౌనులు) మెసిన్ పంకు కొత్తది | | |
| "బజారు ధర" | | 143- 0-0 |
| "ఆఫీసు" | | 147-10-0 |
| వేరుశెనగనూనె | | |
| బజారు ధర (రెడి) | 312- 0-0 | 318- 0-0 |

### పంచదార

| | |
|---|---|
| 2 అంచరు "హాస్‌పూర్" | 65-14-6 |

### కొబ్బరినూనె

| | |
|---|---|
| (38 పౌన్లు) గల డబ్బి 1 కి | 29- 8-0 |

### ఆముదం

| | |
|---|---|
| బొబ్బ | 340- 0-0 |

### న్యూయార్క్ ప్రత్తి [అక్టోబర్]

ఆగస్టు, 27—

| | |
|---|---|
| నేటి ఓపెనింగు | 31-35 |
| నేటి క్లోజింగు | 31-50 |

1947 సర్వజిత్‌నామ సంవత్సర నిజశ్రావణ శుద్ధ త్రయోదశి శుక్రవారం ఆగస్టు 29-వ తేదీ

త్రయోదశి సా. 5-39 గంటలవరకు

శ్రవణం నక్షత్రం తె. 4-44 గంటలవరకు

వర్జ్యం: ఉ. 6-37 నుంచి 8-23 గంటలవరకు

## ఆంధ్రదేశంలో శ్రీ జయప్రకాశ్ పర్యటన

### ఆంధ్రరాష్ట్ర సోషలిస్టుపార్టీ కార్యదర్శి ప్రకటన

బెజవాడ, ఆగస్టు 25—

ఆంధ్రరాష్ట్ర సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ యం. బాలకృష్ణ క్రింది విధంగా ఒక ప్రకటన చేస్తున్నారు:—

శ్రీ జయప్రకాశ్ నారాయణగారు ఆంధ్రదేశంలో ఎప్పుడు పర్యటనగావింపనున్నది తెలియజేయవలసిందిగా అనేకమంది మిత్రులనుండి, స్థానికపార్టీ ఆఫీసుల నుండి రాష్ట్రపార్టీ కార్యాలయానికి ప్రతిరోజూ ఉత్తరాలు వస్తున్నవి వీరందరూ దిగువ విషయాన్ని గమనించవలసిందిగా కోరుచున్నాను.

సోషలిస్టుపార్టీ 10 లక్షలనిధికి విజ్ఞప్తి గావించి. ది. ఈనిధి ఆగస్టు 9 నుండి 100 రోజులలోగా వసూలు చేయాలని కూడా నిర్ణయించబడింది. ఈ నిధి వసూళ్ల సందర్భంలో ఆంధ్రదేశంలో పర్యటన గావించుటకు శ్రీ జయప్రకాశ్ నిశ్చయించుకొన్నారు. అక్టోబరు ప్రారంభంలో బహుశా ఈ పర్యటన కార్యక్రమం వుండవచ్చు.

సోషలిస్టుపార్టీ జనరల్ కౌన్సిలు సమావేశం ఈనెల 29 వ తేదీని నాగపూరులో జరుగనున్నది. ఆ సమావేశం నుండి తిరిగి రాగానే తేదీలు ప్రకటిస్తాను.

## శ్రీ రాఘవచంద్రయ్య సచ్ఛాస్త్రిగారి ఉపవాసవిరమణ

బెజవాడ, ఆగస్టు 26—

17 రోజులనుంచి ఆమరణాంత ఉపవాసదీక్షలో వున్న శ్రీ రాఘవచంద్రయ్య సచ్ఛాస్త్రిగారిని ఈ దినం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు, సహాయ కార్యదర్శి శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు చూచారు. సచ్ఛాస్త్రిగారి వుపవాస కారణాలను కాంగ్రెసు పెద్దలకు తెలియజేస్తామని శ్రీ ఓబులరెడ్డి, బలరామకృష్ణయ్యగార్లు చెప్పినమీదట శాస్త్రిగారు తమ ఉపవాసం విరమిస్తామన్నారు. ఈ విషయంలో శ్రీ ఓబులరెడ్డిగారు కేంద్రప్రభుత్వంవారికి, మద్రాసు ప్రభుత్వంవారికి, ఆచార్య కృపలానీకి, మహాత్మా గాంధీకి తంతులనిచ్చారు.

## "చేనేత" పత్రిక

నిడుబ్రోలు, ఆగస్టు 26—

"చేనేత" అనే జాతీయ వార పత్రికను నిడుబ్రోలు నాగార్జున ప్రెస్ నుండి వెలువరించుటకు చేనేత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామర్ల రమాకాంతరావుగారు గుంటూరు జిల్లా మేజిస్ట్రేటు యెదుట డిక్లరేషన్ దాఖలు చేశారు. శ్రీ దామర్ల రమాకాంతరావుగారి సంపాదకత్వం క్రింద "చేనేత" వచ్చే నెల రెండవ వారం నుండి వెలువడుతుంది.

## బాల కోటయ్యగారి కేసు విచారణ

తెనాలి, ఆగస్టు 21—

గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ హార్తిరాజుగారు తెనాలి డిప్యూటీ కలెక్టరు ఆఫీసులో తహశీల్దార్‌గా పనిచేసిన శ్రీ ని. బాలకోటయ్యగారిపై మోపబడ్డ లంచగొండితనపు కేసులో మరి కొంతమంది సాక్షులను 19 వ తేదీని క్రాసు పరీక్షచేశారు. 31 మంది సాక్షులు నలుగురు మాత్రమే యింకా క్రాసుపరీక్ష చెయ్యబడవలసి వున్నారు.

తిరిగి కేసు ఈనెల 31 వ తేదీకి వాయిదా వెయ్యబడింది ముద్దాయి తరఫున శ్రీ గోపాలుని రామలింగయ్యగారు అడ్వొకేటుగా పనిచేస్తున్నారు. పిటిషనర్ల తరఫున శ్రీ పాలకుర్తి రామకృష్ణయ్యగారు మాత్రమే హాజరై విచారణలో పాల్గొంటున్నారు.


ప్రకటన

ఫ్యాన్ బెల్టులు

ఇప్పుడు ఇండియాలో తయారైనవి.

పుదుక్కోటలోని సుందరం ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారు ఇప్పుడు అన్ని నమూనాల చివర్ లేట్ మోటారుబండ్లకు పనికివచ్చే ఫ్యాన్ బెల్టులను తయారు చేస్తున్నామని ప్రజలకు తెలియజేయడానికి సంతోషపడుతున్నారు. ఇవి అమలులో ప్రమాణంగా ఉన్న కొలతలు మొదలైన లక్షణాల ప్రకారం తయారుచేయబడినవి. ఇవి ప్రజలముందర పెట్టటానికి ముందుగా పూర్తిగా పరీక్షించబడినవి.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

TVS

టి. వి. సుందరం అయ్యంగార్ అండ్ సన్స్, లిమిటెడ్ మదుర.

DJK. SIT

సెంటినల్ అస్యూరెన్స్ కంపెనీ, లిమిటెడ్ బొంబాయి

(ఇండియాలో స్థాపితం)

జీవితభీమా, అగ్ని, మోటార్, నౌకా, కార్మిక నష్టపరిహారం, కంట్రీక్రాఫ్ట్ వగైరా భీమా వ్యవహారాలు నిర్వహిస్తాము.

జనరల్ డిపార్ట్‌మెంటు ఆఫీసు: మద్రాసు

291, లింగిచెట్టి వీధి, మద్రాసు 1.

జీవిత భీమాశాఖ: బెంగుళూరు

66/2, 4 వ క్రాస్‌లేన్, గాంధినగర్, బెంగుళూరు

ప్రాతినిధ్యంలేని ప్రాంతాలన్నిటిలో ప్రతినిధులు కావలెను

మీఅందం సమ్మోహనాస్త్రం.




"టెక్నో" టాయిలెట్ సబ్బులోగల వివిధ ద్రవ్యాలు చర్మంలోని సూక్ష్మరంధ్రాలలో ప్రవేశించి వాటిని శుభ్రపరుస్తాయి. అవి చర్మానికి మృదుత్వం, తేజస్సు చేకూర్చుతాయి. దీనిని వాడిన ప్రతిసారి శరీర లావణ్యం, సౌకుమార్యం వృద్ధిచెందుతుంది.

టెక్నో కెమికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, కాలికట్.

FAS-T 2

ఈ కాలములో . .

మీకు ఉపయోగపడును . .

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express", Press, 100 Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 206
8 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శనివారం
30-8-1947

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

806370

## కెనడా రికార్డులలో జార్జిరాజుకు "భారత చక్రవర్తి" బిరుదం రద్దు

ఒట్టావా, ఆగస్టు 28— కెనడా ప్రభుత్వ పత్రాలలో జార్జిరాజుకు "భారత చక్రవర్తి" అనే బిరుదాన్ని తొలగించడానికి జార్జిరాజు ఆమోదించినాడని కెనడా విదేశాంగశాఖామంత్రి నిన్న ప్రకటించాడు.

## మద్రాస్ గవర్నర్ ప్రజాక్షేమ దృష్టి

### స్వంత సిబ్బంది తగ్గింపు

మద్రాసు, ఆగస్టు 28— మద్రాసు ప్రభుత్వంవారు అనవసర వ్యయం తగ్గించాలని మద్రాసు గవర్నరు తనకు సంబంధించిన ఈ క్రింది ఉద్యోగులను, సిబ్బందిని తగ్గించుకోవాలనే నిర్ణయం చేసుకొన్నాడని గవర్నర్ ప్రయివేటు కార్యదర్శి ద్వారా ప్రకటన చేశారు.

గవర్నర్‌కు సంబంధించిన సెక్రెటేరియట్‌లో కొంతభాగం, గవర్నరు కార్యదర్శి, గవర్నరు అంగరక్షకులు, గవర్నరు బ్యాండు మొదలగు సిబ్బంది ఉద్యోగులు ఇకముందు ఉండరు. అయితే గవర్నరుకు మిలిటరీ కార్యదర్శి, ప్రయివేటు కార్యదర్శులు మాత్రం తప్పకుండా ఉంటారు.

గవర్నరు సిబ్బందిలో ఈ తగ్గింపు జరగడం వల్ల సాలుకు రు. 4,80,000 లు ఆదాయం చేయబడుతుందనికూడా తెలుస్తున్నది.

# ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధుల సమష్టి సమావేశం

## పంజాబు రాష్ట్రాలలోని కల్లోలాన్ని అణచడానికై, శరణార్థుల మార్పిడి విషయమై సమాలోచనలు

### శాంతి, భద్రతల రక్షణబాధ్యత సైనికదళాలకు అప్పగిస్తారట

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

లాహోరు, ఆగస్టు 29— ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, దేశరక్షణ శాఖ మంత్రి సర్దార్ బలదేవ్ సింగ్, ఇండియా గవర్నర్ జనరల్ లార్డ్ మౌంట్‌బాటెన్ కలిసి నేటి ఉదయం విమానంలో ఢిల్లీలో బయలుదేరి సమష్టి దేశరక్షణ సంఘ సమావేశంలో పాల్గొనడానికై పదకొండు గంటలకల్లా ఇక్కడికి వచ్చారు.

పాకిస్థాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్, రహదారుల శాఖామంత్రి సర్దార్ అబ్దుర్ రాబ్‌నిష్తార్ నేటి ఉదయం కరాచీలో విమానంలో బయలుదేరి రక్షణ సంఘ సమావేశంలో పాల్గొనడానికే 10 గంటలకల్లా ఇక్కడికి చేరారు. నిన్ననే ఇక్కడికి పాకిస్థాన్ గవర్నర్ జనరల్ మిస్టర్ జిన్నా చేరినాడన్న సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

లార్డ్ మౌంట్‌బాటెన్

కాయిదే ఆజాం జిన్నా

పశ్చిమ పంజాబ్‌లోని వివిధ ప్రాంతాలలో పెద్దఎత్తున జరుగుతున్న హత్యాకాండలను నిరోధించడంలో పాకిస్థాన్ ప్రభుత్వానికి, పాకిస్థాన్ నాయకులకు గల సుముతర బాధ్యతలను వారి దృష్టికి తేవడమే ఈ సమష్టి సమావేశం ముఖ్యోద్దేశమని చెప్పవచ్చు. ఉభయ పంజాబ్‌రాష్ట్రాల నుంచి ఇరుదేశాలకు … వలస పోవలసిన శరణార్థులకు అవసరమైన ప్రయాణ వసతులను సమకూర్చవలసిన విషయం కూడా ఈ సమావేశంలో చర్చించబడుతుంది.

పశ్చిమ పంజాబ్ విషమపరిస్థితులను నివారించడానికై అవసరమైన చర్యలు తీసుకోవడమే అన్నిటికంటె ప్రధానమైన విషయమని ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది.

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ స్పష్టంగా నిష్పక్షంగా తన అభిప్రాయాలన్నింటినీ వివరించదలచేత, తూర్పు పంజాబ్ కల్లోలాన్ని నిరసించడంలో తమ బాధ్యత తీరిందనుకొన్న పాకిస్థాన్ నాయకులకు జ్ఞానోదయమైందని తెలుస్తున్నది. క్వెట్టాలోను, పశ్చిమ పంజాబ్‌లోను జరుగుతున్న సంఘటనలను గురించిన వార్తలను పాకిస్థాన్ ప్రభుత్వం అణచివేస్తున్నదని పండిట్‌జీ ఘంటాపథంగా చెప్పాడు.

తూర్పు పంజాబ్ సరిహద్దు గ్రామాలపైన దాడులు జరిగినట్లుగా శరణార్థులపై దాడులు జరిగినవని, హత్యలు, దోపిడీలు స్త్రీలపై దాడులు నిత్యకృత్యాలయినవని పండిట్ నెహ్రూ స్పష్టంగా నిన్న జరిగిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో పేర్కొన్నారు. ఈ సంగతి తమ ప్రకటనలలో పాకిస్థాన్ ప్రభుత్వం ఎన్నడూ పేర్కొనలేదు.

ఖాయిదేఆజామ్ జిన్నాతో లార్డ్ మౌంట్‌బాటెన్ సమగ్రంగా అన్ని విషయాలను చర్చించగలడని తెలుస్తున్నది.

నిన్న సుప్రీం కమాండర్ ఫీల్డ్‌మార్షల్ ఆకిన్‌లెక్‌ను, పాకిస్థాన్ సర్వసేనాని జనరల్ మెస్సర్వీను లార్డ్ మౌంట్‌బాటెన్ పిలిపించి వారితో సంభాషించాడు. బహుశా పంజాబ్ పరిస్థితినిగురించియే వారు చర్చించి వుంటారని తెలుస్తున్నది.

క్రమేపీ పంజాబ్ సరిహద్దు రక్షణపైనిర దళాలకు బదలాయించి, శాంతిభద్రతల రక్షణబాధ్యత సైనికదళాలకు అప్పగించాలని ఈ సమావేశంలో నిర్ణయించబడిందని తెలుస్తున్నది.

నేడు అంబాలాలో జరుగగలదని అనుకొన్న సమష్టి దేశరక్షణ కౌన్సిల్ సమావేశం తుదకు నేడే లాహోరులో ఏర్పాటుచేయబడింది. ఈ సమావేశంలో ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాల ప్రతినిధులు పాల్గొంటున్నారు.

### లాహోరుకు పాకిస్థాన్ ప్రధాని ప్రయాణం

కరాచీ, ఆగస్టు 29— పాకిస్థాన్ ప్రధానమంత్రి మిస్టర్ లియాకత్ అలీఖాన్, సర్దార్ అబ్దుర్ రాబ్‌నిష్తార్ (పాకిస్థాన్ ప్రభుత్వ రహదారుల శాఖామంత్రి) నేటి వుదయం 6 గంటలకు విమానంలో లాహోరుకు బయలుదేరారు.

వారు మారిపూర్ విమానాశ్రయంవద్ద విమానం ఎక్కారు. వారిని లాహోరుకు తీసుకువెళ్లడానికై రాయల్ విమానదళానికి చెందిన ఒక డకోటా విమానం ఢిల్లీనుంచి ప్రత్యేకంగా కరాచీకి పంపబడింది.

మిస్టర్ మహమ్మద్ అలీ (పాకిస్థాన్ ప్రభుత్వం సెక్రెటరీ జనరల్), మిస్టర్ అమీనుద్దీన్ (పంజాబ్ వ్యవహారాలలో అనేక సంవత్సరాల అనుభవంగల స్పెషల్ ఇండియన్ సివిల్ సర్వీస్ ఉద్యోగి), మిస్టర్ అహ్మద్ (పాకిస్థాన్ ప్రభుత్వం అపరాధ పరిశోధనశాఖా డైరెక్టర్-జనరల్), మిస్టర్ ఎస్. ఎం. యూసఫ్ (ప్రధానమంత్రికి కార్యదర్శి) ప్రభృతులుకూడా పాకిస్థాన్ ప్రధానమంత్రితో లాహోరుకు వెళ్లారు.

పాకిస్థాన్ ప్రధానమంత్రి మిస్టర్ లియాకత్ అలీఖాన్ ప్రయాణంచేస్తున్న విమానం నేడు పగలు 10 గంటలకు లాహోరు చేరుతుంటుంది.

పాకిస్థాన్ మంత్రివర్గానికి, ఇండియన్ యూనియన్ మంత్రివర్గానికి చెందిన మంత్రులు కొందరు కలిసి తూర్పు పంజాబ్‌లోను, పశ్చిమపంజాబ్‌లోను కల్లోలితప్రాంతాలలో పర్యటన సాగిస్తారని తెలుస్తున్నది.

### లాహోరుకు కాయిదే ఆజాం జిన్నా ఆగమనం

లాహోరు, ఆగస్టు 28— కాయిదే ఆజాం జిన్నా, ఆయన పరివారం నేడు మధ్యాహ్నం 12-45 గంటలకు లాహోరు విమానాశ్రయం చేరుకున్నారు. అప్పుడు బాగా వర్షం పడుతున్నది. కాయిదే ఆజాం

(మిగతా 2 వ పేజీలో)

## ఇండొనేసియా

### భద్రతాసంఘ సూచనకు డచ్ ప్రభుత్వం ఆమోదం

డచ్ పార్లమెంటు మంత్రివర్గ సమావేశం

హేగ్, ఆగస్టు 28— డచ్-ఇండొనేసియన్ సమస్యా పరిష్కారానికి మిత్రరాజ్యసమితి భద్రతాసంఘం చేసిన … సూచనను అంగీకరించడానికి నిన్నరాత్రి డచ్ మంత్రివర్గం నిర్ణయించినట్లు నేడు అధికారవర్గాలలో భావించబడుతున్నట్లు డచ్ వార్తా సంస్థ ప్రకటించింది.

భద్రతాసంఘం నిర్ణయాన్ని కొన్ని తీవ్రమైన షరతులపై ఆమోదించాలని రోమన్ కాథలిక్ పార్టీ వారు అన్నారనీ, అందుచేత నిన్నరాత్రి వారి అభ్యంతరాల్ని తొలగించడానికి రెండుసార్లు మంత్రివర్గ సమావేశాలు అవసరమయాయని ఒక కాథలిక్ నాయకుడన్నాడు.

భద్రతాసంఘ నిర్ణయం ఆమోదించబడినట్లుగా ప్రభుత్వ ప్రకటన త్వరలో వెలువడగలదు.

డచ్, ఇండొనేసియన్ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికై భద్రతాసంఘం సహాయ పడగలదని సోవియట్ … అమెరికా చేసిన ప్రతిపాదన ఆమోదించబడింది.

డచ్, ఇండొనేసియాలు కోరినట్లయితే, ముగ్గురు భద్రతాసంఘ సభ్యులతో ఒక సంఘం నియమించబడగలదని భద్రతాసంఘం చేసిన నిర్ణయం.

### డచ్ పురోగమనానికి తీవ్ర ప్రతిఘటన

బటేవియా, ఆగస్టు 28— పశ్చిమ జావాలో యుద్ధం మరింత తీవ్రమౌతున్నదని నేటి డచ్ సైనిక కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది. ఇండొనేసియన్ రిపబ్లిక్ సైన్యంతో డచ్ సైన్యాలు అనేకచోట్ల సంఘర్షిస్తున్నాయని ఈ ప్రకటనలో వివరించబడింది.

### విప్లవకారుల నాయకుని అరెస్టు

బటేవియా, ఆగస్టు 29— తూర్పు జావాలో ఇండొనేసియన్ విప్లవకారుల నాయకుడు [illegible] పట్టుబడినట్లుగా ఒక డచ్ సైనిక కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

ది మద్రాసు కో-ఆపరేటివ్ సెంట్రల్ ల్యాండ్ మార్టగేజ్ బ్యాంక్ లిమిటెడ్

పోస్ట్‌బాక్స్ నెం. 609 — — — మైలాపూరు, మద్రాసు 4

చెల్లించిన మూలధనం రు. 11 లక్షలకుపైగా
రిజర్వులు రు. 20 లక్షలకుపైగా

ప్రెసిడెంటు:
శ్రీ ఎ. ఎస్. రత్నసభాపతి ముదలియార్

3 వడ్డీలు 20 సంవత్సరాల 1957-67 డిబెంచర్లు
రు. 50 లక్షలకు జారీ పరిమితం
మద్రాసు ప్రభుత్వంచే డిబెంచర్లు పూర్తిగా గ్యారంటీ చేయబడినవి
1947 సెప్టెంబర్ 1వ తేదీన ఒక్కరోజు మాత్రం చందాలు స్వీకరిస్తారు
దరఖాస్తుతో పూర్తి మొత్తాన్ని చెల్లించాలి
హెడ్ ఆఫీసులోను, ఇండియన్ బ్యాంక్‌కు చెందిన
అన్ని శాఖలలోనుకూడా దరఖాస్తులను స్వీకరిస్తారు

ఎం. సత్యనారాయణ, బి. ఏ., …
ఆక్టింగ్ సెక్రెటరీ.

## మద్రాసు రాష్ట్రానికి అదనంగా 2,500 టన్నుల బియ్యం

### కేంద్రప్రభుత్వ సహాయం

మద్రాసు, ఆగస్టు 29— మద్రాసు మంత్రులు ఢిల్లీలో ఉండగా ఇండియా ప్రభుత్వం వారిని కలుసుకొని మద్రాసు రాష్ట్రంలోని ఆహార పరిస్థితిని గురించి వివరంగా తెలియజేసి, మద్రాసు రాష్ట్రానికి అదనంగా బియ్యం కోటాను పెంచవలెనని కోరారట.

అందుకు ఇండియా ప్రభుత్వంవారు, మద్రాసు రాష్ట్రానికి అదనంగా సెప్టెంబరు నెలలో 2500 టన్నుల బియ్యం కోటాను నిర్ణయించారట. … 5000 టన్నుల బియ్యం కోటాను … మద్రాసు రాష్ట్రానికి సెప్టెంబరు నెలలో 7500 టన్నుల బియ్యం కోటా నిర్ణయించబడినట్లు తెలుస్తున్నది.

## తూర్పు పంజాబ్‌లో పరిస్థితి

బాలావిరకు చర్యలు … గవర్నర్ ప్రకటన

జలంధర్, ఆగస్టు 28— సర్ చందులాల్ త్రివేది (తూర్పు పంజాబ్ గవర్నరు) నిన్న … ప్రకటనలో ఇలా అన్నాడు:

"… ప్రాంతాలలో నేను స్వయంగా పర్యటన సాగించి వచ్చాను. జలంధర్, ఫిరోజ్‌పూర్, అమృతసర్ జిల్లాలమీదుగా నేను విమానంలో … అలా పరిస్థితి … మాత్రం … లేదు."

"పశ్చిమ పంజాబ్‌లోని పరిస్థితి … ఆ ప్రాంతాల నుంచి … వార్తలు చేరడం లేదు. పశ్చిమ పంజాబ్‌లో జరిగే సంఘటనలను … క్లిష్టమౌతున్నవి. … శాంతిభద్రతల రక్షణకు యావచ్ఛక్తిని వినియోగించి కృషి చేస్తున్నాము.

"ఆ ప్రాంతంలో … నా మంత్రులకు మిక్కిలి ఆందోళన కలిగిస్తున్నది. ఈ సమస్య ఇప్పుడు మరీ విషమించింది. ఈ సమస్యను ఎదుర్కొనడానికి మేము యావచ్ఛక్తిని వినియోగించ కృషిచేస్తున్నాము."

కరాచీ, ఆగస్టు 28— క్వెట్టాలోను, బలూచిస్థాన్‌లో ఇతర ప్రాంతాలలోను శాంతపరిస్థితి ఏర్పడినట్లు పాకిస్థాన్ ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

## "దేశాన్ని మరింత విభజించ గోరేవారికి ఇండియాలో స్థానంలేదు"

### సర్దార్ వల్లభాయ్ పటేల్ హెచ్చరిక

### "మైనారిటీలకు పూర్తిగా న్యాయం చేయడమే మా లక్ష్యం గాని, వారు మా ఔదార్యానికి తగినట్టు సముచితంగా ప్రవర్తించి తీరాలి"



న్యూఢిల్లీ, ఆగస్టు 28— "దేశవిభజనకు దారితీసిన పాత విధానాలను అనుసరించదలచేవారికి పాకిస్థాన్‌లో మాత్రమే ఆశ్రయం దొరుకుతుంది. సమైక్యజాతి నిర్మాణానికి మన మిప్పుడు పునాదులు వేస్తున్నాము. విషబీజాలు వెదజల్లి, మరింతగా దేశవిభజనను తలపెట్టేవారికి యిక్కడ స్థానంలేదు," అని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేడు జరిగిన రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో ఉద్ఘాటించాడు.

ముస్లిం మైనారిటీలకు సంబోధిస్తూ, సర్దార్ పటేల్ ఇలా అన్నాడు: "మీకు ఏ విధమైన అన్యాయం జరుగబోదని హృదయపూర్వకంగా హామీ యిస్తున్నాను. మీ పట్ల ఉదారంగానే ప్రవర్తిస్తాము. కాని, మీరుకూడా ఉదారంగానే మెలగవలసి వున్నది. అటువంటి ఔదార్యం మీలో … మైతే, హృదయ కౌటిల్యాన్ని … నా మాటలుగా గ్రహించండి!

ఈ సమావేశంలో రెండు సవరణలు ప్రతిపాదించబడినాయి. ఎన్నికలలో, షెడ్యూల్ తరగతులవారి ఓట్లలో నూటికి 35 వంతులు పొందితేనేతప్ప, షెడ్యూల్ తరగతులకు చెందిన అభ్యర్థి ఎన్నుకోబడినట్లు భావించరాదని శ్రీ నాగప్పగారు ఒక సవరణ ప్రతిపాదించాడు.

ముస్లింలీగ్ సభ్యుడైన మిస్టర్ అహమ్మద్ ఇబ్రహీం, క్రిందివిధంగా వేరొక సవరణను ప్రతిపాదించాడు.

"ముస్లిముల వోట్లలో నూటికి 30 వంతులను పొందిన అభ్యర్థులలో, సంయుక్త నియోజకవర్గముద్వారా అత్యధికంగా వోట్లను పొందిన అభ్యర్థి, ఎన్నికలలో గెలిచినట్లు భావించబడాలి. ఒకవేళ ముస్లిముల వోట్లలో నూటికి 30 వంతులను ఏ అభ్యర్థి కూడా పొందలేకపోయినట్లయితే, ముస్లిముల వోట్లను అత్యధికంగా పొందిన అభ్యర్థుల … నిర్ణయించబడుతుంది. మొత్తం పోల్ చేయబడిన వోట్లలో ఎక్కువ భాగాన్ని, వారిద్దరిలో ఎవరు పొందితే, వారు ఎన్నుకోబడినట్లు భావించబడుతుంది."

తన సవరణను సమర్థిస్తూ, మిస్టర్ అహమ్మద్ ఇబ్రహీం యిలా అన్నాడు:

"జనాభా నిష్పత్తినిబట్టి, శాసనసభలలో మైనారిటీలకు కొన్ని స్థానాలను ప్రత్యేకించడం జరిగింది. ఈ నిర్ణయ పర్యవసానమే, నేను ప్రతిపాదించిన సవరణ. ఇందువల్ల, తమ ప్రతినిధులను తగినట్లుగా ఎన్నుకోడానికి ముస్లిములకు అవకాశం కలుగుతుంది. ఈ సవరణను ఆమోదించమని పరిషత్తుకు నా విజ్ఞప్తి. ఎవరు ఎన్నుకోబడినప్పటికీ, శాసనసభలలో, ముస్లిములు, మైనారిటీగా మాత్రమే వుంటారని పరిషత్తుకు జ్ఞాపకం చేస్తున్నాను."

సర్దార్ వల్లభాయ్ పటేల్ పైజెప్పిన రెండు సవరణలను కూడా ప్రతిఘటించాడు. ఈ విషయమై గంభీరంగా ప్రసంగిస్తూ ఆయన యిలా అన్నాడు:

"జనాభా నిష్పత్తినిబట్టి మైనారిటీలకు శాసనసభలలో కొన్ని స్థానాలను ప్రత్యేకించినందుకు పర్యవసానంగానే, మిస్టర్ ఇబ్రహీం తన సవరణను ప్రతిపాదించినట్లయితే, అసలు ఆ నిబంధననే వుపసంహరించివేస్తాము. నవీన రూపం ధరించిన ఇండియాదేశం విచ్ఛేదక శక్తులను ఎంతమాత్రం సహించబోదు. దేశవిభజనకు దారితీసిన పాతవిధానాలను అవలంబింప తలచేవారికి పాకిస్థాన్‌లో మాత్రమే ఆశ్రయం దొరుకుతుంది. సమైక్యజాతి నిర్మాణానికి మనమిప్పుడు పునాదులు వేస్తున్నాము. విషబీజాలు వెదజల్లి, తిరిగి దేశవిభజన చేయగోరేవారికి ఇక్కడ స్థానం లేదు." (హర్షధ్వనులు)

శ్రీ నాగప్పగారు తన సవరణను వుపసంహరించుకొన్నాడు. మిస్టర్ ఇబ్రహీం సవరణను పరిషత్తు త్రోసివేసింది. అసలు క్లాజు ఆమోదించబడింది.

### చర్చ వివరాలు

శ్రీమతి దాక్షాయణి వేలాయుధన్ ఇలా అన్నది: "ప్రత్యేక నియోజకవర్గాలను రద్దుచేయడానికి పరిషత్తు తీర్మానించింది. కాని, వాటిని మరికొంతకాలం కొనసాగించవలెనని శ్రీ నాగప్పగారి సవరణ సూచిస్తున్నది. జనాభా నిష్పత్తినిబట్టి, శాసనసభలలో కొన్నిస్థానాలను ప్రత్యేకించడాన్ని కూడా నేను వ్యతిరేకిస్తున్నాను. కాని, … ఈ విధానాన్ని మనం విధిగా … వచ్చింది. ఇందువల్ల, హరిజనులు తిరిగి వేరుపడి …

(7 వ కాలం తరువాయి)

తున్నారని ముస్లింలీగ్ సభ్యుడు చెప్పాడు. ఈ సవరణను ఆమోదించకపోతే, తమ్ముని ప్రేమాభిమానాలను మనం కోల్పోతామని కూడా ఆయన హెచ్చరించాడు. తమ్ముని ప్రేమాభిమానాలను కోల్పోవడానికి కూడా నేను సంసిద్ధుణ్ణే. దీనికొరకు ప్రాకులాడితే, దేశానికి పెద్ద ప్రాణానికే ముప్పు వస్తుంది.

"ఆయన ప్రతిపాదించిన సవరణవెనుక ఎంతో దుర్బుద్ధి వున్నది. కాంగ్రెస్ వాదులకు ఈ విషయం తెలుసు. దీనినే "మహమ్మదాలీ సిద్ధాంతం" అనేవారు. ప్రత్యేక నియోజక వర్గాలను ప్రవేశపెట్టింది మొదలు, ముస్లిములలో రెండు … ఏర్పడినాయి. … వేరే, కాంగ్రెస్ ముస్లిములు, ముస్లిం లీగ్ సభ్యులని వారిని పృథక్కరిస్తూ వచ్చారు.

"ఈ విషయమై కొంతవరకు భేదాభిప్రాయాలు కలిగాయి. దీనికి ప్రతిఫలంగా, ఒక సంవత్సరంలోనే మెజారిటీ ఏర్పడింది కూడా. చివరకు … అల్లానాలో ఒక అంగీకారం కుదిరింది.

"దేశంలోని వివిధ మతవర్గాలవారు ఒకరినుంచి ఒకరు వేరుపడిపోకుండా నివారించడానికి, … ఒక సిద్ధాంతాన్ని సూచించాడు.

"కాని, ఇప్పుడు దేశవిభజన పూర్తిగా జరిగిపోయింది. తిరిగి ఆ సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టడం అవసరమని నేను భావించడంలేదు.

"ఈ ప్రతిపాదనను గురించి నేను దీర్ఘంగా ప్రసంగించదలచుకోలేదు. దేశవిభజనకు దారితీసిన పాతవిధానాలనే అవలంబించదలచేవారికి పాకిస్థాన్‌లో మాత్రమే ఆశ్రయం దొరుకుతుంది. సమైక్యజాతి నిర్మాణానికి మనమిప్పుడు పునాదులు వేస్తున్నాము. విషబీజాలు వెదజల్లి, తిరిగి

(మిగతా 3 వ పేజీలో)

ప్రాయంతోనే ఈ సవరణ ప్రతిపాదించబడింది. ఏమయినా, శాసనసభలలో ముస్లిములకు సంఖ్య నూటికి 25 వంతులుకూడా లేదు. అన్నయ్యకు తమ్ముడు ఒక అభిప్రాయాన్ని తెలిపినట్లు, మేమూ సౌహార్ద్రాన్ని కోరుతున్నాము. ఇది అక్రమంగా తాను భావించినప్పటికీ, … దీనిని నిరాకరించడు."

### సర్దార్ పటేల్ సమాధానం

చర్చను ముగిస్తూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ యిలా అన్నాడు:

"సవరణల చర్చకు యింతకాలం పట్టినందుకు నేను విచారిస్తున్నాను. ఈ సవరణలను, వాటిని ప్రతిపాదించిన సభ్యులు ఉపసంహరించుకొంటారని భావిస్తున్నాను.

"షెడ్యూల్ తరగతులకు సంబంధించినంత వరకు, ఈ సవరణను గురించి ఎక్కువగా చెప్ప వలసినదిలేదు. షెడ్యూల్ తరగతులకు చెందిన అనేకమంది పరిషత్తు సభ్యులు శ్రీ నాగప్ప ప్రతిపాదించిన సవరణను … నాగప్పగారుకూడా ఆ విషయం తెలుసు. ఎవరికైనా చేసిన వాగ్దానాన్ని నెరవేర్చడానికో, లేక మెజారిటీ వర్గానికి తాను అమ్ముడుపోలేదని తన వర్గం వారికి తెలియజేయడానికో, బహుశా ఆయన ఈ సవరణ ప్రతిపాదించి వుంటాడు. ఆయన కార్యం ఆయన నెరవేర్చాడు. కాని, ప్రజలు ఈ విషయానికి ఎక్కువ ప్రాముఖ్యం యివ్వనక్కరలేదు.

"ముస్లింలీగ్ సభ్యుడు ప్రతిపాదించిన సవరణకు సంబంధించినంతవరకు, ఆయన దురభిప్రాయంతో వున్నాడని చెప్పాలి. లేకపోతే, మైనారిటీలకు కొన్ని స్థానాలను ప్రత్యేకించడాన్నే ఆయన నిరాకరించేవాడు. (వినుడు, వినుడు)

"జనాభా నిష్పత్తినిబట్టి, మైనారిటీలకు శాసనసభలలో కొన్నిస్థానాలను ప్రత్యేకించడానికి నేను అంగీకరించినప్పుడు, మనవిధానంలోగల … ముస్లింలీగ్ మిత్రులు గ్రహించి, నూతన పరిస్థితులకు అనుగుణంగా వారుకూడా మారిపోతారని ఆశించాను. కాని, ప్రత్యేక నియోజకవర్గాలను ప్రవేశపెట్టినప్పటి విధానాలనే అనుసరించడానికి తిరిగి ప్రయత్నాలు జరుగుతున్నాయి. సభ్యుల పలుకులలో తియ్యదనం ఒలుకుతున్నా, వారి విధానాలు అత్యంత విషపూరితాలు.

"ప్రేమతో, తమ్ముడు అడిగినట్లుగా, హిందువులు ముస్లిములు తమ అభిప్రాయాలు తెల్పు

(మిగతా 4 వ కాలంలో)

సౌందర్యానికే
కానుక
జూబ్‌కో
సౌందర్యపోషక సాధనలు
- - హెయిర్ గ్రోయర్ - -
లిక్విడ్ బ్రిలియంటైన్
సాలిడ్ బ్రిలియంటైన్
(లవండర్—రోస్—జాస్మిన్)
స్నో — లైమ్ గ్లిన్
సుగంధ కాస్టర్ ఆయిల్
సుగంధ కోకోనట్ ఆయిల్
చందనం సబ్బు మొదలయినవి
మీ ముఖవర్చస్సును వృద్ధిచేసే
శ్రేష్ఠమైన సౌందర్యపోషణ సాధనలు
జయభారత … కంపెనీ, … విశాఖపట్నం

## ఆంధ్రమహిళ

స్త్రీల సచిత్ర మాసపత్రిక. సెప్టెంబరు నుంచి ఇకలో ప్రజాపరిషత్తు కార్యక్రమము, కేంద్ర, రాష్ట్రీయ రాజ్యాంగవిధానములు, దూరసీమల నారీ ప్రపంచము, ఏకాంకిక, కథలు, స్త్రీలకు ఉపయుక్తములగు రచనలు పంచిక వెల ఆరు అణాలు. సంవత్సర చందా ఐదు రూపాయలు. ఏజెంట్లు కావలెను
ఆంధ్ర మహిళాసభ, మైలాపూరు, మద్రాసు.

వ్రాయుటలో శ్రేష్ఠమైనవి **రేడియో సిరాలు**

సోల్ ఏజంట్లు:
మద్రాసు, ఆంధ్ర సర్కారు జిల్లాలకు
**శర్మా ట్రేడింగు కంపెనీ,**
67, బిగ్‌స్ట్రీట్, ట్రిప్లికేను, మద్రాసు

వర్తకులు పై విలాసమునకు వ్రాయ ప్రార్థితులు

రేడియో సిరాలు తమ శ్రేష్ఠతచే దినదినము ప్రజామోదమును బడసి ప్రసిద్ధి గాంచుచున్నవి. వర్తకులకు వ్యాపార విరివి, లాభసాటి.

తాడేపల్లిగూడెంలో యింతవరకు "రావు అండ్ మూర్తి" అను పేర వ్యవహరిస్తున్న వ్యాపారము 22.8.47 నుంచి నేనే స్వయముగా చేయుచున్నాను. ప్రస్తుతము రిప్రజెంటు చేయుచున్న పత్రికలు "చందమామ, తెలుగు సినిమా, ఆనందవాణి, జ్యోతి, క్రాంతి, యింకా కొన్ని ఆంగ్ల పత్రికలు." గాన వివరాలకు:
పుస్తకాలయభవన్, తాడేపల్లిగూడెం. } యర్రమిల్లి సూర్యనారాయణమూర్తి, మ్యాగజైన్స్ రిప్రజెంటేటివ్

తెలుగు టాకీస్ - తెనాలి
1. బిల్వమంగళ్: 2/ సావిత్రి - సత్యవాన్
పులిపాటి బ్రదర్సు - మద్రాస్ స్టూడియోస్.
పులిపాటి, (కండక్టరు)

## వేలం నోటీసు

అనేక పెద్ద పక్కా, సినిమా బిల్డింగ్స్, ఎ.సి., షీట్, మంగళూరు పెంకు కప్పులు గలవి. ఫ్యాక్టరీ, వర్కుషాపు, కార్యాలయం, సినిమాలకు అనువైనవి; బాషా కన్‌స్ట్రక్షన్స్, పైప్‌లైన్స్, ఎలెక్ట్రిక్ సామగ్రి, బార్బ్‌డ్ వైర్ ఫెన్సింగ్, ఇతర భవన నిర్మాణ పరికరాలు. సి. టి. సి. డి. అండ్ ఎం. న్యూక్లర్, అసార్ట్ బ్రిగేడ్, కాకినాడలో ఇతర ప్రాంతాలలోను వున్నవి. ఇవి విశాఖపురం రోడ్‌లో స్విమ్మింగ్ పూల్‌వద్ద సెప్టెంబర్ 3 వ తేదీని, ఆ తరువాతి రోజులలోను పగలు 10 గంటలకు ఎల్. హెచ్. అండ్ డి. సర్వీసు ఉత్తరువుల ప్రకారం వేలం వేయబడును.
—ముద్రేస్.

పాన్నీ సిల్కు రిబ్బనులు
మానుఫాక్చరరు:
బి. కె. శ్రీనివాసన్ బ్రదర్స్
714, చిక్‌పేట — బెంగుళూరు సిటీ



గుర్రం మార్కు అమృతాంజనము

కృష్ణా, గుంటూరు ప. గోదావరి జిల్లాలకు
సోల్ ఏజంట్లు:
వియోకాంటినెంటల్ ఏజన్సీస్, బెజవాడ.

## మూలవ్యాధి నివారిణి

స్వామీస్ పైల్సుక్యూర్. ఆపరేషనులేకుండా తిరిగి రాకుండా నివారించును. అత్యద్భుతమైన లేపము మీ బాధ ఎంత దుర్భరమైనా, దీర్ఘకాలముగానున్నా కొలదిరోజులు ఈ లేపము వాడినబాధ తొలగును. గుణమునకు గ్యారంటీ — లేనిచో డబ్బు వాపసుచేయబడును ఖరీదు రు. 3.8.0

Dr. B. A SWAMI, H M. B.,
P. O. Jeypore Dt., Koraput, ORISSA.


## ప్రకటన

ఈ క్రింది ప్రదేశాలలో మా దినపత్రికల అమ్మకానికి ఏజెంట్లు కావలెను.
విజయనగరం, అంగలూరు, ఫుయ్యూరు, పొన్నూరు, పీరంకిలాల్, పెంటెండ్ల, పేటపాలెం.
జహీరాబాదు; హుజూర్‌నగర్, నిర్మల్ (హైదరాబాదు సంస్థానం)
గుత్తి. ఉరవకొండ (అనంతపురం జిల్లా)
అత్తిలి (పశ్చిమగోదావరిజిల్లా)లో మా దినపత్రికల అమ్మకానికి ఒక ఏజెంటు కావలెను.
మేనేజర్,
"ఆంధ్ర ప్రభ"


# ఆంధ్రప్రభ

1947 ఆగస్టు 30, శనివారం


# పీడ విరగడ

ప్రత్యేక నియోజకవర్గాలను రద్దుపరచడానికి భారత రాజ్యాంగపరిషత్తు నిర్ణయించడం అత్యంత ముదావహం.

మత విభేదాలు పెచ్చుపెరగడానికేమి, రాను రాను రాజకీయ రంగానికి మత విభేదాలే ప్రాతిపదికలు కావడానికేమి, దీని ఫలితంగా మతాలతోపాటు రాజకీయాలు కూడా కలుషితం కావడమేమి, తుదకు మత విభేదాలే ప్రధానాధారంగా దేశ విభజన జరగడమేమి, దేశవిభజన జరిగినతర్వాత కూడా విభిన్నమతస్థులు ఒకరి కుత్తుకను మరొకరు ఉత్తరించడానికి సంకోచించక పోవడానికేమి — ఒక్కమాటలో — గడచిన పది, పదిహేను సంవత్సరాలలో భారత జాతీయ జీవితంలో కానవచ్చిన ప్రతి అనర్థకానికీ ప్రత్యేక నియోజకవర్గాలే కారణం.

ఈ ప్రత్యేక నియోజకవర్గాలు ఓంప్రథమంగా 1909 లో మింటో-మార్లీ రాజ్యాంగ సంస్కరణల సందర్భంలో ప్రవేశపెట్టబడ్డాయి. (అప్పటిలో మింటో ఇండియాలో బ్రిటిష్ వైస్రాయి; మార్లీ ఇండియా మంత్రి. వీరి హయాములో ప్రవేశపెట్టబడిన రాజ్యాంగ సంస్కరణలకు "మింటో-మార్లీ రిఫారమ్స్" అని ప్రసిద్ధ నామం).

ముస్లిం లీగ్ యాజమాన్యాన, ఆగాఖాన్ నాయకత్వం కింద, ఒక రాయబారవర్గం లార్డ్ మింటోవద్దకు వెళ్ళి, ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పరచవలసిందని కోరగా, ఆ బ్రిటిష్ యింపీరియలిస్ట్ అందుకు తక్షణం ఆమోదించాడు. నిజానికి ఈ సూచన నాటి ముస్లిం లీగ్ నాయకులకు రహస్యంగా బ్రిటిష్ యింపీరియలిస్టులద్వారానే అందిందేమో కూడా!

1857 నాటికి ఢిల్లీపాదుషా నామమాత్రావశిష్టుడైనా, నాటి విప్లవానికి నాయకత్వం పూర్వ ప్రతిష్ఠను బట్టి సహజంగా ఆయనకే సంక్రమించింది. తమ చేతులలో నుంచి దేశ పరిపాలనాధికారాన్ని బ్రిటిష్‌వారు ఊడబెరుకుకున్నారని అప్పటిలో హిందువులకంటె అధికంగా ముస్లిములే బ్రిటిష్ ప్రభుత్వానికి ప్రబల విరోధులు కూడా.

దీన్ని గమనించి, 1857 తర్వాత బ్రిటిష్‌వారు ప్రతివిషయంలో మహమ్మదీయులను అణగద్రొక్కడానికి, హిందువులను ప్రోత్సహించడానికి ప్రయత్నించారు.

బ్రిటిష్‌వారు అనుసరించిన ఈ నీతివల్లనేమి, అన్య కారణాలవల్లనేమి, మహమ్మదీయులలోకంటె హిందువులలో త్వరితంగా విద్యావ్యాప్తి సాగింది; విజ్ఞాన ప్రచారం జరిగింది; రాజకీయ చైతన్యం ప్రబలింది. ఇందువల్ల దేశస్వాతంత్ర్యానికై ఈ ఇరవయ్యో శతాబ్ది ప్రారంభానికి ఆందోళన ప్రారంభించినవారు హిందువులే.

దీన్ని గమనించినంతనే బ్రిటిష్ యింపీరియలిస్టుల విధానం హిందువులను ప్రోత్సహించడానికి మారుగా, మహమ్మదీయులను ప్రోత్సహించడంగా మారిపోయింది.

ఈ పరివర్తనపు ప్రత్యక్ష పరిణామమే — ప్రత్యేక నియోజకవర్గాల పద్ధతి.

కేవలం మైనారిటీ సంఘాలకు రక్షణలు కల్పించడానికే ఈ పద్ధతి అవలంబించబడితే, దీన్ని నాటి తూర్పు బెంగాల్‌లోను, అస్సాంలోను హిందూ మైనారిటీవర్గాలకు సయితం వర్తింపజేయవలసింది. కాని, అది జరగలేదు.

ఇంతేకాదు. ఈ పద్ధతిని ప్రవేశపెట్టబడినప్పుడు కింది విభేదాలు కూడా కావాలని చేయబడ్డాయి.

(1) ఓటు పొందడానికి ముస్లిం 3,000 రూపాయల సాలీనా ఆదాయంపై ఆదాయపు పన్నును చెల్లిస్తే చాలు; హిందువు మాత్రం మూడు లక్షల రూపాయల ఆదాయంపై పన్ను చెల్లిస్తున్నవాడై వుండాలి.

(2) ఓటు వెయ్యడానికి మహమ్మదీయుడైతే పట్టభద్రుడై నతర్వాత మూడేళ్ళు గడవడం చాలు; హిందువైతే 30 ఏళ్ళు గడవాలి!

ఎక్కడి మూడువేలు! ఎక్కడి మూడులక్షలు! ఎక్కడి మూడేళ్లు! ఎక్కడి ముప్పై ఏళ్ళు!!

పక్షపాతానికి దీన్ని మించిన ఉదాహరణలు ప్రపంచ చరిత్రలో బహు అరుదు!

"లంకలో పుట్టినవాడే" అయినా, లార్డ్ మార్లీ కొంత ధర్మజిజ్ఞాసగలవాడు; కొంతవరకు ఉదార రాజకీయాశయాలు కలవాడు కూడా. అందుచేత ఇంత పక్షపాత బుద్ధితో కూడిన ఈ ప్రత్యేక నియోజకవర్గాల దుష్ఫలితాలు ఊహాతీతమైనవి కాగలవని ఆయన లార్డ్ మింటోను హెచ్చరించాడు. అయినా మింటోమాటే నెగ్గింది.

మార్లీ జోస్యం చెప్పినట్టే, ప్రత్యేక నియోజకవర్గాలు ఊహాతీతమైన దుష్ఫలితాల నిచ్చాయి. ఆ ఫలితాలు ఏర్పరిచి నట్టిదే, — పాకిస్థాన్.

అత్యంత శోచనీయమైన ఈ గత చరిత్ర నంతటినీ దృష్టిలో పెట్టుకునే, ఈ నాటికీ ప్రత్యేక నియోజకవర్గాలను కోరి, దేశాన్ని మరింత విభజితం చేయగోరేవారికి రగు నివాసస్థలం పాకిస్థాన్‌మాత్రమేనని సర్దార్ పటేల్ నిన్నను రాజ్యాంగ పరిషత్తులో నిష్కర్షగా చెప్పాడు.

మైనారిటీలకు కావలసింది న్యాయమైతే, ధర్మమైతే, అందుకు ఇండియాలో లోటు జరగదు. కాని, తమకు రక్షణలనే సాకుతో మైనారిటీ వర్గాలవారు దేశ విచ్ఛిత్తికి దోహదమివ్వగోరితే, వారిపట్ల కారుణ్యం చూపబడదు. ఈ హెచ్చరికను సర్దార్ పటేల్ నిన్న స్పష్టం చేయడం అభినందనీయం.

## ఆంధ్రరాష్ట్ర దీక్షాదినం

### ఆగస్టు 31 వ తేదిని

బెజవాడ, ఆగస్టు 28—

అఖిలభారత భాషా రాష్ట్ర సమితి ఆదేశానుసారం ఈ నెల 31 వ తేదీన ఆంధ్రులెల్లరు భాషా రాష్ట్ర దీక్షాదినంగా పరిగణించి, ఆగస్టు 15 వ తేదీన భారత స్వాతంత్ర్యసిద్ధితోపాటు తమకు స్వరాష్ట్రం సిద్ధించనందుకు తమ అసమ్మతిని ప్రకటించ వలసిందని శ్రీ గుమ్మడిదల సుబ్బారావు గారు కోరుతున్నారు.

పెషావర్, ఆగస్టు 28—

నిన్న పెషావర్ పట్నంలో నలుగురికి కత్తిపోట్లు తగిలినట్లు, రెండుచోట్ల తుపాకులు కాల్చినట్లు తెలిసింది. ఒకరు గాయాలతో చనిపోయారు. గాయాలు తిన్నవారందరు ఒకమతంవారే. పగలంతా పట్నంలో మిలిటరీ పహరా తిరుగుతున్నది.

1 వ పేజీ తరువాయి

## సమష్టి సమావేశం

జిన్నాకు, మిస్ జిన్నాకు విమానాశ్రయంవద్ద స్వాగతమొసగడానికి వచ్చిన ప్రముఖులు:— పశ్చిమ పంజాబ్ గవర్నర్ సర్ ఫ్రాన్సిస్ మూడీ, మిస్ మూడీ, ప్రధాని ఖాన్ ఇఫ్తికార్ హుస్సేన్ (మామ్‌డోట్ నవాబ్), మిస్టర్ గజ్నఫర్ అలీఖాన్ (పశ్చిమ పంజాబ్ ఆహారశాఖామంత్రి), మియాన్ ముంతాజ్ దౌల్తానా (ఆర్థిక శాఖామంత్రి), శ్రీ శ్రీప్రకాశ (పాకిస్తాన్‌లో ఇండియన్ హైకమీషనర్), పంజాబ్ సరిహద్దు రక్షణదళాధ్యక్షుడు జనరల్ రీస్ ప్రభృతులు.

కాయిదే అజాం జిన్నా పరివారంతో సహా గవర్నమెంట్ హౌస్‌కు వెళ్లారు. నేటి సాయంకాలం కాయిదే అజాం జిన్నా పశ్చిమ పంజాబ్ గవర్నర్‌తోను, మంత్రులతోను తూర్పు పంజాబ్, పశ్చిమ పంజాబ్‌లలోని పరిస్థితి విషయమై చర్చించాడు.

తదనంతరం కాయిదే అజాం జిన్నా మిస్టర్ గజ్నఫర్ అలీఖాన్ (పాకిస్తాన్ ప్రభుత్వ ఆహారశాఖా మంత్రి)తోను, పంజాబ్ సరిహద్దుల రక్షణదళాధ్యక్షుడు జనరల్ రీస్‌తోను సంభాషించాడు.

3 వ పేజీ తరువాయి

# పంజాబ్: నెహ్రూ సమీక్ష

రెండు రాజ్యాల మధ్య యుద్ధం జరిగేటప్పుడుకూడా అవలంబించవలసిన విధానం ఇదికాదు. ఈ విషయాన్ని స్పష్టంచేయడంలో పత్రికలు చేయగల సహాయం అనంతం. ఎలాంటి పరిస్థితులు జరిగినా, ప్రతీకారానికి, ప్రతిహింసకు దిగవలసింది ప్రభుత్వమేగాని వ్యక్తులుమాత్ర కానేకాదు.

"పశ్చిమ పంజాబ్‌లోగాని, తూర్పు పంజాబ్‌లోగాని జరిగిన, లేక జరుగుతున్న సంఘటనలను వర్ణించాలని నేను తలపెట్టలేదు. ప్రస్తుతం మనం ఎదుర్కొనవలసిన సమస్యలను గురించి మాత్రమే నేను వివరించ దలిచాను. ప్రస్తుతం మనం ఎదుర్కొనవలసిన సమస్యలలో తూర్పు పంజాబ్‌లో చిక్కుపడిపోయిన మైనారిటీలను, అక్కడినుంచి ఖాళీచేసి సురక్షిత ప్రాంతాలకు చేర్చడమే ప్రధాన సమస్య. తుదకు శరణార్థులను సురక్షితప్రాంతాలకు చేర్చడానికికూడా మన సరిహద్దులలోపున శాంతిభద్రతలను ఏర్పరచడం అత్యవసరం. అందుచేత ఇదే తక్షణ ప్రధానసమస్య కాగలదు. అలాకాని నాడు మనం తీసికొనదలచిన చర్యలు సక్రమంగా ఫలించబోవు. రాగా, మనమే మన చర్యలకు ప్రతిబంధకాలు కల్పించుకొన్నవారమౌతాము.

### రహదారులకు అవరోధం

"రెండు పంజాబు రాష్ట్రాలలోను కొత్త మంత్రివర్గాలు స్థాపించబడి ఇంకా రెండువారాలైనా కాలేదని మీకు తెలుసు. అందులోనూ తూర్పు పంజాబు మంత్రివర్గం ఒక కార్యాలయంగాని, అందుకు సంబంధించిన పత్రాలుగాని లేకుండానే తన కృషిని ప్రారంభించవలసివచ్చింది. తూర్పు పంజాబ్ ప్రభుత్వానికి ఏమైనా సాధనసంపత్తి వుంటే, అవి అన్నీ సిమ్లాలోనే వున్నాయి. సిమ్లానుకూడా అది వదలివేయవలసి వచ్చింది. తూర్పు పంజాబ్‌లో రహదారులన్నీ,— రైల్వేమార్గాలు, టెలిగ్రాఫ్, టెలిఫోన్ మార్గాలు, పోస్టల్ మార్గం మొదలైనవన్నీ— లోగడ లాహోరుపై కేంద్రీకరింపబడి వున్నవి. అందుచేత ఆగస్టు 15 వ తేదీన అకస్మాత్తుగా ఈ రహదారి మార్గాలన్నింటికి అవరోధంకలిగిందన్నమాట. ఇరుపక్షాలమధ్య సహకారం వున్నట్టయితే ఈ రహదారి మార్గాలను తెగగొట్టవలసిన అవసరం లేకపోయేది. కాని అత్యవసరమైన ఆ సహకారం అపూరూపమైపోయింది. కాగా అనేక చిక్కులు వచ్చాయి.

"ఈ విధంగా లాహోరు సహకరించక పోవడంతో, ఒక ప్రక్కన మతకలహ మహామారి స్వైర విహారం చేస్తున్న సమయంలో వార్తలు నయితం చేరడానికి వీలులేకుండా రహదారి మార్గాలు తెగిపోయాయి. అమృత్‌సర్‌కు, జలంధర్‌కు, మరింకే ప్రదేశానికైనా టెలిఫోనులో వార్తను పంపదలుచుకొంటే లాహోరు ద్వారానే మనం ఈ వార్తలు పంపవలసివుంది. ఇదే టెలిగ్రాములకు కూడా. అందుచేత ఎన్నో చిక్కులను మేము ఎదుర్కోవలసివచ్చింది. పశ్చిమ పంజాబు ప్రభుత్వానికి ఏదో ఒకవిధంగా వార్తలు పంపుకోడానికి అవకాశంవుంది. పశ్చిమ పంజాబు ప్రభుత్వం లాహోరులోనే వుంది. కాగా, వారికి అదనంగా ఈ వసతి లభించింది.

"అయినప్పటికి ప్రభుత్వాధికారస్వీకరణానంతరం తూర్పు పంజాబులో వలెనే పశ్చిమ పంజాబులోకూడా ప్రభుత్వం సంతృప్తికరంగా వ్యవహరించజాలకపోయింది. పశ్చిమ పంజాబు వార్తలుగాని, ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువులుగాని ఎవరికి తెలియవలెనో వారికి అందనేలేదు. పశ్చిమ పంజాబ్ సంఘటనలను గురించి ఒక్క వార్తయైనా బయటికి రాలేదని అందరికి తెలుసునుకనుక పశ్చిమ పంజాబ్‌నుగురించి నేనేమీ చెప్పలేను.

నిన్న మొన్నటిలోనే పశ్చిమ పంజాబ్‌ను గురించి వార్తలు వస్తున్నాయి ఇవైనా అత్యంత దారుణంగా వున్నాయి. ప్రత్యక్షంగా చూచినవారు చెబుతున్నారనే వార్తలుకూడా. ఆ చూచినవారు కూడా కొద్ది మేరలో జరిగిన సంఘటనలే చూచి మిగతా సంఘటనలు ఊహించుకొంటూ వుంటారు కనుక, బజార్లలో బయలుదేరుతున్న వదంతులలో చాలా భాగం అసత్యములైనవే కావచ్చు. అయితే, పశ్చిమ పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలలో ముఖ్యంగా షేక్‌పూరా, డాండ్, చినాబ్, నైల్ కోటలో కొంత భాగంలోను పెద్దపెట్టున అతిదారుణ హత్యాకాండలు జరిగినవన్న మాటమాత్రం సత్యమనే నేను అనుకొంటున్నాను. 'పరిపక్షిత ప్రాంతాలకు వెడుతున్న శరణార్థులపై గూండాలు దాడులు చేస్తున్నారు.

### శరణార్థులపై దాడులు

"మూడు రోజులక్రితం సైల్‌కోటనుంచి అమృతసర్‌కు వస్తున్న శరణార్థులపై జరిగినదాడి పెద్దసంఘటన. వీరందరు నౌకలో ఎక్కి రావిని దిగుదుగా వస్తున్నారు. ఈ సందర్భాన్ని నిరోధించి దానిలో వున్నవారిలో అనేకమందిని హత్యచేశారు మిగతావారు తీతగాత్రులై అమృతసర్ చేరారు. ఏపక్షంవారైనా ఇటి హత్యాకాండ ఎలా జరిగివుంటుందో ఊహించుకోడం చాలా కష్టం. ఇరుపక్షాలవారు అమానుషంగా ప్రవర్తించినమాట సత్యం. ఇది పెద్దయెత్తున జరిగిన సంఘటన అన్నమాట మాత్రం వాస్తవం.

"ప్రస్తుతానికి వార్తలను చూచి నేను గ్రహించగలిగినంతవరకు పశ్చిమపంజాబ్ పరిస్థితులకంటె తూర్పుపంజాబ్ పరిస్థితులులే అదుపులోనికి వచ్చినవని అనుకుంటున్నాను. అమృతసర్, జలంధర్, గురుదాస్‌పూర్, లూధియానా జిల్లాలలో పరిస్థితులు దాదాపుగా పూర్తిగా అదుపులోనికి వచ్చాయి అయితే ఇంతమాత్రంచేత సాయుధులైన గుండాలు అక్కడిక్కడ తిరుగాడడం లేదని అర్థంకాదు ఇది అవతలవైపు (పశ్చిమపంజాబ్) మనకు వచ్చిన వార్తలు పరిశీలిస్తే అక్కడి పరిస్థితులు చాలా ఘోరంగా వున్నవని, నిన్నమొన్నట్లో అక్కడికి మనవాళ్ళు చాలామందివెళ్ళి పాకిస్తాన్ ప్రభుత్వానికి పరిస్థితులు వివరించడంచేత కొంతవరకు ఈపరిస్థితులుతగ్గిపోయినవని అనుకోవచ్చు.

"విమానాలద్వారాను, రైళ్లద్వారాను, మోటారుల ద్వారాను, మిలటరీ, పౌండవాహనాలద్వారాను శరణార్థులను ఖాళీచేయించడానికి చాలా ప్రయత్నిస్తున్నాం. అయితే ఈసన్నాహాలు అన్నీ పూర్తికావడానికి రెండు, మూడు రోజులు పట్టవచ్చు. అనవలవారి (పశ్చిమపంజాబ్ ప్రజల) సహకారం అత్యవసరం. ఒకవేళ మనం విమానాలు తీసుకువెడతామనుకొంది. ఆ విమానాలుకూడా ఒకచోటమాత్రమే దిగగలవు. మరి అక్కడికి శరణార్థులను తీసుకొనిరావలసి వుంటుందిగదా అందుచేత ఇందులో ఎక్కువ కృషిచేయవలసినవారు ప్రజలే.

"అయితే, ఇంతవరకు మన సన్నాహాలలో తాము సహకరిస్తున్నట్లుగా పాకిస్తాన్ ప్రభుత్వం సమాధానం పంపలేదు బహుశా ఈ సమాధానం తప్పక వస్తుందని నేను అనుకొంటున్నాను. కాని ఇంతవరకు రాలేదు. మన మీ సన్నాహాలుచేస్తూ వుంటే ప్రజలు ఉద్రిక్తులుకావచ్చు. కాబట్టి సాధ్యమైనంతవరకు వారికి అక్కడే సంరక్షణకల్పించడం అవసరం. ప్రస్తుతానికి ఇట్టిరక్షణను సైనిక దళాలుమాత్రమే కల్పించగలవు తదితర విధానాలను వేరిని అమలుజరపాలన్నా, వానికి చాలా వ్యవధిపట్టుతుంది.

అందుచేత, మనం పంపినవారి— హైకమీషనర్ డిప్యూటీ హైకమీషనర్, మిలిటరీ ఉద్యోగుల ప్రధానకర్తవ్యం. ఈ శరణార్థులు ఎక్కడ వుంటే అక్కడే రక్షణలు కల్పించడమన్నమాట. అయితే ఈ కృషిలో వారెంతవరకు కృతకృత్యులైనారో నేను చెప్పలేను. ఇది కేవలం తాత్కాలిక ఏర్పాటు.

పెద్దపెట్టున గుంపులు గుంపులుగా వలసలను మేము ప్రోత్సహించదలచలేదని మీకు తెలుసు. పెద్దపెట్టున వలసలు సాగితే అది శరణార్థులకే అత్యంత తీవ్రసమస్య కాగలదు. అయితే ఇంతవరకు జరిగిన సంఘటనలనుబట్టి, ఇప్పుడు జరుగుతున్నవాటినిబట్టి పెద్దయెత్తునే జనాభా మార్పిడి జరగగలదని మనం ఊహించవచ్చు. ఈ విషయం చర్చించబడుతుంది. పశ్చిమ పంజాబ్ నుంచి తూర్పు పంజాబ్‌కు ఎవరైనా రాదలచినా లేదా తూర్పు పంజాబ్‌నుంచి పశ్చిమ పంజాబ్‌కు ఎవరైనా వెళ్లదలచినా అది ఒక క్రమమైన పద్ధతిప్రకారం జరగాలి.

ఈ సత్యాన్ని ఉభయ ప్రభుత్వాలు గుర్తించగలిగిన పక్షంలో ఇరుప్రాంతాలనుంచి వలస వెళ్ళదలచినవారికి అది కొంత సహాయకారిగా పరిణమించవచ్చు. ఇది అత్యంత వ్యయప్రయాసలతో కూడిన సమస్యయైనా మా చేతనైనంతవరకు సహాయాన్ని చేయడానికే మేము నిర్ణయించాము.

### శరణార్థుల సమస్య

"అది శరణార్థుల సమస్య కానివ్వండి, మరేదైనా పంజాబ్‌కు సంబంధించిన సమస్య కానివ్వండి తూర్పు పంజాబ్ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సర్వవిధాలా సహాయం చేస్తున్నది. తూర్పు పంజాబ్‌కోసం ఏదో కొంత మొత్తాన్ని ఇందుకోసం కేటాయించడమంటూ లేదు ఇందునిమిత్తమైఅయ్యేఖర్చునంతాఅది ఆర్థికంగాఅయినా ప్రభుత్వ కార్యక్రమ నిర్వహణ రూపేణా అయ్యేది అయినా కేంద్రప్రభుత్వమే భరించడానికి సిద్ధంగా వుంది. అయితే ఈ కార్యక్రమంలో ఎక్కువ భాగాన్ని నెరవేర్చవలసింది తూర్పు పంజాబ్ ప్రభుత్వమే. తూర్పు పంజాబ్ ప్రభుత్వం మమ్మల్ని ఏదిచేయమంటే అదల్లా సంతోషంతో చేస్తాము అవసరమైతే మా ఉద్యోగులనే అక్కడికి పంపుతాము. తూర్పుపంజాబ్, కేంద్ర ప్రభుత్వాలకు సంబంధించినంతవరకు పేచీలేవీ వుండబోవు కాని పశ్చిమ పంజాబ్‌తో కూడా ఇండియా ప్రభుత్వం వ్యవహరించవలసివుంటుంది. శరణార్థులసమస్యలనుగురించి, దాడులనుగురించి, తదితర సమస్యలను గురించి పశ్చిమ పంజాబ్ ప్రభుత్వంతోనే ఇండియా ప్రభుత్వం వ్యవహరించవలసి వుంటుంది.

### తూర్పు పంజాబుపై పశ్చిమ పంజాబు దాడులు

"సరిహద్దు నిర్ణాయకసంఘం తీర్పు ప్రకటింపబడినప్పటినుంచి అమృతసర్, లాహోర్‌ల మధ్యప్రాంతంలో తూర్పు పంజాబ్ గ్రామాలపై పశ్చిమ పంజాబ్ ప్రజలు అనేకసార్లు దాడులు చేశారు— చేస్తున్నారు. ఇలా దాడిచేస్తున్న గుంపులు తూర్పు పంజాబ్ సరిహద్దులోని అనేక గ్రామాలను తగులబెట్టారు ఈ ప్రాంతమంతా సరిహద్దు రక్షణదళాల పర్యవేక్షణకింద వుంది ఈ సంఘటనలను చూచినప్పుడు సరిహద్దులలో సైనికదళాలను పహరాకు పెట్టడం అత్యవసరమని తోస్తున్నది ప్రస్తుతం ఇది అతిగడ్డుసమస్య అయినప్పటికీ సాధ్యమైనంత త్వరితంగా ఏ డొమినియన్ సరిహద్దులలో చేరిన ప్రాంతంపై ఆ డొమినియన్ స్వీకరించడమే అత్యవసరమని మేము భావిస్తున్నాము.

పశ్చిమ పంజాబ్ ప్రభుత్వంతోను, పాకిస్తాన్ డొమినియన్‌తోను మనం సంప్రదించవలసివుంది ఇందుకు చాలా విలంబన జరుగుతుంది. రెండురోజులక్రితంవరకు టెలిఫోను, టెలిగ్రాఫ్ మార్గాలద్వారా పశ్చిమ పంజాబ్ ప్రభుత్వంతో సంప్రదించడానికే వీలులేకపోయింది. ఇప్పుడు పరిస్థితులు కొంచెం మారినవి గనుక అక్కడ చాలామంది మన ప్రతినిధులు వున్నారు గనుక ఇంకా మరికొందరిని అక్కడికి పంపుతున్నాము గనుక ఇక పశ్చిమ పంజాబ్ ప్రభుత్వంతో సమాలోచనలు సాగించడానికి ఎక్కువ అవకాశాలు ఏర్పడినవి. పంజాబ్ సమస్యలను పరిష్కరించవలెనంటే ఈ ప్రభుత్వాలు పరస్పర సహకారంతో కృషిచేయడం అత్యవసరం.

"ఇందుచేతనే రేపటినుంచి చాలా సమావేశాలు జరపాలని, నిర్ణయించబడింది. ఈ సమావేశాలలో మొదటిది రేపు మధ్యాహ్నం అంబాలాలో జరుగుతుంది. సాయంత్రంఇంకొకటి లాహోరులో జరుగుతుంది. ఆపిదప పశ్చిమ, తూర్పు పంజాబ్ రాష్ట్రాలు రెండింటిలోను మేము పర్యటన చేస్తాము. బహుశా లియాకత్ అలీఖాన్ నేను, పశ్చిమ, తూర్పు పంజాబ్ మంత్రులు లిద్దరు కలిసి ఒకజట్టుగాను, సర్దార్ బలదేవ్‌సింగ్, ఒక పాకిస్తాన్ మంత్రి, తూర్పు, పశ్చిమ పంజాబ్ మంత్రులు కలిసి మరొక జట్టుగాను రెండు రాష్ట్రాలలోను మేము పర్యటన చేస్తాము.

ఇలా రెండు జట్లుగా విడివిడిగా మేము పర్యటించిన తరువాత ఒకటిగా పంజాబ్ అంతా పర్యటన చేస్తాము. శరణార్థుల శిబిరాలన్నీ పరిశీలిస్తాము. ఎక్కడ కల్లోలంవుంటే అక్కడికెళ్లాలని రేపు మధ్యాహ్నం 11 గంటలకు అంబాలాలో సమష్టిరక్షణ సంఘం సమావేశం జరుగుతుంది.

"ఇంతటి ప్రమాదకర పరిస్థితులలో, ఇంతమంది ప్రజలకు ప్రాణసంకట పరిస్థితులు ఏర్పడినప్పుడు సత్వర చర్యమే, సాధ్యమైనంతవరకు ఉభయ ప్రభుత్వాల సహకారంతో జరుగగల చర్యమే ఈ ప్రమాద పరిస్థితిని నివారించగలదు. ఇంకొక విధానం ఎక్కడైనా ప్రజలను రక్షించడం ఎంపికవడం చేయగలదు. ఇంకొక చర్య యేదైనా మనం ఊహించజాలనంత ప్రమాదకరంగా పరిణమించి, మనం ఎవరిని రక్షించవలెనాని వారిని రక్షించలేని స్థితిలో మనలను పెట్టవచ్చు.

"అంచేత తక్షణ సమస్యా పరిష్కారానికిగాని, విశాలదృక్పథంతో చూచినప్పటికిగాని ఇతరుల సహకారాన్ని పొందేందుకు మనం కృషిచేయడం అత్యవసరమని తేలుతుంది ఒకవేళ వారు మన స్ఫూర్తిగా సహకరించకపోతే మనకు వచ్చే నష్టమేమీ వుండదు.

### క్వెట్టాలో కల్లోలం

"క్వెట్టా కల్లోలాల సంగతి వివరంగా ప్రకటింపబడలేదు. క్వెట్టాలో ప్రశాంతపరిస్థితులు ఏర్పడినవని అనేక ప్రకటనలు వెలువడినా అక్కడి పరిస్థితులు విషమంగానే వున్నవి. కల్లోలంలో మరణించినవారి సంఖ్య పందల్లోవుంది. క్వెట్టా నగరం దాదాపు సగభాగం స్మశానవాటికగా మారిపోయింది. అక్కడ వందలకొలది హిందూ, శిఖ్ఖు శరణార్థులు దిగబడిపోయారు. రైళ్ళమీద మరొకచోటికి వెళ్లడానికి వీలులేకుండావుంది. ఇక విమానాలమీద రావడం తేలికకాదు. వారికికూడా సహాయం చేయాలని మనం అనుకోవడం అసహజంకాదు. పాకిస్తాన్ ప్రభుత్వంద్వారా మనం చేస్తున్న సహాయం కాక, విమానాలద్వారా వారిని చేర్చడమొక్కటే మనం చేయగలం. అయితే పది, పదిహేను వేలమందిని విమానాలద్వారా చేరవేయాలంటే అసంభవం.

"రైళ్లలో ప్రయాణ వసతులు సమకూర్చడమే అత్యంత కష్టసమస్యగా పరిణమించింది. అంబాలా, లూధియానాలమధ్య అనేక రైళ్ల పడగొట్టబడుతున్నవని మీరు వినివుంటారు. కాని, లాహోరు-పెషావర్‌ల మధ్య ఎన్ని రైళ్లు పడగొట్టబడుతున్నవో ఎక్కడ ప్రకటింపబడడంలేదు. అక్కడ రైలు ప్రయాణం అత్యంత ప్రమాదకరంగావుంది. క్వెట్టానుంచి కరాచీకి రైలుమీద రావాలన్నా అదికూడా అమితప్రమాదకరమే."

### రైలుబండ్లపై దాడులు

"ఈ ప్రాంతాలలో శాంతిభద్రతల రక్షణ విషయంలో, ముఖ్యంగా రైలుమార్గాల రక్షణవిషయంలో సంస్థానాలు నిర్వహించవలసిన బాధ్యత ఎంతైనా వున్నది. ఈ సంస్థానాలు పశ్చిమపంజాబ్‌లోకంటె తూర్పు పంజాబ్‌లో అధికంగా వున్నవి. వీటి పరిపాలకవర్గాలు తగిన కట్టుదిట్టాలు చెయ్యకపోయినపక్షంలో పరిస్థితిని ఎదుర్కోవడం మనకు మిక్కిలి దుష్కరమైపోతుంది. సంస్థానాధికారుల అనుమతి లేకపోయినప్పటికీ సంస్థానప్రజలు కొందరు సరిహద్దులను దాటివచ్చి కల్లోలాలను ప్రజ్వలింపజేసి తిరిగి తమ సంస్థానాలకు పారిపోయి దాక్కుంటున్నారు ఇట్టి సందర్భాలలో మనం వెంటనే తగుచర్య తీసుకోవడానికి వీలుకావడం లేదు. రైలు బండ్లను ఆపి, ప్రయాణీకులను దారుణ హింసలకు గురిచెయ్యడం మొదలైన దౌర్జన్యాలలో చాలాభాగం సంస్థానాలకు చెందిన దుండగీండ్ల ఇట్టులచే ఆచరించబడుతున్నవి అందుచేతనే ఈ పరిస్థితిని ఎదుర్కొనడంలో తోడ్పడవలసిందని మేము తూర్పు పంజాబ్ సంస్థానాలకు విజ్ఞప్తి చేశాము."

ఆస్తుల విషయమై చెయ్యబడిన సంయుక్త ప్రకటనను గురించి ముచ్చటిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:

ప్రజల ఆస్తులు, గృహాదికాలు విపరీతంగా కొల్లగొట్టబడి దగ్ధపరచబడ్డాయి; ధ్వంసంచెయ్యబడ్డాయి ఆస్తులు విశేషంగా కలవారు చాలావరకు హిందువులు, శిఖులే కావడంవల్ల వీరే అత్యధిక కష్ట నష్టాలకు గురికావలసివచ్చింది.

వ్యక్తిపరమైన ఆస్తులేకాక ప్రజోపయోగకర సంస్థలు, ఆస్పత్రులు మున్నగునవికూడా ధ్వంసం గావించబడ్డాయి. లాహోర్‌లోను, ఇతరత్రాకూడా ప్రభుత్వం అనుమతితో ఖాళీగాపడివున్న గృహాలలో వేలాది కాందిశీకులు తలదాచుకుంటున్నారన్న సంగతి మీరు తెలిసినదే. గృహాల సొంతదార్లకు నష్టంలేనిపద్ధతిని నిజవసతిలేని కాందిశీకులు ఇట్టి ఖాళీయిండ్లలో ఎందుకు తలదాచుకోకూడదో నాకు బోధపడడంలేదు. ఇది ఎంతవరకు జరిగినదో నాకు తెలియదు. కాని, మేము చేసిన సంయుక్త ప్రకటనలో బలవంతంగా ఇతరుల ఆస్తులను ఎవరూ ఆక్రమించుకోకూడదని స్పష్టం చేశాము ఖాళీగా పడివున్న గృహాల ఆస్తినష్టం జరగకుండా కాందిశీకులకు సాధ్యమైనంతవరకు సక్రమమైన రక్షణ యేర్పాటులు చెయ్యడానికి మేము ప్రయత్నిస్తున్నాముకూడా. అయితే, ప్రస్తుత పరిస్థితులలో మనుష్య ప్రాణాలను రక్షించడమే అసాధ్యమై పోతున్నప్పుడు ఆస్తులకు నష్టంకలగకుండా కాపాడడంలో ఎంతవరకు కృతకృత్యులం కాగలమో చెప్పడం కష్టం.

### పత్రికలకు విజ్ఞప్తి

"ప్రస్తుత పరిస్థితికి సంబంధించిన వార్తలను పత్రికలు ప్రచురించి, మొగమాటం లేకుండా ప్రచురించవలసిందే. కాని, వీటి విషయంలో పత్రికాధిపతులు తగిన జాగ్రత్త నిగ్రహం ప్రదర్శించడంద్వారా సత్వర శాంతి స్థాపనకు తోడ్పడవలసి వున్నది. పంజాబ్‌లో అతి భయంకరమైన దారుణ హత్యాలు జరిగిపోయినమాట నిజమే వీటిని మనం పూర్తిగా అంతమొందించాలి. అయితే ఇప్పటి ఆవేశాలు, ఆగ్రహాలు దేశంలో ఇతర ప్రాంతాలకు ప్రాకి అచ్చటి వాతావరణాన్ని కూడా కల్లోలితం చెయ్యగల ప్రమాదం లేకపోలేదు

ఏమైనా, ఇట్టి ఘోరప్రమాదం సంభవించకుండా చూడవలసిన గురుతర బాధ్యత పత్రికలపై వున్నది.

"నేను చెప్పేది వారి విషయంలో పూర్తిగా వర్తించకపోయినప్పటికీ ప్రస్తుతం ఇక్కడ హాజరుకానివారిని కూడా ఉద్దేశించి విదేశీయ పత్రికా విలేఖరులకు నేను చెప్పదల్చుకొన్నదిది: ఇటీవల ఇండియానుంచి ఎట్టి వార్తలు విదేశాలకు పంపబడుతున్నవో మాకు తెలియవచ్చింది విదేశాలకు పోతున్న ఈ వార్తలతో చాలాభాగం అపోహలకు దారితీసే విధంగా పక్షపాతపూరితంగాను వున్నవి. మాకు సంబంధించినంత వరకు పత్రికా స్వాతంత్ర్యాన్ని అరికట్టాలనే తలంపు మా కెంతమాత్రం లేదు. అయితే, స్వేచ్ఛ వున్నది కదా అని దానిని దుర్వినియోగం చెయ్యకూడదు. ఇన్ని దేశాలనుంచి విదేశాలకు పంపబడిన వార్తలు, వ్యాఖ్యలు మాకు, ఆ విదేశాలకు మధ్య వుండే స్నేహ సంబంధబాంధవ్యాలు మునుముందు విచ్ఛిన్నమ్మ కావడానికి దారితియ్యవచ్చు, ఇదివరకు గ్రహించి వుండకపోతే ఇప్పుడైనా ఆగస్టు 15 వ తేదీతో ఒక మహత్తరమైన మార్పు వచ్చిందని, ఒక నూతనశకం ఆరంభమైందని మీరు గుర్తుంచుకోవలసి వుంటుంది. ఇంతవరకు కొందరు విదేశీ విలేఖరులు ఇండియాను వాత్సల్యంతోచూస్తుగున్నట్లోంటికి అలవాటు పడివున్నారు. ఆగస్టు 15 వ తేదీ గడచిన తరువాతకూడా వారింకా ఆ దురలవాటును వదలనాడి తమ పాతకోరజిని మార్చుకోకపోవడం తాము ప్రాతినిధ్యం వహించే దేశాలకుగాని, పత్రికా ప్రపంచానికిగాని క్షేమదాయకం కానేరదు.

ఈ బుజ్జగింపులని మేమింక సహించబోము. మా ఆతిథ్యాన్ని దుర్వినియోగం చెయ్యడానికి ఉపకరించే ఏ యితర విధానాన్ని మేము తలయెత్త నివ్వము.

"నేను తక్కిన దేశాలతోపాటు మేము కూడా అనేక విపత్కరమైన విషమపరిస్థితులను ఎదుర్కోవలసి వున్నది. మేము వాటిని ప్రతిఘటించి నిగ్రహించడానికి కృతనిశ్చయులమై వున్నాముకూడా విదేశీయులు తమ తప్పులను విస్మరించి ఎంతసేపూ ఇతర దేశాల లోపాలను వెదుకుతూ ధర్మపన్నాలను చెప్పబూనడం వల్ల ఎవరికి ఎట్టి ప్రయోజనం వుండబోదు. ప్రస్తుత కల్లోలాలకు కారణమేమిటో మే మిప్పుడు చెప్పదలచలేము. కాని, అవసరమైనప్పుడు చెబుతాము కల్లోలాలను అదుపులోకి తీసుకురావడం విషయంలో ఇదివరలో అవలంబించబడిన విధానమే దీనికి కారణంగాని, ప్రస్తుత విధానం ఎంతమాత్రంకాదు పంజాబ్‌లో నెలల తరబడి సెక్షన్ 93 పరిపాలన అమలు జరపబడింది. ఆ విషయంలో జోక్యం కలుగజేసుకోడానికి మాకు వీలులేకపోయింది. ఆ పరిపాలనా విధానంవల్ల, దాని చర్యలవల్ల అసమ్మతితో మేము పదేపదే ఆక్షేపణలను తెలుపుతూవచ్చాము కూడా. నేడు మనం ఎదుర్కొనవలసివచ్చిన విపరీత విపత్కరపరిస్థితి పంజాబ్‌లో గత సంవత్సరం జరిగిన దారుణకాండలే. వాటివిషయంలో ఏనాడో తీసుకోవలసిన చర్యలను ఎవరూ తీసుకోలేదని ఖండితంగా చెప్పగలము ప్రస్తుతపరిస్థితిని విమర్శించదలచుకుంటే దీనికి గల పూర్వపుగాథను తెలుసుకోవడం ముందు ముఖ్యం

"ఇందుచేత, ప్రస్తుత విపత్కర పరిస్థితిని తొలగించడంలో తోడ్పడవలసిందని మీ కందరకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విపత్కర పరిస్థితి సైనిక సంబంధమైనది కాదు. ఇది మానవునికానికి సంప్రాప్తించిన దారుణ విపత్కర పరిస్థితి. అనేక వేలమంది ప్రజలు విపరీత కష్టనష్టాలకు గురియయి నిరాధారులై ఆక్రందిస్తున్నారు. దీని భయంకర ఫలితాలు భారత జాతిని కొంతకాలం వరకు పట్టుకుని పీడిస్తాయి. ప్రస్తుత ఉద్వేగం మనలో ఒకుడుమరు చెందకుండా జాగ్రత్తగా ఆలోచించి పని చెయ్యవలసి వున్నది. ఇది మనం చేసిననాడు ఈ పరిస్థితిని మనం అనుకొన్న దానికంటె వేగంగానే నిగ్రహించగలమని విశ్వసిస్తున్నాము."

## సెలవు

ఆగస్టు 30 వ తేదీ శనివారం శ్రావణ పౌర్ణమి "ఆంధ్రప్రభ"కార్యాలయానికి సెలవు. పునర్దర్శనం సెప్టెంబర్ 1 వ తేదీ సోమవారం.

—మేనేజర్.

# పంజాబ్ ప్రజలలో ప్రతీకారభావం

### గ్రామాలలో ఇప్పటికీ ఘోర హత్యాకాండ

లాహోరు, ఆగస్టు 28—

పంజాబ్ సరిహద్దుల రక్షణదళం అజ్మాయిషీ క్రింద వున్న ప్రాంతంలో పట్టణాలలో పరిస్థితి కొంతవరకు చక్కబడినా, గ్రామాలలో ఉభయ మతాలకు చెందినవారు హత్యాకాండ సాగిస్తూనే వున్నారని అధికారులు నేడు ప్రకటించారు.

ఉభయ సంఘాలకు చెందినవారు, ఆ ద్రుమ్ముఖ్యంగా కల్లోలానికి కారకులు. రాష్ట్రంలో ప్రతీకారభావం బాగా పెచ్చుపెరిగివున్నప్రజలు ఉభయ సంఘాల నాయకుల విజ్ఞప్తుల పాటించి, ఉద్రేకాన్ని అణచుకోనిపక్షంలో రాష్ట్ర పరిస్థితి మరీ విషమించగలదు. శాంతి స్థాపనా యత్నాల సందర్భంలో నాయకుల యత్నాలకు పంజాబ్ సరిహద్దుల రక్షణదళంవారు అన్నివిధాలా తోడ్పడతారు. ఆ శాంతిరక్షణ సమస్య సందర్భంలో కూడా సివిల్ అధికారులకు ఈదళం తోడ్పడుతుంది.

ఇటీవల పంజాబ్‌లో దుండగీండ్లు రైళ్లు నిలిపి, స్త్రీపురుషులను పిల్లలను ఘోరంగా హత్య చేయడం విశేషంగా జరుగుతున్నది. ఇందరి సత్వరం మాట అలావుండగా, ఇట్టిచర్యలమూలాన ఇండియా పాకిస్తాన్‌ల ఆర్థికసంబంధాలకు విఘాతం కలుగుతున్నది. ప్రస్తుత పరిస్థితిలో తూర్పు, పశ్చిమ పంజాబ్ రాష్ట్రాలలో రైల్వే అధికారులు రైళ్లసంఖ్యను బాగాతగ్గించింది. దళాలరక్షణవారు సంరక్షణ జరుగుతున్న రైళ్లను మాత్రమే నడుపుతున్నారు.

లాహోర్, ఆగస్టు 28

లాహోర్ పరిస్థితి గురించి చెప్పవలసిందేమీలేదని, నగరంలో మామూలు పరిస్థితులు యేర్పడినవని జిల్లా మేజిస్ట్రేటు ఈ రాత్రి అన్నాడు.

తలుపులు బద్దలుకొట్టి ఇండ్లలో ప్రవేశించనే నేరంక్రింద కొందరు నేడు అరెస్టు అయ్యారు. ఇల్లనులలో దగ్ధపరచబడ్డ ఇండ్లలో చాలాభాగం నేనువిపరీతవర్షాలవల్లకూలిపోయాయి అయితే ప్రాణనష్టమేమీ జరగలేదు.

# "ప్రతీకారేచ్ఛలో పోటీపడబోకండి"

## "వ్యక్తులు ప్రతీకారానికి దిగడం ప్రభుత్వ చర్యలను నిరోధించడమే కాగలదు"

## పంజాబ్ కల్లోలసమస్య విషయమై ఉద్రిక్తులు కావలదని నెహ్రూ విజ్ఞప్తి



న్యూఢిల్లీ, ఆగస్టు 28— నేటి పత్రికా విలేఖరుల గోష్టిలో ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ ప్రసంగిస్తూ పంజాబులో పరిస్థితులు అతి దారుణంగా నున్నవని, తక్షణమే తగు చర్యలు తీసుకొనవలసిన అవసరం కలదని వివరించి, పశ్చిమ పంజాబ్‌లోని కల్లోల బాధితులను వెంటనే ఏదో ఒక విధంగా సురక్షిత ప్రాంతాలకు చేర్చాలని, ఈ విషయంలో పాకిస్తాన్ ప్రభుత్వ సహకారాన్ని సంపాదించడానికి ఇండియా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అన్నారు.

ప్రతీకారేచ్ఛను ఇండియా వ్యక్తులు ప్రతీకారానికి దిగరాదని పండిట్ నెహ్రూ హెచ్చరించారు. (ఈ భాగాన్ని ప్రస్తుతంగా రాజావార్తలలో నిన్ననే 'ఆంధ్రప్రభ' ప్రకటించింది)

పశ్చిమ పంజాబ్‌లో మిగిలిపోయిన మైనారిటీ వర్గాలకు తగు రక్షణలు కల్పించాలన్నారు. ఏర్పాట్లను ఖాళీ చేయడానికి తగు వసతులు కల్పించవలెనన్నా ప్రభుత్వాలమధ్య సహకారం అత్యవసరమని ఇండియా ప్రధాని అన్నారు.

ఇట్టి విషమ పరిస్థితులను పరిష్కరించడానికై ప్రయత్నించే సందర్భంలో సమదృష్టితోను, నిదానంగా, సహనంతో పరిశీలన జరపడం అత్యవసరమని పండిట్ నెహ్రూ అన్నారు.

ఇండియా ప్రభుత్వం తరఫున పంజాబ్ పరిస్థితులను గురించి వెలువడిన ప్రకటనలు స్వల్పమని, కరాచీ, లాహోర్, తదితర నగరాలనుంచి ఉన్నత ప్రభుత్వోద్యోగులు (పాకిస్తాన్ ప్రభుత్వం) చేసిన ప్రకటనలు [illegible] ప్రస్తుత పరిస్థితులలో ఈ విధంగా ప్రకటనలు చేయడం భావ్యం కాదని [illegible] అన్నారు.

తూర్పు పశ్చిమ పంజాబ్ రాష్ట్రాలలో సరిగా ఎంతమంది హత్యకావించబడినారో, ఎంత దారుణంగా హత్యాకాండలు జరుగుతున్నవో వివరించడం కష్టమని, అయితే చాలా పెద్దపెట్టున హత్యలు జరిగినవనే చెప్పవచ్చునని పండిట్‌జీ అన్నారు. అయితే, ప్రస్తుతం పశ్చిమ పంజాబ్‌లో కంటే తూర్పు పంజాబ్‌లో పరిస్థితులు అదుపులో నున్నవనుకుంటానని పండిట్‌జీ అన్నారు.

రేపటినుంచి చాలా సమావేశాలు జరగగలవని, రేపు మధ్యాహ్నం అంబాలాలోను, సాయంత్రం లాహోర్‌లోను పాకిస్తాన్ ప్రభుత్వ ప్రతినిధులు, ఇండియా ప్రభుత్వ ప్రతినిధులు సమావేశాలు జరుపగలరని వివరిస్తూ, తాను లియాఖత్ అలీఖాన్ కలిసి తూర్పు, పశ్చిమపంజాబ్ రాష్ట్రాలలో పర్యటన చేయగలమని, ఇదేవిధంగా సర్దార్ బలదేవ్ సింగ్ పాకిస్తాన్ మంత్రి కలిసికూడా పంజాబు రాష్ట్రాలలో పర్యటన చేయగలరనికూడా ఇండియా ప్రధాని అన్నారు.

సరిహద్దులలో రక్షణ సైన్యాలను కాపలా పెట్టడం అత్యవసరసమస్యగా పరిణమించిందని, సాధ్యమైనంత తొందరగా తమ అధీనంలోనికి వచ్చిన ప్రాంతాలపై సంపూర్ణ బాధ్యతను, ఉభయ డొమినియన్లు స్వీకరించడమే తమ లక్ష్యమనికూడా అన్నారు.

ఇండియాలోని పత్రికలు హెచ్చరిస్తూ పత్రికలు [illegible] ప్రచురించవలసినదే, అయితే అసత్యవార్తలను ప్రచురించకుండా నిగ్రహం చూపడం అత్యవసరమని పండిట్‌జీ ఇలా అన్నారు:—

"పంజాబులో జరిగిన దుస్సంఘటనలు అతి విచారకరమైనవి. వాటిని సంపూర్ణంగా మేము నిరోధించలేకపోయాము. అయితే ఇవి దారుణ ప్రతీకారేచ్ఛ ఇతర ప్రాంతాలలో ఇంకా చెలరేగితే, పరిస్థితులు ఎంతో విషమించగలవు.

ఇటీవల ఢిల్లీ [illegible] గోరంతలు కొండంతలుగా [illegible] విశ్వసించాలన్న ఆకాంక్షతోనే వారికిప్పుడు [illegible] అరికట్టడం [illegible] ఇండియా ప్రధాని అన్నారు. [illegible] అగస్టు 15 వ తేదీ మనలో అపూర్వమైన మార్పు వచ్చిందని అందరు గుర్తించడం అత్యవసరమనికూడా పండిట్‌జీ అన్నారు.

చర్చిస్తున్నాము. ప్రజలపట్ల ప్రభుత్వానికిగల బాధ్యత తరువాత పత్రికలకుగల బాధ్యతయే గురుతరమైంది. ఇట్టి పరిస్థితులలో పత్రికలు ప్రకటించే వార్తలపైన, ఆ వార్తలను ప్రకటించే ధోరణిపైన ఆ పరిస్థితులు చాలావరకు ఆధారపడి వుంటవి. ఇంతటి ప్రధానమైనవిషయంలో సత్యాన్ని అణచిపెట్టడం అటు ప్రభుత్వానికిగాని ఇటు పత్రికలకుగాని ధర్మంకాదు. ఇట్టి ప్రయత్నం జరిగితే ఏదో ఒకవిధంగా ఆ వార్తలు బయటపడి గోరంతలు కొండంతలుగా వ్యాపిస్తాయి. ధృవపడని వార్తలు, నిరాధారమైన వదంతులు ప్రచారం కాకుండా చూడవలసిన బాధ్యత మనందరిపైన వుంది. పైగా ఇటి అసత్యవార్తలను మనం ఖండించాం. ఇప్పటికే పరిస్థితులు దారుణంగా వున్నవి. ఇవి ఘోరాతిఘోరంగా మారేందుకు దోహదం ఇవ్వడంవల్ల ఎవ్వరికీ మేలుకలుగబోదు.

"పూర్తిగా ధృవపడని విషయాలనుగురించి ఇట్టి ప్రకటనలు చేయకుండా రెండు వారాలనుంచి ఇండియా ప్రభుత్వ సభ్యులమైన మేము తగు జాగ్రత్త వహించాము. అసలు ఇట్టివార్తలను ధృవపరుచుకొనడం చాలా కష్టంకూడా. అందుచేతనే ఇండియా ప్రభుత్వం తరఫున వెలువడిన ప్రకటనలు అత్యంత స్వల్పం. మేము ఎంతగా కలతచెందినా—మా హృదయాలు పరితపించిపోతున్నవికూడా—ఇట్టి పరిస్థితులలో బాధ్యతను గుర్తించిన ప్రభుత్వం ఎలా వ్యవహరించవలెనో, అదే విధంగా వ్యవహరించడానికి, ఉద్రిక్తులము కాక యుక్తాయుక్త విచక్షణా పరిజ్ఞానాన్ని వీడక సమదృష్టితో వ్యవహరించడానికి మేము కృషిచేశాము. ఇట్టి దారుణ పరిస్థితులలో ఆగ్రహావేశాలకు లోనుగాక, నిబ్బరంగా వ్యవహరించకపోతే అసలుసమస్యలు పరిష్కారంకాబోవు.

### మత విద్వేష ప్రచారం

"ఢిల్లీకి, ఉత్తర ఇండియాలోని ఇంకా అనేక నగరాలకు దురదృష్టవంతులైన శరణార్థులు పంజాబునుంచి తండోపతండాలుగా వస్తున్నారు. వారి కష్టకథలను ఆ నగరాలలోని ప్రతి పౌరుడు వింటున్నాడు. అందుచేత పంజాబ్ సంఘటనలను గురించి అనేకరకాలుగా వదంతులు వ్యాపిస్తున్నాయి. అయితే కరాచీ, లాహోర్, తదితర ప్రాంతాలనుంచి ఉన్నత ప్రభుత్వోద్యోగులు చేస్తున్న ప్రకటనలు చూస్తూవుంటే, ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వంపైన ఎలాంటి బాధ్యతవుంటుందో గుర్తించినట్టుగాలేదు. ఎంతసేపటికీ తూర్పు పంజాబ్‌పైనే నేరంవేయడానికి వారు యత్నిస్తున్నారు. పైగా ఇప్పుడు జరుగుతున్న ఘోరాలన్నింటికీ కేవలం శిఖులే బాధ్యులని నిరూపించడానికికూడా వారు యత్నిస్తున్నారు. గత చరిత్రను పరికించి వెనుక జరిగిన దుర్ఘసంఘటనలకేమి, ఇప్పుడు జరుగుతున్న సంఘటనలకేమి కారణాలను పేర్కొనడం చాలా తేలిక. నేను తూర్పు పంజాబ్‌ను సందిస్తున్నాను. నేను తూర్పు పంజాబ్‌పైన ఆరోపణలు చేస్తున్నవారే ఈ దుష్ట సంఘటనలకు కారకులని [illegible] పంజాబ్ కల్లోలాల చరిత్ర ప్రారంభమైంది నేడు కాదు; ఎంతలేదన్నా ఆరు నెలలక్రితం పంజాబులో కల్లోలాలు ప్రారంభమైనాయి. అందులోను రావల్పిండి, ముల్తాన్ నగరాలలో మొదట ప్రథమంగా పంజాబులో కల్లోలం ప్రారంభమైంది. నిజానికి అప్పటినుంచి నేటివరకు కల్లోలాలు ఒక్క రోజైనా నిలిచిపోలేదు. పైగా, పేటరోజుగా మత విద్వేషాలను రెచ్చగొట్టడమే ప్రధాన ఆశయంగా ప్రచారం కావించబడింది. హింసాత్మక చర్యలను సాగించవలసిందనికూడా ప్రచారకులు ప్రబోధించారు. ఈ ప్రచారం ఫలితం ఆరునెలల క్రితమే బయటపడింది. ఇప్పుడు మనం చూస్తున్న వికృతదారుణ ఫలితమే. గత చరిత్రను త్రవ్వడం నా ఉద్దేశంకాదు. అయితే ఇట్టి విషయాలను పరిశీలించేటప్పుడు మనం కొంత నిగ్రహంతో ప్రవర్తించాలి. ఏదోఒక పక్షంవారి కష్టనష్టాలను విని, రెండవపక్షంవారి మొరవినకుండా, ఏది ధర్మమో మనం చెప్పజాలడం పూర్తిగా అవివేకం.

### అమృతసర్ సంఘటనలు

"ఈ ఇటీవల ప్రారంభమైన సంఘటనలు, ప్రస్తుతం జరుగుతున్న కల్లోలం సంగతికి వస్తే ఆగస్టు నెలప్రారంభంలో అమృతసర్ నగరంలోను, జిల్లాలోను కల్లోలం ప్రారంభమైంది. దీని ఫలితంగానే లాహోర్‌లో కల్లోలం ప్రారంభమైంది. అప్పటినుంచి హింస, ప్రతిహింస—లేదా మీ యిష్టం వచ్చినట్లు పిలువండి. రెండుప్రాంతాలలోను కల్లోలం చెలరేగుతూనే వచ్చింది. ప్రపంచంలో అపూర్వమైన విధంగా ఈ కల్లోలంలో అమానుషకృత్యాలు జరిగాయి.

"ఇట్టి దుస్సంఘటనలను నిరోధించడానికి ప్రతీకారం సముచితమైన విధానం కావనడం ఒప్పుకొంటాను. ఇందులో మేము [illegible]

### పంజాబ్‌లో దారుణ పరిస్థితులు

పంజాబ్ పరిస్థితులను గురించి, వివరిస్తూ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఇలా అన్నారు:

"ఏ దృష్టితో చూచినా పంజాబ్ పరిస్థితులు అత్యంత దారుణంగా వున్నాయి. అందుచేత మన [illegible] ప్రభుత్వ [illegible] బాధ్యతను [illegible] ఈ సమస్యలన్నింటినిగురించి మనం [illegible] ఆలోచిస్తున్నాము. ప్రతిరోజు మేము (ఇండియా మంత్రివర్గం) సమావేశమై పరిస్థితులను [illegible]

గురించి మువ్వటించుకొలేము. వాస్తవంగా ప్రతీకారం ఎంతవరకు దుస్సంఘటనలను నిరోధించగలదో పరిశీలించియే నేను మాట్లాడుతున్నాను. ఒకవేళ ప్రతీకారం జరిగితీరాలని నిర్ణయించబడితే ప్రభుత్వమే ప్రతీకారాన్ని జరపాలి. అంతే అది యుద్ధమే కాగలదు. వ్యక్తులు ప్రతీకారానికి దిగడమన్నా, వ్యక్తులు ప్రతిహింసకు దిగడమన్నా సముచిత చర్యను తీసుకోడానికి ప్రభుత్వానికి ప్రతిబంధకం కల్పించడమే కాగలదు. అందుచేత విజ్ఞతగలవారెవరైనా వ్యక్తులు ప్రతీకారానికి దిగడం సముచితం కాబోదని గ్రహించగలరు. మహోన్నత లక్ష్యాల సంగతి అటుంచి, ఎంతటి సంకుచిత దృక్పథంతో చూచినా ప్రతీకారేచ్ఛ అతి నికృష్టమైనదని, నిష్ప్రయోజనకరమైనదని తేలగలదు. ఎంతగా ఉద్రేకం పెచ్చు పెరిగిందో మేము గ్రహించినప్పటికీ ఇది అతి ముఖ్యమైనదనియే మేము నిర్ణయించాము.

"అందుచేత ముందు మన సరిహద్దులలోగల ప్రాంతంలో శాంతి, భద్రతలను నెలకొల్పేటట్లు చూడడం, మన సరిహద్దులలోగల ఇతరులకు రక్షణ కల్పించడం అత్యవసరమన్నమాట. అలాగా ప్రతిహింసాకాండంలో పోటీ ప్రారంభమైతే, మనం ఎవ్వరిని రక్షింప నమకట్టుకున్నామో వారినే రక్షించడం అత్యంత కష్టతరం కాగలదు. ఇది ఎవ్వరికైనా అర్థం కాగల అతి తేలిక సూత్రం. అయినప్పటికీ తమకెంతో దూరంలోనున్న తమవారిని సంరక్షించడానికై తమ సమీపంలోనున్న కొందరిని హత్యచేయడం సముచితవిధానమని కొందరు భావిస్తున్నారు. ఏ

(మిగతా 2 వ పేజీలో)

1 వ పేజి తరువాయి

## సర్దార్ పటేల్ హెచ్చరిక

దేశవిభజన చేయుగోరేవారికి యిక్కడ స్థానం లేదు

"జనాబా నిష్పత్తినిబట్టి, కొన్ని స్థానాలను ప్రత్యేకించినందుకు పర్యవసానంగానే సవరణ ప్రతిపాదించబడినట్టయితే, అసలు ఆ నిబంధనను పునసంహరించివేద్దాము. ఈ విధంగా పునసంహరించివేస్తే, పరిషత్తులో ఎటువంటి ప్రతిఘటించబోరనే నా విశ్వాసం. అప్పుడు, ఉప సవరణ [illegible]

"మీ విధానాలను మీరు మార్చుకోని, మూలన పరిస్థితులకు అనుగుణంగా మీరు [illegible] "మీరంటే, మాకు చాలా ప్రేమాభిమానాలు వున్నాయి" అని మీరు ఎల్లి, బొల్లి కబుర్లు చెప్పనక్కరలేదు. మీకు ఎంతటి ప్రేమ, ఎటువంటి అభిమానమున్నదో [illegible] దానిని గురించి మీరు వివరించడం అనవసరం. మనం వాస్తవిక పరిస్థితులను ఎదుర్కొందాము.

"మాతో సహకరించడం మీ అభీష్టమా? లేక విచ్ఛేదక విధానాలను అవలంబించాలనే తలపోస్తున్నారా? ఇదే యిప్పుడు ప్రధానాంశం. హృదయపూర్వకంగా [illegible] మార్చుకొన్నంతమాత్రంచేత నా విజ్ఞప్తి [illegible] ఎక్కువ ప్రయోజనం కలుగబోదు. మీ విధానాలను [illegible] సవరణను పునసంహరించుకోండి.

### గతాన్ని విస్మరించండి

"ఈ విధానంవల్ల మీకు ప్రయోజనం కలుగనున్నదని మీరు భావిస్తున్నట్టయితే మీరు దురభిప్రాయములో వున్నారన్నమాట. [illegible] ప్రత్యేక [illegible] సంరక్షించడం [illegible] అది [illegible] విస్మరించమని మీకు నా విజ్ఞప్తి. మీరు కోరింది మీకు లభించింది. మీ అభీష్టం నెరవేరింది. పాకిస్తాన్ నిర్మాణానికి మూలకారణం [illegible] పాకిస్తాన్‌లో [illegible] మీరే [illegible] ఇప్పుడు జరుగుతున్నది [illegible]

"మీరు ఏవిధమైన అన్యాయం జరిగిపోయిందని భావిస్తున్నారు? [illegible] పట్ల చాలా ఉదారంగా వుంటాం. [illegible]

"ప్రత్యేక నియోజక వర్గాలవల్ల షెడ్యూల్ తరగతులవారికి [illegible]

గాంధీమహాత్ముడు [illegible] షెడ్యూల్ తరగతులకు చెందినవారే ఆయన [illegible] యివ్వడానికి ప్రయత్నించారు.

### షెడ్యూల్ తరగతులకు విజ్ఞప్తి

"షెడ్యూల్ తరగతులకు చెందినవార మనే విషయాన్ని మీరు విస్మరించకండి. నేను, అంబేద్కర్ (హరిజనుడు) కలిసి, విదేశాలకు వెళ్తే, యూరప్‌లో అంబేద్కర్ హరిజనుడని ప్రజలు ఏ విధంగా నిర్ణయించగలరో నాకు తెలియకుండా లేదు. షెడ్యూల్ తరగతులనేవిషయమే రాజ్యాంగంనుంచి ఎత్తివేసినప్పటికిని షెడ్యూల్ తరగతులకు చెందినవారు విస్మరించరాదు. అస్పృశ్యులమనే విషయాన్ని విస్మరించి, ఇతరులకంటె తక్కువవారమనే మానసిక బలహీనతను జయిస్తేనే తప్ప దేశానికి మీరు సేవచేయలేరు. మీ విధానాలను మీరు మార్చుకోవాలి."

షెడ్యూల్‌లోని మిగిలినవిషయాలను పరిషత్తు చర్చలేకుండానే ఆమోదించి, మైనారిటీల [illegible] చర్చ ముగించింది.

### రాధాకృష్ణన్ సూచన

తాత్కాలికంగా సమాధానం కుదుర్చుకోడానికి మాత్రమే నివేదికలోని విషయాలను ఆమోదిస్తున్నామనీ, పది సంవత్సరాలవరకే ఇవి అమలులో వుండగలవని, అనంతరం వాటిని పునర్విచారించవలసివుంటుందనీ వివరిస్తూ, ఈ నివేదికలో విస్పష్టమైన ఒక పుపోద్ఘాతాన్ని చేర్చాలని డాక్టర్ రాధాకృష్ణన్ ఒకసూచన చేశారు. ఆయన యింకా యిలా అన్నారు.

"నవీన పద్ధతులపై ప్రజాస్వామిక రాజ్యాన్ని సృష్టించడమే మన ఆశయమని, మైనారిటీలను వేరుగా వుంచడానికి అనుసరించబడిన విధానాలన్నిటికీ స్వస్తిచెప్పి, ఒకేదేశంపట్ల విశ్వాసం పెంపొందేటట్లు చేయడమే మన లక్ష్యమనీ ఈ పుపోద్ఘాతంలో విస్పష్టం చేయాలి. అదే మన నిరూపిత లక్ష్యమైనప్పటికీ, నిన్న, మొన్నటి వరకు జరిగిన చరిత్రను పూర్తిగా నిర్లక్ష్యం చేయజాలము. అందువల్లనే పది సంవత్సరాలవరకు, మైనారిటీలకు తగిన ప్రాతినిధ్యం లభించేటట్లుగా అవసరమైన యేర్పాట్లు చేస్తున్నాము.

పరిషత్తు నిర్ణయాలన్నిటినీ రాజ్యాంగ ముసాయిదా సంఘానికి పంపవలసి వున్నదనీ, డాక్టర్ రాధాకృష్ణన్ చేసిన సూచనను ఆమోదించినట్టయితే, అది సవరణ వంటిదే కాగలదని అధ్యక్షుడు రూలింగ్ యివ్వడంవల్ల, డాక్టర్ రాధాకృష్ణన్ [illegible]

ప్రత్యేకించబడిన స్థానాలలో మాత్రమేకాక, సాధారణ స్థానాలకుకూడా పోటీ చేయడానికి మైనారిటీలకు అవకాశమివ్వాలని, పేర్కొనబడిన నిబంధనపై చర్చను (పశ్చిమ బెంగాల్‌కు సంబంధించినంతవరకు) వాయిదా వేయాలని మిస్టర్ డి. పి. ఖైతాన్ ప్రతిపాదించిన సవరణను పరిషత్తు ఆమోదించింది.

తూర్పు పంజాబ్‌లోని ప్రస్తుత పరిస్థితులను బట్టి, ఆ రాష్ట్రానికి సంబంధించినంతవరకు, ఈ క్లాజుపై చర్చను వాయిదా వేయాలని నిన్న ప్రతిపాదించబడిన సవరణను కూడా పరిషత్తు ఆమోదించింది.

మిస్టర్ ఖైతాన్ యిలా అన్నారు.

"సర్ రాడ్‌క్లిఫ్ యిచ్చిన తీర్పుప్రకారం, యేర్పడిన పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో, ప్రస్తుతం ముస్లిములు, షెడ్యూల్ తరగతులవారు కలిసి నూటికి 50 మందులున్నారు. పరిస్థితిలో, శాసనసభలోని స్థానాలు ప్రత్యేకించబడిన మైనారిటీవర్గానికి, సాధారణ స్థానాలకు పోటీచేయడానికి హక్కులేదు. అంతేకాక, క్రైస్తవులను, యితర మతవర్గాలవారికి కూడా, కొన్ని స్థానాలు యివ్వవలసి వుంటుంది."

ఈ సవరణను శ్రీ కె. ఎం. మున్షీ బలపరుస్తూ, ఈ సవరణవల్ల అసలు క్లాజు ఏవిధంగాను మారిపోదనీ, తూర్పు పంజాబ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల విషయమై మాత్రమే ప్రత్యేకంగా పరిశీలించవలసి వుంటుందనీ చెప్పారు.

శ్రీ లక్ష్మీకాంతమైత్రకూడా ఈ సవరణను బలపరిచారు.

ఓటర్ల హక్కుల విషయమై [illegible] అసలు క్లాజును యథాతథంగానే వదిలివేయడమే ఉత్తమమని మిస్టర్ నజీరుద్దీన్ అహ్మద్ చెప్పారు.

శ్రీ హేమంతకుమార్ బర్మన్ సవరణను ప్రతిఘటిస్తూ, బెంగాల్ విషయమై [illegible] ప్రత్యేక నిబంధనలు [illegible] దేశానికంతటా ఒకేవిధానం అనువర్తించాలని చెప్పారు.

### సర్దార్ పటేల్ అభిమతం

సవరణను అంగీకరిస్తూ, సర్దార్ పటేల్ యిలా అన్నారు.

"షెడ్యూల్ తరగతులవారుగాని, ఇతర మతవర్గాలవారుగాని, ఈ సవరణనుగురించి శంకించనక్కరలేదు. తూర్పు పంజాబ్‌ను సంబంధించిన విషయాలు పరిశీలిస్తే, పశ్చిమ బెంగాల్ విషయంలోకూడా పరిశీలన చేయవలసి వుంటుంది. మీకు తెలుసుగదా, [illegible] సాధారణ స్థానాలలోకూడా పోటీ చేయడానికి మైనారిటీలకు అవకాశం కల్పించడం వల్ల, మెజారిటీయే మైనారిటీగా మారిపోగలదు [illegible] అవశ్యం ఆ విషయాన్ని పరిశీలించాలి. [illegible] సవరణ ఆమోదించబడింది.




కేశకుసుమ్
ప్రశస్తమైన [illegible] వెంట్రుకలు రాలిపోవు. దురద పుండు [illegible] శిరోజ వృద్ధికి, మృదుత్వానికి, సౌందర్యానికి [illegible] సాధనం

టెక్స్‌టైల్ [illegible] హాండ్ [illegible] ముఖ్యమైన ప్రకటన నం. 1.
[illegible]
43,49 [illegible] బొంబాయి.

మీ ఆహారము రుచికరముగా ఆకలి అగునట్లు సులభముగ జీర్ణమగునట్లు చేయుటకు
వి హెచ్ ఆర్
ఇంగువ
పర్శివన్దాస్ హర్‌జీ అండ్ కో
194 [illegible]

రేనాల్డ్స్ పెన్
ఆధునికమైన ఇంగ్లాండ్ బాల్ పాయింట్ [illegible] ప్రత్యేక [illegible] సెల్ఫ్ ఇంక్ కలది [illegible] నుంచి లభించును.
శీఘ్రంగా సరకు తెప్పించుకునే [illegible] వ్యాపా[illegible] స్పెషల్ ధరలకై ఈ క్రింది విలాసానికి వ్రాయవచ్చును.
రాలీ బ్రదర్స్ లిమిటెడ్
"వేర్ హౌస్" మద్రాసు



జాతీయ కళామందిర్‌వారి
స్వాతంత్ర్యదినోత్సవ కానుక
శాంతిమయి (నాటిక)
ప్రపంచానికి స్వతంత్ర భారతి సందేశం
రచన: కొడ్రపాటి గంగాధరరావు
వెల రు. 0-10-0
(వి.పి.లు లేవు. 11 అణాల స్టాంపులు పంపవలెను)
మా ప్రథమ ప్రచురణ
అచ్చులో వున్నది!
నా దేశం
రచన: [illegible]
వెల రు. 2-0-0
కావలెను:—
[illegible]

నారసింహలేహ్యము
(బంగారు సహితము)
మేహములు, [illegible]


2 డబ్బీలు వాడుడు. 20 రోజులు డబ్బీ రు 3-4-0. వి. పి. ఖర్చు ప్రత్యేకం. పి. సి. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజం, పెరియపేట, నెల్లూరు జిల్లా. మద్రాసు బ్రాంచి 7, [illegible]

[illegible]
Kaviraj B K CHAKRABORTY,
Bidhgabhushan Vishag Patna
115/8 Cornowallis Street, Calcutta.

అతి శీఘ్రంగా బాధ నివారణకు
డాక్టర్లు ఈ కొత్తరకపు శుద్ధిచేసిన ఆస్పిరిన్ వాడుతున్నారు!

బాధ నివారించడంలో "అలేసిల్" అతి శీఘ్రంగా పనిచేస్తుందన్నది బాగా బుజువైనవిషయం. డాక్టర్లు, స్పెషలిస్టులు [illegible] అనుభవపూర్వకంగా విస్తారంగా ఉపయోగిస్తున్నారు. కొంత్తి మీరు ఆస్పిరిన్ అవసరమైనప్పుడు [illegible] శుద్ధిచేసిన కొత్తరకపు "అలేసిల్"ను సేవించండి.
"అలేసిల్"లో పరిశుద్ధమైన ఆస్పిరిన్ చేరియుండటమే కాక అది నీటిలో గాని నాలుకమీద గాని వెంటనే కరిగిపోతుంది కనుక సేవించటం సులభం, తొందరగా గుణమిస్తుంది.
"అలేసిల్"లో ఆమ్లపిత్తాన్ని హరించి కడుపు [illegible] ఉపశమనం కలిగించే "అలోకల్" చేరియుండటం వల్ల ఔషధ సేవనానంతరం ఎట్టి వికారాలకు గురికారు.
"అలేసిల్" సాధారణంగా ఒకబిళ్ళ చాలు. ఇది రుచికరమైనది. పెద్దవారికి, బిడ్డలకుకూడా నిరపాయమైనది. [illegible]
తలనొప్పి, జలుబు, ఇన్‌ఫ్లూయెంజా, పంటినొప్పి, నరాలపోటు, కీళ్ళవాతపు నొప్పి, నడుంనొప్పి, తుంటినొప్పి, నిద్రపట్టకపోవటం, [illegible] నొప్పులు నివారించేందుకు "అలేసిల్" సేవించండి.

Alasil
కెమిస్టులందరివద్దను, అన్ని స్టోర్లలోను దొరుకుతుంది!
డిస్ట్రిబ్యూటర్లు:
గ్రాహమ్స్ ట్రేడింగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్., పో.బా. నెం. 1205, మద్రాసు. బొంబాయి, కరాచి, కలకత్తాలకును
వీరే. మలబార్ కోస్తాకు ది ఇంగ్లీష్ అండ్ స్కాటిష్ జాయింట్ కో-ఆపరేటివ్ హోల్‌సేల్ సొసైటీ లిమిటెడ్., కాలికట్. (7)

డి. ఎమ్. ఎమ్. స్పెషల్ జవ్వాజి బత్తి
డి. ఎమ్. ఎమ్. పారిజాతక్ బత్తి 28
డి. ఎమ్. ఎమ్. ప్రధాన్ అగర్‌బత్తి
రిజిస్టర్డ్ DMM ట్రేడ్ మార్క్
పై ట్రేడ్‌మార్క్ గల వస్తువులనే కొనుక్కోడానికి శ్రద్ధవహించండి. ఈ వస్తువులే మీరు పెట్టినదరకు సంపూర్ణమైన సంతృప్తిని ఇవ్వగలవు. ఈ ట్రేడ్‌మార్కు గల కంపెనీ విశేషానుభవం గలిగి, వస్తు ప్రాశస్త్యానికి ఖ్యాతివహించినది.
ఎం. ముద్దన్న అండ్ సన్స్
హైక్లాస్ పెర్‌ఫ్యూమర్స్ 158, ఎవెన్యూ రోడ్, బెంగుళూరు సిటీ
బ్రాంచీలు:
15-బి, గోవిందప్ప నాయకన్ స్ట్రీట్, జార్జిటౌన్, మద్రాసు.
"నెహ్రూ టౌన్" 7 వ క్రాస్ రోడ్డు, రాబర్ట్‌సన్‌పేట, కె. జి. ఎఫ్.

ఉద్యానకృషిలో 63 ఏళ్ల విశేషానుభవాన్ని పురస్కరించుకుని పోఛావారు విత్తనాలు ఉత్పత్తిచేస్తున్నారు. అందుకే సాధారణ పరిస్థితిలో పోఛావారి విత్తనాలు, దుంపలు, మొక్కలు చక్కగా ఎదిగి, అత్యుత్తమమైన పుష్పాలను, కూరగాయలను, ఫలాలను ఒసగుతాయి.
కోరితే కేటలాగు ఉచితం
PESTONJEE P. POCHA & SONS LTD.
ESTD. 1884
8 NAPIER ROAD, - - - - - POONA
Pocha's Seeds Satisfy!

జండు - హెపోపెరమ్
రక్తమును వృద్ధిపరచుటలో మిక్కిలి శ్రేష్ఠమైనది
ఇందు
లివర్ యకృత్సారం, అయము,
కాల్షియం గ్లిసరోఫాస్ఫేట్సువాల్లు కలవు
ఆంధ్రదేశమునందు ఈ క్రింద జండు ఏజంట్లవద్దను, ఇతర మంచి షాపులలోను దొరుకును
(1) ధన్వంతరి మెడికల్ స్టోర్సు - రాజమహేంద్రవరం
(2) ఆంజనేయ మెడికల్ స్టోర్సు - [illegible]
(3) దుర్గా మెడికల్ స్టోర్సు - [illegible]
(4) [illegible] మెడికల్ స్టోర్సు - [illegible]
సోల్ ఏజంట్లు:
దామోదర్ అండ్ కంపెనీ
113, [illegible]

**Ends Ringworm in 24 hours, Itches in 2 days only**

సైగా కాలిసీటలు, అడుసుపుండ్లు, దోబీ ఇచ్, అథలెట్స్ ఫుట్, వాపులు, మొటిమలు, కాప్, ఎగ్జిమా, గాయాలు, దొబ్బలు, పిల్లలకు, పుల్లకు తలమీద కురుపులు. దుర్వాసననే కర్మం, ఇతర చర్మవ్యాధులను నివారిస్తుంది. ఆవసరమైతే కురుపులు, దొబ్బలవిషయంలో ఈ మలామును ఏ దుంప నానెల్లోనైనా పలచన చేయవచ్చును.

**B-TEX WHITE OINTMENT**



B-TEX OINTMENT MFG. CO.



## ప్రకటన

మావద్ద సరసమైన ధరలకు అందముగా అంతా శ్రేష్ఠ తరితో తయారైన పెట్టె రాట్నములు. కదుర్లు. మేలైన ఏకులు, ఎలెక్ట్రిక్ స్విచ్చిబోర్డులు దొరకును. మహాత్మ చరఖా సంఘం, బెజవాడ. (కృష్ణాజిల్లా)



## లైసెన్సు అనవసరం

అమెరికన్ మోడల్ పిస్టల్

ఇళ్లలో, పిందులలో వున్నప్పుడు లేక ప్రయాణం చేసేటప్పుడు బందిపోట్ల క్రూరమృగాల బారి నుండి ఆత్మరక్షణకు ఆటోమాటిక్ ఆరు చెంబర్ల రివాల్వింగ్ డిస్క్‌గల ఈ దృఢమైన పిస్టోలు అనువైనవి. దీని భీకరమైన ప్రేలుడుధ్వని, కత్తువలు మిరిమిల్లుగొల్పే అగ్నిజ్వాలలు, ఎంతటి క్రిత్యశాలినైనా భయకంపితుని చేస్తాయి. మోడల్ నం. 222 రు. 6/8. నం. 333 రు. 7/8. నం. 444 రు. 8/8 పాట్స్‌తో సహా. పాకింగ్ 4 అణాలు షాట్సు రు. 4/8. లెదర్ బెల్టు 1-8. రు. 5 లూబ్రికేటింగ్ ఆయిల్ సీసా 1కి రు 1

**WILSON TRADING CORPORATION,**
P. B No. 247, CAWNPORE.



## వరబీజములు

ఆశవేసుకొనేవారు కువల్లుబుడు

[illegible] రావు గుడామువారు పూనే సబ్లి ఉమిను. [illegible] పంపి పిలుముతాము.
[illegible] ఎలెక్ట్రిక్ పైప్పుడు.
వివరములకు స్వయంత పలాను వ్రాయుడు :

ధూర్జటి పి. సూర్యనారాయణరావు,
[illegible] రాయవేట [illegible] • • [illegible]



రోమ నిర్మూలనకు వాడండి

రిజిష్టర్డ్ నం.290

రాజారాణి స్నఫ్



వెసబ్బులుగల పెట్టె వెల ఒక రూపాయి

టి. వి. లాల్ & కో, బొంబాయి. 2



## ఏ శ్రీ - అ శో క

పులపాలిట ఎర్రంపాదిని. శ్వేతం స్ఫూతరముల, ముటకూల బుట్టముడు, పారమునొప్పి, స్త్రీ రేకశోధులు, అజీర్ణము మొదలగు గర్భాశయ వ్యాధులను పోగొట్టి, బాసట్టుగా ఎటచేయును. గర్భిణీస్త్రీల వ్యాధులను ఆపోహాధికులు.

మద్రాసురాష్ట్రమునకు ఏజెంట్లు :
దాధా అండ్ కో., జి. టి. మద్రాసు
[illegible]



## బహిష్టు

ఏ కారణంచేతనైన, ఏ తరి కాలంగా నిలిచిపోయినా, [illegible]

ఉపయోగిస్తే, 24 గంటలలో నిరపాయంగా బహి ఉంగా [illegible] అపయం. అపాయంగా పని చేస్తుంది. కొలంబో [illegible] గవర్న మెంటు రిజిష్టర్డ్. గ్యారంటీడ్ రు. 1-1-0.

"సంపతి [illegible]" మీ ఇంటికి వారం [illegible] అమోఘంగా పనిచేస్తుంది. సుమారు మైసన; శాశ్వత గుణమిచ్చేది రు. 4-1-0 శాశ్వతమైన గుణమిచ్చేది రు. 2-0-0.

వి. పి. ఖర్చు 12 అణాలు ప్రత్యేకం.

**శక్తి** "మదన విలాస్ రసాయన్" నిర్బలులకు, నరాల దౌర్బల్యం, శక్తిహీనత, మంద నొప్పులను ముస్సుగావాడిన అత్యద్భుతంగా వారం రోజులలో [illegible] ఉపయోగిస్తే ఫలం. శాంతపూర్వక సౌఖ్యాన్ని అనుభవించండి.

వెల రు. 2-8-0

**Kaviraj M. Kabyatirtha,**
**70, Cornwalis Street, Calcutta.**


# మైసూర్ ప్రభుత్వం నిజాం అడుగుజాడలలో నడుస్తుందా?

## బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపన ఆందోళనను ఎదుర్కొనడానికి నిరంకుశత్వ పూరిత చట్టప్రకటన

(మన విలేఖరి)

బెంగుళూరు, ఆగస్టు 28—

సంస్థానంలో అరాజకం, కల్లోలం పెద్దఎత్తున చెలరేగగలపక్షంలో వాటిని అణచివేయడానికని మైసూర్ ప్రభుత్వం నేటి సాయంకాలం 1917 క్రిమినల్ లా అమెండ్‌మెంట్ ఎమర్జెన్సీ చట్టాన్ని అమలుపరచింది.

వాలంటీర్ల శిక్షణ నిషేధం, వాలంటీర్ల దుస్తులను ధరించడం, ఆయుధాలు, ప్రేలుడు పదార్థాలు మొదలైనవాటిని కలిగివుండడం, వార్తలను ప్రచారంచేయడం ఆదిగాగల చర్యలన్నీ ఈ చట్టంకింద శిక్షార్హమైన నేరాలు.

ఇప్పటికిప్పుడు అధికారాలు మరొక నిబంధన ద్వారా హెచ్చింపబడ్డాయి.

ప్రజల శాంతికి భంగకరంగా ప్రజలకు వార్తలను తెప్పగొట్టే వార్తలు, వ్యాఖ్యలు ప్రకటించకుండా అధికారులకు నిర్దిష్ట వార్తలను సెన్సార్ చేయడాని నిబంధనకూడా చేయబడింది.

ఈ చట్టం విపరీత విపత్కర పరిస్థితిని ఎదుర్కోడం నిమిత్తం ప్రత్యేకంగా చేయబడినది కాబట్టి, ప్రభుత్వ ప్రత్యేక ప్రకటన తర్వాతనే అమలులోకి రాగలదు.

### స్టేట్ కాంగ్రెస్ సత్యాగ్రహం

ప్రజాసహకారానికి నాయకుల విజ్ఞప్తి

బెంగుళూరు, ఆగస్టు 28—

శ్రీ టి. టి. శర్మగారి అధ్యక్షతన నేటిసాయంకాలం పురమందిరంలో జరిగిన బహిరంగసభలో శ్రీ డి. వి. గుండప్ప ప్రసంగిస్తూ ప్రజలు మైసూరు స్టేట్ కాంగ్రెస్ ప్రారంభించగల సత్యాగ్రహాన్ని బలపరచాలని కోరారు.

శ్రీ గుండప్ప తన ప్రసంగంలో భారతదేశం సంపాదించిన స్వాతంత్ర్యం ప్రస్తావించి, ప్రజా సామాన్యపు కనీసపు అవసరాలను అల్ప సుఖజీవనం ప్రసాదించగల ఆర్థిక స్వాతంత్ర్యం ఇంకా సంపాదించవలసివుందని అన్నారు. ఆర్థిక స్వాతంత్ర్యం త్వరలో లభించగలదని, మన సంస్థానం కూడా ఇతర రాష్ట్రాలతోపాటు పురోగమించవలసిన అవసరం సమీపించిందని అన్నాడు. సంస్థానప్రజలు స్టేట్ కాంగ్రెస్ ప్రారంభింపనున్న సత్యాగ్రహాన్ని అన్నివిధాల బలపరచాలని కోరారు.

### రాజభవనం ఎదుట మైసూర్ విద్యార్థుల సమ్మె

విశ్వవిద్యాలయ చర్యలకు నిరసనగా

మైసూర్, ఆగస్టు 27—

మైసూరు విశ్వవిద్యాలయంవారు కొందరు విద్యార్థులను తొలగించినందుకు నిరసనగా అఖిల కర్ణాటక విద్యార్థి కాంగ్రెస్ సెప్టెంబర్ 1 వ తేదీ నుంచి మైసూరు రాజభవనం ఎదుట సత్యాగ్రహం ప్రారంభించాలని నిశ్చయించింది.

సంస్థానంలోని విద్యార్థులందరు ఆనాడు హాజరు కావాలని విద్యార్థికాంగ్రెస్ కార్యవర్గం ఆదేశించారు. సత్యాగ్రహంలో పాల్గొనడానికి విద్యార్థులందరు ఈనెల 31 వ తేదీకి మైసూరుకురావాలని కూడా కార్యవర్గం కోరారు.

### మైసూర్ బంగారు గనుల కార్మికుల హర్తాళం

రాబర్ట్ సన్‌పేట, ఆగస్టు 26—

మైసూరు బంగారుగనుల కార్మికుల వాంఛల పట్ల అధికారులకు గల ప్రతికూల వైఖరికి నిరసనగా మైసూర్ గోల్డ్ మైనింగ్ కంపెనీ కార్మికులు, చాంపియన్ రీఫ్స్ గోల్డ్ మైనింగ్ కంపెనీ కార్మికులు 25 వ తేదీన హర్తాళం జరిపారు.

సాయంకాలం శ్రీ ఎ. నాగేశ్వరావ్ అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో కార్మికులు తమ వాంఛలను పునరుద్ఘాటన చేశారు.

### బ్రిటన్‌లో బరోడా మహారాజా ఆస్తి

అమ్మివేస్తున్నాడట

లండన్, ఆగస్టు 27—

ఆక్స్‌ఫర్డ్‌లోని (సర్రే) తన ఆస్తిని అమ్మివేయదలచినవని బరోడా మహారాజా లండన్‌లోని ఒక వేలంపాట ఏజెన్సీకి కబురుచేసినట్లు తెలుస్తున్నది.

ఈ ఆస్తిమొత్తం 141 ఎకరం. ఇందులో ఒక భవనం వుంది. ప్రఖ్యాత కవివుంగవుడు లార్డ్ ఆల్‌ఫ్రెడ్ టెన్నిసన్ దానిని వేసవికాలంలో విశ్రాంతిభవనంగా వాడుకునేవారు.

నాగపూర్, ఆగస్టు 27—

సి. పి. లో ఫున్న మూడు ప్రభుత్వ కళాశాలలు నాగపూర్, ఏవవ్వు (బేరార్), మహాకోశల కళాశాలలుగా తిరిగి నామకరణం చేయబడుతవి.

### పాటియాలా ప్రాంతంలో హత్యలు, దోపిడు

గజ్నఫర్ ఆలీ తంతివార్తకు సర్దార్ పటేల్ జవాబు

లాహోరు, ఆగస్టు 27—

మిస్టర్ గజ్నఫర్ ఆలీఖాన్ (పాకిస్థాన్ మంత్రి) ఇండియా హోంమంత్రి సర్దార్ పటేల్‌కు ఈ క్రింది తంతివార్త పంపినారు.

"పాటియాలాలో రాజ్‌పురా, బానీయానా, ఫాటింగాలమధ్య ఆరు వాటుకంత ముస్లిములు హత్య చేయబడుతున్నట్లు వారి ఆస్తులు దోచుకోబడుతున్నట్లు ఎవ్వరికైనా తెలుస్తున్నది పెంటనే ఇట్టి దుండగాలు ఆపివేయవలెను."

అంతట సర్దార్ పటేల్ సంబద్ధంగా ఇలా జవాబిచ్చారు. "మీ తంతివార్త చెరినాన్ని మీ నాకు తెలిసిన విషయాలన్నిటిని గురించి పాటియాలాకు తంతివార్త పంపినాను. తిరిగి మరొక తంతివార్త పంపుతున్నాను."

### కలకత్తా కార్పొరేషన్ ఎన్నికలు

సంయుక్త నియోజకవర్గాల పద్ధతి

కలకత్తా, ఆగస్టు 27—

ఈసారి కలకత్తా కార్పొరేషన్ కౌన్సిల్ ఎన్నికలు సంయుక్త నియోజకవర్గ విధానాన్ని అనుసరించి ఉంటవని యూనిగా తెలుస్తుంది. అంటే మైనారిటీలకు ప్రత్యేకం కొన్ని స్థానాలు రిజర్వు చేయబడవచ్చు.

నాగపూర్, ఆగస్టు 27—

పట్టికలకు ఉపయుక్తమయ్యే రాగిణాన్ని తయారుచేసేఫ్యాక్టరీని చాందాలో (సి. పి.) లో స్థాపించడానికి సి. పి. ప్రభుత్వం ఒక ప్రణాళికను మంజూరుచేసింది.

## తారాబలం చంద్రబలం

[ఆగస్టు 31 వ తేదీ ఆదివారంనుంచి, సెప్టెంబర్ 6 వ తేదీ శనివారంవరకు]

**గ్రహస్థితి:**

వృషభంలో రాహువు, మిథునంలో కుజుడు, కర్కాటకంలో శని, సింహంలో సూర్య బుధ శుక్రులు, తులలో గురువు, వృశ్చికంలో కేతువు, కుంభ మీనం మేషాలలో చంద్రుడు.

* * *

ఈ వారంలో బంగారు ధర 1, 2 తేదులలో తేజీ అవకాశాలు వస్తవి. వారాంతంలో హెచ్చు తగ్గులు జాస్తిమంది సూచన.

* * *

వేరుశనగ పప్పు, నూనె 4, 5 నుంచి క్రమంగా కొంచెం తేజీ రావచ్చు. పసుపు ధరలో ప్రోత్సాహం కనుపిస్తుంది. పలకల ఉండదు

**మేషం** [అశ్వని, భరణి, కృత్తిక 1 పా.]

ఈవారం గ్రహాలు మీ రాశికి స్థూలంగా చూడటానికి కొంత దోషకారిగా ఉన్నట్లు కనుపించినా యథార్థంగా శుభఫల స్థితిలోనూ, బలంగానూ లోపం కనుపించదు. మీ వృత్తి వ్యాపారాలుకూడా ఎక్కువ ప్రోత్సాహకరంగానూ, గౌరవప్రదంగానూ ఉంటవి. అనుకున్న ప్రయాణాలు జరుగగల అవకాశాలు ఉన్నవి. బంధుమిత్రుల సహాయంతో మీరు ఈ సమయంలో కొన్ని పనులు ప్రారంభిస్తారు. ఇతరుల ప్రయత్నాలు శ్రమలేకుండా జరిగి మనస్సుకు సమ్మద కలుగుతుంది. ఈ సమయంలో మీ ఆరోగ్యం మాత్రం సరిగా ఉండదు. జలహీనము, శిరోబాధ, హృదయము నందును, జీర్ణకోశమునందు దోషము కనుపించును. ఆ ఇంటను దయవల్ల త్వరలో నివృత్తి అయిపోతుంది. సూర్యపూజ, జపం, అన్నదానం చేయటం మంచిది. వ్యవహారములలో అనుకూలత కలుగుతుంది. దేహసౌఖ్యం లభిస్తుంది మిత్రలాభం. వారాంతంలో శ్రమ, స్వల్పలాభం 2, 3 లలో వృత్తిలో ఉత్సాహం, ధనలాభం, సంతోషవార్తలు.

**వృషభం** [కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.]

గతవారంలో ఉన్నస్థితికి, ప్రస్తుతం వచ్చిన మార్పులకూ ఎక్కువగా సంబంధం కనుపించదు. వృత్తికి సంబంధించిన ఆలోచనలు వివాదం ఈ వారంనుంచి క్రమంగా తీరిపోగల అవకాశాలు వస్తవి. కారణం లేకపోయినా బంధుమిత్రుల గురించిన చికాకు అధికమవుతుంది. కొన్ని విషయాలు తృప్తికరంగా ఉంటే మరికొన్ని రంగాలలో శత్రుబాధవల్ల అశాంతి కనుపిస్తూఉంటుంది. మీ ధనాదాయ మార్గాలకు నిజులవల్ల ఆటంకాలు రాగలవు. వైవాహికాన్యాలు చేస్తారు. కాని, మనస్సుకు తృప్తిమాత్రం లభించదు. దీనికి కారణం, ఈ సమయంలోనే బంధువులకు ఇబ్బందులు వచ్చినట్లు తెలియటం. ధనవిషయంలో కనుపించే ఆటంకాలు, విలాస వస్తువులు కొంటారు. కాని, ప్రయోజనంలేని ఖర్చులు అవుతవి. ఉత్తర దిక్కునుంచి శుభకార్య ప్రయత్నాలకు సంబంధించిన వార్తలు వస్తవి. మీరు అనుకున్న ప్రయాణాలు సకాలంలో జరుగవు పర్యాటలంలారావచ్చునా. కుటుంబంలోని వారివల్ల అసంతృప్తి 3. 4 లలో ధనలాభం. అధికారులతో స్నేహం.

**మిథునం** [మృగశిర 3, 4 పా., ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

మీరు బుద్ధిపూర్వకంగా కలహాలకు పోకపోయినా ప్రయత్నించకపోయినా, మీకు తెలియకుండా అనాయాసంగా జరిగే కొన్ని సంఘటనలు వాటంతట అవే తగాదాలకు దారితీస్తవి. గ్రహాలు ప్రత్యేకంగా దోషం చెయ్యవు. కాని, కొన్ని సమయాలలో కారణంలేని భయం, నిరుత్సాహం కనుపిస్తవి వృత్తి వ్యాపారాలుకూడా కష్టనష్టాలు కనుపించకపోయినా మీరు అనుకున్నంత అభివృద్ధికరంగానూ, లాభదాయకంగానూ ఉండవు. ఈ సమయంలో మీ అదృష్టంవల్ల మంచి సమర్థులయిన మిత్రులు లభిస్తారు. వారి సహాయంతో మీ పరిస్థితులు అనుకూలం అవుతవి. ధనసహాయంకూడా లభిస్తుంది. పార్వతి అమ్మవారికి పూజ, అంగారక [illegible]

**కర్కాటకం** [పునర్వసు 4 పా., పుష్యమి ఆశ్లేష]

సమయం తప్పితే పనులు జరగటం సాధ్యం కాదనేసంగతి మనసులో వుంచుకొని అవకాశాలను వినియోగించుకోవటం అవసరం. మిత్రుల మూలంగా అనేక కార్యాలు సఫలంకాగల అవకాశాలు వస్తవి. ఈ సమయంలో మీరుకూడా పట్టుదలలు తగ్గించుకొని పనులు అయ్యేటట్లు చూచుకొనండి. వృత్తి వ్యాపారాలు గతవారంకన్నా ఎక్కువ ప్రోత్సాహకరంగా ఉంటుంది. 3 వ తేదీ తరువాత మీ కుటుంబ విషయాలలో మార్పులు కనుపించగలవు. ఎంతధనం వచ్చినా మనస్సుకు ఉల్లాసం కనుపించని ఖర్చులు. కుటుంబంలో పిల్లలకు అనారోగ్యం కనుపిస్తవి. మీకు చికాకుగా వున్న సమయంలో విరోధులుకూడా కలహాలకు దింపటానికి యత్నిస్తారు. మీ ఆహార విహారాలలో కూడా జాగ్రత్తగా ఉండటం అవసరం. పైత్యా ప్రకోపంచేసే పదార్థాలు తీసుకోటం అంతమంచిది కాదు. 5, 6 నుంచి క్రమంగా మీ ఆరోగ్యం బాగుంటుంది వస్తారిలు. అధికారాలు మొదలయిన లాభంకారులలాభం, ఇతరుల వ్యవహారాలలో జోక్యం కలుగజేసుకోటంవల్ల కీర్తి, ధనలాభం 1, 2 తేదీలలో శరీరశ్రమ కనుపించినా పనులు అనుకూలిస్తవి. విద్యావినోదగోష్ఠి.

**సింహం** [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.]

ఈ వారం ముఖ్యమయిన గ్రహాలు అనుకూలమయిన స్థానాలలో సంచరిస్తున్నవి. అయినప్పటికీ స్వల్పమయిన పోటీలు, శ్రమ కనుపించక పోయినా. మీ బుద్ధి సూక్ష్మతతో కొంతమంది అధికారులను మెప్పించి వారి సహాయంతో ముందుకు పోగలుగుతారు. ముఖ్యమయిన విషయం ఏమిటంటే ఇంతకుముందు మీ స్నేహితులు చెప్పిన మాటలు మీరు నిర్లక్ష్యం చెయ్యటంవల్ల ప్రస్తుతంలో కలహాలు, ధననష్టం రాగల అవకాశాలు వస్తవి. భగవంతుని అనుగ్రహం పూర్తిగా ఉండటంవల్ల ఆ విషయాన్ని గురించి విచారించవలసిన అవసరం ఉండదు. కొన్ని ముఖ్య వ్యవహారాలు పరిష్కారం అవుతవి. ఈ సమయంలోనే బంధువులలో ఒకరికి అనారోగ్యం చేసినట్లు వింటంవల్ల మనస్సుకు ఆందోళన కలుగుతుంది. ప్రయాణాలు జరుగుతవి కాని, ముందుమనుకొన్న ఉత్సాహం చివరకు క్రియలో ఉండదు. డబ్బు విషయంలో ఇచ్చిన మాటలు మిమ్మలను బాధించకపోయినా ముందు మనస్సుకు కష్టం కలుగుతుంది. మీరు అనుకున్న పనులకుకూడా అలస్యం అవుతుంది. ఎదురుచూసిన ఉత్తరాలు వస్తవి. కాని, అనుకూలం తక్కువ. 2, 3 లలో మానసికంగా శ్రమ. పనులు జరుగుతవి కాని, తృప్తి కనుపించదు. వ్యాపార ఉద్యోగాలలో ఆటంకం ఎక్కువ. ఫలితం సామాన్యం.

**కన్య** [ఉత్తర 2, 3, 4 పా., హస్త, చిత్త 1, 2 పా.]

ఇది అన్ని విధాలుగూనా ఉంచటానికి అనుకూలించటానికి వీలయిన సమయం. పనులు సక్రమంగా జరగని సమయంలో సామాన్యంగా విరక్తికలగటం సహజం. కాని ప్రస్తుతం మీ రాశికి గ్రహసంచార[illegible] చేసిన ఫలితాన్నికూడా [illegible] వచ్చిన ఫలితాన్నిపొందక కొంచెం సంధ

**తుల** [చిత్త 3, 4 పా: స్వాతి, విశాఖ. 1, 2, 3 పా.]

ఈవారం మీస్థితి చాలా తమాషాగా ఉంటుంది. కొందరు దుర్మార్గులు మీవల్ల సహాయంపొంది చివరకు మీకే అపకారం తలపెడతారు. ఈ విషయాన్ని గురించి ముందుగా జాగ్రత్త పడటం అవసరం. ఖర్చులు పెరగటంవల్ల ఎంత ఆదాయం వచ్చినా ఏమీ మిగలకుండా పోతుంది. ఎలా ఉన్నప్పటికీ గ్రహబలం చాలావరకు అనుకూలంగా ఉన్నది కనుక మిత్రుల సహాయంతో గౌరవస్థానం పొందగలుగుతారు. చాలాకాలంనుంచి ప్రయత్నించినా జరుగని కొన్నిపనులు ఈ వారంలో క్రమక్రమంగా అనుకూలిస్తవి. ఈ సమయంలో వృత్తి ఉద్యోగాలను కనుపించే శుభసూచనలు ముందుముందు ఎక్కువగా ఫలించటానికి స్నేహితులుకూడా సహాయంచేస్తారు. భార్య ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ప్రయాణాలు చెయ్యటంవల్ల ఆరోగ్యం సరిగా ఉండదు మీ ఇంటికి బంధు మిత్రులు వస్తారు. ఆలంకార వస్తుప్రాప్తి, పుణ్యకార్యాలకోసం ఖర్చులు. 2, 3 లలో పనులు వింటారు. కుటుంబంలో కలహాలు. అనారోగ్యం, దుబారా ఖర్చులు.

**వృశ్చికం** [విశాఖ 4 పా., అనూరాధ, జ్యేష్ఠ.]

ప్రస్తుతం మీ రాశికి గ్రహాలు అనుకూలస్థానాలలో సంచరిస్తవి. కనుక మీరు ఆరంభించిన పనులు తప్పక అనుకూలించగల అవకాశాలున్నవి అయితే ఎదుటివారి మనస్సుకు ఏవిధం గానూ నొప్పికలిగే పరిస్థితులు రాకుండా జాగ్రత్త పడటం అవసరం. ఇప్పుడిప్పుడు కొన్ని చిక్కులు, మిత్రులు, ఐయ, వీటిమూలంగా కనిపిస్తూ చివరకు పటిపలనే అభివృద్ధికి రాగలుగుతారు. మనస్సులో అనేక ఆలోచనలు చేస్తారు ఈ ఆలోచనలు ఫలించినా. ఫలించకపోయినా మీ ఆరోగ్యానికే భంగం కలుగుతుందేమోనని సందేహంకూడా పుట్టింది. ప్రయాణాలు [illegible] [illegible] ఉండవు. వృత్తి, ఉద్యోగాలలో ప్రస్తుతం శ్రమ కరంగానే తోస్తుంది. కాని, ముందుముందు ప్రోత్సాహకరమయిన అవకాశాలు వస్తవి 1, 2 లలో పనులకై శ్రమ, బంధు విరసం.

**ధనుస్సు** [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

మీరు చేస్తున్న ప్రయత్నాలకు శ్రమకు అనుకూలంగా కుటుంబంలోని వారి ఆదరణ అనేక కనుపించక పోవటంవల్ల ముందు కార్యక్రమానికి ఆటంకం కలిగించే [illegible] శ్రమ కనుపిస్తుంది [illegible] ప్రస్తుతం బాధ్యత కలిగి ఉంటుంది. బంధుమిత్రులయిన్నట్లు, వృత్తివ్యాపార విషయాలలోనూ ప్రయాణాలు చెయ్యవలసి వస్తుంది. ధనాదాయంలోనూ తన అభివృద్ధి కనుపిస్తుంది. స్థిరాస్తులు కొనటానికి ప్రయత్నిస్తే ఈ వారం అనుకూలించదు. ఇతరులు మిమ్మలను అనవసరంగా కలహ ప్రసంగాలకు దించినా మీరు మాత్రం తొందరపడవద్దు ప్రస్తుతం కుటుంబంలోని వారికి అనారోగ్యం, విపరీతమయిన ధనవ్యయం, విశేషమయిన ధనంతో కావలసిన కొన్నిపనులు ఈ వారంలో ఆరంభించటం జరుగుతుంది. దానివల్ల ఆరంభంలో కష్టంగా తోచినా క్రమక్రమంగా అభివృద్ధికి వస్తుంది. 1, 2 లలో కుటుంబ కలహాలు, తృప్తులు.

**మకరం** [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2, పా.]

లేక ఇబ్బందిపడటం సామాన్యలక్షణం కాని, మీ విషయంలో ఈ వారం కొంతవిరుద్ధంగా ఉంటుంది. పూర్తిగా ఆశ తెగదు. సక్రమమయిన దారిలోనూ నడవను. ఈ పరిస్థితులమూలంగా మీ మనస్సుకు నిలకడ లభించదు. కొంతమందిర ఆందివచ్చినట్టు కనుపించిన పనులుకూడా మీరు ప్రయత్నించే సమయానికి అనుకూలించకుండా పోతవి సహాయంచేస్తామని చెప్పిన మిత్రులు కూడా చిక్కుపరిస్థితులలో ఉండటంవల్ల వారి సహాయంగూడా లభించదు. కాని ఈ సమయంలో ఇతరులవలన రావలసినధనం సమయంలో వచ్చి మీకు కొంతవరకు సహాయకారి అవుతుంది. విష్ణు నామ జపం, పూజలు, మొదలయిన పుణ్యకార్యాలు చేసుకొనటంవల్ల దోషశాంతి, మీ ఆరోగ్యంకూడా బాగుంటుంది బంధుమిత్రుల సహాయసంపదలు లభిస్తవి ప్రయాణాలు, కార్యసిద్ధి ఉంటవి వివాదవిజయం, 31, 1 అధికశ్రమ, పుణ్యకార్యాలు.

**కుంభం** [ధనిష్ఠ 3, 4 పా., శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఈ వారం గ్రహసంచార క్రమం మీయొక్క అదృష్టాన్ని సూచిస్తున్నది. ధనాదాయ మార్గాలలో మధ్య మధ్య స్వల్పమైనలటంకాలు, పేదల కను పించినా చివరకు తృప్తికరంగానే వుంటుంది. వ్యవహారజ్ఞానం కలిగిన పెద్దమనుష్యుల సహాయం లభిస్తుంది. వారిమూలంగా కొన్ని ముఖ్యకార్యాలు సుఖంగానూ, గౌరవప్రదంగానూ నెరవేర్చగలుగుతారు ప్రయాణాలలో సుఖంగాని, విశేషమయిన అనుకూలతగాని కనుపించదు. కలహాలు, ధనవ్యయంమాత్రం అధికం. విలువగల వస్తువులు కాని, ఇండ్లు భూములు మొదలయిన స్థిరాస్తులకోసం ప్రయత్నాలు అనుకూలమయ్యే అవకాశాలు కనుపిస్తవి. పిల్లలఆరోగ్యం సరిగాయుండదు మిత్రులమూలంగా అధికమయిన ఖర్చులు ఈసమయంలో ఇతరులు కయ్యాలకు కాలుదువ్వినా మీరు మౌనంతో ఉండటం అవసరం బంధువులవల్లనుంచి మనస్సుకు సహాయం కలిగించే వార్తలు వస్తవి 4, 5 లలో అనారోగ్య బాధలు, దోషభయం.

**మీనం** [పూర్వాభాద్ర 4 పా., ఉత్తరాభాద్ర, రేవతి.]

ఈవారంలో ముఖ్యమయిన గ్రహాలు అనుకూలంలోకి వస్తవి మీయొక్క ప్రయత్నాలలో ఇదివరలో మీకు శత్రువులవంటివారు కొందరు మనుష్యులు ప్రస్తుతం మీయందు స్నేహం కలిగించుకొని సహాయంచెయ్యటానికి వస్తారు. వైరమున్న కొన్ని సంఘటనలు అనుకూలంగా పరిష్కారం అవుతవి. ధనాదాయము సామాన్యంగా ఉంటుంది. ప్రయాణాలు అనుకున్నప్రకారం జరుగదు. నిరుత్సాహపడతవి. వృత్తివ్యాపారాలలో గౌరవం, కర్తవ్యాలలో పుణ్యకార్యాలు మొదలైనవాటిపై ధనవ్యయం అధికం. మిమ్ములను వంచనచెయ్యటానికి ఇతరులు యత్నిస్తారు. అందువల్ల మీరు కీలాలల్లో కొల్లగొట్టాలు. విలువగల వస్తువులు కాని ధనం కాని పోగొట్టుకుంటవనే సూచనలున్నవి కనుక జాగ్రత్తగాఉండటం అవసరం. ఆరోగ్యంగురించి శ్రద్ధగా ఉండవద్దు. పంపిణీ విషయంలోనూ ఇతరులకుసాయమువుండటం అంత మంచిదికాదు. బంధువులతో కలహాలువచ్చే అవకాశాలున్నవి 1, 2, లలో సంచారం మాల్యం.

—నాదిమాటి సుబ్బరాయ శాస్త్రి


BATHING DIVERSITIES NO. 2

ప్రిఫెక్ట్ టాయిలెట్ సబ్బు

[illegible]

ఆకాలం ఎన్నోమార్పులు చెందినా స్నానంచేయటం అనివార్యమై వుండవచ్చు. కాని, వాస్తవంగా స్నానానందాన్ని ఇచ్చేది మోడీవారి ప్రిఫెక్ట్ టాయిలెట్ సబ్బు మాత్రమే.

మోడీ సోప్ వర్క్సు

మోదీనగర్. యు. పి.

MODI SOAP WORKS MODINAGAR U.P.

ఏజెంట్లు: మెసర్స్ రాల్ అండ్ కో, 2, [illegible] మద్రాసు.



**IODISAL** అయోడిసాల్

(రక్తశుద్ధి ఔషధం)

రక్తశుద్ధిచేస్తుంది. విరేచనసాధనగా పనిచేసి, నరాలను సక్రమస్థితిలో వుంచుతుంది. గనేరియా, కీళ్లవాతం, నడుమునొప్పి, తామర, కురుపులు, చిడుము ముఖ్యముగావాటిమూలంగా కలుగు చర్మవ్యాధులను నివారిస్తుంది. వెల సీసా ఒకటికి రు. 2.

ఎల్లచోట్ల లభిస్తుంది

ఉత్పత్తిదారులు

**THE SOUTH INDIAN MFG. CO., MADURA.**

ఏజెంట్లు: రాజన్ డ్రగ్ స్టోర్స్, నైనియప్పనాయక్ వీధి. మద్రాసు; సీతారామ జనరల్ స్టోర్స్, బెజవాడ. కింగ్ దానాయు, బరంపురం, మధుర. గిరిజా మెడికల్ స్టోర్స్, బెంగుళూరు సిటి

సిలోన్ ఏజెంట్లు — గనే అండ్ కంపెనీ, 96, థామస్‌రోడ్, పోస్టు, కొలంబో



## గవర్నమెంట్ ఆఫ్ ఇండియా

## డిస్పోజల్స్ పక్ష బులెటిన్

అమ్మబడుచున్నది

### మీకు వీటిపైన ఆసక్తి ఉంటే:

1. టెండర్లు బహిరంగంగా తెరచి, ఉదహరించబడిన రిజర్వుధరకు పైన గరిష్ఠధరపెట్టినవారికి విక్రయించబడే మిగులువస్తువుల పట్టికలు.
2. ముఖ్యమైన వేలంఅమ్మకాలకు సంబంధించిన ప్రకటనలు, మొత్తం రాశిలో నిర్ణీతరకాలయొక్కయు, కలగలుపుమొత్తములయొక్కయు ప్రత్యేక అమ్మకాలకు సంబంధించిన ప్రకటనలు.
3. అమ్మకంషరతులు, టెండర్ల పద్ధతి, టెండర్లకు ఆఖరుతేది.
4. మిగులు నిల్వలకు సంబంధించిన ఇతర ఫోగట్టా.

ఈ క్రింద ఇంగ్లీషులో ఉన్న కూపను పూర్తిచేసి చందాదారుగా చేరండి.

ఆరు నెలలకు చందా రు 5 లు: ఈ మొత్తాన్ని ముందుగా మనియార్డరు ద్వారగాని, క్రాస్‌చెయ్యని పోస్టల్ ఆర్డరు మూలముగాగాని పంపవలెను. చెక్కులు, పోస్టేజిస్టాంపులు అంగీకరించబడవు.

అంతేగాక, కొద్ది ప్రతులు, ప్రతి 1 కి 8 అణాలవెలకు (స్వయంగా కొనుక్కోడానికి) న్యూఢిల్లీ, బొంబే, కలకత్తా, లాహోరు, కాన్పూరు, మద్రాసు, కరాచీలలోని డిస్పోజల్స్ ఆఫీసులలో దొరుకుతవి.

COUPON

CUT HERE ........ CUT HERE

The Director of Publicity,
Directorate-General of Disposals,
Shahjahan Road, NEW DELHI.

*Please enrol me as a subscriber for the Disposals Fortnightly Bulletin. Money Order No.————has been sent to you separately/Postal Order for Rs 5/- is enclosed herewith, being my subscription for six months.*

*Name (in Block letters)*

*Representing Firms*

*Address (in Block letters)*

*Town (in Block letters)*

*Name of Trade Association or Chamber of Commerce*

CUT HERE AC 269

*Issued by the Directorate-General of Disposals, Industries and Supplies Department, New Delhi.*

# ఈజిప్టు సమస్య సందర్భంలో భద్రతాసంఘంలో స్తంభన

## బ్రెజీలియన్ ప్రతిపాదన వోటమి: కొలంబియా సూచన నిరాకరణ

### ఈజిప్టునుంచి బ్రిటిష్ సైన్యాలు వైదొలగనిదే సంభాషణలు సాగడం అన్యాయమని రష్యా విమర్శ

లేక్‌సక్సెస్, ఆగస్టు 29—

ఈజిప్టునుంచి బ్రిటిష్ సైన్యాలు వైదొలగాలనే సమస్యనుగురించి, సూయజ్ కాలువ రక్షణకై కొత్త ఒడంబడిక చేసుకోవడాన్నిగురించి ఈజిప్టు, బ్రిటన్‌లు ముఖాముఖిగా సంభాషణలు జరుపుకోవాలని నిన్నరాత్రి మిత్రరాజ్య సమితి భద్రతా సంఘ సమావేశంలో కొలంబియా ప్రతినిధి తెచ్చిన ప్రతిపాదనను ఈజిప్టు నిరాకరించింది.

బ్రిటన్, ఈజిప్టులు 1936 నాటి తమ ఒడంబడికను సవరించుకొనడానికై తిరిగి సంభాషణలు జరుపుకోవాలని పై ప్రతిపాదన జరగడానికి పూర్వం బ్రెజిల్ చేసిన ప్రతిపాదన వీగిపోయింది.

భద్రతాసంఘంలోని పదకొండుగురు సభ్యులలో ఆరుగురు బ్రెజీలియన్ ప్రతిపాదనకు అనుకూలంగా వోటుచెయ్యగా, పోలెండు ప్రతికూలంగా వోటు చేసింది. రష్యా, కొలంబియా, సిరియాలు వోటు చెయ్యలేదు.

ఏ తీర్మానమైనా ఆమోదించబడాలంటే, అగ్రరాజ్య పంచకంతోకలిపి ఏడు దేశాలు దానికి అనుకూలంగా వోటుచెయ్యాలి.

బ్రెజీలియన్ ప్రతిపాదనను కొలంబియా అనుకూలంగా వోటుచెయ్యక చివరిగడియలో సవరణ తెచ్చింది. తను క్రొత్త ప్రతిపాదన చెయ్యడం ద్వారా స్వల్పంలో ఆంగ్లో-ఈజిప్షియన్ వివాదం పరిష్కారం కాకుండా పోయింది.

కొలంబియా వైఖరికి ఈజిప్షియన్ ప్రతినిధి మాత్రమేకాక, మిగిలినవారుకూడా ఆశ్చర్యపడ్డారు.

కొలంబియన్ ప్రతినిధి సీనార్ అల్ఫంజో లోపెజ్ తాను ఏ విధంగా వోటుచెయ్యదలచావో చెప్పక చివరి గడియవరకు మూకీభావం వహించాడు. తను చేసిన ప్రతిపాదనను రహస్యంగా వుంచాడు.

భద్రతా సంఘం ప్రస్తుత విషమస్థితిలో పడగలదని ఎవరూ ఊహించలేకపోయారు.

### ఈజిప్టు నిరాకరణ

కొలంబియన్ ప్రతిపాదనను ఈజిప్షియన్ ప్రతినిధి నిరాకరిస్తూ యిలా అన్నాడు:

"బ్రిటిష్ సైన్యాలు ఈజిప్టునుంచి నిర్గమించడం ఒక కొత్త ఒడంబడికకు ననుసరించి జరగాలని కొలంబియన్ ప్రతిపాదనవల్ల ప్రయోగిస్తున్నది.

"సూయజ్ కాలువ ప్రాంతంనుంచి బ్రిటిష్ సైన్యాలు పూర్తిగా నిర్గమించవలెనే సంభాషణలు ఏవిధంగానూ ఫలించకాలపు."

అధ్యక్షుడు ఫరీస్ ఎల్ఖోరీ సిరియన్ ప్రతినిధిగా మాట్లాడుతూ, ఇంతకుపూర్వం ఆంగ్లో-ఈజిప్షియన్ సంభాషణలు సూయజ్‌కాలువ రక్షణ సరించే విఫలమయాయని, అందుచేత ఇప్పుడు కూడా సంభాషణలు సఫలం కాబోవని హెచ్చరించాడు.

సిరియన్ ప్రధాని చేసిన సూచన శోచనీయమైందని, అతనుసూచించినరీతిగా భావిలో సంభాషణలు జరపడంవలని లాభం వుండదని కొలంబియన్ ప్రతినిధి అన్నాడు.

చైనా ప్రతినిధి టి. ఎస్. సియాంగ్ మాట్లాడుతూ, భద్రతాసంఘసభ్యుల వోటింగులో వీగిపోయిన బ్రెజీలియన్ తీర్మానానికి ఒక సవరణ చేర్చి, దానిని ఆమోదించవచ్చునన్నాడు.

"తమ దేశంనుంచి బ్రిటిష్ సైన్యాలు త్వరలో, పూర్తిగా వైదొలగాలనే ఈజిప్టు కోరిక న్యాయసమ్మతమైనదని భద్రతా సంఘం గుర్తిస్తున్నది" అని చేర్చవలని అతడు సూచించాడు.

బ్రెజీలియన్ ప్రతిపాదన చాలా లోపభూయిష్ఠంగా వున్నది గనుక దానిని రష్యా ఆమోదించజాలదని సోవియెట్ ప్రతినిధి ఆంద్రీ గ్రోమికో అన్నాడు.

ఇంకా యిలా అన్నాడు:

"ఆంగ్లో - ఈజిప్షియన్ సంభాషణలు ఇదివరకే విఫలమై పోయినవనే సంగతిని బ్రెజీలియన్ ప్రతిపాదన పూర్తిగా మరిచిపోయింది. ఈ ప్రతిపాదనలోని మొదటి లోపం ఇదే.

"ఈసారి ఏ సంభాషణలు ఈ ప్రతిపాదన ప్రకారం జరిగినప్పటికీ, ఒక దేశం సైన్యాలు రెండవ దేశంలో వుండగా జరగవలసి వుంటుంది. ఈ విధంగా జరగడం పూర్తిగా అన్యాయం. ఇది ముఖ్యమైన రెండవలోపం.

"ఈ విధంగా సంభాషణలు జరగడం, అన్ని రాజ్యాలకు సర్వాధికారం సమానమైనదనే గ్యారంటీ యివ్వజాలని ప్రపంచ ప్రమాణాలకు విరుద్ధం.

బ్రెజీలియన్ ప్రతిపాదన ఈజిప్టు ప్రతిపాదనను ఎందుకు సమ్మతంగాలేదో అర్థం చేసుకోవడం కష్టంకాదు.

"బ్రెజీలియన్ ప్రతిపాదనలోగల మరొక లోపం, ఆంగ్లో-ఈజిప్షియన్ వివాద సమస్యతో భద్రతా సంఘానికి సంబంధం లేకుండా చెయ్యడం.

"ఈజిప్షియన్ సమస్య తీవ్రతరమైనది కానీ, అంతర్జాతీయ శాంతిభద్రతలకు ప్రమాదకరమైనది కాదని భద్రతాసంఘంలో ఎవరూ అనలేరు."

గ్రోమికో ఈజిప్షియన్, ఇండొనేసియన్ వివాద సమస్యలకు సామ్యంతెచ్చి, ఈ రెండు దేశాల విషయంలో కూడా సమాన స్వతంత్ర ప్రతిపత్తి సూత్రానికి భంగం కలిగించబడుతున్నదన్నాడు.

## ప్రెసిడెంట్ ట్రూమన్ రయోడీ జనిరో ప్రయాణం

### ఉభయ అమెరికా రిపబ్లిక్‌ల సమావేశంలో ఉపన్యసించే నిమిత్తం

వాషింగ్టన్, ఆగస్టు 28—

ప్రెసిడెంట్ ట్రూమన్ ఆదివారంనాడు విమానంలో బయలుదేరి రయోడీ జనిరో వెళుతున్నాడని, ఆయన మంగళవారంనాడు అక్కడ జరుగుతున్న ఉభయ అమెరికాలకు చెందిన 20 రిపబ్లిక్ రాజ్యాల సమావేశంలో ఉపన్యసిస్తాడని నిన్న రాత్రి వైట్ హౌస్‌నుంచి ప్రకటించబడింది.

ప్రెసిడెంట్ ట్రూమన్ అక్కడ రిపబ్లిక్ ప్రభుత్వానికి అతిథిగావుంటాడని, మరుసటి ఆదివారం "మిస్సోరి" అనే యుద్ధనౌకపై అమెరికాకు తిరిగి రాగలడని, బహుశామార్గవశాత్తు శాన్‌జువాన్ పోర్టోరికోలో ఒకసారి ఆగవచ్చుననికూడా అప్రకటనలో వున్నది.

## కొరియా పరిస్థితి

సియోల్ (కొరియా), ఆగస్టు 27—

చైనా, కొరియాలలో ప్రెసిడెంటు ట్రూమన్ అంతరంగిక ప్రతినిధి జనరల్ ఆల్బర్ట్ వెడ్ మెయర్, కొరియా పరిస్థితిని గురించి దర్యాప్తు జరపడానికై పదిరోజుల పర్యటనాన్ని నేడు ప్రారంభించాడు.

జనరల్ వెడ్ మెయర్ కొరియాలోని అమెరికన్ అధికారులతో సంప్రదించాడు.

అంకారా, ఆగస్టు 27—

టర్కీ పార్లమెంటు రహస్యంగా ఏడుగంటల సేపు సమావేశం జరిపి, రిసెప్ పెకర్ నాయకత్వాన గల రిపబ్లికన్ మంత్రివర్గం పట్ల విశ్వాసం ప్రకటించాడు.

టర్కీ పార్లమెంటు సభ్యులలోని 350 మందిలో 330 మంది ప్రభుత్వం పట్ల విశ్వాసం ప్రకటిస్తూ వోటు చేశారు.

## ఈజిప్షియనుల ఆగ్రహావేశాలు

### బ్రెజీలియన్ కార్యాలయంవద్ద బాంబు ప్రేలుడు

కెయిరో, ఆగస్టు 29—

కెయిరో నగరంలోని బ్రెజీలియన్ ప్రతినిధి కార్యాలయంపై బాంబు ప్రయోగించబడ్డది. అది కార్యాలయం వెలుపల ప్రేలగా, కాపలావాడు గాయపడ్డాడు.

ఆంగ్లో—ఈజిప్షియన్ సంధాషణలు తిరిగి జరగాలని భద్రతాసంఘంలో బ్రెజిల్ చేసిన ప్రతిపాదన వీగిపోయినట్లు వార్త వచ్చినపిమ్మట ఈ ప్రేలుడు సంభవించింది.

## కెయిరోలో ఆకాశ రాయబార వృత్తరాలు

### విదేశాల కంపెనీ మేనేజర్లకు ఇలాంటి యిబ్బందులు వస్తున్నవి

కెయిరో, ఆగస్టు 27—

[illegible] ఈజిప్టును విడిచిపోవలసినదని రాజ్యాలకు చెంది, కెయిరోలో వుంటున్నవారిని బెదిరిస్తూ ఆకాశరాయబార వృత్తరాలు వస్తున్నాయి. [illegible] ... మేనేజర్లకు ఈ వృత్తరాలు వస్తున్నాయి.

ఆంగ్లో-ఈజిప్షియన్ ... [illegible]

## పాకిస్తాన్ స్పెషల్ రైళ్ల నడకకు అవరోధాలు

### ప్రభుత్వ కార్యకలాపాలకు ప్రతిబంధకంగా వున్నదట

కరాచీ, ఆగస్టు 27—

కరాచీకి చేరవలసిన పాకిస్తాన్ డొమినియన్ ప్రభుత్వోద్యోగులలో నూటికి 40 మంది దాకా ఇంకా ఇంకా చేరుకోవడం పాకిస్తాన్‌కు అతి చిక్కు సమస్యగా పరిణమించినట్టు తెలుస్తున్నది.

కరాచీ-ఢిల్లీ రైల్వేమార్గం కల్లోలితప్రాంతంలో నున్నందున అనుకొన్న ప్రకారం పాకిస్తాన్ స్పెషల్ ట్రెయినులు నడవడంలేదని అందుచేత పాకిస్తాన్ ప్రభుత్వోద్యోగులేకాక, అనేక ఫైల్స్ కూడా కరాచీకి చేరలేదని తెలుస్తున్నది. ఆదిలో అనుకున్నట్టుగా జరిగినట్టయితే ఆగస్టు 30 వ తేదీన చివరిపాకిస్తాన్ స్పెషల్ ఢిల్లీనుంచి బయలు దేరవలసివుంది.

## ఢిల్లీనుంచి పాకిస్తాన్ ఉద్యోగుల ప్రయాణం

కరాచీ, ఆగస్టు 28—

పాకిస్తాన్ డొమినియన్ ప్రభుత్వోద్యోగులు ఢిల్లీనుంచి కరాచీకి రైళ్ళలోనే గాకుండా విమానాలలోకూడా వస్తున్నారు. సముద్రంమీదకూడా కరాచీ చేరవచ్చు. వారిని ఢిల్లీనుంచి బొంబాయికి రైలులో చేర్చి, బొంబాయినుంచి కరాచీకి సముద్రంమీద చేర్చవలెనని ఆలోచన జరుగుతున్నది. ఇదే అవసరమైతే బొంబాయి అందుకుగానువసతులు చేయవలసి వుంటుంది.

## "పదవులకోసం ప్రాకులాడవద్దు"

### కాంగ్రెసు ప్రచారకులకు రాష్ట్రపతి సందేశం

మద్రాసు, ఆగస్టు 27—

సౌత్ మలబార్‌లోని శబరిపట్టి అనే గ్రామంలో ఆర్. అచ్యుతన్‌గారిచే నడుపబడుతున్న నిర్మాణ కార్యక్రమ కేంద్రానికి సందేశాన్ని పంపుతూ రాష్ట్రపతి ఆచార్య కృపలానీ ఇలా అన్నాడు.

"రాజకీయ స్వాతంత్ర్యసిద్ధికి మనం జరిపిన పోరాటంలో విప్లవకార్యక్రమం ఆగస్టు 15 వ తేదీ (1947) నాటికో పూర్తి అయినది. మనకు స్వాతంత్ర్యం సిద్ధించింది. ఇక ప్రజాస్వామిక రాజకీయ సిద్ధాంతంమీద సాంఘిక, ఆర్థిక సమానత్వస్థాపనకుగాను నిర్మాణ కార్యక్రమాన్ని పట్టుదలతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, ప్రజాసహకారంతో కొనసాగించాలి. అలా గనక ప్రభుత్వాలు చేయనిచో ప్రజలంతా ప్రభుత్వంమీద ఒత్తిడి తెచ్చేటట్టు కాంగ్రెసు సంస్థలు, కాంగ్రెసు నాయకులు కృషిచేయాలి. శాంతంగాను, ఓర్పుతోను ఈకార్యక్రమానికి పూనుకోవాలి."

"నిర్మాణకార్యక్రమ నిర్వాహకులు పేరు, ప్రతిష్ఠలకోసం ప్రాకులాడకూడదు. ప్రభుత్వ ఉద్యోగాలు కోరరాదు. ఏ విధంగాను, ఎలాంటి అధికారాన్ని చెలాయించడానికి ప్రయత్నించకూడదు. నేవాబుద్ధితో పనిచేయాలి. అలా పనిచేస్తేనే ప్రభుత్వాలు మన మాటలు ఆలకిస్తాయని స్వానుభవంవలన, ప్రజాబాహుళ్యానికి తెలియగలదు. అజ్ఞానవీధుల ఈ కార్యక్రమానికి నడుం కట్టాలి. ఈ పోరాటంలో అంతిమగా సంయంగా పనిచేసేవారే జయం పొందగలరనేది ఎప్పటికీ తథ్యం."

## పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ప్రథమ సమావేశం

### సెప్టెంబర్ మాసంలో జరగగలదట

కలకత్తా, ఆగస్టు 28—

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ప్రప్రథమ సమావేశం సెప్టెంబర్ మధ్య రోజులలో జరగగలదని తెలుస్తున్నది. ఈ సమావేశం ఎక్కువ రోజులు జరగదట.

అసెంబ్లీ స్పీకరును, డిప్యూటీ స్పీకరును ఎన్నుకోడం, కలకత్తా మునిసిపల్ ఆక్టును సవరించడం, దామోదర ప్రాజెక్టును ఆమోదించడం ఈ సమావేశంలోనే జరగగలదని తెలుస్తున్నది.

## తూర్పు పంజాబ్ ప్రభుత్వం బడ్జెట్‌లో లోటు

సిమ్లా, ఆగస్టు 28—

తూర్పు పంజాబ్ ప్రభుత్వం బడ్జెట్ లోటుపడుతున్నట్టు తెలుస్తున్నది.

ఈ బడ్జెట్‌లో అధికంగా లోటు కనబడగలదని [illegible] శాంతి భద్రతలు నెలకొల్పడానికి విశేషంగా వ్యయం చేయవలసివచ్చినందువల్ల, మరికొన్ని కారణాలవల్లకూడా బడ్జెట్‌లో లోటు కనబడగలదని తెలుస్తున్నది.

ఈ లోటును కేంద్ర ప్రభుత్వమే భర్తీ చేయవలసివుంటుందట.

## మిస్టర్ నజిముద్దీన్

కలకత్తా, ఆగస్టు 28—

తూర్పుబెంగాల్ ప్రధాని మిస్టర్ నజిముద్దీన్ కరాచీనుంచి కలకత్తాకు నేడు విమానంలో బయలుదేరారు. [illegible]

ఆంధ్రరాష్ట్ర కిసాన్‌కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం సెప్టెంబరు 6 వ తేదీ ఉదయం 10 గంటలకు మద్రాసు [illegible] జరుగుతుంది.

## ప్రపంచ సమాఖ్యలో భారతజాతి ప్రాముఖ్యం

### శ్రీ ఎస్. వి. రామమూర్తిగారి ఉద్ఘాటన

మద్రాసు, ఆగస్టు 28—

ప్రపంచ సమాఖ్యలో భారతజాతి భవిష్యత్తును గురించి శ్రీ ఎస్. వి. రామమూర్తిగారు ప్రెసిడెన్సీ కాలేజీ విద్యార్థుల సమావేశంలో ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:—

"భారతదేశంలో బ్రిటిష్ పరిపాలన అంతమొందిందనడానికి బెంగాలు క్షామం ప్రథమసూచన. నిటుకు దక్షిణాదిలో కరువు ఏర్పడే సూచనలలో బ్రిటిష్ పాలకులు మరీ భంగాలు పడ్డారు. అంతేకాదు. భారతదేశం లేనిదే బ్రిటిష్ సామ్రాజ్యమే లేదనే ఆదుర్దాకూడా పడ్డారు."

"పండిట్ నెహ్రూ నాయకత్వంక్రింది తాత్కాలిక జాతీయ ప్రభుత్వం ఏర్పడినినాటినుంచి భారతజాతికి నూతన చైతన్యం కలిగింది. అనేక అంతర్జాతీయ సమావేశాలలో భారత ప్రజాభిప్రాయం గుర్తింపబడడమే కాకుండా, ప్రపంచ ప్రజల మన్ననలను కూడా భారతజాతి పొందింది."

"ప్రపంచ భవిష్యత్తు ఆసియా ఖండంలోని రెండు ప్రముఖ దేశాలమీద—ఇండియా, చైనాలమీదే— ఆధారపడి వున్నదని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఒక హార్వర్డు యూనివర్శిటీ ప్రొఫెసరు చెప్పాడు."

"అహింసా వాదాన్ని భారతజాతి ప్రచారం చేస్తుండగా, హింసావాదాన్ని పాశ్చాత్యజాతులు ప్రచారం చేస్తున్నవి.

"ఏకప్రపంచ నిర్మాణం జరగాలని ప్రపంచ ప్రజలు కోరుతున్నారు. అది జరిగిననాడే ప్రపంచంలో శాంతి సౌఖ్యాలు చిరకాలంగా వర్ధిల్లగలవు. ఏకప్రపంచ నిర్మాణంలో భారతజాతి తప్పకుండా ప్రముఖపాత్రవహిస్తుంది."

## శ్రీ ఆర్. కె. షణ్ముఖం

### మద్రాసులో వివిధ వాణిజ్యసంఘాలచే సన్మానం

మద్రాసు, ఆగస్టు 28—

"సాధ్యాల విపరీతపు పెరుగుదలను అరికట్టాలి. ధరలు పెరిగిపోకుండా ఆపాలి. అవి ప్రజల జీవనపరిస్థితికి అందుబాటులో ఉండేవిధంగా ఒక పటుత నిలవగా ఉండేటట్టు ఆర్థికపరిస్థితికి భంగకరంగా ఉండనట్లు నిర్ణయించాలి. ఇదే ముఖ్యంగా ఇండియా డొమినియన్ ప్రభుత్వం నిర్వహించవలసిన కార్యం" అంటూ నేడు ఉదయం సెయింట్ మేరీస్ హాల్‌లో మద్రాసులోని వివిధ వాణిజ్య సంఘాలవారు చేసిన సన్మానానికి ప్రత్యుత్తరమిస్తూ భారత ప్రభుత్వ ఆర్థికశాఖామంత్రి శ్రీ ఆర్. కె. షణ్ముఖంచెట్టి చెప్పారు. ఆయన వర్తకులకు విజ్ఞప్తిచేస్తూ, ప్రజలకు కావలసిన సరుకులన్నీ కరువులేకుండా న్యాయంగా అందుబాటులో ఉండే విధంగా తోడ్పడవలెనని కోరారు.

ఈ సమావేశానికి మద్రాసు దక్షిణ ఇండియా, ఆంధ్ర, తమిళ, హిందూస్థాన్, ముస్లిం, ఢిల్లీ వాణిజ్యసంఘాల ప్రతినిధులు హాజరైనారు.

మిస్టర్ పుష్‌రోఫ్, శ్రీ ఆర్. కె. షణ్ముఖం చెట్టిగారికి కృతజ్ఞత తెలుపుతూ ఆయన ఆర్థికశాఖ మంత్రిగా నున్నంతకాలం అది నిరాక్షేపణగా నడువగలదని ప్రస్తుతించాడు.

### శ్రీ షణ్ముఖంచెట్టి

మద్రాసు, ఆగస్టు 28—

ఇండియన్ డొమినియన్ ప్రభుత్వం ఆర్థికశాఖాసభ్యుడు శ్రీ ఆర్. కె. షణ్ముఖం చెట్టియార్ కోయంబత్తూరునుంచి విమానంలో నేటి ఉదయం మద్రాసు వచ్చారు.

## మద్రాసు రాష్ట్రంలో సిమెంటు పంపిణీ

### ప్రభుత్వం తన యాజమాన్యం క్రిందకు తీసుకొనే విషయమై ఆలోచనలు

మద్రాసు, ఆగస్టు 28—

మద్రాసు రాష్ట్రంలో సిమెంటు పంపిణీని తమ యాజమాన్యంకిందకు తీసికొనే విషయమై ప్రభుత్వం ఆలోచన జరుపుతున్నట్టు తెలుస్తున్నది.

ఈ విషయమై శ్రీ యం. భక్తవత్సలం (పబ్లిక్ వర్క్సు శాఖమంత్రి), శ్రీ హెచ్. సీతారామరెడ్డి (పరిశ్రమల శాఖమంత్రి) గారలు ఇటీవల ఢిల్లీలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ (ఇండియా పరిశ్రమల శాఖమంత్రి) తో చర్చలు జరిపారు.

సిమెంటు సప్లయి సవ్యంగా జరగకుండే ను. ఈ విషయంలో అనేక చిక్కులుకూడా ఏర్పడుతున్నవని తెలుస్తున్నది.

## సిమ్లాలో ప్రభుత్వోద్యోగుల కొరత

సిమ్లా, ఆగస్టు 28—

లాహోర్‌నుంచి, పశ్చిమ పంజాబ్‌లోని ఇతర ప్రాంతాలనుంచి ఆగినంతగా ప్రభుత్వోద్యోగులు సిమ్లాకు రాలేదు. అందువల్ల తూర్పు పంజాబ్ ప్రభుత్వ వర్గాలవారు అత్యంత చింతిస్తున్నారని తెలుస్తున్నది.

కలకత్తా, ఆగస్టు 28—

ఇప్పటివలె సూచింపగా మార్చినెలలో జరిగిందా వాయిదా వేయబడిన కలకత్తా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం వచ్చే సెప్టెంబరు నెలలో [illegible] సైన్సు ... స్నాతకోత్సవం చేస్తారు.

## గ్రీస్ మంత్రివర్గ పునర్నిర్మాణం

### మాజీ సర్వసైన్యాధ్యక్షుడు ప్రధాని కావచ్చు

ఏథెన్సు, ఆగస్టు 28—

నూతన గ్రీక్ మంత్రివర్గంలో మాజీ గ్రీక్ సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ అలెగ్జాండర్ పాపగోస్ ప్రధాన మంత్రిగా వుండగలడని నిన్నరాత్రి నుంచి భావించబడుతున్నది.

గ్రీస్‌లోని ఏడు రాజకీయ పక్షాలు ఈ మంత్రివర్గంలో పాల్గొనగలవు.

జనరల్ పాపగోస్ యుద్ధకాలంలో గ్రీక్ సర్వసైన్యాధ్యక్షుడు.

ఇంతకుముందు నిన్నరాత్రి అమెరికన్ సలహాననుసరించి, పాప్యులిస్టు పార్టీ నాయకుడు కాన్‌స్టాంటిన్ సాల్దారిస్ ఇంతకుముందుగల మంత్రివర్గాన్ని వెడలగొట్టడానికి ప్రయత్నించాడని తెలుస్తున్నది.

జర్మనులు గ్రీస్‌ను ఆక్రమించినప్పుడు జనరల్ పాపగోస్ జర్మన్ 'కాన్‌సెన్‌ట్రేషన్' క్యాంపులో నిర్బంధింపబడ్డాడు.

## 'రష్యాతో యుద్ధం వచ్చినా సరే--'

### గ్రీస్‌కు అమెరికా సహాయాన్ని పంపాలని కెనడా గవర్నర్ జనరల్ ఉపన్యాసం

న్యూయార్క్, ఆగస్టు 28—

"రష్యాతో యుద్ధం చెయ్యవలసి వచ్చినాసరే, గ్రీస్‌కు అమెరికా సహాయం చేసితీరాలి" అని కెనడా గవర్నర్ జనరల్ ఫీల్డ్‌మార్షల్ వైకౌంట్ అలెగ్జాండర్ అన్నాడు.

నిన్న లాగార్డియా విమానాశ్రయంలో దిగినప్పుడు ఒక సమావేశంలో ఉపన్యసిస్తూ అతడు పై విధంగా అన్నాడు.

## ప్రపంచం బ్యాంకికి ఇటలీ అప్పు దరఖాస్తు

### 25 కోట డాలర్ల ఋణంకోసం

వాషింగ్టన్, ఆగస్టు 28—

ఇటలీ తనకు 25 కోట్ల డాలర్ల ఋణం కావాలని అంతర్జాతీయ పునర్నిర్మాణానికి సహాయపడే బ్యాంక్‌కు దరఖాస్తు చేసింది.

బ్యాంకి అధ్యక్షుడు మిస్టర్ జాన్ జె మెక్‌లాయ్ ఇటలీ అప్పు దరఖాస్తు అందినట్లు తెలియజేశాడు. ఏ విషయాలకోసం ఇటలీ ఈ సొమ్మును వినియోగించదల్చుకొన్నదో విచారించారు. [illegible]

ఇటలీకి అవసరమైన ఆహార పదార్థాలు, [illegible] అమెరికా తాను చేసిన వాగ్దానం ప్రకారం ఈ యేడు జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో 3,40,00,000 డాలర్లను వ్యయం చేస్తున్నదని అమెరికా విదేశాంగ శాఖ నేడు ప్రకటించింది.

తూర్పుగోదావరిజిల్లా కిసాన్ కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులు రాజీనామా ఇచ్చినసందర్భంలో జిల్లా కిసాన్ కాంగ్రెసు కార్యక్రమం సక్రమంగా జరిపించడానికి సెప్టెంబరు 4 వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు రాజమహేంద్రవరంలో సర్వసభ్య సమావేశం జరుగుతుంది.


దేశాయిగారి
వనితా జీవన్

అకాల బహిష్టు, శ్వేతరక్త ప్రదరములు, ఋతుశూల మొదలగు స్త్రీల గర్భాశయరోగములకు గుణపరచును. బుడ్డి 1కి రు 1-12-0

దేశాయిగారి
బ్రహ్మి ఆమ్లా

వెంట్రుకలు వృద్ధిపరచును, మెదడునకు ఉల్లాసమునకు బుడ్డి 1కి 1-0-0

దొరకుచోట్లు:—
బెజవాడ:— శ్రీ చంద్రమౌళీశ్వర కంపెనీ.
రాజమండ్రి:— ఈశ్వరదాస్ కంపెనీ.
గుడివాడ:— జి. సత్యనారాయణరావు.
ఏలూరు:— సాంబశివ మెడికల్ స్టోర్సు.
మండపేట:— కె. [illegible] (ఏజన్సు).

దామోదర్ అండ్ కో
ఆఫీస్ వాపు బిల్డింగ్స్ — బెజవాడ



మహాధ్వంసిని



శరీరము స్పృశించి మానవుని జీవచ్ఛవముజేయు ఫిరంగివ్యాధి, మేహవాయువు మేహవ్రణము మేహజ్వరము, చర్మ వ్యాధులు, [illegible] "మహాధ్వంసిని" సేవించి, రక్తమును శుద్ధిపరచి [illegible] సేవించుటకు రుచికరము [illegible]

పెద్ద సీసా 1-కి రు 1-12-0.
మీడియం „ 2-10-0.

ఏజెంట్లు కావలెను ఎల్లచోట్లా [illegible]

ది లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెని
[illegible]

60 సం॥ ప్రఖ్యాతి
ఆయుర్వేద వైద్యశాల
స్థాపకులు: పొన్నమండ లక్ష్మణస్వామి గారి
అసలు సంస్థ
శాస్త్రసమ్మతములైన ఔషధములకు
దేశ ప్రఖ్యాతిగొంది అనేకమైన సువర్ణపతకములు, యోగ్యతా పత్రములు బడసిన గొప్ప ఆయుర్వేదసంస్థ. మా వైద్యశాల పేరుతో యితరులు చేయు ప్రకటనలకు మోసపోకుడు. (క్యాటలాగ్ ఉచితము)

మా అడ్రసు:— పొన్నమండ రామకృష్ణారావు
మేనేజింగ్ ప్రొప్రయిటర్, ఆయుర్వేద వైద్యశాల, కోరంగి, తూ॥ గో॥ జిల్లా



ప్రశస్తమైన సిగరెట్ల నేకాల్చండి

నెల్సన్స్ సిగరెట్లు

నేవీకట్
10 గల ప్యాకెట్
వెల అ. 2 1/2

ది సాందూర్ టొబాకో కంపెనీ, లిమిటెడ్
యశ్వంత్‌నగర్ . . . . . ఎం ఎస్. ఎం రైల్వే



శ్రేష్ఠమైనవి! చౌక! స్వదేశీ!

బయో కెమిక్ మెడిసిన్స్

గత 30 సంవత్సరాలుగా ప్రఖ్యాతి గాంచినవి

ఎల్లచోట్ల స్టాకిస్టులు కావలెను

షరతులకు, ధరల పట్టికకు ఈ క్రింది విలాసానికి వ్రాయండి:

B. H. A. PHARMACY LTD.,
Mutual Annexe Bldg., Gunbow St., Fort, BOMBAY.
Factory:—BARODA. (M.K.D.)

HIGHLY MEDICATED TOILET
కురులకు మనోహర సువాసన
లీలా జాస్మిన్ హెయిర్ ఆయిల్
మెదడునకు చలువ బలము
BEAUTIFUL HAIR GROWER
లీలా టాయిలెట్ వర్క్సు తెనాలి


## డిస్పోజల్స్

స్టోర్సు జనరల్ హెడ్డింగ్ — పార్చ్‌మెంట్ పేపర్

గవర్నమెంట్ మెడికల్‌స్టోర్సు డిపో నేవల్ హాస్పిటల్‌రోడ్, మద్రాసువద్దనున్న ఈ క్రింది స్టోర్సును కొని, అక్కడనుంచి వాటిని తీసుకుపోడానికి సీల్డ్ టెండర్లను పంపవచ్చును.

| స్టోర్సు | పరిమాణం |
|---|---|
| పార్చ్‌మెంట్ పేపర్ | 1317 రీములు. |

సూపర్ స్క్రిప్షన్ రెఫరెన్సు:— టెండర్ నం ఆర్. సి. ఎం/సి 2/20023

టెండర్ చేరవలసిన కడపటి తేదీ:— 22-9-47 వ తేదీ మధ్యాహ్నం 4 గంటలు

21-10-47 వ తేదీని టెండర్లనుగురించి నిర్ణయించబడుతుంది

ఎర్నెస్ట్ మనీ:— టెండర్ విలువలో 10%ను ఇంపీరియల్ బ్యాంకులో/రిజర్వు బ్యాంకులో లేక గవర్నమెంటు ట్రెజరీలో రీజినల్ కమిషనర్ (డిస్పోజల్స్) మద్రాసు పేరట జమకట్టి చెలానును, లేక రశీదును టెండర్‌తో, జతపరచి పంపాలి.

ఫారం కాన్. 107. లోని షరతులకు పద్దతులకు లోబడి అమ్మకం జరుగుతుంది. ఈ ఫారమును రీజినల్ కమిషనర్ (డిస్పోజల్స్), మద్రాసు, కార్యాలయంలో చూడవచ్చును. ఫారం కాన్ 117 లోని షరతులను ఆమోదిస్తున్నట్టు టెండర్‌పంపే వ్యక్తి టెండర్‌లో స్పష్టంగా సూచించాలి.

బ్లాంక్ టెండర్ ఫారములను రీజినల్ కమిషనర్ (డిస్పోజల్స్), మద్రాసు, నుంచి పొందవచ్చును. ఈ ఫారములు కావలసినవారు ఒక్కొక్కదానికి రు 5/- ఈ సొమ్మును మనియార్డర్ ద్వారా పంపాలి. టెండర్ ఫీజు వాపస్ చేయబడదు. ఒకరు తెప్పించుకున్న టెండరును మరొకరు ఉపయోగించరాదు.

టెండర్లను డబుల్ సీల్డ్ కవర్లలో వుంచి రీజినల్ కమిషనర్, డిస్పోజల్స్, మద్రాసుపేరట యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్స్, ఎస్ప్లనేడ్, మద్రాసు. విలాసానికి పంపాలి. [illegible] ఈ విషయంలో ఆయనదే అంత్య నిర్ణయం కాగలదు.

టెండర్ల ప్లేసింగ్ చేసే మధ్యాహ్నం ఉదయం 11 గంటలకు. అప్పుడు హాజరుకాదలచిన టెండర్ల [illegible] టెండర్లు తెరవబడుతాయి.

సరుకు ఎక్కడవున్నదో అక్కడే అందజేయబడుతుంది. ఆఫర్‌ను ఆమోదించిన తేదీ లగాయతు 15 రోజులలోపున సరుకును ఆ ప్రదేశంనుంచి పూర్తిగా తీసుకుపోవాలి.

స్టోర్సును పరీక్షించడానికి రీజినల్ కమిషనర్, (డిస్పోజల్స్) మద్రాసు పేరట పర్మిట్ తీసుకొని, పెర్మిట్టు పొందవచ్చును.

స్పెషల్ క్లాజు: ఒక టెండరర్ పంపిన టెండర్‌ను గురించి ఆలోచించేటప్పుడు, ఈ కార్యాలయంనుంచి వార్త చేరగానే, టెండరర్ ఈ పేపర్ స్టాక్‌ను కొనడానికి పేపర్ కంట్రోలర్‌నుంచి పొందిన లైసెన్సును కనపరచాలి. అప్పుడే అతని టెండర్ ఆమోదించబడుతుంది.

రీజినల్ కమిషనర్ (డిస్పోజల్స్)
సదర్న్ సర్కిల్
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్, ఎస్ప్లనేడ్, మద్రాసు




ఉల్లాసం కలిగించే కాల్‌గేట్స్ టాల్కమ్ పౌడరుతో మీరుకూడా స్నానంవల్ల కలిగే హాయిని, చల్లదనాన్ని చాలాసేపు వుంచుకోవచ్చు. అది చెమ్మను పీల్చుకుంటుంది—గంటలకొలది మీరు హాయిగాను, ఉత్సాహంగాను వుంటుంది.
మీ యిష్టంవచ్చినంత ఎరవుగా కాల్‌గేట్ పౌడరును ముఖానికి అద్దుకోండి అది మీ చర్మాన్ని నున్నగాను, పరిమళభరితంగాను వుంచుతుంది.
కాల్‌గేట్స్, మెడికేటెడ్ బేబీటాల్కు కూడా వున్నది—అది పసిబిడ్డల చర్మానికి ఉపశాంతిని, చల్లదనాన్ని యిస్తుంది. మీ శిశువును క్రిములనుంచి, వ్యాధులనుంచి కాపాడండి.

పాంచస్ బొరేటెడ్ బేబీ పౌడర్ ఎక్‌లాట్

కాల్‌గేట్ COLGATE టాల్కమ్ పౌడర్స్


# స్వతంత్ర భారత నిర్మాత

## రాజ్యాంగ పరిషత్తులో గాంధిజీ చిత్రపట ఆవిష్కరణ మహోత్సవం

### మహాత్ముడు ప్రపంచ చరిత్రకే రూపురేఖలను దిద్దిన మహనీయుడని రాజేంబాబు జోహార్లు

న్యూ ఢిల్లీ, ఆగస్టు 28—

శ్రీ ఎ. పి. పట్టానీగారు భారత రాజ్యాంగ పరిషత్తుకు బహూకరించిన గాంధీమహాత్ముని చిత్రపటం నేటి మధ్యాహ్నం రాజ్యాంగపరిషత్తు ప్రత్యేక సమావేశంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్‌చే ఆవిష్కరించబడింది.

50 అంగుళాలు ఎత్తు, 40 అంగుళాలు వెడల్పు గల ఈ చిత్రపటాన్ని భారత రాజ్యాంగపరిషత్తు మందిరంలో అధ్యక్షాసనం వెనుకవైపు గోడమీద ఎత్తుగా వుంచారు. ఆస్థానంలో నుంచి అది సభ్యులకందరికీ చక్కగా కనిపిస్తుంది.

నేటి మధ్యాహ్నం 3 గంటలకు రాజ్యాంగపరిషత్తు సమావేశమైనప్పుడు శ్రీ ఎ. పి. పట్టానీగారు లేచి, భారతజాతికి సర్ [illegible] బహూకరించినట్టి, సర్ ఆస్వాల్ట్ [illegible] గాంధీమహాత్ముని చిత్రపటాన్ని భారత రాజ్యాంగ పరిషత్తు ఆమోదించాలని ప్రతిపాదించారు.

తరవాత శ్రీ ఏ పి. పట్టానీగారు ఇలా అన్నారు. "మా తండ్రిగారి సంకల్పాన్ని నెరవేర్చ గలిగినందుకు నే నత్యంతానందభరితుడనైనాను. రెండవ రౌండ్‌టేబిల్ సమావేశం సందర్భంలో గాంధీజీ లండన్‌కు వెళ్లినప్పుడు, ప్రసిద్ధ స్వదేశ చిత్రకారుడు సర్ ఆస్వాల్ట్‌బిర్లి గాంధీజీమూర్తి ఈ చిత్రపటాన్ని తయారుచేశారు. సర్ బిర్లి ఈ చిత్రపటాన్ని [illegible] [illegible] వారి జాతికి బహూకరించ [illegible] చాయిగనుకనే ఈ [illegible] సర్ ఓర్లి అంగీకరించారు. ఈ చిత్రపటం [illegible] చేసినాను. దానిని అతిప్రియంగా భావించాము. [illegible] ఎర్ [illegible] వాలాకాలం తెలియదేయలేదు

"1935 [illegible] కొంతకాలానికి సర్ [illegible] ఉద్దేశాన్ని [illegible] తెలియజేశారు. 1938 లో [illegible] జాతికి [illegible] ఈ చిత్రపటం [illegible] వుండేదాం. 1947 లో [illegible] జరిగిన సందర్భంలో ఈ చిత్రపటాన్ని గురించి మా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు తెలియపరిచినాను. ఈ చిత్రపటం [illegible] ఇది.

#### గాంధిజీని గురించి శ్రీ పట్టాని ప్రశంస

తరవాత గాంధీజీని గురించి శ్రీ పట్టానీగారు యిలా అన్నారు: "గాంధీజీ సుగుణాలను నేను ప్రశంసించడానికి ప్రారంభించే, [illegible] దాన్ని [illegible] కొలవడలేము. [illegible] హిమాలయ నొందర్యాన్ని గాంధీజ్ఞాని [illegible] తెలియపరచలేము.

"[illegible], సత్యము. [illegible] గాంధీమహాత్ముడు [illegible] ఎదియవాక్ పుణ్యభూమికే నేను [illegible]

"భారత అనుభవంలో గాంధీజీ భారత రాజకీయ రంగంలో [illegible] ప్రబోధం చలిగించి, వారికి [illegible] ఆయుధాన్ని ఒసగినారు. మనం గాంధీజీ ఆధ్వర్యానికి అనుగుణంగా అభ్యున్నతి చెందలేకపోయినా, ఆయన నాయకత్వంకింద స్వాతంత్ర్యానికి సంబంధించి సంపర్కంలో [illegible]

"[illegible] రంగంలో గాంధీజీ ప్రభావం మూలంగా ఉద్దీపితంకాని విభాగమే లేదు ఆయన [illegible] వెళ్ళినా, [illegible] బస్తీలో [illegible] వెళ్ళినా, [illegible] రాజభవనానికి వెళ్ళినా ప్రతిచోటా ఆయన వ్యక్తి ప్రభావం ఏదో ఒకవిధంగా గోచరిస్తూనేవుంటుంది.

"గాంధి మహాత్ముని ప్రభావం మనపైనకూడా పనిచేస్తున్నది. అది మన నిత్యజీవనంలో సమ్మిళితమై వున్నది. అందువలన దాని ప్రభావాన్ని మనం పూర్తిగా గుర్తించి ప్రశంసించ జాలకపోవచ్చు. సంవత్సరాలు గడిచిన కొద్దీ, మన జీవితంమీదనేగాక, ప్రపంచ చరిత్రపైనే గాంధీజీ ప్రసరింప జేయగలిగిన ప్రభావం మిక్కిలి సుగ్రాహ్యం కాగలదు. అదే గాంధీజీలోని గొప్పతనం.

"ఇట్టి ప్రతిభాన్వితులు ఉదయించడం అరుదు ప్రపంచ చరిత్రలో, దానిగతిని మార్చడానికి ఇట్టి ప్రముఖులు అప్పుడప్పుడు అవతరిస్తుంటారు."

"ఆయన మహారాజులకు, నిరుపేదలకు అందరికీ మిత్రుడే ఆయన ప్రత్యేకంగా ఒక మతానికి గాని, దేశానికిగాని, చెందినవాడు కాదు. ఈవిశాల జగత్తే ఆయనకు ఉనికి. మానవత్వమే ఆయన మతం. [illegible]

"ఇండియా ఇంగ్లండుల మధ్య వివాదానికి [illegible]

"[illegible]

మన మహాత్ముని అడుగుజాడలను, ముఖ్యంగా గాంధీ మహాత్ముని అడుగుజాడలను అనుసరించడానికి కూడా మనం కృషిచేయాలి.

#### డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రశంస

డాక్టర్ రాజేంద్రప్రసాద్ [illegible] "గాంధీ మహాత్ముని [illegible]

"ఇండియాకు స్వాతంత్ర్యం [illegible]

"ఇన్ని సంవత్సరాలుగా గాంధిమహాత్ముని నాయకత్వంకింద సేవచేసే భాగ్యం [illegible] భారతదేశాన్ని [illegible] అప్పటికి [illegible] దేశం ఎదురుచూస్తున్నది.

"గాంధిమహాత్ముడు ఆయన జీవితకాలంలో సాధించిన అద్భుత కార్యాలను అన్నింటిని ఇలా పరిమితకాలంలో వర్ణించబోవడం ఎవ్వరికి సాధ్యపడదు. బుద్ధిమున్దునుంచి ఆయన మహావిభులు. మహోపకారులు. మహోపదేశం [illegible] ఎలా ఉద్భవింపజేయగలిగారో మనందరికీ తెలుసు. అంతేకాదు, ఆయన దేశప్రజలలో స్వాతంత్ర్యాకాంక్షను ఉద్భవింపజేసి, ఆవిధంగా ఆ వాంఛను సఫలం చేశారు.

"నేను ఈ చిత్రపటానికి జోహార్లు అర్పిస్తున్న సమయం మన చరిత్రలోను, ప్రపంచం చరిత్రలోను గాంధి మహాత్ముడు నిర్వహించిన [illegible] స్వాతంత్ర్యాన్ని [illegible] గాంధీమహాత్మునికి తగిన అనుచరుల మనిపించుకోడానికే మనం కృషి చేయాలి."

అంతటితో రాజ్యాంగపరిషత్తు సమావేశం రేపు ఉదయం 10 గంటలకు వాయిదాపడింది.

### టర్కీ, పాకిస్థానులు

#### మైత్రి కాపుంచగలవని టర్కిష్ ప్రధానికి లియాకత్ లేఖ

కరాచీ, ఆగస్టు 27—

టర్కీ [illegible] రెండు దేశాలమధ్య మైత్రి వుంచగలవని పాకిస్థాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్ టర్కిష్ ప్రధాని హసన్ సెరకు హామీయిస్తూ [illegible] వ్రాశారు.

స్వాతంత్ర్య పాకిస్థాన్ స్థాపన సందర్భంగా టర్కిష్ ప్రధాని పంపిన సందేశానికి లియాకత్ అలీఖాన్ కృతజ్ఞత తెల్పుతూ ఈ లేఖ వ్రాశారు.

ఆంధ్రరాష్ట్ర వ్యవహారాల కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం సెప్టెంబరు 6 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు మద్రాసులోని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయంలో జరుగుతుంది.


ఆహారము బలము ఆనందము
మానవుని జీవితావశ్యకములలో ఈ మూడు గుణములు నిచ్చునది
ముప్పర్తి క్యాషు ఇండస్ట్రీస్ (మోర్) వారి

2 -: వేపుడు జీడిపప్పు గుండ్లు :- 4

అణాలు ప్యాకెట్ల మాదిరిలో అమ్మబడుచున్నవి అణాలు
M. C. I ట్రేడుమార్కు గుర్తు
తినుటకు రుచి శరీరమునకు శక్తి మెదడుకు బలము

సంపూర్ణ ఆనుభవముగల నిపుణుల పర్యవేక్షణమున [illegible] మా ఫ్యాక్టరీలో తయారుకాబడిన జీడిపప్పు ప్రసిద్ధమైనది. [illegible] వేయించి, [illegible] ప్యాకింగుచేసి [illegible] విద్యార్థులకు [illegible] గనులచే కొనియాడబడినది.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: — ముప్పర్తి మహాలక్ష్మి బ్రదర్సు
జీడిపప్పు టోకు వ్యాపారులు: — మోరి అండ్ బెజవాడ
NB:— మా ప్యాకింగు [illegible] M. C. I ట్రేడుమార్కు చూడండి.

నల్లుతో మెరుపులు [illegible]

# హమాం & 501 సబ్బులు

మీకు జాగ్రత్తగా అందవలెనంటే, వాటిని మితముగాను, పరిమితముగాను వాడుట మంచిది.

దీ టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్



10,000 టాన్సిల్సు కేసులు నయము చేయబడినవి

# టాన్సినాల్

గొంతులో పెరుగు మాంసగ్రంథులను ఆపరేషన్ లేయే గ్యారంటీగా నయముచేయును. "టాన్సి" అన్ని మందుల షాపులలోను అమ్మబడును. 40 రోజులకు రు. 9/- 20 రోజులకు రు. 5/-
టాన్సినాల్ డిపోటరీ 53, గోవిందప్ప నాయకన్ వీధి, మద్రాసు-1.






# రాజా స్నో హేర్ఆయిల్ కస్తూరిసోపు

కేశవృద్ధికి
మొటిమల నివారణకు
చర్మసౌందర్యానికి
ఉత్తమ సాధనం

MANYAM & Co., MADRAS & BANGALORE.





నేడు శ్రేష్ఠమైనవి....
రేపటికి శ్రేష్ఠతరం కాగలవు

# "ఓవల్‌టిన్" అనేక లక్షల కుటుంబాలకు నిత్యం ఆరోగ్యం చేకూర్చుతున్నది

ఇండియా, బర్మా, సింహళాలలోను, ప్రపంచంలో వివిధ భాగాలలోను అనేక కుటుంబాలు "ఓవల్‌టిన్"ను నిత్యం వాడుతున్నవి.

రుచ్యమైన ఈ "ఓవల్‌టిన్" పిల్లలకు, పెద్దలకు ఆరోగ్యవృద్ధి కలిగించే సమగ్రమైన ఆహారం. ఇది సులభంగా జీర్ణమౌతుంది. మంచి బార్లీమాల్ట్, మీగడతేరిన ఆవుపాలు, ప్రకృతి సిద్ధమైన విటమిన్లు మున్నగుమిటితో "ఓవల్‌టిన్" తయారైనది. మీ యింట్లో ఎల్లప్పుడూ "ఓవల్‌టిన్"నే వాడండి. ఇతర పానీయాలను వాడవద్దు.

అందరు కెమిస్టుల వద్దను, స్టోర్లలోను అమ్మబడుతున్నది.

'ఓవల్‌టిన్'
OVALTINE బలమునొసంగు ఆహార పానీయము

డిస్ట్రిబ్యూటర్లు: గ్రాహమ్స్ ట్రేడింగ్ కంపెనీ [ఇండియా] లిమిటెడ్, పోస్టుబాక్సు నం 1205, మద్రాసు, ఇంకా బొంబాయి, కరాచీ, కలకత్తాలలో కూడా మరియు ది ఇ. గ్రీన్ అండ్ స్ప్యాటిష్ జాయింట్ కో ఆపరేటివ్ హోల్ సేల్ సొసైటీ లిమిటెడ్, కాలికట్ [మలబార్ కోస్టు]



# నేతాజీ ఆమ్లా హేరాయిల్

సువాసనతో కూడిన వనమూలికలతో తయారుకాబడినది. తలవెంట్రుకలను పెంచును. కుదుళ్ళకు బలమునిచ్చి నల్లగ నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకల నిచ్చుటలో సాటిలేనిది తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతం, పేను కొరుకుట మొదలగువాటిని నివారించును. వాడినయెడల గుణమును గుర్తించగలరు. పోస్టేజి ప్రత్యేకం సీసా 1 కి రూ. 1-8-0.

శ్రీ కృష్ణా సోపు వర్క్సు, శివాలయం వీధి, బెజవాడ



ఎ. వి. ఎస్. వారి "లుకోరియా క్యూర్"

స్త్రీల సమస్త గర్భాశయ వ్యాధులకు దివ్యౌషధము.
90 మాత్రల ప్యాకెట్టు రు 2-8-0 - ప్యాకింగ్, పోస్టేజి అదనం.

ఆయుర్వేద వైద్యనిలయం

| | | |
|---|---|---|
| రామానాయుడుపేట. | — | మచిలీపట్నం. |
| భవాని మెడికల్‌స్టోర్సు | — | రాజమండ్రి. |
| శివరాం అండ్ సన్సు | — | మచిలీపట్నం. |
| బెజవాడ మెడికల్‌స్టోర్సు | — | బెజవాడ. |



# కురచనైన కుచ్చు పలువరుసలో చక్కగా ఇముడుతుంది




పై పటాన్ని చూడండి. పొడుగైన కుచ్చుగల పాతరకం టూత్‌బ్రష్, [illegible] ఇటువంటి విస్‌డమ్ టూత్‌బ్రష్‌ను [illegible] కురచనైన కుచ్చు పలువరుసలో ఇమిడి, పళ్ల ముందు [illegible] సమానంగా వెనుకభాగాన్ని కూడా శుభ్రపరుస్తుంది. దానికి నైలాన్ కుచ్చుఉండడంచేత అది [illegible] వెంట్రుకల కుచ్చుగల సాధ్యమైన టూత్‌బ్రష్ కంటె మూడురెట్లు అధిక కాలం మన్నగలదు.

MADE IN ENGLAND ADDIS NYLON

# Wisdom REGD.

సక్రమ ఆకారం గల
నైలాన్ టూత్ బ్రష్

ఇంగ్లండులో ఎడ్డీస్ లిమిటెడ్‌వారిచే తయారుచేయబడినది.
వీరు 1780 లో మొట్టమొదటిసారి టూత్ బ్రష్‌ను చేసినవారు.
డిస్ట్రిబ్యూటర్లు: ది యల్. మారిసన్, సన్ అండ్ జోన్స్ (ఇండియా) లిమిటెడ్.
పోస్టు ఆఫీసు బాక్సు 258, బొంబాయి, యితర బ్రాంచీలు.

# నిజాంలో ప్రజాసమరం

## హుజూరాబాద్ దుస్సంఘటన బాధ్యత ప్రభుత్వానిదేనని స్టేట్ కాంగ్రెస్ ప్రకటన

(మన విలేఖరి)

బెజవాడ, ఆగస్టు 27—

హుజూరాబాద్ కల్లోలం గురించి ఇక్కడి స్టేట్ కాంగ్రెస్ కార్యాలయానికి ఈ వివరాలు వచ్చాయి (హుజూరాబాద్ కల్లోలవార్తను "ఆంధ్రప్రభ" నిన్న ప్రకటించింది)

"ఒరంగల్లుకు 25 మైళ్ళలోని హుజూరాబాద్ గ్రామంలో పోలీసు ఇన్స్పెక్టర్, సబ్‌ఇన్స్పెక్టర్లు ఆగస్టు 26 వ తేది మధ్యాహ్నం విచక్షణ లేకుండా ప్రజలపై జరిపిన కాల్పుల మూలంగా ముగ్గురికి తీవ్రమైన గాయాలు తగిలాయి. 25 వ తేదీన అరెస్టయి పోలీసు లాకప్‌లో వున్న సత్యాగ్రహులపట్ల పోలీసువారు జరుపుతున్న అమానుష ప్రవర్తనకు తమ నిరసన తెలుపుటానికి దాదాపు 1000 మంది ప్రజలు అధికారుల వద్దకు వచ్చారు. వారు వెంటనే చెదరిపోవాలని అధికారులు ఆజ్ఞాపించారు. ఆజ్ఞలమేరకు ప్రజలు చెదరిపోయి తమ గ్రామాలవైపు వెళుతుండగా, హుజూరాబాద్ పట్టణం సివార్లలో సబ్‌ఇన్స్పెక్టర్ ఆయుధాలు గల పోలీసు సిబ్బందితో వారిపై దాడి జరిపి ఎన్నో రౌండ్లు తుపాకులను కాల్చారు. దీని ఫలితంగా ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.

"అంతంలేకుండా జరుగుతున్న పోలీసు కాల్పులను ఎదుర్కొనడానికి ఆత్మరక్షణార్థం ప్రజలు రాళ్లు విసిరినారు. పోలీసు ఇన్స్పెక్టరు, సబ్‌ఇన్స్పెక్టర్లు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తున్నది. దాదాపు 200 మంది సైనికులు హుజూరాబాద్‌కు పంపబడ్డారు. తాలూకా అంతటా సైనికశాసనం అమలుపరచినప్పటి విపరీత సంక్షోభ పరిస్థితి ఏర్పడింది. పోలీస్ ఇన్స్పెక్టర్ పరిస్థితి విషమించిందనికూడా వార్తలు వచ్చాయి."

### అసెంబ్లీలో అడ్జర్న్‌మెంట్ ప్రతిపాదన

#### అధ్యక్షుని నిరాకరణ

హైదరాబాద్, ఆగస్టు 28—

ఇటీవల హుజూరాబాద్‌లో జరిగిన గుండా చర్యలను చర్చించాలని హైదరాబాద్ అసెంబ్లీలో నవాబ్ మన్సూర్‌జంగ్ బహదూర్ ప్రతిపాదించిన అడ్జర్న్‌మెంట్ తీర్మానానికి అధ్యక్షుడు అనుమతి నిరాకరించారు.

ఈ చర్య ప్రజాబాహుళ్యానికి అంత అవసరమైందికాదనీ, మీదుమిక్కిలి ఇలాటి ప్రతిపాదనను చర్చించడానికి ప్రస్తుత నియమాల ప్రకారం అసెంబ్లీకి అధికారాలు లేవనీ అధ్యక్షుడు అన్నాడు.

### సికిందరాబాద్‌లో నిషేధాజ్ఞల పొడిగింపు

హైదరాబాద్, ఆగస్టు 28—

సికిందరాబాద్‌లో 144 వ సెక్షనును ఆగస్టు 27 వ తేదీ అర్ధరాత్రినుంచి సెప్టెంబర్ 3 వ తేదీ అర్ధరాత్రివరకు పొడిగించారు.

## తెలంగాణాలో గ్రామ గ్రామంలో సత్యాగ్రహం

### పెక్కుమంది అరెస్టు

#### మహబూబునగర్‌లో శాసనోల్లంఘనం

హైదరాబాద్, ఆగస్టు 28—

హైదరాబాద్ సంస్థానంలోని అరెస్టులను గురించి స్టేట్ కాంగ్రెస్ కార్యదర్శి క్రింది ప్రకటన చేశారు:—

నేలు గ్రామంలో కాంగ్రెస్ కార్యాలయం ఎదుట జరిగిన బహిరంగ సభలో ప్రసంగించిన శ్రీ దత్తోపంత్, శ్రీ బలివాంజీ అరెస్టుచేయబడ్డారు. బహిరంగసభకు దాదాపు 500 మంది హాజరయ్యారు.

ఆగస్టు 24 వ తేదీన శ్రీ మనోహర్‌రావ్ రాజుకర్, శ్రీ త్రియంబక్, శ్రీ భాస్కరరావ్ కాదేకర్లు సత్యాగ్రహంజరిపారు. మనోహర్‌రావ్ జాతీయపతాకాన్ని ఎగురవేశారు. త్రియంబక్ బహిరంగసభలో ప్రసంగించారు. పోలీసులు వీరి ముగ్గురిని అరెస్టుచేశారు. బహిరంగసభల నిషేధాజ్ఞలను వుల్లంఘించినందుకు చెరి ఒక సంవత్సరము, పతాకవందనానికి రెండేండ్లు, నినాదాలు చేసినందుకు ఒక నెల శిక్ష విధించబడ్డారు.

మహబూబునగరుజిల్లాలోని యెలగండ్ల, కానంపల్లిగ్రామాలలో ఆగస్టు 22 వ తేదీన స్టేటు కాంగ్రెసు ఆదేశానుసారం వందలకొలది రైతులు కలసి పెల్లి దాదాపు 440 ఈతచెట్లను కొట్టివేశారు.

ఇదే జిల్లాలోని ఏనుగొండ పల్లి, జీతం, సిరోసుపల్లి మున్నగు పెక్కు గ్రామాలలో ప్రభుత్వ నిషేధాజ్ఞలను ఉల్లంఘిస్తూ సత్యాగ్రహాలు జరిగినవి. కాని, ప్రభుత్వం యింతవరకు యెవ్వరిని అరెస్టు చేయలేదు.

#### మానుకోటలో

మానుకోట తాలూకాలోని ఇల్లందు, జయపురం, నర్సింలపేట కాంగ్రెస్ ప్రచారకులను, అరెస్టుచేసి చేతులకుబేడీలువేసి, నడుములకు తాళ్ళుకట్టి ఒరంగల్లు సెంట్రల్ జెయిలుకు తీసుకుపోయినట్లు తెలుస్తున్నది. అరెస్టు అయినవారిలో శ్రీ సంగనబోయిన రంగారెడ్డి, కాటికొండ మురహరి, కాటికొండ లక్ష్మీకాంతం, ఓ. జగన్నాథరావు, ఆకుల సోమయ్య, పంగాల వెంకటరెడ్డి, వానుకర్ల మత్స్యగిరి మొదలగువారు వుంటారు.

#### రేపల్లెలో

హుజ్జూరునగర తాలూకా రెడ్డిపాలెం గ్రామ కాంగ్రెసు ప్రచారకులు శ్రీ వెన్నా చెన్నారెడ్డి, దొగ్గింపూడి వెంకటరెడ్డి, మారినేని గోపాలు, నాదె కోటిరెడ్డి, ఆనుబరిరెడ్డి, బోలిరెడ్డి గార్లను పోలీసులు అగస్టు 22 వ తేదీన బోరంపాటులో అరెస్టు చేయబడ్డారు వీరు ప్రభుత్వనిషేధాజ్ఞను ఉల్లంఘిస్తూ సత్యాగ్రహం చేసినట్లు తెలుస్తున్నది

#### జనగామలో

జనగామ కాంగ్రెసు ప్రచారకులు శ్రీ పల్లె వీరయ్య, ఏలె నారాయణ, అమ్మక్ల బసవయ్య, మొగిలి లక్ష్మీనారాయణగార్లను పోలీసులు అగస్టు 22 వ తేదీన జనగామలో అరెస్టు చేశారు.

#### ఒరంగల్లులో

ఒరంగల్లుతాలూకా కాంగ్రెసు కార్యదర్శి, శ్రీ సంతపురి జానకిరాంరావుగారిని 24 వ తేదీ సాయంత్రం వెంద్యాల గ్రామంవద్ద రోడ్డుమీద నిలుస్తూ ఉండగా అకస్మాత్తుగా మరికొందరు పోలీసు జమేదారు, మరికొందరు పోలీసులు వచ్చి అరెస్టుచేశారు శ్రీ సంతపురి జానకిరాంరావు ఒరంగల్లు తాలూకాలో అనుభవమున్న కార్యకర్తలు. వీరిని నిర్బంధించడానికై చాలారోజుల నుంచి పోలీసులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది

#### పోలీసు జులుం

ఒరంగల్లు తాలూకా, గ్రామంలో పోలీసుల ప్రభుత్వోద్యోగుల, పటేల్ పట్వారీల దౌర్జన్య విధానాలు మితిమీరుతున్నట్లు తెలుస్తున్నది. గ్రామాలప్రక్కనున్న రైల్వేరైలును చెరిగ్రామ సంబంధాలుతీగలను కాపలా చేయవలసిందిగా ఆ గ్రామస్థుల ప్రజలను నిర్బంధిస్తున్నట్లు తెలుస్తున్నది. వాటి రక్షణబాధ్యత పూర్తిగా గ్రామప్రజలమీదనే వున్నదనీ, అధికారులు వార్తికి దెబ్బతగిలిన ఆ గ్రామముమందులనుంచి సొమ్మునిప్పి రాబడతామనికూడా బెదిరించారు. ప్రజానీకంవరకు కూడా ఏకాహం వెలదీరింది.

ఒరంగల్లు జిల్లాను కల్లోలిత ప్రాంతంగా ప్రకటించిన నాటినుండి ఆధారంగా చేసుకొని గ్రామాలలోని పటేలు పట్వారీలు ప్రజలనుండి విపరీతంగా లంచాలు వసూలు చేస్తున్నారు. ఇవ్వని కట్టుకున్న నేరానికి నిర్బంధిస్తున్నారు

#### మంథెనలో పతాకాల జప్తి

కరీంనగరు జిల్లాలోని మంథెనలో పోలీసు ముఠాదారు కొంతమంది పోలీసులను వెంటబెట్టుకొని భారత యూనియన్ దినోత్సవ సందర్భంగా ప్రజలు తమతమ ఇండ్లపై యెగురవేసియున్న దాదాపు నలభై భారత యూనియన్ పతాకాలను స్వాధీనం చేసుకున్నారు. శ్రీ స్థానిక కాంగ్రెసు వాది శ్రీ జి. శ్రీరాములుగారి యింటిపై తాళంవేసి వున్నప్పటికి, పోలీసులు గోడఎక్కి ఇంట్లోకి దూకి జెండా స్తంభాన్ని విరగకొట్టి పతాకాన్ని స్వాధీనం చేసుకున్నారు. శ్రీ జి శ్రీరాములుగారిపై వారంటుకూడా వున్నట్లు తెలుస్తున్నది.

ఈ తాలూకాలోని గురిజెపల్లి, నాగారం, ఆరంద మున్నగు గ్రామాలలో ప్రముఖులు నిషేధాజ్ఞలను ఉల్లంఘిస్తూ సత్యాగ్రహం చేశారు కాని, యింతవరకు యెవరినీ అరెస్టు చేయనట్లు తెలుస్తున్నది.

#### కొత్తగూడెంలో

25 వ తేదీ వుదయం 9 గంటలకు స్థానిక పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ కొందరు పోలీసులతో వచ్చి దుకాణాలపైన, కొందరి ఇండ్లపైన ఉన్న త్రివర్ణ పతాకాలను, ఇండియన్ యూనియన్ పతాకాలను బలవంతంగా తీసివేసి తనవెంట తీసుకొని వెళ్లారు

#### ఇల్లెందులో సత్యాగ్రహుల దురవస్థ

ఇల్లెందు తాలూకా సుజాతనగరంలోను, ఇల్లెందులోను అరెస్టు చేయబడిన కాంగ్రెస్ సత్యాగ్రహులను ఎట్టి విచారణ లేకుండా ఇంతవరకు ఇల్లెందు సబ్ జైలులోనే వుంచారు. ఈ రాజకీయ ఖైదీలను పోలీసులు చాలా యిబ్బంది పెడుతున్నట్లు తెలుస్తున్నది. జొన్న సంకటి మాత్రమే వీరికి ఆహారంగా యిస్తున్నారు. ఆసంకటినికూడా స్వయంగా రాజకీయ ఖైదీలే వీడుకొని స్వయంగా వండుకుంటున్నారు. ఈ రాజకీయ ఖైదీలకు దాదాపు 15 రోజులనుంచి స్నానానికి కూడా అవకాశం కలిగించనట్లు తెలుస్తున్నది.

అగస్టు 23 వ తేదీన సుజాతనగరం కాంగ్రెస్ కార్యకర్తలైన శ్రీ కృష్ణమూర్తిని, దారయ్యను పోలీసులు అరెస్టుచేసినట్లు తెలుస్తున్నది.

#### నర్సింలుపేటలో కొత్తఠాణా

మానుకోటతాలూకా నర్సింలుపేట గ్రామంలో ప్రభుత్వంవారు ఇటీవలనే ఒకపోలీసుఠాణా ఏర్పాటుచేశారు. ఇక్కడ ఒక పోలీసు థఫేదారు మరి యిద్దరు కాన్‌స్టేబిళ్ళు వుండగలరని తెలుస్తున్నది.

## మైసూరు రైల్వే పనివారి సమ్మె

### సెప్టెంబర్ 6 వ తేదీ నుంచి జరపడానికి నిర్ణయం

(మన విలేఖరి)

బెంగుళూరు, ఆగస్టు 27—

దాదాపు 11 000 మంది మైసూరు స్టేట్ రైల్వే పనివారు మైసూరుప్రభుత్వం తమ ప్రధాన వాంఛలను తెండించని తీర్చకపోతే సెప్టెంబర్ 6 వ తేదీరాత్రినుంచి సమ్మెచేయడానికి నిశ్చయించారని. మైసూర్ రైల్వే పనివారి సంఘాధ్యక్షుడు శ్రీ రాఘవరాజ్ నేడు ప్రకటించారు. శ్రీ రాఘవరాజ్ జరుగగల సమ్మెకు మొదటి డిక్టేటర్‌గా ఎన్నుకోబడ్డారు.

## రిజర్వుబ్యాంకి గవర్నర్ లండన్ ప్రయాణం

బొంబాయి, ఆగస్టు 28—

ఇండియా రిజర్వుబ్యాంకి గవర్నర్ సర్ చింతామణి డి దేశ్‌ముఖ్ సెప్టెంబరు 1 వ తేదీ విమానంమీద లండను పోతున్నారు. ఆయన అక్కడ సెప్టెంబరు రెండోవారంలో జరిగే అంతర్జాతీయ ద్రవ్యనిధి, బ్యాంకువారి సమావేశాలకు హాజరవుతారు.

## నిజాం ఖరీదుచేసిన భారత ప్రభుత్వపు ఋణ పత్రాలు

### ఆర్థికశాఖామంత్రి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 28—

నేటి హైదరాబాదు అసెంబ్లీ సమావేశం ప్రశ్నసమయంలో ఆర్థికశాఖామంత్రి నవాబ్ లియాఖత్ జంగ్ బహదూర్ ఒక ప్రశ్నకు సమాధానంగా, బ్రిటిషిండియా ప్రభుత్వం ఋణపత్రాలకోసం నిజాం ప్రభుత్వం 76 కోట్ల 80 లక్షల ధనాన్ని పెట్టుబడి పెట్టిందని తెలిపారు.

ప్రస్తుతం ఇండియా పాకిస్థాన్‌ల మధ్య భారత ప్రభుత్వపు ఆస్తి పాస్తుల పంపకం జరుగుతున్నది కాబట్టి, నిజాం ఋణపత్రాలను చెల్లించే బాధ్యత ఏప్రభుత్వం వహించాలనేది తేలవలసి వుందని లియాఖత్ జంగ్ అన్నారు.

తనకు తెలిసినంతవరకు భారత ప్రభుత్వం ఋణ పత్రాల విషయంలో ఎలాంటి లోపం పుండబోదని, హైదరాబాద్ ఋణపత్రాల పరిష్కార విషయమై ఇండియా ప్రభుత్వంతో హైదరాబాద్ ప్రభుత్వం సంప్రతించలేదని, ఇండియా ప్రభుత్వం ఈ ఋణ పత్రాలను అగౌరవపరచదని తను విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు. ఈ సందర్భంలో న్యాయవాదుల సలహా అనవసరం గనుక, దానికోసం ప్రయత్నించలేదన్నారు.

## విశ్వకర్మ యువజన కాంగ్రెసు సభ

### తెనుకులో

తణుకు, ఆగస్టు 27—

విశ్వకర్మ యువజనకాంగ్రెసు తృతీయ సమావేశం 23 వ తేదీని తణుకులో శ్రీ మునిగంటి జగన్నాథశాస్త్రి గారి అధ్యక్షతను జరిగింది.

ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ దివిలి సత్యనారాయణగారు విశ్వకర్మ యువకులను ఆహ్వానిస్తూ యిలా అన్నారు.

"స్వాతంత్ర్య భానూదయం అయింది. రాజకీయ స్వాతంత్ర్యం వచ్చింది కాని, ఇంకా మనకు ఆర్థిక స్వాతంత్ర్యం రాలేదు. కోమటో కేడు గెల్చామన్న సంతోషమే కాని, బ్రిటిష్‌వారు మన గృహాల్ని శిథిల స్థితిలో మనకు అప్పజెప్పారన్న సంగతి మనం గ్రహించలేదు ఇల్లును మనం తిరిగి సుందరంగా, వాసయోగ్యంగా చేసుకోవాలి పునాదుల దగ్గరనుంచి పునర్నిర్మించుకోవాలి. ఈ బాధ్యత విశ్వకర్మయువకులపైన మనమీద ఆధారపడింది.

"ఇంతవరకు మనం బానిసలుగా వున్నాము. అందుకే మనకున్న వృత్తులు మనలను 'కంసాలిపొయ్యి' అని హేళనచేసి, వెలివేసే పరిస్థితి వచ్చింది.

"యువకులు నడుం కట్టాలి. ఆమోదించాలి. ధనికులు బంగారు పల్లెలను చేసి, దారిద్ర్యంలో ఉన్నటువంటి జీవించే హీనమైన స్థితిని తొలగించాలి. భారతదేశ పునర్నిర్మాణానికి నేర్పులు, శక్తులు ఉన్న మీరు చేతులు పట్టండి భావి భారతదేశ సౌభాగ్యానికి తోడ్పడానికి ముందుకు రండి. లేకపోతే కాలవాహినిలో కొట్టుకుపోతారు. భవిష్యత్తు మనకు చాలా ఆశాజనకంగా ఉన్నది. దేశం పరిశ్రమలకో, కర్మాగారాలకో, కళాకారులకో తులతూగుతుంది. అప్పుడు మనకు ప్రాముఖ్యమైన స్థానం లభిస్తుంది ఆ నవకాశాన్ని వినియోగించుకోడానికి మీరిప్పుడు సిద్ధంగా వుండాలి"

శ్రీ మునిగంటి జగన్నాథశాస్త్రిగారు తమ అధ్యక్షోపన్యాసంలో జాతీయ సమర చరిత్రను విపులంగా చెప్పారు. తరువాత శ్రీ సత్యనారాయణ, కె సుబ్బారావు, అరిగితోట వెంకట సత్యవతిగార్లు మున్నగువారు మాట్లాడారు.

## "జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసును బలపరచండి"

### శ్రీ దరువూరి వీరయ్యగారి ప్రకటన

బెజవాడ, ఆగస్టు 27—

ఆంధ్రరాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు శ్రీ దరువూరి వీరయ్యగారు ఈ విధంగా ప్రకటన చేస్తున్నారు:

"గత అరవై సంవత్సరాల మహోజ్జ్వల చరిత్ర ఫలితంగా జాతీయ కాంగ్రెస్ స్వాతంత్ర్యం సంపాదించింది. స్వతంత్ర భారతంలోవున్న నలభైకోట్ల ప్రజలకు తిండి, బట్ట, ఇల్లు, విద్య, ఆరోగ్యం మున్నగు సౌకర్యాలు కలిగించి, ఆర్థిక రాజకీయ సాంఘిక భేదాలను తొలగించడానికి కాంగ్రెస్ ఇకముందు కృషిచెయ్యబోతున్నట్లు అఖిల భారత జాతీయ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ శంకరరావుదేవ్, పండిట్ నెహ్రూ చెబుతున్నారు.

"ఈ పరిస్థితులలో దేశంలోని వివిధవృత్తులకు సంబంధించిన పారిశ్రామికులు తమతమ వర్గ సంఘాలను స్థాపించుకొని, జాతీయకాంగ్రెస్ నాయకత్వాన స్వార్థపరుల దోపిడీ విధానంనుంచి తమ్ము రక్షించుకోవడం అత్యవసరం. ఈ ఆశయంతోనే ఇటీవల అఖిలభారతజాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ స్థాపించబడింది దాని అనుబంధసంస్థగా ఇటీవల ఆంధ్రదేశంలో జాతీయట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ సర్దార్ లచ్చన్నగారి నాయకత్వాన స్థాపించబడింది. దాన్ని రాష్ట్రకాంగ్రెస్ సోదర సంఘంగా గుర్తించింది భావి భారతంలో అన్నివృత్తులకుచెందిన కార్మికులను సమాన ప్రతిపత్తిగల రాజ్యాంగనిర్మాణం జరగడంకొరకు కార్మికులందరు ఆంధ్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌సంస్థను బలపరచవలసిందిగా కోరుతున్నాను."

## మద్రాసు అసెంబ్లీ బై-ఎలక్షను

మద్రాసు, ఆగస్టు 27—

విశాఖపట్టణం జిల్లాలోని కన్సెస్టి (జనరల్) జనరల్ నియోజకవర్గంలో జరుగు బై-ఎలక్షనుకు ఈ క్రింది తేదీలను ప్రభుత్వంవారు నిర్ణయించారు.

సెప్టెంబరు 13 రోజు నామినేషన్ పత్రాలు దాఖలు: నామినేషన్ పరిశీలన సెప్టెంబరు 16; (పోటీజరిగినచో) ఎన్నికల తేదీ అక్టోబరు 14; ఓట్ల లెక్కింపు అక్టోబరు 17.

డాక్టర్ శివాద కృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు
రాజమండ్రి
(మందులను ప్రసిద్ధముగ తయారుచేయువారు)

కోరింత దగ్గు

బాలా భీకర మైన వ్యాధి
కోరింత దగ్గును ఆమోఘంగా పనిచేసే మందులను కొని భద్రపరుచుకొండి 8 రోజులలో వ్యాధిపోవును అందరు కెమిస్టులవద్ద లభిస్తాయి.
జి. ఎస్. సిర్సి,
ఎర్రబాలు చెట్టి స్ట్రీట్, జి. టి. మద్రాసు.

స్వతంత్ర భారతమాత కేలెండర్లు

18"×12" సైజులో మూడు రంగులలో క్రొత్త డిజైనులతోను, క్రొత్త గవర్నర్లలోను తయారైనవి. భారతమాత కేలెండరు ప్రేమ వెల్లి కొనుటకు, పూజకు వుపయోగపడును. 100 కేలెండర్లు రు. 25. ఒక కేలెండరు 0-6-0. పెండ్లికార్డులు 5"×4" సైజు బంగారు రంగులో, దేవాలయము మొదలైన డిజైనులతో 100 కార్డులు రు. 8. నాయకుల, సినిమా స్టారుల 200 ఫోటోలు. 10 పాకెటులుసైజు ఆల్బములలో రు 4. ముందుగా డబ్బు పంపినచో లేనిగా సరుకు పంపబడును వీలుండును.
జిన్‌బాల ఏజెన్సీలు - రాజమండ్రి

హోల్ ఏజంటు:— ... బెజవాడ

దక్కన్
ఆరు బీడీలనే వాడుడు
మాపద్ధి ప్రఖ్యాతంచే దక్కన్ ... దక్కన్ ... పందరాళ్ళతో ... మంచి పొగాకుతో తయారు చేయబడినవి. నర్వజన యోగ్యమైన ఈ బీడీలు అన్ని చోట్ల దొరుకును. ఒక్కసారి వాడి చూచిన మీకే తెలియును.
సోల్ ఏజంటు:
కండె సూర్యనారాయణ,
ఖమ్మంమెట్టు — — నైజాం

50 సంవత్సరాలుగా ప్రఖ్యాతివహించినది. 24 గంటలలో నివారణ విషయమై గ్యారంటీ. బట్టలకు మరకపడదు. అనుకరణ లమూచి మోసపోవద్దు.
SAPAT LOTION
SAPAT & CO
BOMBAY, 2.

టాన్సో-క్యూర్
ఆపరేషన్ లేకయే గొంతులోనికండలనుహరించును
నెలకు మందు సీసా రు. 4/.
మావద్ద అన్నిరకములఆయుర్వేద ఔషధములుదొరకును.
శ్రీచెన్నకేశవఫార్మసీ, మచిలీపట్నం.

MISSED MENSES
[Re]stored at any stage by use of [?]OMARI (Tabs) & prevents future [trou]bles! speedy and harmless!! Rs. 3-, [Spe]cial Rs. 5/- & Extra-Special Rs. 8/-. (P. As 12)
Mrs. P. DEVEE, F.D.S. (M.A.),
Tollygunge, CALCUTTA
Stockist:—HARRY & SON,
93, China Bazar Rd., MADRAS.

మేలురకం వాచీలు
అన్ని గడియారాలు స్విట్జర్లాండ్‌లో తయారైనవి అన్నిటిలోను జ్యూవెల్సు లవు దృఢమైనవి సన్నకలవి. లివర్‌మూవ్‌మెంటు 5 ఏళ్ల గ్యారంటీ, ప్రతి వాచీతోను రోల్డుగోల్డ్ వాచీగల యు. ఎస్. ఏ. ఫౌంటెన్ పెన్ ఒక లెవర్‌బ్రాండ్ ఉచితం.



| | |
|---|---|
| నం. 11. ప్లెయిన్ క్రోమియం కేస్ | రు 38/- |
| .. సుపీరియర్ క్వాలిటీ | రు 44/- |
| రోల్డ్‌గోల్డ్ (10 సం॥ గ్యారంటీ) | రు. 60/- |
| 15 జ్యువెల్స్ నైయిర్‌లెస్ స్టీల్ | రు. 72/- |
| రోల్డ్‌గోల్డ్ 15 జ్యువెల్స్ | రు. 90/- |



| | |
|---|---|
| నం. 13. ప్లెయిన్ క్రోమియం కేస్ | రు. 25/- |
| . 15 జ్యువెల్స్ సుపీరియర్ క్వాలిటీ | రు. 45/- |
| రోల్డ్‌గోల్డ్ (10 సం. గ్యారంటీ) | రు. 60/- |
| రోల్డ్‌గోల్డ్ 15 జ్యువెల్స్ | రు. 82/- |

తపాలా ఖర్చు 12 అణాలు. ఒక్కసారి రెండు గడియారాలు కొనేవారికి తపాలా ఖర్చు ఉచితం. అన్ని గడియారాలలోనే తేదీన్ వాచీలు 12½% అదనం. ప్యాకింగులు ఉచితం.
JUBILEE WATCH CO,
Post Box No. 1213, Calcutta (A. P)

ఈ చక్కని రివాల్వర్లు 9" పొడుగు. 15 రౌన్సుల బరువుకలవి ఇవి అసలైన అమెరికన్ రివాల్వర్లను పోలియుండునని అందరికీ తెలుసు. ¼" బోరుగల 6 షాట్స్ ఇమిడే ఆటోమాటిక్ రివాల్వింగ్ సిలిండర్. ఎంతటి ధైర్యంగల బందిపోట్లు, దొంగలు, క్రూరమృగాలుకూడా దీని శబ్దమును విని, హడలిపోతారు. ఆత్మరక్షణకు సాటిలేని ఆయుధం.
నం. 777 వెల రు. 7. నం. 888 (న్యూమోడల్) రు. 8. ప్రత్యేక పాలిష్ నం. 999 (స్పెషల్ న్యూ మేక్) రు. 9. అదనంగా వాల్లు 4 డజనుల వెల రు. 5. రివాల్వర్ లెదర్ బెల్ట్ ఒక్కొక్కటి రు. 3. రివాల్వర్ లైసెన్స్ ... ఒకటికి రు 1. (ప్రతి రివాల్వరుకు ప్యాకింగ్, పోస్టేజి వ్యయం ప్రత్యేకం.)
A C CORPORATION, SOUTERGANJ, CAWNPORE.

గాంధీ జోస్యులు


భవిష్యత్తు గురించి 5 ప్రశ్నలకు జవాబులు రు. 2-0-0 వి. పి. ఖర్చు 0-5-0. జాతకచక్రపరిశీలన ... రు. 3. ... శక జాతకుడు ... హనుమాన్ లక్ష్మణ, తిరుపతి, ఎం. ఎస్. ఎం.

బహిష్టు ఆగినదా? విచారించవద్దు.
హెచ్చరిక:— ఆశాస్త్రీయమైన మందులను వాడవద్దు. పేరొందిన వైద్యుని (గవర్నమెంటు రిజిష్టర్డు) "సెటో-నియోపొలిని" తిని కొనుడు. నిరపాయమైనది. ఎటువంటి పరిస్థితులలోనైనా 4, 5 మాసములుగా నిలిచిపోయినను, 24 గంటలలో తిరిగి ప్రవృత్తిని ప్రారంభమగును. గ్యారంటీ యివ్వబడును. ఖరీదు రు 3—8—0 వి. పి. అ. 0—12—0 అ. రోధకి సంతాన నిగ్రహమునకు శ్రేష్ఠమైన మందు. ఒక మారు కడుపులోనికి తీసికొనినచో ఆరోగ్యం, బహిష్టు మామూలుగా వుండును వైద్యులచేతను, ప్రజలచేతను పొగడబడినది గ్యారంటీ యివ్వబడును ఖరీదు శాశ్వతమునకు రు 5/- తాత్కాలికమునకు రు 2-8. వి. పి. అ 12 ... 
KAVIRAJ—M BHATTACHARYA (A.M.), KAVYA VYAKARANTIRTHA VISHAGACHARYA, 120/1/1 Upper Circular Road Calcutta 9

"Break Pills" దిగంబర మునివుంగవులచే కనిపెట్టబడినది. రస విషాదులు చేర్చక, కస్తూరి, అంగాడు, హిమాలయపర్వత వనమూలికలతో తయారైనవి. లోకములో లేనంత వీర్యపుష్టి, వీర్యవతుత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించును సీసా రు. 5/- డాక్టర్ ఎ. కనగరాజ్, చికాకోలు

మీ బాధ ఎంత దుర్భరమైనా, దీర్ఘకాలంగావున్నా, కొన్ని చుక్కలు జామా ఆయిల్‌ను రుద్దితే కొద్ది నిమిషాలలోనే బాధ తొలగిపోతుంది. ఈ అమృత సాధనాన్ని వాడిచూడండి!
జామా ఆయిల్
అమర్‌చంద్ శోభాచంద్.
కెమిస్టులు, డ్రగ్గిస్టులు:
95, నైనియప్ప నాయక్ వీధి - - పి. టి. మద్రాసు. 3

జనిత్‌వారి లక్ష్యం ప్రజాసేవయే
హాయిగా వారివద్దనే భీమా చేయించుకొండి
ది జెనిత్ అస్యూరెన్స్ కంపెనీ, లిమిటెడ్
స్థాపితం 1916 లో హెడ్ ఆఫీసు: బొంబాయి
జీవితభీమా, అగ్ని, ప్రమాద, నౌకా భీమా, కార్మికుల నష్టపరిహార భీమా.
మున్నగు అన్నిరకాల భీమా వ్యాపారాలు నిర్వహిస్తారు
వివరాలకు ఈ క్రింది విలాసానికి వ్రాయండి:
ఎస్. నారాయణాచార్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, గాంధీనగర్, బెజవాడ
లేక, ఈ క్రింది బ్రాంచి ఆఫీసుకు వ్రాయండి:
ది జెనిత్ అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్
113, ఆర్మీనియన్ వీధి
పోస్ట్‌బాక్స్ నం. 224 - - - మద్రాసు-1

ఆల్బో-శాంగ్

జీర్ణారోగ్యము చేసి పసిపాపలకు, యువకులకు, ఆడుపాలకు తగిన అమూల్యమగు జీవకణముల పోషణ ఆహారము.
ప్రకృతి సహజ క్రమమున విటమినులను, హార్మోనులను, పాస్ఫరస్, అయొడిన్ మొదలగు లవణములను సమకూర్చును దీని మనదైనందిన ఆహారముతో కలిపి సేవించిన 10 రెట్లు పోషకత్వ బలమునిచ్చును. వెల స్వల్పము. చిన్నసైజు రు. 1.2. పెద్దసైజులలో కూడ దొరకును.
జె. అండ్ జె. డిఛేస్
రెసిడెన్సీరోడ్, హైదరాబాద్ దక్కన్

ఆంధ్రా రహట్
60 అడుగుల లోతువరకు బావులలోనుంచి నీరు తోడును



బలిష్ఠమైన పనిముట్టు ★ హెచ్చు మన్నిక ★ చక్కని పనితనము ★ ఖర్చులేని నడక ★ చవకైన ధర

నారింజ, పసుపు, చెరకు తోటలకు యెంతలోతు బావులనుండి అయినను నీరు తోడవచ్చును. రెండెడ్లుగాని, రెండు దున్నపోతులతో గాని సులభముగా తోడవచ్చును. నాణ్యమైన యీపరికరము బలిష్ఠమైన స్టీలు యాంగిల్సుతోను, ఫ్లాన్జిలతోను తయారు అయినవి.
వివరములకు వ్రాయుడు:
డైమండ్ మెషినరీ మాన్యుఫ్యాక్చరింగ్ వర్క్సు
ఏజంటులు:
ఆంధ్రా యిండస్ట్రియల్ సిండికేట్
ఇంజనీర్సు - - - బెజవాడ

పండిత డి. గోపాలాచార్యులవారి

అరుణ

గర్భాశయ రోగ నివారిణి

ఎంతోకాలం గర్భాశయ రోగాలతో బాధపడిన ఈమె, నేడు సంపూర్ణారోగ్యంలో, ఉత్సాహంగా విందులలో పాల్గొంటూ, ఆనంద జీవన సాగిస్తున్నది.

ఆయుర్వేదాశ్రమము లిమిటెడ్ మదరాసు 17


మద్రాసు—మురేస్, ఎల్. హెచ్. అండ్ డి. నర్సీసువారి ఉత్తరువుల ప్రకారం సెప్టెంబరు 3 వ తేదీనుంచి కాకినాడలో జరుగనున్న విక్రయంలో విమానాశ్రయంవద్ద వున్న చిల్లులుపొడిచిన ఉక్కు రేకులు (ఏ ము ల క్ష ల రూపాయల విలువకుపైగా) కూడా అమ్మబడుతవి.


జ్యూవెల్సుగల శ్రేష్ఠమయిన వాచీలు

స్విస్ మేడ్. సరిసైనవే యాధి మ్యంది, దృఢమైన నిర్మాణం, క్రోమియంకేస్ రు. 18. శ్రేష్ఠమైన రకం రు. 20. లేడీస్ సైజు రు. 30. నల్లపలకలు రు. 33. సుపీరియర్ బ్రైట్ క్రోమియంకేస్ 6 జ్యూవెల్స్ రు. 35 రోల్డుగోల్డ్ 10 ఏళ్ళ గ్యారంటీ రు. 50. శ్రేష్ఠమయినది రు. 53. 15 జ్యూవెల్స్ రు. 65 అలారమ్ టైమ్ పీస్ రు. 23. శ్రేష్ఠమైనది రు. 25. పోస్టేజి అదనం 0-12-0.

FRENCH COMMERCIAL STORE (L.A.)
Post Box No. 12216, CALCUTTA (25)


# 50,000 బస్తాల ధాన్యం

## వెంటనే అమ్మకం చేయడానికి కృష్ణాజిల్లా రైతులు వాగ్దానం చేశారని మంత్రి కూర్మయ్యగారి ప్రకటన

బందరు, ఆగస్టు 27— మంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారు నేటి ఉదయం ఇక్కడికివచ్చి రైతులను, రైసుమిల్లు యజమానులను, ప్రభుత్వోద్యోగులను, తదితర ప్రముఖులను కలుసుకుని, ధాన్యసేకరణ కార్యక్రమంలో వారందరు సహకరించాలని కోరారు.

గుడివాడ, కైకలూరు, గన్నవరం, దివితాలూకాల రైతులు తమవద్ద అదనంగా వున్న 50,557 బస్తాల ధాన్యాన్ని విడుదల చేస్తామని చెప్పారు.

ఇతర తాలూకాలలోని రైతులుకూడా తమ వద్ద అదనంగావున్న ధాన్యం యిచ్చివేసి, ఆహారక్లిష్ట పరిస్థితి ఎదుర్కోడానికి సహాయపడగలరని ఆశిస్తున్నామని మంత్రి అన్నారు.

శ్రీ కూర్మయ్యగారు ఇక్కడినుంచి కొల్లిపర్ల వెళ్లారు.

## "ఉత్తర సర్కారులలో చాలా ధాన్యం నిల్వ కలదు": డాక్టర్ రాజన్

మద్రాసు, ఆగస్టు 28— ఇటీవల సర్కారు జిల్లాలలో పర్యటనచేసి, అక్కడి ఆహార పరిస్థితిని తెలుసుకొని నేడు మద్రాసు వచ్చిన ఆహారశాఖా మంత్రి డాక్టర్ రాజన్ యిలా అన్నారు.

గోదావరి, కృష్ణా జిల్లాలలోని రైతులవద్ద ధాన్యం విస్తారంగా వున్నదన్న అభిప్రాయం నాపర్యటనవల్ల స్థిరపడ్డది. ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో ప్రజాక్షేమం నిమిత్తం ఇప్పుడు ఆ ధాన్యం సేకరించి తీరవలసిందే.

"తమవద్ద వున్న ధాన్యం విడుదల చెయ్యవలసిందని రైతులను ప్రోత్సహించే సర్వప్రయత్నాలు ప్రభుత్వ ప్రతినిధులద్వారానే జరుగుతున్నవి. నేను వారికి చేసిన హెచ్చరికలను బట్టి సరియైన నిర్ణయం అమలుచేయబడితే ఆ జిల్లాలలోని ఉద్యోగులు ధాన్యం సేకరించగలుగుతారని ఆశిస్తున్నాను.

"సర్కారు జిల్లాలనుంచి యింకా మూడు లక్షల టన్నుల ధాన్యం సేకరించవలసివున్నది. ఈ జిల్లాలకు హెచ్చు కోటాలను నిర్ణయించలేము. ఇప్పుడు ప్రభుత్వంవారు తీసుకుంటున్న చర్యలవల్ల అనేక చోట్ల ధాన్యం విశేషంగా సేకరింపబడుతున్నది.

"గోదావరిజిల్లాలో కాకినాడ మున్నగు ప్రాంతాలలో, నేను పర్యటన చేసినప్పుడు అక్కడి రైతులతో, అధికారులతో మాట్లాడాను. ఆ ప్రాంతాలలో చాలా ధాన్యం దాచిపెట్టబడ్డది. అధికారులు నిర్మొహమాటంగా ఆ ధాన్యం యింతటినీ సేకరించి తీరాలి. సివిల్ సప్లయిల కమీషనర్ [illegible]తో, రెవిన్యూ ఉద్యోగులతో కలిసి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు జిల్లాలలోని గ్రామాలలో పర్యటిస్తూ విశేష శ్రమచేస్తుండగానే చాలా ధాన్యం సేకరించ గలుగుతున్నారు. మరి మూడు నాలుగు వారాలవరకు ఈ విధంగానే తదితర గ్రామాలలోకూడా కృషిచేసినట్లయితే, ఆహార సమస్యను సులభంగా ఎదుర్కోవచ్చు.

"ఇటీవల కురిసిన వర్షాలవల్ల ధాన్యం సరఫరాకు కొంత యిబ్బంది కలిగినా, పంటలకు లాభం కలిగింది. బహుశః ఈ వర్షాలవల్ల గత వారం పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాలలో ధాన్య సేకరణ కుంటుపడింది.

"తంజావూరు జిల్లానుంచి 60,000 టన్నుల ధాన్యం వసూలు కావలసివున్నది. రేపటినుంచి సివిల్ సప్లయిల కమీషనర్ ఈ జిల్లాలో పర్యటనచేసి ధాన్య సేకరణ చురుకుగా సాగించగలుగుతారు.

"నేను ఈ నెల 30 వ తేదీనుంచి ఉత్తర ఆర్కాడు, కర్నూలు, కోయంబుత్తూరు, తిరుచినాపల్లి జిల్లాలలో పర్యటన చెయ్యబోతున్నాను. ధాన్యం సేకరణకోసం ప్రభుత్వంవారు చేస్తున్న ప్రయత్నాలు సఫలం కాగలవని ఆశిస్తున్నాను.

"రాష్ట్రంలోని ఆహారపరిస్థితి యిప్పటికంటె యింకా అన్యాయంకాకుండా వుండవచ్చునుగాని, వచ్చే రెండునెలలలో ప్రతిఒక్కరికీ కావలసిన ఆహారం లభించడానికి వీలుగా ధాన్యసేకరణ చురుకుగా జరగాలని నాఉద్దేశం.

ఈ సంవత్సరం [illegible] పెంచడం [illegible] ఆహారం లభించడానికి కాలం [illegible] జరిగింది. కొనుగోలుదారులు చెల్లింపవలసిన ధరలలో ఇటీవల మద్రాసుప్రభుత్వంవారు చేసిన పెరుగుదలను భారత ప్రభుత్వంవారు ఆమోదించవలసివున్నది. ధాన్యం సేకరణ, కంట్రోలు సంబంధమైనవానిలో మనం భారతప్రభుత్వంవారిపద్ధతికి భిన్నంగాను [illegible] కొనుగోలుదారులు చెల్లించే ధరలలో మద్రాసుప్రభుత్వం చేసిన పెరుగుదలను భారత ప్రభుత్వంవారు ఆమోదించకపోతే, ఆ ఖర్చు మన ప్రభుత్వం భరించి గత ఒకటి, రెండు వారాలనుంచి కొనుగోలుదార్లవద్దనుంచి వసూలు చేసిన సొమ్ము వారికి రొక్కం రూపంలో [illegible] ఉన్నది.

(ముగతా 5 వ కాలంలో)

## రాజమండ్రి మునిసిపాలిటీ కాంగ్రెస్ అభ్యర్థులు

### జనరల్ స్థానాలు

రాజమండ్రి ఆగస్టు 27— రాజమండ్రి మునిసిపాలిటీకి ఈక్రింద సూచించినవారు కాంగ్రెస్ అభ్యర్థులుగా నిర్ణయించబడ్డారు.

దొమ్మేటి నాగరత్నం (1 వ వార్డు); 2 [illegible] వీరాస్వామిరెడ్డి (2 వ వార్డు); 3 యస్. వి. రామారావు (3 వ వార్డు); 4. ఇల్లాల అప్పలస్వామి (4 వ వార్డు); 5. పచ్చిగోళ్ల వెంకటభోగేశ్వరరావు (5 వ వార్డు); 6. కాదుమూరి సర్వేశలింగం (6 వ వార్డు); 7. జిల్లా సుబ్బారావు (7 వ వార్డు); 8. పి. వి. ఆర్. దీక్షితులు (8 వ వార్డు), 9. ఖండవల్లి శంకర కోటేశ్వరరావు (9 వ వార్డు); 10. ఎ. వి. నాగేశ్వరరావు (10 వ వార్డు); 11 కొండపల్లి విశ్వేశ్వరరావు (11 వ వార్డు); 12 బోణా అప్పలస్వామి (12 వ వార్డు); 13 పొన్నాడ వెంకటాద్రి (13 వ వార్డు), 14. కాట్న సీతారామయ్య (14 వ వార్డు); 15. కాటూరి సుబ్బారావు (15 వ వార్డు); 16. కందుల జగన్నాథరావు (16 వ వార్డు); 17. అడ్డాల వెంకటస్వామి (17 వ వార్డు); 18. జి. వరదరావు (18 వ వార్డు); 19 సప్పా సూర్యనారాయణ (19 వ వార్డు); 20 కె అప్పలస్వామి (20 వ వార్డు); 21. కోటంశెట్టి నరసింహం (21 వ వార్డు); 22 డాక్టర్ కె యల్. నరసింహారావు (22 వ వార్డు); 23 గండి అప్పలస్వామి (23 వ వార్డు); 24 జయంతి లక్ష్మీనరసింహం (24 వ వార్డు).

### ప్రత్యేక స్థానాలు

4 వ వార్డు: శ్రీమతి పాలకోడేటి శ్యామలాంబ (స్త్రీల స్థానం); 2వ వార్డు: శ్రీమతి కాశీభట్ల వెంకటరమణమ్మ (స్త్రీల స్థానం): 7 వ వార్డు: జనాబ్ రాఫీఉద్దీన్ సాహెబ్ (ముస్లిం స్థానం); 24 వ వార్డు: మహమ్మద్ సాహెబ్ (ముస్లిం స్థానం); 24 వ వార్డు: పి. యె. జాన్. (క్రైస్తవ స్థానం). 9 వ వార్డు: చిల్లి వెంకటరెడ్డి (హరిజన స్థానం); 11 వ వార్డు మోతా రామస్వామి (హరిజన్ స్థానం), 23 వ వార్డు. పోటుమూడి వెంకటస్వామి (హరిజన స్థానం).

5-వార్డులో తప్ప తక్కిన వార్డు లన్నిటిలోను నేటిసాయంకాలంవరకు కమ్యూనిస్టులు, ఇండిపెండెంటు పార్టీవారు నామినేషన్లు దాఖలుచేశారు.

## నామినేషన్లు

### చిత్తూరులో

చిత్తూరు, ఆగస్టు 28— చిత్తూరు మునిసిపల్ ఎన్నికలకు నామినేషన్లు తీసుకోడం నిన్నటితో ముగింపబడింది. దాంతో క్రైస్తవ స్థానానికి మిస్టర్ ఎవెల్ డేమ్స్, హరిజన స్థానానికి శ్రీ బంగిల్ రాయుడు పోటీలేకుండా ఎన్నుకోబడ్డారు. రొమ్మువిదవార్డు అభ్యర్థిగా నిలిచిన శ్రీ సుబ్రహ్మణ్య సెట్టిగారుకూడా పోటీ లేకుండా ఎన్నుకోబడ్డారు.

మిగిలిన 18 స్థానాలకు కాంగ్రెస్ అధికార పూర్వకంగా అభ్యర్థులను నిలబెట్ట దలచుకోలేదు. వాటికి తీవ్రమైన పోటీ జరుగుతున్నది.

### కర్నూలులో

కర్నూలు, ఆగస్టు 28— కర్నూలు మునిసిపల్ ఎన్నికలకు నామినేషనులను ఎన్నికలఉద్యోగి శ్రీ ఎస్. సీతారామయ్యగారు స్వీకరించారు. ప్రత్యేకించిన అయిదు స్థానాలతో సహా మొత్తం 28 స్థానాలకు 72 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలుచేశారు.

స్త్రీల స్థానానికి ఒక్క మిసెస్ జాన్ మాత్రమే నామినేషన్ దాఖలుచేసింది. ఆమె పోటీలేకుండా ఎన్నుకోబడుతుంది.

5 వ వార్డుకు శ్రీ పంద్రి పుల్లయ్యగారు పోటీ లేకుండా ఎన్నుకోబడతారు.

### నెల్లూరులో

నెల్లూరు, ఆగస్టు 28— నెల్లూరు మునిసిపల్ ఎన్నికలలో పదు స్థానాలకు పోటీలేదు. వాటిలో నాల్గు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నుకోబడుతారు 24 స్థానాలకు 72 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

## సంవత్సరాంతానికి జిల్లాబోర్డుల ఎన్నికలు

### జరిగే సూచనలు

మద్రాసు, ఆగస్టు 26— మద్రాసు రాష్ట్రంలోని జిల్లాబోర్డుల ఎన్నికలు ఈ సంవత్సరాంతానికి జరిగేటట్టునని ఇప్పటికి సేకరించబడిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

జిల్లాబోర్డుల భవిష్యత్తును గురించి ప్రభుత్వంవారు కొంతకాలంనుండి ఆలోచనలు జరుపుతున్నారు. పంచాయతీలకు ఎన్నికలు అధికారాలు కల్పిస్తూ శాసనాన్ని తయారుచేసేవరకు జిల్లాబోర్డుల ఎన్నికలు ప్రస్తుతానికి ఆపి ఉంచాలనే నిర్ణయం ప్రస్తుతంలో జరిగింపబడె పంచాయితీల బిల్లును పరిశీలించడానికిగాను నియమింపబడిన మంత్రివర్గ ఉపసంఘంవారు, ఇంతవరకు ఆబిల్లును గురించి ఎలాంటి నిర్ణయానికి రాలేదు ఇంతవరకు మంత్రివర్గ ఉపసంఘంవారు కొనసాగించిన చర్చలనుబట్టిచూస్తే, పంచాయితీలబిల్లును శాసనరూపంలో పెట్టాలంటే దాదాపు ఒక ఏడాది పట్టవచ్చునని తెలుస్తున్నది. ఇలాంటి పరిస్థితులలో జిల్లాబోర్డుల ఎన్నికలు జరపకుండా ఆలస్యం చేయడం ఏమాత్రం మంచిదికాదని ప్రభుత్వంవారు తలుస్తున్నారట.

గుంటూరుజిల్లా జాతీయ చేనేత కాంగ్రెసు ప్రతినిధులసమావేశం, ఆంధ్రరాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ జి కోటయ్యగారి అధ్యక్షతను సెప్టెంబరు 14 వ తేదీని పేరాలలో నేతాజీ వ్యాయామమండలి ఆవరణలో జరుగుతుంది.

## బిజినెస్ వీథి

### సవరసు రేటు

మద్రాసు, ఆగస్టు 29—

| | రు. అ. పై. |
|---|---|
| సవరం చిల్లరధర | 74-10-0 |
| వాల్టా బంగారం | 111- 0-0 |
| మూసా బంగారం | 109- 0-0 |
| వెండి పందుతులాలు | 176- 0-0 |
| వెండి తులం | 1-12-6 |

### వేరుశెనగగింజలు

| | | |
|---|---|---|
| (53) పౌనులు, మేనిన (?) కొత్తది | | |
| "జకారు ధర" | | 143- 0-0 |
| "ఆఫీసు" | | 147-10-0 |
| వేరుశెనగనూనె | | |
| బజారు ధర (రెడీ) | 310- 0-0 | 315- 0-0 |

### పంచదార

| | |
|---|---|
| 2 అందరు "హోస్పేట్" | 65-14-0 |

### కొబ్బరి నూనె

| | |
|---|---|
| (38 పౌన్లు) గల డబ్బి 1 కి | 29- 8-0 |

### ఆముదం

| | |
|---|---|
| బారువ | 340- 0-0 |

### న్యూయార్క్ పత్తి [అక్టోబర్]

ఆగస్టు, 28—

| | |
|---|---|
| నేటి ఓపెనింగు | 31.47 |
| నేటి క్లోజింగు | 31.63 |

1947 సర్వజిత్‌నామ సంవత్సర
నిజశ్రావణ శుద్ధ చతుర్దశి
శనివారం ఆగస్టు 30-వ తేదీ
చతుర్దశి సా॥ 7-39 గంటలవరకు
ధనిష్ఠ నక్షత్రం పూర్తిగా
వర్జ్యం: పగలు 9-8 నుండి 10-54 గంటలవరకు

## గ్రామాలలో రేషనింగ్ రద్దుకాగలదా?

మద్రాసు, ఆగస్టు 26— మద్రాసు రాష్ట్రంలోని గ్రామాలలోను, మిగులు జిల్లాలలోని పట్టణాలలోను రేషనింగ్ రద్దు చెయ్యాలన్న ప్రతిపాదన విషయమై ప్రభుత్వంవారు త్వరలో నిర్ణయం చేస్తారని తెలుస్తున్నది.

ఈ విషయాన్ని గురించి ప్రభుత్వంవారు రాష్ట్ర ఆహార సలహా సంఘంవారితో ఆలోచించారు. రేషనింగ్ రద్దు చెయ్యడంలోగల మంచి చెడ్డలను గురించి ఆ సంఘ సభ్యులు పలువురు పలువిధాలుగా అభిప్రాయమిచ్చారు. గ్రామాలలోని రేషనింగును రద్దుచెయ్యడం శ్రేయస్కరంకాదని సివిల్ సప్లయిల కమీషనర్, ప్రాంతీయ ఆహారశాఖ కమీషనర్ స్పష్టంగా చెప్పారట.

ప్రభుత్వంవారు జిల్లా కలెక్టర్లతోకూడా సంప్రతించారు 14 మంది కలెక్టర్లు గ్రామాలలోని రేషనింగ్‌ను రద్దు చెయ్యడమే ఉచితమని చెప్పారు. 9 మంది మాత్రం దీనికి వ్యతిరేకాభిప్రాయమిచ్చారు. గుంటూరు, నెల్లూరుజిల్లా కలెక్టర్లు మాత్రమే మిగులుజిల్లాలలో రేషనింగ్ రద్దు చెయ్యడం మంచిదని సిఫార్సులు చేశారు.

ఆహారశాఖవారు మాత్రం ఎట్టి పరిస్థితులలోను ఈ సంవత్సరం లోపుగా గ్రామాలలో రేషనింగ్ రద్దు చెయ్యరాదని, ఈ విషయమై అంతిమ నిర్ణయం ఈ సంవత్సరాంతంవరకు వాయిదా వెయ్యడం మంచిదని, అప్పటికి కొత్త సంవత్సరం ఆహారపరిస్థితి కొంత స్పష్టంగా తెలియగలదని అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది.

## శ్రీ మోగంటి శేషాచలంగారి మరణం

బందరు, ఆగస్టు 23— బందరు తాలూకా చిన్నాపురం కాపురస్థులు శ్రీ మోగంటి శేషాచలంగారు 20 వ తేదీన 70 వ యేట పరమపదించారు. ఈయన దేశాభిమాని. 1930 వ సంవత్సరంలో ఉప్పు సత్యాగ్రహ సమరంలో ఉభయ కృష్ణాజిల్లాలవారు చిన్నాపురంలో శిబిరం ఏర్పాటుచేయడంలో ఈయన చాలా కృషిచేశారు. "స్వాతంత్ర్యంవచ్చింది నాజన్మ సార్థకమైనది" అని పలుకుతూ ఈయన తనువు చాలించారు. ఈయన వాస్తు శాస్త్రజ్ఞులు.

## పెనుగొండలో రెవిన్యూమంత్రి

పెనుగొండ, ఆగస్టు 26— పశ్చిమ గోదావరిజిల్లా పర్యటన సందర్భంలో మద్రాసు రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు పెనుగొండ వచ్చినప్పుడు నల్ల జండాల ప్రదర్శనం జరిగిందని "ఆంధ్రప్రభ"లో 25 వ తేదీని ప్రకటించిన వార్త సత్యదూరమని పెనుగొండ నాయిల తంపూరు గ్రామ మునసబుగారు వ్రాస్తున్నారు.

## ఆంధ్రదేశంలో వర్షం తగ్గుదల సూచన

మద్రాసు, ఆగస్టు 28— నేడుఉదయం బంగాళాఖాతంనుంచి తుపాను దాటిపోయింది. రేపుసాయంత్రంవరకు ఆంధ్రదేశంలో అక్కడక్కడ కొద్దిగా చినుకులు పడుతుంటవి. మూడురోజులలో ఆంధ్రదేశంలో వర్షం తగ్గి తమిళనాడులో ఉరుములు మెరుములతో వర్షం వృద్ధి అయ్యేసూచనలున్నవి.

నంద్యాల పట్టణ విద్యార్థి కాంగ్రెస్ వార్షికోత్సవం, ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం, జిల్లా విద్యార్థి కాంగ్రెస్ ప్రచారపుల సభ ఈ నెల 30, 31 తేదీలలో జరుగుతవి.

(3 వ కాలం తరువాయి)

మంచిదని నా అభిప్రాయం. కాని, మద్రాసు ప్రభుత్వంవారు వ్రాసినజాబుకు భారతప్రభుత్వం వద్దనుంచి ఎట్టి సమాధానం యింతవరకు రాలేదు. మౌనం అరాంగీకారమేనేమో."


జుపిటరువారి
సాంఘిక హాస్య చిత్రరాజము
త్వరలో విడుదల

శ్రీ లక్ష్మి బెజవాడ
కృష్ణా రాజమండ్రి
న్యూ సిటీ గుంటూరు
సరస్వతీ మచిలీపట్నం
మెజస్టిక్ కాకినాడ
స్టార్ బళ్ళారి

టి. ఆర్. రామచంద్రన్ స్వామినాధన్ "విద్యాపతి" తవమణి ప్రేమవతి

పూర్ణా పిక్చర్సు : బెజవాడ, గుంతకల్లు






వాటూఫెర్రిన్

వీటో ఫెర్రిన్ దివ్యమైన సర్వసాధారణ టానిక్కు. దీనిలో ఏ, డి విటమినులు, ఇనుము, ఇంకా ఆరోగ్యదాయకములైన, తదితర ఖనిజములు ఉన్నవి. దీనికిమధురమైన రుచి ఉన్నది.

ఉత్పత్తిదారులు: ది మైసూర్ ఇండస్ట్రియల్ అండ్ టెస్టింగ్ లేబరేటరీ లిమిటెడ్, మల్లేశ్వరం, బెంగుళూరు

సెల్లింగ్ ఏజెంట్లు:
బెస్ట్ అండ్ కంపెనీ, లిమిటెడ్
పోస్టు బాక్సు నెం. 68, మద్రాసు.

ఒక ITL ప్రాడక్టు
BVK 12TG



త్రోక్షనుండి - కుష్టు ★ బొల్లి - విముక్తి

గ్యారంటీ చికిత్స

వాడబడుచున్నవి మా ఔషధరాజములే!

ఫిజీద్వీపాలు

| | |
|---|---|
| ఎం. ఎస్. శామ్యూల్, | బా-ఫీజీ |
| మెతాడిస్ట్ మిషన్ | 26 ఆగస్టు 1945 |
| బా-ఫీజీ | |

మెసర్సు రెడ్డి అండ్ కో., గోపాలపురం, తూర్పు గోదావరి

అయ్యా,

..........వైద్యులు నన్ను మాకాగామ్‌లోని కుష్టురోగ వైద్యశాలకు పంపినారు అందు నేను ఐదు సంవత్సరాలు వున్నాను. మాకాగామ్‌నుంచి నేను డిస్‌చార్జీ చేయబడినప్పుడు నాకు స్వస్థత చేకూరలేదు.............. పరమేశ్వరుడు మిమ్ము అనుగ్రహించుగాక. ఇలాగ మానవసేవ చేయడానికి పరమేశ్వరుడు మీకు దీర్ఘాయువు నొసగుగాక.

ఇట్లు భవదీయుడు,

(సం) ఎం. ఎస్. శ్యామ్యూల్

రెడ్డి అండ్ కో (రిజిష్టర్డు) గోపాలపురం(వయా)రయకు

క్రొత్తగా అచ్చువేయబడిన మా పెద్ద తెలుగు కేటలాగులు, 10 భాషలలో కేటలాగులు, యోగ్యతాపత్రములు ఉచితము!

ఇతర మందులు వాడుటకు పూర్వమే కార్డు వ్రాయుడు, నేడే! పోస్టుబిళ్లలు పంపనక్కరలేదు

రెడ్డి & కో
(రిజిష్టర్డ్)
గోపాలపురము, తణుకు, తూర్పుగోదావరిజిల్లా

● బ్రాంచి ఆఫీసులు ●

బెజవాడ గాంధినగరం | వాల్తేరు ఆర్. ఎస్. పోస్టు | సికింద్రాబాద్ 3560, కింగ్స్ వే | కటక్ బక్సిబజార్

నెల్లూరు కాపువీధి ★ ★ ఫజిల్ నగర్ గోరక్‌పూర్

రీటా కుదుళ్లకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచు ఒక అద్భుతమైన హెయిర్ టానిక్. తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేనుకొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకువేలు వాడి గుణమును పొందియున్నారు. మీరుకూడ నేటినుండియే వాడుడు.

రీటా హిందూదేశ మంతటా దొరకును

వెల సీసా 15 అణాలు

లలితా పవర్:

ప్రశస్తమైన హెయిర్ టానిక్ కోసం అన్వేషించేవారికి "రీటా" నుపయోగించాలని నేను సిఫార్సు చేస్తున్నాము. మన మాతృదేశం అద్భుతమైన వస్తువులను తయారుచేయగలదని వారు గ్రహించిరికి.

రీటా హెయిర్ టానిక్


Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express", Press, 10 Wallajah Road, Mount Road, Madras